Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 284
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
1-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

చైనాలో భారతీయులు

న్యూఢిల్లీ, నవంబర్ 29—

చైనాలోని కొన్ని వందలమంది భారతీయులు సురక్షితంగా జీవయాత్రను సాగిస్తున్నారని తెలుస్తున్నది.

చైనాలో వుండగోరుతారా, ఖాళీ చెయ్యగోరుతారా అని నాన్‌కింగ్‌లోని ఇండియా రాయబార కార్యాలయం దర్యాప్తు చెయ్యగా, ఉద్యోగ వాణిజ్య, మతప్రచార విద్యాభ్యాసాలలో నిమగ్నులైన భారతీయులు పెక్కుమంది చైనాను వెంటనే ఖాళీచెయ్యడం తమ కిష్టంలేదని తెలియజేశారు.

అరెస్టు కాకుండా బర్మీస్ కమ్యూనిస్టు నాయకుని పలాయనం

రంగూన్, నవంబర్ 29—

బర్మీస్ వైట్ ఫ్లాగ్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు థాకిన్ థాన్ టున్ ప్రభుత్వ సైనికులు వారం రోజుల క్రితం మధ్య బర్మాలో ఎమెదిన్ దగ్గరవున్న విప్లవకారుల శిబిరంపై ముట్టడి జరిపినప్పుడు అరెస్టుకాకుండా తప్పించుకొని పారిపోయినట్లు నేడు ప్రకటించబడింది.

ఇదివరలో థాకిన్ థాన్ టున్ అరెస్టయినట్లు ఒక ప్రకటన జరిగింది.

థాకిన్ థాన్ టున్‌తోపాటు ఆయన సహచరులు 50 మంది మాయమైనారని, ఘోషల్ అనే భారతీయుడు కూడా వారితోపాటు తప్పించుకపోయాడని నేటి ప్రభుత్వ ప్రకటన తెలియజేస్తున్నది.

బర్మా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల విప్లవం సాగించడానికి ప్రధాన ప్రేరకుడు ఘోషల్ అని చెబుతున్నారు.

సుచౌనుంచి చాంగ్‌కై-షేక్ సేనల ఉపసంహరణ

పెంగ్‌పూ పట్టణానికి ఉత్తరంగా ప్రతిఘటనకు విపుల సన్నాహాలు

పట్టణంపై 1,50,000 మంది కమ్యూనిస్టుల విజృంభణ

నాన్‌కింగ్, నవంబర్ 30—

జనరలిజమో చాంగ్‌కై-షేక్ తన సైన్యాలను సుచౌనుంచి ఉపసంహరించుకొని, నాన్‌కింగ్‌పై కమ్యూనిస్టు పురోగమనాన్ని తుదిసారిగా ప్రతిఘటించడం కోసం సుచౌ నగరానికి దక్షిణంగా 60 మైళ్ల దూరంలోని పెంగ్‌పూ దగ్గర కేంద్రీకరించడానికి సన్నాహాలు చేస్తున్నాడని నేడు ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

అయితే ఈ వార్త లింకా ధ్రువపడ లేదు. నాన్‌కింగ్‌కు పశ్చిమంగా కూడా స్కైజీన్, కుచింగ్‌ల మధ్య 30 మైళ్ళ రంగంలో భీషణ సమరం ప్రజ్వరిల్లుతున్నదట.

సుచౌ రంగంలో రెండురోజులుగా కొనసాగిన యుద్ధం దక్షిణాభిముఖంగా వ్యాపిస్తూవుండడం వల్లనేమి, రాజధానీ నగరంతో రవాణా, రాకపోకల సౌకర్యాలు విచ్ఛిన్నం కావడంవల్లనేమి, ప్రభుత్వ సైనికదళాలు నేడు సుచౌ నుంచి నిర్గమించడానికి సిద్ధపడుతున్నవని కూడా సూచిస్తున్నవి.

సుచౌను ఖాళీచెయ్యవలసివదిగా చైనీస్ ప్రభుత్వ సైన్యాలకు ఉత్తరువు చెయ్యబడినట్లు వచ్చినవార్తను న్యూయార్క్ టైమ్స్ రేడియో విన్న ప్రకటించింది.

నగరాన్ని వదలివేయడంవల్ల కమ్యూనిస్టులకు ఆయుధాలను మందుగుండు సామగ్రిని అపరిమితంగా కమ్యూనిస్టులకు వశపరచవలసివుంటుంది. అదే కారణాన ప్రభుత్వ సేనానులకు అది ఇష్టం లేదని కూడా న్యూయార్క్ టైమ్స్ రేడియో ప్రకటన తెలియజేస్తున్నది.

సుచౌ విమానాశ్రయానికి మూడు మైళ్ళదూరంలోపుగా చేరుకొని, దానిపై కమ్యూనిస్టులు ఫిరంగులు కాలుస్తున్నారన్న వార్తతరవాత అక్కడనుంచి కొత్త కొగల్లా ఏమీ అందలేదు.

నాన్‌కింగ్‌తో రోడ్డు, రైలుమార్గాల ద్వారా రవాణా సౌకర్యాలు తెగిపోవడంతో, సుచౌ నగరంలోని ప్రభుత్వ సైనికులకు ఇప్పుడు విమానాలద్వారానే సరఫరాలు అందజేయబడుతున్నవి.

సుచౌ నుంచి నిర్గమించే సైనికులు కమ్యూనిస్టుల చక్రబంధాల నుంచి బయటపడి పెంగ్‌పూ రంగంలోని ప్రభుత్వ సైనికులతో మిలాఖత్ కాగలిగితే నాన్‌కింగ్‌కు ప్రమాదం తొలగిపోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

పెంగ్‌పూ వైపుగా కమ్యూనిస్టు విజృంభణ

సుమారు 1,50,000 మంది కమ్యూనిస్టు సైనికులు నాన్‌కింగ్‌కు వాయవ్యంగా 100 మైళ్ల దూరంలోని పెంగ్‌పూ పట్టణం వైపుగా విజృంభించి పురోగమిస్తున్నారని అగ్రగామి దళాలు పట్టణానికి 18 మైళ్ళదూరంలో చేరినవని తెలుస్తున్నది. కమ్యూనిస్టులు ఈ పట్టణాన్ని విచ్ఛిన్నం కావించి, గ్రామసీమలగుండా యాంగ్‌ట్సీ నదివైపుగా చొరబడవచ్చునని కూడా ఇక్కడ వ్యాపించిన వార్తలు తెలియజేస్తున్నవి.

షెన్సీరాష్ట్రంలో పోరాడుతున్న కాకలుతీరిన సైనికులను కొందరిని విమానాలద్వారా మధ్యచైనా రంగానికి గొనిరప్పించాలని జనరలిజమో చాంగ్‌కై-షేక్ యోచిస్తున్నాడని షాంఘైనుంచి కొన్ని వార్తలు వస్తున్నవి. అయితే ఈ చర్య ఫలితంగా షెన్సీరాష్ట్రాన్ని ప్రభుత్వం వొదులుకోవలసి వుంటుందని పరిశీలకులు అంటున్నారు.

నాన్‌కింగ్‌కు పశ్చిమంగా దక్షిణ అన్వీ రాష్ట్రంలోని పెకిన్‌కు, కుచెంగ్‌కు మధ్య 30 మైళ్ళ రంగంలో భీషణయుద్ధం జరుగుతూ వుంది.

కుచెంగ్, పెంగ్‌పూ పట్టణానికి వుత్తరంగా 25 మైళ్ళదూరంలో వుంది. చైనీస్ ప్రభుత్వ సేనలు టిన్‌షేన్‌కు వుత్తరంగా 40 మైళ్ళ దూరంలోని పావోటీని పునరాక్రమించుకొన్నవట.

క్యుచెంగ్ ఆక్రమణ

నాన్‌కింగ్‌కు 110 మైళ్ళ దూరంలోని క్యుచెంగ్‌ను 2,20,000 మంది కమ్యూనిస్టు సైనికులు ఆక్రమించుకొన్నారనీ, జనరల్ చెన్‌యీ, జనరల్ లియూపోచెంగ్‌లు పెంగ్‌పూ పట్టణానికి మార్గం ఏర్పాటుచేశారని తెలుస్తున్నది.

ప్రభుత్వ సైనికులు పెంగ్‌పూ పట్టణానికి వుత్తరంగా గుర్రపుగిట్ట ఆకృతిలో శ్రేణులను ఏర్పాటు చేసుకొంటున్నారనికూడా ఇక్కడ వార్తలు వ్యాపించినవి.

పెంగ్ పట్టణానికి 18 మైళ్ళ దూరంలోని సించియూవో దగ్గర తీవ్రపోరాటం జరుగుతూ వుందని, కమ్యూనిస్టు సైనికదళాలు క్వీ నదిని దాటాయని తెలుస్తున్నది.

బర్మాయుద్ధంలో పేరుపొందిన జనరల్ చాంగ్ టావోమింగ్‌ను నాన్‌కింగ్‌కు, జనరల్ చెన్ టాఓంగ్‌ను షాంఘైకు సేనానులుగా నియమించి, వీరిని జనరల్ టాంగ్ ఎన్-పో నాయకత్వంలో రక్షణచర్యలు తీసుకోవలసినదిగా జనరలిజమో చాంగ్-కై-షేక్ నియమించడానికి పెక్కుమంది అధిక ప్రాధాన్యమిస్తున్నారు.

జనరల్ టాంగ్ ఎన్-పో విన్న వీరితో ఒక సమావేశం జరిపిన సమయంలోనే చైనీస్ నౌకాదళాలు, యాంగ్‌ట్సీ నది దిగువభాగాన్ని కమ్యూనిస్టులు దాటకుండా వారించడంకోసం గస్తీచర్యలు జరపడానికి బయలుదేరి వెళ్లాయి.

చైనీస్ ప్రభుత్వ విమానాలు పశ్చిమ మంచూరియాలోను, తూర్పు హోపేలోనువున్న కమ్యూనిస్టు దళాలపై దాడులు జరిపినట్లు జనరల్ ఫుటిసోయి కార్యాలయ ప్రకటనను పేర్కొంటూ టీన్‌సీన్ నుంచి రాయిటర్ విలేఖరి తెలుపుతున్నాడు.

ప్రభుత్వ సేనలతో సంబంధంలేకుండా వేరై, తమ సైనిక ప్రాధాన్యాన్ని కోల్పోయినందుననే చిన్‌వాంగ్‌టావో, షాన్‌హైక్వాలనుంచి సేనలను ఉపసంహరించామనికూడా జనరల్ ఫుటిసోయి కార్యాలయం ప్రకటించింది.

అమెరికన్ పౌరుల తరలింపు

సిడ్నీ, నవంబర్ 29—

షాంఘైనుంచి ఇంకా సురక్షిత స్థానాలకు పోగోరే అమెరికన్ పౌరులనుగొని పోవడంకోసం 7,608 టన్నుల ఇటాలియన్ స్టీమర్ "కాన్టెబియాంకో" సిడ్నీనుంచి బుధవారంనాడు బయలుదేరుతుందట.

చైనాకు సహాయం: అమెరికన్ కాంగ్రెస్‌కు మదాం చాంగ్‌కై-షేక్ స్వయంగా విజ్ఞాపన చెయ్యవచ్చునట

వాషింగ్టన్, నవంబర్ 29—

చైనాకు అమెరికా అధికసహాయం చేసే విషయమై మదాం చాంగ్‌కై-షేక్ అమెరికన్ కాంగ్రెస్‌కు స్వయంగా విజ్ఞాపన చెయ్యవచ్చునని తెలుస్తున్నది.

శుక్రవారంనాడు సమావేశం కానున్న విదేశ సహాయ నిర్ణాయకసంఘ సమావేశంలో చైనా అవసరాలనుగురించి మదాం చాంగ్‌కై-షేక్ స్వయంగా వివరించవచ్చునని విదేశ వ్యవహారాల సంఘం కొత్త అధ్యక్షుడు సోల్‌బ్లూం నేడు సూచించాడు.

వాషింగ్టన్ నుంచి ఎవరు ప్రోత్సహించకుండానే మదాం చాంగ్‌కై-షేక్ తనకు తానై బయలుదేరి వస్తున్నదని కొందరు ప్రభుత్వోద్యోగులు అన్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌ను, విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్‌ను ఆమె కలుసుకోవచ్చునని పెక్కుమంది తలపోస్తున్నారు.

ఈ సమావేశాలకంటె ముఖ్యమైన మరొక కార్యానికి ఆమె పూనుకోగలదని కూడా వీరు సూచిస్తున్నారు.

అమెరికన్ ప్రజానీకంలో చైనాపట్ల సానుభూతి, సద్భావాలను వ్యాపింపచెయ్యడమే అది.

"మదాం చాంగ్‌కై-షేక్ కార్యభారం అతి సూక్ష్మమైనది. అది అమెరికన్ ప్రజలలో చైనీస్ ప్రభుత్వంపట్ల అభిమానాన్ని పెంపొందింపచేయడం, ద్రవ్యం, సైనికులు, సరఫరాల రూపంలో మరింత ఎక్కువ సహాయం చేయడానికి కొత్త కాంగ్రెసును సుముఖం చెయ్యడం"— అని "వాషింగ్టన్ టైమ్స్ హెరాల్డ్" పత్రిక విలేఖరి జాన్ ఓడోనెల్ వ్రాస్తున్నాడు.

మదాం చాంగ్‌కై-షేక్ వాషింగ్టన్‌లో ఒక పత్రికా ప్రతినిధుల సమావేశం జరుపుతుంది.

బహుశా అమెరికన్ ప్రజలందరినీ ఉద్దేశించి రేడియోలో ఒక విజ్ఞాపనను కూడా బ్రాడ్‌కాస్ట్ చెయ్యవచ్చు.

చైనీస్ ప్రభుత్వానికి అత్యధికంగా సహాయం చేసే కార్యక్రమానికి దేనికీ సమ్మతించరాదని యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం ఈపాటికే నిర్ణయించుకొంది.

అనిర్ణయం భంగపడకుండా సహాయం చెయ్యడానికి ఇంకా ఏమైనా మార్గాలున్నాయా అని ఇప్పటికీ పరిశీలిస్తున్నది.

చైనాకు సహాయం చెయ్యడం విషయమై జరగవలసిన చర్చలలో పాల్గొనడంకోసమే సెనేటర్ వాండెన్‌బర్గ్ తన విశ్రాంతి కాలపరిమితిని తగ్గించుకొని వాషింగ్టన్‌కు బయలుదేరి వస్తున్నాడు.

సెనేట్ విదేశవ్యవహారాల సంఘానికి మిస్టర్ ఆర్థర్ వాండెన్‌బర్గ్ స్థానే కొత్త అధ్యక్షుడు కానున్నందున అనేక సమస్యలు శాసన రూపం లోకివచ్చిన తర్వాత ఆమోదం పొందడానికై ఇతడే బాధ్యతవహించవలసి వుంటాడు.

వాషింగ్టన్‌లో ఇటుపై ఇతడు చర్చించే విషయాలలో 50 ఏళ్ళ అట్లాంటిక్ ఒడంబడిక, యూరప్‌కు సైనిక సహాయం, యూరప్ ఆర్థిక సౌష్ఠవ కార్యక్రమ సఫలతకు మరింత ధన సహాయం మొదలైనవి వున్నాయి.

డాక్టర్ సోకర్నోకు నెహ్రూ ఆహ్వానం: ఇండియా, ఇండొనీసియాలమధ్య ఇతోధిక సన్నిహితత్వానికి కృషి

బటేవియా, నవంబర్ 29—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ "ఇండియా, ఇండొనీసియన్ రిపబ్లిక్‌ల మధ్యగల స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలను ఇతోధికం గావించుకొనే నిమిత్తం" ఇండొనీసియన్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నోను ఒకసారి ఇండియాకు రావలసిందని ఆహ్వానించాడని రిపబ్లికన్ వార్తాసంస్థ "అంటారా" నేడు ప్రకటించింది.

నెదర్లెండ్స్ మంత్రివర్గ ప్రతినిధులతో జొగ్జకార్తాలో ఇష్టాగోష్ఠిగా జరిగిన రాజకీయ సంప్రతింపులలో విషమఘట్టం ఏర్పడిన సందర్భంలో ఇండొనీసియన్ రిపబ్లికన్లు బర్మా, ఫిలిప్పైన్స్ మున్నగు ఇతర ఆసియా దేశాల వారితో ఇతోధిక సన్నిహిత సంబంధ బాంధవ్యాలను ఏర్పరచుకొనే ఉద్దేశంతో తీసుకొన్న చర్య ఫలితంగానే పండిట్ నెహ్రూ డాక్టర్ సోకర్నోను ఆహ్వానించాడని ఇచ్చటి పరిశీలక వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

డచ్ వారితో సంప్రతింపులు

రిపబ్లికన్‌ల వైఖరి

ఇండొనీసియన్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో తన సేనలకు నేడు అందజేసిన సందేశంలో ఇక్కడ ప్రస్తుతం నెదర్లెండ్స్ మంత్రివర్గ ప్రతినిధులతో తాము సాగిస్తున్న ఇష్టాగోష్ఠి సంప్రతింపులలో "రిపబ్లిక్‌కు ఒక జాతీయ ప్రభుత్వం, ఒక జాతీయ సైన్యం" వుండాలన్నదే తమ రిపబ్లిక్ అనుసరిస్తున్న ప్రాతిపదిక అని వివరం చేశాడు.

వచ్చే సంవత్సరం ఇండొనీసియన్ తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వం పరిపాలనను నెరపే కాలంలో రిపబ్లికన్ సైన్యానికి ఇవ్వవలసిన ప్రతిపత్తి విషయమై డచ్ మంత్రివర్గ ప్రతినిధులతో ప్రస్తుతం సంప్రతింపులు జరుగుతున్నవి.

లింగార్జటి ఒడంబడికను అమలు జరపడం విషయంలో రిపబ్లిక్ రక్షణబాధ్యతను ఒక డచ్-ఇండొనీసియన్ పోలీసుశాఖ సమష్టిగా నిర్వహించాలనే సూచనకు రిపబ్లిక్ ఆమోదించకపోవడంతో డచ్-రిపబ్లికన్ సంభాషణలలో విషమఘట్టం ఏర్పడింది.

కమ్యూనిస్టులతో భీషణ యుద్ధం

ఈ లోగా, మధ్యజావాలో గెడాంగ్‌కు ఉత్తరంగాను, బోయోక్‌వోదాటికి పశ్చిమంగాను డాక్టర్ షరీపుద్దీన్ నాయకత్వంక్రింద పనిచేస్తున్న కమ్యూనిస్టు సైనికదళాలకు, రిపబ్లికన్ సైనిక దళాలకు మధ్య భీషణ యుద్ధం జరుగుతున్నదని "అంటారా" ప్రకటించింది.

యుద్ధవిరమణ ఒడంబడికలో పేర్కొన్న సరిహద్దుకు మూడు మైళ్ళలోగల క్లాంటాన్‌కు ఒక రిపబ్లికన్ సైనికదళం అప్పుడే చేరినట్టు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నదని కూడా 'అంటారా' ప్రకటించింది.

జెరూసలెంలో యుద్ధవిరమణ

రాజీ సంఘం కృషి వివరాలు

జెనీవా, నవంబర్ 28—

జెరూసలెంలో యుద్ధవిరమణ విషయమై అరబ్ యూదు ప్రతినిధులమధ్య జరుగుతున్న ముఖాముఖీ చర్చలు అనుకొన్నదానికంటె ఎక్కువ తృప్తికరంగా నడుస్తున్నదని మిత్రరాజ్య సమితికి చెందిన ఒక ఉన్నతోద్యోగి నేడు అన్నాడు.

జెరూసలెంలోని అరబ్ లీజియన్ సేనానికి, యూదు సేనానికి మధ్య సమావేశం సంఘటించడానికి ముందు రాజీసంఘసభ్యులు విపరీతమైన కృషి చేశారు.

మొత్తం జెరూసలెం నగరంలో తిరిగి యుద్ధం తలఎత్తకుండా శాశ్వతంగా వారించడానికి ఇది సమగ్రమైన—తీవ్రమైన ప్రయత్నమని అధికార వర్గాలవారు చెబుతున్నారు.

ఫాలుజాకు కాన్వాయిలు

హైఫా, నవంబర్ 30—

ఫాలుజాదగ్గర ఈజిప్షియన్ సైన్యాలతో సంబంధము తెగిపోయి, వేరైపోయిన ఈజిప్షియన్ బలాలకు తొలిసరఫరాల కాన్వాయి నేడు మిత్రరాజ్యసమితి పరిశీలకుల పర్యవేక్షణలో పంపబడుతున్నది.

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికి ఇజ్రాయిల్ దరఖాస్తు

పారిస్, నవంబర్ 29—

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం కోరుతూ ఇజ్రాయిల్ ప్రభుత్వం నేడు దరఖాస్తుపంపింది. తన దరఖాస్తునుగురించి ఈ సమావేశంలోనే చర్చించవలసినదిగాకూడా కోరింది.

యుద్ధానికి ఇరాక్ ప్రధాని ప్రోద్బలం

బాగ్దాద్, నవంబర్ 29—

పాలస్తీనాలో యుద్ధవిరమణకు అరబ్‌లు అంగీకరించడాన్ని మించిన పొరపాటు మరొకటి వుండబోదని ఇరాక్‌ప్రధాని ముజాహిద్ పచాచీ నేడు ఇరాక్ పార్లమెంట్‌లో అన్నాడు.

"అరబ్‌లు అంతా ఏకమై యూదులతో యుద్ధంచేసి పాలస్తీనాను యూదువిముక్తం చెయ్యడానికి ఇంకా వ్యవధివుంది. ఈ సందర్భంలో అరబ్‌లు ఏమాత్రం విలంబనచెయ్యరాదు" అని కూడా ఆయన అన్నాడు.

అరబ్ రాజ్యాలు, రాజులు పాలస్తీనా విషయమై తక్షణమే చర్య తీసుకొనవలసిందిగా ఇరాక్ ప్రధాని ఒక విజ్ఞాపన చేయవచ్చునని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

నాన్‌కింగ్, నవంబర్ 30—

నాన్‌కింగ్‌లోని అమెరికన్ కాన్సలేట్ ఉద్యోగుల భార్యలు, పిల్లలు సోమవారం ఉదయం విమానంలో మనీలాకు పంపివేయబడ్డారని నేడు అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

నిజాం భవిష్యత్తు నిర్ణయం కాగలవరకు యథాతథ ఒడంబడిక పొడిగింపు

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 29—

ఇండియా, హైదరాబాద్‌ల మధ్య సరిగా ఏడాది క్రితం జరిగి, నేటితో పూర్తి కావలసివున్న యథాతథ ఒడంబడిక సంస్థానంలో రాజ్యాంగపరిషత్తు ఏర్పడి ఇండియాతో శాశ్వత సంబంధబాంధవ్యాల స్వరూపాన్ని అది నిర్ణయించుకొనగలవరకు పొడిగించబడినట్టు తెలుస్తున్నది. ఈ సందర్భంలో పాత ఒడంబడికలో స్వల్పంగా మార్పులు చేయబడినవని కూడా తెలుస్తున్నది.

బొల్లారం, సికిందరాబాద్‌లలో ఇండియన్ యూనియన్ సేనల వునికికి, హైదరాబాద్‌లోని ఇండియా ఏజెంట్ జనరల్ కార్యాలయాన్ని ఎత్తివేయడానికి, లండన్‌లోని హైదరాబాద్ ఏజెంట్–జనరల్ కార్యాలయాన్ని లండన్‌లోని ఇండియా హైకమిషనర్‌కు అప్పగించడానికి వీలుగా యథాతథ ఒడంబడికలో మార్పులు చేయబడినవి.

హైదరాబాద్ ప్రభుత్వం దేశరక్షణ విదేశాంగ వ్యవహారాలు, రహదారులశాఖలు ఇకముందు కూడా ఇండియా ప్రభుత్వం యాజమాన్యం కిందనే వుండగలవు.

త్వరలోనే ప్రస్తుతం వున్న హైదరాబాద్ అసెంబ్లీని నిజాం నవాబు రద్దు చేయగలడు. వెంటనే హైదరాబాద్ రాజ్యాంగనిర్మాణం సభకు ఎన్నికలు జరపడానికిగాను వయోజనులందరికీ ఓటింగ్ అధికారంతో ఓటర్లజాబితాలను తయారు చేయవలసిందిగా మిలిటరీ గవర్నర్ ఒక ప్రకటన చేయగలడు. దదనంతరం నియోజకవర్గాల నిర్ణయం జరుగుతుంది.

స్టేట్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం

అఖిల హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ప్రారంభం కావడానికి అన్ని సన్నాహాలు పూర్తి అయినవి.

ఈ సమావేశానికి హాజరు కానున్న ప్రతినిధులకు పత్రికా విలేఖరులకు, ప్రత్యేకంగా ఆహ్వానింపబడినవారికి బసలకుగాను తగు ఏర్పాటులు చేయబడినవి.

మూడురోజులపాటు ఈ సమావేశం జరుగవచ్చు. మంగళవారం సాయంత్రం స్వామీ రామానందతీర్థ అధ్యక్షోపన్యాసం చేస్తాను.

సంస్థానానికి వెలుపలి ప్రాంతాలలో కార్యాచరణ సంఘం చర్యలనుగురించిన 30 అనధికార తీర్మానాలు, పరిసర భాషా ప్రయుక్త ప్రాంతాలలో హైదరాబాద్ సంస్థానం విలీన సమస్యనుగురించిన పలికొన్ని తీర్మానాలు ఈ సభలో చర్చింపబడగలవు.

కార్యాచరణ సంఘ నివేదికను ఆమోదిస్తూ స్టేట్ కాంగ్రెసు కార్యదర్శి నివేదికను సమర్పించిన పిమ్మట స్టేట్ కాంగ్రెసు నియమావళికి ప్రతిపాదించబడిన సవరణలపై చర్చ ప్రారంభం కాగలదు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితులను సమీక్షచేసి ఆహార పదార్థాల సేకరణ, కంట్రోల్స్, శరణార్థుల పునరావాసం, వస్త్రాల పంపిణీ మొదలగు సమస్యలను చర్చించగలరు. మొత్తం 332 మంది సభ్యులలోను దాదాపు 250 మంది సభ్యులు అప్పుడే హైదరాబాద్‌కు వచ్చారు.

సింగపూర్, నవంబర్ 30—

కమ్యూనిస్టు విప్లవకారులు నిన్నరాత్రి కౌలాలంపూర్‌కు వుత్తరంగా 14 మైళ్లదూరంలో పెనాంగ్ ఎక్స్‌ప్రెస్‌ను రైలుపట్టాలనుంచి తొలగించారనీ, డ్రైవరు, ఫైర్మను గాయపడ్డారనీ తెలుస్తున్నది.

ఫ్రాన్సులో బొగ్గు గనులు

ఉత్పత్తి ప్రారంభం

పారిస్, నవంబర్ 29—

ఫ్రాన్సు అంతట వ్యాపించదగు రేవు కార్మికుల సమ్మె విరిచిపోవడమేగాక, ఎనిమిది వారాలుగా సాగిస్తున్న సమ్మెను విరమించి గనుల కార్మికులు మామూలుగా తమపనులకు వెళ్ళారని తెలుస్తున్నది.

ఉత్తర ఫ్రాన్సులోని గనుల కార్మికులు నూటికి నూరుగురు పనులకు హాజరైనారట.

రెండు రేవులలో మాత్రం కార్మికులు అనధికారపూర్వకంగా సమ్మె జరుపుతున్నారు.

రేవు కార్మికుల యూనియన్‌వారు ప్రభుత్వంతో ఒక ఒడంబడికపై రేపు సంతకం చేస్తారు.

డంకర్క్‌రేవులో ఇంకా సమ్మె సాగుతున్నది.

భాషాప్రయుక్తరాష్ట్రవిభజన సమస్య: థార్ కమిటీ నివేదిక ప్రకటన డిశెంబర్ 15 వరకు వాయిదా

ఏకగ్రీవ సూచనలు జరగడం అత్యంత సంభవమట

లక్నో, నవంబర్ 29—

భాషాప్రయుక్తరాష్ట్ర విభజన సమస్యా విచారణసంఘ నివేదిక నేడే ప్రకటించవలసి వున్నప్పటికీ, అది డిసెంబర్ 15 వ తేదీదాకా ప్రకటించబడబోదని అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది.

విచారణ సంఘనివేదికను గురించి మరికొంత కాలం చర్చలు జరపడం అవసరమని భావించడంచేతనే, నివేదిక ప్రకటనగడువు 15 రోజులు దాకా వాయిదావేయడం జరిగిందని, ఈ నివేదికను బహుశా విచారణ సంఘసభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించవచ్చునని కూడా తెలుస్తున్నది.

గతరాత్రి ఇక్కడికి వచ్చిన విచారణ సంఘ సభ్యుడు శ్రీ జగత్ నారాయణలాల్‌తో సంఘాధ్యక్షుడు శ్రీ యస్. కె. థార్ నేడు సమాలోచనలు జరిపారు.

కాశ్మీర్: భాగంపెడితే రాజీ చేసుకోవాలని పాకిస్థాన్ నాయకుల తాపత్రయం

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 29—

జమ్మూ, కాశ్మీర్‌లను విభజించడం ప్రాతిపదికగా కాశ్మీర్ సమస్యపై ఇండియాతో రాజీ చేసుకోడానికి లండన్, పారిస్‌లలో ఇండియా ప్రతినిధులను పాకిస్థాన్ తరపున ఇటీవల కదిలించి చూచినట్టు తెలుస్తున్నది.

పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్, గవర్నర్-జనరల్ ఖ్వాజా నజిముద్దీన్ పన్ని బిగింపుతో బెదిరిస్తున్నప్పటికీ, కాశ్మీర్ యుద్ధం సుదీర్ఘమైనకొలదీ సరిహద్దు, పంజాబురాష్ట్రంలోని ప్రజలలో ఆగ్రహం ప్రబలుతున్నదికనుక తక్షణం కాశ్మీర్ సమస్యను ఏదోఒకవిధంగా పరిష్కరించుకోడానికే వారు ఆవత్రయపడుతూ, తెరవెనుక రాయబారాలు నడుపుతున్నారని తెలుస్తున్నది.

కాశ్మీర్‌సమస్యపై ఇండియా, పాకిస్థాన్‌లమధ్య రాయబారాలు జరపడానికి బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రయత్నించినాడటగాని, యుద్ధ విరమణకై కాశ్మీర్ కమిషన్ చేసిన ప్రతిపాదనను ముందుగా పాకిస్థాన్ ఆమోదించితీరాలని పండిట్ నెహ్రూ పట్టుపట్టడంచేత ఆ యత్నం ఫలించగల అవకాశమే లభించలేదట.

తిరిగి కొంతకాలంగా కాశ్మీర్ సమస్యపై రాయబారాలు జరపడానికి మరికొన్ని సాహస ప్రయత్నాలు జరిగినవట. మీర్పూర్, పూంచ్, గిల్గిత్, ప్రాంతాలు పాకిస్థాన్‌కు, లడఖ్, జమ్మూ ప్రాంతాలు ఇండియన్ యూనియన్‌కు సంక్రమించవలెనన్నదే ఈ రాయబారాలకు ప్రధాన ప్రాతిపదికయనికూడా తెలుస్తున్నది.

కాశ్మీర్ లోయలో లేదా శ్రీనగర్ లోయలో షేక్ అబ్దుల్లాకు అత్యధిక ప్రాబల్యం వుండడం చేత దానిని పాకిస్థాన్‌కు కట్టబెట్టడానికి ఇండియా ఎన్నడూ సమ్మతించబోదు. అనేక కారణాలవల్ల ఆప్రాంతాన్ని పాకిస్థాన్ విడిచిపెట్టజాలదు. కాగా, కాశ్మీర్‌లోయ భవిష్యమే ఈ రాయబారాలలో ప్రధానంగా వివాదగ్రస్త సమస్య. ఈ సమస్యపై ఇండియా మాత్రం ఎలాంటి రాజీకి ఒప్పుకోదు. శ్రీనగర్ లోయను పాకిస్థాన్‌కు విడిచిపెట్టడం కలలోనివార్తయని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

పాకిస్థాన్ ప్రాకులాట

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఇండియా ముందుగా ప్రతిపాదనలు చేసిందని కొందరు చేస్తున్న ఆరోపణలు ఎంతమాత్రం సత్యమైనవి కానేకావు.

గత అక్టోబర్‌నెలలో లండన్‌లో జరిగిన ఒక సభలో పాకిస్థాన్ తొలిసర్వసేనాని సర్ మెస్సర్వే ఉపన్యసిస్తూ కాశ్మీర్ లేకుండా పాకిస్థాన్ మనజాలదని, అందుచేత కాశ్మీర్ సంస్థానాన్ని విభజించడం సముచితమని వాదించిన సంగతి 'ఆంధ్రప్రభ' పాఠకులకువిదితమే. గిల్గిత్ కనుక ఇండియా యాజమాన్యం కింద వుండడం సంభవించిన పక్షంలో అది తమకు స్థావరం కాజాలదన్న అనుమానంతో గిల్గిత్‌ను ఎలాగైనా పాకిస్థాన్‌కు కట్టపెట్టితే, అది సర్వదా తమకు స్థావరంగా వుండగలదని బ్రిటిష్ మిలిటరీ నిపుణులు భావిస్తున్నారు.

కాశ్మీర్ సంస్థానాన్ని విభజించే ప్రాతిపదికపై ఆసమస్యను ఎలాగైనా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నవారి సంఖ్య ఇండియాలో క్రమేపీ ఎక్కువవుతున్నది. అయితే, కాశ్మీర్ లోయను పాకిస్థాన్‌కు యివ్వడానికి ఒక్కరు కూడా సమ్మతించరనటం కాదు.

ఇటీవల కాశ్మీర్‌లో ఇండియన్ సేనలుపొందిన ఘన విజయాలతో పాకిస్థాన్ ఆందోళన మరింత ఎక్కువై, సంఘర్షణ లేకుండా శాంతిపూర్వకంగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవాలన్న తహతహ కూడా పుట్టింది.

కాశ్మీర్ కమిషన్ సూచించిన యుద్ధ విరమణ ప్రతిపాదనను పాకిస్థాన్ ఆమోదించకుండా జమ్మూ కాశ్మీర్‌లలో ప్లెబిసైట్‌కు ఇండియా సమ్మతించడం కల్ల.

మరొక ప్రతిపాదన

లండన్, నవంబర్ 30—

యుద్ధంవల్ల అనేక కష్టనష్టాలకు లోనయిన కాశ్మీర్‌లోని ప్రాంతాలను ఇండియా, పాకిస్థాన్‌లు పంచుకొని, మిగతా ప్రాంతాలు ఏ డొమినియన్‌లో చేరదగునన్న సమస్యను ప్లెబిసైట్ ద్వారా మిత్రరాజ్యసమితి పరిష్కరించడానికి అవకాశమివ్వగల ఒక రాజీ ప్రతిపాదన ప్రస్తుతం ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య చర్చించబడుతున్నదని కరాచీ విలేఖరి పంపినవార్తను నేడు "న్యూస్ క్రానికల్" పత్రిక ప్రచురించింది.

ఇంతవరకు ఈ రాజీ ప్రతిపాదనపై ఎలాంటి ఒడంబడిక కుదరకపోయినప్పటికీ, రాయబారాలు మరికొంత నడిచే అవకాశం కలదని, ఇరువైపులా అనేకమంది మరణించకుండా రక్షించడానికి అవకాశం చేకూరగలదని రాజకీయవర్గాలవారు భావిస్తున్నట్టుగా ఈ వార్తలో వివరించబడింది.

కాశ్మీర్ నైసర్గికపరిస్థితినిబట్టి ఇండియాగాని, పాకిస్థాన్‌గాని దాన్ని పూర్తిగా జయించి, స్వాధీనపరుచుకొనడం అసంభవమని, అందుచేత యుద్ధం ద్వారా ఈ సమస్యను తేల్చివేయడం అసంభవమని ఇరువర్గాలవారు గుర్తించారనికూడా ఈ వార్తలో వున్నది.

ప్లెబిసైట్‌కు పాకిస్థాన్ విచిత్ర సూచన

యుద్ధకాండలు వ్యాపించిన ప్రాంతంలో క్రిందటిసారి సేకరించబడిన జనాభా లెఖ్ఖలను తీసుకొని, అందులో ప్రతి నాన్-ముస్లిం సంస్థానం ఇండియాలో చేరడానికి, ప్రతి ముస్లిం సంస్థానం పాకిస్థాన్‌లో చేరడానికి ఆమోదించినట్టుగా పరిగణించి, మిగతా ప్రాంతాలలో ప్లెబిసైట్ తీసుకోవడంవల్ల తేలిన సంఖ్యలతో ఈ సంఖ్యలను

[మిగతా 2 వ పేజీలో]

ఆస్ట్రేలియన్ జనాభా

రెండింతలు కావలసివున్నదని ఆర్. జీ. కేసీ హెచ్చరిక

సిడ్నీ, నవంబర్ 29—

"ఈ దేశాన్ని మనం నిక్కచ్చిగా అట్టే పెట్టుకోవాలంటే ముందుతరంవాటికి మన జనాభా రెండింతలు కావాలి" అని ఆస్ట్రేలియన్ లిబరల్ పార్టీ అధ్యక్షుడు ఆర్. జీ. కేసీ ప్రకటించారు.

ఆస్ట్రేలియన్-అమెరికన్ లిబరల్ సంఘసమావేశంలో ఉపన్యసిస్తూ ఇంకా యిలా అన్నారు:

"ఆస్ట్రేలియాను మన చేతిలో అట్టేపెట్టుకోగల నిమిత్తం బహుళ కార్యక్రమాన్ని అమలు జరపవలసివుంది. అందుకు అమెరికన్ ఆర్థిక సహాయం అవసరం.

"ఆస్ట్రేలియా జనాభా బహు స్వల్పం. అందుచేత కొద్దిమంది పెద్దదేశాన్ని అనుభవిస్తున్నారని ఆసియా రాజ్యాలకు కష్టంగావుంది.

"అందుచేత, ఒకతరంలో మన జనాభాను రెట్టింపుచెయ్యడం మన లక్ష్యంకావాలి. విదేశాలనుంచి మనదేశానికి సంవత్సరానికి 70,000 మందిని వలస రానివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది. సాలీనా 2,00,000 మంది వలసరావడానికి మనం అంగీకరించాలి.

మాజీ గ్రీక్ మంత్రి అస్వస్థత

గుండెపోటు మూలంగా

ఏథెన్సు, నవంబర్ 29—

మాజీ గ్రీక్‌మంత్రి జనరల్ జెర్వాస్ నేడు గుండెజబ్బుచే పడిపోయాడనీ, ఆయనస్థితి చాలా ప్రమాదకరంగా వుందనీ తెలుస్తున్నది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో జనరల్ జెర్వాస్ గ్రీకు గెరిల్లా దళాలకు నాయకత్వం వహించాడు.

ఆసుపత్రికి గొనిపోబడిన తర్వాత జనరల్ జెర్వాస్ కొంచెం తెరిపినపడ్డాడట.

గ్రీక్‌ప్రధాని సోఫోలిస్ పరిస్థితి కూడా కొంత నయంగానే వుందట.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 డిసెంబర్ 1, బుధవారం

గ్రీక్ గెరిల్లాలు

"నేను లోనికి వెళ్ళగానే కుర్చీలో కూర్చోవలసిందిగా సంజ్ఞచేసి, ఆయన తిరిగి ఆఫీసు కాగితాలను చూచుకోనారంభించాడు. ఆయన కనుబొమలు ముడివడి వున్నాయి. ఆయన నలిపి విసిరికొట్టిన నాటి ఉదయం పత్రికలు నేలపై దొర్లుతున్నాయి. కొన్ని నిమిషాలవరకు ఆయన చూపు నావైపు మళ్ళనే లేదు. చేతిలోని కాగితాలను చదువుకొంటూ, మధ్య మధ్య ఆయన అసంతృప్తినీ, ఆగ్రహాన్నీ వెల్లడిస్తున్నాడు. చివరికి ఆయన చూపు నాపై పడేసరికి, 'ఎవరిపై ఇంత కోపం?' అని కంటితోనే నేను ప్రశ్నించాను."

"'గ్రీస్' అని ఆయన జవాబు చెప్పాడు. 'బ్రిటిష్ సైన్యాలను చూస్తున్నావుగా! నాలుగేళ్ల నుంచి నాజీలతో హోరాహోరిగా పోరాడిన గెరిల్లాలను ఊచకోత కోస్తున్నారు' అంటూ ఆయన కోపంతో మండిపడ్డాడు."

ఇంతవరకు మేము ఉదాహరించిన దానిలో "ఆయన" ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్; "నేను" రూజ్‌వెల్ట్ కుమారుడు ఇలియెట్.

ఈ సన్నివేశం 1944 నాటిది. ఇది వైట్‌హౌస్‌లో జరిగింది.

"యాజ్ హీ సా ఇట్" అనే గ్రంథంలో ఇలియెట్ రూజ్‌వెల్ట్ ఈ సన్నివేశాన్ని గురించి కిందివిధంగా కూడా వ్రాశారు:—

"గ్రీసుతో బ్రిటిష్‌వారి ఘోర్యాన్ని గురించి నాటి పత్రికలలో అస్పష్టమైన—అసమగ్రమైన — వార్తలే కలవు. పూర్తి వార్తలు లోకానికి అత్యావశ్యకమైన కొన్ని వారాలకు గాని తెలియరాలేదు.

"'ఇంత ఘోరానికి ఒడిగట్టడానికి బ్రిటిష్‌వారికి సిగ్గు విడియాలు లేవుకాబోలు! పాత వ్యవస్థను కాపాడ్డానికి వారు ఎంతకైనా సాహసిస్తారు' అని నాన్న కళ్ళవెంట నిప్పులు కురిపించాడు.

"'గ్రీక్ రాజరికపు పక్షాన్ని కాను సమర్థించబోతున్నానని విన్‌స్టన్ (చర్చిల్) తెగవేసి చెబితే. ఆశ్చర్యపడను. అతని నైజమంతే. కాని, గ్రీక్ గెరిల్లాలను చిత్రవధ చేయడమా? ఆ పనికి బ్రిటిష్ సైనికులను వినియోగించడమా!'

"'బహుశా. ఆయన అమెరికా అరువు,కౌలు ఒడంబడిక కింద పంపిన యుద్ధ సామగ్రినే ఈ పనికి ఉపయోగిస్తున్నాడేమో!'

"ఆ సంగతి కనుక్కుంటాను. దీన్ని ఆపడానికి ఏమిచేసినా చాలదు."

"'అయితే, దీన్ని ప్రకటిస్తూ బహిరంగ ప్రకటన చేస్తారా?'

"'బ్రిటిష్‌వారిని బహిరంగంగా ఖండించడమా? అది ఇప్పుడు సాధ్యపడదు—'"

ఈ సన్నివేశం దృష్ట్యా గ్రీక్ గెరిల్లాల విషయమై మొన్నను మిత్రరాజ్యసమితి సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానాన్ని చూస్తే, ఆ తీర్మానం ఎంత అనుచితమైనదో స్పష్టపడదా?

గ్రీస్‌లో నేడున్న ప్రభుత్వం బ్రిటిష్‌వారి బేయొనెట్టుల నీడలో జరిగిన ఎన్నిక తతంగంద్వారా నెలకొల్పబడినట్టిది. అది ప్రజాప్రభుత్వమైతే, స్పెయిన్‌లో ఫ్రాంకో ప్రభుత్వం కూడా ప్రజాప్రభుత్వమే కాగలదు.

రష్యాకు మెడిటరేనియన్ తీరంలోకి ప్రవేశమివ్వరాదనే పట్టుదలకొద్దీ బ్రిటిష్‌వారు ఘోర హత్యాకాండ ద్వారా సంస్థాపింప జేసిన నేటి గ్రీక్ ప్రభుత్వాన్ని ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ (నేడు ఆయన సజీవుడై వుంటే) సమర్థించివుండేవాడా? కాని, ప్రెసిడెంట్ ట్రూమన్‌మాత్రం దాన్ని హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాడు.

బ్రిటన్‌తో పాటు, అమెరికాకూడా గ్రీక్ ప్రజాభిప్రాయాన్ని త్రోసిపుచ్చి, ప్రస్తుతపు గ్రీక్ ప్రభుత్వాన్ని చిరస్థాయి చేయగోరుతున్నందునే, యూగోస్లావియా, ఆల్బేనియా, బల్గేరియాలు గ్రీక్ గెరిల్లాలకు ఎట్టి సహాయం చేయరాదని మిత్రరాజ్యసమితి తీర్మానం చేయడం సంభవించింది.

ఒక్క గ్రీస్‌లోనే కాక, పెక్కుదేశాలలో కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించడమనే సాకుపై ప్రజాస్వామ్య శక్తుల విధ్వంసనానికి ఆంగ్లో-అమెరికన్ రాజ్యాలు నేడు విశ్వయత్నం చేస్తున్నాయి.

కమ్యూనిజం వ్యాప్తిని మనం హర్షించము. మాస్కో నాయకత్వం మనకు దుస్సహం. కాని, కమ్యూనిజం ప్రతిఘటన పేరుతో ప్రజాస్వామ్య శక్తుల విధ్వంసనను సహించ దగునా!

బెర్లిన్‌లో పోటీ పరిపాలన

రష్యనుల తీవ్రయత్నం

బెర్లిన్, నవంబర్ 30—

బెర్లిన్ సిటీ అసెంబ్లీలో కమ్యూనిస్టు డిప్యూటీ చెయిర్మన్ హెర్ ఒట్టోమర్ గెష్కే నేడు సిటీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

బెర్లిన్‌లో కమ్యూనిస్టుల ప్రత్యేక పరిపాలనను ఏర్పాటు చేయ్యడానికి ఇది నాంది అని అఖిల జర్మన్ వర్గాలవారు భావిస్తున్నారు.

నేటి అసెంబ్లీ సమావేశానికి ట్రేడ్ యూనియన్‌ల ప్రతినిధులు, ప్రజా సంస్థల ప్రతినిధులు ఆహ్వానింప బడ్డారు.

సోవియెట్ మండలంలో ఎన్నికలు జరగరాదని నిషేధించిన పాశ్చాత్య రాజ్యత్రయానికి సోవియెట్ మిలిటరీ గవర్నర్ మార్షల్ సొకొలోవస్కీ అసమ్మతి తెల్పారు.

యూరోపియన్ రాజ్యాల సమాఖ్య

ఇటలీ సభ్యత్వసమస్యపై బ్రిటన్ నిర్ణయం

లండన్, నవంబర్ 29—

మునుముందు రూపొందగల యూరోపియన్ రాజ్యాల సమాఖ్యలో (యూరోపియన్ కౌన్సిల్) చేరవలసిందని ఇటలీని కోరడానికి బ్రిటన్ నిశ్చయించుకొన్నదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు వివరించేశాడు.

ప్రస్తుతం పారిస్‌లో జరుగుతున్న పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ సమావేశం ముగిసినపిమ్మట స్థాపింప జెయ్యదల్చుకొన్న యూరోపియన్ రాజ్యాల సమాఖ్యలో ఇటలీకి కూడా సభ్యత్వం వుండాలని బ్రిటన్ సూచించగలదనికూడా అతడు వివరించాడు.

పశ్చిమయూరోపియన్ రాజ్యాల యూనియన్‌ను విస్తృతంగావించే వుద్దేశంతో అధికారరీత్యా వెలువడిన సూచనలలో ఇదే మొదటిది.

ఇటాలియన్ ప్రభుత్వంతో సంప్రతించిన పిదప ఈ చర్యను తీసుకోవడానికి బ్రిటన్ నిశ్చయించుకొన్నదని, అయితే ప్రస్తుతం పారిస్‌లో జరుగుతున్న పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ డాల్టన్ ఈ సూచనను ప్రతిపాదింపలేదనీ, రేపో మాపో ఇంకా చెప్పగలరనీ కూడా విదేశాంగ కార్యాలయ ప్రతినిధి తెలియజేశాడు.

బ్రస్సెల్సు ఒడంబడికను చేసుకొన్న యూరోపియన్ రాజ్యాల ప్రతినిధులు రేపు జరగనున్న తమ యూనియన్ సర్వసభ్య సమావేశం చర్చలలో పాల్గొనే నిమిత్తం "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ యూరప్" స్థాపనకు సంబంధించి బ్రిటన్, ఫ్రాన్సులు తయారుచేసిన ప్రణాళికలను నేడు పారిస్‌లో శ్రద్ధగా పరిశీలిస్తున్నారు.

యూరప్‌కు ఒక రాజ్యాంగ విధానాన్ని రూపొందించడం పూర్తిగావించడానికి జనవరి 25వ తేదీని కడపటితేదీగా పశ్చిమయూరోపియన్ రాజ్యాలు అయిదుకలిసి నిశ్చయించాయని నేటిరాత్రి పారిస్‌లో తెలుస్తున్నది.

యూరప్‌కు ఒక మంత్రి వర్గాన్ని నియమించే నిమిత్తం బ్రిటన్ తయారుచేసిన ప్రణాళికను, యూరప్‌కు ఒక పార్లమెంటును స్థాపించే నిమిత్తం ఫ్రాన్సు ప్రతిపాదించిన ప్రణాళికతో సమన్వయపరచడం జనవరి 25 నాటికి పూర్తి కాగలదని ఆశిస్తున్నారు.

చర్చిల్ ప్రారంభించిన యూరప్ సమైక్యోద్యమంవారు నెలకొల్పిన అంతర్జాతీయ సంఘం బ్రస్సెల్సులో వచ్చే ఫిబ్రవరి 25 వ తేదీని సమావేశమయేనాటికి ప్రభుత్వం తొందరపడకపోయినా యూరప్‌కు అంతటికి ఒక సమగ్రమైన రాజ్యాంగాన్ని రూపొందించి, ప్రకటించగలరని ఇక్కడ విశ్వసిస్తున్నారు.

తెలంగాణా: కమ్యూనిస్టుల ఘోర దురంతాలు

కాంగ్రెస్ వాదులపై తుపాకి కాల్పులు, యూనియన్ గ్రామాధికారుల అపహరణ

(మన విలేఖరి)

విజయవాడ, నవంబరు 30—

నవంబరు 28 వ తేదీ రాత్రి 50 మంది నిజాం కమ్యూనిస్టులు ఆయుధాలతో యూనియన్‌ప్రాంతంలోని జగ్గయ్యపేట తాలూకాలోని ఇందుగుపల్లి గ్రామంమీద దాడిచేసి ఇద్దరిని ఎత్తుకొని పోయారని ఇప్పుడే వార్తవచ్చింది.

నిజాం సంస్థాన సరిహద్దుకు అయిదుమైళ్ళ దూరంలో ఈ గ్రామం వున్నది. కమ్యూనిస్టులు, ఆ గ్రామ కరణం, జె. వెంకట్రాయుడు, ఎస్. అంబయ్య అనేవారిని ఎత్తుకొని పోయారని తెలుస్తున్నది. ఇదివరకువలెనే కమ్యూనిస్టులు వీరి మీద కూడా తుపాకులు కాల్చినట్టు వార్తలు వస్తున్నవి.

కమ్యూనిస్టులను అడ్డగించిన ఆ గ్రామ కరణం తమ్ముడు జె. రంగారావు, నరసయ్య అనేవారు తప్పించుకొని పోయేట్టుకొట్టారట.

ఈ సమాచారం తెలియగానే జిల్లా సూపరెంటెండెంట్ వెంటనే తగిన బందోబస్తుతో ఇందుగుపల్లి వెళ్ళారు.

జనగామ తాలూకాలో కమ్యూనిస్టుల కాల్పులు

ఒకరికి గాయాలు

సికిందరాబాద్, నవంబర్ 29—

నల్లగొండ జిల్లాలో పర్యటన చేస్తున్న కాంగ్రెసు వాదులపై జనగామతాలూకాలో కమ్యూనిస్టులు తుపాకులు కాల్చినట్టు తెలుస్తున్నది. ఈ సందర్భంలో శ్రీ చిన్నమల్లారెడ్డి అనే కాంగ్రెసు వాదికి గాయాలు తగిలినవి.

ఆయనను సికిందరాబాద్ తీసుకొని వచ్చి ఆసుపత్రిలో చేర్చారు.

నల్లగొండజిల్లాలో కమ్యూనిస్టుల చర్యలను వివరిస్తూ గ్రామసీమలలో కమ్యూనిస్టుల ఉపద్రవాన్ని తొలగించడానికి మిలిటరీప్రభుత్వం శక్తికొలదీ కృషిచేస్తున్నదనీ, రోజురోజుకూ తమ చర్యలను మార్చుకుంటూ గ్రామీణులను కమ్యూనిస్టులు భయపెడుతున్నారని ఆయన అన్నాడు.

శకుంతలాదేవి, స్వరాజ్యదేవి అనే ఇద్దరు కమ్యూనిస్టు నాయకురాండ్రు గుర్రాల మీద గ్రామాలలో తిరుగుతూవున్నారనీ, రజాకార్లు పారవేసిన అధునాతన ఆయుధాలనువారు ఉపయోగిస్తున్నారని తెలుస్తున్నది. (యు. పి. ఐ)

సికిందరాబాద్‌లో సంఘర్షణ

ఇద్దరికి గాయాలు

హైదరాబాద్, నవంబర్ 29—

సికిందరాబాద్‌లో కల్లోలానికి పేరెన్నిక గన్న నల్లకుంట ప్రాంతంలో దెబ్బలాటకు తలపడిన ఇరువర్గాలవారిని చెదరగొట్టడానికిగాను నేటిరాత్రి పోలీసులు పైకి కాలులు ప్రేల్చవలసివచ్చింది. ఈ సందర్భంలో ఇద్దరికి గాయాలు తగిలినవి. వెనువెంటనే 9 గంటలసేపు కర్ఫ్యూ విధించబడింది.

త్రాగినవారు తందనాలాడ్డంతో ప్రారంభమైన సంఘటన అతి తీవ్రరూపం ధరించింది. తుదకు పోలీసులుకూడా దాడిచేయడందాకా వచ్చిందని, అంతటితో దుండగీండ్రను చెదరగొట్టడానికై పైకి పోలీసు తుపాకులు ప్రేల్చకతప్పిందికాదని ఈ సంఘటనను వివరిస్తూ ఒక నిజాం పోలీసు అధికారి అన్నాడు.

అయితే, వెంటనే ఇక్కడ శాంతి ఏర్పడింది. పత్రికా విలేఖరులు ఈ సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి చూశారు. ప్రస్తుతం అంతా శాంతంగా ఉన్నది కాని, డిసెంబర్ 2 వ తేదీ వరకు ముందు జాగ్రత్త కోసం కర్ఫ్యూ విధించబడింది.

భద్రతా సంఘంలో హైదరాబాద్ సమస్య

అధ్యక్షునకు శ్రీమతి విజయలక్ష్మి లేఖ

పారిస్, నవంబర్ 29—

హైదరాబాద్ సమస్యకు సంబంధించి ఇండియా ప్రతినిధివర్గనాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ భద్రతాసంఘాధ్యక్షునకు 1948 నవంబర్ 24 వ తేదీని వ్రాసిన లేఖ పాఠం ఇది:—

నవంబర్ 25 వ తేదీ గురువారంనాటి భద్రతాసంఘం ఎజెండాలోని రెండవ అంశానికి సంబంధించి మీకు పూర్వం పనిచేసిన అధ్యక్షునకు సర్ ఎ. రామస్వామి మొదలియార్ 1948 అక్టోబర్ 6 వ తేదీని వ్రాసిన లేఖను ఒకసారి గమనించవలసిందని కోరుతున్నాను. వెంటనే పరిశీలించడానికి వీలుగా ఆ లేఖనకలును ఇందుతో జతపరిచి పంపుతున్నాను.

"ఆ ప్రతినిధివర్గం ఇప్పుడు ఉపసంహరించుకోబడింది. నిజానికి ఈ రెండవఅంశం విషయమై వాదించే నిమిత్తం మా ప్రభుత్వంవద్ద నుంచి అధికారం పొందిన ప్రతినిధులెవ్వరూ ఇప్పుడు పారిస్‌లో లేరు.

విజయలక్ష్మి పండిట్ (సంతకం)"

సర్ ఎ. రామస్వామి మొదలియార్ 1948 అక్టోబర్ 6 వ తేదీని భద్రతా సంఘాధ్యక్షునకు వ్రాసిన లేఖ ఇలా వున్నది:

"హైదరాబాద్‌కు ఫిర్యాదు చేయడానికి అర్హత కలదా, లేదా అనే విషయం చర్చించే నిమిత్తం మాత్రమే సెప్టెంబర్ 16 వ తేదీని భద్రతాసంఘం హైదరాబాద్ ఫిర్యాదును తాత్కాలికంగా తన ఎజెండాలో చేర్చింది. ఆ పిమ్మట హైదరాబాద్ తన ఫిర్యాదును ఉపసంహరించుకొన్నది. సెప్టెంబర్ 27 వ తేదీని జరిగిన భద్రతాసంఘ సమావేశంలో నిజాం తన ఫిర్యాదును స్వయంగా, బుద్ధి పూర్వకంగానే ఉపసంహరించుకొన్నాడని ఇండియా నిరూపించింది. అందుచేత, ప్రస్తుతం పరిస్థితి ఇది: హైదరాబాద్‌కు అసలు ఫిర్యాదుచేసే అధికారం లేదు. పైగా, అది ఇప్పుడు తన ఫిర్యాదును పూర్తిగా ఉపసంహరించుకున్నది కూడా అంటూ హైదరాబాద్ విషయంలో వివాదంగాని, అంతర్జాతీయ శాంతి సుస్థిరతకు భంగం కలిగించగల పరిస్థితి గాని లేనేలేదు. ఇండియా అక్రమంగా దానిపై దండయాత్ర జరపనూ లేదు. అయితే, ఈ సమస్య ఏదో సాకుతో భద్రతాసంఘంలో చర్చకువచ్చినప్పుడల్లా అనేకమంది ఆ అవకాశాన్ని వాస్తవ పరిస్థితులకు విరుద్ధమైన అసత్యాలను ప్రచారం చేస్తూ, ఇండియాను న్యాయసభ వరకు దావికి వినియోగించుకుంటున్నారు. ఇట్టి పరిస్థితిని ఇండియా మిక్కిలి గర్హిస్తున్నది. కనుక, ఈ పరిస్థితులతో హైదరాబాద్‌సమస్యను గురించి వాదించేనిమిత్తం పారిస్‌లో తన ప్రతినిధివర్గాన్ని ఒకదానిని నిలుపవలసిన అగత్యం ఇండియా ప్రభుత్వానికి లేదంటే భద్రతాసంఘం గ్రహించవలసివున్నది. అందుచేత, సెప్టెంబర్ 16 వ తేదీని తాత్కాలికంగా జారీచేసిన ఉత్తరువును ఉపసంహరించుకొని ఆ సంగతి మాకు తెలియజెయ్యవలసిందని భద్రతాసంఘాన్ని కోరుతున్నాము.

రామస్వామిమొదలియార్ (సంతకం)

(యు. పి. ఐ.)

ప్రజాశాంతి రక్షణకు కొత్త చట్టం

సంస్థానంలో శాంతి రక్షణకుగాను మిలిటరీ ప్రభుత్వం నేడొక కొత్త శాసనాన్ని ప్రకటించింది

సంస్థానంలోని వివిధ వర్గాల మధ్య మతవిద్వేషాన్ని రెచ్చగొట్టడం నేరంగా పరిగణించి, అందుకు బాధ్యులైనవారికి శిక్షగాని, జరిమానాగాని, లేదా రెండింటినిగాని విధించడానికి ఈ శాసనంలో అవకాశం చేకూర్చబడింది. ఈ శాసనం ప్రకారం జారీచేయబడిన ఏ ఉత్తరువుపైన సంస్థానంలోని ఏ కోర్టులోను ఫిర్యాదుచేయడానికి వీలుండదు.

కాంగ్రెసు సభ్యుల బహిష్కరణ నిరసన

స్టేట్ కాంగ్రెసులోని ప్రతిపక్ష వర్గనాయకుడు శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారితో నేడు "ఆంధ్రప్రభ" విలేఖరి ఇంటర్వ్యూ చేయగా, స్టేట్ కాంగ్రెస్ సంఘంనుంచి 60 మంది సభ్యులను బహిష్కరించడం కేవలం దురుసుతనమని, కాంగ్రెసు నియమావళికి విరుద్ధమని అన్నాడు.

కాంగ్రెసులో ఎలాంటి పదవులకు ఎన్నిక కారాదని శ్రీ రామకృష్ణరావుగారిపై బహిష్కరణాజ్ఞ జారీ చేయబడింది.

బహిష్కరించబడిన సభ్యులకుకూడా సర్వసభ్య సమావేశంలో పాల్గొనడానికి హక్కు కలదని, వారుకూడా ఈ సభలో పాల్గొనటిదే ఇది సక్రమమైన సభ కాబోదని ఆయన అన్నాడు.

బహిష్కరించబడినసభ్యుల సంగతి విచారించేందుకు నియమించబడిన సంఘంలో వున్న సభ్యులందరు కార్యవర్గ సభ్యులేకావడంవల్ల దాన్ని విచారణసంఘమనడానికి వీలులేదనికూడా శ్రీ రామకృష్ణరావు అన్నాడు.

9 లక్షల మంది శరణార్థుల ఆగమనం

పోలీసు చర్యకుపూర్వం సంస్థానంనుంచి ఇతర ప్రాంతాలకు వలసవెళ్లి తలదాచుకొన్న 10 లక్షల మంది సంస్థానవాసులలోను అప్పుడే 9 లక్షల మంది తిరిగి సంస్థానానికి వచ్చినట్టు మిలిటరీ ప్రభుత్వం అర్థరక్షణశాఖవారి అంచనాల ప్రకారం తేలింది.

ఈ శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కల్పించేందుకు కేటాయించబడిన మొత్తంలో అప్పుడే దాదాపు రెండున్నర లక్షలు సంస్థానంలోని 16 మంది సివిల్ పరిపాలనాధికారులకు పంచిపెట్టబడింది.

ఇతర ప్రాంతాలనుంచి శరణార్థులమని చెబుతుంటూ హైదరాబాద్ సంస్థానానికి వచ్చి, రజాకార్ సంస్థలో చేరిన ముస్లిములలో దాదాపు 3 లక్షలమంది స్వగ్రామాలకు పంపబడినట్టు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

కర్ఫ్యూ గడువు పొడిగింపు

బేగం బజారులోను, దాని పరిసర ప్రాంతాలలోను ఉద్రిక్త పరిస్థితి ఇప్పటికీ వుండడంచేత మరొక మూడురోజులవరకు కర్ఫ్యూ గడువును పెంచుతూ, అయిదుగురిని మించిన సమావేశం పైన, లాఠీల ధారణపైన నిషేధాజ్ఞలను పొడిగిస్తూ నేడు చీఫ్ సిటీ మేజిస్ట్రేట్ ప్రకటన చేశారు.

పారిశ్రామిక, ఆర్థిక సహాయ సంస్థ

మద్రాసు నిర్ణయానికి ఢిల్లీ ఆమోదం

మద్రాసు, నవంబర్ 29—

చెన్నరాష్ట్రంలో పారిశ్రామిక, ఆర్థిక సహాయ సంస్థను ఏర్పాటు చేయడానికి తయారుచేయబడిన ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలుస్తున్నది.

ఈ సంస్థ నిర్మాణానికి వీలుగా ప్రస్తుతం అమలులోవున్న పరిశ్రమలకు ప్రభుత్వ సహాయ చట్టానికి ప్రతిపాదించ వలసిన సవరణకు తగిన బిల్లును మద్రాసు ప్రభుత్వం తయారుచేసింది.

జనవరి (1949) మూడవవారంలో బహుశా సమావేశం కానున్న అసెంబ్లీ సమావేశంలో ఈ బిల్లు ప్రతిపాదిస్తారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ సంస్థలోని వాటాలలో నూటికి 51 షేర్లు ప్రభుత్వం తీసుకుంటుంది. మిగిలిన 49 షేర్లు ప్రజలకు ఇస్తారు.

1 వ పేజి తరువాయి

కాశ్మీర్ సమస్య

కలిపి, మొత్తంమీద సంస్థానమంతటా ఏ డొమినియన్‌లో చేరడానికి అధిక సంఖ్యాకులు సుముఖంగా వున్నారో నిష్కర్షించవచ్చునని పాకిస్థాన్ ఒక సూచన చేసిందట. అయితే, ఈ సూచనను ఇండియా నిరాకరించగా, ప్రస్తుతానికి ఈ సమస్య యథాతథంగా వదలివేయబడినట్లు కూడా తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం ఖండన

న్యూఢిల్లీ, నవంబర్ 29—

కాశ్మీర్ సమస్యను చర్చించడానికి ఇండియన్ పాకిస్థాన్ డొమినియన్ ప్రతినిధుల సమావేశం జరుగగలదని తన కరాచీవిలేఖరిని పంపగా నేటి ఉదయం "స్టేట్స్‌మన్" పత్రిక ప్రచురించిన వార్త పూర్తిగా నిరాధారమైనదని ఖండిస్తూ ఇండియా ప్రభుత్వ విదేశాంగశాఖ ఒక ప్రకటన చేసింది.

కాశ్మీర్ సమస్యాపరిష్కార మార్గాన్ని సాధించే నిమిత్తమై ఇండియా ప్రభుత్వ అగ్రనాయకులు, పాకిస్థాన్ ప్రభుత్వ అగ్రనాయకులు ఇటీవల సమాలోచనలు జరిపినారనీ, కాశ్మీర్ విభజనను ప్రతిపాదించడంద్వారా ఈ సమాలోచనలను ఇండియాయే ప్రారంభించిందని స్టేట్స్‌మన్ విలేఖరి వ్రాశాడు.

కాశ్మీర్ విభజనకు పాకిస్థాన్ ప్రభుత్వం ఆమోదించడంలేదనికూడా ఈ విలేఖరి వ్రాశాడు.

ఇటీవల కాశ్మీర్ సమస్యపై డొమినియన్ ద్వయప్రతినిధుల సమావేశం జరుగనేలేదనీ, పైనా అలాంటిది త్వరలో జరగడానికి ఎట్టి నిర్ణయంకూడా జరగలేదని ఇండియా ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నాడు.

పాకిస్థాన్ ప్రధాని ఖండన

ఢాకా, నవంబర్ 29—

ఇండియా, పాకిస్థాన్ అగ్రనాయకుల సమావేశంలో ఇండియా ఎన్నడూ కాశ్మీర్ విభజనను పాకిస్థాన్ ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరగలేదని వివరిస్తూ పాకిస్థాన్ ప్రధాని లియాకత్ ఆలీఖాన్ "స్టేట్స్‌మన్" వార్తను ఖండించాడు.

కాశ్మీర్ సమస్యపై డొమినియన్ ద్వయ అగ్రనాయకుల సమాలోచనలు జరిగినవా అని ప్రశ్నించగా అట్టి సమాలోచనలు తాను ఎరిగివున్నంతవరకు జరగనేలేదనికూడా లియాకత్ ఆలీఖాన్ అన్నాడు.

పాకిస్థాన్ ప్రధాని రేపు ఇక్కడినుంచి బయలుదేరి కరాచీకి వెడుతున్నాడు.

కాశ్మీర్ రంగంలో ఇండియా సేనల విజయం

న్యూఢిల్లీ, నవంబర్ 29—

సింధునదికి లదక్ లోయలో వున్న ఉపనది సాయక్ ఒడ్డునవున్న లేహ్‌కు 55మైళ్ళదూరంలో వాయవ్యంగావున్న రెండు గుట్టలనుంచి నవంబర్ 27 వ తేదీన శత్రువులను ఇండియన్ సేనలు పారద్రోలినట్టుగా ఇండియా ప్రభుత్వ దేశరక్షణశాఖ నేడొక ప్రకటన చేసింది.

కటితర ప్రాంతాలలో కొన్నిచోట్ల కతిప్ని దళాల చర్యలు సాగినవి.

నవంబర్ 24,25 తేదీలలో పూంచ్ ప్రాంతంలో మన సైనికస్థావరాలపై శత్రువులు 85 సార్లు పెద్ద ఫిరంగులను ప్రయోగించారు.

నవంబర్ 28వ తేదీ రాత్రి పొషీరాకు దక్షిణంగా వున్న సాదాబాద్‌కు శత్రువులకు చాలా అపనష్ట దళాలు చేయుతున్నట్టు మన సేనలు కనిపెట్టినవి.

పారిస్‌లో కమిషన్ రాయబారాలు

ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధులతో చర్చలు

పారిస్, నవంబర్ 29—

కాశ్మీర్ పరిస్థితిని గురించి, తమతమ ప్రభుత్వాల అభిప్రాయాలను నేడు ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధులు, కాశ్మీర్ కమిషన్‌కు నివేదించారు.

అయిదుగురు సభ్యులుగల కాశ్మీర్ కమిషన్‌తో ఉదయం ఇండియా ప్రతినిధి సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ సంభాషించాడు. సాయంత్రం పాకిస్థాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ కమిషన్‌తో సంభాషించాడు.

కొన్ని ప్రాథమిక సమస్యలపై ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలవైఖరి మారనేలేదని తెలుస్తున్నది అయితే నేడు ఇష్టాగోష్ఠిగానే ఈ సమాలోచనలు జరిగినవని మిత్రరాజ్యసమితి వర్గాలవారు అంటున్నారు.

కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికిగాను ఒకరాజీ ప్రతిపాదనను సూచించడానికి ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలతో రాయబారాలను సాగించవలసిందిగా కమిషన్‌నుకోరుతూ గతవారంభద్రతా సంఘం ఒకతీర్మానం చేయడంచేత కమిషన్‌కు మరింత ఉత్సాహం చేకూరింది.

పాకిస్థాన్‌లో సైనికుల సమీకరణ

డిసెంబర్ 1 వ తేదీ నుంచి సింధు రాష్ట్రంలో ప్రారంభం

కరాచీ, నవంబర్ 30—

సింధు రాష్ట్రంలో పాకిస్థాన్ సైన్యంలోకి సైనికులను పెద్ద ఎత్తున రిక్రూట్ చేయడానికి డిసెంబర్ 1 వ తేదీ నుంచి యత్నాలు ప్రారంభమౌతాయని అధికారరీత్యా ప్రకటించబడినది.

ఈ సందర్భంలో అధికారులు రాష్ట్రం అంతటా పర్యటన సాగించి, 17, 25 సంవత్సరాల మధ్య వయస్సుగల ముస్లిములను సైన్యంలో చేర్చుకుంటారు. సింధులో స్థిరనివాసా లేర్పరచుకున్న శరణార్థులనుకూడా పాకిస్థాన్ సైన్యంలోకి చేర్చుకుంటారు.

ఇద్దరు మాజీ జపాను నాయకుల అప్పీలు

ప్రాణాలు కాపాడవలసిందని మిత్రరాజ్యసమితి సుప్రీం కోర్టుకు

వాషింగ్టన్, నవంబర్ 29—

యుద్ధనేరాలకు ఉరిశిక్షవిధించబడ్డ ఇద్దరు జాపనీస్ యుద్ధకాలపు నాయకులు తమ ప్రాణాల్ని రక్షించవలసిందని మిత్రరాజ్యసమితి సుప్రీం కోర్టుకు విజ్ఞాపన చేశారు.

ఈ విజ్ఞాపనలు చేసినవారు, జనరల్ డోహిహారా కోకి హిరోటా. డోహిహారా "మంచూరియా లారెన్స్" అని ప్రసిద్ధి కోకిహిరోటా, మాజీ జాపనీస్ ప్రధాని.

జనరల్ టోజో తరపునగాని, మరణశిక్ష విధించబడ్డ మిగిలిన నలుగురు తరపునగాని ఈ విధంగా అప్పీళ్ళు చెయ్యబడలేదు.

జాపనీస్ యుద్ధనేరస్థులను విచారణ జరపడానికి అంతర్జాతీయ సైనిక న్యాయస్థానం వారికి అధికారం లేదని ఈ యిద్దరి మాజీ జాపనీస్ నాయకుల తరపున పంపిన అప్పీళ్ళలో వారి అమెరికన్ ప్లీడర్లు పేర్కొన్నారు.

ఉరి శిక్షలను నిల్పవలసిందనీ, సుప్రీంకోర్టువారు విచారణ జరపవలసిందనీ, అటు పిమ్మట వీరిని విడుదల చెయ్యవలసిందనీ వీటిలో ఉదహరించబడింది.

మిత్రరాజ్యసమితి సుప్రీంకోర్టు జడ్జీల సమావేశం డిసెంబర్ 6 వ తేదీన జరగగలదు. ఈ అప్పీలునుబట్టి ఊరోగా సమావేశం కాగలరేమో నేను ఎట్టిసూచన తెలియలేదు.

టోజోకు తెలియపరచారు

అంతర్జాతీయ సైనిక న్యాయస్థానంవారు జాపనీస్ యుద్ధ నేరస్థులలో ఏడుగురికి విధించిన ఉరిశిక్షను జనరల్ మెకార్థర్ ధ్రువపరచాడన్న విషయం నేరసులకు తెల్పబడిందని నేడుఅధికారరీత్యా ప్రకటించబడింది.

ఉరిశిక్ష విధించబడ్డవారు మంచి ఆరోగ్యంతో వున్నారని మిత్రరాజ్య సమాచార శాఖవారన్నారు.

మాజీ జాపనీస్ ప్రధానమంత్రి కోకిహిరోటా కుటుంబ యిద్దరూ నేడు జైలులో చూచివచ్చారు.

ఉరితీతకు 24 గంటలముందు పంపవలసిన నోటీసు తమ తండ్రికి అందచెయ్యబడలేదని వీరు ఆ తరువాత అన్నారు.

ప్రజలలో ఉద్రిక్త పరిస్థితి

ఇది యిలా వుండగా కొలదిగంటలలో మాజీ జాపనీస్ నాయకులను ఉరితీస్తారనితెలిసి ప్రజలలో ఉద్రేకం తీవ్రతరమైంది. సుగామో జైలు రోడ్డులో సైనికుల కావలా ఎక్కువచెయ్యబడింది.

ఉరితీయబడగలవారు తుదిప్రార్థనలు చేసుకొనడం సందర్భంగా జైలులోకి వెళ్ళిన బౌద్ధమత గురువు హనయామా మామూలు పైకం ప్రకారం బయటకు రాకపోవడంబట్టి, ఈ రాత్రి ఉరితీత జరగగలదని విలేఖరులు ఊహిస్తున్నారు.

చెన్నరాష్ట్రంలో చెరుకు ధరలు

యు. పి., బీహారు పద్ధతిలో

మద్రాసు, నవంబర్ 29—

చెరుకు ధరల నిర్ణయాన్ని గురించి మద్రాసు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. నవంబర్ 16 వ తేదీ నుంచి పంచదార మిల్లు యజమానుల ప్రతినిధులు, చెరుకు ఉత్పత్తిదారుల ప్రతినిధులు తమతమ సూచనలను ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు.

ఇండియా మొత్తంమీద అధికంగా పంచదార ఉత్పత్తి చేసేని యు. పి., బీహారురాష్ట్రాలు మాత్రమే కనక చెరుకుధర నిర్ణయించడంలో ఆ ప్రభుత్వాల నిర్ణయం అత్యంత ముఖ్యమైన విషయంగా కూడా పరిగణించబడుతున్నది. చెన్నరాష్ట్రంలో ఉత్పత్తి చేయబడుతున్న పంచదార జాస్తి ప్రజలకు సరిపోదు.

యు. పి. బీహారు ప్రభుత్వాలు చెరుకుధర మణుగు రు. 1-10-0 లు అనగా టన్ను సుమారు రు. 44/ నిర్ణయించినవి. అంటే ఈ ఏడాది చెన్నరాష్ట్రంలో చెల్లించబడిన ధరకన్నా పది రూపాయలు తక్కువగా నిర్ణయంజరిగిందన్న మాట కనక, అదే మేరకు మద్రాసు ప్రభుత్వం కూడా చెరుకుధర నిర్ణయిస్తుందనీ, తక్కువ ధరలకు ప్రజలకు పంచదార సప్లయి చేయాలనే ఆశయంతో ఈ తీర్మానం జరగవచ్చునని అనుకుంటున్నారు.

బియ్యంలో రాళ్లు

వ్యాపారులపై తీవ్రమైన చర్య తీసుకోడానికి ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, నవంబర్ 30—

ప్రజలకు సరఫరాచేస్తున్న బియ్యంలో దుమ్ము, చిన్నచిన్న రాళ్లు మొదలగునవికలిపి అమ్ముతున్న వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్లకు ఉత్తరువులు జారీ చేయబడినవని. "దోషులను" పట్టుకొని ప్రభుత్వానికి వెంటనే రిపోర్టు పంపించవలసిందని కోరడంజరిగిందని కూడా తెలుస్తున్నది.

రాష్ట్రం మొత్తంమీద ప్రప్రథమంగా దీనికిసంబంధించిన ఒక్క కేసు మాత్రమే ఇప్పటికి మద్రాసు ప్రభుత్వానికి పంపించబడిందట. కృష్ణా జిల్లాలోని ఒక మిల్లుయజమాని అనేకబియ్యపు బస్తాలలో కొన్నిరాళ్లు కలిపాడట. ఈ విషయాన్ని గురించి పోలీసు దర్యాప్తు జరుగుతున్నదని, ఆ మిల్లు యజమానికి లైసెన్సు రద్దుచేస్తూ ముందుగానే ప్రభుత్వం ఉత్తరువు పంపించిందని తెలుస్తున్నది.

పుదుచ్చేరి, నవంబర్ 29

మద్రాసునుంచి ప్రకటించబడుతున్న తమిళ వారపత్రిక "కల్కి"ని ఫ్రెంచి-ఇండియా ప్రభుత్వం నిషేధించింది. నిషేధ కారణం మాత్రం తెలుపబడలేదు.

భద్రతా సంఘంలో వీటో అధికారం

ఉపరాజకీయ సంఘంలో కొత్త ప్రతిపాదన

పారిస్, నవంబర్ 29—

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, చైనాలు సహా 35 విషయాలను పేర్కొని వాటి విషయంలో భద్రతా సంఘంలో వీటోను ప్రయోగించరాదని సూచించాయి. ఈ విషయాలు చాలావరకు కార్యానుసరణ విధానానికి సంబంధించినవి.

"భద్రతా సంఘంలో సభ్యత్వంగల 11 రాజ్యాలలోను ఏడు రాజ్యాలు ఒకానొక నిశ్చయానికి అనుకూలంగా వోటు చేసిన సందర్భంలో భద్రతా సంఘం చేసిన ఏట్టి నిశ్చయాలపై తమ వీటో అధికారాన్ని ప్రయోగించకుండా వుండడానికి వ్యవహారంలో అగ్రరాజ్య పంచకం పరస్పరం సంప్రతించుకొని ఒక ఒడంబడిక కు రావాల"ని సూచిస్తూ బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, చైనాలు జనరల్ అసెంబ్లీ ఉపరాజకీయ సంఘంలో ఒక తీర్మానాన్ని కూడా ప్రతిపాదించాయి.

అత్యంత ముఖ్యమైన సమస్య చర్చకు వచ్చినప్పుడు మాత్రమే, అప్పుడైనా మొత్తం మిత్రరాజ్యసమితి శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని, తమ చర్యకు తగు కారణాలను వివరిస్తూ క్రమే అగ్రరాజ్య పంచకంలో ఏ ఒక రాజ్యమైనా వీటో అధికారాన్ని ప్రయోగించటానికికూడా ఈ తీర్మానం శిఫార్సుచేస్తున్నది.

అవకాశం వున్నప్పుడల్లా, ముఖ్యంగా సమర్థమైన చర్యను తీసుకోగలగడానికి భద్రతా సంఘంలో ఏకగ్రీవామోదం అవసరమైన సందర్భంలో తీసుకోవలసిన నిశ్చయాలను గురించి అగ్రరాజ్యపంచకం పరస్పరం సంప్రతించుకోవాలని కూడా ఈ తీర్మానం సూచిస్తున్నది.

ఈ సందర్భంలో అమెరికా ప్రతినిధి మిస్టర్ హెస్ "వీటోను అయినప్పుడు, కానప్పుడు ప్రయోగించడానికి వీలులేకుండా నిరోధించే వుద్దేశంతోనే పై నాలుగు రాజ్యాలు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టాయని స్పష్టం చేశారు.

చైనా ప్రతినిధి మిస్టర్ చాంగ్ పై నాలుగు రాజ్యాల తీర్మానాన్ని సమర్థిస్తూ ఈ సమస్య విషయంలో సమాధాన పై ధరిని ప్రదర్శించడం మిక్కిలి అవసరమని, వీటో అధికారాన్ని "లగిస్తూ మిత్రరాజ్య ప్రణాళికను సంస్కరించడానికి యత్నించినట్లయితే "తీవ్ర వాదోపవాదాలు, రస్పర భయ సందేహాలు ప్రబలగలవ"ని విశదం చేశారు.

బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కడోగన్ అగ్రరాజ్యాలు తమ ప్రవర్తనను మార్చుకోవాలని విజ్ఞప్తిచేస్తూ, భద్రతాసంఘంలో మెజారిటీ సభ్యుల ఆమోదాన్ని సంపాదించుకొన్న రాజ్యాలు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వాన్ని పొందకుండా చేసే ఉద్దేశంతో బ్రిటన్ తన వీటో అధికారాన్ని ఎన్నడూ ప్రయోగించబోదని ఉద్ఘాటించారు.

తీర్మానం ముసాయిదాను సమగ్రంగా పరిశీలించడానికి రష్యా, సిరియాలు వ్యక్తపరిచి కోరిన మీదట ఉపరాజకీయ సంఘసమావేశాన్ని వచ్చే వారానికి వాయిదా వేశారు.

బర్మాలో భూస్వామ్య సంహరణ

భారతీయులకు కలిగిన కష్టనష్టాల విషయమై పండిట్ నెహ్రూ, డాక్టర్ పట్టాభి, శ్రీ గోపాలరెడ్డి గార్లతో బర్మా మంత్రి చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 29—

ఇదివరలో ఢిల్లీలో బర్మీస్ రాయబారిగా పనిచేసి, ప్రస్తుత బర్మా విద్యాశాఖ మంత్రిగానున్న యు విన్ నిన్న ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొని బర్మాలో భూములను జాతీయంచేసే వుద్దేశంతో తయారుచేసిన చట్టాన్ని గురించి ఆయనకు తేటతెల్లం చేశాడని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ సలహాపై, కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు, మద్రాసు మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కూడా బర్మా విద్యాశాఖమంత్రిని కలుసుకొని సంభాషించారు. ఇండియా విదేశ వ్యవహారశాఖ కార్యాలయోద్యోగులుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలో ఒక ఇండియా ప్రతినిధి వర్గాన్ని బర్మాకు పంపించాలనే ఉద్దేశానికి యు విన్ మిక్కిలి హర్షించాడని తెలుస్తున్నది. ఆయన అట్టి ప్రతినిధివర్గాన్ని బర్మాకు రావలసిందని తన ప్రభుత్వం తరఫున ఆహ్వానించాడు కూడా. ఇండియా ప్రతినిధి వర్గం రంగూన్‌కు వచ్చే జనవరిలో వచ్చినట్లయితే బాగుంటుందని ఆయన సూచించాడట.

నిన్న జరిగిన సమావేశంలో ఇష్టాగోష్ఠిగా ప్రాథమిక సంప్రతింపులు మాత్రమే జరిగాయని, ఈ సమస్యపై ఒకరి అభిప్రాయం లొకరు వినడం చేసుకున్నారని తెలుస్తున్నది.

పూర్వార్థగోళానికి అమెరికా ఆర్థిక సహాయం: సోవియెట్ రష్యా ప్రాతికూల్యం

ఆసియా, దూరప్రాచ్యరాజ్యాల ఆర్థికసంఘసభలో రష్యా ధోరణి

జార్జిటౌన్, నవంబర్ 30—

"ఆసియా, దూరప్రాచ్యరాజ్యాల ఆర్థిక సంఘంలో వియత్నామ్, ఇండోనీసియన్ రిపబ్లిక్‌లకు సంపూర్ణ సభ్యత్వం యివ్వాలని కోరగలము" అని ఇక్కడినుంచి లాస్‌స్టోన్‌కు వెడుతున్న రష్యన్ ప్రతినిధివర్గంవారు అన్నారు. ఆసియాకు, దూరప్రాచ్యరాజ్యాలకు అమెరికా ఆర్థిక సహాయం చెయ్యడాన్ని ఖండవదమని రష్యన్ ప్రతినిధివర్గ నాయకుడు, ఇండియాలో రష్యన్ రాయబారి నోవికోవ్ అన్నాడు.

ఆసియా ఆర్థిక సంఘ సమావేశం ప్రారంభం

లాస్‌స్టోన్, నవంబర్ 29—

ఆసియా, దూరప్రాచ్య రాజ్యాల ఆర్థికసంఘం నాలుగవ సమావేశం నేడు, బంగారం వర్ణాలుగల మిత్రరాజ్య సమితి పతాక ప్రతిష్ఠాపనోత్సవంతో ప్రారంభమైంది.

ఆస్ట్రేలియా గవర్నర్-జనరల్ విలియమ్ జె. మెకెల్ సమావేశ ప్రారంభోత్సవాన్ని జరుపుతూ యిలా అన్నారు:

"గత మూడు సంవత్సరాలలో ఆసియాలో అయిదు స్వతంత్ర రాజ్యాలు నూతనంగా వెలిశాయి. ఆసియా దూరప్రాచ్యంలోని ఇతర రాజ్యాలలో వినూత్న జాతీయతోదయమైంది. వీటినిబట్టి యుద్ధానికి పూర్వపు ఆసియా ఖండానికి, నేటి ఆసియా ఖండానికి సహస్రాంతరం లేదా వుంది.

"యుద్ధానికి పూర్వంగల పరిస్థితులు తిరిగి రాగల ప్రశ్నేలేదు. మనం యోచించే అన్ని విషయాలకు ఇదే మూలం ప్రాతిపదికగా వుండాలి.

"ఆసియా, దూరప్రాచ్యరాజ్యాల ఆర్థిక పునర్నిర్మాణంవల్లనేమి, అభివృద్ధివల్లనేమి ప్రపంచానికంతకు లాభం చేకూరగలదు.

"అనేక విషయాలలో ప్రాకృతికంగా ఆస్ట్రేలియా వారధివలె వున్నది. మనకు యూరప్‌తో సన్నిహిత సంబంధబాంధవ్యాలు కలవు. కాని, భౌగోళికంగా మనకు ఆసియా, దూరప్రాచ్యరాజ్యాలతో అంతకంటె ఎక్కువ సన్నిహితత్వం కలదు."

ఆస్ట్రేలియన్ ప్రధాని చీఫ్లీ పంపిన సందేశాన్ని రక్షణశాఖమంత్రి జాన్ డెడ్‌మన్ చదివి వినిపించాడు.

డెడ్‌మన్ మాట్లాడుతూ యిలా అన్నాడు:
"ఈ సంఘం ఆశయాన్ని ఒక్కమాటలో చెప్పాలంటే భద్రతాసంఘానికి పనిలేకుండా చెయ్యడం."

స్వాగతోపన్యాసాలకు సంఘం ఉపాధ్యక్షుడు బర్మీస్ షాన్ సంస్థానాల వ్యవహారాల శాఖామంత్రి అయిన సావో హిసెన్ హ్సీయో సమాధానం చెప్పాడు.

జార్జిరాజుకు క్రమంగా స్వస్థత

ప్రక్కనుంచి లేవకుండా విశ్రాంతి తీసుకుంటున్నాడట

లండన్, నవంబర్ 29—

జార్జిరాజుకు స్వస్థత కలుగుతున్నదని నేడు అధికార ప్రకటన వెలువడింది. అయితే, ఆయన ప్రక్కమీదనుంచి లేవడంలేదని ఈ రాత్రి తెలిసింది.

జార్జిరాజు ప్రక్కమీదనుంచి లేవకుండా పరిపూర్ణ విశ్రాంతి తీసుకొనడం చాలా ముఖ్యమని ఆయన వైద్యులు భావిస్తున్నారు.

జార్జిరాజు ప్రక్కనుంచి లేవకుండా విశ్రాంతి తీసుకుంటూనే పత్రాలను, ఉత్తరప్రత్యుత్తరాలను మున్నగు వాటిని చూచుకుంటున్నారు.

రాణి ప్రతిరోజూ చాలాసేపు జార్జిరాజు దగ్గర వుంటూ ఆయనవున్న హాలులోనే భోజనం చేస్తూంది.

జార్జిరాజు బయటకు వెళ్ళవలసిన కార్యక్రమాలన్నింటినీ కట్టిపెట్టుకొనడంవల్ల ఎక్కువసేపు కులాసాగా చదువుకొంటున్నాడనీ, రేడియో బ్రాడ్‌కాస్టులు వింటున్నాడనీ, టెలివిజన్ ప్రోగ్రాములు చూస్తున్నాడనీ జార్జిరాజు కార్యదర్శి అన్నారు.

వైద్యుల ప్రకటన

జార్జిరాజుకు చికిత్సచేస్తున్న అయిదుగురు వైద్యులు నేడు ఈ క్రింది ప్రకటనచేశారు:

"మొత్తంమీద జార్జిరాజు అనారోగ్యంనుంచి కోలుకుంటున్నారు. కుడిపాదంగురించి వెంటనే ఆందోళన చెందవలసిందేమీ లేదు"

జార్జిరాజుకు కలిగిన అస్వస్థత ఏమిటో అని వారు పేర్కొనలేదు. అంతేకాదు, ఏ విధమైన చికిత్స చేస్తున్నారో కూడా ఉపహరించలేదు.

ప్రపంచానికి గడ్డు కాలం

ప్రపంచ ఆహార సంఘంవారి హెచ్చరిక

వాషింగ్టన్, నవంబర్ 29—

యుద్ధం తరువాత యూరప్‌లో మొట్ట మొదటిసారి ఆహార ధాన్యాదుల పరిస్థితి చాలా తరతరు తెరిపిన పడిందని నేడు ప్రపంచ ఆహార సంఘం వారు చేసిన ప్రకటనలో పేర్కొనబడ్డది.

నేటితో ప్రపంచ ఆహార సంఘం సాంవత్సరిక సమావేశం సమాప్తమైంది. 58 మిత్రరాజ్యాలతో కూడిన ఈ సంఘంవారు ఇంకా ఈ క్రింది విధంగా ప్రకటించారు:

"యూరప్ ఆహార పరిస్థితి తెరిపిని పడినప్పటికీ ఇప్పటికీ ప్రపంచం ముందు సంవత్సరం పంటలపై ఆధారపడివుంది.

"ఇటీవల నెలలలో ప్రపంచ ఆహారపరిస్థితి అభివృద్ధి అయినదిగదా అనుకొని పొరపాటుపడి అశ్రద్ధవహిస్తే ప్రమాదం రాగలదు.

"భావిలో ఆహారపరిస్థితిపట్ల ఆశాపూరితులై వుంటూనే, జాగ్రత్తకూడా వహించవలసి వున్నదనడానికి మూడుకారణాలు కలవు.

"ఒకటి—దామాషాను ఒక ఏడాదిలో పండే పంటలకంటె ఈ ఏడాది పంటలు చాలా ఎక్కువగా పండినవి.

"రెండు—అమెరికా, కెనడాలనుంచి వచ్చేయిలపై ప్రపంచం ఇంతకు ముందుకంటె ఎక్కువగా ఆధారపడ్డది. అయితే, ఈ రెండుదేశాలలో పంటలు హెచ్చుతూ, తగ్గుతూ వుండవచ్చు గనుక ప్రమాదంవుంది.

"మూడు: ప్రపంచం ఆహారపదార్థాల నిల్వలు అతి తక్కువగా వున్నవి. 1948-49 సంవత్సరం ఆఖరున ఇంకా తక్కువకాగలవు.

"వ్యవసాయాలలో ప్రధానంగా అవలంబించబడిన పద్ధతులను పరిశీలించాము. రష్యా తూర్పు ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధి ఈ పద్ధతులపై సత్వరమే ఫలప్రదంగా జరిగితే తప్ప, రష్యా మున్ముందు నెలలలో ఆహారపదార్థాలను విశేషంగా ఎగుమతి చెయ్యలేదేమోనని సందేహం కలగగలదు అయితే, కాలమాన పరిస్థితులు మీదు మిక్కిలి అనుకూలంగావుంటే అది ఎగుమతి చెయ్య గలగవచ్చు.

"దూర ప్రాచ్యంలో కొత్తభూమి సాగుకు రావచ్చు. అయితే ఇది కొంతవరకు జరగవచ్చు. కాని, యుద్ధానికి పూర్వంవలె దూర ప్రాచ్యదేశాలు ఆహార ధాన్యాలను ఎగుమతి చెయ్యగలవో, లేదో సందేహంగావుంది.

"ఆఫ్రికా అంతరంగిక అవసరాలు ఎక్కువగా వున్నాయి. అందుచేత, అది తన జనాభా కోసమే ఆహార పదార్థాల సప్లయిని అభివృద్ధి చేసుకోవలసి వుంది. అయితే, అదే సమయంలో యూరప్‌కు నూనెవిత్తనాలు మున్నగునవి అది సప్లయి చెయ్యగల అవకాశం కలదు."

అమెరికన్ నీగ్రోలకు పౌరస్వత్వాలు

కార్యక్రమాన్ని అమలుజరపడానికి ట్రూమన్ కృత నిశ్చయం

వాషింగ్టన్, నవంబరు 29—

పౌరస్వత్వాల కార్యక్రమాన్ని ఆచరణలో అమలులో పెట్టడానికి ప్రెసిడెంట్ ట్రూమన్ కృతనిశ్చయుడయాడని వర్ణజాతులవారి అభివృద్ధికై పాటుపడుతున్న నేషనల్ అసోసియేషన్ కార్యదర్శి వాల్టర్ వైట్ ప్రకటించాడు.

వైటుహౌస్‌లో ప్రెసిడెంట్ ట్రూమన్‌తో నేడితడు సమావేశం జరిపి వచ్చిన పిమ్మట పై ప్రకటన చేశాడు.

రబర్ పరిశ్రమల భావి

ఫ్రెంచి మెమోరాండముకు బ్రిటిష్ సమాధానం

పారిస్, నవంబరు 29—

రబర్ పరిశ్రమలపై భావిలో యాజమాన్యం, వాటిని ఏదేశానికి యివ్వడమనే సమస్యపై ఫ్రెంచి మెమోరాండముకు బ్రిటిష్ ప్రభుత్వం సమాధానం నేటిరాత్రి ఫ్రెంచి విదేశాంగ కార్యాలయానికి అందచెయ్యబడ్డది.

రేపు ఫ్రెంచి అసెంబ్లీలో ఈ సమస్యపై చర్చ జరగనుండడంచేత, ఈ సమాధానం సకాలంలో చేరింది.

సైప్రెస్ భవితవ్యం

గ్రీస్‌లో విలీనం చెయ్యడానికి సైప్రెస్ టర్కు అనమ్మతి

నికోసియా, నవంబర్ 28—

సైప్రెస్ వాసులైన సుమారు 6,000 మంది టర్కిష్‌జాతి పౌరులు నేడిక్కడ ఒక పెద్ద సభ జరిపి సైప్రెస్‌ను గ్రీస్‌లో విలీనం గావించాలనే గ్రీస్ వాదానికి తమ ఆక్షేపణను తెలుపుతూ సైప్రెస్ దీవికి స్వపరిపాలనాధికార మివ్వరాదని తీర్మానించారు.

సైప్రెస్ యథాప్రకారం బ్రిటిష్‌వారి పరిపాలన క్రిందనైనా వుండాలి; లేదా ఈ దీవిని టర్కీ పాలనకు తిరిగి అప్పగించడమైనా జరగాలని వారు ఈ తీర్మానంలో ఉద్ఘాటించారు.

మాస్కో, నవంబర్ 27—

గత అక్టోబర్‌లో కలకత్తాలో జరగవలసిన ప్రజల అంతర్జాతీయ ప్రజాస్వామిక సమావేశం జరగకుండా ప్రతిబంధకాలు కల్పించినది ఇండియా ప్రభుత్వమేనని సోవియెట్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ పత్రిక "ట్రుడ్" నేడు నిందారోపణచేసింది.

గాంధీజీ కృషికి ఫలసిద్ధి

అస్పృశ్యతా నిర్మూలన నిబంధనకు రాజ్యాంగపరిషత్తుసభ్యుల ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 29—

అస్పృశ్యతా నివారణ నిమిత్తం రాజ్యాంగపు ముసాయిదాలో పొందుపరచబడిన నిబంధన నేడు జరిగిన రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో "మహాత్మా గాంధీకీ జై" అనే నినాదాలమధ్య ఆమోదించబడింది. ఏ రూపంలో అస్పృశ్యత పాటించబడినా, అది చట్టప్రకారం శిక్షార్హమైన నేరం కాగలదని ఈ నిబంధన నిర్దేశిస్తున్నది.

ఈ నిబంధనలో ఇలా పేర్కొనబడింది:

"అస్పృశ్యత నిర్మూలించబడింది. ఇక ఏరూపంలోను అది పాటించబడకూడదు. అస్పృశ్యత మూలంగా ఎవరికైనా ఎట్టిరకమైన అసౌకర్యం కలిగించినా, అది చట్టప్రకారం శిక్షార్హమైన నేరంకాగలదు."

ఈ నిబంధన కింది విధంగా వుండడం సముచితమని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ ఒక సవరణ ప్రతిపాదించారు.

"మతాన్నిబట్టి కానీ, కులాన్నిబట్టికానీ ఎవరినీ అస్పృశ్యులుగా భావించకూడదు. అస్పృశ్యత ఇక ఏరూపంలో పాటించబడినా చట్టప్రకారం అది శిక్షార్హమైన నేరంకాగలదు."

మిస్టర్ అహమ్మద్ ఇలా అన్నారు:

"రాజ్యాంగపు ముసాయిదాలో పేర్కొనబడిన "అస్పృశ్యుడు" అనే పదాన్ని రాజకీయమైన అర్థంలో అవగాహనచేసుకోవచ్చు. కాని, న్యాయశాస్త్ర రీత్యా చూచినట్లయితే, ఆ పదానికి వ్యాప్తి ఎక్కువ వున్నట్టు తోస్తుంది. అంటువ్యాధులతో బాధపడుతున్నవారిని కొంతకాలం పాటు అస్పృశ్యులుగా పరిగణించవలసివస్తుంది. పరాయిస్త్రీలు అస్పృశ్యలే. హిందువులకు, ముస్లిములకు కొన్ని కొన్ని ఆహారపదార్థాలు అస్పృశ్యమైనవే. అందువల్ల, న్యాయశాస్త్ర దృష్ట్యా చూస్తే ఈ పదం పెక్కు చిక్కులకు దారితీస్తుంది. ఈ సందర్భంలో సరైన పదప్రయోగం చెయ్యడం అవసరం.

"శ్రీ మునిస్వామి పిళ్లె (లోగడ మద్రాసు మంత్రిగా పనిచేశారు,) మాట్లాడుతూ ఇలా అన్నారు:

"రాజ్యాంగ పరిషత్తు ఆమోదించిన కొమ్మిదవ నిబంధనవల్లనే అస్పృశ్యత చాలావరకు నిర్మూలించబడగలదని చెప్పవచ్చుకాని, నూతన రాజ్యాంగం అమలులోకి రాగానే, దురదృష్టవంతులైన అస్పృశ్యులందరు నిశ్చింతగా వుండగలరని లోకానికి నిరూపించడానికి ఈనిబంధన విశేషంగా వుపకరిస్తుంది. ఇండియాలో ఏ కొద్దిమందికో మాత్రమే కాదు, ఈ నిబంధనవల్ల ప్రయోజనం పొందేది. ఇండియా జనాభాలో దాదాపు ఆరవ వంతు ప్రజలకు ముక్తికలిగించే సంస్కరణమిది. ఈ దేశంలో శతాబ్దాల తరబడిగా పాటించబడుతూ వచ్చిన అస్పృశ్యత ఇందుతో నిర్మూలమై పోతుంది."

డాక్టర్ మన్మోహన్‌దాస్ ఇలా అన్నారు:

"ప్రాథమిక హక్కులకు సంబంధించిన నిబంధనలలో ఇది అతి ప్రధానమైనది. మైనారిటీ వర్గాలకు రక్షణకుకానీ, ప్రత్యేక సౌకర్యాలకుకాని ఈ నిబంధన కల్పించడంలేదు. కాని, ఇండియన్ జనాభాలోని ఆరవవంతు ప్రజలను దైన్యంనుంచి తప్పిస్తున్నది. కాంగ్రెస్‌సంస్థ హర్జనంచేసిన సందువల్ల మాత్రమే కాక, కోట్లకొలదిగల భారతీయులకు న్యాయం కలుగజెయ్యడానికి, ప్రపంచంలో భారతప్రతిష్ఠను నిలబెట్టడానికి రాజ్యాంగ పరిషత్తు ఈ నిబంధనను ఆమోదించింది.

"అస్పృశ్యుడైన కారణంగా, పాఠశాలలో తక్కిన విద్యార్థులతో కలిసి కూర్చోడానికి వీలులేక డాక్టర్ అంబేద్కర్ చిన్ననాడు పాఠశాలకు బయట కూర్చోవలసివచ్చింది. ఆయనే నేడు స్వతంత్ర భారత రాజ్యాంగ విధానాన్ని రూపొందించడం విధి విధానం. (హర్షధ్వానాలు) అస్పృశ్యతా దురాచారంవల్ల తనే ఎన్నో దురవస్థల పాలయ్యారు. ఈ దురాచారాన్ని ఆయన పూర్తిగా నిర్మూలించాలి."

'అస్పృశ్యుడు' అనేపదాన్ని సరిగ్గా నిర్వచించాలనీ, అంటు వ్యాధులున్నవారిని కొంతకాలంపాటు దూరంగా వుంచవలసివస్తుందనీ, ఆ కారణాన మునిసిపాలిటీలను శిక్షించకూడదనీ శ్రీమతి దాక్షాయణి వేలాయుధన్, ప్రొ. ఫెనర్ సాలు సూచించారు

మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ సవరణను రాజ్యాంగపరిషత్తు త్రోసిపుచ్చి "గాంధీ మహాత్మాకి జై" అనే నినాదాల మధ్య అసలుక్లాజును ఆమోదించింది.

మరణశిక్ష రద్దుకు కొత్త నిబంధన ప్రతిపాదన

దౌర్జన్య విధానాలతో రాజద్రోహం నేరానికి పాల్పడ్డవారికి తప్ప, ఇతర నేరస్తులెవరికీ మరణశిక్షను విధించకూడదని మిస్టర్ లారీ ఒక కొత్త నిబంధనను ప్రతిపాదించారు. దాదాపు 30 దేశాలు నేడు మరణశిక్షను రద్దుపరచినవనీ, అయినప్పటికీ, ఆ దేశాలలో నేరాలు ఎక్కువకాలేదనీ ఏ జడ్జియైనా, విచారణ సంఘ సభ్యులైనా మానవ మాత్రులే కనుక వారు పొరపాటుపడక తప్పదనీ, మరణశిక్ష అమలు జరిగిన తర్వాత ఇకదానిని రద్దుచెయ్యడం అసంభవం కనుక అట్టి శిక్షను రద్దుచెయ్యాలనీ శ్రీ లారీ చెప్పారు.

ఈ ఘట్టంలో సమావేశం వాయిదాపడింది.

ప్రారంభంలో సర్వసమత్వానికి సంబంధించిన కొన్ని నిబంధనలను రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది. (ఈ నిబంధనలపై జరిగిన చర్చ వివరాలను "ఆంధ్రపత్రిక" సంగ్రహంగా నిన్ననే ప్రకటించింది.) ఈ చర్చకు డాక్టర్ అంబేద్కర్ బదులు చెబుతూ, ఇలా అన్నారు:

"హరిజనుల హక్కులను భంగించినట్లయితే అది శిక్షార్హమైన నేరం కాగలదని వేరే నిబంధన అవసరంలేదు. ఈ అంశాన్ని 11వ నిబంధన స్పష్టంగా నిర్దేశిస్తూనే వున్నది. ఈ విషయంలో అవసరమైన శాసన నిర్మాణం చెయ్యడానికి పార్లమెంట్‌కే అధికారం కల్పించబడింది. దేశమంతటా ఒకే విధానం అనుసరించబడడం, అధి

క్షణీయంలో కనుక. ఈ విషయంలో రాష్ట్రశాసనసభలకు అధికార మివ్వబడలేదు

"పూర్తిగాకాని, కొంతవరకుగాని ప్రభుత్వధనం వినియోగించబడే రుద్రభూములుకూడా బహిరంగ స్థలాలుగానే పరిగణించబడుతవి. అట్టి రుద్రభూములలో తమ ఖనన, దహన సంస్కారాలు జరగాలని కోరుకోడానికి ప్రతివారికి హక్కు కలదు."

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం

డిసెంబర్ 16వ తేదీని

న్యూఢిల్లీ, నవంబర్ 28—

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం వారు ఈ కమిటీ సమావేశం డిసెంబర్ 16వ తేదీని మధ్యాహ్నం 2 గంటలకు జయపూర్‌లో గాంధీనగర్‌లో విషయనిర్ణయసభ జరిగే మండపంలో జరుగుతుందని ఆలిండియా కాంగ్రెస్‌కమిటీ సభ్యులకందరికీ తెలియజేశారు.

కాంగ్రెస్ మహాసభ ప్రారంభ సమావేశం సందర్భంలో కార్యక్రమం స్వరూపాన్ని ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు నిర్ణయిస్తారని తెలుస్తున్నది. రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాలు అందజేసిన తీర్మానాలను గురించికూడా ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు చర్చిస్తారు ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి అందజేసిన నివేదికనుగురించి, తణిఖీచేయబడిన లెక్కలను గురించికూడా కమిటీ సభ్యులు ఆలోచిస్తారు.

అటుతరవాత ఆలిండియా కాంగ్రెస్‌కమిటీసే విషయనిర్ణయసంఘంగా మారుతుంది. అప్పుడు సభవారు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఆమోదించిన తీర్మానాలను గురించి, ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాలను గురించి చర్చిస్తారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డిసెంబర్ 16వ తేదీని ఇక్కడ సమావేశమైనప్పుడు జయపూర్ కాంగ్రెస్ మహాసభ బహిరంగ సమావేశంలో ప్రవేశపెట్టవలసిన అధికార తీర్మానాన్ని గురించే ముఖ్యంగా చర్చించదున్నారని తెలుస్తున్నది. తరవాత సభవారు కాంగ్రెస్ మహాసభ కార్యక్రమాన్ని గురించికూడా చర్చిస్తారట.

ప్రజా ప్రభుత్వ నిర్మాణానికి పాటియాలా ప్రజల ఆతురత

పాటియాలా, నవంబర్ 30—

పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్ రాష్ట్రీయ రాజకీయ మహాసభ నేడిక్కడ డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారి అధ్యక్షతకింద ప్రారంభమయింది.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ బ్రిషభాన్ సభ్యులకు స్వాగతం చెబుతూ ఇలా అన్నారు:

"తూర్పు పంజాబ్, హిమాచల ప్రదేశ్, పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్‌లను చేర్చి మహాపూర్వ పంజాబ్ రాష్ట్రాన్ని నిర్మించాలనే ఆకాంక్ష ప్రజలలో అధికమవుతున్నది. ప్రస్తుతం తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్‌లో నిరంకుశ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నది. ఈ ప్రభుత్వపు హయాంలో యూనియన్‌లో నేరాలు మితిమీరిపోయినాయి. అవి పిరి, బంధువర్గ పక్షపాతం పెరిగిపోయినవి. ఇకముందు ప్రజాపీఠం ఇట్టి పరిస్థితులను సహించజాలదు. హైదరాబాద్ సమస్య నేడు పరిష్కారమై పోయిందువల్లనేమి, కాశ్మీరు సమస్య మనకే ఎక్కువ అనుకూలంగా వున్నందువల్లనేమి పాటియాలా సమస్యను పరిష్కరించడానికి ఇక స్టేట్‌శాఖ పూనుకోవలసి వుంటుంది. పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్‌లో ప్రజాప్రభుత్వ నిర్మాణం ఆలస్యమయితే సంస్థానంకోసం దుర్వినియోగం కాకతప్పదు."

గాంధి జాతీయ స్మారకనిధి

హైదరాబాద్, నవంబర్ 29—

గాంధి జాతీయ స్మారకనిధికి మరొక 50 వేల రూపాయలు విరాళమివ్వబడినవనీ, దీనితో హైదరాబాద్ సంస్థానం మొత్తంమీద రెండున్నర లక్షల రూపాయలు వసూలు అయినవనీ నిధి కార్యదర్శి రామకిషన్‌ధూత్ ప్రకటించారు.



వ్యవసాయాభివృద్ధికి నీటి వసతి

ప్రభుత్వానికి కవుతరం సబ్‌డివిజన్ రైతుల విజ్ఞప్తి

బందరు, నవంబర్ 28—

26 వ తేదీని కవుతరం, పి. డబ్ల్యు. డి. రహదారి బంగాళాలో కవుతరం సబ్‌డివిజన్ రైతు మహాసభ శ్రీ కామినేని వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగింది. సభకు అనేకమంది రైతులు హాజరై తమ దరఖాస్తులను సభాధ్యక్షునికి అందజేశారు. గుడివాడతాలూకా తహసీల్దార్, సెక్షన్ ఆఫీసర్లు, బందరుతాలూకా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పాలడుగు నాగభూషణంగారు, గుడివాడతాలూకా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాజ బసవయ్యగారు, శ్రీ వీరపనేని గోపాలకృష్ణయ్య చౌదరిగారు మున్నగువారు సభకు హాజరైనారు. మహాసభను ఏర్పాటు చెయ్యడంలోగల ఉద్దేశాన్ని జిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డిగారు తెలియజేశారు జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కానూరి చినవెంకటదాసయ్యగారు పంట, మురుగుపీటి యిబ్బందులను తెలియజేశారు. అనంతరం దిగువ తీర్మానాలు మహాసభచే ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

కృష్ణానదికి రెండవ హెడ్‌స్లూయిస్ కట్టించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు అవసరమైతే కృష్ణా తూర్పు డివిజన్ డెల్టాభూముల రైతులవద్ద విరాళాలను వసూలుచెయ్యవచ్చునని సూచన చేశారు.

బుడమేరు, తమ్మిలేరు, ఎర్రకాలవల రిజర్వాయర్...

...కాని, స్వార్థపరులైన వ్యాపారస్తులు కొందరు సిల్టుమట్టిని యిటుక, పెంకువగైరా వ్యాపార వృత్తులుగా మార్చుతున్నారనే అభిప్రాయంతో ఈ సిల్టుషట్టిపై సీనరైజ్ అను సుంకాన్ని విధిస్తున్నారు. ఇట్టి సుంకం విధించడంవల్ల వ్యవసాయ అవసరం కోసం మట్టి తీసుకుంటున్న రైతులకు మిగుల అన్యాయం కలుగుతున్నది. ఇట్టి స్థితిలో రైతుల అవసరాలకు అనగా భవంతులకు స్వంతంగా కావలసిన యిటుక వగైరాపనులకు కాలవలలోని సిల్టుమట్టిని దరఖాస్తుమీద పన్ను లేకుండా ఉపయోగించుకోడానికి రైతులకు అనుమతి యివ్వవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

చిలకలూరిపేట సేవాదళ శిబిరం

చిలకలూరిపేట, నవంబర్ 28—

గత మూడు మాసాలనుంచి యిచ్చట నడపబడుతున్న సేవాదళం ఆఫీసర్ల శిక్షణ శిబిరంలో ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు గత మూడురోజులనుంచీ, "వివిధ దేశాల రైతు ఉద్యమములు," "సహకారోద్యమము—రైతులు," "విదేశ రైతుల, కూలీల జీవిత విధానము—వ్యవసాయ పద్ధతులు," "భారత రైతు ఉద్యమ చరిత్ర," "భారత కమ్యూనిస్టులు, విద్రోహ విధానము" మున్నగు విషయాలను గురించి ఉపన్యసిస్తున్నారు.

సేవాదళ శిబిరం డిసెంబర్ 1 వ తేదీన ముగింపబడుతుంది. స్నాతకోత్సవానికి విపుల సన్నాహాలు జరుగుతున్నవి.

వాణిజ్య పంటలపై పన్నులు

అధికాహారోత్పత్తి దృష్ట్యా ప్రత్యేకంగా వసూలు చేయడం అవసరమని కుమరప్ప కమిటీకి మద్రాసు వ్యవసాయ శాఖాధికారుల నివేదన

మద్రాసు, నవంబర్ 29—

ఆహారపదార్థాల అధికోత్పత్తి ఆవశ్యకత నేడు హెచ్చుగా వున్నది కనక, వాణిజ్యపు పంటలపై ప్రత్యేకంగా పన్నులు విధించవలసిన ఆవశ్యకతను మద్రాసు రెవిన్యూబోర్డు కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరన్ వ్యవసాయ సంస్కరణల కమిటీవారికి వివరించారు. చెన్నరాష్ట్ర వ్యవసాయక పునర్నిర్మాణాన్ని గురించి వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ సుందరంకూడా కమిటీవారికి తన అభిప్రాయాలు తెలియజేశారు.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ శ్రీ కుమరప్ప అధ్యక్షతక్రింద నియమించిన వ్యవసాయ సంస్కరణల కమిటీ నేటి ఉదయం సమావేశమైనప్పుడు మద్రాసు ప్రభుత్వం వ్యవసాయ అధికారులు తమ అభిప్రాయాలను వివరించారు రైత్వారీ విధానం, సహకార వ్యవసాయ పద్ధతి, రెవిన్యూ విధానం, అధికాహారోత్పత్తి మొదలగు సమస్యలను గురించి రెవిన్యూబోర్డు కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ...

...పంట) పదిఎకరాలతోట భూమివుండటం అవసరమని వివరించారట. అరకట 20 ఎకరాలు వుండాలని సూచించినట్లు తెలుస్తున్నది.

విత్తులు, ఎరువుల పంపిణీ కేంద్రీకరణ పద్ధతిలో జరగాలని కమిటీవారి ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. కుత్తాళలింగంపిళ్లె అధికాహారోత్పత్తి ఆవశ్యకత, దానికి గల చిక్కులు, వాటి పరిష్కారమార్గాలను...

...ప్రభుత్వం ... శ్రీ ఎస్. కె. ఆద్యంతయ్యగార్లు సమిష్టిగా కమిటీవారిని కలుసుకొని వ్యవసాయ పరిశ్రమకు సంబంధించిన అంకెలు, వివరాలు సేకరించడం, వ్యవసాయ పదార్థాల ధరల నిర్ణయం, భూములు కేటాయింపు పద్ధతులకు సంబంధించిన సమస్యలను గురించి తమ అభిప్రాయాలు తెలియజేశారు. రైత్వారీ భూములకు శాసనం చేయడానికి శ్రీ నటరాజన్ తన విముఖత్వాన్ని సూచించాడట.

కార్పొరేషన్ల పద్ధతి

నైసర్గిక, ఆర్థిక పరిస్థితులను బట్టి అమెరికాలోని టెనెస్సీవారీ పద్ధతి వలె ఇండియా మొత్తం మీద "వ్యవసాయక భూముల కార్పొరేషన్"లు వుండాలని, రాష్ట్ర సరిహద్దులతో వాటికి ఏ విధమైన సంబంధం వుండరాదని శ్రీ నటరాజన్ తెలియజేశారు. ఉదాహరణకు కావేరీ డెల్టా ప్రాంతాన్ని (తంజావూరు నుంచి మైసూరు వరకు) పేర్కొన్నాడట.

ఈ కార్పొరేషన్ల క్రింద కొన్ని గ్రామాలకు కలిసి ప్రాంతీయ స్వతంత్ర సంస్థలు నెలకొల్పబడాలని, వాటికి కార్పొరేషన్‌లో ప్రాతినిధ్యం వుండటమేగకుండా, రెవిన్యూ వసూలు, మైనర్ ఇరిగేషన్ల అభివృద్ధి, అధికోత్పత్తి మొదలగు వానిపై సర్వాధికారాలు వుండాలి. కనక, ఇలాంటి ప్రాంతీయసంస్థలు సివిల్ వ్యవహారాలను చూసుకుంటూవుంటే రాష్ట్రప్రభుత్వాలు శాంతిభద్రతలు కాపాడుతూ కేంద్ర, రాష్ట్ర వ్యవహారాలను సమన్వయ పరచడానికి పూనిక వహించాలని తెలియజేశారు.

వ్యవసాయానికి రక్షణ కలగజేయడం అన్న విషయం "ఎంత సొమ్ము వ్యయం అవుతుంది" అన్న దృష్టితో ఆలోచించరాదని అంటూ, ఉక్కు పరిశ్రమకు వ్యయాన్ని పరిగణించకుండా ప్రభుత్వం రక్షణ కలగ చేస్తున్నప్పుడు వ్యవసాయానికిమాత్రం ఎందువలన రక్షణ కలగ చేయరాదు" అని ఆయన ప్రశ్నించాడట.

ప్రభుత్వ పశుపోషణశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. ఎ. నాయర్ అభిప్రాయాలు కూడా తెలుసుకోవడంతో మద్రాసు మకాంతో కుమరప్ప కమిటీవారి కార్యక్రమం పూర్తిఅయింది.

ఇండియాలో వ్యవసాయ సంస్కరణలు

శ్రీ కుమరప్ప ప్రసంగం

మద్రాసు, నవంబర్ 29—

"వ్యవసాయ సమస్యలకు సంబంధించిన భావి కార్యక్రమాన్ని గురించి దీర్ఘంగా...

...ప్రభుత్వం నిర్ణయించి, వాని విషయంలో పూచీపడాలని, రైతు పంటలకు తగిన మార్కెట్ సౌలభ్యం కలగజేయడానికి రాష్ట్రాలలో వ్యవసాయ పదార్థాల ఎగుమతి దిగుమతులు ప్రభుత్వం కంట్రోల్‌లో వుండాలని, ఇతర ప్రాంతాల సరుకుల పోటీ తగ్గించాలని అన్నారు.

జమీల రద్దు తరువాత భూముల కేటాయింపును గురించి ప్రస్తావిస్తూ, కష్టించి పనిచేసే రైతుకు వున్న భూమిని పరిగణించి ఆ రైతుకు కావలసిన మేరకు మరి కొంతవరకైనా భూమి ఇవ్వడం సబబు అని చెప్పారట. ఇక ముందు భూములు కేటాయించే సందర్భంలో "ఆస్తి హక్కు" ప్రభుత్వానికే వుంచుతూ "అనుభవించడానికి" హక్కుమాత్రమే రైతుకు ఇవ్వాలని అన్నారు.

పదేళ్ళ కౌలు పర్యాయం భూములు కౌలుకు ఇవ్వడం, కౌలుదారు మరికొందరు కౌలుదార్లకు భూమి కేటాయించకుండా వుండేట్లు చూడడం, భూమికి కావలసిన మరమ్మతు, ఇతర ఏర్పాట్లలో దీర్ఘకాలానికి సంబంధించిన పెద్దపనులకు ప్రభుత్వ అనుమతి పొందటం, అవసరం అని చెప్పారట.

బంజరు భూములు సాగుకు యు. పి. సి. పి. అజ్మీర్-మేర్వార్ లలోవలె ప్రభుత్వం ఒకశాసనం చేయాలని సూచించారు.

వంశపారంపర్యపు హక్కువలన దక్షిణాదిలో వ్యవసాయపు భూములు పంపిణీ జరిగి, రైతు పన్నగిల్లిపోవడానికి అవకాశం ఏర్పడుతున్నదని, దానికి సహకారపద్ధతి ప్రవేశపెట్టడం అవసరమని చెప్పారు.

రైతుకు కనీసం అయిదు ఎకరాల మాగాణి (రెండుపంటలు) లేక ఎనిమిది ఎకరాలు (ఒక...

"దుర్బోధలను చెవి పెట్టకండి"

రైల్వే పనివారలకు శ్రీ ఎస్. కె. పాటిల్ ఉద్బోధ

బొంబాయి, నవంబర్ 29—

ఈ విషమ సమయంలో కార్మికులు ప్రభుత్వానికి అండదండలుగానిలువకపోయినట్లయితేపానిసుమిరిటరీ పరిపాలనకో, కమ్యూనిజం రక్కసికో వారు బలికాకతప్పదని బొంబాయి రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న యిక్కడ జరిగిన ఇండియన్ రైల్వేపనివారల జాతీయ సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించాడు. (ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ బెనర్జీప్రసంగాన్ని "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది.)

శ్రీ ఎస్. కె. పాటిల్ ఇంకా ఇలా అన్నాడు:

"కార్మికులు ప్రయోగించవలసిన తుట్టతుది ఆయుధం సమ్మె. ఏదో ఒకపార్టీ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకొనే నిమిత్తం అయినవేళ, కానివేళ దానిని ప్రయోగించడం తగదు రైల్వే పనివారలను యెదుర్కొంటున్న దైనందిన సమస్యలనుగురించి నాకంతా తెలుసు. ఈ సమస్యలపై సర్వసభ్య సమావేశం ఎలాగూ తీర్మానాలు చేస్తుంది. రైల్వే పనివారల కష్టనిష్ఠురాలలో సత్వరమే తీర్చబడగలవి వుంటే, వాటిని...

"కార్మికులు స్వీయ ప్రతిపత్తిని గురించి తెలిసికోవాలి. నిజమైన కార్మికనాయకు లెవరో తెలిసికోవాలి, కార్మికరంగంలోనేమి, ఇతర రంగాలలో నేమి సరైన నాయకత్వం లేకపోవడమే ఈనాడు దేశంలో ఇన్ని తిప్పలు కలుగడానికి కారణం.

"రాజకీయనాయకుల సహాయాన్ని కాక, కార్మిక నాయకులుగా చెలామణి అవుతున్న బూటకపు వ్యక్తుల తోడ్పాటును కానీ కోరకుండా కార్మికులు తమ వ్యవహారాలను తామే చక్కబెట్టుకొన్నప్పుడు వారి కష్టాలలో చాలాభాగం వాటంతట అవే తొలగిపోతవి. రైల్వే పనివారలు ఇదేవిధంగా తమ వ్యవహారాలను తామే నిర్వహించుకొనేటట్టు శిక్షణయిచ్చే నిమిత్తం ఈ జాతీయ సమాఖ్య నెలకొల్పబడిందని నా విశ్వాసం. బయటివారు ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనడం ఇకనైనా నిరోధించబడకపోతే, దేశంలో సరైన ట్రేడ్ యూనియన్ ఉద్యమం లేకుండాపోతుంది.

"ప్రజాసామాన్యపు కడగండ్లను అవకాశంగా తీసికొని, ప్రభుత్వంపై విద్వేషాన్ని రేకెత్తించడం కంటె ఉద్రేకాలకు తావులేకుండా పరిస్థితిని గమనించి, శాంతియుత మార్గాలద్వారా దేశంలోని ఆర్థికవ్యవస్థను స్థిరీకరించడమే నేటి ఆవశ్యకత.

"ముఖ్యమైన కీలక పరిశ్రమలన్నింటినీ జాతీయంచెయ్యాలని కొందరు కోరుతున్నారు. జాతీయంచెయ్యడం మంచిదేకాని, సహకార పద్ధతులపై సమిష్టి కృషి జరపగల సుశిక్షితమైన సామాజిక వ్యవస్థలేనిదే పరిశ్రమలను జాతీయంచేసి ప్రయోజనంలేదు. కార్మిక సమస్యను పరిష్కరించడానికి పరిశ్రమ అన్నింటినీ జాతీయం చెయ్యడమే మార్గమైతే, నేడు రైల్వేలలో ఈ సమస్య ఉత్పన్నమయ్యేదే కాదు. రైల్వేలన్నీ నేడు ప్రభుత్వ యాజమాన్యాన నిర్వహించబడుతున్నవి కదా? మరి కార్మికసమస్య ఇక్కడ పరిష్కారం కాలేదేమి? తక్కిన పరిశ్రమలలోని సమస్యలే యిక్కడకూడా వుత్పన్నమవుతున్నవి కనుక, పరిశ్రమలను జాతీయం చెయ్యకపోవడం వల్లనే ఈ సమస్యలు వుత్పన్నం కావడంలేదనీ, మన వర్గవిభేదాలను ఎలా పరిష్కరించుకొంటామనే విషయం మీదనే ఈ సమస్యల పరిష్కారం ఆధారపడివుందనీ తేలిపోతున్నది. అందుకు ప్రయత్నం జరగనంతవరకు కాగితాలమీద ఎన్నిరాజ్యాంగ విధానాలు రూపొందించబడినా, ప్రయోజనం వుండదు.

తుపాను బాధితులకు సహాయం

న్యూఢిల్లీ, నవంబర్ 28—

ఇటీవలి తుపానుమూలంగా దెబ్బతిన్నవారి సహాయార్థం ఖర్చుపెట్టే నిమిత్తం ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్‌కు 1,0000 రూపాయలకు ఒక చెక్కును యిచ్చాడు.

దేశాభిమాని పత్రికపై మద్రాసు ప్రభుత్వం నిషేధాజ్ఞ

మద్రాసు, నవంబర్ 29—

కొలంబోనుంచి ప్రచురించబడే తమిళ వారపత్రిక "దేశాభిమాని" పత్రికను మద్రాసు ప్రజాశాంతిరక్షణ చట్టంకింద నిషేధిస్తూ మద్రాసు ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీచేసింది.

రైల్వే సమ్మె జరగబోదని శ్రీ సంతానం విశ్వాసం

ప్రభుత్వం తుదినిర్ణయం రైల్వే పనివారలను సంతృప్తి పరచగలదట

లక్నో, నవంబర్ 29—

రైల్వే పనివారలు తెలియజేసిన వాంఛితాల విషయమై ఇండియా ప్రభుత్వం తన తుదినిర్ణయాన్ని ప్రకటించినప్పుడు వారందరు తమ బాధ్యతలను గుర్తెరుగగలరనీ, ఆత్మహత్యా సదృశమైన పోరాటానికి సమ్మెను నిరాకరించగలరనీ తాను విశ్వసిస్తున్నట్లు ఇండియా ప్రభుత్వం రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం నేటి సాయంత్రము యిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉద్ఘాటించాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"నాగపూర్‌లో రైల్వే పనివారల ఫెడరేషన్ చేసిన తీర్మానం దృష్ట్యా, రైల్వే పనివారలు ఎట్టి వైఖరిని అవలంభిస్తున్నారో తెలిసికొనేనిమిత్తమే నేను యు. పి. వచ్చాను. ఆ తీర్మానం అమలు జరిగితే మాత్రం దేశంలో తీవ్రపరిణామాలు కలుగక తప్పదు.

"గడచిన రెండునెలలనుంచీ, పరిపాలనా సంబంధమైన కొన్ని విషయాలపట్ల నేను ...

...ఆరునెలలలోగా పూర్తికావచ్చు.

"జనవరి 1 వ తేదీనుంచి, రైలుపెట్టెలలో మూడు తరగతులు మాత్రమే—పై తరగతి (అప్పర్ క్లాస్), మధ్య తరగతి (ఇంటర్ క్లాస్), కిందితరగతి (లోయర్ క్లాస్)- వుంటవి. ఈ కొత్త పద్ధతి అమలులోకి రాగానే ప్రస్తుతమున్న రెండవ తరగతి పెట్టెలలో సగభాగం ఇంటర్ క్లాస్ పెట్టెలకింద మార్చబడుతాయి. దూరప్రయాణాలు చేసే వారికి ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేకసౌకర్యాలు కలిగిస్తుంది.

బొంబాయిలో రైళ్ల రాకపోకల పట్ల ప్రయాణీకుల అసంతృప్తి

రైలులైనుకు అడ్డంగా బైఠాయించి, ట్రెయిన్ సర్వీసును నిలిపివేశారట

బొంబాయి, నవంబర్ 29—

బొంబాయికి 30 మైళ్ళ దూరంలో కల బాసిన్ వద్ద దాదాపు 3000 మంది ప్రజలు రైలులైనుకు అడ్డంగా బైఠాయించి కూర్చున్నందువల్ల బి. బి. సి. ఐ. రైల్వే ఎలక్ట్రిక్ ట్రెయిన్ సర్వీసు నిలిచిపోయింది. బోరివిల్లి, బాసిన్‌ల మధ్య రైళ్ళ రాకపోకలు సంతృప్తికరంగా లేవనే విషయాన్ని అధికారులకు తెలియజేసే వుద్దేశంతో వీరిచర్యకు పూనుకొన్నారట.

ఇటీవల బొంబాయిలో తుఫాను వచ్చినప్పటినుంచీ, బొగ్గు ఇంజన్లే ఈ లైనుమీద వుపయోగించబడుతున్నాయి. రెండు వైపులనుంచీ వచ్చే రైళ్లు ఎన్నో బాసిన్‌వద్ద నిలిచిపోవలసివచ్చింది. ఈ లైనుమీద ఈ విధంగా ట్రెయిన్ సర్వీస్ నిలిపి వెయ్యబడడం ఇదే మొదలని రైల్వే అధికారులు అన్నారు.

వారిని అక్కడనుంచి లేవగొట్టడానికి బొంబాయినుంచి పోలీసులు వెళ్లారు.

కరాచీ పత్రికలపై సింధు నిషేధం రద్దు

పత్రికల దుశ్చర్యలపై ప్రధాని తీవ్ర విమర్శ

కరాచీ, నవంబర్ 29—

పాకిస్తాన్ ముస్లింలీగ్ ఆర్గనైజర్ చౌధురి ఖలీ కుజ్జమాన్ జరిపిన రాయబారాల ఫలితంగా ఇటీవల కరాచీనుంచి వెలువడుతున్న అయిదు పత్రికలపై విధించిన నిషేధాజ్ఞలను నేడు ఉపసంహరించుకుంటున్నట్లు సింధు ప్రభుత్వం ప్రకటించింది.

నవంబర్ 26 వ తేదీనుంచి ఆరు నెలలవరకు 'డాన్,' "సింధు అబ్జర్వర్", "అంజామ్", జాంగ్, "సింధ్" పత్రికలను సింధు ప్రభుత్వం నిషేధించిన సంగతి "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే.

మంత్రివర్గాలను కూలద్రోసి క్రొత్త మంత్రివర్గాలను స్థాపించడానికి నియంత్రలవలె ఈ పత్రికలు వ్యవహరిస్తున్నవని, అభూతకల్పనలు ప్రకటిస్తూ, వాటిని ఖండించిన ప్రకటనలను తిరిగి ప్రకటించకుండా జర్నలిజమ్‌లో క్రొత్త పోకడలు పోతున్నవని వివరిస్తూ సింధు ప్రధాని పీర్...

"ప్రకటించింది ఒకటి: ఆమోదిస్తున్నది మరొకటి"

గ్రంథాలయాల బిల్లును గురించి శ్రీ పాతూరి నాగభూషణంగారి విశిత విమర్శ

పటమటలంక, నవంబర్ 28 —

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘకార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు ఈ విధంగా తెలియ జేస్తున్నారు:

"మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ ఆమోదించిన గ్రంథాలయాలబిల్లు, కౌన్సిల్ ఆమోదంకూడ పొందినట్లు తెలుస్తున్నది. గ్రంథాలయాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలకు మొదట ప్రకటించిన చిత్తుచట్టానికి పోలికలేకుండా వున్నది ఈ శాసనం 6 వ సెక్షన్ చాలాముఖ్యమైనది దీనిని విద్యామంత్రి పూర్తిగా మార్చివేశారు

"మొదట ప్రకటించిన చిత్తుచట్టంలో గ్రంథాలయాల నిర్వహణ బాధ్యతను మద్రాసులో కార్పొరేషన్‌కు, జిల్లాలలో పంచాయతీబోర్డులు, మునిసిపాలిటీలకు, ఇవి లేనిచోట్ల జిల్లాబోర్డులకు అప్పగిస్తూ, ఆయాసంస్థలు గ్రంథాలయాల కార్యక్రమ నిర్వహణకై ప్రత్యేక కమిటీలను నియమించుకోడానికి అవకాశమిస్తూ, ఈ కమిటీలలో గ్రంథాలయాల ప్రవీణులకు, అనుభవజ్ఞులకు తగిన ప్రాతినిధ్యం ఉండడం అవసరమని సూచించారు.

"ఇప్పుడు ఆమోదంపొందిన బిల్లులో పబ్లిక్ లైబ్రరీల స్థాపన, నిర్వహణల నిమిత్తం స్థానిక గ్రంథాలయాధికార సంస్థలను చెన్నపురిలో ఒక దానిని, యితరచోట్ల జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటుచెయ్యబడింది.

"చెన్నపురి సంస్థలో ఈవిధంగా సభ్యత్వం నిర్ణయింపబడుతుంది: మద్రాసు కార్పొరేషన్ వారెన్నుకొనే సభ్యులు ముగ్గురు. ప్రభుత్వంచే నియమింపబడేవారు 5 మంది వారిలో చెన్నపురిలో ప్రభుత్వం గుర్తించిన గ్రంథాలయాల పాలకులు ముగ్గురు. హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు లేక ఉపాధ్యాయులు ఇద్దరు, కాలేజి ప్రిన్సిపాల్ ఒకరు.

"ఇక ప్రతిజిల్లాకు ఏర్పడే సంస్థకు గ్రంథాలయాల డైరెక్టర్ 10 మంది సభ్యులను నియమిస్తారు. వీరిలో 3 గ్రంథాలయాల పాలకులు 3 మంది జిల్లాలోని హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులుగాని, ప్రధానోపాధ్యాయినులుగాని, కాలేజీల ప్రిన్సిపాల్స్‌గాని వుంటారు. వీరుగాక జిల్లాలోగల జిల్లా బోర్డుకు ఒక ప్రతినిధి, మునిసిపాలిటీలకు జనాభా ను బట్టి లక్ష వరకు 1రు ఆపైన రెండు లక్షల వరకు 2 మంది, ఆపైన ముగ్గురు ప్రతినిధులు. జిల్లాలో తాలూకాకు ఒకరు చొప్పున ఆయా తాలూకాల పంచాయతీ బోర్డు అధ్యక్షులచే ఎన్నుకోబడే ప్రతినిధులుకూడా జిల్లా సంస్థలలో సభ్యులు అవుతారు.

"సంస్థలలో ఒక్కొక్కదానికి ప్రభుత్వం ఒక ఉద్యోగిని నియమిస్తుంది. ఈఉద్యోగి కమిటీ కార్యదర్శిగా పనిచేస్తాడు. కమిటీ అధ్యక్షులను కమిటీవారు ఎన్నుకుంటారు. నియామకంద్వారా గాని, ఎన్నికద్వారాగాని వచ్చేవారు మూడేండ్లు మాత్రం కమిటీ సభ్యులుగా ఉంటారు.

"ప్రజాస్వామిక సిద్ధాంత రక్షకులైన కాంగ్రెస్ ప్రభుత్వంలోగాక నిరంకుశత్వానికి పేరుపొందిన బ్రిటిష్ పరిపాలనలో యిట్టి శాసనమేదైన జరిగి ఉన్నట్లయితే మే మాశ్చర్య పడము. గ్రంథాలయోద్యమంలో 50 ఏండ్లుగా కృషిచేస్తున్న ఆంధ్ర గ్రంథాలయ సేవకుల సూచనలతోపాటు, గ్రంథాలయ శాస్త్రంలో ప్రపంచ ఖ్యాతిగాంచి దేశదేశాలలోని గ్రంథాలయచట్టాలను శోధించి భారతదేశానికి మాదిరి గ్రంథాలయచట్టాన్ని తయారుచేసిన డాక్టర్ యస్. ఆర్. రంగనాథన్‌గారి ప్రాతిపదికనుకూడా విద్యామంత్రి పూర్తిగా త్రోసిపుచ్చారు. ప్రస్తుత శాసనం అమలులోకివస్తే ఒక డైరెక్టర్ చేతిలో సర్వాధికారాలనుపెట్టి ఆయన చిత్తం ప్రకారంవ్యవహారాలను జరుపుకోవలసివుంటుంది. ఆయనచే నియమింపబడే సభ్యులు ఆయన ఆజ్ఞకు బద్ధులుకాక తప్పదు. పైగా, గ్రంథాలయాలయెడ శ్రద్ధగాని, వీటి నిర్వహణానుభవంగాని కలవారు ఈ కమిటీలలో తగినంతమంది ఉండడం సంభవించదు. అప్పుడీ శాసనంవల్ల విశేషప్రయోజనం కలుగుతుందని ఆశించడానికి వీలులేదు.

"స్థానిక కమిటీలను ఈ విధంగా కల్లక్రిందులు చేసిన్నీ కొత్త బిలులో రాష్ట్రీయ గ్రంథాలయ కమిటీ నిర్మాణాన్ని గూర్చిన వివరాలులేవు. ప్రభుత్వంకోరే గ్రంథాలయాలకు సంబంధించిన విషయాలపై సలహాలు యివ్వడం నిమిత్తం రాష్ట్రీయ గ్రంథాలయ కమిటీని ప్రభుత్వం నియమిస్తుందనీ, దీని నిర్మాణం, అధికారం, విధులకు సంబంధించిన వివరాల నిర్ణయం ప్రభుత్వమే చేస్తుందనీ ఈ బిల్లులోని 3 వ సెక్షన్‌లోవున్నది. కనుక స్వతంత్రమైన కార్యక్రమాన్ని సూచించడానికి ఈ కమిటీకి అవకాశంవుండదని స్పష్టపడుతున్నది.

"అసెంబ్లీలోను, కౌన్సిల్‌లోను జరిగిన చర్చ ననుబట్టి ఈ రెండుసభల సభ్యులలోను దీని వివరాలను బోధపరచుకొన్నవారు న్నట్లు కనబడదు. గ్రంథాలయోద్యమంతో ప్రత్యక్ష సంబంధంగలవారు శాసన సభలలో తగినంత మంది లేనందువల్ల, సెలెక్టు కమిటీకి సభ్యేతరుల నియామకం నిషేధింపబడ్డందువల్ల, గ్రంథాలయ శాసన నిర్మాణంలో గ్రంథాలయోద్యమ సేవకులు పాల్గొనడానికి వీలు కాలేదు ఇందువలన ఉద్యమాభివృద్ధికి కావలసిన వాతావరణం లభించలేదు. ఇప్పటికీ చెయ్యదగిన దేమీ లేకపోయినా సమయంకొరకు వేచివుండి, బిల్లును అమలుపరచే విధానాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ యిందలి లోపాలను మన శాసనసభ్యుల తెలుపరచి వాటిని సవరించడానికి సూచనలుచేసి వాటిని వారు శాసన సభలలో ప్రవేశపెట్టేటట్లు చూడవలసిన విధి ఉద్యమ నిర్వాహకులపై గలదు. ఈ విషయమై ఆంధ్రదేశ గ్రంథాలయసంఘం కొంత బాధ్యత వహించగలదు. ఈ సంఘానికి దోహదమివ్వడంలో గ్రంథాలయాల నిర్వాహకులు, అభిమానులు తప్పక తోడ్పడగలరని ఆశిస్తున్నాను."

ఆంధ్రరాష్ట్రవార్తలు

యలమంచిలి

ప్రొహిబిషన్ యిన్స్‌పెక్టర్ జనాబ్ మహమ్మద్ హఫీజుల్లాసాహెబ్ తాలూకా కాంగ్రెస్ సర్కిల్ శ్రీ శిష్టా కామేశ్వరరావుగారి సహాయంతో 21 వ తేదీని యిక్కడికి 10 మైళ్లదూరంలో ఉన్న ఏటికొప్పాకగ్రామంలో ఒక యింటిని సోదాచేసి 125 డ్రాముల సారాయిని స్వాధీనం చేసుకొని ఆ యింటి యజమానురాలిపై యలమంచిలి సెషనల్ సబ్‌మేజిస్ట్రేటు కోర్టులో కేసు దాఖలు చేశారు. మేజిస్ట్రేటు విచారణచేసి ఆమెకు 3 నెలలు శిక్ష విధించారు.

అక్కుపల్లి

సోంపేట తాలూకా గ్రామమునసబుల సంఘ ద్వితీయ వార్షికోత్సవం 24 వ తేదీని తాలూకా సప్లయి ఆఫీసర్ శ్రీ బి. వి. భాస్కరశాస్త్రిగారి, అధ్యక్షతను జరిగింది. శ్రీ సి. హెచ్. సూర్యభగవనులుగారు. (అడ్వొకేటు) సభను ప్రారంభించారు. తరువాత కార్యవర్గం ఎన్నికలు జరిగినవి జిల్లా, రాష్ట్రమహాసభలకు ప్రతినిధులుకూడా ఎన్నుకోబడ్డారు. మునసబుల వేతనాలను అని వెన్నులను స్టేషనరీల, పోస్టేజి బిళ్ళల సప్లయిని ఎక్కువ చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు.

రేపల్లె

రేపల్లె తాలూకా సోషలిస్టుపార్టి సర్వసభ్య సమావేశం శ్రీ నల్లగొండ వెంకటరామయ్యగారి అధ్యక్షతను జరిగింది. తాలూకాలో జరగవలసిన పార్టీ నిర్మాణానికి సంబంధించిన కార్యకలాపాలను గురించి దీర్ఘంగా చర్చలు జరిపినపిదప తాలూకా సోషలిస్టుపార్టి కార్యదర్శిగా శ్రీ పరిమూడి కాశీనాధుణిశర్మగారిని ఎన్నుకున్నారు.

సామర్లకోట

19 వ తేదీ రాత్రి 8 గంటలకు సామర్లకోట సుగర్ ఫ్యాక్టరీ పాత లేబర్ సంఘ మహాజనసభ శ్రీ చల్లా అప్పారావుగారి అధ్యక్షతను జరిగింది. జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆశయాలను వివరీకరిస్తూ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ద్వారా కార్మికులు తమ కష్టాలను తీర్చుకోవలసిందనీ, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ బలపరచవలసిందని అధ్యక్షులు హెచ్చరించారు కార్మికుల తరఫున యింతవరకు నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను గూర్చి, కార్మికుల కష్టాలను గూర్చి మద్రాసు ప్రభుత్వంతోను రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారితోను, సంప్రదించడానికి శ్రీ చల్లా అప్పారావుగారు రాయబారిగా నియమింపబడ్డారు.

జయపూర్ మహాసభాధ్యక్షునికి జోహార్లు: తెలుగునాట ఊరూర, వాడవాడ డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవం

పెడనలో

నూతన రాష్ట్రపతి భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి 69 వ జన్మ దినోత్సవం వైభవంగా జరుపబడింది. పెడన పట్టణ కాంగ్రెస్ సేవాదళంవారు తెల్లవారుజామున 4 గంటలకు ప్రభాత ఫేరీ చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు పట్టాభిగారి చిత్రపటం గ్రామమంతటా ఊరేగింపబడింది రైల్వేస్టేషన్ వద్ద చెన్నరాష్ట్ర సేవాదళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారికి స్థానిక కాంగ్రెస్ సేవాదళ్‌వారు సైనిక వందనం చేశారు. సాయంకాలం 7 గంటలకు స్థానిక కాంగ్రెస్ సేవాదళ బోర్డు ప్రధాన కార్యదర్శి శ్రీ కారిచర్ల వెంకటసుబ్బారావు నాయుడుగారి అధ్యక్షతను హైస్కూలువద్ద బహిరంగసభ జరిగింది, సభకు దాదాపు రెండువేలమంది పౌరులు హాజరైనారు. శ్రీ ప్రగడ కోటయ్యగారు, తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ఏలేశ్వరపు కృష్ణమూర్తిగారు, జిల్లా చేనేత మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ వేరిశెట్టి పానకాలుగారు, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ ఆఫీసర్ శ్రీ పామిరెడ్డి సత్యనారాయణరెడ్డిగారు, శ్రీ భట్ట కుమారస్వామిగారు, శ్రీ ఎం. కృష్ణారావుగారు పట్టాభిగారి జీవితాన్ని గురించి మాట్లాడారు.

విజయనగరంలో

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో 24 వ తేదీ సాయంత్రం విజయనగరం పట్టణ కాంగ్రెస్ యాజమాన్యాన స్వరాజ్య మైదానంలో శ్రీ ఎస్. లక్ష్మీనరసయ్య(అడ్వొకేటు) గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ పి. వెంకటసుబ్బారావుగారు (అడ్వకేటు) మరికొందరు డాక్టర్ పట్టాభిగారి మేధాసంపత్తిని గురించి, సర్వతోముఖ విజ్ఞానాన్ని గురించి, సంస్థాన ప్రజలకు, భారతీయులకు ఆయనచేసిన సేవనుగురించి, ఆయన కార్యదీక్షనుగురించి ప్రసంగించారు. జిల్లా కాంగ్రెస్ యాజమాన్యాన 24 గంటలకాలం నిర్విరామంగా సూత్రయజ్ఞం చెయ్యబడింది. 69 చిలపలనూలు రాష్ట్రపతికి పంపబడింది.

ఆముదాలవలసలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవం శ్రీకాకుళం తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తమ్మినేని పాపారావుగారి అధ్యక్షతను వైభవంగా జరుపబడింది. త్రివర్ణపతాకాలతో, మంగళవాద్యాలతో పట్టాభిగారి చిత్రపటం ఊరేగించబడింది. తరువాత బహిరంగసభ జరుపబడింది. శ్రీ తమ్మినేని పాపారావుగారు సభకు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు గరిమెళ్ళ కుమారస్వామి (ఎం. ఎల్. ఎ.), కనుమెట జగన్నాధాచార్యులు, సువ్వారి సన్యాసప్పారావు, ఏ. నరసింహం, అప్. గోపాలరావు, శ నారాయణగార్లు ఉపన్యసించారు. శ్రీ పట్టాభిగారిని చిరాయురారోగ్యవంతునిగా చెయ్యవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తూ సభను ముగించారు.

చీరాలలో

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో ఆయన చిత్రపటం పొగాకు కంపెనీనుంచి రథంపై మేళతాళాలతో పేరాలకు ఊరేగింపుతో తీసుకొని పోబడింది. సాయంకాలం 6 గంటలకు తిలక్ మైదానంలో పేరాల పట్టణ కాంగ్రెస్ కమిటీ యాజమాన్యాన పొగాకు కంపెనీ జాతీయ కార్మిక యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. వి. నాదం పంతులుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. డాక్టర్ దాసరి సుబ్రహ్మణ్యంగారు, శ్రీ జంజనం నరసింహంగారు, శ్రీ చిల్లర లక్ష్మీకాంతంగారు తదితర వక్తలు పట్టాభిగారి శక్తి సామర్థ్యాలను కొనియాడుతూ ప్రసంగించారు, డాక్టర్ పట్టాభిగారికి దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించవలసిందని భగవంతుని ప్రార్థించారు.

తునిలో

డాక్టర్ పట్టాభి జన్మదినోత్సవం శ్రీ రాజావారి హైస్కూలులో జరుపబడింది. పురప్రముఖులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పట్టాభిగారి పటాన్ని పురవీధులలో ఊరేగించారు. శ్రీ పొన్నాడ పాపయ్యరాజుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ కొంపెల్ల గోపాలంగారు పట్టాభిగారి జీవితాన్నిగురించి ప్రసంగించారు. తరువాత శ్రీ కొండపల్లి జగన్నాధదాసుగారు కాంగ్రెసు చరిత్ర హరికథ చెప్పారు శ్రీ పట్టాభి గారికి అభినందనాలతో ఆశీర్వాదాలతో సభ ముగిసింది.

చినకొండపల్లిగ్రామంలో

"డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం వైభవంగా జరుపబడింది. డాక్టర్‌గారి చిత్రపటం మేళతాళాలతో ఊరేగింపబడింది తరువాత శ్రీ చీకటి పరశురామనాయుడుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ గొర్రెల సూర్యనారాయణగారు పట్టాభిగారిని గురించి ప్రసంగించారు. గాంధీజీ ఆశయాలను డాక్టర్‌గారినాయకత్వాన కాంగ్రెస్‌నెరవేర్చగలదని ఆయన ఆశించారు. ఉత్సవ కార్యక్రమంలో ఆటల పోటీలు ఏర్పాటు చెయ్యబడినవి. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సుందరనారాయణగారు ఆటలలో గెలుపొందినవారికి బహుమతులను పంచిపెటారు. శ్రీ పోతుల గున్నయ్యగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

జగ్గంపేటలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం డాక్టర్ పి. జె. భూపతిగారి భవనంలో డి. వి. జగన్నాధరాజు (స్కూళ్ళ ఇన్స్‌పెక్టర్)గారి అధ్యక్షతను పెద్దసభ జరిగింది. "గీతాప్రచారక" శ్రీ అకెళ్ళ సూర్యనారాయణగారి ప్రార్థనా గీతంతో సభ ప్రారంభమైంది. జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ భూపతిగారు, 'శ్రీకారదర్శక' సి. వి. యస్. రామశాస్త్రి గారు డాక్టర్ పట్టాభిగారిని గురించి ఉపన్యసించారు. ఆంధ్ర మాతృగర్భ ముక్తాఫలమైన పట్టాభి సీతారామయ్యగారికి సంపూర్ణాయురారోగ్య జయసిద్ధిని శ్రీ పరమాత్మ ప్రసాదించిసాకుగాక అని సభవారు కోరుతూ తీర్మానించారు.

మంచికలపూడిలో

డాక్టర్ పట్టాభి జన్మదినోత్సవ సందర్భంలో గ్రామ కాంగ్రెస్‌కమిటీ యాజమాన్యాన డాక్టర్ వేదాంతం శ్రీనివాసాచార్యులుగారి అధ్యక్షతను బహిరంగసభ ఏర్పాటుచెయ్యబడింది. డాక్టర్ పట్టాభిగారికి చిరాయురారోగ్యాలను, అఖండ దేశసేవా శక్తిని భగవంతుడు ప్రసాదించవలసిందిగా ప్రార్థిస్తూ పలువురు ప్రసంగించారు, పట్టాభి సీతారామయ్యగారి నాయకత్వాన కాంగ్రెస్‌ద్వారా దేశ గౌరవ ప్రతిష్ఠలు అధికం కాగలవని వక్తలు ఆశించారు.

మాధవరంలో

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన ఆంధ్రనాయకుడు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి జన్మదినోత్సవ సందర్భంలో 24 వ తేదీ సాయంత్రం 4 గంటలకు బోర్డు ప్రాథమిక పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు శ్రీ సోమంచి శేషయ్యగారి అధ్యక్షతను, రాత్రి 8 గంటలకు హరిజనపేటలో నెహ్రూ పయోజన పాఠశాలలో పాఠశాల సంస్థాపకులు శ్రీ ప్రత్తి శేషయ్యగారి అధ్యక్షతను బహిరంగసభలు జరిగినవి. శ్రీయుతులు వట్టి సత్యనారాయణ, గరిమెళ్ళ సుబ్బారావు, వెంపటి వెంకటచలంగార్లు పట్టాభిగారి జీవితాన్నిగురించి ఉపన్యసించారు. పట్టాభిగారికి సంపూర్ణాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా ప్రార్థనలు చెయ్యబడినవి.

ఓలేరులో

శ్రీ కృషి విద్యాసంఘ సెకండరీ పాఠశాలలో 24 వ తేదీ సాయంకాలం 4 గంటలకు శ్రీ సుంకర వెంకట్రామయ్యగారి అధ్యక్షతను నూతనరాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం వైభవంగా జరుపబడింది. బాలబాలికలు 3 గంటలకు గ్రామంలో ఊరేగింపు జరిపారు. సభను శ్రీ రవవరపు రాఘవయ్యగారు ప్రారంభించారు. పాఠశాల కార్యదర్శి శ్రీ పున్నన చింపయ్యగారి వందనసమర్పణతో సభ ముగిసింది, అనంతరం బాలబాలికలకు ఫలాహారాలు పంచిపెట్టబడినవి.

తిరువూరులో

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం వైభవంగా జరుపబడింది. ఈ సందర్భంలో 24 వ తేదీ రాత్రి 8 గంటలకు బేసిక్‌స్కూలు ఉపాధ్యాయులు శ్రీ కొండపల్లి రామచంద్రరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు జనాబ్ మహమ్మద్ నూర్అలీ, విద్యార్థి కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. లక్ష్మీపతిగారు, శ్రీ మరింగంటి పార్థసారథి ఆచార్యులుగారు మరికొందరు పట్టాభిగారి సర్వతోముఖ విజ్ఞానాన్ని గురించి, మేధాశక్తి గురించి, ఆయన భారతీయులకు, ముఖ్యంగా సంస్థానప్రజలకు చేసిన సేవనుగురించి ప్రసంగించారు. తరువాత బేసిక్ స్కూలు ఉపాధ్యాయుల వినోదప్రదర్శనాలు జరుపబడినవి.

వెోపిదేవిలో

దివితాలూకా రైతు కాంగ్రెస్ ఆధ్వర్యాన నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో మేళతాళాలతో ఊరేగింపుజరిగింది. శ్రీపెదపోలు వెంకటాద్రిగారు బుర్రకథచెప్పారు. రాత్రి 7 గంటలకు యార్లగడ్డ రాజబాబయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది, శ్రీయుతులు వసుమర్తి యజ్ఞనారాయణశాస్త్రి. దివితాలూకా రైతు కాంగ్రెస్ కార్యదర్శి దోనపల్లి మధుసూదనరావుగార్లు పట్టాభిగారి రాజనీతి, కార్యదక్షత, దేశసేవానిరతులను గురించి ఉపన్యసించారు. ఆయనకు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ సభను ముగించారు. తరువాత ఫలాహారాలు పంచిపెట్టబడినవి.

బారువలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం 24 వ తేదీని స్థానిక కిసాన్ కూలీ కాంగ్రెస్ సంఘం యాజమాన్యాన జరుపబడింది. ఉదయం 6 గంటలకు ప్రభాతఫేరీ జరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు రథంపై డాక్టర్ పట్టాభి, గాంధీజీ, నెహ్రూలపటాలు ఊరేగించబడినవి. తరువాత స్థానిక కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అప్పన్న పాణిగ్రాహిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ దుర్గాప్రసాదుగారు సభను ప్రారంభించారు. శ్రీ రామమూర్తిగారు డాక్టర్ పట్టాభి జీవిత విశేషాన్నిగూర్చి, ప్రజల కర్తవ్యాన్నిగూర్చి ఉపన్యసించారు.

అమృతలూరులో

వివిధ బాలబాలికా పాఠశాలల సమిష్టి యాజమాన్యాన స్థానిక సంస్కృత కళాశాలా భవనంలో నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి జన్మదినోత్సవం వైభవోపేతంగా జరుపబడింది. శ్రీ కె. దేవసహాయంగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుతులు యన్. వెంకటేశ్వరశాస్త్రి, యన్ కృష్ణశాస్త్రిగార్లు పట్టాభి గాంధీజీ భక్తిని, ఆయన దేశసేవను ప్రశంసిస్తూ మాట్లాడారు. సమావేశకర్త శ్రీ మిక్కిలినేని భగవంతరావుగారి వందన సమర్పణంతో సభ ముగిసింది, తరువాత చందన తాంబూలాలు, పండ్లు, పంచదార పంచిపెట్టబడినవి.

నాగాయతిప్పలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో నాగాయతిప్ప గ్రామంలో పెద్ద ఊరేగింపు జరిగింది. గద్దే గురవయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు వేములపల్లి నారాయణ, వేములపల్లి వెంకటరత్నం, దావులూరి వెంకటేశ్వరరావుగార్లు డాక్టర్ పట్టాభిగారి జీవిత విశేషాన్నిగురించి, ఆయన దేశసేవను గురించి, సర్వతోముఖ విజ్ఞానాన్నిగురించి ప్రసంగించారు తరువాత సభికులకు ఫలహారాలు పంచిపెట్టబడినవి.

కొల్లూరులో

డాక్టర్ పట్టాభిగారి 69 వ జన్మదినోత్సవం ఊరేగింపుతో, బహిరంగసభతో వైభవంగా జరుపబడింది. శ్రీయుత తాడేపల్లి సూర్యనారాయణగారు సభకు అధ్యక్షత వహించారు. డాక్టర్ ఖండ్రిక బ్రహ్మయ్యగారు పట్టాభిగారి జీవిత విశేషాన్ని గురించి ఆయన బహుముఖ విజ్ఞానాన్ని గురించి, ప్రసంగించారు. డాక్టర్ పట్టాభిగారికి భగవంతుడు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా ప్రార్థిస్తూ అధ్యక్షులు ఉపన్యసించారు.

కపుతరంలో

డాక్టర్ పట్టాభిగారి 69 వ జన్మదినోత్సవం కపుతరం గ్రామ కాంగ్రెస్‌సంఘం యాజమాన్యాన వైభవంగా జరుపబడింది. ఉదయం ఊరేగింపు జరిగింది. శ్రీ పట్టాభిగారికి భగవంతుడు దీర్ఘాయురారోగ్యాలను ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థించారు.

అలవమూరులో

తరుణసాహితీసమితి కార్యాలయంలో డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం శ్రీ దూర్వాసుల సత్యనారాయణగారి అధ్యక్షతను జరుపబడింది. పట్టాభిగారి శక్తిసామర్థ్యాలను కొనియాడుతూ శ్రీయుతులు పరశింహదేవర జనార్దనశాస్త్రి, పురాణపండ రామమూర్తి, సమితి కార్యదర్శి. చిర్రావూరి సుబ్రహ్మణ్యంగార్లు ప్రసంగించారు.

ఇతర గ్రామాలలో

మద్రాసు, నవంబర్ 29—

ఆంధ్రదేశంలో దిగువ పట్టణాలలో గ్రామాలలో నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం 24 వ తేదీని జేగీయమానంగా జరుపబడ్డట్లు మా కార్యాలయానికి వార్తలు వచ్చినవి:— (ఎడిటర్)

భీమునిపట్నం, అమరవరం, గుత్తావిల్లి, చిలుకూరు. రావికంపాడు, దుళ్ళ, కొత్తపేట, నరసన్నపేట, సింగరేణి, కొలకలూరు, కోసూరు, విశాఖపట్నం, తోటవారిపాలెం, సూర్యాపేట, (నిజాం సంస్థానం), ప్రొద్దుటూరు, వీరులపాడు, వినయాశ్రమం (కావూరు). నిడుబ్రోలు, ఇరువుళపాడు, చినఓగిరాల, పెదకళ్లేపల్లి, మోవర్రు, విస్సాకోడేరు, కారెంపూడి.

"ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణం నిస్సందేహం": నెల్లూరు సమావేశంలో ఆచార్య రంగా ఉద్ఘాటన

"నెహ్రూ, పటేల్ ప్రకటనలు మనకు వర్తించవు"

నెల్లూరు, నవంబర్ 28—

నెల్లూరు జిల్లా పత్రికా రచయితల సంఘంవారు నిన్న సాయంత్రం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులైన ఆచార్య రంగాగారికి తేనీటివిందు చేశారు.

తరువాత జరిగిన గోష్ఠిలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్నిగురించి ప్రశ్నించగా శ్రీ రంగాగారు ఆంధ్రరాష్ట్రం అనివార్యంగా సిద్ధించి తీరగలదనీ, దేశనాయకులు దేశం అంతటినీ భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విభజించుటకు వ్యతిరేకాభిప్రాయాన్ని తెలియజేస్తున్నారేగాని, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వారెన్నడు ప్రతికూలురుకారనీ, ఆంధ్రులేగాకుండా తమిళసోదరులు కూడా రాష్ట్రవిభజనను సమ్మతించినందున, ఈ విభజన కేవలం పరిపాలనను సుకరంచెయ్యడంకొరకే చెయ్యబడుతున్నందున అచిరకాలంలోనే జరుగగలదని చెప్పారు.

చెన్నపురిని గురించిన తగాదాను పరిష్కరించడానికి ఒక ట్రిబ్యూనల్‌ను ఏర్పాటు చెయ్యాలనీ, ఆట్రిబ్యూనల్ తీర్పు అంతిమనిర్ణయంగా ఉభయులను బద్ధులను చేసేదిగాను ఉండాలని అన్నారు.

విశాలాంధ్ర నిర్మాణాన్ని గురించి ప్రశ్నించగా హైదరాబాద్‌లోని తెలంగాణాను ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలసిందని మనం ఆందోళన చెయ్యడంవల్ల ప్రయోజనం కలగకపోవచ్చుననీ, ఇటీవల హైదరాబాద్‌లో గోల్కొండ అనే పత్రిక విశాలాంధ్ర నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రచారంచేస్తున్నదనీ, ఇట్టిపరిస్థితులలో తెలంగాణావారు వారంతటవారు మనతో కలిసినచో ఆంధ్రుల పురోభివృద్ధికి అనువుగా వుంటుందని ఆయన చెప్పారు.

ధాన్యంధరలనుగురించి మాట్లాడుతూ, మద్రాస్ ప్రభుత్వంవారు ధాన్యం ధరలను పెంచినందుకు ప్రత్యేక కారణమేమీలేదనీ దేశమంతటా ఒకే విధమైన ధరలను ఏర్పాటు చెయ్యడం కోసం ధరలు హెచ్చించవలసివచ్చిందనీ, మద్రాసు ఒరిస్సా రాష్ట్రాలలో తప్ప మిగిలిన రాష్ట్రాలలో ఎక్కడా ధాన్యంధర మణుగు ఒకటికి 9 రూపాయలకు తక్కువ లేదనీ, ఈ పెరుగుదల ప్రభావ్యాన్ని తగ్గించడానికి ఆటంకం కాజాలదని సమాధానమిచ్చారు.

పత్రికలలో పరస్పరం నిందాస్పదములు వ్రాతలను ప్రకటించడం పత్రికారచయితల ఆత్మగౌరవానికి భంగకరమనీ, పత్రికలలో ప్రచురింపబడు వ్రాతలు, ప్రజాభిప్రాయాన్ని సక్రమమైన మార్గాలలో నడిపించడానికి మార్గదర్శకంగా ఉండాలని స్థానిక పత్రికారచయితలకు హితవు చెప్పారు. శ్రీ కొట్టా ఆదిశేషయ్యగారి వందనసమర్పణంతో సమావేశం ముగిసింది.

"మహాత్ముని అనుచరుడను కావడం నా మహద్భాగ్యం"

మంత్రి శ్రీ కళావెంకట్రావుగారి ఉద్ఘాటన

కొవ్వూరు, నవంబర్ 28—

కొవ్వూరులో బాపూజీ నగర్‌కు శంకుస్థాపన చేస్తున్న సందర్భంలో మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ఈ విధంగా తెలియజేశారు:

"భాషాప్రయుక్త రాష్ట్రాలు నూతన సంవత్సరాదినాటికి ఏర్పడవచ్చునని తోస్తుంది, ఇప్పుడు తూర్పు గోదావరిజిల్లాలో ప్రభుత్వ వ్యవహారాలు తెలుగులో జరుగుతున్నవి. పశ్చిమ గోదావరి జిల్లాలోకూడా రెండు, మూడు నెలలలో ప్రభుత్వ కార్యకలాపాలు తెలుగులో జరగగలవు.

"గాంధీజీ అనుచరులలోను, దేశస్వాతంత్ర్యం కోసం పాటుపడిన వారిలోను, నేనుకూడా ఒకణ్ణి కావడం నా మహద్భాగ్యం, గాంధీజీ చితాభస్మం గోదావరి మహానదిలో కలపడం నా జీవితంలో ఒక మహత్తర ఘట్టం. మహాత్ముని జ్ఞాపకంచేసే ఈ "బాపూజీ నగర్"కు శంకుస్థాపనచెయ్యడం నాజీవితంలో రెండవ గొప్ప ఘట్టం, ఇవి నా జీవితంలో మరువరానివి."

శ్రీమతి కొరప్రోలు రంగమ్మగారిచే నడపబడుతున్న హిందీ బాలికా పాఠశాలవారు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు. మంత్రి సమాధానం చెబుతూ ఈ పాఠశాలకు, ప్రభుత్వం తగు సహాయం చేసేటట్లు చూస్తానన్నారు.

శ్రీ అద్దాల అరవాలరాజుగారి కుమారుడు సుబ్బరాజు మంత్రిని ప్రశంసిస్తూ పద్యాలు చదివారు. 'వేదాంతకవి "గారు కూడా మంత్రి గౌరవార్థం "ప్రయాణాంజలి" సమర్పించారు.

శ్రీ మాగంటి బాపినీడు (ఎం. ఎల్. ఎ.) గారు మాట్లాడుతూ, జమీందారీ బిల్లును శ్రీ వెంకట్రావుగారు అసెంబ్లీ ఆమోదం, కౌన్సిల్ ఆమోదం పొందేటట్టు చేశారనీ, ఈ బిల్లుకు ఆటంకాలు కలగకుండా గవర్నర్-జనరల్ శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారిగారితోకూడా సంప్రదించారనీ చెప్పారు.

మద్రాసు ప్రధాని శ్రీ ఓమండూర్ రామస్వామి రెడ్డియార్, మద్యనిషేధశాఖామంత్రి. డాక్టర్ ఎస్. గురుపాదం, సహకారశాఖామంత్రి శ్రీ కలూరిచంద్రమౌళిగారు, పరిశ్రమలశాఖామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు, పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు. గ్రామోద్ధరణశాఖ మంత్రి శ్రీ నెముల కూర్మయ్యగారు, శ్రీ దామెర్ల వెంకటరామస్వామి పంతులుగారు మరికొందరు ప్రముఖులు సందేశాలు పంపారు.

శ్రీ కోమారి కృష్ణారావుగారు, కొవ్వూరు సహకార గృహనిర్మాణ సంఘంవారు శ్రీ వెంకట్రావుగారికి విందుచేశారు.

కార్యక్రమంలో నాలుగైదు వందలమంది పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా యువజన కాంగ్రెస్ వర్కర్ల సమావేశం శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి (ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు) గారి అధ్యక్షతను డిసెంబర్ 8 వ తేదీ ఉదయం 9 గంటలకు పెనుగొండలో జరుగుతుంది. సాయంత్రము 4 గంటలకు బహిరంగసభ జరుగుతుంది.

డైరెక్టొరేట్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్

డెవలప్‌మెంటు డివిజన్ (మెకానికల్) షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ.

ప్రకటన

ఫౌండరీలకు 1949 లోని II, III, IV|-పీరియడ్లలో పిగ్ ఐరన్ కేటాయింపు

తమ తమ రాష్ట్రీయ ప్రభుత్వాలద్వారా 1949 లో మిగిలివున్న ఈ క్రింది పీరియడ్లకు పిగ్ ఐరన్ కేటాయింపు కోసం ఫౌండరీలు దరఖాస్తులను పంపుకోవచ్చునని యిందుమూలంగా తెలియ చేయడమైనది.

పీరియడ్ II|1949	15 జనవరి 1949
పీరియడ్ III|1949	15 ఏప్రిల్ 1949
పీరియడ్ IV|1949	15 జూలై 1949

డైరెక్టొరేట్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్‌వారి జాబితాలోవున్న ఫౌండరీలు ఈ పీరియడ్‌లలో పిగ్ ఐరన్‌ను పొందగోరితే, తమ దరఖాస్తులు డెవలప్‌మెంట్ ఆఫీసర్ (మెకానికల్) పిగ్ ఐరన్ సెక్షన్, డి. జి., ఐ అండ్ ఎస్., షాజహాన్ రోడ్, న్యూఢిల్లీవారికి, పైన ఉదహరించిన తేదీలు దాటకుండా చేరేటట్లు పంపించాలి.

జాబితాలో లేని కొత్త ఫౌండ్రీలు IV|1948, III వ పీరియడ్ కోసం జరిగిన ప్రకటనలో సూచించిన ప్రకారం పూర్తి వివరాలు తెలియజేయనిదే వాటి దరఖాస్తులు పరిశీలించబడవు.

[సం] జె. సి. ఘోష్,
డైరెక్టర్ జనరల్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్,

No: O. D. I. (F. 3) |331|48.

కర్నూలు పురపాలకసంఘము

ఒక ఫోర్డ్ సన్, కోల్డు స్టార్టింగు, పారిఫాయిలు, 30 BHP యింజను, దాని సామానులతో సహా 15-12-48 తేదీన ఉదయము 9 గంటలకు పీల్లు కరకరా ఆవరణములో బహిరంగవేలము వేయబడును. అమ్మకపు షరత్తు వగయిరాలు కర్నూలు పురపాలకసంఘం కచ్చేరిలో తెలిసికొనవచ్చును. పాట పాడదలచినవారు 600 రూపాయలు ధరావత్తు కట్టి పాడవలెను.

(సం) సి. వి. సుబ్బయ్య,
కమిషనరు, కర్నూలు.

ట్రేడ్ మార్క్ హెచ్చరిక



పైన సూచించిన ట్రేడ్ మార్క్ ను నెయ్యి, వెన్న మొదలైనవాటికి ఉపయోగించడంనిమిత్తం 1940 వ సంవత్సరపు ట్రేడ్ మార్క్ చట్టం ప్రకారం నం. 85638 గా రిజిస్టర్ చేసుకున్న కోయంబత్తూరు, పల్లడం, శ్రీ కృష్ణాదాస్ జమ్నాదాస్ గారికి ఇండియా గవర్నమెంటువారు సర్టిఫికేటు ఇచ్చివున్నారు. అందువలన నెయ్యి, వెన్న వ్యాపారస్థులు ఈ ట్రేడ్ మార్క్ ను అనుకరించరాదు. ఈ ట్రేడ్ మార్క్ ను దుర్వినియోగం చేసేవారు చట్టం ప్రకారం క్రిమినల్, సివిల్ చర్యలకు గురికాగలరని ఇందు మూలంగా ఎల్లరకు తెలియచేయడమైనది.

రిజిస్టర్ చేయువారు:

ఎల్. ఆర్. స్వామి,
గవర్నమెంట్ రిజిస్టర్డు ట్రేడ్ మార్క్ ఏజెంట్,
వెస్ట్ బోలివార్డ్ రోడ్డు, తిరుచినాపల్లి

మీ క్లెయిము వెనువెంటనే చెల్లింపు జరగాలనే మీ కోరిక

అందుకు మేము పూచీపడుతాము:
దానికి ఇదే నిదర్శనం!!

శ్రీ పడాల తలుపులు, పీకర్, కొత్తపేట, గొల్లప్రోలు, వయా పిఠాపురం, సౌత్ ఇండియా, 6-2-1948 వ రు. 1,000/- కి మా కంపెనీలో భీమాచేశారు. ఆయన క్వార్టర్లీ ప్రీమియం సొమ్ము రు. 18-1-0 చెల్లించి, 1948 జూలై 9 వ తేదీని మరణించారు. అంతట మా కంపెనీ జారీచేసిన క్లెయిమ్ఫు పత్రాలను సక్రమంగా పూరించి 27-10-48 వ మాకు అందజేయడమైనది. వెంటనే ఆయన భార్య శ్రీమతి సమ్మన్న కొండమ్మకు 28-10-48 మా చెం. నెం 066986 హిందూ బ్యాంక్ లిమిటెడ్ చెక్కుద్వారా రు. 1000 క్లెయిము చెల్లించబడినది. మేము ఆయనభార్యకు చేసిన ఉపకారం ఏమీ లేదు. ఆమె భర్త మా కంపెనీ పట్ల విశ్వాసాన్ని వుంచినందుకు, మా బాధ్యతను మేము నిర్వర్తించాము. ప్రతి కుటుంబీకుడు తన ప్రియమైన భార్యకు, బిడ్డలకు విధిగా కొంత ఏర్పాటుచేసివుంచాలి. మీకు సేవచేసే భాగ్యం మాకు కలిగించండి!! మా రేట్లు చాలా తక్కువ అయినవి. లాభాలన్నీ సభ్యులకే చెందుతాయి.

సౌత్ ఇండియాలో మాకు ప్రాతినిధ్యంలేని ప్రాంతాలలో ఏజెన్సీలకై ఈ క్రిందివారికి దరఖాస్తులు పంపవచ్చును. శ్రీ ఎల్. బి. సులన్, మేనేజింగ్ డైరెక్టర్, కరాచీ మ్యూచువల్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, హెడ్డాఫీసు, వయా బజార్, పోస్ట్ బాక్స్ 77, అక్బర్.

ఆర్. రంగరావు, డివిజనల్ మేనేజర్,
జి. సింహాద్రి రావు, మేనేజర్, ఆంధ్రా బ్రాంచి.

శ్రేష్ఠమైన రబ్బర్ బెలూనులు

అతి కవీపుధర. గ్రోసు ధర ఎనిమిది అణాలు. (0-8-0). వి. పి. పి. ఖర్చు అదనం. 25 గ్రోసులకు తక్కువ కాని ఆర్డర్లు అంగీకరించబడును. ఈ క్రింది విలాసానికి వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

SUMANT P. DESAI,
71-2, Nagar Das Road,
Andheri, BOMBAY.

మీ భవిష్యత్తు గురించి జోస్యం ఉచితం

ఈ అద్భుత మహిమను పరిశోధించండి

12 నెలలవరకు మీ భవిష్యత్తును గురించి జోస్యం ఉచితం. అంతేకాక మీ బాధల నివారణకు ఆశయసిద్ధికి తోడ్పడే "గుడ్ లక్ రింగ్" తగ్గింపు ధరకు పంపబడుతుంది. ఒక్క పువ్వు పేరు, లేక మీరు లేఖవ్రాసిన వేళను ఈ క్రింది విలాసానికి తెలియపరిస్తే చాలు:—

ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులోనే.

Prof. COMAR, 14, G. B. Road, DELHI.

కుష్ఠు ★ బొల్లి

సగ్గైనా స్పోటకపుమచ్చలు, పెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

జయపూర్ కాంగ్రెస్ మహాసభ

ఆంధ్ర ప్రతినిధులకు రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి హెచ్చరిక

విజయవాడ, నవంబర్ 29—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:—

"జయపూర్ కాంగ్రెస్ మహాసభలకు వెళ్ళ దలచుకున్న ఆంధ్ర ప్రతినిధులు, కాంగ్రెస్ సేవకులు, సోదరసంస్థల సేవకులు, డిసెంబర్ 5 వ తేదీలోగా రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి తెలియ జెయ్యాలి.

"డిసెంబర్ నెలలో జయపూర్ లో చలి బాగ ఎక్కువ. కనుక, కాంగ్రెస్ సభలకు వెళ్ళేవారు ఉన్నిదుస్తులు, శాలువలు, తెచ్చుకోడం అవసరం.

"కాంగ్రెస్ సోదరసంస్థల వర్కర్ల ఆయా జిల్లా, తాలూకా, పట్టణసంఘాల సిఫార్సు పత్రాలతో దరఖాస్తు పెట్టుకోవాలి. వారిలో అర్హులైన వారికి మాత్రమే-వర్కర్ల సర్టిఫికేట్లు యివ్వబడు తవి. వారికిమాత్రమే తగ్గింపుధరలకు టికెట్లు లభించగలవు.

"కాంగ్రెస్ వర్కర్ల సర్టిఫికెట్లు, ప్రతినిధుల సర్టిఫికేట్లుకూడా డిసెంబర్ 10 వ తేదీ నుంచి కాంగ్రెస్ మహాసభలు జరిగే గాంధీనగరంలో తెరువబడు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో అందజేయబడుతవి.

"ప్రతినిధులకు, కాంగ్రెస్ వర్కర్లకు, రాష్ట్రాల వారిగా క్యాంపులు (బసలు) ఏర్పాటు చెయ్యబడినవి. బసచార్జి ఒకొక్కరికి 5. రూపాయలు. ఈ చార్జి చెల్లించిన ప్రతినిధులు, ప్రేక్షకులకు మాత్రమే 14 వ తేదీనుంచి 20 వ తేదీవరకు ఆహ్వాన సంఘంవారు బసలు ఏర్పాటు చేస్తారు. ఇతరులు ఎవరిపనులు వారే చూచుకొనవలసి వుంటుంది జయపూర్ లో విడిగా బస సౌకర్యాలు లభించడం కష్టం కావున జయపూర్ వెళ్ళగోరే ఆంధ్ర ప్రతినిధులు, ప్రేక్షకులు, కాంగ్రెస్ సేవకులుగూడా ముందుగా 5 రూపాయల రుసుము చెల్లించి, బసలను రిజిస్టర్ చేయించుకోడం మంచిదని హెచ్చరిస్తున్నాము."

సేలం జిల్లాలోని తెలుగు ప్రాంతాలు

కర్నాటక యూనియన్ లీగ్ ప్రచారంపై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విమర్శ

విజయవాడ, నవంబర్ 27—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:

"కర్నాటక యూనియన్ లీగ్ వారు సేలంజిల్లాలోని హోసూరు తాలూకా, కృష్ణగిరి, ధర్మపురి తాలూకాలలోని ఉత్తరభాగాలు కర్నాటకరాష్ట్రానికి చెందాలంటూ ప్రచారం చేస్తున్నారని రిపోర్టులు వస్తున్నవి. ఈ ప్రాంతాలలో నివసించే ప్రజలలో అత్యధిక సంఖ్యాకులయిన ఆంధ్రులు ఈ అన్యాయప్రచారానికి లోబడిపోగూడదని నేను వారిని కోరుతున్నాను. ఈ తెలుగు ప్రాంతాలలో వున్న 250 లోయర్ ఎలిమెంటరీ స్కూళ్ళు, 150 అప్పర్ ఎలిమెంటరీ పాఠశాలలలో సుమారు 20,000 విద్యార్థులున్నారు. వీరిలో తమిళం నేర్చుకునేవారు 5000 మంది. మిగిలిన 15000 మంది తెలుగు నేర్చుకొంటున్నవారే. అంతేగాక ఈ ప్రాంతాలలో కన్నడం బోధించే పాఠశాల ఒక్కటికూడా లేదు. 1912 వ సంవత్సరంవరకు ఈ ప్రాంతాలలో కోర్టుభాషగా తెలుగే వ్యవహరించబడుతూ వచ్చింది. ఇప్పటికి దాఖ్యుమెంట్లు తెలుగులోనే వ్రాయబడుతున్నవి. ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు తెలుగువారే. కావున, తెలుగు తెలిసిన ఆఫీసర్లే నియమించబడుతున్నారు. ప్రభుత్వం ఈ ప్రాంతంలో తెలుగు ట్రెయినింగ్ స్కూలు స్థాపించాలని కూడా నిర్ణయించిన దని తెలుస్తున్నది. ఇప్పుడు అత్యధిక సంఖ్యాకులుగా తెలుగు ప్రజలు నివసించే సేలం జిల్లాలోని ప్రాంతాలు చిత్తూరు జిల్లానుంచి వేరుచేయబడి సేలంజిల్లాలో కలిపివేయబడినవనే సంగతి అందరికీ సువిదితమే. కర్నాటక ప్రాంతీయులు ఈ ప్రాంతాలు తమ రాష్ట్రానికి చెందవలెనని కోరడం అసమంజసం. ఆ విధంగా ప్రచారంచెయ్యడం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధం. ఈ ప్రాంతాలు సాంస్కృతికంగా, భౌగోళికంగా ఆంధ్రరాష్ట్రంలోనే చేరదగినవి.

"ఆంధ్రరాష్ట్రం సరిహద్దులను నిర్ణయించే సమయానికి హోసూరుతాలూకా కృష్ణగిరి, ధర్మపురి తాలూకాలలోని ఉత్తరభాగాలు, కుప్పం, గుడియాత్తం తాలూకాలు కలిపి ఒక జిల్లాగా ఏర్పరచే అవకాశాలు చాలావున్నవి. ఈ జిల్లాకు హోసూరు ప్రధాన కేంద్రంగా వుండవచ్చును."

అఖిలభారత యువజన కాంగ్రెస్ సమావేశం

మద్రాసు, నవంబర్ 29—

కాంగ్రెస్ యువజనులందరూ కాంగ్రెస్ మహాసభలకు ఒక రోజు ముందుగా సమావేశం అవుతారని అఖిలిండియా యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ రాజనారాయణ్ వ్రాస్తున్నారు.

శ్రీ ఆర్. ఎస్. విద్యార్థి (మీరట్) కార్యదర్శిగా న్యూ ఢిల్లీలో ఒక ఆర్గనైజింగ్ కమిటీకూడా ఏర్పడిందని తెలియజేస్తున్నారు.

బళ్ళారిజిల్లా రాయలసీమ మహాజనసభ డిసెంబర్ 8 వ తేదీన ఆలూరులో జరుగుతుంది. ఈ సభను జరపడానికి శ్రీహరదగేరి రామలింగారెడ్డిగారు ఆహ్వానసంఘాధ్యక్షులుగాను, శ్రీయుతులు డి. మల్లారెడ్డి, పి. విరూపాక్ష రెడ్డిగార్లు కార్యదర్శులుగాను, శ్రీ రాజా నారాయణ శెట్టిగారు, కోశాధికారిగాను ఎన్నుకోబడ్డారు. బళ్ళారి జిల్లా ధాన్యం ఉత్పత్తిదార్ల మహాసభనుకూడా డిసెంబర్ 8 వ తేదీని జరపడానికి తీర్మానించబడింది.

తెలుగునాట బ్రాడ్ కాస్టింగ్

విజయవాడ రేడియో కేంద్ర సంస్థాపనద్వారా అపార దోహదం చేకూరగల సూచనలు

విజయవాడలో రేడియో కేంద్రం స్థాపించబడడంతో ఆంధ్రుల చిరస్వప్నము ఫలించినది. తెలుగు ప్రాంతాలన్నింటికి కలిపి ప్రత్యేకంగా, ఒక రేడియో కేంద్రాన్ని స్థాపించడమనేది, ఆలిండియా రేడియో విస్తృతికి ఇండియా ప్రభుత్వం తలపెట్టిన తొలిప్రణాళికలలో ఒకటి. ఈ ప్రణాళిక ననుసరించి ఈ రేడియో కేంద్రం చిరకాలం క్రిందనే స్థాపించబడివుండేది. కాని, యుద్ధం రావడంవల్ల ఆ ప్రణాళిక మూలపడింది. యుద్ధసమయంలోకూడా ఆలిండియా రేడియో విస్తృతికి గొప్ప ప్రయత్నం జరిగింది కాని, యుద్ధంలో విజయాన్ని సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కృషి అంతా జరిగింది. అయితే, ఇది అంతా యుద్ధ కృషిలో ఒక అంతర్భాగంగా జరిగిపోయింది. అలాంటి పరిస్థితులలో శాంతి కాలంలో ప్రజల కాంక్షలను మన్నించడం సాధ్యం కాదని ప్రభుత్వం భావించింది. యుద్ధంవల్ల కొంత మేలు, కొంతకీడు జరుగకపోలేదు. భారతదేశంలో ప్రాంతీయంగా రేడియో స్టేషన్లు స్థాపించే కార్యక్రమం తాత్కాలికంగా ఆగిపోయినా, విదేశాలలోని శ్రోతలకోసం ఆలిండియా రేడియో చేసే ప్రసార కార్యక్రమం అంతా ఒక దారికి వచ్చింది. నూరు కిలోవాట్ల ప్రసార యంత్రాలు రెండింటిని స్థాపించడంతో ఆలిండియా రేడియో కార్యక్రమాలను ప్రపంచంలో ఏమూల నుంచైనా వినడానికి వీలుకలిగినది. యుద్ధపరిస్థితులవల్ల రేడియోలకు కొరత ఏర్పడింది. ఇందువల్ల ఎక్కువమంది ప్రజలకు రేడియో వినే అవకాశాలు తగ్గిపోయినా, ఇండియాలో మాత్రం ప్రజలకు రేడియో వినాలనే ఆసక్తి ఎక్కువైంది. విజయవాడ రేడియో కేంద్రం కొంత ఆలస్యంగానైనా, మంచి అనుకూల పరిస్థితులలో ప్రారంభించబడుతున్నది.

విజయవాడలో బ్రాడ్ కాస్టింగ్ కు ఎలాంటి అవకాశాలున్నవి? ఇటీవల అయిదు సంవత్సరాల క్రితం మాజీ మైసూరు, ఒకాయన ఒక సందర్భంలో ప్రసంగిస్తూ, బ్రాడ్ కాస్టింగ్ అభివృద్ధికి ఇండియాలో అనేక ప్రత్యేక సౌకర్యాలు, అవకాశాలు వున్నవని అన్నారు. ఆరోజులలో బ్రాడ్ కాస్టింగ్ ను గురించిన ప్రత్యేకదృక్పథం ఎవ్వరికి అంత ఎక్కువగా వుండకపోవడంతో, ఆ మైసూరు తన ప్రకటనతో ఎంతో ఆశాభావాన్ని ప్రకటించాడని కొందరు భావించారు. కాని, ఈ మాట విజయవాడ కేంద్రానికి, ఆ పరిసర ప్రాంతాలకు చక్కగా అన్వయిస్తుంది. తెలుగు జిల్లాలలో ఇప్పుడు మొత్తం ఎనిమిదివేలమంది రేడియో లైసెన్సుదారులు వున్నారు. కాని, తెలుగు కార్యక్రమాలను వినే శ్రోతలసంఖ్య ఇంతకంటే చాలా ఎక్కువని చెబితే అది అతిశయోక్తి కాజాలదు. ఈ సంఖ్యలను ఇదివరలో, ఆలిండియా రేడియో నూతన కేంద్రాలను స్థాపించిన ఇతర ప్రాంతాలలో సంఖ్యలతో పోల్చిచూచినప్పుడు ఇక్కడ రేడియో స్టేషన్ స్థాపించడం సమంజసంగానే వున్నది. ఉదాహరణకు ఒక్క సంగతి. ఆస్సాం రాష్ట్రం అంతటిలో సుమారు 3600 రేడియో సెట్లు మాత్రమే వున్నవి. ఒరిస్సాలో వేయిమాత్రమే. చివరకు, బీహారు, సి. పి. లలో కూడా, రేడియో సెట్ల సంఖ్య ఇంతకన్న ఏ కొంచెమో ఎక్కువ. అంతే.

ఆంధ్రదేశంలో, రేడియో లైసెన్సుల సంఖ్య ఇటీవల సంవత్సరాలలో చాలా వృద్ధిచెందింది. 1941వ సంవత్సరం ప్రారంభంలో 2836 సెట్లు మాత్రమే వుండేవి. ఈ ఏడు సంవత్సరాలలో ఈ లైసెన్సుల సంఖ్య మూటికి మూటయాలై వంతుల వృద్ధిఅయింది.

ఈ ఏడు సంవత్సరాలలోను రిసీవర్ సెట్లు విపరీతమైన ధరలకు మాత్రమే లభ్యమవుతూ వుండేవన్న సంగతిని గమనిస్తే ఇది మనకు ఎంతో ప్రోత్సాహకరంగావుండగలదు.

ఏప్రాంతంలో అయినా బ్రాడ్ కాస్టింగ్ బాగా అభివృద్ధి అవాలంటే ఆప్రాంతంలో విద్యుచ్ఛక్తి అందరికీ అందుబాటులో వుండడమే కాకుండా, రేడియోలుకూడా చౌకగా లభ్యంకావడం ఎంతో అవసరం. ఇప్పటి పరిస్థితులనుబట్టిచూస్తే, ఈ రెండుకూడా అనతికాలంలోనే ప్రజలకు లభ్యమయ్యే అవకాశాలు కనపడుతున్నవి. ఆంధ్రదేశంలో అచిరకాలంలోనే, పరిశ్రమలుఅభివృద్ధి కానున్నవి. ఇందుకోసం దేశమంతటా హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులను నిర్మించడంకోసం మొత్తం 15 కోట్ల రూపాయలు ఖర్చు చెయ్యవలెనని నిర్ణయించబడింది.

మద్రాసు ఒరిస్సా సరిహద్దులలో వున్న "మచికుండ" ప్రాజెక్టు నిర్మాణం 1951 నాటికి పూర్తికాగలదని తెలుస్తున్నది. ఇందువల్ల విశాఖపట్టణం, గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఎంతో ఉపయోగమున్నది. ఈలోగా ఈ ప్రాంతాలలో వున్న ప్రజల అవసరాలను తీర్చడంకోసం, విజయవాడ, విశాఖపట్టణాలలో వున్న థర్మల్ స్టేషన్ లలో ఉత్పత్తి 9000 కిలోవాట్లవరకు పెంచబడింది. రాయలసీమ జిల్లాలకు ఎక్కువగా ఉపకరించగలదని భావించబడుతున్న తుంగభద్ర హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం 1952 నాటికి పూర్తికాగలదని తెలుస్తున్నది. ఈ నిర్మాణం పూర్తికాకముందే ఈ ప్రాంతమంతా ఎలెక్ట్రిక్ తీగలు వెయ్యడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. ఇవన్నీ కాకుండా, ఉత్తరజిల్లాల ఉపయోగం కోసం రామపాదసాగరం ప్రాజెక్టు వుండనే వున్నది.

తెలుగుజిల్లా అన్నింటిలో మొత్తం 28 వేల మందికి విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యబడుతున్నది. వారిలో మూడువవంతుమందికి రేడియోసెట్స్ వున్నవి. వచ్చే రెండుమూడుసంవత్సరాలలో ఈ ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికావడంతో ఆంధ్రదేశం అంతటా విద్యుచ్ఛక్తిని తీసుకువెళ్ళే తీగలు పలవలె అల్లుకొని పోగలవు.

బ్రాడ్ కాస్టింగ్ అభివృద్ధికావాలంటే మరొక ముఖ్యమైన అంశం ప్రజాసామాన్యానికి అందుబాటులో వుండగలంత తక్కువ ధరలకు రేడియో రిసీవర్లు లభ్యంకావాలి ఇప్పుడు ఇండియాలో స్థాపించబడిన కొత్త రేడియో కేంద్రాలన్నీ "మీడియం వేవ్" బ్రాడ్ కాస్టింగ్ స్టేషనులే. ఇండియాలో బ్రాడ్ కాస్టింగ్ అభివృద్ధికోసం ఇండియా ప్రభుత్వం తయారుచేసిన అష్టవర్ష ప్రణాళికననుసరించి ఈ మీడియం వేవ్ స్టేషన్లను ప్రారంభించడానికి కారణం మధ్యతరగతి ఆదాయం వచ్చేవారికందరికీ చౌకగావుండే మీడియం వేవ్ సెట్లను ప్రోత్సహించడంకోసమే.

రేడియో వినడం చౌక అయ్యేటంతవరకు ఇందులో గమనించదగినంత అభివృద్ధి కానరావడం కష్టం. యుద్ధం ముగిసిన తర్వాత రేడియో సెట్ల ధరలు తగ్గినట్టు కనపడుతున్నా, ఇప్పటికి అవి ఇండియాలో సామాన్య మానవునికి అందుబాటులో లేవు. ఈ సందర్భంలో రేడియోల వర్తకులు నిర్వహించవలసిన ప్రధానపాత్ర ఒకటి వున్నది. ప్రావిన్షియల్ బ్రాడ్ కాస్టింగ్ శాఖవారు కూడా ప్రజాసామాన్యానికి అందుబాటులో వుండేటట్టు చౌకగా రిసీవర్లను తయారు చెయ్యడానికి కృషిచేస్తున్నారు. అందువల్ల ఇండియాలో, ముఖ్యంగా విజయవాడలో బ్రాడ్ కాస్టింగ్ ను బాగా అభివృద్ధి చెయ్యడానికి కృషి జరుగుతున్న సమయంలో విజయవాడ రేడియో కేంద్రం ప్రారంభించబడుతున్నది.

గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

బడ్జెటు ప్రతిపాదన త్రోసివేత

గుడివాడ, నవంబర్ 26—

నేడు జి. సుబ్రహ్మణ్య గుప్తగారి అధ్యక్షతను గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ సమావేశం కౌన్సిల్ హాలులో జరిగింది. 22 మంది సభ్యులు హాజరైనారు. ప్రేక్షకులు వందలాదిగా గుమిగూడారు. గుడివాడ మునిసిపల్ కమీషనర్ శ్రీ టి. బసవప్పగారు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

అధ్యక్షులు 1949-50 సంవత్సరం బడ్జెటు ప్రతిపాదనలను కౌన్సిలర్లచే ఆమోదింపజేసి, ప్రభుత్వానికి పంపడం నిమిత్తం ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. బడ్జెటు ప్రతిపాదనలను సమావేశంలో చదవగా కౌన్సిలర్ శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యంగారు, సమావేశాన్ని అవ్యవధిగా ఏర్పాటు చెయ్యడంచేత ప్రతిపాదనలను సరిగా పరిశీలించడానికి వీలులేకపోయిందని చెబుతూ, సమావేశాన్ని వాయిదా వెయ్యవలసిందని కోరారు. ఇంత ముఖ్యమైన విషయాన్ని సమగ్రంగా చర్చించకుండా తొందరగా నిర్ణయం చెయ్యడం అనవసరమనికూడా చెప్పారు. డి వి వి మిస్టర్ ఖాసిం ఖాన్ బలపరచారు.

కాని, చెయిర్మన్ ఈ విషయం వాయిదా వెయ్యడానికి వీలులేదని రూలింగ్ యిచ్చారు. శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఈ చర్య చాల అన్యాయమని చెబుతూ, వోటింగుకు పెట్టవలసిందిగా కోరారు. అధ్యక్షులు వోటింగుకు పెట్టగా అనుకూలంగా 10 మంది, ప్రతికూలంగా 12 మంది వోటుచేశారు. కౌన్సిలర్ డాక్టర్ గుర్రాజుగారు రహస్యంగా వోటింగ్ చేయించవలసినదిగా కోరారు. అప్పుడుకూడా 12 మంది ప్రతికూలంగా, 10 మంది అనుకూలంగా వోటుచేశారు. అధ్యక్షులు తమ బడ్జెట్ ప్రతిపాదనలు వీగిపోయినవని తెలియజేస్తూ సభను చాలించారు.

మద్యనిషేధ చట్టంక్రింద అరెస్టులు, శిక్షలు

యలమంచిలిలో

యలమంచిలి, నవంబర్ 25—

యలమంచిలికి 5 మైళ్ళ దూరంలో ఉన్న కట్టుపాలెం వాస్తవ్యుడు పండూరి ఎరుకునాయుడు విషాలోవుండగా, తాలూకా ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ జనాబ్ మహమ్మద్ హఫీజుల్లా సాహేబ్, ఆయన అసిస్టెంట్ శ్రీ వి. అప్పల నర్సయ్యగారి సహాయంతో అరెస్టుచేసి సెకెండ్ క్లాసు మేజస్ట్రేటు వద్ద కేసు దాఖలుచేయగా అతనికి 15 రూపాయలు జరిమానా విధించారు.

నిడుబ్రోలులో

నిడుబ్రోలు, నవంబర్ 24—

చిన్న, కుప్పం ఏసుకొండలు అనే వద్దల కాడిపత్రుగ్రామస్థుని వద్ద వున్న 14½ డ్రాముల సారాయిని, పూటను పొన్నూరు మద్యనిషేధ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ జోగారావుగారు పట్టుకొని, అతనిమీద కేసు పెట్టారు.

ఈరోజున పొన్నూరు సబ్ మేజిస్ట్రేటు అతనికి, మద్యనిషేధచట్టం క్రింద 4 నెలల కఠిన శిక్ష విధించారు.

నంద్యాలలో

నంద్యాల, నవంబర్ 25—

స్థానిక అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ యం. రామభద్రరాజుగారు, ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీ కె. ఆదిమూర్తిగారు శ్రీ యన్. వి. నరసింహంగారుతోను, సిబ్బందితోను మంగళవారంనాడు బండి ఆత్మకూరు గ్రామంపై దాడిచేసి 11 యిండ్లలో ఊటను, సారాయిని పట్టుకున్నారు. 11 యిండ్లవారిని అరెస్టుచేసి, విచారణకున్నను నంద్యాల సబ్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపెట్టారు.

పొన్నూరులో

పొన్నూరు, నవంబర్ 28—

పొన్నూరు ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఉపద్రష్ట జోగారావుగారు, 26 వ తేదీన మోపర్రు గ్రామం వాస్తవ్యురాలు కాటూరి మహాలక్ష్మివద్ద 54 డ్రాముల సారాయిని, కొలతపాత్రలను పట్టుకున్నారు.

సబ్ మేజిస్ట్రేటు లింగేశ్వరరావుగారు, నిన్న ఆమెకు 25 రూపాయలు జరిమానా విధించారు.

మద్రాసు, నవంబర్ 29—

మద్రాసు ప్రధాని శ్రీ రామస్వామి రెడ్డియార్ గారు అస్వస్థతగావుండటవలన, డాక్టర్ల సలహాపై తమ ఢిల్లీ ప్రయాణాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, నవంబర్ 30—

అమ్మకం సరుకు	రు. అ. పై.
సవరం బిల్లధర	75 10.0
పాల్లా బంగారం	113 12.0
మూపా బంగారం	111- 8.0
వెండి పందతులాలు	177.12.0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(581 వీసులు) మెసిన్ సరుకు కొత్తది బజారు ధర	150-0.0	151- 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)		317- 0.0

కొబ్బరినూనె

(30 వీస్లు) గల డబ్బి 1 కి	85-0.0	85- 8.0

ఆముదం

500 వీస్లు) బారుక	380- 0.0

పంచదార

(2అందరు)" కాన్పూర్" 105-8.0	105-12.0	106-8.0

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 29—

నేటి ఓపెనింగు	31.81
నేటి క్లోజింగు	31.87

1948 సర్వధారినామ సంవత్సర
మార్గశిరమాస శుద్ధ పాడ్యమి
బుధవారం డిశెంబర్ 1-వ తేదీ
పాడ్యమి రాత్రి 10-39 గంటలవరకు
జ్యేష్ఠ నక్షత్రం రాత్రి 1-53 గంటలవరకు
వర్జ్యం: పగలు 7-39 నుంచి 9-14 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[గురువారం, డిశెంబర్ 2]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం. 7-10 తెలుగులో వార్తలు, 7-20 జనపదాల గీతములు. శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు చదువుతారు. 7-30 ఆందవల్లి జనార్దనాచార్యులుగారు (వీణ). 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 నేదునూరి కృష్ణమూర్తి (గాత్ర పాట). సాయంత్రం 5-30 నేదునూరి కృష్ణమూర్తి గాత్రం. 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 బందా కనకలింగేశ్వరరావుగారు: భావగీతావళి, 6-30 అభినందన, 7-15 తెలుగులో వార్తలు, 7-30 గీతమంజరి, 7-35 టీ కప్పులో తుపాను. ఇల్లాలితో ఏకాంతములు మునిమాణిక్యం. నరసింహారావుగారి ప్రసంగం, 8 గంటలకు "కాలేకాంత" తెలుగునాటిక రచన: కె. సి. వెంకట్రావు, 8-15 రాగసుధ (విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా), 8-30 కల్పలత (రికార్డులు). 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 కవి-కావ్యము కళావధాని చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు. 9-30 ఆందవల్లి జనార్దనాచార్యులుగారు (వీణ).

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7-10 మాతామణి (రికార్డులు). 7-30 ఎం. షణ్ముఖసుందరం (గాత్రపాట), 8-30 టి. కె. రామమూర్తి (ఫిడేలు). మధ్యాహ్నం 1 గంటకు మహిళా మండలి కార్యక్రమం, 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు వి. మాణిక్యం (నాగస్వరం). 6-20 కె. వి. జానకి (గాత్రపాట), 7 గంటలకు ఆంధ్ర సమ్మేళనం. 7-45 భారతీయ స్వాతంత్ర్య స్వరూపము-రాజ్యపరిపాలన విధానము. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి ప్రసంగం, 8 గంటలకు కొత్త రికార్డులు, 8-15 రాగం, తానం, పల్లవి—ఎస్. రామనారాయణ అయ్యర్, 8-40 ఎ. ఆర్. కన్నన్ (గాత్రపాట).

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 టి. లక్ష్మీనారాయణ అయ్యర్ (రికార్డులు).

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు.

జిల్లా ఆహారసంఘాల సభ్యత్వం


కలెక్టర్ల అధికారాలను గురించి ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, నవంబర్ 29—

మైనారిటీ వెళ్ళనివారు, వీరి విమారమైన చర్యలకు శిక్షించబడినవారు జిల్లా ఆహారసలహా సంఘాలలోగాని, రేషనింగ్ సలహాసంఘాలలోగాని సభ్యులుగా వుండటానికి అనర్హులని మద్రాసు ప్రభుత్వము నేడొక ప్రకటన చేసింది.

ఏ అనధికార సభ్యుడైనప్పటికి వరుసగా అయిదుసమావేశాలకు హాజరుకానిచో, ఆ సభ్యుని సభ్యత్వం తొలగించబడవచ్చునని, అలాగే ఏ విధంగానైనా అసభ్యంగా ప్రవర్తించినప్పటికి సభ్యత్వం తొలగించబడుతుందని, ఈ విషయాలలో జిల్లాకలెక్టరుకు అధికారాలు వుంటవని కూడా ప్రకటించబడింది.

రాష్ట్రశాసనసభ సభ్యులు (నామినేట్ చేయబడినప్పటికి) యేమునిసిపాలిటీ లేక పంచాయతీ ఏరియాలలో నివసిస్తూవుంటారో, అక్కడ ఏర్పాటు చేయబడు రేషనింగ్ సలహా సంఘంలోవారు ఎక్స్-అఫిషియో సభ్యులుగా వుంటారని కూడా ప్రభుత్వ ప్రకటనలో వున్నది.





Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 285
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
2-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

రాజేన్ బాబు: రాజకీయ రంగంనుంచి నిష్క్రమణ?

కాశీ, నవంబర్ 30—

అనారోగ్యంవల్ల తగు విశ్రాంతి తీసుకోడానికి వర్ధా వచ్చి, అక్కడ వుంటున్న రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఇక శాశ్వతంగా అక్కడే వుండి పోగలడనీ, రాజకీయాలనుంచి వైదొలగి, తన జీవితశేషాన్ని గాంధి మహాత్ముని లక్ష్యసాధనకు వినియోగించగలడని తెలుస్తున్నది. (యు.పి.ఐ.)

చైనాకు అమెరికా ఋణం

20 కోట్ల డాలర్లు లభించవచ్చునట

వాషింగ్టన్, డిసెంబర్ 1—

1,000 కోట్ల డాలర్లు ఋణమియ్యవలసినదిగా జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ ప్రభుత్వం అమెరికాను కోరుతున్నదనీ, అయితే 20 కోట్ల డాలర్లు ఋణం ఇవ్వడానికి సుముఖంగా వున్న సూచనలు కని పిస్తున్నవని ఇక్కడ కొందరు అన్నారు.

నాన్‌కింగ్, షాంఘైలనుంచి నిర్గమనానికి చాంగ్ ప్రభుత్వం ఏర్పాట్లు

దక్షిణ చైనానుంచే కమ్యూనిస్టు సైన్యాలతో యుద్ధం కొనసాగించడానికి నిర్ణయం

అగ్రరాజ్యాల సామరస్యం ఆవశ్యకత: ఇండియా ప్రతినిధి శ్రీ శివరావ్ హెచ్చరిక

వీటో ప్రయోగానికి కొన్ని సంప్రదాయాలను ఏర్పరుచుకొనడం శుభం కాగలదని సూచన

పారిస్, నవంబర్ 30—

భద్రతాసంఘంలో వీటో అధికార ప్రయోగం విషయమై చెలరేగుతున్న తీవ్ర వాదోపవాదాలలో నేడు ఇండియా కలగజేసుకొని, అగ్రరాజ్యాలు ఇతోధికంగా పరస్పర సామరస్యం కలిగి ప్రవర్తించాలని విజ్ఞప్తి చేసింది.

భద్రతా సంఘంలో సోవియట్ రష్యా తన వీటో అధికారాన్ని యథేచ్ఛగా ప్రయోగించకుండా హద్దులు విధించడానికి బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, చైనాలు ప్రయత్నిస్తున్నవి.

... అనుకూలంగా ఇండియా హృదయపూర్వకంగా బలపరచగలదు.

"అంతేగాని, ప్రణాళికలో ఒక్కొక్క సూత్రాన్ని ఒక్కొక్క విధంగా వ్యాఖ్యానించ డానికి యత్నించడంవల్ల ప్రయోజనం వుండబోదు."

"ప్రణాళికను భగ్నపరచడానికి కుట్ర"

అంతట సోవియట్ ఉపవిదేశాంగమంత్రి మయ్యాక్ విషిన్‌స్కీ వీటో అధికార ప్రయోగానికి హద్దులను విధిస్తూ పాశ్చాత్య రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానం "మిత్రరాజ్యసమితి ప్రణాళికను భగ్నం గావించే ఉద్దేశంతో జరుగుతున్న కుట్ర"లో ఒక భాగంతప్ప వేరేమీ కాదని తీవ్రంగా విరసించాడు.

అప్పుడే పెంగ్‌పూ పట్టణంకోసం ముమ్మరంగా పోరు సాగుతున్నదట

నాన్‌కింగ్, డిసెంబర్ 1—

నాన్‌కింగ్, షాంఘై ప్రాంతాలను ఖాళీ చెయ్యడానికి, కమ్యూనిస్టులతో దక్షిణ చైనానుంచి యుద్ధాన్ని కొనసాగించడానికి జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు సాధారణంగా విశ్వసనీయమైన వర్గాలవారు నేడు ఇక్కడ అన్నారు.

అమెరికనుల నిర్గమనం

పెంగ్‌పూ పతనం?

నాన్‌కింగ్, నవంబర్ 30—

పెంగ్‌పూ కమ్యూనిస్టుల వశమైందని, షాంఘై రైలుమార్గాన్ని కాపాడడంకోసం తన ...

కొన్ని చైనీస్ కుటుంబాల పయనం

నాన్‌కింగ్‌లోని చైనీస్ వైమానికశాఖ ఉద్యోగుల కుటుంబాలు నేడు నాన్‌కింగ్‌నుంచి ఫార్మోసాకు తరలించబడుతున్నవి.

జెరూసలెంలో: బుధవారంనుంచి యుద్ధవిరమణ

హైఫా, డిసెంబర్ 1—

జెరూసలెంలో యుద్ధవిరమణ విషయమై యూదు అరబ్ సేనానులు నిన్న ఒక ఒడంబడికపై సంతకాలు చెయ్యడం ఫలితంగా నేటి ప్రాతఃకాలంనుంచీ అక్కడ పోరాటం నిలిచిపోయినట్టు తెలుస్తున్నది.

నాలుగు గంటలపాటు సమావేశం జరిపిన పిమ్మట యూదు సేనాని కర్నల్ మోషెదయన్, అరబ్ లీజియన్ సేనాని లెఫ్టినెంట్ కర్నల్ అబ్దుల్లా ఎట్ టెక్ ఈ ఒడంబడికపై సంతకాలు చేసి, పూర్తిగా యుద్ధ చర్యలను విరమించడానికి సమ్మతించారు.

ఈ ఒడంబడిక ఫలించడానికి కృషిచేసిన మిత్రరాజ్యసమితి ఉద్యోగులు ఇదివరకటివలెగాక, ఇది సక్రమంగా అమలుజరగగలదనే తాము భావిస్తున్నామన్నారు.

జూలై నెలలో జరిగిన యుద్ధవిరమణ సంధి ఒడంబడికవలె నిరుపయోగమైపోదనే తాము విశ్వసిస్తున్నామని కూడా ఈ ఉద్యోగులు అన్నారు.

ఈ ఒడంబడిక అమలుజరిగిన 45 నిమిషాలకే, యూదీయులు జెరూసలెంపై కాల్పులు జరిపినారనీ, జియోన్ కొండపైనున్న ఒక అరబ్ లీజియన్ సైనికుని గాయపరచినారనీ అరబ్ లీజియన్ ఆరోపించింది.

జియోన్ కొండదగ్గరనేగాక అబుటార్ ప్రాంతంలో కూడా కాల్పులు జరిగినవని అరబ్‌లు అన్నారు.

ప్రభుత్వోద్యోగాలు: పౌరులందరికి సమానావకాశాలు

రాజ్యాంగ పరిషత్తు వారి నిర్ణయం

వెనుకబడిన జాతులవారికిమాత్రం కొన్ని ఉద్యోగాల కేటాయింపు

న్యూ ఢిల్లీ, నవంబర్ 30—

వెనుకబడ్డ జాతులవారికి స్థానిక ప్రభుత్వాలు కొన్ని ఉద్యోగాలను కేటాయించడానికి వీలుమిగిల్చి ప్రభుత్వోద్యోగాలలో ఇండియా పౌరులందరికి సమానావకాశాలు కలుగజేయాలని ప్రాథమిక హక్కులకు సంబంధించిన సూత్రాన్ని నేడు భారత రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

ఒక ప్రాంతీయ పౌరుడు కావడం, ఆ ప్రాంతంలో ఏర్పడగల ఉద్యోగాలు పొందడానికి సంక్రమించగల ప్రత్యేక అవకాశాల విషయమై ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం తన యిష్టంవచ్చినట్టు ప్రత్యేక నియమాలను తయారు చేసుకోడానికి అవకాశమివ్వకుండా, అన్ని ప్రాంతాలకు వర్తించగల నియమావళిని కేంద్ర ప్రభుత్వమే తయారు చేయాలనికూడా ఈ సూత్రంలో పేర్కొనబడింది.

వెనుకబడిన జాతులవారికి కొన్ని ఉద్యోగాలు కేటాయించాలని ఈ సూత్రంలో వున్న క్లాజును వివరిస్తూ "వెనుకబడ్డ జాతులు" అనే మాటకు నిర్వచనంచెబుకునే అవకాశం స్థానికప్రభుత్వాలకు వదలివేయబడిందని డాక్టర్ అంబేద్కర్ అన్నాడు. ప్రజలందరికీ సమానావకాలు కల్పించాలన్న ఆశయానికివిరుద్ధంగా అనేకవర్గాలవారిని ఈతరగతిలో స్థానికప్రభుత్వం చేర్చినట్లయితే ఆ స్థానిక ప్రభుత్వం సకారణంగా వ్యవహరించిందో, లేదో నిర్ణయించడానికి ఫెడరల్ కోర్టుకు అధికారం వుండగలదని, ఈ అవకాశం చేకూర్చడంవల్ల కొన్ని జాతులకు ప్రత్యేకసదుపాయం చేకూర్చడం అక్రమదర్శిగా మారబోదనికూడా డాక్టర్ అంబేద్కర్ అన్నాడు.

... సూచకమో, కాదో సందేహాస్పదమైన విషయమని శ్రీ హనుమంతయ్య అన్నాడు.

సమావేశం ప్రతిపాదనను త్రోసిపుచ్చింది.

బిరుదులకు స్వస్తి

రాజ్యాంగ పరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—

ఇండియా రాజ్యాంగపు పరిషత్తు నేడు ప్రాథమిక హక్కులకు సంబంధించిన సూత్రాలపై చర్చించుకొన సాగించింది.

బిరుదులకు స్వస్తిచెబుతూ నిన్న ప్రతిపాదింపబడిన క్లాజును నేడు పరిషత్తు ఆమోదించింది.

తదనంతరం ప్రాథమిక హక్కుల సూత్రంలోగల తదితర హక్కులుగాక, స్వతంత్ర భారత పౌరుని వ్యక్తిగత హక్కులకు సంబంధించిన క్లాజుపై నేడు చర్చ ప్రారంభమైంది.

యూరప్ యునైటెడ్ స్టేట్సు

చర్చలు ఫలప్రదంగా జరుగుతున్న సూచన

పారిస్, నవంబర్ 30—

పశ్చిమ యూరప్ యునైటెడ్ స్టేట్సు స్థాపనకై ...

సోవియెట్ బెర్లిన్: పోటీ పరిపాలనకు కొత్తకౌన్సిల్ స్థాపన

పశ్చిమరాజ్యాలకు అనుకూలురైనవారి బహిష్కరణ

బెర్లిన్, డిసెంబర్ 30—

బెర్లిన్‌లోని సోవియెట్ మండలం కౌన్సిలర్లు ప్రత్యేకపు మునిసిపల్ కౌన్సిలును నిన్న మధ్యాహ్నం ఏర్పాటు చెయ్యడంతో బెర్లిన్‌లో ప్రాక్పశ్చిమ మండలాధికారుల మధ్య వైరుధ్యం మరింత హెచ్చింది. రష్యన్ మండలంలో ప్రత్యేకకంగా కమ్యూనిస్టు పరిపాలనను ఏర్పాటు చెయ్యడాన్ని రెండు లక్షలమంది కార్మికులు బలపరిచారు.

... మంచులో వీధులలో ఊరేగింపుగా అంటర్ డెన్ లిండెన్ వరకు వెళ్ళారు. ఇది బ్రిటిష్ మండలం సరిహద్దుకు కొలది వందల గజాల దూరంలో వుంది.

బెర్లిన్ మండలంలోని కార్మికుల ప్రదర్శన జరప వలసిందని సోవియెట్ కంట్రోలులోగల పత్రికలు, రేడియో ప్రకటనలు చేశాయి.

కమ్యూనిస్టు కౌన్సిలరు అసెంబ్లీ హాలులో ప్రత్యేక సమావేశం జరిపి, ప్రస్తుతం పాశ్చాత్య రాజ్యాలపక్షంగా గల కౌన్సిలును రద్దు చెయ్యవలసిందని తీర్మానం చేశారు. తాత్కాలికంగా లార్డ్ మేయరును ఎన్నుకొనడం, అతడు ప్రమాణ స్వీకరణ చెయ్యడం జరిగాయి. బెర్లిన్‌లో శాశ్వత సిటీ కౌన్సిలు స్థాపనకై ఎన్నికలు జరగాలని తీర్మానించారు.

పాశ్చాత్యరాజ్యాలపక్షంగా గల పార్టీలవారు ఈ ప్రత్యేక సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. కమ్యూనిస్టుల ప్రాబల్యంలోగల "డెమోక్రాటిక్ బ్లాక్" వారి యాజమాన్యాన ఈ ప్రత్యేక సిటీ కౌన్సిలు సమావేశం జరిగింది.

పాశ్చాత్యమండలంలో ఎన్నికలు

తాత్కాలిక సిటీకౌన్సిలు లార్డ్ మేయరు పేరు ఫ్రిట్జ్ ఎబర్ట్. కమ్యూనిస్టు ప్రాబల్యంలోగల సోషలిస్టు యూనిటీపార్టీ సభ్యుడు.

నిన్న అసెంబ్లీ సమావేశంలో ఉపన్యసిస్తూ యిలా అన్నాడు:

"నేడు సిటీకౌన్సిలు కొత్తగా ఏర్పడడంతో, ఆదివారంనాడు పాశ్చాత్యరాజ్యాల భాగంలో జరగనున్న ఎన్నికలు పూర్తిగా అర్థంలేనివి అయాయి."

కొత్తగా ఏర్పడిన సిటీ కౌన్సిలుకు బెర్లిన్ అంతనూ పరిపాలించడానికి బాధ్యతకలదని లార్డ్ మేయరు ప్రకటించగా సభవారు హర్షధ్వానాలు చేశారు. ఇంకా యిలా అన్నాడు:

"మనం బెర్లిన్‌లో కలహాలను ...

... సప్లయి చెయ్యబడగలదని హామీ యిచ్చాడు.

ప్రతియింటికి ఇప్పటికంటె ఎక్కువగా ఎలక్ట్రిసిటీ యిస్తామనీ, బట్టలను రేషన్ చేస్తామనీకూడా అన్నాడు.

బెర్లిన్ సోషలిస్టు యూనిటీపార్టీ అధ్యక్షుడు హాన్స్ జెండ్రెట్స్కీ మాట్లాడుతూ యిలాఅన్నాడు:

"బెర్లిన్‌ను వశపరుచుకోడానికి సోషలిస్టుయూనిటీ పార్టీవారికి సైన్యాలున్నాయనేమాట అసత్యం. అయితే, బలప్రయోగంలేకుండానే మనం బెర్లిన్‌ను వశపరుచుకోగలము."

మార్షల్ ప్రణాళికపై విమర్శ

కొత్త సిటీకౌన్సిలులో సోషలిస్టు యూనిటీ పార్టీవారు కౌన్సిల్ కార్యాలయోద్యోగులపై, ఆర్థిక సమస్యలపై కంట్రోలు కలిగివున్నారు.

మిగిలిన వాటిని కమ్యూనిస్టు ప్రేరేపణ క్రింద యేర్పడిన క్రిస్టియన్ డెమోక్రాట్స్, లిబరల్సు, సోషల్ డెమోక్రాట్సు కంట్రోలు చెయ్యగలరు.

పాశ్చాత్య రాజ్యాల చెప్పుచేతలలో గల సిటీ కౌన్సిలర్లవల్ల కార్మికులు అసమ్మతి ప్రదర్శన జరపవలసిందని కమ్యూనిస్టు కంట్రోలులో గల రేడియో ప్రతి పదినిమిషాలకు ఒక్కొక్కసారి హెచ్చరించింది.

చాలా దుకాణాలు, ఆఫీసులు నిన్న మధ్యాహ్నం మూసివెయ్యబడ్డాయి. "బెర్లిన్ నగరాన్ని విభజించడం మానివెయ్యాలి" అనీ, "మార్షల్ ప్రణాళికను అమలుజరపడం యుద్ధం చెయ్యడమే"ననీ నినాదాలుగల అట్టలు ఈ షాపులకు, ఆఫీసులకు తగిలించబడ్డాయి.

సిటీ అసెంబ్లీ హాలులో లార్డ్‌మేయర్ ఎన్నిక మున్నగు కార్యక్రమం ముగిసినతరువాత కొత్త కౌన్సిలర్లు, కార్మికులు సభ జరుపుతున్న చోటుకు వెళ్ళారు. సిటీ కౌన్సిలు హాలుకు ఇది అరమైలు దూరంలో వుంది.

పశ్చిమ బెర్లిన్ మండలానికి చెందిన డిప్యూటీ మేయరు డాక్టర్ ఫెర్డినాండ్ ఫ్రీడెన్స్‌బర్గ్‌ను నేటి ...

[మిగతా 2 వ పేజీలో]

మదాం చాంగ్ కై-షేక్

అమెరికా ప్రయాణం విఫలమే కాగలదా?

వాషింగ్టన్, డిసెంబర్ 1—

మహోపద్రవకర పరిస్థితి సన్నిహితమైన చైనీస్ ప్రభుత్వానికి సహాయం చెయ్యవలసిందని మదాం చాంగ్ కై-షేక్ అమెరికాను నేడు కోర వచ్చునని ఇక్కడ పెక్కుమంది తలపోస్తున్నారు.

ఆమె నేడు శాన్ ఫ్రాన్సిస్కోనుంచి విమానం మీద వాషింగ్టన్‌కు వస్తున్నది.

ఒకప్పుడు ప్రెసిడెంట్ ట్రూమన్ ఉపయోగిస్తూ వచ్చిన "సేక్రెడ్ కౌ" అనే విమానం మీదనే ఆమె ప్రయాణం చేస్తున్నది.

ప్రెసిడెంట్ ట్రూమన్‌నుగాని, విదేశాంగ మంత్రి మిస్టర్ జార్జి మార్షల్‌నుగాని, లేదా ఉభయులనుగాని వచ్చిన వెంటనే ఆమె కలుసుకొనవచ్చునని అనుకొంటున్నారు.

అయితే, ఆమె విజ్ఞాపనలను అమెరికా తిరస్కరించడం తథ్యమని నిన్నరాత్రి ఇక్కడి రాజకీయ వర్గాలవారు సూచించారు.

"చాంగ్ ఓటమి కోమిన్ ఫారంకు లాభప్రదం"

'డెయిలీ టెలిగ్రాఫ్' సూచన

లండన్, నవంబర్ 30—

మదాం చాంగ్ కై-షేక్ స్వయంగా చైనానుంచి అమెరికాకు బయలుదేరివచ్చి విజ్ఞాపన చెయ్యడం వల్లనే చైనా ఎంతటి విపరీత విపత్కర పరిస్థితిలో వున్నది గ్రహించవచ్చునని "డెయిలీ టెలిగ్రాఫ్" పత్రిక వ్రాస్తున్నది.

... కష్టసాధ్యంకాక తీరదని ఈ పత్రిక వ్రాసింది.

"బర్మా, మలయా, ఇండోనేషియాలలోని కమ్యూనిస్టు విప్లవకారులు, చైనాలోని కమ్యూనిస్టు సైన్యాలకువలెనే ఒకే వర్గంనుంచి ఆదేశాలు పొందుతున్నారు.

"చాంగ్ కై-షేక్ ఓటమి ఆసియా ప్రాంతాలలోని కమ్యూనిస్టులకు, కోమిన్ ఫారానికి లాభప్రదమని చెప్పడానికి సందేహంలేదు" అని కూడా ఈ పత్రిక తెలుపుతున్నది.

చైనాకు హాఫ్‌మన్ ప్రయాణం

మార్షల్ ప్రణాళిక వ్యవహర్త

వాషింగ్టన్, డిసెంబర్ 1—

చైనాలో అంతర్యుద్ధం పరిస్థితి తమ కార్యక్రమం విషయంలో ఎట్టిపరిణామాలు కలిగిస్తున్నదో పరిశీలించడంకోసం మార్షల్ ప్రణాళిక వ్యవహర్త మిస్టర్ పాల్ జి. హాఫ్‌మన్ వచ్చే వారం బయలుదేరి చైనాకు వెళుతున్నాడని అమెరికన్ ఆర్థికసహకారసంఘం నేడు ప్రకటించింది.

ఆయన డిసెంబర్ 11 వ తేదీనాటికి షాంఘై చేరతాడట. ముందు లండన్ వెళ్ళి, మార్షల్ పథకం క్రింద బ్రిటన్‌కు చెయ్యదగు సహాయంపై సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌తోను, బ్రిటన్‌లోని మార్షల్ ప్రణాళిక కార్యక్రమ నిర్వాహక సంఘ నాయకుడు మిస్టర్ థామస్ కెనెటర్‌తోను సంప్రదిస్తాడని, షాంఘై నుంచి కొరియా, టోకియోలకు కూడావెళ్లి, డిసెంబర్ 30 వ తేదీనాటికి వాషింగ్టన్‌కు తిరిగివస్తాడనీ తెలుస్తున్నది.

చైనా అమెరికాల మైత్రి ఒడంబడిక

వాషింగ్టన్, నవంబర్ 30—

పరస్పర మైత్రికి, వాణిజ్యానికి, నౌకాయానానికి ఉద్దేశించి, చేసుకొన్న ఒక ఒడంబడికను అమెరికా చైనాలు నేడు ధ్రువపరచిన సంగతి యునైటెడ్ స్టేట్సు విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 డిసెంబర్ 2, గురువారం

తెలుగు రేడియో

ఏనాడో రావలసిన ఆంధ్రరాష్ట్రం ఈనాటికీ రాలేదు.

కాని, ఏనాడో రావలసిన తెలుగు రేడియో ఈనాటికైనా వచ్చింది.

ఇది సంతసించ వలసిన విషయ మనడం నిస్సందేహమే.

అయితే, సంతసించడానికి ముందు ఒక విషయాన్ని జ్ఞాపకానికి తెచ్చు కోవలసిన అవసరం లేకపోలేదు.

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు ఏనాడో ఏర్పాటు కాలేదా? అయినా, ఆంధ్ర సాహితీ సంస్కృతి వికాసాలకు దాని ద్వారా మనం కూర్చగలిగిన దోహదం దాదాపు శూన్యంకాదా?

అందువల్ల తెలుగు రేడియో వచ్చినందుకు సంతసించడం చాలదు; దాన్ని సద్వినియోగం చేసుకో గల గాలి.

ఒక్క రేడియో కేంద్రం లక్షమంది ఉపాధ్యాయులతో సమానం; పది లక్షల మంది ఉపన్యాసకులతో సమానం.

వాస్తవానికి ప్రజాసామాన్యంలో విద్యా విజ్ఞానాభివృద్ధులకు దానికి ఈడు రాగల సాధనం మరిలేదు.

అక్షరజ్ఞానం లేనివారికి సయితం అది విద్యగరపగలదు; విజ్ఞాన తృష్ణ లేనివారిని సయితం అది విజ్ఞాన వంతులను చేయగలదు.

వినోదంతో విద్యాబోధను, విజ్ఞాన ప్రబోధాన్ని సమ్మిళితం చేయగలదు గనకనే, విద్యా విజ్ఞానాల వికాసానికి అది సాటిలేని సాధనం.

అయితే, ఉత్తమ సాధనంద్వారా ఉత్తమ ప్రయోజనాలు కలగడం అది ఉత్తమంగా వినియోగించుకొనబడి నప్పుడే.

విజయవాడ రేడియో కేంద్ర ప్రారంభోత్సవానికి తాను పంపిన సందేశంలో సర్దార్ పటేల్ పేర్కొన్నట్టు, ఆంధ్ర సాహితీ సంస్కృతులు ప్రాచీనతలో నేమి, విశిష్టతలో నేమి ఏ అన్య భారతీయ ప్రాంతం వాటికి తీసిపోవు.

''దేశ భాషలందు తెలుగు లెస్స'' అనేవారున్నారు.

దక్షిణాదికి సంగీత భిక్ష పెట్టిన వారు తెలుగువారేనని అనేవారున్నారు.

అజంతా ఎల్లోరాలకు అమరావతి, నాగార్జున కొండలు వరవడి పెట్టిన వని అనేవారున్నారు.

అయితే, పాతను గురించి గొప్ప చెప్పుకొనడానికి ఎంతైనా కలదుగాని, ప్రస్తుతాన్ని గురించి చెప్పుకొనడానికి ఏ రంగంలోను ఏమంత కానరాదు.

అందువల్ల తెలుగునాడు కేవలం ''ఇంగువ కట్టినగుడ్డ'' మాదిరిగానే నిగలరాదంటే, భాషాభివృద్ధికి, సాహిత్య వికాసానికి, కళాభ్యున్నతికి ఉపకరించగల ప్రతి సాధనాన్ని మనం పూర్తిగా సద్వినియోగం చేసుకో గలగాలి.

నేటినుంచి ప్రారంభమౌతున్న విజయవాడ రేడియోకేంద్రం పూర్తిగా సద్వినియోగం కావడం దాని నిర్వాహకులతో ఆంధ్రప్రజానీకం పూర్తిగా సహకరించినప్పుడే.

విజయవాడ రేడియో కేంద్ర నిర్వాహకులుగా నియమితులైనవారు ప్రతిభావంతులే. కాని, ప్రజా సహకారం లేనినాడు వారి ప్రతిభ అంతగా రాణించదు.

ఇక్కడ మరొక హెచ్చరికకూడా మేము చేయగోరుతున్నాము.

తమిళ సంస్కృతికి కూమ్ నదీ తీరం కేంద్రం కాదని తిరుచునాపల్లి రేడియోకేంద్రం నిరూపించింది. ఇదే రీతిని ఆంధ్ర సంస్కృతికి కూడా కూమ్ నదీతీరం కేంద్రం కాదని నిరూపించవలసిన బాధ్యత విజయవాడ రేడియోపై కలదు.

తెలుగుమాట తియ్యదనం, తెలుగు పాట తియ్యదనం కృష్ణ, గోదావరి, తుంగభద్ర తీరాలలోనే వినవస్తాయని ఋజువు చెయ్యగలిగితేనే విజయవాడ రేడియో కేంద్రం సార్థకత పొందడం.

ఇండొనీసియా వివాదం

హాటాతో డచ్ మంత్రివర్గం చర్చల పరిసమాప్తి

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుల అరెస్టు

పర్వోడాది ప్రాంతంలో

కమ్యూనిస్టులచే సుక్లో హత్య

మరికొన్ని వివరాలు

ఖాన్ సోదరులు

"విడుదల జరగనిచో పాకిస్థాన్‌తో రాజకీయ సంబంధాలకు స్వస్తి"

జయపూర్ కాంగ్రెస్‌కు శ్రీ హర్యానితీర్మానం

పాలస్తీనా అగ్నిగుండం

"ప్రపంచమంతటికి వ్యాపించవచ్చు"

మిత్రరాజ్యసమితిలో పాకిస్థాన్ విదేశాంగ మంత్రి జఫ్రుల్లాఖాన్ హెచ్చరిక

పారిశ్రామికవేత్తల ధర్మం

ప్రజాస్వామిక ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని రాజాజీ ఉద్బోధ

కలకత్తా మహిళల సన్మానం

విజయవాడలో కునురప్ప కమిటీ

పౌర సన్మానానికి ఏర్పాట్లు

బాపుల "సమ్మిడి" ప్రణాళిక

కాలపరిమితి పొడిగింపు

బెర్లిన్ సమస్య

బ్రామ్లిగ్లియా కొత్త సూచన

జార్జిమార్షల్‌కు అస్వస్థత?

సైనిక వైద్యాలయంలో పుట్టున్నాడని ప్రకటన

ఇటలీ వలసరాజ్యాల బావి

మిత్రరాజ్యసమితి ప్రస్తుత సమావేశంలో చర్చించదట

1వ పేజీ తరువాయి

పాశ్చాత్య మండలాల గవర్నర్ల నిశ్చయం

మార్షల్ సాకొలొవ్స్కీ

పాశ్చాత్య రాజ్యాల అసమ్మతి

తాజావార్తలు

విజయవాడ రేడియోకేంద్ర ప్రారంభోత్సవ సంరంభం



ఆల్ ఇండియా రేడియో విజయవాడ కేంద్రం

"దేశభాషలు అభివృద్ధిచెందడం దేశాభివృద్ధికి ముఖ్యావసరం"

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి సందేశం

విజయవాడ, డిసెంబర్ 1—

"భాషాప్రయుక్త రాష్ట్రాలను మనం ఏర్పాటుచేసుకోవడమే ఇంకా మిగిలివున్న మన కర్తవ్యం. ఏ ప్రాంతాల వ్యవహారాలను ఆ ప్రాంతీయవాసులు తమ మాతృభాషలో జరిపించుకోవాలి. ఏనాడైతే ఇది సాధించగలుగుతామో, ఆనాడే మన రాష్ట్రం బాగుపడుతుంది" అంటూ నేటిరాత్రి ఆల్ ఇండియా రేడియో విజయవాడ కేంద్రంనుంచి నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి సందేశం బ్రాడ్‌కాస్టు చేయబడింది.


డాక్టర్ పట్టాభిగారు ఢిల్లీనుంచి ఇక్కడికి రాజాలకపోవడంచేత వారి ఉపన్యాసం ముందుగా రికార్డు చేయబడింది. ఆ ఉపన్యాసం పాఠమిది:

"మనలో చాలా మందికి సందేహం ఏమిటంటే, భారతదేశం ఇంత వైశాల్యంవున్నది. 18 లక్షల చదరపు మైళ్ళ విస్తీర్ణం, 4 వేల కి వందల మైళ్ళ ...

ఒక "ఎడ్యుకేషను" లోనా, ఒక వైద్యంలోనా, ఒక "ఇంజనీరింగు" లోనా, గవర్నమెంటు నౌకరీలోనా, అందరికంటె ఎక్కువ ప్రభావం చూపి, బహు తెలివిగా సంచరిస్తూ, డబ్బు సంపాదిస్తూ, ప్రతిష్ఠ ఏర్పాటుచేసుకుంటూంటే ఇందులో ముఖ్యంగా విశేషంగా కీర్తి యశస్సులు సంపాదించినటువంటివారు బంగాళీలు. ...

ప్రచారం జరుపుతారు. ఒకచోట ఏమిటి: ఇంగ్లీషులో ఒక దేశంలో వున్నభాష ఇంకో దేశంలో లేదు; స్కాట్‌లెండ్ భాష ఇంగ్లీషువాళ్ళకి తెలియదు. ఇంగ్లీషువారి భాష స్కాట్‌లెండ్‌వారికి తెలియదు. ఐర్‌లెండ్‌వారికి తెలియదు. ఇదంతా ఒక సామ్రాజ్యం క్రింద, వీరు పరిపాలించగలిగి ఒక ...

(మిగతా 4 వ పేజీలో)




"ఒక్క తెలుగువారికేకాక, త్యాగయ్య భక్తకోటి కంతటికీ ఇది శుభసమయం"

—మద్రాస్ ప్రధాని ఉద్ఘాటన


విజయవాడ, డిసెంబర్ 1—

"ఇది నిజముగా శుభసమయం; చరిత్రాత్మకమైన శుభసమయం. నేటి ఆనందం ఒక్క మూడుకోట్ల తెలుగువారికి మాత్రమే కాదు. కర్ణాటక సంగీతం ద్వారా, త్యాగయ్య కీర్తనల ద్వారా ఆనందానుభూతినిపొందే ప్రతివానికిని ఇది ఒక గొప్ప పండగరోజే అనవచ్చు" అని మద్రాసు ప్రధాని శ్రీ రామస్వామి రెడ్డియార్ విజయవాడ రేడియో కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్ఘాటించారు.

శ్రీ రామస్వామి రెడ్డియార్‌కు సుస్తీగా వుండడంచేత, ఆయన ఉపన్యాసం రికార్డు చేయబడింది.



(మిగతా 4 వ పేజీలో)



విజయవాడ రేడియో స్టేషనులో ట్రాన్స్‌మీటర్ స్తంభం

ఆంధ్ర సాహితీ సంస్కృతుల విభవం: ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రశంస

"ప్రజాసామాన్యంలో విద్య, విజ్ఞాన వికాసాలకు సాముదాయకపు రేడియోను సాధనం చేసుకోవాలి"

విజయవాడ, డిసెంబర్ 1—

"ఇండియా కంతకు ప్రాచీనమైన, ఉత్తమమైన సాహిత్య సంస్కృతులుగల రాష్ట్రాలలో ఆంధ్రదేశం ఒకటని చెప్పవచ్చు. ఇట్టి సాహిత్య, సంస్కృతీ కళా సంప్రదాయాలకు ఆటపట్టు కనుకనే, ఆంధ్రదేశం ఇప్పుడు రేడియో ప్రసారంలో కూడా ప్రాముఖ్యం వహించింది" అని నేడు విజయవాడ రేడియో కేంద్ర ఉపక్రమణ మహోత్సవ సందర్భంలో ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ సందేశం పంపించారు.

"ఆల్ ఇండియా రేడియో విజయవాడ కేంద్రం ...

గ్రామీణ ప్రజలకు రేడియో సౌకర్యాలు

మద్రాసు ప్రభుత్వం ప్రణాళిక

విజయవాడ, డిసెంబర్ 1—

"మద్రాసు రాష్ట్రంలోని గ్రామసీమలలో బేటరీల ద్వారా నిర్వహించబడే అయిదువందల రేడియోలు స్థాపించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఇప్పుడు మద్రాసు రాష్ట్రంలో 1065 పబ్లిక్ రేడియోలు వున్నవి. వీటన్నింటిని ప్రావిన్షియల్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారే నిర్వహిస్తున్నారు" అని మద్రాసు ప్రభుత్వం ప్రావిన్షియల్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖ ప్రత్యేకోద్యోగి శ్రీ కపిలకాశీపతిగారు ఒక ఇంటర్వ్యూలో తెలియచేశారు. శ్రీకాశీపతిగారు ప్రస్తుతం తెలుగు జిల్లా అన్నింటిలో పర్యటన చేస్తున్నారు.

"మన రాష్ట్రంలో గ్రామీణ ప్రజలలో రేడియో వినాలనే ఆసక్తి ఎక్కువవుతున్నది. ఆయాభాషలు ప్రధానంగావుండే ప్రాంతాలన్నింటిలో రేడియో స్టేషన్లను ఏర్పాటు చెయ్యడంతో గ్రామస్థులందరు వినడానికి వీలుగా రేడియోలు కావాలనే వాంఛ కూడా ప్రబలతర మవుతున్నది." అని కూడా శ్రీ కాశీపతిగారు అన్నారు.

"మన రాష్ట్రంలోవున్న 32 వేల గ్రామాలకు అన్ని విద్యా సంస్థలకు రేడియోలను సరఫరా చెయ్యడమే ప్రభుత్వం ప్రధానాశయం. విద్యా-అభివృద్ధి ప్రణాళికలు అమలు జరుపుతున్న గ్రామాలకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్య మివ్వ నున్నది" అని కూడా ఆయన వివరించారు."

గాంధీజీ హత్యాభియోగ విచారణ


ప్రాసిక్యూటర్ ఆర్గ్యుమెంట్సు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—


గాంధీజీ హత్యాభియోగవిచారణ తిరిగి నేటి ఉదయం ప్రారంభమైంది. ప్రాసిక్యూటర్ దఫ్తరీ ఆర్గ్యుమెంట్సు చెప్పడం ప్రారంభించారు.

గాంధీజీ హత్యకేసు విచారణకు స్పెషల్ జడ్జి, స్పెషల్‌కోర్టు నియామకానికి సంబంధించిన న్యాయశాస్త్ర విషయాలను ప్రథమంగా మిస్టర్ దఫ్తరీ వివరించారు.

అప్రూవర్ బాగ్డేను కోర్టువారు "క్షమించడాన్ని" గురించి ముద్దాయిల ప్లీడర్లు తెచ్చిన అభ్యంతరానికి సమాధానం చెబుతూ ఇండియా ఆక్టు ప్రకారం జారీచేయబడిన ఆర్డినెన్సువలన స్పెషల్ జడ్జికి వున్న అధికారాలను బట్టి ముద్దాయి రామచంద్ర బాగ్డేను క్షమించడం జరిగిందని అన్నారు.



బ్రాడ్‌కాస్ట్ రిసీవింగ్ యంత్రం



విజయవాడ నగరదృశ్యం

విజయవాడ రేడియో కేంద్రం

డాక్టర్ పట్టాభి సందేశం

(1 వ పేజీ తరువాయి)

వారంతా ఏకమయినారు. ఈ ప్రకారంగా క్రమక్రమంగా జాతీయైక్యత అనే సిద్ధాంతాలు ఏర్పడ్డాయి. కాలేదంటే అప్పటికి యిప్పటికి ఇక్కడికి భేదమేమిటంటే, మనం పరాయి రాజులక్రింద ఉండడంచేతను, వాళ్ళ పాలనత్వంలోను, వాళ్ళ చెప్పుచేతలలోనూ, వాళ్ళ కనుసన్నలలోనూ మెలగడంవల్ల మనకు స్వతంత్రంగా ఏర్పాటు చెయ్యడానికి వీలులేక పోయింది. అథవా మీరు ఒక్కమాటు దేశమంతా చూడండి అనేకభాషలున్నా యంటారు. అందరికీ కూడ సంస్కృతమే ఆదిభాష. అందరికీ కూడ అన్ని సారస్వతాలకీ పుట్టినిల్లు సంస్కృతమే. దేశములో అనేక విధములయిన నటువంటి వృత్తులున్నా యంటారు. ఎక్కడ చూచినప్పటికీ కూడా గృహకృత్యమైనటువంటి, సంబంధమైనటువంటి వృత్తులున్నవే. దేశమంతా ఒక్కటే; వ్యవసాయమంతా ఒక్కటే. విధానమంతా ఒక్కటే ఆచార విచారాలన్నీ ఒక్కటే. హృదయం ఒక్కటే అయినప్పుడు, పైకిచెప్పేటటువంటి మాటలలో భేదమున్నది. అనేటటువంటి మాట అది జాతీయతకు భంగకరమైనటువంటి విషయము కాదు.

ఈ విధంగా మనమంతా ఏర్పాటుచేసుకొని, కాంగ్రెసుద్వారా ఈసంగతులన్నీ తెలుసుకొని క్రమక్రమంగా మనకికూడా ఏమితోచింది అంటే. అసలు మనం అంతా ఒక్కటి అనుకుంటున్నాం గాని, మనకుమాత్రం ఒక సమానభాషలేక పోయింటే అది క్రమక్రమంగా 1917 వ సంవత్సరం చెన్నపట్నంలో వి. కృష్ణస్వామి అనే ఆయన, ఆయనకుతోచింది మొటమొదటలో అప్పుడు మనకు హిందీభాష సామాన్యభాషగా ఉంటే బాగుంటుంది అని. ఇది చిత్రవిచిత్రం 17 వ సంవత్సరంలో ఆయన చెప్పారు. 21 వ సంవత్సరంలో కాంగ్రెసు ఏర్పాటుచేశారు. 21 వ సంవత్సరంనుంచి ఇప్పటివరకుకూడా ఈయొక్క హిందీలోను, హిందుస్థానిలోను యావత్తు వ్యవహారంకూడా కాంగ్రెసులో జరుగుతూ ఉన్నది. అయినప్పటికి మనవాళ్లు ఈభాష నేర్చుకోకపోవడ మున్నదే ఆశ్చర్యం. మనకందరికి ఒక సందేహం కల్గుతుంది. దక్షిణదివాళ్ళం ఎందుకన్న ఉత్తరాది వాళ్ళకన్న వెనకపడిపోయి ఉన్నారు అని. పడిపోక ఏంచేస్తారు? అవతలకుపెళ్ళి, మనం మాట్లాడేభాష వాళ్ళకి తెలియదాయె. మేముకూడ మీతో సరిసమానులు అంటే, సరిసమానులు అనేమాట వాగ్వాద ప్రతివాదాలలో అనుకూల ప్రతికూలవాదాలలో చూపించాలిగాని, మేము కూడా సమానం అంటే తూనికలోనా, రంగులోనా, ముఖవర్చస్సులోనా, ఒడ్డు పొడుగులోనా సమానం? తెలివిలో, పాండిత్యంలో వాద ప్రతివాదాలలో ఎప్పుడైతే, మనం వారితో సరిసమానంగా వాదంచేసి గెలుస్తామో, అప్పుడు మనం సమానం అనుకోవాలి. ఇప్పుడు ఆంధ్రులంతా ఎందుకు వెనకపడిఉన్నారంటే హిందూస్థాని నేర్చుకోకపోవడంవల్ల. ఇక్కడికి వచ్చి ఆలిండియా కాంగ్రెస్ కమిటీలోనూ, కాంగ్రెస్‌లోనూ, పరాయివారు చెప్పినది మనకు తెలియదాయె. మూగవాళ్ళు మూగవాళ్ళు మాట్లాడుకుంటున్నదానికంటే హీనంగా ఉన్నది. అందుచేత మనలో ఉండేటటువంటి ఉత్కృష్టత, తేజస్సు, బుద్ధి సూక్ష్మత, వాక్పటిమ ఇక్కడ చూపించుకోవడానికి వీలులేకపోయింది. ఇక్కడ సభలలో, ఇక్కడ చర్చలలో మనంపాల్గొని జయప్రదంగా పనిచేసికోవడానికి వీలులేకపోయింది. అందుచేత సమానభాష అంటూ ఏర్పాటుచేశారు. ఆ సమాన భాష హిందీయా హిందూస్థానియా అనేటటువంటి చర్చ వ్యర్థమైంది. తెలుగువారు మాట్లాడేభాష ఒకటి. గుజరాతీవారు మాట్లాడేభాష ఒకటి బెంగాలీవారు మాట్లాడే హిందీ ఒకటి. ఇలా పదిరకములయినటువంటి హిందీభాషలు వచ్చేశాయి. అందుచేత మనకు ఇది ఒక్కటేమాట. మనదేశం అంతా ఒక్కటయిపోయింది. ఈ సంగతి ఎప్పుడైతే ప్రజలకంతా కూడా బాగా ప్రబోధం కలిగిపోయిందో, వీళ్ళకు అప్పుడు ఇంగ్లీషువారు ఇక్కడ ఉండి మనకు ప్రయోజనంలేదు. మనం ఇక్కడ గనుక ఉండవలసివచ్చినట్లయితే, మన సేనవల్ల రాజ్యం చేయవలసివుంటుంది. 30 కోట్ల జనాన్ని స్వాధీనంలో ఉంచుకోడానికి

రెండుకోట్ల జనమేకావాలి ఇంగ్లండులో 4 కోట్ల జనంలోనూ తయస్సు మీరినటువంటివారు నవజవానులు 2 కోట్లమంది కంటె ఎక్కువలేరు. అందుచేత మనం ఇక్కడ ఉండి రాజ్యంచేయడానికి వీలులేదు అంటూ ఆగస్టు 15 వ తారీఖున వెళ్ళిపోవడం సంభవించింది.

ఇకనుంచి మన కర్తవ్యం ఏమిటి అంటే, మన జాతిని మనం పరిపాలించుకోవడం, మన భాషా ప్రయుక్తరాష్ట్రాలు మనం చేసుకోవడం. ఏ ప్రాంతాలలో ఆ ప్రాంతాలలో వుండేటటువంటి గ్రామస్థులు యావన్మంది కలసి తమ వ్యవహారాలను తమ మాతృభాషలో జరిపించుకోవడం, ఇది ఎప్పుడైతే, జరుగుతుందో, అప్పుడు మన రాజ్యం బాగుపడుతుంది. లేకపోయినట్లయితే, ఇంగ్లీషు వాడతంతో గ్రామస్థులనేటటువంటివారికి అడ్డంగా వేసి, వారికి వీరికి మధ్య ఒక ఒక అత్యంతరం కల్పించడం అన్నట్లు కటస్తుంది. అందుచేత

1 వ పేజి తరువాయి

మద్రాస్ ప్రధాని శుభాశీస్సులు

మనది చాల విశాలమైన దేశము కాశ్మీరము మొదలు కన్యాకుమారివరకు ఈ విశాలదేశములో అనేక ప్రాంతీయభాషలు, ప్రాంతీయ విజ్ఞాన సాంప్రదాయములు గలవు. ఈ ప్రాంతీయ భాషా సాంప్రదాయములను అభివృద్ధిచేయుటలోనే ప్రజల నిజమైన అభివృద్ధి గలదు. అయినను అనేకత్వంలోనే ఏకత్వము అంతర్గతమై యున్నదన్నమాట మనము మరువరాదు. ఏప్రాంతమైనను ఈ ఏకత్వమును విస్మరించి, ప్రత్యేకముగ అభివృద్ధి పరచబడినచో అది తుదకు దేశమునకు అరిష్టముగనే పరిణమించగలదు. భారతదేశములో అనేకముగా నున్న ఈ ప్రాంతాలు వైజ్ఞానికముగా ఏకీకరణ పొంది తీరుతాయని ముప్పదియేండ్ల క్రితమే మహాకవి భారతి తన ఆంగ్లగేయములో పేర్కొనియున్నాడు. ఆ మహాకవి దివ్య స్వప్నమును నేడు అఖిలభారతరేడియో తన ప్రాంతీయ శాఖలద్వారా యధార్థము చేయుచున్నది. అనేకత్వములో ఏకత్వము నిరూపించునట్టి ఈ పవిత్ర కార్యక్రమములో విజయవాడస్టేషను తన పాత్రను ఉత్తమోత్తమముగ నిర్వహించుకోగలదని విశ్వసించుచున్నాను.

మొట్టమొదట ఈ క్రొత్త సేవలు ఎంతో ఉత్సాహమును, ఉబలాటమును ప్రదర్శించి-ప్రజల అభిరుచికి, అభివృద్ధికి పాటుపడుననియు - తరువాత - కొంతకాలమునకు - ఆ ప్రారంభపు ఉషుకు చల్లారిపోయి, ప్రభుత్వ యంత్రములో ఒక మరమేకుగా మారిపోయి, చప్పబడిపోవుననియు ఒక అపవాదుకను నేను వినియున్నాను. ఈ విజయవాడసేషను నిరంతర ఉత్సాహముతో, ఉపజ్ఞతో, ఆదరణతో, ఆకాంక్షతో, ప్రజల అభిరుచులను - అభివృద్ధిని సర్వదా దృష్టిలో పెట్టుకుని అకలంకమైన సేవాదీక్షతో ఎల్లప్పుడును పనిచేయుగలదని నేను నమ్ముతున్నాను. మానవజీవితానికి మృతలితమున్నది. కాని, కళ నిత్యయౌవనవతి. మానవజీవితము నశ్వరము. కళ శాశ్వతము. కళ దివ్యము, నిత్య పురోగామి. దానికి ఆపదులులేవు.

ఆధునిక విజ్ఞానము ఒక గ్రుడ్డిదేవుడు వంటిది. దీనికి యుద్ధము, శాంతి అనే భేదములేదు. మహేశ్వరునివలెనే తనను ఆరాధించినవారికి అవి అభేద్యమైన వరముల నీయగలదు. అతడు

అందరికి మనవిచేసేదేమిటంటే మీరు సామాన్య భాషలో నేర్చుకోండి; మీయొక్క తెలివి సూక్ష్మత చూపండి. మీ బుద్ధి పాండిత్య ప్రకర్ష వినియోగంలోకి తీసుకురండి.

'విజయోభవ': విజయవాడ రేడియోకు మద్రాస్ గవర్నర్ ఆశీస్సు

విజయవాడ, డిసెంబరు 1—

మద్రాసుగవర్నర్ భవనగర్ మహారాజా విజయవాడ రేడియో కేంద్రం ప్రారంభోత్సవ సందర్భంలో క్రింది సందేశాన్ని రికార్డుచేసి పంపించారు:—

"విజయవాడలో రేడియో కేంద్రాన్ని ప్రారంభించనున్న ఈ సమయంలో ప్రసంగించవలసిందిగా నన్ను ఆహ్వానించినందుకు ఆలిండియా రేడియోవారికి నా ధన్యవాదాలు.

గత కొంది సంవత్సరాలుగా బ్రాడ్‌కాస్టింగ్ అభివృద్ధికి ఎన్నో ప్రయత్నాలు జరిగినవి. మాట వరుసకు ఒక్క సంగతి చూడండి.

1927 లో రేడియో రిసీవర్ లైసెన్సులు 3500 మందికి మాత్రమే ఇచ్చినట్లు తెలుస్తున్నది. 1947 వ సంవత్సరం నాటికి ఈ సంఖ్య రెండులక్షల వరకు పెరిగింది. వస్తుతః వార్తా సౌకర్యాలు తక్కువగా వున్న ఈ దేశంలో బ్రాడ్‌కాస్టింగ్‌కు ఉజ్వల భవిష్యత్తు కలదని చెప్పడం అతిశయోక్తి కాదు. ఈ దేశంలో మూలమూలల వున్న ప్రాంతాలకు సైతం రేడియోను వ్యాపింప చెయ్యడమే. ఆలిండియా రేడియోవారి అభిమతం.

ఈ ప్రణాళికలో ఒక ముఖ్యాంశంగానే విజయవాడలో రేడియో కేంద్రం ప్రారంభించబడింది. వస్తుతానికి మనరాష్ట్రంలో రెండు రేడియో స్టేషన్లు వున్నవి. ఒకటి మద్రాసులోను, మరొకటి తిరుచునాపల్లిలోను వున్నవి. కాని, ఆంధ్ర ప్రాంతాలకు ప్రత్యేకంగా మరొకరేడియోస్టేషన్ వుండడం అవసరమని ఎంతకాలంనుంచో అందరూ అనుకుంటున్నారు. ఇప్పుడు ఈ ప్రాంతాధికంతకి నడిబొడ్డున వున్నందున విజయవాడలో మరొక కేంద్రంవుండాలని నిర్ణయించడం సముచితమేనని నేను భావిస్తున్నాను. యుద్ధంవల్ల, అవసరమైన సాధనసామగ్రి లభ్యం కాకపోవడంవల్ల, ఈ స్టేషన్ నిర్మాణం ఇంతవరకు పూర్తి కాకుండా ఆగిపోయింది. ఇప్పుడు ఈ స్టేషన్ స్థాపించడం వల్ల ఆంధ్రుల చిరవాంఛితం ఈడేరగలదు. ఇండియాలో మానసికంగా, సాంస్కృతికంగా పురోభివృద్ధి చెందిన జాతులలో ఆంధ్రజాతి ఒకటి

ఇండియాలో ఇతర ప్రాంతాలకన్న, మద్రాసు రాజధానిలో బ్రాడ్‌కాస్టింగ్ విశేషంగా అభివృద్ధి చెందిందని సగర్వంగా చెప్పుకోవడానికి అనేక అవకాశములున్నవి. మన రాష్ట్రంలో మొత్తం 45 వేల రేడియో రిసీవర్ లైసెన్సులుంటే అందులో 8 వేలు తెలుగు జిల్లాలలోనే వున్నవి. ఇండ్లలోవున్న రేడియో సెట్లుకు తోడుగా, ప్రజలందరికి రేడియో వినడానికి వీలుగా గ్రామసీమలలోకూడా అనేక రేడియోలు పని చేస్తున్నవి.

గ్రామసీమలలో ఈ రేడియో సెట్లను గ్రామస్థుల సౌకర్యార్థం మద్రాసు ప్రభుత్వమే స్థాపించినది. ప్రస్తుతంలో ఇలాంటి రేడియోలు వేయివరకు వున్నట్లు తెలుస్తున్నది. ఈ కృషికి సంబంధించినంతవరకు మనమే అఖిల భారత దేశానికి ఆదర్శప్రాయంగా వున్నామని చెప్పవచ్చు గ్రామసీమలలో రేడియోలు స్థాపించవలసిన ఆవశ్యకతనుగురించి నొక్కి వక్కాణించవలసిన అవసరం ఏమీ లేనేలేదు.

ఇండియాలో ప్రజలు, గ్రామసీమలలో నివసిస్తున్నారనేది నిర్వివాదమైన అంశం. అందువల్ల గ్రామసీమలలో నివసించే గ్రామీణులకు వినోదకరంగా, విజ్ఞానదాయకంగా వుండేటట్లు ముఖ్యంగా రైతులకు అవసరమైన అనేక విషయాలను, తాజా వార్తలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వుండడం, బ్రాడ్‌కాస్టింగ్ ప్రధాన లక్ష్యాలలో ఒకటి ప్రాంతీయ భాషలలో ప్రసారం జరిగిననాడే ఈ ఆశయం నెరవేరగలదు. ఇందుకు సంబంధించినంతవరకు విజయవాడ కేంద్రంలో మహత్తర కృషి జరుగగలదని నేను ఆశిస్తున్నాను.

గ్రామసీమలలో ప్రతిష్ఠించబడిన రేడియోలకు తోడుగా, పాఠశాలలకుకూడా మనరాష్ట్రంలో రేడియోలు సరఫరా చేయబడినవి.


ఈ సందర్భంలోకూడా, ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం ఆదర్శప్రాయంగానే వ్యవహరిస్తున్నది. మన రాష్ట్రంలో 200 పాఠశాలలలో రేడియో సెట్లు వున్నవి. పాఠశాలలలో మామూలు పాఠ్యక్రమానికి తోడుగా బడిపిల్లలకో సంప్రసారం చేస్తున్న ప్రసంగాలు ఎంతో ఉపయోగపడుతున్నవి. బడి పిల్లలలో రేడియో వినే అలవాటును పెంపొందింప చెయ్యడానికి ఉపాధ్యాయులు పాటుపడాలి. ఇప్పుడు ఇక్కడ ఈ రేడియో స్టేషన్ స్థాపించబడడంతో ఈ ప్రాంతంలో పాఠశాలలలో రేడియో సెట్ల సంఖ్య ఎక్కువకాగలదని పిల్ల లందరిలో రేడియో వినడం ఒక అలవాటుగా పరిణమింపగలదని నేను ఆశిస్తున్నాను.

నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ విధం గురించి నేను నొక్కి వక్కాణించ నవసరం లేదని అనుకుంటున్నాను. స్థూలంగా చెప్పాలంటే ఇందులో రెండు అంశాలు వున్నవి. అందులో మొదటిది, సాంస్కృతిక దృక్పథం.

సంగీతము, నాటకము, వినోదము మొదలైనవి జానపదగేయాలు, జానపద నృత్యాలతో బాటు ఉత్తమ తరగతివాటిపట్ల ప్రజలలో ఆసక్తి పెరగడంతో వీటికి ఆంధ్రదేశంలో ఎంతో అవకాశం వున్నది. రెండవది విజ్ఞానదాయకమైన కార్యక్రమానికి సంబంధించినది. ఇందులో వార్తలను ప్రసారంచెయ్యడమేకాకుండా, ప్రజాహిత జీవనంలో ప్రముఖులైనవారిచేత ఆయా విషయాలను గురించిన ప్రసంగాలను ప్రసారంచేస్తూ వుండాలి. ఈ సందర్భంలోకూడా రాజకీయంగాను, మానసికంగాను ఎంతో అభివృద్ధిచెందిన ఆంధ్రుల, చిరవాంఛితాన్ని ఈడేర్పడంలో ఈ రేడియోస్టేషన్ ఎంతగానో ఉపకరించగలదు.

విజయవాడలో అసలైన కృషి ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నది. సాధ్యమైనంత దూర ప్రాంతాలలోని వారికి కూడా తమకృషి అందుబాటులో వుండాలని ఆలిండియా రేడియో అధికారులు వాంఛిస్తున్నారు. ఆధునిక నాగరికతకు, రేడియోకు అవినాభావ సంబంధం వున్నది

ఏనాటి వార్తలు ఆనాడే మనకు తెలియడమే కాకుండా, విజ్ఞానాన్ని, విద్యను, వినోదాన్ని మనకు అందుబాటులోనికి తీసుకు రాగలిగినది రేడియో స్టేషన్. పాశ్చాత్యదేశాలలోవలెనే మనకు రేడియో వినాలనే కుతూహలం అంత ఎక్కువగా లేకపోయినా, గత ఇరవై సంవత్సరాలలో మనం త్వరితగతిని ఎంతో అభివృద్ధిని సాధించాము. ఈ అభ్యుదయ పథంలో ఈ రేడియో కేంద్రం స్థాపన మరొక గమనార్హమైన విశేషం. ఈ రేడియో కేంద్రం భవిష్యత్తు సముజ్జ్వలంగా వుండగలదని, నా యీ ప్రసంగాన్ని వింటున్న శ్రోతలకు ముందు ముందు ఉత్తమోత్తమమైన ప్రసంగాలు వినవచ్చుగలరని ఆశిస్తున్నాను.



ఎక్కడికి పడితే అక్కడికి తీసుకొనిపెళ్ళి ఎలెక్ట్రికల్ రికార్డింగ్ చేయగలిగిన రికార్డర్

యుదవిపాసియగు రావణుడు - కావచ్చును. తక్షగ్రేసరుడగు ధ్రువుడు కావచ్చును. ఎవరైనను ఒక్కటే మహేశ్వరునివలెనే. ఆధునికవిజ్ఞానము కూడ శాంతికంటె యుద్ధమునకే ఎక్కువశక్తులను ప్రసాదించినది. శాంతికి అదిప్రసాదించిన మాలలో రేడియో అతి ముఖ్యమైనది.

విజ్ఞాన శాస్త్రముగాను, కళగాను రేడియో ప్రసారము శాంతికి చంటిబిడ్డగా పుట్టినది. 28 ఏండ్ల క్రితము, ప్రథమ ప్రపంచయుద్ధము కల్లోల పరిస్థితులు అణగిపోయిన పిదప, ప్రపంచ శాంతి సౌహార్ద్రములకోసము ఒక అంతర్జాతీయ సంస్థను నెలకొల్పే యత్నములో వున్నప్పుడు, రేడియో అభివృద్ధిపొందినది. ఇది శాంతివరముగా మనకు ప్రసాదించబడినప్పటికీ, దీనిని నెలకొల్పి ఉపయోగించుకొనుటలో ప్రమాదము లున్నవి మనము రేడియోకి అలవాటుపడి, రేడియోను వాడుకొనుచున్నాము. కాని, దీనికి కావలసిన పరికరములన్నియు విదేశములనుండి రావలసియున్నవి. దీనిలో ఆర్థిక రాజకీయ సంబంధమైన ప్రమాదములున్నవి. ఆర్థిక, సంఖ్యాబలైన ప్రజలకు రేడియో సెట్ల ధరలు అందుబాటులో వుండవు. ఇది ఆర్థికమైన ప్రమాదము. ప్రజల అందుబాటులో వుండగల సెట్లను మనదేశములోనే తయారుచేయుటకు ఇంకను కొంతకాలము పట్టగలదు. ఇక రాజకీయమైన ప్రమాదమేమిటంటే. కొద్దిమంది విదేశ పెట్టుబడిదారుల చేతులలో అధికారమంతా కేంద్రీకరింపబడుట. ఆత్మవిశ్వాసము, వికేంద్రీకరణ ఈ పైరెండు ప్రమాదాలకు పరిష్కారమార్గము కాగలవు. విర్మాణము, పరిశోధన ఇవి ఆత్మవిశ్వాసమును కలిగించగలవు. నిర్మాణము జాతీయపద్ధతిలో జరుగవలెను పరిశోధన ఒక్కసాంకేతిక రంగములోనే గాక, ప్రజల నిత్యజీవన సాంఘిక కళా వైజ్ఞానికరంగాలలోకూడా జరుగవలెను. నేడు ప్రారంభమగుచున్న విజయవాడస్టేషనువంటి ప్రాంతీయస్టేషనుల విస్తారముగా నెలకొల్పబడుటలో వికేంద్రీకరణ సాధ్యమగును.

రేడియో ప్రసారమునకు విజయవాడ స్టేషను అనేక సౌకర్యములను కలిగియున్నది. భౌగోళికముగా ఇది ఉత్తరమున సర్కారు జిల్లాలకు, పడమట రాయలసీమ హైదరాబాదులకు, దక్షిణమున తమిళనాడుకు మధ్యనున్నది. ఆంధ్రుల ఉద్రేక ఉత్సాహోగానములకు ఇది కాణాచి. భారతదేశములో బెంగాలు దేశము తర్వాత బహుశా ఆంధ్రదేశమే కళాజాతక ప్రపంచానికి నాయకులు రాదు. ఈ విజయవాడపట్టణము ఒక మహోజ్వలమైన చరిత్రగలది. ఈ దేశము నిద్రాణమై వున్న అనంత శక్తిసామర్థ్యాలతో నిండియున్నది. ఇక విజయవాడ మనోరథము ఈదేశమునకు అత్యంతర మేమున్నది? సర్వవ్యాపకమైన పరాశక్తినుండి శక్తిని లోబరచుకొని మనము రేడియో రూపమున వాడుకొనుచున్నాము. ఈ పరాశక్తి ఈ విజయవాడ రేడియో స్టేషనుకు, ఈ స్టేషను కార్యక్రమాలను వినే అనంత ప్రజాకోటికి అశేష వరప్రదాయిని అగుగాక అని ఆశీర్వదిస్తున్నాను.

కామన్‌వెల్తు రాజ్యాల సంబంధబాంధవ్యాలు

వివాదపరిష్కార సంస్థను స్థాపించాలని పాకిస్థాన్ సూచన

కరాచీ, నవంబర్ 29—

ఇటీవల లండన్‌లో జరిగిన కామన్‌వెల్తుపార్లమెంటరీ సమావేశంలో పాల్గొన్న పాకిస్థాన్ ప్రతినిధివర్గనాయకుడు, పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు ఉపాధ్యక్షుడు అయిన మిస్టర్ తమీజుద్దీన్‌ఖాన్ నేడిక్కడ ఒక విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ కామన్వెల్తు సభ్యత్వంగల రాజ్యాలలో తమలో తమకు ఆందోళనకరములైన విభేదాలున్నప్పటికి మూడవ ప్రపంచ యుద్ధం రావచ్చుననే భయం వున్నంతవరకు అవి అపూర్వమైన అన్యోన్యతతో కలిసి కృషిచేయగలవని స్పష్టంచేశాడు.

మిస్టర్ తమీజుద్దీన్ ఖాన్ ఇంకా యిలా అన్నాడు:

"కామన్‌వెల్తు మస్థిరత తనలో సభ్యత్వంగల రాజ్యాలమధ్య వివాదానికి కారణమౌతున్న కాశ్మీర్ సమస్యవంటి సమస్యలను పరిష్కరించగలగడంమైన కూడా చాలవరకు ఆధారపడి వుంటుంది. ఇట్టి వివాదాలను పరిష్కరించే నిమిత్తం ఒక కామన్‌వెల్తు మధ్యవర్తి సంస్థను నెలకొల్పాలని పార్లమెంటరీ సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధివర్గం సూచించింది కూడా.

"కాశ్మీర్‌వంటి సమస్యలను పరిష్కరించడానికి కామన్‌వెల్తు తరపున ఎనిచేసే సంస ప్రస్తుతం ఏదీలేదు. ఇట్టి సమస్యలను పరిష్కరించడానికి ఇక ముందైనా ఒక సమర్థమైన సంస్థను స్థాపించవలసి వున్నది. ఇట్టి సంస వుండవలసిన ఆగత్యాన్ని గురించే పార్లమెంటరీ సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధివర్గం ఉద్ఘాటించింది."

మద్రాసు వార్తలు

చెన్నపురి మేయరుగా ఈ మధ్యను ఎన్నిక అయిన శ్రీ ఎమ్. రామస్వామి నాయుడుగారిని అభినందిస్తూ ఇండియా గవర్నర్ - జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారు ఒక లేఖ వ్రాశారు.

తన జన్మదినోత్సవం జరపడానికి రాజాజీ విముఖత్వం చూపినందున, ఇదివరలో తమిళనాడు కాంగ్రెస్ కమిటీ నిర్ణయించుకున్న ప్రకారం, రాజాజీ జన్మదినోత్సవ కార్యక్రమం జరగదని తమిళనాడు అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ నేడు ప్రకటించారు.

చెన్నరాష్ట్రంలో ధాన్యసేకరణ

అక్టోబరు ఆఖరుకు

14 లక్షల టన్నులు జరగాలని అంచనా

మద్రాసు, నవంబర్ 30—

ప్రస్తుతపు అంచనాల ప్రకారం 1949 అక్టోబరు ఆఖరుకు చెన్నరాష్ట్రంలో 14 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. వానిలో 13 లక్షల టన్నులు బియ్యం. మిగిలినవి జొన్నలు సేకరించాలనికూడా అనుకుంటున్నది.

ఇవిగాక వచ్చే ఖరీఫ్ సంవత్సరానికి పది కోట్లు లక్షల టన్నుల ఆహార ధాన్యాలు కావాలని మద్రాసు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మనిషికి 12 ఔన్సుల రేషన్ (పది ఔన్సుల బియ్యం, రెండు ఔన్సుల జొన్నలు) లెక్క ప్రకారం వచ్చేఏడాది చెన్నరాష్ట్రానికి దాదాపు 25 లక్షల ఆహార ధాన్యాలు కావాలని అధికారుల అంచనా.

అయితే కేంద్రప్రభుత్వం సప్లయిచేయగలిగిన ఆహారధాన్యాలనుబట్టి రేషన్ పెంచడం సంగతి ఆలోచించబడుతుందని ఆహారశాఖ కార్యదర్శి నేడు ఆంధ్రపత్రిక విలేఖరికి చెప్పారు.

కేంద్రం సప్లయిచేయవలసిన పదికోట్ల లక్షల టన్నులు, అందులో లక్ష టన్నులు బియ్యం, మూడు లక్షల టన్నులు గోధుమలు, మూడు లక్షల టన్నులు జొన్నలూవగైరాలో సప్లయిచేయాలని కూడా మద్రాసు ప్రభుత్వం కోరింది.

ఇండియా మొత్తంమీద వచ్చేఏడాదికి 40 లక్షల టన్నుల ఆహారధాన్యాలు అవసరమని, ఇవన్నీ విదేశాలనుంచి దిగుమతి చేయవలసివున్నవని. కనుక మద్రాసుకు కావలసిన కోటాను గురించి ఇతమిత్థమని కేంద్రాధికారులు తెలియచేస్తున్నారని వార్తలు వచ్చినవి.

బియ్యం మరపట్టడాన్నిగురించి కేంద్రంతోకాని పొరుగు రాష్ట్రాలతోకాని, సూచనలు పంపించలేదని ఆహారశాఖ కార్యదర్శి ఆంధ్రపత్రిక విలేఖరికి చెప్పారు.

తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం డిసెంబర్ 4 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గుడివాడలో తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుంది.

• • •

ఆంధ్రరాష్ట్ర కిసాన్‌సంఘాల సంఘ సమావేశం అనంతపురంలో డిసెంబర్ 6, 7 తేదీలలో జరుగుతుంది.

వస్త్రోత్పత్తిపై కంట్రోల్

దేశం అంతటిలో నేటినుంచి అమలు

చెన్నరాజధానిలోతప్ప మిగిలిన రాష్ట్రాలలో రేషనింగ్ పద్ధతి ప్రవేశపెట్టడానికి తగు కట్టుదిట్టాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—

ఇండియన్ యూనియన్ అంతటిలో టెక్స్‌టైల్స్ ఉత్పత్తి కంట్రోలు నేటి నుండి అమలులోకి వస్తుంది. దీనితోపాటు కొన్ని రాష్ట్రప్రభుత్వాలు మిల్లు బట్టల రేషనింగ్‌ను కూడా అమలుపరుస్తున్నవి.

సామాన్య ప్రజానీకానికి సరసమైన ధరలకు కావలసినన్ని వస్త్రాలు సరఫరాకావడానికి వీలుగా టెక్స్‌టైల్స్ ఉత్పత్తి, వాటి ధరలు కేంద్రం కంట్రోల్ చేస్తూ ప్రజలకు వస్త్రాలఅంపిణీ వ్యవహారం మాత్రం రాష్ట్రప్రభుత్వాల నిర్ణయానికి వదలివేయబడింది. ముద్రవేయబడని వస్త్రాల అమ్మకంకూడా నిషేధించబడింది.

మిల్లువద్ద ధరలపై నూటికి 20 వంతులకు పెరగకుండా చిల్లర అమ్మకం ధరలను రాష్ట్రప్రభుత్వాలు నిర్ణయించాలనికూడా కేంద్రప్రభుత్వం సూచించింది.

నేటినుంచి సి. పి., బొంబాయి, ఢిల్లీ మొదలగు రాష్ట్రాలు మిల్లుబట్టల రేషనింగ్ అమలుపరుస్తున్నవి. కాని మద్రాసు రాష్ట్రంలో అలాంటి కంట్రోల్ పెట్టడంలేదు. చెన్నరాష్ట్రంలో ప్రతి ఒక్కరు తమకు కావలసిన మేరకు వస్త్రాలు బజారులో కొనుక్కోవచ్చును.

స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వస్త్రాల పంపిణీ పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకొంటవి. ఢిల్లీకి సంబంధించినంతవరకు అనది కారకృత్య పదిహేనురోజులపాటు వస్త్రాల రేషనింగ్ అమలుపరుస్తారు. ఆ తరువాత కావలసిన రేషనింగ్ అమలుపరుస్తారు. యు. పి., సి. పి. లలో వస్త్రాల అమ్మకం కార్యక్రమం కొంతవరకు సహకార సంఘాలకు అప్పగింపబడ్డారు.

వస్త్రోత్పత్తి అధికం చేయడానికి, వివిధరకాల ఉత్పత్తిని క్రమబద్ధం చేయడానికి కూడా కొన్ని నిర్ణయాలు చేయబడినవి.

60 నెంబరుకు మించిన నెంబరు నూలును ఉత్పత్తి చేయకూడదని నిబంధనలు చేయబడినవి. అధికోత్పత్తి క్రమబద్ధం చేయడానికిగాను ఈ నిర్ణయం చేయబడింది. ఏ మిల్లులోనూ నూటికి పది మగ్గాలకంటె హెచ్చుగా ట్విల్సు, కోటింగ్స్ మొదలగునవి ఉత్పత్తిచేయడానికి వినియోగించరాదనికూడా నిబంధన చేయబడింది.

మిల్లుబట్టలో వడుగు, పేక నూలు నెంబర్లలో తేడాలకు కూడా కొన్ని నిబంధనలు నిర్ణయించబడినవి. ముతకరకం బట్ట తయారుకావడానికి, వడుగు పేకలకు వేర్వేరుగా తక్కువ నెంబరు నూలు వాడి, ఎక్కువ ఖరీదుతో అధిక లాభాలు పొందడానికి వీలులేకుండా చేయడానికి ఈ నిబంధన చేయబడింది.

అనేక రకాల వస్త్రోత్పత్తిపై కూడా కొన్ని నిబంధనలు చేయబడినవి. వస్త్రోత్పత్తి కంట్రోలు అనుగుణించి శ్రీ శివశంకర్ అధ్యక్షతక్రింద ఒక కమిటీ ప్రత్యేకంగా పరిశీలనలు జరుపుతున్నది.

వస్త్రోత్పత్తిని శాస్త్రాల కంట్రోలు చేయడానికి వీలుగా ఇండియా ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక డైరెక్టరేటును ఏర్పాటుచేసింది టెక్స్‌టైలు కంట్రోల్లు కేంద్రం అమలుజరపడంలో అనేకపిర్యాదులు జరుగవలసి వుంటుంది గనుక ప్రాంతీయ కార్యాలయాలద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు జరపాలని నిర్ణయం జరిగింది.

5,00,000 బేళ్ల వస్త్రాలు

దేశం మొత్తంమీద కావలసిన మేరకు వస్త్రాల సరఫరా సంతృప్తికరంగా వున్నదని. దాదాపు 5,00,000 బేళ్ళు నిల్వలోవున్నవని మిల్లుల దగ్గర ఆయుధ వారాల ఉత్పత్తి అనగా 2,26,000 బేళ్ల వున్నవనికూడా తెలుస్తున్నది: నెలసరి సగటు ఉత్పత్తికూడా ఎక్కువగానే జరుగుతున్నది. గత నెలలో బొంబాయి, అహ్మదాబాదు మిల్లులు 1,50,000 బేళ్ళ వస్త్రాలను ఉత్పత్తి చేసినవి.

దేశంలో వస్త్రాల సప్లయి సంతృప్తికరంగా వుండటానికిగల కారణాలను ప్రభుత్వ ప్రతినిధి నేడు తెలియజేశారు. అవి: (1) వస్త్రాల అధికోత్పత్తి; (2) పాకిస్తాన్ తక్కువగా దిగుమతిచేసుకోవడం; (3) దేశం మొత్తంమీద వస్త్రాల ఎగుమతి తగ్గిపోవడం.

ఈ పరిస్థితులు మరొక కొన్నిరోజులవరకు వుంటే అసలు టెక్స్‌టైల్ కంట్రోల్సు అమలు పరచవలసిన అవసరం వుండదట.

వస్త్రాల ఎగుమతిపై నుంకాలు విధించాలని ఈ మధ్యను ఇండియా ప్రభుత్వం నిర్ణయించడం వలన ఎగుమతి జరగడానికి కేటాయించబడిన 1,600 లక్షల గజాలలోనూ 100 లక్షల గజాలు మాత్రమే ఎగుమతి చేయడం జరిగింది.

పాకిస్తాన్‌కు దాదాపు 7,000 లక్షల గజాలు అవసరమైనప్పటికీ ఇండో-పాకిస్తాన్ ఒడంబడిక ప్రకారం 4,500 లక్షల గజాలను మాత్రమే 1949 ఆగస్టు అంతులోగా దిగుమతి చేసుకోడానికి అంగీకరించింది. అందులోనూ డిసెంబరు మొదటి వారానికి 76,000 బేళ్ళను మాత్రమే పాకిస్తాన్ రవాణా చేసుకోగలిగింది.

చెన్నరాష్ట్రానికి హెచ్చుకోటా

చెన్నరాష్ట్రానికి డిసెంబరు నెలకు 38,450 బేళ్ళ మిల్లు వస్త్రాలు, 22,500 బేళ్ల నూలు కోటా కేటాయించబడింది. అందులో 14,400 బేళ్ల చేనేత వస్త్రాలు వున్నవి. కనక ఇదివరకు మన రాష్ట్రానికి వచ్చే మిల్లుబట్టల కోటా ప్రస్తుతం రెట్టింపు చేయబడిందన్నమాట.

నవంబరు నెల తాలూకు కోటా, గతనెలలో రావలసిన బకాయికోటా తాలూకు 24,000 బేళ్ళ వస్త్రాలుకూడా డిసెంబర్ మూడవ వారంలో చెన్నరాష్ట్రానికి వస్తవి.

చెన్నరాష్ట్రానికి మిల్లుబట్టల కోటా రెట్టింపు చెయడంవలన, పెనక బోను, చిల్లర వ్యాపారులుగా వున్నవారిలో లైసెన్సులు లేకుండా వున్నవారిలో కనీసం నూటికి 70 మందికి తిరిగి అవకాశం ఇవ్వడానికి వీలున్నదని తెలుస్తున్నది.

విదేశవస్త్రాలు, నూలు వ్యాపారులు

లైసెన్సులు పొందాలని టెక్స్‌టైల్ కమిషనర్ ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 1—

విదేశాలనుంచి దిగుమతి చేయబడిన మిల్లుబట్టల వ్యాపారం చేస్తున్నవారంతా 1949 జనవరి ఒకటవ తేదీలోగా జిల్లాకలెక్టర్ల ద్వారా లైసెన్సులు పొందాలని చెన్నరాష్ట్రం టెక్స్‌టైల్ కమిషనర్ నేడు ప్రకటించారు.

విదేశ వస్త్రాల వ్యాపారం చేసే వారు లైసెన్సులు పొందినప్పటికీ, వారికి ప్రభుత్వం ఏవిధమైన బట్టల కోటాలు కేటాయించదని. స్వదేశీ మిల్లుబట్టల వ్యాపారానికి లైసెన్సులు తీసుకున్నవారు విదేశీ మిల్లు వస్త్రాలవ్యాపారానికి అదనంగా లైసెన్సులు తీసుకోవలసిన అవసరంలేదని కూడా ఆ ప్రకటనలో వివరించబడింది.

నూలు వ్యాపారులు

విదేశాలనుంచి దిగుమతి చేయబడిన నూలుతో వ్యాపారం చేస్తున్నవారుకూడా 1949 జనవరి ఒకటవతేదీలోగా జిల్లా కలెక్టర్లదగ్గర లైసెన్సులు పొందాలని, స్వదేశ నూలు వ్యాపారానికి లైసెన్సులు పొందినవారు తిరిగి విదేశ నూలు వ్యాపారానికి లైసెన్సులు పొందవలసిన అవసరం లేదనికూడా మరొక ప్రకటనలో తెలియజేయబడింది.

చెన్నరాష్ట్రంలోని నూలు, వస్త్రాల వర్తకులందరు తమదగ్గర ముద్రవేయబడకుండా నవంబరు 30 నాటికి వున్న మిల్లుబట్టల వివరాలను డిసెంబరు ఏడవతేదీలోగా జిల్లాకలెక్టరుకు తెలియజేయాలని మద్రాసు ప్రభుత్వం టెక్స్‌టైల్ కమిషనర్ నేడొక ప్రకటన చేశారు. దీనికి సంబంధించిన కాలపరిమితిని పొడిగించరాదని ఇండియా ప్రభుత్వం చేసిన అంతిమ నిర్ణయాన్నిబట్టి ఈ ప్రకటన జరిగింది.

ఏరకం వస్త్రాలు ఎన్ని వున్నవి. ఏరకం నూలు ఎంతవున్నదీ వివరంగా పై వ్యాపారులు జిల్లా అధికారులకు తెలియజేయవలసి వుంటుంది.

మైసూరులో కూడా నేటినుంచి బట్టల రేషనింగ్ అమలుజరపబడుతుంది. ఇండియా ప్రభుత్వం టెక్స్‌టైల్ శాఖ డైరెక్టర్ మిస్టర్ జె. ఎస్. జెసి నేడు బెంగుళూరు వచ్చారు. మైసూరు సప్లయిల శాఖమంత్రి శ్రీ టి. మరియప్పగారు స్థానిక మిల్లు యజమానులను తదుపరి సంప్రదించుటకు జరిపారు.

మద్యనిషేధచట్టంక్రింద అరెస్టులు, శిక్షలు

ఏజెన్సీ ప్రాంతంలో

భద్రాచలం, నవంబర్ 28—

ఈ తాలూకాలో అక్టోబర్ 2వ తేదీనుంచి సారాయి దుకాణాలుకట్టి వెయ్యబడినవి. అప్పటి నుంచి భద్రాచలంతాలూకా ఎక్సైజు అసిస్టెంటు ఇన్స్‌పెక్టర్ శ్రీ సీతారామయ్యగారు, సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ తంగారావు నాయుడుగారు, కూనవరం సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఎస్. అప్పలస్వామినాయుడుగారు యింతవరకు మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించిన 21 మందిని అరెస్టు చేశారు. విస్తారంగా సారాయిని, సారాయిని తయారుచేసే పనిముట్లను స్వాధీనం చేసుకున్నారు.

బందరులో

బందరు, నవంబర్ 29—

ప్రొహిబిషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఎస్. వి. చలపతిరావుగారు 27 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు విజయవాడనుంచి వస్తున్న ఒక మోటారు కారులో తెస్తున్న 18 గాలనుల సారాయిని పట్టుకున్నారు. ఈ సందర్భంలో వేలూరు వెంకటేశ్వరరావుగారు, మోటారుకారు డ్రైవరు, క్లీనరు అరెస్టు చెయ్యబడ్డారు. వారిని సబ్‌మేజిస్ట్రేటువద్ద హాజరు పెట్టినట్లు తెలుస్తున్నది.

తగ్గర సారాయి ఉంచుకున్న నేరానికి బందరు స్పెషల్ సబ్ మేజిస్ట్రేటు శ్రీ చిన్నకోట వెంకటేశ్వరరావుగారు మోపేపల్లి సత్యనారాయణకు 3 నెలలు, చింతా సుబ్బారావుకు 4 నెలలు శిక్ష విధించారు. చిన్నంశెట్టి రామకమ్మకు 200 రూపాయలు జరిమానా విధించబడింది.

ఉయ్యూరులో

ఉయ్యూరు, నవంబర్ 30—

ఉయ్యూరు రేంజి ప్రొహిబిషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ కె. వి. వి. కృష్ణరావుగారు విజయవాడ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సిబ్బంది సహాయంతో మేడూరు గ్రామంపై దాడిచేసి ఒక యింటిని సోదా చేసి కల్లె గ్రాముల సారాయిని పట్టుకున్నారు. వీరంకిలాకుతో ఒక యింటిని సోదాచేసి తయారు చెయ్యబడుతున్న 3 గాలనుల సారాయిని పట్టుకున్నారు. ఈ సందర్భంలో ఇద్దరు అరెస్టు చెయ్యబడ్డారు.

కూనవరంలో

కూనవరం ఎక్సైజు సబ్ఇన్స్‌పెక్టర్ శ్రీ యస్. అప్పలస్వామి నాయుడుగారు నవంబర్ 17, 18 తేదీలలో కొండపల్లి, కల్లూరు, కొల్లేరు మున్నగు కోయ గ్రామాలపై దాడిచేసి అక్కడ తయారు చెయ్యబడుతున్న సారాయిని, పనిముట్లను స్వాధీనం చేసుకున్నారు.

(7 వ కాలం తరువాయి)

హిందీని ప్రభుత్వ భాషగా చెయ్యాలనేది. అప్పటి ఇంగ్లీషు భాషస్థానే దానిని ప్రతిష్ఠింపజేసేటట్లయితే, అన్యభాషావాదులు. అప్పుడు ఇంగ్లీషు భాషవలె హిందీనికూడా అన్ని పరిశ్రమలు నిర్బంధంగా నేర్చుకోవలసివస్తుంది. ఇందువల్ల హిందీకి ఒకవిధమైన ప్రాధాన్యం, అరణ్యం కలుగుతుంది. ఇది రాష్ట్రీయ భాషల అభివృద్ధికి ప్రతిబంధకంగా పరిణమించక మానదు. అప్పుడు ప్రజలలో మాతృభాషలపట్ల అనాదరణ కలుగుతుంది. హిందీలో పాండిత్యం సంపాదించడం కోసమే వారు మాతృభాషలను నిర్లక్ష్యం చేస్తారు. అప్పుడు హిందీలో పాండిత్యం సంపాదించజాలని సామాన్యశక్తి, రాష్ట్ర వ్యవహారాలలో పాల్గొనలేకపోవడంచేత ఉన్నచోటనే ఉండిపోవలసివస్తుంది.

మరొకసంగతి. ఆ ప్రాంతీయభాషలే ఆయా రాష్ట్రప్రభుత్వం భాషలు కావినాడు. ఆ ప్రాంతంలో ప్రజాస్వామిక సంస్థల అభివృద్ధి కుంటుపడిపోతుంది. అందువల్ల మాతృభాషలస్థానే హిందీని ప్రతిష్ఠించడానికి పూనుకోవడం ఎంతో అనుచితం.

భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణంవల్ల అనేక ఇబ్బందులు కలుగవచ్చును. కనుక, భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణానికి ఇది అదనుకాదనడం సరికాదు. ఇది, ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకులు పరిష్కరించజాలనంత క్లిష్టసమస్య కాదు. ఎక్కడైనా, విరుద్ధవర్గాలకు చెందినవారివల్ల ఏమైనా మరీ క్లిష్టసమస్యలు ఉన్నట్లయినా, మధ్యవర్తిత్వంద్వారానో లేక రెఫరెండం ద్వారానో వాటిని పరిష్కరించుకోవచ్చును.

ఇంతకీ ఆంధ్రరాష్ట్రసమస్య పరిష్కారసాధ్యంకాని క్లిష్టసమస్య కాదు. నేటి చెన్నరాజధానిలో తెలుగు మాట్లాడే ప్రజలున్న పదకొండుజిల్లాలను కలిపి ఆంధ్రరాష్ట్రంగా ఏర్పరచడమే తక్షణ కర్తవ్యం. ఆ తరువాత తీరుబడిగా కూర్చొని, ఇతర రాష్ట్రాలలో వున్న ఆంధ్ర ప్రాంతాల హక్కులనుగురించి ఆలోచించవచ్చును. ఈ సమస్య మరెప్పటికో వాయిదా వెయ్యడం కేవలం అనుచితము, అనాలోచితము, నిర్హేతుకము ఇలాగ వాయిదా వెయ్యడంవల్ల రాష్ట్రంలో ప్రజాస్వామిక సంస్థల అభివృద్ధికి అది ప్రతిబంధకం మాత్రమే కాకుండా ఈ ప్రాంతపు సహజ సంపదను అభివృద్ధి చెయ్యడానికి జరిగే కృషికికూడా అంతరాయం కలుగుతుంది. ప్రజలు దుష్పరిపాలనవల్ల కలిగే ఇబ్బందులపాలవుతారు. ఇప్పటి రాష్ట్ర పరిపాలన తీరును పరికించిన ఆంధ్రుల నిస్సహాయస్థితి అవగాహన కాగలదు. ప్రజాస్వామిక పాలన జరిగే ఈరోజులలో సంఖ్యాబలమే బలమవుతుంది. అలాంటప్పుడు అల్పసంఖ్యాకులైన ఆంధ్రశాసన సభ్యులు, ఎక్కువ సంఖ్యాబలం కల తమిళులు, ఇతర ప్రాంతీయులు త్రోసిరాజనగలరు. అందువల్ల ఆంధ్రజాతి శ్రేయస్సుకు ఉపకరించగల శాసనాలను అమలుజరిపే అవకాశం చాలా తక్కువ. దక్షిణాది ప్రజలకు ఉపయోగపడే శాసనాలకే ఇప్పుడు ఎక్కువ ప్రాధాన్యమివ్వబడుతున్నది. చాలాకాలంనుంచి ఇదే పరిస్థితి. ఆంధ్రులు ఈ పరిస్థితిని ఇంక ఎంతకాలమో సహించజాలరు. అందుకనే ప్రత్యేకాంధ్ర రాష్ట్రం వెంటనే ఏర్పడాలని కోరుతున్నారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిననాడు ఆంధ్రులు, ఇండియాలో ఇతర రాష్ట్రాలవారికి ఎవ్వరికీ ఎందులోను తీసిపోరని, భారతజాతి జనకుడైన గాంధీ మహాత్ముని ఆశయాలను మనస్ఫూర్తిగా అనుసరించగలరని విశ్వసిస్తున్నాను.

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని మొత్తం భాషాప్రయుక్త రాష్ట్రాల సమస్యతో ముడిపెట్టరాదు"

—శ్రీ కొండ వెంకటప్పయ్యపంతులు

(మన విలేఖరి)

మచిలీపట్టణం, నవంబర్ 29—

"వైజ్ఞానిక గోష్ఠి" అధ్వర్యాన నిన్నమధ్యాహ్నం ఇక్కడి పురమందిరంలో దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి అధ్యక్షతను ఆంధ్రరాష్ట్రవారోత్సవాలు ప్రారంభమైనవి.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కె. వి. కమలయ్య నాయుడుగారు దేశభక్త వెంకటప్పయ్య పంతులుగారికి, సర్ యస్. వి. రామమూర్తిగారికి స్వాగతమిస్తూ, దేశభక్తవెంకటప్పయ్య పంతులుగారు ఆంధ్రోద్యమానికి "పితామహు"ని వంటి వారని ప్రశంసించారు.

సర్ యస్. వి. రామమూర్తిగారిని గురించి ప్రస్తావించి ఆయన సర్వతోముఖ ప్రజ్ఞ, పరిపాలనా సామర్థ్యం, జాతీయ దృక్పథం ఆంధ్రరాష్ట్రం ఆర్థిక, రాజకీయ, పారిశ్రామికాభివృద్ధికి విశేషంగాతోడ్పడగలవనే ఆశాభావాన్ని కూడా శ్రీ కమలయ్యనాయుడుగారు ప్రకటించారు.

సర్ యస్. వి. రామమూర్తిగారి ప్రారంభోపన్యాసం (దీనిని "ఆంధ్రపత్రిక" సంగ్రహంగా మొన్ననే ప్రకటించింది) అనంతరం శ్రీ యం. యస్. అనంతాచారిగారు రాష్ట్రేతరాంధ్రులను గురించి ప్రసంగించారు. అనంతరం శ్రీ ఎ. సోమసుందరం గారు ఆంధ్రదేశంలోని ఆదివాసులను గురించి ప్రసంగిస్తూ, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా వారి అభివృద్ధికోసం పాటుపడవలసి వున్నదని అభ్యర్థించారు.

అధ్యక్షోపన్యాసం

దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు తన అధ్యక్షోపన్యాసంలో ఆంధ్రుల ప్రత్యేకరాష్ట్రవాంఛ ఈ నాటిదికాదని సోదాహరణంగా వివరించారు.

బెంగాలీ భాష మాట్లాడే ప్రాంతాలన్నింటినీ ఒకచోట చేర్చి బెంగాలు విభజనను రద్దు చెయ్యాలన్న ఆందోళనను చూచి ఆంధ్రజాతి అభివృద్ధికి ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణం అవసరమని నాటి ప్రజానాయకులు, మేధావులు తలపోసినట్లు శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు వివరించారు.

అనంతరం ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణం జరగాలని మొట్టమొదటిసారి జాతీయ మహాసభలో ఆమోదించబడిన నాటినుంచి నేటివరకు గల 35 సంవత్సరాల ఆంధ్రోద్యమ చరిత్రను శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు తమ ప్రసంగంలో వివరించారు. ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణంకోసం రాష్ట్రశాసన సభలద్వారాను, ఇతరత్ర ఆంధ్రనాయకులు సాగించిన ఆందోళనను గురించి ప్రస్తావించి చివరకు 1917లో భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతాన్ని కాంగ్రెస్‌నాయకులచేత ఒప్పించ గలిగామంటూ, ఈ సందర్భంలో శ్రీ న్యాపతి సుబ్బారావు పంతులు, లోకమాన్య బాలగంగాధర తిలక్‌గార్ల కృషిని శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు ప్రశంసించారు.

ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ప్రధాని పండిట్ నెహ్రూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించి రాజ్యాంగ పరిషత్తులో చేసిన ప్రకటనను ఉదహరించి, భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణవిచారణ సంఘం నియామకాన్ని విమర్శిస్తూ శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు ఇలా అన్నారు:

"మిగతా రాష్ట్రాలమాట ఎలా వున్నా ఆంధ్రరాష్ట్ర విషయంవేరని, చెప్పినమాటలవల ఆంధ్రప్రజానీకంలో రాష్ట్ర సిద్ధి తప్పదనే విశ్వాసం ప్రబలమైంది. కాని, ఇప్పుడు భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణ విచారణ సంఘాన్ని నియమించి, దేశమంతా పర్యటించి భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణం ఎంతవరకు అవసరమో విచారించమనడం చూచేసరికి ఆంధ్రుల ఆశలు అడుగంటినవి. ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను గురించి దేశంలో ప్రజానాయకులు, మేధావులు ఇదివరకేఅనేకసార్లు ఆలోచించి, తర్జన భర్జన జరిపి అంగీకరించారు. శాసనసభలలో కూడా అనేకసార్లు చర్చించబడి తీర్మానరూపకంగా ఆమోదించబడింది. ఈ అంశాలను గమనించకుండా అన్ని రాష్ట్రాలతో ముడిపెట్టి ఆంధ్రరాష్ట్ర సమస్యను మళ్ళీ మొదటికి తీసుకురావడంకూడా ఈ విరుత్సాహానికి ప్రధాన కారణాలలో ఒకటి. మరొక సంగతి ఒకవేళ ఈ భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ విచారణసంఘం తన నివేదికను ఇంకా తయారు చేసి సమర్పించకముందే కొందరు నాయకులు భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణానికి వ్యతిరేకంగా విమర్శలు ప్రారంభించారు.

ఈ సమస్యను మరికొంతకాలంపాటు వాయిదా వెయ్యడం మంచిదని మరికొందరు వాదించబూనుకున్నారు. ప్రధాని పండిట్ నెహ్రూ సైతం భాషాప్రయుక్తరాష్ట్ర విభజనవల్ల కొన్ని క్లిష్ట సమస్యలు ఏర్పడగలవని, ఇప్పటి విషమ పరిస్థితి చక్కబడి దేశంలో శాంతిభద్రతలు స్థాపించబడేవరకు భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణంవల్ల వచ్చే ఇబ్బందులను ఎదుర్కోవడం కష్టమని చెప్పినట్లు తెలుస్తున్నది. భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణాన్ని వదేళ్ళపరకు వాయిదా వెయ్యడమే మంచిదనే అభిప్రాయాన్ని సర్దార్ పటేల్ సూచించినట్లుకూడా తెలుస్తున్నది. మొన్నటిదాకా నిజాంలో మన ఏజెంటు జనరల్‌గావున్న శ్రీ కె. యం. మున్షీ ఈ ఉద్యమాన్ని తీవ్రంగా విరసిస్తూ ఇది భాషా దురభిమాన ప్రయుక్తమైనదనీ, దీనిని హిట్లరిజం, ఫాసిజం, జాతి దురహంకారంలోవలె తీవ్రంగా ఎదిరించి పోరాడవలసివున్నదనే అభిప్రాయాన్ని ప్రకటించినట్లు తెలుస్తున్నది. ఇది రాష్ట్రీయ దురభిమానమనే పేరుతో ఈ ఉద్యమాన్ని వ్యతిరేకించేవారు మరికొందరు వున్నారు.

భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణాలవల్ల ఇండియా సమైక్యతకు భంగం కలుగవచ్చునని, అందువల్ల ఇండియా చిన్నాభిన్నం కాగలదని వారు చెప్పేవాదం అంతా కేవలం విచారాస్పదమైన భయంమీద ఆధారపడివున్నదే. బెంగాలు విభజన రోజులలోనే ఈ వాదం నుంచి పెద్దలన్నీ, తీవ్రంగా చర్చింపబడినవి కనుక ఇప్పుడు వీటి వాదనలకు జవాబు చెప్పడం అనవసరం."

తన వాదానికి బలంగా శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు బెంగాలు విభజన సమయంలో లార్డ్ హార్డింజ్, బెంగాలు లెఫ్టినెంట్ గవర్నర్ బాంఫీల్డు ఫుల్లర్ చెప్పిన మాటలను పేర్కొన్నారు.

బ్రిటిష్‌వారి హయాంలో మద్రాసురాష్ట్రనిర్మాణం ఎంత అపకరవకగా జరిగిందో వివరిస్తూ, మద్రాసురాష్ట్రం నాలుగుభాషల కలగా పులగంవలె తయారైందని శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు అన్నారు. వివిధ భాషల ప్రజలను ఒక రాష్ట్రంలో చేర్చడంవల్ల మద్రాసు శాసనసభలో ఒకరు చెప్పేమాట మరొకరికి తెలియకుండా పోయిందని, మాతృభాషలో మాట్లాడిన సభ్యుల ప్రసంగాలు ఇతరులకు తెలియకపోతే, ఇంగ్లీషులో మాట్లాడినవారి ప్రసంగాలు వీరికి తెలియకపోవడంచేత అక్కడ ప్రజాస్వామ్యం అపహాస్యభాజనమైందని శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "వివిధభాషలకు చెందిన ప్రజలు అసంఖ్యాకంగా నివసిస్తూ వుండడంచేత, విభిన్నవర్గాల అవసరాలను తీర్చవలసి వుండడంచేత ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధి ప్రణాళికలను అమలుజరపడానికి పెద్ద ఎత్తున డబ్బుఖర్చుపెట్టవలసివస్తూ వుండడంచేత మద్రాసు రాష్ట్రం పరిపాలన నానాటికి దుస్తర మవుతున్నది.

పరిపాలనా సౌకర్యం, సౌభాగ్యంకోసం అయినా మద్రాసు రాష్ట్రాన్ని చిన్న రాష్ట్రాలుగా విభజించవలసివున్నది. అందువల్లనే ఆంధ్రుల ప్రత్యేకాంధ్ర రాష్ట్రవాంఛ సహేతుకమైనది. అత్యవసరమైనది."

"ప్రత్యేకాంధ్రరాష్ట్రం స్వయంపోషకంగా కాగలదా అన్న భయం ఎవ్వరికీ అక్కరలేదు. ఇప్పటి పరిస్థితులలో యథాతథంగా విడిపోయినా ప్రత్యేకాంధ్ర రాష్ట్రానికి చాలినంత ఆదాయం వున్నది. విశేషించి ఇంతవరకు అలక్ష్యం చేసిన సహజసంపదను అభివృద్ధి చెయ్యడానికి పూనుకున్ననాడు రాష్ట్రం ఆదాయం అపారం కాగలదు. ఆంధ్రదేశంలోని నదీసంపద, సస్యశ్యామలమైన, సారవంతమైన పంటభూములు, మైదానాలు, అడవులు, వెలలేని, తులలేని ఖనిజసంపద అంతా మన రాష్ట్రం ఆదాయం క్రిందకేవస్తాయి. వీటన్నింటిని సరిగా వినియోగించినట్లయితే మనసంపద ఎలా ఖర్చుపెట్టినా తరుగదు. నూతనరాష్ట్రనిర్మాణంవల్ల ప్రజలలో కలిగే ఉత్సాహం, ఉద్రేకం, వీటన్నింటివల్ల సహజ సంపదను అభివృద్ధి చెయ్యడానికి ప్రజలు ముందుకు రాగలరు. ఇవన్నీ సమకూరిననాడు ఆర్థికంగా ఈ రాష్ట్రం వరవడి పెరుగక తప్పదు. అప్పుడు ప్రజల సౌఖ్యంకోసం ప్రభుత్వం ఏలాంటి ప్రణాళికలనులయినా అమలు జరుపగలదు."

ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని ఏర్పరచడంవల్ల రాష్ట్రీయ సంకుచితత్వం వృద్ధికాగలదనే విమర్శను ఖండిస్తూ, భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణంవల్ల ప్రజలలో దేశభక్తిమాభిమానం ఇతోధికం కాగలదని శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు అన్నారు. ఇండియన్ డొమినియన్‌లో రాష్ట్రాలన్నీ సర్వతంత్ర స్వతంత్రంగా విడిపోవనక్కరలేదని, యావత్తు దేశం భోగభాగ్యాలతో తులతూగగలదని, ఒక గొలుసులో అన్ని కొక్కాలు బలిష్ఠంగా వున్నప్పుడేకదా, మొత్తంగొలుసుఅంతా గట్టిగావుండేది అని శ్రీ వెంకటప్పయ్య పంతులుగారన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"నూతనంగా ఏర్పరచబోయే రాష్ట్రాలలో ఏది ప్రభుత్వభాష కావలెననేవాదం మరొకటి కొత్తగా బయలుదేరింది. హిందీని ప్రభుత్వభాషగా ఆమోదించేటట్లతే నూతనరాష్ట్రాలను ఏర్పరచవచ్చునని శాక్టరు అంబేద్కర్ భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణ విచారణసంఘంవారికి ఒక నివేదికను అందచేసినట్లు తెలుస్తున్నది. భాషాప్రయుక్తంగా కొత్త రాష్ట్రాలను ఏర్పరచడంవల్ల ఆయారాష్ట్ర ప్రభుత్వాల భాష, జాతీయ భాషకు పోటీ కాగలదని, ఇటీవల శ్రీ కె. యం. మున్షీ చేసిన విమర్శకుకూడా ఈ భావమే ఆధారమనిపిస్తున్నది. దానిని బట్టిచూస్తే, హిందీని జాతీయభాష చెయ్యకపోతే కేంద్రప్రభుత్వం బలహీనపడి తగ్గిపోయి ఇండియాలో రాష్ట్రాలమధ్య సమైక్యతకు ప్రమాదం కలుగవచ్చునని భయం వీరికి కలిగినట్లు తోస్తున్నది. అయితే జాతీయభాషకు దీనికేం లోను. రాష్ట్రీయ అధిక వ్యవహారాలలోను ఇవ్వవలసిన ప్రాధాన్యాన్నిగురించి రాష్ట్రీయభాష స్థానాన్ని గురించి అపోహలు ప్రబలడంవల్లనే వారికి ఇట్టి భయం కట్టుకొనివుండవచ్చును. ఇంతకీ జాతీయభాష ఒకటి ఉండవలసినదన్న మాట నిర్వివాదం. జాతీయభాషావాదులుకూడా జాతీయభాష ప్రాంతీయభాషల స్థానాన్ని ఆక్రమించాలని ఎన్నడూ కోరడంలేదు. ఇంతకు రాష్ట్రాలమధ్య పరస్పరం సంబంధం వుండడం కోసమేకదా జాతీయభాష కావలసింది. అలాంటప్పుడు ఇతర భాషల స్థానాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించినంతకాలం ప్రాంతీయ భాషలకు, జాతీయ భాషకుమధ్య వైరుద్ధ్యం వుండవలసిన అవసరమేలేదు."

హిందీని రాష్ట్ర ప్రభుత్వ భాషగా చెయ్యాలన్న సూచనను విమర్శిస్తూ, దీనిని ఆమోదించడం, భాషాప్రయుక్తరాష్ట్ర విభజనవాదంలోని ప్రజాస్వామ్యసూత్రాన్నే తిరస్కరించినట్లు కాగలదని శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు అన్నారు.

ప్రజాస్వామిక సూత్రాలను అనుసరించి పల్లె లలోనివారికి బోధపడని భాషలో పరిపాలన జరుగడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధం. పరిపాలనా వ్యవహారాలలో పాల్గొనడమే నిజమైన ప్రజాస్వామికం. అది సార్థకంకావాలంటే ఆయా రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారాలు ఆయా రాష్ట్ర భాషలలో జరుగడంతప్ప వేరు మార్గంలేదు.

(మిగతా 4 వ కాలంలో)

"బ్రిటిష్ కామన్వెల్తుతో ఇండియా తెగత్రెంపులు చేసుకోవాలి": జయపూర్ కాంగ్రెస్‌కు శ్రీ సక్సేనా తీర్మానం

న్యూఢిల్లీ, నవంబర్ 30—

ఇండియన్‌యూనియన్, అమెరికా రష్యాలవలె "సంపూర్ణ సర్వస్వతంత్ర రాజ్యం హోదా"ను కలిగివుండాలని, బ్రిటిష్ కామన్వెల్తు రాజ్యాలతో తనకుగల సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని కోరుతూ ప్రొఫెసర్ శిబ్బన్‌లాల్ సక్సేనా, ఆలిండియా కాంగ్రెసు కమిటీ సభ్యుడు, జయపూర్ కాంగ్రెస్ మహాసభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నోటీసు యిచ్చారు.

తీర్మాన పూర్తిపాఠమిది:

"ఇండియన్ యూనియన్‌ను సర్వ స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటిస్తూ బ్రిటిష్ కామన్వెల్తుతో ఏదో ఒక విధమైన సంబంధాన్ని కలిగివుండటానికి వీలుగా, కామన్వెల్తు జాతీయ దర్జాన్ని చేసి, ఇండియన్ యూనియన్ కొరకు కామన్వెల్తు పౌరసత్వం కలగజేస్తూ కామన్వెల్తు ప్రధాన పౌరుడుగా బ్రిటిష్ చక్రవర్తిని పరిగణించడానికి సంబంధించిన ప్రతిపాదనను ఈ సభవారు జాగ్రత్తగా పరిశీలించారు."

"బ్రిటిష్ పాలనలో రెండు శతాబ్దాలపాటు భారతీయులు అనుభవించిన దాస్యం, పడిన అష్టకష్టాలు, మరచిపోవడానికి ప్రజలు ప్రయత్నిస్తున్నప్పటికీ, బ్రిటిష్‌వారు ఇండియాను వదలి వెళ్ళడానికి తగిన మూల్యాన్ని దేశాన్ని కృత్రిమంగా విభజించడం రూపంలో చెల్లించి, హైదరాబాదు, కాశ్మీర్ సమస్యల సందర్భంలో మిత్రరాజ్యసమితిలో నేటి బ్రిటిష్ లేబర్‌ప్రభుత్వం ఇండియాకు విరుద్ధంగా అనుసరిస్తున్న విధానాలు, అవలంబిస్తున్న పద్ధతులనుకూడా కాంగ్రెస్ జాగ్రత్తగా గమనించింది."

"అంతేకాదు, కాశ్మీర్ రంగంలోతమ సైన్యాలు పోరాడుతున్నవని పాకిస్తాన్ అంగీకరించిన పిమ్మట, ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం వైపున పోరాడుతున్న సైన్యాలు పాకిస్తాన్ సైన్యాల నాయకత్వంక్రింద నడపబడుతున్నవని మిత్రరాజ్య సమితి తాలూకు కాశ్మీర్ కమిషన్ ప్రకటించిన విషయాన్ని, పాకిస్తాన్ ఆమోదించిన తరువాత పాకిస్తాన్ సైన్యాలలో అనేకమంది బ్రిటిష్ [illegible]గులు వుండటానికి ఆమోదించడంద్వారా బ్రిటిష్ ప్రభుత్వం, ఇండియాపై పాకిస్తాన్ దురాక్రమణలో స్వయంగా పాల్గొంటున్నట్లు కాంగ్రెసు భావిస్తున్నది."

"అదీగాక ఇండియన్లు తక్కువ జాతివారుగా పరిగణించబడే దక్షిణ ఆఫ్రికా. కెన్యాలలో భారతీయులు అనేక అనుమానాలకు గురిఅవుతున్నప్పుడు కేనడా, ఆస్ట్రేలియాలలో అనేక పాక్షికరమైన నిర్బంధాలకు గురిఅవుతున్నప్పుడు బ్రిటిష్ కామన్వెల్తులో ఇండియన్ యూనియన్ భాగస్వామి కాజాలదు."

"స్వతంత్ర ఇండియా తమూక ప్రతిపత్తికి తన ఆత్మగౌరవానికి తగినట్లు ప్రతిదేశంతోనూ సుహృద్భావకరమైన సంబంధాలను కలిగివుండాలని ఆశిస్తున్నది. అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా, ఇండియన్ యూనియన్ అవసరాలనుబట్టి ఇతర దేశాలతో ప్రత్యేక ఒడంబడికలు చేసుకుంటుందికూడా."

"ప్రస్తుతం, అందులోనూ ప్రపంచం రెండు ముఠాలుగా విడిపడి వ్యవహరిస్తున్నప్పుడు, ఏ ఒక్క ముఠాతోను ఇండియా తన ప్రతిపత్తికి భంగకరంగా సంబంధాలు పెట్టుకోదు; దురాక్రమణలను ఇండియా వ్యతిరేకిస్తుంది అంతర్జాతీయ శాంతిని, సౌమనస్యాన్ని కోరుతుంది. తన తన ఆశయసాధనకు, లక్ష్యసిద్ధికి అనుగుణంగా ఇండియన్ యూనియన్ కామన్వెల్తునుంచి విడిపడి, సర్వస్వతంత్రం రిపబ్లిక్‌గా, కామన్వెల్తు సంబంధాల ద్వారా ఏ ఒక్క ముఠాతోను సంబంధంలేకుండా వ్యవహరిస్తుంది."

"కనక అమెరికా, రష్యాలవలె ఇండియన్ యూనియన్ సర్వస్వతంత్రరాజ్య ప్రతిపత్తిని కలిగివుండాలని, 1929 లాహోరు కాంగ్రెసులో కాంగ్రెస్ నియమావళి ఒకటవ సూత్రంలో నిర్వచించబడినప్రకారం పూర్ణస్వరాజ్య ప్రతిజ్ఞనుబట్టి బ్రిటిష్ కామన్వెల్తులోవున్న సర్వసంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని ఈ కాంగ్రెసు సభవారు నిర్ణయించారు."

ఇండొనీసియా: తిరిగి సభ్యత్వం నిరాకరణ

ఆసియా ఆర్థిక సంఘ సభలో ప్రతిష్టంభన

డచ్ వైఖరిపై ఇండియా, రష్యాల తీవ్ర విమర్శ

లాక్లోన్, నవంబర్ 30—

ఆసియా, దూరప్రాచ్య రాజ్యాల ఆర్థికసంఘ సమావేశంలో ఇండొనీసియా, వియత్నామ్‌లకు అసోసియేట్ సభ్యత్వం యివ్వడంపై నేటి సమావేశంలో ప్రతిష్టంభన యేర్పడింది.

ఈ రాజ్యాల సమస్య చర్చకు రావడానికి ముందు సర్వస్వతంత్రరాజ్యం నేపాల్‌కు అసోసియేట్ సభ్యత్వం యివ్వడానికి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ప్రస్తుతం జోగ్జకార్తాలో జరుగుతున్న సంభాషణలకు అంతరాయం కలగని రీతిగా ఇండొనీసియాకు సభ్యత్వం యివ్వడం సమస్యపై జాగ్రత్తగా వ్యవహరించాలని కొంతమంది ప్రతినిధులు సూచించారు.

ఆస్ట్రేలియన్ ప్రతినిధి డాక్టర్ బర్టన్స్ మాట్లాడుతూ యిలా అన్నారు:

"ఇండొనీసియన్ రిపబ్లిక్ తన ఆశయాలను సాధించుకోవాలని ఆస్ట్రేలియా మనసారా వాంఛిస్తున్నది."

ఇండియన్ ప్రతినిధి సి. సి. దేశాయ్ మాట్లాడుతూ యిలా అన్నారు:

"ఈ సంఘంలో ప్రాతినిధ్యంగల కొన్ని ప్రభుత్వాలు ఇండొనీసియన్ రిపబ్లిక్‌ను గుర్తించాయి. ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో వాణిజ్య ప్రతినిధికూడా వున్నాడు.

"ఇండొనీసియాకు సభ్యత్వం యివ్వడంనే సమస్యను వాయిదావెయ్యక తప్పదన్నట్లయితే, ..."

"రెండింటినీ నిరాకరించాలి" అని కూడా అన్నాడు.

పిమ్మట, ఇండొనీసియా సమస్యను వాయిదా వెయ్యడానికి చిత్తు ప్రతిపాదనలు సంఘంవారు ఒక ప్రతిపాదనను తయారుచేసే నిమిత్తం చర్చలను రేపటికి వాయిదా వేశారు.

జపానుపై రష్యన్ ప్రతిపాదనకు నిరాకరణ

జపాను ఆర్థికవ్యవస్థ గురించి ఈ సంఘంవారు చర్చించడానికి అధికారంలేదనీ, అందుచేత ఈ అంశాన్ని ఎజెండానుంచి ఎత్తివెయ్యాలనీ ఆస్ట్రేలియాలోని రష్యన్ రాయబారి లిఫనోవ్ ప్రతిపాదించగా సభవారు దానిని త్రోసివేశారు.

లిఫనోవ్ తన అభ్యంతరాన్ని తెల్పుతూ, "జపాను ఆర్థికవ్యవస్థ సమస్య జపానుకంట్రోలు సంఘంవారికి చెందినట్టిది" అని అన్నాడు.

ఇండియన్ ప్రతినిధి సి. సి. దేశాయ్ మాట్లాడుతూ యిలా అన్నాడు:

'జపాన్ ఆర్థిక వ్యవస్థ సమస్య గత సమావేశంనుంచి ప్రస్తుత సమావేశానికి వాయిదా ...'

నెదర్లెండ్స్ ప్రతినిధి ప్రొఫెసర్ గెర్బిక్ సమాధానమిస్తూ, ప్రస్తుతం యోచింపవలసినట్టి రెండు తరహాలున్నాయనీ, ఒకదానిని ఇండొనీసియన్ రిపబ్లిక్ పంపినదనీ, మరొకదానిని నెదర్లెండ్స్, ఇండొనీసియా పంపినదనీ అన్నాడు.

"అందుచేత, ఈ సంఘంవారు అంగీకరిస్తే ఈ రెండు తరహాలను అంగీకరించాలి. లేదా, ...

సవరణ

నవంబర్ 30 వ తేదీ "ఆంధ్రప్రభ" 4 వ పేజీలో 5 వ కాలంలో "బాపూజీ నగర్" అనే శీర్షిక క్రింద 11 వ పేరాలో "ఈ కార్యక్రమానికి సభ్యులు యిచ్చిన వాగ్దానంకంటె నాలుగురెట్లు ప్రభుత్వం అప్పుయిస్తుంది" అని వుండడానికి బదులు అప్పుఇచ్చింది అని పొరపాటుగా ముద్రింపబడింది. పాఠకులు ఈ సవరణను గమనింతురు గాక.

ప్రపంచానికి బియ్యం సప్లయి

అంతర్జాతీయ సంఘాన్ని సత్వరమే స్థాపించాలని ఆహారసంఘంవారి నిర్ణయం

వాషింగ్టన్, నవంబర్ 29—

ప్రపంచానికి బియ్యం సప్లయి సమస్య విషయంలో తగు శ్రద్ధవహించడానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ సంఘం నిర్మాణానికై సత్వర చర్యలు తీసుకోవలసిందని అంతర్జాతీయ ఆహారసంఘం వారు నేడు తమకార్యాలయం డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించారు.

ప్రపంచ రాజ్యాలన్నీ ఒక్కుమ్మడిగా చర్య తీసుకోవలసినంతగా బియ్యం పరిస్థితి విషమించినదనీ, ప్రతిదేశంలోనూ ఆయా ప్రభుత్వాలుకూడా ఒకప్లాను ప్రకారం సత్వరమే చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నదనీ ఆహార సంఘంవారు పేర్కొన్నారు.

బియ్యపు సప్లయి సమస్యల సంఘ నిర్మాణానికి 21 800 డాలర్లు వ్యయం కాగలదని అంచనా వేసి, ఈ ఖర్చులను భరించడానికి కూడా అంగీకరించారు.

ఈ సంఘంవారు ప్రపంచ ఆహార సంఘం వారికి నివేదికలను పంపుతూ వుండగలరు.

ఆహారసంఘం ప్రతినిధి

వర్గాల ఖర్చులు

...వెల్లింగ్టన్ కూ వక్కాణించాడు.

"ఏదేశమైనా ప్రత్యేక సహాయాన్ని కోరవచ్చును అది అదనంగా ఖర్చులు భరించవలసివచ్చే సూత్రానికి అంగీకరిస్తానుగాని, అందుకు ఇది సమయంకాదని భావిస్తున్నాను" అని కూడా అన్నాడు.

పాకిస్థాన్ ప్రతినిధికూడా బలపరచగా బైర్న్ ప్రతిపాదన ఆమోదించబడ్డది.

ఇండియాలో అంతర్భాగంగా ప్రజాస్వామిక ప్రభుత్వ వ్యవస్థను నిర్మించుకోవడం

—నిజాం స్టేట్ కాంగ్రెస్ లక్ష్యం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 30—

సర్వస్వతంత్ర ఇండియన్ రిపబ్లిక్‌లో హైదరాబాద్ సంస్థానం పూర్తిగా విలీనం కావడమే నిజాం స్టేట్‌కాంగ్రెస్ లక్ష్యమని వివరిస్తూ నేడిచ్చట స్వామీ రామానందతీర్థ అధ్యక్షతను ప్రారంభమైన అఖిల హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ కమిటీ తీర్మానించింది.

స్టేట్‌కాంగ్రెస్ లక్ష్య నిర్వచన తీర్మానం పాఠ మిది:—

"ఇండియా పూర్తిగా సంఘటితమై, మతంతో సంబంధంలేని సర్వస్వతంత్ర రాజ్యంగా పురోభివృద్ధి గాంచడం; ఇండియాలో హైదరాబాద్ సంస్థానం పూర్తి విలీనంకావడం; రాజకీయ, ఆర్థిక, సాంఘిక రంగాలలో ప్రజలందరికి సమానావకాశాలు, సమానాధికారాలు, మైనారిటీలకు తగు రక్షణలు ప్రాతిపదికగా న్యాయమైన, శాంతియుత మార్గాల ద్వారా ఏరూపంలోనైనా దోపిడికి అవకాశం లేని ప్రజాస్వామిక రాజ్యాంగ విధానాన్ని అనుసరించడం నిజాం స్టేట్ కాంగ్రెస్ లక్ష్యం."

ఈ తీర్మానాన్ని మిస్టర్ జి. డి. ష్రాఫ్ ప్రతిపాదించగా, శ్రీ దిగంబరరావు బిందూ బలపరిచారు. తీర్మానానికి ప్రతిపాదించబడిన సవరణలపై కొంతసేపు చర్చ జరిగినపిమ్మట, ఆ సవరణలు త్రోసివేయబడినవి. తుదకు తీర్మానం యథాతథంగా ఆమోదించబడింది.

వందేమాతరం గీతంతో సభా కార్యక్రమం ప్రారంభమైనది. ముందు గాంధి మహాత్మునికి జోహారు లర్పిస్తూ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ్యులందరు నిలబడి ఆమోదించారు.

సభ్యుల "వాకౌట్"

వెంటనే మహబూబ్‌నగర్ ప్రతినిధి శ్రీ బి. హనుమంతరావుగారు సభ్యులందరికి ఆహ్వానాలు పంపబడనందువల్ల ఈ సభ సక్రమమైనది కాదని వివరిస్తూ పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెచ్చి, దానిపై రూలింగ్ యివ్వవలసిందని అధ్యక్షుని కోరాడు. ...

స్వాతంత్ర్య సమరాన్ని నిర్వహించిన పిమ్మట వేదిక్కడ మనం సమావేశమైనాము. హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో ప్రవేశించడం, సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థాపన లక్ష్యాలతో మనం ఈ స్వాతంత్ర్య సమరాన్ని నిర్వహించాము. అనేక కష్టాలను ప్రతిఘటించాము. ఆత్మవిశ్వాసంతో, మన లక్ష్యంపట్ల విశ్వాసంతో ఈ సమరాన్ని నిర్వహించి తుదకు విజయం సాధించాము.

"హైదరాబాద్ సమస్య కేవలం హైదరాబాద్ ప్రజలకు మాత్రమే చెందినదికాదు. అఖిలభారత సమస్యగా, కొంతవరకు అంతర్జాతీయ సమస్యగా ఇది పరిణమించింది. హైదరాబాద్ ఫ్యూడల్ నియంతృత్వానికి ఫాసిస్టు శక్తులు మద్దతు నిస్తూ వుండడంచేత అది భారత జాతీయతకు, ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించింది. నేడుకూడా సమస్త ప్రపంచం హైదరాబాద్‌పైనే దృష్టి వుంచింది."

"రాజ్యాంగ శాస్త్రరీత్యా ఇండియాలో హైదరాబాద్ సంస్థానం విలీనం కాకపోవడం సత్యమే అయినప్పటికీ, భౌగోళిక, నైసర్గిక పరిస్థితుల దృష్ట్యా హైదరాబాద్ సంస్థానం సర్వదా ఇండియాలో ఒక అంతర్భాగంగానే వుంటున్నది."

అఖిలభారత విధానానికి అనుకూలంగా సర్వదా హైదరాబాద్ విధానం వుంటూనే వున్నది. మొత్తం భారతదేశం శ్రేయస్సుకు భంగకరంగా మనం ఏపనీ చేయడానికి వీలులేదు."

మిత్రరాజ్య సమితికి హెచ్చరిక

హైదరాబాద్ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవలదని మిత్రరాజ్యసమితిని హెచ్చరిస్తూ స్వామీజీ ఇలా అన్నారు:—

"నేడు ప్రపంచంలో శాంతిభద్రతలను స్థాపించి, సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పగలమని చెప్పుకుంటున్న మిత్రరాజ్యసమితి హైదరాబాద్ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం తన లక్ష్యానికి పూర్తిగా విరుద్ధమే కాగలదు."

...

కాంగ్రెసులో ముస్లిముల ప్రవేశం

...

అహార సమస్య

...

కమ్యూనిస్టు ఉపద్రవం

...

అధ్యక్షోపన్యాసం

...

"యథారీతి ఒడంబడిక పొడిగింపుమాట నాకు తెలియదు"

హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ ప్రకటన

(మన విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 30—

"నిజంగా చెబుతున్నాను, ఇండియా ప్రభుత్వంగాని, స్టేట్సు శాఖగాని యథారీతి ఒడంబడిక గడువు పొడిగింపును గురించి నాకు ఒక్కమాట అయినా చెప్పలేదు. నా కా సంగతి బొత్తిగా తెలియదు," అని నేటి సాయంత్రం పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, యథారీతి ఒడంబడిక పొడిగించబడిన సంగతి మీకేమైనా తెలుసునా అని విలేఖరులు వేసిన ప్రశ్నకు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి అన్నాడు.

"యథారీతి ఒడంబడిక పొడిగించబడిన సంగతి నాకు తెలియనే తెలియదు. ఇంతకు ముందు ఎలాగో ఇప్పుడు అలాగే మామూలుగా నాపని నేను చేసుకుంటున్నాను," అని కూడా మిలిటరీ గవర్నర్ అన్నాడు.

బీదర్ జిల్లాలో పర్యటనచేయడానికై నేటిరాత్రి మిలిటరీ గవర్నర్ బయలుదేరి వెళ్ళారు. ఆయన వెంట అమెరికన్, బ్రిటిష్ పత్రికలకు చెందిన అయిదుగురు పత్రికా విలేఖరులుకూడా వెళ్ళారు. రేపు సాయంత్రానికే వీరందరు తిరిగి సికిందరాబాద్ వచ్చారు.

ఇండియా ప్రభుత్వం స్టేట్సుశాఖ జాయింట్ కార్యదర్శి యస్. యమ్. జక్ హైదరాబాద్‌కు ఎందుకు వచ్చారు తెలుసునా అని ప్రశ్నించగా, సివిల్ పరిపాలనాధికారులను తిరిగి పంపవలసిందిగా ఆయా రాష్ట్రీయ ప్రభుత్వాలు కోరడంచేత, పరిపాలనా విధానానికి సంబంధించిన కొన్ని సమస్యలను గురించి సలహా లివ్వడానికి రావలసిందిగా మిలిటరీప్రభుత్వం ఆహ్వానించడం వల్లనే ఆయన ఇక్కడికి వచ్చినాడనికూడా పత్రికా విలేఖరుల గోష్ఠిలో మిలిటరీ గవర్నర్ అన్నాడు.

అత్యవసరమని వివరిస్తూ, వేరు వేరు పక్షాలనుంచి తేవి పోయినవారు దేశానికి అపకారమేచేస్తున్నారుకాని, ఉపకారం చేయడం లేదని, సంస్థాన భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన సమస్యలు చర్చించబడనున్నందువల్ల కాంగ్రెసు సంస్థ సంఘటితమై ఏకమార్గాన నడవడం అత్యవసరమని హెచ్చరిస్తూ అధ్యక్షోపన్యాసాన్ని స్వామీజీ పూర్తి చేశారు.

కార్యవర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానాలు

తదనంతరం స్టేట్ కాంగ్రెసు కార్యవర్గంపై విశ్వాసరాహిత్యాన్ని వెల్లడిస్తూ, శ్రీ హరిశ్చంద్ర హెడా, ఆర్. జి. జోషి నోటీసు యిచ్చిన తీర్మానాలను ప్రతిపాదించేందుకు అవకాశమివ్వవచ్చునా అని అధ్యక్షుడు అడగగా ఆ తీర్మానాలను ప్రతిపాదించడానికి వీలులేదని సభ్యులు త్రోసివుచ్చారు. అంతటితో ఆ తీర్మానాలు ప్రతిపాదించబడకుండానే పోయినవి.

తదనంతరం మిస్టర్ ష్రాఫ్ ప్రతిపాదించిన కాంగ్రెసు లక్ష్య నిర్వచన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడిన పిమ్మట రేపురాత్రి దాదాపు 9 గంటలకు సభ విరమించబడింది. తిరిగి రేపు మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది.

పోటీ సంస్థ స్థాపనకు ప్రతిపక్ష సభ్యుల సన్నాహాలు?

హైదరాబాదు, నవంబర్ 30—

స్టేట్‌కాంగ్రెసు సమావేశంలో అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ నిర్ణయానికి అసమ్మతి సూచకంగా సభనుంచి బయటికి వచ్చిన సభ్యులందరు, తరువాత హైదరాబాదు కాంగ్రెసు కమిటీనుంచి తొలగింపబడ్డ సభ్యులతో కలిసి, నేడు వేరే సభను జరిపారు. ఈ సభకు, అధ్యక్షుని అభిప్రాయాలతో ఏకీభవించని అఖిలహైదరాబాదు కాంగ్రెసు కమిటీ సభ్యులు కొందరు కూడా హాజరైనట్టు తెలుస్తున్నది. స్టేట్‌కాంగ్రెసులో ప్రస్తుతం అధికార పదవులలో వున్నవారికి వ్యతిరేకంగా, తాము భవిష్యత్తులో అనుసరించవలసిన విధానాన్ని నిర్ణయించడంకోసం వారు ఒక ఉపసంఘాన్ని ఎన్నుకొన్నట్టు తెలుస్తున్నది. ఈ సభ్యులందరూకలిసి, స్టేట్‌కాంగ్రెస్‌కు పోటీగా మరొకసంస్థను స్థాపించడమో లేక, జనరల్‌బాడీ సమావేశాన్ని మరొకసారి ప్రత్యేకంగా జరుపవలసిందని సంతకాలుచేసి ఒక రిక్విజిషన్ అందచెయ్యగలరని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, డిసెంబర్ 1—

అమ్మకం వస్తు	రు. అ. పై.
సవరం దిల్లకతక	75. 8.0
పొట్లా బంగారం	118 12.0
మూసా బంగారం	111.12.0
వెండి పందకులాలు	179. 0.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(581 తూములు) మెసిక్ పరకు కొత్తది బజారు ధర	149.0.0	150. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	317.0.0	318. 0.0

కొబ్బరినూనె

(80 తూములు) గల డబ్బి 1 8	35. 0.0

ఆముదం

500 తూములు) బారుసు	385. 0.0

పంచదార

(2 అంకరు)" కాన్‌పూర్"	105.8.0	106. 0.0

న్యూయార్కు ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్కు, నవంబర్ 30—

నేటి ఓపెనింగు	31.08
నేటి క్లోజింగు	31.31

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ విదియ గురువారం డిశెంబర్ 2-వ తేదీ

విదియ రాత్రి 10-22 గంటలవరకు
మూల నక్షత్రం రాత్రి 2-11 గంటలవరకు
వర్జ్యం: పగలు 10-0 నుంచి 11-37 గంటలవరకు
తిరిగి రాత్రి 12-33 నుంచి 2-10 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శుక్రవారం, డిశెంబర్ 3]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు). 7-10 తెలుగులో వార్తలు. 7-20 రంగభూమి: నాటకం పాటలు. 7-30 మారెళ్ళ కేశవరావు (ఫిడేలు). 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ (గాత్రపాట). సాయంత్రం 5-30 పేరంటము: మహిళామండలి కార్యక్రమం. 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక వార్తలు. 6-20 రంగభూమి: నాటక పాటలు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. (మద్రాసు నుంచి రిలే). 7-15 తెలుగులో వార్తలు. 7-30 చిత్రవాణి (సినిమా పాటలు). 7-45 తెలుగు సాహిత్య దీపావళి. 8 గంటలకు మారెళ్ళ కేశవరావు (ఫిడేలు). 8-30 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ (గాత్రపాట). 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 శ్రీమతి పరిణయము. ప్రయాగ సంగమేశ్వరశాస్త్రిగారి హరికథా కాలక్షేపం. 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7-10 టి. కె. పటమ్మాళ్ (గాత్రపాట). 8-30 ఏలూరు రాయప్ప క్లారనెట్. మధ్యాహ్నం 2-5 పిల్లలు (విజయ విద్యాలయంచే). సాయంత్రం 4 గంటలకు ఎలిమెంటరీ స్కూలు విద్యార్థుల కార్యక్రమం. 6-30 కె. శారదంబాళ్ (గాత్రపాట). 6-20 పి. ఎస్. రాఘవరావు (గాత్రపాట). 7 గంటలకు కె. జి. శివస్వామి (గాత్రపాట). 7-45 మిస్. మాలిని (రికార్డులు). 8-30 వి. శ్రీకాంత అయ్యర్ (వీణ). 1-40 కోరుకొనిన రికార్డులు. 10 గంటలకు జాతీయ గీతములు.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు, 7-30 పునరుజ్జీవన సౌకర్యాలు: తెలుగులో ప్రసంగం.

చిత్తూరు జిల్లా రైతుకాంగ్రెస్ మహాసభ చిత్తూరు హైస్కూలు భవనంలో డిశెంబర్ 5 వ తేదీని శ్రీ నలగాంపల్లె చెంగల్రాయనాయుడు (జిల్లా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు)గారి అధ్యక్షతను జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు సభను ప్రారంభిస్తారు. శ్రీ పొలకల రామచంద్రారెడ్డిగారు పతాకోత్సవం చేస్తారు.

శ్రీ రామకోటి భద్రాచల యాత్ర

హరికథలు—భజనలు—మంగళవాయిద్యాలతో

రాజమండ్రి రేవునుండి 12-12-48 మధ్యాహ్నం 12½ గంటలకు లాంచీలపై బయలుదేరి, తిరిగి 20-12-48 న రాజమండ్రి చేరును. 16-12-48 ఉదయంనుండి 24 గంటలవరకు శ్రీవారి ఆలయంలో ఏకాహం జరుగును రాజమండ్రినుండి రాకపోకలు భోజనం, వలహారాలు లాంచి టిక్కెట్టుతో సహా మనిషి 1 టికి రు. 16-1-0 బ్రాహ్మణులు, వైశ్యులచే వంటలు చేయించబడును. ప్రయాణంలో రాత్రులయందు ఇసుకతిన్నెలపై దేవాలు ఎలెక్ట్రిక్ దీపాలు ఏర్పాటు చేయబడును స్థలముండేవరకే టిక్కెట్లు అమ్మబడును.

రాజమండ్రి, 29-11-48.

పిపిశెట్టి ఆదినారాయణరావు, కార్యదర్శి. రామభక్త సమాజం.



Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 286
6 పేజీలు వెల :: ఒక అణా ::
మద్రాసు శుక్రవారం 3-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

మెకార్థర్ : చైనాకు పంపవలసిందని చాంగ్ కై-షేక్ వినతి?

వాషింగ్టన్, డిశెంబర్ 1—

ఉన్నత అమెరికన్ సైనిక నాయకులు జనరల్ మెకార్థర్, క్లార్క్, వేడ్ మెయర్ మున్నగువారిలో ఒకరిని తనకు సలహా యివ్వడానికి పంపవలసిందని అమెరికాను చాంగ్ కై-షేక్ కోరుతున్నాడని వదంతులు బయలుదేరాయి.

మదాం చాంగ్ అమెరికారావడం, ఈ వదంతులు బయలుదేరడం ఒకేసారి జరిగాయి.

జనరల్ చాంగ్ కై షేక్ కోరికకు అంగీకరించవలసిందని ప్రెసిడెంట్ ట్రూమన్‌కు రక్షణశాఖామంత్రి జేమ్స్ ఫారెస్టాల్ సిఫారసు చేశాడనీ, విదేశాంగమంత్రి జార్జి మార్షల్ దానిని ప్రతిఘటించాడనీ తెలుస్తున్నది.

విద్యాలయాలలో మత ప్రచారం

మద్రాసు, డిశెంబర్ 1—

"విద్యార్థి తల్లి దండ్రుల మతానికి విరుద్ధంగా, మరొక మత విషయాన్నిగురించి విద్యాబోధన జరిగే కాసుకు, ఆ విద్యార్థి తల్లిదండ్రులు లేదా గార్డియన్ వ్రాతమూలంగా ఆ క్లాసుకు తన బిడ్డ హాజరుకావడానికి పర్మిషన్ ఇవ్వాలని తెలియజేస్తేనే అతనిని క్లాసులో కూర్చోనివ్వాలి" అని మద్రాసు ప్రభుత్వం విద్యా నిబంధనల నియమావళిని మార్పుచేసింది.

జపాన్‌పై గాంధి మహాత్ముని దివ్యప్రభావ ప్రసరణ

హింసామార్గాలతో విసిగెత్తిపోయిన జాతికి అహింసా సిద్ధాంతంపై భక్తిప్రపత్తులు

ఇండొనీసియా

పరిష్కారానికి సైన్యాలపై కంట్రోల్ సమస్య ఆటంకం

బటేవియా, డిశెంబర్ 1—

టోకియో నగరంలో మహాత్ముని కంచు విగ్రహ ప్రతిష్ఠాపన యత్నం

బాపూజీ రచనల ప్రకటనకు సన్నాహం

టోకియో, డిశెంబర్ 1—

త్వరలోనే టోకియోనగర మధ్యభాగంలోగల హిబియా పార్కులో గాంధి మహాత్ముని కంచువిగ్రహప్రతిష్ఠాపనను చేయబోతున్నారు. ప్రపంచంలో సుస్థిరశాంతి నెలకొనే నిమిత్తం గాంధీజీ చేసిన కృషినిగురించి తెలుసుకొని, ఆయన రచనలను, బోధనలను పఠించిన వేలాది జాపనీస్ పౌరులు "గాంధి" నామాన్ని ఇక్కడ శాంతికి పర్యాయపదంగా వాడుకుంటున్నారు.

గాంధి తత్వాన్నిగురించి ఇచ్చటి గాంధిసంఘం ముఖ్యంగా ప్రజలలో ప్రచారం చేస్తున్నది. ఈ సంఘం ప్రధాన కార్యాలయం టోకియోలో వున్నది. జపాన్ దేశమంతటా దీనికి శాఖాకార్యాలయాలు వున్నవి. ఈ సంఘ కార్యవర్గంలో మంది పలుకు బడిగల రాజకీయవేత్తలు, మాజీ మంత్రులు, ఐశ్వర్యవంతులైన వర్తక ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు. ఈ సంవత్సరం జనవరి 30 వ తేదీని గాంధి మహాత్ముని హత్యజరిగిన వెంటనే ఈ సంఘాన్ని స్థాపించారు ఇప్పుడు దీనిలో 50 000 మంది సభ్యులున్నారు వీరి సంఖ్య నానాటికి ఇంకా హెచ్చుతున్నది.

మెంటు స్పీకర్ కోమకిచీ మట్సువోకా. జాపనీస్ రచయితలలో అగ్రశ్రేణికి చెందిన మిస్టర్ నైదీని కార్యవర్గ సభ్యులలో ముఖ్యులు.

[మిగతా 2 వ పేజీలో]

'ప్రమాదో ధీమతామపి...'

పారిస్, డిశెంబర్ 1—

న్యూజిలెండ్ ప్రధాని మిస్టర్ పీటర్ ఫ్రేజర్, నేడు మిత్రరాజ్యసమితి రాజకీయసంఘంలో సింహళదేశానికి మిత్రరాజ్యసమితి సభ్యత్వమివ్వవలసిందని గట్టిగా వాదిస్తూ పొరపాటున "సింహళం" అనడానికి బదులుగా "జపాన్" అనడం ప్రారంభించాడు. ఇతర సభ్యులు మాటి మాటికి నవ్వుతుండగా తన ప్రసంగం ముగియవచ్చేవరకు కాని ఆయన తన పొరపాటు తెలుసుకోలేక పోయాడు.

పౌర స్వాతంత్ర్యాలపై తర్జన భర్జనలు

రాజ్యాంగపరిషత్తు సమావేశంలో గురువారంనాడు తిరిగి చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, డిశెంబర్ 2—

వసుధైక ప్రభుత్వ సంస్థాపన

ప్రపంచ రాజ్యాంగ పరిషత్తు 1950 లో ఢిల్లీలో జరుగవచ్చు

('ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేఖరి)

లండన్, నవంబర్ 30—

వసుధైక ప్రభుత్వ సంస్థాపనకు దోహద మివ్వగల ప్రణాళికలను తయారు చేయడానికిగాను 1950 వ సంవత్సరంలో న్యూఢిల్లీలో తొలిసారిగా ప్రపంచ రాజ్యాంగ పరిషత్తు జరగవచ్చు. ఈ సమావేశం ప్రపంచ చరిత్రలోనే అపూర్వమైనది కావచ్చు.

వసుధైక ప్రభుత్వస్థాపనోద్యమ సంఘ కార్యదర్శి ఫెడరల్ యూనియన్ ఉపాధ్యక్షుడు అయిన మిస్టర్ హెన్రీ యుస్‌బోర్న్ (పార్లమెంటుసభ్యుడు) గతరాత్రి వెస్ట్‌మినిస్టర్‌లోని సెంట్రల్ హాలులో ఉద్యమ ప్రచారానికి ప్రారంభోత్సవం జరుపుతూ 1950 లో న్యూఢిల్లీలో ప్రపంచ పార్లమెంటు...

"ప్రతి పదిలక్షలమందికి ఒక ప్రతినిధిచొప్పున ఈ పరిషత్తుకు ప్రతినిధులను పంపవలసిందిగా ప్రపంచంలోని అన్ని రాజ్యాలకు ఆహ్వానాలు పంపబడగలవు. వసుధైక ప్రపంచ స్థాపనకు చిత్తు ప్రణాళికను తయారుచేయడమే ఈ సమావేశం ముఖ్య కార్యక్రమం. వివరాలతో సంపూర్ణ ప్రణాళికను తయారుచేయడానికి ఒకటి, రెండు సంవత్సరాలు పట్టవచ్చు. వివరాలతో సహా ప్రణాళిక రూపొందించబడిన పిమ్మట దాన్ని ఆమోదించవలసిందిగా వివిధదేశాల పార్లమెంటులకుగాని, లేదా మిత్రరాజ్యసమితికిగాని ప్రతిపాదించడం జరుగుతుంది.

"వసుధైక ప్రభుత్వస్థాపనకు అనేక ప్రతిబంధకాలను ఎదుర్కొనవలసిరావడం తథ్యమని వివరిస్తూ మిస్టర్ యుస్‌బోర్న్ ఇలా అన్నాడు :—

'వసుధైక్య ప్రభుత్వనిర్మాణం అసంభవమైన పక్షంలో మరొక మహాసంగ్రామం అనివార్యం కనుక మనమే (ఇంగ్లండు) ప్రపంచంలోని ...

గాంధీజీ అహింసా సిద్ధాంత ప్రభావం

పౌర స్వాతంత్ర్యాలు, ప్రాథమిక స్వత్వాలు

భారత రాజ్యాంగ పరిషత్తులో తీవ్రంగా వాదోపవాదాలు

పత్రికా స్వాతంత్ర్యం ప్రత్యేకంగా పేర్కొనబడనందుకు విమర్శ

కొన్ని పరిస్థితులలో పౌరుల హక్కులను పరిమితం చేయడానికి ప్రభుత్వానికి కల్పించబడిన ప్రత్యేకావకాశాల విషయమై పెక్కుమంది అధిక్షేపణ

న్యూఢిల్లీ, డిశెంబర్ 1—

పౌరస్వాతంత్ర్యాల విషయమై, ప్రాథమిక స్వత్వాల విషయమై రాజ్యాంగపు ముసాయిదాలో పొందుపరచబడిన సూత్రంపై నేడు రాజ్యాంగపరిషత్తులో చర్చ జరిగింది.

నవభారత రాజ్యాంగంలో పౌరులందరికీ సప్తవిధ స్వాతంత్ర్యాలు వుండగలవని ఈ సూత్రం నిర్దేశిస్తున్నది. అయితే, కొన్నికొన్ని పరిస్థితులలో పౌరులకు గల ఈ హక్కులను కుంచించడానికి ప్రభుత్వానికి అధికారం వుంటుందని పేర్కొంటున్న అయిదుక్లాజులను సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

పౌరులందరికీ కింది విధములైన స్వాతంత్ర్యాలు వుండగలవని ఈ సూత్రం నిర్దేశిస్తున్నది:

(1) వాక్స్వాతంత్ర్యం, ప్రకటన స్వాతంత్ర్యం.

(2) ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సమావేశం కావడానికి స్వాతంత్ర్యం.

(3) సంఘాలను, యూనియన్లను ఏర్పాటు చేసుకోవడానికి స్వాతంత్ర్యం.

(4) దేశమంతటా (ఇండియా) సంచరించడానికి స్వాతంత్ర్యం.

(5) ఇండియాలోని ఏ ప్రాంతంలో నయినా నివసించడానికి స్వాతంత్ర్యం.

(6) ఆస్తి సంపాదించడానికి, కలిగి వుండడానికి, ...స్వాతంత్ర్యం.

(7) ఏ వృత్తినైనా చేసుకోడానికి, వర్తక వ్యాపారాలు చేసుకోడానికి స్వాతంత్ర్యం.

పత్రికా స్వాతంత్ర్యం

భావస్వాతంత్ర్యం

(మిగతా 4 వ పేజీలో)

బెర్లిన్: కరెన్సీ సమస్యా పరిష్కారానికి విచారణసంఘం నియామకం

బ్రాముగ్లియా సూచనకు అగ్రరాజ్యాల సమ్మతి

పారిస్, డిశెంబర్ 1—

బెర్లిన్ కరెన్సీ సమస్యా పరిష్కారానికై తటస్థ రాజ్యాల ఆర్థిక శాస్త్రజ్ఞులతో కూడిన విచారణ సంఘాన్ని నియమించాలనే బ్రాముగ్లియాపథకాన్ని నేడు పాశ్చాత్య రాజ్యత్రయం అంగీకరించింది. సోవియెట్ యూనియన్ దీనిని ఇంతకు ముందే అంగీకరించింది.

ఆర్థిక శాస్త్రజ్ఞులతో విచారణసంఘం ఏర్పాటు చెయ్యబడిందనీ, వెంటనే ఈ సంఘంవారు పని ప్రారంభించగలరనీ భద్రతాసంఘం అధ్యక్ష పదవినుంచి విరమిస్తున్న బ్రాముగ్లియా ప్రకటించాడు.

విచారణ సంఘంవారు పాశ్చాత్య రాజ్యాలకు, రష్యాకు బెర్లిన్ కరెన్సీ సమస్యలో పేచీగా వున్న విషయాలను, ఇంతకుముందు తను పంపిన ప్రశ్నావళికి వారు పంపిన ప్రత్యుత్తరాలను పరిశీలించగలరనికూడా బ్రాముగ్లియా తన ప్రకటనలో పేర్కొన్నాడు.

పారిస్‌నుంచి బయలుదేరివెళ్ళడానికి ముందు ...

పాశ్చాత్యరాజ్యత్రయం సమాధానం

ఇండియా మంత్రివర్గం

ముగ్గురు ఉపమంత్రుల నియామకం సంభవమా?

త్వరలో ప్రభుత్వ ప్రకటన

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిశెంబర్ 1—

ఇండియా కార్మికసమస్యలు

సోషలిస్టుల ధోరణిపై ఆచార్యరంగా విమర్శ

విజయవాడ, డిశెంబర్ 1—

శ్రీమతి అరుణ అసఫాలీ

కలకత్తా, డిశెంబర్ 1—

బెర్లిన్ కౌన్సిల్ హాలునుంచి పశ్చిమ కౌన్సిలర్ల తరిమివేత

కమ్యూనిస్ట్ కౌన్సిలర్ల ప్రథమ సమావేశం

బెర్లిన్, డిశెంబర్ 2—

కమ్యూనిస్టుల ప్రాబల్యంలో ఏర్పడిన కొత్త సిటీ కౌన్సిల్ వారు నేడు రష్యన్ భాగంలోని సిటీ హాల్‌లో ప్రథమ సమావేశం జరుపుతున్నారు.

నిన్న సిటీ హాలునుంచి గెంటివెయ్యబడ్డ పాతకౌన్సిల్ సభ్యులు బ్రిటిష్ భాగంలోని ఆఫీసులకు వెళ్లిపోతున్నారు.

బెర్లిన్ ఆర్థిక విషమస్థితి నివారణకై సోవియెట్ మండలంలోని ఆర్థికసంఘం వారితో తను జరిపిన సంభాషణలను గురించి కొత్తకమ్యూనిస్టు మేయరు హెర్ ఫ్రీడ్రిక్ ఎబెర్ట్ ప్రకటన చెయ్యగలడని భావించబడుతున్నది.

సోవియెట్ బెర్లిన్‌లోని ఆర్థిక సంఘంవారు, సోవియెట్ కంట్రోలులో గల పరిసర రాష్ట్రీయ ...

పరిస్థితిలో వున్నారనీ, విమానాలద్వారా సరుకులను అందించడం ఆగిపోయిందనీకూడా ఈ వార్తాసంస్థ ప్రకటించింది.

గత మూడురోజులు పొగమంచు దట్టంగా పట్టడంవల్ల పాశ్చాత్యరాజ్యాల విమానాలకు అవరోధాలు కలిగాయి. అయితే, ఇవి నిన్నటినుంచి గాటో, టెంపుల్‌హాఫ్ విమానాశ్రయాలలో దిగుతు...

"బెర్లిన్‌లో రాజకీయంగా ముట్టడి పరిస్థితి"

నోటీసు

ఈ కంపెనీ 10 వ వార్షిక సాధారణ సర్వసభ్య సమావేశం ఈక్రింది వ్యవహారాల నిర్వహణనిమిత్తం రిజిష్టర్డ్ ఆఫీసు (సిల్క్ మిల్స్), గుడియాత్తంలో 1948 డిసెంబర్ 22 వ తేదీ బుధవారంనాడు మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది:—

1. 1948 అక్టోబర్ 31 వ తేదీతో అంతమొందే కాలానికి డైరెక్టర్ నివేదికను, ఆడిట్ చేయబడిన ఆస్తి అప్పులపట్టికను అంగీకరించి ఆమోదించడం.
2. ఇండియా ప్రభుత్వంవారి అంగీకారానికి లోబడి 20% డివిడెండును డిక్లేర్ చేయడం.
3. డైరెక్టర్ల ఎన్నిక.
4. రానున్న సంవత్సరానికి ఆడిటర్లను నియమించి, ఆయనకు ఇవ్వవలసిన ప్రతిఫలాన్ని నిర్ణయించడం.
5. మేనేజింగ్ డైరెక్టర్ ప్రవేశపెట్టే ఇతర విషయాలు.

షరా:— వార్షిక సాధారణ సర్వసభ్య సమావేశం జరిగే తేదీకి ముందు 14 రోజులు, తరవాత 14 రోజులు షేర్ ట్రాన్స్ఫర్ రిజిష్టర్ మూసివేయబడుతుంది.

బోర్డువారి ఆదేశంపై
ది సౌత్ ఇండియన్ సిల్క్స్ లిమిటెడ్ తరఫున
గుడియాత్తం, (సం) కె. ఆర్. రామా రెడ్డి,
22-11-1948. మేనేజింగ్ డైరెక్టర్.

ప్రకటన
టెండర్ నోటీసు

కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, పెద్దాపురం, తుని, రామచంద్రపురం, తణుకు [illegible] ... 1-4-1949 వ తేదీ [illegible] ... 1949 జనవరి 3 వ తేదీ [illegible] ... "XXVII" [illegible] ...

వి. సూర్యనారాయణ, ఎం. బి. బి. ఎస్. డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్, తూర్పుగోదావరి, కాకినాడ.

మద్రాసు కార్పొరేషన్
విజ్ఞప్తి

[illegible]

రవన్ బిల్డింగ్స్, మద్రాసు, 29-12-1948. [illegible] కమిషనర్.

సేలం, నవంబర్ 30— [illegible]

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1948 డిసెంబర్ 3, శుక్రవారం

ప్రాథమిక స్వత్వాలు

పౌర స్వాతంత్ర్యాలకు, ప్రాథమిక స్వత్వాలకు సంబంధించిన సూత్రావళిని గురించి భారత రాజ్యాంగ పరిషత్తులో తీవ్ర చర్చ చెలరేగడం ఆశ్చర్యకర విషయం కాదు.

నియంతృత్వానికి, ప్రజాస్వామ్యానికి ప్రధాన భేదం పౌరస్వాతంత్ర్యాల విషయంలోనే; ప్రాథమిక స్వత్వాల విషయంలోనే.

ప్రభుత్వం ఒక యంత్రం; పౌరుడు దానిలో ఒక చీలమాత్రం— ఇది నియంతృత్వం వైఖరి.

ప్రభుత్వం ఒక యంత్రం; దాన్ని నడిపించేవాడు పౌరుడు— ఇది ప్రజాస్వామ్యం వైఖరి.

ఈ రెండు వైఖరుల మధ్య తూర్పు, పడమరల భేదంలేదా?

పౌరుని యంత్రంలో ఒక భాగంవలె పరిగణించడం అతడిని జడపదార్థంవలె పరిగణించడమే కాదా?

పౌరుని కేవలం జడపదార్థంవలె పరిగణించే వ్యవస్థ ప్రజాస్వామ్యం పేరుకైనా తగదు.

పరిపూర్ణాభివృద్ధికేమి, వికాసానికేమి అవకాశమిచ్చినప్పుడు ప్రతి పౌరుడు— అతడెంత సామాన్యుడైనా— మాననీయుడు కాగలడన్న విశ్వాసమే ప్రజాస్వామ్యానికి ప్రాతిపదిక.

"ప్రతి వ్యక్తి మాననీయుడు కావడం అసంభావ్యం కాదా?" అని ప్రశ్నిస్తే, కాదనలేము. అయినా, "ఏ వ్యక్తిలో ఏ నిగూఢ శక్తులున్నవో ఎవరికెరుక!" అనే విశ్వాసంతో ప్రతి పౌరునికి పరిపూర్ణాభివృద్ధికేమి, వికాసానికేమి సమస్తావకాశాలను కల్పించడమే ప్రజాస్వామ్యం ప్రత్యేకత; అదే దాని విశిష్టత.

అందువల్లనే ప్రతి ప్రజాస్వామిక రాజ్యాంగ విధానంలో పౌరస్వాతంత్ర్యాలకేమి, ప్రాథమిక స్వత్వాలకేమి అధిక ప్రాధాన్య మివ్వబడుతుంది.

ఈ సంప్రదాయాన్ని పాటించే నూతన భారత రాజ్యాంగంలో పౌరస్వాతంత్ర్యాల కింద, ప్రాథమిక స్వత్వాల కింద కింది సప్తవిధాధికారాలు పేర్కొనబడ్డాయి:—

(1) స్వీయాభిప్రాయాలను ప్రకటించడానికి స్వాతంత్ర్యం;

(2) శాంతంగా, ఆయుధాలు లేకుండా, సమావేశం కావడానికి స్వాతంత్ర్యం.

(3) సంస్థలను, సంఘాలను స్థాపించుకోడానికి స్వాతంత్ర్యం.

(4) ఇండియాలో ఎక్కడికి కోరితే అక్కడికి స్వేచ్ఛగా ప్రయాణం చేయడానికి స్వాతంత్ర్యం.

(5) ఇండియాలో ఇచ్ఛవచ్చిన చోట నివాసం ఏర్పరచుకోడానికి స్వాతంత్ర్యం.

(6) ఆస్తిపాస్తుల ఆర్జనకు, వాటి క్రయవిక్రయాలకు స్వాతంత్ర్యం.

(7) కోరిన వృత్తిని, లేదా వర్తకాన్ని, లేదా వ్యాపారాన్ని ఏర్పరచుకోడానికి స్వాతంత్ర్యం.

ఈ సప్తవిధాధికారాల విషయంలో రాజ్యాంగపరిషత్తు సభ్యులు ద్వివిధమైన విమర్శ చేస్తున్నారు.

(1) పేర్కొనబడవలసిన అన్ని పౌర స్వాతంత్ర్యాలు గాని, ప్రాథమిక స్వత్వాలు గాని పేర్కొనబడలేదు.

(2) కొన్ని పరిస్థితులలో ప్రతి పౌర స్వాతంత్ర్యాన్ని, ప్రతి ప్రాథమిక స్వత్వాన్ని పరిమితం చేయడానికి ప్రభుత్వం అవకాశం మిగుల్చుకొంటున్నందున, ఈ చేతితో ప్రసాదించిన అధికారాన్ని, ఆ చేతితో లాగివేయడమే జరుగుతున్నది.

ఈ రెండు విమర్శలు కూడా సహేతుకమైనవే.

పత్రికా స్వాతంత్ర్యం ఒక ప్రాథమికస్వత్వం. స్వతంత్ర పత్రికలు లేని చోట ప్రజాస్వామ్యం పరిఢవిల్లదు. అయినా, పత్రికా స్వాతంత్ర్యాన్ని ప్రత్యేకంగా పేర్కొనడం జరగనేలేదు.

ఆత్మరక్షణకై ఆయుధధారణ కూడా ఒక ప్రాథమిక స్వత్వమే. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఆత్మరక్షణకేమి, దారాపుత్రాదుల రక్షణకేమి కత్తిపట్టనివాడు స్వతంత్ర దేశపు స్వతంత్ర పౌరుడనిపించుకొనడానికి తగడు. అయినా, ఆయుధధారణ స్వాతంత్ర్యం ప్రసక్తి కానరాదు.

వీటినన్నింటినీ మించిన మరొక్క ముఖ్యవిషయంకూడా కానరాదు:

"క్షుధార్తి నుంచి స్వాతంత్ర్యం" ఒక ప్రాథమిక స్వత్వమని ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ ఉద్ఘాటించివున్నాడు. ఇరవయ్యో శతాబ్దంలో ప్రజాస్వామ్యం పెక్కుచోట్ల శుష్కజీవిత విధానంగా పరిణమించడానికి కారణం,— రాజకీయ స్వాతంత్ర్యానికి అది పరిమితం కావడమే. కడుపు కాలుతున్నవానికి 'నీ వోటు గడ్డిపోచతో సమానం కదా? ఈ ప్రమాదాన్ని గుర్తించి, ప్రజాస్వామ్యం అవధులు ఆర్థికరంగానికి కూడా విస్తరించాలని ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ కోరాడు; ఇందువల్లనే ఆయన క్షుధార్తినుంచి స్వాతంత్ర్యాన్ని ఒక ప్రాథమికస్వత్వంగా పేర్కొన్నాడు. అయినా, దానికి మన రాజ్యాంగ విధానంలో స్థానం కానరాకపోవడం శోచనీయం కాదా?

కాగా, ప్రస్తుతం పేర్కొనబడుతున్న సప్తవిధ స్వాతంత్ర్యాలను నయితం— ఒక్క యుద్ధ సమయంలో తప్ప— పరిమితం చేయడానికి అవకాశం మిగల్చడం భావ్యమా?

ప్రస్తుతం కొనసాగుతున్న చర్చల ఫలితంగా ఈ లోపాలు తొలగించబడగలవనే ఆశించవచ్చునా?

నేటి సోవియెట్ రష్యా
ముల్క్‌రాజ్ ఆనంద్ పర్యటనానుభవాలు

లండన్, నవంబర్ 30— ఇటీవలనే సోవియెట్ రష్యాలో పర్యటనం చేసిన సందర్భంలో తాను కనుగొన్న విశేషాలను గురించి వర్ణించి చెబుతూ ప్రఖ్యాత భారతీయ రచయిత డాక్టర్ ముల్క్‌రాజ్ ఆనంద్ ఇలా అన్నాడు:

"సోవియెట్ యూనియన్‌లో సమస్త జీవిత రంగాలలోనూ కూడా శాంతియుతమైన నూతన నాగరకతను నిర్మించడానికి అవిరళకృషి జరుగుతున్నది. ఇట్టి కృషే ప్రజలకు భౌతిక, ఆధ్యాత్మిక సంపత్సౌభాగ్యాలను సంతరించగలదు.

"తాము ఈనాడుచేసిన పనికంటె రేపు మరింత ఎక్కువచేసి తాము ఉత్పత్తిచేస్తున్న సరుకు నాణ్యాన్ని అనుపమింప జెయ్యాలనే దీక్షోత్సాహంతో అచ్చటి కార్మికులు పోటీపడి పనిచేస్తారు. తాము ప్రారంభించిన పంచవర్షాభివృద్ధి ప్రణాళికను నాలుగు సంవత్సరాలలోనే పూర్తిగావించాలనే పట్టుదలతో వారు కృషిచేస్తారు. ఇదికాక, రష్యన్‌లు సాంస్కృతికంగాకూడా విపరీతంగా అభ్యున్నతిని పొందారు. ఈ విషయం నేటి వారి నాటకాలలోను, సాహిత్యంలోను స్పష్టంగా గోచరిస్తుంది. వీటినిబట్టి సోవియెట్ యూనియన్ కార్యభారానికి, దీక్షోత్సాహాలకు కొదవలేదని మనకు విశదమౌతుంది.

"సోవియెట్ యూనియన్‌లో ఆర్థిక పునరుద్ధరణ కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగుతున్నది. అక్కడ "యుద్ధం" అనేమాటే మనకు ఎక్కడా వినబడదు. ఓటింగు యుద్ధ ప్రమాదప్రవాహంతో భయభ్రాంతులమైవున్న దేశాలనుండి వెళ్ళి చూస్తే రష్యాలో ఎక్కడచూసినా కానవచ్చే ఈ ప్రశాంత వాతావరణం మనకు అద్భుతానందాలను కలిగిస్తుంది." (యు. పి. ఐ)

ఆంధ్రరాష్ట్ర రజకజన మహాసభ జనవరి 1, 2 తేదీలలో చీరాలలో జరుగుతుంది. మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలనా శాఖామాత్యులు శ్రీ కళ్లూరి చంద్రమౌళిగారు అధ్యక్షత వహిస్తారు.

గాంధీజీ హత్యకు కుట్ర జరిగిందని ప్రాసిక్యూటర్ సి. కె. దఫ్తరీ వాదం

న్యూఢిల్లీ, డిసెంబరు 2— గాంధీజీ హత్యాభియోగ విచారణలో ప్రాసిక్యూటర్ దఫ్తరీ నిన్నటినుంచి ఆర్గుమెంట్సు చెప్పడం ప్రారంభించాడు. సావర్కార్, డాక్టర్ పర్చూరే మినహా మిగిలిన ముద్దాయిలందరికీ జనవరి తొమ్మిదవ తేదీకి పూర్వంనుంచి పరస్పరం సంబంధాలను కలిగి వున్నారని నిరూపించడానికి తగిన సాక్ష్యం వున్నదనీ సావర్కార్, పర్చూరేల వ్యవహారం ప్రత్యేకంగా పరిశీలించతగినదని అన్నాడు.

జనవరి 19, 20 తేదీలలో కేసులోని ఏడుగురు ముద్దాయిలు ఢిల్లీలో వున్నట్టు చెప్పబడిన సాక్ష్యాన్ని కోర్టువారు అంగీకరిస్తే, గాంధీజీ హత్యకు కుట్ర చేశారన్న విషయాన్నిగురించి ఏ విధంగాను అనుమానించటానికి అవకాశంలేదని వివరించాడు.

ఆ కుట్ర ఫలితంగానే నాథూరాం గోడ్సే తన జీవిత భీమా పాలసీలను గోపాల్ గాడ్సే, ఆప్టేల భార్యలపేర ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని తెలియజేశాడు.

కార్కరే, గోడ్సే, ఆప్టేలు మారుపేర్లతో వ్యవహరించడాన్ని గురించి తృప్తికరంగా వివరణ జరగలేదనీ, ఈ విషయంకూడా ఈ కేసులో చాలా ముఖ్యమైనదనీ అంటూ, జనవరి 20 వ తేదీకి పూర్వంనుంచి వీరు మారుపేర్లతో వ్యవహరించవలసిన అవసరం ఏమిటని అంటూ అదే హత్యకు ఆలోచన అని అన్నాడు.

జనవరి 20 వ తేదీన మదన్‌లాల్ బాంబు ప్రయోగంగాని, 30 వ తేదీన గాడ్సే గాంధీజీని హత్యచేయడంగాని, ఎవరికి వారు స్వతంత్రించి చేసిన కార్యక్రమంకాదని ఉద్ఘాటించాడు.

ఒక్కొక్క ముద్దాయిమీద ఆరోపించబడిన నేరాలను వివరిస్తూ, వీరంతా కలిసి నేటికీ దొరకకుండా మరికొందరితోను అప్రూవర్ దిగంబర్ బాగ్డేతోను కలిసి, గాంధీజీ హత్యకు కుట్ర చేశారని, దీనికిగాను లైసెన్సులు లేకుండా ఆయుధాలు మందుగుండు రవాణ చేశారని తెలియజేశాడు. గాంధీజీ హత్య విషయాన్నిగురించి ఒక్క ముద్దాయికూడా కాదనడంలేదని, వారు చెబుతున్నదల్లా హత్యకు కుట్ర అంటూ ఏమీ జరగలేదని మాత్రమే నని పేర్కొన్నాడు.

కుట్రకు సంబంధించిన నేరాన్ని గురించి వివరిస్తూ, ముద్దాయిలమీద రెండువిధాలుగా ఆరోపణలు వున్నవనీ, ఒకటి: గాంధీజీ హత్యకు కుట్ర, రెండు: ఈ చర్యకు ఒకరికొకరు ఏదో ఒకవిధంగా ప్రోత్సహించడం కనక, కుట్ర జరిగిందని కోర్టువారు అంగీకరిస్తే ముద్దాయిలందరూ నేరం చేసినట్టే నవికూడా అన్నాడు.

గాంధీజీని హత్య చేసినట్టు గోడ్సేమీద ఆరోపణ జరిగిందనీ, అది శ్రీ ముద్దాయి స్వయంగా చేయలేదని, ఇతర ముద్దాయిలు, తాను కలిసి చేసినకుట్ర ఫలితమే ఆచర్యఅని కనక కుట్ర నేరంకింద గాని, లేక కుట్రకు ప్రోత్సాహం ఇచ్చాడనే ఆరోపణతో గాని న్యాయశాస్త్రప్రకారం ముద్దాయి శిక్షార్హుడేనని తెలియజేశాడు.

ఆయుధాలు, మందుగుండు చట్టాల ప్రకారం ముద్దాయిలపై పెట్టబడిన ఆరోపణలన్నీ మొదటి కేసుకు అనుబంధమైన కేసులనీ, వీటిని బుజువు చేయడానికి తగిన సాక్ష్యం కోర్టులో దాఖలు చేయబడిందని అన్నాడు.

మందు గుండు సేకరణ

అసలు కేసును గురించి వివరంగా మాట్లాడుతూ 1947 నవంబరులో అసలు ఈ ఆలోచన ప్రారంభమైనదనీ, అప్రూవర్ బాగ్డే నవంబరు నెలలో లోకల్ సంస్థాపనకు యాత్రకు వెడుతుండగా ఆప్టే కలిశాడనీ, తనకు ఆయుధాలు, మందుగుండు కావాలని చెప్పాడని, త్వరలోనే తగిన ఏర్పాట్లు చేస్తానని అప్పుడు బాగ్డే హామీఇచ్చి, పదిరోజులకు పూనావచ్చి తగిన ఏర్పాట్లు చేసి హిందూరాష్ట్ర ఆఫీసుకు వెళ్ళాడని వివరించాడు.

గోడ్సే, ఆప్టేలు ఎప్పుడూ హిందూరాష్ట్ర ఆఫీసులో వుంటారనీ, ఆ ఆఫీసు గోడ్సే నడుపుతున్నాడని అన్నాడు.

డిసెంబరు ఆఖరుభాగంలో బాగ్డే కత్తు బొంబాయి రావడానికి ఆప్టే వచ్చి, ఆ నాడు తాను కోరిన ఆయుధాలనుగురించి అడిగాడనీ, తాను సిద్ధపరచినట్లు బాగ్డే చెప్పగా మూడు నాలుగు రోజులలో కార్కరే వచ్చి తీసుకుంటాడని ఆప్టే సమాధానం చెప్పినట్లుగా కోర్టువారికి చెప్పాడు.

"జనవరి తొమ్మిదవ తేదీన ఆప్టే తిరిగి బాగ్డే ఇంటికివెళ్ళి త్వరలోనే కార్కరే మొదలయిన వారువస్తారు వారికి ఆవస్తువులను చూపించమనిచెప్పాడు. ఆరాత్రి కార్కరే మదన్‌లాల్, [illegible], [illegible] కలిసి బాగ్డే కత్తు భాండాగారానికి వెళ్ళారు. అప్పుడు తన దగ్గరవున్న మందుగుండును శంకర్ తీసుకొనిరాగా బాగ్డే వీరందరికీ చూపించాడు. మందుగుండు ఉపయోగించడం ఎలాగో తనకు బాగా తెలుసునని మదన్‌లాల్‌వాటిని చూపిన విస్మయం చెప్పాడు."

"మరునాటి ఉదయం ఆప్టేను, బాగ్డేను హిందూరాష్ట్ర ఆఫీసుకు పిలుచుకువెళ్లారు, తమకు కొన్ని రివాల్వరులు, చేతిబాంబులు ఇన్ని ఇన్ని కావాలని వివరంగా బాగ్డేకు చెప్పారు. "ఇన్ని ఇన్ని కావాలని కచ్చితంగా చెప్పడం లోగల అర్థాన్ని కోర్టువారు గుర్తించాలి, అలా చెప్పడం ఎందుకో కూడా గమనించాలి. ఇవన్నీ బొంబాయిలో తనకు అప్పగించ పెట్టాలని, ఎంత ఖరీదైనా ఇస్తామని ఆప్టే చెప్పాడు. దీనికి బాగ్డే అంగీకరించాడు.

ఆతరువాత గోడ్సేను ఆఫీసుకు ఆప్టే పిలిచాడు, తమపని ఒకటి పూర్తిఅయిందని అనుకున్నారని సాక్ష్యంలో చెప్పబడింది. జనవరి 14 వ తేదీ సాయంకాలానికి బొంబాయి హిందూమహాసభ కార్యాలయానికి ఈ మందుగుండు చేరాలని నిశ్చయించుకుంది.

"జనవరి 10 వ తేదీన కార్కరేతో కలిసి మదన్‌లాల్ డాక్టర్ జైన్ ఇంటికి వెళ్ళారు రెండు మూడురోజుల తరవాత మదన్‌లాల్ తిరిగి డాక్టర్ జైన్‌ను కలుసుకున్నాడు. అప్పుడు సాక్ష్యం చెప్పిన అంగదసింగ్ కూడా వున్నాడు. తన నీచోచిత చర్యలనుగురించి మదన్‌లాల్ అప్పుడు డాక్టర్ జైన్‌కు వివరిస్తూ ప్రసంగవశాత్తు సావర్కార్ పేరు కూడా ప్రప్రథమంగా తెచ్చాడు. గాంధీజీ హత్యకు కుట్ర లేక ఆలోచన జరుగుతున్నట్లు కూడా చెప్పాడు. అయితే ఈ విషయాన్ని డాక్టర్ జైన్ నమ్మలేదు. రెండు మూడు రోజుల తరువాత వీరిద్దరు తిరిగి కలుసుకున్నారు. ఆ రాత్రి తాను ఢిల్లీ వెడుతున్నట్టు డాక్టర్ జైన్‌కు మదన్‌లాల్ చెప్పాడు.

నాథూరాం గోడ్సే, గోపాల్ గోడ్సే, ఆప్టేలు, వ్రాతమూలకమైన వాఙ్మూలాలు ఇచ్చినప్పటికీ, కోర్టువారి ప్రశ్నలకు సమాధానంచెప్పినా, అంటు నాథూరాంగోడ్సే తన జీవిత భీమాను ఆప్టే గోపాల్ భార్యలకు ట్రాన్స్ఫర్ చేయవలసిన అవసరం ఏమిటో చెప్పలేదు కనుక ఏదో చేయతలచుకొని, ఆ విషయం మనసులో వుంచుకొని ఈ విధంగా ముందు జాగ్రత్త తీసుకున్నదనడం సబబేకదా. అంతకు మినహా మరొక సమాధానం ఏమి వుంటుంది.

"అదిగాక పదిహేను రోజులపాటు తన ఆఫీసు ఉద్యోగానికి సెలవుపెట్టిన గోపాల్ గోడ్సే, జనవరి 15 వ తేదీన అదనంగా మరొక వారం రోజులు సెలవు పెట్టవలసిన అవసరం ఏమిటి?"

"జనవరి 14 వ తేదీన గోడ్సే, ఆప్టేలు, బొంబాయి వెళ్ళారు. బాగ్డే, శంకర్‌లుకూడా మందుగుండు తీసుకొని బొంబాయి వచ్చారు. జనవరి 14 వ తేదీన నాథూరాం గోడ్సే, గోపాల్ గోడ్సేకు రెండువందల రూపాయలు ఇచ్చారు. అంతే గోపాల్‌కూడా ఆనాటి రాత్రికిలేదా మరునాటి ఉదయానికి బొంబాయి చేరాలని నిర్దేశించబడిందన్నమాట. కనుకనే తనకు అదనంగా సెలవు కావాలని ఆఫీసుకు అర్జీ పంపించాడు."

"కనక ఏమైనప్పటికీ, గోడ్సే తన జీవిత భీమాను గోపాల్‌గోడ్సే పేర ట్రాన్స్ఫర్ చేయడం గోపాల్‌గోడ్సే అదనంగా కొన్నిరోజులు సెలవు పెట్టడం, రెండువందల రూపాయలు తీసుకోవడం, బాగ్డే, శంకర్, గోడ్సే, ఆప్టే, గోపాల్‌లు బొంబాయి చేరడంలో ఏదో కారణం వుందని మాత్రం చెప్పదలచాను."

"జనవరి 14 వ తేదీన శంకర్, బాగ్డేలు బొంబాయి వచ్చి గోడ్సే, ఆప్టేలను కలుసుకున్నారు. శంకర్‌ను బయటవుంచి వీరంతా సావర్కార్ ఇంటికి వెళ్ళారు. ముందు గోడ్సే, ఆప్టేలు లోపలికి వెళ్ళారు. బాగ్డే హాలులో నిలబడ్డాడు. తరువాత కొంతసేపటికి, గోడ్సే, ఆప్టేలు బయటకు వచ్చారు. తిరిగి అంతా కలిసి దీక్షిత్ మహరాజ్ ఇంటికి చేరారు. అక్కడ మందుగుండు నంచిని వుంచి తిరిగి హిందూమహాసభ భవనానికి వచ్చారు. అప్పుడే ఆప్టేదగ్గర తీసుకొని గోడ్సే రు 50 లు బాగ్డే ప్రయాణపు ఖర్చులకు ఇచ్చాడు."

"జనవరి 14 వ తేదీన హిందూమహాసభ ఆఫీసులో మదన్‌లాల్ బాగ్డేను కలుసుకున్నాడు. ఆ మరునాడు మారుపేర్లతో విమానంలో 17 వ తేదీన ప్రయాణంచేయడానికి ఆప్టే రెండుటిక్కెట్లు కొన్నాడు."

"ఆరోజునే ఆప్టే, గోడ్సే, బాగ్డే, శంకర్, మదన్‌లాల్‌ను కలుసుకొన్నారు. శంకర్, మదన్‌లాల్ మినహా మిగిలిన వారంతా అగ్రణీ ప్రెస్‌కు వెళ్ళారు. అక్కడికే కార్కరే కూడా వచ్చాడు. అక్కడ వీరంతా సమావేశమయ్యారు శంకర్ మాత్రం బయట నిలబడ్డాడు. ఆతరువాత మదన్‌లాల్‌ను బెడ్డింగ్ తీసుకొని తమ వెంట రమ్మని కార్కరే చెప్పాడు. ఆప్టే, గోడ్సే, కార్కరే, మదన్‌లాల్, బాగ్డేలు కలిసి దీక్షిత్ మహరాజ్ ఇంటికి వెళ్ళారు. ఏదో మాట్లాడుకున్నారు ముందు కార్కరే, మదన్‌లాల్‌లను ఆ రాత్రి ఢిల్లీవెళ్ళమనిఆప్టే చెప్పాడు, అంతటితో వారంతా విడిపోయారు."

ఢిల్లీ ప్రయాణం

"దీక్షిత్ మహరాజ్ ఇంటి నుంచి బయటకు రాగానే "నీవు కూడా ఢిల్లీ రావాలి" బాగ్డేను ఆప్టే అడిగాడు. గాంధీ, నెహ్రూ, సుహ్రావర్దీలను సఫా చేయమని తాత్యారావు సావర్కార్ తనను ఆదేశించినట్టు కూడా ఆప్టే చెప్పాడు. వెంటనే రాలేనని, ముందు పూనా వెళ్ళవలసిన అవసరం వున్నదని బాగ్డే చెప్పాడు. తానుకూడా పూనా వెళ్ళవలసిన పని వున్నదని నాథూరాంగోడ్సే చెప్పాడు."

"జనవరి 15 వ తేదీన కార్కరే, మదన్‌లాల్ కలిసి ఢిల్లీ వెళ్ళారు. అప్పుకర్ అనే వానితో కలిసి ప్రయాణం చేశారు. 17 వ తేదీకి ఢిల్లీచేరి ఒక హోటలులో మకాం వేశారు."

"జనవరి 16 వ తేదీన శంకర్, బాగ్డేలు, పూనా వచ్చారు. నాథూరాం గోడ్సేకూడా పూనా వెళ్ళాడు. బాగ్డేను కలుసుకోడానికి కత్తు భాండాగారానికి వెళ్ళాడు. కాని బాగ్డే అక్కడలేడు. ఈ విషయం శంకర్ చెప్పగావిని బాగ్డే హిందూమహాసభ ఆఫీసులో గోడ్సేను కలుసుకున్నాడు. అప్పుడు తన దగ్గరవున్న చిన్న పిస్తోలు ఇచ్చి మంచి రివాల్వరు సంపాదించమని గోడ్సే, బాగ్డేను అడిగాడు. బాగ్డేను బొంబాయి రమ్మని చెప్పాడు, అలాగే శంకర్, బాగ్డేలు కలిసి 16 వ తేదీకి బొంబాయి వచ్చారు."

"గోడ్సే, ఆప్టేలు బొంబాయిలో కొన్ని విరాళాలు సేకరించడానికి ప్రయత్నించారు. ఒక టాక్సీలో కొన్ని ప్రాంతాలలో తిరిగారు.

"అక్కడినుంచి సావర్కార్ ఆఖరు దర్శనం చేసుకోవాలని గోడ్సే చెప్పగా బాగ్డే, ఆప్టే, గోడ్సేలు సావర్కార్ ఇంటికి వెళ్ళారు. గాంధీజీకి నూరేళ్ళు నిండినవని సావర్కార్ అన్నట్టు ఆప్టే బాగ్డేకు చెప్పాడు. అక్కడనుంచి ఒకరి దగ్గర కొంత సొమ్ము తీసుకొని, దీక్షిత్ మహరాజ్‌ను కూడా కలుసుకొని విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడే బాగ్డేకు రు 350/ లను ఆప్టే ఇచ్చి రైలుమీద ఢిల్లీ రమ్మని చెప్పాడు.

"జనవరి 17 వ తేదీన గోడ్సే, ఆప్టేలు, మారుపేర్లతో బొంబాయినుంచి ఢిల్లీకి విమానంమీద వచ్చారు. మెరీనా హోటలులోకూడా మారుపేర్లతో మకాంవేశారు. ఈ సంగతిని వారుకూడా అంగీకరించారు."

"జనవరి 17 వ తేదీన మదన్‌లాల్, కార్కరేలుకూడా రైలుమీద ఢిల్లీచేరి, షెరీఫ్‌హోటలులో మకాం చేశారు ఈ హోటలులోనే గోపాల్‌గోడ్సే వీరిని కలుసుకున్నారు."

"జనవరి 19 వ తేదీన శంకర్, బాగ్డేలు, ఢిల్లీ వచ్చి హిందూ మహాసభ భవనంలో మకాం వేశారు. అక్కడే మదన్‌లాల్ గోపాల్ కూడా వున్నారు. కొంతసేపటికి గోడ్సే, ఆప్టే, కార్కరేలు వచ్చి బాగ్డేను కలుసుకొని తిరిగి వెళ్ళిపోయారు. మిగిలినవారు ఆ రాత్రి అక్కడే వున్నారు."

బాంబు ప్రయోగం

"మరునాటి ఉదయం ఆప్టే, కార్కరేలు హిందూమహాసభ భవనానికి వచ్చారు. బిర్లాభవనానికి రమ్మని శంకర్, బాగ్డేలను ఆప్టే అడిగాడు వారు వెళ్ళారు. బిర్లా భవనందగ్గర ముందుగా చూసుకోవలసిన ప్రాంతాలు, బాంబుప్రయోగం చేయవలసిన స్థలం వగైరాలన్నీ చూసుకొని తిరిగి హిందూమహాసభ భవనానికి వచ్చారు."

"తరువాత మదన్‌లాల్‌ను కూడా తీసుకుని హిందూమహాసభ భవనం వెనుకవున్న అడవిలోకి వెళ్లారు, పిస్తోలు ప్రయోగంచేసి చూసుకున్నారు తిరిగి గదికిపోయి, మెరీనా హోటలుకు బయలుదేరి వెళ్లారు. అక్కడ 40 వ నెంబరు గదిలో ఒక మంచంమీద నాథూరాం గోడ్సే పడుకొని వున్నాడు."

"అక్కడే వారంతా ఆయుధాలు, మందుగుండు పంచుకొన్నారు. మదన్‌లాల్ బాంబు ప్రయోగం చేసినవెంటనే గోడ్సే ఆప్టేలు సంజ్ఞ చేయగానే మిగతావారంతా ఆయుధాలు ప్రయోగించాలని నిర్ణయించుకొన్నారు. ఆప్టే, గోపాల్, శంకర్, బాగ్డేలు టాక్సీలో బిర్లాభవనానికి వెళ్ళారు.

"మదన్‌లాల్ బాంబుప్రయోగం చేసినతరువాత అనుకున్నట్లుగా ఏదీ జరగలేదని మదన్‌లాల్ కనిపెట్టాడు. పారిపోవాలని ప్రయత్నించాడు. కాని పోలీసులు పట్టుకొన్నారు. అతను అప్పుడు వేసు కొనివున్న కోటు తనదికాదని ఆప్టే అంటున్నాడు. తాను అసలు కోటు వేసుకోలేదని మదన్‌లాల్ చెబుతున్నాడు. అయితే తన జేబులో చేతిబాంబు పెట్టబడిందని మదన్‌లాల్ అంగీకరిస్తున్నాడు."

"బాంబు ప్రయోగం తరువాత బిర్లాభవనం నుంచి శంకర్, బాగ్డేలు హిందూమహాసభ భవనానికి రాగానే గోడ్సే, ఆప్టేలు వీరిని కలుసుకున్నారు. వారితో బాగ్డే కోపంగా మాట్లాడాడు. ఆ సాయంకాలమే ఆప్టే శంకర్‌లు పూనా బయలుదేరి వెళ్లారు. ఆప్టే గోడ్సేలు, కాన్పూరు బయలుదేరారు. కార్కరే మాత్రం ఆ రాత్రి ఫ్రాంటియర్ హోటలులో మకాం చేశాడు. ఇంతవరకు జరిగిన విషయాలను ముద్దాయిలు కాదనడంలేదు.

"గోడ్సే, ఆప్టేలు జనవరి 22 వ తేదీన కాన్పూరునుంచి బయలుదేరి 23 న బొంబాయి చేరారు. ఆర్య పథికాశ్రమంలో మారుపేర్లతో మకాంవేశారు. అక్కడనుంచి ఎల్ఫిన్‌స్టన్ హోటలులో కూడా మారుపేర్లతో మకాంవేశారు. జనవరి 25 నాటికి కార్కరే, బొంబాయిలోని అగ్రణీప్రెస్ యజమాని మిస్టర్ జోషీ ఇంటికి చేరాడు. గోపాల్ గోడ్సే కూడా అక్కడకు వచ్చాడు. గోడ్సే, ఆప్టేలు కూడా వీరిని కలుసుకున్నారు."

నైరుతి ఆఫ్రికా సమస్య
ధర్మకర్తృత్వాధికార సంఘానికి శ్రీ శివరావు లేఖ

పారిస్, నవంబర్ 29— మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వాధికార సంఘాధ్యక్షునకు ఇండియా ప్రతినిధి శ్రీ బి. శివరావు ఒక లేఖను వ్రాసి ఇక్కడ ప్రకటించాడు. తన మాండేటరీ అధికారంక్రిందవున్న నైరుతి ఆఫ్రికాను కబళించడానికి దక్షిణాఫ్రికా యత్నిస్తున్నందుకు ఇండియా తెలిపిన ఆక్షేపణను సమర్థించి దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ చేసినఉపన్యాసాన్ని ఇండియా ప్రతినిధి ఈ లేఖలో ఉదాహరించాడు.

ధర్మకర్తృత్వాధికార సంఘాధ్యక్షుడు మిస్టర్ మస్తోలా ఎంటిజం (పర్యూ)కు ఇండియా ప్రతినిధి శ్రీ శివరావు వ్రాసిన లేఖలో జోహాన్స్‌బర్గ్ పత్రిక "రాండ్ డెయిలీ మెయిల్"లో పడిన డాక్టర్ మలాన్ ఉపన్యాసాన్ని (ఆయన నవంబర్ 15 వ తేదీన ప్రిటోరియాలో చేసినది) ఉదాహరించాడు. అందులో నైరుతి ఆఫ్రికాను గురించి మాట్లాడుతూ ఆనాడు డాక్టరు మలాన్ ఇలా అన్నాడని వున్నది:

"నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికా యూనియన్ విలీనం చేసుకోవాలా? లేక, దాని మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వంక్రింద వుంచాలా? నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికా యూనియన్‌లో కలిపివేసుకోవడానికే మనం నిశ్చయించుకొన్నాము మనం మిత్రరాజ్యసమితినుంచి వైదొలగిపోవలసి వచ్చినా అంగీకరిస్తాముగాని ఎట్టి పరిస్థితులలోను కూడా నైరుతి ఆఫ్రికాను మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వానికి అప్పగించడానికిమాత్రం అంగీకరించబోము."

శ్రీ శివరావు ఈ ప్రకటననుగురించి ఇలా వ్రాశాడు:

"నాప్రతినిధివర్గానికి తెలిసినంతవరకు "రాండ్ డెయిలీ మెయిల్" పత్రికలో పడిన ఈ ప్రకటనను దక్షిణాఫ్రికాలో ఎవరూ అధికారికంగా ఖండించలేదు."

నవంబర్ 18 నతాను చేసిన ప్రకటన అసత్యమైనదని నిరూపించే ఉద్దేశంతో దక్షిణాఫ్రికా ప్రతినిధి మిస్టర్ ఎరిక్‌లో ధర్మకర్తృత్వాధికార సంఘాధ్యక్షులకు అందజేసిన లేఖకు సమాధానంగా తాను ఈ సంఘాధ్యక్షునకు నవంబర్ 24 వ తేదీన వ్రాశానని శ్రీ శివరావు వివరం చెప్పాడు.

మిస్టర్ లో దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ ఇలా అన్నాడని తన లేఖలో ఉదాహరించాడు.

"మనకు సంక్రమించిన మాండేటరీ అధికారాన్ని పునర్వ్యవస్థీకరించుకొని దక్షిణాఫ్రికా నైరుతి ఆఫ్రికాను తన యూనియన్‌లో అంతర్భాగంగా పరిగణించి పరిపాలిస్తున్నది. దక్షిణాఫ్రికాకు గల ఈ అధికారాన్ని ఇంతవరకు ఎవరూ కాదనలేదు." 'విలీనం' అనే పదాన్ని డాక్టర్ మలాన్ అంటూ ఎక్కడా ఉపయోగించలేదని మిస్టర్ లో ఈ సందర్భంలో స్పష్టంగా పేర్కొన్నాడు.

దక్షిణాఫ్రికాలోని ఇండియనుల సమస్య
జనరల్ అసెంబ్లీ చర్చలను జరపడంపై ఎరిక్‌లో సూచన

పారిస్, డిసెంబర్ 2— పారిస్‌లో జనరల్ అసెంబ్లీ సమావేశం సమాప్తి అయ్యేలోగా దక్షిణాఫ్రికాలో ఇండియనులు హింసించబడుతున్నారనే అరోపణలను పూర్తిగా చర్చించి తేల్చివెయ్యాలనీ, లేదా, చర్చలు జరపడం ఈ సారి జనరల్ అసెంబ్లీ సమావేశం జరిగేవరకు వాయిదా వెయ్యాలనీ దక్షిణాఫ్రికన్ ప్రతినిధి వర్గ నాయకుడు ఎరిక్‌లో ప్రకటించాడు.

ఈ విషయాన్ని ఎరిక్‌లో ఒక లేఖద్వారా జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు హెర్బర్ట్ ఇవాట్‌కు తెలియపరిచాడు.

ముందు సంవత్సరం ప్రారంభంలో న్యూయార్కులో జరగగల జనరల్ అసెంబ్లీ సమావేశానికి దక్షిణాఫ్రికన్ ప్రతినిధులు రావడానికి వీలుపడదనీ, ఈ సారి జనరల్ అసెంబ్లీ ప్రధాన సమావేశం జరిగేవరకు దానిని వాయిదా వెయ్యాలనీ అతడు కోరాడు.

1949 సెప్టెంబర్‌లో జనరల్ అసెంబ్లీ సమావేశంనాటికి ఈ సమస్యను వాయిదా వెయ్యవలసిందని అమెరికా వక్కాణిస్తున్నది.

తాజా వార్తలు

నాన్‌కింగ్, డిసెంబర్ 2— జాంగ్ కై-షేక్ సైన్యాలు సుచౌ, పెంగ్పు నగరాలకు కమ్యూనిస్టు దళాలపై పెద్ద యుద్ధం జరుపుతున్నాయి. కమ్యూనిస్టులను సర్వనాశనం చెయ్యడానికి ఈ యుద్ధాలు జరుగుతున్నట్లు ప్రభుత్వం తెల్పిన సమాచారంలో పేర్కొనబడింది.

1 వ పేజీ తరువాయి

జపానులో గాంధీజం

"గాంధీతత్వ" ప్రచారంలోనూ ప్రాచ్యదేశీయ కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టవచ్చు మిస్టర్ సై పేర్కొన్నాడు.

సర్వత్వం కోరక దరఖాస్తు చేసిన ప్రతి పౌరుని పుట్టుపూర్వోత్తరాలనుగురించి గట్టిగా దర్యాప్తు జరిపి, అతని నడవడి సంతృప్తికరంగా వున్నదని నమ్మకం కుదిరితే తప్ప ఎవరినీ ఈ సంఘంలో చేర్చుకోరు. యుద్ధకాలంలో దేశద్రోహకరంగా ప్రవర్తించిన కారణంగా ప్రభుత్వం ఆటవల దర్యాప్తుకొన్న కొంతమంది సభ్యులను ఈ సంఘం బహిష్కరించింది.

ప్రస్తుతం టోకియోలోవున్న ఇండియా ప్రతినిధివర్గంవారి సౌజన్యంవల్ల గాంధి మహాత్ముని రచనలన్నింటిని ఇండియానుంచి జపాన్‌కు పంపుతున్నారు. ఈ గ్రంథాలను జాపనీస్ భాషలోనికి అనువదింపజేసి దేశమంతట పంచిపెడతారు. గాంధీజీ రచనలను జపాన్‌లో అనువదించి ముద్రించుకోడానికి ఇండియా ప్రతినిధివర్గం జపాన్‌వారికి కాపీరైటులు ఉచితంగా యిచ్చింది.

శాంతి చిహ్నంగా జపాన్‌లోజరిగే ప్రతిష్ఠాపనోత్సవాలలో హిబియా పార్కులో జరగనున్న గాంధిమహాత్మునివిగ్రహ ప్రతిష్ఠాపనే ప్రధానం కాగలదని మిస్టర్ సై స్పష్టంచేస్తూ ఇంకా యిలా అన్నారు:

"జాపనీస్ మిలిటరీ నాయకులలో ఒకడైన ఫీల్డు మార్షల్ తెరౌచి విగ్రహంవున్న స్థానంలో ఈ గాంధీజీ కంచువిగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ఆదిలో అనుకొన్నాము గాని, విస్మృత ఆ స్థలం లభ్యం కానందున ఆ ప్రయత్నం విరమించుకోవలసివచ్చింది. హిబియాపార్కు అనుదినం వేలాది జనం వస్తారు, పేదవారు, భాగ్యవంతులు వచ్చి దర్శించే తావు గనుక గాంధీజీ విగ్రహాన్ని ఆ పార్కులో ప్రతిష్ఠించడమే అత్యంతసముచితమని భావిస్తున్నాము అన్నితరగతులకుచెందిన పౌరులు కూడా నిత్యం అక్కడకువచ్చి గాంధీజీ విగ్రహాన్ని సందర్శించి, ఈ సంతోషిత ప్రపంచంలో శాంతిసుస్థిరం గావించేనిమిత్తం గాంధీజీ చేసిన అవిరళ కృషి జ్ఞప్తికి తెచ్చుకోడానికి అనువుగా వుంటుంది.

"ఉపకారోవి ధనాఢ్యుడైన ఒక కొరియా దేశస్థుడు కంచు విగ్రహ నిర్మాణానికై 10 లక్షల యెన్‌లను విరాళమిచ్చారు.

"ఈ విగ్రహాన్ని జపాన్‌లోని అనుభవజ్ఞుడైన ప్రఖ్యాత శిల్పి క్యాకెయ్ మోషిడా నిర్మిస్తున్నారు. అవినీతింగా తాను చేయదల్చుకున్న కళవటి కళాసృష్టి ఈ విగ్రహమే కావాలని మిస్టర్ మోషిడా కోరుతున్నారు. శిల్పకారుని ఉపయోగం కొరకు అనేక భోజులలోవున్న గాంధీజీ ఫోటోలు ఇండియానుంచి టోకియోకు విమానాలతో పంపిస్తున్నారు.

"గాంధీజీ సిద్ధాంతాలను ప్రచారం గావించే నిమిత్తం "వస్తియాలంజి"అనే ఒక వారపత్రిక టోకియోనుంచి వెలువడుతున్నది. ఈ పత్రికకు 20,000 మంది చందాదారు లున్నారు.

"25 సంవత్సరాలక్రిందట గాంధీజీ భక్తులు కొందరు ఈ పత్రిక ప్రచురణ ప్రారంభించారు. గాంధీ సంఘ సంస్థాపనతో ఈ పత్రిక ప్రచారం విపరీతంగా పెరిగిపోయింది.

"ఇంతవరకు మా గాంధిసంఘం జయప్రదంగా పనిచేస్తున్నది. ఇకముందు ఇది మరింతగా అభివృద్ధి పొందగలదని ఆశిస్తున్నాము.

"యుద్ధంద్వారా సాధించలేని దానిని శాంతిద్వారా సాధించగలమని గాంధి సిద్ధాంతం జపాన్ ప్రజలకు నిత్యం ఉద్బోధించగలదు."

మిత్రరాజ్యసమితి సార్థ్య సంఘం

జనరల్ అసెంబ్లీ సమావేశ కాలపరిమితిని నిర్ణయించడానికి నేడు సమావేశం

పారిస్, డిసెంబర్ 1—

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ క్రిస్టమస్ అనంతరంకూడా సమావేశమై మిగతా కార్యక్రమాన్ని పూర్తిచేయవలెనా, అక్కరలేదా అన్న సంగతిని నిర్ణయించడంకోసం మిత్రరాజ్య సమితి సారథ్య సంఘం రేపు సమావేశం కాగలదని తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్యను మిత్రరాజ్యసమితి ఇంకా పరిష్కరించవలసే వున్నది. ఇప్పటి వ్యవహార సరళిని బట్టిచూచిన డిసెంబర్ 11 వ తేదీనాటిని ఎజెండాలోని కార్యక్రమాన్ని జనరల్ అసెంబ్లీ ముగించేటట్లు కనపడదు. ఈ సందర్భంలో ఇదివరకు ఏర్పాటుచేసిన కార్యక్రమం అంత తారుమారు అయిపోయింది.

కొరియా సమస్య, ఇటాలియన్ వలసల భవిష్యత్తు, స్పెయిన్‌తో సంబంధాలు వాటన్నింటిని గురించి మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ చర్చించవలసివున్నది.

ఇంతవరకు చర్చ పూర్తికాని సమస్యలలో పాలస్తీనాకూడా చేరివున్నదని చెప్పవచ్చు.

ప్రతినిధివర్గాలవారిలో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కార్యక్రమాన్నిగురించి రెండు విభిన్నమైన అభిప్రాయాలు ప్రబలివున్నవి. ఎంతకాలమైనా సరే, పట్టింపులేకుండా జనరల్ అసెంబ్లీ సమావేశకాలాన్ని పొడిగించిననీ అంతా ఇప్పుడేపూర్తిచేసి తెయ్యాలని వాదించేవారుకొందరు, డిసెంబర్ 11 వ తేదీనాటికి అయినంతవరకు పని పూర్తిచేసి, మిగత కార్యక్రమాన్ని వచ్చే ఏడాది లేక్‌సక్సెస్‌లో జరుపుకోవచ్చునని మరికొందరు వాదిస్తున్నారు.

ఎజెండాలోని కార్యక్రమాన్నంతా ఈ సమావేశంలోనే పూర్తిచేసి వెయ్యాలన్న సూచనను బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధివర్గాలవారు బలపరుస్తున్నట్టు తెలుస్తున్నది.

ఆంగ్లో-ఈజిప్షియన్ స్టర్లింగ్ చర్చలు

డిసెంబర్ నెలలో ప్రారంభం

కెయిరో, నవంబర్ 29—

స్టర్లింగ్ నిల్వల విషయమై బ్రిటన్ ఈజిప్టుల మధ్య డిసెంబర్ మొదటివారంలో లండన్‌లో సంభాషణలు ప్రారంభంకాగలవని నేడు ఇక్కడ అధికార ప్రకటన వెలువడింది.

ఈ సంవత్సరాంతంతో గడువు ముగియనున్న ఆంగ్లో-ఈజిప్షియన్ స్టర్లింగ్ ఒడంబడికను పునరుద్ధరించడాన్ని గురించికూడా సంభాషణలు జరుగుతవని తెలుస్తున్నది.

ఈ ఒడంబడికనుబట్టి బ్రిటన్, ఈ సంవత్సరం ఈజిప్టుకు 3,20,00 000 స్టర్లింగ్‌ను విడుదలచేసింది.

ఆసియా పునర్నిర్మాణం

1,360 కోట్ల డాలర్ల వ్యయంతో పంచవర్ష ప్రణాళిక

పూర్వార్థగోళ ఆర్థిక మహాసభలో ప్రతిపాదన

తాను ఎట్టి వాగ్దానం చేయలేనని అమెరికా ప్రకటన

లాప్‌స్టోన్, డిసెంబర్ 1—

ఆసియా దేశాలలో పునర్నిర్మాణ కార్యక్రమానికి 1,360కోట్ల అమెరికన్ డాలర్ల వ్యయంతో ప్రతిపాదింపబడిన పంచవర్ష ప్రణాళిక మిత్రరాజ్య సమితి, ఆసియా దూరప్రాచ్యదేశాల ఆర్థిక మహాసభలో చర్చించబడింది.

ఈ మహాసభ ఇదివరలో నియమించిన పారిశ్రామికాభివృద్ధి ఉపసంఘం తమ నివేదికలో ఈ ప్రణాళికను పొందుపరుస్తూ, ఇది అమలుజరపడానికి ఆసియాలో 6,40 కోట్ల డాలర్లను సేకరించుకోవాలని, మిగతా మొత్తాన్ని అమెరికానుంచి కాని, ప్రపంచ బ్యాంకినుంచి కాని అప్పు తీసుకోవాలని సూచించింది.

అమెరికా ప్రతినిధి మైరన్ కోలెన్ ప్రసంగిస్తూ ఆర్థికసహాయం అప్పు ఇచ్చేవారిమధ్య, పుచ్చుకునే వారిమధ్య పరస్పరం రాయబారాలద్వారా నిర్ణయంకావాలని. అయితే, ఈఅప్పును అమెరికా ప్రభుత్వం కాని, ప్రపంచ బ్యాంకిగాని ఇవ్వవచ్చునని అన్నాడు. ఈ ప్రణాళికను అమలు జరపడానికి అమెరికా ప్రభుత్వం తగు ఆర్థిక సహాయం చేయగలదని ఈయన తనప్రసంగంలో ఏమీ హామీ ఇవ్వలేదు.

మలయా, ఉత్తర బోర్నియాల ప్రతినిధి మిస్టర్ ఆంద్రూ గిల్మార్ ప్రసంగిస్తూ, మలయా జనిజ పరిశ్రమలనుకూడా అమెరికా పరిశ్రమలతో సమానంగా ఆదరించవలసిందని అమెరికన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

బోవడంచేత, స్వంతంగా ఉత్పత్తిచేసుకోవడంకోసం అవసరమైన యంత్రసామగ్రిని బర్మాదేశం ఖరీదు చేయవలసి వస్తున్నదని కూడా ఆయన అన్నాడు.

బ్రిటిష్ ప్రతినిధి విమర్శ

బ్రిటిష్ ప్రతినిధి పి. జె. హెచ్. స్టెంట్ ఈ నివేదికలోని అంశాలు అస్పష్టంగా వున్నవని, నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేయబడలేదని విమర్శించాడు. దూరప్రాచ్య దేశాలను పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యాలని ఆ యా దేశాలలో జాతీయవాదుల వాంఛలపట్ల బ్రిటన్‌కు ఎంతో సానుభూతి వున్నదని, ఆర్థికాభివృద్ధి విడివిడిగా జరగజాలదనే అంశాన్ని గుర్తించినందున బ్రిటిష్ ప్రభుత్వం దూరప్రాచ్య దేశాలన్నింటికి సహాయం చేస్తూ వుండగలదని కూడా ఈయన అన్నాడు.

హాంగ్‌కాంగ్ ప్రతినిధి డాక్టర్ యస్. చావు ప్రసంగిస్తూ ఏ ప్రాంతాని కా ప్రాంతం స్వయంపోషకంగా వుండేటట్లు చూడాలని, ఆయాదేశాల స్థానికావసరాలను, సైసర్గిక సంపదను, ఇతర సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఆయా పరిశ్రమలను అభివృద్ధిచెయ్యడానికి పూనుకోవాలని, ఒక పద్ధతిలేకుండా పరిశ్రమలను అభివృద్ధిచెయ్యడానికి పూనుకోవడంవల్ల సర్వే సర్వత్ర పతనం మందగించగలదని, టారిఫ్ రక్షణలు ఏర్పరచవలసిన అవసరం రావచ్చునని అన్నాడు.

బర్మా ప్రతినిధి ఉ. థైన్ ప్రసంగిస్తూ, తన దేశపు ఆదాయం పరిమితమైనదని, ఆర్థిక స్తోమత, ముడివస్తువులు, తగు యంత్రసామగ్రి లేకపోవడంచేత దేశాభివృద్ధికి అవసరమైన పునర్నిర్మాణ ప్రణాళికలను అమలుజరపలేకున్నామని, బర్మాలో యుద్ధానికి ముందుకంటె ఇప్పుడు ఎక్కువగా వరిపండుతున్నదని, బర్మాలో వ్యవసాయక్షేత్రాలకు ఎరువులు ఎక్కువగా కావలసి వున్నదని అన్నాడు.

బ్రిటన్ నుంచి బట్టలు రాలినన్ని సరఫరా కాక

మిత్రరాజ్య సమితిలో ఇజ్రాయల్‌కు సభ్యత్వం

లభించే అవకాశం లేదట

పారిస్, డిసెంబర్ 2—

నేడు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో పాలస్తీనా సమస్యా పరిష్కారార్థం అక్కడకు ఒక మధ్యవర్తిత్వ సంఘాన్ని పంపించాలని ప్రతిపాదిస్తున్న బ్రిటిష్ తీర్మానంపై వోటింగు జరగబోతూవుండగా, మరొకవైపున మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం కొరకు ఇజ్రాయల్ పెట్టుకొన్న దరఖాస్తుపై భద్రతా సంఘంలో చర్చ జరుగుతున్నది. అయితే, ఈ దరఖాస్తును భద్రతాసంఘం ఆమోదించడానికి అవకాశం కనబడటంలేదని విషయజ్ఞులు అంటున్నారు.

ప్రస్తుత పరిస్థితిలో మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం కావాలని ఇజ్రాయల్ పెట్టుకొన్న దరఖాస్తుకు వ్యతిరేకంగా ఓటుచెయ్యడమో, తటస్థంగా వూరుకోవడమో చెయ్యదల్చుకున్నామని బెల్జియం, బ్రిటన్, కెనడా, చైనా, సిరియాలు తమ అభిప్రాయాన్ని అప్పుడే సూచించాయి. పోగా, ఇజ్రాయల్ దరఖాస్తుకు అనుకూలంగా ఇంక ఆరు రాజ్యాలు మాత్రమే వోటు చేయడానికి అవకాశం వున్నది. అయితే, దరఖాస్తు భద్రతా సంఘం ఆమోదం పొందాలంటే దానికి అనుకూలంగా కనీసం ఏడు రాజ్యాలు వోటుచేయవలసి వున్నది.

పాలస్తీనాలో శాంతిస్థాపన జరిగిందని నమ్మకం కుదిరేవరకు ఇజ్రాయల్‌కు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వ మివ్వడం తగదని బ్రిటన్ వాదిస్తున్నది ఈ వాదాన్ని అనేకమంది ఇతరదేశాల ప్రతినిధులుకూడా సమర్థిస్తున్నారు.

పాలస్తీనా: విభజన తగదని ఇండియా హెచ్చరిక

ఫెడరల్ ప్రభుత్వాన్ని సంస్థాపించడం క్షేమదాయకమని సూచన

పారిస్, డిసెంబర్ 1—

పాలస్తీనాను యూదు, అరబ్ రాజ్యాలుగా విభజించకుండా ఫెడరల్ రాజ్యాంగ విధానంక్రింద దానిని ఏకరాజ్యంగా వుంచడానికి జనరల్ అసెంబ్లీ ఆమోదించాలని సూచిస్తూ, నేడు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో మిస్టర్ ఎమ్. సి. సెతల్వాడ్ పాలస్తీనా విభజనకు ఇండియా ప్రాతికూల్యాన్ని మరొకసారి స్పష్టంగావించాడు.

ఇండియా ప్రతినిధి మిస్టర్ సెతల్వాడ్ ఇలా అన్నాడు:

"పాలస్తీనాను స్వపరిపాలనాధికార యుక్తమైన యూదు, అరబ్ ప్రాంతాలతో ఫెడరల్ రాజ్యాంగ విధానంక్రింద ఏకైక రాజ్యవ్యవస్థగా స్థాపించాలని గత సంవత్సరం ఇండియా ప్రతినిధివర్గం చేసిన ప్రతిపాదనను రాజకీయసంఘం పెడచెవిని పెట్టడం మిక్కిలి దురదృష్టమని మా ప్రతినిధివర్గం అభిప్రాయపడుతున్నది.

"అప్పుడే ఇండియా సూచించిన పరిష్కారమార్గానికి రాజకీయసంఘం ఆమోదించి వున్నట్లయితే దానికి యూదు, అరబ్‌వర్గాలుకూడా ఈపాటికి సమ్మతించివుండేవి."

"పాలస్తీనాను అరబ్, యూదు రాజ్యాలుగా విభజించాలని జనరల్ అసెంబ్లీ చేసిన నిశ్చయం ఎంతమాత్రం సరియైనది కాదని స్పష్టంగా నిరూపితమైంది. దీని ఫలితంగా ఒక్క పాలస్తీనా మాత్రమేకాక మధ్యప్రాచ్యంలో చాలాభాగం యుద్ధాగ్ని కీలలకు ఆహుతి అవుతున్నది. లక్షలాది ప్రజలు, ముఖ్యంగా అరబ్‌లు నిరాశ్రయులై తమ ఆవాసాలను విడిచి కాందిశీకులై అల్లాడవలసిన పరిస్థితి ఏర్పడింది.

"పాలస్తీనాసమస్యా పరిష్కారం సందర్భంలో అరబ్‌ల ఆమోదం బడయజాలని ఎట్టి ప్రణాళికకూడా సంతృప్తికరంగా వుండజాలదని మా ప్రతినిధివర్గం విశ్వసిస్తున్నది. అరబ్‌లు పాలస్తీనా విభజనకు పూర్తిగా ప్రతికూలురై వున్నారు. కనుక, 1947 లో జనరల్ అసెంబ్లీ ఆమోదించిన విభజన సూత్రాన్ని ప్రాతిపదికగా చేసుకొని పాలస్తీనా సమస్యను పరిష్కరించడానికి జరిగే ప్రయత్నాలన్నీ విఫలములు కాక తప్పదని మేము అభిప్రాయపడుతున్నాము."

అంతట యూదుప్రతినిధి మిస్టర్ అబ్రే ఎబన్ బ్రిటిష్ తీర్మానాన్ని విన్నటి సవరణలతో సహా యూదులు ఆమోదించజాలరని స్పష్టం చేశాడు.

అమెరికా ప్రతినిధి మిస్టర్ డీన్‌రస్క్ బ్రిటిష్ వారి కొత్త తీర్మానపు ముసాయిదాను ఇంత సవరణలను ప్రతిపాదించకుండానే తన ప్రతినిధి వర్గం బలపరచగలదని విశదం చేశాడు.

మిస్టర్ రస్క్ ఇంకా ఇలా అన్నాడు:

"ఒక్క అమెరికన్ సూచనలకే కాకుండా, ఇతర ప్రతినిధి వర్గాలవారు చేసిన సూచనలకు కూడా అనుగుణంగా వుండేవిధంగా బ్రిటన్ తన తీర్మానాన్ని చక్కగా సవరించింది. పాలస్తీనా సమస్యాపరిష్కారానికి ఆచరణయోగ్యమైన ఒక ప్రణాళికకొరకు మన మిప్పుడు అన్వేషిస్తున్నాము. బ్రిటిష్ తీర్మానం ఇట్టి విధానాన్ని సూచిస్తున్నది."

బ్రిటిష్, పోలిష్ ప్రతినిధులు యూదురాజ్య స్థాపనకారణంగా ఉత్పన్నంకాగల ఆర్థిక సమస్యల ప్రసక్తినికూడా తీర్మానంలో పొందుపరచవలసి వుంటుందని సూచించారు.

సిరియాప్రతినిధి ఫరీస్ ఎల్ ఖోరీ మొత్తం పాలస్తీనా సమస్యనంతను అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుకు ప్రతిపాదించాలన్న తమ వాదాన్ని గురించి పునరుద్ఘాటించాడు.

ఈజిప్టు ప్రతినిధి మహమ్మద్‌ఫాజీ బే సిరియా వాదాన్ని సమర్థించాడు.

అంతట సమావేశం వాయిదా వేశారు.

బ్రిటన్ దిగజారుడు

పారిస్, నవంబర్ 30—

అమెరికా అభిప్రాయాలకు అనుగుణంగా నేడు బ్రిటన్ పాలస్తీనా సమస్యా పరిష్కారానికి సంబంధించిన బెర్నాడోట్ ప్రణాళికకు తన పూర్తి ఆమోదాన్ని ఉపసంహరించుకొన్నది.

పాలస్తీనా సమస్యపై తన వైఖరి అమెరికా అభిప్రాయాలకు అనుగుణంగా వుండాలనే వుద్దేశంతో బ్రిటన్ మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో తాను ప్రతిపాదించిన తీర్మానాన్ని నేడు మరొకసారి సవరించుకొన్నది. దీనితో ఈ తీర్మానాన్ని మూడు సార్లు సవరించడమైనది.

పాకిస్థాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ ఉపన్యసించిన పిమ్మట ప్రసంగిస్తూ బ్రిటిష్ ప్రతినిధి హెరాల్డ్ బీలీ తీర్మానం "రాజకీయ సంఘానికి ఆమోదదాయకంగా వుండాలనే వుద్దేశంతోనే" బ్రిటన్ దానిని నేడు మరొకసారి సవరించుకొన్నదని తెలియజేశాడు.

చాంగ్‌కై-షెక్ సేనలు పెంగ్పు రంగంలో కమ్యూనిస్టు సేనలపై దెబ్బతీసినవట

నాన్‌కింగ్, డిసెంబర్ 1—

చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలపై ప్రభుత్వ సైన్యాలు పెంగ్పురంగంలో దెబ్బతీశాయని నేడు ప్రభుత్వ వర్గాలవారంటున్నారు. నాన్‌కింగ్‌కు వాయవ్యంగా 100 మైళ్ళ దూరంలో గల పెంగ్పునగరాన్ని పట్టుకోవాలని కమ్యూనిస్టుసైన్యాలు కువోనదిని దాటడానికి మొదటిసారి చేసిన ప్రయత్నాన్ని యుద్ధ విమానాల, శతఘ్నిదళాల సహకారంతో ప్రభుత్వసైన్యాలు విధ్వంసం చేశాయని వీరు తెల్పుతున్నారు.

దక్షిణదిశగా కమ్యూనిస్టు దళాల పురోగమనానికి కువోనది ప్రకృతిసిద్ధమైన నిరోధంగా ఉపకరిస్తున్నది. ఇక ప్రభుత్వ సైన్యాలు ఈ నది దక్షిణ తీరంనుంచి తీవ్రతరంగా కాల్పులు చేస్తున్నాయి.

ఇవి యిలా వుండగా, ఉత్తర దిశనుంచి ముట్టడులు జరుపుతూ వస్తున్న జనరల్ మన్‌యువాన్ - లియాంగ్స్ సైనికదళాలు సుషీన్ చుట్టుపట్ల కమ్యూనిస్టులపై ముట్టడులు జరుపుతున్నాయని తెలుస్తున్నది.

పెంగ్పు యుద్ధం భీషణ స్వరూపం దాలుస్తున్నందున కమ్యూనిస్టులు అంతకంతకు ఎక్కువగా రిజర్వుదళాలను తెస్తున్నారు.

పెంగ్పు నగరానికి ఉత్తరాన చిన్న రైల్వేస్టేషన్ పిమాచియోవద్ద పోరాటం తీవ్రతరంగా సాగుతున్నది.

ఉత్తర కియాంగ్సు రాష్ట్రంలో కమ్యూనిస్టు దళాలు హ్వాయంగ్ చుట్టువట్ల ముట్టడులు జరుపుతున్నారు. ఇక్కడి పరిస్థితి అతి విషమంగా వున్నదట.

మంచూరియానుంచి తూర్పు హోపే రాష్ట్రం ప్రవేశించిన కమ్యూనిస్టు దళాలలో కొన్ని సముద్ర, భూతల మార్గాలద్వారా షాంటుంగ్ రేవు చేరాయనీ, ఇక్కడినుంచి పెంగ్పురంగానికి పంపబడగలవనీ ధ్రువపడని వార్తలు తెల్పుతున్నాయి.

కమ్యూనిస్టులపై విమానదాడులు

పెంగ్పుదిశగా ముట్టడులు జరుపుతూ పురోగమిస్తున్న కమ్యూనిస్టు దళాలపై చైనీస్ ప్రభుత్వ విమానాలు అంతకంతకు విపరీతంగా బాంబులు కురిపిస్తున్నాయి.

ప్రభుత్వసైన్యాలు కుచెంగ్ రైల్వేస్టేషన్‌నుంచి ఆదివారంనాడు 25 మైళ్ళు తిరోగమించి నప్పటినుంచి పెంగ్పు నగరం ఫిరంగుల మోతలతో దద్దరిల్లుతున్నదని నేషనల్ వార్తా సంస్థ తెల్పుతున్నది.

సుచౌను కాపాడడానికి నెలరోజులు పోరాటం జరిపి, పరాజయంపొంది, దక్షిణంగా తిరోగమిస్తున్న 4,00,000 మంది ప్రభుత్వసైనికులరాకకై పెంగ్పు నగర రంగంలో గల ప్రభుత్వ దళాలు ఎదురుచూస్తున్నాయి.

నాన్‌కింగ్‌కు ఉత్తరాన 100 మైళ్ళదూరంలో గల హైయింగ్‌పై కమ్యూనిస్టులు ముట్టడి జరపగలరనే తలంపుతో ఉత్తర కియాంగ్సు రాష్ట్రంలోని చైనీస్ ప్రభుత్వ సైన్యాలు కట్టుదిట్టం చెయ్యబడ్డాయి.

నాన్‌కింగ్ నగరాన్ని ఏమైనాసరే వీడరాదని చాంగ్ ప్రభుత్వ నిర్ణయం

నాన్‌కింగ్, డిసెంబర్ 1—

చైనా రాజధానీనగరం నాన్‌కింగ్‌ను విడిచి వెళ్ళమని నేడు చాంగ్‌కైషేక్ మంత్రివర్గం ప్రకటించింది. సరిగా నూరుమైళ్లలో కమ్యూనిస్టుల ముట్టడులను చాంగ్ కై-షేక్ సైనికులు క్రమంగా నిరోధించడంతో నాన్‌కింగ్ రక్షణ సన్నాహాలు త్వరితగతిని జరుగుతున్నాయట.

చైనా మంత్రివర్గంవారు నాన్‌కింగ్‌నుంచి కదలబోమని ప్రకటించినప్పటికీ ప్రధానాధికారుల కుటుంబాలు, నూతన ప్రధాని సన్‌ఫో భార్య మున్నగువారు షాంఘై, నాన్‌కింగ్‌లనుంచి హాంగ్‌కాంగ్‌కు వెళ్ళిపోయారు.

తాము నాన్‌కింగ్‌నుంచి కదలజాలమని ప్రకటించడంతోపాటు, ఉన్నతప్రభుత్వోద్యోగులు తమ పదవులను విడిచిపెట్టి పోడానికిగాని, ఈ విపత్కర పరిస్థితిలో తమ పదవులకు రాజీనామా ఇవ్వడానికిగాని అంగీకరించమనికూడా ప్రకటించారు.

నాన్‌కింగ్ నగరం వున్న యాంగ్‌ట్సీ నదిని దాటడానికి కమ్యూనిస్టు దళాల ప్రయత్నాలలో విలంబం జరగడానికై నదికి ఉత్తరతీరాన నౌకలు తిరగరాదని చాంగ్ కై-షేక్ ఉత్తరువు చేశాడని అంటున్నారు.

నేడు నాన్‌కింగ్ నగరంనుంచి శరణార్థులు కాలినడకను యాంగ్‌ట్సీనది ఎగువలోగల హాంకోకు, రైళ్ళమీద దక్షిణ చైనాలో గల కాంటన్‌కు వెడుతున్నారు.

చైనా పార్లమెంటు సభ్యులలో చాలామంది తమ జీతాలను అడ్వాన్సుగా యివ్వవలసిందని కోరారట. వీరికి ఒక్కొక్కరికి నెలకు జీతం 10,000 బంగారపు యువాన్ నాణాలు.

సరుకులు నిల్వచేసిన బ్లాక్‌మార్కెట్ వర్తకులు మున్నగువారు విదేశాల కరెన్సీ తీసుకొని నష్టానికి అమ్మివేస్తున్నారు.

కొన్నిషాపులవారు సరకులను విదలించుకొని, పనివారలను తీసివేశారు. ప్రజలు వెళ్ళిపోతూ వుండడంచేత ఇళ్ళు—ముఖ్యంగా ధనవంతుల యిళ్ళు—ఖాళీ అయిపోయాయి.

ఆసియాకే ముప్పు రాగలదని వెల్లింగ్టన్ కూ హెచ్చరిక

న్యూయార్క్, డిసెంబర్ 1—

అమెరికాలో చైనా రాయబారి డాక్టర్ వెల్లింగ్టన్ కూ చైనాకు అమెరికా వెంటనే సహాయపడాలని నేడు అర్థిస్తూ, చైనా ధనవ్యయాన్ని అమెరికా కంట్రోలు చెయ్యడానికి సమ్మతించ మన్నాడు.

చైనా ఇన్‌స్టిట్యూట్‌లో ఉపన్యసిస్తూ వెల్లింగ్టన్ కూ ఇంకా యిలా అన్నాడు:

"చైనా కమ్యూనిస్టుల వశమైపోతే ఆసియా నయిలం తన స్వాతంత్ర్యాన్ని కోల్పోగలదు."

"ఈనాడు పరిస్థితి విషమించివున్నందున ప్రతిక్షణం అమూల్యమైనది."

"ఇప్పటికే అమెరికా సహాయం చెయ్యడం ఆలస్యమైవుండవచ్చు. కాని, సమయం మించిపోలేదు."

చైనీస్ ప్రభుత్వానికి అమెరికా ఇంకా సహాయపడాలని కోరడానికి నేడు వాషింగ్‌టన్ వచ్చిన మదాం చాంగ్‌కై-షెక్‌తో సంభాషించి వచ్చిన పిమ్మట వెల్లింగన్ కూ పై హెచ్చరిక చేశాడు.

నాన్‌కింగ్‌ను పట్టుకోడానికి ముట్టడులు జరుపుతున్న కమ్యూనిస్టుదళాలకు అత్యంత శక్తివంతమైన రష్యా రహస్యంగా సహాయపడుతున్నదని ఆత డారోపించి ఇంకా యిలా అన్నాడు:

చైనాకు అమెరికా ఇంకా ఎక్కువగా సహాయం చేస్తే చైనాలో అంతగొందితనం మొదలైన అవినీతి కరపువనులు హెచ్చగలవనడానికి సరియైన కారణమేమీ కానరాదు.

"ఇకమీద సహాయం చెయ్యజాలమని అమెరికా అనే పక్షంలో కూడా, చైనా ప్రజలు తమదేశాన్ని కాపాడుకోడానికి ఎప్పటిలాగే తీవ్రతరంగా పోరాడగలరు. గతంలోవలెనే భావిలో కూడా చైనా నిలవగలదు."

ఇంతవరకు చైనాకు అమెరికా చేసిన సహాయం

వాషింగ్టన్, డిసెంబర్ 1—

అమెరికన్ కాంగ్రెస్ నాయకుల తరపున వెలువడుతూవుండే "అమెరికన్ విదేశ వ్యవహారాల పత్రిక" లోని ఒక వ్యాసంలో ద్వితీయ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనది మొదలు చైనాకు ఇంతవరకు చెయ్యబడిన ఆర్థిక సహాయం వివరించబడ్డది.

ఇంతవరకు అధమం 350 కోట్ల డాలర్ల సహాయమైనా చైనాకు ముట్టివుంటుందనీ, కొంత ధనరూపంగాను, కొంత సరుకుల రూపంగాను పంపబడ్డదనీ దీనిలో ఉదహరించబడింది.

ఇంకా ఈ క్రింది వివరాలు ప్రకటించబడ్డాయి:

"గత ఏప్రిల్ నెలలో చైనాకు అమెరికన్ కాంగ్రెస్‌వారు 40 కోట్ల డాలర్ల సహాయాన్ని ఆమోదించారు. వీటిలో పదికోట్ల డాలర్లు యుద్ధ సామగ్రికి కేటాయించబడింది. ఇక యుద్ధకాలంలో అమెరికా అనేక యితర రంగాలకు సహాయం పంపుతూకూడా చైనాకు ఎంత సహాయపడ్డదో లెక్కలేదు.

"జపాన్ యుద్ధం ముగియడానికి పూర్వం చైనాకు అమెరికా, 1.47 కోట్ల డాలర్లకు పైగా సహాయం పంపినట్లు తేలుతున్నది"

అయితే, చైనాకు అమెరికా బహూకరించిన 98 నౌకలు, ఇంకా యితర సాధనసామగ్రి ఈ అంచనాలలో చేర్చబడలేదు.

పాలస్తీనా, ట్రాన్స్‌జోర్డాన్‌ల సమ్మేళన సమస్య

అబ్దుల్లారాజువద్దకు అరబ్‌ల రాయబారం

జెరికోలో జరిగే పాలస్తీనా కాంగ్రెస్ మహాసభకు చెందిన రెండువేలమంది అరబ్ ప్రతినిధులు ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లాను సందర్శించి పాలస్తీనాను ట్రాన్స్‌జోర్డాన్‌తో సమ్మేళనం గావించినపిదప ఆ రాజ్యానికి "దక్షిణ సిరియా" అని నామకరణం చేయించవలసిందని ఆయనను కోరారు.

"యుద్ధం ద్వారాగాని, శాంతియుత మార్గాల ద్వారాగాని పాలస్తీనా సమస్యను పరిష్కరించడానికి" ఈ ప్రతినిధులు ఆయనకు అధికారమిచ్చారు.

కాశ్మీర్: ప్లెబిసైట్ షరతుల చర్చకు ఇండియా సమ్మతించిందా?

పారిస్ రాయబారాలనుగురించి ఢిల్లీలో ఊహలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—

ఇండియా ప్రతినిధి సర్ గిరిజాశంకర్ బాజ్‌పేయ్‌తోను, పాకిస్థాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌తోను పారిస్‌లో కాశ్మీర్ కమిషన్ జరుపుతున్న సమాలోచనలను ఇండియా రాజ్యాంగ పరిషత్తు వర్గాలవారు అత్యంత శ్రద్ధగా పరిశీలిస్తున్నారు.

కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి ఇండియా, పాకిస్థాన్‌లతో రాయబారాలు కొనసాగించవలసిందిగా భద్రతాసంఘం కాశ్మీర్ కమిషన్‌ను ఆదేశించినప్పటి విమ్మట ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధులతో కమిషన్ రాయబారాలు జరుపుతున్నట్లు మాత్రమే వార్తలువస్తున్నవిగాని, అంతకు మించిన వివరాలేమీ తెలియడంలేదు.

ఈ సమస్యపై పాకిస్థాన్ ప్రతినిధితో రాయబారాలు జరపడానికి, కమిషన్‌తో ప్లెబిసైట్ సంగతి చర్చించడానికి పారిస్‌లో ప్రస్తుతంవున్న తన ప్రతినిధులలో ఒకరికి అధికారమివ్వవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కాశ్మీర్ కమిషన్ కోరిందోలేదో కూడా ఇంకా స్పష్టంగా తెలియదు.

కాశ్మీర్ కమిషన్ సూచించిన యుద్ధవిరమణ ప్రతిపాదనను పాకిస్థాన్ ముందుగా ఆమోదించవిదే ప్లెబిసైట్‌ను గురించిన సమస్యలను చర్చించే అవసరం వుండబోదని వెనుక కమిషన్‌కు ఇండియా ప్రభుత్వం స్పష్టంగా వివరించింది.

ప్లెబిసైట్ సమస్యపై కమిషన్‌తో సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ సమాలోచనలు ప్రారంభించినట్లు వార్తలు వస్తూవుండడంచేత, ఇండియా ప్రభుత్వం వైఖరిలో మార్పువచ్చివుండాలని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

బహుశా ఇందుచేతనే రాయబారాలద్వారా కాశ్మీర్ సమస్యలను పరిష్కరించుకోడానికి ఇండియా ముందుగా ప్రతిపాదన చేసిందని పాకిస్థాన్‌నుంచి వస్తున్న వార్తలురావడం సంభవించి వుండవచ్చు. ఇండియా ఇలాంటి ప్రతిపాదనను చేయలేదని (స్టేట్స్‌మన్ విలేఖరి వార్తనుబట్టిచూస్తే) తక్షణమే ఇండియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. కాని, అసలు జరుగుతున్న సంగతేమిటో ఈ ప్రకటనలోనైనా ఇండియా ప్రభుత్వం వివరించలేదు.

మొదటు పోరాటాన్ని విరమించి, కాశ్మీర్‌నుంచి పాకిస్థాన్ సైనికులు, దండగీండ్రు ఉపసంహరించబడాలని, అప్పుడుగాని ప్లెబిసైట్ సంగతి ఆలోచించడానికి వీలులేదని ఇండియా పట్టుపట్టడంచేత, పాకిస్థాన్ సేనలేగాక ఇండియన్ సేనలు కూడా కాశ్మీర్‌నుంచి ఉపసంహరించబడాలని, ఈ ఉపసంహరణ కార్యక్రమం ప్రారంభం కావడానికి పూర్వం ప్లెబిసైట్ జరగడానికి విధానాలు నిర్ణయించబడాలని పాకిస్థాన్ పట్టుపట్టడంచేత కాశ్మీర్ కమిషన్ సూచించిన యుద్ధ విరమణ ప్రతిపాదన ఆమోదించడం జరగలేదు.

ఇక ప్లెబిసైట్ విషయంలో ఇటీవల బ్రిటిష్ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, కాశ్మీర్ ప్రజానీకం రాజ్యాంగ నిర్మాణ సభను ఎన్నుకోవాలని, ఆ సభవారు ఏ డొమినియన్‌లో సంస్థానం చేరనగునన్న సమస్యను నిర్ణయించాలని స్పష్టంగా పేర్కొన్నారు. అంతే, జునాగఢ్, హైదరాబాద్ల విషయంలో ఎలాంటి విధానం అనుసరించబడిందో కాశ్మీర్ విషయంలో కూడా అట్టి విధానమే అనుసరింపబడగలదన్నమాట.

పాకిస్థాన్ ఆరోపణలకు ఇండియా సమాధానం

కాశ్మీర్ కమిషన్‌కు సర్ గిరిజాశంకర్ లేఖ

పారిస్, డిసెంబర్ 1—

కాశ్మీర్ సంస్థాన మంతటిని ఆక్రమించుకోవడంద్వారా, సంస్థాన భవిష్యత్తు సమస్యను తేల్చివేయాలన్న అభిప్రాయంతో ఇండియా పెద్దపెట్టున దండయాత్ర ప్రారంభించిందని పాకిస్థాన్ చేసిన ఆరోపణలను ఇండియా నేడు విశదంగా ఖండించింది.

ఇండియా ప్రభుత్వం విదేశాంగ శాఖాకార్యదర్శి సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ కాశ్మీర్ కమిషన్ అధ్యక్షునికి ఒక లేఖ వ్రాస్తూ పాకిస్థాన్ ప్రతినిధి చేసిన ఆరోపణలను ఖండించారు.

కమిషన్ అధ్యక్షునికి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ వ్రాసిన లేఖకు సమాధానంగా ఈ లేఖను సర్ గిరిజాశంకర్ వ్రాశారు.

ఆ లేఖలో ఇలా వున్నది:-

"జమ్మూ, కాశ్మీర్‌లపై పాకిస్థాన్ సేనలు ముట్టడి ప్రారంభించి, ఇప్పటికీ దాడులు జరుపుతూ వుండడంచేత కాశ్మీర్‌ను శత్రువిముక్తం చేసేందుకు సైనికదళాలను వినియోగించడం పూర్తిగా న్యాయమని మా ప్రభుత్వం విశ్వసిస్తున్నది. అయినప్పటికీ అనేక మాసాలుగా దెబ్బ కాచుకోడానికే ఇండియా సైనికదళాలు వినియోగించబడుతున్నవి. అంతేగాని పెద్దఎత్తున దండయాత్రలను ఇండియా సైనికదళాలు ప్రారంభించిన వదనం పూర్తిగా అసత్యం.

"అంతేగాక, కాశ్మీర్ కమిషన్‌కు యిచ్చిన హామీని అవదాటినామని పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణనుకూడా మా ప్రభుత్వం ఖండిస్తున్నది."

కాశ్మీర్ కమిషన్ వినతికి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ యిచ్చిన సమాధానంనుంచి ఇప్పుడు ఇండియా భూభాగంలో చేరివున్న కాశ్మీర్‌లో పాకిస్థాన్ సేనల వునికి, ఇండియా సైనికదళాలపై పాకిస్థాన్ సేనల దాడులు విస్పందేహంగా ధృవపడినవని పండిట్ నెహ్రూ వివరించిన భాగాన్ని ఉదహరించి, కాశ్మీర్ కమిషన్ తీర్మానాన్ని ఇండియా ఎంతవరకు అనుసరించగలదన్న విషయం ఈ పరిస్థితిపైనబట్టి ఆధారపడివుండగలదని పండిట్ నెహ్రూ చేసిన హెచ్చరికనుకూడా సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ ఈ లేఖలో పేర్కొన్నారు.

ఇంకా ఈ లేఖలో సర్ గిరిజాశంకర్ ఇలా వ్రాశారు:—

"పండిట్ నెహ్రూ స్పష్టంగా ఈ సంగతి పేర్కొన్నప్పటికీ, తా విచ్చిన హామీని ఎంత మాత్రం భగ్నం చేయలేదని ఇండియా ప్రభుత్వం వివరిస్తున్నది."

కాశ్మీర్‌లోని ఇండియా సేనలకు సహాయం చేయడానికిగాను అదనపు దళాలు పంపబడినవన్న ఆరోపణనుకూడా ఖండిస్తూ ఇంకా ఇలా వ్రాశారు:—

"వైమానికదళం అదనే పెంచబడలేదు. ఆకాశదళాల విషయంలో జరిగిందేమంటే, ఇటీవల 5 వేల మంది కాశ్మీర్ రంగానికి పంపించబడినారు. అయితే, అక్కడవున్న సైనికులకు కొంతకాలం సెలవు యివ్వడానికి, పెద్దపెద్ద శతఘ్నులతో పాకిస్థాన్ సైన్యం చేస్తున్న ముట్టడులను ప్రతిఘటించడానికి మాత్రమే వీరు పంపించబడినారు. పాత సైనిక దళాలే పునర్వ్యవస్థీకరించబడడం జరిగింది. ఈ సందర్భంలో కొన్ని బ్రిగేడ్‌లకు కొత్త కార్యాలయాలు స్థాపించబడినవికూడా."

పెద్దయెత్తున ఇండియన్ సేనలు దాడి ప్రారంభించినవన్న ఆరోపణలను ఖండిస్తూ, కాశ్మీర్‌లో పరిస్థితులు ఎంత గడ్డుగావున్నదీ, శీతాకాలంలో అక్కడి పరిస్థితులు ఎలా వుండేదికూడా కమీషన్‌కు బాగా తెలుసునని, ఈ పరిస్థితుల దృష్ట్యా శీతాకాలంలో పెద్దయెత్తున దాడి ప్రారంభించడం ఎంతగా అసంభవమో అది గుర్తించి వుండవచ్చునని అన్నారు.

పూంచ్ రంగంలోని కోటలా ప్రాంతంలో కాశ్మీర్ దళాలు ఈశాన్య దిశనుండి వస్తున్న దాడులను నిరోధించి, ఆ ప్రాంతాన్ని సురక్షితంగా వుంచే నిమిత్తమే ఇటీవల కొన్ని చర్యలు తీసుకొనబడినవని, అనేక నెలలనుండి పూంచ్ ప్రాంతంలో ఇరుక్కుని పోయివున్న ఇండియన్ సైనిక దళానికి, పూంచ్‌లోని వేలాదిశరణార్థులకు సరఫరాలు చేర్చడానికిగాను పూంచ్ రోడ్డును సురక్షితంగా చేయడంకూడా జరిగిందని అన్నారు.

కాశ్మీర్‌లో పరిస్థితులు విషమించడానికి దోహదమివ్వగల చర్యలను తీసుకొనకూడదని ఉభయ ప్రభుత్వాలను అర్థిస్తూ భద్రతాసంఘంచేసిన తీర్మానాన్ని తాను ఇండియా ప్రభుత్వానికి పంపినట్లు వివరించి, దానికి ఇండియా ప్రభుత్వంవారి సమాధానంకోసం తాను నిరీక్షిస్తున్నాననికూడా ఈ లేఖలో సర్ గిరిజాశంకర్ పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో దండయాత్రను ప్రారంభించాలన్న తలంపే ఇండియా ప్రభుత్వానికి లేదని కమిషన్‌కు హామీనిస్తూ, పాకిస్థాన్ తీసుకొనగల చర్యలపై ఇండియా ప్రభుత్వంవారి భావి విధానం ఆధారపడి వుండగలదన్న సంగతికూడా కమిషన్ గుర్తించాలని హెచ్చరిస్తూ ఈ లేఖను సర్ గిరిజాశంకర్ పూర్తిచేశారు.

అండమాన్ దీవులలో శరణార్థులకు వసతులు

ఇండియా ప్రతినిధివర్గం ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 1—

"తూర్పు బెంగాలు, పశ్చిమ పంజాబులనుంచి వస్తున్న అనేకమంది శరణార్థులకు వసతులు కలిగించడానికి తగినన్ని సౌకర్యాలు అండమాను, నికోబార్ దీవులలో కలవ"ని శ్రీ నిబంధ బీహారీ మైత్ర నేడు ప్రకటించారు.

శ్రీ మైత్రా పశ్చిమబెంగాలు శరణార్థుల పునరుద్ధరణ శాఖామంత్రిగావున్నారు. అండమాను, నికోబార్ దీవులకు పంపించబడిన ఇండియా ప్రతినిధి వర్గానికి ఈయన నాయకుడుగా నియమింపబడ్డారు. ఈయన అండమాన్ దీవులనుండి "ఎస్. ఎస్. మహారాజ్" మీద నేటి ఉదయం మద్రాసు వచ్చారు.

ఆ దీవులకు రహదారి సౌకర్యాలు విరివిగా ఏర్పాటు జరగడంఅత్యవసరమనికూడా అన్నారు. ఈదీవులలో శరణార్థులకు వసతులు ఏర్పాటుచేయడానికి గల అవకాశాలను పరిశీలించడానికిగాను పదిహేను మంది సభ్యులను తూర్పు పంజాబు, పశ్చిమ బెంగాలు ప్రభుత్వాలు ఇండియా ప్రభుత్వంతో సంప్రతించినతరువాత పంపించినవి.

అక్కడ స్థిరనివాసం ఏర్పాటుచేసుకోడానికి ఇష్టం వున్నవారినిమాత్రమే అక్కడకు పంపిస్తారని, అక్కడ ఒక్కొక్క కుటుంబానికి చాలా తక్కువ మేరభూమి లక్ష్యం అవుతుందని శ్రీ మైత్ర ఆంధ్రప్రభ విలేఖరికి చెప్పారు.

పశ్చిమ పంజాబులో దాదాపు 15 లక్షల మంది శరణార్థులు వున్నారు. వీరి పునరుద్ధరణ అత్యవసరంగా జరగడానికి రెండు మూడు రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే సహాయం చేస్తున్నవట.

ఈ ప్రతినిధి వర్గంవారు ముందుగా తమ నివేదికలను రాష్ట్రప్రభుత్వాలకు అందజేస్తారు. ఆ తరువాత కేంద్రప్రభుత్వానికికూడా పంపించబడతవి. రెండురాష్ట్ర ప్రభుత్వాలతోను సంప్రతింపులు జరిపినమీదట ఆదీవులకు శరణార్థులను పంపించడాన్నిగురించి కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందట. అవసరాన్నిబట్టి ఈ దీవులలో ప్రత్యేక అధికారులుకూడా నియమింపబడతారని తెలుస్తున్నది.

అండమాన్, నికోబార్ దీవుల పారిశ్రామిక, వ్యవసాయక అభివృద్ధికి అనేక అవకాశాలు వున్నవని కమిటీవారు అభిప్రాయపడుతున్నారు.

అండమాన్, నికోబార్ దీవుల వైశాల్యం 3,143 చదరపు మైళ్లు. 1941 నాటి జనాభా లెక్కలప్రకారం అండమాన్‌లో 14,872 మంది పురుషులు, 6,444 మంది స్త్రీలు వున్నారు. నికోబార్‌లో 6,586 మంది పురుషులు, 5,866 మంది స్త్రీలు వున్నారు. 208 చిన్నచిన్న దీవుల సమూహంగా అండమాను దీవులు. 20 చిన్నచిన్న దీవులుగా (వీనిలో 12 మాత్రమే నివాసయోగ్యమైనవి) నికోబార్‌దీవులు వున్నవి. నికోబార్ దీవుల వైశాల్యం 627 చదరపుమైళ్లు.

గాంధీ జాతీయస్మారకనిధికి చీరాల మునిసిపల్‌కౌన్సిల్ విరాళం

చీరాల, నవంబర్ 30—

గాంధీ జాతీయ స్మారకనిధికి చీరాలమునిసిపల్ కౌన్సిల్ తరపున స్పెషల్ ఆఫీసర్ 250 రూపాయలు విరాళ మిచ్చారు.

తెలుగు రేడియో ప్రారంభోత్సవ సందర్భంలో సభ

మద్రాసు మంత్రుల శుభాశీస్సులు

విజయవాడ, డిసెంబర్ 1—

ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రానికి ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటిసాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. దీనితో ఆయా భాషాప్రాంతాలలో క్రొత్తగా బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్‌లను స్థాపించాలన్న ఇండియా ప్రభుత్వం ప్రణాళిక ననుసరించి మరొక క్రొత్త కేంద్రం ఏర్పాటుచెయ్యబడ్డదన్నమాట.

సర్దార్ పటేల్, మద్రాసు ప్రధాని శ్రీ ఓమందూర్ రామస్వామిరెడ్డియార్, మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజా, నూతనరాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగార్లు ఈసందర్భంలో సందేశమిస్తూ, విద్యా విజ్ఞాన ప్రబోధ దాయకమైన ఈ కేంద్రాన్ని పూర్తిగా వినియోగించుకోవలసిందని ప్రజలకు హెచ్చరిక చేశారు.

నేటి కార్యక్రమంలో సుప్రసిద్ధులైన ఆంధ్ర గాయకులు కళాకారులు అనేకమందిపాల్గొన్నారు. ఆంధ్రుల ఔన్నత్యాన్ని వర్ణించే "ఆంధ్ర" అనే చారిత్రాత్మకమైన నాటకం వినిపించబడింది. శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారు ఫిడేలు వాయించారు, తెలుగు జానపద గేయాలు పాడబడినవి.

కార్యక్రమం ప్రారంభించడానికి ముందు రేడియోస్టేషన్‌వద్ద తెలుగుదేశం నాలుగు మూలలనుంచి సమావేశమైన అసంఖ్యాకులైన ప్రేక్షకులను ఉద్దేశించి మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు, గ్రామోద్ధరణ శాఖామంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు ప్రసంగించారు.

స్టేషన్ డైరెక్టర్ డాక్టర్ అయ్యగారి వీరభద్రరావుగారు రేడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించవలసిందిగా మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారిని కోరారు. స్టేషన్‌వద్ద సమావేశమైన ప్రముఖులలో నార్తర్న్ రేంజి పోలీసు డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ పార్థసారథిఅయ్యంగార్, జిల్లా మేజిస్ట్రేటు శ్రీ ఆర్. యస్. మలయప్పన్, శ్రీ కాశీశ్వరరావు, (ఎం. ఎల్. ఎ.) గారు, మరికొందరు శాసనసభ్యులు కూడా వున్నారు.

ఆలిండియా రేడియో ఢిల్లీ కేంద్రం చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. రామచంద్ర, గ్రామీణ బ్రాడ్‌కాస్టింగ్‌శాఖ స్పెషల్ ఆఫీసర్ శ్రీ కపిల కాశీపతిగారు, ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ ఆర్. యస్. సూరి, రేడియో ఇంజనీర్ శ్రీ హెచ్. జోగా రావుగారుకూడా హాజరైనారు.

విజయవాడ పౌరుల ముఖాలు సంతోషాతిరేకంతో కళకళలాడినవి. సరిగా 5-30 లకు రేడియో కార్యక్రమం ప్రారంభమైంది. వెంటనే స్టేషన్ డైరెక్టర్ శ్రీ వీరభద్రరావుగారు భవనంపై జాతీయపతాకను ప్రతిష్ఠించారు.

రికార్డు చెయ్యబడిన ఇండియా ఉపప్రధాని, మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజా, మద్రాసు ప్రధాని, నూతన రాష్ట్రపతి సందేశాలు, అభినందనలు వినిపించబడినవి.

మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు తమ ఉపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు:

"చిరకాలంనుంచి ఆంధ్రులు వాంఛిస్తున్న రేడియో స్టేషన్ నేటికి నెలకొల్పబడినందుకు నేను మిక్కిలి హర్షిస్తున్నాను. ఈ కేంద్రాన్ని ముఖ్యంగా గ్రామస్థుల విద్యాబోధ చెయ్యడం నిమిత్తం వినియోగించవలసిందిగా హెచ్చరిస్తున్నాను. విజయవాడలో రేడియో స్టేషన్ నెలకొల్పినందుకు ఆంధ్రుల తరపున, మద్రాసు ప్రభుత్వం తరపున నేను ఇండియా ప్రభుత్వానికి కృతజ్ఞతను తెలియజేస్తున్నాను. ఈరోజులలో వార్తలను ప్రసారం చెయ్యడానికి ఉపయోగించే సాధనాలలో రేడియో అత్యంత ముఖ్యమైనది. మహాత్ముడు రేడియోను ఆశీర్వదిస్తూ అందులో దివ్యశక్తి గలదన్నాడు. రేడియోలద్వారా ప్రజానీకంలో విజ్ఞానాన్ని ప్రచారం చెయ్యాలని మద్రాసు ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నది."

తరువాత మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు మాట్లాడుతూ, కేవలం వినోదాల నిమిత్తమేగాక విజ్ఞానాభివృద్ధికికూడా విజయవాడ రేడియోను వినియోగించుకోవలసిందిగా హెచ్చరించారు.

రేవు కార్మికుల సమ్మె బ్యాలట్

జనవరి 20 వ తేదీన తీసికోబడాలని కార్యవర్గ నిర్ణయం

బొంబాయి, నవంబర్ 29—

సమ్మె చెయ్యాలో, చెయ్యకూడదో నిర్ణయించే నిమిత్తం దేశమంతటా కల రేవుకార్మికులు జనవరి 20 వ తేదీన బ్యాలట్ తీసికొంటారు, ఇదేరోజున రైల్వేపనివారలుకూడా సమ్మె విషయమై బ్యాలట్ తీసికొంటారని "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

నేడిక్కడ జరిగిన ఆలిండియా రేవు కార్మికుల ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది. మద్రాసురేవు కార్మికుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఆంథోనీపిళ్లై ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రేవు కార్మికులు, రైల్వేపనివారలు కూడా సమ్మె చెయ్యడానికే నిర్ణయించేపక్షంలో రేవులలోపని, రైళ్ళరవాణాకూడా నిలిచిపోగలదని రేవు కార్మికుల ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

కాశీలో ఇండియా గవర్నర్-జనరల్

కాశీ, డిసెంబర్ 1—

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారు కలకత్తానుంచి నేటి ఉదయం విమానంలో ఇక్కడకు వచ్చారు మూడు రోజులపాటు ఇక్కడ వుంటారు. రేపు హిందూ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తారు.

1 వ పేజీ తరువాయి

భారతపౌరుల ప్రాథమిక స్వత్వాల విషయమై చర్చ

"జనసామాన్యం పూజా స్వాతంత్ర్యానికి విశేష ప్రాధాన్యమిస్తుందనే విషయాన్ని మనం నిర్లక్ష్యం చెయ్యజాలము. స్వాతంత్ర్య సమరం సాగినంతకాలం పత్రికా స్వాతంత్ర్యంకోరకు పోరుసల్పినవారే, నేడు నవభారత రాజ్యతంత్ర నిర్మాణ సమయంలో దానిని విస్మరించడం ఆశ్చర్యంగావున్నది. మిత్రరాజ్యసమితి ప్రణాళికలోను, ఇతర దేశాల రాజ్యాంగవిధానాలలోను పత్రికా స్వాతంత్ర్యానికి ప్రాముఖ్యమివ్వబడింది కాని, మన రాజ్యాంగపు ముసాయిదాలో మాత్రం ఈ విషయం వుదాహరించబడక పోవడం శోచనీయమనక తప్పదు."

ఆయుధధారణ

ఆయుధాలను వుంచుకోడానికి, ఆయుధాలను తీసికొనివెళ్ళడానికి ప్రతివారికి హక్కువుండాలని శ్రీ హెచ్. వి. కామత్ ఒక సవరణ ప్రతిపాదించారు. అయితే ప్రస్తుతమున్న చట్టాలను యథావిధిగా అమలుపరచడానికిగానీ, ప్రజాశ్రేయస్సుదృష్ట్యా ఇకముందు నూతన శాసనాలను ప్రభుత్వం నిర్మించడానికిగానీ ఈ సూత్రం ఎట్టి ఆటంకం కల్గించబోదనికూడా సవరణలో పేర్కొనబడింది. శ్రీ హెచ్. వి. కామత్ ఇలా అన్నారు:

"ఆత్మరక్షణార్థం ఆయుధ ధారణ చెయ్యడానికి హక్కు వుండాలని ప్రతివారు కాంక్షిస్తూవుంటారు. కాంగ్రెస్ కమిటీ కూడా కరాచీ తీర్మానంలో ఈ విషయాన్ని ఉద్ఘాటించింది. అయినా నూతన రాజ్యాంగ విధానంలో అట్టి హక్కు స్వతంత్ర భారత పౌరులకు ప్రసాదించబడలేదు. ఇట్టి చర్యవలన ప్రయోజనం పొందేది సంఘ విద్రోహశక్తులేనని చెప్పక తప్పదు. ఎన్ని నిరోధాలున్నా, వారినేమీ ఆటంకపరచజాలవు. కాని, కట్టుబడ్డ ప్రవర్తకులకు మాత్రమే ఇందువల్ల చిక్కులు కలుగుతవి. సాధ్యమైతే అహింసా పద్ధతులద్వారాను, అవసరమైతే హింసా విధానాలద్వారాను ఆత్మరక్షణ కావించుకోవాలనే గాంధిమహాత్ముడు సయితం చెప్పలేదా"

వివిధ మతవర్గాలవారికి, తమ మతధర్మాలను, సంప్రదాయాలను అనుసరించుకోడానికి స్వాతంత్ర్యముండాలని సూచిస్తూ, మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ ఒక సవరణ ప్రతిపాదించారు. యుగోస్లావియా, టర్కీ, ఈజిప్టు మున్నగు దేశాల రాజ్యాంగ విధానాలలో ఇట్టి నిబంధనలు పొందుపరచబడినవనీ, ప్రాథమిక హక్కులలోకెల్ల ఇది ప్రధానమైనదనీ మిస్టర్ ఇస్మాయిల్ వక్కాణించారు.

వ్యక్తిగతమైన స్వేచ్ఛ

ప్రొఫెసర్ కె. టి. షా మరొక సవరణను ప్రతిపాదిస్తూ, కింది విధంగా ఒక క్లాజును చేర్చాలని కోరారు:

"ప్రతివ్యక్తికీ స్వేచ్ఛ వుండగలదని హామీ యివ్వబడింది. న్యాయప్రకారం జరుగదగు కార్యకలాపమేమీ జరగకుండా ఏ వ్యక్తికీ ప్రాణహాని కలిగించడంకానీ, అరెస్టు చెయ్యడంకానీ, డిటెయిన్ చెయ్యడంకానీ జరగకూడదు. ఇండియాలోని వారందరి విషయంలోను న్యాయశాస్త్రం ఒకేవిధంగా వర్తిస్తుంది."

ఇట్టి క్లాజు రాజ్యాంగపు ముసాయిదాలో పొందుపరచబడడం అవసరమనీ, లేనిచో నియంతృత్వ పరిపాలనకు అవకాశమిచ్చినట్లు కాగలదనీ, వాదబలం, న్యాయబలం, ధర్మబలంలేని నిరంకుశులు ప్రజలను బాధించకుండా ఇట్టి స్వాతంత్ర్యాన్ని ప్రజలకు కట్టబెట్టడం అవసరమనీ ప్రొఫెసర్ షా వుద్ఘాటించారు.

ఈ సూత్రంలో పేర్కొనబడిన హక్కులను పౌరులు అనుభవించడం దేశ భద్రతకు భంగకరంగా పరిణమించరాదని మిస్టర్ మహబూబ్ అలీబేగ్ మరొక సవరణ ప్రతిపాదించారు. ప్రాథమిక హక్కులలో ఏవేవి అనుభవయోగ్యములో శాసన సభే ఆయా పేళల నిర్ణయిస్తూ వుండడం జర్మనీలో ఆచారమనీ, అమెరికాలో మాత్రం ఈ విషయాన్ని న్యాయశాఖ నిర్ణయిస్తూ వుంటుందనీ, మొత్తానికి ఇట్టి నిబంధన అత్యవసరమనీ మిస్టర్ బేగ్ చెప్పారు.

శ్రీ మున్షీ సవరణ

రాజద్రోహం విషయమై సూత్రంలో పేర్కొనబడిన అనేకక్లాజులకు బదులుగా కిందిక్లాజును చేర్చాలని శ్రీ కె. ఎమ్. మున్షీ ఒక సవరణ ప్రతిపాదించారు:

"ప్రభుత్వ భద్రతకు భంగంకలిగే విధంగా, లేక ప్రభుత్వాన్ని కూలద్రొయ్యడానికి వుపకరించే విధంగా చెయ్యబడే నిందలకు, వ్యాప్తి కావింపబడే అపవాదులకు, సంబంధించిన విషయాలలో ఇప్పుడున్న శాసనాలను అమలుపరచడానికేమి ఇకముందు నూతనశాసనాలను నిర్మించడానికేమి, ఈ నిబంధన ప్రభుత్వాన్ని ఎంతమాత్రం ఆటంకపరచజాలదు."

"రాజద్రోహం" అనే పదానికి చాలా వ్యాప్తి వుంటుందనీ, దానిని సరిగా నిర్వచించడం అవసరమనీ, ప్రభుత్వాన్ని సరైన దృక్పథంతో విమర్శిస్తే అది రాజద్రోహం కాదనీ, ఈ విషయాన్ని విస్పష్టం చెయ్యడానికే తన సవరణ వుద్దిష్టమయిందనీ శ్రీ మున్షీ పేర్కొన్నారు.

పౌర స్వాతంత్ర్యాల విషయంలో శాసనసభలకు అధికారంలేకుండా కేవలం న్యాయశాఖాధికారులకే అధికారమివ్వడం ఇతరదేశాలలో ఆచారమనీ అందువల్ల ఈ సూత్రంలో పేర్కొనబడిన తక్కిన క్లాజులను ఎత్తివెయ్యాలనీ సర్దార్ హుకుంసింగ్ మరొక సవరణ ప్రతిపాదించారు.

లోగడనే రాజ్యాంగపరిషత్తు ఆమోదించిన 8 వ సూత్రానికి, ఈ క్లాజులే భంగకరం కాకూడదని మిస్టర్ మహబూబ్ అలీ వేరొక సవరణ ప్రతిపాదించారు.

పండిట్ ఠాకూర్‌దాస్‌భార్గవ రెండు సవరణలు ప్రతిపాదించారు. వాటిలో ఒకటి మాత్రం మిస్టర్ బేగ్ సవరణవంటిదే. ఇక, పౌరస్వాతంత్ర్యాల విషయంలో ప్రభుత్వం విధించగల పరిమితులు, నిరోధాలు "సమంజసం"గా వుండాలని రెండవసవరణ నిర్దేశిస్తున్నది.

ఈ సామంజస్యాన్ని నిర్ణయించే అధికారం కోర్టులకు వుండాలని పండిట్ భార్గవ వక్కాణించారు. ఆయన ఇంకా తన వాదాన్ని కొనసాగించబోతుండగా డాక్టర్ అంబేద్కర్ లేచి నిలబడి, సవరణను ప్రతిపాదించే సందర్భంలో సభ్యుడు అంతదీర్ఘోపన్యాసం చెయ్యకూడదని అన్నారు. ఆ విధంగా చెప్పడానికి డాక్టర్ అంబేద్కర్‌కు ఎంతమాత్రం హక్కు లేదని పండిట్ భార్గవ చెప్పారు. సభ్యులంతా హర్షధ్వానాలు చేశారు. అప్పుడు నిద్దుమణగవలసిందని ఉపాధ్యక్షుడు డాక్టర్ హెచ్. సి. ముఖర్జీ సభ్యులను కోరారు.

పండిట్ భార్గవ సవరణకు డాక్టర్‌అంబేద్కర్ మరొక సవరణ ప్రతిపాదించారు.

ప్రాథమిక హక్కులకు విరుద్ధంగావున్న శాసనాలన్నీ నూతన రాజ్యాంగం అమలులోకి రాగానే, రద్దయిపోగలవని ఎనిమిదవ సూత్రం నిర్దేశిస్తున్నదనీ, ఆ విషయాన్ని విస్పష్టం చెయ్యడానికి తన సవరణ అవసరమనీ, ప్రాథమిక హక్కులకు భిన్నంగావున్న శాసనాలుమాత్రమే అలా రద్దయిపోతవనీ, అన్నిశాసనాలు ఒక్కసారి రద్దయిపోతే ప్రభుత్వ పరిపాలన సాగిపోతుందని డాక్టర్ అంబేద్కర్ చెప్పారు.

మిస్టర్ మహమ్మద్ నవాబ్ వేరొక సవరణ ప్రతిపాదిస్తూ, రాజద్రోహానికి సంబంధించిన నిబంధనలో "మతోన్మాదం" అనే పదాన్నికూడా చేర్చాలని కోరారు.

పౌర స్వాతంత్ర్యాలను భంగిస్తూ ప్రభుత్వం శాసనాలు చేయడం తప్పని, పత్రికా స్వాతంత్ర్యాన్ని పరిమితం చేసే శాసనాలను ఎక్కువకాలం అమలులో వుండకూడదని శ్రీ శ్యామానందసాహ ఒకసవరణ ప్రతిపాదించారు.

పౌర స్వాతంత్ర్యాలను భంగించే అధికారం ప్రభుత్వానికిగాక పార్లమెంటుకు వుండాలనీ, ప్రభుత్వమంటే స్థానికాధికారులుకూడా ప్రభుత్వం కిందకే గణనకు వస్తారనీ సయ్యద్ అబ్దుల్ రౌఫ్ మరొక సవరణ ప్రతిపాదించారు.

డాక్టర్ అంబేద్కర్, మిస్టర్ మహమ్మద్ తహీర్‌లుకూడా మరి మూడు సవరణలు ప్రతిపాదించిన విమ్మట, సమావేశం రేపటికి వాయిదా పడింది.

ఆంధ్రదేశంలో కమ్యూనిస్టుదౌర్జన్యాలు

ఆచార్య రంగా హెచ్చరిక

విజయవాడ, నవంబర్ 30—

ఆంధ్రదేశంలో కృష్ణా, గుంటూరు జిల్లాలలోను, హైదరాబాదు సంస్థానంలోని వరంగల్లు, నల్లగొండ జిల్లాలలోను కమ్యూనిస్టు ప్రచారం నానాటికి హెచ్చుతున్నట్లు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి ప్రతిరోజూ రిపోర్టులు వస్తున్నవి.

పై జిల్లాలలో కమ్యూనిస్టులకు పటుకుబడిగల కేంద్రాలు వున్నవట. ఈ ప్రాంతంలోని కమ్యూనిస్టులు తమతో వ్యతిరేకిస్తున్నవారిపట్ల "కొట్టి-పారిపోవడం" పద్ధతిని అనుసరిస్తున్నారని వార్తలు వస్తున్నవి.

కమ్యూనిస్టులు రజాకార్లనుండి చాలా ఆయుధాలు సేకరించారని ప్రముఖ కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు, దాని ఫలితమే తమతో ఏకీభవించని, తమ నాయకత్వాన్ని అంగీకరించని కాంగ్రెసు వారులపై కమ్యూనిస్టులు ఆయుధాలతో దౌర్జన్యాలు చేయడం, ఆకాశరామన్న ఉత్తరాలతో బెదిరించడం జరుగుతున్నవి. ఇలాంటి లేఖలు కొన్ని కాంగ్రెసు కార్యాలయానికి చేరినట్లు తెలుస్తున్నది.

వైజాగ్ ఇండియాకుకూడా తప్పదని, కమ్యూనిస్టు నాయకత్వం ఎన్నటికైనా ఇండియాకు వస్తుందని ఆ లేఖలలో వున్నది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య రంగా ఈ విషయాన్నిగురించి ప్రస్తావిస్తూ, ఇలా అన్నారు:

"రజాకార్ల పీడకంటె నానాటికి అధికమౌతున్న కమ్యూనిస్టుల హింసాపూర్వకమైన చర్యలను అణచివేయ్యడానికి పైప్రాంతాలకు తగిన మిలిటరీ బందోబస్తుతో ప్రత్యేక అధికారులను నియమించడం అత్యవసరం. ఈ ప్రాంతాలలో ద్వంద్వ ప్రభుత్వ వ్యవహారాలకు స్వస్తిచెప్పబడే కమ్యూనిస్టు మూకలు ఇంకా విజృంభించి, ఇతర ప్రాంతాలలోకూడా భీభత్సం కలిగించగలవు."

చెన్నరాష్ట్రంలోని కృష్ణా, గుంటూరు, జిల్లాలను ఆనుకొని హైదరాబాదులోని నల్లగొండ, వరంగల్లు జిల్లాలు వున్నసంగతి పాఠకులకు విదితమే.

ఈ జిల్లాలలోని స్థానిక సివిక్‌గార్డ్స్, గ్రామపంచాయితీదారులకు తగిన తర్ఫీదు యిచ్చి, సాయుధ మూకల దౌర్జన్యాలను ఎదుర్కొనడానికి తగిన ఆయుధాలను కూడా సప్లయిచేయాలని ఆచార్య రంగా అన్నారు. (ఎ. పి. ఐ)

సింహళం: మిత్రరాజ్యసమితి సభ్యత్వసిద్ధికి తగు తీర్మాన రచనకు ఏర్పాటు

పారిస్, డిసెంబర్ 1—

సింహళానికి కూడా మిత్రరాజ్యసమితిలో సభ్యత్వ మివ్వాలని న్యూజిలండ్ ప్రధాని పీటర్ ఫ్రేజర్ మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో ప్రసంగిస్తూ ప్రతిపాదించారు.

"భద్రతాసంఘంలో వున్న వివిధ వర్గాలవారు తమ పగల సాధింపులకు సింహళాన్ని నష్టపరచడం భద్రతాసంఘం అధికారాలను దుర్వినియోగం చెయ్యడమే కాని, అన్యథా కాజాలదు" అని మిస్టర్ ఫ్రేజర్ ప్రకటించారు.

సింహళదేశానికి మిత్రరాజ్యసమితి సభ్యత్వం ఇవ్వడాన్ని గురించి గంటన్నరసేపు చర్చ జరిగిన తరువాతకూడా సభవారు ఎట్టి నిర్ణయానికి రాజాలకపోయారు.

ఈసంఘంలోవల మొత్తం 58 మంది సభ్యులు కూడా సింహళదేశానికి సభ్యత్వం ఇవ్వడానికి సుముఖులుగానే వున్నారు. కాని, ఇందుకు సంబంధించిన తీర్మానం ముసాయిదా వ్రాయడంలో ఉపయోగించవలసిన పదజాలాన్ని గురించి ఇంకా ఇద్దరు గట్టిపట్టుదలను చూపుతున్నారు.

ఈ తీర్మానం ముసాయిదా వ్రాయడం కోసం ముగ్గురు సభ్యులతో ఒక ఉపసంఘం నియమించబడింది.

ఈ ఉపసంఘంలో సింహళదేశానికి సభ్యత్వమివ్వాలని మొదట ప్రతిపాదించిన ఆస్ట్రేలియా ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ డబ్ల్యు. ఆర్. హాడ్జ్‌సన్, పోలెండు ప్రతినిధి మిస్టర్ జూలియస్ కాట్జ్‌సుచీ, ఫిలిప్పీన్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ కరోల్, పి. రోములో సభ్యులుగా నియమింపబడ్డారు.

బర్మా ప్రతినిధి సూచనను అనుసరించి భద్రతాసంఘంలో సోవియెట్ శాశ్వత ప్రతినిధి వీటో చెయ్యడంవల్ల భద్రతాసంఘం సింహళ దేశం సభ్యత్వానికి అనుకూలంగా సిఫారసు చెయ్యలేదన్న సంగతిని తన తీర్మానంలో ప్రస్తావించకుండా వుండడానికి ఆస్ట్రేలియా ప్రతినిధివర్గం అంగీకరించింది.

ఆస్ట్రేలియా ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ హాడ్జ్‌సన్ మొదట్లో బర్మా చేసిన ప్రతిపాదనను యుక్రేన్ బలపరిచినా అంగీకరించజాలమని స్పష్టంచేశారు. అంతర్జాతీయ కోర్టు అభిప్రాయాన్ని అనుసరించి సింహళదేశపు దరఖాస్తును పునరాలోచించవలసిందని భద్రతాసంఘాన్ని కోరుతున్న పదజాలాన్ని తీర్మానంనుంచి తొలగించివేయవలసినదన్న ఈ ప్రతిపాదనను తిరస్కరించారు.

తూర్పు యూరోపురాజ్యాల ప్రతినిధులు ప్రతిపాదనను నిరాకరిస్తూ, మిత్రరాజ్యసమితి సభ్యత్వానికి దరఖాస్తు పెట్టుకున్న 12 దేశాల దరఖాస్తులను గురించి ఆలోచించవలసిందని భద్రతాసంఘానికి సిఫారసుచేస్తూ స్వీడన్ ప్రతిపాదించిన తీర్మానానికి తాము ఇదివరకే ఓటు చేశామని, అందువల్ల తాము ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా వుంటామని తెలియపరిచారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధి మిస్టర్ సి. జె. జూస్టే ఆస్ట్రేలియా ప్రతిపాదించిన తీర్మానాన్ని పూర్తిగా బలపరిచారు.

సింహళ దేశం సర్వ స్వతంత్రాధికారాన్ని గురించి సోవియెట్ ప్రతినిధి కొన్ని సందేహాలను ప్రకటించడంవల్లనే ఆ దేశపు దరఖాస్తు నిరాకరించబడిందని ఆయన సూచించారు.

ఇకముందు దీనిని గురించి ఎలాంటి సందేహాలు వుండవలసిన ఆవసరంలేదు. కనుక, ఆ దరఖాస్తు అంగీకరించబడవచ్చునని కూడా ఆయన ప్రకటించారు.

ఇండియా ప్రతినిధి శ్రీ శివరావు ఆస్ట్రేలియా తీర్మానాన్ని బలపరిచారు. ఇండియా సింహళ దేశాలమధ్య నెలకొనివున్న వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు ఈ నాటివికావని, గత సంవత్సరం పాకిస్థాన్‌కు సభ్యత్వమిచ్చామని, రాజకీయమైన హోదాకు సంబంధించినంతవరకు సింహళ దేశానికి, పాకిస్థాన్‌కు ఏమీ తేడాలేదు.

పాకిస్థాన్ ప్రతినిధి మిస్టర్ మహమ్మద్‌హుస్సేన్ ప్రసంగిస్తూ మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంవున్న ఇతరదేశాలవంటివలెనే సింహళ దేశానికికూడా ఈ సభ్యత్వానికి అన్ని అర్హతలు వున్నవని అన్నారు.

సింహళదేశపు దరఖాస్తును పునరాలోచించవలసిందని భద్రతాసంఘానికి సిఫారసు చేస్తూ పోలెండు ఒక సవరణను ప్రతిపాదించదలచింది.

జనరల్ రోములో, ప్రసంగిస్తూ, ఇది ఒక సవరణ కాజాలదని, పరిపూర్ణ తీర్మానమనీ దీనిని ఆమోదించజాలమని అన్నారు.

మొదట్లో జనరల్ రోములోతో సహా ఆస్ట్రేలియా, ఫ్రాన్సు, పోలెండ్, యుగోస్లావియా బర్మాదేశాల ప్రతినిధులు సభ్యులుగా ఈ రచనా సంఘం నియమించబడాలని ప్రతిపాదించబడింది. ఈ ప్రతిపాదనకు ఆస్ట్రేలియా ప్రతినిధి కర్నల్ హాడ్జ్‌సన్ తన అభ్యంతరాన్ని తెలియచేశారు.

ఈ కమిటీలో ఇంతమంది సభ్యులు అనవసరమని, ఇప్పుడిప్పుడే సర్వస్వతంత్ర రాజ్యంగా వ్యవహరించబోతున్న సింహళ దేశాన్ని మిత్రరాజ్య సమితిలోనికి ఆహ్వానించడానికి తగు సామర్థ్యం అధికారం తమకు వున్నదని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"రాజకీయ వివాదాలలో ఎన్నడూ జోక్యం కలుగచేసుకొని ఒక దేశానికి కలుగనున్న పదవకాశాలను పాడుచేసేటంతటి సంకుచితత్వాన్ని ప్రదర్శించడానికి భారతసంఘం సభ్యులెవ్వరూ పూనుకొనరని నేను ఆశిస్తున్నాను.

మిత్రరాజ్య సమితిలో సింహళదేశం ప్రతినిధి సర్. ఆలివర్ గూనెతిలకే రాయిటర్ విలేఖరితో సంభాషిస్తూ, నేటిచర్చ సింహళదేశానికి కొంత అనుకూలంగా పరిణమించిందని అన్నారు.

ఈ కొత్త రచనాసంఘం, తన శక్తిసామర్థ్యాలను వినియోగించి స్లావ్ రాజ్యాలతో సహా రాజకీయ సంఘంలో సభ్యులందరు ఏకగ్రీవంగా అంగీకరించగల తీర్మానాన్ని ప్రతిపాదించగలదని నేను ఆశిస్తున్నాను.

తూర్పు బెంగాలులో ఆంగ్లో-పాకిస్థాని

ఢాకా, డిసెంబరు 1—

తూర్పు బెంగాలు ప్రభుత్వం పొలిటికల్ డిపార్టుమెంటు డిప్యూటీ సెక్రటరీ మిస్టర్ డి. ఎల్. నవర్, నేటి మధ్యాహ్నం ఇస్లాంమతాన్ని స్వీకరించారు. ఈ ఇంగ్లీషు యువకుని వయస్సు 29 సంవత్సరాలు. సెక్రటేరియట్ మసీదులో జరిగిన ఈ ఉత్సవానికి దాదాపు 600 మంది ప్రముఖులు హాజరయ్యారు. వీరిలో అనేకమంది ఉన్నతోద్యోగులు, స్థానిక ప్రముఖులుకూడా వున్నారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

ఉత్తరవిశాఖలో ఇరిగేషన్ మహాసభలు

భూములకు నీటిసరఫరా చేయించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి

పెద్దదిమిలి, నవంబర్ 27 —

నవంబర్ 27 వ తేదిన ఈ గ్రామంలో పాత పట్నం తాలూకా ఇరిగేషన్ మహాసభ ఉత్తర విశాఖజిల్లా ఇరిగేషన్ న్యాయసంఘ కార్యదర్శి శ్రీ రవ్వాల రామచంద్ర చౌధరిగారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ దారపు అప్పన్నగారు మహాసభను ప్రారంభించారు. శ్రీ జి. యల్. నాయుడుగారు పతాకోత్సవం జరిపారు. సుమారు 100 మంది ప్రతినిధులు విషయనిర్ణయ సభలో పాల్గొన్నారు. బహిరంగ సభకు రైతులు, కూలీలు, తదితరులు సుమారు వెయ్యిమంది హాజరైనారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ యల్. యల్. దాసుగారు నాయకులను సభికులకు పరిచయం చేశారు. నీటి కాలువలను తవ్వి చెయ్యవలసిన ...

ఇచ్ఛాపురంలో

హరిపురంలో

టెక్కలిలో

హిందూపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

(మన విలేఖరి)

హిందూపురం, నవంబర్ 30 —

హిందూపురం మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం నవంబర్ 29 వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీ కట్టా వెంకటశేషయ్యగారి అధ్యక్షతను మునిసిపల్ ఆఫీసులోనే జరిగింది.

శ్రీ యం. డి. ప్రకాశ్ గారు క్రింది తీర్మానాన్ని ప్రతిపాదించారు.

24 వ తేదీన హైస్కూలులో జరిగినహిందూ ముస్లిం విద్యార్థుల కొట్లాటకు ప్రధానోపాధ్యాయుల అసమర్థతవల్ల, అజాగ్రత్త కారణం. కాబట్టి సదరు ప్రధానోపాధ్యాయునికి బదులుగా ఆయన స్థానంలో మరొకరిని నియమించవలసిందని ఆయన కోరారు.

ఈ ప్రతిపాదనను శ్రీ కె. కె. రామలింగయ్యగారు బలపరచారు. కొట్లాటను గురించి విచారణ జరపడానికి, పోలీసు, పట్టణ కాంగ్రెస్ వారు ఈ విషయమై పెడుతున్న ముహూర్తాన్ని గురించి ...

కంట్రోల్స్ పట్ల నిరసన

కర్నూలు పౌరసభలో తీర్మానం

శ్రీ మరుపిళ్ళ చిట్టి

నూజివీడులో జన్మదినోత్సవం

ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యవర్గ సమావేశం

యలమంచిలి

ఎలమంచిలి బోర్డు హైస్కూలుకు చెందిన శ్రీ నరసింహరాజు ఎండోమెంటు వార్షికోత్సవం తూర్పు గోదావరిజిల్లా బోర్డు విద్యాశాఖాధికారి శ్రీ కంభంపాటి రామశాస్త్రిగారి అధ్యక్షతను జరుపబడింది. ఈ సందర్భంలో విద్యార్థుల ప్రదర్శనం కూడా ఏర్పాటు చెయ్యబడింది. "బలి" అనే సాంఘిక నాటకం విద్యార్థులచే ప్రదర్శింపబడింది. అధ్యక్షులు విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

తూర్పుగోదావరిజిల్లా చేరంగి దొడ్డపల్లి పుష్పగిరి సత్యనారాయణ భాగవతారు ఈ గ్రామంలో శ్రీ రంగా వెంకటస్వామిగారి ...

పోతవరం

ఈ గ్రామంలో పశ్చిమగోదావరిజిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇందుకూరి సత్యనారాయణ రాజుగారి అధ్యక్షతను గ్రామ యువజన సంఘ సభలు జరిగినవి. పశ్చిమ గోదావరిజిల్లా యువజనకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ... పతాకోత్సవం చేశారు. పశ్చిమగోదావరిజిల్లా రైతు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కోదూరి రాముడాయ వర్మగారు ప్రసంగిస్తూ, ... సంఘావలోకనం చేశారు. ... సభ ముగిసింది.

వడలికిపురం

రాజమండ్రి

మదనపల్లి

తాడేపల్లిగూడెం

సంగపురం

ఏలూరు

నరసన్నపేట

రాజోలు

గుడివాడ

రావూరు

ప్రొద్దుటూరు

తంబళ్లపల్లె

మద్యనిషేధ చట్టం కింద అరెస్టులు, శిక్షలు

యలమంచిలిలో

యలమంచిలి, నవంబర్ 29 —

యలమంచిలి ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ జనాబ్ ... సాహెబ్ తన సిబ్బంది సహాయంతోను, కాంగ్రెస్ ప్రచారకులు శ్రీ ... సహాయంతోను యిద్దటికి 4 మైళ్ళదూరంలో ఉన్న కొత్తూరు గ్రామంలో రామదాసు అప్పడు తోక అనే వానియిల్లు సోదా చేసి 3 డ్రాములు సారాయిని పట్టుకొని అతనిపై యలమంచిలి సబ్ మేజిస్ట్రేటు కోర్టులో కేసు దాఖలు చేయగా వానికి 6 నెలలు కఠినశిక్ష విధింపబడింది.

రాజమండ్రిలో

రాజమండ్రి, నవంబర్ 29 —

గాంధీ జాతీయ స్మారకనిధికి రేపల్లె పంచాయితీబోర్డు విరాళం

(మన విలేఖరి)

రేపల్లెలో హిందీపరీక్షల నిలుపుదల

(మన విలేఖరి)

అసవారిప్లాలపై నిషేధం

గుడివాడలో యిద్దరు

జట్కాబండి కిందపడి యువకుని మరణం

అస్థాన పండిత పదవి

రాయలసీమలో మరొక వయోజన విద్యా శిక్షణ కేంద్రం

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను సభ

మదనపల్లె(?), నవంబర్ 25 —

నేడు ఈ గ్రామంలో ... ప్రభుత్వ మూడవ వయోజన విద్యాశిక్షణ కేంద్రం నెలకొల్పబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు ఆంధ్రదేశ వయోజనవిద్యా గౌరవ డైరెక్టర్ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు అధ్యక్షత వహించారు.

అనంతపురం డివిజనల్ ఇన్స్పెక్టర్ శ్రీ యస్. పద్మనాభరెడ్డిగారు సభను ప్రారంభించారు.

చిత్తూరుజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. రఘు నాదన్ గారు యిక్కడ నడుపబడుతున్న రాత్రి పాఠశాలలలోని లోటుపాటను వివరించారు.

కార్మికులకు విద్యుత్ సరఫరా

ఏలూరులో ప్రభుత్వోద్యోగుల కృషి

ఏలూరు, నవంబర్ 30 —

నిన్న సాయంకాలం ఏలూరులో విద్యుత్ దొరకక పోవటం, ముఖ్యంగా కార్మికులు పడుతున్న ఇబ్బందులను గూర్చి జిల్లా కలెక్టర్ శ్రీ బి. యస్. విశ్వనాథ అయ్యర్ గారికి తెలియజేయటానికి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి నాయకత్వాన శ్రీయుతులు ... అప్పలస్వామి, ... సత్యనారాయణ, ... వెళ్లారు.

కలెక్టరు వారు చెప్పినదంతా సావకాశంగా విని వెంటనే ప్రజలకు విద్యుత్ లభించేటట్లు ఏర్పాట్లు చేస్తామని, కార్మికులకు కలసి సహాకార సంఘాలు ఏర్పాటు చేసుకొంటే, తాము ప్రత్యేకించి సాయం చేసి, ఆ సంఘాలద్వారా సభ్యులకు విద్యుత్ సరఫరా చేయిస్తానని కూడా ఆయన చెప్పారు.

జయపూర్ కాంగ్రెస్ మహాసభ కార్యక్రమం

ఆహ్వానసంఘంవారి ప్రకటన

జయపూర్, డిసెంబర్ 1.— జయపూర్ కాంగ్రెసు మహాసభ సందర్భంలో ఆ వారంరోజులలో క్రింది కార్యక్రమాన్ని అనుసరించి పలు సమావేశాలు జరుగగలవని ఆహ్వానసంఘం ప్రకటించింది.

డిసెంబర్ 10–11 తేదీలు:— న్యూ ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం, అవసరమైతే డిసెంబర్ 12 వ తేదీనికూడా ఈ సమావేశం జరుగుతుంది.

డిసెంబర్ 14:— సర్వోదయ ప్రదర్శన ప్రారంభోత్సవం.

డిసెంబర్ 15:— కాంగ్రెస్ మహాసభాధ్యక్షులుగా ఎన్నుకోబడిన డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఉదయం స్పెషల్ రైలులో ఢిల్లీనుంచి బయలుదేరి, మధ్యాహ్నం రెండు గంటలకు జయపూర్‌కు వస్తారు. ఆయనకు జయపూర్ స్టేషన్‌లో ఆహ్వాన సంఘం సభ్యులు స్వాగతమిస్తారు. జయపూర్ రైల్వే కార్మికులు బహూకరించిన గాంధీజీ విగ్రహాన్ని డాక్టర్ పట్టాభిగారు జయపూర్ స్టేషన్‌కు వెలుపల ఆవిష్కరిస్తారు. ఆ తరువాత, చాందోపోల్ కార్నర్ నుంచి జయపూర్ మ్యూజియంవరకు ఊరేగింపుతో తీసుకువెళ్తారు. అక్కడ మ్యూజియంలో ఆయనకు పౌరసన్మాన పత్రం సమర్పిస్తారు. నవంబర్ 22 వ తేదీని మీరట్‌నుంచి బయలుదేరిన అఖండజ్యోతి ఈ ఊరేగింపుకు ముందు వుంటుంది.

డిసెంబర్ 16: నూతన రాష్ట్రపతిచే ఉదయం 8-30 గంటలకు పతాకవందనోత్సవం. అనంతరం అధికారరీత్యా ప్రతిపాదించవలసిన తీర్మానాల ముసాయిదాలను తుదిసారి పరిశీలించడానికి కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఉదయంపూట కొంతసేపు జరుగవచ్చును. మధ్యాహ్నం రెండు గంటలకు ఎ. ఐ. సి. సి. సమావేశం. ఆ తరువాత అదే విషయ నిర్ణయసభగా వ్యవహరించగలదు.

డిసెంబర్ 17: ఉదయం, సాయంత్రం రెండు పూటలా విషయ నిర్ణయసభ సమావేశం.

డిసెంబర్ 18, 19 తేదీలు [illegible] ... కాంగ్రెసు మహాసభ సమావేశం. డిసెంబర్ 18 వ తేదీ మధ్యాహ్నం ప్రారంభమవుతుంది. అవసరమైతే డిసెంబర్ 20వ తేదీని కూడా ఈ సమావేశం జరుగుతుంది. [illegible]

జయపూర్ కాంగ్రెస్‌కు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 30.— జయపూర్ కాంగ్రెస్ మహాసభ ఏర్పాటులకు కావలసిన పరికరాలు, ఆహారపదార్థాల రవాణాకుగాను 1,256 వేగన్లు ప్రత్యేకంగా రైల్వేశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలియచేశారు. [illegible] ... సిమెంటు, గుడారాలు, ఇప్పటికే చేర్చబడినవి ఇంక ఆహారపదార్థాలకు సంబంధించినంతవరకు 11 పంచదార, 51 వేగనుల గోధుమలు అప్పుడే వేగనుల జయపూర్‌కు చేర్చబడినవి. టెలిఫోను సౌకర్యాలకు కావలసిన సామానులు, ఇతర పనిముట్లు దాదాపు 162 వేగనులలో పంపించబడినవి.

హైదరాబాద్‌లో ధాన్యం లెవీ

పాత విధానాన్ని సవరించాలని స్టేట్ కాంగ్రెస్ కమిటీ విజ్ఞాపన

హైదరాబాద్, డిసెంబర్ 1.— అఖిల హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కమిటీ సభ నేటి సాయంత్రం తిరిగి ప్రారంభమైనపుడు ఆహార సమస్యను గురించి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రస్తుతం అమలులోవున్న ధాన్యం లెవీ విధానాన్ని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సవరించాలని ఈ తీర్మానంలో వివరించబడింది ఈ తీర్మానానికి ప్రతిపాదించబడిన చిన్న సవరణ కూడా ఆమోదించబడింది.

ఈ తీర్మానాన్ని మిస్టర్ మాణిక్‌చంద్ పహాడే ప్రతిపాదించగా శ్రీ ముకుందరావు పఠాన్‌కర్ బలపరిచారు.

నిజాం నిరంకుశపరిపాలనలో ఒక సూత్రం, ఒక ప్రాతిపదిక అంటూ ఏదీలేకుండా ఆహార విధానం వుంటూ వచ్చిందని, ధాన్యం లెవీగాని, ధాన్య సేకరణగాని మొత్తంగా విఫలమైందని మధ్యతరగతి ప్రజలకు, రైతు[illegible] ... చంద్ పహాడే వివరించారు భూమిప్రకారం లెవీని నిర్ణయించే విధానాన్ని అమలు జరపగలపని వెనుకటి ప్రభుత్వం ఆమోదించినప్పటికీ దాన్ని ఆ ప్రభుత్వం అమలు జరపలేదని వివరిస్తూ, జిల్లా, తాలూకా ఆహార సంఘాలను పునర్నిర్మించవలసిన ఆవశ్యకతను విశదీకరించారు.

సంస్థానం పరిసరాలలో వున్న రాష్ట్రాలలో అమలులోగల ధరలతో సమానంగా సంస్థానంలో ధాన్యాదుల ధరలను నిర్ణయించవలసిన అవసరాన్ని కూడా విపులీకరించారు.

బాగా సాగవుతున్న భూములలో మాగాణి భూములను కూడా చేర్చాలని శ్రీ సీతారామరెడ్డిగారు ఈ తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదించగా దానిని శ్రీ మాణిక్‌చంద్ పహాడే ఆమోదించారు.

ఈ తీర్మానాన్ని గురించి సభాధ్యక్షుడు స్వామి రామానందతీర్థ ఉపన్యసిస్తూ, తక్షణం ప్రభుత్వం అమలు జరపవలసిన చర్యలు మాత్రమే ఈ తీర్మానంలో పొందుపరచబడినవని, ఈ సభ[illegible]

శరణార్థుల సమస్య

[illegible]

సోషలిస్టుల సవరణ త్రోసివేత

[illegible]

తక్షణం తీసుకోవలసిన చర్యలు

[illegible]

ఆఫ్ఘన్ వాసులకు హెచ్చరిక

హైదరాబాద్, డిసెంబర్ 1.— [illegible]

సిడ్నీ కాటన్ చేరవేసిన "మందులు"

సికిందరాబాద్, డిసెంబర్ 1.— పోలీసు చర్య ప్రారంభం కాకపూర్వం ఇండియా ప్రభుత్వం విధించిన ఆజ్ఞలను ఉల్లంఘిస్తూ "మందులు" తీసికొని వెళుతున్నట్లు చెబుతూ అనేకసార్లు కరాచీనుంచి హైదరాబాద్‌కు విమానాలను తీసుకొని వచ్చిన ఆస్ట్రేలియా వైమానికుడు సిడ్నీ కాటన్ 10 వేల రైఫిల్స్, ఆరువేల స్టెన్ తుపాకులు, ఒక అమెరికన్ టాంకు విధ్వంసక శతఘ్ని, టాంకు విధ్వంసక శతఘ్నులు చిన్నవి నాలుగు, టాంకులు పురోగమించకుండా వాటడానికి వీలైన మందుగుండు, తదితర ఆయుధాలను హైదరాబాద్ సంస్థానానికి చేరవేసినట్లు రికార్డులలో బయటపడిందని విన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ మిలిటరీ గవర్నర్ వెల్లడించారు.

(యు. పి. ఐ.)

భోపాల్ సంస్థానం భవితవ్యం

మాల్వా యూనియన్‌లో చేరాలని హెచ్చరిక

మధ్య భారత్ కాంగ్రెస్ తీర్మానం

(మన విలేఖరి)

గ్వాలియర్, డిసెంబర్ 1.— [illegible]

కాంగ్రెస్ వాదులపై క్రమశిక్షణ చర్య

రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాలు పాటించవలసిన ముఖ్య నిబంధనలు

నాగపూర్, డిసెంబర్ 1.— [illegible]

చెన్నరాష్ట్రంలో క్రిమినల్ కేసులు

మద్రాసు, డిసెంబర్ 1.— [illegible] ... 636,134 క్రిమినల్ కేసుల విచారణ జరిగింది. 1947 లో 709,462 క్రిమినల్ కేసుల విచారణ జరిగింది. [illegible] ... 128, 334 కేసులు ... 51, 62, 311 ... 124, 914 ... 54, 76, 459 [illegible]

గేదెను దొంగిలించినందుకు శిక్ష

విజయవాడ, నవంబర్ 29.— [illegible] ... 379 సెక్షన్ కింద ... శిక్ష విధించబడింది.

సంస్థానాల వ్యవసాయక సమస్యలు

నూతన రాష్ట్రపతిచే ప్రత్యేక కమిటీ నియామకం సంభవమా ?

మద్రాసు, డిసెంబర్ 1.— [illegible]

మద్రాసు, డిసెంబర్ 1.— [illegible]

"కాలానుగుణంగా భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి పండితులు పూనుకోవాలి"

—సర్ యస్. వి. రామమూర్తిగారి ఉద్బోధ

విజయవాడ, నవంబర్ 28.— శ్రీ మదమ్మృతానందనాథ సర్వతంత్ర స్వతంత్ర కళాశాల చతుర వార్షికోత్సవం నేడు సర్. యస్. వి. రామమూర్తిగారి అధ్యక్షతను అమృతభాండారంలో జరిగింది. సభకు విద్యార్థులు, పురప్రముఖులు పలువురు హాజరైనారు.

శ్రీ దంటు శ్రీనివాసశర్మగారు, "చుండూరు వెంకటరెడ్డి ఛారిటీస్ ట్రస్టు" నివేదికను చదివారు దానిలో ఆయన ఏ పరిస్థితులలో, ఏ ఆశయాలతో ఈ కళాశాల స్థాపించబడ్డదీ తెలియజేస్తూ నేటి వరకు కళాశాల నిర్వహించిన కృషిని వివరించారు.

తరువాత శ్రీ రామమూర్తిగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు:

"సంస్కృత కళాశాలను నెలకొల్పు వారియెడ నాకు అమితమగు సౌహార్దము గలదు.

"పాశ్చాత్య పాండిత్యమునకు గల ఆదరము, పోషణ సంస్కృత పాండిత్యమునకు లేదు. అంగడిలోని ఒక రొట్టెముక్క కున్న విలువ ఒక పద్యమునకు లేదు. పొట్ట పోసుకొనుటకు ఉపకరించు [illegible]

జిల్లాబోర్డు ఉద్యోగాలు

నియమావళిలో మార్పుకు మద్రాస్ ప్రభుత్వం ఆలోచన

మద్రాసు, డిసెంబర్ 1.— [illegible]

నూతనభవనాల నిర్మాణానికి పరికరాలు

మద్రాస్ ప్రభుత్వం హెచ్చరిక

మద్రాసు, డిసెంబర్ 1.— [illegible] ... ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

రాయలసీమ విద్యార్థి మహాసభ అనంతపురంలో డిసెంబర్ 4, 5 తేదీలలో జరుగుతుంది. మహాసభకు భారత సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ తె. వి. మీనన్ అధ్యక్షత వహిస్తారు.

విశేష వీధి

నవరసు రేటు

మద్రాసు, డిసెంబర్ 2—

అమ్మకం పమ్మ	రు. అ. పై.
పకరం బిల్లకలు	75. 8.0
పాట్లా బంగారం	114 4.0
మూసా బంగారం	112. 0.0
వెండి బంతులాలు	179. 0.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(581 కిానులు) మెసిన్ వరకు కొత్తది బజారు ధర		146. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	816.0.0	817. 0.0

కొబ్బరినూనె

(33 కిాప్లు) గల పల్లి 1 8	88. 0.0

ఆముదం

500 కిాప్లు) బారువ	165. 0.0

పంచదార

(2అందరు) "కాన్‌పూర్"	105.8.9	106. 8.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 1—

నేటి ఓపెనింగు	32 24
నేటి క్లోజింగు	92.14

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ తదియ శుక్రవారం డిసెంబర్ 3-వ తేదీ

తదియ రాత్రి 10.45 గంటలవరకు
పూర్వాషాఢ నక్షత్రం తె॥ 3.15 గంటలవరకు
వర్జ్యం: పగలు 12.13 నుంచి 1.53 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శనివారం, డిసెంబర్ 4]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు [illegible]

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7.10 [illegible]

రాజమండ్రిలో అగ్నిప్రమాదం

రాజమండ్రి, నవంబర్ 30.— [illegible] ... వున్న హరిజనపేటలో అగ్నిప్రమాదం సంభవించి 50 ఇండ్లు పూర్తిగా కాలిపోయినవి 200 మంది నిరుపేద హరిజనులు నిలువ [illegible] బాధపడుతున్నారు ఈ అగ్నిప్రమాద బాధితులకు శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘంవారు మిల్లువారి ధనసహాయంతో భోజనాలు పెడుతూవున్నారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press. Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road. Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 287
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం 4-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806630

బ్రిటిష్ నాణ్యాలు: ఇండియా చక్రవర్తిత్వ ప్రస్తావన తొలగింపు

లండన్, డిసెంబర్ 2—

"ఇండియా చక్రవర్తి" అనేమాటకు లాటిన్ భాషలో సాంకేతికమైన "ఇండ్, ఇంప్" అనే మాటలు 1949 సంవత్సరంలో ముద్రించనున్న నాణెములనుంచి తొలగించబడగలవని, బ్రిటిష్ రాజబిరుదావళిలో ఈ మార్పును వివరిస్తూ ఇంతవరకు రాజ ప్రకటన వెలువడక పోయినందున ఈ నెలాఖరుకు 1948 సంవత్సరంలో ముద్రించబడగల నాణెములపై ఈ మాటలు తొలగించబడబోవని తెలుస్తున్నది.

డాక్టర్ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—

ప్రపంచ వైజ్ఞానిక సమితి కార్యనిర్వాహక వర్గానికి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు.

ప్రపంచ వైజ్ఞానిక సమితి ఏర్పడిననాటినుంచి, డాక్టర్ రాధాకృష్ణన్ కార్యవర్గంలో సభ్యుడుగా వుంటున్నాడు.

కార్యవర్గ సమావేశాలలోను, ఇతర సమావేశాలలోను ఆయన చేస్తున్న కృషి అందరికీ ప్రశంసాపాత్రమైంది.

స్వతంత్ర భారత ప్రజాస్వామ్యపౌరునికి సప్తవిధ స్వాతంత్ర్యాలు

ప్రాథమికస్వత్వాలకు సంబంధించిన సూత్రావళికి రాజ్యాంగపరిషత్తు సమ్మతి

సమంజసమైన పరిమితులను విధించడానికి మాత్రమే ప్రభుత్వానికి అధికారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3—

పౌరస్వాతంత్ర్యాల విషయమై, ప్రాథమిక స్వత్వాల విషయమై రాజ్యాంగపు ముసాయిదాలో పొందుపరచబడిన సూత్రావళిని శ్రీ కె. ఎమ్. మున్షీ, పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవా, డాక్టర్ అంబేడ్కర్‌లు ప్రతిపాదించిన సవరణలతో, నేడు జరిగిన రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది. ఇండియా ప్రజానీకానికి ఇది "స్వేచ్ఛా ప్రణాళిక" అనీ, రాజ్యాంగ విధానమంతటిలోను అత్యంత విషమసమస్యగా పరిణమించగల సూత్రావళి ఇదొక్కటేననీ ఈ సందర్భంలో పెక్కుమంది సభ్యులు వక్కాణించారు.

ప్రజాశ్రేయస్సు దృష్ట్యా కొన్ని కొన్ని పరిస్థితులలో ఈ స్వాతంత్ర్యాలను కుంచించడానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే నిబంధనలు కూడా ఈ సూత్రంలో పొందుపరచబడివున్నవి. అయితే, ప్రభుత్వం విధించగల పరిమితులు సమంజసంగా వుండాలని పండిట్ భార్గవా ప్రతిపాదించిన సవరణ నిర్దేశిస్తున్నది. ప్రభుత్వాదేశాలలో ఇట్టి సామంజస్య మున్నదో లేదో ఎప్పటికప్పుడు నిర్ణయిస్తూ, పౌరుల హక్కులకు రక్షణ కల్పించే బాధ్యత కోర్టులదేనని పండిట్ భార్గవా వివరించారు.

ప్రాథమిక హక్కుల అధ్యాయంలోని 13 వ సూత్రం ప్రకారం పౌరులందరికీ కింది విధమైన స్వాతంత్ర్యాలు వుండగలవు.

(1) వాక్స్వాతంత్ర్యం, ప్రకటనస్వాతంత్ర్యం;

(2) ఆయుధాలులేకుండా శాంతియుతంగా సమావేశం కావడానికి స్వాతంత్ర్యం;

(3) సంఘాలను, యూనియన్‌లను యేర్పాటు చేసుకోడానికి స్వాతంత్ర్యం;

(4) దేశమంతటా (ఇండియా) సంచరించడానికి స్వాతంత్ర్యం;

(5) ఇండియాలోని ఏ ప్రాంతంలోనయినా నివసించడానికీ, స్థిరపడిపోవడానికీ స్వాతంత్ర్యం;

(6) ఆస్తిపాస్తులను ఆర్జించుకోవడానికీ, కలిగివుండడానికీ, పరిష్కరించుకోడానికీ స్వాతంత్ర్యం;

(7) ఏదైనా వృత్తిచేసుకోడానికీ, ఉద్యోగం చేసుకోడానికీ, వాణిజ్య, వ్యాపారాలు చేసుకోడానికి స్వాతంత్ర్యం.

ప్రభుత్వ భద్రతకు భంగం కలిగేవిధంగా, లేక ప్రభుత్వాన్ని కూలద్రోయ్యడానికి పురికొలిపే విధంగా—చెయ్యబడే నిందలకు, వ్యాప్తి కావించబడే అపవాదులకు సంబంధించిన విషయాలలో శాసననిర్మాణానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే క్లాజునుంచి "రాజద్రోహం" అనేపదాన్ని ఎత్తివెయ్యడానికి శ్రీ కె. ఎం. మున్షీ ప్రతిపాదించిన సవరణ ఆమోదించబడింది.

"రాజద్రోహం" అనే పదానికి చాలా వ్యాప్తి వుంటుందనీ, దానిని సరిగా నిర్వచించడం అవసరమనీ, ప్రభుత్వాన్ని సరైన దృక్పథంతో విమర్శిస్తే అది రాజద్రోహం కానేరదని, ఈ విషయాన్ని విస్పష్టం చెయ్యడానికే తన సవరణ వుద్దిష్టమయిందనీ శ్రీ కె. ఎమ్. మున్షీ నిన్న ఈ సవరణను ప్రతిపాదిస్తూ వుద్ఘాటించాడు.

ఈ సూత్రంలోని క్లాజులలో ఏమి పేర్కొనబడినప్పటికీ, కొన్ని పరిస్థితులలో పౌర స్వాతంత్ర్యాలను కుంచించడానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే ప్రస్తుత శాసనాలను ఇక ముందుకూడా అమలుపరచడానికి ఎట్టి ఆటంకం కలుగబోదని డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణ తాత్పర్యం.

పత్రికా స్వాతంత్ర్యం నిమిత్తంకూడా సూత్రంలో ఒక ప్రత్యేక నిబంధన పొందుపరచబడాలని చర్చ సమయంలో చెయ్యబడిన సూచనను డాక్టర్ అంబేడ్కర్ నిరాకరిస్తూ, పౌరులందరికీ వాక్స్వాతంత్ర్యం, ప్రకటన స్వాతంత్ర్యం వుండగలదని పొందుపరచబడిన సూత్రం చాలా సమగ్రంగా వున్నదనీ, పౌరులకు ఎట్టిహక్కులు వుండగలవో పత్రికలకుకూడా అట్టి హక్కులే వుండగలవనీ వుద్ఘాటించాడు.

పరిమితులు అవసరమే

సేఠ్ గోవిందదాస్ మాట్లాడుతూ, ప్రస్తుత సంక్షుభితపరిస్థితులను, ఇండియాలోని పరిస్థితులను పరిశీలించినట్లయితే, దేశభద్రత దృష్ట్యా ఇట్టి నిరోధాలు కొంతవరకు అవసరమనే తోస్తుందనీ ఆయుధాలు లేకుండా సమావేశం కావడానికి స్వాతంత్ర్యముండడం హర్షదాయకమనీ, కాని ఆస్తిపాస్తులను సముపార్జించుకోడానికీ, కలిగివుండడానికీ పరిష్కరించుకోడానికీ స్వాతంత్ర్యమిస్తున్న నిబంధనలు మాత్రం తనకు తృప్తికరంగా లేవని ఉద్ఘాటించాడు.

అనంతరం సయ్యద్ కరీముద్దీన్ యిలా అన్నాడు:

"ప్రాథమిక హక్కులకు సంబంధించిన 13 వ సూత్రం రాజ్యాంగాని కంతకు ప్రాణ సమమని చెప్పాలి. అయినప్పుడు, ప్రాథమిక హక్కుల విషయంలో జోక్యం చేసుకొనే అధికారాన్ని శాసనసభలకు యివ్వకూడదు. ఈ నాడు పెక్కు రాష్ట్రాలలో ప్రజాశాంతి రక్షణ చట్టాలు అమలులో వున్నవి. ఎన్నో అరెస్టులు, సోదాలు అక్రమంగా జరుగుతున్నాయి. అయినప్పటికీ, ఇప్పుడు అమలులో వున్న శాసనాలు నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చిన పిమ్మట కూడా గుర్తించబడగలవని ఈ సూత్రం నిర్దేశిస్తున్నది. ప్రస్తుతం దేశంలో విపరీత విపత్కర పరిస్థితులు యేర్పడివున్నమాట వాస్తవం. కాని, ఆ పరిస్థితులనే దృష్టిలో వుంచుకొని రాజ్యాంగ నిర్మాణానికి పూనుకోకూడదు. ప్రాథమిక హక్కులను అన్వయించే అధికారం శాసనసభలకే యిస్తే, అవి రాజ్యాంగ విధానపులక్ష్యాలనే తారుమారు చేస్తవి. అందుకనే, అమెరికాలో, ప్రాథమిక హక్కులకు అన్వయం చెప్పే అధికారం సుప్రీంకోర్టుకు యివ్వబడింది.

"వివిధ మతవర్గాలవారు తమ మతధర్మాలను, సిద్ధాంతాలను అనుసరించడానికి పరిపూర్ణంగా స్వేచ్ఛ వుండాలని మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ చేసిన సవరణను నేను బలపరుస్తున్నాను."

కొండజాతులవారి ధనుర్బాణాలపై నిషేధం?

అనంతరం శ్రీ జైపాలసింగ్ మాట్లాడుతూ ఇలా అన్నాడు:

"ఒక క్లాజులో "షెడ్యూల్‌లో పేర్కొనబడిన కొండజాతులవారు "అనే పదాన్ని ఎత్తివేసి దానిబదులు "ఆదిమనివాసులైన కొండజాతులవారు" అనే పదాన్ని డాక్టర్ అంబేడ్కర్ ప్రయోగించారు. ఇలా ఎందుకు చెయ్యవలసివచ్చిందో వివరించాలని నాకోర్కె. షెడ్యూల్డు ప్రాంతాలకు వెలుపల నివసించే లక్షలాది ఆదిమనివాసుల విషయంలో ఎట్టి సౌకర్యాలు కల్పించబడుతున్నవో తెలిసికోవాలని కూడా నా ఆకాంక్ష. ఉదాహరణకు పశ్చిమబెంగాల్ రాష్ట్రం షెడ్యూల్డ్ ప్రాంతంకాదు. కాని, ఈ రాష్ట్రంలో ఎంతోమంది ఆదిమనివాసులువున్నారు. మరి, వీరి శ్రేయస్సును గురించి ఆలోచించేది ఎవరు?

"ఆయుధాలు లేకుండా సమావేశంకావడానికి పౌరులందరికీ స్వాతంత్ర్యముండగలదని పేర్కొనబడుతున్నది. ఆదిమనివాసులు సాధారణంగా వినియోగించె ధనుర్బాణాలుకూడా ఆయుధాలుగానే పరిగణిస్తారు కాబోలు. ఇది చాలా అన్యాయం. మేము అటవీ ప్రాంతాలలో నివసిస్తూ వుంటాము. ఆయుధాలు లేకుండా అక్కడ కాలంగడపడం అసంభవం. బీహార్ రాష్ట్రానికి చెందిన పరిషత్సభ్యులు కొందరు, సాయుధమైన రక్షకదళాలు లేనిదే తిరిగి నియోజకవర్గాలకు చేరుకోలేరనే నా విశ్వాసం.

"పైన, కొండజాతులవారు ఆ విధంగా ఆయుధధారణ చెయ్యడం మతసంప్రదాయంకూడా. ఈ ఆచారాన్ని రాజ్యాంగపరిషత్తు నిషేధిస్తే మాత్రం కొండజాతులవారి ఆగ్రహం తెలియక తప్పదు.

శ్రీ రణవీర్‌సింగ్ సూత్రంలోని నిబంధనలను సమర్థిస్తూ ఇలా అన్నాడు:

"అన్ని నిబంధనలు బాగానేవున్నవి. కాని, ఆస్తిపాస్తులు సంపాదించుకోడానికీ, వాటిని కలిగివుండడానికీ పరిష్కరించుకోడానికీ ప్రతివారికీ స్వాతంత్ర్య మివ్వడం నాకు నమ్మకంకాదు

[మిగతా 2 వ పేజీలో]

అమోఘాయుధం

న్యూయార్క్, డిసెంబర్ 3—

గాంధి మహాత్ముడు ఉపదేశించిన అహింసా సూత్రం "నిరాయుధ ప్రజలకు తిరుగులేని ఆయుధం" అని అమెరికాలో అనన్య ప్రచారంగల "టైమ్స్" పత్రిక వ్రాసింది. గాంధీజీ సిద్ధాంతాలను వివరిస్తూ, శ్రీ ఆర్. ఆర్. దివాకర్ "సత్యాగ్రహ" అన్న పేరుతో వ్రాసిన పుస్తకాన్ని సమీక్షచేస్తూ, దక్షిణాఫ్రికాలో న్యాయవాదిగా వున్నపుడు రైలు కండక్టర్ కొట్టినప్పటికీ తాను కూర్చున్న స్థానంనుంచి గాంధీజీ లేవలేదని, ఈ సంఘటనే తదనంతరం జరిగిన చరిత్రకు నాందియని వివరించి, ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:—

"గాంధీజీ అహింస ఒక ఆయుధంకంటె ఎంతో ఉత్కృష్టమైనది. అతి పవిత్రంగా జీవించడానికి ఇది ఒకసూత్రం. దీనినే ఆయన సత్యాగ్రహమనేవారు. సత్యం, అహింసల పట్ల తనకుగల విశ్వాసాన్ని సమర్థించుకుంటూ గాంధీజీ వ్రాసిన వ్యాసాలనుంచి ఆయన ఉపన్యాసాలనుంచి కొన్నిభాగాలు ఇందులో పొందుపరచబడినవి."

అమెరికా విదేశాంగ మంత్రితో మదాం చాంగ్ సమావేశం

వాషింగ్టన్, డిసెంబర్ 2—

మదాం చాంగ్‌కై-షేక్ నేడు యునైటెడ్ స్టేట్స్ విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్‌ను కలుసుకొంది.

అయితే, వీరు జరిపిన చర్చపై ఎట్టి అధికార ప్రకటన వెలువడలేదు.

వాషింగ్టన్‌లో వుండగా మదాం చాంగ్‌కై-షేక్‌ను చూడడానికి ప్రెసిడెంట్ ట్రూమన్ సమ్మతించాడని అమెరికన్ విదేశాంగకార్యాలయం ప్రకటించింది.

మెకార్థర్ సేనాని చైనాకు వెడుతాడన్న వదంతులు నిజంకావని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నారు.

చైనా విషయంలో ఇదమిత్థమని ఒక నిర్దిష్ట విధానాన్ని నిర్ణయించడం దుర్ఘటమని సైనిక, రాజకీయోద్యోగులు అన్నారు.

కమ్యూనిస్టులు యాంగ్‌ట్సీ నదివరకు రాగలిగితే ఉత్తర చైనాలో ప్రత్యేక ప్రభుత్వాన్ని స్థాపించుకోవచ్చునని వీరు సూచించారు.

దక్షిణ చైనాలో ఏ మారుమూలనైనా జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ ప్రభుత్వం వున్నంతకాలం కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించబోదనికూడా వీరు అన్నారు.

ఇటుపైనకూడా విదేశమంత్రి మార్షలే

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 2—

ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ఇక్కడ జరిపిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, తాను ప్రెసిడెంట్‌గా తిరిగి ఎన్నుకోబడిన తర్వాత విదేశాంగ మంత్రిగా వుండబోవడానికి మిస్టర్ మార్షల్ అంగీకరించాడని అన్నాడు.

తాను ప్రెసిడెంట్‌గా వున్నంతకాలం జర్మనీలో యుద్ధానికి ముందుగాని, యుద్ధకాలంలోగాని వున్నట్టిగుత్త వ్యాపారానికి ఎప్పుడూ సమ్మతించననికూడా ఆయన అన్నాడు.

బటేవియా, డిసెంబర్ 2—

ఇండొనీసియాలో రిపబ్లిక్‌కు చెందని ఇతర ప్రాంతాల, రాష్ట్రాల ప్రతినిధులతో ఇంతవరకు రిపబ్లిక్‌తో సాగిన రాయబారాల పరిణామాన్ని గురించి చర్చించి ఆదివారంనాడు తిరిగి హాలెండుకు బయలుదేరుతారని నేడు ఇక్కడ ప్రకటించబడింది.

సింహళం: సభ్యత్వం దరఖాస్తుకు మిత్రరాజ్య సమితి ఉపసంఘం సమ్మతి

పారిస్, డిసెంబర్ 2—

మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం కొరకు లంక పెట్టుకొన్న దరఖాస్తును నేడు ఉప రాజకీయ సంఘం ఆమోదించింది. దరఖాస్తుకు అనుకూలంగా 39 వోట్లు, ప్రతికూలంగా 6 వోట్లు వచ్చాయి. ఆరుగురు ప్రతినిధులు తాటస్థ్యం వహించారు.

లంక దరఖాస్తును గురించి జనరల్ అసెంబ్లీ రేపు సమాలోచిస్తుంది. కొద్దిరోజులలో భద్రతా సంఘం దరఖాస్తుపై తన కడపటి నిశ్చయాన్ని ప్రకటిస్తుంది.

లంక దరఖాస్తు ఏకగ్రీవామోదాన్ని పొందగలదని నేడు అనుకొన్నారుగాని, ఇంతలో పోలెండు ప్రతినిధి తాను గత రాత్రి ఆస్ట్రేలియన్ ప్రతినిధితో కలిసి ఈ సమస్యపై ఒక రాజీ తీర్మానాన్ని తయారుచేశానని, అందుచేత లంక దరఖాస్తుపై జరిగే వోటింగులో తాను పాల్గొనజాలనని ప్రకటించారు.

ఆస్ట్రేలియా ప్రతినిధి మిస్టర్ హాడ్జిసన్ రాజీ తీర్మానాన్ని రూపొందించడంలో తన వాదంలో అనేక ప్రధానాంశాల విషయంలో తన పట్టుదలను విరమించానని, ప్రస్తుతం రాజీ తీర్మానంలో వాదోపవాదాలకు తావిచ్చే అంశాలేమీలేవని, లంక దరఖాస్తునుగురించి సాధ్యమైనంత శీఘ్రంగా తిరిగి యోచించమనిమాత్రమే ప్రస్తుతం తీర్మానం భద్రతాసంఘాన్ని కోరుతున్నదని విశదంచేశాడు.



ఇండొనీసియా: "తిరిగి ఏ క్షణంలోనైనా సంఘర్షణలు సంభవం"

భద్రతాసంఘానికి పంపిన నాలుగవ నివేదికలో త్రైరాజ్య మధ్యవర్తి సంఘంవారి హెచ్చరిక

పారిస్, డిసెంబర్ 2—

నెదర్లెండ్స్ ప్రభుత్వానికి, ఇండొనీసియన్ రిపబ్లిక్‌కుమధ్య జరిగిన యుద్ధవిరామణ ఒడంబడిక తిరిగి భగ్నమైపోగల ప్రమాదం ఆరోజుకారోజు అతిశయిస్తున్నదని ఇండొనీసియాలో ఇంతకాలం రాజీకి కృషిచేస్తూ వచ్చిన త్రైరాజ్య మధ్యవర్తి సంఘం తమ నాలుగవ తాత్కాలిక నివేదికలో హెచ్చరించింది.

తాము ఎన్ని విధాల యత్నించినప్పటికీ జూన్ మాసంనుంచి ఉభయ పక్షాలమధ్య మూడేళ్ళుగా రేగుతూవున్న వివాదం కించిత్తు అయినా పరిష్కారం కాగల సూచన తోచలేదని నేడు ప్రచురించబడిన ఈ నివేదికలో త్రైరాజ్య మధ్యవర్తి సంఘం భద్రతాసంఘానికి తెలియజేసింది.

భద్రతా సంఘానికి వీరు అందజేసిన ఈ నివేదికలో, మొత్తంమీద వివాద పరిష్కారానికి డచ్‌వారు, ఇండొనీసియన్ రిపబ్లిక్ ముఖాముఖీగా నవంబర్ నెలలో జరిపిన సంభాషణలనే అంతిమ పరిష్కార ప్రయత్నంగా పేర్కొనవచ్చునని అన్నది.

రిపబ్లిక్ ప్రకటన

ఈ నివేదికకు అనుబంధంగా ఇండొనీసియన్ రిపబ్లిక్ నేడు ఒక ప్రకటనచేస్తూ, ఇటీవల సంఘటనలనుబట్టి డచ్‌వారు రెన్‌విల్లి ఒడంబడికను ప్రాతిపదికగాగాని, పరిష్కారం చేసుకొనడానికి విముఖంగావున్నట్లు వేరే చెప్పనక్కరలేదని అన్నది.

తనకుతానై రిపబ్లిక్‌తో నిమిత్తంలేకుండా ఇండొనీసియన్ యునైటెడ్ స్టేట్స్‌ను, నెదర్లెండ్స్ యూనియన్‌ను ఏర్పాటు చెయ్యడానికే డచ్‌వారు యత్నిస్తున్నారని కూడా ఆరోపించింది.

డచ్ ప్రభుత్వవర్గాల ప్రకటన

హేగ్, డిసెంబర్ 2—

ఇండొనీసియాలోని పరిస్థితిపై త్రైరాజ్య మధ్యవర్తి సంఘం భద్రతాసంఘానికి పంపిన నివేదిక అసమగ్రమని, అపోహ ప్రతిపాదకమని అన్నారు.

రాజకీయ పరిష్కారం సందర్భాన జరుగుతున్న నిలంబనే, రిపబ్లిక్‌లో ఆర్థిక విషమ పరిస్థితులకు దారి తీసినదన్నమాట నిజం కాదనికూడా వారు అన్నారు.

పాలస్తీనా: విభజనకు మిత్రరాజ్యసమితిలో పెక్కుమందిసభ్యుల విముఖత్వం

మూడురాజ్యాల ప్రతినిధులతో రాజీ సంఘాన్ని నియమించడానికి మట్టుకే అంగీకారం

పారిస్, డిసెంబర్ 2—

పాలస్తీనా భావిపై మూడు వారాలుగా చర్చ కొనసాగించిన పిమ్మట కూడా మిత్రరాజ్య సమితి రాజకీయసమస్యల సంఘ సమావేశం ఒక నిర్ణయానికి రాలేకపోయింది. బ్రిటన్, అమెరికాల తీర్మానంలోని ముఖ్యసూచనలన్నింటినీ త్రోసివేసిన పిమ్మట అగమ్యస్థితిలో దాని సమావేశం నేడు వాయిదా పడింది.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీనుంచి నిర్దిష్టమైన ఆదేశాలు ఏమీలేకుండా ముగ్గురు ప్రతినిధులతో ఒక రాజీ సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందన్న బ్రిటిష్ తీర్మానం భాగానికి మాత్రమే సంఘంలో సభ్యులు పెక్కుమంది వోటు చేశారు.

వోటింగ్‌లో, ఆంగ్లో అమెరికన్ తీర్మానంలోని ముఖ్య ప్రతిపాదనలన్నిటినీ సంఘంలో మెజారిటీ తిరస్కరించినధోరణి పరిశీలకులకే ఆశ్చర్య విభ్రాంతులు కలిగించాయి.

బెర్నాడోట్ ప్రణాళిక ప్రకారం పాలస్తీనాలోని అరబ్ ప్రాంతాన్ని ట్రాన్స్‌జోర్డాన్‌కు వశపరచవలసిందన్న ఒక్కక్లాజు ఇంకా వోటింగ్‌కు మిగిలివుంది, ఇది కూడా బ్రిటన్ తీర్మానంలోని ప్రతిపాదనే. దీనిపైన వోటింగ్ రేపు జరుగుతుంది.

తొలివిభజనపథకాన్ని, కీర్తిశేషుడైన కౌంట్ బెర్నాడోట్ నివేదికకు సమానప్రాధాన్యంఇస్తూ యూదు, అరబ్ పక్షాలమధ్య రాయబారాలు సంఘటించడానికై ఒక రాజీ సంఘాన్ని నియమించాలని, తొలి విభజన ప్రణాళికలో సూచించబడిన సరిహద్దులను మార్చే పక్షంలో ఇతర ప్రాంతాలను పరిహారంగా ఇవ్వాలని; బ్రిటన్ తన తీర్మానంలో సూచించింది. ఈ రెండు సూచనలనుకూడా సంఘంలో అధిక సంఖ్యాకులు తిరస్కరించారు.

ఒక మధ్యవర్తికి బదులు, ముగ్గురు మధ్యవర్తులు వుండడం వినా ఈ నిర్ణయంలో వేరుతాత్పర్యం ఏదీలేదని ఒక ప్రతినిధి అన్నాడు.

మూడురాజ్యాల ప్రతినిధులతో రాజీ సంఘాన్ని నియమించాలన్న బ్రిటిష్ తీర్మానంలోని భాగానికి అనుకూలంగా 25 వోట్లు, వ్యతిరేకంగా 16 వోట్లు వచ్చాయి. 11 రాజ్యాలు వోటు చెయ్యలేదు.

నిర్దిష్టమైన పరిష్కార మార్గం నిర్ణయించడగు ప్రతి సూచనకు వ్యతిరేకంగా వోటువేసిన రాజ్యాలివి: ఆరు తూర్పు యూరప్ రాజ్యాలు, ఆరు అరబ్‌రాజ్యాలు, యూదు సమీప ప్రాచ్యపు అరబ్ రాజ్యాలు (ఇరాన్, టర్కీ, ఆఫ్ఘనిస్థాన్, నాలుగు దక్షిణ అమెరికన్ రాజ్యాలు (కోస్టారికా, వెనిజులా, ఉరుగ్వే, గ్వాటిమాలా), ఆస్ట్రేలియా, ఇండియా, పాకిస్తాన్, చైనా.

సహకారానికి ఇజ్రాయెల్ షరతు

దీనికిముందు తనకు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం ఇచ్చేపక్షంలో, రాజీసంఘంతో సంపూర్ణ సహకారం నెరపుతామని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి మోషే షెర్టాక్ అన్నాడు.

ఈ సందర్భంలో మిస్టర్ షెర్టాక్ మూడుషరతులను ప్రతిపాదించాడు.

మొదటిది: అరబ్ రాజ్యాలతోపాటు సమానమైన ప్రతిపత్తిపైనే ఇజ్రాయెల్‌కు సభ్యత్వమివ్వాలి.

రెండవది: రాజీ సంఘానికి పరిపాలనాధికారాలేవీ లేకుండా, సలహాలు ఇచ్చే అధికారం మటుకే వుండాలి.

మూడవది: రాజీ సంఘంలో ముగ్గురుకాక కనీస ఆయిదుగురు సభ్యులైనా వుండాలి.

సిరియా పరతు

ప్రత్యేక యూదురాజ్య సంస్థాపనోద్దేశాన్ని యూదీయులు విరమించుకొనే పక్షంలోనే శాంతిస్థాపన విషయంలో రాయబారాలు జరపడానికి తమ దేశం అంగీకరించగలదని సిరియా నిన్న పాలస్తీనా తాత్కాలిక మధ్యవర్తికి డాక్టర్ రాల్ఫ్ బంచ్‌కి తెలియజేసింది.

అరబ్‌లకు, యూదీయులు వెంటనే యుద్ధ విరమణ విషయమై రాయబారాలు ప్రారంభించాలని డాక్టర్ బంచ్ నవంబర్ 17 వ తేదీని చేసిన విజ్ఞాపనకు ఏడు అరబ్‌రాజ్యాలలోను ముందుగా సమాధానమిచ్చినది సిరియాయే.

రాజీ సంఘ నియామక ప్రతిపాదనపై జరిగిన వోటింగ్ ఫలితంగా, రాజకీయ సమస్యల సంఘం జనరల్ అసెంబ్లీకి తమ ఆమోదాన్ని సిఫారసుగా మాత్రమే చెయ్యవచ్చునట.

ఇజ్రాయిల్ దరఖాస్తు

మిత్రరాజ్యసమితి సభ్యత్వంకోసం ఇజ్రాయిల్ పెట్టుకున్న దరఖాస్తును భద్రతాసంఘం దరఖాస్తుల పరిశీలక సంఘానికి అందజేసింది.

సిరియాలో పోలీసు కాల్పులు

డమాస్కస్, డిసెంబర్ 2—

సిరియాలోని పెక్కు పట్టణాలలో జరిగిన సమ్మెలు, పాలస్తీనాలో యుద్ధ నిర్వహణపట్ల సుముఖత్వ ప్రదర్శనల పరిణామంగా జమీల్ మర్దాంబే మంత్రివర్గం రాజీనామా ఇచ్చింది. ప్రదర్శకులపై అనేకచోట్ల పోలీసులు కాల్పులు జరిపారు. ప్రదర్శకులలో పెక్కుమంది విద్యార్థులు. కాల్పుల ఫలితంగా ఎనమండుగురు నిహతులైనారు, 70 మంది గాయపడ్డారు.

కొత్తమంత్రివర్గం ఏర్పాటు చెయ్యడానికి మాజీ అధ్యక్షుడు హాషింబే అలాసీ యత్నిస్తున్నాడు.

ప్రదర్శకులు పెక్కుప్రభుత్వ కార్యాలయాలను వాణిజ్యసంస్థలను అగ్నిదగ్ధం చేశారట.

ఇండోర్, డిసెంబర్ 3—

రేపు గ్వాలియర్‌లో మధ్య భారత అసెంబ్లీకి ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ ప్రారంభోత్సవం జరుపుతాడు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
194' డిసెంబర్ 4, శనివారం

ప్రభుత్వోద్యోగులు

ఒక ప్రభుత్వం పోయింది; మరొకటి వచ్చింది.

ఒక వ్యవస్థ గతిస్తున్నది; మరొకటి క్రమంగా నెలకొంటున్నది.

దేశం పాతదే కావచ్చు. కాని, కాలం కొత్తది; పరిస్థితులు కొత్తవి.

అయినా ఈ విషయాన్ని ప్రభుత్వోద్యోగులు (ఏ కొందరు బుద్ధిమంతులనో విడిచిపుచ్చితే) సరిగా గుర్తించినట్లు తోచదు.

పాత భావాలు, పాత పద్ధతులు, పాత సంప్రదాయాలు వారిలో జీర్ణించిపోవడమే ఇందుకు కారణం కావచ్చు.

పాత ప్రభుత్వం ప్రజల దోపిడికి, ప్రజాపీడనకు ఉద్దేశించబడిన ఒక యంత్రం. ప్రభుత్వోద్యోగులు దానికి చక్రాలు, ఇరుసులు, బోల్టులు, బెల్టులు వగైరా, వారికి స్వాతంత్ర్యం లేదు; వ్యక్తిత్వం లేదు. నిజానికి హృదయంకూడా వుండరాదు. పర ప్రభువుల కనుసన్నల ప్రకారం మెలగడమే వారి కర్తవ్యం, ప్రజలు ఏమౌతున్నారని గాని—ఏమనుకో గలరని గాని—ఈషణ్మాత్ర సంకోచమైనా తగదు. అట్టి సంకోచంవచ్చిన వాడు ఉత్తమ ప్రభుత్వోద్యోగి కానే కాడు.

ఉత్తమ ప్రభుత్వోద్యోగికి మరి కొన్ని లక్షణాలుకూడా ముఖ్యవసరాలే.

ప్రతి కాగితాన్ని పీకైనన్ని రోజులు త్రొక్కిపట్టగలిగి వుండాలి; రిమార్కుపై రిమార్కు వ్రాస్తూ, సవాళ్ళకు అడ్డు సవాళ్లు వేస్తూ, ఏపనీ తెమలకుండా చెయ్యగలిగి వుండాలి.

బల్లకింద ఒక చేయిపెట్టి, రెండవ చేతిని బల్లపై వుంచి పనిచేయగలిగిన "సవ్యసాచిత్వం" అభ్యసించాలి.

పర ప్రభుత్వంవద్ద తనకు విశ్వాసుభవాలైన దూషణ తిరస్కారాలకు క్రుంగిపోక, వాటిని తన వద్దకువచ్చే ప్రజలకు "ట్రాన్స్ఫర్" చేయగల నేర్పు సంపాదించాలి.

రెండు వందల సంవత్సరాలకు పైగా ఈ పరిస్థితుల ప్రకారం మెలగిన తర్వాత వీటి ప్రాబల్యంనుంచి తప్పించుకొనడం సులభమా?

స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత ఎన్నెన్నో విషయాలతో ప్రజాసామాన్యానికి ఆశాభంగం తప్పక పోయినమాట నిజమే. వాటికి కలిగిన అశేషమైన ఆశాభంగాలతో ప్రథమంగా పేర్కొనవలసింది,— చివరికి తాలూకా ఆఫీస్ బంట్రోతు ధోరణిలో సయితం మార్పు కానరాకపోవడమే.

ఈనాటికి కూడా పర్కార్ కచ్చేరీతో పని పెట్టుకుంటే, కాళ్లు బలపాలు కట్టవలసిందే.

ఈ నాటికి కూడా గవర్నమెంట్ ఉద్యోగస్థునితో వ్యవహారం పెట్టుకుంటే, "ఛీ", "ఛా" అనిపించుకోవలసిందే.

ఈ నాటికి కూడా ప్రభుత్వం ద్వారా చిన్నమెత్తుపని జరగాలంటే, లంచం ముడుపు కట్టుకోవలసిందే.

"తెల్ల ప్రభువులు పోయి, నల్ల ప్రభువులు రావడంతప్ప మనకు వొరిగిందేమిటి?" అనే మాట కొందరి నోట నేడు వినవస్తున్నదంటే, అందుకు కారణం ప్రభుత్వం మారినా, ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన మారకపోవడమే.

ఈ మార్పు రానంతవరకు ప్రభుత్వం ఏమి చేసినా—ఎంత చేసినా—అది రాణించబోదు.

ఈ ప్రమాదాన్ని గుర్తించే కాబోలు, మద్రాసు ప్రభుత్వంవారు "పరిస్థితులు మారిపోయినవని గుర్తించండి. ఇక మీరు ప్రజాసేవకులని గమనించండి. ప్రజలపట్ల మర్యాదగా ప్రవర్తించండి" అని తమ ఉద్యోగస్థులకు హెచ్చరిక చేశారు.

ఇది హర్షించదగిన హెచ్చరికే. కాని, ఇది ఫలప్రదం కాస్తున్నదా?

1వ పేజీ తరువాయి

సప్తవిధ స్వాతంత్ర్యాలు

కార్మిక, కర్షక ప్రజా శ్రేయస్సుకు ఇది విరుద్ధం ... రైతులు కాని వారు వ్యవసాయభూములను కలిగి వుండకూడదని ... అమలు పరచవలసిరావచ్చు. కాని, రాజ్యాంగ ముసాయిదాతో ఇటి నిబంధనవుండడంవల్ల రాష్ట్ర శాసనసభల కరచరణాలను కట్టివెయ్యడమే కాగలదు. ఒక కొత్తవిధమైన జమీందారీ సమస్యను సృష్టించుకొన్న వాళ్ళమవుతాము. ఈసందర్భంలో మనం కార్మిక, కర్షక ప్రజాశ్రేయస్సునే గమనించాలికాని, మధ్య తరగతి ప్రజల శ్రేయస్సును మాత్రం కాదు."

మౌలానా హస్రత్ మొహానీ మాట్లాడుతూ, ఆయుధాల చట్టాన్ని రద్దుచెయ్యాలన్నీ, తమ మత ధర్మాలలోను, సంప్రదాయాలలోను ఎవరు జోక్యం కల్పించుకొన్నా ముస్లిములు సహించబోరనీ హెచ్చరించారు.

స్వేచ్ఛా ప్రణాళిక

అహింసా పద్ధతుల ద్వారా ప్రభుత్వాలకు ఉద్వాసన

మారుపేర్లను గురించిన సాక్ష్యం

"పౌరస్వాతంత్ర్యాలే పతితలకు కూడా"

డాక్టర్ అంబేడ్కర్ సమాధానం

ఉత్తమ పద్ధతి

మతధర్మాలు, సంప్రదాయాలు

గాంధీజీ హత్యాభియోగం:

అప్రూవర్ బాడ్గే సాక్ష్యాన్ని నమ్మవలసిందని స్పెషల్ కోర్టుకు ప్రాసిక్యూటర్ దఫ్తరీ విజ్ఞాపన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2— గాంధీజీ హత్యాభియోగంలో, ప్రాసిక్యూషన్ తరఫున వాదిస్తూ, అప్రూవర్ బాడ్గే సాక్ష్యాన్ని విశ్వసించవలసిందని ఛీఫ్ ప్రాసిక్యూటింగ్ కౌన్సెల్ మిస్టర్ సి. కె. దఫ్తరీ, స్పెషల్ జడ్జికి విజ్ఞప్తి చేశారు.

(మిస్టర్ దఫ్తరీ వాదంలో తొలి భాగాలను "ఆంధ్ర పత్రిక" నిన్ననే ప్రకటించింది. ఎడిటర్, ఆంధ్రపత్రిక).

క్రాసు పరీక్ష సమయంలో ముద్దాయిల తరఫున బాడ్గేను ప్రశ్నించిన తీరు చూస్తే, ఆ తరువాత కుట్రలో ఒక భాగస్వామిగా వున్నట్లు ఋజువు కాగలదనికూడా మిస్టర్ దఫ్తరీ అన్నారు.

ఆయన ఇంకా ఇలా వాదించారు:

"పిస్తోలు మంచిదో కాదో సరిచూచుకోడానికి హిందూమహాసభ భవనం వెనుకవున్న అడవిలోనికి జనవరి 20 వ తేదీ వుదయం ముద్దాయిలు వెళ్లారన్న బాడ్గే సాక్ష్యాన్ని పేర్కొని, ప్రాసిక్యూషన్ తరఫున సాక్ష్యం చెప్పిన అడవి కావలివాడు మెహర్‌సింగ్‌కూడా దీనిని బలపరిచాడని, తాను ముద్దాయిలను అడవిలో కలుసుకున్నప్పుడు గోపాల్ గాడ్సే తనతో పంజాబీలో మాట్లాడాడని అన్నాడు. కాని, నిజానికి ముద్దాయి తనతో హిందూస్తానీలో మాట్లాడినాడని చెప్పడమే మెహర్‌సింగ్ అభిప్రాయం. గోపాల్ గాడ్సే పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లో కొంత కాలం పనిచేశాడని అతని సర్వీసు షీట్ నుపట్టి తెలుస్తున్నది. కనుక అతనికి హిందూస్తానీ భాష కొంచెం తెలిసి వుండవచ్చు. అందువల్ల వీరు ...

అందువల్ల ఈ మారుపేర్లు పెట్టుకోవడాన్ని గురించి బాడ్గే చెప్పిన సాక్ష్యాన్నికూడా కోర్టువారు విశ్వసించవలసివున్నది

బాడ్గే సాక్ష్యాన్ని అనుసరించి వారందరూ మెరీనా హోటలుదగ్గరనుంచి ఒక టాక్సీని పెట్టుకొని బయలుదేరారు ఈ సంగతిని టాక్సీ డ్రైవరు సురజీత్‌సింగ్, రీగల్ సినిమాదగ్గర టాక్సీ కట్టుకొన్నారని చెప్పడం ద్వారా ధృవపరిచాడు. ఈ రీగల్ సినిమా మెరీనా హోటల్ దగ్గరనే కదా వున్నది.

దీనికంతకీ మూలం ఎవరు?

బాడ్గే సాక్ష్యాన్నిబట్టి చూస్తే ఈ కుట్ర ఆలోచన మొదట ఆప్టేకు తట్టింది. ఆప్టే ఆలోచించగా మిగతా వారందరూ అతను చెప్పిన దానికి అంగీకరించారు.

ఒకప్పుడు, బాడ్గే, కర్కరే ఇద్దరూ కలిసి ఇందుకు పూనుకోవాలని అనుకున్నారు కాని, బాడ్గే తెలివితేటలతో ఆ ముప్పు తప్పించుకున్నాడు. ఆ తరువాతనే నాథూరాం గాడ్సే ఇందుకు పూనుకోవాలని వారు నిశ్చయించారు అయితే మదన్‌లాల్ బాంబు ప్రేల్చాలని, గాడ్సే గాంధీజీని చంపాడని నేను తరువాత ఋజువు చేస్తాను కాని, మొదటినుంచి చివరవరకు నారాయణ ఆప్టేయే దానిని ప్రోత్సహిస్తున్నాడని మాత్రం ఇప్పుడు చెప్పదలచుకున్నాను.

ఇలా చెప్పడానికి ఆధారం బాడ్గే వాఙ్మూలం అది ఇతర సాక్షులచేతకూడా ధృవపరచబడింది.

సీటో సమస్య

సంప్రతింపులకు రష్యా అంగీకారం

టోంగ్‌సాన్‌కు ప్రమాదం

టాంకులతో కమ్యూనిస్టు బలాల ముట్టడి

కరెన్ రాజధానికి బర్మా సేనల కైవసం

జెరూసలెంలో ప్రేలుళ్లు

బ్రిటన్, సయామ్ సైనిక సంధి

జరగవచ్చునని సయాం పరిశీలకుల ఊహ

"టైమ్స్" వ్యాఖ్య

ఇండియా, ఐర్లండులు

డబ్లిన్‌నుంచి ఢిల్లీకి వచ్చిన సందేశం

రాజ్యాంగ పరిషత్తులో ప్రస్తావన

రాజేన్‌బాబుకు అభినందన

బియ్యంలో మట్టికలిపేవారు

శిక్షించడంలో కొత్త విధానం

"శాంతి, శాంతి"

ప్రపంచానికి టోజో తుది సందేశం

జాపనీస్ యుద్ధ నాయకుని ఆత్మ పరివర్తన

టోకియో, డిశెంబర్ 2—

ఉరిశిక్ష విధింపబడివున్న జాపనీస్ యుద్ధ కాలపు ప్రధానమంత్రి జనరల్ టోజో ప్రపంచానికి తన తుది సందేశాన్నిస్తూ, ప్రపంచ శాంతి స్థాపన జరగాలనీ, యుద్ధం నిష్ప్రయోజనమైనదనీ వక్కాణించారు.

సుగామో జెయిలులో జనరల్ టోజో తన సందేశాన్ని ఒక గంటసేపు చెప్పగా బౌద్ధమత గురువు నొబుకట్సు హనయామా వ్రాసుకున్నారు.

జనరల్ టోజో ఆరు నెలల్రిందట బౌద్ధ మతాన్ని స్వీకరించి నప్పటినుంచి యుద్ధ ప్రయోజనంలో విశ్వాసం కోల్పోయాడని బౌద్ధ మత గురువు హనయామా అన్నారు.

హనయామాతో జనరల్ టోజో ఇంకా ఇలా అన్నారు:

"హిరోహిటో చక్రవర్తిపై కేసు పెట్టకుండా ఓకాకునుంచి అయన్ని తప్పించినందుకు సంతసిస్తున్నాను.

"జపాను ప్రజల శక్తిసామర్థ్యాలవట్ల, జపాను భవిష్యత్తుపట్ల నాకు విశ్వాసం కలదు."

జనరల్ టోజో తన కుటుంబానికి ఈ క్రింది సందేశం పంపారు:

"మీ భవిష్యత్తు గురించి మీరే శ్రద్ధవహించుకోవలసింది. జపాను భవిష్యదభివృద్ధికై కృషి చెయ్యండి."

సుగామో జెయిలులో గల టోజో మున్నగు వారిని ఇంతకుముందు వారానికి రెండుసార్లు కలుసుకొంటున్న బౌద్ధ మతగురువు హనయామా ఇప్పుడు ఇందుమిందు ప్రతిరోజూ జెయిలులోకి వెడుతూ, ఒక్కొక్కసారి రాత్రంతా అక్కడే ...

ఆహార ధాన్యాదులు

మిత్రరాజ్యాల మధ్య ఒడంబడికల ఆవశ్యకత

పరిశీలకు సంఘ నియామకం

ఆసియాలో ఆహార ధాన్యాదుల పరిస్థితి

చైనా: పెంగ్‌పూ రంగంలో భీకర యుద్ధం

నాన్‌కింగ్ భావి, యాంగ్‌ట్సేనదికి ఉత్తరదిశనున్న ప్రాంతంపై ఆధిపత్యం ఈ యుద్ధంలోనే తేలపోగలవట

నాన్‌కింగ్, డిశెంబర్ 3—

నాన్‌కింగ్ భవిష్యత్తును, యాంగ్ట్సీ నదికి ఉత్తరంగానున్న ప్రాంతంపై ఆధిపత్యాన్ని తేల్చివేయగల మహా భీషణ సమరం నేడు పెంగ్‌పూ రంగంలో చెలరేగుతున్నదని తెలుస్తున్నది.

గత 24 గంటలలోను ఈ రంగంలో విజయాలు సాధించామని కమ్యూనిస్టులు, చాంగ్ కై-షేక్ సైన్యాలు కూడా ప్రకటిస్తున్నవి.

భయవిహ్వాలులైన చైనీస్ పౌరులుఇప్పటికి వేలకు వేలుగా నాన్‌కింగ్‌నుంచి దక్షిణదిశగా పోయే రైళ్ళ టిక్కట్లకోసం తీవ్రంగా పెనగులాడుతున్నారు.

జనరల్ లియోఫోచెంగ్ నాయకత్వంలోని కమ్యూనిస్టుబలాలు గట్టిదెబ్బ తిన్నవని నేటి చైనీస్ ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

సుచౌనుంచి తిరిగివచ్చిన ప్రభుత్వ సైనిక దళాలు ప్రధాన ప్రభుత్వబలాన్ని కలుసుకొనడంతో, పెంగ్‌పూ వట్టణానికి వుత్తరంగా ఇక అతిభయంకర సమరాలు చెలరేగగలవని కొందరు జోస్యం చెబుతున్నారు.

నాన్‌కింగ్‌నుంచి పౌరుల నిర్గమనం

నాన్‌కింగ్‌పై చైనీస్ కమ్యూనిస్టు సైన్యాల పురోగమనాన్ని పెంగ్‌పూ దగ్గర నిశ్చయంగా నిలిపివేశామని షాంగ్ కై-షేక్ ప్రభుత్వానికి చెందిన ఒక ప్రతినిధి ప్రకటించినప్పటికీ, భయవిహ్వాలులైన చైనీస్‌పౌరులు వేలకు వేలుగా ...

సుచౌ పతనం

పాంపైలో అగమ్య పరిస్థితి

... చేరవేయబడిన సమయంలో అయిదుగంటలపాటు చైనీస్ సైనికులు హార్బర్ ప్రాంతంలోకి ఎవరూ రాకుండా కాపలాపున్నారు.

సైన్యంలో చేరవలసివస్తుందని ఇక్కడి గుమాస్తాలు కొన్ని వందలమంది రాత్రికిరాత్రే మాయమై పోవడంతో మరింత అగమ్య పరిస్థితి ఏర్పడ్డది.

టీన్‌ట్సిన్‌లో చైనీస్ సైనికులు తమకు పైకం ...

ఇవ్వవిపక్షంలో దౌర్జన్యం ప్రయోగిస్తామని దేశీయుల యాజమాన్యంలోని కంపెనీ మేనేజరులను బెదరించారు.

అమెరికాలోని చైనీస్ రాయబారి డాక్టర్ వెలింగ్టన్‌కూ నేడు న్యూయార్కు రేడియోలో ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ చైనా అంతర్యుద్ధం ప్రపంచ శాంతికి ప్రమాదకరమైనదనే కారణాన మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు చెయ్యాలనే అభిలాష, లెజిస్లేటివ్ యువాన్‌లో కవిపిస్తున్నదని అన్నారు.

141 మంది విదేశ పౌరుల నిర్గమనం

టీన్‌ట్సిన్, డిశెంబర్ 2—

141 మంది విదేశీయులు నేడు ఇక్కడనుంచి హాంగ్‌కాంగ్‌కు ఒక ఓడపై బయలుదేరి వెళ్ళిపోయారు. వీరిలో భారతీయులు, అమెరికన్, ఫ్రెంచి, బెల్జియన్, డేనిష్, పోలిష్, చైనీస్ పౌరులుకూడా వున్నారు.

పూర్వార్ధగోళం పురోభివృద్ధి

వర్తక వ్యాపారాలపై యునైటెడ్‌స్టేట్సు నిషేధాలు తీరని ప్రతిబంధకమని నిశిత విమర్శ

ఆస్ట్రేలియాసభలో ఇండియావాదనకు రష్యా సమర్థన

లాక్‌స్టన్, డిశెంబర్ 2—

ఆసియా, దూరప్రాచ్య దేశాలనుంచి సరుకును దిగుమతి చేసుకొంటున్న కొన్ని దేశాలు, ముఖ్యంగా యునైటెడ్ స్టేట్సు, వాణిజ్యం విషయంలో ప్రయోగిస్తున్న విధినిషేధాలను ప్రత్యేకంగా పరిశీలించవలసి వున్నదని ఇండియా, లంక ప్రతినిధులు నేడు ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘ సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఈ సూచనను రష్యా బలపరిచింది.

సమావేశంలో నేడు ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన నివేదికలపై చర్చ జరిగిన సందర్భంలో ప్రతినిధులు ఈ నిర్బంధాల కారణంగానే ప్రాచ్య దేశాలు తమకు కావలసిన భారీయంత్ర సామగ్రిని కొనుక్కోడానికి చాలినన్ని డాలర్లను సంపాదించుకోడానికి తగినంతగా తమ ఎగుమతులను పెంపొందించుకోడానికి సాధ్యపడడం లేదని స్పష్టం గావించారు.

లంక ప్రతినిధి మిస్టర్ బి. ఆర్. దేవరాజన్ ఇలా అన్నారు:

... అంటిస్తున్న సహకార విధానాన్ని ... లంక ప్రతినిధి ఇలా అన్నారు:

"సైరుల ఉత్పత్తిలో కొంత భాగం సింథెటిక్ రబ్బరును వినియోగించాలని అమెరికా విధిస్తున్నది. లంకలో రబ్బరు తోటలలో జరుగుతున్న ఉత్పత్తి క్లిష్టదశలో వున్న ప్రస్తుత పరిస్థితిలో ఇట్టి షరతులను విధించడం ఎగుమతుల అభివృద్ధి విషయంలో తోడ్పడగలనని అమెరికా చేసిన వాగ్దానానికి పూర్తిగా విరుద్ధంగా వున్నది."

ఆసియా దేశాలకు అమెరికా సలహా

బుజ్జగింపు ధోరణిపై ఇండియా ప్రతినిధి విమర్శ

యంత్రసామగ్రి కొనుగోలుదార్లకు

అమెరికా ప్రశ్నావళి

"అమెరికానుగురించి అపోహలు"

యూరప్‌లో డాలర్ల ఫోర్జరీ

డేనిష్ పోలీసుల ప్రకటన

కోపెన్ హాగెన్, డిశెంబర్ 1—

యూరోపుఖండం అంతటాను "డాలర్" దొంగనాణెములను చలామణికి తీసుకురావడానికి గొప్పప్రయత్నం జరిగిందనీ, ఈ దొంగడాలర్లు, అచ్చం అమెరికన్ డాలర్లవలెనే వుండేవని డేనిష్ పోలీసు కార్యాలయం వారు ప్రకటించారు.

ఈ దొంగ డాలర్లను ముద్రించే యంత్రం దక్షిణ యూరప్‌లో ఎక్కడో ఒకచోట వున్నదనీ, దీని ఆచోకీని కనుగొనడంకోసం, ఇతర దేశాల పోలీసులతో కలిసి తాము గట్టి కృషిచేస్తున్నామనీ డేనిష్ పోలీసులు ప్రకటించారు.

వీరు ఇందుకు చిరకాలంనుంచి ప్రయత్నిస్తున్నారనీ, మొదట్లో ఈ దొంగ డాలర్లను ఒక బ్యాంకి ఉద్యోగి కనుగొని పోలీసులకు ఫిర్యాదుచేశాడనీ, ఈ సందర్భంలో ఆ బ్యాంకి ఉద్యోగి గుర్తుపట్టిన ఇద్దరు విదేశస్థులు కొంత కాలంపాటు డెన్మార్కులో వుండి ఎక్కడకో పారిపోయారని వీరు ప్రకటించారు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు, హిరోహిటో సందేశం

వాషింగ్టన్, డిశెంబర్ 2—

"అమెరికాతో అత్యంత సుహృద్భావ పూర్వకమైన మైత్రిని పోసగించుకోవాలని నా వాంఛ" అని జపాను చక్రవర్తి హిరోహిటో నేడు ప్రెసిడెంటు ట్రూమన్‌కు సందేశం పంపించారు.

హిరోహిటో తన సందేశాన్ని ట్రూమన్‌కు చెప్పవలసిందని జోసెఫ్ కెన్నన్‌తో అన్నారు. ఇతడు జాపనీస్ యుద్ధనేరస్థుల విచారణలో ప్రధాన సలహాదారుడు.

అమెరికా, ఆసియావట్ల సర్వదా సానుభూతితోనే ప్రవర్తిస్తున్నదిగాని, అతిశయగర్వాలను ఎన్నడు ప్రదర్శించి ఎరుగడు.

"అమెరికా ఆసియాదేశాలకు హృదయపూర్వకంగా సహాయం చేయడానికి పూనుకొన్నది. అయితే, అమెరికా చేయగలిగిన సహాయం కొన్ని హద్దులకులోబడి మాత్రమే వుండగలదనే విషయం మరచిపోకూడదు."

రాజకీయవేత్త మాట్లాడలేక పోయెను

ఒక రాజకీయవేత్త మాట్లాడలేక పోయా డంటే రాజకీయాల్లో లేనివారికి నవ్వువస్తుంది. ఇటీవలనే ప్రయాణ బడలికవల్ల ఒక ప్రధాన రాజకీయవేత్త మీటింగులో పెద్దగా మాట్లాడ లేకపోయాడు. గొంతునొప్పికి ప్రతను చికిత్సగా గాంటేపేస్టిక్స్‌ను చాలామంది రాజకీయవేత్తలు వెంట తీసుకొనిపోతారు. ఈయన కూడా అలాగేచేశాడు. ఒకగంటసేపు విశ్రాంతిగారి గాంటేపేస్టిక్స్‌ను పుచ్చుకొనుటవల్ల కంఠం సాఫీగావచ్చి ఆయన అత్యుత్తమమగు ఉపన్యా సాన్ని యిచ్చారు. మీరు రాజకీయవేత్తలు కాకపోయినను గాంటేపేస్టిక్స్‌ను జ్ఞప్తియుంచు కొనుటమంచిది. ఇవి గొంతు నొప్పికి త్వరగా నమ్మకముగా పనిచేయును. రుచికరమగు ఈ మందు బిళ్ళలు గాన్ట్రీ అండ్ కంపెనీ లిమిటెడ్, యార్క్, ఇంగ్లండువారిచే తయారు చేయబడినవి. గొంతు పొడియారుట, గొంతు నొప్పి, ప్రథమదశలోని జలుబు, దగ్గు లను మాన్పుటలో ఇవి ప్రపంచ ప్రఖ్యాతి నందినవి. అన్ని మంచి దుకాణములలో దొరుకును.

ఆపరేషన్ లేకుండానే శక్త్యుత్సాహాల పునఃప్రాప్తి

మీరు శరీరం, మెదడు, నరాల దౌర్బల్యం మూలంగా బాధపడుచున్నచో, ఒక అమెరికన్ వైద్యసృష్టివిశేషం మీకు గ్రంథుల ఆపరేషన్ అవసరంలేకుండా అంతకన్న సత్వరంగా తిరిగి శక్త్యుత్సాహాలను, ఆనందారోగ్యాలను చేకూర్చ గలదు. ఇది చాలా సులభమైన గృహవైద్యం వంటిది. ఇది బిళ్లలరూపంలో వుంటుంది. వీటిని ఒక అమెరికన్ వైద్యుడు కనిపెట్టాడు ఇది సంపూర్ణంగా నిరపాయమైనది. సులభంగా సేవించవచ్చు. కాని, అది అతి వినూతనమైనది. ఇంత సత్వరం శక్త్యుత్సాహాలు చేకూర్చగల సాధ నాన్ని ఇంతవరకు విజ్ఞానశాస్త్రజ్ఞు లెవరూ కనిపెట్టి వుండలేదు. ఇది సూటిగా గ్రంథులపైన, నరాల పైన పనిచేస్తుంది. శుభ్రమైన కొత్త రక్తాన్నిపట్టి స్తుంది. దీని అద్భుతగుణం సత్వరం మీకు కని పిస్తుంది. 24 గంటలు మొదలు 48 గంటల లోపున మీ శరీరత్వం పూర్తిగా మారిపోయినట్లు, మీకు నూతన శక్త్యుత్సాహాలు చేకూరినట్లు మీకే తెలుస్తుంది. ఇది గ్రంథులమీద, నరాలమీద ప్రకృతి సిద్ధంగా పనిచేస్తుంది. కాబట్టి, తరుచు దీనిమూలంగా మీ జ్ఞాపకశక్తి, బుద్ధిబలం, దృష్టి అత్యద్భుతంగా వృద్ధిచెందుతుంది.

"ఇలా అత్యద్భుతంగా మీ గ్రంథులను చురుకు పరచి శక్త్యుత్సాహాలు కొనగే ఈ వై-టాబ్స్ (VI-TABS) ఔషధం గ్యారంటీ కలది. అమెరి కాలో అనేకవేలమంది దీనిని పరీక్షించి. దీని మహిమను రుజువు చేసివున్నారు. ప్రస్తుతం ఇది ఇక్కడ అందరు కెమిస్టులవద్దా లభిస్తుంది. మీ కెమిస్టునుంచి నేడే వై-టాబ్స్ (VI-TABS) సంపాదించి, వాటి మహిమను పరీక్షించండి. 24 గంటలలో కనిపించే గుణాన్ని గుర్తించండి. ఎనిమిదిరోజులకు సరిపోయే పూర్తి సీసాను పుచ్చుకొండి. మీకు సంపూర్ణంగా శక్త్యుత్సాహాలు, పటుత్వం చేకూర్చి, అనుభవయసుకన్న మీ రెన్నో సంవత్సరాలు తక్కువవయసు కలిగివున్న భావాన్ని మీకు కలిగిస్తుందనీ, లేనిచో ఖాళీ ప్యాకెట్‌ను పంపితే, మూల్యం వాపసుచేయబడు తుందనే గ్యారంటీపై ఇది మీకు లభిస్తుంది. మీకు ద్విగుణీకృతోత్సాహ మొసగే 48 వై-టాబ్స్ (VI-TABS)గల స్పెషల్ సీసా వెలకొంచెం అధికంగా వుంటుంది. ఈ గ్యారంటీ మీకు సంరక్షణ నొసగుతుంది.

Vi-Tabs
వై-టాబ్స్
శక్త్యుత్సాహా లను తిరిగి చేకూర్చుతుంది.

302

మద్రాసు ప్రభుత్వం

ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంట్ మాచ్‌కుండ్ హైడ్రో - ఎలెక్ట్రిక్ స్కీమ్

బి. ఎన్. రైల్వేలో బొబ్బిలి రైలుస్టేషనునుంచి (కోరాపుటి, జయపూర్ లమీదుగా) మాచ్‌కుండ్‌కు సరకులను లారీలలో చేర్చడం నిమిత్తం సీల్డ్ టెండర్లను ఈ కార్యాలయానికి ఈ క్రిందనంతకం చేసినవారికి 1949 జనవరి 3 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపున చేరునట్లు పంపాలి.

2. టెండర్ నోటీసును, పరిమాణాల షెడ్యూలును ఈ క్రింది వ్యక్తుల కార్యాలయాలకు దరఖాస్తు చేసుకుని, ఉచితంగా పొందవచ్చును: (1) ఈ క్రింది సంతకం చేసినవారు (2) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్ డివిజన్, jV మాచ్‌కుండ్ (వయా) జయపూర్ (ఒరిస్సా) (3) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. కోరాపుటి, (ఒరిస్సారాష్ట్రం).

టెండర్ల విషయంలో డిపార్టుమెంటల్ ఫారము ఉపయోగించక పోయినా, సకాలంలో చేరు నట్లు టెండర్లను పంపకపోయినా వాటినిగురించి ఆలోచించరు.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
వాల్తేర్ అప్‌లాండ్స్.

"తక్షణ ప్రయోజనాలసాధనకు దేశారిష్టకర మార్గాలు తగవు"

సత్యాగ్రహోద్యమ దుష్ఫలితాలను అరికట్టాలని రాజాజీ ఉద్బోధ

పండిట్ నెహ్రూను విశ్వసించవలసిందిగా హితవు

కాశీ, డిసెంబర్ 2—

విదేశ ప్రభుత్వంపై ప్రతిఘటన సాగించిన సమయంలో వృద్ధిపొందిన "విధ్వంసక విధానాన్ని" ఇక మార్చు కొనవలసి వున్నదని, పవిత్ర దేవా లయాలను రక్షించినంత శ్రద్ధాభక్తులతో రహదారులను, ఉత్పత్తి కేంద్రాలను రక్షించాలని నేడు కాశీ హిందూ విశ్వ విద్యాలయంలో స్నాతకోపన్యాసం చేస్తూ గవర్నర్–జనరల్ శ్రీ రాజ గోపాలాచారి ఉద్బోధించాడు.

తక్షణం ఏదో ఒక లాభాన్ని పొందాలన్న తలంపుతో విధ్వంసక మార్గాలకు ఒడిగట్టే విధా నాన్ని వెంటనే విడనాడకపోతే స్వతంత్ర ప్రజా స్వామిక భారతదేశం అభివృద్ధిగాంచడం అసం భవమనికూడా ఈసందర్భంలో రాజాజీ హెచ్చ రించాడు.

లక్ష్యం ఎంతటి పవిత్రమైన దయినా, దాన్ని సాధించడానికి దేశానికి, సంఘానికి అపారనష్టం చేకూర్చగల సాధనాలను అవలంబించినపుడు అది ఎంతటి దుష్ఫలితాలకు దారితీయగలదో గ్రహించవలసిందిగా హెచ్చరిస్తూ రాజాజీ ఇలా అన్నాడు:—

"రోడ్లను, వంతెనలను, తదితర రహదారులను, ఉత్పత్తి కేంద్రాలను, యంత్రాలను, పరిశ్రమలను, వ్యవసాయాన్ని దేవాలయాలనువలె మనం కాపాడాలి. సౌష్ఠవంగావున్న దేనినైనా మనం నాశనం చేయబూనడంకంటె అతిదారుణమైన దర్మ మరొకటిలేదు.

"హింసాపూరిత మార్గాలను అనుసరించ కుండానే మనం స్వాతంత్ర్యాన్ని సాధించగలి గాము. సహాయ నిరాకరణోద్యమంద్వారాను, సత్యాగ్రహోద్యమం ద్వారాను మనం స్వాతం త్ర్యాన్ని సాధించడంలో కొన్ని దుష్ఫలితాలు కూడా లేకపోలేదు. వ్యాధిని నివారించుకోడానికి మందు పుచ్చుకొన్నప్పుడు ఆ మందు వ్యాధిని అరికట్టినప్పటికీ, దాని మూలంగా కొన్ని బాధలు సంభవిస్తూవుండడం సహజం. ఆ తరువాత కొన్ని జాగ్రత్తల ద్వారా ఆ బాధలను మనం పోగొట్టుకోవాలి. ఆదేవిధంగా స్వాతంత్ర్య సముపార్జనకై మనం అవలంబించిన సాధనాలవల్ల సంభవించిన దుష్ఫలితాలను క్రమ శిక్షణ ద్వారా మనం నివారించుకోవాలి."

ప్రధాని పండిట్ నెహ్రూ పట్ల, ఆయన ప్రభుత్వంపట్ల విశ్వాసంకలిగి ఆయనతో సహక రించవలసిందిగా ఉద్బోధిస్తూ జాతీయ అభ్యు దయానికి ప్రభుత్వం చేయవలసిన కృషిలో కొంత విలంబన జరిగినంతమాత్రాన ఆందో ళన తగదని, అసాధారణ పరిస్థితులలో ఇండియా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, బ్రిటిష్ వారు స్వాతంత్ర్య మిచ్చినంతమాత్రాన ప్రపంచ మంతా మనకు అనుకూలంగా వున్నదని భావించ రాదని వివరిస్తూ రాజాజీ ఇంకా ఇలా అన్నాడు:

"సమస్తదేశం విశ్వాసంపొందిన, ప్రేమాభి మానాలను చూరగొనిన వ్యక్తి మన ప్రధాని. ప్రతి వ్యక్తిపట్ల, ప్రతివర్గంపట్ల సాధ్యమైనంత న్యాయంగా, ధర్మంగా వ్యవహరించాలని ఆయన, ఆయన మంత్రివర్గం కృషి చేస్తున్నది. నేడు ఇండి యా ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న వారికంటె చిత్తశుద్ధిగలవారు, ప్రజాభిప్రాయాన్ని గ్రహించ గలిగినవారు మరొకరులేరు. వారికి ఇండియా భవిష్యత్తుపట్ల అచంచల విశ్వాసం వున్నది. తత్ సాధనకై విరామమెరుగకుండా కృషిచేస్తున్నారు."

న్యాయశాస్త్రాన్ని ప్రభుత్వాజ్ఞలను ఉల్లంఘించే అలవాటును దిద్దుకోవాలని. ప్రభుత్వంపట్ల, దేశంపట్ల భక్తివిశ్వాసాలు కలిగి వ్యవహరించాలని స్నాతకులను రాజాజీ హెచ్చరించాడు. ఈ సంద ర్భంలోనే పండిట్ మదనమోహన్ మాలవ్యాకు జోహారు లర్పించి. ఈ విశ్వవిద్యాలయానికి ఇక ఆయన పేరుపెట్టడం సముచితమని రాజాజీ సూచించాడు.

దక్షిణాఫ్రికా: తొందరపాటు తగదని డాక్టర్ మలాన్‌కు హెచ్చరిక

దక్షిణాఫ్రికా ప్రజాభిప్రాయాన్ని పాటించాలని ఆర్థికశాఖామంత్రి హావెన్‌గా ఉపన్యాసం

బ్రాక్పన్, డిసెంబర్ 2—

యూరపియన్‌లను, వర్ణజాతులవారిని వేరు చేయడం ప్రాతిపదికపై వర్ణవిభేద సమస్యా పరిష్కారానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన కృషిని సాగించగలదని విన్న యిక్కడ దక్షి ణాఫ్రికా ఆర్థికశాఖామంత్రి నికొలస్ హావెన్‌గా ప్రకటించాడు.

ఆఫ్రికనర్ పార్టీకి హావెన్‌గా నాయకుడు. ఈ పార్టీవారి సహకారం మీదనే మలాన్‌పార్టీ అధికా రానికి వచ్చింది. అధికారానికి రాదలచిన పార్టీలకు ఆఫ్రికనర్‌పార్టీవారి వోట్లు అవసరమవుతూ వుంటాయి.

ఆఫ్రికనర్‌పార్టీ వార్షికసమావేశానికి హావెన్‌గా ప్రారంభోత్సవం జరుపుతూ ఇంకా యిలా అన్నాడు:

"జాతి విభేద సమస్య ఇక సమసిపోయినట్లే నని ఇంతకుముందుగల ప్రభుత్వం భావించింది. కాని, ఈ సమస్య మరింత హెచ్చింది. శ్వేత, వర్ణ జాతులు వేరువేరుగా వుండాలనే ప్రాతి పదికపై ప్రస్తుతప్రభుత్వం ఈ ఉభయులమధ్య సంబంధ బాంధవ్యాల గురించిన అత్యవసర సమస్యలను పరిష్కరించడానికి ఇప్పుడు, ఇకముందుకూడా కృషిచేసితీరాలి.

"శ్వేత, వర్ణజాతులవారిని విడదీయడంమన రాజకీయ ప్రతికక్షులు అపహాస్యం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నట్లుగాక, న్యాయసమ్మతమై, ఆచ రణసాధ్యమైనపద్ధతిని ప్రాతిపదికగాతీసుకోవాలి."

దక్షిణాఫ్రికా పార్లమెంటులో హావెన్‌గా పార్టీకి తొమ్మిది స్థానాలు కలవు.

"అపార్‌థైడ్‌ను అమలుజరపడంలో తమ తమ రాజకీయపక్షాల బలాన్ని పొందడంమాత్రమే కాక, ప్రజామోదాన్ని పొందాలని నా వ్యక్తిగతాభి ప్రాయం" అని కూడా హావెన్‌గా అన్నాడు.

(శ్వేత, వర్ణ జాతులను విడదీయాలనే విధానం అపార్‌థైడ్).

ఇంకా ఈ క్రింది విధంగా అన్నాడు:

"ఈనాడు ప్రభుత్వం చేసిన నిర్ణయాలను, మున్ముందు రాగలప్రభుత్వం రద్దు చెయ్యవచ్చు ప్రస్తుత ప్రభుత్వానికి స్వల్పంగా మాత్రమే మెజా రిటీకలదు. అందుచేత, ఈ సమస్యను ప్రజలు నిస్సందేహంగా బలపరుస్తున్నారని భావించడానికి వీలుకాదు."

వర్ణజాతులవారి వోటింగుహక్కులను గురించి దక్షిణాఫ్రికా చట్టంలో మార్పులు చెయ్యాలంటే పార్లమెంటు సభ్యులలో మూడింటరెండు వంతుల ఆమోదం వుండాలి. ఆక్లాణులు వర్ణజాతుల వోటింగు హక్కుల్ని, యూరపియనుల భాషా హక్కులను కాపాడడానికి అదిలో దక్షిణాఫ్రికా చట్టంలో చేర్చబడ్డాయి.

వీటినిగురించి మాట్లాడుతూ హావెన్‌గా యిలా అన్నాడు:

"ఈ రక్షణలను తిరిగి జనరల్ హెర్ట్‌జోగ్ ఎల్లప్పుడు గౌరవించేవాడు. 1936 లో మన పార్లమెంటు కూడా గౌరవించింది. వర్ణ సమస్యకుచెందిన కొన్ని చిక్కులను వెంటనే తొలగించుకోవాలని మనం తొందరపడి, హెర్ట్ జోగ్ అనుసరించిన జాతీయమార్గాన్ని విడనాడి నట్లయితే, శ్వేతజాతివారి ప్రయోజనాలకే క్షేమంకాదని నా విశ్వాసం. ప్రజాభీష్టం విశ్వరా భిప్రాయాన్ని పాటించకుండా అనుసరించడం అభిలషణీయంకాదు.

"ప్రస్తుత చట్టంలో పేర్కొనబడిన చర్యలు ఈ సూత్రాలతో న్యాయసమ్మతమైనట్లయితే ఏమైనప్పటికీ వీటిని అనుసరించవచ్చు. అంతే గాని, ప్రభుత్వానికి స్వల్ప మెజారిటీ వున్నంత మాత్రంచేత వాటికి భిన్నంగా వెళ్ళినట్లయితే, మున్ముందు రాగల ప్రభుత్వం వీటిని రద్దు చెయ్య గలదు.

"నేషనలిస్టుపార్టీ గత ఎన్నికలలో విజయం పొందడంవలన ఒక గుణపాఠం తెలిసింది. ఆఫ్రి కన్ వాసులైన శ్వేతజాతివారు ఈ సమస్యపై బేధాభిప్రాయపడినట్లయితే ఆఫ్రికా శాశ్వతంగా శక్తిహీనమైపోగలదు. ఆ విధంగా కాక, శ్వేత జాతి వారందరు ఏకోన్ముఖంగా, తోటి దక్షిణాఫ్రికా వాసులలో విశ్వాసంకలిగేటట్లు తర్యలు తీసు కున్నట్లయితే, రాజకీయంగా జాతీయ శక్తిని ఇనుమడింప చెయ్యడానికి సాధ్యపడగలదు.

దక్షిణాఫ్రికా మంత్రులలో అత్యంత పలుకుబడి కలదని అన్నాడు.

దక్షిణాఫ్రికా చట్టంలో గల రక్షణలను అక్ష రాలా అమలుజరపాలని జనరల్ స్మట్సుపరిలేనే ఇతడు కూడా వాదించాడు.

కాని, ప్రస్తుత ప్రధాని డాక్టర్ మలాన్ వర్ణ జాతుల, కేప్‌రాష్ట్ర వాసుల వోటింగు హక్కులను పార్లమెంటులో స్వల్ప మెజారిటీతో మార్చడం చట్టసమ్మతంకాగలదేమో న్యాయశాస్త్ర నిపుణు లతో సలహా చేస్తున్నాడు.

దక్షిణాఫ్రికా యూనియన్ ఏర్పడిన 1910 నుంచి దాని చరిత్ర, కామన్‌వెల్త్ రాజ్యాంగ చట్టం మార్పులు పొందాయనీ, ప్రస్తుతం యేర్పడ్డ నూతన పరిస్థితిలో చట్టంలోని రక్షణలు నిలవజాలవనీ డాక్టర్ మలాన్ అంటున్నాడు.

మలాన్ మూకీభావం

ప్రిటోరియా, డిసెంబర్ 2—

కేప్‌టౌన్‌నుంచి నేడిక్కడకు వచ్చిన దక్షిణా ఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్, "వర్ణజాతివారి సమస్యపై ప్రభుత్వం ఒక నిర్ణయాన్నిచేసి ప్రజ లపై రుద్దినట్లు" అని చేసిన హెచ్చరికపై ఎట్టి వ్యాఖ్యానం చెయ్యలేదు.

హావెన్‌గా వారిని ప్రతి పక్షం యునైటెడ్ పార్టీని బలపరుస్తున్నదని నేడు స్మట్సు ప్రభుత్వం లోని ఇద్దరు మాజీ మంత్రులు మెచ్చుకున్నారు.

ప్రభుత్వ విధానాన్ని బలపరిచే కేప్‌టౌన్ ఆఫ్రికన్ పత్రిక "డై బర్గర్," వర్ణసమస్యపై ప్రభుత్వ విధానాన్ని ప్రజలు బలపరుస్తున్నారో లేదో తెలుసుకోడానికి తిరిగి ఎన్నికలను జరపాలని వ్రాసింది.

తిరుపతి, డిసెంబర్ 1—

తిరుపతిలో జనవరినెలనుంచి రేషన్‌విధానం అమలుపరచడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

(6 వ కాలం తరువాయి)

పలలలో నాలుగవవంతు. మెరుసెనగవంటలో మూడవవంతు ఈ ప్రాంతం లోనే పండినా ఇక్కడ కరువులు ఎక్కువగానే వస్తున్నవని ఈ రాయబారవర్గంవారు జయరాం దాస్ దౌలత్‌రామ్‌కు వివరించినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్: పరిస్థితులను పాకిస్తాన్ విషమింప జేస్తున్నదని ఇండియా ఆరోపణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2—

కాశ్మీర్ సంస్థానంలో పరిస్థితిని మరింత క్లిష్టతర మొనర్చవద్దని ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలకు కాశ్మీర్ కమిషన్ జులై 10 వ తేదీని చేసిన విజ్ఞప్తికి వ్యతిరేకంగా పాకిస్తాన్ నడుచుకుంటున్నదని ఆరోపిస్తూ ఇండియా ప్రభుత్వంవారు నేడు ఒక ప్రకటన చేశారు.

ఇండియా ప్రభుత్వంవారు ఈ ప్రకటనలో ఇంకా సూచించిన అంశాలివి: "కాశ్మీర్ కమిషన్ విజ్ఞప్తిని పాటించి ఇండియన్ యూనియన్ సైని కులు కాశ్మీర్‌లో ఆత్మరక్షణకు తప్ప మరెట్టి యుద్ధచర్యలను సాగించడంలేదు. ఇలా వుండగా పాకిస్తాన్ సైనికులు, ఆజాద్ కాశ్మీర్ సైనికులు యుద్ధరంగం పొడుగున ఇండియన్ యూనియన్ స్థావరాలలోనుంచి యూనియన్ సైనికులను వెళ్ళ గొట్టడానికి జులై 10 వ తేదీకి, నవంబర్ 30 వ తేదీకి మధ్య నిరంతర కృషిసాగించారు. ఈ కాలంలో సాగించిన యుద్ధ చర్యల ఫలితంగా కనీసం మూడురంగాలలో పాకిస్తాన్ సైనికులు ప్రాబల్యం సంపాదించగలిగినారు.

"జులై నెల మధ్యలో పాకిస్తాన్, ఆజాద్ కాశ్మీర్ సైనికులు కాశ్మీర్ లోయలకు ఈశాన్యం వైపు సింహద్వారంగా వున్న జోజిలా కనుమ వద్ద విశేషంగా సమకూడి, అక్కడ వున్న యూనియన్ సైనికులను తరిమివేసి, వారి స్థావరా లను ఆక్రమించుకోడానికి యత్నించారు. ఆ నెల లోనే మరూ, వడమ్ ప్రాంతాలలో శత్రువుల ఉధృతం అధికమైనది. ఆజాద్ కాశ్మీర్ సైనికులు కారగిల్‌లోని తమ సైనికులకు ఆహార పదార్థాల సరఫరానిమిత్తం ఈ ప్రాంతాలలో గ్రామాలలో దోపిడిచేసి, పంటలనుకూడా దోచుకుపోయారు. ఈ రంగంలోనుంచి శత్రువులను యూనియన్ సైనికులు తరిమివేయడంమూలంగా లెహ్, జోజిలా ప్రాంతాలలో యూనియన్ స్థావరాలకు శత్రువుల ఉపద్రవం తప్పింది.

ఉరీ—టాకోతి రంగంలో జులై 21 వ తేదీని పాకిస్తాన్ సైనికులు పాండూవద్దనున్న ఇండియన్ యూనియన్ సైనిక స్థావరాలపై దాడిజరిపి నందుకు ఫలితంగా ఆ స్థావరాలను మన సైని కులు తప్పనిసరిగా వదలిపెట్టవలసివచ్చింది.

"శత్రువులు ఆ దేశీతిగా టాకోతికి దక్షిణ భాగంలో మన సైనిక స్థావరాలపై దాడిజరిపినారు. కాని, వారిని మన సైనికులు తరిమివేశారు.

స్కార్డూ పతనం

"ఆగస్టు ప్రారంభంలో పాకిస్తాన్ సైనికులు, "ఆజాద్" కాశ్మీర్ సైనికులు స్కార్డూవద్ద వున్న సంస్థాన రక్షకదళాలను ముట్టడించారు. అంతట స్కార్డూ కోటను వశపరచుకుని అక్కడినుంచి లదక్ లోయలోని ముఖ్యపట్టణాన్ని ఆక్రమించు కునే వుద్దేశంతో లెహ్‌వైపు రెండుదిశలుగా పురోగ మించారు.

అక్టోబర్ 11 వ తేదీని టాకోతికి తూర్పున మూడుమైళ్ళ దూరంలో పెద్ద యెత్తున యుద్ధం సాగింది. కాని, యూనియన్ సైనికులు బేయొ నెట్లు ప్రయోగించి శత్రువులను తరిమివేశారు.

"టిత్వాల్ రంగంలో అక్టోబర్ 13 వ తేదీని టిత్వాల్‌ను వశపరచుకోడానికి పాకిస్తాన్ ఆజాద్ కాశ్మీర్ సైనికులు దండయాత్ర సాగించారు. అప్పుడు శత్రువులు 3,700 బరువైన ఫిరంగి గుండ్లను, అంతేపరిమాణంగల చిన్నచిన్న ఫిరంగి గుండ్లను మన స్థావరాలపై ఒక్కరోజున ప్రయో గించారు. ఆ దాడినికూడా మన సైనికులు విఫల మొనర్చారు.

"నవంబర్ నెలలో శత్రువులు ఉరీకి ఉత్తర వైపునుంచి, దక్షిణం వైపునుంచి వచ్చి అక్కడి నుంచి మన సైనికులను తరిమివేయడానికి యత్నించారు. కాని, వారి యత్నం ఫలించలేదు."

"గత రెండుమాసాలుగా శత్రువులు పూంచ్ పరిసరాలలో అధిక సంఖ్యలుగా చేరి అక్కడ వున్న ఇండియన్ స్థావరాలను ముట్టడించారు."

"ఇక అక్కడ మన సైనికుల ఉనికికే ప్రమాదం సంభవించినప్పుడు పూంచ్‌కి శత్రువుల బారినుంచి విముక్తి కలిగించడానికై మేము చర్య తీసుకోవలసివచ్చింది."

"జమ్మూ - పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో ముఖ్యంగా ఛాంబ్‌వద్ద పాకిస్తాన్ సైనికులు, ఆజాద్ కాశ్మీర్ సైనికులు దెబ్బతీయడానికి నిరంతరం కృషిచేస్తున్నారు. నవంబర్ 6 వ తేదీని భింబార్ సాదాబాద్ రోడ్డుకు తూర్పున, అఖ్నూర్‌కు నైరుతి దిక్కుగాను వున్న మన స్థావరాలపై శత్రువులు 300 ఫిరంగిగుండ్లు పేల్చారు. అరోజునే 300మంది శత్రువులు ఛాంబ్ ప్రాంతంలోని మన స్థావరాల పై దాడి జరిపినారు.

"ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు కాశ్మీర్ యుద్ధ పరిస్థితిని విషమింపజేయకూడదని కాశ్మీర్ కమిషన్ విజ్ఞప్తిచేసిన అనంతరం పాకిస్తాన్, ఆజాద్ కాశ్మీర్ సైనికులపై దీటిగా పైరీతిగా యుద్ధ చర్యలు జరిపినారు. దీనినిబట్టి కాశ్మీర్ కమిషన్ విజ్ఞప్తిని పాకిస్తాన్ ప్రభుత్వం ఏరీతిగా పాటి స్తున్నదో స్పష్టంకాగలదు."

పంచదార ధర తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 2—

రాష్ట్ర ప్రభుత్వాల సిఫారసులను అనుసరించి దేశంలో పంచదార ధరలను ఫ్యాక్టరీ దగ్గర మణుగు రు 28-8-0 వంతున నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. 'డి-24' గ్రేడ్ పంచదారకు ఈ ధర వర్తించగల దని, ఇందువల్ల ఒక శేరు పంచదార ధర పన్నెండు, పదమూడు అణాల మధ్య వుండగలదని తెలుస్తున్నది.

పరిస్థితులు మరీ విషమించి, తప్పనిసరి అయితే తప్ప తిరిగి పంచదారపై శాసనబద్ధంగా కంట్రోలు విధించే అభిమతం తనకు లేదనీ, ప్రభుత్వానికి పరిసమని తోచిన ధరలకు మించ కుండా, తాము ఉత్పత్తిచేసిన సరుకును స్వేచ్ఛగా అమ్ముకోవడానికి, పరిశ్రమలకు తగు స్వేచ్ఛ వున్నదని ఇండియాప్రభుత్వం విస్పష్టంగా ప్రక టించింది.

ఈ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలకు తెలియ పరుస్తూ, ఇండియా ప్రభుత్వం వ్యవసాయశాఖ మంత్రివర్గం క్రింది ప్రకటన చేసింది.

"పంచదార ధరలను తగ్గించడమే తన అభి మతమని ఇండియా ప్రభుత్వం ప్రకటించిననాటి నుండి ఈ సంగతి ప్రభుత్వం ఆలోచనలోవున్నది గత డిసెంబర్ మాసంలో పంచదారపై కంట్రో లును రద్దుచేసినప్పుడు పంచదార కంట్రోలు ధర మణుగు రు. 20-14-0 వుండేది అనంతరం, పంచ దారపరిశ్రమల యజమానులు, ఇండియాలో పంచ దార ఎక్కువగా ఉత్పత్తి అవుతున్న బీహారు యు. పి. ప్రభుత్వాలతో సంప్రతించి, మణుగు పంచదార ధర రు 35-7-0 పెంచారు. దీనితో బాటు చెరుకుదరకూడా మణుగుకు 1-14-0 నుంచి రెండు రూపాయిల వరకు పెంచారు. 1948 సంవ త్సరం అంతటా ఈ ధరలే ఇంచుమించుగా అమలులో వున్నవి. అందువల్ల పంచదార ధర చిల్లరగా శేరు 16 అణాలు లగాయతు ఒక రూపాయివరకు వుండేది.

ఈ మధ్యకాలంలో పంచదార ధర విపరీతంగా పెరిగిపోయిందని ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టాలంటే ఈ ధరను కొంతవరకు తగ్గించడం అవసరమని ప్రజలు, ప్రభుత్వమూ, అందరూ భావించారు. చెరుకు ధర తగ్గించకుండా పంచదార ధర తగ్గించడానికి లేదు. అందువల్ల చెరుకు ధరలను తగ్గించడాన్ని గురించి, ఇటీవల బీహారు, యు. పి. రాష్ట్ర ప్రభుత్వాలు సమాలోచనలు జరిపినవి. అప్పుడు, పంచదార కంట్రోలు సంయుక్త సంఘం సలహాను అనుసరించి, గత సంవత్సరమంతటా అమలులో వున్న మణుగుకు రెండు రూపాయల వంతున కాక, ఈ ఋతువులో యు. పి. లో మణుగు రు. 1-10-6 లు, బీహారులో రు. 1-13-0 వుండా లని ప్రభుత్వాలు నిర్ణయించినవి. చెరుకు ధరలను ఇంతకన్న తగ్గించడానికి లేదనీ, ఇంకా తగ్గిస్తే చెరుకు పంటకే నష్టం కలుగవచ్చునని బీహారు ప్రభుత్వం భావించింది.

ఈ చెరుకు ధరలు ఆధారంగా ఈ రెండు రాష్ట్రప్రభుత్వాలు పంచదార కంట్రోలు సంయుక్త సంఘంతో సంప్రతించి, ఫ్యాక్టరీలదగ్గర పంచదార ధర మణుగు రు 35-7-0లు కాక, రు 28-8-0లు వుండవచ్చునని ఇండియా ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

పంచదార ధరను ఇంకా తగ్గించడానికి వీలవు తుందేమోననే ఉద్దేశ్యంతో ఇండియా ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను జాగ్రత్తగా పరిశీలించింది. కాని చెరుకుధరలను నిర్ణయించడంతో, కార్మికు లకు ఫ్యాక్టరీల యజమానులు హెచ్చు వేతనాలు ఇవ్వవలసివున్నందున, పంచదార ఉత్పత్తి ఖర్చులు హెచ్చుగా వున్నందున. ధరను ఇంకా తగ్గించడం సాధ్యంకాదని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. వెనుకటి ఋతువులో ఎక్కువధరలుపెట్టి చెరుకుకొని తయారుచేసిన పంచదార నిలవలను కూడా లెక్కకట్టే మణుగు రూ. 28-8-0 లకు అమ్మాలని కేంద్ర ప్రభుత్వం ఈ ధరను నిర్ణయించింది.

రాయలసీమ అభివృద్ధికి డెవలప్‌మెంట్ కార్పొరేషన్

శ్రీ జయరాందాస్ దౌలత్‌రాంవద్దకు రాయలసీమ ప్రముఖుల రాయబారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2—

దామోదర్‌లోయ ప్రణాళిక పద్ధతులలో ఒక డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను స్థాపించి, రాయలసీమలో క్షామ నివారణకు పూనుకోవలసిందని, గత నలభై సంవత్సరాలలో రాయలసీమలో ఏడు కరువులు వచ్చినవని ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్‌కు శ్రీ అనంత శయనం అయ్యంగారి నాయకత్వాన ఒక రాయబారవర్గం విజ్ఞప్తి చేసింది.

కేంద్ర శాసనసభ డిప్యూటీ స్పీకరు శ్రీ యం. అనంతశయనం అయ్యంగారి నాయకత్వాన మద్రాసు ప్రభుత్వం ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, కడప, అనంతపురం, కర్నూలు, బళ్లారిజిల్లాలలోని అసెంబ్లీ సభ్యులందరూ కలిసి కేంద్ర ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ జయరాం దాస్ దౌలత్‌రాం దగ్గరకు రాయబారం వెళ్లి, ఈ ప్రాజెక్టు వివరాలనుగురించి ఆయనతో చర్చించారు

దామోదర్‌లోయ ప్రణాళిక అజ్మీర్-మేర్వారా భూమి డెవలప్‌మెంటు బోర్డు పద్ధతిలో దానిని ఒక స్వతంత్ర సంస్థగా నిర్మించవలసిందని, ఇందులో సభ్యులను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నియమించవలసి వున్నదని వీరు సూచించారు.

కేంద్రప్రభుత్వం ఈ ప్రణాళికను ఆమోదించి ఆర్థికసహాయం చెయ్యడానికి అంగీకరించేపక్షంలో దీనికి మద్రాసు ప్రభుత్వం ఒక కోటి రూపాయలను ఇవ్వడానికి అంగీకరించిందని తెలుస్తున్నది.

ఈ కార్పొరేషన్ స్థాపించబడిననాడు, ఇది పంటకాలువలను ఎక్కువగా త్రవ్వడం ద్వారా, థర్మల్ స్టేషనును, హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులను నిర్మించి మెట్టూరు ప్రాజెక్టుతో కలిపి, ప్రజలు తీరికవేళలలో అనుసరించడానికి వీలుగా గృహ పరిశ్రమలను ప్రోత్సహించడంద్వారా రాయల సీమలో క్షామనివారణకు ఇది కృషిచెయ్యగలదని మద్రాసు రాష్ట్రంలో పండే మొత్తం ప్రత్తి

(మిగతా 3 వ కాలంలో)

రాజపుత్రస్థాన్ సంస్థానాల సమ్మేళనం

సంప్రతింపులు సాగుతున్నా తుది నిర్ణయాలు జరుగలేదట

జయపూర్, డిసెంబర్ 1—

రాజపుత్రస్థానంలోని సంస్థానాలన్నింటిని కలిపి ఒకటి, రెండు యూనియన్‌లుగా ఏర్పరచ నున్నారని పత్రికలలో పడినసమాచారం, ప్రజలను తప్పుత్రోవల పెట్టేటట్లుగా వున్నదనీ, ఇందును గురించి ఆయావర్గాలమధ్య సంప్రతింపులు జరుగు తున్నా వాటిఫలితం ఇదమిత్థమని ప్రకటించగల దశలు ఇంకా రాలేదని ఇక్కడి విజ్ఞులు భావి స్తున్నారు గత రెండువారాలుగా, ఇందుకు సంబం ధించిన సంస్థానాధీశ్వరులతో, ప్రజానాయకులతో, సంస్థానాల మంత్రివర్గాల ప్రతినిధులతో సంప్ర తింపులు జరుగుతున్నా. ఆ సంభాషణలు ఒక కొలిక్కి రాలేదని వీరు సూచిస్తున్నారు. అలాం టప్పుడు ముఖ్యవిషయాలపై అంగీకారం కుదిరిం దని ప్రకటించడం సరికాదనీ, ఇల్లాంటి వార్తలు ప్రకటించడంవల్ల జరుగుతున్న రాయబారాలకు అంతరాయం కలుగవచ్చుననీ వీరు హెచ్చరిస్తు న్నారు.

ఈ రాయబారాలు జరుపుతున్నవారు సకాలంలో అన్ని సంగతులు ప్రజలకు తెలియపరచగలరు కనుక, ఈలోగా లేనిపోని ఊహాగానాలకు దిగ వద్దని ప్రజలకు వీరు విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యను గురించి అన్నివిధాలా పరి శీలన జరుగుతున్నది. ఏదైనా నిర్ణయం జరిగితే ప్రజలకు వెంటనే తెలియపరచబడగలదు. రాజ పుత్ర సంస్థానాలను, యూనియన్లను అన్నింటిని కలిపి ఒక రాష్ట్రంగా రూపొందించడంవల్లనే, ఈ రాష్ట్రం భవితవ్యం ఆధారపడి వున్నదనే అంశాన్ని అందరూ అంగీకరించారు. ఇది ఏర్ప డిననాడు, ఆదాయంలో, విస్తీర్ణంలో ఇండియాలో అన్నిరాష్ట్రాలకన్న పెద్దదిగా వుండగలదని తెలు స్తున్నది.

ఇది పాకిస్తాన్ సరిహద్దులకు అంటిపెట్టుకుని వుండడంవల్ల అనేక క్లిష్టసమస్యలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కోవలసివస్తుందని విజ్ఞులు భావిస్తు న్నారు. ఈ నూతన రాష్ట్ర నిర్మాణానికి ఇదివరం కటి అనుభవం చాలావరకు ఉపయోగపడగలదని తెలుస్తున్నది. కాంగ్రెసు మహాసభ సమావేశానికి ముందుగానే దీనిని గురించి ఒక ప్రకటన చేయ బడవచ్చుననే వార్తకు ఆధారమేమీలేదు కాని, అలాంటి అవకాశం లేకపోలేదని తెలుస్తున్నది.

సంస్థానశాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ ఈ వారంలో సంప్రతింపులనిమిత్తం ఇక్కడకు రావచ్చుననీ, ఆతరువాత బికనీర్, ఉదయపూర్ లకుకూడా వెళ్ళవచ్చుననీ తెలుస్తున్నది.

కాశ్మీర్ యుద్ధరంగం చిత్రపటాలు

న్యూఢిల్లీలో ప్రదర్శనకు పండిట్ నెహ్రూచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2—

శ్రీ కన్వాల్‌కృష్ణ లిఖించిన కాశ్మీర్ యుద్ధ రంగ చిత్రపట ప్రదర్శనకు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేడు ప్రారంభోత్సవం చేశాడు. ఇట్టి ప్రదర్శనలు కాశ్మీర్‌లో జరుగుతున్న విష యాలను ప్రజలకు తెలియజేయడానికి తోడ్పడు తాయని పండిట్ నెహ్రూ అన్నాడు. ఆయన ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నాడు: "కాశ్మీర్ చరిత్ర అపూర్వమైనది. కాశ్మీర్ ప్రజలు కాశ్మీర్ ప్రభుత్వం—వీరందరికన్న ముఖ్యులు ఇండియన్ యూనియన్ సైనికులు, వైమానికులు వాస్తవంగా కాశ్మీర్ చరిత్ర ఈ విధంగా వరిణమిల్లడానికి ముఖ్యకారకులు."

"ఈ రోజులలో ఫోటోగ్రాఫులు తీయడంలో ఎంతో సాధించగలుగుతున్నారు. కాని, ఫోటోలు నిరూపించలేని విశిష్టత చిత్రలేఖనలో కలదు. చిత్రకారుడు తన చిత్రంలో నిరూపించగల భావాన్ని ఛాయాచిత్ర గ్రాహకుడు తన ఫోటోలో కనపరచలేడు.

శ్రీ కన్వాల్ కృష్ణాగారు కాశ్మీర్‌లో ప్రస్తుతం యుద్ధం సాగుతున్న వివిధరంగాల దృశ్యాలు 82 చిత్రించారు. ఈ ప్రదర్శనను పశ్చిమరంగ సైనిక శాఖాధికారులు ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శనకు సర్దార్ బల్‌దేవ్‌సింగ్ (ఇండియా ప్రభుత్వం రక్షణశాఖామంత్రి), లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప, పర్శ్వత్వ వైకోనిద్యోగులు హాజరైనారు

నం. సి. డి. 3/1 (85) 48

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్

ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ కంట్రోల్ బ్రాంచి న్యూఢిల్లీ. 28 నవంబర్ 1948.

దీనితో సంబంధం వున్నవారి కందరికీ ఇందు మూలంగా తెలియజేయుట మేమనగా, 1949 జనవరి 1 వ తేదీ లగాయతు ఎక్స్‌పోర్ట్ ట్రేడ్ కంట్రోల్ నోటిఫికేషనులో పార్ట్ "సి" కింకి వచ్చే, కంట్రోల్డ్ సరకుల ఎగుమతి సందర్భంలో ఎగుమతి లైసెన్సుకోరువారు నిర్దిష్టమైన ఫారము లను ఉపయోగించి డూప్లికేటుగా దరఖాస్తులు పంపాలి. ఇది ఈ క్రింది సరకుల విషయంలో వర్తించదు: (i) స్టోర్స్ జాబితా 6 (vii) (సి) నుంచి (ఎన్) వరకు మరియు (ii) ఈ క్రింది 4, మరియు 5 పేరాలలో సూచించిన స్టోర్స్, దరఖాస్తుదారు ఆదాయం ఆదాయపుపన్ను చెల్లించ వలసిన మొత్తంకన్న తక్కువ అయినందున అతడు ఆదాయపుపన్ను చెల్లించ నవసరం లేని పక్షంలో, ఈ విషయమై అతడు దీనితోసంబంధం గల ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్‌నుంచి ఒక సర్టిఫికేటును పొంది, దానినికూడా దరఖాస్తుతో చేర్చి పంపాలి. ఒకవేళ దరఖాస్తుదారు చెల్లించ వలసిన ఆదాయపు పన్నువిషయమై అపెల్ మెంటు జరుగుతున్నపక్షంలో, ఆ విధంగా జరుగు తున్నట్లు అతడు దీనికి సంబంధించిన ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసరునుంచి ఒకలేఖను పుచ్చుకుని దానినికూడా దరఖాస్తుతో చేర్చిపంపాలి. ఇట్టి ముఖ్యమైన వివరాలు లేనట్టి దరఖాస్తులను గురించి ఆలోచించబడదు.

2. మూడునెలల కొకసారి దరఖాస్తులను గురించి ఆలోచించబడుతుంది. ఈదరఖాస్తులు ప్రతి క్వార్టర్‌లోను మొదటినెలలో కార్యాలయంనకుచేరే కడపటిరోజునగాని, అంతకుముందుగాగాని, దర ఖాస్తులు ఈ కార్యాలయంచేరునట్లు పంపాలి. ఉదా హరణకు 1949 మొదటి క్వార్టర్‌లో దరఖాస్తులు 1949 జనవరి 31 వ తేదీని గాని, అంతకు ముందుగాగాని ఈ కార్యాలయానికి చేరాలి.

నిర్దిష్టమైన ఫారము స్పెసిమెన్ కాపీలను ఈ డైరెక్టరేట్-జనరల్ (ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ కంట్రోల్ బ్రాంచ్, రూమ్ నం. 133, బ్లాక్ 4. షాజహాన్‌రోడ్డు, న్యూఢిల్లీ) వారు సరఫరా చేస్తారు. వీటికై దరఖాస్తుదారులు వ్రాస్తూ దానితో కూడా స్వయంగా తమచిరునామా వ్రాసివున్నట్టి, తపాలా బిళ్ళలు అతికించినట్టి ఒక కవరునుకూడా పంపాలి. ఏ ఒక్క సంస్థకైనా ఒకే ఒక స్పెసి మెన్ కాపీ పంపబడుతుంది. ముఖాముఖిగా అడి గితే అట్టి విజ్ఞప్తులనుగురించి ఆలోచించరు.

[లేఖల రూపంగాగాని, మరే ఇతర దరఖాస్తు ఫారమును ఉపయోగించిగాని దరఖాస్తులను పంపితే వాటిని గురించి ఈ కార్యాలయంవారు ఆలోచించరు. దరఖాస్తుదారులు నిర్దిష్టమైన ఫారము లోని 17 వ కాలమ్‌ను ప్రత్యేకంగా గుర్తించాలి. దాని ప్రకారం దరఖాస్తుదారు అతడు కడపటి చెల్లించిన ఆదాయపుపన్ను రశీదునుకూడా పంపాలి. లేనిచో దరఖాస్తుదారుకు ఆదాయపు పన్ను విధించబడినట్లు దీనికి సంబంధించిన ఇన్ కమ్‌టాక్స్ ఆఫీసరునుంచి ఒక సర్టిఫికేటును దర ఖాస్తువారు సంపాదించి దానిని అందజేయాలి. ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసరు జారీచేసిన నకలు సర్టిఫి కేట్లను, రశీదులను, లేక లేఖలను పంపడానికి వీలుపడనిపక్షంలో, గవర్నమెంటు గెజిటెడ్ ఆఫీసర్లు సక్రమంగా ధ్రువపరచిన కాపీలను అందజేయవచ్చును.

3. ఆలస్యంగా పంపిన దరఖాస్తులనుగురించి ఏ పరిస్థితిలోను ఆలోచించడానికి వీలుపడదు.

4. పాకిస్తాన్‌కు ఎగుమతిచేసే మోటారు విడి భాగాలకు ఈ ప్రకటన వర్తించదు. వీటి విష యంలో 6. హార్డింజ్ ఎవెన్యూ న్యూఢిల్లీలో వున్న ఇండియాలోని పాకిస్తాన్ హైకమీషనర్ ద్వారా, ఇండియాప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ మంత్రి కార్యాలయానికి దరఖాస్తులుపంపాలి.

5. సైకిళ్లు, మోటార్ల టయర్లను, ట్యూబులను అన్ని ప్రాంతాలకు ఎగుమతి చేయడం సంద ర్భంలో ఈ ప్రకటన వర్తించదు. వీటివిషయంలో ఎప్పటికప్పుడు వెవ్వేరుగా ప్రకటనలను జారీ చేస్తుంటారు.

జె. సి. ఘోష్,
డైరెక్టర్ - జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్.

"నిర్మాణ కార్యక్రమమే మనకు శరణ్యం"

విశాఖజిల్లా పర్యటనలో ప్రజలకు మంత్రి శ్రీ చంద్రమౌళిగారి హెచ్చరిక

నర్సీపట్నం, నవంబర్ 29 —

నవంబర్ 28 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి శ్రీ చంద్రమౌళిగారు యిక్కడికి వచ్చారు. వెంటనే ఆయన పంచాయితీబోర్డు ఆఫీసుకు వెళ్ళి బోర్డు అధ్యక్షుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సభ్యులతో వివిధ విషయాలను గురించి చర్చించారు. క్లబ్బులో పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన ఏర్పాటుచెయ్యబడిన బహిరంగసభలో నేటి ప్రభుత్వానికి కావలసిన ప్రజా సహకారాన్ని గురించి మంత్రి ఉపన్యసించారు. తరువాత ఆయన ఇచ్చటనుంచి కారులో యలమంచిలి వెళ్ళారు.

యలమంచిలిలో

మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు విశాఖజిల్లా పర్యటన సందర్భంలో నవంబర్ 28 వ తేదీ మెయిలులో నర్సీపట్నంరోడ్డు స్టేషన్‌లో దిగి అప్పటినుంచి ఖాదీ ఉత్పత్తి కేంద్రమైన కోటవురట్ల, నర్సీపట్నం పంచాయితీ బోర్డులను సందర్శించారు. సాయంత్రం 6 గంటలకు ఈ గ్రామానికి మోటారులో వచ్చారు. శ్రీయుతులు వసుమర్తి వీరభద్రస్వామి, వారాయణం చలమాజీ, (ఎం. ఎల్. ఏ లు.), గద్దం సత్యవిరావు, భూపతిరాజు సత్యనారాయణరాజు, (ఎం ఎల్. ఎ లు.) దువ్వూరి సూర్యనారాయణమూర్తి (జిల్లా కాంగ్రెసు కార్యదర్శి)గార్లు మంత్రితోకూడా ఉన్నారు. పట్టణ కాంగ్రెస్‌వారు మంత్రికి ఘనస్వాగత మిచ్చారు.

తరువాత శ్రీ వసుమర్తి వీరభద్రస్వామిగారి అధ్యక్షతను సభ జరుపబడింది. పంచాయితీ బోర్డువారు సహకార సంఘవారు, తాలూకా కిసాన్ కాంగ్రెస్‌వారు, లేబర్ యూనియన్‌వారు, బోర్డు హైస్కూలువారు మంత్రికి సన్మాన పత్రాలను సమర్పించారు.

అధ్యక్షుల సన్మాన పత్రాలకు కృతజ్ఞతను తెలియజేస్తూ ఈ విధంగా చెప్పారు:

"హిందూదేశ చరిత్ర ఒక మహాగాథ. ప్రపంచాని కంతకు నాయకమణిగా పేర్కొనబడిన భారతదేశం బ్రిటిష్‌వారికి లొంగిపోయి తిరిగి మహాత్ముని నాయకత్వాన అహింసా విధానంతో స్వతంత్రం కాగలిగింది. బ్రిటిష్ వారు దేశంనుండి వెళ్ళిపోయేటప్పుడు అరాజక పరిస్థితులను కల్పించారు. అప్పటికంటె కూడు, గుడ్డ, నీరు కరువైపోయినవి. దేశంలో సారవంతమైన భూములు, నదులు, ఖనిజ సంపద ఉండికూడా, కావలసిన వస్తుసామగ్రికి పరాయి దేశాలమీద ఆధారపడవలసి వస్తున్నది. అందుచేత దేశంలో కంట్రోల్స్ విధించవలసి వచ్చింది. మహాత్ముడు సూచించిన నిర్మాణ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టితే మనం స్వశక్తిపై నిలబడ గలుగుతాము. ప్రభుత్వం ఆనాటి పాత, కొత్తల మధ్యలో ఉన్నది. దేశంలో శాంతి నెలకొల్పడానికి యింకా కొంత వ్యవధి కావలసివున్నది. ఇందుకు ప్రజల సహకారం, త్యాగం, శాంతి, అహింస, దేశభక్తి అవసరం.

"పంచాయితీల స్థాపనవిషయంలో ఏ చట్టం పెట్టినా ఓటర్లకు ప్రయోజనమే లక్ష్యంపబడుతున్నది. ఉత్పత్తి విధానంక్రింద మన రాష్ట్రంలో సహకారసంస్థలద్వారా ప్రజలకు తక్కువరేటుకు బువ్వల యివ్వబడుతున్నవి. బంజరుభూములు సాగుకు యివ్వబడుతున్నవి. కుటీర పరిశ్రమలకు కావలసిన సౌకర్యాలు కలుగజెయ్యబడుతున్నవి. ఖద్దరుపరిశ్రమ సహకారసంఘాలద్వారా అభివృద్ధి చెయ్యబడుతున్నది. ముఖ్యంగా ప్రజలు తొందరపడి నమ్మేలుచెయ్యడం తొత్తిగా అనుచితమైనవని.

చేనేత పారిశ్రామికులకు నూలు సరఫరా, ఎగుమతి సౌకర్యాలు

ప్రభుత్వానికి గుంటూరు జిల్లా సంఘం విజ్ఞప్తి

పేరాల, డిశెంబర్ 1 —

గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం "భట్టిప్రోలు"లో శ్రీ అకురాతి లక్ష్మయ్యగారి భవనంలో నవంబర్ 29 వ తేదీని జరిగింది. శ్రీ అకురాతి రంగనాయకులుగారు సభకు అధ్యక్షత వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి సభ్యులతోపాటు 50 మంది చేనేత ప్రముఖులు కూడా ప్రత్యేకాహ్వానాలపై హాజరైనారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ అక్కల కోటయ్యగారు నూలు కరువు కారణాలను కరువును తొలగించడానికి సాధనాలను తెలియజేశారు.

నూలు కంట్రోలును గురించి రాష్ట్ర చేనేత కాంగ్రెస్‌వారు చేసిన తీర్మానాన్ని గురించి చర్చించిన తర్వాత దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి:

పేరాలలో "అకాలమరణాలకు" పాల్పడిన శ్రీ గోలి రెడ్డమ్మ, శ్రీమతి గోలి సుబ్బమ్మగార్ల మృతికి, చేనేత కాంగ్రెస్ ప్రముఖులు గొట్టుముక్కల వెంకటేశ్వర్లు, తియ్యవీధుల వెంకటరత్నంగార్ల మృతికి సంతాపాన్ని తెలియజేశారు.

"డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు "రాష్ట్రపతి"గా ఎన్నుకొనబడినందుకు అభినందనలు తెలియజెయ్యబడినవి.

మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు తనకు మంగళగిరిలో నూలు కొరతనుగూర్చి సమర్పింపబడిన విజ్ఞాపన పత్రానికి చెప్పిన సమాధానం విచారించబడింది.

చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెస్‌వారు "నూలు కంట్రోలును రద్దు" చెయ్యాలని చేసిన తీర్మానాన్ని ఈ సంఘంవారు బలపరచారు.

మొదటనుంచీ ఈ ప్రాంతంలో తయారవుతున్న లుంగీ, పట్టెపాన్చు, గింగం, కవిలి, గాడా, కండువ, షర్టింగ్సు వగైరా రకాలను సింగపూర్, పెనాంగ్, మలయా, రంగూన్, చిటగాంగ్, అమృతసర్, కరాచీ, కొలంబో, ఆఫ్రికా, యిరాన్, యిరాక్, మాల్దీవులు మున్నగు దేశాలకు ఎగుమతి చెయ్యడానికి పూర్తి వ్యాపార సౌకర్యాలను కలిగించవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు.

ఈ తీర్మానాలను ప్రభుత్వానికి నివేదించడానికి గాను శ్రీయుతులు ప్రగడ కోటయ్య, అక్కల కోటయ్య, అకురాతి రంగనాయకులు, సజ్జా పిచ్చయ్య, కోనంకి వెంకటసుబ్బారావు, అకురాతి అంజనేయులుగార్లు నవంబర్ 30 వ తేదీని జిల్లా కలెక్టరును సందర్శించారు. కలెక్టర్ చేనేత నాయకులు చెప్పిన విషయాలను సావధానంగా విని, నూలు కొరతను తొలగించడానికి తాను ప్రభుత్వంతో మాట్లాడి, గుంటూరు జిల్లాకు 800 బేళ్ళ స్పెషల్ కోటా ఏర్పాటు చేయించానని, కావలసిన నంబర్లతో "పేరాల" సెంటర్‌కు 210 బేళ్ళు వెంటనే పంపించడానికి ఏర్పాటు చేయించానని, ఎగుమతుల విషయమై మంత్రికి వ్రాసి సహాయం చేయిస్తానని చెప్పారు.

గుంటూరు జిల్లా హోమియోపతి వైద్య సర్వసభ్య సమావేశం డిశెంబర్ 6 వ తేదీ మధ్యాహ్నం తెనాలిలోని సంఘ కార్యాలయంలో జరుగుతుంది.

మహాత్ముని నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా అనుసరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

అధ్యక్షుని తుది వాక్యాలతో సభ ముగిసింది. నాయకులు రాత్రి 7 గంటలకు అనకాపల్లినుంచి మోటారులో బయలుదేరి వెళ్ళారు.



ఆంధ్రరాష్ట్రవార్తలు

గెద్దనాపల్లి

పెద్దాపురం తాలూకా హోమియోపతి వైద్య సంఘసభను వార్షికోత్సవం నవంబర్ 21 వ తేదీని గెద్దనాపల్లిలో డాక్టర్ విష్ణుభట్ల దుర్గయ్యశర్మగారి అధ్యక్షతను జరిగింది. హోమియోపతి వైద్యాన్ని మద్రాసు ప్రభుత్వం రికగ్నైజు చేయవలసిందని కోరుతూ తీర్మానం చేశారు. హోమియోపతి ఆసుపత్రులను ప్రతిగ్రామంలోను నెలకొల్పి, ఆయా గ్రామాలలో నున్న హోమియోపతి డాక్టర్లను అచ్చట నియమించవలసిందని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

రాయచోటి

నవంబర్ 26 వ తేదీని సాయంత్రం 4 గంటలకు బోర్డు హైస్కూలు ఆంధ్ర సారస్వత సంఘం యాజమాన్యాన బ్రాంచి హైస్కూలు ఆవరణలో శ్రీ జనమంచి శేషాద్రిశర్మగారి అధ్యక్షతను పోతనవర్ధంతిసభ జరుపబడింది. శ్రీయుతులు పి సుబ్బరాయుడు, కె. రామస్వామి, వాసుదేవశాస్త్రిగారు వక్తలు. శ్రీ వెంకటరమణగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

నూజెండ్ల

వినుకొండతాలూకా నూజెండ్ల గ్రామంలో మార్కాపురం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీ వి. అగస్త్యరావుగారు నవంబర్ 28 వ తేదీని బ్రాంచి పోస్టాఫీసును ప్రారంభంచేశారు. బ్రాంచి పోస్టుమాస్టర్‌గా గోకనకొండ సోలమన్‌గారు నియమింపబడ్డారు.

కాకినాడ

తూర్పు గోదావరిజిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నవంబర్ 29 వ తేదీ నాయంత్రం అంగరలాడ్జిలో శ్రీ వడ్లమూరి లక్ష్మణస్వామిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ దాట్ల సూర్యనారాయణరాజుగారు ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ వాద్రేవు భోగిపంతులుగారు ప్రచారక కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు. డాక్టర్ పట్టాభిగారు కాంగ్రెస్ మహాసభాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డందుకు అభినందిస్తూ తీర్మానం చేశారు. పట్టణ సంఘాలను త్వరలో ఎన్నికలు జరుపుకోవలసిందిగా హెచ్చరించారు. శ్రీ గిడుగు వెంకటరామారావుగారు కార్యవర్గ సభ్యులుగా కో-ఆప్ట్ చేసుకోబడ్డారు.

ముచ్చివోలు

ఇటీవల కాళహస్తి సమీపంలోని ముచ్చివోలు గ్రామంపై ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ దాడిచేసి పట్టుకొనిన సారాయి కేసులలో 5 గురు హరిజనులకు 3 మాసముల కఠినశిక్ష, పెట్టిమాలవాడ హరిజనులు యిద్దరికి 1 మాసముల కఠినశిక్ష విధింపబడినవి.

సానారుద్రవరం

ఈ గ్రామంలోని ప్రజలకోరిక ననుసరించి పోస్టలు అధికార్లు (ఉత్తరాలు, పత్రికలు మాత్రమే) యిక్కడికికూడా పంపడానికి అనుమతించారు. 6 నెలలు అయిన తర్వాత యిక్కడ పోస్టాఫీసు తెరవగలరని తెలుస్తున్నది.

విశాఖపట్టణం

విశాఖపట్టణం హార్బర్ అండ్ పోర్టు వర్కర్ల యూనియన్ 13 వ వార్షిక సమావేశం శ్రీ పట్టాపురపు అనంతరావు అధ్యక్షతను జరిగింది. డాక్టర్ యం. వి కృష్ణారావుగారు, శ్రీ ఎ. అప్పారావుగారు సభలో మాట్లాడుతూ సవివారంతా యూనియన్‌లో చేరి దానిని బలపరచవలసిందని, సంఘీభావంతో అందరు కృషిచెయ్యాలని, తొందరపడి సమ్మె నోటీసు యివ్వవద్దని హెచ్చరించారు తరువాత కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. శ్రీ బుద్ధిరాజు శ్రీశైల మల్లికార్జునరావుగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ యం. మల్లికార్జునరావుగారు ఉపాధ్యక్షులుగా, శ్రీయుత ఎస్. అప్పలస్వామి, పి. వి. యస్. నారాయణగారు సంయుక్త కార్యదర్శులుగా ఎన్నుకోబడినారు. సభకు వెయ్యమందికిపైగా సభ్యులు హాజరైనారు.

వలసపల్లి

మదనపల్లి తాలూకా వలసపల్లి గ్రామంలో డిశెంబర్ 1 వ తేదీన శ్రీ కె నరసింహారెడ్డిగారి అధ్యక్షతను, వయోజనవిద్యా, రాత్రి పాఠశాలకు ప్రారంభోత్సవం జరిగింది. అడ్వొకేటు శ్రీ వి నారాయణరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు పి దాసు, నరసింహయ్యగార్లు చదువు నేర్చుకోవలసిన ఆవశ్యకతనుగురించి చెప్పారు శ్రీ చెంగారెడ్డిగారి అభివందనాలతో సభ ముగిసింది.

చెంబేడు

కాళహస్తి సమీపంలోని చెంబేడు గ్రామం రేషన్ షాపు డీలర్ జనా. వేంకటసుబ్బయ్య యింటిలో, నగలు నగదు 1,000 చోరి జరిగింది. పెళ్ళకూరు పోలీసువారు, ఆచోకీ తీసి నగలు పట్టుకొన్నారు. ఈసందర్భంలో చెంబేటి గంగడు, చెంబేటి పిచ్చివాడు, సూరమాల ఆదిగాడు, పెళ్లూరుగాడు, అరెస్టుచేయబడ్డారు. వారిని రిమాండులో వుంచారు.

మున్నంగి

తెనాలితాలూకా మున్నంగి గ్రామంలో నవంబర్ 21 వ తేదీ మధ్యాహ్నం పండిత్ నెహ్రూ శిలావిగ్రహం పావులూరి నాగభూషణంగారిచే ప్రతిష్ఠింపబడింది. సాయంత్రం పెద్ద బహిరంగ సభ జరిగింది మంగళవాద్యాలతో, బుర్రకథతో కార్యక్రమం తేగియమానంగా నిర్వహింపబడింది.

చెన్నపురి: ఆంధ్రులదేనని శ్రీ కళా వెంకటరావుగారి ఉద్ఘాటన

బందరు, డిశెంబర్ 1 —

ఇక్కడ జరుగుతున్న ఆంధ్రవారోత్సవాల కార్యక్రమంలో మూడవనాటి సభలో మద్రాస్ రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ఉపన్యసించారు. సభకు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. పి. మల్లికార్జునుడుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకట్రావుగారు ఆంధ్రోద్యమాన్ని సమీక్ష చేస్తూ, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం జరగడం అవసరమని ఏనాడో నిర్ధారణ చెయ్యబడింది. ఆ విషయాన్నిగురించి యిప్పుడు కొత్తగా చర్చించడం అనవసరమనీ దేశంలో ఆంధ్రుల సంఖ్య చాలా హెచ్చు అనీ అన్నారు.

సరిహద్దు సమస్యను గురించి సమగ్రంగా చర్చిస్తూ చారిత్రాత్మకంగాగాను, యితర కారణాలచేతను చెన్నపురి ఆంధ్రులకే చెందాలన్నవిషయం నిర్వివాదాంశమని మంత్రి ఉద్ఘాటించారు. ఆరోణంమీదుగా బెంగుళూరుకు వెళ్ళే రైలు మార్గం ఆంధ్రరాష్ట్రానికి దక్షిణపు సరిహద్దుగా ఉండదగునన్నారు. ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని వాయిదా వెయ్యవలసిన అవసరంలేదని రాజ్యాంగపరిషత్తు పెద్దూలలో నూతన రాష్ట్రాన్ని చేర్చాలని, నిర్వివాదంగా నిర్ణయించబడ్డ సరిహద్దులతో సత్వరం రాష్ట్రం నిర్మించాలని, వివాదాస్పదమైన సరిహద్దుల విషయం సరిహద్దు నిర్ణాయక సంఘంవారి తీర్పు ననుసరించి విదానంగా చూచుకోవచ్చునని ఆయన సూచించారు.

ఉత్సవాలు ప్రారంభమైన రెండవనాడు పురమందిరంలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై గోష్ఠి ఏర్పాటు చెయ్యబడింది. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (ఎం. ఎల్. ఎ) గారు వేదకాలం నుంచి నేటివరకు ఆంధ్రుల చరిత్రను సమీక్షించారు. ఆంధ్రదేశ వైశాల్యం, ఆంధ్రుల జనాభా, రెవిన్యూ, ఆర్థికస్తోమతు, ఖనిజసంపద మున్నగు విషయాలను గురించి ఆయన తెక్కల వివరాలను తెలియజేస్తూ, ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రం ఉండితీరాలన్నారు. రాయలసీమవారు వెనుకబడివున్నమాట వాస్తవమేననీ, రాయలసీమ అభివృద్ధికై బడ్జెట్టులో ప్రత్యేకమైన ఏర్పాటుచెయ్యడం అవసరమనీ ఆయన అన్నారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి రాయలసీమవాసులు ఆమోదించగలరని ఆయన ఆశించారు.

ప్రస్తుత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సరిహద్దులను ఆధారంగా చేసుకుని, చెన్నపురి విషయంలో ఆచరణయోగ్యమైన ఏర్పాట్లతో 270 వ సెక్షన్‌కింద సత్వరమే ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగితీరాలని శ్రీ కాళేశ్వరరావుగారు చెప్పారు. సరిహద్దు నిర్ణాయక సంఘంవారు ఆంధ్రరాష్ట్ర సరిహద్దులను గురించి స్థిరమైన నిర్ణయాలు చేసేవరకు రాష్ట్ర నిర్మాణం వాయిదా వెయ్యడం అవసరమన్నారు.

తూర్పు కృష్ణాజిల్లాలో పర్యటన

గుడివాడ, నవంబర్ 30 —

మద్రాసు ప్రభుత్వ రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు పశ్చిమ గోదావరిజిల్లా పర్యటన ముగించుకొని శ్రీ మంతెన వెంకట్రాజుగారు వెంటరాగా ఉప్పుటేరుదాటి తూర్పు కృష్ణాజిల్లాకు వచ్చారు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మాగంటి అంకినీడుగారు, శ్రీ వల్లభనేని రామబ్రహ్మంగారు, శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారు, శ్రీ ఉద్దరాగంటి లింగయ్యగారు, శ్రీ వంకదారి సత్యనారాయణగారు మున్నగు ప్రముఖులు మంత్రికి స్వాగతమిచ్చి, ఆయనను పుష్పమాలాలంకృతులను చేశారు.

జిల్లాకలెక్టర్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, రెవిన్యూ, పోలీసు సిబ్బందికూడా మంత్రి వెంట ఉన్నారు.

ఉప్పుటేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మంత్రికి ఉప్పుటేరు పుట్టుపూర్వోత్తరాలను తెలియజేశారు. ఈ ప్రాంతంలోని భూములు సముద్రమట్టంతో సమానమైన ఎత్తులో ఉండడంచేత ఏరు పొంగడం వల్ల సుమారు 50 వేల యకరాలలోని భూమి పాడైపోతున్నదని ఆయన చెప్పారు. ఈ ముంపును అరికట్టడానికి రెండుకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ముస్తాబాద్‌వద్ద అడ్డుకట్టి బుడమేటిని ఉప్పుటేరులో కలియకుండా కృష్ణానదిలోనికి ప్రవహింపజెయ్యవచ్చునని ఆయన మంత్రికి సూచించారు. అలా చెయ్యకపోతే ముంపు ప్రమాదాన్ని అరికట్టడంకోసం ఏటేటా దిగువప్రాంతంలో ప్రభుత్వం ఖర్చుపెట్టవలసివున్న కోటి రూపాయలు వినియోగం కాగలవనికూడా ఆయన విన్నవించారు. ఈ ప్రణాళికను అమలుజరపడంవల్ల ఉప్పుటేరు పొంగువల్ల కలిగే ముంపు ప్రమాదం తొలగిపోవడమేకాక, 50 వేల యకరాలు సస్యశ్యామలం కాగలవనికూడా ఆయన అన్నారు.

మంత్రి అచ్చటనుంచి రహదారీ బంగళాకు వెళ్ళి ఫలాహారం స్వీకరించి గుడివాడకు ఉదయం 9 గంటలకు వచ్చారు. వెంటనే ఆయన కాంగ్రెస్ భవనాన్ని, శిశుశాలలను నిర్మించనున్న స్థలాన్ని పరిశీలించడానికి వెళారు. పిమ్మట శ్రీమతి సీతామహాలక్ష్మమ్మగారు యిచ్చిన తేనీటివిందును సేవించారు. అనంతరం ఆయన శ్రీ మాగంటి అంకినీడుగారి యింట తేనీటి విందులో పాల్గొన్నారు. డాక్టర్ గుర్రాజుగారి హోమియో ఆసుపత్రిని చూచిన తర్వాత ఆయన బందరుకు వెళ్లారు.

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలు

బందరు, డిశెంబర్ 2 —

మద్రాసు ప్రభుత్వం రెవిన్యూ శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావుగారు తూర్పు కృష్ణాజిల్లాలో పర్యటనచేసిన సందర్భంలో, జిల్లాకాంగ్రెసులోని వివిధవర్గాలమధ్య సామరస్యం కుదిర్చి, ఒక సమాధాన మార్గానికి తెచ్చినట్లు తెలుస్తున్నది.

తూర్పు కృష్ణాజిల్లా వ్యవహారాలకు సంబంధించి వింతవరకు ఇకముందు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ శ్రీ కొండూరి అంజనేయులు, శ్రీ మాగంటి అంకినీడు, శ్రీ కామినేని వెంకటప్పయ్యగార్లతో కూడిన అనధికార కమిటీవారు సమష్టిగా వ్యవహరించడానికి ఏర్పాట్లు జరిగినట్లుగా కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది

చిత్తూరుజిల్లా రైతు కాంగ్రెస్ మహాసభ డిశెంబర్ 5 వ తేదీని చిత్తూరు బోర్డు ఉన్నతపాఠశాల ఆవరణలో శ్రీ నలగంపల్లె చెంగల్రాయనాయుడుగారి అధ్యక్షతను జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. తిమ్మారెడ్డిగారు సభను ప్రారంభిస్తారు.

కిసాన్ కాంగ్రెస్ కృషి సమీక్ష

ధాన్యాదుల ధరలు పెంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

కార్యదర్శి ప్రకటన

చిలకలూరిపేట, నవంబర్ 29 —

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:—

'ఆహార ధాన్యాలకు న్యాయమైన ధరలు రైతాంగానికి లభ్యమైనప్పుడే అధికోత్పత్తికి కావలసినకృషి జరుగగలదనే సత్యాన్ని అందరు గుర్తించారు. కాని, క్రియలో మాత్రం రైతుకు ఏ విధమైన ప్రోత్సాహం కలగడంలేదు. ఉత్పత్తిదారులకు కొనుగోలుదారు లిచ్చేఖరీదుకూ నూరింట 40 వంతులకు పైగా మధ్య దళారులకు దక్కుతున్నది. మధ్య దళారుల దోపిడినుంచి రైతు, కూలి, గ్రామీణ పాటకపు జనులను రక్షించడమే రైతుకాంగ్రెస్ ప్రథమ కర్తవ్యం, ప్రధానాశయం.

1945 లో నిడుబ్రోలులో ఆచార్యరంగా అధ్యక్షతన ప్రథమ ఆంధ్రరాష్ట్ర ధాన్య ఉత్పత్తిదారుల సభ జరిగిన లగాయతు, కంట్రోల్సు రద్దు చేయించడానికి, ధాన్యాదుల ధరలను పెంపు చేయించడానికి కిసాన్ కాంగ్రెస్ చేసిన కృషిని సమీక్షచేసి, ఈ ప్రకటనలో శ్రీ బాలిరెడ్డిగారు ఇంకా ఇలా అన్నారు:—

"రైతుకాంగ్రెస్ ఎప్పటికప్పుడు వివిధ రైతాంగ సభలను జరుపుకొంటూ, వారివారివృత్తుల పంటలకు సక్రమమైన గిట్టుబాటు ధరలను రాబట్టుటకై వ్యవసాయకులకు అత్యద్భుతమైన సేవ చెయ్యగలిగింది.

"పట్టణవాసుల, పారిశ్రామికప్రజల ఒత్తిడికి ప్రభుత్వం లొంగిపోయింది. కంట్రోల్సును తిరిగి అమలుపరప పూనుకొన్నది.

"అయినప్పటికీ కొంతవరకైనా ధరలను పెంచినందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను అభినందిస్తున్నాను. సంఘటితశక్తితో తమ హక్కులరక్షణకు రైతుకాంగ్రెస్ నాయకత్వాన పనిచేసిన రైతాంగానికి నా హృదయపూర్వక అభినందనలు."

కంట్రోల్స్‌పట్ల నిరసన

బళ్లారి మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

బళ్లారి, నవంబర్ 30 —

బళ్లారి మునిసిపల్ 'చెయిర్మన్' శ్రీ యం. గంగప్పగారి అధ్యక్షతను నిన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఈ పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక పాఠశాలా విద్యార్థులకు మునిసిపాలిటీవారు స్కాలర్‌షిప్పులను యివ్వడంలో అధికారులు మొట్టమొదట బళ్లారినగరవాస్తవ్యులకు ప్రాధాన్య మివ్వాలనీ, తరువాత బళ్లారిజిల్లా వాస్తవ్యులకు, ఆ తరువాత రాయలసీమ విద్యార్థులకు ప్రాధాన్య మివ్వాలనీ శ్రీ ఎ. పూర్ణప్రజ్ఞాచారిగారు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

"రాయలసీమ" అన్న పదాన్నిగురించి కొంత చర్చ జరిగింది. "రాయలసీమ" అన్న మాటకు బదులుగా "దత్తమండలాలు" అన్న శబ్దం చేర్చి శ్రీ డి. హెచ్. వెంకోబారావుగారు తీర్మానానికి సవరణను ప్రతిపాదించారు. సవరణ ఆమోదింపబడలేదు. సభ్యులు మొదటి తీర్మానాన్నే ఆమోదించారు.

వచ్చే సంవత్సరంనుంచి రాయలసీమ పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్‌లో టెక్స్‌టయిల్స్‌ను, చేపల పరిశ్రమలోనుకూడా శిక్షణ తరగతులు ఏర్పాటు చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ వి. ఎం. గిరిగారు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆహార ధాన్యాలపై కంట్రోల్సును, ధాన్యాల రవాణాలపై నిషేధాన్ని తొలగించవలసిందనికూడా ప్రభుత్వాన్ని కోరుతూ ఆయన మరొక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ రెండు తీర్మానాలను కౌన్సిల్‌సభ్యులు ఆమోదించారు.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను ఆయన 60 వ జన్మదినోత్సవ సందర్భంలో అభినందిస్తూ మరొక తీర్మానం చేశారు.

తరువాత వీధుల బోర్డుల పేర్లను కన్నడం, తెలుగు, ఇంగ్లీషు భాషలలో వ్రాయించవలసిందిగా కొందరు పౌరులు కౌన్సిల్‌కు అందజేసిన మహజర్ల విషయం చర్చకురాగా, "బోర్డులను తెలుగు, ఇంగ్లీషుభాషలలోనే వ్రాయించి వెనుకటి కౌన్సిల్ తీర్మానాన్ని వ్యతిరేకించిన వారెవ్వరు?" అని శ్రీ డి. హెచ్. వెంకోబారావుగారు ప్రశ్నించారు. అంతట శ్రీ వి ఎం గిరిగారు ఎవరా పనిచేశారనీ, ఎందుకు ఆ విధంగా చెయ్యవలసి వచ్చిందనీ కమిషనర్‌ను అడిగారు. కమిషనర్ మిస్టర్ ఎం. సి. డేనియల్ సమాధానం చెబుతూ, తనకు వెనుకటి కౌన్సిల్ తీర్మానం సంగతి తెలియదనీ, బోర్డులు రెండు భాషలలోనే వ్రాయడానికి ఎవరు బాధ్యులో తనకు తెలియదనీ అన్నారు. మూడు భాషలలోను బోర్డులను వ్రాయించవలసిందని కార్యవర్గానికి ఆదేశమిస్తూ ప్రత్యేక తీర్మానంచేశారు.

కంట్రోల్సుకు చంద్రగిరి తాలూకా రైతుల అసమ్మతి

తిరుపతి, నవంబర్ 30 —

చంద్రగిరి తాలూకా రైతుకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిన్న శ్రీ యం. ఉమామహేశ్వరరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది.

ఆహార ధాన్యాలపై కంట్రోల్సును విధించకూడదనీ, ధాన్యం ధరలను హెచ్చించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు.

ధాన్యసేకరణలో ఉద్యోగులు న్యాయంగా ప్రవర్తించేటట్లు ప్రభుత్వం ఉత్తరువులు జారీచెయ్యాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సదుపాయాలు కలుగజెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

రైతులకు ఎరువు రైతు సంఘంద్వారా సరఫరా చేయించాలని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

చీరాలలో ప్రసూతి చికిత్సాలయ నిర్మాణం

వర్తక ప్రముఖుని భూరి విరాళం

(మన విలేఖరి)

చీరాల, నవంబర్ 27 —

శ్రీ నూనె వెంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు ఈపూరి మిషన్ ఆసుపత్రిలో నిర్మించబడనున్న ప్రసూతి చికిత్సాలయ నిర్మాణానికి 10,000 రూపాయలు విరాళం వాగ్దానంచేశారు. ఆ సంస్థకు "శ్రీ అన్నపూర్ణా శ్రీల ప్రసూతి చికిత్సాలయం" అని పేరు పెట్టడానికి తీర్మానింపబడింది.

ప్రసూతి చికిత్సాలయానికి శంకుస్థాపన మహోత్సవం నిన్న మిషన్ ఆసుపత్రి ఆవరణలో అనేకమంది ప్రముఖుల సమక్షంలో శ్రీమాన్ టి. ఆర్. రాజగోపాలయ్యంగారు గారిచే జరుపబడింది.

తరువాత ఆసుపత్రి డాక్టర్ జె రామారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఆ సభలో శ్రీ వెంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు శంకుస్థాపన చేసిన శ్రీమాన్ టి ఆర్. రాజగోపాలయ్యంగార్ గారికి స్వాగతపత్రం సమర్పించారు అందులో అయ్యంగారి గుణగణాలు, ఆయన చీరాల హైస్కూలులో పనిచేసినప్పుడు చేసిన ప్రజాసేవ ప్రశంసింపబడినవి.

కొండూరి వరదాచార్యులుగారు మాట్లాడుతూ సుబ్బయ్యశ్రేష్ఠిగారి దానశీలాన్ని ప్రశంసించారు. ఇందుకు సుబ్బయ్యశ్రేష్ఠిగారిని ప్రోత్సహించిన అయ్యంగార్ గారిని కూడా కొనియాడారు.

శ్రీ పూలుకూరి రామయ్యశ్రేష్ఠిగారు, మరి కొందరు కూడా మాట్లాడారు. నూనె సుబ్బయ్యశ్రేష్ఠిగారు ఉచితరీతిని సమాధాన మిచ్చారు.

మంత్రి శ్రీ మాధవమీనన్ బాపట్లకు ఆగమనం

బాపట్ల, నవంబర్ 30 —

మద్రాసు ప్రభుత్వం వ్యవసాయశాఖామాత్యులు శ్రీ కె. మాధవమీనన్‌గారు నేటి ఉదయం మద్రాసునుంచి ఇక్కడికి వచ్చారు రైలుస్టేషన్ వద్ద శ్రీయుతులు మంతెన వెంకట్రాజు (యం. ఎల్. ఏ.), మాదవపెద్ది కాళిదాసుపంతులుగార్లు, శ్రీ సి. ఆర్. శ్రీనివాస అయ్యంగార్, వ్యవసాయకళాశాల ప్రిన్సిపాల్, ఒంగోలు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు మంత్రికి స్వాగత మిచ్చారు.

బాపట్ల సబ్ జెయిలును తనిఖీ చేసిన తర్వాత మంత్రి స్టూవర్టుపురం ఎరుకల సెటిల్‌మెంటుకు వెళ్ళి పరిస్థితులను పరిశీలించి వచ్చారు.

పిమ్మట ఆయన బాపట్ల వ్యవసాయకళాశాలను సందర్శించారు, కాలేజీలోని వివిధ పరిశోధనశాఖలను, ట్రాక్టర్ వర్క్‌షాపును తనిఖీచేసి కాలేజీలో జరుగుతున్న పనినిగురించి తెలుసుకున్నారు

సాయంకాలం వ్యవసాయకళాశాల విద్యార్థుల సభలో మంత్రి ఉపన్యసించారు. శ్రీ సి. ఆర్. శ్రీనివాస అయ్యంగార్ సభకు అధ్యక్షత వహించారు. విద్యార్థుల భావి జీవితాన్నిగూర్చి మంత్రి ముచ్చటిస్తూ, వ్యవసాయశాఖయందు ఉత్తీర్ణులైన పట్టభద్రులకు వ్యవసాయశాఖలోనే ఉద్యోగాలు దొరకడం కష్టమనీ, వారికి ఇతర శాఖలలో పని చెయ్యడానికి అవకాశాలను కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ తెలియజేశారు.

పిమ్మట మంత్రి మాదవరం ఫారంను తిలకించి అల్లూరు వెళ్ళారు.

రాజంపేట, నవంబర్ 29 —

29 వ తేదీన రాజంపేట పంచాయితీబోర్డు అధ్యక్షుడు శ్రీ వై వంగల్‌రెడ్డిగారి అధ్యక్షతను పంచాయితీ బోర్డు సాధారణ సమావేశం జరిగింది.

బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గాంధి జాతీయ స్మారకనిధికి 116 రూపాయలు విరాళం యివ్వవలసిందిగా ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. గాంధీజీ లోహవిగ్రహాన్ని దేవిప్రసాద్ నారాయణరావుగారి వద్ద కొనడానికి 2,250 రూపాయలు మంజూరు చెయ్యబడినవి.



వివిధ విషయ

నవనసు రేటు

మద్రాసు, డిసెంబర్ 3 —

అమ్మకం పన్ను	రూ. అ. పై.
నవరం బిల్లకధర	75 8.0
పాల్లా బంగారం	114 4.0
మూపా బంగారం	112. 0.0
వెండి పలదతులాలు	176. 0.0
వెండి తులం	1-13.9

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెనిన్ పరకు కొత్తది బజారు ధర		146.8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	316.0.0	317. 0.0

కొబ్బరినూనె

(30 పౌన్లు) గల తప్పి 16	36. 0.0

ఆముదం

500 పౌన్లు) బారుకు	365. 0.0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, డిసెంబర్ 2 —

నేటి ఓపెనింగు	32 26
నేటి క్లోజింగు	32.21

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ తదియ శుక్రవారం డిశెంబర్ 3-వ తేదీ

తదియ రాత్రి 11-56 గంటలవరకు

ఉత్తరాషాఢ నక్షత్రం, తెల 5.5 గంటలవరకు

వర్జ్యం: పగలు 11-53 నుంచి 1-36 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[ఆదివారం, డిశెంబర్ 5]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు మంగళాశం. 7-10 తెలుగులో వార్తలు. 7-20 రంగస్థలము నాటకం, పాటలు, పద్యాలు. 7-30 పుష్పాంజలి. 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 వాద్యద్వయి (విజయ విద్యార్థులు), సాయంత్రం 5-30 కోలా సత్యవతిలో(వీణ). 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 గేయకల్పము (రికార్డులు), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు, 7-30 ఆహారయానం. 7-45 కోలా సత్యవతి (వీణ). 8 గంటలకు బాలమురళికృష్ణ, 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 రంగస్థలము. 9-30 చిత్రజగత్తు (రికార్డులు), 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో మధ్యాహ్నం 1 గంటకు రేడియో ఆర్కెస్ట్రా, సుశీల, అచ్యుతరామన్ పాటలతో, 1-40 శ్రోతలుకోరిన రికార్డులు, 2-5 వీణ (విజయ విద్యాంసులచే), 2-15 ఆట విడుపు, 3 గంటలకు కె. వెంకటరామన్ (గాత్రపాట). సాయంత్రం 5-30 టి. వి. విజయరాఘవన్ (గాత్రపాట). 6-20 జానమ్మ దేవిడ్ (గాత్రపాట), 6-45 పి. కృష్ణమూర్తిపిళ్లై (గాత్రపాట), 7-45 ఎ. పి. కోమల (గాత్రపాట). 8-30 టి. అభిరామసుందరి (ఫిడేలు).

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 మదురై మణిఅయ్యర్ (రికార్డులు).

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు, 7-30 వాచవి, 9-30 విస్పర్‌హౌస్పెన్ (రికార్డులు). 9-40 టి. పట్టుస్వామయ్య (గాత్రపాట)

లాయిక్‌అలీకి పాకిస్థాన్‌నుంచి జరిగిన సాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2—

పోలీసు చర్యల సమయంలో హైదరాబాద్ సైనిక దళాలు అప్పగించిన మందుగుండు సామగ్రి పెట్టెలలో అనేక పెట్టెలపైన పాకిస్థాన్ ఆర్డినెన్సు డిపో గుర్తులు వున్నవని వివరిస్తూ నేడు ఇండియా ప్రభుత్వం దేశరక్షణశాఖ ఒక ప్రకటన చేసింది.

"మందుగుండు పెట్టెలను తుదిసారి పరీక్షించి, గుర్తులువేసే ఆర్డినెన్సు డిపో అధికారులు, ఈ పెట్టెలపై వేసిన గుర్తులనుబట్టి, ఈ సంవత్సరం ఏప్రిల్‌నుంచి ఆగస్టులోపున ఈ పెట్టెలన్నీ పాకిస్థాన్‌లోని మాలిర్, డ్రిగ్‌రోడ్ డిపోలలో పరీక్షించబడినట్లు స్పష్టమౌతున్నది."

హైదరాబాద్‌లో దొరికిన పాకిస్థాన్ మందుగుండు సామగ్రి పెట్టెలు ఈ క్రిందివిధంగా వున్నవి:—

25 పౌనుల బరువుగల ఫిరంగిగుండు పెట్టెకు నాలుగు చొప్పున "కె. టి. యక్స్" గుర్తులు వున్నవి 100 పెట్టెలు; "డి. ఆర్. డి" గుర్తులున్నవి 124 పెట్టెలు; మోర్టార్ బాంబులు ఒక్కొక్కదానిలో 18 చొప్పున "డి. ఆర్. డి" గుర్తుతో వున్న పెట్టెలు 144 వున్నవి.

1946 జనవరినాటి ఇండియా సైనికదళాల మందుగుండు సామగ్రిచట్టంలో నిర్ణయించబడిన గుర్తులప్రకారం "కె. టి. యక్స్" అనేది కరాచీ సమీపంలో వున్న మాలిర్ మందుగుండు సామగ్రి సంభరా డిపోకు చెందిన గుర్తు, "డి ఆర్. డి" అనేది కరాచీ సమీపంలో వున్న "డ్రిగ్‌రోడ్ డిపో"కు చెందినగుర్తు.

ఇండియా, పాకిస్థాన్ డొమినియనులు రెండింటిలోను మందుగుండు సామగ్రి పెట్టెలను తయారుచేయడంలోగాని, గుర్తులు వేయడంలోగాని అంతగా మార్పులేవీ సంభవించలేదు. ఇండియా విభజనకు పూర్వంవున్న మందుగుండు పెట్టెలపైగల గుర్తులతో హైదరాబాద్ సైనికదళాలవద్ద పట్టబడిన పెట్టెల గుర్తులను పరీక్షించినట్లయితే, ఈ పెట్టెలన్నీ పాకిస్థాన్ డిపోలకు చెందినవని స్పష్టమవుతున్నది.

ఈ పెట్టెలపైన తెల్లటి అంకెలు వేసివున్నవి. ఆ పెట్టెలలోని మందుగుండు సామగ్రిని తుదిసారిగా ఏనాడు పరీక్షించడం జరిగిందో ఆనాటి తేదీయే ఆ అంకెలు. ఈ పెట్టెలపై వున్నఅంకెలు 5/48, 6/48, 8/48, అని వుండడంచేత ఈ సంవత్సరం మే, జూన్, ఆగస్టు నెలలలో ఆ పెట్టెలు పరీక్షించబడినట్లు విశదమవుతున్నది.

భద్రతాసంఘంలో హైదరాబాద్ ప్రసక్తి

చర్చను ప్రారంభించాలన్న సిరియాకు భంగభంగం

పారిస్, డిసెంబర్ 2—

మిత్రరాజ్యసమితిలో ఇజ్రాయెల్ సభ్యత్వ సమస్యను గురించి చర్చించడానికై నేడు భద్రతాసంఘం సమావేశమైనప్పుడు హైదరాబాద్ సమస్యను ఎలాగైనా చర్చించాలని సిరియా ప్రతినిధి ప్రయత్నించాడు గాని, తుదకు అతని ప్రయత్నం వ్యర్థమైంది.

భద్రతాసంఘం సమావేశం కాగానే, సంఘ నియమావళి ప్రకారం క్రిందటి సమావేశంలో వదిలివేయబడిన హైదరాబాద్ సమస్యను ముందు చర్చించవలసి వుంటుందని సిరియా ప్రతినిధి జేక్ ఖౌరీ సూచించాడు. ఇది సభ్యులందరికీ ఆశ్చర్యం కలిగించింది.

అంతట అసిస్టెంట్ సెక్రెటరీ జనరల్ యం. సోబోలెవ్ క్రిందటి సమావేశంలో హైదరాబాద్ సమస్య ఈసారి సమావేశంవరకు వాయిదా వేయబడినమాట వాస్తవమేనని, అయితే ఆ సమావేశంలోనే హైదరాబాద్ సమస్యపైచర్చలో పాల్గొనడానికి తగిన ప్రతినిధి ఒక్కరూ తమకులేరని ఇండియా ప్రతినిధివర్గం వివరించిందని అన్నాడు.

హైదరాబాద్ చర్చలలో పాల్గొన ప్రతినిధి ఎవ్వరూలేరని అప్పుడు ఇండియా ప్రతినిధివర్గం వివరించినదాన్నిబట్టి ఈ సమావేశంలో పాల్గొనడానికి ఇండియాప్రతినిధులెవ్వరూ లేరనుకోవడం సమంజసంకాదని తిరిగి సిరియా ప్రతినిధి అన్నాడు.

అంతట హైదరాబాద్ చర్చలలో పాల్గొనగలవారు ఇండియా ప్రతినిధివర్గంలో ఇప్పటికీ లేరని అనుకోవాలా అని అమెరికా ప్రతినిధి డాక్టర్ జేసప్ ప్రశ్నించగా అవునని అసిస్టెంట్ సెక్రెటరీ జనరల్ సమాధాన మిచ్చాడు. కాగా, నేటి సమావేశం ఎజెండాలో హైదరాబాద్ సమస్యను చేర్చకపోవడానికి న్యాయమైన కారణం గలదని తనకు సంతృప్తి కలిగిందని డాక్టర్ జేసప్ అన్నాడు.

అంతటితో ఈ సమస్యపై చర్చ ముగిసిందని భద్రతా సంఘాధ్యక్షుడు యం. వాన్‌లో గెన్‌హోర్ (బెల్జియం) ప్రకటించాడు.

నిజాం స్టేట్ కాంగ్రెసులో వర్గాలకు స్వస్తి: కాంగ్రెసు కమిటీ తీర్మానం

సోషలిస్టు పార్టీ నిష్క్రమణ తథ్యమట

(మన విలేఖరి) సికిందరాబాద్, డిసెంబర్ 2—

ప్రత్యేక సభ్యత్వం, నియమావళి కార్యక్రమం కలిగివున్న వర్గమేదీ నిజాం స్టేట్ కాంగ్రెసులో వుండడానికి వీలులేదని నేటి సభలో అఖిల హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు కమిటీ తీర్మానించడంచేత స్టేట్ కాంగ్రెసునుంచి సోషలిస్టు పార్టీ వైదొలగక తప్పనిపరిస్థితి ఏర్పడినట్లు చెప్పవచ్చు.

స్టేట్ కాంగ్రెసులో మరొకవర్గ మేదీలేకుండా చేయడానికి, అవసరమైన చర్యలు తీసుకోడానికి కార్యవర్గానికి అధికారమిస్తూ, ఏకలక్ష్యంతో సమైక్యంగా స్టేట్ కాంగ్రెసులోనే వుండి ప్రజాసేవ చేయవలసిందని కాంగ్రెసువాదులందరిని ఈ తీర్మానం ఉద్బోధించింది.

హైదరాబాద్ సోషలిస్టు నాయకుడు, స్టేట్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు అయిన శ్రీ బి. యస్. మధుసింగ్ "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ స్టేట్ కాంగ్రెసులో సోషలిస్టులకు స్థానం లేనేలేదని, కాంగ్రెసునుండి సోషలిస్టులు వైదొలగక తప్పదని, అయితే అఖిల హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు కమిటీ వ్యాయాలకోసమే ఇంత

రజాకార్లు, కమ్యూనిస్టులు కలిసి సమైక్యమై ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తున్నారన్న విషయమై మీ అభిప్రాయమేమని ప్రశ్నించగా, మిలిటరీ గవర్నర్ ఇలా అన్నాడు:—

"రజాకార్, కమ్యూనిస్ట్ సంస్థల నాయకుల మధ్య ఎలాంటి సంబంధమూ వున్నదని నేను అనుకోను. అయితే, ప్రస్తుతం కమ్యూనిస్టులవద్ద వున్న ఆయుధాలు రజాకార్లు ఇచ్చినవిగానీ, లేదా హైదరాబాద్ ఆయుధగిడ్డంగికి చెందినవిగాని అయివుండవచ్చు. పైగా పోలీసు చర్యల సమయంలో పారిపోయిన రజాకార్లను దోచుకొని ఈ ఆయుధాలను కమ్యూనిస్టులు సేకరించి వుండవచ్చు కూడా.

కమ్యూనిస్టు చర్యల విమర్శ

స్టేట్ కాంగ్రెసు నాయకత్వం నిరసన

"కమ్యూనిస్టులకు రజాకార్లలకు సంబంధం వుండకపోవచ్చు"

మిలిటరీ గవర్నర్ అభిప్రాయం

కమ్యూనిస్టుల పని ఉడిగినట్లు వివరణ

(మన విలేఖరి) సికిందరాబాద్, డిసెంబర్ 2—

... సహాయంచేస్తున్నారని వివరిస్తూ, మిలిటరీ గవర్నర్ ఇంకా ఇలా అన్నాడు:—

"కమ్యూనిస్టుల విధ్వంసక చర్యలను, వారి ప్రాబల్యాన్ని నేను అలసత్వభావంతో పరిగణించడంలేదు. అయితే గోరంత వుంటే కొండంతగా చెప్పడం నాకు ఎంతమాత్రమూ గిట్టదు."

పండిట్ నెహ్రూ

ఈ మాసంలో హైదరాబాద్ ఆగమనం

హైదరాబాద్, డిసెంబర్ 2—

డిసెంబర్‌నెల మూడవ వారంలో ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ హైదరాబాద్‌కు రాగలడని తెలుస్తున్నది. మైసూరు పర్యటనానంతరం తిరిగి ఢిల్లీ వెళ్ళేటప్పుడు హైదరాబాద్‌లో పండిట్‌జీ దిగగలడని, అప్పుడు మిలిటరీ గవర్నర్‌కు ఆయన అతిథిగా వుండగలడని తెలుస్తున్నది.

(యు. పి. ఐ.)

కాశ్మీర రాజ్య విచారణ

హైదరాబాద్‌లోనే బహుశా ప్రారంభం

'నిజాంనవాబ్‌తో నాసంబంధం'

పోలీసులకు సహాయపడానికి కమ్యూనిస్టుల ఎత్తులు

ధాన్యంలెవీ విధానం మార్పు

హైదరాబాద్, డిసెంబర్ 30—

ఆర్థికమంత్రికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవి

విశాఖపట్నం, డిసెంబర్ 1—

మద్రాసు ప్రధానికి విశాఖపట్నం పౌరసన్మానం

విశాఖపట్నం, డిసెంబర్ 1—

గాంధీజీ అస్థినిక్షేపం జరిగిన స్థలాలలో ఉత్సవాలు

సర్వోదయ సమాజం కార్యవర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—

సర్వోదయ సమాజం కార్యవర్గ సభ్యులు నవంబర్ 28 2 తేదీలలో సమావేశమై 1949 జనవరి 28, 29 తేదీలలో మధ్యభారత్ యూనియన్‌లో ఒకచోట నిర్మాణ కార్యక్రమ ప్రచారకులను సమావేశపరచడం విషయమై నిశ్చయించుకున్నారు.

గాంధీజీ అస్థినిక్షేపం జరిగిన అన్నిప్రాంతాలలోను ఫిబ్రవరి 12 వ తేదీని ఉత్సవాలు ఏర్పాటు చేయడానికి కూడా సభవారు నిశ్చయించుకున్నారు.

"సర్వోదయ" వస్తుప్రదర్శనం

ఆచార్యవినోబా భావేచే ప్రారంభోత్సవం

జయపూర్, డిసెంబర్ 1—

జయపూర్ కాంగ్రెసుకు స్పెషల్ ట్రెయిను

మద్రాసు, డిసెంబర్ 1—

కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమ సేవకుల మహాసభ

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘం

డిసెంబర్ 10 వ తేదీని చెన్నపురిలో కార్యవర్గ సభ

మద్రాసు, డిసెంబర్ 2—

పేదలకు గృహవసతి

మద్రాసు ప్రభుత్వం ప్రణాళిక

మద్రాసు, డిసెంబర్ 2—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ సభ్యత్వం

పోలవరం ఎన్నికలసుగురించి ట్రిబ్యూనల్ తీర్పు

పోలవరం, డిసెంబర్ 2—

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. ఆదివారం THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 10 సంచిక 47
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
5-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

రాజప్రముఖుల వేతనాలు

పాటియాలా డిసెంబర్ 3—

వివిధ సంస్థానాల యూనియనులకు చెందిన రాజప్రముఖులకు ఇవ్వవలసిన వేతనాలను, అలవెన్సులను రాష్ట్రీయ గవర్నర్లకు ఇచ్చే వాటితో తుల్యంగా చేయడానికి ఇండియా ప్రభుత్వంవారు వెంటనే చర్య తీసుకోవాలని కోరుతూ సర్దార్ రంజిత్‌సింగ్, జయపూర్ కాంగ్రెస్ మహాసభలో చర్చ నిమిత్తం ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

బర్మా దేశీయులు

ఇండియాకు రావడానికి ప్యాస్‌పోర్టులు వుండాలని ఇండియా ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3—

బర్మా దేశీయులు 1949 జనవరి 1 వ తేదీ తరువాత ఇండియాకువచ్చేటప్పుడల ప్యాస్‌పోర్టులను పొందాలని ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది.

వారు ఇండియా వచ్చిన తర్వాత తమ పేర్లను నమోదు చేయించుకోవాలి. వరిపి కెళ్లను. నివాసం వుండడానికి పర్మిట్లను పొందాలనికూడా నిర్ణయం జరిగింది.

"బాపూజీ అడుగు జాడలలో నడవండి" — భారతజాతికి రాజేన్‌బాబు సందేశం

ఎవరైనా దీన్ని మించి చెప్పగలిగింది లేదని ఉద్ఘాటన

దక్షిణాఫ్రికాపై ఇండియా ఫిర్యాదులు: మిత్రరాజ్యసమితి వెంటనే విచారించాలని వినతి

పారిస్, డిసెంబర్ 3—

దక్షిణాఫ్రికాపై ఇండియా చేసిన ఫిర్యాదులను పారిస్‌లో మిత్రరాజ్యసమితి సమావేశం ముగిసేలోగానే చర్చకు తేవాలని ఇండియన్ ప్రతినిధివర్గం నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్‌కు లేఖ వ్రాసింది.

మూడు రోజుల క్రిందట దక్షిణాఫ్రికన్ ప్రతినిధి వర్గనాయకుడు ఎరిక్‌లో డాక్టర్ ఇవాట్‌కు ఈ రీతిగానే ఒక లేఖ వ్రాశారు.

అయితే, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వ్రాసిన లేఖలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది.

"పారిస్ సమావేశంలోనే దక్షిణాఫ్రికాపై గల ఫిర్యాదులను తేల్చి వెయ్యడం అసాధ్యమైనట్లయితే, న్యూయార్కులో మార్చిలో జరపడానికి ...

... జరపడంగురించి నిర్ణయించాలని అమెరికా చెప్పింది.

డిసెంబర్ 15 వ తేదీలోగా చర్చలను ముగించాలని చైనా, కెనడా ప్రతినిధులు అన్నారు. బ్రిటిష్ ప్రతినిధి హెక్టర్ మెక్‌నీల్ అదే అని. న్యూయార్కులో చర్చించవచ్చునని అంగీకరిస్తే ఇకముందుకూడా ఇలాగే జరగడానికి ఇది వరవడి కాగల భయం వున్నదన్నాడు.

... ముగించడానికి చూడాలని కూడా సూచించాడు.

వేరే ఒక తేదీని నిర్ణయించాలని చాలామంది సభ్యులన్నారు. కాని, అసెంబ్లీలో పూర్తి కాకుండా వున్న పనిని గురించి యోచించుకోవడే ఆవిధంగా చెయ్యడానికి వీలుకాదని ఇవాట్ అన్నారు. పిమ్మట, సమావేశాన్ని రేంటికి వాయిదా వేశారు.

దక్షిణాఫ్రికా ఫిర్యాదుకు ఎజెండాలో మూడవస్థానం

అమెరికా అభిప్రాయం

సేవాగ్రాంలో కాంగ్రెస్ అధ్యక్షుని 64 వ జన్మదినోత్సవ సంరంభం

రాజకీయాలనుంచి నిష్క్రమించి సేవాగ్రాంలో నివాసం వార్త నిజంకాదట

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి) వర్ధా, డిసెంబర్ 3—

"బాపూజీ బోధలను అనుసరించవలసిందని ప్రజలకు ప్రబోధించడం తప్ప భారతజాతికి నే నివ్వగల మరొక సందేశం ఏమున్నది?" అని 64 వ జన్మదినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను "ఆంధ్రప్రభ" ప్రతినిధి పుష్పమాలాలంకృతుణ్ణిచేసి, ఏదైనా సందేశ మివ్వవలసిందని కోరగా ఆయన వక్కాణించాడు.

గత రాత్రి బాగా నిద్రపట్టినందువల్ల రాజేన్‌బాబు నేటి వుదయం చాలా వుల్లసంగా కనబడ్డాడు. పూర్తిగా కోలుకోక పోయినప్పటికీ, ఆయన ఆరోగ్యం చాలావరకు చక్కబడింది. నిన్ననే ఆయన కాలినడకను ప్రారంభించాడు. వేకు నాలుగు ఫర్లాంగులవరకు నడిచాడు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ జ్యేష్ఠ సోదరి శ్రీమతి భగవతీదేవి ఆయనను ఆశీర్వదించి జన్మదినోత్సవపు ఉపాయనంగా ఒక చరఖాను బహూకరించింది. బీహార్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యురాలైన ఈయనకు 78 సంవత్సరాల వయస్సు.

జన్మదినోత్సవ సందర్భంలో, మత సంప్రదాయాల ప్రకారం స్వల్పమైన కర్మకలాపం నిర్వర్తించబడింది ప్రార్థనలు జరిగాయి. ఆనందదాయకమైన— ఆరోగ్యవంతమైన సుఖజీవనం గడుపుతూ చిరకాలం వర్ధిల్లవలసిందని బ్రాహ్మణులు ఆశీర్వచనం పలికారు.

రాజేన్‌బాబు జన్మదినోత్సవం కావడంవల్ల బజాజ్‌వాడి అతిథిమందిరం నేడు చాలా సందడిగా వున్నది. శ్రీ రామకృష్ణ బజాజ్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు ప్రణామం చేశాడు. సాయంత్రం జరిగిన బహిరంగసభలో శ్రీ వినోబా బావే ప్రసంగిస్తూ, రాష్ట్రపతికి జోహార్లు అర్పించాడు.

రాజకీయాలనుంచి నిష్క్రమణ నిజంకాదట

గాంధీజీ అసంపూర్ణంగా విడిచి వెళ్ళిన కార్యక్రమాన్ని కొనసాగించడానికి తాను ఇకముందు సేవాగ్రాంలోనే వుండిపోగలనని ప్రకటించబడిన వార్తను డాక్టర్ ప్రసాద్ ఖండిస్తూ, ఈ కోగట్టా ఎవరు చెప్పారో, తనకు తెలియదని వక్కాణించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"నే నింకా ఆవిధంగా నిర్ణయించుకోలేదు ...

ఇండొనేసియా: "మా వాగ్దానాలను అక్షరాల పాలిస్తాము"

నెదర్లెండ్స్ విదేశ భూభాగ శాఖామంత్రికి రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హాటా హామీ

బటేవియా, డిసెంబర్ 3—

డచ్‌వారికి ఇదివరలో తానుచేసిన వాగ్దానాలను అక్షరాల అమలుజరపడానికి తాను సిద్ధంగా వున్నానని ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హాటా, నెదర్లెండ్స్ విదేశ భూభాగశాఖామంత్రి మిస్టర్ కాస్సెన్‌తో చెప్పినట్లు ఇక్కడి విశ్వసనీయవర్గాలవారు నేడు అన్నారు.

డచ్ ప్రతిపాదనలు

డచ్ మంత్రివర్గాన్ని తిరిగి రమ్మనలేదు

చైనాలో శరణార్థుల నౌకకు ప్రమాదం

3,000 మంది మరణం

మదాం చాంగ్ కై-షేక్ మార్షల్‌తో రెండవసారి సమావేశం

చర్చ ప్రోత్సాహం కలిగించిందని ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 3—

శరీర స్వాస్థ్యానికై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షలును మదాం చాంగ్ కై-షేక్ నేటిరాత్రి కలుసుకొని, ఒక గంటసేపు సంభాషించింది. నిన్న రాత్రికూడా ఇలాగే ఒక గంటసేపు మాట్లాడింది.

మిస్టర్ మార్షల్‌తో సంభాషించిన పిమ్మట బయటకు వచ్చినపుడు ఆమె ముఖమండలం మందహాస వికసితమైంది.

పత్రికా విలేఖరులతో ఆమె "మేము చైనాను గురించే సంభాషించాము. నాకు ఈ సంభాషణ ప్రోత్సాహం కలిగించినది" అని అన్నది. సంభాషణ వివరాలను ఆమె వెల్లడించలేదు.

ఇండియా ప్రభుత్వానికి కొత్త మంత్రులు

ఇన్‌ఫర్మేషన్, బ్రాడ్‌కాస్టింగ్ శాఖకు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నియామకం

ప్రధానికి డిప్యూటీ మంత్రిగా డాక్టర్ కేస్కార్ నియామకం

కన్నడుల హర్షం

ఐర్లెండు విభజన సమస్యపై చర్చ

"మిత్రరాజ్య సమితిలో ఐర్లండుకు సభ్యత్వం వస్తే జరగగలదు"

ప్రధాని కాస్టెల్లో ప్రకటన

జార్జిరాజు బిరుదావళిలో మరొక మార్పు

బెర్లిన్‌లో ఉద్రిక్త పరిస్థితి

సోవియెట్ మండలంలో కొత్త మునిసిపల్ కౌన్సిల్ స్థాపనకు రష్యా తెలిపిన సమ్మతి ఫలితం

పోటీ పురపాలక సంఘాన్ని గుర్తించడానికి బ్రిటన్, అమెరికాల నిరాకరణ

బెర్లిన్, డిసెంబర్ 3—

బెర్లిన్ నగరపు సోవియెట్ మండలంలో మంగళవారంనాడు స్థాపించిన సిటీ కౌన్సిలుకు సోవియెట్ అధికారులు ఆమోదించడంతో నేడు నగరంలో తూర్పు పశ్చిమ మండలాల మధ్య విభేదాలు మరింత ఘనీభవించి, ఉద్రిక్త పరిస్థితి క్రమంగా హెచ్చిపోతున్నది.

ఈ కౌన్సిల్‌ను గుర్తించడానికి బ్రిటిష్, అమెరికన్ అధికారులు నిరాకరిస్తున్నారు.

నిన్నరాత్రి బ్రిటిష్‌మండలంలో జరిగిన సోషల్ డెమోక్రాట్ పార్టీ ఎన్నికల ప్రచారసభను కమ్యూనిస్టు ప్రాబల్యంగల సోషలిస్టు యూనిటీ పార్టీవారు విలిపివేయించడానికి ప్రయత్నించిన సందర్భంలో పాశ్చాత్య మండలపు పోలీసులు లాఠీచార్జి చేయవలసివచ్చింది. ...

... యెట్ పత్రిక "టాగ్లిక్ రండ్‌షౌ" నేటి ఉదయం ప్రకటించింది.

బెర్లిన్ నగరంలోని పరిశ్రమలను ప్రభుత్వపరంగావించడానికి, యుద్ధనేరస్థుల ఆస్తిపాస్తులను ప్రభుత్వం స్వాధీనంచేసుకొని. వాటి ఉద్యమాల్ని ...

కమ్యూనిస్టులకు ఉత్తరువులు

పశ్చిమ బెర్లిన్ దృఢసంకల్పం

సోవియెట్ అదనపు పోలీసు దళం

రైలు ప్రమాదం

కైరో, డిసెంబర్ 4—

పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ బంచ్ నేడు పారిస్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 డిసెంబర్ 5, ఆదివారం

వ్యవసాయాభివృద్ధి

ప్రాచ్యఖండ పునర్నిర్మాణానికేమి, పునరుజ్జీవనానికేమి ఏ ప్రణాళిక నిర్ణయించబడినా, దానిలో ప్రథమ స్థానం వ్యవసాయాభివృద్ధిదే కాక తప్పదు.

ఇండియాలోనే కాక—నిజానికి ఇండియాలో కంటె మిన్నగా—ప్రతి ప్రాచ్యదేశానికి వ్యవసాయమే నేటికీ ప్రధాన జీవనోపాధి. అందువల్ల వ్యవసాయాభివృద్ధి జరగనిదే ప్రాచ్యఖండానికి పురోభివృద్ధే లేదు.

ఈ విషయమై విభిన్నాభిప్రాయాలు లేనట్టే, వ్యవసాయాభివృద్ధికి అనుసరించదగు పద్ధతులలో పెక్కింటి విషయమై కూడా భేదాభిప్రాయాలు లేవు.

ప్రభుత్వానికి, కర్షకునికి మధ్య "దళారులు"గా నిలుస్తున్న వారందరినీ తొలగించాలి.

భూమి దున్నేవాడే భూమి ఖామందుకాగల విధంగా భూస్వామ్య సంస్కరణను సాధించాలి.

జత యెడ్లకు గాని, ఒక రైతు కుటుంబానికి గాని పూర్తిగా పని యివ్వని కుంట, సెంటు సాగును తప్పించడానికి ప్రయత్నించాలి.

వానదేవుని కృపాంగ వీక్షణాలపై ఆధారపడవలసిన అగత్యాన్ని (ఇరిగేషన్ సౌకర్యాలను పెంపొందించడం ద్వారా) రైతుకు తప్పించాలి.

భూసారం తగ్గిపోకుండా పంటను మార్చి పంటనువేసే పద్ధతులను రైతుకు నేర్పాలి.

ఈ విషయాలన్నింటిలో ఏకాభిప్రాయమే కానవస్తున్నది. కాని, ఈ కింది రెండింటి విషయమై భిన్నాభిప్రాయాలు ప్రకటించబడుతున్నాయి.

(1) రసాయనకపు ఎరువులను వాడవచ్చునా? కూడదా?

(2) యంత్ర పరికరాలను వినియోగించవచ్చునా? కూడదా?

యూరపులోను, అమెరికాలోను—ముఖ్యంగా అమెరికాలో—రసాయనకపు ఎరువులేమి, యంత్ర పరికరాలేమి విశేషంగా ఉపయోగించబడుతున్నాయి.

నేలను దున్నడానికి యంత్రం, పైరు జల్లడానికి యంత్రం, పంటను కోయడానికి యంత్రం—ఈ విధంగా ప్రతి పనికీ యంత్రాలే. ఇందువల్ల నూరుమంది చేసే పనిని ఒక్కరు చేయగలుగుతున్నారు.

రసాయనకపు ఎరువుల వినియోగం కూడా ఇంత విశేషంగాను జరుగుతున్నది. ఇందువల్ల ఒక పంట పండేచోట మూడు పంటలు పండుతున్నాయి; పుట్టెడు గింజలు రాలే చోట మూడు పుట్లు రాలుతున్నాయి.

దీన్ని చూడగా "ఇంతకంటె మనకు కావలసినదేమిటి?" అని తోచడం సహజం. కాని, ఈ పద్ధతులు స్థూల దృష్టికి కానవచ్చేపాటిగా అనుసరణీయమైనవా?

అమెరికా ఖండంలో జనసంకీర్ణం బహు స్వల్పమైనందున నూరుమంది చేయగల పనిని ఒక్కరితో తెమిల్చివేసుకొనడం అక్కడ అవసరం కావచ్చు గాని, మనకుకూడా అది అవసరమా? మనకు గల సమస్య పనిలేకుండా నిలుస్తున్నవారికి పని చెప్పడం కాదా? అయినప్పుడు యంత్రపరికరాల వినియోగంద్వారా నిరుద్యోగ సమస్యను విషమింపజేసుకొనడం తగునా?

ఇంతేకాదు. మరనాగలితో దున్నితే, చాలు అంగుళాలోతున పైగా పడగలదు. ఇంత లోతుకు దున్నితే మన పంటభూములు చెడిపోగల ప్రమాదం లేదా?

మనకు గింజకు మరొకగింజ పండవలసిన అగత్యం ఎంతైనా కలదనడం నిజమే. కాని, ప్రతి ప్రాచ్య దేశంలోను కొన్నివేల సంవత్సరాలుగా పంటభూములు సాగులో లేవా? పైపైన దున్ని, ఆకు, అలం, మట్టి, పేడ ఎరువుగా తోలి, పండిన నాలుగు గింజలతోనే సంతృప్తిపడబట్టి, ఈనాటికీ అవి చవుడు వేయకుండా మిగిలినవేమో నని ఆలోచించుకోవలదా?

అమెరికాలో సాగు ప్రారంభమై, రెండు, మూడు వందల సంవత్సరాలే కావస్తున్నా. యంత్ర పరికరాలను, వ్యవసాయకపు ఎరువులను వినియోగించి, సాలుకు నాలుగైదు పంటలను పండించే సరికి, పెక్కు పరగణాలు చవుడెత్తి పోలేదా? వాటిలో లేవనారంభించిన దుమ్మకు తట్టుకోలేక, కొంపా గోడూ విడిచిపెట్టి లేచిపోవలసిన దుర్గతి పట్టలేదా?

ఇంతే కాక, ఐన్‌స్టీన్‌ను పోలిన విఖ్యాత వైజ్ఞానిక వేత్త యంత్ర పరికరాలను వాడినా, రసాయనికపు ఎరువులను ఉపయోగించినా, ప్రాచ్య ఖండానికి మహోపద్రవం తప్పదని హెచ్చరించి వుండలేదా?

ఇట్టి ప్రమాదం కలదని ఆస్ట్రేలియాలో ప్రస్తుతం జరుగుతున్న ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక పునర్నిర్మాణ మహాసభలో పెక్కుమంది ప్రతినిధులు ప్రసంగించడం ముదావహం. కాదా?

"నవాబుకు స్వస్తి" తీర్మాన ప్రతిపాదనకు అనుమతి నిరాకరణ: నిజాం స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సభలో

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాదు, డిసెంబర్ 3—

నిజాం నవాబును పదవీభ్రష్టునిచేసి, సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విభజించవలసిందని, అఖిల హైదరాబాదు స్టేట్‌కాంగ్రెసు కమిటీ సమావేశంలో సోషలిస్టులు ప్రతిపాదించిన రెండు అనధికార తీర్మానాలను స్టేట్‌కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ త్రోసిపుచ్చాడు.

స్వామీ రామానందతీర్థ ఇలా అన్నాడు, "హైదరాబాదు సమస్యకు సంబంధించినంతవరకు నేటి పరిస్థితులదృష్ట్యా, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులదృష్ట్యా, ఈ సభలో ఆమోదించబడిన తీర్మానం మన వైఖరిని స్పష్టం చేస్తున్నందున ఈ తీర్మానంలోని అంశాలను జాగ్రత్తగా పరిశీలించగా, ఈ తీర్మానం అంత సముచితంగా వుండదని, ఈ తీర్మానం ప్రతిపాదించదగు తరుణం ఇంకా రాలేదని నేను భావిస్తున్నాను.

ఇలాంటి సమస్య లన్నింటిని, నిజాం రాజ్యాంగ పరిషత్తు చర్చించవలసి వున్నది."

నిజాం నవాబును గద్దెనుంచి దించి వెయ్యాలన్న తీర్మానంలో ఇలా వున్నది: "నిజాం నవాబు ప్రజల సర్వతంత్ర స్వతంత్రాధికారాన్ని త్రోసిరాజని, దుష్టులతో చేతులుకలిపి హైదరాబాదు ప్రజలను హింసల పాల్జేసినందుకు, విశేషించి ఇండియా ప్రభుత్వాన్ని ఎదిరించి పోరాడినందున ఆయన, ఆయన వంశస్థులు సింహాసనాధికారాన్ని కోల్పోయినారు" ప్రభుత్వోద్యోగులు, పెన్షన్‌దారులు, బిరుదులు వున్నవారు స్టేట్ కాంగ్రెసులో సభ్యులుగా వుండరాదన్న తీర్మానం స్టేటు కాంగ్రెసు నేటి సమావేశంలో ఆమోదించబడింది.

కమ్యూనిస్టు పార్టీ, హిందూ మహాసభ, ఆర్. యస్. యస్. రజాకార్ సంస్థ, ఇత్తెహాదుల్ ముసల్మిన్ సంస్థలలో సభ్యులుగావున్నవారెవ్వరినీ స్టేట్ కాంగ్రెసులో సభ్యులుగా చేర్చుకోరాదన్న కార్యవర్గం తీర్మానాన్నికూడా స్టేట్ కాంగ్రెసు నేడు ఆమోదించింది.

పోరాటకాలంలో, జిల్లాలలోను, తాలూకాలలోను ఏర్పాటుచేయబడిన అడ్‌హాక్ సంఘాలన్నీ నేటితో రద్దయిపోతున్నవని, నక్రమపద్ధతులలో ఎన్నుకోబడిన సంఘాలు తమ కృషిని ప్రారంభించగలవని, స్వామీజీ నేటి సమావేశంలో ప్రకటించాడు.

గత నాలుగు దినాలనుంచి జరుగుతున్న స్టేట్ కాంగ్రెసు సమావేశాలు నేటితో ముగిసినవి.

సోషలిష్టుల నిష్క్రమణం

అఖిల హైదరాబాదు స్టేట్‌కాంగ్రెసు సంఘంలో వున్న 28 మంది సోషలిష్టు సభ్యులు, వారి ప్రధాన కార్యదర్శి శ్రీ బి. యస్. మహదేవసింగ్‌తో సహా నేడు స్టేట్ కాంగ్రెస్‌నుంచి రాజీనామా ఇచ్చారు.

స్టేట్ కాంగ్రెసు సోషలిస్టు వ్యతిరేక ధోరణి నవలంబించి ప్రజాస్వామిక సూత్రాలను పాటించడంలేదు. కనుకనే తాము స్టేట్ కాంగ్రెసునుంచి రాజీనామా ఇచ్చామని సోషలిస్టులు ఒక విజ్ఞప్తిని ప్రకటించారు.

స్టేట్ కాంగ్రెసు సంస్థ క్రమంగా నియంతృత్వం క్రింద వ్యవహరించే ఒకే పార్టీగా పరిణమిస్తున్నది, సోషలిస్టులను స్టేట్ కాంగ్రెసు నాయకత్వం ఏమీ లెక్కచేయడమేలేదని వీరు ఆరోపించారు.

హైదరాబాదు సోషలిస్టుపార్టీ తరఫున ఇరవై నాలుగు మంది సభ్యులు అఖిల హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు కమిటీలో సభ్యులుగా వున్నారు. 94 మంది డెలిగేట్లుకూడా వున్నారు. కాని ఈ డెలిగేట్లందరూ కూడా రాజీనామాలు ఇచ్చారో లేదో స్పష్టంగా తెలియడంలేదు.

స్టేట్ కాంగ్రెసునుంచి తమ పార్టీ సభ్యులందరూ రాజీనామా ఇచ్చారని సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మహదేవసింగ్ అధికారరీత్యా ప్రకటిస్తూ నేడు ఒక ప్రకటన చేశాడు.

సోషలిష్టుల నిర్గమనాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ స్వామీజీ ఇలా అన్నాడు: "నిన్న ఆమోదించిన తీర్మానం దృష్ట్యా ఇలా జరుగడం సముచితమే"

పోటీ సంస్థ స్థాపన

అఖిల హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు కమిటీనుంచి తొలగించబడిన సభ్యులు, స్టేట్ కాంగ్రెసు సమావేశం నుంచి, బయటకు వచ్చివేసిన మరికొందరు కలిసి నేటిరాత్రి మరొక స్టేట్ కాంగ్రెసును ప్రారంభించారు. హైదరాబాదు కర్నాటక రాష్ట్రీ కాంగ్రెసుసంఘం అధ్యక్షుడు శ్రీ జనార్దనరావు దేశాయిని వీరు ఈ కొత్త స్టేట్ కాంగ్రెసుకు అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. గత మే ఎన్నికలలో స్వామీ రామానందతీర్థతో పోటీచేసి, కొలది ఓట్ల తేడాతో ఓడిపోయిన శ్రీ బి. రామకృష్ణారావుగారు దీనికి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

పోటీ సంస్థ స్థాపనను గురించి స్టేట్ కాంగ్రెసు తుది సమావేశంలో ప్రస్తావించి స్వామీ రామానంద్ ఇలా అన్నాడు: "ఇలాగ పోటీ సంస్థను స్థాపించడం తొందరపడి అనుచితంగా చేసిన పని. ఒక ప్రజాస్వామిక సంస్థలో సభ్యుల మధ్య వచ్చే భేదాభిప్రాయాలను పరస్పర చర్చలద్వారా, సంప్రతింపులద్వారా శాంతియుతమైన పద్ధతులలో పరిష్కరించుకోవచ్చును. ఎలాంటి అభిప్రాయాలనైనా కలిగివుండడానికి స్టేట్ కాంగ్రెసులో అవకాశం వున్నది. కాని విభిన్న దృక్పథాలు, విభిన్న కార్యక్రమాలుకల ప్రత్యేక వర్గాలకు స్టేట్ కాంగ్రెసులో తావులేదు. క్రమశిక్షణ, సంస్థ అభివృద్ధికి ఎంతో అవసరం."

ప్రతిపక్ష సభ్యుల ప్రకటన

కొత్త స్టేట్ కాంగ్రెసు ప్రతినిధి ఒకాయన ఇలా అన్నాడు: "మాసంస్థ నిజానికి పోటీ సంస్థ కాదు. అసలు స్టేట్ కాంగ్రెసే మాసంస్థ. స్వామీ రామానంద్ నాయకత్వానవున్నదే అక్రమమైన సంస్థ."

సిడ్నీ కాటన్‌కు ముట్టవలసిన సొమ్ము

ఇంకా ఇరవైఏడు లక్షలట

లాయకాలీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న కాంట్రాక్టు ననుసరించి తనకు ఇంకా ఇరవైఏడులక్షల రూపాయలు రావలసివున్నదని, ఆ మొత్తాన్ని చెల్లించవలసిందిగా సిడ్నీకాటన్ హైదరాబాదు ప్రభుత్వాన్ని కోరవచ్చునని తెలుస్తున్నది.

ఆయుధాలను సరఫరా చెయ్యడం కోసం, సిడ్నీకాటన్, వెనుకటి ప్రభుత్వంతో ఏభైలక్షల రూపాయలకు కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. ఇందులో సగం సొమ్ము ఆయనకు ఇదివరకే చెల్లించబడింది. హైదరాబాదు సంస్థానంలోనికి అసంఖ్యాకంగా ఆయుధాలను చేరవేయడమే కాకుండా, నిజాం సేనలు ఒకటి, రెండు రోజులకు లొంగిపోతారనగా కూడా, వరంగల్ విమానాశ్రయానికి రెండు ఇరవైఅయిదు పౌండర్ తుపాకులను చేరవేశాడనికూడా తెలుస్తున్నది.

పోలీసుచర్యల తీసుకుంటున్నప్పుడు, ఆ తరువాత మనసేనల కైవసమైన, ప్రైవేటు సేనల రజాకార్ల ఆయుధాలను ఎలాగ నాశనం చెయ్యాలా అన్న సమస్యను గురించి ఇండియా సైనికాధికారులు ఆలోచనలు జరుపుతున్నారు. అతి పురాతనమైన వైనప్పటికి ప్రాణాంతకంగా పరిణమించగల నాటు తుపాకులు, కత్తులు, కటార్లు, బల్లెములు, ఈటెలు వగైరా ఆయుధ సామగ్రి అపారంగా మన సైనికులకు పట్టుబడింది.

ఈ ఆయుధాలన్నీ ఇప్పుడు సికిందరాబాదులో పన్నెండుచోట్ల గుదులు గుట్టలుగా పడివున్నవి. వీటన్నింటిని బుల్‌డోజర్లక్రింద పడవేసి నలిపివేసి తుక్కు ఇనుముగా అమ్మివెయ్యాలని అధికారులు ఆలోచిస్తున్నారు. ఈ విధంగా ఇండియా సైనికాధికారుల స్వాధీనంలోవున్న ఆయుధాల సంఖ్య ప్రస్తుతం ఒకలక్షవరకైనా వుండవచ్చునని విజ్ఞులు అంచనా వేస్తున్నారు.

హైదరాబాదులో భూమి సంస్కరణ

మిలిటరీ గవర్నర్‌కు సోషలిస్టుల సూచన

సికిందరాబాదు, డిసెంబర్ 3—

సోషలిస్టు పార్టీనాయకుడు, శ్రీ బి. యస్. మహాదేవ్‌సింగ్ నేడు మిలిటరీ గవర్నర్‌ను కలుసుకొని, సంస్థానంలో కమ్యూనిస్టు కల్లోలాన్ని అణచడానికి వీలుగా వ్యవసాయ సంస్కరణలను సాధ్యమైనంత త్వరలో అమలుజరుపవలసిందని అభ్యర్థించాడు. సంస్థానంలో కార్మికుల పరిస్థితిని గురించి కూడా ఆయన, మిలిటరీ గవర్నర్‌కు తెలియపరచాడట.

జమైయత్ సమావేశం

అఖిలభారత జమైయత్ ఉల్ ఉలేమా ప్రధాన కార్యదర్శి మౌలానా హఫీజర్ రహమాన్, ఈ నెల మూడవవారంలో జరుగనున్న హైదరాబాదు సంస్థాన జమైయత్ సమావేశానికి అధ్యక్షత వహించనున్నాడని తెలుస్తున్నది.

ఢిల్లీలో కేంద్ర అభ్యుదయ సంఘం తరఫున పండిట్ సుందరలాల్ నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం హిందూ, ముస్లిము సమస్యకు సంబంధించినంతవరకు సంస్థానంలో పరిస్థితులను పరిశీలించడానికి నేడు సికిందరాబాద్ నగరానికి వచ్చినది. ఈ ప్రతినిధివర్గ సభ్యులు వివిధజిల్లాలలోను తాలూకా కేంద్రాలలోను పర్యటించి, పండిట్ నెహ్రూకు; సర్దార్ పటేల్‌కు, సంస్థాన పరిస్థితులనుగురించి ఒక నివేదికను అందజేయగలరని తెలుస్తున్నది.

ఉపాధ్యాయుల కర్తవ్యం

హైదరాబాదు సభలో మిలిటరీ గవర్నర్ ఉద్బోధ

హైదరాబాదు, డిసెంబర్ 3—

హైదరాబాదు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి, సికిందరాబాదు ఉపాధ్యాయసంఘం, హైదరాబాదు ఉపాధ్యాయుల గిల్డు సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటైన హైస్కూలులో జరిగిన అఖిల హైదరాబాదు విద్యా సమావేశాన్ని ప్రారంభించాడు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రస్తుత ప్రపంచంలో ఎక్కడల కానవస్తున్న విద్వేషాన్ని ప్రస్తావించి, చిన్న పిల్లల మనస్సులలో ఈ విషబీజం పడకుండా ఉపాధ్యాయులు తగు శ్రద్ధవహించాలని మేజర్ జనరల్ చౌధరి అన్నాడు. ఈ సందర్భంలో ఉపాధ్యాయుల కర్తవ్యాన్ని గురించి ప్రస్తావించి, చిన్నపిల్లలను ఉత్తమ పౌరులుగా తయారు చెయ్యవలెనని మేజర్ జనరల్ చౌధరి అన్నాడు.

సంస్థానంలో శాంతి భద్రతల సంస్థాపనే తన ప్రధానలక్ష్యమని పునరుద్ఘాటిస్తూ, సంస్థానంలో ఎంత త్వరగా శాంతిభద్రతలు నెలకొంటే, అంత త్వరగా ప్రజలు తమ ప్రభుత్వాన్ని ఎన్నుకొనే అవకాశం కాగలదని అన్నాడు.

త్వరలో హైదరాబాదు సోషలిస్టుపార్టీ సమావేశం?

హైదరాబాదు, డిసెంబర్ 4—

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసునుంచి వైదొలగడానికి సోషలిస్టులు చేసుకున్న నిర్ణయాన్ని ఆమోదించి, పార్టీ భవిష్యత్తులో అనుసరించవలసిన కార్యక్రమాన్ని నిర్ణయించడంకోసం సోషలిస్టుపార్టీ కన్వెన్షన్, త్వరలోనే జరుగగలదని తెలుస్తున్నది.

సోషలిస్టుపార్టీ సభ్యులు విడివిడిగా రాజీనామాలు ఇచ్చి బయటకురాగలరని తెలుస్తున్నది. వీరందరు అనుసరించదగు మార్గాన్ని సూచించడం కోసం హైదరాబాదు సోషలిస్టుపార్టీ కార్యవర్గం నేడు సమావేశమై తగు సూచనలు చేయగలదని తెలుస్తున్నది.

నిన్నరాత్రి కొందరు స్టేట్ కాంగ్రెసు నాయకులు స్థాపించిన పోటీసంస్థలో చేరడం తమ అభిమతంకాదని సోషలిస్టుపార్టీ ప్రతినిధి ఒకాయన అన్నాడు.

ఉత్తర అట్లాంటిక్ సైనిక ఒడంబడిక

వచ్చేవారంలో చర్చలప్రారంభం

వాషింగ్టన్, డిసెంబర్ 4—

అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియం, నెదర్లెండ్స్, లగ్జెంబర్గ్‌లమధ్య ఉత్తర అట్లాంటిక్ సైనిక ఒడంబడిక జరగడంవిషయమై వచ్చే వారాంతంలో సంభాషణలు ప్రారంభం కాగలవని నేడు ఇక్కడ అనుకొంటున్నారు.

ఆయిదు పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు అంగీకరించి, ప్రత్యేక వార్తాహరుడిద్వారా ఇక్కడకు పంపిన చిత్తు ప్రతిపాదనలు వాషింగ్టన్‌లోని ఏడు రాజ్యాల రాయబారులకు చర్చల సందర్భాన సహాయకరంగా వుండగలవని అనుకొంటున్నారు.

ఈ సందర్భంలో సంభాషణలు చాలా మందకొడిగా జరుగుతున్నప్పటికి, మార్చి నెలలో కాంగ్రెస్ ఆమోదానికి వీలుగా ఒడంబడిక సిద్ధం కాగలదని పెక్కుమంది తలపోస్తున్నారు.

మిత్రరాజ్యసమితిలో ఇజ్రాయల్ దరఖాస్తుకు వాయిదా

పారిస్, డిసెంబర్ 3—

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వాన్ని కోరుతూ ఇజ్రాయల్ ప్రభుత్వం పెట్టుకున్న దరఖాస్తును మిత్రరాజ్యసమితి రాజకీయ సమస్యల సంఘం పాలస్తీనాపై చర్చ పూర్తి అయ్యేవరకు వాయిదా వేసింది.

కాశీ, డిసెంబర్ 3—

మూడు రోజులు కాశీపిరిసలవని కార్యక్రమం నిర్వర్తించిన పిమ్మట శ్రీ రాజగోపాలాచారిగారు నేటి మధ్యాహ్నం ఢిల్లీ వెళ్లారు. నిన్న సాయంత్రం రాజాజీ గౌరవార్థం సర విజయా విజయనగరం రాజప్రాసాదంలో విందు చేశారు.



శ్రీమతి సుశీలాబాయి పతక్: హైదరాబాదు ప్రభుత్వం పునరుద్ధరణ శాఖలో కార్యదర్శినిగా నియమించబడ్డ ప్రథమ మహిళ, ఈమె ఇంతకుముందు రేషనింగ్ ఆఫీసరుగా పనిచేస్తుండగా లాయిక్ అలీ మంత్రివర్గంవారు బర్తరఫ చేశారు.

ఈ ప్రసంగానికి పూర్వం, సికిందరాబాదు ఉపాధ్యాయుల సంఘంవారు, హైదరాబాదు ఉపాధ్యాయుల గిల్డు విడివిడిగా మిలిటరీ గవర్నర్‌కు సన్మానపత్రాలు సమర్పించారు.

రజ్వీ విచారణ

అప్పుడే జరుగబోదట

హైదరాబాద్, డిసెంబర్ 3—

రజాకార్ నాయకుడు కాశిం రజ్వీ విచారణ అప్పుడే జరుగబోదని హైదరాబాదు ప్రభుత్వంలో ఒక ఉన్నతోద్యోగి యు. పి. ఐ. విలేఖరితో సంభాషిస్తూ అన్నాడు. గాంధీ హత్యాభియోగంలో విచారణ సాగిస్తున్న చీఫ్ ఇన్‌వెస్టిగేటింగ్ ఉద్యోగి మిస్టర్ జె. పి. నగర్వాలాను కాశిం రజ్వీ కేసులో విచారణ చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం నియమించిందని, ఆయన ఇంకా హైదరాబాదుకువచ్చి విచారణ జరిపి, సంస్థాన ప్రభుత్వానికి తన నివేదికను అందజేయవలసిందని, అంతవరకు రజ్వీపై ఎలాంటి చర్య తీసుకోబడదని ఈ ఉద్యోగి స్పష్టంచేశాడు.

యథాతథ ఒడంబడిక పొడిగింపు జరగలేదా?

లేదనే ఒక హైదరాబాద్ పత్రిక కథనం

సికిందరాబాద్, డిసెంబర్ 4—

ఈ ఏడాది నవంబర్ 29 వ తేదీతో ముగిసిపోయిన యథాతథ ఒడంబడికను పొడిగింపవలసిందన్న నిజాం నవాబు అభ్యర్థనను ఇండియా ప్రభుత్వం తోసిపుచ్చిందని ఇక్కడినుంచి ప్రకటించబడుతున్న హైదరాబాదు "బులెటిన్" అనే ఇంగ్లీషు పత్రిక ప్రచురించింది.

ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయినందున హైదరాబాదు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరక తప్పదని, ఈ ఒడంబడిక అమలులో వున్నప్పుడే దానివిలువ పోయిందని, అలాంటప్పుడు ఇప్పుడు పొడిగించనవసరం లేనేలేదని ఇండియా ప్రభుత్వం అభిప్రాయ పడ్డట్లుగా ఈ పత్రిక ప్రకటించింది.

ప్రభుత్వ వైద్యశాలల వర్గీకరణ

మద్రాసు ప్రభుత్వానికి ఆరోగ్యశాఖ ఉపసంఘం సిఫారసు

మద్రాస్, డిసెంబర్ 2—

ఇటీవల మద్రాసు ప్రభుత్వంవారు సమావేశపరచిన డాక్టర్ల, ప్రజారోగ్యశాఖ అధికారుల సమావేశంచే నియమించబడిన ఒక ఉపసంఘంవారు ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పిస్తూ చెన్నరాజధానిలోని ప్రభుత్వ వైద్యశాలలను, వాటిలో చికిత్సకుగల సౌకర్యాలనుబట్టి, వాటిలో గల సాధనాలనుబట్టి, "ఎ", "బి", "సి" తరగతులకింద విభజించాలని సిఫారసు చేశారు.

చెన్నపురి పౌరులకు మంచినీటి సరఫరా

మద్రాసు, డిసెంబర్ 3—

చెన్నపురిలో ప్రజలకు మంచినీటి సరఫరా సందర్భంలో "మెకానికల్ ఫిల్టర్స్" స్థాపన సమస్య అలవుండగా, ప్రస్తుతానికి మంచినీటిని శుద్ధంగాచేసే పద్ధతుల సమాలోచన నిమిత్తం ఒక సంఘాన్ని నియమించడానికి ప్రభుత్వంవారు నిర్ణయించుకున్నారు. ఈసంఘంలో పబ్లిక్ వర్క్సు చీఫ్ ఇంజనీర్, శానిటరీ ఇంజనీర్, ప్రజారోగ్యశాఖా డైరెక్టర్, గిండీలోని కింగ్స్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ మద్రాసు కార్పొరేషన్ వాటర్ వర్క్సు ఇంజనీర్, కార్పొరేషన్ కమిషనర్ ప్రభృతులు సభ్యులుగా వుంటారు.

తాజా వార్తలు

టీన్‌స్టీన్, డిసెంబర్ 4—

టీన్‌స్టీన్‌నుంచి తూర్పుగా పోయే రైల్వేలైన్లోను చైనీస్ ప్రభుత్వసేనల సంచలనం అధికంగా కానవస్తున్నదని ఆ ప్రాంతంనుంచి వచ్చిన ప్రయాణీకులు నేడు చెబుతున్నారు.

నూతుల కింద సాగు

సాలుకు 2,500 బావులు త్రవ్వించడానికి ప్రణాళిక

అదనంగా 20,000 టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి

మద్రాసు, డిసెంబర్ 4—

చెన్నరాష్ట్రంలోని 25 జిల్లాలలోను ఒక్కొ ఏడాదిలో 2,500 నూతులు త్రవ్వడానికి వీలుగాను, వీనిద్వారా రెండవ పంటకు లాయకీ అయిన 10,000 ఎకరాల సాగుకు అవకాశం కలిగించి ప్రతి ఏటా 20,000 టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి చేయడానికి తగినట్లు మద్రాసు ప్రభుత్వం వ్యవసాయశాఖ ఇంజనీరు శ్రీ ఎస్. యాజులుగారు ఒక ప్రణాళికను తయారుచేసి ప్రభుత్వానికి అందజేశారు.

యంత్రాల సహాయంతో నూతులు త్రవ్వడానికి తాను తయారుచేసిన ప్రణాళికను గురించి శ్రీ యాజులు నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఒక్కొక్క నూతిని యంత్ర సహాయంతో మూడు రోజులలో త్రవ్వడానికి అవకాశం వున్నదని, ఈ యంత్రం పనిచేయడానికి అరుగురు కూలీలు కావలసి వుంటుందని, ఒక్కొక్క బావికి వెయ్యి రూపాయలు ఖర్చు అవుతుందని అన్నాడు.

బావుల ప్రణాళికల కింద ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు వృథాగా వ్యయంకాకుండా చూడాలని ఈ ప్రణాళిక తయారుచేయబడినట్లు తెలియజేశాడు. రైతుకు ఇస్తున్న రు 500 సబ్సిడీ సద్వినియోగం కావడంలేదని, తాను తయారుచేసిన ప్రణాళిక ప్రకారం ప్రభుత్వమే బావులను త్రవ్వించి రైతుదగ్గర ఒకే మొత్తంగాగాని, లేక వాయిదాల పద్ధతిలోగాని ఆ 500 రూపాయలను వసూలు చేస్తుందని వివరించాడు.

బావుల సబ్సిడీ స్కీముకింద ప్రభుత్వానికి కోటిన్నర రూపాయలు వ్యయం అవుతుందని, శ్రీ యాజులు తయారుచేసిన ప్రణాళికను అమలుపరిస్తే, ప్రథమంగా 20 లక్షల రూపాయలు, ఏటేటా 25 లక్షల రూపాయలు ఖర్చుఅవుతుందని అంచనా వేయబడిందట.

ఈ ప్రణాళిక పేదరైతులకు చాలాసహాయం చేస్తుందని, బావులను తీసే యంత్రం పది అంగుళాల వైశాల్యంతో, 25 అడుగుల లోతువరకు, వినాడు 13½ మనపుటడుగుల మట్టిని తీస్తుందని కూడా తెలియజేస్తూ, ఈ యంత్రాన్ని ఉపయోగించడం వలన ఒక్కొక్క బావి తీయడానికి రెండువందల రూపాయలు ప్రభుత్వానికి ఆదా కాగలదని వివరించాడు.

ఒక్కొక్క గ్రామానికి నూరు నూతులు చొప్పున పది సంవత్సరాలలో రాష్ట్రం మొత్తం మీద 25,000 బావులను తీయవచ్చునని తన ప్రణాళికలో అంచనా వేయబడిందని చెప్పాడు.

రాయలసీమ, రామనాడ్, నీలగిరి జిల్లాలు మినహాయిస్తే ఈ బావుల ప్రణాళికవలన రెండవ పంటకు లాయకీ అయిన 10,000 ఎకరాలను సాగుచేయడానికి అవకాశం వుంటుందని, 20,000 టన్నుల ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయవచ్చునని లెక్కవేయబడింది.

సాగుకు లాయకీ అయిన భూమి వున్నచోటనే ఈ బావులను ఏర్పాటుచేయాలని, పాతచెరువులను బాగుచేయించి, వరదనీటిని నిల్వచేసి, నక్కపల్లి కట్టలను ఏర్పాటుచేయాన్నిబట్టి తన ప్రణాళిక దిగ్విజయంగా అమలుజరగడానికి ఎక్కువ అవకాశం వుంటుందనికూడా ఆయన అన్నాడు.

ఈ సందర్భంలోనే శ్రీ యాజులు త్వరలోనే ప్రధాని శ్రీ రామస్వామి రెడ్డియార్‌గారిని కలుసుకుంటాడట.

"ప్రజలపట్ల మర్యాదగా మెలగాలి"

ప్రభుత్వోద్యోగులకు మద్రాసు ప్రభుత్వం హెచ్చరిక

మద్రాసు, డిసెంబర్ 2—

"వెనుకటి విదేశీ పరిపాలన సాగినరోజులు గతించినవి. అవి తిరిగి రావు. ఇప్పుడు పాలకులను, ప్రజలను దూరంచేస్తున్న శక్తులు లేవు. ప్రభుత్వోద్యోగులు వారి ఉద్యోగవిధుల నిర్వహణ సందర్భంలో ప్రజలపట్ల మర్యాదగా ప్రవర్తించాలి" అని మద్రాసు ప్రభుత్వంవారు తమ ఉద్యోగులను హెచ్చరించారు.

ఈ సందర్భంలో ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఈ క్రింది విషయాలు కలవు:-

"ప్రస్తుతం దేశంలో స్వపరిపాలన సాగుతున్నది. పరిస్థితికూడా మారిపోయింది. కాని, ప్రభుత్వోద్యోగులు కొందరు వారి ఉద్యోగవిధులను నిర్వహణ సందర్భంలో ప్రజలతో వ్యవహరించడంలో మారుచెందిన దేశపరిస్థితికి అనుగుణంగా ప్రవర్తించడంలేదని ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయుచున్నవి. ప్రజలతో వ్యవహరించడంలో ప్రజలకు, ప్రభుత్వానికి క్షేమం ఒనగూర్చడానికే విధిగా పాటుపడుచున్నామనే భావాన్ని వ్యక్తిపరచవలసి వుంటుంది. కాని, ప్రభుత్వోద్యోగులలో కొద్దిమందిలో అప్ప ఇట్టి భావం కనిపించడంలేదు.

ప్రభుత్వోద్యోగులవద్దకు ప్రజలు వారి బాధల నివారణకో, లేక మరొక విధమైన సహాయం కోసమో వచ్చేటప్పుడు వారిపట్ల ఉద్యోగులు నిర్లక్ష్యభావంతో, అమర్యాదగా ప్రవర్తించడం కద్దు అప్పు. నిరంకుశ పరిపాలన సాగినరోజులు గతించిపోయినవి. అవి తిరిగిరావు. ప్రస్తుతం ప్రజలను, పరిపాలకులను దూరంచేసే శక్తి లేదనే భావాన్ని ప్రజలకు కలుగజేయడానికి ప్రభుత్వోద్యోగులు పాటుపడాలి.

అధికారరీత్యా జరిగే అన్ని వ్యవహారాల విషయంలోను ప్రజలతో వ్యవహరించేటప్పుడు ప్రభుత్వోద్యోగులు ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా వర్తించాలని ప్రభుత్వంవారు ఉత్తరువులు జారీచేసి వున్నారు.

కలకత్తా, డిసెంబర్ 3—

తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు సరిహద్దునయున్న నదియాలో నాలుగు రోజుల క్రితం పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్‌ను తూర్పు బెంగాల్ పోలీసులు అపహరించినట్లు ఇక్కడికి వార్తచేరింది (యు. పి. ఐ.)

పూర్వార్ధగోళంలో కల్లోలాలు తగ్గసంతవరకు అమెరికా ఋణాలను పెట్టబోదట

వాషింగ్టన్, డిసెంబర్ 3—

పూర్వార్ధగోళంలో ప్రస్తుతం కానవస్తున్న అశాంతి సమసిపోనిదే, కల్లోలాలు నిలిచిపోనిదే ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘానికి అమెరికా పెద్దపెద్ద మొత్తాలను ఋణమీయజాలదని ఇక్కడ జరుగుతున్న ఆర్థిక సంఘసమావేశంలో పాల్గొంటున్న అమెరికన్ ప్రతినిధి మిస్టర్ కోవెన్ నేడు రాయిటర్ విలేఖరికి తెలియజేశాడు.

"గత 18 మాసాలలోను ఆసియా ఖండంలోని అనేక దేశాలలో ఏర్పడిన రాజకీయ విభేదాలు తీవ్ర సాయుధ సంఘర్షణలుగా పరిణమించడం మేము గమనిస్తున్నాము. మొత్తం ప్రపంచ ఆర్థికవ్యవస్థా పునరుద్ధరణ విషయంలో వచ్చేనే ఈ రాజకీయ విభేదాల పరిష్కారం విషయమై కూడా అమెరికా అమిత శ్రద్ధాసక్తులతో కృషి చేస్తున్నద"ని కూడా అతడు వివరించాడు.

మిస్టర్ కోవెన్ ఇంకా ఇలా అన్నాడు:

"కనుక, దూరప్రాచ్యంలో ప్రస్తుతం కానవస్తున్న అశాంతినమసిపోక కల్లోలాలు కొనసాగుతున్నంతకాలం ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘానికి అమెరికా పెద్ద పెద్ద మొత్తాలను ఋణమీయడానికి సాధ్యపడదు.

ఆసియా, దూరప్రాచ్య దేశాలు ఆర్థికంగా అభివృద్ధి పొందాలని "అమెరికా కాంక్షిస్తున్నది.

"యుద్ధంవల్ల అపార కష్టనష్టాలకు గురియైన క్షేత్రాలకు కోట్లాది డాలర్లను అప్పుగా ఇచ్చి వున్నాము. దీనివల్లనే ఈ దేశాల అభివృద్ధికై మేము ఎంతటి శ్రద్ధాసక్తులతో కృషిచేస్తున్నామో తేట తెల్లం కాగలదు. ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవస్థలు ఎట్టి ఒడుదుడుకులు లేకుండ సుస్థిరస్థితిని పొందాలని మేము వాంఛిస్తున్నాము. కాని, వ్యవసాయంపై విశేషంగా ఆధారపడివున్న ఈ ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధి కృషిని మాని అక్కడ అతివేగంతో పారిశ్రామికంగా విపరీతాభివృద్ధిని సంతరించడానికి యత్నించడం అనర్థదాయకమే కాగలదు. ఇట్టి ప్రయత్నం ఫలితంగా ఈ ప్రాంతాలలో ప్రజల జీవన వ్యయ ప్రమాణం హెచ్చుకపోవడంమాట అలా వుంచి ఆహారధాన్యాదులకు కొరతఏర్పడి వారు ఇతరత్రుల కావలసివస్తుంది కూడా.

"ఇంతకు, అమెరికా చేయగలిగిన ఆర్థిక సహాయానికికూడా కొంత హద్దువుంటుందన్న సంగతిని ఇక్కడ మనం జ్ఞప్తియందుంచుకోవాలి అమెరికా అపరిమితంగా సహాయం చేయజాలదు.

"డాలర్లను వస్త్రంగుచేయగల మా స్తోమత మాకు లభ్యమయ్యే వస్తుసంపదపైన, మేము చేయగల ఉత్పత్తులపైన ఆధారపడి వుంటుంది. కనుక, అమెరికా చేయగలిగిన సహాయం దాని వస్తుసంపద, ఉత్పత్తుల అధిక్యత, దాని ప్రజా శ్రేయస్సుకోరి అవలంబించే కార్యక్రమాలు మున్నగువాటిపై ఆధారపడి వుంటుందన్నమాట."

ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంఘ సమావేశంలో పాల్గొంటున్న అమెరికా ప్రతినిధి మిస్టర్ కోవెన్ ఆస్ట్రేలియాలో అమెరికా రాయబారిగా పనిచేస్తున్నాడు.

యంత్ర సహాయంతో వ్యవసాయాభివృద్ధి

ఆసియా ఖండంలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన అనేక దేశాల ప్రతినిధులు వ్యవసాయాన్ని యంత్ర సహాయంద్వారా అభివృద్ధి పెంపొందించాలని ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘం తన నివేదికలో చేసిన శిఫార్సును నేటి సమావేశంలో విమర్శించారు.

ఈ సందర్భంలో ఫిలిప్పీన్ ప్రతినిధి ఇలా అన్నాడు.

"యంత్రసహాయం ద్వారా ఉత్పత్తిని ఇనుమడింపజేయాలనడం మన సమస్యకు పరిష్కార మార్గం కాజాలదు."

"దక్షిణ అమెరికాలో కాఫీని, మొత్తం ప్రపంచమంతటా చక్కెరను అత్యధికంగా ఉత్పత్తి గావించినందువల్ల కలుగుతున్న అనర్థాలను మనం చూస్తూనే వున్నాము.

"అమెరికానుంచి యంత్రసామగ్రిని దిగుమతి చేసుకొని మాదేశం విశేషంగా ధనాన్ని వృథా చేసుకొన్నది. జనసంఖ్య సాంద్రంగాగల దేశాలలో యంత్రాలను ప్రవేశపెట్టడం అనర్థదాయకమే కాగలదు."

చావో లెహూవాన్ (లావోస్) జనసంఖ్య దట్టంగాగల వ్యవసాయక ప్రాంతాలలో యంత్రాల వినియోగం నిరుద్యోగ సమస్య, దారిద్ర్యం ఇనుమడించడానికి కారణమైందని స్పష్టంచేశాడు.

"కొన్ని కొన్ని వ్యాధుల నివారణకు ప్రజలందరకు అందుబాటులో వుండే చౌక ధరలకు లభించే మందులను ఉత్పత్తి చేయించడం అత్యంత వాంఛనీయమని మేము భావిస్తున్నాము"ని కూడా ఈసందర్భంలో అతడు పేర్కొన్నాడు.

పారిశ్రామికాభివృద్ధికి ప్రాతిపదిక

రష్యన్ ప్రతినిధి మిస్టర్ నోవికోవ్ ఆసియా, దూరప్రాచ్య ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికి వ్యవసాయమే ప్రాతిపదికగా వుండాలని వివరించాడు.

ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాలసంఘ ప్రధాన కార్యాలయంవారు ఈ ప్రాంతాలకు సంబంధించిన ఆహార విషయిక సమస్యలను గురించి యోచించి తగు సలహాలివ్వమని ప్రపంచ ఆహారసంఘాన్ని కోరడం పరిపాటి అయిపోతున్నదని, పారిశ్రామికాభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం ఒక ఉపసంఘాన్ని నియమించాలనికూడా మిస్టర్ నోవికోవ్ తెలియజేశాడు.

పాకిస్థాన్ ప్రతినిధి మిస్టర్ హమీదల్ హక్ షాంగైలో జరిగిన ఆహార సంఘ సమావేశంలో పాల్గొనడానికి పాకిస్థాన్ ప్రతినిధికి అనుమతిని నిరాకరించినందుకు ఆక్షేపణను తెలియజేయగా మిస్టర్ నోవికోవ్ బలపరచాడు. ఆసియా ఆర్థిక వ్యవహార సంఘాల సమష్టి కార్యవర్గంలో పాకిస్థాన్ ప్రతినిధినికూడా చేర్చుకోవాలని పట్టుపట్టాడు.

బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ సి. జె. హేచ్ వైంట్ ప్రాచ్యదేశాలలో పాశ్చాత్య విధానాలను ప్రవేశపెట్టడానికిముందు ఆ ప్రాంతాలలోని సాంఘిక పరిస్థితులను, భూస్వామ్య విధానాన్ని, ప్రజల ఆచార వ్యవహారాలను, సంప్రదాయ సిద్ధంగా వారు అవలంబిస్తున్న వ్యవసాయక విధానాలను గురించి ముఖ్యంగా అవగాహన చేసుకోవాలని, ఈ విషయాలను తాను అనుభవం మీద చెబుతున్నానని తెలియజేశాడు.

ఇండియాకు అమెరికా అప్పు

వదంతులు నిరాధారములని అమెరికన్ ప్రతినిధి ప్రకటన

లాప్‌స్టన్, డిసెంబర్ 2—

ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాలసంఘంలో అమెరికా ప్రతినిధివర్గనాయకుడు మిస్టర్ కోవెన్ ఇండియా తనకు పెద్ద మొత్తం ఋణం మీయవలసిందని అమెరికాను కోరిందని, ఈ సందర్భంలో ఉభయదేశ ప్రభుత్వాల ఉన్నతాధికారులమధ్య సంప్రతింపులు జరుగుతున్నవని వెలువడుతున్న వార్తలు కేవలం నిరాధారములైనవని నేడిక్కడ ప్రకటించాడు.

చైనాకు పంపించే ఉద్దేశంతో కేటాయించిన ధనం మొత్తాలను ఇప్పుడు ఇండియాకు పంపించదల్చుకున్నారా? అని ప్రశ్నించగా మిస్టర్ కోవెన్ సమాధానం చెప్పడానికి నిరాకరించాడు.

ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తి దృష్ట్యా కొన్ని కొన్ని దేశాలను ప్రత్యేకంగా అభిమానించి సహాయం చేయడానికి ఉద్దేశించిన అమెరికా విధానం ప్రకారం ఇండియాకుకూడా సహాయం చేయవచ్చుననే అభిప్రాయాన్ని ఖండిస్తూ మిస్టర్ కోవెన్, "అమెరికా ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి కృషి చేయడంలేదు; అచ్చటి ప్రజాస్వామిక ప్రభుత్వాలకు ఇతోధిక శక్తిసామర్థ్యాలను సంతరించడమే దాని ఏకైకోద్దేశం" అని వివరం చేశాడు.

రర్ పరిశ్రమలు

ఆంగ్లో-అమెరికన్ నిర్ణయానికి ఫ్రాన్సు తిరస్కృతి

పారిస్, డిసెంబర్ 3—

రర్ బొగ్గు ఉక్కు పరిశ్రమల ధర్మకర్తృత్వాధికారాన్ని తిరిగి జర్మనులకే యిచ్చి వేయాలన్న ఆంగ్లో-అమెరికన్ నిర్ణయాన్ని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ నిన్నరాత్రి తిరస్కరించింది.

ఈ నిర్ణయాన్ని వోటుకు పెట్టగా అనుకూలంగా 181 మంది, వ్యతిరేకంగా 377 మంది వోటు వేశారు.

నవంబర్ 10వ తేదీని జరిగిన ఆంగ్లో-అమెరికన్ నిర్ణయాన్ని డీగోల్, కమ్యూనిస్టుపార్టీ తప్ప మిగిలిన అన్నిపక్షాలవారు తిరస్కరించవలసినదిగా ఆదేశించారు.

ఫ్రాన్సుతో సమాధానానికి రాకుండా రర్ పరిశ్రమల విషయంలో ఏలాటి పరిష్కారానికి అవకాశం లేదని ఫ్రెంచి విదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్ షూమన్ అన్నాడు.

రర్ పరిశ్రమలపై కంట్రోల్ ఏర్పాటు చెయ్యడంలో కూడా బెల్జియం, లగ్జెంబర్గ్, హాలెండుల సహకారం తమకు లభించగలదనే విశ్వసిస్తున్నామనికూడా మిస్టర్ షూమన్ అన్నాడు.

గాంధీ జాతీయ స్మారక నిధి

రాష్ట్ర, సంస్థానాల సంఘాల అధ్యక్షుల సమావేశం

హైదరాబాదు, డిసెంబర్ 4—

వివిధ రాష్ట్రాల, సంస్థానాలలో గాంధీ జాతీయ స్మారకనిధి సంఘాల అధ్యక్షుల సమావేశం ఢిల్లీలో డిసెంబర్ 7వ తేదీని జరుగనున్నది.

హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ ఈ సమావేశానికి హాజరుకాగలరని తెలుస్తున్నది.

బొంబాయి, ఇండోర్‌మధ్య అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా వారు టెలిప్రింటర్ సర్వీసు ప్రారంభించిన సందర్భంలో, "వారికి పండిట్ లీలాధరజోషి, (మధ్యభారత్ యూనియన్ ప్రధాని) ప్రభృతులు అభినందన సందేశాలు పంపినట్లు ఇండోర్ వార్త.

చైనా: నాన్‌కింగ్‌కు 40 మైళ్లలోని రైలుమార్గాలపై చైనీస్ కమ్యూనిస్టు గెరిల్లాల ముట్టడులు

వైమానికదళ సహాయంతో శత్రువులను వెనకకు తరిమివేశామని చాంగ్‌కై-షేక్ సేనల ప్రకటన

పెంగ్‌పూరంగంలో ప్రాణాలకుతెగించిప్రభుత్వసేనపోరు

నాన్‌కింగ్, డిసెంబర్ 4—

నాన్‌కింగ్‌కు ఈశాన్యంగా 40 మైళ్ళలోగల రైలు మార్గాలపై ముట్టడులు జరుపుతూ, చైనా రాజధానీ నగరానికి ముప్పు తెచ్చిపెడుతున్న కమ్యూనిస్టు గెరిల్లాలను జనరలిజ్మో చాంగ్ కై-షేక్ సేనలు విమానదళాల సహాయంతో వెనుకకు నెట్టివేసినవని తెలుస్తున్నది.

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 110 మైళ్ళ దూరంలోని పెంగ్‌పూ దగర చైనీస్ ప్రభుత్వ సేనలు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నవి.

ఈ రంగంలోనే అయిదుమైళ్ళ నిడివి, రెండుమైళ్ళ వెడల్పుగల ప్రాంతంలో లక్షమంది ప్రభుత్వ సైనికులను ఎటూ కదలడానికి వీలులేని పరిస్థితిలో నొక్కివేస్తున్నామని కమ్యూనిస్టు రేడియో నేడు ప్రకటించింది.

జనరల్ చెన్‌యీ సేనలు దక్షిణదిశగా చొరబడకుండా నిరోధించడంకోసం అదనపు ప్రభుత్వ బలాలు పెంగ్‌పూ రంగానికి వచ్చిపడుతున్నవి.

సుచౌను ఖాళీచేసి, తిరిగివస్తున్న ప్రభుత్వ సైనికులు సుచౌ, పెంగ్‌పూ పట్టణాలకు మధ్యస్థంగా వున్న సూషీన్‌దగ్గర కమ్యూనిస్టులపై ముట్టడులు జరుపుతున్నారు.

పెంగ్‌పూ పట్టణానికి ఉత్తరంగా టీన్‌షిన్-పకౌ రైలుమార్గంలోని కొంతమేరను ప్రభుత్వ సేనలు కమ్యూనిస్టు విముక్తంచేసినట్లు నేటి ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

ఈ సందర్భంలో 2,500 మంది కమ్యూనిస్టులు నష్టపడ్డారట.

పెంగ్‌పూ పట్టణంపై ముట్టడులు జరుపుతున్న సైన్యంనుంచి జనరల్ చెన్‌యీ రెండుకమ్యూనిస్టు సైనిక శాఖలను ఉపసంహరించుకున్నాడని వార్త వచ్చినదికాని ఈ ఉపసంహారం సుచౌ నుంచి దక్షిణంగా వస్తున్న ప్రభుత్వ సైనిక శాఖలను వెనుకతట్టునుంచి చుట్టుముట్టడం కోసమే అయివుంటాలని పరిశీలకులు అన్నారు.

ఉత్తర చైనా రంగంలో మంగోలియానుంచి పీపింగ్‌కు సింహద్వారం వంటిదగిన కలాగన్ నగరం తూర్పు దిశనున్న రక్షణలు కమ్యూనిస్టు ముట్టడుల తాకిడికి తట్టుకోలేక కూలిపోతున్నవి.

కొన్ని అదనపుప్రభుత్వబలాలు నేడుయాంగ్‌ట్సీ నదిమీదుగా ఎకేదగ్గర దిగి, పెంగ్‌పూ రంగానికి వెళ్ళినవని ఇక్కడి ప్రభుత్వ అధికారవర్గాలవారు నేడు అన్నారు.

కమ్యూనిస్టులతో సన్‌ఫో రాజీయత్నం?

కాంటన్‌కు ప్రభుత్వం మార్పు

నాన్‌కింగ్, డిసెంబర్ 4—

నాన్‌కింగ్‌నుంచి కదలబోవడంలేదని చైనీస్ ప్రభుత్వాధికారులు ఎన్నివిధాలుగా ప్రకటిస్తున్నప్పటికీ, జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ త్వరలోనే ప్రభుత్వాన్ని కాంటన్‌కు మార్చవచ్చునని హాంగ్‌కాంగ్‌లోని విశ్వసనీయ వర్గాలవారు అంటున్నారు.

కాంటన్ శివార్లలోని సన్‌ఫో విశ్వవిద్యాలయ భవనాలను పదిరోజులలో ఖాళీ చెయ్యవలసినదిగా అప్పుడే చైనీస్ ప్రభుత్వం తాఖీదు పంపినట్లు నేడు కాంటన్‌నుంచి వచ్చిన ఒక ధ్రువపడని వార్త తెలుపుతున్నది.

వాషింగ్టన్‌కు వెళ్ళిన మదాం చాంగ్‌కై-షేక్ అమెరికా సహాయాన్ని సాధించలేకపోయిన పక్షంలో, కొత్తచైనీస్ ప్రధాని డాక్టర్ సన్‌ఫో నూతన మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నాలను విరమించి కమ్యూనిస్టులతో సమాధానపడడానికి యత్నించవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

యాంగ్‌ట్సీలో స్టీమరులు

చైనీస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదట

నాన్‌కింగ్, డిసెంబర్ 3—

చైనీస్ ప్రభుత్వం యాంగ్‌ట్సీ కోస్తా ప్రాంతంలో సర్వీసు నడిపే 60 స్టీమరులను చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం తలవని తలంపుగా స్వాధీనం చేసుకొనడంతో రవాణా, రాకపోకలు బంద్ అయిపోయాయి.

అత్యవసరంగా కావాలి అనే ప్రభుత్వం వీటిని వినియోగించుకొంటుంది.

చైనాలోని విదేశ వాణిజ్య సంస్థల ఆందోళన

ప్రభుత్వం అనుసరిస్తున్న భూదగ్ధ విధానం పర్యవసానంగా

షాంఘై, డిసెంబర్ 3—

చైనాలోని తమ వాణిజ్య సంస్థల రక్షణకు తగిన బందోబస్తు చేసితీరుతామని వాగ్దానం చెయ్యవలసినదిగా షాంఘైలోని బ్రిటిష్ వాణిజ్యసంస్థలు ఇతర విదేశసంస్థలు తమ ప్రభుత్వాలను కోరుతున్నవి.

ఉత్తర చైనాలో చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం అనుసరిస్తున్న భూదగ్ధవిధానం ఇతర ప్రాంతాలకు కూడా అనువర్తింపజేయవచ్చునన్న వార్తలు వ్యాపించడంతోనే అక్కడి విదేశవాణిజ్య సంస్థల ఆందోళనహెచ్చింది.

ఈ సంస్థల ప్రస్తుతపు విలువ కటలేముగాని 1931లో మొత్తం వీటి విలువ 66,40,00,000 పౌనులని. వీనిలో 24 10 00,000 బ్రిటిష్ సంస్థలదే అని తెలుస్తున్నది.

ఇటీవల చినవాంగ్ టావోలో చైనీస్ ప్రభుత్వ సేనలు చేసినట్లే, టోంగ్‌షాన్‌లోని బొగ్గుగనుల విషయంలో కూడా చేసి, బ్రిటిష్‌కంపెనీలకు నష్టం కలగకుండానే—బ్రిటిష్ ప్రభుత్వం ఏదో ఒక ప్రకటన చెయ్యవచ్చు.

ప్రస్తుత పరిస్థితిలో తమ సంస్థలను రక్షించుకొనడానికి నిర్ణయించడమే సముచితం కాగలదని, ఎక్కడివక్కడ వదలిపెట్టి పోరాదని బ్రిటిష్‌యాజమాన్యంలోని నార్త్ చైనా "డెయిలీ న్యూస్" పత్రిక హెచ్చరించింది.

బ్రిటిష్ నిర్బంధ సైన్య సమీకరణపు బిల్లు

కామన్సులో లేబర్‌పార్టీ అతివాదుల సవరణ త్రోసివేత

లండన్, డిసెంబర్ 1—

బ్రిటన్‌లో నిర్బంధ సాయుధ సైనిక సమీకరణ విధానం అమలులో వుండవలసిన గడువును 12 మాసాలనుంచి 18 మాసాలకు పొడిగించే నిమిత్తం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును త్రోసివెయ్యాలని లేబర్‌పార్టీలోని "అతివాదులైన" సభ్యులు తెచ్చిన తీర్మానం నేటిరాత్రి కామన్సులో వీగిపోయింది. తీర్మానానికి ప్రతికూలంగా 338 వోట్లు, అనుకూలంగా 61 వోట్లు వచ్చాయి.

మణిలాల్ గాంధి

కేప్‌టౌన్, డిసెంబర్ 2—

డిసెంబర్ 18వ తేదీన జరిగే ఇండియన్ కాంగ్రెస్ సమావేశానికి హాజరు కావడానికై మణిలాల్ గాంధి డర్బన్‌నుంచి బయలుదేరాడు.

1949లో ఆహార పరిస్థితి మహాక్లిష్టమైనది కావచ్చు

బియ్యం తగినంత లభ్యంకానందున గోధుమలను అధికంగా దిగుమతి చేసుకోవలసి వస్తుందట

న్యూఢిల్లీ, డిసెంబర్ 3—

ఇప్పటివరకు చేరిన వార్తలనుబట్టి పరిశీలిస్తే, 1949లో ఇండియాలో ఆహార పరిస్థితి క్లిష్టంగానే వుండేటట్లు కనిపిస్తున్నది. ధాన్యాదులను దిగుమతి పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు. 1949లో ఇండియాకు బియ్యం పదిలక్షల టన్నులు మాత్రమే దిగుమతి కాగలవు. అందువలన మనం బియ్యానికి ప్రత్యామ్నాయంగా గోధుమలనే అధికంగా దిగుమతి చేసుకోవలసివస్తుంది.

మరుసటి సంవత్సరం మొదటి ఆరునెలలలో 20 లక్షల టన్నుల ధాన్యాదులను మాత్రం ఇండియా దిగుమతి చేసుకోడానికి సాధ్యపడుతుందట, తరువాత ఆరునెలలలో ఇండియాకు అంతకన్న తక్కువ పరిమాణమే దిగుమతి కాగలదట.

ఈలోపున ధాన్యాదుల దిగుమతికై ఇండియా వెచ్చించవలసిన మొత్తం నానాటికీ పెరిగిపోతున్నది. ఈ సంవత్సరంలో ధాన్యాదుల దిగుమతికి రు. 110 కోట్లు వ్యయం అంచనా వేయబడింది. మరుసటి సంవత్సరం ఈ వ్యయం ఇంతకన్న అధికంగా వుండగలదనిపిస్తున్నది.

నాలుగైదు సంవత్సరాలుగా "అధిక ఆహారోత్పత్తి" ఉద్యమం సాగుతున్నది. దీనికై అనేక కోట్ల రూపాయలు వ్యయపరచబడినవి కాని స్థానికంగా ధాన్యాదుల సరఫరా పరిస్థితిని చక్కబరచడానికి ఈ ఉద్యమం ఎంతమాత్రం తోడ్పడడంలేదు. పైగా ధాన్యాదుల దిగుమతి విషయంలో మనం విదేశాలపై నానాటికీ అధికంగా ఆధారపడవలసివస్తున్నది. దీని ఫలితంగా క్రమక్రమంగా ఇండియాకుగల విదేశమారకం తరిగిపోతున్నది. ఇది ఇలా తరిగిపోతే, ముఖ్యమైన యంత్రసామగ్రిని విదేశాలనుంచి దిగుమతి చేసుకోడానికి చిక్కు వస్తుంది.

1946లో ఇండియా రు. 86 కోట్లు విలువగల 20 లక్షల టన్నుల ధాన్యాదులను దిగుమతి చేసుకున్నది, 1947లో దిగుమతుల పరిమాణం 23 లక్షల టన్నులకు, వాటివిలువ 100 కోట్లకు పెరిగింది, ఈ సంవత్సరం ఇండియా రు. 110 కోట్లు విలువగల 28 లక్షల టన్నుల ధాన్యాదులను దిగుమతి చేసుకోవలసి వస్తుంది, అందువలన 1948లో ఇండియా దాదాపు 25 లక్షల, లేక 30 లక్షల టన్నుల ధాన్యాదులను దిగుమతి చేసుకోవలసివస్తుంది, తత్ఫలితంగా ఈ దిగుమతులకు చెల్లించవలసిన సొమ్ము కూడా తదనుగుణంగా అధికమౌతుందనే అనుకోవలసి వస్తున్నది.

బర్మాలో అశాంతి మూలంగా బర్మానుంచి బియ్యం తెప్పించుకోడానికి ఇండియాకు సాధ్యపడదు. అందువలన ఇండియా బియ్యానికి ప్రత్యామ్నాయంగా గోధుమలను తప్పనిసరిగా దిగుమతి చేసుకోవలసివస్తుంది. ఇందునిమిత్తమే ఒక రాయబారవర్గం ఆస్ట్రేలియాకు పంపబడినది.

1949లో ఇండియాకు పదిలక్షల టన్నులు మాత్రమే బియ్యం దిగుమతి కాగలదట. 1949లో మొదటి ఆరునెలలలో విదేశాలనుంచి ఇండియా 20 లక్షల టన్నుల ధాన్యాదులను మాత్రమే దిగుమతి చేసుకోగలుగుతుంది. తరువాత ఆరు నెలలలో అమాత్రం లభించడం కూడా కష్టమని తెలుస్తున్నది.

రాష్ట్రంలో ధాన్యసేకరణ

మద్రాసు, డిసెంబర్ 3—

నవంబర్ 27వ తేదీతో అంతమొందిన వారంలో రాష్ట్రంలో జొన్నలు వగైరా 162 టన్నులు, అనగా అంతకు ముందు వారంలో కన్న 42 టన్నులు అధికంగా సేకరించబడినవి. బియ్యం సేకరణ అంతకు ముందు వారంలోకన్న ఈవారంలో 5 042 టన్నులు తగ్గింది. ఈవారంలో 12,908 టన్నుల బియ్యం సేకరించబడినవి.

తూర్పుగోదావరి, మధుర, దక్షిణఆర్కాట్ జిల్లాలలో ధాన్యసేకరణ ఈ వారంలో అంతకు ముందు వారంలోకన్న వరుసగా, 419; 745, 114; 179 టన్నులు అధికమైనది. దక్షిణకనరా, తంజావూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో సేకరణ వరుసగా 2 844; 2,587; 1,028 టన్నులు తగ్గింది.

ఈ వారంతానికి రాష్ట్రంలో బియ్యం నిల్వ 1,87,831 టన్నులు, అంతకు ముందువారాంతానికి నిల్వ 1,95,150, టన్నులు.

నవంబర్ 27వ తేదీనాటికి చెన్నపురిలో బియ్యంనిల్వ 7,796 టన్నులు. ఇది 25 రోజుల వాడుకకు మాత్రమే సరిపోతుంది. దీనిలో 2,219 టన్నులు ఉప్పుడుబియ్యం; 5,577 టన్నులు పచ్చి బియ్యం. ఉప్పుడుబియ్యం నిల్వ సరిపోదు గనుక ఆ బియ్యం ఇవ్వవలసినవారికి రేషన్‌లో సగం పరిమాణం పచ్చిబియ్యం రూపంలో ఇస్తున్నారు

కడపజిల్లా ఆహార సంఘసభ

కడప, డిసెంబర్ 1—

కడపజిల్లా ఆహార సంఘసభ నిన్న కలెక్టర్ శ్రీ బి. మాధవరావు నాయుడుగారి అధ్యక్షతను జరిగినప్పుడు శ్రీ ఎన్. రంగారెడ్డిగారు (ఎమ్.ఎల్.ఏ.) ఆ జిల్లాలోనే ఒక ప్రాంతంలోని ప్రజలు మరొక ప్రాంతంలోని వారికి బియ్యం, జొన్నలో ఏదో ఒకటి ఇచ్చి, రెండవదితెప్పించుకోడానికి అనుమతి ఇవ్వవలసిందని ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

వ్యవసాయశాఖవారిద్వారా జరుగుతున్న తెలగపిండి పంపిణీ పద్ధతి సంతృప్తికరంగా లేదని కలెక్టరుకు శ్రీ స్వర్ణ నాగయ్యగారు (ఎం. ఎల్. ఏ., హరిజన) విజ్ఞప్తిచేశారు.

జిల్లాలో ధాన్యాదుల నిల్వ తక్కువగా వున్నందున, కొన్ని ప్రధాన పట్టణాలలో కానసరీత్యా రేషనింగ్‌ను ప్రవేశపెట్టడాన్ని ప్రస్తుతానికి వాయిదావేయాలని కలెక్టరు శ్రీ సి. నారాయణరెడ్డిగారు (కడప జిల్లా హోల్ సేల్ స్టోర్సు అధ్యక్షుడు) సూచించగా, కలెక్టరు నిల్వ పరిస్థితిని పరిశీలించి, ఆపైన ఈ విషయాన్నిగురించి ఆలోచిస్తామన్నారు.

బస్సులో గ్రామఫోను పోయినందుకు తగాదా

కలకత్తా, డిసెంబర్ 3—

నేటిసాయంత్రం బల్లీగంజ్‌లో బస్సు కండక్టరుకు, డ్రైవరుకు బస్సు ప్రయాణీకులకు సంఘర్షణ జరిగినప్పుడు పెక్కుమంది గాయపడడం, జరిగింది ఒకరిని ఆసుపత్రిలో చేర్చారు. ఒక ప్రయాణీకురాలి గ్రామఫోన్ బస్సులో పోయిన పర్యవసానంగా ఈ గలాటా జరిగిందట. పోలీసులు రాగానే గుంపు చెదరిపోయింది.

ఇండో-చైనా

హోచిమిన్‌తో సమాధానం

సంభవమని జనరల్ జువాన్ ప్రకటన

సైగాన్, డిసెంబర్ 2—

వియత్‌నామ్ కేంద్ర తాత్కాలిక ప్రభుత్వాధ్యక్షుడు జనరల్ వాన్ జువాన్ నేడు ఇక్కడనుంచి హనోయ్‌కి బయలుదేరి వెళ్ళేముందు డాక్టర్ హోచిమిన్ నాయకత్వంక్రింద పనిచేస్తున్న జాతీయ ప్రభుత్వంతో సమాధానం కుదిరే అవకాశం లేకపోలేదని తెలియజేశాడు.

డాక్టర్ హోచిమిన్ ప్రభుత్వం తనజాతీయతత్వం చిత్తశుద్ధితో కూడినదనీ, తన జాతీయోద్యమం విదేశీయుల ప్రోద్బలంతో కొనసాగుతున్నది కాదని నిరూపించగలిగిననాడు. ఆయనతో ఎట్టి సమాధానానికి రావడానికి తన ప్రభుత్వ సర్వదా సంసిద్ధంగా వుంటుందని కూడా అతడు వివరంచేశాడు.

జనరల్ జువాన్ ఇంకా ఇలా అన్నాడు:

"వియత్‌నామ్ పరిహస్తులలో దాని సర్వస్వాతంత్ర్య ప్రతిపత్తినిగురించి స్పష్టం గావిస్తూ ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమిషనర్ మిస్టర్ లియాన్ పిగ్నాన్‌కు నేడొక మెమోరాండంను అందజేస్తున్నాను. ఈ సమస్య త్వరలోనే పరిష్కారం కాగలదని ఆశిస్తున్నాను."

మెమోరాండంలో స్వపరిపాలనాధికార యుక్తమైన కొచిన్-చైనా స్థానిక ప్రభుత్వాన్ని రద్దుగావించిన విషయం, దక్షిణాది రాష్ట్రాలను, వివిధ ప్రభుత్వ సర్వీసులను నాసను చేయవలసిన అగత్యం మున్నగు ముఖ్యాంశాలు గలవు:

ఇంకా పరిష్కారం కాకుండా మిగిలిపోయిన తక్కిన ముఖ్య సమస్యలను గురించి మిస్టర్ పిగ్నాన్ ఈ నెలాఖరున పారిస్ వెళ్ళినప్పుడు ఫ్రెంచి ప్రభుత్వంతో చర్చిస్తాడు.

కొన్ని ముఖ్యసమస్యలను గురించి ఫ్రెంచి ప్రభుత్వంతో చర్చించే నిమిత్తం తాను కూడా ఒకసారి పారిస్ వెళ్ళాలని ఆలోచిస్తున్నానని కూడా జనరల్ జువాన్ తెలియజేశాడు.

తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్ మంత్రివర్గ నిర్మాణసమస్య

తిరిగి చర్చ ప్రారంభం

పాటియాలా, డిసెంబర్ 3—

పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్‌లో, మంత్రివర్గ నిర్మాణం సందర్భంలో కు రాజకీయమహాసభ ముగిసిన మీదట సంప్రతింపులు నవంబర్ 30వ తేదీ నుంచి తిరిగి ప్రారంభమైనవి.

పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సర్దార్ జ్ఞాన్‌సింగ్ (ప్రధాని) తోను, సర్దార్ జాయిల్‌సింగ్ తోను బయలుదేరి నిన్న రాజప్రముఖుని కలుసుకున్నాడు. అప్పుడు వారు మంత్రివర్గంతో యూనియన్ కాంగ్రెస్‌కు నూటికి 60 వంతుల చొప్పున; అకాలీయూ, లోకసేవక సభలకు నూటికి చెరి 25 వంతుల చొప్పున ప్రాతినిధ్య మొసగడం విషయమై తిరిగి చర్చించినట్లు తెలుస్తున్నది.

మధ్యభారత్ అసెంబ్లీ స్పీకర్ పదవికి ఎన్నిక

ఇండోర్, డిసెంబర్ 4—

మధ్యభారత్ అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ సభ్యులు నిన్న సమావేశమై అసెంబ్లీలో స్పీకర్ పదవికి బాబా రామ్ సహాయ్‌ని కాంగ్రెస్ అభ్యర్థిగాను, ఉపాధ్యక్ష పదవికి శ్రీ సత్యనాథ్ (దేవాస్)ను ఎన్నుకున్నారు.

గాంధీజీ హత్యానంతరం సంగ్లీలో కల్లోలం

బాధితులకు సహాయం

సంగ్లీ, డిసెంబర్ 3—

గాంధీజీ హత్యానంతరం సంగ్లీలో బయలుదేరిన కల్లోలం సందర్భంలో బాధితుల సహాయార్థం దక్కన్ సంస్థానాలలో విలీనమైన సంగ్లీవర్గం ప్రధాన పరిపాలకుడు, ఋణరూపంగా రు. 19,79,500 ను, [illegible] రు. 3,70,245 ను మంజూరు [illegible] రు. 12,482 [illegible]

హాఫ్ మెయర్ మరణం

దక్షిణాఫ్రికా నాయకుడు

జోహాన్స్‌బర్గ్, డిసెంబర్ 3—

మాజీ దక్షిణాఫ్రికన్ ఆర్థికశాఖామంత్రి జాన్ హాఫ్ మెయర్ నేడు మరణించాడు.

హాఫ్‌మెయర్ వయస్సు 54 సంవత్సరాలు. 1929లో దక్షిణాఫ్రికా అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నుకోబడ్డాడు. 1939 నుంచి గత జనవరివరకు దక్షిణాఫ్రికా ఆర్థికశాఖామంత్రి. 1939 జనవరిలో స్మట్స్ తన మంత్రివర్గ పునర్నిర్మాణం చేసినప్పుడు హాఫ్ మెయర్‌ను డిప్యూటీ ప్రధాన మంత్రిగా నియమించాడు.

ఆఫ్రికా ఆదివాసుల కోరికలవల్ల సానుభూతి కలిగివుండేవాడు. ఆదివాసుల సమస్యంపై తన తోటి మంత్రులతో తరుచు ఈయనకు భేదాభిప్రాయాలు కలుగుతూవుండేవి. కేప్‌రాష్ట్రంలో ఆదివాసుల వోటింగుహక్కును రద్దుచెయ్యడానికి ఉద్దేశించబడిన బిల్లుకు వ్యతిరేకంగా వోటు చేశాడు.

గత మే నెలలో జనరల్ స్మట్స్‌పార్టీ ఎన్నికలలో పరాజయం పొందినప్పుడు హాఫ్ మెయర్ తన పదవికి రాజీనామా యిచ్చాడు.

దక్షిణాఫ్రికా తీయవారవర్గ నాయకుడుగా ఈయన 1936లో ఇండియాకు వెళ్లాడు.

రాయల్ ఇండియన్ వైమానికదళానికి కొత్త ఫైటర్ విమానాలు

బొంబాయి, డిసెంబర్ 3—

రాయల్ ఇండియన్ వైమానికదళంలో కొత్తగా ఏర్పరచబడుతున్న "జెట్ స్క్వాడ్రన్"లో అత్యంత ఆధునాతనమైన 16 ఫైటర్ విమానాలు వుండగలవని నేడిక్కడ తెలియవచ్చింది. దేశరక్షణకు అవసరమైన కట్టుదిట్టాలు చేసే సందర్భంలో ఈ కొత్తదళం నిర్మించబడుతున్నది.

ఈ 16 విమానాలలోను మూడు విమానాలు కిందటినెలలో ఇండియాకు వచ్చాయి. జెట్ విమానాలను నడిపించడంలో ఇంగ్లండ్‌లో శిక్షణ పొందిన రాయల్ ఇండియన్ వైమానికదళ సభ్యులు ఈ విమానాలను కొనితెచ్చారు. గంటకు ఈ విమానాలవేగం 500 మైళ్ళకు మించి వుంటుందట.

తక్కిన విమానాలు కూడా త్వరలోనే రాగలవని తెలుస్తున్నది. గడచిన నవంబర్ 22వ తేదీన, ప్రధాని, దేశరక్షణ శాఖామంత్రుల సమక్షంలో న్యూఢిల్లీలో ఈ విమానాల ప్రదర్శన జరిగినట్లుగానే త్వరలో బొంబాయిలోని శాంతాక్రజ్ విమానాశ్రయంలో కూడా జరగవచ్చునని తెలుస్తున్నది.

టెండర్లు

షెడ్యూల్‌లో సూచించిన ప్రకారం ఆఫీస్ ఫర్నిచర్ సరఫరా సందర్భంలో సంసీల్డ్ టెండర్లను 24-12-48 మధ్యాహ్నం 4 గంటలవరకు ఈ క్రింద సంతకం చేసినవారు స్వీకరిస్తారు. టెండర్లు పెట్టుకోదలచినవారు రు. 751/- ను డిపాజిటుగా డిపోజిట్ చేయాలి. టెండర్ షరతులను, ఇతర వివరాలను ఈ ఆఫీసునుంచి తెలుసుకోవచ్చును. టెండర్లను వారి రేటులతోపాటు, వారి ఫర్నిచర్ [illegible] నందవచ్చును.


షెడ్యూల్

12 నెంబర్లు. టేకు ఉడ్ ఏబన్ హోల్ అలమారులు. 3 షెల్ఫులు వుండాలి. అనువైన స్థానములు, దృఢమైన తాళం ఏర్పాటువుండాలి. $2'-6'' \times 2'-0'' \times 1'-6''$.

14 నెంబర్లు. టేకు ఉడ్ టేబిల్సు. 2 డ్రాయర్లు, భద్రమైన తాళం ఏర్పాట్లు వుండాలి. $4'-6'' \times 2'-6'' \times 2'-6''$.

16 నెంబర్లు. కుర్చీలు, టేకు ఉడ్.

మునిసిపల్ ఆఫీసు, (సం) ఎస్. రామమూర్తి, [illegible] 29-11-48. [illegible] ఆఫీసర్.



జపాను పరిశ్రమలు అభివృద్ధి కావడం అమెరికాకు భయం

రష్యన్ రాయబారి ఆరోపణ

వాషింగ్టన్, డిసెంబర్ 2—

అమెరికాలో రష్యన్ రాయబారి అలెగ్జాండర్ పన్యుష్కిన్ నేడు దూరప్రాచ్యదేశాల వ్యవహారాల సంఘంలో మాట్లాడుతూ యిలా అన్నారు.

"జపాను పరిశ్రమలను పరిమితులు లేకుండా అభివృద్ధిపరచడం అమెరికాకు ఇష్టంలేదు. జపాన్ పరిశ్రమలు అపరిమితంగా అభివృద్ధి అయితే అవి తన పరిశ్రమలతో పోటీచేస్తాయని అమెరికా భయం.

పన్యుష్కిన్ చేసిన ప్రకటనను రష్యన్ రాయబార కార్యాలయంవారు అచ్చువేసి పంచిపెట్టారు.

పన్యుష్కిన్ ఇంకా యిలా అన్నారు.

"స్వార్థపరులైన అమెరికన్ పారిశ్రామిక వర్గాలకోసమై, శాంతికాలంలో జపనీస్ పరిశ్రమలను అణచివుంచడం అసాధ్యం. పరిశ్రమలు అభివృద్ధికానిదే జపాను మన జాలదు."

జపాను పరిశ్రమలను గురించి అమెరికా ఏ చర్యలు తీసుకుంటున్నదో తెల్పాలని రష్యా దూరప్రాచ్య సంఘంలో ప్రతిపాదించింది. దానిపై దూరప్రాచ్య సంఘంలో జరిగిన వాదా తర్వాత రోజే ఈ ప్రకటనబట్టి తెలుస్తున్నది.

జపానుపట్ల రష్యా ప్రతిపాదిస్తున్న విషయం ఇదివరకే జరిగిందని అమెరికా వాదిస్తున్నది.

లండన్, డిసెంబర్ 3—

కాశ్మీర్ వివాద పరిష్కారం సందర్భంలో ఏదోవిధంగా కాశ్మీర్ విభజనకు ఇండియా పాకిస్థాన్‌లు ఒప్పుకోవలసివుంటుందని "టైమ్స్" పత్రిక నేడు సంపాదకీయ వ్యాసంలో సూచించింది.

(5వ కాలం తరువాయి)

సభ్యులు శ్రద్ధగా గమనించారు.

కామన్స్ సభలో అర్థరాత్రి లిబరల్‌పార్టీ నాయకుడు క్లిమెంట్ డేవిస్ యిలా అన్నారు:

"జాతి, వర్ణ వివక్షతగాని, సిద్ధాంతాల వివక్షత గాని లేకుండా ప్రతివ్యక్తికి పౌరస్వత్వాలు కలపని నావిశ్వాసం. ఒకరికి సౌకర్యాలు లేకుండాచేసి ఇంకొకరు అనుభవించరాదు."

సీనియర్ కన్సర్వేటివ్ సభ్యుడు, కామన్ వెల్త్ విషయాలలో కన్సర్వేటివ్ పార్టీ ప్రధాన ప్రతినిధి అయిన గాడ్ ఫ్రే నికల్సన్ యిలా అన్నారు:

"తన ప్రకటన ద్వారా హావెన్‌గా దక్షిణాఫ్రికాకు గొప్ప సేవచేసినవాడయాడు. ఒక జాతికి చెందిన సమస్యల్ని కేవలం పార్టీ విషయంగా భావించరాదనే హావెన్‌గా ప్రకటన సంతసం కలిగిస్తున్నది."

మలాన్ ప్రభుత్వంలో ముసలం

జాత్యహంకార విధానంపట్ల తోటిమంత్రులలో అసంతృప్తి

(మన ప్రత్యేక విలేఖరి)

లండన్, డిసెంబర్ 3—

దక్షిణాఫ్రికాలో మలాన్ ప్రభుత్వంలో ముసలం పుట్టినట్టు లండన్, పారిస్‌లకు వస్తున్న వార్తలు సూచిస్తున్నాయి.

దక్షిణాఫ్రికా వర్ణజాతుల సమస్యపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రజలపై రుద్దడం అభిలషణీయం కాదంటూ ఆఫ్రికానర్ పార్టీ నాయకుడు హావెన్‌గా ప్రకటన చెయ్యడం ద్వారా దక్షిణాఫ్రికా ప్రభుత్వ వర్గాలలో అలజడి కలిగించాడు.

కేప్‌రాష్ట్రంలోని ఆదివాసుల వోటింగుహక్కులను పార్లమెంటులో స్వల్పమెజారిటీగల మలాన్ మార్చుచేస్తానన్నాడు. అయితే ఆఫ్రికానర్ పార్టీ సభ్యులతో కలిసినప్పుడుమాత్రమే మలాన్‌కు స్వల్పమెజారిటీ వున్నందున ఇది సాధ్యపడదని హావెన్‌గా ప్రకటనబట్టి వ్యాఖ్యానం చేస్తున్నారు.

మలాన్ మంకుపట్టు

కేప్‌టౌన్, డిసెంబర్ 3—

వర్ణజాతుల వారికి ప్రత్యేక ప్రాతినిధ్యాన్నియిస్తూ, అసెంబ్లీలో ఆదివాసులకు ప్రాతినిధ్యాన్ని రద్దు చెయ్యాలనే దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన విధానాన్ని అమలు జరపవలసి వుంటుందని నేడు దక్షిణాఫ్రికా ప్రధాని మలాన్ అన్నాడు.

హావెన్‌గా ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, "ఈ ఉద్దేశ్యాలు న్యాయ సమ్మతములు. అవి హావెన్‌గాగాని, ఇంకెవరుగాని సందేహించ వలసిలేదు" అని అన్నాడు.

ఇంకా ఈ క్రిందివిధంగా వివరించాడు:

"దక్షిణాఫ్రికా శట్టాన్ని మార్పుచెయ్యడం న్యాయసమ్మతమనో కాదో పూర్తిగా పరిశీలించబడింది. స్వల్పమెజారిటీతో చట్టాన్ని మార్పుచెయ్యడానికి ఎట్టి నిర్బంధాలు లేవు."

యూరపియన్ భాషల హక్కులను, వర్ణజాతివారి, ఆదివాసుల వోటింగు హక్కులను కాపాడటానికై రక్షణగా దక్షిణాఫ్రికా చట్టంలోగల క్లాజులను మార్చుచెయ్యాలంటే, దక్షిణాఫ్రికా పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో మూడింట రెండువంతుల మెజారిటీ వుండాలి.

ఈ విషయమై డాక్టర్ మలాన్ యిలా అన్నాడు:

"రక్షణ క్లాజులను మార్పుచెయ్యడం న్యాయసమ్మతమూ కాదా అనేవిషయంమీదనే హావెన్‌గా తన ప్రకటన చేశాడని స్పష్టంగా కానవాగలదు.

"ఈ విషయమై సందేహాలన్నీ అధికార పూర్వకంగా తొలగించబడ్డాయని ప్రకటించ గలుగుతున్నాను.

"దక్షిణాఫ్రికా చట్టాన్ని కాపాడే అధికారం బ్రిటిష్ పార్లమెంటునుంచి ఇప్పుడు నిర్బంధంగా దక్షిణాఫ్రికా యూనియన్ పార్లమెంటుకు యివ్వబడింది.

"దక్షిణాఫ్రికా ప్రభుత్వం వర్ణజాతివారి పట్ల అనుసరించదగిన విధానానికి ప్రజామోదంవుంది. ఆవిధంగా చట్టం కాగలిగేమొదటి ప్రభుత్వ విధానానికి హావెన్‌గా అంగీకరించగలడని కానవస్తున్నది.

"ఈ విధానాన్ని అమలు జరపడంలో మన మధ్య సహకారం వుండటానికి అటంకం రాగలదేదీ లేదు. పైగా, ఈ సహకారం వున్నట్లే భావించుకోవాలి. ఇది అవసరమేకాక, మన విధికూడా.

"మనం సంపూర్ణంగా ఎదుర్కోడానికి సంసిద్ధులం కావలసిన కొన్నివిషయాలు కలవు. వీటిలో మొదటిది వర్ణజాతివారికి ప్రత్యేకంగా ప్రాతినిధ్యాన్నియిచ్చి, దానితోపాటు అసెంబ్లీలో ఆదివాసుల ప్రాతినిధ్యాన్ని తొలగించడం.

"వర్ణజాతివారి పట్ల ఇదే మన సంపూర్ణ విధానం కానప్పటికీ, దానిలోని ప్రధాన భాగం ఇదే. ఈ విధానాన్ని పురస్కరించుకొనే మనం ప్రజల తీర్పు కోరడం ద్వారా తమ నిర్ణయాన్ని వ్యక్తపరిచారు.

"ఇక రెండవ విషయం ఇది. అత్యంత అనుకూల పరిస్థితులలో సయితం పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో మూడింట రెండువంతుల మెజారిటీ పొందడానికి హావెన్‌గా ఆశించలేదు. ఎందుకంటే, యూరపియనులు కానివారి వోట్లు, కమ్యూనిస్టుల సహకారం గల యునైటెడ్ పార్టీ వారికి (స్మట్స్ పార్టీ) ఇదివరకే బలం వున్నందున. మూడింట రెండువంతుల మెజారిటీ ఎన్నటికీ రాజాలదు"

హావెన్‌గా ప్రకటనపై స్మట్స్ ప్రశంస

జోహాన్స్‌బర్గ్, డిసెంబర్ 2—

దక్షిణాఫ్రికన్ యునైటెడ్ పార్టీ నాయకుడు జనరల్ స్మట్స్ ఉత్తరట్రాన్స్‌వాల్ పీటర్స్‌బర్గ్‌లో ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

"దక్షిణాఫ్రికాపై నాయకత్వాన్ని యూరపియను లట్టిపెట్టుకోవాలి. కాని, పీడిత ప్రజలను న్యాయంగా చూడాలి. శ్వేత జాతివారు పరిపాలించవలసిందే. కాని, శ్వేత, వర్ణజాతులవారి మధ్య సహకారం వుండాలి.

"స్వల్ప మెజారిటీగల ప్రభుత్వం యూనియన్ చట్టంలోని రక్షణ క్లాజులను మార్పుచెయ్యరాదని హావెన్‌గా ప్రకటించినందుకు సంతసిస్తున్నాను. ఈ రక్షణ క్లాజులు లేకపోతే దక్షిణాఫ్రికా యూనియన్ ఏర్పడివుండేదేకాదు.

"ఆదివాసుల సమస్య సందర్భంగా యునైటెడ్ పార్టీవారు ఇప్పటికీ హెర్ట్జ్ జోగ్ విధానాన్నే అనుసరిస్తున్నారు.

"దక్షిణాఫ్రికా భవిష్యత్తుకు ప్రధాన శ్వేతజాతి వారిద్దరి మధ్య సుహృద్భావ పూర్వకమైన సంబంధ బాంధవ్యాలు వుండడం అవసరం.

"ప్రభుత్వం అపార్ హైడ్ విధానాన్ని (శ్వేత, వర్ణ జాతులవారిని వేరుచేయడం) అనుసరిస్తున్న ఫలితంగా, కమ్యూనల్ వోటుపై ఒక కమ్యూనిస్టు అసెంబ్లీకి ఎన్నుకోబడ్డాడు.

"కమ్యూనల్ ప్రాతినిధ్యాన్ని యివ్వడానికి ప్రభుత్వం పేరుపడదగల వర్ణజాతివారు. శ్వేతజాతివారు తమకు వ్యతిరేకులని నమ్మి కమ్యూనిజాన్ని స్వీకరించవచ్చు.

"యునైటెడ్ పార్టీవారుమాత్రమేకాక, ఆదికరులలోకూడా వివేకవంతులున్నారని హావెన్‌గా ప్రకటనద్వారా వ్యక్తమవుతున్నది.

"నేషనలిస్టుపార్టీవారు అనుసరిస్తున్న తీవ్ర జాతీయత్వం దక్షిణాఫ్రికాని విచ్ఛిన్నం చెయ్యగలదు.

"శ్వేత, వర్ణజాతులవారు కలిసిపోవాలని మాకోరికకాదు. కాని, వారి యెడ న్యాయంగా చూడాలని మావాంఛ.

"చట్టంలోని రక్షణ క్లాజులలో పేర్కొనబడ్డ వోటింగు హక్కులు ఆదివాసులకు లేకుండా చెయ్యడం అధర్మం. ఉభయ సభల సంయుక్త సమావేశంలో మూడింట రెండువంతుల మెజారిటీతో తప్ప, ఈ క్లాజులను ఏ ప్రభుత్వం మార్పుచేయ్యడానికైనా మేము అంగీకరించజాలము.

"యూరోపియనులు కానివారు మమ్మల్ని శత్రువులుగా భావించేటట్లు మేము ప్రవర్తించలేము. వారు మమ్మల్ని గౌరవించేటట్లు ఆచరిస్తాము.

"గతంలో అనుసరించబడ్డ విధానాన్ని మనం మార్పుచెయ్యలేకపోతే దక్షిణాఫ్రికాకు పెనుదెబ్బ తగలగలదు. పరిస్థితులు పూర్వంకంటె చిక్కులు ఏర్పడటం, అందువల్ల మనం నాశనం అనుభవించటం జరగగలదు"

బ్రిటన్‌లో వ్యాఖ్యానాలు

దక్షిణాఫ్రికా పార్లమెంటులోని ఉభయప్రధాన రాజకీయపక్షములలో ఆఫ్రికానర్ పార్టీనాయకుడు హావెన్‌గా కీలక స్థానంలో వున్నాడు. కారణంచేత అతడు చేసిన ప్రకటన బ్రిటిష్ పార్లమెంటరీ వర్గాలలో కుతూహలం కలిగించింది.

అధికార రీత్యా ఎటి వ్యాఖ్యానం వెలువడ లేదుగాని, అతడు తెల్పిన విషయాలను పార్లమెంటు

(మిగతా 2 వ కాలంలో)

తారాబలం—చంద్రబలం

[డిసెంబర్ 5 వ తేదీ ఆదివారంనుంచి డిసెంబర్ 11 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి:

మేషంలో రాహువు, సింహంలో శని, కుంభలో శుక్ర కేతువులు, వృశ్చికంలో సూర్య బుధులు ధనుస్సులో కుజ గురువులు. మకర కుంభ మీనాలలో చంద్రుడు.

బంగారు ధర ఈ వారంలో 5, 7 లలో సాధారణం, తరువాత స్వల్పంగా లేచి వచ్చేసూచన వున్నవి.

వేరుశనగనూనె, పత్తి ధరలలో కొంచెం లేచి వచ్చి తిరిగి వారాంతంలో తగ్గుతుంది.

వెనుము ధర సాధారణంగా ఉంటుంది. హెచ్చు తగ్గు ఉంటవు.

మేషం [అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పాదం]

కాలం ప్రశాంతంగానే వుంటుంది. కాని మీరు కూడా సమయానుకూలంగా నడుచుకుని మనస్సుకు చికాకుగలిగే పరిస్థితులకుపోకుండా చూచుకొనండి. ధనాదాయం పెరుగుతుంది. గౌరవస్తులతో పరిచయం లభిస్తుంది. కాని, నేడే పనులు పూర్తికావని తొందరపడినా విశేషం ప్రయోజనం కనుపించదు. కుటుంబంలో సుఖంలభిస్తుంది. పుణ్యకార్యాలు జరుగుతవి. మీరు చేయు ఆలోచనలు పనులు యథార్థంగా మంచివే అయినా ఒక మిత్రుని విషయంలో మాత్రం వ్యతిరేకవలాన్ని ఇవ్వటంవల్ల కలహాలు ఆరంభమవుతవి. వృత్తి వ్యాపారాలలో తలవని తలంపుగా క్రొత్త మార్పులకు దారితీయగల అవకాశాలున్నవి. వ్యవహారాలలోను, బంధువర్గంలోను, పేరు సంపాదిస్తారు. విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు అనుకూలిస్తవి. ఆరోగ్యం బాగుంటుంది. నౌకరులు మొదలయినవారితో కలహాలు వచ్చి తీరిపోగలవు 5, 6 లలో శుభవార్తలు ఆస్తి వృద్ధి ప్రయత్నాలు. వృత్తిలో అనుకూలత.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి. మృగశిర 1, 2 పా.]

బాహ్య విషయాలలో ఎంత ఆడంబర యుక్తంగా ఉన్నా, అక్కడ మాత్రం కారణం తెలియని కొన్ని ఆందోళనలు చెలరేగుతవి. దేహసుఖం ఉండదు. ధనాదాయం పెరుగుతుంది.

చేసుకొనటంలో మీ బుద్ధిబలం బాగా ఉపయోగిస్తారు. ఈ సమయంలో ఇతరులవల్ల మీకు తగినంత సహాయం లభిస్తుంది. కుటుంబంలో శాంతియుక్తంగా వుంటుంది. వృత్తి వ్యాపారాలలో పెద్ద బాధ్యతలు పెట్టుకోవద్దు. అప్పులు తీసుకోవడం ఇతరులకు ఇవ్వటం మొదలయిన వంద ర్భాలలో కలహాలు రాకుండా చూచుకొనండి. క్రొత్త ధనాదాయ మార్గాలు ఆరంభమవుతవి. 6, 7 లలో ఉత్సాహం, ఖర్చులు విశేషం. కుటుంబం సుఖం.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి. ఆశ్లేష.]

ఆలోచనలు పెద్దవి. పన్నాహాలు కూడా సామాన్యంకావు. అయితే ఫలితం ఎంతవరకు అనుభవిస్తున్నామనే విషయం ఆలోచించుకుంటే మీకే ఆశ్చర్యం కలుగుతుంది. పేరు ప్రతిష్ఠలు లభించినంతగా మరొకవిధంగా ఏ ఫలితమున్నా ఉండదు, ప్రతిపనీ ఆరంభించటం మధ్యలో విడిచి ఇతరుల సహాయం నిమిత్తం ఎదురు చూడటం చివరకు మీరే దానిని పూర్తిచేయటం ఈ విధంగా ఉంటుంది. ఎంతధనం వచ్చినా ఎప్పటికప్పుడు మామూలుగానే ఉంటుంది. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. వృత్తి వ్యాపారాదులలో కష్టనష్టాలు ఉండవు. ఈ వారంలోని మీ ప్రయత్నాలు ముందువారంనుంచి అనుకూలం కాగలవు. ఓర్పుతో ఉండటం అవసరం. 8, 9 లలో అటంకాలు, కలహ ప్రసంగాలు, దేహశ్రమ.

సింహం [మఖ. పుబ్బ. ఉత్తర 1 పా.]

మీ రాశి గ్రహస్థితి అనుకూలంగా ఉంది. వృత్తిలో అనుకూలమయినకాలం. మీరు తలపెట్టిన పనులు నిర్విఘ్నంగా జరుగగలవు.

తుల [చిత్ర 3, 4 పా. స్వాతి. విశాఖ 1, 2, 3 పా.]

వృశ్చికం [విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ]

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం ధనిష్ఠ 1, 2, పా.]

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

మిథునం [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర. పునర్వసు 1, 2, 3 పా.]

కన్య [ఉత్తర 2, 3, 4, పా. హస్త. చిత్ర 1, 2, పా.]

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.]

సహాయంకావి కోరుతారు. ఈ సందర్భంలో తప్పగా తప్పుకొని అందరికీ మంచిగా ఉండటానికి యత్నించండి. కుటుంబంలో సుఖం లభిస్తుంది. అంతరు మిమ్ములను ఆదరిస్తారు. వినోదాలు, విలాసాలు అనుభవిస్తారు. ప్రయాణ సూచన ఉన్నది. వృత్తిలో క్రమంగా ముందుకు పోవటం వస్తుంది.

—పాతూరి సుబ్బరాయశాస్త్రి.
నెం. 147, మింట్‌స్ట్రీట్, మద్రాసు 1.

జయపూర్ కాంగ్రెస్‌లో చర్చకు వచ్చే తీర్మానాలు

ఆర్. యస్. యస్. పైనిషేధం

బొంబాయి, డిసెంబర్ 3—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంవారివి తిరిగి తల ఎత్తనిస్తే, దేశ శాంతికి, భద్రతకు భంగపాటు కలుగుతుందని సూచిస్తూ శ్రీ జి. డి. మహేర్‌దాకే (అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు) జయపూర్ కాంగ్రెస్ మహాసభలో చర్చ నిమిత్తం ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

రాష్ట్రీయ కేంద్ర ప్రభుత్వాలు ఈ రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై తీవ్రనిషేధం ప్రవేశపెట్టి, జాతీయ విద్రోహకరమైన పనులు చేసే ఈ సంస్థకుచెందిన వ్యక్తులపై తీవ్రంగా చర్య తీసుకోవాలనికూడా ఈ తీర్మానం సూచిస్తున్నది.

వ్యవసాయదారుల సంక్షేమం

ఈసారి జయపూర్ కాంగ్రెస్ మహాసభలో చర్చనిమిత్తం శ్రీ నేతానియల్ ది పరీక్ ఈక్రింది తీర్మానాన్ని ప్రతిపాదించారు:- నేలమట్టానికి 150 అడుగుల లోతు ప్రాంతంలో నీరువదని ప్రదేశాలలో వ్యవసాయదారులు సేద్యం చేసుకోడం నిమిత్తం విశేషంగా బోరింగ్ నూతులు తవ్వించడానికి గల అవకాశాలను రాష్ట్రీయ కేంద్రప్రభుత్వాలు పరిశీలించాలి. "అలాచేసినప్పుడే ప్రభుత్వం వారి "అధికాహారోత్పత్తి" ఉద్యమాన్ని వ్యవసాయదారుల కార్యరూపంలో పెట్టడానికి సాధ్యతవుండని ఈ తీర్మానం సూచిస్తున్నది.

'జనగణమన గీతాన్నే జాతీయగీతం చేయాలి'

జయపూర్ కాంగ్రెస్‌లో శ్రీ శంకరరెడ్డిగారు ప్రతిపాదించనున్న తీర్మానం

మద్రాసు, డిసెంబర్ 4—

శ్రీ ఎస్. శంకరరెడ్డిగారు (ఎమ్. ఎల్. సి; అఖిలిండియా కాంగ్రెస్ కమిటీసభ్యుడు) "జనగణమన" గీతాన్నే జాతీయగీతం చేయవలసిందని కోరుతూ ఈసారి జరగనున్న జయపూర్ కాంగ్రెస్ మహాసభలో చర్చ నిమిత్తం ఒక తీర్మానాన్ని ప్రతిపాదించనున్నారు. ఈ గీతంలోని రెండవపాదంలో "సింధు" అనే పదాన్ని తీసివేసి, దాని స్థానే "ఆంధ్ర" అనే పదాన్ని వుంచాలని ఆయన ఈ తీర్మానంలో సూచిస్తున్నారు.

జయపూర్‌లో యువజన కాంగ్రెస్ సమావేశం

కాంగ్రెస్ మహాసభకు సంబంధించినది కాదని శ్రీ శంకరరావుదేవ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3—

శ్రీ శంకరరావుదేవ్ (భారతజాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) ఈ క్రింది ప్రకటన చేశారు:

"జయపూర్‌లో జరగనున్న కాంగ్రెస్ యువజన మహాసభ సందర్భంలో పిలుపులు ఆహ్వానములు వస్తున్నట్లు అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి చెందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

అందువలన ఈ క్రింది అంశాలను స్పష్టపరుస్తున్నాను: ఈ యువజన కాంగ్రెస్ సమావేశంతో అఖిలిండియా కాంగ్రెస్ కమిటీకిగాని, కాంగ్రెసుకు గాని సంబంధంలేదు.

ఈ యువజన కాంగ్రెస్ సభను సమావేశపరుస్తున్నవారు పంపిపెట్టిన కరపత్రాలనుబట్టి, వారు జిల్లాలలోను, రాష్ట్రాలలోను గల కాంగ్రెస్ కార్యకర్తలకు, రాష్ట్రాలలోను, సంస్థానాలలోను గలమంత్రులకు ఆహ్వానాలు పంపినట్లు తెలుస్తున్నది. అట్టివారు ఈ యువజన కాంగ్రెస్ సమావేశంలో పాల్గొనినచో వారు స్వంత హోదాలోనేగాని, అధికారహోదాలో పాల్గొనడం లేదని స్పష్టపరుస్తున్నాను."

దక్షిణ భారత వయోజన విద్యా మహాసభ జనవరి 22, 23 తేదీలలో జరుగుతుందనీ, మహాసభను మద్రాసు విద్యామంత్రి శ్రీ అవినాశిలింగం చెట్టియార్ ప్రారంభం చేస్తారనీ ఆహ్వానసంఘకార్యదర్శి శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు తెలియజేస్తున్నారు.

పడుపువృత్తికి, వెట్టిచాకిరికి స్వస్తిపలికే సూత్రాపళికి రాజ్యాంగ పరిషత్తు సమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 3—

నేడు రాజ్యాంగ పరిషత్తు ప్రాథమిక స్వత్వాలపై తిరిగి చర్చ ప్రారంభించి, పడుపువృత్తిని, వెట్టిచాకిరీని, చిన్నవారిచే వయస్కులైన పని చేయించుకొనే పద్ధతిని నిషేధించే సూత్రావళిని ఆమోదించింది.

దేశం అంతటిలో వాణిజ్య, వ్యాపారాలను చేసుకోడానికి పౌరులందరికీ స్వేచ్ఛనొసగే సూత్రాన్ని కూడా రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

ప్రారంభంలో 14 వ సూత్రంపై పరిషత్తు చర్చ ప్రారంభించింది. నేరములను విచారించి శిక్షించడానికి సంబంధించిన సూత్రమిది. ఈ సూత్రానికి సయ్యిద్ కరీముద్దీన్ ఒకసవరణ ప్రతిపాదించాడు.

పౌరులందరు తమ తమ నెలవులలో భద్రంగా నివసించడానికి, తమకుచెందిన పత్రాలను, కాగితాలను మున్నగువాటిని పదిలంగా తమవద్ద దాచుకోడానికి ప్రతివారికి హక్కు వుండాలని, అసమంజసమైన సోదాలు జరపబడకూడదనీ, పౌరులకు చెందిన పత్రాలు, కాగితాలు మున్నగువాటిని ఎవరూ స్వాధీనం చేసుకోకూడదనీ, తగిన సాక్ష్యాధారం లేనిదే వారంట్లను జారీచెయ్యకూడదనీ, ఏయే స్థలాలను సోదా చెయ్యవలసివుంటుందో, ఏయే వస్తువులను స్వాధీనం చేసుకోవాలో వారంట్లలో విస్పష్టంగా పేర్కొనాలనీ—ఈ సవరణ తాత్పర్యం.

శ్రీ టి. టి. కృష్ణమాచారి సూత్రంలోని రెండవ క్లాజుకు ఒక సవరణ ప్రతిపాదించాడు. ఒకే నేరానికి ఏ వ్యక్తినీ రెండుసార్లు శిక్షించడం జరగకూడదని ఆనలు క్లాజు నిర్దేశిస్తున్నది. ఏ ప్రభుత్వశాఖలోనో పనిచేసేవుద్యోగి అయితే, అతడు చేసిన నేరానికి డిపార్టుమెంటువారు శిక్షించడమే కాక, తిరిగి కోర్టులోకూడా విచారణజరిపి శిక్షించవలసి వస్తుంది. కాని, ఈ క్లాజు ప్రకారం కోర్టువారు శిక్షిస్తే డిపార్టుమెంటువారు చర్యతీసికోడానికి అవకాశం వుండదు. డిపార్టుమెంటువారు చర్యతీసికొంటే కోర్టువారు శిక్షించడానికి అవకాశం వుండదు. ఈ చిక్కును తొలగించే నిమిత్తం "ఒక నేరంచేసిన ఏ వ్యక్తినైనా రెండుసార్లు శిక్షించడంగానీ, ప్రాసిక్యూట్ చెయ్యడంగానీ జరగకూడదు" అని శ్రీ కృష్ణమాచారి క్లాజును సవరించ గోరాడు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి, సయ్యిద్ కరీముద్దీన్‌లు తెలిపినసవరణలకు డాక్టర్ అంబేడ్కర్ తన సమ్మతి తెలిపాడు.

కరీముద్దీన్ సవరణ

కరీముద్దీన్ తెలిపిన నిబంధనవంటిది క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో ఇదివరకే పొందుపరచబడి వున్నటికి, అట్టి క్లాజు రాజ్యాంగ విధానంలో కూడా పొందుపరచబడడం అవసరమని డాక్టర్ అంబేడ్కర్ అన్నాడు. కరీముద్దీన్ సవరణను వోటుకు పెట్టినతర్వాత, అది ఆమోదించబడిందని ఉపాధ్యక్షుడు ప్రకటించాడు. కాని శ్రీ టి. టి. కృష్ణమాచారి "డివిజన్" జరగాలని పట్టుబట్టాడు. గంట వాయించబడింది. ప్రధాని, ఉప ప్రధానిలో సహా పెక్కుమంది సభ్యులు లోనికి వచ్చారు. ఈ సవరణనుగురించి కొంతమంది సభ్యులు ఉద్రేకంగా మాట్లాడుతున్నట్లు కనబడింది. డివిజన్ జరిగేముందు, ప్రధాని జోక్యంచేసుకొని సూత్రంపై వోటింగ్‌ను వాయిదా వెయ్యవచ్చునని, ముందు చిక్కైన సూత్రాలపై పరిశీలన జరపవచ్చునని పేర్కొన్నాడు.

ఉపాధ్యక్షుడు వోటింగ్‌ను వాయిదావేశాడు.

పౌరుల ప్రాణరక్షణకు, వ్యక్తిగతమైన స్వేచ్ఛకు సంబంధించిన ఇరువాతి సూత్రంపై చర్చకూడా వాయిదా వెయ్యబడింది.

అనంతరం వాణిజ్య వ్యాపారాలు చేసుకోడానికి పౌరులకు స్వాతంత్ర్యముండగలదని నిర్దేశిస్తున్న 16 వ సూత్రంపై కొద్దిగా చర్చ జరిగింది. రాజ్యాంగ విధానంలోని 244 వ సూత్రానికి, పార్లమెంట్ చెయ్యగల ఇతర శాసనాలకు లోబడి—దేశమంతటా వాణిజ్య వ్యాపారాలు చేసుకోడానికి పౌరులకు స్వేచ్ఛ వుండగలదని ఈ సూత్రం నిర్దేశిస్తున్నది. వాణిజ్య వ్యాపారాలను అవసరమైన సందర్భాలలో, అవసరమైనంతవరకు నిషేధించడానికి, నిరోధించడానికి 244 వ సూత్రానికి లోబడి వున్నప్పుడు, ఇక వాణిజ్య, వ్యాపారాలు చేసుకోడానికి స్వాతంత్ర్య ముండగలదని ప్రాథమిక స్వత్వాల అధ్యాయంలో పేర్కొనడం ఎలా సమంజసమో తనకు అర్థం కావడం లేదని శ్రీ వి. సుబ్రహ్మణ్యం విమర్శించాడు.

వాణిజ్య, వ్యాపారాలు

శ్రీ కె. సంతానం మాట్లాడుతూ, వాణిజ్య వ్యాపారాలను నియమపరచడానికి కేంద్ర, రాష్ట్ర శాసనసభలకు అధికారమున్నదని మాత్రమే 244 వ సూత్రం నిర్దేశిస్తున్నదనీ, అసలు వాణిజ్య వ్యాపారాలు చేసుకోడానికి పౌరులకు స్వాతంత్ర్య ముండగలదని పేర్కొనడానికి ఈ సూత్రం అవసరమనీ వుద్ఘాటించాడు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ, శ్రీ సుబ్రహ్మణ్యం చేస్తున్న వాదంతో తాను కొంతవరకు ఏకీభవిస్తాననీ, అసలుహక్కును గురించి 16 వ సూత్రం వుద్ఘాటిస్తున్నదనీ, దానికి గల పరిమితులను గురించి 244 వ సూత్రం నిర్దేశిస్తున్నదనీ చెప్పారు.

డాక్టర్ అంబేడ్కర్ ఇలా అన్నాడు.

"16 వ సూత్రాన్ని ప్రాథమిక స్వత్వాల అధ్యాయంలో పొందుపరచడంతో సామంజస్యం లేదని శ్రీ వి. సుబ్రహ్మణ్యం తెలిపిన అభిప్రాయాన్ని నేను గ్రహించాను. కొన్ని చిక్కుల మూలంగా మేము యిట్టి యేర్పాటును చెయ్యవలసి వచ్చింది. దేశ రక్షణ, విదేశ వ్యవహారాలు, రవాణాలు—ఈ మూడు శాఖల విషయంలోనే భారత సంస్థానాలు తమ అధికారాలను యూనియన్ ప్రభుత్వానికి ధారాదత్తం చేశాయి. అట్టి పరిస్థితులలో, వాణిజ్య, వ్యాపారాలను గురించి మనం పొందుపరిచే నిబంధన సంస్థానాలకుకూడా వర్తించేటట్టు చెయ్యాలంటే, ఆ విషయంలో విధినిషేధాలను అమలు జరుపుకోడానికి సంస్థానాలకు స్వేచ్ఛనివ్వక తప్పదు. అందువల్ల, దేశమంతటా వాణిజ్య, వ్యాపారాలను జరుపుకోడానికి పౌరు లందరికీ స్వాతంత్ర్య ముంటగలదని 16 వ సూత్రాన్ని, అవిషయంలో అవసరమైనమేరకు విధి నిషేధాలను అమలు జరపడానికి కేంద్ర, రాష్ట్రశాసన సభలకు అధికారం వుండగలదని 244 వ సూత్రాన్ని వేరుగా పొందుపరచవలసి వచ్చింది.

16 వ సూత్రం తర్వాత ఆమోదించబడింది.

పడుపువృత్తి, వెట్టిచాకిరి

అనంతరం, పడుపు వృత్తిని, వెట్టి చాకిరిని నిషేధించే సూత్రాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది. పడుపు వృత్తి, వెట్టి చాకిరి నిషేధింపబడినవనీ, ఈ సూత్రాన్ని వుల్లంఘించేవారు చట్ట ప్రకారం శిక్షార్హులు కాగలరనీ ఈ సూత్రం నిర్దేశిస్తున్నది.

అయితే, ప్రజాప్రయోజనముల నిమిత్తం, పౌరులచే నిర్బంధంగా పనిచేయించుకోడానికి ప్రభుత్వానికి అధికార ముంటుంది. పౌరులచేత అలా పని చేయించుకోవడంలో మాత్రం జాతి, మత, కుల, వర్గ విభేదాలకు ప్రభుత్వం పాటించకూడదని ఈ సూత్రం నిర్దేశిస్తున్నది.

మిస్టర్ కాజీ సయ్యిద్ కరీముద్దీన్ ఈ సూత్రానికి ఒక సవరణ ప్రతిపాదించాడు. ఏదైనా నేరానికి శిక్షగా విధించబడినప్పుడు తప్ప, దేశంలో దాసినత్వంగానీ, అయిష్టంగా వున్నవారిచేత వెట్టి చాకిరీ చేయించుకొనడంగానీ జరగకూడదని ఒక కొత్త సూత్రాన్ని పొందుపరచాలని సయ్యిద్ కరీముద్దీన్ ప్రతిపాదించాడు. అమెరికన్ రాజ్యాంగ విధానం ప్రకారం ఈ సూత్రం రూపొందించబడిందనీ, ఏదైనా నేరం చేసినప్పుడు శిక్షగా మాత్రమే వెట్టిచాకిరీ చేయించడానికి అనుమతించాలనీ ఆయన ఉద్ఘాటించాడు.

పౌరులచే నిర్బంధంగా పని చేయించుకొనడానికి ప్రభుత్వానికి అధికారముంటుంది కాని, అలా పనిచేసినవారికి ప్రభుత్వం పరిహారమివ్వాలని సూచిస్తూ, సర్దార్ భూపేంద్ర సింగ్‌మన్ ఒక సవరణ ప్రతిపాదించాడు. ప్రజలవద్దనుంచి స్వాధీనం చేసుకొనే ఆస్తిపాస్తులకు తగిన పరిహారమివ్వడం ప్రభుత్వ ధర్మమనీ, కార్మికునికి గల ఆస్తియావత్తు అతని శరీర కష్టమేననీ, అతని శ్రమను వినియోగించుకొన్నప్పుడు ప్రభుత్వం తప్పక పరిహారం చెల్లించాలనీ ఆయన వక్కాణించాడు.

జాతీయ, సాంఘిక కార్యకలాపాల నిమిత్తం కూడా పౌరులచేత నిర్బంధంగా పనిచేయించుకొనడానికి ప్రభుత్వానికి అధికార ముండాలని శ్రీ హెచ్. వి. కామత్ ఒక సవరణ ప్రతిపాదించాడు.

"ప్రజా ప్రయోజనాలు" అనే మాటవల్ల సూత్రానికిగల ప్రాధాన్యం తేటతెల్లం కావడంలేదనీ, అందువల్లనే తాను సవరణను ప్రతిపాదించాననీ, సంఘసేవ నిమిత్తం అవసరమైతే పౌరులందరిచేత నిర్బంధంగా పనిచేయించుకోవాలని జాతీయ పునర్నిర్మాణ సంఘంకూడా సిఫారసు చేసిందని శ్రీ కామత్ ఉద్ఘాటించాడు.

దేవదాసీ విధానాన్ని రద్దుచేస్తూ, ప్రత్యేకంగా ఒక సూత్రాన్ని పొందుపరచాలని ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణ ప్రతిపాదించాడు.

దేవదాసీ పద్ధతి

అంతట శ్రీమతి దుర్గాబాయిగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"దేవదాసీ పద్ధతి చెన్నరాష్ట్రంలో చాలాకాలం నుంచి ఎంతో హీనమైన ఆచారంగా పాటించబడుతూ వచ్చింది. సమగ్రమైన శాసననిర్మాణం చేసి, మద్రాసు ప్రభుత్వం ఇటీవలనే ఈ పద్ధతిని పూర్తిగా రద్దు పరచింది. ఈ దురాచారమున్న ఇతర రాష్ట్రాలు కూడా ఇటి చర్యనే గైకొనగలవని ఆశిస్తున్నాను. ఈ విషయాన్ని ప్రస్తావించినందుకు ప్రొఫెసర్ షా కు నా అభినందనలు. అయినా, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై తగు చర్యలు తీసికొన్నవి కనుక, దీనిని గురించి రాజ్యాంగపు ముసాయిదాలో ప్రత్యేకంగా ఒక నిబంధనను పొందుపరచడం అవసరంకాదు."

శ్రీ విశ్వనాధదాసు మాట్లాడుతూ, పడుపువృత్తి చాలా ఘోరమైన పాపమనీ, ఈ సాంఘిక దురాచారాన్ని సత్వరమే నిర్మూలించాలనీ వక్కాణించాడు.

శ్రీ రాజా బహదూర్ మాట్లాడుతూ, భారత సంస్థానాలలో అమలులోవుండే వెట్టి చాకిరీపద్ధతి ఇంతటితో ఇక నిర్మూలనమై పోతున్నందుకు తాను చాలా హర్షిస్తున్నాననీ, ప్రభుత్వం పౌరులచేత నిర్బంధంగా పనిచేయించుకొన్నప్పుడు పరిహారమివ్వాలనే సవరణను తాను ఆమోదించవలెననీ చెప్పాడు.

శ్రీమతి రేణుకా రే ఇలా అన్నది:

"పడుపువృత్తిని తక్షణమే నిషేధించాలని నాగరిక నారీలోకమంతా ఘోషిస్తున్నది. ఎంతో కాలంనుంచీ ఈ సమస్య ఇండియాలోని మహిళా సంస్థలను చీకాకు పరుస్తున్నది. అయితే, ప్రొఫెసర్ షా సవరణ విషయంలో మాత్రం, నేను శ్రీమతి దుర్గాబాయితో ఏకీభవిస్తాను. మద్రాసు ప్రభుత్వం ఈ పద్ధతిని ఈ పరకే రద్దుచేసింది.

ఇతర రాష్ట్రాలు కూడా అట్టి చర్యనే తీసికోవచ్చు. రాజ్యాంగ విధానంలో ఈ సూత్రాన్ని ప్రత్యేకంగా పేర్కొనడం అనవసరం."

శ్రీ నాగప్పగారు మాట్లాడుతూ, ప్రభుత్వం కూడా పౌరులచేత నిర్బంధంగా పని చేయించుకోకూడదని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రొఫెసర్ షా ప్రతిపాదించిన సవరణను ప్రతిఘటిస్తూ శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇలా అన్నారు:

"దేవదాసీ పద్ధతి మున్నగువాటిని శాసన నిర్మాణం ద్వారా నిషేధించవచ్చు. మద్రాసులో ఇలాగే చేశాము. ఇతర రాష్ట్రాలు కూడా ఇలాగే చర్య తీసికోవచ్చు. ఈ సాంఘిక దురాచారాల నిర్మూలనకు రాజ్యాంగ విధానంలో నిబంధనలను పొందుపరచడం తగదు. పొంతలాభాల కొరకు ఏ దురాచారాలనైనా కొనసాగించాలని ప్రయత్నించే స్వప్రయోజనపరులు వుంటే, రాజ్యాంగ విధానంలో మనం యిట్టి యేర్పాట్లు చెయ్యడంలో అర్థమున్నది. కాని, పడుపువృత్తిని ఈనాడు ప్రజలందరు యేవగించుకొంటున్నారు. అయినప్పుడు, శాసననిర్మాణం ద్వారానే దానిని నిర్మూలించవచ్చు."

డాక్టర్ అంబేడ్కర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ షా సవరణను తాను ఆమోదించజాలననీ, శ్రీ భూపేంద్ర సింగ్ పేర్కొన్నట్టు నిర్బంధంగా పనిచేయించు కొన్నప్పుడు ప్రభుత్వం తగు పరిహార మివ్వాలనడంకూడా అభిలషణీయం కాదనీ, ప్రభుత్వాధికారాలను అలా పరిమితం చెయ్యడం పరిపాలనా నిర్వహణకు క్షేమంకరం కాదనీ, అయితే పౌరులచేత నిర్బంధంగా పని చేయించుకొనే సందర్భంలో ఎవరిపట్ల విచక్షణ పాటించబడదనీ ఉద్ఘాటించాడు.

సూత్రం ఆమోదించబడింది.

అల్పవయస్కులచే పని చేయించుకొనే పద్ధతి

అనంతరం 14 సంవత్సరాలు నిండని పిల్లల చేత ఫ్యాక్టరీలలోను, గనులలోను పని చేయించకూడదనే సూత్రాన్ని పరిషత్తు ఆమోదించింది.

ఆరోగ్యానికి భంగకరమయ్యేవిధంగా, స్త్రీల చేత రాత్రిళ్లు పారిశ్రామిక సంస్థలలో, గనులలోను పనిచేయించ కూడదని శ్రీ దామోదర స్వరూప్ ప్రతిపాదించిన సవరణ త్రోసివెయ్యబడింది.

ఈ వయః ప్రమాణాన్ని 16 సంవత్సరాల వరకు హెచ్చించాలనీ, ఇతరదేశాలలో కూడా ఈ సందర్భంలో 16 సంవత్సరాల ప్రమాణమే పాటించబడుతున్నదనీ,14 సంవత్సరాలకు పిల్లలు ఇంకా చాలా బలహీనంగా వుంటారనీ చర్చనమయంలో ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా ఉద్ఘాటించాడు.

మత విషయంలో తటస్థ వైఖరి

కింద్రివిధంగా ఒక కొత్త సూత్రాన్ని పొందుపరచాలని ప్రొఫెసర్ కె. టి. షా ఒక ప్రతిపాదన చేశాడు:

"ఇండియా మత ప్రసక్తిలేని ప్రజాస్వామిక రాజ్యం—కనుక, ఏ మతంతోను, విశ్వాసంతోను దానికి సంబంధంలేదు, యూనియన్ పౌరుల,—యూనియన్‌వాసుల — మతాలకు సంబంధించిన సర్వవిషయాలలోను అది పూర్తిగా తటస్థ వైఖరినే అవలంబిస్తుంది."

ఇది చాలా వివాదాంశమనీ, మత ప్రసక్తిలేని ప్రజాస్వామిక ప్రభుత్వానికి పౌరుల మత విషయాలతో ఎట్టివిధమైన సంబంధ ముండదనీ, అయితే మతానికి సంబంధించిన అన్ని విషయాలను అది విస్మరించ చెయ్యాలని కాదనీ, ఇండియాలో వివిధ మతాలవారు వున్నారు కనుక, ప్రభుత్వం తటస్థ వైఖరిని అవలంబించాలని మాత్రమే తన అభిప్రాయమని ప్రొఫెసర్ షా వక్కాణించాడు.

ఈ ప్రతిపాదన త్రోసివెయ్యబడింది.

మతస్వాతంత్ర్యం

అనంతరం మత స్వాతంత్ర్యానికి సంబంధించిన సూత్రంపై పరిషత్తు చర్చ ప్రారంభించింది. ఈ సూత్రం ఇలా నిర్దేశిస్తున్నది:

"ప్రజాశాంతికి, ప్రజారోగ్యానికి, ప్రజల నైతిక సూత్రాలకు భంగంకలుగనంతవరకు—ఈ అధ్యాయంలోని సూత్రాలకు విరుద్ధం కానంతవరకు- అంతఃకరణ ప్రమాణం ప్రకారం ప్రవర్తించడానికి పలానా మతస్థులమని చెప్పుకోడానికి, తమ మతాన్ని అనుసరించుకోడానికీ, తమ మతాన్ని గురించి ప్రచారం చేసుకోడానికి పౌరు లందరికీ స్వాతంత్ర్య ముంటుంది. శిఖ్ఖులు కృపాణాలను ధరించి తిరగడం శిఖ్ఖు మత సిద్ధాంతంగానే పరిగణించ బడుతుంది. ఈ సూత్రంలో ఏమి పేర్కొనబడివున్నప్పటికీ, ఇప్పుడున్న శాసనాలను అమలుపరచడానికిగానీ, మతాచారాలకు సంబంధించిన ఆర్థిక, రాజకీయాది ఐహిక విషయాలలో సంఘ శ్రేయస్సునిమిత్తం, సంస్కరణల నిమిత్తం ఇకముందుశాసననిర్మాణం చెయ్యడానికిగానీ, బహిరంగ ప్రదేశాలుగా భావించబడగల హిందూ మత సంస్థలలో అన్ని వర్గాల హిందువులకు ప్రవేశ మిచ్చేటట్టు చెయ్యడానికిగానీ—ప్రభుత్వానికి అడ్డంకం కలుగబోదు."

మతచిహ్నాల నిషేధం

పౌరులెవరూ తమ మతాలను సూచించే చిహ్నాలను, దుస్తులను ధరించకూడదనీ, మతాలను సూచించే నామధేయాలను కలిగివుండకూడదనీ మిస్టర్ టాజముల్ హుస్సేన్ ఒక సవరణ ప్రతిపాదించాడు.

మతం వ్యక్తిగతమైన విషయమనీ, యూరప్, అమెరికాలలోని నాగరిక దేశాలలో మతచిహ్నాలను ఎవరూ ధరించరనీ, దుస్తులను బట్టి ఏ మతస్థులో తెలిసికోవడంకూడా అక్కడ అసంభవమనీ, అందువల్ల మనదేశంలో కూడా ఒకే రకమైన నామధేయాలను, ఒకే రకమైన దుస్తులను, ఒకే విధమైన మతాన్ని పౌరులు కలిగివుండాలని ఆయన అన్నాడు.

శ్రీ కె. టి. షా మరొక సవరణ ప్రతిపాదించాడు. వ్యక్తుల మతాలను మార్చేటట్టుగా పాఠశాలలలోకాని, కాలేజీలలోకాని, విద్యాసంస్థలలో కాని ఏదో ఒక ప్రత్యేక మతంగురించి ప్రచారం జరపకూడదని ఈ సవరణ తాత్పర్యం. ఇండియావంటి పురాతన దేశంలో అన్ని మతాలవారికి పూర్ణస్వాతంత్ర్య ముండడం సముచితమే నని, అయితే, ఆ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేసి, పసిపిల్లలను, కాయిలా మనుష్యులను మతం మార్చడానికి ఎవరూ ప్రయత్నించకూడదనీ, ప్రజాసహాయంతో నిరూఢమయ్యే సంస్థలలో ఇది అనుమతించబడకూడదనీ ప్రొఫెసర్ షా అన్నాడు.

శ్రీ లోకనాథ్ మిశ్రా ఈ సూత్రాన్ని విమర్శించాడు.

చర్చ ముగియకుండానే సమావేశం సోమవారం నాటికి వాయిదాపడింది.

పాలస్తీనా: "యుద్ధవిరమణ సంధిని శాశ్వత శాంతి ఒడంబడికగా మార్చండి"

తాత్కాలిక మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకీ హితవు

ఆరబ్ ప్రాంతాలను ట్రాన్స్‌జోర్డాన్‌లో కలిపివేయడానికి మిత్రరాజ్యసమితి తిరస్కృతి

పారిస్, డిసెంబర్ 4—

పాలస్తీనా యుద్ధవిరమణ సంధిని భద్రతాసంఘం ఆదేశానుసారం శాశ్వత శాంతి ఒడంబడికగా మార్చవలసిందని యూదు, అరబ్ పక్షాలకు నచ్చచెప్పడంకోసం పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకీ నేడు కెయిరోకు బయలుదేరి వెళుతున్నాడు.

అమ్మాన్, హైఫా, టెలవీవ్‌లనుకూడా ఆయన దర్శిస్తాడు.

పాలస్తీనాలోని ఆరబ్ ప్రాంతాన్ని ట్రాన్స్‌జోర్డాన్‌తో కలిపివేయవలసిందన్న బ్రిటిష్ ప్రతిపాదననుకూడా మిత్రరాజ్యసమితి రాజకీయసమస్యల సంఘం నేడు తిరస్కరించింది.

ఆంగ్లో అమెరికన్ తీర్మానంలో ప్రధానప్రతిపాదన అన్నిటినీ తిరస్కరించగా, మిగిలివున్న తీర్మానభాగంపై మొత్తంమీద తుదివోటింగ్‌కోసం రాజకీయ సమస్యలసంఘం నేడు సమావేశమౌతున్నది.

నేటి సమావేశంలోనే సిరియా, రష్యాలు ప్రతిపాదించిన సవరణలనుకూడా చర్చిస్తుంది.

సిరియా ప్రతిపాదనను రాజకీయ సమస్యల సంఘం తిరస్కరించడం తథ్యమని పరిశీలకులు అంటున్నారు.

పాలస్తీనా విభజనను నిర్ణయించవలసిన అధికారం జనరల్ అసెంబ్లీకి లేదు, లేదా అనే విషయాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం తేల్చివేయాలనే సిరియా ప్రతిపాదించింది.

అరబ్ లీగ్ సైన్యాలన్నిటినీ తక్షణమే పాలస్తీనానుంచి ఉపసంహరించి, భద్రతాసంఘం అక్కడ పోరాటాన్ని వారించడానికి యత్నించాలని రష్యా ప్రతిపాదించింది.

మొత్తానికి దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్‌ను అరబ్‌లకు, పశ్చిమ గెలిలీని యూదీయులకు, మిగిలిన అరబ్ ప్రాంతాలను ట్రాన్స్‌జోర్డాన్‌కు ఇచ్చివేయవలెనని కౌంట్ బెర్నాడోట్ చేసిన ప్రతిపాదనలను, బ్రిటన్ తీర్మానాన్ని కూడా రాజకీయ సమస్యలసంఘం నిష్క్రియాత్మకం చేసిందని పరిశీలకులు అంటున్నారు.

మూడురాజ్యాల ప్రతినిధులతో నియమించదగు రాజీ సంఘానికి నిర్దిష్టమైన సూచనలు చేసే ప్రయత్నాలను వదలివేసి, ఉభయపక్షాలమధ్య ఒడంబడిక సాధించడానికి యత్నించవలసిందనే సంఘం రాజీ సంఘానికి ఆదేశించ నిర్ణయించింది.

జెరూసలెంలో శాశ్వత అంతర్జాతీయ పరిపాలన, పాలస్తీనాలోని పుణ్యస్థలాల రక్షణ, వాటి దగ్గరకు నిర్విఘ్నంగా ప్రయాణానికి అవకాశమిచ్చేవిధంగా ఏర్పాట్లు చెయ్యవలసినదిగా రాజీ సంఘానికి ఉత్తరువు చెయ్యవలెననే తీర్మానించుటుందికూడా.

దీనికి ముందు నిన్నటి సభలో సూట్య ప్రతిపాదనలన్నిటినీ తిరస్కరించడం తక్షణంగా ఏర్పడిన అగమ్య పరిస్థితిని తొలగించడంకోసం ఒక ఉపసంఘాన్ని నియమించాలని ఆస్ట్రేలియా ప్రతిపాదించింది.

యూదీయులవల్ల, అరబ్‌లవల్ల అభిమానం గలవారి వోట్లు ఏ నిర్దిష్ట ప్రతిపాదననైనా త్రోసివేయడానికి చాలినన్ని వున్నందున, రాజీ సంఘానికి ఇదమిత్థమని ఎట్టి సూచనలను చెయ్యరాదనే అమెరికన్ ప్రతినిధి మిస్టర్ డీన్‌రస్క్ అన్నాడు.

ఉభయపక్షాల మధ్య సమస్త సమస్యలపైన పరిష్కారమార్గనిర్ణయంలో తోడ్పడవలసిందని మాత్రమే రాజీ సంఘానికి ఆదేశించాలన్నాడు.

ఈ సూచనను రాజకీయ సంఘాలు ఆమోదించింది.

పాలస్తీనాలోని అరబ్ ప్రాంతాలను ఒక రాజ్యంగా ఏర్పాటు చేసేపక్షంలో దాని మనుగడ పూర్తిగా దుస్సాధ్యమే కాగలదని, అరబ్ ప్రాంతాలను ట్రాన్స్‌జోర్డాన్‌తో ఏకం చెయ్యడమే సముచితం కాగలదనీ బ్రిటిష్‌ప్రతినిధి మిస్టర్ హారోల్డ్ బీలీ అన్నాడు.

ట్రాన్స్‌జోర్డాన్‌ను పాలస్తీనాతో ఏకం చెయ్యవలసిందన్న బ్రిటిష్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా సోవియెట్ కూటమిలోని ఆరు రాజ్యాలు, పెక్కు దక్షిణ అమెరికా రాజ్యాలు, ఆస్ట్రేలియా ఇండియా, పాకిస్థాన్, బర్మా.

ఇజ్రాయెల్‌కు మనిఆర్డర్లు బంద్

న్యూఢిల్లీ, డిసెంబర్ 3—

ఉత్తరువుంచి పాలస్తీనాకు మనియార్డర్లు పంపే ఏర్పాటు రద్దయినందున, ఇండియానుంచి తాత్కాలికంగా పాలస్తీనాకు మనియార్డర్లు పంపే ఏర్పాటును నిలిపివేశామని ఇండియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

నూతనభారత రాజ్యాంగ నిర్మాణం

ఆగస్టు 15 వ తేదీ వరకు సమాప్తి కాకపోవచ్చునట

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 3—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు లీడర్ శ్రీ సత్యనారాయణసిన్హా ప్రస్తుతం వర్ధాలో విశ్రాంతి తీసికొంటున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు ఒక టెలిగ్రాం పంపుతూ, ఫిబ్రవరి 1 వ తేదీన ప్రారంభం కాగల ఇండియా పార్లమెంటు బడ్జెట్ సమావేశానికి హాజరయ్యే ముందు పదిహేను రోజులపాటు సభ్యులు విశ్రాంతి తీసికోడానికి వీలుగా రాజ్యాంగ పరిషత్తును జనవరి 15 వ తేదీన వాయిదా వెయ్యడం సముచితమని పార్టీ సభ్యులు తలపోస్తున్నట్టు తెలియజేశారు. బహుశా మే నెలలోనో, జూన్ నెలలోనో రాజ్యాంగ పరిషత్తు తిరిగి సమావేశం కావచ్చునని తెలుస్తున్నది.

జనవరి 26 వ తేదీనాటికే నూతన రాజ్యాంగాన్ని పరిషత్తు ఆమోదించాలని పండిట్ నెహ్రూ చేసిన ప్రతిపాదన విరమించబడినట్టు తోస్తున్నది. 1949 ఆగస్టు 15 వ తేదీనాటికి మాత్రమే-అంటే, స్వాతంత్ర్యం సిద్ధించిన రెండు సంవత్సరాల కన్న మాట—రాజ్యాంగ నిర్మాణం పూర్తికాగలదని విశ్వసించబడుతున్నది. అయితే, ఈలోపల జరగవలసిన శాసన నిర్మాణ కార్యకలాపం చాలా వున్నది. ఇండియా పార్లమెంట్ చేసిన పెక్కు చట్టాలను నూతన రాజ్యాంగ విధానానికి అనుగుణంగా తిరిగి పొందుపరచవలసివున్నది. కామన్‌వెల్త్ సంబంధాన్ని ఇకముందుకూడా కొనసాగించుకోవాలని ప్రస్తుతం అందరు అభిప్రాయపడుతున్న దానినిబట్టి, కామన్‌వెల్తు పౌరసత్వాన్ని సృష్టించేనిమిత్తం, దానిని గుర్తించే నిమిత్తంకూడా—బ్రిటిష్ జాతీయతా చట్టం వంటి శాసనాన్ని ఇండియాకూడా నిర్మించవలసి వుంటుంది.

అయితే, ఎన్నికల నిర్వహణకు అవసరమగు ప్రాథమిక కార్యకలాపానికి రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుడే పూనుకొన్నవి కనుక, నూతన రాజ్యాంగ విధానాన్ని ఆమోదించిన పిమ్మట, త్వరలోనే ఆ రాజ్యాంగవిధానం ప్రకారం ఎన్నికలు జరగగలవు. ప్రస్తుతమున్న శాసనాలను తగువిధంగా మార్చడానికి కొంత వ్యవధిమాత్రం అవసరమైతే కావచ్చు. 1949 వ సంవత్సరంలో శీతాకాలంలో గానీ, 1950 వ సంవత్సర ప్రారంభంలోకానీ కొత్త ఎన్నికలు జరగవచ్చునని పెక్కుమంది చెబుతున్నారు.


మార్షల్ పెటాన్

పారిస్, డిసెంబర్ 3—

పశ్చిమ ఫ్రాన్స్ కోస్తా ప్రాంతాన ఇలిడ్యూలో ఖైదీగావున్న మార్షల్ పెటాన్ చాలా నీరసస్థితిలో వున్నాడని తెలుస్తున్నది.

దంతవైద్యులుకూడా క్రమపద్ధతిని విజ్‌డమ్ బ్రష్‌తోనే పండ్లు తోముకోడానికి కారణం

సరియైన ఆకారంగల బ్రష్‌తో క్రమపద్ధతిని పండ్లు తోముకోడంలోని ప్రాముఖ్యం దంతవైద్యులకు తెలుసు. ఈ విజ్‌డమ్ టూత్ బ్రష్ కుదుళ్ళు పళ్ళలో ఇరుకుసందులలోకూడా దూరి శుభ్రపరుస్తాయి. బ్రష్‌ను అన్నివైపులా కదపడానికి పిడి అనుకూలంగా వున్నది. ఈ బ్రష్ ధుమ్మువదని సీలుం కార్టన్‌లో లభిస్తుంది ఒకే ఆకారం. 3 సైజులలో. పెద్దల సైజులో: 4 వరసల కుదుళ్ళు. జూనియర్ సైజులో 3 వరసల కుదుళ్ళు. ఇది కొంచెం చిన్నది. బేబీ సైజు మరీ చిన్నది. దీనిలో కుదుళ్ళ వరుసలు రెండే



Wisdom REGD.

విజ్‌డమ్ సరియైన ఆకారం గల నైలాన్ టూత్ బ్రష్



పై మునిపళ్ళుతోమువిధం: బ్రష్‌ను పళ్ళపై ఇగుళ్ళవద్దవుంచి. మణికట్టు కదుపుతూ ఆరుసార్లు కిందికి తోమండి. క్రింది మునిపళ్ళు విషయంలో బ్రష్‌ను కిందినుంచి పైకితోమాలి.

1755 IN

ఇంగ్లండులో ఎడిస్ లిమిటెడ్ చే ఉత్పత్తి. 1780లో మొదటి టూత్ బ్రష్ ఉత్పత్తిదారులు

డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్, పోస్టుబాక్సు 3538, బొంబాయి మద్రాసు కలకత్తా

"కుట్రకు మూలకారకుడు ఆప్టే": గాంధీజీ హత్యకేసులో ప్రాసిక్యూటర్ వాదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 4—

గాంధీజీ హత్యకు అసలు కుట్రదారు నారాయణ ఆప్టే అని అప్రూవర్ బాడ్గే కథనాన్ని మిస్ శాంతామోదక్, దీక్షిత్ మహరాజ్, దాదా మహరాజ్, టాక్సీ డ్రైవరు మొదలగువారి సాక్ష్యాలు ధ్రువపరుస్తున్నాయని ప్రాసిక్యూటర్ దఫ్తరీ తన వాదనలో నేడు వివరించారు.

జనవరి 20 వ తేదీని ఆప్టే, బాడ్గేను బిర్లా భవనానికి తీసుకువెళ్ళారు. అక్కడ కటకటాలను చూపించారు. గాంధీజీ మామూలుగా కూర్చునే చోటు చూపించారు.

వీరందరినీ మెరీనా హోటలుకు తీసుకువెళ్లారు. దీనినంతనీ బట్టిచూస్తే ఆప్టేయే దీనికి మొదటినుంచి నాయకత్వంవహించి ప్రోత్సహిస్తున్నాడని తన పర్యవేక్షణలోనే దానిని నడిపిస్తున్నాడని, ఋజువు కావడంలేదా?

బాంబు ప్రేలగానే గోడ్సే, ఆప్టే, గోపాల్ గోడ్సే హడావిడిగా బయటకువచ్చి టాక్సీకారులో ఎక్కి వెళ్లిపోయారని బాడ్గే చెప్పిన సాక్ష్యాన్ని టాక్సీ డ్రైవర్ సురజిత్‌సింగ్, తన సాక్ష్యంలో ధృవపరిచాడు.

అనంతరం బాడ్గే వారిని హిందూమహాసభ భవన్‌లో కలుసుకున్నప్పుడు, తన్ను, శంకర్‌ను వదలిపెట్టి పోయారనే ఆగ్రహంతో తాను వారిని నిందించినట్లుకూడా బాడ్గే చెప్పారు.

చేతిబాంబుల సంచి

అనంతరం మిస్టర్ దఫ్తరీ గోపాల్ గోడ్సే తీసుకువచ్చిన సంచిని, బాడ్గే ప్రార్థన సభాస్థలికి తీసుకువెళ్ళారు అనంతరం, గోపాల్ గోడ్సే ఒక్కాన్‌తో అతడు ఆమనస్సు అతని దగ్గర వున్నదని అన్నారు. అనంతరం మూడు చేతిబాంబులు పట్టుబడ్డ సంగతిని ప్రస్తావించి, మూడు చేతిబాంబులు హిందూ మహాసభ భవనం వెనుకవున్న అడవిలో దొరికాయని, ఒకటి మదన్‌లాల్ దగ్గర వున్నదని, మరొకటి ఆలావుండిపోయిందని అన్నారు. రెండు రివాల్వర్లకు సంబంధించిన సాక్ష్యాన్ని గురించి, తాను ప్రత్యేకంగా ప్రస్తావించగలనని మిస్టర్ దఫ్తరీ ఇలా అన్నారు: ఈ సందర్భంలో బాడ్గే చెప్పిన సాక్ష్యం ఇతరత్రా ఋజువయితే ప్రతివాదిసంగతి ఋజువుచెయ్యడం ఇప్పుడు అనవసరముంటూ, ఇంకా ఇలా అన్నారు:

"గోపాల్ గోడ్సే గోడ్సేకు ఇచ్చిన రివాల్వరును కారేలు అమ్మినాడు. ఆ కారే దీనిని అమ్మివేసి వుండవచ్చును ఇది దొరకవచ్చు. దొరకక పోవచ్చుకూడా. అందులో పేర్కొనబడిన ప్రతి వస్తువు దొరికినాదు, బాడ్గే చెప్పినది అక్షరాలా ఋజువు కావచ్చును. ఈ వస్తువులను కనుగొన వారికి తరువాత ప్రయత్నిస్తాను.

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు కార్యకర్తలకు అందచెయ్యడం కోసం కొంత "సామగ్రి"ని, బాడ్గే అంబార్ జరక్‌కు ఇచ్చారు. అంబార్ జరక్ ఈ సంగతిని ధృవపరిచారు.

మహాసభ భవన్‌లో మకాం

బాడ్గే, శంకర్లు జనవరి 19, 20 తేదీలలో హిందూమహాసభ భవన్‌లో నివసించడాన్ని గురించి ప్రస్తావించి, క్రాస్‌పరీక్షలో గోడ్సే, ఆప్టేలకు, తెలిసిన మరొకచోటులో ఎక్కడా బాడ్గే శంకర్లు నివసించినట్లు సూచించబడలేదని మిస్టర్ దఫ్తరీ అన్నారు:

ఆయన ఇంకా ఇలా అన్నారు:

బాడ్గే, శంకర్, ఉభయులూ, ముందుగా అనుకున్న ప్రకారమే ఢిల్లీకి వచ్చారని బాబూరాం, ఆప్టే ఇద్దరూ అంగీకరించారు.

జనవరి 20 వ తేదీని బాడ్గే, ఆప్టేతో కలిసి మెరీనా హోటలులో వున్నారు. బాడ్గే కరకార్తుల కేంద్రంలో నివసిస్తున్నారని మదనలాల్ చెప్పారు.

బాడ్గే నిజంగా శరణార్థుల కేంద్రంలోనే వున్నట్లయితే క్రాస్ పరీక్షలో దీన్నెప్పు తరువాత ఇది తప్పకుండా సూచించబడి వుండేది. అయితే హిందూమహాసభ భవన్‌లో నివసించడానికి ముందుగా అనుమతిపొందారా? అని మాత్రం క్రాస్ పరీక్షలో ప్రశ్నించారు.

భవనానికి అక్కడ నివసించడానికి ఒక దేశ ఎవరికైనా అనుమతి అవసరమైతే గోడ్సే, ఆప్టేలే దానిని సంపాదించి వుండేవారు అందుచేత వారందరూ హిందూమహాసభ భవనంలో నివసించారని బాడ్గే చెప్పిన సాక్ష్యాన్ని కోర్టువారు విశ్వసించవలసి వున్నది.

అనంతరం దీక్షిత్ మహారాజ్‌తో బాడ్గే సంభాషించాడన్న సంగతిని ప్రస్తావించి, మాటాడిన సమయాన్ని గురించి కొంచెం తేడా వచ్చిందని మిస్టర్ దఫ్తరీ అన్నారు:

"బాడ్గే తాను దీక్షిత్ మహారాజ్‌తో జనవరి 15 వ తేదీని మాట్లాడి నట్లాడు. కాని దీక్షిత్ మహరాజు తన సాక్ష్యంలో బాడ్గే తనతో, జనవరి 15, 16, 17 తేదీలలో ఏదో ఒకరోజున మాట్లాడివుండవచ్చునని అన్నారు. అది అలా వుండగా, ఏ విషయాలను గురించి మాట్లాడాడన్నదానిని గురించి, దీక్షిత్ మహారాజ్ బాడ్గేలు ఇద్దరూ ఏకాభిప్రాయంతో వున్నారు. దీక్షిత్ మహారాజ్ తన సాక్ష్యంలో తాను ఆ సమయంలో అస్వస్థుడనుగా వున్నానన్నారు. అందువల్ల సంభాషణ జరిగిన కాలాన్ని అతడు మరచిపోయి వుండడం సహజమే. అందువల్ల దీక్షిత్ మహారాజ్ చెప్పినట్లు ఈ తేడా రావడం సహజమే.

చేతి బాంబుల గుర్తు

ఈ చేతి బాంబులతో మూడు హిందూమహాసభ భవన్ వెనుకవున్న అడవిలో దొరికినవని, ఒకటి మదన్‌లాల్ దగ్గర పట్టుబడినదని చెప్పినమాట నిస్సందేహం, ఈ బాంబులన్నీ తాను తీసుకువచ్చిన నాలుగైదు చేతిబాంబులలోనివేనని బాడ్గే గుర్తుపట్టాడు ఎర్ర పెన్సిలు గుర్తులు వున్న ఈ చేతిబాంబులను సరఫరాచేసిన ఏకైక వ్యక్తి తానేనని బాడ్గే చెప్పాడు.

ఈ నాలుగు చేతిబాంబులమీద ఆ గుర్తులు వున్నట్లయితే వాటిని బాడ్గేయే సరఫరా చేశాడని చెప్పవలసివున్నది. అందువల్ల వీటిని తానే సరఫరా చేశానని బాడ్గే చెప్పడం సమంజసమే. ఈ చేతి బాంబులను గురించి అడగాలనుకుంటే క్రాసుపరీక్షలో విపులంగా ప్రశ్నించవలసి వున్నది. కాని అలాంటి ప్రశ్నలు ఎవ్వరూ అడగలేదు. అందువల్ల చేతి బాంబులను తానేసరఫరా చేశానని, వాటిని ఇతరత్ర సంపాదించడం సాధ్యంకాదని బాడ్గే చెప్పిన మాటను కోర్టువారు విశ్వసించవలసి వున్నది.

1947 మే 20 వ తేదీని కార్కరే బాడ్గేకు వ్రాసిన లేఖను ప్రస్తావించి మిస్టర్ దఫ్తరీ ఇలా అన్నారు:

"కార్కరే ఆ లేఖలో తనకు కొన్ని "పుస్తకాలు" పంపించవలసిందని ఒక్కొక్క "పుస్తకానికి" 150 రూపాయిలు ధర వెయ్యవలసిందని బాడ్గేను అర్థించారు.

బాడ్గే తన సాక్ష్యంలో ఈ పుస్తకాలు వివానికి చేతిబాంబులని వివరించారు. దీనినిబట్టి ఆ లేఖనుబట్టిచూస్తే, బాడ్గే, కార్కరేలకు చిరకాలం నుంచి పరిచయం వున్నదని ఋజువవుతున్నది.

ప్రాసిక్యూషన్‌వారు అప్రూవర్‌ను, ఇతర సాక్షులను అవమానించి, హింసించారని ముద్దాయిలు కొందరు చేసిన ఆరోపణను ప్రస్తావించి, దీనినిగురించి క్రాసుపరీక్ష జరగనందున, ఇది తరువాత ఆలోచించి చెప్పిన మాటకాని అన్యథా కాజాలదని అన్నారు.

కుట్రలో బాడ్గే పాత్ర

అనంతరం దఫ్తరీ క్రాసుపరీక్షలో బాడ్గేను అడిగిన ప్రశ్నలను ప్రస్తావించి ఇలా అన్నారు:

జనవరి14 తేదీనిబొంబాయిలోని హిందూమహాసభ కార్యాలయంలో ఓంప్రకాశ్, చోప్రాఎక్కడ వున్నారని మదన్‌లాల్‌ను బాడ్గే అడిగారు. వారు బొంబాయిలోనే వున్నారని మదన్‌లాల్ జవాబు చెప్పారు. ప్రశ్నను బట్టి చూస్తే, బాడ్గే, మదన్‌లాల్ సంభాషించుకున్నట్లు కనపడుతున్నది కాని బాడ్గే ఇందుకు అంగీకరించడంలేదు.

మదన్‌లాల్‌తో కలిసి జనవరి 19 వ తేదీ సాయంత్రం షోజనానికి, 20 వ తేదీ వుదయం టీకి, గోల్ మార్కెట్టుకు వెళ్ళారా అని కూడా బాడ్గేను క్రాస్ పరీక్షలో అడిగారు కాని, బాడ్గే ఎప్పుడూ ఇది నిజమేనని చెప్పలేదు. మదన్‌లాల్ తన వాఙ్మూలంలో బాడ్గేను, ఢిల్లీలో ఒక శరణార్థి శిబిరంలో జనవరి 20 వ తేదీని మొదటిసారి కలుసుకున్నానని అప్పుడు బాడ్గే, తనకు కొన్ని గన్‌కాటన్ స్లాబ్‌లు, ఫ్యూజు తీగలు ఇచ్చాడని చెప్పాడు. ఈ రెండింటిని దగ్గర పెట్టిచూస్తే, జనవరి 19 సాయంత్రం 20 వ తేదీ ఉదయం మదన్‌లాల్, బాడ్గే ఇద్దరూ కలిసే వున్నారని స్పష్టమవుతున్నది."

మిస్టర్ దఫ్తరీ అనంతరం క్రాస్‌పరీక్షలో బాడ్గేచెప్పిన మరొక జవాబును ప్రస్తావించి ఇలా అన్నారు:

జనవరి 19 వ తేదీ రాత్రి హిందూ మహాసభ కార్యాలయానికి వెళ్ళినప్పుడు, తాను ఆలస్యంగా వచ్చాననీ, తనకు డబ్బుఇచ్చి వాలంటీర్లను తీసుకు రాలేదని ఆప్టే తనను నిందించాడన్న సంగతి సరికాదని బాడ్గే అప్పుడు చెప్పాడు.

క్రాసుపరీక్ష సమయంలో బాడ్గేను అనేకవిధాల ప్రశ్నించారు. వీటన్నింటిని బట్టి ఆయుధాల కోసం, మందుగుండు సామగ్రి కోసం, ఉక్కు కవచాల కోసం వాలంటీర్లను తీసుకురావడం కోసం బాడ్గేకు డబ్బుఇస్తూ వుంటారని ఆరోపించబడింది.

ఈ ప్రశ్నలన్నింటిని బట్టి రెండు సంగతులు ఋజువైనవి. జనవరి 19 వ తేదీ సాయంత్రం బాడ్గే, శంకర్, మదన్‌లాల్, ఆప్టేలమధ్య ఒక సమావేశం జరిగిందని, రెండవది, ఈ సమావేశం హిందూమహాసభ భవన్‌లో జరిగిందని స్పష్టమవుతున్నది.

బాడ్గే సాక్ష్యాన్ని విశ్వసించవలసిందని కోర్టువారికి విజ్ఞప్తిచేస్తూ మిస్టర్ దఫ్తరీ ఇలా అన్నారు: ఒక్కబాడ్గేసాక్ష్యం పరీక్ష 28 పేజీలువున్నది.బాడ్గేకు నిజంగా ఈ కుట్రతో సంబంధంలేకపోతే అతనికి ఈ సంగతులన్నీ జ్ఞాపకం వుండజాలవు, ఎమీ జరగనిదానిని గురించి అనేక పేజీల కథను జ్ఞాపకం పెట్టుకోవడం అసాధ్యం. ఆ కుట్రలో పాల్గొన్నవాడే ఆ గాథ అంతా తేలికగా జ్ఞాపకం వుంటుంది. బాడ్గే చాలా ధైర్యంగా, తాపీగా విస్పష్టంగా తన వాఙ్మూలాన్ని ఇచ్చారు. ఏడు రోజులపాటు ధైర్యంగా క్రాసు పరీక్షకు నిలబడగలిగాడు. ఇక బాడ్గే సాక్ష్యంలో చెప్పినవాటిని ధృవపరచడాన్నిగురించి ఒక్కమాట. కొన్ని సందర్భంలో వేరే ధృవపరచడం అక్కరలేకుండా అప్రూవర్ చెప్పినదానిని ఆమోదించిన కేసులు లేకపోలేదు. కాని ఈ కేసులో ఆ అంశాలు ధృవపరచబడినవి కూడా ఈ ధృవపరచడం చాలనో చాలదో కోర్టువారే నిర్ణయించాలి.

సినిమాతార సాక్ష్యం

పూనా సినిమాతార మిస్ మోదక్ చెప్పిన సాక్ష్యాన్ని గురించి ప్రసంగిస్తూ, జనవరి 14 వ తేదీన ఆమె తన కారులో గోడ్సే, ఆప్టేలను సావర్కార్ సదన్ దగ్గర దించిందని అంటూ, వారు ఆనాడు సావర్కార్‌ను కలుసుకున్న ఫలితమే తిరిగి మరొకదఫా సావర్కార్‌ను కలుసుకోవాలని బాడ్గేతో చెప్పడం జరిగిందని అన్నారు. గోడ్సే, ఆప్టేల ప్లీడర్లు మిస్ మోదక్‌ను క్రాసు ఎగ్జామిన్ చేయకపోవడాన్ని బట్టి చూస్తే తాము సావర్కార్‌ను కలుసుకున్నట్లు గోడ్సే, ఆప్టేలు అంగీకరిస్తున్నారన్న మాటేగదా అన్నారు కనక జనవరి 14 వ తేదీ సాయంకాలం గోడ్సే, ఆప్టేలు సావర్కార్‌ను కలుసుకున్నారు.

ఆ తరువాత దీక్షిత్ మహారాజ్ సాక్ష్యాన్ని గురించి వివరిస్తూ, బాడ్గే చెప్పిన దాన్నిబట్టి జనవరి 14 15,17 తేదీలలో వారు దీక్షిత్ మహారాజ్‌ను కలుసుకున్నారు. 15 వ తేదీన కొంత మందుగుండు తీసుకొని వెళ్లారు. తరువాత ఒకటి రెండు రివాల్వర్లు కావాలని గోడ్సే, ఆప్టేలు దీక్షిత్ మహరాజ్‌ను అడిగారు. తాము ఒక ముఖ్యమైన పనిమీద వెళుతున్నామని కూడా దీక్షిత్ మహరాజ్‌తో అన్నారని బాడ్గే చెప్పారు. దీనికి తగినట్లు దీక్షిత్ మహరాజ్ చెప్పిన సాక్ష్యంలోని కొన్ని భాగాలను ఉదాహరించారు. ఆగస్టు 15 వ తేదీన గోడ్సే, ఆప్టే, బాడ్గేలు తన ఇంటికి వచ్చిన మాట నిజమేనని, మందుగుండు పంచికూడా ఇచ్చారని, రివాల్వర్లు కూడా అడిగారని దీక్షిత్ మహరాజ్ చెప్పాడు గనుక, బాడ్గే చెప్పిన సాక్ష్యంలో ఈ భాగం ధృవపరచబడింది కదా అన్నారు.

దీక్షిత్ మహరాజ్ సాక్ష్యంలో సంఘటనలు, సమావేశాలు తేదీలను గురించి కొంత తికమక వున్నదని, కుట్రలో దీక్షిత్ మహరాజ్‌కు పాలు లేదు గనక ఈ తికమక జరిగిందని, కాగా బాడ్గే ప్రధానుడు గనక, అతనికి తేదీల వారీగా సంఘటనలు జ్ఞాపకం వున్నవని అంటూ, దీక్షిత్ మహరాజ్ కాంగ్రెసు వాది గనక అలాంటి సాక్ష్యం చెప్పాడని, ముద్దాయిల ప్లీడర్ల వాదన సరికాదని, తాను కాంగ్రెసువాదిని కాదని దీక్షిత్ మహరాజ్ స్వయంగా కోర్టుతో చెప్పుతున్నాడని అన్నారు.

తాను రక్షింపబడటానికి పోలీసుల భయంవలన దీక్షిత్ మహరాజ్ అలా సాక్ష్యం చెప్పాడన్న వాదనకూడా సరికాదని అంటూ తనతప్పుకు తగిన విధంగా, తనపాలుకు సంబంధించినంత వరకు ఆయన సాక్ష్యం చెప్పాడని, హిందువుల రక్షణకు ఆయుధాలు, మందుగుండు కూడా సేకరించినట్లు ఒప్పుకున్నాడని అంటూ ఒక మతం నాయకుడుగా హిందువులకు ఆయన సహాయం చేయడం భావ్యమేనని అన్నారు. ముద్దాయిలపై ఆయనకు వ్యతిరేకభావం లేదని, ఈ నేరంతో ఆయనకు సంబంధం లేదని, అదిగాక ముద్దాయిల ప్లీడర్లు ఇలాంటి విషయాలనుగురించి సూచనప్రాయంగానైనా దీక్షిత్ మహరాజ్‌ను క్రాసు ఎగ్జామిన్ చెయలేదని అంటూ దీక్షిత్ మహరాజ్ సాక్ష్యం కోర్టువారు అంగీకరిస్తే అప్రూవర్ బాడ్గే సాక్ష్యం ధృవపరచబడినట్లే నని పేర్కొన్నారు.

బొంబాయి టాక్సీ డ్రైవరు చెప్పిన సాక్ష్యాన్ని పేర్కొంటూ ఇతను తనకారులో ఆప్టే, గోడ్సే, బాడ్గేలను జనవరి 17 వ తేదీ ఉదయంనుంచి మధ్యాహ్నంవరకు అనేక ప్రాంతాలకు తీసుకొనివెళ్ళినట్లు తెలియజేశాడని అంటూ వీరు వెళ్ళిన ప్రాంతాల విషయంలో టాక్సీ డ్రైవరు సాక్ష్యానికి, బాడ్గే సాక్ష్యానికి కొద్దిభేదంవుండని అంటూ మొత్తంమీద టాక్సీడ్రైవరు చెప్పినసాక్ష్యం,అప్రూవర్ బాడ్గే చెప్పిన సాక్ష్యం ఒకే విధంగా వున్నదని అన్నాడు. వీరు ముగ్గురు ప్రథమంగా పూరకర్, కాశే, పట్నాకర్ అనే వారిని కలుసుకున్నారని, వీరుకూడా కోర్టుకువచ్చి సాక్ష్యంచెప్పుతూ గోడ్సే, బాడ్గే, ఆప్టేలకు తాము కొంత సొమ్ము ఇచ్చినట్లు అంగీకరించారని వివరిస్తూ, ఆప్టే ఈ విషయాన్ని తన వాఙ్మూలంలో నిరాకరించాలని తెలియజేశారు.

సావర్కార్ సదన్, భువరేశ్వర్ ప్రాంతాలు మినహా మిగిలిన ప్రాంతాలకు తాము వెళ్ళినమాట నిజమేనని గోడ్సే, ఆప్టేలు అంగీకరించారని, కాగా దీక్షిత్ మహరాజ్ సావర్కార్‌లను కలుసు కొన్న విషయాన్ని మాత్రమే వారు కాదంటున్నారని, కనక టాక్సీ డ్రైవరు సాక్ష్యాన్ని కోర్టువారు నమ్మవలసిందేనని, కనకనే బాడ్గే సాక్ష్యాన్ని టాక్సీ డ్రైవరు ధృవపరచాడని పేర్కొన్నారు.

ఢిల్లీ ప్రయాణం

ఆప్టే, గోడ్సేలు జనవరి 17 వ తేదీన బొంబాయినుంచి ఢిల్లీకి విమానంమీద వెళ్ళిన సంగతి నిజమేనని దాదామహరాజ్ ధృవపరచాడని విమానాశ్రయం ఉద్యోగి శ్రీ జయరామన్‌కూడా గోడ్సే, ఆప్టేలు 17 వ తేదీన, 22 వ తేదీన విమానప్రయాణానికి కొన్న టిక్కట్లను కోర్టులో దాఖలుచేశారని తెలియజేశారు.

దాదామహరాజ్ చెప్పిన సాక్ష్యాన్నిగురించి వివరిస్తూ, ఆయన పండరిపూర్ వెడుతూవుండగా ఆప్టే తనను కలుసుకోదలచినట్లు ఒక మనిషిచేత కబురు పంపించాడని, ఆమనిషి కార్కరే అని అన్నాడు. గోడ్సే, ఆప్టే, దాదామహరాజ్ కలిసి సంభాషిస్తూ వున్నప్పుడు "మీరు మాటలు చెబుతారు పనులు చేయరు" అని దాదా మహరాజ్ అనగా "సరే ఆ పని జరిగినప్పుడు చూస్తారుగా" అని ఆప్టే చెప్పినట్లు దాదామహారాజ్ చెప్పిన సాక్ష్యం కోర్టువారు గమనించాలని అంటూ "మీరు శాంతంగా గాంధీజీ ప్రార్థన సమావేశం దగ్గర వ్యతిరేక ప్రదర్శనం జరపదలచినప్పుడు, ఆ విషయం దాదామహారాజ్‌కు చెప్పకుండా వుండవలసిన అవశ్యకత లేదు కదా. దాదా మహారాజ్‌కు వీరికి వున్న సంబంధాన్నిబట్టి అదేదో పెద్ద కార్యం" అయివుండాలని అంటూ, దాదామహారాజ్ చెప్పిన సాక్ష్యాన్ని కోర్టువారు అంగీకరిస్తే, గోడ్సే ఆప్టేలు శాంతంగా గాంధీజీ ముందు వ్యతిరేక ప్రదర్శనం జరపదలచారన్న విషయం అంగీకరించడానికి వీలులేదని అంటూ, ఈ విషయాన్ని గురించి గోడ్సే ప్లీడరు దాదామహారాజ్‌ను క్రాసు ఎగ్జామినేషన్‌లో ఒక్క ప్రశ్నకూడా అడగలేదని అన్నారు.

జనవరి 17 వ తేదీన కార్కరే ఢిల్లీ చేరి హిందూమహాసభ భవనందగ్గరకు వెళ్ళాడనీ, అక్కడికే బాడ్గే, శంకర్, గోపాల్ గోడ్సేలు కూడా వెళ్ళడం మామూలు అనీ, వారంతా అక్కడ సమావేశం అవుతూవుంటారని అంటూ తాను హిందూమహాసభ వ్యవహారంమీద ఢిల్లీ వెడుతున్నట్లు కార్కరే అమ్ముకర్‌తో చెప్పిన విషయం గమనించాలని, అమ్ముకర్ తన సాక్ష్యంలో జనవరి 19 వ తేదీన హోటలుగదికి వచ్చినప్పటికి కార్కరే, మదన్‌లాల్, మరొకరూ కలిసి అక్కడకు వచ్చారనికూడా చెప్పాడని వివరించాడు. ఆ నాడు మదన్‌లాల్ వివాహం విషయాన్నిగురించి తాము అలందరి వెడుతున్నట్లు కార్కరే చెప్పాడని అమ్ముకర్ తన సాక్ష్యంలో తెలియజేశాడనీ, అలాంటి తప్పుడు సమాధానం చెప్పడానికి కారణం ఏదోవిధంగా అమ్ముకర్‌ను వదిలించుకోవాలని చూడడమేనని తెలియజేశాడు. ఆనాడు షరీఫ్ హోటలుకు వచ్చినది మదన్‌లాల్ అన్న విషయం అమ్ముకర్ చెప్పినప్పటికి, తాను ఢిల్లీలో జనవరి 19 వ తేదీన లేనని గోపాల్‌గోడ్సే చెప్పుతున్నాడనీ, ఈవిషయం నమ్మకూడదని వివరిస్తూ పూనా వాస్తవ్యులు కరత్, వాంగోర్, షిలాన్‌లు బాడ్గే చెప్పిన విషయాలను ధృవపరుస్తూ సాక్ష్యం చెప్పారని అన్నారు.

బిర్లా భవనం దగ్గరవున్న సాక్షులు చెప్పిన సాక్ష్యాన్ని గురించి వివరిస్తూ, టాక్సీ డ్రైవరు సురజిత్‌సింగ్ సాక్ష్యాన్నిగురించి పేర్కొంటూ, జనవరి 20 వ తేదీ సాయంకాలం తన టాక్సీలో రీగల్ టాకీస్‌నుంచి బాడ్గే, శంకర్, ఆప్టే, గోపాల్‌లను బిర్లా భవనానికి తీసుకొని వెళ్లానని సాక్ష్యంలో చెప్పి, వారిని కోర్టువారి ముందు గుర్తుపట్టాడని అన్నాడు. టాక్సీని ఫలానాచోట ఆపమని ఆప్టే డ్రైవరుతో చెప్పాడు. గనక, ఆ స్థలాన్ని ముందుగా ఆప్టే చూచి వచ్చాడన్నమాట అని ఉద్ఘాటించాడు. టాక్సీని తిప్పి తీసుకొని వచ్చేటప్పుడు నాథూరాం గోడ్సే ముందు సీటులో కూర్చున్నాడని, బాంబు ప్రేలగానే "పోనీ-పోనీ" అని ఆదుర్దాగా వీరు చెప్పారనికూడా అంటూ, ఆ టాక్సీ డ్రైవరు సాక్ష్యం నమ్మవలసిందేనని అన్నాడు.

"నూతన ప్రణాళికలకు స్థిమిత పరిస్థితులు, ప్రజా సహకారం ముఖ్యావసరం:" మంత్రి శ్రీ కళా వెంకటరావుగారి హెచ్చరిక

(మన విలేఖరి)

బందరు, డిసెంబర్ 4—

మద్రాసు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటావుగారు భీమవరంనుంచి వచ్చి కాంగ్రెస్ మిత్రులు ప్రభుత్వోద్యోగులతో కలిసి బందరుకు వచ్చారు. రహదారి బంగాళావద్దకాంగ్రెస్ సేవాదళంవారు మంత్రికి సైనిక వందనం చేశారు.

భోజనానంతరం మంత్రి ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ, ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ, నేషనల్ కెమికల్సు సంస్థలను చూశారు. రాత్రి 7 గంటలకు పురమందిరావరణలో జరిగిన పెద్ద బహిరంగసభలో ఆయన ఉపన్యసించారు. బందరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాశీనాధుని పూర్ణమల్లిఖార్జునుడుగారు సభకు అధ్యక్షత వహించారు. పట్టణ, జిల్లా కాంగ్రెస్ సంఘాలు మంత్రికి సన్మానపత్రాలు సమర్పించారు

మంత్రి తన ఉపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు:

"ఏ పురమందిరావరణలో 28 ఏండ్లక్రితంనేను రాజకీయదీక్షబూని రంగంలోకి దూకితినో ఆ పురమందిరావరణలో నేడు ఉపన్యసించగల భాగ్యం కలిగినందుకు గర్విస్తున్నాను. స్వాతంత్ర్యం సంపాదించాము. ఏడాదిగడచింది. కాని, సుఖశాంతులు మృగ్యమైనవి. గాంధీజీ కలలుకన్న రామరాజ్యం ఎంతో దవ్వునవున్నది. ఈనాడు జరిగిన మార్పు తెల్లదొరల స్థానంలో మేము రావడమే అంతే, తెల్లవారు దేశాన్ని అయోమయావస్థలో వదలివెళ్ళారు. బెంగాల్ కరువువల్ల 30 లక్షల మంది మరణించారు. నాటినుంచి ఒకటి తరువాత ఒకటి వరుసగా అన్నివస్తువుల కరువైపోతున్నవి. జనాభా విపరీతంగా పెరుగుతున్నది. పంటభూమిమాత్రం పెరగడంలేదు. అది అభివృద్ధికావాలంటే రామపాదసాగర్, తుంగభద్రా మున్నగు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములు వెంటనే ప్రారంభించాలి అందుకు కోట్లకొలది డబ్బు కావాలి. సాలీనా రాష్ట్ర ఆదాయం 40 కోట్లు. కేంద్ర ఆదాయం 200 కోట్లు. ఇకశరణ్యం అప్పు చేయడమే. దేశంలో విరివిగా అప్పుయివ్వగల ధనికులులేరు. పరదేశాలనుంచి అప్పు చెయ్యాలి. అందుకు మన గౌరవప్రపత్తులు అంతర్జాతీయంగా పెరగాలి. దేశంలో శాంతి భద్రతలు నెలకొనివుంటేతప్ప మనలను పరాయి దేశాలవారు గౌరవంతో చూడరు. అప్పుడుగాని అప్పు పుట్టదు. అప్పు ఎట్లా తీరుస్తామా అనే భయం అక్కరలేదు. ప్రణాళికలన్నీ పూర్తిఅయి ప్రజల ఆదాయం పెరిగితే ఎంతైనా ఆర్థికాభివృద్ధి కలుగుతుంది.

"ప్రస్తుత ఒడుదుడుకుల పరిస్థితులలో దేశంలో అనేక"ఇజమ్‌లు"బయలుదేరుతున్నాయి కాంగ్రెస్‌వారు ఎరిగినది. ఒకటే "ఇజమ్" అది గాంధిఇజమ్ మట్టిలోనుంచి మానవులను సృష్టించి, రక్తబిందువు చిందకుండా స్వరాజ్యం సంపాదించి, తాను నమ్మిన సిద్ధాంతానికే బలి అయిన మహాత్ముడు చూపిన మార్గమే మనకు శరణ్యం. ఆమార్గాన్ని అనుసరించి దేశంలో సుఖశాంతులను సుస్థిరంగా నెలకొల్పడానికి యావన్మంది నడుము కట్టాలి"

తరువాత మంత్రిగా జమీందారీ బిల్లును గూర్చి విపులంగా ముచ్చటించారు. కౌలువిధాన సంస్కరణ, ఇరిగేషన్, భూమిశిస్తు సంస్కరణ మున్నగు బిల్లులను గూర్చి కూడా చెప్పారు శ్రోతలు అడిగిన ప్రశ్నలకు సమాధాన మిచ్చిన మీదట సభ ముగిసింది.

గాంధీజాతీయ స్మారకనిధికి ప్రతి ఒక్కరు 10 రోజుల నికర ఆదాయం జనవరి 30 వ తేదీ నాటికి ఆయాప్రాంతాలలోని కాంగ్రెసుసంఘాలకు అందజెయ్యవలసిందిగా మంత్రి హెచ్చరించారు.

పౌరసన్మానం

మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారికి బందరు పురపాలక సంఘం తరఫున చెయిర్మన్ శ్రీ వాల్లపల్లి అచ్యుతరామయ్యగారు సన్మానపత్రం సమర్పించారు.

సన్మాన పత్రానికి సమాధానమిస్తూ శ్రీ వెంకట్రావుగారు ఈ విధంగా తెలియజేశారు:

"జాతీయ విద్యాలయం బందరులో నడిచింది డాక్టర్ పట్టాభి, ముట్నూరి కృష్ణారావుగార్ల గంభీరోపన్యాసాలు నన్ను కాంగ్రెసు వైపునకు ఆకర్షించినవి. చదువు మానివేసి రాజకీయ రంగంలో ప్రవేశించాను. బందరును నేను మరచిపోలేను.

"మనకు కోస్తా విస్తారంగావున్నది. బందరు రేవును వృద్ధిచెయ్యడం విషయమై ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నది. అధికాహారోత్పత్తికి చేపల పరిశ్రమ అత్యవసరం. ఈమధ్య జరిగిన మంత్రి వర్గ సమావేశాలలో ఈ విషయమై పథకాలు ఆలోచించబడినవి. లోతునీటి చేపలను పట్టడానికి పడవలను, చేపలను నిల్వచెయ్యడానికి ప్రిజరేటర్లను కొనడానికి ఏర్పాటులు జరుగుతున్నవి.

"ఆంధ్రదేశానికి కంతకూ జ్యోతివలె వెలిగిన ఆంధ్రజాతీయ కళాశాల కారణాంతరాలవల్ల పనిలేక నిలిచిపోవడం శోచనీయం. డాక్టర్ పట్టాభిగారు దాని అభివృద్ధికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ఆలోచనలు జరుపుతున్నారు.అవిఫలించినచో అచిరకాలంలో ఇక్కడ అభివృద్ధికరమైన టెక్నాలాజికల్ స్కూలును స్థాపించడానికి అవకాశం ఉంటుంది "అచ్చట పుట్టిన చిగురు కొమ్మైన చేవ" అన్నట్లు బందరులో స్థాపింపబడిన సంస్థలన్నీ అభివృద్ధిచెంది భారతదేశమంతటా పేరు పొందుతున్నవి. వాటిని ప్రభుత్వం అభిమానించగలదు.

"మునిసిపాలిటీవారి అవసరాలు ఏ గ్రామానికి వెళ్లినా ఒకటే మాదిరిగా వుంటాయి. డ్రెయినేజీ వగైరా సౌకర్యాలు జరగాలంటే అవి నెరవేరే వరకు స్థానికసంస్థలవారు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూనే వుండాలి. మీరు కోరిన ఆయా విషయాలు నాకు సంబంధించినవి కాకపోయినా నా తోటి మిత్రులకు తెలియజేసి చేతనైన సాయంచేస్తాను."

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ వర్కర్ల సమావేశం

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ఈ పట్టణానికి వచ్చిన అవకాశాన్ని పురస్కరించుకొని తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు వర్కర్ల సమావేశం నిన్నరాత్రి డాక్టర పట్టాభిగారి భవనంలో ఏర్పాటు చెయ్యబడింది. వర్కర్లలో వివిధ దృక్పథాలకు సమన్వయం సాధించాలన్న ఉద్దేశంతో విపరంగా చర్చలు జరిగినవి. ముఖ్యంగా అంతకంతకు మితిమీరిపోతున్న కమ్యూనిస్టు ప్రమాదాన్ని అరికట్టడానికి ప్రభుత్వం, ప్రజలు ఏవిధంగా పరస్పర సహకారంతో కృషి చెయ్యవలసిందీ చర్చింపబడింది.

మంత్రి సలహాపై జిల్లాలో వివిధ వర్గాలమధ్య సామరస్యాన్ని కుదర్చడానికి, నిరివిగా కాంగ్రెస్

(మిగతా 7 వ పేజీలో)

శ్రీ గురజాడ అప్పరాయ వర్ధంతి

విజయవాడలో

విజయవాడ, డిసెంబరు 1—

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యాన విన్న యిక్కడ శ్రీ గురజాడ అప్పారావు గారి వర్ధంత్యుత్సవం జయప్రదంగా జరిగింది. శ్రీరంగం శ్రీనివాసరావుగారు సభకు అధ్యక్షత వహించారు.

అధ్యక్షుల శ్రీ గురజాడ అప్పారావుగారి రచనలలోని విశిష్టతను ప్రశంసిస్తూ ఆయన తన చుట్టూ ఉన్న ప్రజల నిత్యజీవితాన్ని నిశితంగా పరిశీలించి వారి వూహలను ఉద్రేకాలను అర్థం చేసుకుని ప్రజాజీవితాన్నీ, ప్రజా హృదయాన్నీ ప్రతిబింబించారనీ. అంతవరకూ సాంప్రదాయ సిద్ధంగా వస్తున్న కృత్రిమ గ్రాంధిక శృంఖలాలను ఛేదించి, తెలుగు సాహిత్యంలో స్వతంత్ర పంధాను స్థాపించారనీ, ఆయన రాదిక గ్రంథాలు వ్రాయక పోయినా ప్రత్యక్షరం మననం చేసుకోదగినదిగా రచించారనీ అన్నారు.

సభా ప్రారంభకులు శ్రీ శ్రీరంగం నారాయణ బాబుగారుమాట్లాడుతూ, గురజాడ మహాకవి మన అభ్యుదయ సాహిత్యానికి వాల్మీకివంటివారనీ, నిజంగా ఇదే తెలుగు సాహిత్యమనీ, నందన వనాలపైగాక, కష్టజీవుల కుటీరాలపై తన దృష్టిని కేంద్రీకరించారనీ చెప్పారు.

శ్రీ వాసిరెడ్డి భాస్కరరావుగారు తమ ప్రసంగంలో మృచ్ఛకటికం, నాగానందం, కన్యాశుల్కం నాటకాలలోగల పోలికలను తెలియజేశారు. కొందరు విమర్శకులు యిది ప్రచారక రచన అంటారనీ, ప్రతి ఉత్తమ రచన ఉత్తమ ప్రచారమే నని ఉద్ఘాటిస్తూ, యిందుకు కాళిదాస శాకుంతలాన్ని భవభూతి ఉత్తర రామచరిత్రను ఉదహరించారు.

శ్రీ పి. వి. కృష్ణారావుగారు గురజాడ మహాకవి విశిష్టతను గురించి ప్రసంగించారు.

శ్రీ వారణాసి కృష్ణమూర్తి ("తెలుగుదేశం"—సహాయ సంపాదకులు) గారు గురజాడ మహాకవి రచనలలోని జాతీయమైన కళాఖండాలను ఎత్తి చూపారు.

శ్రీ మూతవేటి వెంకటేశ్వరరావుగారి ధన్యవాదమ్ముతో అధ్యక్షుని తుది పలుకులూ, సభను ముక్తాయించినవి.

కాకినాడలో

నవంబర్ 30 వ తేదీ సాయంత్రం పైడాలాడ్జిస్ ఆవరణలో మహాకవి గురజాడ అప్పారాయిఅవారి వర్ధంతి సభ పటణ పత్రికా రచయితల సంఘం ఆధ్వర్యాన జరిగింది. శ్రీ కనకదండి గోపాల కృష్ణశాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఆర్. వి. యన్. శాస్త్రి, వాద్రేవు గోగిపంతులుగారలు ప్రసంగిస్తూ, అప్పారాయ గారు ఆంధ్ర సాహిత్యంలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించి, విద్రాణమైవున్న జాతికి విజ్ఞానం ప్రసాదించారన్నారు. కార్యదర్శి అభినందనాలతో సభ ముగిసింది.

రాగిగుంటలో

మహాకవి శ్రీ గురజాడ అప్పారావుగారి వర్ధంత్యుత్సవం నవంబర్ 30 వ తేదీని జరుపబడింది. సాయంత్రం 5 గంటలకు పంచాయితీ బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ బి. ఎన్. కృష్ణారావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ ఆర్. శ్రీనివాసులుగారు శ్రీ అప్పారావుగారి జీవితాన్ని గురించి, ఆయన ఆంధ్రులలో చైతన్యం కలిగించిన విధానాన్ని గురించి ఉపన్యసించారు. మహాకవి గేయాలలో కొన్నింటిని చదివి, వాటి భావాలను తెలియజేశారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 3—

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల యూనియన్ ఫెడరేషన్ ద్వితీయ మహాసభ డిసెంబర్ 5 వ తేదీన ఢిల్లీలో జరుగుతుంది. యు. పి. అసెంబ్లీ స్పీకర్ బాబూ పురుషోత్తమదాస్ టాండన్ సభను ప్రారంభిస్తారు. ప్రొఫెసర్ కె. టి. షా అధ్యక్షత వహిస్తారు. (యు. పి. ఐ.)

(6 వ పేజీ తరువాయి)

జాతీయం సాగించడానికి, కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరపడానికి విగుప నభ్యంలో ఉక ఉపసంఘాన్ని స్థాపించడానికి సమావేశానికి హాజరైన దాదాపు 150 మంది నభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. ప్రభుత్వం ఈ ఉపసంఘానికి సర్వవిధాల సాయం చెయ్యగలదని శ్రీ వెంకట్రామాగారు చెప్పారు.

ఉపసంఘానికి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు అధ్యక్షులు; శ్రీకోడాలి అంజనేయులుగారు కార్యదర్శి; శ్రీ కామినేని వెంకటప్పయ్యగారు, శ్రీ నాగలంకిరెడ్డిగారు (జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు). టి శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ గారు (ఎం. ఎల్. ఏ.) సభ్యులు.

ఉయ్యూరులో గాంధీజీ విగ్రహ ప్రతిష్ఠాపన

ఉయ్యూరు, డిసెంబర్ 1—

ఈ గ్రామంలోని శ్రీ ఏకాంబరేశ్వర పిక్చర్ ప్యాలెస్ వారి యాజమాన్యాన రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారిచే గాంధీ శిలావిగ్రహం ప్రతిష్ఠింపబడింది. ఈ సందర్భంలో పురప్రముఖులు మంత్రిగారికి ఘన స్వాగతమిచ్చారు.

జిల్లానాయకులు సర్దార్ మదుపిళ్ళచిట్టిగారు జాతోత్సవం చేశారు.

శ్రీయుతులు, ఆర్. యన్. మలయప్పన్ (జిల్లా కలెక్టర్) మాగంటి అంకినీడు, గొట్టిపాటి బ్రహ్మయ్య, అద్దుమిల్లి సుబ్రహ్మణేశ్వరరావు, వల్లభనేని రామబ్రహ్మం, వడ్డ శోభనాద్రి యార్లగడ్డ వెంకట కృష్ణయ్య శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగార్లు మంత్రితో కూడా ఉన్నారు.

స్థానిక సంస్థలు మంత్రికి విన్నపాలను సమర్పించారు. మంత్రి గాంధీజీ ఆశయాలను గురించి ప్రసంగించారు సభకు సుమారు పదివేలమంది హాజరైనారు సభానంతరం శ్రీ ఏకాంబరేశ్వర పిక్చర్ పాలెస్ యాజమానులు, ప్రముఖ కాంగ్రెస్ సేవకులు, శ్రీ రామినేని బుచ్చిబాబుగారు రెండువందలమందికి అల్పాహార విందు చేశారు.

రూపవాణి

ఫిలిం విమర్శలు ★ ★ ★

ఏ చలనచిత్రాన్నైనా విడుదలచెయ్యడానికి ముందు వర్మాతలు ముందుగా ఆ చిత్రాన్ని పత్రికా రచయితలకు చూపడం పరిపాటి అయిపోయింది.

చిత్రాన్ని చూచినతర్వాత పత్రికా రచయితలు విమర్శించడం. ఆ విమర్శనే ఆధారంగాగొని కొంతమంది ప్రజలు చిత్రాన్ని చూడడమా, మానడమా అనే విషయాన్ని నిర్ణయించుకోవడం. కొంతమంది విమర్శలోని సత్యాన్ని పరిశీలించే కుతూహలంతో దర్శించడం, మరికొంతమంది—పత్రికలమాట ఎలావున్నా, తమమటుకు తామే-నిర్దిష్టంగా ఏ ఉద్దేశాలులేకుండా చిత్రాన్ని చూడడం కద్దు.

ఈ విమర్శలు రకరకాలుగా వుంటాయి. కొంతమంది కథనూరా పూర్తిగా వివరిస్తారు కొందరు కథను వదిలివేసి, చిత్రంలోని భాగాలను నిరూపించడంతోనే సరిపుచ్చుతారు కొంతమంది అనవసరంగా దూషించడం. కొందరు అలాగే దూషించడం కూడా లేకపోలేదు.

చలనచిత్రం విమర్శలో ఎలావుండాలనేది ఒక పెద్ద ప్రశ్న. చిత్రం బాగుందంటే - మొత్తంమీద అంతా డైరెక్టర్ ప్రతాపం క్రిందనే చెల్లుబడి అయిపోతూ వుంటుంది. మంచి బాధ్యత నెలా దర్శకునికి అంటకడతారో, చెడ్డ విషయాన్నికూడా అలాగే డైరెక్టర్‌పై త్రోసివేస్తారు.

చిత్రం విజయం పొందాలంటే ఒక్క నిర్మాత-ఒక దర్శకుడు-తెలివైనవారైతేనే సరిపోదు. కథ, నటీనటుల అభినయకౌశలం, ఛాయా, శబ్దగ్రహణాలు, సంగీతం, ఎడిటింగ్, ప్రాసెసింగ్-అన్నీ సలక్షణంగా, సక్రమంగా వుండాలి.

ప్రతిచిత్రంలోను ముందు మనం క్రెడిట్ టైటిల్స్ చూస్తాం. ఆ టైటిల్స్‌తో ఫొటోగ్రఫీ, సౌండ్, ఎడిటింగ్, మేకప్ మొదలైనవి ఎవరు చేశారో, వారి పేర్లు వుంటాయి. అయితే డైరెక్టర్ పేరును గమనించినంత శ్రద్ధతో ప్రేక్షకులు వీటిని చదవక నేపథ్యంలో వినిపించే సంగీతంపట్ల—ఆ తరవాత తాము చూడబోయే కథపట్ల మాత్రమే శ్రద్ధ వహిస్తారు.

విమర్శకులు సర్వసాధారణంగా కథ, నటీనటుల అభినయం, కథలోని సన్నివేశాలు-వీటికి మటుకే ప్రాధాన్యం ఇస్తారు.

ప్రతిచిత్రానికి కథ అనేదివుంటుంది. ప్రతి నవలకీ కథ వున్నదే అయితే, నవలకీ, చలనచిత్రానికీ తేడావుంది. నవలలోని చమత్కారం వేరు, చిత్రం చమత్కృతివేరు, రెండింటి తరహాకు విశిష్టమైనది ఒకటివుంది. నవలను వ్రాసేనేర్పు-చిత్రానికి ప్రదర్శించేనేర్పు-ఈ నేర్పునే టెక్నిక్ అంటాం.

చలనచిత్రంలోని వేర్వేరు శాఖలకు నియుక్తులైన టెక్నీషియనులు—అంతా తమ వ్యక్తిగత కౌశలాన్ని ప్రదర్శించాలి. ఫ్యాక్టరీలో యంత్రాల్లా కాని, మోటార్‌కార్ల సాండర్డ్ పార్టులవలె యంత్ర విభాగాలనుగాని కళ్ళుమూసికొని తయారుచేసినటు గాక, తమ ప్రతిభను ఉపయోగించి పనిచెయ్యాలి

ఒక చిత్రంలో ఒక నటుడు విషాదాన్నో, వియోగాన్నో అభినయించి, ప్రేక్షకులలో ఉద్వేగాన్ని లేపి, కన్నీరు తప్పనిసరిచెయ్యగలిగినదంటే, ఆ సన్నివేశ స్ఫూర్తికి క్లోజప్‌షాట్‌తో. లైటింగ్ ఎఫెక్టుతో శోభతెచ్చిన కెమెరామాన్‌ను అక్కడ సన్నివేశం చెడకుండా తగినట్లు కత్తిరించిన ఎడిటర్‌ను విమర్శకులు గుర్తించరు. కథలో ఏమున్నా బాగాలేకపోతే డైరెక్టర్‌పై అకుంఠితంగా విమర్శకులు, టెక్నిక్‌లో లోపాన్ని సులంభంగా వదిలివేస్తారు.

సామాన్యంగా ఫోటోగ్రఫీ బాగుంది, రికార్డింగ్ కొంచెం లోపభూయిష్టం, సెట్టింగులు బ్రహ్మాండంగా వున్నాయని ఒక వాక్యాన్ని కాకతాళీయంగ్ వ్రాస్తారేగాని విమర్శకులు వాటికి ఈయవలసిన ప్రాధాన్యం ఇవ్వరు. కథ, అభినయం, డైరెక్షన్‌లకు ఎన్నిమార్కులివ్వవచ్చో, టెక్నిక్‌కు కూడా అన్నిమార్కులు యివ్వవచ్చు.

కథను, గురించి డైరెక్షన్‌ను గురించి, సంగీతాన్ని గురించి ప్రేక్షకుడు తెలుసుకొనగోరితే—ఫోటోగ్రఫీ, సౌండ్ మొదలయిన వాటిపట్ల కూడా ఎందుకు అభిరుచి కలిగించరాదు? ఒక చిత్రం అద్భుతంగా వుందంటే, ఆ చిత్రం కళాప్రాశస్త్యానికి పాటుపడ్డ టెక్నీషియనులను కూడా ఎందుకు సమానంగా ప్రశంసించరాదు.

వీటి విషయంలోకూడా ప్రేక్షకులకు అభిరుచి కలిగితే, వీటి మంచి చెడ్డలను కూడా ప్రజలు విమర్శించగలిగితే టెక్నిక్ ప్రమాణంకూడా హెచ్చుతుంది.

చిత్రాన్ని విమర్శించి, పరిశ్రమాభివృద్ధికి కృషి చెయ్యగోరే విమర్శకులు వీటిని టెక్నిక్‌నుకూడా విమర్శించాలి.

హాలీవుడ్ స్టుడియోలలోను టెక్నీషియనులు అమెరికన్ సినిమా ఫోటోగ్రఫర్స్ సొసైటీని స్థాపించి, టెక్నీషియనుల పట్ల మాసపత్రికలు ఉన్న అలక్ష్యభావాన్ని తగ్గించడానికి, టెక్నీషియనులకు కూడా తగు ప్రోత్సాహం కలిగించడానికి ఒక పబ్లిక్ రిలేషన్స్ శాఖను "అమెరికన్ సినిమాటోగ్రాఫర్" అనే పత్రికను ఏర్పాటు చేశారు.

ఆల్‌ఫ్రెడ్‌హిచ్‌కాక్ చిత్రం తీశాడంటే ఓ, వస్తుగా ఉండటుగానే ప్రేక్షకులు, అలాగే ఫలానా అతడు ఫోటోగ్రఫీ డైరెక్టర్ అంటే చిత్రం అత్యద్భుతంగా వుండగలదనే విశ్వాసానికి రావాలి.

చిత్రనిర్మాణంలో సగంబాధ్యతగల కథ అభినయ సన్నివేశాలకే విపరీతంగా ప్రాధాన్యం ఇచ్చి, అంత బాధ్యతవహించే టెక్నీషియనులను విస్మరింపడం సమంజసంకాన్నేరదు.

మదరాసులోని బ్రిటిష్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ ఉద్యోగి మిస్. హీప్, సినీటెక్నీషియన్స్ అసోసియేషన్‌వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ, ఫిలిం విమర్శ విషయమై చేసిన సూచనలు గమనించదగ్గవి.

విమర్శకులు టెక్నిక్‌కూడా తెలిసినవారై వుండాలనీ, కథను పూర్తిగాగాక, దానిలోని ఆకర్షణ భంగపడకుండా కొంచెంగా సూచించి, నిష్పాక్షికమైన—నిర్మాణాత్మకమైన విమర్శలు చెయ్యాలని అన్నారు.

చిత్రం అర్థికంగా విజయం పొందుతుందా మానుతుందా అనే విషయాన్ని విమర్శకులు దృష్టిలో పెట్టుకొనక, ఒకనటి, లేదా నటుడు, కెమేరామాన్, ఇతర టెక్నీషియనులు ఇదివరలో చూపిన కౌశలాన్ని మించినది, లేక దిగజారినది చెప్పాలన్నారు.

బ్రిటన్‌లో ముందుగా లండన్‌లని వెస్టెండ్‌లో ఏ థియేటర్‌లోనో చిత్రాన్ని చూపిస్తారనీ, విమర్శకులు ప్రజాభిప్రాయాన్ని వివరించక, ప్రజాభిమతాన్నే దిద్దుతారనీ ఆయన అన్నారు.

కాగా విమర్శకులుకూడా చిత్రనిర్మాణాన్ని గురించి విపులంగా తెలుసుకోవడం, టెక్నీషియనుల గుణదోషాలను కూడా వివరించడం. లోకేషన్ ఫోటోగ్రఫీ, మాంటేజ్, సౌండ్ రికార్డింగ్ మొదలైనవాటిలో ప్రత్యేక కౌశలం కనబరచిన వారిని ప్రత్యేకంగా ఉగ్గడించడం- విమర్శకుల కర్తవ్యమని చెప్పవచ్చు. సమగ్రమైన విమర్శల వల్లనే పరిశ్రమ అభ్యున్నతి నందగలదు

(జాన్ షెర్మన్ వ్యాసాన్ని అనుసరించి)

చక్రధారి చిత్రసమీక్ష

జెమినీవారి కొత్త చిత్రం

జెమినీవారు తయారుచేసిన "చక్రధారి" చిత్రం ఈనెల మొదటితేదీని మదరాసు కాసినో థియేటర్‌లో ప్రత్యేకంగా ప్రదర్శింపబడింది.

భక్తవిజయంలోని—"గోరాకుంభార్" చరిత్రమే ఈ చిత్రంలోని కథ.

గోరాకుంభార్ మహారాష్ట్రంలోని భక్తాగ్రగణ్యులలో ఒకడు. ఇతడు ఆదినుంచీ తన జీవితాన్ని పాండురంగ సంస్మరణ సంసేవనలకే వినియోగిస్తూ వచ్చాడు. పాండురంగనియెడల గోరాకుంభారుకు కల భక్తి అచంచలమైనది.

తన వదినె దుర్బోధలకు చెవియొగ్గి అన్నగారు ఎన్ని బాధలు పెట్టినా, నిత్యజీవితంలో ఎన్ని కష్టాలను ఎదుర్కొనవలసివచ్చినా గోరాకుంభార్ భక్తిప్రపత్తితో—విశ్వాసంతో అవి అన్నీ అప్రయాసంగానే వరిజయిస్తూ వచ్చినవి.

భక్తిపరవశతలో కన్న కుమారుణ్ణి మట్టిలో త్రొక్కివేసి, ఆ తర్వాత భగవదనుగ్రహంవల్లనే బిడ్డను తిరిగి పొందిన గోరాకుంభార్ చరిత్ర జగద్విదితమైనది.

గోరాకుంభార్‌గా నాగయ్య, భార్యగా పుష్పవల్లి కుంభార్ అన్నగా నారాయణరావు, వదినెగా కె. ఎన్. కమలం, రెండవభార్యగా సూర్యప్రభ నటించారు.

కుమారుని మట్టిలోత్రొక్కివేసినవుడు నాగయ్య కనబరచినభక్తి తన్మయత మెచ్చదగ్గది మనస్సులో భయాన్ని ఆవహింపజేసే సన్నివేశోచితమైన "బాక్‌గ్రౌండ్" సంగీతపు ఎఫెక్టుతో అంత అద్భుతంగా ఆదృశ్యాన్ని నిర్మించినందుకు దర్శకుని ఇతర టెక్నీషియనులను అభినందించక తప్పదు.

నాగయ్య బాగాపాడారు. ఆయన పాట విన్న వెనక తమిళ చిత్రాలలో హీరోలుగా నటించేవారంతా ఇంతచల్లగా, మెల్లగా, మనోహరంగా పాడక, ఎందుకోసం ఆరోహణావరోహణాలలో "కుస్తీ" పట్టి ప్రేక్షకులను బాధపెడతారా అనే ఆశ్చర్యం కలుగుతుంది.

పుష్పవల్లి దాసీ అపరంజిలో కంటె, అంతకంటె మిన్నగా నటించిన మిస్ మాలినిలో కంటె బాగా నటించింది. వదినెగా కే. ఎన్. కమలాన్ని, ఎల్. నారాయణరావునుకూడా ప్రత్యేకించి పేర్కొనవచ్చు.

సూర్యప్రభ పైకి రాగల అవకాశాలను చూపింది క్లైమాక్స్‌వరకు చిత్రం అపూర్వంగా సాగింది. ఆ తర్వాత కూరలు వాటి మట్టుకు అవే తరుగుపడడం, కుండలు పరుగెత్తడం—దాన్నులు సామాన్యప్రజానీకాన్ని ఆకర్షించడానికి ప్రవేశపెట్టబడ్డాయి.

ఫోటోగ్రఫీ, రికార్డింగ్ మొదలైన సాంకేతిక విశేషాలన్నీ ప్రశంసనీయంగా వున్నాయి.

ఈ చిత్రాన్ని శ్రీ కె. ఎస్. గోపాలకృష్ణన్ డైరెక్టు చేశారు.

ఇటువంటి చిన్న కథలను చిత్రాలుగా తీయదలచినపుడు జెమినీవారు చిత్రాన్ని పెంచడానికి బదులుగా బ్రిటన్, హాలీవుడ్‌లలోవలె ఏడాక్యుమెంటరీ చిత్రాలనో, "అవర్ హెరిటేజ్" వంటి "కల్చరల్" చిత్రాలనో తయారుచేసి ఫీచర్ చిత్రాలతో కలిసి ప్రదర్శిస్తే ఎంతైనా బాగుండేది.

—రాధాకృష్ణ

బియ్యం ధరల పెరుగుదల

మద్రాసు, డిసెంబర్ 2—

ఇటీవల ధాన్యాదుల ధరలను మద్రాసు ప్రభుత్వం పెంచడంచేత, డిసెంబర్ అయిదవ తేదీ నుంచి బియ్యంధరలుకూడా పెరగగలవు మద్రాసు నగరానికి మొదటి రకం బియ్యం ధర: 0-1-10 లు, రెండవరకంబియ్యం ధర 0-1-2 లు పెరుగుతుంది. అంటే రూపాయికి ఒక పడి మూప్పాతిక బియ్యం వస్తుంది. ఉప్పుడుబియ్యం ధర పడికి ఒక పైస్సా మాత్రమే పెరుగుతుంది. మద్రాసు నగరంలో వాడే బియ్యం చాలా భాగం ఉత్తర జిల్లాల నుంచి వస్తూవుండడంచేత, అక్కడి ధాన్యాదుల ధరలు పెరగడంవల్ల ఈ ధరలు పెరిగినవి.



'ఫర్ ఎవర్ అంబర్' చిత్రంలో లిండా డార్నెల్

చిత్రజగతి

మాచిరాజు సుబ్బారావు, ప్రభాత్ ఫిల్ముకంపెనీ కలిసి జాయింట్‌గా తయారుచేసిన "భట్టి విక్రమార్క" చిత్రం త్వరలో విడుదల కానుంది.

• • •

స్వతంత్ర వారు "ద్రోహి" చిత్రాన్ని ఈ నెల 10 వ తేదీని విడుదల చేస్తున్నారు.

• • •

ఎం. ఆర్. ఏ. ప్రొడక్షన్స్‌వారి "మన దేశం" చిత్రం పూర్తి కావస్తున్నది.

60 లక్షల గజాల మిల్లు వస్త్రాలు

ముద్రవేయనివి మద్రాసులో మిగిలినవట

మద్రాసు, డిసెంబర్ 2—

ముద్రవేయని వస్త్రాల అమ్మకానికి ప్రభుత్వం నిర్ణయించిన గడువు నిన్నటితో పూర్తికావడం చేత నిన్నటినుంచి వస్త్రాల వర్తక వ్యాపారం స్తంభించింది. చిల్లర వర్తకులు ఇప్పుడు బకింగ్‌హామ్ అండ్ కర్నాటిక్ మిల్స్‌వారివి., మెట్టూర్ మిల్స్‌వారివి చేనేత వస్త్రాలు మాత్రమే అమ్ముతున్నారు.

ఇప్పుడు టోకువ్యాపారస్తులవద్ద దాదాపు 30 లక్షల గజాల ముద్రవేయని వస్త్రాలు. చిల్లర వర్తకులవద్ద కూడా సుమారు ఇంకా వస్త్రాలు దిగబడిపోయినవని తెలుస్తున్నది.

ఇటీవల చిల్లరదుకాణదారుల ప్రతినిధులతో మాట్లాడుతూ ముద్రవేయని వస్త్రాలను అమ్ముకోడానికి 1949 జనవరి 31 వ తేదీ దాకా గడువు పెంచేందుకు తాను ప్రయత్నించగలనని టెక్స్‌టైల్ కమీషనర్ చెప్పినట్లు తెలుస్తున్నది.

మద్రాసులో చెరుకు ధరలు

వ్యవసాయశాఖ డైరెక్టర్ ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 3—

ఇండియాప్రభుత్వం చెరుకు ధరలను మణుగు రు. 1-10-0 వంతున నిర్ణయించడంవల్లమనరాష్ట్రంలో చెరుకు పంటదారులకు టన్ను ఒకటికి యాభై రెండు రూపాయల ధర రాగలదని మద్రాసు ప్రభుత్వం వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ ఆర్. యం. సుందరం నేటి ఉదయం పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ అన్నారు.

★ గ్రంథ సమీక్షలు ★

అభిషేక నాటకము

రచన: శ్రీ బులుసు వెంకటరమణయ్య, బి. ఓ. ఎల్. క్రౌన్ సైజు. 88 పుటలు; వెల: 1.4.0 ప్రాప్తిస్థానం: ఆర్. వెంకటేశ్వర్ అండ్ కో., లోన్ స్క్వేరు, మద్రాసు-1

ఇది సంస్కృతంలో భాసుడు రచించిన నాటకానికి తెలుగు సేత.

రామాయణంలోని కిష్కింధా, సుందర, యుద్ధ కాండములలోని కథ ఇందలి ఇతివృత్తం. ఈ నాటకంలో సుగ్రీవ, విభీషణ, శ్రీరాముల పట్టాభిషేకములు ప్రధానములు కావడంచేత దీనికి "అభిషేక నాటకము"ని పేరువచ్చింది. ఇది వీర రసప్రధానమైన ఆరు అంకాల నాటకం.

గ్రంథాదినిగల "వరిచయము"లో శ్రీ విదుదవోలు వెంకటరావు (ఎమ్. ఏ.) గారు ఆంధ్రభాషలో నాటకరచనా చరిత్రను గురించి సంగ్రహంగా, చక్కగా వివరించారు.

గ్రంథాంతంలో "అభిషేక నాటకాన్ని గురించిన వివరణము"లో నాటకంలో వచ్చే కష్టమైన పదాలకు ప్రతిపదార్థాలు, పద్య సూచిక వున్నవి.

విద్యాశాఖాధికారులు ఆదరించదగిన గ్రంథం.

పూలదండ: ఖండ కావ్య సంపుటి

రచన: శ్రీ కాళహస్తి వెంకటనరసింహారావు, క్రౌన్ సైజు, 60 పుటలు; వెల: ఒకరూపాయ ప్రాప్తిస్థానం: గ్రంథకర్త, ఊమని, గుంటూరు జిల్లా.

—అమాత్యుడు

తేనెటీగలు

కర్త: పి. యసి. ఆచార్య ప్రకాశకులు: అన్నె వెంకట్రామయ్య, తోట్ల వల్లూరు—కృష్ణాజిల్లా వెల 1—0—0.

తేనెటీగల పెంపకాన్ని గురించి, తేనె పరిశ్రమను గురించి ఎల్లరికి ప్రజలందరికి సుబోధకమయ్యే సరళమైన శైలిలో వ్రాయబడిన వైజ్ఞానికగ్రంథం తేనెటీగల పెంపకంలో ఈగ్రంథకర్తకు మంచి అనుభవమున్న సంగతి ఈ పుస్తకంలో ప్రతిపుటలోను కానవస్తున్నది. తేనెను గురించి తెలుగుభాషలో వ్రాయబడిన కొలదిఉత్తమ గ్రంథాలలో ఇది ఒకటని నిస్సందేహంగా చెప్పవచ్చును. ప్రతులకు ప్రకాశకులపేర వ్రాయాలి

యక్షప్రవాసము

రచయిత: సున్నం వీరరాజకవి,: కవితాసమితి తుని. వెల0-8-0 ప్రతులకు గ్రంథకర్త పేర వ్రాయాలి. వేంకట వీరరాజ కవులలో ఒకరగు బ్రహ్మశ్రీ సున్నం వీరరాజ కవిగారు, కాళిదాస కృత మేఘసందేశ గ్రంథ భాగశేషాంశములను సేకరించి, కరుణ రసప్రధానముగ ఈ గ్రంథమును రచించిరి. ఇందలి కవిత్వము నాతి కఠిన మృదుమధురమై మనోహరముగా నున్నదని, కళాప్రపూర్ణ మహామహోపాధ్యాయ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారివంటి కవిసార్వభౌములు ప్రశంసించారు.

శ్రీ సత్యదేవ మహత్వము

గ్రంథకర్త: ముదునూరు వెంకటాచలపతి, ముంజులూరు (పోస్టు), బందరు తాలూకా, కృష్ణా జిల్లా. వెల 0-8-0.

శ్రీ సత్యనారాయణ వ్రతకథను అయిదు అధ్యాయాలలో, మనోహరమైన సువృత్తములందు పద్యకావ్యముగా రచించినారు ప్రబంధ పక్కీని శైలి మధురముగా నున్నది.

శ్రీ ముదునూరు వెంకటాచలపతికవిగారు రచించిన శ్రీ గురుభిక్ష అను పద్యకావ్యము శ్రీ శివరామకృష్ణ దండకము అను రెండు గ్రంథములు మా కార్యాలయమునకు చేరినవి ఇందు శ్రీ గురుభిక్ష, వెల అరు అణాలు శ్రీ శివరామకృష్ణ దండకం. వెల నాలుగు అణాలు ప్రతులు కావలసినవారు గ్రంథకర్త పేర, శ్రీ ముదునూరు వెంకటాచలపతి, ముంజులూరు పోస్టు, బందరు తాలూకా, కృష్ణా జిల్లా అనే చిరునామాకు వ్రాయాలి.

అమరజీవి గాంధీజీ

కర్త: కవిరాజ రత్నాకరం వెంకటేశ్వర్లు ధర్మవరం, వెల రు 1-4-0 'గాంధీజీ మరణవార్తను విని భరింపజాలని దుఃఖసాగరములో మునిగి కొన్ని వృత్తము లల్లినానని గ్రంథకర్త తొలి పలుకులలో వివరించారు. గాంధీజీ నిర్యాణమువట్ల శోకసంతప్త హృదయులైన కవులు అనేక విధముల తమ సంతాపమును ప్రకటించినారు. అట్టి కావ్య శ్రేణిలో ఇదికూడా ఒకటి. ఇందలి కవిత్వము లలితమై, కోమలమై పరిశపద భూషితమై గాంధీజీపట్ల ఈ కవికి గల భక్తి ప్రపత్తులను చాటుతున్నది.

చేనేత పరిశ్రమ రక్షణ మార్గాలు

గ్రంథకర్త: పెండెం వెంకట్రాములు, పబ్లిషర్స్ విద్వజ్జనమండలి, తెనాలి వెల 0-8-0. ప్రతులకు ప్రారిశ్రామిక గ్రంథమాల, పేరాల, చీరాల పోస్టు అను చిరునామాకు వ్రాయాలి.

ఈ చిన్న పుస్తకంలో గ్రంథకర్త చేనేత పరిశ్రమపుట్టుపూర్వోత్తరాలను వివరించడమేకాకుండా చేనేత పరిశ్రమాభివృద్ధికి అవసరమైన రక్షణ మార్గాలనుకూడా ఇందులో పేర్కొన్నారు. చేనేత పరిశ్రమను గురించి తెలుసుకోవడానికి ఈ చిన్న పుస్తకం కొంతవరకు ఉపకరించగలదు.

పొగాకు

కర్త: పి యస్. ఆచార్య. ప్రకాశకులు: రామమోహన గ్రంథమాల యనమలకుదురు: వెల ఒక రూపాయ.

పొగత్రాగడం ఒక దురభ్యాసం, పొగాకు చరిత్రను వివరిస్తూ, పొగాకు, దానిగుణము, పొగాకు యువకులకు హానికరము, పొగాకు తీవ్రమైన విషము, పొగాకు విషప్రభావము, పొగాకు దంతరోగములు, క్షయ, గ్రుడ్డితనమూ, అజీర్తి, సనామేహము, చర్మవ్యాధులు. అకాల మృత్యువు, బుద్ధివినాశము, సదాచారసద్వృత్తి నాశనము, ధననష్టము, సిగరెట్టు సాత్యము అనేక శీర్షికల క్రింద పొగాకు మానవులకు ఎంతటి హానిని చేకూరుస్తున్నదో సోదాహరణ గా, శృతి, స్మృతి పురాణేతిహాసాలనుంచి అనేక సంగతులను ఉల్లేఖిస్తూ శ్రీ పి యస్. ఆచార్య గారు ఈ గ్రంథాన్ని వ్రాశారు. మానవులకు పొగాకువల్ల 35 రకాల ప్రమాదాలు కలుగగలవని ఈయన ఈ గ్రంథంలో నిరూపించారు. పొగాకును గురించి తెలుసుకోవడానికి ఈ పుస్తకం బాగా ఉపయోగిస్తుంది. ప్రతులకు ప్రకాశకుల పేర వ్రాయాలి

మార్కెట్ రిపోర్టు

సవరను రేటు

మద్రాసు, డిశెంబర్ 4—

అమ్మకం వస్తు	రు. అ. పై.
వవరం దిల్లరధర	75- 7.0
పొట్లా బంగారం	114 0.1
మూపా బంగారం	112. 4.1
వెండి వందతులాలు	177. 0.0
వెండి తులం	1-10.0

పంచదార

(2వందరు)" కాన్పూర్"	95.0.0	100- 0.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 3 —

నేటి ఓపెనింగు	32.2?
నేటి క్లోజింగు	32.40

1948 సర్వధారినామ సంవత్సర
మార్గశిరమాస శుద్ధ పంచమి
ఆదివారం డిశెంబర్ 5-వ తేదీ
పంచమి రాత్రి 1.48 గంటలవరకు
శ్రవణం నక్షత్రం పూర్తిగా
వర్జ్యం: పగలు 9.30 నుంచి 11-14 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[సోమవారం, డిశెంబర్ 6]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం. 7-10 తెలుగులో వార్తలు. 7.20 ఉపశ్రీ: 7.30 హేమాద్రి వెంకటేశ్వర శాస్త్రి (గాత్రపాట). 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8.15 గానలహరి (రికార్డులు). 8.30 ముగింపు. సాయంత్రం 5.30 నోరి నాగభూషణం (వీణ). 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6.10 స్థానిక వార్తలు. 6.20 గీతామాలిక (రికార్డులు). 6.30 గ్రామస్థుల కార్యక్రమం, (మద్రాసు నుంచి రిలే). 7.15 తెలుగులో వార్తలు. 7.30 హేమాద్రి వెంకటేశ్వర శాస్త్రి (గాత్రపాట). 7.45 నవ్యసాహిత్య సమీక్ష 8 గంటలకు నోరి నాగభూషణం (వీణ),8-30పాటలు (ఢిల్లీ నుంచి రిలే). 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9.15 "ప్లానింగ్ ఫర్ప్లెంటీ" ఇంగ్లీషులో ప్రసంగం: సర్ యస్. వి. రామమూర్తి. 9.30 చిత్రమంజరి (రికార్డులు). 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7.10 తెలుగు త్యాగరాజ భాగవతార్ (రికార్డులు) 7.30 ఎ లక్ష్మి (గాత్రపాట). 8.30 డి. సుందరరాజన్ (గాత్రపాట). మధ్యాహ్నం 2.5 క్లారొనెట్ (విలయ విద్యాంసులు). 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం. సాయంత్రం 5.30 ఆర్. భగీరధి. 6-20 ఎస్. రామచంద్ర అయ్యర్(వీణ). 7.45 ఆంధ్ర సమ్మేళనం. 8 గంటలకు రుక్మిణి సౌందరరాజన్ (గాత్రపాట). 8.30 పాటలు (ఢిల్లీ నుంచి రిలే). 9.15 "నవోదయము" తెలుగు నాటిక రచన: ఎ. రామకృష్ణరావు. 9.40 చిత్తూరు గోపాలకృష్ణన్ (వీణ).

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.15 తెలుగులో వార్తలు.

[మంగళవారం, డిశెంబర్ 7]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం. 7-10 తెలుగులో వార్తలు. 7.20 భావగీతావళి. 7.30 కె. కనకరావు (సితారు). 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 డి శ్యామల. 8-30 ముగింపు. సాయంత్రం 5.30 కె. కనకరావు (సితారు). 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక వార్తలు. 6.20 భావ గీతావళి. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7.15 తెలుగులో వార్తలు. రాయావళి (రికార్డులు). 7.45 మన తెలుగు సమ: వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖుల గోష్ఠి. సర్కారుజిల్లాలు: తెలుగులో తెలుగులో 8 గంటలకు "ఊర్మిళ" తెలుగు నాటిక రచన: విశ్వనాధసత్యనారాయణ 8-30 డి. శ్యామల (గాత్రపాట). 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9.15 యూనివర్శిటీ విద్యార్థుల కార్యక్రమం. ఇంగ్లీషులో ప్రసంగం 9.30 తారావళము (రికార్డులు) 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7.10 ఎం. ఎస్. సుబ్బులక్ష్మి (రికార్డులు): 7.30 కె. వలవిస్వామి ఓడువర్ (గాత్రపాట). 8-30 టి. అమృతవల్లి (గాత్రపాట). మధ్యాహ్నం 1 గంటకు మహిళా మండలి కార్యక్రమం. 2.5 సారంగి (విలయ విద్వాంసులు). 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం. 4 గంటలకు ఎలిమెంటరీ స్కూలు విద్యార్థుల కార్యక్రమం. సాయంత్రం టి. వి. జయరామనాయుడు (వీణ). 6-20 వలవంగుడి సామ అయ్యర్ (గాత్రపాట). 7.45 టి. కె రంగాచారి గాత్రపాట. (తిరుచునాపల్లినుంచి రిలే). 9.40 ఆర్. నారాయణస్వామి (గాత్రపాట). 10 గంటలకు నాగస్వరం (రికార్డులు)

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు. 7-30 గ్రంథ విమర్శ (కె. సుందరరావు శర్మ)

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.198 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం. 7.15 తెలుగులో వార్తలు 7.30 గ్రంథ విమర్శ (కె. సుందరరామశర్మ)

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.


స్వతంత్రభారత దేశనాయకులు:
స్వతంత్రభారతపని సైనికులు



మద్రాసు సెనేటు హాలులో సర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ కు సర్ సి. పి. రామస్వామి అయ్యర్ సెనేట్ జ్ఞాపకచిహ్నంగా గ్రంథాన్ని బహూకరిస్తున్న చిత్రం



నవంబరు 27 వ తేదీన అల్లాహాబాదు విశ్వవిద్యాలయం పట్టప్రదానోత్సవంలో సర్దార్ పటేల్ "డాక్టర్ ఆఫ్ లాస్" బిరుదాన్ని స్వీకరించిన పిమ్మట ఉపన్యసిస్తున్న దృశ్యం. ఎడమవైపునుంచి: పండిట్ గోవింద వల్లభపంత్, వైస్ ఛాన్సెలర్ భట్టాచార్య, శ్రీమతి సరోజినీనాయుడు, సర్దార్ పటేల్, యు. పి. విద్యాశాఖామంత్రి సంపూర్ణానంద్, లక్నో యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్ ఆచార్య నరేంద్రదేవ్



కాశ్మీరు రంగంలో ఇండియన్ సైనికులు ద్రాస్‌లోకి విజయప్రవేశంచేసి జాతీయపతాకానికి వందన మర్పిస్తున్న దృశ్యం




కాశ్మీరు జోజిలా రంగంలో మంచుతో గడ్డకట్టుకుపోయిన కొండవాగులు మున్నగు వాటిని మిక్కిలి శ్రమపడి దాటిన ఇండియన్ టాంకులు శత్రుశ్రేణులను ఛేదించి పురోగమిస్తున్న దృశ్యం



ఢిల్లీ రాష్ట్రీ సంఘ, సేవకుల సమావేశానికి పండిట్ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఉపన్యసిస్తున్న చిత్రం



గూర్ఖా రైఫిల్‌దళం సైనికుడు. ద్రాస్‌కు ఇండియన్ సైనికుల పురోగమనంలో వైర్‌లెస్ యంత్రాన్ని తీసుకు వెళుతున్నాడు



నవంబరు 30 వ తేదీన సికంద్రాబాదులో జరిగిన అఖిల హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ ఉపన్యసిస్తున్న చిత్రం



జమ్మూరంగంలో కరపేరు పురోగమనం జరుపుతున్న ఇండియన్ సైనికుల సౌకర్యానికి టెలిఫోన్ ఏర్పాటు చేస్తున్న ఇండియన్ సిగ్నల్ దళం సైనికులు

ప్రకటన

గుంటూరుజిల్లాలో ఇంకొల్లులో మా దిన పత్రిక పత్రికయొనికి ఒక ఏజెంటు కావలెను
మేనేజర్,
"ఆంధ్రపత్రిక"

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 288
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు సోమవారం
6-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

806632

చాంగ్ స్థానంలో మావో టుంగ్

నాన్‌కింగ్, డిశంబర్ 4—

కోమింగ్‌టాంగ్ రాజధానిగా ఇంకా ఎంతోకాలం నాన్‌కింగ్ వుండబోదని చైనాలోని సామాన్యపౌరుడు విశ్వసిస్తున్నాడు. రాజధానిని మార్చబోమని ప్రభుత్వం పదేపదే ప్రకటిస్తున్నప్పటికీ, తప్పో, ఒప్పో చాంగ్-కై-షేక్ స్థానంలో కమ్యూనిస్టు నాయకుడు మావో టిసే టుంగ్ నాన్‌కింగ్ ఆధిపత్యాన్ని వహించడం వారాలలోగాక రోజులలో సంభవమని సామాన్య పౌరుడు విశ్వసిస్తున్నాడు.

మార్షల్ చాంగ్‌కై-షేక్ రాజధానికి కొత్త ప్రమాదం

కమ్యూనిస్టుల విజయంతో యాంగ్‌ట్సీ నదీతీరంవరకు ప్రభుత్వసేనల తిరోగమనం

ఇన్‌ఫ్లేషన్ నివారణ చర్యగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం విరాళాల తగ్గింపు సంభవమట

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, డిశంబర్ 4—

ఇన్‌ఫ్లేషన్ ప్రమాదనివారణకు, ప్రభుత్వ వ్యయం తగ్గించడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి ప్రణాళికలకు కేంద్రంప్రభుత్వం యిచ్చే గ్రాంటులుతగ్గింపబడినవి. ఇదివరకు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాల గ్రాంటులకు 64 కోట్ల రూపాయలు కేటాయింపబడితే, ఈ ఏడాదికి 41½ కోట్లు; వచ్చే ఏడాదికి 53½ కోట్లు మాత్రమే కేటాయించబడినవట.

రాష్ట్రాల అభివృద్ధి ప్రణాళికలకు గ్రాంటులు ఇచ్చే సందర్భంలో అధికాహారోత్పత్తి ప్రణాళికలను వెంటనే అమలు వరచాలని రాష్ట్రాలకు ముఖ్యంగా ఢిల్లీ సూచించడానికి నిశ్చయించింది.

కేంద్ర ప్రభుత్వం ఆమోదంపొందిన రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న అభివృద్ధి ప్రణాళికలకు అగు వ్యయంలో నూటికి 50 వంతులు గ్రాంటుగా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది, తూర్పు పంజాబు, పశ్చిమ బెంగాలు, అస్సాం, ఒరిస్సా మొదలగు చిన్న రాష్ట్రాల విషయంలో వాటికి కేటాయింపబడిన గ్రాంటుల మేరకు, వాటి అభివృద్ధి ప్రణాళికలకు అగు వ్యయాన్ని కేంద్రం ఇస్తుంది.

కేంద్రం ఆమోదించిన ప్రణాళికలను రాష్ట్రాలు సత్వరంగా అమలు వరచాలి, రాష్ట్రాల అభీష్టానికి వదలివేయబడినవాని విషయంలో ముఖ్యంగా పరిశీలన జరుగుతుంది. అధికాహారోత్పత్తి ప్రణాళికలక్రింద గరిష్ఠ మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వాలు వెచ్చించాలని. కేంద్రం ఆమోదించిన లిస్టు ప్రకారం ప్రణాళికలను అమలు పరచడానికి మరొకదఫా ఢిల్లీ ఆమోదం తీసుకొనవలసిన అవసరంలేదని, ప్రణాళికలను అమలుపరచడంలో సత్వర ఫలితాలను దృష్టిలో వుంచుకొని క్రమబద్ధంగా అమలుపరచాలని, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం తన రిపోర్టును కేంద్రానికి అందజేయాలనికూడా నిబంధనలు చేయబడినవి.

ఈ విషయాలన్నింటినిగురించి, గత నెలలో న్యూఢిల్లీలో ఆర్థిక శాఖామంత్రుల సమావేశం జరిగినప్పుడు చర్చించబడినవి. ఆ చర్చల ఫలితంగా కేంద్రం అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేశారనికూడా తెలుస్తున్నది.

ఇండియా పార్లమెంటు బడ్జెట్ సమావేశం

ఇండియా పార్లమెంటు బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రారంభమౌతుంది. ఏప్రిల్ పదిహేను తేదీవరకు మాత్రమే ప్రస్తుతం కార్యక్రమం నిర్ణయించబడింది.

పద్దుల ప్రతిపాదనలపై చర్చ ఫిబ్రవరి 8, 16 తేదీలలో జరుగుతుంది. పద్దుల బిల్లుపై ఫిబ్రవరి ఒకటి, ఏప్రిల్ నాల్గు తేదీలలో చర్చ జరుగుతుంది.

ఫిబ్రవరి 16 వ తేదీన రైల్వే బడ్జెట్ ప్రతిపాదింపబడితిది 18 వ తేదీన చర్చ జరిగి, 21, 22, 23 తేదీలలో ఓటింగ్ జరుగుతుంది.

జనరల్ బడ్జెట్ ఫిబ్రవరి 28 వ తేదీ సాయంకాలం ప్రతిపాదింపబడుతుంది. మార్చి 3, 4 తేదీలలో చర్చజరిగి, 7, 8, 9, 11, 16, 17, 18 తేదీలలో ఓటింగ్ జరుగుతుంది. (ఎ. పి. ఐ)

పెంగ్‌పూ వద్ద భీషణ యుద్ధం

నాన్‌కింగ్, డిశంబర్ 5—

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ సేనలు నాన్‌కింగ్ ప్రథమ రక్షణ శ్రేణినుంచి ఉపసంహరించుకొని, యాంగ్‌ట్సీనదికి 20 మైళ్ళ దూరంలోపుగా కొత్త రక్షణల నేర్పాటు చేసుకొంటున్నవని తెలుస్తున్నది.

నాన్‌కింగ్‌కు, కమ్యూనిస్టు సైన్యాలకు మధ్య నున్న కడపటి ప్రకృతి సిద్ధమైన అవరోధం యాంగ్‌ట్సీనదే. ఈ నది దక్షిణ తీరంలోనే నాన్‌కింగ్ నగరం వుంది.

నాన్‌కింగ్‌కు ఈశాన్యంగా 110 మైళ్ళ దూరంలోని హ్వాయంగ్‌ను ఖాళీచేసిన ప్రభుత్వ సైనిక దళాలు యాంగ్‌చౌ, తైషీన్‌లమధ్య నిర్మించబడిన కొత్త రక్షణ శ్రేణిని చేరుకొన్నవి.

నాన్‌కింగ్‌కు యాంగ్‌చౌ 40 మైళ్ళదూరంలోను, తైషీన్ 65 మైళ్ళదూరంలోను వుంది.

నగరం వెనుకభాగంలో కమ్యూనిస్టు గెరిల్లాల రవాణా, రాకపోకల సౌకర్యాలను విచ్ఛేదించి ప్రమాదాన్ని అధికం చెయ్యడంతో అక్కడ ప్రతిఘటనకు అవకాశంలేక, ఉపసంహరించుకోవలసి వచ్చిందని చైనీస్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

జనరల్ చెన్‌యీ నాయకత్వంలోని ప్రధాన కమ్యూనిస్టుబలాలు పెంగ్‌పూ రంగంనుంచి తూర్పుగా పురోగమిస్తున్నవని విశ్వసనీయమైన అనధికార వర్గాలవారి వార్తలు తెలుపుతున్నవి.

ఇంతవరకు కమ్యూనిస్టు గెరిలాలు మాత్రమే ముట్టడులు జరుపుతున్న యాంగ్‌చౌ, తైషీన్‌ల ప్రాంతంపై జనరల్ చెన్‌యీ బలాలు ముట్టడులకు విజృంభించడంతో షాంఘై, నాన్‌కింగ్ నగరాలకు కొత్త ప్రమాదం ఏర్పడుతున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

జపాన్‌తో యుద్ధం జరిగినపుడు ఈప్రాంతంలో ఆశ్రయం పెట్టబడిన నాలుగవ కమ్యూనిస్టు సైన్యమే—రాంపి తేమలలోనిదిన ఈ ప్రాంతంలో ముట్టడులు జరుపుతున్నందున, ఆ సైన్యానికి ముట్టడులకు అనువైన స్థలనిర్ణయాది సౌకర్యాలు లభిస్తున్నవి.

పెంగ్‌పూ, సుషీన్‌లమధ్య రైలుమార్గానికి ఉభయపార్శ్వాలలోను కమ్యూనిస్టులతో చేస్తున్న యుద్ధం చాంగ్‌కై-షేక్ సేనలకే అనుకూలంగా సాగుతున్నట్లు అధిక ప్రభుత్వవర్గాలవారు అన్నారు.

కమ్యూనిస్టులు పెంగ్‌పూ పట్టణానికి 14 మైళ్ళదూరంలో వున్నారని "సెంట్రల్ న్యూస్" పత్రిక ప్రకటించింది.

ఆ స్థీమరు యాజమాన్యంగల సంస్థప్రతినిధి నేడు రాయిటర్ విలేఖరితో ప్రసంగిస్తూ, మరణించినవారి సంఖ్య 300, లేక 400 లకు మించదన్న అనధికారవర్గాల అంచనాను తాను ధ్రువపరచ లేనన్నాడు.

ట్రూమన్, కోనల్లీ సమావేశం

వాషింగ్టన్, డిశంబర్ 3—

జనవరినెలలో సెనెటర్ ఆర్థర్ వాండెన్‌బెర్గ్ స్థానే విదేశ వ్యవహారాల సంఘాధ్యక్షుడు కానున్న సెనెటర్ టాం కోనల్లీ నేడు ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కలుసుకొన్నారు.

సమావేశానంతరం తమ సంభాషణలో చైనా ప్రస్తావనకూడా వచ్చిందన్నారు.

మదాం చాంగ్‌కై-షేక్‌ను విదేశ వ్యవహారాల

(మిగతా 2 వ పేజీలో)

తొలి భారతీయ సర్వసేనాని

జనరల్ కరియప్ప నియామకం

న్యూఢిల్లీ, డిశంబర్ 4—

లెఫ్టినెంట్-జనరల్ కె. ఎమ్. కరియప్పను ఇండియా సర్వసేనానిగా నియమించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు నేటిరాత్రి దేశరక్షణశాఖ ఒక ప్రకటన చేసింది.

ప్రస్తుతం ఇండియా సర్వసేనానిగాను, ఆర్మీస్టాఫ్ చీఫ్‌గాను పనిచేస్తున్న జనరల్ సర్ ఎఫ్. ఆర్. ఆర్. బుచర్‌వద్దనుంచి లెఫ్టినెంట్-జనరల్ కరియప్ప 1949 వ సంవత్సరం జనవరి 15 వ తేదీన పదవీ స్వీకరణ చెయ్యగలడని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

లెఫ్టినెంట్-జనరల్ కరియప్ప ప్రస్తుతం వెస్టర్న్ కమాండ్‌కు జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్‌చీఫ్‌గా పనిచేస్తున్నాడు. ఇండియా సర్వసేనానిగా నియమితుడైన తొలి భారతీయుడితడే. జనరల్ బుచర్ ఈ సంవత్సరారంభంనుంచి ఇండియా సర్వసేనాని పదవిని నిర్వహిస్తున్నాడు.

కరియప్ప సైనిక జీవితం

లెఫ్టినెంట్-జనరల్ కరియప్పకు నేడు 48 సంవత్సరాల వయస్సు. కూర్గ్ రాష్ట్రంలో 1900 సంవత్సరం జనవరి 28 వ తేదీన జననం. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో విద్యాభ్యాసం చేశాడు.

మొటమొదటగా కమిషన్ పొందిన భారత సైనికులలో కరియప్ప ఒకడు 1919 వ సంవత్సరంలోనే అతడు ఈ గౌరవాన్ని అందుకొన్నాడు. అద్భుతశక్తిసామర్థ్యాలతో కొలువుచేస్తూ అధికారుల మెప్పుపొందుతూ, త్వరత్వరగా పైకి వచ్చాడు, 1938 వ సంవత్సరంనాటికి ఎన్నో హోదాలలో పనిచేసి, విశేషమైన అనుభవం గడించాడు. 1938 అక్టోబర్‌లో దక్కన్ జిల్లాకు డిప్యూటీ అసిస్టెంట్ క్వార్టర్ మాస్టర్ జనరల్‌గా నియమితుడైనాడు.

1941 మార్చి మొదలు 1942 మార్చివరకు ఇరాక్, ఇరాన్‌లలో పోరుసల్పిన, పదవ ఇండియన్ డివిజన్‌లో పనిచేశాడు. ఇరాక్‌లో వుండగా ఆయన మేజర్-జనరల్ స్లిమ్‌కింద (ఈయన తర్వాత జనరల్ సర్ స్లిమ్ ప్రమోషన్‌పొంది, 14 వ సైన్యానికి ఆధిపత్యం వహించాడు) పనిచేశాడు.

1942 నుంచి 1943 వరకు లెఫ్టినెంట్‌కర్నల్‌గా ఈయన మెషీన్-గన్ బెటాలియన్‌కు, 11 వ రాజ్‌పుట్ రెజిమెంట్‌కు ఆధిపత్యం వహించాడు. బెటాలియన్‌కు ఆధిపత్యం వహించిన తొలి భారతీయుడు ఇతడే.

1943 మార్చిలో ఈయన ఈస్టరన్ ఆర్మీకి అసిస్టెంట్ అడ్జుటెంట్‌గాను, క్వార్టర్ మాస్టర్ జనరల్‌గాను నియమించబడ్డాడు.

1944 లో ఈయన సైన్య పునర్నిర్మాణ సంఘంలో సభ్యుడుగా నియమించబడ్డాడు. ఈ హోదాలోనే ఈయన అమెరికా, కెనడాలలో పర్యటనచేసి, అమెరికన్ ఉన్నత సైనికోద్యోగులతో మంతనాలాడాడు. తాను పరిశీలించిన విషయాలను ఆధారంగా తీసుకొని, ఇండియన్ సైనికులకు శిక్షణ యివ్వదగు పద్ధతులనుగురించి తన సిఫారసులను అందజేశాడు. ఇండియన్ సైన్యంలో పనిచేస్తున్న భారతీయుడు అమెరికా వెళ్ళడం అదే మొదటిసారి. అప్పటికి ఆయన బ్రిగేడియర్ హోదాలో వున్నాడు. అనంతరం ఆయన ఇంకా వివిధ పదవులను నిర్వహించాడు పెక్కు హోదాలలో పనిచేశాడు. తర్వాత, 1947 జులైలో ఆయనకు మేజర్-జనరల్‌గా ప్రమోషన్ యివ్వబడింది. కొద్దికాలం పాటు ఈయన జనరల్ స్టాఫ్‌చీఫ్‌గా పనిచేశాడు. 1947 డిశెంబరులో ఈస్టరన్ కమాండ్‌కు జనరల్ ఆఫీసర్ కమాండింగ్ చీఫ్‌గా నియమించబడ్డాడు. ఆర్మీ కమాండర్‌గా నియమించబడ్డ తొలి భారతీయుడు కూడా ఇతడే. అప్పుడు ఆయనకు లెఫ్టినెంట్—జనరల్ హోదా ప్రసాదించబడింది.

దాదాపు 25 సంవత్సరాలనుంచీ సైనిక జీవితం గడపిన లెఫ్టినెంట్-జనరల్ కరియప్ప విశేషమైన అనుభవం సంపాదించాడు. ప్రపంచంలోని వివిధ దేశాలకు వెళ్ళి, అక్కడి సైన్య నిర్మాణ విధానాలను పరిశీలించి వచ్చాడు.

వివిధ దేశాల—రకరకాల—తపాలాబిళ్లలను సేకరించడం ఈయనకు మహాపెద్ద సరదా.

1948 వ సంవత్సరారంభంలో ఈయన ఈస్టరన్ కమాండ్ సేనాని పదవిని విరమించి, వెస్టరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్‌గా పదవీ స్వీకరణ చేశాడు.

పాకిస్థాన్‌నుంచి ఇండియా పౌరులను రప్పించడానికి ఏర్పాట్లు

బొంబాయి, డిశంబర్ 3—

తాత్కాలికమైన పనిమీద పాకిస్థాన్‌కు వెళ్ళే ఇండియన్ పౌరులు తమభార్యలను (స్త్రీలైతే తమ భర్తలను) పిల్లలను, మాత్రమే కాక, తమ ఉపజీవులైన బంధువులను (స్త్రీలను) కూడ ఇండియాకుతీసుకొని రావచ్చునని ఇండియా ప్రభుత్వం నిర్దేశించినట్లు తెలుస్తున్నది.

అయితే, పాకిస్థాన్ వెళ్ళబోయేముందు జిల్లా మేజిస్ట్రేట్ నుంచిగాని, డిప్యూటీ కమిషనర్ నుంచిగాని రెండు సర్టిఫికెట్లను వారు తీసికొనవలసి వుంటుంది. తాను ఇండియన్ పౌరుడనీ, తాత్కాలికమైన పనిమీద పాకిస్థాన్ వెళ్ళనున్నాడనీ ఒకటిని, తాను పాకిస్థాన్‌నుంచి తీసికొనిరాగోరుతున్నవారుకూడా ఇండియన్ పౌరులేనని మరొకటి - ఈరెండు సర్టిఫికెట్లను అతడుతీసుకోవలసి వుంటుంది.

రాజాజీకి సయాం బియ్యం సమర్పణ

న్యూ ఢిల్లీ, డిశంబర్ 4—

ఇండియాపట్ల సయాం ప్రభుత్వానికి గల సుహృద్భావానికి చిహ్నంగా, ఇండియాలోని సయాం రాయబారి డాక్టర్ థానట్ ఖోమన్ గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారికి ఏడుబస్తాల సయాం బియ్యాన్ని అందజేశారు.

ప్రభుత్వ భవనంలో జరిగిన ఈ సమర్పణోత్సవంలో మాట్లాడుతూ డాక్టర్ ఖోమన్ ఇలా అన్నారు:

"సయాంలో మాకు శాల్యన్నమే ప్రాణాధారం. సయాం మాగాణంలో, సయాం కర్షకులు పండించిన పంటలోనిదే ఈ బియ్యం. అందువల్ల సయాం ప్రభుత్వ సుహృద్భావమే కాక సయాం ప్రజల సౌహృద్ప్రకటనకు కూడా ఇది పుపకరిస్తుంది.

"భారతీయులతో చిరమైత్రి కలిగిన సయాం ప్రజలతరఫు ఈ బహూకరణ జరుగుతున్నది. సయాం, ఇండియాల సుహృద్భావ సంబంధాలు ఇంకా దృఢతరం కాగలవని ఆశిస్తున్నాను."

శ్రీ రాజగోపాలాచారిగారు ఈ ఉపహారాన్ని స్వీకరిస్తూ, ఈ బహూమతినిచ్చినందుకు, దీనితో పాటు సుహృద్భావ సందేశాన్ని అందజేసినందుకు సయాం రాయబారికి ధన్యవాదాలు అర్పించారు. ఇండియాప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీజైరామ్‌దాస్ దౌలత్‌రామ్, ఆహారశాఖ ఉద్యోగులు ఈ ఉత్సవానికి హాజరైనారు. గవర్నర్-జనరల్ కోర్కెపైన పిల్లల నిమిత్తం ఈ బియ్యం శరణార్థి శిబిరాలకు పంపకం చెయ్యబడుతుంది.

"ఈజిప్ట్ మంత్రివర్గం వైదొలగిపోవాలి"

విద్యార్థుల అసమ్మతి ప్రదర్శనలు

కెయిరో, డిశంబర్ 4—

విద్యార్థులు అసమ్మతి ప్రదర్శనాలు జరిపిన సందర్భంలో గాయపడ్డ కెయిరో సిటీ పోలీసు అధికారి సెలిమ్ జకిపాషా నేడు ఆస్పత్రిలో మరణించాడు, ఇతడి మోటారు కారుపై ఒక చేతి బాంబును విద్యార్థులు విసరగా గాయాలు తగిలాయి.

వైద్యకళాశాలవద్ద విద్యార్థులు పోలీసులతో సంఘర్షించగా, పోలీసువారు తుపాకులు కాల్చారు.

మంత్రివర్గం రాజీనామా యివ్వాలంటూ అసమ్మతి ప్రదర్శనలు జరిపిన విద్యార్థులపై బాష్పవాయుప్రయోగం జరగగా చెదరిపోయారు.

సరిగా లెక్కలు తెలియకపోయినా, కొంతరు గాయపడడం, మరణించడం జరిగిందని నమ్మబడుతున్నది.

కాశ్మీర్: పురోగమించవలదని ఇండియా సేనలకు ఆదేశం?

(జన విలేఖరి)

న్యూ ఢిల్లీ, డిశంబర్ 4—

కాశ్మీర్ వివాద పరిష్కారానికి పారిస్‌లో జరుగుతున్న రాయబారాల ఫలితం ఏ విధంగా పరిణమించగలిగినప్పటికీ, ఇటీవల జమ్మూ, కాశ్మీర్ రంగాలలో ఇండియన్ సేనలు పట్టుకొన్న శత్రుస్థానాలనుంచి అవి ముందుకు పురోగమించడం ఇండియా ప్రభుత్వానికి ఎంతమాత్రం ఇష్టంలేదని తెలుస్తున్నది. కాశ్మీర్ కమిషన్ వినతిని పాటించాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించుకోడమే దీనికి కారణమట.

సత్వరం కాశ్మీర్ సమస్య పరిష్కారం కావడం అసంభవమని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

భద్రతాసంఘానికి పాకిస్థాన్ ప్రతినిధి చేసిన ఫిర్యాదు ఎంతటి అక్రమమైనదైనప్పటికీ, ఆయన ఆశయం ఈడేరినదని విమర్శకులు అంటున్నారు. ఇండియా ప్రభుత్వంవారి ఆదేశాన్ని అనుసరించి కాశ్మీర్ రంగంలోని ఇండియన్ సేనలు పురోగమనాన్ని నిలిపివేసినట్లుకూడా తెలుస్తున్నది.

సైనికబల సంపత్తిద్వారా మాత్రమే కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగలదని, మరొకవిధంగా అది పరిష్కారం కావడం అసంభవమని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. కాశ్మీర్‌నుంచి తుదిశత్రుసైనికుని పారద్రోలగలమని సంస్థాన ప్రజాపీఠానికి ఇండియా ప్రభుత్వం యిచ్చిన హామీ దృష్ట్యా ఇండియా సైనిక చర్య తీసుకోవడం న్యాయమనికూడా వీరు అంటున్నారు.

ఇప్పటికి 14 నెలలుగా కాశ్మీర్‌లో పోరాటం జరుగుతున్నది. ఇండియన్ సేనలు విజయం పొందినపుడలా పాకిస్థాన్ మొత్తుకుంటూ జోక్యం కలిగించుకోవలసిందని అంతర్జాతీయ సంస్థను కోరుతున్నది. అంతటితో ఇండియన్ సేనల పురోగమనం నిలిచిపోతున్నది. ఈలోగా వాతావరణం మార్పువల్ల సైనికచర్యలు విరమించవలసిన అవసరం రాగలదని కూడా వీరు అంటున్నారు.

ఫిబ్రవరిలో ఇండియా పార్లమెంట్ సమావేశం ప్రారంభమైనపుడు అసెంబ్లీ సభ్యులు చాలామంది ఇలా విమర్శించవచ్చు అయితే. ముందు కాశ్మీర్‌లో యుద్ధ విరమణ జరగాలని, తదనంతరం కాశ్మీర్‌నుంచి పాకిస్థాన్ సైనిక దళాలు, దుండగీండ్లు ఉపసంహరించబడాలని, అప్పుడుగాని ప్లెబిసైట్ సంగతి ఆలోచించడానికి వీలులేదని, అది అయినా ఇండియా ప్రభుత్వానికి కాశ్మీర్ ప్రజలకు సంబంధించిన సమస్యగా వినా పాకిస్థాన్‌కు ఎలాంటి జోక్యం వుండరాదని ఆది నుంచి ఇండియా ప్రభుత్వం చేస్తున్న వాదనలో ముఖ్యమైన మార్పు ఏమీ సంభవించబోదని తెలుస్తున్నది.

కాశ్మీర్ సంస్థానంలో రాజ్యాంగ పరిషత్తు ఏర్పడాలని, అదే సంస్థాన భవిష్యత్తును నిష్ఠయించగలదని పండిట్ నెహ్రూ చేసిన సూచనను రాజకీయ వర్గాలవారు చాలామంది ఆమోదిస్తున్నారు.

పాకిస్థాన్ బెదరింపు

భద్రతా సంఘాధ్యక్షునికి జఫ్రుల్లాఖాన్ లేఖ

పారిస్, డిశంబర్ 4—

కాశ్మీర్‌లో సైనిక చర్యలను విరమించవలసిందిగా ఉభయ పక్షాల వినతిచేస్తూ గత మాసంలో భద్రతా సంఘం చేసిన తీర్మానాన్ని ఇండియా పాటించక పోయినట్లయితే, దెబ్బకాచుకోడానికి పాకిస్థాన్ తగిన చర్యలు తీసుకోక తప్పదని నేడు భద్రతా సంఘాధ్యక్షునికి పాకిస్థాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ఒక లేఖ వ్రాశాడు.

భద్రతాసంఘం తీర్మానాన్ని పాకిస్థాన్ పాటిస్తున్నదని, పరిస్థితి విషమించేవిధంగా ఆదినుండు కూడా ఎలాంటి చర్యలు తీసుకొనబోదని వివరిస్తూ ఈ లేఖలో జఫ్రుల్లాఖాన్ ఇంకా ఇలా అన్నాడు:-

"నవంబరు 25 వ తేదీన జరిగిన భద్రతా సంఘ సమావేశంలో ఇండియన్ సేనలు దండయాత్ర ప్రారంభించిన సంగతి అసత్యమని ఇండియా ప్రతినిధి వివరించినప్పటికీ, జమ్మూ, కాశ్మీర్‌లలో తన సైనిక బలాలను వృద్ధిచేసుకుంటూ ముట్టడికి ఇండియా సన్నద్ధమౌతున్న మాటనిజం.

"భద్రతాసంఘం చేసిన వినతి ఇండియా ప్రభుత్వంపాటించనిపోయినట్లయితే అక్కడ పెరుగుతూన్న ఇండియన్ సైనిక దళాల చర్యలను ప్రతిఘటించడానికి అవసరమైన చర్యలను పాకిస్థాన్ తీసుకొనక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది."

సుచౌలో ప్రభుత్వసేనల లొంగుబాటు?

సుచౌరంగంలోని ప్రభుత్వ సైన్యాలలో కొన్ని అయినా కమ్యూనిస్టుల పక్షానికి తిరిగిపోయి వుండవచ్చునని, లేదా లొంగిపోయి వుండవచ్చునని అభిజ్ఞ అనధికారవర్గాలవారు అంటున్నారు. ఈవార్తలపై అధికారవర్గాలు ఎటివ్యాఖ్యానం చెయ్యడంలేదు. సుచౌతో రేడియోవార్తా సౌకర్యం తెగిపోయినట్లు నిన్నరాత్రి ప్రభుత్వం అంగీకరించిన పిమ్మటనే ఈ వార్తలు వ్యాపించినవి. సుచౌ రంగంలో గతవారం రెండవ, పదమూడవ, పదహారవ సైన్యాలకు చెందిన సైనికులు-అమెరికన్ ఆయుధసన్నద్ధులైనవారు సుమారు 2,00 000 మంది వున్నారు.

ఉత్తరచైనాలో కమ్యూనిస్టు ముట్టడుల ఒత్తిడికి తట్టుకోలేక రక్షణలు ఛిన్నాభిన్నమౌతున్న కల్గాన్‌కు ప్రభుత్వపక్షం సేనాపి పన్ను రెండవసారిగా వెళ్ళాడని, కమ్యూనిస్టు బలాలు శతఘ్నులను ప్రయోగిస్తూ, నగరానికి కనుచూపు దూరంలో చేరుకొన్నాయని తెలుస్తున్నది.

నగరానికి ఆగ్నేయంగా అయిదు మైళ్ళ దూరంలోను, పశ్చిమంగా 15 మైళ్ళ దూరంలోను అభేద్యమైన రక్షణలను ఏర్పాటుచేసుకొని, సుమారు 12 విమానాల సహాయంతో ప్రభుత్వబలాలు కమ్యూనిస్టులను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నవట.

కల్గాన్ శివార్లలో 50,000 మంది కమ్యూనిస్టు సైనికులు ముట్టడులు జరుపుతున్నారని చైనీస్ పత్రికలు నేడు ప్రకటించినవి.

ఓడ ప్రమాదంలో శరణార్థుల మృతి

షాంఘై, డిశంబర్ 4—

షాంఘై హార్బర్ ముఖద్వారంలో పేలిపోయిన "కియాంగ్యా" స్టీమర్‌లోని 4,000 మంది చైనీస్ శరణార్థులలోను అనేకులు మరణించారని తెలుస్తున్నది.

స్టీమర్ పేలిపోయినవార్త రాగానే అక్కడకు వెళ్ళిన రక్షణ నావలలో నేటి మధ్యాహ్నానికి 700 మంది మాత్రమే తిరిగివచ్చారు.

అసలు ఓడ 2,200 మంది ప్రయాణీకుల కోసం నిర్దేశించబడినప్పటికీ, ప్రయాణానికిముందు టిక్కెట్లు లేకుండా కొన్ని వందలమంది దొంగచాటుగా ఎక్కారని తెలుస్తున్నది.

పరిపాలనా నిర్వాహకులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని సర్దార్ పటేల్ హితబోధ

గ్వాలియర్, డిశంబర్ 4—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేడు మధ్య భారత్ ధారాసభకు (లెజిస్లేటివ్ అసెంబ్లీ) ప్రారంభోత్సవం చేస్తూ, పరిపాలనా నిర్వాహకులు చిత్తశుద్ధితో ప్రవర్తించాలనీ, సేవాసక్తతలో, సంస్థానాధిపతుల పట్ల సహకారభావంతో వ్యవహరించాలనీ, దేశాభివృద్ధికి కృషి చెయ్యాలనీ పుద్బోధించాడు.

మంత్రులు శాసనసభ్యులుకూడా సంకుచిత తత్వాలను అసూయలను విడనాడి, ప్రజాశ్రేయస్సు పట్లనే దృష్టిని లగ్నమొనర్చి, దేశాభివృద్ధికి పాటుపడాలనికూడా సర్దార్ పటేల్ వక్కాణించాడు.

గ్వాలియర్ మహారాజా, (యూనియన్ రాజ్ ప్రముఖ్) సర్దార్ పటేల్‌కు స్వాగతం చెబుతూ ఇలా అన్నాడు:

"దేశం పోరాటంలో నిమగ్నమై వున్నప్పుడు, కల్లోలితమై వున్నప్పుడు సర్దార్ పటేల్ నిర్వర్తిస్తూవచ్చిన కృషి అత్యద్భుతమైనది. మన మిప్పుడు దేశ పునర్నిర్మాణఘట్టంలో వున్నాము ఇప్పుడు ఆయన నిర్వహిస్తున్న పాత్ర ఇంకా ముఖ్యమైనదని చెప్పక తప్పదు."

ధారా సభనుగురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నాడు:

"గ్వాలియర్‌లోను, ఇండోర్‌లోను తప్ప, మధ్య భారత్ యూనియన్‌లోచేరిన పెక్కు సంస్థానాలలో, ప్రజాప్రతినిధులు ఎన్నుకొన్న శాసనసభలు లేనేలేవు ప్రజాస్వామిక సూత్రానుగుణమైన యూనియన్‌ను మనం నిర్మిస్తున్నప్పుడు, వాల్భ్యత్వాల ప్రజాస్వామిక పద్ధతులలోగల లోపాలను పరిహరించడానికి మనం ప్రయత్నించాలి మనమిప్పుడు అనుసరించబోతున్నది నూతన మార్గం. మార్గమధ్యంలో మనలను ప్రమాదాలు యెదుర్కొనవచ్చు. అయినా, పండిట్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌ల వంటి మహానాయకుల ఆశీర్వలంతో ఆ కష్టాలను, ప్రమాదాలను అధిగమించగలమనే నా విశ్వాసం."

మధ్యభారత్ ప్రధాని శ్రీ లీలాధర్ జోషీ ప్రసంగిస్తూ, హైదరాబాద్ సమస్యను అద్భుతరీతిగా పరిష్కరించినందుకు సర్దార్ పటేల్‌కు జోహారులు అర్పించాడు. స్వాపమైన ప్రజాస్వామిక వ్యవస్థను రూపొందించడమే లక్ష్యంగా, నేడు ప్రారంభోత్సవం జరుపబడిన ధారా సభ కృషి చెయ్యగలదనీ. శాంతిసమయంలోకానీ యుద్ధసమయంలోకానీ మాతృభూమికొరకు త్యాగం చెయ్యడానికి మధ్యభారత్ ప్రజలు సంసిద్ధంగా వుండగలరని కూడా ఆయన వక్కాణించాడు.

సర్దార్ ప్రసంగం

సర్దార్ పటేల్ ఇలా అన్నాడు:

"ఇండియా చరిత్రలో మన మిప్పుడొక నూతనాధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాము. అంటే, మన మిప్పుడు గురుతర బాధ్యతని స్వీకరిస్తున్నామనే విషయాన్ని మీరందరు గుర్తు వుంచుకోవాలి. శతాబ్దాలతరబడి, సంస్థానాధిపతులు పాలించిన పరిపాలనను, నేడు వారిచేతులనుండి మనం స్వాధీనం చేసుకొన్నాము.

"పరిపాలనా నిర్వహణ బాధ్యతను యావత్తు మనం నెత్తిన వేసికొన్నాము. ఈ బాధ్యత ఎంత గురుతరమైనదో మనం తెలిసికోవాలి. ఈ బాధ్యతను గుర్తెరిగి, మనకర్తవ్య నిర్వహణకు మనం పూనుకోకపోతే మనం చాలా పాపంచేసినట్లు కాగలదు. అందువల్లనే మిమ్మల్నికూడా హృదయ సంశోధన చేసికొమ్మని కోరుతున్నాను. ప్రస్తుతం మీరే ఘట్టంలో వున్నారో, మీ కర్తవ్య మేమిటో, మీమీద ఎట్టి బాధ్యతలు పడుతున్నవో, మీ రెట్టి కార్యభారాన్ని నిర్వహించవలసి వున్నదో, మీ రేదిశగా ప్రయాణిస్తున్నారో—మీరు ఆత్మ సంశోధన చేసికోవాలి.

"రామున్న అయిదు సంవత్సరాలలోను ఏమి చెయ్యబోతున్నామనే విషయంపైనే ఇండియా భవిష్యత్తు ఆధారపడి వుండగలదని, కాశీ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాస మిస్తూ నేను పుద్ఘాటించాను. ఈ అయిదుసంవత్సరాల కాలంలోను మనం సరైనవిధంగా ప్రవర్తిస్తే, మన దేశానికి భాగ్యవిధాతలం కాగలిగామన్న మాటే. అలా ప్రవర్తించకపోతే మన దేశానికి వినాశం తప్పదు. ఇండియానుంచి విదేశీయులను వెళ్ళగొట్టడం సులభమే. కొద్దిమంది విదేశీయులు కోట్లాది ప్రజలను దాసిత్వంలో పెట్టివుంచడం దుర్ఘటం కనుక, దానిలో అంతకష్టం లేదు. మన బలసంపదచేతనే విదేశీయులు వైదొలగిపోయినారని మనం భావించకూడదు. దైవకృపవల్లనే మనకి స్వాతంత్ర్యం సిద్ధించింది. అయితే, విదేశీయుల ఆధిపత్యం తొలగిపోయినా, స్వాతంత్ర్య ఫలాలను మనమింకా ఆస్వాదించలేదు. స్వాతంత్ర్య పరిమళానికి మనకు పులకాంకురంకూడా కలగడంలేదు.

"ఒకరికి చర్యలు జరపడంవల్లను, వాదోపవాదాలవల్లను, స్వాతంత్ర్యం సిద్ధించిందని ప్రజలకు బోధపరచలేము. స్వాతంత్ర్యం వచ్చిందని వారు గ్రహించి, అది వారికి అనుభవయోగ్యమయ్యేటట్లు చెయ్యాలంటే, ఎంతో కష్టించి పనిచెయ్యడానికి మీరు ప్రతినపూనాలి. సంస్థానాధిపతులు ఇక ముందు మీ పురోభివృద్ధికి అడ్డురాగలరనే విషయాన్ని గ్రహించండి. వారితో మీకిక తగాదాలేమీ వుండవు. ప్రజాశ్రేయస్సుపట్లనే మీ దృష్టిని లగ్నంచెయ్యాలి. పరస్పరం పోటీపడి మీరు అధికారంకొరకు ప్రాకులాడితే, మీ విధిని మీరు తప్పినట్టవుతుంది."

(మిగతా 2 వ పేజీలో)

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ

ఆల్ ఇండియా కాంగ్రెసుకమిటీ సభ్యులు ఎన్నుకోవాలని జయపూర్ మహాసభకు తీర్మానం

ఇండోర్, డిశంబర్ 4—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని అధ్యక్షుడు నామినేట్ చేయడంకంటె, ఆలిండియా కాంగ్రెసుకమిటీ సభ్యులు ఎన్నుకోవడం సముచితంగా వుంటుందని సూచన చేస్తూ అజ్మీర్ కాంగ్రెస్ మాజీ-కార్యదర్శి జోహారీలాల్ ఝాంఝరియా జయపూర్ కాంగ్రెస్‌కు ఒక తీర్మానం పంపించాడు.

"కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో మూడవవంతు సభ్యులు ఎ. ఐ. సి. సి. సభ్యులుగావున్న కేంద్రం లేక రాష్ట్రాలలో మంత్రులుగా వున్నవారు ఎన్నుకోవాలని, మిగతా సభ్యులందరూ కలిసి మిగినవారిని ఎన్నుకోవాలనికూడా ఆయన తీర్మానంలో సూచించాడు.

కాంగ్రెసు వ్యవహారాలన్నీ హిందీభాషలో దేవనాగరిలిపిలోనే జరగాలని సూచిస్తూ కూడా శ్రీ ఝాంఝరియా మరొక తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నోటీసు ఇచ్చారు.

ప్రేక్షకులకు సూచనలు

జయపూర్ కాంగ్రెసుకు రావలచిన ప్రేక్షకులకు కొన్ని సూచనలు చేస్తూ ఆహ్వానసంఘం కార్యదర్శి నేడొక ప్రకటన చేశాడు.

(1) బయలుదేరే చోటనే జయపూర్ నుంచి తిరిగి రావడానికి, కావలసిన టిక్కెట్టు కొనుక్కోవాలి.

(2) రైలు టిక్కెట్టు గాంధీనగర్‌కు కొనాలిగాని, జయపూరుకు కొనరాదు.

(3) స్పెషల్ రైళ్లు జయపూర్‌లో ఆగవు.

(4) జయపూర్ చూడదలచినవారు మామూలు రైళ్లలో వెళ్ళవచ్చును.

(5) గాంధీనగర్ చేరగానే, తిరిగి స్వస్థలానికి వెళ్ళడానికి కొన్న టిక్కెట్టును, ఆ తేదీని అక్కడి స్టేషన్‌లో రిజిస్టరు చేయించుకోవాలి.

(6) అనుకున్న తేదీకి జయపూర్ నుంచి స్వస్థలానికి చేరడానికిగాను సాధ్యమైనంత త్వరలో గాంధీనగర్‌లోనే టిక్కెట్టు కొనుక్కోవడం మంచిది.

ప్రకటన

నాకు అయిదుగురు కొమాళ్లుకలరు. అందులో మూడవకుమారుడు పైండా హనుమంతరావు రిశాలాగాను. దుర్వ్యసనములోను గ్రామములు అంటతిరుగుతూ, నా విరోధుల దుస్సంహావల్ల నా స్నేహితులు, బంధువులు మొదలయినవారి వద్దకువెళ్ళి అబద్ధపు సంగతులుచెప్పి వారలవద్ద సొమ్ములు వగైరాలు పుచ్చుకుంటూవున్నట్లున్నూ, వారలను దగా చేయుచున్నట్లున్నూ తెలియుచున్నది. సదరు హనుమంతరావు నాతో వ్యష్టిపడి పోయినాడు. లోగడ నా తాలూకు కొంత సొమ్ము కూడా అపహరించినాడు. నా తాలూకు యావదాస్తులు నా స్వార్జితపు ఆస్తులు ప్రత్యేకపు ఆస్తులు అయి అట్లు పరిణమింపబడుచున్నవి. నా తాలూకు ఆస్తులలో సదరు హనుమంతరావుకు ఏవిధమైన హక్కున్నూ లేదు. అతనికిన్నీ నాకున్నూ ఆస్తుల, ధన ఋణములతోనూ ఎట్టి సంబంధములేదు. అతనికి అప్పుయిచ్చినవారు వారి స్వంత పూచీమీదనే వ్యవహరించుకోవలెనుగాని, నా పూచీతో గాని, నా ఆస్తుల బాధ్యతతోగాని ఎంతమాత్రమూ సంబంధములేదని యిందు మూలముగా ప్రచురపరచడమైనది. పైండా వెంకటరామమూర్తి‌వారు.

పెద్దాపురం, 23-10-1948

ప్రకటన

గుంటూరుజిల్లాలో ఇంకొల్లులో మా దిన పత్రిక విక్రయానికి ఒక ఏజెంటు కావలెను.

మేనేజర్.

"ఆంధ్రపత్రిక"

అఖిలభారత ఉపాధ్యాయ సమితి

నిర్మాణావశ్యకతను గురించి ఆచార్య నరేంద్రదేవ్ వివరణ

న్యూ ఢిల్లీ, డిసెంబరు 4—

అఖిలభారత ఉపాధ్యాయ సంస్థ నిర్మాణావశ్యకతను గురించి లక్నో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య నరేంద్రదేవ్, ఇక్కడ జరిగిన ఇండియన్ యూనివర్సిటీ అధ్యాపకుల ప్రథమ సమావేశంలో ఉపన్యసిస్తూ వివరించారు.

ఉపాధ్యాయులు తమ న్యాయమైన కోర్కెలను సిద్ధింపచేసుకోవడానికి ఇంతకుమినహా మరొక మార్గంలేదని, విద్యా సంస్కరణలు, విద్యా ప్రణాళికల పురోభివృద్ధికికూడా ఇలాంటి సంస్థ అవసరమని ఆయన తెలియజేశారు.

హైస్కూలు తరగతులవరకు మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని, యూనివర్సిటీలలోకూడా మాతృభాషలో విద్యాబోధన జరగడం సముచితమని తన అభిప్రాయాలను వివరిస్తూ రష్యాలో భాషా సమస్యా పరిష్కారాన్ని గురించి ఉదాహరించారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సర్ మారిస్ గ్వాయర్ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ వెనకటి పరిస్థితులలోనే నేనుకూడా తమ విద్యావ్యాసంగాన్ని కొనసాగించడానికి ఉపాధ్యాయులు ఇష్టపడటం లేదని పేర్కొంటూ, ఉపాధ్యాయవృత్తి పరమోత్కృష్టతను ఉగ్గడించారు.

కార్మికులకు అదనపు సౌకర్యాలు

నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తీర్మానాలు

అహ్మదాబాదు, డిసెంబరు 4—

కార్మికులు ఏవిధంగానూ సమ్మెచెయ్యడానికి నిర్బంధం కాకుండా వుండేట్లు తగిన సౌకర్యాలు సహాయంచేయాలని ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ గత రెండురోజులుగా ఇక్కడ సమావేశమైన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కౌన్సిల్‌లో తీర్మానాలు చేయబడినవి. నేటితో కౌన్సిల్ సమావేశాలు ముగిసినవి.

పారిశ్రామిక శాంతి ఒడంబడికను కార్మికులు ప్రభుత్వంయెడల భక్తిప్రపత్తులతో అమలుపరచినందుకు అభినందనలు తెలియజేస్తు ఒక తీర్మానం చేస్తూ కొందరు యజమానులు, కొన్ని పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని విమర్శిస్తూ భారత కార్మికులు నేటి క్లిష్టపరిస్థితులలో సమ్మె చేయడం తగదని విజ్ఞప్తి చేశారు.

ధరలు తగ్గడానికి అవకాశాలు లేని సందర్భంలో కార్మికులకు కావలసిన అదనపు సౌకర్యాలు, సహాయాలు వెంటనే చేయాలని పేర్కొంటూ మరొక తీర్మానం చేయబడింది.

అధ్యక్షుడు శ్రీ హరిహరనాథశాస్త్రి పైతీర్మానాలనుగురించి ప్రసంగిస్తూ, సోషలిస్టుల విధానాలను విమర్శిస్తూ, పారిశ్రామిక శాంతిఒడంబడికలో ప్రభుత్వం తన కర్తవ్యాన్ని నిర్వహించక పోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. పారిశ్రామిక తగాదాల పరిష్కారానికి రాష్ట్రాలలో జరుగుతున్న ఏర్పాట్లు ఒక "ఫార్సు"గా వున్నవని విమర్శిస్తూ, ఏదైనప్పటికి ప్రస్తుత పరిస్థితులలో సమ్మెచేయడం తగదని అన్నారు.

కార్యదర్శి శ్రీ కండూభాయ్ దేశాయ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వార్షిక నివేదికను సమర్పిస్తు కార్మికులకు ప్రభుత్వం తగినప్రోత్సాహం కలగజేయాలని అన్నారు.

కార్మికోద్యమం భవితవ్యం దృష్ట్యా విచ్ఛిన్నకరమైన రాజకీయ పక్షాలతో సంబంధంపెట్టుకోకూడదని నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనుబంధశాఖలను హెచ్చరించడానికి అఖిల కార్యదర్శులకు అధికారం ఇస్తూ మరొక తీర్మానం చేశారు.

గాంధీజీ ఆశయాలప్రకారం సాంఘిక పునర్నిర్మాణానికి, పారిశ్రామిక పురోభివృద్ధికి కృషి చేయాలని కార్మికులకు హెచ్చరికచేస్తూ మరొక తీర్మానం చేయబడింది.

రైల్వే పనివారి వాంఛలు

నెహ్రూకు విజ్ఞప్తి చేయడానికై శ్రీ జయప్రకాశ్ ఢిల్లీ ప్రయాణం

బొంబాయి, డిసెంబర్ 3—

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ (సోషలిస్టునాయకుడు) డిసెంబరు 10 వ తేదీని న్యూఢిల్లీలో ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను కలుసుకుని, ఆయనకు రైల్వేపనివారి వాంఛలను, తపాలాశాఖ పనివారి వాంఛలను తెలియజేయనున్నారు.

తపాలా, రైల్వేశాఖ ఉద్యోగులు జనవరి 26 వ తేదీనుంచి సమ్మె కట్టడానికి అనుకూలంగా నిశ్చయించుకున్నసంగతి పాఠకులకు తెలిసినదే.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అఖిలభారత రైల్వేపనివారి సమాఖ్యకు అధ్యక్షుడు, కనుక ఆయన అఖిలభారత తపాలాశాఖ, లోవర్ గ్రేడ్ ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులతోను, తంతి తపాలాశాఖ కార్మికుల యూనియన్ ప్రతినిధులతోను, తంతి తపాలా శాఖోద్యోగి సంఘాల సమాఖ్య ప్రతినిధులతోను చేరి న్యూఢిల్లీకి వెళుతున్నారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ విలేఖరుల ప్రశ్నకు జవాబిస్తూ, జీవిత వ్యయానికి అనుగుణంగా కరువు బత్తెములు ఇచ్చే సూత్రాన్ని అధికారులు ఆమోదించినప్పుడే, వారితో రాయబారాలు సాగించడానికి రైల్వేపనివారు సిద్ధపడుతారన్నారు. ఇలా జరిగినప్పుడు కార్మికుల వాంఛలలో ప్రధానమైనది తీరగలదు. గనుక, వారికి సంతృప్తి కలుగుతుందని శ్రీ జయప్రకాశ్ అన్నారు. ఈ విషయంలో వేతన నిర్ణయ సంఘంవారి సిఫారసులను అమలుజరపడం అత్యవసరమని నెలకు రు. 30 నెలజీతం గలవారికి కనీసం, నెలకు రు. 55 చొప్పున కరువుబత్తెం వెంటనే ఇప్పించాలని ఆయన సూచించారు.

శ్రీ జయప్రకాశ్ ఇంకా ఇలా అన్నారు:— "కేంద్ర కార్మిక సలహాసంఘంవారు సరసమైన వేతనాల నిర్ణయం నిమిత్తం సమావేశమైనారు. కాని, వారు కార్మికుల వాంఛలను తీర్చడానికి చేసిందేమీ లేదు. ఈ సమస్యను సత్వరం పరిష్కరించవలసివుండగా దీనివిషయంలో ప్రభుత్వం సంకోచిస్తూ, అనిశ్చయ వైఖరిని అవలంబించింది. ప్రభుత్వం వారి సమస్యా పరిష్కారం విషయమై శ్రద్ధ వహించినవారైతే, వారు శ్రీ ఎన్. ఎం. జోషీ సూచనను ఆమోదించి, శాసనరీత్యా ఒక సంఘాన్ని నియమించి, నిర్ణయానికి వచ్చేవరకు ఆ సంఘంచే ఢిల్లీలో సమావేశాలు సాగిస్తూ వుండేవారు."

"కమ్యూనిస్టులు హర్షించే రీతిగా సోషలిస్టులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణ సమర్థనీయమేనా? బర్మా, మలయాలలో జరుగు దేరిన రీతిగా కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైనచో ప్రభుత్వానికి సోషలిస్టులు సహకారం చేస్తారా?" అని ప్రశ్నించగా శ్రీ జయప్రకాశ్ ఇలా జవాబిచ్చారు: "సోషలిస్టుల ఆశయాలను కమ్యూనిస్టులు ఎన్నడూ జయప్రదంగా అనుసరించలేకపోయారు."

కాంగ్రెస్‌కన్న సోషలిస్టులే కమ్యూనిస్టులపట్ల తీవ్రం ప్రతికూలభావం కలిగివున్నారు. సోషలిస్టులు కాంగ్రెస్‌కన్న బాగా నిజస్వరూపమును గుర్తించుకుని, కమ్యూనిస్టులతో తీవ్రతరంగా పోరాడుతున్నారు. కాన్పూర్, బెంగాల్‌లలో కొన్ని ట్రేడ్‌యూనియన్లు కమ్యూనిస్టుల వశమైనవి. ఇందుకు నిజం చెప్పవస్తే కాంగ్రెస్‌వారు బాధ్యులు."

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కార్యవర్గ సమావేశం డిసెంబర్ 10, 11 తేదీలలో గుంటూరుజిల్లా మాచెర్లలో జరుగుతుంది.

అగ్రరాజ్యాలు శాంతిసాధనను విస్మరిస్తే, యాటంబాంబులకు ప్రపంచం గురికాక తప్పదు

—డాక్టర్ రాధాకృష్ణన్

కటక్, డిసెంబర్ 3—

"ఆటంబాంబు విధ్వంసకశక్తి ఎంతవిపరీతంగా పరిణమించిందంటే, మూడవ ప్రపంచయుద్ధమే వస్తే ప్రపంచ ప్రజలందరూ సంఘమరణాన్ని చేజేతులా కొనితెచ్చుకోవడమే కాని, అన్యథాకాజాలదు. అప్పుడు ఈ యాటంబాంబుల ఫలితంగా ఎముకలైనా ఆనవాలు దొరకనిరీతిగా సకల ప్రపంచము నుసి, నుసి కాగలదు" అని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేటి ఉదయం ప్రభుత్వ భవనంలో పత్రికావిలేఖరుల గోష్ఠిలో ఉద్ఘాటించారు.

నేటి మధ్యాహ్నం ఉత్కళ విశ్వవిద్యాలయం స్నాతకోపన్యాసమివ్వడానికి ఆయన వాల్తేరునుంచి నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

అంతర్జాతీయ పరిస్థితులను సింహావలోకనం చేస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు:

"ప్రపంచమంతా ఇప్పుడు రెండు పెద్ద కూటాలుగా చీలిపోతున్నది. అయితే ఇందులో ఎవ్వరు అనుసరిస్తున్నదీకూడా ధర్మపథంకాదు. అధికారవ్యామోహంవల్ల రాజకీయాలు కలుషితమైనవి, ఆర్థిక వ్యవహారాలుకూడా ఆదేదారిన వుండగలవు. సోవియెట్ రష్యాలో ఒక పద్ధతిలో రాజకీయాధికారమంతా కేంద్రీకరింపబడితే, అమెరికాలో అర్థ సంపద అంతా అలా కేంద్రీకృతమైంది. అయితే ఈ రెండుపద్ధతులుకూడా సరియైనవికావు. ఇవి రెండూ కూడా ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనవే. ప్రపంచం సౌష్ఠవమైన పద్ధతులలో వర్ధిల్లాలంటే, భోగభాగ్యాలు న్యాయంగా పంపకమయ్యేట్లు అమెరికా చూడాలి. జాతి విచక్షణకు స్వస్తి చెప్పాలి. నిజమైన సాంఘిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలి. సోవియెట్ రష్యా, తన ప్రాథమిక సూత్రాలను మార్చుకోవాలి. వ్యక్తి స్వాతంత్ర్యాన్ని రక్షించడానికి తగు హామీలివ్వాలి. ఈ ఉభయులూ తమ తప్పులను తెలుసుకొని ఒకరికొకరు సన్నిహితులు కాగలిగిననాడు ప్రపంచం బ్రతికిపోయిందన్నమాటే, కాని ఇద్దరూ అదే పట్టుదలతో వున్నట్లయితే సంఘర్షణ తప్పదు.

"ఈరెండు వర్గాలతో ఏమీ సంబంధంలేని ప్రజలు ఈ ఇద్దరిలోపాలను ఎత్తిచూపుతూ, ఇద్దరిలో ప్రజాస్వామ్యం ఆదర్శాలపట్ల సుముఖులుగా మార్చడానికి ప్రయత్నించవలసివున్నది.

"ఈ కృషిలో మిత్రరాజ్యసమితి కృతకృత్యం కాగలదా?" అని అడుగగా, "మిత్రరాజ్యసమితి కృతకృత్యం కాగలదనే మనలాశ. అది ఒక్కటే మనకు మిగిలివున్న ఆశ. ఈ ప్రజ అందరిని సన్నిహితులను చెయ్యడానికి ఒక సంస్థ కావాలి. మిత్రరాజ్య సమితి అందుకు ఉపకరిస్తుంది" అని ఆయన అన్నారు.

"హిట్లరును ఓడించడంకోసం ఏకం కాగలిగిన రష్యా అమెరికాలు మరోయుద్ధం రాకుండా చెయ్యడంలో ఎందుకు ఒకటిగా వ్యవహరించజాలవు?

"అంతర్జాతీయ సభలకు ప్రతినిధివర్గాలను పంపడంవల్ల బోలెడంత డబ్బు ఖర్చు అవుతున్నది కదా, అది అంతా సవ్యంగా వినియోగమవుతున్నదా?" అని ప్రశ్నించగా డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు: "ప్రతినాంట్లోను ఇండియా ప్రభుత్వం డబ్బును పొదుపుచేస్తున్నది. మాటవరుసకు ఒకసంగతి, నేను ఆక్స్‌ఫర్డులో వుండగా నన్ను వైజ్ఞానిక సమితి సభలకు వెళ్ళమన్నారు. అలాగే అమెరికాలోవున్న శ్రీమతి అరుణఆసఫాలీని వెళ్ళమన్నారు. ఈరోజుల్లో ప్రభుత్వం అన్నివిధాల పొదుపు చేస్తున్నది.

"ఆసియా రాజ్యాలకు సంబంధించినంతవరకు కష్టపడి పనిచేస్తే ఇండియాదే అగ్రస్థానమని చెప్పడానికి ఏమీ సందేహం అక్కరలేదు. చీనా దుస్థితి, బర్మాలో, ఇండోనేసియాలో కల్లోలం వీటన్నింటివల్లనే ఆయాదేశాలు ఇండియాపై అన్ని ఆశలు పెట్టుకుంటున్నవి. అయితే ఈ అవకాశాన్ని భారతీయులు ఎలా ఉపయోగించుకుంటారనేది మనమీద ఆధారపడివున్నది. అంతర్జాతీయ సమావేశాలలో మనకు తగు ప్రాతినిధ్యం లేకపోతే మనమాట అడుగునపడిపోతుంది. ప్రపంచ సభలకు సంబంధించినంతవరకు, ఇండియా పాత్ర చాలా ప్రతిభావంతంగావున్నది. ఇతరదేశాలపై ఇండియా తన పలుకుబడిని చూపగలుగుతున్నది."

భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణాలనుగురించి ప్రస్తావించగా డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు:

"ఇంతకీ మనం పరిష్కరించవలసినసాంఘిక, ఆర్థిక సమస్యలు అనేకం వుండగా, మనం రాష్ట్రాలను గురించి, దేశాలను గురించి, ప్రదేశాలను గురించి చెర్చిస్తున్నాము.

ఇండియన్ నేషనల్ కాంగ్రెసు భవితవ్యాన్ని గురించి ప్రస్తావించగా, డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు:

"ఇదివరలో ఏ ఉత్తమ సిద్ధాంతాలను అనుసరించి కాంగ్రెసు అధికారాన్ని హస్తగతం చేసుకోగలిగిందో ఆ ఉత్తమ సిద్ధాంతాలనే ఇప్పుడు కూడా అనుసరిస్తే కాంగ్రెసుకు ఉజ్వల భవిష్యత్తు వుండగలదు."

ఇండియా పాకిస్థాన్‌లమధ్య భవిష్యత్తులో నెలకొనవలసిన సంబంధాలను గురించి ప్రస్తావించి డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు.

"గ్రేటు బ్రిటన్‌తోనే స్నేహంగా వుండవలసిన అవసరం మనకువుంటే, పాకిస్థాన్‌తో స్నేహంగా వుండవలసిన అవసరం అంతకన్న ఎక్కువ కాదా? ఇప్పుడు అమలు జరిగిన రాజకీయ విభజనవల్ల, ఏరంతనమైన ఏకత్వం నశించిపోజాలదు. స్నేహవాతావరణాన్ని సృష్టించుకోవడానికి మనం ఉభయులం కృషి చేయవలసివున్నది.

"ఆంధ్రదేశంలోని సెకండరీ స్కూళ్ళ హెడ్ మాస్టర్ల సమావేశం విజయవాడ హిందూ హైస్కూలులో ఈనెల 13 వ తేదీ ఉదయం 9 గంటలకు జరుగుతుంది విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ డి. సదాశివరెడ్డి గారు సభను ప్రారంభిస్తారు. ఈ సమావేశానికి సెకండరీ స్కూళ్ళ హెడ్ మాస్టర్లు అందరు హాజరుకావలసిందిగా శ్రీ ఎం. నరసింహారావు (అవనిగడ్డ బోర్డు హైస్కూలు హెడ్‌మాస్టర్) ఆహ్వానిస్తున్నారు.

ఇకముందు కూడా ఇండియాలో ఇంగ్లీష్ భాషకు ఉన్నతస్థానం

మిస్టర్ బ్రెయిల్స్‌ఫర్డ్ ఉద్ఘాటన

లండన్, డిసెంబర్ 4—

ఇకముందుకూడా ఇంగ్లీష్‌భాషకు ఇండియాలో ఉన్నతస్థానం ముండగలదని విఖ్యాత పత్రికా రచయిత మిస్టర్ హెచ్. ఎన్. బ్రెయిల్స్‌ఫర్డ్ పేర్కొన్నారు. ఇంగ్లీషుకుబదులు హిందీని జాతీయ భాష చెయ్యడానికి, ఇతర రాష్ట్రభాషలలో విద్యాబోధ చెయ్యడానికి ఇండియా చేస్తున్న ప్రయత్నాన్ని అగ్గిస్తూ మిస్టర్ బ్రెయిల్స్ ఫర్డ్ ఇలా అన్నారు:

"శాస్త్రి భాషలలో పాఠ్య గ్రంథాలు లేకపోవడంవల్లనేమి, సుశిక్షితులైన ఉపాధ్యాయులు లేకపోవడం వల్లనేమి ఈ ప్రయత్నం కొంత వరకు క్లిష్టమైనదే కావచ్చు. అయితే ఆ ప్రయత్నం ఫలప్రదమైన తర్వాత కలిగే లాభం ఇంతాఅంతా కాదు. పరిచితమైన భాషలలో విద్యాభ్యాసం చెయ్యడం వలన విద్యార్థులకు ఎంతో సులభమవుతుంది.

"అయితే, ఇంగ్లీష్‌భాషను పూర్తిగా తొలగించి వేసినందువల్ల నష్టమేమీ కలుగబోదా? పదార్థ విజ్ఞానశాస్త్రాన్ని అభ్యసించకోరేవారు, వాణిజ్య, వ్యాపారాలు చెయ్యకోరేవారు ఇంగ్లీష్‌భాషను నేర్చుకోకతప్పదు. ఇంగ్లీష్‌భాష తెలిసినప్పుడు, అమెరికాలోను, కామన్‌వెల్త్ దేశాలలోను మాత్రమే కాక, జపాన్, చీనాలలోకూడా స్వేచ్ఛగా సంచరించవచ్చు.

"హిందీజాతీయభాషగా వృద్ధిపొందేవరకు ఇండియాలోని వివిధరాష్ట్రాలవారు ఇంగ్లీష్‌భాషలో వ్యవహరించవచ్చు.

"కింగ్ ఎంపరర్స్ ఇంగ్లీష్"కంటె భిన్నమైన ఇంగ్లీష్‌భాషను ఇండియా ప్రజలలో పెక్కుమంది ఇకముందు కూడా వాడగలరని శ్రీ ముల్కురాజ్ ఆనంద్ అభిప్రాయపడ్డారు. ఇండియా కంతకు హిందీ జాతీయభాషగా ఎంతవరకు వర్ధిల్లగలదనే విషయంపై ఇది ఆధారపడి వుంటుంది.

"హిందీభాష అభివృద్ధికి ఎన్నో అవరోధాలు వున్నవి. గుజరాతీ, బెంగాలీలవంటి భాషలకు విశేష ప్రచారం వుండడం, ద్రావిడ భాషలకు హిందీభాష పూర్తిగా భిన్నమైనదికావడం— ఇవన్నీ అవరోధాలే. అయితే, కొన్ని అనుకూల పరిస్థితులుకూడా హిందీభాషకు లేకపోలేదు. ఉత్తర, మధ్య భారతాలలోని అశేష ప్రజానీకానికి అది మాతృభాష. కొన్నికొన్ని ఇతర రాష్ట్ర భాషలతో దానికి సాన్నిహిత్యమున్నదికూడా.

"ఇవికాక, మనమిప్పుడు పూహించలేని ఇతర విషయాలపైనకూడా ఎంతో ఆధారపడి వుంటుంది ఏమైనా. ఫెడరల్ రాజ్యాంగవిధానం అమలులో వుండగల ఇండియాలో రాజభాషకు అంతగా ప్రాధాన్య ముండదు.

"రెండే రెండు భాషలను—మాతృభాషను హిందీని లేక ఇంగ్లీషును—ఇండియా ప్రజలు నేర్చుకోవలసి వుంటుంది. ఈ పోటీలో "కింగ్ ఎంపరర్స్ ఇంగ్లీష్" మాత్రం పూర్తిగా వెనుకబడిపోయింది.

శ్రీ ఎస్. కె. పాటిల్

బొంబాయి, డిసెంబర్ 4—

కేంద్ర మంత్రివర్గంలో సభ్యుడుగా వుండవలసిందని సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూ కోరినప్పటికి, బొంబాయిరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ నిరాకరించినట్లు తెలుస్తున్నది.

బొంబాయి మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగావున్న శ్రీ పాటిల్, రాజ్యాంగపరిషత్తు సభ్యుడుగా ఎన్నిక అయినారు గనుక మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకత్వానికి రాజీనామా పెట్టాలని ప్రతిపాదింపబడిన తీర్మానానికి శ్రీ పాటిల్ సమాధానం చెబుతూ పై విషయాన్ని తెలియజేశారట. బొంబాయి నగరానికి తాను సేవచేయాలనే నిశ్చయంతోనే కేంద్ర మంత్రి పదవిని నిరాకరించినారట.

తరువాత ఆ తీర్మానంమీద చర్చ జరిగి త్రోసివేయబడింది. శ్రీ పాటిల్ నాయకత్వంమీద తమ నమ్మకాన్ని తెలియజేస్తూ మరొక తీర్మానం చేయబడింది.

తిరుపతి, డిసెంబర్ 4—

తిరుపతి ఆర్ట్సుకాలేజీలోని విద్యార్థులు నిన్న ఉదయం సమ్మె కట్టారు. కాలేజీ ప్రిన్సిపాల్ చీఫ్ వార్డెన్ అయివున్నందున, రొట్టెల్ని, హాస్టల్ వద్దులను విద్యార్థుల సంఘానికి అప్పగించాలని కోరుతూ విద్యార్థులు సమ్మె కట్టారట.

ఈ సందర్భంలో విద్యార్థులు ప్రిన్సిపాల్ ఘెరావపడ్డారట. అప్పుడు అనుసుత విద్యార్థులు సత్యాగ్రహం చేశారు. వారు కాలేజీద్వారానికి అడ్డంగాపడుకుని విద్యార్థులను కాలేజీలోకి వెళ్ళనివ్వలేదు. దేవస్థానం కమీషనర్ జోక్యం కలిగించుకోగా విద్యార్థులు సమ్మెను విరమించేశారు.

కాంగ్రెస్ సేవాదళ నాయకుల సమావేశం

డిసెంబర్ 13, 14 తేదీలలో జయపూర్‌లో ఏర్పాటు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 3—

కాంగ్రెస్ సేవాదళ నాయకులు, రాష్ట్రీయ యోగులు, జయపూర్‌లో, గాంధీనగర్‌లో డిసెంబర్ 13, 14 తేదీలలో సమావేశమై సేవాదళం విరుదు సాధించిన కార్యాలను గురించి సమీక్ష చేస్తారు. తరువాత వారు మరుసటి సంవత్సరానికి కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటారు.

జయపూర్ కాంగ్రెస్ మహాసభలో పాల్గొనడానికై రాష్ట్రాలలోని కాంగ్రెస్ సేవాదళం వాలంటీర్లను రప్పిస్తున్నారు. కనుక, ఈ వాలంటీర్లు, రాష్ట్రీయ కాంగ్రెస్ సేవాదళం బోర్డు సభ్యులుకూడా కాంగ్రెస్‌సభలు జరిగే సమయంలోనే జయపూర్‌లో సమావేశం కానున్నారు. ఈ రెండు సమావేశాలకు డాక్టర్ ఎన్. ఎస్. హార్డికర్ అధ్యక్షత వహిస్తారు. ఈసమావేశాలలో కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సంభాషించనున్నారు.

చెన్నపురినుంచి బయలుదేరే జయపూర్ స్పెషల్ ట్రెయిను

మద్రాసు, డిసెంబర్ 4—

చెన్నపురినుంచి డిసెంబర్ 12 వ తేదీని దయపూరకు స్పెషల్‌ట్రెయిను బయలుదేరుతుందని రైల్వే అధికారులు ప్రకటించివున్నారు. ఈ ట్రెయినులో ప్రయాణపు సౌకర్యాలు చేసేబాధ్యతను తమిళనాడు కాంగ్రెస్ సంఘంవారు స్వీకరించారు. కనుక ఈ ట్రెయినులో ప్రయాణం చేయదలచినవారు తమిళనాడు కాంగ్రెస్ సంఘంతో సంప్రతించాలని రైల్వే అధికారులు తెలుపుతున్నారు.

"భారత సంస్కృతిని పరిరక్షించండి"

రాజాజీ ఉద్బోధ

కాశీ, డిసెంబర్ 2—

ఇండియా గవర్నర్ - జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు, కాశీ మునిసిపల్ సంఘం స్వాగత మిచ్చిన సందర్భంలో ప్రసంగిస్తూ ఇండియా భవిష్యత్తుపట్ల తనకు గల అచంచల విశ్వాసాన్ని ప్రకటించారు. "ప్రపంచంలో మహత్తరమైన దేశంగా ఇండియా దీపించగలదు. రాజకీయవేత్తలు, పరిపాలకులు, వణిక్ప్రముఖులు ఎలా ప్రవర్తించినా, మన సంస్కృతిని మనం పరిరక్షించుకొన్నట్లయితే, ఇండియాకు దాని ఘనత దక్కితీరుతుంది" అని ఆయన ఉద్ఘాటించారు.

పేరుకు తగినట్లుగా కాశీ పట్టణాన్ని అభివృద్ధి పరచడానికి విశేషంగా డబ్బు ఖర్చుపెట్టాలని, తానేకనుక నియంతనైతే తన్నిమిత్తం కోట్ల కొలది రూపాయలను వ్యయం చేసేవాడననీ, ఇండియాకు పారిపాలనా కేంద్రమైన రాజధానీ నగరం ఎక్కడ వున్నప్పటికి, భారత సంస్కృతీ సామ్రాజ్యానికి మాత్రం కాశీ పట్టణమే రాజధానీ నగరమని కూడా శ్రీ రాజగోపాలాచారిగారు వక్కాణించారు.

కళాశాలలలో విద్యాబోధ

దేశభాషలలో జరగాలని చెన్నపురిసభలో ప్రముఖుల హెచ్చరిక

మద్రాసు, డిసెంబర్ 2—

చెన్నపురి పశువైద్య కళాశాల ఆంధ్రసంఘం ఆధ్వర్యాన నిన్న సాయంత్రం 6 గంటలకు "స్వరాజ్య మందిరం"లో సభ జరిగింది. డాక్టర్ గోవిందరాజులు నాయుడుగారు సభకు అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ తెలికిచర్ల కృష్ణమూర్తిగారు, డాక్టర్ జి. వెంకటరత్నంగారు ఉపన్యసించారు.

ప్రార్థనానంతరం కార్యదర్శి శ్రీ గోగినేని ఉమామహేశ్వరరావుగారు సంఘం ఆధ్వర్యాన యింతవరకు జరిగినకృషిని వివరించారు. గోవిందరాజులు నాయుడుగారు ఆంధ్రవిద్యార్థులు స్వభాషాభిమానాన్ని, సంఘీభావాన్ని పెంపొందింప జేసుకోవాలని హెచ్చరించారు.

శ్రీ తెలికిచర్ల కృష్ణమూర్తిగారు ప్రసంగిస్తూ పెద్ద తరగతులకు సైన్సుసబ్జెక్టులను తెనుగులో బోధించడం యింతలో సాధ్యపడదన్నారు. మాతృభాషలో బోధించడం ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించాలని అన్నారు. ప్రాంతీయభాషలకు ప్రాధాన్య మిచ్చినప్పటికి సర్వసాధారణమైన ఆంగ్లేయభాషను విసర్జించడం సమంజసం కాదని చెప్పారు.

తరువాత డాక్టర్ జి. వెంకటరత్నంగారు మాట్లాడుతూ ప్రాంతీయభాషలలోనే శాస్త్రబోధ జరగాలన్నారు. ఏటా 2,000 నూతన పదాలను తనలో కలుపుకుంటున్న ఇంగ్లీషు భాషవలె, మన ప్రాంతీయ భాషలో కూడా కొత్తపదాలను చేర్చుకుంటుండాలని ఆయన సూచించారు.

అధ్యక్షులు అంత్యోపన్యాసంలో కళాశాలలలో సైన్సు సబ్జెక్టులను మాతృభాషలో బోధించడం కష్టం కాదని పారిభాషిక పదాలను యథాతథంగా వ్యవహరించవచ్చునని అన్నారు. శ్రీ వి. యస్. ప్రకాశరావుగారి అభివందనలతో సభ ముగిసింది.

మద్రాసు, డిసెంబరు 3—

ఇండియన్ యూనివర్సిటీల అధ్యక్ష సమావేశం డిసెంబర్ 29, 30, 31 తేదీలలో చెన్నపురిలోని యూనివర్సిటీ హౌస్‌లో జరుగుతుంది. ఇంటర్ యూనివర్సిటీబోర్డు సమావేశం 27, 28 తేదీలలో జరుగుతుంది. ఇండియాలోని 23 యూనివర్సిటీల ప్రతినిధులు, వైస్ ఛాన్సలర్లు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇండియా ప్రభుత్వం ప్రతినిధులు ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులుకూడా హాజరు అవుతారు.

1వ పేజీ తరువాయి

పటేల్ ఉద్బోధ

మధ్యభారత్ యూనియన్‌గురించి ప్రస్తావిస్తూ, సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"ఇండియా చరిత్రలో ఇది చాలా ప్రత్యేకమైన వ్యవస్థ. ఇటువంటి యూనియన్‌లను ఇంకా నిర్మించవచ్చు. మధ్యభారత్ యూనియన్ నిర్మాణం ఈ కృషిలో మొదటి మెట్టు అఖిల భారత వ్యవస్థలోని అంతర్భాగాలుగా, మరీ చిన్న చిన్న సంస్థానాలు వ్యవహరించజాలవు. అందువల్ల, అట్టి సంస్థానాలను కలిపి, రాష్ట్రాలవంటి యూనియన్‌లను నిర్మించడమే మనం అనుసరిస్తున్న విధానం.

"మధ్యభారత్ యూనియన్‌కు రాబడి ఎక్కువ. దీనిని ఇంకా హెచ్చించవచ్చు. కాని, ఆ బాధ్యత యావత్తు ఇప్పుడు దారాళమైన పడింది యూనియన్‌ను అభివృద్ధిచేసినా, నాశనంచేసినా మీదే బాధ్యత. ఇకముందు సంస్థానాధిపతులను నిందించడానికి వీలుండదు.

సంకుచిత తత్వాలను, వివాదాలనవలసిన ఆవశ్యకతనుగురించి నొక్కి వక్కాణిస్తూ ఆయన ఇలా అన్నారు:

"ఇండోర్ శ్రేయస్సునో, గ్వాలియర్ శ్రేయస్సును కాక మధ్య భారత్ యూనియన్ శ్రేయస్సునో మీరు దృష్టిలోవుంచుకోవాలి యూనియన్ అంతా ఒకటే ననే భావం మీకు కలగాలి. ఇంతవరకు మనం చేసిన కృషి వినమ్ముచేసుకోవడం సులభమే. కాని, తప్పుటడుగువల్ల కలిగే అనర్థాలను తప్పించుకొనడం చాలా కష్టం. విశాలదృష్టి లేనివారు ఘనకార్యాలను నిర్వర్తించజాలరు. ప్రధానిగా వుండాలా, మరొక పదవిని స్వీకరించాలా, అని కాదు. మీరు పర్యాలోచించవలసింది. మీ ప్రధాని, మీ మంత్రులు చిత్తశుద్ధితో, విజయవంతంగా ప్రవర్తిస్తున్నారా, లేదా అనే విషయం గురించే మీరు ఆలోచించాలి. నూతిలో వుండే కప్ప సముద్రంలోకివస్తే చచ్చిపోతుంది. ఇండోర్‌ను చూచి, గ్వాలియర్‌ను తలచుకొని మీరు గర్వించవచ్చు. కాని, ఇండియాను చూచి గర్వించడం మీరు నేర్చుకోవాలి."

ఇండియా ప్రభుత్వం వ్యయకర్తన సంఘం

ఆర్థిక మంత్రివర్గానికి సిఫారసులు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 1—

డొమినియన్ పార్లమెంటు తీర్మానాన్ని అనుసరించి ఇండియా ప్రభుత్వం నియమించిన వ్యయకర్తన సంఘం నేడు, ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖా మంత్రివర్గంవారికి తన నివేదికను అందచేసింది. పరదేశాంగ వ్యవహారాలు, విద్య, ప్రజారోగ్యం కార్మికశాఖ, రవాణా శాఖలలో ఖర్చుమ తగ్గించడం విషయమై ఈసంఘం తన నివేదికను అందచేసినట్టు తెలుస్తున్నది.

సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖలు వ్యవసాయ శాఖలనుగురించిన నివేదికలు త్వరలో అందచేయబడగలవని తెలుస్తున్నది.

ఈ సంఘంవారు గత మూడు దినాలలో పరిశ్రమలు, సివిల్ సప్లయిస్, దేశరక్షణ శాఖల వ్యయాన్నిగురించి సాక్ష్యాన్ని సేకరించినట్లు తెలుస్తున్నది వాణిజ్యం, రహదారులు, ఆర్థిక శాఖ, పర్యటనముల శాఖలనుగురించి విచారణ జరపడానికి జనవరి 6 వ తేదీని తిరిగి సమావేశం కాగలరని తెలుస్తున్నది. ఈ ఉపసంఘానికి కస్తూరిభాయి లాల్‌భాయి అధ్యక్షుడు.

ఫ్రాన్సుకు ఆలీఖాన్ ప్రయాణం

రిటా హేవర్త్‌కు కొలంబియానుంచి బర్తరఫ్

హాలీవుడ్, డిసెంబర్ 4—

ప్రసిద్ధ హాలీవుడ్ నటి రిటాహేవర్త్‌ను ప్రేమించినట్లు ఇటీవలవర్ణించబడుతున్న ఆగాఖాన్ కుమారుడు ఆలీఖాన్ నేడు తనభార్యతోను పిల్లలతోను క్రిస్మస్‌ను ఫ్రెంచి రివీరాలో గడపడంకోసం ఇక్కడనుంచి బయలుదేరి వెళ్ళిపోతున్నాడని తెలుస్తున్నది, ఇతడు రేపో, సోమవారమో బయలుదేరవచ్చునని మిస్ రిటా మిత్రుడన్నాడు.

బుధవారంనాడే ఈమె ఉద్యోగంనుంచి నిరాకులదిక్కే పొందింది. "లోలా హొన్సన్" అనే పిక్చరును ప్రారంభించే రోజున పనికి రానందుకు ఈమెను బర్తరఫ్ చేశామని కొలంబియావారు ప్రకటించారు. మెక్సికోలో కలుసుకొన్న పిదప రిటా, ఆలీఖాన్‌లు విడిపోవడానికి ఇదే మొదలు.

రాజేంద్రబాబు జన్మదినోత్సవం

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 3—

నేడు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ 65 వ జన్మదినోత్సవం.

ఈ సందర్భంలో రాజేన్‌బాబుకు ఇండియా కార్మికమంత్రి శ్రీ జగ్‌జీవనరామ్ ఇలా సందేశం పంపారు:—

"భారత జనకుడు ఇప్పుడు కరువైనందున దాపు ఇంతవరకు చూపిస్తూవచ్చిన మార్గాన్ని ఇక మీరు చూపించగలరని. సమస్తదేశం మీ వైపు దృక్కులను ప్రసరించివున్నది."

నిడుబ్రోలులో బియ్యం బస్తా 48 రూపాయలా?

నిడుబ్రోలు, నవంబర్ 28—

స్థానిక రైల్వేస్టేషన్‌నుంచి ప్రతి రైలులో ఒంగోలు ప్రాంతాలకు బియ్యం మూటలు విపరీతంగా చేరవెయ్యబడుతున్నవని తెలుస్తున్నది. బియ్యం బస్తా (2 మణుగులు) ఒకటికి 48 రూపాయల చొప్పున అమ్ముతున్నారట. కూలీజనం ఈ హెచ్చుధరకు కొనలేక గోలపెడుతున్నారు.

గత అక్టోబర్ 10, 11 తేదీలలో తెనాలి స్థాపింపబడిన ఆంధ్రరాష్ట్ర కిసాన్ పంచాయితీ సంఘసభ్యుల సమావేశం డిసెంబర్ 6, 7 తేదీలలో అనంతపురంలో జరుగుతుంది.

వైద్యవిద్యా విధానంలో సంస్కరణ

మద్రాసు ప్రభుత్వంచే ఉపసంఘ నియామకం

మద్రాసు, డిసెంబర్ 4—

ఇప్పుడు అమలు జరుగుతున్న పాఠ్య ప్రణాళికను మార్చకుండా, వైద్య విద్యా విధానాన్ని అభివృద్ధి చెయ్యడాన్నిగురించి పరిశీలన జరిగి, తగు సూచనలు చెయ్యడంకోసం మద్రాసు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది.

ఈ కమిటీని నియమించాలని, నిన్న మద్రాసు మెడికల్‌కాలేజీలో జరిగిన సభలో నిర్ణయింపబడింది. ఇటీవల విదేశాలలో పర్యటనచేసి, విదేశాలలో వైద్యకళాశాలలను పరిశీలించివచ్చిన డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ ఆయాదేశాలలో అనుసరింపబడుతున్న విధానాలను సభవారికి వివరించారు.

వైద్యవిద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందింపచెయ్యడానికి విద్యావిధానాన్ని మార్చవలసి వున్నదని ఆయన నొక్కివక్కాణించారు.

వైద్యకళాశాలల ప్రిన్సిపాళ్ళు, నగరంలో ఆస్పత్రుల సూపరింటెండెంటులు, మంత్రి ఏ. బి. షెట్టి, సర్జన్ జనరల్ ఈ సమావేశానికి హాజరయ్యారు

కొంతచర్చ జరిగినతరువాత మద్రాసు వైద్యకళాశాల ప్రిన్సిపాల్, విశాఖపట్టం వైద్య కళాశాల ప్రిన్సిపాల్, స్టాన్లీ కళాశాల ప్రిన్సిపాల్, ఈ కళాశాలలను చేరివున్న ఆస్పత్రుల సూపరింటెండెంట్లతో ఒక కమిటీని నియమించడానికి ఆ సభలో నిశ్చయింపబడింది. ఇతరులను సభ్యులుగా చేర్చుకోవడానికి వారికి అధికారం ఇవ్వబడింది.

విశ్వవిద్యాలయాలు

సంస్కరణల ఉపసంఘ సమావేశం

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 3—

ఇండియా ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణగారి అధ్యక్షతను నియమించిన విశ్వవిద్యాలయ సంఘ సభ్యులు డిసెంబర్ 6 వ తేదీని ఢిల్లీలో సమావేశమై, తాము దర్శించవలసిన సమస్యలను గురించి, అనుసరించవలసిన కార్యక్రమాన్ని గురించి తగు నిర్ణయాలు చేయగలరని తెలుస్తున్నది.

ఈ సంఘంవారు అప్పుడే ఒక ప్రశ్నావళిని తయారుచేసి, ఇండియారాజ్యాంగపరిషత్తు సభ్యులు రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలలో విద్యాశాఖ మంత్రులు విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయుల ప్రభృతి 1500 లేక రెండువేలమంది విద్యావేత్తలకు పంపినట్టు తెలుస్తున్నది.

ఈ సంఘం కృషి ముగిసేసరికి తొమ్మిది మాసాలు లేక పదిమాసాలు పట్టవచ్చునని తెలుస్తున్నది.

గుంటూరుజిల్లాలోని ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు ప్రత్యేకంగా సమావేశం వేటపాలెం సి. సి. సి. ఆవరణలో జరపడానికి ఏర్పాట్లు చెయ్యబడుతున్నవి.

1వ పేజీ తరువాయి

చైనా యుద్ధం

సంఘం ఆహ్వానించక పోవచ్చునన్నారు.

చైనావిషయంలో అమెరికా ఏదేదో ప్రకటనలు చెయ్యడంకంటె, జనరలిస్సిమో చాంగ్-కై-షేక్ స్వయంగా సైన్యాలను నడపడం వల్లనే వారిలో దైర్యోత్సాహాలు ప్రబల గలవన్నారు.

"ప్రభుత్వ సేనానులు పూర్తిగా అసమర్థులు"

"ఆర్మీ అండ్ నేవీ" పత్రిక విమర్శ

కమ్యూనిస్టు సేనల పురోగమనాన్ని అరికట్టలేక పోయినందుకు "ఆర్మీ అండ్ నేవీ" పత్రిక చాంగ్‌కై-షేక్ సేనానాయకులను తీవ్రంగా విమర్శించింది. వారి అసమర్థతను నిరసించింది.

"ప్రమోజనంలేని పరిస్థితిలో ప్రతిఘటనకు పూనుకొని, సైన్యాన్ని, యుద్ధసామగ్రిని నష్టపరచడమే వీరు చేస్తున్న గొప్పతప్పు." అనికూడా ఈ పత్రిక అన్నది. అమెరికన్ సైనికాధికారుల అభిప్రాయాలనే ఈ పత్రిక తరచు ప్రకటిస్తుందని ప్రతీతి.

"ఏదో విపరీతమైన యత్నం జరగనిపక్షంలో నాన్‌కింగ్, షాంఘైనగరాలు, ఉత్తరచైనాలోని ఇతర నగరాలుకూడా కమ్యూనిస్టుల కైవసం కాకతప్పదని పరిశీలకులు అన్నారు.

విదేశ వాణిజ్య సంస్థలకు అభయం

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 4—

ఒకవేళ చాంగ్ కై-షేక్ ప్రభుత్వం పడిపోయి, దాని స్థానే కొత్త మిశ్రమ ప్రభుత్వం అధికారానికి వచ్చినప్పటికి, విదేశ వాణిజ్య పారిశ్రామిక సంస్థల కెట్టి ప్రమాదం కలగబోదని కోమింగ్‌టాంగ్ ప్రభుత్వం చెయ్యదగు దుశ్చర్యలను ప్రతిఘటిస్తూ, తమ సంస్థలను వదలి వెళ్ళిపోవలదని ఇక్కడి పది వామపక్షవర్గాలు నేడు విదేశీయులను హెచ్చరించినవి.

నాన్‌కింగ్ ప్రజల ఆత్రం

నాన్‌కింగ్‌నుంచి వెళ్ళిపోవడానికై ఆరాటపడుతున్న వేలాది చైనీస్ ప్రజలను కంట్రోల్ చెయ్యడానికి నాన్‌కింగ్ రంగంలోని ప్రభుత్వసేనాని ప్రత్యేకమైన ఏర్పాట్లుచేశారు.

సామాన్య ప్రజల నిర్గమనానికి, సైనికుల ప్రయాణానికి, ప్రభుత్వోద్యోగుల కుటుంబాలను ఖాళీచెయ్యడానికి నాన్‌కింగ్‌దగ్గర మూడు స్థావరాలలో రైలు కేంద్రాలను ఏర్పాటుచేశారు.

అవసరమైతే డిసెంబర్ మాసాంతంలోగా అమెరికన్ పౌరులను ఖాళీ చెయ్యడానికి మరొక నౌక షాంఘైకు రాగలదని షాంఘైలోని అమెరికన్ నౌకాశాఖ ఉద్యోగులు అన్నారు.

దక్షిణాఫ్రికాపై ఇండియా ఫిర్యాదు

పారిస్ సమావేశంలో చర్చలు జరగకపోవచ్చునని సూచన

డిశెంబరు 11 వ తేదీతో పారిస్‌లో సమావేశం సంపూర్తి

పారిస్, డిశంబర్ 4—

దక్షిణాఫ్రికాపై ఇండియా ఫిర్యాదుగురించి మిత్రరాజ్యసమితి అసెంబ్లీలో చర్చ ఈ సమావేశంలోనే జరగడమో, వాయిదా వెయ్యడమో సారధ్యసంఘంవారి నిర్ణయం తెలిసిపోగలదని ఉభయదేశాల ప్రతినిధులు నేడు గంటన్నరసేపు ఎదురుచూదారుగాని ఏదీ తేలలేదు.

ఎజెండాలోని అంశాలన్నీ పూర్తి అయేవరకు సమావేశాన్ని జరపాలనే బ్రిటిష్‌ప్రతినిధి హెక్టర్ మెక్‌నీల్ ప్రతిపాదన వీగిపోయింది. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా ఆయిదుగురు, ప్రతికూలంగా ఆరుగురు వోటు చేశారు.

జనరల్ అసెంబ్లీలో చర్చలు డిశెంబర్ 11-12 తో ముగియాలని నిర్ణయించారు.

సారధ్యసంఘంవారు రేపుమధ్యాహ్నం తిరిగి సమావేశమై పారిస్‌లోనే ఇంకా ఏ యే సమస్యలపై చర్చలు జరపడమో, ఏ యే సమస్యలను వాయిదా వెయ్యడమో నిర్ణయిస్తారు.

డిశెంబర్ 11 వ తేదీతో పారిస్‌సమావేశాన్ని ముగించేయెడల, దక్షిణాఫ్రికాపై ఇండియాఫిర్యాదు చర్చింతటం జరగదని రాజకీయ సంఘాధ్యక్షుడు సారధ్య సంఘంలో అన్నారు.

దూరప్రాచ్య రాజ్యాల ప్రాంతీయ రక్షణ సంధి

బ్రిటన్ అమెరికాల కృషి?

లండన్, డిశెంబర్ 5—

ఉత్తర అట్లాంటిక్‌తీర రాజ్యాల మిత్రత్వ సంధివంటిదే దూరప్రాచ్య రాజ్యాలుకూడా, ఆ ప్రాంతంలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టే నిమిత్తం, ఒక ప్రాంతీయ మిత్రత్వ రక్షణ సంధిని చేసుకొనేటట్లు ప్రోత్సహించడానికి బ్రిటన్, అమెరికాలు కృషిచేస్తున్నవని ఇక్కడ ప్రభుత్వంలో వున్నవార్తలు తెలుపుతున్నవి.

అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్ ఈ సమస్యనుగురించి బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీతోను, విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్‌తోను, ఫ్రెంచి విదేశాంగమంత్రి మూష్యూర్ షూమన్‌తోను అప్పుడే చర్చించాడని కూడా తెలుస్తున్నది. ఇట్టి ఏర్పాటుకు ఈ మూడు రాజ్యాలుకూడా సుముఖంగానే వున్నవి. దీనికి అమెరికా కాంగ్రెస్‌కూడా తన పూర్తి ఆమోదాన్ని తెలియజేయడంతోనే అమెరికా యూరప్ విషయంలో మార్షల్ ప్రణాళికద్వారా చేస్తున్నట్లుగానే దూరప్రాచ్యదేశాలమధ్య ఈ మిత్రత్వ సంధి ఆచరణలోనికి రావడానికి అనువుగా వాటికికూడా ఆర్థిక సైనిక సహాయం అందజేయడంద్వారా ప్రోత్సహించగలదని తెలుస్తున్నది.

మెడగాస్కర్ విప్లవం

పారిస్, డిశెంబర్ 4—

గత సంవత్సరం మెడగాస్కర్‌లో రేగిన జాతీయవిప్లవం పూర్తిగా అణచివేయబడినట్లేనని మెడగాస్కర్‌లోని ఫ్రెంచి హైకమీషనర్ మూష్యూర్ పియరీ దెయగ్నాన్ నేడు అంటానారీవోలో అన్నట్లు ఫ్రెంచి ప్రెస్ ఏజన్సీ ప్రకటించింది.

ఇండొనేసియా: ప్రతిష్టంభన పరిష్కారానికి తుది యత్న వైఫల్యం

బటేవియాలో డచ్చి ప్రతినిధులతో హాటా జరిపిన చర్చలు భగ్నమైనట్లే

బటేవియా, డిశెంబర్ 5—

డచ్-ఇండొనేసియన్ ప్రతిష్టంభన పరిష్కారానికి రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హాటా తుది యత్నంగా జరిపిన సంభాషణలు విఫలమై పోయినవని నేడు రిపబ్లిక్ సమాచార శాఖామంత్రి డాక్టర్ నజీర్ బటేవియా నుంచి జోగ్జకార్తాకు తిరిగి వెళ్లిపోతూ విమానాశ్రయందగ్గర అన్నాడు.

డచ్ మంత్రులు హాలెండుకు బయలుదేరి వెళ్లిపోయారనికూడా ఆయన అన్నాడు.

తొలివార్తలు

ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హాటా త్రైరాజ్య మధ్యవర్తి సంఘంలోని అమెరికన్ సభ్యుడు మిస్టర్ మెర్లి కోక్రాన్‌తో పాటు తటంవనితలంపుగా నేడు ఇక్కడకు వచ్చాడు. డచ్ అమాత్యరాయబారవర్గం సభ్యులు రేపు హాలెండుకు తిరిగి పయనం కావడానికి ముందు రిపబ్లిక్, డచ్ ప్రభుత్వాల మధ్య కొత్తగా ఏర్పడిన ప్రతిష్టంభన పరిష్కారం సందర్భంలో తుదిసారిగా యత్నించడంకోసమే డాక్టర్ హాటా బటేవియాకు వచ్చాడని తెలుస్తున్నది.

జోగ్జకార్తానుంచి మిస్టర్ కోక్రాన్‌తోపాటు ఇక్కడకు విమానంలో వచ్చిన డాక్టర్ హాటా నేటి సాయంకాలం డచ్ అమాత్యులతో ఇష్టాగోష్ఠి జరుపుతాడు.

ఆ తర్వాత డచ్ విదేశ భూభాగశాఖామంత్రి మిస్టర్ శాస్సెన్‌ను, విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్‌ను కలుసుకొంటాడు.

రిపబ్లిక్‌కు చెందని ఇండొనీసియన్ రాష్ట్రనాయకులు—డచ్ మంత్రుల ముఖ్యా రిపబ్లిక్‌తో సాగిన సంప్రతింపుల సరళిని గురించి నిన్న పిమ్మట నేడు తమలో తాము సమావేశం జరుపుతున్నారు.

డచ్‌వారి కథనం వీరికి తృప్తికలిగించనట్లే కనిపిస్తుంది.

త్రైరాజ్య మధ్యవర్తి సంఘంలోని అమెరికన్ సభ్యుడు మిస్టర్ కోక్రాన్ ప్రతిపాదనలపై ఇటీవలి సంభాషణలలో కలిగిన విభేదాలను గురించే డాక్టర్ హాటా డచ్‌మంత్రులతో చర్చిస్తాడని అనుకొంటున్నారు.

పాత చిక్కే తిరిగి ప్రత్యక్షం

ఈ విభేదాలలో ఒకటి తాత్కాలిక ఇండొనీసియన్ ఫెడరల్‌ప్రభుత్వం అధికారం సాగింపనున్న వచ్చే సంవత్సరంలో సైనికబలాల కంట్రోల్‌కు సంబంధించినది.

డచ్‌వారికి తాము చేసిన వాగ్దానాలను అక్షరాల పాలించడమేగాక, అవసరమైతే సోమవారంనాడు రాయబారం సభ్యులను కలుసుకొనడానికి సిద్ధంగా వున్నానని డాక్టర్ హాటా నిన్న ప్రకటించాడు.

సోమవారంవరకు వుండడానికి వీలులేదని డచ్ మంత్రులు సూచించినందువనే డాక్టర్ హాటా నేడే బటేవియాకు వచ్చాడు.

తాను ఒక్కరాత్రి మాత్రమే బటేవియాలో వుంటాననినని డాక్టర్ హాటా విమానాశ్రయం దగ్గర పత్రికా విలేఖరులతో అన్నాడు.

ఏణ్ణర్థంనుంచి ఉభయపక్షాల మధ్య పరిష్కారం కాకుండా మిగిలివున్న పాతవిభేదాన్ని పరిష్కరించుకొనడం కోసం కొత్తయత్నం చెయ్యడానికే రిపబ్లిక్ ప్రయత్నిస్తున్నదని డాక్టర్ హాటాతో వచ్చిన సమాచార శాఖామంత్రి డాక్టర్ నజీర్ అన్నాడు.

ఇండియా, బ్రిటన్‌ల మధ్యకూడా ఇట్టిదే విభేదం వుంటూ వచ్చిందనీ, అయితే అవి ఆ విభేదాన్ని అతి సులభంగా పరిష్కరించుకున్నవనీ చెప్పి డాక్టర్ నజీర్ ఇలా అన్నాడు:

"ఒక పక్షంవారు రెండవపక్షంనుంచి అసంభవమైన దేదీ కోరనంతకాలం పరిష్కారానికి మార్గం తీసుకొనడం సాధ్యమౌతూనే వుంటుంది."

విదేశంనుంచి బర్మాకు ప్రమాదం?

ప్రధాని థాకిన్‌నూ హెచ్చరిక

రంగూన్, డిశెంబర్ 4—

"బర్మా స్వాతంత్ర్యానికి సూటిప్రమాదం రాగలదు" అని విన్నరాత్రి ప్రధాని థాకిన్‌నూ రేడియోలో మాట్లాడుతూ హెచ్చరించాడు.

బర్మా ప్రధాని ఇంకా యిలా అన్నాడు:

"బర్మా నలుమూలలనుంచి వస్తున్న వార్తలను బట్టి ఆతురతచెందవలసిన కారణాలు తగినంతగా కానరాగలవు. కాని, శత్రువులు ఎక్కడనుంచి వచ్చినా, ఎంతమందివచ్చినా ప్రమాదం తీసుకురాలేని రీతిగా ప్రభుత్వం జాగ్రత్తలు వహించింది."

థాకిన్ నూ ఇచ్చిన హెచ్చరిక చాలా అస్పష్టంగా వున్నదనీ, బర్మాకు ప్రమాదం వచ్చేయెడల అది ఒక విదేశంనుంచి మాత్రమే రాగలదని అధికారవర్గాలవారన్నారు.

కరాచీ, డిశెంబర్ 4—

నేడు జరిగిన పాకిస్థాన్ వైమానికదళాల ప్రదర్శనాన్ని పాకిస్థాన్ గవర్నర్-జనరల్ నజీముద్దీన్, ప్రధాని లియాకత్ అలీఖాన్ సందర్శించారు. మీర్పూర్ విమానాశ్రయంలో ఈ ప్రదర్శనం జరిగింది. దీనిలో అధునాతనమైన బాంబర్‌లుకూడా పాల్గొన్నవి.

వీటో అధికార ప్రయోగం

పాశ్చాత్య రాజ్యాల తీర్మానం ఆమోదం

ఉపరాజకీయ సంఘంలో రష్యన్ ప్రతిపాదనకు నిరాకరణ

పారిస్, డిశెంబర్ 4—

భద్రతాసంఘంలో వీటో ప్రయోగాధికారాన్ని పరిమితంచేస్తూ బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, చైనాలు చేసిన ప్రతిపాదన నేడు ఉప రాజకీయ సంఘంలో ఆమోదించబడింది.

ఈ తీర్మానాన్ని 33 మంది బలపరిచారు. ఆరుగురు వ్యతిరేకంగా వోటుచేశారు. నలుగురు వోటింగులో పాల్గొనలేదు.

భద్రతాసంఘంలో కేవలం కార్యవిధానంగా ఆచరించవలసిన 30 అంశాలను పేర్కొని, వీటిపై వీటో అధికారాన్ని ప్రయోగించరాదని ఈ తీర్మానంలో ఉదహరించబడింది.

ఏదైనా ఒకముఖ్యసమస్యపై భద్రతాసంఘంలో వోటింగు తీసుకోడానికిముందు భద్రతాసంఘంలోని శాశ్వత సభ్యులు సంప్రతింపులు జరుపుకొంటూ వుండాలనీ, సభ్యులమధ్య ఏకాభిప్రాయం కుదరక, తగినంత ముఖ్యమైన సమస్య అనుకున్నప్పుడే వీటో అధికారాన్ని ప్రయోగించాలనీ తీర్మానంలో తెల్పబడింది.

అగ్రరాజ్యాలు "సహనభావం" కలిగివుండాలని కూడా దీనిలో పేర్కొనబడింది.

అగ్రరాజ్యచతుష్టయం తీర్మానంలో "సంప్రతింపులు జరుపుకొంటూవుండాలి" అనే భాగాన్ని పోలినరీతిగా రష్యా ఒక ప్రతిపాదన చేసింది. వీటో అధికారం చాలా ముఖ్యమైనదనికూడా దీనిలో తెల్పబడింది. ఈ ప్రతిపాదనను రష్యన్ కూటమిలోని ఆరురాజ్యాలుమాత్రమే బలపరిచాయి. 28 మంది ప్రతినిధులు వ్యతిరేకంగా వోటుచేశారు. తొమ్మండుగురు వోట్లు వెయ్యలేదు.

సోవియెట్ తీర్మానానికి బెల్జియన్ ప్రతినిధి ఒక సవరణ ప్రతిపాదిస్తూ, "వీటో అధికారాన్ని దుర్వినియోగం చెయ్యడాన్ని మానివెయ్యాలి" అని దానిలో ఉదహరించారు.

దానిపై రష్యన్ ప్రతినిధి మాలిక్ ఆవేశపూరితుడై "ఇది ఆగ్రహంకలిగించే సవరణ" అని, "నిందాపూరితమైంది" అని అన్నాడు. "వీటోను దుర్వినియోగ పరచడాన్ని మేము ప్రతిఘటిస్తాము" అనికూడా అన్నాడు.

అగ్రరాజ్య చతుష్టయం చేసిన పై తీర్మానం నిష్ప్రయోజనం కాగలదని ఆస్ట్రేలియన్ ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ హాడ్జసన్ విమర్శించాడు.

బెర్లిన్: పశ్చిమ మండలం ఎన్నికలను చెడగొట్టడానికి రష్యా యత్నం

పాశ్చాత్యరాజ్యాలు జనవరిలో నగరంనుంచి వెళ్ళిపోగలవని విపరీత ప్రచారం

బెర్లిన్, డిశెంబర్ 5—

బెర్లిన్‌లోని పాశ్చాత్య రాజ్యాల మండలం ఎన్నికలు కొలదిగంటలలోప్రారంభం కాగలవనగా నగరంలోని ఉభయ మండలాలు పరస్పర విరుద్ధంగా తయారయాయి.

సోవియెట్ మండలంలోని వీధులు విద్యుద్దీపాలతో మెరిసిపోతున్నాయి. ట్రాములు చాలాపొద్దుపోయేవరకుకూడా తిరుగుతున్నాయి. కమ్యూనిస్టు లార్డ్ మేయర్ ఫ్రిట్జ్ ఎబర్ట్ పాశ్చాత్యరాజ్యాల వాసులను బెదరిస్తూ, నగరాన్ని విభజించాలని ప్రయత్నిస్తున్న వారికి వోట్లువేసిన ఫలితంగా రేషనులు తగ్గిపోగలవని హెచ్చరించాడు.

ఇక, బ్లాకేడ్ ప్రారంభమైనప్పటినుంచి బొగ్గు పెట్రోలు వాడకాన్ని తగ్గించడానికిచర్యలు తీసుకొంటున్న పశ్చిమ బెర్లిన్‌లోని వీధులు దీపాలులేక చీకటిగావున్నాయి. ట్రాములు మొదలైనవి తిరగడంలేదు.

ట్రాములకోసం, బస్సులకోసం ఎదురుచూస్తున్న పౌరులకు రష్యనులు తమ మండలంలో ఉచితంగా పిల్ములు చూపిస్తున్నారు. ఈ పిల్ములను ఒక భవనం గోడమీద చూపిస్తున్నారు.

తూర్పు, పశ్చిమ బెర్లిన్ భాగాలలో జీవన వ్యత్యాసాన్ని చూపడానికి రష్యనులు ఈ పిల్ములను చూపుతున్నారు.

పశ్చిమ బెర్లిన్‌లో వోటర్లు కొత్త సిటీ అసెంబ్లీని ఎన్నుకొనేటప్పుడు పదివేలమంది పోలీసులు, మిత్రరాజ్య సైనికులు వారి రక్షకులు కావలా వుండగలరు.

అల్లరులు పుట్టించేవారు బుద్ధిపూర్వకంగా సైనికులతో తయ్యానికి దిగి, తద్వారా అంకోళన కలిగించవచ్చుననీ, అందుచేత బ్రిటిష్, ఫ్రెంచి సైనికులు బారకాసులలోనే అట్టే పెట్టబడ్డారని ఒక అధికారి అన్నాడు.

జనవరిలో పాశ్చాత్య రాజ్యాలు బెర్లిన్‌నుంచి వెళ్ళిపోగలవనీ, అమెరికన్ మిలిటరీగవర్నర్ జనరల్ లూసియస్ డి. క్లే ఆ ర్డర్ చెయ్యబడ్డాడని రష్యన్ లైసెన్సుగల బెర్లిన్ రేడియో, వార్తాపత్రికలు ప్రకటించాయి.

పశ్చిమ మండలంలో మూండువారం నుంచి ఎలక్ట్రిసిటీగాని, బొగ్గుగాని లభించదని ఇవి ప్రకటిస్తున్నాయి.

"ఇక అయిదు వారాలలో పశ్చిమ బెర్లిన్‌కు విమానాల ద్వారాకూడా సరుకులు రావడం నిలిచిపోగలదని ఆంగ్లో-అమెరికన్ మిలిటరీ అధికారులే అంటున్నారు" అని కూడా ఇవి ప్రచారం చేస్తున్నాయి.

బెర్లిన్ సమస్య

మాస్కో, డిశెంబర్ 4—

బెర్లిన్ సమస్యపై విచారణ జరపగల తటస్థరాజ్యాల సంఘంవారికి సమాచారాలను తెల్పడానికి రష్యా తన సమ్మతిని ప్రకటించింది.

కాని, మధ్యవర్తిత్వసంఘంస్థాపనవల్ల ప్రయోజనం కలగదోదని రష్యా హెచ్చరించింది.

పై విషయాల్ని రష్యన్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది. బెర్లిన్ సమస్యా పరిష్కారానికై డాక్టర్ బ్రాముగ్లియా ప్రశ్నావళికంపగా పాశ్చాత్య రాజ్యాలు తెల్పిన సమాధానాల సందర్భంగా టాస్ వార్తాసంస్థ ప్రకటనచేసింది.

ఆర్థిక నిపుణులతో కూడిన తటస్థరాజ్యాల ప్రతినిధులతో మధ్యవర్తిత్వ సంఘం నియామకానికి పాశ్చాత్య రాజ్యాలు ఇదివరకే సమ్మతించాయి.

ఆఫ్రికాలో బ్రిటిష్ రైలుమార్గ నిర్మాణం

వాషింగ్టన్, డిశెంబర్ 4—

ఆఫ్రికాలో బ్రిటన్ ఒక రైలుమార్గాన్ని నియమించదలచిందనీ, అందుకై సర్వేకోసం మార్షల్ ప్రణాళిక సహాయంకింద అధమం ఆరు మందినైనా ప్రముఖ అమెరికన్ ఇంజనీర్లను పంపవలసిందనీ బ్రిటన్ మార్షల్ ప్రణాళిక వ్యవహర్తను కోరింది.

ఇది కీలకమైన రైలుమార్గం. ఉత్తరరొడీషియాలోని బ్రోకెన్‌హిల్‌నుంచి కెన్యా ప్రధాన నౌకాశ్రయం మొంబాసావరకు వెయ్యబడుతుంది.

మిత్రరాజ్య ఉపసమితి

మరొక ఏడాది అట్టే పెట్టడానికి నిర్ణయం

పారిస్, డిశెంబర్ 5—

మిత్రరాజ్యసమితి ఉపసమితిని మరొక ఏడాదిపాటు అట్టే పెట్టడానికే జనరల్ అసెంబ్లీ నేడు నిర్ణయించింది.

ఉపసమితిని శాశ్వతంగా తీర్చాలు చెయ్యాలన్న ప్రతిపాదనను స్లావ్‌రాజ్యాలు వ్యతిరేకించాయి. ఇది భద్రతాసంఘాన్ని, వీటో అధికారాన్ని త్రోసిచేయడమే కాగలదన్నాయి.

ఉపసమితిని అట్టేపెట్టాలన్న ప్రతిపాదనకు 46 రాజ్యాలు అనుకూలంగా వోటువేశాయి.

ఆరు స్లావ్‌రాజ్యాలు వ్యతిరేకంగా వోటువేశాయి. ఇండియా తటస్థంగావుంది.

వాషింగ్టన్, డిశెంబర్ 4—

కమ్యూనిస్టు గూఢచారుల విచారణను వచ్చే మంగళవారంనుంచి తిరిగి ప్రారంభిస్తామని అమెరికా వ్యతిరేక చర్యల సంఘం నేడు ప్రకటించింది.

మిత్రరాజ్యసమితిలో లంకకు సభ్యత్వం

గట్టిగా శిఫార్సుచేయడానికి ఇండియా, బర్మాల నిశ్చయం

పారిస్, డిశెంబర్ 5—

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంకోరకు లంక పెట్టుకొన్న దరఖాస్తు వచ్చే మంగళవారంనాడు జనరల్ అసెంబ్లీ సర్వసభ్య సమావేశంలో చర్చకు వచ్చినప్పుడు దానిని ఆమోదించవలసిందని ఇండియా, బర్మాలు సమష్టిగా సిఫార్సుచేయడానికి నిశ్చయించుకొన్నవి. ఈసిఫార్సును తక్కిన రాజ్యాలుకూడా విశేషంగా బలపరచగలవని ఇండియా, బర్మా ప్రతినిధివర్గాలు విశ్వసిస్తున్నవి.

ఇండియా, బర్మాప్రతినిధివర్గాలు ఈ సందర్భంలో ఆస్ట్రేలియన్, పోలిష్ ప్రతినిధులు రూపొందించిన రాజీ తీర్మానాన్ని తిరిగి ఆమోదానికి ప్రవేశపెడుతున్నవి. ఈ తీర్మానాన్ని గతవారం యాడ్‌హాక్ సంఘసమావేశంలో ప్రవేశపెటిన పిమ్మట తన తీర్మానంపై జరిగే వోటింగులో తానే పాల్గొనని పోలిష్ ప్రతినిధి ప్రకటించడంతో ఉపసంహరించుకొన్నారు.

ఈ రాజీ తీర్మానంలో వివాదగ్రస్తములైన అంశాలేమీలేవు. శాంతి ప్రియరాజ్యమైన లంకకు మిత్రరాజ్యసమితి ప్రణాళికలోని సూత్రాలను, అది విధిస్తున్న బాధ్యతలను ఆచరణలోపెట్టాలనే ఆసక్తి, సామర్థ్యం కలవు గనుక దానికి మిత్రరాజ్య సమితిలో సభ్యత్వ మీయడం అత్యంత వాంఛనీయమని మాత్రమే ఈ తీర్మానం శిఫార్సు చేస్తున్నది. ఈ తీర్మానంలో లంక దరఖాస్తుపై ముందు అంతర్జాతీయ న్యాయస్థానం సలహాను తీసుకోవాలనే ప్రసక్తి ఏమీ లేదు.

బర్మా ప్రతినిధి యు ఓన్ ఈ రాజీ తీర్మానానికి సభ్యులందరి ఏకగ్రీవామోదం పొందడానికి వివిధ ప్రతినిధివర్గ నాయకులను కలుసుకొంటున్నారు.

ఇండియా ప్రతినిధివర్గం ఆయన కృషిని విశేషంగా ప్రోత్సహించింది.

ఇండియా, బర్మాల కృషి ఫలితంగా లంకకు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వ మిప్పించడానికి సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించగలరని ఇక్కడ విశ్వసిస్తున్నారు.

ఇండియన్ ప్రొఫెసర్‌కు క్యూబా సత్కారం

హవానా, డిశెంబర్ 5—

ప్రొఫెసర్ గాంగూలీయా (ఇండియా), డాక్టర్ హెర్బర్ట్ వాడే (ఫిలిప్పైన్స్) బ్రిటిష్ ఎంపైర్ కుష్ఠురోగ నివారణసంఘానికి వైద్యవిషయక సలహాదారుడు డాక్టర్ ఎర్నెస్ట్ మ్యూర్ (లండన్) వీరిమువ్వురికి క్యూబాప్రభుత్వం అమెరికన్ వైద్య దినోత్సవాల సందర్భంలో "నేషనల్ ఆర్డర్ ఆఫ్ కార్లాస్ జె. ఫిన్లే" బిరుదాన్ని బహూకరించింది.

పాలస్తీనా కంతటికీ రాజు

ట్రాన్స్‌జోర్డాన్ అధిపతి కానగునని సూచన

కెయిరో, డిశెంబర్ 4—

ట్రాన్స్ జోర్డాన్‌రాజు అబ్దుల్లాను పాలస్తీనాకంతటికి రాజుగా ప్రకటించడానికి, ఆయనపట్ల అభిమానంగలవారంతా సమావేశమై నిర్ణయించినట్లు అరబిక్ వారపత్రిక "అక్బర్-ఎల్-యోమ్" నేడు వ్రాసింది.

అబ్దుల్లా రాజు అరబ్ సైన్యాలకు వెన్నుపోటు పొడిచాడనికూడా ఈ పత్రిక విమర్శించింది.

తనకు ఈ కోరిక ఎలా అందినదీ వివరించకుండా, అబ్దుల్లారాజు అభిమానులు, ఏజంట్లు జెరికోలో ఒక కాంగ్రెస్ జరిపి, పైవిధంగా నిర్ణయించినట్లు ఒక వర్తమానం అధికారపూర్వకంగా హైఫాలోని మిత్రరాజ్యసమితి కార్యాలయానికి చేరిందని "అక్బర్-ఎల్-యోమ్" ప్రకటించింది.

జెరికో కాంగ్రెస్ చేసిన నిర్ణయాలలో ఈక్రింది అంశాలుకూడా వున్నవట.

మొదటిది: మొత్తం పాలస్తీనాకు ట్రాన్స్ జోర్డాన్‌రాజు అబ్దుల్లానే రాజుగా ప్రకటించాలి.

రెండవది: కొత్త రాజ్యానికి ట్రాన్స్ జోర్డాన్, పాలస్తీనా రాజ్యం అని పేరు పెట్టాలి.

మూడవది: శాంతియుతంగా గాని, యుద్ధం మూలంగా గాని పాలస్తీనా సమస్యా పరిష్కారానికి మార్గాన్ని నిర్ణయించేభారం అబ్దుల్లారాజుపై పెట్టాలి.

నాలుగవది: ముఫ్తీ అధ్యక్షుడుగావున్న అరబ్ అగ్రనాయకుల సంఘం పాలస్తీనా ప్రజలకు ప్రాతినిధ్యం వహించదని—దానిపై అవిశ్వాసాన్ని ప్రకటించాలి.

"మొత్తం స్వరూపాన్నే మార్చివేస్తుంది"

జెరికో సమావేశంలో రెండే నిర్ణయాలు జరిగినవని ట్రాన్స్‌జోర్డాన్ రాజధాని నగరం అమ్మాన్‌నుంచి ఈనెల మొదటి తేదీని వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు పాలస్తీనా, ట్రాన్స్‌జోర్డాన్‌లను ఏకంచేసి, దక్షిణ సిరియా అని పేరుపెట్టడానికి గల అవకాశాలను గురించి యోచించవలసిందని, యుద్ధం మూలంగా గాని, శాంతియుత మార్గాలద్వారాగాని పాలస్తీనా సమస్యా పరిష్కారమార్గాన్ని నిర్ణయించవలసిందని, అబ్దుల్లా రాజును కోరారు. పాలస్తీనాకు అబ్దుల్లాను రాజుగా ప్రకటించాలని ఈ కాంగ్రెస నిర్ణయించిందనిగాని, అబ్దుల్లాయే పాలస్తీనాకు రాజుగా ప్రకటించుకో గోరుతున్నాడనిగాని నిర్ణయించినట్లు ఈ వార్తలు సూచించలేదు.

నిన్న ఇక్కడకు వచ్చిన పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్‌బంచ్, రాయిటర్ విలేఖరితో ఇలా అన్నారు:

"ఈ వార్తను నేనుకూడా ఆకర్ణించాను. కాని అధికార పూర్వకంగా ఏసూచన నాకు ఇంతవరకు చేరలేదు. అది నిజమైతే పాలస్తీనా స్వరూపమే మారిపోతుంది."

డాక్టర్ బంచ్ అబ్దుల్లా రాజును కలుసుకొనడం కోసం రేపు అమ్మాన్‌కు వెడుతున్నారు.

నేడు ఈజిప్షియన్ ప్రధాని నొక్రాషీ పాషాను కలుసుకొంటున్నారు. యుద్ధ మంత్రి హైదర్ పాషానుకూడా కలుసుకోవచ్చు.

"అబ్దుల్లా రాజరికంమాట వట్టిది"

అబ్దుల్లా పాలస్తీనా రాజుగా ప్రకటించుకో గోరుతున్నాడన్నమాట నిజంకాదని పారిస్‌లోని మిత్రరాజ్య సమితిలోని అరబ్ ప్రతినిధులు నేడు అన్నారు.

జెరికో సభకు అరబ్ రాజ్యాల ప్రతినిధులెవరూ వెళ్ళలేదనీ, అది పాలస్తీనా అరబ్ శరణార్థుల సమావేశమేననీ, కాగా దానికి అరబ్బుల తరపున నిర్ణయాలుచేసే అధికారం లేనే లేదనీ వీరు అన్నారు.

ఇజ్రాయల్‌లోని అరబ్ సైన్యాల ఉపసంహరణ

రష్యా సూచనకు మిత్రరాజ్యసమితి తిరస్కారం

పారిస్, డిశెంబర్ 4—

ఇజ్రాయల్ రాజ్యంనుంచి తమ సేనలను ఉపసంహరించవలసినదిగా అరబ్ రాజ్యాలకు ఉత్తరువు వెయ్యమంటూ రష్యాచేసిన ప్రతిపాదనను మిత్రరాజ్యసమితి రాజకీయ సమస్యల సంఘం నేడు తిరస్కరించింది.

ఈ ప్రతిపాదనకు అనుకూలంగా ఏడువోట్లు, వ్యతిరేకంగా 33 వోట్లు వచ్చినవి. ఎనిమిది రాజ్యాలు వోటువెయ్యలేదు.

ఇదేపద్ధతిలో మూడు రాజ్యాలతో రాజీ సంఘాన్ని నియమించవలసిందన్న తీర్మానాన్ని రాజకీయ సమస్యల సంఘం నేడు ఆమోదించింది.

రాజీ సంఘానికి ఎట్టి నిర్దిష్టమైన ఆదేశాలు లేకుండా నాలుగు వోట్ల మెజారిటీతో మాత్రమే ఆమోదించబడిన ఈ తీర్మానం జనరల్ అసెంబ్లీ బహిరంగసభలో తప్పక ఓడిపోగలదని అంటున్నారు.

బెంగుళూరు, డిశెంబర్ 5—

24 వ అఖిలిండియా విద్యావిషయక సమావేశం డిశెంబర్ 29, 30, 31 లలో మైసూరులో జరుగుతుంది. మైసూరు మహారాజా ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ డి. హెచ్. చంద్రశేఖరయ్య అధ్యక్షత వహిస్తారు.

నిజాంలో పోటీ కాంగ్రెస్

తాత్కాలిక కేంద్రసంఘం ఎన్నిక

శ్రీమతి పద్మజనాయుడు, సర్ మీర్జా ఇస్మాయిల్ కొత్త కాంగ్రెసు కార్యవర్గంలో చేరవచ్చునట

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిశెంబర్ 4— శ్రీ జనార్దనరావు దేశాయ్ అధ్యక్షుడుగా నిన్న స్థాపించబడిన పోటీ స్టేట్ కాంగ్రెసు సంఘం నేటి రాత్రి పొద్దుపోయేవరకు కార్యవర్గాన్ని నియమించే విషయమై చర్చించింది.

ఈ పోటీ కాంగ్రెసు కార్యవర్గంలో ఇద్దరో, ముగ్గురో ముస్లిం నాయకులుకూడా వుండగలరని తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం పోలీసు చర్యలు తీసుకొనబోతున్న సమయంలో ఇండియన్ యూనియన్‌లో ప్రవేశించవలసిందిగా నిజాం నవాబ్‌ను హెచ్చరించిన ముస్లిం నాయకులు మిస్టర్ జకీర్ అలీ, సర్ మీర్జాఇస్మాయిల్, నవాబ్ మంజూర్ జంగ్‌లు ముగ్గురుగాని, లేదా వీరిలో కొందరుగాని ఈ కార్యవర్గ సభ్యులుగా నియమించబడ వచ్చునని కూడా తెలుస్తున్నది

యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీనాయుడు కుమార్తె శ్రీమతి పద్మజనాయుడు ఈ కార్యవర్గంలో నియమించబడవచ్చునని కూడా తెలుస్తున్నది.

కార్యవర్గం నియమించబడేవరకు ఒక తాత్కాలిక కేంద్రసంఘం నియమించబడింది. రాష్ట్రీయ జిల్లా కాంగ్రెసు కమిటీలను ఏర్పరిచే అధికారం ఈ సంఘాని కివ్వబడింది

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు వ్యవహారాలను సముచితమైన మార్గాల నడిపించడానికి అవసరమైన ప్రాంతాలలో స్థానిక సంస్థలను నియమించాలనికూడా ఈ పోటీ కాంగ్రెసు సంస్థ తీర్మానించింది.

భారత జాతీయ కాంగ్రెసు తన నియమావళిలోని మొదటిసూత్రంలో పేర్కొన్న లక్ష్యమే పోటీ సంస్థ లక్ష్యమని వివరిస్తూ ఈ తాత్కాలిక సంఘం మరొక తీర్మానం ఆమోదించింది.

భారత జాతీయ కాంగ్రెసుకు అనుబంధ సంస్థగా ఈ సంస్థను గుర్తింపజేయడానికి ఈ సంఘం కృషి చేయాలనికూడా నిర్ణయించబడింది

స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ నియంతగా, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా, కాంగ్రెసు నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని, ఫాసిస్టు కమ్యూనిస్టు సంస్థలవలె స్టేట్ కాంగ్రెసు నుంచి కూడా తనకు వ్యతిరేక వర్గాలను త్రోసివేయడానికి యత్నిస్తున్నాడని, అటి కార్యవర్గమే స్టేట్ కాంగ్రెసు నాయకత్వాన్ని వహించడం సమంజసం కాదని విమర్శిస్తూ మరొక తీర్మానం ఆమోదించబడింది. ఈ తీర్మానం ప్రకారం పోటీ కాంగ్రెసుచే నియమించబడిన తాత్కాలిక కేంద్రసంఘం ఒక్కటే స్టేట్ కాంగ్రెసు లక్ష్యాలకు ప్రజాభిప్రాయాన్ని వ్యక్తీకరించగల ప్రాతినిధ్య సంస్థయనికూడా తీర్మానించబడింది.

హైదరాబాద్ ఆంధ్రస్టేట్ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు స్టేట్ కాంగ్రెసు కార్యవర్గంచేత క్రమశిక్షణ చర్య తీసుకోబడిన నలుగురు అగ్రనాయకులలోను ఒకరు అయిన శ్రీ బూర్గుల రామకృష్ణరావు ఈ పోటీ కాంగ్రెసు కార్యదర్శిగా ఎన్నుకోబడినాడు.

స్టేట్‌కాంగ్రెసు నాయకులపై ఆరోపణ

ప్రస్తుతం మార్క్సు సిద్ధాంతాలపట్ల హింసా విధానంపట్ల విశ్వాసం గలవారి చేతుల్లో స్టేట్ కాంగ్రెసు వున్నదని, సంస్థాన మంతటా కమ్యూనిజమ్ వ్యాపించి, సంస్థానమంతటా హింసాకాండ ప్రబల్లడానికి దోహదమిచ్చే విధంగా వారు వ్యవహరిస్తున్నారని, కొన్ని ప్రాంతాలలో వందలాదిది కమ్యూనిస్టులు స్టేట్ కాంగ్రెస్‌లో చేరినారని, స్టేట్ కాంగ్రెస్‌లో కమ్యూనిస్టులు చేరకుండా నివారించగల నియమాలు ఏమీ కొత్త నియమావళిలో లేవని మరొక తీర్మానం చేయబడింది.

స్వామీజీ విమర్శ

నేడు అఖిల హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కమిటీ తుది సమావేశంలో అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ ఉపన్యసిస్తూ శ్రీ జనార్దన్ రావు దేశాయ్ అధ్యక్షతన పోటీ కాంగ్రెస్ స్థాపించబడిన సంగతి ప్రస్తావించి, దుఃఖంతో "తొందరపడి తీసుకోబడిన చర్య" "అని విమర్శించాడు.

ప్రజా స్వామిక సంస్థలలో సభ్యులమధ్య విభేదాలు పొడసూపడం సహజము. రాయబారాల ద్వారా, ప్రశాంత వాతావరణంలో చర్చల ద్వారా అట్టి విభేదాలను పరిష్కరించుకోవాలి గాని అనుచిత చర్యలు తగవని— హెచ్చరిస్తూ, అన్నిరకాల అభిప్రాయాలు గలవారికి స్టేట్ కాంగ్రెసులో స్థానం కలదని, అయితే విభిన్న లక్ష్యాలతో, విభిన్న కార్యక్రమంతో కొన్నివర్గాలు కాంగ్రెస్‌లో వుండడాన్ని అది సహించలేదనికూడా స్వామీజీ అన్నాడు.

ఏ సంస్థ అయినా సక్రమంగా పురోభివృద్ధి గాంచడానికి క్రమశిక్షణ, సమైక్యత అత్యవసరమని కూడా రామానందతీర్థ హెచ్చరించాడు.

స్టేట్ కాంగ్రెసునుంచి సోషలిస్టుల నిర్గమనం

స్టేట్ కాంగ్రెసునుంచి సోషలిస్టులు నిర్గమిస్తున్నట్టుగా నేడు ప్రముఖ సోషలిస్టు నాయకుడు శ్రీ మహదేవ్‌సింగ్ ప్రకటించాడు.

స్టేట్ కాంగ్రెసు అనుసరిస్తున్న పురోగమన వైఖరిని సోషలిస్టులు సమర్థిస్తున్నప్పటికీ శ్రమజీవి సోషలిస్టులకు విరుద్ధంగా కాంగ్రెసు వ్యవహరిస్తున్నదని, నిన్నటి స్టేట్‌కాంగ్రెసు కమిటీ సమావేశంలో కాంగ్రెసు వర్గాల మనుగడకు విరుద్ధంగా తీర్మానించడంచేత సోషలిస్టులు వైదొలగక తప్పలేదని, ఇందుకు తాము చాలా చింతిస్తున్నామనికూడా శ్రీ మహదేవసింగ్ అన్నాడు.

స్టేట్ కాంగ్రెసునుంచి సోషలిస్టుల నిర్గమనాన్ని గురించి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో ముచ్చటిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీజీ ఇలా అన్నాడు:

"నిన్న స్టేట్ కాంగ్రెసు కమిటీ చేసిన తీర్మానాన్నిబట్టి ఇది అనివార్యం."

కాంగ్రెస్‌నుంచి వైదొలగి తమ భావి కార్యక్రమాన్ని నిర్ణయించుకోడానికై హైదరాబాద్ సోషలిస్టుపార్టీ మహాసభ త్వరలోనే జరగగలదని తెలుస్తున్నది.

కాంగ్రెసు కమిటీ సభనుంచి నిష్క్రమించిన సభ్యులు సంస్థాపిస్తున్న పోటీ సంస్థలో సోషలిస్టులు చేరబోవడంలేదని సోషలిస్టుపార్టీ ప్రతినిధి ఒకడు అన్నాడు.

పోస్టల్ సర్వీసు పునర్నిర్మాణం

హైదరాబాద్ సంస్థానంలోవున్న 1,480 సంస్థాన పోస్టుఆఫీసుల ప్రత్యామ్నాయంగా ఇండియన్ యూనియన్ పోస్టు ఆఫీసులు స్థాపించి సంస్థానం పోస్టలు సర్వీసునుకూడా ఇండియా సర్వీసుకు సమానంగా చేసే విషయమై ప్రస్తుతం ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

సంస్థానం పోస్టుఆఫీసులను రద్దుచేయడానికే ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందని కూడా తెలుస్తున్నది.

ప్రస్తుతం హైదరాబాద్ సంస్థానానికి ప్రత్యేకంగా టెలిగ్రాఫ్ శాఖ లేదు. కొన్ని ముఖ్యమైన ప్రాంతాలలో మాత్రమే ఇండియన్ యూనియన్ టెలిగ్రాఫ్ కార్యాలయాలున్నవి. ప్రతి జిల్లా కేంద్రంలోను కనీసం ఒక టెలిగ్రాఫ్ కార్యాలయమైనా స్థాపించబడేవిధంగా టెలిగ్రాఫ్ శాఖ పర్యాటానికి మిలిటరీ ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేసినట్టు తెలుస్తున్నది. ఈ ప్రణాళికకు దాదాపు 12 లక్షల రూపాయలు ఖర్చుకాగలవట.

ధాన్యం లెవీ విధానం మార్పు

హైదరాబాద్ సంస్థానం రైతులకు తీవ్ర అసంతృప్తిగా పరిణమించిన నిర్బంధ ధాన్యం లెవి విధానాన్ని సవరించడానికి మిలిటరీ గవర్నరు నిర్ణయించాడు.

ఈ కొత్త విధానం ప్రకారం కొంత భూమి లెవీ వసూలునుంచి మినహాయించబడుతుంది. రైతులకు శీఘ్రంగా నగదు చెల్లించేందుకు కూడా ఏర్పాటులు చేయబడగలవు.

బేగంపేట విమానాశ్రయం

హైదరాబాదు, డిశెంబర్ 4— హైదరాబాదు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె. యన్. చౌధురి, ఆధునిక విమానాశ్రయంగా పునర్నిర్మిస్తున్న బేగంపేట విమానాశ్రయాన్ని తనిఖీచేశాడు.

దీని నిర్మాణాన్ని త్వరత్వరగా పూర్తి చేయడానికి అనువైన అనేక ప్రణాళికలను గురించి, విమానాశ్రయం ఇంజనీర్లతో మిలిటరీ గవర్నర్ చర్చించి ఇంతవరకు జరిగిన కృషి ఎడ్ల తన సంతృప్తిని ప్రకటించాడు.

కాంగ్రెసు సంస్థల కార్యనిర్వాహకులు

వివిధ రాష్ట్రీయ సంఘాల అభిప్రాయాల సేకరణ

లక్నో, డిశెంబర్ 2— కాంగ్రెసులో కార్యనిర్వాహక పదవులు నిర్వహించడానికి కొత్త నియమావళి ప్రకారం నిర్మాణ, కార్యక్రమ ప్రచారకులు కావడం అత్యవసరం. కనుక, ఈ విషయమై అన్నిరాష్ట్రాల అభిప్రాయాలను ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ సేకరిస్తున్నదని తెలుస్తున్నది.

ఇంతవరకు తమ తమ రాష్ట్రాలలో వున్న నిర్మాణ కార్యక్రమ కేంద్రాలు, ఇక ముందు దాని అభివృద్ధికి తీసుకోదలచిన చర్యలను గురించి వివరాలు తెలుపవలసిందిగా రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఒక సర్క్యులర్ పంపినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెస్‌లో కార్యనిర్వాహక పదవులు నిర్వహించడానికి నిర్మాణకార్యక్రమ ప్రచారకులు కావడం అవసరం కనుక, ఈ విషయాన్ని గ్రహించవలసిందిగా ఈసర్క్యులర్‌లో పేర్కొనబడింది

గాంధీజీ నిర్వచించిన నిర్మాణ కార్యక్రమం కిందకు రాగల విషయాలను వివరించగల ఒక జాబితాకూడా ఇందుతో జతపరచబడింది. ఈ విషయాలలో నేవిని ఏఏ కేంద్రాలు నిర్వహిస్తున్నవో వివరించవలసిందిగా ఈ సర్క్యులర్‌లో పేర్కొనబడింది.

పాకిస్థాన్ ఫెడరల్ కోర్టుకు ఒక్కడే న్యాయమూర్తి

కరాచీ, డిశెంబరు 1— పాకిస్థాన్ ఫెడరల్ కోర్టులో ప్రధాన న్యాయమూర్తి ఒక్కడేవుంటాడు. డిశెంబర్ 14 వ తేదీన పాకిస్థాన్ పార్లమెంటు సమావేశమైనప్పుడు బహుశా ఈ ప్రధాన న్యాయమూర్తిని నియమిస్తారు ఇద్దరు ముగ్గురు న్యాయమూర్తులు వుండడానికి తగినంత పనిలేదు గనుక ఒకే ఒక జడ్జి చాలునని పాకిస్థాన్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

చెన్నరాష్ట్రం నూలు వర్తకుల సమావేశం

కంట్రోల్సును వ్యతిరేకిస్తూ తీర్మానం

మద్రాసు, డిశెంబర్ 4— చెన్నరాష్ట్ర నూలువర్తకుల ద్వితీయ సమావేశం నేటి ఉదయం పార్క్‌టౌన్‌లోని మెమోరియల్ హాలులో శ్రీ ఆర్. సూర్యనారాయణరావు (ఎమ్. ఎల్. సి) గారి అధ్యక్షత కింద జరిగింది. శ్రీ వ. జేశన్ (ఎం. ఎల్. ఏ.) సమావేశానికి ప్రారంభోత్సవం జరిపాడు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు డాక్టర్ అలగప్పచెట్టియార్ సభ్యులకు ఆహ్వానం చెబుతూ నూలు ధరలు పెరగడానికి నూలుకొరత కారణమేకాకుండా నూలు పంపిణీలో ప్రభుత్వం తప్పుడువిధానాలు అవలంబించడంకూడా ఒక కారణమని అన్నాడు. నూలు అధికోత్పత్తికి ప్రభుత్వం శక్తికొలది కృషిచేస్తున్నదని అంటూ నూలునరఫరా పంపిణీవిషయంలో నే తమకు ప్రభుత్వానికి అభిప్రాయభేదాలు వున్నవని వివరించాడు. వస్త్రాలు, నూలు సమస్యలలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు ఏ మాత్రం సమర్థనీయంగా లేవని, గత ఏప్రిల్ నెలలో ఒక్క కలం పోటుతో కంట్రోలు తొలగించి, 90 రోజులైనా పూర్తికాకముందే, జూన్‌లో తిరిగి కంట్రోల్సు అమలుపరచడానికి నిర్ణయిస్తున్న ధోరణి చాలా ప్రమాదకరమైనదని పేర్కొన్నాడు. కోయంబత్తూరు మొదలగు చోట్ల మిల్లులలో నూలు నిల్వవుండగా, రాష్ట్రంలోని చేనేత పారిశ్రామికులకు నూలు లేనిస్థితి ఏర్పడిందని విమర్శించాడు: నిల్వలో వున్న నూలు విడుదలకు ప్రభుత్వం చురుకుగా వ్యవహరించాలని పేర్కొన్నాడు, మామూలు వర్తకులకు స్వస్తిచెప్పి సహకార సంఘాలను అభివృద్ధిచేయడం సబబే అయినా అది ఆచరణయోగ్యమని హెచ్చరిక చేశాడు. వర్తక వాణిజ్యాలు ప్రభుత్వమే చేయదలిస్తే, వర్తకులనడత, ధోరణి, తెగువ, ప్రభుత్వంకూడా అలవరుచుకొని వ్యవహరించడం అత్యవసరమని హెచ్చరిక చేశాడు.

శ్రీ వి. నటేశన్ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, నూలు పరిశ్రమకు, టెక్స్‌టైల్ పరిశ్రమకు అవినాభావసంబంధం వున్నదని అంటూ కంట్రోలు అమలుపరచడంలో స్థానిక పరిస్థితులను గమనించాలని అన్నాడు నూలుపై తిరిగి కంట్రోలు విధించడం చాలా తెలివితక్కువ అని, ధరలు తగ్గి, మార్కెట్ పరిస్థితులు సుముఖంకానున్న పరిస్థితులలో ప్రభుత్వం ఇలా చేయడం భావ్యం కాదని అన్నాడు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు చాలా హెచ్చుగా వున్నవని, ప్రభుత్వం నూలు పంపిణీ విధానం వర్తకులకు లాభదాయకంగా లేదని వివరించాడు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో చేనేత కార్మికులకు అధికంగా సహాయం జరగవలసిన ఆవశ్యకతను ముఖ్యంగా పేర్కొన్నారు

చెన్నరాష్ట్రం నూలు సమస్యకు సంబంధించిన 1944-45 లెక్కలను ఉదహరిస్తూ, రాష్ట్రంలోని 496,000 మగ్గాలు వాడుకొనడానికి పనికల్పించడానికి నెలకు 57,483 బేళ్ళనూలు కావాలనీ, కాని రాష్ట్రంలో 35,387 బేళ్ళ మాత్రమే సప్లయి అవుతున్నవనీ, కనక రాష్ట్రం మొత్తం మీద 22,086 బేళ్ళనూలు కొరతగా వున్నదని పేర్కొన్నాడు.

కొత్త మిల్లులను ప్రారంభించినా, పాతవానిని అభివృద్ధిచేసినా మొత్తంమీద 11,820 బేళ్ళ నూలు కొరత వుంటుందని, దాన్నిబట్టి నూలు విషయంలో కూడా చెన్నరాష్ట్రం "తరుగు" రాష్ట్రంగానే వున్నదనీ అన్నాడు.

టెక్స్‌టైలు కంట్రోలు వుండగా మద్రాసుకు నెలకు కేటాయించిన 21,805 బేళ్ళనూలు, రాష్ట్రంలోని చేనేతవారికి పదిరోజులకు మాత్రమే సరిపోగలదనీ, ఇప్పుడు కేటాయించబడిన 22,500 బేళ్ళవలనకూడా చేనేత పారిశ్రామికులకు నెలరోజులు పని కలిగించడానికి సరిపోవని అంటూ చెన్నరాష్ట్రానికి నూలు కోటా నెలకు 30,000 బేళ్ళు కేటాయించబడినందుకు తన సంతోషాన్ని ప్రకటించాడు. నూలు వర్తకులు, చేనేత పారిశ్రామికులు పరస్పరం అభివృద్ధికావాలని హెచ్చరిక చేశాడు.

ఇప్పుడు సహకార సంఘాలద్వారా నూలు పంపిణీ జరగడాన్ని గురించి ప్రస్తావిస్తూ, చేనేత వస్త్రాలనుకూడా సేకరించడంసహకార సంఘాలు పూనుకోవడంతో కొన్ని చిక్కులు ఏర్పడగలవని, కంట్రోలు చేయబడిన మిల్లు వస్త్రాలతో పోటీ తత్వంకాగల పరిస్థితి యేర్పడగలదనీ అన్నాడు. సహకార సంఘాలు తమ సభ్యులకే నూలు సప్లయి చేయడానికి పూనుకోవడం సహజమేననీ, కనక సభ్యులు కానివారివిషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహించి నూలు కేటాయింపులో మార్పులు చేయాలనీ, సహకారోద్యమంతో సంబంధంలేనివారందరికీ మామూలువర్తకులద్వారా నూలు సప్లయిజరగడానికి చూడాలని సూచించాడు.

లైసెన్సులు ఇవ్వడంలో పాత వ్యాపారస్థుల విషయాన్ని ప్రభుత్వం గమనించి వారికి న్యాయం కలగజేయాలని అంటూ, లైసెన్సుదారుల లిస్టులను ప్రభుత్వం పరిశీలించి సక్రమంగా వ్యాపారం చేసుకొనేవారికి తిరిగి లైసెన్సులు ఇవ్వడం న్యాయమని ప్రభుత్వానికి హెచ్చరిక చేశాడు.

సన్నని నూలు అవసరం కొరత దాన్నిగురించి ప్రస్తావిస్తూ, రాష్ట్ర చేనేత పరిశ్రమ భవితవ్యం దృష్ట్యా 80 నెంబర్, 80 నెంబరు నూలు కోటా మన రాష్ట్రానికి ఎక్కువగా కేటాయించబడటానికి ప్రభుత్వం ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశాడు.

కంట్రోల్సు అమలుపరచడంలో అధికారులకు తగిన సహాయం చేయడానికి, ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి వీలుగా రాష్ట్ర, జిల్లా సలహా సంఘాల నిర్మాణంకూడా జరగాలని ప్రభుత్వానికి విన్నవించాడు.

తరువాత తీర్మానాలమీద చర్చ ప్రారంభమైంది ప్రభుత్వం తిరిగి కంట్రోల్సు విధించడం అనర్థదాయకమన్న తీర్మానాన్ని శ్రీ ఎస్. రంగనాథన్ ప్రతిపాదించగా, శ్రీ ఎస్. కె. సుందరరామయ్య బలపరచాడు. అబ్దుర్ రహీమ్ తీర్మానాన్ని బలపరచగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

అనేక నూలు వర్తక సంఘాల ప్రతినిధులు, జిల్లా వర్తకుల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గాంధీజీ హత్యాభియోగం:

కుట్ర నిదర్శనం: ప్రార్థనసభకు ముద్దాయిలు హాజరే

ప్రాసిక్యూటర్ మిస్టర్ దఫత్రే వాదం

న్యూఢిల్లీ, డిశెంబరు 4— గాంధీజీ ప్రార్థన సమావేశం దగ్గర జనవరి 20 వ తేదీన బాంబు ప్రయోగం జరిగినప్పుడు బాడ్గేతో సహా అరుగురు ముద్దాయిలు బిర్లాభవన ప్రాంగణంలో వున్నారని ప్రాసిక్యూటర్ దఫత్రే నేడు వివరించాడు.

ఈ సంఘటనను గురించి సాక్షులు చెప్పిన వివరాలను కోర్టువారు నిజమని నమ్మిన పక్షంలో ఆ ముద్దాయిలు అనాడు అక్కడ వున్నారన్న విషయం ధృవపడినట్లేనని, కనక వారంతా ఏదో ఒక పని చేయాలని నిశ్చయించుకొన్నట్టుకూడా స్పష్టంకాగలదని ఉద్ఘాటించాడు.

బిర్లా భవనం నౌకరు భూర్‌సింగ్ చెప్పిన సాక్ష్యాన్ని వివరిస్తూ జనవరి 20 వ తేదీన గోడ్సే, ఆప్టే కార్కరే, మదన్‌లాల్, గోపాల్ గోడ్సే, బాడ్గేలు బిర్లా భవనం ప్రాంగణంలో వుండగా ఆ నౌకరు చూచి, కోర్టులో గుర్తుపట్టాడని అన్నాడు. మదన్‌లాల్ దగ్గర చేతిబాంబు కోటువుండగా పట్టుకొన్నట్టు భూర్‌సింగ్ చెప్పాడని, అయితే భూర్‌సింగ్‌ను ముద్దాయిల ప్లీడర్లు క్రాసు ఎగ్జామినేషన్ సందర్భంలో ఒక్క ప్రశ్నకూడా అడగక పోవడానికి కారణం ఏమిటో కోర్టువారు గుర్తించాలని అన్నాడు. బాంబుప్రయోగ సందర్భంలో తాను ఆప్టే కోటును ధరించలేదని మదన్‌లాల్ తన వాఙ్మూలంలో చెప్పాడని, అది సర్వ అబద్ధమని బుజువుచేయడానికి పోలీసు ఇన్‌స్పెక్టర్ సర్దార్ దాసోందిసింగ్, మెజిస్ట్రేట్ షావానీ సాక్ష్యాలను ఉదహరిస్తూ, కోర్టులో దాఖలు చేయబడిన కోటును మదన్‌లాల్ అనాడు ధరించాడని వివరించాడు.

బాంబు ప్రేలడాన్నిగురించి సాక్ష్యం చెప్పిన సులోచనా దేవికూడా 20 వ తేదీన గోడ్సే, ఆప్టే కార్కరే, మదన్‌లాల్, గోపాల్ గోడ్సే, బాడ్గేలు అక్కడ వుండడం చూచిందని తెలియజేస్తూ ఆ నాడు తాను, బాడ్గే, శంకర్‌లు కలిసి బిర్లా భవనానికి వెళ్ళినట్టు ఆప్టే తన వాఙ్మూలంలో తెలియజేశాడని చెప్పాడు. తన కాములో ఆప్టే, గోపాల్‌గాడ్సే, బాడ్గే, శంకర్‌లను బిర్లాభవనానికి తీసుకొని వెళ్ళానని సుర్జిత్‌సింగ్ చెప్పాడని తెలియజేస్తూ ఆనాడు ఈముద్దాయిలందరు అక్కడ వున్నారని పేర్కొన్నాడు.

మదన్‌లాల్, కార్కరేలు జనవరి 17 19 తేదీలలో షెరీఫ్ హోటలులో వున్నట్టు ఆహోటలు యజమాని, నౌకరులు సాక్ష్యం చెప్పారని, కనక గోపాల్ గోడ్సే జనవరి 19 వ తేదీన న్యూఢిల్లీలో వున్నాడని బాడ్గే చెప్పిన సాక్ష్యాన్ని వీరు ధృవపరచారని తెలియజేశాడు.

మెరీనా హోటలులో

మెరీనాహోటలు సాక్షులను గురించి ప్రస్తావిస్తూ జనవరి 17 నుంచి 20 వరకు తాము ఆ హోటలులో వున్నామని ఆప్టే గోడ్సేలు అంగీకరించారని, కాగా, మరికొన్నిముఖ్యవిషయాలను తాను వివరించవలెనని అన్నాడు.

మెరీనా హోటలులో గోడ్సే, ఆప్టేలు, మారు పేరతో 40 నెంబరు గదిలో నాలుగురోజులు వున్నారు.

జనవరి 20 వ తేదీన మధ్యాహ్నం 40 నెంబరు గది నౌకరి మొత్తం అయిదు కప్పుల టీని ఒకే దఫా ఆ గదిలోకి తీసుకొని వెళ్ళాడు; అయితే నాడు తాను టీ తాగలేదని తరువాత తన వాఙ్మూలంలో చెప్పాడు. కనక, ఆనాడు 40 నెంబరుగదిలో అరుగురు సమావేశమయ్యారన్న మాట.

20 వ తేదీన హోటలు బోర్డుదగ్గర తీసుకోవలసిన బట్టలను గోడ్సే తీసుకోలేదు కనక బట్టలు తీసుకోకుండా అదరాబాదరాగా వెళ్ళిపోవలసినంత పనిలో ఆప్టే, గోడ్సేలు నిమగ్నులయ్యారన్న మాట.

ఆనాడు 40 నెంబరు గదిలో కార్కరేకు విస్కీ ఇచ్చానని హోటల్ నౌకరు చెప్పాడు. కనక కార్కరేకూడా వీరితో వున్నాడు.

జనవరి 20 వ తేదీ రాత్రి మదన్‌లాల్ పోలీసు అధికారులను తీసుకొని మెరీనా హోటలులోని 40 నెంబరు గదిని చూపించి ఆగదిలో తన స్నేహితులతో తాను వున్నానని చెప్పాడు గనక మదన్‌లాల్ కూడా ఆ గదిలో వున్నాడన్నమాట.

హిందూమహాసభ భవనం వెనకవున్న అడవిలో గోపాల్ గోడ్సేను చూచినట్టు శాంతాబాయి చెప్పాడు గనక బాడ్గే చెప్పినసాక్ష్యం ధృవపరచబడింది.

జనవరి 20 వ తేదీన కార్కరే, గోపాల్ గోడ్సేలు మారుపేర్లతో ఫ్రాంటియర్ హోటలులో వున్నారని ఓం ప్రకాశ్ సాక్ష్యంచెప్పాడు.

కనక జనవరి 20 వ తేదీన భోజనాలుకాగానే మూడున్నర ప్రాంతంలో ఆప్టే, కార్కరే, మదన్‌లాల్ బాడ్గే, శంకర్‌లు మెరీనా హోటలులోని 40 నెంబరు గదికి వెళ్ళారు అయుధాలన్నీ సరిచూచుకొని, పంచుకొని, నాలుగున్నర ప్రాంతంలో ప్రార్థన సమావేశం దగ్గరకు చేరారు

"కనుక ఇంతవరకు బాడ్గే చెప్పిన వివరాలను సాక్షులందరూ బలపరచారు"అని ప్రాసిక్యూటర్ చెప్పాడు.

తరువాత కేసు విచారణ సోమవారంనాటికి వాయిదా వేయబడింది.

మాహే సోషలిస్టు పార్టీపై పోలీసుల దాడి

తెలిచెర్రి, డిశంబర్ 4— ఇండియన్ సోషలిస్టు పార్టీ మాహే శాఖ ఆఫీసుకు మిలిటరీ పోలీసులు సీలు వేశారు. ఆఫీసులోని సామాను అంతా సర్వనాశనం చేయబడింది ఫ్రెంచి-వ్యతిరేక నినాదాలతో వున్న కరపత్రాలు, పుస్తకాలు చించివేయబడినవి.

రైతుల యిక్కట్లు

ప్రభుత్వ విధానాన్నిగురించి డాక్టర్ కుమరప్ప విమర్శ

విజయవాడలో పౌర సన్మానం

(మన విలేఖరి)

విజయవాడ, డిశెంబర్ 4— బీదరైతులపట్ల ప్రభుత్వం నిరసన భావం చూపుతున్నదని వ్యవసాయక సంస్కరణల కమిటీ అధ్యక్షుడు డాక్టర్ జె. సి. కుమరప్ప విజయవాడ పురపాలక సంఘం పౌర సన్మానానికి సమాధానం చెబుతూ విమర్శించాడు.

సి. పి. ప్రభుత్వం మంత్రులు శ్రీ ఆర్. కె. పాటిల్, శ్రీ ఎ. ఎమ్. ముకై గార్లకుకూడా పౌర సన్మానం చేయబడింది.

డాక్టర్ కుమరప్ప తన ఉపన్యాసంలో తంజావూరు జిల్లాలోని వ్యవసాయ కూలీల బాధలను గురించి వివరించాడు. ఆర్. కె. పాటిల్ మాట్లాడుతూ, దేశంలో కిసాన్ మజ్దూర్ రాజ్యస్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అంటూ, ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నవారికి సమాధానం చెప్పాడు. లోటుపాట్లను సరిదిద్దడానికి ప్రభుత్వం పూనుకుంటున్నప్పుడు అనవసరమైన విమర్శలు చేయడం ప్రమాదకరమని శ్రీ ముక్తే చెప్పాడు. డాక్టర్ కుమరప్ప మాట్లాడుతూ తంజావూరు వ్యవసాయ కూలీల బాధలను గురించి డాక్టర్ కుమరప్ప ప్రభుత్వంమీద చేసిన విమర్శకు సమాధానం చెప్పాడు

సమావేశం ఆఖరుకు డాక్టర్ కుమరప్ప తిరిగి మాట్లాడుతూ బీద రైతుల కష్టాలనుచూస్తూ వూరుకొనే ప్రభుత్వాన్ని తాను సమర్థించననీ, అది కాంగ్రెస్ ప్రభుత్వం అయినప్పటికి తాను విమర్శించడానికి వెనుకాడనని అన్నాడు.

శ్రీ జె. సి. కుమరప్ప అధ్యక్షతను నియమించబడ్డ వ్యవసాయ సంస్కరణల పరిశీలక సంఘం సభ్యులు నిన్నను యిక్కడికి వచ్చారు.

నిన్న ఉదయం మిస్టర్ ఎ. జోసెఫ్ శ్రీ ఎన్. సత్యనారాయణగార్లు చెప్పిన అభిప్రాయాలను విన్నారు.

ఈ రాష్ట్రంలో ఫిర్కా డెవలప్‌మెంటు ప్రణాళిక, మద్య నిషేధ కార్యక్రమం ఏ విధంగా కొనసాగింపబడుతున్నవీ తెలుసుకోడం నిమిత్తం సి. పి. ఆహార, గ్రామోద్ధరణ శాఖా మంత్రులు నిన్న ఇక్కడికి వచ్చారు.

మద్రాసు ప్రభుత్వ ఫిర్కా డెవలప్‌మెంటు శాఖామంత్రి డాక్టర్ ఎస్. గురుపాదం నిన్న చెన్నపురి నుంచి యిక్కడికి వచ్చారు ఆయన సి. పి. మంత్రులను కలుసుకున్నారు. జె. సి. కుమరప్ప, ఆచార్య యన్. జి. రంగాగార్లతో కలిసి మంత్రులు ఇద్దరు సంస్థానాన్ని చూచారు.

దాదాపు తొమ్మిదిమంది రైతు ప్రముఖులు, ఇద్దరు రైతు ప్రతినిధుల అభిప్రాయాలను కూడా వారు తెలుసుకున్నారు.

విజయవాడ సమీపంలోని కొన్ని గ్రామాలలో కుమరప్ప కమిటీ సభ్యులు పర్యటనచేసి వ్యవసాయకూలీలు రైతుల పరిస్థితులను స్వయంగా తెలుసుకున్నారు.

చెన్నరాష్ట్రంలో చెరకు ధర

దాదాపు టన్ను 52 రూపాయిలు

మద్రాసు, డిశెంబర్ 4— చెన్నరాష్ట్రంలో చెరకు ధర టన్నుకు రు. 52 వరకు నిర్ణయించబడటానికి అవకాశాలు వున్నవని మద్రాస్ ప్రభుత్వం వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎమ్. సుందరం నేడు వివరించాడు.

బీహారు యు. పి. లలో చెరకుధరల తగ్గింపుకు కేంద్రప్రభుత్వం అంగీకరించింది. యు. పి. లో చెరకు ధర మణుగు రు. 1-10-0 లేక టన్ను రు. 44-8-0 నిర్ణయించబడింది. సెస్సు ఇతర ఖర్చులు కలుపుకొని దాదాపుగా టన్ను 52 రూపాయలవరకు నిర్ణయించబడటానికి అవకాశం వుంటుంది. అయితే మద్రాసు ప్రభుత్వం ఇంకా చెరుకు ధరలను నిర్ణయించలేదు.

చెరుకు ధరల విషయంలో మద్రాసు ప్రభుత్వం దగ్గర చెరుకు ఉత్పత్తిదారులు రాయబారంపద్వారని అప్పుడు టన్నుకు రు. 60/ లు నిర్ణయించడానికి ప్రభుత్వం సిద్ధంకాగా రైతులు రు. 63/ వరకు కోరారని కాగా, ఇప్పుడు రు. 52/ లు మాత్రమే నిర్ణయించబడటానికి అవకాశాలువున్నవని తెలుస్తున్నది.

పంచదార ధరనుబట్టి చెరుకుధర వుంటుందని, పంచదార ధర టన్ను రు 770 నిర్ణయించబడినప్పుడు, అనగా టన్నుకు రు 280 తగ్గించబడినప్పుడు తమ చెరుకుకు ఇంకా ఎక్కువ ధర కావాలని కోరడం భావ్యం కాదనికూడా ఆయన అన్నాడు.

బులియన్ వీధి

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, డిసెంబర్ 4—

నేటి ఓపెనింగు	32.42
నేటి క్లోజింగు	32.49

1948 సర్వధారినామ సంవత్సర
మార్గశిరమాస శుద్ధ షష్ఠి
సోమవారం డిశెంబర్ 6-వ తేదీ

షష్ఠి తె॥ 3.22 గంటలవరకు
శ్రవణం నక్షత్రం ఉ॥ 1-30 గంటలవరకు
వర్జ్యం: పగలు 11-58 నుంచి 1-42 గంటలవరకు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press. Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 289
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం 7-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

యు. పి. దేశభక్తులకు సన్మానం

లక్నో, డిశెంబర్ 6—

యు. పి. రాజకీయ బాధితులకు నష్టపరిహారంక్రింద యు. పి. ప్రభుత్వం 35 లక్షల రూపాయలదాకా చెల్లించదలచినట్లు తెలుస్తున్నది. ఈ మొత్తంలో 23 లక్షలను ఈ సంవత్సరమే రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తుంది. నెలకు నాలుగువేల రూపాయల చొప్పున కొందరు రాజకీయ బాధితులకు పెన్షన్‌లనుకూడా ప్రభుత్వం చెల్లిస్తుంది.

ప్రాథమిక పౌరస్వత్వం

రాజ్యాంగ పరిషత్తు చర్చ

న్యూఢిల్లీ, డిశెంబర్ 6—

స్వతంత్ర భారత పౌరునికి మత, వాక్, సభా స్వాతంత్ర్యాలను గురించిన ప్రాథమిక పౌరస్వత్వాలలోని సూత్రాన్ని నేడు రాజ్యాంగ పరిషత్తు చర్చించింది. ఈసూత్రానికి శ్రీ హెచ్. వి. కామత్ డాక్టర్ అంబేద్కర్, శ్రీమతి దుర్గాబాయి, ప్రొఫెసర్ కె. టి. షా, మహమ్మద్ ఇస్మాయిల్ మున్నగువారు సవరణలు ప్రతిపాదించారు.

దేశంలో దౌర్జన్యకృత్యాలను సహించబోమని పటేల్ హెచ్చరిక

ఆర్. ఎస్. ఎస్. సభ్యులు, కమ్యూనిస్టులు అక్రమచర్యలకు పాల్పడుతున్నారని నిరసన

ప్రధాని నెహ్రూ ఆహ్వానానికి ప్రెసిడెంట్ సోకర్నో ఆమోదం

త్వరలోనే ఢిల్లీకి ప్రయాణం

బటేవియా, డిశెంబర్ 6—

ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ. ఆర్. సోకర్నో ఇండియాకు రావలసినదిగా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ పంపిన ఆహ్వానాన్ని నేడు అంగీకరించాడనీ, ఇండియాకు త్వరలో ప్రయాణం కాగలడనీ రిపబ్లిక్ న్యూస్ఏజన్సీ "అంటారా" ప్రకటించింది.

ఉభయ దేశాలమధ్య మైత్రిని ప్రగాఢం చెయ్యడంకోసమే ఆయన ఇండియాను సందర్శిస్తున్నాడని ఇక్కడి విశ్వసనీయవర్గాలవారు అంటున్నారు.

డచ్ అధికారులతోగల సంబంధ బాంధవ్యాల దృష్ట్యా, రిపబ్లిక్‌కు తోడ్పాటును సమకూర్చుకొనడంకోసం డాక్టర్ సోకర్నో ఇతర ఆసియా రాజ్యాలలోకూడా ఒకసారి పర్యటన చెయ్యడానికి ఈ ప్రయాణం దారితీయవచ్చునని కూడా వీరు సూచిస్తున్నారు.

ఇటీవల జరిగిన సంప్రతింపులలో తిరిగి ప్రతిష్టంభన ఏర్పడి, డచ్ అమాత్యరాయబారం తిరిగి హాలెండ్‌కు వెళ్లిపోవడం — డాక్టర్ సోకర్నో ఇండియా ప్రధాని ఆహ్వానాన్ని అంగీకరించ నిర్ణయించుకొనడానికి ఒకవిధంగా కారణమైవుండవచ్చునని పరిశీలకులు సూచిస్తున్నారు.

డచ్‌వారితో క్రిందటి నెలలో రాయబారాలు ప్రారంభమైనప్పటినుండికూడా రిపబ్లిక్ నాయకులు పరిసరరాజ్యాలతో మైత్రిని పెంపొందించుకొనడానికి కొత్త ప్రయత్నాలు చేస్తూవచ్చారు.

పాకిస్థాన్ నుంచి ఒక సుహృద్భావ రాయబారం ఇండొనీసియాకు వచ్చింది. బర్మా నుంచి కాన్సలేట్ కార్యాలయం ఏర్పాటుచేసే విషయమై సంప్రతించడానికి బర్మానుంచి ఒక ప్రత్యేక రాయబారి జోగ్జకార్తాకు వచ్చాడు.

ఇండొనీసియా ఫిలిప్పైన్స్‌కు ఒక సహృద్భావ రాయబారాన్ని పంపిస్తున్నది.

"కృషి, నిర్విరామ కృషి"

ఫలితాన్ని ఆశించక అనవరతం కృషి చేస్తేనే ముందు యుగాలవారికి విశ్రాంతి చేకూర్చగలమని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిశెంబర్ 6—

"కృషి: నిర్విరామకృషి; అవిరళకృషి—ఇదే ఈతరంవారికి ప్రధాన సూత్రం. మనమిప్పుడు విప్లవయుగ సంధిలో వున్నాము. కష్టనష్టాలే ఈ యుగ సంధి విశేషం. ఈ సత్యాన్ని మనం అలక్ష్యం చేయడం అసంభవం. కాగా, మనం చేసినకృషికి ప్రతిఫలం ఆశించకుండా, కృషిచేయడమే మన విద్యుక్త ధర్మమని గుర్తించి, శక్తికొలదీ కృషిచేయడమే మన కర్తవ్యం." అని నేడు ఇరిగేషన్ సెంట్రల్‌బోర్డు 19 వ మహాసభను ప్రారంభిస్తూ ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

ఈ సమావేశానికి రాయ్ బహదూర్ ఎ. యన్. ఖోస్లా అధ్యక్షత వహించాడు. ఈ సమావేశానికి వచ్చినవారిలో వర్క్స్ శాఖ మంత్రి శ్రీ యన్. వి. గాడ్గిల్, ఇండియాలోని చైనా, ఇటలీ రాయబారులు, సింహళం హైకమీషనర్, వివిధ రాష్ట్రాల, సంస్థానాల ఛీఫ్ ఇంజనీర్లు వున్నారు.

ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నాడు:

"కష్టపడి పనిచేయకుండా ఎలాగో తప్పదు కనుక నిర్మాణయుత మార్గాలలోనే మనశక్తినంతా ధారవోయడం మంచిది. విశ్రమించడానికి, అనుభవించడానికి మన కొరకటమైనా తీరికదొరకక పోయినప్పటికీ కనీసం ముందు యుగాలవారైనా సుఖంతంగా జీవించడానికి ఒక మార్గాన్ని చూపిద్దాము. ఈ దృష్టితోనే, ఈ ఆశయంతోనే ఇంజనీరులు ప్రభుత్వముకూడా కృషిచేయాలి.

"ప్రస్తుతానికి మనకు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం వున్నాయి. అయితే, ఒకటి కదితరా సమస్యలకంటె అతిముఖ్యమైనదని చెప్పడం దుర్లభం.

"నిజమే. నదీజలాల సంపూర్ణ వినియోగానికై ప్రాజెక్టులను నిర్మించడం అతిముఖ్యమైన విషయమన్న సంగతి నిజమే. ఈ ప్రణాళికలవల్ల మానవ సముదాయానికి లాభం చేకూరగలదు. కనుక ఇట్టి ప్రణాళికలవల్ల నా కెంతో శ్రద్ధ వున్నది.

"ప్రపంచంలో ఇప్పుడువున్న అశేషసాధన సంపత్తి అంతా కేవలం వ్యర్థం గావించబడుతున్నదా? మానవ జీవన వ్యయప్రమాణాభివృద్ధికై అది ఉపయోగంగా వినియోగించబడ్డం లేదని నేను విశ్వసిస్తున్నాను.

"ఒకప్పుడు ప్రపంచంలో తగిన సాధన సంపత్తిలేదని అనుకున్నాము. కాని, ప్రపంచంలో ప్రస్తుతంవున్న సాధన సంపత్తిని సద్వినియోగం చేసుకుంటే, ప్రపంచ మానవాళి జీవన వ్యయ ప్రమాణాన్ని వృద్ధిచేయడానికి తగినంత సాధనాలు కలవని రుజువైంది. ప్రస్తుతం ఇండియాలో మనకువున్న అవకాశాలసంగతికూడా ఇంతే.

"దురదృష్టవశాత్తు మన సాధనసంపత్తిని సద్వినియోగం చేసుకోడానికి మారుగా విధ్వంసక శక్తులకు లోనై మనకుగల సాధనాసంపత్తినే సర్వనాశనం చేసుకుంటున్నాము. ఈ యుగసంధి దురదృష్టమల్లా ఇదే.

"నిర్మాణ శక్తులకు, విధ్వంసక శక్తులకు జరుగుతున్న సంఘర్షణయే ఇది. దీని పర్యావసానం ఏమిటో ఎవ్వరూ జోస్యం చెప్పలేరు. అయితే, నిర్మాణ శక్తులకే విజయం తథ్యమన్న విశ్వాసంతోనే, భవిష్యత్తులో విశ్వాసంతోనే మానవుడు కృషిచేయాలి."

ఇండియా నైసర్గిక సంపదనంతటిని ప్రజాభ్యున్నతికి వినియోగం చేసుకునే విషయమై ముచ్చటిస్తూ ప్రధాని నెహ్రూ ఇంకా ఇలా అన్నాడు:—

"హిమాలయ శృంగాలలో ప్రపంచ మంతటిలోనికి ఎక్కువగా విద్యుత్‌శక్తి ఉత్పత్తి కాగలదని నాకు తోస్తున్నది. ఈ విద్యుత్‌శక్తి ప్రజాభ్యున్నతికి వినియోగించుకొనే మార్గాలను సాధించవలసిన పని ఇంజనీరులది.

"ఇంజనీరింగ్ వృత్తి అన్నింటికంటె ప్రధానమైనది. ఇండియాలో ప్రస్తుతంలో ఇంతటి ఉన్నత వృత్తి మరొకటిలేదు.

"ఒక తరంలో వివిధ వృత్తులకుగల ప్రాధాన్యతలనుబట్టి ఆతరం స్తబ్ధమైపోయిందో, లేక విశ్వ పురోభివృద్ధి గాంచిందో నిర్ణయించుకోవచ్చు.

"ఇటీవలవరకు ప్రభుత్వోద్యోగాలు, న్యాయవాదవృత్తి మాత్రమే ప్రజాదృష్టి నాకర్షించినవి. అయితే ఇది స్తబ్ధయుగానికి ఒక నిదర్శనం మాత్రమే.

"మొన్నమొన్ననే క్రమేపీ యువకులను ఇతర వృత్తులు ఆకర్షించినవి. సంఘం స్తబ్ధస్థితినుంచి నిత్య పురోగమనస్థితికి పరివర్తనం చెందినదనడానికి ఇదే నిదర్శనం.

"ఇండియాలో బ్రిటిష్ ప్రభుత్వ కాలం కేవలం స్తబ్ధత్వమే. పరిస్థితులు స్వల్పంగా లేకపోయినపుడు సమస్యలు విషమించవనే. పరిష్కారం కావడమో సహజంగా జరుగుతుంది. కాని, బ్రిటిష్‌వారి హయాములో సమస్యలన్నీ కూడుకొనిపోయినవి. వాటిలో కొన్నింటిని అప్రధానమైనవని త్రోసివేయడం అసంభవం. వీటన్నింటిని కలిపి ఒక్కసారిగా పరిష్కరించాలి. అన్ని రంగాలలోను సర్వతోముఖాభివృద్ధిని సాధించాలి. ఒక్కరంగంలోనే పురోగమించి మిగత రంగాలలో పురోగమించజాలకపోతే ఆ సాధించిన పురోగమనంకూడా నిరర్థక మౌతుంది."

ఒకరు సాధించజాలని విషయాలకు ఇతరులను

(మిగతా 2 వ పేజీలో)

దేశభద్రతకు భంగకరంగా ఎవరు ప్రవర్తించినా, వారిని యెదుర్కొనడానికి తాము సన్నద్ధులమని వివరణ

రాజకీయాలలో పునఃప్రవేశం వలదని హిందూ మహాసభకు హితవు

గ్వాలియర్, డిశెంబర్ 6—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు తమ దృక్పథాన్ని మార్చుకోవాలని ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నిన్న నిక్కడ జరిగిన బహిరంగ సభలో విజ్ఞప్తి చేశాడు. దేశంలోని శాంతిభద్రతలకు భంగం కలిగించడానికి ఎవరు పూనుకొన్నప్పటికీ ఇండియా ప్రభుత్వం సహించబోదని ఆయన తీవ్రంగా హెచ్చరించాడు.

కొంతమంది రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు సత్యాగ్రహం చెయ్యనున్నారని తాను విన్నట్టు తెలుపుతూ, అట్టి చట్టవిరుద్ధ చర్యలను యెదుర్కొనడానికి సన్నద్ధులమేనని సర్దార్ పటేల్ విస్పష్టం చేశాడు.

కమ్యూనిస్టులు అక్రమ చర్యల ద్వారా వైదేశికమైన సాంఘిక వ్యవస్థను, సంస్కృతిని దేశంలో నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించాడు కూడా.

తిరిగి రాజకీయాలలో ప్రవేశించాలని హిందూ మహాసభ చేసిన నిర్ణయం గురించి ప్రస్తావిస్తూ రాజకీయాలలో మతవర్గ సంస్థల జోక్యాన్ని సహించకూడదని ఇండియా ప్రభుత్వం లోగడ నిర్ణయం చేసిన విషయాన్ని సర్దార్ పటేల్ జ్ఞాపకం చేశాడు.

సర్దార్ పటేల్ తన ఉపన్యాసక్రమంలో ఇలా అన్నాడు:

"స్వయం ప్రభుత కొరకు కృషి చేసినవారందరు, అది ఎలా సిద్ధించిందో, అందునిమిత్తం ఆమెంతవరకు కృషిచేశారో ఒక్కసారి ఆత్మ పరిశోధన చేసికొనడం అవసరం. స్వాతంత్ర్యం సంపాదించడానికి మీరేమీ పాటుపడలేదని కనుక మీకు తోచినట్లయితే, దానిని సద్వినియోగం చేసుకోడానికి ఎలా కృషిచెయ్యవలసివుంటుందో మీరు ఆలోచించుకొని అలా కృషిచెయ్యండి. ఈ కర్తవ్యాన్ని మీరు నిర్వర్తించకపోతే ఇండియాకు తిరిగి దాస్యంతప్పదు. ఈ పదవకాశాన్ని జారవిడిచినందుకు భావిసంతతులవారు మనలను నిందించకమానరు.

"దేశవిభజన జరిగినప్పటికీ ఇండియా సువిశాలమైన దేశమే. కాని, దానిని సమైక్యం చెయ్యడానికి సంస్థానాధిపతులకు వారి కర్తవ్యాన్ని విప్పి చెప్పవలసి వచ్చింది. వారందరు తమ విధిని గుర్తెరిగి ప్రవర్తించినందుకు నాకు చాలా సంతోషంగా వున్నది. అప్పుడు మన సలహాను వినని వారు నేడు పశ్చాత్తపిస్తున్నారు. హైదరాబాద్, జునాగడ్ సంస్థానాలకు ఎట్టిగతి పట్టిందో చూడండి. దేశంపట్ల భక్తివిశ్వాసాలు లేని వారికి ఇక్కడ తావు లేదు. విశ్వాసపాత్రులైన పౌరులకే ఇక్కడ స్థానమున్నది. ఈ సందర్భంలో మత ప్రసక్తి లేనేలేదు. ఇండియా మనదేశం. మనం బాగుపడినా, నశించిపోయినా ఇక్కడనే.

సరిహద్దుల భద్రత

"ఇక, మనం కాశ్మీర్ సమస్యను మాత్రమే పరిష్కరించవలసివున్నది. దానినికూడా మనం పరిష్కరించి తీరుతాము. ఇక మన సరిహద్దులను రక్షించుకొనే విషయమై మనం జాగ్రత్తపడవలసి వున్నది. ఇప్పటివరకు మనం ఈ విషయంలో విజయం సాధించామనే చెప్పవచ్చు. మనమీద ఈ నాడు ఎవ్వరూ కన్ను వెయ్యలేరు. ఇండియాపై ఎవరైనా దండెత్త సాహసిస్తే, వారికే చేటు మూడుతుంది. ఇండియా నశించిపోవడానికైనా అంగీకరిస్తాము కాని, పరాయి దేశస్థుల ప్రాబల్యాన్ని సహించదము నేటి మాత్రం కల్ల. మనమటుకుమనం ఇతర దేశాలలో అంగుళం స్థలాన్నికూడా కాంక్షించడంలేదు. ఎవరిపైనా దయ్యానికి కాలుదువ్వడం మన అభీష్టం కాదు. మీ బ్రతుకు మీరు బ్రతుకుతూ, శక్తికొలందీ అభివృద్ధి సాధించండి. మీ భోగభాగ్యాలను కానీ, మీదేశ సంపదనుకానీ మేము చిన్న మెత్తు అయినా ఆశించడంలేదు. అని మన సరిహద్దులకు ఆవల వున్నవారికి నేను విప్పిచెప్పాను. వారు మనతో చేరిపోదలచుకున్నా, తగిన బలసంపదను తెర్చుకొనేవరకు వేరుగానే వుండవలసిందని వారికి చెప్పాను.

విమర్శలకు జవాబు

"మేము ఇదంతా చేస్తున్నప్పటికీ, అది కాంగ్రెస్ ప్రభుత్వమనీ, ముస్లిములపట్లనే అది అనుకూల్యం ప్రదర్శిస్తుందనీ పెక్కుమంది విమర్శిస్తున్నారు. వీరందరు హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవకసంఘం మున్నగు సంస్థలకు చెందినవారు. మేమేమీ సాధించలేకపోయామనీ, మేము సాధించగలిగేదికూడా లేదనీ వారు ప్రచారంచేశారు.

"హిందువులు నష్టపోయే విధంగా ముస్లిములకు ఏదో వారగబెట్టడానికి మేము అధికార స్వీకరణ చెయ్యలేదు. మమ్మల్ని విమర్శించేవారు మాత్రమే హిందువులుకారు. మేము కూడా హిందువులమే. అయితే, వారికివలె ప్రతీకారాలను దంపాలని మాత్రం మేమువిశ్వసించము. గాంధీజీని హత్య చెయ్యడానికి గ్వాలియర్‌నుంచి ఆ పాల్వర్ సంపాదించబడినదని వినవస్తున్నది. గ్వాలియర్‌నుంచి ఈ రివాల్వర్ అంత బడింపదన్న మాటకే, గ్వాలియర్ సిగ్గుతో కుమిలిపోవలసివున్నది. ఇట్టి పద్ధతులపట్ల విశ్వాసమున్నవారు ఇండియాను ఎన్నడూ పరిపాలించజాలరు. కేవలం శరీరబలమున్నంత మాత్రం చేతకాదు.

[మిగతా 3 వ పేజీలో]

నాన్‌కింగ్‌నుంచి లక్షమంది పురజనుల నిర్గమనం

నాన్‌కింగ్, డిశెంబర్ 6—

నాన్‌కింగ్‌లోని చైనీస్ ప్రభుత్వోద్యోగుల కుటుంబాలకు చెందినవారు సుమారు లక్షమంది ఖాళీచేసి వెళ్ళడానికి కాంగ్రెస్ - షేక్ ప్రభుత్వం కొన్ని ఏర్పాట్లు చేస్తున్నదని నేడు అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

ఈ లక్షమందిని ఖాంకౌ, చుంగ్‌కింగ్, కాంటన్, తైవాన్‌లకు రూతల, నౌకా, విమాన మార్గాలద్వారా తరలించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని, ఇది ఈ నెల 10 వ తేదీని అవరణలోకి రాగలవనీ, లక్షమన్నుల ఆస్తికూడా ఈ సందర్భంలో తరలించబడగలదని తెలుస్తున్నది.

చైనాలో పౌరనిర్గమనవిషయమై ఇంత పెద్ద ఏర్పాటు ఈ వరకు జరిగి వుండలేదనీ, సుమారు 50 విమానాలు, షాంగ్‌హైకు వస్తున్న 25 నౌకలు ఈ సందర్భంలో ఉపయోగిస్తారనీ తెలుస్తున్నది.

(యుద్ధవార్తలు 3 వ పేజీలో)

ఆసియా దేశాల కార్మిక సమాఖ్య

అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గసభలో చర్చ

అహమ్మదాబాద్, డిశెంబర్ 6—

ఆసియాదేశాల కార్మిక సమాఖ్యను స్థాపించడానికి గల అవకాశాలను గురించి భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం నేటి సమావేశంలో చర్చించింది. 1947 మేనెలలో ఇండోర్‌లో జరుగనున్న భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు వార్షిక సమావేశానికి వివిధఆసియా దేశాల ప్రతినిధులను ఆహ్వానించడానికి నిశ్చయించారు.

అధ్యక్షుడు శ్రీ హరిహరనాథశాస్త్రి జనరల్ కౌన్సిల్ కృషిని సింహావలోకనంచేస్తూ, వివిధ రాష్ట్రాలలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావించి, ఈ సంస్థను అభివృద్ధి చెయ్యడానికి అవలంబించదగు సాధనాలను గురించి సూచించాడు.

ఈ సంస్థ పటిష్టమైన పద్ధతులపై అవలంబించి ఆందోళన చేయవలసి వుంటుందని ఆయన అన్నాడు.

బ్రిటిష్ కంపెనీలకు పెట్రోల్ పర్మిట్లు రద్దు

ఇస్రాయల్ యోచన

టెలవీవ్, డిశెంబర్ 6—

పాలస్తీనాలో పెట్రోల్ త్రవ్వుకొనడంకోసం బ్రిటిష్ ప్రభుత్వం వెనకఇచ్చిన 31 పర్మిట్లను ఉపసంహరించుకొనడానికి ఇస్రాయల్ ప్రభుత్వం యోచిస్తున్నట్లు విశ్వసనీయవర్గాలద్వారా నేడు తెలుస్తున్నది.

విదేశ సంస్థలకు పర్మిట్లు ఇవ్వడం ఇష్టపడు దనమ్మకంకాని కారణాన్ని పురస్కరించుకొనే ఇస్రాయల్ ప్రభుత్వం వాటిని రద్దుచెయ్యడానికి యోచిస్తున్నదని వీరు అంటున్నారు.

ఈ నిర్ణయం మూలంగా ఇరాక్ పెట్రోలియం కంపెనీ నష్టపడగలదు.

31 పర్మిట్లలోని 29 పర్మిట్లు ఈకంపెనీవేనట.

ఎం. ఎ. ఖుహ్రో

సింధు ముస్లింలీగ్ అధ్యక్షుడుగా ఎన్నిక

స్పెషల్ కోర్టుచే విచారించబడుతున్న మాజీ ప్రధానమంత్రి

కరాచీ, డిశెంబర్ 6—

నేడు సింధు రాష్ట్ర ముస్లింలీగ్ కౌన్సిల్ సమావేశమై సింధు మాజీ ప్రధాని యం. ఎ. ఖుహ్రోను అధ్యక్షుడుగా ఎన్నుకొన్నది.

మాజీ ప్రధాని ఖుహ్రోకు 72 ఓట్లు, ప్రధాని పీర్ఇల్లాహిబక్ష్ వర్గం ప్రతినిధులు అయిన గులామ్ అక్బర్‌కు 32 ఓట్లు, సయ్యద్ రఫీ అహమ్మద్‌కు రెండు వోట్లువచ్చినవి.

తాను అధ్యక్షుడుగా ఎన్నుకొనబడిన వెంటనే కార్యదర్శి ఎన్నికను, మరొక ఇద్దరు కార్యనిర్వాహకుల ఎన్నికను వాయిదా వేసినట్లుగా మిస్టర్ ఖుహ్రో ప్రకటించాడు.

సింధు ముస్లింలీగ్ కౌన్సిల్ అధ్యక్షతవహించి ఉపన్యసిస్తూ పాకిస్థాన్ రక్షణశక్తిని ఇనోభికం చేయడానికే—అందులోను కాశ్మీర్‌సమస్య దృష్ట్యా ప్రత్యేకంగా తాను కృషిచేయగలనని మిస్టర్ ఖుహ్రో అన్నాడు.

కరాచీపట్నం, సింధు రాష్ట్ర ప్రజలకు మధ్య సామరస్యాన్ని వృద్ధిచేయడమే తన ఆశయమని కూడా అన్నాడు.

మాజీ ప్రధాని ఖుహ్రోను అధికారభ్రష్టుణ్ణి చేయడం, అవినీతి మున్నగు అనేక ఆరోపణలకు స్పెషల్ కోర్టు విచారిస్తున్న సంగతి "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే.

ఆ విచారణ నిన్ననే పూర్తి అయింది. ఇక స్పెషల్ జడ్జి తన తీర్పును గవర్నర్ జనరల్ నియమించబడిన ఉపసంఘానికి అందజేయడమే తరువాయి.

(6 వ కాలం తరువాయి)

ప్రాచీన నగరకళా కేంద్రాలలో ఒకటి. ఇక్కడి నుంచే బుద్ధ భగవానుడు శాంతి సందేశాన్ని ప్రపంచానికి అందజేశాడు. ఆ సందేశాన్ని సఫలం గావించడంలో బీహార్ వాస్తవ్యులు విజ్ఞులైన విహారవాసులు కాగలరని ఆశిస్తున్నాను. "(బౌద్ధ సన్యాసులుండే మఠాలకు విహారాలని పేరు.)"

యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీ నాయుడు ఆమె కుమార్తె శ్రీమతి పద్మజానాయుడు మిస్ మృణాళినీ ఛటోపాధ్యాయ మున్నగువారు నేటి వుదయం ఇక్కడికి వచ్చారు.

మన ఇరుగు పొరుగు దేశాలలో కుడి, ఎడమల కుమ్ములాటలు: సర్దార్ పటేల్ హెచ్చరిక

గ్వాలియర్, డిశెంబర్ 6—

ప్రపంచం నేడు రెండు కూటాలుగా చీలిపోయిందనీ, విభిన్నమైన రెండు సిద్ధాంతాల మధ్య సంఘర్షణ సాగుతున్నదనీ, ఇరుగుపొరుగు దేశాలలో జరుగుతున్న ఈ సంఘర్షణలు ఇండియాలో విషమంగా పర్యవసించకుండా మనం తగు జాగ్రత్తవహించాలనీ ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్, మధ్య భారత్ మంత్రివర్గ సభ్యులు నేడు తన గౌరవార్థం విందు చేసిన సందర్భంలో హెచ్చరించాడు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలా అన్నాడు:

"అన్నివర్గాలవారు కలిసి మెలిసి, పరస్పర సహకారంతో దేశాన్ని బలీయం, స్వయం సమృద్ధం, సౌభాగ్యవంతం చెయ్యడానికి సమయమిది. దేశం ఇప్పుడే స్వతంత్రమయింది. దానిని మహత్తరం చేసే నిమిత్తం అన్నివర్గాలవారు పరస్పర సహకారంతో కృషిచెయ్యడానికి ఇదొక చక్కని అవకాశం. అంతరంగిక రాజకీయాలతో, కీచులాటలతో కాలం గడపడానికి ఇది సమయం కాదు. అవసరమైనపక్షంలో వర్తమాన ప్రభుత్వాన్ని కూలద్రోసి, నూతన ప్రభుత్వాన్ని నిర్మించుకోగలిగే శక్తిసామర్థ్యాలు మున్ముందు మనకు కలుగుతవి కాని, ఈ మధ్యకాలంలో మటుకు కష్టపడి చెయ్యక తప్పదు. ఈనాడు బయటనుంచి మనపై దయ్యానికి కాలుదువ్వేవారు లేరు; అంతరంగికంగాకూడా విషమపరిస్థితి లేదు. పరిస్థితులు కొంతవరకు చక్కబడినవనే చెప్పవచ్చు. అయితే, ఇరుగు పొరుగు దేశాలలోని కల్లోల పరిస్థితులమూలంగా ఇండియాలో విషమపరిణామాలు కలుగకుండా మనం జాగ్రత్త వహించాలి.

"ప్రపంచం నేడు రెండు కూటాలుగా చీలిపోయింది. విభిన్నమైన రెండు సిద్ధాంతాలమధ్య సంఘర్షణ సాగుతున్నది. ఇరుగుపొరుగు దేశాలలో జరుగుతున్న ఈ సంఘర్షణలు ఇండియాలో విషమంగా పర్యవసించకుండా సాధ్యమైనంతవరకు మనం జాగ్రత్త తీసికోవాలి.

"పాకిస్థాన్ సమస్య ఒకటి వున్నది. రెండు దేశాలమధ్య సౌహార్దం పొసగగలదనే ఆశతోనే దేశ విభజనకు, తదనంతరం కలిగిన పరిణామాలకు మనం ఒడబడ్డాము. కాని, మన ఆశ ఫలించలేదు. కాశ్మీర్ సమస్యపై నేడు రెండు దేశాల మధ్య అప్రకటిత యుద్ధం సాగుతున్నదని చెప్పవచ్చు."

నాథన్ ఫ్రీడ్‌మన్‌పై కేసు విచారణ

ఆకర్, (ఉత్తరపాలస్తీనా) డిశెంబర్ 6—

స్టెర్న్‌గాంగ్‌కు చెందిన వారనేకారణాన ఆరెస్టు చెయ్యబడిన నాథన్ ఫ్రీడ్మన్, అతని సహచరుడు మటాటియోహు షెలిజ్‌లపైన కేసు నేడు విచారణకు రాగా, తాము వాదించుకొనడానికి నిరాకరించారని తెలుస్తున్నది.

విశ్వసౌభ్రాత్రానికి పాటుపడండని శ్రీమతి సరోజిని ఉద్బోధ

పాట్నా, డిశెంబర్ 6—

ప్రపంచ వ్యవహారాల పరిశీలనకు నియమించబడిన ఇండియా సంఘం పాట్నాశాఖవారు తనకు జరిపిన సన్మాన సందర్భంలో యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీనాయుడు ప్రసంగిస్తూ, శాంత్యభ్యుదయాల సాధనకు, విశ్వమానవ సౌభ్రాత్రానికి భారతీయులు తీవ్రంగా పాటుపడాలని నొక్కిచెప్పింది.

భారతీయులు సహజంగానే, శాంతిప్రియులనీ నిరుడు ఇండియా న్యూఢిల్లీలో అఖిలాసియా మహాసభను సమావేశపరచి, శాంతి సౌభ్రాత్రాలే ప్రాచ్యవిజ్ఞాన సారాంశమని ప్రచారం చెయ్యడం ద్వారా సకల ప్రపంచానికి మార్గదర్శకమైందని శ్రీమతి నాయుడు ఉద్ఘాటించింది.

ఆమె ఇంకా యిలా ప్రసంగించింది:—

"ప్రస్తుతం మనదేశం పెక్కు సమస్యలలో మునిగివున్నది. ఇలా వున్నప్పుడు ఇతర దేశాల సమస్యలనుగురించి మనం ఆలోచించనేలేము కాని, ఏ దేశమూ, ఇతర దేశాలకు వేరిగా వుండజాలదనీ, స్వాతంత్ర్య సంపద్ది తర్వాత మనం గ్రహించాము. కాగా, విశ్వమానవ సమస్యలనుకూడా మనం తద్విధంగానే పరిశీలించాలి. ఈ సందర్భంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిరుడు అఖిలాసియా మహాసభను సమావేశపరచడంద్వారా సముచితచర్య తీసుకున్నాడు. విశ్వశాంత్యభ్యుదయ, సామరస్య సంస్థాపన విషయంలో ఆసియా వెనుకబడలేదనీ, ప్రపంచానికంతటికీ మార్గదర్శకంగా వుండగలదని కూడా ఆ మహాసభ రుజువు చేసింది.

"భారతదేశం తన ప్రాచీన విజ్ఞాన వైభవాన్ని విస్మరించదని ఆశిస్తున్నాను. భారతీయుల ప్రవృత్తే, ఆసియాప్రజల ప్రవృత్తి. పాట్నా

(మిగతా 7 వ కాలంలో)

డచ్‌వారితో ఇండొనీసియన్ కమ్యూనిస్టుల సంఘర్షణ

రిపబ్లికన్ ప్రభుత్వంతో జరిగిన రాయబారాల వైఫల్య కారణాల వివరణ

బటేవియా, డిశెంబర్ 6—

ఇండొనీసియన్ గెరిల్లాలకు డచ్ సైన్యాలకు మధ్య నేడు సంఘర్షణ జరిగింది. డచ్, రిపబ్లికన్ ప్రభుత్వాల మధ్య ఏర్పడ్డ రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారానికై నిన్న జరిగిన తుది యత్నాలు కూడా విఫలమైపోయిన సమయంలోనే ఈ సంఘర్షణ సంభవించింది. డచ్ ఇండొనీసియన్ వివాదంలో విషమస్థితి ఏర్పడ్డదని రాజకీయ పరిశీలకులు అన్నారు.

బటేవియాకు దక్షిణంగా 30 మైళ్ళ దూరంలో డచ్ సైనికులు ఇండొనీసియన్ విప్లవకారులతో పోరాడినారని డచ్ న్యూస్ ఏజన్సీ "అనిటా" తెలుపుతున్నది.

"మిత్రరాజ్యసమితి నియోగించిన త్రైరాజ్య మధ్యవర్తి సంఘం డచ్ ఇండొనీసియన్ వివాద పరిష్కార ప్రయత్నాలలో సౌలభ్యంకోసం త్వరలోనే తమ ప్రధాన కార్యాలయాన్ని బటేవియా నుంచి కలియురాంగ్‌కు మార్చివేసు కొంటుందని రిపబ్లిక్ రేడియో నేడు ప్రకటించింది.

డచ్ అమాత్యులతో డాక్టర్ హాటా జరిపిన సంభాషణలు వివాదగ్రస్తములైన అన్ని అంశాలలోనుకూడా విఫలమై పోయాయి.

వీటిలో ముఖ్యమైనది డచ్ ఇండొనీసియన్ సైన్యాలపై సంయుక్తాధిపత్యం. ఈ ప్రతిపాదనను డాక్టర్ హాటాయే చేశాడు.

వచ్చే ఏడాది తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు డచ్ రిపబ్లిక్ బలాలు ఇండొనీసియన్ సేనాని నాయకత్వంలో వుండాలని డాక్టర్ హాటా సూచించగా, తుది నిర్ణయం డచ్ హైకమీషనర్‌దే కావాలని డచ్‌వారు పట్టుపట్టారు.

నిన్న రాత్రి జరిగిన సమావేశంలో డచ్ వారు తమ షరతులను ఆచరణలో పెట్టే పక్షంలో, వారి షరతులను అమలు జరపడానికి తాను సిద్ధంగా వున్నానని డాక్టర్ హాటా తెలియజేశాడు.

ఇండొనీసియా విషయమై మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ—ప్రస్తుతసమావేశంలోనే చర్చ జరపవచ్చుననీ, లేదా రిపబ్లిక్‌తో నిమిత్తం లేకుండా డచ్ వారు తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వ స్థాపనకు యత్నించవచ్చుననీ, లేదా యుద్ధవిరమణ సంధిని రిపబ్లికనులు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణను పురస్కరించుకొని కొత్తగా పోలీసు చర్యలు జరపవచ్చునని పరిశీలకులు అంటున్నారు.

డచ్‌ప్రతినిధులు తిరిగిరావచ్చు

తమ ప్రభుత్వంతో ఇండొనీసియాలో జరిగిన సంభాషణల పరిణామాన్నిగురించి, నివేదించడానికి వెడుతున్న, డచ్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ ఇ. ఎం. జె. శాస్సెన్—తమ రాయబారం తిరిగి రావచ్చునన్నాడు. వివాద పరిష్కారంపట్ల ఆయన ఆశాభావాన్నే వెలిబుచ్చాడు.

డాక్టర్ హాటాతో ఇష్టాగోష్ఠి జరిపినపిదప డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్, విదేశ భూభాగ శాఖామంత్రి మిస్టర్ శాస్సెన్, మిస్టర్ ఎల్. నెహెర్ నెదర్లాండ్స్ ప్రభుత్వానికి తమ సంభాషణల విషయమై నివేదించడానికి బయలుదేరి వెడుతున్నారని ప్రకటించబడింది.

చెన్నపురి పౌరుల కష్టనష్టాలు

నివారణకు కృషిసాగించే నిమిత్తం సివిక్ ఫెడరేషన్ స్థాపన

మద్రాసు, డిసెంబర్ 6—

చెన్నపురి పౌరుల సాధకబాధకాలను పౌరపరిపాలనాధికారులకు తెలియపరచి వారిసమస్యలను పరిష్కరించడానికి కృషిసాగించే నిమిత్తం నెలకొల్పబడిన సిటీ సివిక్ ఫెడరేషన్‌ను నిన్న సాయంకాలం రాయపేటలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ కార్యాలయంలో మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ప్రారంభోత్సవం చేశారు.

ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు మంత్రిని ప్రారంభోత్సవం జరపవలసిందని కోరిన సందర్భంలో ప్రసంగిస్తూ ఫెడరేషన్ లక్ష్యాలను వివరించారు.

అనంతరం మంత్రి చంద్రమౌళిగారు ప్రసంగిస్తూ, ఫెడరేషన్ ఏపార్టీకీ ప్రాతినిధ్యంవహించరాదనీ, ఏవిధమైన రాజకీయాలలోను జోక్యం కల్పించుకోరాదనీ హెచ్చరించారు. పురజనుల శ్రేయస్సుకే అహరహం కృషిచేయాలని సూచించారు.

ప్రస్తుత ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న కష్టనష్టాల ప్రసక్తితెచ్చి పాత ఇండియా ప్రభుత్వ చట్టం ఇప్పటికీ అమలులో వుండడంవల్ల తమ ఆశయాలకు తగినట్లుగా వ్యవహరించలేకపోతున్నామనీ, కొత్త రాజ్యాంగం అమలులోకి రాగానే అత్యుత్తమమైన సంస్కరణలు తేగలమని ఆశిస్తున్నామనీ పేర్కొన్నారు.

పన్నులు తగ్గించాలని కోరుతూ శ్రీ ఆర్. ఆర్. దళవాయ్ ప్రసంగించారు.

అనంతరం మేయర్ శ్రీ ఎస్. రామస్వామి నాయుడుగారు ప్రసంగిస్తూ పన్నులకు తగిన సౌకర్యాలు లభించగలవు కాబట్టి పన్ను చెల్లించడానికి ప్రజలు అసమ్మతి తెల్పరాదని అన్నారు. ఫెడరేషన్‌వారు, తక్కిన పౌర సంఘాలవారు ఆరోగ్య ప్రచారానికి విశేషంగా కృషి జరపాలని సూచించారు.

అఖిలభారత ఖాదీ, స్వదేశీ వస్తు పదర్శనం

చెన్నపురిలో డిశెంబర్ 24 న ప్రారంభోత్సవం

మద్రాస్, డిశెంబర్ 6—

జయపూర్ కాంగ్రెస్ మహాసభ ఈ నెం మధ్యలో ప్రారంభమౌతున్నది గనుక, ఆ సమయంలో చెన్నపురిలో జరగవలసిన అఖిలభారత ఖాదీ, స్వదేశీ, పారిశ్రామిక వస్తు ప్రదర్శన ప్రారంభాన్ని 1948 డిశెంబర్ 24 వ తేదీ శుక్రవారం నాటికి వాయిదా వేయవలసివచ్చిందని ప్రదర్శన శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటరామన్ తెలుపుతున్నారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1948 డిసెంబర్ 7. మంగళవారం

ఇండొనీసియా

ఆశాపూరిత వాతావరణంలో ప్రారంభమై కూడా డచ్—ఇండొనీసియన్ రాయబారాలు విఫలమై పోయాయి.

గడిచిన మూడు సంవత్సరాలలో ఇండొనీసియాలో పెక్కు పర్యాయాలు రాయబారాలు జరగకపోలేదు; ప్రతి పర్యాయం వైఫల్యమే అంతిమ ఫలితం కాక తప్పలేదు కూడా.

ఇండియా, బర్మా, సింహళం, ఇండో-చైనా, మలయా సమస్యలకంటె ఇండొనీసియా సమస్య ఆదినుంచీ క్లిష్టతరమైనదే. ఇండియా, బర్మా, సింహళం, మలయాలతో ప్రసక్తి ఒక్క బ్రిటన్‌కే. ఇండో-చైనాతో ప్రసక్తి ఒక్క ఫ్రాన్సుకే. కాగా, ఇండొనీసియాతో ప్రసక్తి హాలెండ్, బ్రిటన్, అమెరికాలు మూడింటికీ.

ఇండొనీసియాను పరిపాలిస్తున్నది ఒక్క డచ్‌వారే కావచ్చు. కాని, ఆ దేశంలో డచ్‌వారేకాక, బ్రిటిషరులు, అమెరికనులుకూడా విశేషంగా పెట్టుబడులు పెట్టారు. ఆగ్నేయ ఆసియాలోని తక్కిన దేశాల సమస్యకంటె ఇండొనీసియా సమస్య క్లిష్టతరమైనది కావడానికి కారణ మిదే.

జపాన్ పతనానంతరం డచ్‌వారి సాయుధ బలాలు ఇండొనీసియాకు చేరగల వరకు ఇండొనీసియన్ రిపబ్లికతో బ్రిటిష్‌వారు యుద్ధం చేసినారంటే, తమవలె డచ్‌వారుకూడా సామ్రాజ్య పరిపాలకులైనందున వారిపట్ల సహజంగాగల సానుభూతి మాత్రమే కారణంకాదు; డచ్‌వారితో కలిసి తాము ఇండొనీసియాలో పెట్టిన పెట్టుబడులు గంగకలిసి పోవచ్చునన్న భయంకూడా అందుకుకారణమే.

ఇట్టి భయం అమెరికాకు సయితం కలదు గనకనే, ఆగ్నేయ ఆసియా రంగానికి జపానువారిపై యుద్ధానికి అరువు, కౌలు ఒడంబడిక ప్రకారం తాను పంపించిన యుద్ధ సామగ్రిని ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై యుద్ధానికి ముందు బ్రిటిష్‌వారు, తర్వాత డచ్‌వారు వినియోగిస్తుండగా అది మిన్నకున్నది.

ప్రత్యక్షంగా కాకపోతే, పరోక్షంగా బ్రిటన్, అమెరికాలకు ఇండొనీసియన్ సమస్యతోగల ఈ సంబంధాన్ని బట్టే ఇండొనీసియన్ రిపబ్లిక్‌తో డచ్‌వారు కొత్తగా ప్రారంభించిన రాయబారాలు సఫలం కాగలవేమోనన్న ఆశాభావం కలిగింది.

ఇదివరలో ఇండొనీసియన్ ప్రతిష్టంభన తక్షణ పరిష్కారావశ్యకత బ్రిటన్, అమెరికాలకు అంతగా కాన్పించకపోయినా, ఇప్పుడది వాటికి—ముఖ్యంగా అమెరికాకు—ఎంతగానైనా కనబడుతున్నది.

చైనా కమ్యూనిస్టుల చేతిలో పడిపోతే, ఇండొనీసియాకు సయితం అట్టి ప్రమాదమే తప్పదు. ఇది అకారణభయం కాదనడానికి ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రాంతాలలో కమ్యూనిస్టుల విజృంభణ ప్రత్యక్ష తార్కాణంగా కానవస్తున్నది కూడా.

ఈ ప్రమాద చిహ్నాలను దృష్టిలో పెట్టుకొనే ఏ విధంగానైనాసరే వెంటనే ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వంతో రాజీకి రావలసిందిగా డచ్‌వారిని అమెరికా తొందర పెట్టింది.

అమెరికా హెచ్చరించినట్టు, సమస్యా పరిష్కారంలో విలంబన అత్యంత ప్రమాదకరమైనప్పటికీ, తమ దర్పాన్ని, తమ అహంకారాన్ని దిగమ్రింగడం డచ్‌వారికి తేలికపని కాదుగదా? అందువల్లనే వారు తాము ప్రతిపాదిస్తున్న తాత్కాలికపు ఫెడరల్ ప్రభుత్వపు సైనిక బలాలకు ఇండొనీసియన్ సేనాని సర్వాధిపతి కావాలనే సూచనను డచ్‌వారు త్రోసిపుచ్చి, తమ హైకమిషనర్‌దే సైనిక శాఖకు సంబంధించినంతవరకు "తుది పలుకు" కావాలన్నారు. నవంబర్ చివరి వారంలో ప్రారంభమైన రాయబారాలు విఫలమై పోవడానికి మూల కారణ మిదే.

ఏమైనా, ఇండొనీసియన్ సమస్యా పరిష్కార సాధనకు తోడ్పడగల నిమిత్తం అమెరికన్, ఆస్ట్రేలియన్, బెల్జియన్ ప్రతినిధులు ముగ్గురితో మిత్రరాజ్యసమితి నియమించిన ఉపసంఘంవారు గత వారంలో సూచించినట్టు, ప్రతిష్టంభన తొలగింపులో జరుగుతున్న ప్రతిక్షణ విలంబనవల్ల ఇండొనీసియన్ సమస్య మరింత విషమమై పోతున్నది.

ఈ విషమాతి విషమ పరిస్థితిని ఎదుర్కొనడానికి డచ్‌వారు తిరిగి యుద్ధానికి దిగగల అవకాశం లేకపోలేదుకూడా. ఇదేజరిగితే ఏ ప్రాచ్య దేశం మౌనం వహించరాదు.

ఇండొనీసియా స్వాతంత్ర్య సమస్యతో అన్ని ఆసియా రాజ్యాలకు సన్నిహిత సంబంధం కలదని నిరూపించడానికి పండిట్ నెహ్రూ ఆహ్వానంపై డాక్టర్ సోకర్నో ఇండియాకు చేయనున్న ప్రయాణం తోడ్పడ గలదనే ఆశిస్తున్నాము.

పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్

ప్రజాప్రభుత్వ స్థాపనావకాశాలు

పాటియాలా, డిశెంబర్ 6—

సర్దార్ జ్ఞానసింగ్ (పాటియాలా - తూర్పు సంస్థానాల యూనియన్ (ప్రధాని) జాద్నవాల్‌లో బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, యూనియన్‌లోని రాజకీయ పక్షాలన్నీ వాటి విభేదాలను అంతరింపజేసి సాధ్యమైనంత త్వరలో ప్రజా మంత్రివర్గ నిర్మాణానికి కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు.

రాజప్రముఖునిపై బయలుదేరిన ఆరోపణలకు ప్రధాని జవాబిస్తూ, ప్రజాప్రభుత్వ స్థాపనకు ఏవిధంగాను రాజప్రముఖుడు అడ్డురాలేదని, ఆయన వాస్తవంగా వివిధ పక్షాలకు సమాధానం కుదర్చడానికే యత్నించాడని ప్రధాని తెలిపినాడు. అన్ని పక్షాలూ ప్రాతినిధ్యం వహించడానికి సమ్మతించిన పక్షంలో ప్రజాప్రభుత్వస్థాపన సందర్భంలో తిరిగి రాయబారాల ప్రారంభానికి నేటికి అవకాశం కలదని ప్రధాని సూచించాడు.

సాంఘికార్థిక విప్లవంలో ఇండియా పాత్ర

డాక్టర్ రాధాకృష్ణ విశదీకరణ

కలకత్తా, డిశెంబర్ 6—

"శాంతియుతమైన, ప్రజాస్వామిక విధానాల ద్వారా సాంఘిక, ఆర్థిక విప్లవం జరగాలని ప్రపంచం నేడు ఆశిస్తున్నది. ఈ విప్లవసాధనలో ఇండియా విజయం పొందితే, అదొక నూతన పరిశోధన కాగలదు." అని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూలో అన్నారు. ప్రపంచ దేశాలలోని ప్రతికూల వర్గాల సాంఘిక, ఆర్థిక, సిద్ధాంత విభేదాలతో సంఘర్షణ పడనున్న సందర్భంలో ఇండియా కార్యకలాపాన్ని గురించి విదేశాలు ఎవిధంగా భావిస్తున్నది, శ్రీ రాధాకృష్ణ వివరించారు.

ఇండియాకు సరైన నాయకత్వం విషయంలో కూడా సందేహించ వలసినది లేదని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయ పరిశీలకసంఘం కార్యకలాప సందర్భంలో డాక్టర్ రాధాకృష్ణ నేడు విమానంలో ఢిల్లీకి బయలుదేరారు. (ఈ సంఘానికి ఈయన అధ్యక్షుడని "ఆంధ్రప్రభ" పాఠకులకువిదితమే).

జీతాలు చాలనందున కేంద్ర ప్రభుత్వోద్యోగుల అసంతృప్తి

న్యూఢిల్లీ, డిశెంబర్ 6—

ప్రొఫెసర్ కె. టి. షా గారు కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల అఖిల భారత సమాఖ్య వార్షిక సమావేశానికి అధ్యక్షతవహిస్తూ, దేశ అంతటా ఉద్యోగులు జీతాలు చాలకపోవడంవలన మిక్కిలి అసంతృప్తి చెందివున్నట్లు ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగులందరూ ఒక దృఢమైన సంస్థగా ఏర్పడి వారి హక్కుల నిమిత్తం పోరాడాలని ప్రొఫెసర్ కె. టి. షా విజ్ఞప్తి చేశారు.

"మనకష్టాలకు మూలకారణం"

శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ (యు. పి. అసెంబ్లీ స్పీకర్) ఈ సభకు ప్రారంభోత్సవం చేస్తూ ఇలా అన్నారు: "మన ప్రాచీన సంస్కృతి నిరాడంబరజీవన, స్వార్థత్యాగ, ఉదారలక్ష్యంపై ఆధారపడినది. దానినుంచి మనం దూరమౌతున్నందువలననే నేడు మనకష్టాలు, మనము ఎదుర్కొనే సమస్యలు అధికమైనవి"

వేతనాలు హెచ్చించాలని కేంద్రప్రభుత్వోద్యోగుల విజ్ఞప్తి

వేతన నిర్ణయ సంఘంవారి సిఫారసుల ప్రకారం సరకుల ధరల పెరుగుదలకు అనుగుణంగా కరువు బత్తెమునుకూడా హెచ్చించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభవారు ఒక తీర్మానం చేశారు.

ఇదివరకు తాత్కాలికంగా నియమించిన ఉద్యోగులను పరీక్ష అవసరంలేకుండానే ఖాయం చేయాలని, అన్ని తరగతులకు చెందిన ప్రభుత్వోద్యోగులకు కనీసం రు. 100 వేతనం వుండేలాగ చేయాలని, ప్రభుత్వోద్యోగుల పౌరస్వత్వాలను ప్రభుత్వం గుర్తించాలని కోరుతూ సభవారు తీర్మానాలు చేశారు.

న్యాయ, కార్యనిర్వాహక శాఖలు

వెంటనే విడదియ్యకపోతే, దేశ స్వాతంత్ర్యానికి ముప్పు తప్పదని పాట్నా చీఫ్ జస్టిస్ హెచ్చరిక

పాట్నా, డిశెంబర్ 6—

పాట్నా హైకోర్టు ఛీఫ్‌జస్టిస్ సర్ సి. యం. అగర్వాలా బీహార్ న్యాయశాఖోద్యోగుల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ కార్యవర్గం నుంచి న్యాయశాఖను వెంటనే విడదియ్యాలని పట్టుబట్టనందుకు ఇండియా నూతన రాజ్యాంగనిర్మాతలను విమర్శించాడు.

న్యాయశాఖ సర్వస్వతంత్రాధికారాలతో వ్యవహరించలేకపోతే ప్రాథమిక స్వత్వాలను నూతన రాజ్యాంగంలో పేర్కొనడం వృథా. అలాంటప్పుడు న్యాయనిర్వహణం సక్రమంగా జరుగుతుందని ఆశించడానికి అవకాశంలేదని కూడా సర్ అగర్వాలా అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

అనేక శతాబ్దాలుగా దేశ స్వాతంత్ర్యంకోసం అమోఘంగా పోరాడినవారికే న్యాయ, కార్యవర్గశాఖలను రెండింటినీ కలిపే వుంచే పక్షంలో మనం సాధించిన స్వాతంత్ర్యానికి ముప్పు వాటిల్లనున్నదని హెచ్చరించవలసి రావడం ఎంతో శోచనీయం. ఈ దుస్థితినుంచి తప్పించగల అధికారం వారికి ఇప్పుడు లభించినా, దీనిని నివారించడానికి వారు ఇంతవరకూ ఏమీ చెయ్యలేదు. దీనిని బట్టి చూస్తే, అధికారంలోకి వచ్చేసరికి ఎంతవారైనా అవినీతికి పాల్పడక తప్పదనే సంగతి ఋజువవుతున్నది.

ఈ మార్పును వచ్చే మూడు సంవత్సరాలలో అమలు జరపాలని నూతన రాజ్యాంగంలో ఒక అంశం చేర్చడానికి మొదట్లో ప్రతిపాదించబడింది కాని, తరువాత సంపాదకులు దీనిని ఇంత త్వరగా అమలు జరుపలేకపోవచ్చుననే సాకుతో ఈ కాలపరిమితిని తొలగించివేశారు. కార్యవర్గంనుంచి న్యాయశాఖను విడదియ్యడానికి ప్రభుత్వం కృషి చెయ్యాలని మాత్రమే నూతన రాజ్యాంగంలో పేర్కొనబడింది.

ఈ అంశంపైజరిగిన చర్చకు జవాబుచెబుతూ, ఇండియా ప్రభుత్వంలో అందరూ ఈ మార్పుకు సుముఖంగానే వున్నారని ఇండియాప్రధాని స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది. అలాంటప్పుడు రాష్ట్రీయ ప్రభుతం ఎందుకు నిబంధన చేస్తుందో దురూహ్యంగా వున్నది."

అనంతరం సర్ అగర్వాలా బీహార్‌లో న్యాయ, కార్యశాఖల విభజనకు జరిగిన కృషిని వివరిస్తూ, స్వల్పమైన మార్పులు చేయవలసివచ్చినా ప్రభుత్వం ఈప్రజాకీయమంత్రాక్కిపట్టినప్పుడు ప్రతిపక్షం ఏమీ చెయ్యలేకపోయిందని విమర్శించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"1947 ఆగస్టు 15 వ తేదీకి పూర్వం ఎంతో వాంఛనీయంగా కనపడిన ఈ సంగతి ఇప్పుడు వెనకపడిపోవడానికి కారణం ఏమిటి?

అధికారంలోకివస్తే ఎంతటివారైనా అవినీతికి పాల్పడక తప్పదని ఇందాక నేను చెప్పిన సమాధానంకన్న దీనికి వేరే జవాబు వున్నదా? దీనినంతటి బట్టిచూస్తే, పైకి ఏమి చెప్పినా, ప్రభుత్వం తన అధికారాన్ని వదులుకోవడానికి ఇష్టపడడం లేదని స్పష్టం కావడంలేదా? ప్రజల శ్రేయస్సు పరిరక్షించి అయినా ఈ మార్పు జరగడం ఎంతో అవసరం."

శ్రీమతి సరోజినీనాయుడు ప్రసంగం

యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీనాయుడు కూడా ఈ సభలో ప్రసంగిస్తూ పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి భావాలతో ఏకీభవించింది:

ఈ సందర్భంలో తాను స్వరాష్ట్రానికి తిరిగి వెళ్ళగానే ఇతర ప్రభుత్వాలు చేసిన తప్పులనే తన ప్రభుత్వం అనుసరించకుండా తగు చర్య తీసుకోగలనని, అయితే ఏ ప్రభుత్వం ఏమిచెయ్య చేసిందో చెప్పడం తనకు ఇష్టంలేదని ఆమె అన్నది.

ఆమె ఇంకా ఇలా అన్నది:

"న్యాయశాఖ ఉద్యోగులు న్యాయ నిర్వహణం పట్ల అధిక శ్రద్ధాభక్తులు కనపరచాలి. ఇందులో ఇద్దరి బాధ్యత గురుతరమైనది. దేశంలో తాను స్వాతంత్ర్యాన్ని నెలకొల్పి పోషించవలసివున్నది. ఇందులో ఉన్నత సాంప్రదాయాలను వారు నెలకొల్పవలసివున్నది. అందరిపట్ల సమభావంతో స్వతంత్రంగా న్యాయనిర్వహణకు వారు పూనుకో వలసివున్నది."

బీహార్ ప్రధాని శ్రీ కృష్ణసిన్హా ఈ సమావేశానికి కింది సందేశాన్ని పంపించారు:

"భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంతో న్యాయశాఖోద్యోగుల బాధ్యతలు చెప్పు పెరిగినవి న్యాయశాఖోద్యోగులు బాధ్యతలను గుర్తించి, నేర్పుతో వ్యవహరించగలరని ఆశిస్తున్నాము. తమ స్వాతంత్ర్యాన్ని భంగపరిచే ఎలాంటి ప్రయత్నాన్నైనా వారు ప్రతిఘటించవలసివుండడమేకాకుండా తమ బాధ్యతలను గుర్తించి వ్యవహరించగల ఉత్తమ లక్షణాలను వారు అలవర్చుకోవలసివున్నది."

కాశ్మీర్ రంగంలో కష్టనష్టాలు

ఇండియా సైనిక పరిశీలకుని వివరణ

శ్రీనగర్, డిశెంబర్ 6—

వాతావరణ పరిస్థితులవలన, నైసర్గిక అడ్డంకులవలన కాశ్మీర్‌లో పురోగమిస్తున్న మన సైన్యాలకు సప్లయిలను అందజేయడం చాలా కష్టంగా వున్నదని ఇండియా సైనిక పరిశీలకుడు వేరు వ్రాశాడు.

"రైఫిల్ చేతపట్టిన ప్రతి సైనికునికి కావలసిన ఆహారం, వస్త్రాలు సరఫరా చేయడానికి ఏడుగురి సహాయం అత్యవసరంగా కావాలి. ముందుకు పురోగమిస్తున్న సైనికులకు కావలసిన నిత్య జీవితావసర వస్తువులను సేకరించి, ఎప్పటికప్పుడు వారికి అందజేయడానికి ధైర్యంగానూ, ఉత్సాహంగానూ, ఓపికతో పనిచేసే దళాలు కొన్ని వుండాలి. ఇదే చాలా కష్టమైనపని. ముందుకు పోతున్న సైన్యాలకు, వారికి కావలసిన నిత్య జీవితావసర వస్తువులను సేకరించి సప్లయి చేయడానికి మన సైన్యాలకు చాలా కష్టంగావుంది."

"గత నెలలో మాయన్‌నుంచి ద్రాస్‌కు మన సైన్యాలు పురోగమించినప్పుడు ప్రతి సైనికుడు మోసెడు కమ్బెళ్ళను తీసుకొని వెళ్ళవలసివచ్చిందికూడా. అక్కడ వంటచెరకు కొరతగా వుండటమే దీనికి కారణం"

"శీప్‌కారులు పోవడానికి వీలులేని చోటికి కంచరగాడిదలను ఉపయోగించవలసి వస్తున్నది కొన్ని సందర్భాలలో మంచుతో నిండిన కొండలు దాటడానికి శక్యంకాని సందర్భంలో విమానాల ద్వారా సప్లయి జరగవలసివున్నది.

"దీనికితోడు కొన్ని ప్రాంతాలలో వికటితమైన చలికి మనవారు అనేక విధాలుగా శక్తిహీనులు కావడం రోగగ్రస్తులు కావడం జరుగుతున్నది. కనక వైద్యశాఖాలనుకూడా తప్పనిసరిగా వంపించవలసిన అవశ్యకత వచ్చింది.

నిజాం స్టేట్ కాంగ్రెస్ చీలికలు

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ జోక్యం కలిగించుకోవాలని సూచన

హైదరాబాద్, డిశెంబర్ 6—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌లో ఐకమత్యం అవసరమైన తరుణంలో చీలికలు కలుగడాన్ని విజ్ఞులందరూ నిరసిస్తున్నారు

స్టేట్ కాంగ్రెస్‌లో కలిగిన చీలికలవల్ల మిలిటరీ ప్రభుత్వం తొలగిపోయే సమయం దూరమైపోతున్నదని తటస్థులైన పరిశీలకులు అనుకుంటున్నారు. ప్రజా ప్రభుత్వం స్థాపనకైతేనేమి, తాత్కాలిక ప్రభుత్వానికైతేనేమి మొదట కావలసినది శాంతేనని స్టేట్ కాంగ్రెస్‌లోని రెండు ప్రతికూలవర్గాలు నిజమైన స్టేట్ కాంగ్రెస్‌సంస్థ తనేనని చెప్పుకుంటూ, ప్రాథమిక సభ్యులను నమోదు చేయడానికి ప్రయత్నించడంవల్ల శాంతిభంగమై, కల్లోలం జరగక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు కాగా. అఖిల భారత కాంగ్రెస్ సంఘం జోక్యం కలిగించుకొని స్టేట్ కాంగ్రెస్ విభేదాలను తొలగించి, బాధ్యతాయుతమైన సక్రమ మార్గంలో దానిని నడిపించడం ఉచితమని అంతవరకు ప్రస్తుత మిలిటరీ ప్రభుత్వ స్థానంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పాలని కోరడం సహేతుకం కాదని వారు అభిప్రాయ పడుతున్నారు.

(తొలివార్తలు 6 వ పేజీలో)

నేపాల్‌లో విప్లవానికి కమ్యూనిస్టుల కుట్ర

పట్టుబడిన పత్రాలవలన బైటపడిన విషయం

ఖాట్మండూ, డిశెంబర్ 6—

నేపాల్ పోలీసులకు ముఖ్యమైన పత్రాలు కొన్ని పట్టుబడినవి. వాటినిపరిశీలించగా కొందరు కమ్యూనిస్టులు సిలిగుర్‌లో ప్రధాన కార్యాలయం ఏర్పరుచుకుని నేపాల్‌లోని, పరిసరాలలోని కొండ ప్రాంతాలలోను కమ్యూనిస్టు పార్టీలనుఏర్పరచడానికి యత్నిస్తున్నట్లు స్పష్టమైనది.

కొందరు ఆయుధాలు, మందుగుండు సామగ్రిగల పెట్టెలను రహస్యంగా కొండలమీదుగా రవాణా చేస్తుండగా నేపాలీ సైనికులు వాటిని కనిపెట్టి వశపరుచుకున్నారు. అప్పుడు దొరికిన పత్రాలనుబట్టి, నేపాల్‌నుంచి పారిపోయిన ఆదేశభక్తుడు లాక్స్‌హోల్‌లో ప్రధానకార్యాలయం ఏర్పరుచుకుని పార్టీలాన్ని వృద్ధి చేయడానికి నాయకత్వం వహిస్తున్నట్టు తెలిసింది.

ఈ కమ్యూనిస్టుపార్టీవారు నేపాల్‌లో హింసాపద్ధతులలో విప్లవం బయలుదేర దీయడానికి యత్నిస్తున్నట్లుకూడా ఆ పత్రాలమూలంగా తెలిసింది. నేపాల్ ప్రభుత్వంవారు చైనా పరిస్థితిని బట్టి కమ్యూనిస్టు ఉద్యమం ఏవిధంగా వుంటుందో గుర్తించుకుని, కమ్యూనిస్టుల చర్యలను అణచివేయడం సందర్భంలో ఇండియా ప్రభుత్వ సహాయాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

జపాన్ భారీయంత్రసామగ్రి

పూర్వార్ధగోళదేశాల పారిశ్రామికాభివృద్ధికి ముఖ్యావసరమని ఇండియా స్పష్టీకరణ

లాస్‌నన్, (న్యూ సౌత్ వేల్స్), డిశెంబర్ 6—

ఆసియా, దూర ప్రాచ్యదేశాలు తమ ఉత్పత్తి స్తోమతను పెంపొందించుకోవడానికి అవసరమైన భారీ యంత్రసామగ్రిని జపాన్ ముందు తమకు అందజేస్తేతప్ప జపానుకు అవి తమ ఎగుమతులను ఇతోధికం గావించజాలవని ఇండియా ప్రతినిధి శ్రీ వి. ఎస్. అదర్కార్ నేడిక్కడ ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థికవ్యవహారాల సంఘ సమావేశంలో స్పష్టం గావించారు.

శ్రీ అదర్కార్ ఇంకా యిలా అన్నారు:

"అన్ని దేశాలుకూడా తమ ఎగుమతులకు సంబంధించిన ఇట్టి సమస్యలనే ఎదుర్కోవలసి వుంటుంది. గనక ఆసియా దూరప్రాచ్య దేశాలు తమ సరకు విడుదలకై తమలోనే ఒకదానితో ఒకటి తగు ఏర్పాటులను చేసుకోవడంతో ఈ సమస్య చక్కబడనేరదు. ఈదేశాలు అన్నింటికీ కూడా భారీ యంత్రసామగ్రి ముఖ్యంగా అవసరం.

"ఆసియా, దూర ప్రాచ్యదేశాలలో ఒక్కొక్క దేశానికి దానికిఅవసరమైన భారీ యంత్రసామగ్రిని దిగుమతి చేసుకోడానికి తగినంతగా డాలర్లను ఇవ్వదల్చుకున్నానని అమెరికా చేసినవాగ్దానంవల్ల ఈ సమస్య చాలావరకు పరిష్కారం కాగలదు."

సోవియెట్ ప్రతినిధి సమర్థమైన కంట్రోల్ విధానాలను అమలుపరచడంద్వారా జపాన్‌లో యుద్ధకాలపు పరిశ్రమలు పునరుజ్జీవింపబడకుండా నిషేధించాలన్న తమవాదాన్ని పునరుద్ఘాటిస్తూ, తన ప్రజల అవసరాలకొరకేమి, ఎగుమతుల కొరకేమి జపాన్ సాగిస్తున్న శాంతికాలపు పరిశ్రమలకుకూడా హద్దులను నియమించాలని స్పష్టం గావించారు.

అమెరికా ప్రతినిధి మిస్టర్ రాస్వెల్ హెచ్. విట్మన్ ఇలా అన్నారు:

"జపాన్ కనీసపు అవసరాలను నిర్ణయించి, ప్రజాస్వామిక సూత్రానుగుణంగా అభివృద్ధి పొందడానికి తోడ్పడుతూ, అది స్వయం పోషకదేశం కాగలిగేట్టు మనం కృషి చేయవలసివున్నది. దీనితోపాటు జపాన్‌కు, ఆసియా, దూరప్రాచ్య దేశాలకు మధ్య వాణిజ్యాన్నికూడా పునరుజ్జీవింపచేయవలసివున్నది.

"జాపనీస్ కరెన్సీ విధానం అమెరికానుంచి దానికి లభించగల సరుకులపైఆధారపడివున్నప్పటికీ జపాన్‌లోని మిత్రరాజ్యసైనికప్రధానకార్యాలయం జాపనీస్ కరెన్సీని డాలర్లతో ముడిపెట్టదల్చుకోలేదు"

సమావేశంలో జపాన్‌పై చర్చ ఒక గంటసేపు జరిగిన పిమ్మట ఈ సమస్యను పరిశీలనార్థం ఉపసంఘానికి పంపించారు.

ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంఘంలో సభ్యత్వంగల రాజ్యాలన్నీకూడా జపాన్ పారిశ్రామిక పునరుజ్జీవనానికి 1930-34 సంవత్సరాలమధ్య ఆ దేశంలోని జీవన వ్యయ ప్రమాణాన్ని ప్రాతిపదికగా స్వీకరించడానికి ఆమోదించారు.

జపాన్ వాణిజ్య పునరుజ్జీవనావశ్యకం

అమెరికా ప్రతినిధి మిస్టర్ విట్మన్ ఇంకా యిలా అన్నారు:

"దూరప్రాచ్య రాజ్యాలన్నీ అభ్యుదయం పొందాలంటే జపాన్‌కు, ఆసియా, దూరప్రాచ్య రాజ్యాలకు మధ్య వాణిజ్య వ్యాపారం పునరుద్ధరించబడాలని అమెరికా ప్రభుత్వం విశ్వసిస్తున్నది

"జపాన్‌లోని మిత్రరాజ్యాల ప్రధాన సైనిక కార్యాలయం అవలంబిస్తున్న విధానం అక్కడి వాణిజ్యం విస్తృతం కావడానికి దోహదకరంగానే వున్నది. అయితే జపాన్‌లో పరిశ్రమలు అది తిరిగి అన్య రాజ్యాలపై అక్రమంగా కయ్యానికి కాలుదువ్వడానికి తగినంతగా అభివృద్ధి పొందకుండా తగు కట్టుదిట్టం చేయడానికి ఆసియా దూరప్రాచ్యదేశాల ఆర్థిక సంఘం కృతనిశ్చయమై వున్నది."

ఇండియా ప్రతినిధి శ్రీ అదర్కార్ ఇలా అన్నారు:

"జపాన్‌కు ముడివస్తువుల సప్లయిలను అధికం గావించాలని వివిధ ప్రాచ్యరాజ్యాలు తమలో తాము వాణిజ్య సంబంధమైన ఒడంబడికలను చేసుకోవాలని ఆసియా దూరప్రాచ్య రాజ్యాలకు విజ్ఞప్తి చేసినంత మాత్రాన జపాన్‌తో వాణిజ్యం అభివృద్ధి పొందనేరదు."

"ఆసియా దేశాలకు తమ ఉత్పత్తులను అధికం గావించుకోడానికి చాలినంతగా భారీయంత్రసామగ్రి లేనందుననే అవి దిగుమతులను అధికంగా చేయడానికి వీలుపడకుండా వున్నది. ఉత్పత్తి పెంపొందాలంటే ఈ దేశాలకు జపాన్‌నుంచి అవసరమైన భారీయంత్ర సామగ్రి సప్లయి కావలసివున్నది."

"ఇండియా చేసే ఎగుమతులకు ప్రతిఫలం డాలర్లలో కాక స్టర్లింగులోనే చెల్లించడం జపాన్‌లోని మిత్రరాజ్య సైనిక ప్రధాన కార్యాలయం పట్టుపట్టినంతకాలం ఇండియాకు అవసరమైన భారీయంత్ర సామగ్రిని తెప్పించడానికి సాధ్యపడదని ఈ సందర్భంలో స్పష్టం గావించ వలసి వున్నది."

ఇండియా పారిశ్రామికాభివృద్ధి సమస్య

ఇండియా ప్రతినిధి శ్రీ సి. సి. దేశాయ్ ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘ సమావేశం వారం రోజులుగా సాగించిన కృషిని సమీక్షిస్తూ, ఇటీవల స్వాతంత్ర్యం పొందిన ప్రాచ్యదేశాలన్నీకూడా పారిశ్రామికంగా వెనుకబడివున్నవి, కనుక పారిశ్రామికంగా విశేషాభివృద్ధిని సాధించడమే వాటి తక్షణ సమస్య అని, ప్రాచ్య పాశ్చాత్యదేశాలమధ్య సరుకును ఇచ్చి పుచ్చుకోవడానికి సంబంధించి తగు ఏర్పాటులు చేయగలిగినట్లయితే ఈ దేశాలకు తక్షణం అవసరమైన భారీయంత్రసామగ్రి లభించడానికి అవకాశం వుంటుందని విశదంచేశాడు.

"ఒకదేశపు ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిగాంచాలంటే వ్యాపారాయకంగా దానిని అభివృద్ధినందించడం అత్యంత ముఖ్యమని కొందరు వ్యాపారాయక ఆర్థిక వ్యవస్థ ప్రాముఖ్యాన్ని ఎక్కువచేసి చెబుతున్నారు. అయితే, ప్రజల జీవన వ్యయప్రమాణాన్ని హెచ్చించి, పెరిగిపోతున్న జనాభాకు అవసరమైన వసతి, నద్ప్రాహారాది సౌకర్యాలను కలిగించడానికి పారిశ్రామికాభివృద్ధి అత్యవసర మన్నవిషయం అందరు అంగీకరించినదే."

"నిజానికి ఆసియా, దూరప్రాచ్య దేశాలలో వ్యాపారాయకాభివృద్ధితోపాటు పారిశ్రామికాభివృద్ధి సమానంగా జరగడం అభిలపణీయం."

వచ్చేసారి సభ సింగపూర్‌లో జరపడానికి నిశ్చయం

వచ్చేసారి ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థిక సంఘ సమావేశాన్ని ఎక్కడ జరపాలనే సమస్యపై రహస్యంగా వోటింగు తీసుకొని ఈసారి ఈ సంఘ సమావేశాన్ని సింగపూర్‌లో జరపడానికి నిశ్చయించారు. వచ్చే అక్టోబరులోగా ఈ సమావేశం జరగవలసి వున్నది.

మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ ఈ సమావేశాధ్యక్షునకు ఒక లేఖవ్రాస్తూ ప్రస్తుతం షాంగైలో వున్న ఆసియా, దూరప్రాచ్య ఆర్థికసంఘ ప్రధాన కార్యాలయాన్ని ఇంతలో మరొకచోటికిమార్చేతలంపులేదని తెలియజేశారు.

సభ్యత్వానికి ఇండొనీసియా దరఖాస్తు

లాస్‌నన్, డిశెంబర్ 6—

ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంఘంలో అసోసియేట్ సభ్యత్వం కొరకు ఇండొనీసియా పెట్టుకొన్న దరఖాస్తుపై బుధవారంనాడు చర్చ జరపడానికి నేటి సమావేశంలో నిశ్చయించబడింది.

సిటీ మునిసిపల్ చట్టం సవరణ బిల్లు

ప్రభుత్వం సిద్ధపరుస్తున్నదట

మద్రాసు, డిశెంబర్ 6—

సిటీ మునిసిపల్ చట్టాన్ని సవరిస్తూ మద్రాసు ప్రభుత్వం ఒక బిల్లును సిద్ధపరుస్తున్నట్లు తెలుస్తున్నది. ఈబిల్లుతయారుకాగానే మద్రాస్ మేయరును మాజీ మేయర్లు ముఖ్య ప్రముఖులను ప్రత్యేకంగా సమావేశపరచి వారి అభిప్రాయాలను సేకరించగలదని కూడా తెలుస్తున్నది. జయపూర్ కాంగ్రెసుసభ సమాప్తంకాగానే ఈ సమావేశం జరుగవచ్చునట.

ప్రస్తుతం పరిపాలనరీత్యా కార్పొరేషన్ కమిషనర్ చెలాయిస్తున్న అధికారాలలో కొన్నింటిని మేయర్‌కు అప్పగించడం, మేయర్ ఎన్నిక ఏటేటా జరిగే పద్ధతిని రద్దు చేయడం ఈ బిల్లు లక్ష్యాలని "ఆంధ్రప్రభ" ఇదివరకే సూచించింది. మేయర్ పదవీకాలం మూడేండ్ల వరకు పొడిగించే విషయమై కూడా పరిశీలన జరుగుతున్నదట.

స్థానిక సంస్థల పునర్నిర్మాణం

మద్రాసు ప్రభుత్వం తగు శాసనాలను సిద్ధపరిచిందట

మద్రాసు, డిశెంబర్ 6—

పంచాయితీలను, మునిసిపాలిటీలను శక్తివంతమైనవిగాను, నిజమైన పరిపాలక సంస్థలుగాను చెయ్యడానికి ప్రభుత్వం తగు శాసనాలను సిద్ధపరిచింది. మంత్రివర్గం ఆమోదానికి ఇవి త్వరలో పంపబడునవి.

స్థానిక సంస్థలలో పాదుకొనివున్న కుల, మత తత్వాలను నిర్మూలించడానికి ఈ చట్టాలు ప్రత్యేకంగా పుద్దేశింపబడినవని తెలుస్తున్నది. పంచాయితీలు, మునిసిపల్ కౌన్సిల్‌లో కొన్ని కులాలవారికి స్థానాలు ప్రత్యేకించే పద్ధతిని రద్దుచేస్తూ ప్రభుత్వం కొన్ని నిబంధనలను పొందు పరచిందట.

శ్రీ వి. వెంకట నారాయణగారు

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నిక

ఏలూరు, డిశెంబర్ 6—

శ్రీ వి. వెంకట నారాయణగారు పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా నిన్న ఎన్నుకోబడ్డారు. ఈయనకు 82 ఓట్లు వచ్చినవి. ఈయనతో పోటీచేసిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు (ఎం. ఎల్. ఎ.) గారికి 81 ఓట్లు వచ్చినవి. ఎన్నికలు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ వారిచే ప్రత్యేకంగా నియమింపబడ్డ రాష్ట్ర కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ గౌతులచ్చన్న (ఎం. ఎల్. ఎ.) గారి అధ్యక్షతను జరిగినవి.

1 వ పేజీ తరువాయి

పెంచడం ఇటీవల పరిపాటిగా మారిందని వివరిస్తూ ఎవరికోపాలను వారు గ్రహించుకోవడం అత్యంత పముఖమని పండిట్ నెహ్రూ హెచ్చరించారు.

తాము చేస్తున్న కృషిని విశ్వాసంతో సాగించడం అత్యవసరమని వివరిస్తూ ప్రాచీన దేవాలయాలు, మసీదులు, చర్చీలు చూస్తూవుంటే వాటిని నిర్మించిన ఇంజనీరులు ఎంత ఆత్మవిశ్వాసంతో కృషి చేశారో, వివరం కాగలదని అన్నారు.

సాంకేతిక పదాలను హిందీలోనికి తర్జుమా చేయడం మంచిదికాదని హెచ్చరిస్తూ శాస్త్ర విజ్ఞానాన్ని, టెక్నాలజీని జాతీయ సంకుచితత్వానికి దూరంగా వుంచాలని పండిట్ నెహ్రూ హెచ్చరించారు.

చైనా: నాన్‌కింగ్ నగరానికి 70 మైళ్ల దూరంలో కమ్యూనిస్టుసేనల కొత్త ముట్టడి

రాజధాని ప్రథమ రక్షణల విచ్ఛేదనకై తొలి యత్నంగా కియాంగ్టెన్ పట్టణంపై విజృంభణ

పట్టణం బాహ్యరక్షణలు ఫిరంగి కాల్పులకు నేలమట్టమైనవట

షాంఘై, డిశెంబర్ 6—

ఉత్తర కియాంగ్సు రంగంలోని చైనీస్ కమ్యూనిస్టు సేనాని జనరల్ లిన్‌పియావ్ నాన్‌కింగ్‌కు ఈశాన్యంగా 70 మైళ్ళదూరంలోని కియాంగ్టెన్‌పై 10,000 మంది కమ్యూనిస్టు సైనికులతో నిన్నరాత్రి తీవ్రమైన ముట్టడి ప్రారంభించారని తెలుస్తున్నది.

చాంగ్ కై-షేక్ సేనలు నాన్‌కింగ్‌చుట్టు నిర్మించుకొన్న ప్రథమ రక్షణ శ్రేణిలో పెద్దగండి కొట్టడానికే ఈ ముట్టడి జరుగుతున్నదని ప్రభుత్వ వర్గాలవారు అన్నారు.

కియాంగ్టెన్‌దగ్గర కమ్యూనిస్టు శతఘ్నిదళాలు ప్రభుత్వ సైన్యాల బాహ్యరక్షణలను నేలమట్టం చేసినవనీ, నగరంలోవలవున్న ప్రభుత్వ సైనికులు ఇంకా ప్రతిఘటన సాగిస్తున్నారనీ ఈ వార్తలు తెలుపుతున్నాయి.

అమెరికాలో రహస్య సైనికదళం?

వాషింగ్‌టన్, డిశెంబర్ 6—

మాస్కోలో శిక్షణ పొందిన అమెరికన్ కమ్యూనిస్టు ఉన్నతోద్యోగులు 800 మంది అమెరికా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికై ఒక రహస్య సైనిక దళానికి శిక్షణ యిస్తున్నారని అంతనా వేయబడినట్లు అమెరికా వ్యతిరేకచర్యల పరిశీలకసంఘం ప్రకటించింది.

కమ్యూనిజమ్‌ను గురించి, విద్యనుగురించి తెలుసుకోవలసిన మూడు సంగతులు అన్న శీర్షికతో ప్రకటింపబడిన కరపత్రంలో ఒక వ్యాసంగా ఈ విషయం ప్రకటించబడింది.

అయితే, ఈ రహస్య సైనికదళానికి ఎక్కడ శిక్షణ యివ్వబడుతున్నదీ ఈ వ్యాసంలో వివరించబడలేదు.

శ్వేతేతర జాతులవారిపై మలాన్ సాగిస్తున్న యుద్ధంలో మరొక ఘట్టం ప్రారంభం

జోహాన్స్‌బర్గ్, డిశెంబర్ 6—

దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ నాయకత్వంకిందగల నేషనలిష్టుపార్టీ కాంగ్రెస్ ఇటీవల ఒక సమావేశంలో తీర్మానించినప్రకారం పౌరుల రిజిష్ట్రేషన్ విధానాన్ని అమలుజరపడానికి అవసరమైన వివరాలను యూనియన్ మంత్రివర్గం పరిశీలిస్తున్నది.

ఈ ప్రణాళికను గురించి వ్యాఖ్యానిస్తూ "స్టార్" పత్రిక ఇలా వ్రాసింది:

"దక్షిణాఫ్రికా ప్రజలందరిని జాతి భేదాలను బట్టి వర్గాలుగా విడదీసివెయ్యడం ద్వారా జాతి విచక్షణ సిద్ధాంతాన్ని బలపరచడమే దీని ఆశయం. పౌరులందరు తాము శ్వేతజాతికి చెందిన వారమని ...

ఇంతవరకు దక్షిణాఫ్రికాలో అమలులో వున్న వలువిధములైన రిజిస్ట్రేషన్ పద్ధతులు—జననమరణాల రిజిస్ట్రేషన్, విదేశీయుల రిజిస్ట్రేషన్, ఓటర్ల రిజిస్ట్రేషన్, సైనికులుగా చేరడంకోసం రిజిస్ట్రేషన్, వివాహాల రిజిస్ట్రేషన్ వగైరా రిజిస్ట్రేషన్ పద్ధతులన్నీ—ఈ విధానంవల్ల రద్దు అవుతున్నవి.

దేశంలో ప్రతి శిశువు పుట్టినప్పుడే ఆ వ్యక్తి జన్మాదిక వివరాలను తెలిపే ఒక పత్రాన్ని ఇస్తారు. యూనియన్ ప్రభుత్వంలో ...

యూనియన్‌లో నివసిస్తున్న కోటిమంది పౌరుల సమోదు చేయ్యాలంటే ఇందుకోసం ఎంతో డబ్బు ఖర్చుపెట్టి బ్రహ్మాండమైన కృషిని సాగించవలసివున్నది. అయినా, ఇందువల్ల ముందు ముందు ఇంత ఖర్చుపెట్ట నవసరం వుండదని ప్రభుత్వం భావిస్తున్నది.

బెర్లిన్: సమస్యను రష్యా విషమింపజేసిందని బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాల ఆరోపణ

సోవియెట్ చర్యల ఫలితంగా నగరంలో ఒకే కరెన్సీని ప్రవేశపెట్టడం క్లిష్టతరమైనదట

పారిస్, డిశెంబర్ 6—

బెర్లిన్ నగరాన్ని రెండు పరస్పర సంబంధంలేని మండలాలుగా విభజించి వేయడం ద్వారా, నగరమంతటికీ ఒకేవిధమైన కరెన్సీని చలామణిలోనికి తీసుకురావడానికి జరిగిన ప్రయత్నాన్ని సోవియెట్ రష్యా భగ్నంగావించిందని నేటిరాత్రి బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు విమర్శించాయి.

పశ్చిమ బెర్లిన్‌లో మునిసిపల్ ఎన్నికలు

చెదురు, చెదురుగా సంఘర్షణలు

బెర్లిన్, డిసెంబరు 5—

నేటి సాయంకాలం 5 గంట అయేసరికి (స్థానిక కాలమానం) పశ్చిమ బెర్లిన్‌లోని మొత్తం వోటర్లు 15 లక్షలమందిలోను నాలుగింట మూడుపాళ్ళమంది వోటింగులలో పాల్గొన్నారు. పోలింగు రాత్రి 8 గంటలకు ముగియవలసి వున్నది.

సోషల్ డెమోక్రాట్‌లకు విజయం తథ్యమట

సోవియెట్ ప్రతికూలపక్షం

కొత్త గోధుమల ఒడంబడిక అమలులోకి రాకపోవచ్చునట

లండన్, డిశెంబర్ 6—

అంతర్జాతీయ గోధుమ ఒడంబడికను పర్యాలోచించడానికి త్వరలో ఏ ప్రణాళికనైనా బ్రిటిష్ ప్రభుత్వం ఆహారశాఖ మంత్రివర్గంవారు పర్యాలోచించవలసివుంటుంది. అలాంటి ఒడంబడికపై సంతకం పెట్టడానికి మాత్రం అంత సుముఖులు కారని బ్రిటన్‌లో వాణిజ్య వర్తకులు విశ్వసిస్తున్నారు.

అలాంటి పర్యాలోచనకు రష్యా, అర్జంటైనాలు అంగీకరించలేదని ... గోధుమల అంతర్జాతీయ కొనుగోలులో సభ్యత్వం కలిగివున్న ఒక్క ఆస్ట్రేలియా మాత్రమే ఈ కొత్త ఒడంబడికకు అనుకూలంగా వున్నదనికూడా వీరు భావిస్తున్నారు.

బర్మా ప్రభుత్వంపై విప్లవం

కుట్రదారులకు దొంగతనంగా విదేశాలనుంచి ఆయుధాల రవాణా జరుగుతున్నదా?

రంగూన్, డిశెంబర్ 6—

బర్మా స్వాతంత్ర్యానికే ముప్పు వాటిల్లినదని హెచ్చరిస్తూ గతరాత్రి బర్మాప్రధాని థాకిన్‌నూ చేసిన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగం ఆయన రాజకీయ దివ్యజ్ఞతకు ప్రబల నిదర్శనమని, ఈ హెచ్చరికతో బర్మాలోని అన్నివర్గాలవారు సమైక్యతతో వ్యవహరించడానికి అవకాశం మేర్పడగలదని రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

బర్మాలోని అన్ని ప్రాంతాలనుంచి వస్తున్న వార్తలు అత్యంత ఆందోళనకరంగా వున్నవని ...

రంగూన్ ప్రాంతంలో అగష్టు 11 వ తేదీన విధించబడిన కర్ఫ్యూ ఉత్తరువు సడలించబడినట్లు నేడు ప్రకటించబడింది.

అమెరికా నౌకాదళాన్ని బలిష్ఠం చెయ్యడానికి సన్నాహాలు

వాషింగ్‌టన్, డిశెంబర్ 6—

అమెరికన్ నౌకాదళంపై జలాంతర్గాములు దాడిచేసి దెబ్బతియ్యడానికి అవకాశమున్నదని ఇటీవల జరిగిన విన్యాసాలలో రుజువైనందున పశ్చిమార్ధ అమెరికా రక్షణవిధానం విషయంలో అమెరికన్ అధికారులు పునః పరిశీలించ గలరని తెలుస్తున్నది.

... అమెరికా రాడార్, యంత్రంద్వారా, విమానాల ద్వారా సబ్‌మెరీన్‌లను కనుగొనడానికి అవలంబించగల సాధనాలనుగురించి ఇకొద్దిక పరిశోధన సాగించగలవని, అమెరికన్ జలాంతర్గామి దళాలను బలిష్ఠం చెయ్యడానికి పూనుకోగలవని తెలుస్తున్నది.

యాటంబాంబు పరిశోధనలు

నివేదిక ప్రచురణను ప్రెసిడేంట్ ట్రూమన్ సలహాదార్లు ఆపివేసినారట

న్యూయార్క్, డిశెంబర్ 6—

నికవిలో జరిగిన యాటంబాంబు పరిశోధనలను ...

కుచెంగ్ తిరిగి ప్రభుత్వసేనల వశం

చైనాకు హాఫ్‌మన్ ప్రయాణం

అమెరికా ఆర్థిక సహాయం

... రోగిరిజవానిలో 6,75,00,000 డాలర్లు పరిశ్రమాగారాలలో కొత్త యంత్రాలకోసం, 25,00,000 డాలర్లు చైనా అమెరికా సంయుక్త గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమానికి కేటాయించబడింది.

అమెరికాకు మదాం చాంగ్ విజ్ఞాపన

300 కోట్ల డాలర్ల ఋణాన్ని, ఒక ప్రముఖ సేనానిని సమకూర్చవలసిందిగా వినతి

వాషింగ్టన్, డిసెంబర్ 6—

మూడు సంవత్సరాల కాల పరిమితిలో 300 కోట్ల డాలర్లను అప్పుగాయిస్తూ, అంతర్యుద్ధంలో ప్రభుత్వసేనలకు ముఖ్య సలహా ఈయగల ఒక సేనానిని పంపవలసినదిగా మదాం చాంగ్ కై-షేక్ అమెరికాను కోరుతున్నదని ...

విమాన ప్రమాదంలో ముగ్గురి మరణం

శుభోదయా పబ్లికేషన్సు లిమిటెడ్
38 మౌంటురోడ్డు, మద్రాసు - 2
చైర్మన్:
డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు
మేనేజింగ్ డైరెక్టర్:
శ్రీ రావు శ్వేతాచలపతి రామకృష్ణ రంగారావు బహదూర్
(బొబ్బిలిరాజా) వారు

ప్రకటన

1949 వ సంవత్సర ప్రారంభంతో శుభోదయా పబ్లికేషన్సువారి ఆంగ్ల దినపత్రిక "ఇండియన్ రిపబ్లిక్" శ్రీ C. V. H. రావుగారి సంపాదకత్వాన ప్రారంభమగుచున్నదని ఆంధ్రప్రజానీకానికి తెలియజేయుట కానందిస్తున్నాము.

పత్రికా ప్రారంభోత్సవ వివరాలు త్వరలోనే ప్రకటితం కాగలవు.
ఏజన్సీ తీసికొనవలచినవారు ప్రతి కేంద్రంనుండీ తమ దరఖాస్తులను వెంటనే పంపగోరుతున్నాము.

''విశ్వవిద్యాలయాలలో ప్రాంతీయ భాషలోనే విద్యాబోధ''

ఢిల్లీలో జరిగిన అఖిల భారత ఉపాధ్యాయుల పరిషత్తులో తీర్మానం

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 6—

విశ్వవిద్యాలయాలలో ప్రాంతీయభాషలో విద్యాబోధనతోపాటు జాతీయభాష అయిన హిందీని నిర్బంధంగా నేర్పాలని నేడు ఇక్కడ ప్రారంభమైన అఖిలభారత విశ్వ విద్యాలయోపాధ్యాయుల సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

విశ్వవిద్యాలయాలలోను, కళాశాలలలోను జాతీయ ఉపాధ్యాయ సంఘాలను నెలకొల్పాలని, దీనికోసం తగు చర్యలు తీసుకొనడానికి రాష్ట్రీయ సంఘాలను నియమించాలనికూడా తీర్మానించింది.

ఉపాధ్యాయులకు తక్కువజీతాలను చెల్లించడాన్ని విరసిస్తూ, వారి జీతాలు, వారిహోదా పెరగడానికి తగు చర్య తీసుకోవాలని తీర్మానించబడ్డది.

ఢిల్లీ విశ్వవిద్యాలయోపాధ్యాయుడు సర్ మారిస్ గయర్ చేసిన సేవ ప్రశంసించబడింది.

ఈ సమావేశానికి లక్నో విశ్వవిద్యాలయోపాధ్యక్షుడు ఆచార్య నరేంద్రదేవ్ అధ్యక్షత వహించారు. ఆయన తుట్టతుదను సంగ్రహంగా ఉపన్యసించిన మీదట సమావేశం సమాప్తమైంది. ఈ సమావేశం ఉపాధ్యాయుల సమైక్యానికి ముందంజవంటిది మాత్రమేనని ఇది జాతీయ సమైక్యానికి చాలా ఉపకరించగలదని, ఆచార్య నరేంద్రదేవ్ తన ఉపన్యాసంలో అన్నారు. ఉపాధ్యాయుల బోధన స్వాతంత్ర్యమూ, ప్రజా సామాన్యాన్ని సంతృప్తిపరచే అభ్యుదయ భావాలు వున్నట్లయితే, అట్టి విశ్వాసంతోను, కార్యతా పరిజ్ఞానంతోను పనిచేసేటట్లయితే వారు ఎవరికీ ఎప్పుడూ జంకవలసిన పనిలేదని, ఇండియన్ యూనియన్ నాయకులుగా వారికి భవిష్యత్తు మహోజ్జ్వలమని శ్రీ నరేంద్రదేవ్ అన్నారు.

నిజాంలో తాత్కాలిక మంత్రివర్గం రెండు నెలలలోగా ఏర్పడాలని స్వామి రామానంద ఉద్ఘాటన

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిసెంబర్ 6—

"హైదరాబాద్ సంస్థానంలో తాత్కాలిక మంత్రివర్గ నిర్మాణం అత్యవసరమని, ఒకటి, రెండు మాసాలలో తాత్కాలిక మంత్రివర్గ సంస్థాపన జరిగితీరాలని సంస్థాన ప్రజానీకం అభిప్రాయపడుతున్నది" అని నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ ఉద్ఘాటించారు.

శరణార్థుల పునరుద్ధరణ సమస్యయే ప్రస్తుతం స్టేట్ కాంగ్రెస్ ఎదుర్కొనవలసిన సమస్యలలో ప్రధానమైనదని వివరిస్తూ, త్వరలో ఢిల్లీలో జరుగనున్న గాంధీ జాతీయ స్మారక నిధి సంఘసమావేశానికి తాను హాజరైనపుడు ఆ నిధికి హైదరాబాద్ సంస్థానంలో వసూలుఅయిన ధనంనుంచి కొంత భాగాన్ని హైదరాబాద్‌లో శరణార్థుల పునరుద్ధరణ కార్యక్రమానికి కేటాయించవలసిందిగా తాను కోరగలనని అన్నారు.

సోషలిస్టు తీర్మానంపట్ల శ్రీ రామానంద వైఖరి

ఇటీవల అఖిల హైదరాబాద్ కాంగ్రెసు కమిటీ సభలో నిజాము నవాబును గద్దెమీంచి దింపాలని సోషలిస్టులు ప్రతిపాదించిన తీర్మానాన్ని నక్రమమైనదికాదని ...

పోటీ కాంగ్రెసు భారతజాతీయ కాంగ్రెసుకు అనుబంధసంస్థ కావచ్చునన్న పదంతులను అందిస్తూ హైదరాబాద్ సంస్థానానికి ఇండియాకు భావి సంబంధ బాంధవ్యాల సమస్యపై అంతిమ నిర్ణయం జరిగేవరకు జాతీయ కాంగ్రెసుతో పాకిస్థాన్ కాంగ్రెసు బీవం సంగతి రానే రాదని అన్నారు.

కిందటిసారి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ సమస్య చర్చించబడిందని, ఇండియన్ యూనియన్‌తో హైదరాబాద్ భావి సంబంధబాంధవ్యాల సమస్య తేలేవరకు సంస్థాన కాంగ్రెస్‌తో సంబంధం పెట్టుకోరాదని వర్కింగ్‌కమిటీ తీర్మానించిందని ఈ సందర్భంలో స్వామీజీ వివరించారు.

శ్రీ మున్షీకి పోటీ కాంగ్రెస్ ఆహ్వానం

సికిందరాబాద్, డిసెంబర్ 6—

పోటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జనార్దనరావు దేశాయి మాజీ మంత్రి రామాచార్ యింట్లో తమ కార్యాలయానికి ప్రారంభోత్సవం జరపడానికి రావలసిందిగా ఇండియా మాజీ ఏజంట్ జనరల్ శ్రీ మున్షీకి ఆహ్వానం పంపారు.

గెజిటెడ్ ఉద్యోగులకు జీతాల తగ్గింపు

హైదరాబాదు, డిసెంబర్ 6—

...

పోటీ కాంగ్రెస్

"అభివృద్ధి నిరోధక శక్తుల ప్రతిబింబం"

స్వామీజీ ఆరోపణ

...

కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం

...

బాపు సంస్మరణ

సర్వోదయ ప్రదర్శనంలో ప్రత్యేక మండపం

రాజేన్ బాబు వినతి

వార్ధాగంజ్, డిసెంబర్ 6—

గాంధి స్మారకనిధి అధ్యక్షుడు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడీ దిగువ ఒకప్రకటన చేశారు:

"సర్వోదయ ప్రదర్శనంలో అత్యంత ప్రాముఖ్యంవహించగల బాపుమండపంలో గాంధిమహాత్ముని చిత్రాలు, ఫోటోగ్రాపులు ప్రదర్శించాలని నిర్ణయించబడింది. గాంధీజీ జీవితాన్ని వివరించగల విధంగా వివిధప్రాయాలలో ఆయన చిత్రపులను దీనిలో ప్రదర్శించాలనికూడా అనుకుంటున్నాము. అట్టి ఫోటోలు వున్నవారందరు, ఆ ఫోటోలను ప్రదర్శన సంఘానికి పంపవలసిందిగా సర్వోదయ ప్రదర్శనసంఘం వినతి చేస్తున్నది.

"అసలు ఫోటోలను పంపవలసిందిగా సొంతదారులు అడిగినట్లయితే ఆ ఫోటోలకు కాపీలు తీసుకొని అసలు ఫోటోలు తిరిగి పంపగలము.

"ఇండియా భాషలలోను, విదేశ భాషలలోను గాంధీజీ జీవితాన్ని గురించి, ఆయన బోధనలను గురించి అనేక గ్రంథాలు కలవన్న విషయం అందరికీ తెలిసిందే. ఇట్టి పుస్తకాలనుకూడా సాధ్యమైనంతవరకు సేకరించి ఈ మండపంలో ప్రదర్శించాలని ఆశిస్తున్నాము. అందుచేత, ప్రముఖ కర్తలు, గ్రంథ రచయితలు తమ పుస్తకాలకు ఒక్కొక్క కాపీచొప్పున పంపుతూ, ఆ పుస్తకంపేరు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని వ్రాసి పంపవలసిందని వినతి చేస్తున్నాము. ఈ విధంగా సేకరించబడిన పుస్తకాలు, ఫోటోలు అన్నీ గాంధీ జాతీయ స్మారకనిధితో స్థాపించదలచిన గాంధి సంస్మరణమ్యూజియమ్‌కు బహూకరించబడగలవు.

"ఈ విధంగా పుస్తకాలను, ఫోటోలను పంపేవారు రిజిష్టర్ చేసి పోస్టులో సెక్రటరీ, సర్వోదయ ప్రదర్శన, గాంధినగర్, జయపూర్ అన్న చిరునామాకు పంపాలి."

...

"సర్వోదయ" ప్రదర్శనం లక్ష్యాలు

...

టోజోకు ఉరిశిక్ష

జస్టిస్ పాల్ తీర్పువల్ల వినోబాభావే ప్రకటన

...

"బాపూ మండపం"

...

మద్రాసు ప్రముఖుల సూచన

...

రైల్వే కార్మికుల సమ్మె ప్రతిపాదన

బి.బి.సి.ఐ. కార్మికుల ప్రాతికూల్యం

...

జయపూర్లో శరణార్థుల సమావేశం

శరణార్థులను ఎదుర్కొంటున్న సమస్యలనుగురించి చర్చలు

...

"అఖండ జ్యోతి"

డిసెంబర్ 15 వ తేదీకి "గాంధీనగర్" చేరుతుంది

...

1 వ పేజీ తరువాయి

సర్దార్ పటేల్ హెచ్చరిక

ఇండియాను వరిపాలించలేరికే. వారికి తగిన సంస్కారంకూడా చాలా అవసరం. ఇంతకంటె ఉత్తమ ప్రభుత్వాన్ని మీరు నిర్మించగలిగితే, ఇప్పుడున్నదానిని కూలత్రోయ్యడం సులభమే. మాకంటె ఉత్తమంగా పరిపాలనా నిర్వహణ చెయ్యగల వారుంటే, మా అంతట మేమే ప్రభుత్వాన్ని వారికి అప్పగించి వైదొలగుతాము. కాని, హృదయాలు విషపూరితమైనవారు, క్రోధానికి దాసులై పరిపాలనా నిర్వహణకు పూనుకోరాదు.

అందరికీ భద్రత

క్రోధపూరితులై పరిపాలనా నిర్వహణకు పూనుకోదలచినవారికి రాజకీయానికి సరిపడగలదని వుంది. దేశంపట్ల భక్తి విశ్వాసాలు లేని ముస్లిముల విషయంలో చర్య తీసికోవలసింది వ్యక్తులు కాదు; అది ప్రభుత్వ కర్తవ్యం. అయితే, దేశంపట్ల భక్తి విశ్వాసాలుకల ముస్లిములను మాత్రం మన సోదరులవలెనే పరిగణించాలి. ముస్లిములై సంతమాత్రంచేత, అట్టివారిని సదా పీడించడం ప్రారంభిస్తే, మనకి స్వాతంత్ర్యం సిద్ధించికూడా ప్రయోజనంలేదు. ప్రతివారికి విశ్వాసం కలిగేటట్లు, ప్రతివారికి భద్రత కలిగేటట్లు మనం కృషిచెయ్యాలి. అట్టి వాతావరణాన్ని సృష్టించాలి. ఈ కృషిలో మీసహకారం అవసరం పోలీసులకంతో నిమిత్తం లేకుండేటట్లు మీరు ప్రవర్తించవలసి వుంటుంది. నేరస్థుల విషయంలో చర్య తీసికోడానికి మాత్రమే పోలీసులు అవసరమయ్యేటట్లు చెయ్యాలి. విదేశీయులను యెదుర్కొనడానికి సైన్యం వుంటుంది, మీ పవిత్రత దక్కినకే ఈ పోలీసు దళాలను తగ్గించవచ్చు. ఇందు నిమిత్తం మీరు అంతరంగిక విభేదాలను పరిహరించుకోవాలి. తగాదాలను, కీచులాటలను వదిలిపెట్టాలి

ఆర్. ఎస్. ఎస్. కు హెచ్చరిక

"రాష్ట్రీయ స్వయంసేవక సంఘం నాయకుని కరివికొతే నిమిత్తం 680 మంది ఢిల్లీ జెల్చారని విన్నాము. కాని, దేశంలోని ...

పాటించవలసిందని వారికి ప్రబోధించాము. కాని, వారు దౌర్జన్యవిధానాలనే వరించారు. దేశద్రోహానికి పాల్పడ్డారు. అయితే, వారి చర్యలను యెదుర్కొనడానికి మేము సన్నద్ధులమే.

"ఇక హిందూమహాసభ విషయం. గాంధీజీ హత్య జరిగినప్పుడు హిందూమహాసభ సమూలంగా కదిలిపోయింది. తాను అనుసరిస్తున్న మార్గం తమను ఎక్కడికి చేరుస్తుందో, లేదో హిందూమహాసభవారికి అనుమానం కలిగింది. అవకాశాన్నే ఇంకా అనుగమిస్తే, తమకు వినత్తు తప్పదేమోనని వారికి సందేహం కలిగింది. అందువల్ల, రాజకీయాలనుంచి విరమించుకోవడం సముచితమని వారు వివేకంగా నిర్ణయించుకొన్నారు. తమ దుష్కృతం తప్పని వారు గ్రహించారు. కాని, ఏ దెబ్బనుంచి సెలలు గడచినప్పుడు, ఇప్పుడు తిరిగి రాజకీయాలలో ప్రవేశించడానికి వారు నిర్ణయించుకొన్నారు. అయితే, రాజకీయాలలో మతవర్గ సంస్థలు జోక్యాన్ని సహించబోమని మేము ఇదివరకే విస్పష్టంచేశాము. కాని, రాజకీయరంగంలో ఇతరపక్షాలు పాల్గొనకూడదని మా అభిప్రాయం కాదు.

"పై పెచ్చు, రాజకీయ వ్యవహారాలలో ప్రతివారు తమపాత్రను నిర్వహించాలని మా అభికాంక్ష." అయితే మతవర్గ దృష్టితోకాక, కేవలం రాజకీయ దృష్టితో వారు వ్యవహరించాలి. అప్పుడు కమ్యూనిస్టులను గురించి చెప్పవలసి వస్తుంది. వారి కార్యక్రమం హింసాత్మకమైనదని, దౌర్జన్య విధానాలతో కూడుకొన్నదనీ చెప్పవారికి మాకు సైద్ధ్యంలేదు. వైదేశికమైన సాంఘిక వ్యవస్థను, సంస్కృతిని దేశంలో నెలకొల్పడమే వారి లక్ష్యం, ఇందు నిమిత్తం వారు అన్ని విధములైన అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇండిపోట్లు హత్యలుకూడా చేస్తున్నారు.

మా కర్తవ్యం

...

ప్రకృతిశోభ వెల్లివిరిసిన సీమలో "గాంధీనగర్" నిర్మాణం

...

మెడికల్ కాలేజీ నూతన భవనానికి పటేల్‌చే ప్రారంభోత్సవం

...

ఫ్రెంచి-ఇండియాకు కొత్త గవర్నర్

బారన్ స్థానంలో

పుదుచ్చేరి, డిసెంబర్ 6—

ఫ్రెంచి-ఇండియా గవర్నర్ మున్యూర్ బారన్ స్థానంలో తాత్కాలికంగా మున్యూర్ మేరిస్‌ఖామన్ నియమింపబడినట్లు పారిస్‌నుంచి వచ్చినవార్తలను బట్టి తెలుస్తున్నది. డిసెంబరు ఆరవ తేదీన మిస్టర్ ఖామన్ పదవీస్వీకారం చేస్తారు.

చంద్రనగరం ఇండియన్ యూనియన్‌తో లీనంకావాలా లేదా అన్న సమస్యను నిర్ణయించడానికి ప్రత్యేకంగా చంద్రనగరం పురపాలక సంఘ సమావేశం జరపడానికి ఫ్రెంచి-ఇండియా గవర్నరు మిస్టర్ బారన్ ఇంకా అనుమతి ఇవ్వలేదట. డిసెంబరు రెండవవారం నాటికి చంద్రనగర భవితవ్యాన్ని గురించి అంతిమ నిర్ణయం జరుగుతుందట.

చంద్రనగరాన్ని వశ్చిమ బెంగాలురాష్ట్రంలో లీనం చేయాలని చంద్రనగర కాంగ్రెస్ కర్మపరిషత్తు ఇదివరలోనే తీర్మానం చేసింది. అయితే చంద్రనగరానికి వుండవలసిన ప్రతిపత్తిగురించి అభిప్రాయ భేదాలు వున్నట్లు తెలుస్తున్నది.

పాకిస్థాన్‌కు ప్రపంచ బ్యాంకి ఆర్థిక సహాయం

మిస్టర్ ఇషాక్ వివరణ

వాషింగ్టన్, డిసెంబర్ 6—

పాకిస్థాన్ వ్యవసాయశాఖ కార్యదర్శి హెచ్. యస్. యం. ఇషాక్ ఇక్కడ విలేఖరులతో ప్రసంగిస్తూ, పాకిస్థాన్‌లో ప్రాజెక్టుల నిర్మాణంకోసం అంతర్జాతీయ బ్యాంకి ఆర్థికంగా సహాయం చేయవచ్చుననే ఆశాభావాన్ని ప్రకటించారు.

పాకిస్థాన్‌లో వ్యవసాయ ప్రాజెక్టుల నిర్మాణంకోసం పెట్టుబడిపెడితే లాభసాటిగా వుండగలదని బ్యాంకి అధికారులకు తాను ఒప్పించగలననే ఆశా...

ఇండో-యుగోస్లావ్ సంబంధబాంధవ్యాలు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 6—

...

గ్వాలియర్‌లో సర్దార్ పటేల్

గ్వాలియర్, డిసెంబర్ 6—

...

ఢిల్లీకి సర్దార్ పటేల్ రాక

న్యూఢిల్లీ, డిసెంబర్ 6—

...

కొల్హాపూర్ సంస్థానం లీనీకరణ

వెంటనే జరగాలని కేంద్రప్రభుత్వానికి జిల్లా కాంగ్రెస్ అభ్యర్థన

కొల్హాపూర్, డిసెంబర్ 6—

...

"సంస్థానాలను రద్దుచేయాలి"

జయపూర్ మహాసభలో కొల్హాపూర్ ప్రతిపాదించనున్న తీర్మానం

...

సౌరాష్ట్ర కాంగ్రెస్ పునర్నిర్మాణ సమస్య

ప్రధాని ఢేబర్ ఇంటిలో చర్చలు

రాజ్‌కోట్, డిసెంబర్ 6—

...

పాకిస్తాన్ గూఢచారి అరెస్టు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 6—

...

లేఖలు

హైయర్‌గ్రేడ్ ఉపాధ్యాయులు

అయ్యా!

ఇటీవల మద్రాసు ప్రభుత్వంవారు హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయులు యస్. యస్. యల్. సి పరీక్షలో కాలేజీకి ప్రవేశార్హతగల మార్కులు తీసి సెకండరీ పరీక్షలో ఉత్తీర్ణులైనా, లేక యస్. యస్. యల్. సి. పరీక్షలో ప్రభుత్వం నిర్ణయించిన మార్కులతీసి రెండు సంవత్సరాలు సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ చదివినా సెకండరీ ఉపాధ్యాయులుగా పరిగణింపబడగలరని ప్రకటన చేశారు. దీనివలన నూటికి పదిమందికి మాత్రమే మేలు కలుగుతున్నది. మునుపు లోయర్ గ్రేడ్ ఉపాధ్యాయులు హయ్యర్ గ్రేడ్ పరీక్ష ప్యాసైతే హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయులు కాగలరని ప్రకటన చేశారుకాని, హయ్యర్ గ్రేడ్ వారికిమాత్రం అట్టి అవకాశ మివ్వలేదు.

ప్రాథమికోపాధ్యాయుల జీవనం గడవక సంసారభారంతో క్రుంగిపోతుంటే, రెండేండ్లు పట్టణాలలో ట్రెయినింగు చదువడం సాధ్యంకాని పని. మరియు మునుపు 8 వ ఫారము చదివి హయ్యరు ట్రెయినింగైనవారు యిప్పటి ఎస్. ఎస్. ఎల్. సి. లకే మాత్రము తీసిపోరు. అందుచేత 5 సంవత్సరములు అనుభవంగల ఉపాధ్యాయులకు యిప్పటి సెకండరీ యుపాధ్యాయులకు తెలిపిన జీవింగు మార్గములకన్న మున్ముందే తెలియచేయుదురు.

8 వ ఫారంపైన చదివి 5 సంవత్సరాలు పర్వీసుగల హయ్యర్‌గ్రేడ్ ఉపాధ్యాయులకు యస్. యస్. యల్. సి. పరీక్షలో ఇంగ్లీషు, తెలుగులో 100 కి 35 మార్కులు, మిగతా సబ్జక్టులో 100 కి 25 మార్కులు వచ్చినచో వారిని సెకండరీ ఉపాధ్యాయులుగా పరిగణిస్తూ ఉత్తరువు చేసి ప్రాథమికోపాధ్యాయులకు ప్రోత్సాహం కలిగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కాకర్ల, 23-11-48. } ఇట్లు, కల్లకూరు రామశేషయ్య.

కమ్యూనిస్టుల అరెస్టులు

అంతర్వేదిపాలెంలో

(మన విలేఖరి)

రాజోలు, నవంబర్ 30—

రాజోలు తాలూకా అంతర్వేదిపాలెం సభలో రోడ్డు ప్రక్కగావున్న వరిచేనుమధ్య సుమారు వందమంది కమ్యూనిస్టుపార్టీ గేయాలు పాడుకొంటూ గడ్డిమీద పార్టీ జెండాలు పాతి, చేతులెత్తుతున్నట్లు రిపోర్టురాగా రాజోలు స్టేషనుకు చెందిన, సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు శ్రీ వి. సోమనాథరావుగారు తమ దర్శనలో అక్కడికి వెళ్ళారు. ఆ సమయానికి కంబాల నారాయుడు అనే నారాయణమూర్తి చేసుకవ్వద విలుకి ఉపన్యసిస్తూ, ప్రభుత్వం ధనికవర్గానికి అండగావుండి కమ్యూనిస్టులను నాశనంచేయ పెడుతున్నదనీ, కమ్యూనిస్టులు ధైర్యంగా తమ ప్రచారం కొనసాగించుకోవలసిందనీ కూలీలను హెచ్చరిస్తున్నారు.

అంతట మేజిస్ట్రేటు అయనతో 144 సెక్షన్ అమలులోవుండగా ఈ విధంగా సమావేశం జరపడం, ఉపన్యాసమివ్వడం తగదనిచెప్పి, అక్కడనుంచి, తొలగిపోవలసిందని కోరారు. కాని, అయన హెచ్చరికను లక్ష్యపెట్టక నారాయణమూర్తి ప్రసంగం సాగించారు. అంతట పోలీసులు అయిదుగురిని అరెస్టు చేశారు. ఆ సేన్యప్రక్కకట్టలు కట్టిపెట్టిన కర్రలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ కర్రలను వాపసు చేయ్యవలసిందని అడుగుతూ 21 మంది దౌర్జన్యం చెయ్యబోగా, వారిని అరెస్టుచేసి రాజోలుకు తీసుకొనివచ్చారు.

ఈ సందర్భంలో, ఈరోజున, జిల్లా మేజిస్ట్రేటు, జిల్లాపోలీసు సూపరెంటెండెంటు రాజోలు వచ్చి, అధికారులను కలుసుకొని పూర్తి వివరాలు తెలుసుకున్నారు.

శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారికి సన్మానం

ఆహ్వాన సంఘం నియామకం

విడుదోలు, డిసెంబర్ 2—

శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారికి జనవరి మొదటివారంలో కనకాభిషేకం, గండపెండేరం, గజారోహణోత్సవం చెయ్యడం నిమిత్తం నవంబర్ 19 వ తేదీని శ్రీ చింతలపూడి శేషగిరిరావుగారి అధ్యక్షతను విడుద్రోలు బోర్డు పాఠశాలలో జరిగిన బహిరంగసభలో దిగువ సభ్యులతో ఆహ్వాన సంఘం ఏర్పడింది.

శ్రీ వెలువోలు సీతారామయ్యగారు అధ్యక్షులు. శ్రీ తుమ్మల కోటయ్య చౌదరిగారు కార్యదర్శి. శ్రీ ఉప్పల నాగయ్యగారు సహాయకార్యదర్శి. మరి 47 మంది కార్యవర్గ సభ్యులు. సన్మాన మహోత్సవానికి యింతవరకు 1,172 రూపాయలు విరాళం వసూలుచెయ్యబడింది.

సభకు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. సన్మాన మహోత్సవం జేగీయమానంగా జరగడానికి దాతలు, సారస్వతాభిమానులు సహాయం చెయ్యవలసిందిగా ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ వెలువోలు సీతారామయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

తిరుపతి, డిసెంబర్ 2—

ఇటీవల చిత్తూరుజిల్లా ఆహార సంఘ సమావేశం జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను జరిగింది. ఈ జిల్లాలో తొన్నవంట పాడైపోయినందువల్ల, వరిపంటకూడా సంతృప్తికరంగా లేకపోవడంచేత, కొత్తపంటవచ్చేవరకు ధాన్య సేకరణను విడుపుదల చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

వ్యవసాయ కూలీలకు వేతనాలు యివ్వడంలో, యకరం ఒకటికి 120 నుంచి 150 కి చాలావరకు పెంచాలనీ, విత్తనాల నిమిత్తం యకరం ఒకటికి 10 కుంచాలు వెనుకటివలె యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

విశాఖ జిల్లాలో మద్రాసు గవర్నర్ పర్యటన

10 వ తేదీనుంచి 15 వ తేదీవరకు

విశాఖపట్నం, డిసెంబర్ 3—

మద్రాసుగవర్నర్ భావనగర్ మహారాజా సతీసమేతంగా 10 వ తేదీకి విశాఖపట్నం చేరుతారు.

నాటి సాయంత్రం విశాఖపట్నం మునిసిపాలిటీ వారు విక్టోరియా డైమండ్ జ్యూబిలీ టౌనుహాలులో గవర్నర్‌కు సన్మానపత్రం సమర్పిస్తారు.

11 వ తేదీ వుదయం గవర్నర్ విశాఖపట్నం నౌకాకేంద్రాన్ని, సిందియా నేవిగేషన్ కంపెనీ వారి నౌకానిర్మాణకేంద్రాన్ని చూస్తారు.

సాయంత్రం 5 గంటలకు వాల్తేరులో ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవసభకు అయిన అయన అధ్యక్షత వహిస్తారు.

గవర్నర్ పతిమణి భావనగర్ మహారాణి 10 వ తేది సాయంత్రం 4 గంటలకు వాల్తేరులోని మహిళల వెల్‌ఫేర్ కేంద్రాన్ని చూస్తుంది 4-30 లకు ఆమె "గిల్డ్ అఫ్ సర్వీస్"కు ప్రారంభోత్సవం చేస్తుంది. తరువాత ఆమె స్థానిక మహిళా సంఘాలు సమర్పించే సన్మాన పత్రాలను స్వీకరిస్తుంది. 11 వ తేదీని ఆమె కె. జి. ఆసుపత్రిని. విక్టోరియా ఘోషా అసుపత్రిని. ఫ్రీ కుటీర పరిశ్రమల సంఘాలను, ప్రేమ సమాజాన్ని చూస్తుంది.

12 వ తేదీని గవర్నర్ దంపతులు అరకులోయను, హూదింంత్ ఆంపాలాన్ని చూస్తారు. అక్కడనుంచి వారు జయపూర్‌కు వెడతారు.

15 వ తేదీని వారు బొబ్బిలికి వెడతారు. 15 వ తేదీరాత్రి స్పెషల్ ట్రైనులో వారు తిరుగు ప్రయాణం చేస్తారు.

ఆయుర్వేద కళాశాల పట్టభద్రులు

రిజిస్ట్రేషన్‌కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబర్ 2—

శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాల పట్టభద్రుల 5 వ సమ్మేళనం గుంటూరు శ్రీ రామమోహనాయుర్వేద కళాశాలా భవనంలో నవంబర్ 28 వ తేదీ సాయంత్రం 3 గంటలకు శ్రీమాన్ ఆయుర్వేద విశారద చక్రవర్తుల నరసింహాచార్యులుగారి అధ్యక్షతను జరిగింది. ఆహ్వాన సంఘాధ్యక్షులు ఆయుర్వేదాచార్య శ్రీమాన్ డి. ఎస్. ఆర్. అంజనేయాచార్యులుగారు పట్టభద్రులకు, మిత్రులకు, గురువరేణ్యులకు, స్వాగతం చెప్పారు. సంఘం యొజమాన్యాన యింతవరకు జరిగిన కృషిని తెలియజేశారు.

అనంతరం వైద్య విద్వాన్ శ్రీ కంభంమెట్టు విష్ణువర్ధనరావుగారు సభను ప్రారంభించారు. మొదటినుంచి కళాశాల ఏవిధంగా నిర్వహింపబడుతూ వచ్చినదీ, ఎవరెవరు ఏవిధంగా సహాయం చేసిందీ అయన వివరించారు.

పిదప అధ్యక్షులు తమ ఉపన్యాసంతో కళాశాల చరిత్రను సమీక్ష చేశారు.

మద్రాసు ఇండియన్ మెడిసన్ సెంట్రల్‌బోర్డు సభ్యులు శ్రీ టి. జయ్యరుదాసుగారు, కళాశాలాధ్యక్షులు శ్రీమాన్ డి. రంగాచార్యులుగారుకూడా మాట్లాడారు.

తరువాత పట్టభద్రులు, ప్రిన్సిపాల్‌గారు జయ్యరుదాసుగారు అందరుకు కలిసి ఫోటో తీయించుకొన్నారు.

ఈక్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి:

శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాల స్థాపింపబడ్డప్పటినుంచి యింతవరకు ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరికి పట్టభద్రులుగా రిజిస్ట్రేషన్ యిప్పించవలసినదిగా సెంట్రల్ బోర్డు అఫ్ ఇండియన్ మెడిసన్ (మద్రాసు) వారిని కోరారు.

ఇందుకు అవసరమైన కళాశాల చరిత్ర, పాఠ్యక్రమ వగైరాలను మెమోరాండంద్వారా ప్రభుత్వానికి ప్రస్తుత ప్రిన్సిపాల్ ద్వారా అందజెయ్యడానికి ఆమోదించారు. మెమోరాండం తయారు చెయ్యడంలో ప్రభుత్వంతో సంప్రతించడానికి క్రిందివారికి అధికారమివ్వబడింది:

శ్రీ యుతులు చక్రవర్తుల నరసింహాచార్యులు కంభంమెట్టు విష్ణువర్ధనరావు. డి. ఎస్. ఆర్. అంజనేయాచార్యులు, పుడియారం రాధాకృష్ణమూర్తిగార్లు.

1924 సంవత్సరంనుంచి 1938 మార్చివరకు ఈ కళాశాలలో విద్యార్థులకు కళాశాలవారు "ఆయుర్వేద వైద్యవిద్వాన్" అనే బిరుదు ఇచ్చారు. ఇప్పటి విద్యార్థులకు ఈ కళాశాలాధిపతులు "ఆయుర్వేద ప్రవీణ" అను బిరుదు యిస్తున్నందున "ఆయుర్వేద వైద్య విద్వాన్" పట్టంపొందిన వారికికూడా "ఆయుర్వేద ప్రవీణ" బిరుదు యిప్పించవలసినదిగా కళాశాల ప్రిన్సిపాల్‌గారిని కోరారు.

శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాలాభివృద్ధికి కారకులైన శ్రీమాన్ డి. రంగాచార్యులుగారిని సన్మానించడానికి తీర్మానంచేసి, సన్మానానికి ఏర్పాట్లు చెయ్యడానికి కార్యవర్గానికి అధికారమిచ్చారు.

శ్రీ రామమోహనాయుర్వేద కళాశాల యాజమాన్యాన ప్రచురింపబడుతున్న "వైద్యప్రదీపిక" పత్రికకు, వారివారి పరిశోధనానుభవాలను వ్యాసాలను వ్రాసి పంపవలసినదిగా పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది:—అధ్యక్షులు: ఆయుర్వేద విశారద శ్రీమాన్ చక్రవర్తుల నరసింహాచార్యులుగారు; ఉపాధ్యక్షులు: వైద్య విద్వాన్, శ్రీ కంభంమెట్టు విష్ణువర్ధనరావుగారు. ఆయుర్వేదాచార్య శ్రీ శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు; ప్రధానకార్యదర్శి: శ్రీమాన్ ఆయుర్వేదాచార్య: డి. ఎస్. ఆర్. అంజనేయాచార్యులుగారు; సహాయ కార్యదర్శులు: శ్రీ ఆయుర్వేదప్రవీణ పుడియారం రాధాకృష్ణమూర్తి, వైద్య విద్వాన్ ఉండవల్లి కృష్ణమూర్తిగార్లు; 11 మంది కార్యవర్గసభ్యులు.

మరి నలుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోడానికి కార్యదర్శిగారికి అధికార మివ్వబడింది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

కాళహస్తి

కాళహస్తి తాలూకా స్కూళ్ళ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. పి. నారాయణరెడ్డిగారు బేసిక్ విద్యావిధాన శిక్షణాలయానికి శిక్షణ పొందడానికి బదిలీ చెయ్యబడ్డ సందర్భంలో కాళహస్తి పౌరులు అయనకు సన్మానం చేశారు. తేపిటవిందు జరిగిన తర్వాత డాక్టర్ వి. వి. చలంగారి అధ్యక్షతను సభ జరిగింది. సభకు ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు, పురప్రముఖులు అనేకులు వచ్చారు. సర్దార్ పి. సుబ్రామదాసు (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు) గారు మాట్లాడుతూ శ్రీ వి. పి. నారాయణరెడ్డిగారు గత మూడేండ్లలో కేసరి మూలపడుకు శిక్షణాలయాన్ని నడిపిన విధానాన్నిగురించి, చెప్పారు. అయన శిక్షణపొంది మన తాలూకా ప్రజలకు సహాయ పడగలరని ఆశించారు. ఉపాధ్యాయులు తదితరులుకూడా మాట్లాడారు.

కాళహస్తి తాలూకా, మోటారు కార్మికుల లేబర్ యూనియన్ సంఘం శ్రీ టి. వి. లింగయ్య, (చిత్తూరుజిల్లా మోటారు కార్మికుల లేబర్ యూనియన్ ఉపాధ్యక్షులు)గారిచే నవంబర్ 30 వ తేదీని స్థాపింపబడింది. ఈ సందర్భంలో నాటిరాత్రి 9 గంటలకు శ్రీ యం. యస్. రావు (మెటల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి)గారి అధ్యక్షతను బస్సుస్టాండువద్ద సభ జరిగింది. సభకు మోటారు కార్మికులు, పురప్రముఖులు హాజరైనారు. కార్మికులు, పెట్టుబడిదారులవల్ల ఏవిధంగా కష్టాలపాలవుతున్నదీ ఎం. ఎస్. రావుగారు తెలియజేశారు. కార్మికుల సమస్యలను లేబర్ యూనియన్ సముచితంగా పరిష్కరించగలదని అయన అశించారు. శ్రీ టి. వి. లింగయ్యగారుకూడా మాట్లాడారు. శ్రీ వి. శర్మగారు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

కొవ్వూరు

నవంబర్ 30 వ తేదీ సాయంత్రం ఐక్యస్థానిక "మట్టు పరిశీలన సంఘ" సర్వసభ్య సమావేశం జరిగింది. నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ బలంత్రి సుబ్బారావుగారు అధ్యక్షులు, శ్రీ పేకూరి సోమయ్యగారు ఉపాధ్యక్షులు, శ్రీ ఏలూరు నాగయ్యగారు కార్యదర్శి. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డందుకు అయనను అభినందిస్తూ జనాబ్ అబ్దుల్ నహోద్ ఒక తీర్మానం ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు.

కొవ్వూరు

ఆంధ్రరాష్ట్ర ప్రాచ్యవిద్యార్థి సంఘం. కొవ్వూరు శాఖ సభ్యుల సమావేశం ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో 1 వ తేదీన శ్రీ పద్యాల జయప్రకాశ్‌గారి అధ్యక్షతను జరిగింది. శ్రీ గుడవర్తి సత్యనారాయణగారు వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ కాశీభట్ల కామేశ్వరరావుగారు అధ్యక్షులు, శ్రీ విష్ణుభట్ల సీతారామస్వామిగారు కార్యదర్శి, శ్రీయుతులు పడిలిలక్ష్మీ నరసింహమూర్తి, ముక్కాల రంగాచారి, గరిమెళ్ళ శ్రీరామచంద్రమూర్తి, ఇంటూరి సత్యనారాయణరావు, ముత్తేవి లక్ష్మణదాసు గార్లు సభ్యులు. విజయవాడలో రేడియో నెలకొల్పబడినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానంచేశారు. రాయలసీమ కళాశాలను అంధ్ర విశ్వవిద్యాలయంలో చేర్చవలసినదిగా కోరుతూ మరొక తీర్మానంచేశారు. ప్రభుత్వం, ప్రాచ్యకళాశాలలకు గ్రాంట్లు యింకాఎక్కువగా యివ్వవలసినదిగా కోరుతూ తీర్మానించారు. ప్రాచ్యకళాశాలలలోకూడా నూతన విద్యాప్రణాళికను త్వరలో అమలుపరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. "సెప్టెంబర్ పరీక్షలు" ప్రాచ్య విద్యార్థులకుకూడా ఏర్పాటు చెయ్యవలసినదిగాను కోరుతూ మరొక తీర్మానం చేశారు.

కోవెలకుంట్ల

ఇటీవల మద్యనిషేధశాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీ డి. వి. సుబ్బారావుగారు కర్నూలు జిల్లాలో పర్యటనచేస్తూ ఈ గ్రామానికి వచ్చారు. జిల్లా ప్రొహిబిషన్ అఫీసర్ శ్రీ కనకయ్యగారు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జె. అంకిరెడ్డిగారుకూడా అయనతో వున్నారు. డిప్యూటీ కమిషనర్ గ్రామంలోని కాంగ్రెస్‌వర్కర్లను, గ్రామ పెద్దలను సమావేశపరచి మద్యనిషేధ చట్టాన్ని అమలుపరచడంలో ప్రభుత్వానికిగల ఉద్దేశాలను వారికి తెలియజేశారు. ప్రజల సహకారంలేనిది, మద్యనిషేధ కార్యక్రమం ఫలప్రదం కాజాలదని అయన చెప్పారు. పేదప్రజల క్షేమాన్ని కాంక్షించి ప్రభుత్వం తలపెట్టిన ఈ పనికి కాంగ్రెస్ వర్కర్లు శక్తివంచనలేకుండా సహాయపడాలన్నారు. మద్యపాన దుర్లక్షణాన్ని మాన్పడానికి అయన కొన్ని సూచనలు చేశారు.

"సర్వాధికారం ప్రజలదే"

తాము వేరని భావించక పరిపాలనలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా వ్యవసాయశాఖామంత్రి శ్రీ మాధవమీనన్ హెచ్చరిక

(మన విలేఖరి)

రేపల్లె, డిసెంబర్ 3—

మద్రాసు ప్రభుత్వ వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ కె. మాధవమీనన్, శ్రీ మంతెన వెంకటరాజు (యం. యల్. ఎ.) గారు, శ్రీ మేడూరి నాగేశ్వరరావు (యం. యల్. ఎ.) గారు, జిల్లా ఫారెస్టు అఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖాధికారి, ఒంగోలు సబ్ కలెక్టర్, తెనాలి డిప్యూటీ కలెక్టర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంటు ఇంజనీర్, తహసీల్దార్ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నాగళ్ళ శివరామకృష్ణయ్యగార్లతో కలిసి పిట్టలవారిపాలెం, నిజాంపట్నం, అడవులదీవి, గుడ్డికాయలంక, ఇసుకపల్లి గ్రామాలలో పర్యటన పూర్తిచేసుకొని నిన్నరాత్రి 8 గంటలకు ఇక్కడికి వచ్చారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొల్లూరు సాంబమూర్తిగారు, పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ నేతి వెంకటరమణగారు మరికొందరు స్థానిక కాంగ్రెస్‌వారు, పురప్రముఖులు మంత్రికి ఘన స్వాగతమిచ్చారు. మంత్రికి డాక్టర్ చల్లపల్లి మురహరిరావుగారు వారి మురళీవిలాస్‌లోను, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ భవనంలోను అల్పాహారవిందుచేశారు.

అంకమ్మ చెట్టువద్ద పంచాయతీబోర్డువారిచే బహిరంగసభ ఏర్పాటు చెయ్యబడింది. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంత్రిని పుష్పమాలాలంకృతులను చేశారు. పంచాయతీబోర్డు, పట్టణ కాంగ్రెస్ సంఘం, యువజన కాంగ్రెస్, తాలూకా రైతు కాంగ్రెస్, రాజకీయ బాధితుల సంఘం, అర్బన్ బ్యాంకి, బాపూజీ సహకార గృహనిర్మాణ సంఘం మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించినవి. మరికొందరు మెమోరాండములను సమర్పించారు. వాటికి మంత్రి సమాధానం చెబుతూ ఈ విధంగా తెలియజేశారు.

"మీ మాతృభాషలో మాట్లాడలేక పోయినందుకు విచారపడుతున్నాను. మీ భాష, నా భాషకాని అంగ్లేయభాషలో మాట్లాడడం చాలా దురదృష్టం, అనతికాలంలోనే అందరి భాషగాగల హిందీని వ్యవహరించుకోగలము.

"నేను కాంగ్రెస్ సేవచేశాను. చేస్తున్నాను. చేస్తాను. అందువల్లనే మంత్రిని కాగలిగాను. ఇతర అర్హతలవల్ల నేను మంత్రిని కాలేదు. ఎన్ని కష్టాలలో ఉన్నా, పరస్పరం అభిమానించుకోడం భారతీయులకు సహజ లక్షణం.

"మీరు మెమొరాండంలో తెలియజేసిన విషయాలు అన్నింటికి సమాధానాలు చెప్పడం కష్టమైన పని. వాటిని, జాగ్రత్తగా పరిశీలించి శక్తివంచన లేకుండా సహాయం చేస్తాను. నాతోటి మంత్రులకు తెలియజెయ్యవలసిన విషయాలు తెలియజేస్తాను. రెండు మూడు విషయాలకు మాత్రం సమాధానం చెబుతాను.

"ఉన్న వేసువెనగపిండిని రాష్ట్ర మంతటికి సమానంగా పంచవలసివున్నది. ఆ విధంగా చేస్తే 7 యకరాలకు ఒక బస్తాకూడా యివ్వడం సాధ్యం కాదు. ఈ విషయం మీరు తెలుసుకోవాలి కంట్రోల్సును తొలగించడం ఉపయోగకరం కాగలదా అన్న విషయాన్ని, నాకా ఆలోచిస్తున్నాము.

"ఇనుము ఉక్కు కేంద్ర ప్రభుత్వం వద్దనుంచి మనకు రావలసినది కూడా రావడంలేదు. కేంద్ర ప్రభుత్వం యిస్తామన్న దానిలో మూడవవంతు కూడా యివ్వలేదు, మా పరిస్థితికూడా మీరు గ్రహించాలని కోరుతున్నాను. వ్యవసాయశాఖ వ్యాపారశాఖగా పరిణమించకూడదనే నా అభిప్రాయంకూడా. సరకును రైతులకు అందజేసేపని సహకారశాఖకు అప్పగించాలని అనుకుంటున్నాను.

"యువజన కాంగ్రెస్‌వారికి కాంగ్రెస్‌పై విశ్వాసం ఉన్నట్టయితే వారిలో ఎంతమంది నూలు వడుకుతున్నారో, ఎంతమంది నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నారో తెలుసుకోవలెనని ఉన్నది.

"బ్రిటిష్‌వారు వెళ్ళిపోయిన తర్వాత మనకనేక కష్టాలు ఒక్కసారిగా మీద విరుచుకుపడినవి. ఎట్టి విషమపరిస్థితులలో మేము పనిచెయ్యవలసి వస్తున్నదో మీరు గ్రహించవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను.

"ప్రజాసహకారంతో మేము మా ధర్మాన్ని ఎక్కువ ప్రయోజనం గలిగేలాగ నిర్వహించగలుగుతాము. యువకులు నిస్పృహ చెందవలదని నా మనవి. మా కంటె గొప్పవారు దేశంలో అనేకమంది ఉన్నారని మాకు తెలుసు. మీరు మమ్ములను ఎన్నుకొన్నందుకు మాతో సహకరించడం మీవిధి, మాలో లోటుపాట్లుంటే మీరు తెలియజెయ్యవచ్చు."

రాత్రి 10 గంటలకు మంత్రి సపరివారంగా తెనాలికి వెళ్లారు.

పిట్టలవారిపాలెంలో

హైస్కూలులో ఏర్పాటుచెయ్యబడ్డ బహిరంగసభలో మంత్రికి స్వాగతపత్రాలు మెమోరాండంలు సమర్పింపబడినవి. వాటిలో హైస్కూలుకు హాస్టల్ నిర్మించవలసిందనీ, పెదపల్లి స్కీమును అమలుపరచవలసిందనీ, పెదమట్ల పూడి మురుగు పరుపాయం కలుగజెయ్యవలసిందనీ గ్రామస్థులు కోరారు.

నిజాంపట్నంలో

బహిరంగసభ జరిగింది. తాలూకా లేబర్ కో అపరేటివ్ సొసైటీగౌడ సంఘంవారు, నిజాంపట్నం ప్రజలు, రైతులు మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు. తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నాగళ్ల శివరామకృష్ణయ్యగారు తాలూకాకు సంబంధించిన అన్ని సమస్యలను మంత్రికి తెలియజేశారు.

అడవుల దీవిలో

ఈ గ్రామంలో జరిగిన సభలో జాలపాలెం, అదివిపాలెం, కొత్తపాలెం, అడవులదీవి రైతు సంఘాలవారు, రైతు కూలీలు మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు. అటవీభూమిని వ్యవసాయానికి యిప్పించవలసిందని వారు మంత్రిని కోరారు. ఇప్పుడు బంజరుగావున్న 1,500 యకరాలను సేద్యం చెయ్యవలసిందిగా మంత్రి వారికి చెప్పారు. సభానంతరం శ్రీ యల్లాప్రగడ సత్యనారాయణ పంతులుగారు మంత్రికి విందు చేశారు.

గుడ్డికాయ లంకలో

మంత్రి పడవదిగి బండిమీద ప్రయాణం చెయ్యవలసివచ్చింది. రోడ్డు సరిగా లేనందున మంత్రి ఎక్కిన బండిని బురదలో ఎద్దు లాగలేక, బండినుంచి తప్పుకోగా బండి ముందుకు పడ్డది. ఎవ్వరికి దెబ్బ తగలలేదు. ఈ గ్రామంలో రైతులు మంత్రిని పూరేగించినతర్వాత అయనకు అల్పాహారవిందు చేశారు. ఈ గ్రామస్థులు తమ కష్టాలను మంత్రికి స్వయంగానే తెలుపుకున్నారు. వారి యిబ్బందులను తొలగించడానికి ప్రయత్నిస్తానని అయన చెప్పారు.

ఇసుకపల్లిలో,

మంత్రి మాధవమీనన్ పౌరులు సమర్పించిన స్వాగతాన్ని స్వీకరించి శ్రీ మంతెన వెంకటరాజుగారి కోరికపై పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంలోను, యింతకుముందు పర్యటన చేసిన గ్రామాలలోను మంత్రి ఇంగ్లీషులో యిచ్చిన ఉపన్యాసాలను శ్రీ వెంకటరాజుగారు తెలుగులోకి ఉద్దుమా చేశారు.

భూములకు నీటి వసతి

'సర్చార్జి సొమ్మును వినియోగించాలి.'

ప్రభుత్వానికి బందరు సబ్-డివిజన్ రైతుల విజ్ఞప్తి

బందరు, నవంబర్ 30—

బందరు సబ్ డివిజన్ రైతుమహాసభ నవంబర్ 28 వ తేదీన బందరు సరస్వతి సినిమా హాలులో పి. డబ్ల్యు. డి. సబ్ డివిజనల్ అఫీసర్ శ్రీ నెప్పల్లి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది. వివిధ గ్రామాలనుంచి అనేకమంది రైతులు సభకు హాజరైనారు. బందరుతాలూకా తహసీల్దార్, తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్‌సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఏలేశ్వరపు కృష్ణమూర్తిగారు జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామూరి చిన వెంకటదాసయ్యగారు, ప్రధాన కార్యదర్శి శ్రీ సామిరెడ్డి వెంకట సుబ్బారావురెడ్డిగారు. బందరు, గుడివాడ తాలూకాల రైతు కాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీయుతులు పాలడుగు నాగభూషణం, కాజ బసవయ్య గార్లుకూడా సభలో పాల్గొన్నారు.

శ్రీ సామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డిగారు మహాసభను ప్రారంభిస్తూ పంట మురుగు నీటి యిబ్బందులను తెలియజేశారు. పి. డబ్ల్యు. డి. రెవిన్యూ శాఖల అధికారులు, రైతులు కలిసి ఇరిగేషన్ సభలను జరుపడం ఉపయోగకరమని అయన చెప్పారు. పిదప శ్రీయుతులు కామూరి చినవెంకట దాసయ్య, పర్వతప్ప కృష్ణారెడ్డి, కాకరాల వెంకట్రామయ్యగార్లు రైతుల యిబ్బందులను తెలియజేస్తూ. మాట్లాడారు రైతులు తమ యిబ్బందులను వివరిస్తూ దరఖాస్తులను అందజేశారు.

అనంతరం దిగువ తీర్మానాలు మహాసభవారిచే ఆమోదింపబడినవి:

కృష్ణానదికి రెండవ హెడ్‌స్లూయిస్‌ను నిర్మించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు అవసరమైతే ఎస్టిమేటు మొత్తంలో కృష్ణా ఈస్టరన్ డివిజన్ డెల్టాభూముల రైతులవద్ద కొంతవిరాళం వసూలు చెయ్యవచ్చునని కూడా సూచించారు.

బుడమేరు, తమ్మిలేరు, ఎర్రకాలువల రిజర్వాయర్, గుండేరు, అంబసంపూడి డ్రెయిన్, పుప్పాలేరు డ్రెయినేజిస్కీములు వెంటనే అమలులోకి తీసుకొని రావలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పంటకాలువలు, మురుగు కాలువల మరమ్మత్తులు, వాటి అభివృద్ధి, కొత్త భూముల నిర్మాణం మున్నగు పనులగురించి దరఖాస్తులు వచ్చినప్పుడు విచారించి నిర్ధారణ చెయ్యడానికి పి. డబ్ల్యు డి. రెవిన్యూ శాఖాధికారులు జిల్లా రైతు కాంగ్రెస్ ప్రతినిధులతో ఒక కమిటీ నియమించవలసిందని ప్రభుత్వాన్ని అర్థించారు. ఈ ఏర్పాటు చేసిన వెంటనే ఆ విధంగా పి. డబ్ల్యు. డి. రెవిన్యూశాఖ ఉద్యోగులకు జి. ఓ. లు పంపవలసిందిగా కోరారు.

పంటకాలువల చివరిభాగంలో 250 యకరాలవరకు సాగు కాతగ్గ భూమి ఉన్నప్పటికి దానిని ప్రభుత్వం లెక్కలో చేర్చకుండా వదలడంచేత అనేక వివాదాలకు కారణమవుతున్నదని ప్రభుత్వానికి తెలియజేశారు. కాలువలను చివరవరకు త్రవ్వించినయెడల పంటనీరు అవసరమైనప్పుడు యిది పంటకాలువగాను, ముంపుకాలంలో మురుగు కాలువగాను ఉపయోగపడగలదని తెలియజేస్తూ, కాలువ చివర భూములనుకూడా అయకట్టు లెక్కలో చేర్చవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

ప్రతిగ్రామంలోను, పంట మురుగు సౌకర్యాలు చాలినంతగా లేక రైతులు యిబ్బందిపడుతున్నారనీ, రైతులకు కావలసిన నీటి వసరులు ప్రభుత్వం సకాలంలో కలిగించడంలేదని తెలియచేశారు. రైతులు క్రయవిక్రయాలు చేస్తున్న భూముల దస్తావేజులకు అయ్యే స్టాంపు ఖర్చులలో నూటికి 3 రూపాయలు స్టాంపుడ్యూటీ సర్చార్జీక్రింద ప్రభుత్వం వసూలు చేసి ఆయా పంచాయతీ బోర్డులకుగాని, జిల్లా బోర్డుకుగాని జమ కట్టిస్తున్న సొమ్ములో కొంతకూడా రైతుల నీటి వసరులకు ఖర్చు పడడంలేదని వివరిస్తూ, సదరు సర్చార్జీ సొమ్ములో నూటికి 75 రూపాయల చొప్పున ఆయాగ్రామాల పంట, మురుగునీటి సౌకర్యాల నిమిత్తం రెవిన్యూ లెక్కలలో జమకట్టించి వినియోగించవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు.

నూలు దొంగతనంగా రవాణా

కాళహస్తి, డిసెంబర్ 1—

బావల్లతాలూకా, ఆమోదపట్టణం వాస్తవ్యుడు యారాసు గోవిందరావు, కాళహస్తినుంచి రైలులో తీసుకుపోదలచుకున్న 32 పెట్టెల నూలును, రైలు స్టేషన్‌లో కాళహస్తి ఎక్సైజు ఇన్స్పెక్టర్ శ్రీ కే. వెంకటస్వామిగారు, స్వాధీనం చేసుకున్నారు. విచారణ జరిపి కలెక్టర్ శ్రీ గోవిందరావుగారికి ప్రాసిక్యూషన్‌కు రిపోర్టు పంపారు.

బందరులో "డాక్టర్ పట్టాభి" భవనం

శ్రీ కళా వెంకటరావుగారి వాగ్దానం

బందరు, డిసెంబర్ 6—

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఏలేశ్వరపు కృష్ణమూర్తిగారు క్రింది విధంగా వ్రాస్తున్నారు:

"తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యాలయ భవన నిర్మాణానికి బందరులోని నాల్గవవార్డులో రెండు యకరాల 50 సెంట్లు విశాల స్థలాన్ని మద్రాసు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఉచితంగా ఇవ్వడానికి వాగ్దానం చేశారు. ఈ స్థలం బందరు తాలూకా అఫీసు ప్రక్కన వున్న పోలీసు లైనుకు ఎదురుగా బందరు గుడివాడ రోడ్డుకు ఉత్తరంగా వున్నది."

"ఈ భవన నిర్మాణానికిగాను, డాక్టర్ పట్టాభిగారు 1945 వ సంవత్సరంలో మనకు షష్టిపూర్తి సందర్భంలో కానుకగా సమర్పించబడిన రు. 15,000/- లను యిచ్చారు."

"ఉదారులగు కాంగ్రెస్ సానుభూతిపరులు, దాతలు, వారిపేర హాలుగాని, గదులుగాని నిర్మాణంచేయించి తమపేరు చిరస్థాయిగా వుండునట్లు చేసుకొనవలసినదిగా ప్రార్థించుచున్నారు."

"ఈ భవనమునకు "డాక్టర్ పట్టాభి భవనము" అని నామకరణం చేయబడుతుంది."

పేరాలలో గాంధి విగ్రహం

గుంటూరుజిల్లా కలెక్టర్ తనిఖీ

చీరాల, డిసెంబర్ 2—

నిన్న ఉదయం గుంటూరుజిల్లా కలెక్టర్ శ్రీ టి ప్రకాశంరావునాయుడుగారు స్థానికాధికారులతో పేరాల మార్కెట్‌వద్ద గాంధీ విగ్రహం నిర్మింపబడుతున్న స్థలాన్ని చూచారు. ఆ సమయంలో అక్కడ ఉన్నవారిని ప్రశ్నించి కలెక్టర్ కొన్ని విషయాలు తెలుసుకున్నారు. విగ్రహ ప్రతిష్ఠాపకులలో ముఖ్యులైన శ్రీ కొర్నెపాటి సీతారామయ్యగారు కూడా కలెక్టర్‌కు కొన్ని విషయాలు తెలియజేశారు.

గాంధీ విగ్రహం చుట్టూఉన్న ఆరుగును తీసివేస్తే బాగుంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డట్లు అక్కడివారు అనుకొంటున్నారు. కలెక్టర్ మద్రాసు రాష్ట్రీయ మాలవిక్రయం ఎంపోరియమ్‌ను చూచి గుంటూరుకు వెళ్ళారు.

నూలు సరఫరా

ఈ ప్రాంతంలోని చేనేత పారిశ్రామికుల నిమిత్తం స్థానిక ఎంపోరియంకు 70 నూలుబేళ్లు దిగుమతి అయినట్లున్నా, యింకా 100 బేళ్లు రానున్నవని తెలుస్తున్నది.

డాక్టర్ రామకృష్ణారావుగారి గ్రంథ సంచయం

బందరు పార్కులోని పఠన మందిరానికి యివ్వబడిందట

బందరు, డిసెంబర్ 3—

స్వర్గీయులైన డాక్టర్ వేమూరి రామకృష్ణారావుగారి స్మారకార్థం బందరు పార్కులో రాగద పఠన మందిరమొకటి నిర్మించబడింది. విద్యావేత్తలుగా పేరుపొందిన రామకృష్ణారావుగారి ఉత్తమ గ్రంథ సంచయాన్ని బీరువాలతో సహా ఈ పఠన మందిరంలో వుంచడానికి వారి సోదరులు అంగీకరించారు.

ఈ గ్రంథాలయానికి మద్రాసు ప్రభుత్వం రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రారంభోత్సవంచేస్తూ, కాకినాడ కాలేజీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రామకృష్ణారావుగారు చేసినసేవను ప్రశంసించారు.

అనంతపురం జిల్లా రైతు కాంగ్రెస్ మహాసభ

ఆహ్వానసంఘ నియామకం

ఉరవకొండ, నవంబర్ 28—

నవంబర్ 28 వ తేదీని స్థానిక రైతుకాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా రైతు కాంగ్రెస్ మహాసభ కార్యాచరణసంఘంవారు శ్రీ డి. పి. రామప్పగారి అధ్యక్షతను సమావేశమైనారు. జిల్లా రైతుకాంగ్రెస్ మహాసభను ఉరవకొండలో జనవరి 8, 9 తేదీలలో జరపడానికి తీర్మానం చెయ్యబడింది.

అహ్వానసంఘానికి శ్రీ డి. పి. రామప్పగారు అధ్యక్షులుగా, శ్రీ పొట్టిపాడు లక్ష్మిరెడ్డిగారు కార్యదర్శిగా, శ్రీయుతులు వై. గోవిందప్ప, డాక్టర్ రామలింగం, ఆర్. వి. నాయుడు, పి. వెంకటరెడ్డి, దవపాటి రామప్ప, మాలపాటి వెంకటస్వామి, నూతేటి నరసింహప్ప, పి. రామనగౌడు, బి. వంజప్ప, పెనికలపాటి పక్కీరప్పగార్లు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

అవసరమైతే ప్రముఖులను కో-ఆప్ట్ చేసుకోడానికి అహ్వాన సంఘానికి అధికార మివ్వబడింది. శ్రీ ఉప్పర ఉరుకుందప్పగారిని అహ్వానసంఘ సభ్యునిగా కో-ఆప్ట్ చేసుకున్నారు.

శ్రీ డి. పి. రామప్ప (ప్యాలల్ల)గారు మహాసభ కార్యక్రమం నిర్వహణ నిమిత్తం నేటినుండి రెండునెలలపాటు 100 రూపాయలు గౌరవవేతనంతో కార్యాలయం కార్యదర్శిగా నియమించబడ్డారు.

శ్రీ కొత్తమాసు శివయ్యశ్రేష్ఠిగారి మృతి

(మన విలేఖరి)

చీరాల, డిసెంబర్ 2—

కొంబాయ సిల్క్ (ఇండియా) లిమిటెడ్ అద్దకం రంగుల కంపెనీకి ఈ పూరి సోల్ ఏజెంటు, వర్తక ప్రముఖులు శ్రీ కొత్తమాసు రంగనాయకులు గుప్తగారి జ్యేష్ఠపుత్రుడు శివయ్యశ్రేష్ఠిగారు నిన్న వుదయం (48 వ యేట) అకస్మికంగా స్వగృహంలో స్వర్గస్థులైనారు.

ఈయన తల్లిదండ్రులు, ధర్మపత్ని, ఒక సోదరుడు, యిద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు, బంధుమిత్రులు దుఃఖంలో వున్నారు. గ్రామస్థులంతా కంటతడి పెట్టారు. గ్రామంలో అన్నిమతాలవారు, కార్మికులు గుప్తగారి ఇంటికి వెళ్ళి రంగనాయకులుగారిని పరామర్శించారు. రంగనాయకులుగుప్తగారికి ఆంధ్రదేశంలోని పలు తావులనుంచి మిత్రులు, వర్తకులు సానుభూతిని తెలియజేస్తూ తెలిగ్రాములు పంపారు. నిన్న చీరాలలో దుకాణాలు మూసివెయ్యబడినవి.

చెన్నరాష్ట్రానికి జపాన్ కుటీర పరిశ్రమల నిపుణుడు

డాక్టర్ కాగ్వాకు మద్రాస్ ప్రభుత్వ ఆహ్వానం

మద్రాస్, డిసెంబర్ 4—

చెన్నరాష్ట్రంలో కుటీర పరిశ్రమల అభివృద్ధికి తగిన సలహాలు ఇవ్వటానికిగాను డాక్టర్ తోయోహికో కాగ్వాను మద్రాసు ప్రభుత్వం ఆహ్వానిస్తున్నదని తెలుస్తున్నది.

డాక్టర్ కాగ్వ జపాన్‌లో పేరుపొందిన కుటీర పరిశ్రమల నిపుణుడు. జాపనీస్ క్రిస్టియన్ ప్రవక్త; సాంఘిక సేవకుడు. (యు. పి. ఐ.)

జమీందారులకు శిస్తుల బకాయి

కిందటి ఫసలీలు రెండింటికి చెల్లిస్తే మిగతావి రద్దు కాగలవని హామీ

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారి వివరణ

కాళహస్తి, డిశెంబర్ 5.—

మద్రాసు ప్రభుత్వ రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేటి సాయంత్రం కాళహస్తికి కారులో వచ్చారు. కాటూరువద్ద శ్రీ దబ్బల వెంకటరాఘవరెడ్డిగారు, జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ మంత్రికి స్వాగతమిచ్చారు.

నగరంలోకి రాగానే రైతులు విన్నవించిన విషయాలను సావకాశంగా విని వెంటేరు కాలువవద్దకు పోయి చూచారు. ఆ కాలువ పేటలో కి చెడ వుతూ విండుతున్నదనీ, ఆ పేటి సహాయంతో తాము పంటలు పండించుకొంటున్నామనీ, కాలువను మరమ్మత్తు చెయ్యకపోవడంచేత వ్యర్థమునదికి వచ్చిన నీరంతా సముద్రంలో కలిసి పోతున్నదనీ రైతులు మంత్రికి తెలియజేశారు. ఈ విషయం పబ్లిక్ వర్క్సు శాఖామంత్రికి తెలియజేస్తానని ఆయన చెప్పారు. కాలువ మరమ్మత్తును గురించి కలెక్టర్‌తో రెవిన్యూమంత్రి చర్చించారు. అక్కడనుంచి ఆయన తొండమనాడు గ్రామానికి వెళ్లారు.

మంత్రితోకూడా శ్రీయుతులు టి. కె. టి. యస్. ... (యం. యల్. ఏ.), ... (యం. యల్. ఏ.)గార్లు, జిల్లా కలెక్టర్ వెళ్లారు.

తొండమనాడు గ్రామ రైతు శ్రీ దండోతి ... రెడ్డిగారు మంత్రికి తేనీటివిందు చేశారు. ...

పశ్చిమగోదావరిజిల్లాలో పర్యటన

పాలకొల్లులో

పాలకొల్లు, నవంబరు ...

మద్రాసు ప్రభుత్వ రెవిన్యూ శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ...

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, నవంబర్ 30.—

... శ్రీ కళా వెంకట్రావుగారు కొవ్వూరునుంచి ఇక్కడికి వచ్చారు. ఆయనకు శ్రీ వత్తేపురం ...పిరాజుగారు విందుచేశారు. జిల్లా అధికారులు, స్థానిక అధికారులు, కాంగ్రెస్ నాయకులు విందులో పాల్గొన్నారు. భూములకు నీటివసతుల గురించి, జిల్లా కాంగ్రెసు రాజకీయాలను గురించి మంత్రి విచారించారు.

చెన్నరాష్ట్ర నూలువర్తకుల ఫెడరేషన్

మద్రాసు, డిశెంబరు 4—

చెన్నరాష్ట్రం నూలువర్తకుల ఫెడరేషన్ స్థాపనకు మొన్న జరిగిన చెన్నరాష్ట్రం నూలు వర్తకుల ద్వితీయ సమావేశంలో నిర్ణయింపబడింది. దీనికిగాను తాత్కాలికంగా ఈ కింది సభ్యులచే ఒక కమిటీ నియమింపబడింది. డాక్టర్ ...లగప్ప చెట్టియార్ అధ్యక్షుడు. శ్రీ ఎస్. కె. సుందరం అయ్యర్, శ్రీ కె. ఎస్. ఎస్. ఎల్. సుందరం, శ్రీ కృష్ణదాస్ గిరిధరదాస్, ఉపాధ్యక్షులు, శ్రీ టి. ఎస్. కె. గోవిందరాజులుచెట్టియార్, శ్రీ త్రికందాస్ జమ్నాదాస్, శ్రీ కాంతాలాల్‌చోక్సే కార్యదర్శులు.

చెన్నరాష్ట్ర చేనేత వస్త్ర వ్యాపారస్థుల సమావేశం డిశెంబరు 11 వ తేదీన మిస్టర్ ఎన్. ఎస్. ... మజీద్ అధ్యక్షతక్రింద సెంట్ మేరీస్ హాలులో జరుగుతుంది.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

రైతు మేలుకు, రైతు కూలీ బాగుకు ఏమేమిచెయ్యాలి?

—విజయవాడలో కుమరప్ప కమిటీకి నివేదిక

(మన విలేఖరి)

విజయవాడ, డిశెంబర్ 4.—

వ్యాంకులను, ఇన్సూరెన్సు కంపెనీలను జాతీయంచేయాలనీ, పరిశ్రమలను వికేంద్రీకరణ చేయాలనీ, దున్నేవాడే భూఖామందుగా వుండేటట్లు చూడాలనీ, వ్యవసాయకూలీలు పనిచేయవలసిన కాలాన్ని, వ్యవసాయ వస్తువుల గరిష్ఠ ధరలను నిర్ణయించి, తరతరాలుగా వస్తున్న కార్మికుల అప్పులను రద్దుచేయాలనీ విజయవాడలో సమావేశమైన వ్యవసాయ సంస్కరణల కమిటీవారికి అనేకమంది ఆంధ్ర రైతు, కూలీ ప్రతినిధులు వివరించి చెప్పారు.

కుమరప్ప కమిటీవారు గత రెండు రోజులుగా విజయవాడలో సమావేశమై ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ ...

అంతటికి వర్తించేటట్లు వ్యవసాయ సంస్కరణలకు తాత్కాలిక ప్రణాళికను, దీర్ఘకాల ప్రణాళికను తాము తయారుచేసి ఇండియా ప్రభుత్వానికి అందజేయవలసినట్టుకూడా వివరించారు.

ఫిర్కా అభివృద్ధి ప్రణాళిక: అధికారుల నిర్లక్ష్యం

మంత్రి డాక్టర్ గురుపాదం విమర్శ

మద్రాసు, డిశెంబర్ 4.—

ఫిర్కా డెవలప్‌మెంటు బోర్డు ద్వితీయ సమావేశంలో మంత్రి డాక్టర్ ఎస్. గురుపాదం మాట్లాడుతూ, ...

చెన్నరాష్ట్రంలో మెడికల్ విద్యావిధాన సంస్కరణ

మద్రాసు, డిశెంబర్ 4.—

...

నెల్లూరు, కడప జిల్లాలలో కలరా

మద్రాసు, డిశెంబర్ 5.—

...

వ్యవసాయ సంస్కరణలు

శ్రీ కుమరప్ప సూచన

...

"ప్రభుత్వం మిగులు ధాన్యాన్నే సేకరిస్తుంది"

బళ్లారిజిల్లా కలెక్టర్ వివరణ

బళ్ళారి, డిశెంబర్ 1.—

బళ్ళారిజిల్లా ఆహార సంఘసమావేశం జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఎస్. అనంతరామన్ అధ్యక్షతను నిన్న కోర్టుహాలులో జరిగింది. ధనికులు, పలుకుబడిగల రైతుల పట్ల ధాన్యసేకరణ విషయంలో అధికారులు పక్షపాతం చూపుతున్నారని చెయ్యబడ్డ ఆరోపణలనుగురించి చెబుతూ అట్టివని జరగబోదని కలెక్టర్ హామీ యిచ్చారు. అటువంటి అక్రమాలు జరిగితే ప్రజలు సగౌరవంగా తనకు ఫిర్యాదు చెయ్యవచ్చుననికూడా ఆయన చెప్పారు.

కలెక్టర్ ధాన్యసేకరణ విధానాన్నిగురించి చెబుతూ గ్రామాలలో రైతులు పండించిన ధాన్యమంతటినీ స్వాధీనంచేసుకోడం ప్రభుత్వోద్దేశం కాదన్నారు.

మిగులు ధాన్యాన్ని మాత్రమే సేకరించవలసిందిగా స్పష్టంగా ఉత్తరువులుజారీచెయ్యబడ్డవనీ, సంవత్సరమంతటికీ సొంతఉపయోగానికి కావలసినధాన్యం ఉంచి, మిగులుధాన్యాన్నే సేకరించనందుకు నిందింపడం తగదనీ ఆయన చెప్పారు.

అన్నిరకాలభూములలో పంట ఒకేవిధంగా ఉండకపోయినప్పటికీ, అనుభవంగలిగిన రైతులు, ఆఫీసర్లు పెద్ద తేడాలేకుండా ఎంత పండేదీ అంచనావేసి చెప్పగలరని ఆయన అన్నారు. కొన్ని ముఖ్య గ్రామాలలో కోతలు కోయించి భూమిలో ఎంతపంట పండేదీ ... చూడవలసిందనీ ...

రేషన్ పట్ల కర్నూలు పౌరుల అసమ్మతి

కర్నూలు, డిశెంబర్ ...

...

బీద బాలికలకు జీవనోపాధి

మద్రాసు ప్రభుత్వం త్రివర్షప్రణాళిక

మద్రాసు, డిశెంబర్ 3.—

...

మార్కెట్ వార్తలు

సవరను రేటు

మద్రాసు, డిసెంబర్ 6—

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	75 6 0
పాట్లా బంగారం	114 4.0
మూసా బంగారం	112. 0.0
వెండి వందతులాలు	177. 8.0
వెండి తులం	1.12.0

వేరుశెనగ గింజలు

(581 వీసెలు) మెసన్ సరకు కొత్తది		
బజారు ధర		146. 0.0
	149.0.0	150. 0.0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటీ)		317. 0.0

కొబ్బరినూనె

(30 వీసెల) గంపన్ను 1 8	30.4.8	35. 8.9

ఆముదం

600 వీసెలు) బారున	369. 0.0

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ సప్తమి మంగళవారం డిశెంబర్ 7-వ తేదీ

సప్తమి తెల్లవారి 6-15 గంటలవరకు
ధనిష్ఠ నక్షత్రం పగలు 11-2 గంటలవరకు
వర్జ్యం: సా॥ 6-11 నుంచి 7-59 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[బుధవారం, డిశెంబర్ 8]

విజయవాడ

367.1 మీటర్లతో ఉదయం 7 గంటలకు సుప్రభాతం, 7-10 తెలుగులో వార్తలు, 7.20 సంగీతజ్ఞానము, 7.30 టి. టి. సీత (గాత్రపాట). 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 హరి హనుమంతశాస్త్రి. హరి అచ్యుతరామశాస్త్రి (ఫిడేలు). 8-30 ముగింపు. సాయంత్రం 5-30 దల్లపల్లి రామచంద్రశాస్త్రి (గాత్రపాట). 6 గంటలకు ఇంగ్లీషులోవార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 గేయగుచ్ఛము, 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే). 7-15 తెలుగులో వార్తలు, 7-30 జ్ఞానలహరి. 7-45 "మా రోజులలో" (తెలుగులో ప్రసంగం). 8 గంటలకు దల్లపల్లి రామచంద్రశాస్త్రి (గాత్రపాట). 8-30 హరి సోదరులు ఫిడేలు వాయిద్యం, 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 టి. టి. సీత (గాత్రపాట). 9-30 గీతామంజరి (రికార్డులు). 10 గంటలకు ముగింపు.

మద్రాసు


211 మీటర్లతో ఉదయం 7.30 వి. నారాయణ అయ్యర్ (వీణ), 8.30 ఎం. ఎస్. అనూరాధ ...

తిరువాన్కూరు తమిళులు

భవిష్యత్తునుగురించి శ్రీ నారాయణపిళ్లే వివరణ

మద్రాసు, డిశెంబర్ ...

...



Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 290
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం 8-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

భూలోక స్వర్గం

నక్నీ, డిసెంబర్ 6—

సోలమన్ దీవులకు ఆగ్నేయంగా 450 మైళ్ళ దూరంలోగల టికోటియా ద్వీపంలో (దానిపొడవు మూడుమైళ్లు, వెడల్పు మైలున్నర) నివసిస్తున్న 900 మంది భూలోకస్వర్గ సుఖం అనుభవిస్తున్నారు. వారికి రాజకీయ సమస్యలు, ఇన్‌ఫ్లేషన్ బెడద, పన్నులబాధ ఏమీ లేవట. ప్రపంచ యుద్ధం జరిగిందనే సంగతైనా వారు వినలేదట.

ఫార్మోజాలోని సైనికాశ్రయాలు

చైనా అమెరికాకు వాగ్దానంచేసిందా?

వాషింగ్టన్, డిసెంబర్ 6—

చైనాకు అమెరికా అధికంగా సహాయం చెయ్యడానికి అంగీకరించేపక్షంలో బదులుగా చైనా, ఫార్మోజాలో సైనికాశ్రయాలను అమెరికాకు వశపరుస్తానని చైనీస్ ప్రభుత్వం ప్రతిపాదించినట్లు వ్యాపించిన వార్తలను ధ్రువపరచడానికి ఇక్కడి చైనీస్ రాయబార కార్యాలయోద్యోగులు నేడు నిరాకరించారు.

మిత్రరాజ్యసమితి పట్ల ఆసియా ఖండం అసంతృప్తి

బెర్లిన్ మునిసిపల్ ఎన్నికలు

సోషల్ డెమోక్రాట్‌లకు అఖండ విజయం

ఎన్నికలను గుర్తించనని, నగర పరిపాలనపై సర్వాధిపత్యం తనదేనని రష్యా ప్రకటన

బెర్లిన్, డిసెంబర్ 7—

బెర్లిన్‌నగర పశ్చిమ మండలంలో మొన్న ఆదివారంనాడు జరిగిన మునిసిపల్ ఎన్నికలలో పశ్చిమ మిత్రరాజ్యాల సిటీ అసెంబ్లీని బలపరుస్తున్న కమ్యూనిస్టు వ్యతిరేక పక్షలవారు నూటికి 86 పాళ్లు వోటువేసినప్పటికి లక్ష్యం చేయకుండా, మొత్తం నగరమంతటి పరిపాలనపై చట్టసమ్మతంగా తనకే సర్వాధికారం కలదని తూర్పు (సోవియెట్) మండలపు సిటీ కౌన్సిల్ నిన్నరాత్రి ప్రొద్దుపోయాక ప్రకటించింది.

తూర్పు బెర్లిన్ సిటీ కౌన్సిలు తన ప్రకటనలో ఆదివారంనాడు పశ్చిమ మండలంలో జరిగిన మునిసిపల్ ఎన్నికలు జరపడం "హాస్యాస్పదమని, చట్టవిరుద్ధమని, పాయుధబలాలను చూపి భయపెట్టి కొందరిచేత వోటు చేయించారని" ఆరోపిస్తూ, "బెర్లిన్‌నగర సమైక్యతను భగ్నం గావించడానికి ...

... ఆ పశ్చిమ మండలంలోని పరిశీలక వర్గాలవారు తెలుపుతున్నారు.

ఎన్నికలలో పాల్గొన్న వోటర్ల సంఖ్యలనుబట్టి సోషలిస్టు యూనిటీపార్టీ అభిమానులలో దాదాపు సగంమంది ఎన్నికలను బహిష్కరించమని కమ్యూనిస్టులు చేసిన ఆదేశాలను లక్ష్యపెట్టక ...

బెర్లిన్ సమస్యపై బ్రిటిష్ మంత్రివర్గం చర్చ

రష్యన్ జోనులో బ్రిటిష్ పోలీసు పట్టివేత

జర్మన్ యుద్ధనష్ట పరిహారాలు

మినహాయించవలసిన యంత్రాగారాల సమస్య

ప్రపంచ రాజకీయవేత్తల సంకుచితదృష్టి తిరిగి ప్రపంచ శాంతి భద్రతలకు ముప్పుతేగలదని విజయలక్ష్మి హెచ్చరిక

పారిస్, డిసెంబర్ 6—

"మిత్రరాజ్యసమితి పనిచేస్తున్న పద్ధతి ఆసియా ప్రజలకు అసంతృప్తి కారణమౌతున్నది." అని ఇండియన్ ప్రతినిధివర్గం నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు రాయిటర్ విలేఖరితో అన్నది.

"ప్రపంచ శాంతి భద్రతల స్థాపనకై శాయశక్తులా కృషిచెయ్యాలని ఇండియా ప్రజలు అమిత కుతూహల పడుతున్నారు. కాని, భద్రతాసంఘం ప్రతినిధులు ప్రపంచప్రణాళికలోని మూలసూత్రాన్ని వెనకబెట్టి, వ్యక్తిగత విభేదాలకు ప్రాధాన్యమిస్తువుంటే ప్రపంచ శాంతిభద్రతల స్థాపనకు అవకాశం లేదని భావిస్తున్నాము," అనికూడా ఆమె హెచ్చరించింది.

రాయిటర్ విలేఖరి ఇంటర్‌వ్యూ చెయ్యగా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇంకా యిలా అన్నది:

"పాశ్చాత్య రాజ్యాల రాజకీయ తంత్రం ఒక తరంలోనే రెండుసార్లు విఫలంకావడం చూచిన మీదట, మూడవసారికూడా అట్టి వైఫల్యానికి ...

గురువారంనాడు ఇండియాకు బయలుదేరి శనివారంనాటికి చేరుకోవాలని ప్రస్తుతంలో ఆమె యోచన. ఇండియాచేరిన తరువాత ఆమె కుమార్తె తార వివాహానికి సన్నాహాలు చేసుకోగలదు.

వివాహం పిమ్మట తిరిగి ఇండియా రాయబారిగా మాస్కోకు వెళ్ళగలదు.

డచ్ రిపబ్లిక్ చర్చల వైఫల్యం

రిపబ్లిక్ ప్రధాని హాటా వివరణ

గ్రీస్‌లో కమ్యూనిస్టు విప్లవం

ప్రభుత్వ వైఫల్యంపై ట్రూమన్ విసుర్లు

టర్కీ విషయంలో శ్రద్ధ

గత యుద్ధం గరపిన పాఠాన్ని విస్మరించారు

దక్షిణాఫ్రికాపై ఫిర్యాదు

"ఉరిశిక్షలకు పిదప రాజ్యాం త్యజించుడు"

జపాన్ చక్రవర్తికి సామాన్య పౌరుని సూచన

గాంధీజీ ప్రపంచానికి మహోపకారి: బ్రిటన్‌లో జరిగిన వోటింగు ఫలితం

స్టాలిన్, ట్రూమన్‌లు మహాపకారులట

లండన్, డిసెంబర్ 7—

"ప్రపంచానికి ప్రస్తుతం అత్యంత ఉపకారం చేస్తున్న ముగ్గురు వ్యక్తులెవరు? అత్యంత హాని కూరుస్తున్న ముగ్గురు వ్యక్తులు ఎవరు?" అని బ్రిటన్‌లో ప్రజాభిప్రాయం సేకరించగా, గాంధీజీ జీవించివుంటే ఆయనపేరు మొదటి ప్రశ్నకు సూచించి వుండేవారమని అధికసంఖ్యాకులు తెల్పారు.

"ఆయన మహాశక్తిమంతుడేకాక, ధర్మపరుడుకూడా. ఈరెండు ఒకరిలోనే వుండడం చాలా అరుదు" అని వీరు వోట్లలో పేర్కొన్నారు.

బ్రిటిష్ ప్రజల అభిప్రాయాలు తెలుసుకోడానికై జరిగిన పోలింగ్‌లో (అమెరికాలో గాలప్ పోల్‌వంటిది) బ్రిటిష్ ప్రజలు ఇంకా ఈ క్రింది విధంగా అభిప్రాయాలిచ్చారు.

గాంధీజీ పేరుతోపాటు కీర్తిశేషుడైన ప్రెసిడెంట్ రూజ్వెల్టు పేరునుకూడా ఉదహరించారు.

ప్రపంచానికి హానిచేస్తున్నవారని మార్షల్ స్టాలిన్, మొలటావ్ పేర్లను పేర్కొన్నారు. మరి ఆశ్చర్యమేమంటే, ప్రెసిడెంటు ట్రూమన్, ఎర్నెస్ట్ బెవిన్‌ల పేర్లనుకూడా తెల్పారు.

వీరు కేవలం అధికారవ్యామోహం కలవారట.

తమ కాలనీల పేర్లనైనా ఎరగని బ్రిటిష్ ప్రజలు

ప్రతి నూరు మంది బ్రిటిష్ వారిలోనూ ముగ్గురు "అమెరికా బ్రిటిష్ కాలనీ" అనుకుంటున్నారట.

బ్రిటిష్ కాలనీల పేర్లను సగంమందికి తెలియదు. నాలుగింట మూడువంతుల మందికి కాలనీకి, కామన్‌వెల్త్ రాజ్యానికి తేడా తెలియదు.

ఉరిశిక్షపై జపాను యుద్ధనేరస్థుల అప్పీళ్ళు

యునైటెడ్ స్టేట్సు సుప్రీంకోర్టు అంగీకారం

జర్మన్ టార్పిడో కేంద్ర విధ్వంసం

బ్రిటిష్ నిశ్చయానికి తిరుగులేదట

మలాన్, ఫ్లోవెంగాల అభిప్రాయభేదాలు

దక్షిణాఫ్రికా పార్లమెంటులో మలాన్ మెజారిటీకి ముప్పు

మాజీ జపాన్ ప్రధాని అరెస్టు

పార్లమెంటు ఆమోదం

కొరియా సమస్య

ఉత్తర కొరియాను ఆహ్వానించరాదని నిర్ణయం

రాజకీయ సంఘంలో చర్చలు

పారిస్, డిసెంబర్ 6—

కొరియా సమస్యలపై చర్చలలో పాల్గొనడానికి రష్యా ఆక్రమణలోని ఉత్తర కొరియా ప్రతినిధిని ఆహ్వానించరాదని నేడు మిత్రరాజ్యసమితి ఉపరాజకీయ సంఘంవారు నిర్ణయించారు.

అయితే, చర్చలలో అమెరికన్ ఆక్రమిత దక్షిణ కొరియా ప్రతినిధి ఛింగ్‌ఛాంగ్ వోటింగు హక్కు లేకుండా పాల్గొనడానికి అంగీకరించారు.

ఉత్తర కొరియా ప్రతినిధి చర్చలలో పాల్గొనడానికి ఆహ్వానించాలనే ప్రతిపాదనకు వ్యతిరేకంగా 34 మంది, అనుకూలంగా ఆరుగురు వోటు చేశారు. ఎనమండుగురు వోట్లు వెయ్యలేదు.

అమెరికన్ ప్రతినిధి జాన్ ఫోస్టర్ డ్యూల్స్ వోటింగుకు పూర్వం మాట్లాడుతూ యిలా అన్నాడు:

"అన్నిపక్షలవారి వాదనలను వినాలనిఅమెరికన్ ప్రభుత్వం ఏకాభిప్రాయమైనప్పటికీ, ఉత్తర కొరియా ప్రతినిధిని ఆహ్వానించడం జనరల్ అసెంబ్లీకి గౌరవప్రదం కాదు.

"రష్యనులు ఉత్తర కొరియాను ఆక్రమించుకొని, మిత్రరాజ్యసమితివారి కొరియా విచారణ సంఘ సభ్యులను అక్కడి ఎన్నికల పర్యవేక్షణ ...

సయాం మలయాల మధ్య ఇతోధిక సాన్నిహిత్యం

సరిహద్దులోని కమ్యూనిస్టు విప్లవాన్ని అణచివేసే సందర్భంలో

రంగూన్ సమీపంలో విప్లవకారుల ముట్టడి

నోటీసు

చిత్తూరు ఆడిషనల్ డి. ము. కోర్టులో

అసల్ నెం. 377/48 కు బంగారుపాళయం ఇలాకా ఎం. బి. జయరామదాసప్ప నాయనింవారు.

చిత్తూరుజిల్లా చంద్రగిరితాలూకా కార్వేటి నగరం రాజాగారు శ్రీ రాజా కుమారస్వామిరాజా బహదూరువారిపై దేబరుగా తీసికొన్న పైకం భోగను, ఇంకనూ వాదికి చేరవలసినపైకం అసలు, వడ్డీ రూ. 1111-4-0 న్ను ఖర్చులు సహా ఏసూలు చేయుటకు దాఖల్ చేసియుండు దావా ప్రతివాది గారి నోటీసుకుగాను 15-12-48 వాయిదా వేయబడియున్నది. సదరు దినం హాజరై యేమైనా ఆక్షేపణలు వుంటే మనవిచేసుకోవలసినది. లేనంతట ఏక్సుపార్టీగా తీర్మానం కాబడును.

చిత్తూరు 8-12-48. శ్రీ ఏ. వి. శ్రీనివాసాచార్లు, వాది వకీలు.

కెయిరో విద్యార్థులపై కొరడాల ప్రయోగం

కెయిరో, డిశెంబర్ 8—

ఈజిప్షియన్ ప్రధాని నొక్రాషీ పాషా కార్యాలయందగ్గర నేడు విన్యాసాలు జరిపిన విద్యార్థులు—ముఖ్యంగా యువతులను-చెదరగొట్టడానికి పోలీసులు, ఆక్సిక్ దళాలు కొరడాలను ఉపయోగించారు.

ప్రదర్శకులు "ప్రభుత్వం నశించాలి" అని కేకలు వేసి, శనివారంనాడు విర్బంధించబడిన విద్యార్థులను విడుదల చెయ్యవలసినదని కోరారు.

శనివారంనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలలోనే పోలీసు ఉద్యోగి పకుంబా పాషా హతుడైనాడు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 డిసెంబర్ 8, బుధవారం

నేటి ప్రపంచం

ఏ అంతర్జాతీయ సంస్థ వరిఢవిల్లడానికైనా ప్రథమావశ్యకత,—అంతర్జాతీయ దృక్పథం.

ఖండాలు భిన్నమైనవి కావచ్చు; దేశాలు భిన్నమైనవి కావచ్చు; జాతి మతాలు భిన్నమైనవి కావచ్చు; భాషా సంస్కృతులు భిన్నమైనవి కావచ్చు. అయినా, "ఏక ప్రపంచం, ఏక కుటుంబం" అనే భావం లేని నాడు ప్రపంచానికి శాంతి కలదా? మానవ కల్యాణం కలదా?

అయినా, మిత్రరాజ్య సమితి పారిస్‌లో సాగిస్తున్న దీర్ఘ సమావేశం చర్చలను కంచుకాగడాతో వెదకినా, ఈ భావం కానరాదు.

ఆ సమావేశంలో ఏ సమస్య చర్చకు వస్తున్నా, దాన్ని పూర్వ పశ్చిమార్థ గోళాల దృక్పథంనుంచి, లేదా, శ్వేత, శ్వేతేతర జాతుల దృక్పథం నుంచి, లేదా తూర్పు, పశ్చిమ యూరప్‌ల దృక్పథం నుంచి పరిశీలించడమే జరుగుతున్నది.

ఈ పరిశీలన కనీసం ఇంతటి విశాల దృక్పథంతో జరిగినా, అది కొంత మేలే. కాని, అదికూడా పూజ్యమే.

ఇందుకు తార్కాణాలు కావాలంటే ఎన్నింటిని పేర్కొనలేము?

జర్మనీ విషయంలో తూర్పు, పశ్చిమయూరప్‌ల విభేదాలే కాకుండా, ఫ్రెంచి, ఆంగ్లో-అమెరికన్ విభేదాలు సయితం లేవా?

నైరుతి ఆఫ్రికా సమస్య విషయంలో శ్వేత శ్వేతేతర విభేదాలే కాక, అన్యంకూడా లేవా? శ్వేతేతర ప్రపంచానికి చెందిన అరబ్ రాజ్యాలు ఆ సమస్యలో దక్షిణాఫ్రికాను సమర్థించలేదా?

పాలస్తీనా విషయంలో బ్రిటన్, అమెరికాలమధ్యనే విభేదాలు లేవా?

ఇంతేకాదు, శ్రీమతి విజయలక్ష్మి నిన్న పారిస్‌లో చేసిన ప్రకటన ప్రకారం, జాతీయ విభేదాల దృక్పథం నుంచి మాత్రమే కాకుండా, వ్యక్తిగత విద్వేషాల దృక్పథం నుంచి సయితం ప్రస్తుతం అంతర్జాతీయ సమస్యలను చర్చించడం సంభవిస్తున్నది.

అయినప్పుడు, ఇంతకాలంగా పారిస్‌లో సమావేశాన్ని జరుపుతూ కూడా మిత్రరాజ్య సమితి ఒక్క సమస్యనైనా సంతృప్తికరంగా పరిష్కరించలేక పోవడం ఆశ్చర్యం కాదుగదా?

ప్రస్తుత శోచనీయస్థితిని చూడగా, శ్రీమతి విజయలక్ష్మి పేర్కొన్నట్టు, "గత యుద్ధపు ఘోరానుభవాలను ప్రపంచం ఇంత త్వరలోనే విస్మరించిందా?" అనే అనుమానం ఎవరికైనా కలగడం సహజమే.

ఏమైనా, ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను పరికించగా అప్పుడప్పుడు నిస్పృహ—నిర్వేదం—కలగక తప్పదు.

ప్రధాని పండిట్ నెహ్రూ నిన్న న్యూ ఢిల్లీలో "సెంట్రల్ ఇరిగేషన్ బోర్డు" వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నట్టు, ప్రతి మానవునికి సుఖజీవనాన్ని కూర్చడానికి ప్రపంచ సంపత్తి చాలదని ఒకప్పుడు నిజంగానే అనిపించేది. కాని, ఇటీవల ప్రకృతిశక్తులను మానవుడు వశీకృతం చేసుకొనగలిగినందున ఈనాడు ఏ మానవుడు దారిద్ర్యానికీ, దైన్యానికీ పాల్పడవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. అందరికీ సుఖీకం, అందరికీ సౌఖ్యం— ఇవి ఈనాడు సుసాధ్య విషయాలే.

కాని, పండిట్ నెహ్రూయే చెప్పినట్టు, అశేష ప్రపంచ సంపత్తిని మానవజాతి సౌభాగ్యానికి వినియోగించడానికి నిర్మాణాత్మక కృషి జరగడానికి మారుగా, నేడు విధ్వంసకాండ కొనసాగుతున్నది. ఇందువల్ల దీన్ని మానవ చరిత్రలో "ఆత్మవిధ్వంసక శకం"గా పేర్కొనవలసి రావడం—పేర్కొనడానికి ఎవరైనా మిగిలితే—తప్పదేమో కూడా!

ఈ భయం అకారణమైనదని హిరోషిమా, నగాసకీల పైనపడిన ఆ యాటంబాంబుల ప్రతిధ్వనులు సమసిపోకముందే ఎవరనగలరు? ఈ సంశయం నిర్హేతుకమైనదని ఆ రెండు జాపనీస్ నగరాలను నేలముట్టించిన యాటంబాంబులు ఇప్పటి వాటిముందు "నేల టపాకాయలను" పోలినవనే వార్తలను వింటున్నవారెవరు అనగలరు?

అయినా, ప్రపంచానికేమి— మానవజాతికేమి— భవిష్యత్తు కలదనుకొనడానికి ఆశాలేశం లేకపోలేదు. ఈ ఆశాలేశం ఫలించడం,—గాంధీజీ దివ్యవాణిని కనీసం ప్రాచ్యఖండమైనా వినగలిగితేనే; ఆయన అడుగుజాడలలో నడవడానికి అదైనా ప్రయత్నిస్తేనే.

బొంబాయి ఓడరేవు కార్మికుల సమ్మె

తమ నాయకుల అరెస్టు కారణంగా

బొంబాయి, డిసెంబర్ 7—

బొంబాయి ప్రజా శాంతిరక్షణ చట్టం ప్రకారం గతరాత్రి ఎనిమిది కార్మిక నాయకులు అరెస్టు చేయడంతో నేటి ఉదయం 15,000 మంది రేవు కార్మికులు హఠాత్తుగా సమ్మెచేశారు.

రేవు కార్మికుల సంఘం కార్యదర్శి శ్రీ డి. మెల్లో నాదిర్‌షా గోడర్, శ్రీ కె. ఎ. దాన్ (సహాయకార్యదర్శులు) ఆయిదుగురు కార్యవర్గ సభ్యులు గత రాత్రి అరెస్టు చేయబడ్డారు. బొంబాయి రేవులో పోలీసు బందోబస్తు చేయబడింది. ఆయిదువేలమంది కార్మికులు ఊరేగింపుగా బయలుదేరి హోం శాఖామంత్రిని కలుసుకొని తమ నాయకులను విడుదలచేయాలని కోరారు. కార్మికులు వెంటనే తమ పనులకు హాజరుకావాలని ఆయన చెప్పాడని తెలుస్తున్నది. బొంబాయి సెక్రటేరియట్‌లోకూడా పోలీసు బందోబస్తు చేయబడింది.

అక్టోబరునెలలో బొంబాయి రేవు కార్మికుల సమ్మెచేసిన సంగతి పాఠకులకు విదితమే. 20,000 మంది కార్మికులు వారంరోజులపాటు ఆసమ్మెలో పాల్గొన్నారు. బొంబాయి ఓడరేవు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె జరిగింది. ఆసమ్మె వివాద పరిష్కారసందర్భంలో కార్మిక సంఘం తమ కోర్కెలు తీర్చనిచో తిరిగి సమ్మె చేస్తామని బెదరించిందని తెలుస్తున్నది.

మతసంస్థల ఆస్తిపాస్తుల నిర్వహణకు స్వేచ్ఛ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు నేడు తిరిగి రాజ్యాంగపు ముసాయిదాపై చర్చ ప్రారంభించింది.

డాక్టర్ అంబేద్కర్ సూచనపై పౌరుల ప్రాణరక్షణకు, స్వాతంత్ర్య రక్షణకు, న్యాయపాలనకు సంబంధించిన సూత్రాలపై చర్చ వాయిదా వెయ్యబడింది.

మత వ్యవహారాలను, మత, ధర్మాదాయ సంస్థలకు చెందిన ఆస్తిపాస్తులను నిర్వహించుకోడానికి పౌరులకు స్వాతంత్ర్యమిచ్చే సూత్రాన్ని రాజ్యాంగ పరిషత్తు నేడు ఆమోదించింది.

రాజపుత్రస్థానంలోని సంస్థానాల ఏకీకరణ

శ్రీ వి. పి. మీనన్ కృషి

జయపూర్, డిసెంబర్ 8—

రాజపుత్రస్థాన సంస్థానాలను ఏకీకరణ విషయమై ప్రారంభమైన కాయబారాలు ఇంకా ఒకదరికి రాలేదు.

శ్రీ వి. పి. మీనన్ (సంస్థానాల శాఖ సలహాదారు) శుక్రవారం సాయంకాలం ఇక్కడికి వచ్చి, రాజపుత్రస్థానంలోని రాజకీయ నాయకులతోను సంస్థానాధీశులతోను సంప్రతించాడు. ఆయితే ఏకారణంవల్లనో అత్యవసరంగా ఆయన ఢిల్లీ వచ్చిందో తెలియడం లేదు, శ్రీ మీనన్ బికనీరుకు వెళ్ళి, ప్రత్యేక విమానంలో ఇక్కడికి మరలివస్తాడు. ఆయన రేపు జయపూర్ మహారాజాతోను, దివాన్ తోను, ఢిల్లీకి వెళ్ళి అక్కడి రాజకీయ నాయకులతో సంప్రతించనున్నాడు.

గాంధీనగర్, డిసెంబర్ 8—

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జయపూర్ కాంగ్రెసుకు హాజరుకావడం ఎంతమాత్రమూ సంభవం కాదని నేసు ప కాంగ్రెస్ కోశాధికారి శ్రీ కమల్ నయన్ బజాజ్‌కు బజాజ్ వాడి (వర్ధా) నుంచి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

"గాంధీనగర్" డిసెంబర్ 10 వ తేదీకి పూర్తికాగలదట

గాంధీనగర్ (జయపూర్), డిసెంబర్ 8—

ప్రస్తుతం జయపూర్ కాంగ్రెస్ మహాసభ జరగనున్న ప్రదేశం "గాంధీనగర్" ఒకప్పుడు నిరుపడిన భూమియైనా, నేడు చైతన్యంతో ఉట్టిపడుతున్నది. దీనిని రమ్యతరమైన పట్టణ ప్రాంతంగా చేయడానికి దాదాపు పదివేలమంది కార్మికులు వేడిక్కడ పనిచేస్తున్నారు.

అఖిలిండియా కాంగ్రెస్ కమిటి డెలిగేట్లకు, కాంగ్రెస్ నాయకులకు, ప్రేక్షకులకు, పత్రికా ప్రతినిధులకు, వాలంటీర్లకు, ప్రదాసులకు బస ఏర్పాట్లు పూర్తి అయినవి. ఇక 15 వేలమంది గ్రామస్థులకు, రైతులకు వసతి సౌకర్యానికై కుటీరాలు నిర్మిస్తున్నారు. కుటుంబాలతో నివసించే వారికి 500 కుటీరాలు నిర్మిస్తున్నారు.

నిన్న కాన్పూర్ నుంచి స్పెషల్ ట్రెయినులో గాంధీనగరకు 500 డేరాలు వేయడానికి కావలసిన సామగ్రిని తీసుకువచ్చారు. మరి 12,000 డేరాలు కూడా ఇక్కడ వేస్తారు.

ఇక్కడ ఒక చక్కని టెలిగ్రాఫ్ ఆఫీసు. 200 టెలిఫోన్ కనెక్షన్లతో ఒక టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి, ఒక పెద్ద తపాలాఫీసు స్థాపించబడి అప్పుడే పని చేస్తున్నవి. "గాంధీనగర్"కు విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం ఒక పవర్‌హౌస్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తున్నారు.

జయపూర్ నగరంనుంచి "గాంధీనగర్"కు మంచినీరు సరఫరా చేస్తారు. ఈ సందర్భంలో కొళాయిలు అమర్చడానికై కలకత్తానుంచి ఒక లక్ష 25 వేల కొళాయిలు గొట్టాలను తెప్పించారు.

55 ద్వారాలు

ఈ "గాంధీనగర్"కు 55 ద్వారాలుంటాయి వాటిలో ప్రధాన ద్వారానికి సేఠ్ జమ్నలాల్ బజాజ్ జ్ఞాపకార్థం "బజాజ్ ద్వారం" అని పేరు పెట్టారు. "గాంధీనగర్" మధ్యన "జండా చౌక్" వున్నది. జయపూర్ కాంగ్రెస్‌కు అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు ఈ జెండాచౌక్‌లో డిసెంబర్ 16 వ తేదీ ఉదయం జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠ చేస్తారు ఇక్కడ 55 అడుగుల ఎత్తుగల పతాకస్తంభం నిర్మించబడినది. ఈ "జెండాచౌక్" వద్ద మూడు లక్షలమంది సమావేశం కావడానికి స్థలం కలదు.

5000 మంది వాలంటీర్లు

వాలంటీర్ దళాలకు అధిపతి జయపూర్ ప్రధాని శ్రీ జయనారాయణ్ వ్యాస్. ఆయన నాయకత్వం కింద అయిదువేలమంది వాలంటీర్లు (4,000 మంది పురుషులు, 1,000 స్త్రీలు) ఈ కాంగ్రెస్ సభ సందర్భంలో పనిచేస్తుంటారు.

బహిరంగ సమావేశం, విషయనిర్ణయ సభలు జరిగే మండపాల నిర్మాణం ఇంకా సాగుతున్నది. బహిరంగసభ జరిగే మండపంలో మూడు లక్షల మంది, విషయనిర్ణయ సభ జరిగే మండపంలో 25,000 మంది సమకూడడానికి స్థలం కలదు. బహిరంగసభ జరిగే మండపంలో 15 అడుగుల ఎత్తున రమ్యాలంకృతమైన వేదికను నిర్మిస్తున్నారు.

మహారణ్య ప్రాంతంలో ఒక బీడుపడిన నిర్జన ప్రదేశాన్ని రెండునెలల వ్యవధిలోపున కడు రమ్యమైన పట్టణ ప్రాంతంగా మార్చగలిగినందుకు నిర్మాణ సంఘంవారు ప్రశంసార్హులౌతున్నారు.

"గాంధీ నగర్" నిర్మాణానికి పూనుకుని పనిచేస్తున్న కార్మికులలో హెచ్చుమంది సింధు నుంచి వచ్చిన శరణార్థులు, జయపూర్ పరిసరాలలోని గ్రామస్థులుకూడా ఇందుకు తోడ్పడుతున్నారు. 50 మంది ఓవర్‌సీర్ల ఇంజనీర్ల పర్యవేక్షణకింద దాదాపు 6,000 మంది కార్మికులు వారంరోజులుగా ఉదయంనుంచి రాత్రి బాగా చీకటి పడేవరకు ఒక్కపెట్టున ఇక్కడ పనిచేస్తున్నారు

భారతదేశం కర్తవ్యం

జస్టిస్ రాధావినోద్‌పాల్ సూచన

కలకత్తా, డిసెంబర్ 5—

"ప్రపంచ పరిస్థితులు ఏ విధంగా పరిణమిస్తున్నాసరే సక్రమమార్గం చూపడం భారతదేశానికి కర్తవ్యం" అని అంతర్జాతీయ న్యాయస్థానంలో ఇండియా తరఫున జడ్జీగా వ్యవహరించిన శ్రీ ఆర్. బి. పాల్ నిన్న ఒక సన్మాన సభలో ఉపన్యసిస్తూ అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"మానవుని పరిపరివిధాల కలవరపరుస్తున్న నేటి జీవిత సమస్యలకు భారతీయుల తత్వదృష్టి, భారతీయ విజ్ఞానమే సముచిత పరిష్కారమార్గం చూపగలదు. ఒకరిపై మరొకరు అధికారం చెయ్యకుండా సమైక్యతను సాధించడం ఎలాగో భారతీయులకే తెలుసు"

పంట తెగుళ్ల నిర్మూలన

వ్యవసాయశాఖ పరిశోధన

మద్రాస్, డిశెంబర్ 8—

"జాసిడ్స్" అనే ఒకరకం పరిపంట తెగుళ్ళను నిర్మూలించడానికి వ్యవసాయశాఖ వారు కొత్తపద్ధతిని కనిపెట్టారు. డి. డి. టి పొడిని ఒక నిష్పత్తిప్రకారం పీక్కలోకలిపి మొక్కలపై చల్లగా రెండురోజులలో తెగుళ్ళు నిర్మూలనమైన వట. ఎకరం పంటపై పొడి చల్లడానికి ఆరు రూపాయలు మాత్రమే ఖర్చుకాగలదని అంచనా వేయబడింది.

ఈ సందర్భంలో దక్షిణాదిలోని కొన్ని ప్రాంతాలలో వ్యవసాయశాఖవారు జరిపిన పరిశోధనలు ఫలప్రదమైనవి.

పుదుచ్చేరి, డిశెంబర్ 4—

పుదుచ్చేరి మునిసిపాలిటీ మేయర్లుగా ఎన్నికైన ముగ్గురు మేయర్లు, ఫ్రెంచి - ఇండియా ఇండియన్ యూనియన్‌లో లీనంకావడాన్ని బలపరుస్తామని వాగ్దానం చేశారని డెమొక్రాటిక్ పార్టీ పత్రిక "పీపుల్సువాయిస్" వ్రాసింది ఈ ముగ్గురు మేయర్లు సోషలిస్టు అభ్యర్థులుగా ఎన్నికలో గెలుపొందారు.

"కళాశాలలలో డిటెన్షన్ తగదు"

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉపసంఘం నివేదిక

వాల్తేర్, డిశెంబర్ 5—

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వున్న కళాశాలలో విద్యార్థుల సమ్మెలకు ప్రధాన కారణం, విద్యార్థులను పరీక్షలకు పంపకుండా డెటెయిన్ చేయడమేననే ఆరోపణను పరిశీలించడంకోసం విరుడు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎకడెమిక్ కౌన్సిల్ నియమించిన ఉపసంఘం అందజేసిన నివేదికను ఈ నెల 10 వ తేదీన జరుగనున్న ఎకడెమిక్ కౌన్సిల్ సమావేశంలో విశ్వవిద్యాలయోపాధ్యక్షుడు చర్చకు పెడతాడని తెలుస్తున్నది. ఉపసంఘంలో ఆచార్య వి. ఎస్. కృష్ణ, డాక్టర్ ఎ. ఎల్. నారాయణ్, శ్రీ ఎస్. పార్థసారథి నాయుడు గారలు సభ్యులు.

అనుబంధ కళాశాలల పరిస్థితిని పరిశీలించడం కోసం ఒక ఉపసంఘాన్ని నియమించాలని చేసిన సిఫార్సులనుగురించి చర్చించాలని డాక్టర్ ఎ. ఎల్. నారాయణగారు ఎకడెమిక్ కౌన్సిల్‌లో ప్రతిపాదిన్నారు.

పై ఉపసంఘం తన నివేదికలో సమ్మెలకన్నిటికి డిటెన్షన్ మాత్రమే కారణం కాదు అంటూ ఇలా వ్రాసింది.

ఆ నివేదికలో ఇంకా ఇలా వుంది.

డిటెయిన్ చేయడం సహజంగానే అభిలషణీయం కాదు గనుక డిటెన్షన్ కారణాలను తొలగించడం ద్వారా దానిని తొలగించాలనే వుద్దేశంతోనే "సమ్మెలకు ప్రధానకారణం డిటెన్షన్" అని కళాశాలల నివేదికలలో సూచించబడింది. ఏవిధంగా చూచినా డిటెన్షన్‌కుగల కారణాలను గురించి పరిశీలించడం అవసరం.

"ఎందరెందరు విద్యార్థులు డిటెయిన్ చేయబడేది ఈసంఖ్య ఆయాకాలాలను బట్టి మారుతూ వుండేది. ఒకచోట చదువుతూవుండే విద్యార్థులకు మరొకచోట చదువుతూవుండే విద్యార్థులకు శక్తిసామర్థ్యాలు మారుతూ వుంటాయనడంలో అర్థంలేదు. ఇదివరలో గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించిన కళాశాలలు కొన్ని అందరూ విద్యార్థులనూ పరీక్షలకు పంపుతునే వున్నవి. దీనినిబట్టి చూస్తే కేవలం డిటెన్షన్‌వల్లనే విద్యాప్రమాణాలను నిలబెట్టగలమనుకోవడం పొరపాటు. విద్యాప్రమాణాన్ని నిలబెట్టడంలో ఈ డిటెన్షన్లు ప్రధానాంశం కాజాలవని ఋజువవుతున్నది.

పాఠాలన్నీ చదివి, కోర్సు అంతాపూర్తిచేసి పరీక్షకు అర్హులని విద్యార్థులను డిటెయిన్ చేస్తూ, కనీసం పాఠాలకు పూర్తిగా హాజరు కాని విద్యార్థులకు మాత్రం అసౌకర్యం కలుగచేయవలసిందని సిఫారసు చెయ్యడం జరుగుతున్నది.

మరొకసంగతి, ముందు పేర్కొన్న అంశాలకు సంబంధించినంతవరకు అన్ని కళాశాలలోను ఒక పద్ధతి అవలంబించబడడంలేదు. యూనివర్సిటీ పరీక్షలకు ముందు సెలక్షన్ పరీక్షలు జరపడం ఆయా కాలేజీల అంతరంగ వ్యవహారమని విశ్వవిద్యాలయాధికారులు భావించడమే ఇందుకు ప్రధానకారణం కావచ్చు. 1938 లో వైస్ ఛాన్సెలర్ ఒక సర్క్యులర్ పంపుతూ సెలక్షను పరీక్షలను గురించి పూర్తిగా చర్చించామని అందులో మేలుకంటే కీడే ఎక్కువగా వున్నదని ఆ చర్చలలో స్పష్టమైందని వ్రాశారు. ఈ సందర్భంలో వైస్ ఛాన్సెలర్ ఒక సూచనచేస్తూ దానిని అమలు జరపవలసిన బాధ్యత ప్రిన్సిపాల్ ఇష్టానికి వదలిపెట్టారు. విద్యార్థుల అక్రమ ప్రవర్తనకు ఎప్పటికప్పుడే తగు బాధ్యత తీసుకొంటే సరిపోయేదానికి, బదులుగా అన్నింటికి కలిపి ఏటి చివర సర్టిఫికేట్లను త్రొక్కిపట్టడం చాలా దారుణం. ఎంతో శోచనీయం. అని కూడా వైస్‌ఛాన్సెలర్ ఆ సర్క్యులర్‌లో సూచించాడని ఈ ఉత్తమ సూచనకు అమలు జరపడానికివీలుగా విద్యార్థుల ప్రవర్తనాదికములను గురించి ఉపాధ్యాయుల పర్యవేక్షణ మరింత శ్రద్ధగా జరగడం ఎంతో అవసరం. ఇందువల్లఖర్చు ఎక్కువ కావచ్చు. కాని విద్యా విషయకమైన పురోగతికి మనం ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవలసి వున్నందున అన్నివిధాల ఖర్చును భరించడానికి తగు ఏర్పాటులు చేయవలసివున్నది.

ఈ డిటెన్షన్ల సమస్య అంత సులభసాధ్యమైనదీ, ఇతర వాటితో సంబంధం లేనిదీకాదు అనుబంధ కళాశాలల ఆర్థిక స్తోమతకు, ఇతర పరిపాలనా దికములకు సంబంధించిన ముఖ్య సమస్యఇది. అందువల్ల ఈ అనుబంధ కళాశాలల పరిస్థితులను పరిశీలించడానికి ఇంకొక కమిటీనో కమిషన్‌నో నియమించి, వాటి పరిస్థితులతోపాటు ఆనర్సు, పోస్టు గ్రాడ్యుయేట్ తరగతుల క్రింది తరగతులలో బోధింపబడే యావత్తు విశ్వవిద్యాలయ విద్యనుగురించి పరిశీలించడానికి తగు ఏర్పాట్లు చేయవలసిందని మేము సిఫారసు చేస్తున్నాము.

మధ్యభారతంలో ప్రత్యేక న్యాయస్థానం

కార్మిక వివాదాల పరిష్కారం నిమిత్తం

ఇండోర్, డిశెంబర్ 8—

పారిశ్రామిక వివాదాల పరిష్కారం నిమిత్తం మధ్యభారత యూనియన్‌లో నేడొక న్యాయస్థానం నెలకొల్పబడింది.

పండిట్ నెహ్రూ

డిసెంబర్ 8 వ తేదీని డెహ్రాడూన్‌కు ఆగమనం

డెహ్రాడూన్, డిసెంబర్ 8—

ఇండియాప్రధాని పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ, డిసెంబర్ 8 వ తేదీరాత్రి డెహ్రాడూన్‌కు రాగలడని తెలుస్తున్నది

ఆయన ఇండియన్ మిలిటరీ అకెడమి కెడెట్ల ప్రదర్శనంలో డిసెంబరు 9 వ తేదీ మధ్యాహ్నం ప్రసంగించగలడని తెలుస్తున్నది.

ప్రాజెక్టుల నిర్మాణం

"ఇన్‌ఫ్లేషన్ కారణంగా అసలే వాయిదా తగదు"

శ్రీ కోసల హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశెంబర్ 8—

"ఇండియాలో ప్రధానమైన నాలుగు మేజర్ ప్రాజెక్టుల నిర్మాణానికి పని ప్రారంభించబడింది. మరికొన్ని ప్రాజెక్టుల నిర్మాణానికి కావలసిన కార్యక్రమాలన్నీ సిద్ధం చేయబడినవి సంస్థానాలలోని అనేక ప్రాంతాలలో ప్రాజెక్టుల నిర్మాణానికి పరిశీలనలు జరుగుతున్నవి" అని సెంట్రల్ ఇరిగేషన్ బోర్డు ప్రెసిడెంటు శ్రీ ఎ. ఎన్. కోసల, నేడు జరిగిన ఇరిగేషన్ బోర్డు 19 వ సమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పారు. బోర్డు సభ్యులకు, సమావేశానికి ప్రారంభోత్సవం చేసిన ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు స్వాగతం చెప్పారు.

మద్రాసులో తుంగభద్ర ప్రాజెక్టు, తూర్పు పంజాబులో భక్రా ప్రాజెక్టు, బీహారు-పశ్చిమ బెంగాలులోని దామోదర ప్రాజెక్టు, ఒరిస్సాలోని హిరాకుడ్ ప్రాజెక్టు నిర్మాణం ప్రస్తుతం జరుగుతున్నదని వివరించారు.

ఇండియాలోని నదీజల వినియోగ సౌకర్యాలను అభివృద్ధి చేయడానికిగల మార్గాలను పరిశోధించి ప్రచురించిన గ్రంథకర్తలకు ఒక మెడల్‌ను బహూకరించాలని బోర్డు కార్య నిర్వాహకవర్గం నిర్ణయించిందనికూడా శ్రీ కోసల ప్రకటించాడు.

ఇరిగేషన్ సౌకర్యాలు, వరదల నివారణ, హైడ్రో - విద్యుచ్ఛక్తి, నౌకా వ్యాపారం మొదలగు వానిని దేశం అంతటా ప్రాంతీయ ప్రాతిపదికలలో అభివృద్ధికి తీసుకొనిరావడానికితయారు చేయబడిన ప్రణాళికలు పరిశీలింపబడి, ప్రభుత్వ ఆమోదాన్ని పొందినవని కూడా తెలియజేశాడు,

పైన వివరించిన మేజర్ ప్రాజెక్టులలో ఏ ఒక్కటి పూర్తి ఆయినప్పటికీ, దేశంలోని ఆహారం కొరత తీరగలదని, ఆర్థిక పునరుజ్జీవన కరమైన పరిశ్రమలు పెంపొంద గలవని కూడా వివరించాడు.

భక్రా, రామపాదసాగర మొదలగు స్కీములకు వంద కోట్ల రూపాయల చొప్పున కావలసిన అవసరం వున్నదని అంటూ, ముందుముందు దేశంలో వ్యవసాయక, పారిశ్రామిక పురోభివృద్ధినిబట్టి, నదీ జలాల సంపూర్ణ వినియోగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి కేంద్రంలో ప్రత్యేక "పోరుఫోలియో" వుండవలసిన అవసరం వున్నదని ఉద్ఘాటించాడు.

ప్రాజెక్టులకు సంబంధించిన స్కీములను అమలు పరచడంలోగల ఆటంకాలను వివరిస్తూ, ఇన్‌ఫ్లేషన్‌వలన, ఉక్కు, సిమెంటు మొదలగు అత్యవసర సరుకుల కొరత, రవాణా సౌకర్యాలలోపలి నిపుణులైన పనివారి కొరత, కొన్ని కొన్ని ప్రాంతాలలో అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతను గుర్తించకుండా వ్యవహరించడం మొదలగువానిని గురించి పేర్కొన్నాడు.

"ఇన్‌ఫ్లేషన్ ప్రమాదనివారణ కారణంగా అధికోత్పత్తికి సహాయం చేయగల ప్రణాళికలను అపుచేయవలసిన అవసరంలేదు. అదనంగావున్న కొనుగోలుశక్తిని స్తంభింపచేసి, అధికోత్పత్తి ప్రయోగాలకు ఇది వినియోగపడేట్టుచూస్తూ నిపుణులైనవారికి తగిన అవకాశాలు కలిగించడంతో ప్రాజెక్టుల నిర్మాణానికి ఇన్‌ఫ్లేషన్ బెడదను పరిగణించవలసిన అవసరంవుండదు" అని కూడా అన్నాడు.

"ఇన్‌ఫ్లేషన్ దృష్ట్యా ముందు ఏ కార్యక్రమాలను అమలుపరచాలి. అన్న విషయంలో ఈ పరుసను పాటించాలి. నదీజలాల పూర్తి వినియోగం. దానివలన వరదలబెడద తప్పుతుంది. ఇరిగేషన్ సౌకర్యాలు హెచ్చుకాగలవు. ఆహారపదార్థాల అధికోత్పత్తికి అవకాశం కలుగుతుంది. హైడ్రో విద్యుచ్ఛక్తి వలన పరిశ్రమలు అభివృద్ధి జరుగుతుంది.

"తరువాత హైడ్రో-విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యంత్రాలు ఇనుము, ఉక్కు ఫ్యాక్టరీలు, సిమెంటు మిల్లులు, పెట్రోలు, ఎరువులు, కృత్రిమంగా తయారుచేయడానికి కృషిజరగాలి. వీనితోపాటు నుడిసరుకులు లభ్యమగు ప్రాంతాలకు పారిశ్రామిక కేంద్రాలకు మధ్య చక్కని రవాణా సౌకర్యాలు జరగాలి అని కూడా ఉద్ఘాటించాడు.

ఒకేదఫా అన్ని ప్రాజెక్టుల పనిని ప్రారంభించడంకంటె ఒక్కొక్కప్రాజెక్టు ఒక్కొక్కటి ఎంచి ముందుగా ప్రారంభించి మొత్తంమీద అన్ని ప్రణాళికలు సమష్టిగా అమలు జరిగేట్టు చూడడం అత్యవసరం అనికూడా సూచించాడు.

భారతదేశంలో మహిళలకు మన్నన

డాక్టర్ పట్టాభి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిశెంబర్ 5—

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు తనను సన్మానించడానికి నేడు జరుపబడిన ఒక సభలో ప్రసంగిస్తూ, భారత మహిళలు ఇతర దేశాల మహిళలు కని ఎరుగని స్వాతంత్ర్యాలను, సౌకర్యాలను, మన్ననలను పొందుతారని ఉద్ఘాటించారు. ఉదాహరణకు, భారతదేశంలో తప్ప మరెక్కడా మహిళలు మంత్రులుగాను, గవర్నర్లుగాను రాయబారులుగాను లేరని, భారత మహిళలకు వోటింగ్ హక్కు ఇవ్వబడిందని, వోటింగ్ హక్కుకోసం బ్రిటన్‌లో స్త్రీలు చాలాకాలంవరకు పోరాడ వలసివచ్చిందని ఆయన అన్నారు. కాగా, భారతమహిళలు ప్రభుత్వోద్యోగాలలో చేరడానికి కలతని వాన్ని కోల్పోరాదని హెచ్చరించారు.

అస్సాంలో టెలిప్రింటర్ కార్యాలయం

గౌహతి డిశెంబర్ 8—

గౌహతిలో నేడు రాయిటర్ టెలిప్రింటర్ కార్యాలయం నెలకొల్పబడింది. ఈ సందర్భంలో అస్సాం గవర్నర్ సర్ అక్బర్ హైదరీ, ప్రధాని శ్రీ గోపీనాథ బార్డోలాయి, ఆర్థిక శాఖామంత్రి శ్రీ బిష్ణురాం మేధీ మున్నగువారు శుభ సందేశాలు పంపారు.

మద్రాసు వార్తలు

చెన్నపురిలో బస్సురేట్లను పునర్నిర్ణయించడం వల్ల ప్రభుత్వానికి రోజూ వచ్చే ఆదాయం పెరిగి నదీ.లేవని ఇదమిత్థంగా ఇప్పటికి చెప్పలేమని మిస్టర్ పి. సి. మాథ్యూస్ సోమవారంనాడు "ఆంధ్ర ప్రభ" విలేఖరితో ప్రసంగిస్తూ అన్నాడు. ఇదివరకు, ఇప్పుడూ కూడా రోజూ వచ్చే ఆదాయం 20,000 రూపాయలకు ఒక వెయ్యి అటో, యిటో వుంటున్నదట.

• • •

ఊర్పువని శాఖను మద్రాస్ కార్పొరేషన్ ఆరోగ్య శాఖనుంచి వేరుచేసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హోదాకల ఒక ఆఫీసరుకు అప్పగించాలని శ్రీ వి నరసింహంగారు (కార్పొరేషన్ కమిషనర్) సిటీ కౌన్సిలుకు ఒక ప్రతిపాదన చేశారు.

• • •

నవంబర్ 27 వ తేదీవరకు చెన్నపురిలోని మూడు ఆశ్రయాల కేంద్రాలలోను మొత్తం 3,780 మంది శరణార్థులకు ఆశ్రయం యివ్వబడిందని ప్రభుత్వం ప్రకటించింది.

• • •

ఒకమారు ముద్రవేసిన తపాలా బిళ్ళలను తిరిగి వాడినారనే నేరంకింద సిటీ పోలీసులు సోమవారంనాడు ప్యారీ కంపెనీకిచెందిన ముగ్గురు పనివారలను అరెస్టు చేశారు.

• • •

ఇంజనీరింగ్‌విద్యార్థులు కేవలం పరీక్షలదృష్ట్యా పుస్తకాలు చదవక ఎక్కువ విజ్ఞానం సంపాదించాలనే కాంక్షతో తీవ్రంగా కృషిచేసి తాము సంపాదించిన విజ్ఞానాన్ని దేశాభ్యుదయానికి వినియోగించాలని మంత్రి టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్ సోమవారంనాడు గిండీ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఒక సమావేశంలో ఉద్బోధించాడు.

చీరాలలో ఆకటి మరణాలు

నూలు కొరత మూలంగా కాదని ప్రభుత్వం ప్రకటన

మద్రాస్, డిశెంబర్ 8—

చీరాలలో నూలుకొరత మూలంగా జీవనం గడవక నలుగురు మరణించారని ఆలీకల పత్రికల ప్రచురించిన వార్తలు నిజం కావని మద్రాస్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది. గుంటూరు జిల్లా కలెక్టర్ చీరాల వెళ్ళి స్వయంగా విచారించగా ఇద్దరు అతిసారంవల్ల, ఒకరు పురిటిలో జబ్బుచేసి, మరి ఒకరు వార్ధక్యంవల్ల మరణించారని తెలియవచ్చిందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

చీరాలలో నూలు కొంత కొరతగానే వున్నదని, తగినంత కోటా వెంటనే పంపడానికి ఇదివరకే తగు చర్యలు తీసుకొనబడినవని ప్రభుత్వ ప్రకటనలో వివరించేసింది.

డాక్టర్ హబీబుల్లా హత్యకేసు విచారణ

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 411-ఏ సెక్షన్‌గురించి తిరిగి ప్రస్తావన

మద్రాసు, డిశెంబర్ 6—

డాక్టర్ హబీబుల్లా హత్యకేసుపై నేడు మద్రాసు హైకోర్టులో విచారణ జరిగిన సందర్భంలో క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 411-ఎ సెక్షన్ గురించి తిరిగి ప్రస్తావించబడింది. నేటి విచారణలో మొదటి ముద్దాయి మిస్టర్ సదేసియల్ తరఫువాది శ్రీ కె. ఎస్. జయరామ అయ్యర్ వాదనలు పునః ప్రారంభించాడు.

ఇంతకు పూర్వం సెషన్స్‌జడ్జి విచారణ జరిపినప్పుడు జూరీ సభ్యులకు ఆయన తెలియజేసిన ఆరోపణలలో కొన్నిభాగాలను ముద్దాయి తరఫువాది చదువ నారంభించాడు,

ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని సర్ లయనల్ హార్విల్ (జడ్జి) సూచించగా క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 411-ఎ, 411-బి సెక్షన్ల ప్రకారం అప్పీలు చేసుకోడానికి తమకు అనుమతి యివ్వబడిందని, వాస్తవిక విషయాలనుబట్టిచూస్తే కేసు గెలుపొందదని జడ్జీలు భావించిన పక్షంలో న్యాయశాస్త్రానికి సంబంధించిన విషయాలను ఆధారంగా తీసుకొని వాదనలు చేయడానికి తనకు తగు సదుపాయం వున్నదని శ్రీ జయరామ అయ్యర్ వ్రాశాడు.

సెషన్స్‌విచారణజరిగినప్పుడు జూరీ సభ్యులకు కొన్ని విషయాలను తప్పుగా చెప్పినారని, లేదా కొన్ని విషయాలను మరుగు పరచినారని ఋజువు చేసి ఆ సభ్యులకు వాస్తవిక విషయాలను కళ్ళకు కట్టినట్లు చెప్పినట్లయితే వారి తీర్పు వేరేవిధంగా వుండేదని వాదించడానికి తనకు సర్వహక్కులూ వున్నవని వక్కాణించాడు.

ఈ విషయంపై బుధవారంనాడు (డిశెంబర్ 8వ తేదీ) పూర్తిగా పరిశీలించగలమని సర్ లయనల్ హార్విల్ తెలియజేశారు. అంతట విచారణ నేటికి పూర్తిఅయింది.

హైకోర్టు సెలవులు

మద్రాసు, డిసెంబర్ 7—

వచ్చే ఏడాదికి (1949) హైకోర్టు సెలవులు గురించి దిగువ క్రింది వివరాలు తెలియజేశారు.

వేసవి సెలవులు: 1-49 ఏప్రిల్ 25 వ తేదీ నుంచి జూన్ 30 వ తేదీవరకు.

మైకేలమస్ సెలవులు: 1949 సెప్టెంబర్ 19 వ తేదీనుంచి సెప్టెంబర్ 28 వ తేదీవరకు.

క్రిస్టమస్ సెలవులు: 1949 డిసెంబర్ 19 వ తేదీనుంచి డిసెంబర్ 29 వ తేదీవరకు.

మద్రాసు, డిశెంబర్ 8

పరిశ్రామలకు పైసెన్సులు ఇచ్చే విషయమై ఎర్పాటు సాగించేనిమిత్తం రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాల ప్రతినిధులు న్యూ ఢిల్లీలో డిసెంబర్ పొమ్మిదవ తేదీని సమావేశమౌతున్నారు.

నాన్‌కింగ్ నగర రక్షణ

రాజధాని తూర్పు దిశకు హుటాహుటిగా అదనపు ప్రభుత్వ సైనికదళాల ప్రయాణం

బంగ్‌పూ రంగంలో మూడు ప్రభుత్వ సైనిక దళాలపై కమ్యూనిస్టుల చక్రబంధం

నాన్‌కింగ్, డిసెంబర్ 8—

నాన్‌కింగ్ నగరానికి ఈశాన్యంగా 70 మైళ్ళ దూరంలోని కియాంగ్యెన్ దగ్గర మహోద్ధతితో ముట్టడులు జరుపుతున్న కమ్యూనిస్టు బలాలు ఒక్క ఊపున ముందుకు చొచ్చుకురాకుండా అవరోధించడం కోసం జనరలిస్మో చాంగ్‌కై-షేకు నేడు హుటాహుటిగా అదనపు సైన్యాలను పంపి, రాజధాని తూర్పు పార్శ్వపు రక్షణలను బలపరుస్తున్నారు.

కియాంగ్యెన్ దగ్గర ప్రభుత్వ, కమ్యూనిస్టు బలాలమధ్య నిన్న రాత్రి అతి భయంకరంగా యుద్ధం జరిగింది.

యాంగ్చీనదికి ఉత్తరంగా 20 మైళ్ళదూరంలోని కీలకస్థానం కియాంగ్యెన్ దగ్గర నిన్న రాత్రంతా కమ్యూనిస్టు, ప్రభుత్వ సైన్యాలమధ్య భీకర పోరాటం జరిగింది.

2,000 ఫిరంగి గుండ్లను వాడుచేసిన కమ్యూనిస్టులు కియాంగ్యెన్ బాహ్యరక్షణలను శిథిలం చేశారని నిన్ననే వార్తవచ్చింది.

కియాంగ్యెన్‌పై 10,000 మంది కమ్యూనిస్టు సైనికులు ముట్టడులు జరుపుతున్నారు.

మరి 20,000 మంది కమ్యూనిస్టులు దక్షిణదిశగా ఈ ప్రాంతంపైపే చొచ్చుకువస్తున్నారనీ, అదనపు ప్రభుత్వ బలాలు కియాంగ్యెన్‌కు పశ్చిమంగా 30 మైళ్ళ దూరంలోని యాంగ్‌చౌనుంచి వచ్చిపడుతున్నవనీ తెలుస్తున్నది.

మూడుచోట్ల ప్రభుత్వ సేనలకు చక్రబంధం

మధ్యచైనాలో నాన్‌కింగ్‌కు 110 మైళ్ళ దూరంలోని బంగ్‌పూ (పెంగ్‌పూ) దగ్గర ప్రభుత్వ సైనిక దళాలు కొన్ని స్వల్పగత్రు ప్రతిఘటన నెదుర్కొంటూ ఉత్తరదిశగా పురోగమిస్తున్నవట.

సుచౌనుంచి పెంగ్‌పూ రంగానికి తిరిగివస్తున్న మూడు ప్రభుత్వ సైనిక విభాగాలను పది కమ్యూనిస్టు దళాలు చుట్టుముట్టినవనీ, ఇదే బంగ్‌పూ రంగంనుంచి కమ్యూనిస్టులు తమ బలంలో కొంత భాగాన్ని ఉపసంహరించుకొనడానికి కారణమని విశ్వసనీయ వర్గాలవారు అన్నారు.

బంగ్‌పూ పట్టణానికి ఉత్తరంగా 20 మైళ్ళ దూరంలోని కోచెంగ్ నుంచి వాయవ్యంగా తిరోగమిస్తున్న కమ్యూనిస్టుదళాలను చాంగ్‌కై-షేక్ సేనలు వెంటాడుతున్నవని ప్రభుత్వ వర్గాలవారు చెబుతున్నారు.

అమెరికన్ ఆయుధసన్నద్ధమైన 75 వ చైనీస్ ప్రభుత్వ సైన్యం తూర్పు చెకియాంగ్ నుంచి షాంగ్‌హైరక్షణలను బలపరచడంకోసం రప్పించబడుతున్నదనీ ఉత్తర చైనాలో పీపింగ్, టీన్‌స్టిన్ టోంగ్ షాన్‌లమధ్య త్రికోణాకృతిగా నున్న ప్రాంతాన్ని రక్షించుకొనడానికి జనరల్ పు టీ ఫోయీ సన్నాహాలు పూర్తిచేశారని తెలుస్తున్నది.

జనరల్ లిన్ పియావో నాయకత్వంలోని కమ్యూనిస్టు సేనలు కుపెన్‌కౌదగ్గర గ్రేట్‌వాల్ మార్గానికి నైరుత్యంగా తొలిసారిగా యుద్ధానికి తలపడినవట.

కాల్గాన్‌చుట్టూ రేగుతున్న పోరాటం తుది ఘట్టంలో పడిందనీ, ఉత్తర దిశనుంచి టీన్‌స్టీన్ పీసింగ్‌లను వేరుచెయ్యడానికి కమ్యూనిస్టులు చేసిన యత్నాలన్నీ విఫలమైనవనీ ప్రభుత్వ వర్గాలవారు అన్నారు.

కమ్యూనిస్టులకు రష్యా సహాయం

కమ్యూనిస్టులకు రష్యా సహాయంచేస్తున్నదని ఆరోపిస్తున్న లెజిస్లేటివ్ యువాన్ సభ్యులు 27 మంది రేపు ఒక తీర్మానాన్ని ప్రవేశ పెడతారనీ, తమకు నైతికంగా తోడ్పడవలసినదిగా ప్రభుత్వం మిత్రరాజ్య సమితిని కోరవలెననే ప్రతిపాదనను ఆ తీర్మానంలో చేస్తారనీ నాన్‌కింగ్‌లో నేడు వార్తలు వ్యాపించినవి.

షాంగ్‌హై నగరప్రభుత్వం అన్ని వార్తాపత్రికలపైన, వార్తా సంస్థలపైన సెన్సారీ నిర్బంధాలను విధించింది.

కమ్యూనిస్టులే గెలిస్తే -

మిత్రరాజ్యసమితిలో కొత్త ప్రతిష్టంభన

న్యూయార్క్, డిసెంబర్ 8—

చైనాలో చాంగ్‌కై-షేక్ సేనలు ఓడిపోయే పక్షంలో మిత్రరాజ్యసమితి ఎదుర్కొనదగు చిక్కులనుగురించి పారిస్‌లోని రాజకీయవేత్తలు పరిశీలిస్తున్నారని "న్యూయార్క్ టైమ్స్" పారిస్ విలేఖరి హైరన్ ఎల్. సల్జ్‌బెర్గర్ వ్రాస్తున్నారు.

ఒకవేళ కమ్యూనిస్టులు నాన్‌కింగ్‌ను, యాంగ్చీలోయను ఆక్రమించుకొనడం, రష్యా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఆమోదించడం, పాశ్చాత్య రాజ్యాలు ఎక్కడవున్నా చాంగ్‌కై-షేక్ ప్రభుత్వాన్నే గుర్తిస్తామనడం జరిగితే భద్రతాసంఘం తన కార్యకలాపాలను సక్రమంగా నిర్వహించడం దుర్ఘటం కాగలదని పెక్కుమంది తలపోస్తున్నారట.

ఈ పరిస్థితిలో భద్రతాసంఘంలో చైనా స్థానాన్ని గురించి కూడా తగాయిదాలు ప్రారంభం కావచ్చునవీ, పాశ్చాత్యరాజ్యాలు, రష్యా కూడా వీటో ప్రయోగానికి పూనుకోవడంతో పెక్కు చిక్కులు ఏర్పడగలవనీకూడా వీరు అనుకొంటున్నారట.

ఈ విషయాన్ని యునైటెడ్ స్టేట్స్ విదేశాంగశాఖ కూడా జాగ్రత్తగా పరిశీలిస్తున్నదట.

విమాన ప్రమాదంలో 25 గురి మృతి

షాంగ్‌హై, డిసెంబర్ 8—

నాన్‌కింగ్‌నుంచి ఉత్తర పార్శ్వంలోని కీలంగ్‌కు వెడుతున్న ఒక చైనీస్ ప్రభుత్వ విమానం శుక్రవారంనాటి రాత్రి కీలంగ్ శివార్లలోని ఒక పర్వతానికి ఢీకొని కూలిపోయింది.

26 మంది మరణించారు. పన్నెండేళ్ళ ప్రాయంగల ఒక బాలుడుమాత్రమే తీవ్రంగా గాయపడి, జీవించివున్నాడు.

విమానంలోని ప్రయాణీకులలో పెక్కుమంది నాన్‌కింగ్‌ను ఖాళీచేస్తున్న వైమానికుల కుటుంబాలకు చెందినవారే.

మునిగిపోయిన శరణార్థి నౌక

షాంగ్‌హై, డిసెంబర్ 8—

షాంగ్‌హై హార్బర్ ముఖద్వారందగ్గర శనివారంనాడు "కియాన్యా" నౌక మునిగిపోయిన సందర్భంలో ఆ నౌకలోని 3,000 మంది శరణార్థులలోను ఎందరు మరణించినదీ, ఎందరు బయటపడినదీ, ఇంకా తెలియడం లేదు.

వదిలో లెక్కకు మిక్కిలిగా మరణించినవారి మృతకళేబరాలు తేలుతున్నవని శరణార్థుల తరఫున పైకి వెళ్ళిన నాయకులు తెలుపుతున్నారు.

మదాం చాంగ్‌కై-షేక్

ట్రూమన్‌తో నేడే సమావేశం

ఋణం మాట ఇంకా అనుమానమేనట

వాషింగ్టన్, డిసెంబర్ 8—

అమెరికానుంచి చైనాకు అత్యవసర సహాయాన్ని అర్థించడానికై వచ్చిన మదాం చాంగ్‌కై-షేక్ ప్రెసిడెంట్ ట్రూమన్‌ను నేడు కలుసుకోవచ్చునని ఇక్కడి చైనీస్ రాయబార వర్గాలవారు అంటున్నారు.

వచ్చే మూడు సంవత్సరాలలోను 300 కోట్ల డాలర్లను చైనాకు ఋణంగా ఇవ్వవలసిందన్న చైనా కోరికను ఆమోదించడం కష్టమని కాంగ్రెస్ వర్గాలవారు అన్నారు.

గ్రీస్‌కు అమెరికా సాయం సత్ఫలితాన్ని ఇవ్వకపోవడంవల్ల ప్రెసిడెంట్ ట్రూమన్ అంతృప్తిని వెలిబుచ్చటాన్ని దృష్టిలో వుంచుకొనే కాంగ్రెస్ వచ్చే సమావేశంలో అంతర్యుద్ధాలు జరుగుతున్న విదేశాలకు సహాయం చెయ్యడం విషయమై అతి జాగ్రత్తగా యోచిస్తుందని వీరు సూచించారు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌తో మదాం చాంగ్‌కై-షేక్ జరపనున్న సమావేశ ఫలితాలను గురించి తాము వివరాలనడంలేదని చైనీస్ రాయబార కార్యాలయ వర్గాలవారు అన్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కలుసుకొన్నపిదప మదాం చాంగ్‌కై-షేక్ ఒక ప్రకటనను చెయ్యవచ్చునని కూడా వీరు అన్నారు.

చెన్నపురిలో స్టేట్ బస్సులు రోజూ ప్రయాణం చేసే దూరం 30 వేల మైళని అంచనా వేయబడింది. భూమి చుట్టుకొలతకన్నా ఇది నాలుగింట ఒక వంతు ఎక్కువగా వున్నదట.

షాంగ్‌హైకు అమెరికన్ సేన

కొన్ని వందలమంది నౌకాదళ సైనికుల ఆగమనం?

షాంగ్‌హై, డిసెంబర్ 7—

అమెరికన్ నౌకాదళానికి చెందిన కొన్ని వందలమంది సైనికులు టిసింగ్‌టావో నుంచి ఓడలమీద ఇక్కడకు వస్తున్నారని నిన్నరాత్రి అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

కమ్యూనిస్టుల విజృంభిత పురోగమనం ఫలితంగా ఇక్కడ అల్లరులు రేగవచ్చునని విదేశీయ వాసులు భయపడుతున్నందున, ఆ ఆందోళనను తొలగించడంకోసమే ఈ సైనికులు వస్తున్నారట.

డచ్ వారి బెదిరింపు

ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక సంఘం ఇండొనేసియన్ రిపబ్లిక్‌కు సభ్యత్వమిస్తే, తాము సంఘం నుంచి వైదొలగిపోగలరట

లాక్‌స్టన్, డిసెంబర్ 8—

నేడిక్కడ జరిగిన ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘసమావేశంలో నెదర్లెండ్స్ ప్రతినిధులు ఇండొనేసియన్ రిపబ్లిక్‌కు సభ్యత్వమివ్వడానికి సభవారు ఆమోదించే పక్షంలో తామీసంస్థలో సభ్యత్వం వదులుకొని వైదొలగిపోవడానికి కృతనిశ్చయులమై వున్నామని బెదిరించారు.

ఈ సందర్భంలో ఒక డచ్ ప్రతినిధివర్గ కార్యాలయోద్యోగి, "ఇండొనేసియన్ రిపబ్లిక్ సభ్యత్వంకొరకు పెట్టుకున్న దరఖాస్తును ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘంవారు ఆమోదించే పక్షంలో మేము ఈ సంస్థలో సభ్యత్వం వదులుకొని వైదొలగి పోవడానికి కృతనిశ్చయులమై వున్నా"మని రాయిటర్ విలేఖరికి తెలియజేశాడు.

ఇండొనేసియన్ రిపబ్లిక్ అసోసియేట్ సభ్యత్వం కొరకు పెట్టుకొన్న దరఖాస్తుపై బుధవారంనాడు జరిగే ఆర్థికసంఘ సమావేశంలో చర్చ జరుగుతుంది.

ఈ సందర్భంలో జరగగల చర్చలు ప్రస్తుతం డచ్‌వారికి, రిపబ్లికన్‌లకు మధ్య జరుగుతున్న సంప్రతింపులకు ఏ విధంగాను విఘ్నం కలిగించబోవని భావిస్తున్నామని ఇండొనేసియన్ రిపబ్లిక్ తన దరఖాస్తులో పేర్కొన్నది. ఈ దరఖాస్తుపై జరగగల చర్చ సభ్యులమధ్య తీవ్రమైన వాదోపవాదాలకు, అభిప్రాయ భేదాలకు దారితీయవచ్చునని ఇక్కడ భావిస్తున్నారు.

ఇండియా, పాకిస్థాన్, బర్మా, ఫిలిప్పీన్స్, ఆస్ట్రేలియాలు ఇండొనేసియన్ రిపబ్లిక్‌కు ఈ సంఘంలో సభ్యత్వ మిప్పించడానికి సుముఖంగా వున్నవని, నెదర్లెండ్స్, ఫ్రాన్సులు దీనికి పూర్తిగా వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నవని తెలుస్తున్నది.

ఈ సమస్యపై జరిగే వోటింగులో బ్రిటన్ పాల్గొనక పోవచ్చునట. అమెరికా, చైనా, సయాం, న్యూజిలెండ్‌లు ఎట్టి వైఖరిని అవలంబించదల్చుకున్నవో ఇంకా నిశ్చితంగా తెలియడంలేదు.

కాశ్మీర్ సేవా సహాయకనిధికి విరాళం పంపే సందర్భంలో చెన్నపురిలో వెరైటీషో ఏర్పాటు చేయడానికి సర్వసన్నాహాలు జరుగుతున్నవి.

పాలస్తీనా: శాంతి ఒడంబడిక సాధనకు మధ్యవర్తి డాక్టర్ బంకీ కృషి

అరబ్, యూదీయ నాయకులతో చర్చలు

టెలవీవ్, డిసెంబర్ 8—

మిత్రరాజ్యసమితి నియమించనున్న కొత్త రాజీసంఘం రాకముందే పాలస్తీనాలో శాంతి ఒడంబడిక అమలు జరపబడగలదనే తాను ఆశిస్తున్నానని పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్‌బంకీ నేడు ఇక్కడి పత్రికా విలేఖరులతో అన్నాడు.

రాజీసంఘానికి సలహాదారుని హోదాలో సహకరిస్తారా అని అడిగిన ప్రశ్నకు సమాధాన మీయ నిరాకరించాడు.

కెయిరో, అమ్మన్, టెలవీవ్‌లలో తాను పాలస్తీనాపై భద్రతాసంఘం జరిపిన చర్చను గురించి, యుద్ధవిరమణ సంధిని శాంతిసంధిగా మార్చడాన్ని గురించి, శాంతి సంధి చేసుకొనే పక్షంలో ఉత్పన్నంకాగల రాజకీయ సమస్యలను గురించి అరబ్ యూదీయ నాయకులతో సంప్రదించానని అన్నాడు.

బెన్‌గురియన్‌తో సమావేశం

డాక్టర్ బంకీ ట్రాన్స్‌జోర్డాన్ రాజధానీనగరం అమ్మన్‌నుంచి టెలవీవ్‌కు రాగానే ఇస్రాయెల్ ప్రధాని డేవిడ్ బెన్‌గురియన్‌తో సంభాషించాడు.

ఇస్రాయెల్ అధ్యక్షుడు డాక్టర్ ఛైమ్ వైజ్మన్‌తో కలిసి విందారగించాడు.

డాక్టర్ బంకీ నేడు హైఫాకువెళ్ళి, అక్కడనుంచి రేపు పారిస్‌కు వెడతాడని, పారిస్‌లో డిసెంబర్ 11 వ తేదీవరకు వుండి ఆ తర్వాత యునైటెడ్ స్టేట్స్‌కు వెడతాడనీ మిత్రరాజ్య సమితి పత్రికాశాఖ ఉద్యోగి అన్నాడు.

డాక్టర్ బంకీ అమెరికా వెళ్ళిపోయేనాటికి పాలస్తీనా వివాద పరిష్కారం బాధ్యతను రాజీ సంఘం వహించగలదనికూడా ఇతడు అన్నాడు.

పాలస్తీనా అరబ్‌ల మెమోరాండం

టెలవీవ్, డిసెంబర్ 8—

జెరికోలో ఇటీవల జరిగిన అరబ్ కాంగ్రెస్ రాయబారం నేడు డాక్టర్ బంకీకి ఒక మెమోరాండం అందజేస్తూ పాలస్తీనాకు ట్రాన్స్‌జోర్డాన్ అధిపతి అబ్దుల్లాను రాజుగా చెయ్యమని కోరినట్లు మిత్రరాజ్య సమితి పత్రికాశాఖ ఉద్యోగి మిస్టర్ డార్జి బార్నెస్ అన్నాడు.

"తమ అంతరంగిక సమస్యలలో పాలస్తీనాకు చెందని అరబ్‌లు మితిమీరిన జోక్యం కలిగించుకోవడంవల్ల వారు అసంతృప్తిని వెల్లడించారనికూడా ఇతడు అన్నాడు."

"గాంధీజీ హత్యకు కుట్ర జరిగినదనడానికి తగినంత సాక్ష్యం కలదు:" ప్రాసిక్యూటర్ దఫ్తరీ వాదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

గాంధీజీ హత్యాభియోగ విచారణలో ప్రాసిక్యూటర్ దఫ్తరీ నేడు కూడా తన ఆర్గ్యుమెంట్సు చెప్పాడు. గాంధీజీ హత్యకు జరిగిన కుట్రను ఋజువుచేయడానికి కావలసినంత సాక్ష్యంవున్నదని వివరించాడు.

అప్రూవర్ బాడ్గే వాఙ్మూలాన్ని ధృవపరుస్తూ చెప్పబడిన సాక్ష్యంగాకుండా, గాంధీజీ హత్యకు ముద్దాలందరూ కుట్రచేశారని ధృవపరచడానికి తగిన సాక్ష్యంకూడా వున్నదని ఇలా అన్నాడు:

"ఆరుగురు ముద్దాయిలు— గోడ్సే, ఆప్టే, మదన్‌లాల్, కార్కరే, శంకర్, గోపాల్—జనవరి 20 వ తేదీన న్యూఢిల్లీలో వున్నారని సాక్షుల ద్వారా ధృవపరచబడింది. ఆనాటి ప్రార్థన సమావేశానికి వీరు వచ్చారనికూడా ఋజువుచేయబడింది. ఇందులో అయిదుగురు ముద్దాయిలు తాము 20 వ తేదీన వివిధ పనులమీద ఢిల్లీలో వున్నామని అంగీకరించారు కనక వీరు ఆరుగురు ఏదో ఒక ప్లానుమీద న్యూఢిల్లీ వచ్చారన్న మాట."

"గోడ్సే, ఆప్టే, బాడ్గే, శంకర్, కార్కరే, మదనలాల్‌లు బొంబాయిలో సమావేశమయ్యారు. ఈ విషయాన్ని దీక్షిత్ మహరాజ్, దాదా మహరాజ్, బొంబాయి టాక్సీడ్రైవరు ఋజువు చేశారు. వీరిలో మదన్‌లాల్ 20 వ తేదీన న్యూఢిల్లీలో బాంబు పేల్చాడు."

"తాము రహస్యంగా ఆయుధాలు, మందుగుండు రవాణాచేస్తూ వుంటామని దీక్షిత్ మహరాజ్, దాదామహరాజ్ తమ సాక్ష్యంలో చెప్పారు కనక వారికి, ముద్దాయిలకు గల సంబంధం నిశ్చితంగా ఋజువు అవుతున్నది.

"గోపాల్ గోడ్సే, తన ఉద్యోగానికి సెలవు పెట్టడం, నథూరాంగోడ్సే తన జీవిత భీమాను గోపాల్ భార్యల పేర ట్రాన్సుఫర్ చేయడం, దాదా మహరాజ్‌ను, దీక్షిత్ మహరాజ్‌ను రివాల్వరు ఇవ్వమని ఒత్తిడిచేయడం, జనవరి 18 వ తేదీన మిగిలివున్న మందుగుండును బాడ్గే దాచివేయడం చూడగా, వీరు ఏదో కుట్రచేస్తున్నారని నమ్మడానికి వీలు కలుగుతున్నది."

"మదన్‌లాల్, డాక్టర్ జైన్‌ను ఎరుగున్నాడని ఋజువు అయింది. ఈ విషయం మదన్‌లాల్‌కూడా అంగీకరించాడు. పాకిస్థాన్ వలన మదన్‌లాల్ చాలా నష్టపడ్డాడు. ఏమి జరిగినా లక్ష్యంచేయని స్థితిలో మదన్‌లాల్ వుండగా, మిగిలినవారు ఇతనిని తమలో చేర్చుకొని, తమ కార్యక్రమం నిర్వహణకు పూనుకొన్నారు. అయితే బోళతనంకూడా వుంది. తన గొప్పను ఎర్లిస్తూ తమ కుట్రనుగురించి కొంతవరకైనా డాక్టర్ జైన్‌కు చెప్పి వుండవచ్చు. డాక్టర్ జైన్ చాలా గౌరవనీయుడైన వ్యక్తి. ఆయుధాలు, మందుగుండు మొదలగువానితో అతనికి సంబంధంలేదు. అలాంటప్పుడు తనను కూడా కేసులో పడికిస్తారేమో అనే భయంతో దొంగసాక్ష్యం చెప్పవలసిన అవసరంలేదు. దాదా మహరాజ్, దీక్షిత్ మహరాజ్ విషయంలో ఈ ఆరోపణ నమ్మదగ్గదేమో కాని విజ్ఞానవంతుడైన డాక్టర్ జైన్ విషయంలో ఈ ఆరోపణ నమ్మ శక్యంకాదు. అదీగాక తానేదో మహత్కార్యం చెయ్యబోతున్నట్లు సగర్వంగా మదన్‌లాల్ తన కుట్రను డాక్టర్ జైన్‌తో చెప్పడంలో విపరీతం ఏమీలేదు. అయితే జనవరి నెలలో తాను డాక్టర్ జైన్‌ను కలుసుకొనలేదని మదన్‌లాల్ తన వాఙ్మూలంలో చెప్పాడు, కాని అంగదసింగ్ చెప్పినసాక్ష్యం డాక్టర్ జైన్ సాక్ష్యాన్ని ధృవపరుస్తున్నది. మదన్‌లాల్ డాక్టర్ జైన్‌తో మాట్లాడుతున్నప్పుడు కొంతసేపు తాను కూడా వున్నానని అంగదసింగ్ కోర్టువారికి చెప్పాడు."

"మదన్‌లాల్ చెప్పిన విషయాలను డాక్టర్ జైన్ జనవరి 21 వ తేదీన తనకు చెప్పాడని బొంబాయి హోం శాఖామంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సాక్ష్యంచెప్పారు. కనక డాక్టర్ జైన్, అంగదసింగ్, మొరార్జీ దేశాయ్‌లు చెప్పిన సాక్ష్యాన్నిబట్టి చూస్తే మదన్‌లాల్ డాక్టర్ జైన్‌తో మాట్లాడేనాటికి గాంధీజీ హత్యకు కుట్ర జరిగినట్లు భావించడానికి అవకాశం కలుగుతున్నది."

"జనవరి 23, 24 తేదీలలో ఆప్టే, గోడ్సేలు బొంబాయిలోని ఆర్య పథికాశ్రమం, ఎలిఫిన్‌స్టన్ హోటలులో మారు పేర్లతో వున్నారన్న విషయం చాలా ముఖ్యమైనది."

"జనవరి 25 వ తేదీన గోడ్సే, ఆప్టే, కార్కరే, గోపాల్ గోడ్సేలు థానాలోని జి. ఎం. జోషీ ఇంటిదగ్గర సమావేశమయ్యారని శ్రీ వసంతజోషీ చెప్పిన సాక్ష్యం కోర్టువారు తప్పక అంగీకరించాలి. ఫిబ్రవరి అయిదునుంచి 18 వ తేదీవరకు ఆప్టే తమ ఇంటిలో వున్నాడని, కార్కరే అప్పుడప్పుడూ వస్తూవుండేవాడని వసంతజోషీ చెప్పాడు. ఈ విషయాలను ఆప్టేకూడా అంగీకరించాడు."

"దాదామహరాజ్, దీక్షిత్ మహరాజ్ చెప్పిన సాక్ష్యాన్ని కోర్టువారు అంగీకరిస్తే, జనవరి 26 వరకు గోడ్సే, ఆప్టే మంచి రివాల్వరుకోసం బొంబాయిలో ప్రయత్నించి 27 వ తేదీన ఢిల్లీ వెళ్లారని ధృవపడుతున్నది."

"రివాల్వరు తాము ఎక్కడైనా సంపాదించగలమని, అసలు రివాల్వరుకోసం తాము గ్వాలియర్ వెళ్ళలేదని ముద్దాయిలు తమ వాఙ్మూలంలో చెప్పారు. అయితే సాక్షులు చెప్పినదాన్నిబట్టి చూస్తే జనవరి 27 నాటికి వీరు బాడ్గేద్వారా ఒక రివాల్వరు, గోపాల్ గోడ్సేద్వారా రెండవ రివాల్వరుమాత్రం సంపాదించగలిగారు. అందులో ఒకటి పనిచేయడంలేదు. రెండవది త్వరగా పేల్చడానికి వీలుగాలేదు. గ్వాలియర్‌లో వీరి దగ్గర రెండు ఆయుధాలు వున్నట్లు కనిపిస్తున్నది."

"అయితే వీరు గ్వాలియర్ ఎప్పుడు వెళారు, జనవరి 27 సాయంకాలం బయలుదేరి మరునాటి ఉదయానికి చేరామని గోడ్సే, ఆప్టేలు చెబుతున్నారు. కాని 27 రాత్రి వీరిని గ్వాలియర్ స్టేషన్‌లో చూశామని టాంగావాలా గరీబా, జమ్నాలు చెబుతున్నారు. 27 వ తేదీ రాత్రి 11½ కు వీరు డాక్టర్ పర్చూరే ఇంటికి చేరారు.

డాక్టర్ పర్చూరే కథ

"ఫిబ్రవరి 18 వ తేదీన డాక్టర్ పర్చూరే గ్వాలియర్ మేజిస్ట్రేటుముందు వాఙ్మూలం ఇచ్చాడు. అయితే తాను ఈ వాఙ్మూలం తన ఇష్ట ప్రకారం ఇవ్వలేదని డాక్టర్ పర్చూరే అంటున్నాడు. న్యాయశాస్త్రప్రకారం విచారణ ప్రారంభం కాకముందు ముద్దాయి ఇచ్చిన వాఙ్మూలాన్ని ఇతర ముద్దాయిలకు అనువర్తింప చేయడానికి వీలున్నది."

"డాక్టర్ పర్చూరే గ్వాలియర్ మేజిస్ట్రేట్ ముందు చెప్పిన వాఙ్మూలం ప్రకారం గోడ్సే, ఆప్టే 27 వ తేదీ రాత్రి 11½ కు ఆయన ఇంటికి వచ్చారు. రివాల్వరు కావాలని అడిగారు. గాంధీజీని హత్యచేయడానికి ప్లాను వేశామని చెప్పారు. తరువాత దండవాటే ఆయుధవంతుల యాపారి ద్వారా రివాల్వరు సంపాదించాడు. ఈ మొత్తంలో రు 300 మాత్రమే ఆప్టే చెల్లించాడు. విస్పష్టంగా డాక్టర్ పర్చూరే వాఙ్మూలం చెప్పివుంటే ఇన్ని వివరాలు ఎలా చెప్పగలడో కోర్టువారు ఆలోచించాలి."

"దీక్షిత్ మహరాజ్, దాదా మహరాజ్ ద్వారా పిస్తోలుగాని, రివాల్వరుగాని లభించకపోవడం వలన, గోడ్సే, ఆప్టేలు గ్వాలియర్ వచ్చారన్న విషయాన్ని మరుకరకాశే, మిస్టర్ జైన్ సాక్ష్యాలు ఋజువు చేస్తున్నవి. అయితే, అప్పటికే ఒక రివాల్వరును మాత్రమే ఆప్టే, గోడ్సేలు సేకరించగలిగారు, రెండవదాని కోసమే వారు గ్వాలియర్ వెళ్ళింది"

"జనవరి 30 వ తేదీన గోడ్సే, ఆప్టే, కార్కరేలు ఢిల్లీలో వున్నారని చెప్పదలచాను, తమ పార్టీ ఢిల్లీలో వున్నదని గ్వాలియర్‌లో గోడ్సే, ఆప్టేలు డాక్టర్ పర్చూరేకు చెప్పారుకూడా, కనక ఈ పార్టీలో తప్పకుండా కార్కరే కూడా వున్నాడు.

"జనవరి 29 వ తేదీన ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో నథూరాం గోడ్సే మారుపేరుతో స్టేషన్ రిటైరింగ్ రూంను బుక్ చేశాడని సుందరీలాల్ హరికృష్ణ, జాను జ్యోతి సాక్ష్యం చెప్పారు. గోడ్సే వెంట ఆప్టే కూడా వున్నాడని వారు గుర్తుపట్టారు. 3 వ తేదీ ఉదయం వారు గదిలో కార్కరేతో కలిసి కూర్చొని వుండగా చూశామనికూడా వారు చెప్పారు.

"వీరిలో జానుజ్యోతి గోడ్సే చెప్పులను పాలిష్ చేశాడు. హరికృష్ణ హోటలు నౌకరు. వీరు అమాయకులు. కనక, వీరి సాక్ష్యం నమ్మదగినదే. వీరు చెప్పినదాన్నిబట్టి చూస్తే గోడ్సే ఆప్టే కార్కరేలు 29, 30 తేదీలలో ఢిల్లీలో వున్నారని ధృవపడుతున్నది. జనవరి 25 వరకు వీరు ముగ్గురు కలిసి వున్నారనీ సాక్ష్యం చెప్పబడింది.

జనవరి 28 వరకు ఆప్టే, గోడ్సేలు ఎక్కడెక్కడ తిరిగినదీకూడా సాక్ష్యం వున్నది. ఫిబ్రవరి రెండు నుంచి 14 వ తేదీన అరెస్టు జరిగేవరకు కార్కరే—ఆప్టేలు ఎక్కడవున్నదీ సాక్ష్యం వున్నది. దీనిని జనవరి 29 30 తేదీలలో వీరు ఢిల్లీలో వున్నారనికూడా ఋజువు చేయబడింది."

తరువాత కోర్టు సమావేశం మరునాటికి వాయిదా వేయబడింది.

ఇండియా, పాకిస్థాన్ సమస్యల పరిష్కారానికి సమష్టి సభలో వివిధ ఉపసంఘాల నియామకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం నేడు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. సమావేశానికి పాకిస్థాన్ తరఫున మిస్టర్ గులాం మహమ్మద్, ఖ్వాజా షహబుద్దీన్, మిస్టర్ నూరుల్ అమీన్, మిస్టర్ దస్తి, ఇండియా తరఫున శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, డాక్టర్ మత్తయ్, మిస్టర్ నియోగి, డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, మిస్టర్ మోహన్‌లాల్ సక్సేనా హాజరయ్యారు. ఈ సమావేశంలో పరిష్కరించబడవలసిన ముఖ్య సమస్యలు పెక్కింటిని గురించి వారిలో వారికి ఏకాభిప్రాయం కుదిరింది.

ఈ సమావేశం కృషినిగురించి నేటిరాత్రి క్రింది సంయుక్త ప్రకటన వెలువడింది:

"ఈ సమావేశంలో చర్చించబడిన ముఖ్య సమస్యలనుగురించి ముందుగా ఉభయ ప్రభుత్వోద్యోగులు వున్న సంయుక్త కమిటీలలో చర్చ జరుగవలెనని, సాధ్యమైనంతవరకు ప్రాథమిక విషయాలను గురించి ఏకాభిప్రాయానికి వచ్చి, తమ నివేదికలను ప్రధాన సమావేశానికి అందజెయ్యాలని, అప్పుడు ఈ సమావేశంలో అంతిమ నిర్ణయాలు జరుగగలవని నిర్ణయించబడింది. ఆ నిర్ణయాన్ని అనుసరించి ఆయా సమస్యలను పరిశీలించడం కోసం క్రింది ఏడు కమిటీలు నియమించబడినవి:

(1) ఆర్థిక విషయాల ఉపసంఘం: కరాచీలోను, కలకత్తాలోను రెండురాజ్యాల ప్రతినిధుల మధ్య కుదిరిన ఒడంబడికలు ఎంతవరకు అమలు జరుపబడినవో పరిశీలించి, భవిష్యత్తులో అనులుజరుపడానికి తగు సూచనలు చెయ్యడం ఈ కమిటీపని.

(2) రైల్వేలు, పోస్టు, టెలిగ్రాఫ్‌లు, రక్షణ శాఖలకు సంబంధించిన స్టోర్సు పంపకం ఏవిధంగా జరిగింది పరిశీలించి, ఇందుకు సంబంధించిన ఒడంబడికలన్నీ పూర్తిగా అమలు జరపడంకోసం ముందుముందు అనుసరించతగు చర్యలనుగురించి సూచించడానికి స్టోర్స్ కమిటీ నియమించబడింది.

(3) 1948 జూలై 22 వ తేదీని లాహోర్‌లో ఉభయప్రభుత్వాల ప్రతినిధుల మధ్య కుదిరిన శరణార్థుల ఆస్తిపాస్తులకు సంబంధించిన ఒడంబడిక ఎంతవరకు అమలుజరిగిందో పరిశీలించి ముందు తీసుకోవలసిన చర్యలనుగురించి తగు సిఫారసులు చెయ్యడంకోసం కాందిశీకుల ఆస్తి కమిటీ నియమించబడింది.

(4) తూర్పు-పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సరిహద్దులలో, తూర్పు బెంగాల్—అస్సాం సరిహద్దులలో, తూర్పు బెంగాల్—త్రిపురా సరిహద్దులలో చెలరేగుతున్న సరిహద్దు వివాదాలను, తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల సరిహద్దులలో జరుగుతున్న సంఘటనలను విచారించి ఈ వివాదాలను పరిష్కరించడానికి తీసుకోవలసిన చర్యలను, నియమించవలసిన సిబ్బందిని గురించి తగు సిఫారసులు చెయ్యడంకోసం మరొక సంఘం నియమించబడింది.

(5) ఒక డొమినియన్‌లో నివసిస్తూ, మరొక డొమినియన్‌లో భీమా పట్టాలను కలిగివున్నవారు ఎదుర్కొనవలసివస్తున్న ఇబ్బందులను గురించి పరిశీలన జరిపి, ఇకముందు ఇటి ఇబ్బందులు లేకుండా తగు సౌకర్యాలను ప్రభుత్వం అనుసరించవలసిన విధానాలను చర్చించడానికి లైఫ్ ఇన్సూరెన్సు కమిటీ నియమించబడింది.

(6) కేంద్ర వస్తుప్రదర్శనాలయం వస్తువుల పంపకానికి సంబంధించినంతవరకు దేశవిభజన సంఘం నిర్ణయాన్ని అమలుజరపడానికి తగు సూచనలు చెయ్యడానికి మరొక కమిటీ నియమించబడింది.

(7) బెంగాల్, పంజాబ్, రాష్ట్రాలను విభజించడంవల్ల కలిగిన ఆర్థిక సమస్యలు వగైరా వివాదాలను పరిష్కరించడానికి, ఉభయుల మధ్య గల భేదాభిప్రాయాలను పరిష్కరించడానికి, ఇంతవరకు పరిష్కారం లేకుండా వున్నవాటిని సత్వరమే పరిష్కరించడానికి వీలుగా తగు సూచనలు చెయ్యడానికి బెంగాల్, పంజాబ్‌ల విభజన వ్యవహారాల కమిటీ నియమించబడింది.

కలకత్తా సమావేశంలో కుదిరిన ఒడంబడికలో రాజకీయాలకు సంబంధించిన అంశాలు ఎంతవరకు అమలు జరుపబడినవో, ముఖ్యంగా (1) రెండవ డొమినియన్‌లోని ప్రతినిధులతో ప్రవర్తింపబడుతున్నవాటిని గురించి ఒక డొమినియన్ చేసిన ఫిర్యాదులు, (2) అల్పసంఖ్యాకుల పట్ల ప్రదర్శింపబడుతున్న వైఖరి, (3) ఒక డొమినియన్‌నుంచి మరొకదానికి అల్పసంఖ్యాకుల వలస, కలకత్తా ఒడంబడికను పూర్తిగా అమలు జరపడంకోసం తీసుకోదగు చర్యలనుగురించి, ముందు ముందు ఇలాంటి వివాదాలు తలఎత్తకుండా తీసుకోదగు చర్యలను గురించి తగు సిఫారసులు చెయ్యడం కోసం మరొక సంఘాన్ని నియమించాలని ఈ సమావేశంలో అంగీకరించబడింది. కాని, ఉభయ ప్రతినిధివర్గాలు ఈ సమస్యలను గురించి మరి కొంత చర్చజరిపి తగు నిర్ణయాలు చేసిన తరువాతనే ఈ కమిటీని నియమించాలని ఈ సమావేశంలో ఉభయదేశాల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

ఇండియా ప్రభుత్వం దేశరక్షణశాఖ కార్యదర్శి మిస్టర్ హెచ్. యం. పటేల్, పాకిస్థాన్ పరిశ్రమలశాఖ కార్యదర్శి మిస్టర్ ఫరూకీ, ఇద్దరూ కలిసి ఈ కమిటీల కృషిని సమన్వయపరచి సాధ్యమైనంత త్వరలో ఒక నివేదికను అందజేయడానికి ఈ సమావేశంలో ఉభయదేశాల ప్రతినిధులు అంగీకరించారు.

ఈ సమావేశం తిరిగి రేపు ఉదయం 10 గంటలకు సమావేశం కావడానికి వీలుగా నేడు 11-45 గంటలకు వాయిదా వేశారు. ఒక్క ఇన్సూరెన్సు, మ్యూజియం కమిటీలు తప్ప మిగత కమిటీలన్నీ నేడు సమావేశమై ప్రాథమిక కార్యకలాపాలను గురించి చర్చించినవి. ఈ కమిటీలన్నీ నేటినుంచి ప్రతిదినం సమావేశమై సాధ్యమైనంత త్వరలో ఉభయరాజ్యాల ప్రతినిధుల సమావేశానికి తమ నివేదికలను అందజేయగలవని తెలుస్తున్నది. మ్యూజియం కమిటీ రేపు సమావేశం కాగలదని ఇన్సూరెన్సు కమిటీ డిసెంబర్ 9 వ తేదీని సమావేశం కాగలదని తెలుస్తున్నది.

హైదరాబాద్ శాసనసభ రద్దు: వోటర్ల కొత్త పట్టికలను సిద్ధపరచమని నిజాం నవాబ్ ఫర్మానా

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, డిసెంబర్ 8—

హైదరాబాద్ నూతన రాజ్యాంగ నిర్మాణసభకు ఎన్నికలు జరపాలని, కొత్త వోటర్ల జాబితాలను సిద్ధపరచాలని లోగడ నిజాం నవాబు జారీచేసిన ఫర్మానా ఫలితంగా, మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ముఠాతో నిండిపోయిన హైదరాబాద్ సంస్థాన శాసనసభ నేడు రద్దుచేయబడ్డది.

రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలు జరపడానికి తొలిచర్యగా సంస్థాన శాసనసభను రద్దుచేయవలసివున్నదని నిజాం నవాబు తన ఫర్మానాలో వివరించాడు. వోటర్ల జాబితాలను సిద్ధపరచడంలో సంస్థాన ప్రజలు, ప్రభుత్వోద్యోగులు సంపూర్ణంగా సహకరించాలని ఆయన అభ్యర్థించాడు.

నవాబు ఫర్మానాతోపాటు రాజ్యాంగ నిర్మాణసభ వోటర్ల జాబితా తయారీ ఉత్తరువును మిలిటరీ గవర్నర్ జారీచేశారు. ఈ ఉత్తరువు వెంటనే సంస్థాన మంతటా అమలులోకి రాగలదు.

లక్ష జనాభాకు ఒక ప్రతినిధి చొప్పున రాజ్యాంగ నిర్మాణసభలో 180 మంది సభ్యులు వుండగలరని తెలుస్తున్నది. వోటర్ల జాబితాలను సిద్ధపరచడానికి కనీసం మూడు నెలలు పట్టవచ్చునని, తర్వాత ఎన్నికలు జా... అంతకాలం పడుతుందని ఎన్నికల కమిషనర్ కార్యాలయ ప్రతినిధి "ఆంధ్ర ప్రభ" విలేఖరితో అన్నాడు. 21 సంవత్సరాల పైబడి వయసుగల ...

ప్రారంభమైంది. ఈ కార్యాలయాన్ని రద్దుచేసేపని మేజర్ రణధీర్ సింగుకు అప్పగించబడ్డది.

ఇక కొన్ని వారాలలో కార్యాలయాన్ని పూర్తిగా తొలగించేపని సమాప్తం కాగలదట.

ఏజంట్ జనరల్ శ్రీ మున్షీకి కార్యదర్శిగా నియమితుడైన శ్రీ ఎం టి. రాజుగారు మరల మద్రాసు ప్రభుత్వంలో ఉద్యోగాన్ని స్వీకరిస్తారని తెలుస్తున్నది.

ఏజంట్ జనరల్ కార్యాలయం మూసివేత

నిన్నటినుంచి ప్రారంభం

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిసెంబర్ 8—

నిజాంలో పత్తి వ్యాపారంపై కంట్రోల్

హైదరాబాద్, డిసెంబర్ 8—

విదేశసంస్థలకు నిజాం విరాళాలు

తాత్కాలికంగా నిలుపుదల

హైదరాబాద్, డిసెంబర్ 8—

"అంతిమ విజయం మనదే"

కాశ్మీర్ కేసరి విశ్వాసం

శ్రీనగర్, డిసెంబర్ 8—

మైసూరు ఆహారపరిస్థితి

ధాన్యం సేకరణకు ప్రభుత్వానికి సర్వాధికారాలు

(మన విలేఖరి)

బెంగుళూరు, డిసెంబర్ 8—

వైద్యకళాశాలలో జీతాల హెచ్చింపు

బొంబాయి విద్యార్థుల నిరసన

బొంబాయి, డిసెంబర్ 8—

విదేశాలనుంచి భారతీయ విద్యార్థుల రాక

బొంబాయి, డిసెంబర్ 8—

నిజాంలో ఇండియా ఆహార నిపుణుల పర్యటన

హైదరాబాద్, డిసెంబర్ 8—

హరికరపై నిషేధం తొలగింపు

సికిందరాబాద్, డిసెంబర్ 8—

గాంధీస్మారకనిధిపై రాబడిపన్ను రద్దు

హైదరాబాద్, డిసెంబర్ 8—

స్టేట్ బ్యాంకి అధికారి విడుదల

సికిందరాబాద్, డిసెంబర్ 8—

మతావలంబన, మతప్రచారం: పౌరులకు స్వేచ్ఛనొసగే సూత్రావళికి రాజ్యాంగపరిషత్తు ఆమోదం

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 8—

మత స్వాతంత్ర్యం విషయమై, అపరాధ విచారణ సమయంలో పౌరులకు వుండగల రక్షణల విషయమై రాజ్యాంగపు ముసాయిదాలో పొందుపరచబడిన సూత్రావళిని నేడు రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

వ్యక్తుల ప్రాణరక్షణకు, స్వాతంత్ర్య రక్షణకు, నిష్పాక్షికమైన న్యాయ పాలనకు సంబంధించిన సూత్రావళికి కాజీ సయ్యద్ కరీముద్దీన్ ప్రతిపాదించిన సవరణపై చాలాసేపు తర్జన భర్జనలు జరిగినాయి కాని, చర్చ ముగియకుండానే నేటి సమావేశం సమాప్తమైంది.

వ్యక్తి స్వాతంత్ర్యంవిషయంలో చెయ్యబడగల శాసనాలను పునః పరిశీలించి వాటి బాగోగులను నిర్ణయించే అధికారాన్ని న్యాయస్థానాలకు కట్టబెట్టేనిమిత్తం అమెరికన్ రాజ్యాంగవిధానంలో పొందుపరచబడిన సూత్రాన్ని ఆధారంగా తీసుకొనే మిస్టర్ కరీముద్దీన్ ఈ సవరణను ప్రతిపాదించాడు.

శ్రీ కె. ఎమ్ మున్షీ, మరి పెక్కుమంది ...

ఇంతవరకు ఈ దేశంలో నిర్నిబంధమైన మతాచారాలు వుండేవి. కాని, ఇప్పుడు ప్రజారోగ్యానికి, ప్రజాభద్రతకూ, ప్రజల నైతికసూత్రాలకూ భంగకరం కానంతవరకు మాత్రమే ఈ హక్కు ప్రసాదించబడింది.

శ్రీ రోహిణీకుమార్ చౌదరి మాట్లాడుతూ, మత ప్రచార స్వాతంత్ర్యం పౌరులకు ప్రసాదించబడడం బాగానే వున్నదిసీ, అయితే మతప్రచారకు ...

మతంతో నేడు నిమిత్తం లేదు

కరీముద్దీన్ సవరణకు తిరస్కృతి

క్రైస్తవులపై విమర్శ అన్యాయం

బజారు ధరలు

సవరను రేటు

మద్రాసు, డిసెంబర్ 7—

అమ్మకం వస్తు	రు. అ. పై
సవరం చిల్లరధర	76 8.0
పాట్లా బంగారం	114 12.0
మూపా బంగారం	112. 8.0
వెండి వందతులాలు	178 8.0
వెండి తులం	1.13.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 8—

నేటి ఓపెనింగు	32 56
నేటి క్లోజింగు	82.46

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ అష్టమి బుధవారం డిశెంబర్ 8-వ తేదీ

అష్టమి పూర్తిగా

శతభిషం నక్షత్రం పగలు 1.5 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 7-19 మంచి 10-7 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[గురువారం, డిశెంబర్ 9]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం, 7.10 తెలుగులో వార్తలు, 7.20 గీతావళి: ఎ. పూర్ణిమ, 7.30 వీణ: రామవరపు సుబ్బారావు, 8 గంటలకు ఇంగ్లీషులో ...

మద్రాసు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 291
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
9-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

మదాం చాంగ్ కృషి వైఫల్యం?

వాషింగ్టన్, డిసెంబర్ 7—

ప్రస్తుత చైనా విషమస్థితిని తొలగించడానికై అమెరికా సహాయాన్ని పొందేనిమిత్తం మదాం చాంగ్‌కై-షేక్ చేస్తున్న ప్రయత్నం ఇంచుమించు పూర్తిగా విఫలమైనదని రాయబారుల వర్గాలవారు నేడన్నారు. మదాం చాంగ్‌ను ట్రూమన్ విందుకు పిలిచాడనీ, దీనిలో మార్షల్ సతి, ట్రూమన్ సతికూడా పాల్గొనసున్నారనీ, అందుచేత రాజకీయాలు చర్చించబడవనీ వీ రన్నారు.

విజయలక్ష్మి పండిట్ లండన్ ఆగమనం

లండన్, డిసెంబర్ 7—

జనరల్ అసెంబ్లీలో ఇండియన్ ప్రతినిధివర్గం నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పారిస్ నుంచి నేటి మధ్యాహ్నం లండన్ నార్త్‌హోల్ట్ విమానాశ్రయం చేరింది.

ఆమె ప్రత్యేకం ఏ పనిమీదను రాలేదనీ, గుడువారం ఇండియాకు బయలుదేరగలదనీ ఒక ఇండియా హౌస్ వుద్యోగి అన్నాడు.

ఇండియన్ హైకమిషనర్ వి. కే. కృష్ణమీనన్ రేపు ఆమెకు విందు చేస్తున్నారు.

యాంగ్సీనదిని దాటడానికి చైనీస్ కమ్యూనిస్టుల సన్నాహం

పండలాదిగా నావల సేకరణకు విపుల యత్నం

రాజధానికి 70 మైళ్ళ లోని కియాంగ్యేన్‌ను కమ్యూనిస్టులు చుట్టుముట్టినట్లు ప్రకటన

పీపింగ్‌కు 25 మైళ్లలో అతి భయానక సమరం

నాన్‌కింగ్, డిసెంబర్ 7—

నాన్‌కింగ్‌కు ఈశాన్యంగా 70 మైళ్ళ దూరంలోని కియాంగ్యేన్ దగ్గర చాంగ్ కై-షేక్ సైన్యరక్షణలలో గండికొట్టడానికి యత్నిస్తున్న కమ్యూనిస్టు సేనలు అక్కడకు దక్షిణంగా కొన్నిమైళ్ళదూరంలోనే వున్న యాంగ్సీనదిని దాటడంకోసం వందలాదిగా నావలను సేకరించుకొంటున్నదని "తాకుంగ్ పావో" పత్రిక వ్రాస్తున్నది.

నాన్‌కింగ్ ఈశాన్య రక్షణలకు కీలకస్థానం కియాంగ్యేన్‌ను కమ్యూనిస్టు బలాలు చుట్టుముట్టినవని చైనీస్ ప్రభుత్వవర్గాలవారు నేడు అంగీకరించారు.

కమ్యూనిస్టుల కతపిన్ని మోర్తాకు ముట్టడులను ప్రతిఘటిస్తూ పట్టణాన్ని కాపాడు కొంటున్న ప్రభుత్వసైన్యాల సహాయానికి తొందరగా పంపబడిన రెండు అదనపు దళాలు నేడు కియాంగ్యేన్ చేరుకొన్నవి.

బంగ్‌పూ యుద్ధరంగానికి వాయవ్యంగా వున్న యుంగ్‌చెంగ్‌చుట్టూ ప్రభుత్వ కమ్యూనిస్టు సైన్యాలమధ్య నేడుకూడా అతి తీవ్రమైన యుద్ధం కొనసాగింది. ఈప్రాంతంలోనే సుచౌనుంచిదక్షిణదిశగా పురోగమిస్తున్న ప్రభుత్వ సైనికదళాలు కమ్యూనిస్టులచే చుట్టుముట్టబడినవట.

బంగ్‌పూ పట్టణానికి ఈశాన్యంగా కమ్యూనిస్టు సైన్యదళాలు వచ్చిన చక్రబంధాన్ని 12 వ చైనీస్ ప్రభుత్వ సైన్యదళాలు విచ్ఛేదించి, యుంగ్‌చెంగ్ దగ్గర చుట్టుముట్టబడిన మూడు ప్రభుత్వ సైనిక దళాలకు ఆరుమైళ్ళలోపున చేరుకున్నవి.

అయితే ప్రాదేశిక సౌకర్యం లేకపోవడంవల్లను, కమ్యూనిస్టుల బలాధిక్యంవల్లను ఈసైనిక దళాలవాటితో మిలాకత్ కావడం దుర్ఘటంకావచ్చు

బంగ్‌పూనుంచి కమ్యూనిస్టు సైనికదళాలు యుంగ్‌చెంగ్‌రంగానికి విశేషంగా కదలివస్తున్నవి.

బంగ్‌పూ పట్టణానికి ఎగువను ఉత్తరదిశగా పురోగమిస్తున్న ప్రభుత్వ సైనికదళాలు వెంకియావోను వశపరుచుకొన్నవి.

కమ్యూనిస్టులు నాన్‌కింగ్‌పై దెబ్బతీయడంకంటె ప్రభుత్వ సైన్యాలను హతమార్చడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

నాన్‌కింగ్ నగరానికి అభిముఖంగా యాంగ్సీనది ఉత్తరతీరంలో బంగ్‌పూ-పకౌలమధ్యనున్న రైలుమార్గాన్ని ఛేదించయత్నించిన కమ్యూనిస్టు గెరిల్లాలను ప్రభుత్వ సైనికులు తరిమివేశారు.

ఉత్తరచైనాలో పీపింగ్-టీన్‌స్టిన్, టోంగ్‌షాన్‌లమధ్యనున్న ప్రాంతంలో జనరల్ లిన్‌పిహావో నాయకత్వంలోని కమ్యూనిస్టు సైన్యం పీపింగ్‌కు ఈశాన్యంగా 40 మైళ్ళదూరం

(మిగతా 2 వ పేజీలో)

ప్రెసిడెంట్ ట్రూమన్‌తో మదాం చాంగ్‌సమావేశం

శుక్రవారంనాడు జరుగుతుందట

వాషింగ్టన్, డిసెంబర్ 7—

మదాం చాంగ్‌కై-షేక్ ప్రెసిడెంట్ ట్రూమన్‌ను శుక్రవారంనాడు కలుసుకొంటుందట.

శుక్రవారం మధ్యాహ్నం మదాం చాంగ్‌కై-షేక్, జార్జి మార్షల్ సతి, ప్రెసిడెంట్ ట్రూమన్, దంపతులతో కలిసి తేనీరు త్రాగుతారని వైట్‌హౌస్‌నుంచి ప్రకటించబడింది.

యాంగ్సీ నదిపొడుగున రక్షణలు

షాంగ్‌హై, డిసెంబర్ 8—

యాంగ్సీ నదిని దాటడానికి కమ్యూనిస్టులు యత్నించవచ్చుననే కారణాన నది దక్షిణ తీరం పొడుగున ప్రభుత్వ సైన్యాధికారులు పర్యాలోకన స్థానాలను రేపు ఏర్పాటుచేస్తారని తెలుస్తున్నది.

నిజాం సమస్య

భద్రతా సంఘం చర్చించాలట

పాకిస్తాన్ ప్రతినిధి తాపత్రయం

పారిస్, డిసెంబర్ 7—

రోజు రోజుకు విషమిస్తున్న హైదరాబాద్ పరిస్థితిని విశేధించడానికిగాను భద్రతాసంఘం అత్యవసరంగా సమావేశం కావాలని అర్థిస్తూ, పాకిస్తాన్ విదేశాంగమంత్రివర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ భద్రతా సంఘాధ్యక్షునికి ఒక లేఖ వ్రాశారు.

హైదరాబాద్ సమస్యనుగురించిన చర్చలలో పాల్గొనగల సభ్యుడు తనప్రతినిధివర్గంలో లేడని భద్రతా సంఘానికి ఇండియా ప్రతినిధి వర్గం నివేదించి 15 రోజులు అయిందనీ, ఈలోగా తగిన ప్రతినిధిని పిలిపించుకోడానికి వారికి అవకాశం కలదని వివరిస్తూ, డిసెంబరు 16వ తేదీ తరువాత పారిస్‌లో భద్రతాసంఘ సమావేశం కాబోవడంలేదన్న సంగతి విశదీకరించి ఈ లేఖలో ఇంకా ఇలా సర్ జఫ్రుల్లాఖాన్ వ్రాశారు.

"ఇది చాలాముఖ్యవిషయం కనుక రోజురోజుకు విషమిస్తున్న పరిస్థితి నివారించడానికి గాను భద్రతాసంఘం అత్యవసరచర్య తీసుకోవలసి వున్నది. హైదరాబాదులో రోజురోజుకు విషమిస్తున్న పరిస్థితులు అతితీవ్రరూపం ధరించకుండా భద్రతాసంఘం తగుచర్య తీసుకోవడం అవసరం. అందుచేత, క్రిస్టమస్‌కు భద్రతాసంఘం సమావేశం జాబుతా వదేశోగా సాధ్యమైనంత త్వరితంగా ... సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను."

జనరల్ అసెంబ్లీ భవనంలో అగ్నిప్రమాదం

పారిస్, డిసెంబర్ 7—

నేటి రాత్రి జనరల్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న భవనంలోని ఒక గదిలో అగ్ని ప్రమాదం జరిగింది.

వెంటనే మంటలను ఆర్పేవారంతా అక్కడికివెళ్ళి దానిని ఆర్పివేశారు. మధ్యాహ్నపు సమావేశాలన్నీ ముగిసినతరువాత ఇది జరిగింది. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ప్రతినిధులందరు భోజనాలకు వెళ్ళారు.

మిత్రరాజ్యసమితి వుద్యోగులు, పత్రికా విలేఖరులు భవనంనుంచి వెళ్ళిపోవలసివుంటుందని అధికారులన్నారు.

"జపాను తలయెత్తడం మువ్వాటికీ తథ్యం"

ఆస్ట్రేలియన్ మంత్రి హెచ్చరిక

కాన్‌బెర్రా, డిసెంబర్ 7—

"జపాన్ తిరిగి శక్తివంతంకాక మునుపే ఆస్ట్రేలియా జనాభాను ఎక్కువ చెయ్యాలి" అని ఆస్ట్రేలియన్ వలసశాఖామంత్రి ఆర్థర్ కాల్‌వెల్ అన్నాడు.

ఇంకా యిలా అన్నాడు:

"జపాను తిరిగి తలయెత్తగల అవకాశంలేక పోలేదు. అవకాశం వుండడమేకాదు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులనేమి, పసిఫిక్ పరిస్థితుల నేమి చూస్తే అది తథ్యమనికూడా తెలియగలదు.

"ఆరోగ్యవంతులైన వారిని యూరప్‌నుంచి మనదేశానికి తీసుకురావాలి. ముఖ్యంగా బ్రిటన్ నుంచి వీరినితేవాలని మనవాంఛ."

హిరోహిటో అధికారం

విచారణ జరపాలని జపాను పార్లమెంటు నిర్ణయం

టోకియో, డిసెంబర్ 7—

ఇతరదేశాల ప్రభుత్వ నాయకులతో హిరోహిటో చక్రవర్తి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి అధికారం కలదా అని నేడు జాపనీస్ పార్లమెంటులో ప్రశ్న లేవదీశారు

అంతర్జాతీయ సైనిక న్యాయస్థానంలో చీఫ్ ప్రాసిక్యూటర్‌ద్వారా హిరోహిటో పార్లమెంటు అనుమతిలేనిదే ప్రెసిడెంటు ట్రూమన్‌కు సందేశం పంపడానికి అధికారంకలదేమో విచారణ జరపాలనే ప్రతిపాదనను పార్లమెంటువారు ఆమోదించారు.

జనరల్ టోజోను అమెరికాకు తీసుకు వెళ్ళిపోయారా?

టోకియో, డిసెంబర్ 7—

ఉరిశిక్ష విధించబడ్డ ఇద్దరు జాపనీస్ యుద్ధనేరస్థులు పంపిన అప్పీళ్ళను అమెరికన్ సుప్రీంకోర్టు అంగీకరించడంబట్టి, మాజీ ప్రధాని, జాపనీస్ యుద్ధనేరస్థులలో ముఖ్యుడైన జనరల్ టోజోను ఉరితీయరని జపానులో విపరీతంగా వదంతులు బయలుదేరాయి. అంతేకాక, రష్యాపై యుద్ధానికి అమెరికన్ సైనికులకు శిక్షణ యిచ్చేనిమిత్తం ఇదివరకే అమెరికాకు తీసుకుపోయినారనికూడా చెప్పుకుంటున్నారు.

జాపనీస్ యుద్ధ నేరస్థుల అప్పీళ్ళు: అమెరికన్ కోర్టు నిర్ణయంపై చైనీస్ జడ్జి నిశిత విమర్శ

టోకియో, డిసెంబర్ 7—

జాపనీస్ యుద్ధనేరస్థులలో ముఖ్యులైనవారికి ఉరిశిక్ష విధించిన అంతర్జాతీయ సైనిక న్యాయస్థానంవారి తీర్పుపై ఇద్దరుయుద్ధనేరస్థులు పంపినఅప్పీళ్ళను యునైటెడ్‌స్టేట్సు సుప్రీం కోర్టువారు అంగీకరించడాన్ని, సైనిక న్యాయస్థానంలోని చైనీస్ జడ్జి మియుజావ్ నేడు విమర్శించారు. అమెరికన్ సుప్రీంకోర్టు నిర్ణయం "ప్రమాదకరమైన ఉదాహరణ" కాగలదని కూడా అన్నాడు.

అమెరికన్ సుప్రీంకోర్టు నిర్ణయం తనకు ఆమితాశ్చర్యం కలిగించినదనికూడా ఆయనన్నాడు.

చైనీస్ జస్టిస్ మియుజావ్ ఇంకా ఈ క్రింది విధంగా చెప్పుకొచ్చారు:

"జపాను భావిని గురించి నిర్ణయించడానికి నియమించబడిన పదకొండు రాజ్యాలనుంచి సైనిక న్యాయస్థానం వారికి అధికారం వచ్చినదిగాని, అమెరికా సుప్రీం కోర్టునుంచి మాత్రమేకాదు.

"పదకొండు రాజ్యాల ప్రాతినిధ్యంగల సైనిక న్యాయస్థానంవారి నిర్ణయం, ఒక దేశంలోని కోర్టువారి తీర్పుకు లోబడి వుండాలన్నట్లయితే-ఆ కోర్టు ఎంత అధికారంగలదైనా సరే-ఈ విషయమై న్యాయంగా భయసందేహాలు జనించగలవు. ఇదేవిధంగా, ఏ అంతర్జాతీయ నిర్ణయాన్నయినా ఏదోఒకదేశం కోర్టువారు రద్దు చెయ్యడమో, మార్పుచెయ్యడమో జరగవచ్చు.

"ప్రమాదకరమైన ఇటువంటిఆచారానికిఆస్కారం యిచ్చినట్లయితే, మిత్రరాజ్యాల మధ్య భావికొ సహకార, సుహృద్భావాలకు ప్రమాదం వాటిల్లగలదు."

జపాను యుద్ధ నేరస్థుల అప్పీళ్ళను అమెరికన్ సుప్రీంకోర్టువారు అనుమతించారనేవార్త టోకియోలో విపరీతంగా ఆశ్చర్యం కలిగించింది.

తమ అప్పీళ్ళను అమెరికన్ సుప్రీం కోర్టువారు అంగీకరించగలరని ఉరిశిక్ష విధించబడ్డవారు సయితం నమ్మలేదు.

ఒక సీనియర్ అమెరికన్ ఉద్యోగి యిలా అన్నాడు:

"ఉరిశిక్ష విధించబడిన జాపనీస్ యుద్ధనేరస్థుల ఉరితీతను అమెరికన్ సుప్రీం కోర్టువారు ఈ అప్పీళ్ళను గురించి తమ అభిప్రాయం ప్రకటించే వరకు ఆపివుంచాలని మెకార్థర్ నిర్ణయించుకొనడం కేవలం దాక్షిణ్యంతో జరిగినట్టిది మాత్రమే కాని సుప్రీం కోర్టువారు అప్పీళ్ళను అనుమతించగలరని నిజానికి ఎవరూ నమ్మలేదు."

టోకియో విచారణలో హిరోషి తమురా తరఫున వాదించిన న్యాయవాది ఎఫ్. జి. ఎన్. వారెన్ వెంటనే అమెరికన్ సుప్రీంకోర్టుకు వెళ్ళవలసిందని హిరోషి కుటుంబం వారు కోరారు.

సుప్రీం కోర్టు నిర్ణయం

ఉరిశిక్ష విధించబడ్డ ఇద్దరు జాపనీస్ యుద్ధనేరస్థుల అప్పీళ్ళను వినడానికి అమెరికన్ సుప్రీం కోర్టు నిర్ణయంపై జస్టిస్ జాక్సన్ యిలా అన్నాడు:

"జస్టిసెస్ బ్లాక్, డగ్లస్, మర్ఫీ, రట్‌లెడ్జ్‌ల నిర్ణయంతో ఏకీభవిస్తున్నాను."

"ఇంతకు ముందు యుద్ధనేరస్థుల విచారణలో నేను చీఫ్ ప్రాసిక్యూటర్‌గా పనిచేయడంచేత, వారి అప్పీళ్ళను గురించి సుప్రీం కోర్టువారికి చికాకు కలగకుండా వుండడానికై నేను మిగిలిన జడ్జీలతోపాటు అప్పీళ్ళను యోచించలేదు."

జపాను యుద్ధనేరస్థుల అప్పీళ్ళ విషయంలో నలుగురు అమెరికన్ జడ్జీలు ఒక విధంగాను, నలుగురు మరొక విధంగాను అభిప్రాయపడ్డారు. జస్టిస్ జాక్సన్ వోటుపై నిర్ణయం ఆధారపడ్డది. అప్పుడతడు అప్పీళ్ళను విచారణచెయ్యాలనే వారితో ఏకీభవించాడు.

అమెరికన్ సుప్రీంకోర్టువారు డిసెంబర్ 16వ తేదిన అప్పీళ్ళపై విచారణ జరపగలరు.

జైలుశిక్ష విధించబడ్డ ఆయిదుగురు జాపనీస్ యుద్ధనేరస్థుల అప్పీళ్ళనుకూడా సుప్రీం కోర్టువారు అంగీకరించారు

అప్పీళ్ళు దాఖలుచేసిన జాపనీస్ ముద్దాయిలందరు, అంతర్జాతీయ సైనిక న్యాయస్థానంవారు తమనిని విచారించడానికి అధికారం లేదని పేర్కొన్నారు.

ఇండియా పాకిస్తాన్ ప్రతినిధుల సమావేశం

రెండవనాటి చర్చల వివరాలు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 7—

ఇండియా పాకిస్తాన్ ప్రతినిధులు ఉభయులూ నేటి ఉదయం రెండవసారి సమావేశమైనప్పుడు, ఒక రాజ్యంనుంచి మరొక రాజ్యానికి మైనారిటీ వర్గాల వలసకు కారణాలను పరిశీలించారని, నేడు ఉభయదేశాల ప్రతినిధులు సమష్టిగా చేసిన ఒక ప్రకటనవల్ల తెలుస్తున్నది.

కలకత్తా ఒడంబడికలోని రాజకీయాలకు సంబంధించిన షరతులను అమలు జరపడానికి అవలంబించదగు సాధనాలనుగురించి, మైనారిటీల వలసకు గల కారణాలను గురించి చర్చించడానికి ఉభయ ప్రతినిధివర్గాల నాయకుల మధ్య జరగా వుండే ఒక ఉపసంఘం చర్చించాలని ఈ సమావేశంలో నిర్ణయించబడింది.

ఈ ఉపసంఘం క్రింది విషయాలను గురించి కూడా పరిశీలించాలని నిశ్చయించారు.

(1) కలకత్తా ఒడంబడికలో రాజకీయాలకు సంబంధించిన అంశాలు ఎంతవరకు అమలు జరిగినవో ముఖ్యంగా ఇతర డొమినియన్‌లోని పత్రికలను గురించి మరొకరు చేసిన ఫిర్యాదులు, ఒకచోటనుంచి మరొక చోటకు అల్పసంఖ్యాక వర్గాల వలస, వారిపట్ల ఆయా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న వైఖరిని గురించి ఈ ఉపసంఘం చర్చించవలసివున్నది.

(2) భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదులు లేకుండా కలకత్తా ఒడంబడికను అమలు జరపడానికి ఉభయ ప్రభుత్వాలు అనుసరించదగు విధానాలను గురించి, తీసుకోదగు చర్యలను గురించి ఈ ఉపసంఘం సూచించగలదు.

(3) ఉభయరాజ్యాల మధ్యగల సుహృద్భావ సంబంధాలను విషమింపచెయ్యగల అన్ని కారణాలను, మైనారిటీల వలసకుగల కారణాలను, ఆర్థిక విషయాలతోసహా చర్చించి, మైనారిటీల వలసను అరికట్టి, వారిని స్వస్థలాలకు తిరిగి రమ్మని ప్రోత్సహించడానికి, ఉభయ దేశాలమధ్య సుహృద్భావ సంబంధాలను పెంపొందింప చెయ్యడానికిఅనుసరించదగు పద్ధతులను గురించి ఈ ఉపసంఘం తన సిఫారుసులను అందచేయగలదు.

కొరియా: రూసో, అమెరికన్ ప్రతిష్టంభన పరిష్కారానికి ఇండియా సూచన

సాధ్యమైనంత త్వరలో ఉభయ మండలాలను ఏకంచేసి, స్వాతంత్ర్యం ఇవ్వడమేనని

పారిస్, డిసెంబర్ 7—

రష్యా, యునైటెడ్ స్టేట్స్‌లు సంయుక్తంగా ఆక్రమించుకొని, వేర్వేరుగా రిపబ్లిక్‌లు స్థాపించడంతో కల్లోలిత పరిస్థితులేర్పడ్డ కొరియాలో శాంతి స్థాపనకు మిత్రరాజ్యసమితి రాజకీయ సమస్యల సంఘ సమావేశంలో ఇండియా ప్రతినిధి శ్రీ ఎం. సి. సెతల్వాడ్ నేడు ఒక ప్రతిపాదన చేశాడు.

శ్రీ సెతల్వాడ్ ఈ సందర్భంలో నాలుగు సూచనలు చేశాడు.

మొదటిది: సాధ్యమైనంతత్వరలో మొత్తం కొరియా అంతటికీ స్వాతంత్ర్యం ఇవ్వాలి.

రెండవది: ఇప్పుడున్నట్లు అమెరికన్, సోవియట్ ఆక్రమణ మండలాలు లేకుండా కొరియాను ఏకం చెయ్యాలి.

మూడవది: కొరియా సమైక్యతకు, స్వాతంత్ర్యానికి భంగకరం కాదగు ఎట్టిచర్యను మిత్రరాజ్యసమితి జరపరాదు.

నాలుగవది: ఉభయ మండలాలమధ్య సామరస్య సంఘటనకు జనరల్ అసెంబ్లీ సంపూర్ణ సహాయం చెయ్యాలి.

"కొరియాలోని 3 కోట్లమంది ప్రజల భవిష్యత్తును గురించి మనం నిర్ణయించవలసి వున్నాము. కొరియాకువెళ్ళిన విచారణ సంఘం మనకు అనేక విషయాలను నివేదించినది. ఈ పరిస్థితిలో రాజకీయ సమస్యల సంఘం జాగ్రత్తగా మెలగవలెను" అని శ్రీ సెతల్వాడ్ హెచ్చరించాడు.

కొరియా వివిధ మండలాలుగా విభాగింపబడగల నిచిస్థితికి దోహదమిచ్చే ఎటి చర్యనూ ఆమోదించరాదన్నాడు.

తాత్కాలిక విచారణసంఘంలో ప్రాతినిధ్యంగల ఇండియాకు కొరియా స్వాతంత్ర్య సమరంపట్ల అధికమైన సానుభూతి కలదన్నాడు.

కొరియాకు ఇదివరకే ఏనాడో స్వాతంత్ర్యం ఇచ్చివుండవలసిందనీ, కొరియన్ ప్రజలకు సుస్థిర స్వాతంత్ర్య సమైక్యతలను సంఘటించగల ఏ పరిష్కారమార్గాన్నైనా తన ప్రభుత్వం సమర్థించగలదని చెప్పి, శ్రీ సెతల్వాడ్ ఇంకా ఈ విధంగా అన్నాడు:

"విభజన కొరియా భావికిఅనర్థకరంగా పరిణమించడమేగాక దూరప్రాచ్యదేశాల శాంతిస్థాపనకుగల అవకాశాలను విశేషంగా భంగపరచగలదు. ఉత్తర దక్షిణ కొరియాలమధ్య ఇప్పుడు ఏర్పడివున్న విభేదాలను మరింత ఎక్కువచేసే ఏ ప్రతిపాదనలను ఇండియా హర్షింపజాలదు. ఏప్రతిపాదనలనైనా మాప్రతినిధివర్గం ఈ దృష్టిలోనే పరిశీలించగలదు."

నైతికంగా తోడ్పాటు

అమెరికన్ ఆక్రమణలోని దక్షిణ కొరియా రిపబ్లిక్‌కు నైతికంగా తోడ్పడి, తన సుహృద్భావాన్ని ప్రదర్శించవలసినదిగా అమెరికన్ ప్రతినిధి మిస్టర్ జాన్ ఫాస్టర్ డ్యూలెస్ రాజకీయ సమస్యల సంఘాన్ని హెచ్చరించాడు.

ఇవి కొరియా యోగక్షేమాలకు, కొరియా విషయంలో శ్రద్ధాసక్తులుగల ఇతర రాజ్యాల యోగక్షేమాలకుకూడా అవసరమన్నాడు.

[మిగతా 2 వ పేజీలో]

ఇండొనీసియా: రిపబ్లిక్‌తో సంభాషణలు విఫలం కాలేదని డచ్ మంత్రి ప్రకటన

తాత్కాలిక ఫెడరల్‌ప్రభుత్వంలో అధికార విభాగం పైనే విభేదం కలిగిందట

ఆమ్‌స్టర్‌డ్, డిసెంబర్ 7—

మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న డచ్ ఇండొనీసియన్ వివాదాన్ని పరిష్కరించే ఉద్దేశంతో ఇటీవల జోగ్జకార్తాలోని రిపబ్లిక్ ప్రభుత్వంతో ఇష్టాగోష్టి సంభాషణలకు వెళ్ళిన డచ్ అమాత్య రాయబారవర్గం విమానంపై నేటి రాత్రి స్వదేశానికి తిరిగి చేరుకొంది.

రిపబ్లికన్‌లకు, నెదర్లెండ్స్ ప్రభుత్వానికి మధ్య ఏర్పడిన విభేదాల పరిష్కారం సందర్భాన తాము చేసిన యత్నాలపై డచ్ మంత్రులు ప్రభుత్వానికి ఒక నివేదికను అందజేస్తుందని అనుకుంటున్నారు.

రిపబ్లిక్ ప్రభుత్వంతో జరిపిన సంభాషణలు విఫలమైపోయినట్లు వెలువడిన వార్తలు నిజం కావని డచ్ విదేశ వ్యవహార శాఖామంత్రి మిస్టర్ ఇ. ఎమ్. జె. ఎచ్. శాస్సెన్ అన్నాడు.

తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వం అధికారంలో వుండే ఏనాదిలోను పార్టీల అధికార విభాగం విషయంలోనే ముఖ్యంగా విభేదం ఏర్పడ్డదన్నాడు.

తాను తొలిసారిగా ఇండొనీసియాను దర్శించి హాలెండ్‌కు తిరిగి బయలుదేరడానికి ముందు రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హాటా ఒక మెమోరాండాన్ని అందజేశాడని, అందులో తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వ కాలపరిమితిలో పార్టీల అధికారాన్ని గురించే చర్చించాడనీ డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్ అన్నాడు.

ఈ విషయంలో ప్రధాన సూత్రాలకు కట్టుబడకుండా రిపబ్లిక్‌లోని అన్నివర్గాలు డాక్టర్ హాటాకు అడ్డుపడుతున్నట్లుగా తనకు తోస్తున్నదని కూడా డాక్టర్ స్టిక్కర్ అన్నాడు.

త్రైరాజ్య సంఘంద్వారా సంప్రతింపులు ప్రారంభించేది, మూనేటి డచ్ ప్రభుత్వనిర్ణయంపై ఆధారపడివుంటుంది.

రిపబ్లిక్ ప్రభుత్వం ఆహ్వానించినమీదటనే త్రైరాజ్యమధ్యవర్తి సంఘం తన ప్రధాన కార్యాలయాన్ని బటేవియానుంచి జోగ్జకార్తాకు మార్చుకొన నిశ్చయించింది.

త్రైరాజ్యసంఘంలోని ఆస్ట్రేలియన్ ప్రతినిధి మిస్టర్ టి. కె. క్రిచ్లీ, అమెరికన్ ప్రతినిధి మిస్టర్ మెర్లీ, జె. కోక్రాన్ రాజకీయ సలహాదారు మిస్టర్ జె. స్కాట్‌తో కలిసి నేడు జోగ్జకార్తాకు బయలుదేరి వెళ్లారు.

డచ్ ఇండొనీసియన్ పక్షాలు రెండూ త్రైరాజ్య సంఘం ముఖతానే రాయబారాలు పునః ప్రారంభించాలని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ మెర్లీ,కోక్రాన్, బటేవియాలోని ఇండియా కాన్సల్ జనరల్ మిస్టర్ ఎన్. సి. అలగప్పన్, నేడు ఆస్ట్రేలియన్ అమెరికన్ ప్రతినిధులు ప్రయాణంచేసిన విమానంలోనే జోగ్జకార్తాకు వచ్చాడు.

త్వరలో ఇండియాకు బయలుదేరి వెళ్ళనున్న రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నోను కలుసుకొన్నాడు.

ఫిలిప్పీన్స్‌కు సుహృద్భావరాయబారాన్ని గొనిపోవడానికి రిపబ్లిక్ నియోగించిన డాక్టర్ రతోలాంగ్ నిన్న విమానంమీద మనీలాకు బయలుదేరి వెళ్ళాడు.

త్రైరాజ్య మధ్యవర్తి సంఘ కార్యాలయం

బటేవియానుంచి జోగ్జకార్తాకు చేరువగా మార్పు

బటేవియా, డిసెంబర్ 7—

డచ్ ఇండొనీసియన్ వివాద పరిష్కారానికై భద్రతా సంఘం నియోగించిన త్రైరాజ్య మధ్యవర్తి సంఘం తన ప్రధాన కార్యాలయాన్ని వచ్చే వారంలో బటేవియానుంచి రిపబ్లిక్ రాజధాని నగరం జోగ్జకార్తా చేరువనున్న కాలియురాంగ్‌కు మార్చుకొంటుందని విశ్వసనీయ వర్గాల వారు అన్నారు

రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హటాకు, డచ్ ప్రతినిధులకు మధ్య క్రిందటివారం జరిగిన ఇష్టాగోష్ఠి ఫలితాన్నే త్రైరాజ్యసంఘం ఇప్పుడు నిరీక్షిస్తున్నది.

ఇండొనీసియా సభ్యత్వానికి ఆస్ట్రేలియా సభ ఆమోదం

అసమ్మతి సూచకంగా ఆసియా, దూరప్రాచ్య ఆర్థికసంఘ సమావేశంనుంచి నెదర్లెండ్స్ ప్రతినిధుల నిర్గమనం

ఆక్స్‌ట్రన్, డిసెంబర్ 8—

ఆసియా, దూరప్రాచ్య ఆర్థికసంఘం ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు అసోసియేట్ సభ్యత్వమివ్వడానికి నిశ్చయించడంతో నెదర్లెండ్స్ ప్రతినిధులు అసమ్మతి సూచకంగా సభనుంచి లేచివెళ్లిపోయారు.

నేటి సమావేశంలో ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు సభ్యత్వ మివ్వడానికి అనుకూలంగా ఏనిమిదివోట్లు, ప్రతికూలంగా రెండువోట్లువచ్చాయి. మూడు రాజ్యాల ప్రతినిధులు ఎటూ వోటు చేయకుండా తటస్థంగా వూరుకొన్నారు.

నెదర్లెండ్స్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ హెచ్. ఏ. జె. హెచ్. గరిస్సెన్ "ఇండొనీసియాకు ఈ సంఘంలో సభ్యత్వమివ్వడానికి నిశ్చయం జరిగేపక్షంలో నేను, ప్రతినిధివర్గంవారు కూడా ప్రస్తుత సమావేశంలో ఇకముందు పాల్గొనబోమని ఈ సందర్భంలో ఇదివరకే ప్రకటించాడు.

"ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘంలో ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు సభ్యత్వమివ్వబడే పక్షంలో ఈ సంఘం అంతర్జాతీయ వ్యవహారాలలో ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు స్వయం నిర్ణయాధికారం కలదని గుర్తించినట్లే కాగలదు" అనికూడా నిన్న అతడు విశదంచేశాడు.

ఈ సంఘ సమావేశంనుంచి ఈ విధంగా అసమ్మతి సూచకంగా ఏ ప్రతినిధివర్గమైనా "వాకౌట్" చేయడానికి ఇదే ప్రథమం.

పాలస్తీనాపై ఆధిపత్యం

అబ్దుల్లా యత్నాలను నిరోధించడానికి అరబ్ రాజ్యాల చర్చ

కెయిరో, డిసెంబర్ 7—

పాలస్తీనా కంతటికీ తానే రాజుగా ప్రకటించుకొనడానికి ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా చేస్తున్న యత్నాలను భగ్నం చెయ్యడానికి ఆరు అరబ్ రాజ్యాలు యోచిస్తున్నవి

మధ్యప్రాచ్యంలో తిరిగి కాలూనడానికి ఇది బ్రిటన్ వేస్తున్న ఎత్తుగాక అన్యంకాదని ఇవి విశదీకరించినవి.

మార్షల్‌కు చికిత్స

వాషింగ్టన్ డిసెంబర్ 7—

విదేశాంగమంత్రి జార్జి మార్షల్‌కు నేడు విరక్షాయకరంగా మూత్రపిండం సంబంధించిన ఆపరేషన్ జరిగింది. మార్షల్ స్వస్థతగావున్నాడనీ, ప్రమాదమేమీలేదనీ ఒక విదేశాంగ కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది.

శ్రీ దౌలత్‌రాం

బొంబాయి, డిసెంబర్ 7—

గుజరాత్‌లో ఆహారపదార్థాల కొరతఏర్పడిన ప్రాంతాలలో పర్యటన చేయడానికిగాను ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ దౌలత్‌రాం నేటి మధ్యాహ్నం అహ్మదాబాద్‌నుంచి విమానంమీద అక్కడకు వచ్చారు.

మదన్‌లాల్ అస్వస్థత

న్యూఢిల్లీ, డిశెంబర్ 8—

నేడు జరిగిన గాంధీజీ హత్యాభియోగ విచారణలో ప్రాసిక్యూటర్ దఫ్తరీ తిరిగి ఆర్గ్యుమెంట్సు ప్రారంభించాడు. అస్వస్థతగా వుండటంవలన మదన్‌లాల్ నేడు కోర్టుకు హాజరుకాలేదు.

గాంధీ జాతీయ స్మారకనిధికి నవాబ్ జహీరయార్ జంగ్ (జాగీర్‌దారు) రూ. 50 000 విరాళమిచ్చినట్లు హైదరాబాదు వార్త.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 డిశెంబర్ 9 గురువారం

కళాశాలలలో సమ్మెలు

గురుశిష్యుల సంబంధం ఎంత పవిత్రమైనది!

గురువు శిష్యునిపట్ల ప్రేమవాత్సల్యాలను ప్రదర్శించాలి; శిష్యుడు గురువుపట్ల భక్తిగౌరవాలతో ప్రవర్తించాలి.

ఆయన ఇతనికి విద్యా బుద్ధులను చెబుతాడు; విజ్ఞానవంతుని చేస్తాడు; జ్ఞాన నేత్రాన్ని తెరుస్తాడు. ఆయన పట్ల భక్తిగౌరవాలతో ప్రవర్తించడం ఇతని ధర్మం కాదా?

ఆయన విద్యకు—ఆయన విజ్ఞానానికీ—ఆయన జీవితానికే—సార్థక్యం తన శిష్యుడు తనంతటివాడు అయినప్పుడే; ఇంతేకాదు, తనను మించి పోగలిగినప్పుడే. అందువల్ల ఇతని పట్ల ఆయన ప్రేమ వాత్సల్యాలను ప్రదర్శించడం సహజం కాదా?

గురునిపట్ల శిష్యునికి భక్తి గౌరవాలు, శిష్యునిపట్ల గురువుకు ప్రేమ వాత్సల్యాలు—మన ప్రాచీన గురుకులాలకు ఇవే ప్రాతిపదికలు.

గురుకుల పద్ధతిలో నేటి విద్యాలయాలు నడవనిమాట నిజమే. గురుకుల పద్ధతిలో నేడు విద్యాలయాలను నడపరాదనడంకూడా నిజమే. పూర్వకాలంలో కొన్ని సంఘాల వారికే—కొన్ని వర్గాలవారికే—విద్య పరిమితం. అందువల్ల నాడు విద్యార్థుల సంఖ్య బహుస్వల్పం. విద్యార్థుల సంఖ్య బహు స్వల్పమైనందున నాడు గురుశిష్యుల మధ్య అతి సన్నిహిత సంబంధం సాధ్యపడేది.

ప్రతి పౌరునికి—అతడు ఏ సంఘానికి చెందిన వాడైనా, ఏ వర్గానికి చెందినవాడైనా— విద్య గరపవలెననడం ప్రస్తుతం మన లక్ష్యం. అయినప్పుడు గురుశిష్యులకు అతి సన్నిహిత సంబంధాన్ని కూర్చగల విధంగా గురుకులానికి నలభై, యాభై మంది విద్యార్థుల చొప్పున వాటిని సంస్థాపించడం అసాధ్య విషయం కాదా?

పూర్వపు గురుకులాలే ఈ నాడు కావాలనడం అసాధ్య విషయాన్ని కోరడమైనా, వాటిలో గురువుపట్ల శిష్యుడు ప్రదర్శించే భక్తి గౌరవాలు, శిష్యునిపట్ల గురువు ప్రకటించే ప్రేమ వాత్సల్యాలు నేటి విద్యాలయాలలో దాదాపు విలుప్తం కావడం మాత్రం అత్యంత శోచనీయం.

విద్యా బోధకేమి, విద్యాభ్యాసానికేమి ముఖ్యావసరమైన ప్రాతిపదికలు నేడు కొరవడుతున్నందునే విద్యాలయాలలో సమ్మెలు సాగుతున్నాయి.

పారిశ్రామికాగారాలలో సమ్మెలు రావడం సహజమే. వాణిజ్య సంస్థలలో సమ్మెలు సాగడమైనా సహజమే. వీటిలో విభిన్నవర్గాల యోగక్షేమాల మధ్య కొంత వైరుధ్యం లేకపోలేదు. కాని, గురుశిష్యుల మధ్య వైరుధ్యమా? దీన్ని మించిన విపరీతాన్ని ఊహించగలమా?

పోనీ, ఇదివరలో సమ్మెలు జరిగినా, దాని కొక రాజకీయ హేతువు కానవచ్చేది. రాజకీయదాస్యం అన్యులకువలె విద్యార్థులకుకూడా దుస్సహం కావడం సహజం. ఈ దుస్సహత్వాన్ని వ్యక్తం చెయ్యడానికి వారు సమ్మెలను సాగించడం కూడా సహజమే.

కాని, ఇదివరకటి ఈ రాజకీయ హేతువు ఇప్పుడు లేకపోయినా, సమ్మెలు సాగుతున్నవేమి? ఇవి లాఠీల వినియోగానికీ, నిన్న సాయంత్రమే మధురలో జరిగినట్టు, బాష్పవాయు ప్రయోగానికీ దారి తీస్తున్నవేమి? విద్యార్థులను యూనివర్సిటీ పరీక్షలకు పంపించకుండా డిటెయిన్ చెయ్యడమే ఈ విషాద పరిస్థితులకు ముఖ్య కారణమా?

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పడానికే ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్‌వారు గత సంవత్సరం ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఈ ఉపసంఘ నివేదిక ఒక్క ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతానికే కాకుండా మొత్తం రాష్ట్రానికే ప్రస్తుత పరిస్థితులను బట్టి ముఖ్యమైన దనడం నిర్వివాదం.

కొన్ని కళాశాలలలో దాదాపు నూటికి నూరు మందిని పరీక్షలకు పంపిస్తుండగా, మరికొన్నిటిలో కొందరిని డిటెయిన్ చేయవలసిన ఆగత్యం ఎందుకు కలుగుతున్నది? డిటెన్షన్లు జరుగుతున్నప్పుడు వాటి సంఖ్యలో కళాశాలకు, కళాశాలమధ్య విశేష వ్యత్యాసం కానవస్తున్న దేమి? విభిన్న ప్రాంతాల విద్యార్థుల శక్తి సామర్థ్యాలలో ఇంతటి విశేష వ్యత్యాసం కలదా?—ఈ ప్రశ్నలను వేసి, డిటెన్షన్లకు ప్రధాన కారణం విద్యాబోధ సరిగా జరగకపోవడం ఒక కారణమని ఆంధ్రా యూనివర్సిటీ కమిషన్‌వారు ధ్వనిస్తున్నారు.

ఇంతేకాక, సంవత్సరం పొడుగునా మిన్నకుండి, సంవత్సరాంతాన పరీక్షకు పంపించకుండా విద్యార్థిని శిక్షించడానికి మారుగా, అశ్రద్ధ, అవిధేయత, ఆకతాయితనం మొదలైన దుర్లక్షణాలను అవి పొడసూపినంతనే అణచి వేస్తుండాలని వీరు సూచిస్తున్నారు.

ఈ సూచన అమలు జరగడానికి "ట్యుటోరియల్ సూపర్‌విజన్" అవసరమని వీరు వక్కాణిస్తున్నారు. ఇది వ్యయభారంతో కూడిన కార్యక్రమమైనా, కళాశాలలు తమ పేరును సార్థకం చేసుకోడానికి దీన్ని కొనసాగించక తప్పదని హెచ్చరిస్తున్నారు.

ఈ ఉపసంఘం నివేదికను సావధానంగా పరిశీలించి, ఆంధ్రా యూనివర్సిటీ ఆకెడమిక్ కౌన్సిల్ సముచిత చర్యలను గైకొనగలదనే మేము ఆశిస్తున్నాము.

1 వ పెజీ తరువాయి

కొరియా సమస్య

కమ్యూనిస్టుల ప్రపంచంలోని ప్రతిరాజ్యంలోను వేస్తున్న ఎత్తులను విరసిస్తూ, కమ్యూనిస్టులతో నిమిత్తంలేని ప్రతి ప్రభుత్వం అంతో ఇంతో కమ్యూనిస్టుల ఒత్తిడికి లోనౌతూనే వున్నదన్నాడు.

దక్షిణ కొరియా రిపబ్లిక్ ప్రభుత్వాన్ని ఆమోదిస్తూ, ఉత్తర దక్షిణ కొరియాలలోని సోవియెట్ అమెరికన్ ఆక్రమణసైన్యాలను సాధ్యమైనంత త్వరలో ఉపసంహరించవలసినదిగా ఆదేశించమని అమెరికా, ఆస్ట్రేలియా చైనాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరచవలసినదిగా మిస్టర్ డ్యూలెస్ ఒక విజ్ఞాపన చేశాడు.

1947 నవంబర్‌లో ఏర్పాటు చెయ్యబడిన తాత్కాలిక విచారణసంఘాన్ని రద్దుచేసి, కొరియాను స్వతంత్ర సమైక్యరాజ్యంగా మార్చడానికి ఒక కొత్త ఉపసంఘాన్ని నియమించాలన్నాడు.

ఈ కొత్తసంఘం ఉభయమండలాల సమైక్యతకు కృషిచెయ్యాలన్నాడు.

రెండు అగ్రరాజ్యాల అధికారప్రాబల్యానికై సాగిస్తున్న పెనగులాటానికి కొరియా క్రీడారంగమైందని ఫిలిప్పైన్స్ ప్రతినిధి జనరల్ కార్లోస్ రోములో అన్నాడు.

దాని ప్రజలకు అప్పగింత పెట్టడంవల్లనే కొరియా సమస్య తీరగలదన్నాడు. సమావేశం వాయిదాపడింది.

దక్షిణకొరియా వినతి

పారిస్, డిశెంబర్ 8—

కొరియాకు వెళ్ళవచ్చిన విచారణ సంఘంవారు అందజేసిన అయిదు వాల్యూముల నివేదికపైన నేటిరాత్రితో చర్చను పూర్తిచెయ్యాలని మిత్రరాజ్యసమితి రాజకీయసమస్యలసంఘం దీక్షతో కృషిచేస్తున్నది.

నిన్నటి సమావేశంలో దక్షిణ కొరియా ప్రతినిధి డాక్టర్ చాంగ్ ప్రసంగిస్తూ కొరియా విమానదళం తయారయ్యేవరకు అమెరికా కొంతబలాన్ని దక్షిణ కొరియాలో అట్టే పెట్టడానికి అనుమతించవలసినదిగా మిత్రరాజ్యసమితిని కోరాడు.

బ్రిటన్‌లో బర్మా రాయబారి

రంగూన్, డిశెంబర్ 7—

లండన్‌లో బర్మీస్‌రాయబారిగా సర్ మాంగ్ గ్యీ స్థానే ప్రస్తుత విద్యాశాఖామంత్రి యుపిన్ నియమించబడవచ్చునని నేడు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

యు విన్ ఇదివరలో న్యూఢిల్లీలో బర్మా రాయబారి మంత్రివర్గంలో చేరడానికై తన పదవికి రాజీనామా ఇచ్చాడు.

1 వ పెజీ తరువాయి

చైనా యుద్ధం

లోని ఒక పట్టణాన్ని, మూడుమైళ్ళలోని ఒక పట్టణాన్ని పశపరుచుకొన్నవని ఒక వార్త, మంచూరియానుంచి వచ్చిన సేనలు పీపింగ్‌కు 25 మైళ్ళ దూరంలో వున్నవని మరొకవార్త వచ్చినవి.

షాంగ్‌హైలో బ్రిటిష్‌పౌరుల సమాయత్తత

షాంగ్‌హై, డిశెంబర్ 7—

టిసింగ్ టావోనుంచి రామన్న అమెరికన్ నౌకాదళ సైనికులకు ఇక్కడ వసతి ఏర్పాట్లు పూర్తి చెయ్యబడినవి.

ఈ వర్తమానాన్ని ధ్రువనిగాని, కాదనిగాని అనడానికి అమెరికన్ నౌకా, విదేశాంగశాఖలు నిరాకరించినవి

టిసింగ్‌టావోలో 4850 మంది నౌకాదళ సైనికులున్నారని ఆ సైనికులను తన యిష్టానుగుణంగా నడపగల అధికారం సేనానికి కలదని ఈశాఖలవారు అన్నారు.

హాంగ్‌కాంగ్ నుంచి షాంగ్‌హైకు సేనలను పంపించే యోచనను బ్రిటన్ చెయ్యడంలేదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

షాంగ్‌హైలోని 4000 మంది బ్రిటిష్‌వారు అవసరమైతే యుద్ధం చెయ్యగలగడానికి వీలుగా సమాయత్తమౌతున్నారు.

వారు ఒక శిబిరాన్ని ఏర్పాటుచేసుకొంటారనీ, నగరంలో పెద్దఎత్తున పోరాటం సంభవించే పక్షంలోనే ఖాళీచేస్తారనీ తెలుస్తున్నది.

చిన్‌వాంగ్‌టావో రేవును ప్రభుత్వసేనలు వదిలివేసిన కారణాన తమ కంపెనీకి చెందిన 8,00,000 టన్నుల బొగ్గు కమ్యూనిస్టుల వశం కానున్నదని చైనీస్ బ్రిటిష్ కైలాన్ మైనింగ్ కంపెనీ అన్నది.

కోమింగ్‌టాంగ్ సైన్యం నడుము విరిగినట్లే

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 7—

ఇక్కడకు చేరిన వార్తలనుబట్టి నాన్‌కింగ్ నుంచి చైనీస్ ప్రజలు అధికంగా నిర్గమిస్తున్నారని తెలుస్తున్నది.

చైనా లెజిస్లేటివ్ యువాన్ సభ్యులు 28 గురు సంపన్నులైనవారు నాన్‌కింగ్‌నుంచి తరలి పోవడంవల్ల ప్రజలకు అధైర్యం కలుగగలదనీ, ఈ విషయంలో తగు ఏర్పాటు చెయ్యవలసిందనీ జనరలిస్సిమో చాంగ్ కై-షేక్‌కు హెచ్చరించారు

యాంగ్సీనదికి ఉత్తరంగా చైనా అంతా కమ్యూనిస్టుల వశం కావడంతో కోమింగ్‌టాంగ్ సైన్యం నడుం విరిగినట్లే నమకొంటున్నారు.

గత మూడు సంవత్సరాలలోను ఉత్తర కొరియాలో రష్యనులు పెద్ద సైన్యాన్ని సిద్ధంచేసి, ఇప్పుడు తాము వైదొలగుతామంటున్నా రన్నారు

అంతర్జాతీయవాణిజ్యం: దేశీయప్రభుత్వాల ప్రమేయం

ఆస్ట్రేలియా సభ నిర్ణయం

లాన్‌స్టన్, డిశెంబర్ 7—

"ప్రభుత్వాలు స్వయంగా అంతర్జాతీయ వాణిజ్యపు ఒడంబడికలను" చేసుకోరాదని నేడిక్కడ ఆసియా, దూరప్రాచ్య ఆర్థికసంఘ సమావేశంలో చేయబడిన శిఫార్సును లంక, ఇండియా, బర్మా, ఫిలిప్పైన్స్ ప్రతినిధులు తీవ్రంగా ప్రతిఘటించి ఓడించారు. అంతటు వాణిజ్య ప్రణాళిక తాత్కాలికపు ముసాయిదానుంది ఈ శిఫార్సును తొలగించడానికి ఆర్థిక, వాణిజ్య ఉపసంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది.

లంక ప్రతినిధి మిస్టర్ వి. ఆర్. దేవరాజన్ అంతర్జాతీయ వాణిజ్య వ్యాపారాన్ని ప్రభుత్వాలు, పయివేటు సంస్థలు—వీటి రెండింటిలో ఎవరు ర్వనిహించాలనే విషయమై ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘం ఎట్టి ఓక్షిప్త విధానాన్ని అనుసరించకూడదని వాదించాడు.

"విదేశీయుల పెట్టుబడులను నిరుత్సాహపరచడానికేమి, పరిమితంచేయడానికేమి అవసరమైన శాసననిర్మాణపథకాలను ఆర్థికసంఘం పరిశీలించాల"ని ప్రతిపాదిస్తున్న క్లాజును ముసాయిదానుంచి తొలగించాలని కూడా మిస్టర్ దేవరాజన్ శిఫార్సు చేశాడు. దీనిపై సభలో తీవ్ర వాదోపవాదాలు చెలరేగాయి. ఇటి తీర్మానాన్ని ఆమోదించడంవల్ల ఆసియా, దూరప్రాచ్య ఆర్థికసంఘం తన ప్రాంతాలలో విదేశీయుల పెట్టుబడులను ప్రోత్సహించినట్టే కాగలదని మిస్టర్ దేవరాజన్ వివరం చేశాడు.

విదేశీయుల పెట్టుబడులకు సంబంధించి శాసనాలను చేసుకోవడం ఏ దేశానికాదేశం చూసుకోవలసినపని అని, ఈ విషయంలో కలుగజేసుకోడానికి ఆర్థిక సంఘానికి ఎట్టి అధికారం లేదనీ, ఇట్టి చర్య పెట్టుబడి పెట్టగల విదేశాలకు లాభదాయకంగా వుంటుందేగాని, ఆసియా, దూరప్రాచ్య దేశాలకు కాదనికూడా ఆయన వివరించాడు.

అయితే, మిస్టర్ దేవరాజన్ తెచ్చిన ఈ సవరణకు ప్రతికూలంగా తొమ్మిది అనుకూలంగా అయిదు మాత్రమే వోట్లు వచ్చినందున సవరణ వీగిపోయింది.

ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థిక వ్యవహారాల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. ఎస్. లోకనాధన్ (ఇండియా) సభ్యరాజ్యాలు ఆర్థిక సంఘ సెక్రటేరియట్‌కు ఇతోధికంగా ప్రోద్బలం చేకూరిస్తేతప్ప సంఘం కార్యక్రమం సక్రమంగా కొనసాగడం కష్టమని నేడు తెలియజేశాడు.

రాయిటర్ విలేఖరితో మాట్లాడుతూ ఇప్పటికే ఈ ఆర్థిక సంఘం కార్యక్రమం మందంగా కొనసాగుతున్నదని ఆర్థిక సంఘం సూచించిన పంచవర్ష అభివృద్ధి ప్రణాళిక జయప్రదం కావాలంటే ఈ సంఘం సూచించిన పునరుద్ధరణ ప్రణాళికలను సక్రమంగా అమలుజరిపే నిమిత్తం ఒక ఉపసంఘాన్ని నియమించవలసి వున్నదని తెలియజేశాడు.

విద్యాలయాలలో మతబోధ

ప్రభుత్వం నిర్వహిస్తున్న సంస్థలలో నిషేధం; తక్కినవాటిలో స్వేచ్ఛ

పౌర స్వాతంత్ర్యసూత్రంపై చర్చ వాయిదా

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 7—

మత స్వాతంత్ర్యానికి సంబంధించిన మూడుసూత్రాలను నేడు భారత రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

మతానికి సంబంధించిన వ్యవహారాల నిర్వహణకు స్వాతంత్ర్యం, మత, ధర్మాదాయ సంస్థలకు సంబంధించిన ఆస్తిపాస్తులపై యాజమాన్యం వహించడానికి స్వాతంత్ర్యం తొలిసూత్రంవల్ల స్వతంత్ర భారత పౌరులకు సిద్ధిస్తుంది.

తన యిష్టంవచ్చిన మతాన్ని స్వీకరించడానికి ప్రతి పౌరునికి రెండవ సూత్రంవల్ల స్వాతంత్ర్యం లభిస్తుంది.

ప్రభుత్వం ధనంతో నడుస్తున్న విద్యాసంస్థలు మత విషయాలను బోధించడాన్ని నిషేధిస్తూ, ఇతర విద్యాసంస్థలు తమ కిష్టమైన పక్షంలో విద్యార్థులను నిర్బంధించకుండా మత విషయాలు బోధించడానికి స్వాతంత్ర్య మూడవ సూత్రంద్వారా సంగ్రమిస్తున్నది.

రాజ్యాంగ పరిషత్తు నేడు సమావేశంకాగానే, పౌరస్వాతంత్ర్యం, జీవనం రక్షణలకు సంబంధించిన క్లాజుపై చర్చను డాక్టర్ అంబేడ్కర్ సూచనపై వాయిదా వేయడానికి నిర్ణయించబడింది.

తదనంతరం మత వ్యవహారాలను నిర్వహించడానికి, మత, ధర్మాదాయ సంస్థలకు సంబంధించిన ఆస్తిపాస్తులపై పెత్తనం చేయడానికి స్వతంత్ర భారతపౌరులకు స్వాతంత్ర్యమివ్వగల సూత్రంపై చర్చ ప్రారంభమైంది.

ఈ సూత్రానికి డాక్టర్ ప్రతిపాదించిన ఒక సవరణ ఆమోదించబడింది ప్రజాశాంతికి, నీతికి ఆరోగ్యానికి భంగం కలిగించనంతవరకు, ప్రతి పౌరుడు ఈ స్వాతంత్ర్యాన్ని అనుభవించవచ్చునని ఈ సవరణలో వివరించబడింది. పొరపాటువల్లనే ముసాయిదాలో ఈ మాటలు వదలివేయబడినవని ఈ సవరణను ప్రతిపాదిస్తూ డాక్టర్ అంబేడ్కర్ అన్నారు.

ప్రతి మతవర్గమూ విశ్వమ ప్రచారం చేయడానికిగాను విద్యాలయాలను స్థాపించుకోడానికి అధికారం కలిగివుండాలని సయ్యద్ అబ్దుల్ రవూఫ్ ప్రతిపాదించిన సవరణ త్రోసివేయబడింది.

ఈ సూత్రంపై చర్చ జరిగిన సందర్భంలో ఈ సూత్రం తనసనట్ల జస్పత్‌రాయ్ కపూర్ అసంతృప్తి వెల్లడించారు. వివిధ మతాలవారు విద్యాలయాలను నడిపే అవకాశం వుండరాదని ఆయన అన్నారు.

మిస్టర్ కాజీమూల్ హుస్సేన్ సూత్రాన్ని సమర్థిస్తూ దాన్ని సవరించవలసిన అవసరంలేదని అన్నారు.

మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా, సర్దార్ హుకుమ్‌సింగ్, సర్దార్ భూపేంద్ర సింగ్‌మన్ తలకొక సవరణను, ప్రొఫెసర్ కె. టి. షా మూడు సవరణలు ప్రతిపాదించారు. మొత్తంమీద వారు ప్రతిపాదించిన సవరణలలో ప్రభుత్వం విరాళాలతో నడుస్తున్న విద్యాలయాలు విద్యార్థులను నిర్బంధించిన మతబోధనను సాగించరాదన్నదే ప్రధానాంశం.

మిస్టర్ కాజీమల్ హుస్సేన్ అన్ని విద్యాలయాలలోను మతబోధనను నిషేధించాలని వేరొక సవరణ ప్రతిపాదించారు.

శ్రీ హెచ్. వి. కామత్, జస్పత్‌రాయ్ కపూర్ కూడా చెరి ఒక సవరణ ప్రతిపాదించారు.

అంబేడ్కర్ సవరణ

ప్రభుత్వం ధనంతో నిర్వహించబడుతున్న విద్యాలయాలలో మత సంబంధమైన బోధనలేమీ జరుగరాదని వివరిస్తున్న ఒక సవరణను డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించారు.

తదనంతరం మొదటి సూత్రంపై చర్చను శ్రీమతి రేణుకారే ప్రారంభిస్తూ మతప్రచారక సంస్థలు నిర్వహిస్తున్న విద్యాలయాలలో నమయం ... ఆ మతవర్గానికి చెందిన విద్యార్థులకు మతబోధను సాగించవచ్చునన్న మూడవ క్లాజును రద్దు చేయాలని అన్నది. శ్రీ మునుస్వామి పిళ్లై మాట్లాడుతూ లోగడ కొన్ని సంస్థలు సాంస్కృతిక ప్రచారం చేస్తున్నామన్న పేరుతో పేదవారిని మతాంతరీకులను చేస్తూ వచ్చినవని, ప్రభుత్వం సహాయాన్ని పొందుతున్న విద్యాలయమేదీ మతబోధనకు ఉపక్రమించరాదని శాసించడం సమంజసంగా వున్నదని అన్నారు.

మిస్టర్ కె. యస్. మాన్వాడీ మాట్లాడిన పిమ్మట కాజీసయ్యద్ కరీముద్దీన్ మాట్లాడుతూ విద్యాలయాలలో మత బోధన లేకుండా వుండడం మైనారిటీలకు క్షేమదాయకమని అన్నారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ ఇండియాను మతంతో సంబంధంలేని రాజ్యంగా రూపొందించడమే ఈ సభ ఆశయం అయినంత మాత్రంచేత, ఏ మతంపట్ల ఇండియా వాసులకు విశ్వాసంలేదని అనుకోరాదని ఏదో ఒక మత ప్రచారానికి ప్రభుత్వం సహాయంచేసి తక్కిన వాటికి అన్యాయం చేయరాదన్నదే వారి ప్రధానసూత్రమని, ఇంతటి ముఖ్య సమస్యపై అందరికీ ఆమోదకరం కాగల ఒక సవరణ రూపొందించబడితే బాగుండేదని అన్నారు.

అంబేడ్కర్ జవాబు

చర్చకు సమాధానమిస్తూ మూడవ క్లాజును తొలగించవలసిందిగా శ్రీ కపూర్ ప్రతిపాదించిన సవరణను తాను ఆమోదించగలనని డాక్టర్ అంబేడ్కర్ అన్నారు.

చర్చలో మూడురకాల అభిప్రాయాలు వెల్లడి అయినవని విద్యార్థులను నిర్బంధించకుండా అన్ని విద్యాలయాలలోను అన్ని మతాలబోధనకు పూర్తిగా అవకాశమివ్వాలని కొందరు, అసలు విద్యాలయాలలో మతబోధన వుండరాదని మరికొందరు, ప్రభుత్వం ధనంతో నడుస్తున్న విద్యాలయాలలో కేగాక ప్రభుత్వం సహాయాన్ని ఏ మాత్రం పొందుతున్న విద్యాలయాలలో అయినా, ఏ మతబోధనకు అవకాశం వుండరాదని ఇంకా కొందరు వాదించారని చర్చను సమీక్షచేస్తూ డాక్టర్ అంబేడ్కర్ అన్నారు.

ప్రజలవద్ద సేకరించబడిన ధనాన్ని ఏదో ఒక మత ప్రచారానికే ప్రభుత్వం ఖర్చు చేయరాదని లోగడ రాజ్యాంగపరిషత్తు తీర్మానించిందనివివరించి స్థానిక సంస్థలు నిర్వహించే విద్యాలయాలలో ఏదో ఒక మతవర్గానికి చెందిన విద్యార్థులే వుండబోరని, అందుచేతనే పూర్తిగా ప్రభుత్వ ధనసహాయంపై నడుస్తున్న విద్యాలయాలలో ఏ మతబోధన అయినా వుండరాదని ఈ సూత్రంలో స్పష్టం చేయబడిందని అన్నాడు.

తమ పిల్లలకు విద్యాబోధనకుగాను విద్యాసంస్థలు స్థాపించిన మత వర్గాలవారికి ప్రభుత్వం ధనసహాయం అలభ్యంగా చేయరాదన్న భావంతోనే తన యిష్టం వచ్చిన సంస్థలకు విరాళమిచ్చేందుకు ప్రభుత్వానికి స్వాతంత్ర్యం వున్నట్టు వివరించబడిందని, ఇందుమూలంగా ప్రభుత్వ ధనంతో మత ప్రచారాన్ని సాగించ తలచుకున్న వారు స్థాపించి, దానికి విరాళమివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడానికి అవకాశం లభించడంతోపాటు ఇతర విద్యాలయాలలో తమ మతాన్ని బోధించవలసిందని, వారునట్టుకట్టవలసిన అవసరం వుండబోదని, తెండవరకం విమర్శలకు సమాధానమిచ్చారు.

ఇక మూడవరకం విమర్శకులకు సమాధానమిస్తూ మతబోధను సాగిస్తున్న కొన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం తన ధర్మకర్తృత్వం క్రిందికి అప్పుడే తీసుకొన్నదని డాక్టర్ అంబేడ్కర్ అన్నారు.

అంతట డాక్టర్ అంబేడ్కర్ సవరణను, కపూర్ సవరణను ఆమోదించి, మిగతా సవరణలన్నిటిని రాజ్యాంగపరిషత్తు త్రోసి పుచ్చింది.

వివిధ మత జాతులకు యిచ్చదు అనుభవిస్తున్న ప్రత్యేక సదుపాయాలను రద్దుచేయాలని వివరిస్తున్న ఒక కొత్త క్లాజును ఇందులో చేర్చాలని ప్రొఫెసర్ కె. టి. షా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ప్రొఫెసర్ షా తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ కృష్ణచంద్రశర్మ, రోహిణీకుమార్ చౌధరి మాట్లాడిన పిమ్మట చర్చకు డాక్టర్ అంబేడ్కర్ సమాధానమిస్తూ ప్రొఫెసర్ షా తీర్మానం ప్రధానాంశం అతి ముఖ్యమైనదని, అయితే ఈ విషయాన్ని ప్రభుత్వమో, శాసనసభో నిర్ణయించవలసి వుంటుంది. కనుక ఇందులో చేరడానికి వీలులేదని అన్నారు. అంతటితో ప్రొఫెసర్ షా ప్రతిపాదన వీగిపోయింది. తదనంతరం మైనారిటీల ప్రయోజనాల రక్షణ క్లాజుపై చర్చ ప్రారంభమైనపిమ్మట నేటి సభ విరమించబడింది.

డిటెన్యూల విడుదల

ప్రభుత్వం ఉత్తరువు

మద్రాస్, డిశెంబర్ 7—

నిజాంతో సంబంధబాంధవ్యాలు సరిగా లేని సమయంలో అరెస్టు చేయబడిన క్రింది తొమ్మిది మందిని వెంటనే విడుదల చేయవలసిందని ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

శ్రీ సి. ఆర్. దారిఅనే శి. రాజగోపాలాచారి, చింతలపాటి సత్యనారాణ, వి. ఎన్. దారి అనే వినరసింహాచారి, సి. పి. దారిఅనే సి. పద్మనాభాచారి, మిస్టర్ సి. మహమ్మద్ యూసఫ్, ఎస్. రంగస్వామి అయ్యంగార్, జల్లా విశ్వనాథం జయిని రంగయ్య, గొందిమెర్ల వీరయ్యగారలు.

క్రిందతెలిపిన డిటెన్యూలనుకూడా విడుదల చేయవలసిందని ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

శ్రీ కిత్రిక కాలప్ప, మిస్టర్ కె హోస్మూర్ సాహెబ్ (బళ్ళారి), దావూద్‌మియా, రామదాస్ ఎతక్, అబుల్‌హమీద్, కాజమియా, నబిరసూల్, హుస్సేఖాన్, హబ్బుమియా, నజీర్, మహమ్మద్‌గౌస్, అబ్దుల్ సుక్కూర్, ఇబ్రహీం తాక్ మహమ్మద్, (కర్నూలు). అన్వర్ అహమ్మద్, అబ్దుల్‌కరీం, మీరమహమ్మద్ సుల్తాన్, మీర్ కమ్రుద్దీన్, అబ్దుల్ హమీద్ (తూర్పు గోదావరి), మహమ్మద్ ఇస్మాయిల్, (విశాఖజిల్లా) మహమ్మద్ మొహిద్దీన్ (తిరునెల్వేలి).

సిడ్నీ, డిశెంబర్ 7—

బ్రిటన్‌కు ఎక్కువగా ఆహార పదార్థాలను ఎగుమతి చెయ్యడానికి డబ్బాలను తయారుచేసే ఒక ఫ్యాక్టరీ పూర్తిగా పరశురామ ప్రీతి అయింది, ఇందువల్ల బ్రిటనుకు ఎక్కువగా దెబ్బతగలగలదు సిడ్నీలో ఈ ఫ్యాక్టరీ విస్తీర్ణం సుమారు రెండున్నర ఎకరాలు.

చెడిపోయిన యంత్రాలను మార్చి కొత్త యంత్రాలను పెట్టడం అసాధ్యమని ఈ ఫ్యాక్టరీ డైరెక్టరు ఎ. హగ్స్ అన్నాడు.

డబ్బాలను తయారుచేసే 3000 పగరం రేకులు నాశనమయాయి.

ఇండియా సేనలో బ్రిటిష్ ఉద్యోగులు

మరి కొంతకాలం పనిచేయడానికి 66 మందిని ఢిల్లీ కోరిందట

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిశెంబర్ 7—

ఇండియా సైన్యంలో 66 మంది బ్రిటిష్ ఉద్యోగులను మరికొంతకాలంపాటు పనిచేయడానికి ఒంపవలసిందని ఇండియా ప్రభుత్వం అడిగినట్లు తెలుస్తున్నది. వీరిలో 48మంది ఉద్యోగులు అప్పుడే ఇండియాకు బయలుదేరారని తెలుస్తున్నది. కాంట్రాక్టు ప్రకారం కాలపరిమితి ముగిసి స్వదేశాలకు వెళ్ళవలసిన బ్రిటిష్ ఉద్యోగుల స్థానే వీరు వ్యవహరించగలరని తెలుస్తున్నది. ప్రస్తుతంలో ఇండియా సేనలలో 216 మంది బ్రిటిష్ ఉద్యోగులు పని చేస్తున్నారు. ఈ నెలాఖరుకు వీరిలో 194 మందికి కాంట్రాక్టుల కాలపరిమితి ముగియనున్నది. వీరిలో 139 మంది పదవీ విరమణ చేయవలసివున్నా, ఇండియా కొలువులో మరి కొంతకాలం వుండడానికి తమ అభిమతాన్ని తెలియచేశారు. వారిలో 12 మంది తమ కాంట్రాక్టుల కాలపరిమితిని మూడు మాసాలు లాగాయతు, ఆరుమాసాలవరకు పొడిగింపచేసుకున్నారు. 123 మంది ఒక ఏడాదిపాటు ఇద్దరే ఇద్దరు రెండేళ్లపాటు ఇండియా కొలువులో వుండడానికి అంగీకరించారు.

ఇండియా సేనలలో పనిచేస్తున్న బ్రిటిష్ ఉద్యోగులలో 144 మంది సాంకేతిక నిపుణులుగా వ్యవహరిస్తున్నారు. సాంకేతిక శిక్షణ నిచ్చే ఉపాధ్యాయులుగా 24 మంది. ఇతర ఉద్యోగాలలో 78 మంది బ్రిటిష్ ఉద్యోగులున్నారు ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్, కవచదళాలు వగైరా పనులలో ఈ బ్రిటిష్ సాంకేతిక నిపుణులు వ్యవహరిస్తున్నారు.

రాయల్ ఇండియన్ నేవీలో 62 మంది ఉద్యోగులు ఇంకా పనిచేస్తున్నారు. వీరిలో 38 మంది సాంకేతిక నిపుణులు, 24 మంది ఇతర ఉద్యోగాలలో వున్నారు. రాయల్ ఇండియన్ వైమానిక దళంలో 24 గురు బ్రిటిష్ ఉద్యోగులున్నారు. ఇందులో 22 మంది సాంకేతిక నిపుణులు, ఇద్దరు ఇతర ఉద్యోగాలలో వున్నారు.

జనరల్ బుచర్‌ను డిఫెన్సుగాల సంతోషదాయగా మరికొంత కాలంపాటు నియమించ గలరనే వార్త నిరాధార మైనదని తెలుస్తున్నది.

నిమ్నజాతుల ఫెడరేషన్

శ్రీ రాజభోజ్ ప్రకటన

నాగపూర్, డిశెంబర్ 7—

నిమ్నజాతుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎన్. రాజభోజ్ నేడొక ప్రకటన చేస్తూ నిమ్నజాతి ఫెడరేషన్ సభ్యులైన వారు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నడపబడుతున్న ఏ ట్రేడ్ యూనియన్లలోనూ చేరరాదని, అవసరమైన పక్షంలో, వారు ప్రత్యేకంగా ట్రేడ్ యూనియన్లను ఏర్పాటుచేసుకోవచ్చునని ప్రకటిస్తూ తమ అనుబంధ శాఖలన్నింటికీ సర్క్యులర్ జారీ చేశారు.

షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్, ఇండిపెండెంటు లేబర్‌పార్టీలు డాక్టర్ అంబేడ్కర్ నాయకత్వంక్రింద నిర్మాణం జరిగినప్పటికీ, అవి రెండూ వేర్వేరు రాజకీయ పార్టీలని, ఒకదానితోఒకటి సంబంధంలేదని ఫెడరేషన్‌లో సభ్యులుగా నిమ్నజాతులవారు మాత్రమే చేరడానికి వీలున్నదని, లేబర్‌పార్టీలో అందరూ సభ్యులుగా చేరవచ్చునని వివరించారు. లేబర్‌పార్టీలో చేరిన షెడ్యూల్డు తరగతుల వారందరూ తమ సభ్యత్వాలకు రాజీనామాచేసి, ఫెడరేషన్‌లో చేరాలనికూడా సూచిస్తూ మరొక ప్రకటనచేశారు.

రేడియో ప్రోగ్రాములు

[శుక్రవారం, డిశెంబర్ 10]

విజయవాడ

867.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం. 7-10 తెలుగులో వార్తలు. 7-20 గాత్రపాట: ఎం. దుర్గాప్రసాద్. 7-30 ఫిడేలు: శిష్ట బ్రహ్మయ్యశాస్త్రి. 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 గాత్రపాట: టి. వరలక్ష్మి. 9-30 ముగింపు సాయంత్రం 5-30 స్త్రీల కార్యక్రమం. 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక వార్తలు. 6-20 ఫిడేలు: ఎం. దుర్గాప్రసాద్. 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే). 7-15 తెలుగులో వార్తలు. 7-30 బృందగీతి (రికార్డులు). 7-45 తెలుగు సాహిత్య దీపావళి: తిక్కన విరాటపర్వం: నండూరి బంగారయ్య ప్రసంగం. 8 గంటలకు ఫిడేలు: శిష్ట బ్రహ్మయ్యశాస్త్రి. 8-30 గాత్రపాట. 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 "సుభద్రా పరిణయము" హరికథా కాలక్షేపం: ముసునూరి సుబ్రహ్మణ్య భాగవతార్. 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7-10 దిక్షితు సుబ్రహ్మణ్యపిళ్లై (రికార్డులు). 7-30 గాత్రపాట ఎం. రాజీవిజాయ్. 8-30 వేణుగానం ఎ. కె. నాగయ్యనాయుడు. మధ్యాహ్నం 2-5 ఫిడేలు (నిలయ విద్వాంసులు) 4 గంటలకు ఎలిమెంటరీ స్కూలు విద్యార్థుల కార్యక్రమం. సాయంత్రం 5-30 గాత్రపాట: మీనాక్షి, రామకృష్ణన్. 6-20 గాత్రపాట: తిరువాడి ఎ. పి. రామచంద్రన్. 7 గంటలకు గాత్రపాట: ఆర్ తాన్సేరన్. 8 గంటలకు నాగస్వరం: తిరువేంకోడు పి. సుబ్రహ్మణ్యపిళ్లై (తిరుమానసల్లినుంచి రిలే). 9-40 (శ్రోతలు కోరిన రికార్డులు). 10 గంటలకు ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు: (ప్రయాగ నరసింహశాస్త్రి).

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు

60 98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-10 తెలుగులో వార్తలు. 7-30 ప్రపంచ సమీక్ష: ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్యగారు.

ముష్యూర్ బారన్

ఛార్జి అప్పగించి, పారిస్‌కు ప్రయాణం

పుదుచ్చేరి, డిసెంబర్ 7—
ఫ్రెంచిఇండియా గవర్నర్ పదవినుంచి విరమించిన మిస్టర్ ముష్యూర్ బారన్ నేటి ఉదయం మోటారుకారులో మద్రాసుకు బయలుదేరారు. ఈయన బొంబాయి నుంచి విమానంలో పారిస్‌కు బయలుదేరుతారు.

ముష్యూర్ బారన్‌స్థానే గవర్నర్‌గా నియమితుడైన ముష్యూర్ థామస్ ఒక ఒకటి రెండు రోజులలో ప్రభుత్వ భవనానికి తన మకాం మారుస్తున్నారు. థామస్ ఫ్రెంచిండియా తాత్కాలిక కమిషనరు.

ముష్యూర్ బారన్ తనుపారిసుకు వెళ్ళేముందు ఇక్కడి ప్రతినిధులతో ముచ్చటించటానికి నిరాకరించారు.

ఫ్రెంచిండియా భవిష్యత్తునుగురించిన సమస్యలను పరిష్కరించడానికి క్రొత్త సంప్రతింపులు జరుగగలవని రాజకీయ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇండియాకు వెలిగా వుంచడానికి ప్రయత్నాలు

ఫ్రెంచిండియా సోషలిస్టుపార్టీ నాయకుడు ముష్యూర్ గోబర్ట్ ప్రాన్సుకు వెళ్లేముందు పుదుచ్చేరి, కారైక్కాల్ మేయర్లనుంచి, తన పార్టీకి చెందిన మునిసిపల్ సభ్యులనుంచి శాసన సభ్యులనుంచి సంతకాలతో ఒక ప్రకటనను తీసుకొని వెళ్ళాడని తెలుస్తున్నది.

ఫ్రెంచిండియా ఫ్రెంచి యూనియన్‌లోనే వుండాలని ఈ ప్రకటనలో వీరు స్పష్టపరచారని తెలుస్తున్నది.

ఫ్రెంచిండియా ఫ్రెంచి యూనియన్‌లోనే వుండాలనే భావాన్ని బలపరుస్తున్న పలువురు ఫ్రెంచిండియా నాయకులు ఇండియన్ యూనియన్‌లో విలీనీకరణకుకూడా సమ్మతిస్తున్నట్లు ... మాట యిచ్చారనికూడా పదంతులు వ్యాపించి వున్నందువల్ల పరిస్థితి పరిణామాలను రాజకీయ వర్గాలవారు అత్యంత శ్రద్ధాసక్తులతో పరిశీలిస్తున్నారు.

కొత్త మంత్రుల పోర్టు ఫోలియోలు

కొత్తగా ఎన్నుకోబడ్డ ముగ్గురు ఫ్రెంచిండియా మంత్రుల పోర్టు ఫోలియోలనుగురించి నేడు క్రింది ప్రకటన చేయబడ్డది.

శ్రీ కరేంద్ర ముదలియార్, ఆర్థిక, విద్యాశాఖ జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్-ఆరోగ్య వ్యవహారాలు, శ్రీ ముత్తు కుమారప్పరెడ్డియార్ వ్యవసాయ, పి. డబ్ల్యు. డి. లు.

(4 వ కాలం తరువాయి)

ఈ కార్మిక సమస్యలనుగురించి మేము సాగిస్తున్న చర్చలు ఇంకా పూర్తికాలేదు. కాని ప్రస్తుతంజీవనవ్యయం నానాటికి పెరిగిపోతున్నది. గనుక, ఈ విషయంలో కార్మికులకు చేయవలసిన సహాయంవిషయమై ప్రభుత్వాధికారులతో మేము చర్చించాము. మా సూచనల దృష్ట్యా, ఈ సమస్యనుగురించి సమగ్రపరిశీలనకు కొంతకాలం పడుతుందన్నమాట వాస్తవమే. కాని, ప్రస్తుతం ధరలువరలకు అనుగుణంగా జీతాలు పొందని కార్మికులకు తగిన సౌకర్యాలకై ప్రభుత్వం వారు, కార్మికులకు న్యాయం చేయదలచుకున్నందున, తమ చిత్తశుద్ధికి నిదర్శనంగా ధనరూపంగా కొంతసహాయం చేస్తారనే విశ్వసిస్తున్నాను."

బెర్లిన్: సోవియెట్ నగర పరిపాలకవర్గానికి వ్యతిరేకంగా కార్మికోద్యమం

బెర్లిన్, డిసెంబర్ 7—
బెర్లిన్‌నగరంలోని సోవియెట్ ఆక్రమిత మండలంలోగల విద్యుచ్ఛక్తి సరఫరా ప్రధానకార్యాలయంలో పనిచేసే గుమాస్తాలందరు నేడు బ్రిటిష్ మండలంలోని కొత్త కార్యాలయాలలోనికి మారిపోవడంతో, తూర్పుమండలంలో నెలకొల్ప బడిన కొత్త పరిపాలనాసంఘానికి వ్యతిరేకంగా నిర్దిష్టమైన కార్యక్రమంతో తొలిసారిగా బెర్లిన్ కార్మికోద్యమం ప్రారంభమైంది.

బెర్లిన్ నగరంలో తూర్పు (సోవియెట్) మండలపు సిటీ కౌన్సిల్ మొన్న పశ్చిమ మండలంలో జరిగిన ఎన్నికలు "చట్ట విరుద్ధమైనవ"ని నిరసించి, మొత్తం బెర్లిన్‌నగరం పరిపాలనపై తనకే సర్వాధికారం కలదని ప్రకటించిన కొద్దిగంటలకే ఈ కార్మికోద్యమం ప్రారంభమైంది.

సోవియెట్ మండలంలోని పోలీసు విద్యుచ్ఛక్తి కార్యస్థానాలను ఉపసంహరించుకోవాలని, గతవారం అరెస్టుచేయబడిన ఆరుగురు ఉద్యోగులను విడుదల చేయాలని కార్మికులు తూర్పునగర పరిపాలక సంఘాన్ని కోరారు.

అయితే, విద్యుచ్ఛక్తి కార్యాలయోద్యోగులు తూర్పు మండలంనుంచి, పశ్చిమ మండలానికి మారడంవల్ల నగరంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు భంగం కలగబోదు.

విద్యుచ్ఛక్తి సరఫరాకు ఎట్టి ఆటంకం రాకుండా చూడాలనే తూర్పు, పశ్చిమ మండలాలలోని ఉభయపక్షాల అధికారులుకూడా శ్రద్ధగా కృషి చేస్తున్నారు.

"ఎన్నికలు చట్టవిరుద్ధం"

సోవియెట్ తాత్కాలిక సేనాని కర్నల్ ఎలెక్సిస్ యెలిసరోవ్ ఆదివారంనాడు బెర్లిన్ పశ్చిమ మండలాలలో జరిగిన ఎన్నికలు" చట్టవిరుద్ధమైనవని, అవి చెల్లనేరవని" నేడు ప్రకటించాడు. ఈ ఎన్నికలలో నూటికి సుమారు 86 గురు వోటర్లు కమ్యూనిస్టు వ్యతిరేకులకు అనుకూలంగా వోటుచేశారు.

ఈ ఎన్నికలలో పశ్చిమమండలాల అధికారులు వోటరులను భయపెట్టి, బెదరించి తమకు అనుకూలంగా వోటు వేయించుకొన్నారని, ఎన్నికల సన్నాహం సందర్భంలో సోవియెట్ మండలంలోని వివిధ సంస్థలకు చెందిన సభ్యులను మొత్తం 5491 మందిని అరెస్టు గావించారని, ఎన్నికలు జరిగిననాడు మరొక నూరుమందికిపైగా అరెస్టు చేయబడ్డారని కూడా అతడు ఆరోపించాడు.

మాస్కో రేడియో, "తమ నగరం విభాగితం కావడానికి యిష్టపడని శాంతిప్రియులైన జర్మన్ పౌరులను భయపెట్టి తమ ఆశయాలకు అనుకూలంగా త్రిప్పుకొనేనిమిత్తం ఎన్నికల సమయంలో పశ్చిమమండలాధికారులు పోలీసు, మిలిటరీ దళాలను సిద్ధపరచి వుంచారు"ని నేడు ఆరోపించింది.

బ్రిటిష్, అమెరికన్ మండలాలలో ఉత్పత్తులలో విశేషాభివృద్ధి

జర్మనీలోని అమెరికన్ ఆక్రమిత మండలపు మిలిటరీ గవర్నర్, జనరల్ క్లే అక్టోబర్ నెలలో బ్రిటిష్, అమెరికన్ ఆక్రమిత జర్మనీ మండలాలు రెండింటిలోనుకూడా నేలబొగ్గు, ఇనుము, ఉక్కు, విద్యుచ్ఛక్తి, తయారైన వస్తువుల ఉత్పత్తులు, ఎగుమతి స్తోమత విశేషంగా అభివృద్ధి చెందాయని నేడు ప్రకటించాడు.

బెర్లిన్ లార్డు మేయర్

ప్రొఫెసర్ రాయిటర్ ఎన్నిక

బెర్లిన్, డిసెంబర్ 7—
బెర్లిన్ నగరంలోని పశ్చిమ మండలపు సిటీ అసెంబ్లీ సోషల్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ప్రొఫెసర్ ఎర్నెస్టు రాయిటర్‌ను నేడు బెర్లిన్ నగరానికి తాత్కాలికపు లార్డు మేయరుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

ప్రస్తుతం లార్డ్ మేయరుగా పనిచేస్తున్న ప్రా ల్యూసీ స్క్రోడర్ వద్దనుంచి ప్రొఫెసర్ రాయిటర్ లార్డ్ మేయరు పదవిని స్వీకరించి, వచ్చే నెల 15 వ తేదీ ప్రాంతంలో కొత్తగా ఎన్నుకోబడిన పశ్చిమ నగరపు సిటీ అసెంబ్లీ తొలి సమావేశాన్ని జరిపేవరకు ఆ పదవిని నిర్వహిస్తాడు.

నేను బెర్లిన్ లార్డ్ మేయరు పదవిని స్వీకరించడానికి అంగీకరిస్తా ప్రొఫెసర్ రాయిటర్ 'పశ్చిమ మండలాలలోని మూడు రాజకీయ పక్షాలు కూడా అమెరికా చెప్పుచేతలలో కీలుబొమ్మలుగా పనిచేస్తున్నవే"అని కమ్యూనిస్టులు చేసిన ఆరోపణలను పూర్తిగా ఖండించాడు.

బెర్లిన్ పశ్చిమ మండలాలకు ప్రత్యేక పాలనా సంఘం

బెర్లిన్, డిసెంబర్ 7—
జర్మనీలోని అమెరికన్ ఆక్రమిత ప్రాంతపు మిలిటరి గవర్నర్, జనరల్ క్లే బెర్లిన్ నగరంలోని మూడు పశ్చిమ మండలాలకుకలిపి ఒక "మూడు రాజ్యాల ప్రత్యేక పరిపాలనా సంఘాన్ని స్థాపించడం సంభవము"ని నేడు విశదంచేశాడు. అయితే, బెర్లిన్‌నగర పశ్చిమ మండలాల సేనానుల వద్దనుంచి ఈ విషయమై ఎట్టి ప్రణాళికలు గాని శిఫార్సులుగాని ఇంకా తనవద్దకు రాలేదని కూడా అతడు తెలియజేశాడు.

ఒక విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ జనరల్ క్లే ఇలా అన్నాడు:

"బెర్లిన్ నగరం రెండు ప్రత్యేక మండలాలుగా విభజింపబడినప్పటికి నాలుగు ఆక్రమణరాజ్యాలు కూడా తగు పరస్పరవిశ్వాసాన్ని సమరసభావాన్ని ప్రదర్శించేమాట వుంటే బెర్లిన్ సమస్యా పరిష్కారం సాధ్యమనే నేను నమ్ముతున్నాను."

జర్మన్ పరిశ్రమలను జాతీయం చేసే యత్నం

అమెరికన్ మండలంలో నిషేధాజ్ఞ

వైస్‌బేడెన్, డిసెంబర్ 8—
మిలిటరీ ప్రభుత్వామోదాన్ని ముందుగా పొందితే తప్ప పరిశ్రమాదులను జాతీయంచేసే నిమిత్తం ఎట్టి చర్యలకు పూనుకోరాదని హెస్ రాష్ట్రంలో అధికారంలోవున్న జర్మన్ ప్రభుత్వానికి అమెరికన్ మిలిటరీ ప్రభుత్వం నేడొక నిషేధాజ్ఞను జారీచేసింది.

అమెరికన్ మిలిటరీ ప్రభుత్వపు తాత్కాలికపు డైరెక్టర్ మిస్టర్ షీర్మ్ హెస్ రాష్ట్రప్రధాని, సోషల్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు అయిన హెర్ క్రిస్టియన్ స్టాక్‌కు ఈ నిషేధాజ్ఞను అందజేశారు.

జర్మనీలో నేలబొగ్గు, ఉక్కుపరిశ్రమల పునర్నిర్మాణం గావించే తలంపుతో బ్రిటిష్, అమెరికన్ అధికారులు రూపొందించిన కొత్త విధానం ఫలితంగానే అమెరికన్ మిలిటరీ ప్రభుత్వం పై ఉత్తరువులను జారీచేసిందని ఇక్కడి పరిశీలక వర్గాలు విశ్వసిస్తున్నారు.

ఈ విధానం ప్రకారం అమెరికన్ ఆక్రమిత మండలంలో మిలిటరీ ప్రభుత్వం ఇంతకు ముందేస్వాధీనం చేసుకొన్నవికాక ఇంకా మిగిలిన నేలబొగ్గును, ఉక్కును ఉత్పత్తిచేసే కంపెనీలను బ్రిటిష్ మండలంలోవలెనే కొత్తగా నియమింపబడిన ధర్మకర్తల ఆధ్వర్యానికి అప్పగిస్తారు.

"నథూరాం వినాయక్ గోడ్సే హంతకుడు, కుట్రదారుడు": ప్రాసిక్యూటర్ వాదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—
నేడు జరిగిన గాంధీజీ హత్యా వియోగ విచారణలో ప్రాసిక్యూటర్ దఫ్తరీ తిరిగి తన ఆర్గ్యుమెంట్సు ప్రారంభించాడు నథూరాం గోడ్సేను గాంధీజీ హత్యానేరమేకాకుండా, దీనికై జరిగిన కుట్రలోకూడా పాలువున్నదని వివరించాడు.

గాంధీజీ హత్యకు జరిగిన కుట్రను గురించి ప్రస్తావిస్తూ, కుట్రలో భాగస్థులైన ఇతర ముద్దాయిలను రక్షించడానికి నథూరాం గోడ్సే ప్రయత్నిస్తున్నాడని చెప్పాడు. కుట్రకు సంబంధించిన సంఘటనలన్నింటినీ నథూరాంగోడ్సే నిరాకరిస్తున్నాడని స్పష్టం చేశాడు.

బాంబుప్రయోగం జరిగిన రోజున మదన్‌లాల్ ధరించిన కోటును గురించి వివరిస్తూ ఇలా అన్నాడు"—"ఆనాడు కోర్టులో దాఖలు చేయబడిన ఈకోటును తాను ధరించలేదని మదన్‌లాల్ అన్నాడు. అయితే అసలు ఆ నాడుకోటును వేసుకోలేదా లేక ఈ కోటునుమాత్రమే వేసుకోలేదా, స్పష్టమైన సమాధానం మదన్‌లాల్ చెప్పడం లేదు ఈ కోటుతాలూకు లాగు ఆప్టే పెట్టెలో పట్టుబడింది. అయితే ఆ పెట్టె తనస్వంతం కాదని ఆప్టే తన వాఙ్మూలంలో చెప్పాడు. కాని, ఈ కోటు, లాగు తనదికాదని ఆప్టే అనడంలేదు. కాగా తనలాగు కోటు శరణార్థుల శిబిరానికి ఇచ్చానంటున్నాడు."

"ఇదంతా నిజంఅయితే, కోటు, పెట్టెలకు సంబంధించిన విషయాలను సాక్షులు చెబుతున్నప్పుడు, వీరు ఆ విషయాన్నిగురించి సూచనప్రాయంగానైనా ప్రశ్నలు అడగకపోవడానికి కారణం ఏమిటి? కనక ఇవన్నీ ఆ తరువాత కలిగిన అభిప్రాయాలనుబట్టి చేస్తున్న కువాదమని తెలుస్తున్నది."

"గత ఆరు సంవత్సరాలనుంచి ఆప్టేతో తనకు పరిచయం వుందని, ఈ సూటు తాను ఇచ్చిందేనని కోర్టులోనే చెప్పాడు. కనక ఈ కోటు, లాగు ఆప్టేవని తెలుస్తున్నది. కోటును 20 వ తేదీన మదన్‌లాల్ ధరించివుండగా అరెస్టు చేయబడ్డాడు. ఆప్టే పెట్టెలో లాగు పట్టుబడింది. ఆ పెట్టె తాళపు చెవితో పంచాయితీదారుల ముందు ఆప్టే స్వయంగా తన లాగుతీసి చూపించాడు. కనక ఆప్టే-మదన్‌లాల్‌లు చాలా దగ్గర స్నేహితులని అర్థం అవుతున్నది. ఆప్టేను అరెస్టు చేసినప్పుడు ఈ పెట్టె ఆప్టే దగ్గర వున్నది.

రెండుకాలుగా ముద్దాయిల గుర్తింపు జరిగిందని కోర్టువారికి వివరిస్తూ ఇలా అన్నాడు.

"ముద్దాయిలను ముందుగా సాక్షులకు చూపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకొనబడినవి. కేసు దర్యాప్తు సందర్భంలో ముద్దాయిలను ఢిల్లీనుంచి బొంబాయికి, ఢిల్లీనుంచి గ్వాలియర్‌కు పోలీసులు తీసుకొని వెళ్లినప్పుడుకూడా తగిన బందోబస్తులు చేయబడినవి. ఎవరూ చూడడానికి వీలులేకుండా రహస్యంగా ప్రయాణాలు జరిగినవి. బొంబాయి సి. ఐ. డి. ఆఫీసులో తమను అనేకమంది చూడ్డానికి అవకాశం వుందని ఆప్టే, గోపాల్- గోడ్సేలు చెప్పారు. వారు చెప్పిందంతా నిజంకాదు. పోలీసులు వీరి విషయమై జాగ్రత్తలు తీసుకున్నారు. ముద్దాయిల గుర్తింపు పేరేడు విషయంలో కూడా ఇంకా ఎక్కువ జాగ్రత్తలుతీసుకున్నారు."

"తుగ్లక్ రోడ్డు పోలీసు స్టేషన్‌లో ముద్దాయిలు వుంచబడినప్పుడు సెలు గదికి నల్లని తెరకట్టబడిందని సర్దార్ అస్వంతసింగ్ చెప్పాడు ఈ విషయం గోడ్సే కూడా అంగీకరించాడు."

తాను జారీచేసిన ఉత్తరువులు పూర్తిగా పోలీసులు అమలుపరచారని సర్దార్ అస్వంతసింగ్ చెప్పాడు. ముద్దాయిలను ఎక్కడకు తీసుకొనివెళ్ళినా ఎవరూ చూడకుండావుండటానికి తగిన బందోబస్తులన్నీ తీసుకున్నారని శ్రీ ప్రధాన్ చెప్పాడు. తలుపులన్నీ మూసివేయబడిన కారులలో ముద్దాయిలను బయటకు తీసుకొనివెళ్ళేవారమని మిస్టర్ హర్దీపూర్ చెప్పాడు. సి. ఐ. డి ఆఫీసుకు ఇతరులను రానిచ్చేవారముకాదనికూడా వివరించాడు. బొంబాయి సి. ఐ. డి. ఆఫీసు చుట్టూ సాయుధ పోలీసుల కాపలా వుండేదని శ్రీ నగర్వాలా చెప్పాడు. చమన్‌లాల్ గ్రోవర్, లాలాకృష్ణచంద్, ఫయిర్లాను మెజిస్ట్రేటు మిస్టర్ పింటో సాక్ష్యం చెప్పినప్పుడుకూడా ఈ విషయాలను ధృవపరచారు హిందూమహాసభ భవనం వెనకవైపుకు ముద్దాయిలను తీసుకొని వెళ్ళినప్పుడుబురకాలు తొడిగామని చమన్‌లాల్ గోదర్ వివరించాడు. ముద్దాయిల గుర్తింపు పేరేడు జరిగినప్పుడు ఒక్కపోలీసుఆఫీసరుకూడా అక్కడ లేడని మేజిస్ట్రేటు లాలా కృష్ణచంద్ చెప్పాడు తమను పోలీసులు అందరికీ సూపించినట్లు ఒక్క ముద్దాయికూడా తమకు ఫిర్యాదు చేయలేదని లాలా కృష్ణచంద్, మిస్టర్ బ్రౌన్ చెప్పారు. మిస్టర్ న్ప్రటా నిష్పాక్షికంగా వ్యవహరించాడని గోడ్సే తన వాఙ్మూలంలో తెలియజేశాడు. కనక కొందరు ముద్దాయిలు పోలీసులపై చేసిన ఆరోపణలు సత్యదూరాలు."

"హిందూమహాసభ భవనం వెనకవైపునవున్న అడవిలోకి ఆప్టే, కార్కరేలు, పోలీసులతో వెళ్ళినప్పుడు చమన్‌లాల్ గ్రోవర్ పంచాయితీదారుగా వెళ్ళాడు పిస్తోలు గుండుదెబ్బలు వున్న చెట్టుకొమ్మను ఆప్టే చూపించాడు. ఆప్టే చూపించిన చోటనే, ఆ చెట్టుకు దగ్గరగా పిస్తోలు తూటాలకాళీ పెట్టె కనిపించింది చెట్టుకొమ్మను వున్నవి పిస్తోలు గుండుదెబ్బలని ఋజువుచేయడానికి తగినసాక్ష్యం కూడా వున్నది.

"జనవరి 27 వ బొంబాయినుంచి గోడ్సే, ఆప్టేలు ఢిల్లీవచ్చి వెంటనే గ్వాలియర్ వెళ్ళి 29 వ తేదీకి తిరిగి ఢిల్లీవచ్చి 29, 30 తేదీలవరకు ఢిల్లీలో వున్నారు అప్పుడే వీరు ఆచెట్టుకొమ్మకు పిస్తోలు కాల్చిచూచి వుంటారు.

ఒక్కొక్క ముద్దాయినిగురించి సాక్షులుచెప్పిన విషయాలను పరీక్షచేస్తూ మిస్టర్ దఫ్తరీ ఇలా అన్నాడు.

"ముందు మొదటిముద్దాయి నథూరాంగోడ్సేను గురించి చెప్పినసాక్ష్యంసంగతి వివరిస్తాను.

"నథూరాం గోడ్సే గాంధీని హత్య చేయడమే కాదు. ఇతరులతో కలిసి గాంధీజీని హత్య చేయడానికి కుట్ర చేశాడుకూడా."

"జనవరి 20 వ తేదీన జరిగిన సంఘటనకు-బాంబు ప్రయోగం—జనవరి 30 వ తేదీన జరిగిన హత్యకు, వేర్వేరుగా కేసులు పెట్టాలని, రాయింటు కేసు పెట్టడం భావ్యంకాదని తన వాఙ్మూలంలో గోడ్సే తెలియజేశాడు. కాని, ఈ రెండు సంఘటనలకుగల సంబంధాన్ని ఇదివరకే నేను కోర్టువారికి వివరించాను."

గోడ్సే వాఙ్మూలం

"ఒక వ్యక్తినుంచి పనిచేయడంలేదని తనకు నమ్మకం కలిగింది గనక ఆ వ్యక్తిని ఈ లోకాన్నుంచి తొలగించడానికి తనకు హక్కువున్నదని గోడ్సే భావిస్తున్నట్లు ఆ వాఙ్మూలంలో స్పష్టపరచబడింది. గోడ్సే చేసింది రాజకీయహత్య. ఏ మానవుడు మరొకరిని హత్య చేయడానికి హక్కులేదు."

"తానుచేసిన హత్యను కొంతవరకు సమర్థించడానికి గోడ్సే తన వాఙ్మూలంలో ప్రయత్నించాడు. తనకేదో ప్రమాదకరమైన తాత్కాలిక ఉద్రేకంలో ఆపని చేశానని తెలియజేశాడు జనవరి 20 కి పూర్వం గాంధీజీ చర్యలన్నీ న్యాయంగానేవుంటే, 30 వ తేదీలోగా ఏమి జరిగిందీ చెప్పడం జరగలేదు. పాకిస్థాన్‌కు 55 కోటరూపాయలు చెల్లించాలనే వాగ్దానం 20 వ తేదీకి ముందే జరిగిందికదా? కనక తాత్కాలిక ఉద్రేకం అన్న విషయం సర్వఅబద్ధం."

"గోడ్సే వాఙ్మూలాన్ని బట్టిచూస్తే, అనుకున్న లెక్క ప్రకారం హత్య జరిగిందని, అదైనా ధైర్యంగా చేయాలనే పూనికతో చేసినట్లు తెలుస్తున్నది.

"జనవరి 30 వ తేదీన ఢిల్లీనుంచి గోడ్సే, ఆప్టే పేర ఒక లేఖ వ్రాశాడని చెప్పబడింది ఆ లేఖను బట్టిచూస్తే జగను 30 వ తేదీన గాంధీజీ హత్యకు పూర్వమే గోడ్సే హృదయం మండిపోతున్నట్లు బోధ పడుతున్నది. ఇంతగా గోడ్సే హృదయం మండిపోవడానికి జనవరి 20-30 తేదీల మధ్య ఏమి జరిగింది "

"విచారణ ప్రారంభంనుంచి కూడా ఇతర ముద్దాయిలను కాపాడాలని గోడ్సే ప్రయత్నిస్తున్న యాచనలు కనిపిస్తున్నవి. కుట్రకు సంబంధించిన సంఘటన లన్నింటిని గోడ్సే నిరాకరిస్తున్నాడు.

"ఢిల్లీలో గాంధీజీ ప్రార్థన సమావేశం దగ్గర వ్యతిరేక ప్రదర్శనం జరపడానికి కావలసిన వాలంటీర్లను సేకరించడానికి తాము గ్వాలియర్ వెళ్ళామని గోడ్సే, ఆప్టేలు కోర్టువారికి చెప్పుకున్నారు. అయితే హుటాహుటిగా ఢిల్లీవెళ్ళి ఆతరువాత గ్వాలియర్‌కు బయలుదేరడం దేనికి? జనవరి 19 నుంచి 30 వ తేదీ వరకు కూడా వీరికి కావాలంటే వాలంటీర్లు దొరకలేదా? జనవరి 20 నాటికి కొంతమంది వాలంటీర్లు వస్తామని చెప్పి ఆనాటికి రాలేదని ఆప్టే చెబుతున్నాడు కనకనే గ్వాలియర్ వెళ్ళవలసివచ్చిందంటున్నాడు. ఇది సర్వఅబద్ధం. వారు వాలంటీర్లకోసం పూనా వెళ్ళలేదు. శరణార్థుల శిబిరానికి పోలేదు కాగా, డాక్టర్ పర్చూరే ఇంటికి వెళ్ళారు వారి రాక తనకు ఆశ్చర్యంకలిగించిందని డాక్టర్ పర్చూరే తన వాఙ్మూలంలో చెప్పాడు గోడ్సేకు తనకు మధ్య భేదాభిప్రాయం వున్నట్లు పర్చూరే తనవాఙ్మూలంలో తెలియజేశాడు కూడా."

"సమ్మె కార్మికులకే ముప్పు"

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ హరిహర శాస్త్రిగారి హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—
శ్రీ హరిహరనాథశాస్త్రిగారు (భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు) ఈ క్రింది ప్రకటన చేశాడు:

"ఈ సమయంలో ఎవరైనా పెద్దఎత్తున సమ్మె తలపెడితే, దానిమూలంగా సంఘం మొత్తానికి అనర్థం వాటిల్లుతుంది అంతేకాక సమ్మె మూలంగా దేశంలో ఆర్థిక పరిస్థితి మరీ క్లిష్టతరమౌతుంది గనుక, దాని మూలంగా ముఖ్యంగా కార్మికవర్గాలకే గట్టిదెబ్బ తగులుతుంది."

"సమ్మెకట్టడం మూలంగా కార్మికుల ఇబ్బందులు తొలగిపోగలవంటే, భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌వారు నిస్సంకోచంగా సమ్మెకు దారితీస్తారు, ఈవిషయంలో నాయకత్వం వహిస్తారు.

"సమ్మె కటవలసిందని ఇటీవల కొందరు ఆదేశించారు. వారి ధోరణినిబట్టిచూస్తే, ఒక పక్షంవారు అవలంబిస్తున్న ఆత్మవినాశక విధానం మూలంగా ప్రజానీకానికి దూరమైపోయి, తత్ఫలితంగా కోల్పోయిన రాజకీయ ప్రతిష్ఠను సముద్ధరించుకోడంకోసమే ఇట్టి మార్గాన్ని అవలంబిస్తున్నారనితెలిసి స్పష్టమైనది. ఇటువంటివారి కుయుక్తులకు కార్మికవర్గాలు లోబడి మోసపోకూడదని అధికారవాంఛకోసం పాటుపడే వారి చేతులలో కార్మికులు కీలుబొమ్మలు కాకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను

'భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సమావేశాలు ఇటీవల రెండురోజులు అహ్మదాబాదులో జరిగినప్పుడు, సభవారు దేశంలో కార్మికుల పరిస్థితినిగురించి చర్చ సాగించారు ఈ సభలో వివిధరాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు అనుభవజ్ఞులు ఎందరో వున్నారు. సరకుల ధరలు నానాటికి పెరుగుతున్నందున కార్మికులకు కలుగుతున్న కష్టాలనుగురించి సభవారు ముఖ్యంగా చర్చించారు అటుపైన కార్మికుల ఇబ్బందులు తొలగించడంలో విలంబనమూలంగా కార్మికులకు కలుగుచున్న కష్టాలు, విశ్వకార్మిక సంస్థలు తెలియజేసిన సిఫారసులను అధికారులు అమలు జరపకపోవడం, లేక అమలు జరపడంలో విలంబనచేయడం దేశంలో ఆర్థిక పరిస్థితి మిక్కిలి విషమించివున్న సమయంలో, రవాణా ప్రయాణ సౌకర్యాలకు సంపూర్ణంగా విఘాతం కలిగితే ఏర్పడే తీవ్రపరిస్థితి మున్నగు సమస్యలను గురించి సభవారు చర్చించారు.

'జీవనవు ఆయేవ్యయం నానాటికి పెరిగిపోతున్న సందర్భంలో ప్రభుత్వంవారు సరకుల ధరల పెరుగుదలను అరికట్టడానికి ఇదివరకు తీసుకున్న చర్యల సమష్టి ఫలితం ఏవిధంగా వున్నదో పరిశీలించి, ఇన్‌ఫ్లేషన్ నివారణకు, సరకులధరలు తగ్గడానికి ఎట్టిచర్య తీసుకోవాలో నిర్దిష్టంగా ప్రకటించాలని సభవారు కోరారు.

'యు పి. బొంబాయి రాష్ట్రాలలో కార్మిక వివాద పరిష్కారానికై రెండు వేర్వేరురకాల చట్టాలుకలవు. కాని, అక్కడ వివాదపరిష్కారానికిగల ఏర్పాట్లు ఎంతమాత్రం సరిపోవడం లేదు. అందువలన కార్మికులకు న్యాయం జరగడంలేదు. కార్మికుల ఉద్యోగపరిస్థితి విషయంలో ఇష్టంవచ్చినట్లు మార్పులుచేయకూడదనే ఏర్పాటు, కార్మికులను యజమానులు హింసించకుండా చూడడానికి ఏర్పాటు మొదలైనవి కేంద్రప్రభుత్వం చేసినశాసనంలో కనిపించవు. ఇట్టి లోపాలు వున్నందుననే సభవారు గత సంవత్సరం డిసెంబర్‌లో ఒక తీర్మానంచేస్తూ, ప్రస్తుతం వున్న శాసనాలను సవరించవలసిందని ప్రభుత్వానికి సూచించివున్నారు

'వివిధ సమస్యల విషయంలో సభవార్యాభిప్రాయాలు ... మున్న, ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ ఖండూభాయ్ దేశాయిని సభవారి అభిప్రాయాలను వివరించవలసిందని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ ఆదేశించింది

(మిగతా 1 వ కాలంలో)

"గాంధీనగర్" అలంకరణ

జయపూర్ మహాసభకు విపుల సన్నాహాలు

జయపూర్, డిసెంబర్ 6—

అలంకరణ సంఘంవారు గాంధీనగర్ అలంకరణకు పూనుకున్నారు. ఈ సంఘం సమావేశకర్త శ్రీ దేవీలాల్ సమర్ ఆయన జయపూర్ విద్యాభవనానికి చెందిన సుప్రసిద్ధ చిత్రకారుడు. ఈ అలంకరణ సందర్భంలో ఈ సంఘానికి శ్రీ ఇంద్రదుగార్ (బెంగాల్), శ్రీ గోవర్ధన్‌లాల్ జోషీ (జయపూర్, విద్యాభవన్)గార్ల తోడ్పాటు కూడా లభించింది.

శ్రీ ఇంద్రదుగార్ శాంతినికేతనంలోని సుప్రసిద్ధ చిత్రకారుడగు శ్రీ హీరాచంద్ దుగార్ కుమారుడు. ఆయన లిఖించిన చిత్రపటాలు ఇటీవల పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ లలితకళా ప్రదర్శనంలో ప్రదర్శింపబడినవి. రామ్‌ఘర్ కాంగ్రెస్ సందర్భంలో అలంకరణ అంతా ఆయన దర్శకత్వం క్రిందనే జరిగింది. బీహార్ చరిత్రను చిత్రపటాల రూపంగా లిఖించిన నలుగురు చిత్రకారులలో ఆయన ఒకడు.

ద్వారాల అలంకరణ

ఈ గాంధీ నగర్‌లోని ద్వారాలలో 20 ద్వారాలు వెదుళ్ళతోను, జమ్ముమంటి గడ్డితోను నిర్మింపబడుతాయి. అవి జయపూర్‌లో గ్రామస్థుల కళాకౌశలాన్ని చాటుతుంటాయి. ఈ ద్వారాలలో వెదుళ్ళు, గడ్డి పైకి వాటి ప్రకృతి సిద్ధమైన రూపంలో కనిపిస్తుంటాయేగాని, వాటిమీద వస్త్రాలు మొదలైన ఆచ్ఛాదనలను వుంచరు. ఈ ద్వారాలు కనిపించడానికై వాటిపై దీపకాంతులను ప్రసరింప జేస్తారేగాని, ద్వారాలను విద్యుద్దీపాలతోగాని, నియాన్ లాంపులతోగాని అలంకరించడంలేదు. ఈ ద్వారాలకుగల కిటికీలలో గ్రామీణదృశ్యాలు చిత్రించబడిన తెరలను వుంచుతారు. కాంగ్రెస్ సమావేశం జరుగుతున్నంత కాలం, ఈద్వారాలలో అన్నిటికన్న పెద్దద్వారంపై నౌబత్‌వాద్యం సాగుతుంటుంది.

కొన్ని ద్వారాలను రాజపుత్ర శైలిని చిత్రింపబడిన చిత్రపటాలతో అలంకరిస్తారు. కొన్ని ద్వారాలను రమ్యమైన కుండలతోను, కొన్నిటిని అశోక చక్రాలతోను కొన్నిటిని, చరఖాలతోను, నాగళ్ళతోను అలంకరిస్తారు.

బహిరంగ సమావేశం, ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగే మండపాలలో పెద్దపెద్ద దృశ్యాలను చిత్రిస్తారు. బహిరంగసభ జరిగే మండపంలో గాంధీజీ నిలబడినట్లు పెద్దచిత్రపటం వుంటుంది, దానికి ఇరువైపులా గాంధీజీ జీవితకాలం సాగించిన ఉద్యమాలను గురించిన చిత్రపటాలుంటాయి.

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభామండపంలో బిల్లాం జీవితాన్ని సూచించే పెద్దచిత్రపటం మూడు అడుగులఎత్తు 30 అడుగులు పొడుగుగలది వుంచబడుతుంది. ఆ మండపాన్ని రమ్యమైన కుండలతోను, అశోక వృక్షం ఆకులతోను, పుష్పహారాలతోను, త్రివర్ణపతాకాలతోను, పూలమొక్కలతోను అలంకరిస్తారు.

పతాక స్తంభం ఒక వర్తులాకారమైన రమ్యాలంకృతమైన వేదికపై వుంటుంది. ఆ వేదికను గడ్డితోను మొక్కలతోను తామరపువ్వు రేకుల రీతిగా అలంకరిస్తారు. బహిరంగ సమావేశం జరిగేమండపంమీద గుమ్మటాలు, జయపూర్ భవన నిర్మాణశైలిని చాటుకుంటాయి, ఈ అలంకరణ ఏర్పాట్లన్నీ డిసెంబర్ 10 వ తేదీకి పూర్తి కొతాయట

బస్సు సౌకర్యాలు

జయపూర్ మునిసిపల్ సంఘాధ్యక్షుడు శ్రీ గులాబ్ చంద్ కాస్లీవాల్ నాయకత్వంకింద కాంగ్రెస్ మహాసభకు వచ్చేప్రేక్షకులకు బస్సు, టాక్సీ సౌకర్యాలు చేయబడుతున్నవి. ఇందుకు నగరంలోనుంచి బయటిప్రాంతాలనుంచి వందలకొద్ది బస్సులను, టాక్సీలను సేకరించారు. జాల్నా (గాంధీనగర్ స్టేషన్)కు, గాంధీనగర్‌కు మధ్య, జయపూర్‌కు గాంధీనగర్‌కు మధ్య ప్రస్తుతం బస్సులు ప్రతి గంటకు ఒకటి చొప్పున నడుస్తున్నవి. డిసెంబర్ 10 వ తేదీనుంచి అయిదు నిమిషాలకు ఒకబస్సుచొప్పున నడుపుతారట.

గాంధీనగర్‌చేరే మోటార్లను నాలుగురకాలుగా విభజించి, వాటిగుర్తుకై నీలం, ఎరుపు, తెలుపు మొదలైన రంగులుకల లేబిల్స్ వాటికి తగిలిస్తారు. ఎర్ర లేబిల్స్‌గల కారు స్వేచ్ఛగా గాంధీనగర్‌లోకి రావచ్చు. నీలం లేబిలిగల కార్లు కాంగ్రెస్ వాదులవి. వాటిని గాంధీనగర్‌లో ఎక్కడైనా ఆపవచ్చు. ఇక తక్కిన మోటార్ల ప్రవేశంపై కొన్ని నిర్బంధాలుంటాయి.

అక్కడ ప్రేక్షకులకు దాదాపు 400 టాక్సీలు లభిస్తాయి.

డిసెంబర్ 14 వ తేదీ లగాయతు జయపూర్‌కు 50 మైళ్ళ పరిసరాలలో బస్సు సర్వీసులు ఏర్పాటు చేయబడుతాయి. ఆప్రాంతంలో రైలు ప్రయాణానికి టిక్కట్లు ఇవ్వరు.

సభా ప్రతినిధులకు స్వాగతం

కాంగ్రెస్ మహాసభకు వస్తున్నవారికి స్వాగతమొసగడానికి ఫులేరా, సవాయ్ మధుపూర్, బందికూయి, అను మూడు జంక్షన్ స్టేషనులవద్ద సమ్మాన సంఘంవారు ఏర్పాటు చేశారు.

"గాంధీనగర్ గైడ్" కరపత్రం తయారైనది. గాంధీనగర్ సమావేశ కార్యక్రమం సమ్మాన సంఘ కార్యనిర్వాహకులపేర్లు, జయపూర్‌లో చూడవలసిన స్థలాలు మొదలైన విషయాలు ఈ కరపత్రంలో వుంటాయి ప్రతినిధులకు సహాయం నిమిత్తం అక్కడ ప్రత్యేకంగా అనేకమంది వాలంటీర్లు వుంటారు. కూలీలమూలంగా ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండడానికై సమ్మాన సంఘంవారు రైల్వే అధికారులతో సంప్రతించి, కూలీలకు ఇవ్వవలసిన కూలీలను నిర్ణయించనున్నారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

న్యూఢిల్లీ, డిశెంబర్ 7—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ నెల 10 వ తేదీ మధ్యాహ్నం మూడుగంటలకు సర్దార్ పటేల్ భవనంలో సమావేశమవుతుంది.

జయపూర్ స్పెషల్

ప్రయాణీకులకు హెచ్చరిక

మద్రాసు, డిసెంబర్ 8—

మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"జయపూర్ కాంగ్రెస్‌కు వెళ్ళగోరి రైల్వే టిక్కెట్లు రిజర్వేషన్‌కొరకు నా పేర పైకం పంపినవారందరు దిగువ విషయాలను గమనించ గోరుతున్నాను.

"జయపూర్ కాంగ్రెస్ స్పెషల్‌రైలు ఈ నెల 12 వ తేదీ ఉదయం 7 గంటలకు మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో బయలుదేరి సాయంత్రం 5 గంటలకు విజయవాడ చేరుకుంటుంది ఈ రైలు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడ, వరంగల్లు స్టేషనులలో మాత్రమే ఆగుతుంది.

"మద్రాసు, కడప, చిత్తూరుజిల్లాలనుంచి వచ్చేవారు. 11 వ తేదీ రాత్రికి మద్రాస్‌వచ్చి నా బంగళావద్ద తమ టిక్కెట్లను తీసుకొన గోరుతున్నాను.

నెల్లూరు జిల్లానుంచి వచ్చేవారందరు నెల్లూరు స్టేషన్‌లో రైలు ఎక్కాలి.

"గుంటూరు జిల్లాలోని ఒంగోలు తాలూకావారు మాత్రము ఒంగోలులోను, మిగతా తాలూకాలవారందరు తెనాలి స్టేషన్‌లోను రైలు ఎక్కాలి. గుంటూరు, మాచర్ల గురజాలప్రాంతాలవారందరు విజయవాడ స్టేషన్‌లో రైలు ఎక్కాలి

విశాఖపట్నం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణాజిల్లా వారు 11 వ తేదీ రాత్రికి గాని 12 వ తేదీ ఉదయానికిగాని విజయవాడకు రావాలి. స్పెషల్ రైలు విజయవాడకు 12 వ తేదీ సాయంత్రం 5 గంటలకు చేరుతుంది.

తెనాలిస్టేషన్‌లో రైలు ఎక్కేవారు ముందుగా తమ టిక్కెట్లను శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారివద్ద తెనాలిలో తీసుకోవాలి

"విజయవాడ స్టేషన్‌లో రైలు ఎక్కవలసినవారందరు ముందుగా విజయవాడ బిసెంటురోడ్‌లో వున్న విజయవాడ పొగాకు మార్కెటింగ్ కంపెనీవద్ద మాప్రతినిధిని కలుసుకొని టిక్కెట్లు తీసుకొన గోరుతున్నాను"

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, డిశెంబర్ 7—

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు వెళ్ళదలచుకున్న కాంగ్రెస్ సేవాదళం ఆఫీసర్లు, వలంటీర్లు విజయవాడకు 10 వ తేదీ మధ్యాహ్నానికే ఉన్ని యూనిఫారమ్‌లతో, ఒక్కొక్కరు 100 రూపాయలతో రావలసిందని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు తెలియజేస్తున్నారు. సేవాదళంవారు జయపూర్‌లో 13,14 తేదీలలో జరిగే అఖిలభారత సేవాదళంమహాసభకు హాజరుకావలసి వుంటుందనికూడా ఆయన తెలియజేస్తున్నారు.

వసతి సౌకర్యానికి విజ్ఞప్తి: చెక్కులను స్వీకరించరు

జయపూర్, డిశెంబర్ 8—

శ్రీ సిద్ధరాజ్ డాడా (సమ్మానసంఘ సంయుక్త కార్యదర్శి) ఈ క్రింది ప్రకటన చేశారు:

"దేశంలో వివిధ భాగాలనుంచి అనేకమంది జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో వసతి సౌకర్యంకోసం, ప్రవేశార్హత నొసగే టిక్కెట్లకోసం సమ్మాన సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలా విజ్ఞప్తి చేసేవారు, ఈ సందర్భంలో చెల్లింపవలసిన సొమ్మును రొక్కం రూపంగా, లేక మనియార్డర్ ద్వారా, లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా సమ్మాన సంఘంవారి పేరట ముందుగా పంపాలి జయపూర్‌కు ఎంతో దూరంలో వున్నవారు చెక్కులు పంపితే, వాటిని సొమ్ముగా మార్చడానికి చాలాకాలం పడుతుంది. కాబట్టి ఇకమీద చెక్కులను స్వీకరించకూడదని సమ్మాన సంఘంవారు నిశ్చయించుకున్నారు. అసలు ప్రత్యేకింపు, ప్రవేశార్హత నొసగే టిక్కట్ల జారీ డిశెంబర్ 10 వ తేదీవరకు మాత్రమే జరుగుతుంది, సమ్మాన సంఘంలో సభ్యులను చేర్చుకోడం పూర్తి అయిపోయింది."

శ్రీ కమలనయన్‌బజాజ్ విజ్ఞప్తి

ఈ సందర్భంలోనే శ్రీ కమలనయన్ బజాజ్ (కాంగ్రెస్ సమ్మానసంఘ కోశాధికారి) ఈ క్రింది ప్రకటనచేశారు:

"బసల ప్రత్యేకింపు, కాంగ్రెస్ మహాసభలో ప్రవేశార్హత నొసగే టిక్కట్ల విషయంలో మా కార్యాలయానికి బ్యాంక్ మనియార్డర్లు, డ్రాఫ్టులు, చెక్కులు విశేషంగా చేరుతున్నవి. మాకు ఇలాగ మనియార్డర్లద్వారా, బ్యాంక్ డ్రాఫ్టులద్వారా సొమ్ము పంపినవారికి డిశెంబర్ 7 వ తేదీ అనంతరం రశీదులు పంపకూడదనే సమ్మానసంఘంవారు నిశ్చయించుకున్నారు. అందువలన ఈ సొమ్మును పంపినవారు మనియార్డర్ రశీదులను, లేక, బ్యాంకులిచ్చిన రశీదులను, వారు సొమ్ము చెల్లించినట్లు ఆధారంగా ఇతర పత్రాలను తమవెంట తీసుకురావాలి లేనిచో, వారిని గుర్తించడం సమ్మానసంఘం కార్యాలయంవారికి చాలా కష్టమౌతుంది.

"చెక్కులను పంపినవారు తయచేసి, ఆ సొమ్ము మొత్తాన్ని రొక్కం రూపంగా తీసుకురావాలి. అలాచేస్తే, దూరప్రదేశాలనుంచి వచ్చిన చెక్కులు మార్చుకోడంలో సమ్మానసంఘానికి గల చిక్కులను తప్పించిన వారౌతారు."

చెన్నపురి పరిసర ప్రాంతాలలో బస్సు సర్వీసు

జాతీయంచేయడానికి ఏర్పాట్లు

మద్రాసు, డిశెంబర్ 7—

జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో బస్సు సర్వీసులను తమ యాజమాన్యంకిందకు తెచ్చుకొనడానికి రవాణాశాఖవారు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

చెన్నపురికి పది ఎన్మిందు మైళ్ళదూరంలోకల ఒకటి రెండు రూట్లలో స్టేట్ బస్సులను ప్రవేశపెట్టాలని రవాణా అధికారులు తలపోస్తున్నారట.

కాళహస్తి తాలూకా కాంగ్రెస్ కమిటీ సమావేశం 8 వ తేదీన శ్రీ పిజయలక్ష్మి టాకీసు హాలులో జరుగుతుంది.

'సమగ్ర గ్రామ అభ్యుదయం వల్లనే స్వాతంత్ర్యం సాధింపబడి: ప్రయోజనం' — విశాఖజిల్లా పర్యటనలో శ్రీ చంద్రమౌళిగారి ఉద్బోధ

టెక్కలి, డిశెంబర్ 4—

మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు నిన్న యిక్కడికి వచ్చిన సందర్భంలో స్థానిక పంచాయితీ బోర్డు ఆవరణలో పెద్దసభ జరిగింది పలువురు శాసనసభ్యులు, కాంగ్రెస్ నేతలు, ప్రభుత్వోద్యోగులు మంత్రితోకూడా వున్నారు ఈ ప్రాంతంలోని వివిధ సంఘాలవారు మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు.

మంత్రి శ్రీ చంద్రమౌళిగారు తమ ఉపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు.

"ప్రాచీన కాలంనుంచి సర్వసంపదలతో వెలసిన భారతావని గత రెండు మూడు శతాబ్దాలలో పరాయిపాలనవల్ల కృశించింది వృత్తులు నశించినవి. తుదకు అన్నానికి, గుడ్డకునూ కరువై పరాయివారిమీద ఆధారపడవలసివచ్చింది. ఎలాగైతేనేమి మహాత్ముని నాయకత్వంకింద కాంగ్రెస్ చేసిన కృషిఫలితంగా మనకు స్వరాజ్యం వచ్చింది కాని, దేశం నిర్జీవస్థితిలోనే ఉన్నది దేశాన్ని పూర్వపు ఉన్నతస్థితికి అమాంతంగా తీసుకుపోవడం సాధ్యంకాదు మనకు కావలసిన మార్పులు అన్నింటినీ ఒక్కసారిగా సాధించలేము.

"ప్రభుత్వాన్ని కేవలం విమర్శించడమే పనిగా పెట్టుకోడంవల్ల ప్రయోజనంలేదు అనేక సమస్యలను ఒక్కసారిగా ఎదుర్కోవలసివస్తున్న ప్రభుత్వానికి చేయూతనిచ్చి, సహాయం చెయ్యవలసిందని కోరుతున్నాను "ప్రభుత్వం అది చెయ్యలేదు, ఇది చెయ్యలేదు అని దుయ్యబట్టక, ఆహార ధాన్యాలను పస్తువులను, ఇతర వస్తువులను అధికంగా ఉత్పత్తిచెయ్యడానికి. ప్రభుత్వంతో సహకరించడానికి ప్రతి వ్యక్తి శక్తివంచన లేకుండా కృషిచెయ్యాలి. అందరు కృషిచేస్తేనే, అన్నివిధాలా కృషి జరిగితేనే దేశం సర్వతోముఖంగా అభివృద్ధి పొందగలదు ఒక రెక్కవ కాదు మరొ రు తక్కువకాదు ఒక పని గొప్పదికాదు; మరొక పని తక్కువదికాదు. దేశసంపదను పెంపొందించడానికి మహాత్ముని నిర్మాణ కార్యక్రమం అమూల్యమైన సాధనం.

"పశుబలం, ఆయుధబలం కావలసినంతగా ఉన్న యితర దేశాలకుకూడా శాంతి భద్రతలను ప్రసాదించగలిగినది స్వయం సమృద్ధమైన భారతదేశమే.

"స్వరాజ్యంవచ్చి ఒకటిన్నర సంవత్సరమే అయినా ప్రభుత్వం ప్రజోపయోగకరమైన అనేక పనులను చేసింది. స్వరాజ్యం రాగానే దేశం స్వర్గతుల్యం కాలేదని నిస్పృహ చెందకూడదు"

ఇటనుండి పలాస, బారువ, సోంపేటలకు మంత్రి సపరివారంగా వెళ్ళారు.

బొబ్బిలిలో

మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు 1 వ తేదీని యిక్కడికి వచ్చారు. ఆ సందర్భంలో యిక్కడ పెద్ద బహిరంగసభ జరిగింది. ఈ ప్రాంతంలోని వివిధ సంఘాలవారు మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు. పంచాయితీబోర్డు అధ్యక్షుడు శ్రీ దామెర వేణుగోపాల కృష్ణారావుగారు బోర్డు తరపున ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

మంత్రి సమాధానంచెబుతూ బొబ్బిలికి నీటి సరఫరా విషయమై ప్రభుత్వం శ్రద్ధతో ఆలోచిస్తున్నదని, పంచాయితీలకు యిప్పటికంటె ఎక్కువ అధికారాలు యివ్వాలని ప్రభుత్వం నిశ్చయించిందనీ తెలియజేశారు ప్రజలు ప్రభుత్వంతో సంపూర్ణంగా సహకరించవలసిందని ఆయన కోరారు.

శ్రీ అయ్యగారి నారాయణ మూర్తిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

పార్వతీపురంలో

మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు 1 వ తేదీ సాయంత్రం 4 గంటలకు బొబ్బిలినుంచి యిక్కడికి వచ్చారు. పి. ఎల్. ఎన్. రాజుగారు, శ్రీ గోన సీతారామస్వామి (ఎం. ఎల్. ఎ) గారు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మిప్పల సూర్యనారాయణగారుకూడా మంత్రివెంట ఉన్నారు పంచాయితీబోర్డు ఆఫీసులో పట్టణ కాంగ్రెస్‌వారు మంత్రికి తేనీటివిందు చేశారు.

తరువాత శ్రీ సత్యనారాయణ టూరింగ్ సినిమా హాలులో బహిరంగసభ ఏర్పాటు చెయ్యబడింది సభకు రెండువేలమంది హాజరైనారు. పార్వతీపురం పంచాయతీబోర్డు తరపున శ్రీ గాడి సూర్యనారాయణగారు ఈ పట్టణానికి మునిసిపాలిటీ ఏర్పాటు చెయ్యవలసిందని కోరుతూ మంత్రికి స్వాగతపత్రాన్ని సమర్పించారు.

పట్టణకాంగ్రెస్ తరపున శ్రీ ఎం. వి రామమూర్తి పంతులుగారు మంత్రికి సన్మాన పత్రం సమర్పిస్తూ మంత్రులకు, ప్రజలకు మధ్య ఉక్కుచట్టంగాఏర్పడ్డ ఉద్యోగుల నిరంకుశత్వం తొలగిపోవాలన్నారు

తాలూకా రైతుకాంగ్రెస్ తరపున శ్రీ బాబూ పరాంకుశంగారు ఈనాం రైతురక్షణ చట్టం చెయ్యవలసిందనికోరుతూ, కిరసనాయిలు, ఇండిపట్టాలు మున్నగు కంట్రోల్ వస్తువుల పంపకంలో ఎల్లప్రజలగు వ్యవసాయదార్లకు అన్యాయం జరుగుతున్నదని తెలియజేశారు. కొమరాడలోను సిఖబడిలోను రూరల్‌డిస్పెన్సరీలు స్థాపించాలన్నారు మేరంగినుంచి కురుపాము, నాగూరునుంచి లఖణాపురం, ఉల్లిభద్రనుంచి జలిజపేట, బొండపల్లనుంచి మక్కువ రోడ్లనిర్మాణం అత్యవసరమన్నారు.

పిమ్మట హరిజనసంఘం తరపున, ఎలిమెంటరీ స్కూళ్ళ టీచర్స్ యూనియన్ తరపున, త్రైండ్ర సంఘం తరపున, ఆంధ్ర హిందూ స్కూలు తరపున స్వాగతపత్రాలు మంత్రికి సమర్పింపబడినవి.

మంత్రి శ్రీ చంద్రమౌళిగారు తమ ఉపన్యాసంలో ఈ విధగా తెలియజేశారు:

"మనకు స్వాతంత్ర్యం లభించినా పెక్కు సమస్యలను పరిష్కరించవలసివున్నది మీ పార్వతీపురం ఏస్థితిలో వున్నదో దేశమంతా ఆ స్థితిలోవున్నది

"నూటికి ఎనుబదిమంది గ్రామాలలో ఉన్నారు. మనకు లభించిన స్వరాజ్యఫలితముతు వికేంద్రీకరణ మొనర్చిననాడే ప్రజలకు సుఖంకలుగగలదు. అప్పుడే గ్రామాలు బాగుపడగలవు.

"అదివృద్ధుల విదేశాలనుంచి రావాలి అనవసర మెనె వసూలు మానివేయాలి అనుకోవాలి

"రైతుల వాణ్యంపర ఎక్కువకావాలంటారు కూలీ వేతనాలు ఎక్కువ కావాలంటారు ఉపాధ్యాయులు జీతాలు హెచ్చుకావాలంటారు ఈ పనులన్నీ పేదవాళ్ళమీద ఎన్ను పడితేనే గదా సాధ్యముయ్యేది గాంధీజీ బోధించిన నిర్మాణకార్యక్రమం కొనసాగించండి. కష్టించి పనిచెయ్యండి దేశభక్తిలేని వారికి ఈ దేశంలో స్థానంలేదని గ్రహించండి.

"మీకు మునిసిపాలిటీ కావాలంటే సుఖాలు హెచ్చు కావాలంటే పన్నులు హెచ్చుకాక తప్పదు ప్రస్తుత స్థానిక సంస్థలకు తగిన అధికారం లేనందున వానివలన ప్రజలకు ఉపయోగం తక్కువగా ఉన్నది గ్రామ స్వరాజ్య సిద్ధాంతం త్వరలో అమలులోకి రానున్నది త్వరలో ఈనాం రద్దు బిల్లుకూడా రాగలదు. పెద్దపెద్ద వాగ్దానాలు చెయ్యడం నా స్వభావానికి విరుద్ధం"

శ్రీకాకుళంలో

మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ఆముదాలవలస, హీరమండలం వెళ్లి యిక్కడికి 2 వ తేదీ మధ్యాహ్నం వచ్చారు శ్రీ వి ఎల్ ఎన్. రాజు (ఎం. ఎల్. సి) గారు, శ్రీ చలమాజీ (ఎం ఎల్. ఎ.) గారు, శ్రీ గౌతు లచ్చన్న (ఎం ఎల్ ఎ) గారు, శ్రీ గరిమెళ్ళ కుమార స్వామి (ఎం. ఎల్. ఎ) గారు, జిల్లా పంచాయితీ ఆఫీసర్ మంత్రితోకూడా వచ్చారు.

సాయంకాలం స్థానికమునిసిపల్ హైస్కూలు వద్ద బహిరంగ సభ జరిగింది. సభకు శ్రీకాకుళం మునిసిపల్ చెయిర్మెన్ డాక్టర్ గయినేడి వెంకట్రావుగారు అధ్యక్షత వహించారు. శ్రీకాకుళం మునిసిపాలిటీ తరపున డాక్టరు వెంకట్రావుగారు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు శ్రీకాకుళం పౌరసంఘం తరపున శ్రీ పుల్లెల సీతారామయ్యగారు, ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెస్ తరపున శ్రీ త్రిపురాన రామయ్యదాసుగారు, లోకసేవక ప్రచారక సంఘం తరపున శ్రీ తిమ్మరాజు శివరావుగారు, మునిసిపల్ ఉద్యోగుల సంఘం తరపున శ్రీ అంగర నరసింగరావుగారు, హైస్కూలు ఉపాధ్యాయుల సంఘం తరపున శ్రీ టి. వి. ఎల్. నరసింహారావుగారు. ఉన్నత విద్యార్థి సంఘంవారు మంత్రికి సన్మాన పత్రాలు సమర్పించారు

విశాఖ జిల్లాను విభజించి శ్రీకాకుళం, పార్వతీపురం డివిజన్, చీపురుపల్లి తాలూకానుచేర్చి శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా కొత్తజిల్లాను సత్వరం ఏర్పాటు చెయ్యవలసిందనీ, నీటి సరఫరా, మురుగు నీరు కాలువలను వెంటనే అమలుపరచవలసిందనీ, సెకెండ్‌గ్రేడ్ కాలేజీని వచ్చే జూన్ నెలలో శ్రీకాకుళంలో స్థాపించవలసిందనీ, శ్రీకాకుళం ఎలెక్ట్రిక్ కార్పొరేషన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, నాగావళి, వంశధారా, బహుదా, మహేంద్రతనయా ప్రాజెక్టులను శీఘ్రమే ప్రారంభించవలసిందనీ, ఈ జిల్లాలో అధిక ఆహారోత్పత్తికి సహాయం చెయ్యవలసిందనీ, పార్వతీపురం, హీరమండలం, ఆముదాలవలస, శ్రీకాకుళం, కళింగపట్నం రేవులను కలుపుతూ రైలు వేయించవలసిందనీ, జిల్లా అంతటా బహుళ ప్రయోజన సాధకమైనసహకార సంఘాలను స్థాపించవలసిందనీ వారు వినతి పత్రాలలో మంత్రిని కోరారు.

మంత్రి ఈ విషయాలన్నిటికీ సమాధానం చెబుతూ దీర్ఘంగా ప్రసంగించారు.

ప్రజాప్రభుత్వాలు ఏర్పడి పరిపాలన చేస్తున్నప్పటికీ పాత చట్టంక్రిందనే పనిచేస్తున్నవనీ అందుచేత ప్రజోపయోగకరమైన కార్యాలు శీఘ్రంగా జరగడం లేదని ఆయన తెలియజేశారు. అయినా ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నదనీ ఆయన చెప్పారు ప్రభుత్వం కృషికి తోడు ప్రజాసహకారం చాలా ముఖ్యమన్నారు. నిర్మాణ కార్యక్రమం విరివిగా జరిగినప్పుడే దేశం సుభిక్షం కాగలదని చెప్పారు. అప్పుడే గాంధీజీ ఆశించిన రామరాజ్యం ఏర్పడగలదని ఆయన అన్నారు.

స్థానికసంస్థలనుగూర్చి మాట్లాడుతూ, ప్రస్తుతం స్థానికసంస్థలలోను, మునిసిపాలిటీలలోను ద్వంద్వ ప్రభుత్వం పనిచేయడంచేత ప్రజలచే ఎన్నుకోబడ్డవారు తాము తలపెట్టిన కార్యాలను చెయ్యలేక పోతున్నారని చెప్పారు. వీటిలో పనిచేసే ప్రభుత్వోద్యోగులకు ప్రజాప్రతినిధులకన్న హెచ్చు అధికారాలు వున్నవన్నారు. కనుక ప్రస్తుత చట్టాన్ని పూర్తిగా తీసివేసి స్థానిక సంస్థలలోని ప్రజాప్రతినిధులకు హెచ్చుగా అధికారం ఉండడానికి, ఈ సంస్థలు నిజంగా ప్రజాసంస్థలు కావడానికి తగిన ఏర్పాటుచేస్తూ, కొత్త చట్టాన్ని ఒకదానిని ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెటనున్నదని మంత్రి తెలియజేశారు. ఈ సంస్థలలోని సభ్యులేకాక జిల్లాబోర్డులు, పంచాయితీ బోర్డులు, మునిసిపాలిటీల అధ్యక్ష, ఉపాధ్యక్షులను కూడా ఓటర్లే ఎన్నుకోడానికి అవకాశం వుండేటట్లు ప్రభుత్వం తలపెటిన కొత్తబిల్లులో ఏర్పాటు చెయ్యబడిందనీ మంత్రి చెప్పారు.

శ్రీకాకుళం పౌరసంఘంవారు చేసిన విందులో పాల్గొని శ్రీ చంద్రమౌళిగారు నాటిరాత్రి నరసన్నపేటకు వెళ్ళారు

నరసన్నపేటలో

గోఖలే సదనంలో జరిగిన సభలో మంత్రి ప్రసంగిస్తూ, ఉత్తరవిశాఖలో కళాశాలను స్థాపించడం, విశాఖజిల్లాను విభజించడం జరగవలసిన పనులేనన్నారు

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు 3 వ తేదీని పలాసా, బారువ, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామాలలో పర్యటనచేశారు పంచాయితీ యూనియన్‌బోర్డులు, కాంగ్రెస్, కిసాన్‌కాంగ్రెస్, చేనేత కాంగ్రెస్, సంఘాలు, నిర్మాణ కార్యక్రమ సంఘాలు, యువజన కాంగ్రెస్ సంఘాలు, తదితర సంస్థలు మంత్రికి మెమోరాండములు సమర్పించినవి.

కంచిలి ఉద్యానం సహకారసంఘంవారి సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ 15 వ ఆంధ్రరాష్ట్ర సహకారసభకు అస్వస్థతవల్లరాలేకపోయినందుకు విచారాన్ని తెలియజేశారు. సహకార సంఘాలను విరివిగా నెలకొల్పడం అవసరమన్నారు. సహకారసంఘాల నిర్వహణలో అధికారులు శ్రద్ధగా పనిచెయ్యాలని చెప్పారు.

వివిధ సభలలో ఉపన్యసిస్తూ, సాధించిన స్వరాజ్యంవల్ల ఉత్కృష్ట ప్రయోజనాన్ని పొందడానికి అందరు సంఘభావంతో కృషి చెయ్యడం అత్యవసరమని ఆయన నొక్కిచెప్పారు

ధాన్యం ధరలను యింకా హెచ్చించాలని రైతులు, తమ కూలీని ఎక్కువ చెయ్యాలని కూలీలు, జీతాలు పెంచాలని పనివారు ఒత్తిడి చెయ్యక, మరి కొంతకాలం ఓపిక పట్టాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

నూతన రాజ్యాంగాన్ని గూర్చి ప్రసంగిస్తూ, పాత శాసనాలతో నూతనత్వం రాదుకనుక, నూతన శాసనాలు అవసరమన్నారు. మన భారత రాజ్యాంగ పరిషత్తు ఆమోదించిన నూతన రాజ్యాంగం 1949 జనవరి 26 వ తేదీన సృష్టీకరించబడుతుందనీ, దానినిబట్టి గాంధీజీ గ్రామస్వరాజ్యవాదానికి అనుగుణంగా పంచాయితీలు, స్థానిక సంస్థల ఎన్నికలు జరగగలవనీ ఆయన తెలియజేశారు.

టెక్కలిలో తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బెండి కూర్మన్నగారు, ఇచ్ఛాపురంలో శ్రీ పులి వెంకటరమణయ్యగారు తమతమ స్థలాలలో స్థానిక ప్రముఖులు మంత్రికి కృతజ్ఞతను తెలియజేశారు.

శ్రీ గోపాలరెడ్డిగారికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవి

వార్తలు సత్యదూరమని ప్రభుత్వం ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 7—

"మద్రాసు ప్రభుత్వం క్రింది ప్రకటన చేసింది

"డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారి సెలవుకాలంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునిగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు పనిచేయనున్నారని, ఆర్థిక శాఖామంత్రిగాను విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునిగాను ఆయన పనిచేయడానికి అనుమతి యివ్వవలసిందిగా ప్రధాన మంత్రిని కోరగా ఆయన అందుకు అంగీకరించినారనీ ఇటీవల కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలను ప్రభుత్వం పరిశీలించింది.

ఆ వార్తలు నిజంకావనీ, మద్రాసు ప్రధాని ఆవిధమైన అనుమతి యివ్వలేదని ప్రభుత్వం తెలియజేస్తున్నది.

మూడవతరగతి రైల్వే ప్రయాణీకులు

అదనపు సౌకర్యాల వివరాలు

కేంద్ర రైల్వే సలహా సంఘం నిర్ణయాలు

న్యూఢిల్లీ, డిశెంబర్ 6—

రైల్వే కేంద్ర సలహాసంఘం నేడు సమావేశమై ఇండియాలోని వివిధ భాషలలో రైల్వే టైమ్ టేబుల్ ప్రచురించడాన్ని గురించి, రైల్వే పెట్టెలపై తరగతుల నమోదులు మొదలగువానిని గురించి చర్చలు జరిపింది.

దూర ప్రయాణంచేసే మూడవతరగతి ప్రయాణీకులకు అదనపు సౌకర్యాలు చేయడాన్ని గురించి కూడా వీరు చర్చజరిపారు కొన్ని స్టేషన్‌లలో మూడవ తరగతి స్పెషల్ కంపార్టుమెంటులు ఏర్పాటు చేయడం, మధ్య స్టేషనులలో భోజన వదుపాయాలను ముందుగా చేసుకోడానికి తగిన సౌకర్యాలు చేయాలని నిర్ణయింపబడింది. అయితే మూడవతరగతికికూడా "రిజర్వు" పద్ధతి అమలుపరచడం ప్రస్తుతం సాధ్యంకాదని, ప్రస్తుతం చేసినఏర్పాట్లవలన తగిన ఫలితాలు కలగని సందర్భంలో ఈ విషయాన్ని గురించి కూడా ఆలోచింపబడుతుందని తీర్మానం చేయబడింది ఆలిండియా రైల్వే టైమ్ టేబిల్ ఇంగ్లీషు, హిందీలలో ప్రచురింపాలని, వివిధశాఖల రైల్వేవారు కనీసం ఒక స్థానికభాషలో అయినా రైల్వే టైమ్ టేబిల్ ప్రకటించాలని నిర్ణయింపబడింది.

రైలుపెట్టెలపై తరగతుల గుర్తులు, చదువురానివారికి కూడా గుర్తుతెలిసేవిధంగా వుండాలని, అప్పర్, ఇంటర్, ఆర్డినరీ క్లాసులను, ఒకటి, రెండు, మూడు నిలువుగీతలతో గుర్తువేయాలని ఇలాచేయడంవలన వివిధ భాషలలో అనేకగుర్తులు వేయవలసిన అవసరంవుండదని నిర్ణయించబడింది రైల్వేలలో భోజన వసతులు మాంసాహారులు, శాకాహారులు, పాశ్చాత్యులకు వేర్వేరుగా వుండాలని తీర్మానింపబడింది.

రైల్వే రవాణాలో నష్టపడిన సొమ్ము సామానుల వగైరాలకు సంబంధించిన తగాదాల పరిష్కారంలో స్టేషన్‌మాస్టర్లకు ఇన్‌స్పెక్టర్లు వగైరాలకు కొన్ని అధికారాలు ఇస్తూ తీర్మానం చేయబడింది.

ఆహార పదార్థాలు, సిమెంటు టెక్స్‌టైల్స్, ఇతర నిత్యజీవితావసర వస్తువుల రవాణాకు రైల్వేలలో చేయబడిన అదనపు సౌకర్యాలను ప్రాంతాలవారీగా గత ఏడాది జరిగిన ఏర్పాటను వివరిస్తూ సెంట్రల్ రవాణాశాఖవారు నేడొక ప్రకటనచేశారు.

మద్యనిషేధ చట్టంకింద శిక్ష

(మన విలేఖరి)

విదురుపోలు, డిశెంబర్ 6—

పద్మజాకినపల్లి వాస్తవ్యుడు మేరం రామయ్య నిషాలో వుండగా, ప్రొహిబిషన్ సబ్ఇన్‌స్పెక్టర్ శ్రీ జోగారావుగారు అతనిని అరెస్టుచేసి, కేసు పెట్టగా సబ్‌మేజిస్ట్రేటు 6 వారాలు కఠినశిక్ష విధించారు. లోగడ ఒకసారి యితడు యిట్టి నేరానికి శిక్ష అనుభవించాడు.

కర్నూలుజిల్లా యువజన కాంగ్రెస్ ద్వితీయ మహాసభ డిశెంబర్ 9 వ తేదీని వెలుగోడులో జరుగుతుంది. శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీ తుమ్మల సత్యనారాయణగారు సభను ప్రారంభిస్తారు

మహాత్మా గాంధి విజ్ఞానం — స్వతంత్ర భారతానికి ఒక దిక్సూచి

సర్ రామమూర్తిగారి ఉపన్యాసం

మద్రాసు, డిశెంబర్ 7—

"ఈ భారతదేశానికి ఇతర దేశాల ఇచ్చిన అనుకరించదగిన దీనికి ఇండియాకు నేడు శక్తి స్వాతంత్ర్యాలు సమకూరినాయి. సమరాణ సిద్ధాంతం, నవప్రపంచ నిర్మాణం నేడు మనకుగా సాగిపోతున్నది అందుకు, మనను ఇవినాకటికంటె ఇప్పుడు అధికము కిర్నాటి గ్రీకుల మననశీలురైన ఉపాధ్యాయులు తమ ఉద్దిష్ట విద్యార్థులకు అందజేసే విలువైన నీతిధార్మికతను అందజేయాలి" అని సైదాపేట టీచర్స్ కాలేజీలోని చరిత్ర విద్యార్థుల సంఘ సమావేశంలో సర్ కె. టి. రామమూర్తిగారు ఉపన్యసించారు. హిస్టరీ ప్రొఫెసర్ మిస్టర్ వి హాష్ బులా సమావేశానికి అధ్యక్షత వహించారు.

సర్ రామమూర్తిగారు ఇలా అన్నారు

"అనాలోచిత ప్రసంగాలు నేడు ఎక్కువగా వినవస్తున్నవి. మనసశీలురందరు గోష్ఠి జరుపుతూ వున్నట్లయితే, ఎవరికివారు వ్యక్తిగతంగా ఆలోచించుకొనడమేకాక, నిష్పాక్షికపరిశీలనతో, భిన్నాభిప్రాయాలను తరచి చూచి, ధర్మనిర్ణయంచెయ్యడంకూడా సాధ్యమౌతుంది. అందువల్ల శాస్త్రవిచారానికి, ప్రజాసామిక పద్ధతుల ద్వారా నిర్ణయంచెయ్యడానికి అట్టి గోష్ఠులు ఎంతో వుపకరిస్తవి.

"భారతదేశం బ్రిటిష్‌వారి పాలనకిందగల గత 200 సంవత్సరాలలోను మరకు మనం ఆలోచించవలసిన అవసరం లేకపోయింది. ఇంగ్లండు ఇరుసుకు ఇండియా బంధింపబడింది. మనలో రాజకీయ దృష్టి లోపించినపుడు, సంఘటనా శక్తిని మనం కోల్పోయినప్పుడు ఇంగ్లీష్‌వారు మనదేశానికి వచ్చారు. అప్పుడు, మనలో లోపించిపోయిన భారత దృక్పథాన్ని తిరిగి మనకు అలవరచవలసిన ఆవశ్యకత కలిగింది. ఈ పరివర్తనానికి తత్వజ్ఞాని దృష్టి, సైనికుని అకుంఠిత కార్యదీక్ష రాజకీయవిదుని పరిపాలనా సామర్థ్యం అవసరమైనాయి.

"గాంధి మహాత్ముడు తత్వజ్ఞుడు, సైనికుడు కూడా, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సైనికుడు, రాజకీయ వేత్తకూడా. నేటి ప్రజాస్వామిక యుగంలో రాజకీయవేత్త భారతజీవనాన్ని అభివృద్ధిపరచడానికి పూనుకోవాలంటే మననం అత్యవసరం. మనమిప్పుడు స్వతంత్రులమైనాము కనుక అది మరింత అవసరం.

"వారసత్వంగా మనకు సంక్రమించిన దానిని అనుభవించడంతోనే సరికాదు. శాస్త్రీయమైన పద్ధతులలో జీవన ప్రమాణాన్ని వృద్ధిచెయ్యడం ఎలాగనే విషయాన్ని మనం ఆలోచించాలి.

"గడచిన నాలుగువేల సంవత్సరాలలోను భారతదేశం ఎన్నో అగ్నిపరీక్షలను యెదుర్కొన్నది అగ్నిజ్వాలలకు భారతదేశం దగ్ధమైనదా-లేదు తప్తకాంచనంవలె, పునరుజ్జీవితమై మరింత శోభయమానంగా ప్రకాశించింది, నిరాశజనకమైన ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచం కర్తవ్యతా విమూఢమైవున్నది. భారతదేశపు ఆధ్యాత్మిక భావాలు ప్రపంచాభివృద్ధికి ఎక్కువగా వుపకరించగలవు."

శ్రీ హెచ్. వి. కామత్

రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశెంబర్ 6—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ హెచ్. వి కామత్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోగలమని హెచ్చరికచేస్తూ, కాంగ్రెస్ పార్టీ నోటీసు ఇచ్చిందని యునైటెడ్ ప్రెస్ విలేఖరి ద్వారా తెలుస్తున్నది.

కాంగ్రెస్‌పార్టీ చీఫ్‌విప్ శ్రీ కామత్‌కు ఒక లేఖవ్రాస్తూ, పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాజ్యాంగపరిషత్తులో ప్రాథమిక స్వత్వాలమీద చర్చజరిగినప్పుడు 13 వ క్లాజుకు సవరణ ప్రతిపాదించినందుకు, తగిన సంజాయిషీ చెప్పాలనీ, డిసిప్లినరీ చర్యలు ఎందువలన తీసుకొనరాదో తెలియజేయాలనీ వివరించారట.

"యూనియన్ ప్రభుత్వం నిర్ణయాలకులోబడి ప్రతివ్యక్తి ఆయుధాలను వుంచుకోవచ్చు" అని శ్రీ కామత్ ప్రాథమికస్వత్వాలలోని 13వ క్లాజుకు ప్రతిపాదించిన సవరణ రాజ్యాంగ పరిషత్తులో త్రోసివేయబడింది.

"నేను రైతు కాంగ్రెస్‌కు ప్రతికూలుడను కాను"

రెవిన్యూ మంత్రి వివరణ

చిత్తూరు, డిసెంబర్ 6—

మద్రాస్ రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు తమ చిత్తూరుజిల్లా పర్యటన ముగించుకొని 4 వ తేదీ రాత్రి చిత్తూరు మునిసిపల్ మైదానంలో జరిగిన బహిరంగసభలో పాల్గొన్నారు.

జిల్లాలో మంత్రి పర్యటన చేసిన ప్రాంతాలలో ఏర్పాటైన రైతు కాంగ్రెస్ సంఘాలవారు అభివృద్ధి కరమైన కార్యక్రమాలకు పూనుకోవలసిందని కోరుతూ మంత్రికి నివేదికలు సమర్పించారు.

చిత్తూరులో జరిగిన బహిరంగసభలో జిల్లా రైతుకాంగ్రెస్ ప్రధానకులు శ్రీ కస్తూరు నారాయణశెట్టిగారు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానంచెబుతూ రైతుకాంగ్రెస్ రైతుల క్షేమం కోసమే కృషిచేస్తున్నదనీ, తాను రైతుకాంగ్రెస్‌కు వ్యతిరేకిని కానని అన్నారు. 1932 వ సంవత్సరం నుంచి ఆచార్య యన్. జి. రంగాగారితోకలిసి తాను కూడా కృషిచేస్తున్నాననీ రైతు కాంగ్రెస్ బలపడవలసిందేననీ తెలియజేశారు. ఈనాం రైతులంతా ఈనాములు రద్దుకోసం ఆందోళనచెయ్యవలసిందనీ, జంగాలపాళ్యం, తుమ్మలపల్లి అడవులను నరికించడం నిలుపుచేయిస్తాననీ, కంట్రోల్స్, రేషన్స్, ధాన్యసేకరణలనుగురించి రైతుకాంగ్రెస్ చేసిన సూచనలను పరిశీలిస్తాననీ చెప్పారు.

నిర్బంధ ధాన్యసేకరణ ప్రతిఘటన

[illegible]

ఈనాం రైతు దినోత్సవం

10 వ తేదీని గ్రామగ్రామంలో జరపవలసిందిగా విజ్ఞప్తి

[illegible]

ఆంధ్రరాష్ట్రవార్తలు

వసంతవాడ

ఈ గ్రామంలో జిల్లాబోర్డు మాధ్యమిక పాఠశాల నూతన భవనానికి ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ విశ్వనాథ అయ్యర్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు అసిస్టెంట్ సబ్ జడ్జి, తదితర జిల్లా అధికారులు తమ సతీమణులతో 1 వ తేదీ ఉదయం 8 గంటలకు ఇక్కడికి వచ్చారు. శ్రీమతి వి అన్నపూర్ణాదేవిగారు ఎదురేగి వారిని దోడ్తు పాఠశాలాభవనానికి గొనివచ్చారు. అప్పుడు సంఘాయుక్తులు అధ్యక్షులు శ్రీ మేకూరి పెరి సత్యనారాయణమూర్తిగారు అల్పాహార విందు చేశారు. పిమ్మట ఫోటో తీయించారు. పాఠశాలా భవనంనుంచి వారందరిని మేళతాళాలతో మాధ్యమిక పాఠశాలాభవనానికి గొనిపోయారు. అక్కడ శ్రీ సామవేదం జానకి రామశర్మగారు అందరికి స్వాగత వచనాలు పలికారు. తర్వాత జరిగిన సభకు జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఆయన గ్రామ పునరుద్ధరణావశ్యకతను గురించి ప్రసంగించారు. శ్రీమతి గూడవల్లి రెడ్డిగారు పాఠశాలభవనానికి ప్రారంభోత్సవం చేశారు. పిమ్మట పాఠశాల విద్యార్థినులచే నాటికలు ప్రదర్శింపబడినవి. శ్రీమతి అన్నపూర్ణాదేవిగారు వందన సమర్పణ చేశారు.

విజయవాడ

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం నవంబర్ 28 వ తేదీ సాయంత్రం 4 గంటలకు విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ ఆఫీసులో శ్రీ కె. యస్. మూర్తిగారి అధ్యక్షతను జరిగింది. డాక్టర్ భోగరాజు, పట్టాభి [illegible]

జమ్ములమడుగు

6 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఈ గ్రామంలో దేవాలయంవద్ద బహిరంగసభ జరుపబడింది. శ్రీ నూరంపూడి శ్రీహరిరావుగారు ప్రసంగిస్తూ కంట్రోల్స్‌ను అమలుపరచవలసివచ్చిన పరిస్థితులు, కంట్రోల్స్ పనిచేసిన విధానం, కంట్రోల్స్‌వల్ల కలిగిన ఫలితాలను గురించి వివరంగా ప్రసంగించారు. కంట్రోల్స్ ఉండకూడదనీ, ధాన్యం రవాణాపై ఎట్టి ఆంక్షలూ ఉండరాదని తగదని ఆయన చెప్పారు. తరువాత నూలు కంట్రోల్స్‌ను గురించి మాట్లాడుతూ నూలుపై కంట్రోల్స్ విధించడంవల్ల ఒక నెలపదిహేను రోజులనుంచి నూలు నష్టయితే చేనేత మగ్గాలు మూలబడ్డవనీ, వనితారు జీవనం గడపక నానా బాధలుపడుతున్నారనీ తెలియజేశారు. చేనేత బట్టను ఇతర దేశాలకు ఎగుమతి చెయ్యడానికి ప్రభుత్వం ధారాళంగా ప్రోత్సహించాలని చెప్పారు.

చిలకలూరిపేట

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాదళం కోర్టు నేటి మధ్యాహ్నం 3 గంటలకు కార్యదర్శి శ్రీ [illegible] అధ్యక్షతను ఇక్కడ సేవాదళ శిబిరం ఆవరణలో జరిగింది. శిక్షణపొందిన సేవాదళం ఆఫీసర్లతో గుంటూరుజిల్లా ముఖ్యకేంద్రాలలో పర్యటన చెయ్యడానికి తీర్మానించారు. ఈ సేవాదళ శిబిరాన్ని జయప్రదంగా నిర్వహించిన గుంటూరు జిల్లాకాంగ్రెస్ సంఘంవారిని [illegible] "హిందూస్థాన్ సేవాదళం" స్థాపించబడి నేటికి 25 సంవత్సరాలు అయినందున, డాక్టర్ ఎన్. ఎస్. హర్డికర్ [illegible]

సంస్కృత వాఙ్మయం పునరుద్ధరణావశ్యకత

మద్రాస్ చీఫ్ జస్టిస్ శ్రీ పి.వి. రాజమన్నార్‌గారి ప్రసంగం

(మన విలేఖరి)

చిదంబరం, డిసెంబర్ 6—

ప్రపంచ రాజ్యాలలో ఇండియా స్వశక్తిపై సముచిత స్థానం పొందడానికి సంస్కృత వాఙ్మయాన్ని పునరుద్ధరించి, వ్యాపింపచేయడం అత్యవసరమని మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ పాకాల వెంకట రాజమన్నార్‌గారు గతదిన గురువారంనాడు ఇక్కడ జరిగిన ఒక సభలో ఉద్ఘాటించారు. విద్యావికాసిని సభ ఆధ్వర్యాన ఈ సమావేశం ఏర్పాటుచేయబడింది.

ఉత్తమ సంస్కృత గ్రంథాలు పఠించడం మాత్రమే కాక మారుమూలగ్రామాలలో మరుగుపడివున్న తాళపత్ర గ్రంథాలను సేకరించి భద్రపరచడం అత్యావశ్యకమని శ్రీ రాజమన్నార్‌గారు తమ ప్రసంగక్రమంలో పేర్కొన్నారు. మూల్యం తెలియని కారణంచేత వాటిని మూలపడవేశారని, ఆ గ్రంథాలను పరిశోధించి సేకరించడం అతి ముఖ్యమని ఉద్ఘాటించారు. విద్యావికాసిని సభ విజయవంతంగా తన కార్యక్రమాలను నిర్వహించాలనే ఆశయాన్ని ప్రకటించారు.

శ్రీ రాజమన్నార్‌గారికి కృష్ణా, సభలో కొన్ని పద్యాలు చదువబడినవి. విద్యావికాసినీసభ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వరన్ చీఫ్ జస్టిస్‌కు స్వాగతం చెప్పిన సందర్భంలో సంస్కృతంలో ఉపన్యసించారు.

మద్రాసు కమ్యూనిస్టు నాయకులు

బొంబాయిలో గాలింపు

బొంబాయి, డిసెంబర్ 6—

[illegible]

అఖిలభారత కాంగ్రెసుకు తాడేపల్లిపౌరుల తీర్మానాలు

[illegible]

గుంటూరు సీమ లంబాడీలు

శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను మహాసభ

గుంటూరు, డిసెంబర్ 4—

గుంటూరు తాలూకా లంబాడీ మహాసభ నవంబర్ 28 వ తేదీన నేకూరు గ్రామంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాసంఘ కార్యదర్శి శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను జరిగింది. సంఘకార్యకర్తలు శ్రీ యుతులు రామావతు సూరెనాయక్, వడితె గోపాలరావు నాయక్, వడితె భీమానాయక్‌గార్లు, జిల్లాలోని అన్ని ప్రాంతాలనుంచి సుమారు 500 మంది సాంఘికులు హాజరైనారు. పటాల ముఖ్యవీధులలో ప్రదర్శ పతాకలతో ఊరేగింపు జరిగింది. గుంటూరుజిల్లా ఏనాది సంఘాధ్యక్షులు శ్రీ కొత్తపల్లి రామకృష్ణయ్యగారు, శ్రీ కాపూరి వెంకయ్యగారు, బి. శోగనాయక్, ఆర్. అనుమానాయక్, బి. హరిశ్చంద్‌నాయక్‌గారు లంబాడీ జాతి పుట్టుపూర్వోత్తరాలు, లంబాడీల ప్రస్తుత స్థితిగతులనుగురించి వివరంగా చెప్పారు.

అధ్యక్షులు ప్రజాప్రభుత్వం లంబాడీ సంఘాన్ని గుర్తించి దాని అభివృద్ధికి తోడ్పడగలదన్నారు. తమ దురభ్యాసాలను మానుకోవాలని ఆయన వారికి హెచ్చరిక చేశారు. వారికి రాష్ట్రకాంగ్రెస్‌కూడా కొంత సహాయం చెయ్యగలదని కూడా ఆయన చెప్పారు.

లంబాడీజాతిని షెడ్యూలు తరగతులలో చేర్చాలని, అసెంబ్లీ, జిల్లాబోర్డు, మునిసిపాలిటీ, పంచాయతీబోర్డులలో లంబాడీలకు ప్రాతినిధ్యమివ్వాలని, లంబాడీలకు వ్యవసాయానికి బంజరులు, ఇండ్లుకట్టుకోడానికి నివేశన స్థలాలు ఇవ్వాలని, బాలబాలికలకు ఉచిత విద్యాసౌకర్యాలు కలుగజెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.


15 మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది. [illegible]

తూర్పుగోదావరి జిల్లాలో గవర్నర్ పర్యటన


డిసెంబర్ 16, 17 తేదీలలో

మద్రాస్, డిసెంబర్ 7—

[illegible]



హైదరాబాదులో ఉర్దూకు స్వస్తి

ప్రభుత్వం ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరగాలని కొత్త ఉత్తర్వు

హైదరాబాద్, డిసెంబర్ 7—

ప్రభుత్వశాఖల ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇక నుంచి సాధ్యమైనంతవరకు ఇంగ్లీషులోనే జరగాలని మిలిటరీ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. ప్రభుత్వభాషగాను, కోర్టు భాషగాను ఉర్దూనే ఉపయోగిస్తున్న సంప్రదాయానికి ఇంతటితో స్వస్తి చెప్పబడ్డట్టే.

శ్రీ మహదేవ్‌సింగ్ బొంబాయి ప్రయాణం

హైదరాబాద్, డిసెంబర్ 7—

26 మంది సోషలిస్టుసభ్యులతోపాటు గత వారం స్టేట్ కాంగ్రెస్ నుంచి రాజీనామాయిచ్చిన హైదరాబాద్ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ నేడు బొంబాయికి బయలుదేరారు.

హైదరాబాద్ రాజకీయ పరిస్థితిని గురించి భావి రాజకీయాలలో తనపార్టీ పాత్రనుగురించి శ్రీ మహదేవ్‌సింగ్ ఇండియన్ యూనియన్ సోషలిస్టునాయకులతో చర్చిస్తారట.

నిజాం పోలీసు శిక్షణ పాఠశాల రద్దు

హైదరాబాద్, డిసెంబర్ 7—

హైదరాబాద్‌లోవున్న సంస్థాన పోలీసు శిక్షణ పాఠశాలం, మిలిటరీ ప్రభుత్వపు ఉత్తర్వు మేరకు నేడు మూసివేయబడ్డది.

కొల్హాపూర్ విలీనీకరణ

తుదినిర్ణయంకోసం ప్లెబిసైట్ జరుగవచ్చునట

కొల్హాపూర్, డిసెంబర్ 6—

కొల్హాపూర్ సంస్థాన రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలకోసం వోటర్ల జాబితాను సిద్ధపరచడానికి నియమింపబడినటువంటి సంస్థాన పరిపాలనాధికారి ఉత్తర్వుప్రకారం తాత్కాలికంగా ఆపివేయబడ్డది. ఈ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనం కాబోతున్నందునవే ఎన్నికల కార్యక్రమం ఆపివేయబడినట్లు తెలుస్తున్నది. మహారాజా ఇటీవల ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖాధికారితో సంభాషించినప్పుడు తన సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో లీనం చేయడానికి అంగీకరించారట.

విలీనీకరణ సమస్యను గురించి తుది నిర్ణయంకోసం ప్లెబిసైట్ జరుగవచ్చునని అతి విశ్వసనీయవర్గాలలో విశదంగా తెలుస్తున్నది.

తమది పోటీసంస్థ కాదట

శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి వాదం

హైదరాబాద్ డిసెంబర్ 7—

"హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం కాంగ్రెసువారి విశ్వాసాన్ని, సంస్థాన ప్రజాసామాన్యం విశ్వాసాన్ని కోల్పోయినందువల్లనే మేము స్టేట్ కాంగ్రెసు వ్యవహారాలను మా అదుపాజ్ఞలలోకి తీసుకున్నాము. మాదిపోటీ సంస్థకాదు నిజమైన స్టేట్ కాంగ్రెసు సంస్థమాదే". అని శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు నేడు పత్రికావిలేఖరులతో సమావేశంలో వివరించారు. శ్రీ రామకృష్ణారావుగారు ఇటీవల స్టేట్ కాంగ్రెస్‌నుంచి విడిపోయి ప్రత్యేకంగా స్థాపించబడ్డ స్టేట్ కాంగ్రెస్‌కు కార్యదర్శి.

తాను, తన సహచరులు స్వామీ రామానంద తీర్థనుంచి, ఆయన కార్యవర్గంనుంచి విడిపోవడానికి గల కారణాలను శ్రీ రామకృష్ణరావుగారు క్రిందివిధంగా తెలిపారు:— "స్వామీజీ, ఆయన సహచరులు కాంగ్రెస్ కార్యక్రమంతో ప్రజాస్వామిక విధానాలకు ప్రతికూలంగా ప్రవర్తించడం అటా వుండగా, స్టేట్ కాంగ్రెస్ సాకుతో కొత్త మార్క్సు సిద్ధాంతామో, ఫాసిస్టు సిద్ధాంతమో సంస్థానంలో పాతుకునే ప్రమాదంకూడా సంభవించింది. ఈ పద్ధతిని ఇలాగే పోనిచ్చి కాంగ్రెస్ సంస్థను అదుపాజ్ఞలలో వుంచుకోకపోతే, పోను పోను మరింత కష్టం కలుగవచ్చునని భావించాము.

"హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ క్రమంగా మార్క్సిస్టు సిద్ధాంతానికి, అవరలకు పాల్పడుతున్నదనే భావం ప్రబలుతున్నందువలననే వారితో ఏకీభవించని సభ్యులు విడిపోవలసి వచ్చింది. స్వామీ తమ మార్క్సిస్టు అనుయాయులను తొలగించివేయడం మాత్రమే కాక, కార్యవర్గాన్ని పూర్తిగా అలాంటివారితో నింపివేశారు. నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు తత్వాలను అరికట్టే సమస్యను పరిష్కరించవలసినపరిస్థితిలో స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం మార్క్సిస్టు సభ్యులతో కూడినది విచారకరం.

"కాంగ్రెస్ కార్యకర్తలు నిర్బంధంగా దందాలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయి. కొన్నిచోట్ల తమపెట్టె టాటీలుకూడా చేశారట. కాని స్వామీజీ కార్యవర్గం వీరి చర్యలను అరికట్టలేకపోయింది."

కాంగ్రెస్ అధ్యక్షుని పరోక్షంలో లాయిక్ అలీ ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపి ప్రతిధ్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించారని తనపై చేసిన ఆరోపణకు శ్రీ రావు ఇలా జవాబు చెప్పారు:—

"జైలులోవున్న శ్రీ రామానంద తీర్థతో రాయబారాలు జరిపేముందు సంస్థానరాజకీయ పరిస్థితిగురించి ఇష్టాగోష్టి జరుపడంకోసం మీర్ లాయిక్ అలీ నన్ను 1948 మార్చి 12 వ తేదీన పిలిపించారు. నేను ఆయన ఆహ్వానాన్ని విరాకరించాను. ఆతర్వాత లాయిక్ అలీ నాకొక ఉత్తరం వ్రాశారు. నేను ఇండియా ఏజంట్ జనరల్ శ్రీ కె. ఎం. మున్షీతో సంప్రతించాను. ఆయన ఆహ్వానాన్ని నిరాకరించడంలో హేతువు కనిపించలేదనీ, ప్రధానిని చూడవచ్చునని శ్రీ మున్షీ నాకు సలహాయిచ్చారు. నేను ఆయనతో దాదాపు ఒక గంటసేపు సంభాషించాను. కాని, ప్రతిష్టంభన పరిష్కారానికి ఆయన ఏ సూచనలు చేయనందున సంప్రతింపులు ఫలించలేదు. నా సంభాషణ వివరాలను వెంటనే నేను స్టేట్ కాంగ్రెస్ కార్యాచరణ సంఘాధ్యక్షునికి తెలియపరచాను.

"పోలీసు చర్యల తర్వాత స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్యవర్గసభ్యులన్న మాటలను పరిశీలిస్తే వారి నియంతృత్వం మనకు బోధపడుతుంది. అని. "క్షీణదశయైన వర్గాలను బహిష్కరిస్తాము. "స్టేట్ కాంగ్రెసులోని కుళ్ళును కడిగివేస్తాము." అని వారు ఎన్నో బీరాలు పలికారు."

ఢిల్లీకివెళ్ళి ఏమిసంప్రతించదల్చారని ప్రశ్నించగా, ఆయన ఇలా అన్నారు.

"డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ పట్టాభి సీతారామయ్య మున్నగు నాయకులతో సంప్రతిస్తాను. స్టేట్ కాంగ్రెసు సభ్యుల బహిష్కరణ అంగీకరించదగింది కాదని వారు విస్పష్టంగా అన్నారు." తమ ప్రతికక్షులు స్వప్రయోజనపరులని, అభివృద్ధి నిరోధకులని వర్ణించడం మార్క్సిస్టు అనుయాయులు సహజంగా పన్నేయెత్తులేనని ఆయనఅన్నారు.

మద్రాసు: జుడిషియల్‌గా విడి జిల్లాను చేయాలని ప్రభుత్వం యోచన

హైకోర్టులో ఒరిజినల్ సైడ్‌ను రద్దుచేసి, నగరానికి జిల్లా, సెషన్సు కోర్టులను స్థాపించాలని ప్రతిపాదన

మద్రాసు, డిసెంబర్ 7—

మద్రాసు నగరాన్ని జుడిషియల్‌గా జిల్లాచేయాలని మద్రాసు ప్రభుత్వం ఒక ప్రతిపాదనను యోచిస్తున్నదని తెలుస్తున్నది. రాష్ట్రంలోని ఇతరజిల్లావలె మద్రాసు నగరాన్ని చెయ్యాలని ఈ ప్రతిపాదన చెయ్యబడ్డది.

మద్రాసులో ఒక జిల్లాకోర్టును, సెషన్సు జడ్జీ కోర్టును స్థాపించాలనీ, వీటిలో తీర్పులపై హైకోర్టుకు అప్పీలు చేసుకోవాలనీ ఈ ప్రతిపాదనలో పేర్కొనబడ్డది. అందుచేత, బహుశా సివిల్, క్రిమినల్ కేసుల రెండింటిలోకూడా మద్రాసు హైకోర్టులో ఒరిజినల్ సైడ్‌ను రద్దుచెయ్యడం అవసరం కాగలదు.

ఇండియాలోని అన్ని హైకోర్టులలో ఒరిజినల్ సైడ్‌ను రద్దుచెయ్యాలనే యోచన ఇదివరకునుంచి జరుగుతున్నదే. అయితే, ఈ విధంగా చెయ్యడంవల్ల హైకోర్టుజడ్జీలసంఖ్య తగ్గగలదనీ, తన్మూలంగా వ్యయంతగ్గగలదనీ మద్రాసు ప్రభుత్వం అభిప్రాయం.

పై ప్రతిపాదన గురించిన వివరాలు ఇదివరకే తయారు అయాయి. నూతన రాజ్యాంగచట్టం పూర్తి అయిన పిమ్మట దానిపై నిర్ణయం జరుగగలదని తెలుస్తున్నది.

మద్రాస్ కొత్త షరీఫ్

శ్రీ సి. ఎమ్. కొఠారి నియామకం

మతంవారీ పదవి ప్రత్యేకింపు విధానానికి స్వస్తి

మద్రాస్, డిసెంబర్ 8—

మద్రాస్ షరీఫ్‌గా శ్రీ సి. ఎమ్. కొఠారిని (ఎమ్. ఎల్. ఏ.) నియమించడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

మద్రాసు మంత్రివర్గం, గవర్నర్ శ్రీ కృష్ణకుమార్ సింహజీ (భావనగర్ మహారాజా) అధ్యక్షతను నిన్న సాయంకాలం సెక్రటేరియట్‌లో జరిపిన ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయం చేయబడింది.

ప్రతి యేటా మతంవారీ (హిందువు, ముస్లింలేక యూరోపియన్) ఈ నియామకం జరుగుతున్నది. ఈ యేడాది ఈసాంప్రదాయం ప్రకారం యూరోపియన్ నియమించబడాలి. అయితే ఈ పద్ధతిని రద్దుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించి శ్రీ కొఠారిని (గుజరాతీ హిందూ వ్యాపారస్థుడు)షరీఫ్ పదవికి ఎన్నుకొన్నది.

డిసెంబర్ 20 వ తేదీని ఈయన పదవీ స్వీకారం చేస్తారు.

సౌరాష్ట్రంలో డిటెన్‌షన్లు

రాజ్‌కోట్, డిసెంబర్ 6—

సౌరాష్ట్ర రక్షణచట్టం ప్రకారం ఎనమండుగురిని డిటెయిన్ చేయడానికి కారణం, వారు ఇటీవలజరిగిన ఎన్నికలలో పోటీ చేయడంవల్లనే ననే వార్తలను సౌరాష్ట్ర ప్రభుత్వం నేడు ఖండించింది.

ఈ ఎనమండుగురు ఎన్నికల తర్వాత శాంతిభంగానికి దారితీసే ఉద్యమానికి సన్నాహాలు చేశారని, అందువల్లనే వారిని నిర్బంధించవలసి వచ్చిందని పై ప్రకటనలో వివరించబడ్డది.

విశ్వవిద్యాలయ కమిషన్ తొలి సమావేశం

మౌలానా ఆజాద్ ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6—

విశ్వవిద్యాలయ కమిషన్ మొదటి సమావేశం నేడు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఇండియా ప్రభుత్వం విద్యాశాఖామంత్రి మౌలానా ఆజాద్ ఇలా అన్నారు: "ఇదివరలో సైడ్లర్ కమిషన్ వచ్చినప్పుడు మాత్రమే అఖిలభారత సమన్వయదృష్ట్యా విద్యా విధానాన్నిగురించి సింహావలోకనం చెయ్యడం జరిగింది. దానికి పూర్వం సైడ్లర్ కమిషన్ విశ్వవిద్యాలయ విద్యనుగురించి సంపూర్ణంగా చర్చించింది. అయితే మొదట జరిగిన కృషి అంత సమగ్రమైనది కాకపోగా, ఆ తరువాత జరిగినది ఒక్క విశ్వవిద్యాలయ విద్యకే పరిమితమైంది. ఇప్పుడు దేశచరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభించబడింది కనుక, ఉన్నతవిద్యను చక్కగా పరిశీలించి సమగ్రంగా సంస్కరించవలసి వున్నది. విద్యాలక్ష్యాలను పరిశీలించి, విశ్వవిద్యాలయాల కర్తవ్యాన్ని సరిగా నిర్వచించవలసివున్నది. ఈ కమిషన్‌లో సభ్యులుగా వుండవలసిందని నేను పంపిన ఆహ్వానాన్ని మన్నించి, ఇక్కడకు వచ్చిన ప్రముఖ విద్యావేత్తల తోడ్పాటుతో, సత్వరమే ఈపని పూర్తికాగలదని నేను ఆశిస్తున్నాను."

ఈ కమిషన్ సభ్యులందరు నేడు కొంచెంసేపు సమావేశమై ప్రాథమిక కార్యకలాపాలను గురించి చర్చించారు. ఈ కమిషన్ సమావేశాలు ఒక వారం రోజులపాటు జరుగగలవని తెలుస్తున్నది.

ఇండియాలో విశ్వవిద్యాలయాలలో నేర్పుతున్న విద్యావిధానాన్ని గురించి, విశ్వవిద్యాలయాలలో జరుగుతున్న పరిశోధనను గురించి తగు విచారణ జరిపి, ఒకనివేదికను సమర్పించవలసిందని, ఇండియాప్రభుత్వం ఇటీవలనే ఈ కమిషన్‌ను నియమించింది.

ఈ కమిషన్‌లో డాక్టర్ యస్. రాధాకృష్ణన్ (అధ్యక్షుడు), డాక్టర్ తారాచంద్, డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్, డాక్టర్ మేఘనాధ సాహా, డాక్టర్ జకీర్ హుస్సేన్, డాక్టర్ కె. యస్. లాల్, డాక్టర్ జె. జె. దస్, (డర్హాం యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్) డాక్టర్ ఎ. ఇ. మార్గన్ (అమెరికాలో టెన్నెసేవాలీ కమిటీ మాజీ అధ్యక్షుడు). డాక్టర్ జె. జె. టిగర్ట్ (ఫ్లోరిడా విశ్వవిద్యాలయం అధ్యక్షుడు) (ప్రొఫెసర్ యం. కె. సిద్ధాంత (కార్యదర్శి) సభ్యులుగా నియమించబడ్డారు.

జయపూర్, డిసెంబర్ 7—

జయపూర్ మహారాజా ప్రయాణంచేస్తున్న విమానం సంగానర్ విమానాశ్రయంలో అలవంతంగా దిగవలసి వచ్చినందున మహారాజాకు నుదురుమీద అనేక గాయాలు తగిలినవి. ఎడమకాలిమీద పెద్ద గాయాలయిందని, వీటికి వెంటనే చికిత్స చేయబడిందని, మహారాజా పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని జయపూర్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

కార్మికులకు సరసమైన వేతనాలు

ఉపసంఘం ప్రశ్నావళి

న్యూఢిల్లీ, డిసెంబర్ 6—

గత నవంబరుమాసంలో, లక్నోలో జరిగిన కేంద్ర సలహాసంఘం సమావేశంలో సరసమైన జీతాలను నిర్ణయించడంకోసం నియమించబడ్డ ఉపసంఘం కార్మికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. యస్. సుబ్రహ్మణ్యం అధ్యక్షతను నేడు సెక్రటేరియట్‌లో సమావేశమైనది.

ఈ ఉపసంఘం నేటి సమావేశంలో, ముందు అనుసరించవలసిన కార్యక్రమాన్ని గురించి, సరసమైన జీతాలను నిర్ణయించడంకోసం, రాష్ట్రప్రభుత్వాలకు యజమానుల సంఘాలకు, కార్మిక సంఘాలకు, వాణిజ్యమండలులకు, ఆర్థిక వేత్తలకు పంపించవలసిన ప్రశ్నావళి వివరాలను గురించి చర్చించింది. ఆ మూలంవల్ల వారందరూ ఈప్రశ్నావళికి 1949 జనవరి 10 వ తేదీకి తమ సమాధానాలను అందచెయ్యవలసి వున్నది.

కనీస వేతనాలు, జీవనవ్యయానికి చాలినంత సరసమైన వేతనం ఎంతవుండవచ్చుననే అంశాన్ని గురించి, కార్మికుల శక్తిసామర్థ్యాలను గురించి, పరిశ్రమల యజమానులు ఎంత జీతం ఇవ్వగలరన్న దానిని గురించి ఈ సూత్రాలను అమలు జరపడానికి నియమించవలసిన సిబ్బందిని గురించి తగు సమాచారాన్ని సేకరించడానికి వీలుగా ఈప్రశ్నావళి జారీచేయబడుతున్నది.

"పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి"

ఇండియా ప్రభుత్వానికి లాలా కరంచంద్ థాపర్ వినతి

కాన్పూరు, డిసెంబర్ 6—

ఇండియా చక్కెర మిల్లుల సంఘం 16 వ వార్షికోత్సవానికి అధ్యక్షతవహిస్తూ, పెట్టుబడిదారులు ఎక్కువ ప్రోత్సాహకరంగా వుండేటట్లు ప్రభుత్వం ఆర్థిక పారిశ్రామిక విధానాలను సంస్కరించుకోవలసి వున్నదని లాలా కరంచంద్ థాపర్, ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక విధానాన్ని విమర్శిస్తూ, ప్రస్తుత పరిస్థితులలో కార్మికులవల్ల ఎక్కువ అవరోధాలు కలుగుతున్నాయని, పారిశ్రామిక వేత్తలను చిన్నచూపు చూడడం జరుగుతున్నదని అన్నారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—

ఇండియా ప్రభుత్వ రాబడి వ్యయంలో మూడవ వంతునుప్పు తగ్గించడానికి చేసిన నిర్ణయాన్ని అమలు జరపదగు మార్గాలు చర్చించడంకోసం ఇండియా మంత్రి వర్గం ఉపసంఘం డిసెంబర్ 17 వ తేదీని సమావేశం కాగలదని తెలుస్తున్నది.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, డిసెంబర్ 8—

అమ్మకం సన్ను	రు. అ. పై.
నవరం చిల్లరధర	75 8.0
పౌన్సు బంగారం	114 8.0
మూసా బంగారం	112. 8.0
వెండి వందతులాలు	178. 8.0
వెండి తులం	1.13.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 7—

నేటి ఓపెనింగు	32.41
నేటి క్లోజింగు	32.31

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ అష్టమి గురువారం డిశెంబర్ 9-వ తేదీ

అష్టమి ఉ॥ 8.59

పూర్వాభాద్ర నక్షత్రం పా॥ 4.20 గంటలవరకు

వర్జ్యం: తె॥ 2.52 నుండి 4.39 గంటలవరకు


ఇద్దరు నూతన మంత్రుల ప్రమాణ స్వీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి నేటి వుదయం ఇద్దరు కొత్త మంత్రులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్, శ్రీ బాలకృష్ణ విశ్వనాథ కేస్కర్లతో ప్రమాణం చేయించారు. శ్రీ దివాకర్ ప్రచార సమాచార శాఖ మంత్రి పదవిని, శ్రీ కేస్కర్ విదేశాంగ, కామన్‌వెల్త్ సంబంధ వ్యవహారాల ఉపమంత్రి పదవిని స్వీకరించారు.

శ్రీ దివాకర్ ధన్యవాదాలు

శ్రీ దివాకర్ తనను అభినందించిన వారికి ధన్యవాదాలు సమర్పిస్తూ నేడొక ప్రకటనచేశారు. తనను సమాచార ప్రచార శాఖ మంత్రిగా నియమించారని పత్రికలలో ప్రకటించిన వెనువెంటనే ఇండియా నలుమూలలనుంచి—ముఖ్యంగా కర్ణాటక మహారాష్ట్రాలనుంచి అసంఖ్యాకంగా అభినందన సందేశాలు అందినవనీ వాటికందరికీ వేర్వేరుగా జవాబు వ్రాయజాలననీ పత్రికాముఖంగా అందరికీ ధన్యవాదాలు అర్పిస్తున్నాననీ శ్రీ దివాకర్ ఆ ప్రకటనలో తెలియచేశారు. తనను మంత్రిగా నియమించడం కర్ణాటక దేశాన్నే గౌరవించడంవంటిదనీ. ముఖ్యంగా తనకు నూతన మహత్తర బాధ్యత, ప్రజాసేవ చేసే సదవకాశమూ లభించాయనీ. మిత్రుల శుభాకాంక్షలతో నూతన పదవిని నిర్వహించగలనని ఆశిస్తున్నాననీ ఆయన అన్నారు.



Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE" Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 292
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
10-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

"గాంధి పీఠం"

కాశీ, డిశెంబర్ 9—

గాంధీజీ సిద్ధాంతాలను ప్రబోధించడానికి కాశీ విశ్వవిద్యాలయంలో ఒక పీఠాన్ని నెలకొల్పాలని ఆలోచిస్తున్నారు. గాంధీజీ జీవితాన్ని గురించి, ఆయన సిద్ధాంతాలను గురించి వ్రాయబడిన వివిధ గ్రంథాల సహాయంతో పండిత ప్రముఖులు గాంధీ ధర్మప్రబోధానికి పూనుకొంటారట. ఈ సందర్భంలో శ్రీ మష్రూవాలా, శ్రీ ప్యారీలాల్, శ్రీ కుమరప్ప, ఆచార్య వినోభా భావే, శ్రీమతి మీరాబెన్ ప్రభృతుల సూచనలు కోరబడినవి.

నూతన రాష్ట్రపతి స్పెషల్ రైలు

జైపూర్, డిశెంబర్ 9—

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య జైపూర్‌కు ప్రయాణంచేసే స్పెషల్ రైలు డిశెంబర్ 15 వ తేదీ ఉదయం 8-0 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1-40 కి గాంధీ నగర్ చేరుతుంది.

ఉత్తర పశ్చిమ సరిహద్దు రాష్ట్రంలోని ప్రముఖ నాయకులందరూ సమావేశమయి జమయత్ ఉల్-ఉలేమా నిర్మాణానికి తీర్మానించుకొన్నారని, దీనిలో చేరవలసిందని ఇపీఫకీర్‌కు ఆహ్వానం పంపించబడిందని పెషావర్ వార్త. ఆదివాసులవారికి మతరీత్యా విద్యాబోధనచేసి, సమకాలీన ప్రపంచ సమస్యలలో పరిజ్ఞానం కలగజేయాలని పాకిస్థాన్‌లో స్థాపించబడిన జమయత్ ఉల్-ఉలేమాకు ఉత్తర పశ్చిమ సరిహద్దు సంస్థ అనుబంధశాఖగా వుంటుందట.

స్వతంత్ర భారత పౌరుల ప్రాథమిక స్వత్వాల పరిరక్షణ

ప్రతివ్యక్తికీ రాజ్యాంగరీత్యా రక్షణ కల్పించే సూత్రావళిపై రాజ్యాంగ పరిషత్తు చర్చ

ప్రస్తుతానికి ఈ సూత్రావళి పరిశీలన వాయిదా నుకోరే సవరణ త్రోసివేత

న్యూఢిల్లీ, డిశెంబర్ 9—

పౌరులు తమ ప్రాథమిక స్వత్వాలను పరిరక్షించుకోడానికి రాజ్యాంగరీత్యా తగు సౌకర్యాలను కల్పిస్తున్న సూత్రావళిపై నేడు రాజ్యాంగపరిషత్తు చర్చ ప్రారంభించింది. రాజ్యాంగ ముసాయిదాలో 275 నుంచి 280 వరకు గల సూత్రాలకు, ఈ సూత్రావళికి సంబంధమున్నందువల్ల 11 వ అధ్యాయంపై చర్చ సమాప్తమయ్యేవరకు ఈ సూత్రావళిపైనకూడా చర్చను వాయిదా వెయ్యాలని కాజీ సయ్యద్ కరీముద్దీన్ చేసిన ప్రతిపాదన త్రోసివెయ్యబడింది.

ప్రాథమిక స్వత్వాలపై నేడు రాజ్యాంగ పరిషత్తు తిరిగి చర్చ ప్రారంభించింది.

వ్యక్తుల అస్తిపాస్తులను ప్రభుత్వం నిర్బంధంగా స్వాధీనపరచుకోకుండా తగురక్షణలు కల్పించే నిమిత్తం రాజ్యాంగపు ముసాయిదాలో పొందుపరచబడిన సూత్రంపై చర్చను వాయిదా వెయ్యాలని శ్రీ టి. టి. కృష్ణమాచారిచేసిన సూచన [illegible]

[illegible]

సింధు ముస్లింలీగ్ అధ్యక్ష పదవికి ఖుర్రో రాజీనామా

కరాచీ, డిశెంబర్ 9—

సింధురాష్ట్రముస్లింలీగ్ అధ్యక్షపదవికి మిస్టర్ మహమ్మద్ ఖుర్రో (సింధు మాజీ ప్రధాని) నేడు రాజీనామా యిచ్చారు.

మూడురోజుల క్రిందటనే మిస్టర్ ఖుర్రో అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

రాష్ట్రీ ముస్లింలీగ్ కార్యదర్శికి తన రాజీనామాను అందజేస్తూ, స్పెషల్‌కోర్టు విచారణ సమాప్తమయ్యేవరకు పదవులకు దూరంగా వుండాలని తాను నిర్ణయించుకొన్నాననీ, తనపై మోపబడిన ఆరోపణలేవీ నిలుంకావనీ, పాకిస్థాన్ రాజకీయాలను [illegible]

[illegible]

ఇండియన్ - స్విస్ మిత్రత్వ సంధి

[illegible]

యూదులకు బ్రిటన్ హెచ్చరిక

ఇజ్రాయల్ సేనలు ట్రాన్స్ జోర్డాన్ సరిహద్దును అతిక్రమిస్తున్నందున చర్య తీసుకోవలసిన పరిస్థితి రావచ్చునని స్పష్టీకరణ

పారిస్, డిశెంబర్ 9—

ఇజ్రాయలీ సైనికదళాలు ట్రాన్స్‌జోర్డాన్ సరిహద్దును అతిక్రమించివచ్చి "రెండుచోట్ల చిన్న దాడులను" జరిపాయని, ట్రాన్స్‌జోర్డాన్‌తో తాను చేసుకొన్న ఒడంబడిక ప్రకారం బ్రిటన్ ఈ విషయమై "తగుచర్య" తీసుకోవలసి రావచ్చునని నేడు బ్రిటన్ భద్రతాసంఘం నియమించిన "ఆంక్షల విధింపు సంఘం"లో విశదం చేసింది.

బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ హెరాల్డ్ బీలీ కొన్ని ఇజ్రాయల్ సైనికదళాలు డెడ్‌సీ ప్రాంతంనుంచి దక్షిణంగా పురోగమించి అకాబా సింధుశాఖకు సగం దూరంలో వున్న ప్రాంతాలను చేరినట్లు బ్రిటిష్ సైనికశాఖనుంచి తనకు సమాచారం చేరిందని తెలుపుతూ, ఆ ప్రాంతంలో ఎవరైనా మిత్రరాజ్యసమితి పరిశీలకులు వున్నారా? అని పాలస్తీనాతాత్కాలిక మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్‌బంకీని అడిగి, [illegible]

రాఫాకు ఆగ్నేయంగా దాదాపు 10 మైళ్ళ దూరంలో ఈజిప్షియన్ సరిహద్దువద్ద ధ్వంసం గావించబడిన అయిదు ఈజిప్షియన్ టాంకులు బ్రిటన్‌లో తయారు చేయబడినవని, ఇట్టి మాదిరి టాంకులను దక్షిణపాలస్తీనాలో ఇంతకుముందెన్నడు చూడలేదని ఒక ఇజ్రాయల్ ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

కలండియా విమానాశ్రయంనుంచి [illegible]

[illegible]

ఆరబ్‌లకు బ్రిటిష్‌వారి సహాయం

[illegible]

ఇజ్రాయల్‌కు రష్యన్ ఆయుధాల సప్లయిమాట అబద్ధమట

పారిస్, డిశెంబర్ 9—

[illegible]

బెర్లిన్‌లో కొత్త పేచీ

పాశ్చాత్యరాజ్యాల విమానాలు ఎగరడంపై రష్యనుల నిర్బంధం

తూర్పు,పశ్చిమ బెర్లిన్‌లమధ్య తపాలా బట్వాడాల బంద్

బెర్లిన్, డిశెంబర్ 9—

పశ్చిమ బెర్లిన్‌కు ఆహార పదార్థాలు మున్నగునవి కొనిపోయే పాశ్చాత్యరాజ్యాల విమానాలపై రష్యనులు కొత్త నిర్బంధాలు ప్రయోగించ చూస్తున్నారు.

పాశ్చాత్య రాజ్యాలవిమానాలు 3750 అడుగులపైన మాత్రమే ఎగిరి వెళ్ళాలని రష్యనులు నేడు ఉత్తరువు చేశారు.

విమానాలు సురక్షితంగా వెళ్ళడానికి ఉద్దేశించబడ్డ నియమాలను పాశ్చాత్య రాజ్యాల విమానాలు [illegible]

[illegible]

బెర్లిన్‌లో అంతకంతకు విషమ పరిస్థితి

[illegible]

దక్షిణ కొరియా ప్రభుత్వం

మిత్రరాజ్యసమితిచే గుర్తింపు

సోవియెట్ రష్యా అభీష్టానికి విరుద్ధంగా రాజకీయ వ్యవహారాల సంఘం తీర్మానం

పారిస్, డిశెంబర్ 9—

సోవియెట్ రష్యా ప్రతిఘటనను త్రోసిపుచ్చి, దక్షిణ కొరియా ప్రభుత్వాన్ని గుర్తిస్తూ, తక్షణం ఆక్రమిత రాజ్యాల సేనలు కొరియానుంచి వైదొలగాలని హెచ్చరిస్తూ, కొరియా సమస్యను పరిశీలించడానికి కొత్త ఉపసంఘాన్ని నియమించడానికి గతరాత్రి మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘం తీర్మానించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 41 ఓట్లు, ప్రతికూలంగా ఆరుఓట్లు (తూర్పు రాజ్యాలవర్గం) వచ్చినవి. ఓటింగ్‌లో ఇద్దరు సభ్యులు పాల్గొనలేదు.

ఈ తీర్మానంలోని ముఖ్యమైన అంశాలు మూడు ఇవి:—

(1) దక్షిణ కొరియా ప్రభుత్వాన్ని మిత్రరాజ్యసమితి గుర్తిస్తుంది.

(2) సాధ్యమైనంత త్వరలో కొరియా [illegible]

[illegible]

రష్యా వైఖరి

[illegible]

... విభేదాలను వృద్ధిచేస్తున్నదని ఆరోపించి, తక్షణం దాన్ని రద్దుచేయాలని వివరిస్తూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

దక్షిణ కొరియాలో అమెరికనులు స్థాపించిన ప్రభుత్వం అభివృద్ధి నిరోధక చర్యలకు కొరియా కమిషన్ మద్దత్తునిస్తున్నదనికూడా రష్యా ప్రతినిధి ఆరోపించారు.


ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కొరియా సమస్యను చర్చించడానికి మిత్రరాజ్యసమితికి అధికారంలేదని సోవియెట్ ప్రతినిధి జాకొబ్ మాలిక్ అన్నారు.

[illegible]

జార్జి మార్షల్ ఆరోగ్యస్థితి

వాషింగ్టన్, డిశెంబర్ 9—

[illegible]



సహాయం

నరసారావుపేట వాస్తవ్యుడు 11 సంవత్సరముల వయస్సు, చామనఛాయ, పచ్చిరంగు, నమ్మదగిన ముఖము అను నా కుమారుడు 6 వ తేదీన సుమారు రు. 30-0-0 తీసుకొని మద్రాస్ ఏదింకంపెనీలో చేరు తలంపుతో వెళ్ళెను. నేటివరకు మద్రాస్‌లో వెతుకుచున్నాము. యెచ్చటనైనా కనుపించితే యీ దిగువ అడ్రసుకున్నూ, మద్రాస్‌లో కనుపించితే శ్రీ పురిమి అల్లూరయ్య హోటల్, గోవిందప్పనాయకన్ వీధిలోయుండు యిర్రి నాగయ్య అను వారికిగాని వప్పగించి, వారి తగు ఖర్చులు తీసికొని సహాయపడగలందులకు ప్రార్థన. యిర్రి వెంకటాద్రి, నరసారావుపేట

టెండర్లు

చెన్నపురిలోను, జిల్లాలలోను గల గవర్నమెంటు ఆసుపత్రులకు 1 ఏప్రిల్ 1949 నుండి యేతు 31 మార్చి 1950 వరకు కావలసిన ఆహార పదార్థాలను, ఆసుపత్రులకు కావలసివచ్చే ఇతర వస్తువులను సరఫరా చేయుటానికి డూప్లికేట్‌గా పంపే సీల్డ్ టెండర్లను 3 జనవరి 1949 సోమవారం మధ్యాహ్నం 3 గంటలవరకు ఆసుపత్రుల సూపరింటెండెంట్లు స్వీకరిస్తారు.

టెండర్ షరతులప్రతి, అనుమతికి కావలసిన వస్తువుల పెద్యూల్, రెండు టెండర్ ఫారములు ముద్రిత ప్రతులు ఆయా ఆసుపత్రులకు దరఖాస్తు చేసుకుని పొందవచ్చును.

టెండరు నోటీసు

1949-50 సంవత్సరం కృష్ణాజిల్లా. హైవేదిని ఈతు రోడ్లు సంరక్షణ. టెండర్లు ది 5-1-1949వ తేదీ సాయంకాలం 4 గంటలవరకు బందరు హైవే డివిజనల్ ఇంజనీయరు వారి ఆఫీసులో తీసుకొనబడును. వివరములు వరదు ఇంజనీయరువారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

హా॥ రా॥ కామేశ్వరావు,
డివిజనల్ ఇంజనీయర్,
హైవేస్, కృష్ణాడివిజన్, బందరు.

రైసుమిల్లు వేలము

గన్నవరం తాలూకా జలూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర రైసుమిల్లు రోజుకు సుమారు 400 బస్తాల ధాన్యం పక్కాచేయుగల పెల్లరురాళ్ల రెండున్నూ, హల్లర్లు మూడున్నూ. దంపుడు తిప్పయున్నూ గల 35 హార్సుపవరు ఆయిలుఇంజనుతో 1-1-49 మొదలు 30-11-50 తేదీ వరకు పక్కా చేసుకొనుటకు కౌలుకు బహిరంగముగా 21-12-48 తేదీ ఉదయము 11 గంటలకు మిల్లు ఆవరణలో వేలము జరుపబడును. పాటలో పాల్గొనదలచినవారు రు. 1,000/- ముందుగా డిపాజిటు చేయవలెను. మిగతావివరములు వగైరా పాటకాలమందు తెలియజేయబడును.

జలూరు } పాలకవర్గసంఘం తరఫున
6-12-48 } వల్లభనేని రాజారావు. కార్యదర్శి

ఎమ్. అండ్ ఎస్. ఎమ్. రైల్వే

కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు, నువ్వులనూనె సరఫరాకు

టెండర్లు

ఎమ్. అండ్ ఎస్. ఎమ్. రైల్వే గ్రెయిన్ షాపులకు కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు, నువ్వులనూనె సరఫరా సందర్భంలో ఈ క్రింద సూచించిన రీతిగా సూపర్‌స్క్రయిబ్ చేసి, వేర్వేరుగా సీల్డు కవర్లలో పంపే టెండర్లను 20-12-48వ మధ్యాహ్నం 3 గంటలవరకు ఎమ్. అండ్ ఎస్. ఎమ్. రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ (గ్రెయిన్ షాప్స్) స్వీకరిస్తారు.

సరకు	టెండర్‌పై సూపర్‌స్క్రయిబ్ చేయవలసిన విధం
కందిపప్పు	GS/OR/TD/MAS/VIII—టెండర్ ఫర్ తూర్ దాల్.
మినపప్పు	GS.101/OR/VIII—టెండర్ ఫర్ బ్లాక్‌గ్రామ్ దాల్.
పెసరపప్పు	GS.248/OR/VI—టెండర్ ఫర్ బెంగాల్ గ్రామ్ దాల్.
నువ్వులనూనె	GS/OR/86/XXIII—టెండర్ ఫర్ జింజిలీ ఆయిల్.

ప్రతి సరకు విషయంలోను విడిగా వేరైన టెండర్ ఫారములను ఉపయోగించి, వేర్వేరుగా టెండర్లను అందజేయాలి. టెండర్ ఫారము కాపీ ఒకటికి ఖరీదు రు. 1. (ఈ సొమ్ము వాపస్ చేయబడదు.) ఈ సొమ్మును మనియార్డర్‌ద్వారా, లేక పోస్టల్ ఆర్డర్‌ద్వారా మద్రాసు, పార్కుటౌన్‌లో వున్న ఈ రైల్వే పే మాస్టర్ అండ్ కాషియర్‌కు చెల్లించాలి.

ఈ సొమ్ము పే మాస్టర్ అండ్ కాషియర్‌కు చేరగానే ఆయన టెండర్ ఫారమును, సరకు వరవరాచేసే పద్ధతులు, షరతులతోసహా మీకు పంపుతారు.

మద్రాసు, డిప్యూటీ జనరల్ మేనేజర్
7-12-1948. (గ్రెయిన్ షాప్స్)

ఆంధ్ర ప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1948 డిసెంబర్ 10, శుక్రవారం

సముచిత నిర్ణయం

సహనౌదార్యాలకు ప్రాచ్య జాతికి పెట్టింది పేరు.

ఇవి దుర్గుణాలని ఎవ రనగలరు? సహనంలేనివాడు సత్య మానవుడు కాడు. ఔదార్యంలేనివాడు అసలు మానవుడే కాడు.

సహనౌదార్యాలు ఎంతటి సద్గుణాలైనా, ఒక పరిమితిని మీరినందువల్ల కాబోలు, అవి ప్రాచ్యఖండానికి హోరాపకారాన్ని చేశాయి.

గడిచిన రెండు, మూడు శతాబ్దాల ప్రాచ్యఖండ చరిత్రను పరికిస్తే, ప్రతి ప్రాచ్యదేశం స్వాతంత్ర్యాన్ని కోల్పోవడానికి దాని సహనౌదార్యాలే ప్రధాన కారణాలుగా కానవస్తాయి.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామంలో పరాజయాన్ని పొందనంతవరకు స్వతంత్ర రాజ్యమని చెప్పదగిన ప్రాచ్యదేశం జపాన్ ఒక్కటే కాదా? అది స్వాతంత్ర్యాన్ని నిలుపుకొనడానికి దాని అసహనమే, దాని ఔదార్య రాహిత్యమే అమితంగా ఉపకరించలేదా?

తన గడ్డపై అడుగుపెట్టిన ప్రతి విదేశీయుని తలను ఉత్తరించివేయడం జపాన్‌కు సంప్రదాయంగా వుండకపోతే, అదికూడా తక్కిన ప్రాచ్యదేశాలవలె పారతంత్ర్య పరాభవానికి లోనై వుండేదికాదా?

సహనౌదార్యాలు ప్రాచ్యజాతి పతనానికి చాలావరకు కారణమైనవని వాటిని పూర్తిగా వర్జించడం జరిగితే, పాతముప్పస్థానంలో, దాన్ని మించిపోగల కొత్తముప్పు తప్పదు. అందువల్ల ప్రస్తుతం కావలసింది సహనౌదార్యాలకు స్వస్తి చెప్పడం కాదు; వాటికి పరిమితులను నిర్ణయించుకొనడం; వాటిని పాలించడంలో యుక్తాయుక్తాలను నిర్ణయించుకొనడం.

ఇది క్రమక్రమంగా జరగగలదని ఆశించడానికి ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక మహాసభలో ఇండొనీసియాకు సభ్యత్వమివ్వడానికి నిన్న జరిగిన నిర్ణయం ఆస్కార మిస్తున్నదనే చెప్పవచ్చు.

ఈ మహాసభలో సంఖ్యాబలం ప్రాచ్యదేశాలదే. అయినప్పటికీ, డచ్‌వారిపట్ల సహనౌదార్యాలకొద్దీ ఇండొనీసియాకు సభ్యత్వం ప్రశ్నను ఇదివరలో వాయిదా వేయడం జరిగింది.

"నేను కాకపోతే లేపటికైనా ప్రాచ్యప్రపంచ పరిణామాల ప్రాబల్యాన్ని డచ్‌వారు గుర్తించకపోతారా?" అని ఇదివరలో ఈ విషయాన్ని వాయిదావేయడం కొంతవరకు హర్షించదగిన విషయమే. కాని, ఈసారికూడా దాన్ని వారు వాయిదావేస్తే, అది అతి శోచనీయమైవుండేది. ప్రాచ్యదేశాలకు నేటికీ వ్యక్తిత్వం లేదని, వెన్నెముక లేదని తీర్మానించుకోవలసి వచ్చేది కూడా.

ఇట్టి తీర్మానానికి రావలసిన అగత్యం లేదని నిన్న స్పష్టంగా నిరూపితం కావడంతో ప్రాచ్యఖండానికి మహోజ్జ్వల భవితవ్యం కలదనే విశ్వాసం కుదురుకొంటున్నది.

ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు "అసోసియేటెడ్" సభ్యత్వ మిచ్చినందుకే కినిసి, ఆసియా దూరప్రాచ్య మహాసభనుంచి డచ్‌వారు లేచిపోయారు.

కేవలం ఈ సభనుంచి లేచిపోవడంతోనే సరిపుచ్చక, అసలు ఆసియా ఖండంనుంచే డచ్‌వారు లేచిపోతే, ఆసియా వాసులందరు మరింత సంతసిస్తారు.

నిన్నను ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధులు హెచ్చరించినట్లు ఇప్పుడు ప్రాచ్యఖండం జాగరితమనిగాని, ఇదివరలోవలె తమ ఆటలు సాగవనిగాని డచ్‌వారు నేటికీ గుర్తించలేక పోతున్నారు.

స్వపరిపాలన బాధ్యతలను స్వీకరించడానికి యాభై సంవత్సరాలుగా ఇండొనీసియనులకు శిక్షణ నివ్వడం, ఫెడరల్ ప్రభుత్వ స్థాపనద్వారా స్వాతంత్ర్య ప్రదానానికి రెండు, మూడేళ్లుగా ప్రయత్నం చేయడం మొదలైన ధర్మపన్నాలు ఇండొనీసియనులనేకాక, ఏ ప్రాచ్యదేశాన్ని మరి మోసగించలేవు.

సహనౌదార్యాలకు పరిమితులేవో ప్రాచ్యజాతి పూర్తిగా తెలుసుకొన్నది. అన్యాయాలను, అక్రమాలను, అది మరి సహించబోదు. క్రూరులపట్ల, కిరాతకులపట్ల అది మరి ఔదార్యాన్ని ప్రదర్శించబోదు.

యుద్ధ విరమణను అమలు జరపడానికి 48 గంటలు గడువు

ఈజిప్ట్ ఇజ్రాయల్ ప్రభుత్వాలకు పాలస్తీనా మధ్యవర్తి ఆదేశం

పారిస్, డిసెంబర్ 8—

పాలస్తీనాలో యుద్ధాన్ని పూర్తిగా విరమించవలసిందని భద్రతాసంఘం చేసిన ఆదేశాన్ని శిరసావహించి అమలులోనికి తీసుకురావడానికి ఇజ్రాయిలీ, ఈజిప్టు ప్రభుత్వాలకు 48 గంటలు గడువిస్తూ పాలస్తీనా తాత్కాలికమధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంచ్ నేడొక ప్రకటనచేశారు. గడువులోపల ఇజ్రాయల్, ఈజిప్టు ప్రభుత్వాలు యుద్ధవిరమణ ఆజ్ఞను పాటించనిచో ఈ సమస్యపై వెంటనే తగుచర్య తీసుకోవలసిందని భద్రతాసంఘానికి ప్రతిపాదించగలననికూడా ఆయన తన ప్రకటనలో స్పష్టం చేశారు.

నెగెవ్ ప్రాంతంనుంచి కొన్ని ఇజ్రాయిలీ సైనికదళాలు దక్షిణముఖంగా పురోగమిస్తున్నవని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ బీలీ చేసిన ఆరోపణకు సమాధానమిస్తూ డాక్టర్ బంచ్ తన అధికారంక్రింద పనిచేస్తున్న మిత్రరాజ్యసమితి పరిశీలకులకు ఇట్టి సమాచార మేమీ తెలియరాలేదని వివరం చేశారు.

అయితే, మిత్రరాజ్యసమితి పరిశీలకులు ప్రస్తుతం సరిగా ఏయే ప్రాంతాలలో వున్నారో నిర్దిష్టంగా చెప్పజాలనని తెలుపుతూ, బలవంతంగా యుద్ధవిరమణ ఒడంబడికను అంగీకరింపజేసే వుద్దేశంతో యూదుసైన్యాలు ఫలూజాను చుట్టుముట్టినవని ఈజిప్షియనులు అభిప్రాయపడుతున్నారని కూడా ఆయన వివరించారు.

బెల్జియన్, ఫ్రెంచి, చైనీస్ ప్రతినిధులు యుద్ధవిరమణ ఒడంబడికను అంగీకరించడానికి ఇజ్రాయల్ అధికారులు షరతులను విధించడం సముచితంగా లేదని వివరించేశారు.

ఫ్రెంచి ప్రతినిధి ముస్యూర్ అలెగ్జాండ్రీ పరోడీ ఫలూజానుయూదు సేనలు చుట్టుముట్టడంముఖ్యంగా విస్మయ జనకంగా వున్నదని, "అంతిమ విధింపు సంఘం, భద్రతాసంఘం కూడా తమతీర్మానాలను నిర్విఘ్నంగా అమలు జరిపించడానికి తగు చర్యను తీసుకొని, తమఅధికారాన్ని స్థాపించుకొనడం అత్యంత అవసరమని ఇప్పటికే తరుణం మించిపోతున్నదని స్పష్టంచేశారు.

సోవియెట్ ప్రతినిధికూడా భద్రతాసంఘ తీర్మానాలను అమలు జరిపించడం అత్యంత ముఖ్యమని ఉద్ఘాటించారు.

అమెరికా ప్రతినిధి తొందరపడి ఎట్టి చర్యను తీసుకోవడం మంచిదికాదని హెచ్చరించారు.

అంతట అంతిమ విధింపు సంఘం చర్యను శుక్రవారానికి వాయిదావేసింది.

ఇటాలియన్ వలసరాజ్యాల సమస్య

ఏప్రిల్‌నాటికి చర్చలు వాయిదా

పారిస్, డిసెంబర్ 8—

పదకొండు వారాలనుంచి మిత్రరాజ్య సమితి రాజకీయ సంఘంవారు తీవ్రంగా వాదోపవాదాలు జరుపుతున్న ఇటాలియన్ వలస రాజ్యాల సమస్యను నేటరాత్రి వెనక పెట్టివేసి, ప్రస్తుతానికి కార్యక్రమాన్ని ముగించివేశారు.

కొరియా సమస్యపై చర్చలు జరిగినపిమ్మట ఈ సమస్యను తిరిగి చర్చకు తేవాలని బ్రిటిష్ ప్రతినిధి ప్రయత్నించారు. కాని, ఇటాలియన్ కాలనీల సమస్యను ఏప్రిల్‌వరకు వాయిదా వెయ్యడానికి ఇంతకుముందు నిర్ణయించబడింది గనుక, తిరిగి చర్చలు జరగరాదని అధ్యక్షుడు ఉత్తరువుచేశారు.

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సంధి

వాషింగ్టన్, డిసెంబర్ 8—

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధిగురించిన సంభాషణలకై ఏర్పాట్లు చేసుకొనే నిమిత్తం బ్రస్సెల్స్ ఒడంబడికలోని ఐదుగురు రాజ్యాల ప్రతినిధులు రేపు ఇక్కడ సమావేశం కాగలరని తాత్కాలిక విదేశాంగమంత్రి రాబర్ట్ లోవెట్ అన్నారు.

ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం

ఢిల్లీవర్గాల ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబరు 8—

ఇండియా, పాకిస్థాన్‌లలో నివసిస్తున్న అల్పసంఖ్యాక వర్గాలలో విశ్వాసాన్ని కలిగించడం కోసం విశేషాధికారయుక్తమైన ఒక సంస్థను స్థాపించి, దానికి ఆరాధ్యతిమ్మంజా అప్పగించడం సముచితమని ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశానికి వచ్చిన ఉభయ ప్రతినిధివర్గాల సభ్యులు తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు లాబీ వర్గాలద్వారా తెలుస్తున్నది.

మైనారిటీలకు సంబంధించినంతవరకు ఈ సమావేశంలో జరిగిన నిర్ణయాలను పూర్తిగా అమలుజరిపినట్లైతే రెండు డొమినియనులమధ్య నెలకొనివున్న వైషమ్యం చాలావరకు నమసిపోవడమేకాకుండా అమాయక ప్రజలు తమ ఇళ్ళువాకిళ్లు వదలి సంసారాలను లేవదీసుకొని ఇతర ప్రాంతాలకు వలసపోవలసిన అవసరం వుండదని, ఇండియా పాకిస్థాన్‌లు ఎదుర్కొనవలసివస్తున్న కరణార్థులకష్టసమస్య కొంతవరకు పరిష్కరింపబడగలదని ఉభయ ప్రతినిధివర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈరోగా, ఢిల్లీలో జరుగుతున్న ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో జరుగగల నిర్ణయాలకు ఢిల్లీ రాజకీయ వర్గాలవారు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ సమావేశంలో కుదరగల ఒడంబడికను చిత్తశుద్ధితో అమలుజరపడానికి ఉభయపక్షాలవారు పూనుకున్నట్లైతే దేశవిభజనకు పూర్వం హిందువులు, ముస్లిములు, ఇండియాలో ఎంతటి సుహృద్భావంతో మసిలేవారో అలాంటి వాతావరణమే ఏర్పడగలదని వీరు విశ్వసిస్తున్నారు.

కాశ్మీర్ లోయలో అనేకవేలమంది హిందువులు, ముస్లిములు, శిఖ్ఖులు ఎంతో సామరస్యంతో నివసిస్తున్నారు. ఇండియా విభజన జరిగిన తరువాత దేశంలో హిందువులు, ముస్లిములు పరస్పర సామరస్యంతో జీవించజాలరని ఇదివరలో కొందరు వాదించేవారుకాని, కాశ్మీర్‌లో ఎవరు ఎన్నివిధాల రెచ్చగొట్టినా, పరస్పర సామరస్యంతో వీరు నివసిస్తూ వుండడంవల్ల ఆ వాదానికి ఆధారంలేకుండా పోయింది. ఇంతకీ కాశ్మీర్ సమస్య మత సమస్యకాదని ఇక్కడివారు భావిస్తున్నారు.

చర్చలవివరాలు: ఇండియా ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

ఇండియా ప్రభుత్వం విదేశాంగ వ్యవహారాలు కామన్వెల్తు సంబంధాల శాఖా మంత్రివర్గం క్రింది ప్రకటన చేసింది:

ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం రాజకీయ ఉపసంఘం నేటి ఉదయం పదిగంటలకు సమావేశమై మధ్యాహ్నం ఒంటిగంటకు వాయిదా పడింది. కలకత్తా ఒడంబడికలోని అంశాలన్నీ పునఃపరిశీలించబడినవి; ఈ ఒడంబడికలోని కొన్ని షరతులను సవరించడానికి సంబంధించినంత వరకు ఉభయ ప్రతినిధులు తాత్కాలికంగా ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ కమిటీ రేపు వుదయం తిరిగి సమావేశం కాగలదు. రేపటి సమావేశంలో ఈ కమిటీ తన కృషిని పూర్తి చేయగలదని భావించబడుతున్నది.

ఆర్థిక కమిటీ ఇప్పుడే రెండుసార్లు సమావేశమైంది. నేడు తిరిగి సమావేశమైంది. అలాగే బోర్డు కమిటీకూడా రెండుసార్లు సమావేశమైంది. కమిటీ తిరిగి రేపు సమావేశం కానున్నది రాష్ట్ర విభజన విషయాల ఉపసంఘం ఇంతవరకు ఒకేఒకసారిమాత్రం సమావేశం కాగలిగింది. తిరిగి రేపు సమావేశం కాగలదని భావించబడుతున్నది. అయినా ఆయా రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు తమకు సంబంధించిన సమస్యలనుగురించి తమలో తాము చర్చించుకుంటున్నారు. ముఖ్యమైన వాటికి సంబంధించినంతవరకు, తమలో తాము ఒక ఒడంబడికను కుదుర్చుకోవడానికి వారు ప్రయత్నిస్తున్నారు. సరిహద్దు వివాదాలు, సరిహద్దు సంఘటనల విచారణకమిటీ ఇంతవరకు ఒకే ఒకసారి మాత్రమే సమావేశమైంది. ఈ కమిటీ తిరిగి రేపు సమావేశం కానున్నది. కాందిశీకుల ఆస్తిపాస్తుల విచారణసంఘం ఉభయరాజ్యాల ప్రతినిధుల సమావేశాలు ప్రారంభమైననాటినుంచి ప్రతిరోజూ సమావేశం అవుతూనేవున్నది. ఈ కమిటీ తిరిగి రేపుకూడా సమావేశం కానున్నది.

న్యాయ, కార్యనిర్వాహక వర్గశాఖల విభజన

బొంబాయి ప్రభుత్వం సన్నాహాలు

బొంబాయి, డిసెంబర్ 8—

బొంబాయి రాష్ట్రంలో కార్యవర్గాన్ని, న్యాయశాఖను విడదీసివెయ్యడం ద్వారా చిరకాలానుగతమైన ప్రజావాంఛను మన్నించడానికి బొంబాయి ప్రభుత్వం పూనుకొన్నట్లు తెలుస్తున్నది.

ఇందుకోసం ఒకబిల్లును ప్రభుత్వం గయారు చేస్తున్నదని, 1949 ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశంలో దానిని ప్రతిపాదించగలదని తెలుస్తున్నది.

ఈ సమస్యను పరిశీలించవలసిందిగా ఇదివరలో ప్రభుత్వం నియమించిన లోకూర్ సంఘం తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది ప్రభుత్వం ఆ నివేదికను ఆమోదించినట్లు అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది ఆ కమిటీ తన నివేదికలో జిల్లామేజిస్ట్రేట్లకు మాత్రమే శాంతిభద్రతల రక్షణకు ఉత్తరువులు జారీచేసే అధికారంవుండాలని, మిగతా మేజిస్ట్రేట్లను జ్యుడిషియల్ మేజిస్ట్రేటుగా పరిగణించాలని సిఫారసుచేసినట్లు తెలుస్తున్నది.

మద్రాసు, డిసెంబర్ 8—

క్రిస్మస్ సందర్భంలో మద్రాసు హైకోర్టుకు డిసెంబర్ 20 వ తేదీనుంచి డిసెంబర్ 31 వ తేదీవరకు సెలవు ప్రకటించబడింది.

వచ్చే జనవరి మూడవ తేదీని హైకోర్టు తిరిగి పనిని ప్రారంభిస్తుంది.

సత్యాగ్రహం జరపడానికి ఆర్. యస్. యస్. సన్నాహం

ఇప్పటిది "రావణ రాజ్య"మట!

ఢిల్లీ, అంబాలా మొదలైనచోట్ల పెక్కుమంది అరెస్టు

లక్నో, డిసెంబర్ 8—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘనాయకులు సత్యాగ్రహోద్యమం సాగించడానికి యత్నిస్తున్నారని, యు. పి. ప్రధానమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ గోవింద సహాయ్ నిన్నొక ప్రకటన చేశారు.

ఈ సందర్భంలో ఆయన ఈ క్రింది సంగతులు తెలిపినారు:—

నాలుగైదురోజులుగా చీకటి మరుగున ఎవరో పోస్టర్లను (చేతితో వ్రాసిన వాటిని) గోడలమీద అతికిస్తున్నారు. అనేక సభలనుంచి కొందరు విరాళాలు సేకరిస్తున్నారు. సత్యాగ్రహుల కుటుంబాల భృతికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ప్రతిజిల్లానుంచి రావలసిన వాలంటీర్ల కోటాకూడా నిర్ణయించబడిన దట.

"ప్రస్తుతం సాగుతున్నది రావణరాజ్యమని, రామరాజ్యం స్థాపనకు స్వయంసేవకులు కృషి చేయాలని ఈ సంఘంవారిచే ప్రచారకులకు రోజూ నూరిపోయబడుతున్నదట. ప్రజలకు గురుజీవిజ్ఞప్తిని తుట్టతుదకు ముద్రించి పంచిపెడతారు. అది తప్ప సత్యాగ్రహోద్యమానికి తక్కిన సన్నాహాలన్నీ సాగివున్నట్లు తెలుస్తున్నది.

బొంబాయిలో 13 మంది అరెస్టు

ఆర్. ఎస్. ఎస్. తరఫున కరపత్రాలు పంచినందుకు

బొంబాయి డిసెంబర్ 8—

బొంబాయిలో రాష్ట్రీయ ప్రభుత్వం చట్టవిరుద్ధ సంస్థగా ప్రకటించిన రాష్ట్రీయ స్వయం సేవక సంఘం తరఫున కరపత్రాలు పంచిపెట్టినందుకు 13 మందిని బొంబాయి పోలీసులు నిన్న రాత్రి అరెస్టు చేశారు. ఈ అరెస్టులు శాంతిరక్షణచట్టం క్రింద జరిగినవి.

అంబాలాలో అరెస్టులు

అంబాలా డిసెంబరు 8—

ప్రభుత్వం నిషేధించిన ఆర్. యస్. యస్. సంస్థ కార్యక్రమాలలో తీవ్రంగా పాల్గొంటున్నందుకు నలుగురు కార్యకర్తలు పంజాబు ప్రజారక్షణ చట్టంక్రింద నేడు అరెస్టు చెయ్యబడ్డారు.

వీరితో అంబాలాలో మొత్తం తొమ్మిదిమంది ఆర్. యస్. యస్. కార్యకర్తలు అరెస్టు చెయ్యబడ్డారు.

ఢిల్లీలో అరెస్టులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

ఢిల్లీ ప్రజాశాంతి రక్షణ చట్టంక్రింద నేటి సాయంత్రం ఆరుగంట లయ్యేసరికి 30 మంది ఆర్. యస్. యస్. కార్యకర్తలను నేటివుదయం నాగపూర్‌నుంచి ఢిల్లీకివచ్చిన ఆర్. యస్. యస్. ప్రధాన కార్యదర్శి భవానీదయాళ్ దానేను పోలీసులు అరెస్టు చేశారు.

ఈ అరెస్టులకు పూర్వం పోలీసు సంఘ ప్రచురణ కార్యాలయం,"భారత ప్రకాశం లిమిటెడ్"ను వారిప్రెస్ భారత ముద్రణాలయాన్ని మూసివేసి తలుపులకు సీలు వేశారు.

లక్నోలో ఆరుగురి అరెస్టు

లక్నో, డిసెంబర్ 7—

లక్నోలో పోలీసులు నేడు శాంతిరక్షణ చట్టంకింద రాష్ట్రీయ స్వయంసేవక సంఘ వాలంటీర్లను ఆరుగురిని అరెస్టుచేశారు. ఈ సందర్భంలో పోలీసులకు కొన్ని పోస్టర్లు (చేతితో వ్రాసినవి), కొన్ని కరపత్రాలుకూడా దొరికినవట.

రాజకోటలో ముగ్గురి అరెస్టు

రాజకోట, డిసెంబర్ 8—

రాజకోటలో నిన్న మొన్న పోలీసులు సౌరాష్ట్ర శాంతిరక్షణ చట్టంకింద ముగ్గురిని డిటెయిన్ చేశారు. ఇప్పటికి ఎన్నికల అనంతరం మొత్తం 12 మంది డిటెయిన్ చేయబడినారు. నేడు డిటెయిన్ చేయబడిన ముగ్గురిలో ఇద్దరు వాంకనీర్ నివాసులు. వారు రాష్ట్రీయ స్వయం సేవకసంఘ ప్రచారకులు. వారిలో మూడవ వ్యక్తి ఇటీవల సౌరాష్ట్ర ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ధరావతును కోల్పోయినాడట.

అమృత్‌సర్‌లో అరెస్టులు

అమృత్‌సర్, డిసెంబర్ 7—

అమృత్‌సర్‌లో పోలీసులు నేడు ఏకకాలంలో వివిధ ప్రాంతాలలో ఇళ్ళు సోదాచేసి రాష్ట్రీయ స్వయంసేవక సంఘానికి చెందిన ప్రచారకులను 14 మందిని శాంతి రక్షణచట్టం కింద అరెస్టుచేసి వారిని డిటెయిన్ చేశారు. ఇలా అరెస్టు చేయబడిన వారిలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం డివిజనల్ కమాండర్లు, సబ్ డివిజనల్ కమాండర్లు కూడా వున్నారట.

మిల్లుబట్టల ఉత్పత్తి కంట్రోల్ సంఘం

బొంబాయి, డిసెంబర్ 8—

మిల్లుబట్టల ఉత్పత్తి కంట్రోల్ సంఘం నిన్న బొంబాయి టెక్స్‌టైల్ కమిషనర్ కార్యాలయంలో శ్రీ టి. శివశంకర్ అధ్యక్షతను సమావేశమై, తాను పంపిన ప్రశ్నావళికి, మిలు యజమానుల సంఘాలు, మిల్లుబట్టల వుత్పత్తికి సంబంధించిన ఇతర సంస్థలు అందజేసిన సమాధానాలను పరిశీలించింది. సాయంత్రం, బొంబాయిలోని మిలు యజమానుల సంఘం ప్రతినిధులతో ఇంటర్వ్యూ చేసింది. 1948 డిసెంబర్ 11 వ తేదీవరకు సంఘం తన పరిశీలనను కొనసాగిస్తుంది.

నాగపూర్‌లో ఆర్. ఎస్. ఎస్. ప్రచారకుల చర్యలు

పోలీసులు అతిజాగ్రత్తగా కనిపెడుతున్నారట

నాగపూర్, డిసెంబర్ 8—

నాగపూర్‌లోను, రాష్ట్రంలో ఇతర ప్రాంతాలలోను రాష్ట్రీయ స్వయంసేవక సంఘానికి చెందిన ప్రముఖ ప్రచారకుల చర్యలను పోలీసులు రాష్ట్రీయ ప్రభుత్వాధికారుల ఆదేశానుసారం జాగ్రత్తగా కనిపెడుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటివరకు పోలీసులు ఎవ్వరినీ, ఎక్కడా అరెస్టు చేయలేదు. అఖిలభారత రాష్ట్రీయ స్వయంసేవక సంఘం 15 సంవత్సరాలకిందట స్థాపించబడిననాటినుంచి ఈ సంస్థ ప్రధాన కార్యాలయం నాగపూర్‌లోనే వున్నది. శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ (సార్‌సంఘ్‌చాలక్)ను ఇండియా ప్రభుత్వంవారి ఉత్తరువులపై నాగపూర్ సెంట్రల్ జెయిలులో మూడువారాలుగా డిటెయిన్‌చేయ బడిన సంగతి పాఠకులకు తెలిసినదే.

3 వ పేజీ తరువాయి

ఇండొనీసియా

ప్రసాదించడానికి తగినట్లుగా ఇండొనీసియన్‌లలో వికాసాన్ని తీసుకురావడానికేమి, అందుకు అనువైన పరిస్థితులను కల్పించడానికేమి నెదర్లాండ్స్ ప్రభుత్వం గత 50 సంవత్సరాలుగా కృషిచేస్తున్నదని, పసిఫిక్ ప్రాంతంలో యుద్ధం ముగిసినప్పటినుంచి నెదర్లాండ్స్ ఈస్ట్ ఇండీస్ యునైటెడ్ స్టేట్సును స్థాపించడానికి మరింతగా శక్తివంచన లేకుండా కృషిచేసిందని డాక్టర్ గెరిబ్రెన్ వివరించారు. విదేశవ్యవహారాల విషయంలో ఇండొనీసియాకు స్వయంనిర్ణయాధికారం కలదా, లేదా అనే విషయంకూడా రెన్‌విల్ ఒడంబడిక ప్రకారం నెదర్లాండ్స్ ప్రభుత్వమే నిర్ణయించవలసి వున్న దనికూడా డచ్ ప్రతినిధి పేర్కొన్నారు.

"అయితే, రెండుకోట్ల 30 లక్షలమంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘంలో సభ్యత్వాన్ని నిరాకరించడానికి దానికి కోటి మంది ఆయా జనులకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికి ఈ సంఘంలో సంపూర్ణ సభ్యత్వం కలిగివున్న నెదర్లాండ్స్ ప్రభుత్వానికి ఏవిధంగా అధికారంకలదని ఈ సందర్భంలో నేను ప్రశ్నిస్తున్నాను.

"ఈ సమావేశంలోనే తన దరఖాస్తుపై చర్చ జరగాలని ఇండొనీసియన్ రిపబ్లిక్ ఆందోళన చెందుతున్నది. కనుక, ఈవిషయమై ఇంక మనం వాగ్వాదాలతో కాలక్షేపంచేస్తూ ఉపేక్షించడం తగదని నేను స్పష్టం చేయదల్చుకున్నాను."

పిమ్మట ఆస్ట్రేలియా ప్రతినిధి డాక్టర్ జాన్ బర్టన్ ఈసారి ఇండొనీసియా దరఖాస్తుపై చర్చను వాయిదా వేసినట్లయితే దానిని పూర్తిగా త్రోసిపుచ్చినట్లే కాగలదని, ఇండొనీసియావంటి పెద్ద వైశాల్యంగల దేశానికి ప్రాతినిధ్యం లేకపోయినట్లయితే ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘం అసమగ్రమైన సంస్థ అనిపించుకుంటుందని వివరం చేశారు.

అమెరికా ప్రతినిధి మిస్టర్ కోవెన్ ఈ సందర్భంలో ఆస్ట్రేలియాతో కలిసి ఒక రాజీ ప్రతిపాదనను రూపొందించడానికి తాను చేసిన ప్రయత్నం, ఉభయపక్షాలకు ఆమోదదాయకమైన పరిష్కారమార్గం లభించనందున, విఫలమైపోయిందని తెలియజేశారు.

"ఆర్థిక సంఘం హద్దుమీరి ప్రవర్తిస్తున్నది"

డచ్ ప్రతినిధి ప్రకటన

తన ప్రతినిధివర్గ సభ్యులతో సభనుంచి నిష్క్రమిస్తూ డాక్టర్ గెరిబ్రెన్ ఇలా అన్నారు:

"ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు సభ్యత్వమీయడానికి ఆమోదించేపక్షంలో ఆర్థికసంఘం తన అధికారాలను మించి ప్రవర్తించినట్లే కాగలదని లోగడ అనేకసార్లు నేను సభవారిని హెచ్చరించి వున్నాను.

ఇప్పుడింక రిపబ్లిక్‌కు సభ్యత్వమివ్వడానికే సభవారు నిశ్చయించారు గనుక ఈ చర్య ఫలితాలకు నెదర్లాండ్స్ ప్రభుత్వం బాధ్యతవహించజాలదు. ఈ నిశ్చయంఫలితంగా ఈ సంఘంనుంచి 4 కోట్ల 70 లక్షలమంది ఇండొనీసియనులు వెవెలిగిపోతున్నారన్నమాట; రిపబ్లిక్‌కు సభ్యత్వం కలగడంవల్ల రెండు కోట్ల 30 లక్షలమంది ఇండొనీసియనులు మాత్రమే దీనిలో సభ్యత్వం కలిగినవారౌతున్నారు.

ఈ నిశ్చయాన్ని నెదర్లాండ్స్ ప్రభుత్వం ఎంతమాత్రము ఆమోదించజాలదు. అందుచేత, నేను నా సహచర ప్రతినిధులు ఈ సమావేశంలో ఇక మీదట పాల్గొనడం అసంభవం గనుక వెవెలిగి పోతున్నాము."

'నా పుట్టినరోజు నాకే తెలియదు' —రాజాజీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారికి ఈ ఏటితో 69 సంవత్సరాలు పూర్తిఅవుతున్నవి. ఆయన జన్మదినాన్ని గురించి తెలుసుకోవడంకోసం నేడు ఒక విలేకరి ప్రభుత్వ భవనానికి వెళ్ళి గవర్నర్ జనరల్ రాజాజీని ఇంటర్వ్యూచెయ్యగా, రాజాజీ ఆ విలేకరితో ఇలా అన్నారు:

"సంవత్సరంలో ఏదో ఒకరోజున నేను పుట్టివుండాలికదా. అందుచేత 1948 లోకూడా ఏదో ఒకరోజు నేను పుట్టినరోజు కావలసివున్నది. మా నాన్నకి జాతకాలు వ్రాయడం బాగా తెలును కాని, నా దురదృష్టవశాత్తు ఆయన స్వశక్తిమీద అతి నమ్మకంతో నా జాతకాన్ని ఎక్కడో వదలివేశారు. 19 వ శతాబ్దం ముగియవస్తున్న రోజులలో నా పెళ్ళికి ముందు ఆయన ఎంత ప్రయత్నించినా నా పుట్టినరోజు ఏదీ తేదీ అని నిర్ణయించలేక పోయారు. మేనత్తలను, పినతండ్రులను, ఇతర బంధువర్గంతోను విచారించగా, వాళ్ల అందరుఏదో చెప్పారు. కాని ఒకరు చెప్పేదానికి, మరొకరుచెప్పినదానికి ఒంగరు అంటకపోవడంతో ఎవ్వరు చెప్పిన దానిని నమ్మడానికి లేకపోయింది. అందువల్ల మా జిల్లా రైతులకు వలెనే నాకూ నా పుట్టినరోజు ఏదో తెలియదు. అందు చేతనే ఈ యేడాది నా జన్మదిన జయంతి ఉత్సవాలను, ఉత్సాహంతో తలపెట్టిన మద్రాస్ మిత్రులను అలాంటి పనికి పూనుకోవద్దని వారించాను. ఇంతకీ వారు ఏ రోజున జయంతి జరపదలచుకున్నారో ఆ తేదీ తప్పదు లేదీ అని మొదటినుంచి తెలిసినవారికి ఈ ఉత్సాహంవల్ల అంత ఆనందం కలుగదు. అన్ని రోజులలో ఏ రోజైనా ఒకటే. అనేకమంది మిత్రులు నాకు ఈనాడు తమ శుభాకాంక్షలను అందజేశారు కనుక ఈ రోజే నేను నా పుట్టినరోజు అనుకుంటున్నాను. పుట్టుక అంటే ఏమిటో పిల్లలకు విచిత్రంగా వుంటుంది కనుక పుట్టినరోజు పండగలు వారికే జరపడం సముచితం నాలాంటి వయోవృద్ధులకు చేసిన కృషే ప్రధానంకాని కేలండరులోని తేదీ అంత ముఖ్యంకాదు."

బొంబాయికి రాజాజీ రాక

జనవరి 7 వ తేదీని

బొంబాయి, డిసెంబర్ 8—

ఇండియా గవర్నర్ జనరల్ రాజాజీ వచ్చే నెలలో బొంబాయికి రాగలరని అతి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నట్లు యునైటెడ్ ప్రెస్ విలేకరి వ్రాస్తున్నారు.

ఇప్పటి ఏర్పాట్లను అనుసరించి రాజాజీ జనవరి 7 వ తేదీని బొంబాయికివచ్చి, రెండు మూడురోజులు నగరంలో వుండగలరని తెలుస్తున్నది.

తక్కువ ధరలకు చేనేత వస్త్రాలు

మద్రాసు ప్రభుత్వానికి కొత్త ప్రతిపాదన

మద్రాసు, డిసెంబర్ 8—

చౌకఫు మిల్లుగుడ్డ ధరలకే చేనేతవస్త్రాలు సరఫరా చేయడానికి చెన్నరాష్ట్ర చేనేత సహకార సంఘంవారు ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన చేశారు.

మిల్లుగుడ్డ నాణ్యానికి సరిపోయే చేనేతగుడ్డను మిల్లుగుడ్డ ధరకన్నా నాలుగింత ఒకవంతు హెచ్చు ధరకు తాము అందజేయగలమని ప్రభుత్వానికి ఆ సంఘంవారు సూచించినారట.

ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నది.

పాకిస్థాన్‌కు ఎగుమతులు

అమ్ముడుపోకుండా మిగిలివున్న చేనేత వస్త్రాలను పాకిస్థాన్‌కు ఎగుమతి చేయడానికి అనుమతియివ్వవలసిందిగా చేనేత పారిశ్రామికుల తరఫున ప్రభుత్వానికి రాయబారాలు వెళ్ళినవి. పాకిస్థాన్‌లో ఈ గుడ్డ విశేషంగా ఖర్చుకాగలదని ప్రభుత్వానికి తెలియజేయబడిందట.

మద్రాసు ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి ఈ రాయబారాల విషయమై తెల్పగలదని తెలుస్తున్నది.

చౌకధరకు లభించే నాణ్యమైన మిల్లుగుడ్డ మాత్రమే పాకిస్థాన్‌కు అవసరమైవున్నదని ఈ కారవర్గాలవారు సూచిస్తున్నారు. ఉభయ డొమినియన్ ప్రభుత్వాల ప్రతినిధులు ఇటీవల జరిపిన చర్చల ననుసరించి ఇండియా ప్రభుత్వం ఒక నిర్ణయం చేయగలదని తెలుస్తున్నది.

మద్రాస్, డిసెంబర్ 8—

గడచిన జూన్‌లో అవినీతికి పాల్పడిన 18 మంది ప్రభుత్వోద్యోగులను తగు విధంగా శిక్షించినామని ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. వీరిలో కొందరు బర్తరఫ్ చేయబడినారు. కొందరికి ఇంక్రిమెంట్‌లు ఆపుచేయబడినవి.

జూన్ మాసాంతానికి 188 మందిపై విచారణ పూర్తి కాలేదు. లంచగొండితన నేరం ఋజువు కాని కారణంచేత 18 మంది ఉద్యోగులపై ప్రభుత్వం చర్యతీసుకొనలేదు.

లంక: మిత్రరాజ్యసమితిలో విధిగా సభ్యత్వమివ్వాలని ఇండియా వాదం

దరఖాస్తును పునరాలోచన చెయ్యవలసిందని భద్రతాసంఘానికి జనరల్ అసెంబ్లీ ఆదేశం

పారిస్, డిసెంబర్ 8—

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికై సింహళం పెట్టిన దరఖాస్తును నేడు ఇండియా బలపరచింది. మిత్రరాజ్యసమితిలో ఆసియాకు, ముఖ్యంగా సింహళం గల ప్రాంతానికి తగినంతగా ప్రాతినిధ్యం యివ్వబడ లేదని జనరల్ అసెంబ్లీలో ఇండియన్ ప్రతినిధి ఎం. సి. సెతల్వాడ్ అన్నాడు.

ఎం. సి. సెతల్వాడ్ ఇంకా యిలా అన్నాడు:

"ఆసియాకు మిత్రరాజ్యసమితిలో తగినంత ప్రాతినిధ్యం యివ్వబడలేదు గనుక ప్రత్యేక సంస్కృతి కలిగి, ఈ మధ్యనే కొంటి ప్రతిపత్తిని పొందగలిగిన సింహళానికి సాధ్యమైనంత త్వరలో సభ్యత్వం యివ్వడం చాలా అవసరం.

"మిత్రరాజ్యంగా దానిని గుర్తించడం ద్వారా సింహళం అంతర్జాతీయ ప్రతిపత్తి విశేషంగా హెచ్చుగలదు. అంతేకాదు, అందువల్ల సత్ఫలితాలు కలగగలవు. ఇప్పటికి స్వాతంత్ర్య సాధనకై పోరాడుతున్న ఆసియా ప్రజలకు, సింహళానికి సభ్యత్వం యివ్వడం ఒక ఆశాపూరిత సందేశం కాగలదు.

"ఈ మధ్యనే సింహళం పొందినట్టి ప్రతిపత్తి కోసమే ఆసియాలోని ఇంకా అనేక దేశాలవారు తపిస్తున్నారు. సింహళానికి సభ్యత్వం యివ్వడం ద్వారా మిత్రరాజ్యసమితి ద్వారాలను తెరచినట్లయితే, ప్రస్తుతం కాళీగావున్న స్థానాలు తమకు లభించగలవని ఆసియా ప్రజలకు ఉత్సాహం కలగగలదు."

సింహళం దరఖాస్తుకు వ్యతిరేకంగా వోటు చేస్తున్నానని, అయితే ఇది సింహళ ప్రజలకు వ్యతిరేకంగా వోటు చెయ్యడంకాదని పోలిష్ ప్రతినిధి డాక్టర్ కాట్జ్ సుచీ అన్నాడు.

ఇంకా యిలా అన్నాడు:

"మంగోలియా రిపబ్లిక్‌కూడా మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం పొందడానికి సింహళానికి గల అర్హతలన్నీ వున్నాయి. అందుచేత ఈ రెండు దేశాల విషయంలో తేడా పాటించడన్ని అంగీకరించను."

సింహళానికి మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం యివ్వాలని నిన్నరాత్రి జనరల్ అసెంబ్లీలో అత్యధిక సంఖ్యాకులు వోటుచేశారు. సింహళం దరఖాస్తుగురించి పునరాలోచన చెయ్యవలసిందని కోరారు.

సింహళానికి సభ్యత్వం యివ్వాలని 41 మంది, యివ్వరాదని ఆరుగురు వోటుచేశారు.

"విద్రోహకర చర్యలను మానండి"

ఇంపీరియలిస్టు ఏజెంట్లకు బర్మా మంత్రి హెచ్చరిక

రంగూన్, డిసెంబర్ 8—

బర్మా కౌన్సిల్ వ్యవహారాల శాఖామంత్రి మిస్టర్ సిసూకాదూవా విన్యావోంగ్ "దేశవిద్రోహకర చర్యలను మానండి" అని "ఇంపీరియలిస్టుల ఏజెంట్లకు" నేడొక హెచ్చరిక చేశాడు.

సరిహద్దు రాష్ట్రాలలోని మాకిన్, చిన్, షాన్, కరెన్ జాతులవారికి "ఇంపీరియలిస్టుల సందరసు" తీవ్రంగా ప్రతిఘటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ మిస్టర్ నౌంగ్ బర్మా యూనియన్ సుస్థిరతను భగ్నం గావించడానికి యత్నిస్తున్న ఇంపీరియలిస్టు ఏజెంట్లసందరసు నిర్మూలించడానికి బర్మా ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని నేడు ప్రకటించాడు.

పశ్చిమ యూరపు భద్రత

యునైటెడ్ స్టేట్సులో చర్చలు

వాషింగ్టన్, డిసెంబర్ 7—

పశ్చిమ యూరపు భద్రతకు సంబంధించినంత వరకు అమెరికా ఎంతవరకు తోడ్పడగలదో సంప్రతింపులు జరపడానికిగాను ఈ వారాంతానికి అమెరికా, ఆరు అట్లాంటిక్‌రాజ్యాల ప్రతినిధులు సమావేశం అవుతారని నేటిరాత్రి ప్రకటింపబడింది.

యూరపులో ఒకవేళ మిలిటరీ దురాక్రమణ జరిగిన సందర్భంలో ఆయుధ సంఘర్షణకు ప్రత్యక్షంగా గడంగకుండా, అమెరికా, ఎంతవరకు సహాయం చేస్తుందో వాగ్దానం తీసుకోడానికి ఈ చర్చలు జరుగుతున్నవని తెలుస్తున్నది. అమెరికా ఏ దేశంతోఅయినా ప్రత్యక్షంగా ఆయుధ సంఘర్షణకు దిగాలన్నా, యుద్ధాన్ని ప్రకటించాలన్నా, సైన్యాలను పంపించాలన్నా అమెరికా రాజ్యాంగం ప్రకారం, అమెరికన్ కాంగ్రెస్‌కు మాత్రమే సర్వాధికారాలు వున్నవి.

అఖిలభారత హిందూ మహాసభ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

హిందూ మహాసభ అఖిలభారత సంఘ సమావేశం డిసెంబర్ 25, 26 తేదీలలో న్యూఢిల్లీ హిందూ మహాసభ భవనంలో హిందూమహాసభ విధానాన్ని, కార్యక్రమాన్ని గురించి చర్చించడానికి జరగగలదని తెలుస్తున్నది.

యూగోస్లావియాతో ఇండియా వాణిజ్యపు ఒడంబడిక

బొంబాయి, డిసెంబర్ 8—

ఇండియా, యూగోస్లావియాల మధ్య త్వరలో వాణిజ్యపు ఒడంబడిక జరగనున్నది. ఈ సందర్భంలో యూగోస్లావియానుంచి రాయబారులు ఢిల్లీకివచ్చి, ఒడంబడిక ముసాయిదాను గురించి ఇండియా ప్రభుత్వంతో చర్చిస్తున్నట్లు తెలుస్తున్నది.

లక్నో, డిసెంబర్ 7—

ఇరాన్‌లో ఇండియా రాయబారి సయ్యద్ అలీజహీర్ డిసెంబర్ పన్నెండవతేదీకి విమానంలో న్యూఢిల్లీ వస్తాడని తెలుస్తున్నది.

మార్షల్ చాంగ్: నాన్‌కింగ్‌ను కోల్పోతే, ప్రాణాలను విడుస్తాడా?

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేఖరి)

లండన్, డిసెంబర్ 7—

నాన్‌కింగ్ భవిష్యత్తు ఊగిసలాడుతున్నప్పటికీ, దానిని విడిచి వెళ్ళక, మార్షల్ చాంగ్ కై-షేక్, దానిరక్షణలో ప్రాణాలైనా విడుస్తాడని హాంగ్‌కాంగ్‌నుంచి వస్తున్నవార్తలు తెల్పుతున్నాయి.

ప్రమాదపరిస్థితిలోవద్ద నాన్‌కింగ్‌నుంచి వచ్చిన యూరపియన్ మిషనరీలు ఇలా అంటున్నారు:

"చైనీస్ ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమైనవాటిని కాంటన్ నగరానికి మార్చి, చుంగ్‌కింగ్, ఫార్మోసాలనుంచి యుద్ధం సాగించవలసిందని మంత్రులు, సైనిక సలహాదారులు మున్నగు సన్నిహితులు గత రెండు వారాలుగా చాంగ్‌కై-షేక్‌కు సలహాలు యిస్తున్నారు.

"వీరి సలహాలను చాంగ్‌కై-షేక్ పెడచెవిని పెట్టడమేకాక, నాన్‌కింగ్‌నుంచి వెళ్ళిపోదామని ఎవరైనా చెప్పినప్పుడల్లా ఉగ్రుడైపోతున్నాడు. వీరంతా పిరికితనం చూపిన అనేక సందర్భాలలో చాంగ్‌కై-షేక్ తన కోపాన్ని ఆపుకోలేక తాగుతూ తాగుతూన్న టీ కప్పులను నేలనేసి కొట్టాడట."

చైనీస్ ప్రభుత్వ సైన్యాలకు ప్రకృతిసిద్ధమైన రక్షణ శ్రేణిగావున్న యాంగ్సీనదీరంగంలో కమ్యూనిస్టు సైన్యాల పురోగమనాన్ని నిరోధించగలమని చాంగ్-కై-షేక్ విశ్వసిస్తున్నట్లున్నాడు.

చైనీస్ ప్రభుత్వం నిలవగల ఆశలన్నీ అడుగంటినట్లు ప్రపంచం భావిస్తున్న ఈ సమయంలో యాంగ్సీనదీతీరంలో కమ్యూనిస్టు సైన్యాలను తీవ్రతరంగా ప్రతిఘటిస్తే, ఇతర దేశాలనుంచి ఆర్థిక, సైనికసహాయం రాగలదని చాంగ్‌కై-షేక్ ఆశ.

హాంగ్‌కాంగ్‌లోని ప్రముఖ దినపత్రికలు నేడొక నాన్‌కింగ్ వార్తను ఈ క్రిందివిధంగా ప్రకటించాయి:

"యుద్ధంలో పరాజయం పొందినట్లయితే, నాన్‌కింగ్‌లోని చైనా రిపబ్లిక్ స్థాపకుడు సన్ యెట్ సేన్ శిలావిగ్రహంముందు ఆత్మహత్య కావించుకుంటానని జనరల్ చాంగ్ కై-షేక్ ఈమధ్య తన సన్నిహితులైన అనుచరులతో అన్నాడు."

"వెన్ వీపావ్" అనే పత్రిక ఒక నాన్‌కింగ్ వార్తను ఉదహరిస్తూ ఈ క్రింది విధంగా ప్రకటించింది:

"అవసరమైతే చాంగ్ కై-షేక్‌ను నాన్‌కింగ్ నుంచి సురక్షితంగా తీసుకొనిపోడానికై అన్ని వేళలా సంసిద్ధంగా వుండవలసిందనీ, అందు నిమిత్తం చైనీస్ విమానాలనన్నింటినీ కంట్రోలు చెయ్యవలసిందనీ మదాం చాంగ్ కై షేక్ చైనా విమాన శాఖవారికి తాను అమెరికా వెళ్ళడానికి ముందు ఉత్తరువు యిచ్చింది."

"విమానంలో ఎక్కననీ, నానకింగ్‌ను విడిచి రాజాలనని చాంగ్ కై-షేక్ పట్టుబట్టినట్లయితే అతడిని బలవంతంగా విమానంలో ఎక్కించి తీసుకుపోవలసిందనికూడా మదాం చాంగ్ విమాన దళాధ్యక్షుడితో చెప్పినదట."

కియాంగ్యెన్ పతనం

నాన్‌కింగ్‌కు 70 మైళ్ళలో గల చైనా ప్రభుత్వ సైనిక స్థావరం

బంగ్‌పూరంగంలో కమ్యూనిస్టు ముట్టడి విచ్ఛేదం

నాన్‌కింగ్, డిసెంబర్ 8—

నాన్‌కింగ్ ఉత్తరాన జరుగుతున్న అతిభయానక యుద్ధంలో నేడు ఉభయ పక్షాలవారికి విశేషంగా నష్టాలు వాటిల్లినవి. రాజధానీ నగరం రక్షణ సైన్యాలను కలుసుకోవాలని దక్షిణ దిశగా వస్తున్న మూడు ప్రభుత్వ సైనిక దళాలు తమను చుట్టుముట్టిన కమ్యూనిస్టు దళాలతో హోరాహోరిగా పోరాడుతున్నాయి.

రాజధానికి 70 మైళ్ళలో గల కియాంగ్యెన్ పట్టణం కమ్యూనిస్టు దళాల వశమైంది. రెండు రోజులు కమ్యూనిస్టులు బాయ్‌నెట్‌లతో జరిపిన ముట్టడులలో ప్రభుత్వ సైనికులు పూర్తిగా తుడిచిపెయ్యబడ్డారు.

సాధారణంగా విశ్వసనీయమైన ప్రభుత్వ వర్గాలవారు ఇలా అంటున్నారు:

"ఈ సైన్యాలకు సహాయార్థమై తీరక రక్షణ సానం బంగ్‌పూనుంచి ఉత్తరంగా వెడుతున్న ప్రభుత్వ సైన్యాలకు పది కమ్యూనిస్టు దళాలు అడ్డుపడ్డాయి. అయితే, విమానాల సహకారంతో ఈ ప్రభుత్వ సైన్యాలు కమ్యూనిస్టులను విచ్ఛేదించడానికి ప్రయత్నిస్తున్నాయి.

"ముతోనుంచి తప్పించుకొన్న పై సైన్యాలకు బంగ్‌పూనుంచి వెడుతున్న పై సైన్యాలు ఇంకా కలుసుకోలేదు.

యాంగ్సీనదికి ఉత్తరాన 20 మైళ్ళ దూరంలో గల కియాంగ్యెన్‌లోని ప్రభుత్వ దళాలపై కమ్యూనిస్టులు అత్యధిక బలంతో ముట్టడిజరిపారు. కియాంగ్యెన్‌కు సహాయంగా వెడుతున్న ప్రభుత్వ సైన్యాలు సమయంలో నగరాన్ని చేరుకోలేక, కమ్యూనిస్టులంపై నేడు తీవ్రంగా ముట్టడులు జరుపుతున్నాయి కియాంగ్యెన్ నాన్‌కింగ్‌కు ఈశాన్యంగా 70 మైళ్ళ దూరంలో వున్నది. కియాంగ్యెన్‌లో మిగిలివున్న ప్రభుత్వ సైనికులను కూడా కమ్యూనిస్టులు రెండురోజులు బాయ్‌నెట్‌లతో ముట్టడిజరిపి తుడిచివేశారు.

ఉత్తర చైనాలో జనరల్ ఫుసోయి నాయకత్వాన పీపింగ్-టిన్‌సిన్-టోంగ్షాన్‌ల మధ్య త్రికోణాకార రంగంలో గల ప్రభుత్వ సైన్యాలు కమ్యూనిస్టుల ముట్టడులకు తాళలేక క్రమంగా నన్నగిల్లుతున్నవి.

పీపింగ్‌కు 80 మైళ్ళలో హాంకౌకై లు మార్గంలో గల సొషీన్‌పై కమ్యూనిస్టులు ముట్టడి జరిపారు.

పీపింగ్‌కు తూర్పుదిశగా 12 మైళ్ళ దూరంలో గల తుంగ్‌చౌ చుట్టుపట్ల పోరాటం జరిగిన పిమ్మట కమ్యూనిస్టులు వలాయనం చేశారు. కాని, తుంగ్‌చౌ నగర ప్రాకారానికి 200 గజాల దూరంలోగల యిళ్ళనన్నింటినీ పడగొట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

తూర్పు హోపేరాష్ట్రంలో పీపింగ్‌కు తూర్పుదిశగా 40 మైళ్ళదూరంలో గల పెంగ్‌తెన్ చుట్టుపట్ల కమ్యూనిస్టు దళాలు కేంద్రీకరించబడుతున్నాయి.

యాంగ్సీనదిపై పహరా స్థానాలు

నాన్‌కింగ్‌నుంచి షాంఘైవరకు యాంగ్సీనది దక్షిణతీరం పొడవునా ప్రత్యేకంగా పహరా స్థానాలు కమ్యూనిస్టులు నదిని దాటే ప్రయత్నాలు చేస్తున్నారేమో కనిపెడుతూ వుండడానికి రేపు నిర్మించబడగలవు.

షాంఘైలో శరణార్థుల నౌక విధ్వంసం

పంచమాంగ దళంవారి చర్య అని అనుమానం

షాంఘై, డిసెంబర్ 8—

గత శనివారంనాడు షాంఘై హార్బరు ముఖద్వారంవద్ద "కియాంగ్య" నౌక పేలిపోడానికి పంచమాంగ దళంవారి చర్య కారణమై వుంటుందని నిపుణులు అనుమానిస్తున్నారు.

ఈ నౌక 8,000 మంది శరణార్థులను కొనిపోతుండగా ప్రేలుడు జరిగింది.

నేటి ఉదయంవరకు ఇంకా 2,000 మంది శరణార్థుల జాడకానరావడంలేదు. సుమారు 140 శవాలు గుర్తులకోసమై షాంఘైకు తీసుకురాబడ్డాయి.

షాంఘైనగరంలో కల్లోలం బయలుదేరకుండా జాగ్రత్తలు వహించే నిమిత్తం అమెరికన్ నౌకాదళం సైనికులు రాగలరనే పుకారు వెలువడిన ఫలితంగా, నేడు విలాసవస్తువుల ధరలు మొత్తం మీద నూటికి 25 వంతులు పెరిగాయి.

విద్రోహులకు మరణదండన విధించాలని ప్రతిపాదన

తమ పదవులను విడిచి పారిపోయే సీనియర్ సైనికోద్యోగులకు మరణదండన విధించాలనీ, సివిల్ ఉద్యోగులు పారిపోతే వారికి తీవ్రంగా శిక్షలు విధించాలనీ 75 మంది చైనీస్ పార్లమెంటు సభ్యులు పట్టుబడుతున్నారు.

తమ పదవులను విడిచిపెట్టి పారిపోయేవారికి తిరిగి వుద్యోగాలు యివ్వరాదని కూడా వీరి ప్రతిపాదనలో పేర్కొనబడింది. దీనిపై శుక్రవారంనాడు చైనా పార్లమెంటులో చర్చ జరగగలదు.

నాన్‌కింగ్ నుంచి వెళ్ళిపోడానికి ప్రయత్నించే రక్షణశాఖ మంత్రివర్గంలో ని వుద్యోగులను వెంటనే అరెస్టుచెయ్యాలనీ, పార్లమెంటుకు హాజరుకాకుండావున్న సభ్యులు వెంటనే నాన్‌కింగ్‌కు రావాలనీకూడా దీనిలో తెల్పబడింది.

చైనాకు హాఫ్‌మన్ ప్రయాణం

లండన్, డిసెంబర్ 8—

అమెరికన్ ఆర్థిక సహాయ సంఘాధ్యక్షుడు పాల్ హాఫ్‌మన్ నేడు యిలా అన్నాడు:

"చైనాకు అమెరికాచేసే ఆర్థిక సహాయంలో కొన్ని ఎగుడుదిగుడులను సరిదిద్దవలసివున్నది. అందుచేత నేటిరాత్రి చైనాకు బయలుదేరుతున్నాను.

"అమెరికన్ ఆర్థికసహాయాన్ని చెయ్యడం గురించి వాషింగ్టన్‌నుంచి వివరాలు తెల్పుకొనడం ఎల్లప్పుడు సాధ్యపడదు."

బంగ్‌పూ వాయువ్యదిశలో కమ్యూనిస్టు ముట్టడి వైఫల్యం

బంగ్‌పూనుంచి వచ్చిన ఒక వర్తమానం ఈ క్రిందివిధంగా తెల్పుతున్నది:

"తూర్పు చైనాలో ప్రభుత్వ సైన్యాధ్యక్షుడు జనరల్ లియుషీ నిన్న తన ప్రధాన కార్యాలయం నుంచి సుఖీన్‌కు వెళ్ళాడు. సుఖీన్ నైరుతిదిశలో తీవ్రంగా యుద్ధం జరుగుతున్న రంగంలో ప్రభుత్వ సైన్యాలను సక్రమస్థానాలలో వుంచడానికై ఇతడు వెళ్ళాడు."

జనరల్ హాంగ్‌పై నాయకత్వానగల 12 వ చైనీస్ సైన్యం బంగ్‌పూ వాయువ్యదిశలో, కమ్యూనిస్టులు రెండువారాలనుంచి జరుపుతున్న ముట్టడులను విధ్వంసం చేశారు. పిమ్మట ఈ సైన్యాలు అవరసైన్యంతో కలిశాయి.

డచ్‌వారి మూర్ఖత్వం

ఇండియా ప్రతినిధి నిశిత విమర్శ

రావ్‌స్టన్, డిసెంబర్ 8—

"రెండుకోట్ల 30 లక్షలమంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇండోనీసియన్ రిపబ్లిక్‌కు అసోసియేట్ సభ్యత్వాన్ని నిరాకరించడానికి దాదాపు కోటిమంది అయినా ప్రజలు లేని నెదర్లాండ్స్ ప్రభుత్వానికి ఏవిధంగా అధికారం కలదు" అని ఇండియా ప్రతినిధి శ్రీ సి. సి. దేశాయ్ నిన్న ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘ సమావేశంలో ప్రశ్నించాడు.

[నిన్న జరిగిన ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘ సమావేశంలో ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు అసోసియేట్ సభ్యత్వమీయడానికి సభవారు ఆమోదించిన సందర్భంలో, డచ్ ప్రతినిధి వర్గం అసమ్మతి సూచకంగా సభనుంచి లేచి వెళ్ళిపోయిన సంగతి "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. ఆర్థిక సంఘంలో సభ్యత్వంకొరకు ఇండొనీసియా పెట్టుకొన్న దరఖాస్తుపై జరిగిన చర్చ వివరాలు ఈ క్రింద ప్రకటిస్తున్నాము—ఎడిటర్.]

ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘంలో ఇండొనీసియాకు సభ్యత్వ మివ్వడానికి అనుకూలంగా ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, పాకిస్థాన్, ఇండియా, బర్మా, చైనా, ఫిలిప్పీన్స్, సోవియట్ యూనియన్‌లు వోటుచేశాయి. బ్రిటన్, ఫ్రాన్సు, సయాంలు ఎటూ వోటు చేయకుండా తటస్థంగా వూరుకొన్నవి.

నెదర్లాండ్స్, అమెరికాలు ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు సభ్యత్వమివ్వడానికి ప్రతికూలంగా వోటు చేశాయి.

న్యూజిలెండ్ ప్రతినిధి బ్రిగేడియర్ హూంట్ డచ్‌వారికి, ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న సంప్రతింపులు ఇప్పుడప్పుడే తేలేటట్లు లేదుగనక ఆర్థికసంఘంలో నెదర్లాండ్స్‌కు, ఇండొనీసియన్ రిపబ్లిక్‌కుకూడా అసోసియేట్ సభ్యత్వమీయడమే సమంజసంగా వుంటుందని సూచించాడు.

ఇండొనీసియాలోని ఏప్రాంతానికీకూడా ఈ సంఘంలో అసోసియేట్ సభ్యత్వం లేకపోయినట్లయితే సంఘంకృషి సమగ్రంగా కొనసాగజాలదని కూడా అతడు హెచ్చరించాడు.

"డచ్‌వారు రిపబ్లిక్‌ను గుర్తించినట్టు సంప్రతింపులే నిదర్శనం"

ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు సభ్యత్వ మీయవలసిన ఆగత్యాన్నిగురించి స్పష్టంచేస్తూ పాకిస్థాన్ ప్రతినిధి మిస్టర్ హమీదుల్ హక్ ఇలా అన్నాడు,

"ఇండొనీసియా రాజకీయసమస్య విషయమై సంప్రతింపులు జరిపే నిమిత్తం రిపబ్లికన్ ప్రభుత్వమే ఆ ప్రాంతానికి సరియైన ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ అని నెదర్లాండ్స్ ప్రభుత్వం గుర్తించింది గనక దీనితో డచ్‌వారు రిపబ్లిక్ స్వతంత్ర ప్రతిపత్తిని గుర్తించినట్టే అయినది.

"ఆసియాఖండం ఇప్పుడు నవచైతన్యవిలసితమైనది. ప్రతిదేశంలోను స్వాతంత్ర్య వాంఛ గాఢంగా నాటుకొన్నది. ఈ స్వాతంత్ర్య తృష్ణను ప్రతిఘటించడానికి ఇప్పుడింక బ్రహ్మకైనా తరంకాదు

"ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం అదుపులో వున్న భూభాగం ఆసియా, దూరప్రాచ్యదేశాలన్నింటిలోనికికూడా మిక్కిలి సారవంతమై, అపారమైన సహజ వస్తుసంపదలతో తులతూగుతున్నది. కనుక ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థికాభ్యుదయ కృషి విషయంలో ఈ ప్రాంతం ప్రముఖ పాత్రవహించగలదనడానికి ఏ మాత్రం సందేహం లేదు.

"అందుచేత, ఈసమస్యనంతను మరొకసారి నిష్పాక్షిక దృష్టితో శీలించవలసిందని నెదర్లాండ్స్ ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

అంతట నెదర్లాండ్స్ ప్రతినిధి డాక్టర్ గెరిప్పెన్ ఇలా అన్నాడు:

"ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘంలో ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు ఇప్పుడు ప్రత్యేకంగా సభ్యత్వ మీయడంవల్ల రాజకీయంగా సమైక్యమై వున్న ఒక ప్రాంతాన్ని ఆర్థికంగా చీలదీసినట్టే కాగలదు.

"అందుచేతనే మాప్రభుత్వం రిపబ్లిక్‌కు సభ్యత్వమీయడం ఎంతమాత్రం అభిలషణీయం కాదని విశ్వసిస్తున్నది. కనుక, తన అభిప్రాయానికి విరుద్ధమైన ఏటి నిశ్చయాన్నికూడా మా ప్రభుత్వ ఆమోదించజాలదు."

ఫ్రెంచి ప్రతినిధి ముస్యూర్ మా ఇండొనీసియాకు సభ్యత్వ మీయడంవల్ల ఆర్థిక సంఘంలో సమైక్యత భిన్నంకాగలదని, దానివల్ల మిత్రరాజ్యసమితి ఆధ్వర్యంక్రింద సంతకాలు జరిగిన ఒక అంతర్జాతీయ ఒడంబడికకు భంగం కలగల దని వాదంచేశాడు.

పిమ్మట సోవియట్ ప్రతినిధి ముస్యూర్ నోవికోవ్ ఈ సమస్యను పరిష్కరించుకొనవలసినది ఆసియా, దూరప్రాచ్యదేశాలుగాని, అమెరికావంటి కాలనీలు గల రాజ్యాలు కావని, నెదర్లాండ్స్ ప్రభుత్వం ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించజాలదని స్పష్టంచేశాడు

"బ్రిటన్ అడుగుజాడలలో నడవండి"

తక్కిన సామ్రాజ్యదేశాలకు ఇండియా హితవు

అంతట ఇండియా ప్రతినిధి శ్రీ సి. సి. దేశాయ్ ఇలా అన్నాడు:

"ఇండియా, పాకిస్థాన్, బర్మాలకు బ్రిటన్ రాజ్యాధికార ప్రదానం గావించిన విధంగానే తక్కిన కాలనీలుగల రాజ్యాలుకూడా బ్రిటన్ అడుగుజాడలలో నడిచి వున్నట్లయితే పసిఫిక్ ప్రాంత దేశాల పరిస్థితులు ఏనాడో చక్కబడి వుండేవి

"ఇండొనీసియాకు స్వపరిపాలనాధికారం

[మిగతా 2 వ పేజీలో]

డాక్టర్ మలాన్: జనవరినాటికి పతనం సంభవం

మిస్టర్ హావెంగా నూతన ప్రధాని కావచ్చునట

జోహాన్స్‌బర్గ్, డిసెంబర్ 8—

దక్షిణాఫ్రికా మంత్రివర్గం జనవరి 12 వ తేదీని కేప్‌టౌన్‌లో సమావేశమైనప్పుడు మంత్రివర్గంలో ప్రతిష్టంభన ఏర్పడవచ్చునని, యూనియన్ రాజ్యాంగంలో పొందుపరచబడిన అంశాలను గురించి ఈ ప్రతిష్టంభన ఏర్పడ్డం సంభవమేనని, ప్రభుత్వ కేంద్రం ప్రిటోరియాలో అనుకుంటున్నారని, 'రాండ్ డెయిలీమెయిల్' పత్రిక రాజకీయ విలేఖరి వ్రాస్తున్నారు.

యూరోపియన్ భాష హక్కులను, కేప్ రాష్ట్రంలో రంగుజాతి ప్రజలు, ఆఫ్రికన్ వోటర్ల హక్కులను రక్షించడానికి హామీ ఇస్తూ, యూనియన్ రాజ్యాంగంలో పొందుపరచబడివున్న ఈ అంశాలను ఉభయ శాసనసభలలోను, మూడింట రెండు వంతుల మెజారిటీ వస్తేకాని సవరించడానికి వీలులేదు. దక్షిణాఫ్రికా పార్లమెంటు తిరిగి సమావేశమైనప్పుడు ప్రధాని డాక్టర్ మలాన్ తన పదవిని పరిత్యజించవలసి వుంటుందని జోహాన్స్‌బర్గ్‌లోను, ప్రిటోరియాలోను ఆర్థిక, వాణిజ్య వర్గాలలో అనేక వదంతులు వ్యాపించివున్నవి.

డాక్టర్ మలాన్ రాజీనామా పెట్టినప్పుడు గవర్నర్ జనరల్ మిస్టర్ గ్రెనియాన్ బ్రాండ్‌వాంజీ యునైటెడ్ పార్టీనాయకుడు జనరల్ జాన్ స్మట్స్‌ను నూతన ప్రభుత్వం ఏర్పరచవలసిందిగా ఆహ్వానించ వచ్చునని కూడా వదంతులు చెలరేగినవి.

జనరల్ స్మట్స్, ఈ ఆహ్వానాన్ని అంగీకరించక పోవచ్చునని, అప్పుడు ఆఫ్రికానర్‌పార్టీ నాయకుడు, ప్రస్తుతం మంత్రివర్గంలో ఆర్థికమంత్రి మిస్టర్ యన్. సి. హావెంగా, జనరల్ స్మట్స్ కేబినెట్ హోదాతో, యూనియన్‌పార్టీ నాయకుడుగా వుండేటట్లు, ఆయనతో ఒక ఒడంబడిక చేసుకొని, నూతన మంత్రివర్గాన్ని ఏర్పరచవచ్చునని వీరు సూచిస్తున్నారు.

ప్రస్తుత మంత్రివర్గంలోవున్న ఇద్దరు మంత్రులతో సహా కొందరు నేషనలిస్టు పార్టీ సభ్యులు కూడా మిస్టర్ హావెంగాను బలపరచగలరని. అందువల్ల 1939 లో చీలికవచ్చి స్వర్గవాసి జనరల్ హెర్ట్‌జోగ్ ఆఫ్రికానర్‌పార్టీని ప్రారంభించడానికి పూర్వం రాజకీయ పరిస్థితి ఎలా వుండేదో అట్టి-పరిస్థితి ఏర్పడవచ్చునని కూడా ఈవర్గాలవారు భావిస్తున్నట్టు ఈ వదంతులవల్ల తెలుస్తున్నది.

ఆఫ్రికానర్‌పార్టీ- యునైటెడ్‌పార్టీలు రెండూ కలిసి పనిచెయ్యడం మంచిదనే ఉభయపక్షాల సభ్యులు తలపోస్తున్నా. ఈ రెండు పక్షాలమధ్య సమైక్యత కుదిరిందని చెప్పడానికి తగు ఆధారమేదీ ఇప్పటికింకా దొరకలేదు.

డిసెంబర్ 1 వ తేదీని తనపార్టీ సమావేశంలో మిస్టర్ హావెంగా ప్రసంగిస్తూ ప్రజల అభిప్రాయమేమిటో స్పష్టంగా తెలుసుకోకుండా, దక్షిణాఫ్రికా యూనియన్‌వర్ణ సమస్యలను గురించి ఒక నిర్ణయానికి రావడానికి ప్రయత్నించడం అంత వాంఛనీయంకాదని, అది ప్రమాదకరంగా పరిణమించవచ్చునని అన్నాడు.

ఆ మర్నాడు జనరల్ స్మట్స్ ఒక ప్రకటన చేస్తూ జాతీయవాదులు ప్రదర్శిస్తున్న "అతిజాతీయత"వల్ల దక్షిణాఫ్రికా ఛిన్నాభిన్నమై పోవచ్చునని అన్నాడు.

"యూనియన్ రాజ్యాంగంలో పేర్కొనబడిన ఆదివాసుల హక్కులను రద్దుచెయ్యడం ఎంతో పాపమని ఉభయశాసనసభల సంయుక్తసమావేశం మూడింట రెండువంతుల మెజారిటీ ఆమోదించకుండా ఏ ప్రభుత్వమైనా వాటిని రద్దుచేస్తామంటే మనంచూస్తూ వూరుకోలేము." అని కూడా ఆయన ప్రకటించాడు.

ఆదివాసులు దేశద్రిమ్మరులట

మలాన్ మంత్రివర్గం దురహంకారం

జోహానెస్‌బర్గ్, డిసెంబర్ 8—

నేషనలిస్టు ప్రభుత్వం అనుసరిస్తున్న జాతివిచక్షణవిధానం ఫలితంగా దక్షిణాఫ్రికా పట్టణాలలో నివసిస్తున్న అనేకవేలమంది ఆఫ్రికన్ ప్రజలను, పోలీసులు అరెస్టుచేసి పల్లెటి ప్రాంతాలకు పంపివేస్తున్నారు.

అంతరంగిక వ్యవహారాలశాఖామంత్రి డాక్టర్ డాంగెస్ ప్రకటన ననుసరించి, ఒక్క జోహానెస్‌బర్గ్ నుంచే గత మూడుమాసాలలో 4400 మంది దేశద్రిమ్మరులైన ఆదివాసులను తరిమివేశారని తెలుస్తున్నది

భూములశాఖామంత్రి మిస్టర్ జె. జి. స్ట్రైడమ్ నేషనలిస్టు పార్టీ కాంగ్రెసులో ప్రసంగిస్తూ, ప్రభుత్వం అమలుపరుస్తున్న జాతివిచక్షణ విధానాన్ని ప్రతిఘటించే ప్రతివ్యక్తి దేశద్రోహిగా పరిగణింపబడగలడని అన్నాడు.

జపాన్ ఎగుమతి వ్యాపారానికి ప్రోత్సాహం పరచడానికి నిర్ణయం

వాషింగ్టన్, డిసెంబర్ 7—

జపాన్ ప్రపంచంలోని ఇతరదేశాలతో సాగిస్తున్న తన వర్తక వ్యాపారాలను దాదాపు యుద్ధానికి పూర్వకాల ప్రమాణానికి పెంపొందించుకోడానికి అనుమతించడానికి జపాన్‌పై ఆధిపత్యం వహిస్తున్న మిత్రరాజ్య సంఘం నిశ్చయించినట్లు నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు. ఆక్రమణ అధికారులు ఇంతవరకు విధిస్తున్న కొన్ని కొన్ని కంట్రోల్ నిబంధనల కాఠిన్యాన్ని తొలగించడానికి అనువుగా రూపొందించిన ఈ కొత్త వాణిజ్య విధానాన్ని మిత్రరాజ్యాల ఆధ్వర్య సంఘం ఆమోదించింది. జాపనీస్ నాణెంయొక్క మారకపు రేటుకూడా సాధ్యమైనంత శీఘ్రంగా సుస్థిరంగా వుంచే పద్ధతిని నిర్ణయించబడుతుంది.

(యు. పి. ఐ.)

శ్రీ యస్. లాల్

అంతర్జాతీయ కార్మికసంస్థ పాలకవర్గం అధ్యక్షుడుగా ఎన్నిక

న్యూఢిల్లీ డిసెంబర్ 8

అంతర్జాతీయ కార్మికసంస్థ పాలకవర్గంలో ఇండియా ప్రతినిధిగా నియమింపబడ్డ శ్రీ యస్. లాల్ నేడు జెనీవాలో ఆ సంస్థకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రకటన

ఈ బ్యాంకు వారి ఒక శాఖ

తాంబరం ఈస్ట్

(మద్రాసు సమీపంలో)

నం. 12, లక్ష్మి గార్డెన్స్, వినాయకర్ కోయిల్ స్ట్రీట్‌లో 1948 డిశెంబర్ 10 వ తేదీ శుక్రవారం ఉదయం 7-30 గంటలకు, 8 గంటలకు మధ్య ప్రారంభోత్సవం జరుగుతుంది

పనిచేయు వేళలు

ఉ. 8 నుంచి 10-30 గం.
మ. 3 నుంచి సా. 5 గం.

ఆదివారాలుతప్ప అన్ని రోజులూ తెరిచివుంటుంది.

డి. పి. పార్థసారథి,
ఆక్టింగ్ సెక్రెటరీ.

మానవ స్వత్వాల ప్రణాళిక

మిత్రరాజ్యసమితి సాంఘిక సంఘంలో ఆమోదం

పారిస్, డిసెంబరు 7—

గత కొన్నిమాసాలనుంచి చర్చింపబడుతున్న మానవస్వత్వాల ప్రణాళికను నేడు మిత్రరాజ్యసమితి సాంఘికసంఘంవారు ఆమోదించారు.

ఈ ప్రణాళికకు అనుకూలంగా 29 మంది, ప్రతికూలంగా ఆరుగురు వోటుచేశారు. ఒక సభ్యుడు వోటింగులో పాల్గొనలేదు.

రష్యా, మూడు యూరప్‌రాజ్యాలు ఈ ప్రణాళికకు వ్యతిరేకంగా వోటుచేశారు.

...స్వేచ్ఛ; ప్రయాణాలు: ఏదేశంనుంచి అయినా వరే వెళ్ళడానికి స్వేచ్ఛ: వసతు చేసుకోడానికేమి, ఆస్తిపాస్తులు కలిగివుండడానికేమి, ఇట్టి కొరత అపోడానికి, ఇష్టమున్నగు వాటికొరత లేకుండా తగినంత జీవనవ్యయప్రమాణాన్ని కలిగివుండడానికేమి, వైద్య, విద్యాసౌకర్యాల్ని పొందడానికేమి హక్కులు మున్నగునవి.

మధురలో అమెరికన్ కళాశాల విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

మధుర, డిసెంబర్ 7—

అమెరికన్ కళాశాలలో సమ్మెచేస్తున్న విద్యార్థులు ప్రిన్సిపాలును, ఇతర ప్రొఫెసర్లను లైబ్రరీ హాలునుంచి దాదాపు అయిదుగంటలసేపు బయటికి రానివ్వకపోవడంతో, గేట్ల దగ్గర వున్న మూకుమంది విద్యార్థులపై పోలీసులు, వారిని చెదరగొట్టడంకోసం బాష్పవాయువును ప్రయోగించారు.

కళాశాల విద్యార్థులలో చిన్న అనేకమంది ...

...విద్యార్థులు ప్రిన్సిపాలు కార్యాలయం ముందర నిరాహారదీక్ష పూనగా పోలీసులు వారిని బలవంతంగా గవర్నమెంటుఆస్పత్రికితీసుకుపోయారు. సాయంత్రం ఆయ్యేసరికి కళాశాల ఎలెక్ట్రిక్ తీగలను ఎవ్వరో కత్తిరించారు కాని పోలీసుల తోడ్పాటుతో వాటిని సరిచేశారు.

రెండవరోజు పరిస్థితి

మధుర, డిసెంబర్ 8—

మధురలో అమెరికన్ కాలేజి విద్యార్థులు కొందరు సెలక్షన్ పరీక్షల విషయంలో అసమ్మతి సూచకంగా నేడు రెండవరోజుకూడా సమ్మె కట్టినారు.

కాలేజిహాస్టల్‌లోని విద్యార్థులు నిషేధాజ్ఞలను ఉల్లంఘించి నేటి ఉదయం ఊరేగింపు ఏర్పాటు చేయగా, వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. నిరశనదీక్ష సాగిస్తున్న విద్యార్థులను ముగ్గురిని పోలీసుల ఆధీనంలో వున్నారు. ఇప్పటికీ ఆహారం సేవించడానికి నిరాకరిస్తున్నారు. ఇప్పటికి మొత్తం 11 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టుచేశారు.

నాగర్‌కోయిల్‌లో

కళాశాల విద్యార్థుల సమ్మె

నాగర్‌కోయిల్, డిసెంబర్ 7—

నాగర్‌కోయిల్‌లో స్కాటిష్ క్రైస్తవకళాశాల విద్యార్థులు నేటిఉదయం సమ్మెచేశారు. హాజరు తక్కువగావున్న విద్యార్థులు తప్ప మిగిలిన వారెవ్వరినీ యూనివర్సిటీ పరీక్షలకు పంపకుండా వుండకూడదని, జూనియర్ ఇంటర్ మీడియేట్ తరగతులవారికి తిరిగి పరీక్షలు జరుపకూడదని విద్యార్థులు నేడు ఒకసభలో తీర్మానించారు. తమ కోరికలు మన్నింపబడేవరకు విద్యార్థులు సమ్మె చేయగలరని తెలుస్తున్నది.

ఢాకాలో భూకంపం

ఢాకా, డిసెంబర్ 8—

ఢాకాలో నేడువ పేకువజామున 4.50 గంటలప్పుడు అరు సెకండ్లకాలం భూమి తీవ్రంగా కంపించింది. నిద్రిస్తున్న ప్రజలు భయపడి లేచి వీధులలోకి వచ్చారు. రెండున్నర నెలలలోపున ఢాకాలో భూమి కంపించడానికి ఇది రెండవ పర్యాయం.

గౌహతిలో

గౌహతిలోకూడా నేటుపజామున ... గంటలకు భూమి కంపించింది. అప్పుడు ... మంది నిద్రించినవి.

మైనారిటీ సంఘాల భాషలకు, సంస్కృతులకు రక్షణ: నూతన భారత రాజ్యాంగంలోని 23 వ సూత్రానికి పరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

మైనారిటీల సాంస్కృతిక, విద్యావిషయక హక్కుల సంరక్షణకు సంబంధించిన రాజ్యాంగం ముసాయిదాలోని 23 వ సూత్రాన్ని నేడు రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

నేటల్లా ఈ సూత్రంపైన చర్చతోనే గడిచిపోయింది.

...ఆమోదిస్తే సూత్రంలోని రెండవక్లాజుకు బదులుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యాసంస్థలుగాని, ప్రభుత్వం సహాయంతో నడుస్తున్న విద్యాసంస్థలుగాని ఒకపౌరుని మత, వర్ణభాషల వ్యత్యాసం మూలంగా ప్రవేశాన్ని నిరాకరించడానికి వీలులేదని, క్రొత్తక్లాజును చేర్చాలని పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ ఒక సవరణ ప్రతిపాదించారు. తన సవరణవల్ల ప్రభుత్వ సహాయాన్ని తీసుకొంటున్న విద్యాసంస్థ అన్నింటికీ ఈ క్లాజు వర్తింపగలదని పండిట్ భార్గవ అన్నారు.

మాతృభాషలనుబట్టి ఒక ప్రాంతంలో మైనారిటీవర్గంగా వున్నవారు ఆ ప్రాంతంలో తమ భాషాభివృద్ధికిగాను విద్యాసంస్థలను నెలకొల్పి, తమ మాతృభాషలోనే తమ బాలబాలికలకు ప్రాథమిక విద్యనుకూడా బోధించుకునే అవకాశాన్ని కల్పించుకోడానికి హక్కు కలదని వివరిస్తూన్న వేరొక సవరణను నర్ దామోదర స్వరూప్ ప్రతిపాదించారు.

తమతమ భాషలలో విద్యాసంస్థలు నెలకొల్పి, వాటిని నిర్వహించుకోడానికి అన్ని మైనారిటీ వర్గాలకు హక్కు కలదని నిశదీకరిస్తున్న మూడవ క్లాజును ఒక సవరణ ప్రతిపాదిస్తూ, ఇట్టి విద్యాసంస్థల నిర్వహణకయ్యే ఖర్చును అవలీలంగా నైనా ప్రభుత్వం భరించరాదని, జాతీయ విద్యావిధానానికి విరుద్ధంగా వున్న ఇట్టి విద్యాలయాలను ప్రభుత్వం గుర్తించరాదని నిశదీకరిస్తున్న ఒక సవరణను ప్రొఫెసర్ కె. టి. షా ప్రతిపాదించారు. ప్రత్యేకభాష, ప్రత్యేక లిపి వున్న మైనారిటీ వర్గాలవారు తమ పిల్లలకు తమ మాతృభాషలోనే ప్రాథమిక విద్యను బోధించుకునే హక్కు వుండగలదని వివరిస్తూ, ఒక క్రొత్త క్లాజును ఈ సూత్రంలో చేర్చాలని మిస్టర్ ఐచ్. హెచ్. లారీ, ఖాజీ కరీముద్దీన్, బేగమ్ ఐజాజ్ రసూల్ ...

...అనేక భాషలవారు వుండడంచేత ఈ సూత్రం రాష్ట్రప్రభుత్వాలకు అనేక చిక్కు సమస్యలను కలిగించగలదని వివరిస్తూ, కొన్ని సంవత్సరాలక్రితం ఒక రాష్ట్రంలోని మైనారిటీవర్గం మెజారిటీ భాషను నేర్చుకోవాలని శ్రీ సి. రాజగోపాలాచారి చేసిన ప్రకటనను ఉదాహరించింది. ఈ విధానాన్ని ఎందుకు మార్చవలసివచ్చిందో అర్థం కావడం లేదని అన్నారు.

...విధంగా అన్ని రాష్ట్రాలలోనువున్న మైనారిటీ వర్గాలవారూ అక్కడి మెజారిటీవారి భాషలను మాట్లాడగలరు. అయితే, ఈ సూత్రంవల్ల ఎంతటి కుగ్రామంలోవున్న మైనారిటీవర్గమైనా అక్కడి తమ మాతృభాషలో విద్యాబోధనకు అవకాశం వుండాలని కోరవచ్చు. అందుచేత ఈ సూత్రం కలగ చిక్కులన్నింటిని సమగ్రంగా చర్చించిన పిమ్మటనే దాన్ని సభవారు ఆమోదించాలి."

శ్రీ డి. వి. ఆళగేశన్ మాట్లాడుతూ అనేక భాషల విభులు అంతరించిపోయే ప్రమాదం కానవస్తున్న ఈ రోజులలో ఈ సూత్రాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించడం శుభప్రదమని అన్నారు.

యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్ మాట్లాడుతూ దేశంలో సమస్త సాధనసంపత్తిలోని అన్నివర్గాలవారు సాధ్యమైనంత ఎక్కువ లాభాన్ని పొందేటట్టు చూడడం ప్రభుత్వధర్మమని, ప్రస్తుతం దేశంలోవున్న కోటానుకోట్ల నిరక్షరాస్యులకు ప్రాథమిక విద్యాబోధనకు తగు అవకాశం చేకూర్చితీరాలని అన్నారు.

ప్రస్తుతం యు. పి. లోని ప్రాథమిక విద్యాలయాలలో దేవనాగరిలిపిలో హిందీ, ఉర్దూ భాషలు బోధించబడుతున్నవని, ఇదేవిధంగా అన్నిరాష్ట్రాలలోను ఈ రెండు భాషలలోనే విద్యాబోధ జరిగినప్పుడు నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాన్ని అమలుజరపడం అసాధ్యమని అన్నారు.

భాషలరీత్యా మైనారిటీవర్గం అనేది యు. పి. లో లేదని హిందువులందరికీ ఉర్దూ, ముస్లిములందరికి హిందీ ధారాళంగావచ్చునని, ఒక మతవర్గంవారికి ప్రత్యేకంగా ఒకభాష అంటూలేదని, అందుచేత ఈ విషయమై ఎలాంటిచిక్కు యు. పి. కి లేదని అన్నారు.

...ప్రభుత్వం ... కృత్రిమంగా విభజించడంచేత ప్రతిరాష్ట్రంలోను ఇతరరాష్ట్రాలకు చెందిన మైనారిటీవర్గాలవారున్నారని, అట్టి మైనారిటీవర్గాలవారి హక్కుల రక్షణపత్రమే ఈ సూత్రమని వివరిస్తూ, అయితే మెజారిటీవర్గంవారి భాషను నేర్చుకొని, వారి సంస్కృతినికూడా అనుసరించడం అత్యవసరమని శ్రీ చటోపాధ్యాయ అన్నారు.

మెజారిటీ అనగానే కేవలం అత్యధిక సంఖ్యాకులయిన మతవర్గమని మాత్రమే భావించరాదని, ఇండియాలోని వివిధ ప్రాంతాలలోను భాషలరీత్యా అల్పసంఖ్యాకులున్నారని వివరిస్తూ శ్రీ ఆర్. కె. సిధ్వా ఇలా అన్నారు.

"ఒక్క బొంబాయిలోనే నాలుగువేలమంది సింధీలున్నారు. వారికి ప్రత్యేక మాతృభాష వున్నది. ఇట్టి మైనారిటీ వర్గాలవారి బాలబాలికలకు వారి మాతృభాషలోనే విద్యాబోధ లభించడానికి తగు సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటుచేయడం అత్యవసరం. ఇక మత విషయాలలో బోధన సమస్య సంగతి రాజ్యాంగపరిషత్తులో వివరించబడింది."

రాష్ట్రప్రభుత్వాలకు హెచ్చరిక

ఇది చాలా అత్యవసర సమస్యలు, నూతన రాజ్యాంగం అమలులోనికి వచ్చేవరకు ఆగివుండకుండా, ఈసూత్రంలోని ప్రధానాశయం సాఫల్యం పొందే విధంగా రాష్ట్రీయప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని శ్రీ జయపాల్‌సింగ్ అన్నారు.

ఈ సూత్రాన్ని అమలుజరపడంలో భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనసమస్యపై వివిధ రాష్ట్రాలలోను విద్వేషం పెచ్చుపెరిగిన వివిధ వర్గాలమధ్య సామరస్యం నెలకొనగలదని ఆశిస్తున్నాననికూడా జయపాల్‌సింగ్ అన్నారు. అన్నిభాషలను ప్రభుత్వం రక్షించవలసిన ఆవశ్యకతనుకూడా ఆయన వివరించారు.

శ్రీ కె. సంతానం మాట్లాడుతూ భాషలరీత్యా మైనారిటీల సమస్యను పరిష్కరించడానికి ఇదొక్కటే సముచితమైన మార్గమనీ, క్రమేపీ మైనారిటీవర్గం మెజారిటీవర్గంలో లీనమైపోవాలనీ అన్నారు. ఈ సందర్భంలోనే ఈ సూత్రంద్వారా తమకు సంక్రమించిన హక్కులు చాలవని మైనారిటీవర్గాలు కోరడం ధర్మంకాదనికూడా అన్నారు.

శ్రీ విశ్వనాదదాస్ మాట్లాడుతూ ఇంతవరకు ప్రాక్. పశ్చిమ సంస్కృతులుమాత్రమే ప్రజలకు ...

...అట్టి మైనారిటీవర్గాల సంస్కృతికి, భాషకు తగు రక్షణలు ఏర్పాటు చేయాలన్న భావంలోనే ఈ సూత్రం తయారుచేయబడిందని అన్నారు. ఇట్టి మైనారిటీలకు తగు రక్షణ లివ్వకపోయినట్లయితే, ఆ ప్రాంతీయ శాసనసభ నిర్ణయాలకు వారు కట్టుబడివుండవలసి రావాలవని, ఆ ప్రమాదాన్ని నివారించడమే ఈ సూత్రాశయమని అన్నారు.

మౌలానా హుజరత్ మోహాని మాట్లాడుతూ, బ్రిటిష్‌వారి హయాములో సెకండరీ విద్యావిధానంలో కూడా హిందీ, ఉర్దూభాషలు రెండింటిలోను విద్యాబోధ జరిగేదని, అట్టిపక్షంలో ఇప్పుడు కూడా అంతవరకు రెండుభాషలలోను విద్యాబోధ జరగకపోడానికి గల ప్రతిబంధకాలు వున్న వనడం అవశ్యమని వివరిస్తూ, యు. పి. లోని ముస్లిములకు హిందీభాష ధారాళంగా తెలుసునని పండిట్ గోవిందవల్లభపంత్ చేసిన ప్రకటనను ఖండించారు.

తదనంతరం పండిట్ హృదయనాథ్ కుంజ్రూ మాట్లాడుతూ మైనారిటీలపట్ల సుహృద్భావం ప్రదర్శించడం న్యాయంకనుక మిస్టర్ లారీ ప్రతిపాదించిన సవరణను ఆమోదించవలసిందిగా సభవారిని కోరారు. మైనారిటీల కోర్కెలను ప్రతిఘటించడం ఎంతటి ప్రమాదకరమో యూరప్ చరిత్ర తెలిసినవారందరికి విశదమేనని, అందుచేత ముస్లిములు తమ పిల్లలకు తమ మాతృభాషలో విద్యాబోధనకు అవకాశం వుండాలని కోరితే, వారి కోర్కెను నిరాకరించడం మంచిది కాదని అన్నారు

పండిట్ కుంజ్రూ మాట్లాడుతున్న సమయంలో పదే పదే "ఆదెవరు కాదన్నారు, ప్రాథమిక హక్కులలో దాన్ని చేర్చడం ఎలా సాధ్యం" అని పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ అక్కడ ప్రశ్నలు వేశారు.

ఈ సంగతి ముద్రటిస్తు స్వాతంత్ర్య భారత ప్రభుత్వ విధానాల స్వరూప నిర్ణయ సూత్రావళిలో దాన్ని చేర్చితే బాగునని అన్నాడు

అంబేడ్కర్ జవాబు

చర్చకు సమాధానమిస్తు శ్రీ అనంతశయనం అయ్యంగారి సవరణకు పండిట్ భార్గవ ప్రతిపాదించిన సవరణ సమేతంగా తాను ఆమోదించగలనని డాక్టర్ అంబేడ్కర్ అన్నారు.

మిస్టర్ ఐచ్. హెచ్. లారీ ప్రతిపాదించిన సవరణ, చర్చలో ముసాయిదాసంఘంపై కొందరు చేసిన విమర్శలనుగురించి ముచ్చటిస్తూ, ఈ సూత్రంలో మైనారిటీ అనేపదం విస్తృతమైన అర్థంలో ప్రయోగించబడిందని, అల్పసంఖ్యాకుల సంస్కృతిరక్షణకూడా ఇందులో ఒక విభాగమని డాక్టర్ అంబేడ్కర్ అన్నారు.

కొందరు మద్రాసు రాష్ట్రవాసులు బొంబాయి వెళ్ళి అక్కడ కాపురంపెట్టినప్పుడు, కొందరు ...

సూయజ్ కెనాల్ కంపెనీపై ఈజిప్ట్ దావా చెయ్యవచ్చు

క్రొత్త కంపెనీ చట్టం

అమలు జరపడంలో వివాదం

కెయిరో, డిసెంబర్ 7—

క్రొత్త కంపెనీ చట్టంప్రకారం తన డైరెక్టర్లలో నూరింట 40 మందిని ఈజిప్షియనులనుంచే ఎన్నుకోవలసినదిగా ఈజిప్షియన్ ప్రభుత్వం సూయజ్ కెనాల్ కంపెనీని ఆదేశించవచ్చునని ఈజిప్టు వాణిజ్య పరిశ్రమలశాఖామంత్రి మూసోద్దోక్ రియాద్‌బే అన్నాడు.

ఈ కంపెనీ యాజమాన్యంలో బ్రిటన్‌కుకూడా కొంతభాగం వుంది.

...

ఇండియా ఖరీదుచేసిన యుద్ధనౌకలకు కొత్త పేళ్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

ఇండియా ప్రభుత్వం ఖరీదుచేసిన ... రిడేట్, ... అనే మూడు డిస్ట్రాయర్లకు బ్రిటన్‌నుంచి ... రాజపుత్ ... అని ... ప్రభుత్వం దేశరక్షణ శాఖామంత్రివర్గం నేడుప్రకటించింది. వీటికి ఈ క్రొత్త పేళ్ళు, వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ మూడు నౌకలను రాయల్ ఇండియన్ నౌకాదళానికి అప్పగించబడిన వెంటనే అమలులోకి వస్తాయి. ఈ మూడు నౌకలు 1942 లో నిర్మించబడినవి, ఒక్కొక్కదాని బరువు 7,700 టన్నులు. వీటిలో ఆధునిక ఆయుధ విశేషాలతోసహా రాడర్ పరికరాలు, జలాంతర్గామి రక్షణ ఏర్పాట్లు కలవు.

బొంబాయి ఓడరేవులో సమ్మె

బొంబాయి, డిసెంబర్ 8—

తమ నాయకులను సోమవారంనాడు రాత్రి అరెస్టుచేసినందుకు నిరసనగా బొంబాయిలోని 16,000 మంది ఓడరేవు కార్మికులు ప్రారంభించిన సమ్మె నేడుకూడా జరుగుతున్నది. రేవు ఉదయం 7-30 గంటలలోగా కార్మికులు తమ పనులకు రానిసందర్భంలో వారిపేర్లు కార్మికుల లిస్టునుంచి తొలగింపబడతవని రేవు అధికారులు ప్రకటించారు.

బొంబాయి ఓడరేవు కార్మిక సంఘం కాబూకా అయిదుమంది సభ్యులతో మిస్. మణిబెన్ కారా అధ్యక్షత కింద అత్యవసర కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీ నేటి మధ్యాహ్నంలోగా ఏదో ఒక నిర్ణయం చేస్తుంది. ఈ నిర్ణయం నేటి సాయంకాలం జరుగు రేవు కార్మికుల సర్వసభ్య సమావేశంలో ఆమోదించవలసి వున్నది కూడా.

"జనవరి 29, 30 తేదీలలో ఆప్టే ఢిల్లీలో లేడనే సాక్ష్యం కల్పితం": గాంధీజీ హత్యకేసులో ప్రాసిక్యూటర్ వాదం

న్యూఢిల్లీ, డిసెంబరు 8—

గాంధీజీ హత్యాభియోగ విచారణలో ప్రాసిక్యూటర్ దఫ్తరీ నేడుకూడా అర్గ్యుమెంట్సు చెప్పారు. ముద్దాయిలపై అనేకమంది సాక్షులు కోర్టులో చెప్పిన సాక్ష్యాన్ని కోర్టువారికి వివరించారు. నథూరాంగోడ్సే హంతకుడేగాక, కుట్రదారు అనికూడా ప్రాసిక్యూటర్ దఫ్తరీ విన్నవించారు.

...

గాంధీజీ ప్రార్థన సమావేశం దగ్గర పేల్చి అరెస్టు కావాలని నిర్ణయించుకొన్నాననికూడా మదన్‌లాల్ చెప్పారు. అరెస్టు అయిన తరువాత గాంధీజీని కలుసుకొని హిందూ శరణార్థుల ఇక్కట్లు చెప్పాలని అనుకొన్నాడట. ప్రమాదకరమైన పనిచేసి అరెస్టు కావాలని ...

నారాయణ ఆప్టే

...

"జనవరి 31 వ తేదీన బొంబాయిలో తాను జహ్నాదాస్ మెహతాను కలుసుకున్నానని చెప్పారు. అయితే జహ్నాదాస్ మెహతాను సాక్షిగా ఎందువలన పిలిపించలేదు. తగిన సాక్షి వున్నప్పుడు కోర్టుకు పిలిపించాలి. అలాంటిది జరగనప్పుడు దాని అంతర్యం ఏమిటో కోర్టువారు నిర్ణయించాలి"

"ఆప్టేదగ్గర అనేక రైల్వేటిక్కట్లు వున్నవని మరొక ఆధారం చెప్పబడింది. ఈ టిక్కట్లు అన్నీ ఒకేదఫా సేకరించారని ఋజువుచేస్తూ ప్రాసిక్యూషన్ సాక్షులు సాక్ష్యం చెప్పారు. ఒకవేళ జనవరి 30 వ తేదీన వీరు ఢిల్లీలోవున్నా, 31 నాటికి విమానంమీద బొంబాయి రావచ్చునుకదా! అయితే ఆ టిక్కట్లు ఎలా వారిదగ్గర మిగిలివున్నవో ప్రాసిక్యూషన్‌వారు వివరించవలసిన అవసరంలేదు. అదీగాక ఒకవేళ బొంబాయి లోకల్ రైల్వే టిక్కట్లు వీరిదగ్గరవున్నా. 30, 31 తేదీలలో వీరు బొంబాయిలోనే వున్నారని నమ్మడానికి వీలులేదు."

"ఆప్టేదగ్గర ఎనిమిది, కర్కరేదగ్గర 18 టిక్కట్లు, వారిని అరెస్టుచేసినప్పుడు వస్తుబడినవి. వీటన్నింటిమీద జనవరి 30 వ తేదీ ముద్రించబడివుంది. తాము 30, 31 తేదీలలో బొంబాయిలోని అనేకమంది స్నేహితులను కలుసుకోడానికి అనేక ప్రాంతాలలో తిరిగినట్లు ఋజువు చేసుకోడానికేగదా ఈ టిక్కట్లు భద్రపరచడం! తమకు కావలసిన సాక్ష్యానికి తగిన ఆధారంకోసం ఇవన్నీ సేకరించడం జరిగింది ఇదేవిధంగా ఒక టెలిగ్రాం కాపీ, నథూరాంగోడ్సే వ్రాసిన లేఖనుకూడా సాక్ష్యంకోసం ఆప్టే సేకరించాడు. కనక తనకేమీ తెలియదనడానికి తగిన సాక్ష్యంకోసం ఈ ఏర్పాట్లు ముందుగానే చేసుకొన్నారు."

"న్యూఢిల్లీనుంచి జనవరి 30 వ తేదీన నథూరాంగోడ్సే తన ఫోటోతో ఒక ఉత్తరం, ఆపేపేర హిందూరాష్ట్ర ఆఫీసుకు ఒకటి, పూనాకుటి ఎడ్రసుకుఒకటి, లేఖలువ్రాశాడని ఆప్టే చెప్పాడు ఇతరులకుకూడా ఇలాగే తాను తన ఫోటో పంపినట్టు గోడ్సే తన లేఖలో వ్రాశాడు. అయితే మరె వ్యరూతమకు గోడ్సే ఫోటో పంపించాడని చెప్ప దానికి కోర్టుకురాకపోవడానికి కారణం ఏమిటి? గోడ్సే ఫోటో మాదగ్గర వుండగా పోలీసులు వచ్చి కున్నారని ఒక్కరుకూడా సాక్ష్యం చెప్పకపోవడానికి కారణం ఏమిటి? ఆ లేఖ ముఖ్యమైనదని ఆప్టే అనుకున్నా, అది తనదగ్గరే ఎందువలన వుంచుకోలేదు. కనక ఆ లేఖను మరొకరిదగ్గర భద్రపరచి తాను నిర్దోషినని ఋజువుచేసుకోడానికి తగిన ఆధారాలకోసం ప్రయత్నాలు చేశాడన్న మాట."

"ఆ ఫోటో చాలాకాలంకిందట ఎవరో తీశారని పోలీసు ఫోటోగ్రాఫరు సాక్ష్యం చెప్పాడు. కాని జనవరి నెలలోనే అది తీయబడిందని గోడ్సే అంటున్నాడు. కాని ఫోటోగ్రాఫరు సాక్ష్యం నిజమని కోర్టువారు నమ్మితే, ఆప్టే వాఙ్మూలం అబద్ధమని తేలుతుంది. అదీగాక ఆ లేఖమీదవున్న పోస్టల్‌ముద్ర జనవరి 30 వ తేదీని కాదని నా నమ్మకం. ఒక కథను కల్పించడానికి ముందుగానే ఎవరైనా ఈ లేఖ వ్రాసివుంచాలి లేదా ఒక కథను ఋజువు చేయడానికి పంపించి వుండాలి."

మదన్‌లాల్

మదన్‌లాల్‌మీద వున్న కేసును గురించి వివరిస్తూ ఇలా అన్నారు:—

"జనవరి 20 వ తేదీన తాను ఢిల్లీలో వున్నానని, బాంబును పేల్చానని మదన్‌లాల్ అంగీకరిస్తున్నాడు. అయితే జనవరి 20 వ తేదీన హ్యూ ఢిల్లీలోని శరణార్థుల శిబిరంలో బాగ్డేతనకు కలుసుకొని తాను ఎవరో తెలుసుకోనకుండా చర చెప్పకుండా బాంబులు ఇచ్చాడని కూడా మదన్‌లాల్ ...

"గోపాల్ గోడ్సే కేసును గురించి ఇలా అన్నాడు:—

"జనవరి 19, 20 తేదీలలో తాను ఢిల్లీలోలేనని తన స్వగ్రామంలోవున్నానని గోపాల్ గోడ్సే చెబుతున్నాడు. దీనికి తగినసాక్ష్యం ఏదీ కోర్టులో చెప్పించడం జరగలేదు. కాగా 19, 20 వ తేదీన మదన్‌లాల్ న్యూఢిల్లీలో వున్నాడని, బాంబు ప్రయోగం సందర్భంలో ప్రార్థనసమావేశందగ్గర వున్నాడని ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పారు.

వినాయక సావర్కార్

వినాయక దామోదర సావర్కార్ కేసును గురించి వివరిస్తూ, సావర్కార్ రాజకీయ కార్యక్రమాన్ని వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు:—

"జనవరి 14 వ తేదీ సాయంకాలం గోడ్సే, ఆప్టే, సావర్కార్ సదన్‌కు వెళ్లారనడానికి తగిన సాక్ష్యం వుంది. తరువాత గోడ్సే, ఆప్టే, బాగ్డేలు, మందుగుండు సంచితోసహా సావర్కార్ సదన్‌కు వెళ్ళారు. మదన్‌లాల్‌ను హుషారు చేయడానికి ఏదర్శనంగా డాక్టర్ జైన్ సాక్ష్యంవుంది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ, సుహ్రావర్దీలను రఫా చేయాలని సావర్కార్ నిర్ణయించినట్టు ఆపని తాము చేయవలసిందని ఆజ్ఞాపించినట్టు జనవరి 15 వ తేదీన ఆప్టే, బాగ్డేతో చెప్పినట్టు సాక్ష్యంవుంది. సావర్కార్ అంతిమ దర్శనం చేసుకోవాలని జనవరి 17 వ తేదీన గోడ్సే చెప్పారు, గోడ్సే, ఆప్టేలకు సావర్కార్‌తో వరిచయం వున్నదని ఋజువుచేయడానికి కావలసినన్ని లేఖలు వున్నవి. జనవరి 17 వ తేదీన సావర్కార్ "విజయీభవ" అని గోడ్సే, ఆప్టే, బాగ్డేను దీవించి పంపినట్టుకూడా సాక్ష్యంవుంది."

'గాంధీజీకి నూరేళ్లు నిండినవని సావర్కార్ జ్యోతిషం చెప్పాడని ఆప్టే అన్నట్లు సాక్ష్యం వుంది. ఢిల్లీలోని హిందూమహాసభ భవనంనుంచి సావర్కార్ కార్యదర్శికి బొంబాయికి ట్రంక్ కాల్ బుక్ చేయబడిందని ప్రాసిక్యూషన్ సాక్షులు ఋజువు చేశారు. సావర్కార్ ఇంటిలో పట్టుబడిన లేఖలనుబట్టి సావర్కార్, గోడ్సే, ఆప్టేల సంబంధం ఎటువంటిదో ఋజువు అవుతున్నది."

డాక్టర్ పర్చూరే

డాక్టర్ పర్చూరే కేసును గురించి ఇలా అన్నారు:

"డాక్టర్ పర్చూరే గ్వాలియర్ మేజిస్ట్రేటు ముందు తన నేరాన్ని ఒప్పుకుంటూ వాఙ్మూలం ఇచ్చారు. ఆ వాఙ్మూలాన్ని కోర్టువారు అంగీకరించాలి."

ఆ వాఙ్మూలం ఎలా తీసుకోబడింది, దానిలో వివరించబడిన నేరాలను గురించి కోర్టువారు వివరంగా విచారించాలి. న్యాయశాస్త్రంప్రకారం ఆ వాఙ్మూలం తీసుకోబడిందని కోర్టువారు నమ్మితే, ఆ వాఙ్మూలాన్ని పర్చూరే స్వయంగా ఇచ్చినట్టు భావించాలి. అప్పుడు డాక్టర్ పర్చూరే వాఙ్మూలాన్ని ధృవపరచవలసిన అవసరంకూడాలేదని గౌరవ కోర్టుకు విజ్ఞప్తిచేస్తున్నాను."

"అయితే ఆ వాఙ్మూలాన్ని తాను స్వయంగా ఇంకొకరి ఇవ్వలేదని, నాయకత్వ రీత్యా అది సరైనదికాదని కోర్టులో పిటీషన్ పెట్టబడింది. ముద్దాయి వాఙ్మూలాన్ని కోర్టులో రికార్డుచేయాలి అత్యవసర పరిస్థితులలో మేజిస్ట్రేటు స్వయంగా తీసుకోవచ్చు. అయితే పోలీసు చెప్పుతున్నది చెప్పవలసినస్థితిలో అప్పుడు పర్చూరే వున్నాడని పేర్కొనబడింది ఇది కూడా నిజంకాదు, తాను చెప్పవలసినది సరిగా చెప్పలేని స్థితిలో వున్నట్టు పర్చూరే అప్పుడు గ్వాలియర్ మేజిస్ట్రేటుకు చెప్పారు."

"జనవరి 27 వ తేదీన తన ఇంటికి ఇద్దరు వచ్చారని, ఢిల్లీలో ఒక హత్యచేయడానికి తమకు కొంత రివాల్వరు కావాలని అడిగారని పర్చూరే తన వాఙ్మూలంలో అప్పుడుచెప్పారు. కనుక గోడ్సే, ఆప్టేలతో తనకు సంబంధంవున్నదని, కుట్రలో తనకు భాగంవున్నదని స్పష్టంగా అంగీకరించారన్న మాట."

"తాను గ్వాలియర్ సంస్థాన వాస్తవ్యుడు ... జన్మించి, అక్కడే విద్యాభ్యాసంచేసి గ్వాలియర్ సంస్థానంలో ఉద్యోగం చేయడానికి వెళ్ళాడని, ఆయన గ్వాలియర్‌లో వుండగానే డాక్టర్ పర్చూరే జన్మించినప్పటికీ, బ్రిటిష్ ఇండియా వాస్తవ్యుడుగానే పరిగణించబడడాదని అన్నారు.

డాక్టర్ పర్చూరేకంద్రి గ్వాలియర్ మహారాజుకు భక్తిప్రపత్తులు కలిగివున్నప్పటికీ, ఆయన తన జాతీయతను కోల్పోవని, మరొక మతం పుచ్చుకోవడం, లేదా కోర్టులో తనజాతీయతను మార్చుకొన్నట్టు ప్రకటించడం అయినా జరగాలనిఅంటూ సదాశివ గోపాల్ పర్చూరే అలాంటిదికూడా చేయలేదు గనక ఆయన బ్రిటిష్ ఇండియావాస్తవ్యుడేననీకాగా గ్వాలియర్‌కు వలస వెళ్ళాడని ఉద్ఘాటించారు.

మద్రాసు వార్తలు

చెన్నపురిలోని క్షయరోగనివారక సంఘం వారు బి. సి. జి. వాక్సిన్ ఉపయోగం సందర్భంలో చేసిన సూచనలననుసరించి నాలుగు వైద్యాలయాలను నెలకొల్పడానికి, కొందరికి శిక్షణ యివ్వడానికి కార్పొరేషన్ కమిషనర్ శ్రీ సి. నరసింహంగారు సిటీ కౌన్సిల్‌కు కొన్ని ప్రతిపాదనలు చేశారు. పైసూచనలను అమలుపరచడానికి కయ్యేఖర్చును ప్రభుత్వం, కార్పొరేషన్ చెరిసగం భరిస్తుంది. కమిషనర్ చేసిన సూచనలను అమలు పరచడానికి 38,008 రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది.

• • •

రాయపురంలో శ్రీ సేవాసదనానికి భవనగృహోత్సవం (మద్రాస్ గవర్నర్ సతీమణి) మంగళవారం పాయంకాలం ప్రారంభోత్సవం చేసింది.

• • •


మంగళవారం పురయం సెంట్రల్ స్టేషన్ చేరిన కలకత్తా మెయిల్ మూడవ తరగతిపెట్టెలో దాదాపు 40 తులాల గంజాయిని పోలీసులు కనుగొన్నారు.

కలకత్తా 310 మైళ్ళ దూరాన వేయ వేరుల కామన హూమి కంపించినట్లు అబ్జర్వేటరీలోని సీస్మోగ్రాఫ్ యంత్రం సూచించింది.

పరిగణింపబడాదని, అదిగాక డాక్టర్ పర్చూరే తండ్రి బ్రిటిష్ ఇండియాలో జన్మించారు, కనుక డాక్టర్ పర్చూరేకూడా బ్రిటిష్ ఇండియా వాస్తవ్యుడే."

ఇంతలో కోర్టు సమావేశం మరునాటికివాయిదా వేయబడింది.

...



నెల్లూరు జిల్లాలో రాజకీయ బాధితులకు భూముల మంజూరు

సలహాసంఘ సమావేశం

నెల్లూరు, డిసెంబరు 7—

నెల్లూరుజిల్లా రాజకీయ బాధితుల సలహాసంఘ సమావేశం నిన్న ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీ యస్. ఎ. ఆళ్వార్యంగారి అధ్యక్షతను జరిగింది.

రాజకీయ బాధితులు శ్రీయుతులు పాటూరు సుబ్బరామయ్య, పాటూరు వరకురాం, కనుపర్తి వెంకటసుబ్బయ్య, చెక్కి కోటయ్య, కాటంరెడ్డి పేరారెడ్డి, మహమ్మద్ ఖాశింసాహెబ్, కనుపూరు వెంకురెడ్డి తిప్పారెడ్డి, యలమందారెడ్డి, రామిరెడ్డి, బంటేరు వరదారెడ్డి, శ్రీమతి దేగా సీతమ్మగార్లకు భూములు మంజూరుచేశారు. ఇప్పటికి సుమారు 60 మంది రాజకీయ బాధితులకు భూములు మంజూరు చెయ్యబడ్డాయి. మరొక 300 మందికి భూములను మంజూరు చెయ్యవలసివున్నట్లు తెలుస్తున్నది.

పని చురుకుగా జరగడం నిమిత్తం ఒక తహసీల్‌దారును, ఒక రెవిన్యూ ఇన్స్‌పెక్టరును, ఒక సర్వేయరును ప్రత్యేకంగా నియమించవలసిందని సలహాసంఘంవారు ప్రభుత్వాన్ని కోరారు.

మంజూరు చెయ్యబడ్డ భూములను యింతవరకు ఆక్రమించుకొనివున్న ఆసాములకు బి. మెమోలు 6, 7 నెంబరు నోటీసులు వెంటనే యివ్వవలసిందనివారు డిప్యూటీ కలెక్టర్లనుకోరినట్లు తెలుస్తున్నది. కోవూరుతాలూకాలో పవ్వేరు అడివిని, కొత్త వంగల్లు అడవిలో, సాగుబడికి లాయకీ అయిన 340 యకరాలలో, 60 యకరాలు పడియారాలకు వదలి, మిగిలినభాగాన్ని రాజకీయబాధితులకు ప్రత్యేకించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

నెల్లూరుజిల్లా రాజకీయబాధితుల సంఘంవారు, కోవూరుతాలూకా అల్లూరు ప్రాంతపు ఏరియాలో నేరస్థజాతులకు ప్రత్యేకింపబడిన 1,600యకరాలు, భూనాధులకు ప్రత్యేకింపబడిన 800 యకరాలలో వారు స్వంతంగా సాగుచేస్తున్న భూమి 700 యకరాలకు లోపుగానే వుంటుందనీ, మిగిలిన ప్రాంతంలో కొంత భాగం, రైతులు కౌలుకు చేస్తున్నారని, కొంత భాగం సాగుకాక బీడుగా వున్నదని తెలియజేస్తూ, నేరస్థజాతులు, యానాదులు స్వంతంగా చేస్తూవుండే భూములుమాత్రం వారికి వదలి, మిగతా భూమినంతా రాజకీయ బాధితులకు మంజూరు చేయించవలసిందని సలహాసంఘంవారిని రాజకీయ బాధితులు కోరినట్లు తెలుస్తున్నది. మంజూరుచెయ్యబడ్డ భూముల విషయంలో, రైతులు తెలియని ఆశేపణలు తెలుపుతూ, రాజకీయ బాధితుల అధీనం కాకుండా ఆటంకపరుస్తున్నందున ఆశేపణలు చెల్లకుండా ఏర్పాటు చెయ్యవలసిందని వారు కోరారు.

ఇంతవరకు అయిదారుగురికి తప్ప మిగతా రాజకీయ బాధితులకు భూములు స్వాధీనం కాలేదని తెలుస్తున్నది.

కంట్రోల్సుపట్ల నిరసన

కంభంసభలో తీర్మానం

(మన విలేఖరి)

కంభం, డిసెంబరు 8—

కంభం, ఉప్పలపాడు, కొనగోండాపల్లి, వ్యాపారుల సమావేశం నిన్న యిక్కడ ఆంధ్రరైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది.

'స్థానిక పంచాయితీబోర్డు అధ్యక్షులు' శ్రీ సుబ్బరత్నంగారు అధ్యక్షులను సభకు ఎరుకపరచారు. తరువాత తాలూకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యాం. వి. యస్. గుప్తగారు సభను ప్రారంభిస్తూ, కంట్రోల్సువల్ల కలిగిన నష్టకష్టాలను తెలియజేశారు.

అధ్యక్షులు ప్రసంగిస్తూ కంట్రోల్సు పుట్టు పూర్వోత్తరాలను, కంట్రోల్సువల్ల కలిగిన పరిణామాలను, వివరించారు. ఈ సందర్భంలో ఆయన కాంగ్రెస్‌వాదులలో కలిగిన నైతికపతనాన్ని విమర్శించారు.

కంట్రోల్సువల్ల కలుగుతున్న అనర్థాలను తొలగించడానికి ఆయన ప్రభుత్వానికి దిగువ సూచనలు చేశారు: ధాన్య సేకరణ, పంపిణీలను పూర్తిగా ఉత్పత్తి కొనుగోలుదారుల సహకార సంఘాలకు అప్పగించాలి. ఏపరిస్థితులలోనూ, గుత్తవ్యాపారం వ్యక్తుల కివ్వరాదు. నూలు పంపకం యావత్తు చేనేత సహకార సంఘాలకు అప్పగించాలి.

మెట్టధాన్యాల ధరలు 1947 సంవత్సరంనాటి కంటే 100 కి 75 వంతులు పెంచాలి.

మిగులు ధాన్యంలో సగం ప్రభుత్వం కొనుగోలుచేసి, మిగతా ధాన్యాన్ని, గ్రామాలలోని పేదలకు సహకార సంఘాలద్వారా పంపిణీ చేయించాలి.

రైతులకు అవసరమైన ఏరువులు, విత్తనాలు, కిరసనాయిలు, సిమెంటు, గుడ్డ, వ్యవసాయ కొరముట్లు మున్నగు వస్తువులను కంట్రోల్ ధరలకు చాలినంతగా సరఫరా చెయ్యాలి.

కంట్రోల్సుపట్ల అసమ్మతి తెలియజేస్తూ తీర్మానం చేశారు.

తరువాత శ్రీయుతులు రామసుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరాపూరి పుల్లయ్య, సమావేశకర్త భోగనాధుని భలమయ్యగార్ల వందన సమర్పణతో సభ ముగిసింది.

తాడిపత్రికి ఆరోగ్యశాఖామంత్రి ఆగమనం

తాడిపత్రి, డిసెంబరు 7—

మద్రాసు ప్రభుత్వం ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎ. బి. శెట్టి కర్నూలుజిల్లా పర్యటన కార్యక్రమం ముగించుకొని, ఈ గ్రామానికి వచ్చారు. జిల్లా ఆరోగ్యశాఖాధికారి, నంద్యాలమునిసిపల్ వైస్ చెయిర్మెన్ శ్రీ పివ్వర్తి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్. ఎ.) గారు మంత్రితోపాటు వచ్చారు. ఉదయం తాడిపత్రి మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎ. శంకరయ్యగారు మంత్రికి స్వాగతం చెప్పారు. తాడిపత్రి మునిసిపల్ పరిపాలనను గురించి ఆరోగ్యపరిస్థితులను గురించి మంత్రి అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మంత్రి రేషనింగ్ డిపోలోని బియ్యం పరిశీలించారు. తరువాత మంత్రి బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసుకు వెళ్లారు.

చెన్నరాష్ట్రానికి ధాన్యాదుల కేటాయింపు: జనవరి నెలకు 18,000 టన్నులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

జనవరినెలకు కేంద్రప్రభుత్వం వివిధరాష్ట్రాలకు 3,81,000 టన్నుల ఆహార ధాన్యాలను సరఫరాచెయ్యాలని నిర్ణయించబడింది. ఇందులో 92,000 టన్నులు బొంబాయికి, 18,000 టన్నులు చెన్నరాష్ట్రానికి కేటాయించబడినాయి.

1949 వ సంవత్సరంలో 20 లక్షల టన్నుల బియ్యం, 10 లక్షల టన్నుల ఇతర విధములైన ఆహార ధాన్యాలు కొరత కాగలవని అధికారకంగా అంచనా వెయ్యబడింది. అందువల్ల ఆహారధాన్యాలపై తిరిగి పూర్తిగా కంట్రోల్ విధించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే ఫిబ్రవరి మాసాంతానికి, పట్టణవాసులైన 7 కోట్ల ప్రజలకు రేషనింగ్ ప్రకారమే ఆహారధాన్యాలు సరఫరా చెయ్యబడుతవి.

ప్రస్తుత ప్రణాళిక ప్రకారం బొంబాయి రాష్ట్రంలో రేషనింగ్ కార్యక్రమం ఫిబ్రవరినాటికి సమాప్తమవుతుంది. చెన్నరాష్ట్రంలో ఈ సంవత్సరాంతానికి, బీహార్ రాష్ట్రంలో వచ్చే ఫిబ్రవరి మాసాంతానికి, ఈకార్యక్రమం పూర్తి కాగలదట. పంజాబ్, బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో, మాత్రం ఇప్పుడు కంట్రోల్ అమలులోలేని ఇతర ప్రాంతాలలో కూడా త్వరలోనే కంట్రోల్ అమలుపరచబడుతుంది.

పల్లె ప్రాంతాలలో ఏవిధంగా రేషన్‌ను అమలు పరచాలో, ఎంత వరకు అమలు పరచాలో నిర్ణయించుకొనే బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలివెయ్యబడింది.

ఈ సంవత్సరం 8,85,000 టన్నుల బియ్యాన్ని ఇండియా దిగుమతి చేసుకొన్నది. కాని, బర్మాలోని రాజకీయ, ఆర్థిక పరిస్థితులవల్ల ఎక్కువగా బియ్యం దిగుమతులు సాధ్యపడగలవని తోచడం లేదు. అయితే, ప్రస్తుత విపరీత పరిస్థితుల దృష్ట్యా ప్రపంచ ఆహారసంస్థ ఇండియాకు ఎన్ని టన్నుల ఆహారధాన్యాలను కేటాయించగలదో త్వరలోనే ప్రకటించబడగలదు.

ఉన్న సరకును జాగ్రత్తగా వినియోగించుకొంటూ, వివిధరాష్ట్రాలకు సముచితంగా పంపకమయ్యేటట్లు చేసేనిమిత్తం ఆయా రాష్ట్రాలలో జరిగిన ధాన్యసేకరణనుబట్టి, వాటివాటి అవసరాలనుబట్టి ఏ నెలకు ఆనెల ఆహారధాన్యాలను కేటాయించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

నవంబర్ నెలలో ఇండియా 2,28,750 టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొన్నది. డిసెంబర్ నెలలో 8,81,000 టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనవచ్చునని అంచనా వెయ్యబడింది. నవంబర్ నెల దిగుమతులలో 57,400 టన్నులు బియ్యం, డిసెంబర్‌లో 56,900 టన్నుల బియ్యం దిగుమతి చేసుకోబడవచ్చునట. మొత్తానికి డిసెంబర్ నెలలో అమెరికా 1,50,000 టన్నుల ఆహారధాన్యాలను, అర్జెంటీనా 86,200 టన్నులను, ఆస్ట్రేలియా 51,100 టన్నులను ఇండియాకు పంపవచ్చు. వీటిలో 1,12,500 టన్నులు బొంబాయిరేవుకే చేరుకొంటవి.

ఇప్పటి అంచనాలనుబట్టి 1949 వ సంవత్సరంలో ఆహారధాన్యాల దిగుమతుల నిమిత్తం ఇండియా 100 కోట్ల రూపాయలను వ్యయపరచవలసి వుంటుంది.

ప్రజా సహకారానికి శ్రీ జయరామ్‌దాస్ విజ్ఞాపన

బొంబాయి, డిసెంబర్ 8—

ఆహారపదార్థాలపై కంట్రోల్ విధానం సఫలప్రదం, జయప్రదం అయ్యేటట్లు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ నేడొక విజ్ఞప్తి చేశారు.

ఆహారధాన్యాల, నూనెవిత్తుల వర్తకుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ జయరామ్‌దాస్ ఇలా అన్నారు:

"ఆహారపదార్థాలకొరకు అమెరికా, ఆస్ట్రేలియా, ఈజిప్టు, టర్కీ మున్నగు విదేశాల వెంట ఇండియా జోలిపుచ్చుకొని తిరగడం ఇండియా ప్రభుత్వానికి, ఇండియా ప్రజలకు కూడా సిగ్గుచేటు, కాని ఆహారపదార్థాలకొరత యేర్పడ్డందుకు మన మెవరినీ నిందించలేము. మనకు స్వాతంత్ర్యం సిద్ధించి సంవత్సరం మాత్రమే అయింది. ఆహారం విషయంలో మన దేశాన్ని స్వయం సమృద్ధం చెయ్యడానికి మన పాలకులు ఎన్నడూ తీవ్రంగా ప్రయత్నించలేదు.

"రాబోయెడు సంవత్సరాలలోగా ఆహారపదార్థాల విషయంలో ఇండియాను స్వయంసమృద్ధం చెయ్యడం సంభవమని ప్రభుత్వం ఆశిస్తున్నది. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచీ జాతీయ ప్రభుత్వం ఎన్నో విషమ సమస్యలను పరిష్కరించవలసి వచ్చింది. ఆహార సమస్య అందులో ఒకటి మాత్రమే. ఆహారపదార్థాల కొరతను తీర్చడంలో దేశభక్తి యుతులైన వ్యాపారస్థుల అనుభవంతోపాటు దేశంలో కల సాధనసంపత్తిని యావత్తు పూర్తిగా వినియోగించుకొంటాము.

"భోజ్యములైన ఆహారపదార్థాల ఎగుమతుల విషయంలో వ్యాపారస్థులు తమ దృక్పథాన్ని మార్చుకోవాలి. మన ప్రజల ఆరోగ్యానికి అవసరమైనవాటిని, వుపయుక్తం కాగలవాటిని వ్యాపారస్థులు ఎగుమతి చేసుకోకూడదు. మన ఎగుమతి వ్యాపారం ఇండియా శ్రేయస్సుకు భంగకరం కాకూడదు ఇండియాకు తెలకపిండి నేడు ఎంతో అవసరమైవుండగా దానిని ఎగుమతి చెయ్యడానికి పర్మిట్లను యివ్వవలసిందని కొందరు వర్తకులు కోరడం శోచనీయం."

అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి ధనసహాయం

బొంబాయిలో ఆహారశాఖామంత్రుల చర్చ

పూనా, డిసెంబర్ 8—

భూములను వ్యవసాయ యోగ్యంచేసేనిమిత్తం రాష్ట్రప్రభుత్వాలు తలపెట్టినప్రణాళికలను త్వరగా అమలుపరచడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి ధనసహాయం కోరే విషయమై చర్చించడానికి వివిధరాష్ట్ర ప్రభుత్వాల ఆహారశాఖ మంత్రులు, వ్యవసాయశాఖ కార్యదర్శులు శనివారంనాడు బొంబాయిలో సమావేశం కానున్నారు. ప్రస్తుతం బొంబాయిలోనేవున్న ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారట.

భూములను వ్యవసాయ యోగ్యంచేసేనిమిత్తం సభ్య దేశాలకు అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి ధన సహాయం చెయ్యబడవచ్చు. ఈ సమావేశంలో జరిగే చర్చలదృష్ట్యా ఇండియాప్రభుత్వం ఋణం కోరుతుంది.

ఈ సందర్భంలో వివిధరాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ప్రణాళికలు అధికాహారోత్పత్తికి మాత్రమే కాక ఇలా చదునుచెయ్యబడే భూములమూలంగా కర్షకులకు బ్రతుకు తెరువు కల్పించడానికికూడా వుపకరిస్తవి.

కంభంలో పంటకొరత

ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి

కంభం, డిసెంబర్ 8—

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"కంభం చెరువుక్రింద ఈసంవత్సరం ఒకకారు మాత్రమే పండినది. చాలినంతగా నీరు లేనందున రెండవపైరు పెట్ట వీలు కలుగలేదు. మొదటికారు పంటధాన్యాన్ని, రెండవకారుకు కూడా నిలువ వుంచుకోవలసిన అవసరం కలదు. ఇప్పుడున్న మిగులు ధాన్యాన్ని సేకరించి, తరువాత రేషన్ కార్డులు యివ్వడంకంటె, రెండవకారుకు, వ్యవసాయ ఖర్చులకు, సొంత వినియోగానికి సరిపోగా మిగిలిన ధాన్యాన్నిమాత్రమే సేకరించడం యుక్తం. లేకున్న సేకరణ నిలుపుదల చెయ్యడం ఉచితం. ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాలలో ఎనిమిదణాల పంటమాత్రమే పండినది ధాన్య సేకరణకు పూనుకోడానికిముందు ఈ పరిస్థితులను గమనించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్

మరికొన్ని స్థాయి సంఘాలకు సభ్యుల ఎన్నిక

మద్రాసు, డిసెంబర్ 8—

నిన్న సాయంకాలం జరిగిన మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మరికొన్ని స్థాయి సంఘాలకు సభ్యులు ఎన్నుకోబడ్డారు. మేయర్ శ్రీ ఎస్. రామస్వామి నాయుడుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆర్థిక స్థాయిసంఘం, పట్టణాభివృద్ధి స్థాయి సంఘం, వర్క్సు స్థాయి సంఘాలకు పోటీ జరుగగా క్రిందిసభ్యులు ఎన్నుకోబడ్డారు.

ఆర్థిక స్థాయిసంఘం:— శ్రీ ఎమ్. రాధాకృష్ణపిళ్లె, శ్రీ ఎ. దొరైరాజ్, మిస్టర్ కె. మహమ్మద్ ఇబ్రహీం, మిస్టర్ ఎస్. ఎ. సి. పి. అంథోనీ పిళ్లె, శ్రీ వి. మునుస్వామి, ఎ. ఆర్. బి. అబాలి, అబ్దుల్ హమీద్ ఖాన్.

పట్టణాభివృద్ధి స్థాయిసంఘం:

శ్రీ పి. బాలులింగ మొదలియార్, మిస్టర్ పి. హెచ్. సిబ్బతుల్లా, శ్రీ వి. దేవరాజులుచెట్టి శ్రీ ఎమ్. ఎస్. రత్నవేలు, మిస్టర్ ఎమ్. హెచ్. కాశిమ్‌సేట్, మిస్టర్ ఎస్. ఓ. స్టూవర్టు, శ్రీ యస్. తిరువేంగడ నాయకర్.

వర్క్సు స్థాయిసంఘం:

శ్రీ ఎస్. జీవరత్నం, శ్రీ సత్రశాల వెంకటాం, మిస్టర్ జి. ఏ. అబ్దుల్ ఖాదర్, శ్రీ ఎ. ఎమ్. సంబంధం, మిస్టర్ ఎమ్. అహమ్మద్ మొహిద్దీన్, శ్రీ డి. కె. కన్నప్పర్, శ్రీ పి. ఆర్. నమ్మాళ్వార్.

మద్రాస్ యునైటెడ్ క్లబ్ రజతోత్సవాలు

మద్రాసు, డిసెంబర్ 8—

మద్రాసు యునైటెడ్‌క్లబ్ రజతోత్సవాలకు గవర్నర్ శ్రీ కృష్ణకుమార్ సింహజీ (భావనగర్ మహారాజా) నేడు ప్రారంభోత్సవం జరిపారు ఈ వుత్సవాలు మూడురోజులు జరుగుతవి.

క్లబ్బు జయప్రదంగా తన కార్యక్రమాలను నిర్వహించాలనికోరుతూ సర్ సి. పి. రామస్వామిఅయ్యర్ ఒక సందేశం పంపారు.

స్వతంత్ర భారతంలో క్లబ్బులకు ఉజ్వల భవిష్యత్తుకలదని. విభిన్నవర్గాలవారు, వివిధ మతాలవారు కలిసిమెలిసి సంచరించడానికి ఇవే విశేషంగా తోడ్పడాలని ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు ఒక సందేశం పంపారు.

ఎలక్ట్రిక్ ట్రెయిన్సులో సెకండ్‌క్లాస్ ప్రయాణం రద్దు

జనవరినుంచి

మద్రాస్, డిసెంబర్ 8—

మద్రాస్ బీచ్ సేషన్, తాంబరంమధ్య నడిచే ఎలక్ట్రిక్ ట్రెయిన్సులో సెకండ్ క్లాస్, వచ్చే జనవరి ఒకటవ తేదీనుంచి రద్దుచేయబడుతుంది.

సెకండ్ క్లాస్‌కన్నా ఎక్కువ సదుపాయంకల అప్పర్ క్లాస్ పెట్టెలు ప్రవేశ పెట్టబడుతవి అప్పర్ క్లాసు ప్రయాణానికి మైలుకు రెండు అణాలు చొప్పున వసూలు చేయబడుతుంది ఇప్పుడు సెకండ్ క్లాసుకు మైలుకు ఒక అణా నాలుగుపైసలు చొప్పున వసూలుచేయబడుతున్నది.

వ్యవసాయానికి నీటి సదుపాయం

త్వరలో బిల్లు ప్రతిపాదింపబడనున్నదని రెవిన్యూ మంత్రి సూచన

చిత్తూరు, డిసెంబర్ 8—

మద్రాసు ప్రభుత్వ రెవిన్యూ శాఖామంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు యిక్కడికి వచ్చిన సందర్భంలో నిన్న ఒక సమావేశం ఏర్పాటు చెయ్యబడ్డది. సమావేశంలో అధికారులు, అనధికారులు పాల్గొన్నారు. మంత్రి శ్రీ వెంకట్రావుగారు అధ్యక్షత వహించారు.

రాజకీయ బాధితులకు భూముల మంజూరు సబ్సిడీ బావుల నిర్మాణం, ఈ జిల్లాలో జరుగవలసిన మైనర్ ఇరిగేషన్ పనులు, మున్నగు విషయాలు చర్చించబడినవి.

రాజకీయ బాధితులవద్దనుంచి దాదాపు 2,000 దరఖాస్తులు వచ్చినవని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా రాజకీయబాధితుల భూమి మంజూరు సలహాసంఘ సభ్యులు శ్రీయుతులు డి. ఆర్. కృష్ణన్, టి. కె. టి. వీరరాఘవాచారిగార్లు సలహాసంఘంచేసిన సూచనలను గురించి సాధ్యమైనంత త్వరలోను తుది నిర్ణయం చెయ్యాలని చెప్పారు.

సభలో కొందరడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ మాజీ సైనికులకు కాలనీలను ఏర్పాటు చెయ్యడానికి జరిగిన ప్రయత్నం వ్యర్థమైనదనీ, భూములను మంజూరు చేసే ప్రణాళిక ఫలప్రదం కావడం, కాకపోవడం రాజకీయ బాధితులు భూములద్వారా తమ బ్రతుకు తెరువును కల్పించుకోడానికి చేసే కృషినిబట్టి ఉంటుందన్నారు.

చిత్తూరుజిల్లాలో మరమ్మత్తు చెయ్యవలసిన భూములు ఎన్ని ఉన్నవో లెక్కచూచి తెలియజెయ్యవలసిందని మంత్రి ఇరిగేషన్ శాఖాధికారులను కోరారు. త్వరలో వ్యవసాయానికి నీటి పారుదలను గురించి అసెంబ్లీలో ఒక బిల్లు ప్రతిపాదింపబడనున్నదని ఆయన తెలియజేశారు. జిల్లాలో అనేకచోట్ల క్రొత్తగా బావులను నిర్మించడానికి ప్రభుత్వం సంకల్పించిందనికూడా ఆయన చెప్పారు.

వడ్డెకులస్థులకు ఆర్థిక, విద్యాసౌకర్యాలు

ప్రభుత్వానికి కదిరి తాలూకా మహాసభ సూచనలు

అనంతపురం, డిసెంబర్ 8—

అనంతపురంజిల్లా, కదిరితాలూకా వడ్డెకులస్థుల మహాసభ ఆంధ్రరాష్ట్ర వడ్డేలేబర్ సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. నారాయణప్పగారి అధ్యక్షతను తలుపులవారిపల్లెలో 6 వ తేదీని జరిగింది.

ఆంధ్రరాష్ట్ర వడ్డేలేబర్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బత్తుల గంగరాజు సభను ప్రారంభించారు.

తరువాత శ్రీయుతులు డాక్టర్ వై. కృష్ణయ్య, (కోలారు) ముంకుముతుక గురప్ప, (గాజుగాని వల్లె) తిరుమల దేవరపల్లె వెంకటస్వామి, వై. పాపిరెడ్డి, (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యుడు) డి. సుబ్బరాజు, (అరకోడు) వై. జనకరాజు, యస్. అంతోనప్ప ఉటాగూర్కగార్లు ప్రసంగించారు. వారు ఈ సంఘం రెండవ రాష్ట్రీయ మహాజనసభను కదిరి తాలూకాలో ఏర్పాటు చెయ్యవలసిందిగా రాష్ట్రీయసంఘంవారిని కోరారు.

అధ్యక్షులు తమ ఉపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు:

"మన స్థితిగతులను ప్రభుత్వానికి తెలియజేసుకొని, మనకు కావలసిన సౌకర్యాలు పొందాలి మొదటిది ఉచితవిద్య. రెండవది భూములు లేని వారికి భూదానము, మూడవ సౌకర్యం కంట్రాక్టు పనులు.

"మనసంఘంలో స్త్రీలు రవికలు ధరించకుండుట, ఒక చేతికి గాజులు తొడుగుకొనుట, కాలిబొట్టును కట్టకుండా నల్లపూసలు మాత్రం కట్టుకొని పెండ్లాడుట, భర్తవుండగనే స్త్రీకి పునర్వివాహము చేయుట మున్నగు దురాచారములను మాన్పించుటకు గ్రామసంఘములేర్పడి కృషి చెయ్యవలసివున్నది. అన్ని సంఘములును ముందుకు నడుచుచున్న ఈ కాలములో, మనము నిద్రావస్థలో నుండినయెడల మనము అధోగతికి పోక తప్పదు. కావున ఇప్పుడే జాగ్రత్త పడాలి.

"చిన్నపిల్లలను కనీసము 14 ఏండ్లవరకైనా బడికి పంపుట అత్యావశ్యకము.

'ప్రతి గ్రామమునందును సభలు జరిపి, ఈ దిగువ తీర్మానములు ఆమోదించి వానిని ప్రభుత్వానికి అందచెయ్యగోరుచున్నాను.

"ఈ సంఘంవారు కడుపేదలై స్వగ్రామమును విడిచి పరస్థలములలో సర్కారుపనులు చేసి జీవించుచున్నందున బాలబాలికలకు విద్య బొత్తిగా లేక చాలా వెనుకబడినారనీ, ఈ సంఘమువారికి కనీసము 20 సంవత్సరములవరకు ప్రారంభ తరగతి మొదలు ఉన్నత కళాశాలలవరకు ఉచిత విద్యను నేర్పించవలెనని కోరాలి.

"ఈ సంఘమువారిని నిమ్నజాతుల తరగతిలో చేర్చుతూ, భూములు లేనివారికి ఉచితముగా సర్కారుభూములు పట్టాలు యివ్వవలయునని అర్థించాలి.

"ఈ సంఘం వృత్తిని అంగీకరించి కంట్రాక్టు పనులన్నిటిలోను కనీసము అర్ధభాగము తప్పక ఈ సంఘమువారికి ఇచ్చునటు సానిక సంస్థలకు పి. డబ్ల్యు. డి. వగైరా సర్కారు అధికారులకు ఉత్తర్వు చేయవలయునని విజ్ఞప్తి చెయ్యాలి.

"ఈ సంఘమువారి కులవృత్తి అయిన ఎర్త్‌వర్కు కంట్రాక్టు పనులను టెండర్లు పెట్టమని కోరకనే సర్కారు ఎసిమేటు రేటుకే ఈ సంఘమువారికి కాంట్రాక్టుపనులు మంజూరు చేయవలయునని ప్రభుత్వాన్ని ప్రార్థించాలి.

"జిల్లాకు ఒకచోట ఈ సంఘం పిల్లలకు ఒక హాస్టలు పెట్టించి బీదపిల్లలకు ఉచిత విద్య నేర్పించవలసిందిగా కోరాలి.

"సంఘసభ్యులందరూ ఎక్కువశ్రద్ధతీసికొని ప్రతిగ్రామమునందును ప్రచారము చేసి, గ్రామ సంఘముల నేర్పరచి ఇతర సంఘములోని విద్యావంతులను నాయకులనుగా ఎన్నుకొని వారి సలహాలుకూడా తీసుకొని సంఘము అభివృద్ధికి పనిచేస్తూ ఒకరూపాయి చందాసభ్యులను విరివిగా చేర్పించవలయునని కోరుతున్నాను".

అధ్యక్షుడు చేసిన సూచనలు తీర్మానరూపంలో మహాసభలో ఆమోదింపబడినవి.

[illegible]

పవను రేటు

మద్రాసు, డిసెంబర్ 8—

	రూ. అ. పై.
అమ్మకం పవను	
నవరం బిల్లరధర	76-6-0
పొళ్లా బంగారం	114-4-0
మూపా బంగారం	112-4-0
వెండి వందతులాలు	177-0-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(581 వీసలు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర	143-0-0	145-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)		316-0-0

కొబ్బరినూనె

(80 [illegible]) గల డబ్బి 18	88-0-0

ఆముదం

(500 [illegible]) బాదుల	386-0-0

పంచదార

(2 అంకరు)" కాన్‌పూర్"	96-0-0	100-0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 8—

నేటి ఓపెనింగు	32.85
నేటి క్లోజింగు	32.29

1948 సర్వధారినామ సంవత్సర

మార్గశిరమాస శుద్ధ నవమి

శుక్రవారం డిసెంబర్ 10-వ తేదీ

నవమి ఉదయం 11-24 గంటలవరకు

ఉత్తరాభాద్ర నక్షత్రం సా॥ 6-36 గంటలవరకు

వర్జ్యం: లేదు.

రేడియో ప్రోగ్రాములు

[శనివారం, డిసెంబర్ 11]

విజయవాడ

367.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం, 7-10 తెలుగులో వార్తలు, 7-20 రంగస్థలము: ఉప్పల నరసింహారావు, 7-30 గాత్రపాట: వన్నెవీస్ మాలతీదేవి, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 గాత్రపాట: వన్నెవీస్ మాలతీదేవి, 8-30 ముగింపు. సాయంత్రం 5-30 బొమ్మలు, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 రంగస్థలము ఉప్పల నరసింహారావు 6-30 గ్రామస్థుల కార్యక్రమం, (మద్రాసునుంచి రిలే) 7 గంటలకు తెలుగులో వార్తలు, 7-30 ఉభయకుశలోపరి: శ్రోతల జాబులకు సమాధానం, 7-45 గాత్రపాట: ఎస్. వి. వసంతకోకిలం, (మద్రాసునుంచి రిలే), 8 గంటలకు నాగస్వరం: టి. సెల్వాన్ని, 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 ఆంధ్ర జానపద గేయాలు, 9-30 గీతమాధురి (రికార్డులు), 9-40 కలవాహినీవారి వాద్య సమ్మేళనం (మద్రాసునుంచి రిలే), 10 ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7-30 గాత్రపాట: చెళ్ళమ్మాళ్ 8-30 బాలానందం, మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 2-5 వేణుగానం (విజయ విద్వాంసులు) సాయంత్రం 5-30 పిల్లలు, గాత్రపాట రాజేశ్వరిమీనన్. 6-20 గాత్రపాట: మన్నార్‌గుడి ఎస్. నాగనాథ అయ్యర్, 7 గంటలకు నాటకం: ఎ. చూడామణి, 7-15 సంకీర్తన (రికార్డులు), 7-45 గాత్రపాట: ఎస్. వి. వసంతకోకిలం, 9-40 కలవాహినీవారి వాద్య సమ్మేళనం.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు. 7-30 "శత్రువులైనా దొస్తు: పక్కింటి సంగీతపు పోరు." ఎం. నరసింహారావుగారు ప్రసంగం, 10 గంటలకు కర్ణాటక సంగీతం (రికార్డులు).

ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

తెలంగాణాలో జరపడానికి ఏర్పాట్లు

హైదరాబాద్, డిసెంబర్ 5—

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ పాలకవర్గ సమావేశం 5, వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్, గౌలిగూడలోని శ్రీ బాలసరస్వతీ గ్రంథాలయ భవనంలో సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది.

పటమటలంకలోని కేంద్ర కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీమతి యలమంచిలి సరస్వతీదేవిగారిని కార్యాలయం మేనేజరుగా నియమిస్తూ, తెలంగాణా రాయలసీమ కార్యాలయాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లనుగూర్చి ఆలోచించవలసిందిగా శ్రీయుతులు కోదాటి నారాయణరావు, వి. వీరబ్రహ్మం, పాతూరి నాగభూషణంగార్లను కోరుతూ, రాబోవు ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభను తెలంగాణాలో జరపడానికి తగుఏర్పాటులను చెయ్యడానికి శ్రీ కోదాటి నారాయణరావుగారికి అధికారమిస్తూ, తీర్మానాలుచేశారు. రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని సంఘానికి శాశ్వత గౌరవ సభ్యులుగా ఎన్నుకున్నారు.

"చచ్చిన పామును తిరిగి చంపడం"

భద్రతా సంఘాధ్యక్షునికి జఫ్రుల్లా లేఖపై స్వామీజీ వ్యాఖ్య

హైదరాబాద్, డిశెంబర్ 8—

"నానాటికి విషమిస్తున్న హైదరాబాద్ పరిస్థితిని చక్కబెట్టడానికి వెంటనే తగు చర్యలు తీసుకోనడం నిమిత్తం మిత్రరాజ్యసమితి భద్రతా సంఘం త్వరలో సమావేశమై చర్చలు జరపాలని భద్రతాసంఘాధ్యక్షునికి పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ లేఖ వ్రాయడం చచ్చిన పామును తిరిగి చంపడం వంటిదని స్వామి రామానందతీర్థ నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నారు.

హైదరాబాద్‌లో నేడు చాలవరకు ప్రశాంత పరిస్థితి ఏర్పడిందని, అన్నివర్గాలప్రజలు మునుపటి లాగే తమతమ పనులు నిర్వర్తిస్తుండడం ఎవరైనావచ్చి చూడవచ్చునని ఆయన అన్నాడు.

పోలీసు చర్యలకు ముందు హైదరాబాదులో జరిగినదానికంతా పాకిస్థాన్ ప్రోత్సాహ కారణమని సర్ జఫ్రుల్లా లేఖ మరొకమారు రుజువుచేస్తున్నది. హైదరాబాద్ ప్రజలు శాశ్వతంగా ఇండియన్ యూనియన్‌తో అంటిపెట్టుకొని పోయారు. వారి నిర్ణయాన్ని ప్రపంచంలో ఎవరూ మార్చలేరు. భద్రతా సంఘానికి ప్రజాస్వామ్యం వల్లా, స్వాతంత్ర్యంవల్లా గౌరవముంటే హైదరాబాద్‌లో ఇతరుల జోక్యాన్ని నివారించి దుర్మార్గుల ఆరెస్టుచేయాలని స్వామిజీ కోరాడు.

గవర్నర్ చౌధురీవద్దకు నిమ్నజాతుల రాయబారం

"దళిత ప్రజలపట్ల మిలిటరీ ప్రభుత్వానికి సంపూర్ణ సానుభూతికలవారి. వంపు ప్రతికూలకాలని ఎదకుండా మిలిటరీ ప్రభుత్వం జాగ్రత వహిస్తుంది." అని మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురీ నేడు శ్రీ ప్రేం కుమార్ నాయకత్వంలో తన వద్దకు రాయబారం వచ్చిన నిమ్నజాతి సమాఖ్య ప్రతినిధులకు హామీ యిచ్చారు.

నిమ్నజాతులవారు పడుతున్న కష్టాలను శ్రీ ప్రేమకుమార్ గవర్నర్‌కు తెలిపి, వారిని మిలిటరీ పోలీసు మున్నగు ప్రభుత్వ శాఖలలో భర్తీ చేసుకోవాలని అభ్యర్థించాడు."

మిలిటరీ గవర్నరుతో శ్రీ జనార్దన్‌రావు సంభాషణ

హైదరాబాద్, డిశెంబర్ 8....

కొత్తగా స్థాపించబడ్డ హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జనార్దన్‌రావ్ దేశాయి స్టేట్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారితోసహా నేడు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదురీని చూచి, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ వ్యవహారాలనుగురించి తెలియజేశారు.

నిజాంలో తపాలా శాఖ పునర్నిర్మాణం

17 లక్షల ప్రణాళిక

హైదరాబాద్, డిశెంబర్ 8—

హైదరాబాద్ కొత్త పోస్ట్‌మాస్టర్ జనరల్ మేజర్ కె. జయరాం అధ్యక్షతను సమావేశమైన తపాలా అధికారుల సమావేశంలో సంస్థానం తపాలాశాఖ పునర్నిర్మాణం నిమిత్తం 17 లక్షల రూపాయల ప్రణాళికను గురించి చర్చించబడ్డది.

ఈ ప్రణాళిక ఉద్దేశంవున్న తపాలా సౌకర్యాలను అభివృద్ధిపరచడం మాత్రమేకాక, సంస్థానంలోని మామూలులలో తపాలాఫీసులను నెలకొల్పటంటూరా.

ప్రతి జిల్లా, పట్టణంలోను ఇదివరకే ఒక ఇండియా తపాలాఫీసు కలదు. ఇకమీద 118 తాలూకాలలో కూడా చెరిఒక తపాలాఫీసు నెలకొల్పబడుతుంది. ఈ తాలూకాఫీసులు మొట్టమొదట తాత్కాలికంగా నెలకొల్పబడగలవు. సంస్థాన రాజ్యాంగ నిర్మాణ సభ ఎన్నికల సందర్భంలో ఉపయోగపడడం మాత్రమే ప్రస్తుతం ఈ తాలూకా తపాలాఫీసుల పని ప్రతిజిల్లా ముఖ్య పట్టణంలోను టెలిగ్రాఫ్ ఆఫీసు నెలకొల్పబడుతుందట.

పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం కూడా ఇండియా తపాలాశాఖ పద్ధతులమీద పునర్నిర్మించబడుతుంది

హైదరాబాద్ వార్తాసంస్థపై నిషేధం

హైదరాబాద్, డిశెంబర్ 7—

"ఇంటర్నేషనల్ న్యూస్ సర్వీస్" అనే స్థానిక వార్తాసంస్థ మిలిటరీ ప్రభుత్వం ఉత్తరువు ప్రకారం నిన్న ఆపివేయబడ్డది

ఈ వార్తాసంస్థను కిందటిలోని "ముస్లిం వర్డ్ న్యూస్ ఏజన్సీ"కి సంబంధించినవారు కొందరు నడిపేవారట. ఈ సంస్థ సత్యదూరమైన వార్తలను దానిక పునరుపత్రికలకు అందజేసేదని తెలుస్తున్నది.

గాంధీనిధికి జహీర్‌యార్‌జంగ్ విరాళం

నవాబ్ జహీర్ యార్‌జంగ్ గాంధీజీ స్మారకనిధి: 50,000 రూపాయలు విరాళమిచ్చారు.

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన దర్యాప్తుకు ఉత్తరువు

నిజాం ప్రభుత్వోద్యోగుల దుష్ప్రవర్తనను అనుసరించను పరిశీలించడంకోసం మిలిటరీ ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ ఎన్క్వైరీ ఆర్డర్ అనే పేర ఒక ఉత్తరువు జారీచేసింది.

నగరాభివృద్ధికి నూతన ప్రణాళిక

హైదరాబాద్ నగరాభివృద్ధి సంఘంవారు నగరాభివృద్ధికోసం కోటిన్నరరూపాయల ప్రణాళికను మిలిటరీ ప్రభుత్వానికి అందజేశారు. ఈ ప్రణాళికవల్ల చాలా మురికిపేటలు తొలగించబడి, 2,000 కొత్త ఇండ్లు నిర్మించబడుతవట.

పోటీ స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం

ముస్లిం, క్రైస్తవ, హరిజన సభ్యుల నియామకం

హైదరాబాద్, డిశెంబర్ 8—

పోటీ హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జనార్దనరావు దేశాయి నేడు 11 మంది సభ్యులతో తన కార్యవర్గాన్ని నియమించారు. శ్రీ కాశీనాధరావువైద్య, పండిట్ వినాయకరావ్ విద్యాలంకార్ మున్నగు ప్రముఖనాయకులు కార్యవర్గంలో కలరు. వీరిద్దరూ లాయక్‌అలీ ప్రభుత్వంలో కారాగారశిక్ష అనుభవించినవారు. కార్యవర్గంలో ముస్లింలు, క్రైస్తవులు, హరిజనులుకూడా కలరు వారిపేర్లు త్వరలో ప్రకటించబడగలవు.

స్వామీజీ నిర్ణయం

ఇది ఇలావుండగా, పోటీ సంస్థతో సంబంధం కలవారిందరిని స్టేట్ కాంగ్రెస్‌నుంచి బహిష్కరించడానికి స్వామీజీ కార్యవర్గం నిర్ణయించింది.

లాయిక్‌అలీ మంత్రివర్గంతో సంధి రాయబారాలు జరిపినందుకు స్టేట్ కాంగ్రెస్ కార్యాచరణ సంఘంవారు తొలగించిన నలుగురు స్టేట్ కాంగ్రెస్ నాయకులవిషయమై ఇక ఒకటి రెండు రోజులలో స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం తన నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. కార్యాచరణ సంఘం బహిష్కరించిన నలుగురు నాయకులలో శ్రీ రంగనాధరావ్‌వైద్య, శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు కలరు.

శ్రీ మున్షీపై స్వామీజీ ఆగ్రహం

హైదరాబాదు విషయంలో ఆయన జోక్యం నిరసన

హైదరాబాద్, డిశెంబర్ 8—

నూతన స్టేట్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు నిన్న పత్రికా రచయితల సమావేశంలో ప్రసంగించిన సందర్భంలో, ఇండియా ఏజంట్ జనరల్ శ్రీ కె. ఎం. మున్షీతో సంప్రతించినమీదటనే, మీర్ లాయిక్ అలీతో సంభాషించినట్లు తెలిపినదానిని గురించి స్వామీ రామానందతీర్థతో ప్రస్తావించగా, హైదరాబాద్ వ్యవహారాలలో జోక్యం చేసుకొనే అధికారం శ్రీ మున్షీకిలేదని, స్వామీజీ నొక్కి వక్కాణించారు.

స్టేట్ కాంగ్రెస్‌తో ఏకీభవించనివారు తమకొన్న దర్యకాదారమైనదికాదని వారికి పదవులు ఇడివుండినట్లయితే తమ్మి పదవినుంచి తొలగించి స్టేట్ కాంగ్రెస్‌లోనే వుండవలసిందని స్వామీజీ అన్నారు. తమకు అనుచరులేరని తెలిసికూడా వారు పోటీసంస్థను నెలకొల్పి తమదే అసలు సంస్థ అని వాదిస్తున్నారు.

ముస్లిములు పోటీ సంస్థ ప్రచారానికి మోసపోరని స్టేట్ కాంగ్రెస్‌నే బలపరుస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

శ్రీ రామకృష్ణారావు ప్రకటన

హైదరాబాద్, డిశెంబర్ 8—

పోటీ స్టేట్ కాంగ్రెస్ ప్రముఖ సభ్యులు నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ సువిశాలమైన ప్రాతిపదికపై అభివృద్ధిపరచడమే తమ ఆశయమని అన్నారు.

పోటీసంస్థ ప్రధాన ప్రతినిధిగా వ్యవహరిస్తున్న శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రసంగిస్తూ, తమ కార్యవర్గంలో ముస్లిములు, క్రైస్తవులు, హరిజనులు తమ సిద్ధాంతాలను విశ్వసించే తక్కినవారికి స్థానముండగలదని తక్కిన స్టేట్ కాంగ్రెస్ సభ్యులు కూడా తమ సంస్థతో చేరగలరని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

మరొక స్టేట్ కాంగ్రెస్‌ను నెలకొల్పడానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనుమతించిందా అని ప్రశ్నించగా, కాంగ్రెస్‌తో సంప్రతించే ప్రశ్నే పుండుండలేదని అన్నారు.

"చీలిపోవడం తగదు"

చేతనైతే సంస్థను చేజిక్కించుకోవాలని రాష్ట్రపతి పట్టాభి సూచన?

సికిందరాబాద్, డిశెంబర్ 8—

"ఒక సంస్థలోని ఏ కొందరికైనా, దాని కార్యవర్గంపట్ల అసంతృప్తి కలిగినట్లయితే, వారు ఆ సంస్థనుంచి చీలిపోవడంకంటె ఆ సంస్థను చేజిక్కించుకొని అధికసంఖ్యాకులను తమవైపుకు త్రిప్పుకోవాలి." అని నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు పోటీ స్టేట్ కాంగ్రెస్ సంస్థపట్ల తమ భావం ప్రకటించుచూ ఒక స్థానిక దినపత్రిక ఢిల్లీ విలేఖరి తెలుపుతున్నాడు.

స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

సికిందరాబాద్, డిశెంబర్ 8—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం స్వామి రామానందతీర్థ అధ్యక్షతను నేడు జరిగింది. హైదరాబాద్ సంస్థానంలోని 16 జిల్లాలలో ఐదు మహారాష్ట్రజిల్లాలతోపాటు 16 జిల్లాలు స్వామీ రామానందతీర్థను బలపరుస్తున్నాయి. ఆయా జిల్లాలనుంచి వచ్చిన నివేదికలనుంచి విశ్వయింపబడ్డది. స్టేట్‌కాంగ్రెస్ ఎటువంటివిలేని జిల్లాలలో కాంగ్రెస్ సంస్థ పరిస్థితినిగురించి పరిశీలించడానికి ఒక అడ్‌హాక్ కమిటీ నియమించబడ్డది.

హైదరాబాద్‌లో పశువధ నిషేధం

హైదరాబాద్, డిశెంబర్ 7—

పంటుగులోను, పర్వాలలోను మేకలు, గొర్రెలు తప్ప,తక్కిన జంతువులవధను సంస్థానమంతటా ఒక సంవత్సరంవరకు నిషేధిస్తూ మిలిటరీ ప్రభుత్వం నేడొక ప్రకటనచేసింది.

భాషాప్రయుక్త రాష్ట్రాలు

విలంబనచేయక, కార్యసాధనకు వెంటనే పూనుకోవాలని జయపూర్ కాంగ్రెస్‌కు తీర్మానం

నాగపూర్, డిశెంబర్ 8—

భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణాన్ని గురించి లోగడ తాను చేసిన వాగ్దానాన్ని కాంగ్రెస్ వెంటనే అమలుజరపాలని నాగపూర్ రాష్ట్రకాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. ఎస్. కన్నంవార్ జయపూర్ మహాసభలో తీర్మానం ప్రతిపాదించనున్నారు.

ప్రభుత్వానికి స్వార్థరహిత సేవచేయడంకోసం సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వంటి ఒక సంస్థను కాంగ్రెస్ నెలకొల్పాలని శ్రీ కన్నంవార్ మరొక తీర్మానాన్నికూడా ప్రతిపాదిస్తాడు.

ఇండియన్ యూనియన్ కామన్‌వెల్త్‌తో తెగతెంపులు చేసుకొని, హింద్ ప్రజాస్వామ్య స్వరాజ్యసంఘమునేపేరిట సర్వస్వాతంత్ర్యం ప్రకటించాలని లక్నో ప్రతినిధి శ్రీ త్రిలోకసింగ్ ఒక తీర్మానం ప్రతిపాదించనున్నారు.

"వందేమాతరం" జాతీయగీతంగా పరిగణించబడాలని, మతవర్గ దృష్టితో నడపబడుతున్న విద్యాసంస్థలను రద్దుచేయాలని రెండుతీర్మానాలను శ్రీ నరేంద్రనాథ్‌సేన్ (కలకత్తా) ప్రతిపాదించనున్నారు.

సంస్థానాలకు సంపూర్ణ అధికారం కావాలట

జయపూర్‌సభలో భోపాల్ ప్రతినిధి తేనున్న మరొక తీర్మానం

భోపాల్, డిశెంబర్ 7—

సంస్థానాలు, రాజప్రముఖులు, సంస్థానాధీశులు, సంస్థాన రాజ్యాంగ వ్యవహారాలు మున్నగు వాటినిగురించి జయపూర్ కాంగ్రెస్ మహాసభలో చర్చలు జరుగగలవని తెలుస్తున్నది

ఇండియన్ యూనియన్‌లో సంస్థానాల సమ్మేళనం, స్వయంపోషకమైన సంస్థానాలలోని రాజ్యాంగవ్యవస్థ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా లేవు గనుక, కష్టపడి సాధించిన స్వాతంత్ర్యానికి ఇవి భంగం కలిగించగలవనే ఒక తీర్మానాన్ని, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యుడు శ్రీ గోవిందప్రసాద్ శ్రీవాస్తవ (భోపాల్) జయపూర్ మహాసభలో ప్రతిపాదించనున్నానని తెలియజేశారు.

సంస్థానాలలోని జాగీర్దార్లు, వారసత్వం సైనిక వ్యవహారాలు, రాజప్రముఖుల, సంస్థానాధీశుల స్వంతఆస్తి మున్నగు వాటిని గురించిన విషయాలు చేయదగు సంపూర్ణాధికారాలు, సంస్థాన, యూనియన్ రాజ్యాంగ నిర్మాణసభలకు వుండాలనికూడా ఈ తీర్మానంలో సూచించబడ్డది.

నూతన రాజ్యాంగంలో కొందరికి ప్రత్యేక స్థానం

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు నిరసన తీర్మానం

అంబాలా, డిశెంబర్ 8—

ఇండియా రాజ్యాంగం ముసాయిదాలో కొన్ని మతవర్గాలకు ప్రత్యేకంగా స్థానాలను కేటాయించడం తగదని, దానిపై చర్చలు జరపాలని అఖిలభారతకాంగ్రెస్ కమిటీ తూర్పుపంజాబ్ సభ్యుడు శ్రీ యాష్ జైపూర్ కాంగ్రెస్‌లో ఒక తీర్మానం ప్రతిపాదించనున్నట్లు తెలియఎరచాడు.

శ్రీ యాష్ సూచన వివరాలివి:

"ఇండియా రాజ్యాంగం ముసాయిదాలో కొన్ని మత వర్గాలకు మత ప్రాతిపదికపై ప్రత్యేక స్థానాలు కేటాయించాలనే క్లాజుకు ఈ కాంగ్రెస్ మహాసభ ఆశ్చర్యం ప్రకటిస్తున్నది. మత ప్రాతిపదికపై కొన్నివర్గాలకు హక్కులు ఇవ్వడం మతప్రసక్తిలేని ప్రజాప్రభుత్వ సిద్ధాంతానికి ప్రతికూలం. కాగా, ఏ మతవర్గానికీ మతప్రాతిపదికపై ప్రత్యేక స్థానాలైతేనేమి, ప్రత్యేక హక్కులైతేనేమి ఇవ్వకూడదని ఈ సమావేశం కోరుతున్నది స్వతంత్ర భారతంలో జాతిమత విచక్షణలేక వయోజన నియోజనాధికార ప్రాతిపదికపై అందరికీ సమాన స్వత్వాలు వుండాలి"

"బిర్లా భవనాన్ని స్వాధీనపరచుకోవాలి"

ఢిల్లీ ప్రతినిధి తీర్మానం

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 7—

గాంధీజీ నిర్యాణంచెందిన బిర్లాభవనాన్ని కాంగ్రెస్ స్వాధీనపరచుకొని, దానిని భారత జనకునికి తగిన స్మారక భవనంగా చేయాలని ఢిల్లీ ఎ. ఐ. సి. సి. ప్రతినిధి శ్రీ ఓంకారనాథ్ మరొక తీర్మానాన్ని ప్రతిపాదించనున్నాడు.

స్వాతంత్ర్య వీరుల స్మారక చిహ్నం నెలకొల్పాలనీ, స్వాతంత్ర్య సమరంలో ఆసువులు బాసిన వారికుటుంబాలకు ధనసహాయం చేయాలని మరొక తీర్మానం ప్రతిపాదించనున్నట్లు విషయ నిర్ణయ సభకు సూచించాడు.

గవర్నర్ల ఎన్నిక జరగాలని సి. పి. సభ్యుని సూచన

నాగపూర్, డిశెంబర్ 7—

కనీసం వచ్చే జనరల్‌రైనా రాష్ట్ర శాసనసభల ఎన్నికలు జరపాలని గవర్నర్లు ఎన్నికలద్వారా నియమించబడాలని, తమ విశ్వాసం కోల్పోయిన ప్రతినిధిని ఆయా నియోజకస్థలవారు తొలగించుడానికి ఆధికారాన్ని కలిగించే నిబంధనను ఇండియా నూతన రాజ్యాంగంలో పొందుపరచాలని, మరికొన్ని తీర్మానాలను నాగపూర్ ఎ. ఐ. సి. సి. సభ్యుడు శ్రీ మంచర్షాఆవారి ప్రతిపాదించనున్నటు సూచించాడు.

జయపూర్‌లో ప్రేక్షకులకు వసతి సౌకర్యాలు

ఆహ్వాన సంఘం కార్యదర్శి ప్రకటన

గాంధీనగర్, డిశెంబర్ 7—

జయపూర్ కాంగ్రెసు మహాసభకు వచ్చే ప్రేక్షకుల సౌకర్యార్థం మనిషికి అయిదు రూపాయలు కట్టితే ఇతరులతో కలిసి వుండడానికి వసతి ఏర్పాటుచేయబడగలదని ఆహ్వానసంఘం కార్యదర్శి నేడు ఒక ప్రకటనచేశారు.

ఈ కుటీరాలన్నింటికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తారు. ఇందులో పడకలు కట్టుతారు. 15 మందికి కలిసి కాలకృత్యాలకు, స్నానాలకు గదులు ఏర్పాటు చేయబడుతున్నవి అందరితోకలిసి నివసించదలచుకున్నవారు మనిషికి అయిదు రూపాయలు ముందుగా పంపి ఈ వసలను రిజర్వు చేసుకోవడం మంచిది.

ప్రేక్షకులను కలుసుకొని వారికి తగు సౌకర్యాలు చూపించడంకోసం దగ్గరలోవున్న రైల్వే జంక్షన్‌లు ఫలేరా- జండీకినీ, స్వయంభో పూర్ స్టేషనలో తగు ఏర్పాట్లు చేయబడుతున్నది.

గాంధీనగర్ వివరాలన్నింటిని తెలిపే కరపత్రం ఒకటి లభ్యంకాగలదు ప్రత్యేకంగా కొందరు కాంగ్రెసు స్వయంసేవకులుకూడా ప్రేక్షకులకు తోడ్పడుతూ వుండగలరు.

ఈ స్టేషన్లు అన్నింటిలో టీ దుకాణాలు, భోజన హోటల్స్ ఏర్పాటు చేయబడుతున్నది. సామానులు దొంగిలించబడకుండా, ఒకరిని మరొకరికి ఇవ్వకుండా ఇక్కడ సామానులపై నంబర్లు వేస్తారు. యూనిఫారం దుస్తులు ధరించిన కూలీలు, లభ్యంకాగలరు. వీరిలో ఒక్కొక్కరికి ఎంతకూలి ఇవ్వవలసింది ఆ వివరాలన్నీ ముందే నిర్ణయించబడినవి.

ఆహ్వాన సంఘంవారు జయపూర్‌లోను, కదిర రైల్వే స్టేషన్లలోను, సంగనీర్ విమానాశ్రయంలో, గాంధీనగర్ గేటువద్దగర గాంధీనగర్‌లోను కార్యాలయాలను ఏర్పాటు చేశారు.

డిశెంబర్ 19 వ తేదీ ఉదయం సర్వోదయ ప్రదర్శనంలోగల సమ్మేళనం జరపడానికి గోసేవా సంఘం ఒక ఏర్పాటు చేసింది. ఈ సమ్మేళనానికి ఇండియా ఆహార శాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం అధ్యక్షత వహిస్తారు. ఆచార్య వినోబా భావే దీనిని ప్రారంభిస్తారు.

హైదరాబాదునుంచి 600 మంది ప్రతినిధులు

హైదరాబాద్‌నుంచి 600 మంది కాంగ్రెసు కార్యకర్తలు జయపూర్ కాంగ్రెసు సమావేశానికి హాజరు కాగలరని తెలుస్తున్నది 'డిసెంబరు 13, 14 తేదీలలో హైదరాబాదునుంచి గాంధీనగర్‌కు రెండు స్పెషల్ రైళ్ల బయలుదేరుతున్నవి.

తమిళనాడు కాంగ్రెస్ సంఘ కార్యాలయం శాఖ

మద్రాసు, డిశెంబర్ 8—

జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో "గాంధీనగర్"లో డిశెంబర్ 10 వ తేదీని తమిళనాడు కాంగ్రెస్ సంఘ కార్యాలయం తాలూకు ఒక శాఖను స్థాపిస్తారు.

శ్రీ ఎస్. ఇ. రఘునాథన్, శ్రీ పెరుమాళ్ (కాంగ్రెస్ సేవాదళం నాయకుడు) దక్షిణ ఇండియానుంచి కాంగ్రెస్ మహాసభకు వచ్చే ప్రతినిధులకు ప్రేక్షకులకు స్వాగత మొసగడం సందర్భంలో ఏర్పాట్లకై నిన్ననే జయపూర్ వెళ్లారు.

మలయా భారతీయ కాంగ్రెస్ రాయబారవర్గం

మద్రాసు, డిశెంబర్, 8—

శ్రీ కె. కామరాజనాడార్ తమిళనాడు కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు త్వరలో మలయాకు వెళ్ళనున్నాడు జయపూర్ కాంగ్రెస్‌లో పాల్గొనడానికి వస్తున్న మలయా భారత కాంగ్రెస్ రాయబారులు శ్రీ కామరాజనాడార్‌ను కలుసుకుని, ఆయన మలయా కార్యక్రమాన్ని నిర్ణయించనున్నారట.

గాంధీజీ 1924 లో తీసిన నూలు

గాంధీజీ 1924 లో హిందూ—ముస్లిం సామరస్యం నిమిత్తం 21 రోజులు నిరాహారవ్రతం సాగించిన సందర్భంలో ఆయన తీసిన నూలును ఈసారి జయపూర్ కాంగ్రెస్‌లో "సర్వోదయ" వస్తుప్రదర్శనంలో ఖాదీమండపంలో ప్రదర్శించనున్నారని తెలుస్తున్నది

గాంధీనగర్‌కు ఆచార్య వినోబాభావే ఆగమనం

జయపూర్, డిశెంబర్ 7—

ఆచార్య వినోబాభావే డిశెంబర్ 14 వ తేదీని సర్వోదయ వస్తుప్రదర్శనంకు ప్రారంభోత్సవం చేయడానికై డిశెంబర్ 12వ తేదీకి గాంధీనగర్‌కు చేరుకోనున్నారు.

నిజాం సోషలిస్టుపార్టీ సమావేశం

హైదరాబాద్, డిశెంబర్ 7—

అఖిల హైదరాబాద్ సోషలిస్టుపార్టీ సమావేశం ఈ నెల 18 వ తేదీన జరుగుతుంది ఆ సమావేశంలో సోషలిస్టులు తమ భావికార్యక్రమాన్ని గురించి తుదినిర్ణయం జరపుతారు.

భోపాల్ సంస్థానం భావి

ప్రజలే నిర్ణయించగలరని స్టేట్‌కాంగ్రెస్ ప్రకటన

భోపాల్, డిశెంబర్ 7—

భోపాల్ సంస్థానాన్ని పరిసర రాష్ట్రాలలో చేర్చివేయవలసిందని మధ్య భారత రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఆమోదించిన తీర్మానానికి జవాబుగా భోపాల్ స్టేట్ కాంగ్రెసు కమిటీ తన వైఖరి ఏమిటో స్పష్టం చేస్తూ ఒక ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో, భోపాల్ సంస్థానం భవిష్యత్తును భోపాల్ ప్రజలే నిర్ణయించవలసివున్నదని, ఇతరు లెవ్వరూ భోపాల్ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోరాదని, ఇదివరలో సంస్థానాలశాఖ మంత్రివర్గం, ఇండియన్ నేషనల్ కాంగ్రెసు ఇచ్చిన హామీలదృష్ట్యా ఒక సంస్థానం భవిష్యత్తును నిర్ణయించగలిగింది ఆ సంస్థానాధీశులేనని వివరించబడింది ఈ వాదానికి బలంగా, పెద్ద సంస్థానాలు సమస్యపట్ల ఇండియా ప్రభుత్వం వైఖరిని ఉదహరిస్తూ, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 మార్చి 15 తేదీని చేసిన ప్రకటనను భోపాల్ స్టేట్ కాంగ్రెసు కమిటీ ఉదహరించింది.

ఈ సందర్భంలో భోపాల్ స్టేట్ పీపుల్స్ మహాసభ భోపాల్ నవాబుతో వ్రాసుకున్న ఒడంబడిక మహాసభలో కార్యవర్గంచేత ఆమోదించబడిందని, భోపాల్ ప్రజలు, భోపాల్ స్టేట్ కాంగ్రెసు ఏ విధంగాను నిర్బంధించబడాలదని. ఈ సందర్భంలో ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడంకోసం సంస్థానంలో ఎన్నికలు జరపడం అవసరమని. సంస్థాన ప్రభుత్వంలో భోపాల్ స్టేట్ కాంగ్రెసు ప్రతినిధులు అధికారం వలాయిస్తున్నారని, సంస్థానంలో సత్యాగ్రహం వన్నుల నిరాకరణవగైరా ఉద్యమాలను ప్రారంభించడండ్వారా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జరిగే ప్రయత్నాలను స్టేట్ కాంగ్రెసు సహించజాలదని, ఆ ప్రకటనలో స్పష్టం చేయబడింది

వియమావళి ననుసరించి భోపాల్ స్టేట్ కాంగ్రెసు, మధ్యభారత్ రాష్ట్రకాంగ్రెసుకు అనుబంధ సంస్థగావున్నా, భోపాల్ సంస్థానం వ్యవహారాలు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించవలసినవని, వీటిని పరిష్కరించవలసింది ఇండియా ప్రభుత్వం సంస్థానాలశాఖ, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మాత్రమేనని వివరిస్తూ ఈ సందర్భంలో మధ్య భారత్ రాష్ట్ర కాంగ్రెసు తీర్మానం భోపాల్ స్టేట్ కాంగ్రెసుకు ఇచ్చిన సలహాలు వాస్తవానికి విరుద్ధమని భోపాల్ స్టేట్ కాంగ్రెసు ఆప్రకటనలో స్పష్టంచేసింది.

మాల్వా యూనియన్‌లో కలిపివెయ్యడానికి కాంగ్రెస్ హైకమాండ్ ఆమోదం?

గ్వాలియర్, డిశెంబర్ 7—

భోపాల్ సంస్థానాన్ని వెంటనే మాల్వా యూనియన్‌లో కలిపివెయ్యాలని మధ్య భారత రాష్ట్ర కాంగ్రెసు సంఘం ఆమోదించిన తీర్మానాన్ని కాంగ్రెసు హైకమాండు పూర్తిగా ఆమోదించినదని అతివిశ్వసనీయంగా తెలుస్తున్నది.

భోపాల్‌సంస్థానాన్ని మాల్వా యూనియన్ చేర్చివేయనున్న భోపాల్ ప్రజల వాంఛలను బలపరచమనే ఉద్దేశంతో భోపాల్ సంస్థాన మంత్రివర్గంలో స్టేట్ కాంగ్రెసు ప్రతినిధులు మంత్రులుగా వుండవలసిన అవసరంలేదని, కాంగ్రెసు హైకమాండ్ భావిస్తున్నట్లు అతివిశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది. భోపాల్ నవాబ్ తెలివైనవాడు కనుక, సంస్థానాన్ని యూనియన్‌లో విలీనం చెయ్యకుండా వుండాలన్న తన వాంఛను అమలు జరపడానికి సంస్థానంలో వున్న కాంగ్రెసు మంత్రివర్గాన్ని పూర్తిగా ఉపయోగించుకుంటున్నాడని వీరు వ్యాఖ్యానిస్తున్నారు

గోవా అధికారుల తలబిరుసు

జస్టిస్ ఛాగ్లాపట్ల అమర్యాద ప్రవర్తన

బొంబాయి, డిశెంబర్ 7—

ఇండియా ప్రభుత్వం ఉన్నతోద్యోగుల విషయంలోకూడా గోవాలోని పోర్చుగీసు అధికారులు ఎంతో నిరాదరణతోను, నిర్దాక్షిణ్యంగాను, ప్రవర్తిస్తున్నారని వార్తలు వస్తున్నవి.

బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఛాగ్లా "హీరావతి" ఓడమీద ప్రయాణం చేస్తూ డిశెంబర్ రెండవ తేదీన ఆ ఓడ గోవాలో ఆగినప్పుడు, గోవాలోని ప్రకృతి సౌందర్యాన్ని చూడ్డానికి ఓడనుంచి దిగాలని ప్రయత్నించినప్పుడు, అక్కడవున్న పోర్చుగీసు అధికారులు "చాలా అమర్యాదగా" ప్రవర్తించారట. తాను ఫలానా అని చెప్పుకున్నా, ఏ విధమైన సౌకర్యాలు చేయుటకుకూడా నిరాకరించారట. ఆయనతోపాటు ప్రయాణం చేసిన శ్రీ మధుముఖర్జీ యునైటెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ 'పోర్చుగీసు అధికారుల దురుసుతనం, ఇండియా ఉన్నతోద్యోగులయెడల వారుచూపిన నిరాదరణ, ఓడలోని అనేకమంది ప్రయాణీకులకు ఉద్రేకం కలుగజేసింది" అని అన్నారు.

నేపాల్‌లో అమెరికా రాయబారి

మిస్టర్ హెండర్సన్‌చే ప్రమాణ స్వీకరణోత్సవం

ఖాట్మండ్, డిశెంబర్ 7—

డిశెంబర్ 3 వ తేదీన ఇక్కడ నేపాల్‌లో అమెరికా రాయబారిగా నేపాల్ రాజు సమక్షంలో ఇండియాలోని అమెరికా రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ ప్రమాణం స్వీకరించారు.

తన పదవికి సంబంధించిన చిహ్నాలను నేపాల్ రాజుకు సమర్పించే ముందు, తనకు పూర్వం రాయబారి డాక్టర్ గ్రాడీ వ్రాసిన లేఖను రాజుకు డాక్టర్ హెండర్సన్ యిచ్చారు.

అత్యంత శోభాయమానంగా జరిగిన ఈ ప్రమాణస్వీకరణోత్సవానికి నేపాల్ ప్రధానికూడా హాజరైనారు.

"ప్రాంతీయాభిమానం మితిమీరి పోకూడదు"

ఒరిస్సా గవర్నర్ హెచ్చరిక

కటక్, డిశెంబర్ 7—

ఇటీవల ఒరిస్సా గవర్నరు [illegible] సందర్భంలో వాల్తేరులో [illegible] కొందరు ఒడ్రులు ఆయనవద్దకు రాను [illegible] ప్రభుత్వంలో ఒడ్రులకు [illegible] ఇబ్బందులను తెలియజేసి ఒరిస్సా [illegible] చేయాలని కోరారు

వారికి గవర్నర్ సమాధానం చెబుతూ తమ కష్టాలను మద్రాసు ప్రభుత్వానికి తెలియజేసుకోడమే ఉచితమైనదని అన్నారు.

స్వజాత్యాభిమానం, స్వభాషాభిమానం మితిమీరి పోకూడదని, ఏ ప్రభుత్వంక్రింద ఉంటే ఆ ప్రభుత్వంపట్ల భక్తి విశ్వాసాలను అలవరచుకోవాలని ఆయన వారికి చెప్పారు.

నారిమన్ స్థానంలో సోషలిస్ట్ విజయం

బొంబాయి కార్పొరేషన్ బై-ఎలెక్షన్ ఫలితం

బొంబాయి, డిశెంబర్ 7—

మిస్టర్ కె. ఎఫ్. నారిమన్ నిర్యాణం కారణంగా ఖాళీ అయిన బొంబాయి కార్పొరేషన్ సభ్యత్వానికి జరిగిన ఉపఎన్నికలలో సోషలిస్టుపార్టీ అభ్యర్థి డాక్టర్ ఎ ఆర్. రంగ్నేకర్ 208 ఎక్కువ వోట్లతో విజయం పొందారు. పోటీచేసినకాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ యు. వి. నారాయణరావు ఓడిపోయారు.

డాక్టర్ రంగ్నేకర్‌కు 8,511 వోట్లు డాక్టర్ నారాయణ రావుకు 8308 వోట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ జమ్నాదాస్ మెహతాకు 1392 వోట్లువచ్చాయి. మరిద్దరు స్వతంత్రాభ్యర్థులు. 87 వోట్లు సంపాదించగలిగారు.

చెరకు ధరల నిర్ణయం

మద్రాసు, డిశెంబర్ 8—

చెరకు కనీస ధరలను నిర్ణయిస్తూ, మద్రాసు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. నూరు టన్నులు, అంతకుమించి చెరకురసం తీయగల ఫ్యాక్టరీలకు టన్ను 46 రూపాయలచొప్పున నూరు టన్నులకులోపు చెరకురసం తీయగల ఫ్యాక్టరీలకు టన్ను 42 రూపాయలచొప్పున అమ్మవలెనని ప్రభుత్వం పేర్కొన్నది.

ఈ ధరలు ఈ నెల ఒకటవ తేదీనుంచి 1949 ఏప్రిల్ 15 వ తేదీవరకు అమలులో వుండగలవు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO. at the "Indian Express" Press. Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY *Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 293
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
11-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

పాకిస్తాన్ వైమానిక దళాధిపతి

బ్రిటిష్ ఉద్యోగి నియామకం

లండన్ డిశెంబర్ 9—

ఎయిర్ కమొడోర్ రిచర్డ్ అట్చర్లీ ఎయిర్ వైస్ మార్షల్ హోదాలో పాకిస్తాన్ వైమానిక దళ సర్వసేనానిగా నియమింపబడ్డట్లు పాకిస్తాన్ రాయబారి కార్యాలయంనుంచి ప్రకటించబడ్డ వార్తలవల్ల తెలుస్తున్నది. ఆయన జనవరి ఆఖరు వారంలో ఆ పదవిని స్వీకరిస్తాడట. ఆయన వయస్సు 44 సంవత్సరాలు.

ఆర్.యస్.యస్. సత్యాగ్రహం

ఢిల్లీ, బొంబాయి, కాన్పూర్, నాగపూర్, ఇండోర్, బరోడా మొదలైనచోట్ల వందలాది అరెస్టులు

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 9—

నేడు సత్యాగ్రహోద్యమం జరిపినందుకు ఢిల్లీ, నాగపూర్, కాన్పూర్, ఇండోర్, బొంబాయి, బరోడా మొదలుగాగల నగరాలలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులను వందలాదిగా అరెస్టు చేశారు.

వివిధ నగరాలలోను ఉదయంనుంచి రాష్ట్రీయ స్వయంసేవక సంఘసభ్యులు జట్లు జట్లుగా వీధులలో ఊరేగుతూ సార్ సంఘ్ చాలక్ గోల్వాల్కర్‌ను విడుదల చేయవలసిందిగాను సంఘంపై నిషేధాజ్ఞను రద్దుచేయవలసిందిగాను నినాదాలు చేశారు.

ఢిల్లీలో నేడు మొత్తంమీద వివిధ ప్రాంతాలలో 150 మంది స్వయం సేవక సంఘ సభ్యులు అరెస్టు గావించబడినారు. వీరందరిని మేజిస్ట్రేటు ఎదుట హాజరు పెట్టగా ఇందులో 88 మందికి ఊరేగింపు నిషేధాజ్ఞలను బహిష్కరించినందుకు ...

(ప్రాంతీ) నాగపూర్‌లో ప్రస్తుతం డిటెన్షన్‌లో వున్న సార్ సంఘ్ చాలక్ గోల్వాల్కర్ ప్రకటన ప్రచురణను నిషేధిస్తూ ప్రజారాంతి రక్షణ చట్టం కింద నేడు సి.పి. ప్రభుత్వం ఒక ఉత్తరవు జారీ చేసింది.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యకర్త పి. బి. దానీ, నాగపూర్‌లోని ప్రధాన ప్రచారకుడు యం. యస్. మాటేల ప్రకటనల ప్రచురణను కూడా సి. పి. ప్రభుత్వం నిషేధించింది.

గోల్వాల్కర్‌ను విడుదలచేయాలని, రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధాన్ని రద్దుచేయాలని నినాదాలు వ్రాయబడివున్న అట్టలతో రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై ఆమోదించబడిన నేరాలు రుజువు చేయండి." "హిందువు ... స్వాతంత్ర్యం మిథ్యాలేదు" అను నినాదాలతో ...

ప్రాచ్యజాతికి, పీడిత ప్రజాకోటికి పట్టుకొమ్మ

ఆసియా, ఆఫ్రికాల నాయకత్వం స్వతంత్రభారత దేశానిదేనని అమెరికన్ రచయిత ఉద్ఘాటన

వాషింగ్టన్, డిశెంబర్ 9—

ప్రాచ్యఖండం పునరుజ్జీవన, పునరుద్దీపన తథ్యమని చెప్పబడిన జోస్యాలు స్వతంత్ర భారతం అవతరణలో ఫలోన్ముఖానికి రానున్నవనే సంభావించవచ్చు" అని నవభారతాన్ని గురించి "బాల్టిమోర్‌సన్" పత్రికలో తాను వరసగా వ్రాస్తున్న వ్యాసావళిలో నేడు వ్రాసిన 11 వ వ్యాసంలో ప్రఖ్యాత అమెరికన్ రచయిత మిస్టర్ ప్రైస్‌డే పేర్కొన్నాడు.

సమస్త ఆసియాఖండానికి ఇండియా నాయకత్వం వహించగలదని వివరిస్తూ ఈ వ్యాసంలో మిస్టర్ ప్రైస్‌డే ఇంకా ఇలా వ్రాశాడు:—

ఆసియా ప్రజల అభ్యున్నతికి, అందులోనూ ప్రత్యేకంగా ఇప్పటికింకా విదేశాల ఆధిపత్యంకింద ఎదినలిగిపోతున్న ఆసియాదేశాల ప్రజల స్వాతంత్ర్యానికి తాను కృషి చేయాలని ఇండియా భావిస్తున్నదనడంలో గాని లేదా నవభారతంపైపు విశ్వాసంతో, ఉత్సాహంతో, ఆతురతతో మిగతా ఆసియా ఖండమంతా చూస్తున్నదా దనడంలోగాని అతిశయోక్తి అణుమాత్రం లేదు.

"ప్రపంచంలో ఏ ప్రాంతంలోనున్న పతిత ప్రజానీకం రకణకైనా, వారికి స్వాతంత్ర్య సాధనకైనా కృషిచేయడమే తన లక్ష్యంగా నవభారతం విశ్వసిస్తున్నది. అంతకంతకు, రోజు రోజుకు ఆఫ్రికాఖండ పరిస్థితులపట్ల నవభారతం శ్రద్ధాసక్తులు ఎక్కువవుతున్నవి." (యు పి ఐ)

వాషింగ్టన్‌లో జాతి విచక్షణ

పౌర నాయకుల తీవ్ర ఖండన

వాషింగ్టన్, డిశెంబర్ 9—

అమెరికా రాజధానీ నగరమైన వాషింగ్టన్‌లో నీగ్రోలపట్ల ప్రదర్శింపబడుతున్న విచక్షణను, వారిని శ్వేతజాతులకు దూరంగా వుంచడానికి అనుసరించబడుతున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తూ, ప్రముఖ పౌరనాయకుల సంఘం నేడొక నివేదికను ప్రకటించింది. అమెరికాలోని అన్ని వర్గాల ప్రముఖ నాయకులు ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు.

ఈ నివేదికలో ఇలా పేర్కొనబడింది.

నగరంలోని నీగ్రో జనాభా నానాటికి తగ్గి ... 50 సంవత్సరాల కిందట నగరంలో వి... నూటికి 34 వంతులవరకు నీగ్రోలు ... ఇప్పుడు నూటికి 30 వంతులమంది నీగ్రోలున్నారు. కాని, నీగ్రోలను శ్వేతజాతికి దూరంగావుంచాలనే విధానం మాత్రం ... సంవత్సరాల కిందటకంటె ఈనాడు ఇంకా అనుసరించబడుతున్నది.

...

ప్రస్తుత జాతి ప్రస్తుతము ... ప్రజలు ... స్వాతంత్ర్యం అనుభూతికిరాదు.

అమెరికా రాజధాని నగరంలోనే రంగు భేదాన్నిబట్టి సాటిమానవులను జనాభా లెక్కల ప్రతిపత్తి ... పేరుచెయ్యబడుతున్న నగరంలోనే. ఈ విషయం విస్పష్టమవుతున్నది. "మన ఆదర్శాల పాలన మన రాజధానీ నగరంలోనే యథావిధిగా జరగాలి. అన్ని వర్గాల ప్రజలకు సమానావకాశాలు వుండాలి"

బెర్లిన్ సమస్య: ప్రస్తుత వైఖరిని బ్రిటన్ మార్చుకొనబోదట

కామన్స్‌లో మిస్టర్ బెవిన్ ప్రకటన

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ సంస్థాపన కృషిని వివరిస్తూ కామన్‌వెల్త్‌తో అది పూర్తిగా సహకరించగలదని స్పష్టీకరణ

లండన్, డిశెంబర్ 9—

అది ఎంతటి వ్యయప్రయాసలతో కూడుకొనివున్నప్పటికీ బెర్లిన్‌లో తమకు ప్రస్తుతం వున్న అధికారాన్ని, ప్రాబల్యాన్ని, ప్రతిపత్తిని పాశ్చాత్య రాజ్యాలు యథాతథంగా కాపాడుకొంటూ, సోవియెట్ రష్యా ఎత్తులు ఎంతమాత్రం ఫలించబోవని స్పష్టం చేయకతప్పదని నేడు కామన్స్‌సభలో బ్రిటన్ విదేశాంగ విధానాలను గురించి ముచ్చటించిన సందర్భంలో విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ అన్నాడు.

చైనా అంతర్యుద్ధంపట్ల బ్రిటిష్ ప్రభుత్వం వైఖరిని వివరించినవిమ్మట [ఆ భాగాన్ని వేరొకచోట ప్రచురిస్తున్నాము—ఎడిటర్] బెర్లిన్ ప్రసక్తితెచ్చి, ఆ సమస్యాపరిష్కారానికి చాలా కాలంపట్టవచ్చునని వివరిస్తూ మిస్టర్ బెవిన్ ఇంకా ఇలా అన్నాడు:

"సైనిక బలసంపత్తివల్లగాక ధర్మాన్నిబట్టి, న్యాయాన్నిబట్టి బెర్లిన్ సమస్యను పరిష్కరించుకోవడం తప్పనిసరియని ... గుర్తించినప్పుడు, అగ్రరాజ్య చతుష్టయం మధ్య తప్పక ఒడంబడిక జరగగలదని నేను విశ్వసిస్తున్నాను.

"ఈ సూత్రాన్ని ధర్మబద్ధంగా మనం విస్మరించరాదు. ప్రపంచంలోని అనేకమంది గ్రహించిన దానికంటె బెర్లిన్ సమస్య నేడు అత్యంత ప్రధానమైనది."

బెర్లిన్‌లో నగర పరిపాలనను భగ్నం చేయడానికి గత జూన్ మాసంనుంచి సోవియెట్ అధికారులు వరుసగా అనేక చర్యలు తీసుకుంటున్నారని వివరిస్తూ మిస్టర్ బెవిన్ ఇంకా ఇలా అన్నాడు:

"బెర్లిన్ నగరం పరిపాలనకుగాను వివిధ మండలాలుగా విభజించబడడంచేత, మానసికంగా గాని, లేదా న్యాయశాస్త్రరీత్యాగాని బెర్లిన్ నగర మంతటిలోను చెలామణి కావడానికి ఒకే కరెన్సీని అమలులోనికి తేవడం అసంభవమన్న విషయం ... మనం అంటున్న విధానం మారలేదు.

"బెర్లిన్ నగరాన్నిగాని, జర్మనీలోని వివిధ మండలాలనుగాని ఆక్రమించుకొనివున్న వివిధ రాజ్యాల అధికారాలకు, ప్రయోజనాలకు లవలేశంగానైనా నష్టంవాటిల్లని విధంగా సూటియైన ఒక ఒడంబడికను ఆమోదించడమే మనలక్ష్యం.

ఇటీ ఒడంబడికకు ఆమోదించబడినప్పుడు జర్మనీకంతటికి సంబంధించిన సమస్యలను గురించి అగ్రరాజ్య చతుష్టయం మధ్య సమాలోచనలు జరపడానికి సమ్మతించగలమని భద్రతా సంఘంలోను తుదకు మాస్కోలోను కూడా మనం హామీ నిచ్చాము.

బెర్లిన్ సిటీ కౌన్సిల్ ఎన్నికల ఫలితాలు ఆక్రమిత రాజ్యాలపట్ల ఆ నగర ప్రజానీకం అభిప్రాయాన్ని స్పష్టపరుస్తున్నదని వివరిస్తూ, ... మిస్టర్ బెవిన్ అన్నాడు.

...

జరిగిందని వివరిస్తూ మిస్టర్ బెవిన్ ఇంకా ఇలా అన్నాడు:—

"ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక అమలు జరి

(మిగతా 2 వ పేజీలో)

"మార్షల్ చాంగ్‌కు బ్రిటన్ సహాయపడలేదు": మిస్టర్ బెవిన్ స్పష్ట ప్రకటన

లండన్, డిశెంబర్ 9—

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ నేడు చైనాపై కామన్సుసభలో రెండు రోజులపాటు చర్చను ప్రారంభిస్తూ, ప్రస్తుతంలో తా నెదుర్కొంటున్న ఆర్థిక చిక్కుల దృష్ట్యా చాంగ్ కై-షేక్ సైన్యాలకు ఎట్టి సాధనసంపత్తిని సహాయంచెయ్యజాలనని బ్రిటిష్‌ప్రభుత్వం తెలియజేసిందన్నాడు.

"యుద్ధకాలంలో మిత్రరాజ్యాలు అనుసరించిన యుద్ధ తంత్రాన్నిబట్టి, యుద్ధానంతరం ఏర్పడ్డ పరిస్థితులనుబట్టి చైనాకు ఏసహాయాన్నైనా చేసే బాధ్యత బ్రిటన్‌కంటె ఎక్కువగా అమెరికా కున్నది." అని మిస్టర్ బెవిన్ అన్నాడు.

1945 లో మాస్కోలో బ్రిటన్, అమెరికా, రష్యాలు చైనా అంతరంగిక వ్యవహారాలలో ...

... సంస్థల విషయంలోగాని ఎట్టి అలక్ష్యమైఖరిని వహించజాలము. ఈ విషయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం మిక్కిలి జాగ్రత్తగా పరిశీలిస్తున్నది. చైనాలోని ఉభయపక్షాలుకూడా బ్రిటిష్ ప్రజల ప్రాణాలకు, ఆస్తికి ఎట్టి ప్రమాదం సంభవించవనే మేము ఆశిస్తున్నాము

"ఈ యుద్ధం చివరకు ఎలా పరిణమించేదీ ఊహించడానికికూడా అవకాశం లేకుండా వున్నది ఏమైనప్పటికి అక్కడ త్వరలో శాంతి ఏర్పడాలనే యావత్తు ప్రపంచంకూడా ఆశించవలసివుంది

"శాంతి స్థాపన జరిగి పునర్నిర్మాణ కార్యకలాపాలు ప్రారంభమైతే బ్రిటిష్ ప్రభుత్వం తన శక్తి కొలది తోడ్పడుతుంది."

చైనాకు సాయం

ట్రూమన్‌తో మదాం చాంగ్ కై-షేక్ సమావేశం

వాషింగ్టన్, డిశెంబర్ 10—

మదాం చాంగ్ కై-షేక్ ప్రెసిడెంట్ ట్రూమన్‌ను నేడు కలుసుకొంటున్నది

చైనీస్ ప్రభుత్వానికి అమెరికా చెయ్యదగు సహాయాన్నిగురించి ఆమె ప్రెసిడెంట్ ట్రూమన్‌తో ఇష్టాగోష్ఠి జరుపుతుంది.

... జరిగే సమావేశమని కొందరు అన్నారు కాని, ప్రెసిడెంట్ ట్రూమన్ నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, చైనాకు అమెరికా సహాయాన్నిగురించి చర్చించడం కోసమే ఆమె వస్తున్నదని అన్నాడు.

అమెరికా సహాయాన్ని అర్థించడానికే ఆమె వచ్చినట్లు ఇదివరకే అంతా అనుకొంటున్నప్పటికీ, తన్ను స్వయంగా కలుసుకొని సహాయాన్ని గురించి చర్చించనున్నట్లు ప్రెసిడెంట్ ట్రూమన్ నిన్న చెప్పడమే ఈ సందర్భంలో వెలువడిన మొదటి అధికార ప్రకటన అని చెప్పవచ్చు.

ఆసియాకు 100 కోట్ల డాలర్ల సహాయం

మార్షల్‌కు చైనా విదేశమంత్రి వినతి

లండన్, డిశెంబర్ 9—

ఆసియాకు 100 కోట్ల డాలర్లను సహాయం చెయ్యవలసినదిగా చైనీస్ విదేశాంగమంత్రి డాక్టర్ వాంగ్‌షిహ్‌చే యునైటెడ్ స్టేట్స్ విదేశాంగమంత్రి మిస్టర్ జార్జిమార్షల్‌కు ఒక ప్రతిపాదన చేశాడని "న్యూయార్క్ టైమ్స్" వాషింగ్టన్ విలేఖరి తెలుపుతున్నాడు

... మిస్టర్ మార్షల్‌కు ఈ ప్రతిపాదన చేశాడట

యూరప్‌కు ఎంత ప్రాధాన్యం ఇస్తారో, అంతే ప్రాధాన్యం ఆసియాకు కూడా ఇవ్వవలసినదని విశేషంగా సైనికసహాయం, కొంతఆర్థికసహాయం చెయ్యమని అతడు మిస్టర్ మార్షల్‌ను కోరాడట.

జార్జి మార్షల్ ఆరోగ్యం

సంతృప్తికరంగానే వున్నదట

వాషింగ్టన్, డిశెంబర్ 9—

అమెరికా విదేశాంగమంత్రి జార్జిమార్షల్ ... ఆయన ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగానే వున్నదని నేడు ప్రకటించబడింది ... అని అధికారులు ప్రకటించారు.

అమెరికన్ యుద్ధనౌకల రాక

హాంగ్‌కాంగ్, డిశెంబర్ 9—

"తారావా" అనే 27,000 టన్నుల విమాన వాహననౌక, హాకిన్స్, బిల్లీ అనే రెండు డిస్ట్రాయర్ నౌకలు నేడు ఇక్కడికి వచ్చినవని ఇవి అనధికార వ్యాప్యకంగానే ఈ రేవుకు వచ్చినవి. అయిదురోజులపాటు వుంటవని తెలుస్తున్నది

మలయానుంచి గూర్ఖాదళాలు

సింగపూర్, డిశెంబర్ 9—

చైనాలో ప్రభుత్వ సేనల ఎదిరింపు అంతకంతకు విచ్ఛిన్నమవడంవల్లను, మలయాలో పరిస్థితి కొంత చక్కబడడంవల్లను మలయానుంచి ఒక గూర్ఖాదళం హాంగ్‌కాంగ్‌కు ఈ మాసాంతంలోపల పంపబడుతుందని తెలుస్తున్నది.

శ్రీ జయరాందాస్

బొంబాయి, డిశెంబర్ 9—

ఇండియా ప్రభుత్వ ఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం ఇక్కడికి సమీపంలో వున్న ... కేంద్రాన్ని నేడు పరిశీలించారు.

... కావాలని, ... జరపాలని ఆయన సూచించారు.

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ సమస్యను గురించి ... యూనియన్ నిర్మాణం విషయమై ...

నవభారతం

రష్యాలో చరిత్రపరిశోధకుల సభ

లండన్, డిశెంబర్ 9—

ప్రాచ్యవిజ్ఞాన సంస్థ ఆధ్వర్యాన లెనిన్‌గ్రాడ్‌లో ఇండియానుగురించి పరిశోధకుల సభ జరిగిందని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

ఇండియాకు సంబంధించిన అన్ని విషయాలను అధికారపూర్వకంగా మాట్లాడగలడని పేరుపడ్డ ప్రొఫెసర్ ... ఇండియా చరిత్రను గురించి కారల్ మార్క్స్ సేకరించిన నోట్సు గురించి ఒక వ్యాసాన్ని చదివాడు

ఆ వ్యాసంలో ప్రొఫెసర్ ... ఇలా వ్రాశాడు: "ఇండియాకు నేటికి స్వాతంత్ర్యం రాలేదు కాని, దేశాన్ని ఇండియా-పాకిస్తాన్‌లుగా విభజించడంవల్ల దేశ సమైక్యత దెబ్బతిన్నపోయింది. ఈ పరిస్థితి ఏర్పడడానికి, స్వదేశ సంస్థానాధీశులను బలపరచడంద్వారా బ్రిటిష్‌వారు ఎంతో తోడ్పడుతున్నారు.

మాస్కోలో చెకోస్లొవేకియా ప్రధాని

మాస్కో, డిశెంబర్ 9—

సోవియెట్ యూనియన్‌తో మరింత సన్నిహిత మైత్రికోసం సంప్రతింపులు జరపడానికి చెకోస్లొవేకియా ప్రధాని జపోటోస్కీ, కొందరు సహోద్యోగులతోను నేడు ఇక్కడికి వచ్చారు. సోవియెట్ విదేశాంగమంత్రి మిస్టర్ మొలొటోవ్ మున్నగువారు వారికి స్వాగతమిచ్చారు.

దేశ స్వాతంత్ర్య సంరక్షణే ఇండియా సైన్యం ప్రధాన కర్తవ్యం: డెహ్రాడూన్ సైనిక కళాశాలలో పండిట్ నెహ్రూ ఉద్బోధ

డెహ్రాడూన్, డిశెంబర్ 9—

ఇండియన్ మిలిటరీ అకాడెమీలో కేడెట్ల ప్రదర్శనానికి అధ్యక్షత వహిస్తూ, "మాతృదేశ సేవయే ప్రధానలక్ష్యంగా వ్యవహరించవలసిందని ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ హితబోధ చేశారు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"మీరు ఈ అకాడమీనుంచి బయటకువెళ్ళి ఇండియా సైన్యంలో కొత్త ఉద్యోగాన్ని స్వీకరించి ...

ఈ అకాడమీ "బెట్‌వుడ్‌హాలు"లో వ్రాయబడిన ఒక సూక్తిని మీరు ఎల్లప్పుడూ సంస్మరిస్తూ వుండాలి. "ముందుగా దేశానికి, ఆ తరువాత మీ అధికారానికి లోబడివున్న సైనికులకు, ఆ తరువాత మీకు సేవచేయడానికి పూనుకొనండి అన్నది ఆ సూక్తి."

మొదటి జట్టులో 82 మంది విద్యార్థులు నేడు సైన్యంలో కమిషన్డ్ ఉద్యోగాలను పొందారు. వీరిలో 7 గురు పదాతి దళాలలోను మిగతావారు ...

... ఉత్తమ విద్యార్థికి ఒక గౌరవఖడ్గాన్ని బహూకరించారు. ఈ విద్యార్థి పేరు ... సైనిక విషయాలలో ఎక్కువ మార్కులు సంపాదించిన కంపెనీకి అయిదవ జార్జిరాజు పతకం కూడా బహూకరింపబడింది.

నాగపూర్‌లో పత్రికలపై నిర్బంధాజ్ఞ

నాగపూర్, డిశెంబర్ 9—

రాష్ట్రీయ స్వయం సేవకసంఘం ప్రధాన కేంద్రమైన (ఈ నగరంలోనే ఆదిలో సంఘం స్థాపించబడి, అక్కడినుంచి అన్ని ప్రాంతాలకు ...

నాగపూర్, డిశెంబర్ 10—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘానికి సంబంధించిన వార్తల ప్రచురణను నిషేధిస్తూ నిన్న యం. పి. ప్రభుత్వం ఒక ఉత్తరవు జారీచేయడంచేత నేడు ఆర్. యస్. యస్. కు సంబంధించిన ఒక వార్తనైనా పత్రికలు ప్రచురించలేదు.

ఇండోర్‌లో

ఇండోర్, డిశెంబర్ 9—

నేటిరాత్రి 9 గంటలవరకు రాష్ట్రీయ స్వయం సేవక సంఘ వలంటీర్లు 288 మందిని పోలీసులు అరెస్టుచేశారు. వీరందరు జట్లు జట్లుగా ప్రదర్శనాలు జరుపుతూవుండగా అరెస్టు గావించబడినారు.

నేడు నిర్బంధింపబడిన వారందరిని ఇండోర్ సెంట్రల్ జైలులో నిర్బంధించబడినారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం స్థానిక నాయకులు ముగ్గురుకూడా అరెస్టు గావించబడినవారిలో వున్నారు.

కాన్పూర్‌లో

కాన్పూర్, డిశెంబర్ 9—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం రాష్ట్రీ చాలక్ నరేంద్రజిత్ సింగ్‌తో సహా 150 మంది సంఘ వాలంటీర్లను నేడు నగరంలోని వివిధ ప్రాంతాలలోను అరెస్టుచేయబడ్డారు.

స్వయంసేవక సంఘానికి చెందిన ఒక కార్యాలయానికి సీలువేసి, సంఘ ప్రచారానికి చెందిన పుస్తకాలను పోలీసులు తీసికొనిపోయారు.

కాశీలో

కాశీ, డిశెంబర్ 9—

... నేడు ... మంది స్వయంసేవకసంఘ వాలంటీర్లను పోలీసులు అరెస్టుచేశారు. రాత్రి 8 గంటలకు మరొక 25 మంది సంఘ సభ్యులను అరెస్టుచేశారు. వీరిలో 12 మంది విద్యార్థులు.

బెరెల్లీలో

బెరెల్లి, డిశెంబర్ 9—

బెరెల్లీలో నేడు 52 మంది రాష్ట్రీయ స్వయంసేవకసంఘం వలంటీర్లను పోలీసులు అరెస్టు ...

[మిగతా 2 వ పేజీలో]

ఇస్లాం (తెనుగులో)

నోటీసు

పండిట్ నెహ్రూ
మైసూరు కార్యక్రమం

బెంగళూరు, డిసెంబర్ 9—

భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనకు 27 వ తేదీన బ్రహ్మాండమైన సన్మానం జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

పండిట్ నెహ్రూ 26 వ తేదీ మధ్యాహ్నం ఇక్కడికివచ్చి సంస్థాన ప్రభుత్వానికి అతిథిగా వుంటారు. 27, 28 తేదీలలో వివిధ సంస్థలను పరిశీలించి 29 వ తేదీన విమానంలో న్యూ ఢిల్లీకి బయలుదేరుతారు.

1వ పేజీ తరువాయి

చేశారు. జిల్లా జిల్లాగా నిషేధాజ్ఞలను ధిక్కరించి ప్రదర్శనాలు జరుపుతున్నపుడే వారందరు అరెస్టు గావింపబడినారు. వలంటీరులతోపాటు అరెస్టు గావింపబడిన ఆరుగురు బాలురకు తదనంతరం పోలీసులు విడుదలచేశారు.

అలహాబాదులో

అలహాబాద్, డిసెంబర్ 9—

నేడు ఉదయంనుంచి జిల్లాజిల్లాగా ప్రదర్శనాలు జరుపుతున్న 40 మంది వలంటీరులను పోలీసులు అరెస్టుచేశారు. వీరిలో కొందరు బహిరంగసభను జరపడానికికూడా ప్రయత్నించారు.

వీరిని అరెస్టుచేయడానికి యు. పి. సంఘ చాలక్ భాహదూర్ దేవదాస్ నేతాజ ప్రకటన చేస్తూ. నేటినుంచీ యు. పి. లో సంఘ కార్యకలాపాలను ప్రారంభించడానికి తాను నిర్ణయించుకున్నట్లుగా తెల్లడించారు.

బొంబాయిలో

బొంబాయి, డిసెంబర్ 9—

రాష్ట్రీయ స్వయంసేవకసంఘం తరపున కొన్ని కరపత్రాలను పంచుతూవుండగా గతరాత్రి 18 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఇతర ప్రాంతాలలో

నేడే లక్నోలో పదిమంది, సిమ్లాలో 22 మంది, షోలాపూర్‌లో 21 మంది, అమృతసర్‌లో 27 మంది. పాటియాలాలో 20 మంది, జలంధర్‌లో ఆరుగురు, అంబాలాలో 15 మంది, బరోడాలో 18 మంది, పాట్నాలో 23 మంది, సాంగ్లీలో 250 మంది, ఉజ్జయినీలో 100 మంది, రాష్ట్రీయ స్వయంసేవకసంఘం వలంటీరులు నిషేధాజ్ఞలను ధిక్కరించి ప్రదర్శనాలు జరిపి నందుకు అరెస్టు గావింపబడినారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 డిసెంబర్ 11, శనివారం

చైనాలో జోక్యం

చైనీస్ అంతర్యుద్ధం—అది ఏయే పక్షాల మధ్య జరుగుతున్నా, ఎందు నిమిత్తం జరుగుతున్నా—చైనా ఆంతరంగిక విషయం.

చైనా ఆంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకోబోమని గ్రేట్ బ్రిటన్, సోవియెట్ రష్యా, యునైటెడ్ స్టేట్సులు 1945 లో మాస్కోనుంచి ఒక సంయుక్త ప్రకటన చేశాయి.

ఆ ప్రకటనను నాటినుంచి నేటి వరకు తాము అక్షరాల మన్నిస్తున్నామని నిన్నను కామన్సులో బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ ప్రకటించాడు.

మాస్కో ప్రకటనను బ్రిటన్ అక్షరాలా మన్నిస్తున్నమాట నిజమే కావచ్చు. కాని, ఆ ప్రకటనోద్దేశాన్ని అది మన్నిస్తున్నదా?

చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం "ఒకే పార్టీ-ఒకే నాయకుడు" సిద్ధాంతంపై కొనసాగుతున్న నిరంకుశ ప్రభుత్వమనే తీర్మానానికి వచ్చి, దాని స్థానంలో సకల పక్షాలకు ప్రాతినిధ్యం వహించగల నూతన ప్రభుత్వాన్ని సంస్థాపింప జేయడానికి కీర్తిశేషుడైన ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ చేసిన కృషికి మాస్కో ప్రకటన ప్రత్యక్ష ఫలితం కాదా? చైనాలో కొన్ని విదేశాలకు గల ప్రత్యేకాధికారాలను ("ఎక్స్‌ట్రా టెరిటోరియల్ రైట్స్") రద్దు చేయించడంలో అమెరికా తనకు తోడ్పడాలని, జపాన్‌పై యుద్ధం ముగిసిన తర్వాత బ్రిటిష్ యుద్ధ నౌకలు చైనీస్ రేవులలో తిరిగి ప్రవేశించకుండా, అమెరికన్ నౌకలే ముమ్ముందుగా ఆ రేవులకు చేరాలని ఈ సందర్భంలో మార్షల్ చాంగ్‌కై-షేక్ ఒక షరతుపెట్టలేదా? ఈ షరతును భగ్నపరచి, జపాన్‌పై యుద్ధం ముగిసినంతనే బ్రిటిష్ యుద్ధ నౌకలు చైనీస్ రేవులకు పరుగులిడలేదా? ఇది సాకుగా సర్వపక్షాలకు ప్రాతినిధ్య మివ్వగల నూతన ప్రభుత్వ సంస్థాపన వాగ్దానాన్ని మార్షల్ చాంగ్ త్రోసిపుచ్చలేదా? ఈ వాగ్దాన భంగమే ప్రస్తుత అంతర్యుద్ధానికి ప్రధాన కారణం కాదా? అయినప్పుడు మాస్కో ప్రకటనను బ్రిటన్ మన్నించినదనడం సత్య సమ్మతం కాగలదా?

ఏమైనా, మార్షల్ చాంగ్ ప్రభుత్వానికి తాము ఆయుధాల నివ్వలేమని, ఆర్థిక సహాయాన్ని చేయ్యలేమని మిస్టర్ బెవిన్ ప్రకటించడం కొంత మేలేకదా?

అయితే, ఈ నిర్ణయానికి మిస్టర్ బెవిన్ పేర్కొన్న ఒక కారణాన్ని నిరసించక తప్పదు.

ద్వితీయప్రపంచ మహాసంగ్రామం నాటి యుద్ధతంత్రం వల్లనేమి, ఆ సంగ్రామానంతరపు అంతర్జాతీయ పరిస్థితుల వల్లనేమి, చైనాకు (మార్షల్ చాంగ్ ప్రభుత్వానికని తాత్పర్యం) సహాయం చెయ్యడం తక్కిన రాజ్యాలకంటె మిన్నగా అమెరికాకే ప్రత్యక్ష బాధ్యతగా పరిణమించిందట, "పసిఫిక్ ప్రాంతంపై అమెరికా ప్రాబల్యాన్ని కోరుతున్నప్పుడు మార్షల్‌చాంగ్‌కు అది సహాయం చేయడం సబబే. ఆ ప్రాంతంనుంచి దుమ్ము త్రోసివేసి, మా సహాయాన్ని కోరడం ఏమి సబబు?" అనే ధ్వని బెవిన్ ప్రకటనలో లేదా? ఇది మాస్కో ప్రకటనను మన్నించడమేనా?

మాస్కో ప్రకటనను ఇదివరకే ఉల్లంఘించిన అమెరికా దాన్ని తిరిగి తృణీకరించడం అత్యంత సంభవమే. మార్షల్ చాంగ్‌కు తాము పంపించగల సహాయాన్ని గురించి మదాంతో నేడే వాషింగ్టన్‌లో చర్చించనున్నాడు కూడా.

ఇదివరలో జరిగిన సహాయం నిష్ఫలమైపోయినట్టే, ఇకముందు జరగగలదికూడా ప్రయోజనరహితమైపోవచ్చు. కాని, చైనీస్ మార్కెట్టులపై మమతను అమెరికా సులభంగా వదులుకోగలదా? సోవియెట్ రష్యాపై యుద్ధానికి చైనాను ఒక ఉత్తమ స్థావరంగా వినియోగించవచ్చుననే ప్రలోభాన్ని అది సామాన్యంగా చంపుకోగలదా?

ఏమైనా, అమెరికా చైనాతో ఇతోధిక జోక్యాన్ని కలిగించుకుంటే, అందువల్ల మలయాలో, ఇండో-చైనాలో, ఇండొనీసియాలో—ఒక్కమాటలో—మొత్తం ప్రాచ్య ప్రపంచంలోనే ప్రజాస్వాతంత్ర్యోద్యమాలకు ముప్పుతప్పదు. ఆసియా, దూర ప్రాచ్య ఆర్థిక సమస్యల సంఘంలో ఇండొనీసియాకు సభ్యత్వ మివ్వరాదని మొన్ననే అమెరికా వోటు చేసిన సంగతిని ఈ సందర్భంలో మేము పాఠకులకు జ్ఞప్తికి తెస్తున్నాము.

ప్రాచ్య ప్రపంచ పునరుజ్జీవనకు విఘాతం కలగరాదంటే, "చైనాలో జోక్యం తగదు" అని ప్రతి రాజ్యం అమెరికాకు చెప్పితీరవలసిందే!

జయపూర్ సభ

తపాలా బిళ్లలపై కొత్త ముద్రలకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9—

జయపూర్ కాంగ్రెసు మహాసభ సందర్భంలో అనేకవేలమంది ప్రజలు రావడం సంభవమే గనుక, ఈ సందర్భంలో తపాలా బిళ్ళలపై ప్రత్యేకంగా ముద్రవెయ్యడానికి ఇండియాపోస్టు, టెలిగ్రాఫ్ శాఖవారు కొత్త ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను అనుసరించి ఇండియా పోస్టల్ చరిత్రలో మొట్టమొదటిసారి ఈ ముద్రలను దేశభాషలలోకూడా వేయనున్నారు. వీటిలో రెండు ముద్రలు హిందీలో ఒకటి ఇంగ్లీషు వుంటాయి, మూడవదానిపై "స్వతంత్ర భారత దేశం ప్రపంచశాంతికి పాటుపడుతుంది." అనే నినాదం వుండగలదు. ఈ ముద్రలను గాంధీనగర్ పోస్టు ఆఫీసులో, కాంగ్రెసు సమావేశం తరువాతకూడా ఉపయోగిస్తారట. గాంధీ తపాలాబిళ్ళలుకూడా గాంధీనగర్ పోస్టు ఆఫీసులో లభ్యం కాగలవట.

శ్రీ కృష్ణప్రసాద్ జయపూర్‌కు ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9—

జయపూర్ కాంగ్రెసు మహాసభ సందర్భంలో ఏర్పాటుచేయబడ్డ ప్రత్యేక తంతి, తపాలా సౌకర్యాలను పరిశీలించడంకోసం పోస్టు టెలిగ్రాఫ్ డైరెక్టర్-జనరల్ శ్రీ కృష్ణప్రసాద్ బుధవారం రాత్రి జయపూర్‌కు బయలుదేరి వెళ్లాడు. ఆయన ఢిల్లీకి డిసెంబర్ 10 వ తేదీన విమానంలో తిరిగి రాగలడట.

జయపూర్ కాంగ్రెస్‌కు కాశ్మీర్ రాయబార వర్గం

శ్రీనగర్, డిసెంబర్ 10—

కాశ్మీర్ కేసరి షేక్ అబ్దుల్లా నాయకత్వంలో కాశ్మీర్ రాయబారవర్గం డిసెంబర్ 16 వ తేదీన జయపూర్‌కు బయలుదేరనున్నది. మౌలానా సయ్యద్, సర్దార్ బుధ్‌సింగ్, కశవ బంధూజీ, జానకీనాథ్ జుట్షీ గారలు రాయబారవర్గ సభ్యులు

కాంగ్రెస్ అఖండ జ్యోతి

జైపూర్, డిసెంబర్ 9—

నవంబర్ 22 వ తేదీన మీరట్‌నుంచి బయలుదేరిన "అఖండ జ్యోతి" యాత్రికులు జైపూర్ సరిహద్దులలోని బైరట్ చేరుకున్నారు, వారికి జైపూర్ కాంగ్రెస్ కమిటీవారు స్వాగతమిచ్చారు.

3వ పేజీ తరువాయి

విజయంతో రాజీపడడం అసంభవ మన్నాడు.

"ఎవరూ అనర్థాన్ని కోరి తెచ్చుకోరు కదా" అని అతడన్నాడు.

కమ్యూనిజం విషయమై హాంగ్‌కాంగ్‌లో అధికారరీత్యా ఏ ప్రకటనైనా వెలువడడానికి ఇదే మొదలు.

చైనాలోని కమ్యూనిజాన్ని గురించి నిర్ధారణగా పేర్కొనకపోయినప్పటికీ, చైనాలో చాంగ్‌కై-షేక్ సేనల పరిస్థితి దిగజారుతూ వుండడం వల్లను, హాంగ్‌కాంగ్‌లోని బ్రిటిష్ సైన్యానికి సహాయంగా మలయానుంచి కొత్తగా గూర్ఖాదళాలను రప్పిస్తూ వుండడంవల్లను, ఇక్కడి కమ్యూనిస్టు వర్గాలపట్ల బ్రిటిష్‌వారు అంత ఉదారభావంతో ప్రవర్తించకపోవచ్చునని పెక్కుమంది సూచిస్తున్నారు.

"కుట్ర కొనసాగినదనడం నిస్సందేహం": గాంధీజీ హత్యకేసులో ప్రాసిక్యూటర్ వాదం

లాల్‌ఖిల్లా, డిసెంబర్ 9—

గాంధీజీ హత్యాభియోగవిచారణలో చీఫ్ ప్రాసిక్యూటింగ్ కౌన్సెల్ మిస్టర్ దఫ్తరీ ఎనిమిది రోజులనుంచీ సాగిస్తున్న ఆర్గ్యుమెంట్స్ నేడు ముగించాడు. ఈ కేసును కుట్రవల్ల జరిగిన హత్యగాగానీ, లేక తక్కినవారి ప్రోత్సాహంతో హత్య జరిగినట్టుగాగానీ-ఏవిధంగా పరిగణించినా, ఆ నేరాలన్నీ రుజువైనవని ఆయన తెలియజేశాడు.

డాక్టర్ పర్చూరే పౌరసత్వంగురించి తన వాదాన్ని కొనసాగిస్తూ మిస్టర్ దఫ్తరీ ఇలా అన్నాడు.

"డాక్టర్ పర్చూరే తండ్రి శ్రీ సదాశివ గోపాల పర్చూరే పూనాలో జన్మించాడనీ, పూనాలోనే విద్యాభ్యాసం చేశాడనీ విశ్వసించడానికి తగు సాక్ష్యాధారమున్నది. అయితే ఆయన గ్వాలియర్ సంస్థానంలో పనిచేశాడు. ఏమైనా ఆయన పూనాలో జన్మించాడుకనుక ఆయన బ్రిటిష్ పౌరుడే. అందువల్ల ఆయన పుత్రుడుకూడా, గ్వాలియర్ సంస్థానంలో జన్మించినా, బ్రిటిష్ పౌరుడే.

"కొందరు సాక్షులను క్రాస్ పరీక్ష చేసేటప్పుడు, తన తండ్రి ఎవరిపట్ల భక్తిప్రమాణాన్ని స్వీకరించాడనే విషయాన్ని డాక్టర్ పర్చూరే ప్రశ్నించాడు. ఆయన గ్వాలియర్ సంస్థానాధీశునిపట్లనే భక్తిప్రమాణాన్ని స్వీకరించి వుండవచ్చు. అంతమాత్రంచేత ఆయన తన జాతీయతను కోల్పోజాలడు. తన జాతీయతను మార్చుకొంటున్నట్టు ప్రకటించాడనే విషయాన్ని డిఫెన్స్ వారు పేర్కొనలేదు. అందువల్ల ఆయన బ్రిటిష్ పౌరుడే. ఆయన గ్వాలియర్ సంస్థాన పాలకుని దర్బార్లకు హాజరైనాడనీ, ఆయనపట్ల భక్తిప్రమాణాన్ని స్వీకరించాడనీ డిఫెన్స్‌వారు సూచించారు. అంతమాత్రంచేత ఆయన తన జాతీయతను కోల్పోజాలడు.

"డాక్టర్ పర్చూరే గ్వాలియర్‌లో స్థిరపడిపోయాడనుకొన్నప్పటికీ, ఆయన ఇండియా పౌరుడుగా కూడా పరిగణింపబడవలసివున్నది. స్వాతంత్ర్య సంసిద్ధి పిమ్మట, సంస్థానాలు కూడా అన్నివిధాల ఇండియన్ డొమినియన్‌లోని అంతర్భాగాలుగానే మారిపోయినవి.

"శ్రీ సదాశివగోపాల పర్చూరే తన ఆత్మకథను వ్రాసుకొన్నాడు. ఆ ఆత్మకథలోని దస్తూరిని మేజర్ మాణిక్‌జీ దాదాభాయ్, సదాశివగోపాల్ దస్తూరిగా గుర్తించాడు. ఆ ఆత్మకథలోని విషయాలు నిజమనడానికి తగు సాక్షాధారమున్నప్పుడు వాటిని విశ్వసనీయంగానే పరిగణించవచ్చు. అందువల్ల సదాశివ్ గోపాల్ జన్మదినాన్ని నిర్ధారించడానికి ఈ ఆత్మకథను ప్రమాణంగా తీసికొనవచ్చు."

అనంతరం శ్రీ సూర్యనారాయణ్‌వ్యాస్ చెప్పిన సాక్ష్యంగురించి ప్రస్తావిస్తూ మిస్టర్ దఫ్తరీ ఇలా అన్నాడు:

"సదాశివగోపాల్ పర్చూరే జాతకానికి తాను "కుండ్లీ" వ్రాసిపెట్టానని శ్రీ వ్యాస్ పేర్కొన్నాడు. ఆ కుండ్లీప్రకారం వ్రాయబడిన జాతకం సదాశివగోపాల్ దేనని, అందువల్ల ఆ జాతకంలో పేర్కొనబడిన తేదీయే ఆయన జన్మదినమని నా విశ్వాసం. పైన, ఆయన పూనాలోనే జన్మించినట్టుకూడా ఆ జాతకం పేర్కొంటున్నది. ప్రాసిక్యూషన్ వారు తెలిపిన సాక్ష్యాధారాన్నిబట్టి, సదాశివ గోపాల్ బ్రిటిష్ పౌరుడనే ధృవపడుతున్నది. ఆ విషయం రుజువైతే డాక్టర్ పర్చూరేను విచారించడానికి ఈ కోర్టుకు అధికారమున్నది.

"అంతేకాక, ఈ కేసును ప్రత్యేకంగా విచారించడానికి ఈ స్పెషల్‌కోర్టు నెలకొల్పబడింది. ప్రభుత్వం జారీచేసిన వుత్తరువులో ఆ విషయం అక్షరాల పేర్కొనబడిందికూడా. ఈ కేసును విచారించడానికి కోర్టుకు అధికారం కలదని విశ్వసించడానికి అడ్డొక్కటిలేదు."

అనంతరం డాక్టర్ పర్చూరే చేసిన ప్రకటనను గురించి ప్రస్తావిస్తూ మిస్టర్ దఫ్తరీ ఇలా అన్నాడు:

"తాను చేసిన ప్రకటనను వుపసంహరించుకోడానికి డాక్టర్ పర్చూరే తెల్పిన కారణాలను సమర్థించడానికి గల సాక్ష్యాధారం లేనందువల్ల, అతడు మొదట చేసిన ప్రకటనను కోర్టువారు సాక్ష్యంగానే భావించవచ్చు.

"ఈ కేసును కుట్రతో జరిగిన హత్యగా గానీ, తక్కినవారి ప్రోత్సాహంపైజరిగిన హత్యగా గానీ ఏవిధంగా పరిగణించినా, ఆ నేరాలన్నీ నిస్సంశయంగా రుజువైనాయని యిప్పుడు విస్పష్టమౌతున్నది.

నాథూరాం గోడ్సేపై చెయ్యబడిన ఆరోపణలను గురించి ప్రస్తావిస్తూ మిస్టర్ దఫ్తరీ యిలా అన్నాడు:

"సాక్ష్యాధారం ప్రకారం నిరూపితమైనట్టు, అతడు గ్వాలియర్‌నుంచి ఢిల్లీకి పిస్తోలు తీసికొని వెళ్లాడు. మదన్‌లాల్, కార్కరేలవద్ద ఒక సంచి వున్నదనీ, ఆ సంచీలో రివాల్వర్లు వున్నవనీకూడా సాక్ష్యమున్నది. జనవరి 17 వ తేదీన నాథూరాం గోడ్సే ఆప్టేలు ఢిల్లీకి వచ్చారు. గోపాల్ గోడ్సే రివాల్వర్‌ను తీసికొనిరావాలని నిర్ణయించబడింది అనుకొన్న ప్రకారమే అతడు రివాల్వర్‌ను తీసికొని వచ్చాడు. ఆ రివాల్వర్‌నే జనవరి 20 వ తేదీన హిందూమహాసభకు వెనుకనున్న అడవిలో ప్రేల్చిచూచారు. జనవరి 10 20 తేదీలమధ్య న్యూఢిల్లీలో నాథూరాంగోడ్సే, ఆప్టే, మదన్‌లాల్, కార్కరేలవద్ద ప్రేలుడు పదార్థాలున్నవి. నేరం చెయ్యడంలో వారు పరస్పరం ప్రోత్సాహం చేసుకొన్నారు.

—"మదన్‌లాల్ చేతిబాంబును ప్రేల్చి, నేరానికి ఒడికట్టాడు. అదికూడా రుజువయింది. ఇందులో మదన్‌లాల్‌ను తక్కినవారు ప్రోత్సహించారు. కుట్రచేసిన ముద్దాయిలందరు—సావర్కార్‌తో సహా గాంధీజీని చంపడానికి పరస్పరం ప్రోత్సహించుకున్నారు. నాథూరాం గోడ్సే, డాక్టర్ పర్చూరేనుంచి రివాల్వర్ తీసుకొని వచ్చాడు. అతడు గాంధీజీని హత్యచేశాడు. అది రుజువయింది. ఆప్టే, కార్కరే, తక్కినవారు కూడా హత్యను ప్రోత్సహించారు.

కోర్టులో హాజరుపరచని సాక్షులను గురించి ప్రస్తావిస్తూ దఫ్తరీ ఇలా అన్నాడు:

"వారిలో భోప్రా ఒకడు. అతడు పరారి అయినాడు. పోలీసులకు ఎక్కడా పట్టుబడలేదు. ఛార్జిషీటుతో జతపరచబడిన జాబితాలో శ్రీమతి మనోరమాదేవి పేరు పేర్కొనబడలేదు. ఇంకా పెక్కుమంది సాక్షులను హాజరు పరచలేదు. సోదాలు జరిగిన సందర్భాలలో ఇద్దరు ముగ్గురు పంచాయతీదారులైన సాక్షులున్నారు కాని, కోర్టులో మాత్రం ఒక్కొక్కరిని మాత్రమే హాజరు పరచాము. తమవాదం రుజువయిందని తోచడంవల్ల ప్రాసిక్యూషన్ పెక్కుమంది సాక్షులను పిలిపించలేదు."

ప్రాసిక్యూషన్ నేడు తన ఆర్గ్యుమెంట్స్ ముగించింది కోర్టు రేపటికి వాయిదా వెయ్యబడింది. రేపు అప్పెల్లేడర్, శ్రీ మంగెల్ తన వాదం ప్రారంభిస్తాడు.

1 వ పేజీ తరువాయి

బెర్లిన్ సమస్య

గిననాడు ప్రత్యేకంగా పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకు సంపూర్ణ విశ్వాసం చేకూరుతుంది.

పశ్చిమ ప్రపంచ రాజ్యాలకు చెందిన దేశరక్షణ శాఖామంత్రులు, ఆర్థికశాఖామంత్రులు కలిసి సమావేశమై అన్నిరాజ్యాలకు కలిసిన బడ్జెట్‌ను, అన్నిరాజ్యాల సమష్టి లక్ష్యసాధనను, సంయుక్త దేశరక్షణ సమస్యలను గురించి చర్చించే శుభదినాలు త్వరలోనే రాగలవని నేను విశ్వసిస్తున్నాను."

మరొక అంతర్జాతీయ సంస్థ స్థాపనను గురించి తాను ప్రసంగించడంలేదని వివరిస్తూ ఒక్క మిత్రరాజ్యసమితిలోనే పరిపోగలదని వివరించి కామన్‌వెల్త్‌రాజ్యాలమధ్య పరస్పర సహకారాభివృద్ధి ఆవశ్యకతను హెచ్చరిస్తూ మిస్టర్ బెవిన్ ఇంకా ఇలా అన్నాడు:—

"కామన్‌వెల్త్‌రాజ్యాల, పశ్చిమ యూరోపియన్‌రాజ్యాల యూనియన్ ఏనాటికైనా పరస్పర సహకారంతో కలిసిమెలిసి వ్యవహరించడం తథ్యం. అలా జరిగిననాడు ప్రపంచంలో వాటికి ఎనలేని ప్రాబల్యం చేకూరుతుంది.

"ఇటీవల జరిగిన కామన్‌వెల్త్ ప్రధానుల సభలో పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ సంస్థాపన ఏకగ్రీవంగా ఆమోదింపబడిందనీ, అయితే, యూరోపియన్ అసెంబ్లీ సంస్థాపన సంగతి ఆమోదింపబడలేదని నాకు తెలిసింది. కామన్‌వెల్త్ రాజ్యాల ప్రతినిధులు పలానా అభిప్రాయంతో దీనికి సమ్మతించారని మనం అనడం సముచితంకాదు."

మిస్టర్ ఈడెన్ విమర్శ

విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ ఉపన్యాసం పూర్తికాగానే ప్రతిపక్షం డిప్యూటీ నాయకుడు మాజీ విదేశాంగమంత్రి అయిన మిస్టర్ ఆంథొనీ ఈడెన్ మాట్లాడుతూ, ఇటాలియన్ వలసరాజ్యాల భవిష్యత్తును గురించి మిత్రరాజ్య సమితి ఒక పరిష్కారమార్గాన్ని చూపించజాలని పక్షంలో వాటికి ధర్మకర్తృత్వం వహించడానికిగాను పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్‌లో సభ్యత్వంగల దేశాల సమష్టి బాధ్యతను స్వీకరించాలని అన్నాడు.

పాలస్తీనా సమస్యను పరిష్కరించడానికి ఇరువర్గాల మధ్య సామరస్యాన్ని కూర్చగలందులకు బ్రిటన్ ప్రయత్నించడానికికూడా మిస్టర్ ఈడెన్ అన్నాడు.

లిబరల్‌పార్టీ నాయకుడు మిస్టర్ క్లెమెంట్ డేవిస్ మాట్లాడుతూ ఇస్రాయిల్‌ను బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించనందుకు విమర్శించాడు ఇందుమూలంగా అమెరికాతో బ్రిటన్ పేచీపడ్డం కూడా మంచిదికాదని ఆయన హెచ్చరించాడు.

కన్సర్వేటివ్ సభ్యుడు బ్రిగేడియర్ ఫిట్జ్‌రాయ్ మాక్లాన్ మాట్లాడుతూ తక్షణం ఏదో ఒక్కటి చేయకపోతే చైనా కమ్యూనిస్టు దేశమైపోవడం ఖాయమని అప్పుడు ఆసియాలో సోవియెట్ రష్యా ప్రాబల్యం పెచ్చుపెరగగలదని వివరిస్తూ ఇంకా యిలా అన్నాడు:—

"దేశవిభజనతో శక్తిని కోల్పోయిన పాకిస్థాన్, ఇండియాలు ఇతర దేశాల సహాయం లేకుండా స్వశక్తిపై ఆధారపడి ఆర్థికంగా, రాజకీయంగా సోవియెట్ రష్యా ప్రాబల్యాన్ని ఎంతో కాలం ప్రతిఘటించగలవని అనుకోవడం శుద్ధ భ్రమ."

మరొక కన్సర్వేటివ్ సభ్యుడు వాల్టర్ ఫ్లైవర్ మాట్లాడుతూ దూరప్రాచ్యాన్ని గురించి మిస్టర్ బెవిన్ అతి ముక్తసరిగా మాట్లాడ్డం బాగా లేదని అన్నాడు.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం

ఒకే ప్రభుత్వం యాజమాన్యంకింద జరిపించాలనే ప్రతిపాదనకు నిజాం విముఖత

మద్రాసు, డిసెంబర్ 10—

ముమ్ముందు తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణం ఒకే ప్రభుత్వం యాజమాన్యం కింద సాగించే విషయమై ఇండియా ప్రభుత్వం నుంచి మద్రాసు ప్రభుత్వానికి నిర్దిష్టమైన ఎటువంటి వర్తమానం చేరలేదు, ఒకే ప్రభుత్వంవారు ఈ నిర్మాణం సాగించడం వల్ల కలగగల ప్రయోజనాలను అటి నిర్మాణం ఆవశ్యకతను రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి వివరించింది

అయితే నిజాం ప్రభుత్వం ఇట్టి ప్రతిపాదనను ఆమోదించదని తెలుస్తున్నది. ప్రాజెక్టులోని తమ భాగం నిర్మాణం ముమ్మరంగా కొనసాగిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ద్వారా తెలుస్తున్నది.

అంతర్జాతీయ కార్మిక సంఘం

ఆసియాలో శాఖాకార్యాలయం స్థాపనకు నిర్ణయం

జెనీవా, డిసెంబర్ 8—

అంతర్జాతీయ కార్మిక సంఘ కార్యవర్గం నేటి రాత్రి సమావేశమై ప్రపంచ కార్మిక సమస్యల పరిష్కారం సందర్భంలో కార్మికులకు శిక్షణ నిప్పించే నిమిత్తం ఒక కార్యక్రమాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది

ఈ కొత్త కార్యక్రమం ఆసియాలో అంతర్జాతీయ కార్మిక సంఘశాఖా కార్యాలయాన్ని ఒకదాని సంస్థాపించాలని, సాంకేతిక విద్యలలో శిక్షణ నిప్పించడానికి సంబంధించిన సమస్యలను గురించి తర్కించే నిమిత్తం అక్కడ ఒక సమావేశాన్ని జరిపించాలని ప్రతిపాదిస్తున్నది.

యూరప్ ఆర్థిక పునరుద్ధరణసంస్థ (యూరప్‌లో మార్షల్ ప్రణాళికలను అమలు జరిపించడానికి ఏర్పడిన శాఖ) చేసిన విజ్ఞప్తిననుసరించి యూరోపియన్ దేశాలకు చెందిన సాంకేతిక విద్యలలో శిక్షణనీయగల నిపుణుల సమావేశం జరగడానికి అంతర్జాతీయ కార్మికసంఘం ఆమోదించింది.

ఇండియా పారిశ్రామిక యజమానుల ప్రతినిధి శ్రీ బి. సి. మెహతా ప్రపంచంలో దేశంవారీగా ఉత్పత్తి ప్రమాణా లేవిధంగా వున్నవో డైరెక్టర్-జనరల్ సరియైన లెక్కలను తయారుచేయించాలని సూచించాడు.

అంతర్జాతీయ కార్మికసంఘం నిర్వర్తించవలసిన ప్రధానమైన విధి వేతనాలను, ఇతర జీవన సౌకర్యాలను ఇనుమడింపజేయడం ద్వారా కార్మికుల పరిస్థితిని అభివృద్ధి పరచడమేనని కూడా ఆయన స్పష్టంచేశాడు.

అంతర్జాతీయ కార్మికసంఘ కార్యవర్గం సర్ జాన్ ఫోర్బ్స్ వాట్సన్ (బ్రిటన్)ను పారిశ్రామిక యజమానులతరపున ఉపాధ్యక్షునిగాను, ముష్యూర్ లియాన్ జహోవ (ఫ్రాన్సు)ను కార్మికుల తరపున ఉపాధ్యక్షునిగాను తిరిగి ఎన్నుకొన్నది,

కార్యవర్గంలో 18 ప్రభుత్వాల ప్రతినిధులు సభ్యులుగా వున్నారు. వీరితో ఎనమండుగురు పారిశ్రామిక యజమానుల ప్రతినిధులు, ఎనమండుగురు కార్మికవర్గాల ప్రతినిధులు. అంతర్జాతీయ కార్మికసంఘ కార్యవర్గపు 107 వ సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది. కార్యవర్గం ఈ సమావేశంలో మొత్తం 21 అంశాలతో కూడిన ఎజెండాపైన, బడ్జెట్‌పైన, 1950 లో జరపవలసిన అంతర్జాతీయ కార్మికసంఘ సమావేశపు ఎజెండా నిర్ణయంపైన చర్చ జరుపుతున్నది.

మిస్టర్ ఎస్. లాల్ (ఇండియా) కార్యవర్గాధ్యక్షుడుగా ఎన్నుకోబడిన పిమ్మట యావజ్జీవం అంతర్జాతీయ కార్మిక సంఘాన్ని విశ్వాసపాత్రంగా సేవించాలన్నదే తనపరమాశయమని ప్రకటించాడు.

మిస్టర్ లాల్ ఇంకా ఇలా అన్నాడు:

"మానవులమధ్య ఏర్పడే విభేదాలను పరిష్కరించడానికి అంతర్జాతీయ కార్మిక సంఘం ఎంతగా ఉపయోగపడగలదో నేను బాగా తెలుసుకొన్నాను. ఈ సంఘంలో కానవచ్చినంతగా పరస్పర సహకార సుహృద్భావాలు మరెక్కడా కానరావు. అంతర్జాతీయ దృక్పథంతో సమస్యలను పరిష్కరించబూనడానికి ఈ సంఘానికి పెట్టిందిపేరు.

"వివిధ సభ్యుల దృక్పథాలను, బాధలను శ్రద్ధగా, సానుభూతితో పరిశీలించి, కార్యవర్గం చేత విజ్ఞతాయుక్తంగా, సమర్థంగా పనిచేయించే భారాన్ని నేనిప్పుడు స్వీకరిస్తున్నాను."

కార్యవర్గం మాజీ అధ్యక్షుడు, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి అయిన సర్ గిల్డ్‌హామ్ మిర్డిన్-ఇవాన్స్ అధ్యక్షపదవికి మిస్టర్ లాల్ పేరును సూచిస్తూ, "మిస్టర్ లాల్ మనకందరకు కూడా అత్యంత అభిమానపాత్రుడై, అంతర్జాతీయ కార్మిక సంఘాభివృద్ధిని కాంక్షించే దేశానికి (ఇండియాకు) ప్రతినిధి ఆయనదేశం ఈసంఘకార్యకలాపాలలో తప్పక ప్రముఖపాత్ర వహించగలదని విశ్వసిస్తున్నాము' అని తెలియజేశాడు.

ఆక్స్‌ఫర్డ్‌లో విద్యనభ్యసించిన మిస్టర్ లాల్ 1927 నాటినుండికూడా అంతర్జాతీయ కార్మిక సంఘ వ్యవహారాలలో పాల్గొంటున్నాడు.

అంతర్జాతీయ కార్మిక సంఘ సమావేశం

1949 జూన్ 8 వ తేదీని జెనీవాలో జరగగలదట

న్యూఢిల్లీ, డిసెంబర్ 9—

అంతర్జాతీయ కార్మిక సంఘం 32 వ సమావేశం జెనీవాలో 1949 జూన్ 8 వ తేదీని ప్రారంభమై బహుశా జూలై 2 వ తేదీవరకు జరుగుతుంది. ఈ సమావేశంలో అనేకమైన ముఖ్య సమస్యలపై చర్చ జరగగలదని తెలుస్తున్నది.

అంతర్జాతీయ కార్మిక సంఘంలో సభ్యత్వంగల ప్రతిదేశంనుంచి ఇద్దరు ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక యజమానుల ప్రతినిధి ఒకరు, కార్మికవర్గాల ప్రతినిధి ఒకరు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈప్రతినిధులతో వారి సలహాదారులు కూడా వుంటారు.

ఇండియా-ఇరాన్‌లమధ్య విమాన సర్వీసు

బొంబాయి, డిసెంబర్ 9—

ఇండియా, ఇరాన్‌లమధ్య నేడు విమాన సర్వీసు ప్రారంభమైనది. ఇరానియన్ ఎయిర్‌వేస్ వారి విమానం నేటి ఉదయం జాహిదన్‌నుంచి ఇద్దరు ప్రయాణీకులతో బయలుదేరి నేటి సాయంకాలానికికరాచీ చేరుకున్నది

ఇకమీద వారానికి ఒకసారి ఇరాన్‌నుంచి బయలుదేరి గురువారానికి బొంబాయి చేరుకుని, శుక్రవారంనాడు కరాచీమీదుగా జాహిదన్‌కు మరలి వెడతాయి.

జాతి నిర్మూలన నేరాల విచారణ

జనరల్ అసెంబ్లీ నిర్ణయం

పారిస్, డిసెంబర్ 9—

నేడు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ "జాతి నిర్మూలన నేరాలను విచారించేనిమిత్తం ఒక అంతర్జాతీయ న్యాయస్థానశాఖను నెలకొల్పవలసిన ఆగత్యాన్ని గురించి పరిశీలించవలసింది" అని అంతర్జాతీయ న్యాయశాస్త్ర పరిశీలక సంఘాన్ని కోరడానికి తీర్మానించింది.

ఒకజాతి సంస్కృతిని నిర్మూలించడానికిజరిగే చర్యలను దట్టని రుద్దముంగా ప్రకటించతేసే నిమిత్తం మిత్రరాజ్య సమితిని పురికొల్పడానికి నేడు పాకిస్థాన్ చేసిన కడసారి ప్రయత్నాన్ని ఇండియా తీవ్రంగా ప్రతిఘటిస్తూ, జాతీయ సంస్కృతి రక్షణ సమస్యను చర్చించవలసినది ఈ సమావేశంలో కాదని, దానిని గురించి మానవస్వాత్మ్య సంఘసమావేశంలో చర్చించాలని స్పష్టం చేసింది.

ఇండియా, పాకిస్థాన్‌లు రెండూ కూడా జాతి విధ్వంసన కాండకు వ్యతిరేకంగా తయారుచేయబడిన 19 సూత్రాలుగల ఒడంబడికను ఆమోదించడానికి తమ సంసిద్ధతను జనరల్ అసెంబ్లీకి తెలియజేశాయి ఈ ఒడంబడిక నేడు ఆమోదింపబడవచ్చునని తెలుస్తున్నది.

పాకిస్థాన్ ప్రతినిధి బేగం ఇక్రముల్లా ఈ ఒడంబడికలోనే జాతీయ సంస్కృతిని నిర్మూలించడానికి జరిగే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఒక సమగ్రమైన సూత్రాన్ని పొందుపరచాలని సోవియెట్ రష్యా చేసిన సూచనను గట్టిగా సమర్థించింది. జాతి నిర్మూలన కాండకు సంబంధించిన నేరాలను విచారించే నిమిత్తం ఒక ప్రత్యేకమైన న్యాయస్థానాన్ని స్థాపించవలసిన ఆగత్యాన్ని గురించి అంతర్జాతీయ న్యాయశాస్త్ర పరిశీలక సంఘాన్ని కోరాలని చేయబడిన సూచనను పాకిస్థాన్ బలపరుస్తున్నదని కూడా ఆమె తెలియజేసింది.

అంతట ఇండియా ప్రతినిధి శ్రీ ఆర్. కె. ఆర్. సుందరం జాతి సంస్కృతి నిర్మూలనా సమస్యకు జాతినే నిర్మూలించడానికి ఏమీ సంబంధంలేదన్న కారణంతో సోవియెట్ సూచనను త్రోసిపుచ్చాడు. ఇండియా ఒడంబడికను ఆమోదించిన సందర్భంలో దానిలోని ఈ క్రింది రెండు అంశాల విషయంలో కొన్ని షరతులను విధించదల్చుకొన్నదని తెలియజేశాడు: అవి, (1) జాతి నిర్మూలనకు యత్నించారని ఆరోపించబడిన వ్యక్తులను, ఆ ఆరోపణలు రుజువైతే శిక్షించే ఒక అంతర్జాతీయ విచారణ సంఘం నియామకం. (2) ఒడంబడిక సూత్రాలకు వ్యాఖ్యానం ఇచ్చే సందర్భంలోనేమి, వాటిని అమలుపరచడం విషయంలోనేమి వివిధదేశాలమధ్య ఏర్పడే వివాదాలను అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుకు ప్రతిపాదించాలి.

బేగం ఇక్రముల్లా "ఒక జాతికిగాని, మతానికి గాని చెందిన భాషసంస్కృతి మున్నగువాటిని ధ్వంసంగావించడానికి బుద్ధిపూర్వకంగా జరిగే చర్యలను తీవ్రవిరుద్ధంగా ప్రకటిస్తూ, ఒడంబడికలో ఒక సూత్రాన్ని పొందుపరచాలనే సోవియెట్ రష్యా చేసిన సూచనను ఆమోదించవలసిందని జనరల్ అసెంబ్లీకి విజ్ఞప్తి చేసింది. దీనికి ఆమోదించాలని కోరుతూ "మతసంస్థల కార్యాలయాలను, దేవాలయాలను, పాఠశాలలను, గ్రంథాలయాలను" ధ్వంసంగావించడంకూడా జాతి నిర్మూలనకు సంబంధించిన నేరాలక్రింద పేర్కొనబడాలని వెనిజులా చేసిన సూచనను ఆమోదించవలసినదని కూడా ఆమె విజ్ఞప్తిచేసింది.

జాతినిర్మూలనమంటే ఒక జాతిజాతిని కేవలం వధించనవసరంలేదని, దాని సంస్కృతిని ధ్వంసం గావించినట్లయితే ఆ జాతి నిర్మూలమైనట్టే కాగలదని ఈ సందర్భంలో ఆమె వివరించింది.

జాతి సంస్కృతి నిర్మూలనానికి జాతి విధ్వంసన ఒక సాధనం మాత్రమేనని కూడా ఆమె విశదం చేసింది.

ఇండియా వైఖరి

ఇండియా ప్రతినిధి శ్రీ సుందరం ఇలా అన్నాడు:

"జాతి సంస్కృతి నిర్మూలన ప్రసక్తిని ఈ ఒడంబడికలో పేర్కొనడం తగదని ఇండియా అభిప్రాయపడుతున్నది.

"ఒకానొక వర్గానికిగాని, జాతికిగాని చెందిన భాషా మత సంస్కృతులను పట్టుదలతో నిర్మూలించ బూనడం పూర్తిగా ఖండించదగిన విషయమని, అట్టి జనకంటక విధానాలను నాగరిక ప్రభుత్వమేదీ సహించజాలదని ఇండియా ఇదివరకే స్పష్టంచేసింది. మా దేశానికి సంబంధించినంతవరకు అల్పసంఖ్యాక మైనారిటీ వర్గాల భాషా మత సంస్కృతుల రక్షణకు అవసరమైన సూత్రాలను మా నూతన రాజ్యాంగ విధానంలో పొందుపరుస్తున్నాము.

"ఇప్పుడు పాకిస్థాన్ ప్రతినిధి చెప్పినదానికి జాతినిర్మూలనకు ఎక్కడా సంబంధంలేదు. జాతీయ సంస్కృతి విధ్వంసన సమస్యను ఈ సమావేశంలో చర్చించకూడదు. దానిని గురించి మానవస్వత్వాల సంఘంలో చర్చించవలసి వున్నది."

అంతట బ్రిటిష్ ప్రతినిధి జాతి నిర్మూలన సమస్యకు సంబంధించిన అంతర్జాతీయపు ఒడంబడికను బ్రిటన్ ఆమోదిస్తున్నదని ప్రకటించగానే జనరల్ అసెంబ్లీలో హర్షధ్వనులు చెలరేగాయి.

పిమ్మట జాతీయ సంస్కృతి విధ్వంసనాన్ని కూడా ఈ ఒడంబడికలో చేర్చాలని సోవియెట్ రష్యాచేసిన సూచనను వోటుకు పెట్టగా, దానికి ప్రతికూలంగా 39 వోట్లు, అనుకూలంగా 14 మాత్రమే వచ్చినందున సోవియెట్ సూచన వీగిపోయింది ఈ వోటింగులో పదిమంది తటస్థంగా వున్నారు.

అటుతరవాత జనరల్ అసెంబ్లీ "జాతి నిర్మూలన నేరాలను విచారించే నిమిత్తం ఒక అంతర్జాతీయ న్యాయస్థాన శాఖను నెలకొల్పవలసిన ఆగత్యాన్నిగురించి పరిశీలించవలసిందని" అంతర్జాతీయ న్యాయశాస్త్ర పరిశీలక సంఘాన్ని కోరడానికి తీర్మానించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 43 వోట్లు, ప్రతికూలంగా ఆరు వోట్లు వచ్చాయి. ముగ్గురు సభ్యులు తటస్థంగా వున్నారు.

కామన్‌వెల్త్ రాజ్యాలలో బ్రిటన్ సంబంధం

టోరీల ప్రణాళిక

లండన్, డిశెంబర్ 9—

కామన్వెల్త్ రాజ్యాలమధ్య పరస్పర సహకారం నెలకొల్పుకోవడానికి వీలుగా ఒక కామన్వెల్త్ కార్యాలయాన్ని కామన్వెల్త్‌లో చేరిన దేశాలు తమ సమస్యలు పరిష్కారంకోసం ఫిర్యాదు చేసుకోవడానికి ఒక కామన్వెల్త్ ట్రిబ్యునల్‌ను ఏర్పరచడానికి బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ నాయకులలో ఒకరు ప్రణాళికను సిద్ధంచేసి తన పార్టీ కార్యవర్గానికి అందజేశారని తెలుస్తున్నది.

భవిష్యత్తులో కామన్వెల్త్ రాజ్యాలమధ్య సన్నిహిత సహకారాన్ని పెంపొందింప చెయ్యడానికే ఈ ప్రణాళిక ఉద్దేశింపబడిందట.

ఈ కొత్త ప్రతిపాదనలలో కొన్నింటినైనా, కామన్వెల్త్ రాజ్యాలపట్ల అనుసరించవలగిన విధానాన్ని గురించి కన్సర్వేటివ్ పార్టీ త్వరలో ప్రకటించనున్న విధానంలో పొందుపరచనున్నదా అని ఇక్కడి రాజకీయ వర్గాలవారు ఆశ్చర్య పడుతున్నారు.

ఈ కొత్త ప్రణాళిక ననుసరించి ప్రతి డొమినియన్ ప్రభుత్వకేంద్రంలోను ఒక కామన్వెల్త్ సెక్రెటరీని నియామకం, (అతను స్థానిక మంత్రివర్గంతో సంబంధం పెట్టుకుంటారు.) (2) ప్రతి కామన్వెల్త్ రాజధానిలోను కార్యాలయాల ఏర్పాటుతో కామన్వెల్త్ సెక్రటేరియట్ స్థాపన (3) కామన్వెల్త్ ట్రిబ్యునల్‌ను స్థాపింపవలసివున్నది.

ముగ్గురు చెక్ సైనికులకు మరణ శిక్ష

గోట్వాల్డ్‌పై హత్యాప్రయత్నం చేశారట

ప్రాగ్, డిశెంబర్ 9—

[illegible]

లండన్, డిశెంబర్ 9—

[illegible]

చైనా: నాన్‌కింగ్‌కు 30 మైళ్లదూరంలో కమ్యూనిస్టులచే వంతెన విధ్వంసన

దెబ్బతీసే ప్రయత్నాన్ని విరమించి, దెబ్బకాచుకొనే పద్ధతిని మార్షల్ చాంగ్‌కై-షేక్ సేనల పోరు

పీపింగ్‌కు 20 మైళ్లలో కమ్యూనిస్టుల విజృంభణ

నాన్‌కింగ్, డిశెంబర్ 10—

నాన్‌కింగ్ వైపుగా చొచ్చుకివస్తున్న చైనీస్ కమ్యూనిస్టులు నేడు రాజధానికి 30 మైళ్ళ దూరంలో ఒక వంతెనను ధ్వంసంచేసి, మధ్యచైనా రంగంలోని ప్రభుత్వ సైన్యాలకు సరఫరా లందకుండా ప్రతిబంధకం కలిగించారని తెలుస్తున్నది.

యాంగ్సీనదికి వుత్తరంగా నాన్‌కింగ్ దరిదాపులలోను, ఉత్తర చైనా రంగంలోనుకూడా చాంగ్‌కై-షేక్ సేనలు కమ్యూనిస్టులతో నిన్నటిల్లా రక్షణ యుద్ధాలనే సాగించాయి. నైరృతి, వాయవ్య దిశలనుంచి ముట్టడులు జరుపుతూ కమ్యూనిస్టు బలాలు నేడు పీపింగ్‌కు మరింత చేరువగా వచ్చాయి.

కమ్యూనిస్టులు ధ్వంసంచేసిన వంతెన నాన్‌కింగ్‌కు అభిముఖంగా చైసీన్‌దగ్గర ఒక ఏరుపైనవుంది తాత్కాలికంగానైనా మరమత్తు చెయ్యడంకోసం ప్రభుత్వ శాపర్‌దళాలు అక్కడకు త్వరితగతిని వెళ్ళాయి.

[illegible]

శక కేవలం రక్షణ యుద్ధాలను మాత్రమే కొనసాగించినవని తెలుస్తున్నది.

కమ్యూనిస్టుల ముట్టడి నెదుర్కొనడానికి పీపింగ్‌లో సన్నాహాలు జరుగుతున్నాయి.

[illegible]

రెండు రంగాలలోను రక్షణ యుద్ధాలు

[illegible]

స్వతంత్ర బర్మాలో ఎన్నికలు

1949 మార్చిలో జరుగుతాయట

రంగూన్, డిశెంబర్ 8—

1949, మార్చి 28 వ తేదీని స్వతంత్ర బర్మాలో జరిగే మొదటి ఎన్నికలలో 110 లక్షల మంది ప్రజలు ఎనిమిదివేల పోలింగ్ కేంద్రాలలో తమ ఓట్లు వేయగలరని ఎలెక్షన్ కమిషనర్ ఉ. క్యా నేడు ప్రకటించారు.

ఈ ఎన్నికలు అతిస్వేచ్ఛగా, నిర్నిబంధంగా జరగడానికి ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేస్తున్నదని 18 సంవత్సరాలు పైబడ్డ ప్రతి బర్మా పౌరుడు ఈ ఎన్నికలలో పాల్గొనవచ్చునని లక్షమంది బౌద్ధ సన్యాసులకు మాత్రం ఓటింగ్ హక్కు లేకుండా చేశారని ఆయన వివరించారు.

మోల్మీన్‌పై దాడికి కరెన్‌ల సన్నాహం

రంగూన్, డిశెంబర్ 8—

దక్షిణ బర్మాలో బియ్యం ఎగుమతి కేంద్రాలలో ప్రధాన స్థానమైన మోల్మీన్‌పై దండెత్తడానికి మూడువేలమంది కరెన్ విప్లవకారులు తెనాసిరింలో సంసిద్ధమవుతున్నారని "ది నేషన్" పత్రిక నేడు ప్రకటించింది.

ఈ పత్రిక ప్రకటించినవార్తపై అధికారవర్గాలవారు ఏమీ వ్యాఖ్య చెయ్యడంలేదు

కమ్యూనిస్టుల సన్నాహాలు

"పీపుల్స్ డెమాక్రటిక్ ఆర్మీ"లో చేర్చడంకోసం బర్మా కమ్యూనిస్టులు యువకులను నిర్బంధంగా సమీకరిస్తున్నారని ఇక్కడి అధికారికొకా ప్రకటించబడింది. బర్మా రాజధానికి 40 [illegible]

శ్రీ రాఘవన్ పదవీ స్వీకరణ

చెకోస్లొవేకియాలో ఇండియా రాయబారి

ప్రాగ్, డిశెంబర్ 9—

[illegible]

మధ్య గాఢమైన మైత్రి ఏర్పడడంవల్ల అది మానవజాతి అభ్యుదయానికి, ప్రపంచ శాంతికి ఎంతో ఉపకరించగలదని శ్రీ రాఘవన్ అన్నారు.

కమ్యూనిజంతో పొత్తు అసంభవం

హాంగ్‌కాంగ్ గవర్నర్ ప్రకటన

హాంగ్‌కాంగ్, డిశెంబర్ 9—

హాంగ్ కాంగ్ గవర్నర్ సర్ అలెగ్జాండర్ గ్రంథామ్ నేడు ఒక ప్రకటనచేస్తూ కమ్యూ

(మిగతా 2 వ పేజీలో)

పాలస్తీనాలో అరబ్ భాగాన్ని ట్రాన్స్‌జోర్డాన్ కలిపివేసుకోబోతున్నదట

కెయిరో, డిశెంబర్ 9—

పాలస్తీనాలోని అరబ్ ప్రాంతాలను తన సరిహద్దులలో చేర్చివేసుకుని కొత్త సంయుక్త హాషీం రాజ్యానికి తానే రాజుగా ట్రాన్స్‌జోర్డాన్ అధిపతి అబ్దుల్లా వచ్చే సోమవారంనాడు ప్రకటించుకోవచ్చునని ఈజిప్షియన్ పత్రికలు నేడు ప్రకటించాయి.

బెర్నాడోట్ ప్రణాళికలో పాలస్తీనాలోని అరబ్ ప్రాంతాలను ట్రాన్స్‌జోర్డాన్‌కు కలిపివేయవలెననే సూచన కలదు. ఈ సూచన ప్రకారమే కొత్త "హాషీం" రాజ్య నిర్మాణం జరగబోతున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

ట్రాన్స్ జోర్డాన్‌రాజు హాషీమ్ వంశీకుడు. ఇబ్రహాం హాషిమ్ అనే ఆయనే ట్రాన్స్ జోర్డాన్ సంస్థాపకుడు. అబ్దుల్లా రాజు పూర్తి పేరు అబ్దుల్లా ఇబిన్ అల్ హుస్సేన్.

అబ్దుల్లా తండ్రి హుస్సేన్ గొప్ప మతప్రవక్త. పాలస్తీనాలోని అరబ్‌లంతా అబ్దుల్లారాజును "పాలస్తీనా రక్షకుడు" అని కీర్తిస్తారు. పాలస్తీనాలో బ్రిటిష్‌వారి మాండేటరీ అధికారం [illegible]

[illegible]

అబ్దుల్లారాజు ప్రయత్నం అరబ్ రాజ్యాలన్నీ ప్రతిఘటించ నిశ్చయించుకొన్న విభజనకే దారి తీయగలదనికూడా అరబ్ ప్రభుత్వం అన్నది

ముస్లిం సోదరసంఘంపై నిషేధాజ్ఞ

ముస్లిం సోదరసంఘం (ఇత్తెహాక్ ఉల్ ముస్లిం)ను నిషేధిస్తూ ఈజిప్షియన్ ప్రధాని [illegible]

[illegible]

ఇరాక్‌కు పాశ్చాత్యరాజ్యాల సూచన

[illegible]

జెరూసలేంలో క్రిస్మస్‌కు యుద్ధవిరమణ

జెరూసలేం, డిశెంబర్ 9—

[illegible]

[illegible]

హెబ్రాన్ ప్రాంతంలో అబ్దుల్లా పర్యటన

[illegible]

... సంప్రతించి, అరబ్ రాజ్యాలకే వదిలిపెట్టాలి అయితే పాలస్తీనా, ట్రాన్స్ జోర్డానల మధ్య గల చారిత్రక సాన్నిహిత్యాన్నిబట్టి ఇతర అరబ్ రాజ్యాల సరిహద్దులతో పేచీలాని వదలిని ట్రాన్స్‌జోర్డాన్‌తో కలిపివేయడమే శ్రేయస్కరం"

గాజాప్రభుత్వం నిరసన

రెండు మాసాలక్రింద గాజాలో స్థాపించ బడిన అఖిలపాలస్తీనా అరబ్ ప్రభుత్వం జెరికోలో ఇటీవల సమావేశమైన పాలస్తీనా అరబ్ కాంగ్రెస్ తీర్మానాన్ని ఖండిస్తూ నిన్నరాత్రి కెయిరోలో ఒక ప్రకటన చేసింది

విదేశాంగ మంత్రుల డిప్యూటీల సమావేశం

ఆస్ట్రియా సూచనకు బ్రిటన్, అమెరికాల ఆమోదం

వియన్నా, డిశెంబర్ 9—

ఆస్ట్రియాతో సంధిచేసుకోవడానికి రాయబారాలు తిరిగి ప్రారంభించడానికి ముందు డిప్యూటీ విదేశాంగమంత్రుల సమావేశం జరగాలన్న ఆస్ట్రియా సూచనకు బ్రిటన్ అంగీకరించినట్లు నేటిరాత్రి ప్రకటించబడింది.

ఈ సూచనకు తానుకూడా అంగీకరిస్తున్నానని అమెరికా ప్రభుత్వం వాషింగ్టన్‌లోని ఆస్ట్రియా ప్రతినిధివర్గానికి గతరాత్రి తెలియచేసింది.

మద్రాస్, డిశెంబర్ 10—

మద్రాస్ గవర్నర్ శ్రీ కృష్ణకుమార్ సింహజీ (భావనగర్ మహారాజా) సతీసమేతంగా నేటి ఉదయం విమానంలో విశాఖపట్టణానికి బయలుదేరి వెళ్లారు. గవర్నర్ వెంట సైనిక కార్యదర్శి మేజర్ సి. ఎస్. రెడ్డి, అంతరంగిక కార్యదర్శి శ్రీ పి. గోవిందన్ నాయర్, అంగరక్షకులు కెప్టెన్ కరుణాకరన్, కెప్టెన్ దొరైస్వామికూడా వెళ్లారు.

తేపేని సంభాషణలు జరపడానికి రావలసినదిగా యూదీయులను, అరబ్‌లనుకూడా మిత్రరాజ్య సమితి సైనికోద్యోగి బ్రిగడియర్ విలియం. రిలే ఆహ్వానించారు.

ఇటీవల యుద్ధరంగంగా పరిణమించిన బెతెల్‌హెం [illegible]

సైర్బ్‌గాంగ్ నాయకుల విచారణ

[illegible]

ట్రాన్స్‌జోర్డాన్‌పై దాడులు అబద్ధం

[illegible]

ఇండొనీసియా భవిష్యత్తు

కొత్త ప్రాతిపదికలపై రాయబారాలకు ఇప్పటికీ రిపబ్లికన్ ప్రభుత్వం సంసిద్ధత

బటేవియా, డిశెంబర్ 9—

మూడేళ్లగా కొనసాగుతున్న ప్రతిష్టంభనను పరిష్కరించే నిమిత్తం ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం త్రైరాజ్య మధ్యవర్తి సంఘంద్వారా ఒక కొత్త సూచన చేసినట్లు అతివిశ్వసనీయమైన వర్గాలద్వారా నేడు తెలుస్తున్నది.

ఇటీవల డచ్‌వారితో జరిపిన సమాలోచనలను గురించి త్రైరాజ్య సంఘానికి అందజేసిన నివేదికలోనే రిపబ్లిక్ ప్రభుత్వం ఈ కొత్త సూచనను చేసిందట.

సంభాషణలకు డచ్‌వారు సమ్మతిస్తే రిపబ్లిక్ ఒక కొత్త ప్రతిపాదన చెయ్యవచ్చుననీ, అయితే త్రైరాజ్య మధ్యవర్తి సంఘం నిర్ణయించిన ప్రాతిపదికను మాత్రం రిపబ్లిక్ మార్చబోదనీ తెలుస్తున్నది.

భద్రతా సంఘానికి ఈ విషయంలో తమ నివేదికను అందజేయడానికి ముందు త్రైరాజ్య సంఘం ఉభయపక్షాల ప్రకటనలను నిరీక్షిస్తున్నదని ఆ సంఘం ప్రతినిధి నేడు గన్నారు.

సందర్భంలో ఇండొనీసియా పట్ల అనుసరించనున్న వైఖరిని త్రైరాజ్య మధ్యవర్తి సంఘానికి వివరించవలసినదిగా అమాత్య రాయబారవర్గానికి ఆదేశిస్తుందని తెలుస్తున్నది.

"రిపబ్లిక్‌నుగుర్తించండి"

మిత్రరాజ్యసమితికి ఇండొనీసియన్ లీగ్ వినతి

బొంబాయి, డిశెంబర్ 9—

ఇండొనీసియన్ రిపబ్లిక్‌ను గుర్తించి, డచ్‌వారి ఆధీనంలో ఇప్పుడున్న ప్రాంతాలను తిరిగి రిపబ్లిక్‌కు ఇప్పించివేయవలసినదని మిత్రరాజ్య సమితిని కోరుతూ ఇండియాలోని ఇండొనీసియన్ లీగ్ కార్యవర్గం నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సభకు బొంబాయి విశ్వవిద్యాలయం అధ్యాపకుడు ప్రొఫెసర్ మెహాన్ అధ్యక్షత వహించారు.

ఇండొనీసియాలోని సేనలను ఉపసంహరించు కొని రిపబ్లిక్‌కు, ఇండొనీసియన్ ప్రజలకు [illegible]

తాత్కాలిక ప్రభుత్వంపట్ల రిపబ్లిక్ వైఖరి

[illegible]

యూరోపుదేశాల కస్టమ్సు యూనియన్

[illegible]

రిపబ్లిక్‌తో చర్చలు ఆశాభంగకరం

డచ్‌వారి ప్రకటన

హేగ్, డిశెంబర్ 9—

[illegible]

"నాగరలిపితో హిందీ జాతీయభాష కావాలి"

అఖిలభారత సాహిత్య సమ్మేళనం అధ్యక్షుని అభిభాషణ

మీరట్, డిసెంబరు 9.—

"ఉత్తరంలోవున్న హిమాలయంనుంచి దక్షిణంలో వున్న వింధ్య పర్వతం, పశ్చిమానవున్న కైసల్మీర్ నుంచి బీహార్‌లో తూర్పుకొసనవున్న కడపటి జిల్లాలవరకు వ్యవహరింపబడుతున్న భాష హిందీయే గనుక, అదే భారత జాతీయభాషగా వుండడం సహజం" అని సేఠ్ గోవిందదాస్ అఖిలభారత సాహిత్యసమ్మేళనం 36 వార్షిక సమావేశంలో అధ్యక్షపీఠంనుంచి నేడు ఉద్ఘాటించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"30 కోట్ల భారతీయులలో 10 కోట్ల మంది మాతృభాష హిందీ, తక్కిన 20 కోట్లమంది ...

[illegible]

ప్రభుత్వానికి సూచనలు

[illegible]

పౌరుల ప్రాథమిక స్వత్వాల పరిరక్షణ: సుప్రీం కోర్టువారికి బాధ్యత అప్పగింత

స్వతంత్రభారత నూతన రాజ్యాంగంలోని 25 వ సూత్రానికి పరిషత్తు సభ్యుల ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 9.—

తన ప్రాథమిక స్వత్వాలను పరిరక్షించుకొనే సందర్భంలో తనకు న్యాయం కలుగజేయ్యవలసిందని నిర్ణీతవిధానానుసారం సుప్రీంకోర్టును కోరడానికి ప్రతివ్యక్తికి హక్కువుండాలని నిర్దేశిస్తున్న 25 వ సూత్రాన్ని రాజ్యాంగపరిషత్తు నేడు ఆమోదించింది (ఈ సూత్రంపై జరిగిన చర్చను ...

"ప్రజాస్వామిక వ్యవస్థలో పౌరస్వత్వాలకు సుప్రీం కోర్టు భద్రత కల్పిస్తుంది. ప్రభుత్వాలు తమ అధికారాలను చెలాయించడంలో మితిమీరి వచ్చి అట్టి పరిస్థితులలో పౌరస్వత్వాలు భంగించబడకుండా జాగ్రత్త వహించడం అవసరం. మెజారిటీ హక్కులకు మైనారిటీల హక్కులకు వ్యత్యాసంలేదు పౌరులందరి హక్కులు అన్ని ...

[illegible]

చర్చ వివరాలు

[illegible]

చెన్నరాష్ట్రంలో ఆర్డినెన్సుల పాలన

[illegible]

ద్వివిధ కూటాలుగా విభక్త ప్రపంచం

[illegible]

ప్రాణసమమైన సూత్రం

[illegible]

సాయుధదళాలు

[illegible]

కార్మికులకు టెక్నికల్ శిక్షణ

ఆసియాలో కార్యాలయాన్ని స్థాపించాలని అంతర్జాతీయ కార్మికసంఘం నిర్ణయం

జెనీవా, డిసెంబరు 9.—

అంతర్జాతీయ కార్మికసంఘ కార్యాలయం కార్యకర్తల సంఘంవారు నేటిరాత్రి, ప్రపంచంలో కార్మికుల కొరత సమస్యల సందర్భంగా ఒక శిక్షణకార్యక్రమాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు ...

[illegible]

ఇండియాలో సైకిళ్ల పరిశ్రమకు రక్షణ

శ్రీ జి. ఎల్. మెహతా అభిప్రాయం

బొంబాయి, డిసెంబరు 9.—

ఇండియాలో సైకిళ్ళ పరిశ్రమకు సంరక్షణ ఇకముందుకూడా అవసరమా అనే విషయాన్ని గురించి శ్రీ జి. ఎల్. మెహతా (ఇండియన్ టారిఫ్ బోర్డు అధ్యక్షుడు) బొంబాయిలో విచారణ జరుపుతూ యిలా అన్నారు:

"సంరక్షణ" మూలంగా స్వదేశ పరిశ్రమకు అభివృద్ధి చెందడానికి తగిన అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది ...

[illegible]

చెన్నరాష్ట్రానికి ఆహారధాన్యాల కేటాయింపు

జనవరి నెలకు ప్రత్యేకించిన కోటా చాలదట

మద్రాసు, డిసెంబర్ 9—

ఇండియా ప్రభుత్వం వచ్చే జనవరికి చెన్న రాష్ట్రానికి ప్రత్యేకించదలచిన 18,000 టన్నుల ఆహార ధాన్యాలు ప్రస్తుత క్లిష్టపరిస్థితిని తొలగించడానికి ఎంతమాత్రం సరిపోవని మద్రాసు ప్రభుత్వం ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. ఏ. ఇత్తాక్ లింగంపిళ్లె నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ కేటాయింపు గురించి పత్రికలద్వారా తెలుసుకొనడమేగాని అధికారరీత్యా తమకెట్టి వర్తమానం రాలేదని తెలియజేశారు.

జనవరి నెలారంభానికి రాష్ట్రంలో దాదాపు లక్ష టన్నుల ఆహార ధాన్యాలు నిల్వ వుండగలవని క్రమేపీ రేషనింగ్ అమలు పరచబడుతుంది కాబట్టి, ఈ కోటా రెండున్నర వారాలకు మించి సరిపోదని పేర్కొన్నారు.

మిగులు జిల్లాలు వినా తక్కిన ప్రాంతాలలో ఫిబ్రవరి మాసాంతానికి రేషనింగ్ అమలు పరచాలని ప్రభుత్వం తలపోస్తున్నదని, మిగులు జిల్లాలలో మార్చినెలలో రేషనింగ్ అమలు పరచబడగలదని వెల్లడించారు.

చెన్నపురిలో వయోజన విద్యాప్రచారం

మద్రాస్ మేయర్ వివరణ

మద్రాస్, డిసెంబర్ 9—

[illegible]

చీఫ్ విప్పు అధికారాలు

చట్టరీత్యా నిర్ణయించాలని సూచన

మద్రాసు, డిసెంబర్ 9—

[illegible]

గ్రామాలలో సంఘసేవ

చెన్నపురినభలో చర్చలు జరుగగలవట

మద్రాసు, డిసెంబర్ 9—

[illegible]

ఆంధ్రరాష్ట్రవార్తలు

తెనాలి

గుంటూరుజిల్లా హోమియోపతీ సంఘ సర్వసభ్య సమావేశం తెనాలిలోని సంఘ కార్యాలయంలో 5 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు డాక్టర్ జంధ్యాల సాంబయ్యగారి అధ్యక్షతను జరిగింది. జిల్లాలోని వివిధ తాలూకాలనుంచి సభ్యులు హాజరైనారు. జనవరి 23 వ తేదీన సంఘ వార్షిక సమావేశం తెనాలిలో జరపడానికి మహాసభకు అధ్యక్షులుగా డాక్టర్ గోవిందరాజుల వెంకట సుబ్బారావుగారిని సభా ప్రారంభకులుగా తెనాలి సబ్ జడ్జీని ఆహ్వానించడానికి తీర్మానించారు. డెలిగేట్ల రుసుము రెండు రూపాయలు నిర్ణయించారు. హోమియో వైద్యుల పురోభివృద్ధిని గురించి ప్రభుత్వానికి సమర్పించడానికి శ్రీయుతులు మువ్వ శ్రీ రంగాచార్యులు, ఆర్. కె. రంగనాయకులు, బ్రహ్మయ్య గార్లు తయారుచేసిన మెమోరాండమును ఆమోదించారు.

జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబు మరణానికి, సానుభూతి తెలియజెయ్యడం నిమిత్తం తెనాలి పురపాలక గ్రంథాలయంవద్ద శ్రీ యలమంచిలి వెంకటప్పయ్యగారి అధ్యక్షతను పౌర సభ జరిగింది. శ్రీయుతులు వీలం రాఘవయ్య, జనాబ్ వాహబ్ సాహెబ్, పావులూరి రామారావు, నన్నపనేని వెంకట్రావు, గుడిపల్లి వెంకటప్పయ్యగార్లు, మరికొందరు ఇస్మాయిల్ సాహెబ్ గత రెండు దశాబ్దాలలో చేసిన కాంగ్రెస్ సేవను గురించి మాట్లాడారు.

ఇచ్ఛాపురం

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఇచ్ఛాపురం పట్టణశాఖ పర్కర్ల సమావేశం 3 వ తేదీని జరిగింది. శ్రీ బి. ఎం. రెడ్డిగారు సమావేశంలో ప్రసంగిస్తూ వ్యక్తులు గాని, సంఘాలు గాని చేసున్న విద్రోహకర చర్యలను పూర్తిగా అరికట్టాలని, ఈ విషయమై [illegible]

నందలూరు

[illegible]

సామర్లకోట

[illegible]

కానంబట్ల

[illegible]

రాజంపేట

[illegible]

తుముకు

[illegible]

తిరుపతి

[illegible]

చల్లపల్లి

2 వ తేదీన చల్లపల్లి రహదారి బంగాళాలో శ్రీ వేలంపల్లి నాగయ్యగారి అధ్యక్షతను తాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరిగింది. సభకు 25 మంది సభ్యులు హాజరైనారు. లోగడ సహాయ కార్యదర్శి శ్రీ కొలిపాక వీరభద్రయ్య గారిని ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ కూనపరెడ్డి పూర్ణచంద్రయ్యగారిని సహాయ కార్యదర్శిగాను జాలీపడిన రెండు కార్యవర్గ సభ్య స్థానాలకు శ్రీయుతులు మంతెల వెంకట కృష్ణారావు, ఈడ్పుగంటి వెంకటేశ్వర్లు గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దివి తాలూకాలో కమ్యూనిస్టుల దర్య లను అణచి తగుచర్యలు తీసుకోడానికి ఒక ఉపసంఘం నియమించబడింది. తదుపరి కమ్యూనిస్టుల కాతీనామాలనుగూర్చి చర్చించి సభ ముగించారు.

డాక్టర్ హబీబుల్లా హత్యకేసులో తీర్పు

ఒకటవ, రెండవ ముద్దాయిలు నిర్దోషులని నిర్ణయం

మిగిలిన ఇద్దరు ముద్దాయిలకు మరణదండన

మద్రాసు, డిసెంబర్ 9—

డాక్టర్ హబీబుల్లా హత్యకేసులో మొదటి ముద్దాయి మిస్టర్ ఎన్. ఎమ్. నటేనియల్, రెండవ ముద్దాయి శ్రీ డి. ఎస్. సి. అయ్యావిళ్ళై నిర్దోషులని, మూడవ, నాల్గవ ముద్దాయిలైన కాశీ, దాసులు హంతకులని సర్ లయనల్ హార్విల్, శ్రీ పి. గోవిందమీనన్ (జడ్జీలు) నేడు మద్రాసు హైకోర్టులో తీర్పు యిచ్చారు. ఒకటవ, రెండవ ముద్దాయిలను విడుదలచేస్తూ, ఉత్తరువులు జారీ చేశారు. మూడవ, నాలుగవ ముద్దాయిలకు మరణ [illegible]

అన్ని దేవాలయాలలోను ప్రవేశార్హత

దేవాలయ ప్రవేశచట్టానికి సవరణ

త్వరలో మద్రాస్ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టబడగలదట

మద్రాసు, డిసెంబర్ 9—

[illegible]

ఆంధ్ర నాటక కళాపరిషత్తు కార్యవర్గ సమావేశం

ఏలూరు, డిసెంబర్ 9—

[illegible]

విపణి వీథి

సవరసు రేటు

మద్రాసు, డిసెంబర్ 10—

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరం దిల్లరళ	78- 4-0
పాల్గా బంగారం	114 0-0
మూసా బంగారం	112- 0-0
వెండి కందితులాలు	177- 0-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(561 పౌనులు) మెషిన్ పరచు కొత్తవి బజారు ధర	145- 4-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	815- 0-0

కొబ్బరినూనె

(80 పౌన్లు) గల డబ్బి 1 కి 84-12-0 85-12-0

ఆముదం

500 పౌన్లు) బాడువ 365- 0-0

పంచదార

(2 అంతరు)" కాన్పూర్" 95-0-0 100- 0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 9—

నేటి ఓపెనింగు	32.20
నేటి క్లోజింగు	32.16

1948 సర్వధారినామ సంవత్సర
మార్గశిరమాస శుద్ధ దశమి
శనివారం డిసెంబర్ 11-వ తేదీ
దశమి పగలు 1-38 గంటలవరకు
రేవతి నక్షత్రం రాత్రి 9-25 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 8-9 నుండి 9-55 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[ఆదివారం, డిసెంబర్ 12]

విజయవాడ

367.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం. 7-10 తెలుగులో వార్తలు. 7-20 గీతావళి: నాశం వసులగుప్త. 7-30 వివిధ. 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 వాద్యద్వయం. సాయంత్రం 5-30 గాత్రపాట: గద్దె వెంకటరమణమూర్తి. 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక వార్తలు. 6-20 గీతావళి (రికార్డులు). 6-30 గ్రామస్థుల కార్యక్రమం. (మద్రాసునుండి రిలే) 7-15 తెలుగులో వార్తలు. 7-30 గీతలహరి (రికార్డులు). 7-45 గాత్రపాట. 8 గంటలకు నాగస్వరం జి. పైడిస్వామి. 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 గాత్రపాట: నాశం వసులగుప్త. 9-30 చిత్రవాణి (రికార్డులు), 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో: ఉదయం 8-0 గంటలకు వివిధ యంత్ర వాద్యాలు. మధ్యాహ్నం 1 గంటకు రేడియో ఆర్కెస్ట్రా. డి. వసంత, డి. విమల పాటలు 1-40 శ్రోతలు కోరిన రికార్డులు. 2-5 వీణ (విజయ విద్యాంసులు) 2-15 ఆట విడుపు. 3 గంటలకు గాత్రపాట. నాగరకోయిల్ ఎస్. హరిహరన్, సాయంత్రం 5-30 గాత్రపాట: జె. గోపాలస్వామిచెట్టి. 6-20 గాత్రపాట. ఎస్. అందాలమ్మాళ్. 6-45 గాత్రపాట: జి. ఎస్. [illegible]

మహారాజశ్రీ యేలూరు జిల్లా కోర్టులో

E. P. 3/48 O. S. 37/36 Ellore Sub Court File

కంచుమర్తి వల్లయ్యమ్మ అనే మంగమ్మ వగైరాలు డిక్రీ హోల్డర్సు.

And (ప్రతివాదులు)

శ్రీరంగనిలయం రామకృష్ణారావు జడ్జిమెంటు డెటరు అండ్ (వాదీ)

డిక్రీహోల్డరుకరవు వాజులుచేసిన ఇస్తేహారు:— వేలం 13-12-48 వగైరాలు గోదావరిజిల్లా చింతలపూడితాలూకా చింతలపూడి సబ్ [illegible] జడ్జిమెంటు డెటరు తాలూకు వేలం కావలసిన తెల్లెం గ్రామంలో హద్దులు.

తూర్పు: లంబరుపేట మూలా తాలూకు నాగులపల్లి పొలిమేరహద్దు.

దక్షిణం: లింగారావుపాలెం, మొల్లావారిపల్లి, శ్రీరామవరం అగ్రహారములున్ను, గోకవరం శివారు గణపవారిగూడెములున్ను క్రిష్ణారావుపాలెం హద్దు.

పడమర: దేవరపల్లిగ్రామ పొలిమేర హద్దు.

ఉత్తరం: లంబరుపేట మూలా తాలూకు పోతేపల్లి గ్రామమున్ను, కంచనగూడెం గ్రామమున్ను హద్దు.

ఈ హద్దుల మధ్యపూర్వపు శేలంప్రకారం యావత్తు భూమి రు 1,400-0-0 లు, మించువడి వల్లం రు 100-0-0 లు మొత్తం రు. 1,300-0-0 లు, యిందులోవున్న పంటచెర్వులు, జమ్మకమ్మములు, బంజరు భూములు, స్వంత కమతం భూములు వగయిరా నాల్గు పొలిమేరల మధ్యవున్న యావదాస్తిలో జడ్జిమెంటు డెటరుకుగల యావత్తు హక్కు. శిస్తుపోను రు. 300-0-0 ఆదాయం రు. 1,000-0-0 కోర్టు ధర రు. 15,000-0-0.

ఓటో సబ డివి యేలూరు తేల్లగ్రామం జాయింట్ జడ్జిమెంటు డెటరు తాలూకు వేలం కావలసిన ఆస్తి వివరం:

లాటు నెంబరు	సర్వే నెంబరు	పట్టా నెంబరు	చేను పేరు	పరిమితి	తీర్వ యిస్తున్న నికిగల హక్కు	శిస్తు	ఆదాయం	అప్ సెట్ ప్రైస్
				య॥ సెం॥		రు. అ. పై		
1	7	77	మాలగూడెం పడమర వైపు చేను.	6- 8		6- 0- 0	10-0-0	2,432-0-0
2	16	53	బుడదరిమి కొయ్యచేను.	8-68		8- 8- 0	12-0-0	3,472-0-0
3	16	68	టూకి కొయ్యచేను.	5-68		5- 8- 0	6-0-0	2 272-0-0
4	17	89	కుంకుడు కొయ్యచేను.	7-92		8- 0- 0	12-0-0	3,168-0-0
5	18	67	టూకి కొయ్యచేను అనే కమ్మర రామస్వామి బావతు చేను.	9-66		9- 8- 0	15-0-0	3,864-0-0
6	18	76	సోమికొయ్యచేను.	7-60		7- 8- 0	10-0-0	3,040-0-0
7	20	42	బుడదరిమి కొయ్యచేను.	7-46		7- 8- 0	10-0-0	2,984-0-0
8	20	48	నరుకుళ్ళవారి బావతుచేను.	2-32	పట్టా హక్కు	2- 8- 0	4-0-0	928-0-0
9	28	71	చిట్లూరు క్రిష్ణయ్యబావతు వచ్చారు కొయ్యచేను.	7-54		7- 8- 0	10-0-0	3,016-0-0
10	31	54	మర్రి కొయ్యచేను.	16-97		17- 0- 0	20-0-0	6,788-0-0
11	32	23	బాలరామయ్య పోడు.	24- 0		24- 0- 0	30-0-0	9,600-0-0
12	40	30	టూకి కొయ్యచేను.	4-82		5- 0- 0	6-0-0	1,928-0-0
			మొరక.	108 73				
13	32	7	మర్రివంపు వల్లం,	12- 0		8- 0- 0	280-0-0	18000-0-0
14	21	103	పూరచెర్వు పాయబడివల్లం	3- 0		అంబారపు వద్దతిని పు॥		4,500-0-0
15	8	107	డిటో	3-31		1-8 7 భూములు చొ॥		4,995-0-0
16	8	101	డిటో	0-39		అగ్రహారీకులకు యివ్వవలెను.		585-0-0
			వల్లం	18-72				

వేలం వాయిదా 13-12-48

నం. వెం. సుబ్బారావు డి॥ కో॥ వకీలు.

నేటి హైదరాబాద్ పరిస్థితి

మూడు నెలల మిలిటరీ పరిపాలన సమీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 9—

హైదరాబాద్ సంస్థానంలో గత మూడునెలల మిలిటరీ పరిపాలనలో కలిగిన గొప్ప మార్పులను గురించిన కొన్ని వివరాలు నేడు తెలుస్తున్నవి.

మిలిటరీ ప్రభుత్వం సంస్థానంలో రజాకార్ల దౌర్జన్యాన్ని పూర్తిగా అణచివేసింది. వెళ్ళిపోయిన ప్రజలు మరల తమ ఇండ్లను చేరుకుంటున్నారు. ఇదివరకు బీడుపడిన భూమి మరల సాగు చేయబడుతున్నది. లోగడ తమ ఉద్యోగాలను వదిలిపెట్టివెళ్ళిన స్థానికాధికారులు మరల తమ ఉద్యోగాలను స్వీకరిస్తున్నారు. హిందువులు ముస్లిములు సోదరులవలె మెలగుతున్నారు. హైదరాబాదు సికిందరాబాదులలో గూండాలు దోపిడీదార్లు, దోపిడిచేసిన సొమ్ములో చాలాభాగం వ్యంతదార్లకు వాపసు చేశారు నల్లగొండ వరంగల్ జిల్లాలలో మాత్రం కొంత కమ్యూనిస్టుల బెడదవుంది.

ఇండియా సేనలు సంస్థానంలో శాంతిభద్రతలు కాపాడుతుండగా, సివిల్ పరిపాలన కూడా పూర్తిగా పంస్కరించబడ్డది. ఇండియన్ యూనియన్‌లోని తక్కిన రాష్ట్రాలకు సరిసమానంగా పరిపాలన కొనసాగించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. రవాణా ఏర్పాట్లు యథాప్రకారం సాగుతున్నవి.

కొత్త కార్మికశాఖ నెలకొల్పబడింది బొంబాయి పరిశ్రమల చట్టంప్రకారం ఇక్కడ కూడా చట్టాలు రూపొందించ నిర్ణయించబడ్డది. దీనితో సమ్మెలు పూర్తిగా ఆగిపోగలవు.

కాందిశీకుల పునరావాసంకోసం 40 లక్షల రూపాయలు ప్రత్యేకించబడ్డవి.

లాయిక్ అలీ మంత్రివర్గం సంస్థానంలో ఎగుమతి, దిగుమతి వ్యాపారంపై విధించిన నిషేధం తొలగించబడ్డది. 200 వాగనులతో అన్నిరకాల వ్యాపార వస్తువులు సంస్థానానికి రోజూ దిగుమతి అవుతున్నవి.

వ్యవసాయశాఖ నాందేడ్ జిల్లాలో 40,000 ఎకరాల భూమిని సర్వే చేస్తున్నది ఆకాశ మృష్టిలేకుండా తయారుచేసే పత్తి కలిత కాకుండా తొలగించడానికి ఇక్కడ ప్రయత్నాలు జరుగుతవి.

వయోజన వియోజనాధికారంపై రాజ్యాంగసభ ఎన్నికలు జరుగడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి

ప్రభుత్వోద్యోగులు మతదృష్ట్యా ఏలాటి ఇబ్బందులూ పొందడంలేదు. ప్రభుత్వ ప్రతికూల కార్యాలు జరిపినట్లు తేలిన వారు మాత్రం సస్పెండు చేయబడ్డారు.

మసీదులకు, చర్చిలకు, తక్కిన పూజాస్థలాలకు ఇస్తున్న గ్రాంటులు యథాప్రకారం ఇవ్వబడుతున్నవి.

1948 సెప్టెంబర్ 18 వ తేదీకి ముందు జారీచేసినవారు ఇప్పుడు వెళ్ళవచ్చని చెప్పబడుతున్నది.

ఒక కరపత్రంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిషేధం

హైదరాబాద్, డిసెంబర్ 9—

ఫిదా బషీర్ అహమద్ రచించి, "మహమ్మద్ హమీద్ (బందర్‌రోడ్డు కరాచీ) ప్రచురించిన 'మజారియ్‌-ఇ-కాదియానా జాబీ రోజ్ నామచా' అనే కరపత్రం నిషేధించబడ్డట్లు హైదరాబాద్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

హైదరాబాదులో శ్రీ నగర్వాలా

రజ్వీపై చార్జిషీట్ తయారీ

సికిందరాబాద్, డిసెంబర్ 9—

గాంధీజీ హత్యాభియోగంలో దర్యాప్తు జరిపిన శ్రీ ఎ. డి. నగర్వాలా నేడు ఇక్కడికి వచ్చాడు శ్రీ నగర్వాలా డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పదవిని స్వీకరించాడు.

షోయబుల్లాఖాన్ హత్యను గురించిన దర్యాప్తుకు సంబంధించిన ఫైళ్ళు, మీర్ లాయిక్ అలీ ఆయన సహచరుల అభియోగానికి సంబంధించిన ఫైళ్ళు నగర్వాలాకు అప్పగించబడ్డవి

కాశిం రజ్వీపై చార్జిషీటు తయారుచేస్తున్నారు మీర్ లాయిక్ అలీ మంత్రివర్గంపై తీసుకోవలసిన చర్యను గురించికూడా ఇక ఏడెం రోజులలో నిర్ణయం జరగగలదు

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల వివరాలు

(మన విలేఖరి)

హైదరాబాద్, డిసెంబర్ 9—

కొత్త హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల పేర్లను అధ్యక్షుడు శ్రీ జనార్దనరావు దేశాయి నేడు ప్రకటించాడు.

శ్రీయుతులు కొండా వెంకటరంగారెడ్డి, వామనరావు కిర్కేకరి, కాశీనాథరావ్ వైద్య, వినాయక్‌రావ్ విద్యాలంకార్, కె. ఎస్. హిరేవార్, హరిశ్చంద్ర హెడా, వి. భాస్కరరెడ్డి, డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి

ముస్లిం, క్రైస్తవ, హరిజన సభ్యుల పేర్లు తర్వాత ప్రకటించబడతవట.

రాజ్యాంగ పరిషత్తుకు మధ్యభారత యూనియన్ ప్రతినిధి ఎన్నిక

ఇండోర్, డిసెంబర్ 10—

ఇండియన్ రాజ్యాంగ పరిషత్తులో మధ్యభారత్ యూనియన్‌కు ప్రతినిధిగావున్న శ్రీ కన్హయ్యలాల్ వైద్య (ఉజ్జయిన్) కీర్తిశేషుడైనందున ఖాళీపడిన స్థానానికి శ్రీ సీతారామ్ జాజూను (మధ్యభారత రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు, అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు) ఎన్నుకున్నారు.

సింహళ ద్వీపాన్ని మాతృదేశం చేసుకొన్నవారికే పౌరసత్వమని ప్రధాని సేనానాయకే ఉద్ఘాటన

కొలంబో, డిసెంబర్ 9—

లంక భారతీయుల పౌరసత్వాలబిల్లును లంక ప్రధాని మిస్టర్ డి. యస్. సేనానాయకే, ప్రతినిధుల సభలో రెండవసారి ప్రతిపాదిస్తూ, లంక ఎంత చిన్నదేశమైనా, తనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునే హక్కు దానికి కలదని, ఇండియా ఎంత పెద్దదేశమైనా, ఇతరుల హక్కులను అది త్రోసిరాజనలేదని అన్నాడు.

లంకలో స్థిరనివాసాలేర్పరచుకున్న భారతీయులందరు మంచి ఉద్యోగాన్ని వెదుక్కుంటూ వచ్చారని విమర్శిస్తూ, లంక ప్రధాని ఇలా అన్నాడు: "ఏదోవిధంగా లంక పౌరులు కావాలనే ఉద్దేశ్యంలో ఇక్కడకు వచ్చేవారందరిని మా శక్తి వంచనలేకుండా ప్రతిఘటిస్తాము"

ఇండియాతో లంకకు చిరంతనానుగతమైన సంస్కృతీ సంబంధాలున్నవి. అందువల్ల ఆదేశంతో సన్నిహిత స్నేహ సంబంధాలను పెంపొందించుకోవలసివున్నది ఈ దృక్పథంతోనే ఈ భారతీయ పౌరసత్వాలకు సంబంధించినంతవరకు ఉభయులకూ సంతృప్తికరమైన ఒడంబడికను కుదుర్చుకోవడంకోసం 1941 నుంచి మనస్ఫూర్తిగా కృషి చేశాము"

లంక చిన్న దేశమన్నమాట నిజమే ఎంత చిన్నదేశమైనా, తన సమస్యలను తానే పరిష్కరించుకోడానికి సింహళ దేశానికి హక్కువున్నది. ఆమాటకు వస్తే ఇండియా చాలా పెద్ద దేశం అందువల్ల చదీ చప్పుడులేకుండా, తన ప్రజలను ఎంపి ప్రపంచంలో ఇతర ప్రాంతాలను ఆక్రమించడం ఇండియాకు సుసాధ్యం కావచ్చు భవిష్యత్తులో మేమందరం ఇండియామీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాము. అందువల్ల ఇండియావంటి గొప్పదేశం ఇలాంటి వైఖరిని అవలంబించకూడదు. ప్రపంచ రాజ్యాలలో ఇండియా అగ్రగామి అవి మానమ్మకం. కాని ఇతర దేశాలలో భారతీయులకు లేని హక్కులను సంపాదించడానికి పూనుకోవడం, ఇతర దేశాల హక్కులను భంగపరచడం ఇండియా చేయ్యవలసినవి. కాదు ఉభయప్రభుత్వాల మధ్య జరిగిన ఇటీవల ప్రచురించబడిన ఉత్తరప్రత్యుత్తరాలను పరిశీలిస్తే, ఒక ఒడంబడిక కుదుర్చుకోవడానికి మేము ఎంత మనస్ఫూర్తిగా కృషిచేశామో స్పష్టం కాగలదు

"లంకకు నష్టబంధించినంతవరకు పరిస్థితి స్పష్టంగానే వున్నది. లంకను స్వదేశంగా పరిగణించడంకోసం ఇక్కడే స్థిరనివాసాలు ఏర్పరచుకున్నవారికి మేము ఒక అవకాశాన్ని ఇవ్వదలచుకున్నాము కాని, ఈ దేశపు పౌరసత్వాలను ఏదోవిధంగా సంపాదించుకోవాలని ప్రయత్నించేవారిని మాత్రం ప్రతిఘటించడానికి యథాశక్తి పాటుపడగలము.

అసలు సంగతులను జాగ్రత్తగా పరిశీలిస్తే ఇండియాలో భారతీయులు ఇతరులకు చేసిన సౌకర్యాలకంటె లంకలో వుండేవారు తమకు ఎక్కువ సౌకర్యాలుకోరుతున్నారనిస్పష్టం కాగలదు. అయితే మామూలునుతప్పించి, అయినాలంక భారతీయులకు ఈ సౌకర్యాలను కలిగించదలచుకోవడం. ఇండియాతో ప్రాచీనకాలం నుంచి వున్న సంబంధ బాంధవ్యాలను ఇకముందు కూడా పెంపొందింపచేసుకోవాలనే ఉద్దేశంతోనే కాని లంక పౌరసత్వాలు అమలువిస్తూ కూడా ఈ ప్రభుత్వంపట్ల విశ్వాసపాత్రులుగా వుండని వారికిమాత్రం ఈ హక్కులులేకుండా చేస్తున్నాము. ప్రభుత్వం పట్ల భక్తివిశ్వాసాలు కలిగివుండేవారికే లంక పౌరసత్వపు హక్కులు ఇవ్వడం దేశశ్రేయస్సు దృష్ట్యా ఎంతో అవసరం. అయినా వారికి సౌకర్యాలు కలిగించడంకోసం లంక ప్రభుత్వం ఎంతోత్యాగం చెయ్యవలసి వచ్చింది."

లంకకు ఎందుకు వచ్చినట్లు?

తోటలను నాటిపెంచడంలో లంక దేశస్థులకు తోడ్పడడానికే భారతీయులు లంకకు వచ్చారన్న వాదాన్నిగురించి ప్రస్తావించి మిస్టర్ సేనానాయకే ఇలా అన్నాడు: "అసలుసంగతి ఏమంటే వీరందరూ ఇండియాలో అతి దుర్భరమైన పరిస్థితులలో జీవిస్తున్నారు. ఈ దేశప్రజలకు ఇబ్బంది అయినా ఇక్కడికిరావడమే మేలని, ఇక్కడ సుఖంగా బ్రతుకవచ్చునని వారు ఆశించారు ఇండియాలోనే వారి బ్రతుకు సుఖంగా వెళ్ళగలిగితే ఇక్కడకు వద్దామనే ఆలోచనే వారికి ఉండకపోయేది ఇలాంటి పరిస్థితులలో వారు ఇక్కడకువస్తే, ఈ దేశాన్నే మాతృభూమిగా పరిగణించడంకోసం వారు ఇక్కడకు వచ్చారనిచెప్పడం భావ్యమేనా?"

"1922 లో ఇండియా ప్రభుత్వం ఆమోదించిన ఇమిగ్రేషన్ చట్టంలోని అంశాలు పరిశీలిస్తే భారతీయులు ఇక్కడే స్థిరంగా వుండిపోవడానికి వచ్చారో, లేక తాత్కాలికంగా బ్రతుకు తెరువు చూసుకోవడానికి వచ్చారో తెలుస్తుంది." ఈ చట్టంలోని ఆ శాంసను పేర్కొంటూ, ఇందుల వున్న ఒక అంశాన్ని అనుసరించి లంకలోవుండే భారతీయుడు ఒక నెలనోటీసుపాటు చేసుకొన్న ఒడంబడిక చెల్లుతుందని వివరించబడిందని అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

'ఇదే చట్టంలో' ఈ భారతీయులకు ఇవ్వబడిన రక్షణాలు, హామీలు చూస్తే ఇక్కడికి వచ్చిన భారతీయులు ఉద్యోగంకోసమే వచ్చారు కాని, లంకను స్వదేశంగా పరిగణించడంకోసం రాలేదని స్పష్టమవుతున్నది ఉద్యోగాలు దొరికినంత కాలమే వారు ఇక్కడవుండడానికి. ఆదిలేనప్పుడు వారిని తిరిగి ఇండియాకు పంపివేయవలసివున్న దనికూడా స్పష్టం కాగలదు. 1922 లో ఇండియా ప్రభుత్వం ఆమోదించిన ఇమిగ్రేషన్ చట్టం ఉద్దేశ్యం అదే

లంకనే మాతృదేశంగా పరిగణించవలెనను కున్న భారతీయులకు మేము ఎప్పుడూ స్వాగతం ఇస్తాము కాని ఆందోళనకారులను మాత్రం మేము ఆహ్వానించజాలము ఈదేశాన్ని ప్రేమించి, ఈ దేశపౌరులమని చెప్పుకోవడానికి సంతోషపూర్వకంగా ఉద్యుక్తులయ్యేవారికి అన్ని హక్కులు ఇవ్వడానికి మాకు ఏమీ అభ్యంతరంలేదు ఇండియానుంచి ఇక్కడికి వచ్చిన కార్మికులు, తమ భక్తిశ్రద్ధలు ఇతర ప్రభుత్వాలపట్ల ఉండడంతో ఇక్కడ జరిగిన ఉద్యమాలు పేటిలోను పాల్గొనలేదన్న సంగతి లోకవిదితం ఇదివరలో ఈ దేశపు పౌరులకు సహితం లభ్యంకాని వైద్యసహాయం వగైరా అనేక ప్రత్యేక సౌకర్యాలతో కార్మికులు ఈ దేశంలో పనికి వస్తున్నారు."

ఉభయపక్షాలవారికి సంతృప్తికరమైన ఒడంబడికను కుదుర్చుకోవడానికి 1941 నుంచి మనస్ఫూర్తిగా ప్రయత్నించాము కాని ఇండియాలో మిత్రులకు సంతృప్తికరంగా వుండే ఒడంబడిక కుదరలేదు లంక పౌరసత్వాల బిల్లు ఇదివరకే ఆమోదించబడింది దానిప్రకారం ఏ వ్యక్తి అయినా తన నివాసాన్ని, వంశక్రమాన్ని, వంశస్థలన్నీ సంతృప్తికరంగా వుండేటట్లు నిరూపించుకుంటే ఇతరులందరితోపాటు సమానహక్కులు వారికి కూడా లభ్యంకాగలవు ఈ బిల్లును ఏ ఉద్దేశ్యాలతో ప్రతిపాదించారో సవ్యంగా అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాను."

బిల్లుపై చర్చ మర్నాటికి వాయిదా పడింది."

బొంబాయి ఓడరేవు కార్మికుల సమ్మె నిలుపుదల

ఓడరేవు కార్మికసంఘ పరిపాలకవర్గ నిర్ణయం

బొంబాయి, డిసెంబర్ 9—

బొంబాయి ఓడరేవు కార్మికులు 15,000మంది, ఎనమండుగురు కార్మికనాయకుల అరెస్టు సందర్భంలో అసమ్మతి సూచకంగా సోమవారం లగాయతు సమ్మె సాగిస్తున్నారు. ఈ కార్మికుల యూనియన్ పరిపాలకవర్గంవారు ఈ సమ్మెను నిలిపివేయడానికే నిశ్చయించుకున్నారు. రేపు జరిగే కార్మికుల యూనియన్ సర్వసభ్య సమావేశంలో పై నిశ్చయాన్ని సభవారు ధ్రువపరుస్తారు

శనివారం ఉదయంగాని, అంతకు ముందుగాని వచ్చి కార్మికులు తమను ఆ రోజేపరకట్లో తే హాజరు పట్టీనుంచి వారిపేర్లను కొట్టివేస్తారని మిస్టర్ ఎఫ్. సేమూర్ (బొంబాయి పోర్టుట్రస్ట్ డాక్సుమేనేజర్) కార్మికులను హెచ్చరించాడు.

తాత్కాలికంగా నియమించిన 1,800 మంది కార్మికులతో ఓడరేవులో రాత్రింబగళ్లు పనులు జరుగుతున్నవని ఆయన పత్రికా విలేకరులకు తెలిపినాడు.

అఖిలభారత రేవు పనివారి సంఘం బొంబాయి శాఖ సభ్యులు శ్రీ అశోకమెహతా ఆధ్యక్షతను సమావేశమై, కార్మిక నాయకులను ఎనమందును గురించి విడుదల చేయాలని ఒక తీర్మానం చేశారు

శ్రీమతి మణిబెన్ కారా (రాడికల్ డెమొక్రాటిక్ పార్టీ నాయకురాలు, రేవు కార్మికుల ఉపసంఘాధ్యక్షురాలు) ఈ ఎనమండుగురు కార్మిక నాయకుల విడుదల విషయమై జోక్యం కలిగించుకోవలసిందని సర్దార్ పటేల్‌కు విజ్ఞప్తి చేయడానికై నిన్నరాత్రి ఫ్రాంటియర్ మెయిల్‌లో న్యూఢిల్లీకి వెళ్ళింది.

నెహ్రూ-జయప్రకాశ్ సమావేశం

యూనియన్ పార్లమెంటు సభ్యుల ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 9—

అఖిలభారత రైల్వేపనివారి సంఘాల సమాఖ్య ప్రస్తుతం దేశంలోని విషమపరిస్థితిని గుర్తించకుండా, సమ్మెకట్టనలచినట్లు బెదిరిస్తుండగా, ఈ సమాఖ్య అధ్యక్షుడగు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ సంప్రదించడం సమంజసం కాదని రాజ్యాంగ పరిషత్తు సభ్యులు కొందరు సూచిస్తున్నారు పండిట్ నెహ్రూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సమావేశం కానున్నారన్నవిషయం వారికి ఆగ్రహకారణమైనదట.

ఈ సందర్భంలో యూనియన్ పార్లమెంటు సభ్యులు కొందరు తమ సంతకాలతో పండిట్ నెహ్రూకు ఒకలేఖ వ్రాశారట, ఆ లేఖలో ఈ క్రింది అభిప్రాయాలు సూచితమైనవి:

"సాంఘిక, రాజకీయ పక్షనాయకులను ఎవరినైనా దర్శించడానికి, వారితో సంప్రతించడానికి ప్రధానికి గలహక్కును ఎవ్వరు కాదనలేరు కాని, కిరువుల త్రైమాసిక, ఇంకా రైల్వేపని వారికి సంబంధించిన ఇతరసమస్యలను గురించి సంఘ విద్రోహకరమైన యత్నాలను చారిత్రిస్తున్న వ్యక్తితో ప్రధానమంత్రి సంప్రతించడం తప్పని సరి అయినపక్షంలో, ఆయన రైల్వేపనివారి సంఘాల జాతీయ సమాఖ్య ప్రతినిధులతోకూడా ఈ సంప్రతింపులు సాగాలనే మా అభిప్రాయం రైల్వేకార్మికుల సమస్యలు సర్వసాధారణంగా కార్మికోద్యమానికి సంబంధించినవి గనుక, వీటిని గురించి భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధులతోకూడా సంప్రతించవలసి వుంటుంది

నాట్యకళా కోవిదుల మహాసభ

మద్రాస్, డిసెంబర్ 9—

దక్షిణభారత నాట్యకళా కోవిదుల మహాసభ ఎగ్మూరులోని మ్యూజియం థియేటర్‌లో డిసెంబర్ 21 వ తేదీ నుంచి జనవరి ఒకటవ తేదీవరకు జరుగుతుంది.

సంస్థానాలకు ఆదర్శప్రాయమైన రాజ్యాంగ విధానం

నిపుణుల సంఘానికి సర్ బి. ఎన్. రావు అధ్యక్షత?

న్యూఢిల్లీ, డిసెంబర్ 9—

భారత సంస్థానాలన్నిటికీ ఆదర్శప్రాయంగ వుండేరీతిగా ఒక రాజ్యాంగ విధానాన్ని తయారు చేయించడం నిమిత్తం ఇండియా ప్రభుత్వం సంస్థానాలశాఖవారు నియమించనున్న నిపుణుల సంఘానికి సర్ బి యన్. రావు (రాజ్యాంగ సలహాదారు) అధ్యక్షుడు కావచ్చునని తెలుస్తున్నది.

ఈ సంఘంలో శ్రీ కె. ఎం. మున్షీ, శ్రీ పి గోవిందమీనన్ (కొచ్చిన్) ప్రభృతులు కూడ సభ్యత్వం కలిగివుంటారట ఈ సంఘంలోకి రాజ్యాంగ పరిషత్తు సభ్యులను కూడా ఒకరిద్దరిని చేర్చుకోదలచినారట

సంస్థానాల విలీనీకరణ ప్రణాళిక

తిరువాన్కూర్‌వంటి పెద్ద సంస్థానాలకుకూడా వర్తించగలదట

బొంబాయి, డిసెంబర్ 9—

ఇండియన్ యూనియన్‌లో ఇంకా సమ్మిళితం కాని సంస్థానాల ఏకీకరణానికి ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ సత్వర సన్నాహాలు కావిస్తున్నదని యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియాకు తెలుస్తున్నది. సంస్థానశాఖ రాజకీయ సలహాదారు శ్రీ వి పి మీనన్ ప్రస్తుతం వివిధ సంస్థానాలకువెళ్ళి లీనీకరణను గురించి సంస్థానాధీశులతోను, సంస్థాన ప్రజలతోను చర్చిస్తున్నారు.

కొల్హాపూర్ సంస్థానాన్ని బొంబాయి రాష్ట్రంలో లీనంచేయడానికి మహారాజా అంగీకరించాడని. కొల్హాపూర్ సంస్థానానికి సాటియైన (తొమ్మిది పిరంగుండ్ల మర్యాదగల) తక్కిన సంస్థానాలు కూడా లీనం కాగలవని తెలుస్తున్నది.

తిరువాన్కూరు, భోపాల్, జైపూర్ మున్నగు (19 పిరంగుల మర్యాదగల) పెద్దసంస్థానాలను కూడా ఇండియన్ యూనియన్‌లో లీనంచేయాలనే విషయంకూడా ఈ ప్రణాళికలో కలదని. దీనికి ఒక నెలలోగా సంస్థానశాఖ పూనుకోవచ్చునని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది, కొల్హాపూర్‌ను లీనంచేసే సమస్యపై ప్లెబిసైట్ జరుగబోదని, ప్రజాసంస్థలద్వారా ప్రజాభిప్రాయం గ్రహించబడగలదని అనుకుంటున్నారు ఈ నెలలోగా కొల్హాపూర్‌కు వెళ్ళనున్న శ్రీ వి. పి మీనన్ అక్కడి ప్రజాసంస్థల అభిప్రాయాలు గ్రహిస్తాడట.

బ్లాక్‌మార్కెట్: కాంగ్రెస్‌వారి కర్తవ్యం

డాక్టర్ పట్టాభి ఉద్బోధ

కలకత్తా, డిసెంబర్ 9—

బ్లాక్‌మార్కెట్ వ్యాపారులను ప్రభుత్వానికి పట్టించడం ప్రతి కాంగ్రెస్‌వాది కర్తవ్యమని నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు కలకత్తా కార్మిక నాయకుడు శ్రీ స్వామి విశ్వానందకు వ్రాసిన లేఖలో పుద్ఘాటించాడు.

"కాని, ఈ పని చాలా కష ప్రకమైనది, కష్టమైనది కూడా. ధనవంతులకు డబ్బు మంచినీళ్ళప్రాయం కనుక, వారు చూపే ఆశలకు వేలకొలంతటి చిత్తనైర్యం, నైతికబలం కావాలి డబ్బే నేడు పనికంతా మూలకారణం, గనుక, ఆ డబ్బు ఎంతటి పెద్దమనిషినైనా పడగొట్టగలదు. కాని, బ్లాక్‌మార్కెట్ వ్యాపారులను పట్టివ్వడం వట్టి విచ్చిగా పరిణమించకూడదు. మీలాటి సమర్థుల సహకారంతో ఈ పనిలో విజయం కష్టసాధ్యం కాదనుకుంటాను"

జీవితంలో సర్వత్రావుంటున్న బ్లాక్‌మార్కెట్టును నిరోధించడానికి తగు ఉపాయాన్ని తెలుపవలసిందని స్వామీ విశ్వానంద వ్రాసిన లేఖకు పట్టాభిగారు వ్రాసిన జవాబిది.

అమెరికాలో వ్యవసాయ పద్ధతుల పరిశీలనార్థం సర్ దాతర్‌సింగ్ పర్యటన

వాషింగ్‌టన్, డిసెంబర్ 10—

సర్ దాతర్‌సింగ్ (భారతీయ వ్యవసాయ పరిశోధనసంఘ ఉపాధ్యక్షుడు) అమెరికాలో వివిధప్రాంతాల వ్యవసాయపద్ధతుల పరిశీలనకై పర్యటన సాగిస్తున్నాడు టెనెస్సీలోయ ప్రాజెక్టును పరిశీలించినమీదట ఆయన చికాగోకు వెళ్లాడు. అక్కడినుంచి ఆయన హాలీవుడ్, లాస్ ఏంజిలీస్, బ్రైయన్, డాలాస్ న్యూ ఆర్లియన్స్ మున్నగు ప్రాంతాలలోకూడా పర్యటన సాగించనున్నాడు. ఆయన డిసెంబర్ 21 వ తేదీని విమానంలో లండన్‌కు వెళ్ళి, అక్కడ అయిదురోజులుండి, 27 వ తేదీకి బొంబాయి చేరుకుంటాడు.

జిన్నా సమాధి దగ్గర ముస్లింలీగర్ల ప్రార్థనలు

కాశ్మీర్‌లో జయం పొందించాలని

కరాచీ, డిసెంబర్ 7—

పాకిస్తాన్ పురోభివృద్ధి చెందాలని కాశ్మీర్‌లో పాకిస్తాన్ విజయం పొందాలని కోరుతూ నూతనంగా ఏర్పడిన సింధు ముస్లింలీగు సభ్యులు 70మంది నేడు జిన్నా సమాధి దగ్గరకు వెళ్ళి ప్రార్థనలు చేశారు. సింధు మాజీ ప్రధాని, ఖుహ్రో నాయకత్వం క్రింద ఈ ప్రార్థనలు జరిగినవి.

(ఏ. పి. ఏ)

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం 12 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడలో గుత్తా రామారావుగారి యింటివద్ద జరుగుతుంది.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 10 సంచిక 48
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
12-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

అపూర్వ సైనిక శిక్షణా కేంద్రం

ముస్సోరి, డిశెంబర్ 10—

నౌకా, వైమానిక, భూతల యుద్ధపద్ధతులలో సమగ్ర శిక్షణ గరప గల కేంద్రాన్ని జనవరి 1 వ తేదీనుంచి డేరాడూన్‌లోని క్లిమెంట్‌టౌన్‌లో నెలకొల్పడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించినదనీ, ఇట్టి శిక్షణ కేంద్రం ప్రపంచంలో ఇదే ప్రథమమనీ నిన్న పండిట్ నెహ్రూ ఇక్కడ ఒక ఇంటర్‌వ్యూలో బహిరంగపరిచాడు.

మదాం చాంగ్‌కై-షేక్ వైఫల్యం

వాషింగ్టన్, డిశెంబర్ 10—

"చైనాకు అత్యవసరంగా సహాయం చెయ్యవలసిన ఆవశ్యకతను గురించి మదాం చాంగ్‌కై-షేక్ అమెరికన్ అధికారులకు నచ్చచెప్పలేకపోయింది" అని న్యూయార్క్ 'టైమ్స్' వాషింగ్టన్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఇతడు ఇంకా ఇలా వ్రాస్తున్నాడు:

"అంతేకాదు, కమ్యూనిస్టుల నవరోధించడంలో చాంగ్‌కై-షేక్ ప్రభుత్వానికి తోడ్పడగలిగే ఏకైకరాజ్యం అమెరికాయేననీ, చైనాకు ఇతోధికంగా సహాయంచేసే బాధ్యత అమెరికాదే అనీ కూడా ఆమె నచ్చచెప్పలేకపోయింది."

భాషా రాష్ట్రాల ఆవశ్యకత: శ్రీ అరవిందయోగి నిరూపణ

బ్రిటిష్‌వారు సృష్టించిన కృత్రిమ రాష్ట్రాలను రూపుమాపకపోతే భారత సమైక్యానికి భద్రతలేదని హెచ్చరిక

"భాషా, కళా, సంస్కృతులనుబట్టి రాష్ట్రాల పునర్నిర్మాణం జరగాలి"

వైభవోపేతమైన ఆంధ్రుల గత చరిత్ర సముజ్జ్వల భవిష్యత్తుకు దారితీయగలదని సందేశం

వాల్తేరు, డిసెంబర్ 11—

బ్రిటిష్ పరిపాలకులు స్వప్రయోజనార్థం కల్పించిన కృత్రిమ రాష్ట్ర విభాగాలనే శాశ్వతంచేసి, తద్ద్వారా నిర్బంధపూర్వకంగా భారత సమైక్యాన్ని సాధింపజూచే చిత్తవృత్తి కొందరిలో నేడు కానవస్తున్నదనీ, నిజంగా అలాజరిగిన నాడు సంశ్లేషానికి మారుగా విశ్లేషమే సంభవించగలదనీ శ్రీ అరవిందయోగి ఆంధ్ర విశ్వ విద్యాలయ స్నాతకోత్సవ సందర్భంలో ఒక సందేశంపంపుతూ హెచ్చరించాడు.

"నానాత్వంలో ఏకత్వ" మన్నే ఉత్తమ సూత్రంపై సనాతనమైన భాషా రాష్ట్రాలను పునర్నిర్మించినపుడే భారతజాతీయ జీవనం స్వభావసిద్ధమై, స్వధర్మ ప్రతిష్ఠితమై పరిఢవిల్లగలదనికూడా శ్రీ అరవిందుడు నిరూపించాడు.

మీరు నా సందేశం కోరారు ఆంధ్రవిశ్వవిద్యాలయానికి — ఆ పేరుతోనే దానిని వ్యవహరించవలసివుంటే — నేనీ సందేశాన్ని అందజెయ్యవలసి వున్నది కనుక, దాని విధులకు, కార్యక్రమాలకు, దాని ప్రవర్తనకు సంబంధించిన విషయాలను గురించి నేను ముచ్చటించవలసి వున్నది. కాని, ఈ తరుణంలో ఆ పనికి పూనుకొనడం కష్టసాధ్యమని తోస్తున్నది. వర్తమాన ప్రభుత్వ స్వరూపాన్ని తీర్చిదిద్దడానికి మాత్రమే కాక, దేశభవిష్యత్తును రూపొందించే విషయంలో కూడా అత్యంత ప్రధానమైన నిశ్చితార్థములు జరుగుతున్న ఘట్టమిది. దేశస్వరూపం, ప్రపంచంలో దానికి వుండవలసిన ప్రతిపత్తి నిర్ధరించబడుతున్న తరుణమిది.

... కరిగించివెయ్యాలని ఎవరూ ఆశించకపోవడం ఆఖరి కారణం.

బ్రిటిష్‌వారి కృత్రిమ సృష్టి

"ఇట్టి పరిస్థితులలో బ్రిటిష్‌వారు భారతదేశంలో అడుగిడి, తమతమ సౌకర్యాలనుబట్టి దేశాన్ని కృత్రిమమైన రాష్ట్రాలుగా విభజించారు. భారతీయులలో గల ప్రాంతీయ భేదాలనుబట్టి దేశాన్ని విభజించ...

రాష్ట్రపునర్విభజన

భారత సమైక్యం నిర్బంధ పూర్వకమా?

[మిగతా 2 వ పేజీలో]

డాక్టర్ యూసఫ్ దాదూ పోలెండ్ ప్రయాణం

లండన్, డిశెంబర్ 10—

ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ యూసఫ్ దాదూ పోలెండ్‌లో రెండు వారాల పర్యటన జరపడానికై నేడు లండన్ నుంచి వార్సాకు బయలుదేరాడు.

డాక్టర్ దాదూ ప్రాగ్‌లో కూడా కొన్ని రోజులు వుండగలడు. డాక్టర్ దాదూ పోలెండ్‌కు అనధికార పూర్వకంగా వెళుతున్నాడనీ, పోలిష్ పరిస్థితులను తెలుసుకోవాలని ఆయన తలంపనీ ఒక ఇండియా కార్యాలయోద్యోగి అన్నాడు.

ఆర్. యస్. యస్. సభ్యులు 2,000 మంది అరెస్టు

ఉద్యమ నాయకులందరు బంధించి వేయబడినందున సత్యాగ్రహం మొగ్గలోనే త్రుంచివేయబడిందని భావించవచ్చునట

మద్రాసు, డిశెంబర్ 11—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ప్రారంభించిన సత్యాగ్రహోద్యమ సందర్భంలో నిన్న కూడా దేశమంతటా నిషేధాజ్ఞలు ధిక్కరించినందుకు సంఘ సభ్యులు అరెస్టు గావించబడినారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వార్తలనుబట్టి ఇంతవరకు రెండువేల మందికిపైగా సంఘసభ్యులు అరెస్టు చేయబడినట్లు తెలుస్తున్నది.

పూనాలో విశేషంగా అరెస్టులు

చెన్నపురిలో ఉద్యమ ప్రారంభం

(మిగతా 2 వ పేజీలో)

చైనాలో సైనికశాసనం

ప్రెసిడెంట్ చాంగ్‌కై-షేక్ ప్రకటన

నాన్‌కింగ్‌కు 75 మైళ్ళలోని ప్రభుత్వసేనల ద్వితీయ రక్షణశ్రేణులపై కమ్యూనిస్టుల కొత్త ముట్టడి

నాన్‌కింగ్, డిశెంబర్ 11—

చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 75 మైళ్ళ దూరంలోని ప్రభుత్వ సైన్యాల ద్వితీయరక్షణ శ్రేణులపై పెద్దపెట్టున కొత్తముట్టడులను ప్రారంభించడంతో ప్రెసిడెంట్ చాంగ్-కై-షేక్ మొత్తం చైనాలో నిన్న రాత్రి సైనిక శాసనాన్ని ప్రకటించాడు.

చైనా రాజధానీనగరంపై జరుగుతున్న ఈ కొత్త ముట్టడిలో వేలకువేలుగా కమ్యూనిస్టు సైనికులు పాల్గొంటున్నారు.

నాన్‌కింగ్‌కు వాయవ్యంగా 120 మైళ్ళ దూరంలోని ప్రభుత్వ కీలకస్థానం బంగ్‌పూను నాన్‌కింగ్‌తో సంబంధం లేకుండా వేరుచేసే ఉద్దేశంతోనే కమ్యూనిస్టులు ఈ కొత్తముట్టడిని జరుపుతున్నారు.

నాన్‌కింగ్‌లోని కార్మికులు తమ కుటుంబాలను ఖాళీ చెయ్యడంకోసం 1,000 గోల్డ్ యువాన్ నాణ్యాలు సహాయం పొందడం, తమకు ప్రభుత్వం ఇవ్వక పోవడంవల్లనే వీరు సమ్మె చేశారు.

ఆ తరువాత అధికారులు వీరికికూడా ఇస్తామని వాగ్దానం చెయ్యడంతో సమ్మె విరమించారు.

"నాన్‌కింగ్‌లోని" అమెరికన్ సలహాదారులు

నాన్‌కింగ్, డిశెంబర్ 11—

నాన్‌కింగ్‌లోని అమెరికన్ సైనిక సలహాదారుని వర్గం తమ కార్యకలాపాలను విరమించనున్నదంటూ వెలువడిన వార్తలు నిజం కావనీ, సంఘంలోని ఉద్యోగులసంఖ్య తగ్గించబడినప్పటికీ, రాజధానిలో పరిస్థితులు అనుకూలించినంతవరకు తన కార్యకలాపాలు కొనసాగిస్తూనే వుంటుందనీ సంఘ ప్రతినిధి అన్నాడు.

పాంగ్ హైకు అమెరికా నౌకాదళ సైనికులు

రైలు కార్మికుల సమ్మె

"ఆమె చెప్పినది ప్రెసిడెంట్ ట్రూమన్ శ్రద్ధగా విన్నాడు"

వైట్ హౌస్ ప్రకటన

వాషింగ్టన్, డిశెంబర్ 10—

చైనాకు అధికంగా సహాయం చెయ్యవలసిందని కోరుతూ మదాం చాంగ్‌కై-షేక్ చేసిన విజ్ఞాపనను ప్రెసిడెంట్ ట్రూమన్ సావధానంగా, సానుభూతితో విన్నాడని 'వైట్‌హౌస్' నేటిరాత్రి ప్రకటించింది.

మదాంచాంగ్‌కై-షేక్ ప్రెసిడెంట్ ట్రూమన్‌తో నేడు అరగంటసేపు సంభాషించింది.

వైట్‌హౌస్‌నుంచి బయటకు రాగానే పత్రికా ప్రతినిధులు సమావేశాన్ని గురించి ప్రశ్నలు వేయగా జవాబుచెప్ప నిరాకరిస్తూ "ఏమైనా చెప్పవలసివస్తే మీ ప్రెసిడెంటే చెప్పాలి" అన్నది.

"మదాం చాంగ్‌కై-షేక్ తాను వచ్చిన పనిని గురించి చెప్పినది నేను సానుభూతి పూర్వకంగా విన్నా"నని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నట్లు, ఆయన పత్రికాశాఖ కార్యదర్శి మిస్టర్ ఈబెన్ ఆయర్స్ అన్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌ను తిరిగి ఆమె కలుసుకొనేదైనం తనకేమీ తెలియదనికూడా మిస్టర్ ఆయర్స్ అన్నాడు.

మలయాలో విప్లవం

సింగపూర్, డిశెంబర్ 10—

మలయాలోని బ్రిటిష్ సైనికులు గత 48 గంటలలోను ఎనమండుగురు విప్లవకారులను ఎరిమార్చారని నేటిరాత్రి కౌలాలంపూర్‌నుంచి అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

దుర్గమమైన అరణ్య స్థావరాలనుంచి విప్లవకారులను బయటకు లాగడంకోసం పోలీస్,

పాలస్తీనా: నెగెవ్ రంగంలో తిరిగి తీవ్ర యుద్ధ ప్రజ్వలన

ముట్టడిని చెదరగొట్టినామని ఇజ్రాయల్ ప్రకటన

ట్రాన్స్‌జోర్డాన్‌రాజు అబ్దుల్లాకు అరబ్‌ల స్వాగతం

లండన్, డిశెంబర్ 11—

పాలస్తీనా ధావిని గురించి మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నేడు చర్చ ప్రారంభించిన సమయంలో నెగెవ్ రంగాన తిరిగి ఈజిప్షియన్, ఇజ్రాయల్ బలాల మధ్య సంఘర్షణ జరిగినట్లు తెలియవచ్చింది.

ఈజిప్షియన్ సైన్యాలు 15 లేక 20 టాంకుల సహాయంతో నెగెవ్ నైరుతి కొననున్న హిరెం ...

ట్రాన్స్‌జోర్డాన్ పార్లమెంట్ సోమవారంనాడు సమావేశమౌతున్నది.

"మధ్యప్రాచ్యంలో కల్లోలంతప్పదు"

అబ్దుల్లా రాజుకు ఘనస్వాగతం

పాలస్తీనా అరబ్ ప్రాంతాల పర్యటనలో

... ప్రాంతంలో సాగించిన రెండురోజుల పర్యటన నిన్నతో ముగిసింది.


అరబ్ ప్రజల జయధ్వానాలకు అబ్దుల్లారాజు "నేను నా సేనలుకూడా మీ అధీనం. మన అరబ్ దేశానికి అల్లా శాంతినిచ్చుగాక" అని సమాధాన మిచ్చాడట.

మిస్టర్ బారన్

బొంబాయి, డిశెంబర్ 10—

ఫ్రెంచి-ఇండియా రిపబ్లిక్ కమిషనర్ మిస్టర్ ఎమ్. సి. ఎఫ్. బారన్ తన కార్యదర్శితో కలిసి నేడు విమానంమీద పారిస్ బయలుదేరి వెళ్ళాడు.

డాక్టర్
యోగాచార్య గోస్వామిజీ
కలకత్తానుంచి చెన్నపురికి వచ్చారు



నంద్యాల మునిసిపాలిటీ

అద్దెకు వేలం

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 డిసెంబర్ 12. ఆదివారం

విద్య, విజ్ఞానం

మన దేశంలో మాత్రమే కాక, ప్రపంచం మొత్తంపైనే నేటి విద్యా విధానం లోపభూయిష్ఠమేమో! కాని పక్షంలో నేటి ప్రపంచం శోచనీయ స్థితికి కారణమే కానరాదు.

విద్యా ప్రచారానికేమి, విజ్ఞాన ప్రబోధానికేమి నేడున్న అశేషావకాశాలు ప్రపంచ చరిత్రలో మున్నెన్నడు లేవు.

పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు—ఎన్నెన్ని విద్యా కేంద్రాలు నేడు లేవు?

ముద్రణయంత్రం, గ్రామఫోన్, సినిమా, రేడియో, వార్తాపత్రిక—ఎన్నెన్ని విజ్ఞాన వ్యాపక సాధనాలు నేడు లేవు?

పది శతాబ్దాలనాటి వారికి ఈ సాధన సంపత్తి కేవలం ఊహాతీతం కాదా? ఇట్టిది సంభవం కాగలదని నాడు ఎవరైనా పలికివుంటే, అతనిని పగటికలలు కంటున్నవానిగా భావించేవారు కాదా? ఇంతే కాదు. "నీ పగటి కలలు నిజమైతే, మరి స్వర్గాన్ని కోరేవారెవరు?" అని అవహేళన సయితం చేసివుండేవారు కాదా?

నాటి పగటి కలలు నేడు నిజాలైనాయి. అయినా, భూతలం స్వర్గధామం కావడానికి మారుగా, నరక రూపంగా పరిణమించినదేమి?

పోనీ, ఇదివరకటి కంటె ప్రపంచంలో అధిక సంతృప్తి కానరాకపోయినా, అధికానందానుభూతి కానరాకపోయినా, కనీసం పాతకాలపు సంతుష్ట్యానందాలైనా కొరవడుతున్నాయేమి?

ఏది ఉత్తమోత్తమ నాటకమనే ప్రశ్నించుకునే సరికి గ్రీసులో సోఫోక్లెస్ వరకు, బ్రిటన్‌లో షేక్స్‌పియర్ వరకు, ఫ్రాన్సులో మోలియర్ వరకు, ఇండియాలో కాళిదాసువరకు వెనకకు పోవలసిన అగత్యం కలుగుతున్నదేమి?

ఏది ఉత్తమోత్తమ శిల్ప, చిత్ర కళలని ప్రశ్నించుకునే సరికి ఏథెన్స్, రోమ్, బారోబదర్, సాంచి, అమరావతి, నాగార్జున కొండ, అజంతా, ఎల్లోరా మొదలైన చోట్లలోని శిథిలావశేషాలు తప్ప అన్యం స్ఫురణకు రావేమి?

గతించిన కాలమే గొప్పదని, ప్రపంచం అంతకంతకు అధోగతి పాలైపోతున్నదని చెప్పడానికిది ప్రయత్నం కాదు.

కాని, గతించిన కాలాన్ని అటవిక యుగంగా చేయడానికి తగు సాధన సంపత్తిని సమకూర్చుకోగలిగికూడా, ఆధునిక మానవుడు పరిపూర్ణ వికాసాన్ని ఎందుకు పొందలేకపోతున్నాడని ప్రశ్నించుకొనక తప్పదు.

మనం అభ్యసిస్తున్న విద్య సమగ్రమైనది కాకపోవడం ఇందుకు కారణమా? అది విషయపరిజ్ఞానానికిస్తున్న ప్రాధాన్యాన్ని హృదయ పరిపక్వానికి ఇవ్వకపోవడం కూడా ఇందుకు మరొక కారణమా? సంస్కృతీ విజ్ఞానాల ప్రచారానికి మనకు గల అశేష సాధనసంపత్తిని మనం క్షణికమైన వినోదంకోసం, ఉద్రేకంకోసం దుర్వినియోగం చేయడం ఇందుకు వేరొక కారణమా?

ఇవన్నీ కూడా నిస్సందేహంగా ప్రస్తుత శోచనీయస్థితికి కారణాలే.

ఏది శాశ్వతం, ఏది క్షణికం, ఏది సుందరం, ఏది వికృతం, ఏది శ్రావ్యం, ఏది కర్ణకఠోరం, ఏది జగత్కళ్యాణం, ఏది లోకకంటకం, తుదకు వ్యక్తిపరంగానైనా ఏది శుభోదర్కం, ఏది తద్భిన్నం—ఈ వివక్షిణాజ్ఞానాన్ని నేటి విద్య గరపడం లేదు; నేటి విజ్ఞాన ప్రచారక సాధనాలు ఇందుకోసం వినియోగితం కావడంలేదు. ఇందువల్ల ఆధునిక మానవునికి అక్షరజ్ఞానమేగాని, ఆత్మజ్ఞాన మబ్బడంలేదు; అతడు విభిన్న విషయ పరిజ్ఞానవంతు డౌతున్నాడేగాని, సంస్కృతీ శోభితుడు కావడం లేదు.

అయినప్పుడు ఒక ఆనంద కుమారస్వామి, ఒక సెయింట్ జాన్ ఎర్వయిన్ నేటి విద్యావంతులలో కంటె విద్యావిహీనులలోనే అధిక సంస్కృతి కలదనడంలో అబ్బురం కలదా?

స్వార్థంతో, ద్వేషంతో, అహంకృతితో ఆత్మవిధ్వంసన దిశకు శీఘ్రగతిని పురోగమిస్తున్న మానవజాతి రక్షణకు నేడు ప్రధానంగా కావలసింది విశిష్ట విద్య, వాస్తవిక విజ్ఞానం.

ఈ హెచ్చరికనే నేడు ఆంధ్ర విశ్వకళా పరిషత్తు స్నాతకోత్సవంలో మద్రాస్ గవర్నర్, ప్రధాని, ఆర్థిక మంత్రి ప్రభృతులు చేయడం ముదావహం.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశం

జయపూర్ మహాసభ ఎజెండాను గురించి చర్చ

న్యూఢిల్లీ, డిశెంబర్ 10—

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం సర్దార్ వల్లభాయి పటేల్ ఇంటిలో నేడు మూడు గంటలసేపు జరిగింది.

జయపూర్ కాంగ్రెస్ మహాసభలో ప్రతిపాదించవలసిన తీర్మానాలను గురించి, అనుసరించవలసిన ఏజెండాను గురించి ఈ సమావేశంలో చర్చ జరిగింది. డాక్టర్ రాజేంద్రప్రసాద్ రానందున ఆయనస్థానే సర్దార్ వల్లభాయి పటేల్ అధ్యక్షత వహించాడు.

భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన, ఆర్థిక ప్రణాళిక, కార్మిక సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర కాంగ్రెస్ సంఘాల మధ్య వుండవలసిన సంబంధ బాంధవ్యాలు, కరణార్థుల బతుకుతెరువు వీటన్నింటికి సంబంధించిన తీర్మానాల ముసాయిదాలను గురించి ఈ దశలో కొంత చర్చ జరిగినట్లు తెలుస్తున్నది. జయపూర్‌లో వచ్చేవారం జరుగనున్న విషయ నిర్ణయ సభ చర్చల ననుసరించి ఈ తీర్మానం ముసాయిదాలలో తగు మార్పులు జరుగగలవని తెలుస్తున్నది.

అధికార తీర్మానాలే కాక, మరి 150 తీర్మానాలను అనధికారరీత్యా ప్రతిపాదించగలమవి వివిధ రాష్ట్రాలనుంచి అనేకమంది ఎ. ఐ. సి. సి. కార్యాలయానికి తెలియపరచారు. మరునటి సమావేశంలో అనధికార తీర్మానాలను, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ పరిశీలించగలదని తెలుస్తున్నది.

కామన్వెల్తుతో ఇండియా భావి సంబంధాలను గురించి, ఇండియా విదేశాంగ విధానాన్ని గురించి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించ గలరని తెలుస్తున్నది.

భారతజాతి జనకుడు గాంధీజీ నిర్యాణాన్ని గురించి, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ జయపూర్ మహాసభలో ప్రతిపాదించనున్న అధికార తీర్మానాలలో అగ్రగణ్యమైనదని తెలుస్తున్నది.

ఇటీవల తూర్పు బెంగాలులో పర్యటన చేసి, పాకిస్థాన్ ప్రధానిని కలుసుకొని సంభాషించిన డాక్టర్ పి. సి. ఘోష్ ఆ ప్రాంతంలో మైనారిటీల స్థితిగతులను గురించి వర్కింగ్ కమిటీకి తెలియపరచాడు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తిరిగి రేపు పది గంటలకు సమావేశం కానున్నది

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తిరిగి రేపు పది గంటలకు సమావేశం కానున్నది ఆ సమావేశంలో ప్రధాని పండిట్ నెహ్రూ ఇండియా వైదేశిక నీతినిగురించి తయారుచేసిన తీర్మానాలను వర్కింగ్ కమిటీ చర్చించగలదని తెలుస్తున్నది

పండిట్ నెహ్రూ

16 వ తేదీన జయపూర్ ఆగమనం

జయపూర్, డిశెంబర్ 10—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ తన సోదరి శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌తో కలిసి డిశెంబర్ 16 వ తేదీకి జయపూర్ వస్తారని తెలుస్తున్నది.

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు డిశెంబర్ 15 వ తేదీకే జయపూర్ వస్తారు.

యు. పి. సి. పి. బీహార్ తూర్పు బెంగాల్, ఒరిస్సా, గవర్నర్లు జయపూర్ కాంగ్రెస్‌కు హాజరు కాగలరట.

లండన్ నుంచి వీరిగో రాజకీయవేత్తలు మిస్. మురేల్ లిస్టర్, మిస్టర్ హొయర్డ్ రస్లీన్ జయపూర్‌కు వస్తున్నారు. లంక హై కమిషనర్ మిస్టర్ డి. సెల్వా, నేపాల్ కాంగ్రెస్ ప్రతినిధులు ముగ్గురు, ఫ్రెంచి-ఇండియా ప్రతినిధులు కూడా వస్తున్నారు.

కాంగ్రెస్ నాయకులు ఇతర ప్రముఖులు మకాం వేసేచోట ఇండియా ప్రభుత్వం రక్షణ శాఖవారు 1500 గుడారాలను ఏర్పాటు చేయడానికి వీలుకలిగించ బడింది.

జయపూర్ కాంగ్రెస్ సందర్భంలో మిసిసీర్ ప్రభుత్వం 14 వ తేదీనుంచి 18 వరకు సంస్థానం అంతటా సెలవుదినంగా ప్రకటించింది.

ఆర్. యస్. యస్. పట్ల హిందూమహాసభ నాయకుల సానుభూతి

న్యూఢిల్లి, డిశెంబర్ 10—

ఆల్ ఇండియా హిందూమహాసభ కార్యవర్గ సభ్యులు ముగ్గురు డాక్టర్ గోపీచంద్ నారంగ్, కెప్టెన్ కేశవచంద్ర, మిస్టర్ ఇంద్రప్రకాశ్, అధ్యక్షుడు యల్. బి. భోపత్కర్ కలిసి నేడొక ప్రకటనచేస్తూ రాష్ట్రీయస్వయంసేవక సంఘంపై నిషేధాన్ని రద్దుచేయవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని అర్థించారు.

ఈ ప్రకటనపాఠ మిది:—

"హిందువులను సాంస్కృతికంగాను, సాంఘికంగాను సంఘటితపరచడమే రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ప్రధాన లక్ష్యమని ఇప్పటికి స్పష్టంగా తేలింది. రాజకీయాలతో ఎంతమాత్రం జోక్యం కలిగించుకోకుండా కేవలం తన కార్యక్రమ మేమిటో అది చూపుకుంటూవచ్చింది

"పౌరుల ప్రాథమిక హక్కులను రక్షించడమే తన ప్రధాన కర్తవ్యమని చెబుతుంటున్న ఇండియా ప్రభుత్వం రాష్ట్రీయ స్వయం సేవక సంఘాన్ని నిషేధించి, విజ్ఞులకు అనుమానం కలిగించడం శోచనీయం.

"ప్రస్తుతం ఇండియన్ డొమినియన్ అత్యంత క్లిష్టసమస్యలను ఎదుర్కొంటూ, అతి గడ్డురోజులలో వున్నది. అందుచేత దేశంలోని అన్ని వర్గాల సానుభూతిని సంపాదించి తమ శక్తి సంపదలను అభివృద్ధి చేసుకోవడమే ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం. కాగా, ప్రతిష్ఠను, బలదర్పాలను గురించిన గుడ్డి ఆలోచనలలో నిరర్థకమైన పట్టుదలను చూపక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో కృషిచేయడానికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘానికి తక్షణం ఇండియా ప్రభుత్వం అవకాశం కల్పించగలదని మేము ఆశిస్తున్నాము. శాంతిని భగ్నపరచే విధంగా, అక్రమ చర్యలకు ఒడిగట్టిన వ్యక్తిని శిక్షించే అధికారం సర్వదా ప్రభుత్వానికి వుండనే వున్నది.

ఆర్. యస్. యస్. ఉద్యమం

(1 వ పేజీ తరువాయి)

14 మంది గోడలపై పోస్టర్లు అంటించినందుకు, 50 మందిని ట్రిప్లికేన్ బీచిలో సభను జరపడానికి ప్రయత్నించినందుకు పోలీసులు అరెస్టు చేశారు.

సార్ సంఘ చాలక్ గోల్వాల్కర్‌ను విడుదల చేయాలని, సంఘంపై నిషేధాజ్ఞలను రద్దు చేయాలని, గాంధీజీ హత్యకు సంఘానికి సంబంధం లేదని ఈ పోస్టర్లలో వ్రాయబడింది.

ఈ పోస్టర్లు అంటించినవారిని 14 మందిని పెరంబూర్, వరకువాకం, వేపేరి, బ్లాక్ ప్రాంతాలలో పోలీసులు అరెస్టుచేశారు, ఇందులో అయిదుగురికి ఎగ్మూర్ మేజిస్ట్రేట్ తలకు రెండు రూపాయలు జరిమానా విధించాడు.

సాయంత్రం అయిదు గంటలకు ట్రిప్లికేన్ బీచ్‌లో సంఘం యాజమాన్యాన బహిరంగసభ జరుగగలదని కరపత్రాలు పంచిపెట్టబడగా, పోలీసులు ఆ ప్రాంతానికి సభలో పాల్గొనడానికి వచ్చిన 49 మందిని అరెస్టు చేశారు. రాత్రి "నన్నాళి" అనే తమిళ వారపత్రిక కార్యాలయాన్ని పోలీసులు సోదా చేశారు. ఈ సందర్భంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘంతో పత్రికకు ఏమీ సంబంధంలేదని, హిందూమత లక్ష్యాల ప్రచారమే పత్రిక ఆశయమని నిర్వాహకులు చెప్పినట్టు తెలుస్తున్నది.

ఇతర ప్రాంతాలలో అరెస్టులు

బెంగుళూరులో 66 మంది అరెస్టు అయినారు. వీరిలో యాదవరావు జోషికూడా వున్నాడు.

రాష్ట్ర ప్రధానులతో పటేల్ సమాలోచనలు

మానవస్వత్వాల ప్రణాళిక

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదం

పారిస్, డిశెంబర్ 11—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిన్న రాత్రి అత్యధిక సంఖ్యాకమైన వోట్లతో మానవస్వత్వాల ప్రణాళికను ఆమోదించింది. ఈ ప్రణాళికలో బ్రిటిష్‌వారి మేగ్నకార్టాలోను, అమెరికా స్వాతంత్ర్య ప్రకటనలోను, ఫ్రెంచి "మానవస్వత్వాల"లోను గల ముఖ్య సూత్రాలన్నీ పొందుపరచబడ్డాయి.

ప్రణాళికకు అనుకూలంగా 48 వోట్లువచ్చాయి ప్రతికూలంగా ఎవరూ వోటు చేయలేదు. దక్షిణాఫ్రికా, సోవియెట్ యూనియన్, అయిదు తూర్పు యూరోపియన్ రాజ్యాలు, సౌదీఅరేబియాలు మొత్తం ఎనిమిది దేశాలు విటూ వోటు చేయకుండా తటస్థంగా వూరుకొన్నవి.

ఈ మానవస్వత్వాల ప్రణాళికలోని సూత్రావళిని అమలు పరచడానికి అనువుగా వివిధ దేశాలు తమ శాసనాలను సవరించుకోవాలని సోవియెట్ రష్యా చేసిన సూచనను ఇండియాతో సహా పదిదేశాలు మాత్రమే బలపరిచినందున అది వీగిపోయింది.

రెండున్నర సంవత్సరాలపాటు శ్రద్ధగా చర్చించి ఈ మానవస్వత్వాల ప్రణాళికను రూపొందించారు. స్త్రీ పురుషులు జన్మతః స్వతంత్రులని, జాతి మత వర్ణ భాషా లింగభేద రాజకీయాభిప్రాయాలతో నిమిత్తంలేకుండా స్త్రీ పురుషులకు సమానమైన ప్రతిపత్తి స్వత్వాలు కలవని ఈ ప్రణాళిక విధిస్తున్నది.

కాలనీ దేశాలలోను, ధర్మకర్తృత్వంక్రింద వున్న దేశాలలోను గల ప్రజల విషయంలో ఈ మానవస్వత్వాల ప్రణాళికలోని సూత్రావళిని వర్తింపజేయడానికి సంబంధించి బ్రిటన్ ప్రతిపాదించిన ఒక సవరణనుకూడా జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.

మానవస్వత్వాల ప్రణాళికపై జనరల్ అసెంబ్లీలో నిన్నరాత్రి జరిగిన చర్చ సందర్భంలో ఇండియా ప్రతినిధి శ్రీమతి లక్ష్మి ఎన్. మీనన్ మానవ స్వత్వాల బిల్లుపై గాంధి మహాత్ముడు తెలిపిన అభిప్రాయాలను సభవారికి చదివి వినిపించింది.

ప్రణాళికలోని 30 వ ఆర్టికిల్ విధిస్తున్న షరతులకు ఇండియా ఆమోదిస్తున్నదని ఆమె తెలియజేసింది. 30 వ ఆర్టికిల్‌లో ప్రారంభవాక్యం ఇది: 'ప్రతివ్యక్తికి తన వర్గంఎడ నిర్వర్తించవలసిన విధులున్నవి వీటిని సక్రమంగా నిర్వర్తించగలగడంలోనే వ్యక్తిత్వానిక స్వేచ్ఛతో కూడిన పరిపూర్ణత్వం సిద్ధింపడానికి తగు అవకాశం వుంటుంది."

ఈ సందర్భంలో గాంధిమహాత్ముడు వచించిన, "భద్రపరచుకోదగిన పౌరోచిత స్వత్వాలు పౌరులు నిర్వర్తించవలసిన విధులనుంచి సిద్ధిస్తాయి. మనం ప్రపంచ పౌరులు నిర్వర్తించవలసిన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే మనకి ప్రపంచంలో జీవించడానికి హక్కు కలుగుతుంది" వాక్యాలను ఆమె పేర్కొంటూ ఇంకా యిలా అన్నది:

"మా ప్రతినిధివర్గం ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తూ మానవ స్వత్వాల ప్రణాళికనే మానవ విధుల ప్రణాళికగా పరిగణిస్తున్నది. ఈ ప్రణాళికలోగల స్వత్వ స్వాతంత్ర్యాలే మా ఇండియా నూతన రాజ్యాంగంలో వున్నవి.

జాతివిచక్షణా విధాన ఖండన

"జాతివిచక్షణా విధానంపట్ల నేమి, స్త్రీ పురుషుల సమాన ప్రతిపత్తి విషయంలోనేమి ఇండియా అభిప్రాయాలను మా ప్రతినిధి వర్గం పదేపదే స్పష్టంగావిస్తూనే వున్నది.

"జాతి విచక్షణ మానవ ప్రాథమిక స్వత్వాలకు గౌరవానికి విరుద్ధమని పరిగణిస్తున్నాము. కనుక ఈ నికృష్టవిధానం ఎక్కడ ఆచరణలో వున్నప్పటికి దానిని నిర్మూలించవలసిందే"

1 వ పేజీ తరువాయి

అరవిందుని సందేశం

వికల్పానికి నానాత్వం భంజకంకాదు

స్వధర్మం, స్వభావం

ఆంధ్రుల విజ్ఞానధార

5 వ పేజీ తరువాయి

రాజ్యాంగపరిషత్తు

కొంతచర్చ జరిగింది. దీనిపై జరిగిన చర్చలో రాజ్యాంగ రచనా సంఘసభ్యులు ఇద్దరు శ్రీ అల్లాడి కృష్ణస్వామియ్యర్, శ్రీ కె. యం. మున్షీ ఉభయులు పాల్గొని, మొదట యూనియన్ అధికారాలకమిటీ. ఆతరువాత ఇండియా రాజ్యాంగ పరిషత్తు ప్రాథమికదశలో అమెరికా పద్ధతిని అధ్యక్షుని కార్యవర్గంకంటె, బ్రిటిష్ పద్ధతిలో కేబినెట్ కార్యవర్గమే వుండడం అవసరమని ఎందుకు భావించారో వివరించారు. ఆధునిక పరిస్థితులలో బ్రిటిష్ రాజ్యాంగమే ఎక్కువ ఉపయోగించగలదని కొందరు అమెరికన్ రాజ్యాంగవేత్తలే అభిప్రాయపడ్డారని శ్రీ కె. యం. మున్షీ అన్నారు.

"మరొక సంగతి. ఇండియాలో పరిస్థితులకు ఏది అనుగుణమైనదని అనికూడా సభవారు ఆలోచించవలసి వున్నది. గత నూరు సంవత్సరాలుగా మనం బ్రిటిష్ సాంప్రదాయాలను అనుసరించుతున్న సంగతి విస్మరించ రాదు. పార్లమెంటరీ సాంప్రదాయాలు అలాంటప్పుడు ఈ అనుభవాన్ని ఎందుకు త్రోసిరాజని అమెరికాలో సైతం లోపంగా వున్నదనుకుంటున్న కొత్త ప్రయోగానికి ఎందుకు పూనుకోవాలి అని శ్రీ కె. యం. మున్షీ ప్రశ్నించారు

మంత్రివర్గ విధానానికి మారుగా అధ్యక్షుడు పరిపాలనాధికారిగా వుండగల విధానాన్ని ఎన్నుకోడానికి గల కారణాలను వివరిస్తూ, ప్రస్తుతం సంస్థానాలు అనేకం వున్నవని, ఇవి పెడరేషన్‌లో భాగాలుగా వుండగలవని,

అధ్యక్షుని ఎన్నిక

మహాసభల ప్రతినిధులకు ఆహార పదార్థాల రేషన్

ప్రభుత్వం ఉత్తరువులు

"మానవసేవే మహితమైన విద్య"

ఆంధ్ర విశ్వవిద్యాలయ నూతన పట్టభద్రులకు ప్రధాని రామస్వామి రెడ్డియార్ హితబోధ

విద్యాబోధ మాతృభాషలలోనే విధిగా సాగాలని సూచన

వాల్తేరు, డిసెంబరు 11 —

"మాతృభాషలో విద్య నభ్యసిస్తేతప్ప ఏ వ్యక్తీ నిజమైన విద్యను నేర్చినట్టు కాజాలదు. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యాబోధన అంతా రాష్ట్రీయ భాషలలోనే జరుగవలసి వున్నది. హిందీ జాతీయ భాషగా, ఇంగ్లీషు ప్రపంచ భాషగా మన విద్యా ప్రణాళికలలో సముచితస్థానాన్ని అలంకరించినా, మాతృభాషలో విద్యాబోధన కొనసాగించడం రాష్ట్రీయ విశ్వవిద్యాలయాల ప్రధాన కర్తవ్యం. ప్రజాస్వామ్యం సఫలం కావాలంటే ఇది జరగడం ఎంతో అవసరం" అని ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ ఆంధ్ర విశ్వవిద్యాలయం పట్టప్రదానోత్సవ సభలో స్నాతకోపన్యాస మిచ్చారు.

మానవ సేవయే మహితమైన విద్య అని, ప్రతి పట్టభద్రుడు కనీసం పదిమందికైనా అక్షరజ్ఞానాన్ని కలిగించడానికి పూనుకోవాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

అస్వస్థత కారణంగా ప్రధాని ఇక్కడికి రాలేకపోయినందున ఆయన స్నాతకోపన్యాసాన్ని ఆర్థిక మంత్రి శ్రీ గోపాలస్వామి రెడ్డిగారు చదివారు.

మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ ఆంధ్ర విశ్వవిద్యాలయం పట్టభద్రులకు నేటి సాయంత్రం అయిదు గంటలకు స్నాతకోపన్యాసమిస్తూ తనకీ అవకాశం ఇచ్చినందుకు ఛాన్సెలరుకూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులకూ తన ధన్యవాదాలు తెలియజేశారు.

... విద్యావిధాన ప్రణాళిక అవశ్యప్రాయమైనదని శ్రీ రామస్వామి రెడ్డియార్ ప్రస్తుతించారు.

నవభారతదేశంలో వ్యక్తులను సంఘ అవలోకనం చేసి, దేశంలో వయోజనులందరికీ ఓటింగ్ హక్కు ప్రాతిపదికగా ప్రజా ప్రభుత్వ స్థాపనకు కృషి జరుగుతున్నదని, మనం విద్యా విధానంలో ...

ఆంధ్ర విశ్వవిద్యాలయం వంటి రాష్ట్రీయ విశ్వవిద్యాలయాల బాధ్యత చాలాగొప్పది. మాతృభాషలోనే విద్యాబోధన జరిగినట్టయితే నేటి విద్యార్థులు మతప్రచారకులుగాను, విప్లవకారులుగాను మారియుండేవారు, గ్రామస్థులకు కనీసం అయిదు సంవత్సరాలైనా సేవ చెయ్యకపోతే ఏ పట్టభద్రునికి డిగ్రీలు ఇవ్వరాదని ప్రముఖులెందరో ఇది ...

... ఆంధ్ర విశ్వవిద్యాలయం సాధించిన అభివృద్ధిని ప్రశంసించి, ఆంధ్రదేశానికి నిజంగా మహోజ్జ్వల భవిష్యత్తు వున్నదనే ఆశాభావాన్ని శ్రీ రామస్వామి రెడ్డియార్ ప్రకటించారు.

నవీనవిద్యను స్త్రీలకు సైతం నేర్పవలెనని శ్రీ రామస్వామి రెడ్డియార్ సూచించారు.

శ్రీ రామస్వామి రెడ్డియార్ ఋగ్వేదంనుంచి ... శ్లోకాన్ని ప్రస్తావించి తనప్రసంగాన్ని ముగించారు.

"ఉదీర్ధ్వం జీవో అసుర్న ఆగాదప ప్రాగాత్తమ ఆజ్యోతిరేతి, ఆరైక్పంథాం యాతవే సూర్యాయ గన్మయత్ర ప్రతిరంత ఆయుః"

(అష్టకము 1-అధ్యాయము 8-వర్గము 4)

... విద్య పలితంగా నిరుద్యోగమనే అన్యాపమన్య కలుగరాదని, అది వివేకసంబంధమై, నైతికమై శరీరానికి మనస్సుకు ఏకైక్యతను సాధించగలిగి వుండాలని శ్రీ రామస్వామి రెడ్డియార్ వివరించారు.

ఈ సందర్భంలో గాంధీజీ సూచించిన వార్ధా ...

... ప్రాథమిక, మాధ్యమిక ఉన్నత విద్యాబోధన అంతా రాష్ట్రీయ భాషలోనే జరగాలి. హిందీకి జాతీయభాషగా, ఆంగ్లమునకు ప్రపంచ భాషగా తగిన స్థానమివ్వబడినప్పటికీ, మాతృభాష మన భావాల్ని, మన బోధనలను ఉదాత్తముచేయగలదు.

రాష్ట్రీయ భాషలలో విద్యాబోధన చెయ్యడంలో ...



విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్

ప్రాచీనార్య సంస్కృతిని, ఆధునిక విజ్ఞానాన్ని మేళవించిన మహర్షి పుంగవుడు

ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో రవీంద్రుని కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ, మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి శ్రద్ధాంజలి

వాల్తేర్, డిసెంబర్ 11 —

"హిమాలయోత్తుంగ శిఖరాలను పోలిన మహాపురుషులకు మన దేశం ఎల్లప్పుడు పుట్టినిల్లు. భారతీయ ఋషిపుంగవులు అతీంద్రియానుభూతితో చక్షుర్మాత్రగోచరమైన సౌందర్యంకంటె విశిష్టమైన సౌందర్యాన్ని దర్శించారు. అతిలోకమైన తేజస్సును ఆకళించుకున్నారు. తర్కానికి మించిన జ్ఞానాన్ని పొందారు. శ్రీ రవీంద్రనాథఠాగోర్ అలాంటి అగ్రగణ్యులలో ఒకడు" అని మద్రాసు ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భంలో రవీంద్ర కవీంద్రుని కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ఉద్ఘాటించారు.

ఈ విగ్రహాన్ని సుప్రసిద్ధ భారతీయ శిల్పి శ్రీ దేవీ ప్రసాద్‌రాయ్ చౌదరి నిర్మించారు.

శ్రీ గోపాలరెడ్డిగారు ఇంకా ఇలా అన్నారు:-

... వ్యాప్తమైన విశ్వాత్మే సాక్షాత్కరిస్తుంది. ఈ అనుభూతిని పొందడమే భారతీయుల ప్రతిభకు విశిష్టత.

"ఆ అపరోక్షానుభూతిని పొందడమే రవీంద్రు ...

... ప్రొద్దుపుచ్చలేదు. విదేశ పరిపాలన మన స్వాతంత్ర్యాన్ని హరించి, మన సంస్కృతిని నిర్దాక్షిణ్యంగా సర్వనాశనంచేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ఆయన మేలుకొలుపు నిలిచి తన కవితాకంఠంతోనే జాతీయతా శంఖాన్ని గంభీరంగా పూరించాడు. ఆయన దేశభక్తితో వీరోచిత కృత్యాలకు పూనుకున్న వాడని మనం ప్రత్యేకంగా పరిగణించకపోయినా, ఉజ్జ్వలదేశభక్తి ప్రదీప్తమైన చర్యలద్వారా ఆయన నొక మహావిప్లవ ...

ఫ్రెంచి-ఇండియన్ నేషనల్ కాంగ్రెస్

భారత జాతీయ కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థగా చేర్చుకోవలసిందని విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబర్ 10 —

ఫ్రెంచి-ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌ను భారత జాతీయకాంగ్రెస్ అనుబంధ సంస్థగా ఆమోదించవలసిందని జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అహ్వానించబడిన ఫ్రెంచి-ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధులు కాంగ్రెస్ హైకమాండ్‌కు ఒక మెమోరాండం సమర్పించగలరని శ్రీ ఎల్. పురుషోత్తంరెడ్డియార్ (ఫ్రెంచి-ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు) నేడు "ఆంధ్ర పత్రిక" విలేఖరి ఇంటర్వ్యూలో తెలియపరిచారు.

జయపూర్‌కు వెడుతూ ఈయన నిన్న సాయంకాలం చెన్నపురి వచ్చారు.

విజయవాడ డిసెంబర్ 9 —

కృష్ణలంకను పరిశీలించి దానిని నివేశస్థలంగా ...

నూతన రాష్ట్రపతికి ఆంధ్ర కవుల జోహార్లు

ప్రముఖుల గీతాలతో అభినందన సంపుటి

ఏలూరు, డిసెంబర్ 9 —

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారికి జయపూర్ కాంగ్రెస్ మహాసభలో అధ్యక్షపీఠమధిరోహించు శుభ సమయాన సమర్పించడం నిమిత్తం ఏలూరు సాహిత్య మండలివారు ప్రముఖాంధ్రకవుల ఆశీరభినందనలను సేకరించి ఒక సంపుటిని సిద్ధం చేస్తున్నారు. శ్రీయుతులు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ, జాషువ, పుట్టపర్తి నారాయణాచార్యులు, ఆత్మకూరి గోవిందాచార్యులు, ఏటుకూరి వెంకటనరసయ్యగార్లు మున్నగు కవుల అభినందనపద్యాలతో, శ్రీ చేమకూర వేంకట నరసింహం పంతులుగారు రచించిన పట్టాభిగారి వదచిత్రంతో, వివిధ రేఖాచిత్రాలతో ఈ సంపుటం అందంగా తయారు చేయ్యబడుతున్నట్లు తెలుస్తున్నది.

ఇండియా-పాకిస్థాన్‌లలో పత్రికలకు ఉజ్జ్వల భవిష్యత్తు

సర్ ఫ్రాన్సిస్‌లో ఆశాభావం

లండన్, డిసెంబర్ 7 —

... ఇండియా-పాకిస్థాన్‌లలో పత్రికలకు ఉజ్జ్వల భవిష్యత్తు కలదని అన్నారు.

ఇండియాలో ... వరకు ఇంగ్లీషుకూడా ... ఈయన అన్నారు.

మద్రాసు, డిసెంబర్ 9 —

... కమిషనర్ తెలియజేశారు.

స్థానిక సంస్థలకు అధికాదాయం

మద్రాసు ప్రభుత్వం క్రొత్త సూచన

మద్రాసు, డిశెంబర్ 10 —

మద్రాస్ కార్పొరేషన్, చెన్నరాష్ట్రంలోని తక్కిన మునిసిపాలిటీలు 50 రూపాయిల లగాయతు 500 రూపాయిలవరకు ఆదాయం వచ్చే వారిపై వృత్తిపన్ను విధించాలని మద్రాసు ప్రభుత్వం వెల్లడించిన అభిప్రాయంతో ఇండియా ప్రభుత్వం ఏకీభవించినట్లు తెలుస్తున్నది.

స్థానిక సంస్థల ఆదాయం పెరగడానికి వీలుగా ప్రభుత్వం ఈ సూచన చేసింది. రాష్ట్రప్రభుత్వం అధికారాలలో ఈ మార్పు తేవడానికి వృత్తిపన్ను లిమిటేషన్ ఆక్టు తగు విధంగా త్వరలో సవరించబడగలదని తెలుస్తున్నది.

కొసపన్ను విధింపుకు అభ్యర్థన

మద్రాస్, డిశెంబర్ 10 —

మద్రాస్ కార్పొరేషన్, తిరుచూరపల్లి, మధుర మునిసిపాలిటీలు తమ ఆదాయం హెచ్చుకాగలందులకు కొసపన్ను (టెర్మినల్ టాక్స్) విధించడానికి అనుమతి యివ్వవలసిందిగా మద్రాసు ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

యాత్రికులపై పన్ను విధించడానికి అనుమతి యివ్వవలసిందిగా శ్రీరంగం, చిదంబరం మునిసిపాలిటీలు అభ్యర్థించినవట.

మద్రాసుప్రభుత్వం ఈ అభ్యర్థనల విషయమై ఇండియా ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలుస్తున్నది.

రష్యా తిరిగి మలయన్ రబ్బరు కొనడం ప్రారంభించింది. ఈ సంవత్సరం రష్యా 5,000 టన్నుల రబ్బరు కొననున్నదని సింగపూర్ వార్త.

'ఋజువుభారం ప్రాసిక్యూషన్ వారిదే': గాంధీజీ హత్యాభియోగంలో ఆప్టే న్యాయవాది వాదం

న్యూఢిల్లీ, డిశెంబరు 11 —

గాంధీజీ హత్యాభియోగ విచారణలో ముద్దాయిల తరఫు ప్లీడరు నిన్నటినుంచి ఆర్గుమెంట్లు చెప్పడం ప్రారంభించారు.

ప్రథమంగా నారాయణఆప్టే తరఫు మిస్టర్ మెంగ్లే వాదనచేస్తూ, క్రిమినల్ కేసుల ఋజువుభారం ప్రాసిక్యూషన్‌వారిమీదనే వుంటుందని, అంతవరకు ముద్దాయిలు ఏ విషయం చెప్పడానికి వీలుండదని అన్నాడు. గత ఆరు నెలలనుంచి గాంధీజీ హత్యకేసు విచారణ జరుగుతున్నదని, 149 మంది ప్రాసిక్యూషన్ సాక్షుల విచారించబడ్డారని అన్నాడు. ఈ సాక్షులలో కొంతమంది పోలీసులు, కొంతమంది పంచాయితీదారులు, కొంతమంది నిపుణులు రైల్వే, టెలిఫోన్ ఉద్యోగులు హోటలు నౌకర్లు, కంపెనీ యజమానులు, సినిమా నటుడు, తోటమాలి, డోబీ, మతాధిపతులు, ఫొటోగ్రాఫరు, ఇద్దరు జ్యోతిష్కులు, ఒక కాలేజీ ప్రొఫెసరు, ఒక మంత్రి సాక్షులుగా కోర్టుకు వచ్చారని అన్నాడు.

ప్రాసిక్యూషన్ చేసిన ఆరోపణలకు ప్రథమంగా సమాధానం చెబుతూ ఆయన ఇలా అన్నాడు:—

"ముద్దాయిలు తమ వాఙ్మూలాలలో చెప్పిన విషయాలనుగురించి సాక్షులను మేము ప్రశ్నలు వేసేప్పుడు అడగడం జరగలేదని, కనక వాఙ్మూలంలో చెప్పబడిన విషయాలన్నీ ఆతరువాత కల్పన చేయబడినవని ప్రాసిక్యూషన్ వారు చెప్పారు. క్రిమినల్ కేసులలో ఋజువు భారం ఎప్పుడూ ప్రాసిక్యూషన్ వారిదే. కాగా అంతవరకు ముద్దాయి ఏ విషయం చెప్పడానికి పిలిపించడం జరగదు. ఒకవేళ వాఙ్మూలంలోని వివరాలు ఈ మధ్యను కల్పింపబడినప్పటికి, వాటి ఋజువు భారం కూడా ప్రాసిక్యూషన్ వారిదే."

కేసును ఋజువు చేయడానికి ప్రాసిక్యూషన్ వారు చేసిన కృషినిగురించి వివరిస్తూ, ఏ మాత్రం అనుమానం కలగకుండా, సందేహాస్పదం కానట్లు ప్రాసిక్యూషన్‌వారు సాక్ష్యం చెప్పించడం అవసరం అని, ఏదో ఒక అనుమానంతో తప్పు చేశాడనడం, ఆరోపణకు తగినంత కారణం కాదనిఅంటూ, ఒక ముద్దాయి ప్రత్యేక సమస్యను కోర్టువారి ముందు పెట్టినప్పుడు, దాన్ని ఋజువు చేసుకోవలసిన బాధ్యత మాత్రం ముద్దాయిమీద వుంటుందని అన్నాడు. అయితే ఈ ఋజువు చేసుకొనే పద్ధతిలో కొంత తేడా వున్నదని, ప్రాసిక్యూషన్‌వారు సందేహాస్పదం కాని విధంగా ఋజువు చేయవలసి వుంటుందని, ముద్దాయిల సందర్భంలో సందేహాస్పదం కానట్టుగా ఋజువు చేయవలసిన అవసరంలేదని అన్నాడు. ముద్దాయి తన కేసును వున్నది వున్నట్టుగా ఋజువు చేసుకుంటే సరిపోతుందని చెప్పారు. కనక ముద్దాయిలను ప్రశ్నించడంలో కోర్టువారు తప్పిదమేమీ చేయలేదని ప్రాసిక్యూషన్‌వారు చెప్పిన అభిప్రాయంతో అంగీకరించలేమని, ప్రాసిక్యూషన్ సాక్ష్యాన్ని ఎదుర్కొంటే ముద్దాయిలకు అనుకూలించదగిన సాక్ష్యం లేనందున, ఈ విషయం విచారణచేయవలసిన అవసరం లేదని వివరించాడు.

తనకు సంబంధించిన ఒక విషయాన్ని ముద్దాయి ఋజువు చేసుకోడానికిగాను స్వంతంగా కొంతమంది సాక్షులను కోర్టుకు పిలిపించాలా అన్న విషయాన్ని గురించి చర్చిస్తూ క్రిమినల్ కేసులో ముద్దాయి స్వంత సాక్షులను పెట్టుకోవలసిన అవసరంలేదని అన్నాడు. క్రిమినల్ కేసులలో ముద్దాయిల వాఙ్మూలాల నుంచి మాత్రమే గాకుండా, ప్రాసిక్యూషన్ సాక్షుల క్రాసు ఎగ్జామినేషన్ దోంణినిబట్టి, ప్రాసిక్యూషన్ ఆర్గుమెంట్లనుబట్టి, ముద్దాయిలు డిఫెన్సు పెట్టుకుంటారని వివరించాడు. అసలు ప్రాసిక్యూషన్ తన బాధ్యతను నిర్వహించుకొనేవరకు ఇలాంటి అవసరంవుండదని వాదిస్తూ, తన వాదనను సమర్థించుకోడానికి తగిన అనేక ఆధారాలను కోర్టువారికి చూపించాడు.

ఆప్టేమీదవున్న కేసులను గురించి వివరిస్తూ సావర్కార్ ఇంటిలో పట్టుబడిన కొన్ని లేఖలను ఆప్టేమీద కేసును బలపరచడానికి కోర్టులో దాఖలు చేశారని అంటూ ఆ లేఖలు ఆప్టేమానసిక ప్రవృత్తిని తెలియజేస్తున్నవని అంటూ 1938 నుంచి 1943 వరకు యువకులకు రైఫిల్ పేల్చడంలో అహ్మద్ నగర్‌లో శిక్షణ ఇస్తూ వుండేవాడని, అత్యవసర పరిస్థితులలో మాతృదేశరక్షణకు ఇది ఉపయోగించగలదని అన్నాడు. 1944 నాథూరాం గోడ్సేతో కలిసి "అగ్రణి" పత్రికను ఆప్టే ప్రారంభించాడని చెప్పాడు.

పత్రికా నిర్వహణలో వారు ముఖ్యంగా మూడు కార్యక్రమాలను నిర్ణయించుకొన్నారని (హిందూ మహాసభ హిందూ రాష్ట్రీయ దళం ప్రచారం గాంధీజీకి వ్యతిరేక ప్రదర్శనాలు చేసి తమ అభిప్రాయాలను నచ్చచెప్పడం) తెలియజేశాడు.

ఆగస్టు 15 వ తేదీన దేశవిభజన జరిగిందని, ఆతరువాత పశ్చిమ పాకిస్థాన్‌లోని హిందువుల, సిక్కుల కష్టాలు హెచ్చినవని, ఈ సందర్భంలో కోర్టువారు రికార్డు చేయాలనికోరాడు. ఆ తరువాత పత్రికలలో ప్రచురింపబడిన అనేక ప్రకటనలను కూడా కోర్టువారు రికార్డుచేయాలని కోరాడు. దేశవిభజన ఆతరువాత జరిగిన సంఘటనలను ఆధారంగా తీసుకొని ముద్దాయిలు డిఫెన్సు పెట్టుకొనే పక్షంలో తాను వాటినిరికార్డుచేయాలనని స్పెషల్ జడ్జి అన్నాడు.

పాకిస్థాన్‌కు 55 కోట్ల రూపాయలు ఇండియా ప్రభుత్వం చెల్లింపకపోవడంతో గాంధీజీ ఆమరణ నిరాహారదీక్ష పూనడం, ఇండియా ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయడానికేనని తనకు తెలియుండునని అంటూ బావించడానికి మిస్టర్ మెంగ్లె తరువాత చెప్పాడు. గాంధీజీ నిరాహారదీక్ష పూనడానికిగల కారణాలను గురించి శ్రీ మొరార్జీదేశాయ్, ప్రొఫెసర్ జైన్, చరణ్ దాస్ అనా శ్యామ్ పేర్కొన్నారు. గాంధీజీ నిరాహారదీక్ష కారణంగా ఇండియా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొన్నదని చెప్పారు. జనవరి 18 వ తేదీన గాంధీజీ నిరాహారదీక్షను విరమించారని సర్దార్ గురుబచన్‌సింగ్, జి. కాశే చెప్పిన సాక్ష్యం ధృవపరుస్తున్నదని, ఆ సమయంలో పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, మౌలానా ఆజాద్ గాంధీజీని కలుసుకున్నట్లు సర్దార్ గురుబచన్‌సింగ్ చెప్పాడని పేర్కొన్నాడు.

"ఈ విషయాలన్నింటినీ ఆప్టే పత్రికలలో చదివాడు. ఇండియా ప్రభుత్వం పాకిస్థాన్‌కు 55 కోట్లు చెల్లించాలని గాంధీజీ పట్టుబడుతున్నారని అనుకున్నాడు. ప్రతికక్షిని తృప్తిపరచడానికి ఈ విధానం అవలంబింపబడుతున్నదని, కనక తాను వ్యతిరేక ప్రదర్శనం జరపాలని ఆప్టే నిశ్చయించుకున్నాడు."

"కనక గోడ్సే, ఆప్టేలు 14 వ తేదీన పూనా నుంచి బయలుదేరి బొంబాయి వచ్చారు కేట్కార్ అనే స్నేహితుణ్ణి కలుసుకొని ఆర్యాత్రి హోటలులో మకాంచేయడానికి వెళ్ళినట్లు ఆప్టే తన వాఙ్మూలంలో చెప్పాడు. అయితే 14 వ తేదీ రాత్రినుంచి 17 వరకు ఆప్టే, గోడ్సేలు ఎక్కడవున్నారో ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పలేదు. వారు మకాం చేసిన గ్రీన్‌హోటల్ మేనేజరు మిస్టర్ వాడియా కోర్టుకు రప్పించబడలేదు. ఈ విషయాన్నిగురించి వ్యాలోకనచేస్తే బాడ్గే చెప్పిన కథ ఎంతవరకు సత్యమో బోధపడుతుంది. కనకనే ఆ సాక్షి కోర్టుకు రాలేదు."

"జనవరి 14 నుంచి 17 వరకు తాను గోడ్సే గ్రీన్‌హోటలులో వున్నామని ఆప్టే వాఙ్మూలంలో చెప్పాడు. ఆ హోటలుకు వెళిన టాక్సీ డ్రైవరు సాక్ష్యం చెప్పాడు. కాని, హోటలు మేనేజరు మాత్రం సాక్షిగా పిలిపించబడలేదు. ప్రాసిక్యూషన్ కథనాన్ని ఆ సాక్షి విధ్వంసం చేయగలడని అనుమానమే దానికి కారణం, 14 వ తేదీ రాత్రి తాను, ఆప్టే, గోడ్సే కలిసి దీక్షిత్‌మహారాజ్ ఇంటికి వెళ్ళామని బాడ్గే చెప్పాడు. కాని ఆ సమయంలో ఆప్టే, గోడ్సేలు గ్రీన్‌హోటలులోనే వున్నారు. ఈ విషయాన్ని మిస్టర్ వాడియా మాత్రమే చెప్పగలడు. బాడ్గే సాక్ష్యాన్ని ఈయన సాక్ష్యం తారుమారు చేయగలడు కనకనే ఆ సాక్షిని కోర్టుకు రప్పించలేదు."

"జనవరి 17 వ తేదీన ఆప్టే, గోడ్సేలు విమానంమీద ఢిల్లీ వెళ్ళారని సాక్ష్యంవుంది 17 వ తేదీన బొంబాయిలోని అనేక ప్రాంతాలలో వీరు పర్యటనచేసి ఢిల్లీ వెళ్ళారనికూడా సాక్ష్యంవుంది ఈ విషయాన్ని డిఫెన్సువారు కాదనడంలేదు కాగా సావర్కార్ సదన్‌కు వీరు వెళ్ళిన విషయాన్నిగురించి మాత్రమే అభ్యంతరం వుంది.

"అయితే వీరు అసలు ఇన్ని ప్రాంతాలలో

(మిగతా 2 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

పర్యటన చేయవలసిన అవసరం ఏమిటి? దానికి సమాధానం ఆప్టే తన వాఙ్మూలంలో చెప్పాడు. తమ పత్రికకు, నిజాం ప్రజా సమరానికి విరాళాల కోసం అన్నిచోట్లకు వెళ్ళామని ఆప్టే చెప్పిన విషయాన్ని కాళే చెప్పిన సాక్ష్యం ధృవపరుస్తున్నది."

"మరాఠ విషయం వీరు మారుపేర్లతో తిరగడం, దీనికి సమాధానంకూడా ఆప్టే తన వాఙ్మూలంలో చెప్పాడు. ఎవరో ఇద్దరు ఆనాటికి ప్రయాణం చేయాలని విమానంలో సీట్లు రిజర్వు చేసుకున్నట్టు, కాని వారు తమ ప్రయాణాన్ని మానుకొని ఆ టిక్కట్లను ఆప్టేకు అమ్మినట్లు వివరణ జరిగింది అదీగాక "అగ్రణి" పత్రికలో తాము వ్రాసిన వ్యాసాలపై అధికారులు తమను బెదిరించారని, కనక మారుపేర్లతో తాము పర్యటన చేయవలసిన అవసరం ఏర్పడిందనికూడా ఆప్టే తన వాఙ్మూలంలో కోర్టువారికి తెలియజేశాడు. అరెస్టు కాకుండా తప్పించుకోడానికే వీరు మారుపేర్లు పెట్టుకొన్నారు."

మిస్టర్ మెంగ్లే వాదన పూర్తి కాకముందే కోర్టు సమావేశం నేటికి వాయిదాపడింది.

తారాబలం-చంద్రబలం

[డిసెంబర్ 12 వ తేదీ ఆదివారంనుంచి డిసెంబర్ 18 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి:

మేషంలో రాహువు, సింహంలో శని, తులలో కేతువు, తులావృశ్చికాలలో శుక్రుడు, వృశ్చికధనుస్సులలో సూర్య బుధులు, ధనుస్సులో గురువు, మేష వృషభ మిధున కటకాలలో చంద్రుడు

ఈ వారంలో బంగారు ధర ఆరంభంనుంచీ క్రమమయిన మదీలో నడుస్తుంది. 15, 16 లలో కొంచెం తేజీ రాగల అవకాశాలున్నవి.

వేరుశనగనూనె వస్తుధరలు 14 తరువాత కొంచెం పెరుగగల అవకాశాలున్నవి.

వసువు తేజీ అవుతుంది. (15 కు పైగా)

మేషం [అశ్వని, భరణి, కృత్తిక, 1 వ పాదం]

ఈ వారం ప్రారంభంలో పరిస్థితులు ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉండవు. వ్యవహారపు పేచీలు అధికమవుతవి. ఆరోగ్యం సరిగా యుండకపోవటంవల్ల అనుకున్న పనులు చురుకుగా జరుగవు. మీకు రావలసినధనం నిమిత్తం పేచీలు వస్తవి బంధుమిత్రులు మిమ్మలను బలవంతపెట్టి బాధ్యతలు పైన వెయ్యటానికి యత్నిస్తారు. ఈ విషయంలో మీరు నిర్మొగమోటంతో ఉండటం అవసరం. 14 తేదీ తరువాత శుభకార్య ప్రయత్నాలు అనుకూలంగా జరుగుతవి. ఆదాయంలో పెరుగుదల ఉంటుంది. వృత్తి వ్యాపారాలలోకూడా ఉత్తమకాలం ఆరంభమవుతుంది ఇంతకుముందు మీరు సందేహిస్తున్న పనులు నిర్విచారంగా చెయ్యగలుగుతారు. సంఘంలో పలుకుబడి సంపాదిస్తారు 15, 16 లలో కుటుంబసౌఖ్యం, ధనప్రాప్తి, శుభవార్తలు.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి మృగశిర 1, 2 పా.]

కుటుంబభారం ఎక్కువ ఎంత శ్రమపడుతున్నా మీ మనస్సుకు మాత్రం తెలియని ఒక అసంతృప్తి కలుగుతూ వుంటుంది. అయితే వృత్తికి సంబంధించిన ఎందవ్యాలలో ... [illegible]

చవలు ప్రయత్నాలు ఫలిస్తవి. కుటుంబంలోని చిక్కులుకూడా తీరిపోతవి. ఒకమిత్రుడు మిమ్ములను చిక్కులకుబోకుండా కాపాడుతాడు. తలవని తలంపుగా ధనం లభిస్తుంది. పిల్లల మూలంగా ఆనందం లభిస్తుంది. ఇతరులకు ఇచ్చిన వాగ్దానాలు సక్రమంగా చెల్లించుకోగలుగుతారు. ఆస్తి వృద్ధి. 15, 16 లలో పుణ్యకార్యాలు, స్వల్ప ఆదాయం, శ్రమ అధికం.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.]

ఈ వారంలో మీ వృత్తి వ్యాపారాలలో విశేషమయిన మార్పులు వస్తవని ఎదురుచూడవద్దు. ముందు రాబోవు సంఘటనలకు సంబంధించిన సూచనలు ఈ వారాంతంనుంచీ ఆరంభమవుతవి. పెద్దగా ధనవ్యయం చెయ్యదగిన పనులు పైన పెట్టుకోవద్దు. సాధ్యమయినంతవరకు కలహప్రసంగాలకు పోకుండావుండటం మంచిది. ఇతరులవద్దనుంచి రావలసిన ధనంకాని, పత్రాలుకాని మీకు సకాలంలో లభించవు. మానసిక ఆందోళన అధికమవుతుంది. అందువలన మీ పనులలో పొరపాట్లు చెయ్యడం సంభవించగలదు. ఆరోగ్యం సరిగాయుండదు. సుబ్రహ్మణ్య కవచం పారాయణ చేసుకొనడం మంచిది. 13, 14, లలో సంఘంలో గౌరవం, కార్యసిద్ధి బంధుదర్శనం.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ఇంతకు ముందు కుటుంబ విషయాలలో ఏర్పడిన అసంతృప్తి తొలగిపోతుంది. ఆదాయం పెరుగుతుంది మీకు శక్తికి మించినమాదిరి కనుపిస్తున్న ప్రతిపనిని ... [illegible]

కూడా జాగ్రత్తగా ఉండండి బంధువుల చిక్కులను తీర్చటంకోసం ప్రయాణాలు చేస్తారు. కుటుంబసౌఖ్యం ఉండదు. ధనం ఉండిన్నీ సమయంలో సహాయపడదు. 14, 15 లో శుభవార్త. ధనలాభం దూరప్రయాణం.

తుల [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారంలో మీకు సహవాసంచేసే మనుష్యుల విషయమై కొంత జాగ్రత్తగా ఉండటం అవసరం. దగ్గరచేరే మూలంగా మీకు మీ శక్తికి మించి డబ్బు ఖర్చు చేసే అవకాశాలున్నవి. ప్రయాణాలు జరుగుతవి కాని, కొన్ని సమయాలలో మీరు చాలా అసంతృప్తి పొందవచ్చు. వ్యాపార, వృత్తులలో సహాయం చేసేవారితో పట్టుదల, వివాదాలు యేర్పడేటట్లు కనబడుతుంది. అయితే మీరు కొంత ఓర్పు వహిస్తే పరిస్థితులు విషమించకుండా సర్దుబాటు అవుతవి. కుటుంబ సహితంగా పుణ్యక్షేత్రాలు చూడగలరు. వృత్తి, ఉద్యోగాలలో వారాంతంలో కొంత ప్రశాంతపరిస్థితులు యేర్పడుతవి ధనలాభానికి అవకాశాలున్నా కొంత ఆలస్యం అవుతుంది 13, 14లో త్రిప్పట, వృత్తిలో అసంతృప్తి, అనారోగ్యం.

వృశ్చికం [విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ]

ఈ వారం మీ ఉద్యోగ, వ్యాపారాలలో, లోగడ కలిగిన ఇబ్బందులు తొలగిపోయి స్థిమితం, సంతృప్తి యేర్పడుతవి. అయితే, కుటుంబంలో ఉన్నట్లుండి కలతలు, వివాదాలు రగేటట్లుగా ... [illegible]

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం మానసికంగా మిమ్మలను బాగా ... [illegible]

విషయాలలో ఉత్తమ కాలంకాదు. శ్రమ ఎక్కువ. మీ ఆరోగ్యం గురించిన్నీ, కుటుంబంలోనివారి ఆరోగ్యం గురించిన్నీ జాగ్రత్తగా యుండడం మంచిది ఈ సమయంలో కలహాలకు దిగవద్దు 12, 13 లలో మానసిక ఆందోళన, స్వల్ప ఆదాయం, శుభవార్త.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం ధనిష్ఠ.]

... [illegible]

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

... [illegible]

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి.]

... [illegible]

—పాతూరి సుబ్బరాయశాస్త్రి,
నెం. 147, మింట్‌స్ట్రీట్, మద్రాసు 1.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

డిస్పోజల్స్

రీజనల్ కమిషనర్ (డిస్పోజల్స్),

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మదరాసు.

1948 డిసెంబర్ మాసంలో జరిగే వేలం కార్యక్రమం ఇది. నిర్దిష్టంగా సూచించిన వక్కంలో తప్ప, సాధారణంగా వేలం పగలు 10 గంటలకు ప్రారంభమౌతుంది.

వరుస నంబరు	తేదీ	స్థలం	స్టోర్ పేరు	ఆక్షనర్ పేరు
1.	22-12-48	ఎం ఇ ఎస్ స్టోర్‌యార్డ్ మండపం.	సర్‌ప్లస్ - పెద్ద లాపోరు ఎలెక్ట్రికల్ ఫిట్టింగ్స్, వైర్సు, కాంటరీ ఎక్విప్‌మెంట్ వగైరా.	మెసర్స్ దారి అండ్ కో., మద్రాసు.
2.	23-12-48	మీ సెంటర్, బెంగుళూరు.	సర్‌ప్లస్ - 4 గ్యాలన్ కె. ఓ. టైప్ టిన్స్, నెయ్యి ప్యాకింగ్‌కు.	మెసర్స్ ఫ్రాంక్ ఆండ హోం, బెంగుళూరు.
3.	23-12-48 (మ 3 గం.)	డిస్పోజల్స్ షో రూమ్, మద్రాసు.	సాల్వేజ్ - రోప్స్.	మెసర్స్ ముర్రే అండ్ కో, మద్రాసు.
4.	24-12-48	పాటుల్లోరోడ్ గొడౌన్, మౌంట్‌రోడ్, మద్రాసు.	సర్‌ప్లస్ - కామప్లేజ్ నెట్స్, కాన్వాస్ ఫ్యాబ్రిక్, వులెన్ ప్రెస్ క్లాత్, లామురీన్ జి అర్. 2. గ్లాసెస్.	మెసర్స్ ముర్రే అండ్ కో., మద్రాసు.
5.	24-12-48 (మ 3 గం)	మెడికల్ స్టోర్స్ డిపో, మద్రాసు.	సర్‌ప్లస్ - జింక్ క్లోరైడ్.	మెసర్స్ ముర్రే అండ్ కో, మద్రాసు.
6.	27-12-48	ఇ. ఎస్. డి. ఆవడి.	సర్‌ప్లస్ - కట్లర్స్ (రోయింగ్ బోట్స్) పెద్దవి - చిన్నవి.	మెసర్స్ దారి అండ్ కో., మద్రాసు.
7.	27-12-48 (మ 3 గం)	4. ఆర్. ఎస్. డి. ఆవడి.	సర్‌ప్లస్ - మీ సూక్స్, క్రేట్స్.	మెసర్స్ దారి అండ్ కో., మద్రాసు.
8.	27-12-48	ఆర్. ఐ. ఎన్. స్టోర్ డిపో, విశాఖపట్టణం.	ఎక్విప్ - ప్లాస్టర్ 30 టన్స్ అట్యుమలెటర్ టాంక్ ట్రాన్స్ పోర్టర్, యూనివర్సల్ ఇంజన్ ప్లాంట్, మరియు సాల్వేజ్ వాటర్ ఫ్లెయిబిలి, పుల్లి ఇన్‌పిన్ వగైరా.	మెసర్స్ గారి అండ్ కో., మద్రాసు.
9.	27-12-48 (మ 2-30 గం)	ఏవాకుపీ ట్రాన్సిట్ క్యాంప్, విశాఖపట్టణం.	సర్‌ప్లస్ - టెవ్, ట్రక్.	మెసర్స్ గారి అండ్ కో., మద్రాసు.
10	28-12-48	ఎం. ఇ. ఎస్. డంప్, కాకినాడ.	సర్‌ప్లస్ - రెంచెస్, షాకిల్స్, ఇతర ఎక్విప్‌మెంట్ సామగ్రి	మెసర్స్ గారి అండ్ కో., మద్రాసు.
11.	28-12-48 (మ 3 గం.)	కె. ఎస్. టి. కార్పొరేషన్, కాకినాడ.	సర్‌ప్లస్ - ఎమ్. ఎస్. బోల్ట్స్ దాదాపు 18 టన్నులు.	మెసర్స్ గారి అండ్ కో., మద్రాసు.
12	28-12-48 29-12-48	సాల్వేజ్ పత్ డిపో, ఆవడి.	సాల్వేజ్ - మామూలు సాల్వేజ్ అంశాలు.	మెసర్స్ ముర్రే అండ్ కో, మద్రాసు.

గమనిక:— 1 వేలం జరగడానికి రెండు రోజుల ముందుగా సరకులున్న ప్రదేశంలో అన్ని వాటిని పరిశీలించవచ్చును.

2 ఇతర వివరాలు కావలసివస్తే, ఆక్షనర్ల పేర్లు ఆక్షనీర్లను ప్రశ్నించవచ్చును.



హాంగ్‌కాంగ్ రక్షణబాధ్యత

బ్రిటన్‌పై కలదని చర్చిల్ ఉద్ఘాటన

సోవియెట్‌రష్యాతో సమాధానానికిరావాలనిసూచన

లండన్, డిసెంబర్ 10—

నేడు మిస్టర్ చర్చిల్ కామన్స్‌సభలో విదేశాంగ వ్యవహారాలపై రెండవనాటి చర్చనుప్రారంభిస్తూ బ్రిటిష్ పదాతి, విమాన, నౌకా దళాలు హాంగ్ కాంగ్‌ను "శత్రువుల దాడులనుంచి" రక్షించగలవని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించగలదని ఆశిస్తున్నానని తెలియ జేశాడు.

చైనాలో పరిస్థితిని సంగ్రహంగా సమీక్షిస్తూ హాంగ్‌కాంగ్ ప్రసక్తితెచ్చి పైవిధంగా తెలుపుతూ మిస్టర్ చర్చిల్ ఇంకా యిలా అన్నాడు:

"చైనాలో కమ్యూనిస్టు ప్రాబల్యం నానాటికి అధికమైపోతున్నది.

"ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలోగల ఆంగ్లభాషను మాట్లాడే ప్రజల సమైక్యతే ఎప్పటికైనా మానవ స్వాతంత్ర్య సాధనకేమి, మన మనుగడకేమి తరణోపాయం గనక, నేడు బ్రిటన్, అమెరికాలు అత్యంత సన్నిహిత సంబంధ బాంధవ్యాలను కలిగి, తమ ఆశయాలను సమర్థంగా ఆచరణలోనికి గొనిరావడం మిక్కిలి ముదావహం.

"అమెరికా ఇప్పుడు మరొక మహత్తర కార్యాన్ని నిర్వహించవలసివున్నది. అది శత్రుబాధనుంచి రక్షిస్తాననీ, అవసరమైన సైనిక సహాయంతో సహకరిస్తానని పశ్చిమ యూరప్‌కు హామీ ఈయవలసివున్నది."

ఇంతకు ముందుగా మిస్టర్ చర్చిల్ బ్రిటిష్ ప్రభుత్వం యూరప్ సమైక్యతోద్యమాన్ని కేవలం ఒక పార్టీకి సంబంధించిన విషయంగా పరిగణించి వ్యవహరిస్తున్నదని విమర్శించాడు.

మిస్టర్ చర్చిల్ ఇలా అన్నాడు:

"యూరప్ సమైక్యతోద్యమం విషయంలో లేబర్ పార్టీ అవలంబిస్తున్న వైఖరి ఎంతమాత్రం సంతృప్తికరంగా లేదు.

"యూరప్ సమైక్యతకు సంబంధించి ప్రస్తుతం పారిస్‌లో జరుగుతున్న సమావేశంలో పాల్గొంటున్న బ్రిటిష్ ప్రతినిధివర్గంలో అన్ని పార్టీలకు ప్రాతినిధ్యంలేదు. ఈవిషయం యూరోపియన్లకు విస్మయాశ్చర్యాలను కలిగిస్తున్నది. పైగా, బ్రిటిష్ ప్రతినిధివర్గనాయకుడు హ్యూడాల్టన్ యూరోపియన్ సమైక్యతకు వ్యతిరేకి."

అంతట విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ అడ్డువచ్చి మిస్టర్ డాల్టన్ తన విధులను సమర్థంగా నిర్వహించగలడని తనకు గట్టి నమ్మకం గలదని, అందుచేతనే మిస్టర్ డాల్టన్‌ను బ్రిటిష్ ...

...నానికిగాని ఎంతమాత్రం వీలులేదు. టెల్ అవీవ్‌కు బ్రిటిష్ ప్రతినిధులను పంపించాలని మిస్టర్ ఈడెన్ చెప్పగానే నేను అప్పుడు వెంటనే ఆయనను సమర్థించాను.

"పాలస్తీనా వ్యవహారాలను మనం ఇంత కాలం నిర్వహించి, అక్కడ ఇంకా మనకు విశేషంగా అభిమానవిషయాలు, రక్షణీయవలసిన ప్రయోజనాలు వుండికూడా ఇప్పుడు మనం పాలస్తీనా వ్యవహారంపట్ల ఔదాసీన్యం ప్రదర్శించడం ఎంతమాత్రం యుక్తంకాదు పైగా, ట్రాన్స్ జోర్డాన్‌తో చేసుకొన్న సంధిఫలితంగా అబ్దుల్లా రాజుకు శత్రుభయంలేకుండా సహాయం చేయవలసిన బాధ్యత ఒకటి బ్రిటన్‌పై వున్నది.

"ఇంక స్పెయిన్ సమస్య: "ఉక్కుతెర" వెనుకవున్న రాజ్యాలలోకంటె ఫ్రాంకో పరిపాలన క్రింద స్పెయిన్‌లోనే ప్రజలకు అధిక స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు కలవనడానికి కెట్టి సందేహంలేదు కనుక, మిత్రరాజ్యసమితిలో స్పెయినుకు సభ్యత్వం మివ్వించవలసిన అగత్యం ఇప్పుడెంతైనావున్నది. మాడ్రిడ్‌లో బ్రిటన్ తన రాయబార కార్యాలయాన్నికూడా స్థాపించడం అత్యంత అవసరం.

"ప్రస్తుతం ఐరిష్ ప్రభుత్వం అవలంబిస్తున్న విపరీత విధానం, నాకు అర్థమైనంతవరకు, ఐర్లెండ్‌ను సమైక్యతకు భంగంలేకుండా విభజించాలని, బ్రిటిష్ కామన్‌వెల్త్‌నుంచి వైదొలగుటకూడా దానిలో భాగంగానే వుండాలని ప్రతిపాదిస్తున్నట్లు వున్నది (సభలో నవ్వు)

జనరల్ ఐసెన్ హోవర్

"జనరల్ ఐసెన్ హోవర్ రచించిన "క్రూసేడ్ ఇన్ యూరప్" అనే గ్రంథాన్ని (యుద్ధంలో తన అనుభవాలు, అభిప్రాయాలు) బ్రిటిష్ పత్రికలు విమర్శించబూనడం మిక్కిలి శోచనీయం. ఈ గ్రంథంలో బ్రిటన్‌కు, చర్చిల్‌కు వ్యతిరేకాభిప్రాయాలు కలవనే కారణంతో దానిని కొన్ని బ్రిటిష పర్గాలవారు విమర్శిస్తున్నారు. జనరల్ ఐసెన్ హోవర్ ఈ ఆరోపణలను ఇది ...

... "మున్నెన్నడు కని విని యెరుగనంతటి మిత్రత్వ సామరస్యాలు ఈ కాలంలో ఉత్తమ జాతుల మధ్య పెంపొందినవి. బ్రిటిష్ ఎంపైర్ కామన్‌వెల్త్‌ల తరఫున జనరల్ ఐసెన్ హోవర్ ప్రదర్శించి ఉత్తమ లక్షణాలను, బుద్ధికుశలతను అభినందిస్తున్నాను" (సభలో హర్షధ్వనులు)

ఆంగ్లో-రష్యన్ మిత్రత్వం అత్యవసరం

పాలస్తీనా విధానం

భావి ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్

అమెరికా అధ్యక్షునికిగల అధికారాల నివ్వడానికి రాజ్యాంగపరిషత్తు వైముఖ్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 10—

భావి స్వతంత్ర భారత యూనియన్ స్వరూపాన్ని వివరిస్తున్న నూతన రాజ్యాంగం ముసాయిదాలోని అయిదవభాగంపై నేడు రాజ్యాంగ పరిషత్తు చర్చ ప్రారంభించింది.

ఇండియన్ యూనియన్‌కు ఒక ప్రెసిడెంట్ వుండాలని, యూనియన్ కార్యనిర్వహణాధికారం పూర్తిగా ప్రెసిడెంట్‌కే వుండాలని, రాజ్యాంగ చట్టానికి, న్యాయశాస్త్రానికి అనుగుణంగా తన అధికారాలను ప్రెసిడెంట్ వినియోగించుకోవాలని నేడు రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించింది.

ఇండియన్ యూనియన్‌కు చెందిన సమస్త సైన్యాలమీద సర్వాధిపత్యం యూనియన్ ప్రెసిడెంట్‌కే వుండాలని కూడా రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించింది.

అయితే, ఈ సూత్రంలోవున్న ఒక క్లాజు ప్రకారం అమలులోవున్న న్యాయచట్టంప్రకారం ప్రభుత్వానికి, పార్లమెంటుకు గలఅధికారాలను రద్దు చేయడానికేమి, పార్లమెంట్, ప్రభుత్వమూ కూడా ఇతరులకు ఇవ్వగల అధికారాలను రద్దు చేయడానికేమి, ఈ సూత్రం దోహదమివ్వబోదని స్పష్టంగా వివరించబడింది.

రాజ్యాంగ రచనాసంఘ సభ్యులు శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, కె. యం. మున్షీ, డాక్టర్ అంబేడ్కర్‌లు నేటి చర్చలో పాల్గొని, కార్యనిర్వహణాధికారమంతా అధ్యక్షునికే వుండగల అమెరికన్ రాజ్యాంగ విధానంకంటె కార్యనిర్వాహణాధికారం మంత్రివర్గానికి వుండగల బ్రిటిష్ రాజ్యాంగ విధానమే ఇండియాకు అనుసరణీయంకావడానికి గల కారణాలను వివరించారు

నేడు పరిషత్తు ప్రారంభం కాగానే స్వతంత్ర భారత ప్రభుత్వ విధానాల సవరణ నిర్ణయ సూత్రావళిలో కొత్తసూత్రాన్ని చేర్చాలని ప్రొఫెసర్ కె. టి. ప్రతిపాదించినతీర్మానాన్ని సభవాయిదావేసి వుచ్చారు. శాసనసభశాఖ కార్యనిర్వహణశాఖ, న్యాయపరిపాలనశాఖ ఒకదానితో మరొక దానికి ఎలాంటి సంబంధం లేకుండా స్వతంత్రంగావుండా...

గత సంవత్సరం యూనియన్ అధికారాల పరిశీలనసంఘం సూచించినట్టుగా ప్రెసిడెంట్‌కు "రాష్ట్రపతి" అనేపదాన్ని రాజ్యాంగం రచనా సంఘం ఎందుకు వదలివేసిందో వివరించవలసిందని కోరాడు. "భారతీయభాషలపట వైముఖ్యమే దీనికి కారణమా?" అని ఈ సందర్భంలో శ్రీ కామత్ ప్రశ్నించాడు.

డాక్టర్ అంబేడ్కర్ వివరణ

"రాష్ట్రపతి"అనే పదాన్ని నవభారతరాజ్యాంగం ముసాయిదానుంచి రాజ్యాంగ రచనాసంఘం ఎందుకు తొలగించిందో వివరిస్తూ, ఈ పద ప్రయోగం పట్ల కాని, నూతన రాజ్యాంగంలో హిందీ పదావళిని ఉపయోగించడం పట్ల కాని ద్వేషం ఏమీలేదని డాక్టర్ అంబేడ్కర్ అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"రాజ్యాంగ రచనాసంఘం తన కృషిని ప్రారంభించబోతున్నప్పుడు నవభారత రాజ్యాంగాన్ని హిందీ, హిందూస్థానీ భాషలలో సైతం తయారు చెయ్యడానికి రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు రెండు సంఘాలను నియమించారు. అప్పుడు హిందీ, హిందూస్థానీ భాషలలో సైతం "రాష్ట్రపతి" పదాన్ని నదలిపెట్టడం మంచిదని భావించాము. హిందీభాషలో "ప్రధాన్" అని హిందుస్థానీలో "ప్రెసిడెంట్" అని వాడారు. డాక్టర్ అంబేడ్కర్ ఈ సందర్భంలో హిందీ, హిందూస్థానీ ముసాయిదాలను చదివి వినిపించారు.

ప్రొఫెసర్ కె. టి. షా సవరణను ప్రస్తా...

...శాసనాలను అనుసరించి ఆయన చలాయించవలసివున్నది.

ఈ సూత్రానికి ప్రొఫెసర్ షా ఒక సవరణను ప్రతిపాదిస్తూ, అందులో రెండు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాడు. యూనియన్‌లో సర్వాధికారాలు అధ్యక్షునికే వుండాలని, ఆయన ఆ అధికారాలను రాజ్యాంగ నియమాలను అనుసరించి మంత్రులు, ప్రభుత్వోద్యోగులు తోడ్పాటుతో, సభాహాలలో చలాయించాలని ఆ సవరణలో సూచించబడింది.

ఇలాంటి సవరణలను ప్రతిపాదించవలసిన పరిస్థితులను గురించి డాక్టర్ అంబేడ్కర్‌కు జవాబుచెబుతూ, ఆయా విషయాలకు సంబంధించిన సూత్రాలు ప్రస్తావన వచ్చినప్పుడు ఆ వరుసలోనే ఈ సవరణలు ప్రతిపాదించబడుతున్నవని ప్రొఫెసర్ కె. టి. షా అన్నాడు. ...

రిపబ్లిక్ ప్రెసిడెంట్

అధ్యక్షుని అధికారాలు

(మిగతా 2 వ పేజీలో)

(7 వ కాలం తరువాయి)

డచ్ ప్రతినిధి ఆరోపణపై న్యూజీలెండ్ విమర్శ

ఆసియాఖండ పునరుద్ధరణ

పంచవర్ష ప్రణాళిక మూలపడినట్టే

తమ ఆశ ఫలించడంలేదని ఆసియా, దూరప్రాచ్య మహాసభసభ్యులలో అధికసంఖ్యాకుల అసంతృప్తి

లాక్‌స్టన్, డిసెంబర్ 10—

రేపటితో సంపూర్తి కానున్న ఆసియా ఆర్థిక పునరుద్ధరణ సంఘం సభ్యులు చాలామందిలో నేడు నిరాశ, నిస్పృహలు జనించాయి.

దూరప్రాచ్యరాజ్యాల పునరుద్ధరణ కార్యక్రమం సందర్భంగా కొంతవరకైనా ప్రయోజనకరమైన నిర్మాణాత్మక చర్యలు తీసుకోబడగలవని సమావేశం తొలిరోజులలో సభ్యులు పెట్టుకున్న ఆశలు ఫలించనేలేదు.

ఆసియా, దూరప్రాచ్య రాజ్యాల ఆర్థిక పునస్థాపన సందర్భంగా పారిశ్రామికాభివృద్ధి నిమిత్తమేమి, వ్యవసాయాభివృద్ధి నిమిత్తమేమి ఈ సంఘం కార్యవర్గంవారు తయారుచేసిన పంచవర్ష "విశిష్ట ప్రణాళిక" వెనక పెట్టబడ్డది. ఈ ప్రణాళికను అమలుజరపడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అమెరికాగాని, అంతర్జాతీయ ద్రవ్యనిధివారుగాని చెయ్యక పోవడమే ఇందుకు కారణం.

యూరప్ పునరుద్ధరణకు మార్షల్ ప్రణాళిక విషయమైగల సలహాసంఘంవంటిదే ఈ ఆర్థిక సంఘం ఆసియా, దూరప్రాచ్య రాజ్యాల విషయంలో వ్యవహరించగలదనే ఆశకూడా అడుగంటింది ...

పోవలసిన అవసరం యేర్పడ్డదని అంగీకరిస్తాము. తమకు ఎప్పటికైనా ప్రమాదంవస్తే ఉత్తరదిశనుంచి మాత్రమే రాగలదని వీటిభయం."

ఇండియన్ ప్రతినిధి విమర్శ

ఆసియా రాజ్యాల కూటమి అంటూ ఏదో ఏర్పడ్డదనే డచ్ ప్రతినిధి ఆరోపణను ఖండిస్తూ, ఇండియన్ ప్రతినిధి సి. సి. దేశాయ్ ఇలా అన్నాడు:

"ఆసియా రాజ్యాల కూటమి ఏర్పడ్డదనే డచ్ ప్రతినిధి ఆరోపణకు ఆధారం లేదు. అయితే, ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు ఈ సంఘంలో ప్రాతినిధ్యం యివ్వాలనే వట్టు...

డచ్ ప్రతినిధి ఆరోపణ

గత బుధవారంనాడు సమావేశంనుంచి ఆకస్మాత్తుగా లేచిపోయిన డచ్ ప్రతినిధి వర్గం నాయకుడు ప్రొఫెసర్ గర్లింగ్స్ ఇలా అన్నాడు:

"ఆసియా రాజ్యాల కూటమిని ఆస్ట్రేలియా, న్యూజీలెండ్‌లు బలపరుస్తూ వుండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఆసియా రాజ్యాల కూటమి వాస్తికి ఈ రెండు డొమినియనులు కూడా తమఅవసరాన్నిబట్టి ఈ కూటమికి లొంగి...

"నిన్న ఆస్ట్రేలియన్ ప్రధాని జోసెఫ్ చిఫ్లీతో చర్చలు జరిపాను. ఇండొనీసియన్ రిపబ్లిక్‌వల్ల ఇండియాఅవలంబిస్తున్న విధానంలో ఆస్ట్రేలియా ఏకీభవిస్తూ, దానిని బలపరుస్తున్నదని నేను గ్రహించాను.

"ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు సభ్యత్వం...

(మిగతా 6 వ కాలంలో)

రామపాదసాగర్, కృష్ణా, పెన్నార్ ప్రాజెక్టుల నిర్మాణావశ్యకత

కేంద్ర ప్రభుత్వ మంత్రులకు ఆచార్య రంగా నిరూపణ

అవసరమైతే ప్రపంచ బ్యాంకి సహాయాన్ని అర్థించమని సూచన

న్యూఢిల్లీ, డిశెంబర్ 9—

ఆచార్య ఎన్. జి. రంగాగారు (కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు) నేడు ఇండియా ప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి డాక్టర్ జాన్ మత్తయిను, వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్‌ను కలుసుకుని, రామపాదసాగర్ ప్రాజెక్టు, కృష్ణా, పెన్నార్ ప్రాజెక్టులనుగురించి వారితో చర్చించారు. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరలో ఏకకాలంలో ప్రారంభించవలసిన ఆవశ్యకతను గురించి ఆయన నొక్కిచెప్పారు.

ఈ సందర్భంలో అవసరమైతే ఇండియా ప్రభుత్వంవారు ప్రపంచ బ్యాంకును, అమెరికా ప్రభుత్వాన్ని, అమెరికన్ నాయకులను కోరి, ఈ నిర్మాణానికి కావలసిన ధనాన్ని, విదేశ మారకాన్ని సేకరించాలని ఆచార్యరంగా సూచించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి కావలసిన సామగ్రిని కూడా సేకరించవలసిందని కోరారు.

అంతట మంత్రులు ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితిని విశదపరిచి, ఈ ప్రాజెక్టుల నిర్మాణం సాధ్యమైనంత త్వరలో సాగడానికి మార్గాలను అన్నింటినీ అన్వేషిస్తామని వాగ్దానం చేశారు.

ఇండియాకు అంతర్జాతీయ ఇంజనీర్ల రాయబారవర్గం మార్చి నెలలో చేరనున్నది. అప్పుడు ఈ ప్రాజెక్టుల విషయమై రాయబారులతో కూడా ఇండియా ప్రభుత్వంవారు సమాలోచించనున్నారని తెలుస్తున్నది.

రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినప్పుడు, 28 లక్షలఎకరాల క్షేత్రాన్ని సాగు చేయడానికి ఆంధ్రదేశం, హైదరాబాదు ప్రాంతాలు పూర్తిగా విద్యుచ్ఛక్తిని వరపవా చేయడానికి వీలుపడుతుంది. కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినప్పుడు రాయలసీమ, తమిళ జిల్లాలు క్షామబాధ తొలగిపోగలదు. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిఅయితే పది సంవత్సరాలలోపున ఇండియాకు ఆహార విషయంలో స్వయం పోషకస్థితి చేకూరగలదు. ప్రస్తుతం ఇండియా విదేశాలనుంచి రు. 100 కోట్లు విలువగల ధాన్యాదులను దిగుమతి చేసుకోవలసివస్తున్నది. ఈ ప్రాజెక్టులు ఏర్పడినవాడు ఇక విదేశాలనుంచి ధాన్యాదులను దిగుమతి చేసుకోవలసిన అవసరం తీరిపోతుంది.

మాల్వా మంత్రి రాజీనామా

ఉక్కువ్యాపారం విషయమై ఆరోపణల ఫలితం

(మన విలేఖరి)

గ్వాలియర్, డిసెంబర్ 8—

మాల్వా యూనియన్ ఆహార రెవిన్యూ శాఖల మంత్రి శ్రీ రాధేయలాల్ వ్యాస్ నేటి సాయంకాలం తన పదవికి రాజీనామా యిచ్చారు. ఈయన గ్వాలియర్ ప్రజామంత్రి వర్గంలో పివిల్ సరఫరా మంత్రిగావున్నప్పుడు ఇతర ప్రభుత్వోద్యోగులతో కలిసి 1200 టన్నుల ఉక్కును కొనడంలో లంచాలు తిన్నాడనే ఆరోపణపై మాల్వా యూనియన్ శాసన సభ నేడు తీవ్రంగా చర్చలు జరిపినదాని ఫలితంగా ఈ రాజీనామా జరిగింది.

శ్రీ రాధేయలాల్ వ్యాస్, ఆయనకు తోడ్పడిన తక్కిన ప్రభుత్వోద్యోగులు వెంటనే ఉద్యోగం నుంచి విరమించాలని ప్రతిపక్షం ప్రతిపాదించిన తీర్మానం మూడుగంటలసేపు తీవ్రత అత్యధిక సంఖ్యల వోట్లతో వీగిపోయింది. సివిల్ సరఫరా శాఖా మంత్రి శ్రీ కుసుమకాంత జైన్ ప్రభుత్వంతరపు జవాబు చెబుతూ, ఈ విషయాన్ని హైకోర్టు జడ్జి హోదాగల వ్యక్తి పరిశీలనకు వదిలి పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది గనుక తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రతిపక్షాన్ని కోరారు.

తీర్మానాన్ని ప్రతిపాదించినవారు, బలపరచిన వారు ప్రసంగిస్తూ, అమలులో దిగిన ఉక్కుకు గ్వాలియర్ ప్రభుత్వం 10 లక్షల రూపాయలు చెల్లించిందని, ఆ ఉక్కును ఇంతవరకు ఉపయోగించకుండా ఉన్నారని, ఉక్కును కొనేటప్పుడు సామాన్యమైన వ్యాపార మర్యాదకూడా పాటించబడలేదని ఆక్షేపించారు.

శ్రీ రాం సహాయ్ సక్సేనా మాల్వా అసెంబ్లీ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడ్డారు.

హిందీ మాల్వా అధికారభాషగా వుంటుందని విద్యాశాఖామంత్రి శ్రీ ద్రావిడ్ అసెంబ్లీలో అన్నాడు.

"ఇండియాలో ఇండొనీసియా లీగ్ ప్రారంభోత్సవం జరపాలి"

డాక్టర్ సోకర్నోకు విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబర్ 8—

డాక్టర్ సోకర్నో (ఇండొనీసియా రిపబ్లిక్ అధ్యక్షుడు) ఇండియాకు వచ్చే సందర్భంలో, ఆయనను ఇండియాలో ఇటీవల ఏర్పడిన ఇండొనీసియా లీగ్‌కు అధికారరీత్యా బొంబాయిలో ప్రారంభోత్సవం చేయవలసిందని ఈ లీగ్ కార్యవర్గంవారు కోరినారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించవలసిందని లీగ్‌వారు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను కోరుతున్నారు.

చీరాల, డిశెంబర్ 8—

శ్రీ పెండెం వెంకట్రాములుగారు ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చినట్లు తెలియ జేస్తున్నారు.

నిజాం స్టేట్ కాంగ్రెస్‌లో రాజీకి నేటికీ అవకాశం: స్వామి రామానంద తీర్థ వివరణ

అయితే, పోటీ సంస్థ ముందుగా రద్దు కావాలని షరతు

సికిందరాబాద్, డిశెంబర్ 10—

అసంతృప్తితో స్టేట్ కాంగ్రెస్‌నుంచి వెళ్ళిపోయి పోటీ సంస్థను నిర్మించినవారితో సమాధానం కుదుర్చుకొనడానికి స్టేట్ కాంగ్రెస్ ఎప్పుడూ సిద్ధంగానే వున్నదని స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ నేడు ఒక బహిరంగసభలో ఉద్ఘాటించారు. పోటీ సంస్థను రద్దుచేసినప్పుడే వారితో సమాధానం సాధ్యం కాగలదని ఆయన స్పష్టపరిచారు. స్వామీజీ ఇంకా యిలా అన్నారు:

"ప్రజలు నన్ను ఇంకా ఆదరిస్తున్నారనీ, వారి హృదయాలలో నేనింకా హత్తుకొని వున్నాననీ నా విశ్వాసం. వారి ఆదరం సన్నగిల్లుతున్నదని నేను గ్రహించిన వెంటనే ఈ పదవిని పరిత్యజించగలను."

"స్టేట్ కాంగ్రెస్ సంస్థలో ఐకమత్యం అవసరమైన ఈ సమయంలో చీలికలు ఏర్పడడం విచారకరం. అసంతృప్తికల సభ్యులు సంస్థనుంచి చీలిపోయి పోటీ సంస్థను నెలకొల్పకుండా పోరాటం జరిపివుంటే బాగుండేది.

"ముసిం బుద్ధిజీవులు స్టేట్ కాంగ్రెస్‌లో చేరాలని నేను అభ్యర్థిస్తున్నాను. స్టేట్ కాంగ్రెస్ జాతి వర్గ, మత విచక్షణ లేని ఏకైక ప్రజాసంస్థ. హరిజనులతోపాటు అన్ని విమ్నజాతుల హక్కులు స్టేట్ కాంగ్రెస్ రక్షిస్తుందని హామీ యిస్తున్నాను.

స్వామీజీ ఢిల్లీ ప్రయాణం

స్వామీజీ రేపు విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు. ఢిల్లీలో ఆయన ప్రధాని నెహ్రూతో సంభాషిస్తారు. పండిట్ నెహ్రూ బెంగళూరుకు వచ్చినప్పుడు హైదరాబాదుకుకూడా రావలసిందని స్వామీజీ ఆహ్వానిస్తారట. ఢిల్లీనుంచి స్వామీజీ జైపూర్ కాంగ్రెస్‌కు వెళ్ళనున్నారు. విడిపోయిన సభ్యులతో సమాధానానికి సిద్ధమే.

ప్రాచ్యదేశాల సమ్మేళన సంస్థాపన

శ్రీ శరత్‌బోస్ కృషి

వియెన్నా, డిశెంబర్ 7—

ఇండియన్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ నాయకుడు శ్రీ శరత్‌చంద్రబోస్ ఆరోగ్యం కోసం యూరోపు ఖండంలో మూడునెలలపాటు పర్యటన చేస్తూ ఇక్కడకు వచ్చారు. ఆయన నేటిరాత్రి పారిస్‌కు బయలుదేరుతున్నారు.

తన ప్రస్తుత కార్యక్రమాన్ని వివరిస్తూ, తాను ప్రస్తుతంలో ప్రాచ్యదేశాలకు ప్రత్యేకంగా మిత్ర రాజ్య సమితిని ఏర్పరచడానికి కృషిచేస్తున్నాననీ, తాను ఏర్పరచబోయే మిత్ర రాజ్య సమితిపై యూరోపియన్ రాజ్యాల పలుకుబడి ఏమీ వుండదని శ్రీ శరత్ చంద్రబోస్ అన్నారు.

బ్రిటిష్‌వారి పలుకుబడి ఏ మాత్రం లేకుండా ఇండియా సర్వ స్వతంత్రంగా వుండాలని తన రిపబ్లికన్ పార్టీ కోరగలదని కూడా శ్రీ శరత్ బోస్ వివరించారు.

ఇండియా, పాకిస్థాన్, నేపాల్, బర్మా, సింహళ దేశాలతో కలిసి దక్షిణ ఆసియా మిత్రరాజ్యసమితి ఒకటి త్వరలోనే ఏర్పడగలదని, ఈ ప్రాంతాలలో యూరోపియన్ రాజ్యాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగే ఏ ఉద్యమాన్నైనా, అవసరమైతే ఆయుధాలతోనైనా బలపరచగలమని రాయిటర్ విలేఖరితో ప్రసంగిస్తూ శ్రీ శరత్ చంద్రబోస్ అన్నారు.

బ్రిటన్ యుద్ధకాలంలో ఇండియాకు బుణపడిన పూర్తి మొత్తం 80 లక్షల పౌనులు తిరిగి చెల్లించాలని, అట్లు చెల్లించకపోతే ఇండియాలో బ్రిటిష్‌వారి ఆస్తులను స్వాధీనపరచుకోవాలని తమ రిపబ్లికన్ పార్టీ ప్రతిపాదించగలదని శ్రీ శరత్‌చంద్రబోసు వివరించారు.

విదేశీయులను పెండ్లాడిన వనితలు

భర్తలదగ్గరకు పోకుండా చెయ్యడం అన్యాయమని మిత్రరాజ్యసమితి న్యాయశాస్త్రోప సంఘం తీర్పు

పారిస్, డిశెంబర్ 7—

రష్యా మానవజాతి ప్రాథమిక స్వత్వాలకే విరుద్ధంగా ప్రవర్తించిందని చేయబడిన ఆరోపణ సందర్భంలో రష్యా వాదాన్ని విన్నతరువాత, విదేశీయులను వివాహమాడిన వనితలు స్వదేశాన్ని వదలి భర్తలతో నివసించకూడదని వారిని నిర్బంధించడం మిత్రరాజ్యసమితి ప్రణాళిక ఆశయాలకు విరుద్ధమని మిత్రరాజ్యసమితి న్యాయశాస్త్రోపసంఘం తీర్మానించింది. ఆ తీర్మానంలో ఇంకా ఇలా వున్నది:

"దాయభారులకు సంబంధించినంతవరకు ఈ సంప్రదాయం రాజకీయ మర్యాదలకు భిన్నంగా వుండడమే కాకుండా, ఆయా జాతులమధ్య స్నేహసంబంధాలు బెడిసిపోవడానికి కారణభూతమవుతున్నది."

ఈ తీర్మానానికి అనుకూలంగా 26 మంది, ప్రతికూలంగా ఆరుగురు ఓటువేశారు. ఆరుగురు హాజరుకాలేదు.

సోవియెట్ ప్రతినిధి ప్రొఫెసర్ అలెక్సీ పావ్‌లోవ్ ప్రసంగిస్తూ, ఇది అంతా సోవియెట్ యూనియన్ అంతరంగిక వ్యవహారాలకు సంబంధించినదని, రష్యాకు వ్యతిరేకంగా వుండే వాతావరణాన్ని సృష్టించడమే ఈ తీర్మానం ముఖ్యోద్దేశమని అన్నారు.

హైదరాబాద్‌లో కర్ఫ్యూ ఉత్తర్వు

మతకల్లోలం కారణంగా ఒకరి మరణం, పలువురికి గాయాలు

హైదరాబాదు, డిశెంబర్ 10—

హైదరాబాద్ నగరంలో మతకల్లోలం కలిగి, ఒకరు మరణించడమూ, పలువురికి గాయాలు తగలడమూ జరిగిన కారణంగా నాలుగు ప్రాంతాలలో సాయంకాలంనుంచి పుదయంవరకు కర్ఫ్యూ విధించబడ్డది.

కల్లోలిత ప్రాంతాలలో ఐదుగురికంటె ఎక్కువ మంది సమావేశం జరుపరాదని 145 వ సెక్షన్ విధించబడ్డది. కల్లోలిత ప్రాంతాలలో పోలీసు బందోబస్తు చేయబడ్డది. నేటి సాయంకాలం పరిస్థితి కొంత శాంతంగా వున్నట్టు వార్తలు వస్తున్నవి.

రేషన్‌విధానంలో మార్పు సంభవమట

సంస్థానాహారశాఖోద్యోగులు, ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు కలిసి జరిపిన సమావేశంలో సంస్థాన ఆహార పరిస్థితి సమగ్రంగా చర్చించబడ్డది. ఆహార ధాన్యాల ఇతోధికోత్పత్తికి పంచవర్షప్రణాళిక సిద్ధపరుపబడ్డది.

మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలో ఉన్నట్టుగానే సంస్థానంలోకూడా రేషనింగ్‌లో మార్పు జరగవచ్చునట.

సోషలిస్టుల నిరశనదీక్ష

తమ కార్యకర్తల డిటెన్షన్‌కు నిరసన. స్థానిక సోషలిస్టునాయకుడు శ్రీ ఎన్. వి. గిరి, మరి నలుగురు సోషలిస్టు కార్యకర్తలు తమ 10 మంది కార్యకర్తలను డిటెయిన్ చేసినందుకు నిరసనగా ప్రాయోపవేశ దీక్ష ప్రారంభించారు.

మద్రాసు-హైదరాబాద్ సరిహద్దు శిబిరాలలో పనిచేస్తున్న 19 మంది సోషలిస్టు కార్యకర్తలను 1948 మేనెలలో మద్రాసు పోలీసులు అరెస్టు చేశారని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మున్నగు నాయకులు మద్రాసు ప్రధానిని అభ్యర్థించినప్పటికీ, వారి విడుదల జరుగలేదనీ తెలుస్తున్నది.

ఆసియా ఆర్థిక సంఘం నిర్ణయాలపై అపీలు

డచ్ ప్రతినిధి ప్రకటన

సిడ్నీ, డిశెంబర్ 9—

ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘంలో డచ్ ప్రతినిధివర్గనాయకుడు డాక్టర్ గెరిస్సెన్ ఆర్థిక సంఘం ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు అసోసియేట్ సభ్యత్వ మివ్వడానికి ఆమోదించిన మీదట నెదర్లెండ్స్ ప్రభుత్వం ఆర్థికసంఘం నిర్ణయంపై మిత్రరాజ్యసమితికి అప్పీలు చేస్తున్నదని నేడు ప్రకటించారు.

ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘానికి, నెదర్లెండ్స్ ప్రభుత్వానికి మధ్య ఈ వివాదం వున్నంతకాలం నెదర్లెండ్స్ ఈస్ఇండీస్ ఫెడరేషన్‌కు చెందిన ప్రతినిధులెవరూ ఈ ఆర్థిక సంఘం కార్యకలాపాలలో పాల్గొనబోరని కూడా అతడు స్పష్టంచేశారు.

ఆసియా అభివృద్ధికి పెద్ద అవరోధం

పాశ్చాత్య రాజ్యాలేనని సోవియెట్ ప్రతినిధి ఉద్ఘాటన

లాఫ్టన్, డిశెంబర్ 9—

ఇంతకాలంనుంచి తాము ప్రాచ్యదేశాలపై చలాయిస్తున్న ఆధిపత్యాన్ని ఇంకా భద్రంగా నిలుపుకొనే ఉద్దేశంతో ఆగ్నేయ ఆసియా పారిశ్రామికంగా అభివృద్ధి పొందకుండా పాశ్చాత్య రాజ్యాలు ప్రబలంగా అవరోధాలను కల్పిస్తున్నవని నేడిక్కడ ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘ సమావేశంలో ఆర్థిక విధానంపై చర్చజరిగిన సందర్భంలో సోవియెట్ ప్రతినిధి ముష్యూర్ కె. వి. నోవికోవ్ ఆరోపించారు.

సమావేశంలో చర్చకు ప్రతిపాదించిన ఆర్థిక నివేదిక అభివృద్ధి నిరోధకంగాను, అసంగతంగాను వున్నదనిగూడా అతడు ఎత్తిపొడిచారు.

అమెరికా కొన్ని షరతులపై వివిధ దేశాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నదని సోవియెట్ ప్రతినిధిచేసిన ఆరోపణను అమెరికా ప్రతినిధి మిస్టర్ కొపెన్ తీవ్రంగా ఖండించారు.

మాజీ బ్రిటిష్ ప్రధాని చర్చిల్

వచ్చే ఆగస్టులో బ్రెజిల్ సందర్శన

రియోడిజనీరో, డిశెంబర్ 10—

మాజీ బ్రిటిష్ ప్రధాని మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ తన ఆరోగ్యం బాగుండి రాజకీయంగా ఏటి తొందరలు లేనిపక్షంలో వచ్చే ఆగస్టులో బ్రెజిల్‌ను సందర్శిస్తారనీ ప్రభుత్వం అతిథిగా వుంటాడనీ నేడు ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

అగ్రరాజ్యాలమధ్య సామరస్య సాధన

ఇండియా విదేశాంగ నీతి ప్రధానాశయమని శ్రీ కృష్ణమీనన్ వివరణ

లండన్, డిసెంబర్ 10—

లండన్‌లో ఇండియా హైకమీషనర్ శ్రీ కృష్ణమీనన్ లండన్ ఆర్థిక పాఠశాల విద్యార్థుల సభలో ఉపన్యసిస్తూ, చైనాలో ఏ ప్రభుత్వం ఏర్పడవలసిందీ చైనా ప్రజలే నిర్ణయించుకోవాలని, అది ఇతరుల పనికాదని అన్నారు. ఈ పాఠశాలకు శ్రీ కృష్ణమీనన్ గౌరవాధ్యక్షుడు గనుక ఈ సభలో ప్రసంగిస్తూ, ఇండియా, చీనా దేశాల పరస్పర సంబంధాలు ఎప్పుడూ సుహృద్భావ సూచకంగానే వున్నదని శ్రీ కృష్ణమీనన్ ప్రకటించారు.

"మేమెప్పుడూ వారితో యుద్ధం చెయ్యలేదు వారు ఎప్పుడూ మాతో కయ్యానికి కాలుదువ్వలేదు" అనికూడా శ్రీ కృష్ణమీనన్ వివరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఇప్పుడు జరుగుతున్న అంతర్యుద్ధం ఫలితం ఏమైనా అది జరుగుతున్నందుకు మాత్రం మనం చింతిస్తున్నాము.

కాలక్రమేణా చైనాలో ప్రజలకు, తమ దేశంలో తమకు నచ్చిన ప్రభుత్వం ఏర్పరచుకోగలరని మేము ఆశిస్తున్నాము. వారికి శుభమగు గాక."

"ఎవరైనా ఏమైనా చిక్కులు తెచ్చిపెడతారేమోనని అనుకుంటూ వుండడం మనపనికాదు. ప్రపంచాన్ని పరిరక్షించడానికే భగవంతుడు మనలను సృష్టించాడని మేము భావించడం లేదు. ఇంతకీ మాకు కావలసినదల్లా చైనాలో అంతర్యుద్ధం సత్వరమే ముగిసిపోవడం. ఇండొనీసియాలో కూడా అదే మా విధానం అనిచెప్పడానికేమీ సందేహం లేదు."

దక్షిణాఫ్రికా భారతీయసమస్యనుగురించి ప్రస్తావించి శ్రీ కృష్ణమీనన్ ఇలాఅన్నారు: "తగు ప్రతిక్రియ చెయ్యడమే మా ప్రస్తుతవిధానం. దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న ఆఫ్రికనులు, భారతీయులు, యూరోపియనులు కాని ఇతరప్రజలు ఏకమై, తమంత తాము జాతివిచక్షణ వినాశానికి వ్యవస్థ చెయ్యగలరనే నావిశ్వాసం. పెద్దరాజ్యాలు అధికార వ్యామోహంతో వేసే ఎత్తులకు ఇండియా లోబడలేదు.

అధికార వ్యామోహంతో కొట్లాడుతున్న ఈ రాజ్యకూటాలమధ్య సామరస్యాన్ని పెంపొందించచెయ్యడమే కాని, సంఘర్షణను ప్రోత్సాహించడం ఇండియా పద్ధతికాదు. అంటే ఇండియా గోడమీద పిల్లి వలె కూర్చున్నదనికాదు. ఇతరుల కలహాలలో మేము జోక్యం చేసుకోబోమని మాత్రమే స్పష్టం చేయదలచుకున్నాను. మాతో వాణిజ్యం చెయ్యదలచుకున్న అన్ని దేశాలవారితో ఆర్థిక సంబంధాలను పెంపొందించుకోవడానికి మేము సదా సంసిద్ధులమే. మేము మిత్రరాజ్య సమితి ప్రణాళికను అనుసరించి జీవించడమే మా ప్రధానాశయం. వలసరాజ్యాలను దోచుకొనే కృషిలో మేము ఎవ్వరితో నూ చేతులు కలపలేము. మేము ప్రపంచంలో వలస రాజ్యాల ప్రజల ఉద్యమాలు అన్నింటిని బలపరుస్తాము."

పాకిస్థాన్‌తో వచ్చిన కాశ్మీర్ తగాయాన్ని గురించి ప్రస్తావించి శ్రీ కృష్ణమీనన్ ఇలా అన్నాడు.

"కేవలం బలప్రయోగంద్వారా కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలని ఇండియా వాంఛించడం లేదు. భారతదేశాన్ని ఏటేటా ఇండియా పాకిస్తాన్ లుగా రెండుగా విభజించాలని ఇండియా భావించడం లేదు."

హంగేరిలో అమెరికా నూనె కంపెనీ ఉద్యోగికి మరణ శిక్ష

బుడాపెస్ట్, డిసెంబర్ 9—

మా కోర్‌లోని హంగేరియన్-అమెరికన్ నూనె కంపెనీలో భూగర్భపరిశోధకశాఖ ప్రధానాధికారిగా పనిచేసిన డాక్టర్ సైమన్ పాప్‌కు, హంగేరీ నూనె ఉత్పత్తి తగ్గిపోవడానికి తోడ్పడ్డాడని నేరారోపణచేసి నేడు మరణశిక్ష విధించారు.

నూనె ఉత్పత్తి తగ్గించి హంగేరియన్ ప్రభుత్వాన్ని సైతం కూలద్రోయడానికి ప్రయత్నించాడనే నేరానికి రెండవ ఇంజనీరు డాక్టర్ బోడోగ్ ఎబెల్‌కు బుడాపెస్టు ప్రజల న్యాయస్థానంలో 15 సంవత్సరాలు శిక్ష విధించబడింది. మరొక ఇంజనీరు డాక్టర్ బైండర్‌కు నాలుగు సంవత్సరాలు శిక్ష విధించబడింది.

రాజకీయ కారణాలకోసం హంగేరీలో నూనె ఉత్పత్తిని తగ్గించవలసిందిగా న్యూజెర్సీలోని స్టాండర్డ్ ఆయిల్‌కంపెనీ అధికారులు తనకు ఉత్తరువులు జారీచేశారని డాక్టర్ పాప్ కోర్టులో చెప్పాడు.

హంగేరీలో నూనె ఉత్పత్తిని కావాలనే తగ్గించడానికి ప్రయత్నించామని తమనేరాన్ని అంగీకరించిన కంపెనీ డైరెక్టర్లు ఇద్దరూ హంగేరీలో వుండకూడదని ప్రవాసశిక్ష విధించబడింది.

హంగరీ ప్రధాని రాజీనామా

బుడాపెస్ట్, డిశెంబర్ 9—

హంగరీ ప్రధాని మిస్టర్ డిన్నీస్ నేడు తన పదవికి రాజీనామా యిచ్చారు.

మిస్టర్ డిన్నీస్ తన "చిన్నభూస్వాముల" పార్టీలో ద్రోహులపై తగుచర్యతీసుకోవాలని ప్రకటించగా తనపార్టీయే తనను విమర్శించిన కారణంగా అతడు రాజీనామా నిస్తున్నాడు.

కొత్త ప్రధాని నియామకానికి నేటిరాత్రి సంప్రదింపులు జరుగుతున్నవి.

మధుర, డిశెంబర్ 10—

మధురలో అమెరికన్ కాలేజీ విద్యార్థులు మరికొందరు నమ్మెను పరిపినవి. నేడు పరీక్షలకు హాజరైనారు.

మిస్టర్ బెల్చెర్ రాజీనామా పెడతాడట

లంచాలు పట్టినందుకు బ్రిటిష్ పార్లమెంటరీ సెక్రటరీపై కేసు విచారణ

లండన్, డిశెంబర్ 9—

బ్రిటిష్ వాణిజ్యశాఖ పార్లమెంటరీ సెక్రటరీ మిస్టర్ జాన్ బెల్చెర్ కొందరు ప్రభుత్వోన్నతాధికారులపై ఆరోపించబడిన లంచగొండితనం నేరాన్ని గురించి విచారణ సంఘం చేస్తున్న దర్యాప్తు సందర్భంలో సాక్ష్యమిచ్చిన పిమ్మట తన పదవికి రాజీనామా యిస్తాడని అతని న్యాయవాది మిస్టర్ జికెన్ వాట్సన్ నేడు విచారణ సమయంలో ప్రకటించారు.

న్యాయవాది ఈ ప్రకటన చేసినవెంటనే మిస్టర్ బెల్చెర్ సాక్ష్యమీయడానికి బోను ఎక్కాడు. ప్రభుత్వాధికారవర్గాలలో లంచగొండితనం నేరారోపణకు సంబంధించి విచారణ జరపడానికి నిశ్చయం జరిగినప్పటినుంచి మిస్టర్ బెల్చెర్ సెలవుమీద వుంటున్నాడు.

న్యాయవాది మిస్టర్ వాట్సన్ మిస్టర్ బెల్చెర్ తనానికి ఆశపడి ఎవరిపక్షాన తనపదవికి సంబంధించిన నిశ్చయాలను ఎన్నడూ చేయలేదని, ఎవరి దగ్గరనుంచి లంచం తీసుకొని ఎరుగనని వక్కాణిస్తున్నాడని, అయితే ప్రస్తుత విచారణలో కీలకపాత్రవహిస్తున్న సిడ్నీ స్టాన్లీ వద్దనుంచి, మరొక యిద్దరు వ్యక్తులవద్దనుంచి బహుమతులనుమాత్రం పుచ్చుకున్నట్టు అంగీకరిస్తున్నాడని విచారణ సంఘంవారికి తెలియజేశారు.

"ఈ బహుమతులను లంచం అనే వుద్దేశంతో వారికి కావలసిన పని నెరవేర్చిపెట్టే నిమిత్తం స్వీకరించకపోయినప్పటికీ, తాను నిర్వహిస్తున్న బాధ్యతాయుతమైన ప్రభుత్వ ఉన్నత పదవికి ఇట్టి బహుమతులను స్వీకరించడంకూడా కళంకదాయకమే అని మిస్టర్ బెల్చెర్ ఇప్పుడు గ్రహించాడు" మిస్టర్ బెల్చెర్ తన పదవికి రాజీనామా నిస్తున్నాడని తానిప్పుడు చేసిన ప్రకటన అతని క్రానుపరీక్ష కాఠిన్యాన్ని తగ్గించజేసే ఉద్దేశంతోచేసినది కాదని కూడా మిస్టర్ వాట్సన్ విశదంచేశారు.

అంతట మిస్టర్ బెల్చెర్ సాక్ష్యమీయడానికి బోను ఎక్కాడు.

ఇతడు 1946, ఫిబ్రవరిలో బ్రిటిష్ వాణిజ్యశాఖకు పార్లమెంటరీ సెక్రటరీ అయినాడు. 1945లో జరిగినఎన్నికలలో విజయంపొంది పార్లమెంటు సభ్యుడు కావడానికి ముందు ఇతడు రైల్వే గుమాస్తాగాను, తన ట్రేడ్ యూనియన్ శాఖా కార్యాలయంలో ఉద్యోగిగాను పనిచేస్తూ వుండేవాడు.

ఇతని భార్య రేపు విచారణ సంఘం ఎదుట సాక్ష్యమిస్తుందని తెలుస్తున్నది.

విచారణ ప్రారంభమైన నాడు అటోర్నీ జనరల్ మిస్టర్ బెల్చెరుపై ఈ క్రింది ఆరోపణలను చేశారు: అవి, (1) మిస్టర్ బెల్చెర్ స్టాన్లీ వద్దనుంచి వారానికి 50 పౌనుల చొప్పున స్వీకరించేవాడు; స్టాన్లీ ఇతని భార్యకు అప్పుడప్పుడు నూరేసి పౌనుల చొప్పున అందజేస్తూ వుండేవాడు; (2) మిస్టర్ బెల్చెర్ లంచాన్ని స్వీకరించాడు; (3) స్టాన్లీ మున్నగువారు బహుమతులుగా పంపిస్తూవచ్చిన సారాయమును, ఒక సూటును, బంగారపు సిగరెట్ కేసును మిస్టర్ బెల్చెర్ స్వీకరించాడు. మార్గేట్‌లో ఇతడు బిల్లు చెల్లించనవసరంలేని పద్ధతిని ఒక హోటల్‌లో బస చేశాడు.

"అమెరికా క్షేమ వ్యతిరేకచర్యల" విచారణసంఘం

త్వరలోనే రద్దుకాగలదని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, డిశెంబర్ 9—

ప్రెసిడెంట్ ట్రూమన్ రిపబ్లికన్‌ల ఆధ్వర్యం క్రింద కమ్యూనిస్టు చర్యలను గురించి విచారణ జరుపుతున్న "అమెరికా క్షేమ వ్యతిరేక చర్యల" విచారణసంఘం కేవలం ఒక "జీవచ్ఛవ" సంఘమని పేర్కొంటూ, కొత్తగా ఎన్నుకోబడిన అమెరికా కాంగ్రెస్ వచ్చే జనవరిలో సమావేశమైనప్పుడు ఈ సంఘం తప్పక రద్దుగావించబడగలదని నేడు విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ జోస్యం చెప్పారు.

వివిధ వార్తలు

నవరసు రేటు

మద్రాసు, డిసెంబర్ 11—

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరం చిల్లరధర	75 4.0
వాల్లా బంగారం	114 0.0
మూపా బంగారం	111 12.0
వెండి వందతులాలు	178 0.0
వెండి తులం	1-13.0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మోసిన్ సరకు కొత్తది బజారు ధర	145- 8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	318- 0.0

కొబ్బరినూనె

(39 పౌన్లు) గల డబ్బి 1 కి	85-12.0

ఆముదం

500 పౌన్లు) బారువ	365- 0.0

పంచదార

(2అందరు)" కాన్‌పూర్"	95.0.0 100- 0.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 10—

నేటి ఓపెనింగు	32.15
నేటి క్లోజింగు	32 44

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ ఏకాదశి ఆదివారం డిశెంబర్ 12-వ తేదీ

ఏకాదశి పగలు 3-10 గంటలవరకు
అశ్విని నక్షత్రం రాత్రి 11-20 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 7-2 నుంచి 8-46 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

సోమవారం, డిశెంబర్ 13

విజయవాడ

857.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం, 7-10 తెలుగులో వార్తలు, 7-20 వాద్య సంగీతం, 7-30 గాత్రపాట, మహేంద్రవాది బాపన్నశాస్త్రి; 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 గానలహరి (రికార్డులు), 8-30 ముగింపు. సాయంత్రం 5-30 గాత్రపాట: టి. కె. యశోదాదేవి; 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 గేయగుచ్ఛము (రికార్డులు), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, (మద్రాసు నుంచి రిలే), 7-15 తెలుగులో వార్తలు; 7-30 గాత్రపాట: మహేంద్రవాది బాపన్నశాస్త్రి. 7-45 ప్రసంగం: ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల సమీక్ష: కోట సుబ్బారావు; 8 గంటలకు గాత్రపాట: టి. కె. యశోదాదేవి; 8-30 వివిధ రేడియో కేంద్రాలలో రికార్డు చెయ్యబడ్డ అనేక రీతుల సంగీతం (మద్రాసునుంచి రిలే); 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 యుగయుగాల ఆంధ్ర సంస్కృతి, 9-30 గీతమంజరి (రికార్డులు), 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో: ఉదయం 7-10 వి. వి. శఠగోపన్ (రికార్డులు), 7-30 గాత్రపాట: పి. కె. రాజలక్ష్మి: 8-30 గాత్రపాట: ఎం. ఎ. నరసింహాచారి, మధ్యాహ్నం 2-5 క్లారొనెట్ (విలయ విద్వాంసులు), 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 గాత్రపాట: జి. చన్నమ్మ, 6-20 వీణ: ఎం. సభాపతి అయ్యర్, 7 గంటలకు గాత్రపాట: డాక్టర్ ఆర్. ఎం. అలగప్పచెట్టియార్, 7-45 ఆంధ్ర సమ్మేళనం, 8 గంటలకు గాత్రపాట: లక్ష్మి నటరంజన్, 8-30 వివిధ రేడియో కేంద్రాలలో రికార్డు చెయ్యబడ్డ అనేకరీతుల సంగీతం, 9-15 "ఓ రోజు యింట్లో లేకపోతే" తెలుగు నాటిక. రచన: ద్రోణంరాజు చినకామేశ్వరరావు; 9-40 వేణుగానం: పి. జి. కోదండపాణి.

41.32 మీటర్లలో: ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60 98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-15 తెలుగులో వార్తలు 7-30 వినాయక్‌రావు పట్వర్ధన్ (రికార్డులు)

ఇండియాలో ఫిల్ము పరిశ్రమ

దర్యాప్తు సంఘం నియమించడానికి ప్రభుత్వం యోచన

మద్రాస్, డిశెంబర్ 9—

దేశంలోని ఫిల్ము పరిశ్రమ పరిస్థితిని పరిశీలించడానికి ఇండియా ప్రభుత్వం ఒక కమిటీని నియోగించనున్నదని తెలుస్తున్నది.

ఈ కమిటీలో నలుగురు సభ్యులు వుంటారు. విద్యా, పరిశ్రమల శాఖా మంత్రివర్గానికి చెందినవారు ఇద్దరు, రాజ్యాంగపరిషత్తు సభ్యుడు ఒకరు, ఫిల్ము పరిశ్రమకు చెందినవారు ఒకరు వుంటారు. పరిశ్రమ పరిస్థితిని పరిశీలించి, అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను వీరు సూచిస్తారు.

దేశంలోనే సినిమా మీ పరిశ్రమకు కావలసిన సాధన సామగ్రిని ఉత్పత్తిచేసే అవకాశాలను కూడా పరిశీలిస్తారు.

సినిమాలలో పొగత్రాగడంపై నిషేధం

తాము తీసుకొనదగు చర్యలుగురించి ప్రభుత్వం యోచన

మద్రాసు, డిశెంబర్ 9—

సినిమాలలోను, వినోద ప్రదర్శన శాలలలోను పొగత్రాగడం నిషేధించడానికి మద్రాసు ప్రభుత్వం త్వరలో తగుచర్యలు తీసుకొనగలవని తెలుస్తున్నది.

ప్రదర్శనలు జరుగుతున్నపుడు పొగ పీల్చడం మానవలసిన అవశ్యకతను వివరించడానికి థియేటర్ల యజమానులు తగినఏర్పాట్లు చేయగలరని తెలుస్తున్నది. ఏవిధమైన ఏర్పాట్లు చేసినట్లయితే పొగ త్రాగడం త్వరగా నిర్మూలించబడగలదనే విషయం ప్రభుత్వం ఇప్పుడు శ్రద్ధగా పరిశీలిస్తున్నది. ఈ సందర్భంలో కొన్ని వివరాలు సేకరించబడుతున్నవట.

వాషింగ్టన్‌లో ఉదయశంకర్

"కల్పన" ప్రదర్శనం

వాషింగ్టన్, డిశెంబర్ 9—

ప్రఖ్యాత భారతీయ నర్తకుడు శ్రీ ఉదయశంకర్ నేడు వాషింగ్టన్‌నుంచి న్యూయార్కుకు బయలుదేరారు. ఈయనరాక వాషింగ్టన్‌లోని కళాప్రియులకు, వంట నేసకులకు ఎంతో హర్షదాయకమైంది.

ఉదయన అంతరంగికులైనవారి ప్రదర్శనశాలలో తన చిత్రాన్ని అసంఖ్యాకులైన అమెరికన్ ప్రేక్షకులకు చూపించారు. శ్రీ ఉదయశంకర్, ఆయన సతీమణి, కొడుకును, వాషింగ్టన్‌లో ఇండియా రాయబారికార్య శ్రీమతి [illegible] ప్రేక్షకులకు పరిచయం చేసింది. ప్రేక్షకులలో హిందూస్థానీ [illegible] శ్రీ ఉదయశంకర్ [illegible] లక్ష్యం [illegible] వివరించారు. ఇక్కడ [illegible] రోజులలో శ్రీ ఉదయశంకర్, ఆయన సతీమణి ఇక్కడి కళాకేంద్రాలను, సాంఘిక, రాజకీయ కేంద్రాలను సందర్శించారు.

నేడు న్యూయార్కుకు మరలివెళ్ళిన తరువాత, ఇక్, ఇక్ సొసైటీవారు ఆహ్వానించిన ప్రేక్షకులకు తన ఫిలిమును ప్రదర్శిస్తారు. ఈ ఫిలిమును అమెరికాలో ప్రజలందరికి ప్రదర్శించే సంగతిని గురించికూడా శ్రీ ఉదయశంకర్ వీరితో చర్చించగలరని తెలుస్తున్నది. దీని పొడుగును అవసరమైతే తగ్గించి ఇంగ్లీషు శీర్షికలనుకూడా చేర్చడానికి ఉదయశంకర్ అంగీకరించగలరని తెలుస్తున్నది.

ఒట్టావాలో ఇండియా హైకమీషనర్ మిస్టర్ మల్లిక్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని, శ్రీ ఉదయశంకర్ తన ఫిలిమును కెనడాకు కూడా తీసుకువెళ్ళి అక్కడ వారికి ప్రదర్శించగలరని, అనంతరం అమెరికాలో పెద్ద పెద్ద పట్టణాలలో ప్రదర్శించగలరని తెలుస్తున్నది.

"1949 అందకత్తె"

వాషింగ్టన్, డిశెంబర్ 8—

మిస్ బెల్‌కిస్ ఉమెల్ 1949 సంవత్సరానికి "మిత్రరాజ్య లన్నింటిలో అందకత్తె" అని వాషింగ్టన్‌లోని యునైటెడ్ నేషన్స్ క్లబ్‌వారు నిర్ణయించారు. ఈమె తండ్రి ఇదివరలో అమెరికాలో టర్కిష్ రాయబారి.

ఇండియన్ రాయబారి సర్ బెనిగల్ రామారావుగారి కుమార్తె శ్రీమతి ప్రమీలావాగ్లీ, పాకిస్థాన్ ప్రతినిధికార్య మిసెస్ ఇఖ్తియార్ హుస్సేన్‌లుకూడా ఈ పోటీలో పాల్గొన్న 32 మంది వనితలలో కలరు.

పేద, సాదలకు భూవసతి

మంత్రి కూర్మయ్యగారి ప్రకటన

మద్రాసు, డిశెంబర్ 10—

అధికఆహారోత్పత్తి ప్రణాళికక్రింద హరిజనులకు భూవసతిలేని ఇతర పేద సాదలకు మంజూరు చేయబడిన భూములను రాజకీయ బాధితులకు ప్రత్యేకించ వద్దని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసిందని అట్టి భూములను సేద్యం చేస్తున్నవారు తమకు చూపబడిన సదుపాయం పోగలదని భయపడనవసరం లేదని హరిజనోద్ధరణ శాఖ మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు నిన్న ఒక ప్రకటన చేశారు.

భూములు లేని వారికి భూవసతి సమకూర్చడంలో ప్రభుత్వం కొన్ని సిద్ధాంతాలు చేసుకొన్నదని శ్రీ కూర్మయ్యగారు తెలియజేశారు. ఈ సిద్ధాంతాల ప్రకారం హరిజనులకు ఇతర పేదసాదలకు ప్రాధాన్యం యివ్వబడుతుందని పక్కాణించారు. ఈ సందర్భంలో తగు ఉత్తరువులు త్వరలో జారీ చేయబడగలవని వెల్లడించారు.

రూపవాణి

థియేటర్ల కొరత ★★★

ఫిలిం పరిశ్రమకు తీవ్ర విఘాతం

చలన చిత్ర నిర్మాతలు ముడిఫిల్ము సక్రమంగా దొరకక పోవడంవల్లనే ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఒక ప్రక్క స్టుడియోలు ఎలభంగా దొరకక పోవడంవల్లను, స్టుడియోలలో షూటింగ్ రోజులు సరిగా లభించక, లభించేనాటికి ఇతర హంగులు కుదరక వీరు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. నటీ నటుల కిరాయిలు పెరిగి పోవడంవల్లనేమి, నిర్మాణానికి తగిన పెట్టుబడి సౌలభ్యంలేకనేమి నానా అవస్థలు పడుతున్నారు.

ఈ చిక్కులన్నిటిపీ మించినది మరొకటి వున్నది. అది థియేటర్లకు సంబంధించినది నిర్మాణానికి ఇంచుమించుగా ఏడాదిపట్టితే, దాని విడుదలకోసం మరొక ఏడాది—ఇంకా అంతకంటె ఎక్కువగా కూడా నిర్మాతలు లేక వారికి డబ్బు మదుపుపెట్టే డిస్ట్రిబ్యూటర్లు నిరీక్షించవలసి వస్తున్నది.

కొందరు నిర్మాతలు చిత్రాల కాపీలు తయారైన రెండేళ్ళకుకూడా తమ చిత్రాలను విడుదల చేసుకోలేక పోతున్నారు.

ఒకవేళ నిర్మాత తన చిత్రాన్ని ఏ డిస్ట్రిబ్యూటర్‌కో విక్రయించినా, ఆ డిస్ట్రిబ్యూటరు తన పెట్టుబడిపోను మిగిలినది ఇవ్వడానికి విడుదలే శరణ్యం కాబట్టి, అటు డిస్ట్రిబ్యూటర్, ఇటు నిర్మాతకూడా థియేటర్లకోసం కాపురయ పడవలసి వస్తున్నది.

కొంతమంది నిర్మాతలు ఆరు మాసాలపాటు ముందుగానే ఇంత అద్దెకని గుత్తకు పుచ్చుకోవడంవల్లకూడా ఇతర నిర్మాతలు తమ చిత్రాలు విడుదలకాక ఇబ్బందిపడడం జరుగుతూవుంది.

చిత్రం విడుదల చెయ్యాలంటే నిర్మాతల నుంచో, డిస్ట్రిబ్యూటర్లనుంచో మామూలుగా తీసుకొనే బాడుగగాక అదనంగా "బ్లాక్‌మనీ" వసూలుచెయ్యడం థియేటర్లకు పరిపాటి అయిపోయింది.

సాధారణంగా పట్ రన్‌లో ఏ నిర్మాతఅయినా, ఏ డిస్ట్రిబ్యూటరైనా ఒక కేంద్రంలో వున్న థియేటర్లలో మంచి థియేటర్‌కే ఎగబడడం సహజం.

థియేటర్ యజమాని చిత్రాన్నిబట్టి బాడుగ నిర్ణయిస్తాడు, బాడుగతోడు "బ్లాక్‌మనీ" కూడా కోరుకాడు.

అసలు పద్దులోకి ఎక్కే డబ్బుగాక, అదనంగా రహస్యంగా ఇచ్చే డబ్బునే బ్లాక్‌మనీ అంటారు.

కొంతమంది నటీనటులు కూడా ఇన్‌కంటాక్సు చెల్లించడానికి ఇష్టంలేక తమ కిరాయిలో కొంతకే మామూలుగా రసీదుఇచ్చి, కొంత "బ్లాక్‌మనీ"గా తీసుకోవడం జరుగుతూవుందని కొందరు చెబుతారు.

ఏ థియేటర్ యజమానిఅయినా కొంచెండబ్బు రాబట్టగల చిత్రానికి వారానికి ఎనిమిదివేల రూపాయలవరకు తీసుకొంటాడు.

ఇదివరలో వారానికి 2,500 రూపాయలిస్తే థియేటర్ లభించేది. ఇప్పుడు అది ఎనిమిదివేలకు పెరిగింది.

క్రొత్త థియేటర్లు నిర్మించరాదంటూ ప్రభుత్వం ఇటీవల నిషేధించడంతో బొంబాయిలో కొన్ని థియేటర్ల యజమానులు ఈ బాడుగను 8,000 వేల నుంచి 10 వేల రూపాయలకు హెచ్చించారు.

ఇందులో నాలుగువేల రూపాయలు "వైట్ మనీ" అంటే చిఠా ఆవర్జాలలో చేర్కొనబడి, రసీదులు ముట్టే మొత్తం మిగిలినది "బ్లాక్‌మనీ."

వారానికి పదివేలని, ఎనిమిదివేలని అద్దె నిర్ణయించే పద్ధతి యుద్ధం పేరు చెప్పి బ్లాక్-మార్కెట్ అనేది యేర్పడ్డ తరవాతనే ఆచరణలోకి వచ్చింది. అంతకు ముందు మొదటివారం ఆదాయంలో నిర్మాత నూరింట 55-థియేటర్ యజమాని 45, రెండవ వారంనుంచి, నిర్మాత—థియేటర్ యజమాని సగానికిసగం తీసుకొనేవారు. అది ఉభయులకు శ్రేయస్కరంగావుండేది. ఆతర్వాత డబ్బువచ్చినా రాకున్నా ఇన్నివారాలు చిత్రం ప్రదర్శించాలని, కనీసం ఇంత రాబడి మొత్తానికి హామీపడతానని థియేటర్ యజమాని డిస్ట్రిబ్యూటర్‌కు హామీపడవలసివచ్చేది.

ఆదీ పోయి ఇప్పుడు థియేటర్లదే ప్రాబల్యం అయింది వారిమాటే అక్షరాల చెల్లుతున్నది.

ఇంటి అద్దె విషయంలో ఇల్లు ఇచ్చినందుకు యజమాని ఏ విధంగా "పగిడీ తీసుకొంటున్నాడో, అలాగే థియేటర్ యజమానులు కూడా తయారైనారు.

సెకండ్‌రన్ చిత్రాలు ప్రదర్శించే థియేటర్లయినా, కనీసం ఒక్కసారిగా ఏ అయిదువేలో బ్లాక్ మనీ ముడుపు ఇయ్యనిదే నిర్మాతలకు థియేటర్ల నీయడంలేదు.

ఈ విధంగా బ్లాక్‌మార్కెట్ లాభం క్రింద ప్రతిథియేటరు సాలుకు రెండు లక్షలకు తక్కువ కాకుండా లాభం సంపాదిస్తూవుందని తెలుస్తున్నది.

ఈ పద్ధతి చలనచిత్ర పరిశ్రమ భావికి అనర్థదాయకం. నిర్మాతకు డిస్ట్రిబ్యూటరు, డిస్ట్రిబ్యూటర్‌కు థియేటర్ లభించని ఆందోళనకర పరిస్థితికే ఇది దోహదమిస్తుంది.

నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లుకూడా ఈసందర్భంలో నిస్సహాయులు. ఈ చర్యను నిరోధించాలంటే ప్రభుతమే చర్య తీసుకోవాలి. అప్పుడే ఈ దురలవాటుకు స్వస్తి. బ్లాక్‌మార్కెట్ సంబంధంగల ఏ అలవాటునైనా అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వానిదే పైగా ఆదాయపు పన్ను నూపేనా వస్తున్న నష్టం దృష్ట్యాకూడా చర్య తీసుకోవడం ప్రభుత్వానికి విధివిహితం. ఏ రూపంలోనైనా "బ్లాక్ మార్కెట్" లేకుండా సంపూర్ణంగా నిర్మూలితమైనపుడే పరిశ్రమకు, దేశానికి అభ్యున్నతి.

రాధాకృష్ణ.

కలకత్తా ఫిలిం సొసైటీ

కలకత్తా ఫిలిం సొసైటీ ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 20, 21 వ తేదీలలో "ఆర్ట్రి హౌస్"లో జరిగింది.

ఈ సంఘం "కలకత్తా" అనే డాక్యుమెంటరీ చిత్రం తయారుచేస్తున్నది.

వార్షికోత్సవానికి హాజరైనవారిలో మిస్టర్ పాల్ జిలిస్, వినయేంద్ర ముఖర్జీ మొదలైనవారు కలరు.

చిత్రజగతి

బొంబాయి ఆర్. కె. ఫిలిమ్స్‌వారు "బర్సాత్" అనే చిత్రం తయారుచేస్తున్నారు.

ఈ చిత్రంలో రాజ్‌కపూర్, నర్గిస్ నటిస్తున్నారు.

• • •

బొంబాయి మధుబాన్ పిక్చర్స్‌వారు రేహనా, నవ్వా, మస్తాన్‌లు మొదలైనవారితో "సూర్యముఖి" అనే చిత్రం తయారు చేస్తున్నారు.

• • •

ఫిల్మిస్థాన్ లిమిటెడ్‌వారు హాపీజ్ జహాన్, రహమాన్, వీరాలతో తయారుచేసిన "సప్పరియం" చిత్రం విడుదలకు సిద్ధంగావుంది.

★★★ కూచిపూడి నాట్యం

ప్రభుత్వం ఆదరించవలసిన ఆవశ్యకత వివరణ

శ్రీ వెంపటి సత్యనారాయణ

హృదయ సాగరమున భావతరంగము లుప్పొంగినపుడు దేహమున ఉత్తేజము కలిగి అంగ ప్రత్యంగ ఉపాంగములకు గలుగు చలనవికాసములే కళలనబడును. అట్టి కళలన్నిటిలో అగ్రస్థానము వహించినది నాట్యము.

నాట్యమనునది మానవుని జన్మతోనే సంభవించినదని చెప్పవచ్చు. పిల్లలు తమ సంతోషము వెలిబుచ్చుటకు గంతులు, వేయుదురు ఆ అడుగుల అందచందములు, హస్త విన్యాసములు భావభంగిమలు, మానవవృష్టి నాకర్షించి, నాట్యకళగా మారును.

భారతదేశమున అనాదినుంచి భరత శాస్త్రము ఆదరణలో నున్నది. భరతముని గంధర్వాప్సరలతో శివసాన్నిధ్యమున నాట్యము చేసి, జనబాహుళ్యమున కభిరుచి కలుగజేసెను.

మహాభారత కాలమునందు నాట్యము సర్వోన్నతస్థానము వహించియుండెడిది, అప్పటి స్త్రీలు, పురుషులు, నృత్యగీతాదులందు ప్రవీణులైనట్లు తెలియుచున్నది - అర్జునుడు ఉత్తరకు నృత్యగీతాదులు నేర్పలేదా? అర్జునుడు అధ్యాపకుడేకాదు. నాట్యకర్తకూడా.

లీలామానుషవిగ్రహుడు శ్రీకృష్ణపరమాత్మ గోపికలతో రాసలీలా నృత్యము చేయలేదా?

నారాయణ తీర్థులు లీలా తరంగములు పాడునపుడు శ్రీ కృష్ణుడు తనముంగిట నృత్యంజేసి నాడని ఆపాదనూపుర, ఝూళం ఝళికలనే లీలాతరంగములందు చెప్పియున్నాడు.

అట్టి అత్యున్నతస్థితియందుండెడి నాట్యము కాలం గడచిన కొలది నశించిపోయిందనే చెప్పవచ్చు. వేశ్యాసంఘముల నేర్పరచినారు. అట్టివారలే దేవ దాసీలనుపేరుతో దేవాలయములందు కూడా స్థానము సంపాదించారు.

ఇట్లీ ఈ విద్య శిష్టులకు పరిగ్రహణీయము కాకుండాపోయినది. దీనికి తోడు నృత్యపిపాసా తృప్తికై నటవిటగాయకులు వంక్తి కనర్హులని కొందరు శాసించారు.

కళకే తమ జీవితము లంకితమొనర్చి, దాని వలన జీవయాత్రలు సాగించుకొను కళాభిమానులనేకులున్నారు. అట్టి వారలనుగూర్చి ప్రజలేపగించుటచే, కళ సన్నగిల్లి పోయినది అందుకు తార్కాణం, హిందూదేశ నాట్యకళకు మాతృస్థానం అనదగినది కూచిపూడి.

ఆంధ్రదేశములోని కూచిపూడి అనాదికాలం నుంచీ నాట్యకళలో ప్రసిద్ధిచెంది 9 వ శతాబ్దిప్రాంతములలో తెలుగు రాజులు దక్షిణ దిగ్విజయాత్రలు జరిగిన తదుపరి అక్కడ వ్యాపించి ఆయా నాములతో ప్రసిద్ధి చెందినది అవియేనేటి పూటికూడి తంజాపూరు సాంప్రదాయములు.

మన కూచిపూడి వారు సంఘాచారములబట్టి కాలానుగుణ్యముగా తమవిద్యలను మార్పు చేసుకొనుచు కళకు కళంక మాపాదింపక తమ జీవయాత్రలు సాగించారు.

కొంతకాలమునకు వీరలగురువు సిద్ధేంద్ర యోగి ప్రసాదించిన పారిజాతము మొదలుగాగల కథలనొదలి, యక్షగానములు మొదలుజేసిరి. తెలుగునాట, 18 శ. లో ధార్వాడకంపెనీవారు నైజీనాటకములు ప్రదర్శింపగా, కూచిపూడివారు వారి సాంప్రదాయము వదలి, అనగా, వీరి యక్షగానములతో ప్రతి యొక్క పాత్ర భరతాచార్యుల సూక్తి ప్రకారం, కింకరుణ నుద్దీత మొనర్చి. హావ భావ అంగ విన్యాసములలో, పాడగితులలో ప్రదర్శించెడు సాంప్రదాయమును తగ్గించుకొనిస్టేజీపద్ధతులు అలవరించుకొనుట కారంభించిరి. మన తెలుగుచిత్రపరిశ్రమ వృద్ధినొందిన తదుపరి, కూచిపూడివారు వారికళకు కళంక మాపాదింపజేశారు.

వీరి మార్పులకు కొంతకారణం ప్రజలేయని చెప్పవచ్చు. చిత్రపరిశ్రమ వృద్ధినొందిన తదుపరి పై జెప్పిన లక్షణములతో కూడిన ప్రదర్శనములు పరిహాసేతములుగా పరిగణించి వివదృష్టిచే, చూచుచుండుటచే వారుమాత్రము పూర్వాచారకళలని కలవరించి ప్రయోజనమేమి? కళలు పోషించు ప్రభువులేరి? ప్రభుత్వము పాశ్చాత్యదేశ పరమైన కళలు ప్రత్యేకత బొందుట కష్టమైనది.

"లోకధర్మ ప్రవృత్తాని నాట్య మిత్యభి సంజ్ఞితమ్" అన్నట్లు వారి జీవితములు క్లిష్టపరిస్థితులు సమన్వయిస్తూ, కాలానుగుణ్యముగా కళను పటుకు ప్రాకులాడువారలు లేకపోలేదు. ప్రయోజనం, కళలు తాత్కాలిక వినోద విద్యగా పరిగణించబడుతున్నవి.

అట్టికళలన్నిటిలో, జీవితములోని సంస్కృతి రూపము సౌందర్యము బొందుటకు నాట్యము అత్యుత్తమమైనది. బ్రహ్మానందముకంటె ఉన్నతమైనది ఫర్మార కాన్యేమనె యమృష్టి వృసనాద్ములు గలుగజేయుటచే నాట్యమే యని పరవాద్యులు చెప్పియున్నారు.

అట్టి నాట్యము నిన్నటివరకు అగ్రస్థానము వహించినది. మన విద్యాశాలలయందు, విద్యాసంస్థలయందు నాట్యకళ నెలకొల్పిమనకూచిపూడివారలలో కొందరను అధ్యాపకులుగానియమించిన గాని కూచిపూడివారు తమ నిద్రావస్థ నుండి మేల్కొని అప్పుడుగాని వారినాట్యకళ ఔన్నత్యం గనుగొని వారికి విద్య ప్రసాదించిన, సిద్ధేంద్ర యోగిని స్మరించి వర్షమున కొకపర్యాయము సిద్ధేంద్ర జయంతి పుత్సవములుచేసి తమతమ నటనాచాతుర్యముల ప్రదర్శింపుచు, ఆ యోగి ఆశీర్వాదముపొంది వారి కళావైభవము లోకమున వెల్లడియగుటయేగాక, కాలానుగుణ్యముగా విద్యాసమన్యులు సమన్వయిస్తూ సంఘాభివృద్ధికి తోడ్పడగలరు.

ఇట్టి నాట్యము అభ్యసించుటకుగాను మనకు ఒక కేంద్రము ముఖ్యవసరము. విద్యాసంస్థలందు ఇట్టి విద్యల నెలకొల్పుటకు ప్రభుత్వము తోడ్పడవలయును, విద్యాసంస్థలందు యిట్టివిద్యనభ్యసించు విద్యార్థులు, విద్యార్థినులు వారి జీవితములు ఆరోగ్యవంతముగను శిక్షా పూర్వకముగను గడపుదు. కళాప్రాభవమునకు సహాయభూతులుకండు, దీనిని గమనించవలసినదిగా ప్రజలకు ప్రభుత్వానికి విజ్ఞాపన చేస్తున్నాను.

ముష్యార్ బారన్

ఇక నాలుగు వారాలలో మరలి వస్తాడట

బొంబాయి, డిశెంబర్ 8—

ఫ్రెంచి-ఇండియా గవర్నర్‌పదవిని పరిత్యజించి పారిస్‌కు వెళ్లుతున్న ముష్యార్ బారన్ ఇక్కడ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో సంభాషిస్తూ, ఫ్రెంచి-ఇండియా పరిస్థితి ప్రశాంతంగాను, సంతృప్తికరంగాను వున్నదని, ఫ్రెంచి ఇండియా పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం తరుచు వెళ్ళేవిధంగానే ఇప్పుడుకూడా పారిస్‌కు వెళ్లుతున్నానని అన్నాడు. బారన్ ఇక నాలుగు వారాలలో తిరిగివస్తారు.

ఫ్రెంచిండియా క్లిష్ట సమస్యను పరిష్కరించడంకోసం నిర్దిష్ట ప్రతిపాదనలతో పారిస్‌కు వెళ్లుతున్నారా అని ప్రశ్నించగా, ప్రభుత్వ విధానంలో మార్పుచేయవలసింది ఫ్రెంచి ప్రభుత్వానికి సంబంధించిందేనని, రెఫరెండం జరుపడం విషయమై క్రొత్త మునిసిపల్ సభ్యులు నిర్ణయించిన తేదీలుకూడా సూచిస్తారని బారన్ అన్నాడు. ఫ్రెంచి ఇండియా ప్రభుత్వాలకు జరిగిన ఒడంబడిక ప్రకారం తమ భవిష్యత్తును నిర్ణయించుకొనడానికి ఫ్రెంచిండియా ప్రజలను అనుమతించడమే అంతిమ నిర్ణయం కాదగునని, ఫ్రెంచి-ఇండియా ప్రభుత్వ విధానం మార్చివేయడంలో తనంతట తాను చొరవ తీసుకోడని, ఫ్రెంచిండియా సమస్య ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం రాయబారాలద్వారా పరిష్కరించబడవలసిందని బారన్ అన్నాడు.

చంద్రనగర్ భావిని నిర్ణయించడానికి ఇటీవల చంద్రనగర్ నుంచి ఢిల్లీకి రాయబారం వెళ్ళడాన్ని గురించి ప్రస్తావించి, ఫ్రెంచిండియాప్రజలే వారి భావిని నిర్ణయించుకోవలసినదిగా ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడి, రెఫరెండం జరుపడానికి అంగీకరించారని అది సమీపభావిలో జరుగగలున్నదని ఆయన అన్నాడు.

జనత, కల్కి పత్రికలపై పుదుచ్చేరిలో నిషేధం

పుదుచ్చేరి, డిశెంబర్ 8—

ఫ్రెంచి-ఇండియా ప్రభుత్వసమాచారశాఖామంత్రి తనకు పత్రికా రచయితలు జరిపిన సన్మానసందర్భంలో ప్రసంగిస్తూ, ఫ్రెంచి ప్రభుత్వంపై అన్యాయమైన నిందలు మోపిన కారణంగా ఢిల్లీనుంచి ప్రకటించబడుతున్న "జనతా", మద్రాసునుంచి వస్తున్న "కల్కి" పత్రికలు పుదుచ్చేరిలో నిషేధించబడ్డవని తెలిపారు. ప్రచారక శాఖామంత్రి స్థానిక పత్రికా రచయితల సంఘకార్యదర్శికూడా పత్రికలు స్వాతంత్ర్యప్రజలగౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని విమర్శలు చేయాలని ప్రభుత్వప్రతినిధి అన్నాడు.

ఇండియాకు రాయబారులను పంపడానికి ఫ్రెంచి ప్రభుత్వ నిశ్చయం

బొంబాయి, డిశెంబర్ 8—

ఫ్రెంచి ప్రభుత్వంవారు 1949 జనవరిలో ఇండియాతో వాణిజ్య సౌహార్ద్ర సంబంధాలు పెంపొందించుకోడం నిమిత్తం ఒక ఆర్థికవేత్తల రాయబారివర్గాన్ని ఇండియాకుపంపడానికి నిశ్చయించుకున్నట్లు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాకు తెలుస్తున్నది.

ఐదేండ్లలో జమీందారీ విధానానికి స్వస్తి

కలకత్తాలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి ఉద్ఘాటన

కలకత్తా, డిసెంబర్ 10—

చెన్నరాష్ట్రమంతటా మద్యనిషేధ కార్యక్రమాలు జయప్రదంగా సాగుతున్నవని మద్రాసు ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

శ్రీ గోపాలరెడ్డిగారు నేటి వుదయమే విమానంలో విశాఖపట్టణం బయలుదేరి వెళ్ళారు. వీరు కలకత్తాలో రెండు రోజులు మాత్రమే వున్నారు. పశ్చిమ బెంగాల్ మంత్రులను, పెక్కుమంది శాసన సభ్యులను ఉన్నతోద్యోగులను కలుసుకొని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాదాయం, పన్నులు గురించి, రాష్ట్రంలోని రవాణాలు గురించి చర్చలు జరిపారు.

రాష్ట్రమంతటా మద్యనిషేధం అమలు పరచడంవల్ల మద్రాసు ప్రభుత్వం ఆదాయంలో దాదాపు 17 కోట్ల రూపాయలు తగ్గినా బడ్జెట్టులో ఎట్టిలోటు రాదనే ఆశిస్తున్నానని శ్రీ గోపాలరెడ్డిగారు ఇక్కడి పత్రికా ప్రతినిధులకు తెలియ జేశారు. ఐదేండ్లలో జమీందారీ విధానం పూర్తిగా రద్దు చేయబడగలదని సూచించారు ప్రభుత్వం జమీందారులకు నష్టపరిహారం క్రింద దాదాపు 17 కోట్ల 50 లక్షల రూపాయలు చెల్లించవలసి వుంటుందని అన్నారు. జమీందారీల రద్దువల్ల ప్రభుత్వాదాయం సాలుకు కోటి రూపాయలు పెరుగగలదని సూచించారు.

శ్రీ గోపాలరెడ్డిగారు రేపటిరోజున (శనివారం) విశాఖపట్టణంలో ఆంధ్ర విశ్వవిద్యాలయభవనంలో రవీంద్రనాథ్ టాగూర్ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

మద్రాస్‌లో బియ్యం

మూడువారాలకు సరిపోగల స్టాక్

మద్రాసు, డిసెంబర్ 10—

డిసెంబర్ నాలుగవ తేదీతో అంతమైన వారంలో ఆ క్రిందటి వారంలో కన్నా 1,448 టన్నుల బియ్యం ఎక్కువగా సేకరించబడినవి. గడచిన వారంలో 24,351 టన్నులు, ఆ క్రిందటి వారంలో 13,903 టన్నులు సేకరించబడినవి.

డిసెంబర్ నాలుగవ తేదీని చెన్నరాష్ట్రంలో 1,83,171 టన్నుల బియ్యం నిల్వ వున్నవి. ఆ క్రిందటి వారంలో 1,87,3 1 టన్నులు నిల్వ వున్నవి.

డిసెంబర్ తొమ్మిదవ తేదీని చెన్నపురిలో 7,006 టన్నుల బియ్యం నిల్వవున్నవి. ఈ కోటా 23 రోజులకు మాత్రమే సరిపోతుంది.

"పరులకు సహాయపడినప్పుడే మన చదువు సార్థకం"

19 వ ఆంధ్రరాష్ట్ర మహిళాసభలో అధ్యక్షురాలు శ్రీమతి కొండా పార్వతీదేవిగారి హెచ్చరిక

కాకినాడ, డిశెంబర్ 8—

డిసెంబర్ 4, 6 తేదీలలో కాకినాడలో జరిగిన 19 వ ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభలకు అధ్యక్షత వహించిన శ్రీమతి కొండా పార్వతీదేవిగారు తమ ఉపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు:

"మహాత్ముని దివ్య బోధలను మనం అక్షరాల ఆచరించినప్పుడే ప్రయోజనం కలుగగలదుగాని కేవలం విగ్రహ ప్రతిష్ఠాపనలవల్ల లాభంలేదు.

"జనసంఖ్యయందును, విస్తీర్ణమునందును, స్వయంపోషకత్వమునందును ఏ యితర రాష్ట్రములకు తీసిపోని మన రాష్ట్రం విభజన గాకుండుట విచారకరము. పంజాబు బీహార్, బెంగాలు, సింధు, సంయుక్తరాష్ట్రము, ఒరిస్సాలు ప్రత్యేకముగ నుండుటవలన కేంద్రప్రభుత్వమునకేమి ముప్పు వాటిల్లినది? ఆంధ్రరాష్ట్రమును ప్రత్యేకించుటవలన ఏమి నష్టము కలుగునో తెలియకున్నది. ఇకనైనను రాష్ట్ర ప్రత్యేకతను గురించిన వాదవివాదములు విడనాడి రాష్ట్రవిభజనకు ప్రభుత్వమువారు పూనుకొనుట న్యాయము ఆంధ్రులమందరము ఐక్యముతో సత్వర ప్రత్యేకరాష్ట్రస్థాపనకై ఆందోళన గావించి సఫలమనోరథుల మయ్యెదము గాక!

"జాతీయ ప్రభుత్వమువలననైనను మనకు కావలసిన హక్కులకొరకై ఆందోళన చేసినకాని పొందలేకున్నామని స్పష్టముగుచున్నది".

శిశు పోషణను గురించి ప్రసంగిస్తూ ఆమె యిలా అన్నారు:

"బిడ్డలశిక్షణ చాలా ముఖ్యమైనది బిడ్డ గర్భితమైన కొన్నిశక్తులతో పుట్టును. అట్టిశక్తులను సక్రమమార్గమున ఉపయోగించునట్లు చేసే బాధ్యత తల్లితండ్రులది; ఉపాధ్యాయులది. ఏ బిడ్డకు ఏ విషయమందు అభిరుచి కలదో తెలుసుకొని ఆ విషయమందు శిక్షణ యిచ్చిన మంచి అభివృద్ధికి వచ్చుటకు అవకాశము కలుగును మానసిక శాస్త్రమును బాగుగ తెలిసిన వారి అధీనమందు బిడ్డలనుంచుట అవసరము. అందులకై శిశుశిక్షణాలయములు (నర్సరీస్కూళ్లు) స్థాపించుట అవసరము.

"ఇట్టి సంస్థలను మన ప్రాంతంలోకూడా స్థాపించుటకు ప్రయత్నించవలసి వున్నది. జిల్లా కార్యదర్శినులు తగుశ్రద్ధ తీసుకొని మనరాష్ట్రములో మిన్నయగు కార్యక్రమము నడిపించుటకు పూనుకొనవలెనని కోరుచున్నాను.

"మనదేశము సంపూర్ణ స్వాతంత్ర్యము పొందినది గాన, ఇతర దేశముల తోడ సమాన ప్రతిపత్తి పొందుటయేగాక, అంతర్జాతీయ మైత్రి కలిగియుండుటయు అత్యవసరము. ఆయాదేశముల సంస్కృతి, సాహిత్యము, నూతన శాస్త్రవిజ్ఞానము, ఆర్థికాభివృద్ధి సాధనములు, వైద్యవిద్యా సంశోధనలు, మొదలగు వాటియందు పరిపూర్ణజ్ఞానము లభింపజేయుటకు తగిన సాధనముల నేర్పరచుటయు, మన భారతసంస్కృతియందలి ఔన్నత్యమును, మన తాత్విక సిద్ధాంతముల అపూర్వ విజ్ఞానము పరదేశముల వ్యాపింపజేయుటయును, ఇట్లాంటొరుల ఔన్నత్యమును గుర్తించి మైత్రిని నెలకొల్పుటయు అవసరము.

"సర్వమానవ సౌభ్రాతృత్వము విశ్వప్రేమ ప్రపంచమందు వ్యాపింపజేయుట మన ధర్మమైయున్నది.

"ఏజాతి నాగరికతనైనను తెలుసుకొనుటకు ఆజాతి స్త్రీల ఔన్నత్యమే మానదండమైయున్నది. దేశమందలి స్త్రీలు విజ్ఞానవతులు, సమర్థులు అయిననేగాని జాతియాభివృద్ధి కలుగ జాలదు. ముఖ్యముగ విద్యావతులగు స్త్రీలుతోటి సోదరీల అభ్యుదయమునకై పూనుకొనవలెను పూర్వమున గురుకులములనుండి విద్య పరిపూర్తి చేసుకొని గృహములకేగనున్న విద్యార్థులకు గురువులు.

"కళాశాలలయందు డిగ్రీలు పొందగనే తమ కర్తవ్యము పూర్తిఅయినట్లు విద్యాధికులు తలంచరాదు. జీవించినన్నాళ్ళు క్రొత్తవిషయముల నేర్చుకొనుటయు, ఇతరులకు బోధించుటయు ధర్మము ను విషయము మరచుచున్నారు. విద్యావతులగు సోదరీలు సంవత్సరమునకు నలుగురికైన చదువను, వ్రాయను నేర్పుటకు పూనుకొనియు, ధనవంతులగువారు తమ శక్తికొలది ప్రతిసంవత్సరము నీవారికి అన్నవస్త్రముల కొరతను తీర్చుటకు తోడ్పడియు, దేశకల్యాణమునకు సహాయభూతుల సుదురుగాక యని కోరుచున్నాను."

శ్రీమతి రత్నమాంబగారికి శ్రీమతి ఊర్మిళ మెహతా సమాధానం

ఈ మహాసభను ప్రారంభించడానికి అఖిలభారత మహిళాసభ కార్యదర్శిని శ్రీమతి ఊర్మిళా మెహతా వస్తారని విని, శ్రీమతి ఈడుపుగంటి రత్నమాంబగారు ఆమెకు తంతి యిచ్చారు. దానికి శ్రీమతి ఊర్మిళ మెహతా దిగువ సమాధానమంపారు:

"మీ తంతి అందినది. నేను మహాసభకు వస్తానని ముందు ఒప్పుకున్నమాట నిజమే. నేను వచ్చినట్టయితే. మొదట మిమ్మ కలుసుకుని తర్వాతనే సభకు వెళ్ళేదానను. ఈ సభ అఖిలభారత స్త్రీయమైనదని ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ ప్రతినిధిగా మీరు చెప్పిన తర్వాత, ఆ సభకు నేను హాజరు కారాదని అనుకుంటున్నాను."

మద్రాసు, డిశెంబర్ 10.

చెన్నపురిలో విద్యాలయాలకు, ఇతర సంస్థలకు ప్రభుత్వం 1946-1947 ఆర్థికసంవత్సరంలో 12,575 రూపాయలను విరాళంగా ఇచ్చింది.

కాశ్మీర్ కొండలు మొదలు కన్యాకుమారి అగ్రంవరకు

గడచిన వారంరోజుల ముఖ్య సంఘటనల చిత్రావళి



పూంఛ్ యోధుడు బ్రిగేడియర్ ప్రీతంసింగ్ ఏడాదిపాటు శత్రువును 'ఓదే రహో' అని అవరోధించిన వీరుడు. క్రిందటి నెలలోనే ఇతని దళం స్థానే కొత్త దళాలు వెళ్ళాయి



మద్రాసుకు కొత్త షెరీఫ్‌గా ఎన్నుకోబడిన శ్రీ కె. ఎం. కొఠారీ



ఇండియా ప్రభుత్వం విదేశాంగ, కామన్‌వెల్త్ వ్యవహారాలశాఖకు డిప్యూటీ మంత్రిగా నియమించబడిన డాక్టర్ బి. వి. కేస్కార్‌చే న్యూఢిల్లీలో గవర్నమెంట్ హౌస్‌లో పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ ప్రభృతుల సమక్షంలో ఇటీవల గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు ప్రమాణం చేయించినప్పటి దృశ్యం



రాయల్ ఇండియన్ నౌకాదళకార్యాల యాధ్యక్షుడుగా ఇటీవల నియమించబడిన కమ్మొడోర్ హెచ్. డ్రూ, సి. బి. ఇ. డి. ఎస్. సి.



ఇటీవల గ్వాలియర్‌కు వెళ్ళిన సందర్భంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ మాల్వా యూనియన్ రాజప్రముఖుడైన గ్వాలియర్ మహారాజాతో సంభాషిస్తున్న దృశ్యం





ప్రస్తుతం న్యూఢిల్లీలో సాగుతున్న ఇండో-పాకిస్తాన్ సమావేశంలో పాల్గొంటున్న ఉభయప్రభుత్వ ప్రతినిధివర్గాల నాయకులు శ్రీ కె. గోపాలస్వామి అయ్యంగార్, మిస్టర్ గులామ్ మహమ్మద్

(ఎడమవైపు చిత్రం) ఇటీవల ఇండియా ప్రభుత్వం ప్రచురణ, బ్రాడ్కాస్టింగ్‌శాఖ డిప్యూటీ మంత్రిగా నియమించబడిన శ్రీ ఆర్. ఆర్. దివాకర్‌ను అభినందిస్తున్న శ్రీ కామరాజనాడార్



ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతిమను నిర్మిస్తున్న డచ్ శిల్పకారిణి మిసెస్ క్లారాక్వీన్



ఇటీవల అన్నామలై యూనివర్సిటీ పట్టప్రదానోత్సవ సందర్భంలో తీసిన ఛాయాచిత్రం. పటంలో మద్రాస్ గవర్నర్ (యూనివర్సిటీ ఛాన్సలర్), భావనగర్ మహారాజీ, స్నాతకోపన్యాసం చేసిన జస్టిస్ పి. వి. రాజమన్నార్, ప్రో ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్ ప్రభృతులు కలరు



మాల్వా యూనియన్ అసెంబ్లీ సమావేశాలను గ్వాలియర్‌లో డిసెంబర్ 4 వ తేదీని సర్దార్ పటేల్ ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం



యూగోస్లావ్ వాణిజ్య రాయబారులు ఇటీవల న్యూఢిల్లీలో ఇండియా ప్రభుత్వ ప్రతినిధులతో రాయబారాలు సాగించడానికి వచ్చినప్పుడు తీసిన ఛాయాచిత్రం



తిరువాన్కూరు సంస్థాన సైన్యాధ్యక్షుడు, తిరువాన్కూరు మహారాజా ఇటీవల త్రివేండ్రంలో సెంట్ జార్జి కోటను సందర్శిస్తూ అక్కడి తిరువాన్కూరు సైనికులు ఆయనకు సైనికవందనం సమర్పిస్తున్న దృశ్యం

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 294
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
13-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

భాషాప్రయుక్త రాష్ట్రాలు: ధార్ కమిటీ నివేదిక నేడే

న్యూఢిల్లీ, డిసెంబర్ 11—

శ్రీ యస్. కె. ధార్ అధ్యక్షతన రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడిచే నియమింపబడిన భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సమస్యా పరిశీలన సంఘం నివేదిక డిసెంబర్ 13 వ తేదీ సోమవారం మధ్యాహ్నం పలహారాలకు రాజ్యాంగపరిషత్తు సభ్యులు లేచే ముందు సభ్యులందరికీ పంచిపెట్టబడగలదని అధికార ప్రకటన వెలువడింది.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేటి ఉదయం రెండు గంటలసేపు సమావేశమై జయపూర్ కాంగ్రెస్‌లో ప్రతిపాదింపవలసిన తీర్మానాలను కొన్నిటిని ఆమోదించింది.

నేటి ఉదయం ఆమోదింపబడిన తీర్మానాలలో కాంగ్రెస్ లక్ష్యాల నిర్వచన, అంతర్జాతీయవిధానం దక్షిణ ఆఫ్రికా సమస్య, కాశ్మీర సమస్య, ఇతర సమస్యలకు సంబంధించిన తీర్మానాలున్నవి.

నేటి మధ్యాహ్నంకూడా వర్కింగ్ కమిటీ సమావేశం జరుగుతుంది.

మార్షల్ చాంగ్ కై-షేక్‌కు అమెరికా హెచ్చరిక

కమ్యూనిస్టులతో రాజీ చేసుకోనక తప్పదని

వాషింగ్టన్ సూచన

షాంగ్‌హై, డిసెంబర్ 11—

చైనీస్ కమ్యూనిస్టులతో శాంతి ఒడంబడిక చేసుకొనే నిమిత్తం రాయబారాలు ప్రారంభించ వలసినదిగా యునైటెడ్ స్టేట్స్ జనరలిజ్మో చాంగ్ కై-షేక్‌ను తీవ్రంగా ఒత్తిడి పెడుతున్నదని షాంగ్‌హైలోని అభిజ్ఞ రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

కొత్త మంత్రివర్గ స్థాపనకై పెక్కు రోజులుగా డాక్టర్ సన్‌ఫో సాగిస్తున్న ప్రయత్నాలు ఎటూ తెగక, తుదకు ఆతడు తాత్కాలిక ప్రభుత్వానికి నాయకుడుగా వుండడమా లేక, కమ్యూనిస్టులతో రాజీ చర్చలకు యత్నించదగు అధికారాలు గల నూతన ప్రభుత్వానికి ప్రధానిగా వుండడమా అని ప్రశ్నించే పరిస్థితికి దిగజారారు.

కమ్యూనిస్టులతో సమాధాన పడవలసినదిగా వాషింగ్టన్‌లో ఇప్పుడు మకాం చేస్తున్న మడాం చాంగ్ కై షేక్ ద్వారాను నాన్‌కింగ్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ లైటన్ స్టూవార్డ్ ద్వారాను యునైటెడ్ స్టేట్స్ చైనీస్ ప్రభుత్వాన్ని ఒత్తిడి పెడుతున్నదని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

... వార్తలపై వ్యాఖ్యానించడానికి వైట్‌హౌస్ నిరాకరించింది.

మడాం చాంగ్ కై-షేక్ వాదాన్ని ప్రెసిడెంట్ ట్రూమన్ శ్రద్ధగా, సానుభూతి భావంతో విన్నా దనడంవల్ల ఆమె చెప్పినట్లు 300 కోట్ల డాలర్ల యుద్ధ సహాయానికి, సైనిక సలహాదారులను పంపడానికి ఆమోదించడానికి ...

... చైనీస్ రాయబార కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

కమ్యూనిస్టులతో ఏదో ఒకవిధంగా ఒడంబడిక చేసుకోవడమే చాంగ్ కై-షేక్ ప్రభుత్వానికి మేలుకాగలదనీ, కమ్యూనిస్టు ప్రాబల్యంగల ప్రభుత్వస్థాపన అయినా ఉత్తమ పరిష్కార మార్గంకాగలదనీ కూడా వీరు అన్నారు.

ఇండియన్ ఇంజనీర్ల పర్యటన కార్యక్రమం

రామపాదసాగర్, తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాలలో

న్యూఢిల్లీ, డిసెంబర్ 11—

మద్రాసు, మైసూరు, బొంబాయిలలోని హైడ్రో ఎలెక్ట్రిక్ వర్క్స్, ప్రాజెక్టులు, ఇరిగేషన్ శాఖల పరిశీలనకుగాను ఈ నెలాఖరున ఇండియాలోని అన్ని ప్రాంతాలనుండి వందమంది ప్రముఖ ఇంజనీర్లు స్పెషల్ రైలులో బయలుదేరతారు. వీరంతా ముందుగా నాగపూర్‌లో సమావేశమై తరువాత పై ప్రాంతాలలో పదిహేను రోజులపాటు పర్యటన చేస్తారు.

ప్రయివేటు కంపెనీల ఇంజనీర్లు కాక, కేంద్ర ప్రభుత్వం ఇంజనీర్లుకూడా వీరిలో వుంటారు. సెంట్రల్ ఇరిగేషన్ బోర్డువారు ఈ పర్యటనను ఏర్పాటు చేశారు. ...

... చేస్తారు.

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ మద్రాసు రాష్ట్రీయసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. రామనాథన్ నేడు తనపదవికి రాజీనామా ఇచ్చాడు.

జనరల్ అసెంబ్లీ చర్చలు

పన్నెండువారాలు జరిగిన పారిస్ సమావేశం సాధించిన స్వల్పఫలితాలపై ప్రతినిధుల అసంతృప్తి

సమావేశం ముగించాలని అధ్యక్షుడు కోరినా కొరియస్ సమస్యపై మాత్రం చర్చల సాగుదల

పారిస్, డిసెంబర్ 12—

గత రాత్రి కొరియా సమస్యపై చర్చ పూర్తి కాకపోవడంచేత, నేడు కూడా జరిగింది. అధ్యక్షుడు డాక్టర్ ఇవాట్ నిన్ననే సభ ముగించాలని హెచ్చరించినా సభ్యులు వినక, కొరియా సమస్యపై చర్చసాగించి, నిన్నటితో సభ ముగియగలదనుకున్న ప్రపంచానికి ఆశ్చర్యం కలిగించారు.

జనరల్ అసెంబ్లీ చర్చలలో ప్రతినిధులు ఉపన్యాసాలతో మొత్తం అయిదు కోట్ల పదాలు పలికారు.

... వహించింది దాని ఖర్చులు బ్రిటన్ ఎక్కువగా భరించింది.

జనరల్ అసెంబ్లీ సెక్రటేరియట్‌లో పని చెయ్యడానికి బ్రిటన్ 85 మంది ఉద్యోగులను ఇచ్చింది. జనరల్ అసెంబ్లీ పత్రాలు ముద్రించుటకు స్కాండినేవియా ఏడుకోట్ల కాగితాలను సప్లయి చేసింది. ఈ పత్రాల కాపీలను తయారు చెయ్యడానికి ఒక బ్రిటిష్ కంపెనీ యంత్రాల్ని ఇచ్చింది.

జనరల్ అసెంబ్లీ సమావేశం మొత్తంమీద సంతృప్తికరంగానే జరిగిందని ఐర్లాండ్ ప్రతినిధి ...

"అగ్రరాజ్యాలమధ్య వివాదాలే ఈ సమావేశం చర్చలలో మిగిలిన సమస్యలు వెనకబడిపోవడానికి కారణం. అయినా కొంతఫలితం కనిపించింది. కొన్ని సంవత్సరాలు సంభాషణలు జరిగినప్పటికి పరిష్కారం కాజాలని సమస్యల్ని కొన్నివారాల చర్చలలో మిత్రరాజ్యాలు పరిష్కరించ గలవని ఎవరూ అనుకోనక్కరలేదు."

ఇండొనీసియన్ రిపబ్లిక్‌తో సమాధానం అసాధ్యమట

సంభాషణలు తెగిపోయినవని డచ్ ప్రభుత్వం ప్రకటన

హేగ్, డిసెంబర్ 11—

మూడు సంవత్సరాలుగా ఇండొనీసియాతో పరిష్కారం కాకుండా వున్న సమస్య సందర్భంగా డచ్ సంభాషణలు పూర్తిగా తెగిపోయినవని నేడు అధికార రీత్యా అంగీకరించబడింది.

"ఇండొనీసియన్ రిపబ్లిక్‌తో సమాధానం కుదరడం అసాధ్యం" అని నేడు వెలువడిన డచ్ అధికార ప్రకటనలో తెల్పబడింది.

ఇంకా ఈ క్రింది విధంగా ప్రకటించబడింది:

"యుద్ధ విరమణ సంధి సందర్భంగా ఇండొనీసియన్ రిపబ్లిక్ తనధోరణి మార్చుకొనక ...

... నీసియా తాత్కాలిక ప్రభుత్వస్థాపన సందర్భంగా ఈ సంభాషణలను పురస్కరించుకొని ఎంత మాత్రం విలంబనం చెయ్యరాదని డచ్ ప్రభుత్వం నిర్ణయించుకున్నది."

ఇండొనీసియా నుండి డచ్ అమాత్యరాయబార వర్గంవారు తిరిగి వచ్చిన పిమ్మట, డచ్ ప్రభుత్వ నిర్ణయాన్ని మిత్రరాజ్య సమితి మధ్యవర్తిత్వ సంఘంవారికి తెల్పవలసిందని ...

... "తాత్కాలిక ప్రభుత్వంలో ఇండొనీసియన్ రిపబ్లిక్ చేరడానికి అవకాశం ఇవ్వబడింది. ఇండొనీసియన్ రిపబ్లిక్ యుద్ధవిరమణ సంధిని గాని, రెన్‌విల్లీ ఒడంబడికను గాని శిరసావహించ లేదని ఇప్పుడు విస్పష్టమే. అందుచేత, ఇండొ...

... సంతరించబడుతున్నది.

డచ్ నిర్ణయంగురించి యోచించడానికి మధ్యవర్తిత్వ సంఘంవారు నేడు సమావేశమయ్యారు. భద్రతాసంఘంవారికి పంపవలసిన నివేదికను తయారు చేస్తున్నారట. దానిప్రకారం భద్రతా సంఘంలో ఇండొనీసియా సమస్యపై కొత్తగా చర్చలు జరగగలవని తెలుస్తున్నది.

పోస్ట్, టెలిగ్రాఫ్ పనివారల వాంఛితాలు

శ్రీ జయప్రకాశ్ నాయకత్వాన ప్రధాని నెహ్రూవద్దకు రాయబారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11—

పోస్టు పనివారల యూనియన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వం క్రింద పోస్టు, టెలిగ్రాఫ్ వర్తుల సంయుక్త రాయబార వర్గమొకటి ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను నేటి సాయంత్రం కలిసికొన్నది.

రాయబార వర్గం ప్రధాని నెహ్రూకు క్రింద పేర్కొనబడిన అయిదు వాంఛితాలను తెలియచేసింది. కరువు భత్యం హెచ్చించాలి, తాత్కాలిక ఉద్యోగులను ఖాయం చెయ్యాలి; ...

... శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి ప్రకటన చేస్తూ తాను అఖిలయిండియా రైల్వే పనివారల ఫెడరేషన్ అధ్యక్షుని హోదాలో ప్రధాని పండిట్ నెహ్రూను కలిసికొనలేదనీ పత్రికలలో ఆవిధంగా ప్రకటించబడినవార్త సత్య విదూరమనీ పేర్కొన్నాడు.

చైనా ప్రభుత్వసేనల కటకట

అన్హ్వీ, హొనాన్, కియాంగ్సూ రాష్ట్రాలలో చక్రబంధంలో చిక్కిన వారికి ఆహారపదార్థాల కొరత

షాంగ్‌హై, డిసెంబర్ 11—

అన్హ్వీ, హొనాన్, కియాంగ్సూ రాష్ట్రాలలో కమ్యూనిస్టులచే చుట్టు ముట్టబడిన మూడు చైనీస్ ప్రభుత్వ సైనిక దళాలు ఆహార సరఫరాలకై కటకటలాడుతున్నవని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇది తెలుసుకొన్న కమ్యూనిస్టు సేనలు సంఘర్షణకు తలపడకుండా ముట్టడిని మాత్రమే కొనసాగిస్తున్నవి.

షుజోలో చిక్కుపడ్డ సైన్యం సహాయంకోసంవచ్చి, తాముకూడా చక్రబంధంలో ఇరుకుకొన్న 12 వ ప్రభుత్వ సైన్యానికి ఇక ఆరు రోజులకు సరిపడే ఆహారం వుండట.

జనరల్ హూ హాంగ్ సైన్యాలకు తోడ్పడడం ...

విజయప్రభుత్వానికి ప్రయత్నాలు

వ్యాఖ్యానికి వైట్‌హౌస్ నిరాకరణ

కలకత్తాకు హాఫ్‌మన్ రాక

తాజా వార్తలు

ఆహారంలో స్వయం సమృద్ధి

తక్షణ సాధన అత్యవసరమని శ్రీ జయరాందాస్ ఉద్బోధ

అధికాహారోత్పత్తికి కృషిచేయవలసిందిగా రాష్ట్రీయ, సంస్థాన ప్రభుత్వాలకు హెచ్చరిక

బొంబాయి, డిసెంబర్ 11—

ఆహార పదార్థాల విషయంలో ఇండియాను ఏ అయిదు సంవత్సరాల లోపుగానో స్వయంసమృద్ధం చెయ్యడానికి ఏకాగ్రతతో కృషి చెయ్యవలసిందనీ, తిండిగింజల కొరకు నానాదేశాల వెంట జోలికట్టుకొని తిరిగే దైన్యాన్ని ఇండియాకు తప్పించవలసిందనీ ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్ రాష్ట్రీ, సంస్థాన ప్రభుత్వాలకు నేడొక విజ్ఞప్తి చేశారు.

... అన్నింటినీ దేశావసరాలకు ఇట్టి సమన్వయపరచాలి. అట్టి కార్యక్రమం నిర్వర్తించబడేవరకు మనం కొన్ని విషయాలను గమనించవలసి

(మిగతా 2 వ పేజీలో)

గోష్ఠి విద్యాలయము
(Goshti Cultural College)

CIVICS

Principal Kalodaya, Brodipet, Guntur.

ప్రకటన

టెండర్ నోటీసు

నేపాల్ లోయలలో అమెరికన్ నిపుణుల పర్యటన

కాట్మండులో 200 మంది అరెస్టు

కామన్‌వెల్త్ రాజ్యాల అనుబంధం

ప్రణాళికలో తుపాతులను విపరించడానికి బ్రిటన్ వైముఖ్యం?

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిశెంబర్ 11—

గత అక్టోబర్ నెలలో లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ సభలో కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధం గురించి తయారుచేయబడిన ప్రణాళికలో ఇండియా పౌరులకు ద్వంద్వ పౌరసత్వం చేకూర్చగల క్లాజును గురించి వివరణ కోరుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం వ్రాసిన లేఖకు సంతృప్తికరమైన సమాధానం రానట్లు అభిజ్ఞవర్గాలవారిద్వారా తెలుస్తున్నది.

కామన్‌వెల్త్ రాజ్యాల పౌరులందరికి, కామన్‌వెల్త్‌లోని అన్ని రాజ్యాలలోను పౌరసత్వం చేకూరడానికి, ఇందుమూలంగా వర్తక, వాణిజ్యాలలో అన్ని దేశాలలోను కామన్‌వెల్త్ దేశాల పౌరులకు సమానంగా హక్కులు, వసతులు చేకూరడానికి ఈ క్లాజు దోహదమిస్తున్నది.

క్రిస్టమస్ నాటికి ప్రకటన

ఐర్లెండ్ రిపబ్లిక్ బిల్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయం

పురోభివృద్ధికిగల అవకాశాల వివరణ

వైస్‌ఛాన్సలర్ డాక్టర్ సి. ఆర్. రెడ్డి ఉపన్యాసం

విశాఖపట్నం, డిశెంబర్ 11—

"కిందటి సంవత్సరం నేనిక్కడ మాట్లాడుతూ దేశానికి ముందుముందు చాలా గడ్డు రోజులు రానున్నవని చెప్పాను. ఈనాటికి కూడా మన మింకా ప్రమాదావస్థను దాటలేదు.

గత సంవత్సరం సమీక్ష

విశ్వవిద్యాలయాల పరిషత్తు

అరవిందునికి డాక్టర్ రెడ్డి జోహార్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

నూతన పట్టభద్రులకు మద్రాసు గవర్నర్ హితబోధ

(మన విలేఖరి)

వాల్తేరు, డిశెంబర్ 12—

ఆంధ్ర విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవానికి మద్రాసు గవర్నరు ఆంధ్రా యూనివర్సిటీ ఛాన్సలర్ భావనగర్ మహారాజా అధ్యక్షత వహించారు.

పాట్నా విద్యార్థుల సమ్మె

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

బొంబాయి, డిశెంబర్ 12—

రష్యాలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ లండన్‌నుంచి విమానంమీద నిన్న ఇక్కడకు వచ్చింది. నేటిఉదయం ఇక్కడనుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళింది.

1వ పేజీ తరువాయి

ఫుంటుంది. వ్యవసాయ యోగ్యమైన భూములెన్నో సాగులేక బంజరుగా పడివున్నవనే విషయాన్ని మనం ముఖ్యంగా గమనించవలసి వున్నది.

"ప్రస్తుతానికి ఈ భూములను చదునుచేసి, సేద్యం చెయ్యడంతప్ప వేరే చెయ్యవలసిందిలేదు. రాష్ట్రీ ప్రభుత్వాలు యిచ్చిన అంచనాల ప్రకారం దాదాపు 6 కోట్ల ఎకరాలనుంచి 7 కోట్ల ఎకరాల వరకు బంజరు భూములు సాగులేకుండా పడివున్నవని తెలుస్తున్నది. వాటిలో సులభంగా వ్యవసాయ యోగ్యం కాగల భూములెన్నో ఇంకా అంచనాలు వెయ్యవలసివున్నది.

"ఒక నెలరోజులలోపలనే అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రతినిధులు ఇండియాకు రానున్నారు. అందువల్ల, ఇంత సువిశాలమైన క్షేత్రాలను సాగు చెయ్యడానికి అవసరమగు సాధన సంపత్తి వివరాలను రెండుమూడు వారాలలోనే మనం సేకరించవలసి వున్నది.

మానవ స్వత్వాల ప్రణాళిక

దక్షిణాఫ్రికా బలపరచదట

పారిస్, డిశెంబర్ 10—

మానవ స్వత్వాల ప్రణాళికపై నేడు జనరల్ అసెంబ్లీలో తిరిగి చర్చలు ప్రారంభంకాగా "రష్యాలో బానిసత్వం" లేకుండా చెయ్యవలసిందని రష్యాకు బ్రిటన్ విజ్ఞప్తి చేసింది.

మద్రాసు ప్రభుత్వానికి ప్రశంసలు

అంతర్జాతీయ ద్రవ్యనిధి డైరెక్టర్ బొంబాయి ఆగమనం

ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల సభలు

రాజకీయ ఉపసంఘం సమాలోచనల సంపూర్తి

న్యూఢిల్లీ, డిశెంబర్ 11—

ఇండియా, పాకిస్థాన్ డొమినియన్ ప్రతినిధుల సమావేశంలో నియమించబడిన రాజకీయ సంఘం చర్చలు నేడు పూర్తి అయినవని,

కాలినడి చర్చలపై ఇండియా ప్రభుత్వం ప్రకటన

"న్యాయశాఖ కమిటీ ఒకరవసారి సమావేశమయింది. రేపటి సమావేశంలో ఒక నిర్ణయానికిరాగల అవకాశాలు వున్నాయని తెలుస్తున్నది.

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ ద్వాదశి సోమవారం డిశెంబర్ 13-వ తేదీ

ద్వాదశి సా॥ 4-10 గంటలవరకు
భరణి నక్షత్రం రాత్రి 12-37 గంటలవరకు
వర్జ్యం: పగలు 9-28 నుండి 11-0 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు
[మంగళవారం, డిశెంబర్ 14]

విజయవాడ

357.1 మీటర్లు: ఉదయం 7 గంటలకు సుప్రభాతం (కీర్తనలు). 7-10 తెలుగులో వార్తలు. 7-20 గీతావళి: ఎం. వెంకటేశ్వర్లు. 7-30 గ్రామఫోను: సి. హెచ్. శివశంకరరావు.

మద్రాసు

కొరియా సమైక్యత

జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదనపై చర్చ

కొరియన్ విచారణ సంఘాన్ని రద్దు చెయ్యాలని రష్యన్ పట్టుదల

పారిస్, డిసెంబర్ 12—

జనరల్ అసెంబ్లి సమావేశాన్ని ఏ ప్రి ల్, 1వ తేదీకి వాయిదా వెయ్యాలని అధ్యక్షుడు డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ సూచించినప్పటికీ, నిన్న అర్ధరాత్రి వరకు కొరియన్ సమస్యగురించి చర్చించడం మొదలుపెట్టారు.

చర్చ ప్రారంభమైన మొదటి 75 నిమిషాలు యూక్రెయిన్ ప్రతినిధి డిమిట్రీ మాన్యూల్ స్కీ మాట్లాడుతూ, కొరియా విచారణ సంఘం తన విధిని సాగిస్తూ వుండాలనే ప్రతిపాదనను తాను ఎందుకు ప్రతిఘటిస్తున్నదీ కారణాన్ని వివరించారు.

కొరియా తాత్కాలిక విచారణ సంఘం స్థానే శాశ్వత సంఘాన్ని నెలకొల్పాలని. అది కొరియా సమైక్యతను సాధించి, మిత్రరాజ్య సైన్యాలు కొరియానుంచి విరమించేటట్లు చెయ్యడానికై కృషి జరపాలని తీర్మానంలో పేర్కొనబడ్డది.

...

దక్షిణ కొరియాకు ఆర్థిక సహాయం

అమెరికా చెయ్యడానికి సంసిద్ధం

వాషింగ్టన్, డిసెంబర్ 10—

...

...నుంచి రష్యన్ సైన్యాల నిర్గమనం

...

ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థిక సంఘం

ఆస్ట్రేలియాలో సమావేశాల పరిసమాప్తి

...

ఎకెనోర్ఫ్ దగ్గర టార్పెడో కేంద్రం

జర్మనుల వినతికి బ్రిటిష్ మిలిటరీ గవర్నర్ తిరస్కృతి

బెర్లిన్, డిసెంబర్ 10—

...

దక్షిణ అమెరికా రిపబ్లిక్ కోస్టారికాలో విప్లవం

నికరాగ్వానుంచి వందలాది సైనికులు వచ్చి రెండు సరిహద్దు నగరాలను ఆక్రమించుకొన్నారట

శాన్ జోస్ (కోస్టారికా), డిసెంబర్ 11—

మధ్య అమెరికన్ రిపబ్లిక్ కోస్టారికాపై నిన్న రాత్రి నికరాగ్వానుంచి ముట్టడి జరిగినట్లు ప్రకటించబడింది.

కోస్టారికా సైన్యం 25,000 చదరపు మైళ్లు.

విప్లవకారుల నాయకుడు కర్నల్ జాన్ టావియో అనీ. గత ఏప్రిల్‌లో కుడిపక్షంవారు విప్లవం జరపగా ఇతడు పారిపోయాడని తెలుస్తున్నది.

కోస్టారికా మంత్రివర్గం నేడు అత్యవసర సమావేశం జరిపింది.

కోస్టారికన్ సైనికులు సైన్యాలనుంచి వంపి వెయ్యబడి వారంరోజులయింది. వీరందరు తిరిగి సైన్యంలో చేరాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

నికరాగ్వానుంచి ముట్టడిజరిపిన సైనికులు కోస్టారికాలోని రెండు పట్టణాలను చేరారు.

కోస్టారికా అంతటా కర్ఫ్యూ ప్రకటించబడ్డది. ప్రెసిడెంట్ జోస్ ఫిగ్వెరీస్ సైనిక నాయకత్వాన్ని స్వీకరించాడు అప్పుడే 3,000 మంది సైనికులుగా చేరారు.

ముట్టడి జరిపినవారు 800 మంది. వీరు కోస్టారికాపై దక్షిణ దిశగా ముట్టడిసాగిస్తున్నారని వార్తలు వసున్నాయి.

పాలస్తీనా సమస్య:

బెర్నాడోట్ ప్రణాళికకు స్వస్తి

అమెరికా, ఫ్రాన్సు, టర్కీల ప్రతినిధులతో రాజీసంఘ నియామకానికి మిత్రరాజ్యసమితి నిర్ణయం

పారిస్, డిసెంబర్ 12—

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నిన్నరాత్రి ప్రొద్దుపోయేవరకు పాలస్తీనాపై చర్చలు జరిపి, యునైటెడ్ స్టేట్స్, ఫ్రాన్సు, టర్కీల ప్రతినిధులు రాజీసంఘంగా ఏర్పడి, శాంతిస్థాపనకు యత్నించాలని నిర్ణయించింది.

ఈ సందర్భంలో జనరల్ అసెంబ్లీ ఒక కొత్త తీర్మానాన్ని ఆమోదిస్తూ, కౌంట్ బెర్నాడోట్ ప్రతిపాదించిన కడపటి పథకాన్ని పూర్తిగా తిరస్కరించింది.

మూడు మాసాలుగా సాగించిన చర్చలను ముగిస్తూ జనరల్ అసెంబ్లీ ఆమోదించిన కొత్త తీర్మానానికి అనుకూలంగా 35 రాజ్యాలు, వ్యతిరేకంగా 15 రాజ్యాలు వోటుచేశాయి. ఎనిమది రాజ్యాలు తటస్థంగా వూరుకొన్నాయి.

రాజీ సంఘంలో ముగ్గురుగాక అయిదుగురు సభ్యులుగా వుండవలెనని సోవియెట్ ఉపవిదేశాంగ...

...

బ్రిటన్‌పై ఈజిప్టు పత్రికల విమర్శ

కైరో, డిసెంబర్ 10—

...

"టెలిఫాక్స్"

అమెరికాలో తంతివార్తలు పంపే నూతన సాధనం

న్యూయార్క్, డిసెంబర్ 10—

...

పాలస్తీనా భూమి: రాజుగా అబుల్లా గద్దె నెక్కగలడా?

ట్రాన్స్‌జోర్డాన్ పార్లమెంట్ ఆమోదించడమే ఇక తరువాయి

ఈజిప్ట్, సిరియా ప్రతినిధుల ఆగ్రహావేశాలు

అమ్మన్, డిసెంబర్ 11—

ట్రాన్స్‌జోర్డాన్ పార్లమెంట్ సోమవారంనాడు సమావేశమై నిర్ణయించే పక్షంలో అబ్దుల్లా ట్రాన్స్‌జోర్డాన్, పాలస్తీనాలకు రాజుగా ప్రకటించబడ గలడని ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు రాయిటర్ విలేఖరితో అన్నాడు.

డిసెంబర్ మొదటితేదీని జెరికోలో జరిగిన పాలస్తీనా-అరబ్ కాంగ్రెస్ పాలస్తీనా, ట్రాన్స్‌జోర్డాన్‌ల సమైక్యతను కోరుతూ చేసిన తీర్మానాన్ని ట్రాన్స్‌జోర్డాన్ మంత్రివర్గం నాలుగు రోజులక్రితం ఆమోదించింది.

జెరికో కాంగ్రెస్ నిర్ణయం చెల్లనేరదని ఈజిప్టు, సిరియాలు ప్రకటించాయి.

జెరికో సమావేశనిర్ణయాన్ని అబ్దులారాజు ఇంత తీవ్రంగా యోచిస్తాడని తాను భావించలేదని అరబ్‌లీగ్ సెక్రెటరీ జనరల్ అజ్జాంపాషా నేడు కెయిరోలో అన్నాడు.

జెరికో కాంగ్రెస్ నిర్ణయం విషయమై తన అభిప్రాయాన్ని తమతమ ప్రభుత్వాలకు తెలియ జేయడంకోసం ఫరూక్ రాజు నిన్న కెయిరోలోని ఇతర అరబ్‌రాజ్యాల రాయబారు లందరితోను సమావేశం జరిపాడని "అక్బర్ ఎల్ యోం" పత్రిక ప్రకటించింది.

"ఈజిప్షియన్ సైనికులు తమ రక్తాన్ని బలి యిచ్చినది పాలస్తీనాలోని జెరికో కాంగ్రెస్ చేతిలో పెట్టడంకోసం కాదు," అని ఫరూక్ రాజు వారితో అన్నాడట.

"జెరికో కాంగ్రెస్ అరబ్ ఐకమత్యాన్ని భంగపుచ్చినది. పాలస్తీనా విమోచనానికై అరబ్ రాజ్యాలు ఏసూత్రాలనైతే ఆమోదించినవో వాటికే ఈజిప్షియన్ ప్రభుత్వం కట్టుబడివుంటుంది" అని కూడా ఫరూక్‌రాజు అన్నాడట.

అరబ్‌ల గొరిల్లపైనే యూదురాజ్య నిర్మాణం

ట్రిగ్వీలీకి సిరియా అధ్యక్షుని వినతి

డమాస్కస్, డిసెంబర్ 11—

పాలస్తీనాలో యూదు రాజ్యస్థాపనకు అవకాశమిచ్చి అనర్థకర పరిణామాలకు అవకాశమీయ వలదని సిరియా అధ్యక్షుడు నేడు మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వీలీకి ఒక విజ్ఞాపన చేశారు.

...అరబ్ గృహాల శిథిలాల మాత్రమే పునాది కాగలవు" అని కూడా సిరియా అధ్యక్షుడు హెచ్చరించారు.

గాంధీజీ హత్య జరిగిననాడు నారాయణ ఆప్టే ఢిల్లీలో లేడని ప్లీడర్ మిస్టర్ మెంగ్లీ వాదన

న్యూ ఢిల్లీ, డిసెంబరు 11—

గాంధీజీ హత్యాభియోగ విచారణలో ఆప్టే ప్లీడరు మిస్టర్ మెంగ్లీ నేడుకూడా తన అర్గ్యుమెంట్సు చెప్పారు. జనవరి 30, 31 తేదీలలో ఆప్టే బొంబాయిలో వున్నాడని ఋజువు చేయ డానికి తగినన్ని ఆధారాలు రికార్డులలోవున్నవని. కనక ఆప్టే స్వంతంగా సాక్షులను పిలిపించవల సిన అవసరంలేదని అన్నాడు. ఆప్టే నిర్దోషి అని రైల్వే టిక్కట్లు టెలిగ్రాఫ్ రసీదులు, ఫిబ్రవరి 14వ తేదీన ఆప్టే అరెస్టుచేయబడినప్పుడు అందిన ఒకలేఖ ఋజువుచేస్తున్నవని మిస్టర్ మెంగ్లీ వివరించారు.

...24 వరకు మారుపేర్లతో వున్నట్టు సాక్ష్యంవున్న దని వివరిస్తూ, 24 మధ్యాహ్నంనుంచి 27 వరకు ఎల్ఫిన్‌స్టన్ హోటలులో వున్నామనికూడా ఆప్టే చెప్పారుకదా అన్నారు.

గాంధీజీ ప్రార్థన సమావేశందగ్గర వ్యతిరేక ప్రదర్శనాలు జరపడానికి కావలసిన వాలంటీర్లను సేకరించడానికే గోడ్సే, ఆప్టేలు డాక్టర్ పర్చూరే దగ్గరకు వెళ్ళారని తెలియజేస్తూ, పూనా, బొంబాయిలలో తగినంతమంది వాలంటీర్లు లేకపోవ డమే దానికి కారణం అని తెలియజేశారు. వీరికోసం వారు గ్వాలియర్‌వరకు వెళ్ళవలసిన అవసరంలేదని తెలియజేశారు.

...

"ప్రజల మన్నన పొందండి"

పోలీసులకు సర్దార్ పటేల్ హెచ్చరిక

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 12—

...

జాతి నిర్మూలన నిరోధక సంధి

జనరల్ అసెంబ్లీ ఆమోదం

పారిస్, డిసెంబర్ 10—

జాతి నిర్మూలన నిరోధం సందర్భంగా మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీవారు నిన్న పది కొండు సూత్రాల సంధిని ఆమోదించారు.

ఈ సంధి పత్రంపై ఇప్పటిన్ని దేశాలవారు సంతకాలు పెట్టవచ్చు.

జాతి, మత, వర్ణ విభేదాల మూలంగాగాని, ఏ యితర కారణాలచేతగాని, ఒకరినొకరు చంపుకో రాదనీ, మానసికంగా ఒకరినొకరు బాధించుకో రాదనీ. ఒకరి జీవన పరిస్థితులను ఇంకొకరు బుద్ధిపూర్వకంగా ప్రమాదకరపరచరాదనీ, ఒక జాతివారిలో సంతాననిరోధానికై ఇంకొక జాతి వారు నిర్బంధాలు ప్రయోగించరాదనీ, ఒకరి పిల్లలను నిర్బంధంపై ఇంకొక జాతిలో కలిపి వెయ్యరాదనీ ముఖ్యగుణవి ఈ సంధిలోని సూత్రాలు.

ఆర్.ఎస్.ఎస్. అరెస్టులు

ఢిల్లీలో బాష్పవాయు ప్రయోగం

మద్రాసు, డిసెంబర్ 12—

ఆర్ ఎస్ ఎస్. తో సంబంధంవున్న 42 మందిని నేడు పోలీసులు అరెస్టుచేశారు. వీరిలో కొందరు మీటింగులు జరపడానికి ప్రయత్నించా రనీ, కొందరు కరపత్రాలు పంచిపెట్టారనీ. మరి కొందరు ఊరేగింపులు జరిపారని తెలుస్తున్నది.

నిన్న సాయంత్రం ట్రిప్లికేన్ బీచ్‌లో అరెస్టు చేయబడ్డ 40 మంది స్వయం సేవకులను డిసెంబర్ 24 వ తేదీ వరకు జైలులో వుంచాలని పోలీసు కమీషనర్ ఉత్తరువులు జారీచేశారు. వీరిలో ఒక డాక్టర్, కొందరు కాలేజి విద్యార్థులు, కొందరు షాపు గుమాస్తాలు వున్నారు.

ఆర్. యస్. యస్. కరపత్రాలను పంచిపెట్టా రని నేటి ఉదయం పోలీసులు మరొకరిని అరెస్టు చేశారు.

నిన్న సెంబూరులో అరెస్టు చేసిన వారి మాణిక్యం, మరి అనుగురిపై పోలీసులు నేడు ఛార్జిషీట్లు పెట్టారు. ఈ కేసు డిసెంబర్ 13 వ తేదీని విచారణ జరుగుతుంది.

...

"నా రాజకీయ జీవితంపై ముగ్గురి ప్రభావం"

పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11—

నేడిక్కడ బిర్లామందిరంలో స్థానిక సనాతన ధర్మసభవారిచే జరుపబడుతున్న గీతాజయంత్యుత్సవాలలో ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రసంగిస్తూ బుద్ధభగవానుని ధర్మసూత్రాలు, ఆచరణ యోగ్యమైన మహాత్ముని రాజకీయ విధానాలు, గీతాబోధలు తన రాజకీయ జీవితాన్ని తీర్చి దిద్దినవని ఉద్ఘాటించారు.

వైభవో పేతమైన గత చరిత్రవల్లనే, విదేశాలవారు వుత్తేజం పొందడానికి భారతదేశంపై చూపు నిగుడిస్తున్నారని చెబుతూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"మనదేశాన్ని తిరిగి అట్టి వున్నత స్థాయికి తీసికొనివెళ్ళి, సౌభాగ్య విలసితం చెయ్యవలసి వున్నది. భారత యువకులు సంకుచిత తత్వాలను అధిగమించాలి. ప్రాచీన భారతంనుంచి మనకు లభ్యమైన వరప్రసాదం భగవద్గీత. యువలందరు గీతాబోధలను అనుసరించాలి. నేడు నాయకులుగా వున్నవారి స్థానాలను వారే ఆక్రమించవలసి వున్నది. జనన మరణాలకు మానవుడు అతీతుడు కాడు కాని దేశంమాత్రం శాశ్వతంగా నిలిచి పోతుంది. మన ప్రజల రాజకీయ దృష్టిని విప్లవాత్మకంచేసి, తద్వారా దేశాన్ని సజీవం చెయ్యవలసిన బాధ్యత యువకులది."

ప్రారంభంలో అఖిలభారత సనాతన ధర్మసభ కార్యదర్శి శ్రీ గోస్వామి గణేశదత్తు ప్రధానికి స్వాగతం చెబుతూ, ప్రపంచంలో తనకు వున్నత ప్రతిపత్తిని కల్పించినందుకు భారతదేశం పండిట్ నెహ్రూకు కృతజ్ఞమై వుండగలదని వక్కాణించారు.

సందిరిలోపల పండిట్ నెహ్రూ వుపన్యసిస్తుండగా, ముగ్గురు యువకులు బయట ఒక గుంపును చేరదీసి "ఇంపీరియలిస్టు వ్యవస్థ నశించాలి" అని నినాదాలు చేశారు. పోలీసులు వారిని కస్టడీలోకి తీసికొన్నారు.

భోపాల్‌లో ప్రజామంత్రివర్గ స్థాపన

పండిట్ చతుర్‌నారాయణ్ మాలవ్యాకు ప్రధాని పదవి

భోపాల్, డిసెంబర్ 11—

భోపాల్‌లో ప్రజామంత్రివర్గ స్థాపన ప్రభుత్వ వ్యాయం జరిగినట్లు నేడు ప్రకటించబడిన ఒక పత్రికావార్త తెలుస్తున్నది. ఈ ప్రజామంత్రివర్గానికి, భోపాల్‌సంస్థాన కాంగ్రెస్‌కు చెందిన పండిట్ చతుర్ నారాయణ్ మాలవ్యా ప్రధాన మంత్రిగా నియమించబడినారు.

ఈ నూతన మంత్రివర్గం సంస్థానంలో వివిధ రాజకీయ పక్షాల మధ్య గత మార్చినెలలో జరిగిన ఒడంబడికకు అనుగుణంగా 1949 జనవరి 1 వ తేదీనుంచి పనిచేయడం ప్రారంభిస్తుంది.

జఫ్రుల్లాఖాన్ వప్పు అబద్ధాలు

లాయిక్ ఆలీ హయాములో కంటె ఇప్పుడే పరిస్థితులు బాగున్నవని నిజాం నవాబు విస్పష్ట ప్రకటన

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, డిసెంబర్ 11—

హైదరాబాద్‌లో పరిస్థితి రోజురోజుకు విషమిస్తున్నది కనుక, ఆ సమస్యను గురించి చర్చించడానికి తక్షణం భద్రతాసంఘ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సంఘాధ్యక్షునికి పాకిస్థాన్ ప్రతినిధి సర్ జఫ్రుల్లాఖాన్ వ్రాసిన లేఖను ఖండిస్తూ, లాయిక్ ఆలీ హయాములోకంటె హైదరాబాద్ సంస్థాన పరిస్థితి ఇప్పుడే చాలా బాగున్నదని మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురికి నిజాం నవాబు ఒక లేఖ వ్రాశారు.

లాయిక్ ఆలీ-మంత్రివర్గం హయాములో తుది రోజులలో ప్రభుత్వం విచ్ఛిన్నమైపోయిన దనడంలో అసత్యమేమీలేదనికూడా నిజాం నవాబు ఈ లేఖలో స్పష్టపరిచారు.

నేటి సాయంత్రం మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురికి నిజాంనవాబు పంపిన లేఖ పాఠమిది:—

"మై డియర్ ఫ్రెండ్, సర్ జఫ్రుల్లాఖాన్ హైదరాబాద్‌ను గురించి ఒక ప్రకటన చేస్తూ, సంస్థానంలో నానాటికి విషమిస్తున్న పరిస్థితిని నివారించడానికి తక్షణం తీసుకోవలసిన చర్యలను నిర్ణయించడానికిగాను వెంటనే సమావేశాన్ని జరపాలని భద్రతాసంఘాధ్యక్షునికి ఒక లేఖ వ్రాసినట్లుగా పత్రికలలో చూచి నేను చాలా ఆశ్చర్యపడ్డాను.

"నిజానికి కొన్నినెలల క్రితంకంటె నేడు పరిస్థితి చాలా బాగున్నది. నా సంస్థాన ప్రజలు ఇప్పుడు ప్రశాంతంగా జీవిస్తున్నారు.

"కిందటి మంత్రివర్గం హయాములో తుది రోజులలో ప్రభుత్వయంత్రం భగ్నమైపోయిన దనడం సందేహంలేదు కాని, ఇప్పుడు శాంతిని స్థాపించి, పరిస్థితిని అదుపులోనికి తేవడంతో మాత్రమేగాక, ప్రభుత్వకృషి అభ్యుదయకర మార్గాలలో జరగడానికి తగు మార్పులుచేసి, పరిపాలనా కార్యక్రమాన్నికూడా మిలిటరీ ప్రభుత్వం కడు సామర్థ్యంతో నిర్వహిస్తున్నది.

"ప్రస్తుత ప్రభుత్వం విశ్వాసికంగా, కడు సమర్థతతో కృషిచేస్తున్నదని సంస్థానంలోని అన్ని వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

"మిలిటరీ ప్రభుత్వం కృషివల్ల నా సంస్థాన ప్రజలు తిరిగి ఇప్పుడిప్పుడే మామూలుస్థితికి వస్తున్నారని నేను విశ్వసిస్తున్నాను. ఇందుకు చాలా సంతసిస్తున్నాను కూడా.

"అపోహలు కలిగించే విధంగా సర్ జఫ్రుల్లాఖాన్ ఇలాంటి ప్రకటన చేసినందుకు నేను చాలా చింతిస్తున్నాను.

భవదీయుడు, (సం) నిజాం.

ముస్లిములకు స్వామీజీ విజ్ఞప్తి

స్టేట్ కాంగ్రెస్‌లో చేరి దాని విధానాన్ని మార్చుకోవచ్చునని వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 10—

రాజకీయ స్వాతంత్ర్యం సాంఘికార్థిక స్వాతంత్ర్య సంపాదనకు సాధనం మాత్రమేనని స్వామి రామానందతీర్థ నేడు నారాయణగూడ మైదానంలో జరిగిన బహిరంగసభలో స్టేట్ కాంగ్రెస్ భావివిధానాన్ని గురించి వివరిస్తూ ఉద్ఘాటించారు.

హైదరాబాద్ సంస్థానంలో హిందూ రాజ్యాన్ని స్థాపించడం స్టేట్ కాంగ్రెస్ ఉద్దేశం కాదని, ముస్లిములు అత్యధిక సంఖ్యలో స్టేట్ కాంగ్రెస్‌లో చేరి తమ భావాలకు అనుగుణమైన విధానాన్ని అమలు పరచడానికి ప్రయత్నించవచ్చుననిఆయన అన్నారు.

హైదరాబాద్ ప్రజాసమూహాన్ని సంగ్రహంగా సమీక్షిస్తూ ఇండియన్ యూనియన్‌తో చేరిన ప్రజాస్వామిక హైదరాబాద్‌లో ఏ రూపంలోను మత దృష్టికి స్థానంలేదని అన్నారు.

"రాజకీయ బందీల విడుదల జరగాలి"

డాక్టర్ జయసూర్య నివేదిక

యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీదేవి కుమారుడు డాక్టర్ జయసూర్య నేడు మిలిటరీ గవర్నర్‌ను కలుసుకొని హైదరాబాద్ యువజనసంఘం తరపున ఒక నివేదిక సమర్పించారు.

సంస్థానంలోని వివిధ జైళ్ళలోను వున్న రాజకీయ బందీల నందరిని తక్షణం విడుదల చేయాలని ఈ నివేదికలో వివరించబడింది.

ఢిల్లీకి స్టేట్ కాంగ్రెస్ నాయకుల ప్రయాణం

విభేదాలను పరిష్కరించుకోడానికి ప్రయత్నం

(మన విలేఖరి)

హైదరాబాద్, డిసెంబర్ 11—

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ నాయకులు శాస్త్రి జి. యస్. మేల్కోటే, శ్రీ దిగంబరరావు బిందూ, శ్రీ మాడపాటి రామచంద్రరావుగారలు నేడు విమానంలో ఇక్కడినుంచి ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగార్లతో వీరు సంభాషిస్తారు. స్టేట్ కాంగ్రెస్ నుంచి కొందరు సభ్యులను బహిష్కరించవలసిన పరిస్థితి ఎలా ఏర్పడిందీ ఈ సందర్భంలో భారతనాయకులకు వీరు నివేదించగలరని, బహిష్కరించబడినవారు పోటీ కాంగ్రెసును స్థాపించిన విషయమై తమ అభిప్రాయాన్నికూడా వివరీకరించగలరని తెలుస్తున్నది.

భారత నాయకులతో సంభాషించిన పిమ్మట స్టేట్ కాంగ్రెసు నాయకులలో ఏమైక్యత సాధించేందుకుగాను కార్యవర్గం తమ కిచ్చిన సలహాలుగల పత్రాలనుకూడా వారు ఢిల్లీ తీసుకొనివెళ్ళినట్లు తెలుస్తున్నది.

వీరు ముగ్గురూ బయలుదేరి వెళ్ళేముందు, తమలో ప్రతి ఒక్కరం రాజీపడుకోడానికి సుముఖంగా వున్నామని, అయితే పోటీకాంగ్రెస్‌ను ముందుగా రద్దుచేయనిదే రాజీ అసంభవమని వీరిలో ఒకరు అన్నారు.

అదివరకు జరిగిన నిర్ణయం ప్రకారం నేడు స్వామి రామానందతీర్థ ఢిల్లీ వెళ్ళవలసింది. కాని, ఆయనకు సుస్తీ చేయుటంచేత, ఈ విషయం అత్యంత ముఖ్యమైనది కావడంచేత ఆయన బదులు వీరు ముగ్గురూ ఢిల్లీవెళ్లారు. వారి రాయబారం సఫలమైతే స్టేట్ కాంగ్రెసు నాయకులు తిరిగి సమైక్యం కావచ్చు.

"మేమెప్పుడూ శాంతినే కాంక్షిస్తాము. శాంతి స్థాపన బాధ్యత మీదనే మేము వెతుకుతున్నాము" అని వేరొక నాయకుడు కూడా అన్నాడు.

భారత నాయకుల జోక్యం తప్పకపోవచ్చు

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసులో ఏర్పడిన విభేదాలను పరిష్కరించడానికి భారత నాయకుల జోక్యం అవసరమని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

ఇరువర్గాలవారు నాయకుల పరిస్థితి తమ చేయి దాటిపోయిందని అంటున్నారు. పోటీ కాంగ్రెసు నాయకులలో ఒకరు ఈ సంగతి ముచ్చటిస్తూ, భారత కాంగ్రెసు నాయకుల తీర్పును తాము శిరసావహించగలమని అన్నారు. నియమావళి ప్రకారం భారత నాయకుల తీర్పును తాము ఆమోదించవలసిన అవసరం లేకపోయినా, నైతికంగా వారి సలహాను శిరసావహించక తప్పదని కూడా ఆయన అన్నారు.

శ్రీ బూర్గుల రామకృష్ణారావు, కె. యస్. వైద్య, కె. రంగారెడ్డి (పోటీకాంగ్రెస్ కార్యవర్గసభ్యులు) మున్నగు నలుగురు నాయకులపై బహిష్కరణాజ్ఞలను గురించి విచారించడానికిగాను స్టేట్ కాంగ్రెసు కార్యవర్గంచే నియమించబడిన ఉపసంఘ నివేదికపై స్వామీజీ నేటిరాత్రి అంతిమ నిర్ణయానికి వచ్చినారని, ఆయన నిర్ణయం రేపు ప్రకటించబడగలదని తెలుస్తున్నది.

వీరి నలుగురు తిరిగి ఎన్నికలు జరిగే వరకు ఎలాంటి కార్యనిర్వాహక పదవులకు నిర్వహించరాదని మాత్రమే ఆంక్ష విధించబడగలదని తెలుస్తున్నది.

అయితే, వారి నలుగురిని ఐదేండ్లవరకు కాంగ్రెస్ నుంచి బహిష్కరించడం సంభవమని పోటీ కాంగ్రెస్ వర్గాలవారు అంటున్నారు.

పోటీ కాంగ్రెసు కార్యవర్గం తొలి సమావేశం నేడు అధ్యక్షుడు జనార్దన్‌రావ్ దేశాయ్ అధ్యక్షతన జరిగింది.

రాష్ట్రీయ, జిల్లా, తాలూకా సంఘాలను తక్షణం నిర్మించాలని ఈ సభలో నిర్ణయించబడింది.

కమ్యూనిస్టులపై త్వరలో చర్యలు

హైదరాబాద్ సంస్థానానికి కమ్యూనిస్టు ప్రమాదాన్ని పూర్తిగా తప్పించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి నేడు నల్లగొండలో చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశంలో హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలకు చెందిన ఉన్నతోద్యోగులు పాల్గొన్నారు. మిలిటరీగవర్నర్ కూడా హాజరైనారు.

అకస్మాత్తుగా, శరవేగంతో కమ్యూనిస్టులపై చర్యలు ప్రారంభం కావచ్చునని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు విశ్వసిస్తున్నారు. ఇలాగా కమ్యూనిస్టులు నిజాం సంస్థానంనుంచి మద్రాసురాష్ట్రానికి పారిపోకుండా తగు కట్టుదిట్టాలు చేయబడుతున్నది.

వివిధసంస్థలకు లోగడ హైదరాబాద్ ప్రభుత్వం ఇస్తున్న విరాళాలు నిలిపివేయబడినమాట అసత్యమని వివరిస్తూ నేడొక ప్రభుత్వప్రకటన వెలువడింది.

12 మంది అరెస్టు

మతకల్లోలానికి గల కారణాన్ని గురించి సర్వాష్టిచేయగా, కొందరు అనాధబాలలకు, సాయుధుడైన ఒక అరబ్‌కూ సంఘర్షణ జరిగిందని, అరబ్బు ఆ పిల్లలపై తుపాకికాల్చాడని, తెలుస్తున్నది ఈ సంగతి తెలిసిన వెంటనే పోలీసులువచ్చి అరబ్బును అరెస్టుచేసి, వానివద్ద వున్న కత్తిని, తుపాకిని స్వాధీనపరచుకున్నారు.

సైనికులు నగరవీధులలో కావలికాస్తున్నారు. షాలి దర్వాజాలో కల్లోలం జరిగినవేళకే షంషేర్‌గంజ్‌లో ఒక దర్జీ దుకాణం లూటీచేయబడినదని, మూడు కుటుంబాలు రోడ్డుపై పారవేయబడ్డవని తెలుస్తున్నది. మరొకచోట దుండగులు, సైకిల్ ఎక్కి వెళ్ళుతున్న ఒక బాలునికి సైకిలునుంచి త్రోసివేసి 100 రూపాయలు దోచుకున్నారు.

నేటి కల్లోలం కారణంగా దాదాపు 12 మంది అరెస్టుచేయబడ్డారని జిల్లా మేజిస్ట్రేటు శ్రీ శంకర ప్రసాద్ యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నారు.

జయపూర్ కాంగ్రెసుసభకు ప్రతినిధుల ప్రయాణం: మద్రాసునుంచి తొలి రైలు

మద్రాసు, డిసెంబర్ 12—

నేటి ఉదయం చెన్నపురి సెంట్రల్‌స్టేషన్‌నుంచి బయలుదేరిన జయపూర్ స్పెషల్ ట్రెయిన్‌లో కాంగ్రెస్ ప్రతినిధులు, మహాసభ ప్రేక్షకులు మొత్తం 1,000 మంది వున్నారు. ఈ స్పెషల్ ట్రెయిన్ గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చినగంజాం, తెనాలి, విజయవాడ స్టేషన్లలో మాత్రమే ఆంధ్ర ప్రతినిధులకోసం ఆగుతుంది.

అనేకమంది ఆంధ్ర కాంగ్రెస్ ప్రతినిధులు, కాంగ్రెస్ మహాసభ ప్రేక్షకులుగా రాదలచినవారు పై స్టేషనులలోనుండి ఈ రైలులోనే బయలుదేరుతారు మంత్రి శ్రీ చంద్రమౌళిగారుకూడా ఈ రైలులోనే జయపూర్ వెళతారు.

ఫ్రెంచి-ఇండియా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎల్. పురుషోత్తంగారుకూడా ఈ రైలులోనే జయపూర్ బయలుదేరివెళ్ళారు.

జయపూర్ స్పెషల్ నేటి ఉదయం ఏడున్నర గంటలకు చెన్నపురి సెంట్రల్ స్టేషన్ నుంచి బయలుదేరింది. జయపూర్ కాంగ్రెస్ ప్రతినిధులు గాని, ప్రేక్షకులుగాని మంది సెకండ్‌క్లాసులోను, మిగిలినవారు మూడవ తరగతిలోను బయలుదేరారు నెల్లూరు, ఒంగోలు, విజయవాడ స్టేషన్‌లలో వున్నవారికోసం రెండు మూడవతరగతి పెట్టెలు కేటాయించబడినవి

నేటి ఉదయం బయలుదేరినవారిలో తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్, కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కేలప్పన్, మద్రాసు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు, హరిజన శాఖామంత్రి శ్రీ వి. కూర్మయ్య, శ్రీ యాగంటి వాసినీదు, శ్రీ బులుసు సాంబమూర్తి, శ్రీ కడప కోటిరెడ్డి, శ్రీ కె. వెంకటస్వామి నాయుడు, శ్రీ కె. ఆబీదుల్లా మొదలగు ప్రముఖులు వున్నారు. అనేక మంది కాంగ్రెస్ ప్రధానులు, పురప్రముఖులువారిని సాగనంపడానికి స్టేషన్‌కు వచ్చారు.

"జయపూర్ కాంగ్రెస్‌కు ప్రేక్షకులుగా హాజరు కాదలచినవారి సౌకర్యార్థం రైల్వే అధికారులు అదనంగా మరొక రైలును ఏర్పాటుచేశారు.

18 వ తేదీ ఉదయం 7½ కు ఇది బయలుదేరుతుంది ఈ బండి గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడలలో ఆగుతుంది. ఈ రైలులో మూడవ తరగతిలో ప్రయాణం చేయడానికి మాత్రమే అవకాశం వుంటుంది."

"ఈ రెండు రైళ్లు డిసెంబర్ 16 వ తేదీ ఉదయానికి ఒకటి, సాయంకాలానికి ఒకటి గాంధీనగర్ చేరుతవి. ఈ రైళ్ళలో భోజన సౌకర్యాలకు కూడా ఏర్పాట్లు జరిగినవి.

"తిరిగి గాంధీనగర్‌నుంచి డిసెంబర్ 20 వ తేదీన ఒకటి, 22 వ తేదీన ఒకటి స్పెషల్ రైళ్లు బయలుదేరి 23, 25 తేదీలకు చెన్నపురి చేరుతవి."

"గాంధీనగర్‌నుంచి వచ్చే స్పెషల్ రైళ్లలో మొదటిబండిలోమాత్రమే సెకండ్‌క్లాసు పెట్టెలు వుంటవి. రెండవదానిలో మూడవతరగతి పెట్టెలు మాత్రమే వుంటవి. మామూలు రైళ్ళలో మాత్రమే జయపూర్ వెళ్ళడానికి సౌకర్యాలు వుండవు.

చెన్నపురినుంచి బయలుదేరుతున్న రెండు స్పెషల్‌రైళ్లు ఆగ్రాఫోర్ట్ స్టేషన్‌దగ్గర ఆగిపోతవని, అక్కడనుంచి వున్న స్పెషల్ రైళ్ళమీద ప్రయాణీకులందరూ గాంధీనగర చేరగలరని రైల్వే శాఖాధికారులు నేడు ప్రకటించారు.

కార్మిక ప్రదర్శనానికి కావలసిన ఏర్పాట్లను హిందూస్థాన్ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ ఆర్యనాయకం స్వయంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

గ్రామీణ సంస్కృతి, జానపద గీతాల, నృత్యాలశాఖకు శ్రీమతి ఆశాదేవీ ఆర్యనాయకం అధ్యక్షురాలుగా వుంటారు మద్రాసు, బీహారు, అస్సాం, ఒరిస్సా, మైసూరు, శాంతినికేతనంల నుంచి ప్రసిద్ధిచెందిన అనేకమంది చిత్రకారులు ఈ ప్రదర్శనాలలో పాల్గొంటారు.

ప్రఖ్యాత నాట్యాచార్యుడు శ్రీ ఉదయశంకర్ శిష్యుడు శ్రీ దేవీలాల్ సామర్, విద్యాభవనం సమితి విద్యార్థులు 25 మంది సర్వోదయ ప్రదర్శనంలో జానపదనృత్యాలు ప్రదర్శించడానికి వస్తున్నారు.

దేశంలోని అనేక ప్రాంతాలనుంచి కాంగ్రెస్ వాలంటీర్లు అప్పుడే గాంధీనగర్‌కు రావడం ప్రారంభించారు. రాజపుత్ర సంస్థానాలనుంచి 3,000 మంది సేవాదళ వలంటీరు 400 సేవికలు ఇదివరకే గాంధీనగర్‌కు వచ్చారు వచ్చేవారంలో దేశంలోని అనేక ప్రాంతాలనుంచి ఇంకా అనేకమంది వస్తారని తెలుస్తున్నది గాంధీనగర్‌కు వచ్చే 6,000 మంది వలంటీర్లకు తగిన భోజనవసతులుచేయడానికి కలకత్తా కాశీ విశ్వనాథ సమితివారు ఏర్పాట్లుచేస్తున్నారు.

గాంధీనగర్‌లో టెలిఫోన్, టెలిగ్రాఫ్, పోస్టల్ సౌకర్యాలను పరిశీలించడానికిగాను ఇండియా ప్రభుత్వం తంతితపాలాశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ కృష్ణప్రసాద్ నిన్నను ఇక్కడకు వచ్చారు.

జయపూర్ కాంగ్రెస్ కార్యక్రమం

15 వ తేదీన నూతన రాష్ట్రపతికి పౌరసన్మానం

గాంధీనగర్, డిసెంబర్ 12—

ఆహ్వానసంఘంవారి ద్వారా జయపూర్ కాంగ్రెస్ కార్యక్రమం నేడు ప్రకటించబడింది.

జనవరి 14 వ తేదీ మధ్యాహ్నం మూడుగంటలకు ఆచార్య వినోబాభావే సర్వోదయప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు 15 వ తేదీన ఢిల్లీనుంచి స్పెషల్ రైలులో నూతన రాష్ట్రపతి జయపూర్ (మధ్యాహ్నం) వస్తారు. మూడు గంటలనుంచి అయిదున్నరవరకు నూతన రాష్ట్రపతి ఊరేగింపు జరుగుతుంది. తరువాత జయపూర్‌లో పౌరసన్మానం జరుగుతుంది 16 వ తేదీ ఉదయం ఎనిమిదన్నరకు గాంధీనగర్‌లో జెండాప్రతిష్ఠాపన, 10 గంటలకు ఎ. ఐ. సి. సి. సమావేశం, మధ్యాహ్నం మూడు గంటలనుంచి నాలుగువరకు, నాలుగున్నర నుంచి ఆరుగంటలవరకు విషయ నిర్ణాయకసభ 17 వ తేది ఉదయం ఎనిమిదిన్నరనుంచి పదకొండున్నరవరకు, సాయంకాలం నాలుగున్నర నుంచి ఆరుగంటలవరకు తిరిగి విషయ నిర్ణయ సభ.

18, 19 తేదీలలో మధ్యాహ్నం రెండుగంటల నుంచి ఏడుగంటలవరకు కాంగ్రెస్ బహిరంగ సమావేశం జరుగుతుంది.

భోజనవసతులు: వైద్యసౌకర్యాలు

గాంధీనగర్, డిసెంబర్ 10—

7,000 మంది కాంగ్రెస్ ప్రతినిధులు, పత్రికా విలేఖరులు గాంధీనగర్ కార్మికులకు భోజనవసతులు ఏర్పాటుచేయడానికి కలకత్తా మార్వాడీ సంఘంవారు పూనుకున్నారని జయపూర్ కాంగ్రెస్ మార్వాడీ సంఘం కన్వీనర్ నేడొక ప్రకటన చేశారు.

ఈ సంఘంవారే జయపూర్ కాంగ్రెస్‌లో తగిన వైద్య సౌకర్యాలనుకూడా చేస్తారు. సర్వోదయ ప్రదర్శనంలో వీరు ఒక డిస్పెన్సరీ ఏర్పాటు చేశారు మందులు, అంబ్యులెన్సు, సైకిలు కలకత్తానుంచి పంపించబడినవి 40 మంది సుశిక్షితులైన యువకులు వైద్యసౌకర్యాలకు నియమించబడ్డారు. గాంధీనగరంలో ఇంకా కొన్ని డిస్పెన్సరీలు ఏర్పాటుకు ఏర్పాట్లు జరుగుతున్నవి

సర్వోదయ ప్రదర్శనం

సర్వోదయ ప్రదర్శనానికి కావలసిన ఏర్పాట్లు సత్వరంగా ముగింపు చేయబడుతున్నవి. తయా

కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ సమావేశం

జయపూర్ కాంగ్రెస తీర్మానాలపై చర్చ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు మధ్యాహ్నం నాలుగు గంటలసేపు సమావేశమై తాత్కాలికంగా అనేక తీర్మానాలను ఆమోదించిందని తెలుస్తున్నది ఇండియా అంతర్జాతీయ విధానాన్ని గురించి అందులోను బ్రిటన్‌తో ఇండియా సంబంధాలు, కామన్‌వెల్త్‌లో ఇండియా స్థానం, ఇండియాలోని విదేశీస్థావరాలు, ఇండియా సంస్థానాలు, కాంగ్రెస్ ఆశయాలు మొదలగు వానిని గురించి ఈ తీర్మానాలు జరిగినవట.

ఈ తీర్మానాలపై జరిగిన చర్చలలో పాల్గొన్న పండిట్ నెహ్రూ తీర్మానాల ముసాయిదా అన్నింటిని తిరిగి పరిశీలించి తగిన సవరణలతో రేపటి వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రతిపాదిస్తారని, వీటిని వర్కింగ్‌కమిటీ ఆమోదించిన తరువాత రేపటి సాయంకాలానికి పత్రికలకుఅందచేస్తారని తెలుస్తున్నది.

ఇండియా అంతర్జాతీయ విధానాన్ని గురించి ఇదివరలో పండిట్ నెహ్రూ చేసిన ప్రకటనలకు అనుగుణంగా తీర్మానాలు తయారుచేయబడినవని తెలుస్తున్నది.

గాంధీజీ నిర్వచించిన లక్ష్యంకు కాంగ్రెస్ కట్టుబడివుంటుందని, కాంగ్రెసు ఆదర్శాలకు సంబంధించిన తీర్మానంలో పునరుద్ఘాటన చేయబడుతుంది.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 295

6 పేజీలు వెల :: ఒక అణా

మద్రాసు మంగళవారం 14-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇండియా ప్రెసిడెంట్ ఎన్నిక

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 13—

కేంద్రంలో ఏర్పడగల ఉభయ శాసనసభలకు ఎన్నుకోబడే ప్రతినిధులు, రాష్ట్ర, సంస్థాన శాసనసభలకు ఎన్నుకోబడే ప్రతినిధులు కలిసి ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్‌ను ఎన్నుకోవాలని నేడు రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించింది.

హిందూమహాసభ ప్రముఖ సభ్యుల అరెస్టు

మద్రాసు, డిశెంబర్ 13—

శ్రీ ఎం. వంకనాథ అయ్యర్, (రాష్ట్రీయ హిందూమహా సభాధ్యక్షుడు) శ్రీ ఎం. వి. గణేశ (కార్యదర్శి), శ్రీ ఎన్. శ్రీనివాస అయ్యర్, వరదరాజ్ శేషానంద్, రాష్ట్రీయ హిందూమహాసభ ప్రముఖ సభ్యులు నలుగురు అరెస్టు చేయబడినారు.) నిన్న సాయంకాలం జార్జిటౌన్‌లో జరిగిన మహాసభ కార్యవర్గ రహస్య సమావేశ సందర్భంలో వారు అరెస్టు చేయబడినారట.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రోద్యమంపై అశనిపాతం: ధర్ కమిటీ నివేదిక

ప్రస్తుత నికేగాక ముందుకూడా భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం ఎంతమాత్రం తగదట

స్వతంత్ర దేశంగా ఇండియా మనుగడకు రాష్ట్ర విభజన సూత్రంలో ఘోరప్రమాదం కలదట

చెన్నపురి, బొంబాయి నగరాలను ఏ రాష్ట్రంలోను చేర్చరాదని సిఫారసు

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 13—

ప్రస్తుతానికి భాషాప్రయుక్త రాష్ట్రవిభజనను తలపెట్టకూడదని రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడు నియమించిన భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ విచారణ సంఘం సిఫారసు చేసింది. అయితే, సంస్థానాలన్నింటినీ పూర్తిగా ఇండియన్ యూనియన్‌లోని అంతర్భాగాలుగా మార్చి, దేశాన్ని సుస్థిరమైన ప్రాతిపదికపై నిర్మించిన పిమ్మట పరిపాలనా సౌకర్యాలనుబట్టి కొన్ని రాష్ట్రాలను సంస్కరించవచ్చునని విచారణ సంఘం అభిప్రాయపడింది.

భాషా ప్రయుక్త రాష్ట్రనిర్మాణం ... అనేకమంది ... హృదయపూర్వకంగా వాంఛిస్తున్నారని, ఈ సమస్యను వాయిదా వేస్తే ... [illegible]

నివేదిక వివరాలు

(మిగతా 2 వ పేజీలో)

గీత ప్రతిపాదించిన సమతాసిద్ధాంతం

ఆధునిక యుగానుగుణమైనదని రాజాజీ వివరణ

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 12—

సంఘ శ్రేయస్సును లక్షించి స్వార్థరహితంగా నిష్కామసేవకు పూనుకోవడమే గీతలో పేర్కొనబడిన జీవిత విధానం. కర్మాలన్నీ సమానములని, సమాన గౌరవార్హములని గీత ప్రతిపాదిస్తున్నది. విశ్వానికి గీతమతం పేరుతో సరిగా వ్యవహరించవచ్చును. "కర్మయే ఆరాధన" కాగలదనే సోషలిస్టు సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తున్నది" అని ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారి నేడు లక్ష్మీనారాయణ దేవాలయం మైదానంలో గీతా జయంతి సందర్భంలో ఉపన్యసించారు.

"ఆశాభంగకరం"

మద్రాసు మంత్రుల వ్యాఖ్య

మద్రాసు, డిశెంబర్ 13—

మద్రాసు ప్రభుత్వ మంత్రులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, శ్రీ భక్తవత్సలం, శ్రీ మాధవ మీననులు "ఆంధ్రప్రభ" విలేకరితో నేడు ప్రసంగిస్తూ, భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ విచారణ సంఘంవారి నివేదిక తమకు ఆశాభంగం కలిగించిందని వక్కాణించారు. సుదీర్ఘకాలంనుంచీ భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణంగురించి ప్రచారంచేస్తున్నవారికి ఈ నివేదిక నిరాశ కలిగించగలదనీ, నివేదికను ఇంకా సాకల్యంగా తాను పరిశీలించలేదుకనుక దానిపై వ్యాఖ్యానించలేనని శ్రీ గోపాలరెడ్డిగారు ఉద్ఘాటించారు.

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ మాధవమీనన్ ఇలా అన్నారు:

"భాషాప్రయుక్త రాష్ట్రాలను ఇప్పుడే నిర్మించకూడదనడం నాకు కొంతవరకు సమంజసంగానే కనబడుతున్నది. ఒకేభాష మాట్లాడే ప్రాంతాలన్నీ

(మిగతా 2 వ పేజీలో)

ఆర్. ఎస్. ఎస్. పై ఆగ్రహం

అలహాబాదులో ప్రతికూలోద్యమం

(మన విలేఖరి)

అలహాబాదు, డిశెంబర్ 13—

ఆర్. ఎస్. ఎస్. సభ్యులు బాబాయను తప్పు దోవలకి దింపుతున్నందుకు వారిపై అలహాబాద్ పౌరులు ఆగ్రహించుకుంటున్నారు. కొన్నిచోట్ల ప్రజలు, విద్యార్థులు చేరి ఆర్. ఎస్. ఎస్. వారిని కొట్టబోయారట. "గోల్వాల్కరును ఉరితీయండి" అని పౌరులు నినాదాలుచేశారు.

అలహాబాదులో ఆదివారంనాడు పలువురు విద్యార్థులు ఆర్. ఎస్. ఎస్. కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నగర వీధులలో ఊరేగినారు. సాయంకాలం ... విద్యార్థులు యూనివర్సిటీ యూనియన్ హాల్‌లో సమావేశమై ఆర్. ఎస్. ఎస్. ఉద్యమాన్ని ఖండించారు.

హైదరాబాద్, డిశెంబర్ 13—

శ్రీ జగన్నాథరావుచంద్రికి నేడు నిజాం కర్ణాటక కాంగ్రెస్ సంఘాధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

సాంఘిక, ఆర్థిక స్వాతంత్ర్యం - ఇకముందట కాంగ్రెస్ లక్ష్యం

జయపూర్ మహాసభకు వర్కింగ్‌కమిటీ తీర్మానాలు

కామన్‌వెల్త్‌తో సర్వస్వతంత్ర ప్రజాస్వామ్య ప్రతిపత్తితో స్వచ్ఛంద సంబంధం పెట్టుకొనదగునని సూచన

శాంతియుతంగా వర్గరహిత సంఘ స్థాపనను సాధించదగునని ఉద్బోధ

పోర్చుగీస్ ఇండియాల విలుప్తిని విధిగా సాధించాలని హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశెంబర్ 13—

గాంధీజీ నాయకత్వంకింద అహింసా సమరంద్వారా రాజకీయ స్వాతంత్ర్యాన్ని సమకూర్చుకొన్న మీదట ఆయన ఉపదేశాలకు అనుగుణంగానే దేశం వ్యవహరించాలని, ఇక ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాల సాధనకై కాంగ్రెసు కృషి చేయవలసివున్నదని. శాంతియుత మార్గాలద్వారా వర్గ విభేదంలేని ప్రజాస్వామ్య సంఘాన్ని నిర్మించడానికి పూనుకోవాలని జయపూర్ కాంగ్రెసు మహాసభ విషయనిర్ణయ సభలోను, మహాసభలోను ప్రతిపాదించడానికి వర్కింగ్ కమిటీ రూపొందించిన తొలి తీర్మానంలో కాంగ్రెసు లక్ష్యం వివరించబడింది.

మిత్రరాజ్యసమితి లక్ష్యాలను పూర్తిగా కాంగ్రెస్ ఆమోదిస్తున్నదని, అన్ని దేశాలతోను స్నేహ ... [illegible]

భారత జనకునికి కైమోడ్పులు

భారత జనకుడు గాంధి మహాత్మునికి కైమోడ్పులు సమర్పిస్తూ, ఆయన ఉపదేశాలకు అనుగుణంగానే ఇకముందుకూడా ఆయన లక్ష్యాలను సాధించడానికి కాంగ్రెసు కృషి చేయాలని ... [illegible]

ఈ డా గాంధీజీ ఆశా సందేశజ్యోతి ... సర్వనాశానికి గురియై దుఃఖం తప్ప అన్యాన్ని ఎరుగని స్థితిలో పడిన వందలాది ప్రజలు గాంధీజీ ... [illegible]

దీక్షాస్వీకారం

[illegible]

(మిగతా 4 వ పేజీలో)

కేంద్ర మంత్రివర్గంలో సంస్థానాలకు ప్రాతినిధ్యం

రాజ్యాంగ పరిషత్తులోని సంస్థానాల ప్రతినిధుల తీర్మానం

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 13—

ఇండియా రాజ్యాంగపరిషత్తులో సంస్థానాల ప్రతినిధులుగావున్న సభ్యులందరూ డిశెంబర్ 11వ తేదీన శ్రీ హనుమంతయ్యగారి అధ్యక్షతకింద సమావేశమై, సంస్థాన ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలను గురించి చర్చించారు.

ఇండియా ప్రజలలో మూడవవంతు ప్రజలలో ఇండియన్ యూనియన్‌లో సగభాగం సంస్థానాల ప్రాంతాలు వున్నప్పటికీ, కేంద్ర మంత్రివర్గంలోగాని, నాయకవర్గాలలోని ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కమిటీలలోగాని సమాన ప్రాతినిధ్యం ఇవ్వడంలేదని, ఈ విషయాన్ని గురించి తగిన శ్రద్ధ వహించాలని ప్రధాని పండిట్ నెహ్రూకు, ఉప ప్రధాని సర్దార్ పటేల్‌కు ... [illegible]

పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తు

అధ్యక్ష ఎన్నిక సందర్భంలో నామినేషన్లు

[illegible]

రజత రథంపై రాష్ట్రపతి

జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ పట్టాభిగారి ఊరేగింపుకు విపుల సన్నాహాలు

(మన ప్రత్యేక విలేఖరి)

గాంధీనగర్, డిశెంబర్ 11—

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారిని 55 వ జాతీయ కాంగ్రెస్ జయపూర్ మహాసభ సందర్భంలో అఖండ జ్యోతి పురస్సరంగా రజత (వెండి) రథంమీద జయపూర్ పురవీధులలో ఊరేగిస్తారు. ఈ రథానికి రాజపుత్రస్థానంలో ప్రసిద్ధి చెందిన నాలుగు నాగోరీజాతి ఎడ్లను కడతారు. రాష్ట్రపతి రజితరథాన్ని అశ్వారూఢులైన 25 మంది స్వచ్ఛంద సేవకులు పరివేష్టితులై వుంటారు. రథానికి ముందు భాగంలో నాలుగు వేలమంది కాంగ్రెస్ వాలంటీర్లు ఎనిమిది బ్యాండువాయిద్యాలతో బారులు తీరి నిలుస్తారు. ఊరేగింపు ముందుభాగంలో రెండు ఏనుగులమీద పెద్ద జాతీయ పతాకాలు ఎగురుతూవుంటవి.

రథానికి ముందుభాగంలో నిలబడి ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, ఆహ్వాన సంఘంలోని 101 మంది సభ్యులు నడుస్తారు.

రెండువందల సంవత్సరాలనాటి చారిత్రక ప్రసిద్ధిచెందిన పురాతన రథంమీద రాష్ట్రపతి ... [illegible]

డిశెంబర్ 14 నుంచి 18 వ తేదీవరకు రోజుకు 35,000 మంది చొప్పున వస్తారని స్పెషల్ రైళ్ళలోను, ఇరు మామూలు రైళ్ళలోను వస్తారని అంచనా వేయబడింది. గాంధీనగర్ స్టేషన్‌కు అనేకమంది రైల్వే నిపుణులు, ఇతర ఉద్యోగులు అదనంగా రప్పించబడినారు. ... [illegible]

తంతి - తపాలా సౌకర్యాలు

[illegible]

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ కృష్ణరాజ స్మారకోత్సవములు

ఆంధ్రావనికి చిరపరిచయులు బృందావన శిల్ప సృష్టికర్త, బిరుదురాజు కృష్ణరాజుగారు స. భా. 18 బుధవారం 27-10-48 పరమపదించిరి. సమావేశాలు, శిల్ప పోటీలు మంగళగిరిలో 11-1-49 మొదలుకొని జరుపబడతాయి. స్మారక నిధిని ప్రోగుచేయుచున్నాము. సానుభూతిపరులు విరాళాలు పంపి, ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేస్తారని ప్రార్థన. వివరాలకు, డి. సత్యనారాయణ, పాదర్తి వెంకన్న సత్రం, రైలుపేట, గుంటూరు.

ఇట్లు,
బి. సుబ్బరాజు,
బి. రామదాసు.

నంద్యాల మునిసిపాలిటీ

నంద్యాల మునిసిపాలిటీలోని బజారులోకుద్దు సుమారు 2000 అడుగుల పొడవున 10 అడుగుల వెడల్పున, 4 అంగుళముల దళసరితో సిమ్మెంటు రోడ్డు వేయుటకు సీల్డు టెండర్లు 24-12-48 తేదీ సాయంత్రం 4 గంటలవరకు కమీషనరు గారిచే తీసుకొనబడును. ఎస్టిమేటు మొత్తం రు. 33000/-. టెండరు డిపాజిటు రు. 1050/-లు. సిమ్మెంటు డిపార్టుమెంటువారుగా సరఫరా చేయబడును. టెండరు షరతులు, ఇతర వివరములు రు. 5/-లు చెల్లించిన మీదట, మునిసిపలు ఇంజనీయరుగారిచే సప్లయి చేయబడును. ఇందుకూరి సుబ్బరాజు,
నంద్యాల, 7-12-48. కమీషనరు

కావలెను

మా కంపెనీ తరపున పనిచేయుటకు ఏజంట్లు కావలెను. మంచి అభివృద్ధి. వివరములకు.
పా. రాజేశ్వరరావు,
ఎస్. డి. మేనేజర్,
ది హిందుస్థాన్ అండ్ పోరస్ కమ్మర్షియల్ సర్వీస్ లిమిటెడ్ - ఇన్నీస్ పేట: రాజమండ్రి.

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

16 వ డివిజన్ సైదాపేటలో వాటర్ డిపో ఎక్స్టెన్షన్స్ నిర్మాణం సందర్భంలో పంపే సీల్డు టెండర్లను 22-12-1948 వ మధ్యాహ్నం 3 గంటలవరకు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ స్వీకరిస్తారు.

రు. 175 లు ఎర్నెస్టుమనీగా కార్పొరేషన్ ట్రెజరీలో డిపోజిట్టు చేసినట్లు ఒక చెలాన్ ను ప్రతి టెండరుతోను చేర్చివంపాలి. టెండర్లను తెరిచే సమయంలో తక్కువదిగాని, దేనినిగాని స్వీకరించరు. మరెట్టి షరతులు చేయబడవు. ఈ పని విలువ దాదాపు రు. 8,000 వుంటుంది. టెండర్ ఫారము కోసం మద్రాసు కార్పొరేషన్ ఇంజనీర్ నుంచి సెట్టు ఒకటికి రు. 3 చొప్పున చెల్లించి పొందవచ్చును.

రిప్పన్ బిల్డింగ్స్, 11-12-48. కె. నరసింహమ్, కమిషనర్.

హైదరాబాదులో నెహ్రూ కార్యక్రమం

నిజాంతో సంభాషించడానికి ఏర్పాట్లు

(మన విలేఖరి)

హైదరాబాద్, డిసెంబర్ 12 —

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ ఈ నెల 24, 25, 26 తేదీలలో హైదరాబాదులో వుండగలడని తెలుస్తున్నది (ఈ వార్తను "ఆంధ్రప్రభ" నిన్ననే రాజా వార్తలలో ప్రకటించింది దాని వివరాలివి) పండిట్ నెహ్రూ అధికారికంగా హైదరాబాద్ కు రావడం లేదని, అయినా, నెహ్రూ బహిరంగ సభలో ప్రసంగిస్తాడని, దక్కన్ రేడియోలో ఉపన్యసిస్తాడని తెలుస్తున్నది. నిజాం నవాబును, కొందరు రాజకీయ నాయకులను చూస్తాడని, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సభలో ప్రసంగిస్తాడని తెలుస్తున్నది. నెహ్రూ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురికి అతిథిగా వుంటాడు.

ఇండియా ప్రభుత్వం సంస్థానాల శాఖ రాజకీయ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ కూడా నెహ్రూ వెంట రావచ్చునట. డిసెంబర్ 26 వ తేదీన ప్రధాని నెహ్రూ సపరివారంగా విమానంలో మైసూరుకు బయలుదేరుతాడు.

పండిట్ నెహ్రూ అఖిలభారత సంస్థాన ప్రజా మండలి అధ్యక్షుడుగా వున్నప్పుడు లండనుంచి ఢిల్లీకి తిరిగివస్తూ, 1938 లో ఒకమారు హైదరాబాద్ కు వచ్చాడు.

పండిట్ నెహ్రూ ఇక్కడ రానున్నాడని దక్కన్ రేడియో ప్రకటించగానే, సంస్థాన ప్రజలలో ఆనందోత్సాహాలు పొంగులెత్తాయి. మీర్ లాయిక్ అలీ లోగడ నెహ్రూను హైదరాబాదుకు ఆహ్వానించడం, హైదరాబాద్ సమస్య పరిష్కరించబడగానే వెంటనే సంస్థానానికి రాగలనని నెహ్రూ జవాబు పంపడమూ అందరికీ విదితమే.

అధికాహారోత్పత్తికి ఇంజనీర్లు తోడ్పడాలి

గవర్నర్ చౌధురి అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబర్ 12 —

హైదరాబాద్ మిలిటరీ ప్రభుత్వపు విష్వక్సేన విధానాన్ని ఇండియా ఇంజనీర్ల సంస్థ హైదరాబాద్ శాఖ వార్షిక సమావేశంలో జరిగిన విందులో అధ్యక్షుడు మిస్టర్ ఎ. జె. ఎల్. కార్టిస్ ప్రశంసించాడు.

ఈ సందర్భంలో మిలిటరీ గవర్నర్ ప్రసంగిస్తూ తన సెంగొండిజిల్లా పర్యటనను ప్రస్తావించి, కమ్యూనిస్టులు తీవ్రంగా శిక్షించబడుతారని, సంస్థానంలో వున్న దుర్వ్యవస్థ అంతా త్వరలో ధ్వంసం చేయబడుతుందని అన్నాడు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1948 డిసెంబర్ 14 మంగళవారం

భాషాప్రయుక్త రాష్ట్రాలు

దృష్టి లోపమా? భావదారిద్ర్యమా? శక్తి శూన్యతా? ఉత్సాహం సన్నగిలుతున్నదా? పటుత్వం తప్పుతున్నదా? సాహసం సడలుతున్నదా? ఛీశక్తి దెబ్బతిన్నదా?

ఏమి లోపమో చెప్పడం కష్టమే. కాని, ఎక్కడో, ఏదో లోపం — ఎక్కడో, ఏదో పెద్ద లోపం — కలదనడం మాత్రం నిర్వివాదం. లేనిచో, ఇంచుమించు ముప్పై సంవత్సరాల నుంచి భాషాప్రయుక్తంగా దేశ విభజన ముఖ్యావసరమని — పరమావశ్యకమని — ఉద్ఘోషించడ మేమిటి? ఈనాడు భాషాప్రయుక్తంగా దేశ విభజన తగునో, తగదో నిర్ణయించడానికి ఒక విచారణ సంఘాన్ని నియమించడ మేమిటి? ఆ సంఘంవారు అది తగదని తీర్పు చెప్పడమేమిటి?

ఒక్క భాషాప్రయుక్త రాష్ట్రాల విషయంలోనే కాదు; దీన్ని పోలిన అనేక ఇతర ముఖ్య సమస్యల విషయంలోకూడా నిన్నటి వైఖరి నేడు నాస్తి; నిన్నటివిధానం నేడు శూన్యం; నిన్నటిపూనిక నేడు పూజ్యం.

నిన్నటివరకు సంస్థానాలను "ప్యూడలిస్టిక్ యుగావశేషా" లన్నాము. జాతీయ సమైక్యతకు, జాతీయాభివృద్ధికి అవి తీవ్ర ప్రతిబంధకాలన్నాము. వాటిని దేశ పటం నుంచి చెరిపివేయక తప్పదన్నాము. కాని, నేడో?

నిన్నటివరకు కీలక పరిశ్రమలన్నింటిని జాతీయం చేస్తామన్నాము. ధనికులకు, పేదలకు మధ్య కానవస్తున్న విపరీత వ్యత్యాసాన్ని తగ్గిస్తామన్నాము. తిన తిండికి, కట్ట గుడ్డకు, నిలవ నీడకు ఎవ్వరికీ లోపం లేకుండా చేస్తామన్నాము. కాని, నేడో?

నిన్నటికి, నేటికి ఇంతటిభేదం కానరావడానికి నిన్న బ్రిటిష్ వారు దేశ పరిపాలకులు కాగా, నేడు మనమే పరిపాలకులము కావడమే కారణమా? పరిపాలకుల స్థానాన్ని విదేశీయులకు బదులుగా స్వదేశీయులు ఆక్రమించేసరికి కృత్రిమమైనది సహజం కాగలదా? ఏహ్యమైనది సహ్యం కాగలదా? అన్యాయం న్యాయమై పోగలదా?

ధార్ కమిటీ నివేదికను భారత ప్రభుత్వం ఆమోదిస్తే — పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ ప్రభృతులు ఇటీవల చేస్తున్న ప్రకటనల ధోరణిని చూస్తే, ఆ నివేదిక ఆమోదితం కావడమే అత్యంత సంభవం — ధార్ కమిటీ నివేదికను ప్రభుత్వం ఆమోదిస్తే, మేము పైన వేసిన ప్రశ్నలన్నింటికీ "ఔను" అని సమాధానం చెప్పుకొనక తప్పదు

ధార్ కమిటీ నివేదికలోని వివిధాంశాలను మేము [illegible] పరిశీలిస్తాము. ఈ నివేదిక [illegible] గురించి ఈనాడు మేము చెప్పగోరుతున్నది ఈ క్రింది విషయమాత్రమే: —

ఏకభాషా కుటుంబానికి చెందిన వంగీయులను రెండు రాష్ట్రాలవారిగా విభజించడాన్ని ప్రతిఘటించే నిమిత్తం కొనసాగిన "వందేమాతరం" మహోద్యమం — 20 వ శతాబ్దంలో భారత జాతీయ సమరానికి నాందిగా భావించదగిన మహోద్యమం — అజ్ఞాన జనితమని, అవివేకపూరితమని ఈ నివేదిక చెప్పగోరుతున్నది!

ఏకైక జాతీయ సంస్థ రావడానికి, హిమాలయ పర్వతాలు మొదలు, కన్యాకుమారీ అగ్రంవరకు భారత ప్రజాసామాన్యం ప్రేమాభిమానాలను చూరగొనడానికి, అసంపలమైనదిగా తోచి బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూలద్రోసి వేయడానికి ఏ భాషాప్రయుక్త నిర్మాణం కాంగ్రెస్ కు తోడ్పడిందో, అది పచ్చి బూటకమేనని చెప్పడానికి ఈ నివేదిక ప్రయత్నిస్తున్నది!!

భాషాప్రయుక్త రాష్ట్ర విభజనోద్యమాన్ని ఆశీర్వదించిన తిలక్, అనిబిసెంట్, గాంధి, టాగోర్, అరవిందుడు శుద్ధ అవివేకులని చెప్పడానికి ఈ నివేదిక ప్రయత్నిస్తున్నది!!!

మెడిటరేనియన్ రక్షణ సంధి

అట్లాంటిక్ సంధికి పిదప పశ్చిమ యూరప్ యూనియన్ యోచన

లండన్, డిసెంబర్ 12 —

వాషింగ్టన్ లో ఇప్పుడు చర్చలు జరుగుతున్న ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక పూర్తికాగానే, పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు మెడిటరేనియన్ రక్షణ ఒడంబడికవల్ల తమ దృష్టిని మరల్చగలవని నేడు అధికారపూర్వకంగా సూచించబడినది.

అమెరికా, కెనడాల సహాయ సహకారాలతో రష్యా జరపదగు దురాక్రమణ చర్యల ప్రతిఘటనకు ప్రపంచం అంతటిలోను తమకు గల ప్రాంతాల భద్రతకై అతిజాగ్రత్తగా ఏర్పాటు చేసుకొంటున్న రక్షణల విధానంలో మెడిటరేనియన్ ప్రాంతం ఇంకా ఒక లోపంగావుందని పశ్చిమ యూరప్ యూనియన్ ప్రతినిధి నేడు సూచించాడు.

మెడిటరేనియన్ రక్షణ ఒడంబడికలో ఇటలీ విపులమైన బాధ్యతను నిర్వహించవచ్చునని, ఇటలీ వలసరాజ్యాల భావినిగురించి జరుగదగు నిర్ణయంకూడా ఈ ఒడంబడిక చర్చలలో పరిగణించబడవచ్చునని తెలుస్తున్నది.

లిబియాలోని ట్రిపోలీ హార్బర్ వంటి కీలక స్థానాలు ఎన్నో ఇటలీ వలసలలోకూడా వున్నవి.

మెడిటరేనియన్ రక్షణ ఒడంబడిక విషయమై ఇంతవరకు నిర్దిష్టంగా ఏచర్చలు రూపొందలేదని ఉత్తర అట్లాంటిక్ రక్షణ ఒడంబడిక విషయంలోనే ఇంకా 15 రోజులపాటు చర్చలు జరగగలవని, అవి ముగిసినపిదపగాని, ఒడంబడికలో పాల్గొనగల రాజ్యాలకు ఆహ్వానాలు పంపరని తెలియవస్తున్నది.

జిల్లాకోర్టుల తనిఖీ

మద్రాసు హైకోర్టుజడ్జీల సన్నాహం

మద్రాసు, డిసెంబర్ 13 —

మద్రాసు హైకోర్టు జడ్జీలు శ్రీ పి. గోవింద మీనన్, మిస్టర్ జె. జె. మాక్, శ్రీ ఎ. ఎస్. పి. అయ్యర్, శ్రీ పి. సత్యనారాయణరావు, శ్రీ కె. సుబ్బారావుగారలు క్రిస్టమస్ సెలవులలో రాష్ట్రంలోని పెక్కు జిల్లాకోర్టులను తనిఖీ చేయదలచినారని తెలుస్తున్నది.

మద్రాసు, డిసెంబర్ 13 —

నేటిఉదయం సెంట్రల్ స్టేషన్ చేరిన బొంబాయి మెయిల్ ఇంటర్ తరగతి పెట్టెలో ఒక సీటుకింద 87 బంగారు కాసులు పడివున్నవి. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

(1 వ పేజీ తరువాయి)

టిని ఒకే రాష్ట్రంకింద కుప్పపొయ్యడం సాధ్యం కాదు. ఉదాహరణకు యు. పి. లో హిందీ మాట్లాడువారు యు. పి. కి సరసనున్న రాష్ట్రాలలోకూడా హిందీ భాష వాడుకలోకల ప్రాంతాలు కొన్ని వున్నవి

ఈ ప్రాంతా లన్నింటినీ కలిపి ఒకే రాష్ట్రంగా నిర్మించడం సాధ్యం కాదుకదా? అయితే, మలబారును [illegible] భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ [illegible] చేసిన అభిప్రాయంతో [illegible] విభవించజాలను. వైశాల్యంలో సరసనున్న ఇండియన్ రాష్ట్రంలోని ఒక తాలూకాకు పోల్చతగు కొచ్చిన్ సంస్థానం ప్రత్యేక ప్రాంతంగా వున్నప్పుడు, కూర్గ్ కూడా ప్రత్యేక రాష్ట్రంగావుంటూ కేంద్ర శాసనసభలో ప్రాతినిధ్యాన్ని కూడా కలిగివున్నప్పుడు మలబార్ జిల్లా కూడా ప్రత్యేక రాష్ట్రంగా విలసిల్లడం సంభావ్యమే. భాషాప్రయుక్తంగా రాష్ట్ర పునర్విభజన జరగాలని మద్రాసులో జరిగిన సభలు లోగడ తీర్మానించినవి.

శ్రీ శక్తివత్సలం ఇలా అన్నాడు:

"నా రాష్ట్రానికి సంబంధించినంతవరకు, భాషాప్రయుక్తంగా రాష్ట్ర పునర్విభజన జరగాలని విచారణ సంఘం సిఫారసు చెయ్యగలదనే నేను ఆశించాను. అసలు భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణాన్నే పూర్తిగా వాయిదా వెయ్యాలని అది సిఫారసు చేసినందుకు నాకు ఆశాభంగం కలిగింది"

భాషారాష్ట్రాల అర్థిక సత్తానుగురించి శ్రీ శక్తివత్సలం ఇలా అన్నాడు:

"తమిళరాష్ట్రంకాని, ఆంధ్రరాష్ట్రంకాని ఆర్థికంగా కొరతరాష్ట్రాలు కాబోవనే నా అభిప్రాయం అయితే, మలబారు జిల్లామాత్రం ప్రత్యేకరాష్ట్రంగా నిర్మిస్తే కొచ్చిన్, తిరువాన్కూరు సంస్థానాలు కలిసేవరకు, అది కొరతరాష్ట్రంగా వుండవచ్చు. కాని, కొచ్చిన్ సంస్థానం, కూర్గ్ ప్రత్యేక రాష్ట్రంగా వుండగలిగినప్పుడు మలబార్ జిల్లాకూడా ప్రత్యేకరాష్ట్రం కావచ్చు."

స్టేట్ కాంగ్రెస్ నాయకులు కొందరిపై క్రమశిక్షణ చర్య

స్వామి రామానంద్ నిర్ణయం

(మన విలేఖరి)

సికిందరాబాదు, డిసెంబర్ 12 —

స్టేట్ కాంగ్రెస్ నాయకులు శ్రీ బూర్గుల రామకృష్ణరావు, కొండా వెంకటరంగారెడ్డి, లక్ష్మీనివాస గనేరీవాల్, కాశీనాథరావు వైద్య గారలను స్టేట్ కాంగ్రెస్ సంస్థనుంచి కొంతకాలంవరకు బహిష్కరించాలని స్టేట్ కాంగ్రెస్ కార్యాచరణ సంఘం చేసిన సిఫారసును పరిశీలించడానికి నియమించిన ఉపసంఘం చేసిన సూచనలప్రకారం అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ క్రింది విధంగా తీర్పు చెబుతూ నేడొక సుదీర్ఘ ప్రకటన చేశారు:

(1) ఈ నలుగురు కాంగ్రెస్ వాదులు ప్రాథమిక సభ్యులుగా మాత్రం వుండడానికి అనుమతించారు (2) వచ్చే ఎన్నికలవరకు స్టేట్ కాంగ్రెస్ ఎన్నిక పదవులకు పోటీచేయకుండా నిషేధించబడ్డారు (3) కాంగ్రెస్ సంస్థకు చెందిన ఎన్నికలలో పోటీ చేయడానికి వారికి హక్కు కలదు.

ఈ సంవత్సరం మే 26 వ తేదీన పై నలుగురు సభ్యులు ప్రాథమిక సభ్యులుగా నైతేనేమి, స్టేట్ కాంగ్రెస్ కు సంబంధించిన ఎక్కడా ప్రతినిధులుగా నైతేనేమి వుండరాదని స్టేట్ కాంగ్రెస్ కార్యాచరణ సంఘం నిర్ణయించడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. స్టేట్ కాంగ్రెస్ ప్రారంభించిన ప్రజా సమరంలో వారు పాల్గొనలేదని, లాయికలీ మంత్రి వర్గంతో రాజీపడాలని జరిపారని వీరిపై నేరం మోపబడింది.

ఈ నేరాన్ని పరిశీలించడానికి అక్టోబర్ 29 వ తేదీన ఒక ఉపసంఘం నెలకొల్పబడ్డది. ఈ ఉపసంఘం సభ్యులు సర్దారు జమలాపురం కేశవరావు (తెలంగాణా కాంగ్రెస్ అధ్యక్షుడు), శ్రీ ఎం. పెద్దొంకర్ (మరాఠ్వాడా కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు), శ్రీ జగన్నాథరావు చండర్కిగారలు తమకు లభించిన వివరాలతోను, సాక్ష్యంతోను పై నలుగురు సభ్యులు సంజాయిషీ ఇవ్వాలని నవంబర్ 18 వ తేదీన కోరారు. వారు పంపిన సంజాయిషీలను చర్చించి 28 వ తేదీన స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గానికి తన నివేదికను అందజేసింది. స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం డిసెంబర్ 8 వ తేదీన ఆ నివేదికను చర్చించి వారిపై ఆరోపించిన నేరాలకు తీవ్రమైన శిక్ష విధించాలని అయినా సంస్థానం ప్రారంభించిన నూతన ప్రజాజీవితం కారణంగాను, ప్రజాస్వామ్య సమరవిజయం కారణంగాను, పైసభ్యులపై తీసుకోవలసిన క్రమశిక్షణ ఎలాంటిదో ప్రెసిడెంటే నిర్ణయించాలని తీర్మానించింది.

స్వామీజీ నేడు కార్యవర్గం నిర్ణయంపై తన తీర్పు చెబుతూ, ఈ నలుగురు సభ్యులూ, క్రమశిక్షణకు, స్టేట్ కాంగ్రెస్ సంస్థ ఐక్యానికి భంగకరంగా ప్రవర్తించిన కారణంగా తీవ్రచర్యకు అర్హులేనని, కాని, స్టేట్ కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తున్నందున, పైన పేర్కొన్న చర్య తీసుకున్నామని వివరించాడు.

తాత్కాలికంగా బహిష్కరించబడ్డ నలుగురు సభ్యులలో ముగ్గురు శ్రీ బూర్గుల రామకృష్ణరావు, కాశీనాథరావ్ వైద్య, కొండా వెంకటరంగారెడ్డి గారలు క్రొత్తగా స్థాపించిన పోటీ కాంగ్రెస్ లో ప్రముఖ కార్యకర్తలు.

రాజ్యాంగనిర్మాణసభ ఎన్నికల కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 11 —

సంస్థాన రాజ్యాంగ సభ ఎన్నికల కార్యక్రమం జిల్లాలలో అతి చురుకుగా కొనసాగుతున్నది.

ఓటర్ల రిజిస్ట్రేషన్ దరఖాస్తులు ఉర్దూ, తెలుగు, మరాఠీ భాషలలో ముద్రించబడి కొన్ని జిల్లాలకు పంపబడ్డవి. వచ్చే ఫిబ్రవరిలోగా 21 సంవత్సరాలకు పైబడ్డ ప్రతివాని పేరూ ఓటర్ల జాబితాలో నమోదు కాగలదు.

అనుకున్న పని సవ్యంగా కొనసాగే పక్షంలో ఎన్నికలు 1949 జూన్ లోపుగానే జరుగగలవు.

ఎన్నికల కమిషనర్ శ్రీ ఎం. శేషాద్రి ప్రస్తుతం బీదర్, గుల్బర్గా, ఉస్మానాబాద్ జిల్లాలలో పర్యటన జరుపుతున్నారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత జిల్లా పరిపాలనాధికారులతో సమావేశం జరిపి ఎన్నికలు జరిపే స్థితి మున్నగు వానినిగూర్చి చర్చిస్తారు.

ఇండియా విధానంపట్ల దక్కన్ వాణిజ్యమండలి సంతృప్తి

సికిందరాబాద్, డిసెంబర్ 10 —

దక్కన్ వాణిజ్యమండలి పాలక వర్గం తర్వాత జరిపారిన నేడు సమావేశమై ఇండియా ప్రభుత్వం తగు సమయంలో సంస్థానంలో పోలీసు చర్యలు జరిపినందుకు, మిలిటరీ ప్రభుత్వాన్ని స్థాపించినందుకు అభినందిస్తూ, శాంతి భద్రతల స్థాపనలో గవర్నర్ చౌధురితో సంపూర్తిగా సహకరించడానికి [illegible] తీర్మానించింది. సంస్థానంలో సంపూర్ణ శాంతి భద్రతలు నెలకొని, రాజ్యాంగనిర్మాణసభ ఎన్నికలు జరిగి ప్రజానుమతం పొందిన ప్రభుత్వం నెలకొనేవరకు మిలిటరీ ప్రభుత్వమే కొనసాగాలని కోరుతూ తీర్మానించింది

"ఇండియా ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానంపై అతిని దిగ్బంధం విధించినందువల్ల ఉప్పు [illegible] [illegible] తీర్మానించింది

ఔరంగాబాద్ మజ్లిస్ అధ్యక్షుని నరహాగతి

హైదరాబాద్, డిసెంబర్ 12 —

[illegible] ఔరంగాబాద్ జిల్లా మజ్లిస్ అధ్యక్షుడు [illegible] ప్రస్తుతం పోలీసు కస్టడీలో వున్నాడు.

1 వ పేజీ తరువాయి

ధార్ కమిటీ నివేదిక

ప్రారంభమయింది భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకు అనుకూలంగా 1921 వ సంవత్సరంనుంచీ కాంగ్రెస్ సంస్థ చేసిన వాగ్దానాలనుగురించి ప్రస్తావిస్తూ, అప్పటి పరిస్థితులకంటె ప్రస్తుత పరిస్థితులు భిన్నమైనవని, దేశంలోని ప్రస్తుత పరిస్థితులు అనుకూలించినంతమేరకే ఆ వాగ్దానాలను నెరవేర్చుకోవడం సాధ్యమౌతుందని నివేదిక పేర్కొన్నది ఏదైనా ఒక ప్రాంతాన్ని రాష్ట్రంగా నిర్మించడానికి ఎట్టి అనుపానులు అవసరమో నివేదిక వివరించింది. రాష్ట్రం కాదగు ప్రాంతం భౌగోళికంగా ఏకఖండంగావుండాలని, ఆర్థికంగా స్వయంసమృద్ధమై వుండాలని, భవిష్యదభివృద్ధికి [illegible] కలిగివుండాలని, ప్రజాభీష్టం కూడా అనుకూలంగా వుండాలని నివేదిక పేర్కొన్నది.

నివేదిక ఇంకా ఇలా పేర్కొన్నది.

భాషాప్రయుక్త రాష్ట్రవిభజనకు ద్వివిధములైన కారణాలు చూపబడుతున్నవి. ఒక్కొక్క భాష మాట్లాడేవారు ఒక్కొక్క ఉపజాతివారని, ఆ ప్రకారం దేశంలోని భాషావర్గాలన్నీ వివిధ ఉపజాతులని, ఏకైకరాజ్యాంగ విధానానికి ఈ ఉపజాతులు సమ్మతించినందువల్లనే ఫెడరేషన్ ఏర్పడుతున్నదని, వాటినుంచే ఫెడరేషన్ కు అధికారం సంక్రమిస్తుందని ఒక కారణం పేర్కొనబడుతున్నది.

ఇక, ప్రస్తుత రాష్ట్రాలు చాలా విస్తృతంగా వున్నవని, పరిపాలనకు అనాకర్యంగావున్నవని, ముఖ్యంగా శాసన సభలలోను, విద్యారంగంలోను వివిధభాషలు పెక్కు చిక్కులు కలుగుతున్నవని రెండవ కారణం చూపబడుతున్నది.

"భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం జరిగినట్లయితే, ఒక రాష్ట్రంలో వేరొకభాష మాట్లాడే మైనారిటీలపట్ల మెజారిటీకి అసహనం ప్రబలగలదని, దేశభక్తి సంకుచిత మవుతుందని, పరిహద్దుల విషయంవల్ల — ముఖ్యంగా, మద్రాసు, బొంబాయిల భవిష్యత్తును నిర్ణయించే సందర్భంలో విద్వేషాలు ప్రబలుతవని, భాషాప్రయుక్తరాష్ట్ర విభజనకు ప్రతికూలమైన వాదమున్నది.

తక్షణమే భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం జరగాలని వాంఛించేవారు కొందరున్నారు. ఇది జనసామాన్యపు తీవ్ర వాంఛగా పరిణమించిందని, ఈ సమస్యను వాయిదావేస్తే ప్రజలలో అసంతృప్తి, అసహనం రేకెత్తగలవని, అప్పుడు నిర్మాణ కార్యక్రమానికి దేశం పూనుకోలేదని వారి వాదం.

దేశం ఇంకా విపత్తులనుంచి తప్పించుకొని బయటపడలేదని, ప్రస్తుతం ఆర్థిక మహాసంక్షోభం దేశాన్ని యెదుర్కొంటున్నదని, సంస్థానాలన్నిటినీ పూర్తిగా ఇండియన్ యూనియన్ లోని అంతర్భాగాలుగా మార్చే కార్యక్రమం, ఇంకా సమాప్తి కాలేదని, ఇంతకంటె ముఖ్యసమస్యలను పరిష్కరించడంలో ప్రస్తుతం ప్రభుత్వం నిమగ్నమై వున్నదని, ఇట్టి పరిస్థితులలో భాషాప్రయుక్తరాష్ట్ర విభజనవల్ల కలిగే వ్యయాన్ని, పరిపాలనా భారాన్ని దేశం భరించజాలదని, నూతన రాష్ట్ర నిర్మాణ వ్యతిరేకులు పేర్కొంటున్నారు"

అనంతరం, ఈ నాలుగు రాష్ట్రాల సరిహద్దులనుగురించి నివేదిక వివరిస్తూ, ఒకే ఒక భాష కాక, రెండు భాషలు వాడుకలో వుండే సరిహద్దు జిల్లాల విషయంలో యెదుర్కొనవలసిన సమస్యలను పేర్కొన్నది. నివేదికలో ఇలా పేర్కొనబడింది:

మలబార్ జిల్లాను ప్రత్యేకరాష్ట్రంగా నిర్మించడం సాధ్యంకాదు. అయితే, తిరువాన్కూరుతోను, కొచ్చిన్ తోను సమ్మేళనమైనప్పుడు అది [illegible]

అంతకంటె ఏ క్రమంగా అది వ్యవహరించగలదు. ప్రతిరాష్ట్రపు ఆర్థికపరిస్థితి మూడవ అధ్యాయంలో వివరించబడింది

కమిషన్ నిర్ణయాలు

ఆయినవ అధ్యాయంలో విచారణ సంఘం నిర్ణయా లున్నవి.

భాషాప్రయుక్తరాష్ట్రాలు పక్షపాతంతో వ్యవహరించడం తథ్యమని, కాగా, ఇండియా ఏకదేశంగా సుస్థిరం కావడానికి ఈ వైఖరి ప్రతిబంధకం కాగలదని తాను అభిప్రాయపడుతున్నట్లు వివరిస్తూ, ఈ నివేదికలో కమిషన్ ఇంకా ఇలా పేర్కొన్నది:

"ఇండియాలో అనేక ఉపజాతులను సృష్టించడమే లక్ష్యమైతే భాషాప్రయుక్త రాష్ట్రాలను నిర్మించడంకంటె ఇందుకు సముచితమైన మార్గం మరొకటి వుండబోదు.

"చారిత్రాత్మక పరిస్థితులనుబట్టి ఒకే భాషను మాతృభాషగా వాడుకుంటున్న అనేకజాతులవారు ఒకరితో ఒకరికి సంబంధంలేకుండా విడిపోయి, ఒక్కొక్క భాగంలో వున్నవారు ఒక్కొక్క ప్రభుత్వం యాజమాన్యంకింద వచ్చారు. ఇలా విడిపోయి ఒకదానికి మరొకదానికి ఎంతమాత్రం సంబంధంలేకుండా పోయిన ఒక జాతిలోని రెండు వర్గాలవారు ఇప్పుడు తిరిగి సమైక్యం కావడానికి అంతగా ఉత్సాహం కనబరచడంలేదు.

"ఒక ప్రాంతంలో భాషాప్రయుక్తంగా రాష్ట్రాల విభజన జరిగినపుడు ఇండియాలోని తదితర ప్రాంతాలలోనివారు ఇదేవిధంగా తమ ప్రాంతాలను విభజించాలని ఆందోళన సాగించవచ్చు. నిజానికి ఇట్టి ఆందోళన ప్రారంభమైనదికూడా.

జాతీయ తత్వం

"భారత జాతీయ తత్వానికి, ప్రాంతీయ భాషలకు గల అనుబంధం దృఢతరమైనది. ఇండియాలో దేశభక్తికి రాష్ట్రీయ సరిహద్దులకు గల అనుబంధంకూడా ఇదివిధంగా ఉద్వేగపూరితమైనది.

"ఇండియా మనుగడకు, అది నశించకుండా వుండాలంటె, భారత జాతీయ తత్వం మాతృదేశభక్తినికూడా కొన్ని హద్దులలో వుంచాలి. అనగా, జాతీయ తత్వయాపేణ, మాతృదేశభక్తియాపేణ ఇంతవరకు మనకు లక్ష్యాలుగా పరిణమించిన కొన్ని ఆశయాలను సమస్త దేశ శ్రేయస్సు దృష్ట్యా విడనాడవలసి వుంటుంది.

"స్వపరిపాలనాధికారం అనుభవించగల రాష్ట్రాల నిర్మాణానికి అనువుగా జాతీయతత్వం స్థిరపడేవరకు రాష్ట్రీయ ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ శాఖలుగా వ్యవహరించాలి. రాష్ట్రాల సరిహద్దుల విషయంలోను, రాష్ట్రీయ ప్రభుత్వాల అధికారం, కార్యక్రమం మొదలగు విషయాలలోను కేంద్ర ప్రభుత్వానికే అంతిమాధికారం వుండేవిధంగా కేంద్ర ప్రభుత్వంనుంచి సంక్రమించిన అధికారాన్ని నిర్వర్తించగల శాఖలుగా మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించేటట్లు చూడడమే మన రాజ్యాంగలక్ష్యం కావాలి.

"నూతన రాష్ట్రాల నిర్మాణానికి ఒక రాష్ట్రంలో ఒకే భాషావర్గానికి మెజారిటీ వుండడం వల్ల తదితర భాషావర్గాలకు జరగగల అన్యాయాలను నివారించడానికి, వివిధ భాషా వర్గాల మధ్య విభేదాలవల్ల ప్రభుత్వయంత్రం విచ్ఛిన్నమై పోకుండా నివారించడానికి, విభజన కష్టాలను అరికట్టి జాతీయ తత్వాన్ని సుస్థిరంచేసి, ఏక భారత జాతిని నిర్మించడానికి పైన పేర్కొన్న విషయాలు [illegible]

బొంబాయి - మద్రాసు నగరాల భవిష్యత్తు

1 వ పేజీ తరువాయి

జయపూర్ కాంగ్రెసుకు సన్నాహాలు

అనేకమంది టెలిగ్రాఫ్ ఉద్యోగులు ఇదివరకే ఇక్కడికి వచ్చారు. ట్రంక్ టెలిఫోనులద్వారా ఏకసమయంలో ఒకే ఎర్పాటుపై వివిధ ప్రాంతాలలోని తమ బంధుమిత్రులతో మాట్లాడుకోడానికి ఏర్పాట్లు జరిగినవి. ఒకేసారి ఎనిమిదేసి టెలిగ్రాములు పంపించడానికి అవకాశాలున్నవని వార్తా పత్రికలకు యునైటెడ్ ప్రెస్, అసోసియేటెడ్ ప్రెస్ వారు ప్రత్యేకంగా టెలిప్రింటర్ సౌకర్యాలు చేకూర్చారు.

జయపూర్ లో అఖిలఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం 12 వ తేదీనుంచి ఏర్పాటు చేయబడింది.

గాంధీజీ జాతీయ స్మారకనిధి కార్యాలయంవారు, గాంధీనగర్ లో ఆయుర్వేదల్లో తమ ఆఫీసును తెరిచారు. ఇక్కడ గాంధీజీ నిధి కూడా [illegible]

అఖిలభారత విద్యార్థికాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం డిసెంబర్ 19, 20 తేదీలలో జయపూర్ లో జరుగుతుందని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నారు.

షేక్ అబ్దుల్లా

కాశ్మీర్ ప్రతినిధివర్గ నాయకుడుగా జయపూర్ ఆగమనం

శ్రీనగర్, డిసెంబర్ 13 —

కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా నాయకత్వంకింద, కాశ్మీరులోని కాంగ్రెస్ ప్రతినిధులు డిసెంబర్ 16 వ తేదీన జయపూర్ బయలుదేరి వెళుతున్నారు. ఈ ప్రతినిధులలో బేగం అబ్దుల్లా, సర్దార్ బుదాసింగ్, శ్రీ కాశ్యప్ బందూక్, శ్రీ జానకీనాథ్ జుత్శి మొదలగు ప్రముఖులు వున్నారు.

400 మంది ఆంధ్రప్రతినిధులు

విజయవాడ, డిసెంబర్ 13 —

చెన్నపురినుంచి బయలుదేరిన జయపూర్ స్పెషల్ లో నేడు ఇక్కడనుంచి 400 మంది కాంగ్రెస్ ప్రతినిధులు జయపూర్ కాంగ్రెసుకు బయలుదేరి వెళ్ళారు.

300 మంది ఉత్కళ ప్రతినిధులు

కటక్, డిసెంబర్ 13 —

కటక్ నుంచి బయలుదేరిన జయపూర్ స్పెషల్ రైలులో 300 మంది కాంగ్రెస్ ప్రతినిధులు ప్రేక్షకులు జయపూర్ బయలుదేరి వెళ్ళారు. [illegible] నుంచి ప్రతికాంగ్రెసు వాదులు [illegible] శ్రీ కృష్ణనాయక్ కూడా వీరిలో వున్నారు.

పశ్చిమ బెంగాల్ నుంచి 2,800 మంది ప్రయాణం

జయపూర్ కాంగ్రెస్ ప్రతినిధులుగా [illegible] మంది, ప్రేక్షకులుగా 2,500 మంది పశ్చిమ బెంగాలునుంచి బయలుదేరారు. రాష్ట్రీకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోషి నాయకత్వంకింద కొంతమంది ఇదివరకే బయలుదేరి వెళ్ళారు.

తూర్పు పంజాబునుంచి 3,000 మంది

అంబాలా, డిసెంబర్ 13 —

జయపూర్ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొనడానికిగాను డిసెంబర్ 14 వ తేదీన బయలుదేరే రెండు స్పెషల్ రైళ్ళలోను తూర్పు పంజాబునుంచి కాంగ్రెస్ ప్రచారకులు, ప్రేక్షకులు ప్రతినిధులు 3,000 మంది బయలుదేరుతున్నారు.

జయపూర్ స్పెషల్

చెన్నపురినుంచి రెండవరైలు ప్రయాణం

మద్రాసు, డిసెంబర్ 13 —

జయపూర్ కు రెండవ స్పెషల్ రైలు నేడు వుదయం 7-30 గంటలకు మద్రాస్ సెంట్రల్ స్టేషన్ నుంచి బయలుదేరి వెళ్ళింది. కాంగ్రెస్ వాద ప్రతినిధులు, ప్రేక్షకులు దాదాపు 150 మంది ఈ రైలులో వెళుతున్నారు. నెల్లూరు, ఒంగోలు, విజయవాడ స్టేషన్ నుంచి మరి కొందరు రైలులో ప్రయాణం చేయగలరు.

న్యూయార్కులో ఇండియా ప్రభుత్వం కొన్న భవనం

న్యూయార్క్, డిసెంబర్ 12 —

ఇండియా ప్రభుత్వం తన ప్రతినిధుల నివాసానికి, వారి కార్యాలయాలకు న్యూయార్కులో కొన్న భవనం తాలూకు వివరాలు నేటికిక్కడ తెలియవచ్చాయి.

ఈ భవనానికి ఆరు అంతస్థులు గలవు. గదులు మొత్తం 60 గదులున్నవి ఈ భవనం దర్శనీయమైనదిగా ప్రసిద్ధిపొందిన న్యూయార్కు నగరంలోని 64 వీధిలో వున్నది. దీనిలో అనేక వంటశాలలుగా ఎందుకు [illegible] వుండేవి

ఈ భవనంలో ఇండియా కాన్సలేట్-జనరల్ కార్యాలయం వుంటుంది. దీనిలోనే మిత్రరాజ్య సమితిలో పాల్గొనే ఇండియా ప్రతినిధివర్గానికి, ఇక్కడకు వచ్చినప్పుడు ఇండియా రాయబారికి బసలకు ఏర్పాటువున్నది

అమెరికన్ కోటీశ్వరుడు జాకోబ్ ఆస్టర్ మనుమరాలు అర్చి విల్సన్ కోసం ఈ భవనం 1902 లో నిర్మించబడింది.

మద్రాసు, డిసెంబర్ 13 —

ట్రిప్లికేన్ లోని గవర్నమెంట్ సెషనల్ హైస్కూలు భవన నిర్మాణనిధికి ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు 2,000 రూపాయలు విరాళం యిచ్చారు.

ప్రభుత్వాలు తమ ఆశయాలను సరిగా పాటించడం లేదనే అభిప్రాయం లేదటం. కన్నడంలో ఎన్నిచో. వీని కోరింట న్యాయమైనవేనని కమిషన్ అభిప్రాయపడుతున్నది. అందువల్ల వీనిని తక్షణమే తీర్చడానికి ఇండియా ప్రభుత్వం తగు చర్య తీసుకోవలసి వున్నది."

నాన్‌కింగ్ రంగంలో కమ్యూనిస్టులచే ప్రభుత్వసైన్యాల సరఫరామార్గాల విచ్ఛేదన

రాజధానికి వాయువ్యంగా 45 మైళ్లలో భీషణ యుద్ధం

కొత్త మంత్రివర్గ నిర్మాణ యత్నంలో సన్‌ఫో సందిగ్ధస్థితి

నాన్‌కింగ్, డిసెంబర్ 11—

నాన్‌కింగ్‌కు వాయవ్యంగా 45 మైళ్ళ దూరంలో బంగ్‌పూ పట్టణానికిపోయే రైలుమార్గాన్ని కమ్యూనిస్టులు మరొకసారి ఛేదించడంతో జనరలిజ్మో చాంగ్ కై-షేక్ రెండు ప్రభుత్వ సైనికదళాలను హుటాహుటిగా పంపించారు. చైనా రాజధానీ నగరం తుది రక్షణశ్రేణి వున్నది బంగ్‌పూ దగ్గరనే.

ఈలోగా సర్వసైన్య సమీకరణచేసి, పెద్దపెట్టున యుద్ధం కొనసాగించడమా, కమ్యూనిస్టులతో రాజీ పడడమా అనే సమస్యపై రాజకీయ నాయకులలో ఏర్పడ్డ ప్రతిష్టంభన ఫలితంగా డాక్టర్ సన్‌ఫో ప్రధాన మంత్రిత్వ స్వీకరణ ఇదివరలో అనుకున్నట్లు బుధవారంనాడు జరగక వాయిదా పడవచ్చునని తెలుస్తున్నది.

నాన్‌కింగ్-బంగ్‌పూ రైలుమార్గాన్ని ఛేదించిన ప్రాంతాన్ని కమ్యూనిస్టులు నేటి మధ్యాహ్నం కూడా తమ అదుపులో వుంచుకొన్నారని విశ్వసనీయవర్గాలవారు తెలుపుతున్నారు.

ఈ రంగంలో అతిభీషణమైన పోరాటం జరుగుతూవుంది. ఆకాశం మబ్బుగా వుండడంవల్ల కమ్యూనిస్టులు అదనపుబలాలను గొనివస్తున్నదీ లేనిదీ విమానాల పర్యాలోకనద్వారా తెలుసుకొనడానికి వీలులేకపోతున్నది.

ఈ రంగానికి కదలివస్తున్న ప్రభుత్వ సైనికదళాలలో ఒకటి బంగ్‌పూ పట్టణానికి వాయవ్య దిశను 60 మైళ్ళ దూరంలోని స్థానంనుంచి బయలుదేరగా, మరొకటి నాన్‌కింగ్ నగరానికి అభిముఖంగావున్న చకా-నాంగ్సీ రేవునుంచి పురోగమిస్తున్నది.

కియాంగ్సూ-అన్వీ-హోనాన్ సరిహద్దులో చుట్టుముట్టబడిన రెండు ప్రభుత్వ సైనికదళాలకు ఆహార సరఫరాలు అందజేయడంకోసం ప్రభుత్వపు ట్రాన్స్‌పోర్ట్ విమానాలు రోజుకు 60 సార్లు నాన్‌కింగ్‌నుంచి ప్రయాణాలు చేస్తున్నవి.

షాంగ్‌హై నుంచికూడా కొన్ని విమానాలు ఇక్కడకు సరఫరాలను అందజేస్తున్నవి.

టిన్‌స్టిన్‌కు ఈశాన్యంగా 60 మైళ్ళ దూరంలోని టోంగ్‌షాన్‌ను ప్రభుత్వ సేనలు ఖాళీ చేసినట్లు వెలువడిన వార్తలు నిజంకావని పీపింగ్‌లోని ఉత్తర చైనా సేనాని జనరల్ ఫుటిసోయి ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

రెండవ, పదమూడవ, పదహారవ ప్రభుత్వ సైన్యాలు చుట్టుముట్టబడిన సూషీన్ దగ్గర విశేషంగా పోరాటం జరగడంలేదనీ, పరిస్థితి ఎటూ తెగకుండా వుందనీ తెలుస్తున్నది.

సూషీన్‌కు దక్షిణంగా చుట్టుముట్టబడిన పన్నెండవ ప్రభుత్వ సైన్యానికి తోడ్పడడంకోసం జనరల్ చాంగ్‌చెన్ నాయకత్వంలో ఒక దళం, జనరల్ [illegible] నాయకత్వంలో ఒక దళం రెండు దిశలనుంచి పురోగమిస్తున్నవి.

కమ్యూనిస్టుల నష్టాలు

బంగ్‌పూలోని ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయ ప్రతినిధి నేటి ఉదయం ఒక ప్రకటన చేస్తూ, సూషీన్‌కు నైరృత్యంగా ప్రభుత్వ సైనిక దళాలు 12 వ సైన్యానికి 12 మైళ్ళదూరంలోపుగా పురోగమిస్తూ, నవంబర్ 26 వ తేదీనుంచి డిసెంబర్ పన్నెండవ తేదీ లోపుగా 10,000 మంది కమ్యూనిస్టు సైనికులను నష్టపరచినవని అన్నారు.

సూషీన్ చుట్టూ జరుగుతున్న పోరాటంలోను, అన్వీరాష్ట్రంలోని పైనదికి ఉత్తరంగా రేగుతున్న యుద్ధంలోను ప్రభుత్వబలాలు 3,000 మంది కమ్యూనిస్టు సైనికులను ఖైదీలుగా పట్టుకొన్నవనీ, 200 గుర్రాలను, 50,000 రైఫుల్సును, 400 మర తుపాకులను స్వాధీనం చేసుకొన్నవని కూడా ఆతడు అన్నారు.

చైనా పూర్వపు రాజధానీ నగరం పీపింగ్‌పై ముట్టడికి కమ్యూనిస్టు సేనలు నగరంచుట్టూ సమాయత్తమై వున్నవి.

పీపింగ్ తూర్పున కమారమ 12 మైళ్ళ దూరంలోని టుంగ్‌చౌలో కందకాలు మొదలైనవి త్రవ్వకొని, ప్రభుత్వ సైన్యాలు అభేద్య దుర్గంగా చేసినవని టిన్‌స్టిన్‌నుంచి ప్రభుత్వ వర్గాలవారు పంపిన వర్తమానాలు తెలుపుతున్నవి.

సన్‌ఫో-హాఫ్‌మన్ సమావేశం

షాంగ్‌హైలో చైనీస్ ప్రధాని డాక్టర్ సన్‌ఫో మార్షల్ ప్రణాళిక వ్యవహర్త మిస్టర్ పాల్ హాఫ్‌మన్‌తో నేడు సంభాషించారు.

మిస్టర్ హాఫ్‌మన్ చైనాలో పరిస్థితిని పరిశీలించడంకోసం మూడు రోజు లుంటారు.

వచ్చే బుధవారంనాడు కొరియాకు బయలుదేరి వెడతారు. కొరియాకు బయలుదేరేలోపుగా నాన్‌కింగ్‌కు వెళ్ళి ఒకసారి ప్రెసిడెంట్ చాంగ్ కై-షేక్‌నుకూడా కలుసుకోవచ్చు.

ప్రభుత్వ సైనిక దళం లొంగుబాటు

విమానపర్యాలోకన చర్యలలో జనరల్ యువాన్‌లియాంగ్ నాయకత్వంలోని 16 వ సైన్యం ఉనికి తెలియరానందున అది లొంగిపోయినట్లే కనిపిస్తుందని న్యూయార్క్ "టైమ్స్" పత్రిక తన నాన్‌కింగ్ విలేఖరి పంపిన వార్తను ప్రకటించింది.

16 వ సైన్యంలోని 40,000 మంది సైనికులలోను కొందరు ఇంతవరకే లొంగిపోయారు.

జనరల్ యువాన్‌లింగ్ జాడ తెలియకుండా లేదనికూడా ఈ పత్రిక ప్రకటించింది.

మెకార్థర్ సేనాని వైఖరి

చైనాలో కమ్యూనిస్టుల విజయాల మూలంగా జపాన్‌లో అమెరికా పరిస్థితి దుర్బలమైపోయినట్లుగా కనిపిస్తుందని న్యూయార్క్ "టైమ్స్" మిలిటరీ విలేఖరి వ్రాస్తున్నాడు.

కమ్యూనిస్టులు చైనాలో సాధిస్తున్న విజయాల దృష్ట్యా దూరప్రాచ్యంలోని అమెరికన్ బలాల పరిస్థితిని సమీక్షించవలసి వుంటుందనికూడా ఆతడు అన్నాడు.

మెకార్థర్ సేనాని పంపిన ఒక నివేదికను అమెరికన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

జపాన్‌లో అమెరికా పరిస్థితి దుర్బలంకాకుండా వుండడానికి అదనపు సేనలు, ఓడలు అవసరమని మెకార్థర్ సేనాని తన నివేదికలో తెలియజేశాడట.

అయితే, చైనాలో కమ్యూనిస్టుల విజృంభణ నరికట్టడానికి చేయ్యతగు చర్యలను గురించి అతడు ఏలాటి సూచనలు చేసినట్లు కనిపించదు.

నిరుత్సాహ, నిస్పృహలమధ్య మిత్రరాజ్యసమితి పారిస్ సమావేశ సమాప్తి

పారిస్, డిశెంబర్ 12—

గత 12 వారాలుగా పారిస్‌లో అనేక అంతర్జాతీయ సమస్యలనుగురించిచర్చించి, చర్చించి సభ్యులు విసిగివేసారగా మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తృతీయ సమావేశం నేడు పరిసమాప్తమైంది. జనరల్ అసెంబ్లీ తిరిగి 1949, ఏప్రిల్ 1 వ తేదీని లేక్‌సక్సెస్‌లో సమావేశమౌతుంది.

సమావేశం సమాప్తం కావడానికి ముందు కడపటి క్షణాలలో జనరల్ అసెంబ్లీ కొరియా సమస్యను గురించి పరిశీలించే నిమిత్తం ఒక శాశ్వత విచారణ సంఘాన్ని నియమించడానికి నిశ్చయించింది.

గత రెండు సమావేశాలలోను సభ్యులు ప్రదర్శించిన ఆనందోత్సాహాలు ఈసారి వారిలో కానరాలేదు. సమావేశం పరిసమాప్తమైనట్లు ప్రకటించబడగానే ప్రతినిధు లందరు ప్రశాంతంగా ఒకచోట గుమిగూడి పరస్పరం కరస్పర్శ చేసుకుని, సభాభవనంనుంచి నిష్క్రమించారు.

సభా భవనాన్నంతటినీ కాంతి వెల్లువలతో ముంచెత్తుతున్న పెద్దపెద్ద విద్యుద్దీపాలు సన్నగిల్లి, సభ్యులందరు బయటికి వెళ్లిపోతూ వుండగా "సుస్థిరశాంతి వర్ధిల్లుగాక!" అని ఒకామె కేక వేసింది.

ఈ కేకను ఎవరూ గుర్తించినట్లు తోచదు.

12 వారాలపాటు పారిస్‌లో అనేక అంతర్జాతీయ సమస్యలనుగురించి చర్చించిన పిమ్మట నేటితో మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ పరిసమాప్తమైంది.

సోవియెట్ దేశాలు తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ కడపటి క్షణంలో కొరియా సమస్యలను పరిశీలించే నిమిత్తం ఒక శాశ్వత విచారణ సంఘాన్ని నెలకొల్పడానికి జనరల్ అసెంబ్లీ తీర్మానించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 48 దేశాలు వోటుచేశాయి; ఆరు సోవియెట్ దేశాలుకూడా వ్యతిరేకంగా వోటు చేశాయి. స్వీడన్ మాత్రం తాటస్థ్యం వహించింది.

ప్రస్తుతం పనిచేస్తున్న కొరియా తాత్కాలిక విచారణ సంఘంస్థానంలో కొరియానుంచి తమ సేనలను ఉపసంహరించుకొనేటట్లు మిత్రరాజ్యాలను ప్రోత్సహిస్తూ, కొరియా సమైక్యతను సాధించడానికి అధికారంగల ఒకశాశ్వతసంఘాన్ని స్థాపించడానికి ఈ తీర్మానం ద్వారా జనరల్ అసెంబ్లీ నిశ్చయించింది. తీర్మానాన్ని సోవియెట్ రష్యా, యుక్రెయిన్ ముఖ్యంగా ప్రతిఘటించాయి.

[illegible] కొరియా విచారణ సంఘాన్ని రద్దు గావించాలని కోరుతూ, తాను ప్రతిపాదించిన తీర్మానంపై వోటింగు తీసుకోవాలని కోరింది. వోటింగ్‌లో సోవియెట్ తీర్మానానికి ప్రతికూలంగా 46, అనుకూలంగా 6 మాత్రమే వోట్లు రావడంతో అది వీగిపోయింది.

దీనితో వస్తుతః జనరల్ అసెంబ్లీ సమావేశ కార్యక్రమం పూర్తి అయింది.

ట్రిగ్వీలీ వీడ్కోలు ఉపన్యాసం

మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ మిస్టర్ ట్రిగ్వీలీ వీడ్కోలు సందర్భంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"జనరల్ అసెంబ్లీ కార్యక్రమాన్ని దూరదృష్టితో, ధైర్యసాహసాలతో, దక్షతతో నడిపించిన మన అధ్యక్షులు డాక్టర్ ఇవాట్‌ను ఈ సందర్భంలో అభినందించవలసివున్నది.

"ధైర్యసాహసోపేతమైన ఆయననాయకత్వమే మనకు లభించకపోయినట్లయితే జనరల్ అసెంబ్లీ తన కార్యక్రమాన్ని ఇంత సమర్థంగా పూర్తిగావించగలిగేది కాదు. వచ్చే ఏప్రిల్‌లో లేక్‌సక్సెస్‌లో జరిగే జనరల్ అసెంబ్లీ సమావేశానికి కూడా ఈయనే తిరిగి అధ్యక్షులై తే బాగుంటుందని నేను. మిత్రరాజ్య సమితి సెక్రటేరియట్ కూడా ఉవ్విళ్లూరుతున్నాము.

"పాలేడీ షైలాట్‌ను (పారిస్‌లో మిత్రరాజ్య సమితి సభలుజరిగే ప్రదేశం) మిత్రరాజ్యసమితికి తాత్కాలికావాసంగా మార్చి, శ్రమ అనక మనం ఇక్కడ సభలు జరిపినంత కాలం అనేక విధాలుగా సహాయపడిన పారిస్ మునిసిపల్ అధికారులకు, ఫ్రెంచి రిపబ్లిక్ ప్రభుత్వం వారికి మరొకసారి నా కృతజ్ఞతను తెలుపుతున్నాను.

"జనరల్ అసెంబ్లీ అనే ఈ మహత్తర సంస్థను లేక్‌సక్సెస్ నుంచి పారిస్‌కు మార్చడమంటే విపరీత వ్యయ ప్రయాసలతో కూడినపని. అయితే, జనరల్ అసెంబ్లీ తృతీయ సమావేశాన్ని పారిస్‌లో జరపడంవల్ల మిత్రరాజ్య సమితికి, యూరప్‌కు కూడా విశేషంగా లాభించినదని చెప్పకతీరదు.

సామరస్యం అవసరం

"పారిస్ సమావేశంలో ఆమోదింపబడిన తీర్మానాల ప్రాముఖ్యాన్ని, సాగించిన కృషిని, 1946, 1947 లలో జరిగిన ప్రథమ, ద్వితీయ సమావేశ నిర్ణయాలతో పోల్చిచూస్తే, మనం ఈ సమావేశంలో అనుకొన్న దానికంటె ఎక్కువ కృషిచేశామని వ్యక్తమౌతుంది.

"అయినాగాక, అగ్రరాజ్యాలమధ్య నలుగుతూ వస్తూ ఇంకా సాధించబడని సమస్యలతో పోల్చిచూస్తే. మనం చేసినది అత్యల్పమని. ఇంకా కృత్యాద్యవస్థలోనే వున్నామని తోస్తుంది.

"ప్రపంచం మరొక యుద్ధాన్ని వారించి, సుస్థిరశాంతిని నెలకొల్పగల మహాశక్తివంతమైన సంస్థగా మిత్రరాజ్యసమితి వెలుగొందగలదు.

"తమ కలతలను మాపుకొని, సుస్థిర శాంతి సాధనకై యత్నించవలసినదిగా అగ్రరాజ్యాలకు విజ్ఞాపనచేస్తూ, మెక్సికో ప్రతిపాదించిన తీర్మానంలోనే ప్రపంచ ప్రజల [illegible]పూర్వకమైన అభిమతం [illegible] వ్యక్తమైంది."

"శాంతికోసం అగ్రరాజ్యాలు ప్రజలేగాక చిన్న రాజ్యాల ప్రజలుకూడా తహతహ లాడుతున్నారు.

"జనరల్ అసెంబ్లీ తిరిగి ఏప్రిల్ మొదటితేదీని సమావేశమైనపుడు మెక్సికో వినతికి అంగీకరించి అగ్రరాజ్యాలు శాంతి సంధుల పరిష్కారం విషయంలోనేమి, తమ విభేదాల నిర్మూలనలోనేమి ఎంతవరకు కృషి చేసినదీ నివేదించగలవనే నేను ఆశిస్తున్నాను.

తుది దెబ్బలాట

మున్ముందు శ్రీ ప్రసంగానంతరం అమెరికన్ ప్రతినిధి మిస్టర్ జాన్ ఫాస్టర్ డ్యూలెస్ మాట్లాడుతూ పారిస్ సమావేశంలో మహాద్భుతాలు జరిగినవన్నారు.

ఈ అద్భుతాలు చరిత్రలో అపూర్వ విశేషంగా పేరుపొందగలవన్నారు.

సోవియెట్ ఉపవిదేశాంగమంత్రి మున్ష్యూర్ విషిన్‌స్కీ దీనికి కినిసి, బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధుల ప్రాబల్యానికి లోనైన పెక్కు ప్రతినిధివర్గాలు ఇతర రాజ్యాల సర్వస్వతంత్రాధికారాన్ని మన్నించక కొంప తరుస్తున్నవన్నారు.

మున్ష్యూర్ విషిన్‌స్కీ ఇంకా ఇలా అన్నారు: "ప్రపంచాధిపత్యానికై ప్రాకులాడుతున్న రాజ్యాలు బాల్కన్ రాజ్యాల విషయంలో, వీటో విషయంలో, కొరియా విషయంలో తమ నిర్ణయాలను ఇతర రాజ్యాలపై విధించినవి.

"యాటంబాంబుల విషయంలో రష్యా చేసిన [illegible] జనరల్ అసెంబ్లీ తిరస్కరించింది [illegible] ఈ సమావేశం ఏదైనా ఒక్క కార్యాన్ని చెప్పారు: ఏమీ సాధించలేదు [illegible].

"అంతర్జాతీయ సహకార విజ్ఞప్తికి దోహదమీయదగు విధానానికి అనుకూలంగా మరికొంత కృషిచేసిన సమావేశంగా మాత్రమే ఇది చరిత్రలో గమనించ బడగలదు.

"శాంతిస్థాపనకై జరిగిన కృషిని భగ్నంచేసి, అంతర్జాతీయ సహకారానికి యత్నించని సమావేశంగా కూడా ఇది పేరు పొందగలదు.

బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ గార్డన్‌వాకర్ మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు:

"సమావేశం సాధించిన ఫలితాలు-ముఖ్యంగా మానవ స్వత్వాల విషయంలోను, జాతినిర్మూలన విచారణ విషయంలోను సాధించిన ఫలితాలు మా ప్రతినిధి వర్గానికి తృప్తి కలిగించినవి."

అసెంబ్లీ సమావేశం జయప్రదంగా జరగడానికి సర్వవిధాల తోడ్పడిన ఫ్రాన్సును ఇతర ప్రతినిధులతోపాటు డాక్టర్ ఇవాట్ కూడా అభినందించారు.

కాన్పూర్, డిశెంబర్ 12—

కాన్పూర్‌లోని సెంట్రల్ ఆర్డినెన్సు డిపోనుంచి అప్పుడప్పుడు దొంగిలింపబడిన అనేక వేల రూపాయల విలువగలిగిన ఆయుధాలు, మందుగుండు, నేటిరాత్రి పోలీసులకు పట్టుబడినవి. సివిల్ లైన్సులో నివసిస్తున్న ఒక మందుగుండు వర్తకుని ఇంటిపై పోలీసులు దాడిచేసి సోదా చేయగా ఇవి పట్టుబడినవని ఇకనివి. మరి అయిదుగురు ఉద్యోగులను, ఒక కాప్టెన్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

విదేశాలతో ఆర్థిక సహకారం

అమెరికా భావి విధానం కాగలదట

వాషింగ్టన్, డిశెంబర్ 12—

ప్రపంచంలోని ఇతర దేశాలతో ఆర్థిక సహకార సంబంధబాంధవ్యాలను పెంపొందింపకోరడమే ఇంతటి నుంచి అమెరికా అవలంబించే ఆర్థిక విధానంలో ప్రధాన లక్షణం కాగలదని. ఈ విధానానికి వచ్చే కొద్దిమాసాలలో అమెరికా కాంగ్రెస్ ఆమోదాన్ని పొందడానికి ప్రెసిడెంట్ ట్రూమన్ కృషిచేస్తున్నారని తెలుస్తున్నది.

వచ్చే మార్చితో రద్దుకావలసివున్న అమెరికన్ వాణిజ్యపు ఒడంబడికల చట్టాన్ని శాశ్వతంగా అమలులో వుండే చట్టంగా ఆమోదించవలసిందని ప్రెసిడెంట్ ట్రూమన్ కాంగ్రెస్‌ను కోరతారు. ఈ చట్టం దిగుమతి సుంకాల తగ్గింపు విషయంలో ఇతర దేశాలతో ఒడంబడికలను చేసుకోవడానికి అమెరికా ప్రభుత్వానికి అధికార మిస్తున్నది.

గత నవంబర్‌లో జరిగిన ఎన్నికలలో అమితాశ్చర్యకరంగా డెమోక్రాటిక్ పార్టీకి అఖండ విజయం చేకూరడంతోనే, సాధ్యమైనంత వరకు వాణిజ్యావరోధాలను తగ్గించే ఉద్దేశంతో అమెరికా ప్రస్తుతం అవలంబిస్తున్న విధానానికి ఒక పెద్ద గండం తప్పిందని నమ్మకంఏర్పడింది. ఆ ఎన్నికలలో దిగుమతిసుంకాలను వృద్ధి గావించాలని కోరే రిపబ్లికన్ పార్టీ విజయం పొందివున్నట్లయితే, అది ఈ వాణిజ్యపు ఒడంబడికల చట్టాన్ని పూర్తిగా రద్దు గావించడమో లేక దానిని వికృతంగా మార్పుచేయడమో చేసివుండేదని భయపడుతున్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్ విధానానికి ఆమోదించి, అమెరికా కాంగ్రెసు ఈ తాత్కాలిక చట్టాన్ని శాశ్వతచట్టంగా మార్చడానికి సమ్మతించినట్లయితే, అమెరికా 1930-35 సంవత్సరాల మధ్య చేసినట్లు హెచ్చుగా దిగుమతి సుంకాలను విధిస్తూ తమ వాణిజ్యానికి అవరోధాలు కల్పించదని విదేశ ప్రభుత్వాలు ఆశిస్తున్నవి.

శరణార్థుల సముద్ధరణ

రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రంసూచనలు

[illegible], డిశెంబర్ 12—

శరణార్థుల సముద్ధరణ కార్యక్రమం త్వరితంగా అమలుజరిగేటట్లు చూడడానికిగాను కేంద్ర ప్రభుత్వం శరణార్థుల సముద్ధరణ శాఖా మంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనాకు తగిన సలహాలు ఇవ్వడానికి వీలుగా ఢిల్లీ మంత్రివర్గం పండిత్ నెహ్రూ, సర్దార్ పటేల్‌తో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించిందని ఆహారశాఖామంత్రి శ్రీ జైరాందాస్ [illegible]లోని శరణార్థుల శిబిరంలో ఉపన్యసిస్తూ చెప్పారు.

శరణార్థుల సముద్ధరణ కార్యక్రమంలో ఒక భాగంగా కుటీరపరిశ్రమల అభివృద్ధి జరపాలని ఇండియా ప్రభుత్వం రాష్ట్ర సంస్థానాల ప్రభుత్వాలకు వివరంగా కొన్ని సూచనలు పంపించింది.

కుటీర పరిశ్రమాభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు [illegible] ప్రారంభించడాన్ని [illegible] కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక చేసింది.

పారిశ్రామిక సహకార సంఘాలద్వారా శరణార్థుల శిబిరాలలో చక్కెరపాకుల నిర్మాణం చేయాలని కూడా వివరించింది. శరణార్థులకు సహాయకారిగా ప్రారంభించవలసిన 16 పరిశ్రమలను కూడా రాష్ట్ర సంస్థానాల ప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం వివరించింది.

ఇండియన్ యూనియన్ శరణార్థుల సమావేశం

జయపూర్‌లో శ్రీ టాండన్ అధ్యక్షతన

గాంధీనగర్, డిశెంబర్ 11—

పాకిస్థాన్‌నుండి వచ్చిన శరణార్థుల సమావేశం డిశెంబర్ 18,19 తేదీలలో జైపూర్‌లో శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ అధ్యక్షత కింద జరుగుతుంది. అఖిలభారత శరణార్థుల సంఘాధ్యక్షుడు శ్రీ [illegible] గిద్వాని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

గో సేవకసంఘ సమావేశం

డిశెంబర్ 16 వ తేదీ సాయంకాలం జయపూర్ కాంగ్రెస్ నగరమండపంలో అఖిలభారత గో సేవక సంఘ ప్రధారకుల సమావేశం జరుగుతుంది. ఆచార్య వినోబా భావే దీనికి ప్రారంభోత్సవం చేస్తారు.

బ్రిటిష్ వైమానిక నౌకాదళాల యుద్ధవిన్యాసాలు

ప్లిమత్, డిశెంబర్ 11—

బ్రిటిష్ వైమానిక నౌకాదళాలు ఇక్కడ జరుపుతున్న యుద్ధవిన్యాసాలు నేటితో ముగిశాయి నేటి విన్యాసాలలో ప్లిమత్‌పై దాడి జరుపుతున్న "రెడ్‌ల్యాండ్" నౌకాదళంపై "యాటంబాంబు" ప్రయోగించిన పిమ్మట, తీరానగల శతఘ్నిదళాలు దానికి గుండ్లను ప్రయోగించాయి.

వర్షం కుంభవృష్టిగా పడుతూవుండగా రేడార్ యంత్రాలు "శత్రు" నౌకలు ఆక్రమించిన స్థానాన్ని కనిపెట్టి చెప్పగా, తీరానవున్న రక్షణసైనిక దళాలు డ్యూక్ ఆఫ్ యార్క్-మున్నగు యుదనౌకలను చూచి వాటిపై "ఫిరంగిగుండ్లను" ప్రయోగించాయి

నేటిరాత్రి డిస్ట్రాయర్ నౌకలు, జలాంతర్గాములు ప్లిమత్‌పై కడపటిసారి "దాడి" జరిపాయి నేడు వాతావరణ పరిస్థితి అనుకూలంగా లేనందున వైమానిక యుద్ధ విన్యాసాలు జరగలేదు.

మిత్రరాజ్య సమితిలో స్పెయిన్‌కు సభ్యత్వం

బ్రిటిష్ ఉపవిదేశాంగ మంత్రి వ్యాఖ్యపై చర్చిల్ సవరణ

లండన్, డిశెంబర్ 11—

విన్‌స్టన్ చర్చిల్ నేడొక ప్రకటనచేస్తూ ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

నిన్న కామన్సుసభలో విదేశ వ్యవహారాలపై చర్చలో స్పెయిన్‌కు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వ మివ్వాలని చెప్పానుగాని, పశ్చిమ యూరపియన్ రాజ్యాల కూటమిలో చేర్చుకోవాలని నేను చెప్పలేదు.

"రష్యాకు, దాని ఉపగ్రహరాజ్యాల కిచ్చినట్లే మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం వుండి స్పెయిన్‌తో మనకు ఎంతగా భేదాభిప్రాయాలు కలవో, రష్యన్ రాజ్యాలకూటమితోకూడా కలవు

"నా ప్రతిపాదనను ఉదహరిస్తూ విదేశాంగశాఖ ఉపమంత్రి క్రిస్టొఫర్ మేహ్యూ మిత్రరాజ్య సమితి అనడానికి బదులు పశ్చిమ యూరపియన్ రాజ్యాల కూటమి అని వుంటారు."

జపాను యుద్ధ ఖైదీలు

వసంతకాలంవరకు రష్యనుల సంపరట

టోకియో, డిశెంబర్ 11—

వసంత కాలంవరకు జపనీస్ యుద్ధ ఖైదీలను స్వదేశానికి పంపజాలమని రష్యన్ ప్రభుత్వం తెలియపరిచినట్లు జనరల్ మెకార్థర్ కార్యాలయం వారు ప్రకటించారు.

జపాను యుద్ధ ఖైదీలను స్వదేశానికి పంపవలెనని పదే పదే కోరినప్పటికీ, రష్యా తిరస్కరిస్తూ పై సమాధానం పంపినదని మెకార్థర్ కార్యాలయం ప్రకటించింది.

పాలస్తీన: అబ్దుల్లా రాజు చర్యకు ఫరూక్ రాజు కినుక

ట్రాన్స్‌జోర్డాన్, పాలస్తీనాల సమైక్యతకు ఎంతమాత్రం సమ్మతించనని స్పష్టీకరణ

క్రిస్మస్ పండుగకు జెరూసలెంలో యుద్ధ విరమణపై యూదు, అరబ్ సేనానులమధ్య ఒడంబడిక

కెయిరో, డిశెంబర్ 12—

పాలస్తీనా, ట్రాన్స్‌జోర్డాన్‌లను అబ్దుల్లారాజు పరిపాలనాధికారంలో ఏకం చెయ్యడానికి తాను ఎంతమాత్రం సమ్మతించనని ఈజిప్టురాజు ఫరూక్ నేడు ట్రాన్స్‌జోర్డాన్, మిగిలిన అరబ్ రాజ్యాల ప్రతినిధులతో అన్నారు.

తన ప్రతిపాదనకు అరబ్ ప్రతినిధులను పిలిపించి, ట్రాన్స్‌జోర్డాన్ పాలస్తీనాల సమైక్యత విషయమై తన వైఖరిని తమతమ ప్రభుత్వాలకు తెలియజేయవలసినదిగా కోరారు.

అరబ్ సేనలు పాలస్తీనాలో ప్రవేశించడానికి పూర్వం ఎట్టి దురాక్రమణ తత్పరత తమకు కూడదంటూ చేసుకొన్న నిర్ణయాలను ఈజిప్టు అక్షరాల పాలిస్తుందనికూడా ఫరూక్ రాజు అన్నారు.

జెరూసలెంలో యుద్ధ విరమణ

యూదు అరబ్ సేనానుల చర్చ

టెలవీవ్, డిశెంబర్ 12—

జెరూసలెంలో క్రిస్మస్ పండుగ సందర్భాన యుద్ధ చర్యలు విరమించడం విషయమై యూదు అరబ్ సేనానులు నేడు సంభాషణలు జరిపారు

జెరూసలెంకు, అరబ్బుల అధీనంలోని బెథెల్‌హెంకు మధ్య స్వేచ్ఛగా, నిరభ్యంతరంగా మన రాకపోకలకు ఒడంబడిక కుదిరిందని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

తమ మధ్య ఏ సంభాషణలు జరిగినా జెరూసలెంలో యుద్ధవిరమణను, ఆ తర్వాత శాశ్వత శాంతిస్థాపనను లక్షించే కొనసాగవలెనని యూదు సేనాని కర్నల్ మోషెదయాన్ అరబ్ సేనాని లెఫ్టినెంట్ కర్నల్ అబ్దుల్ టెల్‌తో చెప్పినట్లు ఇస్రాయెల్ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ఈ సూచనకు తాను అంగీకరించడానికి తన పైవారి అనుమతిపొందాలని అరబ్ సేనాని బదులు చెప్పారట.

మిత్రరాజ్యసమితి పరిశీలకుల ఆధ్వర్యంలో కొన్నిరోజులుగా కొనసాగుతున్న ఈ సంభాషణలను గురించి క్రిస్మస్‌పండుగ సందర్భంలో తీసుకోదగు చర్యలను గురించి మిత్రరాజ్యసమితి కార్యాలయం త్వరలోనే ఒక ప్రకటన చెయ్యవచ్చు.

అకాబాకు మిత్రరాజ్యసమితి పరిశీలకులు

హైఫా, డిశెంబర్ 12—

మిత్రరాజ్యసమితికి పరిశీలకులు నలుగురు, ఒక యూదు పరిశీలకుడు టెలవీవ్ నుంచి అకాబా దగ్గరవున్న అకాబా ప్రాంతానికి బయలుదేరి వెళ్లారు.

అకాబారేవును వశపరచుకోవడం కోసమే యూదుబలాలు ట్రాన్స్‌జోర్డాన్ భూభాగంపై ముట్టడి జరిపాయని బ్రిటిష్ ప్రతినిధి గతవారంలో భద్రతాసంఘానికి ఫిర్యాదు చేశారు.

అకాబారంగంలో పరిశీలనకు హైఫానుంచి మరినలుగురు ఉద్యోగులు వెడతారని మిత్రరాజ్య సమితి ప్రతినిధి అన్నారు.

గత మార్చిలో జరిగిన ఆంగ్లో-ట్రాన్స్‌జోర్డాన్ ఒడంబడికనుబట్టి, తన భూభాగంపై జరిగే ఏ దండయాత్రనైనా ప్రతిఘటించే విషయంలో బ్రిటిష్‌వారి సహాయాన్ని కోరడానికి తమకు అవకాశం కలదనీ, అయితే తామింకా బ్రిటన్ సహాయాన్ని కోరలేదనీ, అలా కోరే అధికారాన్ని తాము అట్టేపెట్టుకొంటున్నామనీ ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

ఒకవేళ ట్రాన్స్‌జోర్డాన్ కోరేపక్షంలో తాము సహాయం చెయ్యవలసి వుంటుందని కూడా బ్రిటిష్ ప్రతినిధి భద్రతాసంఘసభలో అన్నారు.

నికరాగ్వా దండయాత్రపై మిత్రరాజ్య సమితికి కోస్టారికా విజ్ఞాపన

సరిహద్దుకు నలభై మైళ్లలో లాక్రూజ్ దగ్గర విప్లవకారులు తమ ఉచ్చులోపడ్డారని ప్రకటన

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం ముగిసి కొన్ని నిముషాలైనా గడవకుండానే నికరాగ్వా తమ దేశంపై దండెత్తిందని కోస్టారికా ప్రభుత్వం భద్రతా సంఘాధ్యక్షునకు తంతి నిచ్చింది.

పారిస్‌లోని కోస్టారికా ప్రతినిధి భద్రతా సంఘాధ్యక్షునకు పంపిన ఈ తంతిలో ఇలా తెలియజేశారు:

"నికరాగ్వా సాయుధ బలాలు డిశెంబర్ 10 వ తేదీని 11-15 గంటలకు కోస్టారికాపై దండయాత్ర ప్రారంభించినట్లు మీకు తెలియజేయవలసినదిగా మా ప్రభుత్వం నాకు ఆదేశించింది."

కోస్టారికా రక్షణ బలంలో ఇప్పుడు 1,000 మంది పోలీసులు మాత్రమే వున్నారు.

గత అక్టోబర్ నెలలో దక్షిణ పక్షంవారి విప్లవానికి పిమ్మట దేశంనుంచి బహిష్కరింపబడిన ప్రెసిడెంట్ రాఫేల్ కాల్డెరన్ గార్డియా నాయకత్వంలో ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడమే ప్రస్తుతపు దండయాత్రను సాగిస్తున్న కర్నల్ జాన్ టావిమో ఉద్దేశమని తెలుస్తున్నది.

పరస్పర సహాయంకోసం రియో ఒడంబడికలో సంతకాలుచేసిన అమెరికాను 14 రిపబ్లిక్‌లను కోస్టారికా తోడ్పాటుకు రావలసినదిగా తాను కోరుతానని వాషింగ్టన్‌లోని కోస్టారికా రాయబారి మారియో ఎస్క్వివెల్ నిన్న ప్రకటించారు

శత్రుబలాలకు కత్తెరబోను

గ్వాటిమాలా, డిశెంబర్ 12—

నికరాగ్వానుంచి దండయాత్ర జరుపుతున్న శత్రుసైనికులు సరిహద్దుకు 40 మైళ్ళ దూరంలోని లాక్రూజ్‌దగ్గర ప్రభుత్వబలాల ఉచ్చులో చిక్కుకొన్నారని కోస్టారికా రేడియో స్టేషను నేడు ఒక అధికార ప్రకటనను బ్రాడ్‌కాస్ట్ చేసినది.

కోస్టారికా బలాలు శత్రువు పౌరబలం [illegible] దిశకు పురోగమిస్తున్నవని లైబీరియా సేనాని చేసిన ప్రకటనను రేడియో స్టేషను పేర్కొన్నది

దేశంనుంచి బహిష్కరింపబడిన ప్రెసిడెంట్ డాక్టర్ గార్డియాకు ఈ తిరుగుబాటుకు కారకుడని. కమ్యూనిస్టుల సహాయంతోనే ఈ దండయాత్ర సాగించాడనీ కోస్టారికా ప్రభుత్వం నిందారోపణ చేసింది

మలయాలో కొత్త సంఘర్షణలు

38 మంది గెరిల్లాల హతం

సింగపూర్, డిశెంబర్ 12—

వారాంతంలో జరిగిన పోరాటంలో మలయా సెక్యూరిటీ పోలీసులు 38 కమ్యూనిస్టు గెరిల్లాలను హతమార్చి, మరి 38 మందిని ఖైదీలుగా పట్టుకొన్నారని నేడు ప్రకటించబడింది.

ఈ సంఘర్షణలలో ముగ్గురు పోలీసులు మరణించారని, అయిదుగురు గాయపడ్డారనీ తెలుస్తున్నది.

మైసూర్ సంస్థానం మాజీ ఆర్థికశాఖ మంత్రి డాక్టర్ మోహన్‌సింగ్ మెహతా నెదర్లాండ్సులో ఇండియా రాయబారిగా నియమింపబడినట్లు ప్రకటింపబడింది.

(గాంధీజీ కలలుకన్న) భారతదేశం

సిద్ధించనేలేదని శ్రీమతి సుచేతా కృపలానీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిశెంబరు 12—

లేడీ ఇర్విన్ కాలేజీలో నిన్న జరిగిన ఢిల్లీ మహిళా సంఘం వార్షిక సమావేశానికి శ్రీమతి సుచేతా కృపలానీ అధ్యక్షత వహిస్తూ గాంధీమహాత్ముడు కలలుకన్న భారత దేశాన్ని నిర్మించవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించింది.

స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ గాంధీజీ వాంఛించిన భారత స్వరూపం ప్రత్యక్షం కాలేదని. అందువల్ల నాయకులు, ప్రజలుకూడా నేడు దిగులొందుతున్నారనీ. ఏమైనా గాంధీజీ కలలను నిజం చెయ్యడానికి ప్రతివారు తమవిధి నిర్వహించాలని, నాయకులతో సహకరించాలనికూడా ఆమె వుద్బోధించింది.

కేంద్ర ప్రభుత్వంలో సంఘసేవా మంత్రివర్గశాఖ నొకదానిని నెలకొల్పాలనీ, రాష్ట్రప్రభుత్వాలు కూడా అటి మంత్రివర్గ శాఖలను నెలకొల్పేటట్లు కేంద్రప్రభుత్వం తోడ్పడాలనీ సమావేశం ఒక తీర్మానం చేసింది.

బొంబాయి ఓడరేవు పనివారి సమ్మె సమాప్తి

బొంబాయి, డిశెంబర్ 13—

బొంబాయి ఓడరేవు పనివారు తమ యూనియన్ నాయకులు ఎనమండుగురి అరెస్టు విషయంలో అసమ్మతి సూచకంగా గత మంగళవారం నుంచి సాగిస్తున్న సమ్మెను విరమించి, నేడు పనులలో చేరారు.

నిన్న సాయంకాలం సమ్మెదార్ల సభలో శ్రీ దినకర్ దేశాయి (కార్మిక నాయకుడు) వివాద పరిష్కారం సందర్భంలో పోర్ట్‌ట్రస్ట్ అధికారులతో చేసుకున్న ఒడంబడికలోని షరతులను వివరిస్తూ, కార్మికులను నేడు పనులలో చేరవలసిందని ఆదేశించారు.

బ్రిటన్‌లో క్రిస్మస్ పండుగ

వైభవంగా జరుపుకొనడానికి పరిస్థితులు ఇంకా చక్కబడలేదట

లండన్, డిశెంబర్ 12—

బ్రిటన్‌లో ఇప్పటికీ పట్టణాలలో అమలు జరుగుతున్న ఆర్థిక [illegible] ప్రజాజీవిత దృష్ట్యా ఏవో కొన్ని ప్రధానమైన [illegible] పదార్థాల [illegible] తాత్కాలికమైన హెచ్చు [illegible] క్రిస్మస్ పండుగకు కూడా బ్రిటిష్ ప్రజలకు అదనపు సదుపాయాలేమీ వుండబోవని బ్రిటిష్ ఆహారశాఖామంత్రి మిస్టర్ జాన్ స్ట్రాచీ రేపు కామన్సుసభలో ప్రకటించబోతున్నారు.

అయితే, బ్రిటిష్ ప్రజలు [illegible] విషయం ఒకటి లేకపోలేదు. ఈ సేమ [illegible] ప్రమాణానికి బ్రిటన్ [illegible] సాధ్యించగలిగింది.

చెన్నపురిలో ఆర్. ఎస్. ఎస్. సభ్యులపై బాష్పవాయు ప్రయోగం

ఆదివారంనాడు 85 మంది అరెస్టు

మద్రాసు, డిశెంబర్ 13—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు 300 మంది వారి సానుభూతిపరులు నిన్న సాయంకాలం తిరువళ్ళిక్కేణి బీచిలో రేడియో స్టాండ్ వద్ద సమావేశమై కాడీకలంచేసిన సందర్భంలో వారిని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జిచేసి, బాష్పవాయువును ప్రయోగించవలసి వచ్చింది. సభ్యులను చెదిరి పోవలసిందని పోలీసులు హెచ్చరించగా, సభ్యులు ఉగ్రులై పోలీసులపై రాళ్లు, చెప్పులు మున్నగువాటిని విసిరి ఇసుక జల్లినారట. ఈ సందర్భంలో ఏనమండ్రుగురు పోలీసులు గాయపడ్డారు. 76 మంది సభ్యులు అరెస్టు చేయబడినారు.

చెన్నపురిలో నిన్న, ఇంతకుపూర్వం కొమ్మండుగురు ఆర్. ఎస్. ఎస్. సభ్యులు అరెస్టు చేయబడినారు.

ఆర్. ఎస్. ఎస్. సభ్యులు, వారి సానుభూతిపరులు అయిదుగురు, ఆరుగురు చిన్న చిన్న ముఠాలుగా ట్రిప్లికేన్ హైరోడ్డులోను, రేడియో స్టాండ్ వద్దను నిన్నసాయంకాలం 5-30 గంటలప్పుడు చేరినారు. తరవాత వారు ఆర్. ఎస్. ఎస్. పోస్టర్లు పుచ్చుకుని నినాదాలుచేస్తూ మెరీనా వైపు ఊరేగింపు సాగించారు.

ఊరేగింపు పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ మహాదేవన్‌గారి ఆదేశానుసారం కొందరు పోలీసులు అక్కడకు వచ్చి ఊరేగింపును ఆపివేసి, ఊరేగుతున్నవారిని చెదిరిపోవలసిందని కోరారు. కాని, వారు చెదిరిపోడానికి నిరాకరించారు.

అంతట ఈ ఊరేగింపుకు నాయకత్వం వహించినవారిని పోలీసులు అరెస్టు చేయబోగా, ఊరేగింపులోని వారు పోలీసులపై రాళ్ళవాన కురిపించారు. అప్పుడు పోలీసులు లాఠీఛార్జి చేయగా ఊరేగింపుదారులు కొందరు గాయపడ్డారు ...

... అరెస్టు చేయడం పోలీసులకు చాలా కష్టమైనది.

అరెస్టు చేసినవారినందరిని తిరువల్లిక్కేణి పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళి, అక్కడ పోలీసుల స్వాధీనంలో వుంచారు. ఆ ప్రాంతం అంతటా పోలీసుల గస్తీ తిరిగినారు. రాత్రి 7 గంటలకు ఆ ప్రాంతంలో ప్రశాంత పరిసితి ఏర్పడింది.

ఆర్. ఎస్. ఎస్‌తో సంబంధం వున్నదన్న అనుమానంపై నలుగురిని నిన్న సాయంకాలం చింతాద్రిపేట పోలీసులు అరెస్టుచేశారు. వారు వరకువాశం. మాంబళం చింతాద్రిపేట, ఎగ్మూరుల లోని వారట.

రాష్ట్ర హిందూ మహాసభ నిరసన

మద్రాసు, డిశెంబర్ 13—

దేశమంతటా పెద్దపెట్టున రాష్ట్రీయ స్వయం సేవక సంఘ సభ్యులను అరెస్టు చేస్తున్నందుకు తమ ఆందోళన తెలుపుతూ, నిన్న వుదయం ఇక్కడ సమావేశమైన రాష్ట్ర హిందూ మహాసభ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

శాంతిస్థాపన దృష్ట్యా, ఎన్నికల సందర్భంలో చేసిన వాగ్దానాల దృష్ట్యా ఆర్. యస్. యస్. పై నిషేధాన్ని వెంటనే తొలగించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరింది. ...

త్యాగరాయనగరులో ఊరేగింపు

సరకురామ్ జోశానంద్ అరెస్టు


న్యూఢిల్లీలో

సి. పి. లో ఆర్. ఎస్. ఎస్. సభ్యులు నాగపూరులో 112 మంది ... అరెస్టు చేయబడినారు. ... అరెస్టు చేశారు.

మహారాష్ట్రంలో 1,300 మందికి పైగా అరెస్టు

"ఆర్. ఎస్. ఎస్. సభ్యులు పాకిస్తాన్‌కు అనుకూలురు"

డాక్టర్ లోహియా ప్రకటన



1 వ పేజీ తరువాయి

జయపూర్ సభకు తీర్మానాలు

మార్గాలద్వారా మాతృదేశానికి సేవ చేయగలమని దీక్షను గైకొనడం అత్యవసరం.

బాపూజీ ఉపదేశం

"భారత ప్రజావీకానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. కాని. దాని ఫలితాన్ని అనుభవించడానికి వారు తమ బాధ్యతలను నిర్వహించడం అత్యవసరం. ప్రజలకు సేవచేయడమే తమ ప్రధాన కర్తవ్యమని కాంగ్రెసు వాదులు గుర్తించి, ఇందుకుగల బాధ్యతలను నిర్వర్తించడానికి ముందుకు రావాలి ఈ బాధ్యతను విస్మరించి. ఉద్యోగాల కోసం. అధికారంకోసం ప్రాకులాడేవారు దేశానికి సేవ చేయరుకదా. పైపెచ్చు అపకారం చేస్తున్న వారవుతారు.

"ఇండియాలోని అన్నివర్గాలకు చెందిన ప్రజల మధ్య సమైక్యత. సుహృదావం, సన్నిహితత్వం వృద్ధిపొంది,వర్గవిభేదాలు వర్ణవిభేదాలు అదృశ్యమై, వర్గ, వర్ణరాహిత్యమైన ప్రజాస్వామికసంఘం శాంతియుతంగా అవతరించడమే పరమావధిగా నెంచి ప్రజలకు సేవ చేయాలన్నదే గాంధీజీ ఉపదేశం

"జీవితాన్ని సార్థకం చేయగల నైతిక ధర్మాలను, ఎలాంటి విపత్కరపరిస్థితులలోను, ఎంతటి కష్టాలలోను విస్మరించక, ఆ సూత్రాలకు అనుగుణంగా అనుక్షణం వ్యవహరించాలన్నది. ఆయన మనకు బోధించిన సూత్రాలలో ప్రధానమైనది.

"నేటి క్లిష్టసమస్యలగు, అవి జాతీయసమస్యలైనా, అంతర్జాతీయ సమస్యలైనా, ఎంతటి విషమసమస్యలనైనా గాంధీజీ ఉపదేశాలకు అనువుగా ఎదుర్కొని, ఇండియా స్వాతంత్ర్యం సుస్థిరంకావడానికి, ఇండియా నైతిక శక్తిసంపత్తులు వృద్ధిపొందడానికి, ఏలక్ష్యంతో ఈకాంగ్రెస్ స్థాపించబడిందో ఆలక్ష్యాలు సిద్ధించడానికి దోహదమివ్వవలసిందిగా కాంగ్రెసువారి అందరికి ఈ కాంగ్రెసు మహాసభ ఉద్బోధిస్తున్నది."

విదేశాంగ విధానం

యథేచ్ఛగా సన్నిహిత సంబంధ బాంధవ్యాలను కలిగివుండాలనే కోరుతున్నది

ఇండియాకు ఆసియాలోని తన ఇరుగుపొరుగు రాజ్యాల యోగక్షేమాలపట్ల అధికతర శ్రద్ధాసక్తులు వుండడం సహజం కనుక. ఆసియా జాతుల స్వాతంత్ర్య సంరక్షణకేమి. వాటి అభ్యుదయానికేమి దోహదకరంగా ఆసియా దేశాలకు, ఇండియాకు మధ్య పరస్పర సహకార సుహృద్భావాలు అత్యంత సన్నిహిత సంబంధ బాంధవ్యాలు పెంపొందాలని కాంగ్రెసు ప్రబలంగా వాంఛిస్తున్నది.

ఇంకా పరరాజ్యపాలన కిందవున్న భూభాగాలు

భారతదేశ చరిత్ర ఏదేవదే తారుమారౌతూ వచ్చింది. తత్ఫలితంగా గత 200 సంవత్సరాలకు పైగా ఇండియాలో అనేక ప్రాంతాలలో విదేశీయ పరిపాలనక్రిందవున్న భూభాగాలు అనేకంవున్నవి అనలు భారతదేశమే పరపరిపాలనక్రింద వుంటూ వచ్చినందున ఈ భూభాగాలు ఇంతకాలంగా విదేశీయుల ఆధిపత్యంక్రింద వుండిపోవలసి వచ్చింది

ఇప్పుడు ఇండియా సర్వస్వతంత్ర రాజ్యమైంది గనుక దేశంలో అక్కడక్కడ ఇప్పటికి విదేశీయపాలనక్రిందవున్న భూభాగాలు వుండడం ఇండియా సమైక్యతా స్వాతంత్ర్యాలకు విపరీతం. విరుద్ధం. కనుక, ఈ భూభాగాలను రాజకీయంగా ఇండియాలో విలీనం గావించివేయడం అత్యంత అవసరమైనది. ఈ సమస్యకు ఇంతకంటె సుస్థిరమైనది ప్రజాభీష్టానికి అనుగుణమైనది మరొక పరిష్కారమార్గ మేదీ లేదనడం నిర్వివాదం. ఇందుకు సంబంధించిన విదేశీయ ప్రభుత్వాల స్నేహసహకారాలతో శాంతియుతమార్గాల ద్వారా ఈ పరిణామం త్వరలోనే రాగలదని కాంగ్రెస్ విశ్వసిస్తున్నది.

ఇండియాలోని వివిధప్రాంతాలలో ఇంకా పర ...

విదేశాంగ విధానం

దక్షిణాఫ్రికా భారతీయులు

ఇండొనీసియాకు శుభాకాంక్షలు

సంస్థానాలు

కామన్‌వెల్తుతో సంబంధ బాంధవ్యాలు

మత దురభిమానానికి స్వస్తి

వివిధమతాల పుట్టినిల్లు

కార్మికులు

దేశవిభజన బాధితులు

చెకోస్లొవాకియాలో ఇండియా రాయబారి

ప్రెసిడెంట్ క్లిమెంట్ గోట్వాల్డ్‌కు అర్హత పత్రాల సమర్పణ

చెకోస్లొవాకియాపట్ల ఇండియా ఆదరణాభిమానాల విశదీకరణ

ప్రాగ్- డిశెంబర్ 11—

చెకోస్లొవాకియాలో ప్రథమ ఇండియన్ రాయబారి ఎన్. రాఘవన్ తన అర్హతా పత్రాలను చెక్ ప్రెసిడెంట్ క్లిమెంట్ గోట్వాల్డ్‌కు సమర్పిస్తూ ఇలా అన్నారు:

"చెకోస్లొవాకియాపట్ల ఇండియన్ ప్రజలకు ఎల్లప్పుడుకూడా అత్యంత ఆదరణాభిమానాలు కలవు.

"ఆధ్యాత్మికరంగంలోనేమి. భౌతికరంగానేమి మీ మహత్తరదేశం భారతీయులకు ప్రత్యేకంగా ఆకర్షణీయమైనది.

"అందువేత, స్వాతంత్ర్యాన్ని సాధించడంలో తనేక భారత దేశం సంతోషపూర్వకంగా మీ రాయబారికి న్యూఢిల్లీలో స్వాగత మివ్వడం సహజమే.

"ఇండియా, చెకోస్లొవాకియాల మైత్రిలో రాయబారుల నియామకంతో నూతన ఘట్టం ప్రారంభమైంది.

"చెకోస్లొవాకియాలో ఇండియనులు హృదయపూర్వకంగా ఆదరింపబడుతున్నారు. ...

కోట్ల రూపాయల విలువగల దొంగ కరెన్సీ నోట్లు

రోంలో ఇండియా ప్రతినిధి

తాత్కాలికంగా శ్రీ ఆర్. ఎస్. మణి నియామకం

వివిధ వార్తలు

సవరను రేటు

మద్రాసు డిశెంబర్ 13—

	రు. అ. పై
అమ్మకం ధర	
సవరం దిల్లధర	75. 4.0
తొల్ల బంగారం	118 8.0
మూసా బంగారం	111. 0.0
వెండి కడ్డీలు	176 0.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(881 సౌనులు) పెకిన్ సరకు కొత్త బజారు ధర 144 0.0 146. 0.
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ) 818.0.0 819. 0.0

కొబ్బరినూనె

(88 సౌన్లు) గం॥ డబ్బి 18 84.0.0 84.18.0

ఆముదం

600 సౌన్లు) నాటు 180. 0.0

పంచదార

(2 బండకు)" కాన్పూర్" 98.0.0 100. 0.0

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ త్రయోదశి మంగళవారం డిశెంబర్ 14-వ తేదీ

త్రయోదశి సా॥ 4-19 గంటలవరకు
కృత్తిక నక్షత్రం రాత్రి 1-18 గంటలవరకు
వర్జ్యం: పగ॥ 12-58 నుంచి 2-34 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[బుధవారం, డిశెంబర్ 15]

విజయవాడ

857.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు). 7-10 తెలుగులో వార్తలు. 7-20 వాద్యసమ్మేళనం. 7-30 గ్రామపాట. 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 ... వేదలు: సందూరి పింహాద్రి అప్పలాచార్యులు. 8-30 ముగింపు.

...

మద్రాసు

...

క్రాస్‌వర్డ్ సొల్యూషన్ నం. A

లేఖలు

శిస్తు వసూళ్లు

అయ్యా!

చిత్తూరుజిల్లాలో గత సంవత్సరం వర్షాలు సరిగాపడనందున చెరువులలో నీరులేక, ఏటి కాలువలు పూర్తిగా ఎండిపోయి బావులలో నీళ్లు తగ్గిపోవడంవల్ల కారు పంటలకి రైతులు తమ పొలాలను సరిపోయేమాత్రమైనా ధాన్యాన్ని పండించుకోలేకపోయారు. ఈ సంవత్సరం కూడా వర్షాలు లేకపోవడంచేత బీదరైతులు అష్టకష్టాలు పాలవుతున్నారు. ఇందువల్ల రైతులు శిస్తులు చెల్లించడానికి శక్తిగా అశక్తులుగా ఉన్నారు. ఇప్పటికే అప్పులభారంతో వారు కృంగి కృశించిపోతున్నారు. ఈ ఎలితానికి కావలసిన అప్పులకు అప్పులు పుటని పరిస్థితిలో ఉన్నారు. గోరుచుట్టుమీద రోకటిపోటన్నట్టు శిస్తులభారంతో రైతులుపడుతున్నబాధ చెప్పనాశ్యంకాదు. ఈ యేటి ఫలితం వచ్చేవరకు ప్రభుత్వం శిస్తువసూళ్లను నిలుపుదలచేస్తే వారు తమ ధాన్యాన్ని అమ్ముకొని కొంతవరకైనా శిస్తులను చెల్లించుకోగలుగుతారు లేనిచో రైతులుండే స్థితి ఏమయింతి కాదు. కనుక ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి తనీ ఈ యేటి ఫలితం వచ్చేవరకు శిస్తువసూళ్లను వాయిదా వెయ్యవలసిందిగా విజ్ఞప్తి చెస్తున్నాను.

చిత్తూరు } ఇట్లు,
7-12-48 } యం. ఉమామహేశ్వర రెడ్డి,
జిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

ప్రైవేటు తాలూకాలో రైతులకు, భుక్తలకు సుహృద్భావం

నెలకొల్పడానికి కాంగ్రెస్‌చే ఉపసంఘం నియామకం

(మన విలేఖరి)

...వలసివచ్చినయెడల వచ్చే వసతీ కోవచ్చును. రైతులు, భుక్తలు సహకరించి గ్రామాలలో వ్యవహారాలను ...చుకోవడం మంచిది. జిరాయితీ గ్రామాల ...వాంఛలకుగాని, రైతు క్రింది రైతుకు ...సంపుబిల్లు వర్తింపదుగాన ఈ సూచన ...డు.

...లకు, భుక్తలకు సామరస్యం కుదర్చ ...తాలూకాలో ప్రచారం చెయ్యడం నిమిత్తం ... రామకృష్ణరావు, బండి కూర్మన్న, (తాలూకా కాంగ్రెసు కార్యదర్శి) అల్లాడ కృష్ణమూర్తి, జనాబ్ అబ్దుల్ రహ్మాన్, చెంగల్వ ...రావు, చిన్న ముఖ్యులతో ఒక ఉపసంఘం నియమించబడింది.

నెల్లూరు పట్టణానికి కొత్త మార్కెట్టు

మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

నెల్లూరు, డిసెంబర్ 8 —

నిన్నసాయంత్రం చెయిర్మెన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో క్రొత్తగా మార్కెట్టు నిర్మించడానికి 10,000 రూపాయలు, ఇండ్లమిట్ట ఆస్పత్రిందు మరమత్తులకు మరి 10,000 రూపాయలు మంజూరు చెయ్యబడినవి.

మునిసిపల్ మహమ్మదీయ మిడిల్ స్కూలును మిశ్రమ పాఠశాలగా మార్చడానికి తీర్మానించబడింది. రోడ్లప్రక్కన అనువైన స్థలాలలో బంకులను నిర్మించి, వాటిని ప్రతి సంవత్సరం బహిరంగ వేలంలో బాడుగకు యివ్వవలసిందిగాను, సాధ్యమైనంతవరకు వాటిని పాతవారికే అనుమతించే పద్ధతిని వేలం వెయ్యడానికి తీర్మానించబడింది.

విడవలూరు, డిసెంబర్ 9 —

...శ్రీ దొడ్ల ...రామయ్యగారి ...కోతమిల్లు గత రాత్రి 8 గంటలకు ...కాలిపోయింది సుమారు 15 వేల ...నష్టం కలిగి ఉంటుందని అందనా వెయ్యబడినది.

భాషాప్రయుక్త రాష్ట్ర సమితి

జిల్లాల సంఘాల స్థాపనకు డిసెంబర్ ఆఖరువరకు గడువు పొడిగింపు

శ్రీ పొనుగుపాటి వెంకట నాగభూషణంగారి ప్రకటన

విజయవాడ, డిసెంబర్ 8 —

భాషాప్రయుక్త రాష్ట్రసమితి ఆంధ్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పొనుగుపాటి వెంకట నాగభూషణంగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు.

"భాషాప్రయుక్త రాష్ట్రసమితి ఆంధ్రశాఖకు అనుబంధంగా కోరిన సిద్ధాంతాల ప్రకారం జిల్లా భాషా రాష్ట్ర సమితులను ఏర్పాటు చెయ్యడానికి జయపూర్ కాంగ్రెస్ మహాసభలు పూర్తి అయ్యే వరకు వ్యవధి యివ్వవలసిందని పలువురు కోరినందున డిసెంబర్ నెలాఖరువరకు గడువు పొడిగించడానికి కార్యవర్గం ఆమోదించింది. కాంగ్రెస్‌కు వెళ్లేవారు ఈ నెల 20 వ తేదీకి తిరిగి వ్వస్తారు. గనుక, జిల్లా సమితులు ఏర్పాటుకాని ప్రాంతాలలో సమావేశకర్తలు వెంటనే కార్యాచరణకు ఉపక్రమించవలసిందని కోరుతున్నాను.

"భాషారాష్ట్ర విచారణ కమిషన్‌వారి నివేదిక ఈ నెల 15 వ తేదీలోగా వెలువడనున్నది. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ విషయములో విచారణ కమిషన్‌వారి సిఫార్సులు అప్పుడు తెలియగలవు. కమిషన్‌వారి నివేదికతో నిమిత్తం లేకుండానే మన నిర్వహించవలసిన పని ఎంతో ఉన్నది. పరిష్కారం విషయం కూడా జరుగవలసి ఉన్నది. రాయలసీమ సోదరులతో పొత్తు కుదుర్చుకోవలసివున్నది. ఒరిస్సాలో చేర్చుకోబడ్డ మన ప్రాంతాలను వేరుచేయించుకోవలసి వున్నది. ...

భాషా రాష్ట్రసమితి తూర్పు కృష్ణాశాఖ స్థాపన

పాత ధాన్యానికి హెచ్చు ధర

తూర్పు కృష్ణా జిల్లా రైతుల విజ్ఞప్తి

బందరు, డిసెంబర్ 8 —

తూర్పుకృష్ణాజిల్లా రైతుకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 4 వ తేదీన గుడివాడలో శ్రీ కానూరి చిన వెంకటదాసయ్యగారి అధ్యక్షతను జరిగింది.

కార్యవర్గంలో ఖాళీఅయిన స్థానానికి శ్రీ కాజ బసవయ్యగారు కో-ఆప్ట్ చేసుకోబడ్డారు.

జిల్లాలో జరిగిన సబ్‌డివిజన్ రైతుమహాసభలలో రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించడానికి ప్రతితాలూకాకు ఒక సంఘం నియమించబడింది.

బెజవాడ శ్రీరామా మిషనరీ కార్పొరేషన్ లిమిటెడ్ స్టీల్ రోలింగుమిల్స్‌వారు మనుసు 5 రూపాయల చొప్పున ఇండివర్తులు సప్లయి చెయ్యడానికి అంగీకరించినందున కృష్ణాజిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ శ్రీ ముద్దినపల్లి నరసింహంగారు జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కానూరి చినవెంకటదాసయ్యగారు, స్టీల్ రోలింగ్ మిల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వెలగపూడి రామకృష్ణగారు కలిసి సిద్ధపరచిన, వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టర్‌కు పంపిన కంట్రాక్టును ఆమోదించి శ్రీరామా మిషనరీ కార్పొరేషన్‌వారు ఇండివర్తులు తయారు చెయ్యడానికి అనుమతి యివ్వవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలవారిని కోరారు.

నవంబర్ 30 వ తేదీన కాజగ్రామంలో జరిగిన కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల సందర్భంలో పోలీసువారు ఒక పక్షం వహించి రెండవపక్షం వారిని అరెస్టుచేసి, పెదముత్తేవి గ్రామానికి తీసుకొనిపోయి దౌర్జన్యంగా ప్రవర్తించారని తెలియజేస్తూ జిల్లారైతు కాంగ్రెస్ కార్యవర్గసభ్యులు శ్రీ పట్టపు కృష్ణారెడ్డిగారుపంపిన మహజరును చదివి అందులోని విషయాలను విచారించి ఒక సవేదికను అందజెయ్యడానికి శ్రీయుతులు కామినేని వేణుగోపాల లిక్ష్మణరావు, రేపాను నరసింహారావు, కాజ బసవయ్య, పాటిబండ్ల వెంకట సుబ్బారావురెడ్డి, దోనవల్లి మధుసూదనరావుగార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ప్యాకరీ యజమానులు రైతుల వద్దనుండి ధాన్యంతోపాటు వసూలుచేసిన ధర్మనిధిలోనుంచి జిల్లారైతు కాంగ్రెస్ సంఘానికి సగం విరాళమివ్వవలసిందిగా ప్యాక్టరీ యజమానులను కోరారు.

క్రొత్తధాన్యం ధరకంటె పాతధాన్యానికి మణుగు ఒకటికి ఎనిమిదణాలు అధికంగా ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

రాజమండ్రి

రాజమండ్రి పౌరుల సౌకర్యార్థం 1 వ తేదీన రెండు పోస్టల్ బుకింగు ఆఫీసులు ఒకటి ఇన్నీసుపేటలో జైహింద్ బిల్డింగ్స్‌లోను, రెండవది నాగదేవి బుచ్చెయ్యచెరువు సెంటర్లోను ఏర్పాటుచెయ్యబడినవి పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ హెచ్. యస్. మిత్రాగారు వాటి ప్రారంభోత్సవం చేశారు. ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అవి తెరువబడివుంటవి.

శ్రీ రామకృష్ణ సేవాసమితివారిచే శ్రీ రామకృష్ణ వివేకానందుల జీవితప్రబోధ గ్రంథాలలో పరీక్షలు జరుపబడినవి. పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి బహుమతులను సర్టిఫికెట్లు 6 వ తేదీని సమితి ఆవరణలో పౌర సంఘాధ్యక్షులు డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో యివ్వబడినవి.

రంపచోడవరం

తూర్పు గోదావరి జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ 3 మాధవ మీనన్ ఇటీవల రంపచోడవరం వైద్యశాల (డిస్పెన్సరీ)ను తనిఖీ చెయ్యడానికి వచ్చిన సందర్భంలో తాలూకా యువజన కాంగ్రెస్‌వారి నాయకత్వాన 500 మంది కోయలు ఆయనవద్దకు రాయబారంవెళ్లి ఆసుపత్రిలో రోగులకు వసతి ఏర్పాట్లు చేయించవలసిందనీ, రోగులకు ఉచితంగా రేషన్ లు యివ్వించవలసిందనీ కోరారు. డాక్టర్ మాధవ మీనన్ సమాధానం చెబుతూ రోగులవసతి సౌకర్యాల విషయమై ప్రభుత్వానికి యిదివరకే సిఫార్సు చెయ్యబడిందనీ, త్వరలో అనుకూలమైన ఉత్తరువులు రాగలవనీ తెలియజేశారు. రోగుల రేషన్ లకుగాను ఆయన 360 రూపాయలు మంజూరు చేశారు.

నర్సరావుపేట

గుంటూరు జిల్లా మహిళా సమాజంవారు కొన్ని నెలంలో నవంబర్ 28 వ తేదీని మహోత్సవ విగ్రహప్రతిష్ఠ, వార్షికోత్సవం జరుపబడినవి. వస్తు ప్రదర్శనానికి శ్రీమతి కొండా పార్వతీదేవిగారు ప్రారంభోత్సవం చేశారు. ఇతర దేశాలలో దేశ వనుల అభివృద్ధిని గురించి, అందు మహిళల బాధ్యతను గురించి ఆమె చెప్పారు. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారి అధ్యక్షతను జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది అందు చిత్తు తీర్మానాలు ఆమోదింపబడినవి. 2 గంటలకు డాక్టర్ ద్వారకాబాయిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభకు జిల్లాలో అన్ని ప్రాంతాలనుంచి ప్రతినిధులు వచ్చారు నూతనకార్యవర్గానికి శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు, అధ్యక్షురాలుగాను, శ్రీమతి పంగులూరి రాజ్యలక్ష్మమ్మగారు కార్యదర్శినిగా ఎన్నుకోబడ్డారు. నర్సరావుపేట స్త్రీ విద్యాభివృద్ధిని సంఘ కార్యదర్శిని, శ్రీమతి వేమూరి సీతామహాలక్ష్మమ్మగారు ప్రతినిధులకు ఆతిథ్యమిచ్చారు.

అనకాపల్లి

అనకాపల్లిలోని గౌరీగ్రంథాలయ వంచమ వార్షికోత్సవం 5 వ తేదీని జరుపబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు దామునకవి అధ్యక్షత వహించారు. సభకు అనేకులు హాజరైనారు శ్రీయుతులు గోవరాజు రామచంద్రరావు, కేశరాజు వెంకట నరసింహ అప్పారావుగార్లు వక్తలు. వక్తలకు హరిజనవాడలో విందు ఏర్పాటు చెయ్యబడింది. కాంగ్రెస్ పెద్దలు ఎందరు విందుకు పాల్గొన్నారు. 6 వ తేదీని అనకాపల్లిలోని గ్రంథాలయాచార్యుల జాతుకవికి సన్మానం చెయ్యబడింది. ఆయనకు నూతనవస్త్రాల్లు సమర్పించారు.

"కంట్రోల్స్ తొలగించడమే ప్రజాక్షేమం": చిత్తూరు జిల్లా రైతు కాంగ్రెస్ తీర్మానం

"ఒకవేళ కంట్రోల్స్ ఎత్తివేయడం సాధ్యపడకపోతే, రాయలసీమదృష్ట్యా ధాన్యంధర నిర్ణయించాలి"

చిత్తూరు, డిసెంబర్ 8 —

చిత్తూరు జిల్లా రైతు కాంగ్రెస్ తృతీయ మహాసభ శ్రీ యస్. వి. చెంగల్రాయ నాయుడుగారి అధ్యక్షతను 6 వ తేదీని జరిగింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు శ్రీ పొంతం రామచంద్రారెడ్డిగారు పతాకోత్సవం జరిపారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ సి తిమ్మారెడ్డిగారు సభను ప్రారంభించారు.

అఖిలభారత రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. వి. నాయుడుగారు వివిధదేశాలలో రైతుల పరిస్థితిని గురించి తెలియజేశారు అన్ని తాలూకాల రైతుకాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు వివిధ ఫిర్కా, గ్రామరైతు కాంగ్రెసు ప్రతినిధులు ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ వి. రాజగోపాల్ నాయుడుగారు సభలో పాల్గొన్నారు.

ప్రారంభోపన్యాసం

శ్రీ సి తిమ్మారెడ్డిగారు మహాసభను ప్రారంభిస్తూ ఈ విధంగా తెలియజేశారు

"నూటికి 15 వంతులు జనాభాగల పట్టణవాసులకు, కార్మికులకు, ఉద్యోగులకు అవసరమైన జీవనభృతి పరిమితిని లెక్కించగల ప్రభుత్వానికి, నూటికి 80 వంతులున్న రైతాంగం జీవితావసర వస్తువుల పరిమితిని లెక్కించడానికి ఎందుకు సత్తాలేకపోయింది?

"కంట్రోల్స్ ధాన్యసేకరణ అనివార్యమని ...

...తను అధ్యక్షోపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు:

"మనదేశంలో 100 కి 85 మంది వ్యవసాయదారులు, మనదేశసంపదకు రైతే కారకుడు. మనదేశ స్వాతంత్ర్య సముపార్జనకు ముందడుగు వేసినవాడు రైతే."

"మనకు స్వాతంత్ర్యంవచ్చి దేశపరిపాలన మన నాయకుల పరమైనచో రైతులదుస్థితి తొలగునని ఆశతోవుంటిమి. అనుకొన్నంతమేలు రైతులకు కలుగలేదు. ఎందరో మంత్రులు మన జిల్లాకు వచ్చి రైతులకు ఆశాజనకమైన వాగ్దానాలు చేశారు. కాని, నేటివరకును వారు తమ వాగ్దానాలను నెరవేర్చుకోలేకపోయిరి. అన్ని జిల్లాలకంటెను మన జిల్లా చాల వెనుకబడివున్నది. మన జిల్లాకు తుంగభద్ర, రామపాదసాగర వంటి ప్రాజెక్టులు వచ్చు అవకాశం కనుపించదు. మనజిల్లాలో చిన్నచిన్న ప్రాజెక్టులను కట్టవచ్చును తెగిపోయిన చెరువులు. ఏటి కలుజులు కట్టించవచ్చును. విద్యుచ్ఛక్తి విస్తరణ వల్ల బావులక్రింద వ్యవసాయం అధికంగా చేయవచ్చును. వీటిలో ఏ ఒక్కటియు ఈ వరకు మన ప్రభుత్వమువారు మనకు చేయుటకు కానననట్టులు. ప్రభుత్వమును ఈ పనులను కొనసాగించావలెనని యిదివరకు ఒత్తిడి కలుగ జేయకపోవటము కోపనీయము, ఇకనైనా వారు ప్రభుత్వము మీద యిందుగురించి ఒత్తిడి తీసుకరావాలని మన జిల్లా రైతుల తరఫున వారిని ...

తీర్మానాలు

అధ్యక్షోపన్యాసం

శ్రీ యస్. వి. చెంగల్రాయనాయుడుగారు ...

రాయలసీమ అభివృద్ధికి ట్రస్టు నియామకం

ఇండియా ప్రభుత్వానికి బళ్ళారిజిల్లా రాయలసీమ మహాజనసభ విజ్ఞప్తి

ఆదోని, డిసెంబర్ 9 —

బళ్ళారిజిల్లా ప్రథమ రాయలసీమ మహాజనసభ నిన్న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులగు శ్రీ సి. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను ఆలూరులో జరిగింది.

ఉదయం 9 గంటలకు శ్రీ టి. జి. తిమ్మయ్య శెట్టిగారి పతాకోత్సవంతో సభాకార్యక్రమం ప్రారంభమైంది.

10 గంటలకు శ్రీ టి. జి. తిమ్మయ్యశెట్టిగారి అధ్యక్షతను జరిగిన రాయలసీమ మహాజనసభ స్థాయీసంఘ సమావేశంలో మహాసభలో 38 తీర్మానాలు చర్చించబడినవి. ఈ సభలో జరిగిన చర్చలలో శ్రీయుతులు హెచ్. వెంకటేశ్వరరావు, పి. విరుపాక్షిరెడ్డి, పై క్యాసనారావు, హెచ్. రామరెడ్డి, జి. ఎం. గంగప్ప, ఎస్. జి. ఆదివెప్పగార్లు మున్నగు ప్రముఖులు పాల్గొన్నారు. తీర్మానాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

సాయంత్రం 5 గంటలకు సుబ్బయ్యగారి జిన్నింగ్ ఫ్యాక్టరీ ఆవరణంలో బహిరంగసభ జరిగింది. సమావేశానికి జిల్లా వివిధ తాలూకాలనుంచి 300 మందికిపైగా ప్రతినిధులు హాజరైనారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ హెచ్. రామలింగారెడ్డిగారు ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, ఏ ప్రాంతం ప్రజల భాగ్యమైనా వారి వ్యయం కల్పించే ఆధారనదీ వుంటుందనీ, అట్టి వ్యయం ...

ఆహారశాఖామంత్రివద్దకు కర్నూలు పౌరుల రాయబారం

రేషనింగ్‌ను ప్రవేశ పెట్టవద్దని విజ్ఞప్తి

కర్నూలు, డిసెంబర్ 10 —

కర్నూలు పట్టణంలోని లోకసేవక్ సంఘం ప్రతినిధులు శ్రీయుతులు ఎస్. వి. గుప్త, టి. వి. వెంకటప్ప, కె. సి. తిమ్మయ్య, డి. వి. సుబ్బశాస్త్రి, డబ్ల్యు. సుబ్బరాయుడుగార్లు కర్నూలు పౌరుల తరఫున మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖామంత్రి డాక్టర్ రాజన్ వద్దకు రాయబారం వెళ్ళి ప్రభుత్వం తిరిగి రేషనింగ్ విధానాన్ని అమలు పరచడంపట్ల ... తెలియజేస్తూ ... సమర్పించారు. కంట్రోల్స్‌వల్ల, రేషనింగ్‌వల్ల యిదివరలో పేదలకు, మధ్యతరగతివారికి కలిగిన కష్టనష్టాలను వారు మంత్రికి వివరించారు. ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎ. బి. షెట్టి కర్నూలులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తుండగా రేషనింగ్ విధానంపట్ల తమ నిరసనను పౌరులు తెలియజేసినసంగతికూడా వారు మంత్రికి చెప్పారు ఈనెల 7 వ తేదీని కర్నూలుజిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశమై ప్రభుత్వం తిరిగిరేషనింగ్‌ను ప్రవేశ పెట్టడంపట్ల నిరసన తెలుపుతూ తీర్మానం చేసినసంగతికూడా వారు మంత్రికి చెప్పారు.

రైతులవద్దనుంచి యకరం ఒకటికి 100 సేర్లు చొప్పునవద్దు, 25 సేర్ల చొప్పున ధాన్యం ప్రభుత్వం సేకరించవచ్చుననీ, మిగతా రైతుల మాత్రం మామూలు మినహాయింపు చూపవచ్చుననీ, రాయలసీమలో ధాన్యసేకరణకు సంబంధించినంతవరకు బాగా సాగుబడిలో ఉన్న భూముల ...

...రేషనింగ్‌ను ప్రవేశపెట్టకపోతే మద్రాసు రాష్ట్రానికి యివ్వవలసిన ధాన్యం కోటాను తగ్గించ చెయ్యబడదనికూడా కేంద్ర ప్రభుత్వం చెప్పిందని ఆయన తెలియజేశారు.

ఆంధ్రనాటక ...కళా కార్యవర్గ ఆత్యవసర సమావేశం డిసెంబర్ 17 వ తేదీ ఉదయం 9 గంటలకు ఏలూరు శ్రీ రాణి సానయ్యమ్మారావువారి ధర్మశాలలో జరుగుతుంది.

"ధాన్యసేకరణభారం మాకు అప్పగించండి"

ప్రభుత్వానికి గుంటూరుజిల్లా సహకారసంఘాల విజ్ఞప్తి

తెనాలి, డిసెంబర్ 8 —

... జిల్లాలోని ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార ... అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, కార్యదర్శులు నిన్న తెనాలిలోని సహకార ... కార్యాలయంలో సమావేశమైనారు. సభకు శ్రీ జి. వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షతవహించారు. జిల్లా వివిధప్రాంతాలనుంచి ప్రతినిధులు అనేకులు సభకు హాజరైనారు.

సమావేశకర్త యస్. రామసుబ్బారావుగారు అతిథులకు స్వాగతంచెప్పారు.

గుంటూరు జిల్లా హోల్‌సేల్ స్టోర్స్ వారికి నడుపబడుతున్న గుత్తం సంవత్సరంనిడారం హోల్‌సేల్ స్టోర్స్‌లో ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాలవారికి ప్రాతినిధ్యం ఉండవలసిన ఆవశ్యకత, చిల్లర వ్యాపారులకు అనుమతించబడిన లాభం రేటు, ధాన్యసేకరణ మున్నగు విషయాలను గురించి శ్రీ ఊటుకూరి ఉపేంద్ర గుప్తగారు శ్రీ యస్. రామసుబ్బారావుగారు, తదితరులు ఉపన్యసించారు.

తరువాత దిగువ తీర్మానాలు ఆమోదించబడినవి: ప్రస్తుతం గుంటూరు హోల్‌సేల్ కోఆపరేటివ్ స్టోర్సువారు చేస్తున్న గుత్తం సంవత్సరంలోగల లోపాలను వెంటనే సవరించి అందరికీ అన్ని రకాల అభ్యులు యిచ్చే ఏర్పాటు చెయ్యవలసిందిగా జిల్లా డిప్యూటీ రిజిస్ట్రారును, ఉత్పత్తిదారు కొనుగోలు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారును కోరారు.

హోల్‌సేల్ స్టోర్సుచేస్తున్న చిల్లర వ్యాపారాన్ని వెంటనే నిలుపుదల చెయ్యవలసిందిగా డిప్యూటీ రిజిస్ట్రారును అర్థించారు.

ధాన్యసేకరణాధికారం ఈ జిల్లాలోని ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాలకు అప్పగించి రెవిన్యూ శాఖాధికారుల సంపూర్ణ సహకార, సహాయాలను అందింపవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

...ఉత్పత్తికొనుగోలు సహకారసంఘాల ప్రత్యేక డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖర్ (విజయవాడ) కోపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్ శ్రీ జి. రామకోటేశ్వరశర్మ గారుకూడా ప్రత్యేక ఆహ్వానంపై సభకు హాజరైనారు.

అఖిలిండియా రాశిక కెమెస్ట్రాటిక్ పార్టీ సమావేశం డిసెంబర్ 26, 28, 29 తేదీలలో కలకత్తాలో జరుగుతుంది.

వార్తావాహిని

మిత్రరాజ్యసమితికి చెందిన ప్రపంచ హైల్తు ఆరోగ్య సమితికి ఈ సంవత్సరం కాగల వ్యయంలో నూటికి దాదాపు నాలుగు వంతులను ఇండియా చెల్లించాలని బడ్జెట్ పరిశీలక ఉపసంఘంవారు నిర్ణయించారు. ఈ ఉపసంఘ సభ్యులు 12 మందిలో శ్రీ పి. ఎన్. పాల్ (ఇండియా) కూడా వున్నారు. ఈ సమితి వ్యయంలో అమెరికా నూటికి 38 వంతులు భరిస్తుంది. బ్రిటన్ దాదాపు 13 వంతులు భరిస్తుంది. అన్ని దేశాలకన్న అమెరికా భరించే వ్యయమే అత్యధికమనవచ్చును.

• • •

ఇండియా ప్రభుత్వం ఉద్యోగులకు విదేశ భాషలను అభ్యసించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం రక్షణ శాఖవారు ఒక పాఠశాలను ప్రారంభించడానికి నిర్ణయించారు దానిలో ఫ్రెంచి-రష్యన్ జర్మన్, పర్షియన్, అరబిక్, చైనీస్, జాపనీస్ భాషలు నేర్పుతారు. సైనికాధికారులకోసం ఈ పాఠశాల ప్రత్యేకించబడినా, సివిల్ ఆఫీసరులు కూడా దానిలో చేరవచ్చు 18 భాషలలో పాండిత్యం వున్న శ్రీ సి. ఎన్. బెనర్జీ ఈ పాఠశాల డైరెక్టరుగా నియమించబడ్డారు.

• • •

బొంబాయిలో విపరీతంగా జరుగుతున్న దొంగతనాలను అరికట్టడానికి గాను ప్రతిరోజూ రాత్రి 11 గంటలనుంచి ఉదయం ఆయిదు గంటల వరకు బీపుకారుల మీద పోలీసు గస్తీ ఏర్పాటు చేయబడినవి.

• • •

తూర్పు పాకిస్థాన్ నుంచి గత సెప్టెంబర్ మూడవవారంనాటికి 13½ లక్షల మంది పశ్చిమ బెంగాలుకు వలసవచ్చారని ఇండియన్ స్టాటిస్టికల్ కమిటీవారి పరిశీలనవల్ల తెలుస్తున్నది.

• • •

ఇండియా ప్రభుత్వం వర్క్సు,సప్లయ్ శాఖ మంత్రి శ్రీ ఎన్.వి. గాడ్గిల్ 11వ తేదీ మధ్యాహ్నం నాగపూర్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో సమావేశమై 50 మంది కాంగ్రెసు ప్రచారకులను కలుసుకున్నారు. వైన్‌గంగా ప్రాజెక్టునిర్మాణాన్ని గురించి ప్రభుత్వ అభిప్రాయాన్ని శ్రీ గాడ్గిల్ వివరించారు.

• • •

కాంగ్రెస్ సేవాదళ్ ఉద్యమ నిర్మాత డాక్టర్ ఎన్. ఎస్. హర్డికర్ తిరువణ్ణామలైలో డిసెంబరు 14 వ తేదీన జరుగు కాంగ్రెస్ సేవాదళ్ సమావేశానికి అధ్యక్షత వహింతురని ప్రకటించబడింది.

• • •

బొంబాయి నుంచి ప్రచురింపబడు ఆంగ్ల వారపత్రిక "ఫోరం" సంపాదకుడు మిస్టర్ లోకిం అల్వాను నల్వే నిదానికి బొంబాయి షెరీఫ్‌గా నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇండియాలో ఒక జర్నలిస్టు "షెరీఫ్"గా నియమించబడటం ఇదే ప్రథమం.

• • •

పూనాకు 80 మైళ్ల దూరంలో దేహూరోడ్డు దగ్గర 10 వ తేదీ జరిగిన రాయల్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రమాదంలో పైలెట్ ఆఫీసర్లు ఇద్దరు ఫ్లయింగ్ ఆఫీసరన్ మరణించారు.

• • •

కాశ్మీరులోని శరణార్థులకు అన్నదానం చేయడానికిగాను శ్రీనగర్‌లోని ఇండియా సైనికులు 8,000 పౌనుల గోధుమపిండి, 16,00 పౌనుల వస్తు ధాన్యాలు పంపించారు. ఇండియా సైనికుల త్యాగబుద్ధిని, దాతృత్వాన్ని ప్రశంసిస్తూ కాశ్మీర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

• • •

భోపాల్ ప్రభుత్వానికి భూమికిస్తులు, కప్పములు పంచాలు చెల్లించరాదని ప్రజలలో ప్రచారంచేస్తూ ఖార్లీలో జరిగిన ఒకసమావేశంలో నిర్ణయం జరిగింది. ఆ తరువాత ఖార్లీ ప్రాంతంలో పన్నుల నిరాకరణోద్యమం జరుపుతున్న నలుగురు అరెస్టు చేయబడ్డారు.

• • •

లాహోర్ నుండి ప్రచురింపబడుతున్న ఉర్దూ దిన పత్రిక రద్దుమన్ ఒకీబురాన్‌ను బొంబాయి ప్రభుత్వం నిషేధించింది.

• • •

బొంబాయి నుండి ప్రచురింపబడుతున్న ఉర్దూ దినపత్రిక "నయాజమానా"ను నిషేధిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

రాజ్యాంగ నిర్మాణ కార్యకలాపం

జనవరి 26 వ తేదీకి పూర్తి కావాలదని సర్ అల్లాడి వివరణ

మద్రాసు, డిసెంబర్ 12—

రాజ్యాంగ నిర్మాణ కార్యకలాపం వచ్చే ఫిబ్రవరి నెలాఖరునకు పూర్తి కాకపోవచ్చునని ఢిల్లీనుంచి నిన్న సాయంకాలం చెన్నపురి తిరిగి వచ్చిన సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ "ఆంధ్రప్రభ" విలేఖరితో ప్రసంగిస్తూ అన్నారు.

జయపూర్ కాంగ్రెస్ మహాసభ సంపూర్తి అయిన తేదీకి, సంక్రాంతి సెలవులకు మధ్య వున్న వ్యవధిలోనని, పండుగ ముందు స్వగృహాలలో వుండిపోవాలని దక్షిణభారత ప్రతినిధులు వాంఛిస్తూ వుంటున్నారని అన్నారు. జనవరి మూడవ వారంనుంచి, మార్చి మాసాంతం వరకు బడ్జెట్ చర్చలతో సరిపోతుందని, అందువల్ల ఇదివరకు అనుకున్నట్లుగా జనవరి 26 వ తేదీకి రాజ్యాంగ నిర్మాణ కార్యకలాపం పూర్తి కావడం సాధ్యం కాదని వివరించారు.

అనవసరమైన చర్చలు మూలంగా విలంబన జరుగుతుండగా, రాజ్యాంగ విధానం విషయంలో పార్టీ సభ్యులు చేసిన సూచనలపై చర్చ జరిపి, తగు నిర్ణయాలు చేసే నిమిత్తం ఇండియా పార్లమెంట్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో చాలా యత్నాలు జరిగినవని బహిర్గతం చేశారు. అయితే కొత్త రాజ్యాంగ విధానాన్ని రూపొందిస్తూ వుండగా ప్రతి సూత్రాన్ని పార్లమెంట్ సభ్యులందరు సమగ్రంగా పరిశీలించవలసివున్నదని తెలియజేశారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Com-

కార్గిల్-లెహ్ రంగాలలో ఇండియన్ సైనికుల కృషి

మన స్థావరాలను కట్టుదిట్టం చేస్తున్నారట

న్యూఢిల్లీ, డిసెంబర్ 11—

కార్గిల్-లెహ్ రంగాలలోని తమ స్థావరాలను కట్టుదిట్టం చేసుకోవడంలోను, రాజౌరి-మెంధార్-పూంచ్ ప్రాంతాలలోని శత్రు స్థావరాలను తుడిచి పెట్టడంలోను గతవారం ఇండియన్ సైనికదళాలు నిమగ్నమై వున్నవని ఇండియా ప్రభుత్వం దేశరక్షణశాఖ నేడొక ప్రకటనచేసింది.

రియాసీ జిల్లాలో గతవారం 3000 మంది ముస్లిములకు పైగా వసతి సౌకర్యాలు, ప్రతుకు తెరవు కల్పించబడినవి. విముక్త ప్రాంతాలలోని ప్రజలలో ఇండియన్ సైనికదళాలు విశ్వాసం పూరిస్తున్నవి. ప్రజాజీవనం యథాపూర్వకంగా మారుతున్నది.

"మీర్‌పూర్‌లో శత్రుసేనలు తమ బలాలను సమీకరించుకొంటున్నవి. స్కార్డూనుంచి శత్రుదళాలు కార్గిల్, లడక్‌లోయలదిశగా పురోగమిస్తున్నట్టు కూడా తెలుస్తున్నది. మన సైనికులకు, శత్రుసైనికులకు ఎక్కడా సంఘర్షణ జరగకపోయినప్పటికీ, మన స్థావరాలపై శత్రువులు మోర్టార్ పిరంగులను కాలుస్తున్నారు.

పూంచ్, ఝూంగర్ రంగాలలోను, తిత్వాల్ దాకోత రంగాలలోను మనస్థావరాలను చేర ప్రయత్నించిన శత్రుదళాలపై ఇండియన్ శతఘ్నిదళాలు అగ్నివర్షం కురిపించినవి.

మెంధార్ ప్రాంతంలో పఠానుల దౌర్జన్యాలు

స్థానిక ముస్లిములకు వెగటుపుట్టి "ఆజాద్‌ఫోర్స్" నుంచి వైదొలగారట

పూంచ్, డిసెంబర్ 11—

మెంధార్ ప్రాంతంలోని ప్రజలపై పఠాను ముస్లిములుచేసిన దౌర్జన్యకృత్యాలవల్లనే "ఆజాద్ కాశ్మీరులకు" స్థానిక ముస్లిములకు విభేదాలు కలిగినాయని, తత్ఫలితంగా పెక్కుమంది ముస్లిములు "ఆజాద్‌ఫోర్స్" నుంచి వైదొలగిపోయినారని ఇండియన్ సైన్య పరిశీలకుడొకరు వ్రాస్తున్నారు. ఆ పరిశీలకుడు కింది విషయాలను తెలియజేశారు :

"పఠానులు మొట్టమొదటగా మెంధార్‌లో ప్రవేశించగానే, లూటీలు, దోపిడీలు ప్రారంభించారు. మిగిలివున్న హిందువులను హతమార్చడమో, మతం మార్చడమో చేశారు. హిందువుల వద్దనుంచి దోచుకొన్న బంగారాన్ని, ఆభరణాలను, నగలను, అమ్మి 10 లక్షల రూపాయలను తీసికొన్నారు.

అక్కడనుంచి వారు ముస్లిములున్న ప్రాంతాలకుపోయి ధనాఢ్యులైనవారి యిళ్లను దోచెయ్యటం మొదలు పెట్టారు. వారి యిండ్లలోగల అతి విలువైన వస్తువులు వద్దనుంచి దొంగిలింపబడిన లేనివిలేవు. వాటిని కొల్లగొట్టుకొనిపోయారు. వృద్ధకాయులైన 500 మంది ముస్లిం స్త్రీ. పురుషులచేత వెట్టిచాకిరీ చేయించుకొన్నారు. వీరు ముస్లిం స్త్రీలను చెరచడానికి కూడా ప్రయత్నించారు. గడచిన సెప్టెంబర్ నెలలో 18 మంది ముస్లిం యువతులను పఠానులు నిర్బంధంగా తమ వెంటతీసికొనిపోయారు. ఈ విషయం మెంధర్ లోని "ఆజాద్ కాశ్మీర్" సైన్యాధిపతికి తెలియవచ్చినప్పుడు, వారిపై తుపాకులు కాల్చవలసిందని ఆయన ఆజ్ఞాపించడం, అప్పుడు కొందరు పఠానులు చనిపోవడంకూడా జరిగింది.

"ఇండియన్ సైనికదళాలు అక్కడకు వచ్చేవరకు యిక్కడి పరిస్థితి అల్లోలకల్లోలంగా వున్నది."

పూంచ్ రంగంలో ధనవృష్టి

జమ్ము, డిసెంబర్ 1?—

పూంచ్ రంగంలో, గడచిన నవంబర్ నెలలో నాలుగు రోజులపాటు వరుసగా 40,000 రూపాయల కరెన్సీ నోట్లను రాయల్ ఇండియన్ వైమానిక దళాలు వదలివేసినాయి, శత్రు సైనిక దళాలచే చుట్టుముట్టబడివున్న ఒక నగరాన్ని రక్షిస్తున్న వారి సహాయార్థం ఈ డబ్బు అందజెయ్యబడిందట.

ఇండో - పాకిస్థాన్ సరిహద్దు సంఘటనలు

కలకత్తా, డిసెంబర్ 11—

పశ్చిమ బెంగాల్ పోలీసులకు, తూర్పు బెంగాల్ పోలీసులకు సరిహద్దులలో తిరిగి సంఘర్షణ జరిగినట్లు నాదియా జిల్లా నుంచి వార్త చేరింది వంటను కోతకోసే సందర్భంలో ఈ సంఘర్షణ జరిగిందట. ఉభయులు ఒకరిపై ఒకరు తుపాకులు కాల్చుకొన్నారు. కాని, ఎవరూ నిహతులు కాలేదు. దినాజ్‌పూర్ జిల్లా సరిహద్దులలో కూడా ఈ వారారంభంలో ఇట్టి సంఘర్షణ ఒకటి జరిగిందట.

పంజాబ్‌లో

అమృతసర్, డిసెంబర్ 12—

గత వారంలో పాకిస్థానీయులు మూడుసార్లు ఇండియన్ సరిహద్దులపై దాడిచేసినట్లు వార్తలు చేరినవి.

డిసెంబర్ 6, 7 తేదీలలో కొంతమంది పాకిస్థానీయులు తుపాకులను ధరించి ఇండియన్ సరిహద్దులలో ప్రవేశించి, ఖీర్‌గ్రామంలో ధర్మవీరసింగ్ గృహంపై దాడిచేశారట. వారు యిద్దరు బాలికలను, కొన్ని స్వర్ణాభరణాలను అపహరించుకొనిపోయారట.

గ్రామీణుల పశువులను, ఆస్తిపాస్తులను పాకిస్థానీయులు అపహరించుకొనిపోయినట్లు ఇతర ప్రాంతాలనుంచికూడా వార్తలు చేరినవి.

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి రాజగోపాలాచారిగారు జనవరి ఆఖరువారంలో అస్సాం

భారత సంస్కృతిలో శిక్షణ

విదేశాలకు వెళ్లే ప్రతి భారతీయునికి అవసరమని, ఇందుకు పంచవర్ష ప్రణాళిక ప్రారంభించదగునని శ్రీమతి రుక్మిణీదేవి ఉద్ఘాటన

మద్రాసు, డిసెంబర్ 12—

"పాశ్చాత్యదేశాలు మన సంస్కృతిని, కళను సరిగా గ్రహించి మెచ్చుకోవాలంటే, వాటిని గురించి పాశ్చాత్యులకున్న అజ్ఞానాంధకారాన్ని తొలగించడానికి ముందుగా మన దేశీయులలో వున్న అజ్ఞానాన్ని పారదోలాలి కాగా, విదేశాలకు వెళ్లే భారతీయులు-విద్యార్థులైనా సరే, ప్రభుత్వోద్యోగులైనా సరే-భారతీయ సంస్కృతిలో రాయబారులుగా వ్యవహరించడానికి వీలుగా, ప్రాచీన సంస్కృతిలో శిక్షణనివ్వడంకోసం పంచవర్ష ప్రణాళిక అవసరమని భావిస్తున్నాను" అని శ్రీమతి రుక్మిణీదేవి మొన్నను "కళాక్షేత్రం" (అడయార్)లో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఉద్ఘాటించింది. భారతీయ సంస్కృతిని గురించి ఇటీవల పాశ్చాత్యదేశాలలో ప్రచారం చేయడానికి ఆమె జరిపిన పర్యటనలలో కలిగిన అనుభవాలను గురించి "ఆంధ్రప్రభ" విలేఖరి ప్రశ్నించగా ఆమె పైవిధంగా సమాధానంచెప్పింది

భారతదేశం స్వతంత్రమైన తరువాత తొలిసారిగా పాశ్చాత్య దేశాలలో పర్యటన జరిపిన, శ్రీ రుక్మిణీదేవి అక్కడి ప్రజల మనోభావాలనుగురించి ఇలా అన్నది:—"పండిట్ నెహ్రూ పేరు విని అక్కడివారు పులకితులై పోతున్నారు. ఆయన రాజకీయ సిద్ధాంతాలను అర్థంచేసుకున్నా, చేసుకోకపోయినా, ఆయన వ్యక్తిత్వానికి మంత్రముగ్ధులై పోతున్నారు. అమెరికాలో గాంధీజీకి, అనీబెసెంట్‌కు ఉన్నంత గౌరవం నెహ్రూకు కలదు. విదేశాలలోని ఇండియా రాయబార కార్యాలయాలు అప్పుడే చాలా పలుకుబడిని సంపాదించాయి. శ్రీ రామారావు దంపతులు అమెరికా ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. విశిష్టమైన భారతీయ సంస్కృతి ఆ దంపతులలో ఉట్టిపడుతున్నట్లు అమెరికావారు భావిస్తున్నారు. శ్రీ రామారావును అమెరికాలో రాయబారిగా నియమించడం నిజానికి చాలా మంచిపని."

నూతన స్వతంత్ర భారతాన్నిగురించి అమెరికా ప్రజలు ఏమనుకుంటున్నారని, హైదరాబాద్ విషయంలో కొందరు స్వార్థపరులు భారతదేశాన్ని గురించి దుష్ప్రచారం చేయలేదా అని ప్రశ్నించగా ఆమె ఇలా అన్నది:—

"అమెరికా ప్రజ లిప్పుడు కండ్లు తెరచారు. భారతదేశం ప్రాచీన మహోన్నత సంస్కృతికి, ఆధ్యాత్మిక సత్యాలకు పుట్టినిల్లని వారు భావిస్తున్నారు. అత్యంత ప్రాచీనమని మనం విశ్వసిస్తున్న భారతదేశాన్నిగురించి తెలుసుకొనడానికి వారు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. చదువుకొనే పసిపిల్లలుకూడా భారతదేశాన్నిగురించి ప్రశ్నిస్తున్నారు. విదేశాలలో వున్న మనవారికి రాజకీయ సంఘటనలను గురించిన వివరాలు సమగ్రంగా తెలుసును. కాని, వారికి చాలామందికి మన సంస్కృతి, మతము, సాంఘిక వ్యవస్థ మున్నగు వానినిగురించిన ప్రధాన సిద్ధాంతాలుకూడా తెలియవు.

"పాశ్చాత్య ప్రభావానికి లోనుకాక, పాశ్చాత్య భావాల సమ్యక్పరిజ్ఞానం కలిగిన నిజమైన భారతీయుడు ప్రాచ్య దేశ విషయాలను, వాని సందేశాన్ని సరైన మార్గంలో వ్యాఖ్యానించే పక్షంలో అమెరికా ప్రజల మనస్సులు నచ్చగలవనడం తథ్యం. భారతీయులు—దోవతి,రంగురంగుల చీరమున్నగు-జాతీయ వేషాలతో తమ భావాలను వివరించడం చూస్తే అమెరికావారు చాలా సంతోషిస్తారు.

"తన సంస్కృతి, కళ, మత సాంఘిక వ్యవస్థలు మున్నగువాని సామాన్యజ్ఞానం ప్రతి భారతీయునికి కలిగించడం నిమిత్తం మనం ఒక పంచవర్షప్రణాళికను సిద్ధపరచవలసివుంది. ఈ ప్రణాళికద్వారా మనం, విదేశాలకు వెళ్లే మనవారికి—విద్యార్థులకు, ప్రభుత్వోద్యోగులకు, ఇతరులకు—కొద్ది నెలలపాటు శిక్షణ ఇవ్వాలి అలాంటి శిక్షణ పొందేవరకు మనవారు, మన దేశాన్నిగురించి విదేశాలలో వ్యాపించిన అజ్ఞానాన్ని తొలగించలేరు.

"నాటకరసకు చిత్రకళసంగతి చూశాండి. స్వదేశ చిత్రకళను తెలుసుకోని వారు విదేశ చిత్రకళను ఎరిగి ఏమి తెలుసుకోగలరు? నేను లండనులోను, న్యూయార్కులోను భరతనాట్య ప్రదర్శనాలు జరిపినప్పుడు అక్కడి కళావిజ్ఞులు నాటియం-యువ్వంగా"పదాల" పట్ల (మువ్వగోపాల పదాలు, క్షేత్రయ్యపదాలు)-అపార ప్రేమ చూపడం నాకు నిజంగా ఆనందం. నాట్య శాస్త్రాన్ని తరచి చూచి ఆనందిస్తామే. నాకు "పదాల" భావాలను బాగా గ్రహించి పోయినప్పటికీ, భరతనాట్యంలోని విశిష్టతను గుర్తించగలిగారు. నేను లండనులో పాంక్రాస్ థియేటరులో శ్రీ టైగర్ వరదాచారి శిష్యులైన "వనం"పై భరతనాట్యము చేస్తూ, అక్కడి గాయకుడు ఆలపించిన శాస్త్రీయము అపూర్వమని హాలనానాపేరు వినడానికి ఎంతో మహానందం మాటలు తెలుసుకుంటే నాకు ఇప్పుడు సంతోషం కలుగుతున్నది. ఆ సందర్భంలో టైగర్ వరదాచారి పేరుకూడా ప్రసిద్ధమైంది.

"ఆస్ట్రేలియా నుంచి సౌందర్యసీమలో" "రసికుల నాటకం" నాటకం నాటకాలు ... ఒక 70 ఏండ్ల వృద్ధవనిత ఒక నాట్య నాటకాలను ... పెట్టింది."

విశ్రాంతి సముత్సాహం

గత ఏప్రిల్‌లో విదేశయాత్రకు బయలుదేరిన శ్రీమతి రుక్మిణీదేవి బ్రిటన్, ఐర్లెండు, ఫ్రాన్స్ దేశాలు, అమెరికా, కెనడా మున్నగు దేశాలలో పర్యటనజరిపి నిన్న సాయంకాలం ఇక్కడికి తిరిగివచ్చింది. ఆమె వెళ్లినప్రతిచోట, అహింస, నాగరికత, సంస్కృతి, విశ్వ కళలు, సంస్కృతి

ఆనిగురించి భారతీయుల భావాలు, పాశ్చాత్య ప్రపంచానికి నూతన భారత సందేశం మున్నగు వాటిని గురించి ఉపన్యసించింది. ఆమె కొన్నిచోట్ల భరతనాట్య ప్రదర్శనాలు జరిపింది. మరి కొన్నిచోట్ల కళాక్షేత్రంలో తీసినరంగుల ఫిల్ములతో భరతనాట్య శాస్త్రాన్ని, వివిధముద్రలను వివరిస్తూ ప్రసంగించింది. ఆమె ప్రదర్శించిన ఫిల్ములు భారతీయ సంస్కృతిని యథార్థంగా ప్రదర్శింపగలిగినవని ప్రేక్షకులు ప్రశంసించారు. "ఆధునిక మహిళలు" అనే విషయాన్ని గురించి అమెరికా మహిళా సమాజాలలో ఆమె ప్రసంగించినప్పుడు ప్రేక్షకులు తండోపతండాలుగావచ్చి ఆనందించారు. అహింసపై ఆమె చేసిన ప్రసంగాలు చాలా వ్యాప్తిని పొందాయి. తక్కిన అమెరికా రాష్ట్రాలలోని పెద్ద థియేటర్లలో నీగ్రోలకు ప్రవేశం లేనందున, చిన్నచిన్న థియేటర్లలో ఆమె ప్రసంగించవలసివచ్చింది. ప్రతిచోట నీగ్రోలు వేలసంఖ్యతో వచ్చి ప్రసంగాలు విన్నారు. స్వభావసిద్ధంగానే నీగ్రోలు కళాప్రియులు సౌందర్యోపాసకులు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆమె ప్రసంగిస్తుండగా వారు జయజయ ధ్వానులు చెస్తూ ఆమెకు గొప్ప సన్మానం జరిపారు

అమెరికాలో తాను చూచిన ఉత్తదేశపు కూరగాయలు, బాటే కొన్నరి మున్నగు చెట్లను వర్ణిస్తూ ఇండియా పూర్తిగా నవీనపద్ధతులను అనుసరిస్తే ప్లోరిడావలె వుంటుందనీ, పూర్తిగా శైత్యపువాతం వుప్పుకుంటే క్యూబావలె వుంటుందని ఆమె అన్నది. సంస్కృతి, నాగరికతలలో అమెరికా ఇండియాకు దీటురాకపోయినా, కాలిఫోర్నియా లోని, పెద్ద ఆరామాలు, ప్రకృతి రామణీయకమూ, అమెరికాను మనదేశానికి సన్నిహితంగా చేస్తున్నవని ఆమె అన్నది.

కాశ్మీర్ సేనలకు సహాయం

శ్రీమతి అమ్ముస్వామినాథన్ విజ్ఞప్తి

మద్రాస్, డిసెంబర్ 11—

కాశ్మీర్ సేనలకు ధన, వస్తురూపంలో విరివిగా విరాళాలివ్వవలసిందని శ్రీమతి అమ్ముస్వామినాథన్ నిన్న ఒక ఇంటర్వ్యూలో విజ్ఞప్తిచేసింది.

కాశ్మీరులో యుద్ధం జరుగుతున్న ఉరీ మున్నగు ప్రాంతాలను ఈమె ఇటీవల సందర్శించింది. ఉరీలోని మిలిటరీ హాస్పిటల్‌నుకూడా సందర్శించింది.

కాశ్మీరులో వీరోచిత పోరాటంసాగిస్తున్న మన సేనలకు దుస్తులు, ముఖ్యంగా ఉన్నదుస్తులు అవసరమై వున్నవని ఆమె తెలియజేసింది. వస్తు, ధనరూపంగా పంపవలసిందని విజ్ఞప్తిచేసింది. అన్ని విరాళాలు భారత సేనాసహాయక సమితికి (మద్రాసుశాఖ) పంపవలసిందని అభ్యర్థించింది.

వృత్తి విద్యాశిక్షణ

లక్ష్యాలను వివరిస్తూ మంత్రి అవినాశలింగం చెట్టియార్ ప్రసంగం

మద్రాసు, డిసెంబర్ 11—

"వృత్తి విద్యను నేర్పడంలో ప్రధానోద్దేశ్యం కొందరు పనివాండ్ర తయారుచేయడంకాదు. ఆ విద్యను అభ్యసించడంలో అలవడే శిక్షణాశక్తులను ఉత్తమ విద్యాబోధనకు వినియోగించడమే"నని మద్రాసు ప్రభుత్వం విద్యాశాఖామంత్రి శ్రీ టి. ఎస్. అవినాశలింగంచెట్టియార్ నేటి వుదయం యిక్కడ లేడీ వెల్లింగ్టన్ కాలేజీలో వృత్తివిద్య గరపడానికై నిర్మించబడిన బ్లాకుకు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ఉద్ఘాటించారు.

భారత జనకుడు ప్రసాదించిన ఈ వృత్తము ప్రణాళికను ఉపాధ్యాయులు, పాఠశాలల అధికారులు అవగాహనం చేసుకోవలసిందగా మంత్రి విజ్ఞప్తిచేశారు. "ఈ ప్రణాళికను మననం చేయడం వల్ల కలిగే ప్రయోజనంలేదు. చేతిపనులన్నీ మనం నేర్చుకోవాలి. వృత్తి విద్యలో ప్రావీణ్యం సంపాదించాలి. మన పిల్లలను కూడా ప్రవీణులను చేసినప్పుడే దేశం శక్తిసామర్థ్యాలు ఇనుమడింపగలవని వుద్ఘాటించారు.

కాలేజీవద్ద మంత్రికి శ్రీమతి ఎమ్. లక్ష్మమ్మాళ్ (కాలేజీ ప్రిన్సిపాల్) స్వాగతం యిచ్చారు. నగరంలోని ఇతర విద్యాసంస్థల అధిపతులు, అధ్యాపకులు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

"అద్దెకొంప"

ఇండియన్ మెడికల్ కళాశాల విద్యార్థులచే నాటకం ప్రదర్శన

మద్రాసు, డిసెంబర్ 11—

నిన్న సాయంత్రం మ్యూజియం థియేటర్‌లో మద్రాస్ హైకోర్టు జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నారుగారి అధ్యక్షతను పేద విద్యార్థుల సహాయార్థం, చెన్నపురి ఇండియన్ మెడికల్ కాలేజీ ఆంధ్రసంఘం వారు, ఆచార్య ఆత్రేయ రచించిన "అద్దెకొంప" నాటకాన్ని మనోజ్ఞంగా ప్రదర్శించారు.

ఈ కళాశాల "ఆంధ్రసంఘం" వారు 1817 నుంచి ఏటేటా తెలుగు నాటకాలను ప్రదర్శించి కళాసేవ చెయ్యడమే కాకుండా, ఇంతవరకు దాదాపు 1851 రూపాయలను పేదవిద్యార్థులకు వేతనాలిచ్చి వారిని ప్రోత్సహిస్తున్నారు. ఇది అతి ప్రశంసనీయమైన కృషి

మీనాక్షి లెజిస్లేటివ్ అసెంబ్లీ కార్యక్రమం ఇకముందు హిందీలోనే జరుగుతుందని వార్త.

చేనేత బట్టల ఎగుమతిపై కంట్రోల్ తొలగించాలి

ప్రభుత్వానికి వర్తకుల అభ్యర్థన

మద్రాస్, డిసెంబర్ 12—

పాకిస్థాన్‌తో సహా విదేశాలన్నింటికి చేనేత గుడ్డలను స్వేచ్ఛగా ప్రస్తుతం ఎగుమతి చేసుకోడానికి అవరోధంగా వున్న కంట్రోల్‌ను తొలగించి, స్వేచ్ఛావాణిజ్య, వ్యాపారాలను పునరుద్ధరించవలసిందని నిన్న నిక్కడ జరిగిన చేనేత పారిశ్రామికుల, వ్యాపారుల సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. చెన్నరాష్ట్రం చేనేతగుడ్డల వర్తక సంఘంవారి ఆధ్వర్యాన ఈ సమావేశం జరిగింది.

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యుడు మిస్టర్ ఎమ్. ఎస్. అబ్దుల్ మజీద్ సమావేశానికి అధ్యక్షత వహించారు. మద్రాసు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సెల్లర్ డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియారు సమావేశాన్ని ప్రారంభించారు. నగరంనుంచి దాదాపు 300 మంది, జిల్లాలనుంచి 800 మంది డెలిగేట్లు సమావేశానికి హాజరైనారు

ఏ దేశంలోని వస్త్రాలను ఎక్కడికి ఎగుమతి చేసుకోడానికైనా వ్యాపారస్తులకు స్వేచ్ఛ నివ్వాలనీ, సహకారసంఘాల ద్వారా జరిగే నూలు పంపకాన్ని వాటి సభ్యులైన చేనేత పారిశ్రామికులకే పరిమితం చెయ్యాలనీకూడా ఈ సమావేశం కోరింది.

తిరుపతి కొండలపై నీటి సదుపాయం

దేవస్థానం కమిటీవారి కొత్తప్రణాళిక

మద్రాస్, డిసెంబర్ 10—

తిరుపతి కొండంపై నీటిసౌకర్యాలు కలుగ చేయడానికి దేవస్థానంవారు కొత్తగా తయారుచేసిన ఒక ప్రణాళిక ప్రభుత్వం ఆమోదానికి పంపబడింది. ఈ ప్రణాళికను అమలుపరచడానికి ఆరు లక్షలరూపాయలు వ్యయంకాగలవని అంచనా వేయబడింది. తిరుమల సమీపంలోని పాపనాశం జలపాతంనుంచి కొండపైకి నీరు సరఫరా చేయడానికి ఈ ప్రణాళిక ఉద్దేశించబడిందట.

ఈ ప్రణాళిక కయ్యేఖర్చంతటినీ దేవస్థానం వారే భరిస్తారు.

ఈ ప్రణాళికను ప్రభుత్వం త్వరగా మంజూరు చేయాలని కోరడానికిగాను, దేవస్థానం కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. వెంకటస్వామినాయుడుగారు పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం గారిని నిన్న కలుసుకొన్నారు.

(మన విలేఖరి)

పొన్నూరు, డిసెంబర్ 8—

ఇటీవల పొన్నూరు పంచాయితీ బోర్డువారు బోర్డు ఉపాధ్యక్షుడు, అబ్దుల్‌రహీంసాహెబ్ అధ్యక్షతను సమావేశమైలోగత 15 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా బోర్డుఅధ్యక్షతవదవిని నిర్వహించి యిటీవల కాలధర్మం చెందిన శ్రీ దావులూరు వట్టాభి రామయ్య పంతులుగారి ఆకస్మిక మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానం చేశారు.

పోస్టుమెన్ వాంఛితాలు

డైరెక్టర్ జనరల్‌కు మెమొరాండం సమర్పణ

మద్రాస్, డిసెంబర్ 11—

ఆలిండియా పోస్ట్‌మెన్, తక్కువ తరగతి పనివారల (ఆర్. ఎమ్. ఎస్. శాఖకు చెందినవారు కూడా) సంఘం మద్రాసు శాఖ తరఫున ఒక రాయదారక్షంఘం నిన్న పోస్ట్స్ అండ్ టెలిగ్రాఫ్ సివియర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మిస్టర్ హెచ్. ఎల్. జెరాత్‌ను పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయంలో కలుసుకొని, పనివేళలు, జీతభత్యాల విషయంలో పనివారలవాంఛితాలను తెలియపరచే ఒక మెమొరాండం అందజేసింది.

మిస్టర్ జెరాత్ మెమొరాండంను పరిశీలించి కార్మికుల వాంఛితాలను తగువిధంగా నెరవేర్చగలమని హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

జైళ్ల స్థితిగతుల పరిశీలన

"విజిటర్స్" నియామకం

మద్రాసు, డిసెంబర్ 8—

విశాఖపట్టణం, రాజమండ్రిలోని సెంట్రల్ జైళ్ళ స్థితిగతులను పరిశీలించడానికి డాక్టర్ వి గురుమూర్తిగారిని ప్రభుత్వం "విజిటర్"గా నియమించింది.

అలిపురంజైలు, వెల్లిపాలిటోరియం జైలుకు (బళ్లారి) విజిటరుగా శ్రీ కె. నరసింహాశాస్త్రిగారు నియమించబడినారు.

వీరు ఈ పదవిలో రెండేండ్లు వుంటారు.

మద్రాసు వార్తలు

గిండీ ఇంజనీరింగ్ కాలేజీని సోమవారం నుండి (డిసెంబర్ 13 వ తేదీ) స్థానిక ఉపాధ్యాయులకు పారదర్శ్యాలలో శిక్షణ యివ్వబడుతున్నది. డిసెంబర్ 22 వ తేదీవరకు ఈ శిక్షణ గరపబడుతుంది.

* * *

ఐదు మారుపేర్లతో తిరుగుతున్న ఖాదరాలీ అనే ఒక యువకుని శనివారం రాత్రి, పోలీసులు అనుమానంపై అరెస్టు చేశారు. కమ్యూనిస్టు ఆర్. ఎస్. ఎస్. గ్రంథాలను పట్టుకొని సెంట్రల్ స్టేషన్‌వద్ద తిరుగుతున్న సమయంలో ఈ అరెస్టు జరిగింది.

* * *

ప్రొఫెసర్ సి. ఎమ్. శివరాం (జ్యోతిష్కుడు) 33 వ జన్మదినోత్సవ సందర్భంలో ఆదివారం సాయంకాలం రాజాజీహాలులో మంత్రి శ్రీ హాలాహార్తి సీతారామరెడ్డిగారి అధ్యక్షతను ఒక సభ జరిగింది. శివరాం ప్రతిభా విశేషాలను ప్రశంసిస్తూ మంత్రి ఉపన్యసించారు.

* * *

ఆదివారం సాయంకాలం మైలాపూర్‌లో అగ్ని ప్రమాదం సంభవించి ఏడువేల రూపాయల ఆస్తి నష్టం కలిగింది చేనేతపారిశ్రామికులు (బడుగు బాలవారు) వుంటున్న ఒక గుడిసెకు ఈ ప్రమాదం సంభవించింది. వారు తెచ్చుకొన్న నూలుకోటా చాలాభాగం బూడిదపాలయిందట.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 296
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
15-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806641

పోర్చుగల్ ...

"ఇండియాలోని పోర్చుగీస్ ప్రాంతాలపై ... అత్తే పెట్టుకోదలచాము" అని నేటి రాత్రి ... (వలస రాజ్యాల) శాఖామంత్రి సినార్ ...

పాలస్తీనాలో యుద్ధ విరమణకు జనరల్ రైలీకృషి

టెల్అవీవ్, డిసెంబర్ 13—

"చెప్పనలవి కానంత హాస్యాస్పదం" - ధార్‌కమిటీ నివేదికపై జయకర్ వ్యాఖ్య

"కొండ త్రవ్వి ఎలుకను పట్టిన చందమైంది"

ఆంధ్రజాతి అభిప్రాయాన్ని వినగోరుతున్నామని ప్రకటన

బొంబాయి, డిశెంబర్ 13—

"భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణ విచారణ సంఘంవారు చేసిన సిఫారసులను పరికిస్తే కొండను త్రవ్వి ఎలుకను పట్టుకొన్న గాథ జ్ఞప్తికి వస్తున్నది. రాజ్యాంగ పరిషత్తుకు వీరు అందజేసిన నివేదిక చెప్పనలవికానంత హాస్యాస్పదంగా వున్నది. మహారాష్ట్రంలో, కర్ణాటక ప్రాంతంలో, — ముఖ్యంగా ఆంధ్రదేశంలో ఈ నివేదికవల్ల ఎట్టి పరిణామాలు కలుగుతవో, దీనిపట్ల ప్రజలు ఎవ్విధమైన అభిప్రాయం ప్రకటిస్తారో చూడ కుతూహలమౌతున్నది," అని డాక్టర్ ఎమ్. ఆర్. జయకర్ ధార్ కమిటీ నివేదికను నిశితంగా విమర్శిస్తూ నేడొక ప్రకటన చేశాడు.

"బ్రిటిష్ ఇంపీరియలిస్టులు సంతసించగల నివేదిక"

"ఫెడరల్ రాజ్యాంగ విధానానికే స్వస్తి చెప్పరాదా?" అని దేశముఖ్ ప్రశ్న

పరిపాలనా సౌకర్యాలనుబట్టి మాత్రమే రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలని ధార్ కమిటీ సిఫారసుచేసి, ఇంత కాలంనుంచీ భారతీయుల అనవరత నిశితవిమర్శకు గురైన బ్రిటిష్ పరిపాలనా విధానాన్నే బలపరచిందని లోగడ బొంబాయిలో జరిగిన సంయుక్త మహారాష్ట్ర మహాసభ స్వాగతసంఘం అధ్యక్షుడు డాక్టర్ జి. వి. దేశముఖ్ నేడొక ప్రకటన చేశాడు. భాషాప్రయుక్తంగానే రాష్ట్ర నిర్మాణం జరగాలనే కాంగ్రెస్ సూత్రానికి, జయపూర్ కాంగ్రెస్ మహాసభ ప్రారంభంకానున్న ముహూర్తంలో తిలోదకాలివ్వడం ఎంతైనా ముచ్చటగా వున్నదని ఆయన ఈ ప్రకటనలో ఎత్తి పొడిచాడు కూడా.

డాక్టర్ దేశముఖ్ తన ప్రకటనలో ఇలా అన్నాడు:

"ధార్ కమిటీ అందజేసిన నివేదిక అత్యంత నిరాశాజనకంగా వున్నది. అయితే ఇది తలవని తలంపుకాదు. పరిపాలనాధికారులను, పెట్టుబడిదారులను కూడా కమిటీ తృప్తిపరచింది. ఈ నివేదికనుచూచి బ్రిటిష్‌వారు ఎంతో హర్షిస్తారు. ...

... చెయ్యబడింది. చివరకు కమిటీ అందజేసిన నివేదికతప్పులతడికె. దీనిలో పేర్కొనబడినతప్పిల్లలో ఒకటి నిజం కాదు. 19 వ పారగ్రాఫ్‌లో సర్కార్ జిల్లాలకు, రాయలసీమకు జరిగిన ఒడంబడికను గురించి కమిటీ ప్రస్తావించింది. 19 వ పేజీలో, ఆంధ్రరాష్ట్రానికి 6½ కోట్ల రూపాయలు కొరత యేర్పడగలదని పేర్కొన్నది. ...

... నిర్వహించాలని కమిటీ సిఫారసు చేసింది.

రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుని ఆదేశాన్ని కమిటీ పాటించలేదని చెప్పవలసి వస్తున్నందుకు విచారిస్తున్నాను. ప్రముఖులైన ప్రభుత్వ ప్రతినిధులు కమిటీని పెడదోవకు త్రొక్కించినందువల్లనే అది ఇట్టి తప్పులతడికె నివేదికను ప్రకటించింది.

ఈ తరుణంలో ఆంధ్ర నాయకులందరు సమైక్యం కావాలని నా హెచ్చరిక. అట్టి సమైక్యం సాధించబడినట్లయితే రేపటికే ఆంధ్రరాష్ట్రం సిద్ధిస్తుంది. కమిటినివేదికను రాజ్యాంగ పరిషత్తు మన్నించాలని నిబంధనలేదు. ఈ విషయంలో డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు జయపూర్ కాంగ్రెస్ మహాసభలో ప్రసంగించాలి. మన శాసనసభ్యులు ఈ సందర్భంలో నడుం కట్టాలి."

తాజా వార్తలు

చాంగ్‌కై-షేక్ రాజీనామా?

హాంగ్‌కాంగ్, డిశెంబర్ 14—

మార్షల్ చాంగ్ కై-షేక్ చైనా ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేసినాడని, ఉపాధ్యక్షుడు లీసింగ్‌జన్ అధ్యక్ష పదవిని స్వీకరించినాడని నాన్‌కింగ్ నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

వస్త్రాల ధరలు: టారిఫ్‌బోర్డు సూచనలపై భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లి, డిసెంబర్ 14—

నూలు, నూలు బట్టల ధరలను గురించి ఇండియన్ టారిఫ్‌బోర్డు నివేదికపై ఇండియా ప్రభుత్వం తీర్మానం నేడు ప్రకటించబడింది.

నూలు ధరలకు సంబంధించినంతవరకు ఇండియా ప్రభుత్వం టారిఫ్ బోర్డు సిఫారసులను ఆమోదించినా, పారిశ్రామికవేత్తలు ఫిర్యాదు చేసినందున బట్టల ధరలను సంబంధించినంతవరకు బోర్డు నిర్ణయాలను ప్రభుత్వం కొంతవరకు సవరించింది.

[illegible]

పునః పరిశీలన

[illegible]

నెహ్రూ ప్రభుత్వాన్ని కూలదోస్తే దేశానికి కల్లోలం తథ్యం

ఆర్. యస్. యస్. వారికి డాక్టర్ పట్టాభి హెచ్చరిక

సంకుచితమైన దృక్పథాన్ని విడనాడవలసిందిగా జయపూర్ కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశెంబర్ 13—

"...పిపాసకు దాసులుకాక, జాతీయ దృక్పథాన్ని అలవరచుకొని, సమస్త జాతి క్షేమానికి, అభ్యుదయానికి అనువుగా కృషి చేయండి" తనకు సమ్మానం చేయడానికి దర్యాగంజ్ వాసులు ఏర్పాటు చేసిన ఉపన్యాసిస్తూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘసభ్యులను నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు హెచ్చరించారు.

... ముస్లిముల దృక్పథం పూర్తిగా ..., వారిప్పుడు జాతీయ దృక్పథంతో ...రిస్తున్నారని వివరిస్తూ, హిందువులుకూడా ... దృక్పథాన్ని అలవరచుకోవాలని, హిందు...

జాతీయతత్వం వృద్ధిపొందడానికి తగు అవకాశం కల్పించవలసిందిగా ప్రతిపౌరుని హెచ్చరిస్తూ, డాక్టర్ పట్టాభిగారు ఉపన్యాసంముగించారు.

ఆర్. ఎస్. ఎస్. వారి చర్యపై బొంబాయిమంత్రి విమర్శ

బొంబాయి, డిశెంబర్ 13—

[illegible]

తిరిగి చెన్నపురిలో భాష్పవాయు ప్రయోగం

మంగళవారంనాడు 76 మంది అరెస్టు

[illegible]

మొత్తం 139 మంది అరెస్టు

మద్రాసు, డిశెంబర్ 14—

[illegible]

విజయవాడ కళాశాల ప్రిన్సిపాల్ అరెస్టు; విడుదల

(మన విలేకరి)

విజయవాడ, డిశెంబర్ 14—

[illegible]

(మిగతా 2 వ పేజీలో)

అన్నం అడిగితే సున్నం

డాక్టర్ లంకసుందరరామిగారి ఖండన

న్యూఢిల్లీ, డిశెంబర్ 14—

[illegible]

క్లిష్ట ఆర్థిక పరిస్థితి అధిగమనకు సర్వత్ర వ్యయ కర్తవ్యం: జయపూర్ కాంగ్రెస్‌కు వర్కింగ్‌కమిటీ తీర్మానం

న్యూఢిల్లి, డిశెంబర్ 13—

దేశ శ్రేయస్సుకు కాంగ్రెసు ప్రభుత్వాలు అనుసరించవలసిన ఆర్థిక కార్యక్రమాన్నిగురించి, గాంధీ జాతీయస్మారక నిధినిగురించి రెండు తీర్మానాలను కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నేటి సమావేశంలో ఆమోదించింది. ఆర్థిక కార్యక్రమానికి సంబంధించిన తీర్మానంలో ఎ. ఐ. సి. సి. ఆర్థికోపసంఘం సిఫారసులను కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఆమోదించింది.

ప్రజలందరూ మితవ్యయానికి పూనుకోవాలి. ప్రభుత్వం, పరిపాలనా యంత్రం, ప్రభుత్వ సంస్థల ... తగు వ్యయంతప్ప మిగిలా అన్ని శాఖలలో ఖర్చును నిర్దాక్షిణ్యంగా తగ్గించివేయాలి. గృహ పరిశ్రమలను, చిన్న పరిశ్రమలను సత్వరమే పెంపొందింప చెయ్యడానికి తగు ... అని ఆర్థిక కార్యక్రమానికి సంబంధించిన తీర్మానంలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ...

ఆర్థిక వ్యవస్థలో, విధానంలో ఒక అంతర్భాగం కావాలి.

పట్టణవాసులకు ముఖ్యంగా పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు, ఆహారపదార్థాలను ఈ కొరత రోజులలో తక్కువ ధరలకు నిరంతరాయంగా సరఫరా చెయ్యడానికి, కొనుగోలుదారులకు ... గాను, రైతులకు గిట్టుబాటుగాను వుండేధరలకు, రైతులవద్దనుంచి, వారికు ... ఫోను మిగతా ధాన్యాన్ని సేకరించవలసివున్నది.

ఇండియా ప్రభుత్వం వస్త్ర విధానాన్ని ఆమో...

[illegible]

వివాదాల పరిష్కారం

[illegible]

స్వంత వ్యాపారం

[illegible]

[మిగతా 2 వ పేజీలో]

నోటీసు

తిరుపతి అడిషనల్ డి॥ మున్సి॥ కోర్టులో

ఓ. ఎస్. 342/48

కల్లూరు శ్రీనివాసులు—వాది.

పోలూరు వెంకటయ్యనాయుడు వగైరాలు. } ప్రతివాదులు

పై నెంబరు వాది పేరిటికి ప్రతివాదులు వ్రాయించియిచ్చిన ప్రోనోటుబాకీ 1116-4-0 లకు వాది దావా దాఖలుచేసి 17-12-48 తేదీకి 2 వ ప్రతివాది గుత్తా వెంకటయ్యనాయుడు హాజరగుటకు వాయిదా కోర్టువారు వేసియుంటున్నారు. కనుక సదరు వాయిదా 17-12-48 తేదీ ఉదయం 10 గంటలకు 2 వ ప్రతివాది గుత్తా వెంకటయ్య నాయుడు హాజరు అయి తన ఆక్షేపణలను తెలుపుకోవలసినది. తప్పినంతట అతని పరోక్షమందు దావా డిక్రీచేయబడును.

యం. ఆర్. వరదాచార్యులు
వాది వకీలు.
తిరుపతి. 5-12-48

టెండర్ నోటీసు

(1) మీనియాలీ మునిసిపల్‌పనివారికి నిక్కర్లు, షర్టులు కుట్టడం. (2) మునిసిపల్ ప్యూన్‌లకు ట్రౌజర్లు, కోట్లు కుట్టడం నిమిత్తం పంపే సీల్డ్ టెండర్లను 22-12-48 వ సాయంకాలం 4 గంటల వరకు మునిసిపల్ కమిషనర్ స్వీకరిస్తారు. (1) వ అంశం విషయంలో టెండరితో సహా పంప వలసిన ఎర్నెస్టుమనీ రు 120. (2) వ అంశం విషయంలో ఎర్నెస్టుమనీ రు. 70. టెండర్లకు నిర్ణీతమైన ఫారములను ఉపయోగించాలి. ఫారము ఒకటికి ఒకరూపాయను మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును. ఈ పనికి కావలసిన వస్త్రాలను డిపార్టుమెంటుద్వారా సరఫరాచేస్తారు.

మునిసిపల్ ఆఫీసు, విజయవాడ. 6-12-1948. — మహమ్మద్ అన్వర్ హుస్సేన్, కమిషనర్.

ఏజంట్లు కావలయును

అటీన్ మార్కుగల పొగాకును అమ్ముటకు ఏజంట్లు కావలయును. ఈ క్రింది విలాసమునకు వ్రాయుము.

యం. సి. క్రిష్ణయ్యనాయుడు,
"విజయలక్ష్మి విలాస్"
101/12 గిరింపేట రోడ్డు, చిత్తూరు.

కొద్ది స్టాకుమాత్రమే

అమ్మకమునకు సిద్ధంగా నున్నది ఫైర్‌స్టోన్ టైర్లు, ట్యూబులు, ఎక్సయిడ్ బ్యాటరీలు. కంట్రోలు ధరలకు!

వివరాలకు:
సుధాకర మోటార్సు అండ్ ట్రాన్సుపోర్టు కంపెనీ, కాకినాడ.

టెండరు నోటీసు

చిత్తూరు జిల్లాబోర్డు ప్రాథమిక పాఠశాలల పిల్లలకు వలసిన పలకల కు సీల్డుటెండర్లు పంపగోరువారు 25-12-48 సాయంత్రం 4 గంటలలోపుగ పంపుకొనవలయును. రూ. 1/- మనియార్డరుద్వారా చెల్లించి టెండర్ స్పెసిఫికేషన్ కాపీని స్పెషల్ ఆఫీసరుద్వారా పొందవచ్చును. ఈ సైకము వాపసు యివ్వబడదు

జిల్లాబోర్డు ఆఫీసు, చిత్తూరు, 10-12-48. (సం) జి. రంగా రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ తరపున

FREE LODGE & SCHOLARSHIP
Wanted candidates to be trained as Telegraphists, Signallers, Wireless Operators etc, with free lodging & scholarship Apply with stamps to—Superintendent 'V' Telegraph & Wireless School (Regd) H O Quilon or Branches—Trichur, Calicut, Karaikudi, & Tuticorin

రైసుమిల్లు అద్దెకు వేలం

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా అంగలూరు గ్రామంలోని మోటూరు రైల్వేస్టేషనుకు దగ్గరగా వున్నటువంటి మా తాలూకు శ్రీ జయలక్ష్మి ఆయిలు అండ్ రైసుమిల్లును రెండు సంవత్సరముల వరకు వర్కుచేసుకొనుటకు ది 20-12-48 న ఉదయం 10 గం॥ లగాయతు సాయంకాలము 5 గం॥ వరకు వేలం జరిపి ఆఖరు పాటదారునకు ఖాయము చేయబడును. పాటదారుడు రు. 100/-లు డిపాజిటుచేసి పాట పాడుకోవలెను. పాట ఖాయ పడినవారు వేలం సొమ్ములో ¼ వంతు పాటకాలమందే యిచ్చివేయవలెను. పాట షరతులు పాట కాలమందు తెలియపర్చబడును. పాట మిల్లు ఆవరణలోనే బహిరంగముగా జరుపబడును. పై మిల్లుకు 150 హార్సుపవరుగల లంకెషైరు బాయిలరు, 16-18 హార్సు పవరుగల యింజను, 2½ అడుగుల హల్లరు 6, అల్లర్లు 2, పంకా 1, ఎక్స్‌పెల్లర్లు 2, పిల్లరు ప్రెస్ 1, 1 యకరం ఉప్పుడుకల్లం, ఉప్పుడు కండీలు, తొట్లు, 16 ధాన్యంకొట్లు కలిగి రోజుకు 500 ధాన్యం బస్తాలు మరకాడించుటకు వీలుకలిగియున్నది. గాన కావలసినవారు మిల్లు వద్దకువచ్చి చూచుకొనవలయును.

ఇట్లు
(సం) కలంకాయల వీరరాఘవయ్య వ్రాలు, భాగస్తుడు
6-12-48

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 డిసెంబర్ 15 బుధవారం

భాషాప్రయుక్త రాష్ట్రాలు-2

"చెప్పనలవి కానంత హాస్యాస్పదం."

ఈ ఒక్క ముక్కలో ధార్ కమిటీ రిపోర్టు బండారాన్ని డాక్టర్ యం. ఆర్. జయకర్ బట్టబయలు చేశారు.

"భేష్" అని డాక్టర్ జయకర్‌ను ప్రశంసించడం వినా నిజానికి ఆ నివేదికపై మరి వ్యాఖ్యానాన్ని చెయ్యనక్కరలేదు.

కాని, ఇది రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడు నియమించిన కమిటీ కాదా? ఆద్యంతం ఈ కమిటీ నివేదిక ఇటీవల ఇండియన్ యూనియన్ ప్రభుత్వ నాయకులు భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్యపై చేస్తున్న ప్రకటనలకు కేవలం ప్రతిధ్వనిని పోలింది కాదా? ఈ రెండు కారణాలవల్ల "మతిలేని కమిటీ మతిమాలిన వ్రాత" అని కొట్టివేయక, దానిలో ఏయే విషయాలు అసంగతాలో, ఏవేవి అసందర్భాలో, ఏవేవి అధిక ప్రసంగాలో, ఏవేవి అజ్ఞానాహంకార జనితాలో యెత్తిచూపక తప్పదు.

జాతీయత కేవలం తమ ప్రత్యేకత అయినట్టు ధార్ కమిటీ సభ్యులు జాతీయతను గురించి ధర్మోపన్యాసాన్ని చేశారు. వీరి తాత్పర్యం.—భాషాప్రయుక్త రాష్ట్ర విభజనవాదులందరు జాతీయ విద్రోహులనేనా? అయితే, డాక్టర్ పట్టాభి జాతీయ విద్రోహి; ప్రొఫెసర్ రంగా జాతీయ విద్రోహి; శ్రీ శంకరరావ్ దేవ్ జాతీయ విద్రోహి; డాక్టర్ జయకర్ జాతీయ విద్రోహి; శ్రీ చెంగల్వరాయ రెడ్డి జాతీయ విద్రోహి. పోతే, ఈ కమిటీ సభ్యులే నిష్కళంక జాతీయాభిమానులు. జాతీయత కేవలం వీరి నొష్టనే పొడిచింది!!

అసలు జాతీయత స్వరూపం లీలామాత్రంగానైనా తెలిసినవారైతే స్వభాషాభిమానాన్ని, స్వరాష్ట్రాభిమానాన్ని వీరింతగా నిరసించేవారా? మాతృభాషాభిమానం లేనివారు మాతృదేశాభిమానులు కాగలరా? ఉగ్గుపాలతోనేర్చిన భాషను—"అమ్మ", "నాన్న", "తాత" అనడంతో నేర్చుకొన్న భాషను ప్రేమించ నేరనివారు జాతీయతకు శత సహస్రయోజనాలకైనా రాగలరా?

విశ్వకవి రవీంద్రుడు ప్రాంతీయ భాష బెంగాలీలో తన గీతాలను ఆలాపించినందున ఈ కమిటీ వారి దృష్టిలో ఆయన జాతీయవాది కాడు! విశ్వగురుడు గాంధీజీ ప్రాంతీయ భాష గుజరాతిలో తన "ఆత్మకథ"ను వ్రాసినందున ఈ కమిటీవారి దృష్టిలో ఆయన జాతీయవాది కాడు!!

ఏ రుభయులు జాతీయవాదులు కారనడానికి—ధార్ కమిటీ నివేదిక ప్రకారం—పరోక్ష కారణం కూడా కలదు. టాగోర్ తన గీతాలలో వంగీయ దృశ్యాలనే వర్ణించాడు; గాంధీజీ తన "ఆత్మకథ"లో తను పుట్టి, పెరిగిన కథియవాడ్‌ను గురించే అధిక ఆత్మీయతను ప్రదర్శించాడు. పైగా, ఏ సంస్థానాధ్యక్షుతిని కోరి చెయ్యని సత్యాగ్రహాన్ని—కాదు, నిరశనవ్రతాన్ని—రాజకోట విషయమై మహాత్ముడు చెయ్యలేదా? అయినప్పుడు, ఆయన జాతీయవాది ఏ విధంగా కాగలడు?

"ధార్ కమిటీవారి నివేదిక ఇంతటి విపరీతాభిప్రాయాలకు యెడమిస్తున్నదా?" అని విస్తుపోగలవారికి ఒక్కటే జవాబు.

ప్రాంతీయాభిమానం—లేదా, "ఉప జాతీయత"—జాతీయాభిమానానికి పరిపూర్ణంగా విరుద్ధమైనదని కమిటీవారు ప్రవచించిన సుభాషితమే ఆ జవాబు.

ఈ సుభాషితంలో గర్భితమైన సత్యం లెనిన్‌కు తెలియదు. అందువల్లనే సోవియెట్ రష్యాను ఆయన భాషాప్రయుక్తంగా విభజించాడు. ఈ సుభాషితంలోని సత్యం స్టాలిన్‌కు తెలియదు. అందువల్లనె ఆయన ప్రాంతీయ సంస్కృతికి, ప్రాంతీయాభిమానానికి దోహదమిస్తున్నాడు. వీ రుభయులు ఎంతటి అంధులు! ఎంతటి పిమూర్ఖులు!!

యాల్టాలో 1942 లో అగ్రరాజ్య త్రయ సమావేశం జరుగుతున్నప్పుడు తన కివ్వబడిన "వైన్" బహుప్రశస్తంగా నున్నదని ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ ప్రశంసిస్తుండగా "ఇది మా జార్జియాది" అని మార్షల్ స్టాలిన్ సగర్వంగా చెప్పుకున్నాడట. జాతీయతకు స్టాలిన్ ఎంత ప్రబల విరోధి కాకపోతే, ఆయన నోట ఈ పాపపు మాట వచ్చింది!!

ధార్ కమిటీ నివేదిక ప్రకారం "గోదారి తల్లికి గొజ్జంగి పూదండ" అనే ప్రతి తెలుగువాడు దేశద్రోహి; "కృష్ణవేణీ తల్లి నీకు జోహారు" అనే ప్రతి తెలుగువాడు జాతీయ విద్రోహి. ఇకమీదట "గంగామాయీ"నే "యమునాజీ"నే అతడు ప్రస్తుతించాలి. అప్పుడుగాని అతడు "నికారసు" దేశభక్తుడు కాడు!!

స్వప్రాంతాభిమానంవలె భాషాభిమానం కూడా కాలకూట విషంవలె వర్జించవలసిందే సుమండీ! రాష్ట్రభాషలలో పరిపాలన సాగినంతనే రాష్ట్రంలోని ఇతర భాషల వారిని చిత్రవధ చేయడమే సంభవిస్తుంది! ఒక్క హిందీ విషయంలోనే ఈ ప్రమాదం లేదు. హిందీ మాట్లాడేవారు దేవతలు; అన్యులు దానవులు!!

"హోషియార్!"

ఈ కీసర బాసర ఏమిటంటారా? అయితే, దేశద్రోహిగా మమ్ము వెంటనే ఎందుకు శిక్షించరాదు?

1948-49లో ప్రపంచం పంటలు

యుద్ధానికి పూర్వం కంటె కొంత నయమట

వాషింగ్టన్, డిసెంబర్ 1[?]—

ప్రపంచంలో యుద్ధంగా ఆహారానికై వుపయోగించబడే ఏడు రకాల ధాన్యాలలో ఆరు రకాలపంటలు 1948-49లో, యుద్ధానికి పూర్వపు పంటలతో సమానంగా, లేదా అంతకంటె ఉత్తమంగా వున్నవని అమెరికన్ వ్యవసాయ శాఖవారు ప్రకటించారు.

1938-39 కంటె 1948-49లో పండిన గోధుమ నూటికి 105 వంతులు పండినదనీ, ధాన్యం నూటికి 18 వంతులనీ దీనిలో పేర్కొనబడింది.

బెర్లిన్ కరెన్సీ సమస్య

జర్మనుల కోరికపై పాశ్చాత్య రాజ్యాల సేనానుల చర్చలు

బెర్లిన్, డిసెంబర్ 13—

పశ్చిమ జర్మనీ నాణెం డూష్ మార్కును పశ్చిమ బెర్లిన్‌లో చెలామణిలో పెట్టవలసిందనే జర్మనుల కోరికనుగురించి బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ సైన్యాధ్యక్షులు చర్చించారని నేడు పశ్చిమ బెర్లిన్ మేయరు ప్రొఫెసర్ ఎర్నెస్ రాయిటర్ అన్నాడు

ఈ కోరికను సైన్యాధ్యక్షులు అంగీకరించారో లేదో చెప్పనన్నాడు.

బెర్లిన్‌కు ఆహారపదార్థాలను కొనిపోయేటందుకు వైమానికులుగా చేర్చుకోవలసిందని ఇద్దరు మాజీ సోవియెట్ వైమానికులు దరఖాస్తులు పెట్టగా, యూరప్‌లోని అమెరికన్ వైమానిక కార్యాలయం వాటి నిరాకరించారు.

బెర్లిన్‌లో రష్యన్ సేనాని

బెర్లిన్, డిసెంబర్ 12—

బెర్లిన్‌లోని రష్యన్ సైన్యాధ్యక్షుడు జనరల్ కోటికోవ్‌స్థానే కర్నల్ యెల్జిస్రాం నియమించబడగలడనే వార్తకు ఆధారంలేదని జర్మన్ వార్తా సంస్థ డెనా ప్రకటించింది.

గుండెనొప్పితో బాధపడుతున్న కోటికోవ్ స్వస్థత చేకూరగానే ఆస్పత్రినుంచి వచ్చి తిరిగి పని చెయ్యగలడనికూడా దీనిలో తెల్పబడింది.

జర్మనీకి కెన్నెత్ రాయల్ ప్రయాణం

లండన్, డిసెంబర్ 14—

అమెరికన్ సైన్యశాఖామంత్రి కెన్నెత్ సి. రాయల్ నిన్న యిక్కడికి వచ్చారు. అమెరికన్ సైనిక స్థావరాల తనిఖీ నిమిత్తం నేడు జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్టుకు బయలుదేరుతున్నాడు.

అక్కడినుంచి ఆస్ట్రియాకు. ట్రియెస్ట్‌కు వెళ్ళి, బ్రిటన్, ఫ్రాన్సు, గ్రీస్, టర్కీలలో రక్షణ యేర్పాట్లను గురించి చర్చలు జరపగలడు.

రష్యాకు ఇటలీనుంచి నష్ట పరిహారం

జనవరి 15 వ తేదీన కొన్ని నౌకల్ని అందజెయ్యడానికి నిర్ణయం

మాస్కో, డిసెంబర్ 14—

యుద్ధ నష్టపరిహారంకింద రష్యాకు రావలసిన ఇటాలియన్ యుద్ధనౌకలలో మొదటి భాగం రష్యాకు జనవరి 15 వ తేదీన అందజెయ్యబడగలవని ఒక రష్యన్ ప్రభుత్వ ప్రకటన తెల్పుతున్నది.

ఆగస్టు 12 వ తేదీనుంచి ప్రారంభమై మాస్కోలో జరిగిన ఇటాలియన్ శాంతి సంభాషణలు, ఉభయదేశాలమధ్య వాణిజ్యంగురించి, నౌకా యానాలగురించి కూడా జరిగాయి.

రష్యాను ఇటలీనుంచి సంక్రమించవలసినవి మొత్తం 38 నౌకలు.

నెహ్రూకు స్వాగతంకోసం నిజాంలో సన్నాహాలు

ప్రధాన సమస్యలుకూడా చర్చకు రాగలవట

హైదరాబాద్, నవంబర్ 13—

ఇండియా-హైదరాబాద్ ప్రభుత్వాల మధ్య జరిగిన యథాతీతి ఒడంబడిక ముగిసిపోయినందువల్ల ఉదయించిన రాజ్యాంగ సమస్యలు, అవసరమైన మార్పులతో యథాతీతి ఒడంబడికను పొడిగించాలని నిజాం నవాబు చేసిన అభ్యర్థన, వెంటనే పరిష్కరించదగు మరికొన్ని సమస్యలు నెహ్రూ ఇక్కడికి వచ్చినప్పుడు చర్చకు రాగలవని అభిజ్ఞవర్గాలలో వినికిడి

తమ విభేదాలను తొలగించుకొనడానికి స్టేట్ కాంగ్రెస్ కార్యకర్తలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకో వచ్చునట

ఇండియా ప్రధానికి బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వడానికి సంస్థానంలోని వివిధ సంస్థలు—స్టేట్ కాంగ్రెస్, ముస్లిం సంస్థలు, నిమ్నజాతి సమాఖ్య, క్రైస్తవ సంఘాలు, మున్నగునవి పెద్ద సన్నాహాలు జరుపుతున్నవి

నిజాం నవాబు పండిట్ నెహ్రూకు విందు చేస్తాడని తెలుస్తున్నది.

హైదరాబాద్ సహాయనిధికి మేజర్ జనరల్ చౌధురి 60 రూపాయలు విరాళమిచ్చారు

హైదరాబాద్ కేరళసంఘం నిన్న జంషెడ్ హాలులో సమావేశమై తగుతరుణంలో హైదరాబాదులో పోలీసు చర్యలు తీసుకొని సంస్థాన ప్రజలను స్వతంత్రులుగా చేసినందుకు ఇండియన్ యూనియన్‌ను అభినందిస్తూ తీర్మానించింది

గవర్నర్ జనరల్ శ్రీమతి అరుణా చౌధురీ నేడు మహాత్మాగాంధి ప్రసూతి వైద్యశాలను దర్శించి అక్కడి కార్యకలాపాన్ని బాలా ప్రశంసించింది

శ్రీ రామకృష్ణ ధూత్ ప్రకటన

స్టేట్ కాంగ్రెస్‌లో కలిగిన చీలికలవల్ల గాంధీజీ స్మారకనిధి సేకరణలో చీలికలు రావని గాంధీజీ స్మారకనిధి కార్యదర్శి నేడు ప్రకటనచేశాడు.

మధుర, డిసెంబర్ 13—

మధుర అమెరికన్ కాలేజిలో ఆరవ రోజుగా జరుగుతున్న పరీక్షలకు నేడు మరికొంతమంది విద్యార్థులు హాజరయ్యారు నూటికి దాదాపు 95 మంది నేడు హాజరైనట్లు తెలుస్తున్నది.

1 వ పేజీ తరువాయి

ఆర్. యస్. యస్. అరెస్టులు

శ్రీ తిరువెంకటాచారిగారిని, మరి 26 మంది ఆర్. ఎస్. ఎస్. ప్రచారకులను విజయవాడ పోలీసులు నేటి సాయంకాలం అరెస్టుచేశారు.

మచిలీపట్టణంనుంచివచ్చిన ఆర్. ఎస్. ఎస్ ప్రచారకులు నేటి సాయంకాలం ఊరేగుతూ గాంధీనగర్ మైదానంచేరుకొని అక్కడ బహిరంగసభ జరపడానికి యత్నించారు. విజయవాడ సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుతోను మంబార్ స్పెషల్ పోలీసులతోను అక్కడికివచ్చి, వారిని చెదిరిపోవలసిందని కోరారు. అందుకు వారు నిరాకరించగా, పోలీసులు లాఠీఛార్జిచేసి, సభ్యులను చెదరగొట్టి, పై 27 మందిని అరెస్టుచేశారు

గుంటూరులో ఊరేగింపు ఏర్పాటు చేసినందుకు సోమవారంనాడు ఆర్ ఎస్ ఎస్. ప్రచారకులను 22 మందిని అరెస్టుచేశారు.

ఆర్ ఎస్. ఎస్. ఉద్యమం సందర్భంలో గుంటూరు పరిసర ప్రాంతాలకు, గుంటూరును కేంద్రంగా ఆర్ ఎస్ ఎస్. ప్రచారకులు ఎందరు వున్నట్లు కనిపిస్తున్నది. ఇక్కడి కొన్నివందలమంది సత్యాగ్రహులు కొన్ని జట్లుగా బయలుదేరి సత్యాగ్రహం జరుపనున్నారట

లక్నోలో అమీనాబాదు పార్కువద్ద మూడురోజులుగా ప్రదర్శనలు జరుపుతున్న ఆర్. ఎస్ ఎస్ వాలంటీర్లకు, అక్కడ ఆర్. ఎస్ ఎస్. ఉద్యమానికి వ్యతిరేకంగా ఆదివారం ప్రదర్శన ప్రారంభించిన లక్నో యూనివర్సిటీ విద్యార్థులకు మధ్య సంఘర్షణ జరిగిన సందర్భంలో పోలీసులు వచ్చి లాఠీచార్జిచేసి ఆర్. ఎస్ ఎస్. ప్రచారకులను ఆరుగురిని అరెస్టు చేశారు.

ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థిక మహాసభ

ఇండియా ప్రతినిధివర్గం కృషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—

ఇండియా ప్రభుత్వంలో వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ సి సి దేశాయి ఆస్ట్రేలియాలో లావ్‌స్టోన్‌లో జరిగిన ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థిక మహాసభలో ఇండియా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించి, నేడు న్యూఢిల్లీకి తిరిగి వచ్చాడు.

ఈ మహాసభలో ఇండియా ప్రతినిధివర్గం కృషిని వివరిస్తూ శ్రీ దేశాయి ఒక ఇంటర్వ్యూలో ఇలా అన్నాడు:

"ఆసియా దూరప్రాచ్యదేశాల ఆర్థిక మహాసభలో జరిగిన రెండుముఖ్య విషయాలకు పూర్తి బాధ్యత అంతా ఇండియా ప్రతినిధి వర్గానిదే. మొదటిది ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థిక మహాసభలో కొన్ని రాజ్యాలవారు ఎంతగా ప్రతిఘటిస్తున్నప్పటికీ ఇండొనీసియా రిపబ్లిక్‌కు అసోసియేట్ సభ్యత్వం ఇప్పించడం. రెండవది కేవలం విషయపరిశీలక సంఘంగా వ్యవహరించే ఈ సభను, ముఖ్యంగా ఆసియా రాజ్యాలలో పారిశ్రామికాభివృద్ధికి సంబంధించినంతవరకు తన నిర్ణయాలను అమలు జరుపగలస్థితికి తీసుకురావడం

ఈ ప్రాంతంలో ఆయా దేశాలమధ్య పరస్పర వాణిజ్యాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి, జపాను పారిశ్రామిక సంపదను ఈ సభలో సభ్యత్వంవున్న దేశాలలో పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా వుపయోగించుకోవడం, వగైరా విషయాలనుగురించి వచ్చిన నివేదిక లన్నింటిని పరిశీలించడానికి ఈ సభలో ఒక కమిటీ నియమించబడింది.

మొత్తం మహాసభకు తెలియపరచ నవసరం లేకుండానే ఈ నివేదికలనుగురించి తగు నిర్ణయాలు, వాటిని అమలుజరపడానికి ఈ కమిటీకి అధికారం ఇవ్వబడింది.

ఈకమిటీ మొదటిసారిగా 1949 ఫిబ్రవరిలో సమావేశం కాగలదని తెలుస్తున్నది. అయితే ఇంతవరకు తీసుకున్న చర్యలన్నింటిని ఇందులో సభ్యత్వంవున్న దేశాల ప్రభుత్వాలు ఆమోదించవలసి వున్నది.

ఈకమిటీ ఎక్కడ సమావేశం కావలసినదీ ఇంకా నిర్ణయం కాలేదు. ఈ సమావేశ స్థలాన్ని కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ మత్తయ్, కార్యదర్శి లోకనాథన్‌తో సంప్రతించి నిర్ణయించవలసి వున్నది. ఈ సభ ప్రధాన కార్యస్థానం షాంగైనుంచి తాత్కాలికంగా మరొకచోటికి మార్చబడే అవకాశం వున్నది. దీనిని ఎక్కడకు మార్చవలసినదీ అధికారరీత్యా, మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ మిస్టర్ లీ నిర్ణయించవలసివున్నది."

"అంతగొప్ప నిర్ణయాలు జరుగకగపోయినా ఈ సభవల్ల కాలహరణం జరిగిందని భావించడానికి వీలులేదు.

నేపాల్‌కు కూడా అసోసియేటెడ్ సభ్యత్వం ఇవ్వాలని ఇండియాచేసిన ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఆఫ్ఘనిస్థాన్‌లో సంస్కృత భాషాభ్యాసం

నిర్బంధ విషయాలలో ఒకటిగా నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—

ఆఫ్ఘనిస్థాన్‌లోని కాబూల్ విశ్వవిద్యాలయంలో సంస్కృత భాషాభ్యాసం నిర్బంధ విషయంగా నిర్ణయించబడింది.

ఈ విషయాన్ని విపులీకరించవలసిందిగా ఇండియాలోని ఆఫ్ఘన్ రాయబారికి యు. పి. అసెంబ్లీ స్పీకర్ వ్రాయగా అందుకు సమాధానమిస్తూ పర్షియన్, పుస్తో భాషలు రెండూ సంస్కృత జన్యాలు కావడంచేత, సంస్కృతాన్ని విధిగా విద్యార్థులు నేర్చుకోవాలని, పుస్తో భాషాభివృద్ధి అత్యవసరమని నిర్ణయించబడిందని ఆయన వివరించాడు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్

వచ్చేవారంలో చెన్నపురి సందర్శన

మద్రాసు, డిసెంబర్ 14—

ఇండియా ప్రభుత్వం రైల్వేల రవాణాల శాఖ మంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ డిసెంబర్ 17 వ తేదీని ఢిల్లీనుంచి బయదేరి డిసెంబర్ 19 వ తేదీని చెన్నపురి చేరుకోగలరని తెలుస్తున్నది.

ఈ పర్యటన సందర్భంలోనే బెంగుళూరు తిరుచినాపల్లి కూడా సందర్శించి, జనవరి మొదటివారంలో బొంబాయి చేరుకోవాలని ఆయన తలపోస్తున్నారు బొంబాయిలో రెండురోజులు వున్న పిమ్మట ఢిల్లీకి పయనమై వెళతారట. జనవరి ఐదవ తేదీకి ఆయన ఢిల్లీ చేరుకోగలరని తెలుస్తున్నది.

రాజభక్తి ప్రమాణానికి స్వస్తి

స్థానికసంస్థల నిబంధనలను పునర్నిర్ణయించడానికి ప్రభుత్వం యోచన

మద్రాసు డిసెంబర్ 13—

స్థానిక సంస్థల సభ్యులు అధికారస్వీకారం సందర్భంలో చేయవలసిన ప్రమాణాన్ని పునర్నిర్ణయించాలని మద్రాసుప్రభుత్వం తలపోస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం అమలులోవున్న నిబంధనల ప్రకారం ఆ సభ్యులు రాజభక్తి ప్రమాణం స్వీకరిస్తారు. ఇకమీదట దేశభక్తి ప్రమాణస్వీకారం చేసేటట్లుగా ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చెయ్యదలచుకొన్నదట.

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనికసంధి

కొన్ని ఇతరరాజ్యాలనుకూడా చేర్చుకోవాలని యోచన

వాషింగ్టన్‌లో సంభాషణలు

వాషింగ్టన్, డిసెంబర్ 12—

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధినిగురించి ఇక్కడ సంభాషణలు జరుపుతున్న ఏడురాజ్యాల సమావేశానికి డెన్మార్క్, నార్వే, ఐస్‌లెండ్, పోర్చుగల్‌లుకూడా ఆహ్వానించబడగలవని నేడు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ మిత్రత్వ సంధిలో ఐర్లెండ్, ఇటలీలు కూడా చేరడం ఎంతో ముఖ్యమని ఇష్టాగోష్ఠి సంభాషణలలో చర్చించుకున్నారు.

అధికారవర్గాలవారు యిలా, అన్నారు.

"అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, నెదర్‌లెండ్స్, లగ్జెంబర్గ్, కెనడాలు ఏకాభిప్రాయానికివచ్చి, కొన్ని యితరరాజ్యాల రాయబారులను సంభాషణలలో పాల్గొనడానికి ఆహ్వానించగలవు."

సంభాషణలలో పాల్గొనగలవో లేవో ఇతర రాజ్యాలను కనుక్కుంటే బాగుంటుందని అమెరికన్ విదేశాంగశాఖ కార్యాలయం సూచించినట్లు తెలుస్తున్నది.

యుద్ధతంత్రరీత్యా కీలక స్థానాలలో వున్నందున డెన్మార్క్, నార్వే, ఐస్లెండ్, పోర్చుగల్ లనుకూడా ఈ మిత్రత్వ సంధిలో చేర్చాలని అమెరికన్ అధికారులు వక్కాణిస్తున్నారట.

వాతావరణ పరిశోధనాలయాలు, ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలమధ్య విమాన ప్రయాణాలకు కీలకమైన విమానాశ్రయాలు గల గ్రీన్లెండు డెన్మార్కుకు చెందినట్టిది.

అట్లాంటిక్ మధ్యలో విమానాశ్రయాలు గల అజోర్స్ దీవులు పోర్చుగల్‌కు చెందినవి.

ఉత్తర, దక్షిణ ఐర్లెండులను సమైక్యపరచనిదే ఎట్టి ప్రాంతీయ రక్షణ పద్ధతితోకూడా సహకరించమని దక్షిణ ఐర్లెండు ప్రతినిధి ప్రకటించాడు.

మాస్కో విమర్శ

మాస్కో, డిసెంబర్ 13—

ప్రస్తుతం వాషింగ్టన్‌లో సంభాషణలు జరుగుతున్న ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధి పశ్చిమ యూరప్‌ను శృంఖలాబద్ధం చెయ్యడానికి అమెరికన్ ఇంపీరియలిస్టులు చేస్తున్న తంత్రమని నిన్నరాత్రి మాస్కో రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

"రష్యాకు, దాని ప్రాబల్యంలోని రాజ్యాలకు వ్యతిరేకంగా ఒక అంతర్జాతీయ సైనిక నిర్మాణం కోసమేకాకుండా, అమెరికన్ కంపెనీలు మార్షల్ ప్రణాళికద్వారా అత్యధికలాభాలు పొందడానికి కూడా ఈ మిత్రత్వసంధి చేసుకోవాలనడంలో అమెరికా అభిప్రాయం," అని కూడా మాస్కో రేడియో విమర్శించింది.

చెన్నరాష్ట్రానికి ట్రాన్స్‌పోర్ట్ బోర్డు

ఏర్పరచడానికి సన్నాహం

మద్రాస్, డిసెంబర్ 13—

చెన్నరాష్ట్రంలోని బస్సు రవాణాలపై పూర్తి అధికారం వహించడానికి త్వరలో ట్రాన్స్‌పోర్ట్ బోర్డు ఏర్పరచబడుతుందని మద్రాస్ ప్రభుత్వం రవాణాల శాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు "ఆంధ్రప్రభ" విలేఖరికి నేడు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. రాష్ట్ర మంతటా బస్సు రవాణాలను జాతీయం చేసే కార్యక్రమాన్నికూడా ఈ బోర్డు నిర్వహిస్తుందట, రైల్వే బోర్డు మోస్తరుగానే ఇదికూడా పనిచేస్తుందట.

ప్రాగ్, డిసెంబర్ 13—

గ్రీక్ కాథలిక్ మతగురువు పావెల్ వాకో, ఇంకా కొమ్మందుగురు కలిసి విదేశ గూఢచారులుగా పనిచేస్తున్నారనే ఆరోపణపై నేడు విచారణ ప్రారంభమైంది.

1 వ పేజీ తరువాయి

యాజమాన్యంలో నిర్వహించబడాలనివాంఛిస్తున్నా పారిశ్రామికుల న్యాయమైన హక్కులకు భంగం కలిగించడం కాంగ్రెసు అభిమతంకాదు.

పరిశ్రమలలో పనిచేసే కార్మికులందరికి వసతి సౌకర్యాలు కలిగించడానికి తగు చర్యలు తీసుకోవలసిందని, ఈ సందర్భంలో గృహనిర్మాణ వ్యయం తగ్గించడానికి స్థానికంగా లభ్యమయ్యే పదార్థాలను ఉపయోగించవలసిందని రాష్ట్రప్రభుత్వాలకు కాంగ్రెసు విజ్ఞప్తి చేస్తున్నది.

జీవనవ్యయం పెరిగిపోవడంవల్ల వివాదాలను పరిష్కరించడానికి అవలంబిస్తున్న పద్ధతులలు లోపభూయిష్ఠం కావడంతో కలిగే ఇబ్బందులను కాంగ్రెస్ పూర్తిగా గుర్తించి, ఈ లెంకులే వాలను తగు విధంగా సవరించడానికి ఎంతో ఆదుర్దా పడుతున్నది. అయితే, సంకుచితమైన తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలను సాధించుకోడానికి ప్రయత్నించేవారి ప్రచారానికి లొంగకూడదని కాంగ్రెస్ కార్మికులందరిని హెచ్చరిస్తున్నది

ఎవరు ఏపనిచేస్తున్నా, ఉత్పత్తిని నిరంతరాయంగా కొనసాగించడానికి తోడ్పడడమే వారి విద్యుక్త ధర్మం.

గాంధీజాతీయ స్మారకనిధి

గాంధీ జాతీయ స్మారకనిధినిగురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ క్రింది తీర్మానాన్ని ఆమోదించింది

"భారతదేశం స్వయం సమృద్ధమై, స్వయం పోషకమై సమైక్య ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధికావడానికి, ప్రపంచశాంతిని, విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని సాధించడంకోసం గాంధీజీ తన జీవితకాలంలో అనుసరించిన సాంఘిక, విద్యా, వైజ్ఞానిక నిర్మాణ కార్యక్రమాన్ని ఇకముందుకూడా కొనసాగించడానికి, గాంధీజీ ఉపదేశాలను, వ్యాసాలను, లేఖలను సేకరించి, వివిధ భాషలలో ప్రచురించడానికి గాంధీ జాతీయ స్మారకనిధిని ఏర్పాటుచడానికి, గాంధీజీకి సముచిత స్మారకచిహ్నాన్ని నిర్మించడానికి అఖిల భారత కాంగ్రెసు సంఘం చేసిన విజ్ఞప్తిని ఈ కాంగ్రెసు ఆమోదిస్తున్నది."

చెన్నపురిలో భారత సంఘసేవక సమావేశం

ఇండియా అంతటినుంచి 350 మంది ప్రతినిధులు హాజరు కాగలరట

మద్రాసు, డిసెంబర్ 13—

వచ్చే శనివారంనుంచి చెన్నపురిలో ప్రారంభం కానున్న భారత సంఘసేవక మహాసభకు ఇండియా అంతటినుంచి 350 మంది ప్రతినిధులు హాజరుకాగలరని తెలుస్తున్నది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి, హైదరాబాద్, మైసూర్, తిరువాన్కూర్, మధ్య భారత్, జయపూర్, కొల్హాపూర్, బరోడావంటి సంస్థానాలనుంచి అధికారరీత్యా 78 మంది ప్రతినిధులు రాగలరట. మహాసభకు హాజరు కావలసిందని సింహళ ప్రభుత్వం గ్రామాభివృద్ధి శాఖ డైరెక్టర్‌కు, న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన సోషల్ వెల్ఫేర్ శాఖ ఉద్యోగికి, మిత్రరాజ్యసమితి ప్రచారక శాఖ డైరెక్టరుకు (న్యూఢిల్లీ) ప్రత్యేక ఆహ్వానాలు పంపబడినవట.

ఇండియా అంతటినుంచి దాదాపు 150 మంది పరిశీలకులుకూడా హాజరు కాగలరని తెలుస్తున్నది. మహాసభ ఐదురోజులపాటు జరుగుతుంది. కార్మికుల సంక్షేమం అనే విషయంపై శ్రీ వి. వి. గిరి అధ్యక్షతను సమావేశంలో చర్చలు జరుగుతవి.

చెన్నరాష్ట్రానికి ఆహార ధాన్యాలు

జనవరి నెలకు 27,000 టన్నులు ప్రత్యేకించబడినవట

మద్రాస్, డిసెంబర్

కేంద్రప్రభుత్వం చెన్నరాష్ట్రానికి వచ్చే నెలకుగాను లోగడ పత్రికలు ప్రకటించిన 18,000 టన్నులుకాక 27,000 టన్నుల ధాన్యాలను ప్రత్యేకించినట్లు ప్రాంతీయ శాఖ కమిషనర్ (మద్రాసు) ద్వారా విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ కోటాలో టన్నుల బియ్యం, 7,000 టన్నుల గోధుమ 15,000 టన్నుల జొన్నవుంది కలవు.

దిగుమతులు

గడచిన శనివారంనాడు 8,000 టన్నుల అమెరికా గోధుమలతో ఒక ఓడ మద్రాస్‌రేవు చేరింది. ఈ కోటాలో 2000 టన్నులు చెన్నరాష్ట్రానికి, 1000 టన్నులు మైసూర్ సంస్థానానికి ప్రత్యేకించబడినవి.

క్రిందటి శనివారంనాడే బర్మానుంచి టన్నుల బియ్యంతో ఒక ఓడ కొచ్చిన్ హార్బరు చేరింది. ఈ కోటా తిరువాన్కూర్, కొచ్చిన్ సంస్థానాలలో వినియోగించబడుతుంది.

బ్రస్సెల్స్, డిసెంబర్ 13—

బెల్జియంనుంచి ప్రతిరోజూ సరిహద్దును ఫ్రాన్సులోపలికివచ్చి కూలిపనులు చేసుకొనే 60,000 మంది కార్మికులు తమ జీతాలతో సగంకంటె ఎక్కువగా బెల్జియంలోకి తీసుకువెళ్ళకూడదనే ఫ్రెంచి ప్రభుత్వ నిర్ణయం పట్ల అసమ్మతితో సమ్మె ప్రారంభించారు.

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

43 వ డివిజన్ బార్నెస్ ట్రస్ట్, మైలాపూరు సమీపంలోని కాటిల్ డిపోవద్ద ఆఫీసు, స్టోర్ బిల్డింగ్ నిర్మాణం సందర్భంలో ఎంపే సీల్డ్ టెండర్లను 22-12-1948 వ మధ్యాహ్నం 3 గంటలవరకు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ స్వీకరిస్తారు.

ఎర్నెస్టుమనీగా కార్పొరేషన్ ట్రెజరీలో రు 350 వి జమకట్టినట్లు ఒక రసీదును ప్రతి టెండర్‌తోను చేర్చిపంపాలి. టెండర్లను తెరిచే సమయంలో రొక్కాన్నిగాని, చెక్కులనుగాని స్వీకరించరు. మరెట్టి సర్దుబాటూ చేయబడదు. ఈ పని విలువ దాదాపు రు 14 500.

టెండర్ ఫారమును సెట్టు ఒకటికి రు. 10 చొప్పున మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరు కార్యాలయంలో చెల్లించి పొందవచ్చును.

రిపన్ బిల్డింగ్స్, 11 డిసెంబర్ 1948 — పి. నరసింహము, కమిషనర్

నాన్‌కింగ్‌కు 25 మైళ్లలో కమ్యూనిస్టుదళాల ముట్టడులు

బొగ్గుగనుల కేంద్రం కైలన్ పతనం

కమ్యూనిస్టులతో రాజీకి చాంగ్ సర్వసేనాని ప్రయత్నిస్తున్నట్టు విశ్వసనీయ సూచన

నాన్‌కింగ్, డిసెంబర్ 13—

నిన్న చీకటిపడ్డ తరువాత కమ్యూనిస్టుదళాలు పోరాటం జరపవలసిన అవసరం లేకుండానే ఉత్తర చైనాలోని కైలన్‌బొగ్గుగనుల ప్రాంతాన్ని వశపరచుకున్నాయని టీన్‌ట్సిన్‌నుంచి వర్తమానం వచ్చింది.

ఉత్తర చైనాలోని ప్రభుత్వ సైన్యాధ్యక్షుడు జనరల్ ఫుటిసో-యీ కమ్యూనిస్టులను ప్రతిఘటించకుండా వెనక్కితగ్గడం పరిశీలకులకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. కమ్యూనిస్టులతో ఒడంబడిక కుదుర్చుకోడానికి ఇతడు ప్రయత్నిస్తున్నాడనే ప్రచుపటని వార్తలను ఈ సమాచారం బలపరుస్తున్నది.

రెండు కమ్యూనిస్టు దళాలు నాన్‌కింగ్‌కు ఉత్తరాన 25 మైళ్ళలోగల రైలుమార్గాన్ని ఛేదించాయనీ. అయితే ఈ వర్తమానం తెలిసిన ప్రభుత్వ దళాలు వెళ్ళగానే కమ్యూనిస్టులు పలాయనం చేశారనీ తెలియవచ్చింది.

కైలన్ ప్రాంతం పతనంతో జనరల్ ఫుటిసోయీ సైన్యాలుగల రంగం కుంచించిపోయింది. ఇప్పుడితడి సైన్యాలు తంకునుంచి టీన్‌ట్సిన్‌మీదుగా పీపింగ్ బాహ్యవలయంవరకు వున్నాయి అక్కడక్కడ చెదురుగాకూడా వున్నాయి.

తిరోగమనం జరుపుతున్న ప్రభుత్వ సైన్యాలు "భూదగ్ధ" విధానాన్ని అమలుజరపడానికి ప్రయత్నమైనా చెయ్యడంలేదనీ. కైలన్ గనులు ఉన్నవి వున్నటుగా విడిచిపెట్టి 10,00,000 టన్నులబొగ్గును అక్కడే వుంచివేసినవనీ షాంఘై వార్తలు తెల్పుతున్నవి.

పరిశీలకులు యిలా అన్నారు:

"చైనాలోని బొగ్గుగనులన్నింటిలో కైలన్ బొగ్గుగని చాలా పెద్దది. టీన్‌ట్సిన్‌కు ముఖ్యమైన రేవుస్థలం తంకు ఉత్తర సివారులకుకూడా కైలన్ రక్షణ ప్రాంతం. అందుచేత, ఇప్పుడు తంకు నిస్సహాయంగా వదలివెయ్యబడినట్లయింది."

ఇంకొక సమాచారం ఈ క్రింది విధంగా తెల్పుతున్నది:

"కైలన్ బొగ్గుగనులకేంద్రం తాంగ్షన్‌లో కమ్యూనిస్టు ఏజెంట్లు కమ్యూనిస్టుదళాలు కొన్ని గంటలకు రాగలవనగా బహిరంగంగావచ్చి ప్రభుత్వసైనికుల ఆయుధాలను వశపరచుకొనడం ఆరంభించారు."

చైనీస్ రైల్వే అధికారులు ఇలా అన్నారు:

"తాంగ్షన్‌నుంచి తిరోగమనం జరుపుతున్న ప్రభుత్వ సైనికులు ఇప్పుడు టీన్‌ట్సిన్‌కు తూర్పున 45 మైళ్ళ దూరంలోగల హాంకువద్ద చేర్చబడుతున్నారు."

తాంగ్షన్‌గనులలో సగటున రోజుకు 20,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది.

రెండు కమ్యూనిస్టు దళాలు నేడు మధ్య చైనా రైలు మార్గాన్ని తెగగొట్టాయి. ఈ తెగగొట్టబడిన భాగం నాన్‌కింగ్‌కు ఉత్తరాన 25 మైళ్ళలోవుంది.

రక్షణశాఖామంత్రి హోయింగ్-చిన్ కూమింగ్‌టాంగ్ రాజకీయసంఘంవారికి ఈ క్రిందివిధంగా చెప్పారట:

"ఎంతమంది సైనికులు వున్నారో తెలియని కమ్యూనిస్టుదళాలు టీన్‌ట్సిన్—పుకౌ రైలు మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. నాన్‌కింగ్ నగరంనుంచి, దానికి 120 మైళ్ళ ఉత్తరాన గల ప్రధాన రక్షణస్థానాలకు సప్లయిలను పంపడానికి ఈ రైలుమార్గం ప్రాణప్రదమైంది.

"అయితే, కమ్యూనిస్టులు తిరిగి వెనక్కి వెళ్ళిపోవడంతో తిరిగి సప్లయిలు పంపబడ్డాయి కాని, బెంగ్‌పూ నగరానికి ఆగ్నేయంగా 20 మైళ్ళ దూరంలో గల మింగ్‌క్వాంగ్‌దగ్గర కమ్యూనిస్టు దళాలు ముట్టడులు జరుపుతున్నాయి. ఆయినప్పటికీ రైళ్ళు తిరుగుతున్నాయి."

"పది డివిజన్‌లుగల చైనా ప్రభుత్వం 12 వ సైన్యంలోని ఏడు డివిజన్‌లు నష్టపడ్డాయి. ఈ సైన్యం సుషీన్ నైరుతిదిశలో చక్రబంధం చెయ్యబడినట్టిది.

"ఈ సైన్య రక్షణకు రెండు సైన్యాలు పరిసరరంగాలనుంచి వెడుతున్నప్పటికీ, 12 వ సైన్యంలోని చాలాదళాలు కాపాడబడజాలవు."

సుషీన్ రంగంలో కమ్యూనిస్టులు కొన్ని దళాలను ఉత్తరదిశగా తరలిస్తున్నప్పటికీ, అక్కడ వాటికి మరికొన్ని సైన్యాలను చేర్చి. సుషీన్‌లో ప్రభుత్వ సైన్యాలు కదలమెదల లేకుండా చేస్తారని భావించ బడుతున్నది.

నాన్‌కింగ్‌లోని అభిజ్ఞవర్గాలవారు యిలా అన్నారు:

లండన్ (కేబుల్‌ద్వారా)

జిబ్రాల్టర్‌లో ఒక లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను స్థాపిస్తున్నారు. ఈ సంగతి కామన్సులో ప్రకటిస్తూ కాలనీల శాఖామంత్రి ఈకౌన్సిలుకు ఒక గవర్నర్, ముగ్గురు ఎక్స్-అఫిషియో సభ్యులు, ఇద్దరు నామినేట్ చేయబడిన సభ్యులు వుంటారని తెలియజేశాడు.

చైనాకు అమెరికా ఆర్థిక సహాయం

హాఫ్‌మన్ పెట్టిన షరతు

షాంఘై, డిసెంబర్ 13—

మార్షల్ ప్రణాళిక వ్యవహర్త నేడు చైనీస్ ప్రజలకు ఈ క్రింది విధంగా హామీయిచ్చారు:

"ప్రజలకు ప్రాథమిక స్వాతంత్ర్యాన్ని యిస్తూ మిశ్రమ మంత్రివర్గం యేర్పడినప్పటికీ, చైనాకు మార్షల్ ప్రణాళిక కింద ఆర్థిక సహాయం జరుపుతుండగలదు.

అయితే, మతస్వాతంత్ర్యాన్ని పత్రికా స్వాతంత్ర్యాన్ని అణగగొట్టే మిశ్రమప్రభుత్వంతో మేము సహకరించజాలము."

విలేఖరుల సమావేశంలో హాఫ్‌మన్ పైవిధంగా ప్రకటించాడు.

చైనాలో "మిశ్రమప్రభుత్వం" ఏర్పడగల కాలం కలదనే ప్రసక్తి సందర్భంగా హాఫ్‌మన్ పై ప్రకటనచేస్తూ, అతడు మిశ్రమ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు వుండవచ్చునని దృష్టిలో వుంచుకున్నాడని స్పష్టపడుతున్నది. ఈ ప్రకటన చాలా ముఖ్యమైనదని భావిస్తున్నారు.

విలేఖరుల సమావేశానికి కాక పూర్వం హాఫ్‌మన్. కమ్యూనిస్టులతో రాజీ సంభాషణలు జరిపే నిమిత్తం "తాత్కాలిక ప్రభుత్వం" స్థాపనకు ప్రయత్నిస్తున్నాడని నమ్మబడుతున్న ప్రధాని సన్‌ఫోతో చాలా సేపు సంభాషించాడు.

స్వాతంత్ర్య ప్రియులకు మాత్రమే అమెరికానుంచి సహాయం"

చైనాకు అమెరికా సహాయంచెయ్యడం సంద ర్భంలో అమెరికన్ కాంగ్రెస్‌వారు కేటాయించిన సొమ్ము అత్యంతభాగం వ్యయం. తాత్కాలికంగానైనా చెయ్యవలసిందని చైనీస్ సహాయక మంత్రి డాక్టర్ హోంగ్‌పెన్ హై కోరారు.

హాఫ్‌మన్ అతనికి ఈ క్రిందివిధంగా సమాధానం యిచ్చాడు:

"చైనా పరిస్థితులను సూక్ష్మంగా పరిశీలిస్తున్నాము. తమ స్వాతంత్ర్యం కోసము తామే సహాయపడుతున్నవారికిమాత్రమే అమెరికా సహాయం వుండగలదు."

చైనా రాయబారికి అమెరికా సన్మానం

న్యూయార్క్, డిసెంబర్ 12—

1948 వ సంవత్సరానికి అలెగ్జాండర్ హామిల్టన్ పతకాన్ని అమెరికాలో చైనా రాయబారిగా వున్న డాక్టర్ వెల్లింగ్టన్‌కూకు ప్రదానం చేసారని నేటిరాత్రి ప్రకటించబడింది.

కొలంబియా కాలేజీ సంఘం ఆ కాలేజీలో చదువుతున్నవారిలో మానవ జీవితరంగాలలో దేనిలోనైనా ఉత్తమోత్తమ కృషి సాగించిన సభ్యునకు ఏటేటా ఈ పతకాన్ని బహూకరిస్తూ వుంటుంది

అమెరికన్ అష్టమ బాంబర్ విమానదళం

యుద్ధానికి సిద్ధంగావున్నదనే వార్తలకు ఆధారంలేదట

వాషింగ్టన్, డిసెంబర్ 13—

ప్రపంచంలో ఎక్కడైనా బాంబులు వేసిరాగల అమెరికన్ అష్టమ బాంబర్ విమానదళం సిద్ధంగా వుంచబడ్డదనే వార్తలకు ఆధారంలేదని అమెరికన్ వైమానికశాఖా కార్యాలయంవారు ప్రకటించారు.

బర్మా వ్యవహారాలలో విదేశీయుల జోక్యం

రంగూన్, డిసెంబర్ 13—

కొందరు విదేశీయులు బర్మా వ్యవహారాలలో జోక్యం కలిగించుకుంటున్నారనీ, అది బర్మా స్వాతంత్ర్యానికి "సూటిప్రమాదం" కలిగించగలదనీ బర్మీస్ ప్రధానమంత్రి థకిన్‌నూ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో హెచ్చరించాడు.

ఇంకా యిలా అన్నాడు:

"విదేశప్రభుత్వాలు బర్మా ప్రస్తుత పరిస్థితులకు కారణమనడానికి ఎట్టి నిదర్శన కానరాదు.

"ఒకరిద్దరు బాధ్యతారహితుల చర్యల మూలంగా విదేశాలతో బర్మా మైత్రీ పూర్వక సంబంధాలకు ప్రమాదం వాటిల్లకుండా ప్రభుత్వం జాగ్రత్తపడుతున్నది"

"ట్రాన్స్‌జోర్డాన్, పాలస్తీనాల సమ్మేళనం చెల్లబోదు"

అబ్దుల్లాకు సాదీ అరేబియా రాజు హెచ్చరిక

కెయిరో, డిసెంబర్ 13—

సాదీ అరేబియా రాజు ఇబిన్‌సాద్ పాలస్తీనాలోని అరబ్ ప్రాంతాన్ని ట్రాన్స్‌జోర్డాన్ రాజ్యంలో విలీనం గావించాలని ప్రతిపాదిస్తున్న "జెరికో అరబ్ మహాసభ తీర్మానం చెల్లబోద"ని హెచ్చరిస్తూ ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లాకు ఒక సందేశం పంపించాడని కెయిరో రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

అరబ్ రాజ్యాల అధిపతులను ఉద్దేశించి గత వారం ఈజిప్టు రాజు ఫరూక్ పంపిన సందేశంలోని అభిప్రాయాలతో తాను పూర్తిగా ఏకీభవిస్తూ వాటిని సమర్థిస్తున్నాన"ని తెలుపుతూ ఇబిన్‌సాద్ రాజు ఫరూక్ రాజుకు ఒక సందేశం పంపించాడని కూడా కెయిరో రేడియో ప్రకటించింది.

ఫరూక్ రాజు అరబ్ రాజ్యాధిపతులకు గత వారం పంపిన సందేశంలో "జెరికో మహాసభను నిరసిస్తూ దానివిగుర్తించడానికి నిరాకరించాడ"ని, "ఈజిప్టు సైనికులు తమ ప్రాణాలను ధారపోస్తున్నది పాలస్తీనా భవితవ్యాన్ని జెరికో మహాసభవారి చేతులలో పెట్టడానికికాద"ని ప్రకటించాడని కెయిరో వార పత్రిక "అక్బార్‌ఎలియాం" ప్రకటించింది.

సమ్మేళనానికి అమ్మాన్ పార్లమెంటు ఆమోదం

అమ్మాన్, డిసెంబర్ 13—

పాలస్తీనాలోని అరబ్ ప్రాంతాన్ని ట్రాన్స్‌జోర్డాన్ రాజ్యంలో విలీనం గావించాలనే ప్రతిపాదనను అబ్దుల్లారాజు పార్లమెంటు నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది

ఈ ప్రతిపాదనను ఈ మాసారంభంలో జెరికోలో జరిగిన అరబ్ మహాసభ తొలిసారిగ చేసింది. చట్టసమ్మతమైన చర్యల ద్వారా మాత్రమే అరబ్—పాలస్తీనా, ట్రాన్స్‌జోర్డాన్‌ల సమ్మేళనం జరగవలసివున్నదని ప్రధాని టౌఫిక్ పాషా అబూ ఎల్ హూదా విశదం చేసిన పిమ్మట పార్లమెంటులోని ఉభయ సభలుకూడా ఈ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించాయి.

ట్రాన్స్‌జోర్డాన్ పార్లమెంటు ఈ సమ్మేళనను ఆమోదించినట్టయితే అబ్దుల్లా రాజును "ట్రాన్స్‌జోర్డాన్ పాలస్తీనాలరాజు" అని ప్రకటించడానికి తగుచర్య తీసుకుంటారని గత వారాంతంలో ఒక ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వ ప్రతినిధి రాయిటర్ విలేఖరికి తెలియజేశాడు.

ఈ విధంగా ప్రకటన జరిగిననాడు అరబ్ లీగ్ రాజ్యాలకు, ట్రాన్స్‌జోర్డాన్‌కు మధ్య సుహృద్భావ సంబంధ బాంధవ్యాలు చెడవచ్చునని కెయిరోలోని రాజకీయ వర్గాలవారు అభిప్రాయ పడుతున్నారని ఈ సందర్భంలో యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

ఇజ్రాయల్, ట్రాన్స్‌జోర్డాన్‌ల మధ్య సంధి సంభవమట

లండన్, డిసెంబర్ 13—

ఇజ్రాయల్, ట్రాన్స్‌జోర్డాన్‌ల మధ్య శాంతి సంధి కుదరడం సంభవమని, ట్రాన్స్‌జోర్డాన్, పాలస్తీనాలకు రెండింటికికూడా తానే రాజుగా అబ్దుల్లా రాజు ప్రకటించుకొనడం సందేహాస్పదమని ఇక్కడ చేరిన రాయిటర్ కేబుల్స్ తెలుపుతున్నది. గత కొద్ది రోజులనుంచి జరుగుతున్న శాంతి సంభాషణలధోరణి ఆశాజనకంగానే వున్నదని ట్రాన్స్ జోర్డాన్, ఇజ్రాయిల్ రాజ్యాలమధ్య సమాధానం కుదరగలదనే ఇజ్రాయలీ ప్రభుత్వ వర్గాలవారు విశ్వసిస్తున్నారని తెలుస్తున్నది.

జెరూసలెం ప్రాంతంలోని యూదుసేనాని లెఫ్టినెంట్-కర్నల్ మోషే దయామ్‌కు ఇజ్రాయలీ ప్రభుత్వం తరపున శాంతి సంధి చేసుకోడానికి అధికార మివ్వబడిన సంగతి అందరకుతెలిసినదే. అందుచేత కర్నల్ మోషే దయామ్ ట్రాన్స్‌జోర్డాన్‌తో సంధి చేసికొని తద్వారా అరబ్‌లీగ్ రాజ్యాల సమైక్యతను భగ్నం గావించడానికి యత్నిస్తూవుండడం సంభవమేనని ఇచ్చటి పరిశీలక వర్గాలవారు తెలుపుతున్నారు.

తక్కిన అరబ్‌రాజ్యాల సమ్మతిని పొందకుండా అబ్దుల్లారాజు ట్రాన్స్‌జోర్డాన్, పాలస్తీనాలకు రెండింటికికూడా తానే రాజునని ప్రకటించుకొనబోడని ఈజిప్టు తాత్కాలిక విదేశాంగమంత్రి ఇబ్రహీం దెస్సోకీ అబాజాపాషా నిన్నరాత్రి విశదం చేశాడు.

వేయి సంవత్సరాలక్రిందట స్థాపించబడిన కెయిరోలోని అల్ అజార్ ముస్లిం విశ్వవిద్యాలయానికి చెందిన ఉలేమాసంఘం (విజ్ఞులసంఘం) పాలస్తీనా అరబ్‌లకు చేసిన వాగ్దానాలను తప్పక పరిపాలించవలసిందని నేటిరాత్రి అరబ్ రాజ్యాలకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన చేసింది.

గత మార్చిలో బ్రిటన్‌తో చేసుకొన్న సంధి రీత్యా ఆత్మరక్షణ సందర్భంలో బ్రిటిష్‌వారి సహాయాన్ని అర్థించడానికి ట్రాన్స్‌జోర్డాన్‌కు హక్కు ఏర్పడిందని. అయితే ట్రాన్స్‌జోర్డాన్ బ్రిటిష్ సహాయాన్ని ఇంకాకోరలేదని అమ్మాన్‌లో ప్రకటించబడింది బ్రిటిష్‌వారు తమ సైనిక దళాలను ఇంతవరకు ఇంకా ట్రాన్స్‌జోర్డాన్‌కు పంపివుండలేదు.

గాదాపు మూడు లక్షల మంది అరబ్ యూదు కాందిశీకుల సముద్ధరణకై మిత్రరాజ్యసమితి మూడుకోట్ల 20 లక్షల డాలర్లను విరాళంగా అందజేయగలదని తెలుస్తున్నది.

ఇండొనీసియా ప్రతిష్టంభన

డచ్‌వారు "కరుకు మోపితే" హాలెండ్ ప్రస్తుతపు అమెరికన్ ఆర్థిక సహాయాన్ని కోల్పోవచ్చునట

హేగ్, డిసెంబర్ 13—

రిపబ్లికన్‌లకు ప్రాతినిధ్యంలేకుండా ఇండొనీసియాతో తాత్కాలికపు ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించడానికి నిశ్చయించిన ఫలితంగా మార్షల్‌ప్రణాళిక ద్వారా డచ్‌వారికి లభించగల ఆర్థికసహాయపు కోటాలో మార్పులు రావచ్చునని డచ్ రాజకీయవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

ఇండొనీసియన్ రిపబ్లికన్‌ల కోరికలను సమర్థిస్తూ, డచ్‌వారి వైఖరిని విమర్శిస్తూ, ఇండొనీసియా వ్యవహారాలలో "అమెరికా చల్లగా జోక్యం కలిగించుకొంటున్నద"ని వీరు సూచిస్తున్నారు.

ఇండొనీసియాలో ప్రతిఘటనోద్యమాలు అణచివేయించిన కొద్దీ హాలెండ్ పునర్నిర్మాణ కార్యక్రమం కుంటుపడడమే కాకుండా, ఇండొనీసియాలో డచ్ వారు తిరిగి యుద్ధంలోకి దిగవలసిన అగత్యం కలిగే ఎట్టి విధానాన్ని అవలంబించినప్పటికీ అమెరికా నెదర్లెండ్స్‌కు అందజేయదల్చుకున్న ఆర్థిక సహాయాన్ని పరిమితం చేయడంగాని, తగ్గించడంగాని సంభవించవచ్చునని. కూడా డచ్ రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

అమెరికా ఇండొనీసియన్లను స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగించడానికి ప్రోత్సహించడమో, కనీసం ఇండొనీసియా సమస్యా పరిష్కారయత్నంలో డచ్ వారు కృతకృత్యులు కాకుండా వుండడానికి కృషిచేయడమో జరగగలదని కూడా వారు తెలుపుతున్నారు

ఇతర రాజ్యాలవారు సమ్మతించక పోయినప్పటికీ నెదర్లెండ్స్ ప్రభుత్వం మాత్రం తాను ఇండొనీసియా విషయంలో చేసుకొన్న నిశ్చయం వల్ల కలగగల ఫలితాలనన్నిటిని ఎదుర్కొనడానికి సంసిద్ధంగావున్నదని వీరు స్పష్టంచేస్తున్నారు.

డచ్ ప్రజలలో అధిక సంఖ్యాకులు తమ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నట్టు తెలుస్తున్నది. అయితే, ఇండొనీసియన్‌లకు వ్యతిరేకంగా పోలీసు చర్యను గాని, సైనిక చర్యనుగాని ఆరోధికంగా వించడానికి వీరిలో ఎంతమంది ప్రభుత్వానికి అండయై నిలుస్తారో ఇంకా నిశ్చితంగా తెలియదు

ఇండొనీసియాలో కొత్త ప్రభుత్వం స్థాపించబడినట్టు జనవరి 1 వ తేదీ నాటికి ప్రకటన జరగవచ్చు. అయితే, ఆ ప్రభుత్వం తీరా పని చేయడం ప్రారంభించేసరికి ఫెడరలిస్టుల వైపు నుంచి, రిపబ్లికన్‌ల వైపునుంచికూడా అనేక విధములైన ప్రతిబంధకాలు బయలుదేరవచ్చు.

కొందరు ఫెడరలిస్టులు రిపబ్లికన్ నాయకుడు డాక్టర్ హాటా సహకార సహాయాలులేనిదే తాము పనిచేయజాలమని అప్పుడే ప్రకటించారుకూడా.

రిపబ్లికన్ ప్రధాని హాటా డచ్ వారితో సహకరించడానికి సమ్మతించినప్పటికీ తన సేనలను అతడు కంట్రోలు చేయజాలక పోవచ్చునని. అ-వాదుల ఒత్తిడి ఫలితంగా అతడు పోరాటాన్ని కొనసాగించవలసి రావచ్చునని డచ్‌వారు విశ్వసిస్తున్నారు.

"ఇండొనీసియన్ రిపబ్లికన్ వార్తాసంస్థ "అంటారా" నేడు ప్రకటించింది.

డచ్‌వారికి సంప్రతింపులను తిరిగి కొనసాగించే వుద్దేశంలేదని స్పష్టమైంది గనక, రిపబ్లిక్ ఇంక సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యప్రతిపత్తితో ప్రవర్తించవచ్చునని, తన సర్వస్వతంత్ర ప్రతిపత్తిని గుర్తించవలసిందిగా తన ఇరుగుపొరుగు ఆసియారాజ్యాలను కోరవచ్చునని వీరు విశదంచేస్తున్నారుకూడా.

డచ్ ఆరోపణల పట్ల ఇండొనీసియన్ల వైఖరి

రిపబ్లికన్ రాజధానీనగరం జోగ్జకార్తాలోని రాజకీయ వర్గాలవారు డచ్‌వారు మరొకసారి సైనిక చర్యకు పూనుకొనే వుద్దేశంతోనే రిపబ్లికన్‌లు యుద్ధవిరమణ ఒడంబడికను భగ్నం గావించినట్లు ఆరోపించారని ప్రకటిస్తున్నారని

సంప్రతింపులకు స్వస్తి చెప్పడానికి డచ్ నిశ్చయం

ఆసియాలో కమ్యూనిజం నిరోధక కృషికి అంతరాయం కావచ్చు

లండన్, డిసెంబర్ 13—

ఇండొనీసియన్ రిపబ్లికన్‌లతో ఇకమీదట సంప్రతింపులకు స్వస్తిచెప్పడానికి గత శనివారం నాడు నెదర్లెండ్స్‌ప్రభుత్వం చేసుకొన్న నిశ్చయం ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిజం వ్యాపించిపోకుండా బ్రిటన్ మున్నగు దేశాలు సమష్టిగా సాగిస్తున్న కృషికి అంతరాయదాయకంగా పరిణమించవచ్చునని నేటిరాత్రి లండన్ రాయబారి కార్యాలయ వర్గాలతో విశ్వసిస్తున్నారని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

డచ్‌వారికి, రిపబ్లికన్‌లకు మధ్య జరుగుతున్న సంప్రతింపులలో ప్రతిష్టంభన ఏర్పడినట్టు లండన్ వర్గాల వారికి సరిగా తెలియనందున నెదర్లెండ్స్ ప్రభుత్వం ఈ సందర్భంలో చేసిన నిశ్చయం వారికి కొంత ఆశ్చర్యం కలిగించక పోలేదని తెలుస్తున్నది.

వచ్చే జనవరిలో ఇండొనీసియాలో రిపబ్లికన్‌లకు ప్రాతినిధ్యంలేకుండా డచ్‌వారు తాత్కాలికపు ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించే పక్షంలో రిపబ్లికన్‌లలోని అతివాదులు, బాధ్యతారహిత వర్గాలు దౌర్జన్యమార్గాలను అవలంబించవచ్చునని వీరు విశ్వసిస్తున్నారు.

మాస్కోలో శిక్షణ పొందివచ్చిన మూసోనాయకత్వంక్రింద తిరుగుబాటు జరిపిన కమ్యూనిస్టులను ఇటీవల రిపబ్లికన్ ప్రభుత్వం ఓడించి అణచివేసింది. అయితే, డచ్-రిపబ్లికన్ సంప్రతింపులలో ఇటీవల ప్రతిష్టంభన ఏర్పడిన ఫలితంగా ఇండొనీసియన్ కమ్యూనిస్టులు తిరిగి తిరుగుబాటును కొనసాగించవచ్చునని ఇచ్చటి పరిశీలకవర్గాలవారు సూచిస్తున్నారు ఇండొనీసియాలో మరొకసారి కమ్యూనిస్టు విప్లవం చెలరేగినట్టయితే, అసలే కమ్యూనిస్టు కల్లోలాలకు గురి ఆయివున్న తక్కిన ఆగ్నేయ ఆసియా దేశాలలో అది విషమ పరిణామాలకు కారణం కావచ్చునని కూడా వీరు అభిప్రాయపడుతున్నారు.

మద్రాసు కార్పొరేషన్

నోటీసు

విషయం: లైసెన్సులేని బండ్లు (జట్కాలు, రిక్షాలు, స్ప్రింగులుగల నాలుగుచక్రాల బండ్లు, స్ప్రింగులుగల తోపుడుబండ్లు), బైసికిళ్లు, బండ్లు - స్వాధీనంచేసుకోవడం-స్వాధీనపరచుకున్నందుకు అయిన ఛార్జీలు, జరిమానా విధింపు - ప్రకటన.

మద్రాసు సిటీ మునిసిపల్‌చట్టం IV ఆఫ్ 1919 లో 122, 124 సెక్షన్ల ప్రకారం ఇందుమూలంగా ఎల్లరకు నేను తెలియజేయడమేమనగా చెన్నపురిలో వుంచబడిన ప్రతి బైసికిల్‌కు, జట్కాకు, రిక్షాకు, స్ప్రింగులుగల నాలుగు చక్రాలబండికి, స్ప్రింగులుగల తోపుడుబండికి మునిసిపల్ నంబర్లను తగిలించాలి. అట్టి బైసికిళ్ళకు, వాహనాలకు, బండ్లకు కర్రెంట్ మునిసిపల్ నంబర్లు తగిలించబడని పక్షంలో, వాటిని అధికారులు స్వాధీనపరుచుకొని వారివద్ద డిటెయిన్ చేసుకోవడం జరుగుతుందని ఈ బైసికిళ్ళ, వాహనాల, బండ్ల యజమానులకు హెచ్చరిస్తున్నాను. మద్రాసు సిటీ మునిసిపల్ చట్టంలో 128 వ సెక్షన్‌లోని 1 వ సబ్ సెక్షన్ ప్రకారం కలుగుతున్న అధికారాలను పురస్కరించుకుని, ఆయా వాహనాలను స్వాధీనపరుచుకున్నందుకు, డిటెయిన్ చేసినందుకు ఛార్జీలు, జరిమానాకూడా ఈ క్రింద సూచించినరీతిగా విధించబడుతవని ఇందు మూలంగా తెలియజేస్తున్నాను.

	జరిమానా	స్వాధీనం చేసుకుని డిటెయిన్ చేసినందుకు ఛార్జీలు
1. స్ప్రింగులు గల నాలుగు చక్రాల బండ్లు ఒకటి, లేక అంతకన్న ఎక్కువ పశువులుకట్టి నడపతగినవి	రు. 5-0-0	రు. 3-0-0
2. స్ప్రింగులుగల రెండు చక్రాల బండ్లు. ఒకటి, లేక అంతకన్న ఎక్కువ పశువులు కట్టి నడపతగినవి.	3-0-0	1-0-0
3. జిన్-రిక్షాలు	1-0-0	1-0-0
4. స్ప్రింగులుగల తోపుడుబండ్లు	3-0-0	1-0-0

లైసెన్సులు లేనట్టి బైసికిళ్లు, బండ్లు, వాహనాలను స్వాధీనపరుచుకోవడం, జరిమానాలు విధించడం, స్వాధీనపరుచుకుని, డిటెయిన్ చేసినందుకు ఛార్జీలు విధించడం గురించి మద్రాసు సిటీ మునిసిపల్ చట్టంలోని షరతులు 16-12-1948 నుంచి తీవ్రతరంగా అమలు జరపబడుతాయి.

రిపన్ బిల్డింగ్స్, సి. నరసింహమ్,
మద్రాసు, 11-12-1948. కమిషనర్.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

డిస్పోజల్స్

టెండర్ నోటీసు

మెడికల్ స్టోర్స్ డిపో, మద్రాసు వద్దవున్న ఓలియమ్ అమోడిసేటమ్ 30 సి. సి. బాటిల్—4400 ను కొని, తీసుకుపోడానికి డబుల్ కవర్లలో సీల్డ్ టెండర్లను పంపవచ్చును.

సూపర్‌స్క్రయిబ్ రెఫరెన్స్: టెండర్ నం. ఆర్ సి ఎమ్/3288/ఎం పి. 11.

టెండర్లు చేరవలసిన కడపటి తేదీ 28-12-1948 మధ్యాహ్నం 3 గంటలు.

టెండర్లు 28-12-1948 న మధ్యాహ్నం 4 గంటలకు బహిరంగంగా తెరువబడుతాయి.

టెండర్లను గురించి 28-1-1949 న నిర్ణయించబడుతుంది.

రిజర్వు ధర ఒకొక్కటి రు. 3.

ఎర్నెస్ట్‌మనీ: టెండర్ విలువలో 10% కు తక్కువకాని మొత్తాన్ని ఇంపీరియల్ బ్యాంకులోగాని, రిజర్వు బ్యాంకులోగాని, గవర్నమెంటు ట్రెజరీలోగాని, రీజనల్ కమిషనర్ (డిస్పోజల్స్) మద్రాసు పేరట, "రెవిన్యూ డిపోజిట్ సెంట్రల్" అనే శీర్షికకింద డిపోజిట్‌చేసి, పొందిన చెలాన్‌ను, లేక రశీదును టెండర్‌తో చేర్చి పంపాలి. బ్యాంక్ డ్రాఫ్టులనుగాని, చెక్కులనుగాని స్వీకరించరు.

అమ్మకం ఫారమ్ కాన్. 117 లోని షరతులకు, పద్ధతులకు అనుగుణంగా జరుగుతుంది. దీనిని అన్ని డిస్పోజల్స్ ఆఫీసులలోను చూడవచ్చును.

టెండర్ దాక్యుమెంట్ల పూర్తి సెట్టును రు. 5 రొక్కం రూపంగా రీజనల్ కమిషనర్ (డిస్పోజల్స్) మద్రాసుకు చెల్లించి పొందవచ్చును. టెండర్ ఫీజు వాపస్ చేయబడదు. ఒకరు తెప్పించుకున్న టెండర్ ఫారమ్‌ను మరొకరు ఉపయోగించకూడదు.

రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్), సదరన్ సర్కిల్,

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

భారత పారిశ్రామిక విధానం

ప్రస్తుతపు పారిశ్రామికవేత్తలకు, వాణిజ్యప్రముఖులకు విశేషావకాశాలు మిగలగలవని మత్తయ్ హామీ

కలకత్తా, డిసెంబర్ 13—

"ప్రభుత్వ విధానాలనుబట్టికాక, దాన్ని లక్ష్యాలనుబట్టికాక, పరిస్థితుల ప్రాబల్యాన్నిబట్టి వ్యక్తుల యాజమాన్యంకింద పారిశ్రామిక, వాణిజ్యాభివృద్ధి ఎంతవరకు కొనసాగగలదనే విషయం నిర్ణయం కాగలదని నేను అనుకుంటున్నాను" అని, నేడిచ్చట జరిగిన కలకత్తా వాణిజ్యమండలి సభలో ఉపన్యసించిన సందర్భంలో ఇండియా ఆర్థికమంత్రి డాక్టర్ జాన్‌మత్తయ్ ఉద్ఘాటించాడు.

రైల్వేలు, ప్రజల రాకపోకలకు వినియోగించే తదితర మార్గాలను నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించడంచేత, అనేక పెద్ద ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రారంభించడంచేత, కొంతకాలం వరకు ప్రభుత్వం ధనంగాని, ప్రభుత్వం సాధనసంపత్తి, అంగబలం గాని అతి పరిమితంగా వుండగలవని వివరించి, పరిశ్రమల అభివృద్ధికి ...

వుండవలసిన సంబంధబాంధవ్యాలను గురించి ముచ్చటిస్తూ, ప్రతికార్మికుడు ఆత్మగౌరవంగల మానవుడని, కార్మికునికికూడా మానవసహజమైన వాంఛ, విశ్వాసాలు వుండగలవని, కార్మికుని అమానుషంగా శాసించడం, యంత్రంలో ఒక భాగంగా కార్మికుని పరిగణించడం తగదని గుర్తించడం అత్యవసరమని డాక్టర్ మత్తయ్ అన్నాడు.

రైల్వే పనివారి సమ్మె ప్రమాదాన్ని గురించి ముచ్చటిస్తూ ఆల్‌ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ సమ్మెకు నిర్ణయించడానికి ఇది అదను కాదని, అసలు సమస్యపై సమ్మె సాగించడం న్యాయశాస్త్రసమ్మతం కాజాలదనికూడా అన్నాడు.

ఆర్థిక పరిస్థితి విషమ పరిణామం

అధ్యక్షోపన్యాసం

శ్రీ సంతానం ఉద్బోధ

బ్రిటిష్ వర్తకులకు మత్తయ్ హామీ

జయపూర్ కాంగ్రెస్

ప్రేక్షకులుగా ఆసియాఖండంలోని అనేక దేశాల ప్రతినిధులు

గాంధీనగర్, డిసెంబర్ 14—

జయపూర్ కాంగ్రెస్ సభా నికి మలయా, బర్మా, ఆఫ్రికా, నేపాల్, ఫ్రెంచి-ఇండియాల ప్రతినిధులు ప్రేక్షకులుగా వస్తారని తెలుస్తున్నది. ... దేశాల ప్రతినిధులు వస్తున్నట్లు వార్తలు వచ్చినవట.

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం గాంధీనగర్‌లో నిన్నటి నుంచి పనిచేయడం ప్రారంభించింది. అంతర్జాతీయ వ్యవహారాలశాఖ, నిర్మాణ కార్యక్రమశాఖ, కార్మికశాఖల కార్యదర్శులు నిన్ననే ఇక్కడకు వచ్చారు. కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ శంకరరావుదేవ్, ఆచార్య జుగల్‌కిశోర్ నేడు గాంధీనగర్ వస్తారు.

వివిధరాష్ట్రాలనుంచి ఆరువేలమంది వాలంటీర్లు వందమంది మహిళా వాలంటీర్లు నేడు ఇక్కడకు వచ్చారు. న్యూఢిల్లీనుంచి శ్రీ చందులాల్ నాయకత్వం కింద 150 మంది సేవాదళవాలంటీర్లు నేడు ఇక్కడకు వచ్చారు. ప్రాథమికచికిత్స, రవాణా సౌకర్యాలు, వ్రతి విధుల ఏర్పాట్లకు సంబంధించిన విషయాలు వీరికి అప్పగింపబడతవట.

సర్వోదయ ప్రదర్శనం

జానపద గీతాలు, నృత్యాల ప్రదర్శనకు ఏర్పాట్లు

గాంధీనగర్, డిసెంబర్ 12—

మంగలి షాపుల ఎదుట తెల్ల విద్యార్థుల పికెటింగ్

నీగ్రో విద్యార్థులకు క్షౌరం చేయడానికి నిరాకరించగా

సిరియాలో కొత్త మంత్రివర్గం

ఖాలిద్ ఆజెం యత్నాలు

రోమ్‌లో ఇండియా ప్రతినిధి

గ్రీక్ గెరిల్లాల అంచనాలు

గాంధీజీ హత్యాభియోగం:

హత్యజరిగిననాడు ఆప్టే ఎక్కడ వున్నాడు?

ఢిల్లీలో వున్నాడనడానికి తగిన సాక్ష్యంలేదని వాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

గాంధీజీ హత్యాభియోగ విచారణ తిరిగి నిన్న ప్రారంభమైనప్పుడు ఆప్టే ప్లీడరు మిస్టర్ ... గాంధీజీ హత్య జరిగిననాడు (జనవరి 30) ఆప్టే ఢిల్లీలో వున్నాడని ఋజువుచేయడానికి తగినంతసాక్ష్యాన్ని ప్రాసిక్యూషన్‌వారు చెప్పించలేదని కోర్టువారికి వివరించారు. కాగా జనవరి 30వ తేదీన ఆప్టే బొంబాయిలో వున్నాడని నమ్మడానికి పీలుగా కొందరిచేత సాక్ష్యాన్ని చెప్పించారని కూడా అన్నాడు.

జనవరి 30వ తేదీన న్యూఢిల్లీనుంచి నాథూరాం గోడ్సే ఆప్టే పేర వ్రాసిన లేఖనుగురించి ప్రస్తావిస్తూ, గోడ్సే దస్తూరితో ఆ లేఖ దస్తూరిని పోల్చి చూడవలసిందని కోరాడు. ఆ లేఖ తప్పకుండా ఆనేకు చేరాలని ఉద్దేశ్యంతో ఆఫీసు ఎడ్రసుకు నాథూరాంగోడ్సే ఆ లేఖను వ్రాశాడని చెప్పాడు. ఆ లేఖనుబట్టిచూస్తే, ఆప్టే 30వ తేదీన ఢిల్లీలో లేడని తెలుస్తున్నదని అంటూ ఇలా అన్నాడు.—

మానవుని ఆధ్యాత్మిక శక్తుల పునరుద్ధరణ

అత్యవసరమని సర్ స్టాఫర్డ్ క్రిప్స్ అభిభాషణ

లండన్, డిసెంబర్ 13—

భారతదేశ చరిత్రలో విజయం జరిగిన విమ్మట గడిచిన కొద్ది మాసాలలో జరిగిన సంఘటనలను పరిశీలించినట్లయితే, "అంత స్వల్పకాలంలో అంతటి మహత్తర విషయాలు ఎట్లా సాధించబడ్డాయా అని అద్భుతాశ్చర్యాలు కలగక మానవు" అని బ్రిటిష్ కోశాంగమంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ నేటి రాత్రి తన గౌరవార్థం భారతీయ విద్యార్థులు చేసిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

యుద్ధానంతరం సాధింపబడిన మహత్తర విషయాలలో ఇండియా పాకిస్థానుల స్వాతంత్ర్య సిద్ధి అత్యంత ముఖ్యమైనదని పేర్కొంటూ సర్ స్టాఫర్డ్ ఇంకా యిలా అన్నారు:

"అత్యంతక్లిష్ట పరిస్థితులలో అంతటి మహత్తర ఫలితాలను సాధించగలిగిన ఇండియా, పాకిస్థాన్ల ప్రభుత్వాధికారులను ఈ సందర్భంలో మనం అభినందించవలసివున్నది.

"ఇండియా, పాకిస్థాన్ల స్వాతంత్ర్య సంసిద్ధి గొప్ప నైతిక విజయమని అంగీకరించక తప్పదు.

"రాజకీయంగా నేమి, ఆర్థికంగా నేమి అభివృద్ధిపొందడానికి నైతికబలం అత్యంతఅవసరం. ...

"వచ్చే నాలుగునెలలు అతి ప్రమాదకరం"

ఇండియా ఆర్థిక క్లిష్టతనుగురించి డాక్టర్ గాడ్గిల్ హెచ్చరిక

తూర్పు పంజాబులో మత విద్వేషం

అగ్రనాయకులకు కాంగ్రెస్ శిక్కుల సూచన

బంజరు భూముల సాగు

నెల్లూరు, అనంతపురం జిల్లాలలో 14 లక్షల ఎకరాలను ట్రాక్టర్లతో సాగుచేయించడానికి మద్రాసు ప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక

మద్రాసు, డిసెంబర్ 13 —

సాగుకు లాయకీగావుండి బంజరుగా నెల్లూరు, అనంతపూరుజిల్లాలలో నున్న 14 లక్షల ఎకరాల భూమిని ట్రాక్టర్ల సహాయంతో సాగుచేయడానికి పంచవర్ష ప్రణాళిక తయారు చేయడానికి నిర్ణయాలు జరిగినవి.

బొంబాయిలో జరిగిన అఖిల భారత వ్యవసాయక సమస్యల పరిశీలక సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది. పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఈ భూమిని సాగులోకి తీసుకొనిరావడంవలన చెన్నరాష్ట్రంలో అదనంగా నాలుగు లక్షల టన్నుల తృణధాన్యాలు పండించడానికి వీలుంటుందని తెలుస్తున్నది.

రాష్ట్రాల సంస్థాన ప్రభుత్వాలు అదనపు సాగుకు అమలు జరుపుతున్న ప్రణాళికను ఇండియా అంతటికీ వర్తింపజేసే ప్రణాళికతో జోడించడానికి గాను తగిన ఏర్పాటులకు బొంబాయిలో ఈ సమావేశం జరిగింది. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటుగ మద్రాసు ప్రభుత్వం కూడా డిసెంబర్ 31 వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వం ప్రశ్నావళికి సమాధానం పంపిస్తూ తమ ప్రణాళికనుకూడా అందజేస్తుంది.

అదనపు సాగుకు సంబంధించిన అనేక సమస్యలను గురించి తగిన సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నావళి తయారుచేయబడింది.

చెన్నరాష్ట్రంలోని 19 జిల్లాలలో ప్రభుత్వం సర్వే జరిపించిన సందర్భంలో, ఇండియా ప్రభుత్వం ప్రణాళికప్రకారం, ఈ రాష్ట్రంలో 14 లక్షల ఎకరాలు అదనంగా సాగుచేయవచ్చునని నిర్ణయం జరిగిందట. ఈ 14 లక్షల ఎకరాలలోనూ పదిలక్షల ఎకరాలు నెల్లూరుజిల్లాలోనే వున్నదట.

ఇండియా ప్రభుత్వం సెంట్రల్ ట్రాక్టర్ సంస్థ ...

ఇండియాలోని రాష్ట్రాలన్నింటికంటె చెన్నరాష్ట్రంలోనే ఎన్నిఎకరాల బంజరుభూమి అదనంగా వున్నదీ పూర్తి సర్వే జరిగింది. రాష్ట్రం మొత్తంమీద ఎనిమిదికోట్ల ఎకరాలు సాగుకు వీలున్నదని, వానిలో మూడుకోట్ల పదిలక్షల ఎకరాలు సాగుచేయబడుతున్నదని, కోటి 35 లక్షల ఎకరాలు అడవిగా వున్నదని, మిగిలిన కోటినలభై లక్షల ఎకరాలు సాగుకులాయకే అయి బంజరుగా వున్నదని తెలుస్తున్నది. అయితే రాష్ట్రంమీద సాగుకులాయకే అయిన బంజరుభూమి రెండు కోట్ల పదిలక్షలఎకరాలు వున్నది.

బొంబాయి నిర్ణయాలప్రకారం చెన్నరాష్ట్రంలో 14 లక్షల ఎకరాల బంజరు సాగుకు నిర్ణయాలు జరిగినవి. ఇండియా మొత్తంమీద రెండుకోట్ల ఎకరాల బంజరుభూములను సాగుచేయడానికి ఏర్పాటుచేయాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ సమావేశం

విదేశాలలో విద్యాభ్యాసానికి విద్యార్థి వేతనాలు

విశాఖపట్నం, డిసెంబర్ 11 —

డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారి అధ్యక్షతను నిన్న జరిగిన ఆంధ్రా యూనివర్సిటీ సెనెట్ సమావేశంలో విదేశాలలోని భారతీయుల విద్యార్థులకు 66,000 రూపాయలు విలువగల నాలుగు విద్యార్థి వేతనాలను యివ్వడానికి తీర్మానం చెయ్యబడింది.

ఉపాధ్యక్షులు పుదుచ్చేరికివెళ్లి సర్ రాములింగారెడ్డి జాతీయ బహుమానాన్ని శ్రీ అరవిందునికి స్వయంగా అందజెయ్యడానికి అధికార మివ్వబడింది.

మద్రాసు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి రుక్మిణి లక్ష్మీపతి (?) ... ఎకడమిక్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోబడ్డట్లు ప్రకటించారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రో ఛాన్సెలర్ ... రాజా సిఫారసు ననుసరించి సిండికేటుకు ఇద్దరు నామినేటెడ్ సభ్యులను నియమించడానికి అవకాశం కలిగిస్తూ ఆంధ్ర విశ్వ ...

... మహారాజావారు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఏటేటా ఇస్తున్న లక్ష రూపాయలను యథాతథంగా ఇవ్వడానికిగాను ... చేర్పవలసిందని మద్రాసు ప్రభుత్వానికి, విశ్వవిద్యాలయం తరఫున విజ్ఞప్తిచేయబడిరని ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వి. సీతారామరావుగారికి తెలియపరచారు.

ఉపాధ్యక్ష పదవి

మంత్రి గోపాలరెడ్డిగారు తాత్కాలికంగా స్వీకరించబోరట

మద్రాసు, డిసెంబర్ 13 —

మద్రాసు ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయం తాత్కాలిక ఉపాధ్యక్షుడుగా పనిచేయరని తెలుస్తున్నది.

మద్రాస్ గవర్నర్ (విశ్వవిద్యాలయం ఛాన్సలర్) సూచనపై సిండికేట్‌వారు త్వరలో కొందరి పేర్లను సూచించగలరని తెలుస్తున్నది.

డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారి సెలవు కాలంలో ఉపాధ్యక్షుడుగా పనిచేయడానికి సిండికేటువారు పూర్వమునుంచివున్న ఆచారం ప్రకారం, సిండికేట్ సభ్యులలో ఒకరైన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని ప్రతిపాదించారు మంత్రిగా పనిచేస్తూ ఉపాధ్యక్ష పదవి స్వీకరించవచ్చునా అనే విషయం తదనంతరం ఉత్పన్నమైనదట

ఆంధ్ర న్యాయవాదుల మహాసభ కర్నూలులో ఈనెల 25, 26, తేదీలలో జరుగుతుంది మద్రాసు ప్రభుత్వ న్యాయశాఖామంత్రి శ్రీ మాధవమీనన్ సభను ప్రారంభిస్తారు పరిశ్రమల శాఖామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు పతాకోత్సవం చేస్తారు. న్యాయమూర్తి శ్రీ పి రాజగోపాలన్ పండిట్ ... చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

రావిపాడు

తాడేపల్లిగూడెం తాలూకా రావిపాడుగ్రామంలో ... మహిళాసమాజంవారు కస్తూరిబా స్మారక గ్రామశిక్షణ కేంద్రాన్ని స్థాపించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీమతి పెద్దాడ యిబ్బన్నమ్మగారు అధ్యక్షతవహించారు. ఇట్టి విద్యాకేంద్రాల ప్రయోజనాలను గురించి ఆమె ప్రసంగించారు. శ్రీమతి బత్తుల కామాక్షమ్మగారు పతాకోత్సవం చేశారు శ్రీమతి చుండూరి రత్నమ్మగారు (జమీందారిణి) సభ ప్రారంభించారు. జిల్లాలోని వివిధ కేంద్రాలనుంచి మహిళలు ఎక్కువగ సభకువచ్చారు. ప్రతినిధి శ్రీమతి దుర్గా విద్యాదేవి నాయు మ్యూస్తూ వచ్చే సంవత్సరం యిక్కడ ఒక శిక్షణ సంరక్షణాలయాన్ని స్థాపించవలసిందని సూచించారు. తరువాత శ్రీమతులు టి చంద్రమతి, రుక్మిణిదేవి గార్లు మరి కొందరు ప్రసంగించారు. శ్రీమతి కొల్లూరి మంగాయమ్మగారు ఆశ్రమం తరఫున అతిథులకు స్వాగతం చెప్పారు శ్రీ అయ్యారాయుడుగారు వందన చేశారు.

రాజమండ్రి

ధవళేశ్వరంలోని "గోదావరి ప్రకృతి చికిత్సాలయం" కార్యవర్గ సమావేశం 8 వ తేదీన యిచ్చట శ్రీ చోరగుడి కృష్ణారావుగారి అధ్యక్షతను జరిగింది హోటా వీరభద్రయ్య, మార్ని నరసన్న గార్ల మరణానికి సానుభూతి తెలియజేశారు. సెంట్రల్ బ్యాంకివారు గత సంవత్సరం 500/-రూపాయలవిరాళం యిచ్చినందుకు కృతజ్ఞత తెలియజేస్తూ తీర్మానం చేశారు. యోగాసన ప్రవీణ కొడాలి అచ్యుతరావుగారిని ఆ చికిత్సాలయానికి వైద్యునిగా నియమించడానికి తీర్మానించారు.

తిప్పగుంటపాలెం

గూడూరుతాలూకా తిప్పగుంటపాళెంలో 5 వ తేదీఉదయం 10 గంటలకు "దీనబంధు" పత్రికా సంపాదకులు శ్రీ పెళ్ళకూరు గోపాలకృష్ణారెడ్డిగారి అధ్యక్షతను హరిజనమహాసభ జరిగింది చుట్టుప్రక్క గ్రామాలనుండికూడా దాదాపు 500 మంది హరిజనులు సభకు హాజరైనారు అధ్యక్షులు హరిజన సమస్యలన్నింటిని గురించి సమగ్రంగా వర్ణించారు. హరిజనులు ప్రస్తుతం సాగుచేయుచుంటున్న ప్రభుత్వం బంజరుభూములను వారికే యివ్వాలని చెప్పారు. అనేక గ్రామాలలో హరిజనులపై సవర్ణ హిందువులు సాగిస్తున్న సాంఘిక, ఆర్థిక బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తారు. శ్రీయుతులు వాసిరెడ్డి కృష్ణారెడ్డి, గుజ్జుల వెంకట్రామయ్య, యారెళ్ళ వీరాస్వామిగార్లుకూడా మాట్లాడారు. తిప్పగుంటపాళెం సవర్ణ హిందువులు హరిజనులపై సాగిస్తున్న సాంఘిక, ఆర్థిక బహిష్కరణ విషయంలో వెంటనేజోక్యం కలుగజేసుకొని, తగిన చర్య తీసుకోవలసిందిగా నెల్లూరుజిల్లా కలెక్టరును కోరుతూ సభలో తీర్మానం చేశారు.

పొన్నూరు

శ్రీ పొన్నూరు భావనారాయణస్వామి దేవస్థానం యాజమాన్యాన నడుపబడుతున్న సంస్కృత కళాశాల ఉపాధ్యాయులకు 1948 వ సంవత్సరం జనవరి 1 వ తేదీ నుంచి క్రొత్త స్కేళ్ళప్రకారం వేతనాలు, కరువుభత్యం యివ్వవలసిందిగా మద్రాసు దేవాదాయ, ధర్మాదాయ బోర్డువారు దేవస్థానం మేనేజరుకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తున్నది.

రాయలసీమ అభివృద్ధి

ప్రభుత్వం కృషి ఫలించడానికి వ్యవధి అవసరమని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎ. బి. షెట్టి వివరణ

(మన విలేఖరి)

నంద్యాల, డిశెంబర్ 8 —

మద్రాసు ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎ బి షెట్టి కర్నూలునుంచి యిక్కడికి గత సోమవారం వచ్చారు.

శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్. ఏ.) గారు, జిల్లా మెడికల్ ఆఫీసర్ మంత్రితోకూడా వచ్చారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గుండం వెంకటరెడ్డిగారు, కార్యదర్శి శ్రీ గడ్డం సుబ్రహ్మణ్యంగుప్తగారు, శ్రీ దేశాయి కుప్పురావు ...

... విలువగల ప్రణాళిక ఒకటి సిద్ధంగా ఉన్నదనీ, యిప్పటికి పట్టణంలోని ప్రజలు కరు వీదస్థితిలో ఉన్నారనీ 100 కి రు. 15 1/0 చొప్పున పన్ను యిస్తున్నారనీ యింతకు మించిన పన్నులను భరించగల స్థితిలో లేకపోయినా, ప్రణాళికల ఖర్చులో నాల్గవ వంతును హెచ్చించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనిచెప్పి, తక్కిన మూడువంతులను గ్రాంటుగా ప్రభుత్వం యివ్వవలసిందనీ కోరారు మురుగునీటి పారుదల స్కీముకు, మలేరియా వ్యాధి నివారణ ...

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, డిశెంబర్ 14 —

	అమ్మకం పన్ను	రు. అ. పై.
నవరసు చిల్లర ధర		75 0 0
పాల్ల బంగారం		113 12-0
మూసా బంగారం		112 0-0
వెండి వందతులాలు		176 0-0
వెండి తులం		1-13-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషీన్ సరకు కొత్తది బజారు ధర	145- 0-
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	81- 8-0

కొబ్బరినూనె

(39 పౌన్లు) గంటప్పి 1 కి	34- 8-

ఆముదం

500 పౌన్లు) బాదన	360- 0-0

పంచదార

(ఒందరు) "కాన్పూర్"	95-0-0	100- 0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర 13 —

నేటి ఓపెనింగు	32.08
నేటి ముగింపు	32.25

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ చతుర్దశి

బుధవారం డిశెంబర్ 15-వ తేదీ

చతుర్దశి సాయంకాలం 3-57 గంటలవరకు

రోహిణి నక్షత్రం రాత్రి 1-4 గంటలవరకు

వర్జ్యం: సా॥ 5-9 నుంచి 6-44 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[గురువారం, డిశెంబర్ 16]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు). 7-10 తెలుగులో వార్తలు. 7-20 గాత్రపాట: టి రామకృష్ణశాస్త్రి. 7-30 వీణ: కె. అక్కాజీరావు, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 గాత్రపాట: వి. అంకయ్య ఒడయార్. 8-30 ముగింపు.

... మహిళామండలి కార్యక్రమం. 2-5 ... (నిలయ విద్వాంసులు) 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం. సాయంత్రం 5-30 నాగస్వరం: ఏటుపల్లె, 6-20 గాత్రపాట: ... 7 గంటలకు ఆంధ్ర సమ్మేళనం. 7-15 అబ్దుల్ కరీమ్‌ఖాన్ (రికార్డులు). 7-45 భారతీయ స్వాతంత్ర్య స్వరూపము తెలుగులో ప్రసంగం: ... (రికార్డులు). 8-15 రాగం, తానం, పల్లవి: డి కె పట్టమ్మాళ్. 9-40 గాత్రపాట: ఎస్ ... స్వామి

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు. 7-20 ఆరియకుడి రామానుజఅయ్యంగార్ (రికార్డులు)

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-10 తెలుగులో వార్తలు.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెస్ అధిపతి

అన్నివర్గాల సహకారానికి విజ్ఞప్తి

తణుకు, డిశెంబరు 10 —

ఇటీవల పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ శ్రీ పిరమాచనేని వెంకటనారాయణగారు తమ్ము అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులకు, అభినందనలు పంపిన మిత్రులకు కృతజ్ఞతను తెలియజేస్తూ ఒక ప్రకటన చేశారు.

రాష్ట్ర నాయకు త్రిమూర్తులు డాక్టర్ పట్టాభి ఆంధ్ర కేసరి ప్రకాశం, ఆచార్య రంగాగార్లు చూపిన మార్గాన్ని అనుసరించి, కాంగ్రెస్ వారి ... సుహృద్భావాన్ని పెంపొందించడానికి చేసేకృషిలో తనతో పూర్తిగా సహకరించి కాంగ్రెస్ సేవకులకు, సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ ఏ. కె. గోపాలన్

హైకోర్టు ఆదేశించినా, ప్రభుత్వం తనను విడుదల చెయ్యలేదని తిరిగి హెబియస్ కార్పస్ పిటీషన్

మద్రాసు, డిశెంబర్ 13 —

ప్రస్తుతం డిటెన్షన్‌లోవున్న శ్రీ ఏ. కె గోపాలన్‌ను (మలబారు కమ్యూనిస్టు) విడుదల చెయ్యవలసిందిగా కోరుతూ నేడు మద్రాసు హైకోర్టుకు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయబడింది. పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ శ్రీ రాజమన్నార్, మిస్టర్ జస్టిస్ ఏ. వి విశ్వనాథశాస్త్రి అనుమతించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు నోటీసు జారీచేయవలసిందిగా ఉత్తరువుచేసి విచారణను వాయిదావేశారు.

వెల్లూరు సెంట్రల్ జైలులో వున్నప్పుడు అతని తరఫున పెట్టుకోబడిన హెబియస్ కార్పస్ పిటిషన్ ...







నేషనల్ కార్బన్ కంపెనీలో తయారైనవి

భద్రతా సంఘానికి ఇండియా లేఖ

ఇక హైదరాబాద్ చర్చలలో పాల్గొనబోమని స్పష్టీకరణ

పారిస్, డిసెంబర్ 13—

మిత్రరాజ్యసమితి భద్రతా సంఘంలో హైదరాబాదును గురించి ఇకముందు జరిగే చర్చలలో తానిక ఎంతమాత్రమూ పాల్గొననని ఇండియా ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

హైదరాబాదు మామూలుగా ప్రశాంతంగావున్నదని ఇండియా ప్రతినిధి భద్రతాసంఘాధ్యక్షునికి నేడు లేఖ వ్రాశాడు. లేఖ వివరాలివి:

"మీరు డిసెంబర్ 8 వ తేదీన శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌కు వ్రాసిన లేఖను ప్రస్తావిస్తున్నాను

"హైదరాబాద్ సమస్య (ప్రస్తుతం ఉపసంహరించబడింది.) తొలిసారి భద్రతాసంఘంలో చర్చకు వచ్చినప్పుడు, భద్రతాసంఘానికి ఆ సమస్యను విచారించే అధికారం ఎంతవరకు వున్నదని ప్రశ్నిస్తూ సర్ రామస్వామిమొదలియార్ చేసిన వాదానికి భంగం కాకుండా హైదరాబాద్ పరిస్థితి నేడు ప్రశాంతంగాను, మామూలుగాను వున్నదని నా ప్రభుత్వం తెలియజేస్తున్నది.

"హైదరాబాదుకు రైలుమీదనయితేనేమి, విమానంలోనైతేనేమి, మరేవిధంగానైతేనేమి వెళ్ళడానికి ఇదివరకే స్వాతంత్ర్యం ఉంది. అది నేడుకూడా కలదు. మిత్రరాజ్యసమితిపక్షన ఎవరైనా హైదరాబాదుకు వెళ్ళి, అక్కడి పరిస్థితులు పరిశీలించవచ్చు.

"ఈపరిస్థితిలో మరల హైదరాబాద్ సమస్యను భద్రతాసంఘం చర్చించే సభలో నా ప్రభుత్వం తన ప్రతినిధిని పంపడానికి ఇష్టపడడంలేదు.

హైదరాబాద్ ప్రభుత్వం మొట్టమొదట చేసిన ఫిర్యాదును నిజాం నవాబు ఉపసంహరించుకున్నాడు. కాని, పాకిస్థాన్ మాత్రం చర్చించాలని పట్టుపట్టింది.

భద్రతాసంఘం బుధవారంనాడు మరల సమావేశమైనప్పుడు సంఘ సభ్యత్వంకోసం ఇజ్రాయల్ ప్రభుత్వమూ, అంధ్ర ప్రభుత్వమూ పంపిన దరఖాస్తులను గురించి, హైదరాబాద్ సమస్యను గురించి చర్చింపగలదని తెలుస్తున్నది.

ఆసఫ్ జాహీ రాజవంశీయుల అసంతృప్తి

ఒక రాజవంశీయునిచే జాగీర్, బిరుదుల పరిత్యాగం

హైదరాబాద్, డిసెంబర్ 14—

నిజాం నవాబు సర్ఫెఖాస్ (నిజాం స్వంత ఆస్తి)ను పరిశీలిస్తున్న ప్రభుత్వోద్యోగులు సాహెబ్ జాదాలపై (రాజవంశీయులపై) జరుపుతున్న దురుసు ప్రవర్తనకు నిరసనగా నవాబ్ మీర్ హుసేనలీఖాన్ మూరా తరంతరాగతమైన తన మన్‌సబ్‌ను, సాహెబ్ జాదా బిరుదాన్ని పరిత్యజించాడు.

అసఫ్‌జాహీ రాజవంశానికి చెందిన ఈసాహెబ్ జాదాల రాజరికం కుంటుపడకుండా కొనసాగడానికి ఆయా కాలాల నిజాం నవాబులు, జాగీర్లు, మన్‌సబ్‌లు ఇవ్వడం ఆచారమని, ఇప్పటి నిజాం నవాబు ఉత్తరువు మేరకు "సర్ఫెఖాస్" అనే ప్రత్యేక విభాగం ఏర్పడిన తర్వాత, సర్ఫెఖాస్ అనే పేరుతో తమహక్కులకూ, ఆస్తులకూ నష్టం కలిగిందనీ, ఈ విధంగా పలువురు రాజవంశీయులు బిరుపేదలస్థితికి వచ్చారని మీర్ హుస్సేనలీఖాన్ మూర్ తన రాజీనామా పత్రంలో తెలిపాడు.

హైదరాబాదుకు ఇండియా శాంతి రాయబారం

ముస్లిముల పరిస్థితిని స్వయంగా పరిశీలించడం నిమిత్తం

ఔరంగాబాద్, డిసెంబర్ 13—

ఇండియా ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానానికి పంపిన శాంతి రాయబారవర్గ సభ్యులు మిస్టర్ అబ్దుల్లా మిస్త్రీ మున్నగువారు నిన్న ఇక్కడికి వచ్చారు. సంస్థానంలోని యథార్థపరిస్థితులను స్వయంగా తెలుసుకొని, పాకిస్థాన్ పత్రికల దుష్ప్రచారానికి జవాబు ఇవ్వడానికి తాము వచ్చామని మిస్టర్ మిస్త్రీ ఒక బహిరంగ సభలో ప్రసంగించాడు.

ఔరంగాబాద్ జిల్లా ప్రముఖ ముస్లింనాయకుడు మిస్టర్ ఫరీద్ మీర్జా రాయబారవర్గం సమావేశపరచిన ఒక సభలో ప్రసంగిస్తూ, పండిట్ నెహ్రూ ప్రభుత్వంలో ముస్లిముల ప్రాణ విత్త మానాలు సురక్షితంగా ఉన్నవనీ, నెహ్రూ ప్రభుత్వంపట్ల భక్తివిశ్వాసాలు కలిగివుండడం ప్రతిముస్లిము ప్రాథమిక కర్తవ్యమనీ, హైదరాబాద్ వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనడానికి పాకిస్థానుకు అధికారం లేదని అన్నాడు.

సోషలిస్టుల విడుదల కోసం నిరశన దీక్ష

నేటికి ఐదురోజులు సమాప్తి

హైదరాబాద్, డిసెంబర్ 14—

మచిలీపట్టణం జెయిలులో నిర్బంధించబడ్డ 10 మంది హైదరాబాద్ సోషలిస్టు కార్యకర్తల విడుదలకోసం స్థానిక సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. బి. గిరి, మరి ఐదుమంది కార్యకర్తలు, ప్రాయోపవేశ దీక్ష ప్రారంభించి నేటికి ఐదురోజులు కావచ్చినవి

ఈ సందర్భంలో జోక్యం కలిగించుకోవలసిందని హైదరాబాద్ మజ్దూర్ సంఘంవారు పండిట్ నెహ్రూకు, శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు, మద్రాసు ప్రధానికి తంతులు పంపారు. సోషలిస్టు బందీలను విడుదల చేయవలసిందని సంస్థాన సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ బి. మహాదేవ్ సింగ్ నిన్న మిలిటరీ గవర్నరును అభ్యర్థించాడు.

నిజాం స్టేట్ కాంగ్రెస్‌లో వచ్చిన విభేదాలు: నెహ్రూ వచ్చేలోగా తొలగింపుకు తీవ్ర ప్రయత్నాలు

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిసెంబర్ 13—

హైదరాబాదుకు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ వచ్చేలోపుగా స్టేట్‌కాంగ్రెస్‌లోని విభేదాలు తొలగించడానికి తీవ్రప్రయత్నాలు జరుగుతున్నవి. కాని. స్వామీ రామానంద్ పక్షానికి, పోటీకాంగ్రెస్‌కు సమాధానం కుదిరే సూచనలు మాత్రం కనిపించడంలేదు

పోటీకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు రేపు విమానంలో న్యూఢిల్లీకి వెళ్ళుతున్నారు. పోటీ సంస్థను స్థాపించవలసి వచ్చిన అవసరాన్ని గురించి అఖిలభారత కాంగ్రెస్ నాయకులకు తెలియజేస్తానని నాతో అన్నారు.

శ్రీ రామానందతీర్థ సలహాపై డాక్టర్ మేల్కోటే, శ్రీ దిగంబరరావు బిందూ, శ్రీ మాడపాటి రామచంద్రరావుగారలు డిసెంబర్ 11 వ తేదీన ఢిల్లీకి వెళ్ళడం అందరికీ విదితమే సంస్థాన కాంగ్రెస్‌లో విభేదాలు కలిగించవద్దని పండిట్ నెహ్రూ సలహాయిస్తాడని నిష్పక్షపాత పరిశీలకులు అంటున్నారు. ఉభయపక్షాలవారు కొంతవరకు సామరస్యభావంతో వ్యవహరించాలని కూడా ఆ పరిశీలకుల భావం. ఒకవైపు పోటీ కాంగ్రెస్‌ను రద్దుచేయడమూ, మరొకవైపు బహిష్కరించబడ్డ కాంగ్రెస్ ప్రముఖులపై విధించిన నిషేధాన్ని రద్దుచేసి, వారిపట్ల చర్యతీసుకొనే బాధ్యత రానున్న రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలలో ప్రజలకే వదలివేసేటట్లయితే ప్రస్తుత సంకట పరిస్థితి తొలగిపోగలదని ఆ పరిశీలకుల విశ్వాసం. ఈ రెండు సంస్థలు ఉండేటట్లయితే రానున్న ఎన్నికలలో కల్లోలం ఏర్పడి, పోటీ జరిగే ప్రమాదం కలదని వారు భావిస్తున్నారు.

పోటీకాంగ్రెస్ కార్యవర్గం మూడురోజుల సమావేశం, నేటితో సమాప్తమైంది. కమ్యూనిస్టుల ప్రమాదాన్ని అరికట్టడానికి తగు ఏర్పాట్లు జరుపడం నిమిత్తం ప్రత్యేకసంఘం నియమించబడ్డది. వాలంటీర్ దళాలను, విద్యార్థి సంస్థలను నెలకొల్పడానికికూడా ప్రత్యేక సంఘాలు నియమించబడ్డవి. ప్రజల కష్టాలను విచారించి, ప్రభుత్వాధికారులకు వాటిని తెలిపి తగు సహాయం చేయడంకోసం మరొక సంఘం నియమించబడ్డది.

నలుగురు స్టేట్‌కాంగ్రెస్ నాయకులపై చర్య తీసుకోవాలని నిర్ణయించింది. స్టేట్ కాంగ్రెస్ వర్గమేకాని, అధ్యక్షుడుకాదని స్టేట్‌కాంగ్రెస్ కార్యాలయంలో విచారించగా తెలిసింది.

కలకత్తాలో నిజాం ఏజంట్

హైదరాబాద్, డిసెంబర్ 14—

మిస్టర్ కె. వి. గోసమి, కలకత్తాలో నిజాం నవాబు స్వంత ఏజంటుగా మరల నియమించబడ్డాడు. ఈ నియామకాన్నిగూర్చి మిలిటరీ గవర్నర్ పశ్చిమ బెంగాల్ గవర్నరుకు తెలియపరిచాడు. ఈ ఏజంట్ కలకత్తాలోవున్న నిజాం నవాబు భవనం, స్వంత ఆస్తివిషయమై జాగ్రత్త వహిస్తాడు.

వ్యష్టి స్వాతంత్ర్యానికి రక్షణలు: ముసాయిదాలోని 15వ సూత్రానికి రాజ్యాంగ పరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—

పౌరుల ప్రాణరక్షణకు, స్వాతంత్ర్య రక్షణకు, నిష్పాక్షికమైన న్యాయపాలనకు సంబంధించిన 15వ సూత్రాన్ని రాజ్యాంగపరిషత్తు నేడు ఆమోదించింది. ఈ సూత్రంపై లోగడ చర్చ వాయిదా వెయ్యబడిన విషయం పాఠకులకు విదితమే.

ప్రారంభంలో ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్ ఎన్నిక విషయమై రాజ్యాంగపు ముసాయిదాలో పొందుపరచబడిన సూత్రావళిని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది. కేంద్రంలో యేర్పడగల ఉభయ శాసనసభలకు, ఎన్నుకోబడే ప్రతినిధులు, రాష్ట్ర సంస్థాన శాసనసభలకు ఎన్నుకోబడే ప్రతినిధులుకలిసి యూనియన్ అధ్యక్షుని ఎన్నుకోవాలని ఈ సూత్రావళి నిర్దేశిస్తున్నది. (ఈ విషయాన్ని "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది—ఎడిటర్) రాష్ట్ర, సంస్థానాలలో రెండు శాసనసభలుకనుక వున్నట్లయితే, అసెంబ్లీ సభ్యులు మాత్రమే (క్రింది శాసనసభ) ఈ ఎన్నికలలో పాల్గొంటారు.

ప్రజాభీష్టాన్నే పరమప్రమాణంగా చేసే నిమిత్తం దేశంలోని వయోజనులందరు రహస్యపు బాలెట్ పద్ధతిద్వారా ప్రెసిడెంట్‌ను ఎన్నుకొనే పద్ధతిని ప్రవేశపెట్టాలని ప్రొఫెసర్ కె. టి. షా ప్రతిపాదించిన సవరణను పరిషత్తుత్రోసిపుచ్చింది.

ఈ సవరణను తాము ఆమోదించజాలమని చెబుతూ రాజ్యాంగ రచనాసంఘం అధ్యక్షుడు డాక్టర్ అంబేడ్కర్ ఇలా అన్నాడు.

"దాదాపు 18 కోట్ల మంది ప్రజలు పాల్గొనగలిగేటట్లు ఎన్నికలను నిర్వహించడం అసాధ్యమైన విషయం. గవర్నర్ రాష్ట్రాలలోను, చీఫ్ కమిషనర్ రాష్ట్రాలలోను, సంస్థానాలలోను కలిపి మొత్తం మనదేశంలో 36 కోట్ల జనాభా వున్నదని ఇటీవలి తప్సీళ్ళవల్ల తెలుస్తున్నది. వయోజనుల వోటింగ్ పద్ధతిని ఈ సందర్భంలో ప్రవేశ పెట్టినట్లయితే. ఇందులో సగంమంది—అంటే దాదాపు 18½ కోట్ల మంది ఎన్నికలలో పాల్గొనవలసి వుంటుందన్నమాట. ఇది ఎంత అసంభావ్యమైనవిషయమో సర్వజనవిదితమే.

"అధ్యక్షుని స్థానానికి అనేకమంది అభ్యర్థులు పోటీచేస్తారు ఎన్నికల నిర్వహణకు అనధికార సంస్థలు పూనుకోవచ్చునని సూచించవచ్చు. కాని అట్టి సంస్థలు ప్రభుత్వపు యాజమాన్యం క్రింద వుండవు కనుక, అవినీతికి, లంచగొండితనానికి అవి తావలములు కావచ్చు అందువల్ల, ప్రభుత్వం నియమించగలవారే ఎన్నికలను నిర్వహించవలసివుంటుంది.

"ఎన్నికల నిర్వహణకు అవసరమైనంతమంది. వుద్యోగులను నియమించడం రాష్ట్ర, సంస్థాన, కేంద్ర ప్రభుత్వాలకు సాధ్యంకావచ్చు.

"ఇంతేకాక, రాజ్యాంగ రచనాసంఘం రూపొందించిన పరోక్షమైన ఎన్నికవిధానం దేశావసరాలను తీర్చగలదు. అమెరికన్ ప్రెసిడెంట్ ఇండియన్ ప్రెసిడెంట్‌వలె ప్రధాన కార్యనిర్వాహకుడు కాకపోవడమే దీనికికారణం.

"నవభారత రాజ్యాంగంలో ఏ పదవినైనా అమెరికన్ ప్రెసిడెంట్ పదవితో పోల్చవలసివస్తే, ఇండియా ప్రధాని పదవిని నేను సూచిస్తాను. ప్రధానిని వయోజనులందరు కలిసి ఎన్నుకోగలరనే నా విశ్వాసం."

సూత్రం ఆమోదించబడేముందు స్వల్పంగా చర్చ జరిగింది.

రాష్ట్ర, సంస్థాన శాసనసభలకు నామినేటు చెయ్యబడే సభ్యులుకూడా ప్రెసిడెంట్ ఎన్నికలలో పాల్గొనాలని మిస్టర్ మహమ్మద్ తాహిర్ ప్రతిపాదించిన సవరణను పరిషత్తు త్రోసిపుచ్చింది.

రాష్ట్ర, సంస్థాన శాసనసభలవలెనే కేంద్ర, శాసనసభలలోకూడా ప్రజలచే ఎన్నుకోబడే ప్రతినిధులుమాత్రమే ప్రెసిడెంట్ ఎన్నికలలో పాల్గొనాలని మిస్టర్ తాజ్‌మాల్ హుస్సేన్ ప్రతిపాదించిన మరొక సవరణను పరిషత్తు ఆమోదించింది.

అంతకు పూర్వం శ్రీ హనుమంతయ్య, శ్రీ విశ్వనాథదాస్‌లు, ప్రొఫెసర్ షా ప్రతిపాదించిన సవరణను బలపరిచారు. ఏ పార్టీకిచెందని వ్యక్తి ప్రెసిడెంట్ కావాలని ప్రొఫెసర్ షా వాంఛిస్తున్నాడనీ, వయోజనులు అందరిచేత ఎన్నుకోబడే వ్యక్తి ఏ పార్టీకి చెందకుండా ఎలావుండగలడనీ శ్రీ హనుమంతయ్య అన్నాడు.

షా సవరణను ఆమోదించినట్లయితే, రాజ్యాంగ విధానాన్ని యావత్తు మార్చవలసి వుంటుందని శ్రీ విశ్వనాథదాస్ వక్కాణించాడు.

వ్యష్టిస్వాతంత్ర్య సూత్రానికి పరిషత్తు ఆమోదం.

పౌరుల ప్రాణరక్షణకు, స్వాతంత్ర్యరక్షణకు, నిష్పాక్షికమైన న్యాయపాలనకు సంబంధించిన 15 వ సూత్రంపై లోగడ చర్చ వాయిదా వెయ్యబడిందనీ ఈ సూత్రం విషయంలో ఇక విరంబన పనికిరాదనీ ఉపాధ్యక్షుడు శ్రీ కే. సి. ముఖర్జీ సభ్యులకు తెలియజేశాడు.

"శాసన నిర్దిష్టమైన కార్యవిధానం అనుసరించబడినప్పుడు తప్ప" అన్న పదప్రయోగాన్ని ఆక్షేపుంచాలా లేక "న్యాయప్రకారం జరగవలసిన కార్యకలాపం జరిగినప్పుడు తప్ప" అని పదప్రయోగాన్ని మార్చాలంటూ పండిట్ ఠాకూర్ దాస్ భార్గవా ప్రతిపాదించిన సవరణను ఆమోదించాలా అనే విషయాన్ని సభ్యులు నిర్ధరించుకోలేనందువల్ల,అప్పట్లో ఈ సూత్రంపైచర్చవాయిదా వెయ్యబడింది. ఈ విషయమై వివరించవలసిందని డాక్టర్ ముఖర్జీ డాక్టర్ అంబేడ్కర్‌ను కోరాడు

అంతట డాక్టర్ అంబేడ్కర్ ఇలా అన్నాడు:

"ఈ విషయంలో రెండు తీవ్రమైన దృక్పథాలు కానవస్తున్నవి. "న్యాయప్రకారం జరగవలసిన కార్యకలాపం జరగకుండా" అని పదప్రయోగం చెయ్యకపోతే, ఆ సూత్రంవల్ల ఎట్టి ప్రయోజనం కలుగబోదని కొందరు వాదిస్తున్నారు.

"సూత్రంలోని పదప్రయోగమే సముచితంగా వున్నదని మరికొందరు వాదిస్తున్నారు పండిట్ భార్గవా సవరణవల్ల శాసనసభలకు, న్యాయశాఖకు ఎట్టి సంబంధ ముండాలనే ప్రశ్న వుదయిస్తున్నది. ఫెడరల్ రాజ్యాంగ విధానం ప్రకారం శాసనసభ నిర్మించే ఏ శాసనమైనా ప్రాభవపూర్వకమా, కాదా అనే విషయాన్ని నిర్ధరించడానికి న్యాయశాఖకు ఎలాగూ అధికార ముంటుంది రాజ్యాంగవిధానం ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను అతిక్రమించి ఏ శాసనసభ అయినా శాసన నిర్మాణంచేస్తే ఆశాసనం ఎలాగూ చెల్లనేరదు ఫెడరల్ రాజ్యాంగవిధానాలన్నింటిలోను అనుసృతమౌతున్న ఆచారమిదే కేంద్రంలో పార్లమెంట్ చేసే శాసనాలుకాని, రాష్ట్ర, సంస్థానాలలో శాసనసభలు చేసే శాసనాలు కాని, ప్రాభవపూర్వకములా, కావా అనే విషయాన్ని న్యాయశాఖ ఎలాగూ పరిశీలిస్తూనే వుంటుంది."

సుప్రీం కోర్టుకు అదనపు అధికారాలు

"పండిట్ భార్గవా సవరణవల్ల సుప్రీంకోర్టుకు అదనపు అధికారాలు సంక్రమిస్తున్నవని నా అభిప్రాయం. ఫలానా శాసనాన్ని నిర్మించడానికి శాసన సభకు అధికారమున్నదా, లేదా అని మాత్రమేకాక, వ్యక్తుల ప్రాథమిక స్వత్వాలకు ఆ శాసనం అనుగుణంగా వున్నదా, లేదా అనే విషయాన్ని నిర్ధరించడానికికూడా ఇందువల్ల సుప్రీం కోర్టుకు అధికారం కలుగుతుంది. శాసన సభ్యులు పార్టీ విద్వేషాలకు, వ్యక్తిగతములైన వుద్దేశాలకు లోనై, అనుచితమైన శాసననిర్మాణానికి పూనుకోవచ్చుననేమాట వాస్తవమే కాని సుప్రీం కోర్టులో కూర్చునే సలుగురయిదుగురు వ్యక్తులు మాత్రం నిష్పాక్షికంగానే పరిశీలన జరపగలరని ఏమిటి హామీ? ఇది చాలా క్లిష్టసమస్య. అందువల్ల ఈ విషయాన్ని పరిషత్తే నిర్ణయించవలసి వుంటుంది."

పండిట్ భార్గవా సవరణను పరిషత్తు త్రోసిపుచ్చి, సూత్రాన్ని కిందివిధంగా ఆమోదించింది:

"శాసన నిర్దిష్టమైన కార్యవిధానం అనుసరించబడినప్పుడు తప్ప, వ్యక్తులకు ప్రాణహానిగాని స్వాతంత్ర్య హానిగాని జరగనేరదు. ఇండియన్ యూనియన్ ప్రాంతంలో చట్టప్రకారం అందరికీ సమానమైన రక్షణ వుండగలదు నిష్పాక్షికమైన న్యాయపాలనం జరగగలదు."

అనంతరం ప్రెసిడెంట్ ఎన్నిక విధానాన్ని నిర్దేశించే సూత్రంపై పరిషత్తు చర్చ ప్రారంభించింది. సాధ్యమైనంతవరకు ఎన్నికలలో వివిధ రాష్ట్రాల ఒకే నిష్పత్తిప్రకారం ప్రాతినిధ్యముండాలనీ, ఎన్నిక నైష్పత్తిక ప్రాతినిధ్యం ద్వారా "సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటు"ద్వారా జరగాలనీ ఈ సూత్రం నిర్దేశిస్తున్నది ఈ సూత్రంలో వాడబడిన "జనాభా" అన్న పదానికి, "కిందటిసారి జనాభా లెక్కలు తీసుకొన్నప్పుడు నిర్ధరించబడిన జనసంఖ్య" అని అన్వయం చెప్పుకోవాలని సూత్రం నిర్దేశిస్తున్నది.

ప్రెసిడెంట్ ఎన్నిక రహస్యపు వోటింగ్ ద్వారా సూరింట 51 మంది ఆమోదంతో సింగిల్ ఆల్టర్ నేటివ్ వోటుద్వారా జరగాలని శ్రీ మహావీర్ త్యాగి ఒక సవరణ ప్రతిపాదించాడు.

నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి ప్రకారం ఎన్నిక జరగాలనే భాగాన్ని సూత్రంనుంచి ఎత్తివెయ్యాలని బీగం అజీజ్ రసూల్ ఒక సవరణ ప్రతిపాదించింది, "కిందటిసారి జనాభా లెక్కలు సేకరించినప్పుడు నిర్ధరించబడి, అనంతరం ప్రకటించబడిన జనసంఖ్య" అని "జనాభా" అన్న పదానికి అన్వయం చెప్పుకోవాలని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ ఒక సవరణ ప్రతిపాదించాడు. ప్రెసిడెంట్ ఎన్నికకుపూర్వం జనాభా లెక్కలను సేకరించినప్పటికీ ఆ లెక్కల వివరాలు ప్రకటించబడక పోవచ్చుననీ, అప్పుడు ఈ పదప్రయోగానికి అన్వయం చెప్పడం కష్టం కాగలదన్న వుద్దేశంతో తాను సవరణను ప్రతిపాదించానని మిస్టర్ అహమ్మద్ వక్కాణించాడు.

నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి ప్రమాదకరం

చర్చ సమయంలో ప్రొఫెసర్ కె. టి. షా మాట్లాడుతూ, నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి ప్రమాదకరమనీ, ఈ ప్రకారం ఎన్నుకోబడే వ్యక్తి మెజారిటీ ప్రజల ప్రాతినిధ్యం వహించగలడని నిర్ధారణగా చెప్పలేమనీ అన్నాడు.

శ్రీ ఎ. వి. ఠాకూర్ మాట్లాడుతూ, కిందటిసారి తయారుచెయ్యబడిన జనాభాలకు విలువలేదనీ, జనాభా మార్పిడి జరిగిన రాష్ట్రాలలోనైనా ప్రత్యేకంగా జనాభా లెక్కలను సేకరించడం అభిలషణీయమనీ వుద్ఘాటించాడు.

శ్రీ రోహిణీకుమార్ చౌధురి మొట్టమొదటిసారిగా హిందూస్థానీలో మాట్లాడుతూ శ్రీ ఠాకూర్‌ను సమర్థించాడు.

శ్రీ లక్ష్మీకాంతమైత్ర మాట్లాడుతూ, దేశమంతటా తిరిగి జనాభాలెక్కలను తయారుచెయ్యడానికి సాధ్యపడకపోతే, పశ్చిమ బెంగాల్, తూర్పుపంజాబ్, ఢిల్లీ, బొంబాయి రాష్ట్రాలలోనైనా జరగాలని వక్కాణించాడు.

ప్రెసిడెంట్ పదవికి ఒకే ఒక అభ్యర్థి పోటీ చేసినప్పటికీ, ఎన్నిక జరగవలసిందేనని మౌలానా హసరత్ మోహానీ అన్నాడు.

మరికొందరు సభ్యులు ప్రసంగించిన పిమ్మట చర్చకు డాక్టర్ అంబేడ్కర్ బదులుచెబుతూ ఇలా అన్నాడు:

నజీరుద్దీన్ అహమ్మద్ సవరణను ఆమోదించడం అనుచితమనీ, కిందటిసారి సేకరించబడిన జనాభాలెక్కల ప్రాతిపదికపై ఎన్నికలను జరపడం అసమంజసమనీ పెక్కుమంది భావిస్తున్నారు 1941 వ సంవత్సరంలో సేకరించబడిన జనాభా లెక్కలు, కొన్ని రాష్ట్రాలలోనైనా-కొన్నికొన్ని మతవర్గాలకు అనుకూలంగా స్థానిక ప్రభుత్వాలచే సృష్టించబడినవే నని చెప్పడానికి సందేహంలేదు అంతేకాక, దేశవిభజన పర్యవసానంగా అనేక రాష్ట్రాలలో జనాభా మార్పిడి జరిగింది. అందువల్ల అసలు జనాభా వివరాలను సేకరించే నిమిత్తమేకాక, వివిధ మతవర్గాల జనాభా తప్సీళ్లను తెలిసికొనే నిమిత్తం కూడా తిరిగి ఎన్నికలను జరపవలసివున్నది. నజీరుద్దీన్ అహమ్మద్ సవరణవల్ల ఈ అవకాశం లేకుండాపోదు."

అనంతరం నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి ద్వారానే ప్రెసిడెంట్ ఎన్నిక జరగడం సముచితమని డాక్టర్ అంబేడ్కర్ వివరించాడు.

మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ ప్రతిపాదించిన సవరణతో ఆ సూత్రాన్ని పరిషత్తు ఆమోదించింది. తక్కిన సవరణలు త్రోసివెయ్యబడినాయి

ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడిన తర్వాత అయిదు సంవత్సరాలపాటు ఆయన ఆ పదవిని నిర్వహించాలని నిర్దేశించే సూత్రాన్ని కూడా పరిషత్తు ఆమోదించింది.

ప్రెసిడెంట్ రాజీనామా పెట్టదలచినట్లయితే ఆ విషయాన్ని ఆయన ఉపాధ్యక్షునికి తెలియజెయ్యాలని, ఉపాధ్యక్షుడు పార్లమెంట్‌లోని కింది శాసనసభ స్పీకర్‌కు తెలియజెయ్యాలనీ శ్రీ బి. ఎమ్. గుప్త ప్రతిపాదించిన సవరణను డాక్టర్ అంబేడ్కర్ అంగీకరించాడు.

కింది శాసనసభకు "జాతీయ కాంగ్రెస్" అనే పేరుతో వ్యవహరించాలని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ ప్రతిపాదించిన మరొక సవరణ త్రోసివెయ్యబడింది

రాజ్యాంగ విధానాన్ని ప్రెసిడెంట్ వుల్లంఘించినట్లయితే, 50 వ సూత్రం ప్రకారం ఆయనను బదచ్యుతుని చెయ్యవచ్చునని, తన పదవికాలం సమాప్తమైనా, కొత్త ప్రెసిడెంట్ పదవీ స్వీకరణ చేసేవరకు ఆయన తన పదవిని నిర్వహించవచ్చుననికూడా పరిషత్తు ఆమోదించిన సూత్రం నిర్దేశిస్తున్నది.

ఒకసారి ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడిన వ్యక్తి తిరిగి ప్రెసిడెంట్ పదవికి పోటీచెయ్యవచ్చునని పరిషత్తు మరొక సూత్రాన్ని ఆమోదించింది

డిసెంబర్ 27 వ తేదీవరకు పరిషత్తు వాయిదా పడింది.

రాజమండ్రి డిసెంబర్ 10—

బారిస్టర్ కందుల వీరరాఘవస్వామిగారి శిలావిగ్రహ స్థాపన కమిటీ 8 వ తేదీన కాంగ్రెస్ భవనంలో శ్రీ పొలన బావనయ్యగారి అధ్యక్షతన సమావేశమై, విగ్రహాన్ని జాతీయ వారంలోగా స్థాపన చెయ్యడానికి నిర్ణయించారు. డాక్టర్ కె. యల్. నరసింహారావు. దంగేటి నారాయణస్వామి మూల వీరాస్వామిరెడ్డి, ముద్నూరి సోముసుందరం, డాక్టర్ ఏ వి నాగేశ్వరరావు. పొలన బావనయ్యగారు మున్నగు 17 మంది సభ్యులతో కార్యవర్గం నియమించబడింది.

గ్రామీణ పరిశ్రమల పునరుద్ధరణ

కటక్ సమావేశంలో చర్చలు

కటక్, డిసెంబర్ 13—

నేడు ఇక్కడ ప్రారంభంకానున్న అఖిల భారత గ్రామీణ పరిశ్రమలసంఘ సమావేశానికి ప్రారంభోత్సవం చేయడానికిగాను కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక శాఖామంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ నేడు ఇక్కడకు వచ్చారు. సంఘం సభ్యులు డాక్టర్ రవీంద్రనాథ టాగూర్, ఆచార్య రంగా, శ్రీమతి శివరావు, శ్రీ సతీష్‌దాస్ గుప్తాగార్లుకూడా అదే రైలులో నేడు ఇక్కడకు వచ్చారు.

రైతులకు సహాయకారిగావుండేట్టు కొన్ని పరిశ్రమలను నెలకొల్పడానికి సంబంధించిన సమస్యలను గురించి ఇక్కడ చర్చలు జరుగుతవి ఇండియా ప్రభుత్వం ఈ సంఘాన్ని నియమించింది, రేపు సాయంకాలంతో ఈ సమావేశం ముగింపు అవుతుంది.

కుటీర, గ్రామీణ పరిశ్రమలకు సంబంధించిన రాష్ట్ర కేంద్రకమిటీలకు మధ్య వుండవలసిన సంబంధాలనుగురించికూడా వీరు ఆలోచిస్తారు చర్మాలు, ఖనిజాలు, చేనేత మగ్గాలకు వేర్వేరుగా కమిటీల నియామకాన్ని గురించికూడా వీరు చర్చిస్తారు. కేంద్ర రాష్ట్ర కమిటీలమధ్య ధనం కేటాయింపుకు సంబంధించిన ప్రధానసూత్రాలు గ్లాసు. ఎనామల్ వడ్రంగం. మొదలగువానికి కూడా ప్రత్యేక కమిటీలు ఏర్పాటుచేయాలని ఆచార్య రంగా కొన్ని తీర్మానాలు ప్రతిపాదిస్తారట.

ఈ సమావేశాలకు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అధ్యక్షత వహిస్తారు.

పరిశ్రమల కేంద్ర సలహాసంఘం

ఇండియాప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

ఇండియాలో పరిశ్రమాభివృద్ధికి తగుసలహాలు ఇవ్వడంకోసం కేంద్రప్రభుత్వం కేంద్రసలహా సంఘాన్ని నియమించింది.

ఈ సలహాసంఘం అప్పుడప్పుడు దేశంలో ఉత్పత్తిని సింహావలోకనం చేస్తూ, ప్రభుత్వం అవలంబించవలసిన పారిశ్రామికవిధ్యలను గురించి కేంద్రప్రభుత్వానికి తగు సలహాలను ఇస్తూవుండగలదని తెలుస్తున్నది. అరుదుగా దొరుకుతున్న ముడివస్తువుల పంపకం, ఉన్నంతలో ఉత్పత్తిని ఇతోధికం చెయ్యడానికి అనుసరించవలసిన విధానం. ముఖ్యమైన ముడిపదార్థాలను దిగుమతి చేసుకోవడం, యంత్రసామగ్రి, వీటన్నిటికిసంబంధించినంతవరకు, ఇండియా ప్రభుత్వానికి తగు సలహాలను ఇస్తూవుండగలదు. ఈ సలహాసంఘానికి ఇండియా పారిశ్రామిక శాఖా మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అధ్యక్షుడు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY

* Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 297
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
16-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఫిన్లెండుపై రష్యా ఆగ్రహం

హెల్సింకి, డిశెంబర్ 14—

రష్యాకు వ్యతిరేకంగా ఫిన్నిష్ అధికారులు అట్లాంటిక్ తీరస్థ రాజ్యాలతో కుట్రచేస్తున్నారని రష్యన్ పత్రిక "న్యూ టైమ్స్" ఆరోపించింది. దీన్ని నిరాధారమైన ఆరోపణగా ఫిన్నిష్ ప్రధాని ఫాగెర్‌హోలమ్ ప్రకటించినప్పటికీ, ప్రస్తుత ఫిన్నిష్ ప్రభుత్వంపట్ల రష్యాకోపానికి ఇది చిహ్నమనీ, రష్యా ప్రతిక్రియకు పూనుకోగలదనడానికి దీన్ని హెచ్చరికగా భావిస్తున్న రాజకీయవర్గాలలో ఆందోళనపడుతున్నారు.

బ్రిటిష్ వాణిజ్యశాఖ ఉపమంత్రి రాజీనామా

అవినీతి ఆరోపణ ఫలితం

లండన్, డిశెంబర్ 14—

లంచాలు పుచ్చుకున్నాడనే ఆరోపణపై విచారణ జరుపబడుతున్న బ్రిటిష్ వాణిజ్యశాఖ ఉపమంత్రి జాన్ బెల్చర్ యిచ్చిన రాజీనామాను ప్రధాని అట్లీ అంగీకరించాడని నేటిరాత్రి ప్రకటించబడింది.

"ఆంధ్రజాతికి జీవన్మరణ సమస్య" - ధార్ కమిటీ నివేదికపై శ్రీ కాళేశ్వరరావుగారి వ్యాఖ్య

అవకతవక సూచనలనుపాటించి ఆంధ్రులు తమ చిరవాంఛను విడనాడటం కలలో వార్తేనని విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, డిశెంబర్ 11—

"ఆంధ్రజాతి ధార్ కమిటీ నివేదికను ఆమోదించడం, ఆమోదించి ప్రత్యేక రాష్ట్రోద్యమాన్ని ఉపసంహరించుకోవడం కలలోని వార్త. ఇది ఆంధ్ర ప్రజానీకానికి జీవన్మరణ సమస్య" అని భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్య విచారణ సంఘ నివేదికను ఖండిస్తూ, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడొక ప్రకటన చేశారు.

"భారత సమైక్యతను గురించి, అనవసరంగా, పిలువని పేరంటంగా, తమలోనే జాతీయత ఉట్టిపడుతున్నట్టు అసందర్భాలలో అవకతవకగా ధార్ కమిటీ తయారుచేసిన నివేదికను చూస్తే, ఆ సంఘ సభ్యులకు తామెందుకు నియోగించబడినారో అర్థం కాలేదని స్పష్టమౌతున్నది" అనికూడా ఈ ప్రకటనలో శ్రీ కాళేశ్వరరావుగారు ఉద్ఘాటించారు.

జయపూర్‌కు నూతన రాష్ట్రపతి ఆగమనం

గాంధీనగర్, డిశెంబర్ 15—

నూతన రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు న్యూఢిల్లీనుంచి స్పెషల్ ట్రెయినులో ప్రయాణంచేసి నేటి మధ్యాహ్నం 2 గంటలకు జయపూర్ చేరుకున్నారు.

రాష్ట్రపతి ఊరేగింపు

గాంధీనగర్, డిశెంబర్ 15—

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారిని నేటి మధ్యాహ్నం 3 గంటలకు [illegible] రథంపై జయపూర్ పురవీధులలో ఊరేగించారు.

డాక్టర్ పట్టాభిగారికి "ఆల్బర్ట్‌హాల్" వద్ద జయపూర్ పురపాలకసంఘంవారు పౌరసన్మానం చేశారు.

ఢిల్లీనుంచి ప్రయాణం

న్యూఢిల్లీ, డిశెంబర్ 15—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నేటి ఉదయం ఢిల్లీనుంచి స్పెషల్ రైలులో బయలుదేరి జయపూర్ వెళ్లారు. "డాక్టర్-పట్టాభి జిందాబాద్" "మహాత్మా గాంధీకీ జై" అని ప్రజలు జయజయధ్వానాలు చేస్తూవుండగా నేటి ఉదయం [illegible] ఢిల్లీ రైల్వేస్టేషన్‌నుంచి రాష్ట్రపతి బయలుదేరింది. [illegible]

ఎక్స్‌ప్రెస్"లో గతరాత్రి పశ్చిమ బెంగాల్‌నుంచి ఇక్కడకు వచ్చిన ప్రతినిధులు కూడా ఈ స్పెషల్ రైలులోనే బయలుదేరి వెళ్లారు.

ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, [illegible]

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ

గాంధీనగర్, డిశెంబర్ 15—

[illegible]

"ప్రజా వాంఛలను త్రోసిపుచ్చడం ప్రమాదకరం"

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారి హెచ్చరిక

గుంటూరు, డిశెంబర్ 15—

ధార్‌కమిటీ నివేదికను విమర్శిస్తూ, దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు క్రింది ప్రకటన చేశారు:

"భాషాప్రయుక్త రాష్ట్రాలను నిర్మించడంవల్ల ఇండియా సమైక్యత విచ్ఛిన్నమైపోవచ్చునని పాతవాదాన్ని పునరుద్ఘాటిస్తూ ధార్‌కమిటీ నివేదిక ఎంతో ఆశాభంగాన్ని కలిగిస్తున్నది. ఏకత్వంలో భిన్నత్వం సృష్టిలోనే వున్నది.

యుగయుగాలుగా ఇండియాలో అనేక భాషలు అనేక జాతులు కలిసిమెలిసి జీవించి వున్నప్పటికీ వారు ఇండియా సమైక్యతకు భంగం రాకుండానే నివసించగలిగారు. ఈ భారత సమైక్యత, ఉజ్జ్వలమైన ప్రకృతిసంపద, మహోత్కృష్టమైన కళలు, చరిత్ర సంస్కృతి పరస్పర సమ్మేళనంతో వర్ధిల్లింది. ఈ విభేగాలను నిర్మూలించడానికి జరిగే కృషిఅంతా వ్యర్థంకాక తప్పదు. ఒకవేళ వ్యర్థం కాకపోయినా ఆ విధంగా సాధింపబడే సమైక్యత నిర్జీవంగా, నిస్తేజంగా రసహీనం [illegible]

"కాంగ్రెసు సిద్ధాంతాలకే వ్యతిరేకం"

హిందూస్థాన్ స్టాండర్డ్ వ్యాఖ్య

[illegible]

"ధార్ కమిటీ నివేదిక చూచి నిస్పృహచెందపలదు"

తుది నిర్ణయాధికారం రాజ్యాంగ పరిషత్తుకే కలదని శ్రీ శంకరరావ్‌దేవ్ హెచ్చరిక

గాంధీనగర్, డిశెంబర్ 14—

"భాషాప్రయుక్తరాష్ట్ర విచారణ సంఘం చేసిన నిర్ణయాలను, సూచనలను నేను పరిశీలించాను. అవి నాకు ఎంతమాత్రం ఆశ్చర్యం కలిగించలేదు. ఈ సంఘం నియమించబడినప్పుడే ఈ సమస్యను పరిష్కరించడం కంటే, దాటవేయడానికే ఎక్కువ ప్రయత్నం జరగనున్నట్టు [illegible] నిర్హేతుకమైనవికావని నివేదిక నిరూపిస్తున్నందుకు మాత్రం చింతిస్తున్నా"నని శ్రీ శంకరరావ్‌దేవ్ నేటి సాయంకాలం ఒక ప్రకటన చేశారు.

శ్రీ శంకరరావ్‌దేవ్ తన ప్రకటనలో ఇంకా యిలా అన్నారు:

"భాషా సంస్కృతుల ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన జరగాలనికోరడం చట్టసమ్మతమే. ఇట్టి విభజన జాతీయ సమైక్యతకు భంగం కలిగించదు సరిగదా, సమైక్యతకు దోహదకరం కాగలదుకూడా.

"రాజకీయరంగంలో నేమి, విద్యాసాంస్కృతిక రంగాలలోనేమి తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించడానికి ప్రజలకు సంపూర్ణమైన అవకాశం కలిగినప్పుడే మన నూతన స్వాతంత్ర్యం సార్థకమౌతుంది. నర్మదానదికి దక్షిణంగావున్న రాష్ట్రాలను ఆర్థిక పరిపాలనా సౌలభ్యాది సమస్యలను దృష్టిలో వుంచుకొని భాషాప్రయుక్త సూత్రానుగుణంగా పునర్విభజించిననాడు గాని అప్పటి ప్రజలకు ఇష్టప్రకటన స్వాతంత్ర్యం చేకూరదు.

"కనుక, ఈ భాషాప్రయుక్త రాష్ట్ర విర్మాణ [illegible]

"కేరళరాష్ట్ర సిద్ధి తథ్యం"

[illegible]

కాంగ్రెస్ వాగ్దానాలకు విరుద్ధం

[illegible]

కన్నడపత్రిక విమర్శ

[illegible]

తాత్కాలికంగా వాయిదా తగునట

డాక్టర్ సి. ఆర్. రెడ్డిగారి విపరణ

[illegible]

(మిగతా 2 వ పేజీలో)

ఇండొనీసియాలో తిరిగి యుద్ధ ప్రజ్వలన సంభవమట

రాజీకి డచ్‌వారికి మరొక అవకాశ మిస్తున్నామని రిపబ్లికన్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

బటేవియా, డిశెంబర్ 14—

అమెరికాలోని ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధివర్గపు తాత్కాలిక నాయకుడు డాక్టర్ సోమిత్రో సంప్రతింపులను తిరిగి కొనసాగించడానికి నెదర్లెండ్స్ ప్రభుత్వానికి "మరొక్కసారి అవకాశమిచ్చి చూడడానికి నిశ్చయించడం"తో "విషమ పరిస్థితి" చటుక్కున తప్పిపోయిందని నేడు వాషింగ్టన్‌లో ప్రకటించాడు.

కాగా, ఇండొనీసియాలో డచ్‌వారికి, రిపబ్లికన్‌లకు మధ్య తిరిగి పెద్ద ఎత్తున యుద్ధం ప్రజ్వలించవచ్చునని ఇచ్చటి మిత్రరాజ్యసమితి ప్రతినిధులు విశ్వసిస్తున్నారు.

వాషింగ్టన్‌లో ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధివర్గ నాయకుడు ఒక విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఇలా అన్నాడు.

"మేము అన్నింటికి తెగించి వున్నాము. ఇండొ

(మిగతా 2 వ పేజీలో)

నిలువనీడకు అట్లీ తాపత్రయం

లండన్, డిశెంబర్ 14—

ఏ పల్లెటూరిలోనైనా సంసారపక్షంగా వుండే యింటికోసం అట్లీ దంపతులు చూస్తున్నారు.

ప్రధాని అట్లీ ఇంటికోసం వెదుకుతున్నాడనడం బట్టి, ఆయన రాజీనామా యివ్వాలనుకుంటున్నాడనిగాని, 1950 కి లోగానే ఎన్నికలు జరగగలవనిగాని అర్థంకాదని నేడు అధికారవర్గాలవారు అన్నారు.

ఎవరు ప్రధానమంత్రి అయినప్పటికి అధికారంలో వున్నంతకాలం 10 డౌనింగ్ స్ట్రీట్‌లో వుండవచ్చు. లండన్‌కు 40 మైళ్ళదూరంలోగల బకింగ్‌హామ్ షైర్‌లోని చెకర్స్ భవనంలోకూడా బ్రిటిష్ ప్రధానమంత్రులు వుండవచ్చు. ఇవిరెండు తప్ప, అట్లీ దంపతులకు వేరే యిల్లులేదు. అందుకే వారు ఇంటికోసం అన్వేషణ జరుపుతున్నారు.

అట్లీ 1945 లో ప్రధానమంత్రి అయినప్పుడు లండన్ శివారులోని స్టాన్‌మోర్‌లోగల సొంత యింటిని అమ్మివేశారు.

ఒకవేళ రేపు ప్రభుత్వం చేతులుమారితే అట్లీ దంపతులు వీధిలో పడవలసిందే. అందుచేత ఇంటికోసం చూస్తున్నారు.

కాంగ్రెసువాదుల భావి కర్తవ్యం

స్వార్థాన్ని వీడి, క్రమశిక్షణతో వ్యవహరించకపోతే ప్రజా విశ్వాసాన్ని కోల్పోవడం తథ్యమని హెచ్చరిక

ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ కార్యదర్శుల నివేదిక

గాంధీనగర్, (జయపూర్) డిశెంబర్ 15—

"స్వార్థపరత్వాన్ని వీడి, క్రమ శిక్షణతో కాంగ్రెసు వాదులు వ్యవహరించకపోయినట్టయితే, వారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోవచ్చు" అని మీరట్‌నుంచి జయపూర్ వరకు కాంగ్రెసు కార్యకలాపాలపై నివేదికను సమర్పిస్తూ, కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ శంకరరావుదేవు, ఆచార్య జుగల్ కిశోర్‌లు హెచ్చరించారు.

ఈ నివేదికలో కాంగ్రెసువాదులను కాంగ్రెసు కార్యదర్శులు ఇంకా ఇలా హెచ్చరించారు:—

"కాంగ్రెసులో వున్నవారందరం వ్యష్టిగాను, సమష్టిగాను మనకుగల విశేష బాధ్యతలను గుర్తించి, పరిస్థితికి తగు హుందాతనంతో, విశాల దృక్పథంతో, స్వార్థరహితంగా, క్రమశిక్షణకు లోబడి మనం వ్యవహరించకపోయినట్లయితే, ఇంతకాలంనుంచి మనం చూరగొంటున్న ప్రజా విశ్వాసాన్ని కోల్పోవడమేగాక, ఏ పవిత్రలక్ష్యలకు అనుగుణంగా కాంగ్రెసు సంచరించడానికి భారతజాతి జనకుడు తన ప్రాణాలను ధారపోశాడో, ఏ లక్ష్యాలు ఇంతవరకు మనకు ప్రోత్సాహకారణమైనవో ఆ లక్ష్యాలకు విరుద్ధంగా, భారతజాతి జనకుని ఆశయాలకు విరుద్ధంగాను [illegible]

ఇండియాలోని ఏ సంస్థానమైనా స్వాతంత్ర్యం ప్రకటించుకోడానికి హక్కు కలిగివున్నదని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి ఆమోదించబోదని, ఏ సంస్థానమైనా ఇలా స్వాతంత్ర్యం ప్రకటించుకోవడం భారత ప్రజాలక్ష్యానికి విరుద్ధంకాగలదని కాంగ్రెస్ సంఘం చేసిన నిర్ణయంలో పునరుద్ఘాటించబడింది.

ఈ సందర్భంలో ప్రత్యేకంగా హైదరాబాద్ సంస్థాన సమస్యను పేర్కొని, ఆ సంస్థానంపట్ల తగు చర్య తీసుకొనే విషయంలో ఇండియా ప్రభుత్వం ఆత్మనిగ్రహంతో వర్తించిందని, రాజకీయ, మతోన్మాదుల హింసాకాండను నిరోధించడమే ఈ వైఖరిలో ఇండియా ప్రభుత్వం ప్రధానోద్దేశ్యమని వివరించబడింది.

[illegible]

భారతజనకుని హత్య

[illegible]

సంస్థానాల సమస్య

[illegible]

సోషలిస్టులు; కాంగ్రెసు

[illegible]

[మిగతా 2 వ పేజీలో]

భద్రతా సంఘంలో నైజాం సమస్యపై తిరిగి చర్చ

పారిస్, డిశెంబర్ 15—

భద్రతాసంఘం నేడు హైదరాబాద్ సమస్యను మరల చర్చకు తేనున్నది. ఆ సమస్యను న్యాయానుకూలంగా పరిశీలించడంకంటే ఎక్కువేమీ జరుగదని కొందరు అనుకుంటున్నారు.

భద్రతాసంఘం పాలస్తీనా మున్నగు వివిధ విషయాలను చర్చిస్తుంది. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ జఫ్రుల్లాఖాన్ పట్టుదలమీదనే నిజాం సమస్య చర్చకు వస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం సమాప్తి

అన్ని ముఖ్యవిషయాలపై ఒడంబడిక కుదిరిందట

న్యూఢిల్లీ, డిశెంబర్ 14—

గతవారంలో ఇక్కడ ప్రారంభమైన ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో అన్ని ముఖ్య విషయాలపైన ఒడంబడిక కుదిరిన తరువాత గత రాత్రి 10 గంటలకు ముగిసింది.

ఈ సందర్భంలో కుదిరిన ఒడంబడికపై ఉభయ రాజ్యాల ప్రతినిధులు సంతకాలు చేసినట్టు తెలుస్తున్నది. ఈ ఒడంబడిక వివరాలను గురించి ప్రభుత్వం రేపు ఒక ప్రకటన చేయ్యగలదని తెలుస్తున్నది.

మిస్టర్ గులాం మహమ్మద్, ఇతర పాకిస్థాన్ ప్రతినిధులు రేపు వుదయం కరాచీకి బయలుదేరగలరని తెలుస్తున్నది.

ఇండియాకు కెనడా గోధుమలు

మాంట్రియల్, డిశెంబర్ 14—

కెనడా, ఇండియాకు వచ్చే ఏప్రిల్ నెలలోగా అరవై లక్షల బుషెలుల మొదటి తరగతి గోధుమలను ఎగుమతి చేయనున్నదని, గ్రెయిన్‌బోర్డు ఉద్యోగులు నేడు రాయిటరు విలేఖరితో అన్నారు.

ఈ రవాణా ఖర్చులన్నింటిని ఇండియా ప్రభుత్వమే చెల్లిస్తున్నదట.

వాషింగ్టన్, డిశెంబర్ 15—

[illegible]

శ్రీ కె. సి. పి. లిమిటెడ్, వుయ్యూరు

నోటీసు

కె. సి. పి. లిమిటెడ్ షేర్ హోల్డర్ల ఏడవ వార్షిక సర్వసభ్య సమావేశం వుయ్యూరులో 1948 డిసెంబర్ 31 వ తేదీన ఈ క్రింది వ్యవహారాల నిర్వహణ నిమిత్తం జరుగుతుందని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(1) 1948 జూన్ 30 వ తేదీకి అంతమొందుతున్న సంవత్సరానికి డైరెక్టర్ల వార్షిక నివేదికను ఆడిట్ చేయబడిన అక్కౌంట్లను స్వీకరించి వాటిని ఆమోదించడం.
(2) ఉద్యోగులకు మంజూరుచేయబడిన బోనస్‌ను ఆమోదించడం.
(3) రొటేషన్ పద్ధతిని రిటైర్ అయే డైరెక్టర్ల స్థానే కొత్త డైరెక్టర్లను ఎన్నుకోవడం.
(4) 1948-49 సంవత్సరానికి ఆడిటర్లను నియమించడం.
(5) ఇంకా ఇతర విషయాలగురించి సమాలోచన.

24-12-48 నుండి 8-1-49 వరకు (ఈ రెండు రోజులుకూడా చేర్చుకుని) కె. సి. పి. లిమిటెడ్ సభ్యుల రిజిష్టర్లు మూసివేయబడి వుంటాయి.

వుయ్యూరు,
11-12-1948 } బోర్డువారి అనుమతిని
ఎం. సీతారామరావు,
సెక్రెటరీ.

నోటీసు
మద్రాసు కార్పొరేషన్

తిరువత్తియూరు హైరోడ్డులోని కార్పొరేషన్ బాయిస్ స్కూలులో, ముందుకు వరండా వుండే రీతిగా అదనంగా క్లాస్ రూముల నిర్మాణానికి పంపే టెండర్లను 24-12-1948 ని మధ్యాహ్నం 3 గంటలవరకు మద్రాసు కార్పొరేషను కమిషనర్ రిపన్ బిల్డింగ్స్‌లో, తమ కార్యాలయంలో స్వీకరిస్తారు.

టెండర్ ఫారమ్, స్పెసిఫికేషన్, ప్లాను వగైరాలను సెం. ఒకటికి రు. 10 చొప్పున మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరుకు చెల్లించి పొందవచ్చును.

ఎర్నెస్టుమనీగా రు. 500/- ను కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినట్లు ఒక ఛెలాన్‌ను ప్రతి టెండరుకీ తోను చేర్చి పంపాలి. ఈ పని విలువ దాదాపు రు. 20,000/-

రిపన్ బిల్డింగ్స్,
12-12-1948. సి. నరసింహము,
కమిషనర్.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 డిసెంబర్ 16, గురువారం

భాషాప్రయుక్తరాష్ట్రాలు-3

జాతీయతను గురించి ఉపన్యాసాన్ని చేసిన థార్ కమిటీ వారికి జాతీయత స్వరూపజ్ఞానమైనా లేదు.

జాతీయత ఒక జీవనది; ఒక మహావటవృక్షం.

ఎన్నో వాగులు చేరాలి; ఎన్నో సెలయేళ్లు కలవాలి; ఎన్నో ఉపనదులు ప్రవహించాలి; అప్పుడుగాని జీవనది ఏర్పడదు.

ఎన్నెన్నో వ్రేళ్లు నలుగడలకు ప్రాకిపోవాలి; ఎన్నెన్నో కొమ్మలు, రెమ్మలు వెయ్యాలి; ఎన్నెన్నో ఊడలు ఊతమివ్వాలి; అప్పుడుగాని మహావటవృక్షం ఏర్పడదు.

కాని, థార్ కమిటీవారి దృష్టిలో జాతీయత ఒక జీవనది కాదు; ఒక మహావటవృక్షం కాదు; రాళ్ళను, రత్నాలను సమానంగా చదును చేసి వేయగల ఒక "స్టీమ్ రోలర్" మాత్రమే.

కానిచో, నానాత్వం ఏకత్వానికి విధిగా ప్రతికూలం కానవసరం లేదని—నిజానికి నానాత్వంలో నిగూఢమైన ఏకత్వంలోనే చేవ కలదని, జీవ మున్నదని—వారు గ్రహించ గలిగి వుండేవారు కాదా?

"నానాత్వంలో ఏకత్వం"—ఈ సూత్రాన్ని కాదన్నవాడు అసలు భారతీయ సంస్కృతి కలదా? భారత జాతి కలదా?

ఎవరు, ఏరూపంలో, ఏవిధంగా కొలిచినా, పరాత్పరు డొక్కడే—ఇదే మన మతసూత్రాలకు మణిపూస కాదా? యూరప్ ఖండాన్ని కొన్ని శతాబ్దాలపాటు రక్తసిక్తంచేసిన మత యుద్ధాలు మన దేశ చరిత్రలో అంతగా కానరాక పోవడానికి కారణం,—ఏకముక్తి సాధనకు భిన్నమార్గాలు కలవనే మహిమాన్విత సూత్రమే కాదా?

ఇంతటి మహిమాన్విత సూత్రం ఈ కమిటీ సభ్యుల స్వల్ప మస్తిష్కాలలో యిమడకపోవచ్చు. కాని, వీరు ఏనాడైనా సాంచి, అమరావతి, నాగార్జునకొండ స్తూపాలనైనా చూడలేదా? వీటిని గురించి విననైనా లేదా?

ఒకసారి నాగార్జున కొండకు వెడితే, అక్కడి స్తూపంచుట్టు చెక్కబడిన తోరణంలో "నానాత్వంలో ఏకత్వం" సూత్రమే కానరాదా? ఆదినుంచి, అంతంవరకు ఒకేరీతిగా చెక్కబడిన ఆ తోరణం ఏకత్వాన్ని నిరూపణ చేస్తుండగా, దానిలో గర్భితమైన నానాత్వాన్ని ఆ తోరణ భారాన్ని భరిస్తున్న యక్ష, కిన్నర, కింపురుష, గంధర్వాది విభిన్న జాతుల సుందరాంగులు నిరూపణ చేయడం లేదా?

అసలు ఏ నాగార్జున కొండకో పోవడం దేనికి? మన నిత్యజీవితంలోనే "నానాత్వంలో ఏకత్వ" సూత్రం గోచరించడం లేదా? మన వంటలో అది లేదా? మన దుస్తులలో అది లేదా? మన కంచాలలోను పంచాలలోను అది లేదా? అయితే పుట్టిందుకి దూరపు విషయాలు ఎంత కన బడతాయో, దగ్గరి విషయాలు కూడా అంతే కాదా?

భారతీయ సంస్కృతి ప్రధాన సూత్రమే తెలియని థార్ కమిటీ మాటను తక్కినవారు మన్నిస్తే, "దానని వాని మాతగాని కాననివాడు విశిష్టపస్తుపుల్ కానరు భంగి" వర్తించడమే కాదోదా?

అందువల్ల భాషాప్రయుక్తంగా రాష్ట్రాల విభజనను కోరుతున్నవారు మాత్రమే కాకుండా ప్రతి భారతీయుడు భారతీయ సంస్కృతిపైనే గొడ్డలి పెట్టుగా పేర్కొనదగిన థార్ కమిటీ నివేదికను ఖండించి తీరవలసిందే దాన్ని వెయ్యి ముక్కలుచేసి, గాలికి తూర్పారబట్టవలసిందే.

రేపటి ఇండియా థార్ కమిటీవారు కోరుతున్నట్టు ఒకే పోలికగల మిలిటరీ బారకాసులు కారాదు; సభాస్థానాలు, రాణీవాసాలు, స్నానాగారాలు ఉద్యానవనాలు మొదలగువాటితో సుశోభితమైన రాజప్రాసాదం కావాలి.

రేపటి ఇండియా థార్ కమిటీ వారు వాంఛిస్తున్నట్టు ఒక తుమ్మల దొడ్డి, లేదా, ఒక చింతలతోట కారాదు, వివిధ జాతి వృక్షాలతో, ఫల పుష్పాలతో నేత్రానందకరం కాగల నందన వనం కావాలి.

ఒక్క మాటలో, థార్ కమిటీ వారు ఏమి చెప్పినా, ఇండియా తన ఆత్మను కోల్పోరాదు.

1 వ పేజీ తరువాయి

సినియా సమస్యను శాంతియుత మార్గాలద్వారా పరిష్కరించడానికి జరుగుతున్న సంప్రతింపులు విఫలమైపోయేపక్షంలో కలిగే ఫలితాలను పూర్తిగా ఎదుర్కొనడానికికూడా సంసిద్ధంగా వున్నాము.

"ఇండొనీసియాలో యుద్ధం తప్పనిది అని నేడు నేను సమావేశంలో కచ్చితంగా ప్రకటించవలసి వుంటుందనుకొన్నాను. కాని, విన్నరాత్రి మాప్రభుత్వం డచ్‌వారికి సంప్రతింపులను తిరిగి కొనసాగించడానికి "కట్టకడపటి అవకాశమివ్వడానికి" నిశ్చయించడంతో ఇండొనీసియాలో పరిస్థితి మారిపోయి, ఆ ఉద్రిక్తత తగ్గిపోయింది.

"ప్రస్తుతం యుద్ధం తప్పక పోయినట్టయితే అది మా దేశానికి ఒక్కదానికి మాత్రమేకాక సమస్త ఆసియా ఖండానికికూడా సర్వనాశనకరంగా పరిణమించగలదన్న సంగతి మా ప్రభుత్వానికి పూర్తిగా తెలుసు.

"మా ప్రభుత్వం చేసినసూచనపై నెదర్లెండ్స్ ప్రభుత్వం వైఖరి ఎలావుంటుందో ఇంకా తెలియదుగాని, మిత్రరాజ్యసమితి త్రైరాజ్య సంఘంవారి సలహాపై మా ప్రభుత్వం డచ్‌వారికి సంప్రతింపులను తిరిగి కొనసాగించడానికి కట్టకడపటి అవకాశమీయడానికి నిశ్చయించడంద్వారా ప్రతిష్ఠంభన తొలగడానికి ఒకదారి చూపించింది.

"మా ప్రభుత్వం ఇంతవరకు అపోహలకు, అపార్థాలకు కారణభూతమౌతున్న కొన్ని కొన్ని అంశాలను స్పష్టీకరించింది. ఇప్పుడు నెదర్లెండ్స్ తన వైఖరిని మార్చుకోడానికి అవకాశం లేకపోలేదు. ఏమైనా ఈ సమస్యపై తరువాతి చర్యను తీసుకోవలసిన బాధ్యత డచ్‌వారిపై వున్నది.

"ఒకవేళ డచ్ వారు తమ వైఖరిని మార్చుకోడానికి అంగీకరించకపోయినటయితే మేము ఇంతవరకు సాధించినదానిని భద్రంగా సంరక్షించుకోడానికే కృతనిశ్చయులమై వున్నాము; కనుక, దీనిఫలితంగా ఇండొనీసియాలో తిరిగి యుద్ధం ప్రజ్వలన ప్రారంభంకావచ్చు.

"భద్రతాసంఘం, మరి కొన్ని అగ్రరాజ్యాలు కూడా ఇండొనీసియా సమస్యపై సంప్రతింపులు తిరిగి కొనసాగాలనే ప్రబలంగా వాంఛిస్తున్నట్టు నమ్మడానికి తగిన కారణాలు కనబడుతున్నవి.

"ఇండొనీసియాలోని ప్రస్తుత సందిగ్ధ పరిస్థితిని అవకాశంగా తీసుకొని తమ ప్రయోజనాలను సాధించుకోవాలని కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారు. కనుక, కమ్యూనిస్టులతో యుద్ధం ఎలాగా తప్పదు. కాని, సంప్రతింపులు తిరిగి కొనసాగకపోవడం కమ్యూనిస్టులకే లాభదాయకంగా పరిణమించవచ్చుకూడా."

తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకు డచ్ నిశ్చయం

మిత్రరాజ్యసమితి మధ్యవర్తుల జోస్యం

ఇది యిలా వుండగా ఇప్పటిమిత్రరాజ్యసమితి ప్రతినిధులు డచ్‌వారికి, ఇండొనీసియన్ రిపబ్లికనులకు మధ్య తిరిగి పెద్దఎత్తున యుద్ధం ప్రజ్వలించవచ్చునని విశ్వసిస్తున్నారు.

నేడిక్కడ ఒక ప్రకటనచేస్తూ, ఈ ప్రతినిధులు ప్రస్తుతం ఇండొనీసియాలో యున్నటువంటి పరిస్థితి అంతర్యుద్ధస్థిరంగానే వున్నప్పటికి ఇంతమాత్రపు ప్రశాంత పరిస్థితి అయినా నిలకడగా వుంటుందని నమ్మకంగా చెప్పజాలమని తెలియజేశారు.

డచ్‌వారికి, రిపబ్లికనులకు మధ్యజరిగిన సంప్రతింపులలో తిరిగి ప్రతిష్ఠంభన ఏర్పడడానికి సంబంధించి ఈ నివేదికను భద్రతాసంఘం నియమించిన త్రైరాజ్య సంఘంవారు తయారుచేశారు.

దీనిలో ఉభయపక్షాల వాదివాదాలను, సమస్యాపరిష్కారార్థం ఆస్ట్రేలియన్, అమెరికన్ ప్రతినిధివర్గాలవారు చేసిన సూచనలను పొందుపరిచారు.

ఈ నివేదికలో ఇంకా యిలా వున్నది:

"నెదర్లెండ్స్ ప్రభుత్వం ఒక ప్రకటనద్వారా, బహుశా 1949 జనవరి 1 వ తేదీనాటికి ఇండొనీసియాలో తాత్కాలికపు ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించబూనడాన్నిబట్టి చూడగా డచ్‌వారు ఈ సమస్యకు సంబంధించిన ఇతర పక్షాల వారి అభిప్రాయాలను, వాదాలను సరకుగొనకుండా తన షరతులకు అనుగుణంగా రిపబ్లిక్‌కు ప్రాతినిధ్యం లేకుండానే స్వయంగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియాను స్థాపించడానికి సంకల్పించుకున్నట్టు స్పష్టమౌతున్నది. రిపబ్లికనుల అభిప్రాయం కూడా ఇదే.

"కనుక, మొత్తం ఇండొనీసియా అంతటికీ పెద్ద ఎత్తున వాయుధ సంఘర్షణ అనివార్యం కావచ్చు."

1 వ పేజీ తరువాయి

కాంగ్రెసువాదుల కర్తవ్యం

"ఈ విధంగా అంతిమనిర్ణయానికి రాలేకుండా 1948 మార్చివరకు కాంగ్రెసులోనేవుంటూ స్వతంత్ర రాజకీయ పక్షంగా వ్యవహరించాలన్న ఆకాంక్షతో ఆ నెలలో కాంగ్రెసునుంచి సోషలిస్టు పార్టీ నిష్క్రమించింది. శాసనసభలనుంచి, కాంగ్రెసునుంచి సోషలిస్టు సభ్యులు రాజీనామాలు చేశారు. అయితే రాజీనామాలు యిచ్చినవారి సంఖ్యను పరిశీలించితే కాంగ్రెసు సంస్థకు ఇది ఏమంత ప్రమాదకరంగా పరిణమించలేదని చెప్పవచ్చు. పిలిపోయిన వెంటనే యు. పి. లో జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసువారితో పోటీచేసి సోషలిస్టుపార్టీ పూర్తిగా ఓడిపోయింది. అసెంబ్లీ ఎలెక్షన్స్‌లో కూడా వారు ఓడిపోయారు."

కాంగ్రెసు వాదులు: ప్రభుత్వోద్యోగులు

ప్రభుత్వోద్యోగులపై కాంగ్రెసువాదులు వత్తిపెట్టడానికి సంబంధించిన ఫిర్యాదులను గురించి విపులిస్తూ, కాంగ్రెసువాదులలోను, ప్రభుత్వోద్యోగులలోను కానవస్తున్న అవినీతిగురించి వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన ఫిర్యాదులను అధ్యక్షుడు, కార్యదర్శులుకూడా తగు విచారణలు జరిపినట్టు పేర్కొంటూ, ఈ నివేదికలో ఇంకా ఇలా విశదీకరించబడింది:

"కాంగ్రెసువాదులలో ప్రబలిన అవినీతిని అరికట్టడానికి, ప్రభుత్వ కార్యకలాపాలలో జోక్యం కలిగించుకోడాన్ని అరికట్టడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్రపతి వ్రాశాడు, స్థానిక అధికారులపై వచ్చిన ఫిర్యాదులను మామూలుగా విచారించక జాగ్రత్తగా విచారించడానికి తగు మార్గాన్ని చూడవలసిందిగా రాష్ట్ర ప్రధానులకు సూచిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్ర కాంగ్రెసు సంఘాలకు మధ్య లియాజన్ వుండడం మంచిదని కాంగ్రెసు అధ్యక్షుడు సూచించాడు. జిల్లాల విషయంలో కూడా ఇట్లాంటి అనుబంధం ఒకటి ఏర్పడడం మంచిది.

"స్థానికాధికారులపైనందిన కార్యకలాపాలలో జోక్యం కలిగించుకోవలదని కాంగ్రెసు వాదులను హెచ్చరించవలసిందిగా రాష్ట్రీ కాంగ్రెసు సంఘాధ్యక్షులకు రాష్ట్రపతి ఆదేశించాడు. ప్రభుత్వోద్యోగులపై జరిగే ఆక్షేపణ లన్నింటిని జిల్లా, రాష్ట్రీయ అధికారులద్వారా రాష్ట్రీ ప్రభుత్వాలకు తెలియజేయాలని సూచించాడు.

"కాంగ్రెస్ సంస్థలో ఇటీవల ప్రవేశించిన దుష్టశక్తులను, వాటి మూలంగా కాంగ్రెసు సంస్థ గౌరవ ప్రతిష్ఠలకు వాటిల్లుతున్న నష్టాన్ని అధ్యక్షుడు గ్రహించాడు తన ఉపన్యాసాలలోను, రాష్ట్రీ సంఘాలకు పంపిన సర్క్యులర్స్‌లోను ఈ సంగతి పదేపదే హెచ్చరించే వాడు.

మంత్రులతో సంబంధాలు

కాంగ్రెసు సంస్థకు, మంత్రివర్గాలకు ఏర్పడవలసిన సంబంధ బాంధవ్యాలను గురించి ఈ నివేదికలో ఇలా పేర్కొనబడింది.

పార్లమెంటరీ చర్యలలో మంత్రి వర్గాలకు సాధారణంగా అంత వున్నప్పటికీ, రాష్ట్రీ మంత్రివర్గాలకు, రాష్ట్రీ కాంగ్రెసు సంఘాలకు మధ్య ముఖ్య సమస్యలపై విభేదాభిప్రాయాలు వున్నవి. ఈ విభేదాభిప్రాయాలవల్ల సంభవించే ప్రమాదాన్ని తేలికగా చూడరాదు. ప్రజాభిప్రాయాన్ని వివరిస్తూ రాష్ట్రీ కాంగ్రెసుసంఘాలు చేసినసూచనలను మంత్రివర్గం పూర్తిగా త్రోసిపుచ్చినవని, కాంగ్రెసు మంత్రులు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ వుండడం చేత వారిచర్యలను గురించి తాము ప్రజలకు సమాధాన మివ్వవలసిన పరిస్థితి ఏర్పడుతున్నదనీ మంత్రులపై తమ కెలాంటి అధికారం లేదనీ రాష్ట్రీ కాంగ్రెసు సంఘాలు కేంద్ర పార్లమెంటరీబోర్డుకు ఫిర్యాదు చేసినవి.

"అయితే, కాంగ్రెసు సంస్థలు మంత్రివర్గాలపై అధికారాన్ని చెలాయించడానికి, దైనందిన పరిపాలనా నిర్వహణలో జోక్యం కలిగించుకోడానికి ప్రయత్నిస్తున్నవని ఇందుమూలంగా ప్రభుత్వ పరిపాలనా నిర్వహణ కష్టసాధ్యమవుతున్నదని, ప్రభుత్వోద్యోగులకు ఇది చాలా కష్టంగా వున్నదని పార్లమెంటరీ బోర్డుకు మంత్రివర్గాలు ఫిర్యాదు చేసినవి.

"కాంగ్రెసు సంస్థకు, మంత్రులకు మధ్య వుండవలసిన సంబంధబాంధవ్యాలు ఎలా వుండ నగునో నిర్ధారణగా తేలకపోవడంచేత, అటు మంత్రివర్గాలకు, ఇటు కాంగ్రెసు సంస్థకు ప్రతిబంధకంగా పరిణమించే విధంగా విభేదాలు పొడ చూపినవి.

"పరిపాలనా నిర్వహణకు సంబంధించిన విషయాలలో రాష్ట్రీకాంగ్రెసు సంఘాలు జోక్యం కలిగించుకోరాదని, ఏ సమస్యను గురించి అయినా మంత్రివర్గానికి ప్రయివేటుగా సలహా యివ్వడానికి రాష్ట్రీ కాంగ్రెసు కార్యవర్గాలకు అధికారం కలదని ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ నిర్ణయించింది.

"ఇక ప్రభుత్వ విధానాల విషయంలో రాష్ట్ర మంత్రివర్గానికి రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి విభేదాలు వచ్చినప్పుడు, పార్లమెంటరీ ఉపసంఘానికి ఆ విషయం తెలియజేయాలని, సాధ్యమైనంతవరకు ఇట్టి విభేదాలను గురించి బహిరంగంగా చర్చ జరగకుండా చూడాలని కూడా ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ నిర్ణయించింది.

"కాంగ్రెసు సంస్థకు, మంత్రివర్గాలకు విభేదాలు పెచ్చుపెరగడంవల్ల రాష్ట్రపతి రాజెన్‌బాబు చాలా తీవ్రమైన వైఖరి దాల్చాడు. ఆల్ ఇండియా కాంగ్రెసుకమిటీ నిర్ణయాలను తు. చ. తప్పకుండా అనుసరించాలని ఆయన హెచ్చరించాడు."

తదనంతరం అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిర్మాణం గురించి, కాంగ్రెసు నియమావళి సంస్కరణలను గురించి కూడా ఈ నివేదికలో వివరించబడింది.

చారిత్రాత్మకమైన జయపూర్ కాంగ్రెసు మహాసభ

గాంధీనగర్, డిసెంబర్ 14—

డిసెంబర్ 18 వ తేదీని ఇక్కడ ప్రారంభం కానున్న జయపూర్ కాంగ్రెస్ మహాసభ అనేక విధాల అనుపమమైనది: చారిత్రాత్మకమైనదని గాంధీనగర్‌నుంచి భారత స్వాతంత్ర్య సిద్ధి తరువాత ప్రప్రథమంగా జరిగే కాంగ్రెసుమహాసభ మే కాకుండా, భారత భాగ్యవిధాత గాంధిమహాత్ముడు లేకుండా జరిగే మొదటి కాంగ్రెసుకూడా ఇదే. విశేషించి, అతి క్లిష్టమైన జాతీయ, అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించవలసివున్న సమావేశమౌతున్న జయపూర్ కాంగ్రెసు చారిత్రాత్మకమైనది కాగలదనడానికి ఎవ్వరికీ సందేహం అక్కరలేదు.

కాంగ్రెసు మహాసభను మొట్టమొదటిసారి సంస్థానాల' జరిపే భాగ్యం జయపూర్‌కే లభించింది'

కాంగ్రెసు అరవైమూడు ఏళ్ళ సుదీర్ఘ చరిత్రలో కాంగ్రెసు మహాసభ సమావేశం సంస్థానాలలో ఎన్నడూ జరుగలేదు.

బ్రిటిష్‌వారి రాజ్యంలో స్వతంత్రంగా వుండే భారత దేశంలో సంస్థానాలన్ని ఇండియన్ యూనియన్‌లో కలిసిపోవడమో, సమ్మేళనాలుగా ఏర్పడడమో జరిగినతరువాత, జయపూర్ సంస్థానంలో ఈ మహాసభ జరుగడం ఎంతో సముచితంగా వున్నది

ఇండియాలో ప్రజాభిప్రాయానికి కాణాచి గా ప్రసిద్ధికెక్కిన కాంగ్రెసు మహాసభ, గత 16 మాసాలలో దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ క్లిష్ట సమస్యలను ఇండియా ప్రభుత్వం పరిష్కరించిన తీరును ఆమోదించవలసి వున్నందున కూడా జయపూర్ కాంగ్రెసు మహాసభ చారిత్రాత్మకంగా పరిగణింపబడవలసి వుంది.

కాంగ్రెసు మహాసభ కార్యక్రమం

రాజెన్‌బాబు అస్వస్థత కారణంగా ఎ. ఐ. సి. సి. సభకు సర్దార్ పటేల్ అధ్యక్షత

"వందేమాతరం" పఠనతో మహాసభ ప్రారంభం

గాంధీనగర్, డిసెంబర్ 14—

కాంగ్రెసు అధ్యక్ష పదవినుంచి విరమించనున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్ అస్వస్థత కారణంగా జయపూర్ కాంగ్రెసు మహాసభకు హాజరు కావడంలేదని ఇప్పుడు స్పష్టమైనందున, కాంగ్రెసు మాజీ అధ్యక్షులందరిలోకి వయోవృద్ధుడయిన సర్దార్ వల్లభాయి పటేల్ గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు విషయనిర్ణయసభా భవనంలో సమావేశం కానున్న ఏ. ఐ. సి. సి సమావేశానికి అధ్యక్షత వహించి సభా కార్యక్రమాన్ని నడపగలడని తెలుస్తున్నది.

ఏ. ఐ. సి. సి. అప్పుడు ఒక గంటసేపు సమావేశమై 1947—48 సంవత్సరం ఆదాయ వ్యయ పట్టికను, ప్రధాన కార్యదర్శి నివేదికను గురించి ఆలోచించగలదని తెలుస్తున్నది. ఈరెండు అంశాలను చర్చించిన తరువాత నూతన రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు, తన పదవిని స్వీకరించగలరని తెలుస్తున్నది. అంతట ఏ. ఐ. సి. సి జయపూర్ మహాసభ విషయ నిర్ణయసభగా మారగలదు.

విషయనిర్ణయసభ, "కాంగ్రెసు మహాసభలు రెండింటిని ప్రారంభించడానికి ముందు, ఇదివరలో కాంగ్రెసు మహాసభలన్నింటి సందర్భంలో ప్రార్థన గీతంగా పఠించబడిన వందేమాతరం గీతాన్ని పఠించగలరని; టాగోర్ మహాకవి రచించిన "జనగణమన" గీతంతో సభలు ముగియగలవని తెలుస్తున్నది.

విషయనిర్ణయసభ అనేక తీర్మానాలను గురించి చర్చించవలసివున్నది. ముందుగా అధికారరీత్యా ప్రతిపాదింపబడే 11 తీర్మానాలను గురించి విషయనిర్ణయసభ చర్చించగలదని తెలుస్తున్నది. కాంగ్రెసు మహాసభలో 150 తీర్మానాలను ప్రతిపాదించగలమని అనేకమంది తెలియపరచారు. కాని, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ప్రతిపాదించిన 11 తీర్మానాలలోను ఆ తీర్మానాల సారాంశం పొందుపరచ బడివున్నదని తెలుస్తున్నది

కాంగ్రెసు అధికార తీర్మానాలలో కొన్నింటిని గురించి, ఇక్కడకువచ్చిన ప్రతినిధులలోకొందరు అనుకూలంగాను మరికొందరు ప్రతికూలంగాను విమర్శిస్తున్నారు. ఇక్కడకు వచ్చిన వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో సంభాషించగా, ఈ తీర్మానాలనుగురించి ముఖ్యంగా ఇండియా విదేశాంగ విధానం, కరణాస్థులు, కార్మికవిధానాలకు సంబంధించిన తీర్మానాలపై తీవ్రమైన చర్చ జరుగగలదని తెలుస్తున్నది.

ఇక్కడికి వచ్చిన ప్రతినిధులలో అతివాదులు కొందరు ఇండియా విదేశాంగ నీతికి సంబంధించిన తీర్మానం అంత విస్పష్టంగా లేదని, బ్రిటన్‌వైపు మొగ్గు చూపుతున్నదని, ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో ఇలాంటి వైఖరివల్ల ఇతర అగ్రరాజ్యాల మైత్రిని కోల్పోవడం కాగలదని విమర్శిస్తున్నారు. ఇండియా స్వాతంత్ర్యమాన్ని అభిలషించడమైనా, బ్రిటన్‌తో పూర్తిగా తెగ త్రెంపులు చేసుకోవాలని వీరు సవరణలు ప్రతిపాదించగలరని తెలుస్తున్నది.

కామన్వెల్తు రాజ్యాలతో ఇండియా సంబంధ బాంధవ్యాలను నిర్ణయించవలసింది. ఇండియా రాజ్యాంగ పరిషత్తేనని, ప్రస్తుత తీర్మానం రాజ్యాంగ పరిషత్తులో కాంగ్రెసు పార్టీ అనుసరించ దగిన విధానాన్ని గురించి పార్టీ సభ్యులకు తగు సూచనలు చేస్తున్నదని ఈ తీర్మానానికి అనుకూలంగా వున్నవారు వాదిస్తున్నారు.

శరణార్థుల సమస్యలకు సంబంధించిన తీర్మానాన్ని, దేశ విభజన ఫలితంగా నిర్గృహులను ఎడవిడావలసిన వచ్చిన ప్రతినిధులందరు, విషయ నిర్ణయ సభలో తీవ్రంగా విమర్శించగలరని తెలుస్తున్నది. శరణార్థులు బాధలకు తెరిపి కాడానికి ప్రభుత్వం మరింత సహాయకమైన పద్ధతి నవలంబించాలని వారు కోరగలరని తెలుస్తున్నది.

ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశాలలో కేవలం తీర్మానాలు ఆమోదించే రోజులు గతించిపోయినవని, ఉభయులు అంగీకరించిన తీర్మానాలను, అమలు జరపడానికి తగు చర్యలు సత్వరమే తీసుకోవలసిందిగా వుభయ పక్షాలవలసిన తరుణం వచ్చిందని వీరు నొక్కివక్కాణిస్తున్నారు.

ఇండియా ప్రభుత్వం కార్మికవిధానాన్ని గురించి ముఖ్యంగా పారిశ్రామిక శాంతి అభివృద్ధికి సంబంధించినంతవరకు ఇండియా ప్రభుత్వం నిర్ణయాలను గురించి, తీవ్రమైన విమర్శలు చెలరేగగలవని తెలుస్తున్నది.

ఇతర సభ్యులు అనేక మంది నోటీసు ఇచ్చిన 150 తీర్మానాలను జయపూర్ మహాసభలో చర్చిస్తారో, లేక మీరట్ మహాసభలోవలె మరో కప్పుడు ఎ. ఐ. సి. సి. చర్చించ గలదని వాయిదా వేస్తారో అప్పుడే చెప్పడం చాలా కష్టం. అయినా, భాషాప్రయుక్త రాష్ట్రాలు, ఆర్. యస్. యస్.‌పై నిషేధం తొలగించడానికి సంబంధించిన తీర్మానాలను గురించి చర్చించవలసిందని కొందరు సభ్యులు పట్టుపట్టగలరని తెలుస్తున్నది.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు శ్రీ శంకరరావుదేవ్, ఆచార్య జుగల్‌కిశోర్ ఇద్దరూ నేడు ఇక్కడికి వచ్చారు. గత రాత్రినుంచి అనేకమంది ప్రతినిధులు పత్రికా విలేఖరులు ఇక్కడకు వస్తున్నారు.

1 వ పేజీ తరువాయి

థార్ కమిటీ

తమ అభిప్రాయాలను వివరం చేశారు. థార్ కమిటీ నివేదికపై అభిప్రాయం చెప్పమని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి కోరగా డాక్టర్ రెడ్డిగారు ఆలేఖను ప్రకటనార్థం విలేఖరికి అందజేశారు.

డాక్టర్ రెడ్డిగారి లేఖలో ఇలా వున్నది:

"తక్కిన సమస్యలనన్నిటిని వెనుకకునెట్టి భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ సమస్యకు అధికతర ప్రాధాన్యమీయరాదు. ఒక్క ఆంధ్రులకే కాక, మహారాష్ట్రులకు, గుజరాతీలకు, తక్కిన భాషల వారికికూడా సాధ్యమైనంత శీఘ్రకాలంలో సొంత రాష్ట్రాలు సిద్ధించకతప్పదు."

"1918 లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రనిర్మాణం జరగాలనే ఉద్యమానికి ప్రాతిపదిక వేసినవాడను నేనే. అయితే, పరిస్థితులనుబట్టి నేను నా వైఖరిని మార్చుకొన్నాను"ని డాక్టర్ రెడ్డిగారు వివరం చేశారు.

డాక్టర్ రెడ్డిగారి లేఖలో ఇంకా యిలా వున్నది.

"సర్కారు జిల్లాలు, దత్తమండలం, నిజాం సంస్థానంలోని తెలంగాణా, ప్రస్తుతం సి. పి.లో కలిసివున్న చందా, బస్తరు జిల్లాలతో కలిపి ఆంధ్రరాష్ట్రం స్థాపించబడాలని నేను పూర్తిగా ఆమోదిస్తున్నాను అయితే, దీనికి తరుణంరావాలి. మనదేశంలోపల, బయట వున్న శత్రువులను అణచివేసి అప్రతిహత బల సామర్థ్యాలను ముందు పొందవలసి వున్నది. అనేక విధములైన కష్టనష్టాలకు గురిఅవుతున్న కాందిశీకుల పునరుద్ధరణ సమస్యకుకూడా అధికతర ప్రాధాన్య మీయవలసి వున్నది. ఆర్థిక పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికలపై తన దృష్టిని కేంద్రీకరిస్తున్న మన ప్రభుత్వం ఏకాగ్రతకు మనకు సమగ్రమైన భద్రత ఏర్పడేవరకు భంగం కలిగించకూడదు."

భాషాప్రయుక్తరాష్ట్ర విభజన తప్పనే వాదాన్ని అంగీకరించలేను

సర్ మహరాజసింగ్ ప్రకటన

బొంబాయి, డిసెంబర్ 15—

భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సిద్ధాంతాన్ని అసలే త్రోసిరాజనాలన్న థార్ కమిటీవారి అభిప్రాయాన్ని తాను అంగీకరించలేనని బొంబాయి గవర్నర్ సర్ మహరాజసింగ్ నేడు ఒక ఇంటర్వ్యూలో వివరించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"కాని భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సమస్యను మరికొంతకాలంపాటు వాయిదా వెయ్యాలన్న థార్‌కమిటీ సిఫారసుతో నేను ఏకీభవిస్తున్నాను."

పి. కోదండరావు హర్షం

సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీకి చెందిన శ్రీ పి. కోదండరావుగారు థార్ కమిటీ నివేదికను హర్షిస్తూ నేడిక్కడ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో ఇలా అన్నారు:

"భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణవాదులు, థార్ కమిటీ నివేదికవారి కెంతటి ఆశాభంగం కలిగించినప్పటికి, త్వరలోనే ఈ నివేదికలో ప్రదర్శించబడిన విజ్ఞతను గ్రహించి, దానిని ఆమోదించగలరని ఆశిస్తున్నాను. భాషాప్రయుక్త సూత్రంపై ప్రస్తుత రాష్ట్రాల పునర్విభజన జరగరాదని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా సిఫార్సు చేయడం ముదావహం. మనం భారత జాతీయతను పరిపుష్టం చేయవలసి వున్నది. పరిపాలనా సౌలభ్యంకొరకు రాష్ట్రీ పునర్విభజన జరగడం సమంజసంగానీ, భాషా ప్రయుక్త సూత్రంపై కాదు."

రాజ్యాంగపరిషత్తు సభ్యుడు మిస్టర్ చిమన్‌లాల్ సి. షా (బొంబాయి) కూడా థార్‌కమిటీ నివేదికను సమర్థించాడు.

"న్యాయసమ్మతం కాదు"

శ్రీ ఏ. టి. అరసు ఇలా వ్రాస్తున్నారు:

"థార్ కమిటీ నివేదికలో వివారణ సమయంలో లభ్యమైన సాక్ష్యంలోని భావాలకుగాని, వాస్తవ పరిస్థితులకుగాని ప్రాధాన్యమిచ్చినట్టు లేదు. కమిటీసభ్యులు ఈ సమస్యను న్యాయశాస్త్ర దృష్టితో పరిశీలించలేదని కూడా స్పష్టమౌతున్నది. కనుక, ఈ సమస్యపై తుది నిర్ణయం చేయగల అధికారులు ఈ నివేదికకు విలువనీయరని నమ్ముతున్నాను."

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షపదవి

మద్రాసు, డిసెంబర్ 15—

ఆంధ్ర విశ్వవిద్యాలయం తాత్కాలిక ఉపాధ్యక్షునిగా పని చేయడానికి శ్రీ వి. ఎస్. కృష్ణగారిని (యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్) సిండికేట్ ప్రతిపాదించవలసినట్టు తెలుస్తున్నది. గడచిన ఆదివారంనాడు జరిపిన సమావేశంలో సిండికేట్ పై నిర్ణయం చేసిందట.

మద్రాసు వార్తలు

ఎగ్మూర్‌లోని ప్రసూతి వైద్యశాలలో డిసెంబర్ నాలుగవతేదీకి 7000 మంది శిశువులు జన్మించారు. కడపటి శిశువు జన్మించిన సందర్భంలో ఒక ఉత్సవం జరపడానికి నిర్ణయించబడింది.

డిసెంబర్ నాలుగవతేదీతో అంతమైన వారంలో చెన్నపురిలో కొత్తగా 14 మంది పాకిస్థాన్ శరణార్థులకు ఆశ్రయమివ్వబడింది. ఆ తేదీని చెన్నపురిలోని మూడు ఆశ్రయాల కేంద్రాలలోను మొత్తం 3794 మంది శరణార్థులు నివసిస్తున్నారు.

ప్రాంతీయ భాషలో ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణ

నివేదిక సమర్పించవలసిందని తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్‌కు ఆదేశం

మద్రాసు, డిసెంబర్ 15—

ప్రభుత్వ వ్యవహారాలను ప్రాంతీయ భాషలో జరపడం సంతృప్తికరంగా జరిగినదీ లేనిదీ వివరాలు తెల్పుతూ వెంటనే నివేదికలు పంపవలసిందిగా తూర్పు గోదావరి, తిరుచూరపల్లి జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.

ప్రాంతీయభాషలో ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణ జయప్రదంగా జరిగిన పక్షంలో మరికొన్ని జిల్లాలలో అట్టి విధానమే ప్రవేశపెట్ట బడుతుంది.

ఉన్నతాధికారులకు ఉచితంగా సరఫరాలు

మద్రాసు ప్రభుత్వం హెచ్చరిక

మద్రాసు, డిసెంబర్ 15—

ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేయడానికి వెళ్ళినప్పుడు ఉన్నతాధికారులు క్రింది ఉద్యోగుల వద్ద ఉచితంగా భోజనపదార్థాలను, తదితరమైన వాటిని స్వీకరించడం ఖండిస్తూ, అట్టి దురాచారాన్ని అవలంబించే అధికారులపై తీవ్రమైన చర్య తీసుకొనబడగలదని హెచ్చరిస్తూ మద్రాసు ప్రభుత్వం ఒక ఉత్తరువు జారీచేసింది.

నెల్లూరులో మోటారు బస్సు పనివారి సమ్మె

నెల్లూరు, డిసెంబర్ 14—

నెల్లూరు నగరియా మోటారు బస్సు పనివారు నేటి ఉదయంనుంచి సమ్మె చేస్తున్నారు. పనివారు కోరిన షరతులను అమలు జరపడంలో ప్రొప్రయిటర్ కాలహరణం చెయ్యడంవల్ల వారు సమ్మె చేస్తున్నట్టు తెలుస్తున్నది.

నాగపూర్ టెక్స్‌టైల్ కార్మికుల సమ్మె వాయిదా

నాగపూర్, డిసెంబర్ 15—

సి. పి. టెక్స్‌టైలు మిల్లు కార్మికులు 15 వ తేదీ నుంచి ప్రారంభించదలచిన సమ్మె వాయిదా చేయబడిందని సి. పి. బేరార్ టెక్స్‌టైల్ కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్. రూయికర్ నేడు ప్రకటించాడు. 1947—48 లో మూడు నెలల బోనస్, లాభాల పంపిణీలను గురించి యజమానులకు కార్మికులకు మధ్యవున్న తగాదా పరిశీలనకు ఒక ట్రిబ్యునల్ నియమిస్తూ సి. పి. ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

మద్రాసు, డిసెంబర్ 15—

శ్రీ తాపీ ధర్మారావునాయుడుగారు "జనవాణి" (తెలుగువారపత్రిక) కి పబ్లిషర్‌గాను, ఎడిటర్‌గాను నేడు ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు కోర్టులో డిక్లరేషన్ పొందినారు. ఈ పత్రిక "నవజీవన్" ముద్రాక్షరశాలలో ముద్రించ బడుతుంది.

మద్రాసు కార్పొరేషన్ ప్రకటన

విషయము: సైకిళ్ళకు, బండ్లకు లైసెన్సులిచ్చుట

చెన్నపురిలో కొత్తగా చేర్చబడిన భాగాలలో సైకిళ్లు, బండ్లు, రిక్షాలు, జట్కాలు మున్నగు వాహనాలు కలిగియుండగలవారు ప్రస్తుతపు అర్ధసంవత్సరానికి చెల్లించవలసిన పన్నుల సందర్భంలో, వారు రిపన్ బిల్డింగ్స్‌కువచ్చి పన్ను చెల్లించాలంటే చాలా అసౌకర్యం కనుక, వారికి ఈ శ్రమ లేకుండా చేయుటకై 1948 డిసెంబర్ 16 వ తేదీ లగాయతు 15 రోజులవరకు వారినుండి పన్నులు స్వీకరించడానికి ఈ క్రింది ప్రదేశాలలో అధికారులు టాక్స్ బిల్లర్లను వుంచారు. వారు కార్యాలయాలు పనిచేసే రోజులలో, ఈ క్రింది ప్రదేశాలలో ఉదయం 8 మొదలు 10 గంటల వరకు ప్రజలనుంచి పన్నులు తీసుకుని, లైసెన్సులు ఇస్తారు. అందువలన పన్నులు చెల్లించేవారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.

1. ఓవర్‌సీర్స్ ఆఫీసు, పేపర్‌మిల్స్ రోడ్, పెరంబియం.
2. కార్పొరేషన్ డివిజనల్ ఆఫీసు, అమింజికరై.
3. కార్పొరేషన్ డిస్పెన్సరీ, ఆర్కాట్ రోడ్, కోడంబాకం.
4. ఓల్డ్ సైదాపేట మునిసిపల్ ఆఫీసు, సైదాపేట
5. ఆర్కాట్ మెమోరియల్ స్కూల్, అడయార్.

రిపన్ బిల్డింగ్స్,
మద్రాసు, 12-12-48. } సి. నరసింహమ్,
కమిషనర్.

చాంగ్ కై-షేక్ రాజీనామా

అధికారరీత్యా వార్త ఇంతను ధ్రువపడలేదు

టీన్‌ట్సిన్, డిశెంబర్ 15—

కమ్యూనిస్టులు ఆపేవనిగా విజయాలు పాధించి తన అధికార్యానికి ప్రమాదం సంఘటిస్తున్నందున జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ తన అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చాడని, ఆయనస్థానే క్వాంగ్సీ రాష్ట్రపు మిలిటరీనాయకుడు జనరల్ లీటీసుంగ్-జన్ అధ్యక్షుడైనాడని హాంగ్‌కాంగ్ నుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నవి.

(ఈ వార్త నిన్నటి "ఆంధ్రప్రభ"లోనే ప్రకటించబడింది.)

అయితే ఇంతవరకు ఈ వర్తమానం అధికారపూర్వకంగా ధ్రువపడలేదు.

ప్రెసిడెంట్ చాంగ్‌కై-షేక్ రాజీనామా చేశాడన్న వార్త వ్యాపించిన వెన్వెంటనే హాంగ్‌కాంగ్ మార్కెట్‌లో ఒడుదుడుకు పరిస్థితి ఏర్పడ్డది. పెద్ద పెట్టున బంగారపు కడ్డీల అమ్మకం జరిగింది. ఇంతకుముందు ఇటువార్తలకు మార్కెట్‌లో ధరలు పెరుగుదల, తగ్గుదల క్రయవిక్రయాల తీవ్రం మాంద్యాలు ఎప్పుడు సంభవించలేదు.

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ చుంగ్‌కింగ్ నగరంలో కోమింగ్‌టాంగ్ పార్టీని 25 ఏళ్ళపాటు అవిచ్ఛిన్నంగా నాయకత్వం వహించి నడిపాడు.

మూడేళ్ళ క్రితం ప్రభుత్వం బాధ్యతను ప్రజల వరంచేసిన వెంటనే అధ్యక్షపదవినుంచి తప్పుకో తలచినానని సూచించాడు.

కోమింగ్‌టాంగ్‌పార్టీ రెండు దఫాలు వరుసగా జనరలిజ్మో చాంగ్‌కై-షేక్‌నే చైనా రిపబ్లిక్‌కు అధ్యక్షుడుగా ఎన్నుకొంది. వచ్చే ఎన్నికలలో తాను అధ్యక్షపదవికి అభ్యర్థిగా నిలువబోనని ఆయన ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ప్రకటించాడు. అయితే అధ్యక్ష పదవిని నిర్వహించడానికి తగిన సమర్థులెవరూ ఇక లేనందున తన సంకల్పాన్ని మార్చుకోవలసినదిగా చైనా రాజకీయ నాయకులు ఆయనను కోరారు.

"తాను చేసిన గొప్పతప్పు"

గత కొంది వారాలలోను ఉత్తర, మధ్య చైనాలలో కమ్యూనిస్టులు సాధించిన విజయాల ఘూలంగా జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ విషమ పరిస్థితిలో పడ్డాడు.

"గత 10 సంవత్సరాలలోను నేను ఎన్నో తప్పులు చేశాను. అయితే, జపాన్‌తో యుద్ధం జరిగినపుడు కమ్యూనిస్టుల పట్ల సద్భావం చూపడమే వాటిలో గొప్పతప్పు." అని ఆయన అన్నాడు.

కొత్త అధ్యక్షుడు

కొత్త అధ్యక్షుడని పేర్కొన బడుతున్న జనరల్ లీటీ సుంగ్‌జన్ చైనా ఉపాధ్యక్షుడు ... సంస్కరణలను అమలు జరిపితే అంతర్యుద్ధం విరివిపోవడమే గాక పరిపాలన అతి విశిష్టంగా జరగగలదని జనరల్ లీటీ సుంగ్‌జన్ వాదం.

ఇతడు రైతుబిడ్డ. పేదరైతుల కడగండ్లను తీన్నరు విస్మరించని నాయకుడు.

1938 లో నాన్‌కింగ్ పతనానికి పిమ్మట దక్షిణ షాంటుంగ్ రాష్ట్రంగుండా చొరబడిన రెండు జపనీస్ సైన్యాలను చెండాడి చైనాకు తొలిసారిగా ముఖ్యమైన విజయాన్ని సమకూర్చిన యోధుడు.

ఈ విజయమే "టియాంగ్ తైఱుంగ్" అనే ముద్దుపేరును జనరల్ లీటీ సుంగ్ జన్‌కు తెచ్చి పెట్టింది.

టియాంగ్ తైఱుంగ్ పేరు చెబితే తూతాలు కూడా పారిపోతాయని చైనీస్ ఇతిహాసాలు చెబుతాయి. తైఱుంగ్ చైనా ఇతిహాసాలలోని ఒక గొప్ప రాక్షసుడు.

మదాంచాంగ్ అభిప్రాయం

ఇంకా తెలియలేదట

వాషింగ్టన్, డిశెంబర్ 14—

వాషింగ్టన్‌కు దగ్గరలోనే వున్న అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ జార్జి మార్షల్ స్వస్థలంలో మదాంచాంగ్‌కై-షేక్‌ను కలుసుకొని, భర్త రాజీనామావార్తను గురించి ప్రశ్నించడానికి పత్రికా విలేఖరులు చేసిన యత్నాలు నెరవేరలేదు.

ఈ రాజీనామా విషయం ఆమెకు తెలిసిందనీ, నాన్‌కింగ్‌లోని ప్రభుత్వాధికారులతో సంప్రదిస్తున్నదనీ ఒక చైనీస్ రాయబార కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

ఇతర వివరాలను చెప్పడానికి ఇతడు నిరాకరించాడు.

నాన్‌కింగ్‌కు సన్ ఫో రాక

కొత్త చైనీస్ ప్రధాని డాక్టర్ సన్ ఫో నేడు నాన్‌కింగ్‌కు వస్తాడని అనుకొంటున్నారు.

కోమింగ్‌టాంగ్ పార్టీలోని ముగ్గురు ప్రముఖ మితవాదులు జనరల్ చాంగ్‌చున్, డాక్టర్ వాంగ్ వెన్-హో, జనరల్ చాంగ్ చి-చున్ తన అండదండలలో నిలబడడానికి వాగ్దానం చేశారని డాక్టర్ సన్‌ఫో అన్నాడు.

ఈ ముగ్గురుకూడా కమ్యూనిస్టులతో రాజీమార్గాను ప్రోత్సహిస్తున్నవారే.

నెదర్లెండ్సు ఈస్ట్ ఇండీస్

ఆస్ట్రేలియా స్వతంత్ర రాజ్యంగా గుర్తించడంలేదట

బ్రిస్బేన్, డిసెంబర్ 13—

ఆస్ట్రేలియా ప్రభుత్వం డచ్ ఈస్ట్ ఇండీస్‌ను న్యాయశాస్త్రప్రకారం స్వతంత్రరాజ్యంగా గుర్తించడంలేదని, దానిని నెదర్లెండ్ రాజ్యంలో ఒక అంతర్భాగంగా మాత్రమే గుర్తిస్తున్నదని ఆస్ట్రేలియా ప్రధాన న్యాయమూర్తి జె. కె. ఫ్లేష్ ఒక క్వీన్స్‌లాండ్ న్యాయస్థానానికి స్పష్టీకరించాడు.

మిస్టర్ ఎవోల్ట్ వాన్ హెనింజన్ అనే అతను డచ్ ఈస్ట్ ఇండీస్‌పై తెచ్చిన వ్యాజ్యం సందర్భంలో ఈ న్యాయస్థానం ఆస్ట్రేలియా ప్రభుత్వాన్ని పై సమాచారం అడిగింది.

చైనా: పాత రాజధాని నగరం పీపింగ్‌పై నాలుగు దిక్కులనుంచి కమ్యూనిస్టుసేనల ముట్టడి

నగరానికి అయిదుమైళ్లలోని విమానాశ్రయం ఆక్రమణ

మధ్యచైనాలో చక్రబంధాన్ని ఛేదించుకొని తమ దళాలు బయటపడ్డట్లు మార్షల్ చాంగ్‌కై-షేక్ ప్రభుత్వవర్గాల ప్రకటన

నాన్‌కింగ్, డిశెంబర్ 15—

కమ్యూనిస్టు సైన్యాలు జనరల్ లిన్‌పియావో నాయకత్వాన నాలుగు దిశలనుంచి విజృంభించి పురోగమిస్తూ, చైనా పాత రాజధానినగరం పీపింగ్‌కు నాలుగు మైళ్ల దూరంలో చేరుకొనడంతో నగరంలోని ప్రభుత్వ సైనికదళాలు ముట్టడిని ఎదుర్కొనడానికి సిద్ధపడ్డాయి.

కమ్యూనిస్టు బలాలు పీపింగ్‌కు అయిదుమైళ్ల దూరంలో పశ్చిమ ఉవార్లలోని నాన్యుంగ్ విమానాశ్రయాన్ని పట్టుకొన్నాయి.

ప్రభుత్వ సైనికులు నగరద్వారాల వద్ద ... మెషీన్‌గన్లను అమర్చి బందోబస్తు చేశారు. నగరం పశ్చిమ శివార్లలోని విశ్వవిద్యాలయాలు—అమెరికన్ యాజమాన్యంలోని విద్యాలయంతోసహా ఖాళీచేశాయి. నగరంలో కర్ఫ్యూ ప్రకటించబడ్డది.

ఉత్తర చైనాలోని ప్రభుత్వ సేనాని జనరల్ ఫుటిసోయీ పీపింగ్ ప్రజలకు విజ్ఞాపనచేస్తూ, ధైర్యంగా సహనంగా వుండవలసిందని కోరాడు. నగరంలో ప్రజలకు కావలసిన ఆహారం, బొగ్గు పెక్కుమాసాలకు చాలినంత కలవన్నాడు.

జనరల్ ఫుటిసోయీ తన ప్రధాన కార్యాలయాన్ని పశ్చిమ శివార్లనుంచి, నగరంలోనికి మార్చుకొన్నాడు.

ప్రజలను శాంతంగా వుండవలసిందనీ, కమ్యూనిస్టులు వ్యాపింపచేస్తున్న వదంతులను నమ్మవలదనీ జనరల్ చెన్‌చాంగ్ (పీపింగ్ సేనాని) ప్రజలకు విజ్ఞాపన చేశాడు.

యుద్ధం అప్పుడే ముగిసిందనే ఒక వదంతి వ్యాపించింది.

నగరంలో పెక్కుచోట్ల తాత్కాలికంగా ఆసుపత్రులు, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చెయ్యబడ్డాయి.

జనరల్ ఫుటిసోయీ ప్రధాన కార్యాలయ ప్రతినిధి నేడు ఒక ప్రకటన చేస్తూ, ప్రభుత్వ సైనికులకు పరిస్థితి అకస్మాత్తుగా అతిక్లిష్టంగా పరిణమించిందని అంగీకరించాడు.

పీపింగ్, టీన్‌ట్సిన్ నగరాలను తుది సైనికుడు నేల కొరిగేవరకు కాపాడుకొనడానికి కృతనిశ్చయులమై వున్నామనికూడా ఈ ప్రతినిధి అన్నాడు.

పీపింగ్, టీన్‌ట్సిన్‌లకు మధ్యస్థంగా రైలుమార్గంలోవున్న హాన్‌ఫెంగ్‌దగ్గర రేగిన అల్లరుల ఫలితంగా, రెండు నగరాలమధ్య సంబంధం తెగిపోయింది. ఈ అల్లరులకు ఎవరుకారకులో తెలియలేదు.

గత 24 గంటలలోను పీపింగ్‌నుంచి ఒక రైలైనా బయలుదేరలేదు.

టీన్‌ట్సిన్‌కు పోగోరిన ప్రయాణీకులతో రైలుస్టేషన్ క్రిక్కిరిసిపోయిందని, అక్కడ నుంచి వచ్చిన టెలిఫోన్‌వార్తలు తెలుపుతున్నాయి.

పీపింగ్ పశ్చిమ శివార్లలోని పాపావోషాన్ ప్రాంతంలో, మార్కోపోలో వంతెనకు చేరువగా యుద్ధం ప్రజ్వరిల్లుతూవుంది.

1937 లో చైనా, జపాన్‌ల మధ్య తొలిసంఘర్షణ జరిగింది, ఈ మార్కోపోలో వంతెన దగ్గరనే.

టీన్‌ట్సిన్‌కు 42 మైళ్లలో కమ్యూనిస్టులు

తాంగ్‌షాన్‌కు, తంబుహార్బరుకు మధ్యనున్న లూతాయ్‌వి లియాంగ్ సియాంగ్, చాంగ్‌సింట్‌యాన్‌లను ప్రభుత్వసేనలు ఖాళీచేసినవని టీన్‌ట్సిన్ నుంచివచ్చిన తాజా వార్తలు తెలుపుతున్నవి.

కమ్యూనిస్టులు ప్రభుత్వ సైన్యాలను వెనుకతట్టున, టీన్‌ట్సిన్‌కు 42 మైళ్ళదూరంలోని చాటింగ్ దగ్గర ప్రత్యక్షమైనవని, టీన్‌ట్సిన్‌ను తంకుతో సంబంధం లేకుండా వేరుచెయ్యడానికి చువాంగ్ లియోన్‌చెన్‌పై ముట్టడి జరుపుతున్నవని కూడా ఈ వర్తమానాలు సూచిస్తున్నవి.

టీన్‌ట్సిన్‌కు 45 మైళ్ళ దూరంలోని హాంకు దగ్గర వున్న ప్రధాన కార్యాలయాన్ని కూడా ప్రభుత్వ సైనిక దళాలు ఖాళీ చేస్తాయనుకొంటున్నారు. దీనిలో ఉత్తర చైనాలో ప్రభుత్వ సేనల అధీనంలో వుండగల భూభాగం చాలా మట్టుకు పరిమితమైపోయింది.

పీపింగ్‌నుంచి టీన్‌ట్సిన్‌గుండా తంకు వర్కు సన్నని ఒక పుంత మాత్రమే ప్రభుత్వ సేనలకు మిగులుతుంది.

కైలన్ బొగ్గుగనుల ప్రాంతాన్ని కమ్యూనిస్టు దళాలు ఆక్రమించుకొన్నాయి.

కైలన్ ప్రాంతంలోని తాంగ్‌షాన్‌నుంచి శరణార్థులతోను, ప్రభుత్వోద్యోగులతోను నిండిన ఎనిమిది రైళ్ళు టీన్‌ట్సిన్‌కు వచ్చాయి.

బొగ్గుగనుల కేంద్రం తాంగ్‌షాన్ కమ్యూనిస్టుల కైవశమైనప్పటికీ సినో-బ్రిటిష్ కైలన్ మైనింగ్ కంపెనీ యథాప్రకారం పనిచేస్తున్నదని ప్రభుత్వవర్గాలనుంచి వస్తున్నవార్తలు తెలుపుతున్నాయి.

లూతాయ్ దగ్గర నిన్న రెండు మిలిటరీ రైళ్ళు ఢీకొన్నాయట.

ప్రభుత్వ కమ్యూనిస్టు పక్షాలతో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడిందనేవార్తలు నేడు టీన్‌ట్సిన్‌లో వ్యాపించడంతో అక్కడి ధరలు నాలుగింట ఒకవంతు తగ్గాయి.

మధ్యచైనాలో ప్రభుత్వసైన్యాల విజయాలు

... నాన్‌కింగ్ ... 100 మైళ్ళ దూరాన కమ్యూనిస్టుల చక్రబంధంలో చిక్కుకొన్న రెండు ప్రభుత్వ ... దళం దానిని భేదించుకొని ... పడి, మరొకదళం సహాయానికి ... ఈ దళం ... 12వ సైన్యానికి ... దాపికే చేరుతున్నది.

యవహారవ సైన్యదళంకూడా ... ముడిన కమ్యూనిస్టులనుంచి బయటపడి 12వ సైన్యానికి తోడ్పడటంకోసం యాంగ్సీదిశగా పురోగమిస్తున్నట్లు తెలుస్తున్నది.

యాంగ్సీనదికి ఉత్తరంగా పైకుప్రాంతాలను కమ్యూనిస్టులు ఆక్రమించుకొనడంతో, ... రంగంలో గ్రాంట్ కెనాల్‌దగ్గర జరుగుతూవున్న పోరాటం దక్షిణదిశగా వ్యాపించింది.

నాన్‌కింగ్‌కు వాయవ్యాన 80 మైళ్ళ దూరంలోనికి కియాన్స్యెన్‌దగ్గర యాంగ్సీనది, కమ్యూనిస్టులకు చెందిన అనేక నావలు ముంచివేయబడినవని చైనీస్ నౌకాశాఖ ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

అమెరికాకు చైనా పార్లమెంటు విజ్ఞాపన

వాషింగ్టన్, డిశెంబర్ 14—

చైనా పార్లమెంటువారు అమెరికన్ కాంగ్రెస్‌కు సూటిగా విజ్ఞాపనచేస్తూ, కమ్యూనిస్టులపై విజయ సాధనకు సహాయం చెయ్యవలసిందని కోరారని తెలుస్తున్నది.

యురేనియం గనులు

ఆస్ట్రేలియాలో కనిపించినవట

అడిలైడ్, డిశెంబర్ 13—

దక్షిణ ఆస్ట్రేలియాలోని డెనిసన్ కొండలలో యురేనియం గనులు కనిపించినవనీ, యాటంబాంబుల నిర్మాణానికి పనికివచ్చే ఈ లోహం విశేషంగా లభించగలదనీ ఆస్ట్రేలియన్ గనుల శాఖా కార్యాలయంవారు ప్రకటించారు.

హేగ్, డిశెంబర్ 13—

అమెరికానుంచి ఇండొనీసియాకు తిరిగి వెళుతూ ఇండొనీసియన్ ఆర్థికమంత్రి మరామిస్ ఇండొనీసియానుంచి రబ్బరు మున్నగు ముడివస్తువులను పంపించి వాటికి బదులు అమెరికన్ వస్తువులను తెప్పించుకొనే పద్ధతిని ఇండొనీసియా ఒక అమెరికన్ కంపెనీతో ఒడంబడిక చేసుకొన్నటు పారిస్‌లో ప్రకటించాడని ఇక్కడి డచ్ పత్రికలలో ప్రకటించబడింది.

'మేము చాంగ్‌ను ఒత్తిడి పెట్టలేదు'

అమెరికన్ విదేశాంగశాఖ ప్రకటన

వాషింగ్టన్, డిశెంబర్ 14—

చైనాలో ప్రభుత్వ, కమ్యూనిస్టు పక్షాలతో మిశ్రమ ప్రభుత్వస్థాపన జరగవలెనని చాంగ్‌కై-షేక్ ప్రభుత్వాన్ని తాము ఒత్తిడి పెడుతున్నట్లు వ్యాపిస్తున్నవార్తలు నిరాధారమైనవని అమెరికన్ ప్రభుత్వ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

చైనాలో ప్రభుత్వ కమ్యూనిస్టు పక్షాల మిశ్రమ ప్రభుత్వం ఏర్పడేపక్షంలో మార్షల్‌ప్రణాళిక క్రింద చైనాకు అమెరికా సహాయం కొనసాగగలదని అమెరికా ఆర్థిక సహకారసంఘ వ్యవహర్త నిన్న చేసిన సూచన కేవలం వాదంకోసం అడిగిన ప్రశ్నలకు చెప్పిన సమాధానంగా మటుకే భావించాలనీ, అట్టి అభిప్రాయాలపై విదేశాంగ శాఖ వ్యాఖ్యానించబోదనీ, విదేశాంగ కార్యాలయ ప్రతినిధి మిస్టర్ మైకేల్ మెక్ డెర్మాట్ అన్నాడు.

హాఫ్‌మన్ ప్రకటనపట్ల విదేశాంగ శాఖవారి అభిప్రాయ మేమని ప్రశ్నించగా మిస్టర్ మెక్ డెర్మాట్ ఈ విధంగా అన్నాడు.

మిస్టర్ హాఫ్‌మన్ ఒక్కవిషయంలో అతినిష్కర్షగా సమాధానం చెప్పాడనే నేను భావిస్తున్నాను. చైనాకు అమెరికా సహాయం—ముఖ్యంగా ఆర్థిక సహాయం—చైనీస్ ప్రజలకు సహాయం కొనసాగగలదనే ఆయన సూచించాడు. అమెరికా సహాయానికి లక్ష్యం చైనీస్ ప్రజలు.

"విలేఖరులు రకరకాల ప్రశ్నలు వేశారు. కొన్ని వాదం పెంచడానికి అడిగారు. మొత్తంమీద చైనీస్ ప్రజలకు అందజేయదగు సహాయాన్ని గురించే ఆయన తన అభిప్రాయం వివరించాడు. ఏమైనా రాజకీయవిషయాలు తనకు సంబంధించవనికూడా మిస్టర్ హాఫ్‌మన్ స్పష్టీకరించాడు."

చాంగ్ కై-షేక్ ప్రభుత్వాన్నిగాని, వాషింగ్టన్‌లో ప్రభుత్వాధికారులు మదాం చాంగ్‌కై-షేక్‌నుగాని మిశ్రమ ప్రభుత్వస్థాపన విషయమై ఒత్తిడి పెడుతున్నారా అని ప్రశ్నించగా, ఈ ప్రతినిధి ఇలా అన్నాడు:

"నాన్‌కింగ్‌లోని మా ఉద్యోగులు చాంగ్ కై-షేక్ ప్రభుత్వాన్ని ఏ విధంగాను ఒత్తిడి పెట్టలేదనే నేను నమ్ముతున్నాను.

"ఇక మదాం చాంగ్ కై-షేక్ ఏమి కోరినదీ ఆమెకు ఏమి జవాబు ఇవ్వబడినదీ నాకు తెలియదు."

సర్వోదయ వస్తుప్రదర్శనం

"ప్రజాకోటికి జీవనవృత్తి మార్గంచూపే అమృతబిందువు"

—ఆచార్య వినోబా భావే

గాంధినగర్, డిశెంబర్ 14—

"ఇండియావంటి సువిశాలమైన దేశంలో ఈ సర్వోదయ వస్తుప్రదర్శనం మహాసముద్రంలో జలబిందువు రీతిగావున్నది. అయినా, ఇది సాధారణ జలబిందువు కాదు. ఇది "అమృత బిందువు" ఇది ఇరవై లక్షలమంది గ్రామస్థులకు జీవనోపాధికి దారి చూపుతుంది. కాంగ్రెస్ లక్ష్యసిద్ధికి ఇది సరియైన మార్గాన్ని కనపరుస్తుంది" అని ఆచార్య వినోబాభావే, గాంధీనగర్‌లో "సర్వోదయ వస్తుప్రదర్శన"ను నేటి సాయంకాలం ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించాడు.

ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి శ్రీ శ్రీకృష్ణదాస్ జాజూ (అఖిలభారత చరఖాసంఘాధ్యక్షుడు) అధ్యక్షత వహించాడు.

ఆచార్య వినోబాభావే ఇంకా ఇలా అన్నాడు: "వస్తుప్రదర్శనలు ఏర్పాటు చేయడం నాకు నమ్మకంలేదు. కాని, ఈ సర్వోదయ వస్తుప్రదర్శనం జాతిమతవర్గ విచక్షణలుగాని, ధనికులు, పేదలు అనే విచక్షణగాని లేకుండా ఎల్లరికి విముక్తి మార్గం కనపరుస్తున్నది గనుక, ఇది నన్ను ఆకర్షించింది."

ఇండియా వివిధ ప్రాంతాలనుంచి కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమ ప్రచారకులు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయడానికి ఇక్కడికి వచ్చారు. వారిలో దాదాపు 100 మంది సేవాగ్రామంనుంచి వచ్చిన వారు. ఈ ప్రదర్శనను దర్శించనున్న పలకొలది సోదరప్రజలు, నిర్మాణ కార్యక్రమం సందర్భంలో తమ అనుభవాలను పురస్కరించుకుని తోడ్పడడం తమ విధిగా భావించుకుని, ఈ వస్తుప్రదర్శనను ఏర్పాటుచేసివున్నారు.

ఈ వస్తు ప్రదర్శనం గాంధినగర్‌లో ప్రధాన ద్వారానికి చేరువగా వున్నది. జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో ఇదే ముఖ్యమైన ఆకర్షణగా నున్నది. ఈ వస్తుప్రదర్శనాన్ని ఏర్పాటు చేసిన వారి లక్ష్యాలను విశదపరుస్తూ ఆచార్య వినోబాభావే ఇలా అన్నాడు:

సర్వోదయ సమాజంవారి లక్ష్యాలు

"స్వతంత్ర ఇండియాలో సాంఘిక వ్యవస్థ ఏవిధంగా వుండాలో నిరూపించడమే సర్వోదయ సమాజంవారి ముఖ్యోద్దేశం. సంఘం మొత్తాన్ని వృద్ధిలోకి తీసుకురావడానికి తోడ్పడే లక్ష్యాలకు భంగకరంగా పరిణమిల్లే పరిశ్రమలను ప్రోత్సహించకూడదు. ఇటీ సంఘక్షేమానికి అనర్థకరంగా పరిణమిల్లే విధానాలను ప్రభుత్వం అవలంబించకూడదని హెచ్చరిస్తున్నాను. కాంగ్రెస్ వాదులు క్రమక్రమంగా ప్రజలవిశ్వాసాన్ని కోల్పోతున్నారు. కాబట్టి వారు గాంధిమహాత్ముడు ఉపదేశించిన లక్ష్యాలకు అనుగుణంగా నడుచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"దేశప్రజలకు స్వయంసహాయశక్తిని అలవరచడమే సర్వోదయ సమాజంవారి లక్ష్యం. దీనికి సాధనభూతమయే మార్గాలను నిరూపించడానికి ఈ వస్తుప్రదర్శనం ఏర్పాటు చేయబడినది. ఇండియాలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చి, రెండు నెలలుగా ఈ వస్తుప్రదర్శనను ఏర్పాటు చేసిన ప్రచారకులను అభినందిస్తున్నాను.

"కొన్ని నెలల క్రిందట గ్రామోద్యోగ్యానుభూతి గలిగి పాటుపడుతున్న సంఘాల ప్రతినిధుల వర్ధాలో సమావేశమై, నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరపడం నిమిత్తం, దేశంలో వివిధ ప్రాంతాలకు ప్రచారకవర్గాలను పంపడానికి నిశ్చయించుకున్నారు కాని, ప్రచారకులు హెచ్చుమంది ఈ ప్రదర్శన ఏర్పాటుకు ఇంతకాలం కృషి చేయవలసివచ్చింది కాబట్టి, వారు పై నిర్ణయాన్ని అమలు జరపడానికి వీలులేకపోయింది. ఇక్కడి అనుభవాన్ని పురస్కరించుకుని, వారు సమష్టి యత్నం, సమష్టి సమాలోచనల మూలంగా దేశానికి ఇతోధికంగా సేవ చేయగలుగుతారని ఆశిస్తున్నాను.

"ఈ వస్తుప్రదర్శనంద్వారా దేశ ప్రజలకు కొన్ని లక్ష్యాలను మేము తెలియజేయనున్నాము. ఈ వస్తుప్రదర్శనను ఏర్పాటు చేసినవారు, పదవీ వ్యామోహానికి గురియై, ఉన్నత లక్ష్యాన్ని విడనాడరాదు. అధికారాన్ని హస్తగతం చేసుకున్నంత మాత్రాన, ప్రకాశించలేని ... ప్రచారం చేసుకోరాదు.

కాంగ్రెస్ వాదులు ... త్యాగశీలతను కోల్పోయినందుకు విచారిస్తున్నాను. కాంగ్రెస్ వాదులలో త్యాగబుద్ధి ... ఉత్సాహం ఎంతమాత్రం ... కాంగ్రెస్ వాదులు ... పాటించడంలేదు. పదవీ వ్యామోహం, అసూయ ఎల్లెడలా మెండుగా కనిపిస్తున్నది.

"కాంగ్రెస్‌ను విమర్శించాలనే ఉద్దేశంతో నేనిట్టి అభిప్రాయాలను ప్రకటించడంలేదు. నా మనస్సులోని ఆవేదన వెల్లడిచేయడానికే ఇలా ప్రసంగించవలసివచ్చింది.

"ప్రజానీకానికి స్వరాజ్యం రావాలనే గాంధీజీ కోరాడు; కాని, ఆయన రాజకీయం కోరలేదు. ప్రతి కుటుంబంలోను, ప్రతి పౌరుని హృదయసీమలోను ప్రేమ, సౌజన్యాలను పాదుకొల్పగలిగిననాడే వాస్తవమైన స్వరాజ్యం లభించినట్లౌతుంది. అట్టి నిజమైన స్వరాజ్యం ఇంకా మనకు కనుమరుగునవున్నది. ఈ స్వరాజ్యాన్ని సాధించడానికి మనం ఇంకా ఎంతో కష్టపడి కృషి చేయాలి."

వస్తుప్రదర్శనంలో శాఖలు

ఈ వస్తుప్రదర్శనం మానవజీవిత రంగంలో వివిధ అంశాలకు సంబంధించిన శాఖలుగా విభజించబడినది. దీనిఏర్పాటు సందర్భంలో సర్వోదయ సమాజానికి, కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాలు తోడ్పడినవి. ఈ వస్తుప్రదర్శనను చూడగా 'గ్రామోద్యోగ ... ' ... వానిలో గ్రామపరిశ్రమలలో ... అమ్ముతారు.

శ్రీ శ్రీకృష్ణదాస్ జాజూ (ప్రదర్శన సంఘాధ్యక్షుడు) ఆచార్య వినోబాభావేను ఈ వస్తుప్రదర్శనకు ప్రారంభోత్సవం చేయవలసిందని కోరుతూ ఇలా అన్నాడు:

"గ్రామస్థుల సంక్షేమాన్నే మేము దృష్టిలో

ఉండుకుని ఈ వస్తుప్రదర్శనను ఏర్పాటుచేసివున్నాము. ప్రభుత్వం ఎంత కృషి జరిపినప్పటికీ, దానికి ప్రజల ప్రోద్బలం లేనినాడు ఎంతకాలం నిలుస్తుంది? ఇండియాకు రాజకీయ స్వాతంత్ర్యం ఇంకా సంపాదితంకాలేదు. ఇండియా ఇప్పటికీ ఆర్థిక, సాంఘిక రంగాలలో స్వాతంత్ర్య సాధనకు కృషి చేయవలసివున్నది."

"గాంధీజీ నాయకత్వంక్రింద మనం నేర్చుకున్న లక్ష్యాలను ఎంతవరకు దృఢనిశ్చయంతో మనం అమలుజరుపుతున్నాము? మన ఆశయ సిద్ధికి అనేక ప్రతిబంధకాలు కలగవచ్చు కాని, ఈ లక్ష్యాలవల్ల దృఢవిశ్వాసం కలవారు, ఇట్టి ప్రతిబంధకాలను లెక్కచేయక, ఆశయసిద్ధికై యావచ్ఛక్తిని వినియోగిస్తారు. ఈ వస్తుప్రదర్శన అట్టి ఆశయసిద్ధికి దారితీయగలదని ఆశిస్తున్నాను."

హింసీ ప్రతికూల ఉద్యమం సందర్భంలో జార్జిటౌన్‌లోని హిందూ థియలాజికల్ హైస్కూలు ముందు మంగళవారం వుదయం పికెటింగ్ జరిగింది.

పాలస్తీనా: ఆరబ్ రాజుల మధ్య అతి తీవ్రవిభేదాలు

ట్రాన్స్‌జోర్డాన్ రాజు చర్యపై చర్చకు ఆరబ్ లీగ్ సమావేశమై గాజా ప్రభుత్వానికి తప్ప మరెవరికీ పాలస్తీనా పాలించే అధికారంలేదని తీర్మానిస్తుందట

కైరో, డిశెంబర్ 15—

పాలస్తీనాలోని ఆరబ్ ప్రాంతాలను ట్రాన్స్‌జోర్డాన్‌తో ఏకం చెయ్యాలన్న ప్రతిపాదనను ట్రాన్స్‌జోర్డాన్ పార్లమెంటు ఆమోదించడంతో ఉత్పన్నమైన పరిస్థితిని గురించి యోచించడం కోసం ఆరబ్ లీగ్ కౌన్సిల్ త్వరలోనే ఈజిప్టులో సమావేశం కాగలదనుకొంటున్నారు.

మిత్రరాజ్యసమితి నియమించిన రాజీ సంఘం పట్ల తాము అనుసరించదగు పై ఖరినికూడా లీగ్ కౌన్సిల్ పరిశీలిస్తుంది.

ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా విధానాన్ని లీగ్ కౌన్సిల్ తీవ్రంగా ఖండించడమేగాక, పాలస్తీనాను అధికారం ఒక్క గాజాప్రభుత్వానికే కలదని నిర్ణయిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించవచ్చునని పరిశీలకులు అంటున్నారు.

జెరికోలో జరిగిన ఆరబ్ కాంగ్రెస్‌కు ప్రతినిధులు పోలేదని ఈజిప్టు, సిరియాలు ప్రకటించాయి. ఆరబ్ రాజ్యాల సమిష్టి నిర్ణయానికి భిన్నంగా పాలస్తీనా విషయంలో ఎట్టి చర్యను తీసుకోరాదని హెచ్చరిస్తూ ఒక సందేశాన్ని పంపాయి.

ఇతర ఆరబ్ రాజ్యాల ఆమోదం లేకుండా అబ్దుల్లా పాలస్తీనా ట్రాన్స్‌జోర్డాన్ యూనియన్‌కు రాజుగా ప్రకటించుకోరాదని ఈజిప్టు విదేశాంగ మంత్రి నిన్నరాత్రి ఒక ప్రకటన చేశాడు.

అబ్దుల్లాతో ఒడంబడికకు ఇజ్రాయల్ యత్నం

ట్రాన్స్‌జోర్డాన్‌తో శాంతి సంభాషణలు ప్రారంభించడానికి ఇజ్రాయల్ ప్రభుత్వం చేస్తున్న యత్నాలు ఫలస్వరూపం పొందుతున్నవని, అప్పుడే సంప్రతింపులకు నాందీప్రస్తావన జరిగిందని నిన్నరాత్రి టెల్‌అవీవ్‌లో ఒక ఇజ్రాయల్ ప్రతినిధి అన్నాడు.

అబ్దుల్లా రాజుతో ఒడంబడిక కుదరడం తప్ప ... ఇజ్రాయల్ ప్రభుత్వం ...

... అబ్దుల్లా ... వార్తలను ... ఖండించినది.

ఇజ్రాయల్‌తో రాజు శాంతిసంభాషణలు జరపడంపట్ల ఆరబ్ లీగ్ పైఖరి ఏ విధంగా వుండగలదో అనే ట్రాన్స్‌జోర్డాన్ రాజు శంకిస్తున్నట్లు కనిపిస్తుందని పరిశీలకులు అంటున్నారు.

శాంతి ఒడంబడికకు చర్చల ప్రారంభం

టెల్‌అవీవ్, డిశెంబర్ 13—

భద్రతాసంఘం నవంబర్ 16వ తేదీని ప్రకటించిన తీర్మానానికి అనుగుణంగా ప్రస్తుతపు యుద్ధవిరమణ సంధిస్థానే శాశ్వత ఒడంబడికను సాధించడం సందర్భాన జనరల్ రైలీ నాలుగు యత్నాలను చేస్తున్నట్లు తెలుస్తున్నది.

నెగెవ్ నెగెవ్, తుల్కారం ప్రాంతంలో యుద్ధవిరమణ సంభాషణల ప్రారంభానికి ఇజ్రాయల్, ఇరాక్ లియజాన్ ఉద్యోగులను సమావేశపరచడానికి జనరల్ రైలీ యత్నం ... ఈ చర్చలకు ఆమోదించినట్లు ఇరాక్ ప్రభుత్వం ప్రకటించేవరకు సమావేశాన్ని వాయిదా వెయ్యవలసినదిగా ఇరాక్ ఉద్యోగులు కోరారని తెలుస్తున్నది.

మాజీ జాపనీస్ నౌకాదళాధ్యక్షులకు జెయిలు శిక్షలు

హిరోహిటో దగ్గరబంధువుకు 20 సంవత్సరాలు

టోకియో, డిశెంబర్ 14—

హిరోహిటో చక్రవర్తికి దగ్గరబంధువు ప్రెస్ అడ్మిరల్ తెయిహిసా కొమాట్సుతో సహా మరి ముగ్గురు మాజీ జాపనీస్ నౌకాదళాధ్యక్షులకు నిన్న దీర్ఘకాలం జెయిలుశిక్షలు విధించబడ్డాయి.

మిత్రరాజ్యాల నౌకలను జాపనీస్ ... విధ్వంసం చెయ్యగా, సముద్రంలోపడి ... మిత్రరాజ్య సైనికులను ... పేరందుకు ... నేరమారోపించబడింది.

కొమాట్సుకు, మరొక అడ్మిరల్ ... 20 సంవత్సరాల శిక్ష విధించబడ్డది. ఒకనికి 10 సంవత్సరాలు, మరొకనికి 8 సంవత్సరాలు విధించబడింది.

రైల్వే పనివారి జీతాల హెచ్చింపు: పే కమిషన్‌వారి నివేదికపై ఇండియా ప్రభుత్వ నిర్ణయం

1946 తో కంటె 2,30,00,000 రూపాయల మేరకు సాలీనా వ్యయం పెరగనున్నదట

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

రైళ్లలో పనిచేస్తున్న కార్మికుల జీతబత్తెములకు సంబంధించినంతవరకు కేంద్ర వేతన నిర్ణాయకసంఘం (సెంట్రల్ పే కమిషన్) చేసిన తాత్కాలిక సూచనలను ఆమోదిస్తూ, ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయాల ఫలితంగా రైల్వేల సాలీనా వ్యయం 1946 లో కంటె కోటి, 33 లక్షల రూపాయలవరకు పెరగగలదని తెలుస్తున్నది.

1946 లో రైల్వేలకు అగు మొత్తం వ్యయం కంటె అదనంగా 2 1/8 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందనికూడా కేంద్ర ప్రభుత్వం నేడు చేసిన ప్రకటనలో వివరణ జరిగింది.

రైళ్లను నడపడానికి ఇస్తున్న బత్తెములలో జీతాలుకూడా కలిసివున్నవని, కనక వేతనాల మార్పు విషయంలో, మొత్తంమీద ప్రతిఫలం ఎంత మరుతుందో పరిశీలించవలసివున్నదని కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సూచించింది. కనకనే రైళ్లను నడుపువారి వేతనాలకు కొన్ని ప్రధాన సూచనలు చేసింది. వీటిని ఆమోదిస్తూ, ఈ సూచనలను వెంటనే అమలువరచాలని రైల్వే బోర్డువారు ఒక ఏడాది కిందటనే ఉత్తరువులు జారీ చేశారు.

ఇప్పటికి అమలులోవున్న నిబంధనల ప్రకారం రైళ్లను నడపడానికి ఇచ్చే బత్తాలు ఇవ్వాలని, అయితే 1946లో ఒక్కొక్క కార్మికుడు సాలు సరిమాత్రం ఎంత సంపాదించాడో ఆమేరకు మాత్రమే ఇదివరకు చెల్లించాలని కూడా వేతన నిర్ణాయక సంఘంవారు తాత్కాలికంగా అప్పుడు సూచించారు. అదిగాక నిబంధనావళిలో మార్పులు చేసి బత్తాలు, వేతనాలలో మార్పులు జరగడానికి వీలుగా మధ్యవర్తి తీర్పుకు అనుగుణంగా పని గంటలలో మార్పు జరగాలని కూడా వారు సూచించారు.

ఈ తరగతి ఉద్యోగులకు సక్రమమైన వేతనాలు సూచించాలని కోరుతూ, క్రిందటి జూలై నెలలో రైల్వేబోర్డువారు ఒక అడ్‌హాక్ కమిటీని నియమించారు. గవర్నమెంటు రైల్వేలన్నింటిలోనూ, అమలు జరగడానికి తగిన నిబంధనలు, శాస్త్రీయమైన వేతన నిర్ణాయకపద్ధతులు సూచించాలనికూడా ఈ కమిటీవారిని కోరడం జరిగింది.

కమిటీ సూచనలప్రకారమేగాకుండా వేతనాల విషయంలోను బత్తెములనిర్ణయంలోనూ ప్రభుత్వం కొన్ని సముచితమైన మార్పులుచేస్తూ ఉత్తరువులు జారీ చేసింది. దీనివలన కమిటీచేసిన అంచనాల కంటె 50 లక్షల రూపాయలు అదనంగా వ్యయం కాగలదనికూడా నిర్ణయింపబడింది.

నూతన ప్రాతిపదికలు 1949 జనవరినుంచి అమలు జరుగుతవి. అయితే వేతనాలు గ్రేడుల సగ్గిరాల నిర్ణయాలకోసం, నేడు జారీచేయబడిన ఉత్తరువులు, 1947 జనవరి ఒకటవ తేదీనుంచి అనగా వేతన నిర్ణాయక సంఘం సూచనలను ఆమోదించినవాటినుంచి అమలు జరుపుతున్నట్లుగానే భావించబడుతుంది. రైళ్లను నడుపుతున్న వారికి బత్తాలు, వాటిని లెక్కకట్టడం మొదలగు పద్ధతులలో పూర్తి మార్పులు జరుగుతవి.

1931 అనంతరం కార్మికులుగా వున్నవారందరికి ఈ నూతన వేతనాలు ఇవ్వబడతవి. 1931 పూర్వంనుంచి వున్న వేతనాలను తీసుకొనేవారు ఇప్పుడువున్న వేతనాలతోనేవుంది. ఇప్పుడు వున్న నిబంధనల ప్రకారమే బత్తాలు తీసుకుంటారు.

మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లమీదవుండే డ్రైవర్లు గార్డులు "ఏ" గ్రేడుకు చెందుతారు. ప్యాసింజర్లు, మొదలగు వానిమీదవున్నవారు 'బి' గ్రేడ్‌కు చెందుతారు. మిగిలినవారంతా "సి" గ్రేడ్.

అడ్ హాక్ కమిటీ చేసిన సూచనల ప్రకారం ప్రభుత్వం ఆమోదించిన వేతనాలు, బత్తాలకు సంబంధించిన వివరాలు ఈ కాలం చివర చూపించబడినవి.

ఉండగంకలగరాదని, అందులోనూ సమ్మెచేస్తామని బెదరిస్తున్న రైల్వే కార్మికులకు ఈ విషయాన్ని ప్రజలందరూ స్పష్టంచేయాలి" అని ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె. సంతానం నేడు ఇండియా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

"ఆ బెదరింపులోవున్న ప్రమాదాన్ని ఇంకా ప్రజలు గ్రహించినట్లు కనిపించడంలేదు. ఆ బెదరింపులవల్ల ఫలితంలేదని నేను అనుకుంటున్నాను. సర్వత్రా సమ్మెజరగడంతో నేటి కార్మికోద్యమం విచ్ఛిన్నమయి, నేటి కార్మికనాయకత్వానికి నష్టంజరుగుతుంది కార్మికులకు నూతన దృక్పథం కలుగుతుంది.

"అయితే ఈ సమ్మె బెదరింపువలన మనం పరిష్కరించవలసిన అనేక సమస్యలు వున్నవి. రాజకీయ ప్రజాస్వామికం ప్రకారం ప్రభుత్వ యాజమాన్యంకింద పరిశ్రమలలో సమ్మె బెదరింపులకు అవకాశంలేదు. ఆ పరిశ్రమలపై ప్రజల నాయకత్వం, పార్లమెంటు కంట్రోలు వున్నది. కనక సమ్మె అనేది చట్టబద్ధమైన చర్య ఎలా అవుతుందో నాకు బోధపడకుండా వుంది.

"సమ్మెలు చేయాలని రైల్వే కార్మికులకు, తపాలా ఉద్యోగులకు, రేవు కార్మికులకు శ్రీ జయప్రకాశ్ చెబుతున్నారు. కాని దీనివలన తన పార్టీకి ఎంత ప్రమాదాన్ని కలగజేస్తున్నాడో జయప్రకాశ్ గ్రహించడంలేదు. ఒకవేళ ఆయన పార్టీ పరిపాలనకు వచ్చినప్పుడు, మరొకపార్టీ సమ్మె బెదరింపుచేస్తే ఆయన లొంగుతాడా? లేక ఆ ఆందోళనను అణచి వేస్తాడా? ఒకవేళ ప్రభుత్వం లొంగిపోతే, అది అసలు పరిపాలన చేయలేదు, ఆందోళనను అణచి వేయడానికి ప్రయత్నిస్తే, మరికొన్ని చిక్కులు సంభవిస్తవి."

"కనక ఇలాంటి సంకట స్థితి ఏర్పడానికి దేశం నేడు సిద్ధంగా లేదని నేను తలుస్తున్నాను, అదిగాక ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గురించి ఆలోచించి, దేశ ఆర్థిక పరిస్థితి విపరీత విపత్కర స్థితికిరాకుండాచూచుకోవలసిన అవసరం వుంది" అనికూడా ఈ సందర్భంలో శ్రీ సంతానం అన్నాడు.

"సమ్మె తగదని రైల్వే కార్మికులకు చెప్పండి"

ప్రజలకు మంత్రి శ్రీ సంతానం విజ్ఞప్తి

కలకత్తా, డిసెంబరు 13—

"దేశంలోని రవాణా సౌకర్యాలకు గాని మరే ఇతర ప్రజోపయోగకరమైన ఏర్పాట్లకుగాని

	వేతనాలు		100 మైళ్ళకు అలవెన్సులు	
	కమిటీ చేసిన సూచనలు	ప్రభుత్వం ఆమోదం పొందినవి	కమిటీ చేసిన సూచనలు	ప్రభుత్వం ఆమోదించినవి
డ్రైవర్లు				
"ఏ" గ్రేడ్	—220-15-310	260-15-350	3 8	4 0
"బి" ..	—150-10-250	160-10-300	3 4	3 12
"సి" ..	— 80-5-130 ఇ. బి.8-170	కమిటీ చేసిన సూచనలు	3 0	3 4
ఫైర్‌మన్				
"ఏ" గ్రేడ్	— 60- 3- 90	60- 5- 90	1 4	1 8
"బి" ..	— 50- 2- 60	కమిటీ చేసిన సూచనలు	1 0	1 2
"సి" ..	— 40- 1- 50	..	1 0	1 2
షంటర్స్				
"ఏ" గ్రేడ్	— 75- 5-105	..	2 0 (ఎనిమిది గంటల రోజు) ప్రకారం	కమిటీ చేసిన సూచనలు
"బి" ..	— 60- 2- 12 — 70 ఇ బి-2-12-85	..	1 8	2 0
గార్డ్సు				
"ఏ" ..	— 150-7-185-8-225	..	2 0	కమిటీ చేసిన సూచనలు
"బి" ..	— 100-5-125-6-155 ఇ. బి 6-185	..	1 2	..
"సి" ..	— 60-4-120 ఇ బి-5-170	..	1 8	..
బ్రేక్స్‌మన్				
"ఏ" గ్రేడ్	60-5/2-80	..	1 0	1 4
"బి"	40-1-50-2-60	..	1 0	0 1

ప్రాశ్చాత్య దేశాల మధ్య శాంతి

లండన్‌లో ఉద్యమం ప్రారంభం కాగలదట

లండన్, డిసెంబర్ 14—

"ప్రాశ్చాత్య దేశాల మధ్య శాంతి నెలకొనుగాక" అనే నినాదంతో ప్రజాస్వామ్య రక్షణ సంఘంవారి ఆధ్వర్యాన ఒక శాంతి ప్రచార ఉద్యమం ప్రారంభంకానున్నది.

ఈ ఉద్యమం ఆశయాలను వివరించే మానిఫెస్టోమీద మిస్టర్ జె. బి. ప్రీస్ట్లీ, మిస్టర్ కింగ్స్‌లీ మార్టిన్, అనేకమంది పార్లమెంటు లేబర్‌పార్టీ సభ్యులు సంతకాలు చేశారు.

రష్యా, పశ్చిమ దేశాలమధ్య జరుగుతున్న సంఘర్షణలకు, మన తత్వానికి చరిత్రకూ సంబంధించిన విభేదాలు అంతగా లేవని మానిఫెస్టోలో నొక్కివక్కాణించబడింది. యుద్ధం ముగిసిన వెంటనే స్టాలిన్, చర్చిల్, రూజ్వెల్టు ముగ్గురూ కలిసి ఒక ప్రకటనచేస్తూ, తమ దేశాల మధ్య గొప్ప విభేదాలు ఏమీ లేవని స్పష్టం చేశారు. ఆ ప్రకటననుచూస్తే ఉభయులమధ్య సంధి కుదరడం సాధ్యమేనని వీరు ఆ నివేదికలో వ్రాశారు.

హైదరాబాదులో నెహ్రూ కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 14—

ఈ నెల 24 వ తేదీని ఇక్కడికి రానున్న ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 25 వ తేదీ సాయంకాలం 4-15 కు ఫతేమైదానంలో జరిగే బహిరంగసభలో ప్రసంగిస్తాడు. ఆనాటి సాయంకాలం 8-0 కి దక్కన్ రేడియో నుంచి 15 నిమిషాలు ప్రసంగిస్తాడు. డిసెంబర్ 26 వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే సమావేశంలో పాల్గొంటాడు. విద్యార్థుల సమావేశంలోకూడా ప్రసంగిస్తాడు.

కలకత్తా, డిసెంబర్ 12—

ఎయిరో క్లబ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడైన పండిట్ నెహ్రూ డిసెంబర్ 29 వ తేదీన బెంగుళూరులో ఇండియన్ ఎయిరోనాటికల్ సొసైటీకి ప్రారంభోత్సవం జరపగలడని తెలుస్తున్నది.

సెంట్ జార్జికోటలో కమ్యూనిస్టుల ప్రదర్శన

ఐదుగురి అరెస్టు

మద్రాస్, డిసెంబర్ 15—

సెంట్‌జార్జికోటలో దాదాపు 15 మంది నేటి పుదయం ప్రవేశించ కమ్యూనిస్టు నాయకులను విడుదలచేయవలసిందిగా కోరుతూ ప్రదర్శన జరిపారు. వీరందరూ కమ్యూనిస్టులని తెలుస్తున్నది.

సెక్రటేరియట్ ఉద్యోగులతోపాటు వీరు కోటలో ప్రవేశించి ఒకచోట సమావేశమై, పతాకాలు ఎగురవేసి ఆపిమ్మట ప్రదర్శన జరిపినట్లు తెలుస్తున్నది. పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈ సందర్భంలో ఒక ప్రదర్శకుడు పోలీసు ఉద్యోగిపై ఎదురుతిరిగినట్లు తెలుస్తున్నది. అంతట పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. అనుమతి లేనిదే ఊరేగింపు జరపడం, దొమ్మి మున్నగు నేరాలు వారిపై మోపబడినవి.

మద్రాసు, డిసెంబర్ 15—

సెక్రటేరియట్ సందర్శించేవారు వరండాలలో తిరుగాడరాదని, రిసెప్షన్ ఆఫీసర్‌వద్దకు వెళ్ళి తమ పనులు చూడుకోవాలని సెక్రటేరియట్ గోడలపై నోటీసులు అంటించబడినవి.

మందు పుచ్చుకుని మంత్రి పదవి

టోకియో, డిసెంబర్ 14—

జపాను పార్లమెంటు బడ్జెట్ సమావేశంసాగుతుండగా హాలు బయట ఒక యువతిని ముద్దుపెట్టుకున్న ఆర్థికశాఖామంత్రి ససాకో ఇజుమియామా తన పదవికి స్వస్తి చెప్పవలసివచ్చింది. ఆమె పార్లమెంటులో సభ్యురాలు. పేరు మిస్ హాటోయి యూమిషీటా. ఆమెను ముద్దుపెట్టుకుంటూ "నిన్ను ప్రేమిస్తున్నాను. బడ్జెట్ బిల్లు ఏ గంగకలిస్తే నాకేమి?" అని అన్నాడట. మిస్ యూమిషీటా పార్లమెంటుకు ఈ విషయాన్ని గురించి ఫిర్యాదు చెయ్యగా సభ్యులు ఉద్రేకపూరితులై ఆర్థికశాఖామంత్రి వెంటనే రాజీనామా చేయాలని అరిచారు.

అమెరికాలో భూస్వామ్యం

సంస్కరణకై ట్రూమన్ యత్నం

వాషింగ్టన్, డిసెంబర్ 13—

ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు భూస్వామ్య విధానం సందర్భంగా మరొక చర్య తీసుకున్నాడు. ఇదే సమయంలో అమెరికన్ రాష్ట్రాలలోని 48 రాజధానీ నగరాలలో ఎలక్టరల్ కాలేజీ ప్రతినిధులు 1949-53 సంవత్సరాలకు ప్రెసిడెంట్‌ను ఎన్నుకోడానికి సమావేశమవుతున్నారు. వీరి వోట్లు జనవరి 6 వ తేదీన అమెరికన్ కాంగ్రెస్ ఉభయ సభల సమావేశంలో లెక్కించబడగలవు. ట్రూమన్‌కే మెజారిటీ రావడం తథ్యమైనప్పటికీ, టెక్నికల్‌గా ప్రెసిడెంట్ ఎన్నిక జనవరి 6 వ తేదీన జరగగలదు.

ఎలక్టరల్ కాలేజి సభ్యులు తమ యిష్టం వచ్చిన వానిని ప్రెసిడెంటుగా ఎన్నుకోవచ్చు. కాని, పార్టీవారు మెజారిటీలోవున్న పార్టీవారు తమ పార్టీ నామినేటు చేసినవానిని ఎన్నుకొనడం ఆదినుంచి జరుగుతున్నది

ప్రెసిడెంటును ఎన్నుకొనే ఈ పాత పద్ధతిని రద్దుచెయ్యవలసిందని నేడు పత్రికలు వ్రాశాయి.

ఈ పద్ధతిని రద్దుచెయ్యాలనో, సవరణచెయ్యాలనో ముందు సంవత్సరం కాంగ్రెస్‌లో ప్రతిపాదించబడవచ్చు.

అమెరికా ఉద్యోగులకు ఎక్కువ జీతాలు

కాంగ్రెసుకు ట్రూమన్ సిఫారసులు

వాషింగ్టన్, డిసెంబర్ 13—

కేబినెట్ ఉద్యోగుల జీతాలను ఏడాదికి 15 వేల డాలర్లనుంచి 25 వేల డాలర్లవరకు పెంచవలసిందని, ఇతర ఉన్నతోద్యోగుల జీతాలను కూడా పెంచవలసిందని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు కాంగ్రెసుకు విజ్ఞప్తిచేశాడు.

మేధావులు, సమర్థులు ప్రభుత్వోద్యోగాలలోకి రావాలంటే ప్రభుత్వం ఎక్కువ జీతాలు ఇవ్వడం అవసరమని వాదించిన బడ్జెట్ డైరెక్టర్ జేమ్సు వెబ్ ద్వారా ప్రెసిడెంట్ తన సిఫారసులను కాంగ్రెసుకు పంపించాడు.

ఫ్రాన్సులో పారిశ్రామికాభివృద్ధి

పారిస్, డిసెంబర్ 13—

ఈ సంవత్సరం మొదటి ఆరుమాసాలలోను ఫ్రెంచి పారిశ్రామిక ఉత్పత్తులు 1938 నాటి పారిశ్రామిక ఉత్పత్తుల ప్రమాణంకంటె నూటికి 44 పాళ్ళు హెచ్చినవని, ఈ అభివృద్ధి బెల్జియం, బ్రిటన్, స్వీడన్ మున్నగు విదేశాల పుత్పత్తుల అభివృద్ధికంటె హెచ్చుగా వున్నదని ఫ్రెంచి ప్లానింగ్ హై కమిషనర్ మున్యూర్ జీన్‌మానెట్ నేడు ప్రకటించాడు.

భారతీయుల పట్ల సేనానాయకే వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ, మంత్రివర్గంనుంచి ఆయన చిరకాల మిత్రుని రాజీనామా

కొలంబో, డిసెంబర్ 14—

సింహళ భారతీయుల పౌరసత్వం బిల్లు పట్ల అసమ్మతి తెల్పుతూ నేడు వాణిజ్యశాఖామంత్రి సి. సుందరలింగం రాజీనామా యిచ్చాడు. మంత్రి పదవికి రాజీనామా యిచ్చినపిమ్మట నేడు పార్లమెంటులో ప్రకటన చేస్తూ ఆయన కింది విధంగా అన్నాడు:

"ఇండియా, సింహళ ప్రధాన మంత్రులకు, వీరి నాయకత్వాన గల దేశాలకు సంతృప్తికరంగావుండే బిల్లు చేస్తే తప్ప ఇండియా—సింహళ సమస్య పరిష్కారం కాజాలదని నేను ఆతురత చెందుతున్నాను. ఈ సభా సభ్యులు, తదితరులు కూడా ఇదేవిధంగా ఆతురత చెందుతున్నారని నాకు తెలుసు."

సింహళ భారతీయుల పౌరసత్వం బిల్లుపట్ల పార్లమెంటువారు మలి ఆమోదాన్ని ప్రకటించిన సందర్భంగా జరిగిన వోటింగులో ఈయన పాల్గొనని అనంతర ఫలితంగా మంత్రిత్వానికి రాజీనామా యిచ్చాడు. గత 35 సంవత్సరాలనుంచి సేనా నాయకేతో ఈయన అత్యంత సన్నిహితంగా పనిచేస్తున్నవాడు.

పండిట్ నెహ్రూ 1948 లో సింహళానికి వచ్చినప్పుడు ఆయనకు, సేనా నాయకేకు సింహళ భారతీయుల సమస్యగురించి సమాధానం కుదరడానికి సుందరలింగం ప్రముఖ పాత్ర వహించినవాడు.

డిసెంబర్ 2 వ తేదీన తను సేనా నాయకేకు వ్రాసిన లేఖను సుందరలింగం నేడు పార్లమెంటులో చదివి వినిపించాడు.

లేఖలో ఆయన ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు:

"ఈ బిల్లు ఇండియా గౌరవ ప్రతిష్ఠలను అవమానపరుస్తున్నదని పండిట్ నెహ్రూ భావించే మేరకు దానిని ఆమోదించడం ఘోరమైన తప్పిదం

"ఈ బిల్లు నామోదించడంవల్ల యేర్పడగల ఆర్థిక సమస్యలు అల్పమైనవి. అయితే రాజకీయంగా రాగలపరిణామాలు తీవ్రమైనవి అందుచేత, మీరు ఈ బిల్లును గురించి మరొకసారి యోచించవలసింది"

గత శుక్రవారంనాడు పార్లమెంటువారు బిల్లును యోచించడానికై కమిటీగా యేర్పడాలన్నప్పుడు సవరణలను అంగీకరించమని ప్రకటించబడ్డది. అప్పుడు మంత్రి సుందరలింగం సభనుంచి వెళ్ళిపోయాడు

సుందరలింగం పార్లమెంటులో ఇంకా యిలా అన్నాడు:

"ఎరుసనవున్న రెండురాజ్యాల మధ్య విభేదాలు ఏర్పడడానికి గాని, లేదా సింహళ ప్రభుత్వానికి, ప్రతిపక్షానికిమధ్య పేచీలు రావడానికిగాని ఈ సమస్య కారణం కారాదు."

"నా సోదర దేశీయులు, ముఖ్యంగా రాష్ట్ర పల్లాల వాసుల, ప్రయోజనాలను బలిపెట్టడానికి నేను ఉద్యుక్తుడ్నైవున్నాననీ, తద్విధంగా సింహళ భారతీయులను సంతృప్తిపరచడానికి ప్రయత్నిస్తున్నానని గుసగుసలు బయలుదేరాయనికూడా నాకు తెలుసు కాని, ఇంతకంటె అన్యాయం వుండబోదని ఇంతకంటె అన్యాయంవుండబోదని పవిత్రంగా మనవి చేస్తున్నాను ఈ సిద్ధాంతాలకు విరుద్ధంగా వుండకుండటమ్మ్యాయమే రాజీనామా యిస్తున్నాను.

"యుద్ధం పిమ్మట యేర్పడిన కష్టభూయిష్ఠ ప్రపంచంలో వివిధరాజ్యాల పరస్పర సంబంధ బాంధవ్యాల దృష్ట్యా ఈవిషయ సమస్యగురించి యోచించవలసివుంది. ఈ బిల్లుకు తగు సవరణలు చెయ్యడానికి ఇప్పటికీ సమయం మించిపోలేదని నేను గట్టిగా నమ్ముతున్నాను ఇండియా, సింహళాలమధ్య సుహృద్భావ పూర్వక సంబంధాలు యేర్పడడానికై సవరణలు చెయ్యడం అవసరమని నా విశ్వాసం."

ఇండియా-సింహళ సమస్య పూర్వవృత్తాంతాన్ని సుందరలింగం వివరిస్తూ యిలా అన్నాడు:

"సింహళానికి సహాయంగా ఇక్కడ వలస వుండడానికి వచ్చే భారతీయ కార్మికులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చెయ్యరాదని అధిక సంఖ్యాకులు ఒక నివేదిక తయారుచేశారు ఇది 25 సంవత్సరాలకుపూర్వం సంగతి. అప్పుడు నేను, సేనానాయకే కలిసి ఈనివేదికను ప్రతిఘటిస్తూ ప్రకటన చేశాము. దానిపై సేనానాయకే సంతకం చేశాడు మేమిరువురం కలిసి సంతకాలు చేసిన లేఖలలో ఇది మొదటి.

"ఆనాడు స్వతంత్ర సింహళాన్ని గురించి మేము కలలు కంటూవుండే వాళ్ళము సింహళం జాతీయ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర ప్రమాదం వాటిల్ల బోతున్నదని ఆనాడు మేము గుర్తించి ఇండియన్ కార్మికులకు ఆర్థిక సహాయం చెయ్యడం అవసరమని భావించాము. ఆనాటినుంచి అనేక ప్రభుత్వ విషయాలలో నాకు సేనానాయకేతో సాన్నిహిత్యం కలదు. వీటిలో ఒకటి ఇండియా - సింహళ సమస్య.

"భూముల అభివృద్ధి గురించిన ఆర్డినెన్సు, ప్రభుత్వానికి చెందిన భూమిని సింహళ వాసులకు యివ్వాలనే చట్టం నేను సూచించడం జరిగాయి"

"సింహళం ఆర్థిక వ్యవస్థా నిర్మాణానికి ప్రాథమిక సూత్రాలని భావించిన వాటిని పార్లమెంట్ సభ్యులకు ఎరుకపరచడానికి మాత్రమే వీటిని ఉదహరించాను.

"నిజానికి ఈ సూత్రాల సారాంశం ఇది— సింహళం సింహళవాసులదే. కాని, సింహళవాసులు" అనే పద నిర్వచనమప్పుడు ముందే తెలుసుకోలేక పోయిన చిక్కులు వచ్చాయి.

"1938 లో పండిట్ నెహ్రూతో నిజానికి ఒడంబడిక జరిగింది"

"సింహళ స్టేట్ కౌన్సిల్ 1938 లో చేసిన తీర్మానాల పర్యవసానంగా కొన్ని చిక్కులు వచ్చి, సింహళ దేశీయులకు, ఇక్కడి భారతీయులకు మధ్య యేర్పడ్డ భేదాభిప్రాయాల పరిష్కారానికై పండిట్ నెహ్రూ యిక్కడికి రావడం జరిగింది. ఈ భేదాభిప్రాయాల పరిష్కారానికై నేను స్వల్ప పాత్రను—అయితే, అది ముఖ్యమైనదే—వహించాను.

"సేనానాయకే నా అభిప్రాయంతో ఏకీభవించడంచేతనే ఆ విధంగా ప్రయత్నించాను

"కాని, నెహ్రూ, సేనానాయకేలకు అంగీకారయోగ్యంగా జరిగిన ఒడంబడికకు విచ్ఛిత్తిని ఈ సమయంలో ప్రకటింపడం సాధ్యపడనందుకు విచారపడుతున్నాను"

పిమ్మట, తనకు, ప్రధాని సేనానాయకేకు మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలను చదివి వినిపించాడు.

ఉభయ అమెరికాలలోని రిపబ్లిక్‌ల మిత్రకూటం

కోస్టారికా విజ్ఞప్తిపై కార్యవర్గ సమావేశం చర్చ

న్యూయార్క్, డిసెంబర్ 14—

ఉభయ అమెరికాలలోని రాజ్యాలమధ్య సైనిక మిత్రత్వసంధిని రూపొందించే నిమిత్తం ఏర్పడిన సంస్థ కార్యవర్గం నేడు వాషింగ్టన్‌లో సమావేశమౌతున్నది. "శత్రువుల దండయాత్ర" నుంచి ఆత్మరక్షణగా వించుకొనే సందర్భంలో సహాయం చేయవలసిందని కోస్టారికా చేసిన విజ్ఞప్తిపై ఈ సమావేశంలో తిరిగి చర్చను కొనసాగిస్తారు.

ఈ వారాంతంలో అత్యవసరంగా ఏర్పాటు చేయబడిన ఈ సమావేశంవారు కోస్టారికా విజ్ఞప్తిని ఉత్తర, దక్షిణ అమెరికాలలోని మొత్తం 21 రిపబ్లిక్‌ల విదేశాంగ మంత్రులకు పరిశీలనార్థం నేరుగా పంపివారు

నేడు సమావేశం ప్రారంభంకాగానే కోస్టారికా ప్రతినిధి నికరాగ్వానుంచి అనేక జాతుల సాయుధ సైనికులువచ్చి తమదేశంపై దాడులు జరుపుతున్నారని తెలియ జేశాడు.

లాక్రస్‌వద్ద ప్రభుత్వసేనలు ముట్టడిదార్లను ఉచ్చువ్యూహంలో బంధించాయని కోస్టారికన్ రేడియోలు ప్రకటించాయి.

కరాచీలో కాశ్మీర్‌నిధి సేకరణ సమాప్తి

కరాచీ, డిసెంబర్ 13—

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి విమానాల దళం కొని ఇవ్వడానికిగాను విరాళాలు సేకరించాలని కరాచీ ముస్లింలీగుచేసిన నిర్ణయానికి నిన్నటి సమావేశంలో స్వస్తి జరిగింది. ఆనిధిసేకరణ ఇక కట్టిపెట్టాలని తీర్మానింపబడింది.

కాశ్మీర్ పేరుతో ఎవరూ, విరాళాలు సేకరించవద్దని ముస్లింలీగు అధికార వర్గంచేసిన సూచన ప్రకారం ఈ తీర్మానం జరిగిందట.

మార్కెట్ రిపోర్టు

ననాసు రేటు

మద్రాసు డిసెంబర్ 15—

	అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర		74 14 0
పొల్లా బంగారం		113 8-0
మూసా బంగారం		111 8-0
వెండి వందతులాలు		176 0-0
వెండి తులం		1-13-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు కొత్తది బజారు ధర	143-8-0	144- 8-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	319-0-0	355- 0-0

కొబ్బరినూనె

(39 పౌన్లు) గల డబ్బి 1 కి	34-12-0

ఆముదం

500 పౌన్లు) బారువ	360- 0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 14—

నేటి ఓపెనింగు	32.22
నేటి ముగింపు	32.26

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ పౌర్ణమి గురువారం డిశెంబర్ 16-వ తేదీ

పౌర్ణమి పగలు 2-56 గంటలవరకు
మృగశిర నక్షత్రం రాత్రి 12-26 గంటలవరకు
వర్జ్యం: ఉ|| 6-33 నుంచి 8-7 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు [శుక్రవారం, డిశెంబర్ 17]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు). 7.10 తెలుగులో వార్తలు. 7-20 గీతావళి, 7-30 పిల్లల: శిష్ట సర్వశాస్త్రి. 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 గాత్రపాట: దావలి కృష్ణమూర్తి. 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 పేరంటము, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి, 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే), 7-30 చిత్రవీధి. 7-45 తెలుగు సాహిత్య దీపావళి, 8 గంటలకు పిల్లల: శిష్ట సర్వశాస్త్రి. 8-30 గాత్రపాట: దావలి కృష్ణమూర్తి. 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 హరికథా కాలక్షేపం: ముట్నూరి యజ్ఞనారాయణ శర్మ. 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో: ఉదయం 7-30 గాత్రపాట: ఆర్. మహాలక్ష్మి. 8-30 వేణుగానం: రెంజ లక్ష్మయ్యనాయుడు. మధ్యాహ్నం 2-5 పిల్లలు: (నిలయవిద్వాంసులు), సాయంత్రం 4 గంటలకు ఎలిమెంటరీ స్కూలు విద్యార్థుల కార్యక్రమం, 5-30 గాత్రపాట: జానమ్మ డేవిడ్, 6-20 గాత్రపాట: ఆర్. కన్నన్, 8-30 వీణ: టి. బృంద, 9-40 శ్రోతలు కోరిన రికార్డులు, 10 గంటలకు దాసరి పదములు: ఎస్ శ్రీనివాసరావు.

41,32 మీటర్లలో: ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31,28 మీటర్లలో: మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60 98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-15 తెలుగులో వార్తలు. 7-30 "చరిత్ర పరిశోధనలవల్ల ఉపయోగాలు" డాక్టర్ ఎం. రామారావుగారు.

పారిశ్రామిక, వాణిజ్యసంస్థల సమాఖ్య వార్షిక సమావేశం

మార్చి 3, 4 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుందట

కలకత్తా, డిశెంబర్ 12—

ఇండియన్ పారిశ్రామిక, వాణిజ్య సంస్థల సమాఖ్య 22 వ వార్షిక సమావేశం 1949 మార్చి 3, 4 తేదీలలో న్యూఢిల్లీలో జరగగలదనీ, సమావేశానికి ప్రారంభోత్సవం జరుపవలసిందని ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కోరబడగలడనీ యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

మధ్యభారత్ మంత్రి రాజీనామా

ఇండోర్, డిశెంబర్ 13—

మధ్యభారత్ వాణిజ్య పారిశ్రామిక, కార్మిక శాఖామంత్రి శ్రీ వి. వి. ద్రావిడ్ నేడు తన పదవికి రాజీనామా యిచ్చాడు. ఆయన రాజీనామా అంగీకరించబడ్డది.

మధ్య భారత్ మంత్రివర్గంలో మార్పులు రావచ్చునని అనుకుంటుండగా శ్రీ ద్రావిడ్ రాజీనామా యివ్వడం రాజకీయవర్గాలలో చాలా ఆశ్చర్యం కలిగించింది


దేశంలో కార్మికసమస్య నానాటికీ క్లిష్టతరమౌతున్నది గనుక తాను కార్మిక శ్రేయస్సు కోసం పాటుపడడానికి నిశ్చయించుకున్నాడని శ్రీ ద్రావిడ్ ఒక ప్రకటనచేశాడు.

మధ్య భారత్ రెవిన్యూశాఖా మంత్రి శ్రీ రాధేలాల్ వ్యాస్‌కూడా రాజీనామా యిచ్చినట్లు స్థానిక పత్రికలు తెలుపుతున్నవి కాని, ఈ వార్త ధ్రువపడలేదు

రాజాజీకి బొంబాయిలో పౌరసన్మానం

బొంబాయి, డిశెంబర్ 13—

ఇండియా గవర్నర్—జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు జనవరి 7 వ తేదీని బొంబాయికి రానున్న సందర్భంలో ఆయనకు పౌరసన్మానం చేయడానికి బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్‌వారు నిశ్చయించు కున్నారు.



లేఖలు

పండితుల వేతనాలు

అయ్యా!

ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన కొత్త స్కేళ్లు 1947 వ సంవత్సరం జనవరి 1 వ తేదీ నుంచి వర్తింపచేస్తూ ఉపాధ్యాయ పండితులకు మాత్రం 1948 వ సంవత్సరం జనవరి నుంచి వర్తింపచేసింది. ఇది న్యాయమా? ఇందువల్ల పండితులకు వెయి టేది, ఇంక్రిమెంట్లు కూడా యివ్వబడవు.

ప్రజా ప్రభుత్వం పండితుల వేతనాలను ప్రతిపత్తిని పెంపొందించగలదని, ఆశిస్తున్న ఈ సమయంలో పెద్ద ఆశాభంగం కలిగింది. సమానవిద్యా యోగ్యతలుగల పండితులమధ్య అన్యాయంగా ప్రభుత్వం ప్రయోగించిన మిత్రభేద తంత్రాన్నే ప్రజా ప్రభుత్వంకూడా ప్రయోగించడం విచారకరం. పండితునకు పండితునకు మధ్య వేతనంలో భేదం పాటించడం అనుచితం. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని సమానార్హతలుగల పండితులు ఎక్కువ పనిచేస్తున్న సమాన వేతనాలు యిచ్చే ఏర్పాటు చెయ్యగలదని ఆశిస్తున్నాను.

కింది తరగతులకు చదువు చెపుతున్న పండితులలో యోగ్యతలు గలవారికి అవకాశం లభించినప్పుడు హైస్కూళ్ళలో నియమించాలి.

ప్రభుత్వం ప్రకటించిన స్కేళ్ళను యింతవరకు గుంటూరు జిల్లా బోర్డువారు పండితులకు యివ్వకపోవడం శోచనీయం. ప్రభుత్వం నిర్ణయించిన స్కేళ్ళను వెంటనే యివ్వవలసిందిగా బోర్డు వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గుంటూరు. 10-12-48 } ఇట్లు, కల్యాల రామయ్య.

కార్యదర్శి, గుంటూరు జిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘం

చక్కెర, చెరకు ధరలు

ప్రభుత్వ నిర్ణయంపై ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని విమర్శ

విజయవాడ, డిశెంబర్ 8—

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:—

"రాష్ట్ర ప్రభుత్వాల సిఫార్సులను మన్నించి కేంద్రప్రభుత్వం పంచదార ధర, చెరకు ధరలు గత సంవత్సరంకంటె ఈ యేడు టన్నుకు 10 రూపాయల 8 అణాలు తక్కువగా నిర్ణయించింది. గత సంవత్సరం ధర టన్ను ఒకటికి 54 రూపాయలు. ఈ సంవత్సరం ధర 48 రూపాయల 14 అణాలు. ఇందువల్ల రైతాంగానికి విశేషంగా నష్టం కలుగుతున్నది. ఉత్పత్తి ప్రారంభమైనప్పుడే ధరలను నిర్ణయించివున్నట్లయితే కొంతవరకు ఖర్చులు తగ్గించుకోడానికి అవకాశం కలిగేది. టన్ను ఒకటికి 54, 60 రూపాయల ధరమీద రైతులు భూములను కౌలుకుతీసుకొని, ఎరువులు బ్లాక్‌మార్కెట్టులో కొని, కూలీరేట్లు హెచ్చుగా యిచ్చి, జాడుగలకూడా హెచ్చుగా యివ్వటం వలన ఉత్పత్తి ఖర్చు విపరీతంగా పెరిగింది.

"మన రాష్ట్రంలో ఉత్పత్తి సగటున యకరం ఒకటికి 25 టన్నులు అనుకొని లెక్కచూచినా, ఇప్పుడు నిర్ణయించినధర ప్రకారం 1097 రూపాయలు అవుతుంది. ఖర్చులు, పెట్టుబడి యకరం ఒకటికి 1200 నుంచి 1300 వరకు వుంటుంది. సంవత్సరం పొడుగునా కష్టపడ్డందుకు రైతులకు మిగిలేదేమిటి? వారెలాజీవించాలి?

"ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం పంచదార ఎక్స్‌ఫేక్టరీ మణుగు ఒకటికి 28 రూపాయల 8 అణాలు. టన్ను 760 రూపాయల 8 అణాలు. 100 టన్నుల చెరకునుంచి 8 టన్నుల పంచదార తయారుకాగలదనుకుంటే, 8158 రూపాయలు ఫ్యాక్టరీవారికి వస్తుంది. ఈ చెరకు ధరమీద ఫ్యాక్టరీ ఎస్టాబ్లిష్మెంటు, నర్సింగు, ఎక్సైజు డ్యూటీ మొత్తం 140 రూపాయల 4 అణాలు [illegible] ఈ మొత్తం కలిపితే టన్ను ఒకటికి 58 రూపాయల 2 అణాలు అవుతుంది. 100 టన్నులకు 5812 రూపాయల 8 అణాలు పంచదారకు ఉత్పత్తికి అయ్యే ఖర్చులు పోను ఫ్యాక్టరీవారికి 3431 రూపాయలు 8 అణాలు మిగులుతుంది. అనగా వెయ్యిటన్నులు ఆడిన ఫ్యాక్టరీకి 3435 రూపాయలు లాభం వస్తుంది. ఈ దామాషా ప్రకారం ఫ్యాక్టరీ కెపాసిటీ, రికవరీనిబట్టి లాభం పెరుగుతుంది. ఈ పదింపు 60% రికవరీమీద వెయ్యబడింది. మన రాష్ట్రంలో ఫ్యాక్టరీల రికవరీ క్రిందివిధంగా వున్నది.

ఫ్యాక్టరీ	పంచదార ఉత్పత్తి టన్నులలో	రికవరీ
కొవ్వూరు	6500	10 0%
తణుకుపాల	2400	9 1%
ఉయ్యూరు	8500	8 2%
పలకొల్లు	500	9 1%
సామర్లకోట	3000	9 0%
బొబ్బిలి	8100	9 0%

"బీహార్ యు. పి. లలో రికవరీ హెచ్చుగా వుంటుంది ఉత్పత్తి తక్కువగా నుంచును. ఈ ధరవల్ల మద్రాసు రాష్ట్రంలోని రైతాంగానికి యకరం ఒకటికి కనీసం 300 రూపాయలు నష్టం వస్తుంది. కౌలుదార్లు 400 నుంచి 500 వరకు ఆ భూఖామందులకు చెల్లించాలి. ఖర్చులు, కౌలు కల్పితే రైతుకు మిగిలేదిలేదు. ఋణపడిపోక తప్పదు. ప్రభుత్వనిర్ణయం ఫ్యాక్టరీ యజమానులకు, కొనుగోలుదార్లకు ఉత్పత్తిదార్లకు విపరీతంగా నష్టదాయకమే.

"ప్రతి ఫ్యాక్టరీ ఏరియాలోను కావలసినదానికంటె అదనంగా ఉత్పత్తిచేసి దళారులద్వారా సప్లయిచెయ్యడంవలన ఉత్పత్తిదారు కొందరు ఫ్యాక్టరీయజమానులు, మధ్య దళారులదయాధర్మం మీద ఆధారపడి మరింత నష్టానికి గురి అవుతున్నారు.

"ఉత్పత్తిదార్లకు నష్టదాయకమైన ఈ ధరను గురించి ప్రభుత్వం పునరాలోచించవలసిందని రైతులు ఆందోళనచేసి ఉచితమైనధర రాబట్టుకొనవలసినదిగా హెచ్చరిక చేస్తున్నాను."

గుంటూరు, డిశెంబర్ 12—

శ్రీ కాటు చుంచు వెంకటేశ్వరరావుగారు "సినారా" అనే పక్షపత్రిక ప్రచురణార్థం గుంటూరు అడిషనల్ మేజిస్ట్రేటువద్ద డిక్లరేషన్ పొందారు. తొలి సంచిక జనవరి 15 వ తేదీన తెనాలినుంచి సంచిక వెలువడుతుంది.

ఈనాందారీ విధానం రద్దు దినోత్సవం

తిరుపతిలో

తిరుపతి, డిశెంబర్ 10—

నిన్న మంగళం గ్రామంలో ఈనాందారీ రద్దు దినోత్సవం జరుపబడింది. చిత్తూరుజిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఉమామహేశ్వరరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం ఈనాందారీ విధానాన్ని వెంటనే రద్దుచెయ్యవలసిందని కోరారు. చంద్రగిరి తాలూకా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యం. ముత్యాలరెడ్డి, శ్రీ యం. పట్టాభి రామిరెడ్డి, శ్రీ జయరాంరెడ్డిగార్లుకూడా ఈనాందారీ విధానం రద్దుకావడంవల్ల రైతులకు కలిగే లాభాలను తెలియజేశారు. ఈనాం రద్దు బిల్లు వచ్చే జాల్ల సెంలో ప్రవేశపెట్టాలనీ, బంద్రిగలు, కౌళ్లను అందుచేర్చాలని, జమీన్ రద్దుబిల్లులో చేర్చబడిన ఈనాముల జాబితాను ప్రకటించాలనీ, 1936 వ చట్టంప్రకారం ఏయే ఈనాం గ్రామాలలో రైతులకు సాగుచేసే హక్కులకలదో ప్రకటించాలనీ, ఈనాం బిల్లు ప్రవేశపెట్టే వరకు, కోర్టులో ఈనాందార్లు రైతులపై దాఖలు చేసిన దావాల విచారణను నిలుపుదల చెయ్యాలనీ, ఈనాములన్నిటికీ శిస్తు తగ్గింపు చట్టం వెంటనే అన్వయింపచెయ్యాలనీ, శిస్తులను ధాన్యం రూపంలో వసూలు చెయ్యాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. తుమ్మలగుంట గ్రామంలోకూడా ఈనాం దినోత్సవ సభ జరుపబడింది.

జగ్గయ్యపేటలో

10 వ తేదీ సాయంకాలం 4 గంటలకు అనకాపల్లి తాలూకా ఈనాం రైతుల మహాసభ జగ్గయ్యపేట అగ్రహారంలో దక్షిణ విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఛిశెట్టి అప్పారావుగారి అధ్యక్షతను జరిగింది. సభకు తాలూకాలో ఈనాం గ్రామాల రైతులు, రైతు ప్రతినిధులు పెక్కుమంది హాజరైనారు. ఈనాం రద్దుబిల్లును 1949 జులైలోగా అసెంబ్లీలో ప్రవేశపెట్టాలనీ, బిల్లులో బంద్రికల్లు, శివార్లను చేర్చాలనీ, జమీన్ రద్దుబిల్లులో చేర్చబడ్డ ఈనాములు ప్రకటించాలనీ, 1936 వ చట్టం ప్రకారం ఏ యే ఈనాం గ్రామాలలో రైతులకు సాగు హక్కులున్నవో ప్రకటించి ఈనాం రద్దుబిల్లు ప్రవేశపెట్టేవరకు ఈనాందార్లు కోర్టులో దాఖలుచేసిన దావాలన్నీ నిలుపుదల చెయ్యాలనీ, ధాన్యం శిస్తులను రొక్కం శిస్తులుగా మార్చాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. భూములనుంచి అక్రమంగా తొలగించబడిన రైతుల విషయంలో సమగ్రమైన విచారణ జరిపించి వారికి తిరిగి భూములు సాగు చేసుకోడానికి యిప్పించి, రైతులను భూములనుంచి తొలగించకుండా వెంటనే ఆర్డినెన్సును జారీ చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

తిమ్మరాజుపాలెంలో

10 వ తేదీని (నిడదవోలు పరిసర గ్రామం) ఈనాం రైతు దినోత్సవం జరపబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు పశ్చిమ గోదావరి జిల్లా ఈనాం రైతు సంఘాధ్యక్షుడు జనాబ్ అహ్మదుల్లా ఖాన్ సాహెబ్ అధ్యక్షత వహించారు. శ్రీ బండి సూర్యనారాయణగారు సభను ప్రారంభించారు. శ్రీ బండి నాగయ్యగారు ఉపన్యసించిన పిమ్మట, రైతుల కనీస కోర్కెలను వెంటనే నెరవేర్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెంతాలూకా ఈనాంరైతుదినోత్సవ సందర్భంలో 10 వ తేదీని శ్రీ దంగేటి రామారావుగారి అధ్యక్షతను రైతులు సమావేశమైనారు. ఈనాందారీ బిల్లును 1949 జులైనాటికి అసెంబ్లీలో ప్రవేశ పెట్టవలసిందనీ, ఈనాందారీబిల్లులో బంద్రికలు, శివారులు, మైనర్ ఈనాంములను చేర్చవలసిందనీ, జమీన్ రద్దుబిల్లులో చేర్చబడిన యీనాముల జాబితాను ప్రకటించి, ఒక షెడ్యూలుగా చేర్చవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. 1936 చట్టం ప్రకారం ఏయే ఈనాం గ్రామాలలో రైతులకు కుడితరం హక్కులకలదో తెలియజెయ్యవలసిందని కోరుతూ తీర్మానచేంశారు. ఈనాందార్లు కోర్టులో దాఖలుచేసిన దావాలను నిలుపుదల చెయ్యవలసిందని కూడా ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం శిస్తులను రొక్కం శిస్తులుగా మార్చవలసిందనిగూడా కోరారు ప్రస్తుతం భూములనుంచి తొలగింపబడిన రైతులకు తిరిగి భూము లిప్పించవలసిందని కోరారు.

జయపూర్ కాంగ్రెస్

ఆంధ్ర ప్రతినిధులకు తెనాలిలో సత్కారం

తెనాలి, డిశెంబర్ 12—

జయపూర్ కాంగ్రెస్ స్పెషల్‌రైలు తెనాలికి 12 వ తేదీ సాయంత్రం 5-30 లకు చేరింది. స్పెషల్ రైలులో వచ్చిన కామరాజ నాడార్ మున్నగు ప్రతినిధులకు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు తెనాలి పౌరుల తరపున స్టేషన్‌లో అల్పాహారవిందు ఏర్పాటు చేశారు. స్టేషన్‌కు రైలురాగానే జయజయధ్వానాలు బొల్లు ప్రేల్చబడినవి. అక్కడ సమావేశమైన వందలాది ప్రజలు జయజయధ్వానాలు చేశారు. శ్రీ కామరాజనాడార్ గారికి, దేవాదాయమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారికి అనేక సంఘాలవారు పుష్పమాలలు వేశారు. శ్రీ నాడార్ తనకుచేసిన గౌరవానికి కృతజ్ఞతను తెలుపుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బాధ్యతలు ఎక్కువైనవనీ, ఈ క్లిష్ట సమయంలో డాక్టర్ పట్టాభిగారివంటి ధీశాలి నాయకత్వం వహించడం హర్షించదగ్గ విషయమనీ అన్నారు. శ్రీ కళా వెంకట్రావుగారు నాడార్ ఉపన్యాసాన్ని తర్జుమా చేశారు. జయజయధ్వానాలమధ్య రైలు సాగిపోయింది. తెనాలినుంచి 16 మంది ప్రేక్షకులు, ప్రతినిధులు వెళ్ళారు. మరికొందరు రేపు స్పెషల్‌లో వెళతారని తెలుస్తున్నది.

[illegible] జిల్లా గ్రామసేవాసమ్మేళనం ఈ నెల 25, 26 తేదీలలో రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రిగారి అధ్యక్షతను [illegible] గ్రామంలో జరుగుతుంది. శ్రీ [illegible] మునగాల శ్రీ రావినారాయణరెడ్డి నాయుడుగారు సభను ప్రారంభిస్తారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

విట్టపాలెం

11 వ తేదీన చిత్తూరుజిల్లా కుటవాలెం గ్రామంలో వయోజన పాఠశాల ప్రారంభించబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు చంద్రగిరి సబ్ కలెక్టర్ శ్రీ విశ్వాసన్‌గారు అధ్యక్షత వహించారు. ఆంధ్రదేశ వయోజన విద్యాశాఖ గౌరవ డైరెక్టర్ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు సభను ప్రారంభించారు. ఆయన వయోజన విద్యావశ్యకతనుగూర్చి చెప్పారు. శ్రీ విశ్వాసన్‌గారు తమ అధ్యక్షోపన్యాసంలో తమకు రాజకీయాలలో తమకుగల అనుభవాలను కొన్నింటిని తెలియజేశారు. గ్రామస్థులందరు పూర్తిగా సహకరించి కేంద్రాన్ని వృద్ధిలోకి తీసుకురావలసిందిగా హెచ్చరించారు. ప్రభుత్వ వయోజనశిక్షణ కేంద్ర సంగీత ఉపాధ్యాయులు [illegible] హాజీ, యితర విద్యార్థులు కలిసి వయోజన విద్యకు సంబంధించిన ముఖ్యాంశం చెప్పారు. శ్రీ ఎ. వి. రాఘవాచారిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆదోని

ఇటీవల ఆదోని మునిసిపల్ మైదానంలో ఈ గ్రామంలోని రెండు పేట్లసంఘం యాజమాన్యాన బహిరంగసభ జరిగింది. శ్రీ కె బలరామసంగ్‌గారు సభకు అధ్యక్షత వహించారు. ఆహారధాన్యాలు, జీవితావసర వస్తువులపై కంట్రోల్‌ను రేషనింగ్‌ను ప్రవేశపెట్టవలదని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. బియ్యం తినేవారనీ, మిశ్ర ఆహారం తినేవారనీ, గోధుమలు తినేవారనీ, జొన్నలు సజ్జలు తినేవారనీ, పౌరులను వర్గాలుగా విభజించి రేషన్‌కార్డు లివ్వడంపట్ల అసమ్మతిని తెలియజేస్తూ మరొక తీర్మానం చేశారు. బియ్యంతోపాటు నిర్బంధంగా మైలో (ఎర్రని జొన్నలు) యివ్వడంపట్ల నిరసన తెలుపుతూ మరొక తీర్మానం చేశారు.

కొవ్వూరు

కొవ్వూరు తాలూకా పాకీపనివారి మహాసభ 9 వ తేదీని కొవ్వూరు యానాదివాడలో శ్రీ కత్తుల రఘునాయ్యగారి అధ్యక్షతన జరిగింది. ప్రతిపాకీ పనివానికి, (కరువుభత్తా ఎగ్రైరా కాక) నెల ఒకటికి 45 రూపాయలకు తక్కువగాకుండా వేతనం ఏర్పాటు చేయ్యాలనీ, జీతం మీద సంవత్సరానికి రెండునెలలు సెలవు యివ్వవలసిందని, సంవత్సరానికి 20 రోజులు క్యాజుయల్ సెలవు యివ్వాలనీ, పాకీపనివారికి ప్రభుత్వం గృహవసతిని ఏర్పాటు చెయ్యాలనీ ఆహారపదార్థాలను సరసమైన ధరలకు సప్లయి చెయ్యవలసిందనీ ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానాలు చేశారు.

నర్సరావుపేట

శ్రీ కన్యకా పరమేశ్వరి ఫిలిమ్స్ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం 11 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరిగింది. శ్రీ అన్నపరపు సుబ్బారాయ గుప్తగారు కంపెనీ కార్యక్రమాన్ని గురించి మాట్లాడుతూ కొన్ని ముఖ్యసూచనలు చేశారు. తదనుగుణంగా కంపెనీ నిబంధనలలో తమ మార్పులు చెయ్యడానికి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. తరువాత అల్పాహార విందు జరిగింది.

బందరు

ఇక్కడి గవర్నమెంటు హైస్కూలు స్థాపన దినోత్సవం శ్రీ బోయ భీమన్నగారి అధ్యక్షతను 12 వ తేదీ సాయంకాలం జరిగింది. హరిజన విద్యార్థుల విధ్యుక్త ధర్మాలనుగూర్చి అధ్యక్షులు విపులంగా ప్రసంగించారు. ఈ సంస్థ అభివృద్ధికి కృషిచేస్తున్న శ్రీ లేమూరి రాంజీరావుగారినివిపలువురు పూర్వవిద్యార్థులు ప్రశంసిస్తూ మాట్లాడారు. శ్రీ రాంజీరావుగారు ఉచితరీతిని సమాధాన మిచ్చారు. భరతనాట్య ప్రదర్శనంతో సభముగిసింది.

కర్నూలు ఉస్మానియా కాలేజీకి గ్రాంటు

విద్యాశాఖ మంత్రివద్దకు రాయబారం

మద్రాసు, డిశెంబర్ 18—

కర్నూలు లోకసేవక సంఘం తరఫున శ్రీయుతులు డి. వి. సుబ్బాశాస్త్రి, టి. పి. వెంకటప్ప గార్లు మొన్న మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి శ్రీ టి. యస్. అవినాశలింగం చెట్టియార్ వద్దకు రాయబారం వెళ్ళి ఆయనకు ఒక మెమోరాండంను అందజేశారు, కర్నూలు ఉస్మానియా కాలేజీకి ఇంతవరకు మద్రాసు ప్రభుత్వం గ్రాంటు యివ్వలేదనీ వారు మంత్రికి తెలియజేస్తూ ప్రభుత్వం ఒక నిర్దిష్ట విధానాన్ని అనుసరించి ప్రతిజిల్లాకు ఒక ఫస్టుగ్రేడ్ కళాశాలను నెలకొల్పవలసిందిగా కోరారు.

కర్నూలు కళాశాలకు కనీసం రెండు లక్షలైనా గ్రాంటు యిచ్చి కర్నూలు జిల్లా ప్రజలకు కళాశాల వృద్ధిలోకి వచ్చేటట్లు సహాయం చెయ్యవలసిందని కోరారు. వారు చెప్పినదంతా మంత్రి సావధానంగా విని అన్ని కళాశాలలతోపాటు ఉస్మానియా కళాశాలకుకూడా గ్రాంటు యివ్వబడగలదని చెప్పారు.

దక్షిణభారత వయోజన విద్యా మహాసభ

వ్యాసాలు, ప్రదర్శన వస్తువులు పంపవలసిందిగా విజ్ఞప్తి

కోసూరు, డిశెంబర్ 11—

ఆంధ్రదేశ వయోజన విద్యాబోధక సంఘం కన్వీనర్ శ్రీ బండి నాగేశ్వరరావుగారు యిలా తెలియజేస్తున్నారు.

"ఈ నెల 5 వ తేదీని పేటపాలెంలో జరుగబోవు 6 వ దక్షిణ భారత వయోజన విద్యా మహాసభలో చదవడం నిమిత్తం వయోజన విద్యా రంగంలో పనిచేసే బోధకులు వ్యాసాలను, అచట జరుగబోవు ప్రదర్శనంలో ప్రదర్శించడం నిమిత్తం వయోజన విద్యా ప్రచారానికి ఉపయోగపడే పుస్తకాలు, ఫొటోలు, ఛార్టులు, పటాలు, తదితర పరికరాలు డిశెంబర్ 31 వ తేదీ లోపుగ "కన్వీనర్, ఆంధ్రదేశ వయోజన విద్యాబోధక సంఘం, కోసూరు, కృష్ణాజిల్లా" చిరునామాకు పంపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

గంజాం జిల్లాలో అధికాహారోత్పత్తి

ఒరిస్సా ప్రభుత్వంచే 3,96,000 రూపాయల మంజూరు

కటకం, డిశెంబర్ 12—

ఒరిస్సా ప్రభుత్వం, గంజాంజిల్లా అధిక ఆహారోత్పత్తి కొరకు 1948-49 సంవత్సరానికి 3,96 000 రూపాయలు మంజూరు చేసింది.

గంజాంజిల్లాలో వివిధ ప్రాంతాలలో 30 నూతులు, 30 చెరువుల త్రవ్వడానికి, నాగళ్ళు ఎద్లు కొనడానికి, బీడు భూమిని సాగుచెయ్యడానికి ఈ డబ్బు వినియోగింపబడుతుంది.

ఈజిప్టు ఉపమంత్రి

త్వరలో చెన్నపురి ఆగమనం

మద్రాసు, డిసెంబర్ 14—

ఈజిప్టు ప్రభుత్వం వ్యవసాయశాఖ ఉపమంత్రి డాక్టర్ ఇబ్రహీం ఫావీజ్ త్వరలో చెన్నపురి సందర్శించబోతున్నారు.

చెన్నపట్నంలోని సదరెన్నో సంస్థలను ఆయన సందర్శిస్తారు. ఈజిప్టులోని వ్యవసాయశాలకు పంపేనిమిత్తం కొన్ని పశువులను ఆయన యిక్కడ కొనదలచినాడట.

అఖిల భారత ఆర్థిక మహాసభ

సర్ రామమూర్తి అధ్యక్షతన హైదరాబాద్‌లో

హైదరాబాద్, డిశెంబర్ 18—

డాక్టర్ జె. సి. సిన్హాం సర్ గొంటి వెంకటరామమూర్తిగారల అధ్యక్షతను ఈనెల 28 వ తేదీ నుంచి ఇక్కడ జరుగనున్న అఖిలభారత ఆర్థిక మహాసభ, అఖిలభారత వ్యవసాయార్థిక మహాసభలకు యావద్భారతంలోని ప్రముఖ ఆర్థిక నిపుణులు హాజరు కానున్నారు. మొదటి మహాసభను గవర్నర్ శ్రీ జె.ఎన్.చౌధురీ రెండవసమావేశాన్ని అడిషనల్ ప్రధాన సివిల్ పరిపాలనాధికారి శ్రీ డి. ఆర్. ప్రధాన్ ప్రారంభిస్తారు. ఈ రెండు మహాసభలు దాదాపు వారంరోజులు జరుగగలవు.

మైసూరుకు వెళ్లేముందుగాని, మైసూరునుంచి వచ్చిన తర్వాతగాని, ఉభయ మహాసభల సంయుక్త సమావేశంలో ప్రసంగించవలసిందిగా పండిట్ నెహ్రూను సమావేశకర్తలు కోరుతారట.

గోఖ్లే రాజకీయసంస్థ డైరెక్టరు (పూనా) శ్రీ డి. ఆర్. గాడ్గిల్, ఉదయపూర్ మాజీ దివాన్ శ్రీ టి. విజయరాఘవాచార్య, ఆర్థిక, సాంఘిక శాస్త్ర కళాశాల డైరెక్టర్ ఆచార్య సి. ఎన్. వకీల్, డాక్టర్ వి. కె. ఆర్. రావ్, శ్రీ డి. జి. కార్వే, ప్రొఫెసర్ ఆష్బీ (లండన్) మున్నగు ప్రముఖులు ప్రసంగిస్తారు.

కమ్యూనిస్టు పార్టీనుంచి రాజీనామాలు

డిటెన్యూల పిటీషన్‌లు

మద్రాసు, డిసెంబర్ 14—

ప్రస్తుతం డిటెన్షన్‌లోవున్న పెక్కుమంది కమ్యూనిస్టుపార్టీతో సంబంధాలు తెంచుకొన్నామని పిటీషన్‌లద్వారా ప్రభుత్వానికి తెల్పుకొన్నారని, ప్రభుత్వం ఈ పిటీషన్‌లను శ్రద్ధగా పరిశీలిస్తున్నదని శ్రీ కె. రామున్ని మీనన్ (మద్రాసు ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి) నేడు ఒక ఇంటర్వ్యూలో పత్రికాప్రతినిధులకు తెలియజేశారు.

కమ్యూనిస్టు డిటెన్యూ పరారీ

మద్రాసు, డిశెంబర్ 14—

వెల్లూరు జైలునుంచి చెన్నపురికి తీసుకురాబడుతున్న శ్రీ టి. ఆర్. గణేశన్ అనే ఒక కమ్యూనిస్టు డిటెన్యూ రెండురోజులక్రితం పోలీసు వారినుంచి తప్పించుకొని పారిపోయాడు.

మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్

మరికొన్ని సంఘాలకు అధ్యక్షుల ఎన్నిక

మద్రాసు, డిశెంబర్ 14—

మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్‌కు చెందిన ఆర్థిక సంఘానికి శ్రీ ఎమ్ రాధాకృష్ణపిళ్లై, పట్టణాభివృద్ధి సంఘానికి శ్రీ సి. తాయులింగ మొదలియార్, వర్క్సుకమిటీకి మిస్టర్ జి అబ్దుల్ ఖాదర్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

నిన్న సాయంకాలం మేయర్ శ్రీ ఎస్. రామస్వామినాయుడుగారి అధ్యక్షతను జరిగిన సిటీ కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

వినయాశ్రమం, డిశెంబర్ 12—

శ్రీ మాలజాల రామారావుగారు యిలా తెలియజేస్తున్నారు:

"గత నవంబర్ 22 వ తేదీ "ఆంధ్రపత్రిక"లో "ముసీములలో హిందువుల ప్రాణాలు" అనే శీర్షిక కింద ప్రచురింపబడ్డవార్తలో "ఏజెంటు అజ్ఞుబడినవి" అని ఉన్నది. రామమూర్ సంకీర్తనమే జరిగింది గాని రాళ్ళు విసరడంగాని జరిగిన ఘటనజరగలేదు. వార్త పొరపాటుగా పంపబడింది. పాఠకులు ఈ సవరణను గుర్తించుదురుగాక."

చేనేత పనివారికి సరఫరాచేసే నూలు ధర తగ్గింపు

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రకటన

కటక్, డిశెంబర్ 14—

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీకి ఒరిస్సా చేనేత పనివారు నిన్న సన్మానపత్రం సమర్పించిన సందర్భంలో ఆయన జవాబిస్తూ, చేనేత పనివారికి సరఫరాచేసే నూలు ధరలు వచ్చే నెలనుంచి తగ్గించబడుతా యన్నారు. వాటి ధరలను కనీసం ఈ సంవత్సరం జనవరిలో వున్నధరలకు తగ్గించాలనే ఇండియా ప్రభుత్వం ఆశిస్తున్నట్లు తెలిపినారు.

వివిధ రాష్ట్రాల మధ్య చేనేతవస్త్రాలవ్యాపారాన్ని గురించి మంత్రి ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రజలకు ఇబ్బందికలిగించి, బైటి ప్రాంతాలకు వస్త్రాలను ఎగుమతి చేయడం ప్రభుత్వ విధానం కాదన్నారు. ఈ ఉద్దేశంతోనే చేనేత వస్త్రాలలో నూటికి 15 మొదలు 20 వంతులను, వస్త్రాలు అత్యవసరమైన ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి ప్రభుత్వం సమ్మతించిందని డాక్టర్ ముఖర్జీ అన్నారు.

ఇక ఖాదీ విషయంలో ఎట్టి నిర్బంధాలు వుండవని ఆయన సూచించారు.

నాణ్యమైన మిల్లుగుడ్డ

ధరల తగ్గింపుకు నిర్ణయం

మద్రాస్, డిశెంబర్ 14—

నాణ్యమైన, అతినాణ్యమైన మిలుగుడ్డ ధరలను తగ్గించడానికి టెక్స్‌టైల్ కంట్రోల్ అధికారులు నిర్ణయించారు.

జనవరి ఒకటవతేదీనుంచి ఈ ధరలు అమలులోకి రాగలవని తెలుస్తున్నది.

ధరనిర్ణయంలేని గుడ్డ అమ్మకం

టెక్స్‌టైల్ కమిషనర్ ప్రకటన

మద్రాసు, డిశెంబర్ 14—

ధరలు ముద్రవేయని బట్టలు, నూలు అమ్మకం గురించి చెన్నరాష్ట్ర టెక్స్‌టైల్ కమిషనర్ క్రింది ప్రకటన చేశారు.

"ధరలు ముద్రవేయని బట్టలు, నూలు కోటాలను—అనగా గడచిన ఆగస్టు ఒకటవ తేదీకి పూర్వం ఉత్పత్తి చేయబడినవాటిని—డిశెంబర్ 24 వ తేదీ తర్వాత లైసెన్సులేనిదే అమ్మరాదు.

బట్టలు, నూలు కంట్రోల్ ఉత్తరువు క్రింద లైసెన్సులు పొందినవారు పై కోటాల అమ్మకానికి వేరే లైసెన్సులు పొందనవసరంలేదు. తక్కినవారికి మాత్రం 1949 జనవరి 31 వ తేదీవరకు చెల్లగల లైసెన్సులు మంజూరు చేయబడుతవి."

ఆంధ్రదేశ సంస్కృత పండితులకు అయోధ్యలో సన్మానం

మద్రాసు, డిశెంబర్ 10—

జగద్గురు గోవర్ధన మఠాధీశ్వర శ్రీ శంకరాచార్యులవారి అధ్యక్షతన అయోధ్య సంస్కృత కార్యాలయంలో ఇటీవల జరిగిన పండిత పరిషత్తులో వ్యాకరణ విద్యాప్రవీణ, ఉభయభాషాప్రవీణ శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు మున్నగు ఆంధ్రదేశ ప్రముఖ పండితులకు బిరుదాలు యివ్వబడినవి. శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి "సాహిత్యాలంకార" అనే బిరుదు ఇవ్వబడినది. వీరు మద్రాసు హిందూ హైస్కూలులో తెనుగు పండితులు.

కాంగ్రెస్ ప్రముఖులకు సభామర్యాద

మద్రాసు ప్రభుత్వం యోచన

మద్రాసు, డిశెంబర్ 14—

ఇండియా గవర్నర్ జనరల్ మున్నగు ప్రముఖులకు సమ్మానంచేసే సందర్భంలో రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులను, కార్యకర్తలను అతిథి ప్రముఖులుగా పరిచయంచేసే నిమిత్తం సన్మానసభలో వారికి ముందుసీట్లను ప్రత్యేకించడానికిగాను ప్రస్తుతం వున్న నిబంధనలను సవరించే విషయమై మద్రాసు ప్రభుత్వం ఆలోచన జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

రాజమండ్రి, డిశెంబర్ 11—

1949 జనవరిలో ఏలూరులో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ మహాసభలకు ఒక్కొక్క ప్రాథమిక కార్యాలయంలోని యిద్దరు ప్రతినిధుల పేర్లను డిశెంబర్ 28 వ తేదీలోగా జిల్లా యువజన కాంగ్రెస్ కార్యాలయానికి పంపాలని, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ముప్పూరి వెంకటసోమసుందరంగారు కోరుతున్నారు.

నెల్లూరు, డిశెంబర్ 11—

"శేసరి" అనే వార పత్రికాధిపతి శ్రీ పాలడుగు సుబ్బారావుగారు ఈ నెల 9 వ తేదీ ఉదయం స్వర్గస్థులైనారు. ఈయన బహుకాలం "జమీన్ రైతు" పత్రికకు సహాయ సంపాదకుడుగా పని చేశారు. ఈయన వయస్సు సుమారు 50 సంవత్సరాలు.

మద్రాసు, డిశెంబర్ 14—

చెన్నపురిలో పోర్ట్‌వద్ద ఒక నిర్ణీతమైన వేళకు ఫిరంగి పేల్చడం తిరిగి ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి అయినవి. ఏ తేదీనుంచి ఏయే వేళలలో ఫిరంగి పేల్చబడుతుందో ప్రభుత్వం త్వరలో ప్రకటించగలదు

మద్రాసు, డిశెంబర్ 14—

విజయవాడలోని కృష్ణానంద ప్రెస్‌ను ముద్రాపకులు పబ్లిషర్లు ఉపయోగించుకోవడంపై గడచిన జూన్ 18 వ తేదీని జారీచేయబడిన నిషేధపు ఉత్తరువులను మద్రాసు ప్రభుత్వం రద్దు చేసింది.

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్,
న్యూఢిల్లీ

ప్రెస్ నోటిఫికేషన్

విషయం:—స్టీల్ ప్రాసెసింగ్ పరిశ్రమలనుంచి ఉక్కు అలాట్‌మెంట్. పీరియడ్లు III మరియు IV/1949 కి కోటా.

రాష్ట్రీయప్రభుత్వాలద్వారా దరఖాస్తులు స్వీకరించడానికి కడపటితేదులు ఈ క్రింద ప్రకటింపబడినట్లు ఇందుమూలంగా ప్రజలకు ఎల్లరికి తెలియజేయడమైనది:—

పీరియడ్	కడపటి తేదీ
III/1949	30-1-1949
IV/1949	30-4-1949

డి. జి. ఐ. అండ్ ఎస్. లిస్టులో ఇదివరకే చేరివున్న అన్ని స్టీల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ఉక్కు మరియు/లేక టిన్‌ప్లేట్‌ను స్టీల్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ కోటానుంచి పొందదలచినచో, అవి పైన సూచించిన కడపటితేదీలోపున వాటి దరఖాస్తులు దానికి సంబంధించిన డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు చేరేటట్లు ముఖ్యంగా చూడుకోవాలి.

ఇదివరకు డి. జి. ఐ. అండ్ ఎస్. లిస్టులో చేరివుండని కొత్త సంస్థలన్నీ పీరియడ్ III 1948 కి జారీచేయబడిన ప్రెస్ నోటీసులో కోరిన వివరాలను సంపూర్ణంగా తెలియజేయాలి. లేనిచో, వాటి దరఖాస్తులనుగురించి ఆలోచించబడదు.

[సం] జె. సి. ఘోష్,
డైరెక్టర్ జనరల్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్.

CDI F2/334/48.

చెన్నపురిలో ఆర్. యస్. యస్. ఉద్యమం

14 మంది అరెస్టు: లాఠీచార్జికూడా

దళనాయకుడు శ్రీ వీరభద్రయ్య నిర్బంధం

మద్రాను, డిశెంబరు 15—

నిన్న సాయంత్రం మెరినాబీచ్‌లో నిషేధాజ్ఞల నుల్లంఘించి, రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధాన్ని రద్దుచేయవలసిందిగా నినాదాలు చేసినందుకు సత్యాగ్రహదళ నాయకుడు శ్రీ తాడికొండ వీరభద్రయ్యను, మరొక 13 మంది వలంటీర్లను పోలీసులు అరెస్టు చేశారు.

ఆర్. యస్. యస్. వారి సత్యాగ్రహోద్యమేమి, పోలీసుల నిరోధచర్యలేమి నిన్న కొత్త విధంగా సాగినవి.

సాయంత్రం 4 గంటలకే బీచ్‌వైపు ప్రజలెవ్వరినీ రానివ్వకుండా, బీచ్‌కి నలు మూలలా దాదాపు రెండు ఫర్లాంగుల దూరంలో రాకపోకలన్నింటిని నిలిపివేసి, గత మూడురోజులకంటె దాదాపు నాలుగురెట్లు ఎక్కువగా పోలీసు బందోబస్తు చేశారు నాలుగుగంటలనుంచి ఒక్కపురుగైనా బీచ్‌లోనికి వెళ్ళనివ్వకుండా నిరోధిస్తున్నారు. ఈ విధంగా ప్రైక్రాఫ్ట్సురోడ్‌లో బస్సు స్టాండువద్ద, బీచ్‌లైన్‌కు రెండు ప్రక్కలా రెండు ఫర్లాంగులదూరంలోను ప్రజలను నిలిపివేశారు.

సాయంత్రం 5-30 గంటలకు దళనాయకుడు శ్రీ తాడికొండ వీరభద్రయ్యగారు (లా-అప్రెంటిస్) ఒక్కడూ పోలీసుశ్రేణిని తప్పించుకొని సత్యాగ్రహ స్థలంవద్దకువచ్చి, నినాదాలుచేస్తూ, సత్యాగ్రహ వలంటీరులను ప్రదర్శనంలోనికి రావలసిందిగా హెచ్చరిస్తూ బీచ్‌లోనికివెళ్లారు. ఇంతలోకే పోలీసులు ఆయనను పట్టుకొన్నారు

తదనంతరం బీచ్‌రోడ్ మీద ఉత్తరవైపున పోలీసు శ్రేణివద్దవున్న ఆర్. యస్. యస్. వలంటీరులు బీచ్‌లోనికివెళ్ళి, అక్కడి నుంచి తొలగిపోవడానికి నిరాకరించగా, పోలీసులు లాఠీచార్జి చేసి, అందులో 13 మందిని అరెస్టుచేసి మిగతావారిని తరిమివేశారు

ఈలోగా ట్రిప్లికేన్‌బస్‌స్టాండువద్ద చేరిన వందలాదిప్రజలు అలజడి ప్రారంభించి పోలీసులపై రాళ్లు రువ్వారు. అంతట ఆ జనసమూహంపై పోలీసులు లాఠీచార్జి చేశారు. దాదాపు అరగంటసేపటికిగాని అక్కడ చేరినవారందరిని చెదరగొట్టడం పూర్తికాలేదు. ఆ పిదప సుమారు రాత్రి 7.30 గంటలకుగాని తిరిగి ఆ ప్రాంతంలో మామూలు రాకపోకలు ప్రారంభంకాలేదు.

నిన్నసాయంత్రం అరెస్టుచేసిన 14 మందిని రాత్రి పోలీసుస్టేషన్‌లో వుంచారు.

విదుబ్రోలులో ఇక్కడి హైస్కూలు ఉపాధ్యాయుడు శ్రీ రంగావఝ్ఝుల శేషగిరిరావుగారిని పోలీసువారు డిశెంబర్ 12 వ తేదీ అరెస్టుచేసి సబ్‌జైలులో ఉంచారు.

రాజమండ్రిలో డిశెంబర్ 14 వ తేదీ సాయంకాలం సుమారు 20 మంది ఆర్. ఎస్. ఎస్. వలంటీర్లు తమనాయకుని విడిచిపెట్ట వలసిందనీ, ఆర్. ఎస్. ఎస్. పై నిషేధాన్ని తొలగించవలసిందనీ నినాదాలుచేస్తూ, వీధులలో ఊరేగుతుండగా పోలీసులు అరెస్టు చేశారు పట్టణంలో పెక్కుచోట్ల "రామరాజ్యం" కావాలి అనే నోటీసులు అంటించబడి ఉన్నవి.

బెంగుళూరులో ఆర్ యస్. యస్ సత్యాగ్రహోద్యమం ప్రారంభం కావడంచేత సభలను నిషేధిస్తూ మైసూరు ప్రజాశాంతి రక్షణ చట్టం క్రింద మేజిస్ట్రేటు ఉత్తరువులు జారీచేశారు.

కళ్లికోటలో నిన్న 29 మంది వాలంటీరులు అరెస్టు గావించబడినారు

న్యూఢిల్లీలో నిన్న నిషేధాజ్ఞలు ఉల్లంఘించినందుకు 78 మంది వాలంటీరులు అరెస్టు గావించబడినారు

ఆర్. యస్. యస్. సత్యాగ్రహోద్యమం ప్రారంభమైన లగాయితు ఇంతవరకు ఈ కింద వివరించిన ప్రాంతాలలో అరెస్టు గావించబడిన వారి వివరాలివి.—

సిమ్లాలో 47 మంది, జాలింధరులో 41 మంది; అంబాలాలో 9 మంది, ఝాన్సీలో 20 మంది, బొంబాయిలో 788 మంది. జబల్‌పూర్‌లో 200 మంది కాన్పూరులో 14 మంది. పూనాలో 1,110 మంది, కొల్హాపూరులో 60 మంది కాన్పూరులో 412 మంది నాగపూరులో 133 మంది. వార్ధాలో 211 మంది. ఔరంగాబాద్‌లో 20 మంది గౌహాతిలో 23 మంది వాల్టెయిరులో 29 మంది. ఉదయపూర్‌లో 60 మంది. ఢిల్లీలో 341 మంది

ఇందులో చాలా మంది వెంటనే విడుదల చేయబడినారు.

లక్నోలో ప్రతికూల ప్రదర్శనాలు

సోషలిస్టు వాలంటీరుల ఉద్యమ ప్రారంభం

లక్నో డిసెంబర్, 13—

లక్నో విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు సోషలిస్టు కాంగ్రెస్ వాళ్ల వాలంటీరులు కలిసి మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న ఆర్. ఎస్. ఎస్. ఉద్యమానికి ప్రతిగా ప్రతికూల ప్రదర్శనాలు ప్రారంభించారు. ఆర్. ఎస్. ఎస్. వాలంటీరులు సత్యాగ్రహం జరిపే ప్రాంతంలోనే వేరు ప్రతికూల ప్రదర్శనం ప్రారంభంకాగా చిన్న సంఘర్షణ జరిగింది. ఇంతలో పోలీసులు వచ్చి లాఠీచార్జిచేసి, పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు.

నేడు మూడు పత్రికా కార్యాలయాలకు సీళ్లువేసి, ఒక జర్నలిస్టును కూడా పోలీసులు అరెస్టు చేశారు.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌నుంచి వైదొలగడానికి సోషలిస్టు పార్టీ జనరల్ కౌన్సిల్ తుది నిర్ణయం

('ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, డిశెంబర్ 11—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌నుంచి వెంటనే వైదొలగాలని స్టేట్ సోషలిస్టు పార్టీ సర్వసభ్యసమావేశం నేడు తీర్మానించింది. స్టేట్ కాంగ్రెస్‌తో తినకు కల అంగాంగీభావ సంబంధానికి నేటితో సోషలిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం స్వస్తి చెప్పింది.

హైదరాబాద్ సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ బి. ఎస్ మహాదేవసింగ్ నిన్న మిలటరీ-గవర్నర్ చౌధురీతో సంభాషించిన సందర్భంలో మచిలీపట్టణం జెయిలులో నిర్బంధించబడ్డ 10 మంది సోషలిస్టుల విడుదల విషయమై మద్రాసుప్రభుత్వంలో సంప్రతిస్తానని హామీయిచ్చినమీదట ఐదురోజులుగా నిరశనదీక్ష జరుపుతున్న ఆరుగురు సోషలిస్టు నాయకులు తమ నిరశనదీక్షను పరిత్యజించారు.

మేజర్ జనరల్ చౌధురీ వారికి ఒక బుట్టనిండా పండ్లను పంపాడు.

"గత్యంతరం లేదు"

స్టేట్ సోషలిస్టుపార్టీ నిర్ణయానికి శ్రీ జయప్రకాశ్ అభినందన

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిశెంబర్ 15—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌నుంచి వైదొలగిపోవాలని హైదరాబాద్ స్టేట్ సోషలిస్టు పార్టీ నిన్న చేసిన నిర్ణయాన్ని ప్రశంసిస్తూ ఇండియా సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడొక సందేశం పంపాడు.

కాంగ్రెస్‌సంస్థలో తక్కిన సంస్థలు అంగాంగీభావంతో మెలగడానికి కాంగ్రెసువారు అంగీకరించనప్పుడు సంస్థాన సోషలిస్టు పార్టీ ఇండియా సోషలిస్టు పార్టీకి శాఖగా స్వతంత్రంగా వుండడమే సముచితమని ఆయన సలహా యిచ్చాడు. నిజాం ప్రజా సమర సందర్భంలో చేసిన త్యాగాలకు గర్వపడి సోషలిస్టులు తమ భావి కర్తవ్యాన్ని విస్మరించరాదని, స్టేట్ కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత దాని బాధ్యత యినుమడించిందని, జమీందారీ విధాన విధ్వంసనమూ సోషలిస్టు ప్రజాస్వామ్య సంస్థాపన మున్నగు ఘనకార్యాలు సాధించవలసి వున్నవని, ఆ సందర్భంలో కలిగే కష్టనష్టాలకు భయపడక విప్లవాత్మక భవిష్యత్తులో విశ్వాసముంచాలని ఆయన సలహా యిచ్చాడు.

ఎన్నికల ఏర్పాట్లు

హైదరాబాద్ ఎన్నికల కమిషనర్ శ్రీ ఎం. శేషాద్రి బిదర్, ఉస్మానాబాద్, గుల్బర్గా జిల్లాల పర్యటన ముగించుకొని నేడు హైదరాబాద్‌కు మరలి వచ్చారు. రానున్న ఎన్నికల ఏర్పాట్లను గురించి చర్చించడానికి జిల్లాపరిపాల నాధికారులు త్వరలో సమావేశం కానున్నారు.

గ్రామపునర్నిర్మాణానికి 40 లక్షలు

చెంచులు మున్నగు ఆనాది జాతుల పురోభివృద్ధికి, గ్రామ పునర్నిర్మాణానికి హైదరాబాద్ ప్రభుత్వం 40 లక్షల రూపాయలను మంజూరు చేసింది

ఇండియా ప్రభుత్వానికి శ్రీ లాహిరీ సూచన

హైదరాబాదుకు రాజ్యాంగ నిర్మాణసభ అవసరం లేదని

హైదరాబాద్, డిశెంబర్ 11—

హైదరాబాద్ సంస్థానానికి ప్రత్యేకంగా రాజ్యాంగ నిర్మాణ సభను నెలకొల్పడం కంటె, ఇండియన్ యూనియన్ రాష్ట్రాల రాజ్యాంగాన్ని పోలిన రాజ్యాంగాన్ని నిర్మించడానికి భారతప్రభుత్వం ఒక ప్రత్యేకసంఘాన్ని నియమించడం సముచితమని అఖిలభారత హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ అశుతోష్ లాహిరీ నేడు పత్రికారచయితల గోష్ఠిలో ముచ్చటించాడు.

సంస్థాన భావిరాజ్యాంగాన్ని నిర్మించడానికి ప్రత్యేక రాజ్యాంగసభను నెలకొల్పవలసిన అవసరంలేదని తన గాఢవిశ్వాసమని, సంస్థాన ప్రజలు చాలా వెనుకబడివున్నారు గనుక ఇంతవరకు ఎన్నికలంటేనే ఏమో తెలియదు గనుక, వారి నిర్ణయంపై ఆధారపడడం న్యాయదూరం కాగలదని శ్రీ లాహిరీ అన్నాడు.

శ్రీ లాహిరీ రెండు రోజులపాటు జిల్లాల్లో పర్యటన జరిపినమీదట నేడు మిలటరీ గవర్నరుతో సంభాషించాడు. సంస్థానంలో ప్రశాంత పరిస్థితిని నెలకొల్పడంలో బహుధా ప్రయత్నంచేసి ఎలువైన మేజర్ జనరల్ చౌధురీని, తక్కిన ఇండియన్ యూనియన్ అధికారులను లాహిరీ ప్రశంసించాడు

ఉద్యోగాలబదిలీ రద్దు చట్టం

కొందరు ప్రధానోద్యోగులపట్ల అమలు

సికిందరాబాద్, డిశెంబర్ 14—

హైదరాబాద్ ఉద్యోగాల బదిలీ చట్టం రెండవ నిబంధనప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను బట్టి క్రింద పేర్కొన్నవారికే కాక, మరి 74 మందికి ఈచట్టం వర్తించగలదని అక్షనలీ ప్రధాన సివిల్ పరిపాలకుడు నేడు ప్రకటించాడు. మొయిర్ నవాబ్, మీర్ లాయిక్ ఆలీ, ఖుదుద్దీన్ ఖాన్ (ఎక్సైజ్ కమిషనర్). సైయుద్ జైనుల్లాబుద్దీన్ (కలెక్టర్) సైయుద్ ఖుదుద్దీన్ (కలెక్టర్). నిజాముద్దీన్ అహ్మద్ (కలెక్టర్). అయిరాజల్ హక్ (ఎక్సైజ్ శాఖ డిప్యూటీకలెక్టర్). సిద్దీక్ ఆలీఖాన్ (తుంగభద్రాప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), అహ్మద్ అలీఖాన్ (అసిస్టెంట్ కలెక్టర్) సైయుద్ యూసఫుద్దీన్ (అసిస్టెంట్ కలెక్టర్), మజాహార్ హుసేన్ (సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్), జముద్దీన్ అలీఖాన్ (సెంట్రల్ జైలుసూపరింటెండెంటు) అబ్దుస్సలాం సిద్దిక్ (పబ్లిక్ సర్వీస్ కమిషన్ రిజిస్ట్రార్), అబ్రకజాడి నద్రుద్దీన్, ఎ. ఎస్. నద్రుద్దీన్, మహమ్మద్ హుసేన్, ఎస్. ఎం. ఖాద్రీ, మీర్ అజర్ ఆలీ, అంజాద్ ఆలీ ఖాన్, (తాసీల్దార్), సత్యార్ హుస్సేన్ (తుంగభద్ర ప్రాజెక్టు ఇంజనీరు), అన్వరుద్దీన్ అహమద్ (లాండ్ రికార్డు ఆఫీసు), మహమ్మద్ ఇబ్రహీం (ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్).

హైదరాబాద్‌లో ధాన్య సేకరణ

ప్రస్తుతపు లెవీ విధానం కొనసాగాలని సంస్థాన ప్రభుత్వం ఉత్తర్వు

(మన విలేఖరి)

హైదరాబాద్, డిశెంబర్ 14—

సంస్థానంలో సాధ్యమైనంత హెచ్చుగా ధాన్యాన్ని సేకరించడానికి ప్రస్తుతం అమలులో వున్న లెవీ విధానమే అత్యుత్తమమైనది గనుక, అదే ఇకముందుకూడా కొనసాగగలదని హైదరాబాద్ ప్రభుత్వం నేడు ప్రకటించింది ప్రకటనలో ఇంకా ఈ విధంగా పేర్కొనబడింది:—

ప్రస్తుత లెవీ విధానం ప్రకారం, ప్రభుత్వానికి ధాన్యం విక్రయించడంలో రైతులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇదికాక ఇండియా ప్రభుత్వంతో సంప్రతించిన మీదట హైదరాబాదు ప్రభుత్వంకూడా ముఖ్యమైన ధాన్యాల సేకరణం ధరలనుకూడా నిర్ణయించింది. ఈ ధరలు ధాన్యాన్ని లెవీ రూపంగా చెల్లించినా, స్వయంగా అమ్మినా చెల్లించబడగలవు.

"చిన్న భూస్వాములకు ఇబ్బందులు తొలగించడంకోసం ధాన్యం కొనడానికి అవధి ఏర్పరచబడ్డది ఇంతవరకు రెండు ఎకరాలమెరక భూమిగల పట్టాదారు లెవీ చెల్లించవలసిన అవసరంలేదనే నియమం ఐదు ఎకరాలవరకు హెచ్చించబడ్డది. మాగాణి విషయంలో ఒక ఎకరానుంచి మూడు ఎకరాలకు హెచ్చించబడ్డది.

గ్రామసీమల పునర్నిర్మాణం

హైదరాబాద్ సంస్థానంలో ప్రశాంతి నెలకొనగానే, గ్రామసీమల పునర్నిర్మాణం ప్రారంభమైంది. సహకారసంఘాలు, వ్యవసాయ, మత్స్య పరిశోధన, పశువైద్యశాఖలు ఈ పునర్నిర్మాణానికి పూనుకున్నవి. గ్రామప్రజల సహాయార్థం ఒకనిధి నెలకొల్పబడింది. గ్రామాలలో 4000 లకు పైగా సహకార సంఘాలున్నవి. వీటి మూలధనం 80 లక్షలు. సభ్యుల సంఖ్య 99,000 ఈ సంఘాలన్నీ ప్రస్తుతం ఆహారసమస్య పరిష్కారానికి తోడ్పడుచున్నవి.

నిజాంలో పత్తిపై కంట్రోల్

కంట్రోలర్‌చే గరిష్ఠ ధరల ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 13—

ఇండియన్ యూనియన్‌లోని ప్రత్తి కంట్రోల్ ధరకు అనుగుణంగా సంస్థానంలోని ప్రత్తికిగరిష్ఠమైన ధరలు విధించడానికి నిజాం టెక్స్‌టైల్ కంట్రోలర్ నేడు నిర్ణయించాడు. ఈ గరిష్ఠ ధరలు మొదట గోదావరీ తీరంలోని ప్రత్తి పండే ప్రదేశాలకు వర్తిస్తవి. నాందేడ్, ఖార్డేలీ, ధర్మాబాద్, ఉమ్రి పట్టణాలలో, 120 సేర్ల పల్లాకు 87-8-0, సంస్థానంలోని అత్యుత్తమమైన ప్రత్తి పండే భైన్సా ప్రాంతంలో పల్లాకు 87-0-0 నిర్ణయించబడ్డది.

ఇంతకంటె ఎక్కువ ధరలకు ప్రత్తిని కొనరాదని, అలా చేసినట్లయితే వారి లైసెన్సులు రద్దు చేయబడగలవని ప్రత్తి రవాణాకూడా కంట్రోల్ చేయబడగలదని కంట్రోలర్ ప్రకటించాడు.

కల్లోల ప్రాంతంలో చౌధురి పర్యటన

గూండాలను ఏమాత్రం కనికరించనని హెచ్చరిక

హైదరాబాద్, డిశెంబర్ 13—

మిలిటరీగవర్నర్ మేజర్ జనరల్ చౌధురి నేటి ఉదయం ఆకస్మాత్తుగా సెంట్రల్ జెయిలును పరిశీలించాడు. ఆయన వార్డులన్నిటినీ చూచి బందీల నివాసపరిస్థితులను స్వయంగా తెలుసుకున్నాడు.

రజాకార్ బందీలతోను, తక్కిన ఖైదీలతోను సంభాషించాడు.

కొన్ని రోజులక్రితం కొంచంగా మత సంఘర్షణ జరిగిన చార్‌మినార్, ఫలక్‌నుమా మున్నగు ప్రదేశాలలో పర్యటన చేశాడు. ఆయనవెంట హైదరాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ ఎ పి వాతో ఉన్నాడు.

మిలిటరీ గవర్నర్ కల్లోలప్రాంతంలో హిందూ, ముస్లిములతో సంభాషిస్తూ, మత విద్వేషంవల్ల కలిగిన ప్రమాదాన్ని ఉభయవర్గాలవారూ గుర్తించాలని, కల్లోలానికి కారకులైన గూండాలపై-వారు ఏ వర్గానికి చెందిన వారైనప్పటికీ—తీవ్రచర్యలు తీసుకొనడానికి ఏ మాత్రమూ జంకనని అన్నాడు.

సంస్థాన ప్రజలకు ప్రాతినిధ్యం

ఢిల్లీ సమావేశంలో అభ్యర్థన

న్యూఢిల్లీ, డిశెంబర్ 12—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు సంస్థాన ప్రతినిధులు నిన్న శ్రీ హనుమంతయ్య అధ్యక్షతను సమావేశమై సంస్థాన ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలను గురించి చర్చించి క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

(1) రాజ్యాంగ పరిషత్తులో సంస్థాన ప్రతినిధులు మూడింట ఒకభాగం వున్నారు. సంస్థానాల వైశాల్యం యావద్భారతంలో దాదాపు సగం వున్నాయి. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వంలో సంస్థానాలకు ప్రాతినిధ్యం లేదు. వారికి తగు ప్రాతినిధ్యం ఇవ్వాలని ఈసమావేశం ఇండియా ప్రధానిని, ఉపప్రధానిని అభ్యర్థిస్తున్నది.

(2) ఇండియా ప్రభుత్వం నియమిస్తున్న ప్రతినిధివర్గాలలోను, సంఘాలలోను కూడా సంస్థాన ప్రజలకు తగు ప్రాతినిధ్యం ఇవ్వాలి.

ఇండియన్ యూనియన్‌లో విలీనమైన సంస్థానాల విషయాలను, అక్కడి పరిపాలనకూ ప్రజలకూ గల సంబంధాన్ని ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ రాజ్యాంగ సలహాదారుతో చర్చించడానికి శ్రీయుతులు పామీష్, బి. ఎస్. మునావళ్లి, యుధిష్ఠిర మిశ్ర ఠాకూర్ కృష్ణసింగ్, డాక్టర్ ఎస్. పర్మార్‌లతో ఒకరాయబారవర్గం పంపడానికి నిర్ణయించబడ్డది.

ఇండియాలో కుటీర పరిశ్రమల అభివృద్ధి

జాపనీస్ వస్తుప్రదర్శన సందర్భంలో డాక్టర్ ముఖర్జీ సూచన

కటక్, డిసెంబర్ 13—

జపాన్‌లో కుటీర పరిశ్రమలద్వారా తయారైన 310 వస్తువులు కటక్‌లో ప్రదర్శించబడినవి. ఈ వస్తు ప్రదర్శన సందర్భంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ (ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక శాఖామంత్రి) ప్రసంగిస్తూ, ఇండియానుండి మనం కొందరిని జపానుకు పంపాలని సూచించాడు వారక్కడ కుటీర పరిశ్రమలు సాగే పద్ధతులను పరిశీలించి మరలివచ్చినమీదట, రాష్ట్రీయ ప్రభుత్వాలసహాయంతో ఇండియాలోని కుటీరపరిశ్రమల అభ్యున్నతి ప్రణాళికలను కొనసాగించాలని మంత్రి తెలిపాడు.

కుటీర పరిశ్రమలలో ఉపయోగించే 300 యంత్రాల చిత్రపటాలు ఈ వస్తుప్రదర్శనంలో ప్రదర్శించబడినవి ఇండియా ప్రభుత్వం రాష్ట్రీయ ప్రభుత్వాలు స్థాపించనున్న కుటీర పరిశ్రమల ఎంపోరియములలో ఈ యంత్రాలను ప్రదర్శించి, వాటిని గురించి ప్రజలకు తెలియజేయాలని డాక్టర్ ముఖర్జీ సూచించాడు.

గాంధీజీ హత్యాకేసులో ముద్దాయిల తరఫు వాదం

అప్రూవర్ సాక్ష్యంపై ఆధారపడి ఆప్టేను దోషిగా నిర్ణయించరాదని అతని ప్లీడర్ విజ్ఞాపన

న్యూఢిల్లీ, డిశెంబర్ 15—

గాంధీజీ హత్యాభియోగ విచారణలో ఆప్టే ప్లీడరు మిస్టర్ మెంగ్లే ఆర్గ్యుమెంట్సు నిన్నటితో పూర్తిఅయినవి. అప్రూవర్ బాడ్గే సాక్ష్యంమీద ఆధారపడి ప్రాసిక్యూషన్ వారు తయారుచేసిన కేసు నిరర్థకం అనిఅన్నారు కనక, కుట్ర చేశారనే ఆరోపణతో నారాయణ ఆప్టేను శిక్షించడం మహాప్రమాదకరమని వివరించాడు. మిస్టర్ మెంగ్లే నాలుగురోజులపాటు ఆర్గ్యుమెంట్సు చెప్పారు.

తరువాత శంకరకృష్టయ్యా ప్లీడరు మిస్టర్ హెచ్. ఆర్. మెహతా ఆర్గ్యుమెంట్సు చెప్పడం ప్రారంభించాడు.

మిస్టర్ మెంగ్లే తన ఆర్గ్యుమెంట్సులో నేడు ఇలా అన్నాడు:—

"మహాత్మా గాంధీ హత్య జరపడానికిగాను తాను ఆప్టే, గోడ్సేలవెంట ఢిల్లీవెళ్లడానికి ఆరు కారణాలను బాడ్గే తన సాక్ష్యంలో చెప్పారు. అందులో ఒకటి సావర్కార్ ఉత్తరువులను అమలుపరచాలని ఆప్టే చెప్పడం, ఆప్టే, గోడ్సేలు ఆర్థిక సహాయం చేస్తూవుంటారు గనుక సహాయం చేయాలనుకోవడం, అయితే సమయం దొరికినప్పుడు, సావర్కార్ ఆజ్ఞను పాలించవలచిన బాడ్గే, గోడ్సే, ఆప్టేలు ఏదిచెప్పినా చేసే బాడ్గే, అత్యంత త్వరలో తన అభిప్రాయాన్ని ఎందువలన మార్చుకోవలసి వచ్చింది?"

"అప్రూవర్ సాక్ష్యం చెప్పినతరువాత దాన్ని ధృవపరుస్తూ ఇతర సాక్షులను కోర్టుకు పిలిపించవలసివుంటుంది కాని, హిందూమహాసభ భవనం వెనుకవైపునవున్న అడవి కావలాదారు సాక్ష్యం ముందు రికార్డు చేయడం జరిగింది. ఇది న్యాయశాస్త్రానికి వ్యతిరేకం. అదీగాక ముద్దాయిలు జనవరి 20 వ తేదీన ఆ అడవిలో తిరిగినప్పటికీ, చెట్టు కొమ్మను పిస్తోలుతో కాల్చినట్టు ఋజువు ఏమిటి? అదీగాక తమను ముగ్గురు అడవి కాపుదారులు చూచారని బాడ్గే చెప్పితే, ఒక్క కావలాదారుచేత మాత్రమే ప్రాసిక్యూషన్ వారు సాక్ష్యం చెప్పించడానికి కారణం?"

"జనవరి 20 వ తేదీన ముద్దాయిలందరూ మెరీనా హోటలులోని 40వ నెంబరుగదిలో సమావేశమై బాంబులు, మందుగుండు, పంచుకొన్నట్టు బాడ్గే చెప్పాడు కాని ఆ నాడు ఆహోటలులో వీరిని చూచినట్లు ఒక్క సాక్షికూడా చెప్పలేదు. కనక ఈ విషయంలోకూడా బాడ్గే చెప్పినసాక్ష్యం ధృవపరచడం జరగలేదు. ఆ రోజున 40 నెంబరుగదివారికి అదనంగా మూడుటీలు ఇచ్చానని సాక్ష్యం చెప్పిన హోటలు నౌకరు కూడా కోర్టులో గోడ్సే, ఆప్టేలను గుర్తుపట్టలేకపోయారు. కనక అతని సాక్ష్యాన్ని నమ్మడానికి వీలులేదు."

"గాంధీని హత్యచేయడానికి ఆయుధాలు ఉపయోగించడంలో, అడవిలో చెట్టుకొమ్మను కొట్టి చూచి, పనికిరాదని నిర్ణయించుకొన్న రివాల్వరును శంకర్‌కు ఇవ్వమని, గోడ్సేగదిలో దాచ్చిపెట్టిన గోపాల్ గోడ్సే బాగుచేసిన పిస్తోలు తనకు ఇవ్వమని, ఆప్టేతో తాను చెప్పినట్లుగా బాడ్గే తనసాక్ష్యంలో వివరించాడు. ఆ సలహాను ఆప్టేకూడా అంగీకరించాడట. ఎంతో తెలివిగలిగిన ఆప్టే, పనికిరాని రివాల్వరులను గాంధీజీని హత్య చేయడానికి ఉపయోగించడానికి నమ్మకిస్తాడా?

"మెరీనా హోటలులో నిర్ణయించుకొన్న ప్రకారం ముందు మదన్‌లాల్ బాంబు పేల్చాలి మిగిలినవారు వెంటనే రివాల్వర్లుకాల్చి, గాంధీజీ మీద చేతిబాంబులు విసరాలని ఏర్పాటు చేసుకున్నారు. అనుకున్న ప్రకారం మదన్‌లాల్ బాంబు ప్రేల్చాడు. కాని మిగిలినవారు చేయవలసిన పని చేయలేదు ఎందువల్ల తాము అనుకున్న ప్రకారం ప్రార్థన సమావేశం దగ్గర నిలబడిపోయారు. ఈ విషయం ఎవరూ చెప్పలేదు

దాదా మహారాజ్

తరువాత కుట్ర జరిగినదనడానికి తగిన పరిస్థితుల వివరించడానికి ప్రాసిక్యూషన్ చేసిన ప్రయత్నాలనుగురించి ఇలా అన్నాడు.

"జనవరి 17 వ తేదీన ఆప్టే గోడ్సేలతోకలిసి బొంబాయినుంచి విమానంమీద ప్రయాణంచేసి అహ్మదాబాదులో దిగినట్లు దాదామహారాజ్ తన సాక్ష్యంలో చెప్పాడు. అప్పుడు వీరు ముగ్గురు కొంతసేపు మాట్లాడుకున్నట్లు కొద్దిరోజులలో వేరాము ఏమిచేయనున్నదీ మీకే తెలుస్తుందని ఆప్టే దాదామహారాజ్‌తో చెప్పినట్టుకూడా చెప్పబడింది జనవరి 26 వ తేదీన కూడా తమకు రివాల్వరు కావాలని ఆప్టే గోడ్సేలు దాదా మహారాజ్‌ను అడిగినట్టుకూడా సాక్ష్యం వుంది. అయితే కుట్రచేసిన వ్యక్తులు తమ ఆలోచనలను ముందుగా ఈ విధంగా మరొకరికి చెప్పుతారా? దాదా మహారాజ్‌ను తమకు వ్యతిరేక సాక్షిగా చేసుకుంటారా? అదీగాక దాదా మహారాజ్ ఒక మఠాధిపతి ఆయన చెప్పిన సాక్ష్యాన్నిబట్టి చూస్తే, హత్యను, దౌర్జన్యాన్ని ప్రోత్సహించినవాడు నిజంగా ఆయనే. అంతేకాదు, మహ్మదాలీ జిన్నా లియాకత్ ఆలీఖాన్‌లను హత్యచేయడానికి ఆప్టేను తాను వినియోగించానని, పాకిస్తాన్‌కు వెళ్లే రైలును ప్రేల్చి వేయమని ఆప్టేను తాను ప్రోత్సహించినట్టుకూడా దాదామహారాజ్ తన సాక్ష్యంలో చెప్పాడు. అంతేకాదు. ఆయుధాలు, మందుగుండు, సేకరించి, అనేకమందికి సప్లయి చేసినట్టు చెప్పాడు. ఈ విషయాలన్నీ అధికారులకు తెలిసినవి గనక, తనకు ఏమిప్రమాదం వస్తుందో అని ఎన్ని అబద్ధాలు చెప్పడానికిఅయినా ఆయన తయారయాడు. కనక ఆయన సాక్ష్యాన్ని నమ్మడం మహా ప్రమాదం."

"అలాగే దాదామహారాజ్ సోదరుడు దీక్షిత్ మహారాజ్ కూడా. హిందూ ముస్లిం సంఘర్షణల సందర్భంలో బాడ్గే దగ్గర ఈయన అనేక ఆయుధాలు, మందు గుండు కొన్నాడు. అదీగాక ఈయన సాక్ష్యంకూడా బాడ్గే చెప్పిన విషయాలను ధృవపరచడం లేదు."

ఢిల్లీ బయలుదేరడానికి పూర్వం గోడ్సే, ఆప్టేలు కొందరిదగ్గర విరాళాలు సేకరించారన్న విషయం, గాంధీజీ హత్యకు కుట్ర జరిగిందన్న సంగతి ఋజువుచేయడం లేదని చెప్పాడు.

గోడ్సే, ఆప్టే, కార్కరే, గోపాల్ గోడ్సేలు తమ ఇంటిదగ్గర వున్నట్లు వసంతజోషీ సాక్ష్యం చెప్పినా, ఆ కుటుంబం పెద్ద, వసంతజోషీ తండ్రి మిస్టర్ జి. ఎమ్. జోషి సాక్ష్యంలేకుండా ఆ పిల్లవాని సాక్ష్యానికి విలువలేదని అన్నాడు.

అలాగే హిందూమహాసభ భవనం వెనకవైపున వున్న అడవిలో పిస్తోలు కాల్చినట్లు పోలీసులు ఆప్టేచేత బలవంతంగా ఒప్పించి, చమన్‌లాల్ గ్రోవర్ అనే పంచాయతీదారు ముందు వాఙ్మూలం ఇప్పించారు. గనక అది చెల్లదని తెలియజేశాడు

డాక్టర్ పర్చూరేకు పిస్తోలు లైసెన్సు వున్నది గనక, ఆయనే తనఇంటి గోడమీద కాల్చి చూసి వుండవచ్చునని, కనక గోడ్సే, ఆప్టేలు తమకు లభించిన పిస్తోలునుకాల్చి చూశారనుకోడానికి అవకాశంలేదని అన్నాడు.

జనవరి 20 వ తేదీన మదన్‌లాల్ ధరించిన కోటు తాలూకు లాగులు, ఆప్టేపెట్టెలో పోలీసులు వుంచారని నమ్మడానికి ఆధారాలు వున్నవని వివరించాడు.

ప్రార్థన సమావేశంవద్ద వ్యతిరేక ప్రదర్శనాలు జరపడానికి వెళుతున్నారు గనక, తమ కుటుంబాలు హాయిగా జీవించాలనే ఉద్దేశ్యంతో గోడ్సే తన ఇన్సూరెన్సు పాలసీని ఆప్టే, గోపాల్ గోడ్సేల భార్యల పేర ఎరమాయింపు చేశారని చెప్పారు.

ఆప్టేమీద పెట్టిన కేసులను ప్రాసిక్యూషన్ సరిగా ఋజువుచేయలేదని అంటూ మిస్టర్ మెంగ్లే తన వాదాన్ని విరమించాడు.

తరువాత శంకర కిష్టయ్య ప్లీడరు మిస్టర్ మెహతా ఆర్గుమెంట్సు చెప్పడం ప్రారంభించాడు.

శంకర్ బాడ్గే నౌకరు గనక బాడ్గే చెప్పిన ప్రతి పనినీ చేశాడని, యజమాని వెంట తాను ఎక్కడెక్కడికి వెళ్ళిందీ కోర్టువారికి చెప్పాడని. కాగా గాంధీజీ హత్యకు కుట్రజరిగిందనే విషయం మాత్రం శంకర్‌కు తెలియదని మిస్టర్ మెహతా అన్నాడు.

అదీగాక ముద్దాయిలవెంట శంకర్ ఎక్కడకు వెళ్ళినా, ప్రత్యేకంగా ఒకమూల కూర్చుంటూ వుండేవాడని, అనేకమంది ప్రాసిక్యూషన్ చెప్పారనికూడా తెలియజేశాడు. అదీగాక శంకర్‌కు ఏమిపురావని, అతను యజమాని చెప్పినట్లు చేశాడని కనక శంకర్ చేసిన నేరాలలో ఆర్థిక, రాజకీయమైన ఆరోపణలు ఏమీలేవన్న విషయం కోర్టువారు ముఖ్యంగా గమనించాలని అన్నాడు. శంకర్‌మీద పెట్టిన కేసులను ప్రాసిక్యూషన్‌వారు ధృవపరచలేదని పేర్కొన్నారు.

కోర్టు సమావేశం నేటికి వాయిదా వేయబడింది

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press. Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 298
6 పేజీలు వెల :: ఒక అణా ::
మద్రాసు శుక్రవారం
17-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

"నేతాజీ దీవులు"

కలకత్తా, డిశెంబర్ 16—

అండమాన్ దీవులకు "నేతాజీ సుభాష్‌చంద్రబోసు దీవులు" అని పేరు మార్చడానికి ఇండియా ప్రభుత్వం మంత్రులు సుముఖంగా నున్నారని ఢిల్లీనుంచి నిన్న యిక్కడకు వచ్చిన పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ పేర్కొన్నాడు.

కడుపు పంట

నాలుగు కాన్పులలో కవలలు కనిన ఫ్రెంచి వనిత

పారిస్, డిశెంబర్ 16—

ఒక బ్రిటానీ పరిగణావనితకు వేరు కవలపిల్లలు పుట్టారు. ఈమెకు ఇంతకుముందు మూడు కాన్పులలో కవలలు కలిగారు.

36 సంవత్సరాల వయస్సుగల ఈమెకు ఇప్పుడు మొత్తం 16 మంది సంతానం.

"సత్యం, అహింస, స్వాతంత్ర్యాలకు కాంగ్రెస్ పతాక చిహ్నం"

గాంధి నగర్‌లో పతాకోత్సవాన్ని చేస్తూ, నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి ఉద్బోధ

"ఈ ఉజ్జ్వల పతాక ఛాయకింద ప్రపంచ శాంతిస్థాపనే మన లక్ష్యం"

శత్రువులు మనపట్ల కన్నెత్తి చూడలేనివిధంగా దేశాన్ని శక్తివంతం చేయవలసిందిగా ప్రబోధం

గాంధినగర్, డిశెంబర్ 16—

మరే జాతిపైనా దురాక్రమణ వాంఛ లేకుండా ప్రపంచ శాంత్యభ్యుదయాల కోసం మనం సర్వదా పాటుపడాలని నూతన రాష్ట్రపతి శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు నేటి ఉదయం గాంధినగర్ ఝండాచౌక్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ ఉద్ఘాటించారు.

2,000 మంది స్వయం సేవికలతో పాటు 1,000 మంది స్వయం సేవకులు సైనిక ప్రదర్శనాలు జరుపగా, రాష్ట్రపతి పట్టాభి సైనిక వందనం స్వీకరించారు. పర్వత శిఖరాగ్రంనుంచి వాలు [illegible] ధ్వజ స్తంభంపై పతాకానికి అపూర్వ శోభ కలిగించాయి.

నూతన రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్య నేటి ఉదయం 8-30 కు ఝండాచౌకులో భారత జాతీయ పతాకా వందనోత్సవం జరుపడంతో 55 వ కాంగ్రెస్ మహాసభ విపుల కార్యక్రమం ప్రారంభమైంది. [illegible]

[illegible]

"పట్టాభి జిందాబాద్" అని మిన్ను ముట్టేటట్టుగా విజయనాదాలు చేశారు. [illegible] రాష్ట్రపతి ముకుళిత హస్తుడయి కెమెరా ముందు నిలిచారు.

పతాకను రాష్ట్రపతి ఎగురవేసి, వందన సమర్పణం జరిపిన తర్వాత వాద్యాలు "జనగణమన" గీతాన్ని వాయించడమూ, బాలికాబృందం గీతాన్ని ఆలపించడమూ ప్రేక్షకులకు అత్యానందాన్ని కలిగించాయి.

స్వతంత్ర భారతంలో తొలిపతాక ప్రతిష్ఠ

[illegible]

"సత్యం, అహింస, స్వాతంత్ర్య [illegible]

[illegible]


జయపూర్ సభలో అనధికార తీర్మానాలు చర్చకు రావట

గాంధినగర్, డిశెంబర్ 16—

[illegible]

"పట్టాభి జిందాబాద్"

[illegible]



డా|| భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు

అహింసాశక్తి దిగ్విజయమైనదని, సత్యప్రభావం మహోజ్వలమైనదని, నిర్మలత్వం మహిమాన్వితమైనదని మనం సర్వతా ప్రపంచంలో నిరూపించాలి అలా చేయగలిగిననాడే "ఝండా ఊంచా రహే" అన్న గీతార్థం సార్థకమౌతుంది. అప్పుడే సగర్వంగా మన ప్రపంచ నాయకత్వాన్ని మనం గుర్తింపు చేసుకోగలం.

భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్య: రేపటి లోపుగా నెహ్రూ ప్రకటన

గాంధీనగర్, డిశెంబర్ 16—

భాషా రాష్ట్రాల నిర్మాణానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదిస్తున్నదని, నేటి క్లిష్టపరిస్థితులలో ఈ సమస్య కొద్దికాలంపాటు వాయిదా వేయవలసిన అవసరాన్ని వివరిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ రేపటిలోగా గాంధీనగర్‌లో జరుగు కాంగ్రెసు విషయ నిర్ణాయక సమావేశంలో ప్రకటన చేస్తాడని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ప్రధాని పండిట్ నెహ్రూ ఏమి చెప్పినప్పటికి, ఆంధ్ర, మహారాష్ట్ర, నాగపూర్ ప్రతినిధులు మాత్రం అంతిమ నిర్ణయం జయపూర్‌లో జరిగితీరవలసిందేనని పట్టుపట్టడానికి నిర్ణయించుకొన్నారనికూడా వార్తలు వస్తున్నవి. నేడు జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణాన్ని గురించి చర్చలు జరగలేదట. (యు. పి. ఐ.)

గాంధినగర్‌కు నెహ్రూ, పటేల్ ప్రభృతుల ఆగమనం

విమానాశ్రయంవద్ద జయపూర్ ప్రధాని స్వాగతం

గాంధీనగర్, డిశెంబర్ 16—

పండిట్ నెహ్రూ, ఇండియా ప్రధాని, సర్దార్ పటేల్ (ఇండియా ఉపప్రధాని) నేడు ఒక ప్రత్యేక విమానంలో ఢిల్లీనుంచి జయపూర్ చేరి గాంధీనగర్ చేరుకున్నారు. విమానాశ్రయంవద్ద వారికి పండిట్ హీరాలాల్‌శాస్త్రి (జయపూర్ ప్రధాని సమ్మానసంఘాధ్యక్షుడు), సమ్మాన సంఘానికి చెందిన ఇతర సభ్యులు స్వాగతమొసగినారు.

తరవాత సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూ నరాసరి రాజభవనానికి వెళ్ళి జయపూర్ మహారాజాను దర్శించారు.

మౌలానా అబుల్‌కలాంఆజాద్, మిస్టర్ రఫీ అహ్మద్‌కిద్వాయ్, (ఇండియా ప్రభుత్వం మంత్రులు) మిస్టర్ అసఫాలీ(ఒరిస్సాగవర్నర్) కూడా ఇదేవిమానంలో గాంధినగర్ చేరుకున్నారు.

"మా సరిహద్దు గాంధీ మా మధ్యలేడు"

జయపూర్ కాంగ్రెస్ ప్రతినిధి మిస్టర్ అబ్దుల్ గనీ సంతాపం

గాంధీనగర్, డిశెంబర్ 16—

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు తూర్పు పంజాబునుంచి నలుగురు ముస్లిం ప్రతినిధులు మాత్రమే వచ్చారు వారు డాక్టర్ ఎస్. ఐ. కిచ్లూ మౌల్వీ అబ్దుల్‌గనీ (లూధియానా) ఖాన్, అబ్దుల్ గఫర్ ఖాన్ (అంబాలా)చౌధురీ మహ్మద్‌హుస్సేన్ (కర్నాల్).

మౌలానా అబ్దుల్‌గనీ లూధియానా జిల్లాకాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వర్కింగ్ కమిటీ మత సమస్యాపరిష్కారానికి చేసిన తీర్మానం చాలా ప్రశంసనీయంగా వుందని తెలియజేశాడు. ఇండియాలోని ముస్లింలకు ఇది చాలా విశ్వాసాన్ని చేకూరుస్తున్నదని అన్నాడు.

"మా బాపూజీ లేకపోవడమేకాకుండా, మా సరిహద్దు గాంధీకూడా పాకిస్థాన్ జైళ్లలో నానాబాధలు అనుభవించడం మాకు ఎంతో బాధాకరంగావుంది." అనికూడా ఆయన అన్నాడు.

దత్తమండలాలు, రాయలసీమ ఒకే ప్రాంతమని తెలియని ధార్ కమిటీ

ప్రత్యేకాంధ్ర రాష్ట్రానికి ఆర్థిక స్తోమత వుండదని విపరీత వాదం

డాక్టర్ లంక సుందరం నిశిత విమర్శ

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి) న్యూ ఢిల్లీ, డిశెంబర్ 16—

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి గల ఆర్థిక, రాజకీయ, ప్రాంతీయావరోధాలను గురించి ధార్ కమిటీవారు తమ నివేదికలో సందిగ్ధంగా వివరించారు. ఆంధ్రరాష్ట్ర బడ్జెట్‌లో సాలీనా 652 లక్షల రూపాయలు లోటు రాగలదని కొన్ని అంకెలను తయారుచేసి చూపించారు. సర్కారు జిల్లాలవారు తమను "దోపిడి" చేస్తారని రాయలసీమవారు భయపడుతున్నారని పేర్కొంటూ, ఆంధ్రరాష్ట్రంలో రాయలసీమ చేరడాన్ని గురించి ప్లెబిసైట్ తీసుకోవాలని సూచించారు. ఒరిస్సాలోని గంజాం, కోరాపుట్టి జిల్లాల విషయంలో పరిశీలన తమకు సంబంధించినది కాదని వివరించారు. ఈ అవకతవక వ్రాతలను విమర్శిస్తూ డాక్టర్ లంకసుందరంగారు నేడొక ప్రకటన చేశారు.

"రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు ధార్ కమిటీ వారిని కోరింది ఒకటి; చివరకు తమ నివేదికలో వారు చెప్పింది ఒకటి; కనక నూతన రాజ్యాంగంలోని ఒకటవ షెడ్యూలులో చేర్చవలసిన ప్రాంతాల సంస్థలనుగురించి చర్చ జరిపే సందర్భంలో ఈ నివేదికను ఇండియా రాజ్యాంగ పరిషత్తు పరిగణించవలసిన అవసరంలేదు. కాని, 1935 ఇండియా చట్టంలోని 290 వ సెక్షన్ ప్రకారం నూతన రాష్ట్రాల నిర్మాణం జరగలా లేదా అన్న విషయాన్నిగురించి మాత్రమే అంతిమ నిర్ణయం చేయవలసి వుంటుందనికూడా డాక్టర్ లంక సుందరం తన ప్రకటనలో వివరించారు.

ఆయన తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:—

"నూతన రాష్ట్రాల నిర్మాణం జరగడంవలన దేశంలో సంభవించగల ఆర్థిక పరిపాలనా సమ[illegible]

[illegible] జాతీయ నిర్మాణానికి ఉపయోగించగల సాధన మార్గాలుగా వున్నవి" ఇలాంటి ధర్మోపన్యాసాలకోసమేనా ఈ కమిటీవారిని ఇండియా రాజ్యాంగ పరిషత్తు నియమించింది.

"అదీగాక న్యాయశాస్త్ర దృష్టితో నిష్పాక్షికంగా తాము చేయవలసిన పరిశీలనలు చేయక, రాజ్యాంగ పరిషత్తుకు బాధ్యత వహించిన వీరు, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం నిర్మాణం కావాలనే ఆశయాలపట్ల ఆలకాగా మాట్లాడడం భావ్యంకాదు అందులోను పూర్తిగా అవగాహనం చేసుకొనని అంకెలతో, తమ మనోభావాలను ఆర్భాటంగా వివరణకు పూనుకొన్న వీరి నివేదిక శాస్త్రయుక్తమైన రిపోర్టుగా పరిగణింపబడటానికి వీలులేదు.

"అందువల్లనే ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయం గురించి కమిటీవారు తమ నివేదికలో అవగాహనలేని అనేకవిషయాలు ఎలా చెప్పారో వివరించదలచాను.

[illegible]

(మిగతా 2 వ పేజీలో)

"ధార్ కమిటీ నివేదికను మన దేశ నాయకులు బుట్టదాఖలు చేయాలి"

—ఆచార్య రంగా

కటక్, డిశెంబర్ 16—

"అభివృద్ధి నిరోధకంగావున్న ధార్ కమిటీ నివేదికను మన జాతీయ నాయకులు త్రోసిపుచ్చి అభ్యుదయకర మార్గాలలో ప్రజాస్వామ్య సిద్ధాంతాలు అతిసులభంగా అమలు జరపడానికి వీలుగా ప్రస్తుతపు రాష్ట్రాలను పునర్విభజించ గలరని విశ్వసిస్తున్నాను" అని ధార్ కమిటీ నివేదికను పూర్తిగా ఖండిస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఆచార్య యన్. జి. రంగా నేడొక ప్రకటన చేశారు.

30 సంవత్సరాల క్రితం ప్రారంభమైన భాషా ప్రయుక్తరాష్ట్ర విభజనోద్యమాన్ని ఒక్క కలంపోటుతో ధార్ కమిటీ త్రోసిపుచ్చడంకంటె ఇండియాకు విషాదకరమైన సంఘటన మరొకటిలేదని వివరిస్తూ ఆచార్యరంగా ఇంకా ఇలా అన్నారు

"ధార్ కమిటీవారు చేసిన శోచనీయ సూచనల ఫలితాలు అతివిషమమైనవి కావచ్చునేమోనని నేను భయపడుతున్నాను."

బొంబాయి ప్రధాని హర్షం

బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్ నేడు లక్నోనుంచి ధార్ కమిటీ నివేదికపై ఒక ప్రకటనచేస్తూ, ఆ నివేదికలో ధార్ కమిటీచేసిన నిర్ణయాలు విజ్ఞతాపూర్వకంగా వున్నవని అన్నాడు.

"ఆంధ్ర, కన్నడ ప్రజా వైఖరిని గుర్తించనేలేదు" శ్రీ గాడ్గిల్ ఉద్ఘాటన

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 16—

"ఆంధ్ర, కర్నాటక ప్రజల అభిప్రాయాన్ని ధార్ కమిటీ గ్రహించనేలేదని చెప్పడానికి చింతిస్తున్నాను. వారి నివేదిక మూలంగా ఇప్పటికే ఆ ప్రాంతాల ప్రజలలో వ్యాపించివున్న అసంతృప్తి మరింత పెచ్చు పెరగడం తథ్యం" అని ధార్ కమిటీ నివేదికను ఖండిస్తూ ఇండియా ప్రభుత్వం పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి శ్రీ యన్. వి. గాడ్గిల్ ఉద్ఘాటించారు.

మహారాష్ట్రం వైఖరిని వివరిస్తూ శ్రీ గాడ్గిల్ ఇంకా ఇలా అన్నారు:—

"మహారాష్ట్రం మూడు ప్రాంతాలుగా విభజించబడినప్పటికీ, భాషాప్రయుక్త రాష్ట్ర విభజనను ముందుగా మహారాష్ట్రులు ప్రారంభించలేదు. ముందు పరిష్కరించవలసిన సమస్యలను గురించి ముందు పరిశీలించవన్నదే మా భావం.

"ఇప్పుడో మాతృదేశం స్వతంత్రమైంది నవభారత రాజ్యాంగం తయారు చేయబడుతున్నది నవభారతం ఫెడరల్ రాజ్యం కాబోతున్నమాట తథ్యం అప్పుడు సిద్ధాంతంపైన నవభారత ఫెడరేషన్‌లోని రాష్ట్రాలు విభజించబడవలెనో [illegible] ప్రస్తుతం వున్న రాష్ట్రాలను [illegible] అసంభావ్యంగా బ్రిటిష్ ప్రభుత్వం నిర్మించింది ప్రస్తుతమున్న రాష్ట్రాలనే యథాతథంగా అవసరమైనదానికంటె ఒక్క [illegible]

వుంచడం విజ్ఞతకాదు — రాజకీయజ్ఞత అసలే కాదు ప్రస్తుతపు రాష్ట్రాలను యథాతథంగా వుంచడానికి కొందరు స్వార్థపరులు ప్రయత్నిస్తున్నారని ప్రజలందరు అనుమానిస్తున్నారు మమీ

బొంబాయి రాష్ట్ర వాసులకు అశనిపాతం

బొంబాయి మంత్రి విమర్శ

బొంబాయి, డిశెంబర్ 16—

కాంగ్రెస్ ఏనాటినుంచో ఆమోదిస్తూ వచ్చిన భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సిద్ధాంతాన్ని నిరాకరిస్తూ ధార్ కమిటీ చేసిన సూచనలు ప్రజలలో అసంతృప్తిని కలిగించక తప్పదని బొంబాయి స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ జి. డి. [illegible]

(మిగతా 2 వ పేజీలో)

పీపింగ్ పతనం?

చైనీస్ సర్వసేనాని కమ్యూనిస్టు దళాలకు చిక్కిపోయాడట

లండన్, డిశెంబర్ 16—

పీపింగ్ నగరం కమ్యూనిస్టుల వశమైనట్లు ధ్రువపడని వార్తలు తెల్పుతున్నాయి. ఉత్తర చైనారంగంనుంచి తిరోగమనం జరిపిన చాంగ్‌కై-షేక్ సైన్యాలు టిన్‌సిన్‌లో గల సైన్యాలను వేరు కలుసుకున్నాయి.

టిన్‌సిన్-తంకురేవు మధ్యగల రైల్వేస్టేషన్లను కాపాడడానికి సమస్త ప్రయత్నాలు చెయ్యబడగలవని ప్రభుత్వ ప్రకటన తెల్పుతున్నది.

పీపింగ్ పతనమైనట్లు ఒక ఏజెన్సీనుంచి షాంఘైకు తంతి వార్తలు వచ్చాయి.

ఉత్తర చైనాలో సర్వసేనాని జనరల్ ఫూ-సో-యీని కమ్యూనిస్టులు పట్టుకున్నారని కూడా ఈ తంతివార్త తెల్పుతున్నది.

అమెరికా విదేశాంగ మంత్రితో చైనా రాయబారి చర్చ

వాషింగ్టన్, డిశెంబర్ 15—

ఇక్కడ చైనా రాయబారిగావుంటున్న వెల్లింగ్టన్‌కూ నేడు అమెరికా తాత్కాలిక విదేశాంగ మంత్రిని కలుసుకొని సంభాషించాడు.

సంభాషణ పూర్తిఅయిన పిమ్మట విలేఖరుల ప్రశ్నింతగా డాక్టర్‌కూ చైనావట్ల అమెరికా ప్రభుత్వ వైఖరిని స్పష్టీకరించమని తాను మిస్టర్ లొవెట్‌ను కోరానని సంభాషణలు సంతృప్తికరంగా వున్నవని, చైనాలో మిశ్రమ మంత్రివర్గ స్థాపనా ప్రసక్తి ఏమీ రాలేదని తెలియజేశాడు.

(తొలివార్తలు 6 వ పేజీలో)

కాశ్మీర్ కమిషన్

వచ్చేవారంలో ఢిల్లీ-కరాచీలలో సంప్రతింపులా?

(మా విలేఖరి)

న్యూఢిల్లీ, డిశెంబరు 16—

కాశ్మీర్ సమస్యపై ఇండియా—పాకిస్తానుల మధ్య గత 14 నెలలుగా జరుగుతున్న వివాదాన్ని పరిష్కరించడానికిగాను మిత్రరాజ్యసమితి తాలూకు కాశ్మీర్ కమిషన్, తిరిగి రెండు ప్రభుత్వాలమధ్య రాయబారాలు ప్రారంభించడానికిగాను తన ప్రతినిధులను త్వరలో పంపనున్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది. వచ్చేవారంలోనే ఈ ప్రతినిధులు వస్తున్నారు గనకనే మద్రాస్ ప్రయాణమైన శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ దక్షిణానికి తన కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారని తెలుస్తున్నది. [illegible] పాల్గొంటారని తెలుస్తున్నది.

కుటీర పరిశ్రమల అభివృద్ధి

రాష్ట్రప్రభుత్వాలదే పూర్తిబాధ్యత

కటక్, డిసెంబర్ 15—

కుటీర పరిశ్రమలు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి బాధ్యత పూర్తిగా రాష్ట్రసంస్థానాల ప్రభుత్వాలదేనని కటక్‌లో మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అధ్యక్షతకింద సమావేశమైన గ్రామీణ పరిశ్రమల సంఘంవారు నిర్ణయించారని నేడు ప్రకటింపబడింది.

ప్రతి రాష్ట్రంలోను కుటీర పరిశ్రమల కమిటీ నియమించబడాలని, దీనితో ఆలిండియా బోర్డు వారు సంబంధాలు పెట్టుకోవాలనికూడా నిర్ణయాలు జరిగినవి. కేంద్ర కుటీర పరిశ్రమల పరిశోధక సంస్థ స్థాపన హిందీ, ఇంగ్లీషులలో కుటీర పరిశ్రమల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రచారానికి ఒక పత్రిక వుండాలని కూడా తీర్మానించారు. చేనేత పారిశ్రామిక కమిటీని కూడా ప్రత్యేక ఏర్పాటు చేయాలని నిశ్చయించారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

194 డిసెంబర్ 17 శుక్రవారం

భాషాప్రయుక్తరాష్ట్రాలు- 4

"త్రైలివి యొకింత లేనియెడ" తృప్తుడై "కరిభంగి సర్వమున్ దెలిసితి నంచు గర్వితమతిన్" విహరించే వ్యక్తిని ధార్ కమిటీ నివేదిక జ్ఞప్తికి తెస్తున్నది.

ఆ కమిటీ నియామకం జరిగింది భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్య పరిశీలన నిమిత్తం.

ఇది స్వల్ప సమస్య కాదు; సులభ సమస్య కాదు. దీనిలో పరిశీలించవలసిన విషయాలెన్నెన్ని లేవు? పరిష్కరించవలసిన విషయాలెన్నెన్ని లేవు? కుశాగ్రబుద్ధులైనా తేలికగా తేల్చివేయలేనిది ఈ సమస్య.

కాని, ధార్ కమిటీ ప్రబుద్ధులకు ఈ సమస్య "ఉఫ్" అని ఊదివేయదగిన పేలపిండిగా తోచింది. అందువల్ల తమను పరిశీలించమన్న విషయాలతో సంతృప్తి చెందక, ఈ ప్రబుద్ధులు భావి భారత రాజ్యాంగ విధాన స్వరూపాన్ని స్వయంగా నిర్ణయించివేయడానికి ఉద్యమించారు!

రాష్ట్రీయప్రభుత్వాలకు సంపూర్తి స్వపరిపాలనాధికారం తగదట. కేంద్రంనుంచి సంక్రమించిన పరిమితాధికారాలతో కేంద్ర ప్రభుత్వం కాబట్టి మాత్రమే రాష్ట్రీయ ప్రభుత్వాలు వర్తించాలట. వాటిపై అజమాయిషీకి కావలసిన హక్కు లన్నింటిని కేంద్ర ప్రభుత్వం మిగుల్చుకోవాలట.

ఇది—చాలా మృదువుగా చెప్పాలంటే—కేవలం అప్రస్తుత ప్రసంగం కాదా?

ఇండియాను "ఫెడరల్ రిపబ్లిక్"గా రూపొందించడానికి రాజ్యాంగ పరిషత్తు ఇదివరకే నిర్ణయించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండియాకు కావలసింది "యూనిటరీ" ప్రభుత్వమని చెప్పవలసిందిగా ఈ కమిషన్ వారిని ఎవరు కోరారు? కోరని ఈ విషయాన్ని "తగుదునమ్మా!" అని వారు చెప్పబూనడం అజ్ఞాన జనితమా? అహంకార ఫలితమా?

పోనీ, తమకు అప్పగించబడిన విషయాన్ని ఆకళింపు చేసుకొని వుంటే, అన్యవిషయాల జోలికి పోయినా, కొంత అందం, చందం, కాని, అదికూడా కానరాదుగదా?

డాక్టర్ లంక సుందరంగారు ప్రకటించినట్టు—వీరి ప్రకటనను నేటి సంచికలోనే వేరొకచోట ప్రచురిస్తున్నాము—రాయలసీమ, సీడెడ్ డిస్ట్రిక్ట్సు ఒకే ప్రాంతానికి రెండు పేర్లనే స్వల్పవిషయం కూడా వీరికి తెలియకపోయె! అయినా, భావి భారత రాజ్యాంగ స్వరూపాన్ని స్వయంగా నిర్ణయించివేయడానికి పూనుకున్నారు.

అయినప్పుడు ఈ కమిటీవారి నివేదిక "కొండను త్రవ్వి ఎలుకను పట్టుకొనడం"వలె నున్నదని డాక్టర్ యం. ఆర్. జయకర్‌ను పోలిన అఖండ మేధావి విమర్శించడం అబ్బురమా? లేక, "చెప్పనలవి కానంత హాస్యాస్పదం" అని ఆయన దీన్ని నిరసించడం అబ్బురమా?

దార్ కమిటీ నివేదికలోని అయిదు ప్రకరణాలకు అయిదుపేర్లు పెట్టబడినవిగాని, నిజానికి అన్నింటికి ఒక్కటే పేరు చాలు. అది,—"అజ్ఞానాహంకారాలు."

తమ హద్దులను దాటిపోవడం, భావి భారత రాజ్యాంగ స్వరూపాన్ని నిర్ణయించడానికి ప్రయత్నించడమే కాక, సీడెడ్ డిస్ట్రిక్ట్సు, రాయలసీమ ఏకప్రాంతమని తెలియకపోవడమే కాక, ఈ కమిటీవారి అజ్ఞానాహంకారాలకు వీరి నివేదికలో మరెన్నెన్ని తార్కాణాలు లేవు?

ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మిస్తే, ఆర్థికంగా అది తన కాళ్ళపై తాను నిలబడలేదట! అయితే, ప్రస్తుతపు రాష్ట్రాలలో పెక్కింటికన్నా దానికంటె ప్రత్యేకాంధ్రరాష్ట్రపు ఆర్థిక స్తోమత అధికమైనది కాగలదనిచెప్పిన ఆర్థిక శాస్త్రవిశారదు లందరు అబద్ధాలాడినట్లేనా?

భాషాప్రయుక్తంగా దేశ విభజన జరిగితే, నూతన రాష్ట్రీయ ప్రభుత్వాల కారణంగా ప్రభుత్వ వ్యయం అనవసరంగా పెరిగిపోగలదట. అయితే, మరి మద్రాస్, బొంబాయి నగరాలను ప్రత్యేకరాష్ట్రాలను చేయాలని తామే ఎందుకు సిఫార్సు చేయవలసి వచ్చిందో?

వివిధ భాషాప్రాంతాలమధ్య సరిహద్దులను గీయడం కష్టమైనందున, ప్రతి భాషాప్రయుక్త రాష్ట్రంలోను అన్యభాషలవారు మైనారిటీవర్గాలుగా మిగిలిపోక తప్పదట. అది తీవ్రవివాదాలకు కారణం కాక తప్పదట. అయితే, ప్రస్తుతపు ఆంధ్ర-తమిళ, ప్రస్తుతపు మరాఠీ-గుజరాతీ, వివాదాల మాటేమిటి?

వరసగా తప్పు లెన్నడం—అది ఎంత సబబైనా—పెద్ద తలనొప్పి పని. అందువల్ల ధార్ కమిటీ నివేదికకు నేటి కింతటితో స్వస్తి.

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికి ఇజ్రాయల్ దరఖాస్తు

భద్రతా సంఘంలో చర్చ వాయిదా

పారిస్, డిసెంబర్ 16—

మిత్రరాజ్యసమితిలో తనకు సభ్యత్వమిప్పించవలసిందని ఇజ్రాయల్ పెట్టుకొన్న దరఖాస్తుపై భద్రతాసంఘం నేడు కొంచెంసేపు చర్చ జరిపిన పిమ్మట ఈసమస్యపై చర్చను శుక్రవారంనాటికి వాయిదా వేసింది.

నేటి చర్చలో బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు సర్ అలెగ్జాండర్ కడోగన్ పాలస్తీనా సమస్య లన్నీ పరిష్కారమై పోయినవెంటనే ఇజ్రాయల్‌కు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వమిప్పించడానికే బ్రిటన్ సుముఖంగా వున్నదని వివరించారు.

అమెరికా ప్రతినిధి ఇజ్రాయల్‌కు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వమిచ్చినట్లయితే పాలస్తీనా మధ్యవర్తిత్వం సంఘంవారి కృషి సుగమం కాగలదని తెలియజేశారు.

రష్యా ప్రతినిధి మువ్యార్ జాకోబ్ మాలిక్ అమెరికా సూచనతో ఏకీభవించారు.

అరబ్‌లకు బ్రిటిష్ ఆయుధాల సరఫరా

యూదు రాయబార సంఘం ఆరోపణ

వాషింగ్టన్, డిసెంబర్ 16—

అరబ్ దేశాలకు ఆయుధాలను సరఫరా చేయరాదనే ఆంక్షను బ్రిటన్ 13 సార్లు ఉల్లంఘించిందని అమెరికాకు వచ్చిన ఇజ్రాయల్ రాయబార సంఘం నేడిక్కడ చేసిన ఒక ప్రకటనలో ఆరోపించింది.

ఆయుధ రవాణాని సప్లయి చేయరాదనే ఆంక్షను బ్రిటన్ అక్షరాల పాలిస్తున్నదని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ హెక్టర్ మెక్‌నీల్ చేసిన ప్రకటనను పేర్కొంటూ ఈ రాయబార సంఘం, "బ్రిటన్ ఆయుధాల సరఫరాపై ఆంక్షను ఇజ్రాయల్ విషయంలో మాత్రమే అక్షరాల అమలు జరుపుతున్నది" అని వ్యాఖ్యానించింది.

ఇజ్రాయల్, ట్రాన్స్‌జోర్డాన్‌ల మధ్య శాంతి సంభాషణలు

రహస్యంగా వుంచుతున్నారట

టెల్ అవీవ్, డిసెంబర్ 16—

ఇజ్రాయల్ మ. ట్రాన్స్‌జోర్డాన్‌కు మధ్య జరుగుతున్న శాంతి సంభాషణలవిషయం నేడు అతి రహస్యంగా వుంచబడుతున్నది. నేకొక ఇజ్రాయల్ ప్రభుత్వ ప్రతినిధి "ఉభయ దేశ ప్రతినిధుల మధ్య సంప్రతింపులు ప్రారంభమైనవి" అని గత మంగళవారంనాడు ఇజ్రాయల్ చేసిన ప్రకటనలోని విషయాలకంటె అధికంగా తానేమీ చెప్పజాలనని తెలియజేశారు.

ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా, ఇజ్రాయల్ ప్రెసిడెంట్ డాక్టర్ వైజ్మన్ కలిసి ముఖాముఖి చర్చిస్తున్నారని వెలువడుతున్న వార్తలనుకూడా అతను నిరాధారమైనవని ఖండించారు.

పాలస్తీనాలోని అరబ్ ప్రాంతాన్ని ట్రాన్స్‌జోర్డాన్‌లో కలిపివేసుకోవడానికి అబ్దుల్లా రాజు ప్రయత్నించిన ఫలితంగా అరబ్‌లీగ్‌లో చీలిక ఏర్పడవచ్చునని కొన్ని అరబ్ వర్గాలవారు భయపడుతున్నారు. అరబ్ లీగ్ కౌన్సిల్ వచ్చే వారాంతంలో సమావేశం కాబోతున్నది.

1 వ పేజి తరువాయి

డాక్టర్ సుందరం తీవ్ర విమర్శ

"48 వ పేజీలో మేజర్ ఎకౌంటు పట్టికలో 1947-48 కి రెండు లక్షల రూపాయల తరుగు మాత్రమే చూపింపబడి 1945-46 లో 338 లక్షల మిగులు చూపిస్తూ 1946-47 కు నాలుగుకోట్ల రూపాయల మిగులు చూపించింది"

మద్రాసు ప్రభుత్వం నిర్లక్ష్యం

"ధార్ కమిటీవారికి కావలసిన వివరాలను మద్రాసు ప్రభుత్వం అందజేయకుండా రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుని ఉత్తరువులను ఏ విధంగా త్రోసి పారవేసిందోకూడా చూపించడానికే ఈ వివరాలన్నీ తెలియజేశాను అలాంటి పరిస్థితులలో ధార్ కమిటీవారు నూతన రాష్ట్రం ఆర్థిక సౌష్టవాల పరిశీలనకు కొన్ని "ప్రమాణాలను" ఏర్పాటుచేసుకొని, దాని ప్రకారం ఆదాయ వ్యయాలను లెక్కించి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగితే 652 లక్షల రూపాయలు బడ్జెట్ లోటు వస్తుందని చూపించడం జరిగింది. ఇలాంటి పరిశీలనలు, నివేదికలు, నిష్పక్షపాతంగా వున్నవని అనగలమా?

"ధార్ కమిటీ నివేదిక తయారగునాటికి మద్యపాన నిషేధ ఫలితాలు ఇంకా పూర్తిగా తెలియలేదు. అయినప్పటికీ దానికి సంబంధించిన మొత్తాలు ఆదాయంనుంచి మినహాయింపబడినవి. అలాంటప్పుడు జమీందారీల రద్దువలన ఆంధ్రదేశానికి కలగనున్న లాభాలనుకూడా చేర్చాలికదా? అలా చేర్చకపోవడానికి కారణం ఏమిటి? అంతేకాదు తుంగభద్ర, రామపాదసాగర్, కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టులవలన చేకూరగల లాభాలనుకూడా కమిటీవారు తమ నివేదికలో చేర్చవలసిందని నా అభిప్రాయం. కనకనే ఇంత తరచుగా విరుద్ధమైన అంకెలతో కమిటీవారు అనుద్యాతకరంగా వ్యవహరించారని చెప్పవలసివచ్చినందుకు చాలా చింతిస్తున్నాను."

"చెన్నరాష్ట్రం బాకీలు అప్పులు, అప్పులకు సంబంధించిన పదికోట్ల రూపాయలలోను ఆంధ్రరాష్ట్రానికి రావలసినవాటినికూడా చేర్చడం జరగలేదు. ఈ విధంగా ఇష్టంవచ్చిన అంకెలతో ఆంధ్రరాష్ట్రానికి ఆర్థికలోటు వస్తుందని, ప్రజ అంతా నమ్మాలని ధార్ కమిటీ అనుకుంటున్నది. కాని, రాజ్యాంగపరిషత్తులో చర్చల సందర్భంలో ఈ విషయాలన్నీ తీవ్రమైన విమర్శలకు గురి కాగలవని మనం నమ్మవచ్చు."

రాయలసీమ

"ఆంధ్ర రాష్ట్రనిర్మాణానికి సంబంధించిన ఒక్కొక్క సమస్యనుగురించి తమ రిపోర్టులో చర్చిస్తూ 21 వ పేరాలో వారు ఇలా వ్రాశారు:—

"ఆర్థికంగా, సాంఘికంగా, వైజ్ఞానికంగా రాయలసీమవారు చాలా వెనుకబడి వున్నారు. కనకనే ఉద్యోగాలలోను, శాసనసభలలోను, అభివృద్ధి ప్రణాళికలలోను సర్కారు జిల్లాలవారి ప్రాబల్యం హెచ్చి తమను దోపిడి చేస్తారేమోనని వీరు భీతిచెందుతున్నారు." ధార్ కమిటీవారు ఆంధ్రుల విషయంలో ఈ "దోపిడి" అనేమాటను ఎందువలన ఉపయోగించవలసివచ్చిందో. ఆంధ్ర ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించని కొందరి సాక్ష్యం ద్విభాషా ప్రభుత్వంగా వున్న మద్రాసుప్రభుత్వం ఎన్నుకొని, వారిచేత సాక్ష్యం చెప్పించడమే దానికి కారణం. ధార్ కమిటీ ఎసోసియేట్ సభ్యుడు రాయలసీమవాస్తవ్యుడు. అదిగాక ధార్ కమిటీవారు ఆంధ్రదేశంలోని నగరాలలో మాత్రమే మకాం వేశారు. పల్లెలలో అనేక ప్రాంతాలలో పర్యటన చేశారు. కనకనే ఆంధ్రుల వాదాన్ని కాని, విజ్ఞప్తిని కాని పూర్తిగా పరిశీలనచేయడానికి కమిటీవారు ఎక్కువగా ప్రయత్నించలేదు."

"కనకనే 1937 వ నాటి శ్రీబాగ్ ఒడంబడిక నూతన రాజ్యాంగంద్వారా అమలుపరచడానికి వీలులేనట్లు వున్నది గనక, రాయలసీమ వ్యతిరేకిస్తున్న సందర్భంలో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అవకాశంలేదని ధార్ కమిటీవారు నిర్ణయం చేయడానికి అవకాశం కలిగింది"

"రాయలసీమ ఆంధ్రరాష్ట్రంలో చేరాలా లేదా అన్న సమస్యను నిర్ణయించడానికి ఎన్నికగాని లేదా ప్లెబిసైట్ గాని తీసుకోవాలని 24 వ పేరాలో కమిటీవారు సూచించారు. అలాంటప్పుడు రాయలసీమ అభిప్రాయాన్ని తెలుసుకోకముందే, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగడానికి కమిటీవారు ముందుగానే నిరాకరించడం దేనికి?"

గంజాము-కోరాపుట్టి సమస్య

"ఒరిస్సాలోని గంజాం, కోరాపుట్టి జిల్లాలపై ఆంధ్రులకు వున్న హక్కును గురించి, ఆంధ్ర ఒరిస్సాల సరిహద్దులను గురించి కూడా 32 వ పేరాలో వీరు ఇలా వివరించారు:—ఆంధ్రప్రాంతాలమీద ఉత్కళులవాంఛలను గురించి విచారణ చేయమని మమ్మల్ని రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు కోరలేదు. ఒరిస్సాలోని ఆంధ్ర ప్రాంతాలనుగురించి మేము పరిశీలించవలసి వున్నా, ఈ కమిటీలో ఒరిస్సా నుంచి ఎసోసియేట్ సభ్యులు మా కమిటీలో నియమించకపోవడంచేత ఒరిస్సా ప్రభుత్వం మా పరిశీలనలో జోక్యం తీసుకోలేదు." అలాంటప్పుడు ప్రథమంలోనే ఈ విషయాన్నిగురించి రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునికి కమిటీవారు ఎందుకు తెలియజెయలేదు. కనక ఇంత లోపభూయిష్ఠమైన కమిటీ తీర్పు మనం ఆమోదించడానికి వీలులేదు."

"ఒరిస్సా ఆంధ్రా సరిహద్దులవిషయంలో ఎన్ని పొరపాట్లు చేసి మో కర్నాటక ఆంధ్ర సరిహద్దుల విషయంలో కూడా అదే పొరపాట్లు చేసింది.

చెన్నపురి భావి

చెన్నపురి విషయమై ప్రస్తావిస్తూ, "చారిత్రికాధారాలను చూపిస్తూ చేసే వాదాలకు బలం లేదని, చెన్నపురి ఏ భాషీయులకు చెందుతుందనే విషయాన్ని కేవలం భాషనుబట్టి నిర్ధారించి వెయ్యలేమని" కమిటీ సిఫారసు చెయ్యడం ఎంతో బలంగానే వున్నది కాని, 78 వ పారాగ్రాఫ్‌లో కమిటీ ఇలా పేర్కొన్నది "చెన్నపురి భావిని నిర్ధారించడం క్లిష్టమయ్యేలా పరిణమించింది. భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణాన్ని ప్రతికూలించడానికి ఇది కూడా ఒక బలీయమైన కారణంగానే కనబడుతున్నది. ఒకవేళ భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణం అనివార్యమయ్యే పక్షంలో, చెన్నపురిని కూడా బహుభాషా ప్రాంతంగా, బొంబాయివలె—పూర్తిగా అంకితపోయినా—కాని, మత భేదాలకు అతీతమైన జీవనాన్ని అలవరచుకొన్న నగరం వలె పరిగణించి, బొంబాయి విషయంలో మేము పేర్కొన్న అంశాలనే పరిశీలించి దాని భవిష్యత్తును నిర్ధారించగలిగి వుంటుంది."

భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణంలో—ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలోకల క్లిష్ట సమస్యలకుపరిష్కారమార్గాన్ని సూచించేనిమిత్తం ఈ కమిటీ నియమించబడింది. కాని, అపరిష్కార మార్గాన్ని కనుగొనే బాధ్యతను కేంద్ర ప్రభుత్వానికే వదలివెట్టడం విచారణ సంఘానికి గౌరవంకాదు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను కమిటీ పరిశీలించిన విధానం ఎంతవేదన కలిగిస్తున్నదో నేను చాలా వివరించాను. అసలు ఈ కమిటీ నియమించబడకపూర్వమే ప్రముఖులైన ప్రభుత్వ ప్రతినిధులు భాషారాష్ట్రనిర్మాణానికి ప్రతికూలంగా వుపన్యాసాలిచ్చి, కమిటీకి దురభిప్రాయం కలిగించారు. కమిటీ విచారణ సాగిస్తున్నప్పుడు, నివేదికను తయారుచేస్తున్నప్పుడుకూడా వారి ధోరణి మానలేదు. ఈ నివేదికవల్ల కలుగగల పరిణామాలను ఇండియాప్రభుత్వంకూడా భరించవలసిందే.

కేంద్రప్రభుత్వ సభ్యులతోపాటు—ముఖ్యంగా సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూలతోపాటు—దురభిప్రాయాలతో వ్యవహారం సాగించి, ధార్ కమిటీ తయారుచేసిన ఈ నివేదికవల్ల, ప్రజలు క్రోధోద్రిక్తులు కాకమానరు; అందువల్ల అనివార్యంగా కలిగే పరిణామాలు తప్పవు. ఈ నివేదికను చూచి నేను గాభరా పడవలసిన పనికాని కన్నీళ్ళు కార్చవలసిన పనిగాని లేదు. కాని, ఒక్క విషయంమాత్రం గట్టిగాచెప్పగలను. ఇప్పటికే ఎన్నోచోట్ల పగుళ్ళుచూపిన మద్రాసు ప్రభుత్వ సౌధం ధార్ కమిటీ నివేదికవల్ల పూర్తిగా కుప్పకూలకమానదు, బహుభాషాప్రాంతమైన చెన్నరాష్ట్రంలో, పరిపాలనరీత్యా కలుగుతున్న యిబ్బందులను తొలగించడానికి ఇండియా ప్రభుత్వం ఏదైనా వుపాయం ఆలోచించాలని కమిటీ సిఫారసు చెయ్యడం కేవలం విపరీతంగా వున్నది మద్రాసు ప్రధాని ఒకప్పుడు పేర్కొన్నట్లు, వుద్యోగాలకోసం పదవులకోసం కొద్దిమంది విద్యావంతులు మాత్రమే ఆంధ్రరాష్ట్రనిర్మాణాన్ని కోరడంలేదు ఆంధ్రరాష్ట్ర నిర్మాణంజరగగలదని కాంగ్రెస్ ఎన్నోసార్లు వాగ్దానంచేసింది.

ఇటీవల 1947 నవంబర్ 27 వ తేదీనకూడా పండిట్ నెహ్రూ ఈ విషయంలో వాగ్దానంచేశారు. కాని, చెన్నరాష్ట్రంలో రాజకీయ రంగం సంక్షోభితమై, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అత్యావశ్యకమైనప్పుడు కమిటీ దీనికి నిరాకరించింది. రాజ్యాంగ ముసాయిదాపై చర్చ సమయంలో, ఈవిషయాన్ని పరిశీలించి ఆంధ్రులకు జరిగిన అన్యాయాన్ని తొలగించడం రాజ్యాంగ పరిషత్తు ధర్మం. కేంద్రంలోను రాష్ట్రాలలోను గల నియంతృత్వ ప్రభుత్వాలు ఆంధ్ర జనంలోని ప్రజాభిప్రాయాన్ని ప్రస్తుతానికి అణచివేసినప్పటికీ, చివరకు ఆటూటా యెదురుతిరిగి ప్రభుత్వ మూలాన్నే ఛేదించవచ్చు; ఇప్పు దెవరూ వూహించనంత శీఘ్రంగా అది జరగవచ్చుకూడా.

అరబ్‌లీగ్‌నుంచి ట్రాన్స్‌జోర్డాన్ బహిష్కరణ

జరగబోదని లీగ్ అధ్యక్షుని ప్రకటన

కైరో, డిసెంబర్ 16—

అరబ్‌లీగ్ కౌన్సిల్ అధ్యక్షుడు కాదియల్ ఒమారీ అరబ్ పాలస్తీనాను తనలో విలీనం గావించుకోడానికి ట్రాన్స్‌జోర్డాన్ చేసిన నిశ్చయంపై చర్చ జరపవలసిందని గాజాలోని "అరబ్ పాలస్తీనా ప్రభుత్వం" యెమెన్ అధికారికంగా కోరినందున ఆ సమస్యపై చర్చ జరిపే నిమిత్తం అరబ్ లీగ్ కౌన్సిల్ వచ్చేవారాంతంలో సమావేశమౌతున్నదని నేడిక్కడ తెలియజేశారు.

కాదియల్ ఒమారీ అరబ్‌లీగ్ సెక్రటరీజనరల్ నేడు అజ్జంపాషాను కలుసుకొని చర్చించిన పిమ్మట, "అరబ్‌లీగ్ కౌన్సిల్ ట్రాన్స్‌జోర్డాన్‌ను లీగ్‌నుంచి బహిష్కరించబోదని" ప్రకటించారు.

సిరియా ప్రెసిడెంట్ అరబ్ పాలస్తీనాను ట్రాన్స్‌జోర్డానుతో సమ్మేళనం గావించాలని కోరుతూ జెరికో అరబ్ మహాసభ చేసిన తీర్మానాన్ని తాను కూడా ఖండిస్తున్నానని ఈజిప్టురాజు ఫరూక్‌కు తెలియజేశాడని నేడు డెమాస్కస్‌నుంచి రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నారు.

పాలస్తీనాలో శాంతిస్థాపన

త్వరలోనే జరగగలదని ట్రిగ్వేలీ ప్రకటన

లేక్‌సక్సెస్, డిసెంబర్ 16—

మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ నేటిరాత్రి పారిస్‌నుంచి విమానంలో ఇక్కడకు రాగానే "సాధ్యమైనంత శీఘ్రంగానే పాలస్తీనాలో శాంతిస్థాపన జరగగలదు" అని తెలియజేశారు.

నిజాం రైల్వే కార్మిక నాయకుని నిరశన దీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 15—

హైదరాబాద్ రైల్వే కార్మికుల యూనియన్ కేంద్రసంఘసభ్యుడు శ్రీ కాళిదాస్ కులకర్ణి నేటి రాత్రి నుంచి నిరశనవ్రతం ప్రారంభించనున్నారు.

ఇటీవల పనినుంచి తొలగించబడ్డ వాళ్ళనూ, ఇండియన్ క్లియరెన్సు పొందని ఉద్యోగులను యిప్పించవలెనని, సామూహికంగా రైల్వే కార్మికులకున్న కష్టాలు తొలగించాలని కాళిదాస్ కులకర్ణి నిరశన ప్రారంభించారట.

నిజాం స్వంతఆస్తులు చూడడానికి ఏజంట్ల నియామకం

హైదరాబాద్, డిసెంబర్ 15—

కలకత్తా, బొంబాయి, ఢిల్లీ మున్నగు నగరాలలో వున్న స్వంత ఆస్తిపాస్తుల పరిశీలనకు నిజాం నవాబు ఏజంట్లను నియమించడం ఇండియా పాకిస్తాన్, బ్రిటన్ మున్నగుదేశాలలోని ఏజంట్ల జనరల్ కార్యాలయాలను రద్దుచేస్తూ లోగడ చేసిన ఉత్తరువుకు విరుద్ధంకాదని, నిజాం స్వంత వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం మిలిటరీ ప్రభుత్వ విధానంకాదని ఒక ఉన్నతోద్యోగి నేడన్నారు.

1 వ పేజి తరువాయి

అవకతవక ధార్ కమిటీ

వర్తక్ నేడు డాకర్ కమిటీ నివేదికపై వ్యాఖ్యచేశారు. శ్రీ వర్తక్ ఇంకా ఇలా అన్నారు.—

"సంయుక్త మహారాష్ట్ర నిర్మాణాన్ని వాంఛిస్తున్న మహారాష్ట్రులకు, దేశం ఏ క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్నదీ తెలియకపోలేదు భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణ సిద్ధాంతం ఆమోదించబడి పదేండ్లలోనో, ఎదేండ్లలోనో తమ వాంఛ పరిపూర్తి కాగలదనే హామీ యివ్వబడ్డట్లయితే వారు సంతృప్తి పడగలరు కాగా, భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతాన్ని అంగీకరించి, వాటినిర్మాణం మాత్రం ప్రస్తుతానికి వాయిదావేయాలని ధార్‌కమిటీ సూచించివుంటే సముచితంగా వుండేది ఈకమిటీ ఇట్టి సూచనలు చేస్తుందని ఎవరూ కలలోనైనా అనుకోలేదు"

కర్ణాట నాయకుని ఆశ్చర్యం

"ఇలాటి నిర్ణయానికి ఇన్నిరోజుల హంగామా ఎందుకు?"

బొంబాయి ప్రభుత్వం చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ డి. కె. కుంటె ధార్ కమిటీ నివేదికపై ఇలా వ్యాఖ్య చేశారు.

"ధార్ కమిటీ నివేదిక చూచిన ప్రతివాడూ, ఇంతమాత్రానికి ఇంత ఆర్భాటం ఎందుకు? ఇన్ని నెలలపాటు పర్యటన, వందలాది ప్రముఖుల నుంచి అభిప్రాయ సేకరణ ఎందుకు? అనే ఆశ్చర్యం కలుగుతుంది.

"రాష్ట్ర నిర్మాణాన్ని ధార్ కమిటీ పరిపాలన దృష్ట్యా పరిశీలించింది. నేనొక ప్రశ్న వేస్తున్నాను. ఎవరిపాలన? ఎవరు, ఎవరికోసం పరిపాలించేవారు? బొంబాయి శాసనసభలోని కర్ణాటక సభ్యులు కర్ణాటక భాషలో ప్రసంగిస్తే తక్కిన సభ్యులు—మంత్రులు కూడా—అర్థం చేసుకుంటున్నారా?

"ఇండియాకు ఫెడరల్ రాజ్యాంగ విధానాన్ని నిర్మించే ఉద్దేశం మనకుంటే, ధార్ కమిటీ అభిప్రాయాలతో మన కొంతవరకు ఏకీభవించవచ్చు. కాని, ఇండియా ఫెడరల్ రాజ్యంగా వుండడానికి నిశ్చయించుకున్నప్పుడు, దానితో బాగంగా వుండదగు రాష్ట్రాలు—తక్కిన ప్రధాన విషయాలను వదలి పెట్టి—పరిపాలన దృష్టితో నిర్మించాలనడాన్ని మనం అంగీకరించలేము. ఈవిధంగానే బొంబాయి నగరం విషయంలో ధార్ కమిటీ ప్రకటించిన అభిప్రాయాలతోకూడా నేను ఏకీభవించను."

"ప్రజలకు ఆగ్రహం కలిగించవచ్చు"

అమృతబజార్ పత్రిక వ్యాఖ్య

అమృతబజార్ పత్రిక ఇలా వ్రాసింది:

"ధార్ కమిటీ నివేదిక చదవగానే ఎవరికైనా ఆశ్చర్యం కలుగక మానదు.

మూడుసంవత్సరాల క్రితం ఆమోదించబడి అనేక వేదికలమీదనుంచి ఉద్ఘోషించిన ఒక సూత్రాన్ని దేశంలో ఒకమూల ఎవరో కొందరి దగ్గరనుంచి కొన్ని సాక్ష్యాలు సేకరించి, మాటవిడిగా తీర్పుచెప్పడానికి ప్రయత్నించడంవల్ల ప్రజలకు ఆగ్రహం కలుగవచ్చు. ఇందువల్ల చెలరేగిన వివాదం ఫలితంగా అసలే క్లిష్టంగా వున్న ఈ సమస్య మరింత క్లిష్ట సమస్యగా పరిణమించవచ్చు.

ప్రస్తుత క్లిష్ట సమయంలో కేంద్రప్రభుత్వానికి ఒడిదుడుకులు కలిగించగలిగినంతగా పరిస్థితులు విషమించవచ్చనే ఆశాభావాన్ని ప్రకటిస్తూ అమృతబజార్ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:

"ఇంత ముఖ్యమైన సమస్యను పరిష్కరించడానికి ఈ కమిటీ సిఫారసులే తుది నిర్ణయంగా రావింతక, పీటని అంగీకరించకుండా, ఇండియా ప్రభుత్వం రాజ్యాంగ పరిషత్తు మరికొంత పరిశీలన జరపడం ఎంతోఅవసరం. రాష్ట్రీయదురభిమానం పెచ్చుపెరిగి, జాతీయతకే ముప్పురాగలదని అనవసరంగా ఆందోళన పడ్డట్టు కనపడుతున్నది."

మయూర్‌భంజ్ సంస్థానం

ఒరిస్సాలో లీనంచేయడానికి ఇండియా తుదినిర్ణయం

బారిపాదా, డిసెంబర్ 15—

మయూరభంజ్ సంస్థానాన్ని 1949 జనవరి 1 వ తేదీన ఒరిస్సా రాష్ట్రంలో చేర్చివేయడానికి ఇండియా ప్రభుత్వం తుట్టతుదకు నిర్ణయించిందని ఇక్కడికివచ్చిన సంస్థానాల రాజ్యాంగ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నేడు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా అన్నారు. అంతకుముందు శ్రీ మీనన్ మయూరభంజ్ సంస్థానాధీశ్వరునితోను, సంస్థాన ప్రభుత్వాధికారులతోను సంప్రతించారు.

మయూరభంజ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా చేసి బీహారులో చేర్చాలని ఆందోళన చేస్తున్న ఆదివాసుల సభలోకూడా మీనన్ ప్రసంగిస్తూ ఇండియా ప్రభుత్వ నిర్ణయాన్ని మరొకమారు స్పష్టపరచారు. శ్రీ మీనన్ నేటి ఉదయం ఒరిస్సా ప్రధాని శ్రీ హరికృష్ణమెహతాబుతో సంభాషించారు మయూరభంజ్ సంస్థాన పరిపాలనను ఒరిస్సా ప్రభుత్వం స్వీకరించడానికి సంబంధించిన నియమాలను 17 వ తేదీన కలకత్తాలో మెహతాబుతో మరల సంప్రతిస్తారు.

పారిస్, డిసెంబర్ 15—

మహాత్మాగాంధీ హత్యకేసులో నిందితుడైన నాధూరామ్ గాడ్సే ... [illegible] ...

[illegible] 1947 ... ప్రభుత్వంపై ప్రజలు తిరగబడవలసిందని ప్రచారం చేశారని హత్యలు చెయ్యవలసిందని ప్రజలను ఉద్రేకపూరితులను చేశారని ఆరోపించబడింది.

మద్రాసు వార్తలు

మద్రాస్ కార్పొరేషన్‌వారు రాజకోటనుండి ఎనిమిది సింహాలు, రెండు చిరుతపులులు, ఒక పెద్దపులి తెప్పిస్తున్నారు జనవరిలో ఇవి చెన్నపురి రాగానే కార్పొరేషన్ జంతు ప్రదర్శనశాలలో యివి పెట్టబడుతవి.

• • •

చెన్నపురిలో మద్యనిషేధ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం జరిపే సందర్భంలో ప్రభుత్వం మంజూరుచేసిన గ్రాంటులో 1,250 రూపాయిలు ఖర్చు కాకుండా మిగిలివున్నవి. పనిపాటలు పోయిన కల్లుగీత గీసేవారి సహాయార్థం మేయర్ స్థాపించిన నిధికి ఈ మొత్తం మార్చవచ్చునని ప్రభుత్వం తెలియజేసింది.

• • •

చెన్నపురిలో జంతు ప్రదర్శనశాలకు మద్రాస్ గవర్నర్ శ్రీ కృష్ణ కుమార సింహాజీ ఏడు రాము చిలుకలను, రెండు కోతులను బహుమతిగా యిచ్చారు.

ప్రాంతీయ భాషలో ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణ

తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ నివేదిక

మద్రాస్, డిసెంబర్ 16—

ప్రాంతీయభాషలో ప్రభుత్వ వ్యవహారాలు జరపడంలో తామిదివరకు సంపాదించిన అనుభవం గురించి ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేస్తూ తూర్పుగోదావరి, తిరుచూరపల్లి జిల్లా కలెక్టర్లు, వివిధశాఖల అధికారులు ప్రభుత్వానికి తమ నివేదికలను అందజేశారు.

తుది ఉత్తరువులు జారీచేసేవరకు ప్రాంతీయ భాషలోనే ప్రభుత్వ వ్యవహారాలను కొనసాగించవలసిందిగా ప్రభుత్వం ఆ జిల్లా కలెక్టర్‌లను ఆదేశించినట్లు తెలుస్తున్నది.

పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు

ఢిల్లీ ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 16—

పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు ఇవ్వడానికి, ఫ్యాక్టరీలకు ప్రభుత్వంనుంచి కొత్త ధరలలో చెరకు సరఫరా కావడానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం తయారుచేసిన ఒక బిల్లు ముసాయిదా గెజెట్‌లో ప్రకటించబడింది.

చెరుకురకం తీసుకునేటి ఫ్యాక్టరీలకు ఆదేశాలను ప్రవేశపెట్టాలని బిల్లులో సూచించడమైనది.

బిల్లుమూలంగా ప్రభుత్వానికి సంక్రమించే అధికారాలను నెరవేర్చడానికి ఒక కమిటీని నియమించబడుతుంది.

లైసెన్సు లేకుండా ఏ ఫ్యాక్టరీలో అయినా చెరకురకం తీసినా, లైసెన్సు నిబంధనలు అతిక్రమించి చెరకు అమ్మినా ఆయాఫ్యాక్టరీల యజమానులకు రోజుకు 5,000 రూపాయల జరిమానా విధించడానికి బిల్లులో కొన్ని నిబంధనలు పొందుపరచబడినవి.

చాలు కొన్న చెరుకుకు తగిన పెట్టుబడిని చూపించబడిన ధరలు చెల్లించడానికి తిరస్కరించిన ఫ్యాక్టరీ యజమానులకు ఆరు నెలల జైలు శిక్ష లేక 2,000 రూపాయల వరకు జరిమానా విధించడానికి కూడా బిల్లులో నిబంధనలు కలవు.

ప్రభుత్వోద్యోగులకు ప్రయాణపు భత్యాలు

మద్రాసు, డిసెంబర్ 16—

ఇండియన్ రైళ్ళలో కొత్త తరగతులు ప్రవేశపెట్టడం వల్ల ప్రభుత్వోద్యోగులకు మంజూరు చేసే ప్రయాణపు భత్యాలను పునర్నిర్ణయించే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నది. పైతరగతులలో ప్రయాణంచేసే అధికారులకు అవసరమైనంత వసతి ఏర్పడితే పిమ్మట పూర్వం యిచ్చిన భత్యాలే మంజూరు చేయబడవని తెలుస్తున్నది.

వర్కింగ్ కమిటీ సమావేశం

గాంధీనగర్, డిసెంబర్ 16—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు వర్కింగ్ కమిటీ సమావేశాలకై ప్రత్యేకంగా నిర్మించబడిన "వైశాలి నివాస్"లో రెండు గంటలసేపు సమావేశమైనారు.

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ హాజరు కానందున ఈ సమావేశానికి సర్దార్ పటేల్ అధ్యక్షత వహించారు.

ఈ వర్కింగ్ కమిటీ సమావేశానికి పండిట్ నెహ్రూ, నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యాగారులు, మౌలానా ఆజాద్, మిస్టర్ రఫీ అహ్మద్‌కిద్వాయ్, శ్రీమతి సుచేతాకృపలానీ, డాక్టర్ పి. సి. ఘోష్, శ్రీ బలవంతరాయ్ మెహతా, సర్దార్ ప్రతాప్‌సింగ్, ఆచార్య..., శ్రీ ఎస్. కె. పాటిల్, గాడ్గిలు ప్రధాన కార్యదర్శులు శ్రీ శంకర రావుదేవ్, ఆచార్య జుగల్ కిశోర్‌గార్లు హాజరైనారు

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశంలోను విషయనిర్ణాయక సభలోను ప్రవేశ పెట్టవలసిన కార్యక్రమ అంతిమ స్వరూపాన్ని గురించి వర్కింగ్ కమిటీవారు నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది

నేటి ఉదయం షేక్ మహమ్మద్ అబ్దుల్లా (కాశ్మీర్ ప్రధాని) శ్రీమతి సుచేతా కృపలానీ ప్రభృతులు ఇక్కడికి వచ్చారు

అంతకు పూర్వమే శ్రీ ఎం. ఎస్. అణే (బీహార్ గవర్నర్) ఆచార్య కృపలానీ, శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ మంత్రి), శ్రీ ఆర్. ఆర్. దివాకర్ (ఇండియా ప్రభుత్వం ప్రచారశాఖ డెప్యూటీమంత్రి) ప్రభృతులు ఇక్కడ మకాము చేస్తున్నారు.

చాంగ్‌కై-షేక్ ప్రభుత్వానికి అమెరికా అండదండలు

యథాప్రకారం పూర్తి సహాయం

చేసేసాయం త్వరగా జరుగుతుందనికూడా ప్రకటన

వాషింగ్టన్, డిశెంబర్ 15—

చైనాలో ప్రెసిడెంట్ చాంగ్ కై-షేక్ ప్రభుత్వానికి అంతగా నిలిచివున్నామని అమెరికా నేడు పునరుద్ఘాటించింది.

అమెరికా తాత్కాలిక విదేశాంగ మంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్ అమెరికా ప్రభుత్వం, కాంగ్రెస్ ఆమోదంతో చైనీస్ ప్రభుత్వానికి సహాయం చేయడానికే శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నదని నేడిక్కడ ఒక విలేఖరుల గోష్ఠిలో స్పష్టపరిచాడు.

కమ్యూనిస్టులనుకూడా చేర్చుకొని కొత్త మిశ్రమ మంత్రివర్గాన్ని స్థాపించే వుద్దేశంతో చైనాలో కమ్యూనిస్టులతో రాజీ రాయబారాలు సాగుతున్నట్టు వ్యాపిస్తున్న వదంతుల ఎంతవరకు నిజమని ప్రశ్నించగా మిస్టర్ లోవెట్ చైనాలో ప్రస్తుతం అధికారంలోవున్న చాంగ్ ప్రభుత్వం పట్ల అమెరికా అవలంబిస్తున్న విధానంలో ఎట్టి మార్పు రాలేదని, చాంగ్ ప్రభుత్వాన్నే చైనా శాసనపాలనాధికారంగల ప్రభుత్వంగా గుర్తించి అమెరికన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని స్పష్టీకరించాడు.

మిస్టర్ లోవెట్ ఇంకా యిలా అన్నాడు:

"చైనాలో ఏవేవో వదంతులు వ్యాపిస్తోవున్న వని రాయబారి కార్యాలయంనుంచి వస్తున్న వార్తలు తప్ప అక్కడ మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు యత్నం జరుగుతున్నట్టు నాకేమీ తెలియరాలేదు.

"అతిరికంగా సహాయాన్ని అర్థించే నిమిత్తం ప్రెసిడెంట్ చాంగ్ కై-షేక్ అమెరికాకు వచ్చే సూచన ఏమీ కావరాదు. అందుకై ఎట్టి ఏర్పాట్లు చేయబడలేదుకూడా.

"చైనీస్ ప్రభుత్వానికి సహాయం చేస్తానని అమెరికా ప్రభుత్వం మాట యిచ్చింది. ఆ వాగ్దానికి అనుగుణంగానే అమెరికా వ్యవహరిస్తున్నది. మార్షల్ ప్రణాళిక క్రింద చైనాకు కొన్ని లోటు సహాయం సత్వరంగా పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఈ సందర్భంలో ఆర్థిక సహకార ప్రణాళిక వ్యవహర్త మిస్టర్ పాల్ హాఫ్మన్‌తో నేను చర్చించామకూడా.

"చైనాకు సహాయ కార్యక్రమం కొనసాగుతూనేవుంటుంది."

కమ్యూనిస్టులనుకూడా చేర్చుకొని చైనాలో మిశ్రమ మంత్రివర్గం స్థాపించబడడానికి అమెరికా అనుకూలంగా వున్నదనే భావంతో ప్రశ్నలు వేస్తున్న ఒక విలేఖరికి అతని అభిప్రాయం తప్పు అని తెలిపి మిస్టర్ లోవెట్ ఇలా అన్నాడు:

"ఇదే అమెరికా అవలంబిస్తున్న విధానమని నేనెన్నడూ చెప్పలేదు.

"ప్రస్తుతం వాషింగ్టన్‌లోవున్న మడాం చాంగ్ కై షేక్ చైనాకు తిరిగి ఎప్పుడు వెళుతుందో నాకు తెలియదు. మడాం చాంగ్ కై-షేక్‌కు, అమెరికా విదేశాంగ కార్యాలయోద్యోగులకు మధ్య ఇంకా చర్చలు జరగడానికి ఇంతవరకు ఎట్టి ఏర్పాట్లు జరగలేదు.

"నాన్‌కింగ్‌లో మిశ్రమ మంత్రివర్గం స్థాపించడానికి సంప్రతింపులు జరుగుతున్నట్టు వదంతిగా వున్నప్పటికి అట్టి సంప్రతింపులలో చైనాలోని అమెరికా రాయబారి మిస్టర్ లైటన్ స్టూవర్ట్ పాల్గొనలేదని మాత్రం నాకు గట్టిగా తెలుసు."

సోవియెట్ రష్యా వీటో ప్రయోగం

మిత్రరాజ్యసమితిలో సింహళానికి సభ్యత్వం ఇవ్వరాదని

పారిస్, డిశెంబర్ 15—

మిత్రరాజ్య సమితిలో సభ్యత్వానికై సింహళం పెట్టిన దరఖాస్తును నేడు రష్యా రెండవసారి వీటో చేసింది. నేటి భద్రతాసంఘ సమావేశం కొలదిసేపు జరిగింది. సింహళ సభ్యత్వం దరఖాస్తుగురించి చర్చించడానికై ఇతర సమస్యలపై చర్చలు వాయిదా వెయ్యబడ్డాయికూడా.

ఇంతకు ముందు భద్రతాసంఘం చర్చలలో, సింహళం దరఖాస్తును వాయిదా వెయ్యాలనే రష్యన్ ప్రతిపాదన ఓడగొట్టబడింది.

సింహళానికి సభ్యత్వం యివ్వాలని తొమ్మండుగురు, ఇవ్వరాదని రష్యా, యూక్రెయిన్‌లు వోటు చేశాయి. పిమ్మట రష్యా వీటో చేసింది.

సింహళానికి సభ్యత్వం యివ్వాలనే ప్రతిపాదనను రష్యా గత ఆగస్టులో మొదటిసారి వీటో చేసింది.

ఉత్తర చైనాలో కమ్యూనిస్టు సేనల విజయాలు

ప్రతిఘటన లేకుండానే మరికొన్ని కీలక పట్టణాల ఆక్రమణ

నాన్‌కింగ్, డిశెంబర్ 15—

కమ్యూనిస్టు సైన్యాలు నేడు ఉత్తర చైనాలో మరికొన్ని కీలక పట్టణాలను ఎట్టి ప్రతిఘటన లేకుండానే స్వాధీనం చేసుకొని, అక్కడ జనరల్ ఫూ టిసో-యీ నాయకత్వం క్రింద యుద్ధం చేస్తున్న సేనలను ఒకదానితో మరొకదానికి సంబంధం లేకుండా వేరుచేసి, వాటిని పీపింగ్, టిన్‌సిన్ నగరాలలో బంధించి వుంచాయి.

ప్రాచీన చైనా సామ్రాజ్య రాజధాని పీపింగ్ నగరానికి తూర్పున 10 మైళ్ళలోగల టంగ్‌చౌను, హాంకౌకు పోయే రైలు మార్గంపైగల ఇతర పట్టణాలను ప్రభుత్వసేనలు ఖాళీ చేసి వెళ్ళిపోగానే పీపింగ్‌ను కమ్యూనిస్టు సేనలు పూర్తిగా చుట్టుముట్టాయి.

పీపింగ్‌కు దక్షిణంగా 65 మైళ్ళ దూరంలో వున్న టిన్‌సిన్ నగరాన్నికూడా టాంగ్‌కూ రేవు పట్టణానికి పోయే ఒక్క హైవే సదిమార్గం తప్ప ఇతర ప్రాంతాలతో ఎట్టి సంబంధం లేకుండా కమ్యూనిస్టు సేనలు దిగ్బంధం గావించాయి. ఇక్కడ టాంగ్‌కూ, టిన్‌సిన్‌ల మధ్యగల ఒక పట్టణంపైకి కమ్యూనిస్టుసేనలు ఇప్పుడు పురోగమిస్తున్నవి.

ప్రభుత్వ సర్వసేనాని జనరల్ ఫూ టిసో-యీ నాయకత్వంక్రింద పెద్దపెద్ద సైన్యాలు వున్నప్పటికీ చెప్పుకొనతగినంత యుద్ధమైనా లేకుండానే పీపింగ్, టిన్‌సిన్ నగరాలు ఒకదానితో ఒకదానికి సంబంధంలేకుండా ఇంతవేగంగా ఛేదింపబడినందుకు ఇక్కడి వరిష్ఠ వర్గాలవారు ఆశ్చర్యం ప్రకటిస్తున్నారు.

జనరల్ ఫూ టిసో-యీ గతవారాంతంలో అత్యంత కీలకస్థానం ఆక్రమిస్తున్న కైలాన్ గనుల ప్రాంతాన్ని రక్తపాతం జరగకుండా ఖాళీ చేసి వచ్చినందుకు మొన్న సోమవారంనాడు తమకు కలిగిన ఆశ్చర్యాన్ని ఈ సందర్భంలో వీరు జ్ఞాపకం చేసుకుంటున్నారు.

ఈ గనుల కేంద్ర పతనంతో ప్రభుత్వ సర్వసేనాని ఆధిపత్యంక్రిందవుండే ప్రాంతం విస్తీర్ణం బాగా తగ్గిపోయింది. ఇప్పుడు అతని ఆధిపత్యంక్రింద టాంగ్‌కూనుంచి టిన్‌సిన్ ద్వారా పీపింగ్‌వరకుపోయే రోడ్డుకు రెండువైపులవున్న ప్రాంతం, దీనికి వెలుపల ఒకదానితో ఒకదానికి సంబంధంలేకుండా ఛేదించబడి అక్కడక్కడ దూరదూరంగా వున్న కొన్ని ప్రభుత్వ సైనిక స్థావరాలుమాత్రం మిగిలివున్నవి. ఈ సర్వసేనాని కమ్యూనిస్టులతో గౌరవప్రదంగా రాజీ చేసుకోవడానికి యత్నిస్తున్నాడని కొన్ని ధ్రువపడని వార్తలు తెలుపుతున్నవి.

నాన్‌కింగ్‌పై ద్విముఖ దండయాత్ర

మధ్యచైనాలో అత్యంత భయంకరంగా జరుగుతున్న విషమ యుద్ధంలో కమ్యూనిస్టులు యాంగ్‌ట్సీ నదికి ఉత్తరంగా 150 మైళ్ళ దూరంలో తాము చక్రబంధంలో బిగించిన ప్రభుత్వ సైన్యాలపై ముట్టడి తీవ్రతను తగ్గించి, రెండు భాగాలుగా విడిపోయి ప్రధానమైన రైలు మార్గానికి రెండువైపులనుంచి నాన్‌కింగ్‌పై ద్విముఖ దండయాత్ర సాగించడానికి పురోగమిస్తున్నారని తెలుస్తున్నది.

ఇప్పటి కమ్యూనిస్టు సర్వసేనాని చెన్ యీ తాను నాన్‌కింగ్, పెంగ్‌పూల మధ్య ప్రయోగిస్తున్న అదక తైరవ్యూహపు తూర్పు సేనావాహినిని అది ప్రస్తుతం వున్నచోటికి 110 మైళ్ళ ఉత్తరంగా పురోగమింప చేయడానికి యత్నిస్తున్నట్టు తెలుస్తున్నది.

శత్రువిముక్తములైన ప్రభుత్వసేనలు కమ్యూనిస్టులు జరపనున్న కొత్త దాడుల ప్రమాదాన్ని ప్రతిఘటించే నిమిత్తం నలుముఖాలకు విస్తరిస్తున్నవని కూడా తెలుస్తున్నది.

నాన్‌కింగ్, షాంగైలమధ్య యాంగ్‌ట్సీనది పొడుగున ప్రభుత్వ యుద్ధనౌకలు కమ్యూనిస్టులు నదిని దాటిరాకుండా రాత్రింబగళ్లు గస్తు కాస్తున్నవి. ఈ నదిలో రాత్రివేళ వ్యాపార నౌకల రాకపోకలు నిషేధించబడ్డాయి. ఈలోగా నది ఉత్తరపు ఒడ్డునగల ప్రభుత్వ రక్షణ స్థావరాలు క్రమంగా ప్రబలతరంగా చేయబడుతున్నవి.

చాంగ్ రాజీనామా వార్త హాస్యాస్పదం

చైనా ప్రెసిడెంట్ పదవికి చాంగ్ కై-షేక్ రాజీనామా యిచ్చాడని హాంకాంగ్‌లో బయలుదేరిన వదంతులు "కేవలం హాస్యాస్పదంగా" వున్నవని ప్రభుత్వపక్ష ప్రతినిధి డాక్టర్ హోలింగ్‌టన్ టాంగ్ తెలియజేశాడు. షాంగైలో కాలికి శస్త్రచికిత్స చేయించుకొని నాన్‌కింగ్‌కు తిరిగి వచ్చిన ప్రధాని సన్‌ఫోతో జనరలిస్మో చాంగ్ కై-షేక్ విందారగించాడు.

చైనా ప్రధాని డాక్టర్ సన్ ఫో తన యుద్ధకాలపు కొత్త మంత్రివర్గంలోని సభ్యుల పేర్లను ప్రకటించడం సందర్భంలో కమ్యూనిస్టులతో కలిసి మిశ్రమప్రభుత్వం స్థాపించడానికి కృషి జరిగినదీ లేనిదీ తెలిసిపోగలదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

మార్షల్ ప్రణాళిక వ్యవహర్త మిస్టర్ పాల్ హాఫ్‌మన్ జనరలిస్మో చాంగ్ కై-షేక్‌తో సంభాషణలు జరిపిన పిమ్మట నేటిఉదయం ఇక్కడనుంచి కొరియాకు బయలుదేరి వెళ్లాడు.

జావానుంచి కదలవలసివస్తే డాక్టర్ సోకర్నో ప్రభుత్వం ఇండియాకు రాగలదట

వాషింగ్టన్, డిశెంబర్ 14—

"అవసరం ఏర్పడితే" ఇండొనీసియన్ రిపబ్లిక్ నాయకులు ఇండియాకు ప్రవాసంవెళ్ళి అక్కడ తమ ప్రభుత్వకేంద్రాన్ని స్థాపించవచ్చునని, అమెరికాలోని ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రతినిధివర్గం తాత్కాలిక నాయకుడు డాక్టర్ సోమిత్రో చెప్పినట్లు "న్యూయార్క్ టైమ్స్" ప్రకటించిన వార్తపై వ్యాఖ్యానం చెయ్యడానికి అతడు నిరాకరించాడు. తన ప్రకటన ఉన్నది వున్నట్టుగా ప్రచురించబడ్డదో లేదో చెప్పడానికికూడా అతడు నిరాకరించాడు.

డాక్టర్ సోమిత్రో ఈ క్రిందివిధంగా ప్రకటించాడట:

"ఈస్టిండీస్‌లో కొలది వారాలలోనే యుద్ధం ప్రజ్వలించగలదని ఆతురత చెందుతున్నాను. మమ్మల్ని ఈస్టిండీస్ నుంచి తరిమివెయ్యడమే జరిగితే, ఇండియాలో ప్రవాసంవుండి అక్కడే ఇండొనీసియన్ ప్రభుత్వాన్ని స్థాపించగలము"

రిపబ్లికన్ వార్తాపత్రిక "మెర్డెకా", రిపబ్లికన్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నో త్వరలోనే ఇండియాకువెళ్ళి, కొంతిరోజులు వుండగలడని ప్రకటించింది.

రిపబ్లికన్ విదేశాంగమంత్రి హాజీ అగోస్ సలీంకూడా బహుశా సోకర్నోతో ఇండియాకు వెళ్ళగలడని ఈ పత్రిక ప్రకటించింది.

ఇండొనీసియా సమస్యపై భద్రతాసంఘం అశ్రద్ధ

పారిస్, డిశెంబర్ 14—

భద్రతాసంఘం వాయిదా వెయ్యబడడానికి ముందే ఇండొనీసియా సమస్యను చర్చించాలనే రిపబ్లికన్ కోరికను వెనకపెట్టి భద్రతాసంఘంవారు తిరిగి శుక్రవారంనాడు సమావేశం కావడానికి నిశ్చయించుకున్నారు.

ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు, డచ్‌వారికి నూతన సంభాషణలు తెగిపోయాయని మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంవారు ఈ మధ్య చేసిన ప్రకటనను గమనించవలసిందని కోరుతూ రిపబ్లికన్ ప్రతినిధివర్గ నాయకుడు జె. ఎన్. పాలర్ మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శికి లేఖవ్రాశాడు.

మధ్యవర్తిత్వ సంఘం వారి ప్రకటనపై తన ప్రభుత్వం ఒక నివేదికను తయారు చేస్తున్నదనీ, దానిని సాధ్యమైనంత త్వరలో భద్రతాసంఘం వారికి అందజెయ్యగలమనీ డచ్ ప్రతినిధి డాక్టర్ జె. హెచ్. వాన్ రోయెన్ అన్నాడు.

డచ్‌వారికి వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమం

విపులమైన ఏర్పాట్లు జరిగినట్టు డచ్ సైనిక సమాచార శాఖ ప్రకటన

బటేవియా, డిశెంబర్ 14—

ఇటీవల గారుట్ వద్ద అరెస్టు చేయబడిన జపాన్ పౌరుడు అవోకివద్ద—ఇండొనీసియా అంతటా 1949, జనవరి 1వ తేదీ "స్వాతంత్ర్యోత్సవ దినం"గా పరిగణించాలని జారీ చేయబడిన ఉత్తరువులు పట్టుబడ్డాయని నెదర్లెండ్స్ సైనిక సమాచారశాఖ ప్రకటించింది.

ఈ ఉత్తరువులు జనవరి 1వ తేదీని పెద్ద ఎత్తున ప్రతిఘటనోద్యమాన్ని ప్రారంభించడానికి అనువుగా రిపబ్లికన్ సైన్యానికి, యుద్ధంలో పాల్గొంటున్న ఇతర సాయుధ సంస్థలకు చెందిన వారి నందరుకూ డచ్‌వారి ఆధ్వర్యంక్రింద పనిచేస్తున్న సంస్థలలోను, ఫ్యాక్టరీలలోను, రైల్వేలలోను, ఇతర ప్రభుత్వ శాఖలలోను ఉద్యోగులుగా చేరవలసిందని ఆదేశిస్తున్నవి.

డచ్ వారిని, వారిని అభిమానించే వారి నందరినీ కూడా వధించాలని, ఉత్పత్తిని నిరోధించే నిమిత్తం వంతెనలు, ఫ్యాక్టరీలు మున్నగు ముఖ్య స్థావరాల నన్నిటిని విధ్వంసం గావించాలని కూడా ఈ వుత్తరువులలోవున్నదట. ఒక్క పశ్చిమజావాలోనే 25,000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి సంసిద్ధంగా వున్నారని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

ఎలిజబెత్ రాకుమారి కుమారునికి నామకరణం

లండన్, డిశెంబర్ 15—

ఎలిజబెత్ రాకుమారి కుమారునకు నేడు బకింగ్‌హామ్ భవనంలో కాంటర్‌బరీ ఆర్చిబిషప్ నామకరణం చేశాడు.

ఎలిజబెత్ రాకుమారి అనంతరం బ్రిటిష్ సింహాసనానికి వారసు కాగల ఈ చిన్ని రాకుమారునికి ఛార్లెస్ ఫిలిప్ ఆర్థర్ జార్జి అని పేరుపెట్టారు.

నామకరణ మహోత్సవానికి డాక్టర్ల అనుమతిపై జార్జిరాజుకూడా హాజరైనాడు. జార్జిరాజులో అనారోగ్యంగావున్న లక్షణాలేమీ కనబడలేదు.

ఐరిష్ రిపబ్లిక్ బిల్లుకు ఏకగ్రీవామోదం

బహుశా ఏప్రిల్ 24 నుంచి బ్రిటన్‌తో పూర్తిగా తెగత్రెంపులు

డబ్లిన్, డిశెంబర్ 15—

బ్రిటన్‌తో ఐర్లెండ్ తన తుది రాజకీయ సంబంధబాంధవ్యాన్ని త్రెంచుకొంటూ చేసిన బిల్లును నేటిరాత్రి ఐరిష్ పార్లమెంటువారు ఎట్టి సవరణ లేకుండా ప్రతిఘటన లేకుండా ఆమోదించారు.

ఈ బిల్లు చట్టం చెయ్యబడ్డ తరువాత బ్రిటన్‌తో తుది సంబంధాన్ని త్రెంచుకోడానికి ఐరిష్ ప్రభుత్వమే గడువు నిర్ణయించుకోగలదు. 1916లో జరిగిన ఐరిష్ విప్లవ వార్షిక దినోత్సవం ఏప్రిల్ 24వ తేదీ ఈ గడువుగా నిర్ణయించబడగలదని డబ్లిన్‌లోని రాజకీయ వర్గాలవారు నమ్ముతున్నారు.

ఈ బిల్లునుబట్టి ఐర్లెండు "విదేశ వ్యవహారాల చట్టం (1937)" రద్దు చేసుకోగలదు. విదేశాలతో ఐర్లెండు సంబంధం పెట్టుకోడానికి జార్జిరాజు అనుమతి వుండాలనే తలంపుతో ఈ చట్టాన్ని చెయ్యడం జరిగింది. ఇప్పుడీ అధికారాలు ఐర్లెండు ప్రెసిడెంటుకు సంక్రమించగలవు.

బ్రిటన్‌కు ఐర్లెండు అసమ్మతి

డబ్లిన్, డిశెంబర్ 15—

నేడు ఐరిష్ పార్లమెంటులో ప్రధాని కాస్టెల్లో ఈ క్రింది ప్రకటన చేశాడు:

"బ్రిటిష్ సైన్యంలో చేరవలసిందని బ్రిటన్‌లోని ఐరిష్ పౌరులకు బ్రిటిష్‌ప్రభుత్వం ఆదేశించడంవల్ల ఐరిష్ ప్రభుత్వం అసమ్మతి తెలియజేసింది."

ఒక పార్లమెంటు సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కాస్టెల్లో ఇంకా యిలా అన్నాడు:

"బ్రిటన్‌లోని ఐరిష్ పౌరులు బ్రిటిష్‌పౌరులేనని ఇంతవరకు బ్రిటిష్‌ప్రభుత్వం భావిస్తున్నది. అందుచేత బ్రిటన్‌లోని ఐరిష్ పౌరులకుకూడా సైన్యంలో చేరాలనే నిర్బంధపు ఉత్తరువు వర్తిస్తుంది."

బ్రిటన్‌తో ఐర్లెండు తన తుది రాజకీయ సంబంధాన్ని త్రెంచుకున్నప్పుడు ఉభయదేశాలమధ్య నూతన పరిస్థితి యేర్పడగలదనికూడా కాస్టెల్లో అన్నాడు.

ఇది అమలులోకి వచ్చినపిమ్మట బ్రిటన్‌లోగల ఐరిష్‌ప్రజలు నిర్బంధంగా సైన్యంలో చేరాలని నిర్బంధింపబడగలరని అనుకోనని కూడా కాస్టెల్లో అన్నాడు.

ప్రభువుల సభలో విమర్శలు

లండన్, డిశెంబర్ 15—

నేటిరాత్రి ప్రభువుల సభలో ఐర్లెండు సమస్య సందర్భంలో చర్చ జరిగిన సందర్భంలో లార్డ్ ఛాన్సెలర్ వైకౌంట్ జోవిట్ ఇలా అన్నాడు:

"బ్రిటన్‌తో తన తుది రాజకీయ సంబంధాన్ని త్రెంచుకోడానికి ఐర్లెండు నిర్ణయించుకుంటే, బ్రిటన్‌లోని ఐరిష్ పౌరులను విదేశీయులుగా పరిగణించమని బ్రిటన్ నిర్ణయించడం లేదా, ఆస్ట్రేలియా, న్యూజీలెండ్‌ల సలహాసుబట్టే జరిగింది."

ఐరిష్‌నిర్ణయం విచారకరమైనదనికూడా జోవిట్ అన్నాడు. ఇంకా యిలా అన్నాడు:

"కామన్‌వెల్తులో ఇండియా వుంటదమో, విడిపోవడమో గురించిన సమస్యలు ముఖ్యంగా చర్చించబడుతూ, బహుశా కామన్‌వెల్తుకు ఒక రూపు యేర్పడబోతున్న సమయంలో ఐర్లెండు ఇట్టి నిర్ణయం చెయ్యడం ముఖ్యంగా విచారకరం."

ఐర్లెండుకు ఆహ్వానం వుండదు

కామన్‌వెల్తు రాజ్యాల ప్రధానమంత్రులు అప్పుడప్పుడు జరిపే సమావేశాలకు ఐర్లెండు ఆహ్వానించబడదు. అంతేకాదు, కామన్‌వెల్తు రాజ్యాల సంఘాలలోగూడా సభ్యత్వం పొందజాలదు.

"కామన్‌వెల్తు రాజ్యాలకు ప్రత్యేకంగా యివ్వబడగల సౌకర్యాలు ఐర్లెండుకు యిస్తూవుండడమూ, మానడమూ గురించి డొమినియన్ రాజ్యాల రాజకీయ నాయకులతో చర్చలు జరపబడ్డాయి. అంతర్జాతీయ న్యాయస్థానంలో ఐర్లెండును విదేశ రాజ్యంగా పరిగణించాలన్నప్పుడు ఆ విధంగా చెయ్యబడగలదు."

బ్రిటన్‌తో తన తుది సంబంధాన్ని త్రెంచుకొన్నందుకు ఐర్లెండును ప్రతిపక్షంవారు విమర్శించారు.

హంగరీలోగల అమెరికన్ ఆస్తిపాస్తులు

తిరిగి యివ్వజాలమని హంగరియన్ ప్రభుత్వం ప్రకటన

బుడాపెస్ట్, డిశెంబర్ 15—

హంగరీకి అమెరికన్ ప్రభుత్వంవల్ల జరిగిన నష్టానికి పరిహారంగా తమ దేశంలోని అమెరికన్ ఆస్తిపాస్తులను వినియోగించుకోగలమని హంగరియన్ ప్రభుత్వం అమెరికాకు తెలియజేసింది.

ఈ నిర్ణయంగల లేఖ నిన్న బుడాపెస్ట్‌లోని అమెరికన్ ప్రతినిధికి అందజెయ్యబడింది. అమెరికన్ స్టేట్‌లు సౌకర్యాల్ని భంగపరుస్తున్నారని అమెరికా తెల్పిన అసమ్మతికి ఇది ప్రత్యుత్తరం.

గాంధీనగర్, డిశెంబర్ 14—

శ్రీమతి మీరాబెన్, 23 సంవత్సరాలు గాంధీజీతో పరిచయంగల కాలంలో తనకు గాంధీజీ వ్రాసిన దాదాపు 400 లేఖలను ఒక గ్రంథరూపంగా ప్రకటించనున్నదని తెలుస్తున్నది.

అరువుకౌలు నౌకలను అమెరికాకు వాపసు చేయడానికి రష్యా సమ్మతి

వాషింగ్టన్, డిశెంబర్ 15—

గత యుద్ధకాలంలో అరువు-కౌలు క్రింద అమెరికా సప్లయిచేసిన మూడు హిమవిచ్ఛేదక నౌకలను, 28 చిన్నరకం యుద్ధ నౌకలను రష్యా అమెరికాకు తిరిగి పంపించివేయడానికి అంగీకరించింది.

అమెరికా తాత్కాలిక విదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్ ఈ విషయం నేడు ప్రకటిస్తూ రష్యా ఇందుకు అంగీకరించడంతో రష్యా అమెరికాల మధ్య అరువు-కౌలు ఒడంబడికను పరిష్కరించుకోడానికి జరుగుతున్న సంప్రతింపులలో ఒక అడుగు ముందుకు వేసినట్టే అని వివరించాడు.

తూర్పు బెర్లిన్ అసెంబ్లీ సమావేశం

ముందువారంనుంచే చట్టాలు చెయ్యడం ప్రారంభిస్తుందట

బెర్లిన్, డిశెంబర్ 14—

పశ్చిమ బెర్లిన్ అసెంబ్లీ సమావేశానికిముందుగానే తూర్పుబెర్లిన్ సిటీ అసెంబ్లీ సమావేశం ముందువారంలో జరగగలదని నేడు రాజకీయ వర్గాలవారంటున్నారు.

పశ్చిమబెర్లిన్‌లో జరిగిన ఎన్నికలకు పోటీగా తూర్పుబెర్లిన్‌లో ఎన్నికలు జరపాలనే యోచనను రష్యనులు మానివేశారు.

అందుచేత, పశ్చిమ బెర్లిన్ అసెంబ్లీ జనవరిలో సమావేశం కావడానికి ముందే తూర్పు బెర్లిన్ అసెంబ్లీ చట్టాలు చెయ్యడం ప్రారంభించగలదట.

అసెంబ్లీ సభ్యుల పేర్ల పట్టికను యివ్వవలసిందని రష్యన్ మిలిటరీ గవర్నరు సొకొలోవస్కీని తూర్పు బెర్లిన్ అసెంబ్లీ ప్రెసిడెంటు కోరగలడు.

రంగూన్ దగ్గర పెద్దపెట్టున దోపిడి

దక్షిణ బర్మా సంఘర్షణలలో 83 మంది విప్లవకారుల వధ

రంగూన్, డిశెంబర్ 14—

రంగూన్‌కు ఉత్తరాన ఆయిదుమైళ్ళదూరంలోగల కమాయుత్‌లో 200 మంది సాయుధులు నిన్నరాత్రి పెద్దపెట్టున దోపిడీ చేశారు. సుమారు రెండు గంటలసేపు దోపిడీ జరిగిందట. విప్లవకారులు ఇంతసేపు గాలిలో కాల్పులుజేస్తూ వున్నారని ఒక ప్రత్యక్ష సాక్షి అన్నాడు.

దక్షిణ బర్మా టెన్నసెరిన్ ప్రాంతంలో ఒక పోలీసుస్టేషనుపై ముట్టడి జరిపిన విప్లవకారులలో 33 మంది మరణించారని, మూడు రోజులపాటు విప్లవకారులతో పోరాటం జరిగిందని తెలుస్తున్నది.

పశ్చిమ బర్మా అక్యాబ్ జిల్లాలో ఏడుగురు విప్లవకారులు వధింపబడడం, 18 మంది గాయపడడం జరిగింది.

కెనెడియన్ ఉపాధ్యాయుని మరణం

కౌలాలంపూరుకు 20 మైళ్ళ ఉత్తరాన జాలుక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ. ఎం. బ్లేక్ అనే కెనెడియన్ వ్యక్తిని చైనీస్ విప్లవకారులు హత్య చేశారు. 29 మంది విప్లవకారులను సైనికులు వధించినందుకు ప్రతిక్రియగా చైనీస్ విప్లవకారులు ఇతడిని వధించారు.

బ్రిటన్‌పై బెల్జియం ఆరోపణ

యూరప్‌లో అరాజకం తేవడానికి చూస్తున్నదట

బ్రస్సెల్స్, డిశెంబర్ 14—

మార్షల్ ప్రణాళికసందర్భంగా బ్రిటన్ తయారు చేసిన నాలుగు సంవత్సరాల కార్యక్రమంవల్ల యూరప్‌లో జీవనప్రమాణం పడిపోవడం, వస్తువుల ధరలు పెరగడం జరగగలదనీ, అందుచేత దాన్ని బెల్జియం ఆమోదించజాలదనీ బెల్జియం మార్షల్ ప్రణాళిక వ్యవహర్త రోగర్ ఆక్రెంట్ నేడు ప్రకటించాడు.

ఇంకా ఈ క్రిందివిధంగా ప్రకటించాడు:

"యూరపియన్ రాజ్యాలు తమ అవసరాలను ఎంత అరిదయినా సరే తామే సప్లయిచేసుకోవాలన్నట్లయితే, యూరప్‌అంతటా అరాజకం బయలుదేరగలదు"

స్టెర్లింగ్ లక్ష్యం కావడం కష్టతరం చెయ్యాలని బ్రిటన్ తలంపులనీ, డాలర్ సమస్యతోపాటు స్టెర్లింగ్‌సమస్యనుకూడా సృష్టించచూస్తున్నదనీ ఆరోపించాడు.

శాన్‌సాల్వడార్‌లో విప్లవం

ప్రభుత్వం పతనమైనదట

గ్వాటిమాలా సిటీ, డిశెంబర్ 15—

దక్షిణ అమెరికన్ రాజ్యం శాన్ సాల్వడార్‌లో కొందరు సేనానులు రాజధానీ నగరం ఎల్ సాల్వడార్‌లో ప్రెసిడెంటు కాస్టానెడా కాస్ట్రోను పదభ్రష్టుణ్ణిచేసి, నిర్బంధంలో పెట్టి, ప్రభుత్వాన్ని వశపరచుకున్నారు.

నిన్న జరిగిన పోరాటంలో ఆస్తిపాస్తుల నష్టం బహు స్వల్పంగా జరిగినదట.

కోస్టారికాపై ముట్టడి జరిపినవారిలో అధికసంఖ్యాకులు—నికారాగ్వన్ జాతీయ సైనికులతో సహా—పట్టుబడ్డారని తెలుస్తున్నది.

వార్సాలో అలజడి

కమ్యూనిస్టు ప్రముఖుల సమావేశం?

అట్లాంటిక్ సైనిక సంధికి పోటీగా చర్య తీసుకొనే యోచిస్తున్నారట

వార్సా, డిశెంబర్ 15—

మాస్కోనుంచి యిక్కడకు నేటిఉదయం ప్రత్యేకవిమానంలో ఎవరో ప్రయాణీకులు వచ్చారు. వీరిసంగతి సందర్భాలు తెలియవు.

తూర్పు యూరపియన్ రాజ్యాలకు చెందిన "ఇద్దరు ప్రముఖులు" రేపు యిక్కడకు రాగలరు. వీటినిబట్టి వార్సాలో పెద్ద కమ్యూనిస్టు సమావేశం జరగగలదని నేటిరాత్రి బయలుదేరిన వదంతులు బలపరుతున్నవి.

నేడిక్కడికి యూక్రెయిన్ విదేశాంగమంత్రి మాన్యుయల్ స్కీ వచ్చాడు. ఇతడి రాకగురించి ముందుగా ప్రకటించబడలేదు. ఇదేసమయంలో ఇతర కమ్యూనిస్టు రాజ్యాలకు చెందిన 22 మంది ప్రముఖులు వున్నారు.

అత్యంత ప్రధానమైన సమావేశం ఏదో జరుగుతున్నదనీ, ఉత్తర అట్లాంటిక్ మిత్రత్వ సంధికి పోటీగా ఏదు ఏదో వారు చర్యతీసుకోగలరని పరిశీలకులు భావిస్తున్నారు.

కామన్‌వెల్తులో ఉండడం ఇండియాకు సిగ్గుచేటు

నెహ్రూ విదేశాంగ విధానాన్ని విమర్శిస్తూ జయప్రకాశ్ ఉద్ఘాటన

కాన్పూర్, డిశెంబర్ 15—

ఇండియా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నేడొక పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఇండియన్ యూనియన్ బ్రిటిష్ కామన్‌వెల్తులో ఉండాలని నిర్ణయించినందుకు ఇండియా ప్రభుత్వం విదేశాంగవిధానాన్ని తీవ్రంగా విమర్శించాడు.

నెహ్రూ విదేశాంగవిధానం ఇండియాకు కష్టపరిస్థితిని కలిగిస్తున్నదని. ఇండియా కామన్‌వెల్తులో వుండాలని నెహ్రూ వాంఛిస్తున్నారని, నేను, సోషలిస్టు పార్టీ కూడా దీనిని ప్రతిఘటిస్తున్నామని, మనం బ్రిటిష్ వారిమైత్రిని కోరుతున్నాము. కామన్‌వెల్తులో వుంటే మన ఇండియా స్వాతంత్ర్య ప్రతిపత్తి కొరవడగలదని జయప్రకాశ్ అన్నాడు. ఈ పరిస్థితిలో అమెరికా అండలేకున్న ... స్వతంత్రంగా భావించవచ్చునని, కామన్‌వెల్తులోవుంటే అంతర్జాతీయంగా మన నాయకత్వానికి భంగం కలుగగలదని, మన విదేశాంగ విధానం బ్రిటిష్ విదేశాంగ విధానంకంటె పెంతస్వతంత్రంగా వుండాలని ప్రపంచ దేశాలు స్పష్టం గాగలవని అన్నాడు.

కాంగ్రెస్‌వారి వ్యక్తిగతప్రజాస్వామ్య విధానం ప్రజలకు ... చేస్తున్న కృషిమాత్రం ప్రతిఘటించాలి. ... సకల ... అయిన అన్నాడు.

శ్రీమతి విజయలక్ష్మీ పండిత్

అల్లహాబాద్, డిశెంబర్ 15—

రష్యాలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిత్ భారత విమానంలో ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చింది. 1949 జనవరి 2వ తేదీని జరగనున్న ఆమె కుమార్తె వివాహం నిమిత్తం కొంతకాలం ఆనందభవనంలో వుంటుంది. ఆ తరువాత జయపూర్ ప్రయాణాన్ని నిశ్చయం చేసుకొన్నది.

రాజంపేట తాలూకా గ్రామంలో ... సేనం ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు రాజంపేట సినిమాహాలులో జరుగుతుంది.

గాంధీజీ విగ్రహావిష్కరణ

జయపూర్ చేరిన తరువాత నూతన రాష్ట్రపతి తొలి కార్యక్రమం

గాంధీనగర్, డిసెంబర్ 16—

జయపూర్ కాంగ్రెసు మహాసభాధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య గారు స్పెషల్ ట్రెయిన్ నేడిక్కడకు వచ్చిన వెంటనే రైల్వే స్టేషన్ ముంగిట గాంధిమహాత్ముని శిలా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన ఇక్కడికి చేరిన పిదప తొలి కార్యక్రమ మిదే.

చలువరాతితో తయారుచేయబడిన ఈశిలావిగ్రహాన్ని మెస్స యూనియన్ బహూకరించింది.

భారతజాతికి శిరోధార్యాలుగాగల సూత్రాలను, మహోత్కృష్ట లక్ష్యాలను సూచించిన మహాత్మునికి నమోవాకములు సమర్పిస్తూ, సత్య, అహింసలు ప్రాతిపదికలుగా నూతన సంస్కృతిని నిర్మించేందుకు కృషిచెయ్యవలసిందిగా భారతప్రజానీకాన్ని ఉద్బోధించారు.

నూత్న దేశానికి గాంధీజీ చూపించిన మహోత్కృష్ట లక్ష్యాన్ని ఇంకా సాధించవలసివున్నదని వివరిస్తూ, కొత్తగా సాధించిన స్వాతంత్ర్యాన్ని సార్థకం చేసుకోవలసివున్నదనికూడా డాక్టర్‌గారు అన్నారు.

హిందీలోనే నూతనరాష్ట్రపతి ఉపన్యసించారు.

ఊరేగింపు

తదనంతరం రజతరథంపై నూతన రాష్ట్రపతి ఊరేగింపు ప్రారంభమైంది. (ఈ విషయాన్ని, దీనికి సంబంధించిన కొన్ని వివరాలను నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది.—ఎడిటర్.)

అతిశక్కగా అలంకరింపబడిన ఈ రజత రథాన్ని మేలుజాతి ఎద్దులు నాలుగు లాగినవి.

శ్రీ శక్కారికే వేదాయులవద్ద ప్రారంభమైన ఈ ఊరేగింపు నాలుగుమైళ్ళ దూరంలో నున్న గాంధీనగర్‌వరకు అపూర్వమైన కోలాహలంలో జరిగింది. కొన్నిచోట్ల త్యాండులతో నాలుగువేలమంది వాలంటీరులు రెండువైపులా బారులు తీరి నిలబడగా, దాదాపు మూడుమైళ్ళ పొడవు వచ్చిన ఈ ఊరేగింపు జయపూర్ పురవీధులన్నీ తిరిగి గమ్యస్థానానికి చేరేసరికి రెండున్నర గంటలసేపు పట్టింది.

రజతరథంపై నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, ఆయన కుటుంబ సభ్యులు కూర్చున్నారు. రథం ముందు రెండు వైపులా జోధ్‌పూర్ ప్రధాని జయనారాయణవ్యాస్, జయపూర్ కాంగ్రెసు వలంటీర్ దళ నాయకుడు శ్రీ హీరాలాల్‌శాస్త్రి నడుస్తున్నారు.

ఊరేగింపుకు ముందెత్తైన పెద్ద ఏనుగు మీద 100 మంది కాంగ్రెసు వలంటీరులు గుర్రములు ఎక్కి జరుపైపులా బాటలకు స్వాగతం చేశారు. వీరి వెనకాల చక్కగా అలంకరించబడిన ఒంటెలదళం, ఆ దళం వెనకాల మూడు ఏనుగులు, వాటి వెనకాల ఊరేగింపు జరుగుతోంది.

రాజస్థాన్ ప్రాంతంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వేలాది జానపద కళాకారులు, స్త్రీలు, పురుషులు సుందరంగా అలంకరించుకుని ఊరేగింపుకు అందం తెచ్చిరి. జయపూర్‌సంస్థానం జాతీయగీతాలు గానంచేస్తూ ఊరేగింపువెంట నడిచింది.

పౌర సన్మానం

గాంధీనగర్ సరిహద్దులలోని రామనివాస్‌వద్దకు చేరగానే, నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభికి జయపూర్ పురపాలక సంఘం పౌరసన్మాన పత్రం సమర్పించింది.

సన్మానపత్రానికి సమాధానమిస్తూ తమ విద్యుక్త ధర్మాన్ని విస్మరించక, చిత్తశుద్ధితో తమ బాధ్యతలను నిర్వహించాలని పురపాలక సంఘ సభ్యులకు డాక్టర్ పట్టాభి సలహా యిచ్చారు.

అయిదు నిమిషాలసేపు హిందూస్థానీలో డాక్టర్‌గారు ఉపన్యసించిరి.

జయపూర్ ప్రజానీకం చూపిన ప్రమేయతకు వారిని అభినందించి కాంగ్రెసువాదులు నైతికంగా పతనమైనారని కొందరు చేస్తున్న ఆరోపణలకు డాక్టర్‌గారు యిలా సమాధాన మిచ్చారు:

"కాంగ్రెసు నేడు అధికారంలో వున్నది. అందులో సభ్యత్వం కలిగివుండడంవల్ల అనేక విధాల లాభం పొందడానికి అవకాశం లేకపోలేదు. కాంగ్రెసు అధికారంలో వున్నసంగతి గుర్తించి, కష్టనష్టాలు అనుభవిస్తూ త్యాగాలు చేయవలసిన అవసరంలేదని గ్రహించి స్వార్థపరులు కొందరు కాంగ్రెసులో ప్రవేశించడానికి యత్నిస్తున్నమాట వాస్తవమే. ఈ విధంగా అతిపవిత్రమైన ఈ సంస్థను కళంకితం చేస్తున్నారు. కాగా పరిస్థితికి తగిన చర్యలు తీసుకొని, తమ అభిమానసంస్థ కళంక పూరితంకాకుండా చూచుకోవలసిన బాధ్యత ప్రజలదే."

సన్మానపత్రాన్ని సమర్పిస్తూ రాజపుత్రస్థానంలోని చిన్నచిన్న సంస్థానా లన్నింటిని కలిపి విశాలరాజస్థాన్ నిర్మించవలెనని పురపాలక సంఘాధ్యక్షుడు కోరాడు.

జయపూర్ సంస్థానంలో నిముఖ్యమైన ప్రాంతాలు అన్నీ చెక్కబడివున్న ఇత్తడి ప్లేట్‌ను డాక్టర్ గారికి పురపాలక సంఘం సమర్పించింది.

గాంధీనగర్‌కు నూతన రాష్ట్రపతి రాక

సరిగా రాత్రి 7 గంటలకు నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు గాంధీనగర్‌కు వచ్చి, మహాసభకు జరిగిన సన్నాహాలన్నింటిని పరిశీలించారు. సింహద్వారంవద్ద ఇరువైపులా వాలంటీరులు నిలబడి రాష్ట్రపతికి వందనం చేశారు.

గాంధీనగర్ నిర్మాణం పూర్తి అయింది. దాదాపు 60 వేల మందికి ఏర్పాటులు చేయబడినవి. మొత్తం నగర్ అంతటికీ ఎలెక్ట్రిక్ దీపాలు, నీటి పంపులు అమర్చబడినవి.

25 వేల మంది కూర్చొనడానికి వీలుగా విషయ నిర్ణయసభ పందిరి, నాలుగు లక్షల మంది కూర్చొనడానికి తగు ఏర్పాటుతో మహాసభపందిరి పూర్తి చేయబడినవి.

దాదాపు 16 వేలమంది గ్రామీణులు జన చేయడానికి వీలుగా ప్రత్యేకంగా గుడిసెలు, శిబిరాలు నిర్మించబడినవి.

నూతన రాష్ట్రపతి స్పెషల్ రైలు ప్రయాణం

ప్రతి స్టేషన్‌లోను అఖండ సన్మానం

గాంధీనగర్, డిసెంబర్ 16—

నిన్న ఉదయం న్యూఢిల్లీనుంచి బయలుదేరిన రాష్ట్రపతి స్పెషల్ రైలు సాయంకాలం రెండు గంటలకు జయపూర్ స్టేషన్‌కు వచ్చింది. ఢిల్లీ నుంచి బయలుదేరినతరువాత రీవా, అల్వార్, బందీ, గాంధీనగర్ స్టేషన్‌లలో మాత్రమే రాష్ట్రపతి స్పెషల్ ఆగింది.

రాష్ట్రపతి స్పెషల్ రైలులో త్రివర్ణపతాకాలు పుష్పగుచ్ఛాలతో అలంకరింపబడిన చిన్న మొదటి తరగతి పెట్టెలో రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు కుటుంబ సమేతంగా ఢిల్లీనుంచి జయపూర్‌వరకు ప్రయాణం చేశారు. అన్ని స్టేషన్‌లలోను నూతన రాష్ట్రపతి దర్శనంకోసం వందల కొలది ప్రజలు గుమిగూడారు. అల్వార్ సంస్థానంలో ఎన్నికలు జరగాలని, ప్రస్తుతంవున్న ప్రభుత్వం పోవాలని అల్వార్ స్టేషన్‌లో కొంత మంది నినాదాలు చేశారు. తనను చూడ్డానికి వచ్చిన వారందరికి రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు చేతులు జోడించి నమస్కరించారు.

మద్రాసునుంచి కాంగ్రెసుకు వస్తున్న ప్రతినిధుల స్పెషల్ రైలు బార్సీ స్టేషన్‌లో ప్రత్యేకంగా ఆపుచేయబడింది. నూతన రాష్ట్రపతికి వీరంతా ఇక్కడ అఖండమైన సన్మానం చేశారు.

రాష్ట్రపతి స్పెషల్ జయపూర్ చేరగానే ఆహ్వానసంఘం వారు, అధ్యక్షుడు శ్రీ గోకుల భాయ్‌భట్, జయపూర్ ప్రధాని పండిత్ హీరాలాల్ శాస్త్రి, తదితర ప్రముఖులు డాక్టర్ పట్టాభిగారికి స్వాగతం చెప్పారు.

లండన్‌లో గాంధీజీకి ఆతిథ్యం ఇచ్చిన మిస్ మురేల్ లెస్టర్, అమెరికన్ నీగ్రో నాయకుడు మిస్టర్ రస్టిన్‌కూడా ఢిల్లీ నుంచి రాష్ట్రపతి వెంట జయపూర్ వచ్చారు.

హిందూస్థాన్ సేవక్ సంఘ్

వ్యవసాయ కూలీ సంఘాల నిర్మాణానికి నిశ్చయం

గాంధీనగర్, డిసెంబర్ 16—

హిందూస్థాన్ మజ్దూర్‌సంఘ్ కేంద్రసంఘం నేటి మధ్యాహ్నం శ్రీ శంకరరావ్‌దేవ్ అధ్యక్షతను మూడు గంటలసేపు జరిగింది.

డాక్టర్ పి. సి. ఘోష్, శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ హరిహరనాథ్ శాస్త్రి, శ్రీ ఖండూభాయి దేశాయి, శ్రీ కాంతిలాల్ షా, శ్రీ ఎస్. ఆర్. మాదరా మున్నగువారు సభకు హాజరయ్యారు.

అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్‌సంఘాలు తగు సౌకర్యాలు కలిగిస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ, స్వతంత్రభారతాభివృద్ధికి శ్రేయస్కరు వారు చేసిన సేవను కొన్ని కాంగ్రెస్ సంఘాలు పూర్తిగా గుర్తించలేదని, అలా గుర్తించేటట్లుచేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని కోరుతూ తీర్మానించబడ్డది.

ఈ క్లిష్టపరిస్థితిలో కార్మిక సంస్థలపట్ల కాంగ్రెస్ సంఘాలు చూపుతున్న ఉపేక్ష అసమర్థనీయం మాత్రమే కాక, ప్రమాదకరమని, కాగా హిందూస్థాన్‌మజ్దూర్‌సంఘము, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వారు జరుపుతున్న కార్యక్రమానికి సంపూర్ణంగా తోడ్పడాలని తీర్మానించబడ్డది.

హిందూస్థాన్ మజ్దూర్ సేవక సంఘ కార్యకర్తలు కాంగ్రెస్‌లోని విభిన్నవర్గాల స్పర్థలలో జోక్యం చేసుకోక, సంఘ కార్యక్రమాభివృద్ధికోసమే ఏకదృష్టితో పనిచేయాలని, గ్రామాభివృద్ధి ప్రాతిపదికపై మజ్దూర్ సంఘం వ్యవసాయ కూలీల శ్రేయస్సుకోసం పాటుపడాలనీ, ఆయా ప్రాంతాల కాంగ్రెస్ సంఘాల సలహాలు తీసుకుంటూ వాటికి సన్నిహితంగా, పనిచేయడంకోసం కాంగ్రెస్ కేంద్ర కార్మిక సంఘం తగు సహాయం చేయాలని తీర్మానించబడ్డది.

నియమావళిలో మార్పు

నేడు జరిగిన చర్చల ఫలితంగా హిందూస్థాన్ మజ్దూర్ సేవక్ సంఘ్ నియమావళిలో మార్పు జరుగుతుందని తెలుస్తున్నది.

అఖిలభారత రైల్వే కార్మిక సంఘ సమ్మెకు జారీచేసిన సమ్మె నోటీసు దృష్ట్యా ఏర్పడిన పరిస్థితి గురించి మజ్దూర్ సంఘ్ రేపటి సమావేశంలో చర్చించనున్నది.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ వద్దకు రాయబారం

బొంబాయి కార్మికశాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ హరిహరనాథ్‌శాస్త్రి, శ్రీ ఖండూభాయి దేశాయి (రాజ్యాంగ పరిషత్సభ్యుడు) కాంగ్రెస్ మహాసభ సందర్భంలో వర్కింగ్ కమిటీ వద్దకు రాయబారం వెళ్ళుతారని తెలుస్తున్నది.

కాంగ్రెస్ ఆర్థిక కార్యక్రమ సంఘం చేసిన కొన్ని సూచనలను, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు జరుపనందువల్ల జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌వారిలో నానాటికీ పెచ్చు పెరుగుతున్న అసంతృప్తిని గురించి హిందూస్థాన్ మజ్దూర్ సేవక్‌సంఘ అభిప్రాయాలను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి వీరు అతివిశదంగా తెలియపరుస్తారు.

కాంగ్రెసు డెలిగేట్స్‌పై లాఠీచార్జి

గాంధీనగర్, డిసెంబర్ 15—

పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలనుంచి స్పెషల్ ట్రెయిన్‌లో కాంగ్రెసు మహాసభకు వస్తున్న డెలిగేట్స్‌పై కాన్పూర్ స్టేషన్‌లో లాఠీచార్జి జరిగినట్టుగా ఆల్ ఇండియా కాంగ్రెసుకమిటీ కార్యాలయానికి, పశ్చిమ బెంగాల్ డెలిగేట్స్ శిబిరానికి టెలిగ్రాములు వచ్చినవి. స్పెషల్ ట్రెయిన్‌లో ఎక్కడానికి ప్రయాణీకులు కొందరు కాన్పూర్ స్టేషన్‌లో ప్రయత్నించగా, వారిని కాంగ్రెసు డెలిగేట్స్ నిరోధించారని, అది సంఘర్షణకు దారితీయగా, వారిపై లాఠీచార్జీచేయడం సంభవించిందని తెలుస్తున్నది. ఇక్కడికి చేరిన డెలిగేట్స్ అందరికి ఈ వార్త చాలా వ్యధ కలిగించింది. రేపు ప్రారంభం కానున్న ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ సభలో ఈ విషయం చర్చకు రావచ్చు. (యు. పి. ఐ.)

ఇండియా ప్రభుత్వంచే త్వరలో అయిదు పెద్ద ఫ్యాక్టరీల స్థాపన

డాక్టర్ ఎస్. పి. ముఖర్జీ ప్రకటన

కలకత్తా, డిసెంబర్ 15—

డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ (ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక, సరఫరాశాఖల మంత్రి) రు. 200 కోట్లు మొదలు రు. 300 కోట్లవరకు వ్యయపరచి ప్రభుత్వంవారు త్వరలో అయిదు పెద్ద ఫ్యాక్టరీలను నిర్మించనున్నారని కలకత్తాలో నేడు భారతీయ ఇంజనీరింగ్ సంఘ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ సూచించారు.

ఇండియా ప్రభుత్వంవారు మరొక నౌకా నిర్మాణ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు, బెంగుళూరులోని విమానాల ఫ్యాక్టరీని అభివృద్ధిచేయదలచినట్లు కూడా మంత్రి ప్రకటించారు.

ప్రభుత్వం స్థాపించనున్న అయిదు ఫ్యాక్టరీలు ఇవి. (1) ఎరువులు ఉత్పత్తి ఫ్యాక్టరీ, (2) కేబిల్స్ తయారుచేసే ఫ్యాక్టరీ, (3) రేడియో పరికరాల ఉత్పత్తి ఫ్యాక్టరీ (4) రాడర్ మేకింగ్ ఫ్యాక్టరీ (5) ఉత్పత్తి పరిశ్రమలకు సంబంధించిన మరొక ఫ్యాక్టరీ.

పారిశ్రామిక ఉద్యమాలు కాలపరిస్థితి మార్పుకు అనుగుణంగా నడుచుకోవాలని, దేశాల ప్రజలకందరికి క్షేమం ఒనగూర్చే ఉద్దేశంతో ప్రభుత్వంవారు ప్రకటించిన విధానాన్ని పారిశ్రామికులు ఆమోదించాలని డాక్టర్ ముఖర్జీ విజ్ఞప్తిచేశారు.

రసాయన వస్తుఉత్పత్తిదారుల సమావేశం

కలకత్తా, డిసెంబర్ 15—

డాక్టర్ ఎస్. పి. ముఖర్జీ నేడు ఈ భారతీయ రసాయన వస్తుఉత్పత్తిదారులసమావేశంలోప్రసంగిస్తూ ఇలా అన్నారు: "విదేశీయ పెట్టుబడిదారులను ఇండియాకు ఆహ్వానించడానికిగాని, పెట్టుబడి విషయమైగాని, ఇండియా ప్రభుత్వం శంకించవలసిందేమీ లేదు. ఈ విషయంలో రాజకీయాలేవీ లేవు. ఇండియాకు ప్రస్తుతం రాజకీయ స్వాతంత్ర్యం లభించింది గనుక విదేశాలనుంచి మనం నిపుణులను రప్పించి, వారి సహాయంతో మనదేశప్రజలకే లాభించే రీతిగా పరిశ్రమలను మనం స్థాపించుకోకూడదా?

"ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలమధ్య ప్రస్తుతం సాగుతున్న వాయిదాల ఫలితంగా వాణిజ్య పారిశ్రామిక రంగాలలో ఉభయ దేశాలమధ్య సంబంధ బాంధవ్యాలు చక్కబడగలవని ఆశిస్తున్నాను." ఇకమీద పరిశ్రమలవిషయంలో ఉన్నత విద్యకై ఇండియానుంచి విదేశాలకు అభ్యర్థులను పంపకూడదనీ, అలా పంపేపరిస్థితిలో వారు మరలిరాగానే, వారికి తగిన ఉద్యోగంలభించే అవకాశాన్ని గురించి పరిశీలించే అలా చేయాలి."

ఇండియాలో ప్రధాన రసాయన వస్తువుల ఉత్పత్తి పరిశ్రమను ప్రభుత్వంవారు అభివృద్ధి చేయాలని, ఔషధాలను రసాయన వస్తువులను విదేశాలకు ఎగుమతి చేయడానికి అవసరమైన సౌకర్యాలు చేయాలని కోరుతూ సభవారు ఒక తీర్మానం చేశారు.

రైలుఇంజన్ డ్రైవర్ల జీతాలు

తగినంతగా హెచ్చించబడలేదని శ్రీ గురుస్వామి ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 15—

రైళ్ళనడిపే సిబ్బంది (డ్రైవర్లు, ఫైర్మన్, గార్డులు మున్నగు వారు) జీతాలను హెచ్చుచేస్తూ ప్రభుత్వం నిన్నటిరోజున చేసిన ప్రకటనపట్ల అసంతృప్తి ప్రకటిస్తూ అఖిల భారత రైల్వే పనివారల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. గురుస్వామి నేడు ఒక ప్రకటన చేశారు.

పనివారల జీతాలు తగినంతగా హెచ్చుచేయబడలేదని, ప్రభుత్వం తమ నిర్ణయాలనుగురించి ఫెడరేషన్‌కు ముందుగా తెల్పలేదని ఆయన విమర్శించారు.

గాంధీనిధికి టాటాకంపెనీ విరాళం 15 లక్షలు

కలకత్తా, డిసెంబర్ 15—

టాటాకంపెనీ శాఖలు గాంధీ స్మారకనిధికి రూ 15,00,000 విరాళం చెల్లించాయి.

జయపూర్ సభకు 150 తీర్మానాలు

కాంగ్రెస్ రద్దుకు కూడా ఒక ప్రతిపాదన

గాంధీనగర్, డిసెంబర్ 15—

జయపూర్ కాంగ్రెసు మహాసభలో చర్చించడానికిగాను, వివిధప్రాంతాలకు చెందిన కాంగ్రెసు డెలిగేట్స్ పంపిన తీర్మానాలు దాదాపు 150 దాకవున్నవి.

ఈ క్రింది విషయాలకు సంబంధించి ఈ తీర్మానాలు వున్నవి:—

జాతీయగీతం; జాతీయ దుస్తులు; జాతీయభాష మైనారిటీలకు రక్షణ; కాంగ్రెసు సంస్థ పునర్నిర్మాణం; కాంగ్రెస్‌కు ప్రభుత్వానికి మధ్య వుండవలసిన బయటన్ స్వరూపం; రాజకీయ బాధితులు; వీరస్వర్గం అలంకరించిన దేశభక్తులు; శరణార్థుల పునరావాసం; అస్సాం రాష్ట్రకాంగ్రెసు సంఘం; ముసలమానులు; మత సంస్థలు, అందోళనలు; తూర్పు బెంగాల్ శరణార్థులు; పాకిస్థాన్, హైదరాబాద్, ఆకాశ వర్తకాటకసమస్య; కంట్రోల్స్, పరిశ్రమలను జాతీయంచేయడం, సత్పాలక యంత్ర నిర్వహణ; ప్రభుత్వోద్యోగులకు జీతాలు; కామన్‌వెల్తుతో ఇండియాకుగల సంబంధం; నవభారత రాజ్యాంగం; మద్యనిషేధం; గోహత్య నిషేధం; అయుధధారణ నిషేధచట్టం రద్దు; గాంధీ సంస్మరణచిహ్నాలు; విశ్వవిద్యాలయ నిర్మాణోద్యమం; మూడవతరగతి రైలు ప్రయాణీకులు; అనుమతులలో లోగుట్టు ఎగిన వసతులు; హిందూ ధర్మశాస్త్రం బిల్లు; ట్రాన్స్‌పోర్ట్ సర్వీసులు; సహకారసంఘాల పద్ధతులపై పత్రికల సంపాదన; జాతీయ పతనం; ఉన్నత దేశ పరిస్థితి, కేవలనిపుణులు మున్నగు సమస్యలు.

జాతీయగీతం సమస్యపై అనధికార తీర్మానాలు అరు ప్రతిపాదించబడినవి. పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్‌సంఘం, శ్రీ శిబ్బన్‌లాల్ సక్సేనా, నరేంద్రనాథసేన్, గుణేంద్రనాథ్ ముఖోపాధ్యాయ, వి. ఎల్. కేసక్కర్, అళగురాయ్‌మున్నగు వారు "వందేమాతరమ్" గీతాన్ని జాతీయగీతంగా నిర్ణయించాలని తీర్మానాలు ప్రతిపాదించగా "జనగణమన "గీతంలో "సింధు" అన్న పదాన్ని తొలగించి. దాని స్థానంలో "ఆంధ్ర" అన్నపదంచేర్చి దాన్ని జాతీయగీతంగా నిర్ణయించాలని ఒక్క శ్రీ శంకరరెడ్డిగారు మాత్రమే ఒక తీర్మానం ప్రతిపాదించడానికి నోటీసు యిచ్చారు.

"కాంగ్రెసును రద్దు చేయాలి"

కాంగ్రెసు సంస్థను ప్రభుత్వం ఆలక్ష్యంచేస్తున్నది. కనుక దాన్ని రద్దు చేయాలని యూపీ ప్రతినిధి శ్రీ రామేశ్వరప్రసాద్‌శర్మ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నోటీసు యిచ్చారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులలో మూడవవంతుమందిని ఆల్‌ఇండియా కాంగ్రెసు కమిటీ సభ్యులైన మంత్రులు, రెండు వంతుల మందిని ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ సభ్యులు ఎన్నుకోవాలని ఒక తీర్మానాన్ని జోహారీలాల్ రూంజారియా ప్రతిపాదించడానికి నోటీసు యిచ్చారు.

కాంగ్రెసు సంస్థ ఆస్తిపాస్తులను ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య పంచుకోవాలని శ్రీ క్షితీంద్ర నాథ చాంద్‌పురి తీర్మానాన్ని ప్రతిపాదించ దంచగా, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలు సమ్మతించనిదే, ఆ సంఘాలు చేసిన పలహాలను కేంద్ర పార్లమెంటరీబోర్డు మార్చరాదని శ్రీ శత్రుఘ్న శర్మ మరొక తీర్మానానికి నోటీసు యిచ్చాడు.

నాలుగు అణాల సభ్యత్వ విధానం పునరుద్ధరించబడాలని, కాంగ్రెసు వర్కర్లను శిక్షణ యివ్వడంకోసం ఒక కేంద్ర విద్యాలయాన్ని స్థాపించాలని, దేశంలోని ప్రధాన భాషలన్నింటిలోను కాంగ్రెసు సంస్థ సొంత పత్రికలు ప్రారంభించాలని 1949 అక్టోబర్‌లోగా కాంగ్రెసు సంఘాల ఎన్నికలు జరగాలని ఇంకా అనేక తీర్మానాలను ప్రతిపాదించడానికి నోటీసు లివ్వబడినవి.

అఖిలభారత వైద్య మహాసభ రజతోత్సవం

కలకత్తా, డిసెంబర్ 15—

కలకత్తా మెడికల్ కాలేజీ ఆవరణలో డిసెంబర్ 25 వ తేదీ ఉదయంనుంచి జరుగనున్న అఖిలభారత వైద్యమహాసభ రజతోత్సవానికి యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీదేవి ప్రారంభోత్సవం జరుపుతుంది.

మద్రాసు, డిసెంబర్ 15—

చెన్నరాష్ట్రంలో హైడ్రో ఎలెక్ట్రిక్‌సిస్టమ్స్‌పై విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతున్నవా రందరికి యుద్ధానంతరంకింద సర్ఛార్జి విధించడానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఒక ఉత్తరువు జారీచేసింది. పైకారా, పాపనాశం, మెట్టూరు హైడ్రో ఎలెక్ట్రిక్ సిస్టమ్స్ వున్న ప్రాంతాలకు ఈ ఉత్తరువు వర్తింపజేయబడుతుంది.

"దేశశాంతిని భంగపరచవద్దు"

ఆర్. ఎస్. ఎస్. విద్యార్థులకు పండిట్ పంత్ హెచ్చరిక

లక్నో, డిసెంబర్ 15—

యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్ నేడు ఈ క్రింది ప్రకటన చేశారు: ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం అనాలోచితంగా ప్రారంభమైనది. దేశపరిస్థితి అతిక్లిష్టంగావున్న ఈ సమయంలో ఇట్టి ఉద్యమాన్ని సాగించడంకూడా అనుచితమే.

"ఆర్. ఎస్. ఎస్.తో సంబంధంగల యువకులు, నిర్మాణాత్మకమైన కార్యక్రమాల విషయమై శ్రద్ధవహించారేగాని, దేశశాంతికి, ఆర్థికాభ్యున్నతికి భంగకరమైనట్టి, తుదకు ప్రజానీకాన్నే కష్టాలపాలు చేయునట్టి ఉద్యమాలలోకి దిగకూడదని హెచ్చరిస్తున్నాను.

"ప్రస్తుతం యుద్ధరంగాలలో పోరాడుతున్న భారత సైనికులకు ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం మూలంగా ఎట్టి ప్రోత్సాహం కలగదు. ఇండియాకు శత్రువులై, ఇండియా ప్రభుత్వాన్ని సవాల్‌చేస్తున్న కొంతమంది ప్రజలకే ఈ ఉద్యమం ఆనంద కారణం కాగలదు. ప్రపంచ దృష్టిలో ఇండియాకు న్యూనత కలిగిస్తూ, ప్రభుత్వాన్నే బహిరంగంగా సవాల్‌చేస్తూ, శాంతిభద్రతలను భంగపరిచేవారి యత్నాలను ఏ ప్రభుత్వమూ సహించజాలదు."

యు. పి. ప్రభుత్వం ఉత్తరువులు

ఆర్. ఎస్. ఎస్. ఉద్యమంలో పాల్గొన్న సందర్భంలో శిక్షపడిన ఉపాధ్యాయులను, ప్రభుత్వోద్యోగులను తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోకూడదని, దానితో సంబంధం గల విద్యార్థులను విద్యాసంస్థలనుంచి తొలగించాలని యు. పి. ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్లు యు. పి. ప్రధాని పండిత్ పంత్ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

యు. పి.లో ఈ ఉద్యమం సందర్భంలో ఇప్పటికి 4,500 మంది అరెస్టు చేయబడినారు. వారిలో 200 మంది ఈ ఉద్యమంలో చేరినందుకు క్షమాపణ చెప్పుకున్నారట.

ఉత్తరాదిని అరెస్టులు

ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహోద్యమం సందర్భంలో బుధవారంనాడు లక్నోలో దాదాపు 12 మంది, ముజఫర్‌పూర్‌లో మొత్తం అయిదుమంది, బీహార్ షెరీఫ్‌లో 34 మంది, ఛార్‌బాసాలో ఇద్దరు, బరోడాలో మొత్తం 110 మంది, ఆగ్రాలో ఇప్పటికి మొత్తం 500 మంది అరెస్టు చేయబడినారు. న్యూఢిల్లీలో 51 మంది, నాగపూర్‌లో 20 మంది, పాట్నాలో తొమ్మండుగురు, పాటియాలాలో మొత్తం 255 మంది, కలకత్తాలో 29 మంది, ఇండోర్‌లో మొత్తం 241 మంది అరెస్టు చేయబడినారు.

దక్షిణాదిని మధురలో ఒక బహిరంగసభను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు. అప్పుడు 20 మంది అరెస్టు చేయబడినారు. కాలికట్‌లోకూడా బుధవారం సాయంకాలం ప్రదర్శనను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జిచేశారు. ఈ సందర్భంలో 13 మంది అరెస్టు చేయబడినారు.

ఆంధ్రదేశంలో అరెస్టులు

గుంటూరులో ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహం సందర్భంలో బుధవారం వరకు మొత్తం 42 మంది అరెస్టు చేయబడినారు. అక్కడ 144 సెక్షన్ ప్రవేశపెట్టబడినది.

రాజమండ్రిలో మంగళవారం నాటికి దాదాపు 20 మంది ఆర్. ఎస్. ఎస్. వాలంటీర్లు అరెస్టు చేయబడినారు.

14 వ తేదీని తెనాలి తాలూకా వేమూరు గ్రామంలో పోలీసువారు ఎనిమిదిమంది ఆర్. యస్. యస్. సభ్యులను అరెస్టుచేసి తెనాలి సబ్ జైలులో రిమాండులో వుంచారు. తెనాలి పట్టణం మారీసుపేటలో శ్రీ తుల్లూరి నాగేశ్వరరావుగారిని కరపత్రాలు ప్రచురించిన నేరానికి అరెస్టుచేసి సబ్ జైలులో రిమాండునందుంచారు.

రేపల్లెలో 13 వ తేదీ రాత్రి 12 గంటలకు 11 మంది ఆర్. యస్. యస్. సభ్యులను పోలీసువారు అరెస్టుచేసి సబ్ జైలులో ఉంచారు.

చలన చిత్రాల నిడివి

మద్రాసు ప్రభుత్వం నిర్ణయం

మద్రాసు, డిసెంబర్ 15—

చలన చిత్రాల నిడివిని, ప్రదర్శన కాలాన్ని నిర్ణయిస్తూ ప్రభుత్వం క్రిందటి సోమవారంనాడు ఉత్తరువులు జారీచేసింది.

సెన్సార్ బోర్డు అనుమతించిన ఫిల్ములు వినా, ఏ ఫిల్మూ 13,000 అడుగులు మించివుండరాదని ఆ ఉత్తరువులో తెల్పబడింది. అయితే, జనవరి ఒకటవ తేదీ తర్వాత సెన్సార్ చేయబడే ఫిల్ములకు మాత్రమే ఇది వర్తించబడుతుంది.

సెన్సార్ బోర్డు అనుమతించే ఫిల్ములైనా, మరే ఫిల్మైనా విశ్రాంతి కాలం కలుపుకొని మూడు గంటలకు మించి ప్రదర్శించరాదనికూడా ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఈ మూడు గంటల లోగా మొత్తం 15,000 అడుగుల నిడివిగల ఫిల్మో లేక ఫిల్ములను ప్రదర్శించవచ్చు.

ప్రదర్శనకాలంపై నిర్బంధాలు విధించడంవల్ల ఇదివరలోనే తీసినచిత్రాలకు నష్టంకలుగుతుందనీ, ఆ చిత్రాలకు ప్రభుత్వం ఉత్తరువు వర్తించకుండా చేయవలసిందని మంత్రివర్గానికి రాయబారం వెళ్ళదలచినామనీ శ్రీ కె. సుబ్రహ్మణ్యం (దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలి అధ్యక్షుడు) "ఆంధ్రప్రభ" విలేఖరికి తెలియజేశారు.

ఫిలిం సెన్సార్‌బోర్డు

మద్రాసు, డిసెంబర్ 15—

మద్రాస్ ఫిలిం సెన్సార్‌బోర్డులో క్రింది ముగ్గురు సభ్యురాండ్రు కొత్తగా నియమించబడినారు.

శ్రీమతి రాజం భారతి, శ్రీమతి జ్యోతి వెంకటాచలం, శ్రీమతి వి. జ్ఞానదీపం.

1949 జనవరిలో తెనాలిలో జరుపబడనున్న ఆంధ్రరాష్ట్ర రాజకీయ బాధితుల మహాసభ ఆహ్వానసంఘం ఎన్నికలు డిసెంబర్ 30 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తెనాలిలోని రత్నాటాకీస్‌లో జరుగుతవి.

విద్యార్థులకు నిర్బంధ సైనికశిక్షణ

కర్నూలుజిల్లా యువజన కాంగ్రెస్ మహాసభలో తీర్మానం

(మన విలేఖరి)

వెలుగోడు, డిసెంబర్ 10—

కర్నూలుజిల్లా ద్వితీయ యువజన కాంగ్రెస్ మహాసభ, నిన్న వెలుగోడులో ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి గారి అధ్యక్షతను జరిగింది.

శ్రీయుతులు జి. వి. సుబ్బారెడ్డి, బాలకొండారెడ్డి, చిత్రపురెడ్డి బాలిరెడ్డి, భైరవశర్మ, టి. వెంకయ్య, యస్. ఎల్లాలయ్యగార్లు సభలో పాల్గొన్నారు.

ఉదయం 10 గంటలకు, వివిధ తాలూకాల నుంచి వచ్చిన దాదాపు 200 మంది ప్రతినిధులు, శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారి అధ్యక్షతన, రహదారి బంగాళాలో సమావేశమై, జిల్లాలోని పరిస్థితులను సమీక్షించి పెక్కు తీర్మానాలుచేశారు.

సాయంత్రం 6 గంటలకు పెద్దవూరేగింపు జరిగింది. జిల్లా ధాన్యంఉత్పత్తిదారుల సంఘ కార్యదర్శి శ్రీ పి. యం. రెడ్డిగారు త్రివర్ణ పతాకను ప్రతిష్ఠిస్తూ మనం సాధించిన స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేసుకోవాలని ఉద్బోధించారు.

జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యం. యస్. శాస్త్రిగారు సభికులకు స్వాగతం చెబుతూ, యువజన కాంగ్రెస్ చేసిన కృషిని తెలియజేశారు. నిర్మాణ కార్యక్రమంపట్ల యువకులు చూపుతున్న శ్రద్ధాభక్తులను ప్రశంసించారు. రైతు-కూలీ ప్రజల రక్షణకు పూనుకోవాలని ఆయన హెచ్చరించారు.

యువజన కాంగ్రెస్ నిర్మాతలలో ఒకరు శ్రీ ఈశ్వరగంటి శివమూర్తిగారు సభను ప్రారంభించారు.

అధ్యక్షులు శ్రీ బాలిరెడ్డిగారు ఉపన్యసిస్తూ ఎప్పటిమాదిరిగా తమ హక్కులను కోరేవారేకాని, సంఘంపట్ల తమ బాధ్యతలను గుర్తించేవారు కనబడడం లేదన్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతలు స్వాతంత్ర్యంవల్ల తొలగిపోగలవని ఆశించి రైతులు, కూలీలు, యువకులు పెద్ద కష్టాలపడి వీరోచితంగా పోరాడగలిగారనిచెప్పారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో దేశంలో ఏర్పడ్డ పరిస్థితులను ఆయన సమీక్ష చేశారు.

ఆయన యింకా యిలా అన్నారు:—

"నిరుపేదల సమస్యలు అందరికి అర్థంకావు. ఓట్లు నిచ్చి, తమ యిష్టం వచ్చినవారిని అధికారంలో వుంచగలిగిన రైతులు, కూలీలు, ప్రజలు తిరిగి తమ కష్టనివారణకు ఆందోళన చెయ్యవలసిన గతి పట్టినది. గ్రామీణ సమస్యలను అవగాహన చేసికొని, సానుభూతితో పరిష్కరించలేని ప్రభుత్వాలు ఎంతోకాలం మనలేవు.

"ఏది ఎలా ఉన్నా, దేశరక్షణ బాధ్యత, రైతు కూలీ ప్రజలకే ఎక్కువగా ఉన్నది. జాతీయ సైన్యంలో ప్రతి యువకుడూ చేరాలి. సైన్యానికి రైతులు, కూలీలు కుటుంబానికి ఒకరు చొప్పున అర్పించాలి. సమగ్రంగా సైనిక శిక్షణ పొందిన యువకులు, యువతులు, ప్రతి గ్రామములో కుటుంబానికి ఒక్కరైనా వుంటేకాని దేశానికి రక్షణ లేదు.

"రైతులు, కూలీలు, సామాన్య ప్రజలు సైనిక శిక్షణ పొందినవారు, ఆర్థిక సమానత్వం అందరికీ సమాన అవకాశాలు లభించగలవు. ప్రతి గ్రామంలోనూ సేవాదళాలను స్థాపించాలి."

తరువాత శ్రీయుతులు జి. వి. సుబ్బారెడ్డి, కొన్నలగడ్డ సత్యనారాయణగార్లు మాట్లాడారు.

విద్యాలయాలలో నిర్బంధ సైనిక శిక్షణ ప్రవేశపెట్టాలని, రైతుకూలీ యువకులంతా సైన్యములో చేరాలని, ప్రతి తాలూకాలోనూ సేవాదళ శిక్షణ కేంద్రాలు స్థాపించాలని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానాలు చేశారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం వెంటనే జరగాలని, కంట్రోల్స్, లెవీయింగ్ రాష్ట్రనేతల విధానాలవల్ల అసమ్మతిని తెలియజేస్తూ తీర్మానాలు చేశారు.

శ్రీ జి. బాలకొండారెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ ఓ. రామిరెడ్డిగారు కార్యదర్శిగా జిల్లా సంఘం ఎన్నుకోబడినది.

"అభ్యుదయ" డిక్లరేషన్ మార్పుకు ప్రభుత్వం అసమ్మతి

విజయవాడ, డిసెంబర్ 14—

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి శ్రీ ప్రయాగ కోదండరామ శాస్త్రిగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి శ్రీ కొమర్రాజు వినాయకరావుగారు వ్యాధిగ్రస్తులై తమపదవికి రాజీనామా యిస్తున్న సందర్భంలో "అభ్యుదయ" పత్రికా ప్రచురణకు తనకుగల అధికారాన్ని పత్రికా సంపాదకవర్గ సభ్యులు శ్రీ అనిసెట్టి సుబ్బారావుగారికి మార్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై ఆరు నెలల క్రితమే ఆయన దరఖాస్తు పెట్టుకున్నారు. సమాధానమివ్వడంలో ప్రభుత్వం చాలా ఆలస్యం చెయ్యడంవల్ల పత్రికా ప్రచురణకు పెక్కు యిబ్బందులు కలిగినవి.

"ఎట్టకేలకు ప్రభుత్వం శ్రీ అనిసెట్టి సుబ్బారావుగారిపేర డిక్లరేషన్ మార్పునకు నిరాకరిస్తూ మొన్ననే సమాధానమిచ్చింది

"ఈయన పేరుతో డిక్లరేషన్ యివ్వబడదు" అని ప్రభుత్వం తెలియజేసింది. శ్రీ సుబ్బారావుగారు రచయితగా, "ప్రతిభ", "అభ్యుదయ" పత్రికలలో సంపాదకవర్గ సభ్యులుగా పత్రికా ప్రపంచానికి తెలిసినవారే."

"ప్రభుత్వం అవలంబించిన ఈ వైఖరి పత్రికా స్వాతంత్ర్యానికేగాక రచయితల ప్రాథమిక హక్కులకుకూడా గొడ్డలిపెట్టు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని రచయితలకు న్యాయం కలుగజేయ్యవలసిందిగా కోరుతున్నాను.

తెలుగుజిల్లాలలో మరికొన్ని అగ్నిమాపకదళ కేంద్రాలు

మద్రాసు, డిసెంబర్ 16—

గుడివాడ, అకోవి, శ్రీకాకుళం, చిత్తూరు, దక్షిణాదిలోని మరి ఇరు పట్టణాలలో కొత్తగా అగ్నిమాపకదళ కేంద్రాలను స్థాపించడానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

రాజభక్తి ప్రమాణ స్వీకారానికి స్వస్తి

స్థానికసంస్థల నిబంధనలను సవరిస్తూ ప్రభుత్వం బిల్లు

మద్రాసు, డిసెంబర్ 15—

మద్రాస్ జిల్లా మునిసిపాలిటీల, స్థానికసంస్థల సవరణచట్టాన్ని (1921), మద్రాస్ సిటీమునిసిపల్ చట్టాన్ని (1919) సవరిస్తూ ప్రభుత్వం నేడు ఒక బిల్లు ప్రకటించింది. ఈబిల్లు "మద్రాస్ మునిసిపల్ లోకల్‌బోర్డ్సు సవరణచట్టం"గా (1948) వ్యవహరించబడుతుంది.

మునిసిపాలిటీలకు, స్థానికసంస్థలకు కొత్తగా ఎన్నుకోబడిన సభ్యులు అధికారస్వీకారం సందర్భంలో రాజభక్తి ప్రమాణంకాకుండా దేశభక్తి ప్రమాణం చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

పిల్లలు పొగ త్రాగడంపై నిషేధం

బిల్లు ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 15—

పదహారేండ్ల లోపు పిల్లలు పొగ త్రాగడం నిషేధించడానికై ఉద్దేశింపబడిన ఒక బిల్లును ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ బిల్లు ప్రకారం పదహారేండ్లు నిండని ఆడ, మొగ పిల్లలకు పొగాకు అమ్మడం, ఇవ్వడం నేరంగా పరిగణించబడుతుంది. అట్టి నేరం చేసిన వారికి మొదటి తప్పుకు పది రూపాయలు, రెండవ తప్పుకు 50 రూపాయలు, మూడవ తప్పు మొదలు ఆ పిమ్మట 100 రూపాయలవరకు జరిమానా విధించడానికి ఈ బిల్లులో కొన్ని నిబంధనలు [illegible] పొగత్రాగే పిల్లలనుమాత్రం [illegible].

[illegible]

పిల్లలు త్రాగుతున్న చుట్టలు, సిగరెట్లు మున్నగు [illegible] కొంతవరకు అధికారులు, వ్యక్తులు [illegible] ఉన్నదనుకుంటారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం విరాళాలు

డాక్టర్ ఆర్. రెడ్డిగారి కృతజ్ఞత

మద్రాసు, డిసెంబర్ 14—

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ [illegible] రామలింగారెడ్డిగారు నేడు [illegible] ప్రకటన చేశారు:

"ఆంధ్ర విశ్వవిద్యాలయానికి [illegible] ప్రభుత్వం ఇచ్చిన [illegible] విశ్వవిద్యాలయం హృదయపూర్వకంగా కృతజ్ఞత [illegible].

(1) [illegible] నిర్మాణం సందర్భంలో [illegible] 2,46,000 రూపాయలు విరాళం [illegible]. ఈ థియేటర్ "ఉత్సవ రంగం"గా [illegible]. స్నాతకోత్సవాలు సమావేశాలు ఏర్పాటుచేయడానికి. విశ్వవిద్యాలయం రజతోత్సవాలు 1951 లో ఇక్కడే [illegible] ఆశిస్తున్నాము.

(2) యూనివర్సిటీ కాలేజీకు అనుగుణంగా ఒక ప్రభుత్వ భవనాన్ని ఉపాధ్యక్షుని [illegible] వినియోగించడానికి ప్రభుత్వం ఇచ్చింది. విశ్వవిద్యాలయం సందర్భంలో ప్రముఖులు [illegible] అతిథ్యం ఇవ్వడానికి ఇటువంటి భవనం అవసరమై వున్నది. ఈ విధంగా విశ్వవిద్యాలయం [illegible] స్వయం కొంతవరకు తగ్గుతుంది. ఉపాధ్యక్షుడు నివసించే భవనం ఒక ప్రత్యేకమైన జాతీయ, అంతర్జాతీయ కేంద్రంగా వుంటాయి. ఇందుకే భవనం సరిపోకపోయినా ఏదో విధంగా సర్దుకోవడానికి అవకాశం వున్నది. ప్రభుత్వం ఉదారస్వభావాన్ని వెల్లడించడానికి ఇదొక ముఖ్యనిదర్శనం కాగలదు.

"ఇటీవల జాతీయ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఇంతటి అనుకూలమైన సంవత్సరం లేదు. మద్రాసు ప్రభుత్వం మా విశ్వవిద్యాలయంపట్ల చూపుతున్న ఆదరానికి మేమెంతో కృతజ్ఞులం. ముందు ముందు కూడా ప్రభుత్వం ఇతోధికంగా సహాయం చేయగలదని ఆశిస్తున్నాము."

సర్ బి. ఎన్. రావు

చెన్నపురి ఆగమనం

మద్రాసు, డిసెంబర్ 16—

రాజ్యాంగపరిషత్తు రాజ్యాంగ సలహాదారు సర్ బి. ఎన్. రావు నిన్న సాయంకాలం నాగపూర్ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. రాజ్యాంగపరిషత్తు ఉపకార్యదర్శి శ్రీ కె. వి. పద్మనాభన్ కూడా ఆయనవెంట వచ్చారు.

సర్ బి. ఎన్. రావు మంగళవారంనాడు వర్ధాలో రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకొని రాజ్యాంగ విధానంపై పరిషత్తు జరిపిన చర్చల వివరాలను తెలియజేశారు.

రాజేన్‌బాబు ఆరోగ్యస్థితి చాలావరకు అభివృద్ధిచెందిందని, ఈ విధంగానే ఆయన కోలుకుంటూవున్నట్లయితే వచ్చే సారి రాజ్యాంగపరిషత్తుకు అధ్యక్షత వహించవచ్చునని, ఆయన తెలియజేశారు.

ఆయన చెన్నపురిలో నాలుగురోజులపాటు వుంటారు.

గాంధీజీ హత్యాభియోగం:

"హత్య చేసినమాట నిజమే, కుట్రమాట మాత్రం అబద్ధం"

—తన తరఫున గోడ్సే వాదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15—

నాథూరాం వినాయక్ గోడ్సే, నేడు జరిగిన గాంధీజీ హత్యాభియోగవిచారణలో స్వంతంగా అర్గ్యుమెంట్సు చెప్పుకుంటూ, గాంధీజీ హత్యాభియోగానికి సంబంధించినంతవరకు తనచర్యను సమర్థించుకొనదలచలేదని, అదీగాక ఆ కేసును తాను కాదనదలచలేదనీఅంటూ హత్యకు కుట్రజరిగిందనే విషయాన్నిమాత్రమే అంగీకరించనని కోర్టువారికి చెప్పారు.

తనమీదవున్న కేసులనుగురించి తన ప్లీడరు మిస్టర్ ఓక్ అర్గ్యుమెంట్సు చెప్పగల సమర్థుడేనని, అయినప్పటికీ ప్రత్యేక విషయాలనుగురించి తానే స్వయంగా అర్గ్యుమెంట్సు చెప్పుకోదలచానని ప్రథమంగా స్పెషల్ జడ్జికి గోడ్సే విజ్ఞప్తి చేశాడు. దీనికి ప్రాసిక్యూటర్ అభ్యంతరం చెప్పగా, తన ప్లీడరు అవసరం అర్గ్యుమెంట్సు చెప్పవలసిన పనిలేదని అనడంతో గోడ్సే స్వంతంగా అర్గ్యుమెంట్సు చెప్పుకోడానికి కోర్టువారు అంగీకరించారు.

అంతకుముందు శంకర్ ప్లీడర్ మిస్టర్ మెహతా మాట్లాడుతూ శంకర కృష్టయ్య అమాయకుడని, తన యజమాని బాడ్గే చెప్పినట్లు ప్రతిదాని చేశాడు గనక అతను ఏ చట్టవిరుద్ధ చర్యలు చేసినా దిగ్గోటి అని కోర్టువారికి విశదిస్తూ తన అర్గ్యుమెంట్సును ముగించారు.

తరువాత గోడ్సే అర్గ్యుమెంట్సు చెబుతూ గాంధీజీ హత్యకు ఇతరులతో కలిసి తాను కుట్రచేసినట్లు ప్రాసిక్యూషన్‌వారు చేస్తున్న ఆరోపణ అను గురించి విమర్శిస్తూ, కుట్ర జరిగిందనడానికి నిరూపణగా అప్రూవర్ బాడ్గే చెప్పిన సాక్ష్యాన్ని విమర్శించారు.

"జనవరి 10 వ తేదీన బాడ్గే హిందూరాష్ట్ర ఆఫీసుకు (పూనా) వచ్చినప్పుడు మేము మందుగుండు కావాలని అడిగినట్లు చెప్పారు. అయితే, ఆ ఆఫీసులో అనేకమంది ఉద్యోగులు, నౌకరులు వున్నారు కదా! ఒక్కరు కూడా బాడ్గే వచ్చినట్లు సాక్ష్యం చెప్పలేదు కనక దీన్ని గురించి బాడ్గే చెప్పినదంతా అబద్ధం."

"తరువాత జనవరి 14 వ తేదీన మేము చెప్పిన ప్రకారం బొంబాయి వచ్చానని చెప్పారు. పూనానుంచి ఏ రైలులో ఇయిందేది వచ్చింది చెప్పకపోవడానికి కారణం ఏమిటి? కనక బాడ్గే చెప్పిన కథకూడా అబద్ధమే."

"ఆ ఇన్స్పెక్టర్ పాలసీల వరుసలాంటివి, కుట్రకు సంబంధం వున్నట్లు ఆరోపణ జరుగుతున్నది. నాకు ఇంకా ఇతర స్థిర తగాదాలు వున్నవి. నిజంగా కుట్ర జరిగివుంటే, దానాకాలం కిందటనే వాటి విషయంలోకూడా జాగ్రత్తపడివుండును కదా."

"పూనానుంచి మాతో ప్రయాణంచేసిన విధిమాలా మిక్ లేంబా మోడక్. మేము సావర్కార్ సదన్‌పైపున వెళ్ళినట్లు చెప్పింది. అంటే, మేము సావర్కార్ ఇంటికి వెళ్లామని రుజువు ఏమిటి? ఆమె సావర్కార్ దగ్గరకు వెళ్లానుకూడా నేను అప్టే అనెను చెప్పాం. అదీగాక జనవరి 14 వ తేదీన బాడ్గేతో కాంబాల కలిసి తీసుకొని మేము సావర్కార్ ఇంటికి వెళ్లామని, సావర్కార్ సదన్‌దగ్గర ఇద్దరు కాపలాదారులు, కార్యదర్శి, బాడీగార్డు, తదితరులు వున్నారని చెప్పారు. కాని వీరిలో ఒక్కరిచేతకూడా సాక్ష్యం చెప్పించకపోవడానికి కారణం ఏమిటి?

"నేను, అప్టే, బాడ్గే, కార్కరే కలిసి జనవరి 15వ తేదీన దీక్షిత్ మహరాజ్ ఇంటికి వెళ్ళామని, ఆ ఇంటి నౌకరుతో మాట్లాడామని చెప్పారు: ఆ నౌకరునికూడా సాక్షిగా కోర్టుకు ఎందుకు పిలిపించలేదు?

"జనవరి 18 వ తేదీన నాదగ్గరవున్న పిస్తోలు తీసుకొని బాడ్గేకర్కు ఆవేశారిద్దారివాళ్ళకు తెచ్చిఇచ్చానని బాడ్గే చెప్పారు. ఈ విషయాన్ని ధృవపరచడానికి తగిన సాక్ష్యం ఏది? అసలు బాడ్గే నన్ను కలుసుకున్నాడని రుజువు ఏమిటి?"

"అసలు జనవరి 17వతేదీన నేను సావర్కార్ సదన్‌కు వెళ్ళలేదు."

"బొంబాయి ప్రయాణానికి ముందు మూడు రోజులకింద గోపాల్‌గోడ్సే, బాడ్గే, కార్కరేను నన్ను మెరీనాహోటలులో చూచినట్లు గోవింద మారేకర్ అనే సాక్షిచెప్పారు. కాని జనవరి 17వ తేదీన బాడ్గే బొంబాయినుంచి రైలుమీద ఢిల్లీకి 18 వ తేదీన చేరాడని ప్రాసిక్యూషన్‌వారు కేసు పెట్టారు. గోపాల్ గోడ్సే జనవరి 18 వ తేదీన పూనా సమీపంలోని తన ఆఫీసులో వున్నాడని, విమానంమీద ఢిల్లీ వచ్చాడని కూడా కేసు పెట్టారు. అయితే, గోపాల్ గోడ్సే విమానంమీద వచ్చాడనడానికి నిదర్శనాలు ఏమిటి?"

"జనవరి 20 వ తేదీన బాడ్గే, శంకర్లు మెరీనా హోటలులో భోజనం చేశారని చెప్పారు కాని, దీనికి సంబంధించిన సాక్ష్యంకూడా లేదు. అదీగాక కార్కరే, అప్టే, మదన్‌లాల్, గోపాల్ గోడ్సే, శంకర్ జనవరి 20 వ తేదీ మధ్యాహ్నం మెరీనా హోటలులో వుండగా చూసిన సాక్షులు ఎవరు? నా గదిలోకి అవాసు అడసంగా మూడు కప్పుల టీ తెచ్చానని హోటలు నౌకరు చెప్పుతున్నాడు. అయితే కుట్రచేస్తూ, అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నా నాకు మరొకరిని తను గదిలోకి రానిస్తారా? కనక నా పేరుతో దొంగబిల్లు తయారు చేశారన్నమాట."

"నాకు జబ్బుగా వుండటంవలన తను వెంట బిర్లాభవనానికి ఆ రోజున నేను రాలేనని బాడ్గే చెప్పాను. కాని అందరికన్నా ముందు నేను బిర్లాభవనం చేరానని అన్నాడు. అంటే మహారాటాక్సీలో వచ్చానన్నమాట. జబ్బుగావున్న వ్యక్తి ఒంటరిగా వుండటానికి ఇష్టపడతాడా? అందరితో పాటే నేను వచ్చివుండాలి. కాని నేను తీసుకొని వచ్చిన టాక్సీ తిరిగి నేను వెళ్ళిపోవడానికిగాను అక్కడే వుంచివుంచాలి. కాని, టాక్సీ డ్రైవరు సురజిత్‌సింగ్ చెప్పిన సాక్ష్యాన్నిబట్టి, అందరితో కలిసి నేను కానాట్ ప్లేస్‌కు వెళ్లానని అంటున్నారు."

"మేము కుట్రచేసి గాంధీజీని హత్యచేయ దలచినప్పుడు మాలో ఒక్కరుకూడా తప్పించుకొనకుండా వుండే ఏర్పాట్లు చేసుకొని వుండాలికదా: చౌకీదారు గదిలోనుంచి బాంబు విసరితే, వెంటనే ఆ ధ్వనివిని, గదితలుపు మూసివేస్తే మాకందరికీ ప్రమాదంకదా. కనక మేమే కుట్రచేస్తే ఇలా చేయడం ఎన్నటికీ జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొనేవాళ్ళం. అదీగాక ఈ టాక్సీ డ్రైవరు కూడా హఠాత్తుగా పోలీసువారికి పదిహేను రోజుల తరువాత పట్టుబడ్డాడంటే నమ్మడానికి ఏమిటి ఆధారం?"

"జనవరి 20 వ తేదీన నేను బిర్లాభవనందగ్గర వుండగా చూశానని కొంతమంది సాక్ష్యం చెప్పారు. అయితే జనవరి 30 వ తేదీన నేను గాంధీజీకి ఎదురుగా నిలబడివున్నప్పుడు, నన్ను అనుమానించి, ఎందుకు కేకలు పెట్టలేదు. కనక ఏవిధంగా చూచినా జనవరి 20 వ తేదీన నేను బిర్లాభవనందగ్గర లేనని దృఢపడుతున్నది.

"జనవరి 25 వ తేదీన అప్టే, గోపాల్ గోడ్సేలు నన్ను బొంబాయిలో రాత్రి తొమ్మిది గంటలకు ఎల్ఫిన్‌స్టన్ హోటలులో చూశానని గోవింద మారేకర్ చెప్పారు. అదేసమయమున తను ఇంటి దగ్గర అప్టే, గోడ్సేలు వున్నారని వసంతరావ్ సాక్ష్యం చెప్పారు. కనుక మిస్టర్ జి. ఎమ్. జోషి సాక్షిగాసమస్తే, ఈకథ అంతటితో నిజమో తేలి పోయింది."

"జనవరి 17 వ తేదీన అప్టే విమానంలో బొంబాయినుంచి ప్రయాణం చేస్తుండగా, మాతో మాట్లాడినట్లు దాదా మహారాజ్ సాక్ష్యం చెప్పారు. మామీద నమ్మకంలేక పిస్తోలు ఇవ్వడానికి నిరాకరించారని అన్నారు. మేము వాను కోరిన పని చేయలేదని (అంటే తన్ను, దియోకర్ అరిందను హత్యచేయలేదని, పాకిస్థాన్ రాజ్యాంగ సభ్యులను (చెర్చివేయలేదని) కనకనే మామీద అనుమానం కలిగిందని తేలియజేశారు. నమ్ముకొని హత్యచేయమని ప్రోత్సహించిన వ్యక్తి సాక్ష్యాన్ని కోర్టువారు ఎలా నమ్ముతారు. మామీదనే సాక్ష్యం చెబుతున్నాడంటే, తనమీదకు ఏమివస్తుందో అనే భీతితోనే అని తెలుస్తున్నది కదా."

"జనవరి 20 వ తేదీన సావర్కార్ సదన్ చుట్టు కావలావున్నదని పోలీసు డిప్యూటీ కమిషనర్ చెప్పారు. సావర్కార్‌కూడా కుట్రలోవుంటే బొంబాయి ప్రమోగం జరిగినతెలిసే మేము సావర్కార్‌ను కలుసుకోడానికి వెళ్ళేవాళ్ళం కదా! కాని, జనవరి 21 వ తేదీన మేము సావర్కార్ సదన్‌కు వెళ్ళినట్లు సాక్ష్యంకూడా లేదు."

తరువాత కోర్టుపనిసాయేపం మరునాటికి వాయిదా వేయబడింది.

వివిధ వార్తలు

సవరను రేటు

మద్రాసు, డిసెంబర్ 16—

	అమ్మకం పన్ను	రు. అ. పై.
నవరం బిల్లరరు		74 14.0
పాల్లా బంగారం		113 8.0
మూసా బంగారం		111 8.0
వెండి వందతులాలు		178 0.0
వెండి తులం		1-13-0

వేరుశెనగ గింజలు

(561 పౌనులు) మెసిన్ నరకు కొత్తది బజారు ధర	145.8.0	146- 8-
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	319.0.0	320. 0.0

కొబ్బరినూనె

(10 పౌన్లు) గుల తక్కు 1 8	34-12-0

ఆముదం

500 పౌన్లు) జాతుల	380- 0.0

పంచదార

(2బంకలు)" కాన్పూర్"	95.0.0	98. 0.0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, డిసెంబర్ 15—

నేడు ఓపెనింగు	32.28
నేడు క్లోజింగు	32.10

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ పాడ్యమి శుక్రవారం డిసెంబర్ 17-వ తేదీ

పాడ్యమి పగలు 4.16 గంటలవరకు

ఆర్ద్ర నక్షత్రం రాత్రి 11.23 గంటలవరకు

వర్జ్యం: ఉ. 8.31 నుండి 10.3 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శనివారం, డిశెంబర్ 18]

విజయవాడ

367.1 మీటర్లలో: ఉదయం 7.0 గంటలకు సుప్రభాతం, 7.10 తెలుగులో వార్తలు, 7.20 గీతావళి: మద్దూరి అన్నపూర్ణ, 7.30 గ్రామఫోను: హోటేటి వెంకటేశ్వర్లు, 8.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8.15 గ్రామఫోను: హోటేటి వెంకటేశ్వర్లు 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 కొత్త కబుర్లు. 6.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6.10 స్థానిక వార్తలు, 6.20 గ్రామఫోను: మద్దూరి అన్నపూర్ణ. 6.30 గ్రామసీమ కార్యక్రమం. (మద్రాస్ నుంచి రిలే): 7.15 తెలుగులో వార్తలు. 7.30 [illegible]: క్రొత్త రేడియో సమాచారాలు, 7.45 గ్రామఫోను: [illegible] అయ్యర్. (మద్రాస్ నుంచి రిలే): 9.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9.15 మద్రాస్ ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలు - ఇంగ్లీషులో ప్రసంగం (మద్రాస్ నుంచి రిలే). 9.30 గానసుధ కచ్చేరు. 9.40 మద్రాస్ రేడియో ఆర్కెస్ట్రా. ఎస్. రాజేశ్వరరావు పాటలు.(మద్రాస్ నుంచి రిలే). 10.0 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7.10 మధుర మణి అయ్యర్ (రికార్డులు). 7.30 గ్రామఫోను: వ్యాలి, 8.30 ధ్యానంతం, మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం. 2.5 వేణుగానం (విలంబ విద్యాంసులు). సాయంత్రం 5.30 వీణ: ఎ. సుబ్రహ్మణ్యన్. 6.20 గాత్రపాట: గంగాజాల సుబ్రహ్మణ్యం, 7 గంటలకు ఫ్లూటు: ఎన్. మణి, 7.45 గ్రామఫోను: కె. వెంకట్రామ అయ్యర్, 9.40 రేడియో ఆర్కెస్ట్రా, ఎస్. రాజేశ్వరరావు పాటలు.

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో: సాయంత్రం 6.30 గ్రామసీమల కార్యక్రమం. 7.15 తెలుగులో వార్తలు, 7.30 "మన స్వదేశీ సంస్థానములు" ఆర్థిక పారిశ్రామిక పురోగమన, తెలుగులో ప్రసంగం, తెన్నేటి విశ్వనాథం.

ఒరిస్సా ఆంధ్రులు

విద్యాబోధన విషయంలో ఆచార్యరంగా హెచ్చరిక

కటక్, డిసెంబర్ 14—

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆచార్యరంగా నేటి సాయంకాలం రావన్‌షా కాలేజీ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ, విద్యార్థులందరూ సేవాదళంలో చేరాలని, దేశరక్షణ బలాలలోకూడా చేరి, అత్యవసర పరిస్థితులలో దేశరక్షణకు పూనుకోవాలని విజ్ఞప్తిచేశారు. నేటి అంతర్జాతీయ పరిస్థితులను బట్టి నాడు ఇంతకుమించి మరొక సలహా ఇవ్వలేనని అన్నారు.

మైనారిటీవర్గాలపట్ల సుహృద్భావంతో వుండాలి, ప్రజాస్వామిక పద్ధతిలోను వ్యక్తి స్వాతంత్ర్య రక్షణకు అవకాశం కలిగించి వ్యష్టిపరిపూర్ణ వికాసానికి తోడ్పడు గాంధీయ సోషలిస్టు వ్యవస్థావనకు నేడు కృషి జరుగుతున్నదని వివరించారు.

కటక్ ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సమావేశంలో మాట్లాడుతూ, ఒరియా-తెలుగు బోధనకు వీలుగా పాఠశాలలు స్థాపించుకోవాలని, ప్రభుత్వ సహాయాన్ని కూడా తీసుకోవలసిందని విజ్ఞప్తి చేశారు. ఒరిస్సాలో నివసిస్తున్న ఆంధ్రులందరూ తా ము తె లు గు మా ట్లా డే ఉ త్క ళు ల ను ని భా వి ం చు కో వ ల సిందనికూడా విజ్ఞప్తిచేశారు. భాషా అల్పసంఖ్యాకవర్గాల సమస్యల పరిష్కారానికి ఇండియా నూతన రాజ్యాంగంలో చక్కని ఏర్పాట్లు కలవని వివరించారు.

శ్రీ వి. వి. ఆర్. మూర్తిగారికి కలకత్తాలో సన్మానం

కలకత్తా, డిసెంబర్ 13—

ఆంధ్రరాష్ట్ర జాతీయ లోక్ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ వి. వి. ఆర్. మూర్తిగారికి 11 వ తేదీని కలకత్తా ఆంధ్ర హరిజన సంఘం యాజమాన్యాన సన్మానం చెయ్యబడింది. ఈ సందర్భంలో బోరంగి మైదానంలో బహిరంగసభ జరిగింది. శ్రీ వి. ఆర్. స్వామిగారు సభకు అధ్యక్షత వహించారు. కలకత్తా నగరంలోని ఆంధ్ర హరిజనులందరు సభకు హాజరైనారు.

శ్రీ వి. వి. ఆర్. మూర్తిగారు హరిజనుల మహత్కాలను ముందు ముందు కలుగబోవు హక్కులను గురించి మాట్లాడారు.

శ్రీ మూర్తిగారు ఆంధ్ర హరిజనుల సౌకర్యార్థం ఇక్కడ నెలకొల్పబడ్డ ఆంధ్ర హరిజన పరదేశీ సంఘాన్ని చూచారు. ఈ సంఘ కార్యదర్శి శ్రీ బెల్లాన రామస్వామిగారు శ్రీ మూర్తిగారి గౌరవార్థం తేనీటివిందు చేశారు.

మద్రాసు డిసెంబర్ 15—

ఈ సీజను వేపకాలం సెకండరీ స్కూల్ ఫైనల్ పరీక్షలకు వెళ్ళే కొన్ని స్పెషల్ క్లాసుల విద్యార్థులకు అనవసరమని మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

"నిస్పృహ చెందవద్దు"

అలిఘర్ విద్యార్థులకు రాజాజీ హితవు

అలిఘర్, డిసెంబర్ 15—

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు అలిఘర్ యూనివర్సిటీ పట్టప్రదానోత్సవ సందర్భంలో ఉపన్యసిస్తూ ఇండియాలో ముస్లిములు నిగ్రహంతో మెలగుతూ ఓర్పు వహించివున్నట్లో, ప్రస్తుతం వున్న చిక్కులన్నీ సమసిపోవడాన్ని వారు కళ్ళారా చూడవచ్చునని సూచించారు. దేశంలో జరిగిన సంఘటనలను పేటిటీ పురస్కరించుకొని విద్యార్థులు నిస్పృహ చెందకూడదని, వారు ధైర్యంగా వుండాలనీ ఆయన ఉపోద్ఘాటించారు.

సి. పి. మిల్లు కార్మికులచే సమ్మె నోటీసు ఉపసంహరణ

నాగపూర్, డిసెంబర్ 15—

నేటినుంచి సమ్మె ప్రారంభిస్తామని లోగడ చేసిన నిర్ణయాన్ని నాగపూర్ మరి నాలుగు కేంద్రాల బట్టలమిల్లు కార్మికులు ఉపసంహరించుకున్నారని సి. పి. బేరార్ బట్టలమిల్లు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్. రూయికర్ నేడు ప్రకటించారు.

సమ్మె నోటీసు కార్మికులు ఉపసంహరించిన వెంటనే, 1947-48లో కార్మికులకు ఇవ్వవలసిన మూడు నెలల బోనస్సును లాభాలలో వాటాకు సంబంధించిన వివాదాన్ని పరిశీలించడానికి శ్రీ వి. వి. సర్వటే అధ్యక్షుడుగా పారిశ్రామిక వివాద పరిష్కార సంఘాన్ని నియమించింది.

కాశ్మీర్ విషయం వినా, ఇండియా, పాకిస్థాన్‌ల మధ్యగల వివాదాంశాలపై ఢిల్లీ సమావేశంద్వారా ఒడంబడిక

సరిహద్దు తగవుల తీర్మానానికి పంచాయతీ సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, డిశెంబర్ 15—

ఒక్క కాశ్మీర్ సమస్య మినహాగా, ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య అపరిష్కృతంగా నిలిచిపోయిన ఇతర సమస్యల పరిష్కారానికి కృషి సల్పే నిమిత్తం తొమ్మిది రోజులనుంచీ ఇక్కడ జరుగుతున్న ఉభయ ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం నిన్నటితో సమాప్తి చెందినదనీ, ఈ సమావేశం జరిపిన చర్చల ఫలితంగా ఉభయ ప్రభుత్వాలమధ్య చాలావరకు ఒడంబడిక కుదిరిందనీ ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ నేడొక ప్రకటన చేసింది.

ఒడంబడిక కుదరని పెక్కు విషయాలను గురించి 1949 జనవరి 10 వ తేదీన కరాచీలో సమావేశం కాగల ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు పరిశీలన జరపాలని నిర్ణయించబడిందట.

కలకత్తా ఒడంబడిక ప్రాతిపదికపైనే ఈ ఒడంబడిక కూడా చాలావరకు ఆధారపడింది. రాజకీయ రంగానికి సంబంధించినంతవరకు పత్రికలు, ప్రచురణ, బ్రాడ్‌కాస్టింగ్, చలనచిత్రాలు మున్నగువాటి కార్యకలాపాలను సమీక్షించే నిమిత్తం ఉభయ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతింపుల సంఘమొకటి నెలకొల్పడానికి యేర్పాట్లు జరిగినాయి.

కేంద్రప్రభుత్వమేమి, రాష్ట్రప్రభుత్వాలేమి ఆర్థిక, రాజకీయ విషయాలను గురించి ఒడంబడికలో పొందుపరచబడిన నిబంధనలన్నింటినీ సవ్యంగా, సంతృప్తికరంగా అమలుపరచేటట్లు చూడడానికి ఉభయదేశాలలోను ఒక్కొక్క సంస్థ నెలకొల్పబడాలని సమావేశం తీర్మానించింది.

సరిహద్దుల విషయమై తూర్పు బెంగాల్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు, తూర్పు బెంగాల్ అస్సాం రాష్ట్రాలకు, ఏర్పడగల వివాదాలను పరిష్కరించడానికి 1949 వ సంవత్సరం జనవరి 31 వ తేదీ లోపల ఉన్నతాధికారాలుగల పంచాయితీ సంఘమొకటి నెలకొల్పబడాలనికూడా సమావేశం తీర్మానించింది.

కలకత్తా, కరాచీ ఒడంబడికలలోని ఆయా నిబంధనలను అమలుపరచడంలో పుట్టుకొస్తున్న ఆర్థిక విషయాలను సమావేశం సమీక్షించింది. అపరిష్కృతంగా నిలిచిపోయిన అన్ని విషయాలలోను ఒడంబడిక కుదిరింది. ప్రయాణీకులను పోదాచెయ్యడం, వారికి ప్రయాణ సౌకర్యాలను కలిగించడం, వారి వస్తువుల రవాణా మున్నగు విషయాలకు సంబంధించిన నియమ నిబంధనలను సమావేశం పరిశీలించింది. ఉభయదేశాలమధ్య ప్రయాణం చేసేవారికి సౌకర్యాలను కలిగించేటట్లుగాను, ఉభయ దేశాలమధ్య వాణిజ్య వ్యాపారాలు పెంపొందేటట్లుగాను సమావేశం కొన్ని నియమ నిబంధనలను ఆమోదించింది.

ఇక, జీవితావసర వస్తువులను ఒకరికొకరు ఉదారంగా సరఫరా చేసుకోవాలనీ, శీఘ్రంగా రవాణా జరగడానికి గల ప్రతిబంధకాలను తొలగించాలనీ తీర్మానించబడింది.

ఉభయదేశాలలోని శరణార్థుల ఆస్తిపాస్తులకు సంబంధించిన సమస్యలను గురించి శరణార్థుల ఆస్తిపాస్తుల పరిశీలకసంఘం పరిశీలించింది. శరణార్థులకు సంబంధించిన ముఖ్య విషయాలపై ఒడంబడికలు కుదిరినవి.

ప్రకటన పూర్తిపాఠం

ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ చేసిన ప్రకటన కిందివిధంగా వున్నది.

1. డిశెంబర్ 6 వ తేదీన ప్రారంభమైన ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం నేటితో సమాప్తమయింది. ఉభయ ప్రభుత్వాలమధ్య అపరిష్కృతంగా నిలిచిపోయిన సమస్యలను ఈ సమావేశం పరిశీలించింది. ఈ సమస్యలు కింద పేర్కొనబడిన మూడు తరగతుల కిందకు వస్తవి:

(ఎ) రాజకీయ సమస్యలు: కలకత్తా ఒడంబడికను అమలుపరిచే విషయంలో పుట్టుకొస్తున్న విషయాలు; తూర్పు బెంగాల్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు, తూర్పు బెంగాల్ అస్సాం రాష్ట్రాలకు, తూర్పు పంజాబ్ రాష్ట్రానికి, త్రిపుర సంస్థానానికి సరిహద్దుల విషయమై జరుగుతున్న తగాదాలకు సంబంధించిన విషయాలు; ఈ సరిహద్దులలోను, తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాల సరిహద్దులలోను జరుగుతున్న సంఘటనలకు సంబంధించిన విషయాలు—ఈ రాజకీయ సమస్యల కిందకు వస్తవి.

(బి) ఆర్థిక సమస్యలు:—ఆర్థిక విషయాలను గురించి కలకత్తా, కరాచీ ఒడంబడికలలో పొందుపరచబడిన నియమ నిబంధనలకు సంబంధించిన విషయాలు; శరణార్థుల ఆస్తిపాస్తులను గురించి లాహోర్‌లో జులై 22 వ తేదీన జరిగిన ఒడంబడికకు సంబంధించిన విషయాలు; రైల్వేలు, డిఫెన్స్ స్టోర్స్ మున్నగువాటిని విభజించిన సందర్భంలో చేసుకొన్న ఒడంబడికలను అమలుపరచడంలో పుట్టుకొస్తున్న విషయాలు; పంజాబ్, బెంగాల్ రాష్ట్రాల విభజనవల్ల పుట్టుకొస్తున్న ఆర్థికాది విషయాలు; ఉభయదేశాలలోనుగల జీవిత భీమాపాలసీ హోల్డర్ల కష్టనిష్ఠురములకు సంబంధించిన విషయాలు—ఇవన్నీ ఆర్థిక సమస్యల క్రిందకు వస్తవి.

(సి) ఇతరములైన వివిధ సమస్యలు.

2. ఈ సమస్యలన్నిటి విషయంలోను చాలావరకు ఒడంబడిక కుదిరింది. లోగడ చేసుకొన్న ఒడంబడికలను అమలుపరచడంలో కలుగుతున్న విభేదాలను, క్లిష్టసమస్యలను పరిష్కరించి తీరాలనే కృతనిశ్చయంతో ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు ఈ ఒడంబడికను కుదుర్చుకొన్నారు. ఒడంబడికను భవిష్యత్తులో ఆశరాల అమలుపరచి తీరాలనికూడా వారు తీర్మానించుకున్నారు.

3. రాజకీయ విషయాలకు సంబంధించినంతవరకు ఈ ఒడంబడిక కలకత్తా ఒడంబడికపైనే చాలావరకు ఆధారపడింది. ఉభయ ప్రభుత్వాలు స్వీకరించిన బాధ్యతలు సంతృప్తికరంగా నిర్వహింపబడేటట్లు చూడడానికి అవసరమైన సిబ్బందిని నియమించడం ఈ ఒడంబడికలోని ముఖ్య విశేషం. ఈ సందర్భంలో ఉభయ ప్రభుత్వ ప్రతినిధులతోను సంప్రతింపుల సంఘమొకటి నియమించబడాలని సమావేశం తీర్మానించింది. రెండు డొమినియన్‌లనుంచి ఇద్దరు మంత్రులు, ఇద్దరికి మించకుండా పత్రికా ప్రతినిధులు, ప్రభుత్వోద్యోగులు ఈ సంఘంలో సభ్యత్వం వహిస్తారు. పత్రికల విషయాన్నే కాక, గ్రంథాలను గురించీ, ఇతర ప్రచురణలను గురించీ, బ్రాడ్‌కాస్టింగ్ గురించీ, చలనచిత్రాలను గురించీ కూడా ఈ సంఘం సమీక్షిస్తూవుంటుంది.

ఆర్థిక, రాజకీయ విషయాలను గురించి ఈ ఒడంబడికలో పొందుపరచబడిన నియమ నిబంధనావళిని కేంద్ర ప్రభుత్వమేమి, రాష్ట్ర ప్రభుత్వాలేమి సవ్యంగా అమలు పరచేటట్లు చూచే నిమిత్తం, రెండుదేశాలలోను రెండు సంస్థలు నెలకొల్పబడాలని సమావేశం తీర్మానించింది. రెండుదేశాల ప్రధానమంత్రులు నెలకొకసారి సమావేశం కావడం, తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రధానమంత్రులు, చీఫ్ సెక్రటరీలు తరచు సమావేశమౌతూవుండడం—ఇవి కూడా ఈ సంస్థ కార్యకలాపాల కిందనే వస్తవి.

మైనారిటీ బోర్డులు

4. 1949 వ సంవత్సరం ఫిబ్రవరి 15 వ తేదీ లోపల తూర్పు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో రాష్ట్రీయ, జిల్లా మైనారిటీబోర్డులను, శరణార్థుల ఆస్తిపాస్తుల నిర్వహణ సంఘాలను నెలకొల్పాలనికూడా ఒడంబడిక చేసుకోబడింది.

5. ఇక తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాల సరిహద్దులలోను, తూర్పు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల సరిహద్దులలోను సంఘటనలు జరిగినప్పుడు ఆయా రాష్ట్రాలలోని—లేదా అందుకు సంబంధించిన సంస్థానాలలోని—జిల్లా మేజిస్ట్రేట్లు, ప్రభుత్వోద్యోగులు ఎదిరి డొమినియన్‌లోని అధికారులతో సంప్రతించి, ఆ సమస్యలను పరిష్కరించి, ఇకముందు అట్టి సంఘటనలు జరుగకుండా నివారించడానికి తగు చర్యలు తీసికోవాలని సమావేశం నిర్ణయించింది.

6. తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సరిహద్దులలోను, తూర్పుబెంగాల్, అస్సాం రాష్ట్రాల సరిహద్దులలోను కలుగగల వివాదాలను పరిష్కరించే నిమిత్తం 1949 జనవరి 31 వ తేదీలోపల ఉన్నతాధికారాలు కల పంచాయతీ సంఘమొకటి నెలకొల్పబడాలని సమావేశం తీర్మానించింది. ఈ పంచాయతీ సంఘం తన తీర్పునిచ్చి, ఆ తీర్పు ప్రకారం సరిహద్దుల పునర్నిర్ణయం జరిగేవరకు ఈ ప్రాంతాలలో ఇకముందు ఎట్టివిధమైన సంఘటనలు జరగకుండా చేసేనిమిత్తం తాత్కాలికంగా తీసుకోదగు చర్యలను గురించి ఒడంబడిక కుదిరింది.

సరకుల రవాణా: ప్రయాణ సౌకర్యాలు

7. కలకత్తా, కరాచీ ఒడంబడికలలో ఆర్థిక విషయాలను గురించి పొందుపరచబడిన నిబంధనలను అమలుపరచిన విషయాన్ని సమావేశం సమీక్షించింది. ఇంతవరకు అపరిష్కృతంగా నిలిచిపోయిన సమస్యలన్నింటిపైన ఒడంబడిక కుదిరింది. వెనుకటి ఒడంబడికలను అమలుపరచడంలో కలుగుతున్న అవరోధాలను తొలగించడానికి తీసికోదగు చర్యలపై కొత్త నిర్ణయాలు కూడా చెయ్యబడినవి. సామానులను సోదా చెయ్యడం, ప్రయాణీకులను సోదా చెయ్యడం, సరకులను రవాణా చెయ్యడం మున్నగు వాటికి సంబంధించిన నిబంధనలు పరిశీలించబడినవి. ఉభయదేశాలమధ్య ప్రయాణంచేసే వారికి సౌకర్యాలు కలిగించడానికి రెండు డొమినియన్ల మధ్య వాణిజ్య వ్యాపారాలు పెంపొందడానికి వీలుగా నియమనిబంధనావళి యామోదించబడింది. కరాచీ ఒడంబడిక ప్రకారం ఉభయ దేశాలమధ్య జరుగుతున్న జీవితావసర వస్తువుల సరఫరా ఉదారంగా జరిగేటట్లు చెయ్యాలనీ వస్తువులు శీఘ్రంగా రవాణాకాకుండా కలుగుతున్న అవరోధాలను తొలగించాలనీ సమావేశం తీర్మానించింది.

సమావేశం జరిపిన ఈ చర్చలవల్ల సంతృప్తికరమైన ఫలితమొకటి కలిగింది. డిస్పోజల్స్ సంస్థలవద్ద సరకులు కొన్నవారు ఆ వస్తువులను తీసికోడానికిగానీ, లేక తమ డబ్బును వాపసు పుచ్చుకోడానికిగానీ వీలయ్యేటట్లు తగు యేర్పాటు చెయ్యబడింది.

కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒక డొమినియన్‌లోవున్నా, రెండవ డొమినియన్‌లోని తమ ఫ్యాక్టరీలకు సరకులను పంపించడానికి వీలు కలిగేటట్లు చెయ్యడానికి ఒడంబడిక కుదిరినందువల్ల పారిశ్రామికోత్పత్తి అధికం కావడానికి అవకాశమున్నది.

శరణార్థుల ఆస్తిపాస్తులు

రెండు డొమినియన్‌లలోని శరణార్థుల ఆస్తిపాస్తుల విషయంలోను ఇంతవరకు అపరిష్కృతంగా నిలిచివున్న సమస్యలను సమావేశం పరిశీలించింది.

శరణార్థులకు సంబంధించిన ఎన్నో ఇతర విషయాలలో కూడా ఉభయ ప్రభుత్వ ప్రతినిధులకు ఒడంబడిక కుదిరింది.

8. రెండు ప్రభుత్వాలమధ్య చర్చలు జరుగుతూ ఇంతవరకు ఏవిధమైన పరిష్కారం కుదరని విషయాలలో కింది వాటిపై ఒడంబడిక కుదిరింది.

(ఎ) భూములు మున్నగు వ్యవసాయకమైన ఆస్తిపాస్తుల విషయంలో, త్వరత్వరగా రెవిన్యూ రికార్డులను పంపించేటట్లు చెయ్యడానికి లాహోర్‌లోను, జలంధర్‌లోను ఇద్దరు డిప్యూటీ హైకమీషనర్లను నియమించాలని నిర్ణయించబడింది.

(బి) రెండు డొమినియన్‌లలోని శరణార్థులు తమ ఆస్తిపాస్తుల తప్సీళ్ళను గురించి తెలుసుకోవడానికి, ఆ ఆస్తిపాస్తుల వ్యవహారానికి (కస్టోడియన్) తమ వాంఛితాలను తెలియచెయ్యడానికి వీలుగా శరణార్థుల ఆస్తిపాస్తులు ఏ డొమినియన్‌లో వుంటే, ఆ డొమినియన్‌లోని కస్టోడియన్‌తో "లయొజాన్" పద్ధతిగా సంప్రతిస్తూ వుండాలని నిర్ణయించబడింది.

(సి) పట్టణాలలోగల స్థిరాస్తి విషయంలో, అద్దెలను త్వరగా వసూలుచేసి ఆక్రమించినవారు దాఖలు చెయ్యడానికి చర్యతీసికోవాలని నిర్ణయించబడింది.

(డి) చరాస్తివిషయంలో, లాహోర్‌లోను జలంధర్‌లోనుగల డిప్యూటీ హైకమిషనర్లు సమావేశమై ఆస్తులను రవాణా చెయ్యడానికి తగు చర్య తీసికోవాలి.

(ఇ) అమ్మకాలు, విక్రయపత్రాలు శరణార్థులపై ఆమోదించబడిన ఒడంబడిక కుదిరింది.

శరణార్థులకు ప్రభుత్వం ముట్టచెప్పవలసిన ద్రవ్యం

9. పరిశీలకసంఘం చర్చించిన యితర విషయాలలో కింద పేర్కొనబడినవికూడా వున్నవి:

(ఎ) షేర్ల అమ్మకం, ట్రాన్స్‌ఫర్.

(బి) ప్రభుత్వంవద్దనుంచీ, ప్రభుత్వానికి పాలున్న సంస్థలవద్దనుంచీ శరణార్థులకు ముట్టవలసిన ద్రవ్యం, ప్రభుత్వశాఖలోను, కొంతవరకు ప్రభుత్వశాఖలలో పనిచేసినవారికి, తక్కువ జీతాలపై ముట్టవలసిన ప్రావిడెంట్ ఫండ్ జీతం, భత్యాలలో బకాయిలు చెల్లించడానికి జరుగవలసిన యేర్పాట్లు.

(సి) పనిచేసిన కిస్తువలసిన భత్యాలు.

10. ఒడంబడిక కుదరని ఇతర విషయాలను గురించి, 1949 వ సంవత్సరం జనవరి 10 వ తేదీన కరాచీలో సమావేశంకాగల ఇండియా పాకిస్థాన్ ప్రతినిధులు పరిశీలన జరపాలని నిర్ణయించబడింది.

11. బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల విభజనవల్ల పుట్టుకొచ్చిన ఇంకా అపరిష్కృతంగా నిలిచివున్న సమస్యలు త్వరితంగా పరిష్కరించబడడానికి చర్య తీసుకోవాలని నిర్ణయించబడింది.

12. రైల్వే సెక్యూరిటీ పరిష్కారం తగు ఏర్పాటు చెయ్యడానికి, రెండు డొమినియన్ల మధ్య ఆర్థిక సమస్యలు శీఘ్రంగా జరిగేటట్లు చెయ్యడానికి ఉన్నతాధికారులతో ఒక సంఘం నియమించబడింది. 1949 ఫిబ్రవరి 28 వ తేదీలోపల పోస్టు, టెలిగ్రాఫ్, స్టోర్స్ విభజనకూడా పూర్తికావాలని నిర్ణయించబడింది.

13 డిఫెన్సు స్టోర్సు విషయంలో, ఇండియా ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఇవ్వవలసిన మిగిలిన వస్తువుల విషయం పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించింది.

14. రెండు డొమినియన్‌లోని జీవిత భీమా కంపెనీల, పాలసీ హోల్డర్ల ప్రయోజనాలకు రక్షణ కల్పించబడినట్లు అంగీకరించబడింది.

నవాబ్‌గిరీ మరెన్నాళ్లు?

నిజామును తక్షణమే గద్దెనుంచి దించివేయాలని సోషలిస్టు పార్టీవారిచే ఉద్యమ ప్రారంభం

హైదరాబాద్, డిశెంబర్ 15—

"నిజాం నవాబును గద్దెదించండి", అనే ఉద్యమాన్ని హైదరాబాద్ సోషలిస్టు పార్టీ నేడు ప్రారంభించింది.

ఈ ఉద్యమం ఆశయాన్ని వివరిస్తూ వేలకొలది కరపత్రాలు హైదరాబాద్ సికిందరాబాద్ నగరాలలోను, గ్రామసీమలలోను పంచిపెట్టబడినవి. ఈ కరపత్రాలు మెమొరాండం రూపంలో వున్నవి. వీటిలో సంతకాలు పెట్టి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు పంపాలని సోషలిస్టుపార్టీ ఆదేశించింది.

సోషలిస్టుపార్టీ కరపత్రంలో సూచించిన ప్రధాన వాంఛలివి:—

(1) నిజాం నవాబును గద్దెనుంచి దింపివేసి, రాజరికాన్ని రద్దుచేయండి.

(2) జమీందారీ, జాగీర్దారీ, పాయిగా, సంస్థానాలను, దేశముఖులను రద్దుచేయండి.

(3) పరిశ్రమలను జాతీయం చేయండి.

(4) నిజాం నాణేలను తొలగించండి.

(5) నిజాం తపాలా, కరోడ్గిరీశాఖలను రద్దు చేయండి.

(6) సంస్థానాన్ని భాషా ప్రయుక్తంగా విభజించండి.

తెలుస్తున్నది. నిజాంనవాబుకు ప్రతిసంవత్సరమూ చెల్లిస్తున్న 50 లక్షల రూపాయల భృతిలోమాత్రం తగ్గింపేమీ వుండదు.

హైదరాబాద్ నాణేలు తయారుచేయడానికి ఉద్దేశించబడిన 400 పెట్టెల విక్కలీరోజాం పాకిస్థాన్‌లో చిక్కుబడిపోయిందని తెలుస్తున్నది.

డాక్టర్ అంబేద్కర్ ఆగమనం

ఇండియా న్యాయశాఖామంత్రి డాక్టర్ అంబేద్కర్ జనవరినెలలో ఇక్కడికి రానున్నారు. హైదరాబాద్ నిమ్నజాతి సమాఖ్య ఆహ్వానంపై ఆయన వస్తున్నట్టు తెలుస్తున్నది

పత్రికా శాసనంలో సవరణకు ఆలోచన

హైదరాబాద్ పత్రికల శాసనంలో సవరణలు చేయడానికి ప్రభుత్వాధికారులు ఆలోచిస్తున్నారు. ఇండియన్ యూనియన్‌లో ఉన్నరీతిగానే ఇక్కడకూడా పత్రికాశాసనం అమలుపరచాలని సమాలోచనలు జరుగుతున్నవి. ఇప్పటి చట్టాలు చాలవని, అనుకుంటున్నారు. పత్రికలు స్వేచ్ఛగా మనడానికి తగు వాతావరణాన్ని కల్పించాలని చూస్తున్నారు

సంస్థానాలతో పరస్పర వ్యాపారపు ఒడంబడిక

సికిందరాబాద్, డిశెంబర్ 15—

మైసూర్, బరోడా, తిరువాన్కూర్, కొచ్చిన్, కొల్హాపూర్, కపూర్తలా, జైపూర్ సంస్థానాలతో హైదరాబాద్ పరస్పర వ్యాపారపు ఏర్పాట్లు జరుపుకొన్నదని నేడు ప్రకటించబడింది

హైదరాబాద్ బడ్జెటు

సేనకు, పోలీసు శాఖకు కేటాయించినదానిలో కోత

నిజాం నవాబుకు చెల్లించే భృతిలోమాత్రం లోపం వుండబోదట

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిశెంబర్ 15—

హైదరాబాద్ సంస్థాన ప్రభుత్వపు కొత్త బడ్జెట్టులో పోలీసు, సేన, జైలు శాఖలకు కేటాయించిన మొత్తం చాలావరకు తగ్గించబడుతుందని

లాయిక్ అలీ మంత్రివర్గం నేరాల దర్యాప్తు సమాప్తి

లాయిక్ అలీ మంత్రివర్గం సంస్థాన ప్రభుత్వపు డబ్బు వినియోగించేసిన లావాదేవీలనుగురించి జరుపుతున్న దర్యాప్తు ముగిసిందని తెలుస్తున్నది.

కరాచీలో చిక్కుకొనిపోయిన లక్షల విలువగల వస్తువులను విడుదల చేయడానికి సంస్థాన ప్రభుత్వం చర్యలు తీసుకోగలదని తెలుస్తున్నది.

సుప్రసిద్ధ స్థానిక చిత్రకారుడు మిస్టర్ ఎస్. ఎస్. అలంద్‌కర్ నేడు విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ చిత్రాన్ని మిలిటరీ గవర్నరుకు బహూకరించారు.

అర్తులకు తోడ్పడండని గవర్నర్ హెచ్చరిక

సికింద్రాబాద్, డిశెంబర్ 15—

హైదరాబాదులో కాందిశీకుల పునరావాసం కోసం నిజాం ప్రజలు ముఖ్యంగా జాగీర్దార్లు, సంస్థానాధీశులు, దేశముఖులు, వర్తకులు, పారిశ్రామికులు ఉదారంగా విరాళా లివ్వాలని మిలిటరీ గవర్నర్ చౌధురీ నేడొక అభ్యర్థన చేశారు.

ఇండ్లను వదలి వెళ్ళిపోయిన పలువురు కాందిశీకులకు నిత్యజీవితమే దుర్భరంగా వున్నదని, వీరందరి బ్రతుకుతెరువుకోసం మిలిటరీ ప్రభుత్వం తనకు ఇదివరకేవున్న ఖర్చునుకూడా లెక్కపెట్టకుండా, జాతి మత వర్ణ వివక్షతలేకుండా తగు చర్యలను పూనుకున్నదని ఆయన అన్నారు.

కాందిశీకుల పునరావాస కల్పనలో జిల్లా పరిపాలనాధికారులకు తోడ్పడడం నిమిత్తం ప్రతి జిల్లాలోను ఒక సలహాసంఘం నెలకొల్పబడింది. కేంద్ర సలహాసంఘం నేతృత్వంలో నెలకొల్పబడింది

మిలిటరీ ప్రభుత్వం ఆరోగ్యశాఖామంత్రి రాజా ధోండేరాజ్ నేడు హైదరాబాదులో వున్న ఆరోగ్యరక్షణ కేంద్రాన్ని పరిశీలించి ఆర్తులకు కంబళ్లు పంచిపెట్టారు.

హైదరాబాదులో 700 మంది పాకీవారి సమ్మె

(మన విలేఖరి)

హైదరాబాద్, డిశెంబర్ 15—

కమ్యూనిస్టు పతాకం దగ్గర వుంచుకున్నాడనే కారణంగా చిన్న ఒక మునిసిపల్ కార్మికుడు అరెస్టు చేయబడినందుకు నిరసనగా, నేటి ఉదయం 700 మంది పాకీవారు తక్కువ జీతాలతో సమ్మె చేశారు

అరెస్టు చేయబడ్డ కార్మికుని విడుదల కోరుతూ మధ్యాహ్నం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం ఎదుట ప్రదర్శనాలు జరిపారు. జీతం, భత్యం హెచ్చించాలనికూడా ప్రదర్శకులు కోరారు. డిప్యూటీ కమిషనర్ నాయకత్వాన ఒక పోలీసుదళం ఆ ప్రదేశానికివచ్చి వారిని చెదరగొట్టింది.

పాకీవారి వాంఛలు పూరించడానికి ముందుగా మునిసిపల్ వారితో చర్చించవలసివుంటుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. ఎ. జైన్ పోలీసు అధికారులద్వారా తెలిపారు.

స్వామీజీ జైపూర్ ప్రయాణం

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ నేడు విమానంలో ఢిల్లీమీదుగా జయపూర్ బయలుదేరారు.

సిఖ్ఖులకు ప్రత్యేక సౌకర్యాలు

ఉపశమన మైనారిటీల సలహాసంఘానికి ఉపసంఘం సిఫారసు

న్యూఢిల్లీ, డిశెంబర్ 14—

మైనారిటీల సలహాసంఘం నియమించిన ఉపసంఘం నవంబర్ 28 వ తేదీని సమావేశంలో శిఖ్ఖుల ప్రత్యేక వాంఛలనుగురించి చర్చించింది

శిఖ్ఖులకోసం మత నియోజకవర్గాలు కాని శాసనసభలో అధిక ప్రాతినిధ్యంకాని ఇవ్వవలెనని తాము సిఫారసు చేయజాలమని ఉపసంఘం సభ్యులు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. ప్రత్యేక స్థానాలతో సంయుక్త నియోజకవర్గాలు ప్రాతిపదిక, ఇతరస్థానాలకు కూడా పోటీ చెయ్యడానికి ప్రత్యేక హక్కు ఉన్నప్పుడే శిఖ్ఖులకు—కేవలం జనాభా నిష్పత్తినిబట్టి వచ్చే దానికన్నా—ఎక్కువ ప్రాతినిధ్యం లభించగలదని మత నియోజక వర్గాలద్వారా వారి ప్రాతినిధ్యం చాల తక్కువగా వుండవచ్చునని ఈ ఉపసంఘ సభ్యులు అభిప్రాయపడ్డారు.

అకాలీదళంవారి కోరికలను ఒకసారి మన్నించడానికి సిద్ధపడినామా, మిగత ఇతర కులాలవారందరి కోరికలను కూడా తప్పక మన్నించవలసి వస్తుందని అందువల్ల, నూతన రాజ్యాంగం ప్రకారం ఇండియాను మతప్రమేయంలేని ఆధునిక ప్రజాస్వామిక రాజ్యంగా తయారుచేయాలన్న ప్రధానాశయానికే భంగం వాటిల్లగలదని కూడా ఈ ఉపసంఘసభ్యులు భావించారు.

నియమించడం, మైనారిటీలకు ఇవ్వదగిన రక్షణలను గురించి నివేదికను తయారుచేయడానికి ఒక ప్రత్యేకోద్యోగిని నియమించడం వగైరా ఈ సౌకర్యాలు మైనారిటీ వర్గాలవారందరికి వర్తించగలవని తెలుస్తున్నది.

మైనారిటీల సమస్యలపై సలహా సంఘం డిశెంబర్ 30 వ తేదీని తుది నిర్ణయం చెయ్యగలదని తెలుస్తున్నది.

క్రైస్తవులకు ప్రత్యేక సౌకర్యాలు

హరిజనులతో సమానంగా కలుగజెయ్యాలని ప్రభుత్వానికి రాష్ట్రమహాసభ విజ్ఞప్తి

కొవ్వూరు, డిశెంబర్ 12—

ఇటీవల ఆంధ్రరాష్ట్ర జాతీయ క్రైస్తవ సేవా సమితి సమావేశం కొవ్వూరుతాలూకా గౌరిపట్నం గ్రామంలో ఆంధ్రరాష్ట్ర జాతీయ క్రైస్తవ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ యం. ఫిలిప్పుగారి అధ్యక్షతను జరిగింది. సభకు 500 మంది సభ్యులు హాజరైనారు. పశ్చిమ గోదావరి జిల్లా జాతీయ క్రైస్తవ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ యం. ఫిలిప్ ఆంధ్రదేశంలోని క్రైస్తవుల స్థితిగతులను గురించి ప్రసంగిస్తూ క్రైస్తవులందరు జాతీయ ప్రభుత్వంతో సంపూర్ణంగా సహకరించాలనీ, ప్రభుత్వం హరిజనులపట్ల చూపుతున్న ఆదరణను క్రైస్తవులకు కూడా చూపాలని చెప్పారు తరువాత మిస్టర్ యస్. జాన్ మాట్లాడారు.

మద్రాసు ప్రభుత్వం హరిజననిధిలో నుంచి చర్మపు పరిశ్రమకు కేటాయించిన పది లక్షల రూపాయలు సహకార పద్ధతులద్వారా చర్మకారులైన క్రైస్తవులకుకూడా పంచిపెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

జిల్లా, రాష్ట్ర హరిజన వెల్‌ఫేర్ కమిటీలలో జాతీయ క్రైస్తవులకు జనాభానుబట్టి ప్రాతినిధ్యం కలుగజెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు

జమీందారీ చట్టం అమలుపరచిన తర్వాత ఎస్టేటు భూములను నిమ్నజాతీయ క్రైస్తవులకు కూడా మంజూరు చెయ్యవలసిందని కోరుతూ మరొక తీర్మానం చేశారు

జాతీయ క్రైస్తవులు కేవలం హరిజనులలో నుంచే వచ్చినవారు కావున వారికికూడా గృహ సౌకర్యం కలుగజెయ్యవలసిందనీ, విద్యార్థులకు జీతాలు లేకుండా చెయ్యవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

అనంతరం నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

బెంగుళూరు డిశెంబర్ 14—

ఇండియా విమానయాన సందర్భంలో వివిధ సంస్థానాల ప్రతినిధులతో ఈనెల 17 తేదీన ఒక సమావేశం జరుగనుంది తిరువాన్కూర్ల, కొచ్చిన్ సంస్థాన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Com-pound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 299
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం 18-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

806644

భాషాప్రయుక్త రాష్ట్రాలు

గాంధినగర్, డిశెంబర్ 17—

త్వరలో భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణాన్ని అర్థిస్తూ 40 మంది ఆల్ఇండియా కాంగ్రెసుకమిటీ ఆంధ్రసభ్యులు సంతకాలుచేసి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడానికి రాష్ట్రపతి పట్టాభికి నోటీసు యిచ్చారు. సంస్కృతి, భాష, ఆర్థిక స్తోమత, పరిపాలనా సౌలభ్యం ప్రాతిపదికలుగా రాష్ట్రాలను పునర్విభజించి, భాషాప్రయుక్త రాష్ట్రాలను వెంటనే నిర్మించాలని ప్రభుత్వాన్ని ఈ తీర్మానం హెచ్చరిస్తున్నది.

పాకిస్తాన్‌కు పోలీస్ వైమానికులు

30 మందికిపైగా పయనం

లండన్, డిశెంబర్ 16—

పాకిస్తాన్ విమానదళంలో పనిచెయ్యడానికి 30 మందికిపైగా పోలీస్ వైమానికోద్యోగులు నేటిరాత్రి ఒక ప్రత్యేక విమానంలో బయలుదేరారు.

వీరు బ్రిటన్‌లో గల పోలీస్ శరణార్థులలోనివారు. పాకిస్తాన్ విమానదళంలో పనిచెయ్యడానికి తమంతట తామే అంగీకరించారట.

అందరితో మైత్రి; యుద్ధం వస్తే తాటస్థ్యం - ఇండియా విదేశాంగవిధాన సూత్రద్వయం

కామన్‌వెల్త్‌తో సంబంధం పరస్పర క్షేమం నిమిత్తం సమాలోచనలవరకు మాత్రమే

ప్రస్తుతం ప్రపంచంలో ఏదేశం ఏకాకిగ బ్రతకలేదని నెహ్రూ హెచ్చరిక

ఇండియన్ యూనియన్ విదేశాంగ నీతిపై వర్కింగ్ కమిటీ ప్రతిపాదించిన తీర్మానానికి జయపూర్ కాంగ్రెస్ విషయనిర్ణయ సభ ఆమోదం

గాంధినగర్, డిశెంబర్ 16—

ఇండియా విదేశాంగ విధానం గురించి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ తయారుచేసిన తీర్మానాన్ని జయపూర్ కాంగ్రెస్ విషయ నిర్ణయ సభ పెద్ద మెజారిటీతో నేటిరాత్రి ఆమోదించడంతో నెహ్రూ మంత్రివర్గంపైన, పండిట్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంపైన విశ్వాస పునరుద్ఘాటన జరిగింది.

మిత్రరాజ్యసమితి ప్రణాళికపట్ల కాంగ్రెసు స్థిరవిశ్వాసాన్ని ప్రకటిస్తూ, కామన్‌వెల్త్‌లోని స్వతంత్ర రాజ్యాలతో స్వేచ్ఛగా ఇండియా సన్నిహిత సంబంధాలను పెట్టుకొనడాన్ని ఈ తీర్మానం హర్షించింది.

ఈ తీర్మానంపై జరిగిన చర్చకు సమాధాన మిస్తూ కామన్‌వెల్త్‌లో ఇండియా భాగస్వామి కారాదనడం ప్రపంచ రాజ్యాలతో సన్నిహిత అభివృద్ధిని త్రోసిపుచ్చగలదని, కామన్‌వెల్త్ మధ్య నిర్ణయించబడిన భావి సంబంధాలు పరస్పరం ప్రయోజనకారికాగలవిధంగా వివిధ రాజ్యాల మధ్య సంప్రతింపులు జరగడమే కాని, ఆ సంబంధం మరొక విధంగా ఇండియాను బంధించబోదని పండిట్ నెహ్రూ స్పష్టం చేశారు.

"యుద్ధంలో మనకు జోక్యం వుండరాదు"

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ ప్రతిపాదించిన తీర్మానం ఇండియా ప్రభుత్వ వైదేశిక విధానానికి అనువుగా వున్నదని ఇండియాకు విరుద్ధంగా వుండగల విధంగా ఏ నిర్ణయాన్ని చేయతగదని, ఏ రాజ్యంతోను సైనికసంధి చేసుకోవడం మంచిదికాదని, ఒకవేళ యుద్ధమే సంభవిస్తే దానితో ఇండియాకు ఎలాంటి సంబంధం, జోక్యం వుండరాదని కూడా పండిట్ నెహ్రూ అన్నారు.

చర్చ వివరాలు

కాంగ్రెసులక్ష్య నిర్వచన తీర్మానం ఆమోదించబడిన పిమ్మట ఇండియా విదేశాంగ విధానానికి సంబంధించిన తీర్మానాన్ని విషయ నిర్ణయసభలో శ్రీ శంకరరావుదేవ్ ప్రతిపాదించారు. ఈ తీర్మానంలో ఇంతవరకు కాంగ్రెస్‌సంస్థ జయప్రదంగా పనిచేయడానికి ఉపకరించిన సూత్రాలను ఆధారంగా చేసుకొనే ఇండియా విదేశాంగ విధానాన్ని రూపొందించాలని, మిత్రరాజ్య సమితి ప్రణాళికలోని సూత్రాలను కాంగ్రెస్ పూర్తిగా ఆమోదిస్తున్నదని వివరించబడింది.

ఇండియా కామన్వెల్తులోని స్వతంత్రరాజ్యాల సమష్టి క్షేమందృష్ట్యా, ప్రపంచశాంతికి దోహదకరంగా, వాటితో యథేచ్ఛగా సన్నిహిత సంబంధ బాంధవ్యాలను నెరపాలని కాంగ్రెసు వాంఛిస్తున్నదని కూడా తీర్మానంలో కలదు. (ఈ తీర్మానం పూర్తిపాఠాన్ని "ఆంధ్రప్రభ" 14 వ తేదీ సంచికలో ప్రకటించింది) ఆచార్య జుగల్‌కిశోర్ తీర్మానాన్ని బలపరిచారు.

సవరణలు

శ్రీ జగన్నాథరావుగారు "తీర్మానంలో ఇండియాకు సమాన గౌరవ ప్రతిపత్తుల నివ్వడానికి అంగీకరించే కామన్‌వెల్తురాజ్యాలతో మాత్రమే సన్నిహిత సంబంధబాంధవ్యాలను కొనసాగించగలదని" వుండాలని ఒక సవరణను ప్రతిపాదిస్తూ ఇలా అన్నారు: "దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలు అవలంబిస్తున్న సాంఘిక, జాతివిచక్షణా విధానాన్నిబట్టి ఇండియా కామన్‌వెల్తునుంచి వైదొలగడానికే నిశ్చయించవలసివున్నది. ఇండియాలో ప్రస్తుతం విశేషంగా కానవస్తున్న అభివృద్ధి వికాసాలు, గత 150 సంవత్సరాలుగా బ్రిటిష్‌వారి పరిపాలనక్రింద మ్రగ్గవలసి రావడం మున్నగు కారణాలదృష్ట్యా ఇండియా ఇప్పుడొక స్వతంత్రవిధానాన్ని అవలంబించవలసిన అగత్యం ఎంతైనావున్నది. భారతీయులను తమతో సమానగౌరవ ప్రతిపత్తుల నిచ్చి ఆదరించని వారితో ఇండియా ఏవిధమైన సంబంధం పెట్టుకోరాదు."

శ్రీ మహేశదత్ మిశ్రా "మిత్రరాజ్యసమితి సూత్రాలను అహింసామార్గాల ద్వారా ఆచరణలోనికి గొనిరావడమే సర్వోత్తమము" అని పేర్కొంటూ ఒక సవరణను ప్రతిపాదించారు. గాంధీమహాత్ముడు బోధించిన లక్ష్యంకు, లక్ష్యసిద్ధికి అవలంబించే మార్గాలకు గల సంబంధాన్ని విస్మరించరాదని, ప్రపంచాధిపత్య వ్యామోహంతో ఏర్పడుతున్న అగ్రరాజ్యకూటాలతో ఇండియా ఏవిధమైన సంబంధం పెట్టుకోకుండా వుండడమేకాకుండా, తన స్వాతంత్ర్యానికే ఉపద్రవకరపరిస్థితి ఏర్పడితే తప్ప ఇండియా మునుముందు రాగల యుద్ధాలతో ఎట్టి నిమిత్తం లేకుండా దూరంగా వుండడానికి కృతనిశ్చయంతో వుండాలనికూడా ఆయన విశదంచేశారు.

సర్దార్ మోహన్‌సింగ్ మరొక సవరణను ప్రతిపాదిస్తూ కాశ్మీర్, హైదరాబాద్ సమస్యల విషయంలో మిత్రరాజ్యసమితిలోని కొన్నికొన్ని వర్గాలు ఇండియాకు వ్యతిరేకంగా ప్రదర్శించిన వైఖరికి తన ఆక్షేపణను స్పష్టంగా ప్రకటించక పోయినట్టయితే ఇండియా విదేశాంగ విధానం సమగ్రం కాజాలదని, హైదరాబాద్ సమస్య విషయంలో మిత్రరాజ్యసమితి ఇండియాకు వ్యతిరేకంగా ప్రచారం చేసేనిమిత్తం ఒక సాధనంగా వినియోగించుకోబడిందని "కాశ్మీర్ సమస్య విషయంలో కాశ్మీర్ రంగంలో పాకిస్తాన్ తన సేనలను బాహాటంగా ప్రయోగిస్తూ, ఇండియాకు వ్యతిరేకంగా అసత్యప్రచారం గావిస్తున్నదని కాశ్మీర్ కమిషన్ సభ్యులు ప్రత్యక్షంగా చూచి, నిరూపించిన పిమ్మటకూడా కాశ్మీర్ సమస్య విషయంలో మిత్రరాజ్యసమితి పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఇంతవరకు ఎట్టి చర్యను తీసుకోలేదని స్పష్టంచేశారు.

శ్రీ అల్గురాయ్‌శాస్త్రి తాను ప్రతిపాదించిన సవరణలో, స్వాతంత్ర్య సముపార్జనకై పోరాటం సాగిస్తూ అభ్యుదయకర మార్గాలలో పురోగమిస్తున్న ఇతర పరతంత్ర రాజ్యాలకు మార్గదర్శిగావున్న ఇండియా ముందుకువచ్చి వాటికి నాయకత్వం వహించవలసివున్నదని, కనుక ఇండియా కామన్‌వెల్తులో సభ్యత్వాన్ని వదులాడి, బ్రిటన్‌వలె సర్వస్వతంత్ర ప్రతిపత్తిని కలిగి వుండాలని సూచించారు.

శ్రీ మహావీర్‌రావ్ ఇండియా ఏ అగ్రరాజ్య కూటంలోనుకూడా చేరరాదని, కామన్‌వెల్త్‌తో ఇండియా సంబంధ బాంధవ్యాలకు సంబంధించిన భాగాన్ని తీర్మానంనుంచి తొలగించాలని సూచించారు.

శ్రీ దంత్వాల్‌ఖన్నా మిత్రరాజ్యసమితి వ్యవహారాలు చూడగా అది ప్రపంచశాంతి రక్షణకు దోహదం చేయగలిగేటట్లు తోచడంలేదని, ఇండియా, ఇండొనీషియాల విషయంలో మిత్రరాజ్యసమితి వ్యవహరిస్తున్న విధానంపట్ల ఆక్షేపణ తెలుపుతూ ఒక వాక్యాన్ని తీర్మానంలో పొందుపరచాలని సూచించారు.

అంతట ఫలహారాలవేళ అయినందున సభ వాయిదా వేశారు.

సాయంకాలం 5-30 గంటలకు తిరిగి సమావేశం ప్రారంభంకాగానే ప్రొఫెసర్ నిబ్బన్‌లాల్ సక్సేనా ఇండియా అమెరికా, రష్యాలవలె సంపూర్ణ సర్వస్వతంత్ర ప్రతిపత్తి కలిగివుండాలని, అది బ్రిటిష్ కామన్‌వెల్త్‌నుంచి పూర్తిగా వైదొలగాలని సూచిస్తూ ఒక సవరణను ప్రతిపాదించారు.

"యుద్ధంవస్తే తాటస్థ్యం వహించాలి"

పిమ్మట మిస్టర్ జంగ్‌బహదూర్ ఒక సవరణను ప్రతిపాదిస్తూ మూడవ ప్రపంచ యుద్ధం వచ్చేమాటవుంటే ఇండియా తటస్థ రాజ్యంగా వుండాలని, ఇండియా కామన్‌వెల్త్‌లో సభ్యత్వం కలిగివుంటే ఇది కుదరదని, కామన్‌వెల్త్‌లో సభ్యత్వం కలిగివుండవలసి వచ్చిననాడు

(మిగతా 6 వ పేజీలో)

"బానిసబుద్ధి విడనాడండి"

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉద్బోధ

గాంధినగర్, డిశెంబర్ 16—

"1946 లోనే మనం స్వతంత్రుల మైనాము. అయినా, స్వతంత్రులవలె ఆలోచించక బానిసలవలె ఎందుకు ఆలోచించవలెనో నాకు అర్థం కావడం లేదు. మన దేశ స్వరూపమే పూర్తిగా మారిపోయింది. మనం బానిసలం కాము—కాబోము. ఇక బానిస ప్రవృత్తికి స్వస్తిజరగాలి." అంటూ నేడు జయపూర్ కాంగ్రెసు మహాసభ విషయ నిర్ణయ సభలో ఉపన్యసిస్తూ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ హెచ్చరించారు.

ఆసియా: పాశ్చాత్య సామ్రాజ్యవాదులకు పండిట్ నెహ్రూ హెచ్చరిక

గాంధీనగర్ (జయపూర్), డిశెంబర్ 17—

"ఆసియాలో ఏ విదేశ రాజ్యానికి వలసలుండకూడదు. ఇండియాలో అసలే వుండకూడదు" అని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి ఉదయం ఇండియాలో విదేశ స్థావరాలను గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానాలపై ఏ. ఐ. సి. సి. లో జరుగుతున్న చర్చలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఈ విదేశ స్థావరాలన్నీ విదేశ స్థావరాలుగా వుండకుండా, రాజకీయంగా ఇండియాతో సమ్మేళనం చెందవలసి వున్నదన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

చెన్నరాష్ట్రంలో జమీల సర్వే

విమానాల ద్వారా జరపడానికి నిర్ణయం

జమీందారీల రద్దుకు ప్రత్యేక ఏర్పాట్లు

మద్రాసు, డిశెంబర్ 17—

జమీన్ భూములను రైత్వారీ ప్రాంతాలుగా మార్చడం సందర్భంలో సర్వే కార్యక్రమాలు త్వరగా ముగింపు కావడానికి విమానాలద్వారా సర్వే జరుపు పద్ధతులను అనుసరించడానికి మద్రాసుప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలుస్తుంది. ఈ పద్ధతిలో ఇదివరకు యు. పి. బెంగాల్‌లలో భూముల సర్వే జరిగింది.

వర్గవిభేదరహిత సంఘస్థాపన - కాంగ్రెస్ నూతనలక్ష్యం

శాంతియుతంగా ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాలను చేకూర్చాలనే తీర్మానానికి ఎ. ఐ. సి. సి. సభ్యుల సమ్మతి

మతోన్మాదులపట్ల దాక్షిణ్యం చూపబోమని సర్దార్ పటేల్ హెచ్చరిక

గాంధీనగర్, డిశెంబర్ 16—

నేడు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంవంటి సంస్థలు ప్రచారంచేస్తున్న సంకుచిత దృక్పథాన్ని అవలంబించడం వల్లనే భారతదేశం ఇదివరలో పతితమైపోయినసంగతి గతచరిత్ర చదివినవారికి విదితమేనని, ఆర్. ఎస్. ఎస్. వారైతేనేమి, శిఖులేమి, ముస్లిములేమి, హిందువులేమి, మరేమత వర్గాలవారేమి ప్రారంభించగల శాసనోల్లంఘనోద్యమాన్ని తమ యావచ్ఛక్తియుక్తులనూ వినియోగించి అణచివేస్తామని భారత ప్రధాని పండిట్ నెహ్రూ హెచ్చరించగా, కాంగ్రెస్‌పతాకానికి అవమానం కలిగించే ప్రతి ప్రయత్నాన్ని తీవ్రంగా నిరోధించగలమని, ఇందుకు పూనుకున్న ప్రతిసంస్థను - అవసరమైతే తుపాకి గుండ్లతోనైనా - అణచివేయగలమని ఉపప్రధాని సర్దార్ పటేల్ నేటి మధ్యాహ్నం ఇక్కడ సమావేశమైన జయపూర్ కాంగ్రెస్ విషయ నిర్ణయసభలో గర్జించారు.

కాంగ్రెస్ విషయ నిర్ణయ సభ తొలిసారిగా నేటి మధ్యాహ్నం సమావేశమై కాంగ్రెస్ భావి లక్ష్య నిర్వచన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. గాంధీజీ నిర్వచించిన సిద్ధాంతాలపట్ల సంపూర్ణ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ, సాంఘికార్థిక స్వాతంత్ర్య సంపాదనకు, వర్ణవర్గ రహిత ప్రజాస్వామ్య సంఘ సంస్థాపనకు శాంతియుతంగా పాటుపడాలని కాంగ్రెస్‌ను ఈ తీర్మానం హెచ్చరిస్తున్నది.

కాంగ్రెస్ నూతన నియమావళిప్రకారం రాష్ట్రకాంగ్రెస్ ప్రతినిధులు, అఖిలభారత ప్రజామండలి ప్రతినిధులు సంయుక్తంగా సమావేశం జరపడమే నేటి సభ విశిష్టత.

ఎ. ఐ. సి. సి. సమావేశం

జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో వైభవోపేతంగా అలంకరించబడ్డ మంటపంలో నేటి మధ్యాహ్నం 2-15 కు ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం ప్రారంభమైంది. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అస్వస్థతచే రాకాలనందున మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు, వయోవృద్ధుడైన కాంగ్రెస్ సభ్యుడు సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. వందేమాతరం బృందగానంతో కార్యక్రమం ప్రారంభమైంది.

మంటపంలోని కళావైభవం మంటపనిర్మాణ సమితి చాతుర్యాన్ని చాటింది. గ్రివర్ణాంకితమైన పెద్ద చాందినీ గ్రామ జీవితాన్ని తెలిపే చిత్రాలతో కనులపండువుగా కనిపించింది అధ్యక్షుడు, ఇతర కాంగ్రెస్ నాయకులు ఆసీనులైన సభావేదిక పుష్పగుచ్ఛాలతో అలంకరించబడింది.

భారత స్వాతంత్ర్యసిద్ధి తర్వాత జరిగిన మొదటి సమావేశం అయినందున ఈ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశానికి మునుపటి సమావేశాలకంటె ఎక్కువమంది హాజరయినట్లు కానవచ్చింది. నేటి సమావేశంలో దాదాపు సూటికి 70 మంది హాజరయారు. విషయనిర్ణయసభలో పాల్గొన్న యావద్భారత ప్రతినిధుల సంఖ్య 10,000 లకు పైగానే. సంస్థాన ప్రతినిధులు కూడా ఎక్కువమంది హాజరుకావడం గమనార్హమైన విషయం.

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్‌కలాం ఆజాద్, రఫీ అహమద్ కిద్వాయ్, షేక్ మహమ్మద్ అబ్దుల్లా, కె. యం. మున్షీ, డాక్టర్ పి. సి. ఘోష్, జయరాందాస్ దౌలత్‌రాం, ఆచార్య రంగా, ఆచార్య జుగల్‌కిశోర్, సర్దార్ ప్రతాప్‌సింగ్, శంకరరావ్‌దేవ్, జగ్‌జీవన్‌రాం, శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు, ఎస్. కె. పాటిల్ మున్నగు ప్రముఖులు వేదికపై కూర్చున్నారు. రాత్రి 8-15 కు సమావేశం సమాప్తమైంది.

"వందేమాతరం" గీతం గానం చేయబడిన తర్వాత ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరరావ్ దేవ్, మీరట్ మహాసభ నుంచి జరిగిన చర్యలు, లెక్కలు మున్నగువాటి నివేదికను చదివి వినిపించారు. ఈ నివేదికను ఏ చర్చలూ జరపకనే ఆమోదించబడింది.

విషయ నిర్ణయసభ

పిమ్మట, ఆలిండియా కాంగ్రెస్ కమిటీ విషయ నిర్ణయసభగా మారింది అధ్యక్షునిగా స్వీకరించి కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరుతూ నూతన రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారిని సర్దార్ పటేల్ ఆహ్వానించారు. సర్దార్ పటేల్ హస్తధ్వనులు చెలరేగగా డాక్టర్ పట్టాభిని పుష్పమాలతో అలంకరించారు.

కార్యక్రమం ప్రారంభించిన 15 నిమిషాల లోపుగా శ్రీ శంకరరావ్ దేవ్ ప్రతిపాదించిన మూడు సానుభూతి తీర్మానాలు అంగీకరించబడ్డవి. భారతజాతి జనకుడు, గాంధీజీకి హృదయపూర్వక బాష్పాంజలి సమర్పించబడ్డది. సభ్యులందరు గాంధీజీపట్ల గౌరవచిహ్నంగా లేచి నిలుచున్నారు.

భారత స్వాతంత్ర్య సమరంలో అసువులు అర్పించిన మహావీరులకు జోహారులు సమర్పిస్తూ రెండవ తీర్మానం ఆమోదించబడ్డది.

గత కాంగ్రెస్ సమావేశం తర్వాత మరణించిన మిస్టర్ కె. ఎస్. నారిమన్, మిస్టర్ బి. జె. నారిమన్, కాయిదే ఆజం మహమ్మదాలీ జిన్నా మున్నగువారికి సానుభూతి తెలుపుతూ మూడవ తీర్మానం అంగీకరించబడ్డది.

(మిగతా 6 వ పేజీలో)

నూతన రాష్ట్రాల నిర్మాణం

ధార్ కమిటీ నివేదిక పరిశీలనకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీచే ఉపసంఘ నియామకం

గాంధీనగర్, డిశెంబర్ 17—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి బసలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేటి ఉదయం సమావేశమై భాషారాష్ట్రాల నిర్మాణాన్ని గురించి చర్చించి ధార్ కమిటీచేసిన సూచనలను సమగ్రంగా పరిశీలించిన మీదట, భాషా ప్రయుక్తరాష్ట్ర నిర్మాణసమస్యలను గురించి సంపూర్ణంగా తిరిగి పరిశోధించి, వచ్చే ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రతిపాదించడానికి అనువుగా ఒక తీర్మానాన్ని తయారుచేసి, వర్కింగ్ కమిటీకి అందజేసేనిమిత్తం ఒక ఉపసంఘాన్ని నియమించిందని తెలుస్తున్నది.

(యు. పి. ఐ.)

స్వతంత్రభారత ప్రజాసీక కర్తవ్యబోధ

గాంధినగర్, డిశెంబర్ 17—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేటి ఉదయం డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారి శిబిరంలో సమావేశమై ఇండియా స్వాతంత్ర్య సంసిద్ధికి ఎట్టి దీక్షతో కృషి చేశామో అట్టి దీక్షతోనే తమ ముందున్న మహత్తర బాధ్యతల నిర్వహణకు సమాయత్తం కావలసిందిగా కాంగ్రెస్ వాదులను, మొత్తంమీద దేశంలోని ప్రజానీకాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

నేటి ఉదయం అధికార పూర్వకంగా ప్రకటించబడిన ఈ తీర్మానం నేటి మధ్యాహ్నం విషయనిర్ణయసభలో ప్రవేశపెట్టబడుతుంది.

తీర్మానం పూర్తిపాఠమిది:

"గాంధీజీ నాయకత్వంలో కాంగ్రెస్, ఇండియా స్వాతంత్ర్యసాధనకు ఉపయోగించబడిన మహాశక్తివంతమైన సాధనంకావడమేగాక, ప్రజల సద్భావ విశ్వాసాదరణాభిమానాలను అనంతంగా మూరగొని, ప్రజలపై నైతికాధికారాన్ని నెరపే సంస్థగా పరిణమించింది. రాజకీయాలలో పాల్గొనదలచినవారు ప్రజాసేవ చేయదలచినవారు ఉన్నత నైతిక ప్రమాణాలకు కట్టుబడి, జాతిమత వివక్షత లేకుండా ప్రజాసేవకు, త్యాగానికి సిద్ధపడాలని గాంధీజీ ప్రబోధించారు. ఈసిద్ధాంతప్రభావం గాంధీజీ తీర్చిదిద్దిన కాంగ్రెస్‌పై బాగా పనిచేసింది. కాంగ్రెసు వాదుల గొప్పతనాన్ని సంఘంలో వారికి గల ఎలుకుబడిని బట్టిగాక, వారి త్యాగాన్ని, వ్యక్తిగత ఋజు ప్రవర్తననుబట్టి మాత్రమే నిర్ణయించడం పరిపాటి అయింది. ఈ విధంగా కాంగ్రెస్ ప్రజల జీవితంలో ఒక స్థానం సంపా

(మిగతా 2 వ పేజీలో)

ఇజ్రాయల్, అబ్దుల్లా శాంతి సంభాషణలు

జెరూసలేంలో జరిగినట్లు అభిజ్ఞుల విశ్వాసం

వివరాలుమాత్రం తెలియడంలేదట

జెరూసలేం, డిశెంబర్ 17—

ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లాకు, ఇజ్రాయల్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధికిమధ్య ఇక్కడ శాంతి సంభాషణలు జరిగాయని నేటిఉదయం ఒక విశ్వసనీయవర్గం ద్వారా తెలియవచ్చింది.

ఈ సంభాషణలు జరిగేటప్పుడు మిత్రరాజ్య మధ్యవర్తిత్వ సంఘంవారి ప్రతినిధులెవరు లేరని కూడా తెలుస్తున్నది.

సంభాషణలను గురించి వివరాలు విపులంగా తెలియడంలేదు.

ట్రాన్స్‌జోర్డాన్, ఇజ్రాయల్ ప్రభుత్వాలమధ్య సంభాషణలు జరగగలవని మొన్న మంగళవారం నాడే ఇజ్రాయల్ ప్రభుత్వం ప్రకటించింది.

మిత్రరాజ్యసమితిలో ఇజ్రాయల్‌కు సభ్యత్వం యివ్వాలనే సమస్యపై నిర్ణయం చెయ్యకుండా, ఈ సమస్యను వాయిదా వెయ్యాలని బ్రిటన్ నేడు కోరగలదని భావించబడుతున్నది.

ఇజ్రాయల్ దరఖాస్తుపై నిర్ణయం, భద్రతా సంఘంలో ఫ్రాన్సు కెనడాల వోటింగుపై ఆధారపడివుంది. ఈ రెండు దేశాల ధోరణి ఇప్పటికింకా వ్యక్తం కాలేదు. ఈ రెండు రాజ్యాలు ఇజ్రాయల్ దరఖాస్తును బలపరచినట్లయితే, బ్రిటన్, బెల్జియం, చైనాలు వోటింగులో పాల్గొనక పోవచ్చు.

రష్యా, అమెరికాలు ఇజ్రాయల్ దరఖాస్తును ఇదివరకే బలపరిచాయి.

చాంగ్ ప్రభుత్వ సైన్యం ఒకటి సర్వనాశనమైనదట

హాంగ్‌కాంగ్, డిశెంబర్ 17—

నేడు చైనీస్ కమ్యూనిస్టురేడియో, జనరల్ హ్వాంగ్‌పై నాయకత్వానగల ప్రభుత్వసైన్యం సుఖీన్ నైరుతీదిశలో సర్వ నాశనం చెయ్యబడినదని ప్రకటించింది.

కనుగొనినవారికి బహుమతి

ప్రకటన

ప్రకటన

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 డిసెంబర్ 18, శనివారం

భాషాప్రయుక్తరాష్ట్రాలు-5

ధార్ కమిటీవారేమి, వారి నివేదికను సమర్థిస్తున్నవారేమి తమ వైఖరే సమంజసమైనదని చెప్పడానికి కింది ప్రశ్న లడుగుతున్నారు:

"పాకిస్థాన్ సంస్థాపనద్వారా జరిగిన దేశ విభజన చాలదా? ఆ చర్య విషాద ఫలితాలను చూచిన పిమ్మట కూడా తిరిగి దేశ విభజన కోరడం తగునా? ఇండియా ఛిన్నాభిన్నమై, శక్తివిహీనరాజ్యంగా పరిణమించడంకంటె పాకిస్థాన్‌కు కావలసినదేమున్నది? పాకిస్థాన్ కోర్కెను తీర్చడం తెలివిగల పని కాగలదా?

"ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో మనం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనవలసి రావడంలేదా? ముందుగా వాటిని పరిష్కరించుకొనడానికి యత్నించకుండా భాషాప్రయుక్త రాష్ట్ర విభజనను పోలిన స్వల్ప ...

హిందూస్తాన్ మజ్దూర్ సేవక సంఘం సమావేశం

ఆర్. ఎస్. ఎస్. కార్యక్రమాలు

1 వ పేజీ తరువాయి:

ఆసియా దోపిడికి స్వస్తి

స్వతంత్ర భారతావని లక్ష్యం ఇదేనంటూ పండిట్ నెహ్రూ ఉద్ఘాటన

విదేశ స్థావరాలు ఏనాటికైనా ఇండియాలో లీనం కాక తప్పదని హెచ్చరిక

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షతను, నేటి ఉదయం 8 గంటల 15 నిముషాలకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానాలపై విషయ నిర్ణయసభలో తిరిగి చర్చ ప్రారంభమైంది. కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ ఇండియాలో విదేశస్థావరాలనుగురించి వర్కింగ్ కమిటీ తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు అట్టే మంది సభ్యులు హాజరుకాలేదు. శ్రీ శంకరరావుదేవ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆచార్య జుగుల్‌కిశోర్ ...

... అవలంబించి అయినా సరే వారిని వంపివెయ్యడానికి గట్టిగా ప్రయత్నం చెయ్యవలసివున్నది."

మరొక విధమైన పరిష్కారం సుస్థిరమూ, శాశ్వతమూ, ప్రజాభీష్టానుగుణమూ కాజాలదు' అనే పదాలను తీర్మానంనుంచి ఎత్తివెయ్యాలని డాక్టర్ జెట్లీ ఒక సవరణ ప్రతిపాదించాడు. ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ఈ విదేశ స్థావరాలను ఇండియన్ యూనియన్‌లో లీనం చేసివెయ్యడం అత్యావశ్యకమనే విషయాన్ని నొక్కి ...

... రాజకీయంగా ఇండియాలో కలియక తప్పదు. ఇది పెద్ద సమస్యయే. ఇండియాలో ఎరొక విదేశ రాజ్యానికి స్థావరం వుండడం కల్ల. అందువేత ఈ విధానాన్నే ఇండియా అనుసరించక తప్పదు. అయితే ఈ విధానాన్ని అమలుజరపడంలో అంతర్జాతీయ పరిస్థితులను మనం గమనించడం అవసరం

ఈ సమస్యనుగురించి విదేశ ప్రభుత్వాలతో మనం వ్యవహరించవలసి వుంటుంది.

ఇండియా ప్రభుత్వమేమి, ప్రభుత్వంతో సన్నిహిత సంబంధం కలిగివున్న కాంగ్రెసుసంస్థయేమి ప్రభుత్వానికి అనువైన విధంగానే వ్యవహరించాలి. గాని, అందుకు విరుద్ధంగా వ్యవహరించరాదు. ప్రపంచమంతటా, ప్రత్యేకంగా ఆసియాలోను, ఇంపీరియలిజమ్‌కు, కలోనియలిజమ్‌కు పూర్తిగా స్వస్తిచెప్పాలని ఈ తీర్మానంలో సూత్రంలో వివరించబడినవి స్పష్టమైన సమస్యను గ్రహించవలెనని అననుకూలమైన ప్రసంగం ఎవికిరాదని వివరిస్తూ అయినప్పటికి ఇండియా స్వాతంత్ర్య రక్షణ దృష్ట్యా ప్రపంచంలోని ఏప్రాంతంలోనైనా, ప్రత్యేకంగా ఆసియాఖండంలో ఇంపీరియలిజమ్ మనుగడ మనకు అత్యంత ప్రమాదకరమని అన్నాడు.

"ఇప్పుడు మనంచేస్తున్నది మామూలుగా తీర్మానాన్ని ఆమోదించడమేకాదు. వేరు వాస్తవ పరిస్థితులను ఎదుర్కొంటున్నాము. ఈ సందర్భంలో కాంగ్రెస్ మనం అవలంబించవలసిన భావి కార్యక్రమాన్ని గురించి ఇప్పుడే ఇంక మార్పులు ...

దక్షిణ ఆఫ్రికా సమస్య

చర్చ సమాప్తి


డాక్టర్ పి. పిళ్లె

1 వ పేజీ తరువాయి

ప్రజా సేవకు కొన్ని నియతులు

ముఖ్య సవరణ

ప్రకటన



1 వ పేజీ తరువాయి

"మిత్రరాజ్యసమితి కాకపోతే, మరొక అంతర్జాతీయ సంస్థ వర్తమాన ప్రపంచానికి ముఖ్యావసరం" - పండిట్ నెహ్రూ

ఆస్ట్రేలియా, కెనడాలవంటి స్వల్ప జనసంఖ్యగల రాజ్యాలకు ఒక్కొక్క ఓటువుండగా 30 కోట్ల మంది ప్రజలుగల ఇండియాకుకూడా ఒక్కవోటే వుండడం సమంజసంగా లేదని, ఇండియాకు అధికతర ప్రాధాన్యమీయవలెనని సూచించాడు.

స్వతంత్ర ఆసియా రాజ్యాల ఫెడరేషన్ స్థాపించబడలేదని తాను ఆశిస్తున్నట్లు పండిట్ జవహార్ లాల్ నెహ్రూ అన్నారు.

ప్రపంచంలోని అన్ని దేశాలతోను సహకరించడం, ప్రపంచశాంతి సాధన కృషిలో మిత్రరాజ్య సమితికి సహాయం చేయడం, అన్ని దేశాలతోను స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు కల్గి వుండి...

అహింస: ప్రపంచానికి బోధించగల అర్హత మనకులేదని నెహ్రూ

గాంధీనగర్, డిసెంబర్ 18—

"ప్రస్తుత ప్రపంచ పరిస్థితులదృష్ట్యా, అహింసను గురించి ప్రసంగించడం సరికాదు. ప్రపంచానికి అహింసను బోధించగల అర్హత మనకు లేదు. కొన్నిమాసాల క్రితం మన హస్తాలు రక్తపంకిలమైనవి. పాకిస్థాన్ చేసిన తప్పిదాలవల్లనే ఇది సంభవించివుండవచ్చు. మనం తీసుకొన్న చర్య పూర్తిగా ధర్మసమ్మతమై వుండవచ్చు. అయినప్పటికీ రక్తస్రావం జరిగిన మాట నిజం. కాగా, ఈ పరిస్థితులలో అహింసా సిద్ధాంత నైతిక పాటవాన్ని గురించి ప్రపంచానికి మనమెలా బోధించగలం?" అని నేడు జయపూర్ కాంగ్రెసు మహాసభ విషయ నిర్ణయ సభలో ఇండియా విదేశాంగ విధానం ఆచరణయోగ్యమైనదిగా, ప్రస్తుత పరిస్థితులకు తగినట్టుగా వుండవలసిన ఆవశ్యకతను వివరిస్తూ పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

బెర్లిన్ నగరంలో కొత్త పేచీ

ఫ్రెంచి భాగంలోగల రష్యన్ రేడియో స్తంభాలను పడగొట్టినందుకు సోవియెట్ సేనాని అసమ్మతి

బెర్లిన్, డిసెంబర్ 17—

తూర్పు బెర్లిన్‌లోని రష్యన్ రేడియో బ్రాడ్‌కాస్టులను ఆకాశంలోకి ప్రసారం చేసే స్తంభాలు ఫ్రెంచివారి స్వాధీనంలోగల భాగంలో నున్నందున వాటిని ఫ్రెంచి అధికారులు నిన్న పడగొట్టగా, రష్యన్ సైన్యాధ్యక్షుడు కోటికోవ్ స్వయంగా ఫ్రెంచి అధికారులకు అసమ్మతి తెల్పాడు. రష్యన్ అసమ్మతిని నేడు ఫ్రెంచి అధికారులు పరిశీలిస్తున్నారు.

ఫ్రెంచివారి చర్యకు తీవ్రంగా ప్రతిక్రియ జరపవలసిందని రష్యన్ అధికారులకు మాస్కోనుంచి ఉత్తరువు వచ్చినట్లు రష్యన్ సైనిక వర్గాలకు సన్నిహితులైన వర్గాలు అంటున్నారు. ఈ వార్త ఇంతవరకు ధ్రువపడలేదు.

రష్యన్ సైన్యాధ్యక్షుడు ఫ్రెంచి కమాండర్ జనరల్ జీన్ గానెవల్‌ను కలుసుకొని స్వయంగా అసమ్మతి తెల్పాడు. రష్యన్ రేడియోకు చెంది...

...తున్నారు. అప్పటినుంచి దానిని రాకుమాత్రమే ఉపయోగిస్తున్నారు.

బ్రిటన్‌పై ఇజ్రాయల్ ఆరోపణ

పాలస్తీనా ఆరబ్ సైన్యాలకు అగ్నిపిశాల సహాయం...

టెల్ అవీవ్, డిసెంబర్ 12—

మధ్య ప్రాచ్యంలోని ఆరబ్ రాజ్యాలకు బ్రిటన్ బాంబులను పంపుచున్నదని, ఇవి ఆవిటో బ్రిటన్‌కు ... యిచ్చెనవని ఒక ఇజ్రాయల్ ప్రతినిధి ఆరోపించాడు.

రహస్య ఏర్పాటులోని విమానాలద్వారా బ్రిటిష్ వారు యూదు స్థావరాలను ఫొటో తీసి ఆరబ్‌లకు సమాచారాలు తెల్పుతున్నారనికూడా ఈ ప్రతినిధి ఆరోపించాడు.

బ్రిటన్ ఈ విధంగా చేస్తున్న చర్యలు మధ్య ప్రాచ్యంలో అగ్నికి ఆజ్యం పోసినట్టుగా వున్నదనికూడా ఇతడు హెచ్చరించాడు.

పాలస్తీనాపట్ల ఇరాక్ వైఖరి

ట్రాన్స్‌జోర్డాన్ సమస్యకలితంగా మార్పురాలేదని ప్రభుత్వప్రకటన

బాగ్దాద్, డిసెంబరు 15—

అబ్దుల్లా రాజును ఆరబ్ పాలస్తీనాకు కూడా రాజుగా ప్రకటించడానికి ట్రాన్స్ జోరాన్ నిశ్చయించినప్పటికి పాలస్తీనా విషయంలో ఇరాక్ అవలంబిస్తున్న వైఖరిలో ఎట్టి మార్పు రాలేదని నేడు ఇరాక్ ప్రభుత్వం ప్రకటించింది.

...రాష్ట్రం మొత్తానికి మద్యనిషేధం వర్తింపచేయబడుతుందని బొంబాయి మంత్రి శ్రీ యస్. యం. పాటిల్ ప్రకటించినట్లు బొంబాయి వార్త.

* * *

అమృతసర్‌కు శ్రీనగర్‌కు మధ్య ప్రభుత్వం బస్సు సర్వీసును నడపదలచినదని తూర్పు పంజాబ్ ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవా అమృతసర్‌లో ప్రకటించినట్లు జలంధర్ వార్త.

గవర్నర్ జనరల్ జీతం

ఆదాయపుపన్ను మినహాయింపులేకుండా నెలకు అయిదువేల అయిదువందల రూపాయలకు తగ్గించబడిందని పండిట్ నెహ్రూ ప్రకటన

గాంధీనగర్, డిసెంబర్ 18—

పండిట్ నెహ్రూ నేటి సాయంకాలం గాంధీనగర్‌లో జరిగిన కాంగ్రెస్ విషయ నిర్ణయ సమావేశంలో మాట్లాడుతూ, ఇండియా గవర్నర్-జనరల్ జీతము నెలకు రు. 5,500 వుండాలని కేంద్ర మంత్రివర్గం మొన్ననే నిర్ణయించిందని ప్రకటించాడు.

కాంగ్రెస్ లక్ష్యాలకు సంబంధించిన వివరాలతో వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాన్ని గురించి చర్చ జరిగినప్పుడు శ్రీ చోయిత్‌రాంగిద్వానీ గవర్నమెంటు భవనం, గవర్నర్-జనరల్ జీతాన్ని గురించి ఒక సవరణను ప్రతిపాదించాడు...

...భాగాన్ని ఇతర పనులకు వినియోగించుకోవాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. కొన్ని గదులలో మంత్రివర్గ కార్యాలయంవుంటుంది. మిగిలిన గదులలో ప్రభుత్వ అతిథులు, ప్రతినిధుల బసకు ఏర్పాట్లు జరుగుతవి. గవర్నమెంటు భవనంలోని...

ప్రభుత్వ భవనం

గవర్నర్-జనరల్ జీతం

'స్వతంత్రంగావున్న దేశం ఒక్కటైనా కలదా?'

గాంధీజి చూపిన మార్గం

పండిట్ నెహ్రూ సమాధానం

ధార్ కమిటీ నివేదికపై ఆంధ్ర ప్రజానీకం ఆగ్రహం

"విభజించి పరిపాలించే సూత్రాన్ని నేటికైనా ప్రభుత్వం విడనాడ్డం వాంఛనీయం కాదా?" అని ఆంధ్ర మహాసభ కార్యదర్శి ప్రశ్న

గుంటూరు, డిశెంబర్ 15—

ఆంధ్రమహాసభ ప్రధానకార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారు ధార్‌కమిటీ నివేదికపై దిగువ ప్రకటన చేస్తున్నారు:

"ధార్ కమిటీనివేదిక ప్రచురింపబడింది. ఈ కమిటీని నియమించినప్పుడే అనేకమంది భయ సందేహాలను తెలియచేశారు. ఈ కమిటీ ఏ యే అంశాలను పరిశీలించవలసివున్నదో, ఆ అంశాల పట్ల, కమిటీ సభ్యులుగా నియమింపబడ్డ వ్యక్తుల నియామకంపట్ల ఇదివరకే పలువురుఅసంతృప్తిని ప్రకటించారు. అయినప్పటికి ఆంధ్ర మహాసభ ఆదిలోనే విమర్శించి కమిటీని బహిష్కరించలేదు. సమస్యను స్థాలీపులాకన్యాయంగాపరిశీలించిన వారుకూడా న్యాయాన్ని కాదనలేరన్న ఆశతో ఆంధ్ర మహాసభ కమిటీలో సహకరించి ఆంధ్ర రాష్ట్రనిర్మాణానికి సంబంధించిన సమస్యలనుగురించి సాక్ష్యం చెప్పింది. కాని, కమిటీవారు ఏకగ్రీవంగా భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణానికి ప్రతికూలంగా నివేదికను తయారుచేశారు. ఇది మనకు ఆశ్చర్యం, విచారం కలిగిస్తున్న విషయమే.

"అసలు రాష్ట్రనిర్మాణం కావాలని కోరడంలోగల అభిప్రాయాలను కమిటీవారు అర్థం చేసుకున్నారా అని మా సందేహం. కమిటీవారు భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణసూత్రానికి అనుకూలమైన వాదంలోని అంశాలను ఏకరువు పెడుతూ రాష్ట్రనిర్మాణవాంఛలోని ముఖ్యమైన విషయాన్ని గమనించలేదనో, గమనించినా లక్ష్యం చెయ్యలేదనో అనుకోవలసి వస్తున్నది. పరిపాలన స్వభాషలో జరగడంచేత ప్రజలు వ్యవహారాలన్నిటినీ స్వయంగా, సమగ్రంగా అర్థంచేసుకోడానికి, శ్రద్ధాసక్తులతో ప్రభుత్వంతో సహకరించడానికి వీలవుతుంది కనుక, భాషాప్రయుక్తంగా రాష్ట్రనిర్మాణం జరిగినప్పుడు నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్ల గలదని కమిటీవారికి సాక్ష్యం నివేదించిన ప్రతినాయకుడు స్పష్టంగా చెప్పాడు. భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణానికి అనుకూలమైన వాదంలోని అంశాలను ఏకరువుపెట్టడంలోనే కమిటీవారి స్వభావం స్పష్టంగా తెలుస్తున్నది. కమిటీవారి నివేదిక అహంభావపూరితుడైన తెలివిగల న్యాయవాది వాదం చేస్తున్నట్టున్నది. భారత ప్రధాని, ఉపప్రధాని మున్నగువారు యిటీవల పలికిన పలుకులను దృష్టిలో పెట్టుకుని కమిటీవారు వ్యవహరించినట్లు తోస్తున్నది. ఈ నాయకులకు మనదేశాన్ని ప్రజాస్వామికరాజ్యంగా పరిఢవిల్ల చెయ్యాలన్న ఆలోచనకంటె ఏదో గొప్పస్థితికి తీసుకుపోవాలన్న చింత ఎక్కువవున్నట్టు తోస్తుంది.

"కొంతకాలానికి రాష్ట్రాలను భాషాప్రయుక్తంగాగాక, పరిపాలన సౌకర్యం దృష్ట్యా మార్పు చెయ్యదగునని కమిటీవారు చేసినసూచన హాస్యాస్పదంగానే కనబడవచ్చు. కాని, దానిలో ప్రజలను విభజించి పరిపాలించ గోరువారి చిత్తవృత్తి ప్రతిఫలిస్తున్నది.

"రాజ్యాంగ పరిషత్తువారు ధార్‌కమిటీ నివేదికను బుట్టదాఖలుచేసి సత్వరమే భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణానికి పూనుకోగలరని ఆశిస్తున్నాను. ప్రపంచచరిత్రలో రాజకీయ సమస్యాపరిష్కారం రిటైర్డ్ ప్రభుత్వోద్యోగులు అధిక సంఖ్యాకులుగాగల కమిటీ నిర్ణయానికి విడిచిపెట్టబడలేదు. అశేష ప్రజానీకం ఆశయాలు ఒక నివేదిక పేరుతో యింతవరకు ఎన్నడూ తృణీకరింపబడలేదు.

"గుంటూరులో జరిగిన ఆంధ్ర మహాసభ సమావేశంలో అవసరమైతే ఆంధ్రులు సత్యాగ్రహం చెయ్యడానికి సంసిద్ధులుకావాలని కోరుతూ చేసిన తీర్మానాన్ని జ్ఞాపకంచేస్తున్నాను. అనివార్యమైతే సత్యాగ్రహం చెయ్యడం నిమిత్తం యిప్పటినుంచే వాలంటీర్లను చేర్పించడానికి కృషిచేద్దాము. రాజ్యాంగ పరిషత్తువారు కమిటీ నివేదికను ఆమోదించేపక్షంలో ఆంధ్రులు ఆత్మగౌరవంతో తమ ఆశయాన్ని నెరవేర్చుకోడంకోసం, తమ ప్రియతమమైన ఆంధ్రరాష్ట్రంకోసం ఎన్నికష్టాలు పడడానికైనా వెనుదీయరని రుజువు చెయ్యాలి. మనప్రయత్నంలో మనం ఉంటూ రాజ్యాంగ పరిషత్తు నిర్ణయానికి వేచివుండడం మంచిది."

బాదేపల్లిగూడెం పౌరుల విజ్ఞప్తి

బాదేపల్లిగూడెం, డిశెంబర్ 16—

జిల్లా భాషా ప్రయుక్త రాష్ట్ర సమితి, పట్టణ ఆంధ్ర సభల సంయుక్త యాజమాన్యాన, శ్రీ కోడే దానన్నగారి అధ్యక్షతను యిక్కడ జరిగిన బహిరంగసభలో ధార్‌కమిటీవారి నివేదిక తీవ్రంగా విమర్శింపబడింది. కమిటీ నివేదిక, క్రమ విరుద్ధమైనది కావున దానికి బుట్టదాఖలు చెయ్యవలసిందని రాజ్యాంగ పరిషత్తు సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ తీర్మానంచేశారు. ధార్‌కమిటీ నివేదిక ఆంధ్రమహాజనులలో ఎట్టిసంచలనం కలిగించినదీ కేంద్రప్రభుత్వానికి తెలియజెయ్య వలసిందని రాజ్యాంగ పరిషత్తు ఆంధ్ర సభ్యులను కోరుతూ కేంద్ర ప్రభుత్వం నివేదికను త్రోసిపుచ్చని పక్షంలో వారు తమ సభ్యత్వానికి రాజీనామా యివ్వవలసిందని కోరుతూ తీర్మానంచేశారు. ఆంధ్ర మహాసభ వారిని, భాషా ప్రయుక్త రాష్ట్ర సమితి వారిని ఇతర ప్రజా సంస్థల నాయకులను రాష్ట్రపతివద్దకు, ఇండియా ప్రధానివద్దకు, రాయబారం వెళ్లి స్వయంగా మాట్లాడవలసిందని కోరారు. ఆంధ్ర మహాసభ, భాషా ప్రయుక్త రాష్ట్ర సమితి అత్యవసర కార్యవర్గ సమావేశం జరిపి, ప్రజల కర్తవ్యాన్ని నిర్ణయించడానికి మరొక తీర్మానం చేశారు.

రాష్ట్రపతికి చోడవరం పౌరుల విజ్ఞప్తి

చోడవరం, డిశెంబర్ 16—

చోడవరం గ్రామస్థులు నిన్న సమావేశమై దిగువ తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. వీటిని జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షునికి పంపారు. ఈ తీర్మానాల నకళ్లు ఇండియా ప్రధానికి, ఉపప్రధానికి, ఆచార్య రంగాగారికి, ఆంధ్ర కేసరికి, శ్రీ బులుసు సాంబమూర్తిగారికి కూడా పంపబడినవి:-

గాంధీ జాతీయ స్మారకనిధికి యిప్పటికి కొద్ది మొత్తమే వసూలు అయినందుకు విచారాన్ని తెలియజేస్తూ నిధిని వసూలుచెయ్యడానికి 1949 వ సంవత్సరం జూన్ 30 వ తేదీవరకు గడువును పొడిగించవలసిందని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. నిధి పరిమితిని ఎక్కువచెయ్యాలనీ; సొమ్ము వసూలు చెయ్యడానికి తగు శ్రద్ధవహించవలసిందిగా కేంద్ర, రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలకు, కాంగ్రెస్ సంఘాలకు, ఇతరసంస్థలకు ప్రజానీకానికి హెచ్చరిక చెయ్యవలసిందనీ వారు రాష్ట్రపతిని కోరారు.

ధార్ కమిటీవారి నివేదిక కాంగ్రెస్ మూల సిద్ధాంతాలకు విరుద్ధంగాను, ఆశాభంగకరంగాను తిలక్, గాంధీ, బిసెంట్, అరవిందుడు మున్నగు భారతజాతి నిర్మాతల అభిప్రాయాలకు ప్రతికూలంగాను ఉన్నందున వారుచేసిన సిఫార్సులను భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణానికి విరుద్ధంగా ఉన్నంతవరకు తిరస్కరించవలసిందిగా కాంగ్రెస్ నాయకులకు, రాజ్యాంగ పరిషత్తు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సత్వరమే చర్య తీసుకోవలసిందిగా వారు అర్థించారు.

నేపాల్ ప్రజలకు ప్రజాస్వామ్య స్వాతంత్ర్యం

ఎ. ఐ. సి. సి.కి నేపాల్ రాయబారుల మెమోరాండం

పాట్నా, డిశెంబర్ 17—

నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ ధిల్లీ రామన్ రిజిమి నాయకత్వంకింద నేపాల్ జాతీయ కాంగ్రెస్ తరఫున ముగ్గురు రాయబారులు జయపూర్‌కు వెళ్ళారు. ప్రజాస్వామ్య స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న నేపాళీ ప్రజలపట్ల సానుభూతి వహించి, వారికి తోడ్పడవలసిందని అలిండియా కాంగ్రెస్ కమిటీకి విజ్ఞప్తిచేస్తూ, ఈ రాయబారులు ఒక మెమోరాండమును అలిండియా కాంగ్రెస్ కమిటీకి సమర్పించనున్నారు.

నేపాల్‌లో ఉన్నతపదవులు ప్రభుత్వోద్యోగాలు అన్నీ ఒకే ఒక కుటుంబానికి చెందిన వ్యక్తుల నలభైమందికి కైవసమైవున్నవనీ, వారందరూ స్వక్షేమమే చూచుకుంటూ నేపాల్ ప్రజల క్షేమానికి వ్యతిరేకంగా నడుచుకుంటున్నారనీ, వారు 1947 లగాయతు పరిపాలకుని వట్టి కీలుబొమ్మగా చేసి ఆడిస్తున్నారనీ ఈ మెమోరాండం సూచిస్తున్నది.

గత పంచసంవత్సరాలలో నేపాల్ ప్రజలను అధికారులు స్వప్రయోజనం కోసం నిండుకుంటున్నారని, నేపాల్ ప్రజలకు అతిప్రధానమైన పౌర స్వత్వాలు కూడా లేకుండా పోయినవని ఈ మెమోరాండంలో సూచింపబడివున్నది.

దొంగ నాణెములు వస్తున్నవి జాగ్రత్త!

ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖకార్యాలయం హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశెంబర్ 16—

ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ మంత్రివర్గ కార్యాలయంవారు ఈ క్రింది ప్రకటన చేశారు: "ఒక వైపున, జాతీయ పతాకాలు, ఇండియా చిత్రపటం, మరొకవైపున "జైహింద్", లేక "ఆజాద్ హింద్" అను అక్షరాలు ముద్రవేయబడిన దొంగ నాణెములతో ప్రజలెవ్వరూ వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నాము. ఇట్టి దొంగనాణెములు ఇండియాలో పవిధప్రదేశాలలో ప్రస్తుతం కనిపిస్తున్నందున, అమాయకులు వాటికి స్వీకరించి మోసపోతారు గనుక, ఈ విషయమై హెచ్చరించవలసివచ్చింది.

"ఇండియన్ పీనల్‌కోడులో 231 మొదలు 243 వరకుగల సెక్షన్లప్రకారం దొంగనాణెముల ఉత్పత్తి, వాటిని దగ్గరవుంచుకోడం, ట్రాన్స్‌ఫర్ చేయుడం అన్నీ నేరాలుగా పరిగణింపబడుతాయి. ఇట్టి నేరాలు చేసినవారికి తీవ్రంగా శిక్ష, జరిమానా విధించబడుతుంది.

"దొంగనోట్ల ఫోటోల తయారీ, వాటిని దగ్గర వుంచుకోడం, వాటిని ట్రాన్స్‌ఫర్ చేయడం ఉపయోగం ఇండియన్ పీనల్ కోడ్డుకింద శిక్షార్హమౌతుందని ఇండియా ప్రభుత్వంవారు నవంబర్ 15 వ తేదీని ప్రకటించివున్నారు."

ఆర్.ఎస్.ఎస్. ఉద్యమం

పాల్గొనే ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణ చర్య

యు. పి. ప్రభుత్వ నిర్ణయం

లక్నో, డిశెంబర్ 16—

యు. పి. లో ఆర్. ఎస్. ఎస్. ఉద్యమంలో పాల్గొనే ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణ చర్య తీసుకోడానికి యు. పి ప్రభుత్వంవారు నిశ్చయించుకున్నారు.

ప్రభుత్వ-కార్యాలయాలఎదుట ఆర్.ఎస్.ఎస్. ప్రదర్శనలు జరిగే పక్షంలో, వాటిని చూడడానికి ప్రభుత్వోద్యోగులు చేరకూడదనీ, అలాచేస్తే, ఆర్. ఎస్. ఎస్. పట్ల సానుభూతిని కనపరిచినట్లే ఔతుందని, అందువ వారిపై డిపార్టుమెంట్ల ద్వారా చర్య తీసుకోబడుతుందనికూడా ప్రభుత్వంవారు ప్రభుత్వోద్యోగులకు సూచించారు.

ఉత్తరాదిని అరెస్టులు

నవసారీలో ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం సందర్భంలో 18 మంది అరెస్టు చేయబడినారు.

జబ్బల్పూర్‌లో గురువారం అరెస్టు చేయబడిన 47 మంది ఆర్. ఎస్. ఎస్. వాలంటీర్లకు మూడు నెలలు కఠినశిక్ష, ఒక్కొక్కరికి 50 జరిమానా, జరిమానా చెల్లించనిచో మరి రెండు వారాలు శిక్ష విధించబడినది. 16 సంవత్సరాలలోపు వయసుగల ఆరుగురు బాలురను హెచ్చరించి వదలిపెట్టారు.

షోలాపూర్‌లో 18 మంది వాలంటీర్లకు ఆరు నెలలు కఠినశిక్ష, ఒకొక్కరికి రు 200 జరిమానా విధించబడినది.

కాన్పూర్‌లో 11 మంది ఆర్. ఎస్. ఎస్. వాలంటీర్లను, నాగపూరులో పదిమంది ప్రముఖ ఆర్. ఎస్. ఎస్. నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఆదేరీతిగా పోలీసులు గురువారంనాడు అందాలాలో పదిమందిని, కాశీలో పదిమందిని అరెస్టు చేశారు.

అమరావతి జిల్లాలో చందూర్ బాలూబాలో ఇప్పటికి దాదాపు 450 మంది అరెస్టు చేయబడినారు. సి. పి. బేరార్‌లో ఈ ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం సందర్భంలో దాదాపు 2,500 మంది అరెస్టు చేయబడినారు.

బాపట్ల, డిశెంబర్ 14—

పోలీసు సబ్‌ఇన్స్‌పెక్టర్ మిస్టర్ సి. హెచ్. బాపట్ల నిన్న శిరుమూర్తి సత్యనారాయణ అనే అతనిని ఆర్. యస్. యస్. తో సంబంధం పెట్టుకున్న నేరానికి అరెస్టుచేసి సబ్‌జైలులో ఉంచారు.

3 వ పేజీ తరువాయి

ఇండియా విదేశాంగ విధానం

లేదు. నాకు దేన్ని చూచినా భయంలేదు. ఆత్మదౌర్బల్యాన్ని చూచి మాత్రమే మనం భయపడాలి. కాంగ్రెసువాదులు కాని వారి మానసిక దౌర్బల్యం కూడా కాదని. కాంగ్రెస్‌వాదుల మానసిక దౌర్బల్యం సంగతిని గురించే నేను భయపడుతున్నాను.

"ఇండియావల్ల నాకు అమిత విశ్వాసం వున్నది. అది మహత్తరమైన దేశం. దానిలో నివసిస్తున్నవారందరు మహనీయులే ఈ విశ్వాసంతోనె మనం వ్యవహరిస్తే ప్రపంచంలో ఏ శక్తి మన అభ్యుదయాన్ని ఆటకట్టజాలదు.

"నేడు జరుగున్న విషయాలను మాత్రమే గాక, భవిష్యత్తును గురించికూడా నేను ఆలోచిస్తూ వుంటాను. ఇండియా అనన్యసామాన్య ప్రాభవ ప్రతిపత్తులను పొందడం తథ్యమని నాకు తెలుసు అది అభ్యున్నతి పొందడం. అందులోను శరవేగంతో అభ్యున్నతి పొందడం ముమ్మాటికి తథ్యం. ఆసియా ఖండానికి ప్రధాన కేంద్రం కాగల స్థానాన్ని ప్రకృతి మనకు ప్రసాదించింది ఏ దృష్టితో చూచినా ఆసియా నాయకత్వం ఇండియాదే నన్న విషయం మరింత ధృవపడుతుంది.

"అయితే, ఇంతటి అభ్యున్నతి పొందడానికి, ఇంతటి ఉత్కృష్ట స్థానాన్ని అలంకరించడానికి సంకుచితత్వాన్ని మనం పూర్తిగా విడనాడాలి. రాష్ట్రాలమధ్య విభేదాలు, జిల్లాలమధ్య విభేదాలు పూర్తిగా మటుమాయం కావాలి.

ఆసియా సమాఖ్య

"మన విధ్యుక్త ధర్మాన్ని మనం సక్రమంగా నిర్వహించిననాడు, త్వరలోనే ఆసియా దేశాల సమాఖ్య అవతరణ తథ్యం. ఈ సమాఖ్యలో అన్ని దేశాలు స్వతంత్రంగా దోపిడికి అవకాశమివ్వకుండా వుండగలవు.

"కామన్‌వెల్త్‌తో భావి సంబంధబాంధవ్యాలను గురించి ఇండియా నిర్ణయించుకోవాలి. ఆసంబంధం ఇండియా రిపబ్లిక్ అయినతర్వాత మార్చుకొనవలసివుంటుంది. అయినా, ఏదో ఒకవిధమైన సంబంధబాంధవ్యాలు తప్పవు. అది ఎలాంటిదనేదే ఇప్పటిప్రశ్న. కామన్‌వెల్త్‌తో సంబంధ బాంధవ్యాలు వుండాలని ఇదివరకే చెప్పాను. బ్రిటన్‌తో మనకు రాజకీయ సంబంధాలు తుదముట్టినవి. కాని మరొకవిధమైన సంబంధం వుండగలదు. మనం కామన్‌వెల్త్‌తో వుండాలా, వద్దా అనే ప్రశ్నను నిర్ణయించవలసింది రాజ్యాంగ పరిషత్తు. ఆ ప్రశ్న ఎలా వున్నా మనం ఏదేశంతోనూ శత్రుత్వం వహించకూడదనడం తథ్యం. మనం అందరి మైత్రిని కోరుతాము. సైనిక, ఆర్థిక సంబంధం లేకపోయినా ఏదోఒకవిధమైన సంబంధం కామన్‌వెల్తుతో మనకు వుండాలి.

నేటి బ్రిటన్ పరిస్థితి

తర్వాత పండిట్ నెహ్రూ బ్రిటన్ పరిస్థితిని ప్రస్తావించి ఇలా అన్నారు:

"బ్రిటన్ నేడు సామ్రాజ్యవాద రాజ్యంగాలేదు. వుండజాలదు కూడాను. బ్రిటన్ నేడు వివిధ క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్నది. మనస్థితి కంటె కూడా దాని స్థితి మరింత అధ్వాన్నం. అయినా, బ్రిటన్, బ్రిటిష్ ప్రజలు ఈక్లిష్ట పరిస్థితినుంచి గట్టెక్కడానికి ఎంతో ధైర్యసాహసాలను ప్రదర్శించారు. అక్కడి ఆహార దుస్థితిని వారు గొప్పజాతికి తగిన సహనభావంతో ఎదుర్కొంటున్నారు; అక్కడ ఆహార సామగ్రి కొరవడివున్నది. ధనికులుగూడా తగు ఆహార పదార్థాలు లభించక బాధపడుతున్నారు."

మిత్రరాజ్యసమితితో సంబంధం

మిత్రరాజ్యసమితితో ఇండియా సంబంధబాంధవ్యాలమగురించి ప్రస్తావించి నెహ్రూ ఇలా అన్నాడు:— "ప్రపంచ శాంతిభద్రతల సంస్థాపన కోసం అలాటి సంస్థ ప్రపంచానికి చాలా అవసరం. మిత్రరాజ్యసమితి ఏవైనా పొరపాట్లు జరిపితే, దానిని ఎదిరించి సరిదిద్దవలసిన బాధ్యత ఆ సమితి సభ్యులది. కాశ్మీర్, హైదరాబాద్, ఇండొనేసియా సమస్యల విషయంలో మిత్రరాజ్యసమితి అవకతవకలు చేస్తున్నదనే ఫిర్యాదుకలదు. ఆ సంగతి నాకు తెలుసు. ఈ సందర్భంలో ప్రజాభిప్రాయం కూడా నాకు తెలియక పోలేదు. కాని, యింతమాత్రాన మనం మిత్రరాజ్యసమితినుంచి వైదొలగడం న్యాయమా? ఈ ప్రపంచానికి అలాంటి సంస్థ కావాలి. ఇంతకు ముందు నానాజాతిసమితి వుండేది. దాని స్థానంలో నేడీ సంస్థ వెలిసింది. మన కిలాంటి సంస్థ కావాలి.

"ప్రపంచ ప్రణాళికతో మనం ఏకీభవిస్తున్నట్టు మన ఎదుటనున్న తీర్మానంలో సూచించబడ్డది కదా? ఆధునిక కాలానికి అవసరమైన ప్రజాస్వామిక సత్వాలన్నిటినీ ఉద్ఘాటించే ఈ ప్రపంచ ప్రణాళికలో లోపం ఏమిటో తెలుపండి? ఎన్నిలోపాలున్నా, ప్రపంచ శాంతిభద్రతలకు పాటుపడగలసంస్థ మిత్రరాజ్యసమితి కంటే మరొకటిలేదు. మిత్రరాజ్యసమితి, దురదృష్టవశాత్తు తన విధులను నిర్వహించకపోతే దాని స్థానంలో మరొకసంస్థ నెలకొల్పవలసివుంటుంది. అది పెడదారితొక్కితే మనం ప్రతిఘటిస్తాం. దానినుంచి వైదొలగే ప్రశ్నేలేదు."

మన తటస్థవైఖరి

ఇండియా విదేశాలతో సైనిక సంబంధం పెట్టుకొని ప్రతికూలవర్గాలతో చేతులు కలపదని పునరుద్ఘాటనచేస్తూ నెహ్రూ యింకా ఇలా అన్నాడు:-

"ఇలాంటి ముఠాలకు మనం వెలిగానే వుంటాము. మన విధానాలను నిర్ణయించడానికి; సంపూర్ణంగా స్వతంత్రులం.

"కామన్‌వెల్తుతోను, తక్కిన విదేశాలతోను భావి సంబంధ బాంధవ్యాలను నిర్ణయించుకొనే ముందు, ఆ సంబంధబాంధవ్యాలవల్ల ఇండియాకు లాభమా, నష్టమా అన్న సంగతిని మనం ఆలోచించాలి. ఇండియా అధినివేశ రాజ్యమైన మిత్రరాజ్యసమితి చర్చలలో పాల్గొని తన తటస్థవైఖరి ద్వారా ఇతరుల మన్ననలను పొందింది. మిత్రరాజ్యసమితి చర్చిస్తున్న సమస్యల విషయమై మనం ఇతరుల పలుకుబడికి లొంగకనే స్వతంత్రంగా నిర్ణయాలు జరుపుకుంటున్నాము. ఇప్పుడే ఇతరులు మనను లొంగదీసుకో లేకున్నారుకదా. మనదేశం రిపబ్లిక్ అయినతర్వాత అది సాధ్యమా?

ఇండియా తక్కిన దేశాలకు వెలిగావుండక వాటితో మైత్రితోమెలగుతుందనీ, మనం ఏ రాజ్యపు ఆదుపాజ్ఞలలోనూ వుండమనీ, ఇష్టం లేనప్పుడు ఒక క్షణంలో తెగతెంపులు చేసుకోవచ్చునని నెహ్రూ అన్నాడు.

విదేశాంగ విధానాన్ని గురించి ఇప్పుడు ప్రతిపాదించిన తీర్మానం, చిరకాలం నుంచి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాన్ని అనుసరించేవుందని, ఇండియా రిపబ్లిక్ అయిననాడే మన లక్ష్యాలన్ని సంపూర్ణంగా సిద్ధించగలవని అన్నాడు.

విదేశాలలో ఇండియా రాయబారులు

విదేశాలలో వున్న ఇండియా రాయబారులు చిరకాలానుభవం కల ఇతరదేశ రాయబారులవలె ప్రశంసా పాత్రులౌతున్నారని, విదేశాలలో వున్న రాయబారులను, వారి చర్యలను విమర్శిస్తూ పత్రికలు జరిపిన విమర్శనలు నిరాధారమైనవని, ఇవి కేవలం "తుంటరి వ్రాతలని, ఈలాటి సత్యదూర వార్తలను ప్రకటించడం భారతీయ పత్రికా రచనకు తలవంపులు కలిగిస్తున్నవని ఆయన అన్నాడు.

ప్రధాన మంత్రి ప్రసంగం తర్వాత విదేశాంగ విధాన తీర్మానం ఆమోదించబడింది. ఐదుగురు సభ్యులు మాత్రం ప్రతికూలంగా వోటు చేశారు.

ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్ ఉద్యోగ నిబంధనలు

మద్రాస్, డిశెంబర్ 16—

ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయులు కాంట్రాక్టు పద్ధతిపై పని చేయడానికి తిరిగి అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పద్ధతి ప్రకారం ఉపాధ్యాయులు, మేనేజిమెంటువారు పరస్పరం కొన్ని షరతులు విధించుకుంటారు. సెకండరీ స్కూల్ ఉపాధ్యాయులకు యిప్పుడీ సౌకర్యం వున్నది.

పై విషయాలను నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేసి, వాటి కనుగుణంగా త్వరలో తగు ఉత్తరువులు జారీ చేయబడగలవని విద్యా శాఖా మంత్రి శ్రీ టి. ఎస్. అవినాశలింగం చెట్టియార్ వెల్లడించారు.

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ విదియ శనివారం డిశెంబర్ 18-వ తేదీ

విదియ పగలు 14-29 గంటలవరకు
పునర్వసు నక్షత్రం రాత్రి 9-54 గంటలవరకు
వర్జ్యం: ప॥ 10-41 నుంచి 12-11 గంటలవరకు
తిరిగి తెల్లవారి 5-30 నుంచి
శనివారం ఉదయం 8-1 గంటలవరకు

బజారు ధరలు

నవరసు రేటు

మద్రాసు, డిశెంబర్ 17—

అమ్మకం వన్ను	రు. అ. పై.
సవరం బిల్లరధర	74 12.0
పొల్లా బంగారం	113 8.0
మూసా బంగారం	111. 8.0
వెండి వందతులాలు	173. 0.0
వెండి తులం	1-13-0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, డిశెంబర్ 16—

నేటి ఓపెనింగు	32.05
నేటి క్లోజింగు	32.09

రేడియో ప్రోగ్రాములు [ఆదివారం, డిశెంబర్ 19]

విజయవాడ

357-1 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు సుప్రభాతం, (రికార్డులు) 7-10 తెలుగులో వార్తలు, 7-20 గాత్రపాట: ఎం.వి. నాగరాజు, 7-30 నవ్వుపువ్వులు, 8-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 వాద్యత్రయి, 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 గాత్రపాట: టి. లక్ష్మీనారాయణశాస్త్రి 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి (రికార్డులు) 6-30 గ్రామస్తుల కార్యక్రమం, (మద్రాస్‌నుంచి రిలే), 7-15 తెలుగులో వార్తలు, 7-30 గానసుధ: (రికార్డులు), 7-45 గాత్రపాట: టి. లక్ష్మీనారాయణశాస్త్రి, 8 గంటలకు గ్రాతపాట: డొక్కా శ్రీ రామమూర్తి, 9-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 గాత్రపాట: ఎం. వి. నాగరాజు, 9-30 ఛాయావని (రికార్డులు), 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో: ఉదయం 7-10 ఎస్. సి. వసంతకోకిలం, (రికార్డులు,) మధ్యాహ్నం 1-0 గంటలకు రేడియో ఆర్కెస్ట్రా 1-10 శ్రోతలు కోరిన రికార్డులు, 2-5 వీణ, (విలయ విద్యాంసులు). 2-15 ఆట విడుపు. 3-0 గంటలకు ఫిడేలు: ఎన్ రాజం, సాయంత్రం 5-30 గాత్రపాట: వై. ఎన్. శ్రీనివాసమూర్తి, 6-20 గాత్రపాట; ఎన్ సరోజిని, 6-45 గాత్రపాట: ఎ. శ్రీనివాసరాఘవన్, 7-45 గాత్రపాట: కె. వి. జయ, కె. వి. అఖిల 8-30 గాత్రపాట: ఎస్. అనంతరామఅయ్యర్.

41-32 మీటర్లలో: ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 ఎస్. జి. కిట్టప్ప, (రికార్డులు).

31-28 మీటర్లలో: మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60-98 మీటర్లలో: సాయంత్రం 6-30 గ్రామస్తుల కార్యక్రమం. 7-15 తెలుగులో వార్తలు, 7-30 వాచని, 9-30 ఓంకారనాథ్ టాగూర్, (రికార్డులు). 8-40 గాత్రపాట: ఎం. ఎస్. ముత్తుకృష్ణన్.

పలమనేరు

పలమనేరులో క్రొత్తపేటకు, పాతపేట మధ్య పూర్వీకులు ప్రతిష్ఠపరచిన శ్రీ తిరు గంగమహాదేవి వగైరాల దేవస్థానమునకు పూర్వ ధర్మకర్తలు అనాదరణచేసినందున, 21-5- తేదిన నూతనముగా గంగమహాదేవి దేవస్థాన ట్రస్టీకమిటీని ఏర్పాటుచేసి యీక్రింద కనుపరచిన వారు యీక్రింద కనుపరచిన పదవులలోనుండి పనులు జరుపుచున్నారు. అందరున్ను చందా మూలముగా ద్రవ్య సహాయము చేయకోరుచున్నాము. కావలసిన వివరములకు, దేవస్థానమునకు సంబంధపడిన వివరములకు ట్రస్టి ప్రెసిడెంటువారికి అర్జీలు దాఖలుచేసుకోవచ్చును. పి. ఆర్. వరదరాజ పిళ్లెగారు, ప్రెసిడెంటు. ఎస్. చెంగల్రాయనాయుడు, వైస్ ప్రెసిడెంటు. ఏ. ప. శివశెట్టి. సెక్రెటరి. ఆర్. కన్నయ్య నాయుడు, ట్రెజరర్. జి. ఎమ్. అన్నయ్యనాయుడు, కె. ఆ. కేశవులునాయుడు, ఎమ్. వెంకటేశులు నాయుడు డైరెక్టర్లు. సహాయ సభ్యులు— కె. రామచంద్రాచ్చారిగారు, పి. అప్పయ్యగారు, ఎల్. కె. ఆదినారాయణస్వామిగారు, ఎ. చెంగన్నగారు, దాశి తిమ్మయ్యగారు. ఇట్లు, పి. ఆర్. వరదరాజ పిళ్లెగారు, ప్రెసిడెంటు.



1 వ పేజీ తరువాయి

ఆర్. యస్. యస్. పద్ధతులు ఎంత రహస్యమైనవో అంత దుర్మార్గమైనవని సర్దార్ పటేల్ ఖండన

తర్వాత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గత ఢిల్లీ సమావేశంలో అంగీకరించిన కాంగ్రెస్ భావి లక్ష్య నిర్వచన తీర్మానాన్ని ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరరావ్ దేవ్ ప్రతిపాదించారు (ఈ తీర్మానం పూర్తి పాఠాన్ని "ఆంధ్రపత్రిక" 14 వ తేదీ నాడే ప్రకటించింది.) ఈ తీర్మానాన్ని డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోష్ బలపరచినమీదట తీర్మానంపై చర్చలు ప్రారంభమైనవి.

శ్రీ పట్టాభికి సర్దార్ జోహార్లు

అధ్యక్ష పదవిని స్వీకరించదని డాక్టర్ పట్టాభిని సర్దార్ పటేల్ అభినందిస్తూ ఆయనను ఇలా ప్రశంసించారు:—

"మనం కాంగ్రెస్ మహాసభ సందర్భంలో సంవత్సరానికి ఒకమారు కలుసుకుంటున్నాము. కాని, ఈలోగా దేశంలో ఎన్నో నూతన పరిణామాలు జరిగాయి మొదట జరిగిన మహాపరిణామం చిరవాంఛితమైన స్వాతంత్ర్యసిద్ధి. ఈ సమావేశం మరొక విశిష్టత తెలిసారిగా సంస్థానంలో జరగడం, మన ...

తిరిగిన మీదట తిరిగి వెళ్ళి తన స్థానంలో కూర్చున్నారు.

తర్వాత శ్రీ ఝుంఝునియా రెండు సవరణలను ప్రతిపాదించారు. మొదటి సవరణపై ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రీయత నానాటికి వికారస్వరూపం దాలుస్తున్నదని, మతవిద్వేషంలాగే ఇదికూడా దేశానికి అనర్థదాయకమని, మతవిద్వేషాన్ని అణచివేసి హాయిగావున్న ఈ సమయంలో రాష్ట్రీయతా ... మరొక మూలనుంచి తలఎత్తిందని, దీనిని తీవ్రంగా అణచివేయకపోతే మరొక వినాశం తప్పదని అన్నారు.

మరొక సవరణపై ప్రసంగిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, కొన్ని వర్గాలవారిలో దానిని దురుపయోగపరిచే స్వభావం కలుగుతున్నదని, కాగా ప్రతి కాంగ్రెస్ వాదీ ... గాంధీజీ ఉపదేశించిన సిద్ధాంతాలను అనుసరించాలని ఆయన అన్నారు.

శ్రీ ఝుంఝునియా తర్వాత మిస్టర్ అన్సర్ హర్వాని (యు. పి) తీర్మానం ఏడవ పేరాలో సాంఘిక, ఆర్థిక స్వాతంత్ర్య" అనే పదాల తర్వాత "సోషలిస్టు రిపబ్లిక్ సంస్థాపన" అనే ...

రాష్ట్రపతి పట్టాభి అభినందన

లక్ష్య నిర్వచన తీర్మానానికి సవరణలు

పండిట్ నెహ్రూ ఉపన్యాసం

సర్దార్ పటేల్ ఉపన్యాసం

యువకుల మానసిక పతనం

ఖాన్ సోదరులు రాజాలనందుకు విచారం

ఒక హెచ్చరిక

శిక్కుల సమస్య

ఐర్లెండుతో ఇండియా వాణిజ్య సంబంధం

సంభాషణలకై కృష్ణమీనన్ డబ్లిన్ ప్రయాణం

లండన్, డిశెంబర్ 16—.

లండన్‌లో ఇండియా హైకమిషనర్ వి. కే. కృష్ణమీనన్ రేపు ఐరిష్ హైకమిషనర్ జాన్ డుల్లాంటీతో కలిసి విమానంలో డబ్లిన్ వెళ్ళగలరు.

కృష్ణమీనన్ సోమవారం మధ్యాహ్నానికి తిరిగి లండన్ రాగలరనీ, డబ్లిన్‌లో ప్రెసిడెంటు సీన్ ఓ కెల్లీని చూడగలరనీ ఇండియా కార్యాలయంలోని ఒక వుద్యోగి అన్నారు

ఇండియా, ఐర్లెండుల మధ్య వాణిజ్య సంబంధాలకై సంభాషణల సందర్భంగా కృష్ణమీనన్ అక్కడకు వెళుతున్నట్లు ఐర్లెండు అధికార వర్గాలవారన్నారు.

రేడియో సెట్ల ప్రదర్శన

మద్రాసు, డిశెంబర్ 16—

పలురకాల రేడియో సెట్లను చెన్నపురిలోని ఆలిండియా రేడియో కార్యాలయంవద్ద ఎగ్మూర్ (ప్రదర్శనకు పెట్టడానికి రేడియో సెట్ల వర్తకుల సంఘంవారు ఏర్పాట్లు చేస్తున్నారు.

డిశెంబర్ 25 వ తేదీ సాయంకాలం మంత్రి భక్తవత్సలం ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు.

డిశెంబర్ 31 వ తేదీ వరకు ఈ ప్రదర్శన వుంటుంది.

...మిటో నాకు అర్థంకావడం లేదు. మనదేశంలో నాలుగుకోట్ల మంది ముస్లింలు వున్నారు. పాకిస్తాన్‌ను గురించి నేను ఏమిచెప్పినా తప్పక అపార్థం చేసుకుంటారు. అదీగాక పాకిస్తాన్ అభ్యుదయ కరమైన మార్గంలో పురోభివృద్ధి చెందగలదని ఆశిస్తున్నాను. ఒకవేళ పాకిస్తాన్‌కు ఎవరైనా శత్రువులు వున్నా, వారు బయట ఎక్కడోలేరు. దాని సరిహద్దులలోపలే వున్నారు."

ఆర్. ఎస్. ఎస్.

తరువాత రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని ...

కమ్యూనిస్టుల చక్రబంధ విచ్ఛేదన: 16 రోజుల తీవ్ర యుద్ధం తరువాత చాంగ్ 12 వ సైన్యం విజయం

పీపింగ్ నగర రక్షణకు విపుల సన్నాహాలు

టిన్‌సిన్, డిశెంబర్ 17 —

శ్రీపింగ్ నగరంపై కమ్యూనిస్టుల ముట్టడి తీవ్రతర మవుతూవుండగా శక్తివంతమైన ప్రభుత్వ సైన్యాలు నగరంలో కేంద్రీకరించబడుతున్నవి. కమ్యూనిస్టు దళాలు నగరం పశ్చిమాన గుండుదెబ్బ దూరానికి వచ్చిన పిమ్మట ప్రభుత్వ సైన్యాలు నగర రక్షణకు స్థిరసంకల్పంతో వచ్చినవి.

పదహారురోజులనుంచి గల కమ్యూనిస్టు చక్రబంధాన్ని చాంగ్ కై-షేక్ 12 వ సైన్యం ఛేదించినదనీ, రెండు ప్రభుత్వ సైన్యాలు నిన్న మధ్యాహ్నం మిలాఖత్ అయినవనీ చైనీస్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

పన్నెండవ సైన్యాన్ని కాపాడాలని గత మూడు వారాలనుంచి చాంగ్ కై-షేక్ సేనానుల లక్ష్యం. అందుచేత, పన్నెండవ సైన్యం కమ్యూనిస్టుల చక్రబంధాన్ని ఛేదించడం అత్యంత ప్రధానమైనదిగా భావించబడుతున్నది.

టిన్‌సిన్ నగర రంగంలోకూడా ప్రభుత్వ సైనిక శతఘ్నిదళాలు కమ్యూనిస్టు దళాలను ప్రతిఘటించడానికి కీలకస్థానాలలో పెట్టబడ్డాయి. నగరం పరిసరాలలో గల స్థానాలు బలీయం చెయ్యబడ్డాయి.

నాన్‌కింగ్ రైలుమార్గం విచ్ఛేదం

ప్రభుత్వ రక్షణ శ్రేణుల లోపల ముట్టడులు జరుపుతున్న కమ్యూనిస్టు దళాలు నాన్‌కింగ్ నుంచి మధ్య చైనాలోకి గల ఒకేఒక రైలుమార్గంలో 20 మైళ్ళ భాగాన్ని విచ్ఛేదించేశాయి.

ఇదే సమయంలో ఛెన్‌యీ నాయకత్వానగల కమ్యూనిస్టు దళాలు బంగ్‌పూ పశ్చిమాన 50,000 మంది సైనికులు గల ప్రభుత్వ దళాలపై ముట్టడి జరిపారు.

అన్వై—హోనాన్ సరిహద్దు రంగంలో కమ్యూనిస్టుల చక్రబంధాన్ని ఛేదించిన చాంగ్-కై-షేక్ పన్నెండవ సైన్యం జనరల్ లైయెన్‌నైన్ దళాలతో మిలాఖత్ జరిపిన ఫలితంగా, ఇవి షుషీన్ దిశగా కమ్యూనిస్టులను వెనక్కి గెంటుతున్నాయి.

జనరల్ లైయెన్ నాయకత్వానగల ఆరవ సైన్యం కమ్యూనిస్టులపై అతకతెర ముట్టడి జరిపిన ఫలితంగా, సుషీన్ నైరుత్యానగల రెండు కమ్యూనిస్టు దళాలను తుడిచివేసింది.

పీపింగ్ ఏరోజునైనా పడిపోవచ్చునట

ఉత్తర చైనానుంచి నాన్‌కింగ్ వచ్చిన అధికార వర్గాలవారు, పత్రికా విలేఖరులు మున్నగువారు నిన్న యిలా అన్నారు:

"తీవ్రమైన పోరాటం జరగకుండా పీపింగ్ నగరం ఏరోజునైనా కమ్యూనిస్టులకు చిక్కిపోగలదు. పీపింగ్ రంగంలోని ప్రభుత్వదళాలు గట్టిగా ప్రతిఘటిస్తాయని ఎవరూ నమ్మడంలేదు."

పీపింగ్ నగరంతో ఇంకా తంతి సంబంధాలు తెగిపోలేదనీ, అది కమ్యూనిస్టుల వశమైనదనే వార్తలకు ఆధారంలేదనీ ఒక ప్రభుత్వ సైనిక ప్రతినిధి అన్నాడు.

పీపింగ్ పశ్చిమ శివారులలో నిన్న ప్రభుత్వ విమానాలు, పదాతి దళాలు జరిపిన సంయుక్త చర్యల ఫలితంగా 2000 మంది కమ్యూనిస్టులు నష్టపడ్డారని తెలుస్తున్నది.

చైనాపట్ల అమెరికా నూతన విధానం

వాషింగ్టన్, డిశెంబర్ 18—

చైనీస్ ప్రభుత్వానికి అమెరికన్ సహాయం జరుగుతూనే వుండగలదని అమెరికన్ అధికార వర్గాలవారు చేసిన ప్రకటనలను అభిజ్ఞవర్గాలవారు విశ్వసించడంలేదు.

"చైనీస్ ప్రభుత్వానికి సహాయం జరుగుతూనే వుండగలదని ప్రకటించడంబట్టి, ప్రస్తుతం చైనా ప్రభుత్వం బలహీనమౌతున్న పరిస్థితికి తగినరీతిగా నూతన అమెరికన్ విధానం తయారుకాలేదన్నమాట" అని వీరంటున్నారు.

చైనా యుద్ధపరిస్థితి విస్పష్టమయేవరకు అమెరికన్ ప్రభుత్వం కొత్త విధానాన్ని నిర్ణయించుకోదని కూడా వీరంటున్నారు.

చైనాకు సహాయపడాలనే అమెరికన్ విధానంలో ఎట్టిమార్పు లేదంటూ తాత్కాలిక విదేశాంగ మంత్రి లోవెట్ చేసిన ప్రకటన పైకిపనిదంగా కానవస్తున్నప్పటికీ, చైనాలో మిశ్రమ ప్రభుత్వం యేర్పడి, చాంగ్‌కై షేక్ అధికారం కలిగివుంటాడో లేదో తేలేవరకు అమెరికా తన నూతన విధానాన్ని నిర్ణయించుకోజాలదని వీరన్నారు.

అమెరికన్ నౌకల విధి

వాషింగ్టన్ డిశెంబర్ 18—

నేడు షాంఘై వెళ్ళిన అమెరికన్ నౌకాదళం గురించి విదేశాంగ కార్యాలయంవారు యిలా అన్నారు:

"షాంఘైలోని అమెరికన్ పౌరులను కాపాడడానికి, యుద్ధనౌకలు వచ్చినవిగాని, షాంఘై నగరాన్ని కాపాడి, శాంతిభద్రతల రక్షణకు కాదు."

"ఇండియా సమస్యలు"

ఎ. ఐ. సి. సి. నూతన మాసపత్రిక

గాంధీనగర్, డిశెంబర్ 15—

ఆలిండియా కాంగ్రెసు కమిటీ విదేశాంగ శాఖవారు ఇండియా సమస్యలు "ఇండియన్ ఎఫేర్స్" అనే ఆంగ్లమాసపత్రిక ప్రథమసంచిక నేడు ప్రచురించారు. దానికి సంపాదకుడు శ్రీ ఎస్. వి. రాజకుమార్.

గాంధి జాతీయ స్మారకనిధికి ఇండియా ఇంపీరియల్ బ్యాంకువారు విరాళాలిచ్చేవానికిసాధ్యపడేటట్లుగా, గాంధి జాతీయస్మారకనిధి విరాళాల (కంపెనీలు) చట్టాన్ని సవరిస్తూ ఇండియా ప్రభుత్వంవారు గురువారంనాడు ఒక ఆర్డినెన్సును జారీచేసినట్లు న్యూఢిల్లీ వార్త.

తన జీతమెంతో తెలియని ప్రధాని!

గాంధీనగర్, డిశెంబర్ 18—

ఇండియా ప్రధానిగా తాను పుచ్చుకుంటున్న జీతమెంతో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు గుర్తులేదు.

నేడు జయపూర్ కాంగ్రెసు విషయనిర్ణయ సభలో గవర్నర్-జనరల్ జీతాన్ని గురించిన విమర్శకు సమాధానమిస్తున్న సందర్భంలో ప్రసంగక్రమంలో తన జీతం సంగతి ఆయన చెప్పదలచాడు. కాని, సమయానికి స్ఫురణకు రాలేదు.

అంతట కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ పట్టాభివైపు తిరిగి తన జీతమెంతో చెప్పవలసిందన్నట్లుగా చూచాడు. రాష్ట్రపతి విస్తుపోయి "మీ జీతమెంత?" అని ఆశ్చర్యకరంగా ప్రశ్నించాడు. అంతట తిరిగి సర్దార్ పటేల్‌వైపు పండిట్ నెహ్రూ చూచాడు. అప్పుడు పటేల్ కూడా విస్తుపోయాడు. ఆయనకు కూడా జ్ఞాపకం రాలేదు.

ఈ సంఘటనతో సభ్యులందరు విరగబడి నవ్వారు.

మైనారిటీల కర్తవ్యం

ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల ఒడంబడిక ముఖ్యాంశం వివరణ

కాశ్మీర్, డిశెంబర్ 16—

ఢిల్లీలో ఇటీవల జరిగిన ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశానికి పాకిస్థాన్ ప్రతినిధివర్గ నాయకుడుగా హాజరైన మిస్టర్ గులాం మహమ్మద్ నేడిక్కడ పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఉభయ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒడంబడికలోని ముఖ్యాంశంగురించి పేర్కొన్నాడు.

మైనారిటీలు తాము నివసించే డొమినియన్‌ఎడల భక్తి విశ్వాసాలు కలిగివుండాలనీ, తమ రక్షణకు ఆడొమినియన్ ప్రభుత్వంపై తప్ప మరెవ్వరిపైనా ఆధారపడరాదనీ ఉభయ ప్రభుత్వాలు ఆమోదించినవని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నాడు. ఢిల్లీ ఒడంబడికను పత్రికలు, ప్రజలు బలపరచి, ఉభయ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలుపరచినట్లయితే ఇండియా, పాకిస్థాన్‌లు శాంతిసౌభాగ్యాలతో తులతూగగలవనే ఆశయాన్ని ప్రకటించాడు.

"మనమిప్పుడు అత్యంత క్లిష్టపరిస్థితిలో చిక్కుకొని వున్నాము. నిజంగా ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలు స్నేహభావంతోవుండవలసింది. దురదృష్టవశాత్తూ ఉభయడొమినియన్‌లమధ్య తీవ్రమైన భేదాలు పొడసూపినవి. ఈ భేదాలను తొలగించి సర్వత్రా శాంతి నెలకొల్పడానికి రాజనీతిజ్ఞులు కృషి సాగించవలసిన సమయం యిది" అని కూడా ఆయన అన్నాడు.

కాశ్మీర్ ప్రసక్తితెచ్చి యిలా అన్నాడు:

"కాశ్మీర్ సమస్య మనలను పీడిస్తున్నది. కాలంగడచిన కొద్దీ మన వాంఛితం ఎంత న్యాయమైనదీ బైటపడగలదని మనం ఆశించుదాము."

విమాన ప్రమాదంలో 26 గురు మరణం

బొగోటా, డిశెంబర్ 15—

కొలంబియన్ లాన్సాకంపెనీకి చెందిన ఒక విమానం నేటి ఉదయం ఇక్కడకు సమీపంలో కూలిపోయింది. 26 గురు మరణించారు.

ఇండొనీసియన్ రిపబ్లిక్‌తో తిరిగి రాయబారాలకు డచ్‌వారి నిరాకృతి

హేగ్ డిశెంబర్ 18—

డచ్ ఇండొనీసియన్ వివాద పరిష్కారం సందర్భాన ఇంకా సంప్రతింపులు సాగించనగునని రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హాటా చేసిన ప్రతిపాదనను నెదర్లెండ్స్ ప్రభుత్వం నేడు తిరస్కరించింది.

యుద్ధవిరమణ సంధి ఉల్లంఘనలకు పూర్తిగా స్వస్తి చెప్పి, తాము ఏర్పాటు చెయ్యనున్న ఫెడరల్ ఇండొనీసియాలో ఒక రాష్ట్రంగా వుండడానికి సమ్మతించిన పక్షంలోనే సంభాషణలను పునఃప్రారంభించగలమని కూడా డచ్‌ప్రభుత్వం స్పష్టంచేసింది.

రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హాటా పంపిన లేఖకు పైవిధంగా సమాధానమీయడమేగాక, నెదర్లెండ్స్ ప్రభుత్వం ఇంకా ఇలా అన్నది:

"ఈ లేఖను డాక్టర్ హాటా స్వయంగా తనకుతానై వ్రాశాడు ఇటీవల అనుసరిస్తున్న వైఖరినిబట్టి, వ్యక్తిగత చర్యలను రిపబ్లిక్ మన్నించబోదని తేటతెల్లమయింది."

మధ్యవర్తిత్వానికి రిపబ్లిక్ సూచన

డచ్ ఇండొనీసియన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి మధ్యవర్తిత్వమే ఏకైకమార్గమనీ, దానికి అంగీకరించవలసిందని రిపబ్లిక్ ప్రభుత్వం డచ్‌వారిని ఉద్దేశించి నేటి ఉదయం ఒక ప్రకటన చేసింది.

రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హాటా ఒక ప్రకటన చేస్తూ, వివాదం ప్రారంభమైనప్పటినుంచి కూడా తాను మధ్యవర్తిత్వ పరిష్కారాన్నే ప్రతిపాదిస్తూ వచ్చామన్నాడు.

1947 ఆగస్టునెల మొదటితేదీని ఆమోదించిన తీర్మానంలో కూడా భద్రతాసంఘం మధ్యవర్తిత్వాన్నే ప్రతిపాదించిం దన్నాడు.

తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వం అధికారంలో వుండే ఏడాదిలోను సాయుధబలాలపై ఆధిపత్యాన్ని గురించి, తాము చెప్పినది ఒకటికాగా డచ్‌వారు దానిని వికృతంచేసి డిశెంబర్ 11 వ తేదీని అంత్యం ప్రకటించారని కూడా డాక్టర్ హాటా నిందారోపణ చేశారు.

ముఖ్యంగా జాతీయమై వుండగల ఫెడరల్ సాయుధబల నిర్మాణాన్నే తాత్కాలిక ఇండొనీసియన్ ఫెడరల్ ప్రభుత్వ పరిపాలన సాగే ఏడాదికి రిపబ్లిక్ ప్రతిపాదించిందనీ, క్రమశః డచ్ సైన్యాలతోసహా సాయుధబలాలన్నిటినీ తగ్గించివేయగోరిందనీ చెప్పి డాక్టర్ హాటా ఇంకా ఈ విధంగా అన్నాడు:

"మూడు సంవత్సరాలుగా డచ్ ఇండొనీసియనులమధ్య సంఘర్షణలు జరుగుతున్నవి. ఈ సంఘర్షణలనుంచి ఇండొనీసియన్ ప్రజలు ఎన్నో అవస్థల పాలౌతున్నారు. దీనినిబట్టి వారిలో శత్రుభావం రేగకుండా, డచ్ బలాల వినియోగంపట్ల విస్పష్టమైన ఒడంబడిక కుదరడం అవసరం. ఇది జరగనినాడు రిపబ్లిక్‌లు సుస్థిర శాంతిపరిస్థితిని సాధించడం దుస్సాధ్యం. తాత్కాలిక ఫెడరల్‌ప్రభుత్వ కాలంలో డచ్‌వారు తమ ప్రతినిధులకే సర్వాధికారాలు వుండాలని అంటున్నారు. తాత్కాలికప్రభుత్వ లక్షణాలకు, ఈ ప్రతిపాదనకు సమన్వయం కుదరదు. మరొక పేరుతో డచ్ కలోనియల్ ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటుచెయ్యడమే ఈ చర్య అంతర్యం."

నంఘాన్ని ఒక సాధనంగా వినియోగించుకొన్నారన్నది.

తాత్కాలిక ప్రభుత్వం సైనిక చర్యల పునఃప్రారంభానికి సులభంగా దారితీయగలదని సోషలిస్టు "ట్రిబ్యూన్" పత్రిక వ్రాసింది.

"తిరిగి డచ్ వారికి, ఇండొనీసియనులకు మధ్య యుద్ధం సంభవిస్తే, దానికి పూర్తిగా డచ్‌వారిదే బాధ్యత కాగల" దనికూడా ఈ పత్రిక అన్నది.

"తాను అధికారంలో వుంటే ఇండియా, బర్మాల విషయంలో మిస్టర్ చర్చిల్ ఏమిచేసి వుండేవాడో, దానినే డచ్‌వారు ఇప్పుడు చేశారు. ఇది శోచనీయం" అనికూడా ఈ పత్రిక అన్నది.

"చర్చిల్ మార్గంలోనే డచ్‌వారు నడిచారు"

బ్రిటిష్ వామపక్ష పత్రిక విమర్శ

లండన్, డిశెంబర్ 17—

బ్రిటన్‌లోని వామపక్షపు పత్రికలు ఇండొనీసియన్ రిపబ్లిక్ విషయంలో డచ్‌వారు అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శించాయి.

రిపబ్లిక్‌తో ఇక ఎట్టి సమాలోచనలు జరపకుండా, రిపబ్లిక్ లేకుండా ఫెడరల్ ఇండొనీసియన్ ప్రభుత్వ స్థాపనకు డచ్‌వారు చేసిన నిర్ణయాన్ని "న్యూ స్టేట్స్‌మన్" పత్రిక విమర్శిస్తూ, భద్రతాసంఘం ఈ కొత్త ప్రమాదాన్ని ఎదుర్కోవాలని వ్రాసింది.

డచ్‌వారు స్టాలిన్ తంత్రానికి లొంగిపోయి, రిపబ్లిక్ ధ్వంసనకు త్రైరాజ్యమధ్యవర్తి

ఇండియా, జపానుల మధ్య వాణిజ్యావకాశాలు

ఇండియాకు అది త్వరితంగా యంత్రాలు పంపగలదట

టోకియో, డిశెంబర్ 15—

యుద్ధానికి పూర్వంకంటేకూడా ఇండియా జపానులమధ్య భవిష్యత్తులో విశేషంగా వాణిజ్యం జరగగలదని నేడిక్కడి ఇండియన్ వాణిజ్య వర్గాలవారన్నారు.

ఇండియాకు యంత్రాలను సప్లయి చెయ్యడానికి జపానుకు యిప్పుడు స్తోమత యేర్పడ్డదనికూడా వీరంటున్నారు.

వీరు ఇంకా యిలా అన్నారు:

"ఇండియాకు యంత్రాలను త్వరగా సప్లయి చెయ్యడానికి జపాను గ్యారంటీ యివ్వగలదు. అందుచేత, జపానునుంచే వాటిని తెప్పించుకోడానికి ఇండియా ఇష్టపడగలదు. పైగా, జపనీస్ యంత్రాలు చవకగా లభించగలవు. జపాను స్టెర్లింగ్ ప్రాంతంలోనిది కనక దానినుంచి కొనుక్కోవడం కూడా సులభం."

నవంబర్ 9 వ తేదీన జరిగిన స్టెర్లింగ్ రాజ్యాల ఒడంబడిక ప్రకారం 1948-49లో నాలుగు కోట్లనుంచి అయిదుకోట్ల అమెరికన్ డాలర్ల విలువ వరకు వాణిజ్యం జరగగలదట.

సిబ్బంది తగ్గింపు

ప్రభుత్వం కొన్ని సూచనలు కోరగలదట

మద్రాసు, డిశెంబర్ 16—

వ్యయకర్తన సంఘం చేసిన పెక్కు సిఫారసులలో కొన్నింటినైనా అమలుపరచే విషయమై మద్రాసు ప్రభుత్వం ప్రస్తుతం యోచిస్తున్నది.

ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణలో ఎట్టి యిబ్బంది కలగకుండా ప్రస్తుతమున్న సిబ్బందిలో కొందరిని తగ్గించడానికి గలఅవకాశాలను తెల్పవలసిందని వివిధశాఖల అధికారులకు, జిల్లా ప్రధానోద్యోగులకు సర్క్యులర్ పంపడానికి ఏర్పాట్లు పూర్తిచేయబడినవని తెలుస్తున్నది.

ఈసారి చెరుకు పండినపుడు చెరుకుకు మణుగు ఒక్కటికి ఒక రూపాయ గరిష్ఠధరను, 13 అణాలు కనీసపు ధరను బీహార్ ప్రభుత్వంవారు నిర్ణయించినట్లు పాట్నా వార్త.

మాస్టర్ తారాసింగ్‌ను శిరోమణి అకాలీ దళానికి అధ్యక్షుడుగా తిరిగి ఎన్నుకున్నట్లు అమృతసర్ వార్త.

జమ్ము: భారత సైనికదళాల స్థావరాలపై పాకిస్థాన్ శతఘ్నుల అగ్నివర్షం

భారతీయ పర్యవేక్షణ విమానాలపైకూడా కాల్పులు

న్యూఢిల్లీ, డిశెంబర్ 18—

జమ్మూ రాష్ట్రంలో భారతసేనలు ఆక్రమించుకొన్న ప్రాంతాలపై డిశెంబర్ 14 వ తేదీ ఉదయం 11 గంటలనుంచి రాత్రి 1-50 నిమిషాలవరకు శత్రు స్థావరాలనుంచి దాదాపు 2,500 ఫిరంగిగుండ్లు ప్రేల్చబడినవని ఇండియా రక్షణ శాఖ ప్రకటించింది.

నౌషెరా ప్రాంతంలోని భారత సైనికుల స్థావరాలపై శత్రుసేనలు కాల్పులు సాగించినవనీ, ఇంకా కాల్పులు సాగుతున్నవనీ నిన్నటివరకు చేరిన వార్తలు తెల్పుతున్నట్లు ఆ ప్రకటనలో వివరించబడింది. ఒక్క చెనిఎటన్ ప్రాంతంలో శత్రుసేనలు 350 ఫిరంగి గుళ్ళను (25 పౌనుల బరువు కలవి) కురిపించినవట. ఈ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న రాయల్ భారత సైమానిక దళంవారు శత్రుసేనలకు చెందిన విమాన విధ్వంసక శతఘ్నులను ఎదుర్కొనవలసి వచ్చింది.

మెంథర్-పూంచ్ రంగంలో శత్రుసేనల వృద్ధి చేయబడినవి. పూంచ్‌కు ఉత్తరంగా ఆరుమైళ్ళ దూరంలో అవి తిరుగాడుతుండగా మన సేనలు చూచి కాల్పులు సాగించినవి. అదే ప్రాంతంలో 200 మంది సైనికులుకల శత్రుదళం ఒక కాలువ దాటుతుండగా మనసేనలు తుపాకులు పేల్చినవి.

మెంథర్ ప్రాంతంలో శత్రుసేనలు సంచరిస్తున్నవనడానికి చాలా నిదర్శనలు కనపడినవి. మనసేనలపై దాడి జరపడానికి అవి ప్రయత్నించగా తీవ్రసంఘర్షణ జరిగింది. ఒక సంఘర్షణలో హతులైన, శిరగాయలైన శత్రుసైనికులు దాదాపు 20 మంది వున్నారట.

తిత్వాల్ ప్రాంతంలోతప్ప మరే రంగంలోను ఏ సంఘటనలు జరుగలేదు. తిత్వాల్‌కు ఉత్తరంగా వున్నప్రాంతంలో దాడి జరపడానికి ప్రయత్నించిన శత్రుసేనలపై మన శతఘ్నిదళాలు కాల్పులు సాగించినవి. ఫలితంగా 30 మంది శత్రుసైనికులు మరణించారు. ఒకరు గాయపడ్డారు. రాయల్ భారత వైమానిక దళాలు గస్తీ పర్యవేక్షణ చేసినవి.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press. Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 10 సంచిక 49

12 పేజీలు వెల :: రెండణాలు

మద్రాసు ఆదివారం 19-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

పాఠకులకు మనవి

జయపూర్ కాంగ్రెస్ అధ్యక్షపీఠంనుంచి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు చేసిన సవిస్తర, సమగ్ర, సముజ్జ్వల అభిభాషణలోని వివిధభాగాలకు సముచిత ప్రాధాన్య మివ్వడానికి వాటిని వేర్వేరు శీర్షికలకింద నేటి "ఆంధ్రప్రభ"లో 1, 2, 3, 4, 5, 6, 7, 9, 10 పుటలలో ప్రచురిస్తున్నాము. —ఎడిటర్ "ఆంధ్రప్రభ"

56 వ కాంగ్రెస్

హైదరాబాదులో జరగాలని స్వామీజీ ఆహ్వానం

గాంధీనగర్, డిశెంబర్ 17—

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ నిన్న ఇక్కడికి వచ్చారు. కాంగ్రెసు మహాసభను వచ్చే ఏడాది హైదరాబాదులో జరుపగలమని ఆహ్వానిస్తూ స్వామీజీ రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారికి ఒక లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

"భాషాప్రయుక్త భారతదేశమే సర్వాంగసుందర భారతదేశం"

జయపూర్ కాంగ్రెస్ అధ్యక్షపీఠంనుంచి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి శంఖారావం

"దేశంలో నిజమైనప్రజాస్వామ్యంవర్ధిల్లడానికి మాతృభాషలోనే పరిపాలన సాగాలి"

సత్వరమే భాషారాష్ట్ర నిర్మాణానికి పూనుకోవలసిందని హెచ్చరిక


గాంధీనగర్, డిశెంబర్ 18—

భారత రాజ్యాంగ పరిషత్తును, దేశాన్ని ప్రస్తుతం వివిధ క్లిష్టసమస్యలు చీకాకుపరస్తున్నమాట వాస్తవమే అయినా. మానవ ప్రజ్ఞతో ఆ సమస్యలను పరిష్కరించాలి తప్ప, వాటిని వాయిదావెయ్యడం సముచితం. ఆదరసానుభూతులతో, ధైర్యసాహసాలతో, విశాలదృష్టితో సూచీకటాహ న్యాయంప్రకారం పరిశీలన కేంద్రప్రభుత్వం భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణానికి పూనుకోవాలనీ నేడిక్కడ ప్రారంభమైన 55 వ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షపీఠంనుంచి రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సమస్యను గురించి ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

భిన్నమైన భిన్న ప్రవాహాలను ... విగా మలచుకొని పుష్టిని పొందే ... ఇదివరలో, భిన్న సంస్కృతులు, భిన్న సభ్యతలు కల వుపజాతుల ...

బొంబాయి రాష్ట్రంలో మూడుభాషలవారువున్నారు. పది సంవత్సరాలకు పూర్వంకూడా అక్కడ నాలుగుభాషలవారు నివసించేవారు. సి. పి. ద్విభాషా ప్రాంతం. కర్ణాటకులు నాలుగు ప్రాంతాలలోను, మహారాష్ట్రులు మూడు ప్రాంతాలలోను చీలిపోయారు. కాలేజీలలోని ప్రొఫెసర్లు విద్యా...

తుంది. భాష. భాషను బట్టి సంస్కృతి ప్రజలను ఒక్కటిగా కట్టివేస్తవి. సంప్రదాయాలు. ఆచారాలు, ప్రవృత్తులుమాత్రం మారుతవి. ఈవిధంగా, భిన్న సంస్కృతులు, భిన్న సభ్యతలుకల పెక్కు వుపజాతులు జాతిలో సమ్మేళనమై వుంటవి. సంకీర్ణమైన భిన్న ప్రవా...



బాపూజీ చూపిన మార్గం

సకల ప్రపంచానికి అనుసరణీయమని ఇండియా రుజువు చేయాలని జయపూర్ సభలో ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ గోకుల్ భాయ్ ఉద్ఘాటన

గాంధీనగర్, డిశెంబర్ 18—

భారతజాతి పునరుద్ధరణకై మన మిప్పుడు కృషి ప్రారంభించాము. ఈ సమయంలో భారతజాతి జనకుడు గాంధిమహాత్ముడు చూపించిన మార్గాన్ని మనం అవలంబించడం అత్యవసరం. మన ప్రాచీన సంస్కృతీ, సంప్రదాయాలను బాపూజీ మనకు చవి చూపించాడు. వాస్తవమైన ఆర్థిక సూత్రాలను ఆయన మనకు బోధించాడు. సమస్త ప్రజాశ్రేయస్సుకు, మానవజాతి అభ్యుదయానికి గల ఏకైక మార్గాన్ని, సత్య, అహింసలను మనకు ఉపదేశించాడు" అని ...

(మిగతా 2 వ పేజీలో)

గాంధి పూర్ణపురుషుడు

సిద్ధాణమైన జాతిని జాగరితంచేసి అమోఘమైనఆత్మశక్తితో స్వాతంత్ర్యం సాధించిన భారత జనకుడు

మహాత్మునికి రాష్ట్రపతి శ్రద్ధాంజలి

భారతదేశాన్ని భద్రంగా స్వాతంత్ర్యగమ్యం చేర్చి, చివరకు తిరోహితుడైపోయిన గాంధి మహాత్మునికి రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు తమ ప్రసంగ ప్రారంభంలో "స్వయం ప్రకాశతేజుడైన మహాత్ముని స్థానాన్ని మరి ఆక్రమించగలవారెవ్వరు? తన సత్యబలంచేత ఆయన అసత్యాన్ని జయించాడు. ఆత్మజ్ఞానంచేత అజ్ఞానాంధకారాన్ని పటాపంచలు చేశాడు. అమృత జీవనం గడిపి మృత్యుంజయుడయ్యాడు. తాను పంచత్వం పొంది మాతృభూమికి నవ జీవనం ప్రసాదించాడు. మనందరం నవ్వులాటలో మునిగివుండగా ఆయన ఖిన్నహృదయుడై అవతరించాడు. మనందరం విషాద సముద్రంలో నిమగ్నమైవున్న తరుణంలో ఆయన హాసవదనంతో విరమించాడు." అని అంజలిఘటించారు.

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షోపన్యాసం కింది విధంగా ప్రారంభమైంది:-

రెండు సంవత్సరాలకుపైగా గడచిన పిమ్మట, తిరిగి మనం దేశం నాలుగు చెరగుల నుంచి వచ్చి చరిత్రప్రసిద్ధమైన ఈ జయపూర్ పట్టణంలో సమావేశమయినాము. అయితే, మీరట్‌లోవలె ...

... గుకు, మృత్యువునుంచి అమృతమునకు గమనం. ఇదే ఆయన జీవిత పరమార్థం. వాణిజ్య వ్యాపారాలలో, పరిశ్రమలలో, సంఘవ్యవస్థలో,—ఒకటేమిటి, అన్నిరంగాలలోను ఆయన పరపీడనలను విమర్శించాడు, ఏ రూపంలోను ఆయన పరపీడనాన్ని సహించలేదు. అంతేకాదు, ఆయన ...

మహాత్మునికి జోహార్లు

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ ఆర్. ఆర్. దివాకర్

(3 వ కాలం తరువాయి)

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 డిసెంబర్ 19, ఆదివారం

మహోపన్యాసం

సవిస్తరం, సమగ్రం, సముజ్జ్వలం— ఈ మూడు విశేషణాలు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు జయపూర్ కాంగ్రెస్ మహాసభాధ్యక్ష పీఠంనుంచి చేసిన మహోపన్యాసాన్ని సముచితంగా వర్ణించగలవనే ఆశిస్తున్నాము.

డాక్టర్‌గారు అఖండ మేధా సంపన్నులు, సర్వతోముఖ ప్రజ్ఞా ధురీణులు.

ఏది ఎంతటి క్లిష్ట విషయమైనా కావచ్చు; ఏది ఎంతటి గంభీర సమస్యైనా కావచ్చు; అయినా, ఆయన అఖండ మేధాసంపత్తికి అది లొంగి తీరవలసిందే.

ఏది ఎంతటి గట్టి చిక్కైనా కావచ్చు; ఏది ఎంతటి గడ్డు వ్యవహారమైనా కావచ్చు; అది ఆయన సర్వతోముఖ ప్రజ్ఞా ధురీణత్వానికి విచ్చిపోవలసిందే.

ప్రత్తిపింజ తియ్యడం మొదలు ప్రభుత్వ చక్రాన్ని త్రిప్పడంవరకు అన్ని సంగతులు ఆయనకు ఆకళింపే.

సూత్రానికి కాంగ్రెస్ ఆమోదాన్ని సంపాదించినవారు డాక్టర్‌గారే. కొందరు దేశనాయకులకు— ప్రధానంగా ఉత్తరాదికి చెందినవారికి— భాషాప్రయుక్త రాష్ట్ర విభజనవాంఛ కంటకంగా నున్నదని తమ చిరవిశ్వాసాన్ని సడలించుకోడానికి డాక్టర్‌గారు సామాన్య రాజకీయవేత్త కారు గదా ?

ఒక్క భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్య విషయంలోనే కాక, ప్రతి విషయంలోను డాక్టర్‌గారి అధ్యక్షోపన్యాసం దేశానికి కర్తవ్య పథాన్ని నిర్దేశిస్తున్నది. ఆయన శంఖారావాన్ని వినగల విజ్ఞతను భారత ప్రజాకోటి ప్రదర్శించగలదనే విశ్వసిస్తున్నాము.



శ్రీ గోకుల్ భాయ్ భట్

1 వ పేజీ తరువాయి
జయపూర్ ప్రతినిధులకు స్వాగతవచనం

1 వ పేజీ తరువాయి
గాంధి మహాత్మునికి శ్రద్ధాంజలి

స్వరాజ్యంనిమిత్తం తన జీవితమంతా పోరు సల్పిన మన ప్రియసోదరుడు సుభాష్‌చంద్రబాబుకు జోహారులు అర్పించడం మనకర్వాతి కర్తవ్యం. ప్రజానీకం ఆయనను "నేతాజీ" అని ప్రేమతో పిలుచుకొంటుంది. నిజమైన యోధుడు, వీరుడు. దేశసేవలో ఆసువులు బాశాడు. పూర్వమెవరూ పెట్టని నూతనమార్గాలవెంట ప్రయాణం సాగించ సాహసించాడు. ఉరకలువేసే దేశభక్తి ఆయనకు విశ్రాంతి నివ్వలేదు. తన మాతృదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించితీరగలదని ఆయనకు అచంచల విశ్వాసం. "సాహసే లక్ష్మి" అని పెద్దలనుడి. ఆయన సాహసించి, కృషిచేశాడు. మాతృదేశ స్వాతంత్ర్యానికి ఆత్మబలిదానంచేశాడు. అంతులేని తన సేవాత్యాగాలవల్ల కలిగిన ఫలాన్ని ఆయన మన అనుభూతికి విడిచివెళ్లాడు.

కురువృద్ధులు

పండిట్ మదనమోహన మాలవ్యా శ్రీ విజయరాఘవాచారి—వీరిరువురు భారత జాతీయోద్యమానికి కురువృద్ధులు. 1909 వ సంవత్సరంలో లాహోర్ కాంగ్రెస్‌కు, 1918 వ సంవత్సరంలో ఢిల్లీ కాంగ్రెస్‌కు పండిట్ మాలవ్యా అధ్యక్షత వహించాడు. శ్రీ విజయరాఘవాచారి 1920 లో నాగపూర్ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించాడు.

రాష్ట్రపతి ప్రజల ప్రతినిధి

డాక్టర్ పట్టాభికి జోహార్లు

(మిగతా 1 వ కాలంలో)

భాషారాష్ట్రాలపై తుదినిర్ణయం

మూడు నెలలలోగా నివేదిక సమర్పించాలని
సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూ, డాక్టర్ పట్టాభితో
కాంగ్రెసు ఉపసంఘం నియామకం

గాంధీనగర్, డిసెంబర్ 18 —

భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణానికి సంబంధించిన సమస్యలన్నింటిని పరిశీలించి వర్కింగ్ కమిటీకి మూడు మాసాలలోగా ఒక నివేదికను సమర్పించవలసిందని డాక్టర్ పట్టాభిసీతారామయ్య, పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్‌పటేల్ ముగ్గురితో, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక ఉపసంఘాన్ని నియమించింది.

భాషా ప్రయుక్తరాష్ట్ర నిర్మాణాన్ని గురించి కాంగ్రెసు ఇదివరలో చేసిన నిర్ణయాలదృష్ట్యా, ప్రస్తుత పరిస్థితులలో కర్తవ్యమేమిటో ఈ ఉపసంఘం పరిశీలించి తన సిఫారసులు చేయనున్నది.

ఈ తీర్మానాన్ని పండిట్ గోవిందవల్లభపంత్ నేటిఉదయం విషయ నిర్ణయ సభలో ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఆ తీర్మానం పూర్తి పాఠం యిది :

"ఏక భాషాప్రయుక్తంగా నూతన రాష్ట్రాలను ఏర్పరచడాన్ని గురించి, ఇందుకోసం అవసరమైన ప్రాంతాలలో ప్రస్తుత రాష్ట్రాలను పునర్విభజించవలసిన ...

ప్రయుక్త రాష్ట్ర నిర్మాణం జరగాలని ప్రజలలో గల తీవ్ర వాంఛను కాంగ్రెసు గుర్తించింది. కాంగ్రెసు ఈ సిద్ధాంతాన్ని ఆమోదించిందికూడా. అయినా, రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడు నియమించిన భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ విచారణ సంఘం నివేదికదృష్ట్యా, స్వాతంత్ర్యసిద్ధివల్ల ఏర్పడిన నూతన సమస్యలదృష్ట్యా పరిస్థితిని సింహావలోకనంచేసి ఇదివరలో కాంగ్రెసు చేసిన నిర్ణయాలు, ప్రస్తుతావసరాల దృష్ట్యా ఈ సమస్యను తిరిగి పరిశీలించడానికి డాక్టర్ పట్టాభి సీతారామయ్య, పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌గార్లతో ఈ కాంగ్రెసు ఒక ఉపసంఘాన్ని నియమిస్తున్నది. ఈ ఉపసంఘం ...

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఈ ఉపసంఘాన్ని నియమించడానికి వర్కింగ్‌కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించిందని పండిట్ గోవిందవల్లభ్‌పంత్ వివరించగా, సవరణలన్నీ ఉపసంహరింపబడి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

చాంగ్‌కై-షేక్ : సైనిక నాయకులతో అత్యవసర చర్చలు

ప్రధాన సైనిక కార్యాలయం నాన్‌కింగ్ వద్దకు మార్పు

నాన్‌కింగ్, డిసెంబర్ 17—

జనరలిజ్మో చాంగ్ కై-షేక్ యుద్ధరంగంలోని తన ప్రధాన కార్యాలయాన్ని నేడు నాన్‌కింగ్ ఉత్తరాన 40 మైళ్ళ లోపలకు వెనక్కి తీసుకువచ్చాడనీ నాన్‌కింగ్, షాంఘై నగరాల రక్షణగురించి చర్చించడానికి సైనిక నాయకులతో సమావేశం జరిపాడనీ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

సాంఘిక, ఆర్థిక సమత్వం

శాంతియుతంగా అహింసామార్గంలో జరగాలని
శ్రీ శంకరరావు దేవ్ వివరణ

ఆర్థిక కార్యక్రమానికి విషయ నిర్ణయ సభ ఆమోదం

జయపూర్, డిసెంబర్ 18—

కాంగ్రెస్ ఆర్థిక కార్యక్రమాన్ని గురించి వర్కింగ్ కమిటీ తయారుచేసిన తీర్మానాన్ని శ్రీ శంకరరావుదేవ్ ప్రతిపాదించగా జయపూర్ కాంగ్రెస్ విషయనిర్ణయసభవారు నేడు ఆమోదించారు. శాంతియుతంగా సామాజిక న్యాయసూత్రానుగుణ్యంగా ఇండియన్ యూనియన్ సాంఘిక వ్యవస్థ నెలకొల్పబడాలని ఈ తీర్మానంలో స్పష్టం చేయబడింది.

ప్రజాసేవకు నియమాలు

మంత్రులే ప్రజలకు మార్గదర్శకులు కావాలి

విషయనిర్ణయసంఘసభలో మిశ్ర సవరణకు ఆమోదం

గాంధీనగర్, డిసెంబర్ 17—

నిన్న ఉదయం కాంగ్రెస్ కమిటీ చర్చించి ప్రవేశపెట్టిన స్వతంత్ర భారత ప్రజానీక కర్తవ్యానికి, కాంగ్రెస్‌వాదులు, నాయకులు ప్రజాసేవను అనుసరించవలసిన నియమాలనుగురించి ఆమోదించిన తీర్మానాన్ని నేటి విషయనిర్ణయ సభలో కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావ్‌దేవ్ ప్రవేశపెట్టాడు. ఆచార్య జుగల్ కిశోర్ బలపరిచాడు.

కాంగ్రెస్ వాదులలో అధికార వ్యామోహం హెచ్చిందన్న మాటను, ప్రభుత్వ వ్యవహారములకు సంబంధించిన ఫిర్యాదులో రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలు పరిశీలించాలన్న వాక్యాన్ని తీర్మానము నుంచి తొలగించవలసిందని శ్రీ విశ్వనాథదాస్ ఒక సవరణను ప్రతిపాదించాడు.

బాల్టిక్ సముద్రంలో రష్యన్ యుద్ధనౌకలు

పెద్దతరగతికి చెందినవి రహస్యంగా నిర్మించబడుతున్నవట

పాఠకులకు వినతి

జయపూర్ కాంగ్రెసు, మహాసభ కార్యక్రమ వివరాలతో స్థలాభావంచేత నేడు వారఫలితాలు (తారాబలం— చంద్రబలం) ప్రకటించలేక పోయినాము. రేపు వీటిని ప్రచురిస్తాము.

—ఎడిటర్

బిజినెస్ పేజీ

నవరసు రేటు

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ తదియ ఆదివారం డిశెంబర్ 19-వ తేదీ

జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్ష పీఠంనుంచి...

పలసరాజ్యాలకు స్వస్తి, ఇంపీరియలిస్టు, ఫాసిస్టు శక్తుల నిర్మూలన: ఇండియా విదేశ విధానానికి ప్రాతిపదికలు

ఇండియా అనుసరించదగు విదేశాంగ విధానాన్ని గురించి ముచ్చటిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ప్రపంచ సుస్థిర శాంతి సాధనే మన పరమలక్ష్యమని, ఆసియా ఖండంలో స్వాతంత్ర్య సముపార్జనకై పోరాటం సాగిస్తున్న ఇండొనీసియా మున్నగు దేశాల ప్రజలను ఇండియా అభినందిస్తూ, వారి స్వాతంత్ర్య వాంఛపట్ల హృదయపూర్వకమైన సానుభూతిని ప్రకటిస్తున్నదని విశదం చేశారు.

ఇండియా స్వాతంత్ర్య సాధనకై జరిగిన సుదీర్ఘసమరంలో భారతజాతీయ కాంగ్రెసు సహజంగా ఈసమరంలోనే నిమగ్నమై, విదేశవ్యవహారాలను గురించి ఎక్కువ శ్రద్ధవహించలేకపోయింది.

ఏమైనప్పటికీ, 1920 తరువాత కొంది సంవత్సరాల పాటు మాత్రం విదేశ విధానం సందర్భంగా కాంగ్రెస్ తీర్మానాలు చేయ్యడం మనకు తెలుసు.

మనం జాతీయసమరంలో నిమగ్నమైవుండి కూడా, పీడితప్రజల, బానిస ప్రజలస్వాతంత్ర్య సమరంలో దీనిని ఒక భాగంగా మాత్రమే తలపోస్తూ వచ్చాము. అందుచేతనే, ప్రపంచంలో వరకీతవను, పరప్రాబల్యానికి లోనై బాధితులయిన ప్రజలందరిపట్ల మనం సానుభూతి చూపించాము.

ఇండియాలోని ఇంపీరియలిస్టులకే కాక, ప్రపంచంలో ఏ తావులోని ఇంపీరియలిస్టులకైనా కూడా మనం విరోధులము.

తత్ఫలితంగా మనం నాటి ప్రతిఘాటులము. చైనాలోనేమి, స్పెయినలోనేమి, అబిసీనియాలోనేమి, చెకోస్లొవాకియాలోనేమి, మరెక్కడేమి గల ఇంపీరియలిస్టు, ఫాసిస్టు శక్తులపట్ల, ఆ ప్రభుత్వాలపట్ల భారత జాతీయ కాంగ్రెస్ తన అసమ్మతిని ప్రకటించింది.

2. కాంగ్రెస్ అనధికార సంస్థ గనుక ప్రధాన సూత్రాలను మాత్రమే చెప్పగలిగింది. ప్రత్యేక సమస్యలలో దానికి నిమిత్తంలేదు. విదేశాలలోని భారతీయుల విషయమై మాత్రమే కాంగ్రెస్‌కు మాటి సంబంధం కలదు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కూడా కాంగ్రెస్‌కు జాతిభేద సమస్యతో నిమిత్తం కలదు.

...

ఉంటుంది. ఇండియా తన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవలసివుంది. కాని, భారత జనకుని నాయకత్వాన అది ఏ సూత్రాలపై నిలబడ్డదో, వాటిని విస్మరించినట్లయితే ఇండియా తనస్వాతంత్ర్యాన్ని దుర్మార్గంతో రక్షించుకుంటుంది.

8. పరస్పర వైరుధ్యం గల ఏ రాజ్యాల కూటమితో తనకు సంబంధం లేకుండా వుండడం ఇండియా విదేశవిధానమని నిర్ణయించబడింది.

...

వ్యవహారాలకుగాని, అంతర్జాతీయ విధానాలకుగాని ఏవిధంగాను ప్రతిబంధకంగా వుండకూడదు.

12. ఈ ప్రధాన సూత్రాలను దృష్టిలో వుంచుకొనే కామన్‌వెల్త్‌రాజ్యాలతో ఇండియా కాపి సంబంధ బాంధవ్యాల సమస్యను గురించి చర్చించవలసివుంటుంది. ఇండియా తక్కిన ప్రపంచరాజ్యాలనుంచి వేరు...

...



ప్రధానమంత్రి స్వచ్ఛంద సేవకదళాల సర్వాధిపతి

జోధ్‌పూర్ ప్రధాని శ్రీ జయనారాయణ్ వ్యాస్ వాలంటీర్ దళాధిపతి

భారత చరిత్రలో పరివర్తన ఘట్టం: గాంధీజీ ధర్మసూత్రాలు అంతర్భూతమయ్యేటట్లు నవసమాజ నిర్మాణమే మన కర్తవ్యం



న్యూఢిల్లీ సభలో సర్దార్‌తో ఇటీవల డాక్టర్ పట్టాభి



జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో ప్రత్యేకంగా నిర్మించబడిన "గాంధీనగర్" రైలుస్టేషన్



గాంధీనగర్ రైలుస్టేషన్ మరొక దృశ్యం

కానీ, పారిశ్రామికులుగానీ శాసించటం ప్రారంభిస్తే విజయానికి కాంగ్రెస్ ప్రముఖ్యం ఏ కట్టుపెట్టి సమష్టి కార్యాచరణం సాధ్యంకాదు. ఇవన్నీ లేకపోతున్నది. అయినప్పటికీ ఉన్నత ప్రభుత్వ విధానాలకు సంబంధించిన విష కాంగ్రెస్ అనేక విషయాలను...

...

మారాలంటే, దేశకాలపాత్రానుసారంగా మార పలసివుంటుంది. మన సనాతనవాదులు తమ మనసు మార్చుకొని కాలంతోపాటు ఒకటిరెండడుగులు ముందుకు వేస్తే, మనలను క్రుంగదీసేవారుగా కాకుండా, మనకు సహాయభూతులుగా వుండగలరు.

జాత్యాభ్యున్నతికి ప్రాతిపదికలైన ముఖ్య సిద్ధాంతాలూ, దాని చిహ్నాలూ మన రాజ్యాంగంలోని ప్రాథమికస్వత్వాలను వివరించే ప్రకరణంలో పొందుపరచబడ్డవి. ఈ సిద్ధాంతాలే మన రాజ్యాంగభవనానికి పునాది, మిద్దెవంటివి. తక్కినవి గృహోపకరణాలు కుల మత విషకలుషితం కాని ఏకజాతీయతే మన లక్ష్యం. భారతదేశం వేద, బౌద్ధ, జైన, శిఖ్ఖు, ఇస్లాం, క్రైస్తవ మతాలకు కూడలిగా వుండడంచేత—నిజమైన మతం ప్రబోధించే—సమీచీన జాతీయతను ప్రకటింపజేయగల ఏకైక దేశం కాగలదు. మతం కేవలం మూఢ విశ్వాసంగా పరిణమించినప్పుడు జీవిత దృక్పథం సంకుచితమై జీవిత విజయాలను నిష్ఫలం చేస్తుంది.

ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల విక్రయానికి ఏజెంట్లు కావలెను.

పాణ్యం (కర్నూలుజిల్లా)
చల్లపల్లి (కృష్ణాజిల్లా)
భట్టిప్రోలు (గుంటూరుజిల్లా)

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్ష పీఠంనుంచి...

"నేటికి మనమంతా స్వరాజ్యాను భూతిని పొందుతున్నాం. కాని, స్వాతంత్ర్య జ్యోతి ఇంకా ప్రవేశించలేదు. న్యూఢిల్లీలోని, సెంట్రల్ సెక్రటేరియట్‌లోని ఉత్తర భాగంలోని "...ర్చి" మీద ఇలా వ్రాయబడివుంది:—

"స్వాతంత్ర్యం అనేది స్వర్గాన్నుంచి ఊడి పడేదికాదు. స్వాతంత్ర్యసిద్ధికి తగిన సన్నాహాలు ముందుగానే ప్రజలు చేసుకోవాలి, స్వాతంత్ర్యాన్ని కష్టపడి సంపాదించుకొని అనుభవించాలిగాని, ఇది ఊరికే లభించేదికాదు."

"స్వరాజ్యసిద్ధికి, స్వాతంత్ర్యమునకు పూర్ణ...

సంస్థానాల సమస్యాపరిష్కారంతో ఫ్యూడల్ వ్యవస్థకు స్వస్తివాచకం, జాతీయ పురోభివృద్ధికి నాంది ప్రస్తావన


జాతీయ వ్యవస్థ నెలకొల్పడమే నేడు మన ఆశయం. పవిత్రమైన మన జాతీయతకు భంగం కలిగించే "సర్వరోగాల" నుండి మనం విముక్తులం కాగలిగామని ఆశిద్దాం. ఇండియా గౌరవానికి, ప్రతిష్ఠకు, తగినవిధంగా, ప్రథమంలోనే విజయాన్ని సాధించిన మన సైన్యాలకు, సైనికోద్యోగులకు ఈ సందర్భంలో సాల్యూట్ చేద్దాం."

"సంస్థానాల సమైక్యతతో అనేక ఫలితాలు సిద్ధించినవి. కాని, ఇంకా కొన్ని సత్ఫలితాలు సిద్ధించవలసివున్నవి. స్వయంపోషకమైన సంస్థానాధిపతిగా వుండికూడా మాల్వాతో కలిసివుండటానికి గ్వాలియర్ మహారాజా చేసిన స్వార్థత్యాగాన్ని మనం చాలా మెచ్చుకోవలసివుంది. జయపూర్, జోధ్‌పూర్, బికనీర్, జైసల్మీర్ మహారాజులకు అవశ్యప్రాయమయిన ఉదాహరణగా ఈ విషయం చెపుతున్నాను. ఈ నాలుగు సంస్థానాలతో కలిసి రాజస్థాన్ సంస్థానాలతో చేర్చి మత్స్య యూనియన్‌ను కలిపితే, మహారాజస్థాన్ అవతరణను గురించి మనం ఆశిస్తున్నాం కదా? ఇంక భోపాల్, రాంపూర్ సంస్థానాలు కూడా లీనం కావలసివున్నవి."

ఇప్పటికీ ఏకపాంతంలోనూ విలీనంకానట్టి కూచ్ బీహార్, త్రిపుర, మణిపూర్ వంటి సంస్థానాలలో పరిపాలన, నైతిక విషయాలలో నూతన సమస్యలు ఉత్పన్నమౌతున్నవి. తిరువాన్కూరు,...

...రూపుమాపడానికి మనం ఇక పూనుకోవలసి వుంటుంది ఇప్పటి భూస్వామ్య హక్కులు. వాటికి సంబంధించిన అధికారాలు మనకు నచ్చక పోవడంవల్లనే మనం ఈ విధంగా చర్య తీసుకున్నాము. కాని, అట్టి అధికారాలు, హక్కులు కలవారిపై మనకు ద్వేషభావం లేదని మనం స్పష్టపరిచి వుండాలి...

...వలసివున్నది. ఒక మిద్దెఇంటిని కట్టడంనిమిత్తం ఒక పెంకుటిల్లును పడగొట్టాలని ఊహించుకోండి. ఆలా ఆ ఇంటిని పడగొడుతున్నప్పుడు పెంకులు, ఇటుకబెడ్డలు, కలప అన్నీ అన్నివైపులా పెడజల్ల...



గాంధీనగర్‌లో బహిరంగసభ జరిగే మండపం మధ్యన వుంచడానికి రాజపుత్ర చిత్రలేఖనాపై ఖరిలో చిత్రించబడిన ఒక చిత్రం

పట్టణజీవిత వ్యామోహాన్ని అరికట్టి, పట్టణవాససౌకర్యాలను గ్రామస్థులకు లభింపజేయడానికి ఉపజ్ఞాపూరిత ప్రణాళిక


ప్రపంచానికి ప్రాణమూ, తరగని సంపదా కార్మికులే పట్టణాలలో సక్రమంగా నెలకొల్ప బడిన పరిశ్రమలలోను, ఇప్పటి కింకా ఒకదారీ తెన్నూ లేని గ్రామాలలో వృత్తులనూ తీర్చిదిద్ది, నిరంతరాయంగా వాటిని పెంపొందించే తరగని పెట్టుబడి పట్టణాలలోను, పల్లెలలోనూ వున్న కార్మికులే. అందువల్ల దేశపు ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో కార్మికులదే ప్రధాన పాత్ర. ప్రముఖమైన పాత్రంకూడా. కార్మికులకు సంబంధించి...

ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ స్థాపించబడింది ఈ కాంగ్రెస్ ఆశయం ఇది.

"సమాజంలో వ్యక్తులందరి సర్వతో ముఖాభివృద్ధికి అలాంటి ఆటంకాలు వుండజాలని నూతన సామాజిక విధానాన్ని, సాంఘిక, ఆర్థిక, రాజకీయమైన దోపిడీని, అసమానత్వాన్ని క్రమక్రమంగా తొలగించడం ద్వారా, మానవుల వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించడానికి సంఘనిర్మాణంలోను, ఆరిక కార్యకలాపాలలోను లాభా...

వేతనాలచట్టం (1948): బొగ్గు గనుల ప్రావిడెంటు ఫండు, బోనస్ ప్రణాళికల చట్టం (1948); కార్మికులకు ప్రభుత్వభీమా చట్టం, వగైరా చట్టాలన్నీ శరవేగంతో ఆమోదించబడినవి ఇందులో కొన్ని చట్టాలు కార్మికుల హక్కుల నిర్వచన చట్టాలని దేశంలో అనేకమంది ప్రశంసించారుకూడా. పారిశ్రామిక వివాదాల చట్టాన్ని అమలుజరపడానికి, పారిశ్రామిక వివాదాలను శాంతియుతంగా రాయబారాలద్వారా పరిష్కరించడానికి అనేక సందర్భా...

...వైభవానికి పునరుద్ధరింపబడ గలవని, మన జాతీయ జీవన పునర్నిర్మాణంలో అవి తిరిగి ప్రధానపాత్రవహించగలవని ఆశిద్దాం. మన నూతన రాజ్యాంగం ఈ సందర్భంలో కొత్త త్రోవలు తొక్కగలదని, మనజాతీయ ఆర్థిక వ్యవస్థలో గ్రామానికి అధిక ప్రాధాన్య మిస్తామని అనుకోవడంలో మనకు ఆనందం వున్నదని ఇంతవరకూ ఆశిస్తూ వున్నాము. మనిషి వయస్సుతోను, కాలంతోను మార్పుచలసివస్తుంటే దుస్తులవలె...



దేశసంపద సెం.3. చీనా

చీనాదేశ సౌభాగ్యము క్రీ.శ. ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ శతాబ్దములలో అత్యున్నతస్థితిని పొందెను. ఆకాలమున చీనా ఐకమత్యము కలిగి బలముగానుండెను. అందలి ప్రజలు సుఖముగా ఉండేవారు; కళలకును, విజ్ఞానమునకును అదియెన్నో వికాసములను పమకూర్చినది; మతము, తత్వశాస్త్రము, సాహిత్యమున్నూ అత్యున్నత స్థానములను ఆక్రమించాయి; కాకితాల తయారున్నూ, కర్రదిమ్మముద్రణమున్నూ ప్రాముఖ్యమువహించెను. వాణిజ్యము పెంపొందినది; తేయాకు కవి పెట్టబడింది; పట్టుపరిశ్రమ అభివృద్ధిగా ఉండెను; కళల విషయమందును, సాంకేతిక నైపుణ్యమునను విశేషంగా అభివృద్ధులుజరిగాయి.

బలీయమును, భాగ్యవంతమును అయిన ఇండియా దేశము నేడు నిర్మింపబడుతూ ఉన్నది. కాని ఒకదేశనిర్మాణానికి సొమ్ము అవసరము. మీరు పొదుపుగా ఉండి, పరిశ్రమించి, నిల్వచేయతగినంత సొమ్మును నిల్వచేసి, పేర్వేరు రకముల గవర్నమెంటు సెక్యూరిటీలలో వడ్డీకి వేసినయెడల, ఈ సొమ్మును ఉపయోగకరమైన కార్యములకు ఉపయోగపడుచున్నది. ఆయా దేశముల సౌభాగ్యమునకు పట్టుకొమ్మలు. నిల్వచేసిన సొమ్మును లాభకరంగా వడ్డీకి వేసినయెడల లభిస్తుంది అనే సంగతిని జ్ఞాపకముంచుకోండి. ఇందువల్ల మీరుకూడా లాభం పొందగల్గుతారు. నిల్వచేసిన సొమ్మును లాభసాటిగా వడ్డీకివేసుకుంటే మంచివడ్డీలభించి, మీబిడ్డల విద్యకును, ఉద్యోగవిరామమైన తరువాత మీరును, మీభార్యయును సుఖముగాను, భద్రముగాను జీవించడానికిన్ని అవసరమైన మూలధనము ఏర్పడును.

లాభకరమైన పెట్టుబడుల మూలముగా మీ నిలువ సొమ్ములను భద్రపరచుకోండి.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌ల పైన మీ సొమ్మును వినియోగించుకోండి.

ఈ సర్టిఫికెట్‌లను 5, 7, 12 సంవత్సరాల తరవాతలలో మీరు తీసుకుంటే, అవి పరిపక్వమైన పిమ్మట వరుసగా వాటిమీద 3%, 3½%, 4 1/6% వడ్డీ మీకు వస్తుంది.

మీ సొమ్మును యితర గవర్నమెంట్ సెక్యూరిటీలలోను, పోస్టు ఆఫీసు అందు సేవింగ్సు బ్యాంకు అక్కౌంట్లలోను, భీమాకంపెనీలలోను, సహకార సంఘములలోనూ కూడా వడ్డీకి వేసుకోండి.

మీరు నిల్వచేసిన సొమ్ము అంతా భద్రముగా వడ్డీకి వేసుకోండి

రేపటికొరకు నేడే సొమ్ము నిల్వ చేసుకొండి

ఇండియా గవర్నమెంటు, ఫైనాన్సు మినిస్ట్రీవారి ప్రకటన.

జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్ష పీఠంనుంచి...

అశేష భారత ప్రజానీకానికి పుష్టి, తుష్టి కలిగించడానికి అధికాహారోత్పత్తి, అధికారోగ్యసాధన తక్షణ కర్తవ్యాలు

"జీవితానికి ఆహారం ఎంత ముఖ్యమో, ఆరోగ్యం అంత ముఖ్యం. 'మాన్యం తక్కువ, మంది ఎక్కువ' అన్న పద్ధతిలోవుంది మన దేశం. అందరికి తగినంత తిండి, గుడ్డ లభించాలంటే, అవసరపు ఆదాయానికి చేతి పనులను, లలిత కళలను పునరుద్ధరించాలి. ఖద్దరును, కుటీర పరిశ్రమలను వ్యాప్తం చెయ్యాలి. సారవంతములై, మలేరియా మూలంగా నిష్ఫలంగా పడివున్న భూమిని సాగుబడిలోకి గొనిరావాలి. అప్పుడే మనకు భౌతికంగా పరిపుష్టి, ఆధ్యాత్మికంగా ఉన్నత వికాసాలూ లభిస్తాయి" అని జయపూర్ కాంగ్రెస్ అధ్యక్షపీఠంనుంచి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఉద్బోధించారు.

మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది దాని వెంట వచ్చే రాజకీయంగా కల్లోలం చెలరేగి, అశాంతి ఆందోళనలు వ్యాపించింది ఈ అశాంతి ఆందోళనల మధ్య చేతిపనులను, లలిత కళలను పునరుద్ధరించడంద్వారా మన జాతివి బలపరుచుకోదగు ఉత్తమ మార్గాలను గురించి యోచించడానికి తగినంత సావకాశం లేకపోయింది. "మంది హెచ్చు, మాన్యం తక్కువ" అన్న ఆరాటానికి, "సేద్యమే జీవనోపాయం" కావాలన్న వివాదానికి పొత్తు పూజ్యమైంది. పరిశ్రమలు జీవనోపాధి కలిగించే మాట వాస్తవమేకాని జనాభాలో అతి స్వల్పాంశానికే వాటి ఉపయోగం. భూమిమీద ఆధారపడి బ్రతికేవారి సంఖ్య ఫ్యాక్టరీలలో పని చేసి జీవించేవారి సంఖ్యకంటె కొంచెం ఎక్కువైనమాట నిజమే కాని, అదికూడా వారికి తగినంత జీవనోపాధిని సమకూర్చజాలదు. పైగా వ్యవసాయం మూలంగా కిట్టుబడి అయ్యేది మరీ తక్కువేమో, వారి జీవన ప్రమాణంకూడా అంతంతగానే వుండి పేదరికమే తొంగిచూస్తూ వుంటుంది.

పనిపాటులు ఎక్కువగా లభించాలంటే భూమికి భారం తగ్గించాలి. అలా తగ్గించాలంటే పూర్వపు చేతిపనులను పునరుద్ధరించాలి.

జపాన్‌లో ప్రతి గృహం ఒక ఫ్యాక్టరీ, డోకియోలో ఒకే ఒక గదిలో ఏర్పాటు చెయ్యబడిన వైనా, రెండు గదులలో ఏర్పాటు చెయ్యబడిన వైనా మొత్తం 60,000 ఫ్యాక్టరీలువున్నాయి. ఒక్కొ వెదురు నుంచే కల్పనా చాతుర్యం, శిల్పం, కళ ఉట్టిపడే వస్తుసామగ్రి 120 రకాలు తయారౌతుంది.

1937 లో జపాన్‌లోని వ్యవసాయదారులలో నూరింట 75 మంది కేవలం భూమి మీదనే ఆధారపడి జీవించేవారు. మిగిలిన 25 మంది సేద్యంతోపాటు ఇతర పనులు—గ్రామీణ పరిశ్రమలవంటివాటిలో కూడా పనిచేసేవారు. 1938 లో ఈ వ్యవసాయదారులలో నూరింట 54 మంది సేద్యంతోపాటు పరిశ్రమలలో కూడా పనులు చేస్తూవుండేవారు. 1941 లో వీరి సంఖ్య నూరింట 58 15, 1942 లో నూరింట 61.6 కు, 1943 లో 65 1.8 పెరిగింది.

జపాన్‌లో 60,000 ఫ్యాక్టరీలున్నాయి. ఇవి ఒక్కొక్కటి అయిదుగురికంటె ఎక్కువగా గ్రామీణులకు ఉద్యోగా లిస్తున్నవి. ఈ సంఖ్య తరుచుగా పెరుగుతూ వుందని ఇటీవల చేసిన అంచనాలు సూచించినవి. జపాన్‌లో ప్రభుత్వం 88 మోడల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసింది. ఈ ఫ్యాక్టరీలలో గ్రామీణ పరిశ్రమలకోసం, గ్రామీణులైనవారినే టెక్నీషియనులుగా తరిఫీదుచేస్తున్నది వ్యవసాయ పరిశ్రమల విషయంలో కొన్నేని మూపాల శిక్షణ ఏర్పాట్లు చేసినది. రైతులకు ఈ ఫ్యాక్టరీలలో ఉచితంగా శిక్షణ నిస్తున్నది.

ఏడేళ్ళపాటు తమ ప్రైమరీ విద్యాభ్యాసం సాగించి, పూర్తిచేసిన బాలబాలికలకుకూడా ఈ కేంద్రాలలో పారిశ్రామిక విద్యను నేర్పుతారు.

పనిపాటులు దొరకక బాధపడే గ్రామీణులకు ఉపాధి కల్పించడం, నగరాలకు అవసరంకాని పరిశ్రమలను గ్రామప్రాంతాలకు మార్చడంద్వారా వీటి ఒత్తిడి, సమ్మర్దం తగ్గించడం, ముడిపదార్థాలను ఎక్కడ దొరికేవాటిని అక్కడనే ఉపయోగిస్తూ, పనులులేక తీరుబడిగావుండే మాసాలలో రైతులకు అవసరపు పనులు కల్పించి, వారి రాబడిని వృద్ధిచెయ్యడం—ఇదే ఈ పారిశ్రామిక కేంద్రాల లక్ష్యం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరచడం కోసం, గ్రామపరిశ్రమలలో పాల్గొనవలసిందిగా జపాన్ ప్రభుత్వం రైతులను అధికంగా ప్రోత్సహిస్తున్నది పెద్దపెద్ద నగరాలలో పరిశ్రమలు యుద్ధాపూర్వపు ఉజ్జ్వల పరిస్థితి తిరిగి పొందగలగడానికి ఇంకా కొన్ని సంవత్సరాలు పట్టుతుంది కనుక, యుద్ధ ప్రాంతాలనుంచి తిరిగి వచ్చే సైనికులకు గ్రామాలలోనే స్థిరవసతి కలిగిస్తున్నారు.

పునర్నిర్మాణ ప్రణాళిక

జపాన్ ప్రభుత్వం యుద్ధానంతర గ్రామ పునర్నిర్మాణానికి ఇటీవలనే (1948 జూన్) ఒక ప్రణాళికను సిద్ధం చేసింది జపాన్ జాతీయార్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి భూమి సంపదలకు, పరిశ్రమలకు మధ్య సహకారం అవసరమని ప్రణాళిక ఉపోద్ఘాతంలో ఉద్ఘాటించింది. గ్రామాలలోనే ముడి పదార్థాలను అతిలాభప్రదంగా, అత్యుత్తమంగా వినియోగించవచ్చును. అందుకనే గ్రామీణులచేతనే పెట్టుబడి పెట్టించి, పల్లె కార్మికులకు గ్రామీణులైన పెట్టుబడిదారులకు మధ్య అత్యధిక సాన్నిహిత్య సహకారాలను సాధించగలిగే విధానాలను నిర్ణయించవలసినదిగా గ్రామ పారిశ్రామిక సంఘాలను జపాన్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది ఈ సంఘాలే గ్రామీణపరిశ్రమల బాధ్యతను వహిస్తాయి.

ఈ సంబంధంలో జపాన్ ప్రభుత్వం 11 సూత్రాలను నిర్ణయించింది.

మొదటిది: ప్రణాళికలో పేర్కొనబడిన పారిశ్రామిక కేంద్రాలు ముడిపదార్థాలు పుష్కలంగా లభించే గ్రామప్రాంతాలలోను కోస్తాగ్రామాలలోను, పర్వతప్రాంతాలలోను ఏర్పాటు చెయ్యాలి

రెండవది: ఆ పరిశ్రమలకు పెట్టుబడిని సహకారపద్ధతిలో గ్రామస్థులే పెట్టుబడి పెట్టాలి.

మూడవది. కార్మికులను సాధ్యమైనంతవరకు స్థానికంగానే సేకరించాలి కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఇతర ప్రాంతాలనుంచికూడా రప్పించవచ్చు.

నాలుగవది: ముడిపదార్థాలు స్థానికంగా దొరికినవై వుండాలి. కొన్ని సందర్భాలలో ఇతర ప్రాంతాలనుంచికూడా తెప్పించుకోవచ్చు. ఉదాహరణకు వెదురు పరిశ్రమకు కేంద్రమైన ఒక గ్రామం వెదురును 50 మైళ్ళదూరంలోని మరొక ప్రాంతంనుంచి తెప్పించుకోవచ్చు.

అయిదవది: జపాన్‌లోగాని, విదేశాలలోగాని గిరాకీ వుండేటంతలో పరిశ్రమను ఎంతకాలమైనా సాగించవచ్చు.

ఆరవది: తయారైన వస్తుసామగ్రి అతి ప్రశస్తంగా వుండాలి. ప్రజల భిన్నమైన అభిరుచులకు తగినట్లుగా రకరకాలవస్తువులను తయారు చెయ్యడానికి పరిశ్రమల సంఘాలు ప్రోత్సహించాలి.

ఏడవది: గ్రామీణ పరిశ్రమలపై గ్రామపారిశ్రామిక సంఘాలకే సంపూర్ణ పర్యవేక్షణాధికారం వుంటుంది.

ఎనిమిదవది: ఈ సంఘాలు పెట్టుబడినిసమకూర్చుకొనడంలోను, పరిశ్రమలనుఏర్పాటు చెయ్యడంలోను, పరిశ్రమలపెన్నుబడిగాని కొంగ్రొత్త విధానాలను ప్రవేశపెట్టడంలోను, ముడి పదార్థాలను సరఫరా చెయ్యడంలోను, ఉత్పత్తి చెయ్యబడిన వస్తువుల విక్రయంలోను తోడ్పడతాయి.

తొమ్మిదవది: ఈ సంఘాలు వస్తువులనాణ్యాన్ని, పరిమితిని ఒకకంట జాగ్రతగా కనిపెట్టుతూ, స్థానిక మార్కెట్లలో అమ్మకపు ధరలను నిర్ణయిస్తూ వుంటాయి.

పదవది: ఇవి గ్రామ సీమలలోని అటవీ సంఘాలతోను, వ్యవసాయ సంఘాలతోను అధిక సాన్నిహిత్యం కలిగివుంటాయి.

పదకొండవది: ఈ సంఘాలు ఏదైనా ఒక పరిశ్రమను ఏర్పాటు చెయ్యదలచినపుడు, వాటికి సంబంధించిన వివరాలను సంపూర్ణంగా అందజేస్తే, ఆ వివరాలను పరిశీలించి సెంట్రల్ అగ్రికల్చర్ బ్యాంక్ పెట్టుబడికి సహాయం చేస్తూవుంటుంది.

ఈ విధంగా కుటుంబ పరిస్థితులను చక్కబడుచుకొని, ప్రశాంతి ఏర్పరచుకొన్ననాడు చేతి పనులు, లలితకళలద్వారా మనం అన్ని సంతుష్టినేగాక జీవనో పాధినికూడా కూర్చుకో గలుగుతాము. ప్రాపంచిక సంపదకంటె ఆత్మానందం గొప్పదని, జీవితంకంటె ఆత్మగౌరవం మహోత్కృష్టమైనదని గ్రహించ గలుగుతాము.

ఇటీవల, ప్రయోజనాన్నే లక్ష్యంగా పెట్టుకోవడంతో, వస్తూత్పత్తిలో కళాకౌశలాన్ని ప్రదర్శించడానికి అవకాశం లేకుండా పోతున్నది. యంత్రాలకే విశేష ప్రాముఖ్యమిచ్చే పాశ్చాత్యుల నాగరికత మూలంగానే ఈ విధంగా కళావృష్టికి భంగపాటు వాటిల్లుతున్నది. గృహమే స్వర్గసమమనీ, కళాసిద్ధికి పరమలక్ష్యం ప్రయోజనమేననీ గ్రహించినవారు బహుస్వల్పం. ఈ రెండింటికీ పరస్పరం సమన్వయంకుదిరిననాడు, ఉద్యోగాభివృద్ధికి అనంతమైన అవకాశాలు కలుగుతవి వృథాగాపోయే ప్రతి వస్తువును ప్రయోజనకరంగా మార్చుకోవచ్చు. దర్జీ కుట్టుపనిలో కత్తిరింపుల క్రింద మిగిలే గుడ్డముక్కలనుంచి, వడ్రంగి చెక్కడం పట్టడంలో రాలిపోయ్యే కొయ్యముక్కలనుంచి రకరకాల రంగులు పూసి, చిత్ర విచిత్రమైన కూర్పు నంపుటించి బ్రహ్మాండమైన కళావస్తుసామగ్రిని రూపొందించవచ్చు.


ఇదేవిధంగా ప్రతి పల్లెలోను, ప్రతి పట్టణంలోను ఒక్కొకగది ఫ్యాక్టరీలు, రెండేసిగదుల ఫ్యాక్టరీలు విస్తృతంగా నెలకొంటాయి సముద్రతీరానదొరికే ముత్యపు చిప్పనుంచి, ఆవల పారవేసే వస్తుసామగ్రితో అపూర్వ సౌందర్య విలసితములైన కళా వస్తుసముదాయాన్ని సమకూర్చవచ్చు. గ్రామసీమలలోనేమి, పట్టణాలలోనేమి వీటిని సేకరించి, ప్రజలను క్రమబద్ధమైన విధానాలలోనడిచి, సంఘాన్ని సౌభాగ్యవిలసితం చేసి, కళా విశిష్టత తొలుకాడే పరిశ్రమలను పెంపొందించి, సవకాశాన్ని ప్రారంభించే బాధ్యత సహకార సంఘాలది. ఈ సంఘాలే దేశప్రతిష్ఠను, ప్రజల సౌఖ్యాన్ని యినుమడింపజేస్తాయి.

నేత ఖద్దరు పరిశ్రమలనుంచే గ్రామీణ పరిశ్రమలు విస్తరించినవి, గ్రామీణ పరిశ్రమలలో అగ్రస్థానం నేత. ఖద్దరు పరిశ్రమలదే అని నిశ్చయంగా చెప్పవచ్చు ఇవే ఇండియాలో సత్యాగ్రహోద్యమానికి మూలకందాలు. మన ఆర్థిక పునర్నిర్మాణానికి ప్రాతిపదికగా ఉపకరించేవికూడా ఇవే.

మనం పారతంత్ర్య శృంఖలాల విచ్ఛిత్తికి, స్వాతంత్ర్యసిద్ధికి వేటినైతే సాధనాలుగా ఉపయోగించుకొన్నామో, వాటిని విస్మరించడం సమంజసంకాదు ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామంలో పూరి పరాజయంపొందికూడా అప్పుడేతిన ప్రజలకు రెండుచేతులపనిచెప్పి, సంపూర్ణ సౌభాగ్యాభ్యుదయాలకుకృషిచేస్తున్న జపానుకంటె ఇండియన్ యూనియన్ తార్కాణంగా పెట్టుకొని వ్యవహరించదగు దేశం మరొకటిలేదు.

కాగా మనం ఖద్దరుపట్లను, కుటీర పరిశ్రమలపట్లను మన దృష్టిని కేంద్రీకరిద్దాం. దేశంలోని వేర్వేరు రాష్ట్రాలు తమ ఉత్పత్తులను, వాటికైన వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని, అన్నిటిని మొత్తంమీద దేశమంతట పంపిణీచేసి, విక్రయించడానికి ఏర్పాటుచేద్దాం. ఉత్పత్తి హెచ్చుదలకు అధికంగా దోహదమిచ్చేది వినుదలేకనక. వేర్వేరు రాష్ట్రాల మధ్య సహకారానికి దావిచ్చే ఒక శిక్షణ పథకం ద్వారా వుత్పత్తి విధులను పెద్దపెట్టున సాగించడానికి మనం ప్రయత్నించవలసివుంది. దేశమంతట వీటికిడిపోలు, విక్రయశాలలు (షోరూమ్స్) అవసరం వీటిని నెలకొల్పడానికి ముందు కావలసిన ద్రవ్యభారాన్ని ఈపరిశ్రమ వహించడం కష్టసాధ్యం.

ఈ సందర్భంలో కేంద్ర రాష్ట్రీయ సంఘాలను ఏర్పాటు చెయ్యడం, దేశమంతట పెంపొందించవలసిన పరిశ్రమలను పరిశీలించి నిర్ణయించడం, దేశంలో వృత్తి పనులలో కళాకుశలురైనవారి వివరాలను సేకరించడం జిల్లాలలో శిక్షణ కేంద్రాల స్థాపన, ముడిపదార్థాల సేకరణ, కంట్రోలింగ్, సహకార సంఘాలద్వారా ఋణసహాయం, వస్తుసామగ్రుల ఉత్పత్తి పంపిణీల వ్యవహారం, పరిశోధన కేంద్రాలు, ఉన్నత విద్యాభ్యాసనానికి విదేశాలకు విద్యార్థులను పంపడం, విదేశాలనుంచి నిపుణులైనవారిని రప్పించడం, కేంద్రంలోను, రాష్ట్రాలలోను, జిల్లాలలోను తుదకు తాలూకాలలోనుకూడా మ్యూజియములు ఏర్పాటు చెయ్యడం, కాంపిట్స్, ప్రచారానికి కరపత్రాలు, ప్రకటనలు, పుస్తక భాండాగారాలు, పేటెంట్ హక్కుల రక్షణ మొదలైన పనులన్నీ ప్రభుత్వమే జరుపుతుంది.



శ్రీ త్రిలోక్‌నాథ్ సేక్: గాంధీనగర్‌లో ఇంజనీర్

ఆరోగ్యసమస్య

జాతిని పిప్పిపిప్పిచేస్తున్న వ్యాధులు

మన జాతీయ సమస్యలలో కొన్నింటిని అతి క్లిష్టమైనవని ఎలా భావిస్తామో, అలాగే కొన్నిటిని మరీ సామాన్యమైనవిగా పరిగణించి త్రోసివేస్తాం. అలా అలక్ష్యంగా గమనించే వాటిలో ఆరోగ్యం ఒకటి. ప్రజల ఆర్థిక సాంఘిక పరిస్థితులపైగల ప్రభావాన్నిబట్టి చూస్తే ఆరోగ్యం సాధారణ సమస్య కాదని తేలుతుంది, అయితే అనారోగ్యం పరితంగా ఈ ఆర్థిక సాంఘిక పరిస్థితులలో ఏర్పడే విషమపరిణామాలను ఎవరు అంతగా గమనించడం లేదు. దేశంలో ఆరోగ్యం కాదు-అనారోగ్యం ఏమో మామూలుగానే వుంద భావమే వ్యాపించి వుంది. కాని, ఆరోగ్యం జాతిసౌభాగ్యంలో అభ్యుదయంలో విపుల బాధ్యతను నిర్వర్తించగలదనే విషయానికి ఎవరూ ప్రాధాన్య మిచ్చిన జాడ కనిపించదు.

ప్రపంచంలోని సమస్త క్రిమికీటకాల బరువు ప్రపంచం బరువుకంటె తొమ్మిది రెట్లు ఎక్కువగా వుందని గమనించిన వారెంతమంది వుంటారు? ఒక మగవానికి ఒక ఆడవానికి తగిన ఆహారం, బోటు ల్లంటే రెండేళ్ళకొ ఇవ్వైతే లతల ఈగల్ని ఉత్పత్తి చెయ్యగలవని ఎందరికి తెలుసు? రాత్రిపేళలలో ఎగిరేదోమ మలేరియాను తెచ్చి పెడితే, పగలు ఎగిరేదోమ పైలేరియాను తెస్తుంది.

ఇండియాలోని రైలుపట్టెల క్రిందవుండే ప్రతి ఇనుప కమ్మీక్రింద ఒక మానవుని మృతకళేబరం—మలేరియాకు ఆహుతమై వుందనడంలో ఎంతమాత్రం అత్యుక్తిలేదు.

కుళ్ళు కాలవలు లేకుండా కొళాయి, డ్రైనేజి సౌకర్యాలు కలరా, టైఫాయిడ్ మొదలైనవాటిని తగ్గించినవేకాని, పైలేరియా, మలేరియాలను తెచ్చిపెట్టినవి.

మలేరియా తుపాకులు, ఫిరంగులు సాధించగల దానికంటె ఎక్కువ వినాశాన్ని, విధ్వంసనము సంపుటిస్తే పైలేరియా (బోదకాలు) దేశంలో

(మిగతా 6 వ పేజీలో)

4 వ పేజీ తరువాయి

రాష్ట్రపతి నూతన ప్రణాళిక

ప్రకాశం పోలేదు. ఈ కాలపు డైరెక్టర్లు తమ అభిప్రాయాలను సర్క్యులర్ రూపంలో జిల్లా ఉద్యోగులకు పంపించేవారు. ఈ జిల్లా ఆఫీసర్లు వెంటనే తాలూకా ఉద్యోగులకు పంపించేవారు. అక్కడ ఈ సర్క్యులర్లు అన్నీ మురిగిపోయేవి. నిజానికి ఈ గొలుసులో ఎక్కువ బలిష్టంగా వుండవలసింది తాలూకాలనుంచి గ్రామాలవరకు వున్న లింకులే. కాని, దురదృష్టవశాత్తు ఇక్కడే ఈ గొలుసు బలహీనమై పోయింది ఈ తాలూకా ఆఫీసరు అక్కడా అక్కడా ఈ కొసనుంచి, ఆకొసవరకూ వుండే 200 గ్రామాలు చూచుకోవాలి. ఒక ఊరికి మరొక ఊరికి ఒకదోవా తెన్నూ అంటూ ఏమీ వుండదు. అందు చేత రోజు కొక వూరు చొప్పున చూడగలిగితే మూడు సంవత్సరాలకు కాని ఒకసారి చుట్టిరావడం పూర్తి అయ్యేదికాదు. ఈ మూడేళ్ళు అయ్యేసరికి ఈ ఉద్యోగివితప్పనిసరిగా బదిలీ చేసేవారు. అందువల్ల ఆ కొత్తగా వచ్చేవాడు మళ్ళీ దాంద్రాయణం ప్రారంభించవలసి వచ్చేది. గ్రామస్థు లందరితో మాట్లాడడమంతన్న ఈయనకు ఎక్కువ అధికారాలు లేవు. ప్రతి ప్రసంగం తరువాత సందేహాలను గురించి అడిగమంటే ప్రజలు "మంచినీటి నుయ్యి" కావాలనేవారు. మంచినీటి నుయ్యేనా లేని గ్రామంలో ఏమీకూడా సరిగా వుండవనే నమ్మకంతో, మీ కోరికపై అధికారులకు తెలియపరచగలము అనే వాగ్దానంతో ఇళ్ళకు తిరిగి వెళ్లేవారు. ఒకసారి చాంద్రాయణం పూర్తి అయితే, ఆ తరువాత మరొకరు వచ్చి తిరగడం మళ్ళీ మొదలుపెట్టేవారు. ఈ ఆరుడిపార్టుమెంటులు ఇలా వుండడానికి కారణం వీరు పనిచేయవలసిన విస్తీర్ణంఎక్కువగా వుండడమే. రెండవది వీరిలో వీరికి సంబంధం లేకుండా వుండడం, గ్రామస్థుల ఆరు అవసరాలకు సంబంధించిన ఈ ఆరు డిపార్టుమెంటులవారు ఇతరులు ఏమిచేశారో తెలియకుండానే గ్రామస్థునికి తోడ్పడటానికి పూనుకుంటున్నారు అందువల్ల పెంటకుప్పలువుంటే దోమలు ఎక్కువవుతాయని. ఈ దోమలవల్ల అంటువ్యాధులు వ్యాపిస్తాయి కనుక ఇవి ప్రజారోగ్యానికి భంగకరమని. హెల్తు ఇన్స్పెక్టరు చెప్పిపెళ్ళేవారు. మర్నాడు వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్ వచ్చి పెంటయే పంట అని, భూముల సారానికి పెంట పెంటలేనిబలమని అందుచేత జాగ్రత్తగావుంచాలని బోధించి వెళ్ళేవారు ఈ రెండుమాటలూ గ్రామస్థులతో చెప్పడానికి ఒక ప్రభుత్వమే ఈ ఇద్దరు ఉద్యోగులకు జీతభత్యాలు ఇచ్చేది. పాపం ఆ గ్రామస్థుడికి ఈ రెండింటిని సమన్వయపరచడం ఎలాగో తెలియక తికమకపడేవాడు. ఈ ఇద్దరు ఉద్యోగులుకలిసి వ్యవహరించడమే సంభవిస్తే ఇటు దోమలు లేకుండా, అటు ఎరువు భద్రపరచడానికిగాను కంపోస్టు ఎరువుగా తయారుచేయమని గ్రామస్థులకు సలహాలు చెప్పేవారు. స్పెన్సర్ హేచ్ అనే అమెరికన్ మిషనరీ దొర ఒకాయన తిరువాన్కూరులో చాలాకాలంపాటు గ్రామపునరుద్ధరణకోసం పాటు పడ్డారు. ఆయన "దారిద్ర్యంనుంచి" అనే శీర్షికతో ఒక పుస్తకం వ్రాశారు. అందులో, "ఇండియాలో గ్రామీణప్రజలు ఆరు చెవరపుగాణాల గుడిసెలలో వుంటారు, ఎవరికో ఆయనాస్థ ఆరు డిపార్టుమెంట ఉద్యోగులు అక్కడికి వచ్చేవారు. అందులో ఒకరు బిడ్డలకు టీకాలు వేస్తే, మరొకరు వచ్చి పశువులకు మందు ఇంజక్షన్లు ఇచ్చేవారు. ఇంకొకరు ఇనుపనాగలి ఎరువులు సరఫరా చేస్తామనేవారు. ఇంకొకరు-పత్తినాల సంగతి మాట్లాడేవారు. కాని, వీరిలో ఒక్క ఉద్యోగి అయినా ఈ గ్రామస్థుల ప్రధానావసరమైన మంచినీటినుయ్యి, రోడ్లు, పాఠశాల సంగతే ప్రస్తావించకుండా తమపనులు చేసుకు వెళ్ళిపోయేవారు" అని వ్రాశారు.

గ్రామస్థుల అభివృద్ధికి సంబంధించిన ఈ ఆరుడిపార్టుమెంట్లను పూర్తిగా సంస్కరించవలసివున్నది. ఇందులో వున్న ప్రధానలోపాలు రెండు. విస్తీర్ణం ఎక్కువగావుండడం మొదటిది. తాలూకా ఉద్యోగులలో ఒకరికొకరికి సంబంధం లేకపోవడం రెండవది.

ఈ ఆరు డిపార్టుమెంటులు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించినంతవరకు చక్కగానే ఏర్పాటు చేయబడినవి. ఇందులో పరిపాలన, పరిశోధన, బోధన అనేమూడు అంతశ్శాఖలు ఏర్పాటు చేయబడినవి. కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఈ ఉద్యోగులు తమ అభిప్రాయాలను, జిల్లా ఆఫీసర్లకు సర్క్యులర్ రూపంలో పంపుతున్నారు. వారు వాటిని తాలూకా ఉద్యోగులకు పంపుతున్నారు. అక్కడ ఇవి మళ్ళీ మురిగిపోతున్నవి రెవిన్యూ డిపార్టుమెంట్లు మాదిరిగానే వీటికికూడా ఫిర్కా పద్ధతి ఏర్పాటు చెయ్యాలి. ఇందుకు క్రింది సూచనలను అనుసరించడం మంచిది.

భోర్ కమిటీ దేశంలో ఆర్థిక పరిస్థితులను చక్కగా జాగ్రత్తగా పరిశీలించి ప్రతి జిల్లాకు ఒక ఆరోగ్యసంస్థ వుండాలని, ఆ సంస్థలో ప్రతిప్రాథమిక యూనిట్ కనీసం 10 లగాయతు 20 వేల మంది ప్రజలకు వైద్య సహాయాన్ని అందచెయ్యాలని తన నివేదికలో సిఫారసుచేసింది. అలాంటి ప్రాథమిక యూనిట్లు 15-25 కలిసి ఒక సెకండరీ యూనిట్టు కావాలని, అలాంటివి 3-5 యూనిట్లు కలిసి ఒక జిల్లా యూనిట్ కావలెననికూడా భోర్ కమిటీ సూచించింది. జిల్లా సెకండరీ, ప్రాథమిక యూనిట్ల ప్రధాన కార్యస్థానంలో ఒక ఆరోగ్య కేంద్రాన్ని స్థాపించి, ఇక్కడనుంచి ఆయా కార్యాలయాలకు సంబంధించిన విస్తీర్ణంలో ప్రజలందరికి ఆరోగ్యం చేకూర్చడానికి కృషి జరగాలని భోర్ కమిటీ సూచించింది. ఈ కమిటీ తన ప్రణాళికలన్నింటిని దీర్ఘకాలికమైనవి, తాత్కాలికమైనవి అని రెండు విధాలుగా విభజించింది.

దీర్ఘకాలిక ప్రణాళిక 30-40 సంవత్సరాలలో అమలుజరుపవలసినది తాత్కాలిక ప్రణాళిక రెండు పంచవర్ష ప్రణాళికల క్రింద పది సంవత్సరాలలో అమలు జరుగవలసినవి. జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం పెద్దఎత్తున ప్రారంభించవలసిన అవసరాన్ని గురించి భోర్ కమిటీ తన నివేదికలో స్పష్టంచేసింది. ఆ నివేదికలో ఇలా వున్నది:" ఒక రంగంలో చేసిన కృషి సఫలంకావడ మనేది, ఇతర రంగాలలో జరిగిన కృషి ఫలితాలపై చాలవరకు ఆధారపడివుంటుంది ప్రస్తుత పరిస్థితులలో ఆరోగ్య ప్రణాళికలను అమలు జరుపడంతో ఈ ప్రాంతంలో ఇతర డిపార్టుమెంటులు కూడా అభివృద్ధి ప్రణాళికలను అమలుజరుపడానికి పూనుకోవాలి."

ఈ ప్రణాళిక ననుసరించి ఆరు మైళ్ళ వ్యాసంతో చుట్టూవుండే గ్రామాలన్నింటికి కలిసి, ఒక ప్రాథమిక కేంద్రాన్ని నెలకొల్పవలసి వున్నది. అప్పుడు 100 చదరపుమైళ్ల విస్తీర్ణంలో వుండే గ్రామాలలో వుండే ప్రజలు సుమారు 20-30 వేలమంది ప్రజలకు, అతిదగ్గరలో వుండే తాలూకా హెడ్‌క్వార్టర్సులో సెకండరీ కేంద్రంతో సంబంధం ఏర్పడుతుంది. ఇందువల్ల గ్రామస్థులకు అన్ని సౌకర్యాలు కలుగగలవు. ఈ కేంద్రంలో గ్రామస్థుల అభివృద్ధికి తోడ్పడే ఆరుడిపార్టుమెంటుల కార్యాలయాలు ఒక్కచోటనే వుంటాయి ఏ గ్రామస్థుడైన అయిదారు మైళ్ళదూరం నడిచి వెళ్ళితే ఈ కేంద్రానికి చేరుకోవచ్చును ఆరోగ్యశాఖ ఒక మోడల్ ఆస్పత్రి వుండవలెను కొన్ని పడకలతో ఒక ఆస్పత్రి. టీకాలు, ఇంజెక్షనులు ఇవ్వడం వుంటుంది. ఇక్కడే మందులు, మూలికలు, క్వైనైన్, క్రిమిసంహారక ద్రావకాలు ప్రతి మందులు దొరకాలి. అన్నీ లభ్యం కావలెను. ఇక్కడే మంత్రసానులు హెల్తు విజిటర్సుకూడా ఎల్లప్పుడూ వుంటారు. వ్యవసాయశాఖలో ఎరువులు, మంచి విత్తనాలు, మొక్కలకు మనుష్యులకు పనికివచ్చే మందులు అన్ని లభ్యం కావలెను. పశువైద్యశాఖలో పశురోగాల నివారణకు పనికివచ్చే మందులు లభ్యం కావలెను. ఇక్కడ ఒక కోఆపరేటివ్ బ్యాంకి, గ్రామస్థుల అవసరాలను తీర్చే కోఆపరేటివ్ స్టోర్సు గ్రామస్థుల వృత్తులైన నూలు తియ్యడం, నేత నెయ్యడం, పశ్లైవా వారికి శిక్షణ నిచ్చే పాలిటెక్నిక్, వయోజన విద్యాకేంద్రం, ఆదర్శప్రాయమైన పాఠశాల గ్రామరేడియో కేంద్రం, పోస్టు ఆఫీసు, పోలీసు స్టేషను, పంచాయితీ ఆఫీసు అన్ని ఇక్కడే వుంటాయి. ఈ వివిధ శాఖలలోను పనిచేయుడానికి ఉద్యోగులను ప్రస్తుత ప్రభుత్వోద్యోగులనుంచే నియమించవచ్చును. మెడికల్, ఇంజనీరింగ్, వైద్య, వ్యవసాయ, ఉపాధ్యాయ, కళాశాలలనుంచి పట్టభద్రులైనవారందరిని, ఈలాంటి కేంద్రాలలో 1-3 సంవత్సరాలవరకు నిర్బంధంగా తమ శిక్షణలో ఒక అంతర్భాగంగా, సాంఘికసేవ చెయ్యడానికి నియమించాలి. ఇలాంటి కేంద్రాన్ని నిర్వహించడానికి, అయ్యే ఖర్చులను వీటిని ఉపయోగించుకునే ప్రజల దగ్గరనుంచి లోకల్ బోర్డులు, రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చే విరాళాలు, గాంధీ, కస్తూరిబా స్మారకనిధినుంచి లభ్యమయ్యే విరాళాలు స్వీకరించి బడ్జెట్ సరిపుచ్చ వచ్చును.

ఈ కేంద్రం పరిపాలన నిర్వహణ అంతా, ఈ గ్రూపులో వుండే గ్రామస్థులు ఎన్నుకోబడ్డ ఒక కార్యవర్గానికి వదలిపెట్టడం మంచిది జిల్లా, తాలూకా ఆఫీసర్లలో నిపుణులుకూడా ఈ కార్యవర్గంలో సభ్యులుగా వుండాలి.

గ్రామాలకు సంబంధించినంతవరకు ఇలాంటి సంస్థను ఏర్పరిస్తే తాలూకాలకు మించి ఉపకరించకాలని ఈ ఆరుశాఖలస్థానే గ్రామస్థులకు ఎంతో ఉపకరించ గలదు. గ్రామస్థుల అవసరాలు చాలవరకు తీర్చబడగలవు. నిజానికి ఈ ఆరు డిపార్టుమెంట్లు తాలూకా కేంద్రాలలో తప్ప గ్రామాలలో ఏమీ పని చెయ్యడమేలేదు. ఈ ప్రాథమిక కేంద్రాలవల్ల గ్రామీణ జీవితానికి, పట్టణవాసానికి ఒక నిజమైన సంబంధం ఏర్పడగలదు. ప్రస్తుతంలో గ్రామాల ఋణభారానికి, గ్రామస్థుల జీవిత విధానానికి కారణభూతులైన దళారులు పోయి, వాటిస్థానే ఈ సంఘాలు జనోపకారకంగా వ్యవహరించగలవు. అన్నిటికన్నా ముఖ్యమైనది మరొక సంగతి; ఈ సంస్థలు స్థిరంగా నెలకొల్పబడడానికి కొంతకాలం పడవచ్చు. ఆ తరువాత అధికోత్పత్తి కోసం, పై అధికారులు తయారుచేసే ప్రణాళికలన్నీ ఈ కేంద్రాలద్వారా ఇండియాలో మారుమూల గ్రామాలకు సైతం చేరగలవు.


పెద్ద ఎత్తున ప్రణాళికలు తయారు చెయ్యడానికి కొంతకాలం పట్టునది ఈ ప్రణాళికలు పూర్తిగా అమలుజరుగవచ్చేసరికి ఈ సంస్థలు ఉపయోగపడుతుంది. పట్టణ ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధిచేసినా, గ్రామాలు మాత్రం శాశ్వతంగా, ఈ పరిశ్రమలకు ముడిపదార్థాలను, ప్రజలకు ఆహార పదార్థాలను పంపిస్తూ వుండగలవు. ఏమైనప్పటికి గ్రామాలకు సౌకర్యాలను కలుగచేస్తూ, అభివృద్ధిచేస్తూ స్వాతంత్ర్య ఫలాన్ని రుచి చూపించడానికి గ్రామాలలో ఈ సంస్థలను ఏర్పాటు చెయ్యడానికి తగినతరుణం ఇదే. మన దేశపు డాక్టర్లలో నూటికి 80 వంతులమంది పట్టణాలలో నివసిస్తూ, మనదేశపు జనాభాలో నూటికి 20 వంతుల మంది ప్రజలకే వైద్యసహాయాన్ని అందచేస్తున్నారు. మన ప్రజలలో నూటికి 80 వంతులమంది గ్రామసీమలలో నివసిస్తున్నారు డాక్టర్లు మాత్రం నూటికి 20 వంతుల మంది మాత్రమే పల్లెటూళ్ళలో వున్నారు కాని, 30 వేల మంది స్త్రీలు, లేక 10 వేల మంది గర్భిణులకు ఒక మంత్రసాని వంతున మన దేశంలో వున్నారు. 6300 మంది ప్రజల కొక్క డాక్టరైనావుండే గిరాకీ కొంతవరకు తగ్గడానికి అవకాశం వున్నది.

అందువల్ల ఆహారం, విద్యా గృహ పరిశ్రమలు ఆరోగ్యం వీటిలో లోపంగా వున్నవాటిని సఫలం చెయ్యడమే ప్రస్తుత సమస్య. గ్రామ పునరుద్ధరణ కార్యక్రమమని ప్రజలు నాదరించదగినదిగా భావించే కార్యక్రమాన్ని మన ప్రభుత్వం అమలు జరపాలంటే ఈ సౌకర్యాలను వారికి వెంటనే కలుగచేయవలసి వున్నది.

అంశాలు, వృత్తులు, పరపతి సంఘాలు, న్యాయనిర్వహణం, మంచినీటి సౌకర్యాలు, మురుగునీటి వసతులు, వీటి పరిపాలనకోసం స్థాపించబడిన పంచాయితీలనుగురించి ప్రత్యేక శ్రద్ధవహించవలసిన అవసరం వున్నది. కుటీర పరిశ్రమలను పునరుద్ధరించవలసి వున్నది. ఇక వ్యవసాయానికి సంబంధించి నంతవరకు భూసారం పరిశీలన, నంటలమార్పు నీటి సౌకర్యాలు, చిన్న చిన్న యంత్రాలు, ప్రతి ఇంటికి, ప్రతి పరిశ్రమకు విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు జరుగవలసివున్నది.

వ్యవసాయ కూలీలను ఇంతవరకు అలక్ష్యం చేశాము. ఇప్పుడు వారిసమస్య క్లిష్టాతిక్లిష్టంగా పరిణమించింది, ఇప్పుడు గ్రామసీమలలో మనం ముఖ్యంగా ఎదుర్కోవలసిన సమస్య నిరుపేదలకు సైతం ఉన్నత విద్యను నేర్పడం, గ్రామాలలో సైతం పరిశ్రమలను నెలకొల్పి, ప్రజలకు న్యాయాన్ని చేకూర్చవలసియున్నట్లే, ఉన్నత విద్యను లేనిలేటిలను సైతం గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలసివున్నది. మీరట్‌కు సమీపంలో దౌలిలాలో విజ్ఞానకళాభవన్ అనే ఒక ఉత్తమసంస్థ ఉన్నది. అక్కడ మధ్యమ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైనవారందరికి ప్రాక్టికల్ కెమిస్ట్రీలో, ఎక్స్‌పెరిమెంటల్ ఫిజిక్సులో, గణితశాస్త్రంలో ఉన్నతవిద్య హిందీ భాషలో బోధించబడుతున్నది. ఇక్కడ వీరికి బోధించబడే విద్య బి. ఎ. తరగతి విద్యకు తుల్యంగావున్నది. ఆ విధంగా దేశావసరాలను తీర్చడానికి మాత్రమేకాక, భవిష్యత్తును నిర్మించగల సమర్థులను సృష్టించడానికి వీలుగా గ్రామసీమలను పునరుద్ధరించాలి.

గాంధీజీ ఉపదేశాలను వాడవాడలా వ్యాప్తం చెయ్యడంకోసం, తమ శక్తిసామర్థ్యాలను, సంపదలను వినియోగిస్తున్న అనేకమంది కార్యకర్తలే గాంధీజీ మనకు ఇచ్చిపోయిన పెన్నిధి. గాంధీజీ బ్రతికివున్నప్పుడు సత్యాగ్రహ కేంద్రాలుగా పరిఢవిల్లిన వివిధ ఆశ్రమాలలోని నిర్మాణ కార్యక్రమకుశలులైన కార్యకర్తలందరు, 1940 ప్రథమ సత్యాగ్రహిగా గాంధీజీ పేర్కొన్న శ్రీ వినోబా భావే అధ్యక్షతను, గాంధీజీ నిర్యాణానంతరం వార్ధాలో సమావేశమై గాంధీతత్వాన్ని చిరంతనం చెయ్యడానికి పాటుపడుతున్నారు. నిజానికి ఈ నూతన సిద్ధాంతాన్ని దేశపరివ్యాప్తం చెయ్యడానికి పాటుపడుతున్న బోధకులు జాతీయ, గ్రామీణ పునర్నిర్మాణోద్యమానికి వీరు పెట్టనికోటలు. వీరి సర్వోదయసమాజం గ్రామసేవ ప్రధానాశయంగా స్థాపించబడింది అవసరాన్నిబట్టి మార్చుకోడానికి అనువైన, ఉదారమైన నియమనిబంధనావళితో వ్యవహరిస్తూవుండడం ఈ సర్వోదయ సమాజం విశిష్టత.



రాష్ట్రపతిగా ఎన్నిక అయినపిమ్మట ఢిల్లీకి బయలుదేరనున్న సందర్భంలో డాక్టర్ పట్టాభికి మద్రాసు మహాజనుల తరఫున జరిగిన విందు దృశ్యం

5 వ పేజీ తరువాయి

ఆహారం, ఆరోగ్యం

విస్తృతంగా వ్యాపిస్తూ కార్మికులను దుర్బలులుగా చేస్తున్నది.

ఈ దోమలవల్ల వచ్చే తెగుళ్ళమూలంగా సారవంతమైన భూములు వ్యవసాయం జరగకుండా, నిష్ప్రయోజకంగా పడివున్నాయి. ఈ తెగుళ్ళను గురించి ఆహార సమస్యను గురించి చెప్పే టప్పుడు చర్చిస్తాను.

మనం అనేక శత్రువులమధ్య జీవిస్తున్నాము. మన ఇళ్ళలో ఎలుకలు ఆహారధాన్యంలో లక్షలకు లక్షల పౌనులను కాజేస్తున్నాయి. పిల్లులు, కుక్కలు ఉన్మాదం మొదలైన రోగాలు తెచ్చి పెడుతున్నాయి. ఈగల నుంచి రక్త విరేచనాలు, కలరా, టైఫాయిడ్ మొదలైనవి, దోమల మూలంగా బోదజ్వరం మన్యజ్వరాలు కలుగుతున్నాయి. ఇంకా నల్లులు, కాకులు, పావురాలు, పందులు, క్రిములు ఎన్నో ఎన్నెన్నో రకాల జబ్బులకు కారణభూతమౌతున్నాయి.

ఆరోగ్యం విషయంలో ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని అనుసరించివుంటే ఈ అనారోగ్యకర పరిస్థితులన్నీ తొలగివుండేవి. ఇంతవరకు వీటి విషయంలో ఎట్టి నివారక కార్యాలకు పూనుకొనక, మహానర్థం వాటిల్లుతూ వుంటే చూస్తూ వూరుకొన్నాం. మర బియ్యం వాడకం వల్ల బెరిబెరి వ్యాధి వ్యాపిస్తూవుంది. వచ్చి బియ్యాన్ని మర ఆడించకుండా విశేషించే చర్యలను మనం తక్షణమే తీసుకోవలసివున్నాము. దీనికితోడు వనస్పతి ఒకటి.

వెయ్యిమంది శిశువులను తీసుకొంటే. పుట్టిన పిదాదికి పిమ్మట వారిలో జీవించివుండేవారు 750 మంది. పదేళ్ళ తరువాత 500 మంది. మనదేశంలో ప్రతిమైల మేరకు మన మరణాల నిష్పత్తి నూరింట 24.1 వంతులు. ఇంగ్లండ్‌లో నూరింట 11.9 వంతులు. ఆస్ట్రేలియాలో 11.2, అమెరికాలో 10.6 న్యూజిలెండ్‌లో 9.9 వంతులు. మన దేశంలో ప్రతి వెయ్యిమంది పసిపిల్లలలోను పుట్టగానే మరణించేవారు 169 మంది. ఇంగ్లండ్‌లో 46 గురు ఆస్ట్రేలియాలో 36 గురు. అమెరికాలో 49 మంది న్యూజీలెండ్‌లో 30 మంది. మనదేశంలో గర్భవతులైన స్త్రీలలో ప్రతి వెయ్యిమందిలోను ప్రసవ సమయంలో మరణించేవారు 20 మంది లేదా సాలీనా మొత్తం రెండులక్షల మంది మరణిస్తున్నారని చెప్పవచ్చు.

ఇదే ఇంగ్లాండ్‌లో అయితే వెయ్యిమందికి ఒకలుగురు, అమెరికాలో ఇద్దరు తల్లులు మాత్రమే మరణిస్తున్నారు.

మనదేశంలో గర్భవతులయ్యే కోటి మంది స్త్రీలలోను, 40 లక్షలమంది ప్రసవానంతర వ్యాధుల మూలంగా బాధపడుతున్నారు. అంటే నూరింట 40 మంది రోగాల పాలౌతున్నారన్న మాట. ఈ నష్టంలో కనీసం సగం అయినా వారించవచ్చు.

మనదేశంలోని వైద్యుల సంఖ్యకూడా అలాగే వుంది. 6,300 మంది ప్రజలకు ఒక డాక్టరు వంతున వున్నారు. 43 000 మంది స్త్రీలకు ఒక నర్సువుండి. ప్రతి 2,300 మంది పౌరులకు ఒక డాక్టర్ వుండాలి. 500 మంది స్త్రీలకు ఒక నర్సువుండాలి. మంత్రసానులైనా 60,000 మందికి ఒకరె వున్నది. ఇంగ్లండులో 618 మంది ఒక నర్సువుంటున్నది.

మన డాక్టర్లలో నూరింట 75 మంది పట్టణ ప్రాంతాలలోనే ప్రాక్టీస్ చేస్తున్నారు. పట్టణ ప్రాంతాలలోని ప్రజలకంటె ఎనిమిదినుంచి పదిరెట్లు అధికంగావున్న గ్రామ ప్రాంతాలలో డాక్టరులు నూరింట 25 వంతునమాత్రమే వున్నారు. ఇండియాలోని ఆసుపత్రులలో 4000 మందికి ఒక మంచం (బెడ్) మాత్రమే వున్నది. ఇంగ్లండులో 125 మందికి ఒక బెడ్ వంతున, అమెరికాలో నూరుగురికి ఒక బెడ్‌వంతున వున్నది.

దేశం జనాభాలో మరణించే 60 లక్షల మందిలోను పదిలక్షలమంది మలేరియా వ్యాధికే బలి అవుతున్నారు. మరో నదిలక్షలమంది మలేరియా వ్యాధిమూలంగా దుర్బలులౌతున్నారు. దీనినిబట్టి నాలుగు మరణాలలోను ఒక మరణానికి కారణం మహా భయంకరమైన మలేరియాయే అని వ్యక్తమౌతున్నది.

1944-45 లో వేర్వేరు రాష్ట్రాలలోని మెడికల్, పబ్లిక్ హెల్త్ శాఖలు తల ఒకటికి వైద్య చికిత్స కోసం ఖర్చు పెట్టిన మొత్తం రెండున్నర అణాల నుంచి పదణాల ముక్కాలి వరకువున్నది. అంటే సగటున తలకు మూడు రూపాయల మూడణాలు. అవసరంగా బోర్ కమిటీవారు తలకు 1-14-0 ఖర్చుపెట్టవచ్చునని సిఫారసు చెయ్యగా సగటున తలకు 0-5-9 వంతున ఖర్చు పెట్టబడినదన్న మాట, ఫైలేరియా (బోదజ్వరం)మూలంగా కార్మికులు దుర్బలులై, కర్మాగారాలలో పనిచేసే గంటల సంఖ్య తగ్గిపోయినప్పటికి సంభవించిన మరణాల సంఖ్య తక్కువగానే వుండడంవల్ల అది అంతగా ఖాతర్ చెయ్యబడలేదు.

ఆహారోత్పత్తి

మన కర్తవ్యం

జీవితానికి ఆహారమే మూలాధారం అన్నమాట అక్షరాల నిజం. ఈ ఆహారం ప్రజలకు లభించే సౌకర్యాలను సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రభుత్వం ప్రజలకు కలిగించే సౌకర్యాలలో అధిక ప్రాధాన్యం ఈయవలసినదికూడా ఆహారమే.

సుమారు 150 సంవత్సరాలపాటు బ్రిటిషువారు పాలించి వైదొలగిన పిమ్మట మనం కనుగొన్న మహత్తర విషయం ఒక్కటి అహారం విషయంలో ఇండియా స్వయంపోషకం కాకపోవడమేగాక ఆశాజనకమైన పరిస్థితికి చాలా వెనుకబడివుందని, మన దేశ ఆహార జనాభా సమస్యలు నిగూఢమైనవి మాత్రమేగాక విభ్రాంతి జనకమైనవికూడా.

1, ఇండియాలో ఆహారధాన్యాలుపండే భూమి మొత్తం 16 కోట్ల యకరాలు. (ఏ) దీనిలో వ్యవసాయానికి అనువుగా జలాధార సౌకర్యాలుగల భూమి అయిదుకోట్ల యకరాలు. (బి) కేవలం వర్షాధారమైనది 15 కోట్ల యకరాలు.

(2) వివిధ లక్ష్యాలతో తలపెట్టిన ప్రాజెక్టుల మూలంగా 15 ఏళ్ళకు పిమ్మట 2 కోట్ల 70 లక్షల యకరాల భూమి సేద్యానికి వస్తుంది. ఈ 15 ఏళ్ళలోను పెరిగే జనాభాకు ఇది సరిపోతుంది.

2. ఈ సమస్యనే మరొక కోణంనుంచి చూద్దాం (ఏ) ఇప్పుడు సాగులోవున్న భూమి తలకు యకరంలో అరవవంతు అవుతున్నది. (బి) మనిషి ప్రాణంతో నిలబడడానికైనా అవసరమైన 1750 కాలరీల ప్రమాణంగల ఆహారం లభించాలంటే ఒక్కొక్కరికి ఒక యకరానికి కొంచెం తక్కువగా వుండాలి.

3. మలేరియా మూలంగా సుమారు 12 కోట్ల యకరాలుసారవంతమైనభూమినిష్ప్రయోజకంగా పడివున్నది. 30 కోట్లమంది ప్రజలకు ఇంచుమించుగా 30 కోట్ల యకరాలు, లేదా 25 కోట్ల యకరాల భూమి కావలసివుంటే, మనకు 16 కోట్ల యకరాలే సాగులోవుంది. ప్రాజెక్టులవల్ల 2 కోట్ల 70 లక్షల యకరాలు 15 ఏళ్ళకు ఉపయోగానికి వస్తుంది. 12 కోట్ల యకరాలు మలేరియా మూలంగా నిష్ఫలంగా వున్నది. కానా, ఈ పరిస్థితి చక్కబడడానికి ఒకేఒక మార్గం వుంది.

ఎరువులతో భూమిని మూడింతలు సారవంతం చేసి, వ్యవసాయాన్ని తీవ్రంగా సాగించడంద్వారా అధికోత్పత్తిని సాధించడం. దీనికి మరొక పద్ధతి పంటలు మార్చుతూ వుండడం, జర్మనీలో ఇటీవల రంపపు పొట్టు, పళ్ళతొక్కలు మొదలైనవాటితో తయారుచేసినట్టి ప్రోటీన్ ఆహారం ఈస్ట్‌వంటిదానిని తయారుచెయ్యడం.

ఇంకొక పద్ధతి ధాన్యాన్ని మరపట్టకపోవడం. ఏ పరిస్థితిలోనైనా ఆరోగ్యంకోసం, ఎక్కువ బియ్యం లభించడంకోసం, బియ్యంలోని విటమిన్ల భాగం నిష్ప్రయోజకమైపోకుండా వుండడంకోసం ఈ చర్యను మనం అనుసరించక తప్పదు.

ఉన్న పరిస్థితినిబట్టి మనం తిరోగమిస్తున్నామే గాని పురోగమించడంలేదు ఒక స్థానిక ప్రభుత్వం —ఉదాహరణకు మదరాసే అనుకోండి, ధాన్యం ఉత్పత్తి విషయంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకొంది. వ్యవసాయ శాఖకు, అరున్నరలక్షల రూపాయలు, పబ్లిక్ వర్క్సుశాఖకు ఒక లక్ష రూపాయలు ప్రత్యేకించింది. పంటల అధికోత్పత్తి విధానాలను నిర్ణయించి వాటి సమయోచితమే వ్యవసాయ శాఖవారివని. ఇన్ని రకాలకు చెందిన ఇంత ఎరువు. [illegible] ఇన్ని [illegible] నట్టు [illegible] దశమే [illegible]

ఏటి [illegible] వి. డబ్ల్యు. [illegible] వల్లో [illegible] చెయ్యవ[illegible] ప్రజలు [illegible] కాన్ని [illegible] చూస్తూ [illegible] బోస్తువా[illegible] వివే[illegible] విషయం [illegible] మధ్య [illegible] ముగ్గురు [illegible] వుండాలి.

మన [illegible] నంటే కేవలం వ్యవసాయానికిమట్టుకే సంబంధించినదికాదు, ఆరోగ్యంతో కూడా దానికి సంబంధం కలదు భూమికి, నీటికి జతకూర్చి, భూమిని మహాశక్తివంతం చెయ్యాలి. ఇప్పుడు సాగులోవున్నది. మొత్తం భూమిలో ఏదోవంతు, సాగులోలేనిది 80 వంతులు. కనక భూమి సంపదను. జలసంపదను ఏకంచేస్తే ఈ 80 వంతుల భూమికూడా సాగుబడిలోనికి రాగలదు.

మలేరియా రోగ గ్రసితములై వున్నందుననే సారవంతమైన భూములు పెక్కుచోట్ల నిష్ఫలంగా పడివున్నట్టు సువ్యక్తమైనందున, ఈ సమస్య ఆరోగ్యానికి, ఆహారానికికూడా సంబంధించినదని చెప్పవచ్చు. దీనిని సాధిస్తే, మీరు రెండు పనులను నెరవేర్చినవారౌతారు

వనామూకాలువ ప్రాంతాన్ని ఏవిధంగా వ్యవసాయయోగ్యంచేసినదీ జగద్విదితమైన విషయం. ఈ మలేరియా పీడితమైన ఈ ప్రాంతాలను గురించే సర్ రోనాల్డ్‌రాస్ ఒకానొక సందర్భంలో ఈ విధంగా అన్నాడు:

"ఉష్ణమండలారణ్యాల సంపదను రెండు రెక్కల దేవతలు దోమలు అతిభద్రంగా కాపాడుతున్నవి" ఈ అరణ్య ప్రాంతాలలో సాలీనా యాభై మొదలు నూరు అంగుళాలవరకు వర్షం కురుస్తుంది, భూమి గోతులు పడిపోదు. జనాభా కూడా ఈ ప్రాంతాలలో బహు స్వల్పం. ఇక్కడ వుండే కొలదిమంది కోయజాతులవారు చతురపు మైలుకు 50 నుంచి 100 గురు వరకు వుండే ఈ కోయజాతివారు బహు నీచమైన జీవితాలు గడుపుతూ వుంటారు.

ఇటువంటి ప్రాంతాలు ఇండియాలో ఈనాడు మూడు వున్నవి. ఒకటి తూర్పు కనుమలు. [illegible] 80,000 చదరపుమైళ్ళవరకు గంజాం, విశాఖపట్టణం ఏజన్సీ జిల్లాలలో వున్నది. రెండవది ఎత్తైన కనుమల దరిదాపులలో వున్నది. ఈ ప్రాంతంలో కంటే గంజాం, విశాఖ ఏజన్సీ జిల్లా ప్రాంతంలోనే మలేరియా మరివిస్తృతమని చెప్పవచ్చు.

మూడవది ఉత్తరాన హిమాలయా పర్వత ప్రాంతంలోని అరణ్యభూమి, ఈ మూడింటిలోను మొదటి ప్రాంతంలో నదులనుంచి, జలపాతాల నుంచి కావలసినంత నీరు లభిస్తుంది. ఈ ప్రాంతాలలో [illegible] ముఖ్యంగా మలేరియా మరింత ఎక్కువగా వుంటుంది.

ఇప్పుడు పెక్కుచోట్ల మలేరియా అనువుగా నికి గొనిరాబడుతున్నది. దక్షిణ మలబారులోని వాయనాడ్ జిల్లాలో తలకు ఒక రూపాయ ఖర్చు మీద మలేరియాను నిర్మూలించడం జరుగుతున్నది

ఈ విధంగా మలేరియాకు అవకాశం లేకుండా చేసి, దక్షిణ ఇండియాలోని రెండు ప్రాంతాలలో కాలనీలు ఏర్పడినవి. కాగా భూ సంపదను, జల సంపదను ఏకంచేసి, మానవశక్తిని దానికి సమన్వయించి వ్యక్తిగతంగా కృషి చేసినప్పుడు మనం ఆరోగ్యాన్ని, ఆహారాన్ని కూడా పెంపొందించుకోగలం. మలేరియాతో నిండి నిర్వీర్యమైన ప్రాంతాలలోనే సారవంతమైన భూమి పెద్ద పెద్ద ఖండాలుగా వున్నది. ఇండియాలోని పెక్కు నదుల జలం నూరింట 90 వంతులు సముద్రంలోనికే ప్రవహిస్తుంది. నదులైనా సంవత్సరంలో చాలభాగం ఎండిపోయి వుంటాయి. ఒక వర్షాకాలంలో మట్టుకు పరదలమయమై వుంటాయి. దేశంలోని హైడ్రోఎలెక్ట్రిసిటీలో నూరింట అయిదు వంతులు మాత్రమే ఇప్పుడు వినియోగంలో వున్నది. దేశంలోని నాలుగు మూలలనుంచీ ఆరోగ్యం, ఆహారం, గ్రామ పునర్నిర్మాణం అనే నినాదాలే ప్రజలనుంచి వినవస్తున్నవి. వాంఛలు తీరినపుడే ఆరోగ్యానికి, ఆహారానికి కొరతలేని నవభారతవర్షం ప్రభవించగలదు. భూ జల సంపదలు సక్రమంగా ఉపయోగించబడినపుడు ఆహారం పుష్కలంగా లభిస్తుంది. అది జరగనినాడు మటికాలు—వాటిమూలంగా దోమమన్యజ్వరాలు మాత్రమే మనకు లభిస్తాయి.

శరణార్థులు

పునఃప్రతిష్ఠాపన

స్వాతంత్ర్య సంసిద్ధికి పిమ్మట అధికారం వహించిన ప్రభుత్వం అనేక చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చింది. ఈ చిక్కులన్నీ తీరిపోలేదు. మనం ఇంకా "శరణార్థి కృషి"లోనే మగ్నులమై వున్నాము.

శరణార్థులని అనడంకంటె వారిని స్వజాతీయ మైనభాషలో, పరవాసులని కాని, అంతకంటె కొంచెం ఉపయుక్తమైన "నిర్వాసు" లనిగాని అనడం సముచితమేమో. వీరు మన ఆశ్రయంలో వుండగోరిగాని, మన రక్షణకై ప్రాదేశముపడడానికి గొనిరాలేదు. మనం అందరము ఆమోదించిన విభజన ఫలితంగా పెద్దపెట్టున విధివిహితమైన జనాభా మార్పిడిగాని ఇది మరొకటికాదు ఇటీవల ప్రపంచ చరిత్రలో మనకు ఇట్టి సంఘటనలు కొన్ని కనిపిస్తాయి. అవి ఈ సంఘటనముందు ఎందుకూ కొరగావు. దీనికి, వాటికి హస్తిమశకాంతంవుంది. గ్రీస్, చెకొస్లోవాకియాలు సాగించిన జనాభా మార్పిడిగాని, శతాబ్దాలకు పూర్వం జరిగిన తార్తారుల విప్లవం, జెబెక్‌డోర్షి నాయకత్వాన వారు రష్యానుంచి సాగించిన దండయాత్రగాని, మోసెస్ ఆరాన్‌లు నాయకత్వం వహించగా లక్షోపలక్షలుగా యూదీయులు మిస్సార్‌నుంచి మధుక్షీరంకాలవలు కట్టి ప్రవహిస్తాయని పేరందిన కానాన్ ప్రాంతానికి వలస పోవడంగాని—ఇండియా విభజన ఫలితంగా సంభవించిన ఈ సంఘటనముందు ఎంత?

పశ్చిమ పంజాబ్‌నుంచి తూర్పు పంజాబ్‌కు 40 లక్షలమంది ప్రజలు తరలిరాగా, తూర్పు పంజాబ్‌నుంచి పశ్చిమ పంజాబ్‌కు 50 లక్షల మంది ప్రజలు వెళ్లారు. వీరంతా, మత విద్వేషాగ్నిజ్వాలల ప్రజ్వలన ఫలితంగా, ముట్టడులు, హత్యలు, హింస, ప్రతిహింసల పరిణామంగా ఏర్పడ్డ విపరీత విపత్కర పరిస్థితిలో స్వస్థానాల నుంచి కదలివెళ్లినవారే.

ఏ ఒడుదుడుకులు లేకుండా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలస పోయేటప్పుడైనా, పారిపోయినప్పుడైనా ప్రమాదాలు సంభవించడం సహజం. అలా మామూలు పరిస్థితులుగాక, భయందోళనలు మితిమీరిన సందర్భంలో, వేలుకాదు, లక్షలకులక్షలుగా ప్రజలు తమ నెలవులను విడిచి రావడంలో ఎన్ని కష్టాలు వచ్చారో, ప్రయాణంలో ఎన్ని యాతనల ననుభవించారో.

అప్పటికి తూర్పు పంజాబ్ ప్రభుత్వం ఏర్పడి ఒకవారం రోజులైనా గడవకుండానే ఈ విషమ పరిస్థితి నెదుర్కొనవలసివచ్చింది. ఒక పెద్ద నగరం. రాత్రివేళ ఏదో బ్రహ్మాండమైన సముద్ర కెరటానికి కొట్టుకువచ్చి పైనపడ్డట్లుగా భావించి వుండాలి ప్రజలు తమ తప్పేమీ లేకుండానే— తరతరాలుగా జీవిస్తూవచ్చిన కొంప గోడు విడిచిపెట్టి తలదాచుకోడంకోసం ఎక్కడికో పరుగెత్తవలసి వచ్చింది.

బ్రిటిష్‌వారితో మనం అహింసా పూర్వకమైన స్వాతంత్ర్య సమరం సాగించిన మాట నిజమే కాని, ఈ స్వాతంత్ర్య సమరానికి పిమ్మట సంభవించిన నష్టం సమరకాలంలో సంభవించిన నష్టంకంటె అనేకరెట్లు హెచ్చయింది. ఈవిధంగా కొన్ని లక్షల మంది మరణించగా, మరికొన్ని లక్షలమంది నిరాశ్రయులైపోయినారు. నెలవులను విడిచి, లేచివచ్చిన అసంఖ్యాక ప్రజానీకానికి తిండి, గుడ్డ, నివాసాలు, ఆసుపత్రి చికిత్స సౌకర్యాలు, వైద్యం, బట్ట, ఏర్పాటుచేయ్యడమంటే మాటలు కాదు. అంగబలం, అర్థబలం, కార్యదీక్ష, సాధక బాధకాల పరిజ్ఞానం, సానుభూతి, ఓర్పు—వుండి, నేర్పుతో వ్యవహరించినపుడే ఈసంక్షోభ, కల్లోలం, ఇరకాటం తగ్గడానికి వీలుంది. ముందు సహాయం చేసిన తర్వాతనే—వీరిని ఎక్కడ వుంచడమూ, ఏమిచెయ్యడమూ అనే ప్రశ్న ఉదయిస్తుంది. దురదృష్ట ముందు చల్లారి. శకలం వ్యవస్థపడిన పిమ్మటనే కదా యోచనకు తగు శక్తి మనస్సుకు కలగడం?

పంజాబ్‌లో ప్రమాదం ఇంకా ఒక మూలపూర్తిగా తొలగకుండానే గోరుచుట్టు రోకటిపోటన్నట్టు తూర్పు బెంగాల్ హిందువులు పశ్చిమ బెంగాల్‌కు వలసపోయే ప్రమాదం ఏర్పడుతున్నది. పశ్చిమబెంగాల్ జనాభామైలుకు 750 మంది పంతున వుండగా తూర్పు బెంగాల్‌నుంచి వచ్చేవారిని కూడా మేపికి చేరిస్తే మరొక మహాకష్టాన్ని మనం ఎదుర్కొనవలసి వుంటుంది. దీనికితోడు ఒక పోటుమంది మహాదోషులు [illegible] సంభవించే వ్యాధులు పదార్థక [illegible] వేరే చెప్పనక్కరలేదు. ఇవి మనకు బాగా పరిచితమైనాయి. అసలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలసే [illegible] పంజాబ్‌లో వెటి [illegible] [illegible] ఆ సంఖ్యలను సాధ్యమైనంత యుద్ధ ప్రాతిపదికా నికే యిన్నించాలి.

హిందూ-ముస్లిం జనాభా మార్పిడి విషయంలో తూర్పు బంగాళీ ప్రభుత్వం [illegible] లవిపోతున్న హిందువులపై సంకోచం [illegible] వదిలవేయుటంవల్లను ఈ [illegible] కొందరు మూచిస్తున్నారు. కాని, నిజానికి వలసపోవడాన్ని ప్రోత్సహిస్తున్నవి ఇవే. తూర్పు బెంగాల్ నుంచి, పశ్చిమ బెంగాల్‌కు వస్తూన్నవారి సంఖ్య రోజుకు సగటున 1000 కి మించలేదని తెలుస్తున్నది. అసలు చిక్కు తూర్పు బెంగాల్ ప్రభుత్వం ఢాకాలో వెయ్యి ఇళ్ళను రిక్విజిషన్ చేయడంతోనే సంభవించింది. దాంతో 15 000 మంది ప్రజలకు నిలవ నీడలేకపోయింది వలసపోతేతీరని పరిస్థితిని కల్పించిన ఈ విధానాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం మార్చుకోవాలి ప్రజల ఇబ్బంది, ఇంకా కాలిమోట ఆలా వుండగా తిరిగి జెసుఅరిస్థితులను కల్పించడానికి దారితీయగల ఈ వలసను నిరోధించడానికి ఇండియా ప్రభుత్వం జోక్యం కలిగించుకోగలదనే మనం ఆశించాలి

శరణార్థుల పునఃప్రతిష్ఠాపనకై రాష్ట్రీయ ప్రభుత్వాలు అపూర్వమైనకృషి చేస్తున్న సమయంలో పదికోట్ల రూపాయల పెట్టుబడితో శరణార్థుల పునః ప్రతిష్ఠాపనకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం, దాని విశాలదృష్టికి తార్కాణం కావడమేగాక రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సందర్భంలో పెద్ద శ్రమకు మారాకు పెట్టినట్లయినది అయితే, మనం ఒక విషయాన్ని మనస్సులో పెట్టుకోవాలి శరణార్థులకు తాత్కాలికంగా సహాయం చెయ్యడంగాక, దీర్ఘకాలిక సహాయంచెయ్యడమే అవసరమనిగుర్తించాలి ఈ సమస్య కేవలం జాతీయమైనదనిగాక, నీతినియమాలకు, మన సత్వపరిణామానికి సంబంధించినదనిగ్రహించాలి.

తమదని చెప్పుకోతగ్గ ఒక ఇల్లు, చిన్న దొడ్డి, ఒక పశువు లేక గేదె, రెండు ఎద్లు, నాగరిక, సాంఘిక, సాంస్కృతిక సౌకర్యాలు కలవనే భావాన్ని ఈ "నిర్వాసి"లు పొందలేకపోయిన పక్షంలో పునఃప్రతిష్ఠాపన కార్యకలాపాలలో తమకుకూడా కొంత కలదనేభావం వారిలో కలగకపోయిన పక్షంలో, తమ కొత్త పరిస్థితులకు అలవాటుపడడం వారికి సాధ్యపడదు.

శరణార్థులకోసం కొత్త గ్రామాలను నిర్మించాలి అప్పుడే వారికి సంతుష్టి అప్పుడే వారికి శాంతి. అవసరమైతే ఇటుకలు, సిమెంటు, సున్నం, పెంకులు, మొదలైన వాటికోసం ఆపత్రయ పడడానికి బదులు ప్రీఫాబ్రికేటెడ్ ఇళ్ళతోనైనా కొత్త గ్రామాలను నిర్మించినపుడే ఈ శరణార్థుల సమస్య పరిష్కారం కాగలదు.

పట్టణాలలో మనం ఒక్కొకరం సంఘానికి చేసే సేవపైనే ఆధారపడి జీవిస్తాం. అదే గ్రామాలలో అయితే పంటలమీద. చేతిపనులమీద ఆధారపడి బ్రతుకుతారు. ఈ "నిర్వాసి"ల విషయంలో ఇండియన్ యూనియన్ ప్రభుత్వం, పంజాబ్ ప్రభుత్వం, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవర్తించిన పూనికను. సాగించిన కృషిని, సమకూర్చిన సహాయాన్ని ఏ ఇతర ప్రభుత్వము చెయ్యజాలదు.

పూర్వపు పాలకుల హయాములో జాప్యానికి కాణాచులుగా పరిణమిల్లిన ప్రభుత్వశాఖలు- ఉన్నవి ఉన్నట్లుగా ఇంకా వుండగా అందరినీ సంతుష్టిపరచడం సాధ్యపడకపోవచ్చు. ఈ శాఖలలో ప్రబలివున్న లోపాలను మనం ఇంకా తొలగించవలసివుంది.

అమెరికాలో టెనెస్సీవాలీ అథారిటీవలె మన దేశంలోకూడా ప్రభుత్వంలో అంతర్లీనమైవుండగల మరొక సమగ్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడం అత్యంతాభిలషణీయమని నేను విశ్వసిస్తున్నాను ఇట్టి ప్రభుత్వం వుండడంవల్ల అవసరమైన సందర్భాలలో వేర్వేరు ప్రభుత్వశాఖల ద్వారా సాధారణంగా తటస్థమయ్యే ప్రతిబంధకాలను త్రోసివేయ గలుగుతుంది.

శరణార్థులవిషయంలో మనం ఏమాత్రం అలక్ష్యంకూడా చెయ్యకూడని విషయం మరొకటి వుంది. అది స్త్రీల అపహరణ. విస్వార్థబుద్ధితో ప్రాణాపాయాన్నైనా సరకుగొనక అపహృత స్త్రీల పునరుద్ధరణకోసం పాటుపడుతున్న మన సోదరీమణులకు జోహార్లు అర్పించాలి. అదేం దురదృష్టమో, తిరిగి వచ్చిన వారికి సంఘం ఆదరణ లభించడంలేదు అనేకచోట్ల వీరు ఇప్పటికీ ఎంతో అవస్థ పడుతున్నారు; నిరాదరణ పొందుతున్నారు.

హిందూ స్త్రీలను అపహరించారు ఇద్దరిని, ముగ్గురిని లేదా పది మందిని ఆట్టే పెట్టుకొన్నప్పటికీ, అది సాకుగా ఒక్క ముస్లిం సోదరినైనా మనం ఆట్టే పెటరాదు నీతినియమాలు బజారుకో అమ్మే సరుకులుకావు. అవి ఉత్కృష్టంగా వికసించిన ఆత్మకు లక్షణాలు. మానవునిలోని దివ్యత్వానికి సంబంధించిన సంస్కృతి, నాగరికతలకు నిదర్శనలుకూడా.

జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్ష పీఠంనుంచి...

వివిధ సంస్కృతుల సమ్మేళనంతో ఏకజాతీయత ప్రాతిపదికగా సమభారతీయ సమాజాన్ని నిర్మించాలి

రాజకీయ స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే ప్రజలూ, ప్రభుత్వమూ తమ దృష్టిని ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాన్ని సాధించడంకోసం కేంద్రీకరించి పాటుపడ వలసివున్నదని, వివిధ జాతులకు ప్రాణప్రదమైన సంస్కృతులను మేళవించి ఏకజాతీయతను సాధించిననాడే ఇండియా, మేరు పర్వతంవలె అచలమై, అజేయమై వర్ధిల్లగలదని రాష్ట్రపతి పట్టాభిగారు తన అధ్యక్షోపన్యాసంలో హెచ్చరించారు.

రాజకీయ శాస్త్రం ప్రధానోద్దేశ్యం మానవ శ్రేయస్సే కనుక, అర్థశాస్త్రంకూడా ఇందులో చేరుతుంది. కనుక, మన అందరిదృష్టి ఒకవంక శాసనసభలకేసి, మరొక వంక పత్రికలు, ప్రచురణాలకేసి మరలగా, సాంఘిక సమస్యల పరిశీలన పరిష్కారాలవల్ల మనం ఎక్కువ శ్రద్ధ చూపించ లేకపోయాం. నిజానికి సాంఘికసమస్యల పరిశీలన ఇప్పుడు ప్రధానంగా జరగవలసిన పని. ప్రకృతంలో మన సాంఘికవ్యవస్థ శిథిలమైపోయింది. ప్రజాభిప్రాయం మోడువారి పోయింది. శతాబ్దాల తరబడి పరిపాలన కారణంగా అది నిర్జీవమే అయిపోయింది. దశాబ్దాలకు దశాబ్దాలుగా మన పత్రికలన్నీ చిరంతనమైన రాజకీయ దాస్యానికి సంబంధించిన సమస్యలను గురించే పేజీలకు పేజీలు వ్యాసాలను ప్రచురించేవి. అందుచేత సాంఘిక లోపాలను గురించి అవి అట్టే అంత పట్టించలేక పోయామంటే అందులో అసహజమేమీలేదు.

విదేశీయుల పాలనలో మన సమాజం శ్రేయస్సు చిరకాలం అలక్ష్యం చేయబడింది. అందువల్ల ఆచారాలను మార్చడంద్వారా, కొత్త సాంప్రదాయాలను ఏర్పరచడంద్వారా స్వపరిపాలన అమలులో వున్నప్పుడు జరిగినంతగా మన సంస్కరణోద్యమం అమలు జరగలేదు. ఎప్పటి కప్పుడు, కాల ప్రవాహాన్ని అనుసరించి మారుతూ వుండవలసిన ఆచారాలు, సాంప్రదాయాలు కరడు గట్టిపోయాయి. వ్యక్తికి మహత్తరంగా ప్రతిబింబమని చెప్పదగిన విరళ పరిపాలనలో ప్రజాభిప్రాయం నిశ్చేతనమైపోయింది. వ్యక్తి చైతన్యం పూర్తిగా నశించక పోయినా మందగించింది. తల్లులు పిల్లలను సరిగా పెంచలేకపోవడంతో సంఘీభావం ప్రజలలో సరిగా పెంపొందలేదు. రాగరిక దేశాలలో జరుగుతున్నంత ఘోరమైన పతన ప్రమాదం జరిగినా, ఎవ్వరూ దానిని గురించి అంత పట్టించుకోలేదు. అందుకు తగిన పరిహారం చేయలేదు. నానాంత వ్యాధులవల్ల ప్రాణాలకు ముప్పు తప్పదంటూ, పొరుగువాడితో మంచిగా వుండాలనే భావం నశించిపోయింది.

సమాజంలోనే భావంతో పనులు జరగవలసింది పోయి దానిస్థానే వ్యక్తుల ప్రతిపత్తికి, హోదాకు ప్రాధాన్యం హెచ్చింది. చిరకాలాను గతమలైన సాంఘిక మర్యాదలు మట్టికొట్టుకుపోయాయి. విలువలను విస్మరించి, హక్కులకోసం పాటుపడడం ఎక్కువైంది. యుగయుగాలు సాంప్రదాయసిద్ధమైన ఉమ్మడి కుటుంబాల పద్ధతికి స్వస్తి చెప్పబడింది. గ్రామసీమలలో ఒక కార్మిక సంఘంవలె, ఒక బీమాసంస్థవలె ఒక సహకార సంఘంవలె వ్యవహరించే ఈ ఉమ్మడి కుటుంబాల సంబంధాలు భౌతిక దృక్పథంతో, స్వార్థపరత్వంపై ఆధారపడివున్న ఆధునిక నాగరికతా ప్రభావానికి లోనై చిన్నాభిన్నమైపోయినవి. పారంపర్యమైన ఆచార వ్యవహారాలనుంచే కొన్ని అపార్థాలు, సంఘదురాచారాలు బయలుదేరినవి. సంఘంలో పెద్దలు చెపితే వినడమనే మర్యాద, మంచీ లేకుండా పెద్దలమాటలపట్ల గురి పోయింది. [illegible] తరువాత అధికారాన్ని చలాయించవలసిన పీఠాధిపతులు, పురోహితులుగా మారి ప్రతివారిని వెలివేస్తామని బెదిరించడానికి పూనుకున్నారు. ఇతరులకు నొప్పి కలిగించడం వారి అభిమతమైనా, గట్టిదెబ్బ తియ్యడానికి భయపడేవారు సంఘసౌధాన్ని [illegible] వుంచే పరస్పర సానుభూతి కరిగిపోవడంతో సంఘ సౌధం శిథిలమైపోయి పట్టి శిథిలాల శేషాల కూపిరిముక్కగా మిగిలింది.

అందువల్ల కూలిపోతున్న ఈ వ్యవస్థను పునర్నిర్మించడమే మన ప్రస్తుత కర్తవ్యం. ఇందుకు ప్రజలలో నూతన చైతన్యం కలిగించాలి. పాశ్చాత్యుల ప్రభావానికి లోబడకుండా ప్రాచీన వైభవాన్ని పదిలపరచిన సనాతనులతోను, అభ్యుదయ వాదులతోను సంప్రదించి శాసనసభలలో ఆమోదింపదగిన సాంఘిక శాసనాలను అమలు పరచాలి. ఆధునిక భావ ప్రచారం అర్థశాస్త్రానికి, రాజకీయరాజ్యాంగానికి అవినాభావ సంబంధం వున్నదే కాని, మతం, సాంఘిక విషయాలలో మాత్రం వాటితో సంబంధం లేకుండా చేశారు కాని, ఈ నాలుగింటికి పరస్పరం సంబంధం వుండనే వున్నది. వీటిలో ఒకదానినుంచి మరొకదానిని వేరు చెయ్యడానికి వీలులేదు. మత, సాంఘిక, ఆర్థిక, రాజకీయాలు పరస్పర ప్రభావితంగా వుండాలి వీటికి సమన్వయ సామరస్యాలు సాధించాలి. ఇండియాలో మతప్రమేయం లేని నవీన ప్రజాస్వామికరాజ్యం నిర్మించడానికి మనం ప్రయత్నిస్తున్నాము. కాని, మత ప్రమేయం లేకపోవడం అనే పదానికి విపరీతమైన ప్రాధాన్యం [illegible]. ప్రజలను ఉద్ధరించడం కోసం ఏర్పడ్డ ప్రభుత్వానికే భంగం కలిగించేటట్లు వ్యవహరించ కూడదు. భారత జాతీయతా కుసుమంనుంచి హిందూస్థాన్ అనే సౌరభాన్ని వేరు చెయ్యడం ఎవ్వరికి సాధ్యంకాదు. ఆ పరిమళం అంతా సాంఘిక వ్యవస్థలనుంచే ప్రసరించింది. పువ్వు వాడిపోతే పోవచ్చు. కాని, పరిమళ ద్రవ్యాలు మాత్రం ఇంకా నశించిపోలేదు. అనుకూల వాతావరణం ఏర్పడితేనే అవి నూతన [illegible] ప్రపంచ [illegible] రెండింటినీ మిశ్రమం చేసినప్పుడు మరొక దివ్య పరిమళం ఉదయిస్తుంది. అదేవిధంగా దేశంలో వున్న విశిష్ట సంస్కృతులు వివిధ మతాలు, వివిధ

సంస్కృతులు ఉన్నవి అవన్నీ వుండవలసిందే వాటన్నింటినీ ఆదరించవలసిందే. ఒక్క గులాబిలోనే అనేక జాతులు. అనేక రంగుల పుష్పాలు వున్నవి. సంఘానికి న్యాయం చెయ్యాలంటే వాటన్నింటికి తగు ప్రోత్సాహం ఇవ్వవలసిందే ప్రయోజనకరమైన ప్రతిసంస్థనూ, వ్యవస్థనూ అందరిక్షేమంకోసం పోషించవలసిందే.

భారత జాతీయతకు ఉపాంగాలుగా విలసిల్లిన వాటిని గురించి ప్రత్యేకంగా ఇక్కడ కొంత సరిశీలించడం ఎంతో అవసరం. ఇప్పుడు ముస్లింగా పరిగణించబడే వ్యక్తి నిజానికి ఒకటి రెండు తరాల వెనుక జనాభాలో స్వల్పమైన మార్పులు రావడంతప్ప పూర్తిగా హిందువే మత, సాంఘిక ఆచారాలలో కొన్ని మార్పులు జరిగాయి. వేష భాషలలో, ఆచార వ్యవహారాలలో మార్పులు వచ్చినా ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు మాత్రం ఇండియాలో ఇతర ప్రజలందరితో సమానంగానే వున్నవి. ఇప్పటిదాకా దేశంలో వున్న వైముఖ్య భావంపోయి త్వరలోనే ప్రభుత్వంపట్ల భక్తివిశ్వాసాలు కలుగవచ్చు. దేశం అందరిలోపాటే తాము ఒకరనే సంగతి గుర్తించడంతో, ఇటీవల కల్లోలాల ఫలితంగా ఉత్తమమయిన జాతీయత పరిఢవిల్లడానికి ఎక్కువ అవకాశం వున్నది. పెనుతుపానుకు అటూఇటూ బాగా ఊగిపోయిన కొబ్బరిచెట్టు రెండుమూడేళ్ళవరకు ఏమీ కాయక పోవచ్చుకాని, ఆతరువాత పండడం ప్రారంభించే సరికి నాలుగింతలు, అయిదింతలు పంట పండుతుంది. కూకటివ్రేళ్ళతోసహా కదలిపోవడం అందువల్ల భూసారంలో మార్పు రావడమే దీనికికారణం.

మన కాంగ్రెసు కార్యక్రమ ప్రణాళికలో ఒక నూతన సమస్య వచ్చి చేరింది. శిఖ్ఖు ప్రత్యేక రాష్ట్రోద్యమం ప్రారంభమై ముప్పై సంవత్సరాలైంది. ఇది మొదట్లో మహంతుల, గురుద్వారాలపై పెత్తనం చెలాయించడాన్ని విరోధించడానికి ప్రారంభమైన ఈ ఉద్యమం అన్నివర్గ ఉద్యమాలవలెనే రాజకీయాలను చేపట్టింది. శిఖ్ఖులంటే సాధారణంగా ఇండియా కుటుంబంలో అందరినీ సైన్యంలో చేరడానికి సైనికులుగా పంపించేసేవారని ఎవ్వరైనా భావించడం సహజం. కాని, ఈ సైనికులు ఇప్పుడు రాజకీయవేత్త అయ్యారు. ఈ రాజకీయవేత్తలు దేశంలో శాంతి, అభ్యుదయాల సాధనకు తన కృషి ఏమిటో చక్కగా తెలుసు. శిఖ్ఖుసంస్కృతిలో అయిదు చిహ్నాలు కూడా ఇలాంటి భావం వల్ల ఏర్పడినవే. లేకపోతే కృపాణం, కచ్చె ఈ రెండూ ఆ అయిదింటిలో ఎలా చేరుతాయి? నిరంతర ప్రతిఘటనకు నాది చిహ్నం. జుట్టు, దువ్వెన ఒక దానితో మరొకటి కూడా [illegible] నేవుంటాయి. జుట్టును పెంచుతూవుండడం సంప్రదాయ సిద్ధంగా వస్తున్న ప్రతిజ్ఞకు చిహ్నం. ఈ అయిదూ కలిపి ఒక సాంప్రదాయంగా వర్ధిల్లి ఒక సంస్కృతిగా వికసించాయి. ఇద్దరు అన్నదమ్ములలో, తల్లిదండ్రులలో, బిడ్డలలో, భార్యాభర్తలలో ఒకరు శిఖ్ఖు. మరొకరు హిందువులు అయితే, ఈ రహస్యం తెలియనివారు, శిఖ్ఖులను, హిందువులను వేర్వేరువర్గాలుగా, మైనారిటీ, మెజారిటీలుగా ఎలా పరిగణించాలో తెలియక తికమకపడడం సహజం నాతో ఒకసారి ప్రయాణం చేస్తున్న మరొకాయన తన తాత శిఖ్ఖుదీక్షపడప, తనకు కొడుకు పుడితే అతనికి శిఖ్ఖుమతం ఇప్పించవలసిందని ఎట్టబట్టాడని, అందుకు తాను అంగీకరించానని, తన తండ్రి 53వ సంవత్సరం వచ్చేవరకు హిందువుగానే వున్నాడని, ఆతరువాత శిఖ్ఖుమతం అంటే అంత శ్రద్ధ, ఆసక్తి చూపకపోగా తానుకూడా అనంత హిందువుగానే వుండగా, 17 సంవత్సరాలున్న తన కొడుకు తిరిగి శిఖ్ఖుమతం పుచ్చుకున్నాడని వివరించాడు.

పరిస్థితులు ఇలా వున్నాయంటే మన యువకులకు ఉత్సాహాలతో హిందువులు శిఖ్ఖులు ఒకటేనని, ఒకే సంస్కృతికి వారసులని మనం చెప్పవలసి వున్నది భారతీయ క్రైస్తవులెప్పుడు సమగ్రమైన జాతీయతకోసం పాటుపడుతున్నారు ఒక నూతన ఆదర్శంతో వీరికి ముస్లిములనుకూడా జతచేసిననాడు, లేక వెనుక ప్రబలంగావుండే ఏకజాతీయతను పునరుద్ధరించిననాడు ఇండియా మేరుపర్వతంవలె బలిష్ఠంగా, అచలంగా వుండగలదు.

నాగరిక సమాజ నిర్మాణం వివిధ వర్గాలకు సామరస్యం ఏర్పడినప్పుడే [illegible] కాగలదు ఇందుకు ప్రతివర్గము ఒకొక్క జాతి, ఇలాంటి జాతుల క్షేమంకోసం పాటుపడడం కులమత తత్వంకాజాలదు. అలాగే ఆయా జాతుల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, భాషా ప్రయుక్త సౌకర్యాలను అనుసరించి రాష్ట్రాలను పునర్నిర్మించాలనడం కూడా సంకుచిత రాష్ట్రీయవాదం కాజాలదు ఆయా జాతులు తమకే ప్రత్యేకంగా వుండే వాక్కులను సంరక్షించుకోవడంకోసం సంఘాలుగా ఏర్పడడం న్యాయమైన ప్రజాహిత కార్యకలాపాలలో ఒకటి సంస్కృతి సంబంధమైన సానుభూతి ఈ కార్య కలాపాలకు ప్రధానమైనా అంత అయితే, ఈ సానుభూతితో ఆగిపోదు వ్యవహారం, సానుభూతి విద్వేషంగా పరిణమిస్తుంది. ఆ వ్యామోహం వర్గసమస్య కులమతసమస్యగా మారుతుంది. కాని ఈ మత సమస్య చూడడానికి చిన్నదిగా వున్నా [illegible] అనేకవిధాల [illegible] [illegible] యుద్ధాలు, [illegible] పుత్రులు, అవస్థలు, నష్టాలు వారందరిమధ్య

పైరుద్యభావం కలుగుతున్నది. విటన్నింటినిమించి వివిధభాషలు మాట్లాడేవారి మధ్య అనేకభాషలు కలగాపులగంవలె వుండే రాష్ట్రాలలో కలిగే వైరుద్యభావం వుండనేవున్నది మద్రాసులో ఒక్క హరిజనులలోనే 81 శాఖలు వున్నవి. వీరందరికి బ్రిటిష్‌వారి చల్లనిపాలనలో ప్రత్యేక నామాలు లభించాయి ఇదిఅంతా బ్రిటిష్‌వారు మననెత్తిన కొట్టి వెళ్ళడోవను వాళ్లు వెళ్ళిపోయారు ఇన్ని అభిప్రాయాలు, ఇన్ని శాఖోపశాఖలుగా చీలివున్న వారందరిని కూడగట్టుకొని పరస్పర సద్భావంతో, సామరస్యంతో, సౌభ్రాతృత్వంతో కూడగట్టుకొని ఏకత్వాన్ని సాధించవలసి వున్నది.

మైనారిటీలకు ప్రత్యేకస్థానాలు

మరొక సమస్యనుగురించి ప్రస్తావించబోయే ముందు ఇండియాలో మత సమస్యతో సంబంధం వున్న మైనారిటీలను గురించి ఆలోచించడం మంచిది. మొట్టమొదట మైనారిటీలకు కొన్ని స్థానాలను ప్రత్యేకించడమంటే, మైనారిటీల హక్కులను సంరక్షించడంకోసం సంయుక్త నియోజకవర్గాలను ప్రాతిపదికగా అనుసరించ తగిన మధ్యేమార్గంగా తోచవచ్చు. సరిగా ఆలోచిస్తే మైనారిటీలకు కొన్నిస్థానాలను భూపవలసిన బాధ్యత మెజారిటీలమీద వుండగా, ఈ బాధ్యతను కొంతవరకు తగ్గించడానికి తీసుకున్న చర్యే ఇది అని స్పష్టం కాగలదు. కొన్ని స్థానాలను ప్రత్యేకించారంటే, ఈ సౌకర్యాన్ని పొందుతున్నవారికి ఒక విధమైన భద్రత, హామీ వున్నట్టు నమ్మకం కలిగి. వారిలో కృషిని, ఉత్సాహాన్ని, సామర్థ్యాన్ని తగ్గించివేయడానికి ఇది ఉపకరస్తుంది, ఈ సౌకర్యంపొందినవారికి. ధనికుడైనవాని ఇంటివిందులో పేదలైన చుట్టాలు భావించేటట్టు తాము తక్కువ వారమనే భావాన్ని ఇది కలిగిస్తుంది. అంతే కాదు. ఎన్నికైన శాసనసభలో తనకు గల పూర్ణమైన హక్కులను అనుభవించడానికి ఇది ఒక వ్యక్తికి తగుఅర్హతను కలుగజేస్తుంది.

ఈ విధంగా కులమతతత్వం చరిత్రలో విస్మృత భాగాలలో చేరిపోయినప్పుడు ఏకపౌరసత్వం, ఆర్థిక రాజకీయ విషయాలలో తమ యావత్తు వర్గంవారి ప్రయోజనం, వివిధ జాతుల వారు సమానంగా కలిసిమెలిసి, ఏక ప్రభుత్వంపట్ల భక్తి శ్రద్ధలు చూపడానికి, ఏకజాతీయతను ఆరాధించడానికి, ఏక సంప్రదాయాన్ని మన్నించడానికి అందరిపట్ల సమన్వయ సౌభ్రాతృత్వాలను కలిగి వుండడానికి తోడ్పడగలవు. మాతృదేశమే, మన ఆరాధ్య దేవతగా పరిణమించినప్పుడు, మాతృచరణారవింద సంసేవనమే ఏకధ్యేయంగా పరిణమించినప్పుడు ఇప్పుడున్న ఇబ్బందులను మనం దాటగలము. ఈ ఇబ్బందులన్నీ గత చరిత్రలో అంశాలుగా పరిణమించగలవు అప్పుడు ఏర్పడే, నూతన విశ్వాసం మూఢవిశ్వాసంగా పతితం కాజాలదు. అది మానవులలో, ఆలోచనలకు, చేతలకు నిరంతరం మార్గదర్శకంగా వుండే ఒక జ్యోతిగా ఈ విశ్వాసం వర్ధిల్లగలదు.

హరిజనులు

హిందూ సమాజంలోని ఒకభాగమైన హరిజనుల సంఖ్య నిదింట ఒకపాలు. వారి అభ్యున్నతి తరతరాలనుంచి ఒక సమస్యగా పరిణమించింది. ఈ సమస్య స్వరూప స్వభావాలను వాటిని తక్షణమే పరిష్కరించవలసిన ఆవశ్యకాన్ని మన మెన్నడూ విస్మరించరాదు.

పశుసంపద

ఇండియాలో తరతరాలుగా న్యాయసూత్రాలు, ఆర్థిక సూత్రాలు సమ్మతితో మతంగా రూపొంది నవి భోజనం చేసేముందు రోజూ స్నానం చేయడం తప్పనిసరి. కొన్ని సందర్భాలలో [illegible] చేతులు కడుక్కొనడం మంచిత్యా వస్తున్న ఆచారమే. గోమాత హిందువులకు పవిత్రమైనది. గోవును పూజించక తప్పదు ఇవన్నీ తలచుకోగానే మన దేశం పశుసంపదను పరిశీలించాలనే ఉత్సాహం జనిస్తుంది. జంతువధ సాంఘికంగానేమి, ఆర్థికంగా నేమి, మత విషయకంగానేమి న్యాయమా అనే విషయం దేశమంతటా ఆసక్తి కలిగించింది.

ఈ దేశంలో హిందువులు మాతృసమానంగా భావించుకొనేవి మూడు వున్నవి ఒకటి గోమాత, రెండవది గంగమాత, మూడవది భూమాత. భూదేవి ఆహారం యిస్తుంది. నీరు భూమిని సారవంతం చేస్తుంది మన పిల్లలకు పాలు యిచ్చి ప్రాణం కాపాడేది గోమాత, గోసంతతే పొలం దున్నేది మానవజాతి కింతగాసాయపడే గోవును వధించడం అత్యంత విషాదకరం. అంచేతనే గోవును కరుణారస స్వరూపంగా పర్ణిస్తారు గడచినయుద్ధంలో వృథమంతగ్గించేనిమిత్తం సైనికులకు [illegible] సరఫరా చేసేవారు. ఇందుకోసం రోజుకు 30,000 దూడలను వధచేసేవారు. అప్పుడు [illegible] పనిచేస్తున్న ఒక [illegible] 14 రోజులపాటు [illegible] 15 వ రోజున ఉచితంగా కోరిన వారికి యిచ్చేవాడు. మిగిలిపోయిన జంతువులను వధించేవాడు. గో సంరక్షణ అప్పుడే పటిష్ఠంగా లేకుండా జనుప్రవనంగా ఆయులలోకివచ్చేది గోసంరక్షణ నైతిక సమస్య ఇది ధర్మప్రవృత్తికి [illegible] సంబంధించిన విషయం ప్రధాన [illegible] శాసనాలుకూడని సంబంధించినవాడు గోమాంసం [illegible] వ్యక్తిగా నేనా విషయంగా అంటున్నాను.

మనం తినుకొనే జాగ్రత్తపడే ఎవరి పంగాలి వృక్షి ఆధారపడి వుంటుంది, పాలు, పాలపదార్థాలు మంచిధర వలికితే పశువులకు మంచిమేత



శ్రీ రామేశ్వర్ దయాళ్ అగర్వాల్: జయపూర్ కాంగ్రెస్ ఆహ్వాన సంఘం ఆహారశాఖాధికారి

వేస్తాము. మంచిధరలు లేకపోతే పశువులగురించే శ్రద్ధ తీసుకొనము.

డాల్డాతో కలిపిన కల్తీనెయ్యి చౌకధరకే లభిస్తుంది. అంచేత ఎక్కువ ధర యిచ్చి మంచినెయి కావచ్చు. రెండూ ఒకటే కానిండి. వేర్వేరు

కానేవారే వుండరు. మంచి నేతిని తయారు చేయడం లాభదాయకం కాకుండాపోయింది. వాణిజ్యపు పంటలు ముందు ఆహారధాన్యాల పంటల ప్రాధాన్యం తగ్గిపోతుంది. నాణ్యం తక్కువైన నాణ్యాలు రాగానే మంచి నాణ్యాల చలామణి తగ్గిపోతుంది. ఆ విధంగానే, కల్తీనేయి రాగానే మంచి నేతి ఉపయోగం తగ్గిపోయింది. అంచేతనే పల్లె ప్రాంతాలలో పశువులపట్ల తగినంతగా శ్రద్ధ వహించబడదు. పట్టణాలలోమాత్రం పాలు ఎక్కువ ధరకు అమ్ముకు పోగలదు కాబట్టి, పశువులపట్ల అమితంగా శ్రద్ధ చూపబడుతుంది.

కల్తీనేయి అమ్మడం వనస్పతి ద్రవపదార్థంలో వుండనిస్తే నే ఆగిపోతుంది ఘనపదార్థంగా వున్నప్పుడు కల్తీ సరకు తయారుచేయడం చాలా తేలికైనపని ద్రవపదార్థంగావుంటే వనస్పతి మంచి నేతిలో కలిసిపోదు. అంచేత ఘనరూపంలో వుండే వనస్పతిని అమ్మడం ఆపివేయాలి.

జాతీయభాష

మనదేశం విదేశ ప్రభుత్వ పరిపాలన క్రింద వున్నప్పుడు ఎవరూ అంతగా పట్టించుకోని కొన్ని సమస్యలు స్వాతంత్ర్యసిద్ధి తర్వాత ముఖ్యాతిముఖ్య సమస్యలుగా పరిణమించాయి. ఇకమీద మన ప్రభుత్వభాష ఏది? జాతీయభాష ఏది? బహుశా ఇవి రెండూ ఒకటే కానిండి. వేర్వేరు భాషలు కానిండి. ఈ ప్రశ్నమాత్రం సమాధాన యోగ్యమైనది జాతీయభాష సహజ పరిణామాల వల్ల పరిణత పరిస్థితులనుబట్టి, ప్రాచీన సంప్రదాయానుగుణంగా ప్రాదుర్భవిస్తుంది. మహాత్మాగాంధీ నాయకత్వంక్రింద కాంగ్రెస్ ఇంతవరకు హిందూస్థానీని జాతీయభాషగా అంగీకరించింది కాని, ఇందులో కూడా రెండు చిక్కులున్నవి. ప్రజాసామాన్యం వ్యవహరించే ప్రతి భాషలో ఎన్నో మాండలికాలు ఏర్పడుతవి మనదేశభాషలలోను అలాంటి మాండలికలు చాలాకలవు అయినా ఉత్తరహిందూ పవిత్రం బజారు భాషను మనం అర్థంచేసుకుంటున్నాము. బహిరంగసభలలో వ్యవహరించే భాషను ఆబాలగోపాలమూ అర్థం చేసుకోవడం మనకు తెలియనిదికాదు "హిందూస్థానీ" అని ప్రసిద్ధికెక్కిన ఈ భాషే జాతీయభాష కాగలదనడం నిస్సందేహం. సంస్కృతమయమైన హిందీకి, అరబ్బీ పార్సీపదజాలంతోనిండిన ఉర్దూకు మధ్యస్థంగా వున్న భాషను మనం కల్పించుకోవాలి. నిజానికి మనం అలాటి భాషనే మాట్లాడుతున్నాము. దానిని "హిందీ" అనాలా, "హిందుస్థానీ" అనాలా అనే వివాదం అనవసరం. హిందీ—మిశ్రితం కానీండి, శుద్ధం కానీండి-యు వి వారిభాష కావచ్చు. కాని, దానినే జాతీయభాషగా అంగీకరించాలని నిర్బంధించడం తగదు అలాటి భాష క్రమంగా పరిణతి చెందుతుంది-పరిణతి చెందుకున్నదికూడా. అది రాష్ట్రీయ భాషకంటె భిన్నంగాకూడా వుంటుంది.

ప్రభుత్వ భాష ఏది? అనేది రెండవ ప్రశ్న సర్వతోముఖ నవీన భారత జాతీయతను పరిపుష్టం చేయడంలో మహత్తరపాత్రను వహించిన సంస్కృత పదజాల భూయిష్ఠమైన ప్రాచీన గ్రాంథిక భాషను—అట్టి భాష ఏదైనా వుంటే నట్టయితే—పునరుద్ధరించాలనే భావం కూడా కొందరికి కలదు కాని. అప్పటినుంచి ఇప్పటివరకు భాషోత్పత్తిలోను, సంస్కృతిలోను కలిగిన వివిధపరిణామాలను ఉపేక్షించి వేలకొలది ఏండ్ల వెనుకకు వెళ్ళడం ప్రారదాన్ని పట్టుకొని ప్రాకులాడడం కాగలదు బ్రిటీషువారు మనం

దేశంనుంచి నేడు వైదొలగినా, ఒకటిన్నర శతాబ్దిగా వారు మన దేశంలో చేసిన సేవను జ్ఞాపకం, వెరసి ఉపయోగించుకోవాలి. బ్రిటిష్ పరిపాలనకు ముందు శతాబ్దాలుగా యావద్భారతదేశమూ వ్యాపించివున్న ముస్లిం సంస్కృతి మన సంస్కృతికి మరింత మెరుగుపెట్టి, పరిపాలనా విధానాన్ని శక్తిమంతం చేసి, దేశంలోని మూలమూలల ప్రాంతాలను గుదిగుచ్చింది. ఆ సంస్కృతి ఇక్కడి సాంఘిక జీవితంలోను, సాహిత్యంలోను కూడా ప్రత్యేకతన్ని నిలిచింది ప్రభుత్వభాష విషయంలో భిన్నాభిప్రాయాలు కలగడానికి ప్రధాన కారణం-గ్రాంథిక, వ్యావహారిక భాషలమధ్య వివాదాన్ని లేకెత్తించడమే సరిపిస్తున్నది అలాటి వివాదాలన్నిటిలోను వ్యావహారిక భాషా వాదానిదే పైచేయి చివరకు మన చట్టాలన్నీ ప్రభుత్వభాషలోనే వుండాలనడం వాస్తవమే. కాని ప్రస్తుతానికి మాత్రం మనం రాజ్యాంగాన్ని ఇంగ్లీషు భాషలోనే రచించుకొని సంతృప్తిపడినా, ప్రభుత్వభాషలో వుండడమే ఉచితం. ఇదివరకు అందరికి పరిచితంకాని, తప్పనిసరిగా వ్యాప్తిచెందే భావి సాంకేతిక భాషక్రమంగా సులభగ్రాహ్యమై చట్టాలు, రాజ్యాంగమూ లిఖించదగినంత ఉదాత్తతను, సుస్పష్టతను సంపాదించుకుంటుంది. ఈలోగా భాషనుగురించి కీచులాడుకొనడం కనుగాయను మాగవేయడంవంటిది.

స్వతంత్ర భారతావని- ఆసియా ఖండానికి అఖండ ఆశాజ్యోతి

మన స్వాతంత్ర్యం సకల మానవ స్వాతంత్ర్యానికి, ముఖ్యంగా మన ఇరుగు పొరుగులలోని ఆసియా రాజ్యాల స్వాతంత్ర్యానికి నాంది కావాలన్న ఆశయాన్ని 1942 లోనే కాంగ్రెసు వివరించిందని పేర్కొంటూ, ఆ ఆశయసిద్ధికి ఇక స్వతంత్ర భారతావని కృషిచేయాలని రాష్ట్రపతి పట్టాభిగారు ఉద్ఘాటించారు.

"భారత స్వాతంత్ర్యమే జాతీయ కాంగ్రెసు అంతిమ లక్ష్యంకాదు. స్వాతంత్ర్యం లక్ష్యసాధనకు ఒక సాధనం మాత్రమే"

1942 ఆగస్టు 9 వ తేదీన బొంబాయిలో ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ సమావేశంలో ఇండియా స్వాతంత్ర్యాన్ని మాత్రమేగాక ప్రాక్, పశ్చిమ ఖండాలలోని మన ఇరుగుపొరుగు దేశాల స్వాతంత్ర్యానికి అది ఇండియా స్వాతంత్ర్యం నాంది కావాలని, కాలానుగుణంగా ప్రజాస్వామిక శక్తులు ఇంపీరియలిస్టు శక్తులను నిర్జించాలని మనం ఉద్ఘాటించిన విషయాన్ని విస్మరించరాదు.

మన చుట్టుప్రక్కల దేశాలన్నింటిలోను మన సోదర ప్రజానీకం స్వాతంత్ర్య సముపార్జనకై నేడు పోరాడుతూ వున్నది.

ద్వితీయప్రపంచ సంగ్రామానంతరం బర్మా, ఇండియా, సింహళం, ఫిలిప్పీన్స్‌కు స్వాతంత్ర్యం సిద్ధించింది.

దూరప్రాచ్యంలో ఇండొనీసియా, వియత్‌నాం, మలయా, సయాం మున్నగు దేశాలు స్వాతంత్ర్యంకోసం ప్రాణాలు తెగించి పోరాడుతూ వుండగా, అమెరికా, రష్యాలకు కొరియా కదనరంగంగా మారిపోతున్నది.

ఇక, మధ్యప్రాచ్యంలో యూదులకు అరబ్బులకు మధ్య ఇంకా వైమనస్యం నశించలేదు. 1947 ఆగస్టు 15 వ తేదీన సంభవించిన ఇండియా విభజన నిజంగా ఒక అంటువ్యాధివంటిదే. 1938-39 సంవత్సరంలో అరబ్, యూదు వర్గాలమధ్య వివాదాన్ని పరిష్కరించడానికి పీల్ కమిటీ ప్రతిపాదించిన పాలస్తీనా విభజన ప్రతిపాదన పర్యవసానంగానే ఇండియా విభజన జరిగిందని చెప్పవచ్చు. ఇప్పుడు పరంతర యుద్ధాలవల్ల ఆశక్తి తగ్గిపోయినప్పటికీ దాదాపు వెయ్యి సంవత్సరాలక్రితం భూగోళ, గణిత, వైద్య శాస్త్రాలలో అరబ్బులు నిపుణులు. ఇదేవిధంగా యూదులుకూడా ప్రాచీనమైన, విశిష్టమైన ఒక జాతివారు. ప్రాచీనకాలంనుంచి నేటివరకు యూదులుపరస్పరసహకారంతోచేసిన కృషివల్లనే ప్రాచ్య సంస్కృతి ప్రాథమికలనైన ఈ ప్రాంతంలో పాశ్చాత్య సంస్కృతి వృద్ధిపొందింది. అరబ్బు ఫ్యూడల్ నియంతృత్వ విధానంనుంచి బయటపడ్డం సంభవించింది.

చైనా పరిస్థితి

ఇండియా అనేక విధాల సన్నిహితత్వం కలిగి వుండడమేగాక, అనేకవిధాల ఇండియాను పోలివున్న మన పొరుగు రాజ్యం చైనా. అనేక శతాబ్దాలక్రితమే మన రాయబారులు మన ప్రాచీన సంస్కృతిని చైనాలో వ్యాపింపచేసి చైనా సంస్కృతిని ఇండియాకు పరిచితంచేసి, ఈ రెండు దేశాల మధ్య సన్నిహిత సంబంధాన్ని నెలకొల్పారు. నేడు ఎదుర్కొంటున్న కష్టాలనుండి బయటపడి, ప్రపంచరాజ్యాలలో తనకు సముచితమైన స్థానాన్ని చైనా త్వరలోనే స్వీకరించగలదని ప్రార్థించడం మనవిధి.

ఆసియాఖండం రోజురోజుకు, ఇరుగు పొరుగుల సన్నిహితత్వం వృద్ధికాగా, సమైక్యమవుతున్నది. 1947 మార్చిలో ఢిల్లీలో పురాణ్‌ఖిలాలో ఆసియా ఖండంలోని 22 వ జాతుల వారు తొలిసారిగా సమావేశమైనారు.

అనాటినుంచి ఆసియా ప్రతినిధుల సభలు ఇండియాలో జరిగినవి. ఆర్థిక సమస్యల విచారణ సంఘం, పౌరవిమానయాన సంఘం, వాతావరణ శాస్త్రజ్ఞుల సంఘం కూడా మన దేశంలో సమావేశమై ఏర్పాటు జరిపినవి భౌగోళికంగా ఇండియా నకిమాస్థాన వున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థకు అది ప్రధాన స్థానమైంది

విదేశాలలోని భారతీయులు

మనవలెనే యిటీవల స్వాతంత్ర్యం పొందిన యితర దేశాలలోని భారతీయుల సమస్యలు ఇంకా పరిష్కారంకాలేదు. రెండు స్వతంత్ర దేశాలకు సంబంధించిన సమస్యలను సమాన ప్రతిపత్తిపై పరిష్కరించుకోవలని వుండడమే యిందుకు కారణం. ఇండియా-బర్మాగాని, ఇండియా-సింహళంగాని, ఇండియా-పాకిస్థాన్‌గాని తమ సమస్యలను పరస్పర [illegible] గుర్తించుకునే పరిష్కారం చేసుకోవాలి ఇంతవరకు మనం మన సౌభ్రాత్రంకోసం [illegible] స్వతంత్రంగా రాయబారాలు [illegible] మన కిక అవసరం, అవి [illegible] భౌతిక శక్తికాదు, తూర్పున బర్మాలోను, దక్షిణాన సింహళంలోను, ఈశాన్య, వాయవ్య దిశలలో పాకిస్థాన్‌లోను మనం చాలా గడ్డుల సమస్యలను ఎదుర్కోవలసివున్నది. బర్మాలోని భారతీయుల భూములను జాతీయం చెయ్యడంవల్ల వారికి రావలసిన నష్టపరిహారాన్ని రాబట్టడంలోను, సింహళంలోని భారతీయుల కార్మిక సమస్యలను పరిష్కరించి వారికి పౌరసత్వాలను కలుగజెయ్యడంలోను, పాకిస్థాన్‌లోని భారతీయులకు ఆర్థిక పౌర స్వత్వాలను కలుగజెయ్యడంలోను మనం ఒడంబడికలను చేసుకోవలసివున్నది.

దక్షిణ ఆఫ్రికా సమస్యకూడా ఉన్నది. కొంది సంవత్సరాలనుంచి దక్షిణ ఆఫ్రికాతో మనకు గల సంబంధ బాంధవ్యాలు బెడిసిపోయినవి. 1946 వ సంవత్సరంలో న్యూయార్క్‌లో జరిగిన మిత్రరాజ్యసమితి సమావేశంలో దక్షిణ ఆఫ్రికాలో చూపబడుతున్న జాతివిచక్షణను ఖండిస్తూ, ఉభయ దేశాలమధ్య కొత్తగా రాయబారాలు జరగడం అవసరమని సిఫార్సుచేస్తూ తీర్మానంచేశారు. ఈ తీర్మానానికి మూడింట రెండువంతుల సభ్యులు అనుకూలంగా ఓటుచేశారు. 1947 లో జరిగిన మిత్రరాజ్యసమితి సమావేశంలో కూడా యిట్టి తీర్మానం తిరిగి చెయ్యబడింది. కాని, అప్పుడు మూడింట రెండువంతులమంది సభ్యులు దీనికి అనుకూలంగా ఓటు చెయ్యలేదు. మన దురదృష్టవశాత్తు దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం మనతో రాయబారాలు ప్రారంభించలేదు. మీదుమిక్కిలి దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వ విధానం గతసంవత్సరం డాక్టర్ మలాన్ ప్రధాని పదవిని స్వీకరించడంతో మరింత దుష్పరమైపోయింది. ఇటీవల జాతివిభేదాలను మరింత ఎక్కువచేస్తూ ప్రభుత్వం తీవ్రతరమైన శాసనాలు చేసింది. అందుచేత మునుపటికంటె ఈ సంవత్సరం సంఘర్షణ ఎక్కువైంది ఈ సంవత్సరం మిత్రరాజ్యసమితి సమావేశంలో కూడా ఈ సమస్య చర్చింపబడుతుంది. ఈసారి కూడా వెనుకటి తీర్మానం మూడింట రెండువంతులమంది సభ్యుల ఆమోదం పొందుతుందనీ, ఉభయదేశాలకు నేరుగా రాయబారాలు జరగడంవల్లగాని, మధ్యవర్తి తీర్పువల్లగాని ఈ సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కాగలదని ఆశిద్దాము. జాతి విచక్షణ సిద్ధాంతం ప్రమాదకరమైనది దీనివల్ల రెండు దేశాలకు గల ఐక్యత చెడిపోగలదు. యుద్ధం వచ్చినా రావచ్చు.

ప్రపంచశాంతినిమిత్తం, ధర్మంకోసం ఈసమస్య ఉభయులకు సంతృప్తికరంగా పరిష్కారం కావడం అవసరం. శ్రీమతి విజయలక్ష్మి నాయకత్వాన వెళ్ళిన రాయబారివర్గం మన కోర్కె న్యాయమైనదని, శాంతియుతంగా పరిష్కారం జరగడం అత్యంతముఖ్యమని మిత్రరాజ్యసమితికి, దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వానికి నిరూపించగలదని విశ్వసిస్తున్నాను.

ఇంతవరకు మనకు సహచరులుగా ఉన్న మన సరిహద్దురాష్ట్రం నాయకులు బాద్‌షాఖాన్, డాక్టర్ ఖాన్‌సాహిబ్ సోదరులమాట వారు ప్రస్తుతం పాకిస్థాన్ జైలులో ఉన్నా, ప్రస్తావించకుండా ఉండలేము. ఇప్పుడు, పాకిస్థాన్ అని, పిలపబడే ప్రాంతమంతా ఇండియానుంచి వేరుపడిపోవడానికి మనం అంగీకరించాము. పాకిస్థాన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం మన అభిమతం కాకపోయినా, వారిమిత్రులపట్ల, వారి అనుచరులపట్ల ఆ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరికి సకల భారతదేశమూ ఎంతగా వ్యథచెందుతున్నదో చెప్పకుండా వుండలేము.

నేపాల్

ఇవన్నీ యిలా ఉండగా, ఇండియన్ యూనియన్‌తోపాటు విధిగా గుర్తించి తీరవలసినప్రాంతం ఉత్తరాన మరొకటి ఉన్నది. నేపాల్‌రాజ్యం హిమాలయాల [illegible] 500 మైళ్ళ [illegible] వ్యాపించి 80 వేల చదరపు మైళ్ళ విస్తీర్ణంగల రాజ్యం. నిరంతరం మంచుతో నిండివుండే హిమాలయ శిఖరాలనుంచి గంగా సింధు మైదానంవరకు 16 మైళ్ళ వెడల్పుగల సమతలంవరకు వ్యాపించి వున్నది. అయితే, నౌకాయానానికి అనువుగా ఉండేనదులపైగాని, ఆటవిక సంపదపైగాని, ఖనిజ సంపదపైగాని, అక్కడ పుష్కలంగా పండే నారింజ, చెరుకు, జనుము, బియ్యం, జొన్నలు, రాగులు, మొక్కజొన్నలు, బార్లీ, బంగాళాదుంపలు వగైరావంటలపై మన కెట్టి దురాశలేదు. దీనిలో నివసించే ప్రజలు స్వచ్ఛమైన ఆర్యజాతివారు, వారి సంస్కృతి మహోత్కృష్టమైనది. అందుచేత నేపాల్, ఇండియాలకు అవినాభావ సంబంధమున్నది, ఇతర ఆసియా దేశాలపట్ల మనకు ఎట్టి అభిమానంకలదో నేపాల్‌పట్ల కూడా అట్టి అభిమానంకలదు. నేపాల్ ప్రభుత్వ పరిపాలనా విధానం ఇండియాలో అనుసరించబడుతున్నట్టుగా బాధ్యతాయుత ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడ్డానికి వీలుగా సత్వరమే సంస్కరింపబడగలదని ఆశిస్తున్నాము.

పోర్చుగీసు, ఫ్రెంచి స్థావరాలు భౌగోళికంగా, చారిత్రకంగా ఇండియాలోని అంతర్భాగాలే, అవి యిప్పుడిప్పుడే నూతనరూపం దాల్చడానికి ప్రయత్నిస్తున్నవి. అవి ఇండియన్ యూనియన్‌లో చేయడం నిమిత్తం ఆయా ప్రభుత్వాలతో రాయబారాలు జరిపే కార్యభారాన్ని ఇండియా ప్రభుత్వం నిర్వహిస్తున్నది. అవి ఇండియన్ యూనియన్‌లో చేరకతప్పదు. ఇండియా వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకోడానికి వీలుగా విదేశాలకు యిక్కడ స్థావరాలు ఉండకూడదు.

కాశ్మీర్ కమిషన్ ఆగమనం

ప్లెబిసైట్ జరపడంపై త్వరలోనే ఇండియా, పాకిస్థాన్‌లతో చర్చలు

ఢిల్లీ, డిశెంబర్ 18—

మిత్రరాజ్యసమితి కాశ్మీర్ కమిషన్ సభ్యులు ముగ్గురూ లండన్‌నుంచి నేడు విమానంలో ఢిల్లీ చేరారు. కాశ్మీరులో ప్లెబిసైట్ జరపడానికై ప్లానులను గురించి కమిషన్ సభ్యులు ఇండియా ప్రభుత్వంతో చర్చలు జరపగలరని తెలుస్తున్నది.

కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆల్ఫ్రెడో లొజానో మిత్రరాజ్యసమితిలో కొలంబియా ప్రతినిధి. మిగిలిన యిద్దరు సభ్యులలో హెచ్. సాంపర్, మిత్రరాజ్యసమితి కార్యాలయంలో లొజానోకు ప్రధాన కార్యదర్శి, మూడవ సభ్యుడు కోల్బన్, మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శికి ప్రతినిధి.

కాశ్మీర్ కమిషన్ సభ్యులు బొంబాయి చేరిన పిమ్మట ఒక ఇంటర్వ్యూలో డాక్టర్ లొజానో యిలా అన్నారు:

"ఇండియా ప్రభుత్వం విదేశ వ్యవహారాల శాఖాధికారులతో చర్చించడానికై న్యూఢిల్లీ వెళ్ళగలము. ఆ పిమ్మట పాకిస్థాన్ వెళ్ళి, పాకిస్థాన్ ప్రభుత్వంతోకూడా ఇదే విధంగా చర్చలు జరపగలము"

ఇండియన్ ప్రతినిధుల రాక

మిత్రరాజ్యసమితిలో ఇండియన్ ప్రతినిధులు సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్, నవానగర్ జామ్ సాహెబ్, బి. శివరావులుకూడా నేడు కాశ్మీర్ కమిషన్ సభ్యులు వచ్చిన విమానంలోనే పారిస్ నుంచి బొంబాయి వచ్చారు.

సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్, బి. శివరావులు రేపు ఢిల్లీకి వెళ్ళగలరు.

కాశ్మీరు కమిషన్‌కు సైనిక సలహాదారుడు

కరాచీ, డిశెంబర్ 17—

కాశ్మీరు కమిషన్ వారికి సైనిక విషయాల సలహాదారుడుగా లెఫ్టినెంట్-జనరల్ మారిస్ డెలవోయ్ (బెల్జియం) మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి నియమించాడని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

జనరల్ డెలవోయ్ వయస్సు 63 సంవత్సరాలు. సైనిక విషయాలలో కూలంకషజ్ఞానం కలవాడని ప్రతీతికలవాడు.

ఇతడు మందువారంలో కరాచి రాగలడని భావించబడుతున్నది

చెక్‌సభ్యుని బదులు

లండన్, డిసెంబర్ 18—

ఇటీవలలో కాశ్మీరు కమిషన్‌లోని ముగురి సభ్యులలో ఒకడైన డాక్టర్ జోసెఫ్ కోర్బెల్, చెకోస్లోవక్ విదేశాంగ కార్యాలయం నుంచి డిస్‌మిస్ చెయ్యబడ్డాడని, లండన్‌లోగల స్వతంత్ర చెకోస్లోవాకియా ప్రతినిధి నిన్నరాత్రి అన్నాడు.

అయితే, మిత్రరాజ్యసమితిలో పావనెక్‌కు చెక్ ప్రాతినిధ్యాన్ని అట్టేపెట్టినట్లుగానే ఇతని స్థానాన్నికూడా అట్టేపెట్టగలరని భావించబడుతున్నది.

ప్రపంచ ప్రజలకు ఇవాట్ హామీ

తృతీయ ప్రపంచ యుద్ధం సంభవించదట

పండిట్ నెహ్రూ హితవును మరువవలదని హెచ్చరిక

లండన్, డిశెంబర్ 18—

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ నేటి రాత్రి యిలా అన్నారు:

"మిత్రరాజ్య సమితి తృతీయ ప్రపంచయుద్ధం రాకుండా చెయ్యగలదు. చేసి తీరుతుందికూడా."

రాజకీయ ప్రాబల్యానికై ప్రాకులాడుతున్నవారిని హెచ్చరిస్తూ, ప్రపంచ ప్రజలు మిత్రరాజ్య సమితిని బలపరుస్తున్నారని, మిత్రరాజ్య సమితి విఫలమైతే ప్రజాస్వామిక రాజ్యాల నాయకులు నాయకులేకారని అన్నారు.

ఇవాట్ ఇంకా ఇలా అన్నాడు:

"ఆసియా రాజ్యాల సమస్యల్ని అలక్ష్యం చెయ్యవద్దని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ యూరపియన్ రాజ్యాల నాయకులకు హెచ్చరించారు. యూరపియన్ నాయకులు తమ సమస్యలను మాత్రమే పట్టుకొని ప్రాకులాడుతూవుండే మొదల ప్రమాదం కలదని. ఆసియా సమస్యలను అలక్ష్యం చెయ్యవలదని నెహ్రూ చేసిన హెచ్చరికతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను

"[illegible] తీవ్ర ప్రమాదాన్ని హెచ్చరించ [illegible] ఎదుర్కొనవాలని కూడా పండిట్ నెహ్రూ చెప్పిన హెచ్చరికతో ఏకీభవిస్తున్నాను.

ది కావేరీ వ్యాలీ పేపర్ మిల్స్, లిమిటెడ్.,

[1938-వ సం॥ మైసూరు కంపెనీల ఆక్టు 18 ప్రకారం ఇన్‌కార్పొరేటు చేయబడ్డది. ఖాతాదారుల జవాబ్దారీ పరిమితమై యున్నది.]

ఫ్యాక్టరీ: నంజన్‌గూడు

డైరెక్టరులు

శ్రీ ఎస్. వి. శ్రీనివాసశెట్టి గారు:

చేర్‌మన్, ది వైశ్య బ్యాంక్, లిమిటెడ్, బెంగుళూరు. డైరెక్టరు, ది మైసూరు స్టాండర్డ్ బ్యాంక్, లిమిటెడ్, బెంగుళూరుసిటీ; ది దావణగిరి కాటన్ మిల్స్ లిమిటెడ్, దావణగిరి: ది ట్యాక్ లైట్స్ లిమిటెడ్: సేలం; (మధుర మిల్స్ లిమిటెడ్ వారితరఫున మైసూరు, కొడగు ప్రాంతాలకు సోల్ ఏజెంటు) నూలు వ్యాపారి, బ్యాంకరు, అవెన్యూ రోడ్, బెంగుళూరు సిటీ.

శ్రీ ఎస్. ఎం. రామకృష్ణరావు గారు:

డైరెక్టరు: ది జయలక్ష్మి మిల్స్ లిమిటెడ్, కోయంబత్తూరు: ది అలైడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్, మదరాసు: మ్యానేజింగ్ డైరెక్టరు: ది మైసూర్ ఏజెన్సీ లిమిటెడ్, బెంగుళూరు; "రమోలా" సౌత్ ఎండ్ రోడ్డు, బసవన్‌గుడి, బెంగుళూరు సిటీ.

శ్రీ శంకరరావ్ పి. ఓగలె:

మైసూర్ ఛేంబర్ ఆవ్ కామర్స్‌యొక్క మాజీ ప్రెసిడెంటు, బెంగుళూరు; డైరెక్టర్; ది ఓగలె గ్లాస్ వర్క్స్, లిమిటెడ్, ఓగల్‌వాడ, (ఔధ్ సంస్థానం); ది మైసూర్ గ్లాస్ అంట్ ఎనామల్ వర్క్స్ లిమిటెడ్, బెంగుళూరు; ది ట్రావన్కూర్ ఓగలె గ్లాస్ అంట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్. అల్వాయి; ది మైసూర్ వాటర్ ప్రూఫ్స్, లిమిటెడ్ బెంగుళూరు; ది మైసూర్ కాఫీ ఎస్టేట్స్ లిమిటెడ్, బెంగుళూరు, గాంధి నగరం, బెంగుళూరు సిటీ.

శ్రీ ఎన్. రామరత్నం

ప్రొప్రైటర్, మదరాసు లా జర్నల్, "కౌముది" వారెన్‌రోడ్డు, మైలాపూర్, మదరాసు.

శ్రీ జి. కె. ఆచార్య

—(ఎక్స్-అఫీషియో).

పార్ట్నర్, మెస్సర్స్ ఆనంద్ బ్రదర్స్, బెంగుళూరు డైరెక్టర్: ఆచార్య అంట్ ఆచార్యాన్ లిమిటెడ్, బెంగుళూరు; యునైటెడ్ ఎంజినియర్స్ లిమిటెడ్. బెంగుళూరు, వ్యాస్ సన్స్, లిమిటెడ్, బెంగుళూరు: అనంతసాగర్" కాంతోము, మదరాసు.

ప్రొఫెసర్ ఎస్. కె. రాయ్

(ఎం. ఇ. ఇ. [హార్‌వార్డ్], ఎం. ఎ. ఐ. ఇ. ఇ. ఎం. ఐ. ఇ. [ఇండియా]

డైరెక్టర్: ది బెంగాల్ ఎలెక్ట్రిక్ ల్యాంప్ వర్క్స్, లిమిటెడ్, కలకత్తా; ది బెంగాల్ వెల్డింగ్‌వర్క్స్, లిమిటెడ్; ది న్యూ రెడ్‌బ్యాండ్ టీ కంపెనీ, లిమిటెడ్ కలకత్తా; ది ఈస్ట్‌ఇండియా అప్పరెన్స్ కంపెనీ, లిమిటెడ్, కలకత్తా: మెసర్స్ ఎస్. కె. రాయ్ అంద్ కో., లిమిటెడ్, కలకత్తా; ది జాదవపూర్ ఎస్టేట్స్ లిమిటెడ్, కలకత్తా: రాయ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్, కలకత్తా; జాదవపూర్, 24 పరగణాలు, కలకత్తా.

శ్రీ జి. ఆర్. ఆచార్య

(ఎక్స్-అఫీషియో).

పార్ట్నరు: మెస్సర్స్ ఆనంద్ బ్రదర్స్, బెంగుళూరు; మేనేజింగ్ డైరెక్టర్, ఆచార్య అంద్ ఆచార్యాన్ లిమిటెడ్, బెంగుళూరు, వ్యాస సన్స్, లిమిటెడ్, బెంగుళూరు; "ఆనందాశ్రం," 15 వ క్రాస్‌రోడ్డు, మల్లేశ్వరం, బెంగుళూరు సిటీ.

శ్రీ జి. ఎ. ఆచార్య

ప్రెసిడెంటు, ది మైసూర్ ఛేంబర్ ఆవ్ కామర్స్, బెంగుళూరు; మ్యానేజింగ్ డైరెక్టర్; ది రిలైయన్స్ అష్యూరెన్స్ కంపెనీ, లిమిటెడ్, బెంగుళూరు; డైరెక్టర్; ది మైసూర్ స్టాండర్డ్ బ్యాంక్, లిమిటెడ్, బెంగుళూరు; మెసర్స్ ఆచార్య అంద్ ఆచార్యాన్, లిమిటెడ్, బెంగుళూరు; ది మైసూర్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్, లిమిటెడ్, బెంగుళూరు; ది బెంగాల్ ఎలెక్ట్రికల్ ల్యాంప్ వర్క్స్, లిమిటెడ్ కలకత్తా; ది డ్రగ్ హౌస్ [ఇండియా] లిమిటెడ్, కలకత్తా మెసర్స్, రామ్‌మోహన్ అంద్ కంపెనీ, లిమిటెడ్, బెంగుళూరు; విచారసాహిత్య లిమిటెడ్, బెంగుళూరు: "ఇండియా హౌస్", 17 వ క్రాస్ రోడ్డు: మల్లేశ్వరం, బెంగుళూరు.

శ్రీ వి. సి. మెహత

మర్చెంట్, ఇంపోర్టర్ అంద్ ఎక్స్‌పోర్టర్, శేర్ ఆఫ్ శ్రీ మెహెత అంద్ కంపెనీ, 48, కవాస్జీ పటేల్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి.

రిజిష్టర్డ్ ఆఫీసు:

'రిలైయన్స్ బిల్డింగ్స్'
కెంపే గౌడ రోడ్డు,
బెంగుళూరు సిటీ


★

మేనేజింగ్ ఏజెంట్స్:

ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్
రిలైయన్స్ బిల్డింగ్స్
కెంపే గౌడ రోడ్డు,
బెంగుళూరు సిటీ



మైసూరు చేతిపనులు, వాణిజ్యశాఖ మరియు ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. సి. దాసప్పగారు తే 1-1-48 వ మిల్లుకు వేంచేసినప్పుడు తీసిన చిత్రము.



ఇప్పు డింకను నిర్మాణింపబడుచున్న మిల్లులో ఒక దృశ్యం




మైసూరు హోంశాఖ మరియు రైల్వేశాఖా మంత్రి గారగు శ్రీ టి. మరియప్పగారు తే 19-8-48 న మిల్లుకు వేంచేసినప్పుడు తీసిన చిత్రం.

★



శ్రీ మహారాజాగారు తే 24-10-48 న మిల్లుకు దయచేసినప్పుడు తీసిన చిత్రం.

★
★ ★



ఈ మిల్లులో కాగితం తయారుచేయు యంత్రాల దృశ్యం

★
★ ★



మిల్లులో కాగితం తయారీ యంత్రాలు దింపబడుట.

★
★ ★

సంస్థానముయొక్క ప్రకృతి సౌందర్య కేంద్రమగు నంజన్‌గూడుకు మూడుమైళ్ల దూరంలో మైసూరు - నీలగిరి రోడ్డుకు, మైసూరు - చామరాజ నగరం రైలుబాటకు చేరువన పేపరు మిల్లు స్థాపితమగుచున్నది.

పేపరు మిల్లుకు ముప్ఫయి మైళ్లలోనుండు హెగ్గడ దేవనకోట అడవులలో కాగితం తయారీకి అత్యవశ్యకమగు వెదురుపొదలు యథేష్టంగా ఉన్నవి.

మిల్లుకు చేరువగానే రైలు సౌకర్యానికిన్ని ఏర్పాట్లు జరిగినవి.

మిల్లుకు విద్యుచ్ఛక్తి సరఫరా ఈవరకే అయివున్నది.

మిల్లు కట్టడాల నిర్మాణం శరవేగంతో సాగుచున్నది.

మిల్లుకు కావలసిన యంత్రాలు ఒప్పింపబడి, వానిని నిర్మించుటకు ప్రారంభమైనవి.

ఇంక కొన్ని నెలల్లోనే కాగితం తయారీ ప్రారంభమగునని నిరీక్షింపబడుచున్నది.



కంపెనీ డైరెక్టర్లు కపిలానదీ గట్టునున్న కాకనకోట అడివిలోగల వెదురు పొదలను పరిశీలించుట.



కాగితం తయారీ యంత్రాల మరొక దృశ్యం.

జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్ష పీఠంనుంచి...

ప్రభుత్వానికి ఉపదేష్ట: నవభారతంలో కాంగ్రెస్ సంస్థకుగల ప్రాభవమర్యాదల నిరూపణ

ఈ తరుణంలో మూడు మహాసంస్థలు భారత భవిష్యాన్ని తీర్చిదిద్దుతున్నాయి కాంగ్రెస్, రాజ్యాంగపరిషత్తు, యూనియన్ ప్రభుత్వం— ఇవీ ఈ మూడు సంస్థలు. ఈ మూడింటిమధ్య నెలకొనవలసిన సంబంధ బాంధవ్యాలనుగురించి మనం నిర్ణయం చెయ్యవలసివున్నది. కాంగ్రెస్ సంస్థ దేశానికి స్వాతంత్ర్యాన్ని ఆర్జించి పెట్టింది. రాజ్యాంగ నిబంధనలద్వారా ఆ స్వాతంత్ర్యాన్ని అనుభవయోగ్యం చేయడానికి కృషిచేస్తున్నది రాజ్యాంగపరిషత్తు. ఇది ఒక తాత్కాలిక వ్యవస్థ మాత్రమే. ప్రస్తుతానికి ఇంతవరకు అమలులో వున్న రాజ్యతంత్రానుసారమే పాలన సాగిస్తున్నది కేంద్రప్రభుత్వం. మానవ శరీరానికివలెనే రాజ్యాంగ వ్యవస్థకుకూడా అంగనిర్మాణ మున్నది. తత్వాన్ని నిల్వలో వుంచి శరీరపోషణకు అవసరమైనంత నీరును సరఫరా చేసే నిమిత్తం మానవ శరీరంలో హృదయం యేర్పాటు చెయ్యబడింది.

హృదయంలోనుంచి వచ్చిన నెత్తురు శుద్ధి అయిన పిమ్మట తిరిగి హృదయానికి చేరుకుంటూ వుంటుంది. ఇదేవిధంగా, భారతజాతికి ప్రాణప్రదమైన ఆదర్శాలను అందిచ్చే హృదయంవంటిది కాంగ్రెస్ సంస్థ. ప్రాణప్రదమైన సిద్ధాంతాలన్నీ దీని కాంగ్రెస్‌సంస్థ ప్రభుత్వాలద్వారా ప్రజానీకానికి అందజేస్తుంది.

ఆచరణలో ఆ సిద్ధాంతాలు కొద్దిగా మైలపడవచ్చు. అప్పుడు వాటిని శుద్ధినిమిత్తం తిరిగి కాంగ్రెస్ సంస్థకే పంపించడం జరుగుతుంది. ప్రజలుజరిపే చర్చలమూలంగా, ఈ సిద్ధాంతాలు ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయంగా రూపొందుతూ వుంటవి. నూతనరూపంలో కాంగ్రెస్ సంస్థ వాటిని పక్రమపరుస్తూ వుంటుంది. కాంగ్రెస్ సంస్థ కార్యకలాపాలకు, ప్రభుత్వ వ్యవస్థ విధానాలకు ఈ విధమైన సంబంధ ముంటుంది.

ఇప్పుడు మనం ప్రభుత్వ పరిస్థితిని గురించి పరిశీలిద్దాము. పరిపాలన చెయ్యడం ప్రభుత్వ ధర్మం. అందువల్ల, దైనందిన సమస్యలతోనే సతమతమవుతూ వుంటుంది. తత్సమస్యల పరిధి మాత్రమే పరిశీలన జరుపుతూ వుంటుంది. కాని, కాంగ్రెస్ కార్యరంగం అంతకంటె విస్తృతమైనది గతంలో సాధించిన విజయాలను, వర్తమాన కార్యకలాపాలను, భవిష్య కార్యాలను సమన్వయంచేసే కార్యభారం కాంగ్రెస్‌ది. ఉపదేష్టగా, కాంగ్రెస్ పంపగా, రాజనీతివేత్తగా ప్రభుత్వము వ్యవహరించవలసి వుంటుంది. ప్రభుత్వానికి అధికార ముంటుంది. కాంగ్రెస్‌కు పలుకుబడి వుంటుంది. ప్రభుత్వాధికారంకంటె కాంగ్రెస్ పలుకుబడే ఒక్కొక్కప్పుడు అధికం కావచ్చు. ప్రభుతాధికారం కేవలం లౌకికం కాంగ్రెస్‌ది ధర్మబలం కావడమే దీనికి కారణం. చెప్పాలంటే మరొక విధంగా చెప్పవచ్చు. కాంగ్రెస్ సంస్థ అత్తగారి వంటిది ప్రభుత్వం కాకరత్న మెరిగిన కొత్తకోడలువంటిది అధికారం యావత్తు కోడలు చేతిలోనే వుంటుంది అయినా అత్తమామలను ఆమె గౌరవిస్తూనే వుంటుంది, చివరకు తన అభీష్టం ప్రకారమే నడుచుకొంటుంది.

సంసారంలో మామూలుగా వివాదాలు కలుగుతున్నట్టే, దేశవ్యవహారాలలోకూడా తగవులాటలు, సంఘర్షణలు కలుగుతూ వుంటవి అందువల్ల, కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గాలకు లెజిసేటివ్ పార్టీలకు సామరస్యం కుదర్చాలి. ఆలాగా విటికీ, కేంద్రపార్లమెంటరీబోర్డుకుకూడా సామరస్యాన్ని సాధించాలి విశేషమైన ఆదర సానుభూతులతో ధైర్య సాహసాలతో మనం అట్టి సామరస్యాన్ని సాధించవలసి వుంటుంది. ప్రభుత్వం సేవ్వాంచన చెయ్యడం అవసరం. సెక్రటేరియట్ వున్నదనుకోండి; కాని ప్రభుత్వ శకటానికి అది యింజన్ కాదు. మార్గమధ్యంనుంచి శకటాన్ని నడిపే స్టీరింగ్ చక్రం వంటిది మాత్రమే. ప్రభుత్వంనుంచి ... మీదుగా ... రోడ్డు మీద ప్రయాణముచేసే మోటారుకారు వంటిది మాత్రమే ఎప్పుడైనా, అది ... వాలుకా, ముందుకు బోలేవుంటుంది అందువల్ల సెక్రటేరియట్ ప్రయాణం ... అయితే దాని ఆవశ్యకం చాలా వున్నమాట వాస్తవము. ఇంజన్‌కు "ఎనర్జీ" వుత్పత్తి అవసరము. ఆ శక్తిని వుత్పాదనచేసే "ఆక్సిలరేటర్" కాంగ్రెస్ సంస్థ

"గడచిన 60 సంవత్సరాలలోను కాంగ్రెస్ సంస్థ సాగించిన కృషివల్లనే నేటిప్రభుత్వం నిర్మిత మయింది. కాంగ్రెస్‌వలెనే చిత్తశుద్ధితో, దేశభక్తితో పనిచేసిన ఇతర వ్యవస్థలుకూడా లేకపోలేదు కాని, దూరదృష్టి లోపించడంవల్లనేమి, ధైర్య సాహసాలు కొరవడడం వల్లనేమి ఆ సంస్థలు ముందుకు రాలేకపోయినవి కాంగ్రెస్ కూడా మిత వాదుల ప్రాబల్యంలో వున్నరోజులు లేకపోలేదు అప్పటి కాంగ్రెస్‌ను వారే నాయకులు జాతీయ సౌధ నిర్మాణానికి వారు పునాదివంటివారు భావి సంతతులవారు వారికి కృతజ్ఞులై వుండక తప్పదు. వారిని వెనుకబడ్డవారినిగా భావించడానికి వీలుపడదు వివిధ తరాల నాయకులకు సముచితస్థాన మెప్పుడూ వుంటుంది అందువల్ల ఆ శిఖామణులు ... కాలను ... తుణ్ని ... పరాభవం ... కి పెడతారు

"ప్రజల వృద్ధికాను ఎంత త్వరితంగా వున్నారో కొలిచిచూపే థర్మామీటర్ కాంగ్రెస్‌సంస్థ. అంతేకాదు, అది, కార్యచరణంలో ప్రజలు ఎంత వెనుకబడి వున్నారో కొలిచిచూపే బారామీటర్ కూడా. ప్రభుత్వానికి కాంగ్రెస్‌సంస్థ మేఖానిధిఅని కూడా వర్ణించవచ్చు."

మంత్రులకు పనిఒత్తిడి ఎక్కువగావుంటున్నది. వారాంతాన సెలవులుకూడా తీసుకోకుండా వారు పని చేస్తున్నారు అసలు తీవ్రమైన ఆలోచన చెయ్యడానికే సెలవుదినాలు వుద్దిష్టమైనాయి కాని మన మంత్రులు శరీరంలో సత్తువ వున్నంతవరకు విశ్రాంతి తీసుకోకుండానే పని చేస్తూనేవున్నారు. అందువల్లనే ప్రభుత్వానికి ఆలోచించి పెట్టగలవారి సహాయం నేడు ఎంతో అవసరమవుతున్నది.

అంతేగాక, తమ తక్షణావసరాలను దృష్టిలో వుంచుకొని మాత్రమే ఆందోళనచేసే ప్రజానీకానికి, కంటక మకుటములతో వివిధ జటిల సమస్యలను పరిష్కరించలేక సతమతమవుతున్న ప్రభుత్వాలకీ మధ్య వ్యవహరించవలసివుంటుంది కూడా వెనక చేసిన వాగ్దానాలు మంత్రివర్గాలను బంధిస్తూ వుంటవి: ప్రస్తుత సమస్యలు. భవిష్యత్తులో కానవచ్చే అనిశ్చిత పరిస్థితి వారిని చీకాకు పరుస్తూ వుంటవి. ప్రజలకు తమ అవసరాలుతప్ప వాటిని తీర్చడానికి మార్గంలో గల అవరోధాలను గురించి పట్టించుకోరు. ఏదోఒకవిధంగా తమవాంఛలు తీరిపోతే చాలు, కాని క్షేమకరమైన మార్గంలో ప్రయాణిద్దామని ప్రభుత్వం సూచిస్తుంది. అందువల్ల ప్రభుత్వాలకు, ప్రజలకు సామరస్యం సాధించవలసిన బాధ్యత నేడు కాంగ్రెస్ మీద పడింది. కాని, పరిస్థితుల స్వభావాన్ని బట్టిచూస్తే ప్రజలు చంద్రబింబంకావాలని కోరినా, మంత్రులు ఒక కరదీపికను మాత్రమే వారి కివ్వగలరు.

ప్రభుత్వ మెప్పుడూ ఒక నిర్మాణమే. ప్రజాప్రాతినిధ్యం గలిగి, బాధ్యతాయుతంగా వ్యవహరించే ప్రభుత్వాలన్నీ సందిగ్ధావస్థలోనే వుంటవి. ప్రజలకు ప్రాతినిధ్యం వహించడానికి, ప్రజలకు బాధ్యత వహించడానికి కొంత వైరుధ్యమున్నది. అందువల్ల, మంత్రులు విగ్రహంతో మాట్లాడినా, ముందు వెనకలను ఆలోచించినా కూడా ప్రజలు తప్పు పడుతున్నారు. వారు తమకు ద్రోహం చేశారని కూడా నిందిస్తారు. అయితే, ప్రజా ప్రభుత్వం కూడా ఏకవ్యక్తి పాలనగా మారి ప్రజాస్వామ్యమే పార్టీనాయకుని నియంతృత్వంగా మారే అవకాశాలుకూడా ఎన్నో వున్నవి.

పార్టీ ప్రభుత్వం వ్యక్తి ప్రాజాపత్యంకంటె హీనంకాకూడదు. వ్యక్తిప్రాజాపత్యంలో పరిపాలకుని అభీష్టమే శాసనంగా చెలామణి అవుతుంది. పార్టీ ప్రభుత్వంలో అలాకాదు. చట్టం నిర్మించడానికి ముందు, దానికి పార్టీవారందరూ అంగీకరించవలసి వుంటుంది, కాని, పార్టీ ప్రభుత్వంలో పలువురు చేతులు కలుపుతున్నందున, సూక్ష్మతి సూక్ష్మవిషయాలను పరిశీలించే అవకాశం దానికి వుండదు. కాగా, బిల్లులు, తక్కిన కార్యక్రమం మున్నగు వానిని తీరికగా చూచేఅవకాశంవుండదు ప్రధాన సిద్ధాంతాలను, విధానాలను ఆమోదించి తక్కిన విషయాల పరిశీలనను కార్య నిర్వాహకులకు వదలివేస్తుంది. కార్యనిర్వాహక వర్గానికికూడా తీరిక తక్కువగా వున్నందున అది తగునిర్ణయాలు జరుపడానికి వాటిని ఒక ఉపసంఘానికిఅప్పగిస్తుంది ఉపసంఘనిర్ణయాలనుఅమలు పరచడానికి పార్టీ చీఫ్‌విప్ ముందుకు వస్తాడు. ఈ విధంగా ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంస్థకూడా ఒక వ్యక్తి చప్పుచేతలలో నడిచేదిగా పరిణమిస్తుంది ఈ వాదం సబబుగా పైకి కనపడుతుంది కాని అంతమాత్రంచేత అది సరైనదికాదు. తర్కంతో సమర్థించడానికి వీలైన ప్రతివిషయమూ న్యాయసమ్మతంకాదు. ఇలాటి ప్రమాదాలు సంభవించినప్పుడెల్లా సరిదిద్దుకొనడానికి మార్గం లేకపోలేదు "నాయకుడు చేసిన పనిని పరిశీలించి, తగు చర్య తీసుకొనడానికి పార్టీకి ఎప్పుడూ అధికారం వుండనేవుంది కాంగ్రెస్ ఆలాటి హక్కును ఇదివరలో వినియోగించి ఉత్కృష్ట సాంప్రదాయాన్ని ఏర్పాటుచేసి దాని విధానంలోని పటిమను, దాని నిర్వాహకులలోని పరిశుద్ధతను నిరూపించింది ప్రజాస్వామ్యం బహు సున్నితమైన త్రాసు. అది మంత్రుల కార్యకలాపాల నిర్వహణను ప్రజల ఆందోళనను స్పష్టంగా తెలుపుతుంది.

కాంగ్రెసు నూతన నియమావళి

ఈ సత్ఫలితాలను తప్పకుండా సాధించడం కోసం అనేక విధములైన పద్ధతులను అవలంబించి, పరిశీలించి, పనికిరావని త్రోసి పారవేసిన తరువాత గత అనుభవాన్ని, ప్రజాభీష్టాన్ని దృష్టిలో వుంచుకొని వాటికి అనుగుణంగా కాంగ్రెసు నూతన నియమావళి తయారైంది అది ప్రజాభిప్రాయమనే మూలంలో నుంచి, గత అనుభవం అనే సమూహాలలోనుంచి ప్రవహించి ఇప్పుడే బయటికివచ్చింది. దానికి ఇంకా కాంగ్రెసు వార్షిక సమావేశం అనే కర్మాగారంలో తరిమిని మీద మెరుగు పెట్టవలసివున్నది. ఈ నూతన నియమావళి ముందుముందు మనమే అమలు జరుపవలసివున్నది కాంగ్రెసు కేవలం ఇండియన్ యూనియన్‌లో వుండే శాసనసభలలో ఒక పార్టీగా వుండడంతో సంతృప్తిపడకుండా, పౌరవంచని, ఇండియాలో పుట్టిన స్త్రీ, పురుషులందరిని కాంగ్రెసులో ప్రాథమికసభ్యులుగా పరిగణించడానికి పూనుకున్నది అంతేకాదు 21 సంవత్సరాల వయస్సు వచ్చిన ఏ వ్యక్తిఅయినా, ఇదివరలో మనం కాంగ్రెసు సిద్ధాంతమని పేర్కొనే కాంగ్రెసు లక్ష్యాన్ని అంగీకరించినంతమాత్రాన కాంగ్రెసువాదిగా పరిగణింపబడడానికి వీలుగా నూతన నియమావళిని సాహసించి సంస్కరించింది.

ఇండియాప్రజల పురోభివృద్ధి, శ్రేయస్సుకు పాటుపడడం, శాంతియుతమైన, న్యాయమైన పద్ధతులను అవలంబించి ఇండియాలో ప్రజలందరికి సమానమైన అవకాశాలు అర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా సమానహక్కులు వుండే సోషలిస్టు కామన్‌వెల్త్‌ను స్థాపించడం, ప్రపంచశాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వ స్థాపనకు పాటుపడడమే, నేడు కాంగ్రెసు ప్రధాన లక్ష్యం. ఈ పూర్వాచారాలను గురించి సమగ్రంగా



నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యపంతులుగారు జయపూర్ రైలుస్టేషన్ వద్ద గాంధిమహాత్ముని ప్రతిమను ఆవిష్కరించినప్పుడు తీయబడిన ఛాయాచిత్రం

చర్చించిన తరువాతనే ఈ సిద్ధాంతం చివరకు అంగీకరించబడింది. జీవితంలో సర్వత్రా ప్రత్యక్షమయ్యే వివాదాలను, పరస్పర విరుద్ధ సంఘటనలను సమన్వయపరచి, పాతకొత్తల మేళవింపు ఫలితమే ఈ సిద్ధాంతం ఈ విరుద్ధాంశాలను సమన్వయ పరచకపోతే సంఘర్షణ తప్పదు. కాని ఇవి సమన్వయ పరచబడినప్పుడు రాజీచేసుకోడానికి అవకాశం కలుగుతుంది. రాజీ పడదమంటే ఉభయపక్షాలవారు తమ హక్కులను కొంతవరకు వదలుకోవడమన్నమాట. ఫెడరల్ యూనియన్ ప్రభుత్వం ఏర్పడడమంటే ఒకవిధంగా రాజీపడడమన్నమాట. ఇటు రాష్ట్రీయ సంపూర్ణ స్వపరిపాలనకు సంబంధించిన కొన్ని హక్కులను, ఒకవంక మరొకవంక యూనిటరీ ప్రభుత్వాశయానికి మధ్య జరిగిన రాజీజరగడంవల్ల ఫెడరల్ ప్రభుత్వం స్థాపన సాధ్యం కాగలదు. సోషలిస్టులు పెట్టుబడిదారులు వీరి వైఖరులు పరస్పర విరుద్ధంగా విభిన్నంగావుండడంసహజం. ఒకదానికొకటి విరుద్ధంగావుండే ఈ రెండు దృక్పథాలను సమన్వయపరచాలి. అలాగే ఉత్పత్తిదారులు, వినియోగదారులు వీరిలో ఒకరంటే మరొకరికి పడదు. ఈ ఇద్దరికి మధ్య దళారీ అంటే పడదు. వీరందరిని సమన్వయ పరిచాలంటే సహకారోద్యమం ఒక్కటే శక్తివంతమైనది. ప్రజల దగ్గరనుంచి పెట్టుబడిని సేకరించి, దళారీల ప్రమేయంలేకుండా లాభాలను వినియోగదారులకు పంచిపెట్టడం సహకార ఉద్యమంలోనే సాధ్యమవుతుంది. నిజానికి ఈ సహకార సిద్ధాంతంవల్ల అందరికీ సమానావకాశాలు; రాజకీయంగా ఆర్థికంగా, సాంఘికంగా సమానమైన హక్కులు లభించగలవు. ఇందుకు కారణం ప్రజలదగ్గరనుంచి అధికారం అంతా ఒకచోట కేంద్రీకరించబడుతుంది. పరిపాలన అంతా సహకార సూత్రాలచేత కట్టుబడివున్న వివిధవర్గాల ద్వారా జరుగుతూ వుంటుంది కనుకనే ఇది సాధ్యమవుతున్నది ఈ నూతన నియమావళి ప్రధానాశయం, ప్రపంచశాంతితోబాటు, విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని సాధించడంతో ఆదరవడం ఎంతో సముచితంగానే వున్నది. ఏ ఆశయాలకోసం గాంధీజీ తన యావజ్జీవితం పాటుపడి చివరకు ఆత్మార్పణంచేశారో ఆ ఆశయాలన్ని ఇందులోవున్న అరడజను మాటలలో ప్రతిబింబిస్తున్నవి. ఇందువల్ల కాంగ్రెసు ఆశయం. కాంగ్రెసు కృషి కేవలం తన సమస్యలను పరిష్కరించుకోవడం అనే క్రిందిఅంతస్తునుంచి ప్రపంచశాంతి అనే పైఅంతస్థులకు వెళ్ళింది. మనప్రధాని మొన్న లండన్ వెళ్ళినప్పుడు ఆసియాలో ప్రముఖ రాజ్యానికి ప్రధాని అయిన ఈ వ్యక్తి, అదే ప్రపంచశాంతికి పాటుపడగల వ్యక్తిఅని ఆయనను అక్కడి అందరూ పేర్కొనడం మనకు ఎంతో హర్షదాయకమైన సంగతి.

అంతర్జాతీయ రాజకీయాలలో కాంగ్రెసు తన సముచితపాత్రను నిర్వహించాలంటే తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలి కాంగ్రెసు విధానం సహేతుకంగా తిరుగులేనిదిగా వుండాలి. ఒకప్పుడు కాంగ్రెసుతో చేయికలిపి పనిచేసినవారు దానినుంచి విడిపోవడానికి ఇటీవల ఎట్టి సంస్థితిపడ్డారో మనకు బాగా తెలుసు ఇందుకు నింద ఎవరిమీద వెయ్యాలని చర్చచెయ్యడం మనపనికాదు. అయితే తమ చర్యలు ఎంత దేశభక్తి యుతమైనవైనా, తమ ఆశయాలు ఎంత ఉదాత్తమైనవైనా ఒక సంస్థలోవుండి ఆ సంస్థవిధానాన్ని కార్యక్రమాన్ని విమర్శిస్తూ వుండడం సాధ్యంకాదు. ఈ సందర్భంలో మన సోషలిస్టు మిత్రులు కాంగ్రెసు సంస్థకు సన్నిహితంగా వుంటూనే మన అహింసా సిద్ధాంతాన్ని కేబినెట్ మిషన్‌ద్వారా ఇండియా సమస్యలను పరిష్కరించడానికి మనం అవలంభించిన పద్ధతులను మనం తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరచడాన్ని ఏవిధంగా విమర్శించారో ఆ గాథఅంతా జ్ఞాపకం చేసుకోవడానికి ఎంతో బాధగా వుంటుంది రాజకీయ సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెసు అనుసరించిన విధానాన్నే వారు సమూలంగా విమర్శించారు ఫలితంగా మన సోషలిస్టు మిత్రులు కాంగ్రెసునుంచి వైదొలగవలసివచ్చింది. మహత్తర పరిణామాలు జరుగనున్న యుగసంధిలో అభిప్రాయ భేదాలు కలగడం సహజం. అయితే ఈ అభిప్రాయభేదాలకు లేనిపోని ప్రాధాన్యం ఇవ్వడంవల్ల వివిధవర్గాలను సమన్వయపరచి, ఏకదీక్షతో అందరిని కూడగట్టుకొని వ్యవహరించవలసిన సమయములో వేరుపడిపోవడం సంభవించింది

అసలు ప్రత్యేకంగా సభ్యత్వం, నియమ నిబంధనావళి, ప్రత్యేక కార్యక్రమాలు కలిగివున్న సంస్థలు ప్రధాన సంస్థనుంచి విడిపోవాలనుకొని అప్రకారం వ్యవహరిస్తువుండడం సహజమే.

కిసాన్ సంస్థలకు తమ ప్రత్యేక సమస్యలను పరిష్కరించుకోడానికి తగు స్వేచ్ఛ వున్నది. అయితే, వారి నాయకులు కాంగ్రెసు కార్యవర్గంలో సభ్యులుగా వుంటున్నప్పుడు కాంగ్రెసుతో అన్ని సంబంధాలను పెట్టుకుంటున్నప్పుడు కాంగ్రెసును బలహీనపరచకుండా మరొక ప్రత్యేక సంస్థగా అది వ్యవహరించరాదు.

కాంగ్రెసు ఇంకా సాధించవలసిన మహత్తర కృషిని గమనించిననాడు ఆ కృషిని నిరంతరాయంగా సాగిపోవాలంటే, కాంగ్రెసు ముందు తన స్థానాన్ని పదిలంచేసుకొని, తన లోపాలను సవరించుకోవలసి వున్నదని మనం వెంటనే అంగీకరించక తప్పదు. ఇలాంటి మహదాశయాల కోసం పాటుపడుతున్నప్పుడు ఆ సంస్థలో సభ్యులుగా వుండేవారు కాంగ్రెస్‌లో యోగ్యతగల సభ్యులుగా వుండాలని, వారు నిత్య ఖద్దరు ధారులై వుండాలని, అస్పృశ్యతా నివారణకు పాటుపడేవారుగా వుండాలని, త్రాగుడు వగైరా దురభ్యాసాలు లేనివారని తమ ప్రవర్తన ద్వారా రుజువు చేసుకోవాలని, దేశం ఆర్థికావసరాలను, నైతిక సూత్రాలను గుర్తించి, గౌరవించే వారుగా వుండాలని కోరడం విపరీతమా? అన్యాయమా? మిమ్మల్ని ఖద్దరు కట్టమంటున్నారంటే, ఖద్దరు ఒక నూతన ఆర్థిక వ్యవస్థకుపునాది కనుక. మద్యనిషేధాన్ని అమలుజరపమన్నారంటే భారతజాతియొక నైతికంగా మరొక మెట్టుపైకి ఎక్కుతున్నది కనుక. అస్పృశ్యతను పాటించవద్దన్నారంటే, సంఘంలో అందరూ సమానులే నని అది నిరూపిస్తుంది కనుక. వివిధ వర్గాల మధ్య సమైక్యత కావాలని, ఇతరుల మతాలను గౌరవించవలసిందని కోరుతున్నారంటేఅందువల్ల సంఘసౌధం సుస్థిరంగా వుండగలదు కనుక, ఆర్థికంగా, సాంఘికంగా జాతి, మత, వర్ణ, వర్గ, విభేదాలు లేకుండా అందరూ సమానులేనని, అందరికి సమానావకాశాలు, సమాన ప్రతిపత్తిని సమకూర్చడంద్వారా ఈ నవ్య భారత మహాసౌధ నిర్మాణం పూర్తికాగలదు. అంటే ఏవ్యక్తి అయినా కాంగ్రెసు సభ్యుడుగా వుండాలనుకుంటే అనుసరించవలసిన నియమ నిబంధనావళిలో స్వరాజ్య సౌధ నిర్మాణానికి కావలసిన సామగ్రి అంతా పొందుపరచబడివున్న దన్నమాట. ఆత్మ విశ్వాసం, సర్వమానవ సమానత్వం, ధర్మనిష్ఠలతో పునీతమైన ఆర్థిక, సాంఘిక, రాజకీయ కార్యక్రమాలను అనుసరిస్తూవున్నప్పుడే ప్రపంచశాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వాలకోసం ఏకాగ్రచింతతో పాటుపడడానికి కాంగ్రెసు సభ్యులకు తగు అర్హత కలుగుతుంది. దానికి తోడుగ కాంగ్రెసులో చేరడానికి యోగ్యతవున్న సభ్యులంతా, కార్యకర్తలుగా వుండాలనుకొంటే ఎప్పటికప్పుడు కాంగ్రెసు సూచించిన జాతీయ నిర్మాణ కార్యక్రమాన్ని అమలుజరపడానికి ప్రతిదినం కొంతసేపు పాటుపడాలని, ఆ విధంగా కృషి చెయ్యగలనని ఒక ప్రమాణపత్రాన్ని వ్రాసి ఇవ్వవలసివున్నదని కూడా ఈ నూతన నియమావళిలో వున్నది

జాతీయ నిర్మాణ కార్యక్రమం సువిశాలమైనది ఇందులో తన యిష్టంవచ్చిన్ని అంశాన్ని తీసుకొని ఆయన అందుకు కృషిచెయ్యవచ్చు. ఎంతసేపు పని చెయ్యాలన్నది నిర్ణయించకోవలసింది ఆ సభ్యుడే. ఇంతకీ కావలసింవల్లా కాంగ్రెసు కార్యక్రమంలో యుక్తుగా పాల్గొనాలనే సంకల్పం మాత్రమే ఎక్కడ సంకల్పంవుంటే, అక్కడే తగు మార్గంకూడా వుంటుంది. ఒకసారి అను చిక్రమించంటే దానిరుచితెలిసిందంటే, ఇకపరకు చెయ్యాలో అంతవరకే చేసి ఊరుకోవాలనే బుద్ధి పుట్టదు. మందిరపని కూడా చేసు అలవాటుపడి వ్యసనంగా పరిణమించగలదు. తాను ఏదికావాలని తలపోస్తూవుంటాడో, సాధారణంగా మానవుడు అదే అవుతూ వుంటాడు. కాంగ్రెసు ప్రమాణపత్రంపై చేసే సంతకం ఒక వ్యక్తిలో ఇలాంటి సంకల్పాన్ని ఎట్టుదలను కలిగిస్తుంది ఏదోఒక కార్యక్రమాన్ని అవలంబించాలని తహతహలాడే దేశభక్తులైన వేలకొలది కార్యకర్తలపైనుంచి వచ్చే ఆదేశం కోసం ఎదురుచూడకుండా ఆ నిర్మాణ కార్యక్రమంలోని 18 అంశాలలో ఏదో ఒకదానిని చేపట్టి, అమలు జరపడానికి పూనుకోవాలి. ఈ విధంగా అందరూ నడుంకట్టిననాడు, అచిరకాలంలో వారికృషి ఫలించగా ఇంతింత అని చెప్పశక్యంకాలనంత ఉత్కృష్ట ఫలితాలు చేకూరగలవు అదే నిజమైన స్వరాజ్యానికి పూలబాటకాగలదు ఎలాగుకాని వారికిల, నూతన నియమావళిలో నిబిడీకృతమైన మహత్తర శక్తులు ఈ రెండింటి కలయికయే వారికృషి.

ఈ నూతన విధానం సంపూర్ణంగా అమలులోకి వచ్చిననాడు కేవలం కాంగ్రెసుతో ఒకటిగా

మజ్దూర్ సంఘానికి సర్దార్ సలహా

"అధికారాన్ని హస్తగతం చేసుకొనడానికి ప్రయత్నిస్తున్న కమ్యూనిస్టులను, సోషలిస్టులను ఎదిరించడానికి సిద్ధపడాలి"

గాంధినగర్, డిసెంబర్ 17—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేడు హిందూస్థాన్ మజ్దూర్ సేవక్ సంఘ్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, విదేశ ప్రభుత్వ విధానాన్ని మన దేశంలో ప్రచారంచేస్తూ కార్మికులను పెడదారి తొక్కిస్తున్న కమ్యూనిస్టులను, పరిపాలనాధికారాన్ని హస్తగతం చేసుకొనడంకోసం కార్మికులను ఉపయోగిస్తున్న సోషలిస్టులను ప్రతిఘటించడానికి సిద్ధపడాలని ఉపదేశించాడు.

నానాటికీ బలపడుతున్న కమ్యూనిజాన్ని ఎదుర్కొనడానికి మజ్దూర్ సంఘ్ కార్యకర్తలు కార్మిక శ్రేయస్సుకోసం స్వార్థ రహితంగాను, హృదయ పూర్వకంగాను సేవచేయవలసివుంటుందనిసర్దార్ హెచ్చరించాడు. ఆయన ఇంకా యిలా అన్నాడు:

"కమ్యూనిస్టులుకాని, సోషలిస్టులుకాని కార్మికుల శ్రేయస్సుకోసం పాటుపడేటట్టయితే, వారితో మాకు యెట్టి సంఘర్షణా లేదు. కార్మికుల పట్ల ప్రేమానురాగాలు చూపుతున్న వీ రిద్దరి ఉద్దేశాలు వేరు."

ఆసియాలో జరుగుతున్న వివాదసంఘటనలను ప్రస్తావిస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నారు:— "ఆసియాలోని కొన్ని ప్రాంతాలలో నేడు రగులుతున్న మంటలు, మనం అప్రమత్తులుగా వుండకపోతే మనదేశానికికూడా పాకుతవి. మిత్రరాజ్య సమితి అగ్రరాజ్యంగా గుర్తించిన చైనాలో నేడు కమ్యూనిస్టులదే పైచేయి. మలయా, బర్మాలలో కమ్యూనిస్టు విప్లవం సాగిస్తున్నారు బర్మా విప్లవంలో కలకత్తా కమ్యూనిస్టులుకూడా వున్నట్టు వదంతి. ఇండియాలోకూడా కమ్యూనిస్టులు స్వలాభంకోసం కల్లోలం కలిగించడానికి ప్రయత్నిస్తున్నారు."

మజ్దూర్ సంఘానికి ప్రభుత్వం సహాయం చేయాలనే విషయాన్ని ప్రస్తావిస్తూ, మజ్దూర్ సంఘంప్రభుత్వంనుంచి సహాయం అపేక్షిస్తే, ఇది ప్రభుత్వ సంస్థఅని కమ్యూనిస్టులు విదేశాలలో ప్రచారం చేయడానికి అవకాశం కలుగుతుందని పటేల్ అన్నాడు.

రైల్వే కార్మికుల ఇబ్బందులు

రైల్వే కార్మికులసమ్మె నిర్ణయాన్ని ప్రస్తావించి, సోషలిస్టులు, కమ్యూనిస్టు స్వలాభంకోసం వారిని పెడదారిని నడుపుతున్నారని. ఈ క్లిష్ట పరిస్థితిలో సమ్మె అనర్థదాయకం గనుక, సమ్మెను ప్రోత్సహించేవారు దేశద్రోహులని. కొంతాలు కేవలో ఆహార పదార్థాల కుప్పలు తిప్పలుగా పడివున్నప్పటికీ, రవాణాసౌకర్యాలు లేనందున దేశంలోని మారుమూల ప్రజలు తిండిలేక మాడిపోతున్నారని పటేల్ అన్నాడు.

"రైల్వే కార్మికులు సమ్మె ప్రారంభించే పక్షంలో తమ మిత్రులెవరో శత్రువులెవరో ప్రజలు గ్రహిస్తారు. రైల్వే కార్మికులకు న్యాయమైన ఇబ్బందులున్నవని నాకు తెలుసు. తక్కిన పరిశ్రమలలోని కార్మికులు కూడా ఈ విధంగానే ఇబ్బంది పడుతున్నారు.

తమ ఇబ్బందులను తొలగించుకొనడానికి మార్గం సమ్మెకట్టడంకాదు. ఈ సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి ప్రభుత్వంతో సహకరించాలి.

"కార్మికులు సుఖంగావుండేటట్టు చూడడం మజ్దూర్‌సంఘ్ ముఖ్యలక్ష్యం. దీనితోపాటు ప్రధాన వస్తువుల ఉత్పత్తి కొరవడకుండా చూడాలి గాంధీజీ బోధించిన సిద్ధాంతాలకు అనుగుణంగా ఈ సంస్థ స్థాపించబడ్డది. కార్మికులకు, యజమానులకు మధ్య కలిగే వివాదాలు సమ్మెలతో కాక, సంప్రతింపులతోను, మధ్యవర్తి పరిష్కారంతోను తీర్చుకోవాలని గాంధీజీ ఉద్బోధ: కాగా, మజ్దూర్‌సంఘం నిర్వహించవలసిన కార్యభారం గణనీయమైనది.

"మజ్దూర్‌సంఘం, తనకర్తవ్యంగా సమ్మెలను ప్రోత్సహించరాదు"

గాంధీజీ ఆశరాలా ప్రజారాజ్యాన్ని కోరారు. దాన్ని స్థాపించడానికి మేము యావచ్ఛక్తి వినియోగిస్తున్నాము. ఇలా వుండగా కమ్యూనిస్టులు మన ప్రజాస్వామికాన్ని మాత్రమేకాక, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని కూడా ధ్వంసం చేయడానికి పూనుకున్నారు."

పరిశ్రమలను జాతీయం చేయడాన్ని ప్రస్తావిస్తూ పటేల్ ఇలా అన్నాడు:— "మనదేశం బ్రిటన్ లాగా, అమెరికాలాగా, పరిశ్రమలు అభివృద్ధిచెందిన దేశంకాదు. మనదేశంలో పరిశ్రమలు చాలా తక్కువ. ఇంకా ఎన్నోపరిశ్రమలకు పూనుకోవలసివుంది. ప్రారంభ దశలోనే కల్లోలం ఏర్పడితే దేశాభివృద్ధి కుంటుపడుతుంది. భారతదేశంలో పూర్తిగా పరిశ్రమలు వెలసిననాడే, వాటిని జాతీయం చేయడమనే ప్రశ్న వుదయిస్తుంది. ప్రస్తుతానికి మనం దేశదారిద్ర్య నిర్మూలన కోసం వివిధ పరిశ్రమలను స్థాపించాలి.

"మజ్దూర్ సంఘం తన కార్యక్రమాన్ని సరిగా కొనసాగించి, గాంధీజీ ఉపదేశాలను ప్రచారం చేస్తే, కార్మికులు మజ్దూర్ సంఘం నాయకత్వాన సమీకరించబడి దేశభద్రతకు, స్వశ్రేయస్సు కోసమూ పాటుపడగలరని విశ్వసిస్తున్నాను."

బొంబాయి కార్మికశాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తర్వాత ప్రసంగిస్తూ, మజ్దూర్ సంఘం చేసిన సేవను గురించి వివరించాడు. ఇంతవరకు 890 కార్మిక సంఘాలు దీనికి అనుబంధంగా చేయబడ్డవని, సభ్యులసంఖ్య లక్షలకుపైగా వుండగలదని నందా అన్నాడు.

సమోదు చేయబడిన 17 కోట్ల మందినేకాక, భారతదేశంలో 30 కోట్లమందిప్రజలశక్తులనుసమాయత్తం చేసి, ప్రపంచజాతుల సమాఖ్యలో భారతదేశం అగ్రస్థానం వహించేటట్టు చేయగలుగుతాం. అప్పుడు ప్రజలందరూ తమ శక్తిసామర్థ్యాలను వినియోగించి, మన దేశాన్ని స్వయంపోషకంగా, ఆత్మగౌరవంతో వర్థిల్లేటట్టు చేయగలరు."

"కులతత్వవాదులకు కాంగ్రెస్‌లో స్థానంలేదు"

అకాలీలకు పండిట్ పంత్ హెచ్చరిక

గాంధినగర్, డిసెంబర్ 18—

నేటి సాయంకాలం జయపూర్ కాంగ్రెస్ విషయ నిర్ణయసభలో గాంధీజీ జాతీయ స్మారక నిధి తీర్మానం అంగీకరించబడిన తరవాత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కులతత్వవాదాన్ని గురించిన తీర్మానాన్ని ప్రతిపాదించాడు. కులతత్వవాదం మూలంగా ఇప్పటికే దేశానికి ఎంతో అనర్థం సంభవించింది గనుక, దానిని కాంగ్రెస్ ఖండించాలని, మతంతో సంబంధంలేనటి ప్రజాస్వామిక రాజ్యస్థాపనయే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని ఈ తీర్మానం సూచిస్తున్నది.

దేశంలో వివిధ సంఘాల మధ్య సామరస్యసుహృద్భావ సంబంధాలను పెంపొందింప చేయడానికి దేశప్రజలు కృషిచేయాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి చేశాడు.

ఈ తీర్మానాన్ని బలపరుస్తూ పండిట్ గోవింద్ వల్లభపంత్ ఇలా అన్నాడు:

"కొన్ని సవరణలలో అకాలీలను గురించి, వారి నాయకుడు మాస్టర్ తారాసింగ్‌ను గురించి ఉదాహరించబడినది

"మాస్టర్ తారాసింగ్ ప్రసంగాలు, చర్యలు భారతజాతికి, శిఖ్ఖులకు కూడా హానికరంగానే వున్నవి. ఈ విషయమై అపోహలకు ఎంత మాత్రం అవకాశంలేదు అకాలీలుకూడా రాజకీయ రంగంలో వారి చర్యలను మార్చుకోకపోతే, మన మధ్యన వారికి ఎంతమాత్రం స్థానం వుండదని వారే గ్రహించుతో గలుగుతారు.


"అకాలీలు కాంగ్రెస్‌లో చేరితే. ఈ నూతన పరిస్థితికి అనుగుణంగా వారిలో మార్పువస్తుందని, వారు సంకుచితభావాలను విడనాడి జాతీయ విధానాన్ని అవలంబిస్తారనే ఆశతో వారిని కాంగ్రెస్ సంఘాలలో చేర్చుకోడానికి కాంగ్రెస్ సమ్మతించింది. అకాలీలు ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా ప్రవర్తించి, ఇట్టి ఆశలను నాశనవ్వకపోతే వారు కాంగ్రెస్‌ను వదలిపెట్టవలసివస్తుంది.

"ఇలాటి విషయాలలో ప్రజలను మంచిమాటలతో సన్మార్గంలోకి దించలేగాని కాననూ ఉపయోగిస్తే ప్రయోజనంలేదని కాంగ్రెస్ విశ్వసిస్తున్నది గనుక, కాంగ్రెస్‌వాదులు తీవ్రచర్య తీసుకోలేదు ప్రతిదానికి మనం శాసనరీత్యా చర్య తీసుకోవడం మనకు ఎంతమాత్రం ప్రతిష్ఠ చేకూర్చదు.

"పూర్వం కాంగ్రెస్‌సంస్థ విదేశీ పరిపాలనను అంతమొందించడానికి పాటుపడింది గనుక, అది ఆ యత్నం సందర్భంలో జాతికి అభిమతంకానట్టి కొన్ని విషయాలను తప్పనిసరిగా ఆమోదించవలసి వచ్చింది.

"కాశ్మీర్‌లోని ముస్లిములు మతంతో సంబంధంలేని ప్రభుత్వంపట్ల దృఢవిశ్వాసం కలిగివున్నారు గనుకనే, వారు ఇండియన్ యూనియన్ ప్రజలతో కలవడానికి ఇష్టపడుతున్నారు. కాబట్టి, దేశప్రజలందరూ ఇండియా మతంతో సంబంధంలేని ప్రాతిపదికపై ఏర్పడిన రాజ్యమనే భావాన్ని పోషిస్తూ, తమ దేశ సంస్కృతిని, నాగరికతను ప్రపంచం అంతటా వ్యాప్తిచేయడానికి పాటుపడాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

అంతట ఈ తీర్మానాన్ని ఏ సవరణ లేకుండా సభవారు ఆమోదించారు.



జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్ష పీఠమునుంచి...

నేటికి పది సంవత్సరాల నిమ్మట భారతదేశ పరిస్థితి ఎలా వుంటుందో ఒక్కసారి ఊహించి భావనచేద్దామా? అలా సులభంగా భావన చెయ్యటానికి ఒక దశాబ్దం దీర్ఘకాలం అనిపించదు. భవిష్యత్తుకు ప్రయాణించేటప్పుడు మన మొన్నటి మజిలీలను దాటిపోయామని అప్పుడు మనం తిరిగి జ్ఞాపకం చేసుకొంటాము — ఇంగ్లీషువారు మన దేశాన్ని పాలించారు. అప్పుడు మనకు విదేశాంగ వ్యవహారాలంటూ వుండేవికావు. రక్షణ సమస్యలులేవు. భారతీయ సైన్యమేలేదు. రైల్వేలు కూడా విదేశీయుల యాజమాన్యం కిందవుండేవి. టెలిఫోన్, టెలిగ్రాఫ్ పరికరాలన్నీ విదేశాల నుంచే దిగుమతి అయ్యేవి. కొనుగోలుదార్లకు అవసరమయ్యే వస్తువులన్నీ కూడా విదేశాలకు ఎగుమతి చెయ్యబడేవి.

భారతదేశ భవిష్యత్తు: సమస్త జనులు సుఖజీవనం గడిపే భూతలస్వర్గం కాగలదు

ఆయన యింకా యిలా అన్నారు:

"నేను భావించే స్వరాజ్యం కేవలం రాజకీయ స్వాతంత్ర్యం కాదు. ధర్మరాజ్య స్థాపన జరగడమే నా ఆశయం. ప్రతి జీవనరంగంలోను సత్యాహింసలే ప్రవర్తిల్లాలి. జాతిగా నిలిచిపోవడం మానవుని ఆత్మగౌరవానికి తగదు. మానవకోటి శ్రేయోభిలాషను. దేశభక్తికి నాకు భేదం కన్పించదు. నేను రూపొందించిన జీవన ప్రణాళికలో ఇంపీరియలిజానికి స్థానం లేదు. వివిధ దేశాలు వేటికవి వేరుపడిపోయి దూరంగా వుంటూ, స్వాతంత్ర్యం అనుభవించాలని కాదు నా అభిప్రాయం. వివిధ దేశాలన్నీ ఐక్యంగా పరస్పరాశ్రితం కావాలి. నేను అద్వైతవాదిని. మానవులంతా — ఆ మాటకొస్తే, జీవకోటి యావత్తూ ఒకటేనని నా విశ్వాసం. ఆధ్యాత్మికంగా మానవుడొకడు ప్రయోజనం పొందితే వానితో పాటు ప్రపంచమంతాకూడా ప్రయోజనం పొందుతుంది. ఒక మానవుడు పతనమైతే ఆమేరకు ప్రపంచంకూడా పతనమై పోతుంది" గాంధీజీ తిరిగి ఇలా అన్నారు. "పేదప్రజలందరు ఇది తమ దేశమని దాని నిర్మాణంలో తమకుకూడా భాగమున్నదని భావించేట్లు, ప్రజలలో ఎక్కువ తక్కువలను పోకార్చేటట్టు, అన్నిమత వర్గాల వారు సంపూర్ణమైన సామరస్యంతో నివసించేటట్టు — భారత దేశాన్ని నిర్మించడానికి నేను కృషి చేస్తాను — అటి దేశంలో అస్పృశ్యతకుగాని, విషాదలిగించే మాదకద్రవ్యాలకుగాని, పానీయాలకుగానీ తావుండదు. పురుషులతోపాటు స్త్రీలకుకూడా సమానస్వత్వాలు వుంటవి. ఇదే నేను కలలు కంటున్న భారతదేశం."

మహాయుద్ధ కాలాల వ్యవధిలో రెండు ప్రపంచమహాసంగ్రామాలు జరిగినప్పటికీ, విశ్వైక ప్రభుత్వస్థాపన జరిగే సూచనలైనా నేడు కానరావడంలేదు. అహింసా ధర్మాచరణంవల్లనే లోకశాంతి సాధ్యమవుతుందని ఇప్పుడు మరింతగానిరూపితమవుతున్నది. అందువల్ల "అహింసాధర్మాన్ని మానవజాతికి మాతృస్తన్యంతోనే, జోలపాటతోనే అలవరచాలి" అని డాక్టర్ పట్టాభిగారు భారత భవిష్యత్తును గురించి ప్రసంగిస్తూ ప్రబోధించారు. వృద్ధులు, యువకులు పరస్పరం అవిశ్వాసాలను విడనాడి, పరస్పరం సానుభూతితో సమ్మేళనమైన నాడు జాతీయ జీవనం శోభిల్లగలదనికూడ ఆయన అన్నారు.

స్తన్యంతోనే, జోలపాటతోనే అలవరచాలి అహింసా ప్రబోధం వల్ల కలిగిసిదిదే 30 సంవత్సరాల వ్యవధిలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలతో పోల్చిచూస్తే దీనివల్ల ఎట్టి పరిణామాలు కలిగినవో తెలిసివస్తుంది.

...

ఆనందించిన పరిణామాల ... సమస్త సుఖ సమృద్ధిగా వున్న ... వృద్ధులు గతించిపోయినా యువకులు వారిస్థానాలను ఆక్రమిస్తూనే వుంటారు. యువకులు వృద్ధాప్యం పొందుతారు. తిరిగివారే యువకులకు దివ్వెచూపిస్తారు. వృద్ధ, యువకుల సుఖసమ్మేళనమే జీవితం.

సంస్థాన నాయకులకు సర్దార్ పటేల్ హెచ్చరిక

"కొన్ని సంస్థానాలలో ప్రజా ప్రభుత్వాలు ఏర్పడకపోవడానికి వాటి నాయకుల దుర్బలత్వమే ప్రధాన కారణం"

గాంధినగర్, డిశంబర్ 17—

నేడు విషయ నిర్ణయ సంఘంవారు ఇండియాలోని సంస్థానాలలో వచ్చిన పరిణామాలకు హర్షిస్తూ, ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ప్రతిబంధకాలై నిలుస్తున్న మధ్యయుగాలనాటి పాతవిధానాలకు స్వస్తి చెప్పబడగలదనే విశ్వాసాన్ని ప్రకటిస్తున్న తీర్మానాన్ని ఆమోదించారు.

పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్‌లలోనేమి, కొల్హాపూర్ మున్నగు కేంద్రప్రభుత్వ పాలనక్రింద గల కొన్ని సంస్థానాలలో నేమి ఇంకా ప్రజాప్రభుత్వాలు స్థాపించబడవలసి వున్నది ...



శ్రీ కమలనయన్ బజాజ్
జయపూర్ కాంగ్రెస్ ఆహ్వానసంఘం కోశాధికారి

నాలలో ప్రజా ప్రభుత్వాలను స్థాపించడానికి తగు చర్యను తీసుకోవాలని, సంస్థానాల సేనలను ...

సర్దార్ పటేల్ సమాధానం

సంస్థానాల సమ్మేళనం

మద్రాస్ గవర్నర్ ప్రశంస

కొల్హాపూర్ పరిస్థితి

భోపాల్ సమస్య

...నని తప్పుచెప్పారు. మంత్రివర్గానిదే తప్పు అని నిరూపితంకాగా నేడు మనం సంస్థానాధీశ్వరునిపై నిందమోపి ప్రయోజనంలేదు.

"పాటియాలా సంస్థానాల యూనియన్‌లో ప్రజాప్రభుత్వం స్థాపించబడకపోవడం నా తప్పువల్లకాదు. అక్కడ పరస్పరం సంఘర్షణ పడుతున్నపార్టీలను సంఘటితంచేయవలసి..."

శ్రీ బాలకృష్ణశర్మ సంస్థానాలలో ... క్రమంగా వయోజనులకు వోటింగు హక్కు వుండే పద్ధతికి ఎన్నికలు జరిపి ప్రజాప్రభుత్వాలను స్థాపించాలని కోరుతూ ఒక సవరణను ప్రతిపాదించారు.

సవరణ సవరణ నన్నిటిని త్రోసివేసి తీర్మానాన్ని పూర్తిగా ఆమోదించారు.

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి

కాంగ్రెసు చరిత్రకారుడు: సంస్థాన ప్రజోద్యమ నిర్మాత: భాషారాష్ట్రవాది: గాంధిసూత్ర భాష్యకారుడు



శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు 1880 నవంబరు 24 న తేదీన ఏలూరుకు సమీపంగావున్న గుండుగొలను గ్రామంలో ఒక పేద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఈయనకు నాలుగైదు సంవత్సరాల వయస్సు రాగానే తండ్రి మరణించారు మేనమామగారి ఆర్థిక సహాయంతో తల్లి పోషణకింద పట్టాభిగారు పెరిగారు.

పిల్లల విద్యాభ్యాసంకోసం వీరి కుటుంబం ఏలూరువచ్చింది. కాని ఆర్థికంగా అనేకకష్టాలకు లోను కావలసి వచ్చింది తిండి, బట్ట ఇల్లు సరిగాలేని ఆ రోజులలో ఒక పెన్ను, పెన్సిలు కొనడం అనేది పట్టాభిగారికి ఎంతో అదృష్టంగా వుండేది స్నేహితుల పుస్తకాలు అడిగి తీసుకొని, శ్రద్ధగా చదివి మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమతరగతిలో ఉత్తీర్ణులయ్యారు. ఆసక్తికి తగిన ఆలోచనలు ఆలోచనలకు తగిన కృషి ఫలితంగా బందరులోని నోబెల్ కాలేజీలో ఇంటర్ ఫస్టుక్లాసులో ప్యాసయ్యారు.

కొందరు స్నేహితుల ధన సహాయంతో, పోటీ పరీక్షలలో వచ్చిన స్కాలర్‌షిప్పులతో, మద్రాసులోని క్రిస్టియన్ కాలేజీలో బి. ఏ. పూర్తి చేశారు. అప్పటికి వివాహం అయింది. మామగారు శ్రీ గంజాం వెంకటరత్నం పంతులుగారి (కాకినాడ) ఆదరణకింద మద్రాసు మెడికల్ కాలేజీలో ఎమ్. బి. అండ్ సి. ఎమ్. డిగ్రీ పొందారు.

బాల్యంలోనే అనుభవించిన అనేకకష్టాలకు తోడు సుమతీశతకంలోని పద్యవాక్యాలను కంఠస్థం చేయడంతో క్రిస్టియన్ కళాశాలలో చదువుకోవడంవలన పట్టాభిగారి విశుద్ధవర్తనం చిన్ననాటి నుంచి అలవడింది. దీనికితోడు బందరు కాలేజీలో చదువుతుంటున్న రోజులలో సర్. కమువతి వెంకటరత్నం నాయుడుగారి పరిచయం కలిగింది. క్రిస్టియన్ మిషనరీల సేవాదీక్ష, శ్రీ వెంకటరత్నం నాయుడుగారి విశాలదృష్టి, యువకత్వంతో శ్రీ పట్టాభిగారికి ఆదర్శప్రాయాలైనవి. తన నడతలోని లోపాలను సరిదిద్దుకొన్నారు. సత్యసంధతను అలవరచుకొని, లక్ష్యసాధనకు కృషిచేయాలనే దీక్ష పూనారు.

యువకుడై శ్రీ పట్టాభిగారి జీవితాన్ని తీర్చిదిద్దిన వారిలో వారి మామ శ్రీ గంజాం వెంకటరత్నం పంతులుగారు ఒకరు. ఆయన సహాయంతోనే పట్టాభిగారు డాక్టర్ డిగ్రీ పొందారు. అంతేకాదు. ప్రజాసేవకు మార్గాన్ని చూపించారు. మింటో మార్లే సంస్కరణలకు పూర్వం ఆయన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులుగా వున్నారు. లాండు రెవిన్యూ సమస్యల మీద ఆయనకు ఆయనే సాటి. శ్రీ రమేశచంద్రదత్తు కూడా భూమి శిస్తు సమస్యలను గురించి ఈయన సలహాలు తీసుకుంటూవుండేవారు మామగారి అడుగు జాడలలో నడవడమేగాకుండా ఆయన లైబ్రరీలో ప్రతి పుస్తకాన్ని చిన్ననాడే శ్రీ పట్టాభిగారు చదివారు.

సహచరులు

డాక్టర్ పట్టాభిగారి సహచరులు కూడా కొంత వరకు ఆయన అభివృద్ధికి కారకులే. "ఫలితం ఆశించని ప్రజాసేవ, విశ్వజీవనానికి సంబంధించిన సాంఘిక సిద్ధాంతాలపై చర్చ, నిరంతరాయమైన ఆలోచన"లతో శ్రీ కోపల్లి హనుమంతరావు, శ్రీ ముట్నూరి కృష్ణారావు, డాక్టర్ పట్టాభి, నాటి ఆంధ్ర దేశానికి మార్గ దర్శకులుగా వుండేవారు. ఆంధ్ర దేశంలో విపరీతమైన రాజకీయ సంచలనం కలగడానికి ముఖ్యంగా వీరు ముగ్గురే కారకులు. వీరు ముగ్గురు సమిష్టిగా కొన్ని "కలలు" కన్నారు. వాటికి తగిన రూపురేఖలు దిద్దడానికి ప్రారంభించారు. జాతీయ విద్యా ప్రచారకుడు శ్రీ హనుమంతరావుగారు ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రారంభించారు రాజకీయ ప్రబోధకుడుగా శ్రీ కృష్ణారావుగారు కృష్ణాపత్రికను స్థాపించారు. రాజకీయవేత్తగా డాక్టర్ పట్టాభిగారు కాంగ్రెస్‌లో చేరారు.

1898 లో కాంగ్రెసుమహాసభ మద్రాసులో జరిగినప్పుడు పట్టాభిగారు కాలేజీ విద్యార్థిగా వున్నారు. న్యాపతి సుబ్బారావు పంతులుగారి కాంగ్రెసుమహాసభ, ఆహ్వానసంఘాధ్యక్షుడు అధ్యక్ష స్థానంనుంచి శ్రీ ఆనందమోహన్ బోస్ చేసిన మహోపన్యాసం పట్టాభిగారిని ఎంతో ఆకర్షించింది. ఒకనాటికి తానుకూడా రాష్ట్రపతిగా భారతజాతికి మహోజ్వల సందేశాన్ని ఇవ్వగలనని ఆయన నాటికి అనుకోలేదు.

1903 లో శ్రీ లాల్‌మోహన్‌ఘోష్ అధ్యక్షత కింద మద్రాసులో జరిగిన కాంగ్రెసుమహాసభలో కూడా పట్టాభిగారు తన గురువు శ్రీ వెంకటరత్నం పంతులుగారితో కలిసి ఒకమూలగాకదిగి, నాటి సభలో జరుగుతున్న తమాషా"ను కని పెడుతూ నిలబడ్డారు. 1908 లో కూడా డాక్టర్ రాస్ బిహారీ ఘోష్ అధ్యక్షతన మద్రాసులోనే కాంగ్రెస్ మహాసభ జరిగింది. కాంగ్రెస్ నియమావళికూడా తయారైయుంది పట్టాభిగారు వైద్య వృత్తిని స్వీకరించి అప్పటికి మూడు సంవత్సరాలు మాత్రమే అయింది. 1908 లో మద్రాసు కాంగ్రెస్‌లోకూడా ఆయన పాల్గొన్నారు.

"సుబ్బారావ్! ఆ లిస్టు ఓటింగ్‌కు ఇట్టు"
"ఏ లిస్టు!"
"ఆఫీషియల్ లిస్టు"
"అలాచేయడం శాస్త్ర విరుద్ధం"
"కాదు. శాస్త్ర క్రమమే"
"అవును. శాస్త్ర విరుద్ధమే"

ఆ కాంగ్రెస్‌లో శ్రీ వి. కృష్ణస్వామి అయ్యరుకు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారికి [illegible] వాగ్వివాదం జరిగింది. నూతన కాంగ్రెస్ నియమావళి ప్రకారం చెన్నరాష్ట్రంనుంచి కాంగ్రెస్ విషయ నిర్ణాయక సభకు ప్రతినిధులను ఎన్నుకోవడం సంవత్సరంలో నాటికి పేరుపొందిన శ్రీ కృష్ణస్వామి అయ్యర్, శ్రీ సుందరయ్యర్‌గారి ధోరణిని బహిరంగ [illegible] ఎదుర్కొన్నందుతో డాక్టర్ పట్టాభిగారి కాంగ్రెస్ రాజకీయ జీవితం ప్రారంభమైనదని చెప్పవచ్చు నాటి సభకు శ్రీ న్యాయపతి సుబ్బారావు పంతులుగారు అధ్యక్షులుగా వున్నారు.

డాక్టర్ డిగ్రీ పొందిన శ్రీ పట్టాభి సీతారామయ్యగారు పేరుపొందిన ప్లీడరు శ్రీ కృష్ణస్వామి అయ్యర్‌గారిని ఆనాడు ఎదిరించగలిగారేగాని విషయనిర్ణాయక సభ లో [illegible] అయినప్పటికీ డాక్టర్ పట్టాభిగారు శ్రీ ఎస్. శ్రీనివాసఅయ్యంగార్ శ్రీ సేలం నారాయణస్వామి చెట్టిల మన్ననలను పొందారు. "అంత ధీమాగా మాట్లాడుతున్న ఈ యువకుడు ఎవరు?" అని నాటి కాంగ్రెస్ పెద్దలు ఆరాతీయడం ప్రారంభించారు

అంతకుపూర్వం బొంబాయి కాంగ్రెస్‌కు హాజరై స్వదేశీ ఉద్యమాన్ని గురించి ఉపన్యసించారు అనాటినుండి మహారాష్ట్ర నాయకుడు శ్రీ కాకా కాలేల్కర్ మన్ననలను పొందడం ప్రారంభించారు.

1916 లో డాక్టర్ పట్టాభిగారు ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులయారు. శ్రీ గోవిందరాఘవ అయ్యర్, శ్రీ జి. ఏ. నటేశన్ మొదలగు ప్రముఖ తమిళ నాయకులు ఈ సందర్భంలో ఆయనకు చాలా సహాయం చేశారు.

1916 లోనే కలకత్తాలోని బౌబజార్ స్ట్రీట్‌లో అనేకమంది హిందూ-ముస్లిం నాయకులు సమావేశమయారు ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ముస్లింలీగ్ కార్యవర్గంకూడా అక్కడే సమావేశమయింది. సురేంద్రనాథ బెనర్జి, భూపేంద్రనాథ దాసు, శర్మ, శాస్త్రి, సుబ్బారావుపంతులు, రామచంద్రరావు, సయ్యద్ వాజిర్‌హాసన్, సయ్యద్ రజాఅలీ, అలీనబీ మొదలగు ప్రముఖులు ఇక్కడకు వచ్చారు. శ్రీ సురేంద్రనాథ్ ప్రారంభోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. తరువాత ఉపన్యసించడానికి ఒక్కరుకూడా ముందుకు రాలేదు, అంతా నిశ్శబ్దంగా కూర్చున్నారు. అప్పుడు మన డాక్టర్ పట్టాభిగారు ఉపన్యసించడానికి లేచి నిలబడ్డారు. హిందూ-ముస్లిం సమస్యను గురించి నాడు ఆయనచేసిన సూచనలను ఒడంబడిక రూపంగా అంగీకరించాలని సేక్‌యాకూబ్ హాస్సేన్ (మద్రాసు) సభవారిని కోరారు. ఆవిధంగా హిందూ-ముస్లిం సమైక్యతకు వేయబడిన పునాది లక్నో సమావేశంలో ఆమోదింపబడింది. మిసెస్ బీసెంటుగారు కూడా దాన్ని యథాతథంగా ఆమోదించారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్

1917 ఆంధ్ర రాజకీయ జీవితంలో మహోజ్వల ఘట్టం అని చెప్పాలి. అంతకు నాలుగు సంవత్సరాల పూర్వంనుంచి ఆంధ్రరాష్ట్రోద్యమం ప్రారంభింపబడింది. ఆంధ్ర జిల్లాలు ప్రత్యేక కాంగ్రెస్ సర్కిల్‌గా ఏర్పడాలనికూడా ఆందోళన జరిగింది. డాక్టర్ అనీబిసెంటు అధ్యక్షత కింద 1917 లో కలకత్తా కాంగ్రెస్‌లో ఈ విషయాన్ని గురించి తీవ్రమైన వాదోపవాదాలు జరిగినవి.

హోంరూలు ఉద్యమంలో (1916,-17) డాక్టర్ పట్టాభిగారు అనిబిసెంటుతో కలిసి పనిచేశారు. 1917 జూన్‌లో ఆమె నిర్బంధింపబడినప్పుడు శ్రీ పట్టాభిగారి సూచనమీదనే ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం బొంబాయిలోని మైశాబాగ్‌లో జరిగింది ఆ సమావేశంలోనే సాత్విక నిరోధసూత్రాల సిద్ధాంతీకరణ జరిగి ఆమోదింపబడినవి. కాంగ్రెస్ మహాసభ బహిరంగ సమావేశంలో ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక కాంగ్రెసుసర్కిల్ ఏర్పాటు చేయడాన్నిగురించి చర్చ జరిగింది.

అంతకుముందు ఎ. ఐ. సి. సి.లోను, విషయ నిర్ణాయక సమావేశంలోను ఆంధ్రాకాంగ్రెస్ నిర్మాణాన్ని గురించి తీవ్రమైన వాదోపవాదాలు జరిగినవి లోకమాన్య బాలగంగాధర తిలక్ సహాయంతో ఎ. ఐ. సి. సి. లో ఆంధ్రాకాంగ్రెస్ సర్కిల్ నిర్మాణానికి సంబంధించిన తీర్మానం నెగ్గింది. కాని విషయ నిర్ణాయక సభలలో అనీబిసెంట్ తీర్మానాన్ని వ్యతిరేకించింది. డాక్టర్ పట్టాభిగారిని సవాల్ చేసింది. హోంరూలు ఉద్యమంలో తనకు అండగా నిలచినవ్యక్తి ఈ సందర్భంలో వ్యతిరేకించి తనసవాలును ఎదుర్కొనలేడని ఆమె అనుకున్నది. కాని, డాక్టర్ పట్టాభి సవాల్‌ను అంగీకరించారు. రెండున్నర గంటలు తీవ్రమైన చర్చ జరిగింది, అనిబిసెంటు వాదాలన్నింటినీ డాక్టర్ పటాభి తీవ్రంగా ఖండించారు. "ఈ విషయంలో ఇంకా నీవు వ్యతిరేకిస్తే బహిరంగ సమావేశంలో ఈ తీర్మానాన్ని ఓటింగ్‌కు పెడతాను" అనిబిసెంటు విసిగిపోయి, డాక్టర్ పట్టాభిగారిని హెచ్చరించింది. "అలాగయితే మీరు సర్ సి. పి. రామస్వామి అయ్యర్‌ను మూడవ కార్యదర్శిగా నియమావళికి విరుద్ధంగా మీరు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు కదా! ఆ విషయాన్ని గురించి బహిరంగ సమావేశంలో ఓటింగ్ పెట్టమని కోరతాను నేను" అని డాక్టర్ పట్టాభిగారు అనడంతో చర్చ పూర్తి అయింది 1918 జనవరిలో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది నాటినుంచి ఆంధ్ర కాంగ్రెస్‌లో ఏ అధికార పదవిని డాక్టర్ పట్టాభిగారు కోరలేదు కాగా 1937 జులైలో కాంగ్రెస్ మంత్రులు వచ్చినప్పుడు ఆయన అభీష్టానికి విరుద్ధంగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

ఎ. ఐ. సి. సి. లో ఆంధ్రుల ప్రాతినిధ్యాన్ని హెచ్చించాలని కోరుతూ 1921లో విజయవాడలో జరిగిన రాష్ట్ర వర్కింగ్‌కమిటీ సమావేశం డాక్టర్ పట్టాభిగారు తీర్మానించేయించారు అంతవరకుఆంధ్రప్రతినిధులు 20మంది మాత్రమే ఇంకా నలుగురికి ప్రాతినిధ్యమివ్వాలని ఆలిండియా కాంగ్రెస్ కమిటీకి ఆందోళన చేశారు. ఈ విషయం వర్కింగ్‌కమిటీ అప్పీలుదారుకు పెట్టింది బంగాల్‌నుంచి ఇద్దరు ప్రతినిధులను తగ్గించడానికి


ఇటీవల ఢిల్లీలో పండిట్ నెహ్రూ అధ్యక్షతను ప్రసంగిస్తున్న డాక్టర్ పట్టాభి

దేశబంధు సి. ఆర్. దాస్ అంగీకరించారు. యు. పి. వారు మరి రెండు స్థానాలు ఇచ్చారు. 1934 లో కాంగ్రెసు నియమావళి సవరణ జరిగే వరకు ఆంధ్రులు 24మంది ఎ.ఐ సి.సి. సభ్యులుగా వున్నారు.

1921 లో బరంపురంలో (గంజాం) జరిగిన ఆంధ్రరాష్ట్ర రాజకీయమహాసభకు శ్రీ పట్టాభిగారు అధ్యక్షత వహించారు. అప్పుడే అరెస్టు జరగవచ్చునని అనుకున్నారు. డాక్టర్ పట్టాభిగారు ప్రచురిస్తున్న "జన్మభూమి" పత్రికలో ఒక వ్యాసం ప్రచురించిన ఆరోపణతో అరెస్టు చేయాలని అధికారులు ఆలోచించారు. అప్పుడు అడ్వొకేట్ జనరల్‌గావున్న సి. పి. రామస్వామి అయ్యర్‌కూడా దీనికి వత్తాసు ఇచ్చారు. కాని కలెక్టరు రూథర్‌ఫర్డ్ కలగజేసుకోవడంతో అరెస్టు జరగలేదు.

1929 లో మహాత్మాగాంధీ ఆంధ్రదేశంలో పర్యటన చేశారు. ఆరువారాలలో అనుకున్నదానికంటె ఖద్దరునిధికి అధికంగా సొమ్ము వసూలు చేశారు. ఆంధ్రదేశంలో ఖద్దరు ఉద్యమబాధ్యత పట్టాభిగారే వహించాలని గాంధీజీ ఆదేశించారు. ఆ ప్రకారమే నాటినుంచి డాక్టర్ పట్టాభిగారు పూనిక వహించి ఖద్దరు ఉద్యమంలో కృషి చేస్తున్నారు. ఆ ఏడాది జులై నెలలోనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా నామినేట్ చేయడం జరిగింది. ఆ సమావేశంలోనే "కాంగ్రెస్ మాన్యూయల్" ప్రచురించాలనే తీర్మానాన్ని ప్రతిపాదించి ఆమోదింపజేశారు. దాని ప్రచురణ బాధ్యతకూడా శ్రీ పట్టాభిగారికే అప్పగింతపెట్టబడింది. దీని ఫలితమే ఆ తరువాత 1935 లో కాంగ్రెస్ రజతోత్సవ సందర్భంలో కాంగ్రెస్ చరిత్ర మొదటి భాగం ప్రచురణ.

వర్కింగ్ కమిటీలో

ఆ తరువాత కాంగ్రెస్‌వర్కింగ్‌కమిటీవాలాకు ప్రాథమిక స్వత్వాల నిర్ణాయక ఉపసంఘంవారు బందరులోని డాక్టర్ పట్టాభిగారి ఇంటిలో సమావేశమై కరాచీలో చేసిన ప్రాథమిక హక్కుల తీర్మానాన్ని మార్పుచేస్తూ నిర్ణయాలు చేశారు. ఆ సమావేశంలో కాంగ్రెస్ మంత్రుల జీతాలు నెలకు రు 500 లు. మాత్రమే వుండాలనికూడా తీర్మానం చేశారు.

1934 తరువాత కాంగ్రెసు కార్యక్రమానికి సంబంధించిన ప్రతి ఉపసంఘంలోను శ్రీ పట్టాభిగారు సభ్యులుగా నియమింపబడేవారు. కనుకనే, కాంగ్రెసు నియమావళికి సంబంధించిన ప్రతి విషయంలోనూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శ్రీ పట్టాభిగారి సలహా తప్పక తీసుకుంటూ వుండేది

"పట్టాభీ! రాష్ట్రాల పునర్నిర్మాణాన్ని గురించి నీకు అన్ని విషయాలు తెలుసు. ఇంక నీ ఇష్టం వచ్చినట్టు ఇండియాను విభజించు"

నేటి రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని సంబోధిస్తూ 1920 డిశెంబరులో నాగపూర్ కాంగ్రెస్ సమావేశం పూర్తికాగానే మహాత్మాగాంధీ చెప్పిన మాటలివి.

అయితే. భాషాప్రయుక్తరాష్ట్రాల పునర్నిర్మాణాన్ని గురించి కాదు మహాత్ముడు చెప్పింది. కాంగ్రెస్‌రాష్ట్రాల పునర్నిర్మాణాన్ని గురించి మాత్రమే. నూతన నియమావళి ప్రకారం కాంగ్రెసు పునర్నిర్మాణానికి గాంధీజీ సూచనల ప్రకారం 1921 జనవరిలో డాక్టర్ పట్టాభిగారు 21 కాంగ్రెస్ సర్కిల్సుగా ఇండియాను విభజించారు. అప్పటికే సింధు, ఆంధ్ర ప్రత్యేక సర్కిల్సుగావుండేవి. 1921 నుంచి కర్నాటక, కేరళ, మహారాష్ట్రాలు కూడా విడగొట్టబడినవి. మహారాష్ట్ర కాంగ్రెస్ మాత్రం మూడు విభాగాలుగా వుండిపోయింది.

1937 జులైలో డాక్టర్ పట్టాభిగారు ఏకగ్రీవంగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. 1939 అక్టోబరులో కాంగ్రెస్ మంత్రులు రాజీనామా చేసేవరకు ఈ పదవిని నిర్వహించారు.

1916 నుంచి నేటివరకు ఆలిండియా కాంగ్రెస్ సభ్యులుగాను, 1929 నుంచి 1931 వరకు, 1934-1936; 1938-1939, 1940-1946 లలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా వుంటున్నారు [illegible] గాంధీజీకంటె ఎవరి సంపత్తురాలు [illegible]. పండిట్ నెహ్రూకంటె ఎవరికి [illegible]. అంతేకాదు, అటు కాంగ్రెస్ సంస్థకంటె [illegible] ఎక్క.

1930 లోనూ, 1932-33, 1933 (అక్టోబర్-ఆగస్టు)లోనూ, 1942 లోనూ శ్రీ కృష్ణజన్మస్థానానికి వెళ్ళారు.

జైలు జీవితంలోనే అనేక ముఖ్యమైనగ్రంథాలు వ్రాశారు. కాంగ్రెసుచరిత్ర రెండవ భాగాన్ని పూర్తి చేశారు. ప్రపంచ రాజ్యాంగపరిషత్తులు, ఫెదర్స్-అండ్ స్టోన్స్ అన్న పుస్తకాన్నికూడా రచించారు. ఇవిగాక "గాంధి-గాంధివాదం" — "గాంధీఇజం-సోషలిజం", "జాతీయవిద్య" (1912) "ఇండియన్ నేషనలిజం", "భాషాప్రయుక్త రాష్ట్రాలనిర్మాణం" (1916) మొదలగు గ్రంథాలనుకూడా రచించారు.

ఆగస్టు ఉద్యమ సందర్భంలో "అంధ్రసర్క్యులర్"కు సంబంధించిన కథఅంతా మనకు సుపరిచితమే.

సంస్థాన ప్రజోద్యమం

లక్నో కాంగ్రెస్‌కుముందు (1936) ఢిల్లీలోను, అలహాబాదులోను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరిగినవి. లాలా లజపతిరాయ్‌చే లాహోర్‌లో స్థాపించబడిన "సర్వెంట్సు ఆఫ్ పీపుల్స్ సొసైటీ" సమావేశానికి హాజరుకావాలని డాక్టర్ పట్టాభిగారికి ఆహ్వానం వచ్చింది. లక్నో కాంగ్రెస్ జరగడానికి ఇంకా కొన్ని రోజుల వ్యవధి వుంది. ఈలోగా డాక్టర్ పట్టాభిగారు పంజాబులో పర్యటన చేశారు. అప్పుడు సంస్థాన ప్రజల ఇక్కట్లను స్వయంగా తెలుసుకోవడానికి అవకాశం కలిగింది. సంస్థాన ప్రజలు కోరుతున్న హక్కులవల్ల ఆదరణ కలిగింది. నాటినుంచి సంస్థానాల సమస్యలవల్ల శ్రద్ధ వహించారు. ఎన్ని అవరోధాలు కలిగినా, అరెస్టు బెదిరింపులకుకూడా జంకక సంస్థానాలు అన్నింటిలోనూ పర్యటన చేశారు.

1936 జులై కరాచీలో జరిగిన సంస్థాన ప్రజా ప్రతినిధుల సమావేశానికి అధ్యక్షులుగా ఆహ్వానింపబడ్డారు. ఇంతకుపూర్వం శ్రీ ఎమ్. రామచంద్రరావు, శ్రీ సి. వై. చింతామణిగార్ల తరువాత ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆంధ్రులలో డాక్టర్ పట్టాభిగారు మూడవవారు. అంతకుపూర్వం సంస్థాన ప్రజోద్యమానికి, కాంగ్రెస్‌కు సంబంధం వుండేదికాదు. కాని, డాక్టర్ పట్టాభిగారి అధ్యక్షతతో సంస్థాన ప్రజోద్యమం కాంగ్రెస్ ధోరణిలో నడవడం ప్రారంభించింది, అధ్యక్షులుగా వుండగానే దక్కన్ సంస్థానాలలోను, జోధపూర్‌లోనూ, ఆ తరువాత కథియవార్ గుజరాత్‌లలోను, చివరకు దక్షిణాది సంస్థానాలలోనూ పర్యటనచేసి, సంస్థాన ప్రజోద్యమ నిర్మాతగా ప్రసిద్ధిచెందారు. ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించినతరువాత ప్రథమ కాంగ్రెస్ మహాసభ ఒక సంస్థానంలో (జయపూర్) జరగడం, సంస్థాన ప్రజామండలి, కాంగ్రెస్‌లో ఐక్యకావడం, ఈ కాంగ్రెస్ మహాసభకు డాక్టర్ పట్టాభిగారు అధ్యక్షులు కావడం నిజంగా ప్రశంసనీయమైన సంగతి.

1942 మార్చిలో క్రిప్సు రాయబార సందర్భంలో డాక్టర్ పట్టాభిగారు సంస్థాన ప్రజామండలి ఉపాధ్యక్షులుగా. సంస్థాన ప్రజల తరపున, క్రిప్సుతో వాదోపవాదాలు జరిపారు. క్రిప్సు రాయబారం విఫలంకావడంతో క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైంది.

భాషారాష్ట్ర ప్రచారం

మాతృభాషలోనే విద్యా బోధన జరగాలని, ప్రభుత్వ వ్యవహారాలన్నీ మాతృభాషలోనే జరగాలని 1914 నుంచి డాక్టర్ పట్టాభిగారు ప్రచారం చేశారు. భాషాప్రయుక్తంగా, సంస్కృతివిబంటి ఇండియాలో రాష్ట్రాల పునర్విభజన జరగాలని 1914 లోనే "హిందూ" పత్రికలో డాక్టర్ పట్టాభిగారు ఆరు వ్యాసాలు వ్రాశారు. ఈ వ్యాసాలనే, మొన్నను ధార్ కమిటీవారికి మద్రాసు మకాంలో శ్రీ పట్టాభిగారు అందజేశారు.

ఇండియా రాజ్యాంగపరిషత్తు సమావేశం జరగడానికి ఒకరోజు ముందుగా (1946 డిసెంబర్‌లో) అఖిలభారత భాషారాష్ట్ర సమావేశానికి శ్రీ పట్టాభిగారు అధ్యక్షత వహించారు నాటినుంచి - నేటివరకు, భాషారాష్ట్ర వివాదాన్నిగురించి అధికారంలోవున్న అగ్రనాయకులతో వాదోపవాదాలు జరుపుతున్నారు.

"గాంధీ వాదభాష్యకారుడే కాదు. కాంగ్రెసు చరిత్రకారుడు. సంస్థాన ప్రజోద్యమ నిర్మాత మాత్రమేకాదు. భాషా రాష్ట్రవాది కనుకనే డాక్టర్ పట్టాభిగారు జయపూరులో జరుగుతున్న 55 వ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులు కావడం ప్రజలంతా గర్వించవలసిన విషయం.

పాకిస్థాన్‌కు పటేల్ హెచ్చరిక

"తూర్పు బెంగాల్ హిందువుల వలసను నిలుపజాలకపోతే, ఇండియా ప్రభుత్వం చేతులు ముడుచుకొని మిన్నకుండదు"

గాంధీనగర్, డిశెంబర్ 17—

దేశ విభజన మూలంగా కష్టనష్టాలపాలయినవారిపట్ల సానుభూతి తెలుపుతూ, శరణార్థులకు, పునరావాస సౌకర్యాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్రీయ, సంస్థాన ప్రభుత్వాలు చేసిన, చేస్తున్న కృషిని హర్షిస్తూ ఈ కార్యక్రమాన్ని సత్వరం పూర్తిచేయవలసిందిగా ప్రజానీకాన్ని, ప్రజలను కోరుతున్న ఒక తీర్మానాన్ని నేడు జయపూర్ కాంగ్రెస్ విషయనిర్ణయసభ ఆమోదించింది.

చర్చకు సమాధానమిస్తూ తూర్పు బెంగాల్ శరణార్థుల ప్రసక్తి తెచ్చి, పశ్చిమపాకిస్థాన్ శరణార్థులసమస్యకు, వీరిసమస్యకు ఎలాంటి సాపత్యంలేదని, తూర్పు బెంగాల్ శరణార్థుల సమస్య ప్రత్యేకమైనదని వివరించి, వారందరు త్వరితంగా స్వగృహాలకు తిరిగి వెళ్లిపోవలసిందేనని, వారు తిరిగి స్వగృహాలకు వెళ్ళడానికి అనువైన వాతవారణాన్ని కల్పించి, అందుకు అవసరమైన ఏర్పాట్లను పాకిస్థాన్ ప్రభుత్వం చేయక తప్పదని సర్దార్ వల్లభాయ్ పటేల్ హెచ్చరించాడు.

ఈ విధంగా తూర్పు బెంగాల్ శరణార్థులు స్వగృహాలకు తిరిగి రావడానికి తగు పరిస్థితులను కల్పించలేనినాడు అందుకు తగిన బాధ్యతను అది ఆమోదించక తప్పదని, ఈ సమస్య సంతృప్తికరంగా పరిష్కరించబడక పోయినపక్షంలో ఇండియా ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చొనబోదని కూడా పటేల్ తీవ్రంగా హెచ్చరించాడు.

స్వగ్రామాలలో నివసించడం తూర్పు బెంగాల్ హిందువులకు నరక యాతనగా తోచగలవిధంగా పరిస్థితులను పాకిస్థాన్ ప్రభుత్వం కల్పించగలపక్షంలో, వారు నివసించడానికిగాను స్థలాన్ని పాకిస్థాన్ పంచిపెటక తప్పదని ఇటీవల తానుచేసిన హెచ్చరికను గురించి ముచ్చటిస్తూ, పాకిస్థాన్‌లో కొంతభాగాన్ని ఎలాగైనా పునరాక్రమించుకోవాలనే దుష్టవాంఛ తనకులేదని, ఈ సమస్యను ఉభయ డొమినియనులు శాంతియుతంగా పరిష్కరించుకోవగలవని తాను ఆశిస్తున్నానని, ఈ సమస్యా పరిష్కారానికి ఇతర మార్గాలుకూడా వుండవచ్చునని, తనకు తోచిన మార్గాన్ని పాకిస్థాన్ ప్రతిపాదించాలనికూడా సర్దార్ అన్నాడు.

స్వగృహాలను వదలి పోయిన ముస్లిములకు కూడా సానుభూతి తెలియజేస్తూ తీర్మానాన్ని సవరించాలని మౌలానా అబ్దుల్ గనీ వాదనకు సమాధానమిస్తూ ఈ తీర్మానంలో మత ప్రసక్తి లేనేలేదని, మత, వర్గ, వర్ణవిభేదం లేకుండా బాధితులందరికి సహాయం చేయడమే ప్రభుత్వం విధానమని కూడా పటేల్ అన్నాడు.

తీర్మానపాఠం

జయపూర్ కాంగ్రెసు విషయ నిర్ణయసభలో ఆమోదించబడిన తీర్మానం పాఠమిది.—

"దేశవిభజనానంతరం బయలుదేరిన కల్లోలంలో ఈ దేశవాసులైన అనేక మతవర్గాలకు చెందిన వేలాది ప్రజలకు సంభవించిన కష్టనష్టాలకు ఈ కాంగ్రెసు మహాసభ సానుభూతి తెలుపుతున్నది.

కల్లోలంలో మరణించినవారి బంధువులకు, కల్లోలంమూలంగా శరణార్థులైనవారికి ఈ కాంగ్రెస్ సానుభూతి తెలుపుతున్నది. శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కల్పించేనిమిత్తమై ఇంతవరకు కేంద్ర, రాష్ట్రీయ, సంస్థాన ప్రభుత్వాలు చేసిన కృషిని హర్షిస్తూ, ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా వనితలకు, యువకులకు విద్యాభ్యాసానికి అవకాశాలు కల్పించి, వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోడానికిగాను ప్రజలు, ప్రభుత్వమూకూడా శరవేగంతో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయడానికి ప్రయత్నించాలని ఈ కాంగ్రెస్ మహాసభ హెచ్చరిస్తున్నది."

సవరణలు

ఆదిలో ప్రతిపాదించబడిన తీర్మానానికి సర్దార్ గురుముఖ్ సింగ్ ముసాఫిర్ రెండు సవరణలు ప్రతిపాదిస్తూ, పాకిస్థాన్‌నుంచి వచ్చిన శరణార్థుల పట్ల చాలా సానుభూతి కనబరచడం జరిగినప్పటికీ, తమరు ఎరిగించవలసినంతగా సహాయాన్ని ప్రభుత్వం చేయలేదని వారు భావిస్తున్నారని వారు శరణార్థులు కారని, స్వాతంత్ర్య వైనికులని విమర్శిస్తూ, వారికి వెంటనే తగు వసతులు కల్పించకపోతే త్వరలో తిరిగి సంఘర్షణలు ప్రారంభం కావచ్చునని తాను భయపడుతున్నానని అన్నాడు.

శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ మాట్లాడుతూ, అపహరించబడిన స్త్రీలను, పసిపాపలను వెతికి పట్టుకోడానికి ప్రభుత్వం కృషిచేయాలని అన్నాడు.

అపహరించబడిన స్త్రీలు, పసిపాపలు చాలా ఎక్కువ సంఖ్యలో కలరని ఇంతవరకు దొరికినవారు అందులో చాలా స్వల్పభాగమేనని శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా అన్నాడు.

తూర్పు బెంగాల్ నుంచి వలస నిరోధక సూచనలు

సరిహద్దులలో దాడులను, సంఘర్షణలను నిరోధించడానికి, హిందువుల వలసను నిరోధించి శరణార్థులు తిరిగి స్వగృహాలకు వెళ్ళడానికి తగిన పరిస్థితులు కల్పించవలసిందిగా పాకిస్థాన్ ప్రభుత్వాన్ని ఇండియా ప్రభుత్వం వత్తిడి చేయాలని కూడా తీర్మానం చివర చేర్చాలని పశ్చిమ బెంగాల్ డెలిగేట్ శ్రీ నరేంద్రనాథ్ సేన్ ఒక సవరణ ప్రతిపాదించాడు.

తూర్పు బెంగాల్ శరణార్థుల సమస్యనుగురించి ప్రత్యేకంగా ముచ్చటిస్తున్న శ్రీ నరేంద్రనాథ్ సేన్ అస్సాం, త్రిపుర సరిహద్దులలోను, పశ్చిమ బెంగాల్ సరిహద్దులలోను తరుచు దాడులు జరుగుతున్నట్టు ఆరోపించాడు. తూర్పు బెంగాల్‌నుంచి హిందువుల వలసను నిరోధించాలన్న ఉద్దేశమే పాకిస్థాన్‌కు లేదని, క్రమేపీ తదితర మతస్థులవారినందరిని మతాంతరులనుచేసి, పూర్తిగా పాకిస్థాన్‌ను ముస్లింరాజ్యం చేసి, మైనారిటీల బెడదను వదలించుకోవాలని అది ప్రయత్నిస్తున్నదనికూడా అన్నాడు.

డాక్టర్ ఛోయిత్రాం గిద్వానీ మాట్లాడుతూ శరణార్థులకు సహాయం చేయాలని మంత్రివర్గాలను మాత్రమేగాక, మంత్రివర్గాలతో సహకరించాలని కాంగ్రెసు సంఘాలనుకూడా ఈ తీర్మానం హెచ్చరించాలని అన్నాడు.

శ్రీ యూసఫ్‌లాల్ మెహతా మాట్లాడుతూ శరణార్థులను ప్రభుత్వోద్యోగులు అలసత్వభావంతో చూస్తున్నారని, ఈ పద్ధతిని విడనాడవలసిందిగా తమ ఉద్యోగులను ప్రభుత్వాలు హెచ్చరించాలని అన్నాడు.

శ్రీ రేనాసింగ్ పేళ్ మాటాడుతూ ఒక్క ప్రభుత్వమే శరణార్థుల సమస్యను పరిష్కరించడం అసంభవమని, ఇందుకుకాగిల ఖర్చును పొత్తు ప్రభుత్వమే భరించటం కష్టమని, అందుచేత అనధికార సంస్థలు విరివిగా విరాళాలు ప్రోగుచేసి ప్రభుత్వంతో సహకరించాలని అన్నాడు.

శ్రీ ఆర్. కె. సిధ్వా మాట్లాడుతూ తీర్మానాన్ని సమర్థించి, ఇంతవరకు చేసిన కృషికి కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలను అభినందించాడు. గృహాల నిర్మాణం విషయంలో శరణార్థులకే ముందు అనుమతించాలని నిర్ణయించడం అవసరమని కూడా శ్రీ సిధ్వా అన్నాడు.

లూథియానా ప్రతినిధి మిస్టర్ అబ్దుల్ గనీ స్వగృహాలను కోలుపోయి, నిలువనీడలేకుండా పోయినవారికి కూడా సానుభూతి తెలుపవలసివున్నదని వివరిస్తున్న ఒక సవరణను ప్రతిపాదించాడు. మతంతో నిమిత్తంలేని రాజ్యంకావడం చేత, ఢిల్లీలో నిలువనీడలేకుండాపోయిన ముస్లిములకు ఇండియా ప్రభుత్వం సత్వరం సహాయం చేయాలని, ప్రభుత్వ సహాయాన్ని పొందవలసిన ముస్లిం పసిపాపలు అనేకమందివున్నారని ఈ సందర్భంలో మిస్టర్ గనీ అన్నాడు.

"శరణార్థులమధ్య వ్యత్యాసం లేనేలేదు"

పటేల్ విస్పష్ట ప్రకటన

ఇంతలో ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ కల్పించుకొని శరణార్థులలో తిరిగి వ్యత్యాసాలు కల్పించి, విభేదాలు చూపించి పక్షపాతం చూపించడానికి ప్రయత్నించరాదని, వర్ణ, వర్గ విభేదంలేకుండా శరణార్థులందరికి సహాయం చేయడమే ప్రభుత్వ విధానమని సర్దార్ వల్లభాయ్‌పటేల్ అన్నాడు.

తదనంతరం శ్రీ జగత్ నారాయణ్‌లాల్ మాట్లాడుతూ ప్రభుత్వకృషిని అభినందించి, తూర్పుబెంగాల్ శరణార్థులు తిరిగి స్వగృహాలకు వెళ్ళడానికి తగు పరిస్థితులను పాకిస్థాన్ కల్పించేటట్టు చూడాలని అన్నాడు.

శ్రీ నాథూలాల్ జైన్ ఒక సవరణ ప్రతిపాదిస్తూ వివిధ సంస్థానాల కృషిని అభినందించాలని అందులో పేర్కొన్నాడు.

సర్దార్ ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ తీర్మానాన్ని సమర్థించి, కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాలు తమ శక్తికొలదీ ఈ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నవని వివరించి, సవరణ లన్నింటిని ప్రతిఘటించాడు.

శ్రీమతి సుచేతా కృపలానీ మాట్లాడుతూ, శరణార్థుల సమస్య ఎంతటి క్లిష్టతరమైనదో మిత్రరాజ్యసమితి రాలూకు లోకోద్ధరణసంఘ సభ్యులు ఇక్కడికి వచ్చినప్పుడు వివరించారని అన్నది

శరణార్థులకు కాంగ్రెసు ఎంతమాత్రం సహాయం చేయలేదనడం వాస్తవంకాదని వివరిస్తూ, శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కల్పించగలిగింది ప్రభుత్వమేనని, ఆ విషయంలో ప్రభుత్వోద్యోగులు జాగుచేయరాదని హెచ్చరిస్తూ తక్షణం శరణార్థులకు వసతి చేకూర్చకపోతే వారు వక్రమార్గానపడి ఇండియా శాంతిభద్రతలకు ప్రమాదం చేకూర్చగలరన్న వాదాన్ని శ్రీమతి సుచేతా కృపలానీ ఆమోదించింది.

సర్దార్ పటేల్ సమాధానం

"రాజకీయ లక్ష్యాలకు శరణార్థులను బలి ఈయవలదు"

చర్చకు ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ సమాధానమిస్తూ శరణార్థులను రాజకీయ ప్రయోజనాల సంసిద్ధికిగాని, ఇతర లక్ష్యాల సంసిద్ధికిగాని బలి ఇవ్వవలదని తీర్మాన ప్రాసంగికులను హెచ్చరించాడు అసంబద్ధప్రకటనలను చెయ్యటం వల్లగాని, ఆ దరణకు సాధ్యపడని సూచనలను చెయ్యడం వల్లగాని ఎట్టి ప్రయోజనం సముపార్జించకున్నాడు. శరణార్థుల కష్టదశమానవజాతి నొందకవా. రుసానుభూతిలేనివారు ప్రభుత్వంలోగాని, మెలువలగాని ఎవరూ లేరని విదు గ్రహించాలన్నాడు

శరణార్థులకు, వసతిని, ఇతర సౌకర్యాలను సమకూర్చడానికి మానవశక్తి ఎంతవరకు సాధ్యమో అంతకృషిచెయ్యబడుతున్నదని చెప్పి, సర్దార్‌జీ ఇంకా ఈ విధంగా అన్నాడు:

"ఇది బహుక్లిష్టమైన సమస్య, కష్టసాధ్యమైన సమస్య. ఈ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం ఎంతో యోచన చేస్తున్నది. తీర్మానాన్ని గురించి సంభాషించినవారిలో కొందరు ప్రభుత్వాన్ని పొగడారు కొందరు ప్రభుత్వాన్ని తెగడారు. మరికొందరు ప్రభుత్వాన్ని పొగడిన భాగాన్ని తీర్మానంనుంచి తొలగించమన్నారు. ఈ పొగడ్తలతో నాకు పనిలేదు. మొత్తంమీద పరిస్థితిని సమీక్షించడానికే మనం ఇక్కడ సమావేశమైనాయి. అవసరమైతే ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు. కాని శరణార్థుల సానుభూతిని సంపాదించుకోవడమే ఆ విమర్శకుల లక్ష్యమైతే ఆ విమర్శకులు శరణార్థులకు ఉపకృతికి బదులు అపకృతే చేస్తున్నారని చెప్పవచ్చు.

"ప్రపంచంలోని ఏదేశంకూడా ఎదుర్కొనటట్టి బ్రహ్మాండమైన సమస్యను ప్రభుత్వం ఎదుర్కొంటున్నది. ఎన్నో ప్రతిబంధకాలున్నప్పటికీ, అవకాశాలు పరిమితంగానే వున్నప్పటికీ, ప్రభుత్వం ఈ శరణార్థుల సమస్యను పరిష్కరిస్తున్నది.

పన్నులను హెచ్చించి, ఆ డబ్బుతో భవనాలు నిర్మించాలనిసూచించే సవరణలనుప్రతిపాదించడం ఆమోదించడం సులభమే కాని అంతమాత్రాన ఇళ్లు తయారైపోవు ఇళ్ళు కట్టాలంటే వస్తు సామగ్రులు అనేకం కావాలి. పనివారు కావాలి. వ్యవధి కావాలి. ఇది కేవలం మంత్రులు మాత్రమే పరిష్కరించదగు సమస్యకాదు. ఇది జాతీయ సమస్య. దీనిని పరిష్కరించాలంటే, ప్రజలు సమష్టిగా యత్నించాలి. శరణార్థుల పునఃప్రతిష్ఠాపన మాటలతో తీరే సమస్యకాదు నిర్మాణాత్మక కృషి అవసరమైన సమస్య ఈ సమస్యా పరిష్కారానికి మార్గాలను సూచించేటప్పుడు బాగా యోచించుకుని మరి మాట్లాడాలి. శ్రీ చోయిత్‌రాం గిద్వానీ ఈ సందర్భంలో విన్న నేడు కూడా చేసిన ప్రసంగం నాకు చాలా కష్టంకలిగించింది. సింధునుంచి లక్షలకొలగా శరణార్థులువచ్చి ఎన్నో కడగండ్లననుభవించారని ఆయన పడుతున్న ఆవేదనను నేను గ్రహించకపోలేదుకాని ఆ తర్వాత ఆయన కొందరపాటున యుక్తాయుక్త విచక్షణ లేకుండా చేసిన ప్రకటనలను మటుకు నేను హర్షించలేను. అట్టి ప్రకటనలు శరణార్థులకు ఏ విధంగాను తోడ్పడజాలవు

"ప్రప్రథమ భారతీయ గవర్నర్-జనరల్‌గా శ్రీ రాజగోపాలాచారిగారు పదవిని స్వీకరించిన వెంటనే శ్రీ గిద్వానీ ఆయనకు నిందాపూర్వకంగా ఒక లేఖ వ్రాస్తూ, ఈ ఉద్యోగం స్వీకరించవలసిన పని ఏమనీ, అవసరమేమనీ ఇలాగే ఏవేవో ప్రశ్నలు వేశాడు. ఇది సచ్చర్యకాదా ఇటువంటి వ్రాతలు, మాటలు వ్యక్తుల అస్వస్థ మనః ప్రవృత్తినే చాటగలవు.

"నిరాశ్రయులైన ముస్లిముల సంగతిని పేర్కొనవలసిందని మిస్టర్ అబ్దుల్ ఘనీ ప్రతిపాదిస్తున్నాడు. ఈ తీర్మానంలో ముస్లిం అనిగాని హిందువు అనిగాని ప్రత్యేకించి పేర్కొనడానికి అవకాశ మెక్కడవుంది? మిస్టర్ ఘనీ వైఖరిని కూడా నేను హర్షించలేకపోతున్నాను. ఆయన జాతీయవాది అయినప్పటికీ, మతవర్గాల దృష్టిలోనే ఈ సమస్యను యోచించడం దురదృష్టమనకతీరదు.

"శరణార్థుల పునఃప్రతిష్ఠాపనలో ప్రభుత్వానికి తోడ్పడవలసినదనీ, దురదృష్టవంతులైన శరణార్థులను పెడదారిని పెట్టవలదనీ నేను కోరుతున్నాను. అశాంతి రేగగలదనీ, అల్లరులు జరగగలవనీ, లేనిపోని ప్రకటనలుచేసి ప్రయోజనం లేదనీ నేను హెచ్చరిస్తున్నాను ఈ సమస్యను శాంతియుతమైన పరిస్థితులలోనే పరిష్కరించవలసివున్నాం.

తూర్పు బెంగాల్‌నుంచి హిందువుల వలస

"తూర్పు బెంగాల్‌లో సుమారు కోటిన్నర మంది హిందువులున్నారు. వీరి పరిస్థితి బహు శోచనీయంగా వున్నది. వీరంతా ఇండియాకు వలస వస్తే, ఇండియా ప్రభుత్వం అనేక తీవ్ర సమస్యలను ఎదుర్కొనవలసివుంటుంది. పాకిస్థాన్‌తో ఒడంబడిక చేసుకోవడం ప్రసక్తి ఏదీ ఈ విషయంలో ఉదయించబోదు ఈ విషయాన్ని పాకిస్థాన్ ప్రభుత్వానికి ఇదివరకే స్పష్టీకరించాము.

తూర్పు బెంగాల్ నుంచి ఇండియాకు వచ్చేవారంతా తిరిగి అక్కడకు వెళ్ళవలసిందే. పాకిస్థాన్ ప్రభుత్వం వారికి తగిన ఏర్పాట్లుచెయ్యవలసిందే. వీరికి ఎట్టి ప్రమాదం సంభవించబోదని పాకిస్థాన్ ప్రభుత్వం హామీ నివ్వడంకూడా అవసరం. అక్కడి పరిస్థితులు దుర్భరమై హిందువులు ఇండియాకు తిరిగివస్తే, వారి పునఃప్రతిష్ఠాపనకు తగిన సౌకర్యాలను, వసతిని చూపవలసిన బాధ్యత తనదే అని కూడా పాకిస్థాన్ ప్రభుత్వానికి ఇదివరకే ఒకసారి తెలియజేశాను. పాకిస్థాన్‌పై మాకు ఎట్టి ఆక్రమణోద్దేశం ఏదీలేదు. ఉభయ డొమినియనులు తమ వివాదాలను సామరస్యపూర్వకంగా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని నేను నమ్ముతున్నాను. ఈ సమస్యల పరిష్కారవిధానాల ద్వారాకూడా పరిష్కరించుకోవచ్చు. మరే విధానాలద్వారానైనా పరిష్కరించుకోవాలని పాకిస్థాన్ అభిలషిస్తే, ఆ విధానాన్ని మాకు తెలియజేయాలి

"ఈ సందర్భంలో నేను ఏమి చెప్పినప్పటికీ శరణార్థుల శ్రేయస్సుకోసం కూడా ఈ శరణార్థి సమస్యా పరిష్కారానికి పాకిస్థాన్ నిర్దిష్టమైన చర్యలను గైకొనడం అవసరం. ఈ సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కానిపక్షంలో, ఇండియా ప్రభుత్వం నిస్సహాయమైపోయినట్లు చూస్తూ ఊరుకోదు"

గ్రామీణుల పునఃప్రతిష్ఠాపన

శరణార్థులకోసం తీసుకొంటున్న చర్యలను సంగ్రహంగా సూచిస్తూ, శరణార్థిసమస్యల పరిష్కారం విషయంలో తాను, పండిట్ నెహ్రూ, శ్రీ మెహర్‌చంద్ ఖన్నా సభ్యులుగా వున్న ఉపసంఘం సూచనలను ప్రభుత్వం ఆమోదించిందన్నాడు.

విషయనిర్ణయ సభలో చెయ్యకూడని ఉపన్యాసాలకు పెక్కుమంది పూనుకోవడం తనకు సంతాపాన్ని కలిగించిందన్నాడు. పల్లెలలోను, గ్రామాలలోను జీవిస్తూవచ్చిన కార్మిక, కర్షక శరణార్థులకు వసతి, ఉపాధి సౌకర్యాలు ఏనాడో కల్పించబడినవనీ, పట్టణాలలోను, నగరాలలోను నివసించడానికి అలవాటుపడిన శరణార్థుల సమస్యే ఇంకా తీరలేదనీ ఆయన అన్నాడు.

సర్దార్‌జీ ఇంకా ఈ విధంగా అన్నాడు:

శరణార్థి సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించేటంతవరకు ప్రభుత్వం విశ్రమించరాదు. ప్రభుత్వం ఈ సందర్భంలో వైఫల్యం పొందిందనే కనుక విమర్శకులు భావిస్తే, అది ఇంకా ఎందుకు అధికారంలోవుంది? విభజనకు పిమ్మట ఉత్పన్నమైన అనేక సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం అతి జయప్రదంగా పరిష్కరించింది. పరిష్కరించవలసినవి ఇంకా ఎన్నోవున్నాయి. వాటినికూడా క్రమంగా పరిష్కరిస్తున్నాము.

"దేశంలోని సమస్త వర్గాలవారి సహకారంతోగాని కొన్ని సమస్యలు పరిష్కారంకావు ప్రభుత్వంనుంచి శరణార్థులకు సహాయం అందలేదని విమర్శకులు అనవచ్చు కాని శరణార్థులను రెచ్చగొట్టడానికి దోహదమిచ్చే ప్రకటనలను వేటిని చెయ్యరాదు.

"శరణార్థుల నాయకులు సహకరించక పోవడంవల్ల శరణార్థి నాయకులు విభ్రాంతులౌతున్నారు. ఈ విముఖ వైఖరి ఫలితంగా అవిరలపెట్టిన సహాయక కార్యక్రమం సక్రమంగా కొనసాగడం లేదు. ఈ వైఖరిని మార్చుకోవలసిందిగా శరణార్థి నాయకులను కోరుతున్నాను."

శరణార్థులకోసం సంస్థానాలు సాగిస్తున్న కృషిని ప్రశంసించే సవరణతోసహా తీర్మానం ఆమోదించబడింది, ఇతర సవరణలు త్రోసివేయబడినవి.

గాంధీ జాతీయస్మారకనిధి తీర్మానం

గాంధీజాతీయస్మారకనిధిని గురించి శ్రీశంకరరావుదేవ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని విషయ నిర్ణయసభవారు ఆమోదించారు.

ఈ తీర్మానాన్ని ఆచార్య జుగల్‌కిశోర్ బలపరిచారు.

బాబారాఘవదాస్ ప్రసంగిస్తూ ఈ నిధికిప్రజలు స్వేచ్ఛగా విరాళాలు చెల్లించాలని సూచించాడు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఆమోదంపైనే జాతీయస్మారకనిధి ట్రస్ట్ ఏర్పడాలనిఆయన తెలిపినాడు.


శ్రీ మహావీర్‌సింగ్ ఒక సవరణను ప్రతిపాదిస్తూ గాంధిమహాత్ముని ఉపదేశాలను గురించి ప్రచారం నిమిత్తం విదేశాలకు కొన్ని ప్రచారక వర్గాలను పంపడానికి ఈ నిధిని వినియోగించాలని వాదించాడు.

భారతజాతి జనకుని హత్యచేసినందుకు ప్రాయశ్చిత్తంగా మనం గాంధీ జాతీయ నిధి సేకరణకు తీవ్రతరంగా కృషిచేయాలని ఆచార్య కృపలానీ విజ్ఞప్తి చేస్తూ ఇంకా ఇలా అన్నాడు:

"ఇండియాలో నూతన సాంఘిక వ్యవస్థ స్థాపనకు గాంధీజీ ఎల్లప్పుడు కృషిచేశాడు. ఈ సందర్భంలో విదేశ ప్రభుత్వాన్ని తొలగించడానికి ఆయన కృషిచేశాడు. గాంధీజీని హత్యచేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగా భారతజాతి గాంధి మహాత్ముని నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించడానికి పూనుకోవడం ఒక్కటే మార్గం ఏడాదిలో మనం ఒకటిన్నరకోటి రూపాయలు మాత్రమే వసూలుచేయగలిగామంటే అది మిక్కిలి శోచనీయం, ఈ పాటికి మనం దాదాపు 200 కోట్లు వసూలు చేసివుండవలసింది అనేక వేల మంది ప్రజలు విరాళాలివ్వడానికి సిద్ధంగా వున్నారు. కాని, వసూళ్ళనిమిత్తం వారిపద్దకు కాంగ్రెస్‌వాదులెవరూ వెళ్ళడంలేదు"

అంతట ఈ తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

డాక్టర్ శాంతి స్వరూప్ భట్నాగర్ గురువారం నాడు కిలకత్తాలో రసాయన వస్తువుల ఉత్పత్తిదారుల సభకు అధ్యక్షత వహిస్తూ, విజ్ఞానశాస్త్రానికి, పరిశ్రమలకు మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడవలసిన అవశ్యకతను గురించి నొక్కి చెప్పాడు.



జయపూర్‌లో డిశెంబర్ 15 వ తేదీని రజత రథంపై ఊరేగుతున్న నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యాగారు

దక్షిణ ఆఫ్రికా భారతీయులు

వర్కింగ్ కమిటీ తీర్మానానికి విషయ నిర్ణయసభ ఆమోదం

ఇండొనేసియాకు జోహార్లు

గాంధీనగర్, డిశెంబర్ 17—

దక్షిణ ఆఫ్రికా భారతీయ సమస్యను గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తయారుచేసిన తీర్మానాన్ని నేడు జరిగిన కాంగ్రెస్ విషయ నిర్ణయ సమావేశంలో శ్రీ ఆచార్య శంకరరావ్ దేవ్ ప్రతిపాదించాడు. కొద్దిసేపు చర్చ జరిగిన మీదట ఈ తీర్మానం ఆమోదించబడింది. ఈ వార్తను సంగ్రహంగా "ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ తీర్మానంమీద చర్చ ప్రారంభమైనప్పుడు శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా ఒక సవరణను ప్రతిపాదించాడు. దక్షిణఆఫ్రికా భారతీయులకు పౌరస్వత్వాలు సిద్ధించేవరకు, జాతీయ విద్వేషపూరిత చర్యలకు స్వస్తి జరిగేవరకు కాంగ్రెస్ తృప్తి పడదన్న వాక్యాన్నికూడా చేర్చాలని కోరాడు దక్షిణాఫ్రికా భారతీయుల కష్టాల నివారణకు తాము ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో వున్నామని అంటూ ఇండియా ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని మార్చుకొని, దక్షిణాఫ్రికా భారతీయులకు పౌర స్వత్వాలను చేకూర్చడానికి తీవ్రంగా కృషి చేయాలని హెచ్చరికచేశాడు.

దక్షిణాఫ్రికా భారతీయులకు పూర్తిసహాయము చేయాలనే వాక్యాన్నిగూడా చేర్చాలని శ్రీ మటా ప్రసాద్ ఒక సవరణను ప్రతిపాదించాడు. తన సవరణను ఉపసంహరించుకొనరాదనె పట్టుదలతో తాను ప్లాట్‌ఫారము మీదికి వచ్చానని అంటూ, గాంధీజీ తన రాజకీయ జీవితాన్ని దక్షిణ ఆఫ్రికాలో ప్రారంభించాడన్న విషయాన్ని సభ్యులకు జ్ఞప్తి చేశాడు. అవసరమైతే దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంతో ఇండియా ప్రభుత్వం ఒక ఒడంబడిక చేసుకోవాలనికూడా అన్నాడు.

దక్షిణ ఆఫ్రికా భారతీయుల రక్షణకు ఢిల్లీ ప్రభుత్వం తీవ్రమైన చర్యలను తీసుకోవాలన్న వాక్యాన్ని ఆఖరు పేరాలో చేర్చాలని శ్రీ అలగిరి శాస్త్రి ఒక సవరణను ప్రతిపాదించాడు, దక్షిణ ఆఫ్రికా భారతీయులను గురించి తీర్మానాలు ఉపన్యాసాలు చేయడంకంటె కార్యరూపేణా కొంత సహాయం చేయడం అవసరం అని అన్నాడు.

ఇండియా అంతర్జాతీయ శాఖవారు మిత్రరాజ్య సమితిలో దక్షిణఆఫ్రికా సమస్య పరిష్కారానికి అమోఘంగా కృషిచేస్తున్నారని అంటూ ఈ సందర్భంలోనే శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు అభివందనాలు తెలియజేశాడు.

సేఠ్ గోవిందదాస్ వర్కింగ్‌కమిటీ తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడాడు. దక్షిణాఫ్రికాలోని పరిస్థితులు తెలియనివారు, ఇండియాప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారని అన్నాడు. దక్షిణఆఫ్రికాపై ఇండియాప్రభుత్వం అమలుపరచిన ఆర్థిక ఆంక్షలవలన దక్షిణాఫ్రికా ప్రభుత్వం చాలా నష్టపడిందని అంటూ మిత్రరాజ్యసమితిలో దక్షిణ ఆఫ్రికా సమస్యను ఇండియా ప్రతినిధులు ప్రపంచ రాజ్యాల దృష్టికి తీసుకొని వచ్చారని అన్నాడు, ఇంక దక్షిణాఫ్రికా భారతీయ సమస్యాపరిష్కారానికి ఇండియా ఇక యుద్ధం చేయవలసివుంటుందని అంటూ, దానికి తగిన జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు నేడు లేవని చెప్పాడు. దక్షిణాఫ్రికా భారతీయులు దక్షిణాఫ్రికా వాసులతో కలిసి మెలిసి జీవించడానికి ప్రయత్నించాలని హెచ్చరించాడు.

శ్రీ బాబూభాయ్ పటేల్‌కూడా తీర్మానాన్ని విమర్శిస్తూ, ఇండియా ప్రభుత్వం చాలా అసమర్థంగా వ్యవహరిస్తున్నదని చెప్పాడు.

తరువాత జరిగిన ఓటింగ్‌లో దక్షిణ ఆఫ్రికా సమస్యపై వర్కింగ్‌కమిటీచేసిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. సవరణలన్నీ త్రోసివేయబడినవి.

ఇండొనేసియా సమస్య

ఇండొనేసియా రిపబ్లిక్‌కు జోహార్లు అందజేస్తూ, కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ చేసిన తీర్మానాన్ని తరువాత శ్రీ శంకరరావ్‌దేవ్ చర్చకు ప్రతిపాదించాడు.

భారతీయులందరూ "డచ్ వస్తువుల బాయ్‌కాట్ ఉద్యమాన్ని ప్రారంభించాలని శ్రీ అన్సర్ హర్వానీ ప్రతిపాదించిన సవరణ ఓటింగ్‌లో వీగిపోయింది ద్వితీయ ప్రపంచ యుద్ధంలో చైనాకు మెడికల్ మిషన్ పంపిన కాంగ్రెస్ నేడు అధికారంలో వుండి గనక, ఇండొనేసియా ఎడ సహృదయాన్ని చూపించడమే గాకుండా, మన సైన్యాలను అక్కడకు పంపలేనిస్థితిలో కనీసం డచ్చి వస్తువులను ఇండియాలో బాయ్‌కాట్ చేయాలని అన్నాడు.

ఈ సవరణ ఈ తీర్మానంలో చర్చించవలసిన విషయం కాదని అధ్యక్షుడు చెప్పాడు. కాని ఓటింగ్‌లో సవరణ వీగి పోయింది. వర్కింగ్ కమిటీ తీర్మానం యథాతథంగా ఆమోదించబడింది.

మంత్రులతో సరాసరి ఉత్తర ప్రత్యుత్తరాలు

జరుపరాదని ప్రభుత్వోద్యోగులకు హెచ్చరిక

మద్రాస్, డిశెంబర్ 18—

కొన్ని విషయాలనుగురించి దర్యాప్తు జరపమనిగాని, నివేదికలు పంపమనిగాని మంత్రులు ఆదేశించినప్పుడు ప్రభుత్వోద్యోగులు ఆ శాఖల అధికారులద్వారా సెక్రటేరియెట్‌కు తమ నివేదికలను పంపాలని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది

వివిధశాఖల అధికారులు మంత్రులతో సరాసరి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపరాదని, సెక్రటేరియెట్‌కు సంబంధించినశాఖకు నివేదికలు మున్నగు వాటిని పంపాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 300
6 పేజీలు వెల :: ఒక అణా ::
మద్రాసు సోమవారం
20-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806646

నాయకులపై పుష్పవర్షం

గాంధీనగర్, డిశెంబర్ 18—

నేటి పుదయం కాంగ్రెస్ విషయ నిర్ణయ సభ జరుగుతూ వుండగా ఒక విమానం మంటపంపై దగ్గరగా వచ్చి ఎగురుతూ, భారత నాయకులపట్ల భక్తిపురస్సరంగా పుష్పవర్షం కురిపించింది. పిమ్మట, "జైహింద్" కరపత్రాలను వెదజల్లి వెళ్ళిపోయింది.

పండిట్ నెహ్రూ

జనవరి ఒకటవతేదీన అలహాబాద్ ఆగమనం

అలహాబాద్, డిశెంబర్ 18—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జనవరి ఒకటవతేదీన ఇక్కడికివచ్చి ...

జనవరి 2 వ తేదీన ...

పండిట్ నెహ్రూపై, నెహ్రూ మంత్రివర్గంపై విశ్వాస ప్రకటన

నిన్నటి సభలో సవరించబడిన వర్కింగ్‌కమిటీ తీర్మానం యథాపూర్వరూపంలో నేడు ఆమోదం

పటేల్, నెహ్రూ ప్రభృతుల విజ్ఞప్తిపై మిశ్రా సవరణ తిరిగి నిరాకరణ

ప్రత్యేక విషయ నిర్ణయసభలో ఉద్రిక్త పరిస్థితి

గాంధీనగర్, డిశెంబర్ 18—

కాంగ్రెస్ వాదుల "నడ్వవర్తన ప్రమాణాలను" నిర్దేశిస్తూ వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానానికి నిన్నటి విషయ నిర్ణయసభలో శ్రీ మహేశ్ దత్ మిశ్రా ప్రతిపాదించిన అనధికార సవరణ ఆమోదించబడడంవల్ల యేర్పడిన పరిస్థితిని పరిశీలించే నిమిత్తం తిరిగి నేటి పుదయం విషయనిర్ణయసభ జరిగింది. శ్రీ మిశ్రా సవరణతోపాటు నిన్న ఆమోదించబడిన తీర్మానం కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస ప్రకటనవలె వున్నదనీ, తాము హాజరుకాని సమయంలో విషయనిర్ణయసభ చేసిన ఆ తీర్మానాన్ని తగువిధంగా సవరించకపోయిన పక్షంలో తాను ప్రధాని పదవికి రాజీనామా చెయ్యగలనని పండిట్ నెహ్రూ ఈ సందర్భంలో హెచ్చరించారు.



డిశెంబర్ 18 వ తేదీన విషయనిర్ణయ వేదికపై పటేల్, నెహ్రూ, ఆజాద్, జయరాందాస్‌లు ఆసీనులై వున్నప్పటి దృశ్యం

"ఆర్. యస్. యస్. ను తిరిగి తలఎత్తనివ్వబోము:" నెహ్రూ ఉద్ఘాటన

జయపూర్ కాంగ్రెసు తొలి సభలో

ఇండో-పాకిస్థాన్ సామరస్యాభివృద్ధిపట్ల ఆశాభావం

గాంధీనగర్, డిశెంబర్ 18—

నేడిక్కడ ప్రారంభమైన కాంగ్రెస్ మహాసభలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెస్ లక్ష్య నిర్వచనతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, హింసా విధానాలపట్ల విశ్వాసంతో, మతవిద్వేషాలను వ్యాపింపజేస్తున్న రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని ప్రభుత్వం తిరిగి ఎన్నటికీ తలయెత్తనివ్వదని హెచ్చరించాడు.

ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల మంతనాలు సంతృప్తికరంగానే సాగిన వనీ, ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో పెక్కు వివాదాంశాలపై ఒడంబడిక కుదిరిందనీ కూడా పండిట్ నెహ్రూ ఈ సందర్భంలో ప్రకటించారు.

ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై డచ్‌వారి దండయాత్ర

11 నెలల యుద్ధ విరమణానంతరం తిరిగి సంకుల సమర ప్రారంభం

రిపబ్లికన్ ప్రాంతంలోని విధ్వంసక శక్తులను ఏరిపారవేయడానికి చర్య ప్రారంభమైనదని నెదర్లెండ్స్ రాయల్ కమిషనర్ ప్రకటన

లండన్, డిశెంబర్ 18—

ఇండొనీసియాలో రిపబ్లికన్‌లపై డచ్ సైనికదళాలు నిన్న పెద్ద ఎత్తున యుద్ధం ప్రారంభించినవి. ఈ వార్తను డచ్ ప్రభుత్వ వర్గాలవారు నిన్న రాత్రి ధ్రువపరిచారు.

ఇండొనీసియాలో ఇప్పటికి 11 మాసాలకుపైగా యుద్ధవిరమణ అమలులో వున్నది.

జావాలో కీలుబొమ్మ ప్రభుత్వం

ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపిస్తూ నెదర్లెండ్స్ రాణి ప్రకటన

హేగ్, డిశెంబర్ 18—

ఇండొనీసియాలో తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించవలసిందిగా నేడిక్కడ ఉత్తరువు చేసింది. ఈ ఉత్తరువు వెంటనే అమలులోనికి వస్తుంది.

రాణి ఉత్తరువు ప్రకారం ఇండొనీసియాలో ఒక ఫెడరల్ కౌన్సిల్‌ను, ప్రజాప్రతినిధుల సభను, ఒక మంత్రివర్గాన్ని స్థాపించవలసివున్నది. ఇంతవరకు ఇండొనీసియా విషయంలో డచ్ రాణికి, పార్లమెంటుకు గల సమస్తాధికారాలు ఇప్పుడు ఇండొనీసియన్ తాత్కాలిక ప్రభుత్వానికి ...

కాంగ్రెస్ సభలో "భ్రమప్రమాద ప్రహసనం"

గాంధీనగర్, డిశెంబర్ 18—

"ప్రస్తుతం మన వ్యవహారం భ్రమప్రమాద ప్రహసనంగా వుంది" అని అంటూ రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నేటి ఉదయం విషయ నిర్ణయసభ సమావేశం పూర్తికాగానే కాంగ్రెస్ మహాసభ కార్యక్రమంలో జరిగిన ...

... మధ్యాహ్నం రెండుగంటలకు సభ ప్రారంభమౌతుందని గుసగుసలు ... ఏమీ తెలియదు. ఆహ్వానసంఘంవారు ఇలాంటి మార్పులు చేయడానికి వీలేదు; ఉదయం సమావేశంలో ఒకటి రెండు తీర్మానాలు ఆమోదించవలసివుంది. అలాంటప్పుడు కార్యక్రమాన్ని మార్చినవారు ఎవరు?" అంటూ ఎంతో విసుగ్గా రాష్ట్రపతివంక చూశారు.

డాక్టర్ పట్టాభి:— ఈ మార్పును గురించి నాకు ఏమీ తెలియదే.

పండిట్ నెహ్రూ:— రాష్ట్రపతి నిర్ణయమే అంతిమ నిర్ణయంకాని ఆహ్వానసంఘ నిర్ణయంతో పనిలేదు. కనక మనమంతా కాంగ్రెస్ మహాసభ జరగవలసిన వేదిక దగ్గరకు వెళదాం పదండి.

ఇంతలో డాక్టర్ పట్టాభిగారు చమత్కారంగా ఈ క్రింది విధంగా అనడంతో ప్రతినిధులలో కొందరు గుసగుసలు ప్రారంభించారు:

"అనేకమంది ప్రతినిధులు జయపూర్‌లోని అనేక ప్రాంతాలు చూడ్డానికి వెళ్ళారు. చివరకు మా ఆవిడకూడా వెళ్ళింది. కనుక రెండు గంటల నుంచి సమావేశం ప్రారంభిద్దాం." (యు. పి. ఐ)

కరెన్ రాష్ట్రంలో కొత్త సంఘర్షణలు

రంగూన్, డిశెంబర్ 18—

కరెన్ విప్లవకారులకు బర్మీస్ ప్రభుత్వ సేనలకు ... రంగూన్‌కు ఈశాన్యంగా 230 మైళ్ళ దూరంలో కొత్త సంఘర్షణలు జరిగినవని తెలుస్తున్నది.

... నేడు ఒక ప్రకటన చేశారు.

... గాంధీజీ ప్రబోధించిన విధానాన్ని అనుసరించినప్పుడు మాత్రమే దేశానికి మనశ, సౌభాగ్యం కలుగుతవనీ, గాంధీజీ ఆదర్శాలు కేవలం ఆదర్శాలు మాత్రమేకాక, దేశం అవలంబించి తీరవలసిన నిర్దిష్టవిధానమనీ కూడా ఆయన అన్నారు.

కాంగ్రెస్ లక్ష్య నిర్వచన తీర్మానాన్ని, కొత్త రాజ్యాంగ విధానంపై రూపొందించబడిన తీర్మానాన్ని ఆమోదించినపిమ్మట మహాసభ రేపు పుదయం 9-30 గంటలకు వాయిదా వెయ్యబడింది.

దేశాభ్యుదయానికి ఏకైకమార్గం

కాంగ్రెస్ లక్ష్యనిర్వచన తీర్మానాన్ని పండిట్ నెహ్రూ ప్రతిపాదిస్తూ ఇలా ప్రసంగించారు.

"భారతజాతికి గాంధీమహాత్ముడు చూపించిన ఆదర్శాలను అంతర్భూతం చేసుకొంటున్న తీర్మానమిది. గాంధీజీ సూచించిన మార్గంవల్ల, అసహకారంనుంచి అనుభవంపొందే నేర్పు మనకు అలవడింది. విజయాలు సిద్ధించినప్పటికీ మనం ఎన్నడు గర్వోన్మత్తులంకాలేదు.

"స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశంలో ప్రళయం చెలరేగింది. దేశం రెండు ముక్కలుగా చీలిపోయింది. లక్షలాది ప్రజలకు నిలువనీడలేకపోయింది. ప్రజలు పున్మత్తులై పోయారు. పాకిస్థాన్ నాయకులు వ్యాపింపజేసిన మతవిద్వేషాలే దీనికి కారణం. పాకిస్థాన్ నాయకుల చర్యలవల్ల మనం క్రోధోద్రిక్తులమైనప్పటికీ గాంధీజీ మనకు సహనం బోధించారు. 40 సంవత్సరాలకుపైగా ఆయనచేసిన బోధనల ప్రకారమే మనం నడచుకొన్నాము. ... ఆయన దేశ శ్రేయస్సునే ... దేశాన్ని యెదుర్కొంటున్న సమస్యలను మనం ధైర్యంగా పరిష్కరించుకోవాలి. ...

(మిగతా 2 వ పేజీలో)

(మిగతా 2 వ పేజీలో)

నిజాంలో తాత్కాలిక ప్రభుత్వం

తక్షణం స్థాపించాలని స్టేట్ కాంగ్రెస్ మెమొరాండం

హైదరాబాద్, డిశెంబరు 18—

హైదరాబాదులో తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణం కావలసిన అవసరాన్ని వివరిస్తూ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం ఒక నివేదికను పండిట్ నెహ్రూ ఇక్కడకు వచ్చినప్పుడు అందజేస్తుందని తెలుస్తున్నది. డిశెంబరు 24 వ తేదీ మధ్యాహ్నం మూడుగంటలకు పండిట్ నెహ్రూ స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కూడా పాల్గొంటారట.

ఈ నివేదికలోనే స్టేట్ కాంగ్రెస్ ముందు కార్యక్రమాన్ని కూడా వివరిస్తారని, నిజాం సంస్థాన భవితవ్యాన్ని గురించి తమ అభిప్రాయాలు కూడా తెలియజేస్తారని స్వామీ రామానందతీర్థ నేడు యునైటెడ్ ప్రెస్ విలేఖరికి చెప్పారు. స్టేట్ కాంగ్రెస్‌లో విభేదాలను గురించి కాంగ్రెస్ అగ్ర నాయకులతో ఢిల్లీ, జయపూర్‌లలో సంప్రతింపులు జరిపిన మీదట స్వామీజీ నేడు ఇక్కడకు వచ్చారు. ఢిల్లీ సంప్రతింపులలో పాల్గొన్న స్టేట్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీ మాడపాటి రామచంద్రరావు, శ్రీ డి. జి. బిందూ, మరిముగ్గురు కార్యవర్గ సభ్యులు కూడా నేడు ఢిల్లీనుంచి వచ్చారు.

నెహ్రూ-నిజాం సమావేశం

డిశెంబరు 25 వ తేదీ ఉదయం తొమ్మిది 20 నిముషాలకు నిజాంనవాబు పండిట్ నెహ్రూను కలుసుకుంటారని తెలుస్తున్నది.

డిశెంబర్ 24 వ తేదీ మధ్యాహ్నానికి ఢిల్లీ ...

మేల్కోటే, శ్రీ మాడపాటి రామచంద్రరావు, శ్రీ దిగంబరరావ్, శ్రీ జి. బిందూగారలు నేడు ఇక్కడికి తిరిగివచ్చారు.

తాము ఢిల్లీకి వెళ్లినపని ఫలించిందని స్టేట్ కాంగ్రెస్‌కు ఎదురుతిరిగి, పోటీ సంస్థ స్థాపించినవారు ఆసంస్థను రద్దుచేసినమీదట తిరిగి స్టేట్ కాంగ్రెస్‌లో ఏ క్షణంలోనైనా చేరవచ్చునని డాక్టర్ మేల్కోటే యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నారు.

వ్యవసాయ ప్రదర్శన

హైదరాబాద్, డిసెంబర్, 18—

నిజాం ప్రభుత్వం వ్యవసాయశాఖ అధ్వర్యం క్రింద డిసెంబర్ 28 నుంచి 31 వరకు వ్యవసాయ ప్రదర్శన జరుగుతుంది.

డాక్టర్ సోకర్నో

నేడే ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, డిశెంబర్ 18—

ఇండొనీసియన్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో డిశెంబర్ 20 వ తేదీ సోమవారంనాడు ఢిల్లీ చేరుకున్నారని నేడిక్కడికి సమాచారం వచ్చింది. ఆయన వెంట ఇండొనీసియన్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి మిస్టర్ అగుస్ సలీమ్, విదేశాంగ శాఖకు చెందిన ప్రముఖ ఉద్యోగులుకూడా వున్నారట.

(యు. పి. ఐ.)

బటేవియాలో రిపబ్లికన్ ప్రతినిధుల అరెస్టు

లండన్, డిశెంబర్ 18—

ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ హాటాకు బటేవియాలో ప్రతినిధిగా వుంటున్న మిస్టర్ ధర్మసేటియవన్‌ను, మరికొందరు రిపబ్లికన్‌లను డచ్ అధికారులు అరెస్టు చేశారని వేడిక్కడ తెలుస్తున్నది.

సంఘసేవ: చెన్నపురి సభలో శ్రీమతి అమృతకౌర్ ఉద్బోధ

వేతనాలపై సేవకుల నియామకం అత్యవసరమని ఇండియా ప్రభుత్వం ఆరోగ్యశాఖామంత్రిణి హెచ్చరిక

మద్రాసు, డిశెంబర్ 18—

"సంఘసేవ విషయంలో చేయవలసిన పని విశేషంగా వున్నది. కాని, పని చేసేవారే కనిపించడం లేదు. చేసే గౌరవోద్యోగాలు స్వచ్ఛందంగా చేసే కృషి వారికి గల వ్యవధిమీద, వారికి గల అవకాశాలమీద ఆధారపడి వుంటుంది. కాని, సునిశ్చిత పద్ధతులలో సంఘసేవా కార్యక్రమం చురుకుగా అభివృద్ధి చెందాలంటే, ఇందుకు జీతబత్తెము లిచ్చి సంఘసేవకులను నియమించక తప్పదని శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ (ఇండియా ప్రభుత్వం ఆరోగ్యశాఖామంత్రిణి) నేటి సాయంకాలం అఖిలభారత సంఘసేవకుల ద్వితీయ సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ ఉద్ఘాటించారు.

శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ ఇంకా ఇలా అన్నారు: "ఇకమీద సంఘసేవ విషయంలో స్వచ్ఛందంగా పనిచేసేవారికి అవకాశం లేదనుకోకూడదు. వేతనం పుచ్చుకునే సంఘసేవకులు ...

"శిశు రక్షణకై తల్లిదండ్రులందరూ నెలకు ఒకటి రెండు రూపాయలు విరాళమివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పుడు పాఠశాలలలో పిల్లలకు అన్నం, పాలు సరఫరా చేయడానికి ...

అఖిలభారత సంఘసేవక సమావేశం

కార్యక్రమం వివరాలు

నిజాం సాంతసేన

విషయనిర్ణయసభలో పచ్చపాని అల్లరి

తెలంగాణాలో కమ్యూనిస్టు ప్రమాదం

ఢిల్లీనుంచి స్టేట్ కాంగ్రెస్ ప్రతినిధుల ఆగమనం

1 వ పేజీ తరువాయి

ఆర్. ఎస్. ఎస్.కు హెచ్చరిక

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ప్రారంభించిన సత్యాగ్రహోద్యమంగురించి ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:—

"ఇప్పటికి దేశంలో చాలా వున్మాదం కనబడుతున్నది. ఉత్తమ లక్ష్యసాధన నిమిత్తం మాత్రమే సత్యాగ్రహం సాధ్యమవుతుంది. లక్ష్యశుద్ధిలేకుండా ప్రారంభించబడి వుద్యమాన్ని సత్యాగ్రహమని వ్యవహరించజాలము. రాష్ట్రీయ స్వయంసేవకసంఘం రహస్యవిధానాలను అనుసరిస్తున్నది. వారి చర్యలు, వారి రహస్య పద్ధతులు నాకు విదితమే. వారినెన్నటికీ తిరిగి తలయెత్తనివ్వనని హెచ్చరిస్తున్నాను. హింసా విధానాలను విశ్వసించే ఏ సంస్థ ఈ దేశంలో తలయెత్తనివ్వనని విస్పష్టం చేస్తున్నాను. ఇటీవల మనలను యెదుర్కొన్న సమస్యలన్నిటికీ మతవిద్వేషాలే కారణమైనప్పుడు, అటి విద్వేషాలను వ్యాపింపజేసేవారిని మనం ఎలా వహిస్తాము.

"ఇండియా చాలా గొప్పదేశం. ఘనమైన ఆదర్శాలను ఆరాధిస్తున్న దేశం. అందువల్ల అది నిర్వర్తించవలసివున్న బాధ్యతలు కూడా అధికమే. దేశవైశాల్యాన్నిబట్టి కాదు. దాని ఘనతను నిర్ణయించేది. అది సాధించిన విజయాలను బట్టి దాని బలసంపదలను దాని ఘనతను నిర్ణయించవలసి వుంటుంది. భౌతికమైన సంపత్సమృద్ధి మాత్రమే కాక, ధర్మబలంకూడా దేశానికి విశేషంగా వుండాలి.

... ఎల సంతృప్తిని ప్రకటిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"ఇటీవల ఢిల్లీలో ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు జరిపిన సమావేశంలో పెక్కు వివాదాంశాలను పరిష్కరించుకోడానికి ఏర్పాట్లు నిర్ణయమయ్యాయి. వాతావరణం ఇప్పుడిప్పుడు కుదుటపడుతున్నది. మొన్నటి సమావేశంలో జరిగిన నిర్ణయాలు అమలుపరచబడగలవని ఆశిస్తున్నాను.

"ఇండియన్ యూనియన్ తనపై దండెత్తరాగలదని పాకిస్తాన్ వారు భీతిచెందడం అనవసరం. ఇండియాకు అట్టి వుద్దేశం ఎన్నడు లేదు. నేటి ప్రపంచపరిస్థితులలో యుద్ధాలవల్ల ఎట్టి ప్రయోజనం కలుగబోదు. గడచిన రెండు యుద్ధాలవల్లనైనా సాధించబడిందా? ఉభయులమూ అంగీకరించినందువల్లనే పాకిస్తాన్ సంస్థాపన జరిగింది. ఇండియన్ యూనియన్‌తో సమైక్యం కోరాలని పాకిస్తాన్ ఒకవేళ అర్థించినప్పటికీ నేను దానికి అంగీకరించజాలను. "మీరిలా కోరడం గొప్ప విషయం కాని, మనం తిరిగి సమైక్యం కాకుండా వుండడమే వుత్తమం" అని వారికి చెబుతాను. పాకిస్తాన్‌తో తిరిగి సమైక్యం కావడం ఇండియా ప్రయోజనాలకు హానికరం. ఇండియా, పాకిస్తాన్ ...

కాశ్మీర్ సమస్య

ఆర్థిక స్వాతంత్ర్యం

కొంత సావరస్యాలకై ఆజాద్ విజ్ఞాపన

తూర్పు బెంగాల్ హిందువుల పరిస్థితి

విదేశాంగ విధానంపై తీర్మానం

మహిళా మహాసభ

1 వ పేజీ తరువాయి

విషయనిర్ణయసభ

యిలా అన్నారు:

"మీరు ఒక చిన్నవర్గంవారికే దృష్టిలో వుంచుకుంటే, వారిపై అభిశంసన చేసినట్లే. ఇది మన కందరికీ వర్తించగలదంటే అభిశంసన కాజాలదు.

"రాష్ట్రకేంద్ర మంత్రివర్గాలంటే ఇష్టంలేని సభ్యులు కొందరున్నారు. వారు యీటిగా అట్టి తీర్మానాన్ని ప్రతిపాదించవచ్చు. అభిశంసన ప్రతిపాదన చెయ్యడానికి నాకు అభ్యంతరంలేదు. గాని, దానితో నిమిత్తంలేని ఈ తీర్మానంతో దానిని జత చెయ్యవలదంటాను."

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇంకా యిలా అన్నారు:

"సభవారు దీనిని అభిశంసన తీర్మానంగా వుద్దేశించక పోయినప్పటికీ దీని తాత్పర్యం అభిశంసనమే. ప్రధాన విధానానికి సంబంధించినంత వరకు సభవారు దీనికి ఆమోదించారు. ఇప్పుడు ఈ తీర్మానం వ్యక్తిగతమైన కారణాలద్వారా ప్రస్తుతం మంత్రివర్గాలలో సభ్యులుగా వున్నవారి నడవడికను విమర్శిస్తున్నదేమో చూడవలసివున్నది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను కూడా కాంగ్రెస్ సభ్యులే మంత్రివర్గాలను స్థాపించారు. మంత్రులంటే నచ్చనివారు కొందరు వున్నారని నాకు తెలుసు. అయితే, వారు మంత్రులుగా ప్రభుత్వమూలంగా వారు పొందుతున్న కష్టనష్టాలను గురించి స్పష్టం చేయవలసిన పద్ధతి ...

చెన్నపురిలో ఇద్దరి అరెస్టు

నవానగర్ జాంసాహెబ్

టెండర్ నోటీసు

ప్రకటన

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

ఫ్రెంచి ఇండియా, మలయా, నేపాల్ భారతీయ సమస్యలు

నూతన రాష్ట్రపతితో ప్రతినిధుల సంప్రతింపులు

గాంధీనగర్, డిశెంబర్ 17—

ఫ్రెంచి ఇండియా, మలయా, నేపాల్‌లనుంచి జయపూర్ కాంగ్రెస్ మహాసభకు వచ్చిన ప్రతినిధులు నేటిసాయంకాలం నూతనరాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్య పంతులుగారిని ఆయన బసలో కలుసుకొని ఫ్రెంచి ఇండియా, మలయా, నేపాల్ దేశాలలో భారతీయులను ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలను గురించి తెలియజేశారు.

ఈ సందర్భంలో డాక్టర్ ఎన్. వి. రాజకుమార్ (అలిండియా కాంగ్రెస్ కమిటీ విదేశాంగశాఖ కార్యదర్శి) ఈ ప్రతినిధులను డాక్టర్ పట్టాభిగారికి పరిచయం చేశారు.

మలయా ప్రతినిధులు డాక్టర్ పట్టాభిగారిని మలయాకు ఆహ్వానించినట్లు, వీలువడినప్పుడు మలయా రావడానికి ఆయన అంగీకరించినట్లు తెలుస్తున్నది.

(4 వ కాలం తరువాయి)

శంగకరమని సిరియా నూతన ప్రధాని ఖలెద్ ఎల్ ఆజెమ్ విమర్శించాడు.

ట్రాన్స్‌జోర్డాన్‌కు బ్రిటన్ అప్పు యివ్వడంలేదట

ఇజ్రాయల్, ట్రాన్స్‌జోర్డాన్ సంభాషణలు

నిజమని నమ్మడానికి మరొక నిదర్శనం

ఫ్రాన్సులో ప్రతిష్టంభన

హార్షల్ చాంగ్ కీలక నగరాలకు ప్రమాదం

క్వాయింగ్‌టూంగ్ రాజధాని నాన్‌కింగ్‌కు క్షణక్షణం గండం

పీపింగ్ ప్రజానీకానికి విమానాలద్వారా సాధనసామగ్రి సరఫరాకు ప్రభుత్వ యత్నం

నాన్‌కింగ్, డిశెంబర్ 18—

కమ్యూనిస్టుదళాలు పీపింగ్ నగరానికి మూడు మైళ్లలో ముట్టడులు జరుపుతూవుండగా, నగరంలోకి పెదపెట్టున విమానాలద్వారా సాధనసామగ్రులను పంపడం గురించి నేడు చాంగ్ కై-షేక్ సన్నాహం చేశారు.

పీపింగ్, నాన్‌కింగ్, టిన్‌సిన్ నగరాలు మూడింటికీ కమ్యూనిస్టులవల్ల ప్రమాదం గంటగంటకు తీవ్రతరమవుతున్నది.

కమ్యూనిస్టుదళాలు కాలుస్తున్న ఫిరంగిగుళ్ళు పీపింగ్ పశ్చిమ శివారులలో పచ్చిపడి నాశంఖించాయి.

చాంగ్ కై-షేక్ తన ప్రధాన సేనానులతో సంప్రతించి, టిన్‌సిన్ సమీపాన విషమస్థితిలోపడ్డ తంతురేవు రక్షణకై బలీయమైన నౌకాదళాన్ని పంపడానికి నిర్ణయించాడు.

చాంగ్ కై-షేక్ దళాలు తీవ్రంగా యెదురుముట్టడి జరిపి పీపింగ్ దక్షిణనగల నన్యువాన్ విమానా(శ్రయాన్ని తిరిగి పశపరచుకున్నాయని తెలుస్తున్నది.

ప్రయత్నిస్తున్న డాక్టర్ సన్ ఫో. వెరుద్యంగల వర్గాలవారి సహకారాన్ని ఇంతవరకు పొందలేకపోయాడని ఒక విశ్వసనీయవర్గం ద్వారా తెలుస్తున్నది.

క్వ్యామింగ్‌టాంగ్‌లోని లిబరల్ వర్గాలవారికి తీవ్రవాదులకు సన్ ఫో సమాధానం కుదుర్చలేకపోతున్నాడని తెలుస్తున్నది.

అమెరికాకు "టైమ్సు" హెచ్చరిక

టిన్‌సిన్ సమీపంలో ఫిరంగుల మోత

ట్రాన్స్‌జోర్డాన్‌కు బ్రిటన్ అప్పు?

అరబ్ పాలస్తీనాలో పరిపాలనా నిర్వహణకు యివ్వగలదట

తన చర్యపై విశదీకరణకై ఈజిప్టుకు ట్రాన్స్‌జోర్డాన్ రాయబారం

అమ్మాన్, డిశెంబర్ 18—

పాలస్తీనాలోని అరబ్ ప్రాంతాల పరిపాలనా నిర్వహణకై ట్రాన్స్‌జోర్డాన్‌కు బ్రిటన్ కోటి పౌనులను అప్పు యివ్వవచ్చునని నేటి రాత్రి ఇక్కడ తెలియవచ్చింది.

పాలస్తీనాలోని అరబ్ ప్రాంతాలను తను కల్పుకోవాలని ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వం గత వారం ఆమోదించింది.

ట్రాన్స్‌జోర్డాన్ ఆర్థిక శాఖామంత్రి సులేమాన్ టేసుక్కార్ ఈ మధ్య లండన్‌లో రెండు వారాలు వున్నప్పుడు ఈ అప్పు గురించి ఒడంబడిక జరిగినట్లు నమ్మబడుతున్నది.

అరబ్ లీగ్ నిర్ణయానికి సిరియా మద్దతు

(మిగతా 1 వ కాలంలో)

నౌషిరా ప్రాంతంలో శత్రుచర్యలు

మన సైనిక స్థావరాలపై పాకిస్థాన్ శతఘ్నుల అగ్నివర్షం

న్యూఢిల్లీ, డిశెంబర్ 17—

నౌషిరా ప్రాంతంలోని భారత సైనిక స్థావరాలపై డిశెంబర్ 15వతేదీ అర్థరాత్రినుంచి విస్తృతి రోటల్లా శత్రుసైన్యాలు ఫిరంగిగుళ్లు పేల్చినవని కాశ్మీర్ యుద్ధగతిని వివరిస్తూ ఇండియా రక్షణశాఖ నేడు చేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

శత్రుసైన్యాలు వేయికిపైగా ఫిరంగిగుళ్ళను (25 పౌనులు బరువు కలవి) పేల్చినవట. బెరీకట్టన్ ప్రాంతంలోని మన సైనిక స్థావరాలపై కూడా ఫిరంగులు పేల్చబడినవట. నిన్న పునటం సథాబాద్‌కు ఆగ్నేయంగా వున్న ఒక ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న మన సేనలు నూరుమంది సైనికుల గల శత్రుదళాన్ని అడ్డగించి తరిమివేసినవి.

పదాబాద్ ప్రాంతంలో ఇటీవల శత్రుచర్యలు ఎక్కువైనవి. డిశెంబర్ 14 వ తేదీరాత్రి గస్తీ పర్యవేక్షణ చేస్తున్న రాయల్ భారత వైమానిక దళాలు శత్రుశకటాలను చూచినవి. ఈ సందర్భంలోనే మన వైమానిక దళంవారు శత్రు సేనలకు చెందిన విమాన విధ్వంసక శతఘ్నులను ఎదుర్కొన్నవి.

శత్రువులచే "టాంకు"ల ప్రయోగం

కాశ్మీర్ విభజనకు కొత్త ప్రతిపాదనలు?

మద్రాసు, డిశెంబర్ 18—

మద్రాసు గవర్నర్ శ్రీ కృష్ణకుమారసింహజీ (భావనగర్ మహారాజా) సతీసమేతంగా నేటి వుదయం విశాఖపటం నుంచి చెన్నపురి తిరిగి వచ్చారు. కలకత్తా మెయిల్‌కు తగిలించిన స్పెషల్ సెలూన్‌లో వీరు ప్రయాణం చేశారు.

కాశ్మీర్: ప్లెబిసైట్ ప్రతిపాదనలో విభజనకు షరతు కలదా?

కొత్త ప్రణాళికను గురించి కమిషన్ సభ్యులతో మంత్రి గోపాలస్వామి అయ్యంగార్ సమాలోచనలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిశెంబర్ 18—

మిత్రరాజ్యసమితి కాశ్మీర్ కమిషన్ సభ్యుడు డాక్టర్ లోజానో ఇండియా ప్రభుత్వ మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారిని రేపు సాయంత్రం అయిదుగంటలకు కలుసుకోగలరని తెలుస్తున్నది ప్రస్తుతం ఢిల్లీలోవున్న ప్రభుత్వ మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారొక్కరే.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, డాక్టర్ లోజానోను సాయంత్రం టీకి తన ఇంటికి రావలసిందని ఆహ్వానించారు. పారిస్‌నుంచి తిరిగి వచ్చిన తరువాత డాక్టర్ లోజానో ఇండియా ప్రభుత్వ మంత్రులతో సంభాషించడం ఇదే మొదటిసారి.

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ ఉత్తరువులను అమలు జరపడం. శత్రుత్వ విరమణ ప్రతిపాదన. ప్లెబిసైట్ జరపడానికి సంస్థానంలో ఏర్పడదగు ప్రభుత్వ వివరాలు. జమ్ము కాశ్మీర్‌లనుంచి సేనల ఉపసంహరణ. వగైరా మిత్రరాజ్యసమితి...

పరస్పర సామరస్యం ఏర్పడగలదని సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ విశ్వసిస్తున్నట్లు తెలుస్తున్నది. ఢిల్లీ, కరాచీ ప్రభుత్వాలు రెండుకూడా ఈ కొత్త ప్రతిపాదనలను అంగీకరించగలవని కరాచీలో వచ్చే నెలలో సమావేశం కాగల రెండు దొమినియనుల ప్రతినిధుల సమావేశంలో వివరాలు నిర్ణయించబడగలవని సర్ గిరిజాశంకర్ విశ్వసిస్తున్నట్లు తెలుస్తున్నది.

తమ ప్లెబిసైట్ ప్రణాళికలో కాశ్మీర్ విభజన సూచించబడినందుకు ఉభయ రాజ్యాలలో ప్రజల అభిప్రాయాలు ఎలావున్నవో సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖానుకు, సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌కు చక్కగా తెలుసునని విజ్ఞులు భావిస్తున్నారు.

ఢిల్లీకి అబ్దుల్లా పయనం

గాంధీనగర్, డిశెంబర్ 18—

జమ్మూ కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖవారితో సంప్రతింపులు జరపడంకోసం, నేడు జయపూర్‌నుంచి...

కాశ్మీర్ కమిషన్ సభ్యుడు ఆల్ఫ్రెడో లోజానో

న్యూఢిల్లీ ఆగమనం

ఆస్ట్రియా శాంతిసంధి

చర్చల పునఃప్రారంభానికి రష్యా అభ్యంతరం లేదట

గాంధీనగర్, డిశెంబర్ 18—

డిశెంబర్ 26 వ తేదీ సాయంత్రం 3 గంటలకు కాన్‌స్టిట్యూషన్ హౌస్‌లో రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసుపార్టీ సమావేశం ప్రారంభం కాగలదని, రాజ్యాంగం ముసాయిదాపై చర్చలు జరుగగలవని ప్రకటించబడింది.

ఆఫ్రికన్ ఆదివాసుల స్వాతంత్ర్య సమరం: శ్వేతజాతుల బహిష్కరణ

బ్లూమ్‌ఫాన్‌టీన్, డిశెంబర్ 18—

నిన్న రాత్రితో ఇక్కడ పరిసమాప్తమైన ఆఫ్రికా వర్ణజాతుల జాతీయ కాంగ్రెస్, అఖిల ఆఫ్రికా వర్ణజాతుల మహాసభల సంయుక్త సమావేశంలో ప్రతి ప్రతినిధికూడా దక్షిణాఫ్రికాలోని నాన్-యూరోపియన్‌లు "ఎట్టిపరిస్థితులలోనుకూడా యూరోపియన్ జాతి పౌరులతో సహకరించబోర"ని ఉద్ఘాటించారు.

ఆఫ్రికన్ జాతులవారు పార్లమెంటులో శ్వేతజాతులకు చెందినవారు తమకు ప్రాతినిధ్యం వహించడానికి ఎన్నడూ సమ్మతించబోరని, ఆదివాసులకు ప్రతినిధులనునియమించే సంఘాలగాని, చట్టరీత్యా ఎట్టి అధికారాలను ఇవ్వకుండా ఆదివాసుల ప్రతినిధులతో నియమించబడే సంఘాలుగాని కావాలని తామెన్నడూ వాంచించడం లేదని ప్రతినిధులు స్పష్టంగావించారు.

శ్వేతజాతులు అవలంబిస్తున్న వర్ణవిచక్షణాది విధానాలను సమైక్యతతో సమర్థంగా ఎదిరించగలగడానికిగల అవకాశాలను గురించి చర్చించే నిమిత్తం ఈ సంయుక్త సమావేశం ఏర్పాటు చేయబడింది.

బెర్లిన్‌లో బ్రిటిష్ సైనికుల విడుదల

రష్యనులచే బుధవారంనాడు అరెస్టుచెయ్యబడ్డవారు

బెర్లిన్, డిశెంబర్ 17—

బెర్లిన్ బ్రిటిష్, రష్యన్ మండలాల సరిహద్దులలో బుధవారంనాడు రష్యన్, బ్రిటిష్ సైనికులు...


బెర్లిన్ ప్రతిష్టంభన సమస్య


భద్రతాసంఘ సమావేశం సంభవమట

జాపనీస్ ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ

ప్రణాళికను అమలుజరపడానికి మెకార్థర్‌కు ఉత్తరువు

వాషింగ్టన్, డిశెంబర్ 17—





శరణార్థుల సముద్ధరణ

గాంధినగర్ సభలో ఢిల్లీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శ

శ్రీ పురుషోత్తందాస్ టాండన్ అధ్యక్షతన

గాంధినగర్, డిశెంబర్ 18 —

ఇండియన్ యూనియన్ శరణార్థుల ప్రతినిధుల సమావేశం శ్రీ పురుషోత్తందాస్ అధ్యక్షతన నేడు గాంధీనగర్‌లో జరిగింది. శరణార్థుల సముద్ధరణ కార్యక్రమం త్వరగా అమలుజరగాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం శరణార్థుల సముద్ధరణశాఖా మంత్రిని తీవ్రంగా విమర్శిస్తూ, అనేకమంది శరణార్థుల ప్రతినిధులు ఈ సమావేశంలో ఉపన్యసించారు.

శరణార్థులపట్ల సహృద్భావంగా ప్రభుత్వం-ప్రజలు వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ తమ శక్తికొలది సహాయంచేయాలని శ్రీ పురుషోత్తందాస్ టాండన్ అధ్యక్షోపన్యాసంలో విజ్ఞప్తిచేశాడు.

శరణార్థుల సముద్ధరణ కార్యక్రమ నిర్వహణకు కేంద్ర మంత్రివర్గం ఒక ఉపసంఘాన్ని నియమించినందుకు తన సంతోషాన్ని వెల్లడించాడు. 1947 ఆగస్టు 15 వ తేదీన ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించినా, భారత విభజన వలన దాదాపు 75 లక్షలమంది ప్రజలు అనేక బాధలకు లోనుకావలసివచ్చిందని అన్నాడు కనక, శరణార్థులకు ప్రజలు సహాయంచేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలలో అండగా నిలబడాలని కూడా బాబూ టాండన్ తన ఉపన్యాసంలో విజ్ఞప్తి చేశాడు.

శరణార్థులకు రేషన్ హెచ్చింపు

న్యూఢిల్లీ, డిశెంబర్ 18 —

శరణార్థుల శిబిరాలలో అదనపు రేషన్లు సప్లయి చేయడానికి ఇండియా ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. శరణార్థులకు రేషన్ హెచ్చించడంవలన ఇండియా ప్రభుత్వానికి రోజుకు లక్షన్నర రూపాయలు లేదా సంవత్సరం మొత్తంమీద అయిదు కోట్ల నలభై లక్షల రూపాయల వ్యయం అవుతుందని అంచనావేశారు. శరణార్థులకు పుష్టికరమైన ఆహారం ఇవ్వాలని డాక్టర్లు సలహా ఇచ్చారట.

"ప్రజా సంక్షేమానికే ఇండియా-పాకిస్తాన్ ప్రభుత్వాలు కృషిచేయాలి"

కాశ్మీర్ సమస్య విషయమై పాకిస్థాన్ గవర్నర్-జనరల్ ఉద్ఘాటన

కరాచీ, డిశెంబర్ 18 —

ఖ్వాజా నజీముద్దీన్ (పాకిస్థాన్ గవర్నర్-జనరల్) నేడు పాకిస్థాన్ పార్లమెంటులో ప్రసంగిస్తూ ఇండియా-పాకిస్థాన్ ప్రభుత్వాలు వాటి సాధన సంపదలను నిరుపయోగమైన కలహాల విషయమై వ్యయపరచకుండా తమతమ ప్రజల సంక్షేమానికే వాటిని వినియోగించడం శ్రేయస్కరమని సూచించాడు. పాకిస్థాన్‌కు దృఢంగా పునాది ఏర్పడింది. గనుక, ఇక పాకిస్థాన్ నిర్మాణాన్ని చురుకుగా సాగించాలని ఆయన సభ్యులకు ఉద్బోధించాడు.

దేశ రక్షణ విషయంలో ప్రజలు పాకిస్థాన్ ప్రభుత్వానికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

కాశ్మీర్ సమస్యనుగురించి గవర్నర్-జనరల్ ప్రసంగిస్తూ, కాశ్మీర ప్రజలు తిరిగి స్వదేశానికి మరలివెళ్లి, వారిదేశం భవిష్యత్తునుగురించి నిర్ణయించుకోడానికి అనుకూలమైన పరిస్థితి త్వరలో ఏర్పరచబడుతున్నదని తెలిపినాడు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నాడు: "ఇండియా నాయకులు కొందరు తాము కాశ్మీర్ లోయలోని ప్రజలకు విముక్తి కలిగించినట్లు గొప్ప చెప్పుకుంటున్నారు. కాని, వాస్తవంగా ఇండియన్ యూనియన్ సేనలు కాశ్మీర్‌లో చొరబడుతున్న కొద్దీ, అక్కడి ప్రజాసమూహాలు పాకిస్థాన్ లోకో, ఆజాద్-కాశ్మీర్ ప్రాంతంలోకో తరలి వెళ్లిపోవలసి వస్తున్నది దీనినిబట్టి ఇలా ప్రజావిముక్తి కారకులమని చెప్పుకుంటున్న యూనియన్ నాయకులపై కాశ్మీర ప్రజల అభిమానం ఏవిధంగా వున్నదో ఊహించుకోవచ్చు." ఈ పరిస్థితిలో కలహాలకై మన సాధన సంపదలను వ్యర్థపరచడం కన్న, వాటిని ప్రజా సంక్షేమానికే మనం వెచ్చించడం సముచితమని నొక్కి చెబుతున్నాను."

హైదరాబాదులో సెక్యూరిటీ ఉద్యోగుల నియామకం

సికిందరాబాద్, డిశెంబర్ 18 —

హైదరాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సంస్థానమంతటికి రక్షణాధికారి (సెక్యూరిటీ ఆఫీసర్)గా నియమించబడ్డారు. జిల్లా పరిపాలనాధికారులు జిల్లా రక్షణాధికారులుగా నియమించబడ్డారు.

డిటెన్యూలను—తమ సత్ప్రవర్తనను గురించిన పత్రాలను హాజరుచేసిన మీదట—విడుదల చేయడానికి ఈ అధికారులకు అధికారం కలదు. లోగడ విడుదల చేయబడ్డ డిటెన్యూల నుంచి ఇలాటి పత్రాలను కోరవచ్చు అలా చేయనప్పుడు వారు శిక్షకు గురికాగలరు. ఈ అధికారుల ఆజ్ఞలను రద్దుచేసే అధికారం కోర్టులకు వుండదు.

న్యూఢిల్లీ, డిశెంబర్ 17 —

డాలర్ ప్రాంతాలకు, కరెన్సీ సౌలభ్యంలేని ఇతర ప్రాంతాలకు నాణ్యమైన గుడ్డను ఎట్టి నిర్బంధాలు లేకుండా ఎగుమతి చేయడానికి అనుమతి యివ్వవచ్చునని ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందని ఎగుమతుల చీఫ్ కంట్రోలర్ నేడు ఒక ప్రకటనచేశాడు. మిల్లు, చేనేత వస్త్రాల ఎగుమతులకుకూడా అనుమతి యివ్వబడుతుందట.

ఇండియాలోని విదేశ స్థావరాల భావి

కాంగ్రెస్ సౌహార్ద ప్రతినిధుల సమావేశంలో చర్చలు

గాంధీనగర్, డిశెంబర్ 18 —

ఇండియాలోని విదేశ స్థావరాలలోని ప్రజల సమస్యలన్నింటిని జయపూర్ కాంగ్రెసు మహాసభకు విదేశాలనుంచి వచ్చిన సౌహార్ద ప్రతినిధులందరు ఒక సమావేశంలో చర్చించారు.

గాంధీనగర్‌లో జరిగిన ఈ సమావేశానికి మిస్ మురియెల్ లిస్టర్ అధ్యక్షత వహించింది ఈ సమావేశానికి అమెరికానుంచి వచ్చిన మిస్టర్ బాయర్డ్ రస్టిన్, మిస్ యంగ్‌మన్, మలయానుంచి వచ్చిన సర్దార్ బుధసింగ్, ఫ్రెంచి చంద్రనాగూర్ నుంచి మిస్టర్ శచీన్ మోదక్ హాజరయ్యారు.

ప్రత్యేకాహ్వానంమీద రాజా మహేంద్రప్రతాప్ కూడా ఈ సభకు వచ్చారు.

ఇండియాలో విదేశ స్థావరాలన్నీ ఇండియన్ యూనియన్‌లో లీనంకావలెనని ఆయా ప్రాంతాలలో ఆందోళనచేస్తున్న సంస్థల కృషిని, విదేశాలలో నివసిస్తున్న భారతీయుల ఆర్థిక, రాజకీయ, సాంఘిక అభ్యుదయం కోసం ఆయా దేశాలలో పాటుపడుతున్న వర్గాల కృషిని సమన్వయపరచడం కోసం, ఇండియాలో ఒక సంస్థను స్థాపించడానికి ఈ సభలో నిశ్చయింపబడినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో మిస్ మురియెల్ లిస్టర్, మిస్టర్ రస్టిన్, సర్దార్ బుధసింగ్, శ్రీ ఆర్. ఎల్. పురుషోత్తం (పుదుచ్చేరి) సభ్యులుగా, శ్రీ శచీన్ మోదక్ కార్యదర్శిగా ఒక ఉపసంఘం నియమించబడింది. ఈ ప్రతినిధులందరు తిరిగి రేపు సమావేశం కానున్నారు.

ఇండియాలో విదేశ స్థావరాలనుగురించి కాంగ్రెసు విషయ నిర్ణయసభ ఆమోదించిన తీర్మానంపట్ల తన ఆమోదాన్ని తెలియపరుస్తూ, చంద్రనాగూర్ కాంగ్రెసుకర్మపరిషత్తు కార్యదర్శి జయపూర్ కాంగ్రెస్ మహాసభకు సౌహార్ద ప్రతినిధి శ్రీ శచీన్ మోదక్ నేడు ఒక ప్రకటనచేశాడు.

ఈ తీర్మానంలో పేర్కొనబడిన అంశాలకు తన హర్షాన్ని తెలియచేస్తూ, ఈ తీర్మానంలో సూచింపబడిన అంశాల ప్రాతిపదికగా ఆయా విదేశాల ప్రభుత్వాలతో రాయబారాలు సత్వరమే ప్రారంభించబడగలవనే ఆశాభావాన్ని శ్రీ శచీన్ మోదక్ ప్రకటించాడు. చంద్రనాగూర్, ఇండియాలో చేరిపోవడాన్ని గురించి, చంద్రనాగూర్ వ్యవహారాలను గురించి ప్రత్యేకంగా ఆలోచించవలసివున్నదని ఆయన తన ప్రకటనలో వివరించాడు.

గాంధీజీ హత్యాభియోగం:

కుట్ర జరిగిందని ప్రాసిక్యూషన్ రుజువు చేయలేకపోయిందని సావర్కార్ ప్లీడరు శ్రీ దాస్ వాదన

న్యూఢిల్లీ, డిశెంబర్ 18 —

గాంధీజీ హత్యాభియోగ విచారణలో ముద్దాయి వినాయక దామోదర్ సావర్కార్ తరఫున పాట్నా హైకోర్టు మాజీ-జడ్జి శ్రీ సి. ఆర్. దాస్ నేడు ఆర్గ్యుమెంట్సు చెప్పారు.

శ్రీ దాస్ తన వాదనలో కోర్టువారికి ఈ క్రింది విషయాన్ని ప్రథమంగా తెలియజేశాడు "(1) ప్రాసిక్యూషన్ చెప్పుతున్నట్లు గాంధీజీ హత్యకు కుట్ర జరిగిందా ; (2) కుట్ర నిజం అని రుజువు అయితే దీనిలో సావర్కార్‌కు పాలు వున్నదా ? ఈ రెండు ప్రశ్నలకు తాను తన వాదనలో సమాధానం చెప్పదలచానని అన్నాడు.

కుట్ర విషయాన్ని గురించి ప్రసంగిస్తూ శ్రీ దాస్ ఇలా అన్నాడు:

"గాంధీజీ హత్యకు కుట్ర జరిగిందని, దానికి కావలసిన ప్లాను జనవరి 20 వ తేదీన మెరీనా హోటలులోని 40 నెంబరుగదిలో నిర్ణయింపబడిందని ప్రాసిక్యూషన్‌వారు ఆరోపిస్తున్నారు జనవరి 20 వ తేదీనగాని, అంతకు పూర్వంగాని హత్యకు అసలు కుట్ర జరగలేదని. జనవరి 30 వ తేదీన జరిగిన హత్య కుట్ర ఫలితంకాదని ముద్దాయిల తరఫున డిఫెన్సు పెట్టారు కనక కుట్ర జరిగిందనే ఆరోపణకు తగినట్టు ప్రాసిక్యూషన్ సాక్ష్యం చెప్పించారా లేక ముద్దాయిల తరఫున పెటిన డిఫెన్సుకు అనుగుణంగా ప్రాసిక్యూషన్ సాక్ష్యంవుందా అన్న విషయాన్ని కోర్టువారు జాగ్రత్తగా పరిశీలించాలి."

"అప్రూవర్ చెప్పిన సాక్ష్యంప్రకారం గాంధీజీ హత్యకు జనవరి 20 వ తేదీన కుట్ర జరిగింది. అయిదుగురు ముద్దాయిలు రివాల్వరు, బాంబులు పుచ్చుకొని బయలుదేరారు బిర్లాభవనం దగ్గర అప్రూవర్ తోసహా ఏడుగురు సిద్ధంగా నిలబడ్డారు. హత్యకు కావలసినంత అవకాశం వుంది. కాని జరిగింది ఏమిటి? చిన్న బాంబు ప్రేలింది. ఒక గోడకు కొద్దిపాటి నష్టం జరిగింది."

"అయితే దృఢనిశ్చయులై వెళ్ళిన ఏడుగురు ముద్దాయిలు ఏమీచేయకుండా తిరిగి రావడానికి కారణం ఏమిటో ఎవరూ చెప్పడంలేదు. జనవరి 30 వ తేదీ నాటివలె 20 వ తేదీన బిర్లా భవనం దగ్గర పోలీసు బందోబస్తుకూడా లేదా కనక జరిగింది ఒకటి. ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పింది మరొకటి. ప్రాసిక్యూషన్ సాక్షులలో ఒక్కడు కూడా హత్యకు కుట్రజరిగిందని చెప్పలేదు. ఒకవేళ ఏదైనా కుట్రజరిగినా జనవరి 20 వ నాటికి అది అంతమైంది కారణంఏమంటే 20 వ తేదీన తనకు కోపంవచ్చి, ఆప్టేతో తగాదా పడ్డానని ఆప్టే తన సాక్ష్యంలో చెప్పారు. కనక జనవరి 20 వ తేదీ తరువాత హత్యకు రెండవ కుట్ర జరిగిందనడానికి ఆధారం ఏమీలేదు ఒకవేళ 20 వ తేదీన కుట్ర జరిగినా, అది ఎందువలన కొనసాగలేదు ?

"లండన్ ప్రభుపుల సభలో ఒకప్పుడు జరిగిన నిర్ణయాన్ని అలహాబాదు హైకోర్టు అంగీకరించింది. ఆ నిర్ణయంప్రకారం కేవలం అప్రూవరు సాక్ష్యాన్ని విన్న తరువాత జడ్జికి ఇంకా అనుమానాలువుంటే ముద్దాయిలను విడుదల చేయవలసిందే. అంతేకాదు ముద్దాయి తన నిర్దోషిత్వాన్ని రుజువుచేసుకోవలసిన అవసరం కూడా లేదు."

"కనక జనవరి 20 వ తేదీన కుట్ర జరిగివుంటే, ఆనాడు గాంధీజీ హత్య జరగకపోవడానికి కారణం ఏమిటో ప్రాసిక్యూషన్ చెప్పాలి. ప్రాసిక్యూషన్ వాదానికి తగినట్టు సాక్ష్యం చెప్పలేదు. కనక డిఫెన్సు వాదనకు అనుగుణంగా ప్రాసిక్యూషన్ సాక్ష్యం చెప్పిందనడం జరిగిందన్నమాట."

"అప్రూవర్ సాక్ష్యంలోని కొన్ని వివరాలను ఇతర సాక్షులు బలపరచాలి అలా జరగనప్పుడు అప్రూవర్ సాక్ష్యాన్ని కోర్టువారు అంగీకరించకూడదు హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ ప్రచారకులకు ఆయుధాలు సప్లయిచేసినట్టు అప్రూవర్ చెప్పిన సాక్ష్యం నిజమని అంగీకరించలేము ఎందువల్లనంటే బాడ్గే దగ్గర తీసుకున్న మందుగుండు, ఆహింసాప్రభోధకుడైన గాంధీజీ హత్యకు కాదు. హైదరాబాదు ఉద్యమానికే ఇవన్ని"

"హైదరాబాదు హిందువులకు ఆయుధాలు సప్లయిచేసేవాడినని బాడ్గే అంగీకరించాడు. ఆప్టే, దీక్షిత్ మహారాజ్, పట్వర్ధన్‌ల ద్వారా ప్రవీణచంద్ర సేథీయాకు రు. 1,000 విలువగల మందుగుండు అమ్మానని కూడా బాడ్గే తనసాక్ష్యంలో చెప్పారు. కనక బాడ్గేదగ్గర ఆప్టేకొన్న మందుగుండు "ఒకపాటకి" గాని, ఢిల్లీలో కుట్ర జరపడానికి మాత్రంకాదని అప్రూవర్ సాక్ష్యాన్నిబట్టి తెలుస్తున్నది. అంతే కాదు ఈ వ్యాపారంలో ఆప్టే ఒక "లింకు" గా సహాయం చేస్తున్నాడేగాని. అసలు వ్యక్తిగా వ్యవహరించలేదని కూడా అప్రూవర్ సాక్ష్యంలో వుంది. కనుక నిజాం ప్రజాపోరాటానికి ఆయుధాల సప్లయి జరపడానికి కుట్ర జరిగివుండవచ్చు కాని, ఆ కుట్ర విషయం ఈ కోర్టువారు విచారించవలసిన అవసరంలేదు "

"ఇంకా జనవరి 10 వ తేదీన తనకు కొన్ని బాంబులు, గన్‌కాటన్ స్లాబ్‌లు కావాలని గోడ్సే, ఆప్టేలు అడిగినట్టు, వాటిని 14 వ తేదీన బొంబాయిలో ఇస్తానని తాను చెప్పానని బాడ్గే తన సాక్ష్యంలో చెప్పాడు కాని, ఈ విషయాన్ని ధృవపరచే ప్రాసిక్యూషన్ సాక్ష్యంలేదు."

"బొంబాయిలో వారంతా కలిసి సావర్కార్ సదన్‌కు (జనవరి 14) వెళ్ళినట్టు అప్రూవర్ చెప్పాడు దీన్నికూడా ధృవపరిచే సాక్ష్యం లేదు. అక్కడనుంచి దీక్షిత్ మహారాజ్‌ను ఇంటికి వెళ్ళామని అప్రూవర్ చెప్పాడు. అక్కడకు ఎందుకు వెళ్ళవలసివచ్చిందని కూడా ప్రాసిక్యూషన్‌వారు వివరించలేదు."

"అప్రూవర్ బాడ్గేకు, ప్రవీణచంద్ర సేథీయాకు మధ్య "దళారి" దీక్షిత్ మహారాజ్ కనకనే ఆమందుగుండు సంచిని దీక్షిత్ మహారాజ్ ఇంటికి తీసుకొని వెళ్ళారు"

దీక్షిత్ మహారాజ్ సాక్ష్యం

"జనవరి 15 వ తేదీన తాము దీక్షిత్ మహారాజ్ ఇంటికి వెళ్ళమని, అప్పుడే కార్కరేను ఢిల్లీ బయలుదేరి వెళ్ళమని ఆప్టే చెప్పాడని అప్రూవర్ చెప్పాడు. కాని, ఈ కథ నమ్మడానికి తగిన ప్రాసిక్యూషన్ సాక్ష్యంలేదు, అంతేకాదు దీక్షిత్ మహారాజ్ నౌకరుకూడా సాక్షిగా కోర్టుకు రాలేదు"

"అసలీగాక దీక్షిత్ మహారాజ్ సాక్ష్యం అంతముఖ్యమైనది కాదు. మిగతా విషయాలు ఎలా వున్నా అప్రూవర్‌దగ్గర ఆయుధాలు మందుగుండు కొంటూవుండేవాడినని తానే అంగీకరించాడు. కనక క్రిమినల్ కేసుపెట్టవచ్చు. అయినా బొంబాయి ప్రభుత్వం ఏమీ చేయకుండా సాక్షిగా కోర్టు పంపించింది. కనక ఆయన సాక్ష్యంలో ఏమాత్రం విలువలేదు"

"అంతేకాదు. మందుగుండు సంచిని ఆప్టే కార్కరేకు ఇచ్చాడని, ఆయన దానిని మదన్‌లాల్‌కు (దీక్షిత్ మహారాజ్ ఇంటిదగ్గర) ఇచ్చాడని అప్రూవర్ చెప్పిన విషయాన్ని దీక్షిత్ మహారాజ్ ధృవపరచలేదు కనుక కుట్రకు సంబంధించిన ముఖ్యమైన "లింకు" విడిపోయింది.

"దీక్షిత్ మహరాజ్ ఇంటినుంచి బయలుదేరి వచ్చిన తరువాత ఆప్టే బాడ్గేతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ, పండిట్ నెహ్రూ, సుహ్రవర్దీలను సఫాచేయాలని తాత్యా సావర్కార్ ఆదేశించాడని అవని కాము చేయాలని చెప్పినట్లూ, కనకనే ఢిల్లీకి వెళ్ళడానికి తాను సిద్ధమైనట్టు అప్రూవర్ చెప్పారు: అసలు తమలో ఏకీభవిస్తాడో లేదో తెలియని ఒక వ్యక్తికి ముందుగా కుట్రసంగతి చెప్పే కుట్రదారులు ఎవరైనా వుంటారా ? ముద్దాయిలకు అప్రూవర్‌కు మధ్యనోస్త్ర తక్కువ కేవలం వ్యాపారరీత్యా వాటి సంబంధాలున్నప్పటి ఆయన ఎప్పుడు ముద్దాయిలు అప్రూవర్ చాలా దగ్గర స్నేహితులని నమ్మడానికి తగిన సాక్ష్యం ప్రాసిక్యూషన్ చెప్పించలేదు

"అతిరహస్యమైన విషయాలు మాట్లాడుకొనేటప్పుడు అప్రూవర్‌ను తమదగ్గర వుంచుకొనేవారుకారు 15 వ తేదీన సావర్కార్ సదన్‌కు వెళ్ళినప్పుడు, అప్రూవర్ హాలులోనే నిలబడ్డాడు అగ్రణీ ప్రెస్‌కు వెళ్ళినప్పుడు ఇంతే సావర్కార్ అంతిమ దర్శనానికి వెళ్ళినప్పుడుకూడా బాడ్గే ద్వారందగ్గర నిలబడ్డాడు. బాడ్గేకూడా సావర్కార్ అనుచరుడైతే కుట్రలో భాగస్థుడైతే, ద్వారాల దగ్గర నిలబడవలసిన అవసరం ఏమిటి? కనక అప్రూవర్ చెప్పినదంతా కేవలం కల్పితగాథ. రుజువులేని సాక్ష్యం కనక ఆ సాక్ష్యాన్ని తిరస్కరించాలి.

తరువాత కోర్టు సమావేశం మరునాటికి వాయిదా పడింది.

గ్వాలియర్ రివాల్వర్

సర్దార్ పటేల్ ఉపన్యాసంపై డాక్టర్ పర్చూరే అభ్యంతరం

న్యూఢిల్లీ, డిశెంబర్ 18 —

నిన్న జరిగిన గాంధీజీ హత్యాభియోగ విచారణలో కార్కరే ప్లీడర్ మిస్టర్ డాంగే ఆర్గ్యుమెంట్సు చెప్పడం ప్రారంభించాడు. అంతకు ముందు డాక్టర్ పర్చూరే ప్లీడర్ మిస్టర్ ఇనాందార్ మాట్లాడుతూ జయపూర్ కాంగ్రెస్‌లో సర్దార్ పటేల్ ఉపన్యసిస్తూ "గ్వాలియర్ రివాల్వర్" ప్రసక్తి తెచ్చారని, ఆ రివాల్వరుతోనే గాంధీజీ హత్యచేయబడ్డాడని ఉద్ఘాటించాడని వివరిస్తూ, ఈ విషయాన్ని కోర్టువారు గుర్తించాలని కోరాడు తన క్లయింటుకు ఇది చాలా అపకారం చేస్తుందని అన్నారు. ఈమధ్యను గ్వాలియర్‌లో మాట్లాడుతూకూడా సర్దార్ పటేల్ ఇలాగే ఉపన్యసించాడని అంటూ, కోర్టులో విచారణ జరుగుతుండగా ఆ కేసునుగురించి ఎవ్వరూ ఎలాంటి విమర్శ చేయకూడదన్న న్యాయశాస్త్ర సూత్రాన్నిబట్టి ఈ విషయాన్ని కోర్టువారు పరిశీలించాలని కోరాడు.

తరువాత మిస్టర్ డాంగే ఆర్గ్యుమెంట్సు చెబుతూ కార్కరేమీద పెట్టిన కేసులను ప్రాసిక్యూషన్‌వారు రుజువు చేయలేకపోయారని అన్నాడు కార్కరే బాడ్గేకు వ్రాశాడన్న లేఖను అప్రూవర్ భార్య పోలీసులకు అప్పగించిపెట్టిందని, ఎనిమిది ముక్కలుగా వున్న ఆ లేఖను పోలీసులు ఒక కాగితంమీద అంటించారని అంటూ, అప్రూవర్ భార్యను సాక్షిగా కోర్టుకు పిలిపించకపోవడంవలన ఈ లేఖకు సంబంధించిన కథను నమ్మడానికి వీల్లేదని అన్నాడు.

మెరీనా హోటలులో నిర్ణయించుకొన్న ప్రకారం జనవరి 20 వ తేదీన కుట్ర జరిగివుంటే కార్కరేవంటి బాంబులు కార్కరేదగ్గర వున్నప్పుడు, ఆయన బాంబులను ప్రార్థన సమావేశం దగ్గర విసరకుండా వుండటానికి కారణాలు ఏమిటో ప్రాసిక్యూషన్ వారు వివరించలేదని అన్నాడు.

[illegible]

నెహ్రూ, పటేల్ సర్వోదయ ప్రదర్శనంలో

గాంధీనగర్, డిశెంబర్ 18 —

నేడు గాంధీనగర్‌లోని సర్వోదయ ప్రదర్శనానికి ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ కలిసి వచ్చారు.

ప్రదర్శనంలో వున్న వస్తువులను గురించి వారిరువురికి కృష్ణదాస్‌జాజు, కృష్ణదాస్‌జీ గాంధి వివరించారు.

కొత్త కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో అందరుపాతవారే?

గాంధినగర్, డిశెంబర్ 18 —

[illegible]

పశ్చిమ యూరపియన్ రాజ్యాల పార్లమెంటు

సమాధానం కుదిరినదట

పారిస్, డిశెంబర్ 18 —

[illegible]

ఆంధ్రా యూనివర్సిటీ

ప్రి-రిజిస్ట్రేషన్ పరీక్షా ఫలితాలు

మద్రాసు, డిశెంబర్ 17 —

ఆంధ్రా యూనివర్సిటీవారు 1948 డిశెంబర్‌లో జరిపిన ప్రి-రిజిస్ట్రేషన్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిస్టర్ నంబర్లు:

ఫస్ట్‌క్లాస్. 1, 15, 21, 24, 35, 50, 52, 64, 66 73, 76.

సెకండ్‌క్లాస్: 4, 6 9, 10 11, 12, 14, 16, 19 20, 23 27, 28, 30, 31, 32, 34, 35, 41, 42, 45 47, 49, 51, 53, 56, 57, 60, 61, 62, 67, 69, 70, 75.

ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఉత్తీర్ణులైనవారు:—7, 17, 37 అండ్ 46.

ఫిజిక్స్‌లో ఉత్తీర్ణులైనవారు:—7, 65 అండ్ 77.

జియాలజీలో ఉత్తీర్ణులైనవారు:—3, 57-ఏ 77.

5, 26 29, 36, 38, 39, 40, 43, 44, 48, 54, 55, 58, 59, 68, 71, 72, 74, 78 రిజిస్టర్ నెంబర్లు గల విద్యార్థుల పరీక్షా ఫలితాలు మున్ముందు ప్రకటించబడతాయి.

తారాబలం-చంద్రబలం

[డిసెంబర్ 19 వ తేదీ ఆదివారంనుంచి డిసెంబర్ 25 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి: మేషంలో రాహువు. సింహంలో శని. తులలో కేతువు. వృశ్చికంలో శుక్రుడు. ధనుస్సులో సూర్య, బుధ, కుజ, గురువులు; కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు.

ఈ వారంలో బంగారు ధర కొద్దిగా మందీగా కనబడుతుంది. 21 22 26 లలో కొంత తేజీ

పేరుసెనగ, పప్పు, నూనె ధరలు గత వారం వలెనే వుంటవి. 23,24లలో కొంత తేజీ రావచ్చునని కనబడుతుంది.

మాపుల నూనె ధర 21,22 లలో కొద్దిగా మందీ.

పసుపు ధర గత వారంకన్నా తేజీగానే [illegible]

మేషం [illegible]

వృషభం [illegible]

మిథునం [illegible]

వస్తువి యంత్రాలు, అగ్ని మొదలయిన వాటికి సంబంధించిన పనులలో సాహసం పనికిరాదు. భారమైన పనులు ఎలా జరుగుతవో, అవి అలా చిన్నప్ప సమయంలో తలవనితలంపుగా మిత్రులు సహాయం చేస్తారు. విలాసాలు, వినోదాలు మొదలయిన వాటి నిమిత్తం ధనవ్యయం చేస్తారు. ఈ సమయంలో మాటలతో మిమ్ములను ప్రోత్సాహపరచి భారమయిన పనులకు దించే మనుష్యుల [illegible]

కర్కాటకం [illegible]

పెద్దవారితో పరిచయం లభిస్తుంది. శుభ కార్య ప్రయత్నాలు అనుకూలిస్తవి పాండిత్యమునకు సంబంధించిన విమర్శలు, గణితము మొదలయిన పనులలో అనుకూలత వుంటుంది. పదిమందిలో ఉన్నతస్థితిని పొందగలరు ఇతరులు సహాయం చేస్తామని చెప్పినమాటకు లోపం వస్తుందేమోనని అనుకోవలసివస్తుంది కాని మీ అదృష్టంవల్ల [illegible]

సింహం [illegible]

కన్య [illegible]

తుల [illegible]

వృశ్చికం [illegible]

ధనుస్సు [illegible]

కార్యములను గురించిన ప్రయత్నములు మీ మనస్సుకు ఆనందం కలిగేటట్లు సులభంగా ఒక నిర్ణయానికి వస్తవి. కాలం బాగున్నది గదా అని చట్టా వ్యాపారం, రేసులు మొదలయిన ఒడుదుడుకు పనులలో ప్రవేశించవద్దు. ప్రయాణం సాగే అవకాశాలున్నవి. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకొనండి దొంగల భయం కలదు. 20, 21, 22 లలో శ్రమ యెక్కువ. కుటుంబంలో చికాకు. త్రిప్పట.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం ధనిష్ఠ.]

అవకాశాలు వచ్చినప్పుడు అంత్యంలో దార వినుమకొని, అవెనుక పశ్చాత్తాపపడినందువల్ల ప్రయోజనం వుండదు. ఈవారంలో కొన్ని ముఖ్యమయిన సందర్భాలలో మీరు సమయానికి తగినట్లు కార్యసాధన చేసుకొనటానికి వెనకాడవద్దు [illegible]

కుంభం [illegible]

మీనం [illegible]

—పాతూరి సుబ్బరాయశాస్త్రి.

పాకిస్థాన్‌లో మైనారిటీల హక్కుల సంరక్షణ

సర్దార్ పటేల్‌కు పాకిస్థాన్ మంత్రి సమాధానం

కరాచీ, డిసెంబర్ 18 — జయపూర్ కాంగ్రెసు మహాసభలో సర్దార్ పటేల్ ఉపన్యాసాన్ని విమర్శిస్తూ, పాకిస్థాన్ అంతరంగిక శాఖామంత్రి ఖ్వాజా షహాబుద్దీన్ నేడు ఒక ప్రకటన చేశారు.

ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం ముగిసిన వెన్వెంటనే సర్దార్ పటేల్ జయపూర్‌లో ఉద్రేకంగా ప్రసంగించడం శోచనీయమని, తూర్పు బెంగాల్‌లోని హిందువుల సమస్యలతో సహా ఇండియాలోను, పాకిస్థాన్‌లోను వున్న మైనారిటీల సమస్యలను గురించి ఢిల్లీలో ఇటీవల ఎంతో పరిశీలన జరిపిన వారి కృషిని భగ్నంచెయ్యడానికి తప్ప ఇలాంటి ప్రసంగాలు మరెందుకూ తోడ్పడ వాలవని ఖ్వాజా షహాబుద్దీన్ ఆ ప్రకటనలో విమర్శించారు.

ఇండియా-పాకిస్థాన్‌లు రెండు డొమినియన్‌లలోను వున్న శాంతిప్రియులైన ప్రజలు ఇలాంటి ప్రసంగాలవల్ల నిరుత్సాహపడకుండా, ఉభయ రాజ్యాల మధ్యగల వివాదాలను పరస్పర సామరస్యంతో పరిష్కరించుకొని, రెండు డొమినియన్‌లమధ్య సద్భావాన్ని పెంపొందించడానికి యథాప్రకారం తమ కృషిని విరామం లేకుండా సాగించవలసి వున్నదని ఖ్వాజా షహాబుద్దీన్ అన్నారు.

మైనారిటీల హక్కుల సంరక్షణకు, వారితో స్నేహపూర్వక సంబంధాలను నెలకొల్పుకోవడానికి సంబంధించినంతవరకు, పాకిస్థాన్ మైనారిటీ ప్రజలు తమ కర్తవ్యమేమిటో చక్కగా తెలుసుకుని ఖ్వాజా షహాబుద్దీన్ అన్నారు.

సరిహద్దు గాంధి నిర్బంధం

పాకిస్థాన్ పార్లమెంటులో అభ్యర్థన తీర్మాన ప్రతిపాదన త్రోసివేత

కరాచీ, డిసెంబర్ 18 — ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ నిర్బంధం విషయమై చర్చ నిమిత్తం పాకిస్థాన్ పార్లమెంటులో డాక్టర్ సి. ఎస్. ఘోష్ అభ్యర్థన తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు అనుమతి ఇవ్వలేదు.

శ్రీ సి. ఎస్. ఘోష్ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన ఫ్రాంటియర్ రెగ్యులేషన్ చట్టం కింద ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ అరెస్టు చేయబడినారని, ఈ సభవారి అనుమతి లేనిదే సభవారికి తెలియచేయకుండా రాజ్యాంగపరిషత్తు సభ్యుని అరెస్టు చేయడానికి వీలులేదని సూచించారు.

సభానాయకుడు మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ ఈ ప్రతిపాదనను ప్రతిఘటించారు.

"ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ అరెస్టు విషయంతో పాకిస్థాన్ ప్రభుత్వానికి ఎంతమాత్రం సంబంధం లేదు గనుక ఈ ప్రతిపాదనను ఆమోదించడానికి వీలుపడదని అధ్యక్షుడు మిస్టర్ ఖాన్ జర్దీన్ అన్నారు.

నజీముద్దీన్ ప్రసంగంపై ప్రొఫెసర్ చక్రవర్తి విమర్శ

కరాచీ, డిసెంబర్ 18 — ప్రొఫెసర్ రాజకుమార్ చక్రవర్తి (పాకిస్థాన్ పార్లమెంటులో కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి) నేడు పాకిస్థాన్ పార్లమెంటులో గవర్నర్-జనరల్ నజీముద్దీన్ చేసిన ప్రసంగాన్ని విమర్శిస్తూ, ఈ క్రింది ప్రకటన చేశారు: "గవర్నర్ జనరల్ చేసిన ప్రసంగంలో మైనారిటీలను గురించి ఒక వాక్యం కూడా లేకపోవడం అది మైనారిటీలకు చాలా నిరాశాజనకంగా వున్నది.

"ముస్లిములకు పాకిస్థాన్ మాతృభూమి అని గవర్నర్-జనరల్ నొక్కిచెప్పారు. దీనిని మైనారిటీలు విజాతస్థానంగా చేసుకోవచ్చునా అనే విషయాన్ని గురించి కూడా ఆయన ఉదహరించివుండవలసింది. నాకు జ్ఞాపకం వున్నంతవరకు ఖాయిదే అజం జిన్నా ఇదివరకు చేసిన ఏ ప్రకటనలోను "మాతృభూమి" అనే పదాన్ని ప్రయోగించలేదనే చెప్పగలను."

ప్రభుత్వోద్యోగులతగ్గింపు వ్యయకర్తన సంఘం సిఫారసు

నూటికి 12 మందికిపైగా ఉద్యోగాలు పోయే సూచన

మద్రాసు, డిసెంబర్ 17 — మద్రాసు ప్రభుత్వం కింద పనిచేస్తున్న గజెటెడ్, నాన్‌గజెటెడ్ ఉద్యోగులలో (సెక్రెటేరియట్ ఉద్యోగులు కూడా కలుపుకొని) నూటికి 12.5 మందిని (200 మందికి 25 మందిని) తగ్గించవలసిందిగా వ్యయకర్తనసంఘం సిఫారసు చేసింది.

ప్రభుత్వం ఈ సిఫారసు వివిధశాఖలకుపంపి, ఇందుకు అనుగుణంగా ఉద్యోగులను తగ్గించడానికి గల అవకాశాలను, తక్షణంగా ప్రభుత్వానికి కలుగగల ఆదాను తెల్పవలసిందిగా ఆదేశించింది.

ఫిర్కా డెవలప్‌మెంట్ ఆఫీసర్ల సమావేశం

కాంతిపురంలో వచ్చే శనివారంనాడు

మద్రాసు, డిసెంబర్ 17 — రాష్ట్ర ఫిర్కా డెవలప్‌మెంట్ ఆఫీసర్ల సమావేశం చిత్తూరుజిల్లాలోని కాంతిపురంలో డిసెంబర్ 25 వ తేదీని (శనివారం) ప్రారంభమౌతుంది. జనవరి ఏడవ తేదీవరకు సమావేశం జరుగుతుంది.

వ్యవసాయ సంస్కరణల సంఘం అధ్యక్షులు శ్రీ జె. సి. కుమరప్ప ఈ సమావేశానికి హాజరై ఫిర్కా అభివృద్ధి గురించి ఆఫీసర్లకు తగు సూచనలు యిస్తారు.

ధార్ కమిటీ తలబిరుసు

"భారత జనకుడు సమేతంగా దేశ నాయకులు చేసిన ప్రకటనలు అవివేక జనితములేనా?" అని ఆంధ్రమహాసభాధ్యక్షుని సూటి ప్రశ్న

కన్నడ, కేరళ రాష్ట్రాల నాయకుల తీవ్ర నిరసన

మూలవిము, డిసెంబర్ 17 — ఆంధ్రమహాసభాధ్యక్షుడు ఉయ్యూరు కుమార రాజా ధార్ కమిటీ నివేదికను విమర్శిస్తూ ఇలా ఒక ప్రకటన చేస్తున్నారు:

"భాషాప్రయుక్త నిర్మాణ వివాదం సంబంధ నివేదికకోసం మనం ఆత్రంతో ఎదురుచూస్తుండగా అశనిపాతంలాగు అది మనపై అమాంతంగా విరుచుకుపడింది. అనేకులు ఇదివరకే నిరాశను ప్రకటించినా, మాలో కొంతమంది ఆశను వదలుకోలేకపోయినాము."

"ఒక్క హిందీవక్క భారతదేశంలో మరే భాష వర్ధిల్లినా ప్రమాదకరమేనని ధార్ కమిటీ వారు అభిప్రాయ పడుతున్నట్టు తోస్తుంది. దేశాన్ని భాషాప్రయుక్తంగా విభజిస్తే ఉత్తర భారతీయుల ప్రాముఖ్యం తగ్గిపోగలదని కమిటీవారు భయపడుతున్నట్టుకూడా తేటతెల్లమౌతున్నది.

"భారతదేశ స్వాతంత్ర్యంకోసం మహత్తరమైన త్యాగాలు చేసినవారిలో ఆంధ్రులెవ్వరికీ తీసిపోరు. భాషాప్రయుక్త రాష్ట్రసూత్రాన్ని 1920 వ సంవత్సరంలో గాంధిమహాత్మునిచేత, కాంగ్రెస్ మహాసభచేత ఆమోదింపచేసినవారు ఆంధ్రులే. అప్పుడే ఆంధ్ర, తమిళ, కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక మున్నగు రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలు ఏర్పడ్డవి. భాషాప్రయుక్త రాష్ట్ర సూత్రాన్ని ఆమోదించడానికి ముందు ఏ ప్రాంతంలోని ప్రభుత్వ పరిపాలన ఆ ప్రాంతప్రజల భాషలోనే జరగాలనీ, అప్పుడుగాని ప్రజాస్వామ్యం వర్ధిల్లజాలదనీ అగ్రనాయకులు వక్కాణించారు.

"భాషాప్రయుక్తంగా రాష్ట్ర నిర్మాణం జరగడం ప్రస్తుతానికి తగదనిచెప్పితే చాలుకాకపోలు. ఇక ముందు చెన్నటికీ వద్దనేసంగతి ఈ కమిటీవారికెందుకో: దేశం ముసువటి పరిస్థితులలో భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతం ఆమోదించబడివుండ వచ్చునని, ఇప్పటి పరిస్థితులకు అమాత్రం తగదని కమిటీవారు చెబుతారా? పరిస్థితిలో మునుపటికీ ఇప్పటికీ మార్పువస్తే, ఇప్పటికీ, మరికొంతకాలానికీ మార్పు రాకూడదా?

"దేశాభ్యుదయం తప్ప మరేమీ కాంక్షించని దేశభక్త కొండా వెంకటప్పయ్యగారివంటి ప్రముఖుల సాక్ష్యాన్నికూడా ధార్ కమిటీవారు మన్నించలేదు. బ్రిటిష్ బెంగాల్ విభజనకు సంకల్పించగా బయలుదేరిన "వందేమాతరం" ఉద్యమం సంగతి, ఆ ఉద్యమంలోని న్యాయం ఈ కమిటీవారికి తెలియనట్టున్నది. 1917 లో మాంటేగ్ ఇండియాకు వచ్చినప్పుడు విజయవాడలో ఆయన వద్దకు ఆంధ్రమహాసభ తరపున శ్రీ న్యాయపతి సుబ్బారావుపంతులుగారురాయబారం వెళ్ళి ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయాన్ని గురించి తెలియజేశారు. తరువాత మాంటేగ్ తన నివేదికలో ఈ విధంగా వ్రాశారు: "ఇప్పుడున్న అవకాశమైన, సౌకర్యంలేని రాష్ట్రవిభజన చారిత్రక పరిస్థితులవల్ల జరిగింది. పరిపాలన సక్రమంగా జరగడానికి రాష్ట్రాలు చిన్నవిగా, సహజంగా భాషాప్రయుక్తంగా నిర్మించబడాలి. అప్పుడే ప్రజలు పరిపాలనలో పాల్గొనగలుగుతారు. లేకపోతే ఆంగ్లభాషవచ్చినవారే పరిపాలించవలసి వస్తుంది.'

"సైమన్ కమీషన్ 1930 లో యిచ్చిన నివేదికలో ఈ అభిప్రాయాన్నే వ్యక్తంచేశారు."

"1927 మార్చి 14 వ తేదీని శ్రీ సి. అంబేయులుగారు మద్రాసు కౌన్సిల్‌లో ఆంధ్రరాష్ట్ర నిర్మాణంజరగాలని తీర్మానం ప్రతిపాదించగా అది ఆమోదింపబడింది. 1933 ఆగస్టు 26 వ తేదీని మద్రాసు కౌన్సిల్‌లో శ్రీ ఏ. హరిశ్చంద్రరావుగారు ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన తీర్మానం ప్రవేశ పెట్టగా, అది ఆమోదింపబడింది. 1938 లో మద్రాసు శాసనసభలో శ్రీ కొండా వెంకటప్పయ్యగారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచార్యులుగారు తీర్మానాన్ని బలపరుస్తూ గంభీరంగా ఉపన్యసించారు. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. ఈ తీర్మానం కౌన్సిల్ ఆమోదంకూడా పొందినది. 1946 లో కాంగ్రెసువారు తమ ఎన్నికల ప్రణాళికలో భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం అత్యవసరమనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డవెంటనే భాషారాష్ట్ర సిద్ధాంతం అమలుపరచబడుతుందనీ ప్రకటించారు. ఈ మాటమీద నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటువేశారు. 1947 ఏప్రిల్ 18 వ తేదీని మద్రాసు శాసనసభలో భాషాప్రయుక్త రాష్ట్ర సూత్రాన్ని అమలుపరచవలసిందని రాజ్యాంగ పరిషత్తును కోరవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ డాక్టర్ సుబ్బరాయన్ ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. తరువాత నవంబర్ 27 వ తేదీని పండిట్ నెహ్రూ ఆచార్య రంగాగారికి సమాధానమిస్తూ "ఇతర రాష్ట్రాలకు ఎటీ చిక్కులున్నా, ఆంధ్రరాష్ట్రాన్ని నూతన రాజ్యాంగంలో చేర్చడానికి ఎటి ఆక్షేపణలేదు" అని తెలియజేశారు. మహాత్ముడు తన నిర్యాణానికి కొలది రోజులకు ముందు హరిజనపత్రికలో వ్రాస్తూ భాషాప్రయుక్తంగా రాష్ట్రనిర్మాణం వెన్వెంటనే జరగడం అవసరమన్నారు. ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భంలో శ్రీ అరవిందయోగీంద్రులు పంపిన సందేశంలో భాషాప్రయుక్తంగా రాష్ట్రనిర్మాణం జరిగితీరాలని ఉద్ఘాటించారు.

"ప్రజలందరు కోరినా, పెద్దలు [illegible] సిఫారసు చేసినా, నాయకులు ఆమోదించినా, మహాత్ముడు ఆశీర్వదించినా భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణం యిప్పటికీ ఎప్పటికి [illegible] అని ధార్ కమిటీవారు తీర్పుచెప్పారు.

"రాజ్యాంగపరిషత్తువారు కమిటీ తీర్పును సరిగ్గా [illegible] చూద్దాము."

కమిటీ నివేదిక తుది నిర్ణయం కాదు

కొచ్చిన్ ఆర్థికమంత్రి వివరణ

ఎర్నాకులం, డిసెంబర్ 18 — కొచ్చిన్ సంస్థానం ఆర్థిక శాఖామంత్రి శ్రీ పి. గోవిందమీనన్ ధార్ కమిటీ నివేదికపై ఒక ప్రకటనచేస్తూ ప్రత్యేక కేరళ రాష్ట్ర నిర్మాణంలోగల ఉద్దేశం ప్రస్తుతం విడిగావున్న ప్రాంతాలను ఏకం చెయ్యడమేగాని, కలిసివున్న ప్రాంతాన్ని విభజించడం కాదని చెప్పారు. కేరళరాష్ట్రం విషయమై జరిగే చర్చలలో ఈ విషయాన్ని నొక్కిచెప్పాలని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ధార్ కమిటీ నివేదిక అనేకమందికి ఆశాభంగం కలిగించినా కమిటీవారి అభిప్రాయమే అంతిమ నిర్ణయంకాదు."

"కేరళ, కర్నాటక రాష్ట్రాలను ఏర్పాటు చెయ్యాలంటే ఇండియన్ యూనియన్‌లోను, సంస్థానాలలోను గల భాగాలను చేర్చవలసివుంటుంది అనగా సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో చేర్చవలసివుంటుంది అంటే వెంటనే వాటిని భాషాప్రయుక్తంగా కూడా విభజించవలసివుంటుంది. విభజించడానికి ముందు సమ్మేళనం చెయ్యడం అవసరమని ధార్ కమిటీవారు సూచించారు. కాని, ఈ రెండుపనులకు విశేష వ్యవధి అవసరమని నాకు తోచదు. ఈ విషయానికి కమిటీవారు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి నొక్కిచెప్పారు. రాష్ట్రాల పునర్నిర్మాణంలో పరిపాలన సౌకర్యం మరొక ముఖ్యావసరమని కూడా వారు అన్నారు.

భాషాప్రయుక్తంగా రాష్ట్రాలు ఏర్పడ్డ తర్వాత ఒక రాష్ట్రంలోని వారందరు ఒకే భాష మాట్లాడాలని వాటికోసం వాదించేవా రెవ్వరూ చెప్పలేదు, అది కేవలం సాధ్యంకాని పని."

కమిటీ సిఫార్సులకు కొచ్చిన్‌ప్రధాని ఆమోదం

మద్రాసు డిసెంబర్ 18 — కొచ్చిన్ సంస్థానం ప్రధాని శ్రీ ఇక్కండ వారియర్ నేడు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడుతున్న సందర్భంలో ధార్ కమిటీ నివేదికపై వ్యాఖ్యానం చేస్తూ, ఇతర ప్రయోజనాలకంటే దేశక్షేమానికే ప్రాధాన్యమివ్వడంచేత కమిటీవారు చేసిన సిఫార్సులు ఆమోదింప తగ్గవేనన్నారు.

భాషాప్రయుక్తంగా రాష్ట్రనిర్మాణం జరగాలని ఉత్సాహపడేవారందరు స్థిమితంగా ఆలోచించదగ్గ అంశాలను కమిటీవారి నివేదికలో కలవనికూడా ఆయన చెప్పారు.

ఐక్యకేరళం విషయమై కొచ్చిన్ మంత్రివర్గం అభిప్రాయం ఎలా ఉన్నదని విలేఖరి అడగగా, ఆ విషయాన్ని గురించిన ఆలోచన ప్రథమంలో కొచ్చిన్ ప్రజామండల్‌పార్టీవారికే కలిగిందనీ, వారు మలబార్, కొచ్చిన్, తిరువాన్కూరు సంస్థానాల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారనీ, వారు ఐక్యకేరళం విషయమై ఎక్కువ ఉత్సాహాన్ని చూపుతున్నారనీ చెప్పారు.

మైసూరు కౌన్సిల్ అధ్యక్షుని ప్రకటన

బెంగుళూరు, డిసెంబర్ 18 — మైసూరు కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ హెచ్. బి. గుండప్పగౌడ ధార్ కమిటీ నివేదికపై ప్రకటన చేస్తూ ప్రస్తుతపరిస్థితులలో భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణంవల్ల కొత్త మైనారిటీ సమస్యలు బయలుదేరగలవన్నారు. కమిటీవారు చేసిన సిఫార్సులు ఆమోదింపతగినవేనని చెప్పారు. కనీసం ఆయిదారేండ్లవరకు రాష్ట్రనిర్మాణ సమస్యను వాయిదా వెయ్యడం మంచిదని తెలియజేశారు.

ధార్ కమిటీ నివేదికపై తమిళుల ఆగ్రహం

గాంధీనగర్, డిసెంబర్ 18 — భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణాలను గురించి ధార్ కమిటీ నివేదికపట్ల తమ అసంతృప్తిని, ఆగ్రహాన్ని తెలియజేస్తూ తమిళనాడు ఎ. ఐ. సి. సి. సభ్యులందరూ కలిసి నేడు ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనపై తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్, ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. వెంకట్రామన్, మద్రాస్ పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ యం. భక్తవత్సలం, శ్రీ పి. యస్. కుమారస్వామి రాజా, శ్రీ ఒ. వి. అళగేశన్, డాక్టర్ అరుణాచలం, శ్రీ కె యస్ ముత్తుస్వామి, శ్రీ కె. సి. దొరైస్వామి, శ్రీ, కె వెంకటస్వామి శ్రీ ఆర్. వి. రామనాథరెడ్డియార్, మిస్టర్ ఒబెదుల్లా, మిస్టర్ షెరీఫ్, శ్రీ పసుంబొన భారతి, శ్రీ కరియప్పగార్లు సంతకాలు చేశారు. వీరు చేసిన ప్రకటనలో ఇలావున్నది.

(1) "భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణానికివ్యతిరేకంగా ధార్ కమిటీ తన నివేదికను ప్రకటిస్తూ మద్రాసు నగరం పరిస్థితి, బొంబాయి నగరం కన్న భిన్నంగా వున్నదని అభిప్రాయపడింది. మద్రాసు నగరం, ఏ భాషాప్రయుక్త ప్రాంతంలోను చేరరాదనని అసందిగ్ధమైన సూచన చేసింది. తన వాదాన్ని బలపరచడంకోసం ఏ ప్రత్యేక [illegible] [illegible] ప్రజలు నగరంలో ఎక్కువగా లేరని [illegible]

[illegible] రెండు రాష్ట్రాలకు విడివిడిగా రాజధాని నగరాలను నిర్మించ

1949 లో ప్రపంచానికి బియ్యం కొరత

మొదటి ఆరునెలలకు ప్రపంచ ఆహారసంఘం కేటాయింపులు

ఇండియాకు 45 లక్షల టన్నులు

వాషింగ్టన్, డిసెంబర్ 18 — ప్రపంచ రాజ్యాలకు 1949 లో మొదటి ఆరునెలలలోను 18,75,300 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చెయ్యవచ్చునని అంతర్జాతీయ ఆహార సంఘంవారు సిఫారసుచేశారు. అయితే, ఈ బియ్యం ప్రపంచానికి అవసరమైన దానిలో సగం మాత్రమే.

మొదటి ఆరునెలలో ఇండియాకు 4,50,000 టన్నులు కేటాయించబడింది.

సింహళానికి 201,000 టన్నులు, చైనాకు 247,500 టన్నులు, క్యూబాకు 155,000 టన్నులు ఇండొనీషియాకు 131,600 టన్నులు, మలయాకు 144,200 టన్నులు కేటాయించబడ్డాయి.

'కాలం మించిపోలేదు'

సింహళం సమస్యపై శ్రీ గిరిగారి ప్రకటన

ప్రధాని సేనానాయకే మనసారా తలచుకొంటే భారతీయులకు న్యాయం జరగవచ్చునని వివరణ

మద్రాసు, డిసెంబర్ 18 — లంక భారతీయుల న్యాయమైన కోర్కెలను మన్నించి, ఇండియా, సింహళాల మధ్య సుహృద్భావం పెంపొందేట్లుగా సింహళం ప్రధాని మిస్టర్ సేనానాయకే ఇప్పటికైనా తగు శాసనం అనుమతిరగలడనే ఆశయాన్ని శ్రీ వి వి. గిరిగారు (సింహళంలో ఇండియా హైకమిషనర్) నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

భారతీయుల పౌరసత్వాల బిల్లును ప్రవేశపెట్టడంలో సింహళ ప్రభుత్వం ప్రదర్శించిన వైఖరికి ఇండియా చాలా బాధపడిందని ఆయన అన్నారు. ఈ బిల్లును తయారుచేసినప్పుడు సింహళ ప్రభుత్వం ఉభయదేశాలమధ్య వున్న చారిత్రక, సాంస్కృతిక, రాజకీయ సంబంధ బాంధవ్యాలనుగురించి తలంచనే లేదని విమర్శించారు. ఈ బిల్లును యిదేరూపంలో ఆమోదించినట్లయితే సింహళంలో శాశ్వత నివాసం ఏర్పరచుకొని, ఆదేశం అభివృద్ధికి ఇతోధికంగా కృషిసల్పిన భారతీయులు చెప్పనలవి కానన్ని కష్టనష్టాలను ఎదుర్కొనవలసి వస్తుందని వక్కాణించారు.

పౌరసత్వాలకు ప్రభుత్వం నిర్ణయించిన అర్హతలు విపరీతంగా వున్నవని, లంకవల్ల ఎంత భక్తిప్రపత్తులవున్నా ఆ అర్హతలన్నీ పొందడం మాత్రం కష్టసాధ్యమని పేర్కొన్నారు.

సింహళంపట్ల ఇండియా ప్రదర్శిస్తున్న స్నేహభావం ప్రసక్తి తెచ్చి యిలా అన్నారు:

"సింహళం స్వతంత్ర దేశంగా రూపొందడానికి ఇండియా చేయూత నిచ్చిందనే విషయాన్ని విస్మరించరాదు. సింహళం ప్రతిపత్తిని మొట్టమొదటగా గుర్తించింది ఇండియా. మిత్రరాజ్య సమితిలో దానికి సభ్యత్వం యివ్వాలని సమితిసమావేశంలో నొక్కివక్కాణించిందిగూడా ఇండియానే.

సింహళంలో ఇండియా హైకమిషనర్‌గా పనిచేస్తూ ఉభయదేశాలమధ్య శాశ్వతంగా సన్నిహితసంబంధాలు నెలకొల్పడానికి శాయశక్తులా కృషి చేస్తున్నాను. రాజనీతిజ్ఞుడైన మిస్టర్ సేనానాయకే కాలగతిని గమనించి లక్షలాదిభారతీయులకు న్యాయంచేకూర్చగల శాసనాన్ని యిప్పటికైనా అమలుపరచి అన్ని పక్షాలవారిని సంతృప్తి పరచగలడనే నా విశ్వాసం. మనసారా తలచుకుంటేఅతను చేయగల పనే అది."

బ్రాజిల్‌లో వరదలు

600 మంది మరణం

రయోడిజనీరో, డిసెంబరు 18 — ఇక్కడికు ఈశాన్యంగా 120 మైళ్ళుగల బియొసాల్టినా జిల్లాలో పారైబానది వరదలతో పొంగినందున 600 మంది మరణించారు. ఇంకా అనేకవేలమంది తమ యిండ్లు, వాకిళ్ళు వరదనీటిలో మునిగిపోయి నిరాశ్రయులై అల్లాడుతున్నారు.

ఇంతటివిశేషనష్టానికి గురియైన ఈ ప్రాంతంలో [illegible] దున విమానాలలో అప్పటి వారికి ఆహార పదార్థాలను, వైద్యసహాయాన్ని అందచేయుడానికి సాధ్యపడలేదు. దీనికితోడు అక్కడ టైఫాయిడ్ జ్వరం కూడా వ్యాపిస్తున్నట్లు తెలుస్తున్నది

వరదలమూలంగా రోడ్లపైన, రైళ్ళపైన రాకపోకలు నిలిచిపోయాయి.

బ్రాజిల్ దేశ చరిత్రలో ఇంతకుముందు ఇంత పెద్దవరదలు ఎన్నడు సంభవించలేదు కొద్దిరోజులక్రిందట నది వరదలతో ఉప్పొంగడం ప్రారంభమైంది. దీనికితోడు కుంభవృష్టిగా వర్షం పడుతున్నది. వర్షాలవల్ల రెండు చిన్న పట్టణాలు నీటితో నిండిపోయినవి.

బొంబాయి డిసెంబర్ 18 — యూరప్‌లో ఇండియా వాణిజ్య, ఆర్థిక వ్యవహారాల కమిషనర్-జనరల్ సర్ ఎస్. రాఘవన్ నిన్న రాత్రి విమానంలో బొంబాయినుంచి కెయిరోమీదుగా పారిస్‌కు బయలుదేరి వెళ్ళారు.

[illegible] కానికి చాలా ఖర్చౌతాయనే భావాన్ని ప్రకటించిన ఈ కమిటీ మద్రాసు నగరం ఏ ఒక్క రాష్ట్రానికి చెందదని ప్రకటించడంవల్ల మాకు ఎంతో ఆశ్చర్యం కలిగింది. ఈ సమస్యను ఏట్టి ఎదిరించాడ [illegible] ఇలాంటి సిఫారసులను [illegible] ఇండియా ప్రభుత్వం తన విధానాలను నిర్ణయించుకోబోదని మేము ఆశిస్తున్నాము."

ధాన్యసేకరణ: ఉత్పత్తిదారులకు మంత్రి రాజన్ వినతి

హృదయపూర్వకంగాసహకరించవలసిందిగాఉద్బోధ

మద్రాసు, డిసెంబర్ 18 — డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ (మద్రాసు ప్రభుత్వం ఆహారశాఖా మంత్రి) నిన్నరాత్రి ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రంనుంచి రేడియో ప్రసంగం చేస్తూ, ధాన్యసేకరణ విధానం సంపూర్ణంగా జయప్రదం కావడానికై ఉత్పత్తిదారులందరూ హృదయపూర్వకంగా సహకారం చేయాలని విజ్ఞప్తిచేశారు.

కంట్రోల్సు ప్రవేశపెట్టడంతోనే దానివెంట కొన్ని దురాచారాలుకూడా ప్రబలుతాయని భీతిల్లనవసరం లేదనీ, అటి అవకతవకలను నివారించడానికి తీవ్రంగా అధికారులు చర్య తీసుకుంటారనీ మంత్రి సూచించారు.

చెన్నరాజధానిలో ఆహార పరిస్థితిని డాక్టర్ రాజన్ సమీక్షిస్తూ, చెన్నరాజధానిలో ప్రస్తుతం నిల్వచేయబడిన ధాన్యాదులు 1949 జనవరి 15 వ తేదీవరకు మాత్రమే సరిపోతాయన్నారు.

తిరిగి సంపూర్ణంగా కంట్రోల్సును ప్రవేశపెట్టడానికి ప్రభుత్వంవారు నిశ్చయించుకున్న సందర్భంలో విమర్శలకు మంత్రి జవాబిస్తూ ఇలా అన్నారు:

"ప్రస్తుతం కంట్రోల్సును ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా ఆందోళనచేస్తున్నవారు వాస్తవంగా వ్యాపారస్థులకు చెందినవారే. వారు ఈ విధంగా ఆందోళనచేయడం చాలా విడ్డూరంగా వున్నది. దేశంలో ఇదివరకు సంపూర్ణంగా కంట్రోల్సు అమలు జరిగిన కాలంలో ఎన్నో దురాచారాలు, అవినీతి ప్రబలినవి. అందువలన తిరిగి కంట్రోల్సును ప్రవేశపెడితే, అట్టి అనర్థమే సంభవించగలదనే భీతిని పురస్కరించుకునే పలువురు కంట్రోల్సును తిరిగి ప్రవేశపెట్టకూడదని ఆందోళన చేస్తున్నారు. ఈ విధంగా బయలుదేరిన విమర్శలను ప్రభుత్వంవారు గుర్తించి వున్నారు. ఎక్కడెక్కడ దురాచారాలు ప్రబలడానికి అవకాశంకలదో ప్రభుత్వంవారు గుర్తించి, ముందుముందు అలాటి దురాచారాలు ప్రబలకుండా చేయడానికై ఉద్యోగులకందరికీ ఉత్తరువులు జారీ చేసివున్నారు.

"ఈ సందర్భంలో ప్రభుత్వంవారు ముఖ్యంగా జారీచేసిన ఉత్తరువు లివి: ధాన్యాదులను ఉత్పత్తి చేసిన రైతులకు, వారి కుటుంబీకులకు తలకు రోజుకు పూర్తిగా ఒకపౌను చొప్పున ఆహారధాన్యాలను కేటాయించాలి. ధాన్యసేకరణ సందర్భంలో రైతుల విత్తనాల నిమిత్తం, ధాన్యరూపంగా కూలీలకు చేసిన చెల్లింపుల నిమిత్తం వారివద్ద మిగుల్చుకోడానికి గత సంవత్సరం నిర్ణయించిన పరిమాణాన్ని నూటికి 25 వంతుల చొప్పున హెచ్చించాలి దీనికి భిన్నంగా నడుచుకుని ఏ ఉద్యోగి అయినా ధాన్యాన్ని సేకరిస్తే, అతను అక్రమంగా ప్రవర్తించినట్లే పరిగణించబడుతుంది ధాన్యసేకరణ విషయంలో ఏజెంట్ల నియామకం, చిల్లర రేషన్‌దుకాణదారుల నియామకం సందర్భంలో అధికారులు చాలా జాగ్రత్తగా వుండాలనీ, ఇదివరకు ఇట్టి వ్యవహారాలలో అక్రమంగా ప్రవర్తించినట్లు ఎవరిమీదనైనా అనుమానంవుంటే అటివారిని తిరిగి నియమించకూడదని ప్రభుత్వంవారు ఉత్తరువులు జారీచేసివున్నారు. నిష్కళంక జీవనం సాగించేవారిని ఇట్టి పనుల సందర్భంలో నియమించాలని ప్రభుత్వంవారుసూచించివున్నారు. మిల్లుయజమానులు మున్నగువారు దగా చేయడం విషయమై అధికారులు జాగ్రత్తపడాలనీ, వారు సరఫరాచేసే బియ్యం ఎంతమాత్రం ఆహారయోగ్యంగా లేదని ప్రజలు పదేపదే ఫిర్యాదు చేస్తున్నారు గనుక, వారు సరఫరాచేసే ధాన్యాదుల మేలిమిని తనిఖీ చేయాలనీ ప్రభుత్వంవారు ఉద్యోగులను హెచ్చరిస్తున్నారు ధాన్యసేకరణ, రేషనింగ్, రెవిన్యూశాఖల ఉద్యోగులు తరుచు టోకు అమ్మకం డిపోలను అప్పుడప్పుడు హఠాత్తుగా వెళ్ళి తనిఖీచేయడం చాలా ముఖ్యమని ప్రభుత్వంవారు నొక్కి చెబుతున్నారు. ఈ ఉత్తరువులప్రకారం ఉద్యోగులు నడుచుకుంటే, అనుకున్నప్రకారం సత్ఫలితాలు కలిగించగలవనే ప్రభుత్వంవారు ఆశిస్తున్నారు."

ధాన్యాదుల నిల్వ

చెన్నరాజధానిలో ప్రస్తుత ఆహారపరిస్థితిని గురించి మంత్రి ఇలా అన్నారు:

"ఇండియా ప్రభుత్వంవారు ఈ రాజధానికి వాగ్దానంచేసిన 5,96,000 టన్నులలో, అంతకు 75,000 టన్నులు తక్కువగా మనకు డిసెంబర్ మాసాంతానికి సరకు చేరగలదు. ఇండియా ప్రభుత్వంవారు మనకు వాగ్దానంచేసినపరిమాణాన్ని సంపూర్ణంగా ఒసగకపోయినప్పటికీ, మిగులు జిల్లాలో తీవ్రతరంగా ధాన్యసేకరణ సాగినందున, ప్రస్తుతపరిస్థితి మనం అనుకున్నంత అధ్వాన్నంగా లేదు

"1948 డిసెంబర్ 4 వ తేదీనాటికి ప్రభుత్వ ఏజెంటుచేత నిల్వవున్న ధాన్యాదుల పరిమాణం ఇవి: 1,83,711 టన్నుల బియ్యం; 28,153 టన్నులు ఇతర రకాల ధాన్యాలు, మొత్తం 2,11,324 టన్నులు.

1948 డిసెంబర్ 4 వ తేదీతో అంతమొందిన వారంలో రేషనింగ్‌ల ప్రాంతాలలో చౌక డిపోల ద్వారా 24,076 టన్నులు బియ్యం, 3,151 టన్నులు ఇతర ఆహారధాన్యాలు ప్రజలకు అందచేయబడినవి. ఈ రీతిగా ధాన్యాదులను పరిష్కరిస్తుంటే, ప్రస్తుతంవున్న ధాన్యాదుల నిల్వ 1949 జనవరి 15 వ తేదీనాటికి అనగా దాదాపు 7½ వారాలలో ఖర్చు అయిపోతుంది.

"ఈలోపున మరికొన్ని జిల్లాలలోను మరికొన్ని పట్టణాలలోను రేషనింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరగవచ్చు తత్ఫలితంగా ధాన్యాదుల నిల్వ మరీ త్వరగా ఖర్చు అయిపోతుంది. ప్రస్తుతపు ధాన్యాదుల నిల్వ 1949 జనవరి 15 తేదీ వరకు అనగా ఆరువారాలకు మాత్రం సరిపోవచ్చును [illegible]. డిసెంబర్ మాసాంతానికి [illegible] టన్నులు, రెండువారాలకు మాత్రమే సరిపడే సరకు నిల్వవుంటుంది.

"ఇండియా ప్రభుత్వంవారు [illegible] ధాన్యాదులలో కొంత భాగాన్ని [illegible] యించవచ్చు. కాని, ఈవిధంగా లభించే పరిమాణాలను పైలెక్కలు [illegible] లేదు. ప్రస్తుత పరిస్థితినిబట్టి చూస్తే ఇలా [illegible] జరీ చేయబడినవరకు బహుస్వల్పంగా మాత్రమే మనకు చేరగలదు. అందువలన వాటికి ఆశా

దానిలో కొత్త పంటలు సిద్ధమౌతాయి అందువల్ల మనం తీవ్రతరంగా వీలైనంత పరిమాణం ధాన్యాదులను సేకరించాలనే ఇండియా ప్రభుత్వం వారు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుత పరిస్థితి ఆందోళనకరంగా లేకపోయినప్పటికీ, మనకు అంతగా అనుకూలంగా లేదనేచెప్పాలి గనుక, మనం ఈ రాజధానిలో క్లిష్టస్థితినుంచి గట్టెక్కడానికి తగినట్లు జయప్రదంగా ధాన్యాదులను సేకరించాలి.

వర్షాభావం

"ఈ సంవత్సరం రెండు ఋతువులలోనూ వర్షాలు కురవలేదు. మొదటిసారి కొన్ని ప్రాంతాలలో వర్షాలు కురవలేదనుకున్నా, రెండవసారి మామూలుగా వర్షాలు కురిసినవనుకుని లెక్కలు కడితే, 1948-1949 లో 44 లక్షల టన్నులు వడ్లు పండుతాయనుకోవచ్చు అనగా ఇది మామూలు పంటకన్న ఆరు లక్షల టన్నులు తక్కువన్నమాట, దీనినిబట్టి ఈ సంవత్సరంలో ఇతర ధాన్యాల లోటునుకూడా చేర్చుకుంటే, మనకు పదిలక్షల టన్నులు కొరత వచ్చినట్లౌతుంది.

"కాని, రెండవసారికూడా వర్షాలు మామూలుగా కురవలేదుగనుక, ఈ లోటు పైన లెక్క వేసినదానికన్న అధికం కావచ్చు."

"ప్రస్తుతం రేషనింగ్‌గల ప్రాంతాలలో తలకు రోజుకు ఎనిమిది ఔన్సులు బియ్యం, రెండు ఔన్సులు ఇతరరకాల ధాన్యాదులు, మొత్తం పది ఔన్సులు చొప్పున రేషన్లు ఇవ్వబడుతున్నవి కొత్తపంటలు మార్కెట్టు చేరుకోడంతోనే ఈ రేషన్ పరిమాణాన్ని పన్నెండు ఔన్సులు చొప్పున చేయ అనుకుంటున్నాము ఈ ఉద్దేశంతోనే మేము 1949 లో చెన్నరాజధానికి 11 లక్షల టన్నులు ధాన్యాదులను కేటాయించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరివున్నాము. ఈ సంవత్సరంలోవలెనే మరుసటి సంవత్సరంలో కూడా ఇండియా ప్రభుత్వంవారు మనకు తోడ్పడగలరనే ఆశిస్తున్నాము.

స్వయం సహాయంపైనే ఆధారపడాలి

"మనం ఎంతవరకు స్వసహాయంపై ఆధారపడుతామో, తదనుగుణంగా మనకు బైటి సహాయం లభించగలదు, ఈ ఉద్దేశంతోనే మన ధాన్య సేకరణ యత్నాలను తీవ్రతరంగా సాగించి, ప్రభుత్వంవారు ప్రజలకు ధారాళంగా ధాన్యాదులను పంచడానికి తగినంత గరిష్ఠ పరిమాణాన్ని సేకరించడానికి కృషిచేయాలి.

ఉత్పత్తిదారులు సర్వసాధారణంగా అన్ని సరకుల ధరలూ పెరిగినవనీ, ఉత్పత్తికికూడా ప్రస్తుతం వ్యయం అధికమౌతున్నదనీ ఫిర్యాదు చేసినందున, వారి ఇబ్బందులను తీర్చడానికై ధాన్యసేకరణ సందర్భంలో ఉత్పత్తిదారులకు వడ్లవిషయంలో మణుగుకు రు. 1-8-0 చొప్పున, బియ్యం విషయంలో రు 2-0-0 చొప్పున అధికంగా ధర చెల్లించవలసిందని ప్రభుత్వంవారు ఆదేశించి వున్నారు. 1947 లో కూడా ఇదే రీతిగా ధరలు పెంచబడినవి. ప్రస్తుతం నిర్ణయించబడిన ధరల ప్రకారం బియ్యం విషయంలో మణుగుకు రు 4 చొప్పున అనగా 1947 నవంబర్‌లోవున్న ధరలో నూటికి 50 వంతులు చొప్పున ధర పెంచబడినది. అందువలన ధాన్యసేకరణ విధానం సంపూర్ణంగా జయప్రదం కావడానికై ఉత్పత్తిదారులు ఇతరవర్గాలు హృదయపూర్వకంగా సహకారం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను"

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభ

విజయవాడలో జరపడానికి కార్యవర్గం ఆమోదం

మద్రాసు, డిసెంబర్ 18 — ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘ కార్యవర్గంవారు డిసెంబర్ 10 వ తేదీని చెన్నపురి ఆంధ్రమహాసభా భవనంలో సమావేశమై క్రింది తీర్మానాలు ఆమోదించారు: "ఆంధ్రపత్రిక" సంపాదకులు శ్రీ నాళ్ల వెంకటేశ్వరరావుగారు సభకు అధ్యక్షత వహించారు శ్రీయుతులు వి. యస్. మూర్తి, జయంతి వెంకటకృష్ణారావు, పి. వి. [illegible], రావినూతల వెంకటరంగారావు నీలంరాజు వెంకటశేషయ్యగార్లు సభకు హాజరైనారు

ప్రసిద్ధ పత్రికా రచయితలు శ్రీయుతులు కోటంరాజు పున్నయ్య, పట్టాభి జగన్నాధం, కోటాలి శివరామకృష్ణ రావుగార్ల మరణానికి సంతాపం తెలియజేశారు వారి కుటుంబాలకు సానుభూతిని అందజేశారు.

డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యపంతులుగారిని, అఖిలభారత కాంగ్రెస్ మహాసభాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ సందర్భంలో అభినందించారు.

విజయనగరం, గుంటూరు, విజయవాడ పత్రికా రచయితలు, తమతమ నగరాలలో ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల వార్షిక మహాసభను జరపవలసిందిగా పంపిన ఆహ్వానాలు చదువబడినవి

ఈ సారి మహాసభను విజయవాడలో జరపుటే ఉచితమని సభవారు అభిప్రాయపడ్డారు. విజయవాడ పత్రికా రచయితల పక్షాన శ్రీ జి. ఆర్. కె శర్మగారు పంపిన ఆహ్వానాన్ని అంగీకరిస్తూ, ఆహ్వాన సంఘాన్ని ఏర్పరచి, సాధ్యమైనంత త్వరలో మహాసభను జరపవలసిందిగా కోరారు.

విజయవాడలో జరుగబోవు మహాసభ అధ్యక్షపదవికి "కృష్ణా" "త్రివేణి" పత్రికల సంపాదకులు శ్రీ కోలవెన్ను రామకోటేశ్వర రావుగారిని సూచించారు.

విశేష వార్తలు

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 18 —

నేటి ఓపెనింగు	32.16
నేటి క్లోజింగు	32.18

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ చవితి సోమవారం డిసెంబర్ 20-వ తేదీ

చవితి ఉదయం 6.57 గంటలవరకు

పంచమి తెల్లవారి 4.44 గంటలవరకు

ఆశ్లేష నక్షత్రం రాత్రి 8.58 గంటలవరకు

వర్జ్యం: పగ 8.30 నుంచి 10.1 గంటలవరకు

తిరిగి తెల్లవారి 5.41 నుంచి

శేష వర్జ్యం మంగళవారం ఉ॥ 7.12 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[సోమవారం, డిశెంబర్ 20]

విజయవాడ

357.1 మీటర్లలో: ఉదయం 7.0 గంటలకు సుప్రభాతం (రికార్డులు); 7.10 తెలుగులో వార్తలు, 7.20 వాద్య సంగీతము. 7.30 గ్రామపాట: రావపూడి సీతాపతిరావు. 8.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8.15 గానలహరి, (రికార్డులు) 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 గాత్రపాట: టి. పౌర్ణారావు, 6.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6.10 స్థానిక వార్తలు. 6.20 గీతామాధురి, (రికార్డులు): 6.30 గ్రామస్థుల కార్యక్రమం. (మద్రాస్‌నుండి రిలే) 7.15 తెలుగులో వార్తలు, 7.30 గాత్రపాట: రావపూడి సీతాపతిరావు. 7.45 ఆధునిక ఆంధ్ర గ్రంథ సమీక్ష: ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి; 8.0 గంటలకు గాత్రపాట: టి. పౌర్ణారావు: 8.30 సంగీతం; 9.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9.15 "ప్లానింగ్ ఫర్ ప్లెంటి" ఇంగ్లీషులో ప్రసంగం 9.30 బహురూపం, (రికార్డులు); 10.0 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7.30 గాత్రపాట: ఆర్. పద్మ, 8.30 గాత్రపాట: మహాదేవ అయ్యర్, మధ్యాహ్నం 2.5 క్లారొనెట్ (విలంబ విద్యాంసులు), 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5.30 గాత్రపాట: ఎస్. రాజం, 6.20 వీణ: ఎస్. ఎ. కళ్యాణి, 7.45 జంత్ర సమ్మేళనం; 8 గంటలకు ఎస్. పి. హొంటదమయంతి; 9.15 "సంతృప్తి" తెలుగు నాటిక రచన: జలసూత్రం రుక్మిణీనాధశాస్త్రి. 9.40 గాత్రపాట; ఎస్. వరదరాజ అయ్యర్.

41.82 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.15 తెలుగులో వార్తలు, 7.30 కె. ఎల్. సైగల్ (రికార్డులు).

[మంగళవారం, డిశెంబర్ 21]

విజయవాడ

357.1 మీటర్లలో: ఉదయం 7.0 గంటలకు సుప్రభాతం, (రికార్డులు); 7.10 తెలుగులో వార్తలు, 7.20 కృష్ణలీలాతరంగిణి, 7.30 వేణుగానం: జి. పావయ్య లింగదేవర, 8.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8.15 గాత్రపాట: ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 వేణుగానం: జి. పావయ్య లింగదేవర; 6.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6.10 స్థానిక వార్తలు, 6.20 కృష్ణలీలాతరంగిణి, 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.15 తెలుగులో వార్తలు, 7.30 చిత్రావళి, (రికార్డులు) 7.45 "మన తెనుగుసీమ": తెలంగాణ (తెలుగులో దేవులపల్లి. రామానుజరావు. ప్రసంగం) 8.0 గంటలకు "అనూరాధ" తెలుగునాటక రచన: గుడిపాటి వెంకటచలం, 8.30 గాత్రపాట: ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ. 9.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 9.15 యూనివర్సిటీ విద్యార్థుల కార్యక్రమం. "వ్యవసాయం" దివాన్ బహదూర్. సి. ఆనందరావు 9.30 చిత్రసీమ. (రికార్డులు); 10.0 గంటలకు ముగింపు

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం, 7.10 [illegible] (రికార్డులు). 7.30 గాత్రపాట, ఎస్. కృష్ణమూర్తి. 8.30 గాత్రపాట: టి. ఆర్. సావిత్రి, మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 2.0 నాదంగి (విలయవిద్యాంసులు). 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, 4 గంటలకు ఎలిమెంటరీ స్కూలువిద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5.30 పిడేలు. ఆర్. ఎల్. కృష్ణాచారియులు, 6.20 గాత్రపాట జి. ఎ. వెంకటరామ అయ్యర్. 7.45 గాత్రపాట: ఎం. కె. త్యాగరాజ భాగవతార్. (తిరుచినాపల్లినుంచి రిలే). 9.40 గాత్రపాట. కె. గణేశన్, 10 గంటలకు నాగస్వరం (రికార్డులు).

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.15 తెలుగులో వార్తలు, 7.30 "పెంకిపెళ్ళాం" సినిమా సమీక్ష, 9.30 రంతన్ (రికార్డులు).

తెనాలి, డిసెంబర్ 15 — తెనాలి మునిసిపల్ కౌన్సిల్‌వారు శ్రీ రావి సత్యనారాయణగారి అధ్యక్షతను 14 వ తేదీ సాయంత్రం 4 గంటలకు సమావేశమై 1949-50 బడ్జెటు ఎస్టిమేట్లను పరిశీలించి కౌన్సిల్‌కు నివేదించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించారు.

దేశంలో కార్మిక పరిస్థితి

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభలో చర్చ

గాంధీనగర్, డిసెంబర్ 18—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు నేటి ఉదయం సమావేశమై దేశంలోని కార్మిక పరిస్థితిని గురించి చర్చించారు. ఈ సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానించబడిన శ్రీ జగ్జీవన్ రామ్ (ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖామంత్రి) ఈ కార్మిక సమస్య సందర్భంలో తెలిపిన అభిప్రాయాలను వర్కింగ్ కమిటీ సభ్యులు ఆలకించారు.

శ్రీ గుల్జారీలాల్ నందా (బొంబాయి ప్రభుత్వం కార్మిక శాఖామంత్రి) నాయకత్వం కింద వచ్చిన రాయబారులు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులను కలుసుకున్నట్లు తెలుస్తున్నది. కార్మిక వర్గాలలో ప్రబలుతున్న అసంతృప్తినిగురించి దానిని నివారించే సాధనాలను గురించి రాయబారులు తెలియజేశారట.

కార్మికవర్గాలకు సంతృప్తిభావం కలుగజేయడం నిమిత్తం కమ్యూనిస్టులు కార్మికవర్గాలలో సాగిస్తున్న కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారానికి విరుగుడు నిమిత్తం భారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ చేసిన ముఖ్యమైన సిఫారసులలో కొన్నిటినైనా రాష్ట్రీయ ప్రభుత్వాలన్నీ అమలుజరిపేలాగ వర్కింగ్‌కమిటీవారు ఆదేశించాలని రాయబారులు సూచించారట.

విషయ నిర్ణయ సభలో తీర్మానామోదం

గాంధీనగర్, డిసెంబర్ 17—

కార్మిక సమస్యపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రతిపాదించిన తీర్మానాన్ని విషయ నిర్ణయ సంఘ సభ నేటి మధ్యాహ్నం ఆమోదించింది.

ఉత్పత్తి నిర్నిబంధంగా హెచ్చించబడాలనీ కార్మికులకు యజమానులకు మధ్య సామరస్యం సాధనగాలని, వర్కింగ్ కమిటీ తన తీర్మానంలో సూచించింది. సక్రమమైన వేతనాల నిర్ణయంపైన, లాభాలలో భాగం పొందడంపైన అలిండియా కాంగ్రెస్ కమిటీకి చెందిన ఆర్థిక కార్యక్రమ నిర్ణాయక సంఘం చేసిన సూచనలను తీర్మానం ఆమోదించింది. ఈ సూచనలను సాధ్యమైనంత త్వరలో అమలు జరపవలసినదిగా కేంద్రరాష్ట్రీయ ప్రభుత్వాలను ఈ తీర్మానం కోరింది,కూడా.

తీర్మానానికి ప్రతిపాదించబడిన పెక్కుసవరణలు తిరిగి ఉపసంహరించుకోబడినవి కొన్ని త్రోసివేయబడినవి.

శ్రీ బాబులాల్ జైన్ మూడుసవరణలను ప్రతిపాదిస్తూ, వర్గవిభేదరహితమైన సంఘవ్యవస్థను నిర్మించడమే లక్ష్యంగాగల కార్మికవిధానాన్ని ప్రభుత్వం అనుసరించాలన్నారు.

లాభాలలో ఎంత వాటా కార్మికులకు చెందాలో నిర్ణయించాలని శ్రీ జగన్నాథరావు ఒక సవరణను ప్రతిపాదించాడు.

వ్యవసాయ కూలీల పరిస్థితిని చక్కబరచడానికి దోహదమిచ్చే చర్యలను వెనువెంటనే తీసుకోవలసినదిగా రాష్ట్రీయ ప్రభుత్వాలను ఆదేశించమనే క్లాజును చేర్పించడానికి శ్రీ కిషన్‌లాల్ శాక్సేనా యత్నించాడు.

వ్యవసాయకూలీల పరిస్థితి చక్కబరచడానికి సాధ్యమైనంత త్వరలో అన్నమాటను తీసివేసి అయిదేళ్ళలో పుగా అని గడువును నిర్ణయించవలసిందని శ్రీ ప్రజేశ్వరి మండల్ ఒక సవరణను ప్రతిపాదించాడు.

కార్మిక మంత్రి సమాధానం

ఇండియా ప్రభుత్వ కార్మికశాఖా మంత్రి శ్రీ జగజీవనరామ్ తీర్మానంపై చర్చను ముగిస్తూ ఇండియా ప్రభుత్వం కార్మికుల విషయంలో అనుసరిస్తున్న విధానం అచిరాల గాంధీజీ అభిమతానికి అనుగుణంగా వుందన్నాడు.

కార్మికుల యోగక్షేమ పరిరక్షణపట్ల తనకుగల బాధ్యతను కాంగ్రెసు ఎప్పుడు విస్మరించలేదన్నాడు.

పారిశ్రామికసంస్థల నిర్వహణ బాధ్యతను గుర్తించగలిగేటట్లుగా కార్మికులలో ప్రబోధం కలిగించవలసి వుందన్నాడు.

కార్మికులకు లాభాలను పంచడంలోను, వేతనాల విషయంలోను అలిండియా కాంగ్రెసు కమిటీ చేసిన సూచనలను ప్రభుత్వం ఆమోదించిందన్నాడు.

ఆహార ధాన్యాలు, గుడ్డ—ఇంకా అనేక వస్తువులు సరిగా అందుబాటులో లేనప్పుడు రైల్వే కార్మికులు సమ్మె తలపెడితే, వారికే అది అనర్థకరంగా పరిణమించగలదన్నాడు.

1942 లో కార్మికులపై కమ్యూనిస్టులు ప్రాబల్యం సంపాదించుకొనడానికి అవకాశం కలిగిందని, ఆ ప్రాబల్యం ఇప్పుడు తగ్గిపోయి ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసే కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్నదనీ శ్రీ జగజీవనరామ్ అన్నాడు.

కార్మికుల అభివృద్ధి, అభ్యున్నతులవిషయంలో ప్రభుత్వం సమగ్రమైన చర్యలను తీసుకొనలేకపోయినమాట నిజమే అయినప్పటికీ, ప్రభుత్వం తనకు లభించిన స్వల్ప వ్యవధిలోను సాధించిన కృషి ప్రశంసనీయంగాక తప్పదని ఆయన అన్నాడు.

త్వరలోనే వర్గభేదరహితమైన సంఘవ్యవస్థ ఏర్పడి, కార్మికులకు సక్రమ వేతనాలు, లాభం లో భాగం ముట్టగలదనే తాను ఆశిస్తున్నాననిచెప్పి శ్రీ జగజీవనరామ్ అన్నాడు.

తీర్మానం ఆమోదించబడింది. తీర్మాన పాఠాన్ని "ఆంధ్రప్రభ" ఇదివరకే ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.



స్వతంత్ర భారతావనిలో తొలి కాంగ్రెస్: రెండు లక్షలకుపైగా ప్రేక్షకుల ఆగమనం

అనవసరమైన ఆర్భాటంలేకుండా సరాసరి కార్యక్రమం అమలు

జయపూర్ సభ మొదటిరోజు వివరాలు

గాంధీనగర్, డిసెంబర్ 18—

కాంగ్రెస్ మహాసభ 55 వ సమావేశం నేటి మధ్యాహ్నం సరిగా 2-30 గంటలకు రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులు గారి అధ్యక్షతను సమావేశమై విదేశాంగ విధానానికి సంబంధించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన పిమ్మట సాయంకాలం 6-45 గంటలకు వాయిదా వేయబడింది.

ఇదివరలో కాంగ్రెస్ మహాసభలలో ద్యోతకమౌతూవచ్చిన ఆనందోత్సాహాలుగాని, కోలాహలంగాని అపురూపమై కార్యక్రమం ఉన్నదివున్నట్లు సూటిగా కొనసాగించబడింది.

నేటి సాయంకాలం సమావేశాన్ని వాయిదా వేయడానికి ముందు విషయ నిర్ణయ సంఘసభ రేపు ఉదయం 8.30 గంటలకు ప్రత్యేక సమావేశం జరుపుతుందని అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ప్రకటించారు.

ప్రజాసేవ విషయంలో కాంగ్రెస్ మంత్రులు, శాసనసభల, అసెంబ్లీల సభ్యులు గమనించవలసిన నియమాలకు సంబంధించిన తీర్మానాన్ని గురించి పునరాలోచించడానికే ఈ ప్రత్యేక సమావేశం జరుగుతున్నట్లు తెలియవచ్చింది.

వర్కింగ్ కమిటీ త్రోసివేసిన ఈ తీర్మానాన్ని శ్రీ మహేశ చంద్ర మిశ్ర సవరణతో విషయ నిర్ణయ సంఘసభ నేటి ఉదయమే ఆమోదించింది.

సమావేశం వివరాలు

స్వతంత్ర రాజ్యంగా ఇండియా అవతరించిన పిమ్మట కాంగ్రెసు మహాసభ సమావేశం కావడానికి ఇదే మొదలు: కాంగ్రెస్ మహాసభ ఏ సంస్థానంలోనైనా సమావేశం కావడానికికూడా ఇదే ప్రథమం.

ఉదయంనుంచి సభా మందిర ద్వారాల దగ్గర వేలకువేలుగా ప్రజలు గుమిగూడారు. సమావేశం ఇక కొంతసేపటికి ప్రారంభమౌతుందనగా, ద్వారాల దగ్గర రద్దీహెచ్చి, ప్రేక్షకులు సక్రమంగా మందిరంలో ప్రవేశించడంకోసం చెయ్యబడిన ఏర్పాటులన్నీ విఫలమై పోగలవేమో అనిపించింది. కాని వలంటీర్ల కృషిమూలంగా ప్రేక్షకులు తమతమ ఆసనాలలో చేరుకోవడంతో సభ సక్రమంగా ప్రారంభమయింది. స్త్రీలేమి, పురుషులేమి సుమారు రెండు లక్షల మంది ఈ బహిరంగ సమావేశానికి హాజరైనారు.

వేలకువేలుగా వచ్చిన ప్రేక్షకులలో అందరి దృష్టిని ఆకర్షించినవారు భిల్లులు. చిత్ర విచిత్ర వర్ణాంచి తమువైన దుస్తులు ధరించిన భిల్లు కొన్ని వేలమంది సమావేశానికి వచ్చారు.

రాజపుటానా సంస్థానాలలోని గ్రామీణులు బిలువే, బహిరంగ సమావేశంలో పాల్గొనడానికి అవకాశం లేకపోయిన గ్రామీణ ప్రజలు అధ్యక్ష వేదికకు అభిముఖంగా వున్న మోతీడోంగ్రీ కొండల నెక్కి కూర్చున్నారు. వరుసగా బారులు తీర్చినట్లున్న ఆరవల్లి పర్వతశ్రేణి కాంగ్రెస్ ప్రాంగణానికి అపూర్వగాంభీర్యాన్ని సమకూర్చింది

ఇంచుమించుగా వెయ్యిమందికిపైగా కూర్చొనడానికి వీలుగా, ఎత్తుగా, విశాలంగా నిర్మించబడిన అధ్యక్షవేదికపై రాష్ట్రపతి, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, విషయ నిర్ణయ సంఘ సభ్యులు, వర్కింగ్‌కమిటీ సభ్యులు, ఆహ్వాన సంఘంలోని ముఖ్యులైన సభ్యులు, ఇతర ప్రముఖులు కూర్చున్నారు. వేదిక జెండాలతోను, పూలమాలలతోను మనోజ్ఞంగా అలంకరించబడింది

దేశంలోని వేర్వేరు రాష్ట్రాలకు చెందిన గవర్నర్లలో అయిదుగురు హాజరైనారు. వీరు శ్రీమతి సరోజినీదేవి, శ్రీ కె. ఎమ్. కట్జూ, మిస్టర్ అసఫాలీ, శ్రీ మంగళదాస్ పక్వాసా, శ్రీ ఎం. ఎస్. అనే. రాష్ట్రీయ గవర్నర్లు కాంగ్రెస్ సమావేశానికి హాజరుకావడానికి కాంగ్రెస్ చరిత్రలో—ఇదే మొదటిసారి.

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, శ్రీ కె. సి. నియోగి, శ్రీ ఎన్. వి. గాడ్గిల్, శ్రీ జగ్జీవన్ రామ్, డాక్టర్ జి. వి. కేస్కర్, శ్రీ రంగారావు దివాకర్‌లు సహా కేంద్ర, రాష్ట్రీయప్రభుత్వాలకు చెందిన మంత్రులుకూడా హాజరైనారు.

సంస్థానాల ప్రధానులలో జమ్మూ, కాశ్మీరు ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా, జోధ్‌పూర్ ప్రధాని శ్రీ జయనారాయణ వ్యాస్, జైపూర్ ప్రధాని శ్రీ హీరాలాల్‌శాస్త్రి, ఇంకా మరికొందరు అధ్యక్షవేదికపై కూర్చున్నారు.

అంతర్జాతీయ రాజకీయరంగంలో స్వతంత్ర భారతదేశం వహిస్తున్న ఇతోధిక ప్రాముఖ్యానికి సూచనగా కాబోలు, పెక్కు విదేశ రాయబార కార్యాలయాలు ఈ సమావేశానికి తమ ప్రతినిధులను పంపించినవి.

కాశ్మీర్ ప్రధాని షేక్‌అబ్దుల్లా సభామందిరంలోకి రాగానే ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు

భారతజాతి జనకునికి శ్రద్ధాంజలి సమర్పించడం కోసం ప్రత్యేకంగా లండన్‌నుంచి వచ్చిన మిస్ మురియల్ లెస్టర్ (గాంధీజీ లండన్ వెళ్ళినపుడు ఆతిథ్యమిచ్చిన బ్రిటిష్ మహిళ) అనేకుల దృష్టిని ఆకర్షించి, గౌరవ భాజనురాలయింది.

అఖిలభారత వార్తాపత్రికా సంపాదకుల సంఘాధ్యక్షుడు శ్రీ దేవదాస్‌గాంధీ, ఇండియన్, ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ తుషార్ కాంతి ఘోష్‌కూడా సమావేశానికి వచ్చారు.

సభకు రానివారిలో ముఖ్యులు ఇదః పూర్వం కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, గవర్నర్ జనరల్ శ్రీమాన్ రాజగోపాలాచారిగారు

అనారోగ్యంకారణంగా రాలేకపోయానని డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రభుత్వ నాయకుడుగావుంటూ, ఏ రాజకీయపక్షంతోను బహిరంగంగా ప్రమేయం పెట్టుకోవడం యుక్తంకాదనే భావంతోనే రాలేదని శ్రీ రాజగోపాలాచారిగారు తెలియజేశారు.

అజేయమైన భారతాత్మశక్తి మూర్తిభవించిన కాంగ్రెస్ సంస్థ నిర్దేత గాంధీజీ లేవిలోటు సమావేశంలో పూర్తిగా, స్పష్టంగా తోచింది. ఇట్టి సమావేశాలలో ఉత్తేజపూరితమైన ఉపన్యాసాలు యిచ్చి, సదస్యులను పులకాంకితులను జేసే మహానాయకుడు తమ మధ్య కానరాకపోయిన సంతాపం అందరిలోను ద్యోతకమయింది.

హాసవదనంతో, ముకుళితకరాలతో—దేశీయులకు సుపరిచితమైన భంగిమలోని ఆయన తైలచిత్రం అధ్యక్షుని వేదికకు వెనుక ప్రేలాడుతూ, సభా కార్యక్రమానికి ఆయన ఆశీర్వచన బలం వుందనీ ఆయన ఆత్మబలం అందరికీ లభించగలదనీ తోపింపజేస్తు వుంది. భౌతికంగా తిరోహితుడైనా ఆత్మస్వరూపుడుగా ఆయన అక్కడనే వున్నట్లుగా సుపురించే మరి రెండు చిత్రాలు—నవకాళీలోను, ఇండియాలోని ఇతర ప్రాంతాలలోను సాగించినపర్యటన అత్యాసాధన తత్వరతను స్ఫురింపజేసేవికూడా ఆయన ప్రతిమకు ఇరువైపుల అమర్చబడినవి.

ఎరుపు, ఆకుపచ్చ రంగుదుస్తులు ధరించిన అనేకమంది దేశసేవికలు సభామందిరానికి వింత శోభను ఒసగూర్చారు.

అధ్యక్షుని రాక

పూర్వపు కాంగ్రెస అధ్యక్షుల నాయకత్వంలో కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుల మధ్యన రాష్ట్రపతి, ఆ తర్వాత అనేకమంది వలంటీరు, దేశసేవకలు. బాజాభజంత్రీలతో సాగించిన ఊరేగింపు సరిగా 2-30 గంటలకు సభామందిరం చేరుకొంది. "ప్రేక్షకుల ఆనందకోలాహలంమధ్య, దూనభోంతరాళాలు మార్మోగిన జయజయధ్వానాల మధ్య అధ్యక్షుడు అధ్యక్షవేదిక నెక్కి, లనకు అఖండ స్వాగతమిచ్చిన ప్రేక్షకులకు నమస్కరించారు.

తదుపరి వందేమాతరం ప్రార్థన గీతంతో సమావేశం ప్రారంభమయింది.

ఈ గీతం పాడుతున్నపుడు ప్రేక్షకులంతా గౌరవ పూర్వకంగా నిలబడి, నిశ్శబ్దంగా వున్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ గోకుల భాయ్ భట్ ప్రతినిధుల నుద్దేశించి, సంక్షిప్తంగా హిందీలో ఉపన్యసించారు.

ఈ ఉపన్యాసం నిన్నటి "ఆంధ్రప్రభ" లోనే ప్రకటించబడింది.

రాజేంద్ర ప్రసాద్ సందేశం

కాంగ్రెస్ కార్యదర్శి ఆచార్య జుగల్ కిశోర్ దేశంలోని ప్రముఖులనుంచి, సంస్థలనుంచి, విదేశాలనుంచి వచ్చిన సందేశాలను చదివి వినిపించారు.

ముందు డాక్టర్ రాజేంద్రప్రసాద్ సందేశాన్ని ఆయన చదివారు. తన సందేశంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ విధంగా అన్నారు:

'మన ప్రభుత్వం ఇంకా ఎన్నో ముఖ్యసమస్యలను ఎదుర్కొంటున్నది. అధికారం చేబూనిన ఏ-దిలోను ఏవిధంగా ధైర్య సహనాలతో అనేక సమస్యలను పరిష్కరించిందో, అదే విధంగా ఇటుపైనకూడా మిగిలిన సమస్యలను పరిష్కరించగలదనే నేను విశ్వసిస్తున్నాను."

"తన లోపాలను, దౌర్బల్యాలను సవరించుకొని, మన జనానీకంగా లభించిన స్వాతంత్ర్యాన్ని బలపరచుకొనడానికి, సద్వినియోగం చేసుకొనడానికి వీలుగా, మహాశక్తివంతమైన సంస్థగా రూపొందడమే కాంగ్రెస్ ప్రస్తుత కర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని సాధించడానికి గాంధీజీ చెప్పిన రెండు విషయాలు కాంగ్రెస్‌వాదు జ్ఞాపకం వుంచుకోవాలి. మొదటిది నిస్వార్థసేవ, రెండవది సత్యానికి, అహింసకు కట్టుబడివుండడం. ఈ రెండింటికి కట్టుబడి వర్తించేసత్వంలో, స్వరాజ్య సాధనజరిపొందినట్లే, సంస్థను బలపరచడంలోకూడా కాంగ్రెస్‌వాదులు విజయాన్ని సాధించగలరు.

"ముందురోజులను సౌఖ్య, సౌభాగ్య వికసితం చెయ్యగలదు."

సందేశాలు పంపినవారిలో బొంబాయి గవర్నర్ రాజా మహారాజ్‌సింగ్, మధ్యభారత యూనియన్ రాజప్రముఖ్, సర్ హోమీ మోడీ, మలయా ప్రతినిధివర్గనాయకుడు సర్దార్ బుధసింగ్ మొదలైనవారున్నారు.

బర్మా, లంక, నేపాల్, ఫ్రెంచి ఇండియాల నుంచి కూడా సందేశాలు వచ్చినవి.

లంక ప్రతినిధులు "స్కార్పియన్ ఆర్చిడ్" పూలగ్రుచ్చిన ఒక మాలను గొనివచ్చారు ఈ పూవులు నెంరోజులవరకు వాడిపోవట

అమెరికాలోని భారతీయుల తరఫున డాక్టర్ అనుప్‌సింగ్ ఒక సందేశం పంపుతూ అందులో ఇలా అన్నాడు:

"దారిద్ర్య నిర్మూలనమే ఇండియాలో ఈనాడు ప్రథమావశ్యకత అని మేము భావిస్తున్నాము ఇండియా పునరుజ్జీవనకే మన జీవితాలను పునరంకితం చేద్దాం."

ఫ్రెంచిఇండియా ప్రతినిధి శ్రీ పురుషోత్తంరెడ్డి పంపిన సందేశంలో ఇండియాలోని ఫ్రెంచి ప్రాంతాలు త్వరలోనే ఇండియన్ యూనియన్‌లో చేరిపోగలవనే ఆశను వెలిబుచ్చారు.

సందేశాలు చదవడం పూర్తికాగానే ఆహ్వాన సంఘాధ్యక్షుడు, సభ్యులు అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని పుష్పమాలాలంకృతులను జేశారు.

సదస్యుల హర్షధ్వానాలమధ్య ఆయన లేచి ముందు తన ఉపన్యాససారాంశాన్ని 20 నిమిషాల పాటు హిందీలో వివరించి, ఆ తర్వాత ఇంగ్లీషులో సుమారు మున్నావుగంట ఉపన్యసించారు.

అధ్యక్షోపన్యాసాన్ని "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది.

ఉపన్యాసానికి పిమ్మట డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు మూడు సానుతాప తీర్మానాలను ప్రతిపాదించగా, ప్రేక్షకులు గౌరవపూర్వకంగా లేచి నిలువబడి, నిశ్శబ్దంగా వాటి నామోదించారు.

మొదటి తీర్మానంలో జాతిపిత గాంధీజీ హత్యకు సంతాపాన్ని, లజ్జను, రెండవ తీర్మానంలో దేశ స్వాతంత్ర్యంకోసం ప్రాణాలను బలియిచ్చిన భక్తులకు జోహార్లను, మూడవ తీర్మానంలో భాయిదేశాయి జీన్నా, కె ఎఫ్ నారిమన్, బి. జి హార్నిమన్‌లకు ఆయన బాష్పాంజలిని అర్పించారు.

ఆ తర్వాత విషయ నిర్ణయ సంఘ సభవారు ప్రవేశపెట్టిన చిత్తు తీర్మానాలు ఆమోదించబడ్డాయి

కాంగ్రెస్ లక్ష్యాలను నిర్వచించే తీర్మానం ఒకటి, విదేశాంగ విధానానికి సంబంధించినది ఒకటి.

కాంగ్రెస్ లక్ష్యాలను నిర్వచించే తీర్మానంపై పండిట్ నెహ్రూ 40 నిమిషాలపాటు ఉపన్యసించారు.

ఈ ఉపన్యాసాన్ని నేటి సంచికలోనే వేరొకచోట ముద్రిస్తున్నాము"

వ్యవధి చాలనందున సవరణలను ఉపసంహరించుకొనవలసినదిగా పెక్కుమంది సభ్యులకు తాను నచ్చచెప్పానని అధ్యక్షుడు అన్నాడు

ఈ రెండు తీర్మానాలు ఆమోదించబడిన పిమ్మట సమావేశం రేపు ఉదయానికి వాయిదా పడింది.

రేపటి ఉదయం జరిగే బహిరంగసభలో ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ ఉపన్యసిస్తాడనుకొంటున్నారు:

పత్రికా విలేఖరుల నిర్గమనం

"కాంగ్రెసు మహాసభలలో కనిపించే ఆడంబరాట్టహాసాల మాయలేమి. దేశ స్వాతంత్ర్య సమరంలోని అతిముఖ్య ఘట్టాలను జ్ఞాపకంచేసే దృశ్యాలు నేటి సమావేశంలో స్ఫురించినవికాని కొన్ని సమావేశాలలో ప్రకోకమౌతూవుండే ఆర్భాటం సంపత్తి మహోత్సాహం, కోలాహలం ముఖ్యమైనవి

కార్యక్రమం సరాసరిగా, సూటిగా కొనసాగింది

తమకు సరిగా సౌకర్యాలు కలిగించకపోవడం పట్ల ఆక్షేపణగా సుమారు నూరుగురు పత్రికా విలేఖరులు సమావేశం నుంచి వెళ్ళిపోయారు. రేపటి సమావేశానికి వారికి కావలసిన సౌకర్యాలను సమకూర్చుతానని ఆహ్వానసంఘాధ్యక్షుడు వాగ్దానం చేశాడు. అధ్యక్షుడు ఈ సందర్భంలో సంతాపాన్ని వెలిబుచ్చాడు

కాంగ్రెస్ లక్ష్యాలు నిర్వచించే తీర్మానంపై ప్రసంగించడానికి పండిట్ నెహ్రూ లేవగానే, ఒక వృద్ధుడు త్రివర్ణజాతీయ పతాకంతో వచ్చి, ఆయనపై గులాబీపూలు విసర నారంభించాడు.

పండిట్ నెహ్రూ ఒక నిమిషం ఆగి, చుట్టూను చూసి, ముందుకు త్రోసుకువస్తున్న జనాన్ని చూసి, కలవరపడి, ఆ వృద్ధుని వెనుకకునెట్టి, వాలంటీర్లను ఎక్కడివారిని అక్కడనే కూర్చోవలసిందనీ, పరిస్థితిని మరింత అగమ్యం చెయ్యవలదనీ హెచ్చరించాడు.

ప్రేక్షకుల నుద్దేశించి గంభీరంగా "ఆగండి, ముందుకు రావద్దు" అని ఘోషించాడు. ఆ కేక మంత్రంలా పనిచేసింది. సభామందిరం నిస్తబ్దమైంది. ఆయన ఉపన్యాసం ప్రారంభించాడు



డిసెంబర్ 18 వ తేదీన ఆల్‌ఇండియా కాంగ్రెసు కమిటీ సభలో వేదికపై పటేల్, పట్టాభి, నెహ్రూ, శంకరరావుదేవ్ ప్రభృతులున్న దృశ్యం.

గాంధినగర్‌లో ఒకని అరెస్టు

గాంధినగర్, డిసెంబర్ 18—

కాంగ్రెసు విషయ నిర్ణయ సభావేదికద్వారం దగ్గర నిలబడిన ఒక వ్యక్తి గుప్తాయుధాన్ని ధరించి అనుమానాస్పదంగా ప్రవర్తించినందున కాంగ్రెసు వలంటీర్లు పట్టుకొని పోలీసులకు అప్పగించారని, కాంగ్రెస్ సేవాదళ ఉద్యోగులవల్ల తెలుస్తున్నదని యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు.

తూర్పు బెంగాల్ సరిహద్దు ప్రాంతాలలోనుంచి ధాన్యాదులను సరిహద్దులు దాటించి ఇండియన్ యూనియన్‌లోకి దొంగతనంగా రవాణా చేసేవారిని కాల్చి వేయాలని తూర్పుబెంగాల్ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్లు ఢాకావార్త. ఇ నేరంచేసిన ఒక వ్యక్తి వాస్తవంగా ఇలా కాల్చివేయబడడం జరిగిందట.

జాతీయ భాషా దురభిమానులకు నెహ్రూ మందలింపు

గాంధీనగర్ డిసెంబర్ 18—

నేటి జయపూర్ కాంగ్రెసు మహాసభలో జాతీయ భాషాదురభిమానులను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిరసించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు ఉపన్యసిస్తూ వుండగా, హిందీ భాషా వ్యామోహి పండిట్ బాలకృష్ణ శర్మ మధ్యలో జోక్యం కలిగించు,కొని ఇండియాకు హిందూస్థానీ జాతీయభాష కాదగునని అధ్యక్షుడు చేసినవాదనను సవాలు చేశారు

రాష్ట్రపతి ఉపన్యాసం పూర్తి అయినపిమ్మట కాంగ్రెసు లక్ష్య నిర్వచన తీర్మానంపై ప్రసంగిస్తూ, రాష్ట్రపతి ఉపన్యసిస్తూవుండగా పండిట్ బాలకృష్ణశర్మ జోక్యం కలిగించుకున్న సంగతి ప్రసక్తిచెచ్చి, నేడు భారత ప్రజానీకంలోని కొన్ని వర్గాలలో వ్యాపించివున్న సంకుచిత దృక్పథానికి ఇది నిదర్శనమని, అంత అసభ్యంగా, అసత్యంగా వ్యవహరించవలసిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు.

ఈ సందర్భంలోనే పండిట్ నెహ్రూ ఇంకా యిలా అన్నారు:—

"హిందీని జాతీయ భాషగా పరిగ్రహించవలెనా లేదా అన్నది వేరొక సమస్య కాని, అందు నిమిత్తమై ఇప్పుడు ఆందోళన సాగించవలసిన అవసరం ఏమివచ్చిందో నాకు అర్థంకావడంలేదు ఇది సముచితమనవిధానం కానేకాదు. లోగడకూడా ఇట్టి విధానాన్ని నేనెంతమాత్రం హర్షించేవాడిని కాను అప్పటివలెనే ఇప్పుడుకూడా ఇట్టి విధానాన్ని హర్షించలేను నేడేకాదు, ఇక ముందు కూడా హర్షించను సరికదా, నాశక్తి వున్నంతవరకు ఇటి విధానాన్ని ప్రతిఘటిస్తూనే వుంటాను."

పండిట్ నెహ్రూ ఉపన్యాసం పూర్తిఅయిన పిమ్మట యు. పి. కాంగ్రెస్ డెలిగేట్ శ్రీ రఘువీర్ శరణ్ మిత్రా మాట్లాడుతూ పండిట్ నెహ్రూను ఉద్దేశించి ఇలా అన్నాడు:—

"హిందీ జాతీయభాష కావాలన్న ఒకవ్యక్తిని మీరు పూర్తిగా నిరసించారు. వాదిమీద కూడా ఏది సమంజసం కాదన్నారోమీరు ఆనవేయడం లేదా? హిందీ భాషాందోళననే మీరు ప్రతిఘటిస్తున్నారు కాదా?"

ఇంతలోకే పండిట్ నెహ్రూ మైక్రోఫోన్ ముందుకువచ్చి ఆ ప్రతినిధికి ఇలా సమాధానమిచ్చారు:

"జాతీయ భాషాసమస్యను గురించి రాష్ట్రపతి ఉపన్యసిస్తూ వుండగా, ఆయన మధ్యలో జోక్యం కల్పించుకొని రాష్ట్రపతి ఉపన్యాసానికి ఆటంకం కల్పించాడు కనుకనే ఆ సంగతి నేను ఇప్పుడు ముచ్చటించవలసివచ్చింది. జాతీయ భాషాసమస్యను గురించి చర్చించే సమయంలో ఆతనికి నాకుకూడా మా వాదనలు వివరించడానికి సమంగా అవకాశం లభిస్తుంది."

పాకిస్థాన్, ఈ రాన్‌ల మధ్య విమాన ఒడంబడికకై రాయబారాలు ప్రారంభమైనట్లు కరాచీ వార్త.

జానపద సంస్కృతీ ప్రచారం

గాంధినగర్‌లో సభ

గాంధినగర్, డిసెంబర్ 18—

నేడు ఆచార్య కృపలాని అధ్యక్షతన జరిగిన గ్రామీణ సంస్కృతి సమావేశంలో గ్రామోద్ధరణ సమస్యపై చర్చ జరిగింది

వివిధరాష్ట్రాలకు చెందిన అనేకమంది ప్రముఖులు ఈ సభలో పాల్గొన్నారు.

ఈ సభలో వివిధప్రాంతాలలో వున్న జానపద నృత్యాంశాలను వివరిస్తూ ప్రదర్శనలు జరిగినవి.

ఆచార్య కృపలానీ అధ్యక్షతన గ్రామీణులకు విద్యాబోధ సమస్యను పరిష్కరించేందుకై ఒక ఉపసంఘం నియమించబడింది.

జానపద నృత్య, సంగీతవేత్తల సమావేశం

సర్వోదయ వస్తు ప్రదర్శనలో

గాంధినగర్, డిసెంబర్ 18—

అఖిలభారత జానపద నృత్య, సంగీత వేత్తల ప్రథమ సమావేశం నిన్న మధ్యాహ్నం సర్వోదయ వస్తు ప్రదర్శనలోని "శెక్సెర్‌హాల్"లో ఆచార్య జె. బి. కృపలానీ అధ్యక్షతను జరిగింది.

ప్రొఫెసర్ పి. సాంబమూర్తిగారు (మద్రాసు యూనివర్సిటీ) స్వాగతోపన్యాసమిస్తూ, జానపద గేయాల నృత్యం విశేషాలను పేర్కొని ప్రాజ్ఞులందరు ఈకళ వల్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఉద్బోధించారు.

నిర్మాణకార్యక్రమ సేవకుల సభ

గాంధినగర్, డిసెంబర్ 18—


గాంధిమహాత్ముడు ప్రబోధించిన సూత్రాలపై నిర్మాణ కార్యక్రమాన్ని భారత గ్రామసీమలలో ప్రచారం చేసే నిమిత్తమై తగు కార్యక్రమాన్ని చర్చించడానికి సోమవారంనాడు సర్వోదయ ప్రదర్శనలో నిర్మాణ కార్యక్రమ సేవకుల సమావేశం జరగగలదు.

ఆదివారంనాటి కార్యక్రమం

గాంధినగర్, డిసెంబర్ 18—

రేపు ఉదయం 8.30 గంటలకు జయపూర్ కాంగ్రెస్ విషయ నిర్ణయ సభ ప్రత్యేక సమావేశం జరుగుతుంది. 9.30 గంటలకు మహాసభ ప్రారంభమౌతుంది. ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 12 లోపుగా శరణార్థుల సభ జరుగుతుంది. మధ్యాహ్నం 12 నుంచి రెండు గంటల లోపుగా మహిళాసభ. రాత్రి 7.30 నుంచి 10 లోపుగా కాంగ్రెస్ సేవాదళ వలంటీర్ల సభ జరుగుతుంది.

చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీ సభ్యులు గురువారంనాడు సమావేశమై చంద్రనగరు ఇండియాలో విలీనం చేయాలని ఒక తీర్మానం చేశారు. దీనికై 1949 మార్చి 31 వ తేదీగడువు పెట్టి, ఇండియా, ఫ్రాన్సు ప్రభుత్వాల రాయబారాలు ప్రారంభించాలని సభవారు సూచించారు.



Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 301
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
21-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

8066 47

ప్రధాని పదవికి సన్‌ఫో తిరస్కృతి

నాన్‌కింగ్, డిశెంబర్ 19—

కోమింగ్‌టాంగ్ పక్షంలోని మితవాద, కన్సర్వేటివ్ నాయకులను సమాధానపరచి, కొత్త మంత్రివర్గ నిర్మాణానికై చేసిన యత్నాలు ఫలించనందున తాను ప్రధానమంత్రిగా వుండబోనని డాక్టర్ సన్‌ఫో, జనరలిజ్మో చాంగ్ కై-షేక్‌తో నేటిరాత్రి అధికార పూర్వకంగా చెప్పివేశాడట.

జర్మన్ యుద్ధ ఖైదీలు

ఇప్పటికీ వేలాదిగా రష్యాలో వున్నట్టు ఆరోపణ

బన్, డిశెంబర్ 18

ఇప్పటి కింకా లక్షలాది జర్మన్ యుద్ధఖైదీలు, స్త్రీలు, పసిపాపల సమేతంగా అతిశోచనీయ పరిస్థితులలో రష్యా, పోలెండ్, యుగోస్లావియాలలో నిర్బంధంలో వున్నారని నేడు జర్మన్ రాజ్యాంగపరిషత్తు ప్రధాన ఉపసంఘం తీర్మానించింది.

"గంధీకి జై" విజయధ్వానాల మధ్య జయపూర్ కాంగ్రెస్ సమాప్తి

"నేను నిర్మొహమాటిని; కాంగ్రెసువారు కర్తవ్యం మరిస్తే సహించబోను" అని డాక్టర్ పట్టాభి హెచ్చరిక

జాతీయసంస్థ పునరుద్ధీపనకు సంతత కృషి చేయుగలనని రాష్ట్రపతి వాగ్దానం

గాంధీనగర్, డిశెంబర్ 19—

"మహాత్మాగాంధీకి జై", అనే నినాదాలు మిన్నుముట్టుతుండగా, "జనగణమన" దిగ్దిగంతాల ప్రతిధ్వనిస్తుండగా 55వ కాంగ్రెసు మహాసభ నేటి రాత్రి 9-15 గంటలకు పూర్తి అయింది.

మహాసభను ముగింపుచేస్తూ, క్రమశిక్షణ విషయంలోనేమి, కార్యక్రమ నిర్వహణలోనేమి నిర్మొహమాటంతో తాను వ్యవహరించగలనని, కాంగ్రెసు వాదుల కర్తవ్య విస్మరణను తాను సహించబోనని హెచ్చరిస్తూ కాంగ్రెసువాదు లందరు క్రమశిక్షణతో పరస్పర సహకార సుహృద్భావాలతో కాంగ్రెస్ లక్ష్య సాధనకు కృషి చేయాలని రాష్ట్రపతి పట్టాభి హెచ్చరించాడు.

విషయ నిర్ణయ సభలో ఆమోదించబడిన తీర్మానాలు పన్నెండువరకు నేటి మహాసభలో ఆమోదించబడినవి. ఇండియాలో విదేశ స్థావరాల భవిష్యత్తు, మత దురహంకార వ్యాప్తి మున్నగు సమస్యలపై అతి ప్రధాన తీర్మానాలు ఇందులో కలవు.

మహాసభ ముగింపు సందర్భంలో ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉపన్యసిస్తూ నేడు ఇండియాను, సమస్త ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాల్సి...

ముఖ్యంగా ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ గోకుల్ భాయ్‌భట్, శ్రీ హీరాలాల్‌శాస్త్రి మున్నగువారికి ధన్యవాదములు సమర్పించి పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నాడు:—

"ఈ కాంగ్రెసు మహాసభ మన కొక గుణపాఠం నేర్పింది. ఇకముందు ఇంత బ్రహ్మాం...

కాశ్మీర్ సమస్య ప్రసక్తికితెచ్చి ఈ సమస్యనుగురించి ప్రత్యేకంగా ఒక తీర్మానాన్ని చేయడం మంచిదికాదని నిర్ణయించబడిందనీ, కాశ్మీర్ గౌరవ ప్రతిపత్తులే మన గౌరవప్రతిపత్తులు కనుక ఎంతటి కష్టనష్టాలకు లోనైనా కాశ్మీర్‌లో విజయాన్ని సాధించవలసిందేనని అన్నాడు.

"దేశమంతా నైతికంగా పతనమైపోయిందని, వెనుక చేసిన త్యాగాలకు తగు ప్రతిఫలాన్ని అనుభవించడానికి కాంగ్రెసువాదులు ఆందోళన పడుతున్నారని ప్రజలు అంటున్నారు. కాని.

(మిగతా 5 వ పేజీలో)

మహాసభలో తీర్మానాలన్నీ ఆమోదించబడిన పిమ్మట పండిట్ నెహ్రూ లేచి తలవని తలంపుగా టివ్వివారిని హెచ్చరిస్తూ ఉపన్యసించాడు. (ఆ ఉపన్యాసాన్ని విడిగా ప్రచురిస్తున్నాము. —ఎడిటర్)

తదనంతరం ఆహ్వాన సంఘాన్ని, ఇంతటి గడ్డురోజులలోకూడా మహాసభ ఇంతటి వైభవోపేతంగా జరగడానికి సహకరించిన వారందరికీ...

"మనందరం మహాసభనుంచి తిరిగి వెళుతూవుంటే 'సహాంఖనుగురించిన తలపులు రావడం సహజం. అయితే, అంతమాత్రంచేత నేడు సమస్త దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను మనం విస్మరించరాదు."

"ఈ ప్రపంచంలో అతి విచిత్రమైన విషయాలు జరుగుతూవుంటాయి. ఎప్పు డేమి జరుగుతుందో ఎవ్వరూ చెప్పజాలం."

భాషాప్రయుక్త రాష్ట్రాలు

ఉపసంఘ నియామకానికి ఏకగ్రీవంగా జయపూర్ కాంగ్రెసు మహాసభ ఆమోదం

గాంధీనగర్, డిశెంబర్ 19—

భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సమస్యను ఆమూలాగ్రంగా పరిశీలించడానికి రాష్ట్రపతి పట్టాభి, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ సభ్యులుగా ఉపసంఘాన్ని నియమించాలని విషయ నిర్ణయ సభ ఆమోదంతో వర్కింగ్ కమిటీ ప్రతిపాదించిన తీర్మానం, కాంగ్రెసు మహాసభలో అధ్యక్షుడు ప్రవేశపెట్టగా, ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఇదే విధంగా కాంగ్రెసు నియమావళి సవరణకు సంబంధించిన తీర్మానం కూడా ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

జానపద కళల రక్షణ

ఆచార్య కృపలానీ అధ్యక్షతను సంఘ స్థాపన

గాంధీనగర్, డిశెంబర్ 19—

గాంధీనగర్ "సర్వోదయ వస్తుప్రదర్శనం" మైదానంలో వరుసగా మూడు రాత్రులు వివిధ రాష్ట్రాలలోని జానపద నృత్యప్రదర్శన జరిగింది. అప్పుడు జానపద గీతాలుకూడా పాడించారు.

మిసెస్ యంగ్‌మన్ (అమెరికా), దక్షిణాఫ్రికాకు చెందిన ఒక ప్రముఖ నారీమణి అమెరికా, ఆఫ్రికా దేశాలలోని జానపద గీతాలను పాడినారు.

ఈ ప్రదర్శనల సమాప్తి సందర్భంలో ఇండియాలోని జానపదకళల రక్షణకై ఆచార్య కృపలానీ అధ్యక్షతను శ్రీమతి ఆశాదేవి, శ్రీ నిత్యానందకనంగో (ఒరిస్సా మంత్రి), ప్రొఫెసర్ సాంబమూర్తి, శ్రీ కాంతిదేవ్ ఘోష్ (శాంతినికేతన్) గార్లతో ఒక సంఘాన్ని నియమించారు.

సోకర్నో, హటా, షారియర్‌ల అరెస్టు

ఇండొనీసియన్ రిపబ్లిక్ రాజధాని జోగ్జకార్తా ఆక్రమణ

తిరిగి ముట్టడి ప్రారంభించిన 24 గంటలలో డచ్‌వారి దుశ్చర్యలు

బటేవియా, డిశెంబర్ 19—

నేడు విమానాల ద్వారా దింపబడిన డచ్ సైనిక దళాలు ఇండొనీసియన్ రిపబ్లికన్ రాజధానీ నగరం జోగ్జకార్తాను ఆక్రమించుకొని, రిపబ్లికన్ నాయకులు డాక్టర్ సోకర్నో, డాక్టర్ హటా, డాక్టర్ షారియర్‌లను పట్టుకొని నిర్బంధంలో వుంచినవి. "పోలీసు చర్యను" ప్రారంభించి 24 గంటలు తిరగకుండానే డచ్‌వారు రిపబ్లికన్ అగ్రనాయకుల నందరినీ అరెస్టు గావించారు.

సాధారణ పరిస్థితులలో అయితే ఇట్టి చర్య రిపబ్లికన్ ఉద్యమానికి పెద్ద దెబ్బగా పరిణమించి వుండేది. కాని, రిపబ్లికన్ సైనికదళాలు గెరిల్లా యుద్ధంలో ఆరితేరినవారు కావడంచేత దీనితో ఇండొనీసియన్‌ల ప్రతిఘటన పూర్తిగా చల్లారిపోతుందని అనుకోడానికి ఎంత మాత్రం వీలులేదు.

...గావించలేదు. కొంచెంసేపు గడిచిన పిమ్మట డచ్ సైనికదళాలు అక్కడ విమానాలలోదిగి జోగ్జకార్తావైపు పురోగమించి దాన్ని ఆక్రమించుకొన్నవి.

జోగ్జకార్తాలోని రిపబ్లికన్ రేడియో కొంతసేపు కార్యక్రమాన్ని విలిపివేసింది. పిమ్మట రిపబ్లికన్ రేడియో కార్యక్రమాలు బటేవియా...

డచ్‌వారికి నెహ్రూ హెచ్చరిక

'ఇండొనీసియాలో మీ దురాగతాలను చూస్తూ, మేము మిన్నకుండలేము'

గాంధీనగర్, డిశెంబర్ 19—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేటిరాత్రి జయపూర్ కాంగ్రెస్ మహాసభలో ఉపన్యసిస్తూ "ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై తిరిగి యుద్ధం ప్రారంభించినందువల్ల డచ్‌వారు దాని విపరీత, విష ఫలితాలకు లోనుకాక తప్పద"ని డచ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించాడు.

"ఆసియా ఖండంలో విదేశీయుల ఆధిపత్యానికి స్వస్తి చెప్పడానికి కాంగ్రెస్ కంకణం కట్టుకొన్నది. ప్రస్తుతం డచ్‌వారు తీసుకొంటున్న చర్య మిత్రరాజ్య సమితి ప్రణాళిక సూత్రా లన్నింటికి పూర్తిగా విరుద్ధమైనది. ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు మనం తక్షణం కార్యరూపంలో తగు సహాయం చేయలేక పోయినప్పటికీ, ఈ దారుణ పరిస్థితిని చూస్తూ ఉపేక్ష వహించజాలము"ని కూడా ఆయన ఉద్ఘాటించాడు.

హీరాలాల్‌శాస్త్రి ధన్యవాదాలు

రాష్ట్రపతి సందేశం

"దేశస్వాతంత్ర్యానికి, భద్రతకు ప్రమాదంతెచ్చే పార్టీలను తీవ్రంగా అణచివేస్తాము"

—సర్దార్ పటేల్

గాంధీనగర్, డిశెంబర్ 20—

"దేశ స్వాతంత్ర్యానికి, భద్రతకు ప్రమాదంతెచ్చే ఏ పార్టీనైనా, ఏ ఉద్యమానైనా ప్రభుత్వం తీవ్రంగా అణచివేస్తుంది. రహస్యంగా ఏ ఉద్యమం కొనసాగినా ఇండియా ప్రభుత్వం సహించదు" అని ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నిన్న ఉదయం ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆర్. ఎస్. ఎస్. సభ్యులను హెచ్చరించాడు.

నిన్నటి ఉదయం కాంగ్రెస్ విషయనిర్ణయ ప్రభుత్వానికి ప్రమాదం సంభవిస్తుంది...

(మిగతా 2 వ పేజీలో)

స్థలం అమ్మకం

విలువగల ఆస్తి: మధ్యలో సహా వున్న స్థలం. 847 చదరపు గజాలు. కొత్తపేట ఉత్తర భాగంలో గుంటూరు మహమదన్ హైస్కూలు తూర్పుకొనను వున్నది. దీనిని చూడదలచినవారు డోర్ నం. సి 5/46 లో వున్న యజమానికి వ్రాయవచ్చును.

టెండర్ నోటీసు

1949-50 సం॥ రం॥ తూర్పుగోదావరిజిల్లా బోర్డుకు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుటకు కాకినాడ తూర్పుగోదావరిజిల్లా బోర్డు స్పెషలు ఆఫీసరుగారికి ది 10-1-1949 తేదీ సాయంకాలము 3 గంటలలోపున చేరునట్లు సీలువేసిన టెండర్లు పిలువబడినవి.

టెండరు దరఖాస్తు, షరతులుగల ఫారములు కాపీ 1 కి రు. 2-0-0 చొప్పున చెల్లించి జిల్లా బోర్డు ఆఫీసు పని రోజులలో తీసుకొనవచ్చును.

(సం) కె. రామకోటయ్య,
స్పెషల్ ఆఫీసర్ తరపున.

టెండరు

తిరుపతి మునిసిపాలిటీ

1949 వ సం॥ జనవరినెల 6 వ తేదీ సాయంకాలము 4 గంటల వరకు సుమారు 1,100/-ల విలువగల కుర్చీలు, బీరువాలు, మొదలగునవి. పదరు మునిసిపల్ కౌన్సిల్ భవనమునకును, హైస్కూలుకున్నూ సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు మునిసిపల్ కమిషనర్‌గారిచే తీసుకొనబడును. వివరములకు వలెను. టెండరు ఫారములు కావలసినవారు మునిసిపల్ ట్రెజరీలో ఒక రూపాయ చెల్లించి, తరువ ఫారమును, పుచ్చుకొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, తిరుపతి, ది 10-12-48. బి. ఎ. నాయుడు, కమిషనర్.

ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల విక్రయానికి ఏజెంట్లు కావలెను.

పాణ్యం (కర్నూలుజిల్లా)
దల్లపల్లి (కృష్ణాజిల్లా)
భట్టిప్రోలు (గుంటూరుజిల్లా)

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ప్రకటన

శ్రీ ఎం. సూర్యప్రకాశంగారిని 20-12-48 లగాయతు తెనాలిలో మా పత్రికల విక్రయానికి ఏజెంటుగా నియమించినాము.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

కాలేజీ విద్యావిధానం సంస్కరణ

పరిశీలక సంఘం చెన్నపురి ఆగమనం

మద్రాసు, డిసెంబర్ 19—

కాలేజీ విద్యావిధానం సంస్కరణసందర్భంలో నియమించబడిన సంఘంలో విదేశీయులైన సభ్యులు డాక్టర్ ఏ. జి. మోర్గాన్, డాక్టర్ జాన్ జె. టిగెర్ట్, డాక్టర్ జె. ఎఫ్. డప్ విమానంలో ఢిల్లీనుంచి నిన్న సాయంకాలం చెన్నపురివచ్చారు. ఈ సంఘం కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్. కె. సిద్ధాంత సంఘంలో మరొక సభ్యుడు డాక్టర్ కె. ఎన్. బాల్ కూడా వీరితో కలిసివచ్చారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సంఘం అధ్యక్షుడు కలకత్తానుంచి విమానంలో నేటిమధ్యాహ్నం చెన్నపురివచ్చారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 డిసెంబర్ 21, మంగళవారం

జయపూర్ సమీక్ష

ఏకసంస్థ సమావేశాలే కావచ్చు; ఒకదాని తర్వాతనే మరొకటి జరిగివుండవచ్చు; అయినా, మీరట్ కాంగ్రెస్‌కు, జయపూర్ కాంగ్రెస్‌కు పోలిక తక్కువ. అసలు పోలికే లేదన్నప్పటికీ తప్పులేదు.

మీరట్ కాంగ్రెస్‌నాడు ఇండియా బానిసదేశం; అది నేడు స్వతంత్ర రాజ్యం.

మీరట్ కాంగ్రెస్‌నాడు సంస్థానాలు వేరు; తక్కిన దేశం వేరు; పాకిస్థాన్ సంస్థాపన జరిగినప్పటికీ నేడు ఇండియన్ యూనియన్ ఏకవ్యవస్థ.

మీరట్ కాంగ్రెస్‌నాడు కాంగ్రెస్ వాదులు స్వాతంత్ర్యసమర సైనికులు; నేడు వారు ప్రభుత్వ రథచోదకులు.

వీటి నన్నింటిని మించి, ఏ పదవి నధిష్ఠించక పోయినా, చివరికి కాంగ్రెస్‌లో సభ్యుడైనా కాక పోయినా, సర్వం తానై, తన తపశ్శక్తిచే దాన్ని నడిపించిన గాంధీజీ మీరట్ కాంగ్రెస్‌నాడున్నాడు గాని, నేడు లేడు.

ఇన్ని విధాల—ఇంత విశేషంగా—మార్పులు వచ్చినపిదప మీరట్ కాంగ్రెస్‌కు, జయపూర్ కాంగ్రెస్‌కు పోలిక లేకపోవడం అబ్బురం కాదుగదా?

నాటికీ, నేటికీ మధ్యకాలంలో జాతీయజీవితంలో వచ్చిన ప్రతి నూత్న పరిణామం జయపూర్ కాంగ్రెస్‌లో స్పష్టంగా గోచరించింది.

పూర్వంవలె ఉత్సాహోద్వేగాలు నేడు కూడా లేకపోలేదు. కాని, నేడు వాటి ప్రదర్శనం దేశ స్వాతంత్ర్యాన్ని నిరోధిస్తున్న విజాతీయ శక్తులపై కాదు; దేశ వికాసాన్ని నిలవరిస్తున్న జాతీయశక్తులపైనే.

నాటివలె నేడుకూడా ఆత్మ సంశోధన లేకపోలేదు. కాని, అది దాస్యబాధ తప్పకపోవడానికి మనలో ఎక్కడ ఏ లోపమున్నదని కాదు; స్వాతంత్ర్యానుభూతికి తగు పరిస్థితులను ఎందుకు కల్పించుకొనలేకపోతున్నామని మాత్రమే.

నిన్నటి దేశం నేటిది కాదన్నట్టే, నిన్నటి కాంగ్రెస్‌వాది నేటి కాంగ్రెస్‌వాది కాడనడంకూడా నిస్సంశయమే.

నిన్న కాంగ్రెస్‌వాది "రక్తం, స్వేదం, అశ్రువులు" తప్ప అన్యానికి ఎదురుచూడని దేశభక్తుడు. ఇక, నేటి కాంగ్రెస్‌వాదిలో ఆ నిష్కామ కర్మ అంతగా గోచరించదనడం నిష్ఠూరం కావచ్చుగాని, నిజమే. ఇందువల్లనే జయపూర్ కాంగ్రెస్‌లో ప్రజలపట్ల కాంగ్రెస్‌వాదుల కర్తవ్యం అతిదీర్ఘ—బహుతీవ్ర—చర్చనీయాంశంగా పరిణమించింది.

వర్కింగ్ కమిటీ ప్రతిపాదించిన ఈ తీర్మాన పాఠానికి విషయనిర్ణయ సభ ఒక సవరణ జరపడం, దాన్ని ప్రస్తుతపు మంత్రివర్గాలపై—ముఖ్యంగా కేంద్రప్రభుత్వంపై—విశ్వాసరాహిత్యంగా పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ పరిగణించడం, విషయనిర్ణయసభ తానే చేసిన సవరణను తానే ఉపసంహరింపుకొనడం—ఇంత రభస తప్పలేదు.

ఏమైనప్పటికీ, కాంగ్రెస్ సంస్థలోనేమి, కాంగ్రెస్ వాదులలోనేమి ఇతఃపూర్వపు సేవాసక్తి, త్యాగబుద్ధి, కష్టసహిష్ణుత కొంతవరకైనా తిరిగి పాదుకొనగలిగితే, ఈ తర్జన భర్జన శుష్కమైనది కాబోదు.

కాగా, కాంగ్రెస్ నూతన లక్ష్యాలను గురించి, నూతన నియమావళిని గురించి జరిగిన తీర్మానాలు హర్షింపదగినవని వేరుగా చెప్పనవసరంలేదు. అయితే, కేవలం అహింసా సూత్రాలను అనుసరించి, ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాలను సమకూర్చ గలగడమేమి, వర్గరహితవ్యవస్థను నిర్మించ గలగడమేమి సందేహాస్పద విషయాలే.

భారతదేశంలోని విదేశ స్థావరాలు విలుప్తమై పోవాలన్న తీర్మానం పూర్తిగా హర్షించదగినట్టిదే కాక, సత్వరమే ఫలసిద్ధి నొందవలసినట్టిది కూడా. మన గడ్డపై విదేశీయ పతాకాలు ఎగరడమేమి, విదేశీయ ప్రభుత్వాలు సాగడమేమి, మన జాతీయ ప్రతిష్ఠకే భంగకరం. ఈ దుస్సహ పరిస్థితిని వెంటనే అంతమొందించాలి.

ఇక, మన విదేశాంగ విధానానికి సంబంధించిన తీర్మానంతో మేము పూర్తిగా ఏకీభవించ లేమనడం "ఆంధ్రప్రభ" పాఠకులకు సువిదితమే. బ్రిటిష్ కామన్‌వెల్త్‌తో నామమాత్రపు సంబంధంకూడా తగదనే మా నిశ్చితాభిప్రాయం. ఆధునిక ప్రపంచంలో ఏ దేశం "ఏకాకి"గా నిలవలేని మాట నిజమే. కాని, ఇతర స్వతంత్రరాజ్యాలతో—ఉదాహరణకు రష్యా, అమెరికాలతో—మనం పెట్టుకోగల సంబంధాన్ని మించి బ్రిటిష్ కామన్‌వెల్త్‌తో మనకు పొత్తు కూడదు. దానితో ఎక్కువ పొత్తు మన సంస్కృతికి అపచారం, మన ప్రతిష్ఠకు కళంకం, మన పురోభివృద్ధికి వజ్రాఘాతం, ఆసియా ఖండానికే అన్యాయం. ఇది మా అభిప్రాయమే కాదు; బెర్ట్రెండ్ రస్సెల్, ఫెన్నర్ బ్రాక్వేలను పోలిన బ్రిటిష్ విజ్ఞుల అభిప్రాయం కూడా.

మిగిలిన ముఖ్య తీర్మానాలలో ఇక్కడ ప్రత్యేకించి ఎన్నదగింది భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకు సంబంధించినట్టిదే.

ధార్ కమిటీవారు వ్రాసిన అవకతవక నివేదిక తర్వాత, దేశంలో అసంతృప్తి పెరగరాదంటే, ఆందోళన తలయెత్తరాదంటే, సమస్యపునః పరిశీలన తప్పదని గుర్తించి, అందుకు పట్టాభి, పటేల్, నెహ్రూలతో కూడిన ఉపసంఘం నియామకానికి నిశ్చయించబడింది. ఈ తీర్మానం సత్ఫలితాల నివ్వగలదనే విశ్వసిస్తున్నాము.

తలవని తలంపు నిర్ణయాలేవీ జరిగివుండక పోవచ్చు: విప్లవాత్మక ప్రతిపాదన లేవీ రూపొంది వుండక పోవచ్చు. అయినా, గతాన్ని వితర్కించుకోడానికి, వర్తమానాన్ని సమీక్షచేసుకోడానికి, భావిని చిత్రించుకోడానికి చిత్తశుద్ధి పూర్వక ప్రయత్నం జరగడానికి తోడ్పడిన మేరకు జయపూర్ కాంగ్రెస్ సార్థకం; దాని అధ్యక్షుడు ధన్యుడు.

జార్జియా నీగ్రోలపై గొడ్డలిపెట్టు

వోటు లేకుండా చేసేయత్నం

అట్లాంటా, డిసెంబర్ 18—

ఓటువెయ్యడానికి ఇంతవరకు విద్యా నేర్పాలనే నిర్బంధాన్ని ప్రవేశపెట్టడంద్వారా అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో నీగ్రోలలో నూరింట 80 మంది ఎంతున నీగ్రోలకు వోటు హక్కు లేకుండా చెయ్యడానికి విర్దేశించబడిన ఒక ప్లానుపై జార్జియా స్టేట్ అసెంబ్లీ సభ్యులలో 75 మంది నేడు జరిపిన సమావేశంలో చర్చించారు.

ఈ పథకాన్ని జార్జియా గవర్నరే సిద్ధంచేశారు. నీగ్రోలను విద్యావంతులుగా చెయ్యడమే తన లక్ష్యమని వోటు ఎందుకు వేస్తున్నది తెలియక మూకుమ్మడిగా వెళ్ళి వోటుచేసే పద్ధతి శోచనీయమని అసెంబ్లీ స్పీకర్ మిస్టర్ ఫ్రెడ్ హాండ్ అన్నారు.

రాజపుటానా జర్నలిస్టుల సంఘం

గాంధీనగర్, డిసెంబర్ 19—

రాజపుటానా జర్నలిస్టుల సమావేశం నేటి రాత్రి ఇక్కడ జరిగింది. జనవరిలో అఖిల రాజపుటానా జర్నలిస్టుల సమావేశం జరపడానికి ఈలోగా ఆ సంఘ నియమావళి ముసాయిదా తయారు చేయడానికి ఒక ఉపసంఘాన్ని నియమిస్తూ ఈ సమావేశంలో తీర్మానం చేశారు.

ధార్‌కమిటీ ధర్మోపదేశాలు

మహారాష్ట్ర పత్రికల నిశిత విమర్శ

పూనా, డిసెంబరు 18—

భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణాన్ని గురించి ధార్ కమిటీ నివేదికను మహారాష్ట్ర పత్రికలన్నీ నిశితంగా విమర్శించినవి.

మహారాష్ట్ర దేశంలో పలుకుబడిగల కేసరి పత్రిక ఇలా వ్రాసింది.

"ధార్ కమిటీ సిఫారసులు కేవలం ఆశాభంగం కలిగించేవేకాకుండా దురుద్దేశ పూరితంగా కూడా వున్నాయి. దక్షిణ భారత దేశంలో ఒక కోటిమంది ప్రజల ఏకైకవాంఛను ఇంత తేలికగా త్రోసిపుచ్చడం చాలా బాధ కలిగిస్తున్న విషయం. ధార్ కమిటీ సభ్యులు పక్షపాతబుద్ధితో సరిగా ఆలోచించకుండా సందర్భయుక్తంకాని వాదనకు పూనుకొన్నారని చెప్పడానికి ఈ నివేదిక మంచి తార్కాణం."

ఈ కమిటీ తన అధికారాలను మించి వ్యవహరిస్తూ, అనవసరంగా జాతీయులను గురించి, ఉపజాతీయతను గురించి ధర్మోపదేశాలు చెయ్యడానికి పూనుకుంది. భాషాప్రయుక్తంగా రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యను పరిష్కరించడానికి ఈ నివేదిక ఏంతమాత్రం తోడ్పడడంలేనందున, ఈ నివేదికను తిరస్కరించి, ఈ సమస్యను తిరిగి పరిశీలించవలసిందని మేము రాజ్యాంగ పరిషత్తుకు విజ్ఞప్తి చేస్తున్నాము.

"మహారాష్ట్ర" విమర్శ

కేసరి పత్రికతోపాటు ఇంగ్లీషులో ప్రచురించబడుతున్న మహారాష్ట్రపత్రిక ఇలా వ్రాసింది.

"మన మంత్రివర్గాలు అధికారంలోకి వచ్చాయి కనుక, మన ఇంటిని చక్కదిద్దవలసిందన్న ప్రజల వాంఛలను మన్నించడానికి తమ అయిష్టతను కప్పిపుచ్చడంకోసం ధార్ కమిటీ అసంబద్ధమైన విపరీతవాదానికి పూనుకున్నది. ఇంతకీ ఇప్పుడున్న రాష్ట్రంలో ఒక వరసా, ఒక క్రమమూ ఏమీలేదన్న సంగతిని అందరూ అంగీకరించండి. అసంబద్ధమైన ఆలోచనలతో, సహేతుకం కానినిర్ణయాలకు వచ్చి, ధార్ కమిటీ తన విధిని నిర్వర్తించడానికి బదులు రాజకీయంగా ధర్మోపదేశం చెయ్యడానికి పూనుకున్నది."

"లోకశక్తి" ఖండన

కాంగ్రెస్ దినపత్రిక "లోకశక్తి" ఇలా వ్రాసింది:

"ధార్‌కమిటీ ఈ సిఫారసులను చెయ్యడంలో తన విధులను అతిక్రమించి వ్యవహరించింది. ఈ నివేదిక ఒకవేళ ఆమోదించబడినట్టయితే అది భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణాన్ని గురించి ఇదివరలో కాంగ్రెస్ ఆమోదించినవిధానానికి, అధికారాన్నంతనీ సాధ్యమైనంతవరకు వికేంద్రీకరించాలనే కాంగ్రెస్ లక్ష్యానికి విరుద్ధం కాగలదు. ఈ సిఫారసులు చాలా అసంతృప్తికరంగానూ, అన్యాయంగానూ వున్నాయి.

కేవలం ఉద్రేకపరుల చేతిలో పడకుండా, బాధ్యతాయుతమైన సంస్థల ద్వారా తమ ప్రయత్నాలను కొనసాగించవలసిందని ఈ పత్రిక ప్రజలందరికి విజ్ఞప్తి చేసింది.

"సకల్" వ్యాఖ్య

ప్రజలలో విశేషమైన పలుకుబడివున్న "సకల్" పత్రిక ఇలా వ్రాసింది:

ధార్ కమిటీ ఈ సమస్యను గురించి సానుభూతితో పరిశీలించలేకపోయింది. పైగా సహేతుకం కాజాలని నిర్ణయాలకు వచ్చింది. ఈకమిటీ సిఫారసులను బుట్టదాఖలుచేసి ఈ సమస్యను తిరిగి పరిశీలించవలసిందని జాతీయ నాయకులకు విజ్ఞప్తిచేస్తున్నాము.

"ధ్యాన్ ప్రకాశ్" గొడ్డలిపెట్టు

సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీవారు ప్రచురిస్తున్న మరాటీ దినపత్రిక ఇలా వ్రాసింది.

"ఇండియన్ నేషనల్ కాంగ్రెసు ఇదివరలో అనేకసార్లు ఆమోదించి ప్రచారంచేసిన భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతాన్ని ధార్ కమిటీ త్రోసిరాజన్నది. ధార్ కమిటీ తన హద్దులను అతిక్రమించి ఇలాంటి నిర్ణయానికి ఎందుకువచ్చిందో దుర్గ్రాహ్యంగా వున్నది. బహుభాషా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల ఇక్కట్లు సహేతుకమైనవి; సవ్యమైనవి. అందుచేత ధార్ కమిటీవారు వ్యతిరేకంగా సిఫారసు చేసినంతమాత్రాన భాషాప్రయుక్త రాష్ట్ర విభజనోద్యమం చల్లారిపోగలదనుకోవడం వట్టి భ్రమ"

నిజాం నవాబుతో నెహ్రూ దూత చర్చ

సంస్థాన పరిస్థితులను గురించి త్వరలో నివేదిక

హైదరాబాద్, డిసెంబర్ 20—

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రత్యేకదూత పండిట్ సుందర్‌లాల్ నిన్న నిజాం నవాబుతో సంభాషించాడు. సాయంకాలం మిలిటరీ గవర్నరుతో సంభాషించి రాత్రి ఢిల్లీ బయలుదేరాడు.

పండిట్ సుందర్‌లాల్ సంస్థానపరిస్థితులను క్షుణ్ణంగా తెలుసుకొనడంకోసం అంతటా పర్యటన జరిపాడు. త్వరలో భారతప్రధానికి నివేదికను అందజేస్తాడు.

హైదరాబాదులో అకాలవృష్టి

పంటలకు తీరని నష్టం

హైదరాబాద్, డిసెంబర్ 20—

గత నవంబర్ నెలలో మరాట్వాడాలో అకాల వర్షాలుకురిసి పంటలన్నీ పాడైయినట్లు తెలుస్తున్నది.

జొన్నపంట పూర్తిగా చెడిపోయిందని, కొన్ని జిల్లాలలో ఆహారపదార్థాల ధరలు పెరిగిపోయాయని తెలుస్తున్నది.

డాక్టర్ పట్టాభిగారికి ఆయుర్వేద వైద్యుల సమ్మానం

జయపూర్, డిసెంబర్ 20—

జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారి గౌరవార్థం అఖిలభారత ఆయుర్వేద కాంగ్రెస్ వారు, రాజపుటానా రాష్ట్ర వైద్య సమ్మేళన సభ్యులు కలిసి నేటి మధ్యాహ్నం సమ్మాన సభ జరిపారు.

ఈ సందర్భంలో డాక్టర్ పట్టాభిగారికి వారొక సన్మానపత్రం సమర్పిస్తూ, స్వీయ సంస్కృతీ మహాత్మ్యాన్ని భారతదేశం గుర్తెరుగుతున్న రోజులలో—1903 వ సంవత్సరంలో అఖిలభారత ఆయుర్వేద కాంగ్రెస్ నెలకొల్పబడిందనీ, బందరు వాస్తవ్యులైన వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారు 1901 లో మొట్టమొదటిసారిగా మద్రాసులో ఆయుర్వేద కళాశాలను స్థాపించారనీ అప్పటినుంచి ఆయుర్వేదవైద్యంలో శిక్షణపొందిన భిషగ్వరు లెందరో దేశమంతటా ప్రజానీకానికి వైద్య సాహాయ్యం చేస్తున్నారనీ, స్వతంత్ర భారతంలో ఆయుర్వేద వైద్యానికి "అల్లోపతీ" వైద్యానికి విచక్షణ చెయ్యబడకూడదనీ పేర్కొన్నారు.

"బెంగాలీలు పిరికిపందలు కారు"

పటేలుకు బెంగాల్ నాయకుల జవాబు

కలకత్తా, డిసెంబర్ 20—

"బెంగాలీలు పిరికిపందలు." అని శుక్రవారం నాటి కాంగ్రెస్ విషయనిర్ణయసభలో సర్దార్ పటేల్ చేసిన ఆక్షేపణ ఇక్కడ చాలా ఆందోళన కలిగించింది. "బెంగాలీలకు పోరాడడానికి ఏడ్వడానికి కూడా తెలీదనిమీరు అసందర్భంగాను, నిర్దయగాను చేసిన ఆక్షేపణకు బెంగాలీలు విభ్రాంతిపోయారు," అని బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యుడు శ్రీ జ్ఞానాంజన్ నియోగి సర్దార్ పటేలుకు తంతి పంపాడు.

"భారతస్వాతంత్ర్యోద్యమానికి, స్వాతంత్ర్య వీరులకు బెంగాల్ పుట్టినిల్లని శ్రీ నియోగి వర్ణిస్తూ, తూర్పు పాకిస్థాన్‌నుంచి వచ్చిన 15 లక్షల కాందిశీకులలో దాదాపు రెండులక్షమందికి ప్రభుత్వపు బొక్కసంనుంచి కొన్ని చింకిగుడ్డలు, పాడుపడ్డ గుడిసెలలో ఆశ్రయమూ ఇవ్వడం తప్ప మరేమి జేశారని ప్రశ్నించాడు. పశ్చిమ పాకిస్థాన్ తన కాందిశీకులకు 20 కోట్ల రూపాయలు వ్యయం చేయగా ఇండియా కేంద్రప్రభుత్వం తీరా 30 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టిందని నియోగి అన్నాడు.

"మీరు ఇలాంటి ప్రకటన చేయడం కేంద్ర ప్రభుత్వంపట్ల బెంగాలీలకు అసంతృప్తి, తూర్పు పాకిస్థాన్‌వారికి మాపట్ల మరింత ఆగ్రహమూ అధికం చేస్తుంది" అని నియోగి హెచ్చరించాడు.

కర్ణ, కంఠ, నాసికా వైద్యుల సమావేశం

మద్రాసు, డిసెంబర్ 20—

ఇండియాలోని కర్ణ, కంఠ, నాసికా వైద్యుల సంఘం ప్రథమ వార్షిక సమావేశం మద్రాస్ మెడికల్ కాలేజీలో నేటి వుదయం ప్రారంభమైంది.

మద్రాసు ప్రభుత్వం ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఎ. బి. శెట్టి సభను ప్రారంభించారు. మద్రాస్ గవర్నర్ శ్రీ కృష్ణకుమారసింహజీ (భావనగర్ మహారాజా) సభకు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో డాక్టర్ పి. వి. చెరియన్ (సంఘాధ్యక్షుడు) ప్రసంగిస్తూ కర్ణ, కంఠ, నాసికా వ్యాధులను ప్రారంభదశలోనే నిర్మూలించడం అత్యావశ్యకమని స్కూలు పిల్లలను పరీక్షించడానికి స్పెషలిస్టును నియమించడం ముఖ్యమని అన్నాడు.

వైద్య విద్యకు చెందిన ఈ శాఖను అభివృద్ధి పరచడానికి విశ్వవిద్యాలయ అధికారులు, భారత వైద్య సంఘంవారు ప్రత్యేక శ్రద్ధవహించాలని అభ్యర్థించారు.

"ఇంటింటికి వెళ్లి లక్షరూపాయలు వసూలు చేస్తాను"

జయపూర్ కాంగ్రెస్ సమావేశంలో ఒక బీహార్ రైతు ప్రకటన

గాంధీనగర్, డిసెంబర్ 19—

నేటిరాత్రి కాంగ్రెస్ మహాసభ సమాప్తి సందర్భంలో బీహార్‌నుంచివచ్చిన ఒక రైతు ఉపన్యాస వేదికపైకివచ్చి, గాంధీ జాతీయ స్మారకనిధికై తాను ఇంటింటికి వెళ్ళి, ప్రతిమనిషిని అడిగి లక్ష రూపాయలు వసూలుచేయదలచినట్లు ప్రకటించాడు. కాంగ్రెస్‌వాదులుకూడా రోజూ కొంతసేపు ఈ నిధికి చందాలు వసూలుచేయాలని అతడు విజ్ఞప్తి చేశాడు.

జయపూర్‌నుంచి వచ్చిన మరొక వ్యక్తి తాను మూడునెలలలో గాంధీజాతీయ స్మారకనిధికి రు. 50,000 వసూలు చేయదలచినట్లు ఈలోపున ఈ పనిని పూర్తిచేయలేకపోయిన పక్షంలో తాను కాంగ్రెస్‌నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించాడు.

ఆకస్మికంగా పామరుడి యిలా వేదికపైకివచ్చి ఈ విధంగా ప్రసంగించడం సభ్యులకు ఆశ్చర్యకరమైనది.

1 వ పేజీ తరువాయి

ఇండొనీసియా

ప్రకారం ఆచరించనివారికి "కఠిన శాసనం తప్పదు"అని హెచ్చరిస్తున్నవి.

ఇండొనీసియాలో పరిస్థితిని గురించి డచ్ ప్రభుత్వం రేపు పార్లమెంటులో ఒక ప్రకటన చేయబోతున్నది.

ఈ విషయం పార్లమెంటు సభ్యులకు ఒక అత్యవసర సందేశంద్వారా తెల్పబడింది. ఈ సమావేశంలో పార్లమెంటు చర్చించడానికి నిర్ణయించబడిన అంశాలన్నిటిలో ఇండొనీసియా సమస్యకు అత్యధిక ప్రాధాన్య మీయబడుతుంది.

పసోయెన్‌డన్ ప్రధాని రాజీనామా

సింగపూర్, డిసెంబర్ 19—

సింగపూర్‌లోని ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధి డాక్టర్ ఓటోమో, డచ్‌వారు తిరిగి సైనిక చర్య ప్రారంభించినకారణంగా పశ్చిమజావాలోని పసోయెన్‌డన్ సంస్థాన ప్రధాని రాడెన్ అకిల్ పురదిరెజ్జా తన పదవికి రాజీనామా నిచ్చాడని డచ్‌వారి ఆధ్వర్యంక్రింద పనిచేస్తున్న బాండోయెంగ్ రేడియో ప్రకటించిందని నేడిక్కడ తెలియజేశాడు.

గత సంవత్సరం జరిగిన యుద్ధంలో డచ్‌వారు పశ్చిమజావాను ఆక్రమించుకొన్నపిమ్మట పసోయెన్‌డన్‌ను 1947, డిసెంబర్‌లో డచ్‌వారు ప్రత్యేక సంస్థానంగా ప్రకటించారు.

రిపబ్లికన్ నాయకులకు తగు ఆదరణ

లభించగలదని డాక్టర్ బీల్ ప్రకటన

బటేవియా, డిసెంబర్ 19—

నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఇండొనీసియాలోని డచ్ రాయల్ కమిషనర్ డాక్టర్ లూయీ బీల్ గత అర్ధరాత్రితో డచ్ సైనిక దళాలు దండయాత్ర ప్రారంభించినవని, దండయాత్ర మొదలుపెట్టడానికి అరగంటముందుగానే ఆ విషయం బటేవియాలో మిత్రరాజ్యసమితి త్రైరాజ్య సంఘం వారికి, ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వానికి తెలియజేయబడిందని వివరించాడు.

డాక్టర్ సోకర్ణోకు, ఆయన ప్రభుత్వవర్గానికి వారిహోదాకు తగినఆదరణ లభించగలదనికూడా అతడు వివరించాడు.

రిపబ్లికన్ సైనికులను ముందుగా యుద్ధఖైదీలుగా పరిగణిస్తామని, ఆ పిమ్మట వారు సైనికులుగా కాక సాధారణ పౌరులుగా జీవించడానికి తగు ఏర్పాట్లను చేయదల్చుకున్నామని కూడా అతడు తెలియజేశాడు.

భూదగ్ధ విధానం

రిపబ్లికన్‌లకు డచ్ సేనాని హెచ్చరిక

బటేవియా, డిసెంబర్ 19—

ఇండొనీసియాలో డచ్‌వారు తిరిగి యుద్ధం ప్రారంభించి 24 గంటలు గడచిన పిమ్మట డచ్ సేనాని భూదగ్ధ విధానాన్ని అవలంబించిన రిపబ్లికన్‌లు కఠినశిక్షకు పాత్రులౌతారని నేడు రేడియో ద్వారా ఒక హెచ్చరిక చేశాడు.

రిపబ్లికన్‌లు భూదగ్ధ విధానాన్ని అవలంబించడానికి తగు ఏర్పాట్లను చేసుకొన్నట్లు తమకు తెలియవచ్చిందని, అట్టి విధానాన్ని అవలంబించినవారు కఠినంగా శిక్షించబడతారని కూడా డచ్ సేనాని వివరించాడు.

తూర్పు జావా మంత్రివర్గం రాజీనామా

మకస్సార్, డిసెంబర్ 19—

తూర్పు ఇండొనీసియా ప్రధాని మిస్టర్ అనక్ అగోయెర తన మంత్రివర్గం రాజీనామా నిచ్చినట్లు నేడు మకస్సార్ రేడియోద్వారా ప్రకటించాడని డచ్ వార్తాసంస్థ "అనీతా" ప్రకటించింది.

ప్రెసిడెంట్ సుకోర్డిసోకవాటీ కోరికపైన ఈ మంత్రివర్గం ప్రస్తుతం చేతిలోవున్న పని పూర్తి అయేవరకు పదవులలో వుండడానికి అంగీకరించింది.

ఆస్ట్రేలియా ప్రధాని నిరసన

కాన్‌బెరా, డిసెంబర్ 19—

ఆస్ట్రేలియా ప్రధాని మిస్టర్ జోసెఫ్ చిఫ్లీ ఇండొనీసియాలో డచ్‌వారు తిరిగి సైనిక చర్యలకు పూనుకోవడం మిక్కిలి విషాదకరమని నిరసించాడు.

ఇండొనీసియా పరిస్థితిపై భద్రతాసంఘం చర్చ

అత్యవసర సమావేశం జరపడానికి నిశ్చయం

పారిస్, డిసెంబర్ 19—

ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై డచ్‌వారు యుద్ధం ప్రారంభించడంవల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం భద్రతాసంఘం సోమవారం ఉదయం అత్యవసర సమావేశాన్ని జరపడానికి నిశ్చయించిందని నిన్నరాత్రి ఫ్రెంచి వార్తాసంస్థ ప్రకటించింది.

మొదటి 36 గంటలలోను డచ్ సైనిక నష్టాలు

మరణించినది ఆరుగురు, గాయపడ్డది ఎనమండుగురు

బటేవియా, డిసెంబర్ 27—

ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై దండయాత్ర ప్రారంభించిన మొదటి 36 గంటలలోను నెదర్లెండ్స్ బలాలనష్టాన్ని గురించి డచ్ సైనిక ప్రధాన కార్యాలయం ఒక ప్రకటనచేస్తూ ఆరుగురుచనిపోయినారని, ఎనమండుగురు గాయపడ్డారనీ తెలిపింది.

రిపబ్లికన్‌ల నష్టాలను పేర్కొనలేదు కాని

న్యూయార్క్‌నుంచి ఇండియాకు కావలసిన యంత్రసామగ్రి

శ్రీ రామ్‌జీరామ్ సక్సేనా ప్రకటన

న్యూయార్క్, డిసెంబర్ 20—

ఇండియాకు మరుసటి మూడు సంవత్సరాలలో అమెరికా నుంచి 78 కోట్ల డాలర్లు విలువగల యంత్రసామగ్రి కావలసి వుంటుందని శ్రీ రామ్‌జీరామ్‌సక్సేనా(న్యూయార్క్‌లో ఇండియా ప్రభుత్వ ప్రతినిధి) తెలిపినాడు. ఇండియాకు నౌకలు, మోటార్లు, ట్రక్కులు, యంత్రపరికరాలు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే యంత్రాలు, కాగితం, కాగితం మిల్లుసామగ్రి, బట్టలమిల్లులు, మున్నగునవి అమెరికానుంచి కావలసివుంటాయి అయినా,ప్రప్రథమం అమెరికానుంచి ఇండియా ధాన్యాదులనే తెప్పించుకుంటుందని ఆయన అన్నాడు.

ఈ సందర్భంలో శ్రీ సక్సేనా ఇంకా ఇలా అన్నాడు: "ఈ యంత్ర సామగ్రిని అమెరికానుంచి ఇండియా తెప్పించుకోడానికి డాలర్లలోటుమూలంగా చాలా చిక్కుగా వున్నది. ఈ ఇబ్బంది తొలగిపోడానికై ఇండియా అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి కొన్ని లక్షల డాలర్లను, ఇండియా స్టర్లింగ్ నిల్వలనుంచి మరికొన్ని లక్షల పౌనులను ఋణం చేయవలసివుంటుంది. ఈ సొమ్మును కాలక్రమంలో డాలర్లుగా మార్చుకోడానికి వీలు పడుతుంది. కాని, ప్రస్తుతం ఇండియా తెప్పించుకునే సరకులకు సొమ్ము చెల్లించడానికి ఈడాలర్లు ఎంతమాత్రం సరిపోవు. కాబట్టి ఈ లోటును భర్తీ చేయడానికై అమెరికాకు ఇండియా విశేషంగా సరకులను ఎగుమతి చేయవలసి వుంటుంది."

గాంధినగర్ కాంగ్రెస్ వాలంటీర్ల పెరేడ్

పండిట్ నెహ్రూ సర్దార్ పటేల్ ప్రశంస

గాంధినగర్, డిసెంబర్ 21—

కాంగ్రెస్ వాలంటీర్లు, సేవాదళం, గాంధీనగర్ మైదానంలో నేటి ఉదయంచేసిన పెరేడులో ప్రధాని పండిట్ నెహ్రూ, ఉప ప్రధాని సర్దార్ పటేల్ పాల్గొని, సెల్యూట్ అందుకొన్నారు. ఈ సమావేశంలో దాదాపు రెండువేలమంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభ ఏర్పాట్లలో వాలంటీర్లు చేసిన కృషిని ప్రశంసిస్తూ పండిట్ నెహ్రూ ఈ సమావేశంలో ఉపన్యసించారు.

కాంగ్రెస్ సమావేశంలో వాలంటీర్ల పొందిన అనుభవంతో రాజస్థాన్ పురోభివృద్ధికి కృషిచేయగలరని తాను ఆశిస్తున్నానని సర్దార్ పటేల్ ఉపన్యసిస్తూ చెప్పారు.

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఉద్యోగాలు

మద్రాసు, డిసెంబర్ 20—

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ పోలీస్‌సర్వీస్, సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసులకు అభ్యర్థులను ఎన్నుకొనే సందర్భంలో ఇండియా ప్రభుత్వం హోంశాఖ నియమించిన స్పెషల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నేటి వుదయం చెన్నపురిలో పబ్లిక్‌సర్వీస్ కమిషన్ ఆఫీసులో అభ్యర్థులను ఇంటర్వ్యూ చేయడం ప్రారంభించింది.

ఈ వుద్యోగాలకు చెన్నరాష్ట్రంనుంచి 3700 మంది అభ్యర్థులు దరఖాస్తుపెట్టుకోగా దాదాపు 300 మంది ఇంటర్వ్యూకు పిలువబడినారు. వీరిలో ఎనిమిదిమంది స్త్రీలు కలరు.

రోజుకు 12 మొదలు 24 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూ చేయబడుతారని తెలుస్తున్నది.

శ్రీమతి రాజకుమారి అమృతకౌర్

మద్రాసు, డిసెంబర్ 20—

శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ (ఇండియా ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రిణి) నేటి ఉదయం విమానంలో న్యూఢిల్లీకి వెళ్లినారు.

రిపబ్లిక్ సేనాని జనరల్ సోయదిర్మన్‌ను జోగ్జాకార్తాలో డచ్ సైనికులు పట్టుకొన్నారని, ధ్రువపరిచింది.

జోగ్జాకార్తాకు పశ్చిమంగా 40 మైళ్లదూరంలోని పోవరెజ్జో అనే చిన్నపట్టణాన్ని పట్టుకొన్నారని కూడా ఈ ప్రకటన తెలిపింది.

ఇతర రంగాల మాటగాని, డచ్‌వారి పిరంగులవంటి భారీ ఆయుధాలను ఉపయోగిస్తున్నదీ లేనిదీ గాని, పెద్దపెట్టున బాంబుదాడులు జరుపుతున్న విషయాన్నిగాని పేర్కొనలేదు.

జోగ్జకార్తా విమానాశ్రయంలో ఏడుగురు ప్రయాణికులు ఒక అమెరికన్ వైమానికుడుగల ఒక విమానాన్ని డచ్‌వారు పట్టుకొన్నారనీ, నిన్న అరెస్టయిన రిపబ్లిక్ ప్రభుత్వ సభ్యులందరు దీనిలోనే బయటకు వెళ్ళిపోజూచారనికూడా ఈ ప్రకటన తెలియజేసింది.

కలియురాంగ్ దగ్గర వుండిపోయిన త్రైరాజ్య సంఘ సభ్యుల ఉనికిని గురించి ఏ వర్తమానం తెలియరాలేదని త్రైరాజ్య సంఘం ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

హాలెండ్‌లో ప్రజల శాంతభావం

హేగ్, డిసెంబర్ 19—

ఇండొనీసియాలో డచ్ వారు తీసుకొంటున్న చర్యను గురించి తొలిసారిగా తెలిసిన మీదట హాలెండ్‌లో ప్రజలు మామూలుగా శాంతంగానే వున్నారనీ, ఎక్కడా ఉద్రిక్త పరిస్థితులు కానరాలేదని తెలుస్తున్నది.

ఇండొనీసియాలోని ఎరిస్థితి తీవ్రతను వివరిస్తూ డచ్ పత్రికలు నేటి ఉదయం ప్రత్యేక సంచికలు ప్రచురించినవి.

కార్మికులను తొందరపడక శాంతంగా వుండవలసిందని ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ వారు హెచ్చరిక చేశారు.

ఇండొనీసియాలో పరిస్థితుల పరిణామాన్ని బట్టి తదనుగుణంగా వ్యవహరించడానికి డచ్ విమాన సర్వీస్ కంపెనీలు, నౌకలు సిద్ధంగా వున్నవి.

పాలస్తీనా:

యూదు, అరబ్ సేనానాయకుల సమావేశం

జెరూసలెంలో యుద్ధవిరమణ సంధిని శాంతి సంధిగా మార్చడంపై

జెరూసలేం, డిసెంబర్ 20—

జెరూసలెంలో ప్రస్తుతం అమలులోవున్న యుద్ధ విరమణ ఒడంబడికను శాంతి ఒడంబడికగా మార్చడం విషయమై చర్చ కొనసాగించడం కోసం యూదు అరబ్ సేనానులు నేడు సమావేశమౌతున్నారు.

యుద్ధవిరమణ సంధి సంతృప్తికరంగా అమలు జరుగుతున్నందున, దీనిని శాశ్వత శాంతి ఒడంబడికగా మార్చడం విషయమే ఇక చర్చించాలని యూదుసేనాని లెఫ్టినెంట్ కర్నల్ మోషెదయాన్ పట్టుపడుతున్నాడు.

క్రిస్మస్ పండుగల సందర్భాన యూదు అరబ్ శ్రేణుల దగ్గరగావున్న జెరూసలేం, బెదెల్ హైం రోడ్డును గురించి కూడా చర్చించాలని ఇతడు అన్నాడు.

భద్రతాసంఘంలో ఇజ్రాయల్‌కు సభ్యత్వం నిరాకరణ

సిరియన్ ప్రధాని హర్షం

డమాస్కస్, డిసెంబర్ 18—

సిరియా కొత్తప్రధాని ఖామిద్ ఎల్ అజెం నిన్న ఒక ప్రకటనచేస్తూ, ఇజ్రాయల్‌కు సభ్యత్వం ఇవ్వడానికి భద్రతాసంఘం తిరస్కరించడం అరబ్ ప్రతినిధులకు విజయంగా భావించవచ్చునన్నారు.

ట్రాన్స్‌జోర్డాన్‌కు బ్రిటన్ ఋణంమాట నిజంకాదట

లండన్, డిసెంబర్ 15—

పాలస్తీనాలోని అరబ్ ప్రాంతాల పరిపాలనకై ట్రాన్స్‌జోర్డాన్‌కు కోటి పౌనులను బ్రిటన్ ఋణంగా ఇచ్చిందన్న వార్తలు నిజంకావని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి నేడు అన్నారు.

ఇట్టి చర్యవల్ల ట్రాన్స్‌జోర్డాన్‌కు అరబ్ లీగ్‌కు మధ్య ఏర్పడివున్న విభేదాలు మరింత హెచ్చగలవు. కాబట్టి ప్రస్తుతంలో బ్రిటన్, ఋణసహాయానికి పూనుకొనక పోవచ్చునని పరిశీలకులు అన్నారు.

అమెరికన్ పరిశీలకులు తిరిగి పిలిపించబడలేదట

లండన్, డిసెంబర్ 18—

ఇజ్రాయల్ రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు

అరబ్ మహిళలకు తొలిసారిగా ఓట్లు

టెలివీవ్, డిసెంబర్ 18—

వచ్చే జనవరిలో ఇజ్రాయల్ రాజ్యాంగ పరిషత్తుకు జరిగే ఎన్నికలలో అరబ్‌స్త్రీలు వోటు వేయగలరని ఇజ్రాయల్ ప్రభుత్వ మైనారిటీల శాఖ మంత్రి నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఇజ్రాయల్ రాజ్యంలోని 1,20,000 మంది అరబ్‌లలోను ప్రస్తుతం వున్న 40,000 మందికి వోటింగ్ హక్కు వుంటుందని కూడా ఇతడు అన్నాడు.

ఫ్రెంచి స్థావరాలపై వియెత్‌మిన్ ముట్టడి

ఉభయపక్షాలకు విశేషంగా నష్టం కలిగినట్లు ఫ్రెంచి ప్రకటన

పారిస్, డిసెంబర్ 18—

ఇండో-చైనీస్ వియెత్‌మిన్ (జాతీయోద్యమం) దళాలలోని అకస్మికంగా ముట్టడులు జరపగలవని పయాం సిందు శాఖలోని కెర్‌పై ముట్టడి జరిపాయని నేడు ఫ్రెంచివార్తాసంస్థ తెల్పుతున్నది.

కాంబోడియా రాజుకు చెందిన ఒక భవనంపై 100 మంది ముట్టడిజరిపి, పోస్టాఫీసును, పోలీసు స్టేషన్‌ను దోచుకొని పోయారనీ, ఎనమందుగురిని హామీ ఖైదీలుగా ఎత్తుకుపోయారనీ కూడా ఈ వర్తమానం తెల్పుతున్నది.

వియెత్‌మిన్ దళాలపై ఫ్రెంచి సైన్యాల తీవ్రాలపు ముట్టడులు డిసెంబర్ 8 వ తేదీన హానోయ్‌కి ఆగ్నేయదిశలో 30 మైళ్ళ దూరాన ప్రారంభమయాయని ఒక ఫ్రెంచి అధికార ప్రకటన తెల్పుతున్నది.

దీనిలో ఈ క్రింది వివరాలు పేర్కొనబడ్డాయి.

"ఫ్రెంచి సైనికులు విమానాలలో దిగి ఒక పెద్ద మందుగుండు గిడ్డంగిని వశపరచుకొని, ఒక రేడియో స్టేషన్‌ను విధ్వంసం చేశారు.

"ఫ్రెంచి సైనికదళాలను వియెత్‌మిన్ దళాలు తీవ్రంగా ప్రతిఘటించగా, ఉభయ పక్షాలకు విశేషంగా నష్టాలు జరిగాయి."

పోలెండ్‌లో రేషనింగ్ రద్దు

వార్సా, డిసెంబర్ 18—

జనవరి ఒకటవ తేదీనుంచి ప్రస్తుతం అమలులో వున్న వస్తువుల రేషనింగ్ పోలెండ్‌లో పూర్తి కాగలదని, ఆరోజునే వేతనాల సంస్కరణ అమలులోకి రాగలదని పోలిష్ వాణిజ్య శాఖ మంత్రి నేడు వాగ్దానం చేశారు.

చైనా: నాన్‌కింగ్ దగ్గర కడపటి యుద్ధానికి చాంగ్ కై-షెక్ సేనల పునస్సమాయత్తత

రాజధానికి 60 మైళ్ల దూరంలో హువైనదికి దిగువను సమస్త సాయుధ సైనికదళాల కేంద్రీకరణ

పీపింగ్, టీన్‌సీన్ నగరాలపై మరింత తీవ్రంగా ఉచ్చుల బిగింపు

నాన్‌కింగ్, డిసెంబర్ 19—

జనరలిజిమో చాంగ్ కై-షెక్ సేనలు నాన్‌కింగ్‌కు కొన్ని స్థానాలనుంచి 60 మైళ్లుకూడా మించని శ్రేణిలో మధ్యచైనా రంగంలో జరగదగు తుది ముఖ్య సమరానికి నేడు పునస్సమాయత్తమౌతున్నవని తెలియవస్తున్నది.

తమకు సాధ్యపడినంతవరకు ప్రభుత్వ పక్షంవారు సమస్త సైనికదళాలను-కదకు యుద్ధాను భవంలేని వారితో సహా హువైనదికి దగువను కేంద్రీకరిస్తున్నారు.

కమ్యూనిస్టు బలాలకు యాంగ్సీనదికి ముందున్న కడపటి తీవ్రఅవరోధం ఈహువైనదే అని పెక్కుమంది భావిస్తున్నారు.

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా టిపిసిన్ తూర్పు శివార్లలో అర్థవలయాకారంలో ముట్టడి జరుపుతున్న కమ్యూనిస్టు బలాలకు సహాయంగా అదనపు దళాలువచ్చి పడడంతో, భీషణ శతఘ్ని యుద్ధాలు ప్రజ్వరిల్లు తున్నాయి.

టిన్‌సిన్ విమానాశ్రయాన్ని ప్రభుత్వ సైన్యాధికారులు తమ అదుపులో పెట్టుకొన్నారు.

అత్యవసర పరిస్థితిలో ఉపయోగించుకొనడానికి రేస్‌కోర్సు పైన 400 అడుగుల విడివిగల ఒక కొత్త విమానాశ్రయాన్ని నిర్మించడంకోసం ప్రభుత్వ సైన్యాధికారులు ఒక గ్రామాన్ని పడగొట్టిస్తున్నారు.

పీపింగ్‌ను ముట్టడిస్తున్న కమ్యూనిస్టు సేనలు శతఘ్నిదళాల సహాయంతో నగరం పశ్చిమదిశలో ముట్టడిని తీవ్రతరంచేసి ఉచ్చులను మరింతగా బిగించాయని అంగీకరిస్తూ చైనీస్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

పీపింగ్‌లోని విదేశీయుల రక్షణ విషయంలో చైనా విదేశాంగ కార్యాలయానికి చెందిన స్పెషల్ కమీషనర్ జనరల్ ఫుటిసోయీ సైనిక ప్రధాన కార్యాలయోద్యోగులతో సంప్రతించారు.

పీపింగ్, టిన్‌సిన్‌లను యుద్ధరంగాలుగా మార్చివేయడానికై ప్రభుత్వ సైన్యాధికారులు చేసుకొన్న నిర్ణయంపట్ల ఆ రెండునగరాల ప్రజలలోను తీవ్రమైన అసంతృప్తి ప్రబలింది.

పీపింగ్‌కు తూర్పున 12 మైళ్ళ దూరంలోని ప్రభుత్వసేనలు టన్‌సిన్‌లో తమ స్థానాలకు కమ్యూనిస్టులనుంచి ఏర్పడ్డ ఒత్తిడిని తగ్గించడం కోసం, అక్కడకు పురోగమించ వచ్చునను కొంటున్నారు.

ప్రభుత్వ, కమ్యూనిస్టు సైనికదళాలు రెండు కూడా టిన్‌సిన్‌కు పశ్చిమంగా 20 మైళ్ళ దూరంలోని ఉచింగ్ వైపుగా విజృంభిస్తున్నవి. ఉచింగ్ దగ్గర ఏ క్షణంలోనైనా యుద్ధం ప్రారంభం కాగలదనుకొంటున్నారు.

కల్గాన్ రంగంలో ప్రభుత్వ ప్రధాన సైన్యాలతో సంబంధంలేకుండా వేరుచెయ్యబడినదళాలు పీపింగ్‌లో ప్రతిఘటన సాగిస్తున్న దళాలకు తోడ్పడడంకోసం తిరిగి ఆ నగరం వైపుగా నడుస్తూ, కీలక రైలు జంక్షన్ నాన్‌ద్‌ను వశపరచుకొన్నాయి.

నాన్‌కింగ్ నగరం ప్రజలలో విభ్రాంతి స్ఫురిస్తున్నప్పటికీ నగరం శాంతంగానే వుంది.

కియాంగ్సు, అన్హ్వే, హోనాన్‌ల సరిహద్దు ప్రాంతంలో కమ్యూనిస్టుల చక్రబంధంలో చిక్కుపడిన మూడు ప్రభుత్వ సైనికదళాలకు విమానాల ద్వారా సరఫరాలు అందజేయబడుతున్నారు.

"మాస్కో, టియెంసుంగ్ దూరప్రాచ్యంలో యుగోస్లావ్ ప్రధాని టిటోవలె వ్యవహరించవచ్చు. అయితే అలా జరగగలదని అనుకోవడం ఎంత తెలివితక్కువో, నాన్‌కింగ్‌లో ఏర్పడవగు కమ్యూనిస్టు ప్రభుత్వంతో ఎట్టి లావాదేవీలను పెట్టుకో నిరాకరించడంకూడా అంతే తెలివితక్కువ కాగలదు."

కాగా ఈ పరిస్థితిలో పాశ్చాత్యరాజ్యాలు తమ విధానాన్ని ఊహలపైగాక సంఘటనల దృష్ట్యా నిర్ణయించుకొంటూ, కమ్యూనిస్టుల ఆధిపత్యం ఏర్పడకుండా మలయాను, అక్కడకు తూర్పుగా వున్న ప్రాంతాలను కాపాడుకోవడం అవసరం."

[illegible] హైలో సూచించినప్పటికీ ప్రభుత్వ పక్షంలోని శాంతిప్రియులు ప్రతిపాదించే రాజీప్రయత్నాలను పేటిసీ మనం బలపరచరాదు.

షాంగ్‌హైలోని విదేశపౌరులు

షాంగ్‌హైలోని విదేశపౌరుల కాలనీలోని 13,000 మంది అంతర్జాతీయ శరణార్థి సంఘంవారి ఆధర్వంలో నగరంనుంచి నిర్గమించడానికి సన్నాహాలు చేసుకొంటున్నారు. వీరిలో యూదీయులు, వైట్ రష్యనులు కూడా వున్నారు.

చాంగ్ కై-షెక్ చే ప్రధాన ప్రకటన

చైనాలో ఇప్పుడు ఏర్పడివున్న విషమపరిస్థితి దృష్ట్యా ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ జనరలిజిమో చాంగ్ కై-షెక్ వచ్చే 24 గంటలలోను అతి ముఖ్యమైన ప్రకటన చేస్తాడని ఇక్కడి బాధ్యతాయుత బ్రిటిష్, చైనీస్ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

కమ్యూనిస్టులతో ఆచరణసాధ్యమైన రాజీ ఒడంబడిక చేసుకొని, వారితోసహా ఏదో ఒక విధమైన మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా ప్రముఖ రాజకీయ నాయకులు, సైనికోద్యోగులుకూడా జనరలిజిమో చాంగ్ కై-షేక్‌ను ఒత్తిడిచేస్తున్నారనీ, రహస్య సమావేశాలు జరుపుతున్నారనీ తెలుస్తున్నది.

'కమ్యూనిస్టుల విధానం మారవచ్చు'

'అబ్జర్వర్' సూచన

లండన్, డిసెంబర్ 19—

నాన్‌కింగ్‌లో అడుగుపెట్టడంతో కమ్యూనిస్టులు ఇంతవరకు అనుసరిస్తున్న విధానాన్ని మార్చుకొని, టెక్నీషియనులకోసం, ద్రవ్యంకోసం, యంత్రాలకోసం పశ్చిమ రాజ్యాలతో రాయబారాలు ప్రారంభించవచ్చునని "అబ్జర్వర్" పత్రిక నేడు వ్రాస్తున్నది.

ఈ పత్రిక ఇంకా ఇలా తెలుపుతున్నది:

"కమ్యూనిస్టులకు అవసరమైన ధనాన్ని యంత్రాలను, ద్రవ్యాన్ని రష్యా ఇవ్వలేదు. పాశ్చాత్య రాజ్యాలే యివ్వగలవు. వీటికోసం పాశ్చాత్య రాజ్యాలతో రాయబారాలు జరిపినప్పటికీ, వారి తత్త్వం మట్టుకు మారదు.

"మావో-టిసుంగ్ ఎప్పుడూ మార్క్సిజం సిద్ధాంతాలపట్ల తన విశ్వాసాన్ని విడువలేదని, ఆయన సహచరులంతా మాస్కోలోని ఓరియంటల్ పీపుల్స్ యూనివర్సిటీలో శిక్షణపొంది మార్క్సిసు సిద్ధాంతాలు నూరిపోయబడినవారని మనం మరువరాదు.

"మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు అమెరికా సుముఖంగా వుండగలదని అమెరికా ఆర్థిక సహకార వ్యవహర్త మిస్టర్ హాఫ్‌మన్ క్రిందటివారంషాంగ్

ఇండియాతో ఐర్లెండ్ సంబంధబాంధవ్యాలు

రాయబారుల నియోగం ఇప్పటిలో జరగదట

శ్రీ కృష్ణమీనన్ ప్రకటన

డబ్లిన్, డిసెంబర్ 19—

ప్రస్తుతంలో ఇండియా, ఐర్లెండులు రాయబారులను నియమించుకోబోవనీ, వాణిజ్యమైనా ఉభయదేశాలమధ్య క్రమంగానే పెంపొందింపబడగలదనీ ఇండియా ప్రతినిధి ఐర్లెండ్ ప్రభుత్వంతో సంభాషణలు పూర్తిచేసినపిమ్మట నిన్న రాత్రి తెలియవచ్చింది.

ఇండియా ప్రతినిధిగా ఈ సంభాషణలలో పాల్గొన్న శ్రీ వి. కె. కృష్ణమీనన్ (బ్రిటన్‌లోని ఇండియా హైకమీషనర్) లండన్‌కు నేడు తిరిగి వస్తున్నాడు.

ఐరిష్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య, విదేశాంగశాఖల మంత్రులతో మాట్లాడిన పిదప శ్రీ మీనన్ రాయిటర్ విలేఖరితో ఈ విధంగా అన్నాడు:

"మా వాణిజ్య సమస్యలను మేము గుర్తించాము. మా వాణిజ్యాన్ని పెంపొందించుకోడానికి ఎంతో కుతూహలపడుతున్నాము. ఈ సందర్భంలో మాకున్న అవకాశాల పరిశీలనను ప్రారంభించాము. ఇండియాకు సరఫరా చెయ్యగల వస్తువులు ఐర్లెండ్‌లో అనేకం వుండవచ్చునని మేము విశ్వసిస్తున్నాము.

"మా సంభాషణలలో ఐరిష్ విస్కీ ప్రస్తావన రాలేదు. ఇండియాలో విస్కీ ప్రియుల సంఖ్య తక్కువ. ఒకవేళ ఎవరో కొందరికి యిష్టమైనా, దాని ఖరీదు మరీ హెచ్చు."

రాయబారుల నియామకం మాటేమని ప్రశ్నించగా శ్రీ మీనన్ ఐరిష్ ఆర్థికమంత్రి మిస్టర్ మెక్‌బ్రైడ్‌కే సమాధానాన్ని వదిలిపెట్టాడు.

"ఇది ప్రభుత్వాలు నిర్ణయించవలసిన విషయం, ఏమైనప్పటికీ ఉభయదేశాలమధ్య ఆర్థికమంత్రుల మార్పు జరిగింది. ఇప్పట్లో అదిచాలు." అని మిస్టర్ మెక్‌బ్రైడ్ అన్నాడు.

కామన్‌వెల్తులో ఇండియా సంబంధబాంధవ్యాల విషయం వేరే సమస్య అన్నాడు.

పాకిస్తాన్‌ను గురించి చర్చిస్తూ ఇండియా, పాకిస్తాన్‌లమధ్య నిర్నిబంధంగా ఒడంబడిక జరిగిందని, దానిని అక్షరాల ఇండియా ప్రభుత్వం అనుసరిస్తుందనీ కూడా శ్రీ మీనన్ అన్నాడు.

బెర్లిన్ పాలన

ఒక ప్రాంతాన్ని సోవియెట్ అధికారులకు అప్పగించడానికి ఫ్రెంచివారి నిర్ణయం

బెర్లిన్, డిసెంబర్ 19—

ఫ్రెంచి ఆక్రమణభాగానికి సోవియెట్ ఆక్రమణభాగానికి సరిహద్దులో వున్న స్టాల్ప్‌ఎస్టేట్‌ను సోవియెట్ అధికారులకు అప్పగించడానికి ఫ్రెంచి అధికారులు నిశ్చయించుకొన్నట్లుగా నేడు ఫ్రెంచి అధికార ప్రకటన వెలువడింది.

ఫ్రెంచి విమానాశ్రయాన్ని నిర్మించుకోడానికిగాను 1945 అక్టోబర్ 28 వ తేదీన ఈప్రాంతాన్ని ఫ్రెంచివారికి సోవియెట్ అధికారులు కేటాయించారు. ఇప్పుడు ఈ విమానాశ్రయం అనవసరమని భావించబడడంచేత, ఆ ప్రాంతాన్ని సోవియెట్ అధికారులకు తిరిగి తాము అప్పగిస్తున్నట్లు ఈ ప్రకటనలో ఫ్రెంచి ఆక్రమణ ప్రభుత్వం వివరించింది.

జనరల్ టోజో

టోకియో, డిసెంబర్ 19—

"జాపనీస్ యుద్ధనేరస్థులకు విధించబడిన ఉరిశిక్షలు సాధ్యమైనంత త్వరలో అమలు జరగగలవనే నేను ఆశిస్తున్నాను" అని జనరల్ టోజో అన్నట్లు, ఆయన లాయర్ నేడు ప్రకటించారు.

మార్షల్ పథకంక్రింద ధనసహాయం

వచ్చే ఏడాదిలో స్వల్పంగా తగ్గవచ్చు

వాషింగ్టన్, డిసెంబర్ 19—

వచ్చే సంవత్సరం మార్షల్ ప్రణాళిక క్రింద కేటాయించబడే మొత్తం స్వల్పంగా తగ్గించబడవచ్చునని రిపబ్లికన్ సెనేటర్ రాబర్ట్ టాఫ్ట్ నేడు జోస్యం చెప్పాడు.

మార్షల్ ప్రణాళిక క్రింద సహాయం పొందే కొన్ని దేశాలను చూచివచ్చిన మిస్టర్ టాఫ్ట్, "సహాయానికి కేటాయించిన మొత్తాన్ని విశేషంగా తగ్గించడానికి అవకాశంలేదు" అని కూడా అన్నాడు.

ఇండో-పాకిస్థాన్ వివాదాలు

పెక్కు అంశాలపై ఢిల్లీ సమావేశంలో ఒడంబడిక కుదిరినట్లు ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ ప్రకటన

ప్రజలకు మనస్సమాధానం కలిగేటట్టు కృషి చెయ్యాలని కాంగ్రెస్‌వాదులకు, పత్రికలకు విజ్ఞాపన

గాంధీనగర్, డిసెంబర్ 19—

ఇటీవల జరిగిన ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంవల్ల ఇంతవరకు అపరిష్కృతంగా నిలిచివున్న పెక్కు వివాదాంశాలపై ఒడంబడిక కుదిరిందనీ, కాంగ్రెస్ సంస్థ, పత్రికలుకూడా ఈ విషయంలో సాధించబడిన అభివృద్ధిని గుర్తెరిగి, సర్వులకు మనస్సమాధానం కుదిరేటట్టు కృషి చెయ్యాలనీ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ (దేశ విభజనవల్ల కష్టనష్టాలకు లోనైనవారిని గురించి రూపొందించబడిన తీర్మానంపై చర్చ ముగిసిన పిమ్మట) ఒక ప్రకటనలో ఉద్ఘాటించాడు.

ఏయే సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం జరిగిందో సమగ్రంగా వివరిస్తూ పండిట్ నెహ్రూ కింది విషయాలను తెలియజేశాడు:

తూర్పు బెంగాల్:— ఇండియన్ యూనియన్‌లో నివసించే వారందరు ఇండియన్ యూనియన్‌పట్లనే భక్తిప్రపత్తులు కలిగివుండడం న్యాయమైన పద్ధతి. ఇదేవిధంగా పాకిస్థాన్‌లో నివసించే వారందరు పాకిస్థాన్‌పట్లనే భక్తిప్రపత్తులు కలిగివుండాలి. ఈ సమస్యా పరిష్కారానికి మరొక మార్గంలేదు. తూర్పు బెంగాల్ సమస్య అత్యంత ప్రాధాన్యంకలది. ఈ సమస్యకు ఇంకా విశేష ప్రాధాన్యం చేకూరగలదు. ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశ ఫలితంగా ఈ సమస్య తీవ్రత కొంతవరకు తగ్గవచ్చు.

శరణార్థులు:— కేంద్ర, రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలు, కాంగ్రెస్ సంస్థ, ప్రజలుకూడా సహకరించినప్పుడే ఈ విషమసమస్య పరిష్కారమౌతుంది. అధికారయుతమైన పదవులలోలేని కాంగ్రెస్ వాదులు కూడా, కేవలం విమర్శలుచేసి మిన్నకుండడం గాక, తమపైగల బాధ్యతలను నిర్వర్తించవలసి వుంటుంది.

అపహృత స్త్రీలు:— "మన దేశంలో జరిగిన చర్యలనుచూచి నేను సిగ్గుతో కుమిలిపోతున్నాను. మన ప్రతికక్షులు అవిధంగా ప్రవర్తించినందుకు వారిపై ఆగ్రహించగలను; కాని, మనవైపున జరిగిన చర్యలనుచూచి ఎవరిపై ఆగ్రహించను? ఈ విషయంలో సిగ్గిలక నేను చెయ్యగలిగింది ఏమున్నది? అక్కడ కొంతమంది స్త్రీలు అపహరించబడడం జరిగిందికనుక, దానికిబదులు ఇక్కడ కొంతమంది స్త్రీలను అపహరించడం చాలా నీచమైనపని. అవకాశవాదులు అవలంబించే విధానంకూడా కాదిది; కేవలం అవివేకమైన చర్య.

"ఈ సమస్యను గురించీ, తూర్పు బెంగాల్ లోను, ఇండో—పాకిస్థాన్ సరిహద్దులలోను జరుగుతున్న సంఘటనలను గురించి శ్రద్ధ వహిస్తున్న వారందరు, ఇటీవల జరిగిన ఇండో—పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో చెయ్యబడిన నిర్ణయాలను గురించి తెలిసికొనడం అవసరం. ఈసమావేశంలో అపరిష్కృత సమస్య లన్నిటిపైన ఒడంబడిక కుదిరిందని చెబితే అతిశయోక్తిగానే వుంటుంది. కాని, పెక్కు సమస్యల పరిష్కారానికి ఈ సమావేశం చాలావరకు దోహదమిచ్చిందని చెప్పకతప్పదు. భవిష్యత్తులో ఏమి జరుగుతుందో నేనిప్పుడే చెప్పలేను. కాని, ఈ విషయంలో ఇంతవరకు సాధించబడిన అభివృద్ధిని గుర్తించడం అవసరం. కింద పేర్కొనబడిన రెండు కారణాలవల్ల, ముఖ్యంగా పత్రికలు ఈ విషయాన్ని గుర్తించాలని నావిజ్ఞప్తి.

(1) చాలా రోజులనుంచి మనలను ఆందోళన పరుస్తున్న సమస్యలపరిష్కారానికి ఈసమావేశం చాలా దోహదమిచ్చింది.

(2) కొంతమంది కాంగ్రెస్‌వాదులు, కొన్ని పత్రికలు ఎంతో నిరాశ చెందుతూ, ఎదిరి పక్షంపై శత్రుభావాన్ని పెంపొందించుకొంటున్నారు. ఈ వైఖరి నాకు నచ్చలేదు. ఆశాలేశమైనా కానరానప్పుడు ఆశను పూరించుకొనడం ఎలా పొరబాటో, ఆశారేఖలు కానవస్తున్నప్పుడు నిరాశకు లోనుకావడం కూడా పొరబాటే.

"ఇంతేకాక, మనలను వివిధ క్లిష్టసమస్యలు యెదుర్కొంటున్నాయి. ప్రజల మనఃప్రవృత్తులకు సంబంధించిన సమస్యలనుకూడా మనం యెదుర్కొనవలసివున్నది. అందువల్ల ఉద్రేకాలను, క్రోధద్వేషాలను ప్రకోపింపజేసే సమస్యలను యెదుర్కొని అందరికీ మనస్సమాధానం కలిగేటట్టు కృషిచెయ్యడం ప్రతివారికీ—ముఖ్యంగా పత్రికల కర్తవ్యం. వివిధ సమస్యలకు సంబంధించిన దుష్ప్రవృత్తులనుగురించి నొక్కి చెబుతూ వుండడం పొరబాటు.

"మైనారిటీవర్గాల ధన, ప్రాణాలకు, పౌరస్వత్వాలకు రక్షణకల్పించి, వారికి న్యాయం కలుగజేసే బాధ్యతయావత్తు ఆయా డొమినియన్ ప్రభుత్వాలదేనని మొన్నటి ఢిల్లీ సమావేశంలో ఒక తీర్మానం చెయ్యబడింది. ఏ దేశంలోనైనా మైనారిటీలు నివసిస్తున్నారో ఆదేశ ప్రభుత్వంపట్లనే వారు భక్తివిశ్వాసాలు కలిగివుండాలి. అప్పుడు వారికి పైరక్షణలను కల్పించే బాధ్యత ఆయా ప్రభుత్వాలపైనే వుంటుంది. సమయం వచ్చినపుడు, పార్టీ సమావేశాలలోను, అసెంబ్లీలలోను, రెండు డొమీనియన్‌ల నాయకులు ఈ విషయాన్ని విస్పష్టంచేస్తూ బహిరంగ ప్రకటనలు చెయ్యవలసి వుంటుంది."

పౌరసత్వం ఇక్కడ — నివాసం అక్కడ?

కొంతమంది తూర్పు బెంగాల్ ప్రజలు ఇండియన్ పౌరులుగానే వుంటూ, తూర్పు బెంగాల్‌లో నివసించవచ్చునని నేటి సభలో ఒక సభ్యుడు చేసిన సూచన విషయమై ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు.

"సిద్ధాంతరీత్యా ఆలోచిస్తే, కొంతమంది ఇండియన్‌పౌరులు, కొన్ని ఇండియన్ వర్గాలు పాకిస్థాన్‌లో నివసించడం సాధ్యమే. అలాగే కొంతమంది పాకిస్థాన్ పౌరులు, కొన్ని పాకిస్థాన్ వర్గాలు ఇండియాలో నివసించడంకూడా సాధ్యమే. అయితే, ప్రస్తుత విషమ పరిస్థితులలో ఉభయ ప్రభుత్వాలను ఇందువల్ల క్లిష్ట సమస్య లనేకం యెదుర్కొనవచ్చు. కాని, కోట్లకొలది ప్రజల విషయంలో మాత్రం ఇది పూర్తిగా అసంభావ్యమైన విషయం. పొత్తిగా పనికిరాదు. అందువల్ల, ఇండియన్ యూనియన్‌లో నివసించే వారందరు—వారు ఏ మతానికి చెందిన వారైనా—ఇండియన్ యూనియన్ పట్లనే భక్తి ప్రపత్తులు కలిగివుంటూ ఇక్కడనే వుండిపోవాలి. అదేవిధంగా, పాకిస్థాన్‌లో ప్రస్తుతం నివసిస్తున్నవారందరు పాకిస్థాన్ పట్లనే భక్తి ప్రపత్తులు కలిగివుంటూ, అక్కడనే వుండిపోవాలి. ఈ సమస్యాపరిష్కారానికి ఇదొక్కటే మార్గం."

మనస్సమాధానం కలిగించాలి

తూర్పుబెంగాల్ సమస్య అత్యంత ప్రధానమని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"ఈ సమస్యకు ఇంకా విశేషప్రాముఖ్యం కలుగవచ్చు. అయితే, దీనికిగల తీవ్రత కొంతవరకు తగ్గుతున్నట్లు ఇటీవల కొన్ని సూచనలు కానవస్తున్నవి. తూర్పు బెంగాల్ పరిస్థితిని అదుపులోకి తీసికొని రావడానికి మనం చేస్తున్న ప్రయత్నాలు కొంతవరకు ఫలప్రదమౌతున్నాయి. అయితే, ఈ సమస్య పూర్తిగా పరిష్కృతం కాలేదు. కాని, ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంవల్ల ఈ సమస్య సవ్యంగా పరిష్కారం కాగలదనే నాకు ఆశ పొడముతున్నది. తన్నిమిత్తమే మనంకూడా కృషి సల్పుదాము.

"కోటిన్నర ప్రజ తూర్పు బెంగాల్‌నుంచి బయలుదేరి సరిహద్దుల మీదుగా ఇండియన్ యూనియన్‌కు చేరుకొంటున్న దృశ్యం తలపొయ్యడానికే భీతి గొల్పుతున్నది. ఇక్కడకు చేరుకొన్నపిమ్మట అయినా, దారిద్ర్యంతో, ఆకలిబాధతో వారు ఎన్ని యిక్కట్లకు గురికావలసి వుంటుందో తెలియదు. ఇట్టి విషమ పరిస్థితిని యేర్పడనివ్వకూడదని మేము కృత నిశ్చయులైనాము. వారిక్కడకు వలసరాకుండా వుండేటట్టు మనం తగుచర్యలు తీసికోవలసివున్నది. ఈ సందర్భంలో పాకిస్థాన్ చెయ్యవలసిన కృషే అధికమనే మాట వాస్తవం. కాని, ఇక్కడ మనంకూడా అట్టి పరిస్థితులనే నెలకొల్పవలసివున్నది. ఇతరులు దేశంపట్ల భక్తివిశ్వాసాలతో లేరని శంకించి విందారోపణ చెయ్యడంవల్ల సమస్య పరిష్కారం కాదు. సర్వులకు మనస్సమాధానం కలిగించడం అవసరం."

శరణార్థుల సమస్య

శరణార్థుల సమస్యను గురించి ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నాడు:

"ఈ సమస్యా పరిష్కారానికి ఇండియా ప్రభుత్వం చాలా కృషిచేసింది. అయితే, ఇంకా ఎంతో కృషి జరుగవలసి వున్నమాట వాస్తవం. బ్రహ్మాండమైన ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలు, కాంగ్రెస్ వాదులు, ప్రజలుకూడా సహకరించడం అవసరం.

"కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజాప్రభుత్వాలే కనుక, అన్ని సమస్యలను అవే పరిష్కరించుకొంటవి లెమ్మని ప్రజలు—ముఖ్యంగా కాంగ్రెస్ వాదులు తలపొయ్యడం మొదలుపెట్టారు. అధికారయుతమైన హోదాలలో లేనికాంగ్రెస్ వాదులు తమకు గలబాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తించడం లేదు. కొద్ది సంవత్సరాల కిందట అయితే, ఇట్టి సమస్య పుట్టిన్నప్పుడు కాంగ్రెస్ వాదులందరు నడుంకట్టుకొని బరిలోకి దూకేవారే. కాని, ఈ రోజులలో ప్రభుత్వాలే అన్ని కార్యాలను చక్కబెట్టుకొంటవనీ, గట్టున కూర్చొని విమర్శలు చెయ్యడంమాత్రమే తమ పనియనీ వారు నేడు భావిస్తున్నారు. ఇది చాలా పొరబాటు. ప్రజాస్వామ్యానికి పోషకమైన విధానంకాదిది. ఈ విషయాన్ని గురించి కాంగ్రెస్‌వాదులు మననం చేసికొని, ప్రభుత్వంతో సహకరిస్తూ వివిధ సమస్యల పరిష్కారాన్ని సాధించాలని నావిజ్ఞప్తి."

అపహృతస్త్రీల సముద్ధరణ

అనంతరం అపహృతస్త్రీల సమస్యనుగురించి పండిట్ నెహ్రూ కింది విధంగా మాట్లాడాడు.

"ఈ విషయమై నేను చాలాసిగ్గుపడుతున్నాను. రెండు దేశాలలోనుకూడా ఈసమస్యపరిష్కృతం కావలసివున్నది. పాకిస్థాన్‌లో అపహృతలైన స్త్రీలను అనేకమందిని ఇండియాలోనివారి స్వగృహాలకు చేర్చడంలో ఇండియా ప్రభుత్వం చాలావరకు కృతకృత్యమయింది. కాని ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. పాకిస్థాన్‌లో హిందూ, శిఖ్ఖు స్త్రీలు అపహరించబడితే, ఇండియన్ యూనియన్‌లో ముస్లిం స్త్రీలు అపహరింపబడ్డారు. ఉభయదేశాలలోను కూడా ప్రజలు ఘోరాపరాధానికి ఒడికట్టారు. ఇది తలచుకొని నేను చాలా సిగ్గిలుతున్నాను. పాకిస్థాన్‌లో జరిగిన సంఘటనలకు వారిపై నేను ఆగ్రహించవచ్చు. కాని, ఇండియాలో జరిగినదానికి, సిగ్గుతో క్రుంగిపోక నేను చెయ్యగలిగినదేమున్నది? రెండు డొమినియన్‌లలోని ప్రజలు అధికారులతో సహకరించినప్పుడే, అపహృతస్త్రీల సముద్ధరణ జరగగలదని నా విశ్వాసం. తూర్పు పంజాబ్‌లోని సంస్థానాలలో ఇంకా పెక్కుమంది అపహృత స్త్రీలు వున్నట్లు తెలుస్తున్నది.

పాకిస్థాన్‌లో హిందూ శిఖ్ఖు స్త్రీలు అపహరింపబడ్డారు గనుక ఇక్కడ ముస్లిం స్త్రీలను అపహరిందాలనే వైఖరిని మార్చుకొని, అపహృతలైన ముస్లింస్త్రీలందరినీ పంపించి వెయ్యవలసిందని ఇండియా ప్రజలకు—ముఖ్యంగా తూర్పు పంజాబ్‌లోని సంస్థానాల ప్రజలకు నా విజ్ఞాపన. మనవైపున ఇట్టిచర్య తీసికోబడినపుడు, పాకిస్థాన్‌లో కూడా సత్ఫలితాలు కలుగగలవనే నా విశ్వాసం.

"శరణార్థులలోని యువజనుల విషయమై జాగ్రత్త వహించడం అవసరం. ముందుతరంలో పైకి వచ్చేది వారే."

పండిట్ నెహ్రూ ఈ విధంగా ప్రసంగించిన పిమ్మట తీర్మానాలపై చర్చ సాగింది.

ఇండియా కామన్‌వెల్త్‌లో చేరడం ఆసియా విముక్తికి ప్రతిబంధకం:-మిస్టర్ బ్రాక్వే

లండన్, డిసెంబర్ 19—

కామన్‌వెల్త్‌లో ఇండియా చేరినట్లయితే, ఆసియాదేశాల స్వాతంత్ర్యానికి అది కృషి చేయడానికి తీరని ప్రతిబంధకంగా కామన్‌వెల్త్ సభ్యత్వం పరిణమించ గలదని, అందుచేత కామన్‌వెల్త్‌లో ఇండియా చేరరాదని నేడు స్వరాజ్య భవనంలో జరిగిన సభలో ఉపన్యసిస్తూ మిస్టర్ ఫెన్నర్ బ్రాక్వే సలహా యిచ్చాడు.

బ్రిటిష్ ఇండిపెండెంట్ లేబర్‌పార్టీ మాజీ రాజకీయ కార్యదర్శి మిస్టర్ ఫెన్నర్ బ్రాక్వే భారత జాతీయోద్యమంపట్ల ఆదినుంచి సానుభూతి చూపుతూ, భారతజాతి ప్రేమాభిమానాలను చూరగొన్నాడని, ఇండియా రాజకీయ విషయాలలో ఆయన ఒక విధిగా బ్రిటన్‌లో పరిగణించబడుతున్నాడని "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే. ఆసియా దేశాల స్వాతంత్ర్యోద్యమానికి కామన్‌వెల్త్‌లో ఇండియా సభ్యత్వం ఏ విధంగా ప్రతిబంధకం కాగలదో వివరిస్తూ మిస్టర్ బ్రాక్వే ఇలా అన్నాడు:—

"ఆసియా ఖండమంతటికి, ప్రత్యేకంగా ఆగ్నేయ ఆసియాకు దాసిస శృంఖలాలనుంచి విముక్తి పొందడంలో స్వతంత్ర్య భారతం అశేష సహాయాన్ని చేయగలదని మనం ఆశిస్తున్నాము. కామన్‌వెల్తులో సభ్యత్వం పరిగ్రహించడంతో మలయా, ఇండొనీసియా, వియెత్‌నామ్‌ల స్వాతంత్ర్యోద్యమాలకు సహాయం చేయడానికి ఇండియా అనేక క్లిష్టసమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది.

"పైగా ఆసియా దాస్య విచ్ఛిత్తికి కృషిచేయగలవని, ప్రపంచ రాజకీయాలలో అగ్రస్థానం వహించగలదని ఇండియా పట్ల అనుమానం కలిగిననాడు దాని పురోభివృద్ధికి అవసరమైనంతగా ఇతర అగ్రరాజ్యాలు సహాయంచేయబోవు కూడా."

నేటి ప్రపంచ రాజకీయాల దృష్ట్యా అగ్రరాజ్య కూటద్వయంలోను చేరకుండా స్వతంత్రంగా వ్యవహరించగలిగిన శక్తివంతమైన రాజ్యం అవసరమని, ఇట్టి మూడవశక్తి లోపించితే మరొక ప్రపంచ యుద్ధం ప్రారంభంకావచ్చునని వివరిస్తూ మిస్టర్ బ్రాక్వే ఇలా అన్నాడు:—

"ఇండియాకు అత్యంత శక్తివంతమైనది అంతేగాక, భౌగోళికంగా అది ప్రధాన స్థానంలో వుండడంచేత ఏకూటమిలోను చేరకుండా, మానవజాతి కంతటికీ నాయకత్వం వహించి, శాంతిని సుస్థిరం చేయడానికి దానికి అవకాశంవున్నది.

కాంగ్రెస్ భావి

"ఇండియాకు స్వాతంత్ర్యాన్ని సాధించిన సంస్థ కాంగ్రెస్ ఒక్కటే అయినప్పటికీ, దేశాభివృద్ధికి ఇప్పుడు అది ఒక్కటే కృషిచేయజాలదు. ఇండియా స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూ, వ్యవహారపాలన బాధ్యతను స్వీకరించడమే దీనికి కారణం.

"ఇక కాంగ్రెసులో శేషించిస్తులు, ప్రభుత్వోద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, న్యాయవాదులు చేరి దాన్ని పూర్తిగా స్వాధీనపరుచుకోవచ్చు. కోటానుకోట్ల ప్రజానీకానికి, రైతులకు, కార్మికులకు ప్రాతినిధ్యం వహించగల పార్టీలు కొత్తగా ఉద్భవించి తీరగలవు.

"ఇదే ప్రజాస్వామికానికి బలనూతన, ఏకపక్ష ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం మృగ్యం. ప్రస్తుతం ఇండియాలో కానవస్తున్న ప్రమాదం యిదే."

ఉదయం జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ గంగూలీ ప్రసంగిస్తూ ఇండియాలో కొన్ని విషయాలకు సంబంధించిన అభివృద్ధిపట్ల బ్రిటన్‌లోని భారతీయులకు సందేహాలు కలవన్నాడు.

ఇండియాలోని సాంఘిక, ఆర్థిక వ్యవస్థల పునర్నిర్మాణం అత్యవసరమైవున్న సమయంలో సైన్యవిస్తరణకు యత్నించవలసిన పనేమో తెలియడం లేదన్నాడు.

మలయాలో ఈనాడు జరుగుతున్న సంఘటనలపట్ల బాధ్యతగల ఒక్క భారతీయ నాయకుడైనా ఆక్షేపణ చెప్పలేదని మిస్టర్ ఇక్‌బల్ సింగ్ అన్నాడు.

మధ్యాహ్నం సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ జె. కె. రాం ఇండియాలోని ట్రేడ్‌యూనియన్ ఉద్యమమూ, రైతులపరిస్థితి, ఆరోగ్య సమస్యను గురించి చర్చించారు.

సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూ ఢిల్లీ ప్రయాణం

గాంధీనగర్, డిసెంబర్ 20—

పండిట్ నెహ్రూ - సర్దార్ పటేల్ నేటి ఉదయం ఇక్కడనుంచి విమానంలో బయలుదేరి న్యూఢిల్లీ వెళ్ళారు.

"జమీందారులు తొలగినా అధికోత్పత్తి సాధించనప్పుడు ఫలితం శూన్యం"

రైతులకు పండిట్ నెహ్రూ హెచ్చరిక

ఆచార్యరంగా అధ్యక్షతన గాంధినగర్‌లో కిసాన్ సభ

గాంధినగర్, డిశెంబర్ 19—

"ఇండియా అంతటలో త్వరలోనే జమీందారీల రద్దు జరుగుతుంది. కాని, జమీందారులు తొలగినంతనే రైతులు పురోభివృద్ధి చెందరు: రైతు శ్రేయస్సు వారి నిరంతర కృషిమీదనే ఆధారపడివుంటుంది" అని పండిట్ నెహ్రూ నేడు ఇక్కడ జరిగిన కిసాన్ సమావేశంలో మాట్లాడుతూ చెప్పాడు.

ఈ సమావేశానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా అధ్యక్షత వహించారు. కిసాన్ మజ్దూర్ రాజ్యస్థాపనలో ఇండియన్ యూనియన్‌లో వర్గరహిత సమాజ స్థాపన తమ ఆశయసిద్ధికి గాంధేయ మార్గమే అనుసరణీయమని ఆచార్యరంగా తన అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

రైతులు—కార్మికులు అఖిలభారత కిసాన్ కాంగ్రెస్ పతాకం కింద ఏకం కావాలని, కాంగ్రెస్‌కు, కిసాన్ కాంగ్రెస్‌కు మధ్య సన్నిహిత సంబంధం వుండాలని కూడా అన్నారు.

పండిట్ నెహ్రూ తన ఉపన్యాసంలో రైల్వే కార్మికుల సమ్మె బెదరింపును ప్రస్తావిస్తూ, నేటి పరిస్థితులలో రైల్వే సమ్మె దేశారిష్టదాయకం కాగలదని అంటూ ఈ సమ్మెవలన ప్రజలకు నిత్య జీవితావసర వస్తువుల సప్లయిలు కుంటుపడటమేగాకుండా కాశ్మీర్ రంగానికి జరగవలసిన సరఫరాలు జరగని ప్రమాదం సంభవిస్తుందని హెచ్చరిక చేశారు.

ఇండియన్ కమ్యూనిస్టులు-సోషలిస్టుల చర్యలనుగురించి ప్రస్తావిస్తూ కమ్యూనిస్టుల చర్యలు ఎప్పుడూ విచ్ఛిన్న మార్గంలో సాగుతున్నవని, కాగా మొన్నటివరకు తమతోకలిసి పనిచేసిన సోషలిస్టులు కూడా బాధ్యతలేకుండా వ్యవహరించడం చాలా ఆశ్చర్యకరంగా వున్నదని అన్నాడు. కమ్యూనిస్టుల అభిప్రాయాలను తాను వ్యతిరేకినని, కాని సోషలిస్టుల ఆశయాలను తాను పూర్తిగా ఆమోదిస్తానని వివరిస్తూ ఆ ఆశయసిద్ధికి వారు అనుసరిస్తున్న పద్ధతులు మాత్రం మంచివికాకపోవడమేగాక అభిలషణీయమైనవి కూడా కావని అంటూ గాంధీజీ ప్రబోధాలను మరొకదఫా గుర్తుకు తెచ్చుకోవడం మంచిదని ఉద్ఘాటించాడు.

గాంధీజీ ప్రబోధాలనుగురించి ప్రసంగిస్తూ మోసంతోకూడిన రాజకీయ విధానాలు, మోసంతోనే అంతంకాగలవని, దీనికి కారణం తన ప్రత్యర్థిని ఎదుర్కొవడంకంటె తన ప్రజలను తప్పుడు మార్గాన్ని నడిపించడమేనని అంటూ గాంధీజీని, తాము గుడ్డిగా అనుసరించడంలేదని, ఆయన ప్రబోధాలన్నీ సత్యమేనని నమ్మిన తరువాతనే అమలు పరుస్తున్నామని చెప్పాడు.

జయపూరు కాంగ్రెస్ తీర్మానాలగురించి ప్రస్తావిస్తూ, ఈ తీర్మానాలన్నీ ప్రభుత్వ విధానానికి సంబంధించినంతవరకు, ప్రాథమికమైన లక్ష్యాలుగా పరిగణింపబడగలవని, ఈ తీర్మానాలను అమలు పరచడంతో ప్రభుత్వం సక్రమ మార్గాన్ని అనుసరిస్తుందని పేర్కొన్నాడు.

జమీందారీల రద్దును గురించి ప్రస్తావిస్తూ జమీందారుల తొలగింపబడినంత మాత్రానే రైతులు పురోభివృద్ధి చెందరని, రైతు పురోభివృద్ధికిగల ఆటంకాలను తొలగించడమే జమీందారీల రద్దు అనిఅంటూ దేశసంపద బంగారు, వెండి నాణ్యాలనుబట్టి గాకుండా ప్రజలు ఉత్పత్తి చేయునిత్యజీవితావసర వస్తువులనుబట్టి పరిగణింప బడాలని అన్నాడు. కనక రైతులు ఎన్నడూ సమ్మెలకు పూనుకోరాదని, ఏ విభేదాలైనప్పటికి సక్రమ పద్ధతులతో పరిష్కరించడం అవసరమని అన్నాడు.

ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరిస్తూ అనేక క్లిష్టసమస్యలను ప్రభుత్వం పరిష్కరించినప్పటికీఇంకాపరిష్కారం కావలసిన క్లిష్టాతిక్లిష్టమైన అనేక సమస్యలు వున్నవని చెప్పాడు. వీటిని పరిష్కరించడానికి ప్రజల సహాయం, సహకారం కావాలని, తనప్రభుత్వాన్ని సమ్మెలతో చికాకు పరచడంకంటె మరొక ప్రభుత్వాన్ని ప్రజలు స్థాపించు కొనవచ్చునని, ప్రజాభిమానం పొందిన ప్రభుత్వం అనుయాయిగా పనిచేయడానికి సర్వవేళల తాను సిద్ధంగా వున్నానని హామీ ఇచ్చాడు. కాని తాను ప్రధానిగా వున్నంతవరకు ప్రజలు తనకు సహాయం చేయవలసిందేనని ఉద్ఘాటించాడు.

తరువాత ఆచార్యరంగా ఉపన్యసిస్తూ బస్తీవాసులపట్లనే గాకుండా పల్లీయులపట్ల ప్రభుత్వం అధిక శ్రద్ధ తీసుకోవాలని రైతులదగ్గర అదనంగా వున్న పంటలను బలవంతాన స్వాధీనం చేసుకోరాదని, రైతు సుఖంగా జీవించడానికి, వ్యవసాయ ఖర్చులకు తగినధరలను ప్రభుత్వం నిర్ణయించాలని హెచ్చరిస్తూ కమ్యూనిస్టు ప్రమాదాన్ని గురించి రైతులు చాలా జాగ్రత్తగా వుండాలని అన్నాడు.

"మహిళా ప్రపంచానికి సేవచేయాలి"

భారత మహిళలకు డాక్టర్ పట్టాభి ప్రభృతుల విజ్ఞప్తి

గాంధినగర్, డిశెంబర్ 19—

"భారతీయ మహిళలు వారి కుటుంబ వ్యవహారాలలో మాత్రమే నిమగ్నమైవుండక, మహిళా సేవకుకూడా పూనుకోవా"లని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు నేటి సాయంకాలం విషయ నిర్ణయ సభామండపంలో జరిగిన బ్రహ్మాండమైన మహిళా మహాసభలో ఉపన్యసించారు.

డాక్టర్ పట్టాభి హిందూస్థానీ భాషలో ఉపన్యసిస్తూ, ఇంకా ఇలా అన్నారు: కొన్ని వందల సంవత్సరాలకిందట ఎంతో వెనుకబడివున్న భారతీయ మహిళలు నేడు అభ్యున్నతిచెంది వారి హక్కులకోసం పోరాడుతున్నందుకు నాకు చాలా ఆనందంగావున్నది.

"భారతీయ మహిళలు ఒక సంస్థగా ఏర్పడి భారత మహిళాలోకాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మహిళల లక్ష్యాలు సత్వరం ఫలించనున్నందుకు చాలా ఆనందిస్తున్నాను. భారత రాజ్యాంగ పరిషత్తులోని సభ్యురాండ్రు, తమకు ప్రత్యేక కేటాయింపు అనవసరమని, వారు తమ శక్తినే పురస్కరించుకుని సభ్యత్వం సంపాదించగలరని సూచించివున్నారు. వారు ఆత్మవిశ్వాసం, వలన నేర్చుకోవలసిన గుణపాఠాన్ని గుర్తించుకోవాలి. ఆత్మవిశ్వాసం లేనిదే అభ్యుదయం సాధ్యపడదు.

డాక్టర్ పట్టాభి తమ ప్రసంగాన్ని ముగిస్తూ ఈ మహిళా మహాసభ జయప్రదంగా సాగాలని ఆశించారు.

శ్రీమతి లీలావతి మున్షీ ఈ మహిళా మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తూ ఇలా అన్నారు:

"భారతీయ మహిళా ప్రపంచంలో పెద్దమార్పు వచ్చింది. వారు నేడు దేశంలో రాజకీయ, సాంఘిక రంగాలలో అగ్రస్థానాలను అలంకరిస్తున్నారు. మహిళాలోకంలో ఇట్టి అభ్యున్నతికి గాంధీజీయే ముఖ్యకారణం. ఆయన దక్షిణాఫ్రికానుంచి ఇండియా చేరుకున్నది లగాయతు మహిళాభ్యుదయానికి పాటుపడ్డారు. కనుక, ఆయనకు మహిళలు కృతజ్ఞులైవుండాలి.

మహిళలు శాంతిదూతలుగా పనిచేసి, పాకిస్థాన్‌నుంచి తరలివచ్చిన సోదరీమణులకు సేవ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మహిళలు చిత్తశుద్ధితో వారి విధులను నిర్వహించగలిగిననాడే వారు తమ హక్కులను పొందగలుగుతారని హెచ్చరిస్తున్నాను."

శ్రీమతి సుచేతా కృపలానీ ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "భారతమహిళలు గాంధిమహాత్ముని నిర్మాణ కార్యక్రమానుసరణ విషయంలో శ్రద్ధ వహించి, గాంధిమహాత్ముని కలలు నిజంకావడానికి కృషిచేస్తున్న ఇండియా ప్రభుత్వానికి తోడ్పడాలని విజ్ఞప్తిచేస్తున్నాను. లక్షలకొలది స్త్రీలు విద్యాగంధంలేనివారు గనుక, వారికి విద్యనేర్పడానికి భారతీయ మహిళలు పూనుకోవాలి."

శ్రీమతి జానకీదేవిబజాజ్ ప్రసంగిస్తూ మహిళలు ప్రతివిషయానికి ప్రభుత్వ సహాయాన్ని అపేక్షించకూడదని, తమ సంఘంలోని లోటుపాటును సరిదిద్దుకోడానికి స్వశక్తిపై ఆధారపడాలనీ విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి రామేశ్వరి నెహ్రూ ప్రసంగిస్తూ దేశప్రజలకు వాస్తవంగా స్వాతంత్ర్యం లభించేవరకు భారతమహిళలు నిర్విరామంగా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజానీకానికి సేవచేయడం ద్వారానే వాస్తవంగా స్వాతంత్ర్యం లభించగలదని గాంధి మహాత్ముడు మనకు ఉపదేశించి వున్నాడు గనుక, మహిళలు అసెంబ్లీలలో ప్రవేశించినంతమాత్రాన ప్రయోజనంలేదని, వారు ప్రజానీకానికి సేవ చేయడానికి పూనుకోవాలనీ ఆమె సూచించారు.

తరువాత సభవారు గాంధీజీ నిర్యాణం సందర్భంలో సంతాపసూచకంగా ఒక తీర్మానం చేశారు. గాంధీజీ ఉపదేశించిన సత్యం, అహింసామార్గాన్ని అనుసరించడానికి మహిళామహాసభవారు ప్రతిజ్ఞ చేశారు. తరవాత వారు పాకిస్థాన్‌నుంచి తరలివచ్చిన వారిపట్ల సానుభూతి సూచకంగా ఒక తీర్మానం చేశారు. శరణార్థుల పునరుజ్జీవన యత్నాలను ప్రభుత్వంవారు చురుకుగా కొనసాగించాలని కోరుతూ సభవారు మరొక తీర్మానం చేశారు.

గాంధీనగర్, డిశెంబర్ 19—

పశ్చిమ పాకిస్థాన్‌నుంచి వచ్చిన 5,000 మంది శరణార్థులు నేడు శ్రీ పురుషోత్తందాస్ టాండన్ అధ్యక్షతకింద ఇక్కడ సమావేశమై తమ పూర్తి పయోజన నియోజకాధికారం వుండాలని, శాసనసభలలోను, స్థానిక సంస్థలలోను తమకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేశారు.

శరణార్థుల సముద్ధరణ కార్యక్రమాన్ని ఇండియా ప్రభుత్వం త్వరితంగా అమలు జరపాలని, శరణార్థుల శిబిరాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని, శరణార్థులకు కావలసిన భూములు, ఆర్థికసహాయంకూడా వెంటనే చేయాలనికోరుతూ ఈ సమావేశంలో తీర్మానాలు చేశారు.


గో సేవా ప్రచారకుల సమావేశం

శ్రీదౌలత్‌రామ్ ప్రారంభోత్సవం

గాంధీనగర్, డిశెంబరు 19—

"ఆహారంలో స్వయంపోషకులం కాలేనప్పుడు మనకు నిజంగా స్వాతంత్ర్యం సిద్ధించినట్టు కాదు. మనకు మన పశు సంపదకు కావలసిన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోగలిగినప్పుడే నిజంగా మనం గోసేవచేసిన వారమౌతాం" అని ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ మంత్రి శ్రీ దౌలత్‌రామ్ ఇక్కడ జరిగిన గోసేవా సంఘ ప్రచారకుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

ఆచార్య వినోబాభావే ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. ఇండియాలోని అనేక ప్రాంతాలనుండి వచ్చిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సేవాగ్రాంనుంచి అనేక మంది వచ్చారు. వనస్పతి ఉత్పత్తిని ఆపుచేయాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ కృష్ణదాస్ జాజూ ప్రతిపాదించిన తీర్మానం ఆమోదింపబడింది.



శ్రీ సిద్ధరాజ్
జయపూర్ కాంగ్రెస్ ఆహ్వానసంఘ కార్యదర్శి

"దేశ సంస్కృతిని వ్యాప్తిచేయాలి"

సేవాదళ వాలంటీర్లకు శ్రీ శంకరరావుదేవ్ విజ్ఞప్తి

గాంధినగర్, డిశెంబర్ 19—

శ్రీ శంకరరావుదేవ్ (కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) నేడు గాంధినగర్‌లో కాంగ్రెస్ సేవాదళ వాలంటీర్ల సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ, కాంగ్రెస్ సేవాదళంవారు తమ సంస్థ వ్యవహారాల విషయంలో ప్రజలకు శిక్షణ నొసంగడమే కాక, దానితోపాటు దేశ సంస్కృతి వ్యాప్తికై కూడా ఉద్యమం సాగించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి ఆచార్య జుగల్ కిశోర్ (కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి) అధ్యక్షత వహించాడు.

జయనారాయణ్‌వ్యాస్ (జయపూర్ కాంగ్రెస్ వాలంటీర్‌దళాధిపతి) సభ్యులకు స్వాగత మొసగినాడు.

శ్రీమతి మృదులాబెన్ సరభాయ, శ్రీమహావీర్ సింగ్ ఈ సమావేశంలో ఉపన్యసించారు.

శ్రీ ఎస్.వి. ఈనామ్‌దార్ (అఖిలభారత కాంగ్రెస్ సేవాదళం వ్యవస్థాపకుడు) మీరట్ కాంగ్రెస్ మహాసభ జరిగినది లగాయతు ఇప్పటివరకు సేవాదళం చేసిన కృషినిగురించి వివేదించుకున్నాడు. ఈ సమావేశానికి ఇండియన్ యూనియన్‌లోని 19 కాంగ్రెస్ రాష్ట్రాలనుంచి వచ్చిన దాదాపు 1000 మంది వాలంటీర్లు, 500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

చేనేత కాంగ్రెస్ సమావేశం

ఆచార్యరంగా అధ్యక్షతన

గాంధీనగర్, డిశెంబర్ 19—

చేనేత వస్త్రాలను పాకిస్థాన్‌కు ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి వీలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోటాలను కేటాయించాలని, చేనేత పరిశ్రమరక్షణకుగాను చేనేత వస్త్రాల ఎగుమతి అత్యవసరమని ఆచార్యరంగాఅధ్యక్షతన ఇక్కడ సమావేశమైన అఖిలభారత చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం తీర్మానం చేసింది.

నైపెన్నుల కంట్రోలు లేకుండా చేనేత బట్టల అమ్మకానికి రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం ఇవ్వాలని, ఇండియా ప్రభుత్వం కుటీర పరిశ్రమల బోర్డు తాలూకు చేనేత ఉపసంఘంలో చేనేత వారికి మాత్రమే ప్రాతినిధ్యం ఇవ్వాలని కూడా తీర్మానం చేశారు.

అఖిలభారత యువజనకాంగ్రెస్ సమావేశం

శ్రీ కిద్వాయ్ ప్రారంభోత్సవం

గాంధీనగర్, డిశెంబర్ 19—

"గాంధీజీ ఆశయాలను కార్యాచరణలో పెట్టడం ఆయన అసంపూర్తిగా వదలివెళ్ళిన కార్యక్రమాన్ని అనుసరించడం మీ బాధ్యత. కనక మీరంతా నేటినుంచి సర్వవిధాల సన్నద్ధులు కావాలి"అని రవాణాశాఖమంత్రి రఫీఅహమ్మద్ కిద్వాయ్ జయపూర్ మహారాజా కాలేజీలో జరిగిన అఖిలభారత యువజనకాంగ్రెస్ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పాడు.

ఈ సమావేశానికి అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహామాయాప్రసాద్‌సిన్హా అధ్యక్షత వహించాడు.

మేజర్ జనరల్ షానవాజ్, శ్రీ నిహారేందు దత్తు మజుందార్ మొదలగు ప్రముఖులుకూడా ఈ సమావేశంలో ఉపన్యసించారు.

(6 వ కాలం తరువాయి)

కాంగ్రెసు సంస్థ శ్రేయస్సు దేశశ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెసు వాదులందరు అనుసరించవలసిన సత్ప్రవర్తన ప్రమాణాలు ఈ తీర్మానంలో వివరించబడి వున్నదని శంకరరావుదేవ్ అన్నాడు.

"గాంధీజీ నాయకత్వాన కాంగ్రెసు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నప్పుడు, కాంగ్రెసువాదులు ప్రజలగౌరవాన్ని చూరగొనగలిగారు. ఇప్పుడు అధికారంలో వున్నందున అది అసలికి దారితీసినదనే నిందపడకుండా మనం జాగ్రత్తగా వ్యవహరించవలసి వున్నది గాంధీజీ కాంగ్రెసుకుచూపించిన ఆశయాలను అనుసరించాలంటే ఈ తీర్మానంలో సూచింపబడిన ఉత్తమ ఆదర్శాలను అనుసరించవలసి వున్నది" అని శ్రీ శంకర్‌రావుదేవ్ విజ్ఞప్తి చేశాడు.

శ్రీ జగత్ నారాయణలాల్ ప్రసంగిస్తూ, గాంధిజీ సూచించిన ఉత్తమాదర్శాలను అనుసరించి అధికారవ్యామోహం, స్వార్థచింత లేకుండా, ప్రజాసేవ చెయ్యవలసిందని విజ్ఞప్తి చేశాడు.

శ్రీ రాజారాందూబే క్రమశిక్షణలో వ్యవహరించవలసిందని విజ్ఞప్తి చేశాడు.

అంతట తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ హీరాలాల్‌శాస్త్రి స్వాగత మిచ్చాక, పండిట్ నెహ్రూగారు ఉపన్యసించిన తరువాత "జనగణమన" గీతం పాడడంతో మహాసభ ముగిసింది.

6 వ పేజీ తరువాయి

జయపూర్ కాంగ్రెస్ తుది సమావేశం

ప్రయత్నించగలరు. అక్కడి ప్రజాప్రతినిధులు తమలో తాము కీచులాడుకుంటూ ప్రభుత్వాన్ని ఏర్పరచలేకపోతే సంస్థానాలశాఖవారిని వినియోగించడానికి వీలులేదు.

రాజస్థాన్ యూనియన్‌ను ఏర్పరచేసంగతిని గురించి సంస్థానాలశాఖ మంత్రివర్గం ఆలోచనలో వున్నది. అయితే ఈ రాజస్థాన్ యూనియన్ ఏర్పరచడం సామాన్యమైన విషయంకాదు. ఈ రాజస్థాన్‌లో జయపూర్, ఉదయపూర్, బికనీర్, జోధ్‌పూర్ సంస్థానాలు వున్నవి.

ఈ సంస్థానాల సంస్కృతి, సంప్రదాయాలు వేటికవే విశిష్టమైనవి. ఈసంస్థానాలలో పురాతన సంస్కృతిని సంప్రదాయాలను భగ్నపరచగల ఏ పనినీ మేము చెయ్యబోవడంలేదు. బ్రిటిష్ వారు ఈ దేశంనుంచి వెళ్ళిపోయినప్పుడు పాకిస్థాన్ ఏలాగే, సంస్థానాలు కూడా వేరుపడిపోగలవని ఇండియా ఛిన్నాభిన్నమై పోగలదని విదేశాలలో అనేకమంది భావించారు. కాని, ఈ సంస్థానాధీశ్వరుల సహకారంవల్ల, భగవానుని దయవల్ల ఈ సంస్థానాలన్నీ ఇండియన్ యూనియన్‌లో సమ్మిళితం చేయబడినవి. ఈ సంస్థానాధీశ్వరులకు అంగబలం, అర్థబలానికి కొరత ఏమీ లేనందున, వీరు తలచుకుంటే మనకు కొన్ని ఇబ్బందులను తెచ్చిపెట్టగలిగేవారే. అందువల్ల ఇప్పుడు సంస్థానాధీశ్వరులవల్ల మనకు రాగల ఇబ్బంది ఏమీలేదు కాని, పరిపాలనానుభవంలేని ప్రజాప్రతినిధులవల్లనే ఏమైనా ఇబ్బంది రావచ్చు. అందువల్ల ఈ సంస్థానాలలో పరిపాలనా యంత్రాన్ని చేబట్టి నడిపించడానికి సంసిద్ధులు కావలసిందని ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నాను ప్రజలు ఇందుకు పూనుకోనినాడు ముందుముందు ఇంకా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొవలసి వస్తుంది. ఇంతకీ సంస్థానాలలో జాగీర్దారులున్నారని వారి సమస్యనుకూడా పరిష్కరించవలసి వున్నదని కొందరు సూచించారు. రాజులు, మహారాజుల దగ్గరనుంచే అధికారాన్ని లాగుకొనగలిగినప్పుడు ఈ జాగీర్దారుల సమస్యనుగురించి అంతగా బాధపడనక్కరలేదు. ఈ జాగీర్దారులను పోషించే మహారాజులే తమ అధికారాన్ని కోల్పోయిన తరువాత, వ్రేళ్ళు తెగి నేలకూలిన మహావృక్షంవలె వీరుకూడా కాలక్రమాన నశించిపోక మానరు.

సంస్థానాధీశులకు ఇండియా ప్రభుత్వం హామీ

స్వాతంత్ర్యం సిద్ధించనున్న తరుణంలో ఇండియా భవిష్యత్తునుగురించి అందరూ ఎంతో భయపడ్డారు, పాకిస్థాన్ స్వదేశసంస్థానాలు, విభిన్నవర్గాలు. వీటివల్ల దేశభవిష్యత్తు అంధకార బంధురంగావుండగలదని అనేకముది భయపడ్డారు కాని ఒక్కొ ఏడాది గడిచేసరికి దేశంలో సమైక్యత ఎలా సాధించబడిందో ప్రజలందరికి సువిదితమే నిజానికి ఇది మనందరం గర్వపడదగిన సంఘటన, ఇన్ని జాతులు, ఇన్నిభాషలు, సంప్రదాయాలు వున్న దేశం ఈ పృథివిలో మరొకటిలేదు అయినా ఇండియా ఇదివరకు ఎన్నడూ కనివిని ఎరుగనంతగా సమైక్యంగా పటిష్ఠంగా వున్నది. ఈ సందర్భంలో స్వదేశ సంస్థానాధీశ్వరులు ప్రజాభీష్టాన్నిగుర్తించి, ప్రజలతో సహకరించి దేశభక్తియుతంగా వ్యవహరించారు. ఇందుకు వారిని అభినందించాలి, వారికి మన కృతజ్ఞతను తెలియపరచాలి.

స్వదేశ సంస్థానాధీశులకు ఇచ్చిన వాగ్దానాలను భంగపుచ్చడానికి మనం ప్రయత్నించకూడదు ఆత్మ గౌరవంగల సత్యవ్రత దీక్షా బద్ధులవలె మనం మన మాటను నిలబెట్టుకోవాలి. మనంఅడిన మాటను తప్పితే, భారతజాతి, ప్రతినిధులుగా మనం స్వపరిపాలనకు అనర్హులం. అందుచేత ప్రతి కాంగ్రెసువాది, శాంతి సన్నాహాలతో పాటు పడి దేశాన్ని బలిష్టం చెయ్యవలసి వున్నది. ఈ సందర్భంలో పరస్పర వివాదాలకు విభేదాలకు స్వస్తి చెప్పాలి.

అంతట "సంస్థానాల"కు సంబంధించిన ఈ తీర్మానాన్ని వోటుకు పెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

కాందిశీకులకు పునరావాస కల్పన

సర్దార్ ప్రతాప్ సింగ్ ఆవేదన

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు తూర్పు పంజాబ్ శరణార్థి శాఖామంత్రి సర్దార్ ప్రతాపసింగ్ "కాందిశీకులకు పునరావాస కల్పన" తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, భారత విభజనవల్ల కష్టనష్టాలు పొందిన 75 లక్షలమంది కాందిశీకులకు బ్రతుకుతెరువు కల్పించడం చిన్నపని కాదని, కాందిశీకుల జీవయాత్రలో సుస్థిరులయేవరకు కేంద్రప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వాలూ విశ్రాంతి తీసుకోవని అన్నాడు. ఆర్థిక రక్షణ విషయంలో ప్రభుత్వం ఏమీ జరపలేదనడం పొరపాటని, కాందిశీకులను పెదదారి పట్టించక, ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని ప్రతాపసింగ్ కోరాడు.

శ్రీ ఎన్. వి. గాడ్గిల్ పై తీర్మానాన్ని బలపరుస్తూ, కాందిశీక సమస్య, వారి పునరావాస సమస్య పరిష్కరించబడడానికి సమైక్య నిర్మాణాత్మక చర్య అవసరమని, కాందిశీకులు తమతో ఒక జ్ఞానభాండారాన్నే కొనివచ్చారని, దానిని వినియోగించడానికి దేశంలో తగు వాతావరణాన్ని కలిగించాలనీ అన్నాడు.

శ్రీమతి శారదా భార్గవా (జైపూర్) ఈ తీర్మానంపై ప్రసంగిస్తూ, కాందిశీకులను ఇండియా ఆర్థికాభివృద్ధి కార్యక్రమంలో వినియోగించుకొనడానికి తగు కృషి చేయాలని కోరింది.

పశ్చిమ పాకిస్థాన్‌నుంచి వచ్చిన కాందిశీకులకు తగు సహాయం లభించడం లేదని, పాకిస్థాన్‌లో ఇంకా చిక్కుకొనిపోయిన ముసిమేతర స్త్రీలను వెంటనే ఉద్ధరించాలని శ్రీ రోషన్‌లాల్ వ్యాస్ అన్నాడు.

శ్రీ లాల్‌చంద్ ఎ. శర్మ (కలకత్తా) తీర్మానాన్ని బలపరుస్తూ, దేశంలోని ప్రతికుటుంబమూ ఒక్కొక్క కాందిశీకునికి ఆశ్రయ మివ్వడానికి ప్రతిజ్ఞచేయాలని, భారత విభజన తర్వాత కాందిశీక సమస్యను అతి సమర్థతతో నిర్వహించి

నందుకు ఇండియాప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ, ఈ కార్యక్రమం త్వరలో సమాప్తం కాగలదని ఆశిస్తున్నానని అన్నాడు.

కాందిశీకసమస్య నానాటికీ క్లిష్టతరమౌతున్నదని శ్రీమతి సుచేతా కృపలాని ఆక్షేపించింది ఆర్థికరక్షణ కార్యక్రమం అనుకున్నంత వేగంగా నడవడంలేదని, కాందిశీకులంటే భారతీయులు అసహ్యించుకుంటున్నారని, కాందిశీకులు వస్తున్నవారు తాము ఇక్కడ కాందిశీకులు కావడం లేదని ఆమె అన్నది. తూర్పు బెంగాల్‌నుంచి హిందువులు వలసరాకుండా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించాలని ఆమె కోరింది.

శ్రీమతి మృదులా శరభాయ్ ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ, కేంద్రప్రభుత్వం పూనుకోకపోతే ఆర్థికరక్షణ కార్యక్రమం సరిగానాగదని అన్నది.

కాందిశీక సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్సాహం చూపడం లేదు పరిశీవ, సహకారంకూడా నెరపడం లేదని శ్రీరణవీర్ సింగ్ మెహతా ఒక సవరణ ప్రతిపాదించాడు.

డాక్టర్ నలనాక్ష సన్యాల్ (పశ్చిమ బెంగాల్) తూర్పు బెంగాల్ కాందిశీకుల కష్టాలను వర్ణిస్తూ, వారికి ఇండియా ప్రభుత్వం పౌరస్వాలు ఇవ్వాలని కోరాడు, ఆర్థికరక్షణ కార్యక్రమం ప్రజాసంస్థకు అప్పగించడం ఉచితమని సూచించాడు.

తూర్పు బెంగాల్ కాందిశీకులపట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలని శ్రీ నరేంద్రనాథ్ సేన్ (పశ్చిమ బెంగాల్) అభ్యర్థించాడు

"కాందిశీకులకు పునరావాస కల్పన" తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడ్డది.

తర్వాత పండిట్ నెహ్రూ ఒక ప్రకటన చేయనలవాడని రాష్ట్రపతి తెలిపాడు. పిదప ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో జరిగిన ఒడంబడికలను గురించి నెహ్రూ ప్రకటన చేశాడు.

మతసామరస్యానికి కృషి

కాంగ్రెస్ వాదులకు అభ్యర్థన

మత సామరస్యాన్నిగురించి, యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్ తీర్మానం ప్రతిపాదించాడు. మత విద్వేషం దేశానికి అపారంగా అరిష్టం కలిగించిందని, మరల అలాటిది కలుగకుండా మతసామరస్యంకోసం కృషిచేయడం ప్రతి కాంగ్రెస్‌వాది కర్తవ్యమని పండిట్ పంత్ అన్నాడు.

శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ పంత్ తీర్మానాన్ని బలపరుస్తూ, భారత విభజనకు ముందు ముస్లింలీగు చేస్తున్న నినాదాలవంటి నినాదాలను ఇప్పుడు కొన్నివర్గాలు చేస్తుండడం శోచనీయమని, "జాతిద్వయం", "సంస్కృతిద్వయం" అనే నినాదాలు ఇక ఆగిపోవాలని, మత సంస్కృతులు విభిన్న విషయాలని గ్రహించకపోతే దేశానికి అనర్థం వాటిల్లగలదని అన్నాడు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ తీర్మానాన్ని సమర్థిస్తూ, గాంధీజీ ఇండియాలోని అన్ని మత వర్గాలను ఒక్కకొలికికి తెచ్చాడని, ఆయన సాధించిన పనిని విచ్ఛిన్నం చేయడానికి కొన్ని వర్గాలవారు ప్రయత్నించడం దుర్మార్గమని అన్నాడు.

శ్రీ జయసింగ్ (తూర్పు పంజాబ్) ప్రసంగిస్తూ దేశంలో మతవిద్వేషాన్ని అణచివేయవలసిన అవసరాన్ని గురించి వివరించాడు అప్పుడే కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యం సుస్థిరమై, అభ్యుదయం కొనసాగగలదని అన్నాడు.

తూర్పు పంజాబులో మతవిద్వేషం అణగిపోవాలంటే ఇండియా ప్రభుత్వం ఇతర రాష్ట్రీయులను అక్కడ ఉన్నతాధికారులుగా నియమించాలని శ్రీ హరిహరలాల్ భార్గవా కోరాడు.

దేశవిభజన తర్వాతకూడా ముస్లిములకు స్థానాలు ప్రత్యేకించడం కాంగ్రెస్‌కు ప్రథమ పరాజయమని, ముస్లిములపట్ల ఇలాటి సమావేశ వైఖరి వుండబోదని తీర్మానంలో స్పష్టంగావుండాలని సర్దార్ మోహన్ సింగ్ అన్నాడు. రాష్ట్రీయ స్వయంసేవక్, అకాలీదళాలపట్ల తగు చర్యలు తీసుకొననందుకు ప్రభుత్వాన్ని విమర్శించాడు.

మిస్టర్ అన్వర్ హుస్సేనీ ప్రసంగిస్తూ, భారత దేశాన్ని మతప్రసక్తిలేని ప్రజాస్వామ్యంగా చేయడానికి నాయకులపట్ల భారతీయ ముస్లిములు కాంగ్రెసు నాయకులను అనుసరించగలరని ఉద్ఘాటించాడు.

తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

కార్మికులకు విజ్ఞప్తి

సమ్మె దేశానికి అనర్థకరమని హెచ్చరిక

ఇండియా ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం "కార్మికుల" తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కష్టపడి పనిచెయ్యవలసిందని ప్రజలందరికి విజ్ఞప్తి చేశాడు. ఇండియాలో వర్గరహిత సమాజాన్ని స్థాపించడమే కాంగ్రెసు ప్రధాన ఆశయమనీ, కార్మికుల ఉత్పత్తిని పెంచడం ద్వారానే ఇది సాధ్యం కాగలదనీ, తీర్మానాన్ని వివరిస్తూ శ్రీ జగ్జీవన్‌రాం అన్నాడు.

రైల్వేపనివారు సమ్మెచేయడానికి చేసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావించి, ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో సమ్మె దేశానికి ద్రోహకరంగా చెయ్యడానికి పూనుకోవడం.

ఈ తీర్మానాన్ని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్‌రావ్ దేవ్ బలపరుస్తూ ఇలా అన్నాడు: "మనం సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని స్థిరం చేసుకోవాలంటే, మనం దేశసంపదను పెంపొందించడానికి పాటుపడాలి. ఈ ఆశయం నెరవేరాలంటే ఆర్థికంగా, సాంఘికంగా కార్మికుల స్థితిగతులు అభివృద్ధి చెందవలసివున్నది ప్రస్తుత పరిస్థితులలో సమ్మె చెయ్యడానికి పూనుకుంటే పరిస్థితులు మరింత విషమించగలవని, సమ్మెలకు పూనుకోవలదని కార్మికులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

నాగపూర్ నుంచి వచ్చిన మిస్టర్ అవారి ప్రసంగిస్తూ సమ్మెచేసేముందు కార్మికులందరూ కాంగ్రెసు సలహా పుచ్చుకోవడం మంచిదని అన్నాడు.

శ్రీ సత్యనారాయణ రావు ప్రసంగిస్తూ, ఇతర పార్టీలవారు కార్మికులను తప్పు త్రోవలలో పెట్టకుండా కాంగ్రెసు వాదులందరూ కార్మిక శ్రేయస్సుకు పాటుపడవలసి వున్నదని సూచించాడు.

శ్రీమతి రాములుల్లారి సిన్హా ప్రసంగిస్తూ, ఇదివరలో కాంగ్రెసువాదులు కార్మికుల శ్రేయస్సు కోసం అంత హెచ్చుగా పాటుపడలేదని, ఇప్పుడు కార్మికులందరిని కాంగ్రెస్ పతాకక్రిందకు తీసుకురావాలంటే ఇప్పటినుంచి అయినా కార్మికజన సేవకు పూనుకొని వారికి కాంగ్రెసు సందేశాన్ని వినిపించవలసి వున్నదని సూచించింది

రైతు సమస్యలపట్ల నిర్లక్ష్యం

వ్యవసాయదారులను రాష్ట్రపతి సభ్యులకు పరిచయం చేసిన శ్రీ యం. సి. త్యాగే ప్రసంగిస్తూ పరిశ్రమలలో పనిచేసే కార్మికులతో పోల్చి చూచినప్పుడు ప్రభుత్వం రైతులశ్రేయస్సును నిర్లక్ష్యం చేసిందనీ, రైతులుకూడా కాంగ్రెసుకోసం మహత్తర త్యాగాలు చేసినవారేనని, ఇప్పుడు రైతుజన శ్రేయస్సు కోసం కాంగ్రెసు పాటుపడవలసి వున్నదని అన్నాడు. అనంతరం తీర్మానం ఆమోదించబడింది.

ఆర్థిక కార్యక్రమం

ఆచార్యరంగా ప్రతిపాదన

అనంతరం ఆచార్యరంగా ఆర్థిక కార్యక్రమానికి సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదించాడు. ఆ సందర్భంలో ఆచార్యరంగా ఇలా ప్రసంగించాడు.

"దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత పెద్దపెద్ద ప్రాజెక్టులను నిర్మించడానికి పూనుకోవడంకంటె, ముఖ్య జీవితావసరవస్తువులను ఇతోధికంగా పండించడానికి కృషిచెయ్యవలసి వున్నది. ఇందుకోసం గాంధీజీ సూచించినట్టు కుటీరపరిశ్రమలను పెంపొందించాలి. ప్రస్తుతంలో దేశంలో ఇన్‌ఫ్లేషన్ ఎక్కువగా వున్నది. ఈ పెద్ద ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రస్తుతానికి వాయిదా వేసినా, వాటిని సాధ్యమైనంత త్వరలో అమలు జరుపవలసి వున్నది, ఇప్పుడు ఇండియాలో అధికోత్పత్తి జరుగవలసివున్నది. అందుకోసం ప్రభుత్వంతో మనస్ఫూర్తిగా సహకరించవలసిందని రైతులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇండియా ప్రభుత్వం సైతం దేశంలో పండినపంట అంతా సవ్యంగా ప్రజలందరికి సమ పంపకం అయ్యేటట్టు చూడవలసివున్నది.

ఇండియాలో పారిశ్రామికవేత్తలు, దేశంలో ఆర్థికవ్యవస్థను అభివృద్ధి చెయ్యడానికి జరుగుతున్నకృషిలో ప్రజలతో సహకరించడంలేదు. వారు ప్రజలతో సహకరించకపోతే కాలప్రవాహానికి ఎదురీదడం కష్టమనేసంగతిని వారు గుర్తించవలసి వున్నది."

కేవలం స్వప్రయోజనార్థం పేరమెచ్చులు పలికే వివిధ పార్టీల ప్రచారానికి మోసపోవద్దని కార్మికులను ఆచార్యరంగా హెచ్చరించాడు.

ఈ తీర్మానాన్ని పశ్చిమ బెంగాలునుంచి వచ్చిన డాక్టర్ పి. సి. ఘోష్ బలపరిచాడు.

ఆయన ఇలా ప్రసంగించాడు:

"దేశంలో ప్రజలందరి జీవిత ప్రమాణాని అభివృద్ధి చెయ్యవలసి వున్నది కాని, ఈ సమస్యాపరిష్కారంలో ప్రభుత్వంతో ప్రజలు సహకరించిననాడే ఇది సాధ్యం కాగలదు. శ్రామికుల జీవన ప్రమాణాన్ని అభివృద్ధిచెయ్యడానికి ప్రజలుప్రభుత్వమూ పరస్పర సహకారంతో వ్యవహరించగలరని ఆశిస్తున్నాను. అంతట తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

గాంధీ జాతీయ స్మారక నిధి

వసూళ్లలో తోడ్పడవలసిందని ప్రజలకు విజ్ఞప్తి

అంతట ఆచార్య జె బి. కృపలానీ మహాత్మ గాంధి జాతీయ స్మారక నిధికి సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇలా ఉపన్యసించాడు, "నూతన సామాజిక వ్యవస్థను నెలకొల్పడానికి గాంధీజీ తన జీవితకాలంలో ఎంతో కృషి చేశాడు. ఇందుకోసం ముందుగా బ్రిటిషువారిని ఇండియానుంచి సాగనంపడం అవసరమని గ్రహించి ఆయన అందుకోసం పూనుకున్నారు. ఇప్పుడు దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా ఈ నవసమాజ నిర్మాణానికి ప్రజలు పూనుకోకపోవడం ఎంతో శోచనీయం. గాంధీజీ ఉపదేశాలను అనుసరించడానికి బదులు ఆయనను హత్యచేశారు, అది ఇండియా సత్కీర్తికి కళంకం.

గాంధీజీ హత్యకావింపబడినందుకు మనందరం ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. గాంధీజీ ప్రారంభించిన కృషిని విరంతరాయంగా కొనసాగించడం ఆయన ఆశించిన నవసమాజాన్ని నిర్మించడానికి పాటుపడడమే మన అవశ్యకర్తవ్యం.

గాంధీజాతీయ స్మారకనిధికి విరాళాలు వసూలు చెయ్యడంకూడా ఈ కార్యక్రమంలో ఒక ముఖ్యాంశం. అయితే ఇప్పటివరకు ఆయిదుకోట్ల రూపాయలు మాత్రమే వసూలుకావడం శోచనీయం. అందుచేత ప్రతి కాంగ్రెసువాది విరాళాలను వసూలు చెయ్యడానికి మనస్ఫూర్తిగా పూనుకొని, త్వరలోనే సూరుకోట్ల నిధిని పూర్తిచేసి, గాంధీజీ సందేశాన్ని నాలుగువైపులా వ్యాప్తం చెయ్యడానికి తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వసంతలాల్ మొరార్కా, గాంధి జాతీయ స్మారకనిధికి వివిధ విరాళమిచ్చి సాధ్యమైనంత త్వరలో నూరుకోట్ల రూపాయలు వసూలు అయ్యేటట్లు చూడవలసిందని విజ్ఞప్తి చేశాడు.

శ్రీ శంకర్‌రావుదేవ్ సత్ప్రవర్తన ప్రమాణాలకు సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదించాడు. ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఇందులో

(మిగతా 3 వ కాలంలో)

సంఘసేవ: చెన్నపురిలో అఖిల భారత సమావేశం

మద్యనిషేధశాఖను రద్దుచేసి ప్రజాసంక్షేమశాఖను నెలకొల్పాలని మంత్రి గురుపాదం సూచన

మద్రాసు, డిసెంబర్ 18—

చెన్నరాష్ట్రంలోని మద్యనిషేధశాఖను రద్దుచేసి, ఇంతవరకు అది నిర్వర్తిస్తున్న కార్యకలాపాలను ప్రజా సంక్షేమశాఖ పేరుతో నెలకొల్పబడగల మరొక నూతన శాఖకు అప్పగించాలనీ, మద్యనిషేధంవంటి తక్కిన సంఘసేవ కార్యక్రమా లన్నింటిని ఆ నూతనశాఖ సమన్వయపరుస్తూ వుండాలనీ తను తీవ్రంగా తలపోస్తున్నట్లు మంత్రి గురుపాదం నేటి మధ్యాహ్నం అఖిలభారత సంఘసేవకుల ద్వితీయ సమావేశంలో ప్రసంగించిన సందర్భంలో వెల్లడించారు.

ప్రభుత్వం నిర్వహించవలసిన విధులు-సంఘసేవ కార్యక్రమాలు అనే విషయంపై ప్రత్యేకంగా చర్చ జరిగిన సందర్భంలో మంత్రి పై విషయాలను తెలియ జేశారు.

రెండవరోజుగా నేటి వుదయం, ఇండియా ఆరోగ్య శాఖామంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ అధ్యక్షతను సంఘ సేవకుల సమావేశం జరిగింది. "కార్మికుల క్షేమం"పై చర్చ జరిపే సెక్షన్ చైర్మన్ శ్రీ వి. వి గిరిగారు (సింహళంలో ఇండియా హైకమిషనర్). "గ్రామాలలో సంఘసేవ—గ్రామ పునర్నిర్మాణం"పై చర్చ జరిపే సెక్షన్ చైర్మన్ శ్రీ జె. సి. కుమరప్ప (అఖిలభారత కుటీర పరిశ్రముల సంఘం కార్యదర్శి). "ప్రభుత్వం నిర్వహించవలసిన సంఘసేవ కార్యక్రమాలు"అనే విషయంపై చర్చ జరిపే సెక్షన్ చైర్మన్ డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ (మద్రాసు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు) శరణార్థుల పునరుద్ధరణపై పరిశీలన జరిపే సెక్షన్ చైర్మన్ డాక్టర్ ఎల్. సి. జైన్ (మధ్య భారత్ యూనియన్ ప్రభుత్వం ఆర్థిక సలహాదారు) ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసాలు చేశారు.

రాజకుమారి అమృతకౌర్ యికముందు చర్చలలో పాల్గొనే అవకాశం లేనందుకు విచారం తెలిపారు. ఢిల్లీలో అత్యవసరమైన ప్రభుత్వ వ్యవహారాలు చూచుకోవలసివున్నదని తెలియజేశారు. సంఘసేవక సమావేశం నిర్ణయాలను అమలుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయగలవనే ఆశయాన్ని ప్రకటించారు.

అనంతరం సెక్షన్‌లుగా వేరై చర్చలు జరప సమావేశం మధ్యాహ్నానికి వాయిదా వేయబడింది.

సందేశాలు

సంఘసేవక సమావేశం జయప్రదంగా జరగాలని ఆశిస్తూ మద్రాసు మంత్రులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, వేముల కూర్మయ్యగారలు, ఇండియా విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, శ్రీ జగజీవన్‌రామ్, బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్. హోంమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, ఒరిస్సా ప్రధాని శ్రీ హరికృష్ణ మెహతాబ్, సి. పి. బేరార్ గవర్నర్ శ్రీ మంగళ్‌దాస్ పక్వాసా, కలకత్తా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. బెనర్జీ సందేశాలు పంపారు.

గ్రామ పునర్నిర్మాణం

శ్రీ జె. సి. కుమరప్ప సూచనలు

గ్రామప్రజల స్థితిగతులను అభివృద్ధి పరచడం నేటి ప్రథమావశ్యకత అని శ్రీ జె. సి. కుమరప్ప నేటివుదయం రాజాజీహాల్‌లో జరిగిన సంఘసేవక సమావేశంలో గ్రామాలలో సంఘసేవ అనేవిషయంపై ప్రత్యేకంగా చర్చలు జరిగే సెక్షన్‌కు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ఉద్ఘాటించారు.

గ్రామాలలో నివసిస్తున్న సామాన్య ప్రజానీకం స్థితిగతులను అభివృద్ధిపరచడం అతి ముఖ్యమని వక్కాణించారు. ఇన్ని సంవత్సరాలూ వారు శ్రమపడడం, పట్టణప్రజలు వాటి ఫలితాలను పొందడం జరుగుతూ వచ్చిందని అన్నారు. ఇకమీదట ఈ దోపిడీ విధానం నామమాత్రమైనా వుండరాదని హెచ్చరించారు.

పరిపాలనను వికేంద్రీకరణచేసి గ్రామాలు స్వయం పాలకమైనవిగా ఏర్పాటు చేయాలని గ్రామాల ఆదాయం ఆ గ్రామాలకే వినియోగించబడాలని సూచించారు.

గ్రామాలలో సంఘసేవగురించి ప్రస్తావిస్తూ ఇందుకు కొద్దికాలానికి సరిపోయే ప్రణాళిక ఇప్పుడు అవసరమైనా దీర్ఘకాల ప్రణాళికను సిద్ధపరచడానికి ప్రాధాన్యం చూపాలని సూచించారు.

పంచాయితీల పునర్నిర్మాణం ప్రసక్తి తెచ్చి నవభారతంలో అవి గురుతర బాధ్యతలు నిర్వహించకలిగినవిగా వుండాలని అన్నారు. గ్రామీణుల సమష్టి శ్రేయస్సుకు సాంఘికంగా కల విభేదాల నిర్మూలనకు కృషి చేయగల శక్తి సామర్థ్యాలు గ్రామ పంచాయితీలు పొందివుండాలని అన్నారు. నవ ప్రపంచంలో పంచాయితీలు మంత్రివర్గం విధులను నిర్వహించాలని ఉద్ఘాటించారు.

కామ వివారణ ప్రసక్తితెచ్చి కొన్ని ప్రాంతాల ప్రజలకు ఆహార ధాన్యాలు సమృద్ధిగా వుండడం మరికొన్ని ప్రాంతాల ప్రజలు వాటికోసం అటమటించడమనే సమస్య సాంఘికంగా తాము నిర్వహించవలసిన బాధ్యతలను సమస్త ప్రజానీకం గుర్తించిననాడే పరిష్కారం కాగలదని వక్కాణించారు.

మధ్యాహ్నం గ్రామపునర్నిర్మాణంపై చర్చ సాగించే సెక్షన్ తిరిగి సమావేశమైంది. శ్రీ జె. సి. కుమరప్ప ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. గ్రామ పునర్నిర్మాణానికి సంబంధించిన ఆర్థిక విషయాలపై శ్రీ కె. జి. శివస్వామి, డాక్టర్ నటరాజన్ ప్రభృతులు ప్రసంగించారు.

సంఘసేవా సక్తత

విద్యాభ్యాసకాలంలోనే యువకులకు కలిగించాలని సూచన

"సంఘసేవ - ప్రభుత్వకర్తవ్యం" అనే విషయంపై చర్చ జరపవలసిన సెక్షన్‌కు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ ప్రసంగిస్తూ యువజనుల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం, ఉపాధ్యాయులు, పౌరులు సమష్టి కృషి జరపాలని సూచించారు.

ఇప్పటి యువజనులలో కొంత అసంతృప్తి కానవస్తున్నదని పేర్కొంటూ వారి అవసరాలను తీర్చడానికి తగిన శ్రద్ధ చూపకపోవడమే దీనికి కారణమని వ్రాకుచ్చారు. విద్యాభ్యాసకాలంలోనే యువకులకు సంఘసేవాసక్తి కలిగించాలని సూచించారు.

ప్రజాసంక్షేమశాఖ

మధ్యాహ్నం జరిగిన సమావేశంలో మద్యనిషేధశాఖపై మంత్రి డాక్టర్ ఎస్. గురుపాదం చర్చను ప్రారంభించారు. గ్రామ పునర్నిర్మాణానికి మద్యనిషేధం పునాదివంటిదని పేర్కొన్నారు.

చెన్నరాష్ట్రంలోని మద్యనిషేధ శాఖను రద్దుచేసి, ఇంతవరకు అది నిర్వర్తిస్తున్న కార్యకలాపాలను ప్రజాసంక్షేమశాఖ పేరుతో నెలకొల్పబడగల మరొక నూతనశాఖకు అప్పగించాలనీ, మద్యనిషేధంవంటి తక్కిన సంఘసేవా కార్యక్రమాలన్నింటిని ఆ నూతనశాఖ సమన్వయపరుస్తూవుండాలనీ తాము తీవ్రంగా తలపోస్తున్నట్లు బహిర్గతం చేశారు.

శరణార్థులకు బ్రతుకుతెరువు

డాక్టర్ జైన్ సూచన

శరణార్థుల పునరుద్ధరణపై చర్చలు సాగించే సెక్షన్‌కు డాక్టర్ ఎల్. సి. జైన్ (మధ్యభారత్ యూనియన్ ప్రభుత్వం ఆర్థిక సలహాదారు) ప్రారంభోత్సవం చేస్తూ దేశ విభజనానంతరం జనాభా మార్పిడి మూలంగా ఉత్పన్నమైన పెక్కు గడ్డు సమస్యలను గురించి ప్రస్తావించారు.

ఇప్పటివరకు ఇండియాకు పశ్చిమ పాకిస్తాన్ నుంచి 57 లక్షల మంది, తూర్పు పాకిస్తాన్‌నుంచి దాదాపు 15 లక్షల మంది ముస్లిమేతరులు తరలి వచ్చారని పేర్కొన్నారు.

శరణార్థులకు వసతిసదుపాయాలు కలుగజేసే నిమిత్తం కొత్తగా పట్టణాలను, గ్రామాలను నిర్మించాలని, కుటీర పరిశ్రమలను నెలకొల్పి వాటిని అభివృద్ధిపరచి తద్వారా వారికి జీవనోపాధి చూపాలని వక్కాణించారు.

మధ్యాహ్నం ఈ సెక్షన్ సమావేశం డాక్టర్ జైన్ అధ్యక్షతను జరిగింది. శరణార్థుల సముద్ధరణ సందర్భంలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి నిర్వహించిన కార్యక్రమాన్ని వివరిస్తూ ఒకనివేదికను శ్రీ ఎస్. పి. ఘోష్ (ఇండియా ప్రభుత్వం రీసెటిల్‌మెంట్ డైరెక్టర్ జనరల్) అందజేశారు. వృత్తి శిక్షణాలయాలలో 1948 అక్టోబర్ వరకు ...



గుంటూరులో ఆర్.ఎస్.ఎస్.సభ్యులపై బాష్పవాయుప్రయోగం

గుంటూరు, డిసెంబర్ 18—

నేటి సాయంత్రం గుంటూరు బ్రాడీపేట మెయిన్‌రోడ్డుమీద ఆర్. ఎస్. ఎస్. సభ్యులపై బాష్పవాయుప్రయోగం చెయ్యబడింది. ఈ సాయంత్రమే అనంతపురంనుంచి సుమారు 20 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులు యిక్కడికి వచ్చారు. వారిలో చాలా మంది విద్యార్థులు. వారు నినాదాలుచేస్తూ ప్రదర్శనాలు జరిపారు. వెంటనే పోలీసువారు లారీలలోవచ్చి వారిని చెదిరిపోవలసిందిగా కోరారు. వారు వెళ్ళిపోవడానికి నిరాకరించగా పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేసి, తరువాత వారిని అరెస్టు చేశారు జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరెంటెండెంటు అక్కడికివచ్చారు.

ఈ పట్టణంలో బాష్పవాయు ప్రయోగం జరగడం యిదే మొదటిసారి.

బరంపురంలో 17 మంది అరెస్టు

కటకపురం, డిసెంబర్ 20—

బరంపురంలో యింతవరకు 17 మంది ఆర్. యస్. యస్. సభ్యులు అరెస్టు చెయ్యబడ్డట్లు యిక్కడికి వచ్చినవార్తవల్ల తెలుస్తున్నది.

ఎరవాడ జైలులో ఆర్. ఎస్. ఎస్. ఖైదీలు

పూనా, డిసెంబర్ 18—

ఎరవాడ సెంట్రల్ జైలులో నిర్బంధితులుగా వున్న ఆర్. ఎస్. ఎస్. సభ్యుల తాలూకు భార్యలు, పిల్లలు, తల్లులు 1,000 మంది నేడు పూనా కలెక్టరేట్ దగ్గర ప్రదర్శనాలు జరుపుతూ, జైలులో వున్నవారికి అదనపు సౌకర్యాలు కలగజేయాలని కోరారు. వీరి ప్రతినిధులు కొందరు కలెక్టర్‌ను కలుసుకొని ఆర్. ఎస్. ఎస్. ఖైదీలను రాజకీయ ఖైదీలవలె చూడాలని, మంచి ఆహారం, ఉన్ని దుస్తులు ఇవ్వాలని కోరారు. తనశక్తి కొలది సహాయం చేస్తానని కలెక్టర్ వీరికి హామీ ఇచ్చారు.

జైలులో వున్నవారుకూడా నిన్నను ఆహారం తీసుకోవడానికి నిరాకరించారట ఎరవాడ జైలులో గత శుక్రవారం నాటికి 3,500 మంది ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహులు వున్నారట. అసలు ఆజైలులో 200 మందికి మాత్రమే సౌకర్యాలు వున్నవట. కనుకనే కొంతమందిని ఇతర జైళ్ళకు మార్చాలని ఆలోచనతో వున్నరట.

'రామరాజ్యం' ప్రతిష్ఠాపన

సమష్టి కృషి జరపవలసిందని శ్రీ జగ్‌జీవనరాం ఉద్బోధ

గాంధీనగర్, డిసెంబర్ 18—

జయపూర్ జిల్లా కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన నిన్న యిక్కడ జరిగిన హరిజనుల సమావేశంలో ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రాం ఉపన్యసిస్తూ గాంధీజీ సిద్ధాంతాన్ని అనుసరించి హరిజనులు తమ అభ్యున్నతికై సమష్టి కృషి జరపవలసిందని ఉద్బోధించారు. సాంఘికంగా, ఆర్థికంగా సర్వ స్వాతంత్ర్యం పొందడానికి, అందరికీ సమానావకాశాలు లభించడానికి హరిజనులు యిప్పుడు కృషి జరపాలని ఉద్ఘాటించారు.

గాంధీజీ బోధనలను తు. చ. తప్పకుండా అనుసరించి "రామరాజ్యం" ప్రతిష్ఠించవలసిందిగా ఉద్బోధిస్తూ మిస్టర్ పృథ్వీసింగ్ ఆజాద్ (తూర్పు పంజాబ్ ప్రభుత్వం కార్మికశాఖామంత్రి) ప్రసంగించారు.

హరిజనుల శ్రేయస్సుకు పదేండ్లపాటు కృషి సాగించే నిమిత్తం "హరిజన సంఘం" నియమించ వలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ సభలో ఒక తీర్మానం చేయబడింది.

గుంటూరు జిల్లా ఉపాధ్యాయ సంఘ పరిషత్తు వార్షిక మహాసభ ఈనెల 27 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తెనాలి సంస్కృత కళాశాల భవనంలో జరుగుతుంది. సభ్యులెల్లరు చందాలు పంపి సమావేశానికి హాజరు కావలసిందిగా కార్యదర్శి శ్రీ కల్లూరి రాజయ్యగారు తెలియజేస్తున్నారు.

కార్మికుల హక్కుల సంరక్షణ

త్రైపాక్షికసంఘాన్ని నెలకొల్పాలని శ్రీ గిరిగారి సూచన

ఆంధ్రరాష్ట్రవార్తలు

నరసింగాపురం

ఈ నెల 13 వ తేదీన చిత్తూరుజిల్లా చంద్రగిరికి సమీప గ్రామమైన నరసింగాపురంలో వయోజన పాఠశాలస్థాపింపబడింది ఆంధ్రదేశ వయోజన విద్యాగౌరవ డైరెక్టర్ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు పాఠశాలను ప్రారంభోత్సవం చేశారు. వయోజనులు నిజమైన పల్లెటూళ్ళ రాజ్యాన్ని స్థాపించుకోడానికి తగినశక్తిని, వయోజన విద్యవల్ల కలిగే సంస్కృతి ద్వారా సంపాదించుకో వలసిందని ఆయన ఉద్బోధించారు స్థానిక పంచాయితీకోర్టు అధ్యక్షులు శ్రీ కె చెంచయ్య శెట్టిగారు సభకు అధ్యక్షతవహించారు మంగాపురం వయోజన కేంద్ర బుర్రకథకులు జనాబ్ కిమ్మూ సాహెబ్ ఆధ్వర్యాన వయోజన విద్యను గురించి బుఱ్ఱకథ చెప్పారు. కేంద్రసహోపాధ్యాయులు శ్రీ కె. పి. వెంకట రెడ్డిగారు—"మోడల్ లెసన్" బోధించారు. కేంద్ర ప్రధానోపాధ్యాయులు శ్రీ నల్రాపుల వెంకట సుబ్బారావు గారు కూడా మాట్లాడారు. శ్రీ బి. రామసుబ్బయ్య గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆదవాని

ఇటీవల యిక్కడి ఆర్య వైశ్య గ్రంథాలయం వార్షికోత్సవం శ్రీ రంగయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతను జరుపబడింది. సభకు పుర వైశ్యప్రముఖులు, పలువురు హాజరైనారు. జాతీయ గీతాలతో సభ ప్రారంభమైంది. సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ గుప్తగారు వార్షిక నివేదికను చదివారు. శక్తివంచన లేకుండా సర్వవిధాలా గ్రంథాలయానికి సహాయం చెయ్యవలసిందని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు. తర్వాత శ్రీ టి. జి తిమ్మయ్యశెట్టి (జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు) గారు మాట్లాడారు. సూర్యనమస్కారాలు సరిగా చేసిన విద్యార్థులకు రెండు రజత పతకాలను ఆయన వాగ్దానం చేశారు.

లఖణాపురం

ఈనాందారీ రద్దుదినోత్సవం పార్వతీపురం తాలూకా రైతు కాంగ్రెస్ ఆధ్వర్యమున జరుపబడింది. సభకు చిలకాం, కాదివలస, దత్తివలస, నాగూరు, టురకనాయుడువలస, తులసిరామన్నవలస, సుంకి, సంతోషపురం, ఇటుక, జగన్నాథరాజపురం అగ్రహారాల రైతులు సభలో పాల్గొన్నారు. సభకు తాలూకా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ మరిచెర్ల వెంకట నాయుడుగారు అధ్యక్షత వహించారు. ఉత్తర విశాఖజిల్లా రైతు కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ బాబూ పరాంకుశం గారు ఈనాం రైతుల కష్టాలను తెలియజేస్తూ మాట్లాడారు. 1949 వ సంవత్సరం జూలై నెల లోగానైనా శివారులను, ఖండ్రికలనుచేర్చి ఈనాం రద్దుబిల్లును ప్రవేశపెట్టవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. భూములనుంచి రైతులను తొలగించడానికి ఈనాందార్లకు అవకాశం కలుగకుండా త్వరలో ఈనాం రైతు రక్షణ చట్టం చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరారు. 1936 వ చట్టాన్ని అనుసరించి ఏయే ఈనాం గ్రామాలలో రైతుకు సాగు హక్కులున్నవో ప్రభుత్వం ప్రకటనచేసి, రైతులపై ఈనాందార్లు చేసిన కోర్టు దావాలపై విచారణ జరగకుండా ఉత్తరువులు జారీ చెయ్యవలసిందనికూడా కోరుతూ తీర్మానంజేశారు.

చీరాల

శ్రీ పూటుకూరి రామయ్య శ్రేష్ఠిగారు కీర్తిశేషులైన తన తల్లి బాపనమ్మగారి అంత్యక్రియల సందర్భంలో బీదలు వికలాంగులకు సుమారు 4 వేలమందికి అన్నదానం చేశారు, బ్రాహ్మణులకు వెయ్యిరూపాయలవరకు దక్షిణలు యిచ్చారు గాంధీ శిలావిగ్రహనిర్మాణసంఘంవారికి నూటపదహారు, గ్రంథాలయ పోషణకు 100 రూపాయలు విరాళం యిచ్చారు. స్మశాన సమీపంలో సుమారు, 5000 రూపాయలు వెచ్చించి అపరకర్మశాలను నిర్మించారు, వైశ్యవ్యాయామ సంఘాలకు 100 రూపాయలు విరాళాలిచ్చారు.

పౌరపరిపాలన: మద్రాసు గవర్నర్ హితబోధ

ప్రజాసేవయే పరమావధిగా జరగాలని రాజమండ్రి పురపాలకసంఘ సన్మానానికి జవాబు

రాజమండ్రి, డిసెంబర్ 18—

మద్రాసు గవర్నరు శ్రీ భావనగర్ మహారాజా సతీ సపరివారంగా స్పెషల్ రైలులో మొన్నరాత్రి కాకినాడనుంచి ఇక్కడకు వచ్చారు.

నిన్న ఉదయం జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. కోటీశ్వరరావు నాయుడు, జిల్లా సూపరింటెండెంటు శంకరనాయర్ గార్లు శ్రీ గవర్నర్‌గారిని సందర్శించి, యిచ్చట ఉద్యోగస్థులైన, సబ్ కలెక్టరు శ్రీ వీరభద్రరావు, డిప్యూటీ సూపరింటెండెంటు నాగలింగంపిళ్లై, సర్కిల్ యిన్‌స్పెక్టరు సూర్యరామయ్య, తహశీల్‌దారు మొదలగు వారందరిని పరిచయం చేశారు.

రిజర్వుపోలీసు వారిచ్చిన సైనికవందనాన్ని స్వీకరించిన తరువాత, గవర్నరుగారు సపరివారంగా ధవళేశ్వరంలోని ఆనకట్ట చూడడానికి వెళ్ళారు. సూపరింటెండింగు యింజనీరుగారైన శ్రీ సి. వెంకటరమణరాజుగారు గవర్నరుగారికి స్వాగతమిచ్చి అచ్చట యింజనీర్లందరిని పరిచయంచేశారు. ఆనకట్టను గురించి ప్రత్యేక పటములద్వారా శ్రీ గవర్నరుగారికి వివరంగా తెలియజేశారు. తరువాత రామపాదసాగరప్రాజెక్టు ఇంజనీరు శ్రీ ఏకాంబరంగారు గవర్నరుగారికి రామపాదసాగర ప్రాజెక్టు కాల్యనమూనాను ప్రదర్శించి, ఆ ప్రాజెక్టు నిర్మింపబడినతరువాత ప్రపంచంలో కల్లా రెండవ గొప్ప ప్రాజెక్టుగా తయారుకాగలదని వివరించారు. ఆ నీటివల్ల పదహారు లక్షల ఎకరాల భూమి సాగుబడిలోకి రాగలదనికూడా ఆయన గవర్నర్ గారికి తెలియజేశారు.

అచ్చటనుండి బయలుదేరి శ్రీ గవర్నర్‌గారు మునిసిపల్ మ్యూజియంలో రాజమండ్రి పురపాలక సంఘంవారు ఇచ్చిన పౌరసన్మానం స్వీకరించడానికి వచ్చారు. చైర్మన్ డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావుగారు గవర్నరుగారికి, ఆయన సతీమణికి మ్యూజియం సింహద్వారంవద్ద పూలమాలలు వేశారు. చైర్మన్ సమర్పించిన పత్రంలో క్రింది అంశాలు గవర్నర్‌గారికి విన్నవించబడినవి.

"ఈ రాష్ట్రానికి కేవలం గవర్నరుగానేకాక, ఇండియన్ యూనియన్‌లో స్వదేశ సంస్థానాలను సమ్మేళనం చెయ్యడానికి ప్రశంసాపాత్రమైన కృషి సల్పిన ప్రభుసంతతిలో, అత్యుత్తమ దేశభక్తుని హోదాలో కూడా గవర్నరుగారిని మేమాహ్వానించుచున్నాము. ఆంధ్రదేశంలోని ప్రజలందరికి, రాజకీయ వేత్తలకు సంతృప్తికరంగా, ఆంధ్రరాష్ట్ర విభజనము తమ చేతిమీదుగా సిద్ధించగలదని మేమాశిస్తున్నాము. ఆంధ్రదేశంలోని విద్యా కేంద్రములలోనెల్ల రాజమహేంద్రవరము బహు పురాతనమైనదైనప్పటికిని విద్యా సౌకర్యములు తగుకీతిని సమకూర్చలేకున్నాము. ప్రభువారి పాలనలో మా పురపాలక సంఘము ...

... సంతోషిస్తున్నాను. మీ సన్మాన పత్రంలో మీ కోరికలు-ముఖ్యంగా మంచినీటి సరఫరా, మురుగునీటి వసరులు, విద్యా సౌకర్యాలు కలుగచేయవలసి వున్నదని కోరారు.

"ఇవన్నీ మీకు అవసరమేనన్న సంగతిని నేను గమనించాను. మీకు ఏమేమి కావలెనో తెలుసుకోవడం గవర్నరు ముఖ్య కర్తవ్యంలో ఒకటి కావచ్చు. కాని, వాటిని ఎక్కువగా గమనించవలసిన బాధ్యత మంత్రులదే. కనుక, వారికి ఈ సంగతి తెలియజేస్తాను. వారు వాటిని సరిగా పరిశీలించి అవసరమైన చర్య తీసుకొంటారని నమ్ముతున్నాను.

"మీ సన్మాన పత్రంలో నిపుణతగల పాలనావశ్యకతను గురించి తెలియజేశారు. మునిసిపాలిటీ వంటి స్థానిక సంస్థల విషయంలో చాల బాధ్యత వహించాలి. స్థానిక స్వపరిపాలన సంస్థలీ దేశంలో చాలకాలంనుంచి ఎంతో అభివృద్ధి చెందుతూవే వున్నవి. మధ్యకాలంలో కొంచెంగా ఉపేక్షింపబడ్డా, ఇప్పుడు మళ్ళీ తగు స్థానాన్ని ఆక్రమించుకుంటున్నవి. ఈ సందర్భంలో నేను రెండుసంగతులను గురించి ప్రస్తావించ దలచుకున్నాను. స్థానిక సంస్థలలో పరిపాలన సవ్యంగా జరగడానికి కావలసినవి ప్రజాసేవ—నీతి, మునిసిపల్ సభ్యులు ప్రజాసేవ చెయ్యడానికి ప్రజలచే ఎన్నుకోబడ్డారు. ఈనాడు ప్రభుత్వోద్యోగులలో అవినీతి, లంచగొండితనం యెక్కువ అవుతున్నాయి. స్థానిక సంస్థలలో నీతి ప్రబలవలెనని, ప్రజాక్షేమమే ప్రధానంగా అవి పాటుపడవలెనని కోరుతున్నాను. మీరందరూ ఏ ఒక ప్రత్యేక వ్యక్తిని లేక ఒక ప్రత్యేకవర్గాన్ని దృష్టిలో పెట్టుకోకుండా పట్టణమంతనీ దృష్టిలో పెట్టుకొని ప్రజలందరికి తోడ్పడడానికి పూనుకోవాలి ప్రజాబాహుళ్య సౌభాగ్యానికే ఉపయోగపడగలిగిననాడు స్థానిక స్వపరిపాలన ఆశయం సార్థకం కాగలదు."

తరువాత చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావుగారు మునిసిపల్ సభ్యులను గవర్నరుగారికి పరిచయం చేశారు.

అచ్చటనుంచి గవర్నరుగారు ఆంధ్ర పేపరు మిల్లును సందర్శించడానికి వెళ్లారు. మిల్లులో ప్రవేశించగనే శ్రీ యం. చంద్రశేఖరంగారు కార్మిక సంఘం తరపున గవర్నరుగారికి పూలమాలలు వేశారు. మిలు స్పెషల్ ఆఫీసర్ శ్రీ టి. ఆర్. కృష్ణస్వామిగారు మిల్లు పనిచేసే విధానాన్ని గురించి, తయారయ్యే కాగితాన్ని గురించి తెలియజేస్తూ, ప్రస్తుతంలో రోజుకు మూడు టన్నులు మాత్రం తయారవుతున్నదని చెడిపోయిన బాయిలర్ రిపేరు పూర్తి అయితే రోజుకు పది టన్నులు వరకు తయారు చేయవచ్చునని తెలియచేశారు:—

మధ్యాహ్నం గవర్నరుగారు ...

...దారు. ప్రదర్శన కమిటీ కార్యదర్శినులు శ్రీమతులు తంగిరాలదేవి, టి. శేషమ్మగార్లను మహారాణిగారికి పరిచయంచేశారు. తదనంతరం గవర్నరు, వారి సతీమణి రామారావు ఆర్టు గ్యాలరీని సందర్శించి చాలా ఆనందించారు. స్వర్గవాసి చిత్రకారుడు శ్రీ దామెర్ల రామారావుగారు రచించిన ...

తాడిపత్రికి ధర్మల్ స్టేషన్

ప్రభుత్వానికి తాడిపత్రితాలూకా రైతుల విజ్ఞప్తి

తాడిపత్రి, డిసెంబర్ 18—

తాడిపత్రి తాలూకా స్వతంత్ర రైతుసంఘ ప్రథమ మహాసభ 19 వ తేదీ సాయంత్రం 3 గంటలకు వాహిని కళామందిరంలో జరిగింది. తాలూకాలోని ప్రతిపల్లెటూరునుంచి వందలుగా రైతులు సభకు హాజరైనారు. ఈ సభకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ సి. తిమ్మారెడ్డిగారు అధ్యక్షత వహించారు. రైతుసంఘం తరపున శ్రీ లక్ష్మిరెడ్డిగారు అధ్యక్షునికి సనతిపత్రం సమర్పించారు. సన్మాన సంఘాధ్యక్షుడు శ్రీ సుంకు నారాయణ రంగయ్య శ్రేష్ఠిగారు అతిథులకు స్వాగతం చెప్పారు. రైతులు పడుతున్న యిబ్బందులను ఆయన విమర్శిస్తూ అధికాహారోత్పత్తికి రైతుకు ప్రభుత్వంవద్దనుంచి వారి సహాయం తగినంతగా లభించడంలేదని చెప్పారు.

బావులలోని నీటినే నమ్ముకొనవలసిన ఈ తాలూకాకు విద్యుచ్ఛక్తి అవసరమనీ, తాడిపత్రిలో ధర్మల్‌స్టేషన్ ఏర్పాటు చెయ్యడం ముఖ్యమనీ ఆయన తెలియజేశారు.

ఈ తాలూకాలో ఈ ఏడు పండినపంట లెక్కవివరాలు తయారు చెయ్యడంలో ప్రభుత్వోద్యోగులకు గ్రామ కాంగ్రెస్ సంఘాలవారు సహాయపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మహాసభను శ్రీ పప్పూరు రామాచార్యులుగారు ప్రారంభించారు. ... వెంటనే కంట్రోల్సును తొలగించడం అవసరమని ఆయన చెప్పారు.

అధ్యక్షుడు ప్రసంగిస్తూ కాంగ్రెస్‌వారిలో సంభవించిన వైరిపక్షాన్నిగురించి చెప్పారు.

అనంతరం దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

భారత ప్రభుత్వంపై విశ్వాసాన్ని ప్రకటిస్తూ ప్రభుత్వంతో సర్వవిధాలా సహకరించడానికి వాగ్దానంచేస్తూ తీర్మానం చేశారు.

తాడిపత్రిలో ఒక ధర్మల్ స్టేషన్ నిర్మించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ తాలూకాలోని ప్రతి రెండు గ్రామాలలో రహదారి సౌకర్యాలను కలుగజెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు.

ఈ తాలూకాలో తొందరగా సందని గ్రామాల రైతులకు శిస్తు రెమిషన్ యివ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

రాయలసీమను కరువుజిల్లాగా నిర్ణయించి, ఈ జిల్లాలలో రేషనింగ్‌ను అమలుజరుపకూడదని ధాన్య సేకరణను నిలుపుదల చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

రాజేంద్రబాబుపేరట విశ్వవిద్యాలయ స్థాపన

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభితో రాయబారుల సమాలోచన

గాంధీనగర్, డిసెంబర్ 19—

డాక్టర్ రాజేంద్రప్రసాద్ పేరుతో ఒకవిశ్వవిద్యాలయ స్థాపనవిషయమై ఇక్కడ కొందరు నాయకులు సమాలోచిస్తున్నారు.

శ్రీ మహామాయప్రసాద్ సిన్హా, శ్రీ లక్ష్మీపతియస్ సహాయ్, ప్రొఫెసర్ కోలానాథ్ సింగ్, శ్రీ ఈశ్వరశరణ్ గార్లు రాయబారంమీదవచ్చినూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిని కలుసుకుని పైవిషయాన్ని గురించి ఆయనతో చర్చించారు.

ఈ సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సంతకంతో ఒకవిజ్ఞప్తి త్వరలో ప్రకటింపబడుతుందని తెలుస్తున్నది.

నిజాంలో ప్రభుత్వోద్యోగులకు న్యాయం

హైదరాబాద్, డిసెంబర్ 19—

నిజాం ప్రభుత్వోద్యోగుల విషయంలో పక్షపాతమూ, అన్యాయమూ జరుగకుండా వుండడానికి సీనియారిటీప్రకారం ప్రభుత్వోద్యోగుల జాబితాను సిద్ధపరిచి అందరికి పంచిపెట్టాలని 1948 మే 15 వ తేదీన సర్వీస్ కమిషన్ సూచించిన పద్ధతిని వెంటనే అమలుపరచాలని మిలిటరీ గవర్నర్ ఆజ్ఞాపించారు.

సర్వీస్ కమిషన్ సూచనలను నిజాం నవాబు కూడా అప్పట్లో అంగీకరించారు. కాని లాయికాలీ మంత్రివర్గం వాటిని అమలు కానివ్వలేదు.

వివిధ వీధి

నవరసు రేటు

మద్రాసు, డిసెంబర్ 20—

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరం దిల్లకరర	74. 4.0
పాట్లా బంగారం	118 8.0
మాషా బంగారం	111. 4.0
వెండి వంకసులాలు	178. 8.0
వెండి తులం	1.18.0

వేరుశెనగ గింజలు

(581 వీసులు) మెషీన్ సరకు కొత్తది		
బజారు ధర	146.0.0	146. 8.0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటీ)	818.0.0	880. 0.0

కొబ్బరినూనె

(89 పౌన్లు) గల డబ్బి 1 కి	84.8.9	84.12.9

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ షష్ఠి మంగళవారం డిసెంబర్ 21-వ తేదీ

షష్ఠి రాత్రి 2-39 గంటలవరకు
మఖ నక్షత్రం సాయంత్రం 5-18 గంటలవరకు
శేష వర్జ్యం: ఉదయం 7-12 గంటలవరకు
తిరిగి రాత్రి 12-48 నుండి 2-18 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[బుధవారం, డిశెంబర్ 22]

విజయవాడ

357-1 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు సుప్రభాతం (రికార్డులు); 7-10 తెలుగులో వార్తలు, 7-20 వాద్యసమ్మేళనం 7-30 గాత్ర పాట: మల్లాది శ్రీరామమూర్తి. 8-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 ఫిడేలు: వి. రామచంద్రరావు. 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 గాత్రపాట: ... అరుంధతి, 6-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు. 6-20 గీతావళి, (రికార్డులు) 6-30 గ్రామస్థుల కార్యక్రమం. (మద్రాసునుండి) 7-15 తెలుగులో వార్తలు, 7-30 గానసుధ, (రికార్డులు) 7-30 "మా రోజులలో" విద్యాలయాలు: చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి ప్రసంగం. 8-0 గంటలకు గాత్రపాట: పి. దమయంతి, 8-30 ఫిడేలు: వి. రామచంద్రరావు. 9-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 గాత్రపాట: మల్లాది శ్రీరామమూర్తి, 9-30 గానలహరి, (రికార్డులు) 10-0 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు స్వాగతం. 7-10 చిత్తూరు సుబ్రహ్మణ్యంపిళ్లై, (రికార్డులు); 7-30 వీణ: ఎస్. కృష్ణవేణి. 8-30 గాత్రపాట: ఎస్. కమలాదేవి. మధ్యాహ్నం. 2-5 గోటువాయిద్యం. (రికార్డులు) విద్యాంసులు) 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 సితారు: ఎత్తరత్ పాల్ 6-20 గాత్రపాట: పి. ఎల్. సరస్వతీదేవి, 7-0 గంటలకు గాత్రపాట: సి. రామచంద్రమూర్తి. 8-0 గంటలకు "ముత్తడి" తెలుగునాటిక రచన: శ్రీ శ్రీ 8-30 గాత్రపాట: ఎస్. శంకరన్, 9-45 ఫిడేలు వాయిద్యం మలుగురిచే.

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో: సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం. 7.15 తెలుగులో వార్తలు, 7.30 గాత్రపాట: టి. ఎస్. అక్కమ్మ.

ఇండియా మైకా మార్కెటింగ్ బోర్డు

న్యూఢిల్లీ, డిసెంబర్ 18—

ఇండియాలో మైకా మార్కెటింగ్ కమిటీ కంట్రోలుబోర్డు నిర్మాణాన్నిగురించి పరిశీలనలు జరపడానికిగాను నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. మైకా మార్కెటింగ్ ప్రణాళికలుకూడా వీరే సిద్ధపరచాలని కోరింది. ఇండియాగనుల బ్యూరో డైరెక్టరు డాక్టర్ ఎమ్. ఎస్. కృష్ణన్ ఈ కమిటీ అధ్యక్షుడుగా నియమించబడ్డారు. బీహార్ మద్రాసు, పశ్చిమ బెంగాలు, రాజస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధులు, ఢిల్లీ ప్రభుత్వం వాణిజ్యశాఖ ప్రతినిధి, మైకా వ్యాపారసంఘాల ప్రతినిధులు ఎనిమిది మంది ఈకమిటీలో వుంటారు. కమిటీ ప్రథమ సమావేశం డిశెంబర్ 22 వ తేదీన మద్రాసులో జరుగుతుంది. (యు. పి. ఐ)

(1 వ పేజీ తరువాయి)

వాస్తవంగా పరిస్థితి అంత అసందర్భంగా లేదు. కాంగ్రెసు సంస్థను క్రమశిక్షణతో నడిపించడానికి గాను కొందరు యువకులను అగ్రనాయకులు తయారుచేయడం మంచిది.

"నేను నిర్మొహమాటిని. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా కాంగ్రెసు వాదులు కర్తవ్యాన్ని విస్మరించడం సంభవిస్తే, నేనెంతమాత్రం ఓర్వలేను. కుండ బ్రద్దలు కొట్టినట్లుగా నిజం చెప్పడమే నాకు ఆదినుంచీ అలవాటు. అందుచేతనే, అందరి చేత మొదటినుంచీ నేను నిష్ఠూరపడుతున్నాను. మన మందరంకలిసి దేశస్వరూపాన్ని మార్చివేయవలసి వున్నది. అయితే, ఆ విషయాన్ని వివరంగా నా అభిప్రాయాన్ని విశదీకరించడానికి ఇది అదను గాదు."

ఈ సభలో తనపట్ల సభ్యులందరు చూపిన స్నేహభావాన్ని ఎన్నడూ తాను విస్మరించజాలనని ఈ సభాదృశ్యం సర్వదా తన మనస్సులో చిత్రించి నట్టు వుండగలదని పలికిస్తూ రాష్ట్రపతి పట్టాభి గారు ఉపసంహారవాక్యాలు ముగించారు

"జనగణమన" గీతంతో 55 వ కాంగ్రెసు మహాసభ పూర్తి అయింది.

నెహ్రూ నాయకత్వంపై విశ్వాస ప్రకటన

విషయనిర్ణయ సభ సవరణకు మహాసభ ఏకగ్రీవామోదం

గాంధినగర్, డిసెంబర్ 19—

కాంగ్రెస్‌వాదుల "సత్యవర్తన ప్రమాణాలకు" విశేషించే ప్రతిపాదనపై తర్జన భర్జనలు జరిగిన పిమ్మట పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సవరణతోపాటు విషయనిర్ణయసభ ఆమోదించిన తీర్మానం కిందివిధంగా వున్నది:

"సకల వ్యవహారాలలోను కాంగ్రెస్ వాదులం ఆదర్శప్రాయులై వ్యవహరిస్తూ, ఉత్తమమైన సత్యవర్తనాన్ని పాటించాలి."

ఈ తీర్మానం అనంతరం మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

(తీర్మానంపై జరిగిన చర్చ వివరాలకు అందినంతవరకు "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. తక్కిన వాటిని నేడిక్కడ ప్రచురిస్తున్నాము—ఎడిటర్.)

పండిట్ నెహ్రూ సవరణపై సర్దార్ పటేల్ ...

స్వపరిపాలన బాధ్యత స్వీకరించడానికి ఆయత్తపడవలసిందిగా సంస్థాన ప్రజలకు సర్దార్ వల్లభాయి పటేల్ ఉద్బోధ

గాంధినగర్, డిసెంబర్ 19—

కాంగ్రెస్ మహాసభ నేటి సమావేశంలో ప్రతిపాదించబడ్డ సంస్థానాల తీర్మానంపై జరిగిన విమర్శలకు ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ జవాబు చెబుతూ, సంస్థాన ప్రజలు తమ సంస్థానాల పరిపాలనను నిర్వహించడానికి తగు శక్తిసామర్థ్యాలు సంపాదించుకోవాలని, రాజులనుంచి, మహారాజాలనుంచి పరిపాలనాధికారాలను స్వీకరించడం కష్టసాధ్యమేమీ కాదు గనక, వట్టి ఆందోళనతో అవసరంలేదని, సంస్థానప్రజలతో సహకరించనొల్లని సంస్థానాధీశుడు కనిపించడంలేదని పేర్కొన్నాడు.

భారతప్రభుత్వం సంస్థానాధీశులకు కొన్ని వాగ్దానాలు చేసిందని, వాటిని మన్నించవలసివుంటుందని పటేల్ అన్నాడు. భారతదేశంవంటి సువిశాల ప్రాంతపు పరిపాలన నిరాఘాటంగా కొనసాగాలంటే, ఆ వాగ్దానాలను తప్పక చెల్లించవలసివుంటుందని, కాగా, ఇండియా ప్రభుత్వపక్షాన సంస్థానాధీశ్వరుల కిచ్చిన వాగ్దానాలను ప్రతి కాంగ్రెస్‌వాదీ గౌరవించాలని పటేల్ హెచ్చరించాడు.

భారతదేశంలో విదేశస్థావరాలు

నేటి మహాసభ సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైంది. శ్రోతలసంఖ్య విన్నటికంటె కొంచెం పలచబడింది.

భారతదేశంలో విదేశస్థావరాలను గురించి శ్రీ ఎస్. కె. పాటిల్ మొట్టమొదట తీర్మానం ప్రతిపాదించాడు. భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించిన తర్వాతకూడా ఫ్రెంచి, పోర్చుగీస్ స్థావరాలు ...

...మైన గాంధీ-స్మట్స్ ఒడంబడిక కాని, అక్కడి భారతీయులు ఆఫ్రికా జాతులవారూ, తెల్లవారు నివసిస్తున్నచోట నివసించరాదని ఆస్తిపాస్తులు కొనరాదని ఇటీవల దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఒకచట్టం చేసింది. ఈ చట్టానికి నిరసనగా ఇండియా ప్రభుత్వం మిత్రరాజ్యసమితిలో ఫిర్యాదుచేసి, అనుకూలమైన తీర్పు సంపాదించింది కాని దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోలేదు. దక్షిణాఫ్రికాపై తీవ్రచర్య తీసుకోవాలని మిత్రరాజ్యసమితిని, మరింత తీవ్రంగా ప్రతిఘటించాలని దక్షిణాఫ్రికా భారతీయులను అభ్యర్థిస్తున్నాను. ఇండియా ప్రభుత్వం దక్షిణాఫ్రికా భారతీయులను నైతికంగా బలపరచడంకంటె మరేమీ చేయజాలదు."

దక్షిణాఫ్రికాలో గాంధీజీ అనుచరుడుగా వున్న శ్రీ రావ్‌జీభాయి పటేల్ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ దక్షిణాఫ్రికా భారతీయులకు ప్రాథమిక స్వత్వాలు ఇవ్వాలని మిత్రరాజ్యసమితి చేసిన సూచనలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఉపేక్షిస్తున్నందుకు తీవ్రంగా విమర్శించినమీదట తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడ్డది.

అధ్యక్షుని అభ్యర్థనపై శ్రీ మాతా ప్రసాద్ తన సవరణను ఉపసంహరించుకున్నాడు.

ఇండొనీసియా సర్వస్వతంత్రం కావాలి

దక్షిణాఫ్రికా భారతీయులు

సంస్థానాల సమ్మేళనం



శ్రీ చంద్రగుప్త

...అయినా, బ్రిటిష్‌వారు ఈ సంస్థానాధీశులను ప్రోత్సహిస్తున్నంతకాలం ఇలాంటి ఒడంబడికల వల్ల ప్రయోజనం ఏమీలేదనే సంగతిని గుర్తించి ఈ ఒడంబడికను చింపి పారవెయ్యడానికి నేనూ, గాంధీజీ నిశ్చయించాము.

స్వదేశ సంస్థానాలలో అనేక పోరాటాలు నడిపాను. కాని, కిన్నింటికన్న ముందుగా బ్రిటిష్‌వారిని ఇక్కడినుంచి పంపివెయ్యడం ముఖ్యమనే నిశ్చయానికి వచ్చాము.

ఇప్పుడు మనదేశంలో ఏమేమిమార్పులు జరిగినవో మీకు సువిదితమే. ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలన్నీ మీలో అందరికీ పూర్తిగా నచ్చక పోవచ్చును. కాని, దేశంలో గొప్ప గొప్ప మార్పులు జరుగుతున్న సంగతి మీరు గమనించే వుండవచ్చు. స్వదేశ సంస్థానాధీశులు ఎంతటి గర్విష్ఠులైనా, బలవంతులైనా, కాలగతిని గుర్తించి కాలానుగుణంగా వ్యవహరించారు. కాలప్రవాహానికి ఎదురీద దలచినవారు ఇబ్బందులపాలయ్యారు. చివరకు ప్రజలతో చేతులు కలిపి, వారుకూడా కాలానుగుణంగా వ్యవహరించడానికి ప్రయత్నించారు."

స్వదేశ సంస్థానాధీశుల ప్రవర్తన గురించి ఫిర్యాదు చెయ్యవద్దని కాంగ్రెసువాదు లందరికీ విజ్ఞప్తిచేస్తూ నిజానికి వీరందరూ ప్రజలఅభీష్టాన్ని అనుసరించే వ్యవహరిస్తున్నారని సర్దార్ పటేల్ అన్నారు.

రాంపూర్ సంస్థానానికి సంబంధించిన ఫిర్యాదులను ప్రస్తావించి, సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"ఇది యు. పి. లో వున్న ఒక చిన్న సంస్థానం. ఈ సంస్థానాధీశ్వరుడు ఒక ముస్లిం. అందరికంటె ముందుగా ఇండియన్ యూనియన్‌లో చేరిన కొద్దిమందిలో ఆయనకూడా ఒకడు. పాకిస్తాన్‌లో చేరవలసిందని సంస్థానంలో ముస్లిం ప్రజలు ఎంత ఒత్తిడిచేసినా ఆయన ఇండియన్ యూనియన్‌లో చేరాడు. ఫలితంగా సంస్థానంలో కల్లోలాలు చెలరేగాయి. వీటిని అణచడం కోసం నవాబు మా ...

సర్దార్ పటేల్ జవాబు

...ఉద్యోగిని పంపించింది. ఇక్కడ పరిపాలనా బాధ్యత ప్రజలకు అప్పగించకుండా ఒక సివిల్ యన్ ప్రభుత్వోద్యోగికి అప్పగించామని విమర్శలు బయలుదేరాయి. ఇంతకీ ఐ. సి. యస్. ఉద్యోగులంతా నేడు కాంగ్రెసు ప్రభుత్వోద్యోగులు పరిపాలనను సమర్థతతో నిర్వహించడంకోసం వారు ప్రత్యేకంగా తరిఫీదు పొందినవారు. ఏ ప్రభుత్వం రాజ్యం చేస్తూవుంటే ఆ ప్రభుత్వం ఆజ్ఞలను తు. చ. తప్పకుండా విశ్వాసపాత్రంగా అమలుజరుపుతూ వుంటారు. సమర్థులను తొలగించి, దేశ పరిపాలనకు కొత్తవారిని నియమించమనడం వీరి అభిమతమా?

"భోపాల్‌ను గురించికూడా కొందరు ప్రస్తావించారు కాని, అది నిజానికి చాలా చిన్నసమస్య."

హైదరాబాద్ ... యూనియన్‌లో ప్రజా మంత్రివర్గం ఏర్పడకపోవడాన్ని ప్రస్తావించి సర్దార్ పటేల్ ఇలా అన్నాడు: ఇది సరిహద్దులలో వుండడంచేత ఇక్కడి సమస్యలు ప్రత్యేకమైనవి. ఈ ప్రాంతం దేశరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం వహిస్తున్నది కనుక, ఇక్కడి పరిపాలనా బాధ్యతను సుశిక్షితులు కానివారిచేతుల్లో పెడితే ఇతర పక్షాలవారు అధికారాన్ని చేజిక్కించుకోడానికి

[మిగతా 4 వ పేజీలో]

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 302
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
22-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806648

తెలివితక్కువ పని: డచ్‌వారి చర్యపై బ్రిటన్‌లో వ్యాఖ్య

లండన్, డిశెంబర్ 20—

ఇండొనీసియాలో డచ్‌వారి సైనికచర్య అవివేకపూరితమైనదని, పసిఫిక్ ప్రాంతంలో కమ్యూనిస్టు ప్రాబల్యం వృద్ధికావడానికి అది దోహద మివ్వగలదని, పాశ్చాత్య రాజ్యాలతో దూరప్రాచ్య రాజ్యాల సహకారానికి కూడా అది ప్రతిబంధకం కాగలదని బ్రిటిష్ ప్రభుత్వ వర్గాలవారు అంటున్నారు. (యు పి. ఐ.)

కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

ఢిల్లీనుంచి రాష్ట్రపతి ప్రకటన చెయ్యగలడట

గాంధీనగర్, డిశెంబర్ 20—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు నేటి రాత్రి న్యూఢిల్లీ వెళ్ళవలసి వున్నది.

వర్కింగ్ కమిటీలో, కేంద్ర పార్లమెంటరీ బోర్డులో, అఖిలఇండియా కాంగ్రెస్ కమిటీకి చెందిన అన్నిరకాల నిర్మాణ సంఘంలో సభ్యులుగా నియమించబడగల వారి పేర్లను రాష్ట్రపతి న్యూఢిల్లీ నుంచి ప్రకటించగలరని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియవస్తున్నది.

కొత్త వర్కింగ్ కమిటీలో 21 మంది సభ్యులు నియమించబడగలరని కూడా తెలుస్తున్నది.

జావాలో బహుముఖాలుగ డచ్ సేనల పురోగమనం

సుమత్రాలోని రిపబ్లికన్ రాజధాని బూకిట్టింగ్‌పై విమానదాడులు

డచ్ దురాగతంపై భద్రతా సంఘం చర్చ: బుధవారంనాటికి వాయిదా పడిందట

పారిస్, డిశెంబర్ 20—

ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై డచ్‌వారు తిరిగి యుద్ధం ప్రారంభించిన కారణంగా ఇండొనీసియాలో ఏర్పడిన పరిస్థితినిగురించి చర్చించే నిమిత్తం నేటి [illegible] ఇక్కడ భద్రతాసంఘం సమావేశమైంది గాని, కోరం లేకపోయినందున జరగకుండానే సమావేశం బుధవారంనాటికి వాయిదా వేయబడింది.

భద్రతా సంఘంలో మొత్తం 11 మంది సభ్యులలోను ముగ్గురు సభ్యులు (రష్యా, యూక్రెయిన్, కొలంబియాల ప్రతినిధులు) సమావేశానికి హాజరు కాలేదు.

భద్రతా సంఘం నేటి సమావేశంలో ఇండొనీసియా సమస్యను గురించి అత్యంత శీఘ్రంగా [illegible]

విజయసిద్ధివరకు స్వాతంత్ర్యసమరం

ఇండొనీసియా రిపబ్లిక్ దృఢసంకల్పం

సహాయంకొరకు ఆసియా దేశాలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశెంబర్ 20—

[illegible] రిపబ్లిక్ నాయకుల [illegible] ప్రభుత్వదళేని, పరిస్థితిలో వున్నామని [illegible], ఒకవేళ వారు అరెస్టు గావించబడిన [illegible] అయినప్పటికీ, జోగ్జకార్తా పడిపోయినప్పటికీ, అంతమాత్రంచేత ఇండొనీసియా రిపబ్లిక్ అంతరించిపోయినట్టు కాదని ఇక్కడ వున్న ఇండొనీసియా రిపబ్లిక్ సమాచారశాఖాధికారులు అంటున్నారు.

"ఇండొనీసియా రిపబ్లిక్ సర్వదా సజీవంగా వుంటుంది. ఇండొనీసియా ప్రజల జీవితంలో అది ఒక భాగమైపోయింది. ఇండొనీసియా ప్రజానీకం హృదయపీఠంలో స్వాతంత్ర్య పిపాస నాటుకొని పోయింది.

"దుర్గమారణ్యాలనుంచి, పర్వత సీమలనుంచి కూడా రిపబ్లికన్ గెరిల్లాదళాలు పోరాడుతునే [illegible]

సుమత్రానుంచి రిపబ్లిక్ ప్రతిఘటన

బ్రిటన్, అమెరికాల ఆయుధాలతో డచ్‌వారు యుద్ధం సాగిస్తున్నారని మాస్కో రేడియో ఆరోపణ

బటేవియా, డిశెంబర్ 20—

డచ్ సైనికదళాలు జావా, సుమత్రాలలో అనేక రంగాలలో శరవేగంతో పురోగమిస్తున్నవని నేడు డచ్‌వారు ముక్తసరిగా చేసిన ఒక ప్రకటన తెలుపుతున్నది. యుద్ధ వార్తలు పైకి తెలియకుండా డచ్ అధికారులు సెన్సార్‌షిప్ అమలుపరిచారు.

సుమత్రాలోని రిపబ్లికన్ రాజధానీ నగరం బూకిట్టింగ్‌పై నిన్న డచ్ విమానాలు రెండుసార్లు బాంబులు వేశాయని నిన్నరాత్రి ఆ నగరంలోని రేడియో ప్రకటించగా సింగపూర్‌లో విన్నారని రిపబ్లికన్ వార్తాసంస్థ "అంటారా" ప్రకటిస్తున్నది.

ఇండొనీసియాలో గత సంవత్సరం డచ్‌వారు "పోలీసు చర్య"ను ప్రారంభించినప్పుడు రిపబ్లికన్‌లు, జోగ్జకార్తా శత్రు హస్తగతమైపోయే పక్షంలో దానికి ప్రత్యామ్నాయంగా బూకిట్టింగీని [illegible]

బ్రిటిష్, అమెరికన్ యుద్ధ సామగ్రి వినియోగం

డచ్ సేనలపై మాస్కో రేడియో ఆరోపణ

జోగ్జకార్తాను ఆక్రమించుకొన్న పేరామాట్ దళాలను ఈ పాటికి డచ్ పదాతి సేనలు వెళ్ళి కలుసుకునే వుండవచ్చునని తెలుస్తున్నది. అయితే, ఈ విషయమై అధికార ప్రకటన ఏమీ వెలువడలేదుగాని, యుద్ధ గమనానికి సంబంధించిన ముఖ్య వార్తలను రేపు ప్రకటిస్తామని డచ్ అధికారులు వాగ్దానం చేశారు.

డచ్ నౌకా సైనికదళాలు తూర్పు జావాతీరంలో నిన్న తాము దిగిన టోబాన్ రేవునుంచి 40 మైళ్ళు పురోగమించి ప్రధానమైన పెట్రోల్‌గనుల కేంద్రం జెపోశివాల్లను చేరినవని నేటిరాత్రి వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

తూర్పు జావాలో డచ్ రక్షణ స్థావరనగరం మలాంగ్‌నుంచి ఆగ్నేయంగా పురోగమిస్తున్న డచ్ దళాలు అక్కడకు 15 మైళ్ళలో వున్న టోరెన్ చేరినవి.

సోవియట్ వార్తాసంస్థ "టాస్" ఇండొనీసియాలో డచ్ సైనికదళాలు బ్రిటిష్ ప్రభుత్వా [illegible], అమెరికన్ మిచ్చెల్ బాంబర్ విమానా [illegible]

(మిగతా 2 వ పేజీలో)

డచ్‌వారి నిర్బంధంలోవున్న రిపబ్లికన్ నాయకులు

"అంతర్జాతీయ ధర్మసూత్రాలకు విరుద్ధం"

పారిస్ పత్రిక విమర్శ

ఇండొనీసియా పరిణామాలు: అత్యంత శ్రద్ధాసక్తులతో ఇండియా పరిశీలన

న్యూఢిల్లీ, డిశెంబర్ 20—

జావాలో డచ్‌వారు మిలిటరీ చర్య ప్రారంభించి, ఇండొనీసియన్ రిపబ్లిక్ రాజధానిని పట్టి, రిపబ్లికన్ నాయకులందరిని నిర్బంధించడంవల్ల ఏర్పడిన పరిస్థితిని ఇండియా ప్రభుత్వం అత్యంత శ్రద్ధగాను, సావధానంగాను పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇండొనీసియన్ రిపబ్లిక్ నాయకులు డాక్టర్ సోకర్నో, తదితరులు న్యూఢిల్లీ రాగలరని ఆశిస్తూ, వారిని ఢిల్లీ తీసుకొని రావడానికి ప్రత్యేకంగా ఒక విమానాన్ని పంపింది.

ఈ విమానం ఖాళీగా జావానుంచి సింగపూర్‌కు తిరిగి వచ్చినట్టుగా సింగపూర్‌నుంచి వచ్చిన వార్తను వేరొకచోట ప్రచురిస్తున్నాము.

అమెరికాకు ఇండియా వైఖరి వివరణ

వాషింగ్టన్, డిశెంబర్ 20—

ఇండొనీసియా పరిస్థితిని గురించి నేడు అమెరికా తాత్కాలిక విదేశాంగమంత్రి రాబర్ట్ లొవెట్‌తో 40 నిమిషాలసేపు ఇండియా రాయబారి సర్ బెనిగాల్ రామారావు సంభాషించారు.

చూస్తూ ఉపేక్ష వహించజాలరని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ డచ్ వారిని వుద్దేశించి చేసిన హెచ్చరికకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి ప్రకటించింది.

ఈ వార్తను కమ్యూనిస్టు "డెయిలీ వర్కర్" మొదటిపుటలో "డచ్ దండయాత్రకు ఇండియా ఆగ్రహం" అని ఈ కొననుంచి ఆ కొనవరకు ఏడు కాలముల శీర్షిక నిచ్చి బ్రహ్మాండంగా ప్రకటించింది.

"ఈ దారుణచర్యను కళ్లారచూస్తూ ఉపేక్ష వహించజాలమని నెహ్రూ ఉద్ఘాటన" అని దీనికి ఉపశీర్షిక నిచ్చింది.

ఈ వార్తలో జయపూర్ కాంగ్రెస్ మహాసభలో పండిట్ నెహ్రూ చేసిన ప్రకటనకు అత్యధిక ప్రాధాన్య మీయబడింది.

డచ్‌వారికి నెహ్రూ హెచ్చరిక

అత్యధిక ప్రాధాన్యంతో ప్రకటన

రిపబ్లిక్‌తో ఆస్ట్రేలియా సన్నిహితత్వం

మారబోదని ఇవాట్ వివరణ

ఇండొనీసియాకు పరిశీలకులను పంపడం గాని జరగబోదనికూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

ఇండొనీసియాలో ప్రస్తుతం వున్న త్రైరాజ్య

(మిగతా 2 వ పేజీలో)

"ఘోరాతిఘోర దుశ్చర్య"

ఇండొనీసియాలో డచ్‌వారి దురాగతంపై ఫ్రెంచి, ఈజిప్షియన్ పత్రికల తీవ్ర నిరసన

కెయిరో, డిశెంబర్ 20—

ఇండొనీసియాలో డచ్‌వారి దురాక్రమణ చర్యలను నిరసిస్తూ అతిప్రధానంగా ఆ వార్తలను నేడు ఈజిప్ట్ పత్రికలు ప్రకటించినవి. వాఫ్‌డిస్ట్‌పార్టీ అనుకూల పత్రిక "అల్‌మిశ్రీ" ఈ వార్తను "ప్రశాంతులైన ఇండొనీసియనులపై డచ్‌వారి కిరాతక దండయాత్ర" అనే శీర్షిక కింద ప్రకటించింది.

జాతీయ రంగంలో డచ్ ప్రభుత్వం అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనవలసి రావడమేగాక, జావాలో జాతీయ శక్తులకు ప్రాబల్యం హెచ్చవచ్చునని, కాగా తుదకు ఏ పరిస్థితిని అరికట్టడానికి తామీ చర్యతీసుకుంటున్నామని డచ్‌వారు చెబుతున్నారో ఆ పరిస్థితి గెరిల్లా యుద్ధంద్వారా తప్పక మరింత విషమించగలదని కూడా ఈ పత్రిక వ్రాసింది.

బ్రిటిష్ పత్రికల వైఖరి

లండన్, డిశెంబర్ 20—

జయపూర్ కాంగ్రెస్ సాధించిన విజయం

ఆచార్య రంగా వివరణ

న్యూఢిల్లీ, డిశెంబర్ 21—

"జయపూర్ కాంగ్రెస్ మహాసభ చూపిన ఆదర్శం మాకు చాలా సంతృప్తి కలిగించింది. గాంధీజీ లేకపోవడం, ఆయన ఆశీర్వాదాలు ఇక లభ్యం కావనే భావమూ మమ్మల్ని క్రుంగదీసినా, ఆయన పరమభక్తులు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఆచార్య కృపలానీ, డాక్టర్ పట్టాభి సీతారామయ్యవంటి నాయకుల రూపంతో గాంధీజీ ఆత్మ మాకు మార్గదర్శకంగా వుంటుదని భావిస్తున్నాము" అని ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘాధ్యక్షుడు, కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుడు ఆచార్య రంగా జయపూర్ కాంగ్రెస్ సాధించిన విజయాలను గురించి ఉల్లేఖిస్తూ అన్నారు.

గాంధీజీ భావాలకు, లక్ష్యాలకు, విధానాలకు, కార్యక్రమానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడమే జయపూర్ మహాసభ విశిష్టత. రాష్ట్రపతి అన్ని విషయాలు తెలిసినవాడైనందువ ప్రతిసభ్యుని భావాలను తగురీతిగా గ్రహించడం మాత్రమేకాక వ్యవహారరీతిగా కూడా కార్యక్రమాన్ని జరిపించాడని ఆచార్యరంగా అన్నారు.

ప్రతికూల వర్గాలు కాంగ్రెస్‌నుంచి వైదొలగిపోయినతర్వాత ఆ సంస్థ మరింత ప్రజాస్వామిక చర్యలకు, నిర్ణయాలకు ఆస్కారమిస్తున్న విషయం రుజువయిందని ఆయన అన్నారు.

అఖండజ్యోతి నిర్వాణ

గాంధీనగర్, డిశెంబర్ 20—

కాంగ్రెస్ కార్యక్రమంలో ఇదే తుది విషయమైనందున ప్రేక్షకులందరూ సంతోషించారు.

ఎముకలుకొరికే మార్గశిరమాసపు చలిలో కాళ్ళకు చెప్పులులేకుండా గాంధీజీ యాత్ర చేస్తుండడం చూచి ప్రేక్షకులు కంటతడిపెట్టుకున్నారు.

ఆంధ్రరాష్ట్రం: ముమ్మాటికీ తథ్యమని శ్రీ అరవిందుని విశ్వాసం

ఆంధ్రవిశ్వవిద్యాలయంవారి జాతీయ బహుమానాన్ని స్వీకరిస్తూ డాక్టర్ రెడ్డిగారితో అభిభాషణ

పుదుచ్చేరి, డిశెంబర్ 21—

"ప్రస్తుతం ఏవో కొన్ని ఆటంకాలు కనపడుతున్నా, త్వరలోనే స్వతంత్ర సంయుక్త భారతావనిలో ఆంధ్రులకు స్వయంపోషకమైన ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డం తథ్యం" అని శ్రీ అరవిందయోగి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారితో ముచ్చటిస్తూ తన విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయం శ్రీ అరవిందయోగికి ఇచ్చిన జాతీయ బహుమానాన్ని శ్రీ అరవిందులకు నిన్న అందజేశారు. శ్రీ రామలింగారెడ్డిగారు నిన్న శ్రీ అరవిందయోగితో అరగంటసేపు సంభాషించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం, ఆంధ్రజాతి అభివృద్ధి పొందుతున్నందుకు హర్షిస్తూ, తన ఆశీర్వాదాలను శ్రీ అరవిందయోగి డాక్టర్ రెడ్డిగారికి తెలియజేశారు. ప్రస్తుతం ఏవో కొన్ని ఆటంకాలు కనపడుతున్నట్టున్నా త్వరలోనే స్వతంత్ర సంయుక్త భారతావనిలో ఆంధ్రులకు స్వయంపోషకమైన ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకం తథ్యమని శ్రీ అరవిందులు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచ్చిన బహుమానాన్ని శ్రీ అరవిందులు స్వీకరించడం ఆంధ్ర జాతికి, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఒక అపూర్వ గౌరవంగా భావిస్తున్నామని శ్రీ రెడ్డిగారు అరవిందునికి తెలియజేసినట్టు తెలుస్తున్నది. అనంతరం డాక్టర్ రామలింగారెడ్డిగారు అరవిందులకు ప్రణమిల్లి సెలవు తీసుకు వెళ్ళారు.

ఆదాయపుపన్ను ఎగవేత

ఆస్తిపాస్తుల బదిలీని నిరోధిస్తూ ఢిల్లీ జారీచేసిన ఆర్డినెన్సు చెన్నరాష్ట్రంలో అమలు

మద్రాసు, డిశెంబర్ 20—

ఆదాయపు పన్నును చెల్లించవలసినవారు తమ ఆస్తిపాస్తులను ఇతరుల పేర ట్రాన్స్‌ఫర్ చేసి, పన్నును ఎగవెయ్యడానికి ప్రయత్నించకుండా నిరోధించే నిమిత్తం లోగడ ఇండియా ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు (1943 వ సంవత్సరపు పన్ను చెల్లింపు ఆర్డినెన్సు) డిశెంబర్ 4 వ తేదీ నుండి చెన్నరాష్ట్రానికి కూడా వర్తింపజెయ్యబడింది. ఇంతవరకు ఈ ఆర్డినెన్సు బొంబాయి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోను, మరి కొన్ని రాష్ట్రాలలోను మాత్రమే అమలులో వున్నది.

పారిశ్రామిక వివాదాల పరిష్కార చట్టం

సవరించడానికి ఢిల్లీలో కార్మికశాఖామంత్రుల సమావేశం

మద్రాసు, డిశెంబర్ 21—

రాష్ట్రప్రభుత్వాల కార్మికశాఖ మంత్రులు ఇండియా కార్మికశాఖామంత్రి శ్రీ జగజీవన్‌రామ్ అధ్యక్షతను ఢిల్లీలో జనవరి 10 వ తేదీన సమావేశమవుతున్నారని తెలుస్తున్నది.

పారిశ్రామిక వివాదాల పరిష్కార చట్టాన్ని కనీస వేతనాల చట్టాన్ని సవరించే విషయమై వీరు చర్చించ గలరని తెలుస్తున్నది. కార్మికులకు న్యాయమైన, ఇప్పటికన్నా ఉత్తమమైన ఉద్యోగ నిబంధనలను నిర్ణయించే విషయమైకూడా పరిశీలన జరుపబడుతుందట.

మద్రాసు ప్రభుత్వం కార్మికశాఖామంత్రి శ్రీ కోలాహార్వి సీతారామరెడ్డిగారు ఈ సమావేశానికి హాజరౌతారు.

విజయవాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ మహాజనసభ జనవరి 4 వ తేదీ సాయంత్రం 5 గంటలకు గవర్నరుపేట శ్రీ రామమోహన లైబ్రరీ హాలులో జరుగుతుంది.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 డిశెంబర్ 22, బుధవారం

డచ్‌వారి దురాగతం

"కలోనియలిజం కాలం చేసింది" అని గడచిన ఫిబ్రవరిలో నాటి డచ్ రాణి విల్‌హెల్మినా ప్రకటించింది.

కలోనియలిజం రోజులు నిండుతున్న వేమోగాని, అది కాలం చేయడం మాత్రం ఇంకను జరగలేదనడానికి ఇండొనీసియాపై డచ్‌వారి నూతన దురాగతమే తార్కాణం.

కలోనియలిజం మహాదుష్టశక్తి. దురాశ, దురహంకారం, దుర్నీతి, దౌర్జన్యం, దోపిడీ—ఇవి దానికి పంచప్రాణాలు. అన్ని దుష్టశక్తులవలె అది కూడా బహు మొండిది. అది తేలికగా చావదు. చావు దగ్గరపడిన పిమ్మట కూడా అది ఎంతో నెత్తురు త్రాగుతుంది; ఎన్నో ప్రాణాలను పొట్టబెట్టుకొంటుంది. ప్రస్తుతం ఇండొనీసియాలో సాగుతున్న దింతే.

కలోనియలిజం స్వరూప, స్వభావాల దృష్ట్యా ఇండొనీసియాలో దాని ప్రస్తుత హత్యాకాండ అసహజమైనది కాకపోవచ్చు. కాని, సభ్యతా ప్రపంచం—ముఖ్యంగా ప్రాచ్య జాతి—ఈ ఘోర కరాతకత్వాన్ని సహించవచ్చునా? క్షమించవచ్చునా?

ఇండియాకు సంబంధించినంత వరకు అది ఈ రాక్షసత్వాన్ని సహించబోదని, క్షమించబోదని ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ స్పష్టం చేశారు. కాని, తక్కిన రాజ్యాలు—ముఖ్యంగా బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా, అమెరికాలు—ఏమి చేయబోతున్నాయి? మిత్రరాజ్య సమితి ఏమి చేయబోతున్నది?

మొరాకోలో, మెడగాస్కర్‌లో, ఇండో-చైనాలో ఫ్రెంచివారి నడత ఇండొనీసియాలో డచ్‌వారి నడతకు ఎంతమాత్రం భిన్నమైనది కాదు. ఇదే మలయాకు సంబంధించినంతవరకు బ్రిటన్‌కు కూడా వర్తిస్తుంది. అందువల్ల ఆ రెండింటికీ డచ్‌వారి చర్యలో వైపరీత్యం గోచరించకపోవచ్చు.

కాగా, రష్యా దృక్పథం—ఇండియా వైఖరివలె—సుస్పష్టమే. ఒక్క ఇండొనీసియాలో కాకుండా, మొత్తం ఆసియాఖండంలోనే—కేవలం ఆసియా ఖండంలోనైనా కాదు, యావత్ప్రపంచంలో—కలోనియలిజం నశించి పోవాలని అది కోరుతున్నది.

కలోనియలిజంపట్ల అమెరికాకు సహజంగా విరోధభావం లేకపోవచ్చు. కాని, ఆసియాలో కలోనియలిజం నశించకపోతే, దాని స్థానాన్ని ఆక్రమించనున్నది కమ్యూనిజం మాత్రమే కాదా? ఇది అమెరికా దృష్టిలో ఘోరప్రమాదం కాదా? అందువల్ల డచ్‌వారి చర్యను అది ఖండించవచ్చు.

డచ్‌వారి నూతన దురాగతంపట్ల ప్రపంచ రాజ్యాలు ఏమి వైఖరిని అనుసరించనున్నవనే విషయంకంటె కూడా మిత్రరాజ్య సమితి ఏమి చెయ్యనున్నదనేది కూడా ముఖ్యం.

డచ్‌వారి ప్రస్తుత అమానుష చర్య మాత్రమే కాకుండా, ఇండొనీసియాలో వారి ఉనికి సయితం మిత్రరాజ్యసమితి ప్రణాళికలోని ప్రతి సూత్రానికి పూర్తిగా విరుద్ధం.

పైగా, డచ్‌వారు క్రొత్తగా ప్రారంభించిన ముట్టడి 24 గంటలైనా కొనసాగకముందే జోగ్జకార్తా పతనం కావడానికేమి, సోకర్నో, హట్టా, షారియర్ మొదలైన ఇండొనీసియన్ రిపబ్లిక్ నాయకులు బందీలు కావడానికేమి మిత్రరాజ్య సమితికి ప్రత్యక్ష బాధ్యత కలదు.

ఈ సమితి పంపించిన మధ్యవర్తి సంఘసభ్యుల ప్రోద్బలంపైనే గడిచిన జనవరి 17 వ తేదీని "రెన్‌విల్ ఒడంబడిక"కు ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం సమ్మతించింది.

ఇది కేవలం యుద్ధ విరమణ ఒడంబడిక మాత్రమే కాదు. మధ్యవర్తి సంఘసభ్యులు చేసిన వాగ్దానాలను నమ్మి, జావాలో మూడింట రెండువంతులనుంచి, సుమత్రాలో మూడింట ఒక వంతునుంచి, మధుర మొత్తంనుంచి తన అధికారాన్ని, తన సైనికులను ఉపసంహరించుకొని, జోగ్జకార్తా పరిసరాలకు మాత్రమే పరిమితం కావడానికి ఇండొనీసియన్ రిపబ్లిక్ సమ్మతించింది.

ఇంతే కాదు. ఈ మధ్యవర్తిసంఘ సభ్యుల వాగ్దానాలను నమ్మకనే "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియా" సంస్థాపన జరగగల వరకు మొత్తం ఇండొనీసియాపై సర్వాధిపత్యం డచ్‌వారిదే కాగలదన్న సూత్రానికి సయితం రిపబ్లికన్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

తాను పంపించిన మధ్యవర్తి సంఘం వాగ్దానాలను ఇంతగా నమ్మిన ఇండొనీసియన్ రిపబ్లిక్‌ను అంతమొందించడానికే డచ్‌వారు నేడు ఉద్యమిస్తుండగా మిత్రరాజ్య సమితి తక్షణమే జోక్యం కలిగించుకోవలదా?

పైగా, "రెన్‌విల్లీ ఒడంబడిక" ప్రకారం డచ్‌వారు ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై ఆర్థిక దిగ్బంధన తొలగించడం లేదని మధ్యవర్తి సంఘం వారు నివేదిక పంపించలేదా? యుద్ధ విరమణసంధిని డచ్‌వారు అన్నివిధాల ఉల్లంఘిస్తున్నారని ప్రతిష్టంభన నివారణకు ప్రతిబంధకాలు కల్పిస్తున్నారని కూడా తెలియజేయలేదా? చివరికి ఇప్పటి ముట్టడిసయితం తమకుగాని, రిపబ్లికన్ ప్రభుత్వానికి గాని తగు వర్తమానం లేకుండానే ప్రారంభించబడిందని వారు ప్రకటించడం లేదా?

అయినప్పుడు, మిత్రరాజ్య సమితి తక్షణ జోక్యానికి ఈ సమస్యను మించినది మరి కలదా?

ఈ విషయంలో విలంబన జరిగితే, మిత్రరాజ్య సమితికి మిగిలిన కొద్దిపాటి పరువు, మర్యాదలు కూడా గంగ కలిసిపోవా?

ఎవరు జోక్యం కలిగించుకొన్నా, ఎవరు మూకీభావం వహించినా, ఇండొనీసియన్ రిపబ్లిక్ అంతిమ విజయాన్ని పొందడం తథ్యమే.

ఏనాడు—ఎక్కడ—ఏ నిరంకుశ ప్రభువులు స్వాతంత్ర్య సమరజ్వాలను రక్తస్రవంతులలో శాశ్వతంగా చల్లార్చ గలిగారు? అయినప్పుడు, నేడు కాకపోతే, రేపు సర్వస్వతంత్ర రాజ్యంగా ఇండొనీసియా అవతరణ తప్పదని భావించవచ్చు గదా?

కాని, ఈలోపున మిత్రరాజ్య సమితి మనుగడే నిర్ణయం కావలసి వున్నది. కనీసం తన మధ్యవర్తి సంఘం సూచనలనైనా అది మన్నించలేకపోతే, అది జీవచ్ఛవమే కాగలదు.

అఖిలభారత సంఘసేవక సభ

అధ్యక్షురాలుగా రాజకుమారి అమృతకౌర్ ఎన్నిక

శ్రీ వి. వి. గిరిగారికి కొత్తపదవి

మద్రాసు, డిశెంబర్ 21—

నేటి ఉదయం రాజాజీ హాల్‌లో జరిగిన అఖిలభారత సంఘసేవక సర్వసభ్య సమావేశంలో వచ్చే యేడాదికి సంఘసేవక సభకు అధ్యక్షురాలుగా ఇండియా ఆరోగ్యశాఖామంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ ఎన్నుకోబడింది డాక్టర్ జె. ఎమ్. కుమారప్ప శ్రీ వి. వి. గిరిగారు శ్రీ ఎ. వి. థక్కర్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

వివిధ రాష్ట్రాల, సంస్థానాల ప్రతినిధులు 18 మంది కేంద్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు 1951 వరకు వీరీపదవిలో వుంటారు. శ్రీ ఎస్. ఆర్. వెంకట్రామన్, వి. భాష్యం అయ్యంగార్ ఈ సంఘంలోని మద్రాసు సభ్యులు.

విజయవాడ, డిశెంబర్ 18—

చెన్నపురిలో త్వరలో జరుగనున్న 18 వ ఎన్. బి. ఎమ్. మహాసభకు డాక్టర్ టి. ఎల్. కాంతారావుగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డట్టు కార్యదర్శి డాక్టర్ ఎన్. హనుమంతరావుగారు తెలియజేస్తున్నారు.

1 వ పేజీ తరువాయి

డచ్‌వారి దురాగతం

మేము ఎంతకాలమైనా, ముఖ్యంగా సుమత్రాలో, గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించగలం.

"ఇండొనీసియన్ ప్రజల స్వాతంత్ర్యవాంఛ తీవ్రతను డచ్‌వారు సరిగా అర్థంచేసుకోలేకపోతున్నారు. ఇండొనీసియా సమస్య శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించబడాలనే రిపబ్లిక్ ఆదినుంచి వాంఛిస్తున్నది.

నేటి భద్రతాసంఘం సమావేశంలో అమెరికా ప్రతినిధి మిస్టర్ జెస్సప్ త్రైరాజ్య సంఘానికి చెందిన బెల్జియన్, ఆస్ట్రేలియన్ ప్రతినిధులిద్దరూ కలియురాంగ్‌లో చిక్కుబడిపోయారని, సైనిక చర్య ప్రారంభమయేసరికి త్రైరాజ్య సంఘంలోని అమెరికన్ ప్రతినిధి జావాలో వుండిపోయాడని, అప్పటినుంచి కలియురాంగ్, బటేవియాల మధ్య కబుర్లు అందడంలేదని, వార్తా సౌకర్యాలు నిలిచిపోయాయని తన ప్రభుత్వానికి వార్తవచ్చిందని తెలియజేశాడు.

అంతట భద్రతాసంఘాధ్యక్షుడు మిస్టర్ వాన్‌లాంగెన్‌హోవ్ సమావేశాన్ని బుధవారం నాటికి వాయిదావేస్తూ ఈ సమస్యను గురించి అత్యవసరంగా చర్చించవలసివున్నమాట నిజమే అయినప్పటికి సమావేశం ఏర్పాటుసంగతి మూడురోజులు ముందుగా తెలియజేయాలని రష్యా కోరడం చట్ట సమ్మతంగానే వున్నదని ప్రకటించాడు.

అసిస్టెంట్ సెక్రటరీ—జనరల్ నేడు తాను సోవియట్ రాయబారి కార్యాలయంతో సంప్రతించానని, తమ ప్రతినిధి బుధవారంనాటి మధ్యాహ్నం భద్రతాసంఘ సమావేశానికి హాజరు కాగలడని వారు తెలియజేశారని వివరించేశారు.

"యుద్ధవిరమణ సంధిని నెదర్లెండ్సు ప్రభుత్వం అతిక్రమించింది"

భద్రతా సంఘానికి త్రైరాజ్య సంఘం ఫిర్యాదు

బటేవియా, డిశెంబర్ 20—

పదకొండు నెలలక్రితం జరిగిన రెన్‌విల్లీ (యుద్ధవిరమణ) ఒడంబడికను సైనికచర్యలు ప్రారంభించడంద్వారా డచ్ ప్రభుత్వం అతిక్రమించిందని ప్రస్తుతం జావాలో వున్న త్రైరాజ్య సంఘం స్పష్టంగా ఒక ప్రకటన చేసింది.

యుద్ధవిరమణ సంధిని నిరాకరించదలచినట్టుగా త్రైరాజ్య సంఘానికి, ఎదుటి పక్షానికి ముందుగా తెలియజేయాలని ఒడంబడికలో వున్న పదవ షరతును డచ్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని భద్రతా సంఘానికి త్రైరాజ్య సంఘం ఫిర్యాదు చేసింది.

మధ్య జావాలో వున్న త్రైరాజ్య సంఘ సభ్యులకు డచ్ ప్రభుత్వం నోట్ చాలా ఆలస్యంగా అందిందని, తమకు తెలిసినంతవరకు సంఘర్షణ ప్రారంభమయ్యేవరకు రిపబ్లిక్ ప్రభుత్వానికి (జోగ్జకార్తాకు) డచ్‌వారి నోటీసు అందనేలేదని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

యుద్ధ విరమణ సంధిని పాటించరాదని డచ్ ప్రభుత్వం నిర్ణయించు కున్నట్టుగా బటేవియాలో శనివారం రాత్రి 11-30 గంటలకు త్రైరాజ్య సంఘంలోని అమెరికా ప్రతినిధికి డచ్ ప్రతినిధి అందజేసినాడని, అనగా మధ్యజావాకు టెలిగ్రాములను నిలిపివేసే ముందే ఈ లేఖ అందజేయబడిందని, బటేవియాలోని రిపబ్లికన్ ప్రభుత్వప్రతినిధికి ఆ పిమ్మట 15 నిమిషాలకు అనగా రాత్రి 11-45 గంటలకు ఈ లేఖ అందజేయబడిందని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

సంఘర్షణ ప్రారంభం కావడంవల్ల జోగ్జకార్తాకు సమీపంలో కలియురాంగ్‌లో చిక్కుకొనిపోయిన త్రైరాజ్య సంఘ సభ్యులిద్దరికి డచ్ ప్రభుత్వం పంపిన లేఖ, పాతాన్ని పంపడానికి బటేవియాలోని త్రైరాజ్యసంఘ కార్యాలయం ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది.

దాన్నిబట్టి యుద్ధవిరమణ సంధిని తాము నిరసించబోతున్నట్టు ముందుగా త్రైరాజ్య సంఘానికి నెదర్లెండ్సు ప్రభుత్వం తెలియజేయనేలేదని, ఇదే విధంగా ఈ సంగతి జోగ్జకార్తాకు డచ్ ప్రభుత్వం తెలియజేసినట్టులేదని త్రైరాజ్య సంఘం స్పష్టం చేసింది.

"అల్టిమేటమ్" ను అసలు జరిపాము

హాలెండ్ ప్రకటన

పారిస్, డిశెంబర్ 20—

శనివారంలోగా సమాధాన మివ్వవలసిందిగా లోగడ డచ్ ప్రభుత్వం పంపిన అల్టిమేటమ్‌కు రిపబ్లిక్ సమాధానమివ్వనందున హాలెండ్ మంత్రివర్గం ఏకగ్రీవంగా చేసిన నిర్ణయం ప్రకారమే పోలీసు చర్య గైకొనబడుతున్నట్లు ఇక్కడి డచ్ వర్గాలవారు అంటున్నారు.

మిత్రరాజ్య సమితి అసెంబ్లీ డచ్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ జాన్ హర్మన్ వాన్‌రాయెన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తన ప్రభుత్వ వైఖరిని శనివారంలోగా వివరించాలని రిపబ్లిక్ ప్రధానికి డచ్ ప్రభుత్వం పంపిన సందేశానికి సమాధానమే రాలేదని, జవాబు రాకపోవడంచేత రిపబ్లిక్‌తో శాంతిని స్థాపించేందుకు ఆదివారం నాడు పోలీసు చర్య తీసుకోవాలని హాలెండ్ మంత్రివర్గం నిర్ణయించిందని అన్నాడు:

"యుద్ధవిరమణ సంధిని అతిక్రమించకుండా వుండడానికి రిపబ్లిక్ సిద్ధంగా వున్నదా. (2) ఇండొనీసియా స్వాతంత్ర్య సమస్య పరిష్కరించేబడే వరకు సమైక్య పరిపాలనకింద డచ్ అధికారాన్ని గుర్తించడానికి ఇండొనీసియా రిపబ్లిక్ సంసిద్ధంగా వున్నదా? (3) క్రమేపీ తన సేనలను ఇండొనీసియన్ ఫెడరల్ సైనిక దళంలో కలిపివేయడానికి రిపబ్లిక్ సమ్మతిస్తుందా?" అని మూడు ప్రశ్నలకు ఈ అంత్య సందేశంతో డచ్ప్రభుత్వం అడిగినట్టు కూడా మిస్టర్ జాన్ వివరించాడు.

"పోలీసు చర్య" తీసుకోవలసిన పరిస్థితిని వివరిస్తూ, యుద్ధ విరమణ ఒడంబడికను సర్వదా రిపబ్లిక్ అతిక్రమిస్తూ వుండడమే దీనికి ప్రధాన కారణమని అన్నాడు.

డచ్‌వారితో సంధిచేసుకోవడం రిపబ్లికన్ నాయకులకు యిష్టమేనని, అయితే వారు అతివాదుల అదుపాజ్ఞలలో వున్నారని, అతివాదుల చేతుల్లోనే రిపబ్లిక్ సైనికదళాలుకూడా వున్నవని ఇతడన్నాడు.

అతివాదులను ఏమీ చేయజాలక రిపబ్లిక్ ప్రధాని హట్టా రెండుకళ్ళు అప్పగించి కూర్చున్నాడని వివరిస్తూ స్వతంత్ర ప్రజాస్వామిక ఇండొనీసియా స్థాపనకే ఈ చర్యను డచ్ ప్రభుత్వం తీసుకొన్నదని అన్నాడు.

ఇండొనీసియా విప్లవకారుల నియంతృత్వాన్ని స్థాపించడానికి ప్రయత్నించారనికూడా ఇతడు నిరూపించాడు.

ప్రాచ్యఖండంలో పాశ్చాత్యుల ప్రాబల్యం

ఇక ముందు సహించబోమని రాష్ట్రపతిచేసిన ప్రకటనకు కన్సర్వేటివ్ పత్రిక కినుక

లండన్, డిశెంబర్ 20—

డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షపీఠంనుంచి వుపన్యసిస్తూ, డొమినియన్ ప్రతిపత్తికి ఇక వుద్వాసన చెప్పితీరవలసిందేనని చేసిన ప్రకటనపై కన్సర్వేటివ్ పత్రిక "టెలిగ్రాఫ్" విమర్శిస్తూ ఇలా పేర్కొన్నది:

"కొన్ని స్వతంత్ర దేశాల సమాఖ్యగమాత్రమే కామన్‌వెల్త్ వర్థిల్లగలదని, ఇండియా ఒకవేళ కామన్‌వెల్త్‌లో చేరినప్పటికి, అంతరంగిక, వైదేశిక విధానాలను రూపొందించుకొనడానికి దానికి సంపూర్ణ స్వాతంత్ర్యముండగలదని డాక్టర్ పట్టాభిగారు విస్పష్టంచేశారు.

ఇలా ద్వివిధములైన సంబంధాలను కలిగివుండడానికి వీలుపడదని బ్రిటిష్‌ప్రభుత్వం తక్కిన డొమినియన్‌ల మద్దతుతో ఇండియాకు విస్పష్టం చెయ్యవలసివుంటుంది. కామన్‌వెల్త్ దేశాలతో కలుస్తూ, బాధ్యతానిర్వహణలో మాత్రం వేరుపడి వుండడానికి అనుమతిస్తే, "కామన్‌వెల్త్" నిర్మాణం ప్రమాదకరంగానే పరిణమించవచ్చు."

"ఆసియాలో వలసదేశాలు కలిగిన విదేశాలన్నీ కూడా ఆసియానుంచి వైదొలగి పోవలసిందేనని రాష్ట్రపతి వుద్ఘాటించారు. అంటే ప్రాచ్యఖండంలో పెక్కు స్థావరాలుకలిగిన బ్రిటన్‌కు, ఫ్రాన్సుకు, నెదర్లాండ్సుకు—బహుశా, రష్యాకు కూడా—వైదొలగి పోవలసిందని శ్రీ ముఖం పంపడమన్నమాట. కామన్‌వెల్త్ దేశాలతో ముందుగా సంప్రతింపులు జరుపక పూర్వమే ఇట్టి ప్రకటన చెయ్యబడింది."

"ఎక్స్‌ప్రెస్" పత్రిక ఇలా వ్రాసింది:—

"డొమినియన్ ప్రతిపత్తిని అంగీకరించడానికి ఇండియా సిద్ధంగానేవున్నదని చెయ్యబడిన సూచనలో వీసపాలుకూడా నిజం లేదని ఇప్పుడు తెల్లమయింది. అదంతా వట్టి బుకాయింపు"

"ఆసియాకు వర్క్‌షాప్"

జపాను పరిశ్రమలను అభివృద్ధి పరచడంలో అమెరికా లక్ష్యమట

ప్రధాని యోషిడాకు మెకార్థర్ పంపిన సందేశ సారాంశం

టోకియో, డిశెంబర్ 20—

జపానువారు తమ సరుకులను ఎంతవరకు ఎగుమతి చెయ్యగలరో, ఆర్థిక వ్యవస్థను ఎంతవరకు చక్కబరుచుకోగలరో, ధరలను, వేతనాలను ఎంతవరకు స్థిరీకరణ చేసుకోగలరో, వీటికి విస్తృతిలో ఇకపై అమెరికానుంచి సహాయం రాగలదని నిన్న జనరల్ మెకార్థర్ ప్రధాని షిగేరు యోషిడాకు తెలియపరిచాడు.

జాపనీస్ పరిశ్రమలు అధికంగా ఉత్పత్తులు చెయ్యడానికి యుద్ధసామానులుగాని, కార్మికులుగాని, అలంకరిపడడానికి అస్కారం వుండరాదని కూడా తెలియపరిచాడు. ఆదేవిధంగా రాజకీయాలుగాని, రాజకీయలక్ష్యాలుగాని అడ్డుతగల రాదన్నాడు.

జపానును "ఆసియాకు కర్మాగారం"వలె తయారుచేయడం అమెరికన్ ప్రభుత్వం తలంపని టోకియోలోని పరిశీలకులు భావిస్తున్నారు.

జపానువారు ప్రస్తుతపరిస్థితులలో కొన్ని అవకాశాలను తగ్గించుకోవి, అన్నివిషయాలలోనూ పొదుపుగా వుండాలనికూడా మెకార్థర్ తన సందేశంలో పేర్కొన్నాడు.

జాపనీస్ మంత్రివర్గం రాజీనామా యివ్వాలనే తమ ఆందోళనకు మెకార్థర్ సందేశం దోహదమివ్వగలదని జాపనీస్ పార్లమెంటులోని ప్రతిపక్షంవారన్నారు.

జపాను ఆర్థిక విషయాలపై ఇంకా తీవ్రంగా కంట్రోలు విధించబడగలవనే వార్తలకు ఆధారం లేదని నేడు మెకార్థర్ కార్యాలయంవారన్నారు.

కలకత్తాలో ట్రాంవే పనివారల సమ్మె విరమణ

కలకత్తా, డిశెంబర్ 21—

ట్రాంవే కార్మిక సంఘం సభ్యులలోను, పబ్లిక్ పంచాయతి సభ్యులతోను సమ్మెచేస్తున్న ట్రాంవే పనివారల సంఘ సభ్యులు నేటి నుంచి పనిలో ప్రవేశించడానికి నిశ్చయించుకొన్నారు. ఈ నిర్ణయ పర్యవసానంగా నేటి నుంచి కొంతవరకు సర్వీసు తిరిగి ప్రారంభం కావచ్చునని ఆశించబడుతుంది.

జెరూసలేంకు కొత్త ముఫ్తీ

ప్రస్తుత ముఫ్తీకి పోటీగా అబ్దుల్లాచే నియామకం

లండన్, డిశెంబర్ 21—

ఆరబ్ పాలస్తీనాను ట్రాన్స్ జోర్డాన్‌తో కలుపుకోదలచిన అబ్దుల్లారాజు జెరూసలేంలో ప్రస్తుతంగల ముఫ్తీకి పోటీగా కొత్త ముఫ్తీని నియమించాడు.

ప్రస్తుతం గల హాజ్ అమీన్ ఎల్ హుస్సేనీ గత 25 సంవత్సరాలనుంచి జెరూసలేం ముఫ్తీగా వుంటున్నాడు. పాలస్తీనా ఆరబ్‌లకు ఇతడే నాయకుడు.

అబ్దుల్లా రాజు నియమించిన ముఫ్తీపేరు షేక్ హుస్సేన్ మెద్దిన్ జారల్లా. ఇదివరలో ఇతడు పాలస్తీనాలోని ముస్లింమత న్యాయస్థానాలకు చీఫ్ జస్టిస్.

గాజాలో అఖిల ఆరబ్ పాలస్తీనా ప్రభుత్వం స్థాపించడానికి హాజ్ అమీన్ ప్రధాన కారకుడు. ఆరబ్ లీగ్‌లోని చాలా రాజ్యాలు ఈ ప్రభుత్వాన్ని గుర్తించాయికూడా. అబ్దుల్లా రాజు మాత్రం దీనిని గుర్తించలేదు.

కొత్త ముఫ్తీగా నియమించబడిన జారల్లా చిరకాలంనుంచి జెరూసలేం ముఫ్తీకి ప్రధాన రాజకీయ ప్రత్యర్థి.

అబ్దుల్లాకు ఆరబ్‌లీగ్ హెచ్చరిక

కెయిరో, డిశెంబర్ 20—

"ఆరబ్ పాలస్తీనాకు రాజుకావాలని అబ్దుల్లా పట్టుదల వహించినట్లయితే ఆరబ్‌లీగ్‌వారు తీవ్ర చర్యలు తీసుకోగలరు." అని కెయిరో రాజకీయ వర్గాలను ఉపహరిస్తూ నేడు కెయిరో పత్రికలు ప్రకటించినవి.

పాలీనా ట్రాన్స్ జోర్డాన్‌కు ఆరబ్‌లీగ్ యిచ్చే 70 000 పౌనుల సబ్సిడీనికూడా నిల్పివెయ్యడం జరగవచ్చు.

ఈ పత్రికలు ఇంకా ఈ క్రింది విధంగా ప్రకటించాయి:

"అబ్దుల్లా రాజు ఈ ప్రయత్నాన్ని వదులుకొనేటట్టు చెయ్యడానికై ప్రయత్నించిన ఇరాక్ రాయబారవర్గంవారి కృషి విఫలమైంది."

నెగెవ్‌రంగంలో బ్రిటిష్ టాంకులు?

టెల్‌అవీవ్, డిశెంబర్ 19—

ఇజ్రాయెల్ సైన్యాలు డిశెంబర్ 8 వ తేదీన నెగెవ్‌రంగంలో విధ్వంసపరచిన అయిదు టాంకుల చిత్రాల్ని నేటి సాయంత్రం ఇజ్రాయెల్ పత్రికలు ప్రకటిస్తూ, ఇవి బ్రిటిష్ టాంకులని పేర్కొన్నాయి.

వేతన నిర్ణాయక సంఘాలు

ఏర్పరచడానికి మద్రాసు ప్రభుత్వం సన్నాహం

మద్రాసు, డిశెంబర్ 21—

చెన్నరాష్ట్రంలో కేంద్ర వేతన నిర్ణాయక సంఘాలు రెండింటినిస్థాపించే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ సంఘాలలో ఒకటి వ్యవసాయకూలీలకు, రెండవది పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఉద్దేశించబడినవట.

ఇవి కాక ప్రతిజిల్లాలోను, లేక కొన్నిజిల్లాలకు కలిపి వేతన నిర్ణాయక సంఘాలను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం తలపోస్తున్నదట. ఈ సంఘాలవారు వ్యవసాయకూలీల, కార్మికుల ఉద్యోగ నిబంధనలను పరిశీలించి, కనీసవేతనాల గురించి కేంద్రసంఘాలకు సిఫారసులు చేస్తారు. తుదినిర్ణయాలుమాత్రం ప్రభుత్వమే చేయగలదట.

యువజనుల శీలాభ్యాసం

విద్యాసంస్థల కర్తవ్యమని సర్ రామస్వామిమొదలియార్ ఉద్ఘాటన

కాలికట్, డిశెంబర్ 20—

"యువజనులకు శీలం అలవరచడం విద్యాసంస్థలలో ముఖ్యమైన కార్యంగా భావించబడవలసిందే. ఆధ్యాత్మిక భావాలను నిర్లక్ష్యం చెయ్యడానికి వీలులేదు. ఆధ్యాత్మిక భావాలవల్లనే, నైతిక సూత్రాలవల్లనే సౌశీల్యం అలవడుతుంది" అని మలబార్ క్రిస్టియన్ కాలేజి శతవార్షికోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగసభలో సర్ ఆర్కాట్ రామస్వామిమొదలియార్ వక్కాణించారు.

అటం బాంబులను గురించి మిత్రరాజ్యసమితిలోను, ఇతరత్రాకూడా వివిధ ప్రముఖులు చేస్తున్న ప్రసంగాలను వింటుంటే, మానవ సృష్టికి మూలమైన మహాకల్పాన్నే వారు విస్మరిస్తున్నారేమోనని తనకు విస్మయం కలుగుతున్నట్లుకూడా సర్ మొదలియార్ వుద్ఘాటించారు.

చెన్నపురిలో డాక్టర్ పట్టాభిగారికి పౌరసన్మానం

సిటీ కౌన్సిల్‌లో తీర్మానం ప్రతిపాదించ బడుతుందట

మద్రాసు, డిశెంబర్ 21—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారికి ఈమారు చెన్నపురి సందర్శించినప్పుడు పౌరసన్మానం చేయాలని వచ్చే సిటీ కౌన్సిల్ సమావేశంలో ఒక తీర్మానం ప్రతిపాదించడానికి శ్రీ పత్రగాల వెంకట్రామ్ నోటీసు యిచ్చారు.

1 వ పేజీ తరువాయి

వివిధ దేశాల అభిప్రాయాలు

సంఘంలో ఆస్ట్రేలియా ప్రతినిధులు వున్నారనికూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

పాకిస్థాన్ వైఖరి

కరాచి, డిశెంబర్ 20—

నేడు ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రతినిధి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌ను కలుసుకొని, ఇండొనీసియా తాజా పరిస్థితిని ఆయనకు పూర్తిగా వివరించాడు.

రిపబ్లిక్ ప్రతినిధి మిస్టర్ ఇఖామ్ నేడు చాలాసేపు సర్ జఫ్రుల్లాఖాన్‌తో సంభాషించాడు.

ఈ సమావేశానికి పూర్వం ఇండొనీసియా తాజా పరిస్థితులను గురించి వ్యాఖ్యానించడానికి పాకిస్థాన్ విదేశాంగమంత్రి నిరాకరిస్తూ, గత మూడు రోజులుగా తాను పత్రికలు చూడనేలేదని అన్నాడు.

ఇండొనీసియాలో దురదృష్టకరంగా పరిణమించిన సంఘటనలనుగురించి తాను చాలా చింతిస్తున్నానని, ఇప్పటికే అత్యంత సంక్షోభితంగా వున్న ఆగ్నేయ ఆసియా పరిస్థితిని ఈ సంఘటనలు మరింత విషమింపచేయగలవని పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ అన్నాడు.

ఈ విషమపరిస్థితిని అరికట్టడానికై భద్రతా సంఘం తగుచర్య గైకొనగలదని తానాశిస్తున్నాననికూడా లియాకత్ అలీఖాన్ అన్నాడు.

డచ్ ప్రకటనపై బ్రిటిష్ ప్రభుత్వం పరిశీలన

లండన్, డిశెంబర్ 20—

ఇండొనీసియన్ రిపబ్లికన్‌లపై "పోలీసుచర్య" తీసుకోడానికి తాము నిర్ణయించుకొన్నట్టుగా డచ్ ప్రభుత్వం పంపిన సందేశాన్ని బ్రిటిష్ ప్రభుత్వం విదేశాంగశాఖ జాగ్రత్తగా పరిశీలిస్తున్నది.

డచ్ ప్రభుత్వం గత శనివారంనాడు ఈ నోటీసు బ్రిటిష్ ప్రభుత్వానికి పంపింది. ప్రస్తుతం ఈ సమస్య విషయమై భద్రతా సంఘంలోగల సభ్యత్వం దృష్ట్యా తాము బ్రిటన్‌కేమీ సంబంధం లేకపోయినప్పటికీ కేవలం మర్యాదకోసం మాత్రమే ఈ నోటీసు డచ్ ప్రభుత్వం పంపివుండవచ్చు.

ఇరు వర్గాలమధ్య సామరస్యం చేకూర్చడానికి బ్రిటన్ చేసిన కృషి విఫలంకావడం వంతాపకరమని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు అన్నాడు.

ఈ సమస్యపట్ల బ్రిటిష్ ప్రభుత్వ వైఖరిని భద్రతా సంఘంలో బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కడోగన్ స్పష్టపరచగలడని కూడా అన్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు సర్దార్ జె. జె. సింగ్ వినతి

వాషింగ్టన్, డిశెంబర్ 20

డచ్‌వారికి, ఇండొనీసియన్ రిపబ్లికన్‌లకు మధ్య పెద్దయెత్తున యుద్ధం ప్రారంభం కాకుండా నిరోధించడానికిగాను తక్షణం ప్రెసిడెంట్ ట్రూమన్ జోక్యం కలిగించుకోవాలని హెచ్చరిస్తూ అమెరికాలోని ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ జె. జె. సింగ్ నేడొక వినతి చేశాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు వ్రాసిన యీ లేఖలో యుద్ధం ప్రారంభం కావడానికి దోహదమివ్వగల చర్యలు తీసుకోవలదని డచ్‌వారిని హెచ్చరిస్తూ భద్రతాసంఘంలోని అమెరికా ప్రతినిధి ఒక తీర్మానం ప్రతిపాదించాలని, ఇండొనీసియాతో శాంతిని సాధించడానికై త్రైరాజ్యసంఘం తక్షణం రాయబారాలు తిరిగి ప్రారంభించాలనికూడా ఉత్తరువు చేయాలని ప్రెసిడెంట్‌ను సర్దార్‌సింగ్ అర్థించాడు.

ఈ విషయమై అమెరికా వైఖరిని సమస్త ఆసియాఖండం, ప్రత్యేకంగా ఇండియా అత్యంత శ్రద్ధగా పరిశీలిస్తున్నదనికూడా ఈ లేఖలో సింగ్ పేర్కొన్నాడు.

ఇండొనీసియాలో డచ్ దురాక్రమణను తక్షణం అరికట్టవలసిందిగా భద్రతాసంఘానికి మిస్టర్ ఫెన్నర్ బ్రాక్వే ఒక తంతిపంపాడు.

నాగపూర్ టెక్స్‌టైల్ మిల్లులలో లాకౌట్

నాగపూర్, డిశెంబర్ 20—

గడచిన నాలుగు రోజులనుంచి "స్పిన్నింగ్ సెక్షన్"కు చెందిన కార్మికులు పనికి రానందువల్ల "ఎంప్రెస్ మిల్స్" వర్గానికి చెందిన అయిదు టెక్స్‌టైల్ మిల్లులు మూసివేయబడినట్టు యజమానులు నేటి మధ్యాహ్నం ఒక ప్రకటన చేశారు.

పని కేటాయింపులోను, జీత భత్యాల విషయంలోను, పారిశ్రామిక వివాద విచారణసంఘ మిచ్చిన తీర్పుల రెండింటికి కట్టుబడివుండే షరతుపై పనిలోకి చేరడానికి కార్మికులు సుముఖత చూపినప్పుడుతప్ప ఈ మిల్లులు తిరిగి తెరవబడవని ఈ ప్రకటనలో తెలుపబడింది.

రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కమిషనర్, ఆయా కార్మిక సంఘాల నాయకులు పరిష్కార సాధనకై చేసిన కృషి ఫలించలేదు. ఈ లాకౌట్ మూలంగా 17,000 మంది కార్మికులకు పనిలేకుండా పోయింది.

పాకిస్థాన్ పత్రికాసంపాదకుల సమావేశం

కరాచి, డిశెంబర్ 19—

పాకిస్థాన్‌లోని 59 పత్రికలు వార్తాసంస్థల ప్రతినిధులు నేడు ఇక్కడ జరిగిన పాకిస్థాన్ పత్రికా సంపాదకుల ప్రథమసమావేశంలో పాల్గొన్నారు తూర్పుపాకిస్థాన్ పత్రికా సంపాదకులు ఈ సమావేశంలో పాల్గొనలేదు.

మిస్టర్ అల్తాఫ్‌హుస్సేన్ అధ్యక్షోపన్యాసం పూర్తికాగానే 18 మంది సభ్యులలో విషయనిర్ణయ కమిటీ ఎన్నిక జరిగింది. పాకిస్థాన్ పత్రికాసంపాదకులసభ నియమావళి ముసాయిదాపై తరువాత రెండు గంటలు చర్చ జరిగింది.

పాకిస్థాన్‌కు విదేశవార్తలు సప్లయిచేయడానికి, పాకిస్థాన్‌లోని వార్తలను సరఫరా చేస్తున్న అసోసియేటెడ్‌ప్రెస్‌ను పాకిస్థాన్ పత్రికాధిపతులు కొనడానికి లండన్‌లోని రాయిటర్స్ లిమిటెడ్ కంపెనీ వారితో సంప్రతింపులు జరుగుతున్నవని అధ్యక్షుడు తన ఉపన్యాసంలో తెలియజేశాడు. దీనికిగాను ఎస్. టి. పి (న్యూస్ సర్వీస్ ఆఫ్ పాకిస్థాన్) నిర్మాణానికి ఆలోచనలు జరుగుతున్నవని వివరించాడు.

డాక్టర్ సోకర్నో ఢిల్లీ చేరకుండా డచ్‌వారు కల్పించిన విఘాతాలు

సింగపూర్, డిసెంబర్ 20—

ఇండొనేసియా రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నోను ఢిల్లీకి తీసికొనిరావడానికై ఇండియా ప్రభుత్వంచే జావాకు పంపబడిన ఇండియన్ విమానం నేడు ఖాళీగా వెనక్కుతిరిగి ఇక్కడికి వచ్చింది.

ఒరిస్సా అసెంబ్లీ సభ్యులైన శ్రీ బి. పట్నాయక్ ఈ విమానాన్ని సింగపూర్‌లో కావాలని డచ్ అధికారులు నిలిపివేసినారని ఆరోపిస్తూ ఒక ప్రకటన చేశారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో ఇండియా వైమానిక దళాలకు అధికారిగా పనిచేసిన శ్రీ పట్నాయక్ గత సంవత్సరం ఇండొనేసియాను డచ్ వారు దిగ్బంధించినపుడు, మిత్రరాజ్య సమితిలో రిపబ్లిక్ తరఫున వాదించుటకుగాను రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షరీఫుద్దీన్‌ను డచ్ దిగ్బంధనంనుంచి తప్పించి తీసుకొనివచ్చినసంగతి "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

కళింగ ఎయిర్‌లైన్ కంపెనీకి చెందిన డకోటా విమానం డాక్టర్ సోకర్నోను ఢిల్లీ తీసుకొని వెళ్లేందుకుగాను జోగ్జకార్తా వెళ్ళడానికి గత గురువారంనాడు ఇక్కడికి వచ్చింది. అయితే, శనివారందాకా సింగపూర్‌నుంచి బయలుదేరి జావా వెళ్ళడానికి ఆ విమానానికి సింగపూర్‌లోని డచ్ రాయబారి అనుమతి యివ్వలేదు శనివారంనాడు అనుమతిరాగా ఆనాడే ఈ విమానం బయలుదేరి బటేవియాకు వెళ్ళింది.

అప్పటికే డచ్‌వారు ముట్టడి ప్రారంభించారు. అందుచేత, బటేవియానుంచి ఆ విమానాన్ని డచ్ అధికారులు తిరుగగొట్టారు.

డాక్టర్ సోకర్నో, తదితర రిపబ్లికన్ నాయకులు ఇండియాకు వెళ్ళి, అక్కడ ప్రవాస ప్రభుత్వాన్ని స్థాపించవచ్చునని లోగడ బటేవియాలో వదంతులు పుట్టినవి.

నేడే విమానం సింగపూర్‌నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళింది.

న్యూఢిల్లీలోని డచ్ రాయబారి ఇండియా ప్రభుత్వం పంపిన ఈ విమానాన్ని జోగ్జకార్తాకు తీసుకొని వెళ్ళడానికి పట్నాయక్‌కు అనుమతి యిచ్చాడని, కాని, సింగపూర్‌లోని డచ్ రాయబారి ఆ విమానాన్ని అక్కడ 48 గంటలు నిలిపివేసినాడని, ఇండొనేసియన్ రిపబ్లిక్ వార్తాసంస్థ "అంటారా" ప్రకటించింది.

సయాంరాజు హత్యకేసు

మాజీ ప్రధానికోసం ప్రపంచ మంతటా గాలింపు

బ్యాంగ్‌కాక్, డిసెంబర్ 18—

"సయాం మాజీప్రధాని ప్రిడీ పానోమ్యాంగ్‌ను ఎక్కడవున్నాడో వెదకి పట్టి బంధించడానికి ప్రస్తుతం ప్రపంచమంతటా అంతర్జాతీయ పోలీసులు గాలిస్తున్నారని నేడిక్కడ తెలుస్తున్నది."

ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న సయాంరాజు హత్యకేసు విచారణలో పానోమ్యాంగ్ ఒకటవ ముద్దాయిగా పేర్కొనబడ్డాడు.

సయాంలో 1947, నవంబర్‌లో ఆకస్మికంగా పితూరీజరిపి ప్రస్తుత ప్రధాని పిబుల్ సోంగ్రాం పరిపాలనాధికారాన్ని హస్తగతం గావించుకోగానే మాజీప్రధాని పానోమ్యాంగ్ సయాంనుంచి తప్పించుకొని పారిపోయాడని విశ్వసిస్తున్నారు. తరవాత ఇతడు చైనాలోను, రష్యాలోను, దక్షిణ అమెరికాలోను కనపడ్డాడని అనేక విధాల ప్రకటనలు వెలువడుతూ వచ్చాయి.

ఇండియా అంతర్జాతీయ వాణిజ్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20—

గత సెప్టెంబరు (1948) నెలాఖరునాటికి ఇండియా నుంచి 214052 కోట్ల రూపాయల విలువగల సరుకులు ఎగుమతి అయినవని, ఇదే కాలంలో ఇండియాకు 23'.46 కోట్ల రూపాయల విలువగల సరుకులు దిగుమతి చేయబడినవని నేడు ప్రకటింపబడింది ఇండియా నుంచి ఎగుమతి చేయబడిన సరుకులలో జనపనార, నూలు, టీ, పత్తి, నూనెలు, చర్మాలు మొదలగు నవివున్నవి. ఇండియాకు దిగుమతిచేయబడిన సరుకులలో యంత్రాలు, కాయధాన్యాలు, పప్పులు, పిండి నూనెలు, ఖనిజాలు, లోహాలు, కెమికల్సు మందులు, రంగులు వగైరాలు వున్నవి.

చైనాలో నూతన ప్రభుత్వ సంస్థాపన: డాక్టర్ సన్‌ఫోకు ప్రధాన మంత్రి పదవి

గౌరవప్రదమైన శాంతిస్థాపన జరిగేవరకు యుద్ధాన్ని కొనసాగించడానికి నిర్ణయం

నాన్‌కింగ్, డిసెంబర్ 20—

"గౌరవప్రదమైన శాంతిస్థాపన జరిగేవరకు యుద్ధం సాగించడానికి కృతనిశ్చయమై, చైనా పరిపాలన నిర్వహించడానికి" డాక్టర్ సన్‌ఫో సమ్మతించి, నేడు నూతన చైనీస్ మంత్రివర్గస్థాపన జరిగినదని ప్రకటించాడు.

డాక్టర్ సన్‌ఫో మంత్రివర్గస్థాపనను బహిరంగ పరుస్తూ ఈ క్రిందివిధంగా ప్రకటించాడు.

"మంత్రివర్గంలో చేరవలసిందని నేను ఆహ్వానించిన కొందరు ప్రముఖులు నిరాకరించినందుకు నేను విచారిస్తున్నాను

"నా ఆహ్వానాన్ని నిరాకరించినవారిలో పీకింగ్ నేషనల్ యూనివర్సిటీ అధ్యక్షుడు డాక్టర్ హ్యూషి వొకడు. ఆయన విదేశాంగమంత్రిగా వుండాలను కున్నాను

"విదేశాంగమంత్రిని నియమించేవరకు ఉపప్రధానమంత్రి విదేశాంగమంత్రిగా కూడా వుండగలడు"

"కమ్యూనిస్టులకు సంపూర్ణంగా లొంగడమనే ప్రశ్నలేదు"

"కొందరు సూచించినట్లుగా ఈ మంత్రివర్గం కమ్యూనిస్టులకు సంపూర్ణంగా శరణాగతి కాబోదు" అని డాక్టర్ సన్‌ఫో విలేఖరులతో అన్నాడు. ఇంకా ఈ క్రిందివిధంగా వివరించాడు:

"కమ్యూనిస్టులకు శరణాగతి కావడం, కమ్యూనిస్టు వ్యతిరేక సమరానికి ఆత్మ విధ్వంసనమే కాగలదు. ఆ విధంగా జరిగినట్లయితే చైనా రెండవ పోలెండో, చెకోస్లొవాకియాయో కాగలదు"

కూమింటాంగ్‌లోని తీవ్రవాద, మితవాదులవారి మధ్య పొత్తు కుదరకపోయిందని ప్రెసిడెంటు చాంగ్ కై-షేక్‌కు తెలియపరచిన 24 గంటల తరువాత డాక్టర్ సన్‌ఫో మంత్రివర్గం స్థాపనను ప్రకటించాడు.

నేడు డాక్టర్ సన్‌ఫో ప్రకటించిన ప్రకారం కూమింగ్‌టాంగ్ ప్రధానకార్యదర్శి డాక్టర్ వూ తే-చెన్ ఉపప్రధానిగాను, తాత్కాలిక విదేశాంగ మంత్రిగాను వుండగలడు.

పోర్టుఫోలియోలులేని మంత్రులుగా వుండడానికి జనరల్ చాంగ్ లీ-వు, జనరల్ చాంగ్ చి-చుంగ్, డాక్టర్ వోంగ్ వెన-హావ్ అంగీకరించారు.

డాక్టర్ సన్‌ఫో ఇంకా యిలా అన్నాడు:

"కూమింటాంగ్‌లోని అన్ని వర్గాలకు, సాధ్యమైనంత ఎక్కువగా ఇతర పార్టీలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్య మివ్వదలచాను."

కూమింటాంగ్ ప్రతిపక్షంవారికి ఏ షరతులపై ప్రాతినిధ్యం యివ్వదలచారని ప్రశ్నించగా, వీటిని గురించి చర్చలు జరపాలన్నాడు.

మంత్రుల పేర్ల పట్టిక నేటిరాత్రి చాంగ్-కై షేక్‌కు అందచెయ్యబడుతున్నది. బహుశా ఈ పేర్లన్నీ రేపు బహిరంగం కాగలవు.

పోర్టుఫోలియో లేని మంత్రిగా వుండడానికి అంగీకరించిన జనరల్ చాంగ్ చి-చుంగ్ విదేశ వ్యవహారాలశాఖాధ్యక్షుడు. కమ్యూనిస్టులకు విశ్వాసంగల కొలదిమంది ఉన్నతాధికారులలో ఇతడొకడని ప్రతీతి.

డాక్టర్ సన్‌ఫో ప్రకటనలోని పదప్రయోగం బట్టి కమ్యూనిస్టులతో సమాధాన పడడానికి ఏదో ఒక ప్రతిపాదనను గురించి యోచించబోతున్నాడని తెలుస్తున్నది.

అయితే కమ్యూనిస్టులను సంతృప్తిపరచాలనో, వారితో సమాధానపడాలనో యోచించబడుతున్న ఈ విధానంపట్ల జనరలిజ్మో చాంగ్ కై-షేక్ వైఖరి యేదో స్పష్టపడలేదు.

కమ్యూనిస్టులతో ఎన్నటికీ సమాధాన పడజాలనని జనరలిజ్మో చాంగ్ కై-షేక్ పదేపదే పక్కాణించాడు. కమ్యూనిస్టులు కూడా ఇదే విధంగా చాంగ్ కై-షేక్‌తో ఎన్నటికీ శాంతి సంభాషణలు జరపమని ప్రకటించారు.

చాంగ్‌కై-షేక్ వైఖరిలో మార్పు

తన అధికారాలను మంత్రులకు వశపరచవచ్చునట

నాంగ్ హై, డిసెంబర్ 18—

జనరలిజ్మో చాంగ్ కై-షేక్ విజ్ఞాపనకు సమాధానమిచ్చిన సందర్భంలో "అధికారంలో ఇంకా వుండడాన్ని గురించిగాని, రాజీనామా చెయ్యడాన్ని గురించిగాని యోచించారా?" అని ప్రెసిడెంట్ ట్రూమన్ తన లేఖలో ప్రశ్నించాడని ఒక అధికారవర్గంవారు అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేఖరికి వెల్లడించారు.

రాజీనామా ఇవ్వమని, లేదా తన అధికారాలను మంత్రులకైనా దాఖలుపరచమని కోమింగ్‌టాంగ్ పార్టీలోని శాంతి ప్రముఖులు పట్టుపడుతున్న సమయంలోనే ఈ లేఖ జనరలిజ్మో చాంగ్ కై-షేక్‌కు చేరిందని, ఇప్పటికి జనరలిజ్మో చాంగ్ కై-షేక్ రాజీనామా యిచ్చే సూచన ఏదీ కనిపించడంలేదని, అయితే, తన దృష్టిని సైనిక పరిస్థితిపట్లనే కేంద్రీకరించి, అధికారాలను మంత్రులకు దఖలుపరచడానికి ఆయన యిష్టపడుతున్న సూచనలు పెక్కు కానవస్తున్నవనీ కూడా ఈ వర్గంవారు అన్నారు.

నాన్‌కింగ్‌లోని అమెరికన్ రాయబార కార్యాలయంతో సాన్నిహిత్యంగల ఈ వర్గంవారు జనరలిజ్మో వైఖరిలో ఇప్పుడు విశేషమైనమార్పు కనిపిస్తున్నదనీ, ఇప్పుడు ఎవరైనా ఏమైనా చెప్పడానికి వస్తే వింటున్నాడనికూడా అన్నారు.

టోజో: అప్పీలు విచారణకు అమెరికన్ సుప్రీం కోర్టువారి నిరాకరణ

అంతర్జాతీయ సైనిక న్యాయస్థానం తీర్పును పరిశీలించడానికి తమకు అధికారంలేదట

వాషింగ్టన్, డిసెంబర్ 20—

జపానీస్ యుద్ధకాలపు ప్రధాని హిడేకి టోజోను, ఇంకా ఆరుగురు మాజీ యుద్ధ నాయకులకు టోకియోలో గత నెల ఉరిశిక్ష విధించిన అంతర్జాతీయ సైనిక న్యాయస్థానంవారి తీర్పు విషయమై జోక్యం కలిగించుకోడానికి నేడు అమెరికా సుప్రీం కోర్టువారు నిరాకరించారు.

పదకొండురాజ్యాల జడ్జీలతోకూడిన అంతర్జాతీయసైనిక న్యాయస్థానంపై తమకు అధికారం లేదని అమెరికన్ సుప్రీంకోర్టు జడ్జీలలో ఆరుగురు వోటుచెయ్యగా, ఒకరు ప్రతిఘటించారు.

తమ అప్పీళ్ళపై విచారణ జరపవలసిందనీ, అంతర్జాతీయ సైనిక న్యాయస్థానం చట్టవిరుద్ధమైనదని ప్రకటించవలసిందనీ, తమనిని వెంటనే విడుదల చెయ్యవలసిందనీ, ఉరిశిక్ష విధించబడ్డ జాపనీస్ మాజీ నాయకులు పంపుకున్న విజ్ఞాపనలను పై నిర్ణయంద్వారా సుప్రీం కోర్టువారు నిరాకరించారు.

సుప్రీంకోర్టువారి నిరాకరణబట్టి, టోజో మున్నగు యుద్ధనేరస్థులు ఉరితీయబడతారని చెప్పవచ్చునన్నమాట.

జాపనీస్ యుద్ధనేరస్థులపై ఉరిశిక్షను జపానులో మిత్రరాజ్య సర్వసైన్యాధ్యక్షుడు మెకార్థర్ ధ్రువపరచి, అమెరికా సుప్రీంకోర్టునిర్ణయం చేసేవరకు ఉరితీతలను నిలిపివుంచారు.

సుప్రీంకోర్టు జడ్జీలలోని జస్టిస్ మర్ఫీ మిగిలిన వారితో ఏకీభవించలేదు తన అభిప్రాయాన్ని ప్రకటించలేదు కూడా.

జస్టిస్ రట్లెడ్జ్ తన తీర్పును మిగిలిన వారితో ప్రకటించక, ఆచరణ తెలియపరచగలనన్నాడు.

వోటింగులో జస్టిస్ జాక్సన్ పాల్గొనలేదు

ఈ అప్పీళ్ళపై విచారణ చెయ్యడానికి అమెరికన్ సుప్రీంకోర్టుకు అధికారం లేదని వోటుచేసిన ఆరుగురు జడ్జీలు ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

"జాపనీస్ యుద్ధనేరస్థులకు ఉరిశిక్ష విధించిన అంతర్జాతీయ సైనిక న్యాయస్థానం ఈ కోర్టువారిచే నియమించబడ్డది కాదని మాకు నమ్మకం కుదిరింది"

"అమెరికా, తక్కిన మిత్రరాజ్యాలు కలిసి జపానుపై గెలుపొంది, ప్రస్తుతం దానిని పట్టుకొని, కంట్రోలు చేస్తున్నవి.

"మిత్రరాజ్యాల తరపున జపానును కంట్రోలు చెయ్యడానికి జనరల్ మెకార్థర్‌ను నియమించారు

"జాపనీస్ యుద్ధనేరస్థులను విచారణచేసిన అంతర్జాతీయ సైనిక న్యాయస్థానాన్ని, మిత్రరాజ్యాల ప్రతినిధిగా మెకార్థర్ నియమించాడు.

"ఈ కారణాలచేత, అంతర్జాతీయ సైనిక న్యాయస్థానంపై అమెరికన్ కోర్టులకు అధికారం లేదు. దాని తీర్పులను పరిశీలించడానికిగాని, ధ్రువపరచడానికిగాని, రద్దుచెయ్యడానికిగాని అమెరికన్ కోర్టులకు అధికారంలేదు."

ఈ అభిప్రాయాన్ని ఛీఫ్ జస్టిస్ విన్సన్ రచించాడని భావించబడుతున్నవి. సాధారణంగా ఇటువంటి వాటి నతడే తయారుచేస్తూవుంటాడు.

చాంగ్ కొత్త యుద్ధ తంత్రం

యాంగ్సీనది ఉత్తర తీరంలోని సైనిక స్థావరాల్ని 20 మైళ్ల ఎగువకు జరపడానికి నిర్ణయం

పీపింగ్, టిన్‌సిన్ నగరాల పొలిమేరలలో పోరాటం

నాన్‌కింగ్, డిసెంబర్ 20—

చైనాకు పశ్చిమానగల షెచ్వాన్ రాష్ట్రంనుంచి తూర్పున సముద్రంవరకు యాంగ్సీ నదీ తీరాన్ని తన సేనలు కాపాడగల కొత్త యుద్ధ తంత్రాన్ని జనరలిజ్మో చాంగ్ కై-షేక్ ఆమోదించాడని నేడు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది. ఇది యిలావుండగా, కమ్యూనిస్టు దళాలు పీపింగ్, టిన్‌సిన్ నగరాల పొలిమేరలవరకు ముట్టడులు సాగించారు.

యాంగ్సీనదీ తీర రక్షణకు నిర్ణయించబడ్డ క్రొత్త తంత్రం ప్రకారం, యాంగ్సీ నది 1500 మైళ్ళ తీరం పొడవునా ఉత్తర దిశలోని ప్రభుత్వ దళాల స్థావరాలు 20 మైళ్ళ ఎగువకు మార్చబడగలవు.

హోనాన్—హూపై రంగంలో ప్రభుత్వ సైన్యాల పరిస్థితి మరింత విషమిస్తున్నదని తెలుస్తున్న సమయంలో ఈ కొత్త తంత్రం బహిరంగ పడింది.

నాన్‌కింగ్‌కు కొత్తప్రమాదం

గ్రాండ్ కెనాల్ మీద చింకియాంగ్ లోని ప్రభుత్వ సైనికకేంద్రం యాంగ్సీనది దక్షిణతీరానికి మార్చబడింది ఇందుమూలంగా, నాన్‌కింగ్ నగరానికి కొత్తప్రమాదం యేర్పడడానికి సావకాశం కలుగుతున్నది.

ఇక, ఉత్తరదిశ రంగంలో కమ్యూనిస్టుదళాలు చక్రబంధంలోని టిన్‌సిన్ నగరాన్ని ఇంకా సమీపిస్తున్నాయి.

నగరం మధ్యభాగానికి రెండుమైళ్ళ దూరంలో నేడు తీవ్రంగా జరిగిన సంఘర్షణలో కమ్యూనిస్టు దళాలను తరిమివేశామని ప్రభుత్వ సైనికులు అంటున్నారు.

టిన్‌సిన్ రక్షణ సైనికదళాలు వెనక్కితగ్గుతూవుండగా, కార్మికులు నగరం వెలుపలగల భవనాల్ని పడగొట్టడం సాగుతూనే వున్నది

అర్ధరాత్రి గడచినదో లేదో కార్మికులను పడకలనుంచి లేపి ఆకస్మాత్తుగా లారీలలో నగరం వెలుపలగల భవనాలను పడగొట్టడానికి పంపుతున్నారు. కార్మికుల కుటుంబాలు ప్రతివాక్కుటి ఈ పనులకై ఒక్కొక్కడినైనా పంపించాలని ఇదివరలో ఉత్తరువుచెయ్యబడింది

టిన్‌సిన్ నగరం పరిసరాలనుంచి శరణార్థులు అంచనా కందగా బంధుగు గ్రామాలకు వలసపోతున్నారు. అందుచేత, టిన్‌సిన్‌లోని ప్రజల రాకపోకలపై అధికారులు కొత్త నిర్బంధాలు ప్రయోగించారు.

కమ్యూనిస్టుల పురోగమనాన్ని నిరోధించడానికై ప్రభుత్వసైనికులు టిన్‌సిన్ నగరానికి ఉత్తరాన ఆరు మైళ్ళవరకు రైలుమార్గాన్ని విధ్వంసపరిచారని చైనీస్ పత్రికలు ప్రకటించాయి

పీపింగ్ యుద్ధం

పీపింగ్‌నగరం నైరుతిదిశలో గత ద్వారం వెలుపల రాత్రిపూట నాలుగుగంటలసేపు హోరాహోరిగా యుద్ధం జరిగినట్లు తెలుస్తున్నది.

ఈ పోరాటంలో కమ్యూనిస్టులు విశేషంగా నష్టపోయి తిరోగమించారని ప్రభుత్వవర్గాలవారన్నారు.

షాంఘైలో 5000 నుంచి 6000 వరకుగల రష్యనులను నగరంనుంచి పంపివెయ్యడం రెండు రోజులలో ప్రారంభంకాగలదు.

టిన్‌సిన్, పీపింగ్‌లలో ప్రజల నిరసన

టిన్‌సిన్, పీపింగ్ నగరాలలో ప్రభుత్వదళాలు ఫిరంగులను ఈ నగరాలలోని భవనాలపై పెట్టడంచేత, ప్రజల నిరసన అంతకంతకు ఎక్కువవుతున్నది.

ఫిరంగి స్థావరాలుగా చెయ్యబడిన భవనాలలో చైనావారివి, విదేశీయులవికూడా వున్నాయి ఈ స్థావరాల మూలంగా ఈనగరాలు సయితం యుద్ధ రంగాలు కాగలవని ప్రజలు భయపడుతున్నారు.

దక్షిణకొరియాలో సైనికుల తిరుగుబాటు

సోవియెట్‌వార్తా సంస్థ కథనం

మాస్కో, డిసెంబర్ 19—

ఉత్తర కొరియారాజధాని పెంగ్‌యాంగ్‌నుంచి టాస్ విలేఖరితెల్పిన సమాచారాన్ని ఉదహరిస్తూ, సోవియెట్ వార్తాసంస్థ ఈ క్రిందివిధంగా ప్రకటించింది:

"అమెరికన్ ఆక్రమణలోగల దక్షిణకొరియాలో పదిహేనురోజులక్రిందట కొన్ని కొరియన్ సైనికదళాలు తిరుగుబాటుజరిపి, గొరిల్లాయుద్ధాన్ని సాగిస్తున్నవి.

"వీరిని అణచడానికి పంపబడిన చాలామంది పోలీసువారిని గొరిల్లా సైనికులు వధించారు.

"అమెరికన్ పోలీసులు శాంతిప్రియులైన పౌరులను తుపాకులతో కాలుస్తూ, గ్రామాలను భస్మీపటలం చేస్తున్నారు."

గత అక్టోబర్‌లో కమ్యూనిస్టుల నాయకత్వాన దక్షిణ కొరియాలో విప్లవం జరిగినప్పుడు పోరాటం ప్రారంభమైనదని ఇంతకుముందు ప్రకటించబడింది. విప్లవకారులు ఉత్తరకొరియా పతాకాలను ఎగురవేశారనికూడా ప్రకటించబడింది.

హాంబర్గ్, డిసెంబర్ 19—

ఇక్కడకు చేరువనున్న నీన్‌డార్ఫ్‌దగ్గర ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో బ్రిటిష్ విమానాలు పడవేసిన ఒక 1000 పౌనుల బాంబు మీదనుంచి ఒక లారీ వెళ్ళడంతో అది ప్రేలిపోయి ఒక్కరు మరణించారని, 45 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

ఫ్రాన్సు కొత్త బడ్జెట్

నేషనల్ అసెంబ్లీలో చర్చల ప్రారంభం

పారిస్, డిసెంబర్ 20—

1949 సంవత్సరపు బడ్జెట్ ఏ ఒడుదుడుకులు లేకుండా సక్రమంగా అమలుజరపడానికి, మార్షల్ ప్రణాళిక పరంగా నిర్వర్తించవలసిన బాధ్యతలకు సంబంధించిన ప్రభుత్వ ప్రతిపాదనలను గురించి నేషనల్ అసెంబ్లీ నేడు చర్చిస్తున్నదని తెలుస్తున్నది

ఈ చర్చ మాసాంతరంవరకు కొనసాగగలదట

(7 వ కాలం తరువాయి)

ప్రభుత్వం అంగీకరించనందున, అవి అంగీకరించబడలేదనే సంగతి పాఠకులకు విదితమే

ఇండియా ప్రభుత్వం ఈ యుద్ధవిరమణ ప్రతిపాదనలను ఆమోదించిన తరువాత కలిగిన పరిణామాలను గురించే డాక్టర్ లొజానో పండిట్ నెహ్రూతో సంభాషించి వుండవచ్చునని తెలుస్తున్నది.

సర్దార్ ఇబ్రహింఖాన్

కొద్దిలో గండం తప్పిందట

లాహోర్, డిసెంబర్ 20—

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాధినేత సర్దార్ ఇబ్రహింఖాన్ ప్రయాణంచేస్తున్న జీప్‌కార్ పలాందరి దగ్గర ఒక రాతికి తగిలి తిరగబడిపోయిందని రావల్పిండినుంచి ఇక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. పూంచ్‌రంగంలో "బాగ్"ను సందర్శించి తిరిగివస్తుండగా ఈ సంఘటన జరిగిందని సర్దార్ ఇబ్రహింఖాన్ చిత్రంగా ప్రాణాపాయం లేకుండా తప్పించుకున్నాడని ఇదే వార్తవల్ల తెలుస్తున్నది.

సర్దార్ ఇబ్రహిం, చౌధరి గులాం అబ్బాస్‌ను కలుసుకొని, పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌తో సంభాషించడానికి కరాచీకి వెళ్ళగలరని తెలుస్తున్నది.

కాశ్మీర్ యుద్ధం:

పూంచ్‌కి శత్రుపీడ విరగడ

కనుచూపుమేరలో కాలూనకుండా శత్రు సైనికుల తరిమివేత

యుద్ధతంత్రరీత్యా ప్రధానమైన సాల్‌హోత్రి పర్వత శిఖరం భారతీయ సైనికదళాల కైవసం

పూంచ్, డిసెంబర్ 19—

పూంచ్‌కు నైరుతిదిశగా ఏడుమైళ్ళదూరంలో యుద్ధతంత్రరీత్యా ప్రాధాన్యం వహిస్తున్న సాల్‌హోత్రి పర్వతశ్రేణిలో స్థావర మేర్పరచుకున్న శత్రుసైన్యాలను ఇండియాసైనికులు తరిమివేశారు. ఇండియాసైనికులు సాధించిన ఈ ఘనవిజయం ఫలితంగా, ఇంతవరకు శత్రువులు నిరంతరం కాల్పులు సాగిస్తున్న విమానాశ్రయంతో సహా, యావత్తు పూంచ్ ప్రాంతం శత్రు నిర్ముక్తమైంది.

రెండు మాసాలపాటు ఇతర దేశంతో ఏమీ సంబంధంలేకుండా శత్రువుల ముట్టడిలో వుండిపోయిన పూంచ్‌లో స్థితిగతులను పరిశీలించడానికి, ఫైటర్ విమానాల తోడ్పాటుతో ఒక హోవార్డ్ విమానం డిశంబర్ రెండవ తేదీని విమానాశ్రయంలో దిగింది. ఆ మర్నాడు క్షతగాత్రులను తీసుకువెళ్ళడంకోసం ఒక డకోటా విమానం పూంచ్‌కు వెళ్ళింది.

సాల్‌హోత్రి పర్వతశిఖరం. ఈ ప్రాంతంలో పోరాటం సాగిస్తున్న శత్రుసైనిక దళాలకు ప్రధాన స్థావరంగా వుండేది. ఏడువేల అడుగుల ఎత్తున వున్న ఈపర్వతశిఖరంమీద శత్రువులు తమ పరిశీలక స్థానాన్ని ఏర్పరచుకొని, ఈ ప్రాంతాలకు వచ్చే రాయల్ ఇండియన్ వైమానికదళం విమానాలపై, పూంచ్ విమానాశ్రయంపై కాల్పులు కొనసాగిస్తూ వుండేవారు.

యుద్ధతంత్రరీత్యా ప్రధాన స్థానంలోవున్న ఈ పర్వతశిఖరాన్ని మన సేనలు స్వాధీనపరచుకోవడంతో, ఇక్కడి నుంచి కనుచూపుమేర దూరంలోనైనా కనుపించకుండా శత్రువులు వెనుకకు పోవలసివచ్చింది. శత్రువులు, తమ తుపాకి స్థావరాలను వెనుకకు మార్చుకోవడంతో, వారు ఎంత ప్రయత్నించినా పూంచ్‌నగరంవారి తుపాకులగురికి అందడంలేదు. ఇందువల్ల ఇక్కడ నివసిస్తున్న వేలకొలది కాందిశీకులు ఎప్పుడు శత్రువులగుళ్లు మీదవచ్చి పడతాయో అనే భయమేమీ లేకుండా, నగరవీధులలో నిర్భయంగా సంచరించడానికి వీలుకలిగింది.

పూంచ్ నగరం శత్రు నిర్ముక్తం కావడానికి తోడ్పడిన ఈ విజయగాథ వివరాలు ఇప్పుడిప్పుడే తెలియవస్తున్నవి. ఇతర సైన్యాలతో సంబంధం ఏర్పడగానే, ఇక్కడ పోరాడుతున్న ఇండియా సైన్యాలకు సరఫరాలను చేరవేసే డకోటాలు సురక్షితంగా దిగడం కోసం, అన్నింటికన్న ముందుగా ఈ పరిసర ప్రాంతాలలో శత్రువుల తుపాకి స్థావరాలులేకుండా చెయ్యడం అవసరమని, ఇక్కడి ఇండియా సేనాని బ్రిగేడియర్ ప్రీతమ్ సింగ్ గుర్తించాడు. అప్పుడు ఈ నగరాన్ని ఒక ఏడాదిగా సంరక్షిస్తున్న గూర్ఖా సైనికులు నవంబర్ 24 వ తేదీ రాత్రి హఠాత్తుగా పురోగమనం ప్రారంభించారు.

రాత్రి ఏడు గంటలకు పూంచ్‌నుంచి బయలుదేరి దాదాపు అయిదు గంటలసేపు నడిచి సాల్‌హోత్రి చేరుకొని అక్కడ మకాంచేసిన శత్రు సైనికులతో తలపడ్డారు. శత్రువులు తుపాకిగుళ్ళ వర్షం కురిపిస్తూ వుండగా, మూడు గంటలసేపు హోరాహోరీగా పోరాడి 25 వ తేదీ ఉదయం 2-30 గంటలకు ఈ శత్రు సైనిక ప్రధాన స్థావరాన్ని చే జిక్కించుకున్నారు.

ఈ సంఘర్షణలో 50 మంది శత్రు సైనికులు హతులు, క్షతగాత్రులు అయ్యారని అగ్రశ్రేణినుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నవి.

ఈ సందర్భంలో శత్రుదళాలలో జూనియర్ కమీషన్ ఉద్యోగి ఒకడు మన సేనలకు పట్టుబడ్డాడు. ఈ పోరాటంలో గాయపడినందున ఆయన ఇప్పుడు గాయాలకు చికిత్స పొందుతున్నాడు. ఇక్కడ సాధించిన విజయం ఫలితంగా నాలుగువేల తుపాకిగుళ్లు, తేలిక మరతుపాకులు, 4.2" అంగుళాల మోర్టారుగుళ్లు, నల్లబి ప్లాస్టిక్ ప్రేలుడు పదార్థాలు, 25 వేల మణుగుల ఆహార పదార్థాలు మన సైనికులవశమైనవి.

ఈప్రాంతాన్నంతా పూర్తిగా గాలించివేసిన తరువాత, ఈ పర్వతశిఖరాన్ని మనసేనలు చక్కగా ఆక్రమించుకున్నవి. ఇదివరలో ప్రాంతాలకు అడవుల బలాలను సరఫరాలను చేరవెయ్యడానికి శత్రువు ఉపయోగించుకుంటూ వుండే కొట్లిమెంధర్ పూంచ్‌రోడ్డు అంతా ఇప్పుడు మనసేనల స్వాధీనంలోనే వుందని చెప్పవచ్చు.

పండిట్ నెహ్రూతో కాశ్మీర్ కమిషన్ సభ్యుల సంప్రతింపులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20—

మిత్రరాజ్యసమితి కాశ్మీర్ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆల్ఫ్రెడ్ లొజానో, కాశ్మీర్ కమిషన్‌లో మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రతినిధి మిస్టర్ ఎరిక్ కోల్బన్, నేటి ఉదయం, ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను కలుసుకున్నారు.

సర్ యన్. గోపాలస్వామి అయ్యంగార్, విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్ సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ కూడా ఈ సంభాషణలలో పాల్గొన్నారు. అయితే వీరి సంభాషణలు ఏ ధోరణిలో నడిచాయో వివరాలేమీ తెలియడం లేదు. అయినా డాక్టర్ లొజానో వచ్చే బుధవారంనాడో గురువారంనాడో, పాకిస్థాన్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడం కోసం కరాచీకి బయలుదేరగలడని తెలుస్తున్నది.

వివరాలేమీ తెలియకపోయినా, కాశ్మీర్‌లో పెబిసైట్ జరపడానికి చేయదగు సన్నాహాలను గురించి, డాక్టర్ లొజానో ప్రధాని నెహ్రూతో సంప్రతించి వుండవచ్చునని యు. పి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

ఇదివరలో కాశ్మీర్ కమిషన్‌చేసిన యుద్ధవిరమణ ప్రతిపాదనలను అమలుజరపడానికి అవసరమైన షరతులను పాటించడానికి పాకిస్థాన్

(మిగతా 4 వ కాలంలో)

తూర్పు బెంగాల్ హిందువుల ఇక్కట్లు

ఇప్పటికీ స్త్రీల అపహరణ

శరణార్థుల సముద్ధరణ సంఘం వివరణ

గాంధినగర్, డిశెంబర్ 20—

"తూర్పు బెంగాల్ హిందువులు స్వాతంత్ర్య సమరంలో అగ్రగాములై పోరుసల్పారు. కాని, వారి దురవస్థలు నేడు మిక్కుటమై సహనం తప్పిపోతున్నది. తమ వాంఛితాలను సత్వరమే నెరవేర్చాలనీ, స్వతంత్ర పౌరులవలె తాము జీవనం గడపడానికి అవసరమగు పరిస్థితులను నెలకొల్పవలసిందనీ వారు కోరుతున్నారు." అని తూర్పు బెంగాల్ శరణార్థుల తరఫున నౌఖాళీ శరణార్థుల సముద్ధరణ సంఘం ప్రకటించిన కరపత్రంలో పేర్కొనబడింది. ఈ పత్రాలు కాంగ్రెస్ అధ్యక్షునికి, ఇండియా ప్రధానికి, ఉప ప్రధానికి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులకు, గాంధినగర్‌లో సమావేశమైన ఇతర ప్రముఖ నాయకులకు అందజెయ్యబడినవి.

...

ప్రవేశకులు నౌఖాళీ పీడలుగా, పాకిస్థాన్ సంస్థాపకులుగా మోహంపెట్టి, ధీమాగా పంచరిస్తున్నారు. గ్రామజీవనాన్ని ఖాయిదాచేసేదికారే. స్త్రీలను బలాత్కారం చెయ్యడం, అపహరించడం ఇప్పటికీ సాగుతూనేవున్నవి. పోలీసులవులకలరు, వలకరు. అట్టి సంఘటనలను గురించి పైకి పొక్కకుండా అణచివేస్తున్నారు. దురవస్థలపాలైన ప్రజలు తమకుజరిగిన అన్యాయాలను దిగమింగుకుంటున్నారు. చెయ్యగలిగిందేమి లేకుండాపోతున్నది. గ్రామాలలోని గూండాలపై చర్య తీసుకోవడమంటే తిరిగి కొత్త కష్టాలనుకొని తెచ్చుకోవడమన్నమాట. నౌఖాళీలోను, ఇతరప్రాంతాలలోను నేటి గ్రామజీవన యదార్థ స్వరూపమిది."

ఇన్‌ఫ్లేషన్ నివారణ మార్గాలు

శ్రీ సి. ఎన్. వకీల్ విమర్శ

బొంబాయి, డిశెంబర్ 15—

"ఇన్‌ఫ్లేషన్ నివారణకు ఇండియా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నూతన నిర్వచనం చేయడం జరిగింది." అని బొంబాయి ఆర్థిక నిపుణుడు శ్రీ సి. ఎన్. వకీల్ నేడొక ప్రకటన చేస్తూ, కలకత్తా వాణిజ్యమండలి సమావేశంలో ఇండియా ఆర్థిక శాఖామంత్రి డాక్టర్ జాన్ మత్తయ్ చేసిన ఉపన్యాసాన్ని విమర్శించాడు.

"ఇంక ధరలు పెరిగిపోకుండా చూడ్డానికి, త్వరలో ధరలు తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతాయని డాక్టర్ మత్తయ్ అక్టోబర్ నెలలో ...

బాలభట సంఘాల సమ్మేళనం

...

గాంధీజీ హత్యాభియోగం:

"జనవరి 20 వ తేదీన బిర్లాభవనంలో గోడ్సేవున్నాడని రుజువుకాలేదు": సావర్కార్ ప్లీడరు శ్రీ దాస్ వాదన

న్యూఢిల్లీ, డిశెంబర్ 20—

గాంధీజీ హత్యాభియోగ విచారణలో సావర్కార్ ప్లీడరు శ్రీ పి. ఆర్. దాస్ నేడు కూడా ఆర్గ్యుమెంట్సు చెప్పాడు. జనవరి 20 వ తేదీన బిర్లా భవనం దగ్గర నాథూరాం గోడ్సే వున్నాడని ప్రాసిక్యూషన్‌వారు రుజువు చేయలేదని వివరించాడు. కనక జనవరి 20 వ తేదీన నాథూరాం గోడ్సే బిర్లాభవనం దగ్గర లేడని ధృవపడిన పక్షంలో గాంధీజీ హత్యకు కుట్రజరిగిందనే ప్రాసిక్యూషన్ వాదన నిరాధారం కాగలదని కోర్టువారికి తెలియజేశాడు.

కుట్ర జరుగుతున్నదనే సమాచారం అధికారులకు ముందుగా తెలిసిందని, అధికారులు చాలా అజాగ్రత్తగా ఈ కేసు సందర్భంలో వ్యవహరించారని ...

రాకుండా వుంటారా? అంతేకాదు బాంబు ప్రేలిన వెంటనే మిగిలిన కుట్రదారులందరూ దేశరాజధాని విడచి పెళ్ళారు. ఎందువల్లన పేల్చలేదో ఎవరూ వివరించడం లేదు. బాంబు ప్రేలకముందే గోడ్సే, ఆప్టేలు వెళ్ళిపోయారని కొందరు సాక్షులు చెప్పారు. వారు బయలుదేరిన తరువాత బాంబు ప్రేలిన మాట వినాన్నానని సురజిత్ సాక్ష్యం చెప్పాడుకూడా.

'కనక అప్పటి పరిస్థితిని కోర్టువారు ఊహించండి. గాంధీజీని హత్యచేయడానికి దృఢనిశ్చయులైన వ్యక్తులు అక్కడ వున్నారు. ముందు బాంబు ప్రేల్చాలి. తరువాత బాంబులు విసరాలని వారి ఆలోచన. బాంబు ప్రేలింది. కాని గోడ్సే, ఆప్టే, బాగ్డే, గోపాల్, శంకర్‌లు, ...

...

బిర్లా భవనందగ్గర వున్న నలుగురు సాక్షులు (శ్రీమతి సులోచన, ఛోటూరాం, భూర్‌సింగ్ సురజిత్‌సింగ్) జనవరి 20 వ తేదీన గోడ్సే బిర్లాభవనందగ్గర వున్నాడని ధృవపరుస్తూ చెప్పిన సాక్ష్యాన్ని గురించి ఆయన ఇలా అన్నాడు:—

"జనవరి 20 వ తేదీన గోడ్సే అసలు బిర్లా భవనానికి వెళ్ళలేదని డిఫెన్సు వాదన. ఈ విషయము రుజువు అయితే ప్రాసిక్యూషన్ వాదన నమ్మ రాగలదు."

"తాను, ఆప్టే, గోపాల్, శంకర్‌లు బయలుదేరేవ్వటికి నాథూరాం గోడ్సే మెరీనా హోటలులోనే వున్నాడని బాడ్గే చెప్పాడు. తాను అసలు అనాడు బిర్లా భవనానికి వెళ్ళలేదని గోడ్సే తన వాఙ్మూలంలో చెప్పాడు. ఆప్టే, బాగ్డేలతో కలిసి గోడ్సే కూడా టాక్సీలో వచ్చాడని శ్రీమతి సులోచన చెప్పింది. గోడ్సే మదన్‌లాల్‌తో మాట్లాడుతూ వుండగా చూచాననికూడా అన్నది. ఇది అప్రూవర్ చెప్పలేదు. టాక్సీ డ్రైవరూ చెప్పలేదు. కనక శ్రీమతి సులోచన సాక్ష్యాన్ని కోర్టువారు తిరస్కరించాలని కోరుతున్నాను."

"తను ఇండ్లముందు గోడ్సే-ఆప్టేలు తిరుగుతూ వుండగా చూచానని ఛోటూరాం సాక్ష్యం చెప్పాడు. కాని, టాక్సీలోనుంచి దిగుతూవుండగా గోడ్సేను చూడలేదని అన్నాడు. అయితే, పోలీసులకు చెప్పిన సాక్ష్యంలో గోడ్సే, మదన్‌లాల్ టాక్సీనుంచి దిగుతూవుండగా చూచానని అన్నాడు. కనక ఛోటూరాం సాక్ష్యాన్నికూడా కోర్టువారు ...

"జనవరి 20 వ తేదీన బిర్లా భవనం నుంచి గోడ్సే ...

...

అధికారుల అలక్ష్యం

తరువాత డాక్టర్ జైన్ చెప్పిన సాక్ష్యాన్ని గురించి వివరిస్తూ ఆయన ఇలా అన్నాడు.

"గాంధీజీ హత్యకు అహ్మదనగర్‌లో పార్టీ కుట్రచేస్తున్నదని మదన్‌లాల్ తనతో చెప్పినట్టు డాక్టర్ జైన్ సాక్ష్యం చెప్పాడు. ఇదంతా అబద్ధం, తన ఉద్దేశ్యాన్ని డాక్టర్ జైన్ హర్షిస్తాడనిగాని, గాంధీజీపై ఆయనకు వ్యతిరేకభావం వున్నదనిగాని మదన్‌లాల్ అభిప్రాయపడటానికి అవకాశం లేదు. కాని మదన్ చెప్పిన విషయాలను డాక్టర్ జైన్ అధికారులకు చెప్పివుంటే-అసలు కుట్రే విఫలమయ్యేది కదా?"

"అయితే మదన్‌లాల్ చెప్పిన విషయాన్ని తాను నమ్మలేదని డాక్టర్ జైన్ అంటున్నాడు. ఇది అబద్ధం. ఎందువల్లనంటే మదన్‌లాల్ తనకు చెప్పిన సంగతులను అంగదసింగ్‌కు వెంటనే జైన్ చెప్పాడు. వీరిద్దరూ కలిసి అధికారులతో చెబుదామని అనుకున్నారు. జయప్రకాశ్‌తోకూడా ఈ విషయం చెప్పాడు కాని బొంబాయి పోలీసు అధికారిని మాత్రం కలుసుకొనలేదు. అయితే బొంబాయి ప్రధాని, లేదా హోంశాఖా మంత్రిని కలుసుకొనగలిగిన అర్హత ఆయనకు వుంది కాని బాంబు ప్రయోగం జరిగి, మదన్‌లాల్ అరెస్టు అయిన తరువాత, తన మీదకు ఏమివస్తుందో అనే భయంతో జనవరి 21 వ తేదీకి ఒక కథ అల్లుకొని బొంబాయి ప్రధానిని, హోంశాఖా మంత్రిని కలుసుకున్నాడు. అడిగార బయప్రకాశ్ కూడా కోర్టుకువచ్చి డాక్టర్ జైన్ తనతో చెప్పిన విషయాలను గురించి సాక్ష్యం చెప్పవలసింది. ఏమైనప్పటికీ కుట్ర సంగతి అసలు మదన్‌లాల్ డాక్టర్ జైనుకు చెప్పలేదని ధృవపడుతుంది"

"సరే, జనవరి 21 వ తేదీన డాక్టర్ జైన్ కుట్ర సంగతి బొంబాయి అధికారులకు చెప్పాడు కాని ఎవరూ ఈ విషయాన్ని గురించి శ్రద్ధ వహించుకోలేదు. చాలా అలక్ష్యంగా వ్యవహరించారు. గాంధీజీ హత్యకు కుట్ర జరిగిందని జనవరి 21 వ తేదీనే తనకు తెలిసినప్పుడు బొంబాయి హోంశాఖామంత్రి ఏ చర్య తీసుకోకపోవడానికి కారణం ఏమిటో సవిస్తరంగా చెప్పవలసింది ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు ముందుగా తయారు చేయకపోవడానికి కారణం ఏమిటి? ...

"కుట్ర జరిగిన సంగతి ముందుగా తెలిసిన తరువాత, హత్య జరిగిన కొన్నిరోజులకు ...

...

"కాంగ్రెస్ వాగ్దానానికే చెంపపెట్టు"

థార్ కమిటీ నివేదికపై ఆచార్య పుణ్‌తాంబేకర్ నిశిత విమర్శ

నాగపూర్, డిసెంబర్ 20—

థార్ కమిటీ ప్రజలను విశ్వసిస్తున్నట్టు లేదు. ఏవో అనుమానాలతో ఈ నివేదికను సిద్ధపరచినటువుంది. దానిని చూచి మహారాష్ట్రులందరూ నివ్వెరపడ్డారని 1920 నుంచి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మహాత్మా గాంధీ ప్రజలకు చేసిన వాగ్దానాల కివిపంగకరమని నాగపూర్ విశ్వవిద్యాలయ రాజకీయశాస్త్రాచార్యుడు శ్రీ ఎస్. వి. పుణ్‌తాంబేకర్ నేడొక ప్రకటన చేశాడు. ఆయన తన ప్రకటనలో ఇంకా యిలా అన్నాడు:

రాష్ట్రాలు కేవలం పరిపాలన సౌకర్యంకోసం నిర్మించబడే భాగాలనే సిద్ధాంతంలో ఈ థార్ కమిటీ కట్టిన్ సిద్ధాంతాన్నికూడా తలదన్నుతున్నది ఈ నిర్ణయం కాంగ్రెస్‌కు చెంపపెట్టు. వంగవిభజనోద్యమం నుంచి కొనసాగిన కాంగ్రెస్ సమరానికికూడా అవమానం. థార్ కమిటీ తీర్పు కేవలం నిరంకుశం.

...

భాషా రాష్ట్రాలపై ఎ. ఐ. సి. సి. నిర్ణయం

ప్రచురణ శాఖామంత్రి శ్రీ దివాకర్ ప్రశంస

గాంధీనగర్, డిశెంబర్ 19—

...

తున్నారని థార్ కమిటీయే ఒప్పుకుంది. కర్నాటకులకు న్యాయం జరుగగలదని ఆశిస్తున్నాను ఇండియన్ యూనియన్ కర్నాటకులు, మైసూర్ మున్నగు సంస్థానాలలోని కర్నాటకులు ఒకే పరిపాలన క్రిందికి రావడానికి ఇష్టపడితే దానికి ప్రతిబంధకం ఏమీ వుండదని వందమార్లు చెబుతున్నాను.

కాంగ్రెస్ విషయ నిర్ణయ సభ భాషా ప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతాన్ని మరొకమార్లు అంగీకరించి, ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా తగురీతిగా పరిశీలించడానికి ముగ్గురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించడం ఉత్తమ రాజనీతిజ్ఞత. డాక్టర్ పట్టాభి సీతారామయ్యకంటే భాషారాష్ట్రవాది మరొకడు లేడు. ఈ సందర్భంలో ప్రధాని నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ వల్లభ్ రాష్ట్రపతి పట్టాభికి తోడ్పడుతున్నారు."

"కర్ణాటకరాష్ట్రం వెంటనే నెలకొల్పాలి"

హుబ్లీలో మాజీ మంత్రి అధ్యక్షతన తీర్మానం

(మన విలేఖరి)

హుబ్లీ, డిశెంబర్ 19—

మాజీ బొంబాయి మంత్రి శ్రీ సిద్దప్ప కంబీ అధ్యక్షతను నిన్న ఇక్కడ మునిసిపల్ హాలులో జరిగిన బహిరంగసభలో థార్ కమిటీ సూచనలను తిరస్కరించాలని, వెంటనే కర్ణాటకరాష్ట్రం నెలకొల్పాలని కోరుతూ తీర్మానించబడ్డది.

సంయుక్త కర్ణాటక్ సంయుక్త సంపాదకుడు శ్రీ వి. బి. నాయిక్, శ్రీ ఉమాపోర కుండాపూర్ మున్నగువారు ప్రసంగిస్తూ, బొంబాయి రాష్ట్రంలో రెండు జిల్లాలలో మాత్రమే కర్ణాటకులు అల్పసంఖ్యాకులని థార్ కమిటీ నివేదిక ...

...

శ్రీ తిరుమలరావుగారి విమర్శ

విజయవాడ, డిశెంబర్ 17—

థార్ కమిటీవారు తాము పరిశీలించవలసిన సమస్యలను వదిలి, ఇండియా జాతీయ - భాషాభిమానం-ప్రాంతీయ అభిమానం మొదలగు సమస్యల నిర్వచనకు పూనుకున్నారని విమర్శిస్తూ ఇండియా రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు శ్రీ మోచర్లకొంటి తిరుమలరావుగారు నేడొక ప్రకటన చేశారు.

...

నెహ్రూకు ఘనస్వాగత మివ్వడానికి హైదరాబాద్ విపుల సన్నాహాలు

(మన విలేఖరి)

హైదరాబాద్, డిశెంబర్ 20—

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ నెల 24 వ తేదీని ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనకు అఖండ స్వాగత మివ్వడానికి అత్యుత్సాహంగా సన్నాహాలు జరుగుతున్నవి. రాజకీయపక్ష విభేదాలతో నిమిత్తం లేకుండా వివిధవర్గాల ప్రతినిధులతో మిలిటరీ గవర్నర్ ఒక ఆహ్వానసంఘాన్ని నెలకొల్పాడు. ఈ సంఘమే అన్ని ఏర్పాట్లను జరుపుతుంది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం 26 వ తేదీన ప్రత్యేక స్నాతకోత్సవం జరిపి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు "డాక్టర్ ఆఫ్ లాస్" బిరుదుకో సన్మానిస్తుంది.

...

నిజాం నవాబును అధికారరీత్యా చూడడం పండిట్ నెహ్రూ కార్యక్రమంలో మొదటి పని. కాని, తర్వాత జరిగే విందులో ఆయనతో సంభాషిస్తాడని తెలుస్తున్నది.

స్వామీ రామానందతీర్థ అధ్యక్షతన వున్న స్టేట్ కాంగ్రెస్ ప్రతినిధులు, పోటీ కాంగ్రెస్ ప్రతినిధులు పండిట్ నెహ్రూకు తమ దృక్పథాన్ని వివరిస్తారు. ముస్లిం ప్రతినిధులుకూడా నెహ్రూవద్దకు రాయబారం వెళ్లుతారు.

పండిట్ సుందర్‌లాల్ నాయకత్వంలో హైదరాబాద్‌కువచ్చిన ముగ్గురుసభ్యుల రాయబార వర్గం సంస్థానం గ్రామసీమలలో పర్యటనజరిపి నిన్న ఢిల్లీకి బయలుదేరింది. ఇండియాప్రభుత్వం ప్రత్యేక కార్యార్థనపై ఇక్కడ పర్యటన జరిపిన సుందర్‌లాల్ బృందం సంస్థాన పరిస్థితులను గురించి త్వరలో నెహ్రూకు ఒక నివేదిక అందజేస్తాడు.

పండిట్ నెహ్రూ 24 వ తేదీన హకీంపేట విమానాశ్రయంలో దిగగానే నిజాం నవాబు పక్షాన బేరార్ యువరాజు ఆయనకు స్వాగతమిస్తాడు.

పండిట్ నెహ్రూ కార్యక్రమంప్రకారం 24 వ తేదీ మధ్యాహ్నం 12-30 కు హకీంపేట విమానాశ్రయంలో దిగుతాడు. ఆయన రాగానే నిజాం సేనలు సైనిక వందనం జరుపుతాయి. తర్వాత నిజాం నవాబు ప్రతినిధిగా తనకు స్వాగతమివ్వడానికివచ్చిన బేరార్ యువరాజుతో సంభాషిస్తాడు పిదప, మిలిటరీ ప్రభుత్వ సభ్యులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, హైదరాబాద్, సికిందరాబాద్ స్వాగత సంఘ సభ్యులను పలుకరిస్తాడు.

పండిట్ నెహ్రూ విమానాశ్రయంనుంచి కప్పులేని మోటారుకార్‌లో బొలారం రెసిడెన్సీకి బయలుదేరుతాడు. అక్కడ మిలిటరీ గవర్నర్‌కు అతిథిగా వుంటాడు. మిలిటరీ గవర్నర్‌తో విందారగించిన తర్వాత, స్టేట్ కాంగ్రెస్ నాయకులతో చర్చిస్తాడు. తర్వాత షా మంజిల్‌లో ప్రధాన సివిల్ పరిపాలకుడు జరిపే విందులో పాల్గొంటాడు తర్వాత మిలిటరీ గవర్నర్ సహపంక్తిని భుజిస్తాడు.

25 వ తేదీ ...

26 వ తేదీ ఉదయం నెహ్రూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రత్యేక స్నాతకోత్సవంలో ప్రసంగిస్తాడు. అల్పాహారం తర్వాత 12-30 కు ప్రత్యేక విమానంలో బెంగుళూరుకు వెళ్తాడు.

...

దాదాపు 80 వేల టన్నుల బియ్యమూ, 10 వేల టన్నుల గోధుమలు కొరవడుతున్నవి గనుక, ఆహార ధాన్యాల అధికోత్పత్తి అత్యవసరంగా పరిణమించింది.

...

లలో 4,000 సంఘాలు పరపతి సంఘాలు. ఈ సంఘాల సభ్యులందరూ రైతులే అయినందున వ్యవసాయాభివృద్ధికి ఉత్సాహంతో తోడ్పడగలరు

ఎకరానికి 839 పౌనుల ప్రకారం దాదాపు నాలుగు లక్షల టన్నుల బియ్యం మాత్రమే ప్రస్తుతము సంస్థానంలో ఉత్పత్తి అవుతున్నది. పట్టణాల ఎరువును ఉపయోగించి సాగుచేయగా ఎకరాకు "4,000 పౌనుల బియ్యం పండినట్టు తెలుస్తున్నది.

గత సెప్టెంబర్ నెలలో న్యూఢిల్లీలో జరిగిన వ్యవసాయశాఖామంత్రుల సమావేశంలో నిర్ణయించిన విధానాల ప్రకారం అధికాహారోత్పత్తికి హైదరాబాద్ ప్రభుత్వం ఒక ప్రణాళికను సిద్ధపరుస్తున్నది

నిజాం ప్రజల సహాయంకోసం మిస్టర్ ఇస్మాయిల్ అభ్యర్థన

మద్రాసు, డిశెంబర్ 19—

హైదరాబాద్ సంస్థానంలోని ఆర్తుల సహాయంకోసం ప్రజలు విరాళా లివ్వాలని ఇటీవల మిలిటరీ గవర్నర్ చేసిన అభ్యర్థనను బలపరుస్తూ ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ నేడొక ప్రకటన చేశాడు.

హైదరాబాద్ పరిస్థితిని స్వయంగా చూచివచ్చి అక్కడివారి సహాయంకోసం నిధిని సేకరించడంకోసం శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు, శ్రీ బులుసు సాంబమూర్తి మున్నగు ప్రముఖులు నెలకొల్పే సంఘంలో సహకరించాలని మిస్టర్ ఇస్మాయిల్ పై ప్రకటనలో కోరాడు.

హైదరాబాదులో వ్యవసాయ ప్రదర్శనం

హైదరాబాద్, డిశెంబర్ 20—

డిశెంబర్ 26 వ తేదీనుంచి ప్రారంభమయ్యే అఖిలభారత వ్యవసాయార్థిక మహాసభ సందర్భంలో వ్యవసాయ ప్రదర్శనాన్ని సర్ మనిలాల్ నానావతి ప్రారంభిస్తాడు.

హైదరాబాద్ ప్రభుత్వం ఈ ప్రదర్శనంకోసం 8,000 రు. మంజూరుచేసింది.

స్వామీజీ అభ్యర్థన

పండిట్ నెహ్రూ హైదరాబాద్ వచ్చినప్పుడు సంస్థాన ప్రజలు విశేష ప్రేమానురాగాలు ప్రదర్శించాలనీ, క్రమ శిక్షణతో వర్తించాలని అభ్యర్థిస్తూ, స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ నేడొక ప్రకటన చేశాడు. ఆయన హైదరాబాదులో ఉన్నన్నాళ్ళు జాతీయ పతాకాలను ఇండ్లపై ప్రతిష్ఠించాలనికూడా కోరాడు.

గవర్నర్ చౌధురీతో స్వామీజీ సంభాషణ

హైదరాబాద్, డిశెంబర్ 20—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురీతో నిన్న దీర్ఘసంభాషణలు జరిపి పండిట్ నెహ్రూ మూడు రోజుల కార్యక్రమాన్ని నిర్ణయించాడు.

పండిట్ నెహ్రూ హైదరాబాదుకువచ్చి వెళ్ళిన తర్వాత స్వామీజీ సంస్థానమంతటా పర్యటన జరుపుతాడని తెలుస్తున్నది.

నిజాంలో అధికారోత్పత్తి

ప్రభుత్వంచే ప్రత్యేక ప్రణాళిక

హైదరాబాద్, డిశెంబర్ 20—

...

పరస్పర సద్భావం

ప్రపంచ సమస్యలకు పరిష్కార మార్గమని మవలంకర్ ప్రకటన

బొంబాయి, డిశెంబర్ 18—

సహీం సద్భావ సంఘంవారు తనకు జరిపిన సన్మాన సందర్భంలో ఇండియన్ డొమినియన్ పార్లమెంట్ స్పీకర్ శ్రీ జి. వి. మవలంకర్ ప్రసంగిస్తూ పరస్పర సద్భావమే ప్రపంచ సమస్యలను పరిష్కరించగలవుకానీ శస్త్రాలు కావని అన్నాడు.

బొంబాయి షరీఫ్‌గా నేడు ప్రమాణం స్వీకరించిన మిస్టర్ జోకిం ఆల్వా మవలంకర్ సేవను ప్రశంసిస్తూ, కీర్తిశేషుడైన విఠల్‌భాయ్ పటేల్ తర్వాత అంతటివాడని, ఇండియన్ పార్లమెంటు స్పీకర్‌గా ఇంతకంటే సమర్థుడు లేడని అన్నాడు.

వైస్ అడ్మిరల్ వోడ్‌హౌస్

బొంబాయికి రాక

బొంబాయి, డిశెంబర్ 20—

తూర్పు ఇండియా దీవుల నౌకా దళాధిపతి వైస్ అడ్మిరల్ సర్ హెచ్. ఎల్. వోడ్‌హౌస్ కెయిరో నుంచి కొలంబోకు విమానంలో వెళుతూ నేడు ఇక్కడకు వచ్చాడు.

వైస్ అడ్మిరల్ వోడ్‌హౌస్ ...

...

గోధుమ ధరలపై తిరిగి బహుశా కంట్రోల్

కేంద్రప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి హెచ్చరిక

అంబాలా, డిశెంబర్ 20—

అక్రమంగా నిల్వ చెయ్యబడిన సరకులను మార్కెట్‌లోకి తెప్పించే నిమిత్తం గోధుమ ధరలను ప్రభుత్వం కంట్రోల్ చెయ్యవచ్చునని ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సి. పి. కె. మీనన్ నేడిక్కడ గోధుమ ఉత్పత్తిదారుల వ్యాపారస్థుల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు.

"పెద్ద పెద్ద పట్టణాలలో పూర్తిగా రేషనింగ్‌ను అమలుపరచే నిమిత్తం తగినంత సరకును నిల్వచేసినందువల్లనేమి, మూర్తీభవించిన ఆహారపరిస్థితి ... కొత్త పంట మార్కెట్‌లోకి రాబోతున్నందున ప్రభుత్వం గోధుమ ధరలను కంట్రోల్ చెయ్యవచ్చు. సరకును నిల్వలో వుంచిన జమీందార్లు అప్పుడు నష్టపడక తప్పదు.

...

పాకిస్థాన్ పత్రికా సంపాదకుల మహాసభలో ... మంది పత్రికా ప్రతినిధులు. వార్తా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. వారి ముందుగా అందకపోవడంవల్ల తూర్పు బెంగాల్‌నుంచి ప్రతినిధులు రాలేకపోయారు.

అధ్యక్షుడు అల్తాఫ్ హుసేన్ అధ్యక్షోపన్యాసం తర్వాత 18 మంది సభ్యులతో విషయ నిర్ణయసభ నెలకొల్పబడ్డది.

ధాన్యసేకరణకు రైతుల సహకారం: కాకినాడ సభలో మద్రాసు గవర్నర్ అభ్యర్థన

కాకినాడ, డిసెంబర్ 17—

మద్రాసు గవర్నర్ శ్రీ భావనగర్ మహారాజా సతీ సమేతంగా నిన్న యిక్కడికి వచ్చారు. గవర్నర్ అంతరంగిక కార్యదర్శి శ్రీ పి. గోవింద నాయర్, కెప్టెన్ రాజకుమార్, దొరైస్వామి, మరికొందరు ఉద్యోగులు వారితోకూడా ఉన్నారు. కలెక్టర్ శ్రీ ఆర్. కోటీశ్వరరావుగారు, జిల్లా పోలీసు సూపరెంటెండెంటు శ్రీ కె. శంకరన్ నాయర్, గవర్నర్‌దంపతులకు స్వాగతమిచ్చారు. నిన్న ఉదయం జిల్లాలోని ప్రభుత్వోద్యోగులందరిని జిల్లాకలెక్టరు గవర్నర్‌గారికి పరిచయం చేశారు.

కలెక్టర్‌తోను, జిల్లా పోలీసు సూపరెంటెండెంటుతోను కలిసి గవర్నర్ కరప, వేళంగి, చింతపల్లి, గొల్లలమామిడాడ, సామర్లకోట, సర్పవరం మున్నగు గ్రామాలలో పర్యటన చేశారు. వేళంగిలో ఆయన గ్రామపరిస్థితులను గురించి తెలుసుకొన్నారు. కమ్మరి పనులను పరిశీలించారు. పశుపోషణకూడా చూచారు. గ్రామంలో ఒక పశువైద్యశాలను నెలకొల్పవలసిందిగా గ్రామస్థులు గవర్నర్‌ను కోరారు. చింతపల్లి బంగాళాలో గవర్నర్ ఉపాహారం స్వీకరించారు. సర్పవరంలోని ప్రాచీన దేవాలయాన్ని ఫోటో తీసుకున్నారు.

అనంతరం గవర్నర్ వృత్తివిద్య శిక్షణ కేంద్రానికి వెళ్ళి చూచారు. అక్కడ ఆయనకు రిసెటిల్‌మెంట్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ డైరెక్టర్ జనాబ్ ఖాన్ సాహెబ్ అబ్దుల్‌ఖాదర్, కేంద్రం మేనేజర్ మిస్టర్ వి. జి. భేది స్వాగతమిచ్చారు. డైరెక్టర్ కేంద్రంలో జరుగుతున్న పనినీ గవర్నర్‌కు వివరంగా చూపించారు. బొమ్మలు, సంగీత వాయిద్యాలను తయారుచేసేపనిని, నేతపనిని గవర్నర్ ఎక్కువ శ్రద్ధతో పరిశీలించారు. వృత్తి శిక్షణ కేంద్రంతో గవర్నర్‌కు శోభనంతి బహూకరింపబడింది.

తరువాత గవర్నర్ కాకినాడ పుర ప్రముఖులు శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి గారికి, రావుబహాదూర్ శ్రీపాద రామయ్య గారికి ఇంటరువ్యూ యిచ్చారు.

పిమ్మట గవర్నర్ కలెక్టర్ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ ఆయనకు రాష్ట్రక్షేమనిధి సంఘం కార్యవర్గంవారు స్వాగత మిచ్చారు. శ్రీ ఎమ్. వి. వి. కె. రంగాచారిగారు సంఘం కార్యక్రమాన్ని వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు.

కలెక్టర్ బంగాళాలో గవర్నర్ దంపతులు భోజనంచేశారు. మద్రాసు మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ తరపున శ్రీ ఎన్. సూర్యనారాయణగారు, ఎం. సత్యనారాయణగారు, శ్రీ డి. నమ్మయ్యగారు గవర్నర్ దంపతులను పుష్పమాలాలంకృతులను చేశారు.

సాయంత్రం మునిసిపల్ కౌన్సిల్‌వారు మునిసిపల్ ఆఫీసువద్ద గవర్నర్ దంపతులకు సన్మాన పత్రాలు సమర్పించారు. మునిసిపల్ చెయిర్మెన్ డాక్టర్ వై. సీతాపతిరావుగారు సన్మానపత్రం చదివారు. కాకినాడలో చక్కటిరోడ్లను ఏర్పాటుచేసినందుకు మునిసిపాలిటీ మంచిపేరు పొందినదనీ, ఎలిమెంటరీ, సెకండరీ విద్యవిషయంలోపట్టణానికి యితోధికంగా సౌకర్యాలు కలుగ జెయ్యడానికి మునిసిపాలిటీ శ్రద్ధతో కృషిచేస్తున్నదనీ సన్మాన పత్రంలో తెలియజెయ్యబడింది.

గవర్నర్ సన్మానపత్రానికి సమాధానం చెబుతూ తనకు, తన సతీమణికి సన్మానం చేసినందుకు కౌన్సిల్ వారికి కృతజ్ఞతను తెలియజేశారు. రాష్ట్రంలోని ఆహారపరిస్థితిని వివరిస్తూ ప్రభుత్వం ధాన్యసేకరణను, కంట్రోల్సును నిర్బంధంగా విధించడానికినిశ్చయించుకున్న సంగతిని తెలియజేశారు. తూర్పుగోదావరిజిల్లాలో, వరి పంట జిల్లాప్రజలకు సరిపోగా మిగులుతున్నందుకు గవర్నర్ తన సంతృప్తిని తెలియజేశారు. ధాన్య సేకరణకు ఈ జిల్లాప్రజలు ప్రభుత్వంతో సహకరిస్తారని ఆయన ఆశించారు. తానెంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని యిచ్చి వెయ్యడం రైతుకు కష్టంగా ఉండేమాట నిజమే అయినప్పటికీ ఈ రాష్ట్రంలో క్షామం ఏర్పడకుండాఉండాలంటే రైతు సహాయం చెయ్యక తప్పదని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైస్‌చెయిర్మెన్ శ్రీ బి. రామమూర్తి గారి వందనసమర్పణతో సభ ముగిసింది. ఇక్కడ నుంచి గవర్నర్ దంపతులు సపరివారంగా రాజమంద్రికి వెళ్ళారు.

గవర్నర్ సతీమణి కార్యక్రమం

మద్రాస్ గవర్నర్ సతీమణి భావనగర్ మహారాణి యిక్కడవున్న ఒక్కరోజులో అనేక కార్యకలాపాలను నిర్వహించింది.

కెప్టెన్ రాజకుమార్ దొరైస్వామి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జి. రామమూర్తిగార్లతో కలిసి గవర్నర్ సతీమణి భావనగర్ మహారాణి యిక్కడి గవర్నమెంటు ఆసుపత్రిని చూచింది. అక్కడ జిల్లామెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. మాధవమీనన్ ఆమెకు స్వాగతమిచ్చి ఆసుపత్రి అంతటినీ వివరంగా చూపించారు.

తరువాత ఆమె తూర్పు గోదావరిజిల్లా రెడ్‌క్రాస్ సెంటర్‌కి వెళ్ళింది. సెంటర్ ఉపాధ్యక్షుడు శ్రీ రొక్క సీతారామయ్యగారు ఆమెకు స్వాగతమిచ్చారు. కార్యదర్శి శ్రీ పి. శ్రీరామంగారు ఆమెకు స్వాగతపత్రం సమర్పించారు. రెడ్‌క్రాస్ సెంటరు చేస్తున్నపనిని ఆయన వివరించారు.

ఆమె సమాధానం చెబుతూ రెడ్‌క్రాస్ సెంటర్ వారు చేస్తున్న పనిని ప్రశంసించింది. ఈ రాష్ట్రంలో రెడ్‌క్రాస్ విషయంలో లేడీ నై చేసిన కృషినికూడా ఆమె ప్రశంసించింది.

విమెన్ వెల్‌ఫేర్ సెంటర్‌వద్ద గవర్నర్ సతీమణి, కలెక్టర్ శ్రీ ఆర్. కోటేశ్వరరావుగారి సతీమణి, శ్రీమతి చాకో స్వాగతమిచ్చారు.

నిన్న సాయంత్రం భావనగర్ మహారాణి కాకినాడ లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌ను చూచింది.

మహారాణికి కలెక్టర్ సతీమణి క్లబ్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కె సి నరసింగరావుగారికి, క్లబ్ కార్యదర్శినులు శ్రీమతి కె. ఎస్. ఎన్. మూర్తిగారితోను శ్రీమతి ఎన్. దురానితోను పరిచయం చేసింది. శ్రీమతి కె ఎస్. ఎన్. మూర్తిగారు భావనగర్ మహారాణికి స్వాగతపత్రం సమర్పించారు.

మహారాణి సమాధానం చెబుతూ క్లబ్‌ను ప్రశంసించింది. ఇటువంటి క్లబ్‌ల ఆవశ్యకతను గురించి వివరించింది.

మిస్టర్ మాథ్యూ సతీమణి వందన సమర్పణ చేసింది.

శ్రీ కోటేశ్వరరావుగారి కుమార్తె, శ్రీ అప్పలాచారిగారి సతీమణి తమ గానంతో సభవారికి ఆనందం కలుగ జేశారు. అనంతరం భావనగర్ మహారాణితో కలిసి అందరూ ఒకగ్రూప్ ఫోటో తీయించుకున్నారు.

కార్మికుల శ్రేయస్సు

ట్రేడ్ యూనియన్‌ల కర్తవ్య వివరణ

అఖిలభారత సంఘసేవకుల సమావేశంలో చర్చలు

మద్రాసు, డిసెంబర్ 20—

ఇండియాలోని ట్రేడ్‌యూనియన్‌లు కార్మికుల శ్రేయస్సుకు ఇప్పటివరకు కృషి చేయలేదని, ఇకమీదటనైనా కార్మికశ్రేయోభివృద్ధికి ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలుకాక మరి కొన్నింటిని ప్రారంభించాలని మిస్టర్ జె. లీ (కలకత్తా జూట్ మిల్లు యజమానులసంఘం ప్రతినిధి) నేడిక్కడ అఖిలభారత సంఘసేవక సమావేశానికి చెందిన కార్మిక సంక్షేమ శాఖ సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు, సింహళంలో ఇండియా హైకమిషనర్ శ్రీ వి వి. గిరిగారు సభకు అధ్యక్షత వహించారు.

కార్మిక సంక్షేమంపై నేడు రెండవరోజుగా చర్చలు జరిగినవి. మిస్టర్ జె లీ, శ్రీ వి. సి చెట్టియార్ (చెన్నరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు). శ్రీ జాలేశ్వరప్రసాద్ ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలో శ్రీ వి. సి. చెట్టియార్ ప్రసంగిస్తూ ఇప్పటివరకు ట్రేడ్ యూనియన్‌లు తమ హక్కులకై పోరాటం సాగించడంవల్లకార్మిక సంక్షేమానికి తగినంతగా కృషిచేయలేకపోయిననవి. ఇప్పుడు పరిస్థితులుమారిపోవడంవల్లకార్మిక శ్రేయోభివృద్ధికి త్వరలో కృషి ప్రారంభంకాగలదని అన్నారు.

కార్మికులకు వసతి గృహ నిర్మాణం, ఆరోగ్యరక్షణ మున్నగు విషయాలపై తదనంతరం చర్చలు జరిగినవి.

గ్రామాలలో సంఘసేవ-గ్రామపునర్నిర్మాణం, ..., సంఘసేవ-ప్రభుత్వం ... విషయాలపై కూడా నేడు వేర్వేరు శాఖలలో చర్చలు జరిగినవి.

పరిశ్రమల వికేంద్రీకరణ

గ్రామాలలో సంఘసేవపై చర్చ సాగించిన సమావేశంలో గ్రామీణుల శ్రేయోభివృద్ధికి ... కర్తవ్యం గురించి కూడా పరిశీలన జరిగింది. శ్రీ జె. సి. కుమరప్ప సభకు అధ్యక్షత వహించారు.

... పరిశ్రమలను వికేంద్రీకరణం అత్యావశ్యకమని శ్రీ ఓ. మోహన ..., (రీవ్ యారల్ వెల్ఫేర్ అసోసియేషన్) ఒక నివేదికను సమర్పించారు.

... పరిశ్రమలకు అభివృద్ధి పరచడానికిగల ... శ్రీ జె. సి. కుమరప్ప ...

... రామచంద్రన్, శ్రీమతి పారి ..., సయ్యద్ ఖాజ మహబూబ్ ... చర్చలలో పాల్గొన్నారు.

శరణార్థుల సముద్ధరణ

శరణార్థుల పునరుద్ధరణశాఖ సమావేశం ... ఎస్. సి. జైన్ అధ్యక్షతను నేడు కూడా ...

శరణార్థులు సామాన్య ప్రజానీకంలో కలసి ... సంచరించడానికి అవలంబించదగ్గ ... గురించి డాక్టర్ పి. ఎమ్ లారెంటో ... టాటా ఇన్‌స్టిట్యూట్ (ప్రతినిధి) ఒక ... సమర్పించారు.

శరణార్థుల ఆర్థికాభివృద్ధి గురించి సర్దార్ ... సింగ్ (తూర్పు పంజాబ్ ప్రతినిధి) సమర్పించిన నివేదికను డాక్టర్ కె. నటరాజన్ సభకు చదివి వినిపించారు.

... సంఘశాభివృద్ధికి అవలంబించదగు కార్యక్రమాల ద్వారా, విజ్ఞానాభివృద్ధి ద్వారా శరణార్థులు సామాన్య ప్రజానీకంలో కలుపుకొనడం ... డాక్టర్ నటరాజన్, మిస్టర్ ఎ. కె. సింగ్ ... (ప్రతినిధులు) ఉపన్యసించారు.

... సంఘసేవ - ప్రభుత్వంనిధి అనే విషయంపై ప్రత్యేక సమావేశంలో నేడుకూడాచర్చలు జరిగినవి. డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

వ్యభిచారం నిర్మూలించడం కష్టమే అయినా చాలావరకు తగ్గించడం మాత్రం సాధ్యమని సభవారు భావించారు. వ్యభిచారానికి దారితీసే సాంఘికాచారాలను అవలంబించకుండా కఠినమైన శాసనం అమలు పరచాలని, వ్యభిచారాన్ని నిర్మూలించడానికి ఇండియా అంతటికీ ఒక శాసనం అమలు పరచాలని అనాథ శరణాలయాలు నెలకొల్పాలని ఇండియా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయబడినవి.

ప్రస్తుతం వున్నచట్టంవల్లకలుగుతున్న ప్రయోజనాలను పరిశీలించి అవసరమైతే మరికొన్ని సూచనలుచేయడానికి ఒకసంఘాన్ని నియమించాలని, వివాదాలు ఉత్పన్నమై వున్న కుటుంబాలకు ఉచితంగా తగు సలహాలుయిచ్చి కుటుంబాలు చీలిపోయే ప్రమాదం తొలగించే నిమిత్తం ఒక సంఘాన్ని నియమించాలని కూడా సూచించబడింది.

ఉత్తమ చిత్రాలకు బహుమతులు

మద్రాసు ప్రభుత్వం యోచన

మద్రాసు, డిసెంబర్ 21—

ప్రతిఏటా ఉత్తమ చలనచిత్రాలకు (చెన్నరాష్ట్రంలో నిర్మించబడేవాటికి) బహుమతులు యివ్వాలని ప్రభుత్వం తలపోస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్ నిన్న సెక్రెటేరియట్‌లో జరిగిన మద్రాస్ ఫిలిం సెన్సార్ బోర్డు సమావేశంలో వెల్లడించారు.

ఫిలిం సెన్సారుపై, ప్రదర్శనకాలంపై నిర్బంధాలను జనవరి ఒకటవ తేదీనుంచి కాక, నెల లేక రెండు నెలల అనంతరం అమలు పరచవలసిందిగా ఈ సమావేశంలో కొందరు అభ్యర్థించినారట. ప్రభుత్వం ఈ విషయమై ఆలోచన జరపగలదని మంత్రి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రదర్శనకాలంపై నిర్బంధాలు

ఏ సినిమా ప్రదర్శనైనా మూడు గంటలకు మించి వుండరాదని లోగడ జారీచేసిన ఉత్తరువు ఇప్పటివరకు తీయబడిన చిత్రాలకు వర్తించకుండా చేయవలసిందని రాయబారాలు వచ్చేపక్షంలో ప్రభుత్వం ఆ విషయమై సానుభూతితో పరిశీలించ గలదని యిప్పుడు విచారించగా తెలియవచ్చింది.

"జుగ్ను"పై నిషేధం

మద్రాసు, డిసెంబర్ 20—

షౌకత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి హిందూస్థానీ చిత్రం "జుగ్ను" చెన్నరాష్ట్రంలో ఎక్కడా ప్రదర్శింపరాదని ప్రభుత్వం నిషేధపు ఉత్తరువులు జారీచేసింది.

ఈ చిత్రం ఇదివరకే చెన్నపురిలో పదివారాల పాటు ప్రదర్శింపబడింది. బొంబాయిలో దాదాపు 28 వారాలు ప్రదర్శింపబడిన పిమ్మట రాష్ట్ర ప్రభుత్వం దానిని నిషేధించింది.

అభ్యంతరకరమైన ఘట్టాలు కొన్ని వున్న కారణంచేత మద్రాసు ప్రభుత్వం పై చర్యను తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

సకల భారతీయులను ఆకర్షించే చిత్రాలు

శ్రీ పుల్లారెడ్డిగారి సూచన

మద్రాసు, డిసెంబర్ 20—

ప్రజలకు సదభిప్రాయాలను కలిగించడానికి చలనచిత్రాలు ఉత్తమ సాధనాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యిప్పుడిప్పుడే గ్రహిస్తున్నవని శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు (మద్రాసు ప్రభుత్వం హోం సెక్రటరీ) నిన్న సాగర్‌టాకీస్‌లో సినీ టెక్నిషియన్‌లసంఘం ఆధ్వర్యాన జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు.

సినిమా పరిశ్రమకు ప్రభుత్వం ఏవిధమైన సహాయంచేసేదీ తేల్చి చెప్పడానికి కొంతకాలం పట్టవచ్చునని అన్నారు.

విదేశాలలోకూడా ప్రదర్శింపబడగల చిత్రాలను ఇండియాలో నిర్మించాలని వుద్ఘాటించారు. సకల భారతీయులను ఆకర్షించే చిత్రాలను తీయవలసిందిగా దక్షిణభారత నిర్మాతలకు సూచించారు.

జయపూర్ కాంగ్రెస్ మహాసభ

జయప్రదంగా జరిగిందని శ్రీ కామరాజ్ అభిభాషణ

మద్రాసు, డిసెంబర్ 21—

జయపూర్ కాంగ్రెస్ మహాసభ పూర్తిగా జయప్రదమయిందనీ డెలిగేట్లు అందరు జయపూర్‌లో ఆనందంగా గడిపారనీ తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ నాడార్ నిన్నసాయంత్రం ఉద్ఘాటించారు. మైసూరు ప్రభుత్వానికి చెందిన స్పెషల్ డకోటా విమానంలో ఆయన నిన్నసాయంత్రమే జయపూర్‌నుంచి చెన్నపురి చేరుకొన్నారు: రాజపుటానా కిది శీతకాలం కావడంవల్ల, జయపూర్‌లో చాలా చలిగావున్నదనీ, కాని, మహాసభ నిమిత్తం చెయ్యబడిన యేర్పాట్లు చాలా సంతృప్తికరంగా వున్నవనీ ఆయన తెలిపారు.

మంత్రులు, శాసన సభ్యుల ప్రవర్తనకు సంబంధించిన తీర్మానంపై పండిట్ నెహ్రూ సూచన ప్రకారం విషయ నిర్ణయ సభలో రెండవ తూరి చర్చ జరగడంతప్ప, జయపూర్ కాంగ్రెస్‌లో విస్తుకొల్పే సంఘటన లేమీ జరగలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

దక్షిణ భారతంనుంచి వెళ్లిన డెలిగేట్లు నిన్ననే జయపూర్‌నుంచి ఒక స్పెషల్ ట్రెయిన్‌లో బయలుదేరారనీ, నేడు మరొక స్పెషల్ ట్రెయిన్ కూడా బయలుదేర గలదని ఆయన అన్నారు.

పట్టాభిగారి చాకచక్యం

మద్రాసు ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారుకూడా నిన్న సాయంత్రమే జయపూర్‌నుంచి చెన్నపురికి తిరిగి వచ్చారు. "ఆంధ్రప్రభ" విలేఖరితో ఆయన ప్రసంగిస్తూ, మహాసభ ఘన విజయం సాధించిందనీ, స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట రాష్ట్రపతి పీఠాన్ని అధిష్ఠించిన మొట్టమొదటి ఆంధ్రుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు చాకచక్యంతో, సామర్థ్యంతో, ప్రశంసనీయంగా కార్యక్రమాన్ని నిర్వహించారని పేర్కొన్నారు.

"కాంగ్రెస్ దృక్పథం మారాలి"

జయపూర్ కాంగ్రెస్ మహాసభపై "టైమ్స్ ఆఫ్ ఇండియా" వ్యాఖ్య

బొంబాయి, డిసెంబర్ 20—

జయపూర్ కాంగ్రెస్ మహాసభపై "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక వ్యాఖ్యానిస్తూ, కాంగ్రెస్ సంస్థ ఇకముందు తన దృక్పథాన్ని మార్చుకోవాలని హెచ్చరించింది. "స్వాతంత్ర్య సాధనకై కృషి చేసినప్పుడు చూరగొన్న ప్రజా విశ్వాసాన్ని, పునర్నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నమై వున్నప్పుడుకూడా కాంగ్రెస్ పార్టీ చూరగొనగలదా?" అని ప్రశ్నిస్తూ ఈ పత్రిక ఇంకా ఇలా వ్యాఖ్యానించింది;

"జయపూర్ కాంగ్రెస్ మహాసభకు సంబంధించిన ముఖ్యాంశాలను పరిశీలిస్తే, ఏ విషయంలో కాంగ్రెస్‌ను శంకించినాసరే, దేశద్రోహం వంటి ఘోరనేరానికి పాల్పడినట్టే కాగలదు. కాబోలని తోస్తున్నది. ఇటువంటిపార్టీకి క్షేమకరం కాదు; ఈ నాయకులకు అసలే తగదు. అందరినీ సంతృప్తిపరచేటట్టు వ్యవహరించి, తన బలసంపదను నిలుపుకోవాలని కాంగ్రెస్ నేడు తలపోస్తున్నది. కాని, ఈ విధానంవల్ల ఎవరికీ కూడా తృప్తికలుగదు; చివరకు కాంగ్రెస్, ప్రజలు కూడా ఈ విధానంవల్ల నష్టపోవలసి వస్తుంది.

జానపద నృత్యాలు

కాంగ్రెస్ మహాసభలో ప్రదర్శన

గాంధినగర్, డిసెంబర్ 21—

ఇండియాలో వివిధరాష్ట్రాలకు చెందినఅస్సాం, బెంగాల్, బీహార్, రాజపుటానా, తమిళనాడ్, ఆంధ్రజిల్లా, సంతాలీ, కర్ణాటక మున్నగు 16 జానపద నృత్యాలు నిన్నసాయంకాలం విషయ నిర్ణయ సభామంటపంలో ప్రదర్శించబడ్డవి.

ఈ నృత్యాలు సర్వోదయప్రదర్శన సందర్భంలో గ్రామీణ సంస్కృతి కార్యక్రమంలో భాగంగా శ్రీ ఆర్యనాయగంసతి శ్రీమతి ఆశాదేవిచే ఏర్పాటు చేయబడ్డవి. గ్రామీణ సంస్కృతిలో నృత్యాలుకూడా ఒకభాగమని, ప్రస్తుతం మనం స్వతంత్ర భారతంలో నివసిస్తున్నాము గనుక, ప్రాచీనగ్రామీణ సంస్కృతిని అభివృద్ధి పరచాలని ఆమె అన్నది.

ఎ. ఐ. సి. సి. సభ్యులలో పలువురు ఈ నృత్యాలను చూచి ఆనందించారు.

విరుబ్రోలు, డిసెంబర్ 18—

గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ బి. కల్యాణరావుగారు నేటిఉదయం హోంగార్డు దళాలను పరీక్షించి సైనికవందనం స్వీకరించారు. హోంగార్డులను దానికి శిక్షణయిస్తున్న మాజీ మిలిటరీ జమేదార్ మిస్టర్ జి. జోసఫ్‌ను ఆయన అభినందించారు.

విజయవాడ ఫ్లయింగ్ క్లబ్

త్వరలో ప్రారంభించడానికి ఆలోచనలు

ఆంధ్రనాయకులతో జనవరి ఆఖరు వారంలో సమావేశం

విజయవాడ, డిసెంబర్ 21—

విజయవాడ విమానాశ్రయంనుంచి ప్యాసింజరు సర్వీసు 1949 నుంచి ప్రారంభిస్తారు. హైదరాబాదులో పోలీసుచర్యలు అమలుజరిపిన సందర్భంలో ఇక్కడ"ఆపరేషనల్ ఎయిరోడ్రోం"కు కావలసిన అధునిక యంత్రాలన్నీ ఏర్పాటుచేయడం జరిగింది. ఆంధ్రదేశానికి మధ్యగా వుండటంవలన "ఫ్లయింగ్ క్లబ్" ఏర్పాటుచేయడానికి చాలాచక్కని అవకాశాలు వున్నవి.

మద్రాసు ఫ్లయింగ్ క్లబ్‌వలెనే విజయవాడ ఫ్లయింగ్ క్లబ్ నిర్మాణానికిగాను కొన్ని సూచనలు ఇండియా ప్రభుత్వానికి అందజేయబడినది.

విజయవాడ విమానాశ్రయం ఆఫీసరు లెప్టినెంట్ బాలసుబ్రహ్మణ్యంఅధ్యక్షతకింద మొన్నను విజయవాడ విమానాశ్రయంలో ఇష్టాగోష్టి సంప్రతింపులు జరిగినవి: విజయవాడ ఫ్లయింగ్ క్లబ్ పోషకులుగా వుండవలసిందని మద్రాసు గవర్నరును కోరడానికి, క్లబ్బుకు కావలసిన సహాయం చేయవలసిందిగా ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి ఈ సమావేశంలో నిర్ణయాలు జరిగినవి.

మద్రాసు ఢిల్లీలమధ్య ప్రయాణం చేసేవిమానాల సర్వీసుకు హైదరాబాదులో బదులు విజయవాడ-బొంబాయి విమానాల సర్వీసును ప్రారంభించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని కోరాలనికూడా తీర్మానించుకొన్నారు.

అంబ్యులెన్సు ఆఫీసరు శ్రీ డి. ఎస్. రాజారావు సోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ ప్రముఖ ఆంధ్రనాయకులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, ఆచార్య రంగా, శ్రీ ప్రకాశం ప్రభృతులతో జనవరి ఆఖరువారంలో ఒక సమావేశం ఏర్పాటుచేసి ఫ్లయింగ్‌క్లబ్ ఏర్పాటుకు సంబంధించిన అనేక విషయాలను చర్చింపనున్నట్టు తెలియజేశారు.

ఆంధ్రదేశానికి విజయవాడలో ఫ్లయింగ్ క్లబ్ వుండవలసిన అవసరాన్ని గురించి ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం సహాయంతో విరివిగా ప్రచారం చేయాలనికూడా నిర్ణయించుకొన్నామని శ్రీ రాజారావుగారు తెలియజేశారు.

కాలేజీ విద్యావిధానం సంస్కరణ

పరిశీలక సంఘంచే కార్యక్రమం ప్రారంభం

మద్రాస్, డిసెంబర్ 20—

కాలేజీ విద్యావిధానం సంస్కరించడానికి తగు సూచనలుచేసే నిమిత్తం నియమించబడిన సంఘం వారు ప్రముఖ విద్యావేత్తల అభిప్రాయాలను సేకరించడం నేడు ప్రారంభించారు.

ఉదయం క్వీన్ మేరీస్ కాలేజీ, ప్రెసిడెన్సీ కాలేజీ సందర్శించారు మధ్యాహ్నం కాలేజీ విద్యావిధానాన్ని సంస్కరించడం గురించి డాక్టర్ భాస్కరన్, డాక్టర్ డే, డాక్టర్ బాలకృష్ణన్ ప్రభృతుల అభిప్రాయాలను సేకరించారు, ప్రెసిడెన్సీ కాలేజీ ప్రిన్సిపాల్ అబ్దుల్ హక్ కూడా తన అభిప్రాయాన్ని తెలియపరిచారు.

ఈ సంఘంవారు 26 సెక్షన్‌లుగా ఒక ప్రశ్నావళిని తయారు చేశారు. ఈ ప్రశ్నావళి ప్రకారం ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి ప్రతి విశ్వవిద్యాలయం గురించి నివేదికను సమర్పిస్తారు ఉన్నత విద్యావిధానం సంస్కరణ గురించి కూడా తగు సిఫారసులు చేస్తారు.

శ్రీ రామస్వామినాయకర్ అరెస్టు, విడుదల

కుంభకోణం, డిసెంబర్ 20—

ద్రవిడ కజగం నాయకుడు, శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్, మరి ముగ్గురు అనుచరులను పోలీసులు నేటి ఉదయం ఇక్కడ అరెస్టు చేశారు. హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంలో మీటింగ్ జరపరాదనే పోలీసుల ఉత్తరువులను వ్యతిరేకించడానికి వారు ప్రయత్నించారట.

కుంభకోణంనుంచి వీరిని చిరుచునాపల్లి తీసుకొనివచ్చి తంజావూరు సబ్-జైలులో వుంచారు. నేటి సాయంకాలమే విడుదల చేశారు.

మద్రాసు గృహనిర్మాణ సంస్థ

కంపెనీలపన్ను మినహాయింపుకు కార్పొరేషన్ నిరాకరణ

మద్రాసు, డిసెంబరు 20—

మద్రాసు గృహనిర్మాణ సంఘానికి కంపెనీలపన్ను చెల్లించ నవసరంలేకుండా చేయాలని కోరుతూ సహకారసంఘాల రిజిస్ట్రార్ విజ్ఞప్తి చేయగా, అందుకు మద్రాసు కార్పొరేషన్ ఆర్థిక సంఘంవారు నిరాకరించారు. ఈ కంపెనీ లాభాలు ఆర్జించే సంస్థకాదు గనుకను, దానిపై పన్ను విధిస్తే, దాని అభివృద్ధికి అంతరాయం ఏర్పడుతుందని రిజిస్ట్రార్ సూచించారు. కాని, కార్పొరేషన్ కమిషనర్ జవాబిస్తూ ఆ సంస్థ నిబంధనలనుబట్టి అది నిశ్చయంగా లాభాలు ఆర్జించే సంస్థ అని స్పష్టంగా కనిపిస్తున్నదిగనుక, దానికి కంపెనీలపన్నును మినహాయించ నవసరం లేదన్నారు.

భాషా ప్రయుక్త రాష్ట్ర సమితి ఆంధ్రశాఖ కార్యవర్గ సమావేశం ఈ నెల 26 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బందరు, కొత్తపేటలోని "ఆంధ్రకేసరి" పత్రిక కార్యాలయంలో జరుగుతుంది.

చెన్నపురిలో 36 మంది ఆర్.ఎస్.ఎస్. సభ్యులకు శిక్షలు

మద్రాస్, డిసెంబర్ 20—

చెన్నపురిలో ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం సందర్భంలో డిసెంబర్ 16 వ తేదీ అగాయతు 18 వ తేదీ వరకు ప్రదర్శనలు జరిపిన నేరానికి అరెస్టు చేయబడిన 36 మందిని ఎగ్మూరులోని చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు విచారణచేసి, వారిలో 35 మందికి మూడు నెలలు కఠినశిక్ష విధించారు. డిసెంబర్ 18 వ తేదీని రౌండ్ తానావద్ద కరపత్రాలు పంచిన నేరానికి వి. నటరాజన్‌కు నాలుగు నెలలు కఠినశిక్ష విధించారు.

అరెస్టు చేయబడినవారు కొమ్మండుగురు నేరం చేసినందుకు పశ్చాత్తాపపడి, మళ్ళీఎప్పుడూ అట్టి నేరం చేయడంలేదని హామీయగా, మేజిస్ట్రేటు వారిని హెచ్చరించి విడుదల చేశారు.

ఎ. పి. రాజగోపాలన్ (ప్రెసిడెన్సీ కాలేజీ విద్యార్థి) నేరం చేసినందుకు తన పశ్చాత్తాపాన్ని పోలీసు కమిషనర్‌కు తెలియజేసినందున, అతనిపై కేసును కోర్టువారి అనుమతిపై పోలీసులు ఉపసంహరించు కున్నారు.

సోమవారం సాయంకాలం తాతాతేని ఎదుట ప్రదర్శనం జరిపిన సందర్భంలో ఆర్. ఎస్. ఎస్. సానుభూతిపరులు 34 మంది అరెస్టు చేయబడినారు, వారిని ప్రశ్నించినమీదట నగరం పరిహద్దుల వెలుపలికి తీసుకువెళ్ళి, వారిని అక్కడ విడుదలచేశారు. వారిలో అయిదుగురు స్వల్పంగా గాయపడినందున వారిని జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

చెన్నపురిలో ఆర్. ఎస్. ఎస్. సానుభూతిపరుల ప్రదర్శన

12 మంది అరెస్టు

మద్రాసు, డిసెంబర్ 18—

నేటి సాయంకాలం రౌండ్‌తానావద్ద (మౌంట్ రోడ్డు) ప్రదర్శన జరపడానికి ప్రయత్నించిన 12 మంది ఆర్. ఎస్. ఎస్. సానుభూతి పరులను పోలీసులు అరెస్టు చేశారు.

తదనంతరం వారిని నగరం అవతల తీసుకొనిపోయి విడుదల చేశారు.

పోస్టు ఆఫీసు గుమాస్తా అరెస్టు

మద్రాసు, డిసెంబర్ 21—

చెన్నపురి జనరల్ పోస్టు ఆఫీసులో మనియార్డర్ల శాఖలో పనిచేస్తున్న గుమాస్తా శ్రీ టి. తణికాచలంను పోలీసులు నిన్న సాయంకాలం అరెస్టుచేశారు.

ఆయన పెరంబూర్‌లో ఆర్.ఎస్.ఎస్.కరపత్రాలను ముద్రిస్తున్న నన్నారి ముద్రశాల మేనేజింగ్ డైరెక్టరట. నిన్నటి దినం ఆయన ఎస్ప్లనేడ్‌వద్ద ప్రదర్శనలు జరుపుతున్న ఆర్. ఎస్. ఎస్. సభ్యులకు నిబంధనలు తెలియజేస్తుండగా పోలీసులు చూశారట.

విజయవాడలో 13 మంది అరెస్టు

విజయవాడ, డిసెంబర్ 21—

విజయవాడలో గాంధినగర్‌లో నిన్నసాయంకాలం 13 మంది ఆర్. ఎస్. ఎస్. ప్రదర్శకులు నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సత్యాగ్రహం జరపడానికి యత్నించగా, వారిని చెదరగొట్టడానికై పోలీసులు లాఠీఛార్జిచేసి వారిలో 13 మందిని అరెస్టుచేశారు.

ఆర్. యస్. యస్. సభ్యుల రాజీనామా

నందిగామ, డిసెంబర్ 19—

నందిగామ వాస్తవ్యులు శ్రీయుతులు సుంకర వెంకటరమణారావు, చెరుకూరు పిచ్చయ్య, యడవల్లి రామనరసింహంగార్లు, తాము ఆర్. యస్. యస్. తో సంబంధం వదలుకుంటున్నట్లు పోలీసువారికి తెలియజేశారు.

నిడుబ్రోలు, డిసెంబర్ 18—

ఇటీవల అరెస్టుచెయ్యబడ్డ ఆర్. యస్. యస్. సభ్యులను స్థానిక స్కూలు ఉపాధ్యాయుడు శ్రీ రంగావఝ్ఝుల శేషగిరిరావుగారి వద్దనుంచి లిఖిత పూర్వకంగా జరాయితీసుకుని సబ్‌మేజిస్ట్రేటు నిన్న విడుదల చేశారు.

మద్రాసు, డిసెంబర్ 20—

జనవరినెలలో శ్రీ తుమ్మల సీతారామ చౌదరి గారికి సన్మానం జరుగనున్న సందర్భంలో శ్రీ గోగినేని వెంకట సుబ్బయ్యనాయుడుగారు ఆయనకు కనకాభిషేకం చెయ్యడానికి అంగీకరించి 1,500 రూపాయలు విరాళ మిచ్చారు

విశేషాలు

మదరాసు రేటు

మద్రాసు, డిసెంబర్ 21—

అమ్మకం వస్తు	రు. అ. పై.
వడలం విల్లువరు	74- 4.0
పొట్లా బంగారం	118- 8.0
మూసా బంగారం	111- 8.0
వెండి పంచసలాలు	180- 0.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గిర్జలు

(581 పౌనులు) మెరిక్ వరకు కొత్తది బజారు ధర	147.8.0	147. 4.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	820.0.0	822. 8.0

కొబ్బరినూనె

(90 పౌన్లు) గంటక్కు 1 8	84.4.0	84.12.0

పంచదార

(2 బంగారు)" కాన్‌పూర్"	98.0.0	100.0.0

న్యూయార్క్ - ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 20—

నేటి ఓపెనింగు	32.05
నేటి క్లోజింగు	32.10

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ సప్తమి బుధవారం డిసెంబర్ 22-వ తేదీ

సప్తమి రాత్రి 12-16 గంటలవరకు
పుబ్బ నక్షత్రం పగలు 8.48 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 10.36 నుంచి 12.8 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[గురువారం, డిసెంబర్ 23]

విజయవాడ

357-1 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు సుప్రభాతం (రికార్డులు); 7.10 తెలుగులో వార్తలు, 7.20 నాటకం పాటలు: ఎస్. పి. లక్ష్మణస్వామి, 8-30 వీణ; గాత్రపాట: మేడూరి నరసింహారావు, 8-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 గాత్రపాట: పి. కల్లప్ప, 8.60 ముగింపు.

సాయంత్రం 5-30 గాత్రపాట: పి. కల్లప్ప, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 నాటకం పాటలు: ఎస్. పి. లక్ష్మణస్వామి. 6-30 గ్రామస్థుల కార్యక్రమం, (మద్రాస్‌నుండి రిలే). 7-15 తెలుగులో వార్తలు, 7-30 గీతావళి (రికార్డులు). 7.45 "రాష్ట్ర పరిపాలన విషయాలు తెలుగులో ప్రసంగం, (మద్రాసునుండి రిలే), 8 గంటలకు "... సేవ" తెలుగు నాటిక, 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా. 8.30 కల్యాణి, 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 కవి, కావ్యము, 9.80 వీణ: మేడూరి నరసింహారావు, 10.0 గంటలకు ముగింపు.


మద్రాసు

211 మీటర్లలో: ఉదయం 7.0 గంటలకు స్వాగతం. 7-10 చూడామణి, (రికార్డులు); 7.80 గాత్రపాట: మధుర హరిహరఅయ్యర్, 8.15 సినిమా పాటలు: (రికార్డులు), 8-30 ఫిడేలు: టి. ఆర్. రత్నవేలు మొదలియార్, మధ్యాహ్నం 1.0 గంటలకు మహిళామండలి. కార్యక్రమం. 1.40 సినిమాపాటలు, 2.5 దిల్‌రూబా, (విలుకు విద్వాంసులు). 2.15 మైనార్టీలు విద్యార్థుల కార్యక్రమం. 2.45 (రికార్డులు). 4.30 (రికార్డులు). సాయంత్రం 5.30 వేణుగానం: టి. విశ్వనాథన్, 6.20 గాత్రపాట: పి. లీల. 7.20 (రికార్డులు): 7.45 రాష్ట్ర పరిపాలన విషయాలు తెలుగులో ప్రసంగం, 8.15 రాగం, తానం, పల్లవి-ఫిడేలు: ద్వారం వెంకటస్వామినాయుడు, 9.40 గాత్రపాట:అనూమ సూర్యనారాయణ.

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు, 7.20 పి. ఎస్. రాజఅయ్యంగార్ (రికార్డులు).

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో: సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం. 7.15 తెలుగులో వార్తలు, 7.30 సినిమా పాటలు, రికార్డులు, 9.30 రికార్డులు, 10 గంటలకు సినిమా రికార్డులు.






జయపూర్ కాంగ్రెస్ మహాసభ చిత్రావళి




గాంధినగర్ స్టేషన్‌లో దిగిన వెంటనే మహిళా వలంటీర్ల సైనికవందనాన్ని అందుకుంటున్న డాక్టర్ పట్టాభి



గాంధినగర్‌లో కాంగ్రెసు మహాసభకువచ్చిన లక్షలాది ప్రజలలో కొందరు




నూతన రాష్ట్రపతి ఊరేగింపులో ముందు నడుస్తున్న కాంగ్రెస్ సేవాదళ వాలంటీర్లు



డిశెంబర్ 15 వ తేదీ రజతరథంపై నూతన రాష్ట్రపతి ఊరేగించబడినప్పటి దృశ్యం




మహాసభవేదికపై శ్రీమతి సరోజినీదేవి, సర్దార్ పటేల్ ప్రభృతులతో పండిట్ నెహ్రూ



జయపూర్‌లోని హవా (గాలి) మహల్




శుక్రవారం నాటి విషయనిర్ణయసభ వేదికపై మౌలానా ఆజాద్, కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా, పండిట్ నెహ్రూ



గురువారంనాడు రాష్ట్రపతి పట్టాభి పతాకోత్సవం జరిపిన పిమ్మట ఎగురుతున్న జాతీయపతాక



గాంధినగర్‌లో సర్వోదయప్రదర్శనం సింహద్వారం



శ్రీ శంకరరావుదేవ్‌తో కలిసి ముచ్చటిస్తూ సర్వోదయప్రదర్శనంలో నూలు వడుకుతున్న శ్రీ వినోబా భావే

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Com- pound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 303
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
23-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

చైనా పునర్నిర్మాణం

యునైటెడ్ స్టేట్సు తోడ్పాటు విరమణ

వాషింగ్టన్, డిసెంబర్ 21—

చైనాలోని పరిస్థితిపై తాను సాగించిన పరిశీలన ఫలితంగా, అమెరికా తలపెట్టిన పదుకోట్ల డాలర్ల తోడ్పాటు కార్యక్రమం నిలిపివేయబడినదని అమెరికా ఆర్థిక సహకార వ్యవహర్త పాల్ హాఫ్‌మన్ నేడు ప్రకటించాడు.

హాంగ్‌కాంగ్ దగ్గ విమాన ప్రమాదం

31 మంది మృతి

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 21

హాంగ్‌కాంగ్ ఉత్తరంగా 40 మైళ్ళ దూరంలో ఒక దీవిదగ్గర ఒక పెద్ద చైనా విమానం నేడు కూలిపోయింది. ఇప్పటికి 8 మృతకళేబరాలు కనిపించినవి.

ఈ విమానం చైనా నేషనల్ ఏవియేషన్ కార్పొరేషన్‌వారికి చెందినది. షాంగ్‌హైనుంచి కలకత్తాకు పోతున్న మూడు విమానాలలో ఇది ఒకటి.

ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలియకపోయినప్పటికీ, కంపెనీ ఉపాధ్యక్షుడు మాజీ అమెరికా ప్రెసిడెంట్ థియోడోర్ రూజ్‌వెల్ట్ కుమారుడు క్వెంటిన్ రూజ్‌వెల్ట్ ఇందులో వున్నాడట.

జోగ్జకర్త తిరిగి తమ వశమైనట్లు రిపబ్లికనుల ప్రకటన

తూర్పు, పశ్చిమ జావాలలో మహోధృతంగా సాయుధ విప్లవ ప్రజ్వలన

భద్రతాసంఘం అత్యవసర సమావేశం

ఇండొనీసియాలో యుద్ధవిరమణకై అమెరికా ప్రతిపాదన

పారిస్, డిసెంబర్ 22—

[illegible]

డచ్‌వారి రహదార్లను ఛేదిస్తూ, రెండు నగరాలలో తీవ్ర ప్రతిఘటన

లండన్, డిసెంబర్ 21—

ఇండొనీసియన్ రిపబ్లికన్ రాజధానీనగరం జోగ్జకర్తాను రిపబ్లికన్‌లు డచ్ సేనలను తరిమివేసి తిరిగి స్వాధీనం చేసుకొన్నారని నేడు పారిస్‌లోని రిపబ్లికన్ ప్రతినిధి ప్రకటించాడు. జావాలో డచ్‌వారు తిరిగి యుద్ధం ప్రారంభించిన వెంటనే డచ్ పేరాషూట్‌దళాలు గత ఆదివారంనాడు ఈ నగరాన్ని ఆక్రమించుకొన్నవి.

తమ రిపబ్లికన్ రేడియో ఈ వార్తను ప్రకటించిందని తెలుపుతూ, తూర్పు జావాలోను, పశ్చిమ జావాలోను డచ్ వారికి వ్యతిరేకంగా విప్లవం విజృంభించిందని కూడా ఈ ప్రతినిధి విశదం చేశాడు.

పశ్చిమ జావాలో బటేవియాకు 80 మైళ్లలో వున్న బాండుంగ్‌ను, తూర్పు జావాలో మలాంగ్‌ను, స్లెలింగోరేవు ప్రాంతాన్ని రిపబ్లికన్‌లు ప్రధాన ప్రతిఘటన కేంద్రాలుగా చేసుకొన్నారు.

పారిస్‌లోని ఇండొనీసియన్ ప్రతినిధివర్గ సభ్యుడు మిస్టర్ సోజాత్మొకో ఒక విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, "డచ్ సైనికదళాలను పారద్రోలి తాము తిరిగి స్వాధీనం చేసుకొన్న రిపబ్లికన్ రాజధాని జోగ్జకర్తాను రిపబ్లికన్ సైనికదళాలు ...

[illegible]

డచ్ మోటారు దళాలు మధ్యజావాలోని రిపబ్లికన్ ప్రధాన నగరాలలో రెండవదైన సురాకర్తాను ఆక్రమించుకొని, రిపబ్లికన్ రాజధానిలో వున్న డచ్ పేరాషూట్ దళాలను కలుసుకొన్నవని కొన్ని ధ్రువపడని వార్తలనుబట్టి తెలుస్తున్నది.

మిత్రరాజ్యసమితి త్రైరాజ్యసంఘం ప్రధాన కార్యాలయంవున్న కలియురాంగ్‌నుకూడా డచ్ సైనికదళాలు ఆక్రమించుకొన్నవని బటేవియా నుంచి వచ్చిన ఒక రాయిటర్ వార్త తెలుపుతున్నది. కలియురాంగ్ జోగ్జకర్తాకు సమీపంలో వున్నది.

[illegible]

డచ్‌వారిచే సురకర్తా, కలియురాంగ్‌ల ఆక్రమణ

[illegible]

(మిగతా 2 వ పేజీకో)

మార్షల్ స్టాలిన్

అతి నిరాడంబరంగా 69 వ జన్మదినోత్సవం

మాస్కో, డిసెంబర్ 21—

మార్షల్ స్టాలిన్ నేడు క్రెమ్లిన్‌లో నిరాడంబరంగా తన 69 వ జన్మదినోత్సవం జరుపుకున్నాడు.

మార్షల్ స్టాలిన్ జన్మదినోత్సవం సందర్భంగా అభినందన సందేశాలు పంపిన ప్రథములలో యుగోస్లావియా ప్రధాని మార్షల్ టిటో వొకడు. టిటో కోమిన్‌ఫారంనుంచి తొలగింపబడ్డవాడు.

రష్యనులు సాధారణంగా ఉత్సవాలలో, పండుగ దినాలలో చేసినట్లుగా, స్టాలిన్ జన్మదినోత్సవం సందర్భంగా తమ గౌరవసూచనకు శతఘ్నుల కాల్పులనుగాని, బాణసంచా కాల్పులనుగాని చెయ్యలేదు.

మార్షల్ స్టాలిన్ చెకోస్లోవక్ ప్రతినిధివర్గం వారికి పదిహేనురోజులక్రిందట క్రెమ్లిన్‌లో విందు యిచ్చినప్పుడు మాత్రమే రష్యన్ పత్రికలలో ఇంతకుముందుసారి ఆయనగురించి ప్రస్తావన జరిగింది.

మృతజీవి

ఇటలీలో విచిత్ర సంఘటన

పెస్కారా, డిసెంబర్ 21—

సిజార్ వి. పిలోటిమో (ఇటలీ దేశస్థుడు, వయస్సు 49 సంవత్సరాలు) మరణించిన 48 గంటల అనంతరం లేచి కూర్చుని, తన సమాధి సన్నాహాలను చూచి విభ్రాంతి పోయాడు. అతని అంత్యక్రియలను జరపడానికి వచ్చినవారు కొందరు బిత్తర్లి పారిపోయారట.

ఒక విర్జన ప్రదేశంలో తప్పిపడివుండగా బంధువులు అతని భౌతిక శరీరాన్ని ఇంటికి చేర్చారట.

తాను తన్మోర్యావంగుండా స్వర్గసీమకు వెడుతున్నట్లు, ఇంతలో ఒక అజ్ఞాత వ్యక్తి అడ్డువచ్చి, తనను వెనుకకు మరలిపొమ్మన్నట్లు కలవచ్చినట్లు అతడు తెలిపినాడు.

పశ్చిమ బెర్లిన్: పాశ్చాత్యరాజ్యత్రయ సంయుక్త ప్రభుత్వం

సోవియెట్ పక్షంకూడా చేరడానికి అంగీకరిస్తే సావకాశం కలదని ఫ్రెంచి సైన్యాధ్యక్షుని వివరణ

బెర్లిన్, డిసెంబర్ 20—

బెర్లిన్‌లోని తమ మండలాల పరిపాలనా నిర్వహణకై బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు నేడు లాంఛనంగా త్రైరాజ్య సైనికప్రభుత్వాన్ని నెలకొల్పాయి.

[illegible]

"జర్మనీని తిరిగి సైనికంగా శక్తివంతం చెయ్యడం కల్ల"

[illegible]

విమానాలద్వారా సప్లయిలు

[illegible]

ఐర్లెండు రిపబ్లిక్ బిల్లు

ప్రెసిడెంట్ ఓకెల్లీ సంతకం

లండన్, డిసెంబర్ 21—

[illegible]

ఇండొనీసియాకు సహాయం:

ఆసియామహాసభ జరపండని నెహ్రూకు బర్మాప్రధాని సూచన

రంగూన్, డిసెంబర్ 21—

"దుష్ట ఇంపీరియలిస్టు శక్తులకు వ్యతిరేకంగా వీరోచితమైన ధర్మయుద్ధాన్ని కొనసాగిస్తున్న" ఇండొనీసియాకు చెయ్యదగు సహాయాన్ని గురించి యోచించడానికై ఆసియారాజ్యాల సమావేశాన్ని జరిపించవలసిందని బర్మీస్ ప్రధాని థాకిన్ నూ పండిట్ నెహ్రూను కోరుతూ ఒక తంతివార్త పంపాడు. అట్టి సమావేశం ఏలాటి చర్యలను నిర్ణయించినా, వాటిని అమలు జరపడంలో తన బాధ్యతను బర్మా పూర్తిగా నిర్వహించగలదని ఆయన పేర్కొన్నాడు. డచ్‌వారి దౌష్ట్యంపట్ల ఆయన పట్టరానికోపం తెలిపాడు కూడా.

"తక్షణమే యుద్ధ విరమణను కోరండి": భద్రతాసంఘానికి ఆరబ్ లీగ్ హెచ్చరిక

కెయిరో, డిసెంబర్ 21—

ఇండొనీసియాలో డచ్‌వారు వెంటనే ముట్టడులను నిల్పివెయ్యవలసిందని ఉత్తరువు వెయ్యాలంటూ అరబ్ లీగ్‌వారు మిత్రరాజ్యసమితి భద్రతాసంఘాన్ని కోరినట్లు కెయిరో వార్త తెల్పుతున్నది.

భద్రతాసంఘం అధ్యక్షునికి అరబ్ లీగ్ కార్యదర్శి అజ్జం పాషా పంపిన తంతిలో ఇంకా ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు:

[illegible]

"ఇట్టి పరిస్థితిని, తన్మూలంగా దాగిల పరిణామాన్ని అరబ్‌లీగ్ సహించజాలదు."

"అమెరికా ఎన్నడూ ఇంపీరియలిస్టు దేశం కాదు. మిత్రరాజ్యసమితి నిర్మాణానికి అది ముఖ్యంగా కృషి చేసింది. అందుచేత, అది ఇండొనీసియాలో ...

[illegible]

ఇండియా కృషికి అరబ్ రాజ్యాల సహకారం

"ముఖ్యంగా పండిట్ నెహ్రూ నాయకత్వాన ఇండియా, ఇండొనీసియా స్వాతంత్ర్య కక్షకై బాగా పాటుపడింది. ఇండియా చేస్తున్న కృషికి అరబ్ ముస్లిం రాజ్యాలు సహాయపడగలవు."

[illegible]

"డచ్‌వారు యథాస్థానాలకు మరలిపోవాలి": ఆస్ట్రేలియా ప్రధాని మిస్టర్ చిప్లీ ప్రకటన

కాన్‌బెర్రా, డిసెంబర్ 21—

ఇండొనీసియాలో యుద్ధవిరమణ జరగాలని ఆస్ట్రేలియన్ ప్రధాని ఛిప్లీ నేడు హెచ్చరించాడు. యుద్ధాన్ని వెంటనే విరమించి, డచ్ సైన్యాలు ఇంతకు పూర్వపు సరిహద్దులకు నిర్గమించి ...

[illegible]

ఆస్ట్రేలియన్ మంత్రివర్గం సుదీర్ఘ సమావేశం జరిపినపిమ్మట ప్రధాని ఛిప్లీ పై ప్రకటనచేస్తూ ఇంకా యిలా అన్నాడు:

[illegible]

బ్రిటిష్ ప్రభుత్వం వైఖరి

లండన్, డిసెంబర్ 21—

[illegible]

(మిగతా 3 వ పేజీకో)

డచ్‌వారిపై చర్యకు ఇండియా నిర్ణయం: తగు కార్యవిధానంపై మంత్రివర్గంతో నేడే ప్రధాని పండిట్ నెహ్రూ చర్చ

('ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 21—

ఇండొనీసియాకు సహాయం చెయ్యడానికి అవసరమైన చర్యలకు సంబంధించిన సాధకబాధకాలను ఇండియాప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, ఈ సందర్భంలో అనుసరించవలసినట్టి విధానాన్ని పండిట్ నెహ్రూ రేపటి మంత్రివర్గ సమావేశంలో సూచించవచ్చుననీ తెలుస్తున్నది.

రెండు సంవత్సరాలక్రితం డచ్‌వారు ఇండొనీసియాలో ఇదేవిధంగా 'పోలీస్ చర్య' జరిపి ...

[illegible]

టోజో ఉరిశిక్ష

విన్నరాత్రి అమలుజరగలేదట

టోకియో, డిసెంబర్ 21—

[illegible]

చెన్నరాష్ట్రంలో బావుల నిర్మాణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—

వ్యవసాయాభివృద్ధికిగాను మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన బావుల నిర్మాణ ప్రణాళికక్రింద గడచిన నాలుగేండ్లలోను (1944 నుంచి) కొత్తగా 47,848 బావులు నిర్మించబడినవి. 25,818 పాత బావులు మరమ్మతులు చేయబడినవి.

గడచిన ఆగస్టు నెలవరకు వచ్చిరీల రూపంలో మొత్తం 4,36,66,848 రూపాయలు మంజూరు చేయబడినవి. ఈ మొత్తంలో కేంద్ర ప్రభుత్వం మొదటి మూడేండ్లలోను మాటికి 20 పాళ్ళు వంతున, నాలుగవ సంవత్సరంలో మాటికి 50 పాళ్ళు వంతున సబ్సిడీ ఇచ్చింది

ఆంధ్రప్రభ
అ ఖ ిల భా ర త ప్ర చా ర ం గ ల ఆ ం ధ్ర దిన ప త్రిక
1947 డిసెంబర్ 25, గురువారం

బర్మా ప్రధాని సూచన

ఇంపీరియలిస్ట్ దుష్టశక్తులపై వీరోచితమైన ధర్మ యుద్ధాన్ని కొనసాగిస్తున్న ఇండొనీసియాకు చేయదగు సహాయం విషయమై పర్యాలోచించే నిమిత్తం ఆసియా మహాసభను జరిపించడానికి మీరు పూనుకోవాలని ఇండియా ప్రధాని పేర బర్మా ప్రధాని పంపించిన సందేశం ఎంతైనా హర్షించదగినట్టిది.

ఇండొనీసియాపై డచ్ వారి యుద్ధాన్ని పాశ్చాత్య రాజ్యాలు ఖండించవచ్చు. దాన్ని నిరోధించడానికి అవి ప్రయత్నించినా ప్రయత్నించవచ్చు.

అయినా, వాటిదృష్టిలో "ఇంపీరియలిజం" దుష్టశక్తి కానేరదు; ఇండొనీసియా సాగిస్తున్నది ధర్మయుద్ధం సయితం కానేరదు.

"సమయా సమయాలను గుర్తించకుండా డచ్‌వారు ముట్టడిని ప్రారంభించడం తగునా? లౌక్యంగా వ్యవహారం చేసుకొనడం తెలియక పోయినందువల్లనేకాదా, తాము అల్లరిపడి, మనలను అల్లరి పెట్టడం? మా చెవిని ముందుగా ఒక మాట వేస్తే, మేమొకదారి చూపించేవారిమి కాదా? ఈ తొందరపాటువల్ల ఆసియా మొత్తంపై కమ్యూనిజం వ్యాపిస్తే ఆపడం మన శక్యమా?"—ఇంతకు మించి మరొక ఆలోచన పాశ్చాత్య రాజ్యాలకు తోచడానికి వీలులేదు.

నిజానికి ఇంతకుమించి వెళ్ళడానికి పాశ్చాత్య రాజ్యాలలో దేని చరిత్ర నిష్కళంకం కాదుగదా?

"ఇది సామ్రాజ్యతత్వం" అని బ్రిటన్ విమర్శిస్తే, "మలయాలో మీరేమి చేస్తున్నారు?" అని డచ్‌వారు ప్రశ్నించరా?

"ఇది దుస్సహం" అని ఫ్రాన్సు ఖండిస్తే, "ఇండో-చైనా మాటేమిటి?" అని డచ్‌వారు సవాల్ చెయ్యరా?

"ఇది దారుణం" అని బెల్జియం నిరసిస్తే, "కాంగో సంగతేమిటి" అని డచ్‌వారు నిగ్గదియ్యరా?

"ఇది దురాక్రమణ" అని యునైటెడ్‌స్టేట్సు అధిక్షేపిస్తే, "గ్రీస్, పర్షియా, చైనా, కొరియా మొదలైన దేశాలన్నింటిలో మీజోక్యం నిస్వార్థమైనదా?" అని డచ్‌వారు ఎత్తిపొడవరా?

ఇందువల్ల పాశ్చాత్య దేశాలవైఖరి డచ్ దురాగత తీవ్రతను తగ్గించడాన్ని మించి పోవడం కల్ల. కాగా, డచ్‌దుశ్చర్య దుస్సహమైనదిగా భావించగలవారేమి, ఇండొనీసియన్ ప్రజానీకం వీరోచిత ప్రతిఘటనకు ఉప్పొంగిపోగలవారేమి, డచ్‌వారి పరాజయానికీ, ఇండొనీసియా విజయానికీ శక్తివంచనలేని కృషి జరపక పోవడం మహాపరాధమే కాగలదని తీర్మానించుకొనగలవారేమి కేవలం ప్రాచ్య దేశాలవారే.

ప్రాచ్య, పాశ్చాత్య దేశస్థుల వైఖరిలో ఇంత వ్యత్యాసం కానరావడానికి ఆసియా దోపిడి ప్రాంతం కాగా, యూరప్, అమెరికాలు దోపిడిదార్ల ప్రాంతాలు కావడమే కారణం.

ఈ వ్యత్యాసం ఒక్క ఇండొనీసియా సమస్య విషయంలోనే కాక, ఆసియాకు సంబంధించిన ప్రతి సమస్య సందర్భంలోను విధిగా కానవస్తుంది.

ఈ వ్యత్యాసాన్ని, అవి పాశ్చాత్య రాజ్యాలైనప్పటికీ, ప్రాచ్యప్రపంచంలో భాగాలుగా నున్నందున ఆస్ట్రేలియా, న్యూజిలెండులు సయితం గుర్తిస్తున్నవి. అందువల్లనే అవి మిత్రరాజ్యసమితి యూరప్, అమెరికాలే సమస్త ప్రపంచమైనట్టు మిత్రరాజ్యసమితి వ్యవహరిస్తున్నదనే ధోరణిలో పండిట్ నెహ్రూ చేసిన ప్రకటనను హర్షించగలిగినవి. సమర్థించగలిగినవి.

ఇండొనీసియాకు పాశ్చాత్య రాజ్యాలు గాని, అవి ప్రాబల్యం వహించివున్న మిత్రరాజ్యసమితి గాని న్యాయం చేకూర్చగలవనే భ్రమకు పోక, ఆసియారాజ్యాలే ఇందుకు పూనుకోవాలి. విడివిడిగా వాటి శక్తి సంపద స్వల్పమైనది కావచ్చు. కాని, తాము చేయగల సహాయాన్ని అవి సమీకృతం చేయగలిగినప్పుడు ఇండొనీసియాకు ప్రస్తుత ప్రమాదం తప్పిపోవడమే కాకుండా, అక్కడనుంచి డచ్‌వారికి శాశ్వతంగా స్వస్తి తప్పదు.

ఏ దృష్టినుంచి చూచినా, బర్మా ప్రధాని మిస్టర్ థాకిన్ నూ చేసిన సూచన అత్యుత్తమమైనది. పాశ్చాత్య రాజ్యాలు ఏమిచేసినా, ఏమీచెయ్యక పోయినా, మిత్రరాజ్యసమితి ఏమి నిర్ణయించినా, ఏమినిర్ణయించక పోయినా, పండిట్ నెహ్రూ ఈ సూచనకు కార్యరూప మివ్వడం అత్యుత్తమం కాగలదు.

ఇండొనీసియా దాస్య విముక్తికే కాక, ఆసియా పునరుద్ధీపనకే ప్రస్తుత ఘట్టంలో ఇట్టి సమావేశం దోహద మివ్వవచ్చుకూడా.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కార్యకలాపాలు

శీఘ్రంగా జరగడానికి బ్రిటిష్ ప్రణాళిక

లండన్, డిసెంబర్ 21—

ఇకముందు జరగబోయే మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం కార్యకలాపాలు ఇంతోటి వేగంతో కొనసాగడానికి అనువుగా బ్రిటిష్ ప్రభుత్వం మూడు అంశాల ప్రణాళిక నొకదానిని సమర్పిస్తున్నది. ఈ ప్రణాళికపై వచ్చే ఏప్రిల్ 1వ తేదీని న్యూయార్కులో ప్రారంభం కానున్న జనరల్ అసెంబ్లీ సమావేశం రెండవ ఘట్టంలో చర్చ జరుగుతుంది.

ప్రణాళికలోని మూడు అంశాలు ఇవి:

(1) అసెంబ్లీ ఎజెండాను పరిమితం చేయుటకు;

(2) ప్రతినిధులు ప్రచారం గావించే వుద్దేశంతో చేసిన వుపన్యాసాలనే పదేపదే చేయకుండా నిరోధించే నిమిత్తం మిత్రరాజ్యసమితి ఉపసంఘాల అధ్యక్షులకు ఇతోధిక విశేషాధికారాలనీయడం;

(3) ఉపసంఘాల సమావేశాలన్నీ ఏకాంతంగా జరగాలని విధించడం.

మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ

జనవరి 24వ తేదీని సమావేశం

మద్రాసు, డిసెంబర్ 22—

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ జనవరి 24వ తేదీని సమావేశం కావచ్చునని తెలుస్తున్నది.

పంచదార ఫ్యాక్టరీల లైసెన్సింగ్ బిల్లుపై, మరి కొన్ని ముఖ్యమైన బిల్లులపై అసెంబ్లీ ముందుగా చర్చలు ప్రారంభించ గలదనికూడా తెలుస్తున్నది

బరోడా మహారాజు

మద్రాసు, డిసెంబర్ 22—

బరోడా మహారాజు ఒక ప్రత్యేక విమానంలో బరోడానుంచి నిన్న సాయంకాలం చెన్నపురి వచ్చారు. కేవలం స్వంత పనిమీదే ఆయన ఈ నగరం వచ్చినట్లు తెలుస్తున్నది.

తాజా వార్తలు

పారిస్, డిసెంబర్ 2—

నేడు భద్రతాసంఘంలో ఇండొనీసియా పరిస్థితిపై చర్చ ప్రారంభమైనప్పుడు డచ్ ప్రతినిధి డాన్ హెర్మన్ వాన్‌రోయెన్, "సాధ్యమైనంత త్వరలో దట్ట సమ్మతమైన శాంతిస్థాపనకు డచ్‌వారు తమ శాయశక్తుల ప్రయత్నించగలరని తెలియజేశారు.

బటేవియా, డిసెంబర్ 22—

డచ్ సైనికదళాలు సురకార్తాను, జావాలోని ముఖ్య పెట్రోల్‌గనుల కేంద్రం జెపూను ఆక్రమించుకొన్నవని ఒక డచ్ సైనిక కార్యాలయ ప్రతినిధి ప్రకటించారు.

డచ్‌వారు స్వాధీనం చేసుకోడానికిముందు జెపూలోని పెట్రోల్ బావులకు "విధ్వంసకుల బట్టలు" నిప్పు అంటించి, పట్టణాన్నికూడా దగ్ధం గావించి పోయారనికూడా ఆ ప్రకటనలో వున్నది

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—

బర్మా ప్రభుత్వంతో సంప్రదించడానికి రంగూన్ వెళుతున్న ఇండియా రాయబార వర్గానికి రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్య పంతులుగారు నాయకత్వం వహించగలరని తెలుస్తున్నది.

సైబీరియాలో యాటం నగరాలు

రష్యన్ వైజ్ఞానికులు నిర్మిస్తున్నారట

పారిస్, డిసెంబర్ 21—

వేలకొలది సోవియట్ వైజ్ఞానికులు దక్షిణ సైబీరియాలోని ఆల్టై పర్వత పాదాల దగ్గర, కుచినెన్క్‌లోను బైకల్ సరస్సు దగ్గర, మంగోలియాలోని ఉలియాసుటయ్ దగ్గర యాటం నగరాలను నిర్మిస్తున్నారని అమెరికాలోని కార్నెల్ విశ్వవిద్యాలయంలోని రష్యన్ భాషాధ్యాపకుడు ప్రొఫెసర్ ఆల్బర్ట్ పారీ నేడు వ్రాశారు.

ఫ్రాన్స్ సోయిర్ అనే పారిస్ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ జర్మనీలోని అమెరికన్ మండలంలో తలదాచుకొంటున్న రష్యన్ సైనికులనుంచే తాను ఈ సమాచారం సేకరించానని ప్రొఫెసర్ పారీ అన్నారు.

ఫ్రాన్సు - ఇటలీల సహకారం

ఉభయ విదేశాంగమంత్రుల ప్రకటన

కాన్స్, డిసెంబర్ 21—

యూరప్‌లోని రాజ్యాలకు సంబంధించిన ఏ ఉద్యమానికైనా ఫ్రాన్సు ఇటలీల సహకారం సన్నిహితసహకారం అవసరమని ఫ్రెంచి, ఇటాలియన్ విదేశాంగమంత్రులు మున్యూర్ రాబర్ట్ షూమన్, కౌంట్ కార్లో స్ఫోర్జా నేడు ప్రకటించారు.

ఇటలీవలస రాజ్యాలను గురించి తాము సంతాపించామని మున్యూర్ షూమన్ పత్రికా విలేఖరులతో అన్నారు.

రూర్ పరిశ్రమల కంట్రోల్

ఆరు రాజ్యాలమధ్య సూత్రప్రాయంగా ఒడంబడిక

లండన్, డిసెంబర్ 22—

రూర్ పరిశ్రమల విషయమై లండన్‌లో సమావేశం జరుపుతున్న ఆరు రాజ్యాలు రూర్ పరిశ్రమల కంట్రోల్‌కు సంబంధించి అన్ని సమస్యలపైన సూత్రప్రాయంగా ఒడంబడికకు వచ్చారని తెలుస్తున్నది.

ఈ ఒడంబడికకు చెందిన వివరాలు ఏవీ తెలియకపోయినప్పటికీ, క్రిస్మస్ లోపుగా ఈ వివరాలన్నీ ప్రకటించబడ వచ్చునని ఒక అమెరికన్ ప్రతినిధి అన్నారు.

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, బెల్జియం, నెదర్లెండ్సు, లక్సెంబర్గులు రూర్‌ప్లాన్ విషయమై కొన్ని వారాలుగా కృషి చేస్తున్నవి.

అమెరికన్ ఉద్యోగి ఆత్మహత్య

కమ్యూనిస్టు గూఢచారిదళంతో సంబంధమే కారణమై వుండవచ్చునట

న్యూయార్కు, డిసెంబర్ 21—

నిన్న రాత్రి తన కార్యాలయం కిటికీనుంచి క్రిందికురికి లారెన్స్ డగ్గన్ అనే అమెరికన్ ఉద్యోగి మరణించడానికి ఏదో కుట్ర కారణమై వుండడం సంభవమని అమెరికా వ్యతిరేక చర్యల సంఘం తాత్కాలికాధ్యక్షుడు మిస్టర్ కారల్ మాంట్ నేడు అన్నారు.

కమ్యూనిస్టు గూఢచారులతో ఇతనికి సంబంధం వున్నట్లు తెలుస్తున్నది. మరణకారణాల దర్యాప్తు కమ్యూనిస్టు గూఢచారుల కుట్రకు సంబంధించిన మరికొన్ని వివరాలు బయలుపడడానికి దారితీయ వచ్చునని మిస్టర్ మాంట్ అన్నారు.

డగ్గన్ ఇదివరకు అమెరికన్ విదేశాంగశాఖలో ఉద్యోగిగా పనిచేశారు.

కమ్యూనిస్టులకు దూతగా పనిచేశానని తనకు తానే ఒప్పుకున్న వైటేకర్ ఛాంబర్స్‌కు ఏదోగట్టా అందజేసినవారిలో డగ్గన్ ఒకడని అమెరికా వ్యతిరేక చర్యల విచారణ సంఘం అన్నది.

డగ్గన్‌నుంచి తనకు ఎన్నడూ ఏదోగట్టా అందలేదని మిస్టర్ ఛాంబర్స్ అన్నాడు.

తన భర్తకు, కమ్యూనిస్టులకు అసలు ఏలాటి సంబంధం లేదని డగ్గన్ భార్య అన్నది.

ఆఫ్రికన్ ఆదివాసుల రాజకీయ పక్షాల సమ్మేళనం

బ్లూమ్‌ఫాన్‌టీన్ (దక్షిణాఫ్రికా), డిసెంబర్ 21—

ఆఫ్రికాలోని ఆదివాసులకు చెందిన ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు, అఖిల ఆఫ్రికా మహాసభ—ఈ రెండు ప్రధాన రాజకీయ పక్షాలు సమ్మేళనం కావడంతో ఆఫ్రికన్ ఆదివాసులలో పరస్పర సహకారభావం ఉద్రేకోత్సాహాలు ఇనుమడించాయి.

కొద్దిరోజుల క్రిందట బ్లూమ్‌ఫాన్‌టీన్‌లో ఆఫ్రికన్ ఆదివాసుల ప్రతినిధుల సమావేశమై ఈ రెండు సంస్థలను ఏకసంస్థగా రూపొందించడానికి ఒక ప్రణాళికను రూపొందించవలసిందని వాటి కార్యవర్గాలను కోరారు.

ఈ సమావేశంలో యూరోపియన్‌ల దురహంకారాని కోర్చి ఎరపేదన జాతి వివక్షతా విధానాలను ఇక సహించబోమని తీర్మానాలు ఆమోదించారు.

భారతీయ చారిత్రికాధార విషయక సంఘ రజతోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20—

భారతీయ చారిత్రికాధార విషయక సంఘ రజతోత్సవాలు మౌలానా ఆజాద్ అధ్యక్షతను డిసెంబర్ 23వ తేదీ లగాయితు 25వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరుగుతాయి. ఈ సమావేశాలకు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు.

ఆర్. ఎస్. ఎస్.

రెండు వారాలలోనే ఉద్యమ విచ్ఛిత్తి

ఢిల్లీ అధికారవర్గాల ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 21—

వ్యతిరేక ప్రదర్శనాలుగా ఆర్. ఎస్. ఎస్. ప్రారంభించిన ఉద్యమం నానాటికి శిథిలప్రాయం దని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. గత వారంలోనే ఆర్. ఎస్. ఎస్ తన ఉద్యమాన్ని ప్రారంభించింది. రోజురోజుకు ఆర్. ఎస్. ఎస్. ప్రచారకులు, వ్యతిరేక ప్రదర్శకులు తగ్గిపోతున్నట్లు వివిధ ప్రాంతాలనుంచి వార్తలు వచ్చినవి.

అసలు గ్రామీణ ప్రాంతాలలో ఆర్. ఎస్. ఎస్ ఉద్యమం అంటూ ఏమీలేదని, ఆర్. ఎస్. ఎస్ ప్రదర్శనాలు ప్రారంభం అయినప్పటినుంచి గ్రామాల శాంతి భద్రతలకు ఏమాత్రం భంగంకలగ లేదని అధికారవర్గాలు తెలియజేస్తున్నవి

ఆదిగాక మహారాష్ట్ర, బొంబాయి, సి. పి., యు. పి. ఢిల్లీ ప్రాంతాలలోని పట్టణాలలో నే ఆర్. ఎస్. ఎస్ కొంచెంగా పని చేస్తున్నవి, మిగిలిన ప్రాంతాలలో పట్టణాలలోకూడా ఏమాత్రం వీరి అలజడి లేదనికూడా ప్రభుత్వ వర్గాలు తెలియజేస్తున్నవి.

ఈ సంఘం ఉద్యమం ఇంకా వ్యాపించే సూచనలు ఎక్కడాలేవని వివిధరాష్ట్రాలనుంచి ఢిల్లీకి వర్తమానాలు వచ్చినవి. ఆర్. ఎస్. ఎస్. వ్యతిరేక ప్రదర్శనాలు మినహా, పట్టణాలలో ఇతరంగా మరే అలజడిలేదని, పోలీసులు కలగజేసుకోవలసి వచ్చినా, ప్రచారకులుమాత్రం అహింసాధోరణిలోనే నడచారనికూడా తెలుస్తున్నది.

అధికారవర్గాల అంచనాప్రకారం మహారాష్ట్రంలోనే ఆర్.ఎస్.ఎస్. పలుకుబడి హెచ్చుగా వున్నదని, మిగిలిన ప్రాంతాలలో అసలు పలుకుబడి లేనట్లుగా ఎంచవచ్చునని తెలుస్తున్నది.

ఉత్తరాదిని అరెస్టులు

గత పన్నెండు రోజులనుంచి కాశీలోను, కాశీ జిల్లాలోను మొత్తం 335 మంది ఆర్. ఎస్. ఎస్ ప్రచారకులు అరెస్టు అయినారు.

నాగపూర్‌లో ఆదివారంనాడు, సోమవారం నాడు 36 మందిఅరెస్టు అయినారు. నేటి సాయంకాలం ఎనిమిది మంది కాలేజీ విద్యార్థులు అరెస్టు చేయబడ్డారు. డిసెంబర్ తొమ్మిదవ తేదీనుంచి నాగపూర్‌లో 480 మంది అరెస్టు అయినారు. వీరిలో 75 మంది క్షమాపణపత్రాలు వ్రాసి ఇచ్చారు.

అహ్మదాబాదులో నేటి సాయంకాలం పదుగురు అరెస్టు అయినారు.

బొంబాయిలో సోమవారంనాడు 11 మంది అరెస్టు చేయబడ్డారు. బొంబాయి మొత్తం మీద ఇప్పటికి అరెస్టు అయినవారు 1,076 మంది.

యు. పి. లో ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం తగ్గినట్లు వార్తలు వస్తున్నవి. ఆదివారంనాడు రాష్ట్రం మొత్తంమీద 24 మంది అరెస్టుఅయినారు. గతరెండు వారాలలోనూ 5,500 మంది రాష్ట్రం అంతటా అరెస్టు అయినారని. వీరిలో 800 మంది హామీ పత్రాలు ఇచ్చి విడుదల అయినారని, 2,000 మందికి శిక్షలు, జరిమానాలు విధించబడినవని వార్తలు వచ్చినవి.

దక్షిణాదిని

సోమవారంనాడు చెన్నపురిలో ఆర్.ఎస్.ఎస్. ప్రదర్శనాలు జరగలేదు. బెల్లారులో 144వ సెక్షన్ జారీచేస్తూ జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువులు జారీ చేశారు.

మధురలో ఒక ఉపాధ్యాయుడు, పూనావాస్తవ్యుడు శ్రీ దత్త, మరి ఇద్దరు ఆర్. ఎస్. ఎస్. ప్రచారకులు అరెస్టుఅయినారు. వీరి దగ్గర ఆర్. ఎస్. ఎస్. వాఙ్మయం కొంత దొరికింది. మొన్నను అక్కడ 28 మంది నిర్బంధం చేయబడ్డారు.

సేలంలో రాజగోపాల్ అనే ఆయన అరెస్టు చేయబడ్డారు. విఠల్ అనే ఒకడు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తుండగా అరెస్టు చేయబడ్డారు. మద్రాసులో మొత్తం 48 మంది అరెస్టు అయినారు. వీరిలో ఆరుగురు క్షమాపణ పత్రాలు ఇచ్చి విడుదల అయినారు.

గుంటూరులో

విద్యుక్తోటలో స్థానిక హైస్కూలు ఉపాధ్యాయుడు శ్రీ ఆర్. శేషగిరిరావుగారు మొన్నను అరెస్టు చేయబడి, నేడు హామీ ఇచ్చిన మీదట విడుదల చేయబడ్డారు.

గుంటూరులో కరపత్రాలు పంచిపెడుతున్న 23 మంది ఆర్. యస్. యస్. సభ్యులను పోలీసువారు నేడు అరెస్టు చేశారు. నిన్న అరెస్టు చేయ్యబడ్డవారు క్షమాపణ కోరగా విడుదల చేయ్యబడ్డారు.

ఆర్. ఎస్. ఎస్. ఉద్యమంలో పాల్గొన్నవారికి ప్రభుత్వంచే నిషేధింపబడిన వ్యా సభ్యులుగా వున్న ప్రభుత్వ ఉద్యోగులను డిస్‌మిస్ చేయడం కేసులు పెట్టడం, శిక్షలు వేయడం జరుగుతుందని బొంబాయి హోంశాఖా మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు

ఇండోర్‌లో మొన్నను అరెస్టు చేయబడిన 42 మందికి మూడేసి నెలలు శిక్ష, పదిహేనురూపాయల జుల్మానా చొప్పున జిల్లా మేజిస్ట్రేటు విధించారు.

జబ్బల్‌పూర్‌లో గత శనివారంనుంచి అరెస్టు చేయబడిన 38 మంది ఆర్. ఎస్. ఎస్ సభ్యులకు మూడేసి నెలలు శిక్ష, 60 రూపాయల జుల్మానా చొప్పున విధింపబడింది.

ఆర్. ఎస్. ఎస్. వారు తమ ఉద్యమాన్ని విరమించాలని విజ్ఞప్తి చేస్తూ, శాంతియుతంగా పనిచేసిన వారిపట్ల పోలీసులు అవలంబించిన విధానాలను ఖండిస్తూ, ఇండియన్ నేషనల్ లిబరల్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ టి. ఆర్. వెంకట్రామశాస్త్రి మద్రాసు నుంచి నేడొక ప్రకటన చేశారు.

కాకినాడలో 144వ సెక్షన్

కాకినాడలో డిసెంబర్ 21వ తేదీ లగాయితు ఆర్. ఎస్. ఎస్. సభలను, ఊరేగింపులను నిషేధిస్తూ డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు 144వ సెక్షన్ క్రింద ఉత్తరువు జారీచేశారు.

తూర్పు బెంగాల్ హిందువులను పటేల్ అవహేళన చేసినమాట సర్వాబద్ధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 21—

జయపూర్ కాంగ్రెస్ మహాసభ విషయనిర్ణయ సభలో తూర్పు బెంగాల్ హిందువులను గురించి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన ప్రసంగపు యథాతథ పాఠమిది:—

"తూర్పు బెంగాల్ సమస్య క్లిష్టమైనది. దాదాపు కోటిన్నర హిందువులు అక్కడ నివసిస్తున్నారు. వారు దుర్బలులు, మృదుహృదయులు. పంజాబు వారిసంగతి వేరు. వారు బలవంతులు. తమబలాన్ని చిక్కబట్టుకొని, కాలూని పోరాడ గలరు. తూర్పు బెంగాల్‌వారు నేడు చాలా భయాందోళనలు చెందుతున్నారు. ఎవ్వరూ నిష్కారణంగా తమ ఇండ్లు వాకిళ్లు వదలిపెట్టి రారుకోండి. ఇంకకూడా వారు ఇండియాకు వచ్చి చేరుకొనే దేమిటి? ఆఖరికి మాదవలసి వస్తుంది. తామున్న ప్రదేశాలలోని పరిస్థితి దుర్భరంగా వున్నందుననే వారు వలస వస్తున్నారు. ఇటీవల జరిగిన ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో చర్చించిన ముఖ్య విషయాలలో తూర్పు బెంగాల్ సమస్య కూడా ఒకటి. ఈ విషయంలో సంతృప్తికరమైన ఒడంబడిక కుదరగలదని ఆశిస్తాము. తూర్పు బెంగాల్ సమస్య నిస్సందేహంగా తీవ్రమైనదే. ఈ తీవ్రతను గురించి పాకిస్థాన్‌కు స్పష్టపరచాముకూడా.

"తూర్పు బెంగాల్‌నుంచి వలసవచ్చి ఇండియాలో కాందిశీకులుగా వున్న హిందువు స్వస్థానాలకు మరలక తప్పదు. ఇండియా వారి బాధ్యతను వహించదు. వారు స్వస్థానాలకు మరలిపోక ఇండియాలోనే నిలిచిపోయిన పక్షంలోను, తక్కిన వారు వలసరావడం ప్రారంభిస్తేను తీవ్ర సమస్యలు ఉత్పన్నమౌతాయి. ఈ కాందిశీకులు వారి ఇండ్లలో శాంతిగా నివసించగల పరిస్థితిని పాకిస్థాన్ ప్రభుత్వం కలిగించాలి. వారిని పాకిస్థాన్ ప్రభుత్వం దౌర్జన్యానికి గురికాకుండా రక్షించాలి. పాకిస్థాన్‌లో వారి ప్రాణాలకు హాని కలుగకూడదని ఆ ప్రభుత్వం హామీ ఇవ్వాలి.

"తూర్పు బెంగాల్‌లోని దుర్భర పరిస్థితుల కారణంగా అక్కడి హిందువులు గుంపులు గుంపులుగా వలసవచ్చే పక్షంలో వారి వసతికోసం పాకిస్థాన్ ప్రభుత్వం తనభూభాగాన్ని కూడా ఇవ్వవలసివుంటుందని నేను కొన్ని రోజులక్రితం సూచించాను. [illegible] ఈ విధానంకూడా ఒక పరిష్కార మార్గమని సూచించాను. కాని, నిర్బంధంతో, బెదిరింపుతో భూమిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో కాదు. నాకు పాకిస్థాన్‌పై దురాక్రమణ వాంఛలేదు. ఉభయ డొమినియనులు పరస్పర చర్చలతో శాంతియుతంగా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని విశ్వసిస్తున్నాను. నేను ఎప్పుడూ శాంతిని కోరేవాడినే. అలాంటి భావం నాకు లేకుంటే నా జీవితమంతా గాంధీజీతో గడిపివుండను. హిందువులు, ముస్లిములు, సిక్కులు, మతేతరులైనా ఎంత నొప్పించినా, నేను అనుకున్నది అనుకున్నట్లుగా అనడానికి జంకను. ఆ మాటలు సూటిగా, మొండిగా అంటానని కూడా ఒప్పుకుంటాను. సాధువుగా మాట్లాడడం నేర్చుకోవాలంటే వచ్చేజన్మలో గాంధీజీ శిష్యత్వం చేయాలనిఉంది.

"తూర్పు బెంగాల్ హిందువుల సమస్యను పరిష్కరించడానికి మరొక విధానంకూడా వుండవచ్చు. కాని, పాకిస్థాన్ ఈ విషయంలో ఏ విధానాన్నైనా ఆలోచించివుంటే, దానిని వెంటనే మాకు తెలపాలి. అప్పుడే ఉభయ ప్రభుత్వాలు చర్చించి సామరస్య పూర్వకమైన పరిష్కారానికి వీలు కలుగుతుంది. నేనిలా అనడం కాందిశీకుల శ్రేయోదృష్టితో కాదు. పాకిస్థాన్ హితదృష్టితో కూడా. ఈ సమస్యను పరిష్కరించవలసింది పాకిస్థాన్. అలాకానప్పుడు ఇండియా కాందిశీకుల బాధ్యతను వహించజాలదు. వహించే పక్షంలో ఆ గురుతర భారానికి ఇండియా ప్రభుత్వమే నలిగి పోగలదు."

తూర్పు బెంగాల్‌నుంచి హిందువుల వలస

స్వార్థపరుల కుట్రే కారణమని ప్రధాని నూరుల్ అమీన్ ఆగ్రహం

ఢాకా, డిసెంబర్ 21—

తూర్పు బెంగాల్ ప్రధాని మిస్టర్ నూరుల్ అమీన్ నేటి సాయంకాలం కరాచీనుంచి పాకిస్థాన్ రేడియోలో ప్రసంగిస్తూ, తూర్పు బెంగాల్‌లో అల్పసంఖ్యాకులపట్ల అధికసంఖ్యాకుల వైఖరిని ప్రసక్తి తెచ్చి, పాకిస్థాన్‌కు ప్రతికూలురుగావున్న కొందరు స్వార్థపరులు ఏవో కొన్ని రాజకీయోద్దేశాలతో హిందువులను రెచ్చగొడుతూ కుట్రలు పన్ని ఇండియన్ యూనియన్‌కు వలసవచ్చేటట్లు చేస్తున్నారని ఆరోపించారు. ఇండియా పత్రికలు, ఇండియా ప్రభుత్వ ప్రతినిధులతోపాటు కొందరు బాధ్యతగల మనుష్యులు ఈ విషయమై బాధ్యతారహితంగా ప్రకటనలు చేస్తున్నారని, తూర్పు బెంగాలులో అల్పసంఖ్యాకులు ఎంతో ఆదరాభిమానాలతో కాలం గడుపుతున్నారని, నిజానికి ఇండియన్ యూనియన్‌లోని ముస్లిములకంటే కూడా తూర్పుబెంగాల్ హిందువులు చాలా సౌకర్యాలు పొందుతున్నారని మిస్టర్ అమీన్ అన్నారు.

ప్రొఫెసర్ చాప్‌మన్

బొంబాయి, డిసెంబర్ 22—

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఫిలాసఫీ ప్రొఫెసర్, ప్రొఫెసర్ చాప్‌మన్ సెక్షియన్, ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అతిథిగా త్వరలో ఇండియాకు వస్తున్నారు. జనవరి రెండవ తేదీన అలహాబాదులో జరిగే సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొంటారు. 25వ తేదీన బెంగుళూరులో జరిగే మరొక సైన్స్ ఏకాడమీ సమావేశంలోపాల్గొని తరువాత మద్రాసు, కలకత్తా, ఢిల్లీ, అలహాబాదు, పూనాలలో ఏర్పాటైన సభలలో ప్రసంగిస్తారు.

1వ పేజీ తరువాయి

జావా యుద్ధం

డచ్ - రిపబ్లికన్ ఆక్రమిత ప్రాంతాల సరిహద్దు దక్షిణపు కొనవద్ద ఉన్న రిపబ్లికన్ సైనికుల సిద్ధంగా వుంచబడిన పోటీకి డచ్ సైనిక దళాలు జోగ్జకార్తాకు 200 మైళ్ళ దూరంలోగల రతిల స్థావరంనుంచి వురోగమిస్తున్నవి మరికొన్ని డచ్‌దళాలు అక్కడకు దక్షిణంగా 14,000 మంది రిపబ్లికన్ సైనికులు కూడివున్న స్థావరంపైపువారిని చెదరగొట్టే నిమిత్తం బయలుదేరినవి.

జోగ్జకార్తాపై బాంబులు

ఒక డచ్ ప్రతినిధి జోగ్జకార్తాపైనే డచ్‌విమానాలు బాంబులు వేశామన్నవార్తను నిరాకరిస్తూ, అచ్చటి విమానాశ్రయంవద్దగల విమానవిధ్వంసక శతఘ్నిస్థావరాలపై బహుశా బాంబులు వేసివుండడం సంభవమేనని తెలియజేశారు.

రిపబ్లికన్ రాజధాని నుంచి తప్పించుకొని వచ్చిన ఇద్దరు అమెరికన్ పౌరులు, ఒక బ్రిటిష్ పౌరుడుకూడా డచ్ విమానాలు జోగ్జకార్తాపై బాంబులువేసి, వీధులలో తిరుగుతున్న శకటాలపై మరఫిరంగులను ప్రయోగించాయని తెలిపినట్లు బటేవియా నుంచి రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నారు.

ఇండొనీసియాలో యుద్ధపరిస్థితిని గురించి ఒక నివేదికను పంపించవలసిందని భద్రతాసంఘం బటేవియాలోని త్రైరాజ్యసంఘాన్ని కోరిందని ఆసంఘ ప్రతినిధి నేడు తెలియజేశాడని హిల్వర్సమ్ రేడియో ప్రకటించింది.

తాత్కాలిక ప్రభుత్వ స్థాపనలో పశ్చిమజావా పాల్గొనబోదట

డచ్‌వారి ఆధ్వర్యంక్రింద ఏర్పడిన పశ్చిమ జావారాష్ట్రం ఇండొనీసియాలో తాత్కాలిక ప్రభుత్వ స్థాపనలో తాను పాల్గొనబోవడంలేదని ప్రకటించింది.

ఈ చర్య తమకు ఎట్టి ఆశ్చర్యం కలిగించలేదని, తూర్పు ఇండొనీసియా కూడా ఇట్టి ప్రకటననే చేసినప్పటికీ తాము ఆశ్చర్యపడబోమని డచ్ అధికారులు తెలియజేశారు.

ప్రధాని ఆదిర్ పూనావీరా తన పదవికి నిన్నరాత్రి రాజీనామా వీయడంతో పశ్చిమ జావామంత్రివర్గం పతనమైంది.

గెరిల్లా యుద్ధం తథ్యం

లండన్, డిసెంబర్ 21—

బ్రిటన్‌లో ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రతినిధిగా వుంటున్న డాక్టర్ సోబంద్రియో ఇండొనీసియాలో గెరిల్లా యుద్ధం కొనసాగగలదని విశ్వాసం వెల్లడించారు.

నేడిక్కడ ఒక విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ డాక్టర్ సోబంద్రియో ఇలా అన్నారు:

"డచ్ ప్రభుత్వం అంతకు పూర్వం సైనిక చర్యలకు పూనుకొనమని భద్రతాసంఘానికి గట్టిగా వాగ్దానంచేస్తూనే ఆ మరునాడే ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై యుద్ధం ప్రారంభించింది.

"ప్రశాంతంగా వుండవలసిందని రిపబ్లిక్ ప్రజలకు విజ్ఞప్తి చేశాము. కాని, రిపబ్లిక్‌పై ఇప్పుడు డచ్‌వారు ఈ దారుణ యుద్ధం ప్రారంభించినందున ఎట్టి పరిణామాలు రాగలవో చెప్పజాలను కాని, అక్కడ గెరిల్లా యుద్ధం తప్పదని నేను విశ్వసిస్తున్నాను.

"డచ్‌వారి దురాగతానికి ఆసియా దేశాలన్నీ కూడా ఆగ్రహావేశాలతో ఉద్రిక్తమై వున్నవి.

"మేము మా ప్రజలకు సహాయం కోరుతున్నాము. ప్రజానీకం డచ్‌వారి చర్యవల్ల కలతపడి అలజడి అవలంబించింది. వారి సేనలను [illegible] అర్థాంతరంగా [illegible] అనిస్తున్నాము."

"ఇండొనీసియాలో ప్రస్తుతం డచ్ సైనికులు 1,40,000 వరకు వుండివుంటారు. రిపబ్లికన్ సైనికులు రెండుమూడు లక్షలమంది వుంటారు.

"సర్వస్వతంత్రరాజ్యంగా వుండడమే మా లక్ష్యం. కాని, డచ్‌వారు వైస్రాయిలవలెనైనా తమకే అధికారం వుండాలంటూ ప్రతిబంధకాలను కల్పిస్తున్నారు."

ఇండియా గజదొంగలు

56 కేసులలో 39 మందిపై బొంబాయి కోర్టు విచారణ

బొంబాయి, డిసెంబర్ 20—

నాయకుడైన దొంగల గుంపుల నాయకు బారకే ఆరోపణతో 39 మంది—(వీరిలో తొమ్మిదిమంది స్త్రీలు) ఇక్కడ ఒక స్పెషల్ కోర్టువారు విచారిస్తున్నారు. వీరు దోచుకొని వచ్చిన వస్తువులను తీసుకున్నారనే ఆరోపణతో మరి 22 మంది కూడా కోర్టుకు హాజరు పెట్టబడ్డారు.

బొంబాయి రాష్ట్ర చరిత్రలో ఇలాంటి కేసు విచారణ ఇదివరకు ఎన్నడూ జరగలేదట. ఈ కేసు దర్యాప్తుకు గత ఏడాదినుంచి సిమ్లా, ఢిల్లీ, జలంధర్, కాన్పూర్, ప్రతాపనగర్, తిరునల్వేలి, చెన్నపురి మొదలగు ప్రాంతాలలో దర్యాప్తులు సోదాలు చేశారు. ఈ ముద్దాయిలందరూ నేరస్థజాతులకు చెందినవారేనట. బొంబాయి, థానా, పూనా, నాసిక్ ప్రాంతాలలో వీరు 21 చోట్ల దోపిడి, 35 చోట్ల దొంగతనాలు చేశారని కేసులు పెట్టబడినవి.

షోలాపూర్, ధర్వార్, బిజాపూర్, పాంతమహల్, నాసిక్, పూనా జిల్లా పోలీసులు సోదాలు చేయగా రు 50,000 విలువగల నగలు పట్టుబడినవని, వీటిలో కొన్నింటిని వాటియజమానులు గుర్తుపెట్టారని ఛార్జిషీటులో తెలిపారు.

ఈ దొంగల ముఠాలు, ముందుగా స్త్రీలను పంపించి కొన్నిగుర్తుల సమాచారంసేకరించి, ఆతరువాత లూటీచేయడానికి వెళ్లేవారని తెలుస్తున్నది. వీరి విచారణకుగాను బొంబాయి ప్రభుత్వం స్పెషల్‌కోర్టును ఏర్పాటుచేసింది.

డాక్టర్ కట్జూ

కలకత్తా, డిసెంబర్ 21—

డాక్టర్ కె. ఎన్. కట్జూ (పశ్చిమ బెంగాల్ గవర్నర్), మిస్టర్ అస్ఫాలీ (ఒరిస్సా గవర్నర్) జయపూర్ కాంగ్రెస్‌లో పాల్గొన్నమీదట నేడు కలకత్తాకు విమానంలో మరలివచ్చారు. మిస్టర్ అసఫాలీ నేటిరాత్రి రైలులోఒరిస్సాకు వెళుతున్నారు.

నాన్‌కింగ్‌కు 10 మైళ్లలోని పట్టణంపై కమ్యూనిస్టుల ముట్టడి

రాజధానిపై ఏ క్షణంలోనైనా దండయాత్ర ప్రారంభం కావచ్చునట

టిన్‌సిన్ రంగంలోని తంకూరేవు, మరొక పట్టణంకూడా కమ్యూనిస్టుబలాల వశం

షాంగ్‌హై, డిసెంబర్ 21—

రెండువేలమంది కమ్యూనిస్టు సైనికులు 'దెబ్బతీసి తప్పుకునే పద్ధతి'లో నేడు చైనా రాజధాని నాన్‌కింగ్ నగరానికి ఉత్తరంగా 10 మైళ్ళ దూరంలోని ఒక పట్టణంపై ముట్టడి జరిపారని విశ్వసనీయులైన మిలిటరీ వర్గాలవారు నేడు అన్నారు. కొంతమంది నష్టపడిన వెనుక ఈ కమ్యూనిస్టు సైనికులు ఉపసంహరించుకున్నారని కూడా వీరు అన్నారు.

నాన్‌కింగ్ నగరప్రవేశ మార్గాలను రక్షించుకొనడానికి యాంగ్సీ నదికి ఉత్తరంగా పది ప్రభుత్వ సైనికదళాలు సిద్ధంగావున్నవని తెలుస్తున్నది. నాన్‌కింగ్ నగరం యాంగ్సీనదికి దక్షిణ తీరంలో వుంది.

నాన్‌కింగ్ నగరంపై ఒంటికన్నుగల కమ్యూనిస్టు నాయకుడు జనరల్ లియూ పో చెంగ్ ఏ క్షణంలోనైనా ముట్టడిని ప్రారంభించవచ్చునను కుంటున్నారు.

ఉత్తర చైనాలోని పరిశ్రమల కేంద్రం టిన్ సిన్ చేరువనున్న రేవుపట్టణం తంకూను. దానికి వుత్తరంగావున్న హిసిన్ హోన్‌నుకూడా కమ్యూనిస్టుబలాలు వశపరచుకొన్నవి.

విమాన శతఘ్నిదళాల సహాయంతో పీపింగ్‌కు ఆగ్నేయ కిలోమీటర్లలోని ఒక స్థానంనుంచి కమ్యూనిస్టులను తరిమివేశామని జనరల్ ఫుటిసో యీ ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

పీపింగ్ విమానాశ్రయం ఇంకా ప్రభుత్వబలాల ఆధీనంలోనేవుంది. నగరంలో వీధి వీధికి కమ్యూనిస్టులను ప్రతిఘటించడానికి ఇంకా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

టిన్‌సిన్ వీధులలో కూడా చాంగ్‌కై-షేక్ సేనలు మార్గావరోధాలను, మరఫిరంగి స్థావరాలను ఏర్పాటుచేసుకొంటున్నవి. టిన్‌సిన్‌లోని ఆంగ్లో-అమెరికన్ పొగాకు ఫ్యాక్టరీని ప్రభుత్వ సేనలు ఆక్రమించుకొనడానికి అక్కడి బ్రిటిష్ కాన్సల్ ప్యాట్ బరెట్ నిరాకరించాడు.

బలిష్ఠములైన ప్రభుత్వసైనికదళాలు నేటి ప్రాతఃకాలం కమ్యూనిస్టులపై ఎదురుముట్టడి ప్రారంభించినవని టిన్‌సిన్‌లోని ప్రభుత్వ సైనిక దళాల కార్యాలయం ప్రకటించింది.

వేటకుదయం విసిరించిన శతఘ్ని విజాదాలు కమ్యూనిస్టులపై గట్టిదెబ్బ తియ్యడానికి నాందీ ప్రస్తావనమాత్రమేనని కూడా ఈ కార్యాలయం [illegible] అన్నారు.

[illegible] అమెరికన్ టాంకులు

"టెజల్యూట్" అనే అమెరికన్ నౌక నేడు [illegible] ప్రభుత్వ పక్షానికి 45 టెలిటాంకులను గొనివచ్చింది.

ఇవి అమెరికా సహాయంవాటలో రాలేదని, చైనాప్రభుత్వం ప్రయివేటువర్గాలద్వారా వీటిని ఖరీదుచేసిందని తెలుస్తున్నది.

35 మిల్లిమీటర్ ఫిరంగులను 25 అంగుళాల [illegible] వారంగల వరకుపాకులను వీటిపై అమర్చబడ్డవట.

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ రెండవ కుమారుడు కర్నల్ చియాంగ్ వైకూ వీటిని దింపుతూవుండగా రేవుదగ్గర వుండి పరిశీలించాడు.

నాన్‌కింగ్ రంగంలోని ఒక ప్రభుత్వ కవచ శకటబలానికి ఇతడు నాయకుడుగా వున్నాడు.

కాంగ్రెస్‌పై ఖండాంతర భారతీయుల ఆశ

రాష్ట్రపతికి డాక్టర్ నాయకర్ తంతి

డర్బన్, డిసెంబర్ 20—

భారత స్వాతంత్ర్య సంపాదనకై పోరాడిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, నేడు స్వతంత్ర భారతావనిలో న్యాయమైన పాత్ర నిర్వహించగలదని, విదేశాలలోవున్న భారత పౌరులను జాత్యహంకార పిశాచి బారినుంచి రక్షించడం కొరకు తన యావచ్ఛక్తిని వినియోగించగలదని ఆశిస్తున్నామని దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ జి. ఎం. నాయకర్, సంయుక్త కార్యదర్శులు మిస్టర్ ఎ. ఐ. ఆమీన్, జె. హెచ్. సింగ్ రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారికి తంతి పంపారు.

డచ్‌వారికి డెన్మార్క్ ఆక్షేపణ

వెంటనే తెలపాలని కోపన్‌హాగెన్ విమానాశ్రయం పనివారి హెచ్చరిక

కోపన్‌హాగెన్, డిసెంబర్ 21—

కోపన్‌హాగెన్‌లోని కాస్ట్రప్ విమానాశ్రయంలో పనిచేస్తున్న డేనిష్ కార్మికులు, ఉద్యోగులుకూడా ఇండొనీసియాలో తిరిగి డచ్‌వారు యుద్ధం ప్రారంభించినందుకు డేనిష్ ప్రభుత్వం డచ్ ప్రభుత్వానికి ఆక్షేపణను తెలియజేయకపోయినట్లయితే విమానాశ్రయానికి వచ్చే డచ్ విమానాలనన్నింటిని బహిష్కరిస్తామని నేడు హెచ్చరించారు.

కాస్ట్రప్ విమానాశ్రయం యూరప్‌లోగల పెద్ద పెద్ద విమానాశ్రయాలలో ఒకటి.

ఈ విమానాశ్రయంలో మొత్తం 700 మంది పనిచేస్తున్నారు.

వీరి ప్రతినిధులసంఘం ఇతర స్కాండినేవియన్ రాజ్యాలతోపాటు (నార్వే, స్వీడన్‌లు) డచ్ ప్రభుత్వంవారికి పంపవలసిన ఆక్షేపణను తెలపవలసిందని డేనిష్ ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ననోఫో కొత్త మంత్రివర్గం

చాంగ్‌కై-షేక్ ఆమోదం

నాన్‌కింగ్, డిసెంబర్ 22—

కొత్త ప్రధాని డాక్టర్ ననోఫో ఏర్పాటు చేసిన యుద్ధకాలపు కొత్త మంత్రివర్గాన్ని జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ఆమోదించినట్లు ఒక విశ్వసనీయ వర్గంవారు నిన్నరాత్రి అన్నారు.

ఈ కొత్త మంత్రుల జాబితా కోమింగ్‌టాంగ్ కేంద్ర రాజకీయ సంఘానికి తుది ఆమోదం నిమిత్తం పంపబడుతుందనీ, అది జరగగానే మంత్రుల పేర్లు అధికారపూర్వకంగా ప్రకటించబడగలవనీ తెలుస్తున్నది.

మంత్రివర్గంలో ఏడుగురు సభ్యులు వుంటారనీ లెజిస్లేటివ్ యువాన్ (కౌన్సిల్)కు చెందిన కమిటీలకు ముగ్గురు కొత్త అధ్యక్షులు, సమాచారశాఖకు ఒక డైరెక్టర్ కూడా పేర్కొనబడినారనీ వ్యక్తమౌతున్నది.

డాక్టర్ ననోఫో కొత్తమంత్రివర్గంలో ప్రస్తుతం యుద్ధచర్యలను ఆదేశిస్తున్న జనరల్ హోయింగ్ చాంగ్ రక్షణ మంత్రిగా వుంటారని, ఇతః పూర్వరక్షణశాఖకు ననోఫో పేర్కొన్న జనరల్ యుకెపీ రవాణాశాఖ మంత్రిగా వుంటారని, పరిశ్రమలశాఖకు అడ్మిరల్ హువాంగ్ షావోనుంగ్‌కు బదులు లియూ వీపీ నియమించబడినాడని తెలుస్తున్నది.

కమ్యూనిస్టు ప్రభుత్వానికి కూడా అమెరికా సహాయం

హాఫ్‌మన్ ప్రకటన

చైనా అంతర్యుద్ధంలో చేతులు మారినప్పటికీ అమెరికా సహాయం అందజేయబడుతూనే వుంటుందని మార్షల్ ప్రణాళిక వ్యవహర్త మిస్టర్ పాల్ హాఫ్‌మన్ నేడు కాలిఫోర్నియాలోని పాసడినా దగ్గర అన్నారు.

ప్రస్తుతపు ప్రభుత్వం అమెరికా సహాయం సందర్భంలో ఆమోదించిన షరతులను కొత్త ప్రభుత్వాలుకూడా అర్థం కావలెనని వుంటుందన్నారు.

అమెరికా సహాయాన్ని అమెరికన్ ఉద్యోగులు పర్యవేక్షించడం, అమెరికా సహాయానికి సంబంధించిన వివరాలను చైనీస్‌ప్రజలకు తెలియజేసే అధికారం అమెరికన్‌లకు వుండడం, అమెరికన్ ఉద్యోగుల రక్షణ — వీటికి కొత్త ప్రభుత్వాలు అంగీకరించాలన్నారు.

అమెరికా ఆర్థిక సహకార సంఘం ప్రస్తుతం ఆహార సరఫరాలకే తన కార్యకలాపాలను కేంద్రీకరించిందనీ, కొత్త వ్యవసాయ పరిశ్రమలను, ఫ్యాక్టరీలను ఇంతలో తాము స్థాపించదలచు కోలేదనీ కూడా మిస్టర్ హాఫ్‌మన్ అన్నారు.

ఆసియా దూరప్రాచ్య దేశాల మహాసభ

సయాం ప్రతినిధుల అభిప్రాయం

సిడ్నీ, డిసెంబర్ 20—

లాప్‌స్టోన్‌లో జరిగిన ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థిక మహాసభకు హాజరైన సయాం ప్రతినిధివర్గం నాయకుడు ప్రిన్స్ ప్రసోబ్ [illegible] నేడు సిడ్నీనుంచి బయలుదేరటోయే ముందు ఒక ప్రకటనచేస్తూ లాప్‌స్టోన్‌లో జరిగిన ఈ మహాసభ విఫలంకాలేదని తాను భావిస్తున్నట్లుగా ఉద్ఘాటించాడు.

ఈ మహాసభ తనకు సాధ్యమైనదంతా సాధించిందని తక్షణమే లెక్కకు ఫలితాలు ఏమీ కనపడకపోయినా, అచిరకాలంలోనే విస్పష్టంగా కనపడగలవనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించాడు.

సయాం దేశానికి ఆస్ట్రేలియా యంత్రసామగ్రి విశేషంగా కావలసివున్నదని, తాము ఆస్ట్రేలియాకు వచ్చి ఆ ప్రభుత్వంతో జరిపిన సంప్రతింపుల ఫలితంగా ఈ రెండుదేశాలమధ్య వాణిజ్య ఒడంబడిక కుదరవచ్చుననే ఆశాభావాన్ని ఆయన ప్రకటించాడు.

సోవియట్ ప్రతినిధివర్గం నాయకుడు మిఖ్యార్ నోవికోవ్, నేడు బయలుదేరిన ఇతర ప్రతినిధులుకూడా ఈ సమావేశం ఫలితాలను గురించి చర్చించడానికి నిరాకరించారు.

సైగాన్‌లో జాగ్రత్తలు

సైగాన్, డిసెంబర్ 20—

వియట్‌నామ్ జాతి ఉద్యమం ప్రారంభమైన 1946 డిసెంబర్ 19 వ తేదీ వార్షికోత్సవం సందర్భంగా విప్లవకారులు చర్యలు జరపగలరేమోనని జాగ్రత్తకోసమై నిన్న, నేడు ఫ్రెంచివారు సైగాన్ ప్రాంతంలో సిద్ధంగా వుంచబడ్డాయి.

1 వ పేజీ తరువాయి

డచ్ దురాగత నిరసన

సంగా గడిపివేయడానికి బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ వేసుకొన్న ప్లానులన్నీ డచ్‌వారు ఇండొనీసియాలో యుద్ధాన్ని పునః ప్రారంభించడంతో తారుమారైనాయి.

ఈ విషయం భద్రతా సంఘంలో చర్చకు వచ్చినప్పుడు డచ్ ప్రతినిధులెట్ట కేవలం అమర్యాదగా గాలికిపోయినా, కొంచెం కుటుకుదనంతోనే వ్యవహరించవలసినదిగా బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కడోగన్ ఆదేశించబడినట్లు తెలుస్తున్నది.

సామ్రాజ్య వాదానికి రోజులు చెల్లిపోయినప్పటికి ఇంకా దానిని పట్టుకునే ప్రయత్నాలు దానికి యత్నించడం మూలంగా ఏర్పడిన భయంకర పరిణామాల నెదుర్కొనడానికి సిద్ధంగా వుండవలసిందని సర్ కడోగన్ డచ్‌వారిని హెచ్చరించవచ్చునట.

డచ్‌వారు మిక్కిలి అనుచితమైన సమయంలోనే ఈ చర్య జరిపారనిమాత్రమే కొన్ని వర్గాలవారు తెగడుతున్నారు కాని డచ్ దురాక్రమణ చర్య పసిఫిక్ ప్రాంతంలోని కోమిన్ ఫారం చర్యలకు ఎంత ఎక్కువగా దోహదమీయగలదో అని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్, అమెరికన్, ఆస్ట్రేలియన్ రాయబారులు కూడా ఆందోళన పడుతున్నారు.

ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌ల సహాయంతో ఆసియా, దూరప్రాచ్యాలలో కమ్యూనిజాన్ని పూర్తిగా నిరోధించడంకోసం పాశ్చాత్య రాజ్యాలు తలపెట్టిన విస్తృత ఆర్థిక, సైనిక చర్యలను డచ్‌వారు గుర్తించివుండకపోవచ్చు.

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ వలెనే దూరప్రాచ్యంలో కూడా కమ్యూనిజం నిరోధానికి ప్రాచ్యరాజ్యాలయూనియన్‌ను నిర్మించడానికి జరుగుతున్న యత్నం, డచ్‌వారి చర్య మూలంగా విఫలమైపోయింది.

ఆస్ట్రేలియా, ఇండియాల ఆందోళన

అమెరికా ఉపవిదేశాంగ మంత్రితో ఉభయ రాయబారుల చర్చ

వాషింగ్టన్, డిసెంబర్ 20—

అమెరికాలోని ఇండియారాయబారి సర్ బెనెగల్ రామారావు ఇండొనీసియా పరిస్థితిని గురించి యునైటెడ్ స్టేట్స్ ఉపవిదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్‌తో 40 నిమిషాలపాటు చర్చించారు. ఈ సందర్భంలో ఇండియా ప్రజలు పడుతున్న ఆందోళనగురించే తాను మిస్టర్ లోవెట్‌కు తెలియజేశానని, సర్ రామారావు ఆ తర్వాత పత్రికా విలేఖరులతో అన్నారు.

ఇండియా ప్రజల మనస్తాపాన్ని పండిట్ నెహ్రూ తన ప్రకటనలో విపులంగా పేర్కొన్నాడనికూడా సర్ రామారావు అన్నారు.

ఆస్ట్రేలియన్ రాయబారి మిస్టర్ నార్మన్ జె. మాకిన్‌కూడా మిస్టర్ లోవెట్‌తో ఇండొనీసియాలోని పరిణామాలను గురించి చర్చించాడు. అయితే చర్చ వివరాలను వెల్లడించ నిరాకరించాడు.

ఆస్ట్రేలియా రేవు కార్మికులు

తిరిగి డచ్ ఓడలను నిషేధించవచ్చు

సిడ్నీ, డిసెంబర్ 21—

ఇండొనీసియాలోని పరిణామాల దృష్ట్యా డచ్ ఓడలలో రవాణా పనులను తిరిగి నిషేధించడాన్ని గురించి రేవు కార్మికుల యూనియన్‌వారు, వాటర్ ప్రంట్ వర్కర్స్ ఫెడరేషన్‌వారు మంగళవారంనాడు సమావేశమై నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

సిడ్నీ రేవులో వున్న ఒక్క ఓడ అబెర్నాక్ సోమవారంనాడు రేవుకార్మికులను సులభంగానే సమకూర్చుకోగలిగింది.

1945 లో జావాలో ముందుగా డచ్‌వారికి, ఇండొనీసియనులకు మధ్య యుద్ధం చెలరేగినపుడు డచ్ ఓడలలో సరకురవాణా పనులు చెయ్యడానికి ఆస్ట్రేలియన్ రేవు కార్మికులు నిరాకరించారు.

1947 ఆగస్టు అయిదవ తేదీని ఆస్ట్రేలియన్ ట్రేడ్ యూనియన్‌లో డచ్‌వారి సామగ్రిని, ఓడలనుంచి దింపడానికి ఎక్కించడానికి నిరాకరించవలసిందని పునరుద్ఘాటించింది. గత సంవత్సరం జూన్‌నెలనుంచి ఈ నిర్ణయం అమలుపరచబడి వుంది.

యూరప్ సంస్థల అసమ్మతి

లండన్, డిసెంబర్ 21—

యూరప్‌లోని ఇంపీరియలిస్టు వ్యతిరేక సంస్థల ప్రతినిధులు నేడు లండన్‌లోని డచ్ రాయబారిని కలుసుకొని, ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై డచ్ సైన్యాలు తిరిగి ముట్టడి ప్రారంభించడం పట్ల అసమ్మతి తెల్పుతున్నారు.

ఈ రాయబారవర్గంలోని ప్రతినిధులలో డాక్టర్ ఎన్. గంగూలి (ఇండియా), ఫెన్నర్ బ్రాక్వే (బ్రిటన్) ఎల్. కే. లాంబర్ట్ (ఆఫ్రికా) మున్నగువారున్నారు.

డచ్ ఇంపీరియలిజం పట్ల అసమ్మతి తెల్పడానికై, ఇండొనీసియన్ జాతీయోద్యమం పట్ల సానుభూతి ప్రకటించడానికై ఇక్కడ బాలాసభలు, సమావేశాలు జరగగలవని తెలుస్తున్నది.

పాకిస్తాన్ పార్లమెంటులో అడ్జర్న్‌మెంటు ప్రతిపాదన

కరాచీ, డిసెంబర్ 21—

ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై డచ్‌వారు ముట్టడి జరపడం గురించి, అందువల్ల పాకిస్తాన్ అసమ్మతి గురించి చర్చించే నిమిత్తం నేడు పాకిస్తాన్ పార్లమెంటులో పశ్చిమ పంజాబు ప్రతినిధి చౌధురి నజీర్ అహమ్మద్‌ఖాన్ అడ్జర్న్‌మెంటు ప్రతిపాదన చేశారు.

దీనిపై గురువారం వుదయం చర్చ జరగగలదు.

అమెరికా సహాయానికి ఇండొనీసియన్ ప్రతినిధి విజ్ఞాపన

వాషింగ్టన్, డిసెంబర్ 20—

ఇక్కడ ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు ప్రతినిధిగా వున్న డాక్టర్ సోమిత్రో ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు "ఆర్థికంగాను, రాజకీయంగాను సహాయం చేయవలసింద"ని నేడు అమెరికాకు విజ్ఞప్తి చేశారు.

డచ్‌వారు "పోలీసు చర్యను" ప్రారంభించినందున మార్షల్ ప్రణాళిక రీత్యా హాలెండ్‌కు ముట్టవలసిన సహాయాన్ని తగ్గించి వేయడం విషయం "శ్రద్ధగా ఆలోచించవలసిందని" కూడా అతడు అమెరికాను కోరాడు.

డాక్టర్ సోమిత్రో అమెరికా ఉప విదేశాంగ మంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్‌తో సంప్రతించిన పిమ్మట పత్రికావిలేఖరులతో ఇలా అన్నాడు:

"మా నాయకులు అరెస్టు చేయబడినప్పటికి మా రిపబ్లికన్ ప్రభుత్వం డచ్‌వారిని తీవ్రంగా ప్రతిఘటించడానికి కృతనిశ్చయమైవున్నదని నేను మిస్టర్ లోవెట్‌కు విశదంచేశాను. సుమత్రాలోని బూకిట్టింగినుంచి మా కొత్త రిపబ్లికన్ ప్రభుత్వం తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది.

"సుమత్రాలోని బూకిట్టింగిని కూడా డచ్‌వారు ఆక్రమించుకున్నట్లయితే రిపబ్లికన్ ప్రభుత్వం మరొక చోటికి మారి పనిచేస్తుంది.

"మా ఆధీనంలో ఏమాత్రం భూభాగం వున్నప్పటికి అక్కడ మా ప్రభుత్వం పనిచేస్తూనే వుంటుంది. కడకు అక్కడ మేము ఉండడానికి ఆస్కారంలేకపోతే మా ప్రభుత్వాన్ని ప్రవాసంలో వుండే నడుపుతాము."

డాక్టర్ సోమిత్రో ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వంలో విదేశ వాణిజ్య, ఆర్థికశాఖలకు మంత్రి.

డాక్టర్ సోమిత్రో మిస్టర్ లోవెట్‌తో సంప్రతిస్తూవున్న సమయంలో ఆస్ట్రేలియా ప్రతినిధి మిస్టర్ నార్మన్ జె. ఓ. మాకిన్ ఇండొనీసియాలో విషమపరిస్థితిని గురించే మిస్టర్ లోవెట్‌తో చర్చించడానికి బయటవేచి వున్నాడు.

ఇండియా ప్రతినిధి సర్ బి. రామారావుకూడా మిస్టర్ లోవెట్‌ను కలుసుకొని ఈ సమస్యను గురించి చర్చించబోతున్నాడు.

"డచ్ సేనలు వెంటనే యుద్ధం విరమించాలి"

డచ్ పార్లమెంటులో కమ్యూనిస్టు తీర్మానం ఓటమి

హేగ్, డిసెంబర్ 21—

నిన్నరాత్రి డచ్ పార్లమెంటులో "ఇండొనీసియాలో డచ్ సైనికదళాలు యుద్ధాన్ని వెంటనే విరమించాలని" కోరుతూ కమ్యూనిస్టు సభ్యులు తెచ్చిన తీర్మానం వీగిపోయింది. తీర్మానానికి ప్రతికూలంగా 88 వోట్లు, అనుకూలంగా ఎనిమిది వోట్లు వచ్చాయి.

ప్రస్తుత పరిస్థితులలో డచ్‌వారు ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా తీసుకొంటున్న చర్య "అనివార్యమైనద"న్న అభిప్రాయాన్ని ఒక కమ్యూనిస్టులు తప్ప తక్కిన అన్నిపార్టీల సభ్యులు ఆమోదించారు.

రిపబ్లికన్ నాయకులపై కఠినచర్య తీసుకోబడదని డచ్ విదేశాంగమంత్రి ప్రకటన

హేగ్, డిసెంబర్ 20—

డచ్ విదేశాంగ మంత్రి మిస్టర్ డి యు స్టిక్కర్ నిన్నరాత్రి ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ ఇలా అన్నాడు:

"రిపబ్లికన్ రాజధాని జోగ్జకార్తాలో అరెస్టు చేయబడిన రిపబ్లికన్ నాయకులపై ఎట్టి కఠినచర్య తీసుకోబడదు.

"ఈ నాయకులను వారి హోదాకు తగినట్లుగా ఆదరిస్తాం. వీలైతే వారిని వారి గృహాలలోనే వుండనియడానికి ప్రయత్నించదల్చుకున్నాము.

"నెదర్లెండ్స్ ప్రభుత్వం ఈ పోలీసు చర్యను సాధ్యమైనంత శీఘ్రంగా ముగించడానికి యత్నిస్తున్నది."

"న్యూయార్క్ టైమ్స్" సునిశిత విమర్శ

నెదర్లెండ్స్ ప్రభుత్వ చర్యను నిరసిస్తూ న్యూయార్క్ "టైమ్స్" పత్రిక ఈ క్రింది విధంగా విమర్శించింది:

"ఇంతకుపూర్వం జరిగిన ఒడంబడికలన్నింటిని డచ్ ప్రభుత్వం ఉల్లంఘించింది. అత్యంత జాతీయ చైతన్యపూరితమైన ఇండొనీసియన్ రిపబ్లిక్‌తో గల వివాదాన్ని తన యిష్టానుసారం పరిష్కరించుకోవాలని డచ్‌వారు ఆయుధ ప్రయోగానికి పూనుకున్నారు.

"డచ్‌వారి చర్య అనుచిత మనడానికి అనేక కారణాలు కలవు.

డచ్‌వారి సైనికచర్య మూలంగా భావిలో డచ్, ఇండొనీసియన్ సంబంధబాంధవ్యాలకు మాత్రమేకాక, అఖిల ఆసియా, పాశ్చాత్యరాజ్యాలమధ్య సంబంధబాంధవ్యాలకు సయితం భంగం వాటిల్లగలదు.

"ఈ సమస్య పరిష్కారం కావడమో, కాకపోవడమో సనుసరించి, ఆసియాలో భావి సంఘటనలు, పశ్చిమ యూరప్ భవిష్యత్తు ఆధారపడి వుంటగలవు."

లండన్ "టైమ్స్" ఖండన

లండన్ "టైమ్స్" పత్రిక డచ్ చర్యను ఈ క్రింది విధంగా విరసించింది:

"ఇండొనీసియన్ రిపబ్లిక్‌తో తిరిగి సంఘర్ష [illegible]

దివ్య దేశం

చికాగో, డిసెంబర్ 20—

"వెల్టేనియా" (దివ్యదేశం) అనబడే ఒక నూతన దేశం అవతరించిందని ఒక చికాగో ఇంజనీర్ మిస్టర్ జేమ్స్ థామస్ మంగన్ నేడొక ప్రకటన చేశాడు.

ఈ దివ్యదేశం పేరట భూమికి అన్ని వైపులా వున్న ప్రదేశం అంతా తన అధికారంలోకి వచ్చిందని మిస్టర్ జేమ్స్ మంగన్ ప్రకటించాడు.

ఈ సంగతి ప్రపంచంలో అన్నిదేశాల అధిపతులకు తెలియచేసి, ఐక్యరాజ్యసమితికి తాము ప్రకారం ద్వారా తెలియచేయడమైనదని మిస్టర్ మంగన్ ప్రకటించాడు. సర్వోన్నతులైన, పవిత్రమైన అయిన ఈ దేశాల ప్రదేశంపై ఇతరదేశాలు ఎవ్వరైనా తమ హక్కును ప్రతిష్ఠించుకోడానికి ప్రయత్నం చెయ్యలేరు అని కూడా ఈయన ప్రకటించాడు. ఎవ్వరికీ చెందని నక్షత్రాలు, తోకచుక్కలు మాత్రమే ఈ దేశంలో యథేచ్ఛగా విహరించడానికే హక్కు ఇవ్వబడిందని మిస్టర్ మంగన్ అన్నాడు.

ఈ దివ్యదేశంలో ప్రకృతిసిద్ధంకాని కృత్రిమమైన వస్తువులేవీ ప్రవేశించకుండా నిషేధించబడిందని మిస్టర్ మంగన్ ప్రకటించాడు. ఈ నూతన దేశపు రాజ్యాంగం అప్పుడే తయారవుతున్నదని కూడా ఈయన ప్రకటించాడు.

"వెల్టేనియా" మన భూగోళానికి తుల్యంగా వుండగల 8 వేల మైళ్ళ వ్యాసంవున్న గోళమని, అత్యుత్తమగుణ సంపదగల మహా యోధులకు మాత్రమే ఈ దేశంలో ప్రవేశార్హత వున్నదని మిస్టర్ మంగన్ వివరించాడు.

సెకండుకు పద్దెనిమిదిన్నర మైళ్ళ వేగంతో భూమి ఇప్పుడే ఖాళీచేసిన ప్రదేశాన్ని అర్ధరాత్రి గడచిన తరువాత తొమ్మిది నిముషాలకు ఈ "వెల్టేనియా" ఆక్రమించుకున్నదని మిస్టర్ మంగన్ పేర్కొన్నాడు.

అయితే "వెలెనియా" మిత్రరాజ్య సమితిలో సభ్యత్వానికి దరఖాస్తు చేస్తుందో, లేదో వివరాలేమీ తెలియడంలేదు.

[illegible] జరపవలసిందని డచ్‌వారిని ప్రోద్బలపరచడం భద్రతాసంఘం ప్రథమ కర్తవ్యం."

"డచ్‌వారు బలప్రయోగమే గత్యంతర మనుకున్నట్లయితే, వియత్‌నామ్‌లో ఫ్రెంచివారు చిక్కుకున్నట్లుగా, గొరిల్లా దళాలతో అంతు లేకుండా పోరాటం చెయ్యవలసి వస్తుంది."

పండిట్ నెహ్రూ చేసిన హెచ్చరిక ప్రశక్తి తెచ్చి "టైమ్స్" ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించింది:

"ఇండియా మాత్రమేకాక, ఆగ్నేయ ఆసియాలోని ఇతర కొత్తరాజ్యాలు కూడా ఇండొనీసియాలో సంఘటనలపట్ల ఎంత ఆతురతచెందుతున్నవో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఉద్ఘాటించడానికి ఇది ప్రథమం కాదు."

ఇండియా లీగ్ వినతి

న్యూయార్క్, డిసెంబర్ 21—

మార్షల్ ప్రణాళిక క్రింద నెదర్లెండ్స్‌కు ధనసహాయం నిలిపివేయవలసిందని అమెరికాలోని ఇండియా లీగ్ ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కోరుతూ ఒక సందేశం పంపింది.

కొరియా ప్రజల దృఢసంకల్పం

సుస్థిర ప్రజాస్వామిక రాజ్యంగా చెయ్యాలని

హాఫ్‌మన్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 18—

"ఎంత కష్టపడి అయినప్పటికి కొరియాను బలవత్తరమైన ప్రజాస్వామిక రాజ్యంగా చెయ్యడానికి కృతనిశ్చయులై వున్న ఉద్యోగులు నాకు అక్కడ కనిపించారు" అని అమెరికా ఆర్థిక సహకార వ్యవహర్త మిస్టర్ పాల్ హాఫ్‌మన్ నేడు ఇక్కడ అన్నాడు.

"కొరియాలో స్వాతంత్ర్యమంటే ఏమో అక్కడి ప్రజలు తొలిసారిగా గ్రహించి, దానిని అనుభవిస్తున్నారు. ఆ స్వాతంత్ర్యాన్ని ఎంత కష్టపడి అయినా నిలుపుకొనడానికి వారు సిద్ధంగా వున్నారు. ఉత్తరకొరియా ప్రజల పరిస్థితికంటె దక్షిణ కొరియా ప్రజల పరిస్థితి ఎంతోమేలు" అని మిస్టర్ హాఫ్‌మన్ అన్నాడు.

ఇండొనీసియాలో డచ్‌వారు జరుపుతున్న చర్యనుగురించిగాని, హాలెండ్‌కు మార్షల్ ప్రణాళికద్వారా సహాయం అందచెయ్యవలెనన్న ఇండొనీసియా వినతిని గురించిగాని వ్యాఖ్యానించడానికి మిస్టర్ హాఫ్‌మన్ నిరాకరించాడు.

చైనా విషయం చాలా అనిశ్చితంగా వుందనీ, ఒకవేళ అమెరికా చైనాకు ఏదైనా సహాయం చెయ్యడమే కనక సంభవిస్తే 1949 జూన్ 30 వ తేదీవరకు కొంత మొత్తం కేటాయించి, పరిస్థితి అటో ఇటో తేలేవరకు కొత్త సహాయాన్ని కోరవలదని చెప్పవచ్చునని కూడా ఇతడు అన్నాడు.

న్యూయార్క్ నగరానికి మంచు తుపాను దెబ్బ

రెండు పరగణాలలో 17 మంది మరణం

న్యూయార్క్, డిసెంబర్ 20—

న్యూయార్క్, న్యూ ఇంగ్లండ్ పరగణాలను ఆదివారంనాడు తీవ్రత్వపరచిన మంచు తుపాను ఫలితంగా అధమం 17 మంది అయినా మరణించి వుంటారు.

న్యూయార్క్ నగరంలో అయిదుగురు, న్యూజెర్సీలో అయిదుగురు, న్యూ ఇంగ్లండ్‌లో ఏడుగురు మరణించారు.

ఇతర ప్రాంతాలలో అరుగురు మరణించినట్లు వార్తలు వచ్చాయి.

కాశ్మీర్ సైనిక పరిస్థితి

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 21—

భావి భారత సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ కరియప్పతో, కాశ్మీర సైనిక పరిస్థితిని గురించి కాశ్మీర్ కమిషన్ సభ్యుడు డాక్టర్ లోజానో నేడు చర్చించాడు.

అమెరికాలో వాణిజ్యానికి భారతీయులకు స్వేచ్ఛ అవసరం

సర్ చున్నీలాల్ మెహతా అభిభాషణ

బొంబాయి, డిసెంబర్ 21—

ఆసియాకుకూడా — ముఖ్యంగా ఇండియాకు, మార్షల్ ప్రణాళిక వంటిదానిని రూపొందించాలని మిస్టర్ లూయిస్ ఫిషర్ ఇటీవల చేసిన సూచనపై విఖ్యాతుడైన పెట్టుబడిదారు సర్ చున్నీలాల్ మెహతా వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు.

"మిస్టర్ ఫిషర్ సూచించిన విధంగా ఇండియాకు మార్షల్ ప్రణాళికవంటి ప్రణాళికప్రకారం అమెరికా ధనసహాయం చెయ్యాలని అందరు అంగీకరిస్తున్న విషయమే. త్వరలోనే పెక్కు యూరోపియన్ దేశాలు, జపాన్‌కు కూడా కొత్త మార్కెట్లు అవసరమౌతాయని మిస్టర్ ఫిషర్ చెప్పారు. ఆ దేశాలతోపాటు అమెరికాకు కూడా మార్కెట్లు అవసరమే.

"ఇండియాకు నేడు ఎంతో యంత్ర సామగ్రి అవసరమైవున్నది. అట్టి యంత్ర సామగ్రి ఇండియాకు సరఫరా కాగల ప్రణాళిక ఏదైనా హర్షణీయమే. ఏమైనా ఇండియా, అమెరికాల మధ్య సుహృద్భావాన్ని పెంపొందించే నిమిత్తము, వాణిజ్య వ్యాపారాల అభివృద్ధి నిమిత్తమూ ఒడంబడికలు జరగడం ముందు అవసరం. ఇట్టి ఒడంబడికలు ప్రస్తుతం లేనందువల్ల ఇండియన్ వ్యాపారస్థులకు అమెరికాలో స్వేచ్ఛగా వాణిజ్యంచేసుకోడానికి వెసులుబాటు లేకుండావున్నది. కాని, అమెరికన్ వ్యాపారస్థులకు మాత్రం ఇండియాలో పూర్తిగా స్వేచ్ఛ యివ్వబడుతున్నది. సాధ్యమైనంత త్వరలో, ఉభయదేశాల వ్యాపారస్థులకు, ఉభయ దేశాలలోను సమానావకాశాలు, సమాన స్వత్వాలు కలిగేటట్టు తగు యేర్పాట్లు చెయ్యాలి."

అమెరికా ధనసహాయం "బంధనం కాకూడదు"

మిస్టర్ యూసఫ్ మెహరాలీ ఇలా అన్నారు:

"ఆసియా సహాయంచేసే నిమిత్తం మార్షల్ ప్రణాళిక ఒకటి సత్వరమే రూపొందించబడాలని, భారతమిత్రుడైన మిస్టర్ లూయిస్ ఫిషర్ సూచిస్తున్నాడు. ఇండియాకు సంబంధించినంతవరకు, సౌహార్దపూర్వకంగా ఎవరు సహాయంచేస్తామన్నప్పటికీ హర్షించవలసిందే. అయితే, అట్టి సహాయం, రాజకీయంగాగానీ, ఆర్థికంగాగానీ — ఇండియాకు బంధనంగా పరిణమించకూడదు. ఇండియా ఇటీవలనే స్వతంత్రమయింది. సైనిక రీత్యాగానీ, ఇతర విధాలుగానీ ఎట్టి బంధనాలలోను అది చిక్కుకోబోదు."

అస్లో, డిసెంబర్ 20—

నార్వీజియన్ విదేశాంగ కార్యాలయంలో సమాచారశాఖ డైరెక్టర్ జెన్స్‌బచిన్ ఇండియాలో ప్రధాన నార్వీజియన్ ప్రతినిధిగా [illegible] బడ్డారు.

"రైల్వేకార్మికులు సమ్మె చేయడంతగదు"

తమిళనాడు ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ హెచ్చరిక

మద్రాసు, డిశెంబర్ 21—

ఇండియా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ శాఖకు తమిళనాడు కమిటీ కార్యవర్గం వారు జనాబ్ శ్రీ సి. ఎమ్. షెరీఫ్ అధ్యక్షతకింద సమావేశమై "నేటి పరిస్థితులలో రైల్వే సమ్మె దేశానికి హానికరం. రైల్వేకార్మికుల భవితవ్యానికి ప్రమాదకరం" అని హెచ్చరిక చేస్తూ ఒక తీర్మానం చేశారు. మద్రాసు ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక విధానాన్ని విమర్శిస్తూ, కార్మికులు-యజమానుల మధ్యవున్న తగాదాలను సత్వరం పరిష్కరించడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయడంలేదని విమర్శిస్తూ మరొక తీర్మానం చేశారు.

రాష్ట్రీ - పురపాలక సంఘాలలోని చిన్న జీతగాళ్ళకు జీవనభృతికి తగిన వేతనాలు సౌకర్యాలు కలగజేయడానికి వీలుగా కమిటీ నియామకం వెంటనే జరగాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

చెన్నరాష్ట్రంలో టెక్స్‌టైలు కార్మికుల పనుల పేటాయింపు, వేతనాలనిర్ణయం విషయంలో ప్రభుత్వం తృప్తికరంగా వ్యవహరించడంలేదని విమర్శిస్తూ మరొక తీర్మానం చేశారు టీ-కాఫీ తోటలలోని కార్మికుల విషయంలోను, రైల్వే కార్మికులపట్ల కేంద్రప్రభుత్వం చాలా అశ్రద్ధగా వ్యవహరిస్తున్నదని విమర్శిస్తూ తీర్మానాలు చేశారు.

నేటి క్లిష్టపరిస్థితులలో సమ్మె చేయడానికిగాను 1949 జనవరిలో బాలెట్ తీసుకోవాలని దక్షిణాది రైల్వే కార్మికులు నిర్ణయించడం సముచితంకాదని పేర్కొంటూ చెన్నపురి మాజీ షెరీఫ్ మిస్టర్ షఫీ మహమ్మద్ నేడొక ప్రకటన చేశారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు కాదని దక్షిణాది రైల్వే కార్మికులు సమ్మె బాలెట్ తీసుకొన్న సందర్భంలో, డిసిప్లినరీ చర్యలు తీసుకోవాలి. దక్షిణాది రైల్వే కార్మిక యూనియన్ ను అనుబంధ సంస్థగా తీసివేయాలని కూడా జాతీయ ట్రేడ్ యూనియన్ బోర్డువారు నిర్ణయించారు.

జనవరి 30 వ తేదీన సమ్మె బాలెట్ తీసుకోవాలని బి. ఎన్. అండ్ సి. ఐ. రైల్వే కార్మికులు తీర్మానించారు. జనవరి 14 వ తేదీకి బాలెట్ పూర్తికావాలని నిర్ణయం చేశారు. జి. ఐ. పి. రైల్వేవారు సమ్మె చేయడం, చేయకపోవడం జనవరి 12 వ తేదీ నాటికి తెలుస్తుంది.

ఇండియా రైల్వే కార్మిక ఫెడరేషన్ నిర్ణయం ప్రకారం సమ్మె బాలట్ తీసుకోవాలని తూర్పు ఇండియా రైల్వే యూనియన్ కేంద్ర కమిటీ నిర్ణయించింది. జనవరి 15 లోగా ఈ కార్యక్రమం ముగింపు కావాలని కూడా వీరు తీర్మానించారు.

ఎమ్. అండ్. ఎస్. ఎమ్. రైల్వే కార్మికులు కూడా జనవరి 7 నుంచి 15 వ తేదీ లోగా సమ్మెబాలెట్ తీసుకోవాలని నిర్ణయించారు.

[illegible] హిందూస్థానీ సంగీత సంఘ సమావేశం ఈ నెల 25 వ తేదీ మధ్యాహ్నం [illegible] తిరుపతి కోమలమ్మ సత్రంలో [illegible].

ఇండియాకు ధన సహాయం

యునైటెడ్ స్టేట్స్ వైఖరి వివరణ

ఉభయదేశాల మిత్రత్వసంధికి తుది ఉత్తరువులకు నిరీక్షిస్తున్నామని హెండర్సన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిశెంబర్ 21—

ఇండియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఇండియా-అమెరికాలమధ్య మిత్రత్వసంధిని రూపొందించే నిమిత్తం ఉభయప్రభుత్వ ప్రతినిధులు పెక్కుమారులు సమాలోచనలు జరిపారనీ, తమతమ ప్రభుత్వాల తుది ఉత్తరువులకొరకు వారిప్పుడు ప్రతీక్షిస్తున్నారనీ ప్రకటించారు.

ఇండియా పురోభివృద్ధికి ఋణం అవసరమైన పక్షంలో అది న్యాయిత అంతర్జాతీయ బ్యాంకిని అర్థించవలసి వుంటుందనీ, లేనిపక్షంలో అమెరికా ఎగుమతి-దిగుమతి వ్యవహారాల బ్యాంకివద్ద ఇండియా ప్రభుత్వానికీ, ప్రయివేటు కేపిటలిస్టులకు కూడా ఋణం లభించవచ్చుననీ ఆయన సూచించారు.

ఇక మూడవ పక్షంలో, అమెరికన్ కాంగ్రెస్ ప్రత్యేక శాసన నిర్మాణానికి పూనుకొనడం ద్వారా ఇండియాకు ధనసహాయం లభించగలదనీ, కాని, కొన్నికొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో మాత్రమే అమెరికన్ కాంగ్రెస్ అట్టి కార్యాచరణకు పూనుకొంటుందనీ, ఇండియాకు అట్టి ప్రత్యేక సహాయాన్ని అందజెయ్యవలసినట్టి విపరీత విపత్కర పరిస్థితులు ఇండియాలో నేడున్నవని తాను భావించడంలేదనీ ఆయన ఉద్ఘాటించారు.

ఇండియాకు చేరుకొన్న పిమ్మట మిస్టర్ లాయ్ హెండర్సన్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించడం ఇదే మొదటిసారి.

ఇప్పటికే స్థిరమైన ప్రాతిపదికపై రూపొందిన ఇండో-అమెరికన్ సుహృద్భావ సంబంధ బాంధవ్యాలను దృఢతరం చెయ్యడానికే తాను కృషి చెయ్యగలనని మిస్టర్ హెండర్సన్ ఉద్ఘాటించారు. అమెరికన్ల పట్ల ఇండియా ప్రజలలో ఆదరభావం కలదనీ, అయినప్పుడు తక్కువ ప్రపంచానికి మార్గదర్శకమయ్యేటట్టు ఉభయదేశాలమధ్య సహకార సద్భావ సంబంధాలను ఏల అభివృద్ధి చెయ్యకూడదో కారణం కనబడదనీ కూడా ఆయన అన్నారు.

ఇండియా-అమెరికాల మధ్య మిత్రత్వ సంధిని రూపొందించే నిమిత్తం ఉభయదేశాల మధ్య ఎంతవరకు సంభాషణలు సాగాయన్న ప్రశ్నకు సమాధానంగా ఆయన ఇలా చెప్పారు.

"ఉభయ ప్రభుత్వ ప్రతినిధులమధ్య ఈ విషయమై పెక్కుమారులు సమాలోచనలు జరిగినాయి. తమతమ ప్రభుత్వం తుది ఉత్తరువుల కొరకు వారిప్పుడు ప్రతీక్షిస్తున్నారు. వారు జరిపిన కర్షణ పర్యవసానంత త్వరలోనే తేలగలదని ఆశిస్తున్నాను. ఇండియాతో మాకుగల సుహృద్భావ సంబంధబాంధవ్యాలను ఒడంబడిక రూపంలో నిబంధించాలని మేము తీవ్రంగా వాంఛిస్తున్నాము. అప్పుడు అనేక సమస్యలు పరిష్కారం కావడానికి వలనుపడుతుంది."

యూరప్ దేశాలకే మార్షల్ ప్రణాళిక

"మార్షల్ ప్రణాళిక ఇండియాకు, తక్కిన ఆసియా దేశాలకు కూడా వర్తింపజెయ్యబడ గలదా?" అన్న ప్రశ్నకు బదులు చెబుతూ ఆయన ఇలా ఉద్ఘాటించారు:

"యూరప్‌దేశాలకు గల ఉత్పాదన సామర్థ్యాన్ని పునరుద్ధరించే వుద్దేశంతోనే అమెరికా వాటికి ఆర్థిక సహాయం చేస్తున్నది. యుద్ధానికి పూర్వం ఈ దేశాలలో ఎంతో పారిశ్రామికోత్పత్తి జరుగుతూవుండేది. యుద్ధం గడచిన పిమ్మట పారిశ్రామికోత్పత్తి చేసే కార్యభారాన్ని చాలావరకు అమెరికా వహిస్తున్నది. ఈ భారాన్ని తగ్గించుకొనే వుద్దేశంతోనే అమెరికా యూరప్‌దేశాలకు సహాయపడుతున్నది. అయితే, యూరప్‌దేశాలకువలెనే ఇతరదేశాలకు కూడా ఇదేవిధంగా ఏల సహాయం చెయ్యకూడదనే ప్రశ్న వుదయించవచ్చు. యూరప్ దేశాలకు ఒక యంత్రాన్ని సరఫరాచేస్తే— వాటి నిమిత్తం ఒక డాలర్‌ను ఖర్చుచేస్తే— ఇతర దేశాలలో ఖర్చుచేసినదాని కన్న అక్కడ విశేషంగా వుత్పత్తి జరుగుతుంది.

"అమెరికా యూరప్ దేశాలకు ఇలా ధన సహాయం చెయ్యడం ఈ దేశాలలో డాలర్ ఇంపీరియలిజాన్ని స్థాపించడానికే నని ప్రచారం చెయ్యబడుతున్నది. కాని, ఇది ఎంతమాత్రం నిజంకాదు. తనవద్ద ధనసహాయం పొందుతున్న దేశాలపై అమెరికా ఎన్నడూ ఎట్టివైన వొత్తిడి తీసికొని రాలేదు. అనేక ప్రపంచ సంస్థల సమావేశాలలో మార్షల్ ప్రణాళిక ప్రకారం ధన సహాయం పొందుతున్న పెక్కుదేశాలు అమెరికన్ విదేశాంగవిధానానికి ప్రతికూలమైన అభిప్రాయాలు ప్రకటిస్తూ వచ్చాయి."

"డచ్‌వారు ప్రస్తుతం ఇండోనేసియాలో అనుసరిస్తున్న విధానంపట్ల వారికి ధన సహాయం చెయ్యడానికి అమెరికా ఏల నిరాకరించకూడదని విన్నవన్నొకరు ప్రశ్నించారు. ఇండోనేసియా పరిస్థితిని గురించి అమెరికా ఎంతో ఆతృతచెందుతున్నది. ఈ సమస్యనుగురించి భద్రతాసంఘంలో ప్రస్తావించడానికి అది ప్రయత్నిస్తున్నది. కాని, మార్షల్ ప్రణాళిక ప్రకారం హాలెండ్ ధన సహాయం పొందుతున్నదికదా అని చెప్పి రాజకీయ వ్యవహారాలలో దానిపై ఒత్తిడిచెయ్యడం భావ్యంకాదు. ఆర్థిక సహాయంచేసి తద్వారా రాజకీయ ప్రయోజనాలను సాధించదలుంచే, ఆర్థిక సామ్రాజ్యతత్వంలో చిక్కుకొనడమన్న మాటే."

ఇండియాకు ఋణం లభించగల అవకాశాలు

అమెరికా నుంచి ఇండియాకు ఎలా ఋణం లభించగలదనే విషయమై ప్రస్తావిస్తూ మిస్టర్ హెండర్సన్ ఇలా అన్నారు:

"ఇతర ఆర్థికాభివృద్ధికి తనకు గల సాధన సంపత్తితో సాధ్యమైనంతవరకు సహాయపడడమే అమెరికా ప్రాథమిక విధానం. అందువల్ల ఇండియాకు అమెరికా ఎంతవరకు సహాయం చెయ్యగలదనేది- (1) అమెరికాకు ఎంతవరకు సాధన సంపత్తి కలదన్న విషయంపైన; (2)—ఇండియా ఏమి వాంఛిస్తున్నదనే విషయంపైన; (3)— అట్టి సహాయం ఇండియాలో ఉత్పత్తిని అధికం చెయ్యడానికి ఎంతవరకు పునకరించగలదనే విషయంపైన ఆధారపడి వుంటుంది. ఇండియా ధనసహాయం పొందడానికి అనేక మార్గాలున్నవి.

మొదటిది:—ఇండియా ముందు న్యాయత, అంతర్జాతీయ బ్యాంకిని ధనసహాయం అర్థించవలసి వుంటుంది. ఇది అమెరికన్ సంస్థకాదు. ఈ బ్యాంకిలో ఇండియాకు సభ్యత్వమున్నది ఈ బ్యాంకి నుంచి ఋణం పొందడం ఇండియాకు సమ్మతమైతే, ఎందునిమిత్తం ఈ ఋణం చెయ్యబడుతున్నదో అది అంతర్జాతీయ బ్యాంకికి తెలియజేస్తే, ఆ బ్యాంకివారు ఆ ప్రణాళికలను ఆమోదిస్తే, ఇండియాకు ఋణం లభించవచ్చు.

రెండవ పద్ధతి, అమెరికా ఎగుమతి—దిగుమతి వ్యవహారాల బ్యాంకిపద్దనుంచి కూడా ఇండియా ఋణం పొందవచ్చు. ఇది అమెరికన్ సంస్థ. అయితే, ఇది స్టేట్ డిపార్టుమెంటు ఆదేశాల ప్రకారం వ్యవహరించేదికాదు. ఏమైనా, విదేశ వాణిజ్య, వ్యాపారాలను పెంపొందించే నిమిత్తం ఈ సంస్థ నెలకొల్పబడింది ఈ బ్యాంకి షరతులకు అనుగుణంగా ఇండియా ఋణంకోరే పక్షంలో అది మంజూరు చెయ్యవచ్చు.

ఇక మూడవపద్ధతి:—అమెరికన్ కాంగ్రెస్ ప్రత్యేక శాసన నిర్మాణానికి పూనుకొనడం ద్వారా ఇండియాకు ఋణం లభించవచ్చు. కాని, కొన్నికొన్ని అసాధారణ పరిస్థితులలో మాత్రమే ఇట్టి యేర్పాటు సంభవమౌతుంది. అమెరికన్ కాంగ్రెస్ ఏమిచెయ్యనున్నదో సరిగా నేను జోస్యం చెప్పలేకపోయినా ఇండియాను సహాయించేసే నిమిత్తం ఆది ప్రత్యేక శాసన నిర్మాణానికి పూనుకొంటుందని భావించను ఆర్థిక పురోభివృద్ధి కార్యక్రమం నిమిత్తం ఇండియాకు ధనసహాయం నేడు అత్యావశ్యకమే. అయినప్పటికీ, కాంగ్రెస్ ప్రత్యేక శాసననిర్మాణం ద్వారా సహాయపడవలసిన పరిస్థితి ఏదీ ప్రస్తుతం ఇండియాలో లేదని నా అభిప్రాయం."

ప్రైవేటు ఋణాలు

"ప్రైవేటు ఋణాల ద్వారా ఇండియాకు అమెరికా ప్రభుత్వం సహాయపడగలదా," అని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:

"అమెరికాలోని పెట్టుబడిదారులలో తమ పెట్టుబడిని విదేశాలలో వినియోగించాలనే ఆకాంక్ష లేదు. వారి పెట్టుబడి వినియోగానికి అమెరికాలోనే ఎన్నో అవకాశాలున్నవి. అయితే, ఎక్కువ ప్రమాదభూయిష్టంకాని పరిస్థితులు వున్నప్పుడు, ఇండియాప్రభుత్వం కోరినప్పుడు, అమెరికన్ పెట్టుబడిదారులు ఇండియాలో తమ పెట్టుబడిని వినియోగించడానికి అంగీకరించవచ్చు. అసలు ఇదికాక, ఇండియాకు సాంకేతిక విషయాలలో సహాయంచెయ్యాలని అమెరికా ఎక్కువ ఆసక్తి పడుతున్నది. అమెరికాలో ఎంతోమంది సాంకేతిక విషయజ్ఞులు వున్నారు. ఇట్టి సాంకేతిక నిపుణులు ఇప్పటికే ఇండియాలో,— విభిన్న పారిశ్రామిక సంస్థలలోను, రాష్ట్ర ప్రభుత్వాలక్రిందను— ఎంతోమంది పని చేస్తున్నారు. క్రమేణా అమెరికన్ పెట్టుబడిదారులు ఇండియాలో తమ పెట్టుబడిని వినియోగించ గలరనే ఆశిస్తున్నాను. ప్రస్తుతం ఇండియా తన రాజ్యాంగ విధానాన్ని రూపొందించుకొంటున్నది. ఇండియాలో ఎట్టి ఆర్థికవ్యవస్థనెలకొల్పబడాలనే విషయంకూడా నిర్ధరించబడుతున్న తరుణమిది. అందువల్ల, ప్రతీక్షించి చూదామనే దృష్టితో అమెరికన్ పెట్టుబడిదారులు వ్యవహరిస్తున్నారు. అసలు విదేశాల పెట్టుబడిని ఇండియా నేడు వాంఛిస్తున్నదో, లేదో కూడా నాకు తెలియదు."

"అమెరికాలోని ప్రైవేటు పెట్టుబడిదారులు ఇండియాలోని కరణార్థులకు తోడ్పడగలరా? అన్న ప్రశ్నకు బదులు చెబుతూ, ఈ విషయంలో మిత్రరాజ్యసమితిని అర్థించడం సముచితమనీ అంతేకాక, ఈ విషయంపట్ల ఆసక్తికల ప్రజాసేవక సంస్థలనేకం అమెరికాలో కలవనీ ఆయన వుద్ఘాటించారు.

ఇండియాతో మైత్రిని పెంపొందించుకోవాలని అమెరికా కాంక్షిస్తున్నట్టు ప్రకటిస్తూ మిస్టర్ హెండర్సన్ ఇలా అన్నారు:

"అమెరికాతో చెలిమి చేసుకొన్నంత మాత్రంచేత, ఇతరదేశాలతో తనకు గల సౌహార్ద సంబంధాలను ఇండియా తెగతెంపులు చేసుకో నక్కరలేదు.

"ప్రపంచంలో "కూటాలు" యేర్పడుతున్నవని ప్రజలు ప్రసంగించడం తరచు వినబడుతున్నది. కాని, అమెరికా విదేశాంగ విధానాన్ని నిర్ణయించినవారికి ఈ "కూటాలను" నిర్మించాలనే తలంపేమీ లేనేలేదని నా విశ్వాసం. ఏప్రాంతంలోనూ పలుకుబడి సంపాదించాలనిగాని, తన ప్రాభవాన్ని వ్యాప్తిచేసుకోవాలనిగానీ అమెరికా ఆశించడంలేదు. అమెరికా చెలిమి కోరుతున్నది. మిత్రరాజ్యసమితి సూత్రాలకు కట్టుబడి వుండే ఏ దేశంతోనైనా సరే అది మైత్రి నెరపుకొంటుంది. క్రమబద్ధమైన ప్రపంచ వ్యవస్థ నిర్మాణం జరగాలంటే, మిత్రరాజ్యసమితి సూత్రాల ప్రకారం ప్రవర్తించక తప్పదు. ఏ దేశానికైనా విరుద్ధంగా కూటాలను నిర్మించాలని అమెరికా ఆశపొయ్యడం లేదు.

"ఇండియా, అమెరికాల మధ్య ఆర్థికమైన సంబంధ బాంధవ్యాలనే కాక, సాంస్కృతిక సంబంధ బాంధవ్యాలను కలుపుకోవాలనికూడా అమెరికా కాంక్షిస్తున్నది. అమెరికాలోని వివిధవిద్యాసంస్థలలో 1,500 మందికిపైగా భారతీయవిద్యార్థులు శిక్షణపొందుతున్నారు. అమెరికాలో ఇండియన్ రేడియో కార్యక్రమమొకటి దానిని హిందీ, ఉర్దూ భాషలలో త్వరగా ప్రారంభించగలరని ఆశించబడుతున్నది. అంతే ఇండియా, పాకిస్తాన్‌లకు సంబంధించిన కార్యక్రమమున్నమాట.

"ఇండియా, అమెరికాల ప్రజలు పరస్పరం అవగాహన చేసుకోడానికి ఎక్కువ కుతూహల పడడం ప్రోత్సాహకరమైన విషయం. ఇండియాలోని ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలపట్ల మాత్రమేకాక, భారత ప్రజాజీవనంలోని ఆధ్యాత్మిక, నైతిక విషయాలపట్ల కూడా అమెరికన్లు విశేషంగా శ్రద్ధ వహిస్తున్నారు."

గాంధిమహాత్మునికి మిస్టర్ హెండర్సన్ జోహారులు అర్పిస్తూ, గాంధిమహాత్ముడు ప్రబోధించిన ఆధ్యాత్మిక విషయాలు అమెరికా ప్రజల మనస్సులలో బాగా నాటుకొన్నవని ఉద్ఘాటించారు.

ఖాన్ సోదరులపట్ల పాకిస్తాన్ కార్పణ్యం

మిస్టర్ షఫీ మహమ్మద్ ఖండన

మద్రాసు, డిశెంబర్ 21—

సరిహద్దుగాంధి ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్, ఆతని సోదరుడు డాక్టర్ ఖాన్‌సాహెబ్‌పట్ల పాకిస్తాన్ నిరాదరణచూపడంపై మద్రాస్ మాజీ షరీఫ్ మిస్టర్ షఫీమహమ్మద్ నిన్న ఒక ప్రకటనచేస్తూ పాకిస్తాన్ వైఖరి ఇస్లాం ధర్మసూత్రాలకు విరుద్ధంగా వున్నదనీ, దూరదృష్టిలేకుండా వ్యవహరిస్తే తన గోతిని తానే త్రవ్వుకొన్నట్లవుతుందనీ హెచ్చరించారు.

ఖాన్ సోదరులను దగ్గర బంధువులే చూచిరావడానికి అనుమతియివ్వక పోవడం పేర్కొని ఇది సిగ్గుమాలిన చేష్టలో అతి విషాదకరమైన ఘట్టమనిన విమర్శించారు.

ఖాన్ సోదరులు ఇస్లాం ధర్మసూత్రాలను సరిగా అర్థంచేసుకొని ప్రజాసేవకే జీవితంఅంకితం చేసిన మహానాయకులు. కాని నేరస్థులుకారని వివరిస్తూ పాకిస్తాన్ దూరదృష్టి లేకుండా వ్యవహరిస్తే తన గోతిని తానే త్రవ్వుకోడం కాగలదని హెచ్చరించారు.

కోతులపై యుద్ధం

ఒరిస్సా ప్రభుత్వం పూనిక

కటక్, డిశెంబర్ 18—

ఒరిస్సాలో అధికాహారోత్పత్తి విధానం సందర్భంలో ఒక భాగంగా పూరీ కలెక్టర్ ప్రతి నెల మూడవవారంలో కోతులను హతమార్చడం పనిగా పెట్టుకోవాలని ప్రకటించారు. నవంబర్ నెలలో కోతులను చంపినవారికి బహుమతిగా 8,588 రూపాయల మొత్తం ఒసగబడుతుందని కూడా ఆయన ప్రకటించారు.

విశాఖపట్టణం రేవు అభివృద్ధి

కలకత్తా, డిశెంబర్ 18—

విశాఖపట్టణం రేవు అభివృద్ధి సలహాసంఘం త్రైమాసిక సమావేశం 18 వ తేదీని బెంగాల్-నాగపూర్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సి. సి. ముఖర్జీ అధ్యక్షతన జరిగింది. రేవు అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించాలని తీర్మానించబడ్డది.

కాశ్మీర్: ప్లెబిసైట్‌కు ఒక పథకాన్ని నిర్ణయించడానికి యత్నం

పండిట్ నెహ్రూతో మిత్రరాజ్యసమితి ప్రతినిధి చర్చ

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిశెంబర్ 21—

కాశ్మీర్ కమిషన్ కొలంబియా సభ్యుడు డాక్టర్ లోజానోతో నిన్న అతి ముఖ్యవిషయాలను గురించి చర్చించిన పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ రేపు కూడా ఆయనతో చర్చించవచ్చునని తెలుస్తున్నది

కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించడానికి మిత్రరాజ్యసమితి సూచించిన నూతన పథకాన్ని గురించి ఇండియా ప్రభుత్వం సమగ్రంగా చర్చించిన మీదటనే నెహ్రూ లోజానోతో చర్చిస్తారట.

కాశ్మీర్ యుద్ధవిరమణ సంధిని పాకిస్తాన్ అంగీకరించడానికి సహకరించడం కోసం "కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరువదగు విధాన్ని నియమాలను" ఇండియా ప్రభుత్వం ముట్టమొదట స్పష్టంగా తెలపాలని కాశ్మీర్ కమిషన్ కోరుతున్నట్టు తెలుస్తున్నది. ప్లెబిసైట్ స్వతంత్రంగానూ, నిష్పక్షికంగానూ, మిత్రరాజ్యసమితి ఆధ్వర్యంక్రింద జరుగుతుందని, ప్లెబిసైట్ నిర్ణయాన్ని ఇండియా ప్రభుత్వం అంగీకరిస్తుందని పాకిస్తాన్‌కు నమ్మకెప్పించుకోవడమే ఇండియా అభిప్రాయాలను మిత్రరాజ్యసమితి మొదట కోరుతున్నదని తెలుస్తున్నది.

ప్లెబిసైట్ కార్యక్రమం మున్నగు విషయాలు ప్రస్తుతం నిర్ణయించబడుతవి ఇంతకూ పాకిస్తాన్ సైనికులు కాశ్మీర్‌నుంచి పూర్తిగావైదొలగి వుండగులు మాత్రమే వున్నప్పుడు ప్లెబిసైట్ జరుగుతుంది. జమ్ము, కాశ్మీర్‌లలో ప్రస్తుతం వున్న రాజ్యాంగ విధానంలో మార్పుండదని. ప్లెబిసైట్ నిర్వహణాధికారి, సైనిక పరిశీలకులతోపాటు మిత్రరాజ్యసమితి పరిశీలకులుమాత్రం వుంటారు.

గతవారం ఢిల్లీలో ఇండియా, పాకిస్తాన్ మిత్రత్వసంధి జరిగిన తర్వాతకూడా కొన్ని పాకిస్తాన్ పత్రికలు ఇండియాకు ప్రతికూలంగా తీవ్రప్రచారం జరుపుతున్నవని, కాశ్మీర్‌లో ఇండియా సైనికులు దౌర్జన్యాలు జరుపుతున్నారని విచ్చలవిడిగా వ్రాస్తున్నవి. కాశ్మీర్‌లోని ఇండియా సైనిక స్థావరాలపై పాకిస్తాన్ సేనలు బాంబులు వేయడానికి గల కారణాలను కూడా ఆ పత్రికలో వివరిస్తున్నవి.

"ఆజాద్ కాశ్మీర్" అధిపతికి పాకిస్తాన్ పత్రికల సహాయం

కరాచీ, డిశెంబర్ 21—

పాకిస్తాన్ పత్రికా సంపాదకుల సమావేశం నేడు మరల సమావేశమై మహాసభ నియమావళి ముసాయిదాను గురించి చర్చించింది.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాధ్యక్షుడు చౌదురి గులాం అబ్బాస్ ప్రత్యేకాహ్వానంపై ఈ సమావేశంలో పాల్గొని దాదాపు అరగంటసేపు ప్రసంగించారు. "కాశ్మీర్ దాస్యవిముక్తికి సాగుతున్న పోరాటానికి" పత్రికలు తోడ్పడాలని ప్రార్థించారు.

"ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వంపట్ల పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరి ఎలావున్నా, పత్రికలు మాత్రం తగు సహకారం నెరపగలవని అధ్యక్షుడు మిస్టర్ అల్తాఫ్ హుసేన్ చౌదురి గులాం అబ్బాస్‌కు వాగ్దానం చేశారు.

ఖాయిదే ఆజాం జిన్నా మరణానికి సంతాపం ప్రకటిస్తూ, ఇండియా, పాకిస్తాన్ మిత్రత్వసంధికి హర్షం ప్రకటిస్తూ తీర్మానించబడ్డది.

'పాకిస్తాన్ తన తప్పును గ్రహించింది'

పండిట్ కుంజ్రూ వివరణ

నాగపూర్, డిశెంబర్ 21—

పండిట్ హృదయనాథ్ కుంజ్రూ గత ఆదివారం ఇక్కడి సర్వెంట్ ఆఫ్ ఇండియా సొసయిటీ హాలులో ప్రసంగిస్తూ ఇండియాకు వచ్చిన కాశ్మీర్ కమిషన్ సభ్యులు ఈసారి కాశ్మీర్ సమస్యా పరిష్కారంలో కృతార్థులు కాగలరని ఆశించారు.

కాశ్మీర్‌లో దురాక్రమణ జరుపుతున్నది పాకిస్తాన్ ప్రభుత్వమే నన్న సంగతి ఇటీవల భద్రతా సంఘంలో జరిగిన వాదోపవాదాలు ప్రపంచానికి రుజువు చేశాయని, తర్వాత కొంతకాలానికి "ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం" అనే దుండగుల ముఠాకు ధన జన సహాయం చేయడం పొరపాటని పాకిస్తాన్ గ్రహించిందని. కాగా, ఇండియాతో విద్వేషచర్యలు మాని, మిత్రరాజ్యసమితి సలహాలు వినడం పాకిస్తాన్‌కు అవసరమని కుంజ్రూ అన్నారు.

రేడియో వార్తలు ప్రకటించడం నేరం

హైదరాబాద్ పత్రికలకు గవర్నర్ హెచ్చరిక

(మన విలేఖరి)

హైదరాబాద్, డిశెంబర్ 21—

రేడియోనుంచి వార్తలు తీసుకొని ప్రకటించరాదని స్థానిక పత్రికలకు, వార్తాసంస్థలకు మిలిటరీ గవర్నర్ హోం శాఖ కార్యాలయం నేడు హెచ్చరించింది.

ఇండియా రేడియోలనుంచి, విదేశాల రేడియోల నుంచి కూడా వార్తలను, ఉపన్యాసాలను ప్రకటించడం స్థానిక పత్రికలకు, వార్తాసంస్థలకు అలవాటైనట్టు మిలిటరీ గవర్నరుకు తెలియవచ్చిందని, ఆలాటి ఆలవాటు రేడియో వార్త కాపీరైటు హక్కులకు భంగకరమని, తగు అధికారుల అనుమతిలేకుండా అలా ఇకమీద ప్రకటించరాదని రేడియో వార్తలను లాభసాటిగా ఉపయోగించేపక్షంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఆ హెచ్చరికలో వివరించబడ్డది.

గతవారం అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రతినిధి మిలిటరీ గవర్నరుకు సూచించి, ఇండియా, విదేశ రేడియోల నుంచి, ముఖ్యంగా పాకిస్తాన్ రేడియో నుంచి వార్తలు అపహరించి ప్రకటించడం మాన్పించాలని అర్థించారు.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌లో చీలికలు

నెహ్రూ ఆగమనంతో తొలగిపోవచ్చునట

(మన ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, డిశెంబర్ 21—

ఇండియా ప్రభుత్వ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇక్కడికి వచ్చినప్పుడు, స్టేట్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం మోతీబాగ్‌లో స్వామీ రామానందతీర్థతో జరుగనున్న చర్చల ఫలితంగా, స్టేట్ కాంగ్రెస్‌లో కలిగిన విభేదాలు తొలగిపోయి సమైక్యం ఏర్పడగలదని ఆశిస్తున్నారు.

స్టేట్ కాంగ్రెస్ నాయకులు గతవారం ఢిల్లీలో పండిట్ నెహ్రూతో చర్చించినప్పుడు, నెహ్రూ ఈ చీలికపై చాలా అసంతృప్తి ప్రకటించారని ఇండియా కాంగ్రెస్ నాయకులకు అతి సన్నిహితంగావున్న వర్గాలనుంచి తెలుస్తున్నది నెహ్రూ రాక, స్టేట్‌కాంగ్రెస్‌లో చీలికలు తొలగించి, దానిని ఏకైక నాయకత్వం క్రింద కట్టుదిట్టం చేయగలదని తెలుస్తున్నది

పండిట్ నెహ్రూ 24 వ తేదీన బొలారం రెసిడెన్సీలో స్వామీ రామానందతీర్థ మున్నగు కాంగ్రెస్ నాయకులతో చర్చిస్తారు. తర్వాత దాదాపు 300 స్టేట్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు.

నెహ్రూకు అందచేయనున్న మెమోరాండాన్ని పూర్తిచేసేనిమిత్తం స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం రేపు ఇక్కడ సమావేశం కానున్నది.

సభ్యత్వం కోసం ప్రచారం

స్టేట్ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యుల సంఖ్య కనీసం 10 లక్షల వరకు వుండాలనే లక్ష్యంతో జనవరి 1 వ తేదీ నుంచి సభ్యత్వ ప్రచారం ప్రారంభించబడుతుంది. ప్రస్తుతం స్టేట్ కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 3½ లక్షలు.

స్టేట్ కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితులకు అనుసరించి తన లక్ష్యంలోకూడా మార్పులు చేసింది. "నిజాం నవాబు ఆధ్వర్యంలో బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థాపన" అనే మాటలు ప్రాథమిక సభ్యత్వపు దరఖాస్తులు నుంచి తొలగించబడ్డవి. స్టేట్ కాంగ్రెస్ లక్ష్యం హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో అభిన్నభాగంగా వుండాలని, మత ప్రసక్తిలేని స్వతంత్ర ఇండియన్ రిపబ్లిక్ అభివృద్ధికి పాటుపడడమూ, అందరికీ సమానావకాశాలు కలిగించడం, శాంతియుతంగా ప్రజాస్వామ్య సిద్ధాంతాలను ప్రచారం చేయడం, అల్పసంఖ్యాకుల సంరక్షణ మున్నగునవి ఆ పారాలో స్పష్టపరచబడ్డవి."

పండిట్ నెహ్రూ ప్రసంగాలు

దక్కన్ రేడియోవారు ప్రసారం చేస్తారట

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ డిసెంబర్ 26 వ తేదీన ఫతేమైదాన్‌లో చేసే ప్రసంగాన్ని దక్కన్ రేడియోవారు సాయంకాలం 4-15-5.0. కు 411 మీటర్లలో ప్రసారంచేస్తారు. నెహ్రూ అదేరోజు రాత్రి 8.0-, 8.15 ల మధ్య రేడియోలో ప్రసంగిస్తారు. 28 వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులసభలో జరిపే ప్రసంగాలుకూడా ఉదయం 10-11 గంటలమధ్య ప్రసారం చేస్తారు.

రజాకార్ బాధితులకు పునరావాస కల్పన

మిలిటరీప్రభుత్వ కృషి

సికిందరాబాద్, డిశెంబర్ 20—

నిజాం రాష్ట్రంలో స్థితిగతులను పరిశీలించడానికి జిల్లాలలో పర్యటన జరిపిన హైదరాబాద్ మిలిటరీ ప్రభుత్వం ఆర్థికశాఖామంత్రి రాజా పోందికాజ్ బహదూర్ ఒకచోట ప్రసంగిస్తూ, రజాకార్ల దౌర్జన్యానికి గురిఅయిన అస్తులంపరి పునరావాస కల్పనకు తన ప్రభుత్వం పూర్తిగా తోడ్పడుతుందని అన్నారు.

సంఘప్రతికూల చర్యలు జరుపుతున్నవారిపై జిల్లా అధికారులు మత విచక్షణ లేకుండా తీవ్రచర్యలు తీసుకుంటున్నందున, ప్రజలలో విశ్వాసం కుదురుకుంటున్నది. సంస్థానంలో వివిధ ప్రదేశాలలోని ఆస్తులకు కంబళ్లు, వస్త్రాలు పంచిపెట్టబడుతున్నవి

రైతులకూ, ఆస్తులకు ప్రభుత్వం కొంత మొత్తాన్ని మంజూరు చేసింది. చౌకధాన్యపు దుకాణాలు, చౌకగుడ్డల దుకాణాలు నెలకొల్పబడ్డవి. ముస్లిం విధవలకు ధనసహాయంకూడా చెయ్యబడుతున్నది.

నిజాం ప్రభుత్వంలో లంచగొండితనం

మరి 27 మంది ఉద్యోగుల సస్పెన్షన్

హైదరాబాద్, డిశెంబర్ 21—

ఇటీవల డిప్టీ ఎక్సైజ్ కమిషనరుగా హైదరాబాదుకు మార్చబడ్డ ఔరంగాబాద్ కలెక్టర్‌తో సహా 27 మంది రెవెన్యూ అధికారులను మిలిటరీ ప్రభుత్వం తాత్కాలికంగా తొలగించినట్టు తెలుస్తున్నది.

వీరిపైగల నేరాలను గురించిన వివరాలను ఈ నెలలోగా తనకు తెలుపవలసిందని, కర్నల్ రహమాన్ నేడు ప్రభుత్వశాఖలకు తాఖీదు పంపారు. తాత్కాలికంగా తొలగించబడ్డ ప్రభుత్వోద్యోగుల నేరాలను విచారించడానికి కర్నల్ ఎం. ఎ. రహమానును మిలిటరీ గవర్నరు నియమించడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే తాత్కాలికంగా తొలగించబడ్డ అధికారులు లంచాలుతీసుకున్నారని, ఏకపాతదృష్టిలో వ్యవహరించారని, రజాకార్లకు తోడ్పడ్డారని నేరాలు మోపబడ్డవి.

కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఆస్తిపాస్తులు

పన్నులు విధించడానికి అవకాశం కల్పించమని మద్రాను ప్రభుత్వానికి సిటీ కౌన్సిల్ విజ్ఞప్తి

మద్రాను, డిసెంబర్ 22—

ఇండియా ప్రభుత్వానికి చెందిన ఆస్తి పాస్తులపై మునిసిపల్ పన్ను విధించడానికి అవకాశం కల్పిస్తూ రాజ్యాంగ ముసాయిదాకు ఒక సవరణ ప్రతిపాదించవలసిందని మద్రాసు ప్రభుత్వాన్ని కోరవలసిందిగా శ్రీ సి. నరసింహంగారు (మద్రాస్ కార్పొరేషన్ కమీషనర్) చేసిన సూచనను సిటీ కౌన్సిల్‌లో నిన్న జరిగిన సమావేశంలో ఆమోదించింది.

కేంద్ర ప్రభుత్వానికి చెందిన భవనాలపై [illegible] మునిసిపల్ పన్నులు విధించకపోవడం చేత, మామూలు భవనాలవలె [illegible] కార్పొరేషన్ చేసిన సదుపాయాలు పొందుతున్నవని, వాటిపై ఆస్తి పన్ను విధించకపోవడంవల్ల కార్పొరేషన్ ఆదాయం కొంత తగ్గుతున్నదని, కమీషనర్ చేసిన సూచనలో పేర్కొనబడింది.

[illegible] ప్లానింగ్ ప్రణాళికను సిద్ధపరచడానికి కూడా సిటీ కౌన్సిల్ అనుమతించింది.

సిటీ కౌన్సిల్‌లో గలభా

[illegible]

ఇండియాలో అణుశక్తి పరిశోధన

త్వరలో విశ్వవిద్యాలయాల ప్రతినిధుల సమావేశం

బొంబాయి, డిసెంబర్ 20—

అణుశక్తి సంబంధించిన సమస్యలనుగురించి తగు పరిశోధనలు జరిపే ఉత్సాహవంతులకు అవసరమైన శాస్త్రజ్ఞానం కల్గించడానికి, విశ్వవిద్యాలయాలలో గణితం, రసాయనశాస్త్రం, భౌతిక విజ్ఞాన శాస్త్రాలలో బోధనను విశేషంగా ప్రోత్సహించడానికి ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అనుసరించి జనవరి మొదటివారంలో ఇండియాలో విశ్వవిద్యాలయాల, పరిశోధనసంస్థల ప్రతినిధుల సమావేశం జరగగలదని ఇండియా అణుశక్తి సంఘం నేడు ఒక ప్రకటన చేసింది.

ఇండియా విశ్వవిద్యాలయాలలో గణితం, రసాయనశాస్త్రం, భౌతిక విజ్ఞానశాస్త్రాలలో విద్యార్థులకు తగు శిక్షణ గరపడానికి అనుసరించవలసిన పాఠ్య ప్రణాళిక ముసాయిదా ఈ సభవారికి అందజేయబడగలదని తెలుస్తున్నది.

[illegible]

తూర్పు, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలకార్యదర్శులు

జనవరి 7 వ తేదీని సమావేశం

[illegible]

చెరుకు అధికోత్పత్తికి బీహార్ ప్రభుత్వం ఏర్పాట్లు

[illegible]

రంగయూనివర్సిటీలో హిందీ విద్యాబోధ

[illegible]

కొండజాతుల ప్రతినిధుల సమావేశం

[illegible]

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

ఆనాటి తమిళనాడుకు స్థానం

ఆంధ్రప్రతినిధి కార్యదర్శిగా నియమితుడు కావచ్చు

[illegible]

విడిభాగాలతో గృహనిర్మాణం

[illegible]

బియ్యం నిల్వలో తగ్గుదల

మద్రాను, డిసెంబర్ 20—

[illegible]

"గాంధిజీపై సావర్కార్‌కు పగలేదు": ముద్దాయి తరపున శ్రీ దాస్ వాదన ముగింపు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 21—

"సావర్కార్‌కు గాంధీజీ ఎడల వ్యక్తిగతమైన ద్వేషమున్నట్లు సాక్ష్యంలేదు. సావర్కార్ అంతటివాడు ఇటువంటి కుట్రలో పాల్గొనివుంటాడేమో పరిశీలించవలసిన బాధ్యత కోర్టువారిమీద వున్నది." అంటూ సావర్కార్ ప్లీడరు శ్రీ దాస్ నేడు జరిగిన గాంధీజీ హత్యాభియోగ విచారణలో తన వాదనను ముగింపజేస్తూ అన్నాడు.

"సావర్కార్ అంతిమ దర్శనానికి వెళ్ళినప్పుడు కూడా బాడ్జేను కింద అంతస్తులోనే వుండమని ఆప్టే చెప్పి, గోడ్సే కరికిని పై అంతస్తుకు వెళ్ళారని, అయిదు నిముషాలకు తిరిగి వచ్చారని, వారి వెంట సావర్కార్ కూడా వచ్చి "విజయం పొంది రండి" అని చెప్పాడని అప్రూవర్ సాక్ష్యంలో వుంది. [illegible]

[illegible]

"కుట్ర జరగలేదు"

[illegible]

రాష్ట్రాలకు పెట్రోల్ కోటా హెచ్చింపు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 21—

[illegible]

మిస్టర్ ఖుర్షీద్ విడుదల

శ్రీనగర్, డిసెంబర్ 21—

[illegible]

వాణిజ్య పుష్టి

నవరసు రేటు

మద్రాను, డిసెంబర్ 22—

అమ్మకం వన్ను	రు. అ. పై.
నవరం బిల్లరథర	78 14.0
పాల్లు బంగారం	118 0.1
మూసా బంగారం	111. 4.0
వెండి వందతులాలు	178. 0.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ నరకు కొత్తది బజారు ధర		147. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	320.0.0	321. 0.0

కొబ్బరినూనె

(88 పౌన్లు) గంటన్ను 1 కి 84.8.9 84.12.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 21—

నేటి ఓపెనింగు	32.00
నేటి [illegible]	32.16

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ అష్టమి గురువారం డిసెంబర్ 23-వ తేదీ

అష్టమి రాత్రి 10.39 గంటలవరకు

[illegible] నక్షత్రం పగలు 3.35 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 10.36 నుండి 12.2 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శుక్రవారం, డిసెంబర్ 24]

విజయవాడ

[illegible]

మద్రాసు

[illegible]


రైల్వే ఉద్యోగులకు ప్యాసుల సందర్భంలో కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 21—


[illegible]


జయపూర్ కాంగ్రెస్ మహాసభ: మరికొన్ని చిత్రాలు


కాంగ్రెస్ మహాసభకు వెడుతున్న పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్



సర్దార్ పటేల్‌తో సహా వేదిక పై కూర్చున్న రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి


కాంగ్రెస్ నాయకులపై విమానంలోనుండి పుష్పవర్షం


స్వాగతోపన్యాసం చేస్తున్న ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ గోకుల్‌భాయ్ భట్



అధ్యక్షోపన్యాసం చేస్తున్న డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు


"రాష్ట్రపతి జాక్జీ"తో డాక్టర్ పట్టాభిని విభూషితుని చేస్తున్న శ్రీ గోకుల్‌భాయ్ భట్



కాంగ్రెస్ మహాసభ వేదికపైనుంచి ఉపన్యసిస్తున్న పండిట్ నెహ్రూ



జయపూర్ కాంగ్రెస్ మహాసభలో విదేశాంగ విధానాన్ని గురించిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్న పండిట్ గోవింద వల్లభ పంత్


జాతీయపతాకకు వందనం చేస్తున్న వలంటీర్ దళం




కాంగ్రెసు శిబిరంలో ఖద్దరాది ప్రదర్శనము


మహాసభ ప్రాంగణములో "...మండపం" గా నిలుచున్న వేదిక


... మద్రాసు గవర్నర్‌కు ...
వైభవంగా సమర్పిస్తున్న దృశ్యం

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 304
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం 24-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

అమెరికనుల కనువిప్పు

లండన్, డిశెంబర్ 23—

యునైటెడ్ స్టేట్స్‌లో పర్యటన చేసివచ్చిన కాంటర్‌బరీ "డీన్" డాక్టర్ హ్యూలెట్ జాన్సన్ తిరిగి యుద్ధం ఎక్కడ వస్తుందోనని మన కంటె అమెరికనులే ఎక్కువ భయపడుతున్నారని, తమకు యాటంబాంబు ఉన్నందున తిరుగుచేదనుకోవడం తప్పేనని వారు తెలుసుకొంటున్నారని పేర్కొన్నాడు.

డచ్‌వారిపట్ల పాకిస్థాన్ విధానం

నేడు పార్లమెంటులో ప్రకటన

కరాచీ, డిశెంబర్ 23—

ఇండొనీసియాలో డచ్‌వారి చర్యలపై పాకిస్థాన్ ప్రభుత్వ విధానాన్నిగురించి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నేడు పాకిస్థాన్ పార్లమెంటులో ప్రకటిస్తాడని తెలుస్తున్నది.

కాశ్మీర్ ప్లెబిసైట్ ప్రణాళికనుగురించికూడా జఫ్రుల్లాఖాన్ తన ప్రకటనలో ప్రస్తావిస్తాడట.

తోడేలుకు రాబందు తోడు — డచ్ దుశ్చర్య ఖండనలో బ్రిటన్ చేరకపోవచ్చు

ఇండొనీసియాలో తక్షణ యుద్ధ విరమణ ప్రతిపాదన భద్రతాసంఘంలో వీగిపోగల ప్రమాదం

డచ్ సైన్యాలు పోరునిలిపి, పూర్వస్థానాలకు తిరిగి పోవాలని అమెరికా, కొలంబియా, సిరియాల పట్టుదల

'ఇది పెర్ల్‌హార్బర్‌పై ముట్టడినిపోలిన దురాగతం' అని ఇండొనీసియా వాదం

లండన్, డిశెంబర్ 23—

అయిదురోజులుగా ఇండొనీసియాపై యుద్ధంచేస్తున్న డచ్‌వారు దాన్ని వెంటనే విరమించాలని భద్రతా సంఘంవారు ఉత్తరువుచెయ్యాలంటూ అమెరికా, కొలంబియా, సిరియాలు నిన్న చేసిన ప్రతిపాదన నెగ్గవచ్చు: నెగ్గకపోనూపోవచ్చు.

నేడుకూడా చర్చించబడుతున్న ఈ ప్రతిపాదన ఆమోదంపొందడానికి ఏడు వోట్లు అవసరమై వుండగా, ఆరువోట్లుమాత్రమే రావచ్చునని పారిస్ పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

యుద్ధం వెంటనే నిల్పివెయ్యబడాలనీ, గత జనవరిలో జరిగిన రెన్‌విల్లీ ఒడంబడికకు పూర్వం గల స్థానాలకు డచ్ సైన్యాలు నిర్గమించాలనీ నిర్దేశించడంద్వారా భద్రతాసంఘంలో నిన్న చెయ్యబడిన త్రైరాజ్య ప్రతిపాదన ఇండొనీసియన్ రిపబ్లికన్ కోర్కెలను బలపరుస్తున్నది.

త్రైరాజ్య ప్రతిపాదనను బ్రిటన్ అర్జెంటీనాలు ... లేదో అనుమానంగావుంది ... డచ్‌వారి "పోలీసుచర్య" ... తుల్యమైన ఈ ప్రతిపాదన నెగ్గదు.

ప్రణాళి. సైనికులు నిరంతరం డచ్‌వారిపై ముట్టడులు సాగిస్తున్నారు.

"నెదర్‌లెండ్స్ ఇండొనీసియన్ యూనియన్‌లో ఇండొనీసియాకు ఇతర ప్రాంతాలతో సమాన ప్రతిపత్తిపై స్వాతంత్ర్యం యివ్వడం డచ్ ప్రభుత్వం లక్ష్యం."

"ఇండొనీసియన్ ఫెడరల్ ప్రభుత్వ స్థాపనా యత్నాల్ని బాహ్యతారహితపల్చిన రిపబ్లికన్ తీవ్రవాదులు భగ్నపరిచారు."

"భావి స్వాతంత్ర్యానికై శాంతి భద్రతలు నెలకొనడం అవసరం, ఇండొనీసియన్ ఫెడరేషన్ ..."

(మిగతా 6 వ పేజీలో)

డచ్ దురాగతం: భావి కర్తవ్య నిర్ణయానికి ప్రాచ్య దేశాలతో ఇండియా సంప్రతింపులు

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 22—

ఇండొనీసియాలో డచ్‌వారి చర్యఫలితంగా యేర్పడిన పరిస్థితిని గురించి పెక్కు ఆసియా దేశాలతోను, కామన్‌వెల్త్ దేశాలతోను ఇండియా ప్రభుత్వం గడచిన మూడు రోజులుగా సంప్రతింపులు జరుపుతున్నది.

ప్రస్తుతానికి భద్రతాసంఘ కార్యక్రమం పట్లనే అందరు అధికమైన ఆసక్తిని ప్రదర్శిస్తున్నా భద్రతాసంఘం తక్షణమే తగుచర్య తీసుకోవాలని ఇండియాకూడా కోరుతున్నా— ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు ఇండియా చెయ్యదలచిన సాహాయ్యం అంతటితోనే నిలిచిపోదని సూచింతబడుతున్నది.

ఇతర దేశాలతో కలిసి సమిష్టిగాగానీ, లేక తానొక్కటిగా గానీ తగుచర్య తీసుకొనే నిమిత్తమే ఇండియా ప్రభుత్వం తనతోపాటు ఇండొనీసియా పరిస్థితిపై ఆందోళన చెందుతున్న దేశాలలో సంప్రతింపులు జరుపుతున్నట్లు భావించబడుతున్నది.

ప్రాచ్యదేశాలలో సింహళం ముందడుగు: డచ్‌వారి నౌకలపై, విమానాలపై నిషేధం

కొలంబో, డిశెంబర్ 22—

ఇండొనీసియాకు సాయుధదళాలను, యుద్ధ సామగ్రిని చేరవేసే డచ్ నౌకలు, విమానాలు, సింహళంలోని హార్బర్‌లను, విమానాశ్రయాలను వినియోగించుకొనరాదని సింహళం ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. ఈ నిషేధాజ్ఞను గురించి తక్కిన డొమినియన్ ప్రభుత్వాలకు తెలియచెయ్యబడిందట.

సింహళ ప్రధాని శ్రీ డి. ఎస్. సేనానాయక్ నేడొక ప్రకటనచేస్తూ, ఇలా అన్నారు:

"నెదర్లాండ్స్ ప్రభుత్వం ఇండొనీసియాలో తిరిగి పోలీసు చర్యను ప్రారంభించారనే వార్తవిని నేను చాలా ఆందోళన చెందుతున్నాను. ఈ చర్య మూలంగా ఆగ్నేయాసియాలో కలుగగల శోచనీయ పరిణామాలను గురించికూడా నేను ఆతురత చెందుతున్నాను."

"శాంతియుత మార్గాలద్వారా సమాధానం కుదర్చడానికి మిత్రరాజ్య సమితి నియమించిన మధ్యవర్తిత్వ సంఘం సమాలోచనలు జరుపుతుండగానే, నెదర్లాండ్స్ ప్రభుత్వం హఠాత్తుగా ఇట్టి చర్యను ఎల తీసికోవలసి వచ్చిందో, ఉభయ ప్రభుత్వాల మధ్య రాజకీయ వ్యవహారాలు ఎట్టి పరిణతి నొందడంవల్ల ఈ చర్య తీసికోబడిందో ఇంకా పూర్తిగా తెలియరాలేదు. కాని శాంతియుత పరిష్కారమార్గం అసంభావ్యమైనదని ...

(మిగతా 6 వ కాలంలో)

ఇండొనీసియాలో డచ్‌వారి కపటనాటకం

భద్రతాసంఘానికి త్రైరాజ్య మధ్యవర్తి సంఘసభ్యులు పంపిన నివేదిక

యుద్ధసన్నాహాలను పూర్తిచేసుకున్న మీదట ప్రత్యుత్తరానికి వ్యవధిలేకుండా రిపబ్లిక్‌కు అంత్యసందేశం

బటేవియా, డిశెంబర్ 22—

మిత్రరాజ్య సమితి నియమించిన త్రైరాజ్య మధ్యవర్తిసంఘం ఇండొనీసియాలోని పరిస్థితినిగురించి భద్రతాసంఘానికి నేడు తన నివేదికను అందజేస్తూ, డచ్‌వారు డిశెంబరు 17 వ తేది సైనికచర్యలను ప్రారంభించడానికి, ముందు రిపబ్లిక్‌కు అందజేసిన సందేశంలో పెట్టిన కొన్నిషరతులు "అల్టిమేటమ్" ధోరణిలో నున్నాయని పేర్కొన్నది.

నెదర్లెండ్స్ ప్రతినిధులు సూచించిన గడువులోపల వారు పంపిన సందేశానికి జవాబు పంపడం ఏ విధాన్ని చూచినా ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వానికి పాటించ నలవికాని నియమమనికూడా త్రైరాజ్య మధ్యవర్తి సంఘం తన నివేదికలో తెలియజేసింది.

డచ్ దళాలు ప్రారంభించినటువంటి సైనిక ...

నాయుగవది, రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ ...

(7 వ కాలం తరువాయి)

డచ్ ఇండీస్‌కు అమెరికా ఆర్థికసహాయం నిలుపుదల

వాషింగ్టన్, డిశెంబర్ 22—

ఇండొనీసియా రిపబ్లిక్‌కు డచ్‌వారికి మధ్య ప్రజ్వరిల్లుతున్న వైరం పూర్తిగా చల్లారిపోయేవరకు నెదర్‌లాండ్స్ ఈస్టిండీస్‌కు మార్షల్ ప్రణాళిక ప్రకారం పంపవలసిన సహాయాన్ని పంపకుండా ఆపివేసినట్లు, అమెరికా ఆర్థిక సహకారసంఘం నేడు ప్రకటించింది.

ఈ నిర్ణయంవల్ల యూరోపు పునరుద్ధరణ ప్రణాళికక్రింద హాలెండుకు చేస్తున్న సహాయంలో ఎట్టి మార్పు వుండరాదని తెలుస్తున్నది.

అమెరికా ఆర్థిక సహాయసంఘంవారు ఈ ఏడాది నెదర్‌లాండ్స్ ఈస్టిండీస్‌కు 610 లక్షల డాలర్లను కేటాయించారు. కాని నవంబర్ 30 వ తేదీనుంచి, ఏమీ మంజూరు చెయ్యలేదు.

డచ్చి ప్రతినిధి ప్రకటన

అమెరికా అధికారుల వివరణ

డచ్ నౌకల బహిష్కరణ

ఆస్ట్రేలియన్ కార్మికుల నిర్ణయం

సిడ్నీ, డిశెంబర్ 23—

ఆస్ట్రేలియా, నెదర్లెండ్స్ ఈస్టిండీస్‌ల మధ్య వాణిజ్యం సందర్భంగా తిరిగే డచ్ నౌకలన్నింటినీ బాయ్‌కాట్ చెయ్యడానికి ఆస్ట్రేలియన్ రేవులోని కార్మికులు తీర్మానించారు.

ఇక ముందునుంచి జాగ్రత్తగా పరిశీలించ బడగలవని తాను విశ్వసిస్తున్నట్లు వివరించారు.

ప్రస్తుతానికి ఇంతకు మించి తాను ఏమీ వివరించలేక పోయినా, తన విశ్వాసం నిరాధారం కాదని కూడా డాక్టర్ సోమిత్రో వివరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

డచ్‌వారిపై అవసరమైతే ఆంక్షలు: భద్రతాసంఘానికి ఫిలిప్పీన్స్ సూచన

న్యూయార్క్, డిశెంబర్ 22—

మిత్రరాజ్యసమితిలో ఫిలిప్పీన్ దీవులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్య ప్రతినిధి కార్లోస్ రోములో పారిస్‌లోని మిత్రరాజ్యసమితి సెక్రటరియేట్‌కు ఒక కేబుల్ పంపుతూ, ఇండొనీసియాలో డచ్‌వారు జరుపుతున్న చర్యలను చూస్తే, ఆసియాలోను, ప్రాచ్యఖండంలోను చరిత్రగతిని తాము మార్పు చెయ్యడానికి వారు ప్రయత్నిస్తున్నట్లు ...

... 24 గంటలలోగా సమాధానమివ్వవలసి వుంటుందని శాసించాలని కోరారు.

ఇండొనీసియా సమస్య పరిస్థితిపై ఫిలిప్పీన్స్ దీవుల వైఖరిని యాచిస్తూ, ఆయన ఈ కేబుల్‌లో ఇంకా ఇలా పేర్కొన్నారు.

'ఇండొనీసియా రిపబ్లిక్ పట్ల శత్రు చర్యలను విరమించి, సైనికచర్య ప్రారంభించక పూర్వం తామున్న స్థానాలకు డచ్‌వారు ఉపసంహరించుకోవలసిందిగా, భద్రతాసంఘం ఆదేశించాలి. డచ్‌వారు నిర్బంధించిన ఇండొనీసియన్ నాయకులను తక్షణమే విడుదలచెయ్యాలనికూడా భద్రతాసంఘం ఆదేశించాలి. యుద్ధ విరమణకు ఎట్టి ఉత్తరువులైనా కొద్ది గంటలకాలంలో ...

... డచ్‌వారు శిరసావహించకపోయినట్లయితే, భద్రతాసంఘం ఇంతకంటె సర్దిష్టమైన చర్యలు తీసికోవలసి వుంటుంది.

ఆర్థిక సంబంధాలను విచ్ఛిన్నపరచడానికీ, రాజకీయ సంబంధ బాంధవ్యాలను తెగతెంపులు చేసుకో...

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్రప్రభ
ఆంధ్రప్రభ ... గల ఆంధ్రదినపత్రిక.
1947 డిసెంబర్ 24, శుక్రవారం

ఉత్తమ నిర్ణయం

"....వట్టి ఎద్దుమొద్దు స్వరూపం. తన కెంత తోస్తే అంతే. తొక్కుతుద్ది లేదు. దేన్నీ తిన్నగా చూడలేడు. తెగ తల బిరుసు. తన పలుకే శాసనంగా సాగాలంటాడు. నేను తప్ప అతనికి నిజం చెప్పేవారు మరి లేరు. నేను చెప్పినదాన్ని విన్నప్పుడు తన చెవులను తానే నమ్మలేడు!....చర్చకు వీలే లేనంతటి తలతిక్క. చర్చ సాగించే అలవాటే కోల్పోయాడు. అతని పరివారంలోని వారందరు 'చిత్తం, చిత్తం' అనే వాళ్లే. కష్టం కలిగించే మాటను—అది నిజమైనా—అతనికి చెప్పడానికి ఎవ్వరికీ దమ్ములు లేవు. దాన్ని చెబితే, అతడు నిప్పులు తొక్కిన కోతి అవుతాడు"—ఈ మాట లెవరివి? ఇవి ఎవరిని గురించి.

ఈ ప్రశ్నలలో మొదటిదానికి ప్రత్యుత్తరం,—జనరల్ స్టిల్వెల్.

కాగా, రెండవ దానికి సమాధానం,—మార్షల్ చాంగ్ కై-షేక్.

ఈ వ్రాత విస్తుపోవలసినదిగా తోస్తుంటే, దీన్ని మించిపోగలిగింది మరెంతో కలదు. దానిలో కొన్ని మచ్చుతునక లివి:—

"అందినంత దిగమ్రింగడం, తను పట్టిన కుందేటికి మూడుకాళ్లే ననడం, ఏ కోశాన విశ్వాసం లేకపోవడం—చాంగ్ మామూలు విషపు పురుగు లానే వున్నాడు. కోపం పట్టలేక గదిలో నున్నవారిపై చేతి కందిన దాన్ని విసిరి కొట్టబోయాడు".

ఇక్కడ "ఆంధ్రప్రభ" పాఠకుల కొక మేమొక విషయాన్ని నివేదించాలి. జనరల్ స్టిల్వెల్ తన డైరీలో మార్షల్ చాంగ్ ను గురించి వ్రాసిన విషయాలను తెనిగించడంలో న్యాయంగా కఠిన పదాలను వాడవలసిన చోటకూడా కొంత మృదువైన వాటినే ఉపయోగించడానికి మేము ప్రయత్నించాము.

జనరల్ స్టిల్వెల్ వ్రాసిన విషయాలు ప్రపంచానికి కొత్తవేమో గాని, చైనాకు చిరపరిచితాలే. చివరికి మార్షల్ చాంగ్ సన్నిహితులకు కూడా ఆయన ప్రవర్తన దుస్సహమై పోయినందునే "చిరకాలంగా తాము దేశ పరిపాలన నిర్వహిస్తున్నారు. విశ్రాంతి పుచ్చుకోడానికి తాము ఏ విదేశానికైనా దయచేయరాదా?" అని కొంతకాలంగా చెప్ప నారంభించారు.

ఇదివరలో ఈ సలహా వినినా, వినకపోయినా ఇక గత్యంతరం లేనట్టే తోస్తున్నది. డాక్టర్ సన్‌ఫో స్థాపించిన నూతన మంత్రివర్గంలో ముఖ్యు లందరు కమ్యూనిస్టులతో సంధిని, శాంతిని కోరుతున్నవారే. ఈ మంత్రివర్గం కథనం "రాజీ మాకు సమ్మతమే. అయితే, మేముగా రాయబారాలను ప్రారంభించము. మూడవపక్షంవా రెవరైనా—అమెరికనులుగాని, బ్రిటిష్‌వారుగాని, రష్యనులుగాని—సమాధానం ఈ దర్బ దానికి పూనుకుంటే, మేము అభ్యంతరం చెప్పము" అని అప్పుడే ప్రకటించబడింది కూడా.

మార్షల్ చాంగ్ ప్రాతికూల్యమే లేకపోతే, చైనా అంతర్యుద్ధం నిజానికి ఏనాడో సమసిపోవలసింది. ఆయన, ఆయన నిరంకుశత్వం తోడ్పాటుతో దేశాన్ని దోపిడి చేయగలుగుతున్న బహు కొద్దిమంది—వీరే "చావో, గెలుపో" అనే పట్టుదలతో ప్రస్తుత ఘోరదుస్థితికి తీసుకువచ్చారు.

కమ్యూనిస్టులతో రాజీ ప్రయత్నానికి ఇక తాను అడ్డు నిలవనని, ఆ ప్రయత్నం సఫలమైతే తాను పదవి నుంచి తప్పుకోగలనని మార్షల్ చాంగ్ కై-షేక్ చెప్పినాడట. ఇది నిజమైతే—నిజమే కావచ్చు—తన జన్మలో ఆయన చేసిన ఉత్తమోత్తమ నిర్ణయ మిదే.

ఈ నిర్ణయం విషయంలో ఆయన తిరిగి చంచలత్వాన్ని ప్రదర్శించబోడని, చిరకాలంగా శాంతి నెరుగని చైనా ఇకనైనా దానికి నోచుకో గలదని ఆశిస్తున్నాము.

పశ్చిమ జావాలో యుద్ధ ప్రారంభం

బటేవియా, డిసెంబర్ 23—
డచ్ సైన్యాలు నేడు పశ్చిమ జావాలో యుద్ధం ప్రారంభించి, టాంగెరాంగ్‌నుంచి పశ్చిమదిశగా ముట్టడులు సాగిస్తున్నారు. టాంగెరాంగ్ బటేవియాకు పశ్చిమాన సుమారు 14 మైళ్ళలో వుంది.

డచ్ దళాలు రెండుమైళ్ళు పురోగమించి బాలరాజ్ అనే ప్రదేశాన్ని చేరారు.

బటేవియా దక్షిణానగల బ్యూటెన్ జోర్గ్ నుంచి కూడా డచ్ వారు నేడు ముట్టడులు ప్రారంభించారు.

న్యూజిలెండ్ ప్రభుత్వోద్యోగికి పదవీభ్రష్టత

కమ్యూనిస్టు విధానాలను అనుసరిస్తున్నాడని ఆరోపణ

వెల్లింగ్టన్, డిసెంబర్ 21—
న్యూజిలెండ్ నేషనల్ ఫిలిమ్ యూనిట్‌లో ఫిలిం డైరెక్టరుగావున్న మిస్టర్ సెసిల్ హోమ్స్‌ను తాత్కాలికంగా పదవినుంచి తొలగిస్తూ న్యూజిలెండ్ ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీచేసింది.

న్యూజిలెండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారికి తాత్కాలిక ప్రధాని మిస్టర్ వాల్టర్ నాష్ కొన్ని పత్రాలను అందచెయ్యడంవల్లనే మిస్టర్ హోమ్స్‌ను పదవినుంచి తొలగించినట్లు న్యూజిలెండ్ పత్రికలు నేడు ప్రకటించినవి.

ప్రభుత్వోద్యోగుల సేవా నిబంధనలను గురించి చర్చించతగు నిర్ణయాలు చెయ్యడంకోసం త్వరలో జరుగనున్న సమావేశంలో అనుసరించవలసిన పై ధోరణి గురించి, ఈ ఫిలిం యూనిట్ తరఫున ఒక ఉత్తరాన్ని వ్రాసినట్లుకూడా మిస్టర్ నాష్ చాటుకు చేశారు.

ఈ విధానం ఇతరదేశాలలో కమ్యూనిస్టుపార్టీలు అనుసరిస్తున్న విధానానికి తుల్యంగా వున్నదని మిస్టర్ నాష్ ఆరోపణ చేశారు.

ఈ విధానాన్ని వెంటనే కనుగొని తగు చర్య తీసుకొనకపోతే ప్రభుత్వానికి, కార్మికోద్యమ శ్రేయస్సుకు ప్రమాదం వాటిల్లగలదని మిస్టర్ నాష్ వివరించారు.

"ప్రెసిడెంట్ ట్రూమన్" ఉపయోగార్థం ప్రత్యేక విమానం

న్యూయార్క్, డిసెంబర్ 22—
అమెరికా వైమానికదళం అతిరహస్యంగా వుంచదలచుకున్న ఒక సంగతి ఈవారంలో బయటకు పొక్కింది. మహారాజ భోగాలతో ప్రయాణం చెయ్యడానికి వీలుగల విలువైన విమానాన్ని ప్రెసిడెంటు "ట్రూమన్ ట్రూమన్" అధికారరీత్యా ఉపయోగించడంకోసం అమెరికా వైమానికశాఖవారు నిర్మించారట.

ఇంత రహస్యంగా వుంచిన ఈ విమానసంగతి వివరాలు ప్రెసిడెంటు ట్రూమన్‌కు తెలియపరచగా, నాకిలాంటివేమీ అక్కరలేదు నావలెనే మీరేవుంచుకోండి అన్నాడట.

బ్రిటిష్ నాణెములపై "ఇండియా చక్రవర్తి" అనే పదం తొలగింపు

లండన్, డిసెంబర్ 23—
బ్రిటన్‌లో కొత్తగా ముద్రవేయవలసివున్న నాణెములకై తయారుచేసిన ఒక డిజైనును కార్మికరాజు నిన్నరాత్రి చూచి, దానిని ఆమోదించారు. ఇండియాపై బ్రిటన్ రాజ్యాధికారాలను వదులుకున్నందుకు ఫలితంగా ఇప్పుడు బ్రిటన్‌లో ముద్రవేసే నాణెములమీద "ఇండియా చక్రవర్తి" అనే పదం తీసివేయబడినది.

జనవరి 1 వ తేదీనుంచి ఇట్టి నాణెములను ముద్రవేస్తారు.

ఇస్తాంబుల్, డిసెంబర్ 22—
టర్కీలోని హంగేరీమంత్రి కార్లి గొలాతీ తనకు ఆశ్రయమివ్వవలసిందని టర్కీ ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

మహ్యార్ గొలాతీ హంగరిలో చిన్న భూస్వాముల పక్షానికి చెందినవాడు. ఈయన నూతన ప్రధాని మిస్యార్ ఇష్వాన్ దోబీకి దగ్గర స్నేహితుడు. తాను హంగరీలో కమ్యూనిస్టు రాజ్యాన్ని నిరసించడంవల్ల తన్ను బుడాపెస్టుకు తిరిగి పిలిపించారని ఈయన టర్కీ విదేశాంగమంత్రికి తెలియపరచారట.

కాంగ్రెస్ కార్యదర్శిగా కళా వెంకటరావుగారి నియామకమా?

మద్రాసు, డిసెంబర్ 22—
మద్రాసు ప్రభుత్వం రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఈ సంవత్సరానికి కాంగ్రెస్ కార్యదర్శులలో ఒకరుగా నియమించబడ వచ్చునని తెలుస్తున్నది. రెండవ కార్యదర్శిగా శ్రీ శంకరరావ్ దేవ్ నియమించబడుతాడట.

పార్లమెంటరీ కార్యకలాపాలలో విశేషమైన అనుభవం కలిగి, కేంద్రంలోను, రాష్ట్రాలలోను కూడా కాంగ్రెస్ పార్టీల కార్యక్రమాలను అజమాయిషీ చెయ్యగల వ్యక్తినే కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించాలని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు వాంఛిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ సందర్భంలో, కాంగ్రెస్ ఉన్నతవర్గాలవారు మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళావెంకటరావుగారి పేరును సూచిస్తున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఏమైనా, ఈ విషయంలో సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూలతో సంప్రతించిన మీదటనే డాక్టర్ పట్టాభిగారు అంతిమ నిర్ణయం చేస్తారట.

ఒకవేళ శ్రీ కళావెంకటరావుగారిని కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించడం జరిగితే, రెవిన్యూమంత్రి పదవికి ఆయన రాజీనామా చేస్తారు. రెవిన్యూమంత్రిగా శ్రీ కళావెంకటరావుగారు మహత్తరకార్యభారాన్ని నిర్వహిస్తున్న విషయం, మద్రాస్ ప్రభుత్వవర్గాలవారు పూర్తిగా గ్రహించినప్పటికి, కాంగ్రెస్‌సంస్థకు సేవచేసే నిమిత్తం ఆయ కివ్వడు అవకాశమివ్వడం ఆసాధ్యంకాదని భావిస్తున్నారు. పైగా కళావెంకటరావుగారు తల పెట్టిన బృహత్కార్యం జమీందారీల రద్దుకు ఉభయ శాసనసభలు కూడా ఆమోదించినాయి కనుక, ఇక ఆయన మంత్రివర్గంనుంచి వైదొలగ కోరితే ఎక్కువ ప్రతిబంధకముండదని వీరు చెబుతున్నారు.

మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం

జనవరి 18 వ తేదీని

మద్రాస్, డిసెంబర్ 23—
మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ జనవరి 18 వ తేదీని సమావేశమౌతున్నది.

లెజిస్లేటివ్ అసెంబ్లీ

పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీనివేదికపై కొన్ని ముఖ్యమైన బిల్లులపై చర్చసాగించే నిమిత్తం మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ జనవరి 18 వ తేదీనిసమావేశమౌతున్నది.

గాంధీ జాతీయ స్మారకనిధి

ఆంధ్రశాఖ అధ్యక్షులుగా శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి నియామకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—
ఆంధ్రరాష్ట్ర గాంధీ జాతీయ స్మారకనిధి సంఘాధ్యక్షుడు ఆచార్యరంగాగారు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారిని, ఈ సంఘానికి తాత్కాలికంగా అధ్యక్షపదవిని స్వీకరించి, వచ్చే అరువారాలవరకు ఆంధ్రదేశంలో పర్యటనచేసి ప్రజల ప్రోత్సాహం కలుగజేస్తూ నిధిసేకరణకు పూనుకోవలసిందిగా కోరారు. అన్ని కాంగ్రెస్ సంఘాలు, ప్రజాహిత సంస్థలు ప్రతిగ్రామంలోను యింటింటికి తిరిగి సాధ్యమైనంత ఎక్కువగా నిధికి విరాళాలను వసూలు చెయ్యవలసిందిగా రంగాగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైల్వేపనివారల సమ్మె

బ్యాలట్ తీసుకొనడానికి ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే పనివారల కేంద్రకార్యవర్గం నిర్ణయం

మద్రాస్, డిసెంబర్ 22—
ఎమ్ ఎస్ ఎమ్ రైల్వే పనివారల కేంద్ర కార్యవర్గం, అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషన్ నాగపూర్ సమావేశంలో చేసిన తీర్మానాన్ని అనుసరించి, సమ్మె జరిపే విషయమై జనవరి ఏడవ తేదీనుంచి 15 వ తేదీలోగా బ్యాలట్ తీసుకోవలసిందని అన్నిఉపసంఘాలవారిని ఆదేశించింది. బ్యాలట్ ఫలితాలను జనవరి 17 వ తేదీలోగా తమకు తెలియజేయవలసిందని కూడా ఆదేశించింది.

తూర్పు పంజాబ్ రైల్వేపనివారల కేంద్ర కార్యవర్గం జనవరి 15 వ తేదీలోగా బ్యాలట్ తీసుకొనడం పూర్తిచేయడానికి నిర్ణయించిందని ఢిల్లీనుంచి చేరినవార్త తెల్పుతున్నది.

బస్సురేట్ల హెచ్చింపు

మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో తీర్మానం కొట్టివేత

మద్రాసు, డిసెంబర్ 23—
చెన్నపురిలో స్టేజ్ బస్సురేట్లను హెచ్చించినందుకు నిరసన తెలుపుతూ, తిరిగి పాతరేట్లనే అమలువరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీమతి టి. ఎల్. త్రిపుర సుందరి అమ్మాళ్, మరి 14 మంది సభ్యులు నిన్న జరిగిన సిటీ కౌన్సిల్ సమావేశంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. పౌరపరిపాలనకు సంబంధించిన విషయంకాదని మేయర్ శ్రీ ఎస్. రామస్వామి నాయుడుగారు ఆ ప్రతిపాదనకు కొట్టివేశారు.

"సంపూర్ణ జ్ఞానాన్ని సంపాదించండి"

భావి సైనికాధికారులకు రాజేంద్రసింగ్‌జీ హితవు

పూనా, డిసెంబర్ 22—
దక్షిణ భారత సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింగ్‌జీ నేడు సైనిక శిక్షణ కాలలో 13 వారాలపాటు శిక్షణ పొంది ఉత్తీర్ణులైనవారి సమావేశంలో ప్రసంగిస్తూ, శిక్షితులైన సైనికులు తమ వృత్తికి తగు సంపూర్ణ జ్ఞానాన్ని సంపాదించాలని ఉపదేశించారు.

సైనిక శిక్షార్థులు 450 మంది, తక్కినవారు తమ శిక్షణ పూర్తిఅయిన తర్వాత నేడు ప్రదర్శనాలు జరిపారు. లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింగ్‌జీ సైనికవందనం స్వీకరించారు. మేజర్ జనరల్ డి. ఆర్. థపర్ మున్నగువారు ఈ ప్రదర్శనాలను పరిశీలించారు.

రాజేంద్రసింగ్‌జీ శిక్షార్థులకు ఉపదేశిస్తూ, వారు దృఢకాయులుగాను, స్వస్థులుగాను వుండడం భావి సైనికోద్యోగుల ప్రథమకర్తవ్యమని, వారు పైవారి ఆజ్ఞలను తు.చ. తప్పకుండా వినాలని, వారి ప్రవర్తన నిష్కళంకంగా వుండాలని, వారు తమ వృత్తికి కావలసిన జ్ఞానాన్ని సంపాదించడం ఆత్యావశ్యకమని అన్నాడు. తాను సైనికుడుగా చేరి 27 సంవత్సరాలైనా, ఇంకా జ్ఞాన సంపాదనకోసం ఇటీవలనే ఢిల్లీకి వెళ్లానని అన్నాడు.

ఇంతవరకు మీరు శిక్షార్థులని. ఇకమీద మీరు అధికారులయి మీ బాధ్యతనేకాక, దేశరక్షణ బాధ్యతనుకూడా వహించవలసి వుంటుందని అన్నాడు.

ఫార్వర్డ్‌బ్లాక్‌లో చీలికలు

శ్రీ శీలభద్రయాజీ ప్రకటన

పాట్నా, డిసెంబర్ 22—
శ్రీ శీలభద్రయాజి (అఖిలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ మాజీ ప్రధానకార్యదర్శి) ఈ క్రింది ప్రకటన చేశారు: "ఫార్వర్డ్ బ్లాక్‌లో మార్క్సిస్టులకు మార్క్సిస్టులు కానివారికిమధ్య తీవ్రంగా చీలికలు ఏర్పడిన మాట వాస్తవమే. ముఖ్యంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ రెండు వర్గాలుగా చీలిపోనున్నది. శ్రీ ముకుందలాల్ సర్కార్, శ్రీ కె. ఎన్. జోగ్లేకర్, శ్రీ సత్యప్రియ బెనర్జీ ప్రభృతుల నాయకత్వంకింద వున్న మార్క్సిస్టు పార్టీవారు ఈ పార్టీలో మెజారిటీవర్గమై వున్నారు.

"అఖిలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ వర్కింగ్ కమిటీ సమావేశం నిన్న సాయంకాలం కలకత్తాలో జరిగినప్పుడు 28 గురు సభ్యులలో శ్రీ ఆర్. ఎస్. రూయికర్ నాయకత్వంకింద ఆరుగురు మాత్రం భారతట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నుంచి తప్పుకోడానికి నిశ్చయించుకున్నారు.

"డిసెంబర్ 28 వ తేదీని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అత్యవసర ప్రత్యేక సమావేశం హుగ్లీలో జరుగుతుంది. ప్రధాన సమస్యను దీనినిగురించిఅయినా నిర్ణయించడానికి ఈ సభకే అధికారం కలదు. కాబట్టి హుగ్లీ సమావేశంలో నిర్ణయించేవరకు ఫార్వర్డ్ బ్లాక్ లోని ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నాయకులెవరూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సమావేశపరుస్తున్న కార్మికమహాసభలో చేరకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను."

జపాన్‌లో కార్మికుల సమ్మె ముగింపు

టోక్యో, డిసెంబర్ 21—
టోక్యోలోని మిత్రరాజ్యాల సర్వసేనాని కార్యాలయంలో కార్మికశాఖ అధిపతి మిస్టర్ చెస్టర్ హిల్బర్ తో సంభాషించిన తరువాత, జపానులో 12 లక్షల మంది కార్మికులు, అయిదు లక్షల మంది సొగ్గుకాని కార్మికులు, 20 లక్షల మంది బట్టలమిల్లుల కార్మికులు, 112 వేల రైల్వే కార్మికులు, 135 వేలమంది ఎలెక్ట్రికల్ కార్మికులు, జపానీస్ నావికులు సమ్మెను విరమించడానికి నిశ్చయించుకొని, ప్రకారం సమ్మె చెయ్యడం మానివేశారు. ఈ సమయంలో పరిస్థితుల తీవ్రతలను గుర్తించి, సమ్మెను మానివించి వెయ్యడానికి అంగీకరించి దేశభక్తిని ప్రదర్శించిన కార్మిక నాయకులను అభినందిస్తూ మిస్టర్ హిల్బర్ నేడు ఒక ప్రకటన చేశాడు.

గని పనివారలు, బట్టలమిల్లు కార్మికులు, నావికులు తిరిగి తమ పనులలో చేరారు. రైల్వే కార్మికులు తమ వివాదాన్ని త్వరలో పరిష్కరించుకొని పని చేరగలరని తెలుస్తున్నది. విద్యుచ్ఛక్తి శాఖ కార్మికులు రేపు సమావేశమై పరిష్కారానికి తమ షరతులను తెలియపరచగలరని తెలుస్తున్నది.

కాశ్మీర్ యుద్ధరంగంలో సేవచేసిన శిఖ్కు పటాలానికి వెండిషీల్డ్ బహూకరణ

శ్రీనగర్, డిసెంబర్ 22—
శ్రీనగర్ యుద్ధరంగంలో సేవచేసి ఇక్కడికి వచ్చిన ఒక శిఖ్కు పటాలానికి కాశ్మీర్ ప్రభుత్వం తరపున రెవిన్యూమంత్రి మీర్జా మహమద్ అఫ్జల్ బేగ్ ఒక వెండిషీల్డ్‌ను బహూకరించారు. వారిసేవలను ప్రశంసిస్తూ మంత్రి ఈ సందర్భంలో ఇలా అన్నారు:

"శత్రువులు మమ్ము సర్వనాశనం చేయడానికి పూనుకున్న క్లిష్ట సమయంలో మాకు సహాయపడడంలో మీ సేవలను ఎన్నటికీ కాశ్మీర్ ప్రజలు మరువజాలరు. మీరు ఇక్కడికి వచ్చేనాటికి ఇక్కడి ప్రజలు మత విద్వేషాలకుగురియై అల్లకల్లోలంలో పడి అవస్థపడుతుండేవారు. ప్రస్తుత సంక్షోభ పరిస్థితను రాజకీయ లక్ష్యసాధనకు ఆపకారంగా చేసుకోదలచినవారు మీ విశాల దృక్పథం మూలంగాను, శిక్షణాయామైన సద్వర్తనల మూలంగాను కన్నులు తెరచినారు."

విశాఖపట్నం, డిసెంబర్ 22—
ఈ పట్టణంలో రెండుమూడురోజులనుంచి చలి బాధ చాలా ఎక్కువగా ఉన్నది.

ఏకజాతి, ఏకలిపి, ఏకసంస్కృతి

భారతదేశానికి అవసరమని శ్రీ టాండన్ ఉద్బోధ

అహమదాబాద్, డిసెంబర్ 21—
యు. పి. శాసనసభ స్పీకరు బాబూ పురుషోత్తమదాస్ టాండన్ అహమదాబాద్ నగర కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన నేటి సాయంకాలం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, భారతదేశానికి ఏకసంస్కృతి, ఏకభాష, ఏకలిపుల అవసరం గురించి నొక్కివక్కాణించారు.

1916 లో ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని దాని ఫలితమైన దేశవిభజనను కాంగ్రెస్ అంగీకరించి చాలా పొరపాటు చేసిందని, దాని ఫలితంగా ప్రపంచ చరిత్రలోనే లజ్జాకరమైన సంఘటన జరిగిందనీ, దాని దుష్ఫలితంగా లక్షలు ప్రాణాలు కోల్పోయారనీ అన్నారు.

కాంగ్రెస్‌వారు అధికారంకోసం ప్రాకులాడడం తగదని అన్నారు.

పంజాబులో సరిహద్దు సంఘర్షణల పరిష్కారం

అమృతసర్, డిసెంబర్ 21—
తూర్పు పంజాబు, పశ్చిమ పంజాబు సరిహద్దు సంఘర్షణల సమస్యాపరిష్కారానికి అమృతసర్, లాహోర్ డిప్యూటీ కమిషనర్స్ ఒక ఒడంబడికకువచ్చారు. కహిల్‌రాలో రెండుగంటలసేపు జరిగిన సమావేశంలో పోలీసు అధికారులందరూ సరిహద్దు దండయాత్రలకు సంబంధించిన సమస్యలపై చర్చ జరిపి ఒక సమాధానానికి వచ్చారు.

రాడ్‌క్లిఫ్ అవార్డు ప్రకారం, ఇండియాకు చెందిన పశ్చిమ పంజాబు ఆధ్వర్యంలోవున్న మహ్మదీవాలా గ్రామప్రాంతంవరకు అమృతసర్ అధికారులు, పశ్చిమ పంజాబుకు చెందిన నరీలా గ్రామంవరకు లాహోర్ అధికారులు, శాంతి భద్రతలు నెలకొల్పవలసిన పూచీవున్నదని ఈ ఒడంబడికలో పేర్కొనబడింది.

పూనావద్ద విమానప్రమాదం: పైలట్ ఉద్యోగి మరణం

పూనా, డిసెంబర్ 23—
పూనాకు 66 మైళ్ళ దూరంలో పూనా సతారా రోడ్డులో షిర్వాల్‌వద్ద ఒక రాయల్ భారతవిమానం మంగళవారంనాడు కూలిన సందర్భంలో పైలట్ ఆఫీసర్ బసాక్ మరణించాడు. అతని భౌతిక శరీరానికి నేటిసాయంకాలం ఇక్కడ అంత్యక్రియలు జరిగినవి. ఈ విమానప్రమాద కారణం గురించి విచారణ చేస్తున్నారు.

పాకిస్థాన్ గూఢచారి అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—
విల్లింగ్టన్ విమానాశ్రయం కస్టమ్సు అధికారులు నేడు రషీద్‌ఖాన్ అనే ప్రయాణికుడు గూఢచారి అనే అనుమానంతో ఆయన పెట్టెను పరీక్షించగా దానిలోని ఒక దొంగఅరలో ఒక రివాల్వరు, ఒక తుపాకి, మందుగుండు సామగ్రి దొరికాయి.

ఆయన ప్రాంతమంతటి రెజిమెంట్, కార్యాలయ నిర్మాణ పథకాలను సూచించే కాగితాలు దొరికాయి.

ఈ ఆయుధాలను భారత విభజనకు ముందు తను సేకరించి విరమించుకున్నట్టు అధికారులు ఇద్దరికి రషీద్‌ఖాన్ పోలీసుల ఎదుట అంగీకరించారు. రెండు ఆయుధాల లైసెన్సులువున్నవి. ఇవి దొంగ లైసెన్సులని రషీద్‌ఖాన్ అంగీకరించారు. ఇతను లాహోర్ ప్రయాణమైనాడట. ఇంతలోగా విమానాశ్రయంలో అరెస్టు చేయబడ్డారు.

విద్యాలయానికి పుంగనూరు జమీందారు విరాళం

పుంగనూరు, డిసెంబర్ 22—
పుంగనూరు జమీందారు తమపేర మహారు 66 సంవత్సరాలుగానున్న ఉన్నత పాఠశాల భవనాన్ని పరికరాలతో ఒక ధర్మాదాయ గ్రామంతో సహా జిల్లాబోర్డుకు చిత్తూరుజిల్లా కలెక్టర్ శ్రీ ఎం. సుబ్రహ్మణ్యంగారి ద్వారా అప్పగించినట్లు తెలుస్తున్నది. పాఠశాల భవనం, పరికరాలు, గ్రామం విలువ మొత్తం ఒక లక్షయాభై వేలరూపాయలట.

విశ్వభారతి

కలకత్తా, డిసెంబర్ 22—
శాంతినికేతన్‌లో స్థాపించబడిన విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని చట్టబద్ధమైన విశ్వవిద్యాలయంగా చేయడానికి ఇండియా పార్లమెంటులో ప్రతిపాదించనున్న బిల్లులో దానిని స్థాపించిన విశ్వకవి రవీంద్రుని ఆశయాలకు భంగం కలుగకుండా తగు నిబంధనలు పొందుపరచాలని విశ్వభారతి అధికారులు ఇండియా ప్రభుత్వానికి సూచించారని తెలుస్తున్నది.

విశ్వభారతికి, కలకత్తా విశ్వవిద్యాలయానికి సంపూర్ణ వీలుగుండా చూడాలనికూడా వారు కోరారు.

బార్లీ ఎగుమతిపై నిషేధం

మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు, డిసెంబర్ 23—
బార్లీ, బార్లీతో తయారుచేసే పదార్థాలు పర్మిట్ లేనిదే చెన్నరాష్ట్రంనుంచి బైటరాష్ట్రాలకు ఎగుమతి చేయరాదని ప్రభుత్వం నిషేధపు ఉత్తరువులు జారీచేసింది.

1 వ పేజీ తరువాయి

దానికి సీలుకలిగించే నిమిత్తం మిత్రరాజ్యసమితి ప్రణాళికలోని 41 వ సూత్రం ప్రకారం భద్రతా సంఘం పర్యాలోచించవలసి వుంటుంది.

"అన్ని ప్రయత్నాలు విఫలమైన తర్వాత, కుట్రకు దిక్షణంలో తీసికొనదగు చర్యకు డచ్‌వారు పూనుకొనిమించారు. భద్రతాసంఘం ప్రాధాన్యానికి, మిత్రరాజ్యసమితి సూత్రాలకు ప్రపంచ ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు.

ఆర్. ఎస్. ఎస్. ఉద్యమ నిరోధం

ప్రజా సహకారానికి మద్రాసు ప్రధాని విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబర్ 22—
కమ్యూనిస్టులకంటె కూడా ప్రమాదం కలిగించే ఆర్. ఎస్. ఎస్. దర్యాలను అణచివేయడంలో ప్రజలు ప్రభుత్వానికి తోడ్పడాలని మద్రాసు ప్రధాని శ్రీ ఓమందూరు పెదరామస్వామి రెడ్డియార్ నేడొక అభ్యర్థన చేశారు. కాంగ్రెస్‌వారు అహింసా సిద్ధాంతాన్ని అనుసరించే వారైనప్పటికి, జాతి హితదృష్ట్యా ఆర్. ఎస్. ఎస్. ను అణచడానికి తగు బలాన్ని ఉపయోగించవలసి వున్నదని అన్నారు.

ఆయన అభ్యర్థనను గురించి అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెలుపుతున్న వివరాలివి:—

అవసరమైతే హింసాచర్యలనుకూడా మానుకోబోమని బహిరంగంగా ప్రకటిస్తున్న కమ్యూనిస్టులకంటె ప్రచ్ఛన్నంగా హింసాచర్యలకు పూనుకుంటున్న ఆర్. ఎస్. ఎస్. వారు దేశానికి, జాతికి మరింత ప్రమాదం కలిగిస్తున్నారు. దేశాభ్యుదయానికి ఏకాగ్రతతో మన యావచ్ఛక్తిని వినియోగించవలసిన సందర్భంలో ఈ ఆర్. ఎస్. ఎస్. దర్యాలను అరికట్టకుండా వదలడం మరింత ప్రమాదకరం. స్వరాజ్యం ఇంకా శైశవదశలో వున్నది ఇప్పుడే ఏడాది నిండింది. దాని అభివృద్ధికి దోహదంచేసే నిర్మాణ కార్యక్రమాలకు అడ్డుగా ఇలాటి ఉద్యమాలు జాతి వినాశానికి దారితీస్తాయి.

"గాంధీజీ సిద్ధాంతాలు ... యేమైన ... అహింస అనుసరణీయం ... జాతి శ్రేయస్సు దృష్టితో అవసరమైతే ... హింస అవసరమని ... ఆర్. ఎస్. ఎస్. వారు ప్రదర్శనాలు జరుపుతున్న సందర్భంలో ఎంత రెచ్చగొట్టినా పోలీసులు చాలా ఓర్పుతో మెలగుతున్నారు. ... రక్షణకు కనీసపు హింసను ఉపయోగించాలని మాత్రమే నేను పోలీసులకు ఆదేశించాను. యువకులు, ముఖ్యంగా విద్యార్థులు ఈ విధంగా ... దోవత్రొక్కి వినాశ చర్యలకు పాల్పడడం విచారకరం. దేశం ఆపత్ ప్రమాదస్థితిలో ... కాబట్టి ఆర్. ఎస్. ఎస్. ను అణచివేయడంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని కోరుతున్నాను."

శ్రీ వెంకటరామశాస్త్రి హితవు

ఆర్. ఎస్. ఎస్. వారు ఏదో ... ప్రారంభించిన ప్రతిఘటన ... నేటికి ... చేయాలని ... శ్రీ పి. ఆర్. వెంకటరామశాస్త్రి నేడు హెచ్చరించారు. ... శ్రీ గాంధీ ... అన్నారు.

"... హిందూసంఘానికి ఆర్. ఎస్. ఎస్. ... చేసే ...

గాంధీజీ ఎవరో కొందరు ... ఆర్. ఎస్. ఎస్. ... నేను ...

"ఆర్. ఎస్. ఎస్. ప్రభుత్వాలను ... ఈ విషయాన్ని శ్రీ గోల్వాల్కర్ ... వుంది.

"... ఆర్. ఎస్. ఎస్. ... పోలీసులు ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ... కోరుతున్నారు.

చెన్నపురిలో అరెస్టులు

నేటిసాయంకాలం లా కాలేజీవద్ద ప్రదర్శనాలు జరిపిన నలుగురు ఆర్. ఎస్. ఎస్. వారు అరెస్టు చేయబడ్డారు.

చెన్నపురిలో ఆర్. ఎస్. ఎస్. ఉద్యమ నిర్వాహకుడుగా వున్న శ్రీ భగవంత్ కాళే మరి ఎనమండుగురిని నేటి వుదయం పోలీసులు చింతాద్రిపేటలో అరెస్టు చేశారు. శ్రీ భగవంత్ కాళే మూడు నెలలక్రితం చెన్నపురినుంచి బహిష్కరించబడ్డారు. కాని ఆయన మరల వచ్చినట్టు తెలుస్తున్నది.

కలకత్తాలో శిక్షలు

కలకత్తా, డిసెంబర్ 22—
నలుగురు ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలు నేటి వుదయం శిక్షించబడ్డారు.

ప్రభుత్వాజ్ఞలను ధిక్కరించి బహిరంగసభ జరపనున్నామని కలకత్తా పోలీసు డిప్యూటీ కమిషనర్‌కు ఒక లేఖను అందించిన వారిద్దరూ కూడా ఈ నలుగురిలో వున్నారు. ఆర్. ఎస్. ఎస్. ప్రకటనలను గోడలపై అంటించినందుకు మరి యిద్దరు అరెస్టు చేయబడ్డారు.

ఆర్. ఎస్. ఎస్. కరపత్రంపై నిషేధం

"ఆర్. ఎస్. ఎస్. సిద్ధాంతం" అనే కరపత్రాన్ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడు నిషేధించింది.

ఢిల్లీలో 45 మంది అరెస్టు

ఆర్. ఎస్. ఎస్. దర్యాల సందర్భంగా నేటి వుదయం ఢిల్లీలో 45 మంది అరెస్టు చేయబడ్డారు. ఢిల్లీ నగరంలోని వివిధ భాగాలలో పూరేగింపులు జరిపినందుకు 15 మంది, ముందు జాగ్రతగా మరి 30 మంది అరెస్టు చేయబడ్డారు.

ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం, ఢిల్లీ సోషలిస్టుపార్టీ కాంగ్రెస్‌విద్యార్థి సంఘం నేడు ఆర్. ఎస్. ఎస్. దర్యాలను ఖండిస్తూ తీర్మానించాయి. పౌరస్వత్వాల రక్షణ అనే సాకుతో ఆర్. ఎస్. ఎస్. వారు వ్యాపింపజేస్తున్న మత విద్వేషాగ్నిలో పడవద్దని ప్రజలను హెచ్చరిస్తూ, ఆర్. ఎస్. ఎస్. ప్రమాదాన్ని నివారించడంలో తాము ప్రభుత్వంతో పూర్తిగా సహకరిస్తామని తీర్మానించాయి.

కలకత్తా ట్రాములపై బాంబుల విసిరివేత

23 మంది అరెస్టు

కలకత్తా, డిసెంబర్ 22—

నాలుగు రోజుల సమ్మె తర్వాత నేడు రాకపోకలు ప్రారంభించిన ట్రాములు, కలకత్తా ఉత్తర భాగంలో ఒక ట్రాముపై బాంబుపడి డ్రైవర్ మరణించినందున మరల ఆగిపోయినవి. ఈ సందర్భంగా 23 మంది అరెస్టుచేయబడ్డారు.

శ్యాంబజార్, కాళీఘాట్ లలో ట్రాములపై బాంబులు పడినందున ఉదయం 10 గంటలకు ట్రాములు ఆగిపోయాయి కార్న్‌వాలిస్ వీధులలో వెళ్ళుతున్న ట్రాముపై విసరిన బాంబుకారణంగా డ్రైవరు మరణించాడు.

మధ్యాహ్నం మరి రెండుచోట్ల ట్రాములపై బాంబులు విసరబడినట్లు తెలుస్తున్నది. సాయంకాలం ఐదుగంటలకంతా ట్రాములన్నీ ఆగిపోయాయి.

కార్మిక మంత్రి హామీ

శక్తిశ్రద్ధలతో పనిచేసే కార్మికులకు ప్రభుత్వం తగు రక్షణ యిస్తుందని, కొందరు దుండగీండ్రు జరుపుతున్న దౌర్జన్యాలను సహించబోమని పశ్చిమ బెంగాల్ కార్మికశాఖ మంత్రి శ్రీ కె. పి ముఖర్జీ అన్నాడు.

"సోషలిస్టుల అధికారంలోవున్న కార్మికసంఘాలకూ ట్రాంవేల పాలకవర్గానికి, పశ్చిమ బెంగాల్ ప్రధాని, సోషలిస్టు నాయకురాలు శ్రీమతి అరుణాఅసఫాలీల జోక్యం మూలంగా ఒడంబడిక కుదిరింది.

కలకత్తా ట్రాం డిపోవద్ద పికెటింగు

ఆరుగురి అరెస్టు

కలకత్తా, డిసెంబర్ 22—

... ట్రాండిపోవద్ద నేడు పికెటింగ్ జరిపిన ... మంది ... అరెస్టు చేయబడ్డారు.

... బాంబు ... పోలీసులు ... ఒక ట్రాం డ్రైవరు మరణించాడు.

... ప్రభుత్వం ప్రథమంగా రు. 8,56,000 లు. తర్వాత మరొక రు 4,40,000 ల ఖర్చుతో 1949 లో 4,400 ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పనున్నది. 2,200 పాఠశాలలు కట్టడానికూడా నిర్మిస్తుంది పాఠశాలల భవనాల నిర్మాణానికి రు. 2,00.0 0 ఖర్చుకాగలదట.

జనరల్ టోజో ఉరితీత

యుద్ధకాలపు జాపనీస్ ప్రధానితోపాటు ఏడుగురు యుద్ధ నేరస్థులపై ఉరిశిక్ష అమలు

ఆసియా సమస్యలను సానుభూతితో అర్థం చేసుకోవలసిందని ప్రపంచానికి టోజో అంతిమ విజ్ఞప్తి

టోకియో, డిశెంబర్ 21—

యుద్ధనేరాలకు మరణదండన విధించబడిన జపాన్ మాజీ ప్రధాని జనరల్ హిడెకీ టోజోను, మరి ఆరుగురు జాపనీస్ నాయకులను నేడు ఉరితీశారు.

యుద్ధకాలపు జాపనీస్ ప్రధాని టోజోతో సహా క్రింది జాపనీస్ నాయకులను ఉరితీసినట్లు నేడు ప్రకటించబడింది.

జనరల్ టోజో జపాన్ ఇంక రెండు నెలలకు పెరల్ హార్బరుపై దాడి చేస్తుందనగా 1941 అక్టోబరులో జపానుకు ప్రధానమంత్రి అయ్యాడు. జపాన్ తన ఇరుగుపొరుగు దేశాలపై అక్రమంగా జరిపిన దండయాత్రల కన్నింటికీ ఇతనే బాధ్యుడని, అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుయిచ్చింది.

కిరో హిరోటా వయస్సు 70 సంవత్సరాలు ఇతరులపై దురాక్రమణ యుద్ధాన్ని సాగించడానికి కుట్ర పన్నాడని, యుద్ధకాలంలో జరిగిన అనేక అత్యాచారాలకు బాధ్యుడని ఇతనిపై నేరాలు ఆరోపించబడినవి.

ఇవానే మట్సూయి వయస్సు 70 సంవత్సరాలు. 1937 లో నాన్ కింగ్ లో దురంతాలు జరిగినప్పుడు మధ్య చైనాలో జాపనీస్ దళాలకు సర్వసేనానిగా వుండేవాడు. యుద్ధకాలంలో జరిగిన అత్యచారాలకు ఇతడు కూడా చాలావరకు బాధ్యుడేనని నేర మారోపించబడింది

కెంజీపాయ్‌హరా వయస్సు 65. 1940—43 సంవత్సరాలలో జాపనీస్. సుప్రీం కౌన్సిలులో సభ్యుడు. 1944—45 లో సింగపూరులో వున్న జాపనీస్ ఏడవసైన్యానికి సర్వసైన్యాధ్యక్షుడు. మంచూరియాలో సైనికోద్యోగిగా పనిచేసిన సంతకాలం మంచూరియాలో ఇతనంటే అందరికీ హడలు. శాంతికి భంగకరంగా ప్రవర్తించాడని, యుద్ధ ఖైదీలపై, పౌరులపై అత్యాచారాలు జరపడానికి తన సైనికులకు ఉత్తరువులు జారీచేశాడని ఇతనిపై నేర మారోపించబడింది.

హైటారోకి మూరా వయస్సు 60 సంవత్సరాలు. 1944 లో బర్మాలోని జపాన్ సైన్యాలకు సర్వసేనానిగా వుండేవాడు. యుద్ధనేరాలు, అత్యాచారాలు జరిపించాడని ఇతనిపై ఆరోపణ.

శైషిరో ఇటగాకీ వయస్సు 63 సంవత్సరాలు 1945 లో సింగపూరులో ఏడవ సైన్యం సర్వసేనానిగా నియమించబడ్డాడు శాంతికి భంగకరంగా వ్యవహరించాడని అనేక అత్యాచారాలకు కారణభూతుడని నేరారోపణ చెయ్యబడ్డది

అకిరా మూటో వయస్సు 56 సంవత్సరాలు యుద్ధ నేరాలకోసం ఇదివరకే ఉరితియ్యబడ్డ జనరల్ తమాహిటాకు ఫిలిప్పీనులలో ఛీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేశాడు.

జనరల్ టోజోతోపాటు మరి ఇరవైనలుగురు జపాన్ యుద్ధనాయకులను అంతర్జాతీయ న్యాయస్థానంలో విచారించారు. ఇందులో 18 మందికి 400 రోజులవరకు ఖైదుశిక్షను విధించారు.

ఈ విచారణలో మొత్తం 1194 మంది సాక్షులు స్వయంగా హాజరైగాని, అఫిడవిట్లుద్వారా గాని సాక్ష్యం ఇచ్చారు

అంతర్జాతీయ న్యాయస్థానంలో మరణ శిక్ష విధించబడ్డ ఏడుగురు జాపనీస్ నాయకులలోను. 1933 లగాయతు 1936 వరకు జపాన్ విదేశాంగ మంత్రిగా వ్యవహరించిన ఒక్క కికిహిరోటాతప్ప మిగతావారందరూ సైనికోద్యోగులే.

విందితులందరిని టోకియో కాలమాన ప్రకారం అర్ధరాత్రివేళ 12-1 నిముషానికి ప్రారంభించి 12-35 నిముషాలలో ఉరితీసివేశారని నేటి రాత్రి అధికారరీత్యా ప్రకటించబడింది.

ఈ వార్తకోసం పత్రికా విలేఖరులు 30 గంటలసేపు వేచివుండగా, జైలులోనుంచి అధికారులు ఈ ప్రకటనను టోకియో రేడియో స్టేషన్ కు టెలిఫోన్ చేశారు.

టోకియో న్యాయస్థానంవారు విధించిన శిక్షలను పునర్విమర్శించవలసిందని 24 మంది నేరస్థులలో అనేకమంది అమెరికా సుప్రీంకోర్టుకు విజ్ఞప్తిచేసినందున, ఈ కోర్టు నిర్ణయం తెలిసేవరకు, ఈ ఉరిశిక్షలు అమలు జరుపరాదని జపాన్‌లో మిత్రరాజ్యాల సర్వసేనాని జనరల్ డగ్లస్ మెకార్థర్ పీటిని నిలిపివుంచాడు.

ఈ నేరస్థుల దరఖాస్తులను తాము విచారించతాలమని, వీరి ఉరిశిక్షలు అమలుజరపకుండా తాము జోక్యం కలిగించుకోలేమని అమెరికా సుప్రీంకోర్టువారు గత సోమవారం ప్రకటించారు. జనరల్ టోజో తరపున ఎటి విజ్ఞప్తి దాఖలుచేయబడలేదు. పెరల్ హార్బర్‌పై దాడకి పూర్వం జపాన్ యుద్ధవ్యూహాలను రచించిన మాజీ ప్రధాని కోకీ హిరోటా, జనరల్ కెంజీ దోయ్‌హరా ఉభయుల తరపున దాఖలుచేయబడిన దరఖాస్తులను గురించి అమెరికా సుప్రీంకోర్టు విచారించింది అయితే వీరిరువురికి ఇదివరకే మరణదండన విధించబడింది.

ఇదివరకే మరణదండన విధించబడ్డ జనరల్ హైటారో కిమూరా, లెఫ్టినెంట్ జనరల్ అకిరా మూటో ఇద్దరుకూడా సుప్రీంకోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు అమెరికన్ న్యాయవాదులు అనేకమంది ఖైదుశిక్ష విధించబడినవారి తరఫున వాదించడానికి ముందుకు వచ్చారు

ఆఖరి యుద్ధనేరస్థుడు సైతం మరణించాడని జైలు డాక్టరు ప్రకటించిన తరువాత పదికొండు ...

...

జనరల్ టోజో తుది సందేశం

...

ప్రత్యక్ష సాక్షుల ప్రకటన

...

టోజోకు భార్య తుది లేఖ

టోకియో, డిసెంబర్ 22—

జనరల్ టోజో ఇక కొంచెం సేపటికి ఉరితీయబడతాడనగా ఆయనకు, ఆయన భార్య వ్రాసిన తుదిలేఖ నేడు టోకియోలో ప్రచురించబడింది.

తాను ఈ ప్రపంచంలో చిరకాలం జీవించి వుంటానా ? వుండనా ? అనే చింతలేకుండా తన భర్త మనోధైర్యంతో వ్యవహరిస్తున్నందుకు టోజోభార్య తన హర్షాన్ని ప్రకటించింది.

ముందు రోజులు ఎంత గడ్డుగా వుంటాయనే ఆలోచన లేకుండా, తాను తన భర్త ఇదివరలో ఎంత సుఖంగా వుండేవాళ్ళో సదా సంస్మరిస్తూ వుండగలనని టోజో భార్య ఆలేఖలో వ్రాసింది.

కూడా అంత నిశ్చలంగాను అంత ప్రశాంతంగానూ వున్నారట.

ఉరితియ్యడానికి ముందు మీ అంతిమ కోరికను తెలియచేయవలసిందనగా తనకు అమెరికన్ రేషన్లకు బదులుగా జపాన్ భోజనం కావాలని జనరల్ టోజో అభ్యర్థించాడట అమెరికన్ అధికారులు అతని తుదికోరికను మన్నించారు.

...

డాక్టర్ రాధాకృష్ణన్ వ్యాఖ్య

మద్రాసు డిసెంబర్ 23—

"జనరల్ టోజో ప్రభృతులను ఉరితియ్యడం జపాన్‌కన్నా ఇతరులకే ఎక్కువ అనర్థదాయకం" అని డాక్టర్ యస్ రాధాకృష్ణన్ నేడు యు పి ఐ. విలేఖరితో ఒక ఇంటర్వ్యూలో అన్నాడు.

జావా, సుమత్రాలలో డచ్ పురోగమనం: కొత్తగా అనేక ముఖ్య ప్రదేశాల ఆక్రమణ

జోగ్జకార్తాలోని పెరాచూట్ సైనికులతో ప్రధాన పదాతిదళాలు "లంకె" పెట్టుకోగలిగినవట

లండన్, డిశెంబర్ 22—

ఇండొనీసియన్ రిపబ్లిక్‌లోని రెండవ పెద్దనగరం సురకార్తాను వశపరుచుకొనడంతో సహా, మధ్యజావాలో విశేషంగా విజయాలు పొందామనీ, రాజధానీ నగరం జోగ్జకార్తాలోని డచ్ పెరాచూట్ సైనికులతో ఘాతిల దళాలు మిలాఖత్ అయినవనీ నేడు డచ్ సైనిక కార్యాలయం ప్రకటించింది.

సుమత్రాలోని బూకిట్టింగీని వశపరుచుకున్నామని డచ్ అధికారులు తిరిగి ప్రకటిస్తున్నారు. అయితే, ఉత్తర సుమత్రాలోని రిపబ్లికన్ రేడియో నిన్న రాత్రి సింగపూరు, న్యూఢిల్లీ, బ్యాంకాక్‌లలోని తమ ప్రతినిధులకు సందేశాలు పంపుతూ, ఇండొనీసియన్ ప్రభుత్వం ఇప్పటికీ రాజధానినుంచి పనిచేస్తున్నదని. పేర్కొన్నది. బహుశా ఇది సుమత్రా రాజధాని బూకిట్టింగీ అయివుండాలి.

బటేవియాలోని నెదర్లెండ్స్ సైనిక ప్రతినిధి యిలా అన్నాడు:

"దక్షిణదిశగా పురోగమిస్తున్న డచ్ సైనికదళాలు జావాలో ప్రధాన పెట్రోల్ కేంద్రం జెపూను వశపరచుకొని, రిపబ్లికన్ సైనిక స్థావ...

...

బ్రిటన్ సలహాకు డచ్‌వారి పెడచెవి

(మన ప్రత్యేక విలేఖరి)

లండన్, డిశెంబర్ 22—

...

నిజానికి యుద్ధం కాదని డచ్ రాయబారి కథనం

...

మాడియన్‌పై డచ్ విమానదాడులు

...

నెహ్రూతో కార్మిక కమీషన్ సభ్యుని చర్చ

...

మధ్యవర్తిత్వ సంఘ సభ్యులు బటేవియాకు ఆగమనం

...

"రాజీకి సిద్ధమేగాని మేమే బేరానికి దిగము": సన్‌ఫో మంత్రివర్గ సభ్యుని ప్రకటన

మూడవపక్ష మేదైనా ఒడంబడిక సాధనకు ముందుకు రావలెనట

సంధి పొసగితే చాంగ్‌కై-షేక్ తప్పుకోగలడట

నాన్‌కింగ్, డిశంబర్ 22—

చైనాలో యుద్ధ విరమణకు, శాంతి సంస్థాపనకు ఆవకాశాలు లేకపోలేదనే వాదాన్ని చైనా నూతన ప్రభుత్వం అంగీకరిస్తున్నదనీ, అయితే తనంతట తానుగా అది కమ్యూనిస్టులతో రాయబారం జరుపబోదనీ సన్‌ఫో నిర్మించిన నూతన ప్రభుత్వంలోని ఒక మంత్రి నేడు ఉద్ఘాటించాడు.

కమ్యూనిస్టులతో రాజీ సంప్రతింపులు జరగాలంటే, మూడవపక్ష మేదైనా— అమెరికాగాని, సోవియెట్ యూనియన్‌గాని, బ్రిటన్‌గాని అందుకు పూనుకోవలసివుంటుందని కూడా ఈ మంత్రి వక్కాణించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"యుద్ధమే కొనసాగించాలనిగానీ శాంతి సాధనకే కృషి చెయ్యాలనిగానీ ఈ నూతన మంత్రివర్గ నిర్మాణం జరగలేదు ఈ విషయంలో చాంగ్‌కై-షేక్ కోమింగ్ టాంగ్ కేంద్ర రాజకీయసంఘము మాత్రమే తుది నిర్ణయం చెయ్యవలసివుంటుంది.

"శాంతిస్థాపన జరిగి తీరాలనే అభికాంక్ష అధికార యువవర్గాలలో ఇంకా కానరావడంలేదు.

మంత్రివర్గం చెయ్యగల నిర్ణయాన్ని తాను ఆమోదించగలనని చాంగ్ సన్‌ఫోకు వాగ్దానం చేసినప్పటికీ, రాజ్యతంత్రరీత్యా మంత్రివర్గ నిర్ణయాన్ని త్రోసిపుచ్చడానికి ఆయనకు అధికారమున్నది.

మంత్రివర్గ నిర్ణయాన్ని చాంగ్ సమ్మతించే ఎట్టయితే తక్షణమే ఆయన రాజీనామాచేసి చైనాను వీడి వెళ్ళిపోతాడు.

తానుచేసిన వాగ్దానాన్ని భంగపుచ్చి, ఆయన

మంత్రివర్గ నిర్ణయాన్ని నిరాకరించేటట్టయితే సన్‌ఫోమంత్రివర్గం రాజీనామాచేస్తుంది తిరిగి ప్రభుత్వ నిర్మాణంలో ప్రతిష్టంభన తప్పదు.

నూతన మంత్రివర్గంలోని ఆరుగురు సభ్యులు ఈ విషయమై నిర్ణయం చెయ్యవలసివుంటుంది వీరు— సన్‌ఫో, వాంగ్‌చిన్.. చాంగ్‌చుంగ్, వుటేచిన్ చెన్‌లీఫు. వాంగ్‌వెన్‌హావీరిలో చాంగ్‌చున్, చాంగ్‌ఉగ్‌లు శాంతిసాధనకై కృషి చెయ్యాలని తీవ్రంగా వాదించేవారు కమ్యూనిస్టులతో తుదివరకు పోయిసల్పి తీరాలని మంత్రివర్గం పట్టుబట్టబోదని సన్‌ఫో వీరికుపురకు వాగ్దానం చేశాడట సన్‌ఫోయే నిన్న పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ. కమ్యూనిస్టు నాయకులతో రాయబారం జరపడం తనకు సమ్మతమేననీ, తాను తీవ్రంగా శాంతిని వాంఛిస్తున్నట్టు, తన ప్రకటనను పత్రికలు ప్రచురించినవని, అన్నాడు. యుద్ధం జరిగి తీరాలని చెన్‌లీఫు మొదట పట్టుబట్టాడటగాని. తర్వాత తన వైఖరి మార్చుకొన్నాడట వుటేచిన్, వాంగ్‌వెన్‌హావులు అధిక సంఖ్యాకుల అభీష్టం ప్రకారమే ప్రవర్తించడానికి సిద్ధంగా వున్నారట

రాజీ సంప్రతింపులలో మధ్యవర్తిత్వంవహించ చైనా ప్రభుత్వానికి అన్యాపదేశంగా సూచనలు చేసిందని మరొక కోమింగ్‌టాంగ్ వర్గంద్వారా

...

అమెరికా మధ్యవర్తిత్వం వహించేటట్టయితే, కమ్యూనిస్టులకు ప్రభుత్వంలో భాగముండాలి కాని అధికభాగం వారికివ్వడానికి వీలుపడదని ప్రభుత్వ పక్ష వాదాన్ని అది బలపరచగలదని ఇక్కడ అభిప్రాయపడుతున్నారు.

...

రాజీ సంప్రతింపులు జరపాలా, అక్కర లేదా అనే విషయాన్ని నిర్ణయిస్తుంది

రాయబారాలు జరపడానికే మంత్రివర్గం నిర్ణయించగలదని ఆశించబడుతున్నది ఈ నిర్ణయం చాంగ్‌కు తెలియజెయ్యబడుతుంది

...

అమెరికా ఆర్థిక సహకార సంఘ వ్యవహారాల అధికారి హాఫ్‌మన్ నేడు ప్రెసిడెంట్ ట్రూమన్‌తో అరగంట సేపు సంభాషించాడని. ఇంగ్లండ్, యూరప్ రాష్ట్రాల పర్యటనను గురించి నివేదించాడనీ తెలుస్తున్నది

సన్‌ఫో మంత్రివర్గానికి సర్వాధికారాలు

...

శాంతిసాధనకు వివాదం

...

ట్రూమన్, హాఫ్‌మన్ సమావేశం

వాషింగ్టన్, డిశంబర్ 22—

చైనా: టిన్‌సిన్ నగరంపై కమ్యూనిస్టు సైనికదళాల చక్రబంధం

నగర మధ్యభాగానికి రెండుమైళ్లలో విజృంభణ

టిన్‌సిన్, డిశంబర్ 22—

ఉత్తర చైనాలో ప్రధాన పరిశ్రమలకేంద్రం టిన్‌సిన్ నగరాన్ని ఆరుమైళ్ల దూరంలోపున కమ్యూనిస్టుబలాలు చుట్టుముట్టినవని చైనీస్ ప్రభుత్వవర్గాలవారు నేడు అన్నారు

టిన్‌సిన్ నగరానికి కమ్యూనిస్టులనుంచి ముఖ్యంగా ఈశాన్య దిక్కునుంచి ప్రమాదం అతిశయిస్తున్నదనీ. అప్పుడే చెదురుగా నగరంలో ఫిరంగి కాల్పులధ్వనులు రోజంతా వినిపిస్తున్న వనీ కూడా ప్రభుత్వవర్గాలవారు అంటున్నారు.

వేటితవయం ప్రభుత్వ శతఘ్నిదళాలు నగరంపై అష్టదిక్కులనుంచి విరుచుకుపడుతున్న కమ్యూనిస్టులపై కాల్పులు సాగించినవని

నగరంలోని ప్రభుత్వ సైనికులు వీధివీధికి కమ్యూనిస్టులను ప్రతిఘటించడానికి సమాయత్తులైనారని. నగరమధ్య భాగానికి కమ్యూనిస్టులు ...

...

బెదెల్ హైంకు యాత్ర

...

జనరల్ లియూపో చెంగ్ మృతి

...

"డచ్చివారు బ్రిటనును చూచైనా నేర్చుకోవాలి"

సర్ రాధాకృష్ణ హితవు

మద్రాసు, డిశంబర్ 23—

"ఇండియాలో బ్రిటిష్ వారు ప్రవర్తించినట్లే డచ్చివారు ఇండొనీసియాలో ప్రవర్తించడం తెలివితేటలుగల పని" అని సర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు ఇండొనీసియాలో డచ్చి చర్యలను గురించి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నారు.

ఇండొనీసియా వారితో డచ్చివారు సమరస భావంతో మెలగదలచుకుంటే, బ్రిటిష్‌వారిని ఒరవడిగా పెట్టుకోవాలని సామ్రాజ్యవాదానికి ఇక స్థానం లేదని అన్నారు.

నెహ్రూ సిద్ధాంతంలో విశ్వాసం

"ఇక వేరే గత్యంతరం ఏమీ లేనప్పుడు ఇండొనీసియా రిపబ్లిక్కులు "ప్రవాస ప్రభుత్వాన్ని" ఏర్పరచడానికి పూనుకోవచ్చునని, ఇండొనీసియా ప్రజల పోరాటాన్ని అన్నివిధాలా బలపరచడానికి సర్వతోముఖంగా ప్రయత్నాలు జరుగుతున్నవని డాక్టర్ సోమిత్రో వివరించాడు.

...

ప్రాధాన్యమిస్తున్నట్టు డాక్టర్ సోమిత్రో అన్నాడు

ఇండొనీసియా రిపబ్లిక్‌ను బలపరుస్తూ ఇండియా ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోగలదని తాను ఆశిస్తున్నట్టు డాక్టర్ సోమిత్రో వివరించాడు.

నెదర్లాండ్సు విమానాలకు, నౌకలకు సౌకర్యాలను కలిగించడం మానివేయవలసిందనీ, తాను ఈజిప్టు ప్రభుత్వాన్ని అరించనున్నట్టు డాక్టర్ సోమిత్రో ప్రకటించాడు.

తను ఇండియా ప్రభుత్వం ఉన్నతోద్యోగితో, ఇండొనీసియాకు ఇండియా సహాయం చెయ్యడాన్ని గురించి సంభాషించాననీ, ఇప్పుడు ఇండియా వహించవలసిన పాత్రను గురించి ఉన్నతాధికారులు చర్చిస్తున్నారని డాక్టర్ సోమిత్రో వివరించాడు.

తాను పాకిస్థాన్ సహాయాన్నికూడా అర్థించగలనని డాక్టర్ సోమిత్రో ప్రకటించాడు.

బర్మా ప్రధాని సూచనకు ఇండొనీసియా ప్రతినిధి హర్షం

ఆసియా, నైరృతి పసిఫిక్ దేశాలు కూడా తమకు తోడ్పడగలవని ఆశాభావం

న్యూఢిల్లీ, డిశంబర్ 22—

ఇండియాలోని ఇండొనీసియన్ తాత్కాలిక ప్రతినిధి మిస్టర్ ఓ. ఎ. ఉబానీ నేడొక ప్రకటన చేస్తూ, ఇండొనీసియాకు సాహాయ్యంచేసే విషయమై పరిశీలన జరపడానికి ఆసియా దేశాలను సమావేశపరచవలసిందని బర్మా ప్రధాని థాకిన్‌నూ ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు చేసిన సూచనపట్ల హర్షంప్రకటించాడు

ఈ ప్రకటనలో ఆయన ఇలా అన్నాడు:

స్వాతంత్ర్యం నిమిత్తం, ప్రజాస్వామ్యం నిమిత్తం డచ్‌వారితో జరుపుతున్న పోరాటంలో ఇండొనీసియాను నేడు క్లిష్ట పరిస్థితి యెదుర్కొంటున్నది. డచ్ వారినుంచి త్వరలో విముక్తి పొందడానికి, ఇరుగు, పొరుగు దేశాలు ఇండొ...

...

దక్షిణ పాలస్తీనాలో యూదు విమాన దాడి

ఈజిప్షియన్ యుద్ధ మంత్రివర్గం ప్రతినిధి ప్రకటన

కైరో, డిశంబర్ 23—

పాలస్తీనాలోని ఈజిప్షియన్ సైనిక స్థావరాలపై యూదు విమానాలు దాడి జరిపినవని ఒక ...

...

నెలకు వెయ్యమంది శరణార్థులు

ఇజ్రాయెల్ కోశాగమంత్రి ప్రకటన

...

డాక్టర్ జాకోబ్స్ అరెస్టు

...

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి యూనివర్సిటీ కమిషన్ ఆగమనం

...

డిల్లీ ప్రభుత్వానికి లండన్ భారతీయుల హెచ్చరిక

లండన్, డిశంబర్ 21—

...

చరిత్రకారుల కర్తవ్యం

ప్రపంచాన్ని సమైక్యపరచే సంఘటనకే ప్రాధాన్యమివ్వాలని పండిట్ నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబర్ 21—

భారతీయ చరిత్రకారులు ప్రపంచ మానవ కోటిని విచ్ఛిన్నంచేసే సంఘటనలకంటె సమైక్యపరచే సంఘటనలకే ఎక్కువ ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు ఇండియా చారిత్రకాధార సేకరణసంఘం రజతోత్సవ సమావేశాన్ని ప్రారంభిస్తూ అభ్యర్థించాడు.

సత్యాన్ని మరుగుపరచకుండా వైరుధ్యానికి భంగంకలుగకుండా ఈపనిచేయవచ్చునని సలహాయిస్తూ. నెహ్రూ ఇంకా ఇలా అన్నాడు:

"చరిత్రకారులు తమ గ్రంథాలను పండితైకవేద్యం కాకుండా, ప్రజాసామాన్యం గ్రహించదగిన సులభశైలిలో రచించాలని కోరుకున్నాను ఇప్పటి చరిత్ర పుస్తకాలలో ఎక్కువ భాగం నిర్జీవమైన శైలిలో పేలవంగా రచించబడినవనే నా విచారం. ఇంతకూ, మానవజాతి సాధించిన వివిధ విజయాల క్రోడీకరణమే చరిత్ర

ప్రాచీనకాలంలో రాజకీయ దృష్టితోను. మత దృష్టితోను, కొంతవరకు సంస్కృతి దృష్టితోను చరిత్రను రచించేవారు. తర్వాత ఆర్థిక దృష్టితో చరిత్ర వ్రాసేవారు ఆర్థిక దృష్టి నిస్సందేహాంగా ...

...

మూడు ప్రధాన సమస్యలు

...

భావిచరిత్ర ఎలా వుండాలి?

...

తాజా వార్తలు

లండన్, డిశంబర్ 22—

బ్రిటిష్ ఎక్స్‌చెకర్ ఛాన్సెలర్ సర్ శాఫర్డ్ క్రిప్స్ నేటి రాత్రి ఒక సభలో ప్రసంగిస్తూ 1938 నాటికన్న ఈ ఏడాది ఎగుమతులు నూటికి 36 వంతులు ఎక్కువ అయినట్లు కనబడుతున్నదని అన్నాడు.

నాన్‌కింగ్, డిశంబర్ 23—

చైనా నూతన ప్రధాని డాక్టర్ సన్‌ఫో నియమించిన మంత్రివర్గాన్ని కోమింగ్‌టాంగ్ కేంద్ర రాజకీయసంఘం నేడు ఆమోదించింది.

నాన్‌కింగ్, డిశంబర్ 23—

చైనా నూతన ప్రధాని డాక్టర్ సన్‌ఫో నేడు అధికారయుత్యా పదవీ స్వీకరణచేశాడు చైనాలో ఇదివరకు ఏర్పడిన యుద్ధ మంత్రివర్గాలన్నిటికంటె ఇది సన్‌ఫో మంత్రివర్గం బలీయమైనదని ...

...

గాంధీజీ హత్యాభియోగం:

"ప్రొఫెసర్ జైన్ కథనం కేవలం అతిశయోక్తి"

శ్రీ బి. ఎస్. బెనర్జీ వాదం

ఢిల్లీ, డిశంబర్ 23—

గాంధీజీ హత్యాభియోగ విచారణ సందర్భంలో లాల్‌ఖిలాలో నేడు శ్రీ బి. ఎస్. బెనర్జీ (మదన్‌లాల్ తరపున న్యాయవాది) తిరిగి వాదిస్తూ తిరిగి ప్రొఫెసర్ జైన్ సాక్ష్యాన్ని గురించి ఉదాహరిస్తూ ఇలా అన్నాడు. ప్రొఫెసర్ జైన్ సాక్ష్యాన్ని శ్రీ మొరార్జీదేశాయి, శ్రీ అంగద్‌సింగ్ గారు ఖండించివున్నారు. ఆయన కథనం అతిశయోక్తితో కూడినది. కనుక దానికి ప్రాధాన్యమివ్వకూడదు ఢిల్లీపోలీసు ఉద్యోగి బొంబాయికి వెళిన మీదటగాని మిస్టర్ నగర్‌వాలా బాధ్యత వహించినట్టు ...ప్రొఫెసర్ జైన్ తెలిపిన విషయాలను మిస్టర్ నగర్‌వాలా లక్ష్యపెట్టలేదనే కోర్టువారు పర్యవసానం తేల్చుకోవాలి. ఆయన జైన్ కథనాన్ని నమ్మివుంటే వెంటనే చర్యతీసుకునేవాడు."

సిడ్నీకాటన్‌కు సమనులు

లండన్, డిశంబర్ 22—

విమానశాఖ ఉత్తరువుప్రకారం లండన్‌లోని ...

యుద్ధసామగ్రినిగాని రవాణా చేయకూడదు.

ఈ ఉత్తరువుకు వ్యతిరేకంగా విమానాలలో యుద్ధసామగ్రి రవాణాకు దోహదమిచ్చి, తోడ్పడినాడన్న నేరానికి ఈ సంస్థకు చెందిన మిస్టర్ సిడ్నీకాటన్‌కుకూడా సమనులు పంపబడినట్లు నేటిరాత్రి తెలిసింది.

నెహ్రూను నిజామే ఆహ్వానించాడట

పోటీకాంగ్రెస్ వినా తక్కిన సంస్థలతో ఆహ్వాన సంఘం నియామకం

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిసెంబర్ 22— నిజాం సవాబు ఆహ్వానించినమీదనే పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ హైదరాబాదుకు వస్తున్నారని నేడు తెలుస్తున్నది. మిత్రరాజ్యసమితి సమావేశంలో పాల్గొనడానికి పండిట్ నెహ్రూ ఇటీవల పారిస్ వెళ్ళినప్పుడు ఈ ఆహ్వానం ఆయనకు అందిందని, నెహ్రూ మైసూరు పర్యటన కార్యక్రమం ప్రకటించబడినప్పుడు నిజాం నవాబు పునరాలోచించి ఆయనను ఆహ్వానించాడని, మైసూరుకు వెళుతూ త్రోవలో హైదరాబాదుకు రావడానికి అంగీకరించాడని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ ఇక్కడికి వచ్చినప్పుడు జరుపదలచిన కార్యక్రమాన్ని నిజాం ప్రభుత్వోద్యోగులు నిర్ణయించారు. ఈ చారిత్రక సంఘటన సమున్నతంగా జరుపడానికి తగు సన్నాహాలు చేస్తున్నారు. నేటి ఉదయం ఒక డకోటా విమానం వేగంపేట విమానాశ్రయానికి వచ్చి తిరిగి నిర్దిష్ట కార్యక్రమంతో దిగింది. ఐదు సెకండ్లకు ఒక్క సారి విమానం నుంచి దిగగానే సైనిక వందనం చేశారు. ప్రధాని నెహ్రూ రాకకు జరుపవలసిన ఏర్పాట్లను ఆసక్తిగా చూశారు.

...పాలు. రజాకార్ల ఎన్నో ... ఇండియన్ ... ఏర్పాటు ...

... అంతకంటే పండిట్ నెహ్రూను చూడడంకోసం ... గ్రామాలనుంచి హైదరాబాద్, ... నగరాలకు వస్తున్నారు. పండిట్ ... ఒక ... ఏర్పాటు ...

... నెహ్రూ ఆగమనం ... ప్రకటిస్తున్నారు.

ఆహ్వాన సంఘ సభ్యులు

... అధ్యక్షుడుగా వివిధ ... ప్రతినిధులతో ఆహ్వాన సంఘం ఏర్పడింది.

... అధ్యక్షుడు స్వామి రామానంద ... కార్యదర్శి ... మహబూబ్ కరన్, మాజీ ... అధ్యక్షుడు మిస్టర్ ... చౌదరి, దిన్నా ... సత్యనారాయణ, సంస్థాన సోషలిస్టు ... శ్రీ బి. ఎస్. మహాదేవసింగ్, ... అయ్యర్, నిజాం మండలి, ... అధ్యక్షుడు డి. డి. ... కాంగ్రెస్ కార్యదర్శి ... మిస్టర్ అయ్యర్, ... కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు, మరాఠ్వాడా కాంగ్రెస్ ... రామారావు ... ఈ ఆహ్వాన సంఘంలో ...

... కాంగ్రెస్ వారు ఈ ఆహ్వాన సంఘంలో చేరడానికి కారణం ... అనుకుంటున్నారు.

కాశీనాథ రామకృష్ణరావు వివరణ

... ప్రధాన కార్యదర్శి శ్రీ బూర్గుల ... పండిట్ నెహ్రూతోను, సర్దార్ ... చర్చించినమీదట నేడు ఇక్కడికి మరలి వచ్చారు. వారితో ... వివరాలను పోటీకాంగ్రెస్ ... తెలుస్తున్నది.

కాంగ్రెస్‌లో చీలికలు కలిగినందుకు ... నెహ్రూ చాలా విచారం ప్రకటించాడని శ్రీ రామకృష్ణరావుగారు పత్రికా ప్రతినిధులతో అన్నారు. పోటీ కాంగ్రెస్‌ను రద్దుచేయాలని ... నెహ్రూ అనలేదని, ... సంస్థల విషయంలో ... ఇండియన్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు ... వైఖరి అవలంబిస్తారని నెహ్రూ తనతో అన్నాడనీ ఆయన తెలిపాడు. వారు ఈ రెండు వర్గాలకు సామరస్యం కుదర్చడానికి ... ఆందోళనపడుతున్నారని కూడా ఆయన అన్నాడు.

స్టేట్ కాంగ్రెస్‌లోని లోపాలను తొలగించడానికే ... ఆ సంస్థనుంచి తొలగిపోవలసి వచ్చిందని నెహ్రూకు వివరించానని కూడా శ్రీ రావు తెలిపాడు.

శ్రీ వి. పి. మీనన్

ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ రాజ్యాంగ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ రేపు ఇక్కడికి వస్తాడు.

అసిస్టెంట్ సుబేదార్ పదవి రద్దు

అసిస్టెంట్ సుబేదార్ పదవిని మిలిటరీ ప్రభుత్వం రద్దుచేసింది.

నిజాంరాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు

ఫిబ్రవరిలో అయిదవ మహాసభ

మేడిచర్ల, డిశెంబర్ 23— నిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు అయిదవ మహాసభ హైదరాబాద్ ప్రభుత్వం రెవిన్యూ శాఖా కార్యదర్శి శ్రీ ఇల్లిందల రామచంద్ర రావుగారి అధ్యక్షతను 1949 ఫిబ్రవరి 3, 4, 5 తేదీలలో జరగగలదని మహాసభ కార్యదర్శి శ్రీ రాయవరాజా వెంకటరామారావుగారు తెలుపుతున్నారు.

చారిత్రక, సాహిత్య, కవి, కథక సమ్మేళనములు, మహిళా మహాసభ, సహస్రావధానమూ, పుస్తక ప్రదర్శన, పురాతత్త్వ వస్తు, వ్యవసాయ, కళా ప్రదర్శనాలు, మహ్మనిపేట, జీవరక్షా ప్రచారమూ, హరికథలు మున్నగు వినోదాలు ఈ మహాసభ కార్యక్రమంలో ముఖ్యమైనవి.

నిజాం ప్రజా సమరానంతరం ఇదే తొలి సారస్వత మహాసభ గనుక, అత్యాకర్షణీయంగా వుండడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

నిజాం హైకోర్టు ప్రధాన న్యాయాధిపతి

ఇండియన్ యూనియన్ జడ్జి నియమించబడవచ్చునట

హైదరాబాద్, డిశెంబర్ 22— హైదరాబాద్ హైకోర్టు తీర్పులపై చేసుకొనే అప్పీళ్ళను పరిశీలించడానికి లోగడ నియమించబడ్డ విచారణసంఘాన్ని మిలిటరీ ప్రభుత్వం రద్దు చేసింది. దీని స్థానంలో ఒక హైకోర్టు న్యాయాధీశుల సంఘం నియమించబడింది.

హైదరాబాద్ హైకోర్టు జడ్జీల సంఖ్యను 12 నుంచి 10 కి తగ్గించడానికి కూడా నిర్ణయించబడింది.

ఇప్పటి ప్రధాన న్యాయాధీశుడు ఉద్యోగం నుంచి విరమించిన వెంటనే, ఆయన స్థానంలో ఇండియన్ యూనియన్‌లోని ఒక ప్రముఖ న్యాయాధిపతి నియమించబడవచ్చునని వదంతులు వ్యాపించివున్నవి.

మునిసిపల్ కార్మికుల సమ్మె సమాప్తి

సికింద్రాబాద్, డిశెంబర్ 20— హైదరాబాద్ ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఎస్. బాక్లేకూ, సమ్మెగురు మునిసిపల్ కార్మిక ప్రతినిధులకూ జరిగిన ఒడంబడిక ఫలితంగా, కొన్ని రోజులుగా జరుగుతున్న మునిసిపల్ కార్మికుల సమ్మె నేటితో ఆగిపోగలదని తెలుస్తున్నది.

సమ్మె కార్మికులు పనిలో ప్రవేశించే పక్షంలో సమ్మె రోజులకు జీతం ఇవ్వడానికి, కార్మికులను తొలగించకుండా వుండడానికి బాక్లే అంగీకరించాడట.

కార్మికుల వాంఛలను గురించి లేబర్ కమీషనర్ తగు పరిశీలన జరిపి 30 రోజులలోగా తగు పరిష్కారానికి ప్రయత్నిస్తాడు.

విద్యార్థి వేతనం

ఉస్మానియా మహిళా కళాశాలలో ఎం. ఎస్. సి. పరీక్షలో ప్రథమురాలుగా ఉత్తీర్ణమైన దయా సుబ్బారావేగం, శిశుపోషణ, శిశుపోషణ విధానాలను గురించి ఉన్నత విద్యాభ్యాసం చేయడానికి నిజాం ప్రభుత్వం విద్యా వేతనంతో బ్రిటన్‌కు వెళ్తున్నది.

నిజాం ముస్లిములకు మంజూర్‌జంగ్ హెచ్చరిక

స్టేట్ కాంగ్రెస్‌లోనే చేరాలని వినతి

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిశెంబర్ 20— స్వామీ రామానందతీర్థ అధ్యక్షుడుగా వున్న స్టేట్ కాంగ్రెస్‌లో చేరవలసిందని ముస్లిములను అభ్యర్థిస్తూ, నవాబ్ మంజూర్‌జంగ్ నేడొక ప్రకటన చేశాడు.

వివిధ వర్గాలవారి ప్రకటనలకు ముస్లిములు మోసపోరని ఆశిస్తున్నానని, ఆదినుంచి పని చేస్తున్న కాంగ్రెస్‌కంటే వేరే స్టేట్ కాంగ్రెస్ లేదని మంజూర్‌జంగ్ తన ప్రకటనలో హెచ్చరించాడు.

అఖిలభారత వ్యవసాయార్థిక మహాసభ

దేశదేశాంతరాలనుంచి ప్రముఖుల ఆగమనం

హైదరాబాద్, డిశెంబర్ 21— ఈ నెల 26 వ తేదీనుంచి ఇక్కడ ప్రారంభం కానున్న అఖిలభారత, వ్యవసాయార్థిక మహాసభకు రానున్న ప్రముఖ అతిధులలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ వ్యవసాయార్థిక పరిశోధనాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ. డబ్ల్యు ఆష్బీ కూడా తెలుస్తున్నది.

ప్రొఫెసర్ ఆష్బీ వారం రోజులపాటు సంస్థానంలో వుండి వివిధ ప్రదేశాలలో పర్యటనజరుపుతాడని, ఇండియాలో మూడు వారాలుండి వివిధ విశ్వవిద్యాలయాలను పరిశీలిస్తాడని తెలుస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ శాఖోద్యోగులతో కూడా చర్చలు జరుపుతాడట. హైదరాబాద్‌లో వున్నప్పుడు విశ్వవిద్యాలయంలోను, నిజాం కాలేజీలోను బహిరంగోపన్యాసాలు జరుపుతాడు.

ఈ మహాసభకు ఏడుగురు మాజీ అధ్యక్షులు కూడా హాజరు కాగలరట.

ఆంధ్రరాష్ట్రవార్తలు

రాజమండ్రి

ఇచ్చట విక్రమహాలులోని దేవత శ్రీ రామమూర్తిగారి స్మారక మందిరంలో, 15 వ తేదీని ఉచిత పఠనమందిరం తెరువబడింది. శ్రీమతి లెస్లీ (విశాఖపట్నం)గారు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో మహిళామండలి కార్యదర్శిని శ్రీమతి కోడూరి లీలావతిగారు ఉపన్యసిస్తూ, దేశంలోని ఐకమత్యాభావాన్ని గురించి, స్త్రీలకు నేర్పవలసిన చదువునుగురించి చెప్పారు. పఠన మందిరానికి కావలసిన పత్రికలు, మున్నగువాటికి సంవత్సరానికి అయ్యేఖర్చు భరించడానికి శ్రీ మాటూరి ఉమామహేశ్వరరావు దంపతులు అంగీకరించి పత్ను బహూకరించారు. పాల్ నారాయణరావుగారి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

రావినూతల

ఇక్కడి కోస్తాహైస్కూలు భవనానికి 10 వ తేదీ ఉదయం 11 గంటలకు శ్రీ పి. వీరయ్య చౌదరి (అద్దంకి డిప్యూటీ తహశీల్దార్) గారిచే శంకు స్థాపనమహోత్సవం జరుపబడింది. భవన నిర్మాణానికి కావలసిన డబ్బు వసూలుచెయ్యడంలో తాముకూడా తోడ్పడుతానని ఆయన వాగ్దానం చేశారు. హెడ్‌మాస్టర్ శ్రీ పి. రాధాకృష్ణమూర్తిగారు, శ్రీ నాదెండ్ల వెంకటేశ్వరరావు (తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి)గారు, డాక్టర్ పి. వై. ఆర్. కృష్ణారావుగారు, మరికొందరు పెద్దలు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తిరుపతి

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్యకళాశాల హిందీ విద్యార్థి సంఘానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వరవస్తు రామానుజస్వామిగారు ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంవారు విద్వాన్ హిందీ తరగతులను కళాశాలలో ఏర్పాటు చేసినందులకు కృతజ్ఞతను తెలియజేశారు. హిందీభాషను అభ్యసించినంత మాత్రాన మాతృభాషలకు ఎట్టి అపాయం కలుగదని ఆయన చెప్పారు. సాహిత్యరత్న శ్రీ ఎ. హనుమచ్ఛాస్త్రిగారు మాట్లాడుతూ హిందీ ఎందుకు జాతీయభాషగా చెయ్యవలసివచ్చినదీ విశదీకరించారు. శ్రీ ఓయ్ సో మేశ్వర శర్మ హిందీ భాష ఏవిధంగా అభివృద్ధిచెందినదీ వివరించారు.

గుంటూరు

"కళోదయ" సంఘం యాజమాన్యాన 13 వ తేదీనుంచి 3 రోజులు ఆంధ్రాభ్యుదయోత్సవాలు జరుపబడినవి. సభలకు డాక్టర్ శ్రీయుతులు చిలుకూరి నారాయణరావు, తెలికిచెర్ల సూర్యప్రకాశం, డి. లక్ష్మీపతిగార్లు అధ్యక్షత వహించారు. శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మగారు, ఆంధ్రులు-సాహిత్యం, అనే విషయాన్నిగురించి శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు, స్త్రీలు-నాగరికత, అనే విషయాన్నిగురించి ఉపన్యసించారు. మూడవనాడు ట్యుటోరియల్ కాలేజి విద్యార్థులచే వివాహాలు సంస్కరణ అనే విషయాన్ని గురించి చర్చలు జరుపబడినవి అనంతరం కళోదయ ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. అల్పాహార విందులతోను అభివందనలతోను ఉత్సవాలు సమాప్తమైనవి.

ధర్మపురం

13 వ తేదీన ధర్మపురంలో శ్రీ బి. యమ్. రెడ్డిగారి అధ్యక్షతను ఇచ్చాపురం ఫిర్కా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, కిసాన్, కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. వ్యవసాయ కూలీల జీతాలనుగురించి శ్రీ రెడ్డిగారు ప్రసంగిస్తూ రైతులకు వ్యవసాయకూలీలకు వుండవలసిన సంబంధాన్నిగురించి చెప్పారు. రైతులకు వ్యవసాయకూలీలకు మధ్య ఏర్పడిన వివాదాలను కిసాన్ కాంగ్రెస్, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టివిధానం అవలంబించి శాంతియుతంగా కొనసాగించడం యుక్తమని ఆయన సూచించారు.

ప్రొద్దుటూరు

14 వ తేదీ సాయంత్రం ఈ గ్రామంలోని ఐస్ స్టాండు మైదానంవద్ద స్థానిక సోషలిస్టుపార్టీ యాజమాన్యాన బహిరంగసభ జరుపబడింది. కడపజిల్లా మోటారు కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ రామసుబ్బయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర సోషలిస్టు నాయకులు శ్రీ చెంగి జగన్నాథంగారు సోషలిస్టుపార్టీ కార్యక్రమాన్ని గురించి విపులంగా ఉపన్యసించారు. ఆహార, వస్త్ర సమస్యలను పరిష్కరించడానికి ఆయన కొన్ని సూచనలు చేశారు. ఉభయపక్షాలవారు ఐకమత్యంతో కృషి చెయ్యవలసిన అవసరాన్ని గురించి చెప్పారు.

మిస్ విల్కిన్‌సన్ చెన్నపురి ఆగమనం

అమెరికన్ విదుషీమణి

మద్రాస్, డిసెంబర్ 21— అమెరికన్ విదుషీమణి మిస్ విల్కిన్‌సన్ విమానంలో ఢిల్లీనుంచి నిన్నసాయంకాలం చెన్నపురి వచ్చింది.

పెక్కుదేశాలలోని విద్యావిధానాలను పరిశీలించే నిమిత్తం ఈమె ఇటీవల పర్యటన ప్రారంభించింది. చైనాలోని పెక్కు విద్యాసంస్థలను సందర్శించి ఇండియాకు వచ్చింది. కాశీ, లాహోర్, కలకత్తా విశ్వవిద్యాలయాలను సందర్శించి నిన్నటి చెన్నపురివచ్చింది. ఈమె రష్యాను కూడా సందర్శించదలచుకొన్నది.

పత్రికా ప్రతినిధులతో ఆమె ప్రసంగిస్తూ ఇండియాలో విద్యావతులైన స్త్రీలు చాలా తక్కువగావున్నారని పేర్కొన్నది. పురుషులు స్త్రీలకు విద్య చెప్పించడానికి పూనుకొనకపోవడమే దీనికి కారణమని విమర్శించింది. విద్యార్థులు, విద్యార్థినులు కలిసిమెలసి విద్య నభ్యసించడంవల్ల ఈ సమస్య త్వరగా పరిష్కారంకాగలదని సూచించింది

మునగాలలోని లోకల్ ఫండ్ ఆసుపత్రి

ప్రభుత్వం తమ యాజమాన్యంకిందకు తెచ్చుకొంటుందట

మద్రాస్, డిశెంబర్ 21— మునగాలలోని (కృష్ణాజిల్లా) లోకల్ ఫండు ఆసుపత్రిని జనవరినుంచి తమ యాజమాన్యంకిందకు తెచ్చుకొనడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ఆసుపత్రికి ప్రతియేటా 10,650 రూపాయలను విరాళంగా యివ్వడానికికూడా నిశ్చయించింది. ఆసుపత్రి నిర్వహణకు ప్రత్యేకంగా 3,950 రూపాయలను మంజూరు చేస్తున్నది.

గుంటూరు-మాచర్ల సెక్షన్‌లో మరికొన్ని రైలు స్టేషన్‌లు

మద్రాస్, డిశెంబర్ 21— నిడదవోలు-నర్సాపురం సెక్షన్‌లో తణుకు రేలంగిమధ్య, గుంటూరు-మాచర్ల సెక్షన్‌లో బెల్లంకొండ పిడుగురాళ్ళమధ్య, బండారుపల్లి శ్రీపురంమధ్య ప్రయాణీకుల సౌకర్యార్థం రైళ్ళు ఆగడానికి అధికారులు అనుమతించినారని నిన్న గూడూరులో జరిగిన ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే సలహా సంఘ సమావేశంలో బహిర్గతం చేయబడింది.

జిల్లా హరిజన సంక్షేమ సంఘాలు

మద్రాసు, డిశెంబర్ 21— జిల్లా హరిజన సంక్షేమ సంఘాలలో జిల్లా విద్యాశాఖాధికారులను ఆడిషనల్ సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.

మద్రాసు, డిశెంబర్ 21— చెన్నపురిలో బస్సురేట్లు మొదటి మైలుకు అణా సంతున, తరువాత ప్రతి మైలుకు అర్ధణా చొప్పున నిర్ణయించిన సందర్భంలో ఆ రేటననుసరించి బస్సు స్టేజీలను పునర్నిర్ణయించే విషయమై రవాణాశాఖాధికారులు ఆలోచన జరుపుతున్నారని మిస్టర్ పి సి మాథ్యూస్ (రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్) నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణం

వాయిదాపడే సూచన

మద్రాసు, డిసెంబర్ 23— రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ యేడాది ప్రారంభించే అవకాశాలు లేవని తెలుస్తున్నది.

పెద్ద ప్రాజెక్టులలో (నిర్మాణానికి దీర్ఘ కాలం పట్టేవి) వేటికిప్రాధాన్యంయివ్వాలి అనేవిషయాన్ని నిర్ణయించడానికి ఇండియా ప్రభుత్వంచే నియమించబడిన సంఘం డిసెంబర్ 20 వ తేదీని న్యూఢిల్లీలో సమావేశమైంది.

పని ప్రారంభంకాని పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం సాగించడానికి ఆ సంఘంవారు అంగీకరించడం లేదని మద్రాసు ప్రభుత్వం పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

తుంగభద్ర ప్రాజెక్టు

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం ఒకే సంస్థ ఆధ్వర్యాన కొనసాగించే విషయమై మంత్రి భక్తవత్సలం గడచిన వారంలో ఢిల్లీలో సంస్థానాల శాఖామంత్రి సర్దార్ వల్లభాయి పటేల్‌తోను, వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్‌తోను చర్చలు జరిపారు.

నిజాంసంస్థానం ఈప్రాజెక్టులో తమకు చెందిన భాగాన్ని తామే నిర్మించగలమని ఇండియా ప్రభుత్వానికి పదేపదే చెబుతున్నదనీ, అయితే ఈవిషయంలో ఇండియా ప్రభుత్వం తమ నిర్ణయాన్ని యింకా ప్రకటించవలసి వున్నదనీ మంత్రి భక్తవత్సలం పత్రికా ప్రతినిధులకు తెలియపరచారు

కాలేజీ విద్యావిధాన సంస్కరణల పరిశీలక సంఘం

మద్రాసు, డిసెంబర్ 23— కాలేజీ విద్యావిధానాన్ని సంస్కరించే సందర్భంలో నియమించబడిన సంఘంవారు నిన్న లయోలా కాలేజీని,పచ్చయ్యప్పకాలేజీని సందర్శించారు. మంగళవారంనాడు సెంట్‌క్రిస్టోఫర్ ట్రైనింగ్‌కాలేజీని గవర్నమెంట్ ముస్లింకాలేజీని సందర్శించారు

నిన్న మధ్యాహ్నం పుర ప్రముఖులతోను, కాలేజీ ప్రిన్సిపాల్స్, కొందరు విద్యావేత్తలతోను సంభాషణలు జరిపారు.

ఉన్నత విద్యాభ్యాసం కాలేజీవిద్య ఆశయాలు లక్ష్యాలు, విద్యాబోధన జరపవలసిన భాష, కాలేజీలలో మతబోధకుగల స్థానం మున్నగు ముఖ్య విషయాలపై వారి అభిప్రాయాలను సేకరించారు.

ఈ సంఘంవారు రేపటితో (డిశెంబర్ 24 వ తేదీ) తమ కార్యక్రమాలను ముగించుకోగలరని తెలుస్తున్నది.

రైలు ఇంజన్‌ల దిగుమతి

మద్రాసు, డిశెంబర్ 23— ఈ నెలాఖరులోగా ఇంగ్లండునుంచి ఓడలలో ఆరు రైలు ఇంజన్‌లు మద్రాస్ హార్బర్ చేరగలవు. ఇవి ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే వారిచే ఉపయోగించబడుతవి.

అమెరికానుంచి ఒక ఇంజన్. (ఏ భాగానికా భాగం విడదీసినది) నేడు మద్రాస్ హార్బర్ చేరగలదని తెలుస్తున్నది.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, డిసెంబర్ 23—

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరం చిల్లరధర	73 10-0
పొట్లా బంగారం	113 4-0
మూసా బంగారం	111- 0-0
వెండి వందతులాలు	177. 0.0
వెండి తులం	1-13.0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర	147- 0-0	147-8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	322-0-0	323- 0-0

కొబ్బరినూనె

(80 తూళ్లు) గంజప్పి 1 కి	34-4-9	34-82-9

ఆముదం

500 తూళ్లు) బాదన	360- 0-0

పంచదార

(2 అందదు)" కాన్‌పూర్"	95-0-0	960-0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 22—

నేటి ఓపెనింగు	32.18
నేటి క్లోజింగు	32.10

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ నవమి శుక్రవారం డిశెంబర్ 24-వ తేదీ

నవమి రాత్రి 8-42 గంటలవరకు

హస్త నక్షత్రం పగలు 1-6 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 8.40 నుంచి 10.21 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శనివారం, డిశెంబర్ 25]

విజయవాడ

357-1 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు సుప్రభాతం (రికార్డులు); 7.15 తెలుగులో వార్తలు, 7-20 గీతావళి: ఎం. రామలింగశాస్త్రి. 7-30 గాత్రపాట: నండూరి శ్రీరామమూర్తి, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 గాత్రపాట: వండూరి శ్రీరామమూర్తి. 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6.10 స్థానిక వార్తలు. 6-20 గీతావళి: ఎం. రామలింగశాస్త్రి. 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాస్‌నుంచి రిలే), 7-15 తెలుగులో వార్తలు, 7-30 ఉభయకుశలోపరి: శ్రోతల లేఖలకు సమాధానాలు, 7-45 వీణ: ద్వారం వెంకటస్వామినాయుడు (మద్రాసునుంచి రిలే), 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 9-15 క్రిస్మస్ విశేషము; పై. ముత్యాలు ప్రసంగం, 9.30 చిత్రసీమ (రికార్డులు); 9-40 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే; 10.0 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు స్వాగతం, 7.10 కె. వి. శేషభాగవతార్ (రికార్డులు). 8.15 సినిమా రికార్డులు, 8.30 బాలానందం, మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 1.40 సినిమా పాటలు, 2.5 వీణ (నిలయ విద్వాంసులు), సాయంత్రం 5.30 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే; 6-20 గాత్రపాట టి. యస్. త్యాగరాజన్; 6-45 గాత్రపాట; జి. వి. చెల్లమ్మాళ్, 7 గంటలకు చెన్నపురిలో జరిగే రేడియో వస్తుప్రదర్శనం సందర్భంలో మంత్రి భక్తవత్సలంగారి ప్రారంభోత్సవ ప్రసంగం రికార్డులు. 7.15 గ్రామఫోన్ రికార్డులు, 7.45 వీణ: ద్వారం వెంకటస్వామి నాయుడు.

41-32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 సినిమా పాటలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో: సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 తెలుగులో వార్తలు, 7-30 సన్నిహిత సాహిత్యం: ఆర్. అనంతకృష్ణశర్మ ప్రసంగం, 7-45 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే, 9-30 గ్రామఫోన్ రికార్డులు, 9.40 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే.

సోషల్ మెడిసిన్ కోర్సు

మద్రాసు, డిశెంబర్ 21— ప్రారంభదశలోనే వ్యాధిని నిర్మూలించడం గురించి, ఆ వ్యాధి తిరిగిరాకుండా తీసుకొనదగు జాగ్రత్తలగురించి విద్యాబోధన చేయడానికి "సోషల్ మెడిసిన్" అనే ఒకకోర్సు మద్రాసు మెడికల్ కాలేజీలో ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంలో ఒక ప్రణాళికను సిద్ధపరిచే నిమిత్తం డాక్టర్ పి. రత్నస్వామిగారిని మద్రాస్ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా నియమించింది.

ప్రజల ఆర్థికస్థితి సాంఘికాచారాలను వారి ఆరోగ్యందృష్ట్యా, వారికి చేయవగు వైద్య సహాయందృష్ట్యా పరిశీలించడం, ప్రారంభదశలోనే వ్యాధిని నిర్మూలించడం, వ్యాధినివారణకు తగిన హెచ్చరికలు చేయడం మున్నగువాటిగురించి సోషల్ మెడిసిన్ కోర్సులో చెప్పబడుతుందట.

గాంధి స్మారకనిధికి మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్ విరాళం

మద్రాస్, డిశెంబర్ 21— గాంధి జాతీయ స్మారకనిధికి 10,000 రూపాయల విరాళం యివ్వాలని ఆర్థిక స్థాయి సంఘం చేసిన సిఫారసును మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్ నిన్న సాయంకాలం జరిగిన సమావేశంలో ఆమోదించింది.

1 వ పేజీ తరువాయి

"డచ్‌వారి చర్య పూర్తిగా అసమర్థనీయం"

ప్రపంచ యుద్ధ ప్రమాదానికి అది దారితీస్తున్నదని అమెరికా ప్రతినిధి వాదం

వుంతగలదు. ప్రపంచ రాజ్యాల కూటమిలో ఇది త్వరలోనే రూపొందగలదు.

"స్వాతంత్ర్య సాధనకై ఇండొనీసియనులు. దానిపై సర్వప్రాబల్యానికై డచ్‌వారు జరుపుతున్న యుద్ధమని ఎవరికైనా తరుచు వినవస్తూ వుంటుంది కాని. ఇది కేవలం అసత్యం.

రిపబ్లికన్‌లచే ఒడంబడిక అతిక్రమణ

"ఇండొనీసియన్ రిపబ్లిక్‌లో తీవ్రవాద వర్గం వారు నియంతృత్వంతో. ప్రజాస్వామిక విరుద్ధమైన ప్రభుత్వాన్ని స్థాపించడానికి యత్నిస్తున్నారు.

"విధ్వంసక చర్యలు. ప్రతీకారం మున్నగునవి జరగరాదనే ప్రధానోద్దేశంతో జరిగిన రెన్‌విల్లే ఒడంబడికను రిపబ్లికన్‌వారు మాటిమాటికి అతిక్రమించారు.

"రిపబ్లికన్ సైనిక నాయకులు సయితం దీనిని ఉల్లంఘించుతూ వచ్చారు. డచ్ ప్రాంతంలో చొరబడి విధ్వంసక చర్యల్ని జరపవలసిందని తమకు ఉత్తరువు యివ్వబడినట్లు రిపబ్లికన్ యుద్ధ ఖైదీలు కూడా ఒప్పుకున్నారు.

ఇవి యిలా వుండగా, వందలకొలది—ఆ మాట కొస్తే వేలకొలది—డచ్‌వారినేమి. ఇండొనీసియనులనేమి రిపబ్లిక్ అధికారులు బలాత్కారంగా తమ భాగంలో అట్టే పెట్టి వుంచారు.

డచ్ ప్రభుత్వంతో సంభాషణలను రిపబ్లికన్లు జాప్యం చేస్తున్నారని ... స్వాతంత్ర్యం పొందడం మాత్రమే రిపబ్లికన్‌ల వాంఛ కాదనీ ఇండొనీసియా యావత్తును తమ ప్రాబల్యంలోకి తెచ్చుకోవాలని వారి తలంపనీ అతడు ఆరోపించారు.

ఇంకా యిలా అన్నారు:

"రిపబ్లికన్‌ల సైన్యంపై వారికి ప్రత్యేక అధికారం వున్నట్లయితే, ఇండొనీసియన్ ఫెడరేషన్ తాలి భద్రతకు ప్రమాదం వాటిల్లగలదు.

"రిపబ్లికన్‌లు అనేక దౌష్ట్యాలు జరిపిన కారణంగా మేము వారిపై చర్య తీసుకున్నాము.

"డాక్టర్ హాటావట్ల డచ్ ప్రభుత్వానికి అమిత గౌరవం కలదు. డచ్ ప్రభుత్వంతో సమాధానపడాలని తన సంకల్పమంటూ ఆయన తనలేఖలో పౌనఃపున్యంగా పునరుద్ఘాటించినప్పటికీ, అతని మాటల ప్రకారమే రిపబ్లికన్ సైన్యం ఆ లేఖను తిరస్కరించ జాలదన్నాడు.

"డచ్ ప్రతిపాదన లన్నింటినీ నిరాకరిస్తున్నామని డిసెంబర్ 16 వ తేదీగల రిపబ్లికన్ లేఖ తెల్పుతున్నది. అందుచేత, సమాధానం కుదరగల ఆశ లేదు. నెదర్లాండ్స్ ప్రభుత్వం పంపిన తుది లేఖకు ఎట్టి ప్రత్యుత్తరం రాలేదు.

"వీటినిబట్టి. సమాధానపడరాదని రిపబ్లిక్ అభిప్రాయమై వుండాలి. లేదా, సమాధానపడడం వారికి సాధ్యంకాకపోయి వుండాలి.

"ఇది రిపబ్లిక్‌పై తీవ్రమైన ఆరోపణ అని నాకు తెలుసు. అయితే, సంభాషణలను జరపడానికి డచ్‌వారు చేసిన ప్రయత్నాలన్నింటినీ వారు సదా నిరసించడం బట్టి ఈ ఆరోపణచేస్తున్నాను. మాతో సమాధానపడాలని కోరుతున్న డాక్టర్ హాటా మున్నగు గౌరవనీయులను గురించి నేను ఈ ఆరోపణ చెయ్యడంలేదు. కాని, వారు మిగిలిన వారిని ఎన్నడు తమమాటను వినేటట్లు చేసుకోలేక పోయారు.

"రిపబ్లిక్‌ను కమ్యూనిస్టులు కంట్రోలు చేస్తున్నారని డచ్‌వారు నటన చెయ్యడంలేదు. అలాగ ఎన్నటికీ చెయ్యము. కాని, రిపబ్లికన్ అధికారులు తమ ప్రాబల్యానికై చాలా వరకు కమ్యూనిస్టులపై ఆధారపడుతున్నారు. తత్ఫలితంగా కమ్యూనిస్టులు ఎప్పుడో ఒకప్పుడు సర్వాధికారాల్ని వశపరుచుకొనడం జరగగల ప్రమాదం కలదు.

"ప్రస్తుత విషమ పరిస్థితిలో శోచనీయమైన విషయమేమంటే. డాక్టర్ హాటావంటివారు తమ విధానాన్ని అనుసరించేటట్లు రిపబ్లిక్‌లోని బాధ్యతారహితవర్గాలను కూడగట్ట లేకపోయారు."

రిపబ్లికన్ ప్రభుత్వం దుర్బలం కావడానికిగల కారణాలను పేర్కొంటూ రోయెన్ యిలా అన్నాడు:

"ఇండొనీసియన్, మలేషియన్ కమ్యూనిస్టులమధ్య సన్నిహిత సంబంధం ఎల్లప్పుడు దృఢతరంగా వున్నది మలయా, బర్మా మున్నగు ఆగ్నేయ ఆసియారాజ్యాల కమ్యూనిస్టులతో కూడా ఇండొనీసియన్ కమ్యూనిస్టులకు సాన్నిహిత్యం కలదు.

"ఈ పరిస్థితిని అనివార్యంగా సహించవలసినదే మనేది విస్పష్టమే.

"ఇండొనీసియా విప్లవకరంగా పరిణమించకుండా వుండేటందుకు అక్కడి మితవాదివర్గాలను బలపరచడం ఈ భద్రతాసంఘంలోని చాలా ప్రభుత్వాల తలంపు మా ప్రభుత్వ తలంపుకూడా అదే."

డచ్‌వారి సైనిక చర్యల ప్రసక్తితెచ్చి రోయెన్ యిలా అన్నాడు:

"మేము అనుసరించడానికి వీలుగా వున్నవి రెండు మార్గాలుమాత్రమే. వీటిలో ఒకటి, రిపబ్లిక్‌కు లొంగిపోవడం. ఇందుమూలంగా బాధ్యతారహితులైన మైనారిటీ వర్గంవారికి ఇండొనీసియాపై కంట్రోలు లభించగల మార్గం యేర్పడగలదు ఎట్టి డచ్ ప్రభుత్వంకూడా ఈవిధంగా తన వరిమ్మతిత్వాన్ని పరిత్యజించజాలదు.

"రెండవమార్గం ఇది: విప్లవకారులను నిర్మూలించి, శాశ్వతమైన ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించడం.

"ఈ రెండింటిలో రెండవమార్గాన్ని అనుసరించడం ముఖ్యమని మాకు తోచింది. హాలెండ్‌లో కమ్యూనిస్టుపార్టీవారు తప్ప, మిగిలిన పార్టీలన్నీ ఈ చర్యను బలపరుస్తున్నాయి.

"ఈ చర్యను తీసుకోకుండా తప్పించుకోవాలని మా దేశప్రజలు సదా ఆశించారు. ఇక తప్పని స్థితిలో ఇష్టంలేకపోయినా ఈ చర్యకు పూనుకున్నాము. ఎట్టి పరిణామాలు వాటిల్లినా సరే దీనిని కొనసాగిస్తాము.

"మాకు గల రెండుధ్యేయాలలో మొదటి దానిని అనుసరించి వుండవలసిందని వాదించేవారు ఇక్కడ కొందరున్నారు. తద్విధంగా, ఇండొనీసియన్ రిపబ్లిక్‌లోని మితవాదులకు విశ్వాసం కలిగించి వుండవలసిందని వీరివాదం."

"ఇది ప్రమాదకరంగా పరిణమించి వుండేది. మొదటి మార్గాన్ని అనుసరిస్తే జరిగివుండిన ప్రమాదాన్ని తప్పించుకొనడం సాధ్యపడగలది కాదు."

"మా ఆశయం చిత్తశుద్ధి గలదని రుజువు చేసుకోడానికై అవకాశం యివ్వవలసిందని మాత్రమే మేము భద్రతా సంఘంవారిని కోరుతున్నాము."

"ఏడుకోట్లమంది ఇండొనీసియనుల తరపున మాట్లాడడానికి తమకు హక్కు కలదని ఇండొనీసియన్ రిపబ్లికన్ అధికారులంటున్నారు ఇది పూర్తిగా అసత్యమారం.

"రిపబ్లికను ప్రభుత్వాన్ని జావా సుమత్రాలలో 2 కోట్ల 30 లక్షలమంది మాత్రమే ... ప్రజలు బలపరుస్తున్నారు. అంటే దాని వశాన గలవారు ఇండొనీసియనులలో నూటికి 35 వంతుల మంది.

"ఫెడరలిస్టు వర్గాలవారిని బలపరుస్తున్నవారు 4 కోట్ల 50 లక్షల మంది అంటే. నూటికి 65 వంతులమంది.

"రిపబ్లికన్‌లు అంటున్నట్లుగా. ఫెడరలిస్టులు ఇండొనీసియనుల కంపెనీకి ప్రాతినిధ్యం వహిస్తున్నామనడంలేదు.'

కేవలం గృహచ్ఛిద్రం

ఈ క్రింది కారణాలబట్టి ఇండొనీసియా సమస్యను విచారణ చెయ్యడానికి భద్రతాసంఘానికి అధికారం లేదని మిస్టర్ రోయెన్ అన్నాడు.

మొదటిది: స్వతంత్ర రాజ్యాల మధ్య వుండగల సంబంధ బాంధవ్యాలను మిత్రరాజ్య ప్రణాళిక నిర్వచించి వుండడం.

రెండవది: ఈ సమస్య కేవలం నెదర్లాండ్స్ గృహచ్ఛిద్రం కావడం.

మూడవది: ఇండొనీసియా పరిస్థితి ప్రపంచ శాంతి భద్రతలకు భంగకరమైనది కాకపోవడం.

ఆస్ట్రేలియా, ఇండియా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలు ఇండొనీసియా సమస్యా పరిష్కారంపట్ల వెలిబుచ్చుతున్న శ్రద్ధాసక్తులను తాను పూర్తిగా గ్రహించాననీ అంతమాత్రాన కేవలం నెదర్లాండ్స్ గృహచ్ఛిద్రమనదగిన వివాదంలో జోక్యం కలిగించుకొనడానికి భద్రతాసంఘానికి ఏమాత్రం అధికారం లేదని మిస్టర్ రోయెన్ అన్నాడు.

మిస్టర్ రోయెన్ ఇంకా ఇలా అన్నాడు.

"ఈ వివాదాన్ని విచారణచేసే అధికారం భద్రతాసంఘానికి లేదని మా ప్రభుత్వం నిశ్చితంగా చెబుతున్నది.

"అలాగాక భద్రతాసంఘానికి విచారణాధికారం కలదని కొందరు సభ్యులు భావించేపక్షంలో, క్రిందటి సంవత్సరంలోవలెనే ఇప్పుడు కూడా ఈ విషయాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం ముందు పెట్టడానికి మా ప్రభుత్వం సిద్ధంగా వుంది.

"మా చర్యను పలువురు విమర్శిస్తున్నారని, మా లక్ష్యాలను శంకిస్తున్నారని మాకు తెలుసు. మా చర్యలు మా విధానానికి తార్కాణాలు. ముందు మేము ఇండొనీసియాలో శాంతిని స్థాపిస్తాము

ఆ తర్వాత సాధ్యమైనంత త్వరలో సర్వస్వతంత్రాధికారాలు కలిగి నెదర్లాండ్స్ ఇండొనీసియన్ యూనియన్‌లో సమాన భాగస్వామిగా వుండగల ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్‌ను స్థాపిస్తాము లింగాడ్జటీ, రెన్‌విల్లే ఒడంబడికల షరతులకు పూర్తిగా కట్టుబడితాము వాటిని అక్షరాల ఆచరణలో పెడతాము."

మిస్టర్ రోయెన్ ఇంగ్లీషులో గంటముప్పావు మాట్లాడాడు.

ఆ తర్వాత ఆయన ప్రసంగం ఫ్రెంచి తర్జుమాను సభ్యులు విన్నారు.

"తక్షణమే యుద్ధం విరమించుమనండి"

భద్రతా సంఘానికి రిపబ్లిక్ వినతి

ఇండొనీసియాలో తక్షణమే యుద్ధం విరమించవలసినదిగా డచ్‌వారికి ఉత్తరువు చెయ్యమని ఇండొనీసియన్ రిపబ్లిక్ భద్రతాసంఘాన్ని కోరింది.

పేలమాట్ సైనికదళాలు సహాయంతో రిపబ్లిక్ రాజధాని నగరం జోగ్జకార్తాను డచ్ బలాలు వశపరుచుకోవడం వెనుక, పెరల్ హార్బర్‌పై జపాన్ జరిపిన ముట్టడికి ఎంతమాత్రం తీసిపోదని రిపబ్లిక్ ప్రతినిధి ఎల్. ఎన్. పాలర్ అన్నాడు.

గత వారాంతాన సైనిక చర్యలు ప్రారంభించడానికి పూర్వం ఏ స్థానాలలోవున్నవో అక్కడికు డచ్ సేనలు తరలిపోవాలని, అరెస్టయిన రిపబ్లిక్ నాయకులు డాక్టర్ సోకర్నోను, ఇతర మంత్రులు అరుగురిని తక్షణమే విడుదల చెయ్యాలనీ, ఇండొనీసియా కోరుతున్నదన్నాడు.

డచ్‌వారు దొంగపోటున ప్రారంభించిన ఈ యుద్ధం ఆగ్నేయ ఆసియాఅంతట విషమ పరిణామాలకు దారితీయగలదని. ఈ యుద్ధాన్ని తక్షణమే విరమించనిపక్షంలో మూడవ విధానాన్ని, గెరిల్లా యుద్ధాన్ని రిపబ్లికనులు అనుసరించడం తథ్యంగనుక కొన్ని సంవత్సరాలపాటు యుద్ధం కొనసాగగలదని మిస్టర్ పాలర్ అన్నాడు

ఇండొనీసియాను రాజకీయంగానేమి. ఆర్థికంగానేమి నులిమివేయడానికి డచ్‌వారు ముందుగానే, ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారనీ, ఒడంబడికకు రాయబారాల పేరున అయిదు మాసాలపాటు విలంబనసాగిస్తూ, ఈలోపలనే యుద్ధ చర్యలకు సన్నాహాలు చేసుకుంటూ వచ్చారనీ, వాణిజ్య విషయక నిర్బంధాలను తొలగించాలన్న యుద్ధవిరమణ సంధిలోని ఎనిమిదవ షరతును ఉల్లంఘించారనీ మిస్టర్ పాలర్ ఆరోపించారు.

డచ్ ఆక్రమణ ప్రాంతాలలోనికి రిపబ్లికన్‌లు చొరబడుతున్నారనే మాట కల్ల అని మిత్రరాజ్య సమితి నియమించిన త్రైరాజ్య మధ్యవర్తిసంఘం కూడా పదేపదే డచ్‌వారి ఆక్రమణ ప్రవర్తనను నిరసిస్తూ ఘోషపెడుతూ వచ్చిందనీ అతడు అన్నాడు.

మిస్టర్ పాలర్ ఇంకా ఈవిధంగా అన్నాడు:

"జావాలో తన సైన్యాల సంఖ్యను హెచ్చించి రిపబ్లిక్‌కు బయటనుంచి ఏ సహాయం అందకుండా భూతల, నౌకా, విమాన మార్గాలలో దిగ్బంధన సమలు జరిపి, మోమెచ్చికాలతో అయిదునెలలపాటు రిపబ్లిక్‌ను ఏమరించి—ఒక్క దెబ్బను రిపబ్లిక్‌ను సంపూర్ణంగా తుడిచిపెట్టవచ్చును మేను మొటకిని ఇదే యుక్తసమయమని నెదర్లాండ్స్ ప్రభుత్వం నిర్ణయించుకొంది

"తమ చర్య ఎంత అవివేకమైనదో తెలుసుకోడానికి ఎంత నష్టపడాలో డచ్‌వారు ఊహించడం లేదు. ఆ నష్టాన్ని గురించి తెలుసుకున్నప్పుడు ఒక్క నెదర్లాండ్సే గాక యావత్ప్రపంచం విభ్రాంతం కాగలదు.

"ఒడంబడికలకు రిపబ్లిక్ నిలబడలేదని ఒడంబడికల షరతులను రిపబ్లిక్ పాలించలేకపోతున్నదని డచ్‌వారు ఏమేమో చెప్పి. తమ చర్యలను సమర్థించుకోజూస్తున్నారు.

"ఈ ఒడంబడికలకు డచ్‌వారు చెప్పే అర్థానికి అంగీకరించి, వారు పెట్టిన షరతుల కన్నిటికీ పూర్తిగా బద్ధులమైతే, రాయబారాలను కొనసాగించడానికి డచ్‌వారు ఇష్టపడతారట.

"రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హాటా లేఖను తిరస్కరిస్తూ డచ్‌వారు తెలిపినమాటలను గమనించండి"

"డచ్‌వారి షరతులకు అంగీకరిస్తామని, వాటికి కట్టుబడివుంటామని రిపబ్లిక్ పూర్తిగా హామీవడితేనే చర్చల పునఃప్రారంభానికి అవకాశా లున్నాయి."

"సమాలోచనలకు ఇదే డచ్‌వారి ప్రత్యేక పద్ధతి కాబోలు!

"నాలుగు రోజులక్రితం సైనిక చర్యలను ప్రారంభిస్తున్నట్లు చేసిన ప్రకటనలోనే ఆరుగురు మంత్రులతోను రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నో ఇండియాకు ప్రయాణం కావడంతో పరిష్కారం అసంభవమైందన్నారు

"అయితే డచ్‌ప్రభుత్వం అంతకు ముందు డాక్టర్ సోకర్నో ప్రభృతులు ఇండియాకు వెళ్ళి రావడానికి అంగీకరించింది. ఆతర్వాత ప్రెసిడెంట్ సోకర్నోను నిర్బంధించామని కూడా ప్రకటిస్తున్నది.

"ఈపరిస్థితిలో డచ్‌వారిని విశ్వసించడం మాకు అసంభవం.

"జనవరి మొదటి తేదీని డచ్‌వారితో యుద్ధానికి రిపబ్లిక్ ప్లాను వేస్తున్న డచ్ ఆరోపణ హాస్యాస్పదమనకతీరదు. ముట్టడులు జరపడానికి తగిన సాధనసంపత్తి మా సైన్యానికి లేదు. మా అంత గెరిల్లా యుద్ధంలోనే.

"ఏ రాయబారాలు, సంప్రతింపులు లేకుండా తమ షరతులకు అంగీకరించవలసిందని డచ్‌వారు "అల్టిమేటమ్" పంపినది—ముందుగా యోచించుకొన్న చర్యకు ఒక అవకాశం మాత్రమే దీనిని రెండవ పెరల్ హార్బర్ సంఘటనంగా పేర్కొనడం అనుచితం కానేరదు.

"ఇక ఒక పావుగంటలో సైనిక చర్యలు ప్రారంభమౌతవనగా బటేవియా, జోగ్జకార్తాల మధ్య వార్తా సౌకర్యాలను విచ్ఛిన్నంచేసి, యుద్ధవిరమణ ఒడంబడికను రద్దుచేసినట్లు మా ప్రతినిధి వర్గంవారు సెక్రటరీ జనరలుకు ఒక ప్రకటనను అందజేశారు.

"ఇది అందజేసిన పావుగంటకే వార్తా సౌకర్యాలను డచ్‌వారు విచ్ఛేదించడంవల్ల జోగ్జకార్తాకు ఈ ప్రకటనను పంపడం అసంభవమయింది. ఆతర్వాత ఒక గంటలో డచ్‌వారు సెక్రటరీ జనరల్‌ను అరెస్టు చేశారు. ఈ ప్రకటన త్రైరాజ్య మధ్యవర్తిసంఘానికికూడా అందలేదు. దీనినిబట్టే సంప్రతింపులపట్ల డచ్‌వారు ఎంత కపటంగా వర్తించినదీ తెలుస్తున్నది.

రిపబ్లిక్ భావికి అతిప్రధాన విషయం

"ఈ సమావేశం నాదేశ భవిష్యన్నిర్ణయంలో అతిముఖ్య పరిణామాలకు కారణభూతం కాగలదు అది పోలెండుకుకూడా ముఖ్యమైనదే. ఇండొనీసియాలోని తన భావికో నెదర్లాండ్స్ ప్రభుత్వం జూదమాడుతున్నది తన ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను. అంతర్జాతీయ గౌరవ ప్రతిష్ఠలను పణముగా ఒడ్డుతున్నది.

"ఆగ్నేయ ఆసియాలో శాంతి పరిరక్షణకూడా ఈ సమావేశంపైనే ఆధారపడి వుంది.

"ప్రత్యక్షంగా యుద్ధరంగంలో సంఘర్షణలకు తలపడడానికి మా సేనలు ఎప్పుడూ లక్షించలేదు ముఖ్యంగా జావాలో, మా అంతిమ లక్ష్యం నెరవేరేవరకు పెద్దపెట్టున గెరిల్లా యుద్ధం జరపడమే వారి సంకల్పం.

గెరిల్లా యుద్ధంలోని మరొక విశేషం భూదగ్ధవిధానం దీనిని మరింత తీవ్రంగా అమలుజరుపుతాము.

ఈ గెరిల్లా యుద్ధాని కొన్ని సంవత్సరాలపాటు సాగించగలం; సాగిస్తాము కూడా. మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ భద్రతాసంఘాలు తమ సమావేశాలను వాయిదా వేసిన సమయంలో డచ్‌వారు ఎప్పుడైనా దెబ్బతీస్తారని మేము అనుకొంటూనే వున్నాము.

ఈ కారణాలను పురస్కరించుకొని తక్షణం నిర్దిష్టమైన చర్యలు తీసుకొవవలసినదనీ ఆ చర్యలు క్రియారూపం ధరించేటట్లు చూడవలసిందనీ మేము భద్రతా సంఘానికి విజ్ఞాపన చేస్తున్నాము.

"తక్షణమే యుద్ధం విరమించవలసినదని యుద్ధ విరమణ ఒడంబడిక ప్రకారంగా ఆక్రమించు కొన్న స్థానాలకే తమ సేనలను తరలించవలసిందనీ, రిపబ్లిక్ నాయకులను వెంటనే విడుదల చెయ్యవలసినదనీ డచ్‌వారికి ఉత్తరువు చెయ్యవలసినదిగా భద్రతాసంఘాన్ని కోరుతున్నాము.

పర్యవేక్షణ

విమానాలద్వారా దింపబడిన డచ్‌దళాలు రిపబ్లిక్ భూభాగం లోపలగా చొరబడడానికి అవకాశం వున్నందున కేవలం యుద్ధవిరమణకు ఉత్తరువు చేసినంత మాత్రాన సరిపోదు.

"యుద్ధవిరమణతోపాటు డచ్ సైనికులను తొల్లిటి స్థానాలకు పోవలసిందని ఉత్తరువు చెయ్యాలి.

త్రైరాజ్య సంఘానికి చెందిన సైనిక పరిశీలకులు యుద్ధ విరమణ ఉత్తరువును సక్రమంగా పాలించినదీ, లేనిదీ పర్యవేక్షించాలి.

"త్రైరాజ్య మధ్యవర్తి సంఘానికి విస్తృతాధికారాల నీయవలసిందని మేము ఆదినుంచి కోరుతున్నాము ఇప్పటికీ ఆట్టిఅధికారాన్ని చేపక్షంలో భద్రతా సంఘం ఒక నిర్ణయాన్ని చెయ్యడం సంభవం కాగలదు.

డచ్‌వారి చర్య సహేతుకంకాదు

ఇండొనీసియాలో డచ్‌వారి సైనిక చర్య మూలంగా ఏర్పడిన పరిస్థితిని చక్కబరచడానికి సత్వరచర్యలను గైకొనవలసినదిగా యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధి డాక్టర్ ఫిలిప్ జెస్సప్ భద్రతాసంఘానికి ప్రతిపాదించారు.

"ఇండొనీసియాలో ఏర్పడ్డ అతి ప్రమాదకర పరిణామాలను వెంటనే అరికట్టదగు చర్యలను భద్రతాసంఘం వెన్వెంటనే తీసుకోగలగడానికే అమెరికా ఈ విషయంలో పూనుకొని, అత్యవసర సమావేశానికి ఏర్పాటుచేసిందనిచెప్పి. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"త్రైరాజ్య మధ్యవర్తిత్వ సంఘం ఉభయ పక్షాలమధ్య సమాధానం కుదర్చడానికి ఏడాదినుంచి యత్నిస్తూవచ్చిన సమ్మటనే ఇప్పుడు అక్కడ సంఘర్షణలు సంభవించినవి.

ఉభయ పక్షాలమధ్య రాజీకి త్రైరాజ్య మధ్యవర్తిసంఘం ఎంతో కృషి చేసినట్లు స్పష్టమయింది.

"తాను యుద్ధవిరమణ సంధిని రద్దుచేశానని డచ్ ప్రభుత్వం స్పష్టంగా, అధికార పూర్వకంగా ప్రకటిస్తున్నది.

"డచ్ బలాలు యుద్ధవిరమణ ఒడంబడికలో సూచించబడిన సరిహద్దులనుదాటి రిపబ్లిక్ అధీనంలోని భూభాగంపై సైనిక చర్యలు జరుపుతున్నారు.

"ఇండొనీసియాలో ఇటీవల సంభవించిన సంఘటనల దృష్ట్యా త్రైరాజ్య మధ్యవర్తిసంఘం అధ్వర్యాన పరిష్కారానికి సమగ్రంగా ప్రయత్నాలు జరగలేదనే నిర్ణయానికే మేము వచ్చాము ఈ సంఘం నివేదికను పరిశీలించగా డచ్‌వారు సైనిక చర్యలను ప్రారంభించడానికి తగినంత కారణం కనిపించడంలేదు.

'మధ్యవర్తుల సహకారాన్ని పూర్తిగా పొందనేరక, ఏడు నెలలకు పిమ్మట బలప్రయోగానికి డచ్‌వారు పూనుకోవడంవల్లనే ఈ విషయం స్పష్టపడింది."

"రిపబ్లిక్ పదింటదిగా యుద్ధవిరమణ సంధిని ఉల్లంఘించువుంటే డచ్ ప్రభుత్వం ఆ సంధిని రద్దుచేసి, రిపబ్లిక్‌పై భూతల నౌక విమాన దళాలతో యుద్ధానికి ఉపక్రమించడానికి ముందు భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసివుండవలసింది.

"మధ్యవర్తిసంఘం నుంచి కొత్త నివేదికలకు నిరీక్షించకుండా భద్రతాసంఘం వెంటనే చర్య తీసుకొనవలసిన వ్యవహారమిది.

యుద్ధం విరమించి డిసెంబర్ 17 వ తేదీనాడు వున్న స్థానాలకు తమ బలాలను ఉపసంహరించవలసినదిగా ఉభయపక్షాలకు భద్రతాసంఘం ఉత్తరువు చెయ్యాలి.

1948 ఆగస్టు మొదటితేదీని భద్రతా సంఘం ఉభయ పక్షాలకు జారీచేసిన యుద్ధవిరమణ ఉత్తరువు ఇప్పటికీఆచరణలోవున్నదనే మా ప్రభుత్వం భావిస్తున్నది. ఈఉత్తరువును డచ్‌వారే ఇప్పుడు ఉల్లంఘించారు.

"ఇండొనీసియాలో యుద్ధపునః ప్రజ్వలన ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా పరిణమించవచ్చునని మేము భావిస్తున్నాము.

"ఈ విశ్వాసంతోనే తీర్మాన ప్రతిపాదనల సిరియా, కొలంబియాలతో సంతోష పూర్వకంగా చేతులు కలిపినాను.

డాక్టర్ జెస్సప్ అరగంటసేపు సంభాషించారు. ముఖ్యమైనవని తాను భావించిన మాటలను డచ్ ప్రతినిధి వైపు తిరిగి అంటూ వచ్చాడు.

డాక్టర్ జెస్సప్ ప్రసంగిస్తూ వుండగా రష్యన్ ప్రతినిధి జాకోబ్ మాలిక్, చైనీస్ ప్రతినిధి డాక్టర్ టి. ఎఫ్. షెయాంగ్ నోట్స్ వ్రాసుకున్నారు.

సమావేశం రేపు ఉదయానికి వాయిదా వేయబడిందని అధ్యక్షుడు మున్స్యూర్ ఫెర్నాండ్ వాన్ లాంగెన్ హోవ్ (బెల్జియం) అన్నాడు

ఇంకా అరు రాజ్యాలు బ్రిటన్, చైనా, రష్యా ఆస్ట్రేలియా, ఇండియా, సిరియాలు ఈ విషయంలో ప్రసంగించగోరుతున్నవని కూడా ఆయన అన్నాడు.

బర్మా సూచనకు ఉబానీ హర్షం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 —

ఇండియాలోని తాత్కాలిక ఇండొనీసియన్ ప్రతినిధి మిస్టర్ డి. ఏ. ఉబానీ నేడు ఒక ప్రకటనచేస్తూ, ఇండొనీసియా పరిస్థితినిగురించి చర్చించడానికి ఆసియా రాజ్యాల సభను జరపించవలసిందంటూ బర్మాప్రధాని ఇండియా ప్రధానికి చేసిన సూచన ఎంతో హర్షించదగ్గదని అన్నాడు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 305
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
25-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 8066

నెహ్రూతో ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రతినిధుల చర్చ

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 24 —

ఢిల్లీ, రంగూన్, సింగపూర్‌లలోని ఇండొనేసియన్ ప్రతినిధులు నిన్న రాత్రి ఢిల్లీలో సమావేశమై ఇండొనేసియన్ రిపబ్లిక్‌ను బలపరచడానికి ఇండియన్ ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలను వారికి పండిట్ నెహ్రూ వివరించాడని తెలుస్తున్నది.

జోగ్జకార్తా చుట్టుపట్ల ఇప్పటికీ పోరాటం

జోగ్జకార్తా చుట్టుపట్ల ఇప్పటికీ పోరాటం తీవ్రంగా జరుగుతున్నదని రిపబ్లికన్ రేడియో ప్రకటించింది. దానిలో ఇంకా ఈక్రింది విధంగా తెల్పబడింది:

"జావాలోని అనేక ప్రాంతాలలో రిపబ్లికన్ సైన్యాలు ... ఉత్తర జావాలోని పెకలోంగన్, ... బెల్లాంగ్ ప్రాంతాలలో ... నాయకుడు డచ్‌వారిని ప్రతిఘటిస్తున్నారు.

"డచ్‌వారు హిట్లరే చాలా మెరుగనిపించారు" - ఆస్ట్రేలియా విమర్శ

హాలెండ్‌ను తక్షణం మిత్రరాజ్యసమితినుంచి గెంటివేయడమే తగుననికూడా ఉద్ఘాటన

జోగ్జకార్తాలో డచ్ విధ్వంసకాండ

బటేవియా, డిశెంబర్ 23—

ఇండొనేసియన్ రిపబ్లికన్ రాజధానీనగరం జోగ్జకార్తాలోను, దాని పరిసరాలలోను జరిగిన ప్రాణనష్టాలను వివరిస్తూ ఇండొనేసియాలోని త్రైరాజ్యసంఘం పారిస్‌లోని భద్రతాసంఘానికి టెలిగ్రాఫ్‌ద్వారా ఒక నివేదికను పంపించింది.

ఆ నివేదికలో నేడు రిపబ్లికన్ రాజధానిచుట్టూ తగలబడి పాడుపడిపోయిన పొలాలు, ధ్వంసమైన కుటీరాలు, దగ్ధమైపోయిన గృహాలు, భవనాలు మున్నగువాటి వర్ణన గలదు.

సోమవారంనాడు డచ్‌వారు కలియురాంగ్‌ను ఆక్రమించుకుంటున్న సందర్భంలో డచ్‌వారికి విశ్వాసపాత్రుడైన ఒక ఇండొనేసియన్ సైనికుడు త్రైరాజ్యసంఘం ప్రచురణశాఖాధికారి మిస్టర్ జాన్ ఫిండ్లే కళ్ళయెదుట ఖైదీయైన ఒక రాజును తుపాకితో కాల్చి చంపాడని నివేదిక తెల్పుతున్నది. త్రైరాజ్యసంఘ ప్రధాన కార్యాలయం కలియురాంగ్‌లో వున్నది.

డచ్‌వారు సైనికచర్యను ప్రారంభించిన పిమ్మట మొదటి మూడు రోజులలోను ఎడతెగకుండా ... బాంబులు, ఫిరంగులు ప్రయోగించబడినవని, కలియురాంగ్ ... లోయలో అనేక తావులలో ... వ్యాపించడం చూచామని ... నివేదికలో వర్ణించబడింది.

డచ్ సేనల యుద్ధసామగ్రి

అమెరికాలో తయారైనట్టిదట

సింగపూర్, డిశెంబర్ 24 —

గత ఆదివారం జోగ్జకార్తాను వశపరుచుకున్న డచ్ పెరాచూట్ సైనికులు అమెరికన్ జీప్ కారులను, టామీ గన్స్‌లను, ఇతర సామగ్రిని ఉపయోగించారనీ, ఈ విషయాన్ని తాను స్వయంగా చూచాననీ మాజీ రాయల్ వైమానికుడు ఏడ్రియన్ దోనటీ అన్నాడు.

చెన్నరాష్ట్రం చేనేత వస్త్రాలు

అన్యరాష్ట్రాలకు స్వేచ్ఛగా ఎగుమతికి ఢిల్లీ సమ్మతి

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 21—

చెన్నరాష్ట్రంనుంచి అన్యరాష్ట్రాలకు చేనేత వస్త్రాలు ఎగుమతి చేయడంపై ఎట్టి విధినిషేధాలు వుంచరాదని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు పారిశ్రామికశాఖ నేడు ఒక ప్రకటన చేసింది.

ఈ నిర్ణయం ప్రకారం చెన్నరాష్ట్రంనుంచి ఇండియాలోని ఏ ప్రాంతానికైనా పర్మిటు లేకుండా ఏ రకం చేనేత వస్త్రాలనైనా ఎగుమతి చేయవచ్చు.

ఇండొనేసియన్ ప్రజానాయకుల విడుదల జరగాలని హెచ్చరిక

భద్రతాసంఘంలో ప్రతిపాదించబడిన తీర్మానం తగినంత తీవ్రమైనదిగా లేనందున వేరొకదాన్ని ప్రవేశపెట్టడానికి రష్యా నిర్ణయం

పారిస్, డిశెంబర్ 25 —

నిన్న జరిగిన భద్రతాసంఘ సమావేశంలో ఆస్ట్రేలియా డచ్‌వారు రిపబ్లిక్‌పై ప్రారంభించిన సైనికచర్య "1940 లో హిట్లర్ హాలెండ్‌పై జరిపిన దారుణ చర్యకంటె కూడా దారుణంగా వున్న"దని తీవ్రంగా నిరసించింది.

ఇండొనేసియన్ రిపబ్లిక్‌పై డచ్‌వారు ఆరురోజులుగా కొనసాగిస్తున్న యుద్ధం విషయమై భద్రతా సంఘంలో సోవియట్ రష్యా నేడు తన సొంత తీర్మానాన్ని ప్రతిపాదిస్తుంది.

ఇండొనేసియాలో డచ్‌వారు తక్షణం యుద్ధం విరమించి, యథాపూర్వ స్థానాలకు నిర్గమించాలనిసూచిస్తూ అమెరికా, సిరియా, కొలంబియాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానం డచ్‌వారి చర్య అక్రమదారుణ స్వభావాలను చాలినంతగా నిరూపించి, నిరసించడం లేదనే కారణంతో నిన్నటి సమావేశంలో దానిని సోవియట్ ప్రతినిధి జాకోబ్ మాలిక్ త్రోసిపుచ్చాడు.

భద్రతాసంఘంలో ఆస్ట్రేలియా ప్రతినిధి కర్నల్ డబ్ల్యు. హాడ్జిసన్ నిన్నరాత్రి మూడు రాజ్యాల తీర్మానానికి సవరణను ప్రతిపాదిస్తూ మిష్టర్ మాలిక్ (రష్యా) ప్రతిపాదించనున్న తీర్మానంలో ఆస్ట్రేలియా తెచ్చిన సవరణకూడా పొందుపరచబడిలేదని ఆశిస్తున్నానని తెలియజేశాడు.

ఆస్ట్రేలియా సవరణలో ఈ క్రింది ముఖ్యాంశాలు గలవు:

(1) రిపబ్లికన్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నో తదితర రాజకీయ నిర్బంధితుల నందరను డచ్‌వారు వెంటనే విడుదల చేయాలి

(మిగతా 4 వ పేజీలో)

ఇండొనేసియా యుద్ధం:

రిపబ్లికన్ సైనికదళాల తీవ్రతర ప్రతిఘటన

గ్రామాలలో భూదగ్ధ విధానోద్ధతి

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 24—

ఇండొనేసియాలో డచ్ దురాక్రమణపై రిపబ్లికన్‌ల ప్రతిఘటన ఇతోధిక తీవ్రతతో జరుగుతున్నదని న్యూఢిల్లీలోని రిపబ్లికన్ కార్యాలయానికి సమాచారాలు చేరుతున్నవి.

జావా, సుమత్రాలు రెండింటిలోకూడా రిపబ్లికన్ గొరిల్లా సైనికులు విశేషంగా అడవులలో దాగి, డచ్ సైన్యాలకు విపరీతంగా నష్టాలు కలుగజేస్తున్నారు.

రిపబ్లికన్ గ్రామస్థులు ఎడతెరపి లేకుండా భూదగ్ధ విధానాన్ని అమలు జరుపుతున్నట్టుకూడా ఈ వార్తలు తెల్పుతున్నాయి.

మొదటి నాలుగు రోజుల పోరాటంలో రిపబ్లికన్ సైన్యాలు మధ్య, దక్షిణ జావాలలో తీవ్రతరంగా ప్రతిఘటించారని ఒక డచ్ ప్రకటనలో పేర్కొనబడినదని బటేవియా వార్త తెల్పుతున్నది.

గత నాలుగు రోజుల యుద్ధగమనాన్ని సమీక్షిస్తూ, డచ్‌వారు చేసిన ఒక ప్రకటనలో ఈ క్రిందివిధంగా తెల్పబడింది:

"చాలాచోట్ల రిపబ్లికన్ సైనికులు రోడ్లకు అడ్డంకులు పెట్టారు.

"డచ్ సైనికులు జోగ్జకార్తాపై ముట్టడి జరిపినప్పుడు రిపబ్లికన్ సైన్యాలు అత్యంతాశ్చర్యచకితులైపోయారు. వారు గుక్కతిప్పుకోకముందే శీఘ్రగతిని నగరం ఆక్రమించుకోబడింది."

రిపబ్లిక్ సైన్యాలతో డచ్‌వారు ఇంకా తలపడనేలేదట

మధ్యజావాలో డచ్ సైనికులు జోగ్జకార్తా, సురకార్తాల మధ్య పంచదార ఉత్పత్తికి ప్రసిద్ధిచెందిన డెలంగు నగరాన్ని వశపరుచుకున్నారు. అయితే ఇక్కడినుంచి నిర్గమించేముందు రిపబ్లికన్ సైనికులు పంచదార ఫ్యాక్టరీలను విధ్వంసం చేశారని తెలుస్తున్నది.

డచ్ సైన్యాలు రాకపూర్వమే రిపబ్లికన్ దళాలు వెనక్కి తగ్గుతున్నాయనీ అందుచేత రిపబ్లికన్ దళాలతో డచ్ సైన్యాలు ఇంకా తలపడనేలేదని తెలుస్తున్నది

మరొక డచ్ విజయం

బటేవియా, డిశెంబర్ 24—

డచ్ సైన్యాలు బటేవియా సమీపంలోగల టాంగెరాంగ్‌ను చిపశ్చిమదిశగా విన్న ముట్టడులు ప్రారంభించి, 20 మైళ్ళవరకు పురోగమించినవనీ, జావా ఉత్తరతీరంలోగల మాయెల్‌ను వశపరుచుకున్నాయనీ ఒక డచ్ సైనిక కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది.

సుమత్రా ఉత్తర భాగంలో డచ్‌దళాలు టారెంగ్‌ను వశపరుచుకోవాలని, ఆ పట్టణానికి దక్షిణదిశకు ముట్టడులు జరిపారు.

ఇంతకుముందు డచ్ సైనికులు టోబా సరస్సుకు (సుమత్రా) దక్షిణాన గల ఒక విమానాశ్రయాన్ని వశపరుచుకున్నారు.

ఇతర డచ్ దళాలు సుమత్రా పశ్చిమ తీరానగల ఎడాంగ్‌నుంచి ... యుద్ధవిరమణ ఒడంబడికప్రకారం గల సరిహద్దును దాటి వెళ్ళారు.

మధ్య జావాలో సురకార్తా చుట్టుపట్ల రిపబ్లికన్ సైనికులు పరిసెయ్యబడుతున్నారని మాత్రమే మధ్య జావాలో పోరాటం గురించి తెల్పబడింది

రిపబ్లికన్ సైనికులను పట్టుకున్నామని గాని, వారు శరణాగతి అయారని గాని ఇంతవరకు చెయ్యబడిన డచ్ ప్రకటనలలో తెల్పబడకపోవడం గమనించదగినదని బటేవియాలోని పరిశీలకులు భావిస్తున్నారు.

మరొక రిపబ్లికన్ నాయకుని నిర్బంధం

మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘం ద్వారా డచ్‌వారితో సంభాషణలు సాగించిన రిపబ్లికన్ ప్రతినిధివర్గనాయకుని కలియురాంగ్‌లో పట్టుకొని నిర్బంధించామని డచ్ అధికారులు ప్రకటించారు.

రిపబ్లికన్ ప్రభుత్వానికి సలహాదారుడు ... కూడా నిర్బంధంలో వున్నాడని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

రిపబ్లికన్ సైనికులు 14 000 మంది ప్రతిఘటన జరుపుతున్నారంటూ నిన్న డచ్ ప్రతినిధి ఉదహరించిన తూర్పు జావాలో పోరాటంగురించి ఎటి వివరాలు తెల్పబడలేదు

డచ్ విమానం సర్వీసుపై ఢిల్లీ కరాచీల నిషేధం

ఇండొనేసియాపై సాగించబడుతున్న యుద్ధ నిరసనకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల చర్య

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 24—

ఇండియా, పాకిస్థాన్ విమానాశ్రయాలను ఉపయోగించుకోడానికి, వాటిమీదుగా ప్రయాణాలు చెయ్యడానికి డచ్ విమానాల కంపెనీ కే. ఎల్. ఎమ్. కు గల హక్కులను ఉభయ ప్రభుత్వాలు సస్పెండు చేశాయి. ఈ ఉత్తరువు నిన్న రాత్రి ఒంటిగంటనుంచి అమలు జరపబడింది.

కలకత్తా, కరాచీ, కొలంబో విమానాశ్రయాలలో తమ విమానాలను దించవద్దని డచ్ వైమానికులు హెచ్చరించబడ్డారు. దూరప్రాచ్యం అంతటిలో డచ్ విమానాలపై నిషేధాన్ని గురించి నేడు తుది నిర్ణయం జరగగలదని భావించబడుతున్నది.

డచ్ విమానాల్ని, నౌకల్ని సింహళ ప్రభుత్వం ఇంతకుముందే నిషేధించినందున ఇండియా, పాకిస్థాన్‌లు నిన్న ప్రకటించిన ఉత్తరువుతో ఈస్టిండీస్‌కు డచ్ విమాన, నౌకాయానాలకు మరింత అంతరాయం కలిగింది.

డచ్‌వారి చర్య "యుద్ధప్రకటనే" అని ఇండియా ప్రభుత్వం ఉత్తరువులో పేర్కొనబడింది.

డచ్‌వారు ఇండొనేసియాపై తమ ముట్టడులను వెంటనే నిల్పి వెయ్యకపోతే, డచ్‌వారిపై తమ అసమ్మతిని తెల్పడానికి పాకిస్థాన్ రాజకీయ మార్గంద్వారాగాని, ఏ యితర మార్గాలద్వారాగాని చర్యలు తీసుకోగలమనికూడా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ జఫ్రుల్లాఖాన్ హెచ్చరించాడు.

ఇండియా ప్రభుత్వం విదేశ వ్యవహారాలశాఖ కార్యాలయంవారు డచ్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ నిన్నచేసిన ప్రకటనలో ఈ క్రింది విధంగా పేర్కొనబడింది:

"ఇండొనేసియన్ రిపబ్లిక్‌పై డచ్ ప్రభుత్వం సైనిక చర్యలు జరుపుతున్నందున ఇండియన్ విమానాశ్రయాలలో దిగడానికేమి, ఇండియా మీదుగా ప్రయాణాలు చెయ్యడానికేమి డచ్ విమానాలకు గల హక్కులను సస్పెండు చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించుకుంది.

"ఇండియన్ విమానాశ్రయాలాధికారులకు డచ్ విమానాలను ఏ ఇండియన్ విమానాశ్రయంలో దిగనివ్వరాదనీ, ఇండియా భూభాగంమీదుగా వాటిని వెళ్ళనివ్వరాదని అవసరమైన ఉత్తరువులు పంపబడుతున్నాయి. డచ్ విమానాలకు 23, 24 తేదీల రాత్రి ఒంటిగంటనుంచి పెట్రోలు సప్లయి చెయ్యబడదు."

అంతర్జాతీయ విమానయానాల చట్టంలోని 89 వ సూత్రాన్ని అనుసరించి ఇండియా ప్రభుత్వం చర్య తీసుకున్నది.

ఇండొనేసియన్ రిపబ్లికన్ ప్రభుత్వాన్ని ఇండియా ప్రభుత్వం ఇదివరకే గుర్తించినందున డచ్‌వారి "పోలీసు చర్య" యుద్ధం చెయ్యడమే నని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నదని తెల్పబడింది.

ఇండియన్ ప్రభుత్వం తీసుకున్న చర్య ఢిల్లీలోని డచ్‌రాయబారికి తెల్పబడ్డది.

డచ్ విమానాలు వారానికి రెండుసార్లు ఇండియాకు వచ్చిపోతూ వుంటాయి. నేటి వుదయంనుంచి ఇవి రావడానికి అనుమతించబడదు.

పాకిస్థాన్ ప్రకటన

నిన్న పాకిస్థాన్ పార్లమెంటులో విదేశాంగ మంత్రి సర్ జఫ్రుల్లాఖాన్ డచ్ విమానాలు పాకిస్థాన్‌కు రావడాన్ని సస్పెండు చేశామని ప్రకటించాడు. డచ్‌వారిపై పాకిస్థాన్ ప్రతీకారం జరపడానికి సాధ్యమైన అన్నివిధాలా చర్యలు తీసుకోగలదనికూడా జఫ్రుల్లాఖాన్ హెచ్చరించాడు.

పాకిస్థాన్ పార్లమెంటులో డచ్ "పోలీసు చర్య" గురించి చర్చలు జరిగేప్పుడు ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రతినిధి ఇధమ్, అతని భార్యకూడా ప్రముఖ ప్రేక్షకులుగా సభకు హాజరయారు.

సభనుంచి బయటకువస్తూ, "పాకిస్థాన్ తీసుకున్న చర్య నాకు మిక్కిలి సంతృప్తి కలిగించింది" అని ఇధమ్ అన్నాడు.

విధిలేక డచ్ విమానాల ప్రయాణాల నిల్పుదల

హేగ్, డిశెంబర్ 23 —

ఆంస్టర్‌డామ్, బటేవియాల మధ్య నిరంతరం తిరిగే డచ్ విమానాలు "టెక్నికల్ కారణాలు" మూలంగా నిల్పి వెయ్యబడ్డాయి.

ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు తమ విమానాశ్రయాలలో డచ్ విమానాలు దిగరాదని ప్రకటించిన కొలదిగంటల తరువాత డచ్ విమానాలు ప్రయాణం కావడం మానివేశాయి.

కలకత్తా, కొలంబో విమానాశ్రయాలతో నిమిత్తం లేకుండానే ఆంస్టర్‌డాంనుంచి బటేవియాకు వెళ్ళాలని డచ్ వైమానికులు ప్లాను వేసుకున్నారు కాని, కరాచీలో కూడా దిగరాదని పాకిస్థాన్ ఉత్తరువువెయ్యడంచేత డచ్ వైమానికులు తమ ప్లాను యావత్తును తిరిగి ఆలోచించుకోవలసి వచ్చింది.

పాకిస్థాన్ నిషేధం వారికి ఆశ్చర్యం కలిగించింది.

చైనా యుద్ధవార్తలు 3 వ పేజీలో



డచ్‌వారు భద్రతాసంఘాన్ని ధిక్కరించవచ్చునట

న్యూయార్క్, డిశెంబర్ 24 —

డచ్, ఇండొనేసియన్ సైనికదళాలు గత జనవరిలో జరిగిన ఒడంబడికలో పేర్కొనబడ్డ స్థానాలకు వెంటనే నిర్గమించాలని ఆదేశిస్తూ భద్రతాసంఘం ఆమోదించగల తీర్మానాన్ని డచ్ ప్రభుత్వం బహుశా ధిక్కరించగలదని నేటిరాత్రి ఇక్కడి ఒక డచ్ ప్రతినిధి తెలియజేశాడు

డచ్ విదేశ వ్యవహారశాఖా కార్యాలయాధికారి డి హెర్మన్, జె ఫ్రెడెరిక్ ఇంకా ఇలా అన్నాడు.

"కొత్తగా డచ్‌వారు ప్రారంభించిన "పోలీసు చర్య"లో ఆక్రమించుకొన్న కొత్త స్థానాలనుంచి డచ్ సైనికదళాలు యథాపూర్వస్థానాలకు ఉపసంహరించబడినట్టయితే మొత్తం ఇండొనేసియా అంతా కూడా అరాజక పరిస్థితికి, తీవ్రకల్లోలాలకు గురికాక తప్పదు.

"మిత్రరాజ్యసమితి నియమించిన త్రైరాజ్య సంఘంద్వారా జరిగిన సంప్రతింపులు విఫలమైపోయిన పిమ్మటనే డచ్‌వారు ఇండొనేసియాల "పోలీసు చర్యకు" పూనుకొన్నారు

"మిత్రరాజ్యసమితి ఆదేశంప్రకారం అమలు జరుగుతున్న యుద్ధవిరమణపు ఒడంబడికను రిపబ్లికన్ సేనలు కొన్ని నెలలుగా భగ్నం గావిస్తున్న సంగతి త్రైరాజ్యసంఘంవారికీ బాగా తెలుసు. అయితే, వీటికి సంబంధించిన వాస్తవ పరిస్థితులను ప్రకటించడం మంచిది కాదని త్రైరాజ్య సంఘంవారు వాటిని ప్రకటించలేదు.

"ఇప్పుడు ఇండొనేసియాలో డచ్‌వారు తీసుకొంటున్న "పోలీసుచర్య" లోగడ హైదరాబాద్ సంస్థానంలో కల్లోలాలను అణచివేయడానికి ఇండియా తీసుకొన్న చర్యను పోలినట్టిదేగాని అన్యంకాదు

"ఇండొనేసియాలోవలెనే ఇండియా, హైదరాబాద్‌ల మధ్యకూడా ఒక యుద్ధవిరమణపు ఒడంబడిక అమలులో వుండేది. దానిని హైదరాబాద్ భగ్నం గావించినందున ఇండియా చర్య తీసుకొన్నది

"యుద్ధవిరమణపు ఒడంబడికను అమలు జరిపించజేసే శక్తి త్రైరాజ్య మేమీ లభ్యంకానందున ఇండియా అనకుతానై హైదరాబాద్‌పై "పోలీసు చర్య" తీసుకొనక తప్పింది కాదు"

ఇండొనేసియాను డచ్‌వారు లక్షితంగా దిగ్బంధం గావించారనే ఆరోపణ అబద్ధమని అతను ఖండించాడు.

ఆస్ట్రేలియా రేవులలో డచ్ నౌకలను బహిష్కరించాలని ఆస్ట్రేలియన్ రేవు పనివారు చేసుకొన్న తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ "వారందరు కమ్యూనిస్టులే" అనికూడా అన్నాడు.

అమలాపురం మునిసిపాలిటీ

ఉద్యోగం ఖాళీ

బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ థర్డ్ గ్రేడ్ పదవికి అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు. వేతనం స్కేలు రు. 60-3-90.

జి. ఓ. నం. 2871 పి. హెల్త్. తేదీ 14-10-194[illegible] లో సూచించబడిన యోగ్యతలుగల అభ్యర్థులుమాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. వారు దరఖాస్తులో వారి కులం, వయసు, పూర్వానుభవం వున్నచో ఆ విషయాన్ని నిర్దిష్టంగా సూచించాలి.

(సంతకం) ఎస్. రామమూర్తి,
స్పెషల్ ఆఫీసర్.

అఖిల భారత విద్యార్థి మహాసభ వాయిదా

విజయవాడ డిసెంబర్ 23 —
ఈ నెల [illegible] వ తేదీని ఢిల్లీలో జరుగుతుందని [illegible] అఖిలభారత విద్యార్థి మహాసభ తేదీ నిర్ణయించేటందాకా వాయిదా వెయ్యబడింది.

ఆంధ్రపత్రిక

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

194[illegible] డిసెంబర్ 25 శనివారం

ప్రమాదకర సంస్థ

ఆకాశరామన్న ఉత్తరాలు అందుకొనడం మాకు కొత్తకాదు. వాటిని బుట్టదాఖలు చేయడమే మాకు మామూలు. కాని, నేడు వచ్చిన ఒక ఉత్తరం ప్రస్తుతం దృష్టిని ఆకర్షిస్తున్న ఒక ముఖ్య విషయానికి సంబంధించిన దైనందున దానినుంచి కొన్ని భాగాలను యెత్తి, యథాతథంగా కింద ప్రచురిస్తున్నాము:

"ది ఎడిటర్ ఆంధ్రపత్రిక

"విజయవాడ హిందూ యువక బృందము వారి నమస్కారములు. తెలివాతను తమకు ముఖ్యము వ్రాయునది యేమనగా, యిప్పటికి ఆ ప్రాంతముల రాష్ట్రీయ స్వయంసేవక సంఘమువారు సత్యాగ్రహము ప్రారంభము చేసి యిప్పటికి సుమారు పదిరోజులు నుంచి ప్రశాంతముగా, శాంతియుతముగా సంఘము యొక్క నిష్కపట ప్రేమను జనులకు ఎరుకపరచుటకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘము మీద అన్యాయముగా పూజ్య బాపూజీ హత్యా నేరమును మోపిన మన ప్రభుత్వము యొక్క నిరంకుశత్వమును ప్రజలకు చాటి చెప్పుటకు నిర్భయముగా, బహిరంగముగా సత్యాగ్రహ సమరమును నిరాఘాటముగా సాగించుచున్నారు."

"ఇటువంటి సమయంలో మీరు మీ 'ఆంధ్రపత్రిక'లో రాష్ట్రీయ స్వయంసేవక సంఘమును నిందించుచూ, రహస్య వుద్యమ మనుచూ పెద్దపెద్ద హెడ్డింగులతో అభాండములు వేయుట, అసత్య ప్రకటనలు ప్రకటించుట మీ యొక్క ఆంధ్రపత్రికలో ప్రచురించుటకు మీకు రోజూ పరిపాటి అయినది. ఈ విధముగా అపత్యారోపణలు చేయుటలో మీయొక్క ఆంధ్రపత్రికకు విలువ హెచ్చి ఆంధ్రపత్రిక కాపీలు ఎక్కువ ఖర్చు అగుటయే మీ వుద్దేశమై వున్నది. ఇటువంటి క్లిష్టపరిస్థితులలో ప్రజలకు మీ వ్యక్తిక సేవచేయుటకు బదులు ప్రజలకు ద్రోహము చేయుట ఎంతమాత్రము తగదు.

"సంఘము యే ఒక్క కార్యము చేసినా బహిరంగముగా, అదురు బెదురు లేకుండా, అందరియొక్క సానుభూతితో, అందరి యొక్క సహకారములతో, ఎంతటి క్లిష్ట పరిస్థితులు వచ్చిననూ ముందడుగు వేయగలదు.

"రహస్య వుద్యమము, రహస్య సేన, దుర్వాంఛలు, ఒకరిని దూషించుట, ఒకరిని భూషించుట, మీయొక్క ఆంధ్రపత్రిక అసత్య ప్రచారములు విషపూరితమైన, అసహ్యకరమైన, జనామోదము పొందని, అభాండములు వేయునవి మీరు వూహించుచున్నారా? రాష్ట్రీయ స్వయంసేవక సంఘముయొక్క కార్యము అదికాదు."

విజయవాడలో "హిందూ యువక బృందం" అనే పేరుతో ఒక సంఘం కలదా? ఆయితే, దానికి కార్యకర్తలు లేరా? అట్టి వారుంటే వారిలో ఎవరైనా సంతకంచేసి లేఖను వ్రాయవచ్చు గదా? "ప్రజా ప్రభుత్వము యొక్క నిరంకుశత్వమును ప్రజలకు చాటి చెప్పుటకు నిర్భయముగా, బహిరంగముగా సత్యాగ్రహసమరమును నిరాఘాటముగా" సాగిస్తున్న వారు సంతకం చేయడానికి సంకోచించడం దేనికి?

"రహస్య వుద్యమము, రహస్య సేన, దుర్వాంఛలు, ఒకరిని దూషించుట...." మొదలైనవి "రాష్ట్రీయ స్వయంసేవకసంఘంయొక్క కార్యము" కాదట అయితే, ఆకాశరామన్న ఉత్తరాలు వ్రాయడం దేనికి? దాన్ని దూషణ తిరస్కారాలతో నింపడం దేనికి?

"రహస్య వుద్యమ మనుచూ పెద్ద పెద్ద హెడ్డింగులతో అభాండములు" వేసి "ప్రజా ద్రోహము చేయుట" "ఆంధ్రపత్రిక"కు "ఎంతమాత్రం తగ"దట. "ఆంధ్రపత్రిక" చేస్తున్న ప్రకటనలు ప్రజాద్రోహకరమైనవైతే వాటివల్ల "ఆంధ్రపత్రికకు విలువ హెచ్చి, ఆంధ్రపత్రిక కాపీలు ఎక్కువ ఖర్చు అగునట" ఏ విధంగా జరగగలదో!

"ప్రజాప్రభుత్వముయొక్క నిరంకుశత్వమును ప్రజలకు చాటి చెప్ప"టే రాష్ట్రీయ స్వయంసేవక సంఘం వారి ముఖ్యోద్దేశమట. అయితే, ఇప్పుడున్నది ప్రజాప్రభుత్వమని వీరు సయితం ఆమోదిస్తున్నా రన్నమాట. అయినప్పుడు ప్రజా ప్రభుత్వం "నిరంకుశ ప్రభుత్వం" ఏ విధంగా కాగలదు? ఇది నిరంకుశ ప్రభుత్వమనడానికి వీరు మైనారిటీ సంఘానికి చెందినవారైనా కాదుగదా? ప్రజాప్రభుత్వమని రాము అంగీకరిస్తున్న దానిపై సత్యాగ్రహం జరపడం ప్రజాభిప్రాయాన్నే ధిక్కరించడం కాదా? ప్రజా క్షేమానికే ముప్పు తేవడం కాదా?

ఏ ఆకాశరామన్న ఉత్తరానికీ ఎన్నడివ్వని ప్రాముఖ్యాన్ని దీనికి మేమివ్వడం,—శక్తి, ఉత్సాహాలు గల యువకులు కొందరు దేశాభ్యుదయానికి తోడ్పడ్డానికి మారుగా పెడదారులకు మళ్ళించబడుతున్నారనే బాధవల్లనే.

మత విశ్వాసాలు ఆత్మకు, పరమాత్మకు సంబంధించినట్టివి. వాటికి రాజకీయాలతో ఏ విధమైన సంబంధం తగదు. ఇదే ప్రగతి సూత్రం. ఈ సూత్రాన్ని అనుసరించే స్వతంత్ర భారతం "సెక్యులర్ స్టేట్"గా (మత విశ్వాసాలలో విభేదాల ప్రసక్తి రానివ్వని రాజ్యంగా) రూపొందింది.

ఇట్టి స్వతంత్ర భారతంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని పోలిన దానికి దేనికీ స్థానం లేనేలేదు.

మాకు వచ్చిన ఆకాశరామన్న ఉత్తరంలో పేర్కొనబడ్డట్టు, రాష్ట్రీయ స్వయం సేవకులు హిందూ రాజ్య సంస్థాపన తమ లక్ష్యం కాదని చెప్పవచ్చు. ఇదే వాస్తవమైతే, వారి నాయకుడు తమ సంఘం లక్ష్యాలను, దాని ప్రణాళికను బహిరంగపరచదేమి? భారత జాతీయ పతాకను గౌరవించగలమనదేమి? సైనిక శిక్షణ పద్ధతులపై సంఘసభ్యులకు డ్రిల్లు వగైరాలు నేర్పించుతున్నాదేమి?

ప్రగతిని కోరే ఏ సంస్థ కేవలం హిందువుల శారీరక, మానసిక, సాంస్కృతిక వికాసానికి తన లక్ష్యాలను పరిమితం చేసుకొనడం పాడి కాదు. పోనీ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఇట్టి పరిమిత లక్ష్యాల సంస్థ అనుకోగలమా? అయితే, దాని నిర్మాణ ప్రణాళికను గోప్యంగా వుంచడం దేనికి?

ఆర్. యస్. యస్. ప్రస్తుతం కొనసాగిస్తున్న శాసనోల్లంఘనమే కాకుండా, ప్రస్తుత రూపంలో దాని మనుగడ సయితం దేశానికి అతి ప్రమాదకరం. ఈ ప్రమాద నివారణకు కృషి చేస్తున్న మన ప్రభుత్వాన్ని పూర్తిగా సమర్థించడం ప్రతి దేశభక్తుని విధ్యుక్తధర్మం.

అజాద్ కాశ్మీర్‌కు ఆఫ్ఘనిస్థాన్ తోడ్పాటు

వార్త సత్యదూరమని ఇండియా ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, డిశెంబర్ 23—
ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ క్రింది ప్రకటన చేసింది:

ఆఫ్ఘనిస్థాన్ పోర్ బజార్‌లో నివసిస్తున్న హజరత్ సాహెబు పేరుతో కొన్ని ప్రకటనలు ఇండియా, పాకిస్థాన్ పత్రికలలో ప్రచురించబడ్డాయి. కాశ్మీర్ వివాదానికి సంబంధించినంతవరకు ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌ను పూర్తిగా బలపరుస్తున్నదని కాశ్మీర్‌లో జరుగుతున్న పోరాటాన్ని ఆఫ్ఘన్లు "జిహాద్"గా పరిగణిస్తున్నారని, ఈ వ్యవహారంలో ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ తరపున జోక్యం కలిగించుకోగలదని ఈయన ప్రకటించినట్టుగా ఆ ప్రకటనలో వున్నది. కాని కాశ్మీర్ యుద్ధంలో, పాల్గొంటూ, ఆఫ్ఘనిస్థాన్ ఆజాద్ కాశ్మీర్‌కు తోడ్పడగలదని తాను ఎప్పుడూ ప్రకటించలేదని హజరత్ సాహెబ్ స్పష్టం చేశాడు.

ఇంతకీ తాను చెప్పినదల్లా, ఆఫ్ఘనులు, పాకిస్థాన్‌లోని ముస్లిములు సోదర తుల్యులుగా వున్నారనిమాత్రమే ననికూడా హజరత్ సాహెబ్ వివరించాడు.

అల్యూషియన్ దీవుల ప్రాంతంలో భూకంపం

[illegible], డిశెంబర్ 23—
అల్యూషియన్ దీవుల సమీపాన తగుమాత్రం తీవ్రతతో రెండు గంటలపాటు భూకంపం సంభవించినట్లు బోస్టన్ [illegible] కేంద్రం ప్రకటించింది.

"చరిత్ర ఆశయం సత్యాన్వేషణ"

ఇది అందరి సహకారంతోను జరుగదగునని మౌలానా ఆజాద్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిశెంబర్ 23—
ఇండియా చారిత్రకాధార సేకరణసంఘ రజతోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించిన ఇండియా ప్రభుత్వం విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రసంగిస్తూ, చరిత్ర ఉద్దేశం కాల గర్భంలో లీనమైన సత్యాన్ని అన్వేషించడమే గనుక, అందరికీ సంబంధించిన విషయమని అన్నాడు. చరిత్ర రచనవంటి సత్యాన్వేషణ జాతివర్గవర్ణ వివక్షత లేక అందరి సహాయ సంపత్తితో జరుగ దగినదనే విషయాన్ని వివిధ దేశప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశమే రుజువు చేసిందని అన్నాడు. మౌలానా ఆజాద్ ఇంకా ఇలా అన్నాడు:—

"చారిత్రకాధార సేకరణసంఘం గత 25 సంవత్సరాలు అమూల్యసేవ చేసింది. కాని, భారత చరిత్రలోని కొన్ని యుగాల విషయంలో ఇంకా పరిశోధన జరగాలి. మొహంజదారో నాగరికత కూ, దక్షిణభారత నాగరికతకూ గల సంబంధమూ, దానితో మధ్య ఆసియాకు గలసంబంధమూ ఇంకా స్థిరపరచబడలేదు. 7, 8 శతాబ్దాలవరకు ఇండియా చరిత్ర, ఢిల్లీ రాజ్యం స్థాపించబడిన తర్వాతిసంగతి స్పష్టంగా మనకుతెలియదు. చరిత్ర పరిశోధనలలో పార్శీ వ్రాతలపై ఆధారపడడం ఎక్కువగా కనిపిస్తుంది కాని, అరేబియా చరిత్ర, సాహిత్యాల నుంచి విషయాలు ఎందుకు సేకరించబడలేదో అర్థంకావడంలేదు. మొగల్ సామ్రాజ్య పతనాన్ని సరిగా పరిశీలించినవారు, అర్థం చేసుకున్నవారు చాలా తక్కువ.

"ఇండియా—బ్రిటిష్ సంబంధాన్ని గురించి కొత్త పరిశీలనలు జరగాలి. దీనికి సంబంధించిన విషయాలు అపార్థంగావున్నా, పరిశీలన తగినంత జరుగడంలేదు. సామ్రాజ్యవాదులు బంట్లు బ్రిటిష్ పరిపాలన స్వర్ణయుగంగా వర్ణించారు. కాని, భారత రాజకీయ దృష్ట్యా అది భారత చరిత్రలోనే అంధకారయుగం. ప్రస్తుతం రాజకీయ స్పర్థలు సమసిపోయినవి గనుక ఈర్ష్యాద్వేషాలు లేకుండా చరిత్ర పరిశోధనకు అవకాశం వుంటుంది."

సభా ప్రారంభంలో మౌలానా ఆజాద్ ప్రధాని నెహ్రూకు, వివిధదేశాల ప్రతినిధులకు స్వాగతమిచ్చాడు.

పాకిస్థాన్‌కు చేనేత వస్త్రాల ఎగుమతి

మంత్రి సీతారామరెడ్డిగారి వద్దకు రాయబారం

మద్రాస్, డిశెంబర్ 23—
చెన్నరాష్ట్ర చేనేత వస్త్ర వ్యాపారుల సంఘం అధ్యక్షుడైన మిస్టర్ ఎమ్. ఎస్. అబ్దుల్ ఖుదీద్ (ఎమ్. ఎల్. ఏ.) నాయకత్వాన ఒక రాయబారవర్గం నేడు పారిశ్రామికశాఖామంత్రి శ్రీ హోలాఖార్ సీతారామరెడ్డిగారిని కలుసుకొని [illegible] సౌలభ్యంకల పాకిస్థాన్ వంటి దేశాలకు ఈ రాష్ట్రంనుంచి చేనేత వస్త్రాల ఎగుమతి చేయుటకి ఇండియా ప్రభుత్వాన్ని అనుమతికోరవలసిందిగా అభ్యర్థించింది.

ఈ విషయమై ఇండియా ప్రభుత్వం పారిశ్రామికశాఖకు అప్పుడే తెలియజేయడం జరిగిందని రాయబారవర్గంవారికి మంత్రి తెలియజేశారు.

ప్రకృతి సిద్ధమైన ఎరువులు

జయపూర్‌లో ప్రత్యేకకమిటీ సమావేశం

న్యూఢిల్లీ, డిశెంబర్ 23—
ప్రకృతిసిద్ధమైన ఎరువుల అధికోత్పత్తికి, ప్రతిరాష్ట్రంలో సూ [illegible] ఉత్పత్తికి పలసిన ఎరువులకోటా నిర్ణయం, ఎరువులను సక్రమంగా వినియోగించడానికి పురపాలక సంఘాలను శాసన రీత్యా ఆదేశించడం, గ్రామాలను ఎర్పేచేసి, ఎంతమేరకు ప్రకృతిసిద్ధమైన ఎరువుల ఉత్పత్తికి అవకాశం వున్నదో పరిశీలించడానికి ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలని జయపూర్‌లో జరిగిన కేంద్ర ఎరువుల సప్లయిల కమిటీ ద్వితీయ సమావేశంలో తీర్మానం చేశారు.

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయశాఖాధికారులు రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాల ప్రతినిధులు, శ్రీమతి మీరాబెన్, పండిట్ ఎస్. కె. శర్మ, ఈ సమావేశంలో పాల్గొన్నారు. కేంద్రప్రభుత్వం వ్యవసాయశాఖా కార్యదర్శి శ్రీ పంజాబీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యదర్శి డాక్టర్ సి. ఎన్. ఆచార్య నివేదికనుచదివి వినిపించారు. శ్రీమతి మీరాబెన్ ఈ సమావేశంలో ఉపన్యసించారు.

ఎరువుల సమస్యపై కేంద్ర-రాష్ట్రాల కార్యక్రమాలు సమిష్టిగా అమలు జరిగేట్టు చూడ్డానికి ఒక ఉపసంఘాన్ని నియమించారు.

మంత్రి సీతారామరెడ్డిగారి పర్యటన కార్యక్రమం

మద్రాసు, డిశెంబర్ 23—
మద్రాసు మంత్రులు శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు, శ్రీ కె. మాధవమీనన్ డిశెంబర్ 24 వ తేదీని చెన్నపురినుంచి గుత్తికి బయలుదేరి వెళతారు.

డిశెంబర్ 25 వ తేదీని అక్కడినుంచి కర్నూలుకు బయలుదేరివెళ్ళి, డిశెంబర్ 27 వ తేదీని శ్రీశైలం, డిశెంబర్ 28 వ తేదీని ఆదోని సందర్శించి బళ్ళారికి పయనమౌతారు.

బళ్ళారిలో రెండు రోజులు మకాంచేసి జనవరి ఒకటవ తేదీని చెన్నపురి తిరిగి చేరుకుంటారు.

ప్రధాని పండిట్ నెహ్రూకు నిజాం ప్రజల ఘనస్వాగతం

విమానాశ్రయంవద్దనుంచి మూడుమైళ్ల పొడవునా వేలకొలది పౌరుల జయజయ నినాదాలు

హైదరాబాద్, డిశెంబర్ 24—
భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రత్యేక విమానంలో నేటి మధ్యాహ్నం ఇక్కడికి చేరుకున్నాడు. పండిట్ నెహ్రూ హకీంపేట విమానాశ్రయంలో దిగగానే, మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురీ ప్రధాన సివిలు పరిపాలకుడు శ్రీ డి. ఎస్. బాక్లే, బేరార్ యువరాజు స్వాగత మిచ్చారు.

శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, ఇండియాలో బెల్జియం రాయబారి కుమారై రాజకుమారి డెడ్‌లీన్, ఇండియా ప్రభుత్వం ప్రధాన సమాచార శాఖోద్యోగి శ్రీ ఎ. ఎస్. అయ్యంగార్ పండిట్ నెహ్రూ వెంటవచ్చారు.

పండిట్ నెహ్రూ విమానంనుంచి దిగగానే, ఇండియా సైనికదళాలు సైనికవందనం చేశాయి మిలిటరీ గవర్నర్ అధ్యక్షతన నెలకొన్న ఆహ్వాన సంఘం నెహ్రూకు స్వాగతమిచ్చింది. గవర్నర్ నెహ్రూను పుష్పమాలలతో అలంకరించారు.

ఆహ్వానసంఘ సభ్యులైన తన పాత స్నేహితులను, స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థను పలుకరించినమీదట నెహ్రూ కప్పుదించినకారులో బోలారం రెసిడెన్సీకి బయలుదేరారు. నెహ్రూ దర్శనాభిలాషులు బాటపైన ఇంటి కప్పులపైనకూర్చుని, వీక్షిస్తున్న పౌరులు ఆయన కారుని వెన్నంటుతూ జయజయధ్వానాలు చేశారు. పండిట్ నెహ్రూ చిరునవ్వుతో వారిని అభినందిస్తూ చేతులు ఊపారు.

పండిట్ నెహ్రూ మిలిటరీ గవర్నరుతో అల్పాహారం పుచ్చుకున్నతర్వాత స్వామీ రామానంద తీర్థతోను, తక్కిన స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులతోను చర్చిస్తారు. పోటీ కాంగ్రెస్‌సంఘ ప్రతినిధులతోకూడా సంభాషిస్తారు.

విమానాశ్రయంవద్ద ప్రజల కోలాహలం

పండిట్ నెహ్రూ దర్శనార్థం నేటి తెల్లవారిజామునుంచి విమానాశ్రయంలో వేలకొలది ప్రజలు గుమిగూడారు పండిట్ నెహ్రూ ప్రత్యేక విమానం విమానాశ్రయంలో దిగగానే "జైహింద్" "పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు జై" అనే నినాదాలు మిన్నుముట్టాయి.

విమానాశ్రయంనుంచి బోలారం వరకు మూడు మైళ్ళ పొడుగునా, దారి కిరుపైపులా, జనులు కండోపకండాలుగా గుమిగూడి జయ జయ ధ్వానాలు చేశారు. చెట్లపైన, లారీకప్పులపైన నిలుచుకుని నెహ్రూను చూశారు.

"నిజాం నవాబును తొలగించాలి"

ప్రధాని నెహ్రూకు సోషలిస్టుల మెమోరాండం

తాత్కాలిక ప్రభుత్వం నెలకొల్పాలని స్టేట్ కాంగ్రెస్ అభ్యర్థన

సికింద్రాబాద్, డిశెంబర్ 23—
నిజాం నవాబును గద్దెనుంచి దింపాలనికోరుతూ సంస్థాన సోషలిస్టు పార్టీ పండిట్ నెహ్రూకు ఒక మెమోరాండం అందజేస్తుందని తెలుస్తున్నది. ఈ మెమోరాండంలో 40,000 మంది సంస్థాన ప్రజలు సంతకాలు చేశారట.

స్టేట్ కాంగ్రెస్ మెమోరాండం

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం నేటి సాయంకాలం స్వామీ రామానందతీర్థ అధ్యక్షతన సమావేశమై పండిట్ నెహ్రూకు స్టేట్ కాంగ్రెస్ అందజేయనున్న మెమోరాండాన్ని పూర్తిచేసింది.

స్వామీజీ, తక్కిన కాంగ్రెస్ నాయకులు ఇటీవల జిల్లాలలో పర్యటించి సంస్థాన పరిస్థితులను గురించి తెలుసుకున్న విషయాలు, ముఖ్యంగా శాంతి భద్రతల సంస్థాపన విషయంలో వారి అభిప్రాయాలు, శ్రీ జనార్దనరావ్ దేశాయి అధ్యక్షతను నెలకొన్న పోటీ స్టేట్ కాంగ్రెస్‌ఎడల వారికి గలభావాలు ఈ మెమోరాండంలో పొందుపరచబడవి. ఈ మెమోరాండం 24 వ తేదీ మధ్యాహ్నం నెహ్రూకు అందజేయబడుతుంది.

రాజ్యాంగనిర్మాణ సభ నెలకొనేలోపుగా ఏదో ఒక విధమైన తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పాలనడం కూడా మెమోరాండంలో చేర్చిన ప్రధాన విషయం. ఎన్నికలను జరపడానికి పరిశీలించడానికి కూడా తాత్కాలిక ప్రభుత్వం అవసరమని స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు అనుకుంటున్నారు.

నిజాం నవాబు ప్రతీక్ష

ప్రధాని నెహ్రూ ఆగమనానికి నిజాం నవాబు చాలా ఉత్సాహంతో ప్రతీక్షిస్తున్నాడని రాజవంశానికి అతిసన్నిహితుడుగావున్న ఒకరు నాతో అన్నాడు.

పండిట్ నెహ్రూ ఆగమనం బాధితులను సమాధానపరచి అట్లాంటిక్ ప్రణాళికలో సూచించిన చతుర్విధ స్వాతంత్ర్యాలు, జాతి మతవర్గ వివక్షలేకుండా అందరికీ ప్రాథమిక స్వత్వాలు కలిగించగలదని 20 లక్షల సంస్థాన ముస్లిములు ఆశిస్తున్నారని ఒక ప్రముఖ ముస్లిం నాయకుడు నాతో అన్నాడు.

రాజకీయార్థిక, సాంఘిక రంగాలలో మత ప్రసక్తిలేని ప్రజాస్వామ్యాన్ని స్థాపించడానికి మహాప్రయత్నంతో పోరాడుతున్న నెహ్రూ సిద్ధాంతం నూతన హైదరాబాద్‌నిర్మాతలభావాలను, పర్వలను ప్రభావితం చేయగలవని ఆశిస్తున్నానని ఒక జాతీయ ముస్లిం అన్నాడు.

డిశెంబర్ 25 వ తేదీన పండిట్ నెహ్రూ బోలారం రెసిడెన్సీలో, ఏడుగురు ప్రముఖ ముస్లిం నాయకులతో సంభాషిస్తారు.

కొన్ని రాజకీయవర్గాలు పట్టుదలతో కోరుతున్న తాత్కాలిక ప్రభుత్వం ప్రస్తుతం స్థాపించడం తగునా, తగదా అనే ప్రశ్నను దృష్టిలో వుంచుకొని పండిట్ నెహ్రూ సంస్థాన పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తాడని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ వివిధ వర్గాల అభిప్రాయాలను అరమరిక లేకుండా విని, ఢిల్లీకి వెళ్లిన తర్వాత తన సహచరులతో చర్చించి, ప్రస్తుత సంస్థాన పరిస్థితులకు అనుగుణమైన పరిష్కారాన్ని సూచిస్తాడని తెలుస్తున్నది.

హైదరాబాదుకు జనరల్ కరియప్ప ఆగమనం

శ్రీమతి విజయలక్ష్మి పండిట్, శ్రీ వి. పి. మీనన్, లెఫ్టినెంట్ జనరల్ కరియప్పగారలు ప్రత్యేక విమానంలో నెహ్రూతోపాటు ఇక్కడికి రావడంలో ఏదో అంతర్యం వుంటుందని,సంస్థాన రాజకీయాలలో ఏవో మార్పులు కలుగవచ్చునని రాజకీయవర్గాలలో వదంతి.

మేజర్ జనరల్ చౌధురీ ఢిల్లీ సైనిక ప్రధాన కార్యాలయాధ్యక్షుడుగా నియమింపబడుతాడనే వార్త ఇంకా ధ్రువపడలేదు.

పండిట్ నెహ్రూ ప్రసంగాల ప్రసారం

పండిట్ నెహ్రూ దక్షిణదేశ పర్యటన సందర్భంలో హైదరాబాద్, మైసూర్‌లలో జరిపే ప్రసంగాలను, ప్రధాన సంఘటనలను మద్రాసు తిరుచిరాపల్లి, విజయవాడ రేడియోలు ప్రసారం చేస్తవి.

హైదరాబాదులో శ్రీ వి. పి. మీనన్

హైదరాబాద్, డిశెంబర్ 23—
ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్, నేటి సాయంకాలం విమానంలో ఇక్కడికి వచ్చారు. మిలిటరీ గవర్నర్ అంగరక్షకుడు కాప్టెన్ విజయసింగ్ ఆయనకు విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు.

పండిట్ నెహ్రూ ఆగమన సందర్భంలో జరిగే ఏర్పాటలను పరిశీలించడానికి ముందుగా వచ్చానని ఆయన అన్నారు.

నవంబర్ 29 వ తేదీతో సమాప్తమైన యథాతథ ఒడంబడిక పొడిగించారా? అని పత్రికా రచయితలు ప్రశ్నించగా "యథాతథ ఒడంబడిక దేనికోసం?" అని మీనన్ చమత్కరించారు.

"మల్లీ" చిత్రంపై నిషేధం

హైదరాబాద్, డిశెంబర్ 23—
జాగృతి పిక్చర్సువారు తయారుచేసిన మల్లీ అనే చిత్రాన్ని నిజాం ప్రభుత్వం నేడు నిషేధించింది.

అఖిలభారత ఆర్థికమహాసభ

హైదరాబాద్, డిశెంబర్ 23—
అఖిలభారత ఆర్థికమహాసభ 31 వ సమావేశాన్ని మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురీ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాస భవనంలో 26 వ తేదీన ప్రారంభిస్తారు.

అదనంగా బస్సుల ఏర్పాట్లు

సికిందరాబాద్, డిశెంబర్ 23—
భారతప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇక్కడికివచ్చే సందర్భంలో వందలాది ప్రజల ప్రయాణ సౌకర్యార్థనిమిత్తం నిజాం స్టేట్ రైల్వేవారు అదనంగా బస్సు ఏర్పాట్లు జరిపారు.

కార్మికుల సంక్షేమం

ప్రభుత్వం, పరిశ్రమదారులకార్మికుల మధ్య సాన్నిహిత్యం పెంపొందాలని శ్రీ గిరిగారి ఉద్ఘాటన

మద్రాసు, డిశెంబర్ 24—
"కార్మికుల సంక్షేమం" అనే విషయంపై సింహళంలో ఇండియా హైకమీషనర్ శ్రీ వి. వి. గిరిగారు నిన్న ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రంనుంచి ప్రసంగిస్తూ ప్రభుత్వం, పరిశ్రమదారుల, కార్మికుల మధ్య సంబంధబాంధవ్యాలు మరింత సన్నిహితంకావాలని ఉద్ఘాటించారు.

కార్మికుల క్షేమం క్రింది విషయాలపై ఆధారపడి వుంటుంది అన్నారు.

(1) ఉత్తమ లక్ష్యాలుగల ట్రేడ్ యూనియన్ ఉద్యమాలు (2) పరిశ్రమదారుల, కార్మికుల మధ్య సుహృద్భావ సంబంధాలు (3) ఉద్యోగ నిబంధనలు, (4) కనీస వేతనాలు, (5) పని వేళలు, జీతంపై సెలవు మున్నగు విషయాలు నిర్ణయించడానికి తగు శాసనం, (6) కార్మికులకు వసతి సదుపాయాలు, (7) విద్యాబోధనకు అవకాశాలు, (8) సాంఘికంగా భద్రత.

పై విషయాలను ఆధారంగా తీసుకొని న్యాయమైన నిబంధనలు నిర్ణయించడంలో ప్రభుత్వం, పరిశ్రమదారులు కార్మికనాయకులు సమానంగా బాధ్యత వహించవలసి వున్నదని పేర్కొన్నారు.

పరిశ్రమలను జాతీయం చేయుట ప్రసక్తితెచ్చి పెద్ద పరిశ్రమలను ప్రభుత్వం తమ యాజమాన్యం కిందకు తెచ్చుకోవాలని, చిన్న పరిశ్రమలను, మధ్య తరగతి పరిశ్రమలను వ్యక్తుల లేక కంపెనీల యాజమాన్యంకిందనే వుంచవచ్చునని అన్నారు.

కార్మిక ప్రజాకోటి హక్కుల రక్షణకు ప్రతి పరిశ్రమలోను త్రైపాక్షిక విచారణ సంఘాన్ని నెలకొల్పాలని, ప్రజాప్రభుత్వం కనీస ధర్మమని పేర్కొన్నారు

పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి అన్ని ప్రయత్నాలు విఫలమైనప్పుడే కార్మికులు సమ్మెకు పూనుకోవాలని ఇతోధికోత్పత్తి అత్యావశ్యకమైన తరుణంలో సమ్మెలుసాగించడం అత్యంత శోచనీయమని పేర్కొన్నారు.

కామన్వెల్తుతో ఇండియా భావి సంబంధాలు

"న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్" పత్రిక వ్యాఖ్య

జయపూర్ సభ చర్చలపై

లండన్, డిసెంబర్ 23—
"కామన్వెల్తునుండి వైదొలగడానికే ఇండియా నిశ్చయించవచ్చునని బ్రిటన్‌లో అనేకమంది భావిస్తున్నారు. నిజానికి ఈ నిశ్చయం ఇదివరకే జరిగింది గనుక, కామన్వెల్తులో తిరిగి చేరాలంటే కొత్తగా నిర్ణయించుకోవలసి వున్నది." అని న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్ వారపత్రిక కామన్వెల్తు సంబంధాలను గురించి జయపూర్ కాంగ్రెసుసభలో జరిగిన చర్చలను వ్యాఖ్యానిస్తూ ఒక సంపాదకీయం వ్రాసింది.

"అదినిజమే స్వతంత్ర పోవలసివున్నది. కాని బ్రిటన్‌తో సంబంధం పెట్టుకోవడానికి మరోమార్గం వెతకవలసివున్నది" అని చెప్పడంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజావాణికే ప్రతిధ్వనించి వుండవచ్చు. బహుశా ఐర్లెండు అవలంబించిన వైఖరికి, ఇతర డొమినియన్లు, అనుసరిస్తున్న వైఖరికి మధ్యమార్గం ఏదైనా కనుగొనవచ్చును." అనికూడా ఆ పత్రిక వ్రాసింది.

ఫ్రెంచి ఇండియా ప్రజల ఉద్యమానికి తోడ్పాటు

రాష్ట్రపతి పట్టాభి హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—
శ్రీ ఆర్. ఎల్. పురుషోత్తమ రెడ్డియార్ (ఫ్రెంచి ఇండియా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు) జయపూర్ కాంగ్రెస్ మహాసభకు హాజరైన మీదట మరలివెళుతూ ఢిల్లీలో రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని, ఇతర కాంగ్రెస్ నాయకులను కలుసుకుని, ఇటీవల ఫ్రెంచి మునిసిపల్ ఎన్నికల అనంతరం ఫ్రెంచి ఇండియాలోని రాజకీయ పరిస్థితిని గురించి వారికి వివరించారు.

అంతట రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి కూడా ఫ్రెంచి ప్రజల స్వాతంత్ర్యోద్యమం సందర్భంలో యావచ్ఛక్తిని వినియోగించి సహాయపడగలనని వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

మాహేపరిస్థితి ఇంకా చక్కబడలేదు

కాలికట్, డిసెంబర్ 23—
ఇక్కడికి చేరుతున్న వార్తలనుబట్టి మాహే పరిస్థితి ఇంకా చక్కబడలేదని తెలుస్తున్నది. ఫ్రెంచి అధికారులపట్ల వ్యతిరేక భావాలు వున్నందుకు ఒక జడ్జీతో సహా ఆరుగురు ప్రభుత్వోద్యోగులు బర్తరఫ్ చేయబడినారు. మరి ఆరుగురు సస్పెండ్ చేయబడినారు. 15 మంది దూరప్రాంతాలకు బదిలీచేయబడినారు.

మాహేలో ఇదివరకు అరెస్టుచేయబడిన 23 మందిలో అయిదుగురిని జామీనుపై విడుదల చేశారు. పదమంది స్త్రీపురుషులను పోలీసులు ప్రశ్నించినవున్నారు.

బహిరంగసభలమీద, ఊరేగింపులమీద నిషేధం ఇంకా తొలగిపోలేదు.

"గాంధీనగర్" నుంచి ప్రేక్షకుల తిరుగు ప్రయాణం

60 స్పెషల్ రైళ్ల ఏర్పాటు

గాంధీనగర్, డిసెంబర్ 23—
జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో లక్షమంది ప్రేక్షకజనం, ప్రతినిధులు, సమావేశం కాగా కళకళలాడిన "గాంధీనగర్" నేడు నిర్జన ప్రదేశంగా వున్నది.

డిసెంబర్ 19 వ తేదీనుంచి డిసెంబర్ 22 వ తేదీవరకు గాంధీనగర్ నుంచి ప్రేక్షకులను, ప్రతినిధులను వారి స్వస్థలాలకు చేర్చడానికి దాదాపు 60 స్పెషల్ రైళ్లు నడపబడినవి.

సమ్మానసంఘకార్యాలయాలు, నిర్మాణసంఘ కార్యాలయాలు ఇంకా గాంధీనగర్‌లో కొన్ని కొన్ని వ్యవహారాలను చక్కబెట్టడానికి పని చేస్తున్నవి.

బొంబాయిలో 1251 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యుల అరెస్టు

బొంబాయి డిసెంబర్ 23—
బొంబాయిలో శివాజీపార్కులో నిన్న పోలీసులు [illegible] ఆర్. ఎస్. ఎస్. సంఘకు సంబంధించిన కొన్ని కరపత్రాలను, గ్రంథాలను స్వాధీన పరుచుకుని, ఆయనను అరెస్టు చేశారు. బొంబాయిలో ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం సందర్భంలో ఇప్పటికి 1251 మంది అరెస్టు చేయబడినారు.

చెన్నపురిలో 63 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులకు శిక్ష

మద్రాసు, డిసెంబర్ 21—
చెన్నపురిలో 63 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులకు నేడు ఎగ్మూర్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు మూడు నెలలు శిక్ష విధించారు. మరి 4 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులు తాము చేసిన నేరానికి పశ్చాత్తాపపడి, ఇకముందు ఆర్. ఎస్. ఎస్. ఉద్యమంలో పాల్గొనడంలేదని హామీ ఇవ్వగా, వారిని మేజిస్ట్రేటు క్షమించి వదిలివేశారు.

మద్రాసు విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

మద్రాసు డిసెంబర్ 23—
మద్రాసు విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం (సప్లిమెంటల్) ఫిబ్రవరి 17 వ తేదీ సాయంకాలం 4.30 గంటలకు సెనెట్ హౌస్‌లో జరుగుతుంది.

ఆసియాకు కమ్యూనిజం ప్రమాదం

వెంటనే సహాయం చెయ్యవలసినదిగా అమెరికాకు చైనా విజ్ఞాపన

న్యూయార్క్, డిశెంబర్ 23—
మిత్రరాజ్యసమితిలోని చైనీస్ ప్రతినిధి డాక్టర్ టి. ఎఫ్. టిసియాంగ్ నేడు ఇక్కడకు రాగానే చైనాలోని పరిస్థితి ప్రపంచానికంతటికీ విషమస్థితి తెచ్చిపెట్టిందన్నాడు.

డాక్టర్ టిసియాంగ్ ఇంకా ఇలా అన్నాడు:
చైనా కమ్యూనిస్టుల వశమైపోతే, ఆసియాలోని ఏ రాజ్యమూ కమ్యూనిస్టుల ధాటికి నిలబడజాలదు. కొరియా కమ్యూనిస్టుల పాలవుతుంది. ఆ తర్వాత ఇండో-చైనా, బర్మా, ఇండొనీసియా, ఇండియా, సింహళ ద్వీపాలకు వ్యాపిస్తుంది.

యునైటెడ్ స్టేట్స్ చైనాకు తక్షణమే సహాయం చెయ్యడం అవసరమని నేను భావిస్తున్నాను.

షాంగ్‌హై బ్యాంకు వద్ద ఏడుగురి మరణం

బంగారం కొనడంకోసం జరిగిన తొక్కిసలాటలో

షాంగ్‌హై, డిశెంబర్ 23—
షాంగ్‌హైలో బంగారు కడ్డీలను, వెండి డాలర్లను కొనడానికి అనేకమంది ప్రజలు సెంట్రల్ బ్యాంకులో ప్రవేశించబోయిన సందర్భంలో ఏడుగురు గురువారంనాడు మరణించినట్లు షాంగ్‌హై వార్త. పోలీసులు బెయొనెట్లతో బ్యాంకుచుట్టూ నిలబడి జనసమూహాన్ని వెనుకకు నెట్టివేశారు.

ఈ బ్యాంకువారు నేడు 10,000 ఫారములను సరఫరా చేశారు. వీటిలో ఒక ఫారమును సంపాదించిన ప్రతివ్యక్తికి 2,000 బంగారు యువాన్స్ ఖరీదుకు ఒక తులం బంగారం ఇవ్వబడుతుందట. బ్లాక్‌మార్కెట్‌లో తులం బంగారం ఖరీదు 37,000 యువాన్స్. ఈ ఫారంకోసం ప్రజలు ఒక రాత్రి అంతా బ్యాంకు ఎదుట "క్యూ"లో నిలబడి చలకు బ్యాంకు మీద విరుచుకుపడ్డారట. అప్పుడు ఆ గత్తరలో ఒక స్త్రీతోసహా ఏడుగురు ఊపిరి సలపక మరణించారు.

టోజో ప్రభృతుల అంత్యక్రియలు

టోక్యో, డిశెంబర్ 23—
యుద్ధనేరాలకుగాను నిన్న అర్ధరాత్రి ఉరితియ్యబడ్డ జనరల్ హిడెకితోజో, మరి ఆరుగురు యుద్ధనాయకుల శవాలను అమెరికా సైన్యాధికారులు అటూ ఇటూ వెదజల్లివేశారు, వాటిని [illegible] సందర్శకులు ఆ ప్రదేశాన్ని అతిరహస్యంగా వుంచారు. అయినా యోకహామా వ్మశాన వాటికనుంచి, ఈ ఏడుగురి చితాభస్మ పేటికలను తీసుకువెడుతున్న లారీ అమెరికన్లను సమాధి ప్రాంతాలకు వెళ్లిందని జపాన్ పరిశీలకులు [illegible]

[illegible]లో జనరల్ టోజో కుటుంబంవారు, [illegible] చెక్క శవపేటికలో టోజో గోళ్లు, ఆయన జుట్టుతో కొంతభాగంవుంచి అంత్యక్రియలు జరిపారు.

ఉరికంబం ఎక్కబోయేముందు జనరల్ టోజో ఒక గీతాన్ని రచించాడని తెలుస్తున్నది. ఆ గీతం భావంఇది:" బుద్ధభగవానుడు నివసిస్తున్న దివ్యదేశానికి దారితీసే అదృశ్యపర్వతాలను అధిరోహించబోతున్న సమయంలో మీ కందరికీ నా వీడ్కోలు. బుద్ధభగవానుడు నన్ను రక్షిస్తూ వుండగా ఆయన ఒడిలో విద్రించే నన్నుగురించి రేపటినుంచి ఎవ్వరూ చింతపడనక్కరలేదు"

జనరల్ టోజో బౌద్ధమత గురువు నోబూ కట్సూ హనయామా ఈ సంగతి నేడు ప్రకటించాడు.

జనరల్ టోజో ప్రభృతుల ఉరిశిక్షలు అమలు జరిగినవన్న వార్త టోక్యోలోని జపాన్ ప్రజలందరూ తమకేమీ సంబంధించింది కాదన్నట్టుగా కనపడ్డారు. ఉదయంపూట పనికి వెళ్లుతున్న ప్రజలల్లో కొంతమంది, రైలుస్టేషన్లలో పెద్ద అక్షరాలతో అంటించిన పోస్టర్లను చదవడంకోసం కొంచెంసేపు ఆగారు. కాని మధ్యాహ్నం, టోజో ప్రభృతుల ఆత్మశాంతికి ప్రార్థనలు జరపాలని జనరల్ మెకార్థర్ జారీచేసిన ఉత్తరువులను అనుసరించి క్రైస్తవ చర్చీలో, బౌద్ధదేవాలయాలు ప్రజలతో నిండిపోయినవి

జపాన్ చక్రవర్తి హిరోహిటో, అకిహిటో యువరాజు 15 వ జన్మదినోత్సవం సందర్భంలో రాజప్రాసాదంలో నేడు ఒక విందుచేస్తున్నాడు

"రాజీకోసం మనం యుద్ధం సాగించాలి": తన కొత్త మంత్రివర్గానికి ప్రధాని సన్‌ఫో హెచ్చరిక

యుద్ధం చెయ్యగలిగిన పరిస్థితిలో గాని, కమ్యూనిస్టులతో ఒడంబడిక సాధ్యపడబోదని సూచన

నాన్‌కింగ్, డిశెంబర్ 24—
చైనాలో శాంతి సంస్థాపనకు గల అవకాశాలను చిత్తశుద్ధిపూర్వకంగా పరిశీలిస్తూ, ఇంకా యుద్ధం కొనసాగించడానికే తాను నిర్ణయించానని కొత్త చైనీస్ ప్రధాని డాక్టర్ సన్‌ఫో నిన్నరాత్రి తను మంత్రివర్గంతో జరిపిన తొలి సమావేశంలో ప్రకటించాడు.

మనం అవసరమైతే ఎంతకాలమైనా యుద్ధం కొనసాగించగల పరిస్థితిలోనే రాజీకి సిద్ధపడగలమని ఆయన తన మంత్రులను హెచ్చరించాడు.

ఈ సమయంలోనే ప్రభుత్వ, కమ్యూనిస్టుపక్షాల మధ్య రాజీకి ఏ విదేశమైనా యత్నించవచ్చునని చైనీస్ అనధికారవర్గాలవారు ప్రతిపాదనలు చేశారు.

విదేశాలు మధ్యవర్తిత్వం నెరపవచ్చునని చైనీస్ అనధికారవర్గాలు చేసిన సూచన బ్రిటన్, అమెరికా, రష్యాలలో ఉత్సాహాన్ని రేపకపోవచ్చునని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అన్నారు.

చైనా రాజధానీ నగరం నాన్‌కింగ్‌పై అంతిమ ముట్టడికి కమ్యూనిస్టుసేనలు సన్నద్ధమౌతున్నట్లు నిన్నరాత్రి వార్తలు వచ్చిన సందర్భంలో "గౌరవప్రదమైన రాజీ ఒడంబడిక" చేసుకొనడంపట్ల డాక్టర్ సన్‌ఫో సుముఖత్వాన్ని వెలిబుచ్చాడు.

కమ్యూనిస్టులతో రాజీపడడానికి ముందు సైనిక పరిస్థితిని తాము బలపరుచుకోవడం అత్యవసరమని కూడా డాక్టర్ సన్‌ఫో మంత్రివర్గ సమావేశంలో అన్నాడు.

మూడవపక్ష మేదైనా తాపూనుకొని మధ్యవర్తిత్వం నెరపాలని సన్‌ఫో మంత్రివర్గంలోని కొందరు సభ్యులు సూచించడాన్నిబట్టి కొత్త ప్రభుత్వం కమ్యూనిస్టులకు అతిముఖ్యమైన సౌకర్యాలు ఈయడానికి ఇష్టపడనట్లు సూచన అవుతున్నదని కూడా రాజకీయ పరిశీలకులు అన్నారు.

రాయబారాలకు చాంగ్‌కై-షేక్ ప్రతినిధులుగా సన్‌ఫో మంత్రులను కమ్యూనిస్టులు గుర్తించక పోవచ్చునని, ప్రెసిడెంట్ చాంగ్‌కై-షేక్‌ను అధికారం నుంచి తప్పుకొనవలసినదిగా ఒత్తిడి పెట్టడానికి సన్‌ఫో మంత్రులకు ఇష్టంలేదని, ఇష్టం వున్నా ఆ మేరకు సమర్థతవున్నట్లు కనిపించడం లేదనికూడా వీరు అన్నారు.

కొత్త మంత్రులు

నిన్నరాత్రి అధికారం స్వీకరించిన డాక్టర్ సన్‌ఫో మంత్రివర్గం సభ్యుల వివరాలు నేడు తెలియవచ్చినవి.

కొత్త ప్రభుత్వంలో ఉపప్రధాని, విదేశాంగమంత్రి జనరల్ వుటెచెన్. ఈయన శెటిస్లేట్ యువాన్‌కు ఉపాధ్యక్షుడు కోమింగ్‌టాంగ్‌పార్టీ సెక్రటరీ జనరలును.

రక్షణశాఖ: జనరల్ యుటాపీ (పూర్వపు ప్రభుత్వంలో రవాణాశాఖ మంత్రి.)

అర్థికశాఖ: హూను కాన్ (పాత ప్రభుత్వంలో కూడా అర్థిక మంత్రే)

దేశీయశాఖ: హంగ్‌లామ్యూ, న్యాయశాఖ: మీ-జారో. ఆహారశాఖ: క్వాన్ చి-యూ.

ఆరోగ్యశాఖ: డాక్టర్ రాబర్‌లిమ్, పరిశ్రమలు, వాణిజ్యశాఖ: కువాంగ్ హిషోయ్ హూసుంగ్.

పోర్‌ఫోలియో లేనిమంత్రి: చాంగ్ లీ-షెంగ్ (పాత ప్రభుత్వం ఉపప్రధాని) చు హియా హూవా.

జపాన్ పార్లమెంటు రద్దు

వచ్చే ఏడాది కొత్త ఎన్నికలు

టోక్యో, డిసెంబర్ 23—
జపాన్ ప్రధాని మిస్టర్ షిగెరూ యోషిదా నేడు జపాన్ పార్లమెంటును రద్దుచేసి కొత్త ఎన్నికలు జరుగగలవని ప్రకటించాడు. వచ్చే ఏడాదిలో కొత్త ఎన్నికలు జరగడానికి వీలుగా ప్రభుత్వము, ప్రతిపక్ష సభ్యులూ కలిసి ఒక విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఆమోదించిన వెంటనే ఈ చర్య తీసుకొనబడింది

లంచం పుచ్చుకున్నారనే ఆరోపణలవల్ల ఆషీదా మంత్రివర్గం రాజీనామా ఇచ్చిన తరువాత గత అక్టోబరులో స్వల్పమెజారిటీతో ఎన్నుకోబడినప్పటినుంచి ఈ పార్లమెంటును రద్దు చేయవలసి వున్నదని మిస్టర్ యోషిదా వాదిస్తూనే వున్నాడు

క్రొత్త ఎన్నికలలో ప్రస్తుతం ప్రతిపక్షపక్ష్యులుగావున్న డెమాక్రటిక్ లిబరల్స్‌కు ఎక్కువ మెజారిటీ వచ్చునని, అందువల్ల యుద్ధం ముగిసిన తరువాత జపాన్‌లో ఏర్పడిన ప్రభుత్వాలలో కల్లా ఈ డెమాక్రటిక్ లిబరల్స్ ఏర్పరచే ప్రభుత్వమే సుస్థిరమైనదిగా వుండగలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

పాకిస్తాన్ గుండెదడ

లండన్, డిశెంబర్ 23—
ఒక వేళ ఇండియాతో యుద్ధం సంభవించే పక్షంలో బ్రిటిష్ వైమానికులు, టెక్నీషియన్లు ఉపసంహరించబడగలరనే బెదురుతో పాకిస్తాన్ తన విమానదళానికి పోలిష్, చెక్ వైమానికులనే ఇక్కడ సేకరించగలదని ఇక్కడ నేడు వ్యాపించిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ చర్యకు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ఏమంటుందో తెలుసుకొనడానికి పాకిస్తాన్ ప్రభుత్వానికి చెందిన ఒక ఉన్నతోద్యోగి లండన్‌లో వున్నాడట.

14 గురు గ్రీక్ కమ్యూనిస్టులకు ఉరిశిక్ష

ఏథెన్స్, డిశెంబర్ 23—
గెరిల్లాలతో సహకరించిన నేరానికి మరణదండన విధించబడిన 14 గురు గ్రీక్ కమ్యూనిస్టులు నేడు ట్రిపోలిస్‌లో ఉరితీయబడినారు.

చైనా: నాన్‌కింగ్ నగరంపై ముట్టడికి కమ్యూనిస్ట్ సైనికదళాల సర్వసన్నద్ధత

హువైనది దగ్గర ప్రభుత్వ సేనల ద్వితీయ రక్షణశ్రేణి విచ్ఛేదనతో ముట్టడి ప్రారంభం కాగలదట

టిన్‌సిన్‌వద్ద మార్షల్ చాంగ్‌దళాల తిరోగమనం

నాన్‌కింగ్, డిశెంబర్ 24—
నాన్‌కింగ్ నగరంపై ముట్టడికి చైనీస్ కమ్యూనిస్టు బలాలు, నగర రక్షణకు ప్రభుత్వ సైన్యాలు కూడా సిద్ధపడుతున్నవని నేడు తెలుస్తున్నది. నాన్‌కింగ్ పతనం తథ్యమని అప్పుడే అనేకులు సూచిస్తున్నారు.

యాంగ్సీ నదికి ఎగువను హువైనదీ తీరంలోని ప్రభుత్వ సేనల ద్వితీయ రక్షణశ్రేణుల విచ్ఛేదనతోనే, చైనా రాజధానిపై కమ్యూనిస్టుల తుది విజృంభణ ప్రారంభం కాగలదనుకొంటున్నారు.

అసమర్థులైన సేనానుల చేతిలో మధ్యచైనా యుద్ధరంగాన దెబ్బతినగా మిగిలిన పదిదినిలక్ష సైనికులు కమ్యూనిస్టు సేనల ముట్టడిని ప్రతిఘటించడానికివి యుక్తులుకాగలరని ఇక్కడి సైనిక పరిశీలకులు సూచిస్తున్నారు.

ఉత్తర చైనాలోని ప్రధాన పారిశ్రామిక కేంద్రం టిన్‌సిన్‌పై కమ్యూనిస్టు ముట్టడుల తీవ్రత హెచ్చడంతో ప్రభుత్వ సైనికులు కొత్తరక్షణ స్థానాలకు ఉపసంహరించబడ్డారు.

పీపింగ్ పశ్చిమ శివార్ల లోని సేనవి భవనం దగ్గర ప్రభుత్వ సైనికులు ఎదురుముట్టడి జరిపి, 5,000 మంది కమ్యూనిస్టులను నష్టపరిచినట్లు ప్రభుత్వ వర్గాలవారు తెలుపుతున్నారు.

పీపింగ్ దక్షిణశివార్లలోకూడా ప్రభుత్వ సైనికులు ఎదురుముట్టడులు జరుపుతున్నారు.

పీపింగ్ హాంకో రైలు మార్గానికి పశ్చిమంగా చర్యలు జరుపుతున్న కమ్యూనిస్టు సైనిక దళాలు దక్షిణ దిశగా పురోగమించి హోనాన్, హూపే సరిహద్దు దాటారవీ, నాన్‌కింగ్‌కు వాయవ్యంగా వున్న బంగ్‌పూరంగానికి అదనపు ప్రభుత్వ సైనికదళాలు ఏమి చేరకుండా వాదించడానికే ఈ చర్య జరిపారని తెలియవస్తున్నది.

పాలస్తీనా: నెగెవ్ రంగంలో తిరిగి భీషణ సమర ప్రజ్వలన

భద్రతాసంఘం ఉత్తరువును తాము పాటించబోమని ఈజిప్షియనులు చేసిన ప్రకటన ఫలితం

టెల్‌అవీవ్, డిశెంబర్ 24—
దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్ ఎడారిరంగంలో నిన్నరాత్రి నుంచి ఇజ్రాయల్, ఈజిప్షియన్ బలాలమధ్య యుద్ధం పునః ప్రజ్వలించిందని తెలుస్తున్నది. ఇజ్రాయల్ కాల్బల, నౌకా, వైమానికదళాలు ఈజిప్షియనుల కీలకస్థానాలపై మహోద్ధతితో ముట్టడులు ప్రారంభించి, నేడు కూడా కొనసాగిస్తున్నవని హైఫాలోని మిత్రరాజ్యసమితి యుద్ధవిరమణ సాధకసంఘ కార్యాలయం ప్రకటించింది.

శాంతి ఒడంబడికకు రాయబారాలు జరపవలసినదిగా ఆదేశిస్తూ భద్రతాసంఘం నవంబర్ 16 వ తేదీని ఆమోదించిన నిర్ణయానికి తాము బద్ధులము కామని ఈజిప్టు మిత్రరాజ్యసమితికి నిన్న నోటీస్ ఇచ్చినందున, తాము కూడా ఆ దేనిధంగా నాటి తీర్మానానికి బద్ధులము కాజాలమని ఇజ్రాయల్ ప్రభుత్వం నోటీసిచ్చింది.

ఈజిప్టు చర్య మూలంగా దక్షిణ పాలస్తీనాలో తిరిగి మహోపద్రవకర పరిస్థితి ఏర్పడిందని దక్షిణ పాలస్తీనాలోని మిత్రరాజ్యసమితి పరిశీలకులు అన్నారు.

నెగెవ్ రంగంలో తిరిగి యుద్ధం ప్రారంభమైనట్లు అరబ్ రేడియో కేంద్రాలు బ్రాడ్‌కాస్ట్‌చేసిన వార్తలను ఇజ్రాయల్ సైనిక ప్రతినిధి నేడు ధ్రువపరిచాడు.

నెగెవ్ రంగంలో ఈజిప్షియన్, ఇజ్రాయల్ ప్రతినిధులు చేసుకొన్న యుద్ధవిరమణ ఒడంబడిక రద్దుకావడంతో అక్కడ క్షణక్షణానికి పరిస్థితి విషమిస్తున్నది

ఇజ్రాయల్ రాజ్యమంతట యుద్ధకాలపు వాతావరణం క్రమ్ముకొన్నది. యూదు ప్రాంతాలన్నిటిలోను నేటిరాత్రినుంచి బ్లాకౌట్ అమలు జరగగలదనుకొంటున్నారు.

ఇజ్రాయల్ నౌకలు నిన్నరాత్రి ప్రొద్దుపోయిన తర్వాత గాజా ప్రాంతంలో ప్రత్యక్షమై, కోస్తా ప్రాంతంపై ఫిరంగులు ప్రేల్చినవని. కొన్ని నౌకలు ఇతర స్థానాలపై కాల్పులు జరిపినవని ఆ ప్రాంతంలోని మిత్రరాజ్య సమితి పరిశీలకులు అన్నారు.

యూదువిమానాలు పాలస్తీనా సరిహద్దుకు దగ్గరనున్న సైనై ద్వీపకల్పంలో ఎల్‌ఆరిష్ విమానాశ్రయంపై దాడి జరిపినవని ఈజిప్షియనులు మిత్రరాజ్యసమితి పరిశీలకుల ప్రధానకార్యాలయానికి తెలియజేశారు.

ఎల్‌ఆరిష్ విమానాశ్రయం ఈజిప్షియన్ బలాల ఆధీనంలో వుంది.

శాంతి ఒడంబడిక విషయమై సంప్రతింపులు జరగడానికి ముందు అన్ని సైన్యాలు నెగెవ్ రంగంనుంచి ఉపసంహరించబడాలని ఈజిప్షియనులు ప్రతిపాదిస్తున్నారని పాలస్తీనాలోని మిత్రరాజ్యసమితి ప్రధాన సైనికోద్యోగి జనరల్ రైలీ ఇజ్రాయల్ ప్రభుత్వానికి తెలియజేశాడు.

శాంతి ఒడంబడికకు ఎట్టి యత్నం చెయ్యక ఈజిప్టు తన వైఖరిని మార్చుకొన్నందున తమ భూభాగాన్ని కాపాడుకొనదగు చర్యలను తీసుకోగలమని యూదు ప్రభుత్వంకూడా జనరల్ రైలీకి తెలిపింది

నెగెవ్‌రంగంలో నిరిమ్‌దగ్గర యూదు కాల్బల వైమానికదళాలు ఈజిప్షియన్ సైనికులతో సంఘర్షణలకు తలపడినవనీ. యూదీయుల నీటి సౌకర్యాలను ఛేదించకుండా ఈజిప్షియనులను వారించడంకోసమే యూదు సైనికులు పోరాడినారని ఒక ఇజ్రాయల్ సైనికప్రతినిధి అన్నాడు.

దక్షిణపాలస్తీనాలోని ఒక యూదు గ్రామంపై శత్రు విమానాలు బాంబులు వేసినవనికూడా ఇతడు అన్నాడు.

క్రిస్మస్ పండుగ రోజులలో అరబ్‌ల ఆధీనంలో బెథల్‌హెంకు క్రైస్తవులు యాత్ర వెళ్ళడం విషయంలో తుద ఏర్పాటులపై సంభాషణలు జెరూసలెంలోని టెలిఫోన్ తీగలు సరిగా పనిచెయ్యకపోవడంవల్ల తాత్కాలికంగా నిలిచిపోయినవట.

మిత్రరాజ్యసమితి ఇజ్రాయల్‌ను పూర్తిగా వంచించింది

ఇర్గున్ నాయకుని ఆరోపణ

పారిస్, డిసెంబర్ 23—
యూదు దౌర్జన్యోద్యమం ఇర్గున్ జ్వైల్యూమీకి ఇదివరలో నాయకుడుగావున్న మెనాచెమ్ బిగిన్ నేడు ఇక్కడిఒక హోటల్‌లో ఒక పత్రికాప్రతినిధుల సమావేశం జరుపుతూ మిత్రరాజ్యసమితి ప్రపంచ రాజ్యాలన్నిటినీ ముఖ్యంగా ఇజ్రాయల్‌ను వంచించిందని అన్నాడు.

ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లాకు మద్దతు నీయడం ద్వారా పాలస్తీనాలో శాంతిస్థాపనావకాశాలను భంగపుచ్చుతున్నది బ్రిటనే అనికూడా అతడు అన్నాడు.

ఫ్రాంక్‌ఫర్ట్, డిశెంబర్ 21—
బుచెన్‌వాల్డ్ నిర్బంధ శిబిరంలో వున్న ఇద్దరు ఖైదీలకు విధించబడిన మరణశిక్షను అమెరికా సైనిక ప్రధానాధికారులు నేడు యావజ్జీవిత కారాగారవాసశిక్షగా మార్చారని ప్రకటించబడింది.

కరెన్ విప్లవానికి మహాలపురుషులు

లండన్, డిశెంబర్ 23—
రంగూన్‌లోని ఇండియా మేయరు మిస్టర్ అలెగ్జాండర్ కాంప్‌బెల్ కర్నల్ టులాచ్, ఇటీవల కరెన్ విప్లవంలో ఎలాంటి విధ్వంసకర ప్రయత్నాలకు పూనుకొన్నారో వివరిస్తూ, లండన్‌లోని బర్మారాయబారికార్యాలయం వారు అధికారరీత్యా నేడు ఒక ప్రకటన చేశారు.

మిస్టర్ కాంప్‌బెల్ కర్నల్ టులాచ్‌కి వ్రాసిన లేఖలన్నీ ఈ ప్రకటనలో పొందుపరచబడి వున్నవి. ఈ లేఖలనుబట్టిచూస్తే, ప్రస్తుతం బర్మాను పరిపాలిస్తున్న థాకిన్ నూ ప్రభుత్వాన్ని కూలద్రోసి, దానిస్థానే బ్రిటిష్‌వారికి అనుకూలంగా వుండే కరెన్‌ల నాయకత్వాన కొత్త ప్రభుత్వాన్ని స్థాపించాలనే ఉద్దేశ్యంతో కరెన్ విప్లవకారులకు ఆయుధాలను, డబ్బును సరఫరా చెయ్యాలని వీరుభయులు నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో కరెన్ విప్లవకారులను బ్రిటిష్ వర్తక ప్రముఖులందరూ బలపరచగలరని కర్నల్ టులాచ్ వాగ్దానం చేసినట్లు తెలుసున్నది

అప్పుడు కలకత్తాలోవున్న కర్నల్ టులాచ్‌కి అందచేయ లసిందని బ్రిటిష్ షైట్ స్టీవర్ట్ మిస్టర్ సైమన్స్‌కు మిస్టర్ కాంప్‌బెల్ వ్రాసి ఇచ్చిన లేఖను మిసర్ సైమన్స్ బర్మా ప్రభుత్వానికి అందజేశాడు. మిగతా కొన్ని ఉత్తరాలను ముఖ్యమైన పత్రాలను బర్మా ప్రభుత్వం కాంప్‌బెల్‌ను అరెస్టుచేసినప్పుడు, అతనిదగ్గరే స్వాధీనం చేసుకొన్నదని వివరించబడింది.

బర్మా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవం జరుపవలసిందని కర్నల్ టులాచ్ కరెన్‌లను ప్రోత్సహిస్తున్నాడని బర్మా ప్రభుత్వానికి ఇదివరకే సమాచారంచేరినా, బర్మాలోని బ్రిటిష్ రాయబారి సైతం బర్మా ప్రభుత్వాన్ని హెచ్చరించినట్టుకూడా ప్రకటించబడింది.

బర్మాప్రభుత్వం తనకు వ్యతిరేకంగా బ్రిటిష్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినందున గత సెప్టెంబర్‌లో మిస్టర్ కాంప్‌బెల్‌ను రంగూన్‌లో అరెస్టుచేసి నవంబరులో ఇతరదేశాలకు పంపివేసినందున, కర్నల్ టులాక్ కలకత్తానుంచి లండన్‌కు తిరిగి వెళ్లిపోవలసి వచ్చిందన్న సంగతి పాఠకులకు విదితమే.

రంగూన్ బిషప్ ఖండన

రంగూన్, డిశెంబర్ 21—
రంగూన్ ఆంగ్లికన్ బిషప్ రైట్ రివరెండ్ జార్జి వెస్ట్ నేడు ప్రకటనచేస్తూ, బర్మా సమైక్యతను భగ్నం చెయ్యడానికి విదేశాలనుంచి వచ్చిన మిషనరీలు ప్రయత్నిస్తున్నారని బర్మా-పత్రికా రచయిత సంఘాధ్యక్షుడు ఉ. థీన్‌మాంగ్ చేసిన ప్రకటనను నిరసించాడు.

బర్మా ఆంతరంగిక వ్యవహారాలలో ఇంగ్లీషు మిషనరీలు జోక్యం కలిగించుకుంటున్నారన్న ఆరోపణను ఖండిస్తూ తాము రాజకీయాలలో జోక్యం కలిగించుకోవడంలేదని ఈయన పత్రికా విలేఖరుల సమావేశంలో వివరించాడు.

మాజీ జర్మన్ ఉద్యోగులు నలుగురికి ఉరిశిక్ష

బెర్లిన్, డిశెంబర్ 23—
జర్మనీలో "హసాగ్" ఆర్మమెంట్స్‌వర్క్స్‌కు చెందినసలుగురుప్రముఖఉద్యోగులు అమానుషంగా ప్రవర్తించిన నేరానికి. వారికి లిప్‌జిగ్‌లోని జర్మన్ క్రిమినల్ కోర్టువారు ఉరిశిక్ష విధించారు.

మిత్రరాజ్యసమితి ఒక పెద్ద తమాషా

సింహళ ప్రతినిధి విమర్శ

లండన్, డిశెంబర్ 23—
మిత్రరాజ్యసమితి వ్యవహారమంతా ఒక తమాషాగా పరిణమిస్తున్నదని లండన్‌లోని లంక హైకమీషనర్ సర్ అలివర్ గూనేతిలకే అన్నాడు.

అన్ని ముఖ్యవిషయాలను గురించి అగ్రరాజ్య పంచకం ఏకీభవించాలనే అంశం ప్రాతిపదికగా ఈ సంస్థ ఏర్పరచబడింది కాని, ఈ అయిదు అగ్రరాజ్యాలు ఏకీభవించగల అంశం ఒక్కటీ కనపడడం లేదని కూడా ఆయన పత్రికావిలేఖరుల సమావేశంలో వివరించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు: "మిత్రరాజ్య సమితి సమావేశం పట్టికాలహరణంతప్ప మరేమీ కాదు అగ్రరాజ్యాలు అయిదింటిలోను ఒక్కటి అయినా తన వీటో అధికారాన్ని వదలుకోవడానికి ఇష్టపడడంలేదు ప్రతీదేశమూ తన ఒక్కఓటుతో యావత్తు ప్రపంచాన్ని అదుపు చెయ్యాలని ప్రయత్నిస్తున్నది ఇంతచేసిన తరువాతకూడా, వీరిలో వారు, ఒక్క ముఖ్యవిషయాన్ని గురించి అయినా ఏకీభవించజాలని పరిస్థితి ఏర్పడింది ఇలాంటి పరిస్థితి ఏర్పడడం ఎంతో శోచనీయం. మొత్తం ప్రదర్శనం అంతని వారు ఇంచుమించుగా పాడుచేశారు. ఇప్పుడు వీరందరూ ఏకమై ఏదో ఒక దారి ఆలోచించేవరకు పరిస్థితి ఇలాగే వుంటుంది."

పారిస్‌లో జరిగిన మిత్రరాజ్యసమితి అసెంబ్లీ సమావేశం నుంచి తిరిగివచ్చినప్పటి నుంచి సింహళదేశం సభ్యత్వాన్ని గురించి అయిదు రాజ్యాల ప్రతినిధులతో సంప్రతించడానికి ప్రయత్నిస్తున్నాను

ఇంకా మిగిలివున్న మిగతా అన్ని దరఖాస్తులను గురించి ఏదో ఒక నిర్ణయం జరిగేవరకు, సింహళదేశాన్ని గురించి, తమ వీటోను ఉపసంహరించుకొబోమని ఈ మిత్రరాజ్యసమితిలో రష్యన్ ప్రతినిధివర్గ నాయకుడు ముష్యార్ విషిన్‌స్కీ స్పష్టంగా చెప్పాడు."

"మిత్రరాజ్యసమితి ప్రణాళికను తాము ఎల్లప్పుడూ బలపరుస్తూవుండగలమని బ్రిటిష్ ప్రభుత్వం అనేకసార్లు ప్రకటించింది. మంచిదే. అయితే ఈ సంస్థ పునాదులే మొదలంట కూలిపోతూంటే చూస్తూవూరుకోకూడదు. ప్రస్తుతంలో మిత్రరాజ్య సమితి పునాదులన్నీ క్రమంగా బీటలు వారుతున్నవి"

"చిన్న రాజ్యాలు ఏదో ఒక ప్రక్క చేరవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఇలాంటి పరిస్థితి ఏర్పడడం చిన్నరాజ్యాలకు మంచిదికాదు. ప్రపంచానికి మంచిదికాదు."

మిత్రరాజ్యసమితి ఒక సంత బజారు

అది ప్రపంచ శాంతి చేకూర్చజాలదని మిస్టర్ లో విమర్శ

కేప్‌టవున్, డిశెంబర్ 23—
పారిస్‌లో జరిగిన మిత్రరాజ్యసమితి సమావేశం పట్టి సంతబజారువలె పరిణమించిందని, దక్షిణాఫ్రికా ప్రతినిధి మిస్టర్ ఎరిక్‌లో పారిస్ నుంచి తిరిగివచ్చినవెంటనే రాయిటర్ విలేఖరితో సంభాషిస్తూ అన్నాడు.

మిత్రరాజ్యసమితి వాస్తవ పరిస్థితులను గుర్తించి సత్యాన్నిగుర్తించడానికి నిరాకరిస్తున్నట్లు తాను భావిస్తున్నట్టుగా మిస్టర్ లో వివరించాడు.

అంతర్జాతీయ శాంతికి సంబంధించినంతవరకు మిత్రరాజ్యసమితివల్ల ఎట్టి ప్రయోజనమూ [illegible] కూరబోదని తాను భావిస్తున్నట్టుగా [illegible] వివరించాడు.

నిజానికి పెద్దపెద్ద సమస్యలను పరిష్కరించవలసివచ్చిన ప్పుడు చిన్న రాజ్యాలన్నీ [illegible] రాజ్యాలకు వ్యతిరేకంగా వున్నారు. ఇక ఈ [illegible] రాజ్యాలవారు వీటోకు సంబంధించినంతవరకు పరస్పరం వ్యతిరేకంగా వున్నారు."

ఆసియా రాజ్యాల సమావేశం

ఇండొనీసియా సమస్యపై బహుశా జరగదు

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిశెంబర్ 23—
ఇండొనీసియాలో డచ్ సైన్యాలు దురాక్రమణ జరిపిన సందర్భంగా తమ కర్తవ్యాన్ని యోచించే నిమిత్తం ఆసియారాజ్యాల సమావేశాన్ని జరిపించాలంటూ బర్మీస్‌ప్రధాని థాకిన్‌నూ చేసిన సూచనను ఇండియా ప్రభుత్వం ఆమోదించదని అధికార వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

డచ్ దురాక్రమణ సమస్యపై భద్రతా సంఘం ఆసియా రాజ్యాలకంటె తీవ్రంగా చర్చతీసుకోగల్గదని భావించబడుతున్నదన్నమాట.

అంతేకాకుండా, భద్రతాసంఘంవారు ఈ సమస్యనుగురించి విచారణ జరుపుతూవుండగా మిత్రరాజ్యాలలో ఏవొకటిగూడా సొంతంగాచర్యతీసుకోజాలదు

"ఆసియాలోని ప్రతి దేశం అంతరంగికంగా ఏదో వొక చిక్కులో వున్నందున ఇవి ఢచ్‌వారిని ఏమి చెయ్యగలవు?" అనికూడా బహుశా వీరు తలపోస్తున్నారు.

బర్మీస్ ప్రధాని ఈ సూచన చెయ్యడంలో కొంతవరకు తొందరపడ్డాడనికూడా కొందరు ఢిల్లీవర్గాలవారంటున్నారు.

ఏమైనా, ఇట్టి సమావేశం జరపడానికి ఆసియాలోని అన్నిరాజ్యాలు అంగీకరించి, ఏవిధంగా దానిని జరపడమో నిర్ణయమైన పిమ్మటనే జరిగితే జరగవచ్చు.

ప్రస్తుతంలో ఇటువంటి ఏర్పాట్లకు [illegible] తీయసంస్థ ఏదీలేదు. పైగా, ఇండియా [illegible] తయారు చేసుకొనడంలో నిమగ్నమైయున్న [illegible] సెక్రటేరియట్‌కు తీరికలేదు.

ఈ కారణాలచేత బర్మా సూచనను ఇండియా సమ్మతించదు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ

న్యూయార్క్, డిశెంబర్
అమెరికాలో ఇండియా రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ స్టాక్‌హోమ్‌లోతన కొత్త ఉద్యోగాన్ని స్వీకరించడంకోసం వాషింగ్‌టన్‌నుంచి [illegible] ఇక్కడకు వచ్చాడు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ సతీసుత సమేతంగా రేపు "క్వీన్ ఎలిజబెత్" ఓడలో [illegible] తున్నాడు. జనవరి ఒకటవ తేదీని స్టాక్‌హోమ్‌లో తన పదవిని స్వీకరించడానికి ముందుగా, ఒకటి రెండు రోజులు లండన్‌లో గడపగలడని తెలుస్తున్నది.



గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్సు లైబ్రరీ మదరాసు

(ప్రభుత్వమువారి ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము మదరాసు)

...వర్సిటీ ఆఫీసు, మదరాసు 5 లో నుండే గవర్న్మెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్సు లైబ్రరీ ... క్యూరేటరు తాము గ్రంథము లను కాగితములమీదను, ఇతరవిధమైన ఇతర వాటిమీదను వ్రాయబడిన గ్రంథములను సదరు గ్రంథాలయము నిమిత్తము సేకరించి, వాటిని జాగ్రత్తగా నుంచుటకును ఏర్పాటును చేయును. పైన చెప్పిన గ్రంథములను కలిగియున్నవారు, గ్రంథాలయమునకు వాటిని బహుమానముగా ఇచ్చెదరా, లేక వాటి నకలును తీసికొనుటకు వాటిని చేబదులుగా ఇచ్చెదరా, లేక వాటిని విక్రయించుటకు ఇష్టపడుదురా యను విషయమును క్యూరేటరుగారికి తెలుపవలసినదిగా కోరబడు చున్నారు. అపూర్వమైనట్టియు, అమూల్యమైనట్టియు వ్రాత గ్రంథములను కలిగినవారిని గురించి, ప్రజలు క్యూరేటరుగారికి తెలుపవలసినదిగా కోరబడుచున్నారు. అట్లు తెలిసిన గ్రంథాలయమునకు ఆ గ్రంథములను సంపాదించుటకు ఆయన వారితో ఏర్పాటు చేయును. వ్రాత గ్రంథములను సంపాదించుటలో తోడ్పడినవారికి కొద్ది కమిషన్ కూడ ఇయ్యబడును.

1 వ పేజీ తరువాయి

"డచ్‌వారి చర్య ప్రపంచ భద్రతాసంఘం అధికార, ప్రతిష్ఠలకే సవాల్" — ఆస్ట్రేలియా హెచ్చరిక

(2) రిపబ్లికన్‌లపై డచ్‌వారు ఏవిధమైన ప్రతీకారచర్య తీసుకోకూడదు.

(3) మిత్రరాజ్యసమితి నియమించిన త్రిరాజ్య సంఘం డచ్‌వారిచే తక్షణం యుద్ధాన్ని విరమింపజేసి, డచ్‌సేనలు యథాపూర్వ స్థానాలకు నిర్గమించేటట్లు చూడాలి.

ఆస్ట్రేలియన్ ప్రతినిధి కర్నల్ హాడ్జిసన్ ఇంకా యిలా అన్నాడు:

"క్రిందటిసారి ఇలాగే ఇండొనేసియాలో డచ్‌వారు యుద్ధానికి పూనుకొన్నప్పుడు యుద్ధాన్ని విరమించవలసిందని భద్రతాసంఘం ఆదేశించగా డచ్‌ప్రతినిధి 1947, ఆగస్టు 1 వ తేదీని భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా వేడచ్‌వారు ప్రవర్తిస్తారనిఘనంగా వాగ్దానంచేశాడు.

"ఆ వాగ్దానానికి డచ్‌వారు ఇప్పుడు పూర్తిగా విరుద్ధంగా ఆచరిస్తున్నారు. మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం కలిగివున్న ఒక రాజ్యం బుద్ధిపూర్వకంగా మిత్రరాజ్య సమితి ప్రణాళికు కేవలం విరుద్ధంగా ప్రవర్తిస్తున్నదని ప్రస్తుత డచ్ చర్య స్పష్టంగా నిరూపిస్తున్నది సభ్యరాజ్యం ప్రణాళికను భిన్నంగా వర్తిస్తున్నదని స్పష్టంగా నిరూపితం కావడానికి ఇదే తొలిసారికూడా.

...న్నదిగాని, వెనక ఒక నెదర్లెండ్సు ప్రతినిధి 1947, ఆగస్టు 1 వ తేదీని భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా తన ప్రభుత్వం వర్తించగలదని ప్రపంచానికంతటికీ చాటి చెప్పాడు.

"ఆ వాగ్దానానికి ఇప్పుడు డచ్ ప్రభుత్వం పూర్తిగా విరుద్ధంగా ప్రవర్తిస్తున్నది. మిత్రరాజ్య సమితి ప్రణాళికను ఒక సభ్యరాజ్యం ఈవిధంగా స్పష్టంగా ధిక్కరించడానికి ఇదే తొలిసారి.

"కనక, ఇప్పుడు భద్రతాసంఘం ఇండొనేసియా సమస్యపై మనస్ఫూర్తిగా చర్య తీసుకోదల్చుకుంటే అది హాలెండ్‌ను ముందు మిత్రరాజ్యసమితినుంచి గెంటి వేయవలసి వుంటుంది.

"ఇండొనేసియా సమస్యపై డచ్ వారికి, రిపబ్లికన్‌లకు మధ్య జరిగిన సంప్రతింపులలో పరస్పర సహకారభావం లోపించిందని చిన్న అమెరికా ప్రతినిధి అన్నాడు కాని, తప్పు ఏ పక్షంవారిదో అతడు విశదంచేయలేదు సంప్రతింపులు భగ్నం కావడానికి గల కారణం, వాస్తవ పరిస్థితులుకూడా మా ప్రభుత్వంవలెనే, అమెరికా ప్రభుత్వానికికూడా చక్కగా తెలుసు

...సంఘం యుద్ధ విరమణ కార్యక్రమంపై అధ్వర్యం వహించి రిపబ్లికన్‌లపై ఎట్టి ప్రతీకారచర్య తీసుకోబడకుండా చూడాలి."

సాధక బాధకాలు

ఆస్ట్రేలియా ప్రతినిధి మిస్టర్ హాడ్జిసన్ ఇంకా యిలా అన్నాడు:

"అమెరికా తీర్మానం వాస్తవ పరిస్థితులను పూర్తిగా దృష్టిలో వుంచుకొని రూపొందించినట్లు కనబడదు.

"ఇండొనేసియా సమస్య ఆగ్నేయ ఆసియాకంతటికీ సంబంధించినది. దోషు లెవరో నిర్ణయించే బాధ్యతను భద్రతాసంఘం త్రిరాజ్యసంఘం మీద ఎందుకు పెట్టవలసివచ్చిందో బోధపడదు.

ముఖ్యంగా ఇండొనేసియాలో డచ్ చర్య విషఫలితాలు మా ఆస్ట్రేలియాలో విశేషంగా కనబడడానికి అవకాశంవున్నది. దీనివల్ల సమ్మెలు కల్లోలాలు ప్రజ్వలించగలవు ప్రపంచ పునర్నిర్మాణ కార్యక్రమాలకు అత్యవసరమైన సాధన సామగ్రి విధ్వంసమైపోతుంది. వాణిజ్యం నష్టపడుతుంది. పైగా ఆసియా సంస్థలు ప్రబలతరమైపోతాయి"

"ఈ చర్య సాధకబాధకాలు అంతర్జాతీయ ...

ఇది పోలీసు చర్యేనా?

"తక్షణం నిర్దుష్టమైన చర్య తీసుకోవాలి"

చైనా ప్రతినిధి ఉద్ఘాటన

ఇండొనేసియా స్వతంత్రరాజ్యం

ఒడంబడికను డచ్‌వారు దారుణంగా అతిక్రమించారు

...వాకిళ్ళను, కుటుంబాలను పచ్చనిచేలను నాశనం చేసుకోగలరు. వారి ధైర్యసాహసాలను అణచడం ఎవరికి తరంకాదు.

"ఇండొనేసియన్ సమస్యను త్వరలోనే పరిష్కారం చెయ్యకపోతే, తత్ఫలితంగా విపరీత విపత్కరపరిస్థితు లేర్పడ గలవు"

ఉపసంఘం ఏర్పాటుకు రష్యా సూచన

ముసాయిదా తీర్మానాన్ని రష్యా బలపరచబోదని సోవియెట్ ప్రతినిధి ముష్యార్ జాకోబ్ మాలిక్ అన్నాడు.

డచ్‌వారి చర్యలను పూర్తిగా దురాక్రమణ చర్యలని పేర్కొనక తీరదన్నాడు.

ముష్యార్ మాలిక్ ఇంకా ఈవిధంగా అన్నాడు.

"యుద్ధ విరమణ ఒడంబడిక షరతులను ఇండొనేసియన్ రిపబ్లిక్ అక్షరాల పాటించింది దురాక్రమణ చర్యలకు డచ్‌వారికి లవలేశమైనా అవకాశం లేకుండా ప్రతి షరతుకు కట్టుబడింది

"ఇండొనేసియాతో ఒడంబడిక చేసుకోవడమనేది నెదర్లెండ్సుకు ఎప్పుడూ ఇష్టంలేదు. డచ్‌వారితో షరతులు రిపబ్లిక్ విర్దేశించబడినవి భద్రతాసంఘం అధికారాన్ని సవాల్‌చేస్తూ డచ్ ప్రతినిధి చేసిన ప్రసంగం గర్హనీయం.

ప్రపంచం జనాభాలో సగానికిపైగావున్న ఆసియా ప్రజలతోపాటు తమ స్వాతంత్ర్యం సాధించుకొనడానికి ఇండొనేసియన్ ప్రజలు కృషి చేస్తున్నారు.

"నెదర్లెండ్సు ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు భిన్నంగా వర్తించింది. మిత్రరాజ్య సమితి అధికారాన్నే ధిక్కరించింది. భద్రతాసంఘం ...

హాలెండ్‌తో ఇండియా రాజకీయ సంబంధాలు

తెగతెంపులు చేసుకోవాలి ఇండియా లీగ్ విజ్ఞప్తి

పన్నుల హెచ్చింపుపై ఫ్రెంచి పార్లమెంటు ఆమోదం

మద్రాసు వార్తలు

డిసెంబర్ 11 వ తేదీవరకు చెన్నపురిలోని మూడు ఆశ్రయ కేంద్రాలలోను మొత్తం 3804 మంది పాకిస్తాన్ శరణార్థులకు ఆశ్రయం యివ్వబడింది.

• • •

లోకల్ ట్రెయిన్సులో టిక్కెట్లు లేకుండా ప్రయాణంచేసిన నేరానికి డిసెంబర్ 20, 21, 22 తేదీలలో మొత్తం 500 మంది అరెస్టు చేయబడినారు. వీరిలో కొందరికి జరిమానాలు విధింపబడినవి. మరికొందరివద్ద టిక్కెట్లకన్నా ఎక్కువ మొత్తం వసూలు చేయబడింది.

• • •

గురువారం సాయంకాలం సెంట్ మేరీస్ హాల్‌లో ఆరవ తమిళ ఇశై మహాసభకు మద్రాస్ ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ ప్రారంభోత్సవం జరిపారు. కర్ణాటక సంగీతాన్ని అభివృద్ధిపరచడానికి, ఇండియా ప్రభుత్వం తలపెట్టిన కేంద్ర సంగీత పరిశోధక సంస్థవంటి సంస్థను నెలకొల్పాలని ఈ సందర్భంలో ఆయన సూచించారు.

• • •

డిసెంబర్ 23 వ తేదీ సాయంకాలం, 18 వ దక్షిణ భారత సంగీతవేత్తల మహాసభకు మిస్టర్ జస్టిస్ ఎ. ఎస్. పి. అయ్యర్ ప్రారంభోత్సవం జరిపారు ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ సంగీతశాస్త్రం తెలిసినప్పటికీ సుశిక్షణ పొందిన ఉత్తమోత్తము శ్రేణికి చెందిన గాయకులు కావడం అవసరమని సూచించారు.

• • •

త్యాగరాయనగర్‌లో అఖిల భారత ఖాదీ, స్వదేశీ, పారిశ్రామిక వస్తుప్రదర్శనకు శుక్రవారం ఉదయం శ్రీ కె. కామరాజనాడార్ (తమిళనాడు కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు) ప్రారంభోత్సవం జరిపాడు. జాతీయ పతాక ప్రతిష్ఠాపనతో ఈ పుత్సవం ప్రారంభమైంది.

• • •

త్యాగరాయనగర్‌లోని అఖిలభారత ఖాదీ, స్వదేశీ, పారిశ్రామిక వస్తుప్రదర్శనలో 'విద్యా నగర్'కు మంత్రి శ్రీ టి. ఎస్. అవినాశలింగం చెట్టియార్ ...

ఫిలిం నిడివిపై నిర్బంధాలు

18 నెలల గడువుయివ్వాలని దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి తీర్మానం

జయపూర్ స్పెషల్

చెన్నపురి పునరాగమనం

చెన్నపురిలో ఆహారధాన్యాల దిగుమతి

బర్మాకు వేరుశనగనూనె ఎగుమతి

మంత్రి సీతారామరెడ్డిగారితో సంభాషణ

వెలుగు

గాంధిజాతీయ నిధికి విజ్ఞప్తి

ఆర్యా :

మన బాపూజీ పరమపదించి అప్పుడే పది నెలలు దాటినది. ఒక్క రాష్ట్రం అయినా ఒక్కకోటి నిధి ఇంతవరకు చేసివహించి. వస్తూలు చేయలేమి దేశం మొత్తంమీద గాంధినిధి కోటిపై చిల్లర అయిందంటే మనకెంత చిన్నతనం!

గాంధీజాతీయ నిధిసేకరణకు చేయుటకలివి వరప్పర సహకారాధికారాలతో నిధి వసూలు చేయాలని మా విజ్ఞప్తి. పదిరోజుల ఆదాయం యివ్వవలసిందిగా చేసిన అభ్యర్థన చాలా ఉదారమైనది. మిక్కిలి వ్యయమైనది అప్రకారం ఇప్పటికి ఎవరికి వారే స్వేచ్ఛగా స్వయంగా సమర్పించుకోవలసింది కాని, అలా జరగలేదు కనుక, "జాతీయనిధి"—సంఘంవారు వెంటనే దిక్కుత్క్షీకృతంగా తీవ్రకృషి చేయాలని జనవరి 30 వ తేదికి కాంగ్రెసు అధ్యక్షుని ఆజ్ఞమేరకు తప్పక నిధిసేకరణ జరగగలదని ఆశిస్తున్నాము.

ఇట్లు,

మద్రాసు 20-12-48 } పొణకా కనకమ్మ, ప్రోణంరాజు లక్ష్మీబాయమ్మ.

వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తి సరఫరా

గ్రామ కాంగ్రెస్ సంఘాలకు శ్రీ కరణం రామస్వామిచౌదరిగారి హెచ్చరిక

తెనాలి, డిసెంబరు 20—

రేపల్లె తాలూకా చేనేత పారిశ్రామికుల ఆకలి యాత్ర

రేపల్లె, డిసెంబర్ 17—

వెల్లటూరువద్ద బస్సుప్రమాదం

5 గురికి గాయాలు

(మన విలేకరి)

రాజంపేట తాలూకాలో మొక్కజొన్న, జొర్లిసప్లయి

ఆరోగ్యకరమైనదికాదని డీలర్ల అసమ్మతి

రాజంపేట, డిసెంబర్ 18—

రాజంపేట తాలూకా ఆహార ధాన్యాల డిపో డీలర్ల సమావేశం ... 17 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ ... రంగిలెడ్డి (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు) గారి అధ్యక్షతను జరిగింది "తాలూకా ఆహారధాన్యాల డీలర్ల సంఘం" స్థాపింపబడింది శ్రీ ఏ. వి నారాయణ నాయుడుగారు అధ్యక్షులుగా, శ్రీ లోగ రామయ్యగారు ప్రధానకార్యదర్శిగా, శ్రీ ఏ సుబ్బా రాయుడుగారు సహాయ కార్యదర్శిగా, 13 మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది.

కార్యవర్గ అత్యవసర సమావేశంలో ఈ తాలూకాలోని డీలర్లకు పనికిమాలిన మొక్కజొన్న, జార్లీసూకు సప్లయి చెయ్యబడుతున్నవని, ఈ విషయాన్ని అధికారులు గమనించి సూకనుగాక మొక్కజొన్నలనే సప్లయి చేయవలసిందని కోరుతూ తీర్మానంచేశారు.

రాజంపేట హోల్ సేల్ కో-ఆపరేటివ్ సొసైటి వారు సపయి చేస్తాని తెలిసిన బార్లీ ఆరోగ్యకరమైనది కానందున, దానిని డీలర్లకు సప్లయి చేయకుండా విలువపెల చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

ధాన్యసేకరణకు రాజంపేట తాలూకా ప్రజల అసమ్మతి

రాజంపేట, డిసెంబర్ 15—

14 వ తేదీని పులంపేటలో శ్రీ గండికోట సుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ఈ తాలూకాలో పంటలు బొత్తిగా పండనందున ధాన్యసేకరణ చెయ్యవలదని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

చోడవరం రిలీఫ్ షాపులలో పనికిమాలిన బియ్యం

ప్రజల నిరసన

చోడవరం, డిసెంబర్ 22—

డాక్టర్ కె. బి. కృష్ణ కాలధర్మం

విశాఖపట్నం, డిసెంబర్ 20—

న్యాయమూర్తి శ్రీ సుబ్బారావుగారికి రాజమండ్రిలో సన్మానం

రాజమండ్రి, డిసెంబర్ 21—

ఆంధ్రరాష్ట్రవార్తలు

కూచివారిపల్లె

రాజంపేటతాలూకా కూచివారిపల్లె గ్రామంలోని శ్రీరామాలయంలో 11 వ తేదీని వయోజనపాఠశాలకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో శ్రీ కంచి నాథం సుబ్బయ్య (రాజంపేట బోర్డు హైస్కూలు హెడ్మాస్టరు) అధ్యక్షతను సభజరిగింది. పలుకు ప్రేక్షకులు ఉన్నతపాఠశాలల ఉపాధ్యాయులు అప్పసిపల్లె, పల్లోపల్లె పాఠశాలల ఉపాధ్యాయులు సుమారు 500 మంది హాజరైనారు శ్రీ రాజంపేట రేంజి స్కూల్ల డిప్యూటి ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం లక్ష్మీనారాయణప్పగారు పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ... రామయ్యగారు ఈ పాఠశాలకు ఉపాధ్యాయులుగా నియమింపబడ్డారు శ్రీ ఎం. నారాయణయ్యర్ (రాజంపేట హైస్కూలు ఉపాధ్యాయుడు) వయోజనవిద్య ఆవశ్యకతనుగురించి ప్రసంగించారు. కూచివారిపల్లె ఎయిడెడ్ పాఠశాల హెడ్మాస్టర్ ... రామయ్యగారు, అప్పనపల్లె ఎయిడెడ్ పాఠశాల హెడ్మాస్టర్ ... లక్ష్మీపతిగారు వయోజనవిద్యాగీతాలుపాడి, వయోజనవిద్యను గురించిన ముఖ్యాంశ చెప్పారు.

రాజోలు

రాజోలు తాలూకా సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల ద్వితీయ సమావేశం కొత్తపేట బోర్డు ఉన్నత పాఠశాలా భవనం ఆవరణలో ఆత్రేయపురం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కంటుమూరి రామచంద్రరావుగారి అధ్యక్షతను జరిగింది. తాలూకాలోని ఎనిమిది పాఠశాలల ఉపాధ్యాయులు, పెక్కుమంది విద్యార్థులు సభలో పాల్గొన్నారు తొలుదొల్త జాతీయపతాక వందనోత్సవం జరుపబడింది. రాజోలు బోర్డు హైస్కూలు ఉపాధ్యాయులు శ్రీ ఇంగువ వెంకటేశ్వరులుగారు నూతన విద్యావిధానాన్ని గురించి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పౌరధర్మ శిక్షణలను అలవరచుకోనవలసిన అవసరాన్ని తెలియజేశారు శ్రీయుతులు గర్లంక వీరవెంకట సత్యనారాయణ, ముత్యాల వెంకట సుబ్బారాయుడుగారు సాంఘిక శాస్త్రాన్ని గురించి ఉపన్యసించారు మరుసటి సమావేశం జనవరినెలలో జరిపడానికి నిర్ణయించారు వందనసమర్పణతో సమావేశం ముగిసింది.

ధార్ కమిటీవారి నివేదిక

అతిదుష్టం: అతితీవ్రంగా మరికొందరు ఆంధ్ర ప్రముఖుల విమర్శలు

తెనాలి, డిసెంబర్ 22—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ మునిసిపల్ సూపర్ వైజింగ్ కమిటీ సభ్యులు శ్రీ కరణం రామస్వామి చౌదరిగారు ధార్ కమిటీని గురించి ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణానికి అవసరమైన సలహాలను, సూచనలను సేకరించడం నిమిత్తం నియమింపబడిన ధార్ కమిటీవారి రాజనీతి బ్రిటిష్ తంత్రజ్ఞుల రాజనీతిని మించినది.

"గత భారత చరిత్రనంతయు గుర్తెరిగివుంటే ఈ కమిటీ నివేదిక యింత అధ్వాన్నంగా వుండేది కాదు.

"కాంగ్రెస్ భాషాప్రయుక్తంగా భారతదేశాన్ని విభాగంచేసిన తరువాతనే దేశంలో జాతీయోద్యమం పెంపొందినది ఆయారాష్ట్రభాషలలో కాంగ్రెస్‌సంఘాలు వ్యవహరించడం చేతనే గ్రామసులు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనగలిగారు

"ఎన్నటికీ భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం తగదని ధార్ కమిటీ చెప్పడంలో అర్థంలేదు బ్రిటిషువారు నిన్నమొన్న ఏర్పరచిన ఉత్కళ సింధురాష్ట్రాలు విభజన తరువాత దినదినాభివృద్ధి పొందుతున్న సంగతి అందరెరిగినదే.

"భాషారాష్ట్రాలు ఏర్పడినగాని ఆయా రాష్ట్రాలలో పరిపాలనా కార్యక్రమము మాతృభాషలో జరగడానికి వీలులేదుగదా? ...

ఆయనకు అష్టురాగలపు మరల ఆంధ్ర జాతిని మేల్కొలుపగల వీరుడు "ఆంధ్ర కేసరి"యే తక్కిన ఆంధ్ర నాయకులు సాంబమూర్తి, ఆచార్య రంగా, కాశేశ్వరరావు, కళా వెంకట్రావు గోపాలరెడ్డి, వుయ్యూరు, సర్ విజయా బొబ్బిలి మున్నగు వారెల్లరును ఆయన నాయకత్వాన నడుమ కట్టగలరు ఆంధ్ర మహాజనులలో కార్యదీక్ష దృఢమైన రాష్ట్రవాంఛ, త్యాగశీలత లేకకాదు ఆంధ్ర నాయకుల పిలుపుకై వేచి వున్నారు.

"ఆంధ్రమహానాయకులెల్లరు వెంటనే "మహాజనసభ" జరపాలి రాష్ట్రపతివద్దకు, నెహ్రూ, పటేల్, రాజేంద్రప్రసాద్ వద్దకు, రాయబారం వెళ్ళాలి ధార్ కమిటీ నివేదికను బుట్టదాఖలు చేయవలసిందిగా హెచ్చరించాలి. ఆంధ్ర రాష్ట్రాన్ని 1949 వ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదికి వేరు చేస్తానని బహిరంగంగా నెహ్రూవద్దనుంచి మాట తీసుకోవాలి.

శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి సునిశిత విమర్శ

తెనాలి, డిసెంబర్ 21—

ఆంధ్రరాష్ట్ర రాడికల్‌పార్టీ కార్యదర్శి అవుల గోపాలకృష్ణమూర్తిగారు ధార్ కమిటీ నివేదికపై దిగువ ప్రకటన చేస్తున్నారు:

విద్యార్థులకు హెచ్చరిక

గుంటూరు, డిసెంబర్ 17—

పశ్చిమ గోదావరి అంధ్రమహాసభ కార్యదర్శి ఉద్బోధ

చిత్తూరు రైతు కాంగ్రెస్ కార్యదర్శి హెచ్చరిక

ఆంధ్రులకు మరొకసారి పరాభవం

తూర్పు గోదావరిజిల్లా విద్యార్థికాంగ్రెస్ నిరసన

కాకినాడ, డిసెంబర్ 20—

వివిధ వీధి

నవరసు రేటు

మద్రాసు, డిసెంబర్ 24—

	అమ్మకం వన్ను రు. అ. పై.
నవరం చిల్లరధర	73 10 0
పొల్లా బంగారం	113 0 0
మూసా బంగారం	110 12-0
వెండి వందతులాలు	176 8.0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(531 కాసులు) మెసెవ్ సరకు కొత్తది బజారు ధర	147-0-0	147-4-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	321-8-0	324-0-0

కొబ్బరినూనె

(39 కాసుల) గల డబ్బ 1 కి	34-8-

పంచదార

(అందరు) "కాన్‌పూర్"	96 0-0	98-0-0

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్టు

న్యూయార్క్, డిసెంబర్ 23—

నేటి ఓపెనింగు	32.13
నేటి ముగింగు	32.20

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ దశమి శనివారం డిశెంబర్ 25-వ తేదీ

దశమి రాత్రి 6-58 గంటలవరకు
చిత్త నక్షత్రం పగలు 12-14 గంటలవరకు
వర్జ్యం: సా॥ 5-37 నుంచి 7-10 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[ఆదివారం, డిశెంబర్ 26]

విజయవాడ

357-1 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు సుప్రభాతం (రికార్డులు); 7-10 తెలుగులో వార్తలు, 7-20 గీతావళి, 7-30 మణిమాల, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 వాద్య సమ్మేళనము, 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి, 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాస్‌నుంచి రిలే), 7-15 తెలుగులో వార్తలు, 7-30 గానసుధ, 7-45 పీలు, పిడేలు (మద్రాసునుంచి రిలే), 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; (మద్రాసునుంచి రిలే) 9-15 గీతమాధురి (రికార్డులు); 9-40 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే; 10-0 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు స్వాగతం, 7-10 రాధ, జయలక్ష్మి, (రికార్డులు.) 7-30 సినిమా రికార్డులు, 8-15 గ్రామఫోన్ రికార్డులు, మధ్యాహ్నం రేడియో, ఆర్కెస్ట్రా టి ఆర్. బాలసుబ్రహ్మణ్యం, పాటలు, 1-40 శ్రోతలు ...

రైల్వే పనివారికి విజ్ఞప్తి

... అందువలన రైల్వే గ్రేయిన్‌షాప్ సౌకర్యం అవసరంలేదని తెలియజేసిన ఉద్యోగులు కొత్త పరిస్థితికి వెంటనే అలవాటుపడలేకపోయినా, లేక, ఇతర మార్గాలద్వారా ప్రభుత్వావసరమైన సరకులు వారికి లభించకపోయినా, అధికారులు వారిని నిరాఘాటంగా పనిలోపెట్టరని ... గ్రహించుకోవచ్చును.

కాశ్మీర్ ప్లెబిసైట్ పథకం

కమిషన్ కొత్త సూచనలకు ఇండియా ఆమోదం

('ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—

మిత్రరాజ్యసమితి కాశ్మీర్ కమిషన్ ఇండియా ప్రభుత్వంతో ప్రస్తుతం సంప్రతింపులు పూర్తిచేసి రేపు ఉదయం కిరాచీకి బయలుదేరుతున్నది.

ఈ సందర్భంలో ఇండియాకు కాశ్మీర్ కమిషన్ రాక పూర్తిగా సఫలమైందనే చెప్పవచ్చు.

జమ్ము, కాశ్మీర్ సంస్థానంలో ప్లెబిసైట్ జరివానికి ముందుగా అమలు జరగవలసిన చర్యలను గురించి, అందుకు సంబంధించిన ఇతర విషయాలను గురించి ఇండియా ప్రభుత్వాన్ని ఒప్పించడంలో కాశ్మీర్ కమిషన్ తన కృషిలో చాల వరకు కృతకృత్యత కాగలిగిందని అతివిశ్వసనీయ వర్గాలనుంచివచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. ఈ యుద్ధ విరమణ ప్రతిపాదనను పాకిస్థాన్ ఆమోదించే అవకాశాలు ఇదివరకటికన్న ఎక్కువగా కనుపిస్తున్నవని తెలుస్తున్నది. కాశ్మీరులో యుద్ధ విరమణ ప్రతిపాదనలతో పాటు అమలు జరుపుతున్న ప్లెబిసైట్ ప్రణాళిక సంబంధించినంతవరకు కాశ్మీర్ కమిషన్ అభిప్రాయాలను అంగీకరించడానికి ఇండియా ప్రభుత్వం శక్తివంచనలేకుండా ప్రయత్నం చేసిందని నిర్భయంగా చెప్పవచ్చును.

కాశ్మీర్ కమిషన్ ప్రతిపాదనలపట్ల ఇండియా ప్రభుత్వం సుముఖంగానే వున్నదన్న సంగతిని ప్రధాని పండిట్ నెహ్రూ కాశ్మీర్ కమిషన్ సభ్యుడు డాక్టర్ లొజానోకు తెలియపరచినట్టు తెలుస్తున్నది. ఇదివరలో సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ పారిస్‌లో కాశ్మీర్ కమిషన్‌తో పాకిస్థాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌తో సంప్రతింపులు జరిపిన సంగతి పాఠకులకు విదితమే. పారిస్‌లో సంప్రతించబడిన అంశాలను గురించే కాశ్మీర్ కమిషన్ సభ్యులు తిరిగి ఇండియా ప్రభుత్వంతో చర్చిస్తున్నట్టు తెలుస్తున్నది.

యుద్ధ విరమణ ప్రతిపాదనలను అంగీకరించడానికి ముందు ప్లెబిసైట్‌ను గురించి ఇండియా ప్రభుత్వం ముందుగా తన వైఖరిని వివరించవలసివున్నదని పాకిస్థాన్ ప్రభుత్వం స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

ప్లెబిసైట్‌కు సంబంధించినంతవరకు ఇండియా ప్రభుత్వం వైఖరి విస్పష్టంగా ఇప్పుడు తెలుస్తున్నందున, కాశ్మీర్‌నుంచి దుండగీండ్రను, సేనలను ఉపసంహరించుకోవలసిన షరతులను ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వంచేత అంగీకరింపజేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం పూనుకోగలదని తెలుస్తున్నది.

యుద్ధవిరమణ ప్రతిపాదనల ననుసరించి పాకిస్థాన్ ప్రభుత్వం తన వంతు పనిని పూర్తి చేసిన తరువాత సాధ్యమైనంత త్వరలోనే ప్లెబిసైట్ జరగగలదని భావించడానికి ఎన్నో అవకాశాలు వున్నవి. దుండగీండ్రను, సేనలను కాశ్మీర్‌నుంచి ఉపసంహరించి, శాంతిభద్రతలను నెలకొల్పడానికి తోడ్పడడం, మిత్రరాజ్యసమితి తీర్మానంలో పేర్కొనబడ్డ ఇతర అంశాలకు కట్టుబడి, కాశ్మీర్ కమిషన్ సూచనలను అమలుజరపడం పాకిస్థాన్ ప్రభుత్వం నెరవేర్చవలసి వున్నది. ఇకనుంచి ముందు కథ అంతా కిరాచీలో జరుగుతుంది.

కాశ్మీర్‌లో కొన్ని నిర్దిష్ట ప్రాంతాలనుంచి పాకిస్థాన్ సేనల ఉపసంహరణద్వారా యుద్ధవిరమణ ఉత్తరువును అమలుజరపడానికి తగు ఏర్పాట్లు చేయడంకోసం మిత్రరాజ్యసమితి మిలిటరీ సలహాదారు ఇదివరకే కరాచీకి వెళ్ళారు.

ఈ సందర్భంలో తగు సంప్రతింపులు జరపడంకోసం ఆజాద్ కాశ్మీర్ నాయకులను కరాచీకి పిలిపించినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం న్యూఢిల్లీలోవున్న కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా, ఉపప్రధాని మిర్జా అఫ్జల్‌బేగ్, గులాం మహమ్మద్ బక్షీ, ఉభయులూ సంస్థాన రాజ్యాంగ సలహాదారు శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్‌తో చర్చలు జరుపుతున్నారు. ఒకవేళ కాశ్మీర్ లోయలోనే ప్లెబిసైట్ జరగవలసివస్తే సంభవమేనని తెలుస్తున్నది.

జమ్ము, కాశ్మీర్ [illegible] కలిసి ఒక రాజ్యాంగ [illegible] ఎన్నుకోవలెనని, అప్పుడు [illegible] ఈ రాజ్యాంగ [illegible] నిర్ణయించవలసివున్నదని [illegible] ప్రతినిధులు [illegible] నిరూపించవలసి వున్నది.

[illegible] ఇలా జరుగుతూ [illegible] కాదు. ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం పిమ్మట [illegible] పాకిస్థాన్ [illegible] ఇండియా ప్రభుత్వాన్ని, మంత్రులను [illegible] ప్రయత్నిస్తున్నవి.

గాంధీ జాతీయ స్మారకనిధి

విరాళాల సేకరణకు ఎక్కువ కృషిచేయాలని కాంగ్రెస్ వారికి రాజేంద్రబాబు హితవు

పర్వాగంజ్, డిసెంబర్ 23—

గాంధీ జాతీయ స్మారకనిధి అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు:

గాంధీ జాతీయ స్మారకనిధికి కాంగ్రెస్‌వారు వారంగా విరాళాలిచ్చి ఇప్పటి జనవరి 30 వ తేదీవరకు విరాళాల సేకరణకు కృషి చేయాలని యావత్తు కాంగ్రెస్ మహాసభ ఆజ్ఞాపించడం ప్రశంసనీయం. అధిక సంఖ్యాకులైన కాంగ్రెస్ సభ్యులతో సంఘటించిన, రాష్ట్రసంఘాలూ నెలకొల్పబడినప్పటికీ, నిధి సేకరణ ఎంతమాత్రమూ జరుగలేదు. కాంగ్రెస్ సంస్థలు, కాంగ్రెస్‌వారు నిధి సేకరణకోసం తగు శ్రద్ధ తీసుకొనక పోవడమే దీనికి కారణం. ఎవరైనా వెళ్ళి అడిగితే ప్రజలు అత్యుత్సాహంతో విరాళాలిస్తారు. కాని, వెళ్ళి అడిగేవారు లేరు.

విరాళాలింకా యివ్వని ప్రాంతాలలో ఇళ్ళకు వారాలలో విరాళాలు సేకరించడం కాంగ్రెస్‌వంటి మహాసంస్థకు కష్టంకాదు. కాంగ్రెస్‌వారు కాంగ్రెస్ ఆజ్ఞలను పాలించి తగినంత శ్రద్ధ తీసుకుంటే ఇదెంతపని?

"1911 లో కాంగ్రెస్‌కు ఇప్పుడున్నంత బలము లేదు. ప్రజలలో రాజకీయచైతన్యంకూడా అంతగాలేదు. అయినా, మూడు నెలలలోగా కోటి రూపాయలకుపైగా సేకరించారు. ఇప్పుడు కాంగ్రెస్‌వారు ఇంత కొంచెం సేకరించడం [illegible].

[illegible] పార్శ్రామికులు ఈ సందర్భంలో [illegible] కృషి ప్రశంసనీయం. గత మే నెలలో వారివద్దకువెళ్ళగా ఐదుకోట్ల రూపాయలు సేకరించి పెడతామని వారు వాగ్దానంచేశారు. వారు ఆరుకోట్లకుపైగా సేకరించారని విన్నాను. వారు ఈ వాగ్దానాన్ని నిలబెట్టుకొంటారనడంలో సందేహంలేదు. వారి కృషి అభినందనీయం. కాంగ్రెస్‌వారు వారిని చూచైనా నేర్చుకోలేదు.

"ఇంకా సమయం మించిపోలేదు. కాంగ్రెస్‌వారు ఇకనైనా తమ బాధ్యతను గుర్తించాలి. [illegible] ఈ నిధి దేశక్షేమంకోసం గాంధీజీ [illegible] నిర్మాణ కార్యక్రమానికి వ్యయం చేయబడుతుంది. [illegible] నేటినుంచి జనవరి 30 వ తేదీ [illegible] కాంగ్రెస్‌వారు తమ బాధ్యతను గుర్తించి మా సమయాన్ని నిధి సేకరణకోసం వినియోగిస్తారని, కాంగ్రెస్ సంఘాలు ఏకాగ్రతతో కృషి చేయగలవని ఆశించవచ్చునా?"

కలకత్తా ట్రాములపై టపాకాయల విసిరివేత

17 మంది అరెస్టు

కలకత్తా, డిసెంబర్ 23—

వెళుతున్న ట్రాములపై టపాకాయలు విసిరినందుకు నిన్నసాయంత్రం 17 మంది అరెస్టు చేయబడ్డారు. బాంబులూ ట్రాములపై విసిరివేయబడినందున ఎవరికీ గాయాలు తగిలలేదు.

నేడు నగర మంతటా పోలీసు కాపలాతో ట్రాములు నడుస్తున్నవి. [illegible]

[illegible]

కలకత్తాలో గాంధీజీ స్మారక మంటపం

కలకత్తా, డిసెంబర్ 22—

బారక్‌పూర్ గాంధీఘాట్‌లో గాంధీ స్మారక చిహ్నంగా నిర్మింపబడుతున్న మండపం పూర్తి కావచ్చింది. పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జనవరి 15 వ తేదీన దీని ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ మండపంలో [illegible] నిర్మింపబడుతుంది. గాంధీజీ హత్యవార్తను ప్రకటించిన 1948 జనవరి 31 వ తేదీ కలకత్తా దినపత్రికల ప్రతులతో నిండిన ఒక రాగిపెట్టెను [illegible]

బుద్ధశిష్యుల పవిత్రాస్థికలు

పండిట్ నెహ్రూచే మహాబోధిసంఘానికి అప్పగింత

కలకత్తా, డిసెంబర్ 22—

బుద్ధభగవానుని శిష్యులైన సారిపుత్ర, మొగ్గలాన్ల అస్థికలను పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జనవరి 14 వ తేదీన జరిగే బహిరంగసభలో మహాబోధి సొసయిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీకి అప్పగిస్తారు. ఈ అస్థికలు లండన్ మ్యూజియంనుంచి లంకకు తీసుకొని రాబడినవి. [illegible] ఇండియన్ [illegible] తీసుకొని పోతారు.

జనవరి 13 వ తేదీన ఈ అస్థికలు అలంకరించిన [illegible] బహిరంగ సభ జరిగే ప్రదేశం వరకు ఊరేగిస్తారు. తర్వాత పండిట్ నెహ్రూ వాటిని డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీకి అప్పగిస్తారు.

ఆసియా, పసిఫిక్ రాజ్యాల అటవీసంఘం

మైసూరులో సమావేశంకాగలదని సూచనలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—

వచ్చే వేసంగిలో ఇండియాలో మరొక అంతర్జాతీయ సమావేశం జరగవచ్చునని వార్తలు వస్తున్నవి.

ఆసియా-పసిఫిక్ ప్రాంతాల అడవులు-కలప సమస్యల పరిశీలకు సంఘం సమావేశం ఇండియాలో జరగాలని ఢిల్లీ చేసిన సూచనను మిత్రరాజ్యసమితి తాలూకు ఆహారసమితి డైరెక్టర్-జనరల్ అంగీకరించాడని తెలుస్తున్నది. ఈ సమావేశంలో పాల్గొంటున్న దేశాలన్నింటిలోకి ఇండియాలోనే ఎక్కువగా కలప ఉత్పత్తి జరుగుతుంది. ఈ సమావేశం బహుశా మైసూరులో జరిగవచ్చునని, దాదాపు 200 మంది ప్రతినిధులు పాల్గొంటారని వార్తలు వస్తున్నవి.

శ్రీ కృష్ణమీనన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—

లండన్‌లో ఇండియా హైకమీషనర్‌గా వున్న శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఆ పదవినుండి తొలగింపబడతారని శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ఆ పదవిని నిర్వహింప వచ్చునని పత్రికలలో ప్రచురింపబడుతున్న వార్తలు నిరాధారమైనవని, అలాంటి అభిప్రాయం ఇండియా ప్రభుత్వానికి లేదని నేడొక ప్రకటన జరిగింది.

లండన్‌లోని ఇండియా హైకమీషనర్‌కు విమానాల సలహాదారుగా (ఎర్ అడ్వయిజర్) కాప్టెన్ శివదేవసింగ్ నియమింపబడ్డారు. ఆయన నేడు బొంబాయినుంచి బయలుదేరి లండన్ వెళ్ళారు.

ఇండియా వాణిజ్య సమితి సమావేశం

కలకత్తా, డిసెంబర్ 23—

ఇండియా ద్వితీయ వాణిజ్య మహాసభ ప్రొఫెసర్ ఎమ్. కె. ఘోష్ (అలహాబాదు యూనివర్సిటీ) అధ్యక్షత కింద నేడు ఇక్కడ ప్రారంభమైంది. కలకత్తా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ సి. ఎన్. బెనర్జీ ప్రతినిధులకు ఆహ్వానం చెప్పారు. శ్రీ బి. ఎన్. ఆదార్కర్, శ్రీ ఎ. ఎన్. అగర్వాలా, శ్రీ డి. ఎన్. బోస్ మొదలగు ప్రముఖప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బొంబాయి రాష్ట్రంలో "లా" కాలేజీలు

బొంబాయి, డిసెంబర్ 23—

బొంబాయి రాష్ట్రంలో "లా" కాలేజీల పరిస్థితులు, "లీగల్" విద్యా విధానాలను పరిశీలించి వాటి సంస్కరణలకు తగిన సూచనలు చేయడానికిగాను ప్రధాన న్యాయమూర్తి చాగ్లా అధ్యక్షత కింద బొంబాయి ప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని నియమించింది. మార్చినెల (1949) ఆఖరులోగా వీరు నివేదిక తయారు చేయవలసి వుంటుంది.

బెంగుళూరు రేడియో

బెంగుళూరు, డిసెంబర్ 23—

బెంగుళూరులో రేడియో కేంద్రం నిర్మాణానికి ఇండియా ప్రభుత్వం ఆలోచనలు జరుపుతున్నదని, కేంద్రప్రభుత్వం బ్రాడ్‌కాస్టింగ్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ మైసూరు వచ్చినప్పుడు, ఈ విషయాన్ని గురించి పరిశీలిస్తారని తెలుస్తున్నది.

శ్రీ కె. సంతానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—

ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె. సంతానం 25 వ తేదీన న్యూఢిల్లీనుంచి విమానం మీద బయలుదేరి వాల్టేరు వెళతారు. 27 వ తేదీకి తిరిగి ఢిల్లీవస్తారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్

వార్ధా, డిసెంబర్ 23—

డాక్టర్ రాజేంద్రప్రసాద్ డిసెంబర్ 30 వ తేదీన ఇక్కడనుంచి బయలుదేరి ఢిల్లీ వెళతారు. ఆయన ఆరోగ్యం ఇప్పటికి తృప్తికరంగానే వున్నది.

పోర్ట్‌ట్రస్ట్ అధికారుల మహాసభ

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—

శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ (ఇండియా ప్రభుత్వం రైల్వేలు, రవాణా శాఖ మంత్రి) అధ్యక్షతను 1949 జనవరి మొదటి వారంలో బొంబాయిలో పోర్ట్‌ట్రస్టు అధికారుల మహాసభ జరుగుతుంది.

(5 వ కాలం తరువాయి)

మాట నిజమే కాని రెండవ వాక్యంలోకూడా చాలా నిజంవుంది."

"ఇంతవరకు రాజకీయంగా మనం పోరాటాలు జరిపాం. ఇంక వైజ్ఞానికంగా రంగంలోకి దిగాలి.

యూనివర్సిటీ కమిషన్ వాల్తేరు ప్రయాణం

విశాఖపట్టణం, డిసెంబర్ 22—

డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ అధ్యక్షతకింద నియామకం జరిగిన యూనివర్సిటీ కమిషన్‌వారు ఈ నెలాఖరుకు ఆంధ్రా యూనివర్సిటీకి వస్తారని తెలుస్తున్నది.

ఆంధ్ర మహిళాసభ సన్మానం

మద్రాసు, డిసెంబర్ 24—

కాలేజీ విద్యావిధాన సంస్కరణలపరిశీలన సంఘ సభ్యులకు డిసెంబర్ 25 వ తేదీ సాయంకాలం ఐదుగంటలకు ఆంధ్రమహిళా సభవారు మైలాపూర్‌లోని సభాభవనాలలో సన్మానపత్రం సమర్పిస్తారు.

మద్రాస్ మేయర్ శ్రీ ఎస్. రామస్వామి నాయుడుగారు సన్మానసభకు అధ్యక్షతవహిస్తారు.

విశ్వవిద్యాలయ పట్టభద్రులు

భారతీయ నాగరికతకు, సంస్కృతికి ప్రతినిధులుగా రూపొందాలని డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

మద్రాసు, డిసెంబర్ 24—

"నేటి పట్టభద్రులలో మన దేశపు సంస్కృతి విస్తృత ప్రతిబింబించడం లేదు. ఒక దేశపు విశిష్టత ఆదేశపు విజ్ఞానవంతులు, వారుతర్ఫీదుపొందిన విశ్వ విద్యాలయాలమీద ఆధారపడి వుంటుంది: యువకులను దేశాభిమానపూరితులుగా తయారుచేయడమే విశ్వవిద్యాలయాల ప్రథమ కర్తవ్యం." అని యూనివర్సిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ యస్. రాధాకృష్ణన్ నిన్న సాయంకాలం మద్రాసు యూనివర్సిటీ సెనేట్ హాలులో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

ఇండియా ప్రభుత్వంచే నియమింపబడిన యూనివర్సిటీ కమీషన్ సభ్యులు చెన్నపురి వచ్చిన సందర్భంలో మంత్రి శ్రీ అవినాశిలింగం చెట్టియార్‌గారు వారి సన్మానార్థం సెనేట్ హాలులో విందు ఏర్పాటుచేశారు. కమిషన్ సభ్యులు, మద్రాసు మంత్రులు, మద్రాసు అసెంబ్లీ స్పీకర్, లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు, మద్రాసు ప్రధాన న్యాయమూర్తి, మద్రాసు యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్, చెన్నపురి కాలేజీల ప్రిన్సిపాల్స్, అనేక మంది పుర ప్రముఖులు, పత్రికా ప్రతినిధులు ఈ విందులో పాల్గొన్నారు.

"ప్రభుత్వ వ్యవహారాలలో విజ్ఞాన సమస్యలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి" అనికూడా డాక్టర్ రాధాకృష్ణన్ ఈ సందర్భంలో అన్నారు.

యూనివర్సిటీ కమిషన్ సభ్యులు విద్యాశాఖ మంత్రి శ్రీ అవినాశిలింగంచెట్టియార్ స్వాగతం చెబుతూ "ఉన్నతవిద్యాభివృద్ధికి అడ్డువస్తున్న ఆర్థిక సమస్యలను పరిశీలించి" ప్రస్తావిస్తూ "తక్కువ వ్యయంతో-ఎక్కువ నిపుణత్వాన్ని నిరూపించే పరిశోధనా పద్ధతులను పరిశీలించవలసివుంటుంద"ని సూచించారు. విద్యాబోధన సమస్యను గురించి ప్రసంగిస్తూ ప్రాంతీయ భాషలోనే తప్పక విద్యాబోధన జరగవలసివుంటుందనిఅంటూ "విద్యావిధానాలలో ప్రతి మార్పుకూడా ప్లాను ప్రకారం సామర్థ్యానికి భంగం కలగని విధంగా జరగాలని" హెచ్చరిక చేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

1857 లో 47 మంది విద్యార్థులతో మద్రాసు విశ్వవిద్యాలయం ప్రారంభించారని, ఇండియాలోని పురాతన విశ్వవిద్యాలయాలలో అగ్రశ్రేణికి చెందినవానిలో మద్రాసు యూనివర్సిటీ ఒకటని, దక్షిణాదిని అనేక ఇతర యూనివర్సిటీలు స్థాపన జరిగినా, నేడు మద్రాసు విశ్వవిద్యాలయంలో 38,000 మంది విద్యార్థులు వున్నారనికూడా విద్యాశాఖమంత్రి తెలియజేశారు.

ఉన్నత విద్యాభ్యాసానికి: శాస్త్రీయ పరిశోధనలకు తగిన ఏర్పాటుతో ఆంధ్ర విశ్వ విద్యాలయం అనేక కోర్సులతో అన్నామలై యూనివర్సిటీ స్థాపనతో, చెన్నరాష్ట్రం మొత్తంమీద 87 కాలేజీలలో దాదాపు 50,000 మంది యూనివర్సిటీ విద్యార్థులు వున్నారని వివరించారు.

1923 లో యూనివర్సిటీ అక్టు సవరణ చేయడంతో, యూనివర్సిటీలో పరీక్షకేంద్రాలేగాకుండా శాస్త్రీయ సమస్యల బోధన, సైన్సు, సమస్యల పరిశోధన ప్రారంభించినవని అన్నారు; కాలేజీల మధ్య సమిష్టి సంబంధాలు, కాలేజీలకు, యూనివర్సిటీలకు సన్నిహిత సంబంధాలు నెలకొల్పబడినవని పేర్కొన్నారు.

చెన్నరాష్ట్రంలో టెక్నికల్ విద్యలు, వృత్తి విద్యలను గురించి వివరిస్తూ "ఇండియా మొత్తం మీద చెన్నరాష్ట్రంలోని టెక్నికల్ విద్యలకు ఎక్కువ అవకాశాలు వున్నవని" అంటూ రాష్ట్రి మొత్తంమీద అయిదు ఇంజనీరింగ్ కాలేజీలు, నాలుగుమెడికల్ "లా" కాలేజీలు రెండు వ్యవసాయ కళాశాలలు, రెండు కాలేజీలు, ఒక అంతు వైద్యశాల, అయిదు టీచర్సు ట్రైనింగ్ కాలేజీలు, ఒక టెక్నాలాజికల్ ఇన్‌స్టిట్యూట్ వున్నవని. యూనివర్సిటీ విద్యకు రాష్ట్రప్రభుత్వం 103 లక్షల రూపాయలు వ్యయం చేస్తున్నదని, సెకండరీ విద్యకు 87½ లక్షలు, ఎలిమెంటరీ విద్యకు 537 లక్షలు రూపాయలు వ్యయం చేస్తున్నదని తెలియజేస్తూ ఇలా అన్నారు:—

"యూనివర్సిటీ విద్యాభివృద్ధి ఎక్కువగావున్న ఉన్నత (హయ్యర్) విద్యావిషయంలోకూడా మనం ఎక్కువశ్రద్ధ వహించాలి.

"ప్రత్యేక పరిశోధనలకు మన విద్యాలయాలలో ఎక్కువ అవకాశాలు వుండాలి. కాని అందువల్లన ఉన్నతవిద్యాభివృద్ధికి అనేక ఆటంకాలు కలుగుతున్నవి. ప్రత్యేక పరిశోధనలకు ఎక్కువ ధనం కావలసివుంది. కనుక తక్కువ వ్యయంతో, ఎక్కువ ఫలితాలు కలిగే పద్ధతులను ఆలోచించాలి. ఈ విషయంలో కాలేజీలకు అనేక యూనివర్సిటీల సమిష్టి సహకారంతో ఇవన్నీ జరగవలసివుంది.

"రాష్ట్రంలోని యూనివర్సిటీలు మాత్రమే గాకుండా దేశంలోని అన్ని యూనివర్సిటీల సమిష్టి కృషి ఫలితంగా మనకు వున్నసౌకర్యాలు, అవకాశాలనుబట్టి ఎక్కువ ఫలితాలను సాధించాలి. ప్రాథమికవిద్యవిషయంలో అన్ని విద్యాలయాలు ఒకే ఏర్పాటుచేసినా సైన్సులకు సంబంధించినంతవరకు ఒక్కొక్క విశ్వవిద్యాలయం ఒక్కొక్క శాఖలో ప్రత్యేకశ్రద్ధ వహించడం సముచితంగ వుంటుంది."

విద్యాబోధనా సమస్యను గురించి ప్రస్తావిస్తూ 'అంతర్జాతీయభాషగా ఇంగ్లీషు విద్యాభ్యాసం జరిగినా ప్రాంతీయభాషలలోనే యూనివర్సిటీ విద్యాబోధన జరగడానికి అయిదు సంవత్సరాలలో ఏర్పాట్లు పూర్తికావాలని ఇండియా ప్రభుత్వంచే సమావేశపరచబడిన యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్లు, విద్యాశాఖ మంత్రుల సమావేశంలో నిర్ణయం జరిగింది. ఏమైనప్పటికి ప్రాంతీయభాషలోనే విద్యాబోధన జరగడం ఎన్నటికైనా తప్పదు. ప్రాంతీయభాషలోనే విద్యాబోధన జరిగి, శాస్త్ర గ్రంథాలన్నీ ప్రాంతీయభాషలోనే ప్రచురించబడినా అనేకలక్షలమంది ఎందరో [illegible]."

"కాని ఏమార్పులు జరిగినా నిపుణత్వం, సామర్థ్యం కొరతగాకుండా చూడాలి. ముందుగా తగినఏర్పాటు జరిగినిదే, ఆశించినంతగా ఫలితం కనిపించదు. కనుక ఈ విషయంలో"

డాక్టర్-రాధాకృష్ణన్

తరువాత కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ, "ఈ విషయాలన్నింటిని గురించి ఇప్పుడు ఆలోచిస్తున్నాం. యూనివర్సిటీ కమిషన్ రిపోర్టు ప్రకటన జరిగేవరకు ఈ అంశం ఇలాగే వుంటుంది" అన్నారు.

విశ్వవిద్యాలయాల ఆశయాలనుగురించి వివరిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు:

"మన నాగరికత చాలా గొప్పది. పవిత్రమైన వాఙ్మయంవలన మన నాగరికత ప్రసిద్ధి చెందలేము. ఉత్కృష్ట ధర్మ ప్రతిష్ఠితమైనందున దానినే ప్రచారం చేసినందున మన నాగరికత ఘనత కెక్కింది: ప్రజాసామాన్యం జీవితంలో ప్రతిఫలించని నాగరికత పాడుపడిన దేవాలయం వంటిదే కాగలదు. పూర్వపు గొప్పలను గురించి చెప్పుకుంటూ ఎంతకాలం బ్రతుకగలం? కనుక మన విజ్ఞానాన్ని-సంస్కృతిని ప్రతిబింబించగల వ్యక్తులను మనం తయారుచేయాలి. ఆబాధ్యత విశ్వవిద్యాలయాలమీద వుంది. ప్రభుత్వం ఇచ్చే సహకారంతో యూనివర్సిటీలు నేటి పరిస్థితులలో, గ్రంథస్థమైన విజ్ఞాన ప్రచారంకంటె యువకుల జన్మ తీర్చిదిద్దడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించాలని మేము ఆశిస్తున్నాం. పరాజయం పొందినప్పటి కంటె విజయంపొందినప్పుడే మన లోపాలు, బలహీనతలు ఎక్కువగా వెల్లడి కాగలవు."

"స్వాతంత్ర్య సమరంలో ధైర్యాన్ని, త్యాగాన్ని, సాహసాన్ని మనం ప్రదర్శించాము. కాని ఈనాడు ఇవి కొంచెపడినవి. దీనివలన ఏర్పడిన గాఢాంధకారంవల్లనే గాంధీజీ హృదయం పిస్తోలుగుండు దూసుకొని పోవడానికంటె ముందుగానే భగ్నమైంది. మనకు అసంగతులన్నీ బాగా తెలుసు. కనక మన యూనివర్సిటీలలో విజ్ఞానమూర్తులు, శక్తివంతులు, క్రమశిక్షణ గలిగిన యువకులను తయారుచేయవలసిన అవసరం నేడు చాలా అవసరం."

విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని గురించి ప్రసంగిస్తూ "దేశంలో ప్రభుత్వానికి వస్తున్న ఆదాయాన్నిబట్టి చూస్తే, విద్యాభివృద్ధికి ఇతరదేశాలతో పోల్చిచూస్తే, మన ప్రభుత్వం చాలా తక్కువగా ఖర్చుచేస్తున్నది. మన దేశంలోని మేధావంతులు వారి పరిశోధనలు, వారి శాస్త్ర పరిశోధనలనుబట్టి మన జాతి ప్రసిద్ధిచెందుతుంది. ఇలాంటి పరిశోధనలకు విశ్వవిద్యాలయాలే కావా కేంద్రస్థానాలు?"

"ఈ సంస్థలు ప్రభుత్వం అండలేనిదే అభివృద్ధి చెందవు. ప్రభుత్వ బాధ్యతలలో విద్యాప్రచారం ప్రథమ బాధ్యతగా వుండాలి."

"వృత్తి విద్యలేక పాఠ్యవిద్యాభివృద్ధికి మనం కృషి చేస్తున్నాం. కాని నేడు మనకు అనేకమంది డాక్టర్లు, నర్సులు, ఇంజనీర్లు, సైంటిస్టులు కావాలి. వీరంతా ఎలా వస్తారు? ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీలు నిర్వహించాలి కదా?

"కనక విద్యాభివృద్ధి జరగాలన్నా, సెకండరీ విద్య అభివృద్ధికావాలన్నా, యూనివర్సిటీల అభివృద్ధికి ముందుగా పూనుకోనడం అత్యవసరం."

"ఇండియాలో చాలామంది మేధావంతులు వున్నారు. కాని, విద్యావిధానం చాలా నికృష్టంగా వుంది "అని ఒకాయన చెప్పారు. దీనిలో మొదటి

(మిగతా 3 వ కాలంలో)

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 10 సంచిక 50
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
26-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

లార్డ్ మౌంట్‌బాటెన్

బ్రిటన్ రక్షణ శాఖామంత్రి కానున్నాడా?

లండన్, డిశెంబర్ 24—

ప్రధాని అట్లీ కొత్త సంవత్సరం రాగానే ప్రకటించగలదని భావించబడుతున్న బ్రిటిష్ మంత్రివర్గం పునర్నిర్మాణంలో ఇండియా తుదివైస్రాయి లార్డ్ లూయీ మౌంట్‌బాటెన్ రక్షణశాఖ మంత్రిగా నియమించబడగలడని కమ్యూనిస్టు పత్రిక "డెయిలీ వర్కర్" ప్రకటించింది. ప్రస్తుత రక్షణశాఖ మంత్రి ఏ. వి. అలెగ్జాండర్.

కలకత్తాలో డచ్‌వారి విమానం నిలిపివేత

భారతప్రభుత్వ చర్య

కలకత్తా, డిశెంబర్ 24—

నేటి వుదయం డమ్ డమ్ విమానాశ్రయం నుంచి బటేవియాకు ప్రయాణమై వెళ్ళవలసివున్న ఒక డచ్ విమానం, ఇండియా ప్రభుత్వం వుత్తరువు ననుసరించి నిర్బంధించబడింది.

దీనిలోని ప్రయాణీకులు ఇతర విమానాలలో ప్రయాణం చెయ్యడానికి సౌకర్యాలు చెయ్యబడుతున్నాయి

"ఇండొనీసియాలో తక్షణమే యుద్ధ విరమణ" - భద్రతాసంఘం ఆదేశం

డాక్టర్ సోకర్నో, హట్టా, షారియర్ ప్రభృతులను విడుదల చేయవలసిందిగా డచ్‌వారికి ఉత్తరువు

డచ్ కీలుబొమ్మ ప్రభుత్వాలు

జావా, సుమత్రాలలో రాజీనామా

న్యూఢిల్లీ, డిశెంబర్ 25—

ఇండొనీసియా రిపబ్లిక్‌పై డచ్‌వారు దురాక్రమణ జరపడం పట్ల అసమ్మతి తెల్పుతూ, డచ్‌వారు తూర్పు, పశ్చిమ జావాలలో, సుమత్రాలో స్థాపించిన కీలుబొమ్మ ప్రభుత్వాలు రాజీనామా యిచ్చాయని రిపబ్లికన్ ప్రతినిధి సోడర్సనో ప్రకటించాడు.

తీర్మాన పరిపాలన ఏ విధంగా కొనసాగుతున్నదో నివేదించవలసిందిగా మధ్యవర్తి సంఘానికి హెచ్చరిక

ఇతఃపూర్వపు హద్దులకు డచ్‌బలాలు మరలిపోవాలనే నిబంధన ఉపసంహరణ

పారిస్, డిశెంబర్ 24—

ఇండొనీసియాలో యుద్ధం సాగిస్తున్న ఉభయపక్షాలను "సైనికచర్యలను తక్షణం నిలిపివేయవలసిం"దని భద్రతాసంఘం నేడు ఉత్తరువుచేసింది. డిశెంబర్ 18 వ తేదీని అరెస్టుచేసిన రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నోను, ఇతర నాయకులను వెంటనే విడుదల చేయవలసిందని డచ్‌వారిని ఆదేశించింది కూడా.

డిశెంబర్ 12 వ తేదీనుంచి ఇండొనీసియాలో జరిగిన సంఘటనలను వివరిస్తూ, తనకు వెంటనే ఒక నివేదికను పంపించడమేకాక, యుద్ధం తక్షణం విరమించి, రిపబ్లికన్ నాయకులను విడుదల చేయాలని పంపిన ఉత్తరువులు సక్రమంగా అమలుజరిగినదీ, లేనిదీ తనకు తెలియజేయాలని భద్రతాసంఘం ఒక సంయుక్త తీర్మానం ద్వారా ఇండొనీసియాలోని త్రైరాజ్యసంఘాన్ని కోరింది కూడా.

అమెరికా, బ్రిటన్, చైనా, సిరియా, కెనడా, అర్జెంటీనా, కొలంబియాలు తీర్మానానికి అనుకూలంగా వోటువేశాయి. రష్యా, యుక్రెయిన్, బెల్జియం, ఫ్రాన్సులు వోటింగులో పాల్గొనకుండా తటస్థంగా వున్నవి.

భద్రతాసంఘం ఆదేశాన్ని డచ్‌వారు మన్నిస్తారా, లేదా?

పారిస్, డిశెంబర్ 24—

ఇండొనీసియాలో డచ్‌వారు వెంటనే యుద్ధాన్ని విరమించాలని భద్రతాసంఘం చేసిన తీర్మానంపై డచ్ ప్రతినిధి వాన్‌రోయెన్ రాయిటర్ విలేఖరితో ఇలా అన్నాడు:

"ఏ సమయంలో యుద్ధవిరమణ జరపడం ద్వారా ఇప్పటికంటె ఎక్కువ రక్తపాతం జరుగగలదని నా నమ్మకం. ఇందువల్ల, ఇండొనీసియన్ గొరిల్లా సైనికులు అడవులలో దాగి మరింత తీవ్రతరంగా ముట్టడులు జరపడానికి అవకాశం లభించగలదు.

"ఈ తీర్మానాన్ని యథాతథంగా మాప్రభుత్వం అంగీకరించగలదో లేదో చెప్పలేను. తీర్మానాన్ని నేను సూక్ష్మంగా యోచించవలసివుంది. ఈ తీర్మానంద్వారా ఇండొనీసియాలోని మధ్యవర్తిత్వ సంఘంవారికి అపరిమితాధికారం లభించగలదని మాత్రం చెప్పగలను."

ఇండొనీసియాలో డచ్‌వారు ఒడంబడికలను ఉల్లంఘించారనీ, అత్యాచారాలకు పాల్పడ్డారనీ చెయ్యబడ్డ ఆరోపణలు కేవలం కట్టుకథలంటూ రోయెన్ ఒక ప్రకటన చేశాడు కూడా.

భద్రతాసంఘం ప్రయత్నాలు విఫలమైతే, డచ్‌వారిపై తీవ్రతర చర్య: ఇండొనీసియాకు ఇండియా అభయ హస్తం

న్యూఢిల్లీ, డిశెంబర్ 25—

ఇండొనీసియాలో రిపబ్లికన్‌లపై డచ్‌వారి దురాక్రమణను భద్రతాసంఘం గనుక నిలవరించజాలకపోతే, డచ్‌వారిపై తీవ్రతర చర్యల్ని తీసుకోవడానికి ఇండియన్ ప్రభుత్వం వెనుకాడదని ఢిల్లీలోని ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ సోడర్సనోకు ఇండియాప్రభుత్వం వాగ్దాన మిచ్చింది.

నిన్న సింగపూర్‌నుంచి వచ్చిన సోడర్సనో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను కలుసుకున్నాడు. పిమ్మట జర్నలిస్టుల సమావేశంలో ఇండియా ప్రభుత్వం వాగ్దానాన్ని బహిరంగపరుస్తూ, బర్మా, పాకిస్థాన్ ప్రభుత్వాలుకూడా ఇతర చర్యలు తీసుకోగలవని ఆశిస్తున్నానన్నాడు.

బర్మా, పాకిస్థాన్‌లు కూడా డచ్ విమానాలు తమ దేశాలమీదుగా వెళ్ళరాదని నిషేధించడం ఇంతకుముందు జరిగిందే.

మున్నగు ఇండొనీసియన్ నాయకులు ఘోరంగా హింసించబడుతున్నారు. ఇంతకంటె వివరాలను, ఈ సమాచారం తెల్పినవారిని బహిరంగపరచజాలను.

"కొన్ని పత్రికలలో సూచించబడినట్లు, ఇండియాలోగాని, మరొకచోటగాని ప్రవాసంలో ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని స్థాపించే యోచన లేదు.

"జావాలోను, సుమత్రాలోనుకూడా రిపబ్లిక్ ప్రభుత్వం పనిచేస్తూనేవుంది. ప్రెసిడెంట్ సోకర్నో అరెస్టులు చెయ్యబడి వున్నప్పటికీ, స్వతంత్ర ...

(మిగతా 3 వ పేజీలో)

"నిజాం సంస్థానంలో ప్రజా ప్రతినిధులతో తాత్కాలిక ప్రభుత్వ స్థాపన స్టేట్ కాంగ్రెస్‌లోని ప్రస్తుత విభేదాలు సమసిపోతేనే"

చీలికలు తగవని నెహ్రూ హెచ్చరిక

ఉభయవర్గాల మధ్య సామరస్య సాధనకు శ్రీ వి. పి. మీనన్ కృషి

నవాబ్‌తో ఇండియా ప్రధానమంత్రి ఇష్టాగోష్ఠి

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, డిశెంబర్ 24—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌లోని ఉభయవర్గాలకు ఏర్పడిన విభేదాల పరిష్కారంకోసం ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ భగీరథ ప్రయత్నాలు జరుపుతున్నారు. స్టేట్ కాంగ్రెస్‌లోని రెండు వర్గాలకు గల విభేదాలు సమసిపోయేవరకూ సంస్థానంలో అనధికారపూర్వకమైన ఏ లాటి తాత్కాలిక ప్రభుత్వం నెలకొనదని పండిట్ నెహ్రూ నిష్కర్షగా చెప్పినట్టు తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నిన్నరాత్రి ఇక్కడికి వచ్చినవెంటనే స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ స్వామి రామానందతీర్థను, పోటీ కాంగ్రెస్ నాయకుడు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారిని పిలిపించి సమాధాన చర్చలు ప్రారంభించాడు.

పూనుకోవాలని పోటీ కాంగ్రెస్ నాయకులకు పండిట్ నెహ్రూ సలహా యిచ్చాడని తెలుస్తున్నది. ప్రజాసేవాదృష్టితో తమ విభేదాలు పోగొట్టుకునేవరకు అనధికార తాత్కాలిక ప్రభుత్వ స్థాపనను గురించి సంభాషించడం కూడా తగదని పండిట్ నెహ్రూ వారితో అన్నాడట.

రామానందతీర్థ మెమోరాండం

సమాధానానికి నెహ్రూ సూచనలు

పండిట్ నెహ్రూ హామీ

(మిగతా 8 వ పేజీలో)

(మిగతా 8 వ పేజీలో)

"డచ్‌వారు పాత హద్దులకు మరలాలి"

భద్రతా సంఘంలో రష్యన్ తీర్మానం

పారిస్, డిశెంబర్ 24—

భద్రతా సంఘంలో ఇండొనీసియా యుద్ధవిరమణ సందర్భంగా రష్యా ప్రతిపాదించిన తీర్మాన పాఠం యిది:

"రెన్‌విల్లీ ఒడంబడికకు విరుద్ధంగా ఇండొనీసియాలో డచ్‌వారు ముట్టడులు జరపడాన్ని భద్రతా సంఘంవారు నిరసిస్తున్నారు. సైనిక చర్యలను వెంటనే నిల్పివెయ్యవలసిందనీ, సైనిక చర్యలు ప్రారంభం కావడానికి పూర్వం గలస్థానాలకు డచ్ సైన్యాలు నిర్గమించాలనీ, డాక్టర్ సోకర్నో మున్నగు రిపబ్లికన్ నాయకులను డచ్‌వారు వెంటనే విడుదల చేయాలనీ భద్రతాసంఘంవారు ఆదేశిస్తున్నారు. సంఘం సభ్యులతోనహా ఒక విచారణ సంఘాన్ని నియమించడానికి నిర్ణయిస్తున్నారు. ఈ విచారణ సంఘంవారు భద్రతాసంఘంవారి ఉత్తరువు అమలు జరిగేటట్లు చూచి, డచ్, ఇండొనీసియన్ ప్రభుత్వాలకు సమాధానం కుదర్చాలి"

సికిందరాబాద్, డిశెంబర్ 25—

ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నేడు రాజ్‌కోట్ రీజినల్ కమీషనర్ మిస్టర్ బుష్‌తో సౌరాష్ట్ర సమస్యలను గురించి టెలిఫోన్‌లో చర్చించాడు.

మైసూర్‌లోని రేడియో కేంద్రం

త్వరలో బెంగుళూర్‌కు మార్పు

ఆలిండియా బ్రాడ్‌కాస్టింగ్ శాఖ ఆధ్వర్యం కిందకు రాగలదని శ్రీ దివాకర్ వివరణ

మద్రాసు, డిశెంబర్ 25 —

మైసూర్‌లోని రేడియో కేంద్రం "(ఆకాశవాణి)" కర్ణాటక ప్రాంతానికి మరింత కేంద్రమైన బెంగుళూరుకు త్వరలో మార్చబడుతుందని, అప్పుడది ఆలిండియా బ్రాడ్‌కాస్టింగ్ శాఖకింద పనిచేయగలదని ఇండియా ప్రభుత్వ సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

ఈయన ఢిల్లీనుంచి విమానంలో నిన్న సాయంకాలమే చెన్నపురి వచ్చారు.

మరి కొన్ని పట్టణాలలో రేడియో కేంద్రాలు స్థాపించకపోవడానికి సాధనసామగ్రి కొరవడమే కారణమని ఆయన వెల్లడించారు. ఈ సామగ్రికి విదేశాలలోని కంపెనీలకు ఆర్డర్లుయిచ్చివున్నామని, త్వరలో మధ్యంలో అది ఇండియాలో దిగుమతి కావచ్చునని వివరించారు. కాలికట్, అహమ్మదాబాద్‌లోను, హుబ్లీలేక ధర్వార్‌లోను రేడియో కేంద్రాలు నెలకొల్పబడగలవని వెల్లడించారు.

శ్రీ గోపాలస్వామిఅయ్యంగార్

ఆదివారం చెన్నపురి ఆగమనం

మద్రాసు, డిశెంబర్ 24—

ఇండియా ప్రభుత్వం రవాణా శాఖామంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ డిశెంబర్ 28 వ తేదీని (ఆదివారం) చెన్నపురి రాగలరని తెలుస్తున్నది.

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 డిశెంబర్ 28, ఆదివారం

భద్రతాసంఘ తీర్మానం

భద్రతాసంఘం నేటికి తన నామధేయాన్ని కొంతవరకైనా సార్థకం చేసుకున్నది.

"కొంతవరకైనా" అని మేము కావాలనే వ్రాస్తున్నాము.

ఇండొనీసియాపై డచ్‌వారు తక్షణమే యుద్ధాన్ని విరమించాలని తీర్మానించడం ఎంతైనా సముచితం.

ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆదేశించడం సయితం హర్షించదగిన విషయమే.

కాని, ఇతఃపూర్వపు హద్దులకు డచ్ సేనలు మరలిపోవాలని నిర్దేశించడం జరగలేదు.

భద్రతాసంఘం చేసిన నిర్ణయంలో ఇది నిస్సందేహంగా పెద్ద లోపం.

మొన్న జరిపినట్టే, పోయిన సంవత్సరంలో కూడా డచ్‌వారు ఇండొనీసియాపై ఆకస్మికంగా ముట్టడి ప్రారంభించారు. ఇప్పుడు చేస్తున్నట్టే అప్పుడు కూడా రిపబ్లికన్ ప్రాంతాలను పెక్కింటిని చేజిక్కించుకొన్నారు. ఈనాటివలెనే ఆనాడు కూడా భద్రతాసంఘం యుద్ధాన్ని విరమించమని డచ్‌వారిని కోరింది.

అగస్టు 1 వ తేదీని యుద్ధ విరమణ ఆదేశం ప్రకటించబడగా, 4 వ తేదీ నాడుగాని డచ్‌వారు దాన్ని పాటించలేదు. ఆ తర్వాతనైనా తాము ఆక్రమించుకున్న ప్రాంతాలలో మిగిలిపోయిన ఇండొనీసియన్ రిపబ్లికన్ సైనికులను హతమార్చడాన్ని వారు విరమించనే లేదు.

భద్రతాసంఘం ఆదేశాన్ని పాలించడంలో విలంబన చేయడం ద్వారా, పాలించినట్టు నటనచేస్తూనే దాన్ని కొంతవరకు ఉల్లంఘించడం ద్వారా జావాలో మూడింట దాదాపు రెండువంతులను డచ్‌వారు ఆక్రమించుకోగలిగారు.

ఇది చాలదన్నట్టు, భద్రతాసంఘం పంపించిన త్రైరాజ్య మధ్యవర్తి సంఘంవారు రెన్‌విల్లీ ఒడంబడిక పేరుతో ఇండొనీసియన్ రిపబ్లిక్ సరిహద్దులను మరింత సంకుచిత పరిచారు. ఆ ఒడంబడిక ప్రకారం జావాలో మూడింట రెండువంతులపై, మధుర మొత్తంపై, సుమత్రాలో మూడింట ఒక వంతుపై తన అధికారాన్ని పూర్తిగా వదులుకోడానికే కాకుండా, అక్కడనుంచి తన గెరిల్లాలను ఉపసంహరించుకొనడానికి సయితం రిపబ్లికన్ ప్రభుత్వం సమ్మతించవలసి వచ్చింది.

భద్రతా సంఘంపై గల భక్తి గౌరవాలకొద్దీ గడచిన సంవత్సరంలోనే ఇండొనీసియా ఇంత త్యాగాన్ని చేసిన పిమ్మట, డచ్‌వారు కనీసం రెన్‌విల్లీ ఒడంబడికనాటి హద్దులకైనా మరలిపోవాలని ఆదేశించకపోవడం న్యాయమా?

ఎప్పటికప్పుడు ఏదో సాకు కల్పించుకొని, డచ్‌వారు కొత్త ముట్టడిని ప్రారంభించడం, మరికొంత రిపబ్లికన్ ప్రాంతాన్ని కైవసం చేసుకొనడం—ఇంతే జరుగుతుంటే, ఇండొనీసియన్ రిపబ్లిక్ నామమాత్రమైపోదా?

డచ్‌వారు జరిపింది దురాగతమని ఒక వైపున తీర్మానిస్తూనే, ఆ దురాగత ఫలితంగా వారు ఆక్రమించుకొన్న భూభాగాలను వారే నిలుపుకొనవచ్చుననడం కంటె అనుచితాన్ని ఊహించలేము గదా?

కాగా, భద్రతాసంఘం జరిపిన తీర్మానంలో ఎంత పెద్దలోపమున్నప్పటికీ, జరిపిన మేరకైనా అది దాన్ని అమలుపరచగలదో, లేదో చూడవలసి వున్నది.

భద్రతాసంఘం ఆదేశాన్ని మన్నించగలరని తోచదు. ఒకవేళ మన్నించినా, వాగ్రూపంగా మన్నించి, ఆచరణలో దాన్ని తృణీకరించడానికి ఉద్యమించవచ్చు. ఇట్టి పరిస్థితులలో భద్రతాసంఘం సముచిత చర్యను గైకొనగలదా? లేక మరొక ఖండన తీర్మానాన్ని చెయ్యడంతో సరిపుచ్చగలదా?

అందువల్ల ఇండొనీసియాకు ప్రమాదం తప్పిందని గాని, అది స్వాతంత్ర్యం పొందగలదని గాని సంతోషించడం ఎంతమాత్రం తగదు.

డచ్‌వారిపై జరిపి చూడగా, వారు

పాలస్తీనాలో క్రిస్మస్ రోజునకూడా సంఘర్షణలు

నాజరేత్‌పై గుర్తుతెలియని విమానాల దాడి

జెరూసలేం, డిశెంబర్ 24—

క్రిస్మస్ రోజునకూడా యూదీయులు, అరబ్బులు పరిమితంగా సంఘర్షణలు జరుపుతున్నారని ఒక ఇజ్రాయల్ ప్రతినిధి నేడు అన్నాడు.

నజరేత్ చర్చిలో క్రిస్మస్‌నాటి అర్ధరాత్రివేళ ప్రార్థనలకు క్రైస్తవులు సమావేశమైన సమయంలో దేవళంగంటలు క్రిస్మస్ సందేశాన్ని మ్రోయిస్తుండగా ఏదేశానివో గుర్తుతెలియని విమానాలు ఎగరడంతో విమానదాడి హెచ్చరిక జరిగింది.

ఈ ప్రార్థనకు జనరల్ రైలీ కూడా హాజరైనాడు.

కెనడా ఆమోదం

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని కెనడా ప్రభుత్వం తాత్కాలికంగా గుర్తించడానికి నిర్ణయించినట్లు ఒట్టావా నుంచి నేడు ప్రకటించబడింది.

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని గుర్తించడానికి కెనడియన్ ప్రభుత్వం చాలరోజులక్రితమే నిర్ణయించుకున్నదనీ, అయితే, కామన్వెల్తు రాజ్యాలన్నిటికీ తన నిర్ణయాన్ని తెలియజేయడం కోసమే ఇంతవరకు వేచివుందనీ తెలుస్తున్నది.

కామన్వెల్తు రాజ్యాలలో ఇజ్రాయిల్ మొదట గుర్తించినది దక్షిణాఫ్రికా, రెండవది కెనడా.

సిరియాలో లండన్ "టైమ్స్"పై నిషేధం

డమాస్కస్, డిశెంబర్ 24—

యూదీయులకు అనుకూలంగా వార్తలను ప్రకటిస్తున్నదనే కారణాన లండన్ "టైమ్స్"ను, నాలుగు ఇతర పత్రికలను సిరియన్ ప్రభుత్వం నిషేధిస్తూ ఒక ప్రకటన చేసింది.

పోప్ వినతి

లండన్, డిశెంబర్ 24—

పాలస్తీనా వివాదం పరిష్కరించుకొని శాంతిని స్థాపించవలసినదిగా క్రిస్మస్ సందర్భంలో మామూలుగా బ్రాడ్‌కాస్ట్‌చేసే సందేశంలో విజ్ఞాపన చేశారు.

పాలస్తీనా రాజీ సంఘంతో సహకారానికి సిరియా సంసిద్ధత

డమాస్కస్, డిశెంబర్ 24—

పాలస్తీనాలో శాంతిని స్థాపించడానికి మిత్రరాజ్య సమితి నియోగించిన రాజీ సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించే పక్షంలో సిరియా సహించగలదని సిరియన్ ప్రధాని ఖాలిద్ ఎల్. అజెం నేడు అన్నారు.

టర్కీ విషయంలో అనుమానించడానికి అవకాశం లేకపోయినా టర్కీ పత్రికలు ఇటీవల స్నేహభావాన్ని ప్రదర్శించడం లేదన్నాడు.

'వింధ్యప్రదేశ్'ను ఏ రాష్ట్రంలోను లీనం చేయరాదట

సంస్థానాధీశుల తీర్మానం

రేవా, డిశెంబర్ 24—

వింధ్యప్రదేశ్ యూనియన్‌లో చేరిన సంస్థానాధీశులు 35 మంది నేడు వింధ్యప్రదేశ్ రాజప్రముఖ్ అధ్యక్షతన సమావేశమై వింధ్యప్రదేశ్ యూనియన్‌ను ఏ రాష్ట్రంలోను లీనం చేయరాదని తీర్మానించారు.

వింధ్యప్రదేశ్ ప్రధాని శ్రీ అవధేశ్వర ప్రతాప్ సింగ్‌పట్ల విశ్వాసం ప్రకటిస్తూ తీర్మానించారు. సంస్థానాధీశుల ఆస్తిపాస్తుల వివాదాలను పరిష్కరించడానికి నియమించిన సంఘానికి సమావేశ కర్తగా పన్నా మహారాజా నియమించబడ్డాడు.

కలకత్తా, డిశెంబర్ 24—

ఇండియా వాణిజ్యశాఖామంత్రి శ్రీ కె. సి. నియోగి ఢిల్లీనుంచి విమానంలో నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. రేపు కలింపాంగ్‌కు వెళ్లి 28 వ తేదీకి కలకత్తా తిరిగి వస్తారు. జనపనార ఎగుమతి సలహా సంఘం జనపనార రవాణా సలహా సంఘం సమావేశాలలో 29 వ తేదీన పాల్గొంటారు.

రవీంద్రుని సౌందర్యోపాసన: మహాత్ముని త్యాగనిష్ఠ

శ్రీమతి సరోజినిదేవి చిత్రణం

శాంతినికేతన్ డిశెంబర్ 23—

యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీనాయుడు విశ్వభారతి స్నాతకోత్సవంలో నేడు ప్రసంగిస్తూ, గాంధిమహాత్ముడు, రవీంద్రనాథ్‌టాగూర్ ఉభయులు కూడా స్వాతంత్ర్య దేవతను అర్చించిన ఆరాధకులేననీ, వారి సాధనవిధానములు మాత్రం భిన్నములనీ వక్కాణించింది.

ఆమె ఇంకా ఇలా అన్నది:

"కవి కనుక రవీంద్రుడు సౌందర్యోపాసనను వరించాడు. మహాత్ముడు కర్మయోగి కనుక, త్యాగపథాన్ని అనుగమించాడు.

"గురుదేవులు సజీవులైవుంటే, నేడు భారత యువకులలో కానవస్తున్న నూతనోత్తేజాన్ని చూచి ఎంతో ఆనందించేవారు. గాంధి మహాత్ముడు గురుదేవుని ప్రేమించాడు; భారతాత్మ ఆయనలో మూర్తీభవించిందని భావించాడు. ప్రపంచంలో చెలరేగిన ప్రళయంలో సంక్షుభితమైన పిమ్మట భారతాత్మ సాక్షాత్కరింపజేసుకొన్న స్వస్వరూపమది. ఉభయులకూ ప్రాతినిధ్యం వహించేది శాంతినికేతనం. వారిరువురిని వేరు చెయ్యడం సాధ్యంకాదు. నవభారతంలో, ప్రజలకు పునర్జీవం కలిగిస్తున్నది వారే."

జాతీయవిద్య

కాశీ, అలహాబాద్ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సెల్లర్ డాక్టర్ అమరనాథ్‌ఝా స్నాతకోపన్యాసమిస్తూ ఇలా అన్నారు:

"ఇండియాలోని నవీన విద్యాసంస్థలు పాశ్చాత్య జీవనానికిగాని, భారతీయజీవనానికిగాని సంబంధించినవి కావు. సమగ్రమైన జాతీయ విద్యావిధానం రూపొందించబడితే తప్ప, ఏ రంగంలోను కూడా అభివృద్ధి సాధ్యంకాదు. 'జాతీయం' అంటే, సంకుచితమైన జాతీయత అని కాదు. భారత సంస్కృతి, భారత లక్ష్యాలు ప్రతిఫలించాలన్నమాట. చిన్న చిన్న ఉద్యోగాలలో పనిచేసే నిమిత్తం యువకులకు శిక్షణ గరపడానికి పాశ్చాత్య విద్యావిధానం ఆదిలో ఉద్దిష్టమైనా, ఆ విద్యాభ్యాసంవల్లనే పెక్కుమంది సమర్థులైన న్యాయవాదులు, ప్రముఖులైన న్యాయాధిపతులు, ప్రవీణులైన ఇంజనీర్లు, మేధావులైన భిషగ్వరులు, పలుకుబడిగల రాజకీయ కార్యకర్తలు పుదయించారు. కాని, యువజన బాహుళ్యానికి మాత్రం అది నిర్జీవమైన విద్యావిధానంగానే పరిణమిల్లింది. గురుదేవులు దూరదృష్టితో, వివేకంతో ఈ విషయం గ్రహించి శాంతినికేతనాన్ని నెలకొల్పాడు."

విశ్వభారతిని యూనివర్సిటీగా మార్చడానికి బిల్లు

కలకత్తా, డిశెంబర్ 22—

విశ్వభారతిని మామూలు విశ్వవిద్యాలయంగా మార్చే నిమిత్తం ఇండియా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడుతున్న బిల్లువిషయమై శాంతినికేతనంవారు తమ అభిప్రాయాన్ని ఇండియా ప్రభుత్వం విద్యాశాఖకు తెలియజేస్తూ, గురుదేవ రవీంద్రుడు నిర్దేశించిన ఆదర్శాలనుంచి, మార్గాలనుంచి ఏ మాత్రమూ తప్పి చరించవలసివచ్చేటట్టుగా బిల్లులో నిబంధనలు పొందుపరచకూడదని పేర్కొన్నారు.

జపాన్ పునర్నిర్మాణానికి పాటుపడండి

జపాన్ ప్రజలకు టోజో అట్టార్నీ వినతి

టోక్యో, డిశెంబర్ 23—

జనరల్ టోజో భార్య మిసెస్ కట్సూకో టోజో మీ తండ్రి నిజంగా చచ్చిపోయాడని భావించవలదని చెప్పి బిడ్డలను ఓదార్చింది. టోజో ఇంటిగోడలలో ఒకదానికి, సైన్యాధిపతి దుస్తులతో అనేక పతకాలను ధరించిన జనరల్ టోజో చిత్రాలు ఆరు తగిలించబడివున్నవట.

జనరల్ టోజో ప్రభృతులు ఉరితీయబడ్డారన్న సంగతి మొట్టమొదటిసారిగా జపాన్ రేడియో వార్తలలో చెప్పబడింది. వార్తలు చెప్పేసమయంలో ఈ సంగతి వినగానే జనరల్ టోజో భార్యాబిడ్డలను పరామర్శించడం కోసం అనేకమంది వారి ఇంటికి వెళ్ళారు. జనరల్ టోజోకు అట్టార్నీగా వ్యవహరించిన డాక్టర్ ఇచిరోకియోస్ ఈ తీర్పు సక్రమమో, అక్రమమో భవిష్యత్తే నిర్ణయించవలసి వున్నదని అన్నాడు. కేవలం జనరల్ టోజో ప్రాణాలను కాపాడాలని కాక, యుద్ధానికి అతను ఎంతవరకు కృషిచేశాడ దాని ఫలితాన్ని ఆయన అంతవరకు అనుభవించేటట్లు చెయ్యడమే తనవిధి అన్నాడు.

ఎవరు నిందితులు అనే వ్యర్థవివాదాలతో కాలం గడపడం మానివేసి జపాన్ పునర్నిర్మాణానికి తమ శక్తియుక్తులను కేంద్రీకరించి పాటుపడవలసిందని ప్రజలందరికీ ఈయన విజ్ఞప్తి చేశాడు. జనరల్ టోజో ప్రభృతులు ఉరితీయబడ్డారన్న వార్తను వారి కుటుంబాలవారు అతి ప్రశాంతంగా, నిశ్చలంగా విన్నారు.

శ్రీ మణిలాల్ గాంధి

ఇండియాకు ఆగమనం

బొంబాయి, డిశెంబర్ 24—

గాంధిమహాత్ముని పుత్రుడు శ్రీ మణిలాల్ గాంధి నేడు బొంబాయి వచ్చారు. డర్బన్‌లోని "ఇండియన్ ఒపీనియన్" పత్రికకు ఈయన సంపాదకుడు.

ఇండియాలో మూడు నెలలు గడిపి, దక్షిణాఫ్రికా భారతీయులకు సంబంధించినంతవరకు అక్కడి రాజకీయ పరిస్థితిని గురించి ఇండియా ప్రభుత్వ మంత్రులతోను, ప్రజానాయకులతోను ఆయన మంత్రాంగించగలరట.

ఇండియాకు సముజ్జ్వల భావి

"అర్థబలాన్ని, అంగబలాన్ని సమీకరించి నైసర్గిక సంపదలను పెంపొందించిననాడేనని"

డాక్టర్ రాధాకృష్ణన్ అభిభాషణ

మద్రాసు, డిసెంబర్ 24—

"దేశంలో సహజ సంపదను ప్రజలందరి మధ్య మరింత సమానంగా పంచడానికి తగు ఏర్పాట్లు చేయడంద్వారా నిజమైన సాంఘిక ప్రజాస్వామ్యాన్ని స్థాపించడానికి పూనుకోవడమే కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి ఉత్తమ సాధనం" అంటూ, డాక్టర్ యస్. రాధాకృష్ణన్ నిన్న సాయంత్రం లక్ష్మీపురం యువజన సంఘంలో జరిగిన ఒకసభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

"1948, ఆ తరువాత" పున్న అంశాన్ని గురించి ప్రసంగిస్తూ శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు దేశం భవిష్యత్తులో ఎదుర్కోవలసిన సమస్యలను గురించి ప్రస్తావించి, సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూల నాయకత్వం మనకు లభించడం పరిస్థితిని ఎదుర్కోనడానికి మనకు ఎంతో ప్రోత్సాహకరంగా వుంటున్నదని అన్నారు.

గాంధీజీ నిర్యాణంవల్ల ఇండియాకు వచ్చిన లోటునుగురించి ప్రస్తావించి డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు: "ఆయన మనలను కేలూని స్వాతంత్ర్యసౌధం దగ్గరికి తీసుకువెళ్ళి, మనలను స్వేచ్ఛగా వదలిపెట్టేశాడు. ఏ మహదాశయాం కోసం ఆయన జీవించి పాటుపడ్డాడో, ఏ మహదాశయాలను అనుసరించవలసిందని మనకందరికి తరిపీదు ఇచ్చాడో, ఆ మహదాశయాలను మనం విస్మరిస్తే, ఈ స్వాతంత్ర్యం శాశ్వతంగా నిలువనేరదు."

దేశ వ్యవహారాలను తీర్చిదిద్దుతున్న సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూల శక్తిసామర్థ్యాలను ప్రశంసిస్తూ, వీ రుభయులూ భారతదేశ నౌకను ఎన్ని తుపానులు వచ్చిన తట్టుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరుస్తున్నారని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

కరణార్థు లందరికీ తిరిగి బ్రతుకు తెరువు చూపించడం, స్వదేశ సంస్థానాలను పునర్నిర్మించడం నిజానికి చాలా పెద్ద సమస్యలు. ఈ కరణార్థులు తాతముత్తాతలనాటినుంచి వున్న గ్రామాలనుంచి సర్వస్వమూ పెకలించుకొనివచ్చి, సరికొత్త ప్రాంతాలలో మళ్ళీ ప్రారంభంనుంచి బ్రతుకుతెరువు ఏర్పాటుచేసుకోవలసి వచ్చింది. అందువల్ల వారికి తగు సహాయం చెయ్యడం మనందరి కర్తవ్యం. ఇందులో కొంతవరకు సఫలులమైనా పూర్తిగా కృతకృత్యులం కాలేదని చెప్పక తప్పదు. స్వదేశ సంస్థానాల సమస్యను గురించి ప్రస్తావించి డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు: "కేవలం వీరందరు తమ ప్రాంతంలో బాధ్యతాయుత ప్రభుత్వాలను ఏర్పరచుకోవడమే కాకుండా ఉద్యోగం, విద్య, తలదాచుకోడానికి కొంప, ఇతర నాగరిక సౌకర్యాలను సమకూర్చుకునే హక్కులు కూడా వీరికి కలిగించడం ఎంతో అవసరం.

ఈ రెండింటికంటే ఎంతో ముఖ్యమైనది, క్లిష్టమైనది ఆర్థిక సమస్య. చైనాలో, బర్మాలో, మలయాలో జరుగుతున్న సంఘటనలనుబట్టి మనం గుణపాఠాలు నేర్చుకోవలసివున్నది. పరిస్థితులలో మార్పులు మెల్లగా జరుగుతూ వుండడం వల్లనే విప్లవాలు తరచు సంభవిస్తూ వుంటాయి. ఆర్థిక వ్యవస్థను మార్పు చెయ్యడంలో మనం మెల్లగా, జనప్రాయంగా వ్యవహరిస్తూ, కార్మికులు సహకరించాలని కబుర్లు చెబుతూ వుంటే, కార్మికుల కండలను కరిగించి వారి రక్తమాంసాలను దోచుకుంటూ లాభాలు పోసుకుంటూన్న ధనోన్మత్తుల చర్యలను అరికట్టడానికి ప్రయత్నించకుండావుంటే, కార్మికులు ధనస్వాములమధ్య వున్న తర తమ భేదాలవల్ల అసంతృప్తికలగడం సహజం, పరిస్థితులు యథాతథంగా వుండనిచ్చి, కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి మేము పోరాడుతున్నామని కబుర్లు చెప్పడంలో కలిగే ప్రయోజనం ఏమీలేదు.

యజమానులూ, కార్మికులూ ఉభయులూ సమానంగా త్యాగంచేయవలసివచ్చేటట్టు చెయ్యనంతకాలం, మనం ఎవరికైతే మనదేశంలో ప్రవేశమివ్వకూడదని భావిస్తూవున్నామో, వారి చేతుల్లోనే పడుతూవుంటామన్నమాట.

కమ్యూనిజం మనకక్కరలేదని, కార్మికులు మనతో సహకరించవలెనని కబుర్లు చెప్పడంవల్ల వచ్చే ప్రయోజన మేమీ లేదు. ఈ ప్రభుత్వం ధనికులకోసం, ధనికులు నిర్వహిస్తున్న ధనికుల ప్రభుత్వం అనేభావం, విదేశాలలో ప్రజలకు కలిగే అవకాశం మనం ఇవ్వకూడదు. ఈ భావానికి తావులేకుండా చెయ్యకపోతే నిజమైన సాంఘిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం మనకు ఎన్నటికీ సాధ్యం కానే కాదు.

సభ్యవర్తన నియమాలను గురించి కాంగ్రెసు విషయ నిర్ణయసభలో జరిగిన చర్చ గురించి ప్రస్తావించి, ఈ తీర్మానాన్ని అక్కడ అందరూ బలపరిచినతీరును పరికిస్తే, ప్రస్తుతంలో జరుగుతున్న అనేక సంఘటనలపట్ల ప్రజలు అసంతృప్తులై వున్నారన్న సంగతి స్పష్టమవుతున్నదని ఈ హెచ్చరికను మనందరం గమనించవలసి వున్నదని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పైన కేంద్ర ప్రభుత్వంలో బోలెడంత డబ్బు వృధా అవుతూ వుండడం మనకు కనపడుతూ వుంటుంది. కొంతమంది విశేషంగా శ్రమపడుతూ వుండడంకూడా కనపడుతున్నమాట నిజమే. అనేక కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. ఏదో విధంగా ఆ ఉద్యోగాలను నింపడంకూడా జరిగింది. ఇప్పుడు ప్రజలలో అసంతృప్తి నెలకొని వున్నదనే సంగతిని ఇప్పుడు దేశపరిపాలనను నిర్వహిస్తున్నవారు గమనించడం మంచిది. ప్రస్తుతానికి ఈ అసంతృప్తిలోలోపలనే అణగివున్నా, రేపు పెల్లుబికి వాదావ్యక్తం కావచ్చును. ఈ తీర్మానాన్ని, దీనికి లభించిన తోడ్పాటును చూచిన తరువాతనైనా మనం స్వార్థ ప్రవృత్తి, కులమత తత్వాలకు, రాష్ట్రీయ దురభిమానానికి స్వస్తిచెప్పి దేశశ్రేయస్సు ప్రధానంగా స్వార్థరహితంగా సేవ చెయ్యడానికి పూనుకొని, ఇతరులకు ఆదర్శప్రాయంగా వ్యవహరించవలసివున్నది.

"అంతర్జాతీయ రంగంలో ఇండియాకు ఒక ప్రముఖ స్థానమున్నదని, ఏ వర్గాలతోనైనా చేరితే ఆయావర్గాలమధ్య ఇండియా మధ్యవర్తిత్వం నెరపజాలదని మనం వాదిస్తూవుంటాము. కాని ఇండియాలో ప్రజలు మానసికంగా, శారీరకంగా, దారిద్ర్యంతో బాధపడుతూవున్నంతకాలం ఇండియా అలా చెయ్యలేదు. ప్రపంచ సంఘాలలో తన పలుకుబడిని ఉపయోగించడానికి ముందు ఇండియా తన గౌరవాన్ని పెంపొందించుకోవలసివున్నది.

డాక్టర్ రాధాకృష్ణన్ ఇంకా ఇలా అన్నారు: "ఇప్పుడు మనదేశానికి కావలసినదల్లా, పైనుంచి క్రిందవరకూ అందరూ శిక్షణను అలవర్చుకొని తమ శీలాన్ని పెంపొందించుకోవాలి. ఇప్పుడు మనకు ప్రతిచోట స్వార్థపరాయణత్వం విచ్చలవిడిగా కానవస్తున్నవి. బ్రిటిష్ పరిపాలనను కూలద్రోయడానికిముందు మనం చేసిన పెద్ద వాగ్దానాలను నిలబెట్టుకోడానికి ఇప్పుడు గట్టిప్రయత్నం చెయ్యాలి.

సామాన్య ప్రజానీకానికి ఇంకా స్వాతంత్ర్యం అనుభూతిలోకి రాలేదు. ఇప్పటికీ తమపై ఏవో బంధనాలు వున్నవని వారు తలపోస్తున్నారు. ఈ భావం వారిలో నెలకొని వున్నంతకాలం మన స్వాతంత్ర్యం సార్థకమైనట్లు చెప్పలేము. మరింత వివరంగా చెప్పాలంటే అధికారం చేజిక్కడంతో మనం ఉన్మత్తులమై పోతున్నామన్నమాట. ఇందువల్ల మనం స్వాస్థ్యాన్ని కోల్పోయాము. ఎంత పెద్ద అధికారం చలాయిస్తూ వున్నా మనం వినమ్రులమై వుండి, మన దేశంలో ప్రజల శీల సంపదను పెంపొందింపచెయ్యడానికి పాటుపడాలి."

ప్రపంచ వ్యవహారాలలో ఇండియా పాత్రను వివరిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు:

"చైనా పరిస్థితి చూస్తే, భద్రతా సంఘంలో ఆ స్థానాన్ని మరొకరు ఆక్రమించవచ్చునన్నట్టు తోస్తున్నది. ఇండియా పలుకుబడి చాలా ఎక్కువగా వుంటే, ఇండియాకు ఆ స్థానం లభించవచ్చు కాని నేటివరకు తాత్కాలికంగా నియమించదగు ఆరురాజ్యాలలోను ఇండియా ఒకటని పేర్కొనడం జరగలేదు. అక్కడ మనం మాట్లాడిన ప్రతిమాట ఇండియాలో ప్రతికలలో తిరిగి ప్రకటించబడుతున్నా, అంతర్జాతీయ వ్యవహారాలలో మనపలుకుబడి మనం అనుకున్నంత హెచ్చుగా లేదు. అయినా ఆ అంతర్జాతీయ సంస్థలలో ఇండియాకు ప్రాతినిధ్యం వహించే మన ప్రతినిధులలో కొందరు, మిత్రరాజ్యసమితి ఆశయాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నాము అని మనం భావించిన వైఖరిని అవలంబిస్తున్న మాట నిజమే."

1949 వ సంవత్సరం అంత ఆశావహంగా వుండకాలదని శ్రీ కృష్ణమాచారిగారు చెప్పిన మాటలను ప్రస్తావించి డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు: "భవిష్యత్తు ఒక క్రమపద్ధతిని ఉంటుందని చెప్పడానికి లేదు. అంతా భగవదిచ్ఛననుసరించి జరుగుతూవుంటుంది. ఇటీవల జరిగిన అమెరికా అధ్యక్షపదవి ఎన్నికలలో ప్రజలు జోస్యం చెప్పినదానికి కేవలం వ్యతిరేకంగా జరిగింది. కేవలం మానవ నిర్ణయాలనుబట్టే భవిష్యత్తు అంతా జరగబోదని. ఈ ఒక్క సంఘటననుబట్టే చెప్పవచ్చును. మీకు ధైర్య సాహసాలు, ప్రతిభ వుంటే భవిష్యత్తును మీ ఇష్టం వచ్చినదారికి త్రిప్పవచ్చు. అప్పుడు మీ భవిష్యత్తు సముజ్జ్వలంగా వుంటుంది.

మన భవిష్యత్తు ఎలావుంటుంది? అని ప్రశ్నించే వారందరికి ఒక్కమాట చెప్పదలిచాను. దీనికి సమాధానం మీమీదనే ఆధారపడి వున్నది.

మీకు సహజసంపద అతి విస్తారంగా వున్నది. మీ సాంప్రదాయాలు సుసాంప్రదాయాలు. అంగబలానికి కొదువలేదు. వీటన్నింటిని ఒకచోట సమీకరించగలిగిననాడు మన భవిష్యత్తు సముజ్జ్వలంగా వుండగలదు.

మనకు పండిట్ నెహ్రూవంటి ఆత్మాన్వేషణ తత్పరులైన పరిస్థితులను సరిగా అర్థంచేసుకోగల నాయకులు, ప్రభుత్వ విధానాలను గురించి అసంతృప్తులైన ప్రజలు వుండడం ఒక శుభలక్షణం. ప్రతిప్రభుత్వానికి, సమర్థవంతమైన ప్రతిపక్షం వుండడంకూడా ఎంతో అవసరం. మనలో "అన్నీ బాగానే వున్నాయిలే" అనే సంతృప్తి పెరగనంతకాలం మన భవిష్యత్తు సముజ్జ్వలంగానే వుండగలదని భావించడానికి ఎంతో అవకాశంవున్నది" శ్రీ కె. యస్. రామస్వామిశాస్త్రిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

మద్రాస్ పార్క్ ఫెయిర్

చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్ గారిచే ప్రారంభోత్సవం

మద్రాస్, డిశెంబర్ 24—

ఏ విధమైన జాతివిచక్షణ, వర్గవైషమ్యాలు, కులభేదాలులేకుండా అన్నిభాషలవారు కలిసిమెలసి ఆనందోత్సాహాలతో కాలయాపన చేయడానికి "పార్క్‌ఫెయిర్" తోడ్పడినట్లుగా మహాసభలు కూడా తోడ్పడలేవని మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు నేటి పుదయం పీపిల్స్‌పార్క్‌లో పార్క్‌ఫెయిర్, ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవంచేస్తూ ఉద్ఘాటించారు.

సౌత్ ఇండియన్ అథ్లెటిక్ అసోసియేషన్‌వారు పార్క్‌ఫెయిర్‌ను, ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నారు. పారిశ్రామిక వస్తుప్రదర్శన, చిత్రకళా ప్రదర్శనకూడా ఏర్పాటుచేయబడినవి. జనవరి 16 వ తేదీ వరకు వస్తుప్రదర్శన వుంటుంది జనవరి రెండవ తేదీవరకు కార్పొరేషన్ స్టేడియంలో ఆటల పోటీలు జరుగుతవి.

అఖిలభారత ఖాదీ, పారిశ్రామిక వస్తుప్రదర్శనం

చెన్నపురిలో శ్రీ కామరాజనాడార్‌చే ప్రారంభోత్సవం

మద్రాసు, డిశెంబర్ 25—

అఖిలభారత ఖాదీ, స్వదేశీ, పారిశ్రామికవస్తు ప్రదర్శనను నేలసంఖ్యలో సందర్శించి తాము ప్రయోజనం పొందడమేకాకుండా దేశానికికూడా సహాయం చేయవలసిందని తమిళనాడు కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజనాడార్ నిన్న పుదయం తేనాంపేటలో ఆ వస్తుప్రదర్శనకు ప్రారంభోత్సవంచేస్తూ విజ్ఞప్తిచేశారు.

ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి మద్రాసు ప్రభుత్వం ఆహారశాఖామంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ అధ్యక్షత వహించారు. వస్తుప్రదర్శన జయప్రదంగా జరగడానికి తోడ్పడవలసిందని, ప్రదర్శన జరుగుతున్న ఆవరణలోనే కాంగ్రెస్ దేవాలయం నిర్మించాలని, స్వర్గీయ సత్యమూర్తి కన్న కలలు ఫలించడానికి సహాయపడవలసిందని ప్రజానీకానికి విజ్ఞప్తిచేస్తూ డాక్టర్ రాజన్ ఉపన్యసించారు.

ప్రారంభోత్సవానికి మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్, తక్కిన మంత్రులు, డాక్టర్ పి. సుబ్బరాయన్ హాజరయ్యారు.

స్వతంత్రభారతంలో తమిళనాడు కాంగ్రెస్ సంఘ ఆధ్వర్యాన జరిగిన ప్రథమ ప్రదర్శన యిది.

ఈ ప్రదర్శనలో చాలా స్టాల్స్ వున్నవి. వీటిలో మద్రాసు, కొచ్చిన్, మైసూర్, తిరువాన్కూర్ ప్రభుత్వాలకు చెందిన వివిధశాఖలవారు మూడింట రెండు వంతులను తీసుకొని విద్యా ప్రబోధకమైన వాటిని ప్రదర్శనకు పెట్టారు. ఒక నెలవరకు ఈ ప్రదర్శన జరగగలదని తెలుస్తున్నది.

మద్రాసు ప్రభుత్వంవారి స్టాల్స్‌లో హైడ్రో ఎలక్ట్రిక్ విభాగానికి చెందిన ప్రదర్శన అతి విశిష్టమైనది, పరిశ్రమలు వ్యవసాయానికి సంబంధించిన ప్రదర్శనకు పెట్టిన వివిధ యంత్రాలు ఆకర్షణీయంగా వున్నవి. ప్రజారోగ్య శాఖ, మత్స్య శాఖ, పబ్లిక్‌వర్క్సు శాఖవారుకూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

పబ్లిక్‌వర్క్సు శాఖవారు నిర్మించిన గృహాలు కూడా చూడదగినవి. చౌకగా గృహనిర్మాణం సాగించే సందర్భంలో వీరు కొన్ని నమూనాలను నిర్మించి ప్రదర్శనకు పెట్టారు.

తిరువాన్కూర్, మైసూర్ ప్రభుత్వాలవారు కుటీర పరిశ్రమల వైశిష్ట్యాన్ని నిరూపించే కొన్ని వస్తువులు ప్రదర్శనకు పెట్టారు.

ఇవిగాక "ఆర్ట్ గ్యాలరీ" (చిత్రకళా ప్రదర్శన) కూడా వున్నది.

విద్యానగర్

ఈ ప్రదర్శనలోని "విద్యానగర్"ను (విద్యా విషయక చిత్రపటాల ప్రదర్శన) మంత్రి శ్రీ టి. ఎస్. అవినాశిలింగంచెట్టియార్ ప్రారంభోత్సవం జరిపారు. శాశ్వతంగా ఇటువంటి ప్రదర్శనలు ఒకచోట ఏర్పాటుచేయడం ప్రభుత్వాలోచనలో వున్నదని ఆయన ఈ సందర్భంలో వెల్లడించారు. టీచర్స్ ట్రెయినింగ్ కాలేజీ, టీచర్స్ కాలేజీలో ఇవి ఏర్పాటు చేయబడుతుందని వివరించారు.

వృత్తివిద్య, వ్యాయామవిద్య, ఆటలు, వయోజనవిద్య, పౌరధర్మాలలో శిక్షణ, కేవలం నృత్యాలు మున్నగువాటికి సంబంధించిన ప్రదర్శన. తెలంగాణ విద్యా విధానానికి సంబంధించిన చిత్రపటాలుకూడా ప్రదర్శనలో వున్నవి.

చెన్నపురిలో ఆర్. ఎస్. ఎస్. సభ్యుల అరెస్టులు

కొంతమందికి శిక్షలు

మద్రాసు, డిశెంబర్ 24—

ఆర్. ఎస్. ఎస్. ఉద్యమంలో పాల్గొన్న 61 మంది స్వయంసేవకులకు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు నేడు మూడేసినెలల చొప్పున శిక్ష విధించారు. 24 మంది హామీ ఇచ్చినమీదట ప్రాసిక్యూట్ చేయబడ్డారు. మిగిలినవారి కేసుల విచారణ జనవరి 24 వ జరుగుతుంది.

సేలంలో 22 వ తేదీన రాంజీపుళియి అనే సంఘచాలక్, మరి ఆరుగురు స్థానిక కాలేజీ విద్యార్థులు అరెస్టు చేయబడినారు.

గతవారంలో విజయవాడలో సత్యాగ్రహం చేయడానికి అనంతపురంనుంచి వెళ్లిన 195 మంది వాలంటీరు క్షమాపణపత్రాలు ఇచ్చి తిరిగి అనంతపురం చేరారు.

త్రైశూలూరులో మొన్నను ఆరుగురు స్వయంసేవకులు అరెస్టు అయినారు.

మైసూరులో 35 మంది వాలంటీర్లకు మూడేసి నెలల చొప్పున శిక్షలు విధింపబడినవి.

కలకత్తాలో 25 వ తేదీన 12 మంది ఆర్. ఎస్. ఎస్.వారు అరెస్టు అయినారు. ఇద్దరు కమ్యూనిస్టులను కూడా పోలీసులు అరెస్టుచేశారు.

144 వ సెక్షన్‌ను ధిక్కరించిన నేరానికి న్యూఢిల్లీలో 25 వ తేదీన 22 మంది అరెస్టు అయినారు.

సి. పి. లో

సి. పి., బేరార్‌లో మొత్తంమీద 4,600 మంది అరెస్టు అయినారని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

వీరిలో 2,000 మందికి జరిమానాలు, శిక్షలు విధించబడినవి. అనేకమంది క్షమాపణ పత్రాలు ఇచ్చారు. అరెస్టులలో 168 మంది ప్రభుత్వ ఉద్యోగులు కూడా వున్నారు.

ఉద్యమప్రారంభంలో రోజుకు 450 మంది చొప్పున అరెస్టు అయినారు. కాని, ఇప్పుడు రోజుకు 100 మందిమాత్రమే అరెస్టు అవుతున్నారు. ఉద్యమ తీవ్రత నానాటికి తగ్గిపోతున్నదని వార్తలు వస్తున్నవి.

అలహాబాదు, డిశెంబర్ 25—

ఆలిండియా మోమిన్ సభ కార్యవర్గంవారు మొన్నను ఇక్కడ సమావేశమై నాలుగు గంటలసేపు సంప్రతింపులు జరిపి తిరిగి నేడు సమావేశం కావడానికి నిర్ణయించుకొన్నారు. అబ్దుల్ క్వయూం అన్సారీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించాడు.

చైనాలో రాజీకి ప్రయత్నం

కమ్యూనిస్టులతో సంభాషణలకు చాంగ్ ప్రభుత్వోద్యోగుల యత్నం

ఒక పాశ్చాత్యరాజ్యం తోడ్పాటుకు విజ్ఞాపన

నాన్‌కింగ్, డిసెంబర్ 23—

కమ్యూనిస్టులతో రాజీ విషయమై సంభాషణల పునఃప్రారంభానికి వీలుగా వారితో సంపర్కం పెట్టుకోవలసినదిగా చైనీస్ ప్రభుత్వోద్యోగులు ఇక్కడి పాశ్చాత్య రాజ్య రాయబారులలో ఒకరిని కోరినట్లు ఒక అధికార వర్గంవారు నేడు తెలుపుతున్నారు. (యు. పి. ఎ.)

యుద్ధం కొనసాగించడంలో అమెరికానుంచి సంపూర్ణ సహాయం పొందలేకపోయినట్లు అధికార పూర్వకంగా చైనీస్ ప్రభుత్వం అంగీకరించిందనడానికి నిదర్శనం కొత్త ప్రధాని డాక్టర్ సన్‌ఫో ప్రసంగమే నని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

చైనా విదేశాంగ విధానంలో ఇక ముఖ్యమైన మార్పురాగలదని, యునైటెడ్ స్టేట్స్‌పై పూర్తిగా ఆధారపడే పద్ధతికి స్వస్తిచెప్పి, రష్యాతో సమాధాన పూర్వక వైఖరికి అది మారవచ్చునని వీరు జోస్యం చెబుతున్నారు.

షాంగ్‌హైలో కరెన్సీ విలువ దిగజారుడు

క్రిస్మసరోజులలో చైనీస్ ప్రభుత్వం రాజకీయంగాను, సైనికంగాను కూడా విషమపరిస్థితుల నెదుర్కొనవలసి వుంటుందేమో అన్న భయంతో సెంట్రల్ బ్యాంకు ప్రజలకు బంగారం అమ్మకాన్ని నిలిపివేయడంతో షాంగ్‌హైలో చైనీస్ కరెన్సీ విలువ విపరీతంగా దిగజారిపోయింది.

చైనా: కాల్గాన్ పట్టణం కమ్యూనిస్టు సైనికదళాల కైవసం

ఉత్తరచైనాలో మార్షల్ చాంగ్‌కై-షేక్ కీలకస్థావరం

నాన్‌కింగ్, డిసెంబర్ 24—

పీపింగ్‌కు వాయవ్య దిశను 100 మైళ్ల దూరంలోని కాల్గాన్ పట్టణాన్ని వశపరుచుకొన్నామని చైనీస్ కమ్యూనిస్టు రేడియో నేడు ప్రకటించింది. ఉత్తర చైనాలోని చాంగ్‌కై-షేక్‌కు చెందిన కడపటి కీలక స్థానాలలో కాల్గాన్ ఒకటి.

పట్టణంలోని ప్రభుత్వ సైనికులను పూర్తిగా నిశ్శేషం చేసివేశామని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

పీపింగ్‌లో పరిస్థితి మొత్తంమీద యథాతథంగా, శాంతంగానే వుందని జనరల్ ఫుటిసోయీ ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

ప్రభుత్వపక్ష మోటారు, కవచశకట దళాలకు ప్రధానోద్యోగిగా వ్యవహరించడంకోసం జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ రెండవ కుమారుడు లెఫ్టినెంట్ కర్నల్ చియాంగ్ వైకూ నిన్న పీపింగ్‌కు వచ్చాడని అర్ధాధికార వార్తలు తెలుపుతున్నవి.

నగరం ప్రశాంతంగా వున్నటికీ వీధులు సైనికులతో కిటకిటలాడుతూ వున్నవి.

క్రిస్మస్ పండుగ రోజుల దగ్గర పడుతున్న [illegible] శివార్లలో దూరాన వినిపిస్తున్న శతఘ్ని కాల్పులను గురించికాక, ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోవడంవల్లనే ప్రజలు ఎక్కువగా ఆందోళన పడుతున్నారు.

కొత్త విమానాశ్రయ నిర్మాణం పూర్తికావడంతోనే పీపింగ్‌నుంచి స్త్రీలు, పిల్లలు, ప్రభుత్వం పనిమీద వెళ్ళేవారు మాత్రమే నగరంనుంచి బయటకు వెళ్ళవచ్చుననే నిబంధనను ప్రభుత్వాధికారులు ప్రకటించారు.

నాన్‌కింగ్‌కు వాయవ్యంగా ప్రభుత్వబలాలను కమ్యూనిస్టులు చుట్టుముట్టినచోట మంచు విపరీతంగా కురుస్తున్నందున అక్కడ పోరాటం నిలిచిపోయింది.

టిన్‌సిన్ పరిస్థితి

పీపింగ్‌కు ఆగ్నేయంగా 70 మైళ్ళదూరంలోని టిన్‌సిన్ దగ్గర కమ్యూనిస్టులు నగరం ఉత్తర శివార్లలోని తమ సేనలను ఉపసంహరించుకొంటున్నారనీ, ప్రభుత్వ సైనికులు పెక్కుస్థానాలను పునరాక్రమించుకొన్నారనీ ప్రభుత్వవర్గాలనుంచి వచ్చినవార్తలు తెలుపుతున్నవి. కమ్యూనిస్టు సైనికులు నగరం వాయవ్యదిశనుంచి ఈశాన్యంగా వెళుతున్నారట.

నగరం దక్షిణ శివార్లలోని పరిస్థితి ఉద్రిక్తంగా వున్నదనీ, విమానాశ్రయంపై కమ్యూనిస్టుల ముట్టడి ఇంకా ప్రారంభంకాలేదనీ ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

నగర రక్షణలో తోడ్పడడానికి టిన్‌సిన్ మునిసిపాలిటీ అధికారులు 50,000 మంది కార్మికులను పేకరిస్తున్నారు.

"కమ్యూనిస్టు రేడియో ప్రకటనలు వినరాదు"

నాన్‌కింగ్ ప్రజలకు సేనానుల ఉత్తరువు

నాన్‌కింగ్, డిసెంబర్ 25—

కమ్యూనిస్టు రేడియో ప్రకటనలను వినరాదని నాన్‌కింగ్ ప్రజలకు అక్కడి సైన్యాధికారులు నేడు ఉత్తరువు చేశారు.

విన్నవారికి తీవ్రమైన శిక్షలు విధించబడగలవని హెచ్చరించారు.

కమ్యూనిస్టు ప్రచారం ప్రజల నైతిక ధైర్యాన్ని దెబ్బగొట్టగలదనే ఉద్దేశంతోనే ఇలా చేశామని అధికారపూర్వకంగా ప్రకటించారు.

సూడాన్ అసెంబ్లీ తొలి సమావేశం

ఖార్టూమ్, డిసెంబర్ 23—

సూడాన్ లెజిస్లేటివ్ అసెంబ్లీ నేడు తొలిసారిగా సమావేశమైనపుడు బ్రిటిష్ గవర్నర్ జనరల్ సర్ రాబర్ట్ హోయీ ప్రసంగిస్తూ సూడాన్ సంపూర్ణ స్వపరిపాలనాధికార సాధనలో మొదటిచర్యను తీసుకొన్నట్లయిన దన్నాడు.

ఈ సమావేశంలో తొలిసారిగా ముగ్గురు సూడానీస్ మంత్రులు, పదిమంది ఉపమంత్రులు పాల్గొన్నారు.

1 వ పేజీ తరువాయి

ఇండియా ప్రభుత్వం హామీ

"ప్రపంచ ప్రజాభిప్రాయానికి డచ్‌వారిపై ఆగ్రహం కలిగింది. మధ్యప్రాచ్యంనుంచి ఆస్ట్రేలియావరకు డచ్ నౌకలు, విమానాలు నిషేధించబడడం త్వరలోనే జరగగలదని మనం ఆశించవచ్చు."

జావాలో డచ్ సైనికబలం

జావాలో డచ్ సైనిక బలాల వివరాలను తెల్పుతూ సోదర్సనో యిలా అన్నారు:

"జావాలో యుద్ధానికి పూర్వం డచ్‌వారికి 40,000 మంది సైనికులు వుంటే, ఇప్పుడు 1,40,000 మందికి పైగా సైనికులు వున్నారు. ఇండొనీషియన్ సైనికులు సుమారు 2,00,000 మంది వున్నారు. కాని, డచ్‌వారికి వున్నట్టుగా ఇండొనీషియన్ సైనికులకు ఉత్తమ యుద్ధ సామగ్రి లేదు.

"డచ్‌వారి దురాక్రమణ ఫలితంగా రిపబ్లికన్ వర్గాలలో భేదాభిప్రాయాలు సమసిపోగలవనీ, అన్నివర్గాలవారు ఐకమత్యంగా ప్రతిఘటన జరపగలరనీ ఆశిస్తున్నాను.

ఇండొనీషియన్ రిపబ్లిక్‌లో కీలుబొమ్మ ప్రభుత్వాన్ని స్థాపించాలని డచ్‌వారి తంత్రం. కాని, ఇంతవరకు ఇండొనీషియన్లలో ఏ వర్గంవారినుంచి కూడా డచ్‌వారు సహకారం పొందలేకపోయారు. అయితే, రిపబ్లికన్ ప్రభుత్వ స్థాపన విషయమై దానిపై ఆగ్రహం కలిగిన కొందరు దేశద్రోహులు మాత్రం డచ్‌వారికి సహాయపడుతున్నారు.

"కమ్యూనిస్టులు, నేషనలిస్టులు ప్రభుత్వంతో గల విభేదాలను విస్మరించి, డచ్ దురాక్రమణను ప్రతిఘటించగలరని నమ్ముతున్నాను."

యుద్ధగమనం వివరిస్తూ సోదర్సనో యిలా అన్నాడు:

"డచ్‌వారు నౌకలలో సైనికులను తెచ్చి జావా ఉత్తర తీరాన దించారు. డచ్ సైనికులు జెపారా, పెటోలంగను లవరకు పురోగమించారు. వారు వచ్చేలోగా ఈ గనులు పూర్తిగా దగ్ధం చెయ్యబడ్డాయి.

"డచ్‌వారు పశ్చిమ దిశనుంచి ముట్టడి ప్రారంభించి, జోగ్జకార్తాకు 50 మైళ్ళ దూరంలో గల వోర్‌వోరెజ్జో వరకు పురోగమించారు. కాని, తూర్పు దిశనుంచి పదిమైళ్ళు మాత్రమే పురోగమించ గలిగారు.

"సుమత్రాలో డచ్‌వారు సిటీపై దిగే విమానాలను సెంకరక్ సరస్సులో దించి, సరస్సు సమీపంగా గల పొలోక్‌ను పట్టుకున్నారు.

"మార్షల్ ప్రణాళికద్వారా డచ్‌వారికి సహాయం లభించినందున, ఇండొనీషియనులపై యుద్ధం జరపడానికి తగినంత సాధన సామగ్రిని సంపాదించుకోగలిగారు. తద్విధంగా ఇండొనీషియాను శాశ్వతంగా తమకింద బానిసదేశంగా అట్టేపెట్టుకోవాలని చూస్తున్నారు."

లక్నో సభలో డచ్ చర్య ఖండన

లక్నో, డిసెంబర్ 23—

మిత్రరాజ్యసమితి లక్ష్యాల ప్రచారానికై ఇక్కడ ఏర్పడిన భారతీయ సంఘం నేడొక సమావేశం జరిపి, "ఇండొనీషియా సమస్యలో వెంటనే జోక్యం కలిగించుకొని, డచ్‌వారు తమ సేనలను వెంటనే ఉపసంహరించుకోనేట్లుచేసి ఇండొనీషియా సమస్య శాంతియుతంగా న్యాయసమ్మతంగా పరిష్కారమయేటట్లు చూడవలసింద"ని భద్రతాసంఘానికి, అగ్రరాజ్యాలవారికి విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం ఆమోదించింది.

ఈ సమావేశానికి ఆచార్య నరేంద్ర దేవ అధ్యక్షత వహించాడు.

ఇండొనీషియాలో డచ్‌వారు అక్రమంగా ప్రారంభించిన ఈ దారుణ సైనికచర్య ఇండియా మున్నగు ఇతర ఆసియారాజ్యాల క్షేమ స్వాతంత్ర్యాలకు ఉపద్రవకరంగా పరిణమించడమే కాకుండా దీనిని కొనసాగనిచ్చినట్టయితే మిత్రరాజ్య సమితి స్థాపనోద్దేశాలకే మోసం రాగలదని కూడా తీర్మానంలో పేర్కొన్నారు.

"డచ్ నౌకలను బహిష్కరించండి"

రేవు కార్మికులకు ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబర్ 24—

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ మానెక్ గాంధి నేడు ఈ క్రిందివిధంగా ఒక ప్రకటన చేశారు:

"ఇండొనీషియా ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోడానికి సాగిస్తున్న పోరాటంపట్ల తమ సానుభూతికి తార్కాణంగా ఇండియా రేవులలోని కార్మికులు, నావికులుకూడా డచ్ నౌకలలోని సరుకును దింపడానికి సహాయాన్ని నిరాకరిస్తూ, డచ్ నౌకలను బహిష్కరించవలసిందని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విజ్ఞప్తి చేస్తున్నది.

"దురాక్రమణపరులైన డచ్‌వారికి ఆంగ్లో-అమెరికన్ ఇంపీరియలిస్టులు సహాయ సహకారాలను అందజేస్తున్నప్పటికీ డచ్ ఇంపీరియలిస్టుల దురాగతాలను ప్రతిఘటిస్తూ ఇంతకాలంగా వారితో పోరాడి, ఆరితేరిన ఇండొనీషియా ప్రజలు తమ దేశంలో ప్రజాస్వామిక శక్తులనన్నిటిని కూడగట్టుకొని సమైక్యతతో తమ అమూల్య స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోగలరని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ గాఢంగా విశ్వసిస్తున్నది."

డచ్ నౌకల బహిష్కారం

బొంబాయి నావికుల చర్య

బొంబాయి డిసెంబర్ 24—

15,000 మంది సభ్యులుగల జాతీయనావికుల యూనియన్ బొంబాయిరేవుకు వచ్చే డచ్ నౌకలను బహిష్కరించవలసిందని తన సభ్యులందరకు ఉత్తరువుచేసిందని ఈ యూనియన్ ఉపాధ్యక్షుడు మిస్టర్ ఎమ్. ఇ. సెరాంగ్ నేడొక ఇంటర్వ్యూలో తెలియజేశాడు. (యు. పి. ఐ.)

న్యూఢిల్లీ, డిసెంబర్ 24—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీ సమావేశం 28 వ తేదీన న్యూఢిల్లీలో జరుగుతుంది.

కొత్త విమానమార్గానికై డచ్‌వారి తాపత్రయం

బటేవియా, డిసెంబర్ 24—

హాలెండ్, ఇండొనీషియాలమధ్య ప్రయాణాలు చేసే డచ్ విమానాలు ఇండియా, పాకిస్తాన్, సింహళాలలో దిగరాదని ఆ ప్రభుత్వాలు నిషేధించడంచేత, తమ విమానాల ప్రయాణాన్ని సాగించగల కొత్తమార్గం త్వరలో ఏర్పడగలదని ఈ విమానాల కంపెనీ కే. ఎల్. ఎం. మేనేజరు ప్రకటించాడు.

లండన్ స్వరాజ్య భవనంలో నిరసన సభ

లండన్ డిసెంబర్ 23—

నేడు లండన్‌లోని స్వరాజ్యభవనంలో జరిగిన సమావేశంలో ఇండొనీషియన్ రిపబ్లిక్‌ను గురించి సమష్టిగా తగు చర్య తీసుకొనే నిమిత్తం వెంటనే అఖిల ఆసియా రాజ్యాల మహాసభను జరిపించవలసిందని ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

డచ్‌వారి సైనికచర్యను ఖండిస్తూ పండిట్ నెహ్రూ చేసిన ప్రకటనకు హర్షిస్తున్న ఈ తీర్మానంలో ఇంకా యిలా వున్నది:

ఆగ్నేయ ఆసియా, ఇంపీరియలిస్టు దారుణ విధానాలకు స్వస్తిజరగాలంటే ఈ సందర్భంలో వాచానిరసనలను తెల్పడంతో చాలదు. సమ్మిళితమైన ప్రతిఘటన కార్యక్రమానికి వెంటనే పూనుకోవలసివున్నది."

ఈ సభవారు మరొక తీర్మానంద్వారా ఇండొనీషియాలో వెంటనే యుద్ధవిరమణ ఉత్తరువును అమలుజరిపించి, నిర్నిబంధంగా డచ్ సేనలు కొత్త ప్రాంతాలకు ఉపసంహరించుకోబడేటట్లు, నిర్బంధంలో వున్న ఇండొనీషియన్ నాయకులు విడుదల అయేటట్లు చూడవలసిందని మిత్రరాజ్య సమితికి విజ్ఞప్తిచేశారు.

'డచ్ ఇంపీరియలిజం నశించాలి'

ఢిల్లీలో డచ్ రాయబారి కార్యాలయంవద్ద విద్యార్థుల నినాదాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—

"డచ్ ఇంపీరియలిజం నశించాలి", "సోకర్నో విడుదల కావాలి" అంటూ వందమంది ఢిల్లీ విద్యార్థులు నేడు ఊరేగింపుగా నినాదాలుచేస్తూ డచ్ రాయబారి కార్యాలయం దగ్గర ఇండొనీషియా రిపబ్లికన్ ప్రభుత్వం తరఫున ప్రదర్శనలు చేశారు. వీరిని పోలీసులు వెంటనే అరెస్టుచేసి సాయంకాలానికి విడుదల చేశారు. పోలీసు సూపరింటెండెంటు ఒక పత్రికా విలేఖరితో మాట్లాడుతూ ఢిల్లీలో 144వ సెక్షన్ జారీ చేయబడిందని దీన్ని వ్యతిరేకించి సైకిళ్ళమీద ఊరేగింపులు జరిపారు గనుక అరెస్టులు జరిగినవని అన్నాడు.

1 వ పేజీ తరువాయి

యుద్ధ విరమణ ఉత్తరువు

డచ్‌వారి దురాగతంపై భద్రతాసంఘ తీర్మానం

యుద్ధాన్ని ఎదుర్కొనగల స్థితిలో లేదు గనక, అట్టి ప్రమాదాన్ని నివారించే వుద్దేశంతో మా ప్రభుత్వం అమెరికన్ తీర్మానాన్ని బలపరుస్తున్నది"

జాపనీస్ ఇంపీరియలిస్టు దుష్టశక్తుల దురాక్రమణయత్నాన్ని ఇండొనీషియా ప్రతిఘటించిన విధానాన్నిగురించి నిన్న సోవియెట్ ప్రతినిధి తెల్పిన విషయాలపై వ్యాఖ్యానిస్తూ మిస్టర్ డెన్నింగ్ ఇలా అన్నాడు:

"నిజానికి ఇండొనీషియా జపానును ప్రతిఘటించలేదు సరిగదా 1945లో జాపనీస్ ఆధ్వర్యం క్రిందనే, జాపనీస్‌కు సహాయం చేసేనిమిత్తమే ఇండొనీషియన్ రిపబ్లిక్ స్థాపితమైంది. అంతకు ముందు కొంతకాలంగా కూడా జపాన్‌వారు ఇండొనీషియన్ రిపబ్లికన్ సేనలను సమీకరింపజేసి వాటికి సైనిక శిక్షణ ఇచ్చారు.

"అయితే, ఇండొనీషియన్ల స్వాతంత్ర్యవాంఛ కృత్రిమమైనదని నే నిప్పుడు చెప్పబోవడం లేదు కాని, ఇండొనీషియాకు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని వాంఛిస్తున్న రిపబ్లిక్ మిత్రరాజ్యాలతో యుద్ధం చేసిన జాపనీస్ ఇంపీరియలిస్టుల ప్రోత్సాహంతో స్థాపించబడిందని మాత్రం నేను స్పష్టం చేయదల్చుకున్నాను.

"ఇండొనీషియన్ రిపబ్లిక్‌ను స్థాపించి, దానికి మిత్రరాజ్య సమితిలో సభ్యత్వమిప్పించాలని నెదర్లెండ్స్ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని డచ్ ప్రతినిధి తెల్పడం తప్ప ఈ విషయమై ఎట్టి ప్రకటన జరిగి వుండలేదు.

"అయితే, ఈస్ట్ ఇండీస్ అభివృద్ధికై ఇంత కాలంగా నెదర్లెండ్స్ చేసిన ఉత్తమకృషిని మనం విస్మరించకూడదు."

నెదర్లెండ్స్ ప్రతినిధి వాదం

అంతట నెదర్లెండ్స్ ప్రతినిధి మిస్టర్ జాన్ హెర్మన్ వాన్ రోయెన్ ఇలా అన్నాడు:

"మేము త్రైరాజ్య సంఘంవారికి పంపిన కడపటిలేఖ అల్టిమేటంవలె వున్నదని కొందరు ప్రతినిధులు విమర్శించారు. ఇది సరికాదు. ఇండొనీషియాలో సైనికచర్యలు ప్రారంభం కావడానికి ముందు నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాల ధోరణిని చక్కగా పరిశీలించినవారు ఈ విధంగా ఆరోపించజాలరు. సంప్రతింపుల కడపటి దశలో ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి.

"నవంబర్ మాసారంభంలో త్రైరాజ్య సంఘంవారి ఆధ్వర్యంక్రింద ఇండొనీషియన్లతో తిరిగి సంప్రతింపులను ప్రారంభించడానికి ఒక ప్రాతిపదికను రూపొందింపజేసే నిమిత్తం నెదర్లెండ్స్ ప్రభుత్వం తన విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్‌ను ఇండొనీషియాకు పంపించిన విషయం భద్రతాసంఘం గుర్తునందుంచుకోవలసి వున్నది. సంప్రతింపుల పునఃప్రారంభానికి అవకాశం కలదని డాక్టర్ స్టిక్కర్ నివేదించాడుకూడా. అంతట ముగ్గురు డచ్ మంత్రులు, కొందరు పార్లమెంటు సభ్యులు కలిసి ఒక రాయబార సంఘంగా ఏర్పడి ఇండొనీషియాకు పయనమై వెళ్ళారు. ఈవిధంగా ప్రత్యక్ష సంభాషణలకు కృషి జరిగినందుకు త్రైరాజ్యసంఘంవారు హర్షించారుకూడా."

రాయబారాల వైఫల్యం

"ఇండొనీషియా ప్రధాని డాక్టర్ హాటా నవంబరులో మొదట చేసిన ప్రతిపాదనలను ఇండొనీషియా రిపబ్లిక్ బలపరచబోవడంలేదని ఈ సంభాషణలలోనే మాకు స్పష్టమైంది" అని మిస్టర్ వాన్‌రోయెన్ అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"పరిస్థితులు ఇలా వుండగా రాయబారాలు విఫలమై పోయాయనే అభిప్రాయాన్ని ఉభయపక్షాలవారు కూడా డిశెంబర్ 12 వ తేదీని త్రైరాజ్య సంఘంవారి కార్యాలయానికి తెలియపరిచారు.

"ఆ తరువాత జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆశ్వాసాంతాన్ని సూచించేటట్లుగా వున్నాయి కాని, ఈ లేఖలలో రాయబారాలు ఎందుకు విఫలమై పోయాయో ఆ వివరాలన్నీ పొందుపరచబడివున్నవని భావించడం పొరపాటు.

"భద్రతాసంఘంలో ఇండొనీషియా రిపబ్లిక్ ప్రతినిధి మిస్టర్ యాసీ యస్. పాలర్ చెప్పినట్లు, డాక్టర్ సోకర్నో, ఆయన మంత్రులు ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోగలమని ప్రకటించడమే సైనికచర్యలకు ప్రధానకారణంకాదు కాని, ఇట్లు ప్రకటించడంవల్ల అనుకూలమైన సమాధానం వస్తుందని ఆశించడానికి వీలులేకపోయింది. అయినా, ఏదైనా సమాధానం వస్తుందేమోనని డిశెంబరు 17 వ తేదీ రాత్రిఅంతా డచ్ ప్రభుత్వం వేచి వున్నది. 18 వ తేదీ ఉదయానికైనా ఏదోఒక సమాధానం కాని, లేక సమాధానం వచ్చే సూచన కాని మాకు చేరనందున, జావాలో పరిస్థితి క్షణక్షణానికి విషమించిపోతూవుంటే, రిపబ్లికన్ ప్రాంతంలో సైనికచర్యలు తీసుకొని పరిస్థితిని చక్కబెట్టాలనే తుదినిశ్చయం చేయబడింది. డిశెంబర్ 12 వ తేదీని రాయబారాలు విఫలమైపోయిన తరువాత డిశెంబర్ 12 వ తేదీని డాక్టరు హాటా ప్రాసినలేఖ ఇంకా చేరనప్పుడు సైన్యాధిపతులు తమ జాగ్రత్తలో తాము వుండడానికి సన్నాహాలు చెయ్యడం ఈ పరిస్థితులలో సహజమే

"అయితే, ఒక్క సంగతిమాత్రం నొక్కివక్కాణించ దలచుకున్నాను. డిశెంబరు 18 వ తేదీ ఉదయం వరకు సైనిక చర్యలకు పూనుకోవాలని మా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం చేయలేదు. 18 వ తేది ఉదయంలోగా ఏదైనా సమాధానం వచ్చేటట్లయితే అందువల్ల తిరిగి రాయబారాలు కొనసాగించడానికి అవకాశం వుండేది. అప్పుడు సైనికచర్యలు తీసుకోవాలనే నిర్ణయమే జరగక పోయేది

"అందువల్ల ఇండొనీషియా రిపబ్లిక్‌పై సైనిక చర్యలు తీసుకోవడానికి నెదర్లెండ్స్ ప్రభుత్వం ఇదివరకటినుంచి ఆలోచిస్తున్నదని ఇండొనీషియన్ రిపబ్లిక్ ప్రతినిధి చేసిన ఆరోపణలు సత్యదూరమని నేను స్పష్టం చెయ్యదలచుకున్నాను. ఈ ఆరోపణ పూర్తిగా సత్యదూరమని నిరూపించడానికి మరొక సంగతినికూడా ప్రస్తావించవలసివున్నది.

"నిజంగా సైనిక చర్యలకు ఉపక్రమించడం ద్వారా రిపబ్లిక్‌ను అణచివెయ్యడమే మా లక్ష్యమైతే, భద్రతా సంఘం అభీష్టాన్ని మన్నించి, 1947 ఆగస్టు 1 వ తేదీని మేము ఇండొనీషియాలో మా పోలీసు చర్యలను నిలిపివేసినప్పటినుంచి ఏ రోజునైనా మేము తిరిగి పోలీసు చర్యలకు పూనుకొని వుండేవారమేనంటే ఎవ్వరికీ సందేహం అక్కరలేదు.

ఇండొనీషియా రిపబ్లికన్ ప్రభుత్వం శాంతి ఒడంబడికలను ఉల్లంఘించి, చిరకాలం ఆ ఒడంబడికలలోని అంశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వుంటే, ఆ ఒడంబడికను నిరసించేముందు డచ్ ప్రభుత్వం ఆ సంగతిని భద్రతాసంఘానికి ఎందుకు ఫిర్యాదు చెయ్యలేదని అమెరికా యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధి ప్రశ్నించాడు

ఈ ప్రశ్నకు నా సమాధాన మేమిటంటే భద్రతా సంఘానికి ఉభయ పక్షాలు కూడా సరాసరిగా ఏ సంగతి తెలియపరచకూడదని, త్రైరాజ్య మధ్యవర్తిత్వ సంఘానికి తెలియపరచాలనే ఒక ఒడంబడిక కుదుర్చుకున్నవి.

హైదరాబాద్ సమస్య ప్రస్తావన

నెదర్లెండ్స్ ప్రభుత్వం తీసుకున్న చర్యలను తీవ్రంగా విమర్శిస్తూ ఇండియా ప్రతినిధి ప్రసంగించాడు. అయితే, ఈ చర్యను ఎట్టి పరిస్థితులలో డచ్‌వారు తీసుకోవలసి వచ్చిందో అందరికంటె ముందుగా ఇండియా ప్రతినిధులే అర్థం చేసుకొని వుండవలసింది."

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో హైదరాబాద్ సమస్యను గురించి గత సెప్టెంబర్‌లో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రసంగాన్ని ప్రస్తావించి మిస్టర్ వాన్ రోయెన్ ఇలా అన్నాడు:

"హైదరాబాద్‌పై ఇండియా ప్రభుత్వం పోలీసు చర్యలు తీసుకోవడానికి పూర్వం ఎలాంటి పరిస్థితి నెలకొన్నదో సరిగా అలాంటిపరిస్థితే ఇండొనీషియా రిపబ్లిక్‌లోనూ నెలకొన్నది. ప్రస్తుత చర్యకు కారణభూతమైన దుష్టశక్తులు నిర్దాక్షిణ్యంగా ప్రతీకార చర్యలకు పూనుకునేవి. డచ్ సేనలు తాము ఆక్రమించుకున్న ప్రాంతాలను ఇప్పుడు ఖాళీచేసివేస్తే ఎలాంటి విపరీతపరిణామకర పరిస్థితి ఏర్పడేది ఒక్క నిముసంసేపు ఆలోచించండి. పరిస్థితులు వెంటనే ప్రమాదకరంగా విషమించగల వనడానికేమీ సందేహంలేదు.

ఏ ఆశయాల కోసం భద్రతా సంఘం పాటుపడుతున్నదో, ఆ ఆశయాలకోసం, సర్వ స్వతంత్ర ప్రజాస్వామిక ఇండొనీషియా కోసమే మేమూ పాటుపడుతున్నాము.

తుది తీర్మానం

ఆస్ట్రేలియా ప్రతినిధి ప్రతిపాదించిన సవరణతో సహా, అమెరికా ప్రతినిధి మొదట్లో ప్రతిపాదించిన ముసాయిదా ప్రాతిపదికగా తుదితీర్మానం ఆమోదించబడింది.

ఆ తీర్మానంలో ఇలా వున్నది: "ఇండొనీషియాలో తిరిగి వైరం ప్రజ్వరిల్లినందుకు భద్రతా సంఘం ఎంతో ఆందోళనచెందుతూ, మధ్యవర్తిత్వ సంఘం నివేదికలను పరిశీలించి ఉభయ పక్షాలవారికి, (ఎ) వెంటనే శత్రుత్వ విరమణ చెయ్యవలసిందనీ, (బి) డిశెంబర్ 18 వ తేదీని అరెస్టు చేసిన ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నోను, ఇతర రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చెయ్యవలసిందని విజ్ఞప్తి చేస్తున్నది. 1948 డిశెంబర్ 18వ తేదీనుంచి ఇండొనీషియాలో జరిగిన చర్యలన్నిటిని వివరిస్తూ, ఒక పూర్తి నివేదికను తంతిద్వారా భద్రతాసంఘానికి వెంటనే పంపించవలసిందని, పైన పేర్కొన్న (ఎ, బి,) పేరాలలోని అంశాలు అమలుజరిగినదీ, లేనిదీ గమనించి భద్రతాసంఘానికి తెలియపరచవలసిందని మధ్యవర్తిత్వ సంఘానికి ఆదేశం పంపిస్తున్నది"

అమెరికా ప్రతినిధి సూచించిన ముసాయిదాను మార్చినంతమాత్రాన మధ్యవర్తిత్వ సంఘం ఒక నూతన సమస్యను ఎదుర్కొనవలసివున్నదనే అంశంలో మార్పేమీ రాదని మిస్టర్ వాన్‌రోయెన్ అన్నాడు.

ఉభయపక్షాలవారు అంగీకరించిన సమాధానాన్నే అంపజేయవలెననేది ఈ మధ్యవర్తిత్వ సంఘం విధులలో ప్రధానమైనదని, మధ్యవర్తిత్వ సంఘం ఏవో కొన్ని సూచనలు చేయనున్నదని, ఇది ఉభయ పక్షాల అభిమతానికి భిన్నంగా వుండవచ్చునని మిస్టర్ రోయెన్ సూచించాడు.

ఇండియా ప్రతినిధి శ్రీ దేశాయ్ ఆస్ట్రేలియా వాదాన్ని బలపరిచాడు

ఇండొనీషియా సమస్యను గురించి సోమవారంనాడు చర్చించడానికి ఎజెండాలో చేర్పించాలని ఆస్ట్రేలియా ప్రతినిధి ప్రయత్నించాడు. కాని, ఈ సూచనను సభవారు ఆమోదించలేదు

సోవియెట్ ప్రతినిధి ప్రసంగం

ఇండొనీషియాలో డచ్‌వారి పోలీసు చర్యలను గురించి భద్రతాసంఘంలో నిన్న జరిగిన చర్చలో రష్యన్ ప్రతినిధి ముష్యూర్ మాలిక్ ప్రసంగిస్తూ, ఈ సమస్య భద్రతాసంఘంలో మూడేళ్ళనుంచి ప్రస్తావించబడుతూనేవున్నా నేటికీ పరిష్కరించబడలేదని అన్నాడు.

ముష్యూర్ మాలిక్ ఇంకా ఇలా అన్నాడు:

"ఇండొనీషియాపై అక్రమ దురాక్రమణ జరిగినందుకు, ఆ విషయాన్ని చర్చించడానికి ఈ సంఘం తిరిగి సమావేశపరచబడింది."

ఈ సమస్య పుట్టుపూర్వోత్తరాలు వివరిస్తూ, ఇలాంటి దురాక్రమణకు గురికాకుండా ఇండొనీషియాను సంరక్షించడానికి, భద్రతాసంఘం తగు చర్యలు తీసుకోలేదని చెప్పవలసివున్నదని ముష్యూర్ మాలిక్ అన్నాడు.

రెన్‌విల్లీ సంధిపత్రంపై గత జనవరి మాసంలో సంతకాలు పెట్టినప్పటినుంచి కూడా హాలెండు ఈ దురాక్రమణకు సన్నద్ధమవుతున్నదని ప్రకటిస్తూ భద్రతాసంఘం ఎపుడూ అంతగా పట్టించుకోని ముష్కతీర్మానాలను ఆమోదించి, డచ్‌వారు యుద్ధ ప్రయత్నాలు చేసుకుంటూవుండగా మాట్లాడక వూరుకున్నదని ముష్యూర్ మాలిక్ విమర్శించాడు.

హాలెండు కావాలనే రాయబారాలను చాలా కాలంపాటు పొడిగించిందని ముష్యూర్ మాలిక్ ఆరోపించాడు. ఇండొనీషియా నాయకులందరిని అరెస్టుచెయ్యడం రాజకీయ సాంప్రదాయాలకే పూర్తిగా విరుద్ధమని అన్నాడు.

మేనెల ఆగాయకు మధ్యవర్తిత్వ సంఘం ఈ రాయబారాలలో అంత జోక్యం కలిగించుకోలేదని, ఈ మధ్యవర్తిత్వ సంఘం రిపబ్లిక్ శక్తి సామర్థ్యాలను క్షీణింపచెయ్యడానికి, డచ్ దురాక్రమణ సన్నాహాలను కప్పిపుచ్చడానికి ఎక్కువగా పాటుపడిందని ముష్యూర్ మాలిక్ విమర్శించాడు.

ఇండొనీసియా యుద్ధం:

జావాలో రహదారులన్నీ డచ్‌వారి వశమైనవట

రిపబ్లికన్ సైనికదళాలు తీవ్రతరంగా ప్రతిఘటిస్తున్నట్లు డచ్ ప్రకటనలో సూచన

బటేవియా, డిశెంబర్ 24—

ఇండొనీసియాలోని ఇంచుమించు అన్ని రహదారులు, కీలక కేంద్రాలు డచ్ సైన్యాల కంట్రోలులో పడిపోవడంతో జావా యుద్ధం ప్రథమ ఘట్టం సమాప్తమైనదని నేడు వెలువడిన ఒక డచ్ ప్రకటన తెల్పుతున్నది.

మధ్య జావాలో డచ్ సైన్యాలు సురకార్తా, మాగెలాంగ్‌లమధ్యగల రిపబ్లికన్ సైనికులను తరిమి పారవేస్తున్నారనీ, జావా ఈశాన్యాన గల రెంబాంగ్ రేవునుంచి డచ్‌సైనికులు 20 మైళ్ళు పురోగమించారనికూడా ఈ ప్రకటన తెల్పుతున్నది.

పురోగమనంలో మాంద్యం

మధ్య జావా యుద్ధరంగంలో నలువైపులా ఇండొనీషియన్ దళాలతో తలపడినప్పుడు డచ్ సైన్యాల పురోగమనం మందగించినదని నిన్న డచ్ హైకమాండువారు ఒప్పుకున్నారు.

నిన్న వెలువడిన డచ్ ప్రకటనలో ఇంకా ఈ క్రిందివిధంగా తెల్పబడింది:

"డచ్ సైన్యాల పురోగమనం మందగించడంవల్ల, రిపబ్లికన్‌లు భూదగ్ధ విధానాన్ని అమలుపరచడానికి సావకాశం చిక్కింది రోడ్లను, వంతెనలనుకూడా విధ్వంసపరచడానికి వారికి అవకాశం లభించింది."

తగినంతగా ఇండొనీషియన్ ప్రతిఘటన జరుగుతున్నదనడానికి డచ్ ప్రకటనలలో ఇదే మొదటి సూచన.

ఇండొనీషియన్ సైనికులు మిగిలిన అన్నిచోటకంటె పురోరెజ్జో సమీపాన గల లోయలో తీవ్రతరంగా ప్రతిఘటన జరుపుతున్నారు. ఈ ప్రాంతం జోగ్జకార్తాకు 25 మైళ్ళ దూరంలో వుంది.

జోగ్జకార్తాకు వాయవ్యదిశలోగల మాగెలాంగ్ నగరంవరకు డచ్‌వారి పురోగమనం విలంబనమైన ఫలితంగా, రిపబ్లికన్ సైనికులు భూదగ్ధవిధానాన్ని అమలుజరిపి, అనేక భవనాలను కాల్చివెయ్యడానికి వీలుకలిగింది.

సెమరాంగ్ తూర్పున రిపబ్లికన్ దళాల ప్రతిఘటనను అణచగలగడానికి ఒక రోజంతా పోరాటం చెయ్యవలసివచ్చింది.

అరెస్టు చెయ్యబడడంచేత ఆర్థికశాఖ మంత్రి నాయకత్వాన ఇది ఏర్పడింది

ఆర్థిక శాఖ మంత్రి డాక్టర్ షరిపుద్దీన్ సుమత్రాలో పర్యటన జరుపుతున్న సమయంలో డచ్ సైన్యాలు ముట్టడి ప్రారంభించాయి.

దక్షిణ సుమత్రాలోని జాంబి నుంచి ఒక రేడియో బ్రాడ్‌కాస్టు ద్వారా తాత్కాలిక ప్రభుత్వ స్థాపన జరిగిన సమాచారం తెలియవచ్చింది.

తాత్కాలిక ప్రభుత్వంలోని ఆయిదు గురు మంత్రులు, ఇంతకుపూర్వం బూకిట్టింగీ రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు. బూకిట్టింగీ, సుమత్రాలోని రిపబ్లికన్ రాజధాని.

సుమత్రాలో తాత్కాలిక రిపబ్లికన్ ప్రభుత్వం

సింగపూర్, డిశెంబర్ 24—

సుమత్రాలో ఒక రహస్య ప్రాంతంలో తాత్కాలిక ఇండొనీషియన్ రిపబ్లిక్ ప్రభుత్వం స్థాపించబడిందని సింగపూరులోని రిపబ్లికన్ కార్యాలయం నేడు ప్రకటించింది.

డాక్టర్ హాటా మంత్రివర్గంలోని చాలామంది

జార్జి మార్షల్ రాజీనామా చెయ్యవచ్చు

హార్నిమన్ నియామకం తథ్యమా?

వాషింగ్టన్, డిశెంబర్ 24—

యునైటెడ్ స్టేట్స్ విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్ ఇటీవల మూత్రాశయ వ్యాధికి శస్త్రచికిత్స చేయించుకొన్న విమ్మట స్వస్థత అనుకొన్న ప్రకారం ఇంకా చేకూరనందున జనవరి 20 వ తేదీని ప్రెసిడెంట్ ట్రూమన్ కొత్త ప్రభుత్వము ప్రారంభమయ్యేలోపుగా తన విదేశాంగ మంత్రిత్వానికి రాజీనామా చెయ్యవచ్చుననే వదంతులు తిరిగి వ్యాపించాయి.

ఒకవేళ మిస్టర్ మార్షల్ రాజీనామా చెయ్యడం సంభవిస్తే, ఆయన స్థానే విదేశాంగ మంత్రిగా యూరప్‌లోని మార్షల్ ప్రణాళిక వ్యవహర్త మిస్టర్ ఆవెరిల్ హారిమన్‌గాని, యునైటెడ్ స్టేట్స్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి మిస్టర్ ఫ్రాంక్ ఫర్టర్ గాని నియమించబడవచ్చునని ఘటింపబడుతున్నది. ముఖ్యంగా హార్నిమన్ నియమించబడగల దనుకొంటున్నారు.

కర్నల్ పాసీ ఆత్మహత్య?

ఫ్రెంచి ప్రతిఘటనోద్యమ నాయకుడు

పారిస్, డిశెంబర్ 24—

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామ కాలంలో ఫ్రెంచి ప్రతిఘటనోద్యమ నాయకుడు, ఫ్రెంచి సైనికశాఖ సభ్యుడు అయిన కర్నల్ పాసీ నేడు మధ్యాహ్నం తన యింటిలో తుపాకితో పేల్చుకోవడం మూలంగా మరణించివున్నాడు.

ఆయన మృతదేహాన్ని పరీక్షకోసం వాల్ డిగ్రేస్ ఆసుపత్రికి వెంటనే గొనిపోయారు. కర్నల్ పాసీ ఆత్మహత్య చేసుకొని వుండాలని పోలీసులు విశ్వసిస్తున్నారు.

బందరు, డిశెంబర్ 21

తాలూకా కాంగ్రెస్ కార్యాలయం ఈ నెల [illegible] తేదీని పెడనసుంచి బందరు ఉన్నుంటాడా [illegible] నెంబరు భవనానికి మార్చబడింది.

ఆసియా ఖండంలో విశ్వభారతి విశిష్టత

స్నాతకోత్సవంలో గవర్నర్ కట్జూ ప్రశంస

శాంతినికేతన్, డిశెంబర్ 23—

"ఆసియా పురోగమిస్తున్నది. స్వశక్తిపై ఆధారపడుతూ తనవ్యవహారాలను తానే నిర్వహించుకుంటున్నది. ఆసియా ఖండంలోని వివిధ ప్రదేశాల బాహ్యపరిస్థితి భిన్నమైనా, ఇండియా, చైనా, జపాన్, తక్కిన ఆగ్నేయాసియా దేశాల ఆశయాలు, లక్ష్యాలు భిన్నమైనవి కావు". అని పశ్చిమబెంగాల్ గవర్నరు డాక్టర్ కైలాసనాధ కట్జూ నేడు విశ్వభారతి స్నాతకోపన్యాసంలో ఉద్ఘాటించాడు.

ఈ దేశాల జాతీయభావాలు ఒకటిగా వుండడానికి కారణం వాటి మాతృకకూడా ఒక్కటిగా వుండడమేనని కట్జూ అన్నాడు.

డాక్టర్ కట్జూ ఈ సందర్భంలో బుద్ధభగవానుని ఉదాహరణగా వివరిస్తూ, బుద్ధభగవానుడు భారతదేశంలో అవతరించినా, ఆయన ధర్మబోధ, భారతదేశపు ఎల్లలుదాటి, సువిశాల ఆసియా ఖండంలోని ఇతరదేశాలలో ఆధ్యాత్మికతత్వాన్ని వ్యాపింపజేసిందని, ఈతత్త్వం ఇతర ఖండాల ఆధ్యాత్మికతత్వంకంటే విశిష్టమైందని. కాగా, మహాపురుషులందరినుంచి, గొప్ప సంస్థలన్నిటినుంచీ కూడా మనం నేర్చుకోవలసివుంటుందని, ఈ సందర్భంలో శాంతినికేతనుంచి ఆసియాల విశిష్ట స్థానమని అన్నాడు.

గాంధీజీ, గురుదేవ్ రవీంద్రనాథ ఠాగోరులు ప్రపంచ నాగరికతకు, విజ్ఞానానికి, శాంతికి అపార కృషి సల్పారని కట్జూ ప్రశంసించాడు.

విశ్వభారతి ఆశయాలను వ్యాప్తిచేయడమే విద్యార్థుల కర్తవ్యమని స్వతంత్ర భారతంలో విద్యార్థుల కర్తవ్యం దేశప్రజలకు సేవచేయడమేనని ఉపదేశించాడు.

భారతదేశ జాతీయభాషను ప్రసక్తితెచ్చి, ఒకప్పుడు సంస్కృతం జాతీయభాషగా మాత్రమే కాక, ఆసియా అంతటికీ సంబంధబాంధవ్యాలు కలిగించే అంతర్జాతీయభాషగా వుండిందని, భారతానికి, ఇతర ఆసియాదేశాలకూ గల ప్రాచీన సంబంధాన్ని పునరిద్ధరించే ఆశయంతోనే టాగూర్ కవి శాంతినికేతన్‌ను నెలకొల్పాడని, ఆయన నేడు ప్రపంచం నుంచి మరుగైపోయినా, ఆయన పవిత్రాశయం సఫలంకావాలని కట్జూ అన్నాడు.

బరోడాలో ఖైదీలకు వృత్తివనులు నేర్పడం వారికిసౌకర్యాలు మున్నగు విషయాలలో సంస్కరణల నిమిత్తం సంస్థాన ప్రభుత్వంవారు శ్రీ చునీలాల్ డి. షా అధ్యక్షతను ఒక సంఘాన్ని నియమించినట్టు బరోడా వార్త.

దేశ భక్తులైన పాపానికి బ్రిటిష్‌వారిచేతిలో దెబ్బతిన్న ప్రభుత్వోద్యోగుల సన్మానం

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 24—

స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న కారణాన ప్రభుత్వోద్యోగాలనుంచి బర్తరఫ్ చెయ్యబడినవారికి, అలా బర్తరఫ్ చెయ్యబడిన తేదీనుంచి పింఛనులనుగానీ, భరణాన్నిగానీ మంజూరు చెయ్యాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు హోంశాఖ నేడొక ప్రకటన చేసింది. స్వాతంత్ర్యోద్యమంతో సంబంధమున్నందుకు పింఛనులు రద్దు చెయ్యబడిన సివిల్ వుద్యోగులకు, రద్దు చెయ్యబడిన తేదీనుంచి వాటిని తిరిగి మంజూరు చెయ్యాలని కూడా నిర్ణయించబడిందట.

హోంశాఖ క్రిందివిధంగా ప్రకటించింది.

స్వాతంత్ర్య సమరకాలంలో, దేశసేవకు సంబంధించినకార్యకలాపాలలోపాల్గొన్నకారణాన శిక్షించబడిన మాజీ ప్రభుత్వోద్యోగులకు. పింఛనుదారులకు తగు సాహాయ్యం చేసేవిషయమై ప్రభుత్వం పరిశీలన జరిపింది. ఈ సందర్భంలో చెయ్యబడిన క్రింది నిర్ణయాలను ప్రభుత్వం హర్షంతో ప్రకటిస్తున్నది:—

(1) స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న కారణాన ప్రభుత్వోద్యోగాలనుంచి బర్తరఫ్ చెయ్యబడినవారికి, అలా బర్తరఫ్‌చెయ్యబడిన తేదీనుంచీ, అనారోగ్య కారణాలమూలంగా వుద్యోగ విరమణ చేసినట్టయితే వారికి ఎంత పింఛను, లేదా భరణం ముట్టేదో అది మంజూరు చెయ్యబడుతుంది పైచెప్పినప్రకారం న్యాయతః రావలసిన మొత్తం కంటె తక్కువమొత్తం-ఔదార్యంకొద్ది మంజూరు చేసే భత్యం—యివ్వబడినవారికి ఆ శేషించిన మొత్తంకూడా యివ్వబడుతుంది.

(2) స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నకారణాన పింఛనులు రద్దుచెయ్యబడిన పింఛనుదారులకు, అలా రద్దుచెయ్యబడిన తేదీనుంచి అవి తిరిగి మంజూరు చెయ్యబడుతాయి.

పైన ఉదహరించిన 1వ పేరాలో పేర్కొనబడిన సౌకర్యాలు తమ పదవులకు రాజీనామా యిచ్చిన మాజీ ప్రభుత్వోద్యోగులకు కూడా కలుగచెయ్యబడుతవి. వారలా రాజీనామా చెయ్యడం ఐచ్ఛికమా, నిర్బంధపూర్వకమా, అనే విషయం గణనకు రాదు. మరే యితరకారణంవల్ల కాక,

(మిగతా 5 వ పేజీలో)

హిందూ మహాసభ కేంద్ర కార్యవర్గం

న్యూ ఢిల్లీలో సమావేశం

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 24—

అఖిలభారత హిందూమహాసభ కేంద్ర సంఘం రేపు యిక్కడ సమావేశమౌతున్నది. వివిధ సమస్యల విషయంలో హిందూమహాసభ అనుసరించవలసిన విధానం ఈ సమావేశంలో రూపొందించబడుతుంది.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధం, కాంగ్రెస్‌తో మహాసభకు వుండదగు సంబంధ బాంధవ్యాలు, జయపూర్ కాంగ్రెస్ మహాసభలో ఆమోదించబడిన విదేశాంగ విధానం, అఖిలభారత హిందూమహాసభలో, సంస్థాన హిందూ మహాసభల లీనీకరణ మున్నగు విషయాలపై ఈ సమావేశం చర్చిస్తుందట.

తూర్పు బెంగాల్‌లో ఖుల్నాపట్టణంలో రెండు పక్షాలకు చెందిన ముస్లిములమధ్య సంఘర్షణ జరిగిన సందర్భంలో ముగ్గురు మరణించినట్లు, పలువురు గాయపడినట్లు ఖుల్నా వార్త.

చిత్రకళా ప్రదర్శన సమీక్ష

మన ప్రాచీన శిల్పసంపదను. కళానిధానాలను చూచి ఆనందించదలచుకొంటే ఏ మ్యూజియంకో వెళ్ళిచూచివస్తాము. కాని మన అభినవచిత్రకారుల పురోగతి ఎలా సాగుతున్నదో, వారెట్టి నూతన సంప్రదాయాలను సృష్టిస్తున్నారో, వారి చేతులలో చిత్రకళ ఎట్టి వికాసం పొందుతున్నదో తెలిసికోవాలంటే మాత్రం కళాప్రదర్శనాలే శరణ్యమనక తప్పదు.

దాదాపు సమకాలికులైన పెక్కుమంది చిత్రలేఖకుల రచనలతో విలసిల్లే ఈ కళామంటపాలు నేత్రోత్సవం చెయ్యడమేకాక, ఆనాటికి చిత్రకళ పొందిన వికాసం పరిశీలించడానికి అవకాశం కలిగిస్తవి. ఆలిండియా ఖాదీ స్వదేశీ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ (తేనాంపేట)లో ఇటువంటి కళాప్రదర్శనమే ఒకటి—"ఆర్ట్ గ్యాలరీ" యేర్పాటుచెయ్యబడింది. ఈనెల 25వ తేదీన శ్రీమతి రుక్మిణీదేవి ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపింది.

అనేకమంది చిత్రలేఖకులు అనేకరీతుల రచించిన చిత్రాలు ఈ గ్యాలరీలో ప్రదర్శించబడ్డాయి, బహుభావసంపన్నములై. ఉత్తమశ్రేణికి చెందిన చిత్రాల మొదలు, ఇప్పుడిప్పుడే కుంచె పట్టనేర్చి, గురుశిక్షణకింద కళాసృష్టికి పూనుకొంటున్న విద్యార్థుల రచనలవరకు వివిధములైన చిత్తరువులు ప్రదర్శనంతో మంటపం కన్నుల పండుగ చేస్తున్నది. వీటిలో చాలాభాగం విక్రయానికి సిద్ధంగావున్నాయి. ఈ చిత్రాలలో వుత్తమములుగా పరిగణించబడిన వాటికి బహుమానాలు కూడా యిచ్చారు ఆంధ్రులలో, శ్రీ ఎస్. ఎన్. చామకూర్, శ్రీ హెచ్. వి. రామగోపాల్, శ్రీ డి. రామలింగేశ్వరరావు, శ్రీమతి ఆర్. కమలాబాయి ప్రభృతుల చిత్రాలు ప్రదర్శించబడ్డాయి పూర్తిగా ప్రాచీన భారత సంప్రదాయాల ప్రకారం లిఖితమైన చిత్రాలను, పిల్లల నిమిత్తం వుద్దిష్టమైన చిత్రాలను, గాంధిమహాత్ముని చిత్రాలను వేరువేరుగ అమర్చారు.

నానావిధములైన చిత్రాలతో పాటు సిద్ధహస్తులు నిర్మించిన శిల్పాలు, నవీన కాలంలో బోతపోయబడుతున్న విగ్రహాలు కూడా ప్రదర్శించబడ్డాయి అంతేకాక, శ్రీ ఎస్. పార్థసారథిగారికి చెందిన ప్రాచీన విగ్రహాల ప్రదర్శనంవల్ల మంటపానికి మరింత శోభచేకూరిందని చెప్పక తప్పదు. వీరి పితృపాదులు వ్యర్గీయ శ్రీ శ్రీనివాస అయ్యంగారు సేకరించిన అమూల్య కళానిక్షేపములివి.

మొత్తంమీద రసజ్ఞులను, పామరులనుకూడా తృప్తిగరచజలిగిన ప్రదర్శనమిది. ప్రతి గృహం కూడా ఒక కళానిలయంగా శోభిల్లే రోజులు గతించిపోయాయి కనుక, ఇక ఇట్టి ప్రదర్శనాలను చూచి మాత్రమే మనం ముచ్చట తీర్చుకోవలసి వుంటుంది, కాబోలు!

గ్రహస్థితి:

మేషంలో రాహువు. సింహంలో శని. తులలో కేతువు. వృశ్చికంలో శుక్రుడు. ధనుస్సులో సూర్య బుధ గురువులు. మకరంలో కుజుడు. తులావృశ్చిక ధనుర్మకరాలలో చంద్రుడు.

• • •


ఈ వారం బంగారు ధరలో పెద్ద మార్పులు రావు. 29, 30 లలో కొంచెం పెరుగుదల కనుపిస్తుంది.

• • •

వేరుశనగనూనె, పప్పుధరలు వారం ఆరంభంలోకన్నా 28 నుంచి స్వల్పంగా తేజీరాగల అవకాశా లున్నవి.

• • •

వనుపు ధరలో మందీ కనుపిస్తుంది.



[డిసెంబర్ 26 వ తేదీ ఆదివారంనుంచి జనవరి 1 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పాదం]

ప్రస్తుతం మీరు ఎవరివల్ల సహాయం ఎదురుచూస్తూ ఉంటారో అటువంటి మిత్రులకే ఆకస్మాత్తుగా కొన్ని చిక్కులు సంప్రాప్తం కావటంచేత మీకున్న కొన్ని సందర్భాలలో ఆశాభంగం అయ్యే సూచనలున్నవి. వృత్తిలో సాధారణంగా యుంటుంది. గతవారం కన్నా మీ ఆరోగ్యం బాగుంటుంది. ఆస్తి వృద్ధి ప్రయత్నాలు చురుకుగా జరుగుతవి. పెద్దమనుష్యులతో లోగడ ఏర్పడిన మైత్రికి భంగం రాకుండా చూచుకొనటం మీ కర్తవ్యం, ఆదాయం బాగుంటుంది. వ్యవహార కార్యాలు అనుకూలం అయ్యేసూచనలు తెలుస్తవి. ఈ సమయంలో అప్పులు ఇవ్వటం. ఇతరులకు హామీ ఉండటం అంత యుక్తంకాదు. కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతవి. శత్రువిజయం లభిస్తుంది. ప్రయాణాలు చెయ్యటంవల్ల కార్యఅనుకూలత. ధనలాభం ఉంటవి. 28, 29 లలో ప్రయత్నాలలో శ్రమ, బంధువులకు చిక్కులు, దుబారా ఖర్చులు.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా, రోహిణి మృగశిర 1, 2 పా.]

ఈ వారంలో జరిగే సంఘటనలు ఆశ్చర్యకరంగా కనుపిస్తవి. కాని ముందుముందు అనేక విధాలుగా అభివృద్ధికరమయిన మార్పులు రావటానికి ఈఆశ్చర్యకరమయిన సంఘటనలేదారితీస్తవి. ఆప్తులమాదిరి మిమ్ములను అంటిపెట్టుకొని ఉన్న మనుష్యులతో కలహాలురాగల అవకాశాలున్నవి. వృత్తివ్యాపారాలలో క్రొత్తపద్ధతులు ఆరంభించవలసిన అవసరం ఏర్పడుతుంది. ప్రస్తుతం ఆదాయంలో మీరు ఎదురుచూచినంత పెరుగుదల ఉండకపోయినా నిరుత్సాహపడి మీప్రయత్నాలను మానవద్దు. వారాంతంలో స్త్రీలతో కలహాలు వస్తవి. గ్రామాంతరంనుంచి శుభవార్త వింటారు. మీ ఆలోచనలను లాటరీవంటి పనులమీదికి పోనీయవద్దు. క్రొత్తమనుష్యులతో పరిచయం లభిస్తుంది. ఆహారవిహారాలలో జాగ్రత్తగాయుండి ఆరోగ్యం కాపాడుకొనటం మంచిది. 30. 31 లలో దేహశ్రమ, మనస్సుకు అశాంతి, మిత్రలాభం.

మిథునం [మృగశిర 3, 4 పా, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం కుటుంబసౌఖ్యం తక్కువ. ప్రతి విషయంలోను శ్రమ, కలహాలు వస్తూవుండటం వల్ల మీరు అనుకున్న ప్రయత్నాలు మధ్యలో నిలుపవలసిన అవసరం ఏర్పడుతుంది. అయితే, రాజకీయాలలోను, వృత్తివ్యాపారాది ధనాదాయ విషయాలలోను మేలుగా వుంటుంది. మీరు చెప్పిన మాటకు విలువ వస్తుంది. అనేక సందర్భాలలో ఇతరుల కార్యభారం మీరు పైనవేసుకొని మొత్తం మీద లోపంరాకుండా నెరవేర్చగలుగుతారు. ప్రయాణాలు చెయ్యవలసివస్తుంది. మీ శత్రువులు అప్పుడప్పుడు మిమ్ములను శ్రమ పెట్టడానికి యత్నిస్తూ వుంటారు. కాని, మీరు వాటిని లక్ష్యపెట్టకుండా మీ జాగ్రత్తలో వుండండి. ఇంతకు ముందు మీకు ప్రతికూలం అవుతుందేమోనని సందేహిస్తున్న ఒక కార్యం అనుకూలంగా పరిష్కారం అవుతుంది. వారాంతంలో అల్పులతో కలహాలు వస్తవి. కుటుంబంలో వివారికి అనారోగ్యం చేస్తుంది. 26, 27 లలో ఇతరులతో పోటీలు, ముందు లాభించే పనులలో ధనవ్యయం.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి. ఆశ్లేష.]

ప్రస్తుతంలో మీరు ఏసందర్భంలోను ముందుగా దిగటం మంచిది కాదు. పైకి మిమ్ములను ఆదరిస్తున్నట్లు కనుపించే వ్యక్తులే కార్యరంగంలో మీకు ప్రత్యర్థులు అవుతారనే విషయం మరచిపోవద్దు. కుటుంబంలోని వారితో అభిప్రాయభేదాలు రాగల అవకాశాలున్నవి. ఏ సమయంలోను ఇతరుల ఆలోచనలు నమ్మి ధనవ్యయకరమయిన పనులకు పోవద్దు, బంధువుల మూలంగా కొంతవరకు సహాయం లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన పనులలో ఈ వారం ఏవిధమయిన మార్పులు కనుపించక పోవచ్చు. కాని నిరుత్సాహపడవద్దు. పెద్ద మొత్తాలుగా ధనం లభిస్తుంది. పుణ్యకార్యములకై ధనవ్యయం. వారాంతంలో మిత్రుల నిమిత్తం శ్రమకరమయిన పనులకు దిగవలసి వస్తుంది. 29, 30 లలో ధనాదాయానికి ఆటంకాలు, శుభవార్తలు, కార్యసిద్ధి.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ఈవారం గ్రహబలం లోగడకన్నా యెక్కువ అనుకూలంగా కనబడుతుంది. ఏ క్రొత్త వ్యవహారాలు తలపెట్టినా తృప్తికరంగా ముందుకు సాగుతవి; అయితే, మధ్యలో చిన్న ఆటంకాలు ఒకటి రెండు ఉండకపోవు. మీరు ధైర్యసాహసాలతో అన్ని ఆటంకాలను తొలగించుకుంటూ ముందుకు పోగలగటంచేత మీకు మీ శక్తి సామర్థ్యాలమీద విశ్వాసం యెక్కువ అవుతుంది, ఉత్సాహం ఇనుమడిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో హోదా, ఆదాయం పెరుగుతవి. లాభకరమయిన దూర ప్రయాణం ఒకటి సాగుతుంది. ఈవారంలో బంధువులతో విరోధంవస్తుంది. మీ ప్రయత్నంతో కుటుంబ శుభకార్య ప్రయత్నం నెరవేరుతుంది. ఎన్నాళ్ళనుంచో ప్రయత్నిస్తూఉన్న స్థిరాస్తి కొనే యత్నాలుగాని, విలువయిన వస్తువులు కొనే ఆలోచనలుగాని నెరవేరుతవి. కోర్టు కచేరీలలో అనుకూలత ఉంటుంది. 27, 28 లలో అసౌఖ్యం, విలాస, ఆనందాలకోసం ధన వ్యయం యెక్కువ, దుస్స్వప్నం.

కన్య (ఉత్తర 2, 3, 4, పా. హస్త, చిత్త 1, 2, పా.)

మీ ఆరోగ్యం, పిల్లల ఆరోగ్యం బాగుండక పోవటంవల్ల వ్యవహార విషయాలలో మీ ఆలోచనలు చురుకుగా ముందుకు సాగవు. అయితే, మీ మీద అభిమానంగల మిత్రులు మీకు లాభం, గౌరవం వచ్చేటట్లు ప్రయత్నిస్తారు. కుటుంబ శుభకార్య ప్రయత్నాలు ఒక నిర్ణయానికిరావు డబ్బుకు చాలా చిక్కుగా ఉంటుంది. ఎంత వచ్చినా సంసారపు ఖర్చులకు చాలకుండానే ఉంటుంది. ప్రయాణపు ఆలోచనలు నెరవేరేటట్టే కనబడినా చిట్టచివర నిమిషంలో విరిగిపోగల అవకాశాలున్నవి. క్రొత్త ధనాదాయాలు గురించి మీరు చేసే ప్రయత్నాలు నిదానంమీదనే నెరవేరుతవి. ఈ వారంలో అధికారులతో విరోధాలువచ్చే సూచనలున్నవి. కాని, మీరు అవి విషమించకుండా చూచుకొనటం అవసరం. 30, 31, 1 లలో ధనలాభం. ఆలోచనలేని ఖర్చులు, త్రిప్పట, చోర భయం.

తుల (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ, 1, 2, పా.

ఈవారం మీశక్తి సామర్థ్యాలతో వృత్తి ఉద్యోగ వ్యవహార కార్యాలలో ముందుకు పోగలుగుతారు. ఇంతకుముందు ఉన్నటువంటి ఆటంకాలు తొలగిపోతవి. ఆదాయంకూడా క్రమంగా పెరుగుతుంది. కుటుంబంలో కలహాలు రాగల అవకాశాలు కనుపిస్తవి. కాని, ఆసమయంలో మీరు కొంచెం జాగ్రత్తగా యుంటే త్వరలో నమసిపోగలవు దూరమందున్న బంధువులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. మీ దేహారోగ్యం కూడా క్రమంగా బాగుంటుంది. ఈ వారంలో క్రొత్తవ్యవహారాలకు పోవటంకాని, విలువగల వస్తువులుకొనే ప్రయత్నాలు కాని అంత తృప్తికరంగా జరుగవు. వారాంతంలో స్త్రీలతో కలహాలు వస్తవి 29, 30 లలో వృత్తిలో మాంద్యం, ఆకస్మాత్తుగా ఉత్సాహభంగం.

వృశ్చికం (విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ]

గతవారంకన్నా ఈవారంలో మీకు ఉత్తమ కాలం అని చెప్పవచ్చు. ఇంతకుముందు పైన పెట్టుకున్న బాధ్యతలు తీరిపోయి ప్రశాంతంగా కాలం గడుస్తుంది. సంఘంలో పేరుప్రతిష్ఠలు పొందగలుగుతారు. వ్యవహార కార్యాలలో ఎట్టి దలు పెంచుకొనకుండా పరిష్కారం అయ్యేటట్లు ప్రయత్నించటం మంచిది. మీశ్రమ ఫలిస్తుంది. బంధుమిత్రులలో గౌరవం లభిస్తుంది. ఈవారం ఆహార విహారాలలో జాగ్రత్తగాయుండి ఆరోగ్యం కాపాడుకొనండి. మీ స్వంత కార్యక్రమాలలో ఇతరులకు అవకాశాలు ఇవ్వవద్దు. అందువల్ల పిమ్మట పశ్చాత్తాప పడవలసివస్తుంది. తలవని తలంపుగా ధనం లభిస్తుంది. స్నేహితులకు సహాయం చేయవలసివస్తుంది. అధికారులవల్ల ఆదరాభిమానాలు పొందగలుగుతారు. 26, 27 లలో స్వల్పలాభం, సంచారం, తొందరపడి ఖర్చులు పైనవేసుకొనటం జరుగుతుంది.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

మనశ్శాంతి తక్కువ. ప్రతివారు మిమ్ములను మొహమాటపెట్టి సహాయం కోరుతారు. క్రొత్త పరిచయం మూలంగా కొంతవరకు అనుకూలత ఉంటుంది. భార్య ఆరోగ్యం బాగుండదు. ఆదాయం మామూలుగా ఉంటుంది. లోగడ మీరు ఇతరులకు సహాయం చేస్తామని ఒప్పి ఉన్నపనులను నెరవేర్చలేక పోతామనే సందేహం కలుగుతుంది కాని, మొత్తంమీద లోపం రాకుండా జయం గలుగుతారు. ప్రయాణం చెయ్యవలసివస్తుంది. వృత్తి ఉద్యోగాలలో క్రొత్తవారితో సంబంధం ఏర్పడగల అవకాశాలున్నవి. కాని వారి గుణగణాలను తెలుసుకుని చేర్చుకొనటం అవసరం. క్రమపడి తృప్తికరమయిన లాభం పొందగలుగుతారు. మిమ్ములను వృథా ఖర్చులకు దించటానికికొందరు యత్నిస్తారు. జాగ్రత్తగా యుండండి. 29, 30 లలో మానసిక చింత. ఇతరుల నిమిత్తం శ్రమ, స్వల్ప ఆదాయం.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం ధనిష్ఠ.]

ప్రతివారిని నమ్మి ముందుగా మీ పనులలో వారిని చేర్చుకొనడంవల్ల ఈ సమయంలో కొంత శ్రమకు ధన వ్యయానికి దిగవలసివస్తుంది. ఏ పనీ అనుకున్న ప్రకారం జరుగకుండా మార్పులు చెయ్యవలసిన అవసరం ఏర్పడుతూ ఉండటంవల్ల చురుకుగా ముందుకు పోలేకపోతారు. ఆదాయం పెరుగుతుంది. కాని అంతమాత్రాన విశేషమయిన సుఖంగాని, సంతృప్తికాని లభించదు. ఈ సమయంలో పట్టుదలకు పోయి కలహాలు పెంచుకొనవద్దు. కుటుంబంలోని వారి ఆరోగ్యం సరిగా యుండదు. రుద్రాభిషేకం చేయించుకొనండి కార్యసిద్ధి. వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. ఆస్తివృద్ధి ప్రయత్నాలు ఈ వారంలో చురుకుగా జరుగకపోవచ్చు. 26, 27 లలో భార్యకు అనారోగ్యం. పొరపాట్లు చెయ్యటంవల్ల వస్తు నష్టాలు. చోరభయం.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం మీ వృత్తి ఉద్యోగాలలో అనుకొనని మార్పులు వచ్చేటట్లు కనబడుతుంది. స్థానచలనం, పదవీ మార్పు ఉంటుంది. అయితే, మీ స్థితి యింతకన్నా తగ్గుతుందని అనుకొనవద్దు. క్రమంగా వృద్ధి అవుతుంది. ధనాదాయం పెరగటానికి ఆటంకాలున్నా డబ్బు యిబ్బంది పడటం జరగదు. భాగస్తులుగా ఉండేవారితో పేచీలు రాకుండా చూచుకొనండి. ఈ సమయంలో స్థిరంగా ఆస్తి కొనవలెననిగాని, లేదా, పెద్దగా భాగ్యం సంపాదించే ప్రయత్నాలు చేయవలెనని గాని ప్రయత్నించవద్దు, ఎందుకంటే అట్టి ప్రయత్నాలు ఫలించకుండా కొందరు మనుష్యులు గట్టిగా అడ్డుపడతారు. దేహారోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి. శుభకార్య ప్రయత్నాలు నెరవేరుతవి. 29, 30, 31 లలో ఆదాయం విషయంలో వివాదాలు, శత్రువిజయం.

మీనం పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర. రేవతి.]

కుటుంబ పరిస్థితులు కొంత చికాకుగా ఉండవచ్చు. కాని, ఆ చికాకు మీ వృత్తి, వ్యాపార, ధనాధాయాలు అభివృద్ధి కావటానికి ఆటంకం మాత్రం కావు. శుభకార్య ప్రయత్నాలు వెంటనే ముగించడానికై తొందరపడవద్దు, దైవికంగా కొన్ని అడ్డంకులు వస్తవి. ఇతరులకు హామీలు ఉండవద్దు. సాధ్యమయినంతవరకు వివాదాలు రానటానికి అవకాశం ఉన్నపనులలో ప్రవేశించవద్దు. భార్య ఆరోగ్యం బాగుండదు. సంఘంలో గౌరవం పెరుగుతుంది, బంధుమిత్రులు మీకు అన్ని విధాలా అండగా ఉంటారు. వారాంతంలో ధనాదాయంలో ఆకస్మాత్తుగా పెరుగుదల ఉంటుంది. ప్రయాణాలు సాగుతవి కాని, వస్తువులు, వత్రాలు జాగ్రత్తగా కాపాడుకొనండి సుమా. పుణ్యకార్యాలు తృప్తికరంగా నెరవేరుతవి. 26, 27 లలో పిల్లలకు అనారోగ్యం, ఆలోచించిన పనులకు ఆటంకములు.

—పాతూరి సుబ్బరాయశాస్త్రి.

నెం. 147, మింట్‌స్ట్రీట్, మద్రాసు 1.)

జాతీయాభివృద్ధి ప్రణాళికల నిర్వహణ: ఖర్చులో మూడోవంతు కోతకు కేంద్ర ప్రభుత్వానికి సూచన

న్యూఢిల్లీ, డిశెంబర్ 24—

అభివృద్ధి ప్రణాళికలలో ఏ ప్రణాళికలను ముందుగా అమలుపరచాలో పేర్కొని ఈ ఏడాది, వచ్చే ఏడాది కేంద్ర ప్రభుత్వం వ్యయం తగ్గింపుకు గల అవకాశాలను సూచించడానికి నియమించబడిన ప్రత్యేక కమిటీవారు తమ నివేదికను తయారుచేశారు.

ఈ ఏడాదికి ఇదివరలో కేటాయించిన 70 కోట్ల రూపాయలు గాకుండా 51 కోట్ల రూపాయలే కేంద్ర ప్రభుత్వం వ్యయంచేయడానికి అంగీకరిస్తూ వీరు నిర్ణయాలుచేశారు. ఈ మొత్తంగాక, నూతనంగా ప్రారంభించిన టెలిఫోన్ ఫ్యాక్టరీ నౌకా నిర్మాణ కార్పొరేషన్, రైల్వేలకు కేంద్రం ఆర్థిక సహాయం చేయవచ్చుననికూడా వివరించారు (అనుకున్నదానికంటె రైల్వే ఆదాయంలో మిగులు ఎక్కువగవున్నదని తెలియుచున్నది).

వచ్చే ఏడాదికి కేంద్ర అభివృద్ధి ప్రణాళికలకు 45 కోట్ల రూపాయలు వ్యయంచేయాలని, నూతన పరిశ్రమలు, నౌకా పరిశ్రమలకు మరి ఆరుకోట్లు ప్రత్యేకించాలని కూడా వీరు నిర్ణయించారు.

వీరి నిర్ణయాలను కేంద్ర మంత్రివర్గ సభ్యులందరు బలపరుస్తున్నారని, ఈ కమిటీ నిర్ణయాలు అనుకున్నదానికంటె మూడువంతులు ఎక్కువగా వ్యయం తగ్గించడానికి వీలుకలిగిస్తున్నదని తెలుస్తున్నది.

అయితే, వ్యయం తగ్గింపుకు కొన్ని ప్రణాళికలు ఆపుచేయడం జరిగినా, అధికోత్పత్తికి సహాయకారిగా వుండే ఏ ప్రాజెక్టు నిర్మాణం ఆపివేయడం జరగదు అత్యవసరం కానివిషయాలకు వ్యయం తగ్గించడానికి, నూతన ప్రాజెక్టుల నిర్మాణ పద్ధతులను జయప్రదం చేయడంలో వ్యయం తగ్గింపుకు ఆలోచనలు జరిగినవట.

కాశ్మీర్: రాజీ సంభవమని మిత్రరాజ్యసమితి మధ్యవర్తి సంఘ సభ్యుల ఆశాభావం

కరాచీ, డిశెంబర్ 24—

కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘంలోని కొలంబియన్ ప్రతినిధి డాక్టర్ ఆల్ఫ్రెడో లొజానో, కొలంబియా ప్రత్యామ్నాయప్రతినిధి మిస్టర్ హెర్నాండో సాంపర్, మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ సొంత ప్రతినిధి ఎరిక్ కోల్బన్ నేటి మధ్యాహ్నం న్యూఢిల్లీ నుంచి కరాచీకి విమానంలో చేరుకొన్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వం డిప్యూటీ సెక్రటరీ మిస్టర్ మహమ్మద్ అయూబ్, పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్ కర్నల్ మజీద్ మాలిక్‌లు కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘ సభ్యులకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

డాక్టర్ లొజానో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, ఈ ఘట్టంలో తాను చెప్పవలసిందేమీ లేదనీ, తాముమాత్రం చాలా ఆశాభావంతోనే వున్నామనీ రెండు, మూడు రోజులపాటు తామిక్కడ గడిపి, తర్వాత పారిస్‌కో, న్యూయార్కుకో వెళ్ళి, తమ సంభాషణల పైనన్ని అక్కడ తెలియజెయ్యవలసి వుంటుందని పుద్ఘాటించాడు. ఇట్లేటపలి ప్రతిపాదనల ప్రకారం ఇండియాలో చేరడానికిగానీ, పాకిస్తాన్‌లో చేరడానికిగానీ, లేక స్వతంత్రంగా వుండిపోవడానికిగానీ కాశ్మీర్ సంస్థానం వోటు చెయ్యవలసివుంటుందని పత్రికలలో ప్రకటించబడిన వార్తల విషయమై ప్రస్తావించగా, కాశ్మీర్ సంస్థానం స్వతంత్రంగానిలిచిపోయే ప్రసక్తి ప్రతిపాదనలలో లేనేలేదని ఆయన విస్పష్టం చేశాడు.

సర్ జఫ్రుల్లాతో సంప్రతింపులు

కరాచీ, డిశెంబర్ 25—

కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘం సభ్యులు నిన్న కరాచీకి చేరుకోగానే విదేశాంగ మంత్రి సర్ జఫ్రుల్లా ఖాన్‌తో సంప్రతింపులు జరిపారు. అనంతరం వారు పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీ ఖాన్‌ను కలుసుకొని కాశ్మీర్ ప్లెబిసైట్‌కు సంబంధించిన ప్రతిపాదనలను గురించి చర్చించారు.

నౌషెరాదిశగా శత్రువుల పురోగమనం

న్యూఢిల్లీ, డిశెంబర్ 24—

నౌషెరాకు ఆగ్నేయదిశగా గల ఇండియన్ స్థావరాలపై డిశెంబర్ 20 వ తేదీ మధ్యాహ్నం శత్రువులు ఫీల్డ్‌గన్‌ల సహాయంతో దాడి ప్రారంభించారనీ, ఈ సందర్భంలో ఇద్దరు ఇండియన్ సైనికులు, మరణించారనీ, పదిమంది గాయపడ్డారనీ, మరి యిద్దరి జాడలు తెలియరావడం లేదనీ ఇండియా ప్రభుత్వ దేశరక్షణశాఖ నేడొక ప్రకటనచేసింది.

నౌషెరా దిశగా శత్రువుల పురోగమనం నిర్నిరోధంగా సాగుతూనేవున్నదట. మన గస్తీదళమొకటి నౌషెరాకు ఆగ్నేయదిశగా ఒక శత్రుదళాన్ని ఢీకొన్నది ఈ సందర్భంలో 15 మంది శత్రుసైనికులు హత విహతులై వుంటారని తెలుస్తున్నది.

ఝాంగర్‌కు ఈశాన్య, వాయవ్య దిశలలో శత్రువుల చర్యలు సాగుతూనే వున్నవి. మన శిబిరదళాలు ఈశాన్య దిశగా పురోగమిస్తున్న శత్రుసైనికుల పని పట్టిస్తున్నవి.

మేంఢర్ ప్రాంతంలో శత్రుసైనికులు దాటుమాటుగా అప్పుడప్పుడు కాల్పులు సాగిస్తున్నారు. పూంచ్‌కు ఆగ్నేయ దిశగా గల సురాన్ కోయలో పోలీసు పరిపాలన తిరిగి నెలకొల్పబడింది ఇక్కడి పరిస్థితులు వేగంగా కుదుటబడుతున్నాయి.

ఉరీ—ఛాకోతీ రంగంలో ఇండియన్ శతఘ్నిదళాలు శత్రుచర్యలను జాగ్రత్తగా పరిశీలిస్తూ, శత్రువుల గస్తీదళాలను యెదుర్కొంటున్నాయి. తిత్వాల్ రంగంలో శత్రువుల చర్యలు ఇంకా సాగుతూనే వున్నవి. మన స్థావరాల దిశగా ముందుకు సాగుతున్న శత్రుదళాలపై మన సైనికులు అగ్నివర్షం కురిపించారు.

"కార్మిక, కర్షక ప్రజా శ్రేయస్సే మా లక్ష్యం"

కాశ్మీర్ మంత్రి ఉద్ఘాటన

శ్రీనగర్, డిశెంబర్ 24—

కార్మిక, కర్షక ప్రజానీకపు స్థితిగతులు బాగుపడగల సాంఘిక వ్యవస్థను నెలకొల్పడమే తమ ధ్యేయమని కాశ్మీర్ ప్రభుత్వం అభివృద్ధి శాఖ మంత్రి ఖ్వాజా గులాంమహమ్మద్ సాదిక్ ఇక్కడ ప్రతాపమందిరంలో జరిగిన కార్మికుల సమావేశంలో ప్రకటించాడు.

పాకిస్తాన్ సాధన సంపత్తి లేని దేశమనీ, అక్కడి కార్మిక, కర్షకుల పరిస్థితి అధ్వాన్నంగా అఘోరిస్తున్నదనీ, జాగీర్దార్ల శ్రేయస్సు కోసం అక్కడి ప్రజోద్యమాలన్నీ అణచివెయ్యబడుతున్నవనీ, అట్టి పరిస్థితులలో కాశ్మీర్ పాకిస్తాన్ డొమినియన్‌లో చేరడం ఆత్మహననవానికి ప్రతీకమే నని కూడా ఆయన అన్నాడు.

"అందరు సుఖపడితేనే స్వరాజ్యం సార్థకం"

అఖిలభారత ఏజన్సీ మహాసభలో రాష్ట్రపతి ఉద్ఘాటన

జయపూర్, డిశెంబర్ 22—

"స్వరాజ్యంవల్ల పట్టణ వాసులకు, ధనవంతులకు మాత్రమేగాక పల్లెప్రజలకు, పేదలకు, మన్యప్రదేశాలలో నివసించే ఆదిమ వాసులకుకూడా సంపూర్ణ ప్రయోజనం కలగలిగినప్పుడే గాంధీజీ ప్రజల కృషి ఫలితంగా పొందిన స్వాతంత్ర్యం సార్థకం కాగలదు." అని ఈ తేదీని గాంధీనగర్‌లో జరిగిన సప్తమ అఖిల భారత ఏజెన్సీ మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఉద్ఘాటించారు. యేజెన్సీ ప్రాంతాలలో రోడ్లు, బళ్లు, ఇళ్లు, వైద్యవిద్యాసౌకర్యాలు మొదలైనవి త్వరగా సంతృప్తికరంగా కలుగజెయ్యవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించవలెనని ఆయన చెప్పారు. మన్యప్రదేశాలలో నివసిస్తున్న ప్రజల క్షేమాభివృద్ధుల నిమిత్తం కృషిచేస్తున్న శ్రీ పుసులూరు కోదండ రామయ్య, శ్రీ ఎ. వి. రంగాచార్యులుగార్ల కృషిని ఆయన ప్రశంసించారు.

బీహారు, బొంబాయి, బెంగాల్, యు. పి., సి. పి., ఒరిస్సా, మద్రాస్, అస్సాం రాష్ట్రాలనుంచి ప్రతినిధులు హాజరైనారు. సభకు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఆదివాసనాయకులు రాయమడ వాస్తవ్యులు శ్రీ యమ్. కామయ్యగారు అధ్యక్షత వహించారు. ఆయన మన్యప్రదేశాలలో నివసించే కొండజాతివారి, ఆర్థిక, సాంఘిక, విద్యావిషయిక పరిస్థితిని వివరిస్తూ ప్రభుత్వోద్యోగులు, వర్తకుల దోపిడీ విధానాన్ని గర్హించారు.

జయపూర్ సంస్థాన ఆదిమవాసుల సంఘాధ్యక్షులు శ్రీ గణపతిరాం బగానాగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. జయపూర్ సంస్థానంలో యింకా అమలులో ఉన్న నేరస్థ జాతుల చట్టాన్ని వెంటనే రద్దుచేయవలసిందిగా కోరారు. శ్రీయుతులు రాజేంద్రకుమారి, అజేయా భగవాన్ సింగ్‌గార్లు తమ రాష్ట్రంలోని మైనా, అనే ఆదిమవాసుల యిబ్బందులను వివరించారు.

సభకువచ్చిన ప్రముఖులలో మద్రాస్ ప్రభుత్వం రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు, చీఫ్ విప్పు శ్రీ మాగంటి బాపినీడుగారు, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు, చింతలచెర్వు వెంకటాద్రిగారు పత్సపట్ల గంగరాజుగారు తదితర రాష్ట్రమంత్రులు శాసనసభ్యులుకూడా ఉన్నారు. అస్సాం ప్రభుత్వ మంత్రి శ్రీ రోహిణీకుమార్ చౌదరిగారు ఆప్రాంతంలో ఉన్న ఆదిమవాసుల సమస్యలను తెలియజేశారు.

మహాసభ కార్యకర్త శ్రీ ఎ. వి. రంగాచార్యులుగారు మాట్లాడుతూ ఆదిమవాసులకు యితర ప్రజలతోపాటు సమాన రాజకీయప్రతిపత్తి కొలది కాలంలో లభించగలదనీ, అందుకు తగిన అర్హతను మన్యప్రదేశాలలోని ఆదిమవాసులు సంపాదించుకోవాలని చెప్పారు.

అనంతరం 8 తీర్మానాలు అధ్యక్షునిచే ప్రవేశపెట్టబడి ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

మైసూరు ప్రభుత్వంవారు తమ సంస్థానం క్షయవ్యాధి నిర్మూలనకు సంకల్పించిన సాధ్యమైనంత మందికి ఎక్స్‌రే ఫొటోలు తీసి, రోగ చిహ్నాలు కనిపించినవారికి చికిత్సా సౌకర్యాలు చేయుచున్నారని బెంగుళూరు వార్త.

"ఉత్తమ ఇల్లాలు"

(మన విలేఖరి) ఒంగోలు, డిశెంబర్ 23—

ఒంగోలులోని గద్దలగుంటపాలెం నివాసి ఓగిరాల పెరుమాళ్లుగారి కుమారుడు ఆదెన్న (వయస్సు 30 సంవత్సరాలు) 21 వ తేదీ రాత్రి చనిపోయినాడు. మరునాడు ఆయన అంత్యక్రియలకు ఏర్పాట్లు జరుగుతుండగా, ఆయన భార్య కోటమ్మ అనే ఆమె తానుకూడా తన భర్తతోపాటు వెడతానని చెప్పి, వెంటనే ప్రాణాలను విడిచింది. రెండు శవాలు ఒకేసారి తీసుకుపోబడినవి.

1 వ పేజీ తరువాయి

నిజాం స్టేట్ కాంగ్రెస్‌వర్గాలకు పండిట్ నెహ్రూ హెచ్చరిక

లన్నీ వారిచేతుల్లోనే వున్నదని ఆయన సలహా యిచ్చారట. ప్రజా సేవనే పరమార్థంగా పెట్టుకొని, చీలికలు కలుగజేసే మనస్తత్వాన్ని విడనాడి అభ్యుదయశక్తులను కూడగట్టుకొని కాంగ్రెస్ సంస్థను భావి నిర్మాణ కార్యక్రమం కోసం శక్తివంతం చేయాలని నెహ్రూ కోరాడట. పోలీస్ చర్యలకు ముందు బాధలకు గురిఅయిన వారి పునరావాస కల్పన స్టేట్ కాంగ్రెస్ ప్రధాన కర్తవ్యమని, పోలీసు చర్యల సందర్భంలో బాధలకు గురిఅయినవారిని కూడా ఉపేక్షించరాదని, సంస్థాన ప్రజలలో విశ్వాసం కలిగించడానికి ప్రయత్నించాలని నెహ్రూ ఉద్బోధించాడట

పోటీ నాయకులతో మంతనాలు

స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులతో సంభాషించిన వెంటనే పోటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జనార్దనరావ్ దేశాయ్, కార్యదర్శి శ్రీ బూర్గుల రామకృష్ణరావు, కార్యవర్గ సభ్యులు శ్రీ కాశీనాధరావు వైద్య, శ్రీ హరిశ్చంద్ర హెడా, మాజీమంత్రి శ్రీ జి. రామాచారి పండిట్ నెహ్రూను చూచి సంస్థాన పరిస్థితిని, స్టేట్ కాంగ్రెస్‌తో తమకు కలిగిన విభేదాలనుగురించి వివరించారు, పండిట్ నెహ్రూ వారి వాదాన్ని విని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో స్టేట్ కాంగ్రెస్‌లో చీలికలు కలుగడం శోచనీయమని మరల ఒక్కటే సంస్థానంలో శాంతి, సామరస్యాలు నెలకొల్పడానికి ప్రయత్నించాలని సలహా యిచ్చినట్టు తెలుస్తున్నది. విభేదాలు తొలగనిదే సంస్థానం ఆర్థికంగానో, రాజకీయంగానో, మరే విధంగానో అభ్యుదయాన్ని పొందడం అసంభవమని ఆయన అన్నాడు.

పోటీ కాంగ్రెస్సును నెలకొల్పడంలో కల సబబును ప్రస్తుతం పరిశీలించడానికో తీర్పు చెప్పడానికో తనకు ప్రస్తుతం తగినంత అవకాశం లేదని, వారి వాదాన్ని సమగ్రంగా పరిశీలించలేదని, ఉభయపక్షాలవారు తమకుగల విభేదాలను వివరంగా వ్రాతమూలకంగా తన కార్యదర్శి శ్రీ ద్వారకానాథ్ కచ్రూకు తెలుపవలసిందని ఆదేశించినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెస్ కార్యకర్తల సభలో ప్రసంగం

తర్వాత పండిట్ నెహ్రూ 300 మంది స్టేట్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించాడు. ఏ సంస్థబలమైనా సభ్యుల సంఖ్యలో లేదని, అది ప్రజలకు చేసే సేవపైగా ప్రజలకు దాని మీద కలవిశ్వాసంపైనా సంస్థబలం ఆధారపడి వుంటుందని ఆయన అన్నాడు. సంకుచితభావాలను తొలగించుకొని, గాంధీజీ అడుగుజాడలలో నడవాలని ఆయన ఉపదేశించాడు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 40 లక్షలే నని, ఈ కొద్దిపాటి సంఖ్యాబలంతోనే అది తన ఆశయాలను సాధించలేదని, స్వార్థరహిత సేవతో ప్రజలలో సంపాదించిన పలుకుబడితోనే అది ఘన విజయం సంపాదించిందని ఆయన అన్నాడు.

శ్రీ మీనన్ ప్రయత్నం

ఈలోగా ఉభయపక్షాలవారికి సమాధానం కుదర్చడానికి శ్రీ మీనన్ ప్రయత్నం చేస్తున్నాడు. పోటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జనార్దనరావ్ దేశాయి వర్గంతోను, స్వామీజీ బృందంతోను దీర్ఘసంభాషణలు జరిపాడు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో సంస్థాన ప్రజల క్షేమాభ్యుదయాల దృష్ట్యా ఉభయపక్షాలవారూ సమాధానపడాలని ప్రజానమర సందర్భంలో పనిచేసినట్టే సమైక్యంతో పనిచేయాలని కోరాడు.

శ్రీ మీనన్ మరొకమారు ఉభయవర్గాలతోను సంప్రతింపులు జరిపి, ఢిల్లీకి వెళ్లిన తర్వాత సర్దార్ వల్లభాయి పటేల్‌కు సంస్థాన పరిస్థితిని గురించి నివేదిక అందజేస్తాడు. సర్దార్ వల్లభాయి పటేల్ తీర్పునకు ఉభయపక్షాలవారు కట్టుబడతారని అనుకుంటున్నారు.

హైదరాబాద్ ప్రజల ఉల్లాసం

సికిందరాబాద్, హైదరాబాద్‌లలో నేడు సెలవు పుల్లాసం ఉట్టిపడసాగింది. ప్రభుత్వ కార్యాలయాలకు నేడు సెలవు. తక్కిన ఆఫీసులకు సెలవు లేకపోయినా, ఉద్యోగులు సెలవువున్నట్టే ప్రవర్తించారు. ప్రతియిల్లూ యింటాలతోను తోరణాలతోను అలంకరించబడ్డది ప్రతివీధిచివర నెహ్రూకు స్వాగతమిస్తూ తోరణాలు కట్టబడ్డవి. స్త్రీలు, పురుషులు, శిశువులు కొత్త దుస్తులు ధరించి కలకలలాడుతూ కనిపించారు. స్త్రీలు తమ ఘోషానుకూడా వదలి నెహ్రూను చూడడానికి తమ యింటి ముంగిళ్లలో గుమిగూడారు. "మహిళాచరిత్రలో నూతనాధ్యాయం నేటినుంచే" అని కళాశాల విద్యార్థినులు నినాదాలుచేస్తూ నెహ్రూపై పుష్పవర్షం కురిపించారు.

రెసిడెన్సీకి పోయే దోవలో ఒక మూల "నిజామును గద్దెనుంచి దింపండి" అనే మాటలతో ఎగురుతున్న ఒక ఎర్రజెండా కనిపించింది.

మిలిటరీ గవర్నర్ అభ్యర్థన

పౌరులు క్రమశిక్షణతో ప్రవర్తించాలి. దారి పొడుగున నెహ్రూకు పూలమాలలు వేయడం కోసం ఆయనపైకి ఎగబడరాదని మిలిటరీ గవర్నర్ అభ్యర్థించాడు. దీనిని పాటించి ప్రజలు వీధుల వెంబడి చేతులు కట్టుకొని క్రమశిక్షణతో నిలుచున్నారు. కొందరు స్త్రీలు నెహ్రూపైన, గవర్నర్‌పైన పుష్పాలు విరజిమ్మారు.

సాయంకాలంకూడా ప్రజలు ప్రశాంతంగా నెహ్రూ దర్శనంకోసం వీధులలో నిరీక్షించారు.

సూర్యుడు అస్తమించగానే, రెండునగరాలు వివిధ వర్ణాల విద్యుద్దీపాలతో వెలిగిపోతూ స్వర్గసీమను మించిపోయాయి. రమణీయమైన మంటపాలు, సాంస్ స్మూవంపలె నిర్మించిన ద్వారాలు మరింత అందాన్ని ఇచ్చాయి.

పండిట్ నెహ్రూకు నేడు స్టేట్‌కాంగ్రెస్ వర్గాలతో సంభాషించడంతోనే సరిపోయింది. రేపు నిజాం నవాబుతో సంభాషిస్తాడు. ఇదే సిద్ధరి తొలి సమావేశమని తెలుస్తున్నది.

లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప

హైదరాబాద్, డిశెంబర్ 24—

భారతీయ సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప నేటి ఉదయం ఇక్కడికి వచ్చాడు. బొలారం రెసిడెన్సీలో గవర్నర్ చౌధురితో అల్పాహారం తీసుకొని రెండుగంటల తర్వాత బెంగుళూరుకు బయలుదేరాడు.

పండిట్ నెహ్రూతో నిజాంనవాబుసమావేశం

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిశెంబర్ 25—

భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేటి ఉదయం కింగ్‌కోఠీకి (నిజాం నవాబు భవనం) వెళ్ళి, నిజాం నవాబుతో దాదాపు గంటసేపు సంభాషించాడు.

పండిట్ నెహ్రూ వెంట మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె. ఎన్ చౌధురి, ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ రాజ్యాంగ సలహాదారు శ్రీ వి. పి మీనన్, ఇండియా ప్రభుత్వం రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఎచ్. ఎమ్ పటేల్ వున్నారు.

కింగ్‌కోఠీనుంచి ప్రధాని నెహ్రూ నారాయణగూడాలోవున్న స్టేట్ కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్ళి అక్కడ సమావేశమైన కాంగ్రెస్ కార్యకర్తల గొప్ప సభలో దాదాపు ఐదునిమిషాలపాటు ప్రసంగించాడు. పండిట్ నెహ్రూ కింగ్‌కోఠీకి వెళ్తుతున్నప్పుడూ, అక్కడనుంచి వస్తున్నప్పుడూ, పౌరులు వీధుల కిరుప్రక్కల గుంపులు గుంపులుగా నిలబడి హర్షనినాదాలు చేశారు. ఒక్కొకచోట దాదాపు 50,000 మందివరకుకూడా గుమిగూడారు. వీరు ప్రధాని కారుచుట్టూ మూగి ఆయన ప్రసంగించాలని కోరారు. మేజర్ జనరల్ చౌధురి వెంటనే కారు దిగి, ప్రధానమంత్రి హైదరాబాదులో వున్న కాస్తసేపులోను ఎన్నో పనులు చేయవలసి వుందని, ఆయన పనికి అడ్డుతగులవద్దని అభ్యర్థించాడు. పండిట్ నెహ్రూ కారు కింగ్‌కోఠీనుంచి మరలివస్తున్నప్పుడు జనసమ్మర్దంవల్ల నత్తలాగ నెమ్మదిగా సాగిపోవలసివచ్చింది.

పండిట్ నెహ్రూ, నిజాం నవాబులు కలుసుకోవడం వారిజీవితంలో తొలిసారే అయినా, ఇది లాంఛనప్రాయంగా మాత్రమే జరిగినట్టు తెలుస్తున్నది. సంస్థాన ఆర్థిక రాజకీయ పరిస్థితిని, ముఖ్యంగా పోలీసు చర్యల తర్వాత జరిగిన వివరాలను పండిట్ నెహ్రూ నిజాంతో చర్చించడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకున్నట్టు రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

శ్రీ వి. పి మీనన్ నిన్న ఇక్కడికి రాగానే నిజాం నవాబునుచూచి సంభాషించాడని తెలుస్తున్నది. పండిట్ నెహ్రూ, మీనన్ నిజాముతో జరిపిన చర్చలఫలితంగా సంస్థాన, రాజకీయ, పరిపాలనా విధానాలలో కొంతమార్పు రావచ్చునని పరిశీలకులు ఊహిస్తున్నారు.

బొలారం రెసిడెన్సీలో పండిట్ నెహ్రూవద్దకు ముస్లిం నాయకులు రాయబారం వెళ్లారు. యూనియన్ ప్రభుత్వంపట్ల సంస్థాన ముస్లిముల భక్తి విశ్వాసాలను రాయబారవర్గసభ్యులు నెహ్రూకు తెలియపరచారు. వారు కొన్ని సూచనలు చేస్తూ ఒక మెమోరాండాన్నికూడా ఆయనకు అందజేశారు.

బేరార్ యువరాజు నేటి వుదయం పండిట్ నెహ్రూను సందర్శించి ఆయనతో దాదాపు అరగంటసేపు సంభాషించాడు.

"నిజాంలో పరిస్థితులు ఎలావున్నవి?"

హకింపేట విమానాశ్రయంలో పండిట్ నెహ్రూ ప్రశ్న

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిశెంబర్ 24—

"హైదరాబాదు పరిస్థితులు ఎలావున్నవి" అని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ హకింపేట విమానాశ్రయంలో విమానం నుంచి దిగగానే మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురీని ప్రశ్నించగా "క్షేమంగా వున్నవి" అని సమాధానం చెప్పాడు.

పండిట్‌జీ హైదరాబాదు చేరునప్పటికి ఎండ వేడిమి ఎక్కువగా వుండటంవలన, మిస్టర్ చౌధురి సతీమణి శ్రీమతి అరుణచౌధురి తన నల్ల అద్దాల కళ్ళజోడును పండిట్ నెహ్రూకు ఇచ్చింది.

(4 వ పేజీ తరువాయి)

కేవలం స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న కారణాన మాత్రమే వారు రాజీనామా చేసివుండాలన్నదే ముఖ్య నిబంధన.

ఇది, మృతిచెందిన ప్రభుత్వోద్యోగుల, పింఛనుదారుల విషయంలో — సజీవులైవుండే వారికి ఎట్టుగల భత్యంవారి వారసులకుగానీ, వారసులకుగానీ యివ్వబడదు. కాని, సజీవులైవుండగా వేతనం కేసుకొనుగురించి వారు ప్రభుత్వానికి తెలిపివుండి, ఇంకా పత్తుబడులు జారీకాక పూర్వమే మరణించివున్నట్లయితే, వారి విషయంమాత్రం పరిశీలించబడుతుంది.

జనవరి 1 వ తేదీ సాయంత్రం ఖమ్మంపట్టణం రిక్కాబబజారులోని గాంధీ పార్కులో బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ సందర్భంలో నిజాం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ జమాలపురం కేశవరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరుగుతుంది.

కోరినదానికంటె రైల్వే పనివారలకు ఎక్కువ జీతభత్యాలు

ప్రభుత్వం ఇటీవలచేసిన నిర్ణయంపై శ్రీ సంతానం వివరణ

న్యూఢిల్లీ, డిశెంబర్ 24—

ఇండియన్ రైల్వేలలో పనిచేస్తున్న ఇంజన్ డ్రైవరు, ఫైర్‌మన్ మున్నగువారి జీతభత్యాలను హెచ్చిస్తూ ఇటీవల ఇండియా ప్రభుత్వం చేసిన ప్రకటనను పరిశీలిస్తే, ఆలిండియా రైల్వే పనివారల ఫెడరేషన్‌కు చెందిన పెక్కు యూనియన్లు ఇటీవల కోరిన దానికంటె, చాలా ఎక్కువమొత్తాలనే ప్రభుత్వం మంజూరు చేసినట్టు తెల్లంకాగలదని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉద్ఘాటించాడు.

ఆలిండియా రైల్వే పనివారల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. గురుస్వామి చేసిన విమర్శకు శ్రీ సంతానం సమాధానమిస్తూ, పునర్నిర్ణయించబడిన జీతభత్యాలను పరిశీలించక పూర్వమే ఆయన ప్రకటన చేశాడని అన్నాడు.

జీతభత్యాల పునర్నిర్ణయం విషయంలో ఫెడరేషన్‌తో సంప్రతించిన పిమ్మట ప్రభుత్వం ఆ ప్రకటనచేసి వుండవలసిందని శ్రీ గురుస్వామి చేసిన సూచనకు బదులుచెబుతూ, కేంద్ర వేతన నిర్ణాయకసంఘం చేసిన సిఫారసులను ఆధారంగా తీసికొనే కేంద్రప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందనీ, ఫెడరేషన్‌తో సంప్రతించిన మీదటనే వేతన నిర్ణాయకసంఘం ఆ సిఫారసులను చేసిందనీ శ్రీ సంతానం తెలియజేశాడు.

రైల్వేలలో కొత్త తరగతులను 1949 జనవరి 1 వ తేదీనుంచి అమలుపరచడానికి కృషి జరుగుతున్నదనీ, మొదటి తరగతి, రెండవ తరగతి పెట్టెలలో తగు విధంగా ఏర్పాట్లు చెయ్యబడుతున్నవనీ ఆయన అన్నాడు.

డిశెంబర్ 7 వ తేదీవరకు రైల్వేల రాకపోకలలో సాధించబడిన అభివృద్ధిని గురించి ప్రస్తావిస్తూ, సరకుల రవాణాలో ముఖ్యంగా బొంబాయి నుంచి ఢిల్లీకి జరిగే సరకుల రవాణాలో ప్రతిబంధకాలు తొలగించబడినవనికూడా ఆయన అన్నాడు.

జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో చెయ్యబడిన యేర్పాట్ల విషయమై ప్రస్తావిస్తూ, 1,748 గుడ్స్‌వాగన్లు, 68 మీటర్‌గేజిబళ్ళు, 13 బ్రాడ్‌గేజిబళ్ళు నడుపబడినవనీ, జయపూర్, గాంధీనగర్ స్టేషనలవద్ద దాదాపు 85,000 టిక్కెట్లు వసూలైనవనీ ఆయన తెలియజేశాడు.

కోషలిస్టుపార్టీగానీ, మరొక రాజకీయ పక్షంగానీ ఇటువంటి మహాసభనే జరుపదలచినట్లయితే రైల్వేబోర్డు ఇదేవిధంగా సౌకర్యాలు కలిగించగలదా అన్న ప్రశ్నకు బదులుచెబుతూ, ఆసమావేశ ప్రాముఖ్యాన్నిబట్టి చాలావరకు ఆధారపడి వుంటుందనీ, ఈవిషయంలో రైల్వేబోర్డుమాత్రమే తుది నిర్ణయంచేస్తుందనీ, అసలు జయపూర్ కాంగ్రెస్ మహాసభకుకూడా రైల్వేబోర్డు ప్రత్యేక సౌకర్యాలేమీ కలుగజెయ్యలేదనీ, ఈ సందర్భములో యేర్పాట్లన్నీ కూడా వ్యాపారరీత్యానే చెయ్యబడినాయనీ ఆయన బదులుచెప్పాడు.

చెన్నరాష్ట్ర సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల సమావేశం

మద్రాసు, డిశెంబర్ 24—

చెన్నరాష్ట్ర సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల సమావేశం చెన్నపురిలోని క్రిస్టియన్ కాలేజీ స్కూలులో (టార్జిటౌన్) డిసెంబర్ 26, 27 తేదీలలో జరుగుతుంది.

మద్రాస్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ పి. రామస్వామిచెట్టి సభకు ప్రారంభోత్సవం జరుపుతారు. శ్రీ ఎమ్. ఎస్. కోటీశ్వరన్ (మహబూబ్ కాలేజీ ప్రిన్సిపాల్) అధ్యక్షత వహిస్తారు.

సికిందరాబాదు సమీపంలో చిన్న విమాన ప్రమాదం

సికిందరాబాదు, డిశెంబర్ 24—

దక్కన్ ఎక్స్‌ప్రెస్ వాలూకు విమానం ఒకటి ఇంజన్ చెడిపోవడం కారణంగా సికిందరాబాద్ రేస్‌కోర్సు ప్రక్కగావున్న ఒక చేలో ప్రమాదంలేకుండా దిగింది వైమానికుడు ఏమాత్రం అశ్రద్ధగావున్నా పెద్ద ప్రమాదం జరిగేది. ఇంజన్ చెడిపోవడంవలన అటు బేగంపేట విమానాశ్రయంలోగాని, ఇటు హకింపేటవిమానాశ్రయంలో గాని దిగడానికి వీలులేకపోయిందట; ప్రయాణీకులలో ఎవరికీ ప్రమాదం కలగలేదు.

పాకిస్థాన్‌కు ఇచ్చిన హైదరాబాద్ అప్పు

ప్రత్యామ్నాయ పత్రాలద్వారా రాబట్టడానికి ఇండియా ఆలోచన!

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిశెంబర్ 23—

మీర్‌లాయిక్ అలీ ప్రభుత్వం పాకిస్తాన్ ఖాతాకు మార్చిన 10 కోట్ల రూపాయల సెక్యూరిటీ పత్రాలను ఖాళీఅయిన హైదరాబాద్ ఖజానాకు మరలజమ కట్టించడానికి ఇండియా ప్రభుత్వం తగుచర్యలు తీసుకొనే అవకాశంవున్నట్టు అనధికారవర్గాలు సూచిస్తున్నవి. పాకిస్థాన్ నుంచి ఆ సెక్యూరిటీ పత్రాలను రాబట్టడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి. ఇండియా ప్రభుత్వం తీసుకున్న జాగ్రత్తల ఫలితంగా పాకిస్థాన్‌లోవున్న నిజాం పత్రాలు చలామణీ కావడంకూడా అసంభవం.

ఆ సెక్యూరిటీపత్రాల స్థానంలో ప్రత్యామ్నాయ పత్రాలు జారీచేసి వాటిని చెలామణీచేయించడానికి ఇండియా ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును జారీ చేయగల అవకాశం వున్నదని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో త్వరలో అధికార ప్రకటన జరుగగలదని అనధికారవర్గాలవారంటున్నారు.

గాంధీజీ హత్యాభియోగం:

స్పెషల్ కోర్టు నియామకం

శాస్త్రవిరుద్ధమని శ్రీ బెనర్జీ వాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24—

మదన్‌లాల్ ప్లీడరు బి. బెనర్జీ నేడు జరిగిన గాంధీజీ హత్యాభియోగ విచారణలో ఆర్గ్యుమెంట్సు చెబుతూ బొంబాయి చీఫ్ మెజిస్ట్రేటు మిస్టర్ బ్రౌన్ పోలీసు చట్టంప్రకారం, ఏవిధమైన కారణాలులేకుండా ముద్దాయిలను పోలీసు బందోబస్తులో వుంచడానికి అధికారంలేదని అన్నారు. కనక ముద్దాయిలను పోలీసుల డిటెన్షన్‌లో వుంచటం న్యాయశాస్త్రవిరుద్ధం అని అన్నారు.

"కోర్టువారు జడ్జిమెంటు చెప్పడంలో తగిన కారణాలను వివరించాలి. అలాగే ఒక మేజిస్ట్రేటు ముద్దాయిలను పోలీసులకు అప్పగించి పెట్టినప్పుడు తగిన కారణాలు తెలియజేయాలి అలా చేయని సందర్భంలో ఆ ముద్దాయిని డిటెన్షన్‌లో వుంచడం న్యాయశాస్త్రవిరుద్ధం కాగలదు, అని కూడా శ్రీ బెనర్జి అన్నారు.

న్యాయశాస్త్రవిరుద్ధంగా ముద్దాయిలను పోలీసు బందోబస్తులో వుంచారు గనుక, పోలీసు బందోబస్తులో వుండగా, జరిగిన ముద్దాయిల గుర్తింపు పరీక్షలు కూడా న్యాయశాస్త్రవిరుద్ధమైనవేనని చెప్పారు.

అలాగే ముద్దాయి స్వంతంగా వాఙ్మూలం చెప్పినప్పుడు పోలీసులు దానిని రికార్డుచేయాలని, కాని తనపై పెట్టిన కేసులకు అనుకూలంగావాఙ్మూలం ఇవ్వమని పోలీసులు బలవంతం చేయకుంటావా చట్టవిరుద్ధమని తెలియజేశాడు.

చట్టవిరుద్ధంగా ఈ కేసులో వి ముద్దాయిల నందరినీ డిటెన్షన్‌లో వుంచి, వివిధప్రాంతాలలో త్రిప్పడం, అనేకమందికి చూపించడం కాగలదని ఉద్ఘాటించాడు.

కాంగ్రెస్ కార్యదర్శి పదవీ స్వీకరణకు రెవిన్యూమంత్రి శ్రీ వెంకట్రావుగారి సంసిద్ధత

మద్రాసు, డిసెంబర్ 25—

"ఏ కాంగ్రెస్‌వాదికైనా కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శిపదవి జారవిడువరాని మహదావకాశంకాదా?" ఆ పదవిని స్వీకరింప వలసిందిగా నన్ను కోరినట్లయితే తప్పక అంగీకరిస్తాను" అని మద్రాస్ ప్రభుత్వం రెవిన్యూశాఖ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు జయపూర్ కాంగ్రెస్ మహాసభకు హాజరై నిన్న సాయంకాలం చెన్నపురికి తిరిగి వచ్చిన సందర్భంలో "ఆంధ్రప్రభ" విలేఖరితో ప్రసంగిస్తూ అన్నారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవులలో ఒకదానికి తనపేరును కాంగ్రెస్ ఉన్నత వర్గాలవారు సూచిస్తున్నట్లు లోగడ "ఆంధ్రప్రభ" ప్రకటించిన వార్త నిజమైనదేనని శ్రీ వెంకట్రావుగారు అన్నారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్‌తో సంప్రదించి కొత్త కార్యవర్గం విషయమై తుది నిర్ణయం చేయడానికి రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ...

కారంతో కూడుకొన్నది నన్ను స్వీకరించమంటున్న ప్రధాన కార్యదర్శి పదవి త్రికరణ శుద్ధిగా ... లేకుండా దేశసేవ చేయమని కోరుతుంది ఇటువంటి పదవి ఏ కాంగ్రెసు వాదికైనా జారవిడువరాని మహదవకాశం కాదా? ఆ పదవిని స్వీకరించమని నన్ను కోరినట్లయితే తప్పక అంగీకరిస్తాను."

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి

జనవరి మాసాంతంలో చెన్నపురి సందర్శన

మద్రాసు, డిసెంబర్ 24—

"పంచదార పరిశ్రమకు మరి రెండేళ్లు రక్షణ అవసరం"

టారిఫ్ బోర్డు సమావేశంలో ప్రతినిధుల అభిప్రాయం

బొంబాయి, డిసెంబర్ 23—

పంచదార పరిశ్రమకు రక్షణ

ఔషధోత్పత్తి శాస్త్రబోధనావశ్యకత

కలకత్తా సమావేశంలో ప్రొఫెసర్ స్క్వాబ్ సూచన

కలకత్తా, డిసెంబర్ 22—

చంద్రనగర్ ఉత్తమ నిర్ణయం

కాంగ్రెస్ విదేశాంగశాఖ కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—

మైనారిటీల హక్కుల సలహాసంఘం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24—

బెంగుళూరులో ఆమరణ నిరశనదీక్ష సాగిస్తున్న కాంగ్రెస్ ప్రచారకుని అరెస్టు

మైసూరు, డిసెంబర్ 24—

లేఖలు

కైకలూరు తాలూకాలో తాటిబెల్లం పరిశ్రమ

అయ్యా!

కైకలూరు తాలూకాలో వడాలి వణుదుర్రు, ఆటపాకు మున్నగు పెక్కు గ్రామాలలో అధిక సంఖ్యాకులు గౌడకులస్థులు. ఈ తాలూకాలో అనేక గ్రామాలలో తాటిచెట్లు విస్తారంగా ఉన్నందున మద్యనిషేధం అమలులోకి రావడానికి పూర్వం వీరందరికి కల్లుగీతే ముఖ్యజీవాధారం. మద్యనిషేధం అమలుపరచబడ్డ తర్వాత కొన్ని జిల్లాలలో తాటిబెల్లం పరిశ్రమకు ప్రభుత్వం ఏర్పాటుచేసినట్లు తెలుస్తున్నది. ఈ తాలూకాలో కూడా కొన్ని సెంటర్లలో సహకారసంఘాలను స్థాపించి తాటిబెల్లం తయారు చెయ్యడానికి కుందదారే తయారు చెయ్యడానికి, తీపికల్లు వసూలు చెయ్యడానికి ఎంతో అవకాశం వున్నది. మద్యనిషేధంవల్ల నిర్వాహకులైనవారికి ఈవిధంగా జీవనోపాధి కలిగించవచ్చు. ఇందువల్ల అధిక ఆహారోత్పత్తికి కూడా దోహదం కలుగగలదు. ప్రభుత్వం ఇందుకు సంబంధించిన వివరాలను సేకరించి ఈ తాలూకాలో అనువైన చోట్ల సహకారసంఘాలను నెలకొల్పి, బెల్లం పరిశ్రమకు పూనుకోవలసిందిగా కోరుతున్నాను.

ముదునూరు 17-12-48 } ఇట్లు, వాడపల్లి లక్ష్మణరావు
కైకలూరు తాలూకా సహకార యూనియన్ పాలకవర్గ సభ్యుడు.

"శరీర వ్యాధ్యంఖులు ధర్మసాధనం"

ఆరోగ్యరక్షణకు డాక్టర్ యస్. దేశాయిగారి సూచనలు

గుంటూరు, డిసెంబర్ 20—

జిల్లా కళ సంఘాయతీబోర్డు యాజమాన్యాన జరుగుతున్న ఆరోగ్య వారోత్సవాలు నిన్న ముగిసినవి. పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేయబడినవి. ముగింపు సభలో జరిగిన సభకు హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ సి. రామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. గుంటూరు మలేరియా ఆఫీసర్ డా. యస్. దేశాయిగారు పోటీలలో గెలుపొందినవారికి బహుమతులిచ్చారు. గ్రామాల ఆరోగ్యాభివృద్ధికై అవలంబించవలసిన నియమాలను ఆయన వివరించారు. ఆయన తన ఉపన్యాసంలో ఇలా తెలియజేశారు:

"ఇంగ్లండులో మనుషుల జీవితప్రమాణం 60 సంవత్సరాలు. మన దేశంలో 27 సంవత్సరాలు మాత్రమే. ఇంగ్లండులో వెయ్యిమందికి సంవత్సరానికి 12 మంది మరణిస్తుండగా మనదేశంలో 24 మంది మరణిస్తున్నారు. మనదేశంలో వెయ్యి మందిలో 180 మంది పసిపిల్లలు సంవత్సరం దాటక ముందే పోతున్నారు.

అంటువ్యాధులైన కలరా, మశూచికం, మలేరియా, టైఫాయిడ్ మున్నగు వ్యాధులవల్ల మన దేశంలో 60 లక్షలమంది చనిపోతున్నారు. ఈ వ్యాధులకు మరెందరో గురి అవుతున్నారు; బలహీనులవుతున్నారు.

అంటువ్యాధులు రాకుండా అన్ని పట్టణాలలోను గ్రామాలలోను మంచినీటి వసతి ఉండాలి. మురికినీరు పోవడానికి ఏర్పాట్లు చెయ్యాలి. ఆరోగ్య సూత్రాలను పాటించి మరుగుదొడ్లు నిర్మించుకోవాలి. గాలి, వెలుతురు ప్రసరించడానికి వీలుగా ఇండ్లు కట్టుకోవాలి. ఆహార పదార్థాలను శుభ్రం చెయ్యాలి. ఈగలు, పురుగులు వాలకుండా వాటిని కప్పి ఉంచాలి. మాతా శిశుసంరక్షణాలయాలను స్థాపించాలి. క్షయ, కుష్టు, సుఖరోగ చికిత్సాలయాలు అవసరం. త్రాగేనీటిని మలిన పరచడంవల్ల కలరా, నన్నిపాతం, కొంకిపురుగు మున్నగు రోగాలొస్తాయి.

"ఆరోగ్యవిధులను పాటిస్తే సాలీనా 50 లక్షల ప్రాణాలు రక్షించవచ్చు. ఆరోగ్య విధులను గురించి గ్రామస్థులకు తెలియచెయ్యడానికి సిబ్బంది చాలినంతగా లేదు. ప్రజారోగ్యం నిమిత్తం ధనం చాలినంతగా ఖర్చుపెట్టడంలేదు. మలబద్ధమైన ఆరోగ్య పద్ధతులను అవలంబించక వ్యాధిగ్రస్తులై తలకు మించిన వ్యయం చెయ్యడం కోచనీయం.

"మాతా శిశుసంరక్షణ విషయమై ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసివున్నది. శిశువు ఆరోగ్యంగా పుట్టి పెరగాలంటే గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, పాలు, పండ్లు, కూరగాయలు తినాలి. శిక్షణపొందిన మంత్రసానుల సహాయం పొందాలి.

"మశూచికం, కలరా మున్నగువ్యాధులను నివారించడానికి టీకాలు, ఇనాక్యులేషన్లు వేయించుకోవాలి.

"సుఖవ్యాధులవల్ల మతి భ్రమ, పక్షవాతం మున్నగు దుర్భరమైన వ్యాధులుకూడా వస్తవి. కొన్నివ్యాధులు సంతానానికికూడా సంక్రమిస్తవి.

"ప్రజలు దేవాలయాలకు, ఇతర కార్యాలకు ఖర్చుపెడుతున్న ట్లే ప్రజారోగ్యసంరక్షణకు మాతా శిశుసంరక్షణశాలలకు ధర్మం చెయ్యడానికి అలవాటుపడాలి. ప్రభుత్వం కలుగజేసే సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవాలి."

"కుతుబ్ తారి" జలప్రవేశం

విశాఖపట్నం, డిసెంబర్ 18—

నేడు సింధియాఓడల నిర్మాణాశ్రయంలో కట్టబడిన మూడవఓడ ఎస్. ఎస్. "కుతుబ్ తారి" జలప్రవేశ మహోత్సవం జరిగింది. సింధియా కంపెనీ స్థానిక ప్రతినిధి శ్రీ బి. యస్. వంకవాలాగారు కొబ్బరికాయ కొట్టారు. ఓడ నీటిలో ప్రవేశించిన దృశ్యం ముచ్చటగా నున్నది. ఇది వరలో "జలఉష," "జలప్రభ" యిచ్చట నిర్మింపబడ్డవి. 624 టన్నుల "కుతుబ్ తారి" పొడవు 150 అడుగుల, వెడల్పు 29 అడుగుల ఇది చిట్టగాంగు-కాక్సుబజారు మార్గంలో ప్రయాణం చేస్తుంది. 632 మంది ప్యాసింజర్లను, 14 క్యాబిన్ ప్యాసింజర్లను 180 టన్నుల సరుకును తీసుకొనిపోతుంది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

కంబం

కర్నూలు జిల్లా జాతీయ ఆరోగ్య, శిశు వారోత్సవాలు యిచ్చట 14 వ తేదీ నుంచి, 20 వ తేదీవరకు జరుపబడినవి. ప్రజారోగ్యం, హరిజనోద్ధరణ, విధుల శుభ్రత, మాతా-శిశు పోషణ మున్నగు విషయాలనుగురించి విశేషంగా ప్రబోధం చెయ్యబడింది. ఆరోగ్య విషయాన్నిగురించి ముఖ్య సూచనలుచేస్తూ కరపత్రాలు పంచిపెట్ట బడినవి. మలేరియాను నివారించుకునే విధానం ఎరువులను సేకరించుకునే పద్ధతి, సినిమా ప్రదర్శనాల ద్వారా తెలియజెయ్యబడినవి. 20 వ తేదీని, జిల్లా ఆరోగ్యశాఖాధికారి కేప్టెన్ సోమయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది ఆరోగ్యంగా వున్న శిశువులకు, శుభ్రంగావున్న గృహాలకు, ఎరువు దిబ్బలకు, మురుగునీటి కాలువలకు బహుమతులివ్వబడినవి. స్థానిక ఆరోగ్య శాఖాధికారి ఆర్. రామకృష్ణనాయుడు, సంఘటనకర్త ఆర్. రామిరెడ్డి, సెక్రెటరీ కమిటీ అధ్యక్షుడు జి. సుబ్బరత్నం గారల అభినందనలతో సభ ముగిసింది.

మాచెర్ల

ఇచ్చట ఈ నెల 16 వ తేదీన మాచెర్ల కాంగ్రెసు కార్యకర్తల బహిరంగ సమావేశం జరిగింది. సమావేశానికి శ్రీ యం. మునిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సమావేశానికి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎ. తిమ్మారెడ్డిగారు హాజరైనారు. భవిష్యద్రాజ్యాంగ వ్యవస్థలో ఆంధ్రదేశం ముఖ్యంగా పల్నాడు స్థితిగతులను గురించి చర్చ జరిగింది. ప్రభుత్వం ఒక్కసారిగా ఎదుర్కోవలసిన వివిధ సమస్యలను శ్రీ తిమ్మారెడ్డిగారు తెలియజేశారు. కమ్యూనిస్టులు, సోషలిస్టుల ప్రమాదాన్ని ఎదుర్కోడం విషయమై ఎక్కువ జాగ్రత్తవహించాలనీ, వారానికి ఒకపర్యాయం సమావేశమై తమ కష్టనిష్ఠురాలను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘంద్వారా ప్రభుత్వానికి నివేదించవలసిందనీ ఆయన సూచించారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ సర్వార్థసాధక సహకార సంఘాలను నెలకొల్పడం అత్యవసరమని సూచించారు.

తెనాలి

తెనాలి, బాపట్లతాలూకాల జాతీయ కర్మకారకుల జె. శామ్యూయల్ అధ్యక్షతను 14 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తెనాలిలోని తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశమై ఉభయ తాలూకాల ప్రతినిధులతో ఒక సంఘాన్ని స్థాపించారు. గుంటూరుజిల్లా కర్మకారక సంఘ ప్రధాన కార్యదర్శి కమమూరి ఆనందంగారు సంఘం ఉద్దేశాలను, ఆశయాలను, నియమనిబంధనలను తెలియజేశారు. సభాధ్యక్షులు ప్రతితాలూకాకు ఒక సంఘాన్ని నెలకొల్పడం అవసరమని చెప్పారు. అనంతరం తెనాలి, బాపట్లతాలూకాలకు కార్యవర్గాలు ఎన్నుకోబడినవి.

చింతలపాడు

నందిగామ ముదిరాజ మహాజనసభ చింతలపాడు సెంటర్లో 19 వ తేదీన డాక్టర్ గంగన కోయిన నారాయణరావుగారి అధ్యక్షతను జరిగింది. విజయవాడ, చినలింగాల, దక్షిణ వల్లూరు, తెనాలి, చందర్లపాడు, ఏలూరు, అమరవరం, మున్నలూరు, మోపులూరు, అంబారుపేట, జయంతి, రోళంజర్లవారిపాలెం, కాముచ్చపేట, మామిళ్ళపల్లి గ్రామాలనుండి ప్రతినిధులు సభకు హాజరైనారు. తెనాలి బాపట్లలు శ్రీ బి. నాగభూషణంగారు సభను ప్రారంభించారు. శ్రీయుతులు ఆంధ్రరాష్ట్రీయ వెనుకబడినజాతుల లీగ్ కార్యదర్శి కొండిబోయిన సత్యనారాయణరాజు, ఆంధ్రరాష్ట్ర ముదిరాజసంఘ కోశాధికారి బొడిబోయిన వెంకటకృష్ణరావు, దక్షిణవల్లూరు ముదిరాజ యువజన సంఘం కార్యదర్శి దావర్ల గోపాలస్వామిగార్లు మరికొందరు సంఘం అభివృద్ధినిగురించి ఉపన్యసించారు. "ముతరాచ" అనే మాటను ముదిరాజుగా మార్చవలసిందనీ, కనీసం 10 సంవత్సరాలవరకు ముదిరాజులకు వెనుకబడిన జాతులవారికి ఉచిత విద్యాసౌకర్యాలు ఏర్పాటు చెయ్యవలసిందనీ, స్థానిక సంస్థలలో తమకు వెనుకబడినజాతుల వారికి ప్రాతినిధ్యం కలుగజెయ్యవలసిందనీ, ముదిరాజులకు, వెనుకబడినజాతులవారికి యిండ్లు కట్టుకొని, వ్యవసాయంచేసుకోడానికి బంజరు భూములను యివ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. ఆహ్వానసంఘాధ్యక్షుడు వల్లభనేని రామమూర్తిగారి అభినందనలతో సభ ముగిసింది.

పార్వతీపురం

ఇటీవల ఈ గ్రామంలో పార్వతీపురం డివిజన్ చెరుకుపంటదార్ల మహాజనసభ శ్రీ వాలా గోపాలరావుగారి అధ్యక్షతను జరిగింది. ఈ నియోజకవర్గం ఎం. ఎల్. ఎ. శ్రీ గోదా సీతారామస్వామిగారు, శ్రీ వి. యస్. మల్లిఖార్జునరావుగారు పంపించిన సందేశాలు మహాజనసభలో చదువబడినవి. చెరుకు పంటదార్లు ప్రస్తుతం ఎదుర్కోవలసిన సమస్యలగూర్చి శ్రీ కె. యస్. తిలక్గారు ప్రసంగించారు. ఈ ప్రాంతంలోని పంచదార మిల్లులవారివల్ల కలుగుతున్న కష్టనష్టాలను రైతులు సంఘీభావంతో ఎదుర్కోవాలని శ్రీ కె. యస్. శాస్త్రిగారు చెప్పారు. ఈ డివిజన్ రైతులు తాము ఎన్నుకున్న కమిటీద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవలసిందని హెచ్చరికచేస్తూ శ్రీ వంగపండు పారన్నాయుడుగారు ఉపన్యసించారు.

నూజెండ్ల

వినుకొండతాలూకా నూజెండ్ల గ్రామంలో స్థానిక కాంగ్రెస్ సంఘం యాజమాన్యాన 18 వ తేదీ రాత్రి 8 గంటలకు నిర్బంధవిద్యాప్రచారక సభ జరిగింది. సభకు తాలూకా స్కూళ్ళ సీనియర్ డిప్యూటి ఇన్స్పెక్టర్ శ్రీ కార్యంపూడి నాగేంద్రుడుగారు అధ్యక్షత వహించారు. ప్రభుత్వం విద్యావ్యాప్తికై చేస్తున్న కృషిని తెలియజేశారు. ఈ విషయంలో ప్రజలు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించవలసిందిగా ఆయన హెచ్చరించారు. నిర్బంధ విద్యాశాసనాన్ని అతిక్రమించిన తల్లిదండ్రులకు రాగల ఇబ్బందులను ఆయన తెలియజేశారు. తాలూకా కాంగ్రెస్ అర్గనైజర్ శ్రీ గుల్లపల్లి వెంకటసుబ్బారావుగారు మాట్లాడారు.

తిరుపతి

ఇటీవల తిరుపతి శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో తిరుపతి కవితాసమితి సమావేశం జరిగింది. శ్రీ యం. యం. వెంకటాచార్యులుగారు సభకు అధ్యక్షత వహించారు. నూతన సంవత్సరానికి అభినవభట్ట" పాతాళభేది శ్రీ సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షుడుగా, శ్రీ యం. గోపాలాచార్లుగారు ఉపాధ్యక్షుడుగా, ఉభయభాషా ప్రవీణ చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మగారిని కార్యదర్శిగా, శ్రీ కె. వి. శివగురుకులుగారిని సహాయ కార్యదర్శిగా, శ్రీయుతులు విద్వాన్ వి. సుబ్రహ్మణ్యనాయుడు, జి. చెన్నారెడ్డి, యం. నరసింహరెడ్డి, యస్. శంకరనారాయణ గార్లు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

గార

19 వ తేదీని శ్రీకాకుళం తాలూకా గార గ్రామంలో ఉత్తర విశాఖజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. సుందరరాజన్గారి అధ్యక్షతను విస్తృత విద్యాభిమానుల సమావేశం జరిగింది. ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు ఊరేగింపుచేసి సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. సభకు ఇతర గ్రామాలనుంచి 300 మందికి పైగా వచ్చారు. వయోజన విద్యా పాఠశాల తెరువబడింది. నాటి రాత్రి ఉత్తర విశాఖజిల్లా ఉపాధ్యాయ నాట్యమండలివారిచే "చింతామణి" నాటకం ప్రదర్శింపబడింది.

చీరాల

ఈ గ్రామంలో 19 వ తేదీ సాయంత్రం 5 గంటలకు సోషలిస్టుపార్టీ సానుభూతిపరుల సమావేశం జరిగింది. శ్రీ జి. రామదాసుగారు సభకు అధ్యక్షత వహించారు. పార్టీ ఆర్గనైజర్ శ్రీ గరికపాటి, సోషలిస్టుపార్టీ కార్యక్రమాన్ని గురించి ఉపన్యసించారు. సోషలిస్టు యువజన సమితిని స్థాపించి పనిచెయ్యడానికి సభవారు తీర్మానం చేశారు. క్రింది సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది. చేబ్రోలు వెంకట సుబ్బారావుగారు, కార్యదర్శి, శ్రీయుతులు జి. రామదాసు, టి. మణిభూషణరావు, ఎ. శాస్త్రిగార్లు సభ్యులు.

సత్తెనపల్లి

సత్తెనపల్లి శ్రీ శరభయ్య హైస్కూలులో 19 వ తేదీ సాయంకాలం 4 గంటలకు శ్రీ ఇవ్వా వెంకట్రామయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది. సభకు విద్యార్థులు అనేకులు హాజరైనారు. శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు, సంస్కృతభాష మహత్తునుగురించి ప్రసంగించారు. తదుపరి శ్రీయుతులు వండితారాధ్యుల లింగమూర్తి, మానూరి నారాయణరావు, ఎ. అశ్వత్థనారాయణగార్లు, మరికొందరు మాట్లాడారు. అధ్యక్షుల ఉపన్యాసంతో సభ ముగిసింది.

చెన్నపురిలో డాక్టర్ వీరారెడ్డి సత్రం

నెల్లూరు పౌరుల భూరివిరాళాలు

నెల్లూరు, డిసెంబర్ 20—

ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాలనుండి వైద్య సహాయంకొరకు మద్రాసుకు వస్తున్న ఆంధ్ర సోదర సోదరీ మణులకు సుమారు 30 సంవత్సరాలనుంచి సేవచేస్తున్న శ్రీ వాకాటి వీరారెడ్డిగారి పేర చెన్నపురిలో ఒక ధర్మసత్రాన్ని నిర్మించడానికి అవసరమైన కార్యకలాపాన్ని గురించి చర్చించడంనిమిత్తం నిన్న సాయంత్రం పురమందిరంలో శ్రీ బెజవాడ సుబ్బరామిరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ వీరారెడ్డిగారుకూడా వచ్చారు.

అధ్యక్షులు సత్రం ఆవశ్యకతను గురించి ముచ్చటిస్తూ, సత్రనిర్మాణం అయ్యవవదంగా జరిగేటట్లు సహాయపడవలసిందిగా పౌరులకు విజ్ఞప్తి చేశారు.

తదుపరి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు, శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మగారు శ్రీ రెడ్డిగారి అపూర్వసేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

సత్ర నిర్మాణానికి దిగువ సభ్యులతో ట్రస్టుబోర్డు నియమింపబడింది: శ్రీయుతులు డాక్టర్ యం. ఆర్. గురుస్వామి మొదలియార్ (మద్రాసు) రేబాల లక్ష్మీనర్సారెడ్డి, బెజవాడ శివకోటారెడ్డి, బెజవాడ రామచంద్రారెడ్డి, వాకాటి వీరారెడ్డి, ఏ. వి. సుబ్బారెడ్డి, వెన్నెలకంటి రాఘవయ్య, వాకాటి సంజీవశెట్టి, గోగినేని వెంకటసుబ్బానాయుడు, కంటాబత్తుని రామిరెడ్డి, శ్రీమతి పొనకా కనకమ్మగారు.

శ్రీ గురుస్వామి మొదలియార్ అధ్యక్షుడుగా, శ్రీ రేబాల లక్ష్మీనర్సారెడ్డిగారు కార్యదర్శిగా, కోశాధిపతిగా ఎన్నుకోబడ్డారు.

సభలో క్రింది విరాళాలు వాగ్దానం చెయ్యబడినవి:

శ్రీ రేబాల లక్ష్మీనర్సారెడ్డిగారు రు. 10 వేలు; శ్రీ పద్మలవల్లి సుబ్బరామి రెడ్డి గారు, 5 వేలు; శ్రీ కాకటి కోదండరామిరెడ్డి గారు రు. 2500/-. నూకలపాటి రామిరెడ్డిగారు రు. 2000/-. శ్రీ పుచ్చలపల్లి వెంకట్రామిరెడ్డి గారు 2000/- రూపాయలు ఇందుకూరు వాస్తవ్యులు శ్రీ నూకలపాటి వెంకారెడ్డిగారు ఒక వెయ్యి గదులకు అయ్యేఖర్చును భరించడానికి వాగ్దానం చేశారు దీనికి సుమారు రు. 6000/- అవుతుందని అంచనా వెయ్యబడింది.

శ్రీ లక్ష్మీనర్సారెడ్డిగారి వందన సమర్పణంతో సభ ముగింపబడింది.

కృష్ణా సంగమేశ్వర జలాశయ రైతు సంఘ సమావేశం నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకా గరిమనపెంటలో ఈ నెల 30 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది.

"థార్ కమిటీవారి నివేదిక హాస్యాస్పదం": ఆంధ్ర ప్రముఖుల తీవ్ర నిరసన

విజయవాడ, డిశెంబర్ 23—

భాషాప్రయుక్త రాష్ట్రసమితి ఆంధ్రశాఖప్రధాన కార్యదర్శి శ్రీ పొనుగుపాటి వెంకట నాగభూషణంగారు థార్ కమిటీ నివేదికపై దిగువ ప్రకటన చేస్తున్నారు:

"థార్ కమిటీ విశాఖపట్టణంలో అడుగుపెట్టిన నాడే దీని తత్వం బోధపడింది. ఆంధ్రదేశంలో విశాఖపట్టణంలోతప్ప ఇతరచోట్ల ఈ కమిటీవారు విచారణకు పూనుకోలేదు. విశాఖపురినుంచి చెన్నపురికి ఒక గంటవేశారు. ఈ కమిటీవారు నిష్పాక్షికంగా విచారణ జరిపలేదు, ప్రజాభిప్రాయంగాని, రాష్ట్ర స్వయంపోషకం విషయమైగాని, రాష్ట్ర నిర్మాణానికి కావలసిన తోగట్టాలుగాని సక్రమంగా నదుద్దేశ్యంతో సేకరించినట్లు లేదు.

"ఈ కమిటీవారి నివేదికతో ఆంధ్రులు నిరుత్సాహ పడరాదు. ఈ విషయమై రాజ్యాంగపరిషత్తులో చర్చ జరగగలదు. ఈ కమిటీవారు మద్రాసులో కూర్చొని నామమాత్రపు వ్యతిరేక సాక్ష్యంతో రాయలసీమ ప్రజానీకం ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ప్రతికూలంగా ఉన్నదని తీర్పుచెప్పడం అనుచితం, హాస్యాస్పదం, ఇందుకు రాయలసీమ ప్రజలే తగిన జవాబివ్వగలరు. త్వరలో ఆదోనిలో "భాషా ప్రయుక్త రాష్ట్ర మహాజనసభ" జరుగనున్నది. అందు రాయలసీమ ప్రజాభిమత మెట్టిదో వ్యక్తం కాగలదు.

"ఈ సమయంలో మనం నిరుత్సాహపడి మిన్నకుండరాదు. చెయ్యవలసిన పని ఎంతో కలదు ప్రతివారు ద్విగుణీకృతోత్సాహంతో కార్యసాధనకు గడంగవలసివున్నది. ఈ నెల 26 వ తేదీని ఆంధ్రదేశం అన్ని జిల్లాలలోను, రాష్ట్రేతర ప్రాంతాలలో మారుమూలల ఉన్న ఆంధ్రులు సైతం బహిరంగసభలు జరిపి థార్ కమిటీ నివేదికను ఖండిస్తూ, 35 సంవత్సరాలుగా కోరుతున్న ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను వెంటనే పరిష్కరించి, రాష్ట్ర విభజన చేయవలసిందని కోరుతూ తీర్మానంచేసి, కాంగ్రెస్ అధ్యక్షునికి, భారత ప్రధానామాత్యునికి, రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునికి పంపవలసిందిగా ఆంధ్రమహాజనులను కోరుతున్నాను."

బళ్లారిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞప్తి

ఆదోని, డిశెంబర్ 22—

బళ్లారిజిల్లా ఆంధ్ర కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు రాయలసీమ మహాజన సభ కార్యవర్గ సభ్యులు శ్రీ టి. జి. తిమ్మయ్య శెట్టిగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"థార్ కమిటీ నియమింపబడకముందు, కమిటీ విచారణలు సాగిస్తున్నప్పుడు ప్రభుత్వ ప్రతినిధులు అనేకసార్లు భాషారాష్ట్ర నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రసంగించారు. థార్ కమిటీవారు విచారణ ప్రారంభించకముందే నివేదికను తయారుచేసుకున్నట్లు తోస్తున్నది.

"రాయలసీమకు చెందిన కొద్దిమంది రాష్ట్ర వ్యతిరేకులను మాత్రమే కమిటీవారు విచారించారు. ఆ కొద్దిమంది చెప్పిన మాటలే రాయలసీమ ప్రజా[భిప్రాయంగా] నీకం అభిప్రాయాలుగా కమిటీవారు నిర్ణయించారు.

"సత్వర ఆంధ్రరాష్ట్ర సిద్ధికై ఆంధ్రమహాసభవారు, భాషారాష్ట్ర సమితివారు, రాష్ట్ర సరిహద్దు సంఘ నాయకులు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ వారితో చేయికలిపి ఏకనాయకత్వం క్రింద కృషి చెయ్యవలసిందిగా నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. థార్ కమిటీ నివేదిక ఫలితంగా ఏర్పడ్డ విషమ పరిస్థితులను గమనించి, రాయలసీమ సర్కారాంధ్ర నాయకులు తమకు గల స్వల్ప భేదాభిప్రాయాలను విస్మరించి, సత్వరాంధ్రరాష్ట్ర సిద్ధికై తీవ్ర కృషి చేయగలరని ఆశిస్తున్నాను."

కడపజిల్లా ఖండన

రాజంపేట, డిశెంబర్ 21—

కడపజిల్లా భాషారాష్ట్ర సమితి కార్యవర్గసమావేశం 19 వ తేదీన రాజంపేటలో శ్రీ కోవూరి వీరభద్రరావుగారి అధ్యక్షతను జరిగింది.

థార్ కమిటీ నివేదికను బుట్టదాఖలుచేసి, సత్వరమే భాషారాష్ట్రాలను నిర్మాణం చెయ్యడానికి పూనుకోవలసిందని రాష్ట్రపతిని రాజ్యాంగ పరిషదధ్యక్షుని కోరుతూ శ్రీ వీరభద్రరావుగారు ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

కాకినాడ పౌరుల నిరసన

కాకినాడ, డిశెంబర్ 21—

కాకినాడ పురమందిరంలో జరిగిన పౌరమహాసభలో థార్ కమిటీ నివేదికను నిశితంగా ఖండిస్తూ నివేదికను బుట్టదాఖలుచేసి సత్వరమే ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని నిర్మాణం చెయ్యవలసిందిగా రాజ్యాంగ పరిషత్తు వారిని అర్థిస్తూ తీర్మానంచేశారు.

డాక్టర్ సుందరం అధ్యక్షతను ఆంధ్రప్రముఖుల సమావేశం

శ్రీకాకుళం, డిశెంబర్ 25—

థార్ కమిటీ నివేదికను విమర్శించి రాష్ట్రసిద్ధికై ఆంధ్రమహాజనుల కర్తవ్యాన్ని నిర్ణయించడం నిమిత్తం సర్దార్ శ్రీపాద వెంకటేశ్వర్లుగారు జనవరి 2 వ వారంలో శ్రీకాకుళంలో ఆంధ్ర ప్రముఖుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆంధ్రరాష్ట్రంతోపాటు యితర రాష్ట్రాల విషయం కూడా చర్చింపబడుతుంది. డాక్టర్ లంక సుందరంగారు సభకు అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రదేశం నుంచి, రాష్ట్రేతర ప్రాంతాలనుంచి ఆంధ్రనాయకులు అనేకులు సభకు హాజరవుతారు. సభ జరిగే తేదీ, సభా కార్యక్రమం తరువాత ప్రకటింపబడుతవి.

రాజమండ్రి, డిశెంబర్ 21—

డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారి మరణానికి సంతాప చిహ్నంగా నిన్న ఈ పట్టణంలోని వీరేశలింగం హైస్కూలు, గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజి మూసివేశారు. నిన్న సాయంకాలం మ్యూజియం హాలులో చెయిర్మెన్ ఎ. బి. నాగేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో డాక్టర్ గురుమూర్తిగారి మరణానికి సంతాప తీర్మానం చెయ్యబడింది.

మార్కెట్లు

సవరను రేటు

మద్రాసు, డిశెంబర్ 25—

అమ్మకం వస్తు	రు. అ. పై.
సవరం బిల్లరకం	78 10.0
పాట్లా బంగారం	112 12.0
మూసా బంగారం	110. 8.0
వెండి వందతులాలు	177. 0.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(581 వీసెలు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర	147. 8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	828. 0.0

కొబ్బరినూనె

(30 వీసెలు) గలడబ్బి 1 కి	34-12-0	35-0-0

పంచదార

(2 అందరు) "కాన్పూర్"	95.0-0	97. 8.0
పంచదార వీశె		1- 6-0

ఆముదం

(500 వీసెలు) దాకువ	335. 0-0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, డిశెంబర్ 24—

నేటి ఓపెనింగు	32.17
నేటి క్లోజింగు	32.18

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ ఏకాదశి ఆదివారం డిశెంబర్ 26-వ తేదీ

ఏకాదశి సాయంత్రం 5-37 గంటలవరకు
స్వాతి నక్షత్రం పగలు 11-24 గంటలవరకు
వర్జ్యం: సా॥ 4.52 నుంచి 6.26 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[సోమవారం, డిశెంబర్ 27]

విజయవాడ

357.1 మీటర్లలో: ఉదయం 7.0 గంటలకు సుప్రభాతం (రికార్డులు); 7.10 తెలుగులో వార్తలు, 7.20 సంగీతం, 7.30 గాత్ర పాట: 8.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8.15 రాగసుధ. (రికార్డులు); 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి, (రికార్డులు); 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే), 7.15 తెలుగులో వార్తలు, 7.30 గాత్రపాట: 7.45 సింహావలోకనము: అంతర్జాతీయ పరిస్థితుల సమీక్ష-గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారి ప్రసంగం. 8.0 గంటలకు గాత్రపాట: ఎస్. ఎస్. రతన్ జస్కన్, 9.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9.15 ఆంధ్ర సంస్కృతి: 9.30 గానసుధ, (రికార్డులు); 9.40 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే; 10.0 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో: ఉదయం 7.0 గంటలకు స్వాగతం, 7-10 గాత్రపాట: తంజావూరు లక్ష్మీనారాయణ అయ్యర్, 7.30 గాత్రపాట: కె. కె. శారద, 8.15 సినిమా రికార్డులు, 8.30 గాత్రపాట: టి. ఎస్. కృష్ణ అయ్యంగార్, మధ్యాహ్నం 12-30 క్లారనెట్ ఆర్. ఎస్. తోకయ్య, 1.40 సినిమాపాటలు, 2-5 సారంగి(విలయవిద్యాంసులు) 2.15 గాత్రపాట ఎ. వెంకటరామన్, 2.45 గ్రామఫోన్ రికార్డులు, సాయంత్రం 4 గంటలకు పిడేలు: ఎస్. ఇందిర, గోపాల్ చెట్టి, సాయంత్రం 5.30 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే; 6.20 గోటువాద్యం: ఎం. వెంకటస్వామి రాజు, 7.15 సినిమా పాటలు, 7.45 ఇంద్ర సమ్మేళనం, 8 గంటలకు గాత్రపాట: ఎస్. ఎస్. రత్నాకర్ సభారంజి 9.15 "బ్రహ్మచారుల కూటం" తెలుగు నాటిక రచన: సుఖ, 9.40 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే.

41 82 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు. 7-20 గ్రామఫోన్ రికార్డులు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60 98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7.15 తెలుగులో వార్తలు, 7-30 అబ్దుల్ కరీమ్ ఖాన్ (రికార్డులు). 8 గంటలకు చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే; 9-30 రికార్డులు. 9.40 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే.

గుంటూరులో సౌత్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్స్

గుంటూరు, డిశెంబర్ 21—

గుంటూరులోని ఎల్. ఇ. ఆర్. అండ్ సన్స్ క్లబ్ మేనేజింగ్ కమిటీవారు నేటి ఉదయం సమావేశమై జనవరి 2 వ తేదీనుంచి సౌత్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్స్ను జరపడానికి నిర్ణయం చేశారు.

టోర్నమెంట్స్ నిర్వహించేనిమిత్తం మద్రాసు గవర్నర్ శ్రీ భావనగర్ మహారాజా ప్రధాన పోషకులుగా, గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ టి. ప్రభాకరరావుగారు అధ్యక్షులుగా, శ్రీ వై. అబ్బయ్యగారు ప్రధాన కార్యదర్శిగా, శ్రీయుతులు ఎ. జగన్మోహనరావు, ఎం. నరసింహారావుగార్లు సంయుక్త కార్యదర్శులుగా, మరికొందరు పుర ప్రముఖులు, సభ్యులు కల ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది.

నూజివీడు, డిశెంబర్ 22—

నూజివీడు మిషన్ ఆసుపత్రి డాక్టర్ బి. ఆలివర్ ఎం డి నిన్న మోటారుకారు ప్రమాదంవల్ల ఎకమకాలికి తీవ్రంగా దెబ్బతగిలి ఆసుపత్రిలో చేర్పబడ్డారు.

రూపవాణి

చలనచిత్రాల ప్రమాణాలు

మద్రాస్ ప్రభుత్వ విద్యాశాఖామంత్రి సూచనలు

"ప్రజల ప్రవర్తనను తీర్చి దిద్దడంలో అనన్య సామాన్యమైన శక్తి ఒక్క సినిమాకే వున్నది. వినోదంతోపాటు విజ్ఞానాన్ని, సంస్కృతిని ప్రబోధించే ఉత్తమ లక్ష్యాలు గల చిత్రాలను మనం నిర్మించాలి. అవినీతికి, అసభ్యతకు తావులేని ఉత్కృష్ట చిత్రాలే జాతీయాభ్యున్నతికి తోడ్పడ గలవు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొనే సెన్సార్ బోర్డు సభ్యులు వ్యవహరించాలి" అని ఈ నెల 20 వ తేదీని జరిగిన కొత్త సెన్సార్ బోర్డు సభ్యుల సభలో మద్రాసు ప్రభుత్వం విద్యాశాఖామంత్రి శ్రీ టి. ఎస్. అవినాశలింగం శెట్టియార్ అన్నారు.



జెమినీవారి 'చక్రధారి' చిత్రంలో శ్రీమతి సూర్యప్రభ

ఈ సమావేశంలో శ్రీ అవినాశలింగం శెట్టిగారు ఇంకా ఇలా అన్నారు :

"ప్రపంచంలోని ఆధునాతన ప్రధాన పరిశ్రమలలో చలనచిత్ర పరిశ్రమ ఒకటి. పెట్టుబడి దృష్ట్యాగాని, రాబడి దృష్ట్యాగాని గాక, ప్రజా హృదయపరివర్తనలో దీనికిగల అనన్య సామాన్యమైన ప్రాబల్యాన్నిబట్టే యిది ప్రధాన పరిశ్రమలలో ఒకటిగా పెంపొందింది.

ఇదివరలో ప్రజలు ఇంచుమించుగా ఇతరులతో నిమిత్తం లేకుండా తమ పనులేమో తామేమో అన్నట్లుగా ఒంటరితనంగా జీవిస్తూవుండేవారు గ్రామాలు స్వయంపోషకంగా వుండేవి. రాకపోకల సౌకర్యాలు అంతగా వుండేవికావు. ఒకరి కొకరితో సంపర్కం వుండేదికాదు. కాని, ఈనాడో ప్రపంచంలో అనేక పరిశోధనలు జరుగుతున్నవి వాటి ప్రభావం పూర్తిగా ప్రజలపై వ్యాపిస్తున్నది

ప్రజలలో ఈనాడు అధిక ప్రాబల్యం సంపాదించుకొన్న సాధనాలు మూడు. మొదటిది వార్తాపత్రికలు; రెండవది రేడియో; మూడవది సినిమా. కొంతకాలంవరకు ప్రజలపై అధిక ప్రాబల్యం వార్తాపత్రికలకే కలదనుకొనేవారు. వార్తాపత్రికలను అనేకులు చదువుతారు. కాని, వారిలో పెక్కుమంది తమకు అభిరుచిగల విషయాలను మట్టుకే చదువుకొని, మిగిలినవాటిని వదలివేస్తూ వుంటారు. ప్రజాహృదయాలలో మార్పు గొని రావడంలో రేడియోకు అపూర్వమైన శక్తివుంది. కాని, పేదరికంతో నిండిన మనదేశంలో సామాన్య ప్రజానీకానికి అది అందుబాటులో లేని వస్తువై పోయింది.

సినిమా అలాకాదు, దీని లక్ష్యమే వేరు. ఇది సంపన్నులకేకాక సామాన్య ప్రజలకు, స్త్రీలకు, పురుషులకు, పిల్లలకు కూడా వినోదాన్ని కలిగించ గలిగినట్టిది. దీనిని చూడడానికి అట్టే డబ్బు కూడా అవసరం లేదేమో. విరుపేదలైనవారు కూడా తరుచుగా సినిమాలకు వెడుతూవుండడం అలవాటయిపోయింది. ప్రజలకు వినోదం కలిగించడంలో దీనికి సాటిలేదు. కనకనే, దాని ప్రాబల్య ప్రభావాలు అనంతమైనవి. మానవ హృదయాలను తీర్చి దిద్దడానికి ఇంతకుమించిన ఉత్తమ సాధనంలేదని రూఢి అయింది.

ఇతర కారణాలను వేటినుంచీగాక కేవలం ఈ కారణంనుంచైనా మనం ఈ పరిశ్రమలపట్ల, దాని అభివృద్ధి పరిణామాలపట్ల శ్రద్ధాసక్తులు వహించక తీరదు.

విజ్ఞత, వివేకం గల ఏ ప్రభుత్వమైనా ప్రజల నైతిక, విజ్ఞాన జీవన ప్రమాణాల అభివృద్ధికి ఈ అత్యుత్తమ సాధనాన్ని లాభకరంగా ఉపయోగించు కొంటుంది.

ప్రభుత్వం ఈ సందర్భంలో తాము అనుసరించదగు మార్గాలను గురించి, తీసుకొనదగు చర్యలనుగురించి అనేకవిధాల యోచిస్తున్నది. ఈ చర్యలనుగురించిగాని, మార్గాలనుగురించిగాని మనం యోచించేటప్పుడు సినిమా ప్రప్రథమ లక్ష్యం వినోదమే అన్నమాటను మనం విస్మరించరాదు.

ప్రపంచంలో ఇప్పుడు అనేక శాస్త్రవిజ్ఞాన పరిశోధనలు జరుగుతున్నవి. ఈ పరిశోధనలు అపూర్వమైన అభివృద్ధి అభ్యున్నతులకు దారి తీస్తున్నవి ఎన్నెన్నో వస్తువులు, సాధనాలు, అనేకం కనిపెట్టబడుతున్నవి. వీటిని గురించి ప్రజలు, ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వుండాలి ప్రపంచంలోని వేర్వేరు దేశాలలో అత్యధికప్రాధాన్యంగల రాజకీయ సంఘటనలు అనేకం జరుగుతూవుంటాయి. వీటినిగురించి పురుషులేమి, స్త్రీలేమి ఎప్పటికప్పుడు—ఈ వినోదంలోని ఒక భాగంగా తెలుసుకొంటూ వుండడం అవసరం. అలాగే వ్యాధులను నివారించే విధానాలు, మంచి అలవాట్లు, ఉత్కృష్ట జీవితవిధానాలు — ఇంకా ఎన్నెన్నో విషయాలు మనం చలనచిత్రాలద్వారా సులభంగా నేర్చుకోవచ్చు.

ఈ ఉద్దేశంతోనే ప్రతి సినిమా థియేటర్ మామూలుగా ప్రదర్శించే చిత్రంతోపాటు కనీసం 2,000 అడుగుల నిడివిగల ప్రబోధాత్మక చిత్రం గాని, విద్యాచిత్రంగాని ప్రదర్శించాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఈ ప్రతిపాదనను వెన్వెంటనే ఆమోదించినందుకు ఫిలిం ఛేంబర్ కు నేను కృతజ్ఞుణ్ణి.

ఫిలిం పరిశ్రమలోనివారు ఉత్తమ విద్యా చిత్రాలను, ప్రబోధాత్మక చిత్రాలను పాఠశాలలలోని పిల్లలు, థియేటర్లలో పెద్దలుకూడా చూసి, ప్రయోజనం పొందదగ్గవాటిని తయారుచేసి సహకరిస్తారని నేను ఆశిస్తున్నాను. ఈ సందర్భంలో నిర్మాతలకు అవసరమైన ఏ సౌకర్యాలనైనా కలిగించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

కొన్ని చిత్రాలు 19,000 అడుగుల నిడివిగలిగి ప్రదర్శనకు నాలుగు గంటలకుపైగా పట్టుతున్నదనీ, ఇట్టి చిత్రాలవల్ల వేలాదిగా ప్రజలు ఒకచోట తగిన గాలిలేక, పొగలో ఉక్కిరిబిక్కిరౌతూ కూర్చోవడం అనారోగ్యకరమనీ కొందరు అన్నారు.

వైద్యులతో ఈ విషయాన్నిగురించి సంప్రతించగా ఇంటర్వల్‌తో సహా ప్రదర్శనకాలాన్ని మూడు గంటలకు పరిమితం చెయ్యాలని, లేదా 15,000 అడుగులకు చిత్రాల నిడివిని తగ్గించాలని వారు సూచించారు.

ఈ 15,000 అడుగులకు సంబంధించిన సూచనను సమావేశం ఆమోదించి ఈ ప్రతిపాదన క్రిందటి సెన్సార్ బోర్డు సమావేశంలోనే జరిగింది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ ప్రతిపాదనను ఏకగ్రీవంగా సమ్మతించారు కూడా.

"ఈ విషయంలో ఫిలిం ఛేంబర్‌ను కూడా సంప్రతించాము. చిత్రం నిడివి 15,000 అడుగులు మించరాదనిగాని, ప్రదర్శనకాలం మూడుగంటలు దాటరాదనిగాని సూచిస్తూ ఒక ఉత్తరువు చెయ్యవలసినదిగావారు సూచించారు. తదనుగుణంగా ప్రభుత్వం ఒక ఉత్తరువును జారీచేసింది. ఆ ఉత్తరువు 1949 జనవరి మొదటి తేదీనుంచి సెన్సార్ కాగల చిత్రాలకు వర్తిస్తుంది.

చిత్రాల ప్రమాణం

ఫిల్ము పరిశ్రమ ఎదుర్కొంటున్న అతి ముఖ్య సమస్య వాటి ప్రమాణానికి, లేదా స్థాయికి సంబంధించినది. రాష్ట్రంలోని ప్రజలలో అనేకులు చలనచిత్రాలను చూస్తున్నారు. కనకనే, అవి ఉత్తమ స్థాయిలో, ఉన్నత ప్రమాణంలో వుండేటట్లు చూడడం అవసరమౌతున్నది. వినోదాన్ని ఉత్కృష్ట జీవిత విధానాలతో మేళవించవచ్చు వినోదం కలిగించడానికి అవినీతి, అసభ్యతలకు దోహదమిచ్చే నీచాభిరుచులకే చిత్రాలలో తావీయ నగత్యంలేదు.

చిత్రాల ప్రమాణాన్ని హెచ్చించే ప్రయత్నాలలో సహకరించడానికి నిర్మాతలలో పెక్కుమంది ఉత్సహిస్తున్నారని తెలుస్తున్నది. నిర్మాతలు ఉత్తమచిత్రాలు నిర్మించడంలో తోడ్పడాలంటే నీచాభిరుచులకు, అవినీతి, అసభ్యతలకు తావున్న చిత్రాలకు అవకాశాలు ఇవ్వకూడదు. ఒక ప్రక్క సెన్సారులు అసభ్యచిత్రాలను ఆమోదిస్తూ వుంటే, ఉత్తమ లక్ష్యాలతో, ఉత్కృష్టాదర్శాలతో తాము చిత్రాలు నిర్మించడం కష్టసాధ్యమౌతున్నదని కొందరు నిర్మాతలు అంటున్నారు. ఈ విషయాన్ని మీరు శ్రద్ధతో గమనిస్తారనే నేను తలపోస్తున్నాను

"దైవానుగ్రహంవుంటే మన దేశప్రజలను ఉత్కృష్టలక్ష్యసమన్వితులుగా చెయ్యగలం. నీచాభిరుచులనువారిలో పెంపొందించడంవల్ల ఇది సాధ్యపడదు. తమదైనందిన జీవితంలో ప్రజలు ఉత్కృష్ట సంస్కృతిని అలవరచుకోవడం. అనుసరించేటట్లు చూడడం మన విధి. మీరు మీ విధి నిర్వహణలో ఈ పరమపథ్యాలను దృష్టిలో వుంచుకోవలసిందని కోరుతున్నాను.

ఫిల్ము పరిశ్రమలో ఎంతెంతో ధనాన్ని పెట్టుబడి పెట్టినవారికి అనవసరంగా నష్టంకలగకుండా వారి వాదనలను మనం సానుభూతితో గమనించడం అవసరమైనప్పటికీ ప్రజల నీతినియమాలకు విరుద్ధం కాగల చిత్రాలు తయారు కాకుండా చూస్తూవుండాలి. నిర్మాతలకు, సెన్సార్‌లకు మార్గదర్శకంగా, సహాయకరంగా వుండడం కోసమే ప్రభుత్వం ఇటీవల కొన్ని నిబంధనలను ప్రకటించింది.

కథలోని ఇతివృత్తాన్ని, అందులో అంతర్లీనమై వుండే లక్ష్యాలను, దుస్తులను, పాటలను, వాటిని వినియోగిస్తూ వచ్చిన పద్ధతులను మనం శ్రద్ధగా పరిశీలించాలి.

చలనచిత్రాల ప్రధానలక్ష్యం వినోదమే అని గుర్తించాలి. వీటి ద్వారా ప్రజలలో నీచాభిరుచులు వ్యాప్తం కాకుండా చూడాలి. ఉత్కృష్ట జీవిత లక్ష్యాలు, దేశభక్తి ప్రదీపించే చిత్రాల నిర్మాణానికే మనం పూనుకోవాలి. అట్టి చిత్రాలను నిర్మించే సామర్థ్యం మన నిర్మాతలకు కలదని నేను నిశ్చయంగా చెప్పగలను.

ఉత్తమ చిత్రాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఉవ్విళ్లూరుతున్నది. ఈ సందర్భంలో ఏమైనా సూచనలు చెయ్యవలసిందిగా ఫిల్ము ఛేంబర్‌ను కోరాను. సాలీనా ఉత్తమ చిత్రాలకు బహుమతులు ఏర్పాటు చెయ్యడం యుక్తమని వారు సూచించారు. దీనిని ప్రభుత్వం సమ్మతించి, ఇది ఏపద్ధతిలో జరగవలెనో సవివరంగా సూచించమని తిరిగి కోరింది.

ఫిల్ము ఛేంబర్‌వారు సెన్సార్ బోర్డుకు కొన్ని సూచనలు పంపించారనీ. ఆ సూచనలను సెన్సార్ బోర్డు ఉపసంఘం ఇప్పుడు పరిశీలిస్తున్నదనీ తెలుస్తున్నది.

కోటానుకోట్లుగావున్న మన దేశ ప్రజలకు వినోదం కలిగించడానికేగాక, వారిని మహోత్కృష్ట లక్ష్యసంపన్నులుగా, సత్పౌరులుగా చేసి, ఈ పుణ్యభూమికి ఇతోధిక ప్రశస్తిని సమకూర్చగల చిత్రాల నిర్మాణావశ్యకత ఎంతైనా కలదని ప్రభుత్వం భావిస్తున్నది.

"మనదేశం భావి మహోజ్జ్వలకాంతులతో వెలుగొందడానికి అనువుగా, మనమందరం ఏకమై చెయ్యదగు ప్రయత్నానికి నిర్మాతలు, సెన్సార్ బోర్డు సభ్యులు సహకరించగలరనే నేను ఆశిస్తున్నాను."

చిత్రజగత్

స్వస్తిక్ ప్రొడక్షన్స్‌వారు "ధర్మాంగద" చిత్రంలోని తుది ఘట్టాలను పూర్తిచేస్తున్నారు.

రాజమండ్రి అశోకా ఫిలింస్‌వారి "కాంచనమాల" లేక "వాలి సుగ్రీవయుద్ధం" చిత్రం తయారవుతూవుంది.

"కీలుగుర్రం" చిత్రం పూర్తిచేసిన శ్రీ శోభనాచల పిక్చర్స్‌వారు "అశాలత", "తిలోత్తమ" చిత్రాలను తయారుచేస్తున్నారు.

అశాలత చిత్రాన్ని శ్రీ చిత్రపు నారాయణమూర్తిగారు డైరెక్టుచేస్తారనీ, తిలోత్తమ చిత్రాన్ని శ్రీ మీర్జాపురం రాజాగారే డైరెక్టు చేస్తారని తెలుస్తున్నది.

ఫిలిం నిడివిపై ప్రభుత్వం నిర్బంధాలు

శ్రీ దివాకర్ హర్షం

మద్రాసు, డిసెంబర్ 25 —

చలనచిత్రాల నిడివిపై నిర్బంధం విధించడానికి మద్రాసు ప్రభుత్వం చేసిన నిర్ణయంపట్ల హర్షం తెలుపుతూ అది సముచితమైన నిర్ణయమేననీ, ఫిలిం ప్రొడ్యూసర్లు ఏ కారణంచేత అసమ్మతి ప్రకటిస్తున్నారో ఊహాతీతంగా వున్నదనీ ఇండియా ప్రభుత్వం సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నిన్న "ఆంధ్రప్రభ" విలేఖరితో ప్రసంగిస్తూ అన్నారు.

ఫిలిం నిర్మాతలు తమ సందేశాన్ని తలనొప్పి కలిగించేటంతటి దీర్ఘకాల ప్రదర్శక చిత్రాలద్వారా కాక తగుమాత్రం నిడివిగల చిత్రాలద్వారానే అందజేయవచ్చునని పక్కాణించారు. నిర్మాతలందరు సమావేశమై చిన్నచిత్రాలను తీయడానికి మనసారా తలచుకున్నటయితే ఇక సాధ్యం కానిదంటూ వుండదని పేర్కొన్నారు.

యుద్ధకాలంలో పత్రికాధిపతులు నాలుగుపేజీలలోనే వార్తలు ప్రచురించిన సంగతి జ్ఞప్తికి తెస్తూ ముడిఫిలిం కొరవడిన ఈ రోజులలో నిర్మాతలు పత్రికాధిపతులు లోగడ చూపినమార్గం అనుసరించవచ్చునని ఉద్బోధించారు.

"రామాయణం వంటి పౌరాణిక చిత్రాలను నిర్మించడానికి ఎక్కువ నిడివి అవసరం కాదా" అని ఒకరు సూచించగా, రామాయణగాథను ఒక పద్యంలో చెప్పిన కవులున్నారని పేర్కొన్నారు. ఆ పద్యాన్ని చదివి వినిపించారు కూడా.

"ఇది అభివృద్ధినిరోధక నిర్ణయం"

ఫిల్ముల నిడివిపై ప్రభుత్వ నిర్బంధాజ్ఞకు మదరాసు సభలో ఆక్షేపణ

మదరాసు, డిసెంబర్ 25 —

చలనచిత్రాల నిడివిని 15,000 అడుగులకు పరిమితి చేస్తూ, మదరాసు ప్రభుత్వం ఇటీవలప్రకటించిన ఉత్తరువుపట్ల ఆక్షేపణను తెలుపుతూ, మదరాసు నగరంలో ప్రజాప్రతినిధులు, ఫిల్ము నటీనటుల ప్రతినిధులు జరిపిన సభ ఒక తీర్మానం ఆమోదించింది.

ఈ సమావేశం నిన్న సాయంకాలం మహాజన సభ హాలులో శ్రీ పి. ఆర్. నారాయణ్ అధ్యక్షతను జరిగింది.

ఈ ఉత్తరువు అభివృద్ధి నిరోధకమైనదనీ ఫిల్ము వ్యాపారంలోను, ప్రజాజీవితంలోను ప్రభుత్వం అనవసరం జోక్యం కలిగించుకున్నట్లవుతున్నదనీ తీర్మానం తెలుపుతున్నది

పౌరాణిక చిత్రాలలో వేషాలు

కొన్ని విధినిషేధాల విషయమై ప్రభుత్వం యోచన

మద్రాసు, డిసెంబర్ 21 —

పౌరాణిక చిత్రాలలో దేవతల వేషధారణను నిషేధించే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నదని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది

అర్థం పర్థం లేకుండా దేవుళ్ళను, దేవతలను తెరపై చూపుతూవుండడంవల్ల ప్రజలకు భగవంతునిపై గల భక్తి ప్రపత్తులు తగ్గుతున్నవని ప్రభుత్వం భావించి అట్టి నివారణను అట్టి ప్రదర్శనలు నిషేధించడం సముచితమని తలపోస్తున్నట్లు తెలుస్తున్నది.

ఏసుక్రీస్తు, బుద్ధభగవానుడు, మహమ్మద్‌లను సాధారణంగా తెరపై చూపించబడరు. అదేవిధంగానే హిందూదేవతలను చూపించడం మానివేయడమే సముచితమని ప్రభుత్వం భావిస్తున్నదట.

"మకలవి" చిత్రంపై హైదరాబాద్ ప్రభుత్వం నిషేధాజ్ఞ

హైదరాబాద్, డిసెంబర్ 25 —

బొంబాయి జాగృతి పిక్చర్స్‌వారు తయారు చేసిన "మకలవి" చిత్రాన్ని హైదరాబాద్ ప్రభుత్వం నిషేధించింది.

ప్రభుత్వ పథకాలకు ఫిల్ములద్వారా ప్రచారం

వచ్చేనెలలో రాష్ట్రీయ మంత్రుల సమావేశం

మదరాస్, డిసెంబర్ 25 —

కేంద్ర, రాష్ట్రీయప్రభుత్వాలు ప్రజోపయోగానికై తలపెట్టి, నిర్వహిస్తున్న ప్రణాళికలను గురించి విస్తృతంగా ప్రచారంచెయ్యగలమార్గాలను నిర్ణయించడంకోసం వేర్వేరు రాష్ట్రాల సమాచార శాఖ మంత్రులు, ఇండియాప్రభుత్వ సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షతను బొంబాయిలో జనవరి రెండవవారాన సమావేశం జరుపుతారు.

మదరాసు ప్రభుత్వ విద్యామంత్రి శ్రీ టి. ఎస్. అవినాశలింగంశెట్టి, సమాచార శాఖామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, తమిళనాడు కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్, హోంశాఖ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డిగార్లతో శ్రీ ఆర్. ఆర్. దివాకర్ జరిపిన సమావేశంఫలితంగా ఈనిర్ణయం జరిగింది.

ఈ సమావేశంలో సౌత్ ఇండియన్ ఫిలిం ఛేంబర్ అధ్యక్షుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యం, మదరాసు, తిరుచునాపల్లి, విజయవాడ రేడియో స్టేషన్ల డైరెక్టరు, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ ప్రత్యేకోద్యోగి శ్రీ కపిల కాశీపతిగారుకూడా పాల్గొన్నారు.

డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణాన్ని గురించి, కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాల మధ్య ఈ సందర్భంలో పెంపొందగల సామరస్య సహకారాలను గురించి చర్చ జరిగింది.

మద్యనిషేధంవంటి స్కీములను గురించి పాఠశాలలలో చదువుకొనే విద్యార్థులకు, విద్యార్థినులకు మటుకే గాక, ప్రజలకు కూడా ఫిల్ముల ద్వారా తెలియజేయడం అవసరమని భావించబడింది.

మదరాసు ప్రభుత్వం అభిప్రాయాలను తెలుసుకొన్న పిమ్మటనే వచ్చేనెలలో బొంబాయిలో సమాచార, ప్రచార బ్రాడ్‌కాస్టింగ్‌లకు సంబంధించిన సమస్యలపై సమావేశం జరపవలసినదని శ్రీ దివాకర్ సూచించారు.

మదరాసు ప్రభుత్వం పబ్లిసిటీ విషయంలో సలహాలీయడంకోసం నియమించిన ఉపసంఘంలో సభ్యుడు, ఫిలింఛేంబరు అధ్యక్షుడు అయిన శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు పబ్లిసిటీ చిత్రాల నిర్మాణానికి, ప్రదర్శనకు సంబంధించిన ఒక పెద్ద మెమోరాండాన్ని అందజేస్తూ, ఏదో ఒక విషయాన్ని ఎన్నుకొనే ప్రస్తుత విధానం స్థానే దీర్ఘకాలిక విధానాన్ని ప్రవేశపెట్టడం సముచితం కాగలదని అన్నారు.

అంతర్జాతీయంగా ఆసక్తిని రేపేవిషయాలను, ఇండియాలోని యావన్మంది ప్రజలకు ఉపయోగించే విషయాలను, రాష్ట్రాలకు ముఖ్యమైన విషయాలను డాక్యుమెంటరీ చిత్రాలుగా తయారు చెయ్యాలనీ, ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం అధికారం వికేంద్రీకరిస్తూ, రాష్ట్రీయ ప్రభుత్వాలు తమలాంటవారి ద్వారా ఒక రాష్ట్రీయ ఫిల్ము విభాగాన్ని ఏర్పాటుచెయ్యబడునదనీ రాష్ట్రాలకు, మొత్తం దేశానికి ముఖ్యమైన చిత్రాలను ఆ ఫిలిం సెక్షన్ నిర్మిస్తూవుండాలనీ సూచించారు.

35, 16 మిలిమీటర్ చిత్రాలతో ఒక భాండాగారాన్ని ఏర్పాటు చెయ్యవచ్చునని, ప్రయివేటుగా నిర్మాతలు తయారుచేసే డాక్యుమెంటరీ చిత్రాలను కూడా ప్రోత్సహించవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యంగారు సూచించారు.

ఈ చిత్రాల ప్రదర్శనకు విధించే ధార్మిక సొమ్ముతో డిస్ట్రిబ్యూషన్ కాలను నిర్వహించవచ్చుననీ, డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణంలో ప్రభుత్వానికి సలహాలీయడానికి ఒక కమిటీని నియమించవలసినదనికూడా ఆయన అన్నారు.

ఈ సూచనలన్నిటినీ జాగ్రతగా పరిశీలిస్తానని కేంద్ర ప్రభుత్వ మంత్రి శ్రీ దివాకర్ అన్నారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 306
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
27-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

మాట్లాడే పుస్తకాలు

లండన్, డిసెంబర్ 26—

ప్రఖ్యాత బ్రిటిష్ ఫిలిం ప్రొడ్యూసర్ ఆర్థర్ రాంక్ "మాట్లాడే పుస్తకాలను" ఉత్పత్తి చేస్తారు. పుస్తకాలలోని బొమ్మలను తెరపై చూపిస్తూ, వాటికి సంబంధించిన కథను గ్రామఫోన్ రికార్డుల ద్వారా విని పిస్తారు. ఇదేవిధంగా అనేక వైజ్ఞానిక గ్రంథాలను ఈ పద్ధతిలో సినిమాల ద్వారా ప్రచారం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

పండిట్ నెహ్రూ బెంగుళూరు ఆగమనం

బెంగుళూరు, డిసెంబర్ 28—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేడు ప్రత్యేక విమానం మీద హైదరాబాదు నుంచి ఇక్కడకు వచ్చారు.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ జనవరి 13 వ తేదీన కలకత్తా వెడతారు. బుద్ధుని శిష్యుల పవిత్ర అస్తికల స్వీకారోత్సవంలో జనవరి 14 వ తేదీన పాల్గొని ఆ అస్తికలను మహాబోధి సంఘం వారికి అప్పగింత చేస్తారు.

నిజాం సంస్థానం భావి నిర్ణయం ప్రజాస్వామిక సిద్ధాంతాలపైనే

నవాబుతో పండిట్ నెహ్రూ జరిపిన సంభాషణల సారాంశం

శాంతి, భద్రతలు నెలకొన్నప్పుడే తాత్కాలిక ప్రభుత్వస్థాపన సాధ్యమని బహిరంగ సమావేశంలో వివరణ

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి) హైదరాబాద్, డిసెంబర్ 26—

నిజాం నవాబుతో పండిట్ నెహ్రూ జరిపిన సంభాషణలు అత్యంత సుహృద్భావంతో జరిగినవని, వారిరువురు సంస్థాన భవిష్యత్తును గురించి చర్చించారని తెలుస్తున్నది. హైదరాబాద్ సంస్థాన భావి ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణంగా న్యాయంగా రూపొందించబడుతుందని పండిట్ నెహ్రూ నిజాముకు హామీ యిచ్చాడట.

నిజాం నవాబును గద్దెనుంచి దింపివేయడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించడం లేదని తెలుస్తున్నది. ఈ సమస్య అన్నింటిపై నిజాం రాజ్యాంగ పరిషత్తు నిర్ణయానికే వదలాలని ఇండియా ప్రభుత్వంవారు ఆతురతపడుతున్నారు.

సాలు చేస్తూవున్నప్పటికీ హైదరాబాద్‌లో ఉపన్యసించడం ఇదే ప్రథమ పర్యాయం, అందుచేత ఏమి చెప్పవలెనో తనకు తోచడంలేదని అన్నాడు.

ఈ పాతికేండ్లలోను ఇండియాలోను, హైదరాబాద్‌లోను అనేక మహత్తర సంఘటనలు జరిగినవి.

బహిరంగ సభలో ఉపన్యాసం

తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకు షరతులు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, డిసెంబర్ 25—

నిజాంలో ఫ్యూడల్ వ్యవస్థ తక్షణం అంతరించక తప్పదని పండిట్ నెహ్రూ ఉద్ఘాటన

జాగీర్దారీ, మిరాశిదారీ, జమీందారీ విధానాలకు స్వస్తి జరగడం అత్యవసరమని వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 25—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి రాత్రి హైదరాబాద్ "డక్కన్ రేడియో"లో ప్రసంగిస్తూ సంస్థాన ప్రజలను యెదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి చర్చించాడు.

కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘం: పాకిస్థాన్‌తో సంప్రతింపుల సమాప్తి

కరాచీ, డిసెంబర్ 25—

"ఆజాద్ కాశ్మీర్" ఆశయం సిద్ధించినదట

కమాండర్ తారిక్ వింతధోరణి

కరాచీ, డిసెంబర్ 25—

బొలారం రెసిడెన్సీకి నిజాం నవాబు ఆగమనం

ఆయన పుట్టినరోజు వేడుక సందర్భంగా

హైదరాబాద్, డిసెంబర్ 25—

ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ సోకర్నో మున్నగు నాయకుల విడుదల

బటేవియా, డిసెంబర్ 25—

గత ఆదివారం డచ్ సైన్యాలు దురాక్రమణ ప్రారంభించగా అరెస్టుచెయ్యబడిన ఇండొనేసియన్ రిపబ్లికన్ నాయకులను, రిపబ్లికన్ ప్రతినిధివర్గంవారిని డచ్ అధికారులు విడుదల చేశారు.

డచ్, ఇండొనేసియన్ సైన్యాలు వెంటనే యుద్ధ విరమణ జరపాలంటూ నిన్న భద్రతా సంఘంవారు చేసిన తీర్మానాన్ని ఇండొనేసియాలోని మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంవారు ఉభయ పక్షాలకు అందజేశారు.

"ఈ తీర్మానాన్ని అమలు జరపడానికి మీ ప్రభుత్వం ఎటి చర్యలు తీసుకుంటున్నదో మాకు వెంటనే తెలియజేస్తూవుండాలి." అని కూడా మధ్యవర్తిత్వ సంఘంవారు తెలియచేశారు.

వెంటనే బటేవియాకు రప్పించవలసిందని డచ్ వారు తమ పత్రికలో పేర్కొన్నారు.

డచ్ ఉత్తరువుకు మధ్యవర్తిత్వసంఘం నిరాకరణ

బటేవియా, డిసెంబర్ 24—

స్టేట్ కాంగ్రెస్‌లో విభేదాల నిరసన

నెగెవ్ రంగంలో ప్రశాంతి

యూదు సైనిక ప్రతినిధి ప్రకటన

టెల్‌అవీవ్, డిసెంబర్ 25—

ఈజిప్షియన్ స్థానాలపై దాడి

టెల్అవీవ్‌పై విమానదాడి

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభికి శిక్కుల సన్మానం

(మిగతా 3 వ పేజీలో)

ఆగ్నేయ ఆసియాలో స్వాతంత్ర్యోద్యమాలు

కామన్వెల్త్ ప్రభుత్వాల చర్చ

లండన్, డిసెంబర్ 25—

ఆగ్నేయ ఆసియా దేశాలలోని జాతీయ స్వాతంత్ర్యోద్యమాలపట్ల తాము అనుసరించవలసిన విధానాన్ని నిర్ణయించడంకోసం, ఆ దేశాల సమస్యలపై చర్చజరపడానికి వచ్చే ఏడాది మొదటి ఆరు మాసాలలోను సమావేశం జరపడాన్ని గురించి కామన్వెల్త్ రాజ్యాల ప్రభుత్వాలు నేడు సంప్రతిస్తవని తెలుస్తున్నది. ఈ సమావేశం దూరప్రాచ్య దేశాలలోని ఒక రాజధానిలో జరగగలదని. కామన్వెల్త్ రాజ్యాల మంత్రులు దీనిలో పాల్గొనవచ్చునని అనుకొంటున్నారు.

డచ్ మంత్రివర్గం గిజగిజ

భద్రతాసంఘం ఆదేశంపై చర్చ

హేగ్, డిసెంబర్ 25—

రిపబ్లికన్ నాయకుల సమావేశం

అట్లీతో మీనన్ చర్చ

డచ్ విమానాలపై బర్మా నిషేధం

ఇండొనేసియా కల్లోలం:

మాదియుం డచ్‌వారి వశం

రిపబ్లికన్ జావాలో మూడవ పెద్ద నగరం

బటేవియా, డిసెంబర్ 25—

"డచ్ నాయకులను ఉరితీయాలి"

డాక్టర్ సి. ఆర్. రెడ్డి ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 26—

ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం

అవసరమైతే ఇండియాలో ఏర్పాటు కావాలని సోషలిస్టుల హెచ్చరిక

బొంబాయి, డిసెంబర్ 26—

మిత్రరాజ్యసమితి పరిస్థితి

పంజరంలోని పిట్టవలెనే దిరిగా వుందట

న్యూజీలెండ్ ప్రధాని ప్రకటన

లండన్, డిశెంబర్ 25—

మిత్రరాజ్యసమితి పంజరంలోని పిట్టవలె వున్నదనీ, బోనులు అటూ ఇటూ తిరుగుతూ ఎక్కడకు వెళ్ళలేకపోయిన ఎలుకవలెనే—ప్రధాన సమస్యలలో దేనినీ పరిష్కరించలేక సతమత మౌతున్నదనీ న్యూజిలెండ్ ప్రధాని మిస్టర్ పీటర్ ఫ్రేజర్ నేడు అన్నాడు.

"శాంతిదూత అయిన ఏసుక్రీస్తు జన్మదినో త్సవం చేసుకొంటున్న మనం శాంతికి ఇంకా ఎంతో దూరంలో వున్నా మన్నాడు.

బెర్లిన్, ఇండొనీసియా, చైనా, కోస్టారికాలలో అంతర్యుద్ధమో, కల్లోలమో, అశాంతో వ్యాపించి వుంది. మిత్రరాజ్యసమితి లక్ష్యాలు ఉత్కృష్టమైనవే. కాని, దాని అధికారం ప్రాబల్యం, ప్రయోజనం పరిమితంగా వుంటున్నది. వేర్వేరు రాజ్యాలమధ్య ఏర్పడ్డ విభేదాలను పరిష్కరించే శక్తిసామర్థ్యాలు మిత్రరాజ్యసమితికి కలిగించవలసిన దీక్షను, దక్షతను కొత్త సంవత్సరం ప్రపంచరాజ్యాలకు, ప్రజలకు కలిగించగలదనే నేను ఆశిస్తున్నాను." అనికూడా మిస్టర్ ఫ్రేజర్ అన్నాడు.

వ్యవసాయ పనిముట్లు అమ్మకం

ఇకనుంచి సహకార సంఘాలద్వారా

మద్రాస్, డిశెంబర్ 24—

వ్యవసాయ పనిముట్ల అమ్మకం ఇకనుంచి వ్యవసాయశాఖ డిపోలద్వారాగాకుండా సహకారం సంఘాలద్వారా జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది.

ఇనుము - ఉక్కు కోటాలను మాత్రమే వ్యవసాయశాఖవారు పేకరిస్తారని తెలుస్తున్నది.

న్యాయశాస్త్ర పట్టభద్రులు

ఇతరవృత్తులలో చేరాలని మంత్రి మాధవమీనన్ సలహా

చెన్నరాష్ట్ర న్యాయవాదుల మహాసభ ప్రారంభోత్సవం

(మన విలేఖరి)

కర్నూలు, డిశెంబర్ 25—

నేడిక్కడ జరుగుతున్న చెన్నరాష్ట్ర న్యాయవాదుల 25 వ మహాసభకు మద్రాసు ప్రభుత్వ న్యాయశాఖామంత్రి శ్రీ కె మాధవమీనన్ ప్రారంభోత్సవం చేస్తూ ప్రతి పౌరునికి సంపూర్ణంగా న్యాయం కలిగేవిధంగా వ్యవహరించడంలో ప్రభుత్వానికి సహాయపడవలసిందిగా న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో స్వవిషయాన్ని గురించి ముచ్చటిస్తూ 20 సంవత్సరాలు న్యాయవాది వృత్తిని అవలంబించి వుండడంచేత, కొంతకాలం శాసనోల్లంఘనోద్యమంలో పనిచేసి వుండడంచేత న్యాయవాది వృత్తిలోని స్థితిగతులను తనకు కొంతవరకు తెలుసునని ఆయన అన్నాడు. ఆయన యింకా ఈ విధంగా తెలియజేశారు.

"వెనుకటి తరంవారు న్యాయవాది అందరి హక్కులను కాపాడే వాడని భావించేవారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ విషయాలన్నింటిలో న్యాయవాది అభిప్రాయానికి గణ్యత ఎక్కువగా ఉండేది. ఇప్పుడు పరిస్థితులు మారిపోయినవి. ప్రజలకు అతనిమీద గురి తగ్గిపోయింది న్యాయవాదులు తమ ప్రాముఖ్యాన్ని పూర్తిగా కోల్పోలేరన్న నమ్మకం నాకు ఉన్నది."

న్యాయవాదులు తిరిగి ప్రాముఖ్యాన్ని పొందడానికి శ్రీ మాధవ మీనన్ కొన్నిసూచనలు చేస్తూ న్యాయవాదులు పార్టీల పట్ల ఎంత బాధ్యత వహించవలసి వున్నదో, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వంపట్లకూడా అంతటి బాధ్యతతో వ్యవహరించవలసివున్నదని చెప్పారు

ప్రజల బాధ్యతతోపాటు, ప్రభుత్వ బాధ్యత కూడా వహించవలసిందని ఆయన హెచ్చరించారు. కోర్టుల అధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని, గౌరవాన్ని పరిమితం చెయ్యాలన్న సంకల్పం ప్రభుత్వానికి ఉన్నట్లు ఇటీవల చేయబడ్డ శాసనాలవల్ల తెలుస్తున్నదని కుంభకోణంలో జరిగిన న్యాయవాదుల మహాసభలో చెయ్యబడ్డ ఆరోపణ న్యాయమైనదికాదని అన్నాడు.

ప్రభుత్వం ఆమోదించిన శాసనాలను అనుసరించి వచ్చుద్దేశ్యంతోనే ఉద్యోగులు తమ విధి నిర్వహణలో తీసుకున్న చర్యలను కోర్టులు విచారణ చెయ్యాలంటే అది సాధ్యమైన పనేనా? అని ఆయన అన్నారు. ఇటీవల ఆమోదించబడ్డ కొన్ని శాసనాలు పురాతనకాలంనుంచి నెలకొని వున్న అచార సాంప్రదాయాలకు అనుగుణంగా అధికసంఖ్యాకుల క్షేమాన్ని ఆశించి సమూలంగా సంస్కరించడానికి ఉద్దేశించబడినవనీ, ఈ శాసనాలను అనుసరించి చేసిన ప్రతిపనిని కోర్టులో విచారించడం ప్రారంభిస్తే ఈశాసనాల ఉద్దేశ్యానికే భంగం కలుగగలదనికూడా ఆయన చెప్పారు.

ప్రభుత్వ నిర్ణయాలలో కొన్నింటిపై పునః పరిశీలన చెయ్యడానికి అవకాశం ఇవ్వడం లేదని చెయ్యబడ్డ ఆరోపణకు సమాధానమిస్తూ, కొన్ని ప్రత్యేక సందర్భాలలో అవిధంగా వ్యవహరించవలసివచ్చిందనీ, బలవంతులు ధనవంతుల వల్ల దుర్బలులకు, బీదలకు అన్యాయం చెయ్యడానికి వీలులేకుండా చెయ్యడంనిమిత్తం న్యాయస్థానంవారి దట్టబద్ధమైన మొదటి తీర్పునే ఖాయం చెయ్యవలసివచ్చిందనీ ఆయన చెప్పారు.

ఈ విషయాన్నిగురించి విపులంగా మాట్లాడుతూ అయన ఇలా అన్నాడు:—

"పురాతన కాలంనుంచి వస్తున్న దురాచారాలను నిర్మూలించడం నిమిత్తం అమలుపరచబడుతున్న కొన్ని కొత్త శాసనాల విషయంలో, తటస్థంగా ఉండవలసిన న్యాయస్థానాలకు, జోక్యం కలుగజేసుకునే అధికారమివ్వలేదు.

"కోర్టు కెక్కేముందు ఉభయపార్టీలకు సమాధానం కుదర్చడానికి న్యాయవాదులు ప్రయత్నించాలి ఇటువంటిపద్ధతి అమెరికాలో అవలంబించబడుతున్నది. ఈ విధానంవల్ల ఉభయపక్షసమ్మతంగాను, కాలహరణం కాకుండాను తీర్పు చెప్పడం సులభం కాగలదు.

"న్యాయపట్టభద్రులు యితరవృత్తులలో ప్రవేశించవలసిందని నా సలహా. న్యాయశాస్త్రాన్ని అభ్యసించడంవల్ల ఒక్క న్యాయవాదివృత్తిని అవలంబించడానికేగాక, యితరవృత్తులకు యితర విధాల ప్రయోజనంకలుగుతుంది, న్యాయవాది వృత్తిలో పోటీ తగ్గుతుంది.

"కోర్టు లావాదేవీలమూలంగా ప్రజలు ఎక్కువ నష్టపోకుండా ఉండేటట్టు తగు విధానాలను రూపొందించవలసిందని నా విజ్ఞాపన. అయితే యిట్టి విధానంవల్ల ప్రభుత్వాదాయం విశేషంగా తగ్గకూడదనే విషయంకూడా మీరు దృష్టిలో ఉంచుకోవాలి"

ఈ సమావేశానికి శ్రీ పి. టి. రాజన్ అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించారు.

మోటారు కార్ల అమ్మకంపై కంట్రోల్

తొలగించే విషయమై ప్రభుత్వం యోచన

మద్రాసు, డిసెంబర్ 24—

చెన్నరాష్ట్రంలోని కొన్ని మోటారు సంపసిడు చేసుకొన్న అభ్యర్థనలను అనుసరించి మోటారుకార్ల అమ్మకంపై కంట్రోల్ తొలగించే విషయమై మద్రాసు ప్రభుత్వం ఆలోచన జరుపుతున్నదని తెలుస్తున్నది.

1 వ పేజీ తరువాయి

పండిట్ నెహ్రూ ఉద్బోధ

సముచిత వాతావరణాన్ని కల్పించడానికై సంస్థానంలో శాంతిభద్రతలను నెలకొల్పవలసిన బాధ్యత వారిపైనని గుర్తించవలసిందిగా హెచ్చరించారు.

అయితే, కాంగ్రెసు సంస్థలో మరొక విధమైన భావాలు కలిగివుంది. ఇతరులను తమ మార్గానికి త్రిప్పుకోవాలని ఆశిస్తున్న వారు ఒకవర్గాన్ని స్థాపించడానికి ప్రయత్నించడం వల్ల ప్రజాస్వామికానికి ప్రాతినిధ్యం వహించగల సంస్థకు అతి ప్రమాదం వాటిల్లగలదని కూడా హెచ్చరించారు.

గత ముప్పయి సంవత్సరాలుగా గాంధిమహాత్ముని నాయకత్వంకింద పనిచేసిన భారతజాతీయ కాంగ్రెసుతో నిజాం స్టేట్ కాంగ్రెసును పోలుస్తూ, కాంగ్రెసు సభ్యులు మొత్తంమీద అయిదులక్షలకు మించిలేరని, అంతపరిమితమైన సంఖ్యతో నే మహత్తర విజయాలను సాధించి, నేడు 40 కోట్ల ప్రజల విశ్వాసాన్ని చూరగొని, ప్రభుత్వాధికారాన్ని అది నిర్వహించ గలుగుతున్నదని అన్నాడు.

ఇండియా ఆనేక ప్రాంతాలలో వివిధ సమస్యలను ఎదుర్కొనవలసివస్తున్నదని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నాడు:—

"బ్రిటిష్ పరిపాలన అస్తమించింది. స్వాతంత్ర్యంసిద్ధించింది. కాని, తదనంతరం సంభవించిన కలహాలవల్ల, దాదాపు 60 లక్షలమంది పశ్చిమ పాకిస్తాన్ నుంచి వలసరావడంవల్ల మన సమస్త సాధన సంపత్తులకు అది అగ్నిపరీక్ష అయింది. ఏదో ఒకవిధంగా దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పగలిగాము ఇప్పుడు కాందిశీకులకు బ్రతుకు తెరువు చూపించడానికి తగు మార్గాలు ఆలోచిస్తున్నాము.

"స్వాతంత్ర్య సంధిసితో మన బాధ్యతలు పెరిగిపోయినవి. ఇప్పుడు ప్రతిఒక్కడూ తన హక్కులనుగురించి మాట్లాడుతున్నాడు. ప్రతి హక్కుకు ఒకవిధి, బాధ్యత వుంటుందనే సంగతి అందరూ గుర్తించడంలేదు. కొత్తగా మనకు సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోడానికి అహర్నిశలూ మనం అప్రమత్తులమై వ్యవహరించాలి

"విదేశ దురాక్రమణలనుండి మాతృదేశాన్ని రక్షించడానికి మాత్రమేగాక అంతరంగిక శత్రువులను నిర్జించడానికికూడా సైనికదళాలు అత్యవసరం."

"అనైక్యత, రాష్ట్రీయ దురభిమానం, అభివృద్ధి నిరోధక శక్తులు సంఘాన్ని నానాటికీ దుర్బద్ధి పరుస్తున్నవి. అయితే, ఈ శక్తులను ప్రతిఘటించి, నిర్జించడానికి సైనికదళాలకు అవకాశం లేదు. కనుక, ప్రజలే వీటిని ప్రతిఘటించి సమూలంగా నాశనం చేయాలి.

ఆర్థిక స్వాతంత్ర్యం

ఇండియా ప్రపంచ రాజ్యాలలో చాలా వానికంటె అత్యంతభాగ్యవంతమైనదని, అయితే ఇండియావాసులుమాత్రం దారిద్ర్య పీడితులని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నాడు.

"ఇండియా సౌభాగ్యవంతమైనదనడం రూపాయల దృష్టితోకాదు. బంగారం, వెండికూడా పుష్కలంగా వున్నమాట వాస్తవమే. కాని, ఇండియాకు వాస్తవమైన సంపద దాని ప్రజలలోనే వున్నది. అనమాన, అమూల్య శక్తిసంపదలు అనగా విద్యుచ్ఛక్తి, ఖనిజసంపద యావంతో వున్న సౌభాగ్యం తులతూగుతున్న హిమాలయ పర్వతశ్రేణి ఇండియాకు ఎనలేని భాగ్యం చేకూర్చింది. అంతేకాదు, సువిశాలమైన భూభాగం, కోట్లాది ప్రజానీకంకూడా దానికి అనంతశక్తిని చేకూర్చినవి.

"అయితే, దేశంలో ఈ అపారసంపత్తి అంతా సమంగా విభజించబడేటట్టు చూడ్డం పెద్ద సమస్య. మానవులందరు ఒక్కరకంగా వుండజాలరు, కనుక విభేదాలు వుండడం సహజం. కొందరు విజ్ఞులు, కొందరు అవివేకులు, కొందరు పొడుగుపాటివారు, కొందరు మరుగుజ్జులు వుండడం సహజం. సాధ్యమైనంతవరకు మానవుల మధ్యవున్న విభేదాలను తగ్గించేటట్టు చూడ్డమే మన విధి. ఇండియాలో మనం రాజకీయ స్వాతంత్ర్యం సాధించాము ఇంకా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించవలసివున్నది. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడంలో ప్రజలలోని అన్నివర్గాలు సంపూర్ణ సహకారాన్నిపొందడం అత్యవసరం.

"స్వాతంత్ర్యమంటే, దారిద్ర్యంనుంచి, భయసందేహాల నుంచి సామాన్యపౌరునికి విముక్తి సంభవించక తినతిండికి, కట్టబట్టకు తిప్పలు తప్పక, ఒక్క ఓటు మాత్రమే లభించడం జరిగితే అది స్వాతంత్ర్యం కానేరదు.

"ఇండియా అభివృద్ధికిగల పెద్ద ప్రణాళికను తయారు చేస్తున్నారు. పంచవర్ష, దశవర్ష ప్రణాళికలు తయారైనవి. అయితే ఇప్పటికీ అవి లక్ష్యాలుగా మాత్రమే మిగిలివున్నవి. ఇటీవల సంభవించిన కల్లోలాన్ని ప్రతిఘటించడానికి దేశంలో వున్న సమస్తశక్తిని సమీకరించవలసి వచ్చింది. అయితే ఇంతమాత్రంచేతనే మన లక్ష్యం మారిపోలేదు. ఆ లక్ష్య సంసిద్ధికి అవసరమైన ప్రతి పని చేస్తున్నాము. కాని ఆ కృషి ఫలించడానికి కొంత వ్యవధికావాలి."

హైదరాబాద్ సంస్థాన సమేతంగా ఇండియా అంతటికీ భూస్వామ్య సమస్య ఒకటివున్నదని, స్థానిక పరిస్థితుల దృష్ట్యా ఈ సమస్యను ప్రతి రాష్ట్రీయ ప్రభుత్వం పరిష్కరిస్తున్నదని వివరించి మద్రాసు, బీహార్, యు. పి; తదితర రాష్ట్రీయ ప్రభుత్వాలు జమీందారీల రద్దుబిల్లులను తయారు చేసినవని పండిట్ నెహ్రూ అన్నాడు.

నిజాంలోకూడా ఇవేసమస్యలు

"హైదరాబాద్ సంస్థానంలో కూడా ప్రజలను ఇవే సమస్యలు యెదుర్కొంటున్నాయి. హైదరాబాద్ సంస్థానంలో ఇప్పటికీ ఫ్యూడల్ పరిస్థితులే కానవస్తాయి సర్ఫ్ఖాలతో, పాగాలతో, జాగీర్లతో సంస్థానం నిండివున్నది సాధ్యమైనంతత్వరలోవీటి వ్యవస్థినేస్తారి ఏ ప్రాంతంలోను — హైదరాబాద్ సంస్థానంలో కూడా - ఫ్యూడల్ వ్యవస్థ ఇకమీదట చెల్లదనేది నిర్వివాదాంశం. (హర్షధ్వానాలు) వీటిని రద్దుచెయ్యడానికి రాజ్యాంగపరిషత్తు నిర్ణయించాలనేది వాదకరమన్నమాట. అందువల్ల, ఈ దుష్టవ్యవస్థ నిర్మూలనాన్ని అపేక్షించే వారంతారు అట్టి అభ్య[illegible]

దశ సాధనకు అవసరమైన వాతావరణాన్ని నెలకొల్పడానికి కృషి చెయ్యవలసివుంటుంది"

కమ్యూనిస్టుల చర్యలు

ఈ సందర్భంలో కమ్యూనిస్టులను గురించి ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నాడు.

"కమ్యూనిస్టు లెప్పుడూ అమాయక ప్రజలకు పెద్దపెద్ద వాగ్దానాలుచేసి, వారిని రెచ్చగొడుతూ, హింసాత్మకమైన విప్లవానికి రెచ్చగొడుతున్నారు. తమ సిద్ధాంతాలను ప్రచారం చేసుకోడానికి ప్రతి రాజకీయ పక్షానికి హక్కుకలదనే విషయాన్ని నేను నిరాకరించను కాని, వారివిధానాలు మాత్రం ప్రజాస్వామికం కావాలి. శాంతియుత మార్గాలద్వారా తమ విధానాలను వారు ప్రచారం జేసుకొంటే నాకు అభ్యంతరం వుండదు కాని, సిద్ధాంతప్రచారం పేరుతో వారు లూటీలకు, దహనాలకు దొంకొంటే, అభ్యుదయ దృక్పథంగల ఏ ప్రభుత్వంకూడా సహించనేరదు అట్టి శక్తులన్నింటినీ దేశంనుంచి తుడిచిపెట్టడానికి ప్రభుత్వం తన సాధనసంపత్తిని యావత్తు వినియోగిస్తుంది. హైదరాబాద్ సంస్థానంలోను, ఇండియాలోని తక్కిన ప్రాంతాలలోను కూడా ఈ సమస్యకే అత్యధిక ప్రాముఖ్యమిస్తాము దౌర్జన్య విధానాల ద్వారా తమ లక్ష్యం సాధించాలని వారు తలపోస్తున్నట్లయితే, వారు పొరబడుతున్నారన్నమాట.

కల్లోల ప్రపంచం

అంతర్జాతీయ రంగంలో ఇండియా, ప్రపంచముకూడా క్లిష్టపరిస్థితులను యెదుర్కొంటున్నాయి. గడచిన రెండు యుద్ధాలనుంచి ప్రపంచ ప్రజలు పాఠం నేర్చుకోనేలేదు అప్పుడే వారు తృతీయ ప్రపంచ మహాసంగ్రామం గురించి మాట్లాడుతున్నారు కూడా ప్రస్తుతం చైనాలోను, పాలస్తీనాలోను యుద్ధం సాగుతున్నది. ఇండొనీసియాలో తిరిగి తమ పెత్తనాన్ని నెలకొల్పుకోడానికి డచ్‌వారు ప్రయత్నిస్తున్నారు. గత ప్రపంచ మహాసంగ్రామ పర్యవసానంగా, యూరప్‌లోని అనేక రాజ్యాలు అంతర్థానమై పోయినాయి. బ్రిటిష్ సామ్రాజ్యంకూడా పునాదులతో కదలిపోయింది. బ్రిటిష్‌ప్రజలుకూడా అన్ని సమస్యలను పరిష్కరించడానికి కృతనిశ్చయులై కృషిచేస్తున్నారు.

ఇండియా చెప్పేపాఠం

"పరస్పర ప్రతికూలమైన రెండు సిద్ధాంతాల మూలంగా ప్రపంచం చీలిపోయింది. వినాశనాన్ని ప్రబోధించేది ఒక సిద్ధాంతం; నిర్మాణాన్ని ప్రోత్సహించేది మరొక సిద్ధాంతం.

"ఎవరినీ హతమార్చకుండా, దేనినీ నాశనం చెయ్యకుండా, అందరికీ స్వాతంత్ర్యం, అందరికీ ఆనందం కలిగించే విధానాన్ని గాంధిమహాత్ముడు మాత్రమే ప్రబోధించాడు అట్టి పురుషోత్తముడు బహుశా, వెయ్యి సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే జన్మిస్తాడు. కాబోలు; కాని, అట్టి మహాపురుషుడు మన చేతులలోనే అనువులు బాశాడు. మన చేతులలోనే అని ఎందు కన్నానంటే, ఆయన నిర్యాణానికి మనం దరం బాధ్యత వహించవలసిందే కనుక.

"తన మరణం ద్వారాకూడా ఆయన తన లక్ష్యసాధనకే కృషిచేశాడు. కాని, గాంధి మహాత్ముడు ఎంత ప్రబోధం చేసినప్పటికీ రెండు ప్రపంచ సంగ్రామాలవల్ల కలిగిన ఫలితాలను చవిచూచినప్పటికీ కూడా ప్రపంచంలోని వివిధ దేశాలు గ్రహించలేక పోతున్నాయి. యుద్ధంవల్ల ఇదివరకు ఎట్టి ఫలితాలు చేకూరినాయో, అట్టి ఫలితాలే ఇకముందుకూడా కలుగుతాయనే విషయాన్ని. ఈ సందర్భంలో భారతదేశం లోకానికి యివ్వగల సందేశం వున్నది; ఆయా దేశాలను యెదుర్కొంటున్న సమస్యల పరిష్కార సందర్భంలో ఇండియా పాఠం చెప్పవలసివున్నది."

ఆర్. ఎస్. ఎస్. పీడ

రాష్ట్రీయ స్వయంసేవక సంఘసభ్యుల అభివృద్ధి నిరోధక చర్యలను గురించి ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు.

"హిందూమతం పేరుతో, భారతదేశ ప్రాచీన వైభవం పేరుతో వీరీచర్యలకు పూనుకొంటున్నారు. హిందూ మతస్థునిగా, ప్రాచీన భారత సంస్కృతికి నేనుకూడా ఎంతో వున్నతస్థానాన్నే యిస్తాను. గీర్వాణభాష అత్యున్నతస్థానంలో వున్నప్పటికి మన ప్రాచీన నాగరికతను గురించి నాకుకూడా కొంత తెలుసు. కాని, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం విధానాలు కావి. దాని నియమనిబంధనావళికాని ప్రజాస్వామిక సూత్రానుగుణంకావు. ఈ పీడను విరగడ చెయ్యడానికి నా సాధనసంపత్తి యావత్తు వినియోగిస్తాను దుర్బోధలకు లోనైన పిల్లల సహాయంతో వీరిటీవల సత్యాగ్రహంకూడా సాగిస్తున్నారు. "సత్యాగ్రహం" అన్న ప్రయోగానికి గల ఘనతను కుంచించడంతప్ప, ఇది మరేమీ కాదు.

ఉగాదికి నూతన దీక్ష

"వారం రోజులలో కొత్త సంవత్సరం ప్రవేశించబోతున్నది. ఒక నూతన దీక్షతో నూతన నిశ్చయంతో, మనం ఈ కొత్తసంవత్సరంలో అడుగిడుదాము. కష్టార్జితమైన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోడానికి జాతి, మత, వర్ణ, వర్గ విచక్షణలేకుండా, అందరు ఆ స్వాతంత్ర్యాన్ని సమానంగా అనుభవించేటట్టుకృషి చెయ్యడానికి మనం దీక్ష వహించాలి. ఈవిధంగా ఆర్థిక స్వాతంత్ర్యాన్నికూడా, మనం సాధించినప్పుడు ఇండియాను మనం భోగభాగ్యాలతో తులతూగేటట్టు చెయ్యవచ్చు."

పండిట్ నెహ్రూ ఉరుదులో ప్రసంగించాడు. ఉపన్యాసం సమాప్తమయ్యేసరికి ప్రజలు హర్షధ్వానాలు చేశారు. చివరకు మిలిటరీ గవర్నరు బ్యాండుదళం జాతీయ గీతాన్ని ఆలాపించింది.

డిశెంబర్ 23 వ తేదీనుండి "[illegible]" అనే మరాఠీ దినపత్రికను (పూనా) "కామన్ వీల్" అనే ఇంగ్లీషు వారపత్రికల (పూనా) [illegible] ఒక నెలరోజుల వరకు [illegible] బొంబాయి ప్రభుత్వం 24 వ తేదీన ఉత్తరువులు జారీచేసింది బొంబాయి వార్త.

పండిట్ నెహ్రూ

ఉస్మానియా యూనివర్సిటీచే బిరుదు ప్రదానం

హైదరాబాదు, డిశెంబర్ 26—

నేటి పుదయం ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రత్యేక స్నాతకోత్సవంలో ప్రధాని పండిట్ నెహ్రూకు డాక్టరేట్ బిరుదు ఇవ్వబడింది.

మేజర్ జనరల్ చౌధురి సభకు అధ్యక్షత వహించారు.

వైస్ చాన్సలర్ ఉపన్యసిస్తూ, గుల్బర్గా, ఔరంగాబాద్ కాలేజీలలో ఇకమీద ప్రాంతీయ భాషలలో విద్యాబోధ జరగగలదనీ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాత్రం ఇకముందు హిందూస్థానీ నే విద్యాశిక్షణ గరపబడుతుందనీ, ఈ సందర్భంగా ఉరుదు, దేవనాగరి లిపులు రెండుకూడా వాడబడతాయనీ అన్నాడు

ప్రధాని నెహ్రూ ఉపన్యసిస్తూ, ప్రస్తుతం ఏది జాతీయ భాషకావాలనే విషయంపై జరుగుతున్న వాదోపవాదాలను విరసించారు.

అమెరికా మున్నగు దేశాలనుంచి అనేక కొత్తపదాలను సంగ్రహించుకొంటూ వుండడం వల్లనే ఇంగ్లీషు సజీవభాషగా గణుతి కెక్కగలిగిందని, అదేవిధంగా ప్రాచీనమైన అరబిక్ భాషనే ఒకొని వుండక, అనేకయూరోపియన్ భాషల పదజాలాన్ని స్వీకరించి చేసుకొన్నందువల్ల పర్షియా భాషకూడా సజీవభాషగా పెంపొందినదనీ పండిట్ నెహ్రూ అన్నాడు.

విదేశీయ భాషలలోని పదజాలాన్ని సంగ్రహించుకొన్నందువల్ల భారతీయ భాషలు కొత్తలో కటువుగా తచినప్పటికీ, క్రమేణా అలవాటుపడిన కొలదీ సర్దుకుపోగలదనికూడా పండిట్ నెహ్రూ వివరించారు.

షోయెబుల్లా తండ్రికి పండిట్ ఉపశమన వాక్యాలు

హైదరాబాదు, డిశెంబర్ 26—

హైదరాబాదులో తనకు అనేక కార్యక్రమాలు వున్నప్పటికీ ప్రధాని పండిట్ నెహ్రూ నేడు మహ్మద్ షోయబుల్లాఖాన్ తండ్రిని కలుసుకొని కొన్ని నిముషాలు ఓదార్పు వచనాలు చెప్పారు "ఇమరోజ్" పత్రికా సంపాదకుడు షోయబుల్లాఖాన్‌ను సాయుధులైన రజాకార్లు దారుణంగా హత్యచేసిన సంగతి పాఠకులకు విదితమే. పుత్రశోకంతో కుమిలిపోతున్న షోయబుల్లా తండ్రిని పండిట్‌జీ ఓదారుస్తూ దేశసేవలో "ఇమరోజ్" పత్రికాసంపాదకుడు వీరమరణం చెందాడు గనక విచారించడం తగదని చెప్పాడట

విదేశాలకు చేనేత వస్త్రాల ఎగుమతి

మద్రాస్, డిశెంబర్ 24—

ఇండియానుంచి పాకిస్తాన్‌కు బట్టల (చేనేత వస్త్రాలుకూడా) ఎగుమతి ఉభయప్రభుత్వాలు చేసిన ఏర్పాట్లపై జరగాలని, తక్కినవిదేశాలకు కోటా హోల్డర్స్‌ద్వారా జరుపుకోవచ్చునని ఇండియా ప్రభుత్వం ప్రస్తుతానికి నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వాలకు వర్తమానం చేరింది.

పాకిస్తాన్‌కు బట్టలు ఎగుమతి చేయదలచినవారు బొంబాయి టెక్స్‌టైల్ కమిషనర్‌కు, ఇతర విదేశాలకు ఎగుమతి చేయదలచినవారు ఢిల్లీలోని చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌పోర్ట్స్‌కు దరఖాస్తులుపెట్టుకోవాలని మద్రాసుప్రభుత్వం నేడు ప్రకటించింది

డచ్‌వారిపట్ల టర్కీ వాసుల ఆగ్రహం

విదేశాంగమంత్రితో శ్రీ చమన్‌లాల్ సంభాషణ

న్యూఢిల్లీ, డిశెంబర్ 26—

ఇండొనేసియాపై డచ్‌వారు చేస్తున్న దురాక్రమణకు టర్కీ ప్రజలు చాలా కోపోద్రిక్తులయ్యారని, అంకారానుంచి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఇండొనీసియనులకు సర్వవిధాలా సహాయం చేయడం మన కర్తవ్యం "అని కుంద్రల్ పత్రిక నేడు ప్రధానవ్యాసం వ్రాసింది.

"సభ్యతా ప్రపంచానికి ఇది తీరనిమచ్చ" అని అక్షను అనే పత్రిక వ్రాసింది.

టర్కీలోని ఇండియా రాయబారి దివాన్ చమన్‌లాల్ టర్కీ విదేశాంగమంత్రితో రెండు దఫాలు ఇంటర్వ్యూ జరిపారు. ఇండొనీసియా సమస్యను గురించి వీరు చర్చించారని ఢిల్లీకి వర్తమానం వచ్చింది.

డచ్ విమానం వెళ్ళిపోడానికి ప్రభుత్వం అనుమతి

కలకత్తా, డిశెంబర్ 26—

విన్న డమ్‌డమ్ విమానాశ్రయంలో నిర్బంధించబడిన డచ్ విమానం కొంత తడవు విమ్మట వెళ్ళిపోడానికి ఇండియా ప్రభుత్వం వుత్తరువు ననుసరించి అనుమతించబడింది.

తాజా వార్తలు

బటేవియా, డిశెంబర్ 26—

విస్తృతంగా గెరిల్లా యుద్ధాన్ని సాగించడం కోసం రిపబ్లికనులు డచ్‌వారితో రణరంగాలలో ముఖాముఖీ ప్రతిఘటించకుండా వుండడానికే [illegible] ఇండొనీసియన్ రిపబ్లికన్ [illegible] చెప్పినట్లు త్రైరాజ్య మధ్యవర్తిసంఘం ఐద్రితా సంఘానికి పంపిన నివేదికలో అన్నది.

అయితే శక్తివున్నంతవరకు రిపబ్లికన్ దళాలు గెరిల్లా యుద్ధాన్ని, యుద్ధ విధానాన్ని కొనసాగిస్తవని భావించవచ్చునని త్రైరాజ్యసంఘం తెలిపింది.

భారత సంస్కృతి ప్రతిబింబమే భారత శిల్పసంపద

ఛీఫ్‌జస్టిస్ రాజమన్నార్ అభిభాషణ

మద్రాసు, డిశెంబర్ 25—

"భారత విశిష్ట సంస్కృతి అంతా భారత శిల్ప సంపదలో ప్రతిఫలిస్తున్నది. ఇండియా శిల్పం ప్రపంచంలో ఏ దేశంలోని ఉత్తమ శిల్పానికైనా తుల్యంగానే వుంటుందికాని ఎంతమాత్రం తీసిపోదు. సౌందర్యభావం బొత్తిగా లేకుండా ఈ రోజులలో కట్టుతున్న భవనాలను చూడడానికి ఎంతో రోతగా వుంది.

"ఇకనుంచి ప్రభుత్వం భవనాలను నిర్మించే టప్పుడు సరియైన కళాదృష్టికల శిల్పుల సహాయం పొందగలదని ఆశిస్తున్నాను. ఏ కొంచెమైనా శిల్పాన్ని వ్యక్తం చెయ్యకుండా ప్రజలు తమ ఇష్టంవచ్చినట్టు భవననిర్మాణానికి పూనుకోకుండా ప్రభుత్వం ఒక శాసనాన్ని అమలుపరిచి అయినా తగు చర్య తీసుకోవలసివున్నది. విద్యార్థులకు ఉన్నతభావాలను కలిగించడం నిమిత్తం ప్రతివిద్యాలయంలోను ఆయా శిల్పవిశేషాల ప్రతిరూపాలను వుంచాలి ఇందుకు అట్టే ఖర్చుఅక్కరలేదు. కావలసిందల్లా పనిచెయ్యాలనే ఉత్సాహం మాత్రమే అంటూ మద్రాసు హైకోర్టు ఛీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నారుగారు నేటి ఉదయం వర్ ముత్తయ్య చెట్టియార్ హైస్కూలులో చిత్రకళా ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ అన్నారు. ఎగ్మూర్‌లో లైబ్రరీ క్లబ్బువారు ఈ చిత్రకళా ప్రదర్శనాన్ని ఏర్పాటుచేశారు. ఆర్ట్సు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దేవీప్రసాదరాయ్ చౌదరి, "కళ"ను గురించి ప్రసంగించారు.

ప్రొఫెసర్ పి. ఎ. సుబ్రహ్మణ్య అయ్యర్ ఛీఫ్ జస్టిస్ రాజమన్నార్‌గారికి, డాక్టర్ రాయ్ చౌదరికి, తదితర ప్రముఖులకుస్వాగత మిచ్చారు.

ఈ ప్రదర్శనం జయప్రదంగా జరగాలని మద్రాసు గవర్నర్, బెంగాల్ గవర్నర్ తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

ఈ ప్రదర్శనాన్ని చీఫ్ జస్టిస్ రాజమన్నార్ ప్రారంభించారు. అతరువాత డాక్టర్ దేవీప్రసాద్ రాయ్ చౌదరిగారు "కళను" గురించి ప్రసంగించారు.

లైబ్రరీక్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. యస్. వేదగిరి అభివందనా అర్పించారు. అంతట ప్రొఫెసర్ సుబ్రహ్మణ్య అయ్యర్ జస్టిస్ రాజమన్నార్ ప్రభృతి ప్రముఖులందరికి అక్కడ ప్రదర్శించబడిన వివిధ చిత్రాలను చూపించారు.

రేడియో అధికారుల కర్తవ్యం

శ్రీ ఆర్. ఆర్. దివాకర్ వివరణ

మద్రాసు, డిశెంబర్ 26—

"భౌగోళికంగాను, రాజకీయంగానుకంటె కూడా సాంస్కృతికంగానే మన ఐక్యత పటుతరమైనదని చరిత్రనిరూపిస్తున్నది. 3,000 యేండ్ల క్రితం మన దేశంలో గానంచేసిన ఋక్కులు గంగా, తుంగభద్ర, కావేరీ వంటి పవిత్ర నదీతీరాలలో నేటికి పఠనం చేయబడుతున్నవి. సంగీత సాహిత్యాలలో ఇంతటి శక్తివంతమైన మన సంస్కృతిని పునరుద్ధరించి ప్రోత్సహించడం ఆలిండియా రేడియో అధికారుల ప్రధాన కర్తవ్యము"ని ఇండియా ప్రభుత్వం సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నేటిపుదయం మద్రాస్ రేడియో కేంద్రాన్ని సందర్శించిన సందర్భంలో అక్కడి ఉద్యోగులను ఉద్దేశించి ఉపన్యసిస్తూ అన్నారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సమాచార శాఖలు

మద్రాసు, డిశెంబర్ 26—

రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల సమాచారసేకరణ ప్రచురణ, బ్రాడ్‌కాస్టింగ్ సమస్యలను గురించి కేంద్రప్రభుత్వం సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షతను గవర్నమెంటు హౌస్‌లో నేడు సంప్రతింపులు జరిగినవి.

ఈ సమావేశంలో మద్రాసు ప్రభుత్వం సమాచార శాఖ మంత్రి శ్రీ భక్తవత్సలం, సమాచార శాఖ డైరెక్టరు శ్రీ ద్రవ్యం, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ స్పెషల్ ఆఫీసరు శ్రీ కపిల కాశీపతిగారు, కేంద్ర సమాచారశాఖ సహాయకార్యదర్శి శ్రీ తంగవేలు, మద్రాసు తిరుచినాపల్లి విజయవాడ రేడియో కేంద్రాల డైరెక్టర్లు శ్రీ ఎ. టి. శాస్త్రి, శ్రీ ఆర్. పార్థసారథి, డాక్టర్ ఎ వి. రావు గార్లు పాల్గొన్నారు.

విద్యా విధానం సంస్కరణ

మంత్రులతో ఉపసంఘం నియామకం

మద్రాసు, డిశెంబర్ 24—

ప్రాథమిక విద్యావిధాన సంస్కరణకు సంబంధించిన విషయాలను పరిశీలించేనిమిత్తం మద్రాస్ ప్రధాని, మరి నలుగురు మంత్రులతో ఒక ఉపసంఘం ఏర్పాటుచేయబడింది. ప్రాథమిక విద్యలోనే ఉత్తమ విద్యగరపడానికి తీసుకొనదగు చర్యలు గురించి వీరు ప్రత్యేక పరిశీలన జరుపుతారు.

సెకండరీ విద్యావిధాన సంస్కరణ గురించి, జిల్లా బోర్డులు పన్ను విధించడం గురించి ఇండియా ప్రభుత్వంచే నియమించబడిన సంఘం చేసిన సిఫారసులనుకూడా వీరు పరిశీలిస్తారు.

నేటి సాయంకాలం సెక్రెటేరియట్‌లో జరిగిన మంత్రివర్గ సమావేశంలో పై ఉపసంఘం నిర్మించబడింది. ఉపసంఘంలో క్రింద తెల్పబడిన మంత్రులు సభ్యులు.

శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ (ప్రధానమంత్రి) శ్రీ టి ఎస్. అవినాశిలింగం చెటియార్, డాక్టర్ ఎస్. గురుపాదం, శ్రీ ఎ. బి. షెట్టి, శ్రీ కళ్లూరి చంద్రమౌళిగారు.

కార్మికులకు వసతి సదుపాయాలు

అధికారవర్గాన్ని నియమించాలని సూచన

అఖిలభారత సంఘసేవకసభ సమాప్తి

మద్రాసు, డిశెంబర్ 22—

నేడు రాజాజీహాలులో జరిగిన అఖిలభారత సంఘసేవకుల సర్వసభ్యసమావేశంలో "కార్మికుల సంక్షేమం", "గ్రామాలలో సంఘసేవ-గ్రామ పునర్నిర్మాణం", "సంఘసేవ-ప్రభుత్వం విధి", "శరణార్థుల పునరుద్ధరణ" అనే విషయాలపై సెక్షన్ సమావేశాలు చేసిన తీర్మానాలు, కొంత చర్చ జరిగినపిమ్మట కొన్ని సవరణలతో ఆమోదించబడినవి.

అన్ని తీర్మానాలను ఆమోదించడంతో అఖిలభారత సంఘసేవక ద్వితీయసమావేశం సమాప్తమైంది.

నేటి సమావేశానికి సింహళంలో ఇండియా హైకమిషనర్ శ్రీ వి. వి. గిరిగారు అధ్యక్షత వహించారు.

కార్మికులకు వసతి సదుపాయాలు

సంఘసేవక సమావేశానికి చెందిన కార్మికుల సంక్షేమశాఖ సిఫారసులను శ్రీ వి. వి. గిరిగారు సభవారికి అందజేశారు.

పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు వసతి సదుపాయాలు కలుగజేయడానికి ప్రత్యేకంగా ఒక అధికారవర్గాన్ని నియమించాలని కార్మిక సంక్షేమశాఖ చేసిన ముఖ్య సూచనను, మరికొన్ని సూచనలను సభవారు ఆమోదించారు.

కార్మికుల వసతి సదుపాయాలను పరిశీలించడం, సహకార గృహనిర్మాణ సంఘాలను ప్రోత్సహించి బీమా కంపెనీలు, బ్యాంకులు పెట్టుబడి పెట్టేటట్టు చూడడం మున్నగు కార్యక్రమాలను ఈ అధికారవర్గంవారు నిర్వహించవలసిన విధులని ఈ సందర్భంలో వివరించబడింది.

ఆహారధాన్యాలపై కంట్రోల్

గ్రామ పునర్నిర్మాణశాఖ సిఫారసులను డాక్టర్ జె. సి. కుమరప్ప చదివి వినిపించారు.

ఆహారధాన్యాలపై కంట్రోల్ తొలగించేటప్పుడు సంబంధమై కొన్ని కంట్రోల్స్ విధించాలని, పెద్ద ఎకరాలలో ఆహారధాన్యాలు పండించాలని, [illegible] పంటలు పండించడంపై కొన్ని నిర్బంధాలు విధించాలని సూచిస్తూ వేయబడిన ఒక తీర్మానం ఆమోదించబడింది.

వయోజనవిద్యా కేంద్రాలలో రెండేండ్లు పనిచేస్తేనే తప్ప పట్టభద్రులకు పట్టాలుయివ్వరాదని, గ్రామాలలో రెండేండ్లపాటు వైద్యసహాయం చేస్తేనే తప్ప వైద్యశాస్త్రంలో పట్టభద్రులైనవారికి పట్టాలు యివ్వరాదని చేసిన తీర్మానం, వయోజన విద్యాప్రచారంలో స్త్రీలపట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలనే తీర్మానం ఆమోదించబడినవి.

"సంఘసేవ—ప్రభుత్వంవిధి" అనే విషయంపై చర్చ సాగించిన సెక్షన్ సిఫారసులను ఆ సెక్షన్ కార్యదర్శి మిస్టర్ జాన్ బర్నబాస్ సభవారికి అందజేశారు.

విద్యాప్రబోధక చిత్రాలప్రదర్శనద్వారా ఉపన్యాసాలద్వారా మద్యనిషేధమనే సంఘ సంస్కరణను జయప్రదంగా అమలుపరచడానికి కృషి సాగించాలని, మద్యపానానికి అలవాటుపడినవారు శారీరకంగా, మానసికంగా పడుతున్న బాధలను తొలగించడానికి వైద్యసహాయం ఇవ్వాలని మంత్రి గురుపాదం చేసిన సూచన, వ్యభిచార నిరోధానికి ప్రభుత్వం అమలుపరచవలసిన శాసనాలనుగురించి లోగడ చేసినసూచనలు ఆమోదించబడినవి.

శరణార్థుల సముద్ధరణశాఖ సిఫారసులను ఆ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎల్. వి. జైన్ చదివి వినిపించారు. ఎక్కువసేపు చర్చలేకుండా ఆ సిఫారసులను సభవారు ఆమోదించారు.

అన్ని తీర్మానాలు ఆమోదించబడిన పిమ్మట డాక్టర్ జల్‌కరా సభ్యులకు కృతజ్ఞత తెల్పారు.

సాంఘిక సమస్యల పరిశీలకసంఘం

మద్రాసు, డిశెంబర్ 23—

అఖిలభారత సంఘసేవక కేంద్ర కార్యవర్గం నేటి ఉదయం మౌంట్‌రోడ్డులోని గవర్నమెంట్ హౌస్‌లో శ్రీ వి. భాష్యం అయ్యంగార్ అధ్యక్షతను సమావేశమై క్రింది సభ్యులతో సాంఘిక సమస్యల పరిశీలక సంఘాన్ని నియమించింది:

డాక్టర్ జె సి. కుమరప్ప, డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, డాక్టర్ (మిస్) కె. హెచ్. కామా, ప్రొఫెసర్ హెచ్. ఏ. మైత్రి, మిస్టర్ జె. టి., డాక్టర్ బి. నటరాజన్, డాక్టర్ ఎమ్. వి. మూర్తి, శ్రీ కె. జి. శివస్వామి, లెఫ్టినెంట్ కర్నల్ కే. కె. లక్ష్మణన్, డాక్టర్ జె. ఎఫ్. బల్‌సారా, మిస్టర్ జాన్ బర్నబాస్ (కన్వీనర్).

ఇండియాలోని పెక్కు రాష్ట్రాలలో సమగ్రంగా పరిశీలన జరపవలసిన సాంఘిక సమస్యలను గురించి అఖిలభారత సభకు ఈ సంఘంవారు తగు సూచనలు చేస్తారు.

ఈమారు కార్యవర్గసమావేశం 1949 ఏప్రిల్ మూడవవారంలో బొంబాయిలో జరపడానికి నిశ్చయించబడింది.

ధాన్యసేకరణలో తగుదల

మద్రాసు, డిశెంబర్ 24—

డిశెంబర్ 18 వ తేదీతో అంతమైనవారంలో చెన్నరాష్ట్రంలో 21,711 టన్నుల బియ్యం సేకరించబడినవి. ఆ క్రిందటివారంలో 15,700 టన్నులు సేకరించబడినవి

రాష్ట్రంలో డిశెంబర్ 18 వ తేదీని 1,72,852 టన్నుల బియ్యం, 11 వ తేదీని 1,74,986 టన్నుల బియ్యం నిల్వవున్నవి.

డిశెంబర్ 23 వ తేదీని చెన్నపురిలో 6,258 టన్నుల బియ్యం నిలవవున్నవి ఈ కోటా 20 రోజులకు సరిపోతుంది

పత్రికలకేగాకుండా వివిధంగా కూడా న్యూస్ ప్రింట్ వాడకానికి అనుమతిస్తూ 1948 సెప్టెంబర్ 24 వ తేదీన జారీచేసిన ఉత్తరువులను మరికొంత కాలం పొడిగించడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించిందని న్యూఢిల్లీ వార్త.

మత ప్రసక్తిలేని ప్రజాస్వామిక రాజ్యం

"భౌతిక దృష్టిని పెంపొందించేది కారాదు"

భారత చారిత్రక మహాసభలో సర్ శ్రీనివాసవరదాచారిగారి హెచ్చరిక

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 25—

భారత చారిత్రక మహాసభకు ఫెడరల్‌కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సర్ శ్రీనివాస వరదాచారిగారు వేలిపుదయం ప్రారంభోత్సవం జరుపుతూ, మతంతో ప్రసక్తిలేని ప్రజాస్వామిక రాజ్యం" (సెక్యులర్ స్టేట్) అనే పద ప్రయోగానికి తప్పుగా అర్థం చెప్పుకుంటున్నందువల్ల—తప్పుగా అన్వయించుకొంటున్నందువల్ల అంత ప్రమాదమేమీ సంభవించకపోదని విస్లేష్య వైఖరిని వహించడం తగదని హెచ్చరించారు.

ఆయన తన ప్రసంగక్రమంలో యింకా ఇలా అన్నారు:

[illegible]

గాంధీజీ నిర్యాణానికి సంతాపం

[illegible]

(మిగతా 7 వకాలంలో)

చైనా: నాన్‌కింగ్ కొత్త రక్షణ శ్రేణులకు వేలకువేలుగా చాంగ్ సేనల కదలిక

ఉత్తర హూపేలో కమ్యూనిస్టు సైన్యాలచే పెద్ద పెట్టున కొత్త ముట్టడుల ప్రారంభం

నాన్‌కింగ్, డిసెంబర్ 25—

నాన్‌కింగ్ భావి అటోఇటో తేలిపోగల యుద్ధం ఇక త్వరలో ప్రారంభం కానున్నందున పూర్తిగా సన్నద్ధులైన చాంగ్‌కై-షేక్ సైనికులు వేలకువేలుగా నగరంచుట్టూ వున్న కొత్తరక్షణ శ్రేణులకు కదలి వెళుతున్నారని తెలుస్తున్నది. వాతావరణ ప్రాతికూల్యం కారణంగా ఎనిమిది రోజులనుంచి నిస్తబ్దంగా వున్న బంగ్‌పూరంగంలో ఏక్షణంలోనైనా కమ్యూనిస్టుల ముట్టడి ప్రారంభం కాగలదనుకొంటున్నారు.

ఉత్తర హూపే రాష్ట్రంలో కమ్యూనిస్టు సైనికులు పెద్దపెట్టున కొత్త ముట్టడి ప్రారంభించారు.

నాన్‌కింగ్‌కు వుత్తరంగా 100 మైళ్ళ దూరంలోని బంగ్‌పూ రంగంలో ఏర్పడ్డ ప్రతిష్టంభన పరిస్థితిని పురస్కరించుకొని పెక్కు ప్రభుత్వ సైనికదళాలు యాంగ్సీనదికి వుత్తరంగా వునప్పుడూ యుత్తం చెయ్యబడ్డాయి. మరీన్ మీదుగా కొన్ని కొత్త సైనికదళాలు వంపబడ్డాయి.

[illegible]

టినిసిన్ రక్షణ

బ్రిటిష్ వాణిజ్యసంఘం వినతి

[illegible]

షాంగ్‌హైకు అమెరికన్ నౌకాదళ సైనికులు

విద్యార్థుల ఆక్షేపణ

[illegible]

కరెన్సీ విలువలో ఒడుదుడుకులు

[illegible]

చైనా పార్లమెంటుకు కొత్త అధ్యక్షుడు

[illegible]

పోప్ ఆగ్రహోద్రేకం

టోజో రక్షణ విషయంలో

వాటికన్‌సిటీ, డిసెంబర్ 28—

జనరల్ టోజోను రక్షించవలసినదిగా పోప్ అమెరికాకు విజ్ఞాపన చేశాడని నేడు తెలుస్తున్నది.

జపాన్‌లోని కేథలిక్ మతస్థులు కొందరు జనరల్ టోజో విషయంలో విజ్ఞాపన చేసిన మీదటనే పోప్ యునైటెడ్ స్టేట్స్‌కు విజ్ఞప్తి పంపడం జరిగింది.

ఈ వినతి మూలంగానే మరణదండన అమలు జరపడంలో కొంత విలంబన జరిగింది.

"యుద్ధం ముగిసి మూడేళ్లయిన పిదప ఈ శిక్ష అమలు జరపడం శోచనీయము"ని పోప్ అన్నాడు.

జనరల్ టోజో మరణవార్తను రేడియోలో విని అనేకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చారు.

"మేము ఈ సందర్భంలో చెప్పవలసింది ఏమీ లేదు. నాతల్లి మన స్థానాన్ని మీరు గ్రహించవలసిందే" అని జనరల్ టోజో రెండవ కుమారుడు అన్నాడు.

ఇండియా సోషలిస్టుపార్టీ

అక్నో, డిసెంబర్ 24—

[illegible]

బ్రిటిష్ లేబర్ పార్టీ నిర్మాణ పందాలో ఇండియా సోషలిస్టు పార్టీ నిర్మాణం చేయడానికి పార్టీనాయకులు ఆలోచిస్తున్నారని అనుకుంటున్నారు.

బర్మాలో భారతీయుల ప్రతిపత్తి

థాకిన్ నూ ప్రకటన

రంగూన్, డిసెంబర్ 25—

[illegible]

బర్మా ప్రజల దృక్పథాన్ని గురించి, తదనుగుణంగా వర్తించదలచినవారు రాజ్యాంగ విధాన నియమాలను లోబడి బర్మీస్ పౌరసత్వాన్ని పొందవచ్చునన్నారు.

బర్మీస్ ప్రజలతో ఎట్టి విద్వేషాలు లేకుండా సంపూర్ణ సమరసభావంతో జీవించవలసిందిని ఆయన భారతీయులకు విజ్ఞాపనచేశారు కూడా.

కామన్‌వెల్త్ శక్తి సంపదలు

క్రిస్మస్ సందేశంలో జార్జిరాజు వివరణ

లండన్, డిసెంబర్ 25—

"పరిణామ శీలమైన జగత్తులో మన కామన్‌వెల్త్-బ్రిటిష్ కామన్‌వెల్త్-కూడా అనివార్యంగా క్రమవికాసం చెందుతూవుంది. అయితే, మన ప్రజలు ఎక్కడ నివసించినా స్వతంత్రతకు విశేష వ్యాప్తినివ్వాలనే ప్రాచీనకాలపు పరమ ధర్మాన్ని నెరవేరుస్తున్నందున, అది వెనుకటికంటె బలవత్తరమయిందే కాని బలహీనం కాలేదు. ఈ కార్యభారంలో నా బాధ్యతను నేను నెరవేర్చ గలుగుతున్నందుకు గర్వపడుతున్నాను" అని ఆరవ జార్జిరాజు నేడు బ్రిటిష్ ప్రజలకు, కామన్‌వెల్త్ ప్రజలకు అందజేసిన క్రిస్మస్ సందేశంలో అన్నారు.

ఇదివరలో వలెనార్ ఫోక్‌లోని శాండ్రింగ్‌హాం ఎస్టేట్ నుంచిగాక, తొలిసారిగా బకింగ్‌హాం భవనం నుంచి ఈ సందేశాన్ని రేడియోలో బ్రాడ్‌కాస్ట్ చేస్తూ జార్జిరాజు ఇంకా ఇలా అన్నారు:

"భౌతికం ఈ జాతికి తన ప్రాముఖ్యాన్ని, ప్రాధాన్యాన్ని కోల్పోలేదు. పరిపాలన విధానాలలో ఎట్టిమార్పులు సంభవించినప్పటికీ వాటి నిమిత్తం లేకుండా రాజుకు, ప్రజలకు మధ్య పెంపొందదగు శాశ్వతిక ప్రేమానురాగాలకు అది మూలాధారమని చెప్పవచ్చు.

"క్రిస్మస్ పండుగరోజున మీతో మాట్లాడడం నాకు ఎంతో సంతోషంగా వున్నది. మీకందరకు [illegible]

[illegible]

శాంతి విధ్వంసకులను బహిష్కరించాలి

క్రిస్మస్ రోజున పోప్ సూచన

వాటికన్, డిసెంబర్ 24—

న్యాయసూత్రాలకు భిన్నంగా వర్తించే రాజ్యాలను శాంతివిధ్వంసకులుగా భావించాలని, సభ్య మానవసంఘం అట్టి రాజ్యాలను "వెలి"వేయాలని పోప్ క్రిస్మస్ సందర్భాన రేడియోలో [illegible]

[illegible]

మిత్రరాజ్యసమితిని భక్తి విశ్వాసాలతో సేవించండి

ప్రపంచ ప్రజలకు డాక్టర్ ఇవాట్ క్రిస్మస్ సందేశం

[illegible]

భద్రతాసంఘం తీర్మానంపై ఇండోనీసియా అసంతృప్తి

జావాలో శాంతిస్థాపనకై ఆసియా రాజ్యాలు పూనుకోగలవని విశ్వాసం

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 26—

ఇండొనీసియాలో డచ్, ఇండొనీసియన్ రిపబ్లికన్ సైన్యాలు వెంటనే యుద్ధాన్ని విరమించాలంటూ భద్రతాసంఘంవారు చేసిన తీర్మానంపట్ల ఢిల్లీలోని రిపబ్లికన్ వర్గాలవారు మిక్కిలి అసంతృప్తి వెలిబుచ్చారు.

రిపబ్లికన్ వర్గాలవారు ఒక ప్రకటన చేస్తూ, "ఇట్టి అసంతృప్తికర నిర్ణయాన్ని భద్రతాసంఘంవారు చెయ్యడం, ఇండొనీసియాలో శాంతి స్థాపనకై ఆసియా, మధ్యప్రాచ్య, దూరప్రాచ్య రాజ్యాలు చర్యలు తీసుకోడానికి ప్రోద్బల మివ్వగలదని మే మిప్పుడు గట్టిగా నమ్ముతున్నాము" అని పేర్కొన్నారు.

ఢిల్లీలోని ఇండొనీసియన్ నాయకులు చేసిన ప్రకటనలో ఇంకా ఈ క్రింది విధంగా పేర్కొనబడింది:

"డచ్ సైన్యాలు పూర్వపు స్థానాలకు నిర్గమించకుండా యుద్ధ విరమణ జరపాలనే ఆదేశంవలన డచ్ దురాక్రమణ పరులకు మరింత బలం చేకూరడం మాత్రమే జరగగలదు.

"డచ్ సైన్యాలు తమ పూర్వపు స్థానాలకు నిర్గమించాలనే అమెరికన్-ఆస్ట్రేలియన్ తీర్మానాన్ని భద్రతా సంఘంవారు నిరాకరించడం అత్యంత శోచనీయం. ఎందుకంటే, ఇండొనీసియాలో తిరిగి శాంతిని స్థాపించాలంటే ఇండొనీసియన్ సైన్యాలు వెనక్కి పోవడం ముఖ్యం."

"భద్రతాసంఘంవారు ఈ షరతును నిరాకరించడం, దురాక్రమణకు దోహద మివ్వడమని మా అభిప్రాయం.

[illegible]

తున్న స్థానాలనుంచి మధ్యవర్తిత్వ సంఘంవారి పరిశీలకులను కూడా డచ్ వారు పొమ్మన్నారు. ఇందువల్ల డచ్ సైన్యాల దురాక్రమణ నిరాటంకంగా సాగగలదు."

డచ్‌వారి కోరికలకు దోహదమివ్వడమే

[illegible]

కామన్‌వెల్త్‌తో ఇండియా సంబంధం

"న్యూ స్టేట్స్‌మన్" వ్యాఖ్య

లండన్, డిసెంబర్ 24—

బ్రిటిష్ వారపత్రిక "న్యూ స్టేట్స్ మన్" జయపూర్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభను గురించి నేడు వ్యాఖ్యానిస్తూ ఇండియా ప్రభుత్వం కామన్వెల్త్‌తో సంబంధ బాంధవ్యాలను కొనసాగించడానికి [illegible]

కాంగ్రెసువాదుల సభ్యవర్తన ప్రమాణం

తన సవరణను గురించి శ్రీ మిశ్రా వివరణ

అలహాబాదు, డిసెంబర్ 24—

కాంగ్రెస్ వాదుల సభ్యవర్తన ప్రమాణానికి సంబంధించిన తీర్మానానికి జయపూర్ కాంగ్రెస్ విషయ నిర్ణయసభలో తాను ప్రతిపాదించిన సవరణను గురించి శ్రీ మహేశదత్ మిశ్రా నేడు క్రింది ప్రకటన చేశారు:

"డిసెంబర్ 19వ తేదీన గాంధీనగర్‌లో జరిగిన విషయనిర్ణయ సభ కార్యక్రమాన్ని గురించి. ఆ క్రిందటిరోజు సమావేశంలో నా సవరణతో ఆమోదించబడిన కాంగ్రెస్‌వాదుల సభ్యవర్తన ప్రమాణానికి సంబంధించిన తీర్మానంపై తిరిగి చర్చజరగడాన్ని గురించి అనేకమంది అనేక విధాలుగా భావించడం జరుగుతున్నది."

"కొందరు భావిస్తున్నట్లుగా ఇదివరలో కాంగ్రెస్ మంత్రులు చేసిన పనులకు అభిశంసనగా ఆ సవరణను నేను ప్రతిపాదించలేదు, కాంగ్రెస్ వాదులు అందులోనూ శాసనసభ్యులు ఆదర్శప్రాయులుగా వ్యవహరించాలనే అక్యాన్నిక ఆ కయాన్ని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానంలో పేర్కొనడం జరిగింది. మంత్రుల పట్ల గౌరవంతో కేంద్రనాయకులు మాత్రమే ప్రజలకు అభిప్రాయులుగా వుండటానికి ఎక్కువ అవకాశాలు వున్నవని వివరిస్తూ విషయనిర్ణయ సమావేశంలో కొద్దిసేపు ఉపన్యసించాను. నా సవరణవలన తీర్మాన లక్ష్యంలోగాని, అర్థంలోగాని ఎలాంటి మార్పు జరగలేదు. అదీగాక ఈ తీర్మానం వెనకటిచర్యలకు విమర్శనగా భావించరాదని, భవిష్యత్తులో మార్గదర్శకం కాగలదనే భావంతో ఆమోదించాలని కూడా కోరాను. నా సవరణ అభిశంసన తీర్మానంగా భావించడానికి అవకాశం ఇవ్వదని ఇప్పటికి నేను అభిప్రాయపడుతున్నాను."

"కాని అగ్రనాయకులు ఈ తీర్మానాన్ని మతాంతర దృక్పథంతో అర్థంచేసుకోవడంవల్ల ఆ తీర్మానాన్ని [illegible]

(1వ కాలం తరువాయి)

[illegible]

హిందూమహాసభ భవితవ్యం

ఢిల్లీలో అఖిలభారత సంఘం చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 25— [illegible]

ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం

శ్రీ భోపట్కర్ సమర్థన

[illegible]

చెన్నపురి ఆంధ్రమహాసభ కళా మహోత్సవాలు

శ్రీ హరీంద్రనాథ చటోపాధ్యాయ ప్రారంభోత్సవం

మద్రాసు, డిసెంబర్ 25— [illegible]

"విప్రనారాయణ" ప్రదర్శనం

స్థానం నరసింహారావుగారికి సన్మాన సన్మాహం

[illegible]

భారత చిత్రకళ ప్రపంచానికి శాంతిదూత

లలితకళా ప్రదర్శనన్ని ప్రారంభిస్తూ శ్రీమతి రుక్మిణీదేవి ఉద్బోధన

మద్రాసు, డిసెంబర్ 25— [illegible]

సంయుక్త కర్ణాటక రాష్ట్ర నిర్మాణం

ఉప్రధాని శ్రీ దివాకర్ అభిప్రాయం

మద్రాసు, డిసెంబర్ 26— [illegible]

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ ఏకాదశి ఆదివారం డిసెంబర్ 26-వ తేదీ

[illegible]

రేడియో ప్రోగ్రాములు

మంగళవారం, డిసెంబర్ 28

విజయవాడ

[illegible]

మద్రాసు

[illegible]

ఇండియా జనపనార పరిశ్రమ

మిల్లులకు తగినంత లేకపోగా విదేశాలకు ఎగుమతి

[illegible]

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

ఇండియా అంతటికీ 700 కోట్ల పెట్టుబడి అవసరమట

[illegible]

డాక్యుమెంటరీ చిత్రాలు

విజ్ఞాన ప్రచారక సాధనాలని శ్రీ దివాకర్ ఉద్బోధన

[illegible]

విజయవాడ పురపాలక సంఘం

కార్మికులకు ఇన్యూరెన్సు సౌకర్యాలు

[illegible]

మధ్యభారత్ యూనియన్ లోటు బడ్జెట్టు

[illegible]

కలకత్తాలో జాతీయ ట్రేడ్‌యూనియన్ సంస్థ

కలకత్తా, డిసెంబర్ 24— [illegible]

ఆంధ్రా యూనివర్సిటీ

ఎస్. బి. వి. ఎస్. పరీక్షా ఫలితాలు

[illegible]

హిందీ చంద్రలేఖ

కలకత్తాలో ప్రదర్శనం ప్రారంభం

[illegible]

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "India Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 307
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
28-12-1948

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

అల్లాబాద్‌లో సుప్రీం కోర్టు

అల్లాబాద్, డిశెంబర్ 25—

నవభారత రాజ్యాంగ విధానం ప్రకారం నెలకొల్పబడవలసివున్న సుప్రీం కోర్టును అల్లాబాద్‌లో స్థాపించాలని ఆలోచన జరుగుతున్నట్లు తెలియవస్తున్నది.

ప్రస్తుతం ఇక్కడవున్న శ్రీ ఎస్. వి. గాడ్గిల్ (ఇండియా ప్రభుత్వం పర్క్సు శాఖామంత్రి) ఇక్కడి ప్రభుత్వ భవనాన్ని తనిఖీచేసి, సుప్రీంకోర్టు ఉపయోగానికి అది పనికివస్తుందేమో తెలియజేస్తాడట.

తాజా వార్తలు

నానకింగ్, డిశెంబర్ 27—

డాక్టర్ సన్‌ఫో ప్రభుత్వం కమ్యూనిష్టులతో కడకంట యుద్ధం కొనసాగిస్తుందని జనరల్ చాంగ్‌కై-షేక్ నేడు ప్రకటించాడు.

న్యూఢిల్లీ, డిశెంబర్ 27—

ఇండొనీసియాలో డచ్ సైన్యానికి వ్యతిరేకంగా రిపబ్లికన్‌లు గెరిల్లా యుద్ధకాండను దిగ్విజయంగా కొనసాగిస్తున్నారని నేడు న్యూఢిల్లీలో ఇండొనీసియన్ ప్రతినిధి కార్యాలయం చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

‘ప్రస్తుత ఆర్థిక పరిస్థితులదృష్ట్యా భాషాప్రయుక్త విభజన పొసగదు’

బెంగుళూర్ సభలో ఇండియా ప్రధానమంత్రి విస్పష్ట ప్రకటన

జయపూర్ కాంగ్రెస్ నియమించిన ఉపసంఘం సమస్య పునఃపరిశీలన చెయ్యగలదని వివరణ

బెంగుళూరు, డిశెంబర్ 27—

జయపూర్ కాంగ్రెస్ మహాసభచే నియమించబడిన ఉపసంఘం (పట్టాభి, పటేల్, నెహ్రూ) భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సూత్రాన్ని తిరిగి ఆది నుంచీ పరిశీలించగలదని నేడిచ్చట బెంగుళూరు పురపాలక సంఘం తనకు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ స్పష్టపరిచాడు.

భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సూత్రంపై వివాదానికిది సమయం కాదని వివరిస్తూ, ప్రస్తుతం ఆర్థిక స్థితి అత్యంత క్లిష్టంగా వుండడంచేత, భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన వాదం నూటికి నూరుపాళ్లు నిరాక్షేపణీయమైనదే అయినప్పటికీ, ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం దృష్ట్యా భాషాప్రయుక్త రాష్ట్రాల విభజన అసంభవమని ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ అన్నాడు.

ఇండియా ప్రజలు ఇకమీద వెనుకంజ వేయరు. స్వాతంత్ర్య సంపాదన తర్వాత మనం సంకుచిత మనస్కులై దేశ భవిష్యత్తును కుంచించే సమస్యల విషయంలో ప్రమత్తులై వుండకూడదు. భారత దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల ప్రాధాన్య నిర్ణయం ప్రజల అభిప్రాయంపై ఆధారపడివుంది. భారతదేశం మొత్తం అభివృద్ధికి వారు ప్రాధాన్యమిస్తారా? దీనిని అలావుంచి రాష్ట్ర మత వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తారా? ఈ ప్రశ్నలను ప్రతివారు తనకుతానే వేసుకోవాలి. మన లక్ష్యం సిద్ధించింది. గనుక ఇక రాష్ట్రాల సమస్యలు అంతకంటే చిన్న సమస్యలు పరిష్కరించాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇది చాలా ప్రమాదకరమైన భావం. వాటినిగురించి ఆలోచించకూడదని కాదు నేనవేది. వాటికి అగ్రస్థానం ఇవ్వనేరాదనే ...

యుద్ధం అనివార్యమా?

“మత విద్వేషాన్ని సహించం”

భాషాప్రయుక్తరాష్ట్రాలు

(మిగతా 2 వ పేజీలో)

ఇండియా పారిశ్రామికాభివృద్ధి

విదేశాలపై ఆధారపడడం తగదని సర్దార్ బలదేవసింగ్ ఉద్బోధన

కలకత్తా, డిశెంబర్ 28—

(7 వ కాలం తరువాయి)

డచ్ ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదట

డచ్ దురాగతాలకు బ్రిటిష్, అమెరికాల మద్దతు

మాస్కో రేడియో ఆరోపణ

లండన్, డిశెంబర్ 28—

సమ్మర్ వెల్స్ అస్వస్థత

మంచుకో పడిపోవడం మూలంగా

వాషింగ్టన్, డిశెంబర్ 27—

పాలస్తీనాలో బ్లాకౌట్

ఇజ్రాయల్ నిర్ణయం

నెగెవ్ రంగంలో ఇంకా పోరాటం

టెలివివ్, డిశెంబర్ 27—

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ విషయమై రాయబారాలు కొనసాగడం యుద్ధ విరమణ పిమ్మటనే

—ఇండియా ప్రభుత్వ వైఖరి వివరణ

మద్రాస్, డిశెంబర్ 28—

“కాశ్మీర్ కమీషన్ లోగడ చేసిన యుద్ధవిరమణ తీర్మానాన్ని పాకిస్థాన్ నిర్నిబంధంగా అమలుజరిపేవరకు ప్లెబిసైట్ ప్రసక్తి లేదు, రాదు” అని ఇండియా ప్రభుత్వ రవాణా శాఖామంత్రి శ్రీ ఎస్. గోపాలస్వామి అయ్యంగార్ నేటి రాత్రి అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో జరిపిన ఇంటర్వ్యూ సందర్భాన ఉద్ఘాటించారు.

కాశ్మీర్ కమీషన్ సభ్యుడు డాక్టర్ లోజానోతో ఇటీవల జరిపిన సంభాషణలను పేర్కొని ఆయన ఇలా అన్నాడు:

“ఇండియా ప్రభుత్వానికి సంబంధించినంత వరకు, శాంతియుత పరిష్కారాన్ని సాధించడంలో కమీషన్‌కు తోడ్పడడమే మా ఆశయం కాగలదని తెలియజేశాము.”

ప్లెబిసైట్ నిర్వహణకు సంబంధించే చర్చలు జరిగినట్లు కొన్ని పత్రికలలో ప్రకటించినవార్తలను గురించి ప్రశ్నించగా ఒకవేళ ఎప్పుడైనా, ప్లెబిసైట్ నిర్వహింపదగు నిర్ణయం జరిగితే, మొత్తం మీద అనుసరించదగు కొన్ని నియమాలను గురించి మాత్రం చర్చలు జరిగినవని ఆయన అన్నారు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఇంకా ఈ విధంగా అన్నారు:

“ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం వైఖరి అతి స్పష్టంగా వున్నది. కాశ్మీర్ కమీషన్ గత ఆగస్టు మాసంలో యుద్ధం విరమించవలసినదని ఆదేశిస్తూ చేసిన తీర్మానాన్ని పూర్తిగా అమలు ...

(మిగతా 3 వ పేజీలో)

డాక్టర్ సోకర్నోను ద్వీపాంతరవాసానికి పంపించారా?

విడుదల చేసినట్టు నటించి జావానుంచి ఎక్కడికో డచ్‌వారు ఎత్తుకొని పోయినారట

బటేవియా, డిశెంబర్ 28—

డచ్ అధికారులు ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నోను, ఇతర రిపబ్లికన్ నాయకులను జావానుంచి విమానంలో ఎక్కడకో తీసుకుపోయారని నేడిక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. బహుశా రిపబ్లికన్ నాయకులను జావా, సింగపూర్‌ల మధ్యగల ఒక చిన్నద్వీపానికి చేర్చివుంటారని ఈ వర్గాలవారు ఊహిస్తున్నారు.

రిపబ్లికన్ నాయకులను గొనిపోతున్న డచ్ విమానం కొద్ది రోజులక్రిందట బటేవియాలో కొంతసేపు ఆగిందనికూడా ఈ వర్గాలవారు తెలుపుతున్నారు.

“యుద్ధవిరమణ ఒడంబడికలోని షరతులకు అనుగుణంగానే ఆ ఒడంబడిక రద్దు గావించబడినప్పటికీ, డచ్‌వారు యుద్ధాన్ని ప్రారంభించడం 1947, జనవరి 1 వ తేదీని భద్రతాసంఘం ...

గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించడానికి రిపబ్లికన్‌ల సంకల్పం

భద్రతా సంఘానికి త్రైరాజ్య సంఘం నివేదిక

బటేవియా, డిశెంబర్ 28—

యథాపూర్వస్థానాలకు డచ్ సేనల ఉపసంహరణ

యుద్ధ విరమణ ఉత్తరువును పాటించడానికి ఇండొనీసియన్ రిపబ్లిక్ షరతు

బటేవియా, డిశెంబర్ 28:

భద్రతాసంఘం ఆదేశం ప్రకారం ఇండొనీసియాలో యుద్ధవిరమణ ఉత్తరువును అమలు జరిపి, డచ్‌వారితో తిరిగి సంభాషణలను ప్రారంభించడానికి రిపబ్లికన్ ప్రభుత్వం పెట్టిన షరతులను నేడు ఆగ్నేయ ఆసియాలోని రేడియోస్టేషన్‌లు ప్రకటించాయని నెదర్లెండ్స్ ఈస్ట్ ఇండీస్ వార్తాసంస్థ “అనీతా” తెలుపుతున్నది.

ఈ వార్త ప్రకారం “రిపబ్లికన్ ఆపద్ధర్మ ప్రభుత్వం” తరపున ఆర్థిక మంత్రి డాక్టర్ షరీపుద్దీన్ రేడియో ద్వారా ఒక ప్రకటన చేస్తూ డచ్‌వారు నిర్బంధంలో వుంచిన రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నోను, ఇతర రిపబ్లికన్ నాయకులను తక్షణం విడుదల చేయవలె ...

... ఆక్రమించుకొన్నవని విన్నవించబడిన ... సైనికకార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

మధ్య జావాలో డచ్ సేనలు ప్రాగన్ ... కాలి, మాగెలాంగ్, సురకార్తా ... ప్రాంతాలలో శత్రువిశ్లేషణ కార్యక్రమంలోని ... మైవున్నవనికూడా ఆ ప్రకటనలో వున్నది.

డచ్ ప్రకటనలో ఇంకా యిలా వున్నది:

“తూర్పు జావాలో ఇటీవల రిపబ్లికన్ ప్రభుత్వ సైనికదళాలకు, కమ్యూనిష్టులకు మధ్య ...

డచ్‌వారిచే మరికొన్ని పట్టణాల ఆక్రమణ

“ముందు నుయ్యి, వెనక గొయ్యి”

భద్రతాసంఘంవారి ఆదేశంపై డచ్ మంత్రివర్గంలో ఎడతెగనిచర్చ

హేగ్, డిశెంబర్ 28—

(మిగతా 1 వ కాలంలో)

టెండర్ నోటీసు

I కృష్ణాజిల్లా బోర్డులో యీ దిగువ వుదహరించిన పనులకు ది 20-1-1949 సాయంకాలము 4 గంటలలోగా హైవే యింజనీయరుగారి ఆఫీసులో—డివిజనల్ యింజనీయరుగారివల్ల సీల్డు టెండర్లు తీసికొనబడును.

నం. పని వివరము షుమారు ఖరీదు డిపాజిట్టు

(1) పుల్లేరు కాలువ మీద చిన్న వోగి —కాలవద్ద వంతెన కట్టుట. రు 61,000/- రు 2,500/-

(2) [illegible] డిటో పెద [illegible] గిరాల వద్ద వంతెన కట్టుట రు 72,000/- రు. 3,600/-

(3) 29/4-5 మైలు [illegible] బందరు [illegible] వ మీద [illegible] వద్ద వంతెన కట్టుట రు 79,000/- రు 3,600/-

II డిపాజిటు కట్టకుండా టెండరు పెట్టిన అంగీకరింపబడవు.

III టెండరు ఫారాలు డాక్యుమెంట్లు ది 4-1-1949 తేదీ వరకూ ఆఫీసు రోజులలో 11 గం॥ మొదలు 5 గం॥ వరకు అమ్మబడును. యేవిధమైన టెండరు షెడ్యూలు టెండరు - టెండరు డాక్యుమెంట్లు ఖరీదు రు.1-0-0.

[illegible] షరతులు మామూలు.

(సం) హెచ్. ఆర్. [illegible]రావు.
డివిజనల్ యింజనీరు (H) కృష్ణా.
డివిజనల్ యింజనీరు హైవేసు ఆఫీసు
చిలకలపూడి, 21-12-48.

టెండరు నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటీ.

[illegible] ఎలిమెంటరీ స్కూలు భవనము (ఎస్టిమేటు మొత్తం రు. 9,880) [illegible] ఈ దిగువ సంతకం చేసినవారిచే సీలు టెండర్లు ది 4-1-1949 వ తేదీ సాయంత్రం 4 గం॥ లోపుగా దాఖలు చేసుకొనబడును. టెండరు [illegible] ది 4-1-1949 వ తేదీ సాయంత్రం 4 గం॥ లోపుగా [illegible] మునిసిపల్ కౌన్సిల్ కట్టిన [illegible] పనుల వివరములు [illegible] ఆఫీసులో [illegible] తెలుసుకొనవచ్చును. టెండర్లు 4-1-1949 తేదీ సాయంత్రం 4½ గం॥ తెరువబడును. ఆమోదించబడిన టెండరుదార్లు పనులు 25-2-1949 వ తేదీ లోపుగా పూర్తిచేయవలెను.

(సం) వి సుబ్రహ్మణ్యం,
కమిషనర్.
ది 28-12-1948

ప్రకటన

శ్రీ [illegible] సూర్యనారాయణరావుగారిని 20-12-48 [illegible] సెలవిలో మా దినపత్రిక [illegible] ఏమీ [illegible] చినాము.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ఇన్‌ఫ్లేషన్ తగ్గింపు చర్యలు

ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగా రిజర్వు బ్యాంకు ఉద్యోగులకు విజ్ఞప్తి

మద్రాసు డిసెంబర్ 27—

నిన్న సాయంకాలం రాజాజీహాల్‌లో జరిగిన అఖిలిండియా రిజర్వుబ్యాంకు ఉద్యోగుల మహా సభను మద్రాసు ప్రభుత్వం రెవిన్యూశాఖా మంత్రి శ్రీ కళా వెంకటావుగారు ప్రారంభిస్తూ, ఇన్‌ఫ్లేషన్ తగ్గింపుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో సహాయపడవలసిందని బ్యాంకు ఉద్యోగులను అభ్యర్థించారు. శ్రీ ఎమ్. చిదంబరం చెట్టియార్ సభకు అధ్యక్షత వహించారు.

చెలామణికి పంపేనోట్లసంఖ్య ఇదివరకటి కన్నా యిప్పుడు అధికంగావున్న సంగతి బ్యాంకు ఉద్యోగులకు తెలిసిన విషయమే నని అన్నారు. నోట్ల చెలామణికి సరిపోయేటట్లుగా ఉత్పత్తి పెరగక దొలావరకు తగ్గిపోవడంవల్ల విపరీత విషమ్యార పరిస్థితులు ఏర్పడినవని వ్యాఖ్యానించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వం తలపెట్టుచున్నదని ప్రభుత్వం చేసేకృషిలో తగువిధంగా సహాయపడటం బ్యాంకు ఉద్యోగుల విధియని వక్కాణించారు.

అనంతరం శ్రీ చిదంబరం చెట్టియార్ ప్రసంగిస్తూ అన్ని పరిశ్రమలలోను కార్మికులు, యజమానుల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొనాలని ఉద్ఘాటించారు.

మద్రాసు, డిసెంబర్ 27—

రైల్వే పనివారు సమంజసమైన వైఖరిని అవలంబించి సమ్మెచేయ కూడదనే నిర్ణయించుకోగలరనే తాను విశ్వసిస్తున్నాననీ, కాని, వారు తమవట్టును పిడివాదముగా పట్టుదలతో ప్రభుత్వం కూడా దృఢవైఖరిని అవలంబించి ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా వుండేటట్లు తగుచర్యలను తీసుకోగలదని శ్రీ ఎన్. జి. గోపాలస్వామి అయ్యంగార్ (ఇండియాప్రభుత్వం రైల్వేశాఖ మంత్రి) ఆంధ్రప్రభ విలేఖరికి నేడు తెలిపినారు.

ఆంధ్రప్రభ
[illegible]
194[illegible] డిసెంబర్ 28 మంగళవారం

మతం, సంస్కృతి

ప్రపంచ చరిత్రను సింహావలోకనం చేస్తే, మతంపేరిట జరిగిన హత్యాకాండ—మతంపేరిట సాగిన రక్తపాతం—మతం పేరిట ప్రదర్శించబడిన రాక్షసత్వం—ఇంతంత కాదని స్పష్టపడుతుంది.

ఏ మతాన్ని చూడబోయినా, అది పరాత్పరుని ప్రేమమయునిగా వర్ణించేదే, కరుణాపయోనిధిగా అభినుతించేదే.

అయినా, ఆ ప్రేమమయుని పేరిట, ఆ కరుణాపయోనిధి పేరిట ఆయన భక్తకోటికి చెందినవారు ఒకరి నొకరు కంటగించుకొనడం, ఒకరిపై మరొకరు క్రౌర్యాన్ని ప్రదర్శించడం, ఒకరికుత్తుక నొకరు ఉత్తరించ గోరడం—ఇది ఏ విధంగా సంభవమో మహాశ్చర్యం!

మత సూత్రాల ప్రాతిపదికలను చూడబోతే, మానవుని మానవునికి సన్నిహితుని చేయడం దాని పరమావధిగా గోచరిస్తుంది; మత బోధనల సారాంశాన్ని గమనిస్తే, మానవుని దేవతామూర్తిగా చేయడమే దాని ఏకైక లక్ష్యంగా కానవస్తుంది. అయినా, ప్రపంచ చరిత్రను పరికిస్తే, మానవుని మానవుని నుంచి వేరుచేయడానికి మతాలు కారణమైనంతగా, మానవుని కేవలం కిరాతకునిగా చేయడానికి మతాలు కారణమైనంతగా, మరేదీ కారణం కాలేదు. ఇది మహాకృత్యమే కాక, అత్యంత శోచనీయం కాదా?

వికాసాన్ని కోరేవారు, ప్రగతిని కాంక్షించేవారు, జగత్కళ్యాణాన్ని అభిలషించేవారు ఆర్థిక, సాంఘిక, రాజకీయాది వ్యవస్థలతో మత విశ్వాసాలకు ప్రసక్తి కూడదనడం ఎంతైనా సమర్థనీయ మనడానికి ప్రపంచ చరిత్ర పుటలనుమించి సాక్ష్యాధారాలు కావాలా?

మానవుని మానవునినుంచి వేరు చేయడానికి మతం తోడ్పడుతుండగా, మానవునికి మానవునితో సన్నిహితత్వాన్ని కూర్చడానికి సంస్కృతి దోహద మిస్తున్నదనికూడా ప్రపంచ చరిత్ర పుటలే ఉద్ఘాటిస్తున్నాయి.

మతం కంటె సంస్కృతి విశాలం, ఉదాత్తం, మహిమాన్వితం.

హిందూమతం, బౌద్ధమతం, జైనమతం, ఇస్లాం, క్రైస్తవమతం—ఇన్నింటి విగ్గు భారతీయ సంస్కృతిలో లేదా? ఈజిప్షియన్, బాబిలోనియన్, గ్రీక్, రోమన్, పర్షన్, చైనీస్ మొదలుగాగల వివిధ నాగరికతల ప్రభావం భారతీయ సంస్కృతిలో గర్భితమై లేదా?

అయినప్పుడు భారత సమైక్యతకు భారతీయ సంస్కృతి ప్రాతిపదిక కావలెనా? లేక, ఏదో ఒక మతం ప్రాతిపదిక కావలెనా?

హిందువుల సంస్థగా తిరిగి రాజకీయ రంగంలో ప్రవేశించడానికి హిందూమహాసభ చేసుకున్న తీర్మానం దృష్ట్యా ప్రతి భారతీయ పౌరుడు నేడు ఈ ప్రశ్నను వేసుకొనక తప్పదు గదా?

ఈ తీర్మాన సందర్భంలో ఇండియాలో ఉద్భవించిన ఏ మతానికి చెందినవారైనా హిందువులేనని నిర్వచించడం జరిగింది. ఏదైనా మతం ప్రాశస్త్యం అది ఉద్భవించిన ప్రాంతంపై ఆధారపడి వుంటుందా? అయితే, బౌద్ధమతం ఇండియాలో ఉద్భవించినదైనందున టిబెట్, బర్మా, సింహళం, చైనా, జపాను మొదలైనవన్నీ దాన్ని కంటగించుకోవలసిందేనా? ఈ దేశాలలో ఉద్భవించినట్టిది కాకపోయినా, వాటి సంస్కృతిని వికసింపజేయడానికి బౌద్ధమతం తోడ్పడలేదా?

సంస్కృతి వికాసానికి తోడ్పడి నంతవరకే మతం దాని విశిష్టతను కాపాడు కొనడమైనా, తన మనుగడను సార్థకం చేసుకొనడమైనా, ఈ పరిమితికి లోబడక, ఆర్థిక, సాంఘికాది వ్యవస్థలతో ప్రసక్తి పెట్టుకున్నంతనే మతం కలుషితమై పోవడమే కాకుండా, తాను స్పృశించిన ప్రతి దాన్నీ కలుషితం చేస్తుంది.

ఈ చిరసత్యాన్ని—ఈ నిత్య సత్యాన్ని—హిందూమహాసభ కాని, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కాని గుర్తించడం లేదు.

"ప్రమాదకరసంస్థ" అనే శీర్షిక కింద మేము మొన్న వ్రాసిన సంపాదకీయానికి ప్రత్యుత్తరంగా మాకు నేడు చేరిన అయిదు లేఖలలోను "సెక్యులర్ స్టేట్" స్థాపనపట్ల ఆర్. యస్. యస్. ప్రాతికూల్యం వహించడంలేదని పేర్కొనబడింది. ఈ సంగతేమి, భారత జాతీయ పతాకమును ఆర్. యస్. యస్. గౌరవించగలదని వారిద్వారా మేము వినగలగడమేమి సంతోషకర విషయాలే. కాని, ఈ సంస్థ సూచిస్తున్నట్టు భారతీయ సంస్కృతి కేవలం హిందూ మతానికి పరిమితమైనట్టిదా? భారతీయ సంస్కృతిని ఏదో ఒక మతానికి పరిమితం చేయడంకంటె స్వతంత్ర భారతానికి ఘోర ప్రమాదాన్ని ఊహించగలమా?

"మాది రాజకీయ పక్షం కాదు. హిందూ సంస్కృతి పునర్వికాస సాధనే మా లక్ష్యం" అని ఆర్. యస్. యస్. నాయకులు పేర్కొంటున్నారు. సంస్కృతి జోలికిపోని పక్షంలో ఆర్. యస్. యస్. రాజకీయపక్షం కావడమైనా సహించదగు విషయం కావచ్చు గాని, భారతీయ సంస్కృతీవాహిని వైశాల్యాన్ని తగ్గించి, దాన్ని వక్రమార్గానికి మళ్ళించ గోరడం కేవలం దుస్సహం కాదా?

భారతీయ సంస్కృతికి విషతుల్యమయ్యే ఏ సంస్థనైనా సహించడం వెయ్యి సంవత్సరాలనాడు భారతజాతి పతనానికి మూలమైన దుష్టశక్తులను సహించడమే.

ముస్లింలీగ్, లీగ్ నేషనల్‌గార్డ్స్, హిందూమహాసభ, ఆర్. యస్. యస్. మొదలైనవాటిపట్ల మా ప్రతికూలభావానికి కారణ మిదే. మతం విషయమై, సంస్కృతివిషయమై మా విశ్వాసాలలో భాగస్వాములు కాని వారితో వాదించడం వృథాశ్రమ. అందువల్ల ఈ విషయాన్ని మేము తిరిగి తరచబోము.

"ఇండియాలో వైజ్ఞానిక ప్రతిభకు కొదువలేదు"

బెంగుళూరులో వైజ్ఞానిక ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ పండిట్ నెహ్రూ అభిభాషణ

బెంగుళూరు, డిశెంబర్ 27—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇండియన్ సైన్సు ఇన్‌స్టిట్యూట్‌లో ఒక వైజ్ఞానిక ప్రదర్శనాన్ని ప్రారంభించారు ఇంజనీరింగ్ డిపార్‌మెంటు భవనంలో ఎలెక్ట్రికల్ కమ్యూనికేషను శాఖకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, వైజ్ఞానిక పరిశోధనను కొనసాగించవలసిన అవసరాన్ని గురించి, అధికోత్పత్తికి సంబంధించినంతవరకు ఈ పరిశోధన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించారు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"నేటి భారతదేశంలో వైజ్ఞానిక పరిశోధన త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నది. ఇండియాలో ప్రతిభావంతులైన వైజ్ఞానికులు ఉన్నారు విద్యార్థులలో మేధా సంపదకు కొదువలేదు. తగు అవకాశాలు ఇచ్చినట్లయితే మన యువకులు మంచి అభివృద్ధినే సాధించగలరు."

వైజ్ఞానిక పరిశోధకసంఘం చేసిన కృషిని గురించి ప్రస్తావించి, ఇండియాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న వైజ్ఞానిక కృషిని సమన్వయం చెయ్యవలసిన అవసరాన్నిగురించి వొక్కి వక్కాణించారు.

1 వ పేజీ తరువాయి

భాషా రాష్ట్రాలు

అందరికి విదితమే రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునిచే నియమించబడిన విచారణ సంఘం (ధార్ కమిటీ) నివేదికను ప్రకటించింది. దానిపై వాదోపవాదాలు జరుగుతున్నవని మీకో చాలా మందికి తెలిసివుండవచ్చు.

భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణసూత్రాన్ని (ధార్) కమిటీ [illegible] ఆమోదించలేదు. కాని, ఆ సిద్ధాంతాన్ని అది ఆమోదించలేదు. ఇటీవల జయపూర్ కాంగ్రెస్ మహాసభలో ఈ సమస్యను తిరిగి పరిశీలించేందుకు ఒక ఉపసంఘంకూడా నియమించబడింది ఆ ఉపసంఘం ఈ సమస్యను ఆమూలాగ్రంగా, తిరిగి పరిశీలిస్తుంది.

"ఏమైనప్పటికీ, భాషా ప్రయుక్త రాష్ట్రనిర్మాణ సూత్రంపై వాదోపవాదంతో గడపడానికి ఇది అదనుకాదు. రెండు ప్రధాన విషయాలను మనం గమనించాలి.

"ప్రస్తుత పరిస్థితులలో దేనికి ప్రథమస్థానం, దేనికి ద్వితీయస్థానం ఇవ్వాలి? వర్తమానంపైనే భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. నేను మనం పునాదులు వేయనిదే ముందు భవనాన్ని నిర్మించడం అసంభవం అదేవిధంగా మన దేశంకూడా.

"సంస్థానాల సమస్యకూడా వున్నది. ఈ సమస్యను చాలావరకు మనం పరిష్కరించగలిగినప్పటికీ ఇంకా పరిష్కరించవలసింది చాలా వున్నది కాగా, నేను రాజకీయంగా ఇండియాను సర్వశక్తివంతంచేయగల విషయాలనుగురించే ప్రధానంగా ఆలోచించి, సాధ్యమైనంతవరకు దానిని శక్తివంతమైన రాజ్యంగా చేయడానికి కృషి చేయడం అవసరం.

"అంతేకాదు. ఆర్థిక సమస్యనుకూడా మనం నిర్లక్ష్యం చేయలేము. క్లిష్టతరమైన ఆర్థిక సమస్యలను మనం ఎదుర్కొనవలసివున్న మాట ముమ్మాటికీ నిజం. భాషా ప్రయుక్తరాష్ట్ర విభజనకే నూటికి నూరుమంది సుముఖంగా వున్నప్పటికీ, ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, ఆర్థిక సంక్షోభం సంభవించకుండా రాష్ట్రాలను విభజించడం అసంభవం."

ఇన్‌ఫ్లేషన్ సమస్య

పిమ్మట ఇన్‌ఫ్లేషన్ సమస్యనుగురించి ముచ్చటిస్తూ ఇన్‌ఫ్లేషన్ నివారణకు చాపీగా ప్రభుత్వం కృషిచేస్తున్న మాట నిజమేనని ఆమోదిస్తూ అయితే చేస్తున్న స్వల్పకృషిని అత్యంత దృఢతరంగా ఇండియా ప్రభుత్వం చేస్తున్నదని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:—

"ఇండియా ప్రభుత్వం కృషి వలిస్తున్నదన డానికి సూచనలు కానవస్తున్నవి. ఇప్పటికే చాలా వరకు ఆర్థిక పరిస్థితి చక్కబడింది. ఇప్పటివ్వాడే దాన్ని అదుపులో పెటగలుగుతున్నాము. రెండు మూడు నెలలతో గమనార్హమైన అభివృద్ధి తథ్యం. ఆ పిదప కూడా ఇంకా విజయాన్ని సాధించగలము. ఇండియా ప్రభుత్వ కృషినిగాని మరే ప్రభుత్వ కృషినిగాని పరిశీలించడానికి అది ఎంతవరకు సామాన్య ప్రజలస్థితిని చక్కబరచగలిగింతన్న దే ప్రమాణం, ఇటీకం మేము అంతకంటే ముఖ్య సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది అందుచేత ఈ విషయమై ఏమీచేయలేకపోయాము, అయినప్పటికీ కార్మిక ప్రపంచాన్ని మేము విస్మరించలేదు. వారిసంగతి సర్వదా జాగ్రత్తగా ఆలోచిస్తున్నాము."

ఈ సందర్భంలోనే పారిశ్రామిక రంగంలో ఏవిధమైన వివాదాలు పొడచూపినా అది తమచేతే తేగలవని కార్మికులు గ్రహించాలనికూడా పండిట్ నెహ్రూ హెచ్చరించారు.

కమ్యూనిస్టులు

తదనంతరం తెలంగాణాలో కమ్యూనిస్టు ఉపద్రవ సమస్యనుగురించి ముచ్చటిస్తూ అది ఏ లక్ష్యమైనప్పటికీ హింసాయుత మార్గాలద్వారా కాక ప్రశాంతమైన సాధనాల ద్వారా ఆ లక్ష్యాల సాధనకు కృషి జరిగినంతకాలం తాము, ఇండియా ప్రభుత్వంకూడా సహించగలమని వివరిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"అయితే హైదరాబాద్ సంస్థానంలోని కొన్ని ప్రాంతాలనుంచి (తెలంగాణానుంచి), ఆంధ్రదేశంలోని కొన్ని ప్రాంతాలనుంచి వస్తున్న వార్తలను చూస్తే మానవజాతి ఎంతనీచస్థితికి దిగిపోయిందో స్పష్టంకాగలదు.

"హింస, హత్య, మారుకచర్యలు మున్నగు వార్తలే అవి," ఇట్టి కిరాతక చర్యలను ఇండియా ప్రభుత్వంగాని, రాష్ట్రీయ ప్రభుత్వాలుగాని ఎంతమాత్రం సహించబోవని నేను స్పష్టంచేస్తున్నాను. ఈ ప్రాంతాలలో పరిస్థితిని చక్కదిద్ది ప్రశాంతస్థితి నెలకొల్పడానికి అవసరమైతే మాకుగల సర్వసాధన సంపత్తిని వినియోగించగలం"

ఈ ప్రాంతాలలో రైతులస్థితి దుర్భరంగావున్న మాట వాస్తవమేనని, అందులోనూ ఇటీవలదాకా హైదరాబాద్ సంస్థానం ఫ్యూడల్ వ్యవస్థగా వుండడంచేత అక్కడి రైతులస్థితి మరింత దుర్భరంగా వున్నదని, ఈ పరిస్థితిని చక్కదిద్ది రైతులస్థితిని బాగుచేయడం అత్యవసరమనికూడా పండిట్ నెహ్రూ అన్నారు.

తదనంతరం బెంగుళూరు ప్రాముఖ్యాన్ని గురించి ముచ్చటిస్తూ, ఇండియాలో దాని ప్రాధాన్యత నానాటికీ ఎక్కువవుతున్నదని అన్నారు.

ఎయిరోనాటికల్ సొసైటీకి ప్రారంభోత్సవం జరపడానికే తానిక్కడికి వచ్చాననీ, హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీ కూడా ఇక్కడ వున్నదని వివరించి, వాయుమార్గాలలో సాధించబడిన మహత్తర విజయాలద్వారా ప్రాంతీయ వ్యత్యాసాలు, సరిహద్దులు పూర్తిగా ప్రాధాన్యాన్ని కోల్పోయినవని అన్నారు.

ఇంతవరకు భూమిని, జలాన్ని మాత్రమే వినియోగించుకొంటున్న మానవుడు ఇప్పుడిప్పుడే వాయువును కూడా స్వీయలాభానికి వినియోగించుకోవడం తెలుసుకుంటున్నాడనీ, అయితే దీని మానవజాతికి శ్రేయస్సు లభించగలదో లేక వినాశకసంగ్రామాలే సంభవించగలవో కాలమే నిర్ణయించగలదని వివరిస్తూ ఏకప్రపంచలక్ష్యం ప్రసక్తితెచ్చి ఇలా అన్నారు:—

"ప్రపంచరాజ్యాల సహకారంతో ఏకప్రపంచ సంస్థాపనమో లేక (ప్రపంచానికి వినాశమో అను) అన్యమార్గంలేదు ఇదే మానవజాతి ఎదుర్కొనవలసివున్న ప్రధానసమస్య."

తిరిగి ఇండియా సమైక్యతను గురించి ముచ్చటిస్తూ, ఆర్. యస్. యస్. వంటి సంస్థలు భారతీయ సంస్కృతిని గురించి, హిందూ రాజ్యాన్ని గురించి మాట్లాడుతూ వుండడము తనకు ఆశ్చర్యకరంగా వున్నదని, ఆర్. ఎస్. ఎస్ సభ్యులందరికి ఈ విషయాన్నిగురించి తెలిసినదానికంటె తనకు చాలా ఎక్కువ తెలుసునని. ఆర్. ఎస్. ఎస్. వారికి ఏ సంస్కృతిని గురించి ఏమీ తెలియకే తెలియదని పండిట్ నెహ్రూ అన్నారు.

ఇండియన్‌యూనియన్ ప్రెసిడెంట్ పదవి

అభ్యర్థుల అర్హతల నిర్ణయ సూత్రావళిపై రాజ్యాంగపరిషత్తు చర్చ

న్యూఢిల్లీ, డిశెంబర్ 27—

పదిహేను రోజుల విరామంపిమ్మట రాజ్యాంగ పరిషత్తు నేడు తిరిగి సమావేశమై, ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్ ఎన్నిక విషయంలో రాజ్యాంగ ముసాయిదాలో పొందుపరచబడిన సూత్రావళిపై చర్చ ప్రారంభించింది.

తన ఆరోగ్యం చాలావరకు చక్కబడిందనీ, కాని ఇటీవల కొద్దిగా తిరగబెట్టినందువల్ల మరికొన్ని రోజులపాటు తాను విశ్రాంతి గైకొనవలసి వచ్చిందని జనవరి ప్రారంభంలో ఢిల్లీ వచ్చి, మూడవతేదీనుంచి రాజ్యాంగపరిషత్తు కార్యక్రమాలను నిర్వహించగలనని ఆశిస్తున్నానని తెలియజేస్తూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ వ్రాసిన లేఖను ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. సి. ముఖర్జీ చదివి వినిపించారు.

రాజ్యాంగ నిర్మాణానికి తమ శక్తివంచన లేకుండా కృషిచెయ్యగలమని హామీయిస్తూ అధ్యక్షునికి పరిషత్తు అప్పుడప్పుడు తెలియజేస్తూవుంటే బాగుంటుందని శ్రీ ముఖర్జీ సూచించారు. సభ్యులు హర్షధ్వానాలతో ఈ సూచనను ఆమోదించారు.

అనంతరం 47 వ సూత్రంపై పరిషత్తు చర్చ ప్రారంభించింది

ప్రెసిడెంట్ ఎన్నికకు పోటీచెయ్యగోరే అభ్యర్థి ఇండియా పౌరుడుగా వుండాలనీ, 35 సంవత్సరాల వయస్సు పైబడ్డవాడై వుండాలనీ, ఇండియా పార్లమెంటులోని కింది శాసన సభకు సభ్యుడుగా ఎన్నుకోబడడానికి అర్హత కలిగివుండాలనీ, ఈ సూత్రం నిర్దేశిస్తున్నది. ఇండియా ప్రభుత్వం కిందగానీ, రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలకిందగానీ ప్రభుత్వపు అజమాయిషీకిందగల స్థానిక వ్యవస్థలలోకాని పనిచేస్తున్నవారికి అధ్యక్షుని ఎన్నికలో పోటీ చెయ్యడానికి అర్హతవుండదనీ కూడా ఈ సూత్రం నిర్దేశిస్తున్నది.

సవరణల ప్రతిపాదన

ఈ సూత్రానికి ప్రొఫెసర్ కె. టి. షా మూడు సవరణలను ప్రతిపాదించారు.

రాజద్రోహనేరానికిగానీ, ప్రభుత్వానికి విరుద్ధంగా ప్రవర్తించిన నేరానికిగానీ, రాజ్యతంత్రాన్ని అతిక్రమించిన నేరానికిగానీ, శిక్షించబడినవారికి ప్రెసిడెంట్ ఎన్నికలలో పోటీ చెయ్యడానికి అర్హత వుండకూడదని మొదటిసవరణ తాత్పర్యం.

ప్రభుత్వమంత్రి కనుక ప్రెసిడెంట్ ఎన్నికలో పోటీ చెయ్యకోరితే, ముందుగా ఆయన తన మంత్రిపదవికి రాజీనామా చెయ్యవలసి వుంటుందని ప్రొఫెసర్ షా ప్రతిపాదించిన రెండవ సవరణ తాత్పర్యం.

ఇక, ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడిన వ్యక్తి పదవీ స్వీకరణ చేసేముందు వాణిజ్య, వ్యాపార సంస్థలలోను, ఇతర సంస్థలలోను తనకుగల హక్కు భుక్తములను పరిత్యజించాలని మూడవ సవరణ తాత్పర్యం. ఈ సవరణను గురించి ప్రొఫెసర్ షా ప్రసంగిస్తూ అవశ్యప్రాయమైన ప్రభుత్వానికి ఇది చాలా ముఖ్యమైన నిబంధనయనీ, ప్రభుత్వాధిపతి అయిన వ్యక్తి "సీజర్ భార్యకంటె" కూడా పవిత్రుడుగా వుండాలనీ అన్నారు. (సీజర్ భార్య పవిత్రంగా వుంటే చాలదు; అనుమానించడానికికూడా వీలులేకుండా వుండాలి, అనె ప్రవర్తన — అన్నాడు, షేక్స్‌పియర్.)

శ్రీ కె. అల్లాడియార్ స్వామి సవరణలను ప్రతిఘటించారు. మిస్టర్ టాజ్‌మాల్ హుస్సేన్ బలపరచారు.

డాక్టర్ అంబేడ్కర్ చర్చకు బదులుచెబుతూ, ప్రొఫెసర్ షా సవరణలను ఆమోదించజాలనందుకు తాను విచారిస్తున్నానని చెప్పారు.

విమానశాస్త్రజ్ఞుల సమావేశం

పండిట్ నెహ్రూ ప్రారంభోపన్యాసం

బెంగుళూరు, డిశెంబర్ 27—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ భారతీయ విమానశాస్త్రజ్ఞుల సంఘ ప్రథమ సర్వసభ్య సమావేశానికి నేడు టౌన్‌హాల్‌లో ప్రారంభోత్సవం చేస్తూ ఇలా అన్నారు:

"ఈ సంఘ సమావేశానికి ప్రారంభోత్సవం చేయడానికే ముఖ్యంగా నేను బెంగుళూరుకు వచ్చాను. కాని, ఇక్కడ అనేక కార్యక్రమాలలో నేను పాల్గొనడంతో, అసలు నేను ప్రధానాంశంగా భావించిన కార్యక్రమమే అప్రధానమైనట్లు కనిపిస్తున్నది.

"విమానశాస్త్రజ్ఞులందరూ ఇలా ఒక సంఘంగా ఏర్పడినందుకు హర్షిస్తున్నాము. మనం ఒకవైపు ఇండియా అభివృద్ధిని గురించి విశేషంగా చెప్పుకుంటుండగా, మరొకవైపు విమానప్రయాణాల మూలంగానే మన జీవితంలో మార్పు కలుగుతున్నదనడం చాలా విడ్డూరమైనవిషయం ఆకాశానికి అవధులు లేవు.

"ఇండియాలో ప్రజలు రాష్ట్రీయ సరిహద్దులను గురించి విశేషంగా వాదించుకుంటున్నారు. పరిస్థితి మారుతున్నప్పుడు దానికి అనుగుణంగా మానవ మనస్తత్వంకూడా మారుతుండాలి. బుద్ధివికాసం మూలంగానే పరిస్థితి మార్పుచెందాలి.

"పలువురు ప్రసిద్ధ విజ్ఞాన శాస్త్రవేత్తలు, తాము కృషి చేస్తున్న శాస్త్ర రంగాలలో ఘనులనిపించుకుంటున్నప్పటికీ, వారు చేస్తున్న పనులకు విరుద్ధమైనట్టి మూఢ విశ్వాసాలకు వారు గురికావడం చాలా విడ్డూరంగా కనిపిస్తున్నది.

విద్యాబోధక చిత్రాల నిర్మాణానికి మద్రాసులో నూతనసంస్థ స్థాపన

మద్రాసు, డిశెంబర్ 27—

విద్యాబోధక చిత్రాల ప్రదర్శన సభ నిన్న సాయంత్రం తేనాంపేట కాంగ్రెసు ప్రదర్శన మైదానంలో జరిగింది. ఈ సభలో తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ అధ్యక్షతను, విద్యాబోధక చిత్రాలను తయారుచేసి ప్రదర్శించడం కోసం "డాక్యుమెంటరీ ఫిలిం బోర్డు" అనే నూతన సంస్థ నెలకొల్పబడింది.

ఈ మహాసభాధ్యక్షుడు, శ్రీ కామరాజనాడార్ కొంతసేపు వుండి వెళ్లిపోయారు. అనంతరం శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు సభాధ్యక్షత వహించి మిగతా కార్యక్రమాన్ని నడిపారు.

విద్యాబోధక చిత్రాలనుగురించి, వాటి నిర్మాణ విశేషాలను గురించి, దేశ పునర్నిర్మాణంలో విద్యాబోధక చిత్రాల పాత్రను గురించి, శ్రీ యస్. కృష్ణమూర్తి, శ్రీ యస్. యస్. అయ్యర్, శ్రీ టి. వి. నీలకంఠంపిళ్లెగార్లు కొన్ని వ్యాసాలను చదివారు.

నవభారత నిర్మాత గాంధీమహాత్ముని జీవితానికి సంబంధించిన చిత్రాలన్నింటిని స్వాధీనం చేసుకొని, వాటిని చిత్రనిర్మాణనిపుణులకిచ్చి, వారిచేత ఒక పూర్తి డాక్యుమెంటరీ చిత్రాన్ని తయారుచేయించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని అర్థిస్తూ అధ్యక్షుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఈ సంఘం ఆమోదించింది.

అనంతరం 16 మిల్లి మీటర్ల ముకిఫిలిమ్ అందుకు సంబంధించిన యంత్ర పరికరాల దిగుమతిపై సుంకాన్ని రద్దు చెయ్యవలసిందని, విద్యాబోధక చిత్రాలను తయారు చేయడానికి, ఇండియాలోను, విదేశాలలోను సంచారంచేసి అన్ని విషయాలను తెలుసుకోవడానికి అర్హులైన సాంకేతిక నిపుణులకు ఆర్థిక సహాయం చెయ్యవలసిందని ఇండియా ప్రభుత్వంలో డాక్యుమెంటరీ ఫిలిమ్ శాఖవారికి కావలసిన తయారు చేయడానికి వ్యక్తులకు, ప్రయివేటు సంస్థలకు అవకాశం కలిగించవలసిందని, విద్యాబోధక చిత్రాలను తయారుచేసే సంస్థలకు ధనసహాయం చేయవలసిందని, డాక్యుమెంటరీ చిత్రాలను తయారుచేసే అనేకమందికికూడా ప్రాతినిధ్యం లభించేటట్టు చిత్రాలద్వారా విద్యాబోధన సలహాసంఘం (విజువల్ ఎడ్యుకేషన్ బోర్డు) ను పునర్నిర్మించవలసిందని ద్రవ్యమారక సౌలభ్యంలేని దేశాలనుండి ఇందుకు సంబంధించిన ముడిఫిలిమును, ఇతర పరికరాలను స్వేచ్ఛగా దిగుమతి చేసుకోవడానికి పర్మిట్లు ఇవ్వవలసిందని, 16 మిల్లిమీటర్ల ఫిలిములను ప్రదర్శించే ప్రొజెక్టర్లు చౌకగా అందరికి అందుబాటులో వుండేటట్టు నిర్మించడానికి జరిగిన ప్రయత్నాలకు ధనసహాయం చెయ్యడంద్వారా అన్ని విధాల ప్రోత్సహించవలసిందని డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శనకు సంబంధించినంతవరకు సెన్సార్‌షిప్ నిబంధనలను సవరించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని అర్థిస్తూ, అనేక తీర్మానాలు ఆమోదించబడినవి.

కేంద్ర సాంకేతిక శిక్షణాలయంలో వున్న యంత్ర పరికరాలను స్వల్పమైన అద్దెలకు, డాక్యుమెంటరీ చిత్రాలను తయారు చేయదలచుకున్న వారికి ఇచ్చేటట్టు తమ యావచ్ఛక్తినీ వినియోగించి తగు సౌకర్యాలు కలుగజేయవలసిందని మద్రాసు ప్రభుత్వాన్ని అర్థిస్తూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

కార్మికుల సౌకర్యార్థం కర్మాగారాలలో వారానికొకసారి, రెండు పక్షాలకొకసారి అయినా, విద్యాబోధక చిత్రాలను, వినోదదాయకములైన ఇతర చిత్రాలను, ప్రదర్శించడానికి యజమానులు తగు ఏర్పాట్లుచేసేటట్టు, అవసరమైతే ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించవలసిందనికూడా ప్రభుత్వానికి వినతిచేస్తూ మరొక తీర్మానం ఆమోదించబడింది

వయోజన విద్యాప్రచారం సందర్భంలో ఉపయోగించడానికి వీలుగా 16 మిల్లిమీటర్ల ప్రొజెక్టర్లను ఖరీదు చెయ్యడానికి తగు నిధులను ప్రత్యేకించవలసిందని కస్తూరిబా స్మారకనిధి సంఘంవంటి సంస్థల, కార్యవర్గాలకు విజ్ఞప్తిచేస్తూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

సభాకార్యక్రమాన్ని ముగిస్తూ, ఈసభ జరిగిన ప్రదర్శనశాలను, డాక్యుమెంటరీ ఫిలిమ్ బోర్డు కార్యాలయంగా ఉపయోగించుకోవడానికి బోర్డువారికి శాశ్వతంగా ఇచ్చివెయ్యడానికి తమిళనాడు కాంగ్రెసుకమిటీ నిశ్చయించిందని. అధ్యక్షుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు, శ్రీ కామరాజనాడార్ తరపున సభలో ప్రకటించారు.

శ్రీ కె. సుబ్రహ్మణ్యం, యస్. వెంకట్రామన్, సి. వి. కృష్ణయ్య, హరిభాయ్, ఆర్. దేశాయి, యస్. కృష్ణమూర్తి, జి. డి. నాయుడు, యస్. యస్ అయ్యర్, జితిన్ బెనర్జీ, యస్. సౌందరరాజన్, కె. యస్. గోపాలకృష్ణన్, ని. యస్. రంగా, టి. వి రామనాథ్, దినా బెహరాని, ఆర్. యం. శేషాద్రి, యం. ఆర్. విట్టల్, ఏ. వి ప్రసాద్, కె. విశ్వనాథన్, యస్. రామమూర్తి, జె. శఠగోపన్‌గార్లు నూతన సంవత్సరానికి డాక్యుమెంటరీ ఫిలిమ్ బోర్డు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

యుగోస్లావ్ ఉపాధ్యాయులకు రుమేనియా స్వస్తి

బెల్‌గ్రేడ్, డిశెంబర్ 26—

రుమేనియాలోని స్లావ్ ప్రజల పాఠశాలలలోను కళాశాలలోను పనిచేస్తున్న అధ్యాపకులను రుమేనియన్ అధికారులు ఉద్యోగాలనుంచి తొలగించగా, తిరిగి ఇక్కడకు వచ్చారనీ, బెల్‌గ్రేడ్ పత్రికలో ప్రకటించిన ఒక లేఖనుబట్టి తెలుస్తున్నది.

ఈ ఉత్తరంలో 11 గురు అధ్యాపకులు సంతకాలు చేశారు. కోమిన్‌ఫారం యుగోస్లావియాకు వ్యతిరేకంగా తీర్మానం చేసేవరకు తమపట్ల రుమేనియన్ ప్రభుత్వం సద్భావాన్నే చూపుతూ వచ్చిందని, ఆతర్వాత విరుద్ధవైఖరి నవలంబిస్తూ వచ్చిందని వీరు అన్నారు.

నటకావతంసునికి చెన్నపురి ఘనసన్మానం

కళా కేంద్ర స్థాపనకు కృషి చెయ్యగలనని స్థానంవారి ప్రకటన

మద్రాసు, డిశెంబర్ 27—

"ఏ జాతికైనా కళావేత్తలే గొప్పసంపద. అలాంటి కళావేత్తలను సన్మానించడంలోనే ఆ జాతికి కళపట్ల గల మహదభిమానం వ్యక్తం అవుతూవుంటుంది. ఇక్కడ చాలా తక్కువమంది వచ్చినందుకు నాకు ఎంతో చింతగావున్నది. ఇదే ఇతరదేశాలలో అయితే లక్షల కోట్లు జనంవచ్చి కళపట్ల తమకు గల అపారాభిమానాన్ని వ్యక్తం చేసుకునేవారు" అంటూ శ్రీ హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ నేటి ఉదయం చెన్నపురి ఆంధ్ర మహాసభలో జరిగిన స్థానం సన్మానసభకు అధ్యక్షత వహిస్తూ ఉపన్యసించారు.

నటకావతంస శ్రీ స్థానం నరసింహారావుగారికి చెన్నపురి ఆంధ్రమహాసభవారు నేటిఉదయం తొమ్మిదిగంటలకు విక్టోరియా పబ్లిక్‌హాలులో సన్మానం చేశారు. ఈ సన్మానసభకు శ్రీ హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో చీఫ్‌జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్, శ్రీ మంత్రి పెగడ నరసింహంపంతులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, కవితా కళానిధి శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవి ప్రభృతులు వేదిక నలంకరించారు. ఈ సన్మానసభకు డాక్టర్ గోవిందరాజుల వెంకటసుబ్బారావు బందా కనకలింగేశ్వరరావు, డాక్టర్ గిడుగు సీతాపతి, శ్రీ మాగంటి బాపినీడు రామచంద్రుని వెంకటప్ప, యం. లింగమూర్తి ప్రభృతి ప్రముఖ నటులు, పుర ప్రముఖులు ఎందరో హాజరయ్యారు.

శ్రీ పీలంరాజు వెంకటశేషయ్యగారు ప్రార్థనా గీతాలను పఠించిన తరువాత శ్రీ యం. రామామృత రావునాయుడుగారు సన్మానపత్రాన్ని చదివి శ్రీ స్థానం నరసింహారావుగారికి అందచేశారు. అనంతరం శ్రీ హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ ఉపన్యసించారు.

చెన్నపురి పౌరులు తనకు సన్మానం చేసినందుకు తన కృతజ్ఞతను తెలియజేస్తూ శ్రీ స్థానం నరసింహారావుగారు నటుడుగా తన అనుభవాలను వివరించారు. "తన శేష జీవితాన్ని చెన్నపురిలో ఒక కళాకేంద్రాన్ని స్థాపించడానికి [illegible] తయారు చెయ్యడానికే [illegible] గించదలచుకున్నాననీ, ఈ కళా కేంద్ర స్థాపించడానికి ప్రజలూ ప్రభుత్వమూ [illegible] చెయ్యాలనికూడా ఆయన విజ్ఞప్తిచేశారు. సభాధ్యక్షత వహించిన శ్రీ హరీంద్రనాథ్ ఇంకా ఇలా అన్నారు:

నేటికీ కంటితివ్వలో, [illegible] పొదలలో, నడకసాంగులో [illegible] స్థానంచూపించే కళా ప్రాగల్భ్యం ప్రశంసనీయం హరీంద్రనాథ్ ఇంకా ఇలా అన్నారు:

కళారాధకులు అందరూ తమ జీవితాలను లక్ష్యసాధనకు అంకితం చెయ్యడానికి [illegible] పరిస్థితులను కల్పించవలసిన అవసరాన్ని [illegible] వక్కాణిస్తూ, శ్రీ హరీంద్రనాథ్ [illegible] ఇలా అన్నారు: "ఏ రోజున రొట్టె [illegible] ఆరోజున దొరక్క మాడ్చుకోవలసిన [illegible] కళారాధకు లందరూ జుమిలిపోతూవుం[illegible] చూస్తూ వూరుకున్నారంటే అది ఆ [illegible] సంపులు తెచ్చేదని. ఒకవంక కళా[illegible] మరొకవంక పొట్టకూటికి తిరిగడం [illegible] దౌర్భాగ్యస్థితిలో కళారాధకుడుకడడం ఎంతో [illegible]నీయం. అమూల్యమైన తనకాలాన్ని [illegible] అయినవారికీ, కానివారికి చేతులుతోడిదిరి [illegible] చెయ్యవలసిన స్థితిలో, నేను మహత్తర [illegible] స్వప్నాలను కంటున్నాను. వాటిని [illegible] చేసుకోడానికి నాకు ఒక అవకాశం [illegible] అని ప్రాదేయపడవలసి రావడం ఎంతో [illegible]కరం. ఈ కళారాధకుడు ఎంత ప్రాదేయపడి[illegible] వినేవారు లెవ్వరు? దివ్య స్వప్నాలు[illegible] మహత్తర కళాఖండాలను సృష్టించడం [illegible] ఇలాంటి స్రష్టలు మట్టిఎత్తుకోవలసి [illegible] ఎంతో కరుణామయదృశ్యం. అందువల్ల [illegible] పరిస్థితి ఇకముందుకూడా వుండదని ఆశిస్తున్నా[illegible] కాగా కళారాధకులను ఆదరించి, [illegible] వలసిన బాధ్యత ప్రతివారిదీని. కళారాధకు[illegible] జాతికి ఒక విద్యుచ్ఛక్తి కేంద్రం వంటివారు. వారు లేకపోతే మన స్వాదయా[illegible] కళా జీగియ మానము [illegible] కళారాధకులు, లేకుండా మనం మనజాతిని బలిష్టంగా నిర్మించుకోలేము. ఇప్పుడు ఎన్ని ఆఘాతంగాలు పొందినా, ఎన్నివిధాల బాధలు లోనయినా, ముందు యుగాల ప్రజలపై ఆశలు పెట్టుకునే కళారాధకులు బ్రతుకుతున్నారు

ఈయన తలపెట్టిన "కళా కేంద్రం" నిర్మాణం పూర్తిచెయ్యడానికి తోడ్పడడమే నిజమైన సన్మానం కాగలదని విజ్ఞప్తిచేశారు.

ఇందుకు వెంటనే ఒక కమిటీని స్థాపించి సత్వర కార్యసాధనకు పూనుకోవలసిందని, ఇదే జరిగిననాడు రెండు మూడేళ్ళలో మన రాష్ట్రం ప్రజలలో అపూర్వ చైతన్యం కలుగగలదని అన్నారు.

శ్రీ పీలంరాజు వెంకటశేషయ్యగారి అభివందనాలతో సభ ముగిసింది.

చెన్నపురిలో బస్సు రవాణాలు

త్వరలో సలహా సంఘం నియామకం

మద్రాస్, డిశెంబర్ 27—

చెన్నపురిలో బస్సురూట్సు గురించి, ప్రయాణీకులకు చేయదగు సౌకర్యాలు మున్నగువాటిని గురించి ప్రభుత్వానికి సలహా లిచ్చేనిమిత్తం ఒక కమిటీని ఏర్పరచడానికి ప్రభుత్వం నిర్ణయించి నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ప్రస్తుతం వున్న ట్రాన్స్‌పోర్ట్ అడ్వయిజరీబోర్డు రద్దుపరచబడుతుంది.

ప్రభుత్వం ఏర్పరచే కమిటీలో 16 మంది సభ్యులుంటారు. హోంశాఖకార్యదర్శి కమిటీ అధ్యక్షుడుగాను, రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ కార్యదర్శిగాను వుండగలరట.

కమ్యూనిస్టులతో రాజీప్రయత్నాలు విఫలమైపోయే పక్షంలో...

నైర్ఋతి చైనానుంచి కడకంట యుద్ధం సాగించడానికి చాంగ్ కై-షేక్ సన్నాహాలు

షాంగ్‌హై, డిసెంబర్ 27—

చైనా నైర్ఋతి భాగంలోని రాష్ట్రాలలో సైనిక చర్యలను, ప్రభుత్వ వ్యవహారాలను ఏకంగా నిర్వహించగల ఒక గవర్నర్-జనరల్‌ను నియమించడానికి జనరలిజ్మో చాంగ్ కై-షేక్ ప్రభుత్వం యోచిస్తున్నది.

అశేష సహజసంపదలు వుండడంచేతనే చైనా నైర్ఋతిభాగం అతి ముఖ్యమైన ప్రాంతంగా భావించ...

దక్షిణ కొరియాలో కమ్యూనిస్టుల గెరిల్లా చర్యలు

పోలీసుస్టేషన్‌పై 300 మంది దాడి

మాస్కో, డిసెంబర్ 21—

దక్షిణ కొరియాలోని పోలీసులపై కమ్యూనిస్టు విప్లవకారుల ముఠాలు దాడులు జరుపుతున్నవని ఉత్తర కొరియానుంచి వచ్చిన వార్తలో పేర్కొంటూ టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

800 మంది విప్లవకారులు ఒక పోలీస్ స్టేషన్‌పై ముట్టడి జరిపినవి.

తిరిగి బంగారం అమ్మకం

షాంగ్‌హై, డిసెంబర్ 26—

2000 గోల్డ్ యునిట్‌కు ఒక ఔన్సు వంతున బంగారాన్ని, వెండి డాలర్లను అమ్మవలసినదిగా చైనీస్ ప్రభుత్వం ఆర్థికశాఖా మంత్రివర్గానికి నేడు ఉత్తరువు చేసింది.

బెవిన్ ఆందోళన

పాలస్తీనాలో యుద్ధ పునః ప్రజ్వలనపై

విదేశాంగశాఖ నిపుణులతో చర్చ

లండన్, డిసెంబర్ 27—

దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్ రంగంలో యుద్ధ పునఃప్రజ్వలనను గురించి పాలస్తీనా వ్యవహారాలలో అభిజ్ఞులైన విదేశాంగశాఖ నిపుణులతో చర్చించడంకోసం బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ తన క్రిస్మస్ విరామాన్ని...

...పెద్దన తిరిగి యుద్ధం ప్రారంభించడానికి అరబ్ లీగ్ నిర్ణయించవచ్చునంటూ కెయిరోనుంచి వచ్చిన వార్తలనుకూడా మిస్టర్ బెవిన్ పరిశీలించాడు.

యుద్ధ విరమణ విషయంలో భద్రతాసంఘం చేసిన ఉత్తరువును యూదీయులు తు చ తప్పకుండా పాలించే పక్షంలో, పాలస్తీనాలో శాంతి సంధి చేసుకొనడానికి ఈజిప్టు సమ్మతించగలదని, ఈజిప్షియన్ ఉద్యోగులు కెయిరోలోని బ్రిటిష్ రాయబారి కార్యాలయానికి తెలియజేశారని ఒక విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

తప్పు పూర్తిగా యూదీయులదే

పాలస్తీనాలో శాంతి నంస్థాపించే సందర్భంలో భద్రతా సంఘంతోగాని, యూదీయులతోగాని సహకరించే ఇచ్ఛను ఈజిప్షియనులు ఏ మాత్రం వెలిబుచ్చలేదన్న యూదు ఆరోపణ నిరాధారమైనదని నిన్నరాత్రి ఈజిప్షియన్ ప్రభుత్వం ఇక్కడ ఒక ప్రకటన చేసింది.

"నవంబర్ నాలుగవ తేదీనాటి భద్రతాసంఘం ఉత్తరువును యూదీయులు, ఈజిప్షియనులుకూడా ఆమోదించారు. అయితే, ఆ వుత్తరువును వుల్లంఘించినది యూదీయులే

"జనరల్ రైలీ కెయిరోకు వచ్చినపుడు చేసిన ప్రకటనలోకూడా యూదీయులు భద్రతాసంఘం వుత్తరువును మన్నిస్తే, ఈజిప్షియనులు మరి మూడు రోజులలోను శాంతిసంధి సంభాషణలు ప్రారంభించగలరని అన్నాడు.

"కాల్పుల, నౌకా, వైమానికదళాలతో ఒక్కసారిగా ఈజిప్షియన్ స్థానాలపైన ...

చైనా: కమ్యూనిస్టు ముట్టడులనుంచి పీపింగ్, టిన్‌సిన్‌ల రక్షణ యత్నం

నౌకలద్వారా, విమానాలద్వారా జనరల్ ఫుటిసోయీ బలాలకు సరఫరాలు అందించడానికి నిర్ణయం

షాంగ్‌హై, డిసెంబర్ 26—

ఉత్తరచైనాలోని పీపింగ్ టిన్‌సిన్ నగరాల దగ్గర కమ్యూనిస్టుల ఒత్తిడికి సతమత మౌతున్న ప్రభుత్వ బలాలకు నౌకలద్వారా, విమానాలద్వారా సంపూర్ణమైన సహాయాన్ని అందజేయడానికే జనరలిజ్మో చాంగ్ కై-షేక్ సైన్యాధికారులు నిర్ణయించినట్లు నేడు తెలియవస్తున్నది.

నాన్‌కింగ్‌కు వుత్తరంగా నూరుమైళ్ళ దూరంలోని బంగ్‌పూ రంగంలోకూడా కమ్యూనిస్టు ప్రమాదాన్ని ఎదుర్కొనగలగడానికి వీలుగా ఉత్తర అన్విరాష్ట్రంలో కమ్యూనిస్టు బలాలు చుట్టుముట్టిన ప్రభుత్వదళాలకుకూడా విమానాలద్వారా సరఫరాలు అందిజేయడానికి చైనీస్ ప్రభుత్వ ...

జనరల్ ఎన్ పియూవో నాయకత్వంలో— మంచూరియా యుద్ధాన కాకలుతీరిన కమ్యూనిస్టు సైనికులు సాగిస్తున్న ఈ ముట్టడుల తీవ్రత ఇంతింతకాదని కూడా ఈ వర్తమానాలు సూచిస్తున్నవి.

శనివారంనాడు ఉదయం ప్రభుత్వ కాల్పుల ...

దక్షిణ చైనాలో ఫెడరేషన్ స్థాపన

కల్గాన్ పతనం

పూచౌదగ్గర విమాన ప్రమాదం

చాంగ్ కై-షేక్ దంపతులు

యుద్ధాపరాధులుగా కమ్యూనిస్టుల నిర్ణయం

సన్‌ఫో - చాంగ్ సమావేశం

ఆర్థిక దుస్థితిని వారించే చర్యలపై సమాలోచనలు

తంకు హార్బర్‌పై ముట్టడి

ఫిలిం సెన్సారింగ్

(7 వ కాలం తరువాయి)

వ్యయక్షణం

మేజర్ జనరల్ చౌధరి ప్రారంభోత్సవం

ఇన్‌ఫ్లేషన్ నివారణ

సర్వతోముఖ కృషి కొనసాగించటం ముఖ్యావసరమని ప్రొఫెసర్ జె. సి. సిన్హా ఉద్ఘాటన

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు, డిసెంబర్ 26—

"అన్ని రంగాలలోను ప్రప్రథమం ఇన్‌ఫ్లేషన్ నిర్మూలనకే ప్రాధాన్యమివ్వాలి. ఉత్పత్తిని అధికతరం చేయడానికి సత్వరం చర్య తీసుకోడం అత్యావసరమే కాని, బ్లాక్ మార్కెట్లను నిర్మూలించినప్పుడు, వాటికి సంబంధించిన నిధుల నన్నిటిని రద్దుచేసినప్పుడు తప్ప, ఉత్పత్తిని అధికతరం చేయడానికి తీసుకునే చర్యలేవీ సత్వరం ఫలించవు. ఈ పని మొదట జరగకపోతే, అటుపైన ధరల కంట్రోల్ విధానాలను, రేషనింగ్ విధానాలను ఎన్నిటిని అమలుపరిచినా ప్రయోజనం వుండ"దని ప్రొఫెసర్ జె. సి. సిన్హా నేడు ఇక్కడ ప్రారంభమైన 31 వ భారతీయ ఆర్థికమహాసభకు అధ్యక్షత వహిస్తూ ఉద్ఘాటించాడు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నాడు: "బ్లాక్‌మార్కెట్ల నిర్మూలనకు అనుసరించవలసిన సునిశ్చిత పద్ధతులు ఇవి. పెద్ద మొత్తం కరెన్సీనోట్లను రద్దు చేయడం, బ్యాంకులలోని నిల్వలను స్తంభింపజేయడం బెల్జియంలోను, యూరప్‌లోని ఇతర దేశాలలోను ఈ రెండు పద్ధతులు జయప్రదంగా కొనసాగినవి ఈ పద్ధతులు తీవ్రతరమైనవని ఫిర్యాదు చేసేవారు ప్రాన్సు, బెల్జియం దేశాలలో యుద్ధానంతరం ఆర్థికపరిస్థితి ఏవిధంగా వున్నదో పరిశీలించాలి కాని, ఇట్టి పద్ధ...

...దేరిన ప్రస్తుత సంఘర్షణ తొలగిపోగానే, (ఇలా జరగనిపక్షంలో నాగరికతకు వినాశనం తప్పదు) ఎక్కువ భాగంలో వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి అధికతరమై తీరుతుంది. ఇప్పుడు ఇండియా ఇతర దేశాలతో అనుగుణంగా దానిధరల విధానాన్ని నిర్ణయించుకోవలసి వుంటుంది.

"ప్రజల అదనపు కొనుగోలుశక్తి పద్ధతి యోగం కాకపోవడమే నేటి ఆర్థికస్థితికి ముఖ్య కారణం. పైగా ప్రజలవద్ద అదనంగావుండేసొమ్ములో ...

...సరకుల ధరలు యుద్ధాపూర్వపు ధరలకన్న రెండున్నర రెట్లవరకు వచ్చేసరికి, అక్కడితో వ్యవసాయ ఫలసాయాల ధరలను, పారిశ్రామిక వస్తువుల ధరలను నిలకడచేయాలి. స్వీయ ప్రాబల్యానికై పోటీపడుతున్న అమెరికా, రష్యాలమధ్య అత్యవైరుధ్యంమూలంగా ...

"హెచ్చు ఆదాయాలపై పన్నులను తగ్గించడానికే ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. దీనిమూలంగా ప్రజలఅదనపు కొనుగోలుశక్తి మరింత అధికమై ఇన్‌ఫ్లేషన్ మరింత అధికం కావచ్చు."

"ప్రస్తుత పరిస్థితిలో యుద్ధకాలంలో అధిగి...

1 వ పేజీ తరువాయి

కాశ్మీర్ సమస్య

జరపవిదే—పాకిస్తాన్ సైనికులు, పాకిస్తాన్ ప్రజలు, పఠాన్ దుండగీండ్రు కాశ్మీర్ భూభాగంనుంచి పూర్తిగా ఉపసంహరించబడవిదే, ప్లెబిసైట్‌కు ఏర్పాటుచేసిగాని, ప్లెబిసైట్ నిర్వహణవిషయాలను చర్చించిగాని ప్రయోజనం వుండబోదు."

ఇండియా, పాకిస్థాన్‌లకు లోజానో విజ్ఞప్తి

కాశ్మీర్ కమీషన్‌సభ్యుడు డాక్టర్ అల్ఫ్రెడో లోజానో నేడు కరాచీనుంచి కొలంబియాకు బయలు దేరుతూ న్యూఢిల్లీ, కరాచీలలో తాను జరిపిన సంభాషణలు కాశ్మీర్ సమస్య సామరస్య పూర్వకంగా పరిష్కారం కాగలదనే ఆశను తనకు కలిగించినవని అన్నాడు.

"పరస్పర సద్భావ సామరస్య మయపూర్వకమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొనవలసినదని ఇండియా, పాకిస్థాన్‌ల రెండింటికీ డాక్టర్ లోజానో విజ్ఞాపన చేశాడు.

డాక్టర్ లోజానో ఇంకా ఇలా అన్నాడు:

"జమ్మూ-కాశ్మీర్‌లలో ప్రశాంతి, భద్రత నెలకొన్న పిదప ఏ కామన్వెల్తులో అక్కడి ప్రజలు చేరడానికి ఇష్టపడుతున్నదీ ప్లెబిసైట్ ద్వారా తెలుసుకొనడానికి సంబంధించిన ప్రతిపాదనలను గురించి ఇండియా, పాకిస్థాన్‌లతో చర్చించడానికే నేను ఇక్కడకు వచ్చాను.

"న్యూఢిల్లీ కరాచీలలో జరిపిన సంభాషణలు నాకు తృప్తి నిచ్చినవి సామరస్య పూర్వక పరిష్కారం సంభవం కాగలదనే ఆశను కలిగించినవి...

"మన ప్రతినిధులు మూడు సిఫారసుచేసిన సలహాలను ... అందుకు కొలంబియా కాబినెట్ అధికారిక నిరాకరించడానికి కారణమేమిటి"

"మన ప్రభుత్వములో ఉత్పత్తిని ...

(మిగతా 4 వ కాలంలో)

ప్రభుత్వోద్యోగి పరమధర్మం ప్రజాసేవ: నాన్‌గెజెటెడ్ ఆఫీసర్ల సంఘ సభలో చీఫ్ సెక్రటరీ ఉద్బోధ

మద్రాసు, డిసెంబర్ 27—

నాన్‌గెజెటెడ్ ఆఫీసర్ ప్రభుత్వానికి సేవకులైనట్లుగానే, ప్రజలకు కూడా సేవకులైనందున ప్రజాసేవనే లక్ష్యంగా పెట్టుకోవాలని మద్రాసు ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ శ్రీ కె. రామున్నిమీనన్ నిన్న ఉదయం మెడికల్ కాలేజీ హాలులో చెన్నరాష్ట్ర నాన్‌గెజెటెడ్ ఆఫీసర్ సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

మిస్టర్ హెచ్ జె అరులయ్య (ఎన్. జి ఓ ల సంఘం అధ్యక్షుడు) సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇది 27 వ సమావేశం.

పద్మానసంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. ఏ నాయగం ప్రతినిధులకు స్వాగతమిస్తూ ప్రసంగించారు.

అనంతరం శ్రీ కె రామున్నిమీనన్ సభను ప్రారంభిస్తూ, నాన్‌గెజెటెడ్ ఉద్యోగులు ప్రభుత్వానికి వెన్నెముకవంటి వారని పేర్కొన్నారు. ఉద్యోగులు ప్రభుత్వంఎడ భక్తి విశ్వాసాలుకలిగి హృదయపూర్వకంగా పనిచేస్తున్నారని ప్రభుత్వం గమనించిందని. వారి సహాయం లేనిదే ఎరిపాలన సాగదనే ఉస్సాధ్యమని కూడా గ్రహించిందని వ్యాఖ్యానించారు.

గెజెటెడ్ ఉద్యోగులముందు తాము తక్కువ వారమనే భావం విడనాడాలని. ఉద్యోగ నిబంధనలు మున్నగునవి ఉభయతరగతులకు సమానంగా వర్తింపగలవని అన్నారు. ఎన్. జి. ఓ. ల వాంఛితాలను సానుభూతితో తప్పక పరిశీలించగలమని హామీయిచ్చారు. ఇండ్లకొరత ప్రసక్తి తెచ్చి ఈ విషయమై ఇటీవల సెక్రటేరియెట్‌లో చర్చలు జరిగినవని, నేడు కాకపోతే రేపైనా ఈ సమస్య పరిష్కరింపబడగలదని అన్నారు.

ప్రభుత్వోద్యోగులు కొన్ని ఆదర్శాలు పెట్టుకో ప్రజాసేవే తమ ముఖ్య ఆదర్శంగా ... ప్రజలపట్ల ప్రవర్తించాలని ...

... కార్యకలాపాల నిర్వహణతో జరుగు ... ప్రసక్తి తెచ్చి ఒకరు పరిశీలించిన ... లెక్కలేనంతమంది పునః పరిశీలించే ... చెప్పాలని సూచించారు.

తిమింగిలం గాథ

ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణతో అకారణంగా జరుగుతున్న ఆలస్యాలను విమర్శిస్తూ ... ఇలా పేర్కొన్నారు:

"కొన్నాళ్ళ క్రితం దక్షిణ కనరా జిల్లాలో ... ఒక తిమింగిలం కొట్టుకువచ్చి ... తమదాంటం చేరింది. ఈ విష ... ఏమి చెయ్యాలో వివాహాలు చేయాలనే ... (పాతేరీ) ... (సముద్రపు ... కొట్టుకొని వచ్చే ఆస్తిపాస్తులు మున్నగు ... విషయంలో ... దర్యాప్తు తీసుకొనేవాళ్ళు) వారికి ... కొందరు సూచించారు ... సంబంధించినదని ... అభ్యంతరం తెల్పారు. ... కాని ... వచ్చిన చేపలతో మాకాకు ... సంబంధంలేదని మత్స్యశాఖవారు ఆక్షేపించారు. ... దర్యాప్తుచేయవలసింది ప్రభుత్వం నిర్ణ ... తిమింగిలం తన దారిచూచుకొంది.

... ఎన్నో శాఖలలో ఎన్నో ... జరుగుతున్నది."

... ప్రబలుతున్న లంచగొండి ... ప్రసక్తి తెచ్చి యిలా అన్నారు.

"లంచం యిచ్చేవారు వున్నప్పుడే లంచం ... వుండడం సహజమే ... ప్రభుత్వోద్యోగులు తాము ప్రజాసేవ ... ఇతరులకు ఆదర్శప్రాయంగా ప్రవర్తించాలి. ఈ ... తదమ్మ ... [illegible]

ఉద్యోగులు చూపుతున్న భక్తివిశ్వాసాలను పురస్కరించుకొని ప్రభుత్వం కేంద్ర వేతన నిర్ణాయకసంఘం సిఫారసులకు మించిన జీతాలు నిర్ణయించగలదనే ఆశయాన్ని ప్రకటించారు.

అనంతరం మిస్టర్ జస్టిస్ ఎ. ఎస్. పి అయ్యర్ ప్రసంగిస్తూ సేవాలక్ష్యాన్ని అలవరచుకోవలసిందిగా ఎన్. జి ఓ లను ఉద్బోధించారు.

సందేశాలు

సభ జయప్రదంగా జరగాలనికోరుతూ మద్రాస్ గవర్నర్ శ్రీ కృష్ణకుమార్ సింహ్‌జీ, ప్రధాని శ్రీ ఓ పి. రామస్వామిరెడ్డియార్, మంత్రులు శ్రీ భక్తవత్సలం, టి ఎస్ అవినాశిలింగంచెట్టియార్, శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు, మేయర్ శ్రీ ఎస్. రామస్వామినాయుడుగారు, సర్ సి పి. రామస్వామి అయ్యర్ ప్రభృతులు సందేశాలు పంపారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు సభకు హాజరైనారు.

కొత్త కార్యవర్గం

వచ్చే యేడాది క్రింది కార్యవర్గం ఎన్నుకోబడ్డారు

శ్రీ కె. కన్నన్ కుట్టిమీనన్ (అధ్యక్షుడు). శ్రీ టి వరదాచారిగారు (ఉపాధ్యక్షుడు). శ్రీ ఎస్ ఎ నాయగం, (కార్యదర్శి). శ్రీ ఎమ్. ఎల్ సుబ్రహ్మణ్యం (కోశాధికారి).

తీర్మానాలు

గాంధీజీ హత్యపట్ల తమ తీవ్ర సంతాపం తెలుపుతూ, ఇండియన్ యూనియన్, మద్రాసు ప్రభుత్వాలపట్ల తమ భక్తి విశ్వాసాలను పునరుద్ఘాటిస్తూ సభలో తీర్మానాలు చేయబడినవి.

గత డిసెంబర్లో సమ్మె చేసిన నౌకరీ కొందరికైన విధించిన శిక్షను రద్దు చేయవలసిందని కోరుతూ ఒక తీర్మానం చేయబడింది.

పెన్షన్ మంజూరు చేసేటప్పుడు ... ఉద్యోగం ... శీతంలో నూటికి 10 వాళ్ళకులోపు అద్దెకింద మినహాయించాలని. జీవన ప్రమాణానికి తగినట్లుగా కరువుభత్యం మంజూరు చేయాలని. ఇంటి బాడుగ అలవెన్సు అన్ని ప్రాంతాలవారికి మంజూరు చేయాలని ప్రభుత్వాన్నికోరుతూ కొన్ని తీర్మానాలు చేయబడినవి.

సమ్మాన సంఘం కార్యదర్శి శ్రీ పి వెంకటరత్నం వందన సమర్పణతో సభా కార్యక్రమాలు సమాప్తమైనవి.

"సిక్ఖులధోరణి మహాప్రమాదకరం"

బాబు టాండన్ హెచ్చరిక

అహ్మదాబాదు, డిసెంబర్ 21—

అహ్మదాబాదు నగర కాంగ్రెస్ ఆధ్వర్యాన నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో బాబూ పురుషోత్తందాస్ టాండన్ ఉపన్యసిస్తూ దేశ విభజనకు అంగీకరించడంతో కాంగ్రెస్ పెద్దతప్పిదాన్ని చేసిందని. 1916 నాడు ప్రత్యేక ప్రాతినిధ్యాల సూత్రానికి అంగీకరించడమే దీనికి ప్రధానకారణమని అన్నాడు. రాజకీయాలలో మతదృక్పథానికి, వర్గాలకు తావు వుండదని చెప్పాడు.

ప్రత్యేక ప్రాతినిధ్యం, ప్రత్యేక రాష్ట్రం (అఖాలీస్తాన్) వైపుకే వగైరాలు కావాలని, సిక్ఖులు కూడా ముస్లింల అడుగుజాడలను అనుసరిస్తున్నారని అంటూ ఇదివరలో కాంగ్రెసు తప్పులు చేసి మతవర్గాలతో రాజీపడినా, తిరిగి ఆ తప్పులనే నేడు చేయరాదని హెచ్చరిక చేశాడు.

సర్ సి. వి. రామన్ షష్టిపూర్తి

బెంగుళూరు, డిసెంబర్ 28—

నేడిక్కడ ప్రారంభమైన భారత విజ్ఞానశాస్త్ర పరిషత్తు 14 వ వార్షిక సమావేశంలో సర్ సి. వి. రామన్ షష్టిపూర్తి జరపబడింది ప్రపంచం నాలుగు చెరగులనుంచీ అనేకమంది శాస్త్రజ్ఞులు ఆయనకు అభినందన సందేశాలు పంపించారు ఈ వార్షిక సమావేశానికి మైసూర్ దివాన్ సర్ ఎ రామస్వామి మొదలియార్ ప్రారంభోత్సవం జరుపుతూ, 14 సంవత్సరాలక్రిందట సర్ సి. వి. రామన్ నెలకొల్పిన ఈ సంస్థ దినదినాభివృద్ధిగాంచి నేడు ప్రపంచదృష్టిని ఆకర్షించిందని పుద్ఘాటించారు.

జాపనీస్ యుద్ధనాయకులు

19 మంది విడుదల

టోకియో, డిసెంబర్ 25—

యుద్ధాపరాధులనే అనుమానంపై నిర్బంధించబడిన జాపనీస్ యుద్ధనాయకులలో 19 మంది విడుదల చెయ్యబడ్డారని మెకార్థర్ సేనాని ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

(7 వ కాలం తరువాయి)

గాజులు ధరించవద్దు. ఆభరణాల విషయంలో ... [illegible]

రైల్వే సమ్మె నివారణకు కృషి

శ్రీ యన్. జి. అయ్యంగార్‌తో త్వరలో జయప్రకాశ్ సమావేశం

మద్రాసు, డిసెంబర్ 26—

రైల్వేపనివారి వాంఛితాలను గురించి, రైల్వేపనివారి ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమ్మె చేసేవిషయమై బ్యాలట్ తీసుకోడానికి నాగపూర్‌లో చేసిన నిర్ణయం గురించి, బొంబాయిలో జనవరి 3, 4 తేదీలలో రైల్వేశాఖ మంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్‌తో రైల్వేపనివారి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ సంభాషించగలడని తెలుస్తున్నది.

శ్రీ జయప్రకాశ్‌కు, రైల్వేశాఖ మంత్రికి మధ్య నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాల ఫలితంగా ఈ సమావేశం నిర్ణయించబడింది.

రైల్వేశాఖామంత్రి శ్రీ గోపాలస్వామిఅయ్యంగార్ నేటి సాయంత్రమే ఇక్కడికి వచ్చాడు

"ఆంధ్రప్రభ" విలేఖరి ఇంటర్వ్యూ చేయగా, సమ్మె ప్రారంభం కావడమే తటస్థించిన పక్షంలో అది ఎంత ప్రమాదకరంగా పరిణమించగలదో రైల్వే పనివారలు గ్రహించగలరని తాను విశ్వసిస్తున్నానని వివరిస్తూ శ్రీ గోపాలస్వామిఅయ్యంగార్ ఇంకా ఇలా అన్నాడు —

"రైల్వే పనివారి న్యాయమైన కోర్కెలను తీర్చడం సమంజసమని నామటుకు నేను భావిస్తున్నాను న్యాయమైన కోర్కెలు అప్పుడే తీర్చబడినవి. ఇక మిగిలివున్న కోరికల విషయమై ఏదో ఒక విధంగా సరిపెట్టుకుందామనే భావంతో గాక, ఆత్మగౌరవప్రదంగా, సంతృప్తికరంగా రైల్వే పనివారు ఆమోదించగలవిధంగా, వాటిపై ప్రభుత్వం నిర్ణయాలు చేయగలదని వ్యక్తిగతంగా నేను విశ్వసిస్తున్నాను ఉభయపక్షాలు విజ్ఞతాపూర్వకంగా సమంజసమైన వైఖరిని అవలంబించగలరని నేను విశ్వసిస్తున్నాను"

రైళ్ళను నడిపే ఉద్యోగుల విషయమై ప్రభుత్వం అతి ధర్మంగా వ్యవహరించిందని వివరిస్తూ ఇటీవల వారి జీతాల స్కేల్సు పెంచిన విషయాన్ని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ విపులీకరించారు.

ఈ సందర్భంలోనే ఫెడరేషన్ నాయకుడు శ్రీ గురుస్వామి చేసినవిమర్శలకు సమాధానమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులన్నీ ఆయనకు తెలియకపోవడమే అట్టి విమర్శలకు కారణమని అన్నాడు.

మద్రాసు ఎందుకువచ్చినారని ప్రశ్నించగా, శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఇలా సమాధానమిచ్చాడు:—

"ఇక్కడి రైల్వేశాఖ పరిపాలనా విధానాన్ని పరిశీలించడానికి, యం. అండ్ యస్. యమ్ యస్ ఐ. ఆర్. రైల్వేశాఖల నిర్వహణ విధానాన్ని పరిశీలించడం నా ముఖ్య కార్యక్రమం. యం. యస్ యమ్ రైల్వేను, యస్. ఐ. ఆర్. రైల్వేను కలిపివేయాలనికూడా కొన్ని సూచనలు చేయబడినవి ఈ సూచనలను గురించికూడా ఆ రెండు రైల్వేశాఖల అధికారులతోను నేను సంప్రతిస్తాను.

చెన్నరాష్ట్రంలో కొత్త రైలుమార్గాలు నిర్మించే ఆలోచనకలదాఅని ప్రశ్నించగా, కొన్నిమార్గాలను గురించి పరిశోధనలు జరుగుతున్నప్పటికీ, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కొత్తమార్గాల నిర్మాణం అసంభవమని అన్నాడు.

ఇండియాలో రైల్వే ఇంజన్ల నిర్మాణం సంగతి వివరిస్తూ, పశ్చిమ బెంగల్‌లోని మిహిజామ్ ఫ్యాక్టరీలు యింజనులనిర్మాణానికి కృషి ప్రారంభం ప్రారంభమైనదని, వచ్చేమాసంలో అక్కడ కొత్త భవనాలకు శంకుస్థాపన జరగగలదని మంత్రి గోపాలస్వామి అయ్యంగార్ అన్నాడు.

జయప్రకాశ్ లేఖ

నాగపూర్‌లో రైల్వే పనివారి ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ డిసెంబరు 10 వ తేదీన చేసిన తీర్మానం నకలునుపంపుతూ రైల్వేశాఖామంత్రికి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వ్రాసినలేఖ నేడు ప్రకటించబడింది

ఈ లేఖలో కేంద్ర వేతన నిర్ణాయకసంఘం శిఫారసులను మార్చవలసిందిగా ఫెడరేషన్ కోరడంలేదనీ. అయితే, వేతన నిర్ణాయక సంఘం శిఫారసులు మార్చబడిన సంగతి రైల్వే బోర్డు గుర్తించవలసి వుంటుందనీ, అందుచేత అతిదారుణమైన అన్యాయంజరిగినట్టుగా ఫెడరేషన్ భావించినవిషయాలలోనే ఈ మార్పులు యాచించబడినవని వివరించబడింది

కరువు భత్యాన్ని ధరల ప్రమాణాన్నిబట్టి నిర్ణయించాలన్న కోరికను వివరిస్తూ, ఈ విషయానికి తన నివేదికలో వేతన నిర్ణాయకసంఘమే స్పష్టం చేసిందని శ్రీ జయప్రకాశ్ ఈ లేఖలో ఉదహరించాడు.

ఇన్‌ఫ్లేషన్ నివారణకు ప్రభుత్వం తీసుకొనదలచిన చర్యలు ఎంతమాత్రం ఫలప్రదం కాబోవని ఫెడరేషన్ విశ్వసిస్తున్నట్టు వివరిస్తూ కేంద్ర వేతన నిర్ణాయకసంఘం శిఫార్సులను అనుసరించియే లేని సౌకర్యాలను అర్థిస్తున్నదని వివరించాడు.

ధాన్యం దుకాణాల విషయంలో రైల్వే పనివారికి చాలా అన్యాయం జరిగిందని వివరించి, ధాన్యం దుకాణాల విచారణ సంఘం నివేదికను ఆమోదించే పూర్వం ఫెడరేషన్‌ల అభిప్రాయాన్ని కూడా తెలుసుకొనివుంటే బాగుండేదని, తదితర విషయాలలోవలె ఈ విషయంలో కూడా లోగడ తానిచ్చిన హామీకి విరుద్ధంగా రైల్వేబోర్డు వ్యవహరించిందని పేర్కొన్నాడు అయితే, కరువు భత్యం సమస్యలో ధాన్యం దుకాణాల విషయం ఒక భాగంమాత్రమేనని విశదీకరిస్తూ, వస్తువులధరల పెరుగుదలను బట్టి తగు కరువుభత్యాన్నిమాత్రమే పనివారు కోరుతున్నారని, కరువుభత్యాన్ని న్యాయంగా ప్రభుత్వం నిర్ణయించిననాడు ఇతర సౌకర్యాలను వారు అర్థించబోరని జయప్రకాశ్ హామీ యిచ్చాడు

వేతన నిర్ణాయకసంఘం శిఫారసుల విషయమై అంతిమ నిర్ణయాలుచేసే విషయంలో అనుసరించవలసిన విధానాన్ని గురించి రైల్వేబోర్డుకు, ఫెడరేషన్‌కు జరిగిన ఒడంబడిక పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని వివరిస్తూ ఫెడరేషన్ 1,400 విషయాలు వెల్లడించగా ఎనిమిది విషయాలను మాత్రమే రైల్వేబోర్డు ఎన్నుకొని, వాటినైనా ఫెడరేషన్ చర్చించనేలేదని పేర్కొన్నాడు.

పనిచేసేకాలం, సెలవు నియమాలు మున్నగు విషయాలపై ఏర్పడిన వివాదాలను పరిష్కరించే ఈ విధానాన్ని వివరిస్తూ కేంద్ర వేతన నిర్ణాయకసంఘమో, వివాదపరిష్కర్తలు తీర్పుచెప్పవలసిన అనేక విషయాలపై తానే నిర్ణయంచేసి, అదే అంతిమ నిర్ణయమని రైల్వేబోర్డు విశదీకరించివున్నదని పేర్కొంటూ రైల్వేబోర్డు యజమాని కావడంచేత, తనకు కార్మికులకు మధ్య పొడసూపిన వివాదంలో తానే అంతిమ నిర్ణయం చేయడానికి రైల్వేబోర్డుకు అధికారంకలదా అని జయప్రకాశ్ ప్రశ్నించాడు.

స్టేట్ రైల్వే పనివారి విషయం మరింత అధ్వాన్నంగా వున్నదని విశదీకరిస్తూ సంస్థానాలకు కేంద్ర ప్రభుత్వానికి మధ్య వుండతగు సంబంధబాంధవ్యాలను ఇంతవరకు రాజ్యాంగపరిషత్తు కూడా నిర్ణయించనేలేదని అయినప్పటికీ రహదారుల విషయంలో కేంద్రప్రభుత్వాలకే సంపూర్ణాధికారం కలదు కనుక సంస్థానాల రైల్వేపనివారి పరిస్థితుల విషయమై ఎందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం కల్పించుకోదని ప్రశ్నించాడు

సోషలిస్టుపార్టీకి ఫెడరేషన్‌కు సంబంధం

సోషలిస్టుపార్టీకి ప్రాబల్యం చేకూర్చడానికిగాను రైల్వే పనివారి ఫెడరేషన్‌ను తాను వినియోగించుకుంటున్నాడన్న ఆరోపణకు ఈ లేఖలో జయప్రకాశ్ ఇలా సమాధానమిచ్చాడు.

"దాదాపు సంవత్సరన్నరకు పైగా ఫెడరేషన్ అధ్యక్షుల పదవిని నేను నిర్వహిస్తున్నాను. ఇటీవల వరకు రైల్వేలకు, దేశానికి శక్తికొలదీ సేవచేయవలసిందని రైల్వే పనివారికి పదేపదే చెబుతూ వారిని అనేక పర్యాయాలు నేను నిరుత్సాహపరుస్తూ వస్తున్నాను. విదానందా, కాపీనా వ్యవహరిస్తున్నందుకు అన్నివర్గాలవారు నన్ను శ్లాఘించారు. నేడు రైల్వే కార్మికులను ప్రోత్సహించి సోషలిస్టు పార్టీకి ప్రాబల్యం చేకూర్చడానికి ప్రయత్నిస్తున్నానని నన్ను విమర్శిస్తున్నారు; అలా అయిన పక్షంలో నేను అధ్యక్షపదవిని స్వీకరించినప్పటినుంచీ ఆ విధంగానే నెందుకు ప్రయత్నించలేదు. ఇప్పుడే ఈ విధంగా నే నెందుకు ప్రయత్నిస్తున్నాము; సమ్మె విషయమై బ్యాలెట్ తీసుకోవలసిందిగా కోరినవాడిని నేను కాను. ఫెడరేషన్ అనుబంధ శాఖలే అలా ఆదేశించినవే నేనుచెప్పినదల్లా ఏమంటే ఇక వారిని నేను శాంతపరచలేనని మాత్రమే సమ్మెవల్ల దేశానికంతటికి వివత్కర పరిస్థితి సంభవించ గలదనేవాదన వెనకటి ఇక ముందుకూడా రైల్వే పనివారి సానుభూతిని పొందజాలదు. ఇప్పటికే ఆర్థికంగా మనదేశం అత్యంత విపత్కర పరిస్థితిలో వున్నమాట వాస్తవమే అయితే. ఇది కేవలం ప్రభుత్వం తనకుతానై చేసుకొన్నదాని ఫలితమే.

కార్మికులు, ప్రజలూకూడాకలసి తనవిధానాన్ని మార్చుకోవలసిందిగా ప్రభుత్వాన్ని ఒత్తిడిపెట్టందే తన విధానాన్ని ప్రభుత్వం మార్చుకొనబోదని, అంతవరకు ఆర్థికంగా విషమపరిస్థితి తప్పబోదని నేను విశ్వసిస్తున్నాను.

"ఇటీవల రైల్వేశాఖ కార్యాలయంలో ఎత్తుపై ఎత్తులు ప్రారంభమైనవన్న విషయం యథార్థం. కార్మికులను స్వీయలాభానికి వినియోగించుకుంటున్నానని నన్ను విమర్శిస్తున్నవారే కార్మికులను తమ లాభానికి వినియోగించుకుంటూ కార్మికుల జీవితాలలో చెర్లాట లాడుతున్నారు. ఫెడరేషన్‌కు ప్రతిగా మరొక ఫెడరేషన్ స్థాపించబడిందని, ఆ సంస్థ నిర్వాహకులు ఎలాగైనా సమ్మెకు ఆల్ ఇండియా రైల్వే పనివారల ఫెడరేషన్‌ను ప్రోత్సహించి, అది సమ్మె ప్రారంభించినప్పుడు ప్రభుత్వంచేత దానిని అణగగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని మీకు తెలిసే వుంటుంది. ఈ కుట్రలు మీకు సంబంధంలేదని నేను నమ్ముతున్నాను. అయితే, మీరు స్వయంగా శ్రద్ధతీసుకొని, లక్షలాది కార్మికులకు, వారి కుటుంబాలకు, ఇటు ప్రభుత్వానికి ప్రజాపీకానికి గడ్డు పరిస్థితులు రాకుండా తప్పించడానికి మీరు ప్రయత్నించకపోతే, దేశం అతి ప్రమాదస్థితికి గురికావచ్చు.

"రైల్వే కార్మికులందరికి ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ మాత్రమే ప్రాతినిధ్యం వహించగలదనేది నిర్వివాదాంశం. ఆ విషయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం కూడా గుర్తించింది. కాని దాని ప్రాతినిధ్య ప్రతిపత్తిని అలక్ష్యం చేయడానికి రైల్వే మంత్రి కార్యాలయం ప్రయత్నిస్తున్నది ఇంతవరకు ఏ సమస్యవచ్చినా రైల్వేమెన్స్ ఫెడరేషన్‌తోనే రైల్వే మంత్రి కార్యాలయం సంప్రతిస్తూవుండేది. ఇప్పుడు ఫెడరేషన్‌లో విభేదాలను వృద్ధిచేయాలన్న తలంపుతోపాటు సంస్థతోకూడా అది సంప్రతింపులు జరుపుతున్నది ఈ చర్యను నేను పూర్తిగా నిరసిస్తున్నాను.

"గౌరవ ప్రదమైన ఒడంబడికకు ఫెడరేషన్ సర్వదా సంసిద్ధంగానే వున్నదని నాగపూర్ సభలో చేయబడిన తీర్మానాన్నికూడా మీ దృష్టికి తెస్తున్నాను. ఇందునిమిత్తమై మీరు తీసుకొనదలచిన చర్యలను తెలుసుకోవాలని ఆశిస్తున్నాను"

నేడు పాట్నానుంచి జయప్రకాశ్ కలకత్తా వెళ్లాడు.

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల జీత భత్యాలు

పునర్నిర్ణయించవలసిందిగా ప్రభుత్వాన్నికోరుతూ రాష్ట్రసభలో తీర్మానాలు

మద్రాసు, డిసెంబర్ 26—

సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు ఇతర వృత్తులలో వున్నవారికి వచ్చే ఆదాయంతో సరిపోయే జీతాలను నిర్ణయించి ఉపాధ్యాయవృత్తిలో సమర్థులైన వారు చేరే అవకాశం కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ నేడు క్రిస్టియన్ కాలేజీ స్కూల్‌లో జరిగిన చెన్నరాష్ట్ర సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ప్రథమసమావేశంలో ఒకతీర్మానం చేయబడింది.

ఈ సమావేశానికి శ్రీ పి. రామస్వామిచెట్టి (మద్రాస్ కార్పొరేషన్ స్పెషల్ ఇంజనీర్) ప్రారంభోత్సవం జరిపారు శ్రీ పి. దొరైకన్ను (మద్రాస్ టీచర్స్‌గిల్డ్ అధ్యక్షుడు) సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాల నుంచి దాదాపు 150 మంది ప్రతినిధులు సభకు హాజరైనారు

ఉపాధ్యాయులకు తప్పని సరిగా భీమాకట్టే పద్ధతిని ప్రవేశపెట్టవలసిందని, ఉద్యోగ విరమణకు 60 ఏండ్లు నిర్ణయించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మరియొక తీర్మానం చేయబడింది.

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు యిస్తున్న కరవు భత్యాన్నే తమకుకూడా మంజూరు చేయవలసిందని, బి ఇడి. బి టి పరీక్షలకు అటెండెన్సు సర్టిఫికేట్లు లేకుండానే హాజరవడానికి అనుమతియవలసిందని, హెడ్ మాస్టర్స్ మిడిల్ స్కూల్స్ సూపరింటెండెంట్సుగా నియమించబడడానికి అవకాశం కల్పించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేయబడినవి తమ సంఘానికి రికగ్నిషన్ యివ్వవలసిందని సభవారు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

మిస్టర్ బి. ఆర్. షెనాయ్

ఇండియా దూరప్రాచ్యదేశాలలో అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రధాన వ్యవహర్తగా నియామకం

బొంబాయి డిసెంబర్ 27—

ఇండియా రిజర్వుబ్యాంకి రిసెర్చిశాఖ డైరెక్టర్ మిస్టర్ బి. ఆర్. షెనాయ్, ఇండియా దూరప్రాచ్యదేశాలలో అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రతినిధిగా నియమింపబడ్డాడు.

బొంబాయిలో తన పదవిని స్వీకరించబోయే ముందు ఈయన త్వరలోనే వాషింగ్టన్‌కు బయలుదేరుతున్నాడు, ఈ ప్రాంతంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి తరఫున ప్రధాన వ్యవహర్తగా ఈయన పనిచేయగలడని తెలుస్తున్నది.

మిస్టర్ షెనాయ్ ఇదివరలో సింహళ ప్రభుత్వంలో కరెన్సీ కమిషనర్‌గా పని చేశాడు.

మలయా భారతీయులు స్వదేశాగమనం

ఆదివారంనాడు చెన్నపురికి 30 మంది రాక

మద్రాస్, డిసెంబర్ 28—

మలయా ప్రభుత్వంచే స్వదేశానికి పంపివేయబడిన 30 మంది భారతీయులు నేడు ఒక ఓడలో మద్రాస్ చేరుకున్నారు వీరందరూ తమిళనాడుకు చెందినవారని, కమ్యూనిస్టు ఆధ్వర్యంకింద వున్న కార్మిక సంఘాలలో (మలయాలోని) వీరు సభ్యులని తెలుస్తున్నది.

మద్రాస్ హార్బర్‌లో దిగగానే సిటీపోలీసులు వారిని కలుసుకొని మలయాలో వారి సంబంధాలు గురించి ప్రశ్నలు వేస్తున్నారు.

మలయానుంచి మద్రాస్ వచ్చిన భారతీయులలో వీరిది రెండవబట్టు మొదటి బట్టువారు నవంబరి 19 వ తేదీన చెన్నపురి చేరుకున్నారు.

ఆర్. ఎస్. ఎస్. నినాదాలు చేసిన ఐదుగురు అరెస్టు

చెన్నపురిలో సంఘటన

మద్రాసు, డిసెంబర్ 27—

మద్రాసు హైకోర్టు ముందు నిన్న ఆర్. ఎస్ ఎస్. నినాదాలు చేసిన ఐదుగురిని (ఒక విద్యార్థి నలుగురు కార్మికులు) పోలీసులు అరెస్టు చేశారు వీరిలోనలుగురు నగరం ఆవల ఎదచి పెట్టబడినారు వీరికి నాయకుడనే నెపంతో ఒకనిని (మిల్లు కార్మికుడు) నిర్బంధంలో వుంచారు

డాక్టర్ గురుమూర్తిగారికి పత్రికా రచయితల జోహార్లు

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 25—

నిన్న సాయంకాలం, తాడేపల్లిగూడెం తాలూకా పత్రికా రచయితుల సంఘంవారు శ్రీ కోటి కృష్ణారావుగారి అధ్యక్షతను, సుబ్బరాయ భవనంలో సమావేశమై డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారి ఆకస్మిక మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానం చేశారు

తిరిగి రాజకీయ రంగంలో పాదం పెట్టవలెనని హిందూ మహాసభ నిర్ణయం

—డాక్టర్ ముఖర్జీ సలహా తిరస్కృతి

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 26—

హిందూమహాసభ తిరిగి తన రాజకీయ కార్యక్రమాన్ని ప్రారంభించాలని నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన ఆలిండియా హిందూమహాసభ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం జరిగింది. సాంఘిక వైజ్ఞానిక రంగాలలో మాత్రమే హిందూమహాసభ కృషిచేయాలని డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చేసిన సూచనను తోసివేశారు.

1948 జనవరి 30 వ తేదీన గాంధీజీ హత్య జరిగినప్పుడు హిందూ మహాసభ రాజకీయ రంగంలో పనిచేయకూడదనే నిర్ణయం జరిగిన సంగతి పాఠకులకు విదితమే హిందూ మహాసభ వర్కింగ్ కమిటీనుంచి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ రాజీనామా చేసిన విషయం కూడా "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే

డాక్టర్ ముఖర్జీ వర్కింగ్ కమిటీ సభ్యత్వానికి రాజీనామా చేసినప్పటికీ, ఆలిండియా హిందూ మహాసభ కౌన్సిల్ సభ్యుడుగా నేటి ఉదయం కౌన్సిల్ సమావేశంలో దాదాపు ఒక గంటసేపు ఉపన్యసించాడు.

ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత హిందూమహాసభ వైజ్ఞానిక-సాంస్కృతిక రంగాలలో మాత్రమే కృషి చేయడం సముచితమని డాక్టర్ ముఖర్జీ తన ఉపన్యాసంలో కౌన్సిల్‌సభ్యులకు సలహా ఇచ్చాడని తెలుస్తున్నది. ప్రస్తుత పరిస్థితులలో హిందూమహాసభ ప్రత్యేకంగా హిందువులకు మాత్రమే ప్రాతినిధ్యం వహించగల అవకాశం లేదని. రాజకీయపార్టీగా వ్యవహరించాలంటే నాన్-హిందువులుకూడా హిందూమహాసభలో సభ్యులుగా చేరడానికి అవకాశంవుండాలని తెలియజేసినట్టు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో అనేకమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ ముఖర్జీ సమాధానం చెబుతూ తాను హిందూమహాసభ వర్కింగ్‌కమిటీ సభ్యత్వానికి రాజీనామా చేసినప్పటికీ, ఆలిండియా కౌన్సిల్‌లో తాను ఇంకా సభ్యుడనేనని వివరించాడట.

గాంధీజీ హత్యాభియోగ విచారణ పూర్తి అగు వరకు, హిందుమహాసభ నూతన కార్యక్రమ నిర్ణయం వాయిదావేయాలని శ్రీ ఎమ్. ఆర్. దాతే (మహారాష్ట్ర) ప్రతిపాదించిన తీర్మానాన్నికూడా కౌన్సిల్ సభ్యులు త్రోసివేశారు..

ప్రత్యేక కమిటీ నియామకం

హిందూ మహాసభ రాజకీయ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని నిర్ణయిస్తూ కౌన్సిల్‌లో ఈ క్రింది తీర్మానం చేయబడింది:

"మహా జుగుప్సాకరమైన మతతత్వవాదులను సంతృప్తిపరచి, ప్రోత్సహించడానికి చేయవలసినదంతాచేసిన పార్టీవారు నేటి ప్రభుత్వయంత్రాన్ని స్వాధీనం చేసుకొని, ప్రజాస్వామిక జాతీయ పార్టీలను, సంస్థలను, ఉద్యమాలను "మత సంబంధమైన"వనే నెపంతో అణచివేయడానికి పూనుకోవడంవలన, హిందూస్థాన్‌లో నిజమైన ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపనకు కావలసిన రాజకీయశక్తులను కేంద్రీకరించడం అత్యవసరం గనక దేశంలోని జాతీయవర్గాలను ఒకచోట చేర్చి, వారి కార్యకలాపాలు రాజకీయంగా గుర్తించబడేట్లు చేయడానికిగాను వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడానికి ఈ సభవారు అధ్యక్షునికి అధికారం ఇస్తున్నారు."

"హిందువు" అన్న పదానికి వర్కింగ్ కమిటీవారు తయారుచేసిన నూతన నిర్వచనాన్నికూడా కౌన్సిల్ సభ్యులు నిరాకరించారు. "భారత దేశంలో పుట్టిన ఏ మతానికి చెందినవారైనా వారు హిందువులే" అన్న పూర్వపు నిర్వచనమే వుండాలని నిర్ణయించారు.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం రహస్యమైన సంస్థ అనే వాదాన్ని నిరసిస్తూ, దానిమీద వున్న నిషేధాన్ని వెంటనే తొలగించాలని, సంఘ సభ్యులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

ఆర్. ఎస్ ఎస్ ను నిషేధించడానికి తగిన కారణాలను ప్రభుత్వం వివరించాలని, "ఈ సంఘానికి ప్రయివేటు సైన్యంవుంది, ఆయుధాలు, మందు గుండు సేకరిస్తున్నది అని, ఆరోపించడం అసంగతమని విమర్శిస్తూ, "డ్రిల్లు నేర్చుకున్నంతమాత్రాన ప్రయివేటు సైన్యాలుగా వాలంటీర్లను పరిగణిస్తే, ప్రభుత్వం గమనించవలసిన ఇంకా అనేక వాలంటీరుదళాలు, సంస్థలు దేశంలో వున్నవనికూడా" ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

గాంధీజీ హత్య జరిగినవెంటనే నిర్బంధింపబడి, నేటికికూడా డిటెన్షన్‌లోవున్న అనేకమంది హిందూమహాసభ నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరుతూకూడా తీర్మానంచేశారు హిందూ మహాసభ ప్రచారకులు, కార్యదర్శి శ్రీ దేశపాండే మొదలగు ప్రముఖులమీద ప్రభుత్వం జారీచేసిన విధినిషేధాలను వెంటనే తొలగించాలని కూడా విజ్ఞప్తిచేశారు.

ఇండియా పార్లమెంటు పరిశీలనలో వున్న హిందూ ధర్మశాస్త్రాన్నిగురించి మరొక తీర్మానం చేస్తూ, ఇలాంటి విషయాలనుగురించి చట్టాలు చేయడానికి ప్రస్తుతపు శాసనసభలకు అధికారం లేదని కూడా పేర్కొన్నారు.

హిందూమహాసభ మాజీ అధ్యక్షుడు శ్రీ సావర్కార్, గాంధీజీ హత్యాభియోగంలో ముద్దాయి కాగా, డిఫెన్సుపెట్టి ఎంతో సహాయంచేస్తున్న శ్రీ భోపత్కర్, శ్రీ పి. ఆర్. దాస్ మొదలగు నాయకులకు తమ అభివందనాలు తెలియజేస్తూ మరొక తీర్మానం చేశారు.

మొగలాయిల కాలంలో ధ్వంసం చేయబడిన కాశీలోని విశ్వనాథ దేవాలయప్రదేశం, మధురలోని కృష్ణజన్మమందిర్ ప్రాంతం, అయోధ్యలోని శ్రీరాముని జన్మస్థలాలను హిందువులకు స్వాధీనం చేయాలని, అక్కడి దేవాలయాలను పునర్నిర్మాణం చేయడానికి అవకాశం కలగజేయాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు

(యు పి. ఐ.)

"ఆభరణాలు అందాన్ని తెచ్చిపెట్టవు"

తన కోడలికి గాంధీజీ హితవు

ఆఫ్రికానుంచి గాంధీజీ 1910 లో వ్రాసిన లేఖ

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 26—

[illegible] ... ఇట్టి ఆభరణాలు ధరించడం అనాగరిక ... కనిపిస్తుంది. రాముడు, సీత ఆభరణాలు ధరించినట్లు కవులు వర్ణిస్తారు. కాని, ... కంకణమైన శ్రీరాముడు, ... దేని అలంకారంకోసం చిన్నం ఎత్త ... చెవులు, ముక్కు కుట్టించుకుని, ... పెట్టుకున్నంత మాత్రాన, గాజులు తొడుక్కున్నంత మాత్రాన, మెడలో హారాలు వేసుకున్నంత మాత్రాన అందంరాదు ... ప్రజలకు ఎక్కువ నమ్మకం ... యమై నేనేమీ చెప్పదలచుకోలేదు. ... [illegible]

(మిగతా 2 వ కాలంలో)




కీ సొల్యూషన్ నం. B

మొత్తం 64

8	7	18	21
20	19	6	9
15	16	13	10
11	12	17	14

దీ నేషనల్ ట్రేడింగ్ కో.,
నెం. 80/4, కంబుదాస్ స్ట్రీట్, మద్రాసు 1.

కాంగ్రెస్ మహాసభ సందర్భంలో విద్యార్థులకు ప్రత్యేకపు తగ్గింపు ధరలు



అపూర్వమైన రిస్టువాచీలు. సరికొత్త నరకు, రమ్యమైన ఆకారాలు, సరికొత్త డిజైనులు, స్విస్ మేడ్ ప్రతిది 3 సం॥ గ్యారంటీ.
రౌండ్ క్రోమ్‌కేస్ 17. సెంటర్ సెకండ్ 21-8
ప్లాట్ షేప్ 4 జ్యు॥ క్రోమ్ 23 చిన్నసైజు 24.
7 జ్యువెల్స్ క్రోమ్ కేస్ 26 రోల్డుగోల్డు 34.
15 జ్యువెల్స్ క్రోమ్ కేస్ 32 రోల్డుగోల్డు 58.
రెకాంగ్యులర్ కర్వ్‌డోనూ (పటంలో వలె)
5 జ్యువెల్స్ క్రోమ్ కేస్ 30. రోల్డుగోల్డు 35.
7 జ్యువెల్స్ క్రోమ్ కేస్ 36 రోల్డుగోల్డు 48.
15 జ్యువెల్స్ క్రోమ్ కేస్ 50 రోల్డుగోల్డు 65.
తపాలా ఖర్చు అదనం. ఒకేసారి మూడు రిస్టువాచీలు కొనేవారికి రు. 22-8 ఖరీదుగల రిస్టువాచీ ఉచితం.

UNITED WATCH Co.
3, Mango Lane, CALCUTTA.

లేఖలు

ఇ. ఎస్. యల్. సి. పరీక్షలు

అయ్యా!

1949 వ సంవత్సరంలో ఇ. యస్. యల్. సి. పరీక్షలు ఏప్రిల్ 7, 8 తేదీలలో జరుగుతవని ప్రభుత్వం గెజెట్టులో ప్రకటన చేసింది.

7 వ తేదీ శ్రీరామనవమి హాదు అకాలగోహాలం ఉత్సాహంతో పండుగ జరుపుకుంటారు. ఈ విషయాన్ని గమనించి విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష తేదీలను మార్పు చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పొన్నూరు 20-12-48 } ఇట్లు, మునునూరు సుబ్బనాయశర్మ.

కొత్తగూడెం ప్రజలకు వైద్యసదుపాయాలు

అయ్యా!

కొత్తగూడెం ఏజెన్సీలో పెద్ద గ్రామం. ఇది మూడు మైళ్లు. ఇది ప్రముఖ వర్తక స్థానం. చుట్టుపట్ల పెక్కు గ్రామాలు ఉన్నవి. అవి ఈ గ్రామంపై ఆధారపడుతున్నవి. గ్రామంలో ఆదాయపన్ను చెల్లించే వర్తకులు ఉన్నారు. పోలీసు, పోస్టల్ శాఖలు, ఇతర ఉద్యోగులు ఉన్నారు. ఈ గ్రామంలో పాఠశాలలు ఉన్నవి.

రాజంపేట తాలూకాలో శిస్తుల రెమిషన్ ఆవశ్యకత

కడపజిల్లా కలెక్టర్ వద్దకు కాంగ్రెస్ కార్యదర్శి రాయబారం

రాజంపేట, డిసెంబర్ 23—

21 వ తేదీ సాయంకాలం రాజంపేట రహదారీ బంగళాలో మకాంచేసిన కడపజిల్లా కలెక్టరును "ఆంధ్రప్రభ" విలేఖరి కలుసుకుని రాజంపేట రిలీఫ్ షాపులలో యిస్తున్న ఉప్పుడు బియ్యం ప్రజలకు సరిపడ్డం లేదనీ, ఇక్కడివారు ఉప్పుడు బియ్యానికి అలవాటుపడినవారు కాదనీ, ప్రజలలో అసంతృప్తి ఎక్కువగా ఉన్నదనీ తెలియజేశారు. రాజంపేట తాలూకాలోని కొన్ని గ్రామాలలో మంచినీటికి ఎద్దడి ఏర్పడ్డదనీ, బావులకింద సేద్యం చేసుకోడానికి మోటకు మూడుగంటల సేపు మాత్రమే లభిస్తున్నదనీ ఆయన కలెక్టరుకు వివరించారు. నిర్బంధ ధాన్య సేకరణకు ప్రజలు చాలా విముఖులుగా ఉన్న సంగతి చెప్పారు.

కలెక్టర్ సావకాశంగా విని, ఉప్పుడు బియ్యం పంపకం ఇంకా కొంతకాలం వరకు తప్పదనీ, నీటి ఎద్దడిని తొలగించడానికి వెంటనే ప్రయత్నం చేస్తాననీ, ధాన్యసేకరణ విషయమై ప్రభుత్వం ఉత్తర్వులు ననుసరించి వ్యవహరించవలసిందేననీ చెప్పారు.

రాజంపేట తాలూకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బుద్ధయ్య నాయుడుగారు కలెక్టరును కలుసుకుని...

డిటెన్షన్‌లో గల స్త్రీలు

ప్రభుత్వానికి మహిళాసంఘాల విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబర్ 23—

...విజయవాడ మహిళా సంఘం, విజయవాడ సూర్యారావుపేట మహిళాసంఘం, వీరులపాడు గ్రామ మహిళాసంఘం, కృష్ణాజిల్లా మహిళా సంఘంవారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం పంపారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

పలమనేరు

ఇటీవల చిత్తూరుజిల్లా పలమనేరుతాలూకా ఆంధ్రరాష్ట్ర వడ్డె లేబర్ సంఘంవారు శ్రీ యం. యం. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను సమావేశమైనారు. లేబర్ కమిటీ సభ్యులు ఆరవీడు డి. సుబ్బరాజుగారు సభను ప్రారంభించారు. ఆంధ్ర రాష్ట్ర లేబర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ నదింపల్లి జక్కుల గంగరాజుగారు ఉపన్యసిస్తూ వడ్డె లేబరి సంఘం స్థితిగతులను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తుండాలనీ విద్య లేని కారణాన తమ కులం వెనుకబడ్డదనీ, భూములు లేనివారికి భూవసతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరవలెనందనీ హెచ్చరించారు. ...

మంగాపురం

ఈ నెల 22 వ తేదీన చిత్తూరుజిల్లా చంద్రగిరి సమీపంలోని మంగాపురం గ్రామంలో వయోజన విద్యా కేంద్రం ప్రారంభింపబడింది. మిట్టపాళెం గ్రామ మునసబు శ్రీ పి. రాధాకృష్ణరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. ...

అచ్చనపల్లె

ఈ గ్రామంలో 24 వ తేదీ రాత్రి వయోజన విద్యాకేంద్రానికి రాజంపేట రేంజిస్కూళ్ల సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. లక్ష్మీనారాయణప్పగారి అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగింది. ...

తాపేశ్వరం

శ్రీ విశ్వప్రేమ సమాజ తృతీయవార్షికోత్సవం ఈ నెల 19 వ తేదీని శ్రీ అడవి శంకరరావు (ప్రధానోపాధ్యాయులు, శ్రీ వీరేశలింగోన్నత పాఠశాల, రాజమండ్రి) గారి అధ్యక్షతను తాపేశ్వరంలో జరుపబడింది. ...

తిరుపతి

చంద్రగిరి తాలూకా మద్యనిషేధ సలహా సంఘ సమావేశం శ్రీ యస్. కృష్ణసామిరావుగారి అధ్యక్షతను తిరుపతిలో 24 వ తేదీని జరిగింది. 27 మంది సభ్యులకు 14 మంది హాజరైనారు. ...

తిరుపతిలో పన్నుల హెచ్చింపు

మునిసిపల్ కౌన్సిల్‌లో చర్చ

తిరుపతి, డిసెంబర్ 24—

గాంధీ జాతీయ స్మారకనిధి సేకరణ

ఆంధ్రకాంగ్రెసు సేవకులకు శ్రీ పి. తిమ్మారెడ్డిగారి విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబర్ 22—

నవంబరు నెలాఖరుకు దేశం మొత్తంలో జరిగిన వసూళ్ల వివరాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24—

సంగీతపోటీ పరీక్షలు

విజయవాడ, డిసెంబర్ 24—

బావుల సబ్సిడీ

ప్రభుత్వానికి చంద్రగిరితాలూకా రైతుల అభ్యర్థన

తిరుపతి, డిసెంబర్ 22—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నికలు

ఏలూరు, డిసెంబర్ 23—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నికలు ఏలూరులో ఈ నెల 5 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారి అధ్యక్షతను జరిగినవి.

ప్రధాన కార్యదర్శిగా శ్రీ పోతూరి పేర్రాజుగారు, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు బోలిశెట్టి శేషావతారం, మద్దాల బాలాజీరావుగార్లు, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు భోగరాజు రామకృష్ణ వెంకటసుబ్బారావు, గద్దే విష్ణుమూర్తి, మంత్రిప్రగడ పేర్రాజారావు, కనుమూరి జానకిరామరాజు, అత్యూరి అమ్మిరాజు, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కిలారి కోటయ్య, గంధం రామారావు, దాట్ల సీతారామరాజు, బలిజేపల్లి రామకోటి వెంకట్రావు, ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాదుగార్లు ఎన్నుకోబడ్డారు.

ఎన్నికల న్యాయస్థానానికి శ్రీ అల్లూరి బాపినీడుగారు అధ్యక్షులుగా శ్రీయుతులు గాదిరాజు జగన్నాథరాజు, భోగరాజు బుచ్చిరామయ్యగార్లు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

అక్షరా నిర్ణయసంఘానికి శ్రీయుతులు చోడే అప్పలస్వామిగారు, కొమ్మారెడ్డి బ్రహ్మయ్య, మోటపల్లి నారాయణమూర్తిగార్లు ఎన్నుకోబడ్డారు.

బంజరు భూముల అన్యాక్రాంతం

నెల్లూరు డిప్యూటీ కలెక్టర్ వద్దకు రైతుల రాయబారం

జరిచేడు, డిసెంబర్ 18—

నెల్లూరుజిల్లా జమీన్‌రైతు సంఘ కార్యదర్శి శ్రీ బావిపాటి మహానందంగారు 16 వ తేదీని ...

ఆంధ్రకేసరి వ్యాయామ కళాశాల

స్థాపనకు కాండోరమణరావుగారి కృషి

విజయవాడ, డిసెంబర్ 24—

కంట్రోల్స్ పట్ల నిరసన

చక్రప్పనాయునిపేట రైతుసభలో తీర్మానం

రాజంపేట, డిసెంబర్ 21—

కట్టెలకు అమ్మినందుకు జరిమానా

(మన విలేఖరి)

పొన్నూరు, డిసెంబర్ 24—

రేషనింగ్ విషయమై ప్రజాభిప్రాయ సేకరణ

ఒంగోలుకు ప్రభుత్వాధికారి ఆగమనం

ఒంగోలు, డిసెంబర్ 23—

చెన్నరాష్ట్ర ఆహార రేషనింగ్ ఆఫీసర్ శ్రీ వీరభద్రపిళ్లె మొన్న ఈ వూరికి వచ్చారు. నిన్న వుదయం "ఆంధ్రప్రభ" విలేఖరి ఆయనను కలుసుకొని మాట్లాడగా తిరిగి రేషనింగ్‌ను ప్రవేశపెట్టడాన్ని గురించి ప్రజాభిప్రాయాన్ని సేకరించడం నిమిత్తం వచ్చానని ఆయన చెప్పారు. ఈసారి రేషనింగ్‌ను గ్రామాలలో ప్రవేశపెట్టినట్టయితే పట్టణాలలోవలె ప్రభుత్వం పూర్తిబాధ్యత వహించి, గ్రామస్థులకు ధాన్యం సక్రమంగా సప్లయి చేయించగలదని చెప్పారు.

నిన్న వుదయం వీరభద్రపిళ్లె అకస్మికంగా బియ్యం దుకాణాలను తనిఖీ చేశారు. ప్రజలు తండోపతండాలుగా ఆయనవద్దకు వచ్చి తిరిగి రేషనింగ్‌ను పెట్టవలదని కోరారు.

నిన్న సాయంకాలం శ్రీ నాదెండ్ల వెంకటేశ్వరరావుగారు తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ భీమరాజు నరసింహారావుగారు (జర్నలిస్టు కమిటీ కార్యదర్శి) రేషనింగ్ ఆఫీసరకు ప్రత్యేక మెమోరాండములను సమర్పించారు. జిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ శేషాద్రిగారుకూడా శ్రీ వీరభద్రపిళ్లెతో వున్నారు.

కొత్త ప్రణాళికలు

ఆమలుపరచే విషయంలో కేంద్రప్రభుత్వం ఆదేశం

చెన్నరాష్ట్రం గ్రాంటులో కోటి రూపాయలకుపైగా తగ్గింపు

మద్రాసు, డిసెంబర్ 23—

1949 డైరీ

స్వదేశీ స్ట్రైప్ ఫౌండ్రీ (51, గురవప్పచెట్టి స్ట్రీట్, చింతాద్రిపేట, మద్రాసు.) పాకెట్ డైరీ మా కార్యాలయానికి పంపించబడింది. చక్కని లెదర్ బైండింగ్‌తో ఇది ముద్దుముద్దుగా వున్నది.

బులియన్ వీధి

సవరను రేటు

మద్రాసు, డిసెంబర్ 27—

అమ్మకం వస్తు	రు. అ. పై.
సవరం బిళ్లకట్టు	73- 8.0
పొల్లా బంగారం	112 12.0
మూసా బంగారం	110- 4.0
వెండి పలకతులాలు	178- 0.0
వెండి తులం	1-13.0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ సరకు కాత్తడి బజారు ధర		147- 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	321- 8.0	324- 0.0

కొబ్బరినూనె

(88 పౌన్లు) గల డబ్బి 1 కి	84-12.0

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ త్రయోదశి మంగళవారం డిసెంబర్ 28-వ తేదీ

త్రయోదశి పగలు 8-28 గంటలవరకు

అనూరాధ నక్షత్రం పగలు 10-22 గంటలవరకు

వర్జ్యం: సా॥ 4-1 నుంచి 5-37 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[బుధవారం, డిసెంబర్ 29]

విజయవాడ

మద్రాసు

60.98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.15 తెలుగులో వార్తలు, 7.30 ఏడేలు: ఎం. జానకి, 9.30 రికార్డులు, 9.40 చెన్నపురి గానసభ కార్యక్రమం ఠిత.

భాషా సమస్య: రాజెన్ బాబు సూచనలు

"జాతీయభాషతోపాటు ప్రాంతీయభాషలోకూడా హైకోర్టులు, యూనివర్శిటీలు వ్యవహరించవచ్చు"

అహ్మదాబాద్, డిశెంబర్ 26—

ఇండియాలో ఇకముందు జాతీయభాషకు, ప్రాంతీయభాషలకు వుండతగు హద్దులను గురించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ తన అభిప్రాయాలను "హరిజన్" పత్రికలో వ్యక్తపరస్తూ, హైకోర్టులలోను, యూనివర్సిటీలలోను జాతీయ, ప్రాంతీయ భాషలు రెండింటికీ కూడా సమాన ప్రాతినిధ్య మివ్వాలని పేర్కొన్నాడు. జడ్జీలు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు మున్నగువారు ప్రాంతీయభాషనే వాడ గోరినట్టయితే, అందుకు వారిని అనుమతించాలనికూడా ఆయన ఈ వ్యాసంలో విశదంచేశాడు.

"ఇండియాకు రాజభాష—వివరణ" అనే శీర్షిక కింద డాక్టర్ రాజేంద్రప్రసాద్ వ్రాసిన వ్యాసమొకటి నేడు వెలువడిన హరిజన్ పత్రికలో ప్రకటించబడింది.

ఈ వ్యాసంలో డాక్టర్ ప్రసాద్ ఇలా వ్రాశాడు, హరిజన్ పత్రికలో లోగడ నేను వ్రాసిన ...

రెండు భాషలనూ—ఒకటి ప్రాంతీయభాష, రెండవది జాతీయభాష—తెలిసికొనివుండే కాలం ఆసన్నమవుతుందని నా ఊహ. ఇండియావంటి సువిశాల దేశంలో ఏకవాక్యతను పాటించాలన్నా, వివిధ భాషా ప్రాంతాలన్నీ స్వతంత్రము లయ్యేటట్టు ఇండియా ఛిన్నాభిన్నం కాకుండా వుండాలన్నా ఇదొక్కటే సాధనోపాయం. అందువల్ల, దేశ ...

విదేశాలలోని భారత చరిత్రకాధారాలు

సంపాదించడానికి ప్రయత్నించాలని ఇండియా ప్రభుత్వానికి సూచన

1948-49 లో వరిపంట

వరిపండించే పొలాల వైశాల్యం తగ్గదల

శరణార్థులకు వసతులు

మొత్తం దేశానికి ఏకభాష నిర్ణయం సమైక్యానికి గొడ్డలిపెట్టు: బెంగుళూరు సభలో పండిట్ నెహ్రూ హెచ్చరిక

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

బెంగుళూరు, డిశెంబర్ 26—

"ఇండియా కంతకు ఒకే భాష నిర్దేశింపబడాలని కొందరు వాంఛిస్తున్నారు. కాని, అలా జరిగిననాడు భారత సమైక్య ప్రాతిపదికకే ప్రమాదం వాటిల్లుతుంది. ఏ భాషనైనా ప్రజలపై బలవంతంగా రుద్దడం జరగకూడదు. అది స్వాభావికమైన వికాసం పొందడమే సముచితం" అని ఇండియాప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి సాయంత్రం రెసిడెన్సీలో జరిగిన మైసూర్ స్టేట్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఉద్ఘాటించాడు.

నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌నుంచి యిక్కడికి వచ్చిన ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు బెంగుళూరు పౌరులు అఖండస్వాగతమిచ్చారు.

... దానికి సంబంధించిన ఏ పవినైనా స్వల్పంగా భావించడానికి అవకాశం లేదు. ప్రతివాడు తనశక్తికి అనుగుణంగా జాతీయాభ్యుదయానికి పాటుపడాలి. అప్పుడే భారతదేశం ...

నానాత్వంలో ఏకత్వం

ఏకత్వ పరిరక్షణ అవసరమని నెహ్రూ ఉద్ఘాటన

విశాలదృష్టి ఆవశ్యకత

యువకుల కర్తవ్యం

వైమానికులకు నెహ్రూ ఉద్బోధ

భాషా సమస్య

నాయకుడై దేశాన్ని సమైక్య ప్రాతిపదికపై అభ్యుదయ పథంలో నడిపింపగలడని అన్నాడు.

ఇంగ్లీషుభాష అవసరం

ఇంగ్లీషు శక్తివంతమై నానాటికి అభివృద్ధి అవుతున్న సజీవభాష గనుక దానిని నేర్చుకోడం అవసరమని పండిట్ నెహ్రూ అన్నాడని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెలుపుతున్నాడు హిందీకానీ హిందూస్థానీకానీ జాతీయ భాషగా మన అవసరాలు తీరేవరకు ఇంగ్లీషు అవసరమని ఆయన అన్నాడు

ప్రధానికి విందు

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు నేటిసాయంకాలం దివాన్ సర్ రామస్వామి మొదలియార్ బెంగళూరు రాజభవనంలో విందుచేశారు. దాదాపు 1000 మంది అతిథులు ఈ విందులో పాల్గొన్నారు

పండిట్ నెహ్రూ మంగళవారం (నేడు) మైసూరుకు విమానంలో బయలుదేరుతారు. అక్కడ ఆయనకు మహోజ్జ్వల స్వాగతమిస్తారు. మైసూరు ...

నెహ్రూవద్దకు ముస్లిముల రాయబారం

ముస్లిం ఆర్తులకు పునరావాసం అవసరమని విజ్ఞప్తి

... గించబడినందున విషమపరిస్థితి ఉదయించిందని, పరిశ్రమలు, వ్యవసాయం, వాణిజ్యం మున్నగు వాటిలో ముస్లిములకు సమానావకాశాలు లభించే వరకు ఉద్యోగాలపై ఆధారపడిన ముస్లిములకు ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాడట.

మిలిటరీ ప్రభుత్వం స్థానంలో మామూలు ప్రభుత్వం నెలకొనాలని, పాలకవర్గం హిందువులైనా ముస్లిములైనా–మురీద్‌లుగా (సేవకులుగా) వుండాలని వారు తెలిపారు

తమ భద్రతనుగురించి ముస్లిములు చెందుతున్న భయాందోళనలు పూర్తిగా సమసిపోలేకపోయినా, మిలిటరీ ప్రభుత్వం ఈ విషయంలో చేసిన కృషి ప్రశంసనీయమని వారు నెహ్రూకు తెలిపారు.

హైదరాబాద్‌లోని నిజాం సైనికులకు విజ్ఞప్తి

హైదరాబాద్, డిశెంబర్ 26—

పండిట్ నెహ్రూ నేటి మధ్యాహ్నం బెంగుళూరికి వెళ్లేముందు భారతీయ సైనికుల సమావేశంలో ప్రసంగిస్తూ, సైనికులు తాము కూడా సంస్థానప్రజ లనేభావంతో వారికి సేవచేయాలని ఉద్బోధించాడు.

హైదరాబాదులో అరాకం, కల్లోలం ప్రబలిన ...

హైదరాబాద్ కుటీరపరిశ్రమ

శ్రీమతి విజయలక్ష్మీపండిట్ సందర్శన

అలిండియా సైన్సు కాంగ్రెస్ మహాసభ

పండిట్ నెహ్రూచే ప్రారంభోత్సవం

... మహాసభలో ప్రారంభోత్సవం చేయునున్నాడు. ఆయనకు అలహాబాదులో ఘనస్వాగతానికి సన్నాహాలు సాగుతున్నవి. నెహ్రూ ఇక్కడ జనవరి 1 వ తేదీని సభలో ఉపన్యసించనున్నాడు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE" Mount Road Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 308
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
29-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 80665

ఫ్రెంచివారికి 'అల్టిమేటమ్'

కొచ్చిన్, డిశంబర్ 27—

ఫ్రెంచి ఇండియా ప్రజాసీకానికి ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం స్వపరిపాలనాధికార మివ్వడానికి 1949 జనవరి 31 తేదీ లోపుగా ఫ్రెంచి ప్రభుత్వం సమ్మతించకపోతే, అహింసాయుత స్వాతంత్ర్య సమరాన్ని ప్రారంభించాలని నిన్న మాహే జాతీయ రక్షణ సంఘం తీర్మానించింది.

తాజా వార్తలు

ఈజిప్ట్ ప్రధాని హత్య

కైరో, డిశంబర్ 28—

ఈజిప్ట్ ప్రధాని నాక్రాషీపాషాను ఒక యువకుడు రివాల్వరుతో అరుపాళ్ల కాల్చి హత్యచేశాడు. ఆ యువకుని పోలీసులు అరెస్టుచేశారు.

అన్యాయాన్ని గుర్తించికూడా న్యాయం చేయలేని భద్రతాసంఘం

యథాపూర్వస్థానాలకు డచ్‌వారి సైనికదళాలు మరలిపోవాలని ఆదేశించడానికి నిరాకరణ

రష్యా ప్రధానికి ఇండియా ప్రధాని శుభాకాంక్షలు

జనరలిజ్మో స్టాలిన్ జన్మదినోత్సవ సందర్భంలో నెహ్రూ సందేశం

మాస్కో, డిశంబర్ 27—

సోవియెట్ రష్యా ప్రధాని జనరలిజ్మో స్టాలిన్‌కు ఆయన 69వ జన్మదినోత్సవం సందర్భంలో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ శుభసందేశాన్ని పంపారు.

1948 డిశంబర్ 21వ తేదీన జనరలిజ్మో స్టాలిన్ 69వ జన్మదినోత్సవం. ఆనాటికి అందె...

యుద్ధ విరమణ 24 గంటలలో జరగాలని రష్యా ప్రవేశపెట్టిన ప్రతిపాదన త్రోసివేతకూడా

యుద్ధం ముగిసిపోయినట్టేనని డచ్ ప్రతినిధి ప్రకటన

పారిస్, డిశంబర్ 27—

సైనిక చర్యలను ప్రారంభించడానికి పూర్వం ఆక్రమిస్తున్న స్థానాలకు తమసేనలను వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా డచ్‌వారిని ఆజ్ఞాపించాలని నేడు భద్రతాసంఘ సమావేశంలో యూక్రెయిన్ తెచ్చిన తీర్మానం వీగిపోయింది. 24 గంటలలో సైనికచర్యను నిలిపివేయవలసిందిగా డచ్‌వారిని ఉత్తరువు చేయాలని రష్యా చేసిన ప్రతిపాదనకూడా త్రోసివుచ్చబడింది.

డచ్ ప్రతినిధి ఇండొనీసియాలో డచ్‌వారు అమలుపరుస్తున్న పోలీసు చర్య దాదాపు పూర్తి కావచ్చినట్టే అని తెలియజేశారు. ఇండొనీసియాలో తక్షణం యుద్ధం విరమించాలని, రిపబ్లికన్ నాయకులను వెంటనే విడుదల చేయాలని తాను పంపిన ఆదేశాలను డచ్‌వారు ఎంతవరకు పాలించినదీ వివరిస్తూ వచ్చిన నివేదికలపై చర్చజరిపే నిమిత్తం నేడు భద్రతాసంఘం సమావేశమైంది.

ప్రస్తుతం డచ్‌వారి నిర్బంధంలోవున్న "అనేకమంది రిపబ్లికన్ నాయకులను" జావానుంచి తప్పించి ఎక్కడికో పంపించివేస్తున్నామని డచ్ ప్రభుత్వం ప్రకటించిందని హేగ్‌నుంచి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి వ్రాస్తున్నారు.

నేటి భద్రతాసంఘ సమావేశంలో యూక్రెయిన్ రష్యాలు ప్రతిపాదించిన రెండు తీర్మానాలకు కూడా తీర్మానాన్ని ఆమోదించడానికి అవసరమైన ఏడు వోట్లు రానందున అవి వీగిపోయాయి.

చర్చలో మొదట మాట్లాడిన హాలెండ్ ప్రతినిధి ముష్యూర్ వాన్‌రోయెన్ ఈ క్రింది అంశాలను వివరించారు:

(1) ఇండొనీసియాలో తక్షణం యుద్ధం విరమించాలని, నిర్బంధంలో వుంచిన రాజకీయ నాయకులను విడుదల చేయాలని ఉభయపక్షాలను భద్రతా సంఘం కోరుతూ ఆమోదించిన తీర్మానాన్ని నెదర్లెండ్స్ ప్రభుత్వం గుర్తించింది.

(2) ఇండొనీసియా వివాదాన్ని గురించి చర్చ...

సోవియెట్ రష్యా ప్రతినిధి ముష్యూర్ మాలిక్ నెదర్లెండ్స్ ప్రభుత్వం తాను ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై ప్రారంభించిన యుద్ధాన్ని నిలిపివేయడానికి "స్పష్టంగా నిరాకరించింది" అని నిందిస్తూ ఇలా అన్నాడు:

"ఇండొనీసియాలో సైనిక చర్యను నిలిపివేసే...

అక్రమ దండయాత్రకు సమర్థన

యుద్ధ విరమణ ఉత్తరువు నిరర్థకం

ఇండియా ప్రతినిధి వివరణ

(మిగతా 3 వ పేజీలో)

వర్చస్సుగల ముఖం

(మన విలేఖరి) బెంగుళూరు, డిశంబర్ 27—

నిన్న పండిట్ నెహ్రూ గౌరవార్థమై మైసూరు దివాన్ చేసిన విందులో అతిథులతో పండిట్‌జీ అటూ, ఇటూ తిరుగుతూ మాట్లాడుతూవుండగా మేపీ అనే 60 సంవత్సరాల బ్రిటిష్ వనిత ఇలా అన్నది:—

"పండిట్ నెహ్రూతో కరస్పర్శ చేయకుండా తిరిగి షాంఘైవెళ్ళి, ఎలా ముఖమెత్తుకొని తిరగగలను?" ఆ మాట వినగానె "ఆంధ్రప్రభ" విలేఖరి ఆమెను పండిట్ నెహ్రూ వద్దకు తీసుకొనివెళ్లాడు. అంతట ఆమె పండిట్ నెహ్రూ భుజంపై మెల్లిగా తట్టి "నేను కరస్పర్శ చేయవచ్చునా?" అని అడిగింది. అందుకు "తప్పకుండా" అని సమాధానమిస్తూ ఆమెకు పండిట్‌జీ చేయి అందించారు. ఆపిదప కొంచెంసేపు ఆయనతో షాంఘైని గురించి ఆమె మాట్లాడింది.

తదనంతరం తన కుమారునితో ఇండియా ప్రధానితో తాను ముచ్చటించిన సంగతి చెబుతూ "అబ్బ! ఎంత వర్చస్సుగల ముఖమనుకున్నావ్!" అంటూ ఎంతో ఆనంద పారవశ్యంతో పండిట్‌జీని ఆమె వర్ణించింది.

"మీరు ఉజ్వలంగా ఆలోచిస్తే దేశానికి ఉజ్వల భవితవ్యం"

—యువకులకు నెహ్రూ ఉద్బోధ

బెంగుళూరు, డిశంబర్ 27—

ఇండియా భవిష్యత్తును గురించి ఎంతెంత పెద్ద అంతస్థు ఊహలకుపోతే, ఇండియాకే కాక, మీకు కూడా అది అంత ఎక్కువగా ఉపకరించగలవని, ఇప్పటికన్న మీరు ఎన్నోరెట్లు ఉత్తమంగా ఉండగలరని చెప్పడానికి ఏమీ సందేహం అక్కరలేదని ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేటి సాయంత్రం విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ హితబోధ చేశారు.

నవభారత నిర్మాణంలో అశలాది భారత ప్రజ అందరూ పాల్గొనవలెనని తాను అభిలషిస్తున్నట్టు పండిట్ నెహ్రూ ప్రకటించారు. చివరకు ఈ బాధ్యతనంతా వహించవలసినవారు శారీరకంగా, మానసికంగా తగుతరిఫీదు పొందినవారు మాత్రమే అని పండిట్ నెహ్రూ వివరించారు...

ఏకారణంచేతనో మనలో అనేకమందిని పట్టిపీడిస్తున్న సంకుచిత దృక్పథాన్ని వదలవలసిందని, ఎత్తేవడే నొక్కి వక్కాణిస్తున్నాను. దానిని కుల మత తత్వమునుండి రాష్ట్రీయ దురభిమానమునుండి కాక మత విద్వేషమునుండి. అది ఏదైనా ఈ సంకుచిత దృష్టిని మీరు వదలకపోతే, మీరు...

(మిగతా 2 వ పేజీలో)

స్టాలిన్‌పై ట్రూమన్ ఆరోపణ

పోట్స్‌డామ్, యాల్టా ఒడంబడికలన్నింటిని సోవియెట్ ప్రభుత్వం త్రోసివుచ్చినదట

కాన్సస్ (సిటీ), డిశంబర్ 27—

కాశ్మీర్ సమస్య:

ప్లెబిసైట్ నిర్వహణకు చాలాకాలం పట్టవచ్చునట

(మన విలేఖరి) న్యూఢిల్లీ, డిశంబర్ 28—

జపానులో ఎన్నికలు

జనవరి 23 వ తేదీన జరుపడానికి నిర్ణయం

టోకియో, డిశంబర్ 27—

ఇండో-చైనా:

వాన్‌జువాన్ మంత్రివర్గం రాజీనామా?

జనరల్ జువాన్ ప్రకటన

సైగాన్, డిశంబర్ 27—

వియత్‌నాం తాత్కాలిక కేంద్ర ప్రభుత్వ ప్రధాని జనరల్ వాన్‌జువాన్ నేడు అన్నాంలో ఒక ప్రకటనచేస్తూ, అన్నాం మాజీ చక్రవర్తి బావోడై పారిస్ నుంచి ఇండో-చైనాకు తిరిగి రాగానే తన తాత్కాలిక ప్రభుత్వం రాజీనామా పెట్టగలదని విశ్వరించాడు.

బావోడై ఎప్పుడువచ్చేదీ ఈయన ప్రకటించలేదు...

బాపూజీపై డచ్ దుశ్చర్య ఖండన

పారిస్, డిశంబర్ 27—

గంగాసాగర తీర్థం

గత సంవత్సరంలోవలెనే ఈ సంవత్సరం కూడా మీరు గంగాసాగర తీర్థం సందర్భంలో పీర్లైనంతవరకు శ్రమరహితంగా స్నానం చేయడానికి మేము ఏర్పాటు చేశాము.

డైమండ్ హార్బర్‌నుంచి తీర్థస్థలానికి వరకులో ప్రయాణం ఎంతో ఉల్లాసంగా, నదుపాయకరంగా వుండాలని కాంగ్రెస్ వాలంటీర్లు, పోలీసులు, అధికారులు పూర్తిగా గుర్తించివున్నారు. కలకత్తానుంచిమాత్రమే బయలుదేరే స్టీమర్లుకాక, డైమండ్ హార్బర్‌నుంచి ఈ సందర్భంలో అనేక పడవలు నడపబడుతాయి.

24 పరగణాల జిల్లాబోర్డు అభ్యర్థ, ఇజారాదార్
మెసర్స్ కుంజవిహారి ఘోష్ అండ్ సన్స్
4-సి, చెట్లాహాట్ రోడ్, కలకత్తా-27

హిందూమహాసభపట్ల ఢిల్లీ విధానం

రాజకీయ రంగంలో ప్రవేశించకుండా తగు చర్య తీసుకోవడమేనట

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 28—

తిరిగి రాజకీయ రంగంలో ప్రవేశించడానికే హిందూమహాసభ కౌన్సిల్ చేసిన నిర్ణయంపై అధికారవర్గాల మైఖరి ముఖ్యంగా ప్రధాని పండిట్ నెహ్రూ, హోంశాఖామంత్రి సర్దార్ పటేల్ బైటకూడా వారు రాజధానిలో లేనందున బయట పడలేదు.

అయితే, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం పట్ల మహాసభ సానుభూతి ప్రదర్శించడంలో అంతర్యం ఆర్. యస్. యస్. మహాసభ కలసి వచ్చే ఎన్నికలలో పోటీచేయడానికి అవకాశాన్ని చేకూర్చడమేనని అయినప్పటికీ వారికి అక్కడక్కడ ఒకటి రెండుస్థానాలకు మించి లభించబోవని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

నిన్న బెంగుళూరులో పండిట్ నెహ్రూ ఉపన్యసిస్తూ, మతతత్వాన్ని సహించబోవడంలో అంతర్యం మహాసభకు హెచ్చరించబడునని కూడా వీరు అంటున్నారు. మతమే ప్రాతిపదికగా సభ్యులను చేర్చుకొనే సంస్థలు ఆయా జాతుల సాంస్కృతిక, వైజ్ఞానిక రంగాలలో తప్ప రాజకీయ రంగంలో ప్రవేశించకుండా సాధ్యమైన చర్యలన్నింటిని తీసుకోగలమని లోగడ ఇండియా ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టపరిచింది. ఇప్పటికీ ఇండియాప్రభుత్వం ఆవిధానాన్నే అనుసరించగలదని కూడా అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 డిసెంబర్ 29 బుధవారం

వంకర నడక

"గుమ్మడికాయల దొంగ" అనగానే భుజాలు తడుముకోని పాశ్చాత్య రాజ్యం లేదు. ఈ విషయాన్ని మేము ఈ మధ్యనే ఒక సంపాదకీయంలో క్రిందివిధంగా వివరించాము:—

"ఇది ఘోరాన్యాయం" అని బ్రిటన్ విమర్శిస్తే, "మలయాలో మీరేమి చేస్తున్నారు?" అని డచ్‌వారు ప్రశ్నించరా?

"ఇది దుస్సహం" అని ఫ్రాన్సు ఖండిస్తే, ఇండో-చైనా మాటేమిటి?" అని డచ్‌వారు సవాల్ వెయ్యరా?

"ఇది దారుణం" అని బెల్జియం నిరసిస్తే, "కాంగో సంగతేమిటి" అని డచ్‌వారు నిగ్గదియ్యరా?

"ఇది దురాక్రమణ" అని యునైటెడ్ స్టేట్సు అధిక్షేపిస్తే, "గ్రీస్, పర్షియా, చైనా, కొరియా మొదలైన దేశాలన్నింటిలో మీ జోక్యం నిస్వార్థమైనదా?" అని డచ్‌వారు ఎత్తిపొడవరా?

ఇట్టి పరిస్థితిలో ఇండొనేసియాను సమర్థించడంలో నేమి, డచ్‌వారిని ఖండించడంలో నేమి భద్రతాసంఘం చిత్తశుద్ధిని ప్రదర్శించక పోవడం అబ్బురం కాదు గదా?

ఇండొనేసియాపై డచ్‌వారు యుద్ధం విరమించాలనే తీర్మానం జరిగి నిన్నటికి (27 వ తేదీకి) నాలుగు రోజులైంది. అయినా, డచ్‌వారు యుద్ధాన్ని విరమించనే లేదు. అయినప్పుడు భద్రతాసంఘం కర్తవ్యమేమిటి? యుద్ధ విరమణ తీర్మానంతో తన కర్తవ్యం సమాప్తి చెందినట్టు సంతృప్తిచెందడమేనా?

పోనీ, యుద్ధవిరమణలో విలంబనకు డచ్‌వారు సహేతుకమైన కారణాలను చూపించగలుగుతున్నారా?

అదీ లేదు.

"భద్రతాసంఘం తీర్మానాలను శ్రద్ధాభక్తులతో తదేకంగా పరిశీలిస్తున్నాము" అని తప్ప నిన్న డచ్ ప్రతినిధి చెప్పింది లేదు. ఇంతకు మించి అతడు చెప్పింది కలదంటే, అది తాము ప్రారంభించిన యుద్ధ చర్యలు దాదాపు సమాప్తి చెందినవని మాత్రమే. ఇండియాప్రతినిధి హెచ్చరించినట్టు ఈ "దాదాపు" స్థానంలో "పూర్తిగా" అనే ప్రయోగాన్ని చేయగల వరకు డచ్‌వారు భద్రతాసంఘం తీర్మానాన్ని శ్రద్ధాసక్తులతో తదేకంగా పరిశీలిస్తూనే వుంటారు కాబోలు! అంతవరకు భద్రతాసంఘం మిన్నకుంటుంది కాబోలు!

కానిచో, ఇరవైనాలుగుగంటలలోపల డచ్‌వారు ఇండొనేసియాపై యుద్ధాన్ని విరమించాలని నిన్న సోవియెట్ రష్యా భద్రతా సంఘంలో తెచ్చిన తీర్మానాన్ని— వోటింగ్‌లో పాల్గొనక పోవడంద్వారా — త్రోసిపుచ్చడం జరిగేదా?

యుద్ధ విరమణ విషయంలోనే కాకుండా ఇండొనేసియన్ రిపబ్లికన్ నాయకుల విడుదల విషయంలో కూడా డచ్‌వారు భద్రతా సంఘం ఆదేశాన్ని ఈనాటికీ పాటించనేలేదు. డాక్టర్ సోకర్నో, డాక్టర్ హాటా, డాక్టర్ షారియర్ ప్రభృతులలో ఒకరినైనా విడుదల చేయలేదు సరిగదా, వారిని "ఇంటర్న్" చేశారని— ఇంతే కాదు— ద్వీపాంతరవాసానికి పంపించారని, నానా హింసలు పెడుతున్నారని, హీనంగా చూస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ ఆరోపణల సందర్భంలో డాక్టర్ హాటా ఆంతరంగిక ప్రతినిధిని పోలినవారిని పద్నాలుగురిని విడుదల చేసినామని తప్ప డచ్‌వారు చెప్పగలుగుతున్నది లేదు. అయినా, భద్రతా సంఘానికి చీమ కుట్టినట్టుగానైనా లేదు!

ఈ ధోరణిని చూస్తే, భద్రతా సంఘంలో సంఖ్యాప్రాబల్యం గల పాశ్చాత్య రాజ్యాలు డచ్‌వారి చర్యను విధిలేక వాగ్రూపంగా ఖండించినా, కార్యరూపంలో ఇండొనేసియాను డచ్ కిరాతకులకు బలిపెట్టడానికే సన్నద్ధపడుతున్నవని నిర్ధారించుకో వచ్చు గదా?

ప్రస్తుతపు ముట్టడికి పూర్వం తామున్న స్థానాలకు డచ్ బలాలు మరలిపోవాలని నిర్దేశిస్తూ యుక్రెయిన్ తెచ్చిన తీర్మానాన్ని—తిరిగి వోటింగ్‌లో పాల్గొనక పోవడం ద్వారానే— పాశ్చాత్య రాజ్యాలు నిన్న త్రోసిపుచ్చిన తర్వాత ఈ నిర్ణయానికి తప్ప అన్యానికి వీలుకలదా?

అది ఏ సంఘమైనా కావచ్చు: దాని నడక దాని సభ్యులలో అధిక సంఖ్యాకుల నడకనే అనుసరించి వుండక తప్పదు. పాశ్చాత్యరాజ్యాలు నేడు వంకర నడక నడుస్తున్నందున భద్రతాసంఘంకూడా వంకర నడకే నడుస్తున్నది. అందువల్ల దాన్ని "ప్రపంచ భద్రతాసంఘం" అనడం కంటె "పాశ్చాత్య రాజ్యాల భద్రతా సంఘం" అనడమే సమంజసం.

ఏమైనా, ఇండొనేసియా రిపబ్లిక్ రక్షణకు యూరప్, అమెరికాల వంక చూచి లాభంలేదు. ఆ బాధ్యతను ప్రాచ్యఖండం తోడ్పాటుతో ఇండొనేసియన్ ప్రజానీకమే వహించాలి.

బెర్లిన్‌లో విచిత్రంగా తుపాకి కాల్పులు

ఎక్కడజరిగాయో ఎవరికీ వివరాలు తెలియడంలేదట

బెర్లిన్, డిసెంబర్ 28—

నిన్నరాత్రి బెర్లిన్‌లో కిటికీతలుపులు దద్దరిల్లిపోయేటంతగా తీవ్రంగా తుపాకికాల్పులు జరిగాయి. ప్రజలు అశ్చర్య చెందుతూ నిద్రనుంచి లేచారు.

ఈ తుపాకి కాల్పుల ధ్వనులు బ్రిటిష్ మండలానికి సప్లయిలుతెచ్చే విమానాల మార్గం దిశలనుంచి వినవచ్చాయి. కాని, తమకు వింతగా కానవచ్చినదేదీ లేదని బ్రిటిష్, అమెరికన్ వైమానికులు అన్నారు.

అరెస్టు చెయ్యబడిన అమెరికనుల విడుదల

వైస్‌బాడెన్, డిసెంబర్ 27—

రెండు జీప్ కారులలో రష్యన్ పరిహద్దుదాటి వెళ్ళగా నిన్న అరెస్టు చెయ్యబడిన ఆరుగురు అమెరికన్ మిలిటరీ పోలీసులను, ఒక జర్మన్ పోలీస్‌ను నేటిరాత్రి సురక్షితంగా రష్యన్ అధికారులు అమెరికన్ అధికారులకు అప్పగించారు.

రష్యనులు వారిని ఎందుకు అరెస్టుచేశారో కారణం తెలియడంలేదని ఒక అమెరికన్ సైనికోద్యోగి అన్నాడు.

అమెరికన్ సైనికులు జీప్‌కారులలో తమ మండలంలోనే వున్నారనీ, అయితే రష్యనులు కాల్పులు చెయ్యగా విధిలేక రష్యన్ పరిహద్దును దాటి వెళ్ళవలసివచ్చిననీ ఒక ధ్రువపడని వార్త తెల్పుతున్నది.

అమెరికన్ సైనికులను అరెస్టు చెయ్యడానికి పూర్వం రష్యనులు, అమెరికన్‌లు 20 తుపాకి కాల్పులు చేసుకున్నారనీ, అయితే ఎవరికీ గాయాలు తగలలేదనీ రష్యన్ అధికారుల ప్రకటనలో పేర్కొనబడింది.

రష్యన్ శిబిరాలలో కోటికిపైగా ఖైదీలు

అమెరికన్ మంత్రి ఆరోపణ

బెర్లిన్, డిసెంబర్ 27—

సోవియెట్ యూనియన్‌లోని నిర్బంధ శిబిరాలలో 1,30,00,000 మందికి పైగా ఖైదీలుగా వుంచబడ్డారనీ, వీరిలో స్త్రీలు, బాలబాలికలుకూడా చాలామంది వున్నారనీ అమెరికన్ సైనిక శాఖ మంత్రి కెన్నెత్ రాయలే నేడు ప్రకటించాడు.

ఈ లెక్కలలో యుద్ధఖైదీల సంఖ్యను చేర్చలేదన్నాడు.

"అనేక నెలలనుంచి రహస్యంగా సేకరించిన విశ్వసనీయ సమాచారాలనుబట్టి ఈ లెక్కలను ప్రకటిస్తున్నాను" అనికూడా అన్నాడు.

ఇంకా ఈ క్రింది వివరాలను తెల్పాడు:

"నిర్బంధశిబిరాలలోని ఖైదీలలో 90 లక్షల మంది రష్యనులు 20 లక్షల మంది జర్మనులు మిగిలినవారు పోలెండ్, చెకోస్లోవాకియా మున్నగు దేశాలకు చెందినవారు."

వాషింగ్‌టన్, డిసెంబర్ 27—

నిన్న వుదయం తన ఇంటి సమీపంలో సగం స్పృహలేకుండా మంచులో పడివున్న అమెరికా మాజీ ఆవలిదేశాంగ మంత్రి మ్సర్ సమ్నర్ వెల్స్ నేడు చికిత్సవల్ల క్రమంగా కోలుకుంటున్నట్టు ప్రకటించబడింది.

1 వ పేజీ తరువాయి

బెంగుళూరులో నెహ్రూ

కావాలి కాని, ప్రతివాడూ రాజకీయ ఉద్యోగాలే కావాలంటే, కలిగే ఫలితాలేమిటో అందరికీ తెలుసు. అప్పుడు మీ జాతీయ జీవనవిధానం సక్రమంగా వుండదు. ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి, జీవితావసర వస్తువులను ఉత్పత్తిచేసే విభాగాన్నిగురించి ఎవ్వరూ అంత శ్రద్ధగా పట్టించుకోలేదు. అందుచేత వాటిఅభివృద్ధి వెనుకపడింది.

కాగా, మీరు నిజంగా సత్ఫలితాలను ఆశించడానికి వీలుగలవాటిని గురించి, సవ్యమైన పద్ధతులలో తగిన తరిఫీదు పొందగలవాటిని గురించే ప్రయత్నించవలసిందని నా సలహా. మీరు జీవితంలో ఏమి సాధించదలచుకున్నా దానికి తగిన శిక్షణను పొందవలసివున్నది. కష్టపడి పనిచెయ్యకుండా చెప్పుకోదగిన సత్ఫలిత మేదీ సాధించబడదు. ఇండియాకు స్వాతంత్ర్యం చాలా తేలికగా వచ్చివుంటే, అంత తేలికగానే అది హరించబడుతుంది. అందువల్ల ఏదో తేలికగా విజయాన్ని సాధించగలమని, సాధించవచ్చునని అనుకోకండి. అన్నింటిలోకి ఏ పద్ధతికష్టమో ఆ పద్ధతే అనుసరించి, విజయాన్ని చేపట్టిననాడే మీరు నిజంగా విజయాన్ని సాధించినట్టు మీకర్తవ్యాన్ని మీరు సక్రమంగా నిర్వహించినట్టు.

ఇప్పుడు మనం స్వతంత్ర భారతదేశాన్ని పటిష్ఠంగా నిర్మించవలసివున్నది. ఇప్పుడు మనం వేస్తున్న పునాదులు బలమైనవో కాదో నిర్ధారణ చేసుకోవలసివున్నది. ఇప్పుడుమనం పునాదులను గట్టిగా వెయ్యవలసివున్నది.

ఈ సమయంలో సంకుచిత, వర్గదృక్పథాలతో దిక్కులు చూస్తూ పనిచేస్తే ఈ పునాదులు బలమైనవిగా వుండకపోవచ్చును. ఒక జాతిని నిర్మించడానికి అనేక విధాలుగా పునాదులు వెయ్యవలసివున్నది. దేశవికాసంలో అవి అన్నీ ఇమిడి వుండవచ్చును. కాని, నిజమైన పునాదులు వుండేది ప్రజల మనస్సులలోనే. ఇంతకీ ఒకజాతి అంటే ఆదేశంలోవుండే ప్రజలేకదా! బహుశా ఈ సరికి ఇండియా దేనిని ఆశిస్తున్నదో, మనం ఎక్కడకు దారితీస్తున్నామో మీకు స్పష్టంగా తెలిసివుండవచ్చు.

ఏ "ఇజమ్" మంచిదో, లేక ఏ "ఇజమ్" చెడ్డదో వివరిస్తూ ఒక పెద్ద పట్టీని పేర్కొనడం నా పనికాదు. క్షణక్షణానికి మారిపోతున్న ప్రపంచంలో మనం నివసిస్తున్నాము. రేపునయం ఏమి జరుగుతుందో మనం చెప్పలేము. భవిష్యత్తును గురించి జోస్యంచెప్పలేకపోయినా, దానికోసం మనం ఇప్పటినుంచీ పాటుపడవచ్చును. అనేక రకాల సిద్ధాంతాలు మనకు కనపడుతున్నప్పుడు ఏది మంచిది, ఏది చెడ్డది అనే వివాదాలు బయలుదేరడం సహజం. ఈ సందేహాన్ని తీర్చడానికి నేను ప్రయత్నించదలచడంలేదు. మీ మనస్సులలో ఏమైనా సందేహాలున్నా నాకు అంత బాధలేదు. ఎందుకంటే ఎవరి సమస్యలను వారు, ఎవరి సందేహాలను వివరకు వారే పరిష్కరించుకోవలసివున్నది. తనకు ఇతరులను అడిగితే వారు తమ అనుభవాన్ని మీకు తెలియజెప్పి మీ సమస్యలను పరిష్కరించుకోవడానికి తోడ్పడగలరు. కాని, మీ అంతట మీరే, మీ అనుభవాలతో మీ సమస్యలను పరిష్కరించుకోవలసి వున్నది.

ప్రపంచంలో అనేకరకాల "ఇజా"లున్నా, ఒక్క "అవర్ణ్యాలిజాన్ని" మాత్రం అనుసరించవద్దని నేను మిమ్మల్ని హెచ్చరించదలచుకున్నాను. అయితే ఈ పద్ధతిని అనుసరించడం అన్ని సమయాలలోను చెడ్డది కాకపోవచ్చును. అయితే కేవలం సంకుచిత దృక్పథానికి సంబంధించినదని సూచించడానికే ఈ పదాన్ని వాడుతున్నాను. కేవలం స్వార్థపరత్వంతోనైనా దీనిని అవలంబించడం అంత వాంఛనీయంకాదు. మీరు ముందుకు పోదలచుకుంటే ఇంకొక ప్రవృత్తిని అవలంబించవలసి వున్నది. అది అంతా ఇప్పుడు వివరించడానికి సాధ్యపడదు.

ఈ సందర్భంలో ఒకటి రెండు సంగతులను గురించి చెప్పదలచుకున్నాను. ఏదైనా ఒక విషయాన్ని సాధించదలచుకున్నప్పుడు మీరు చెడ్డ త్రోవలు త్రొక్కితే సత్ఫలితాలు చేకూరజాలవని చెప్పడానికి నాకేమీ సందేహంలేదు. మీ ఆశయం ఎంతమంచిదైనా, మీరు ఆ ఆశయసాధనకు అవలంబించే మార్గాలు చెడ్డవైతే మీకు తెలియకుండానే మీరు దేనినైతే సాధించదలచుకున్నారో అంతకు భిన్నమైనది సిద్ధమవుతుంది. నిజానికి దుష్ఫలితాలే సంభవిస్తాయి కూడా. అందువల్ల దేనినైన సాధించదలచుకున్నప్పుడు మీరు దృఢంగా విశ్వసించిన ఉత్తమ పథాన్ని వీడిపోవలదని సలహా ఇవ్వదలచుకున్నాను. కేవలం వాస్తవ పరిస్థితుల దృష్ట్యా వ్యవహరించే రాజకీయవేత్తగా నేను మీకు ఈ సలహా ఇస్తున్నాను. సత్ఫలితాలను సాధించడం కోసం చెడ్డత్రోవలు అనుసరించదలచుకుంటే మీరు ఆ ప్రయత్నంలో విఫలులు కాక తప్పదని హెచ్చరిస్తున్నాను."

సంకుచిత దృక్పథాన్ని, రాష్ట్రీయ దురభిమానాన్ని, ముస్వర్గ తత్వాన్ని విడనాడవలసిందని యువకులు అందరికీ విజ్ఞప్తిచేస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:" మనం విదేశాలకు వెళ్ళినప్పుడు మనం భారతీయులమనే చెప్పుకుంటున్నాము. ప్రపంచ ప్రజలందరూ ఇండియానుగురించి ఎంతో ఆసక్తిని కనపరుస్తున్నారు. ఇప్పుడు ఇండియా స్వతంత్రదేశం. మన దేశం శక్తిసంపదలు అపారం. మనం స్వతంత్ర భారతపౌరులమైనందున నే ఇతరులందరూ మనలను గౌరవిస్తున్నారు. అందుచేత స్వతంత్ర భారతపౌరులమైన మనం నవభారత నిర్మాతలమని భావించుకోవలసివున్నది నవభారత నిర్మాణం ఎంత గొప్ప సమస్యఅయినా ఒక గొప్పజాతికి చెందిన మనవంటి ప్రజలు పాటుపడదగినట్టిది. ఇంతకీ మనదేశాన్ని మనమే కష్టపడి గొప్పదేశంగా నిర్మించుకోవాలికాని కేవలం తీర్మానాలు, కేవలం రాజ్యాంగాల రచనలతో చెయ్యలేము.

మనం కష్టపడి పనిచెయ్యాలని మన యావత్తు జాతినొసట వ్రాసివున్నది. మనలో ఎవ్వరం ఎంత ప్రయత్నించినా దీనినుంచి తప్పించుకోలేము. ఇండియాకోసం కష్టపడి పనిచెయ్యడం మనం నష్టంగా అర్థంచేసుకున్నట్టయితే మనకు ఎంతో ఆనందాన్ని యివ్వగలదు. నిజంగా ఆలోచించి చూసినట్లయితే మానవునికి ప్రగతిని చేకూర్చగల ఉత్తమ కృషియిది. నవభారత సౌధాన్ని ఇటుక తరువాత ఇటుక, ఇం తరువాత ఇటుక పేర్చి నిర్మించడం నిజంగా ఒకగొప్పపని. మీరు ఇందుకుపూనుకొని కష్టించి పూర్తిచేసిననాడు, మనకు అమేయమైన ఆనందం కలుగుతుంది మీ జీవితాశయం నెరవేరుతుంది. ఎవరికైనా, తన జీవితాశయం సఫలమైనప్పుడు చూడడంకంటె కోరుకోదగిన మహత్తరమైన ఆనందం వేరేవమున్నది?"

బెంగుళూరులో కార్మికులకు పండిట్ నెహ్రూ హితవు

బెంగుళూరు, డిసెంబర్ 27—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి సాయంకాలం బెంగుళూరులో హిందూస్థాన్ విమానాల ఫ్యాక్టరిని దర్శించి, దానిలోని వివిధ శాఖలను గంటన్నరకుపైగా పరిశీలించారు. శ్రీ ఎం. కె. సేన్ (ఫ్యాక్టరీ మేనేజరు) పండిట్ నెహ్రూకు ఫ్యాక్టరీలోని వివిధ భాగాలనుచూపి, తమ ఫ్యాక్టరీలో తయారైన రెండురకాల విమానాల ప్రతిమలను ఆయనకు బహూకరించారు. తమ ఫ్యాక్టరీ అభివృద్ధిని సూచించే చిత్రపటం వంచయాన్నికూడా ఆయన పండిట్ నెహ్రూకు బహూకరించారు.

ఆ ఫ్యాక్టరీలోని 4000 మంది కార్మికుల సమావేశంలో పండిట్ నెహ్రూ ఇలా ఉపన్యసించారు:

"మీరు జాతీయ ప్రాముఖ్యంగల ఒక గొప్ప పరిశ్రమలో పని చేస్తున్నారు. ఇండియాకు విమానాలు, నేగన్లు మొదలైనవి అత్యవసరం. అవి అతిముఖ్యమైనవికూడా. ఇట్టి వాటి ఉత్పత్తి సందర్భంలో పనిచేసే కార్మికులు గొప్ప బాధ్యతాభారాన్ని ముమ్మందు నిర్వహించవలసివుంటుంది వారు ఏమాత్రం నిర్లక్ష్యంచేసినా, దానిమూలంగా మహానర్థం, మహోపద్రవం సంభవిస్తుంది. అందువలన విమానాల ఫ్యాక్టరీలలో పనిచేసేవారు వారి బాధ్యతలను తెలుసుకుని అతి జాగ్రత్తగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"మనకు రాజకీయ స్వాతంత్ర్యం లభించినప్పటికీ, ఇంకా ఆర్థిక స్వాతంత్ర్యం లభించలేదు. ఆర్థిక స్వాతంత్ర్యంలేనిదాదు మనకు లభించిన స్వాతంత్ర్యానికి సమగ్రత చేకూరదు."

"ఒక దేశంలో అగ్రస్థానాలలోవున్న ప్రముఖ నాయకులనుబట్టి దేశస్థితిని నిర్ణయించ రాదు. ప్రజానీకపు స్థితిగతులనుబట్టే దేశ సంక్షేమాన్ని గురించి నిర్ణయించవలసివుంటుంది. ప్రజల ఆర్థికాభ్యున్నతి దృక్పథంలోనే మనం వ్యవహరించవలసివుంటుంది. ఆర్థిక స్వాతంత్ర్యం లభించాలంటే, దేశసంపదను ప్రజలందరికీ సక్రమంగా పంచేవిధానాన్ని మనం అవలంబించాలి. కాని, ఇట్టి విధానాన్ని అవలంబించడానికి ముందు మనం సంపదను చేకూర్చవలసివుంటుంది. సంపద అనేది ప్రభుత్వ కార్యాలయాలలో తయారయే వస్తువు కాదు; అది విదేశాలనుంచి మనం దిగుమతి చేసుకునే వస్తువుకూడా కాదు. దేశ సంపద వృద్ధికి దేశప్రజలే పాటుపడాలి. దీనికై వారు ఉత్పత్తిని అధికంచేయాలి. అందువలన ఫ్యాక్టరీలలోని కార్మికులందరు కష్టపడి పనిచేయాలి."

"కొంతమంది రాజకీయ వాదులు సభలు ఏర్పాటు చేయడంతోనో, లేక, ఉపన్యసించడంతోనో, లేక తీర్మానాలు చేయడంతోనో వారిపని అయిపోయిందనుకుంటారు. ప్రస్తుత పరిస్థితిలో మనకు కావలసినవి అటువంటి వ్యవహారాలుకావు. స్వతంత్ర భారతదేశాన్ని దృఢతరంగా నిర్మించడానికి మనం కృషిచేయాలి. దేశ ఆర్థిక నిర్మాణం సందర్భంలో కార్మికులే వాస్తవంగా పునాదివంటివారు. అందువలన దేశ సంక్షేమానికై కార్మికులు వారి విద్యుక్త ధర్మాలను సక్రమంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

దేశప్రజల బాధ్యత

బెంగుళూరు, డిసెంబరు 27—

పండిట్ నెహ్రూ విమానశాస్త్రజ్ఞుల సంఘ సమావేశంలో ప్రారంభోపన్యాసంచేస్తూనేఇలాఅన్నారు. ఈ ప్రసంగంలో కొంతభాగాన్ని "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది:

"ఇండియాలో నేడు మనను బ్రహ్మాండమైన సమస్యలు ఎదుర్కొంటున్నవి. ఈ సమయంలో ఎవ్వరూ ఇది తమకు సంబంధించిన, వ్యవహారం కాదనుకోకూడదు. క్లిష్ట సమస్యల పరిష్కార మార్గాన్ని ఆలోచించుకునే బాధ్యత నేడు దేశ ప్రజల అందరిమీద వున్నది.

"విజ్ఞానశాస్త్రజ్ఞులు దుష్టశక్తులకే దోహదమిస్తున్నారన్న విమర్శను మీరందరూ వినేవుంటారు. ఈ విషయంలో విజ్ఞానశాస్త్రజ్ఞులను దూషించనవసరంలేదనే నా వాదం విమానశాస్త్రజ్ఞుల సంఘంవారు విమానశాస్త్ర పరిశోధనల ప్రాముఖ్యం విషయమై దేశప్రజలకు నొక్కి చెప్పగలిగినారు. దీనితోపాటు అభ్యుదయకరమైన దేశంలో జరగవలసిన పనులలో ఒక భాగంగా సాంకేతిక నైపుణ్యం గలవారిని తరిఫీదు చేయవలసిన ఆవశ్యకతను గురించికూడా వారు నొక్కి చెప్పినారు అందువలన ఈ సంఘం స్థాపించబడినందుకు నేను హర్షిస్తున్నాను బెంగుళూరు నగరంలో ఈ ఉత్సవానికి వారు నిశ్చయించుకున్నందుకు నాకు మరీ ఆనందంగా వున్నది. ఈ సంఘం దానివిధులను జయప్రదంగా నిర్వహించగలగాలని ఆశీర్వదిస్తున్నాను."

అంతకుపూర్వం శ్రీ కె. సి. రెడ్డిగారు (మైసూరు ప్రధానమంత్రి, ఆహ్వాన సంఘాధ్యక్షుడు) పండిట్ నెహ్రూకు, ఈ సంఘసభ్యులకు స్వాగత మొసగినారు.

ఈ సమావేశంలో ముఖ్యంగా పాల్గొనడానికే పండిట్ నెహ్రూ ఇక్కడికి రాగా, ఆయనకు స్వాగత మొసగడానికి మైసూరు ప్రజలకు అవకాశం లభించింది.

ఈ భారతీయ విమాన శాస్త్రజ్ఞుల సంఘంలో ప్రముఖ ఇంజనీర్లు శాస్త్రజ్ఞులు, ఇండియాలో విమాన సంస్థలకు చెందిన టెక్నీషియన్లు సభ్యత్వం కలిగివున్నారు.

శ్రీ ఎస్. సి. ఘోష్ (విమాన శాస్త్రజ్ఞుల సంఘ తాత్కాలిక పరిపాలక సంఘాధ్యక్షుడు) పండిట్ నెహ్రూను ప్రారంభోత్సవం చేయవలసినదిగా కోరుతూ తమ సంఘం ఏ పరిస్థితిలో స్థాపితమైనదో వివరపరిచారు.

తమ సంఘం విమాన శాస్త్రానికి సంబంధించిన విషయాలను సేకరించి తాము ప్రకటించబోయే ఒక సంచికద్వారా ప్రజానీకానికి అందజేస్తుందన్నారు. ఈ సంఘంలో సభ్యులను ఎట్టి వర్గాలుగా విభజించాలో నిర్ణయించడానికై ఒక ఉపసంఘం నియమించబడినట్లు ఆయన సూచించారు.

తమ సంఘానికి గౌరవ పోషకుడుగా వుండడానికి సమ్మతించినందుకు పండిట్ నెహ్రూను శ్రీ ఘోష్ అభినందించారు.

సౌరాష్ట్ర యూనియన్‌లో జునాగఢ్ లీనీకరణ

శ్రీ వి. పి. మీనన్ రాగానే జరగగలదట

రాజ్‌కోట్, డిసెంబర్ 28—

సౌరాష్ట్ర యూనియన్‌లో నూతన మంత్రివర్గ నిర్మాణంకోసం సౌరాష్ట్ర యూనియన్ రాజ్యాంగ నిర్మాణసభ (జునాగఢ్ సంస్థానంతోపాటు) లోని కాంగ్రెస్ సభ్యులను జనవరి 9 వ తేదీన రాజప్రముఖుడు సమావేశ పరుస్తాడని తెలుస్తున్నది.

సౌరాష్ట్ర యూనియన్ నూతన మంత్రివర్గ నిర్మాణం మున్నగు వివిధ ముఖ్య విషయాలను సర్దార్ వల్లభాయి పటేల్‌తో చర్చించడంకోసం ప్రధాని శ్రీ యు. ఎన్. ధేబర్ జనవరి మొదటివారంలో న్యూఢిల్లీకి బయలుదేరుతారు అక్కడనుంచి వచ్చిన మీదట కాంగ్రెస్‌పార్టీ సమావేశం జరుగుతుంది.

ఇటీవల జరిగిన సౌరాష్ట్ర రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలలో పాల్గొనని మంత్రి శ్రీ నానాభాయి భట్ స్థానంలో మరొక మంత్రి నియమించబడుతాడని, జునాగఢ్‌కు, కేంద్ర ప్రభుత్వ వశంలో వున్న ప్రాంతాలకూ ప్రాతినిధ్యం ఇచ్చి మంత్రుల సంఖ్యను పెంచుతారనికూడా తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం సంస్థానాల రాజకీయ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ ఇక్కడికి వచ్చిన సందర్భంలో జునాగఢ్ సమస్య పరిష్కరించబడుతుంది. జునాగఢ్ పరిపాలనాధికారి జునాగఢ్‌ను సౌరాష్ట్రలో లీనంచేసే ప్రణాళికపై సంతకం చేస్తారు. కేంద్రప్రభుత్వ పరిపాలనలో వున్న మనావదార్, మంగ్రోల్, బాంట్వా, సర్దార్‌గఢ్, బాబరియావార్ సంస్థానాలుకూడా సౌరాష్ట్రలో లీనమైపోతవి. దీనితో బరోడా సంస్థాన ప్రాంతాలు తప్ప తక్కిన కథియవార్ ద్వీపకల్పమంతా ఒక ప్రభుత్వ పరిపాలన క్రిందికివస్తుంది.

చెన్నపురిలో మలయా భారతీయుల నిర్బంధం

మద్రాస్, డిసెంబర్ 27—

మలయానుండి నిన్న మద్రాసు వచ్చిన 30 మంది భారతీయులలో 11 మందిని సిటీ పోలీసులు నిర్బంధంలో వుంచారు. (మలయా ప్రభుత్వంచే వీరు స్వదేశానికి పంపబడిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే)

"మలయాలో వుండడం వాంఛనీయం కా"దనే వుద్దేశంతో మలయా ప్రభుత్వం వీరిని ఇండియాకు పంపివేసినట్లు తెలుస్తున్నది. కమ్యూనిస్టుపార్టీ అధికారం క్రిందవున్న కార్మికసంఘాలలో వీరికి సభ్యత్వం కలదనికూడా తెలుస్తున్నది.

అరెస్టుచేయగా మిగిలిన 19 మందిని పోలీసులు తగు విధంగా ప్రశ్నించిన పిమ్మట వదలివేశారు.

అయిదు టెక్స్‌టైలు మిల్లుల మూసివేత

నాగపూర్, డిసెంబర్ 27—

ఎంప్రెస్ గ్రూపు కాటాకు నాగపూరులోని అయిదు టెక్స్‌టైలు మిల్లులు తేదీ నిర్ణయం లేకుండా "లాకౌట్" చేయబడినట్టు నేడు తిరిగి ప్రకటించారు. కార్మికులను పనులలోకి రప్పించడానికి మానేజిమెంటువారు, సి. పి. ప్రభుత్వం లేబర్ కమీషనర్ తీవ్రంగా కృషి చేసినప్పటికీ ఫలితం లేకపోవడంవలన లాకౌట్ ప్రకటించబడింది.

సూరత్ "జరీ" మిల్లులు

సూరత్, డిసెంబర్ 28—

సూరత్ జరీ ఫ్యాక్టరీలు గత వారంలో "లాకౌట్" ప్రకటించినవి. జరీ వర్తకులు బొంబాయి అధికారులను కలుసుకున్నమీదట రేపటినుంచి ఫ్యాక్టరీలలో పనులు ప్రారంభించడానికి ఏర్పాటు జరిగినవని తెలుస్తున్నది. నవంబర్ 18 నుండి జరీ కార్మికుల తగాదా ప్రారంభిస్తూ సమ్మె జరిగింది.

పండిట్ నెహ్రూ మైసూరు ప్రయాణం

బెంగుళూర్, డిసెంబర్ 28—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ బెంగుళూర్‌లో రెండురోజులపాటు గడపిన తర్వాత నేటి ఉదయం విమానంలో మైసూరుకు బయలుదేరారు. బయలుదేరడానికి ముందు బెంగుళూరు నగరానికి ఏడుమైళ్ళ దూరంలోవున్న జక్కూరులో కొత్తగా స్థాపించబడ్డ వైమానిక శిక్షణ పాఠశాలకు ప్రారంభోత్సవం జరిపారు. మైసూరు ప్రభుత్వం విమానయానశాఖా డైరెక్టరు శ్రీ కాప్టెన్ సుందరం ఈ పాఠశాలను నెలకొల్పడానికి ప్రధాన కారణం.

పండిట్ నెహ్రూ ఈ పాఠశాలకు ప్రారంభోత్సవం జరుపుతూ, తమ బెంగుళూరునుంచి వెళ్ళేటప్పుడు ఇలాటి ఉత్తమకార్యం జరుపుతున్నందుకు చాలా సంతోషిస్తున్నానని, మైసూరులో వైమానికుల సంఖ్య ఎక్కువకావడంకూడా ముదావహమని అన్నాడు.

వైమానికుల సైనిక వందనాన్ని గ్రహించిన తర్వాత పండిట్ నెహ్రూ, మైసూరికి బయలుదేరారు మైసూరు నగరంలోని సుందరదృశ్యాలు నెహ్రూకు తెలియడంకోసం పైమానికుడు కాప్టెన్ సుందరం ఈ విమానాన్ని శ్రీరంగపట్టణం, కృష్ణరాయసాగర్, బృందావనోద్యానం మున్నగు ప్రదేశాలమీదుగా నడిపిస్తారు.

అంతకుముందు పండిట్ నెహ్రూ స్థానిక సేవాదళ్ ప్రదర్శనాలను పరిశీలించారు. సేవాదళ్ 25 వ వార్షికోత్సవాన్ని నెహ్రూ ప్రారంభించడం కూడా అవిస్మరణీయంగా జరిగింది.

శ్రీ కళా వెంకట్రావుగారికి రాజ్యాంగ పరిషత్తులో సభ్యత్వం

కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించబడేపక్షంలో జరుగగల మార్పులు

మద్రాసు, డిసెంబర్ 27—

మద్రాసు ప్రభుత్వం రెవిన్యూశాఖామంత్రి శ్రీ కళా వెంకట్రావుగారిని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించేపక్షంలో రాజ్యాంగ పరిషత్తులోకూడా ఆయనకు స్థానం చూపవలసిగలదని తెలుస్తున్నది.

శ్రీ కళా వెంకట్రావుగారికి స్థానం ఇవ్వడానికి మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు రాజ్యాంగ పరిషత్తు సభ్యత్వానికి రాజీనామా యివ్వడం జరగవచ్చుననికూడా తెలుస్తున్నది.

కాంగ్రెస్ కొత్త కార్యవర్గం సభ్యుల, కార్యదర్శుల పేర్లు త్వరలో ప్రకటించబడుతవట.

జమీందారీల రద్దుబిల్లు

గవర్నర్-జనరల్ ఆమోదానికి పంపబడిందట

మద్రాస్, డిసెంబర్ 28—

"ఇండియా గవర్నర్ జనరల్ ఆమోదం పొందడానికి జమీందారీల రద్దు బిల్లు ఇదివరలోనే ఢిల్లీకి పంపబడింది. ఈ బిల్లును అమలు పరచడం వల్ల ప్రభుత్వానికి లాభమేకాని నష్టం ఏమాత్రం లేకపోవడంవల్లనేమి, ఇన్‌స్టేషన్ తగ్గింపు చర్యలకు విరుద్ధంగా ఈ బిల్లులో ఎట్టిదీ లేకపోవడంవల్ల నేమి గవర్నర్ జనరల్‌చే ఈ బిల్లుకుతన ఆమోదం తప్పక తెల్పగలడనే నేను విశ్వసిస్తున్నాను" అని మద్రాస్ ప్రభుత్వ రెవిన్యూశాఖామంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నిన్న ఎన్నపేట్‌లోని వై. ఎమ్. సి. ఏ. భవనాలలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

జమీందారీల రద్దుబిల్లులోని నిబంధనలకు నిరంతరం అన్నివర్గాలవారికి న్యాయం చేకూర్చడానికి వీలుగా కాస్త్రీయపద్ధతిపై అవి సిద్ధపరచబడినవని వ్యాకుద్యారు వ్యవసాయ సంస్కరణలకు ఈ బిల్లు అమలు నాందికాగలదని పేర్కొన్నారు.

అనంతరం న్యాయ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ప్రసంగిస్తూ ఈ బిల్లును అమలు పరచడంలో తలెత్తబోయే అవస్థాలు వుండవని ఆశిస్తున్నానని అన్నారు.

శ్రీ వి. రాధాకృష్ణన్ సభ్యులకు కృతజ్ఞతలు తెల్పిన సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ కళా వెంకట్రావుగారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవిని స్వీకరించేపక్షంలో రాష్ట్రపతి డాక్టర్ పట్టాభికి కుడిభుజమై తోడ్పడగలరనే ఆశయాన్ని ప్రకటించారు.

"సత్యాగ్రహంకాదు-దురాగ్రహం"

ఆర్. ఎస్. ఎస్. ఉద్యమంపై ఆచార్య వినోబాభావే నిశితవిమర్శ

... డిసెంబర్ 28—

ఆచార్య వినోబాభావే ఢిల్లీనుంచి ... వస్తున్న మార్గంలో ... స్టేషన్‌వద్ద ఆయన దర్శనార్థం ... అప్పుడు వారిని ఉద్దేశించి ఆచార్య వినోబా ఇలా ప్రసంగించారు:

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంవారు "సత్యాగ్రహం" అనే పదానికిగల అర్థాన్ని తెలుసుకొని పోవడం మిక్కిలి శోచనీయం. గాంధీ జీవితకాలమంతా ఎన్నో త్యాగాలుచేశారు. ఆ సత్యాగ్రహం అనిపించుకుంటున్నది.

ఆర్. ఎస్. ఎస్. సభ్యులు అనుసరించే కార్యక్రమంలోగాని, విధానంలోగాని, "సత్యం" ఏమాత్రంలేదు. ఇక మిగిలేది ఆగ్రహమే. అదే దురాగ్రహమే.

"రాష్ట్రీయ స్వయంసేవక సంఘంవారు అవలంబించే రహస్య విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నాను

దేశనాయకులపట్ల ప్రజలకు ద్వేషభావం కలిగించడానికి ఈ సంఘంవారు అనుసరించిన పద్ధతులను ఆచార్య వినోబాభావే వర్ణించారు.

ఈ సందర్భంలో ఆచార్య వినోబాభావే ఇంకా ఇలా అన్నారు. ప్రస్తుతందేశాన్ని వివిధ క్లిష్ట సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు. వాటి పరిష్కారం సందర్భంలో ముందుకువచ్చి ప్రభుత్వానికి తోడ్పడడానికి బదులు, వారు ప్రభుత్వం తలపెట్టిన విధానాలకు అడ్డువస్తున్నారు. ఆర్. ఎస్. ఎస్. సభ్యులు ఉద్యమంప్రారంభించడానికి ఇదితగిన సమయముకాదు. వారి ఉద్యమం కూడా సక్రమమైనది కాదని ప్రజలు గుర్తించాలి"

ఆర్. ఎస్. ఎస్. సంఘంపైన గల నిషేధాన్ని ప్రభుత్వంచే తొలగింపచేయడం నిమిత్తం నిరశనవ్రతం సాగిస్తున్న శ్రీ జోషీని ఆచార్య వినోబాభావే ఆశీర్వదించినట్లు "నవశక్తి" (మరాఠీ దినపత్రిక, బొంబాయి) ఒక వార్తను ప్రకటించింది.

ఈ విషయాన్ని తెలియజేయగా ఆచార్య వినోబాభావే ఆ వార్తను ఖండిస్తూ, అదంతా అసత్య ప్రచారమనీ, అట్టి వార్తలను ప్రజలు విశ్వసించకూడదని తెలిపినారు.

ఆచార్య వినోబాభావే ఇక్కడ చేరుకోగానే ఆయనను వైద్యులు పరీక్షించి, కొంతకాలం ఆయన సంపూర్ణంగా విశ్రాంతి తీసుకోవాలని సలహాచెప్పారు.

ఇండియా ప్రభుత్వానికి శ్రీ భోపట్కర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 27—

ఢిల్లీ సెంట్రల్ జెయిలులో నిరశనవ్రతం సాగిస్తున్న ఖైదీల ఇబ్బందులను అన్నిటినీ తొలగించాలని ఇండియాప్రభుత్వానికి శ్రీ ఎల్. బి. భోపట్కర్ (అఖిలిండియా హిందూ మహాసభాధ్యక్షుడు) తంతి వార్త పంపినాడు.

ఈ జెయిలులో 3,000 మంది ఆర్. ఎస్. ఎస్. ప్రచారకులు నిరశనదీక్ష సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

కడకంటు యుద్ధం సాగిస్తామని మార్షల్ ఛాంగ్‌కై-షేక్ ప్రకటన: యాంగ్సీనది పొడుగునా నూతన రక్షణశ్రేణి నిర్మాణం

నాన్‌కింగ్, డిసెంబరు 27—

తన సైన్యాలు కమ్యూనిస్టులతో కొనప్రాణం వున్నంతవరకు యుద్ధం సాగించ గలవని నిన్న ప్రకటించిన మార్షల్ చాంగ్ కై-షేక్, యాంగ్సీనదీ తీరస్థ రంగంలో నూతన రక్షణశ్రేణుల నిర్మాణానికై నాన్‌కింగ్‌కు 120 మైళ్ళ ఉత్తరాన గల బంగ్‌పూనుండి తన లక్షను సైన్యాన్ని వెనక్కి తెస్తున్నాడని తెలుస్తున్నది.

కమ్యూనిస్టుదళాలు నాన్‌కింగ్‌పై ముట్టడి జరిపే నిమిత్తం యాంగ్సీనదిని దాటకుండా ప్రతిఘటించ డానికై మధ్యనైనా రంగంలోని ప్రభుత్వసైన్యాలు సర్వసిద్ధంగా వుండవలసిందని ఉత్తరువులు పంపబడ్డాయి.

హువైనది దక్షిణదిశకు వచ్చిన ఆరవసైన్యం అష్టమ సైన్యాన్ని యాంగ్సీనదీ రంగానికి పంపడానికై బంగ్‌పూ రంగానికి వెళుతున్నదని తెలుస్తున్నది.

అష్టమ సైన్యాధ్యక్షుడు ఇదివరకే నాన్‌కింగ్‌లో వున్నాడట.

హాంకో వుత్తరాన రెండు పట్టణాలు కమ్యూనిస్టుల వశం

కమ్యూనిస్టుదళాలు హాంకో నగరానికి వుత్తరాన టిహోయాంగ్, సుషీన్‌లను వశపరుచుకున్నాయని ప్రభుత్వ వర్గాలు వారంటున్నారు

ఈ రెండు ప్రదేశాలు యాంగ్సీనది ఉత్తర తీరంలో నాన్‌కింగ్‌కు 300 మైళ్ళ పశ్చిమాన వున్నాయి.

కమ్యూనిస్టు దళాలు మూడు రోజులక్రిందట ఈ రంగంలో ఎగువ హాన్ నదిపై గల రెండు నగరాలను వశపరుచుకొన్న పిమ్మట 80 మైళ్ళ పురోగమించాయని తెలియవస్తున్నది.

సిన్హో పట్టణం తిరిగి ప్రభుత్వ దళాల వశం

ఉత్తరచైనాలో ప్రభుత్వ సైన్యాధ్యక్షుడు జనరల్ ఫుటిసో యీ తంకురేవుకు ఉత్తరదిశగా గల రైల్వేపట్టణం సిన్హోను వశపరుచుకున్నాడని తెలుస్తున్నది.

నిన్న తంకునగరంనుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాలూ, సివిలియన్ కార్యాలయాలు పంపి వేయబడ్డాయి. ఈ రేవునగరం తమ వశం కావడానికి కమ్యూనిస్టులు విశేషంగా సైన్యాలను సమాయత్తం చేస్తున్నారని పరిశీలకులు నమ్ముతున్నారు

తంసునరంగంలో కమ్యూనిస్టు దళాలపై నూతల నౌకా మార్గాలద్వారా ఒకేసారి ముట్టడులు జరిగినవని జనరల్ వు ప్రధాన కార్యాలయం ప్రకటించింది తంకురేవులోని యుద్ధ నౌకల శతఘ్నుల కాల్పులు మూలంగా కమ్యూనిస్టువిభాగాలు ముందుకు అడుగువెయ్యలేకపోయాయి.

తంకురేవు దక్షిణ, ఆగ్నేయ శివారులలో కమ్యూనిస్టు దళాలు ముట్టడులు జరుపుతున్నట్లు ఇంతకుముందు వార్తలు తెల్పుతున్నాయి.

సైనిక శాసనం అమలులోని ప్రాంతాలకు ప్రభుత్వం ఉత్తరాలపై, పత్రికల వార్తలపై సెన్సార్ విధించింది సైనిక రహస్యాలు ఇతర ప్రాంతాలకు తెలియకుండా చెయ్యడానికి ఈ చర్య తీసుకోబడుతున్నది.

"యుద్ధ నేరస్థులను" పట్టుకోవలసిందని కమ్యూనిస్టుల కుత్తరువు

టిన్‌సిన్, డిసెంబరు 27—

టిన్‌సిన్‌లోని విదేశీయుల ప్రాణ ధనాలకు ప్రమాదం లేదని కమ్యూనిస్టు దళాలకు ఇవ్వబడ్డ ఉత్తరువులో ఇంకా ఈ క్రిందివిధంగా తెల్పబడింది:

"క్రిస్మస్ పండుగరోజున కమ్యూనిస్టు రేడియో యుద్ధనేరస్థులుగా ప్రకటించిన 45 మంది ప్రభుత్వ నాయకులలో ఎవరు కనిపించినా అరెస్టు చేయవలసింది.

"కూమింటాంగ్ యాజమాన్యాన నడుస్తున్న బ్యాంకిలను ఫ్యాక్టరీలను కమ్యూనిస్టుదళాలు వశపరుచుకోగలవు. కాని, ప్రయివేటు కంపెనీలు కాపాడబడగలవు వాటిని కమ్యూనిస్టులు వశపరుచుకొనరు. కూమింటాంగ్ యాజమాన్యానగల అయినా ప్రయివేటు వ్యక్తులు పెట్టుబడి పెట్టిన ధనానికి ప్రమాదం వుండదు

"యుద్ధనేరస్థుల ప్రాణధనాలకు యుద్ధం సాకుతో దోపిడీం చేసేవారి ప్రాణధనాలకు తప్ప ఇతరులకు సంపూర్ణ రక్షణ వుండగలదు

'కూమింటాంగ్ అధికారులు, సైనికులు సాయుధులై ప్రతిఘటన జరిపితే తప్పవారు అరెస్టు చెయ్యబడరు"

పాఠశాలలను, ఆస్పత్రులను, వైజ్ఞానిక సంస్థలను మున్నగువాటిని కూడా కాపాడవలసిందని కమ్యూనిస్టు సైనికులకు ఉత్తరువు లివ్వబడ్డాయి.

కోమిన్‌ఫారం రాజ్యాలకు మార్షల్ టిటో హెచ్చరిక

'ముడి సరుకులను పశ్చిమరాజ్యాలకు పంపగలం'

బెల్‌గ్రేడ్, డిసెంబరు 27—

కోమిన్‌ఫారంలోని దేశాలు యూగోస్లావియాతో గల ఒడంబడికలను ఉల్లంఘించినటయితే యూగోస్లావియాలో ముడిపదార్థాలను పాశ్చాత్యరాజ్యాలకు ఎగుమతి చెయ్యవలెనని ప్రధాని మార్షల్ జోసెఫ్ టిటో నేడు హెచ్చరించాడు.

యూగోస్లావ్ బడ్జెట్‌పై నేడు పార్లమెంటు చర్చలలో మాట్లాడుతూ మార్షల్ టిటో ఇంకా యిలా అన్నాడు:

"యూగోస్లావియాకు అత్యవసరంగా వున్న యంత్రసామగ్రిని తెప్పించుకోడానికై మనము ముడిపదార్థాలను పాశ్చాత్యరాజ్యాలకు ఎగుమతి చెయ్యడం తప్పనిసరి కాగలదు"

యూగోస్లావియా పారిశ్రామికాభివృద్ధికై తయారు చెయ్యబడిన ప్రణాళికల ప్రసక్తితెచ్చి ఇలా అన్నాడు:

"తమ పరిశ్రమలకు యూగోస్లావియా ముడి పదార్థాలను పంపుతూ వుండగలవని ఆశ వున్న 'కొన్నిరాజ్యాలకు' (కోమిన్ ఫారంలోనివని అభిప్రాయం) మన ప్రణాళికఅంటే ఇష్టం వుండదు"

ఈ రాజ్యాల సలహాలకు విరుద్ధంగా యూగోస్లావియా తన సాధన సంపదలను సంపూర్ణంగా వినియోగించుకోడానికి నిశ్చయించింది. ఎందుకంటే, యూగోస్లావియాకు తగినంతగా ఇనుము వున్నది కొంత బొగ్గునుకూడా మనమే ఉత్పత్తి చేసుకోగలము.

"యూగోస్లావియానుంచి రాగిని, బాక్సైట్‌ను, అల్యూమినమ్‌ను ఎగుమతిచేసి వాటిని మరొక రూపంలో దిగుమతిచేసుకొనడం అర్థంలేని పని"

పాలస్తీనా: నెగెవ్ రంగంలో యుద్ధం: మిత్రరాజ్యసమితి పరిశీలకులను అక్కడకు వెళ్ళనివ్వడంలేదట

లండన్, డిసెంబరు 27—

పాలస్తీనాలో ఈజిప్షియనుల వశంలోని గాజానగరానికి నైరుత్యంగా గల నెగెవ్‌రంగంలో యూదీయ, అరబ్ దళాలమధ్య తీవ్రతర యుద్ధం సాగుతున్నదని టెల్‌అవీవ్‌లో అధికార, అనధికారపూర్వక సమాచారాలు తెల్పుతున్నాయి.

భద్రతకోసం వార్తలను తొక్కిపెడుతూ వుండడంమూలంగా నెగెవ్ రంగంలోని పోరాటం వివరాలు తెలియరావడంలేదు

కాని, ఉభయపక్షాల శతఘ్నులు అగ్నివర్షం కురిపిస్తున్నాయనీ, విమానాలు ముట్టడులు జరుపుతున్నాయనీ, కాల్బలవిభాగాలు అతిసమీపంనుంచి పోరాటం జరుపుతున్నాయనీ టెల్ అవీవ్‌లోని ఒక సైనిక కార్యాలయ ప్రతినిధి తెల్పాడు.

ఇజ్రాయల్ సైన్యాలు నెగెవ్ ప్రాంతాన్ని వశపరుచుకొని, అది తమదేనని భద్రతాసంఘానికి చెప్పడానికి ప్రయత్నిస్తున్నవని నేడు పారిస్‌లో మిత్రరాజ్యసమితి కార్యాలయంలోని ఈజిప్షియన్ శాశ్వత ప్రతినిధి ప్రకటించాడు.

నెగెవ్‌రంగంలో ఇజ్రాయల్ సైన్యాలు పెద్దపెట్టున ముట్టడులు జరుపుతున్న ఫలితంగా యేర్పడ్డ నూతనపరిస్థితిగురించి యోచించే నిమిత్తం భద్రతా సంఘాన్ని సమావేశ పరచాలంటూ ఈజిప్ట్ కోరిన విషయాన్నికూడా ఇతడి ప్రకటన ధ్రువపరుస్తున్నది.

యూదు సైనికులు నొక్కివేశారనీ, అదనపు సైనిక సహాయం వెళ్ళనిదే అక్కడి అరబ్ దళాలు నిలవజాలవనీకూడా వారంటున్నారు.

డాక్టర్ బంకి నివేదిక

పారిస్, డిసెంబరు 27—

నెగెవ్ రంగంలో ఇజ్రాయల్ దళాలు భూతల, నౌకావిమానమార్గాలద్వారా ముట్టడులు జరుపుతున్నవని మిత్రరాజ్యసమితితాత్కాలికమధ్యవర్తి రాల్ఫ్ బంకి నేడు భద్రతాసంఘానికి ఒక నివేదికను పంపించాడు.

పోరాటం జరుగుతున్న ప్రాంతానికి మిత్రరాజ్య సమితి పరిశీలకులను రానివ్వడంలేదని కూడా దీనిలో పేర్కొన్నాడు

ఇంకా ఈ క్రింది విధంగా బంకి తన నివేదికలో తెలియచేశాడు:

"యుద్ధతంత్ర రీత్యా కీలకమైన ఒక కొండపై యూదు సైనికులు డిసెంబరు 23 వ తేదీన ముట్టడి జరపడం మిత్రరాజ్యసమితి పరిశీలకులు చూచి 24 వ తేదీన నివేదికను పంపించారు. యూదీయ సైనికులుముట్టడి జరపడంతో ఈజిప్షియన్ సైనికులు ఎదురుముట్టడి జరిపి, దానిని తిరిగి వశపరుచుకున్నారు. ఉభయపక్షాలవారుకూడా ఈ ముట్టడులలో అనేక ఆర్మర్డ్‌కారులను ఉపయోగించారు.

"ఇజ్రాయల్ నౌకలు గాజాసమీపంలో 24 వ తేదీ రాత్రి తీరంపై ముట్టడి జరిపినట్లు మరొక నివేదిక తెల్పుతున్నది తీరంలోని ఈజిప్షియన్ శతఘ్నులు ఇజ్రాయల్ నౌకలపై కాల్పులు చేశాయి. డిసెంబరు 23 వ తేదీన ఇజ్రాయల్ విమానాలు ఈజిప్షియన్ స్థావరాలపై ముట్టడులు జరిపాయి.

"డిసెంబరు 24 వ తేదీన టెల్‌అవీవ్‌నుంచి పంపబడిన నివేదికనుబట్టికూడా, మిత్రరాజ్య సమితి పరిశీలకులను నెగెవ్ రంగానికి వెళ్ళనివ్వడంలేదని తెలుస్తున్నది

'నెగెవ్ రంగానికి ఒక ఇజ్రాయల్ లయజాన్ వుద్యోగిని తమతో పంపవలసిందని డిసెంబరు 24 వ తేదీన టెల్ అవీవ్‌లోని సీనియర్ పరిశీలకుడు కోరగా ఇజ్రాయల్ అధికారులు నిరాకరించారు ఇజ్రాయల్ అధికారులు ఎట్టి కారణాన్ని తెల్పలేదు"

మూడు ఫ్లయింగ్ ఫోర్ట్రెస్ విమానాలు విన్న దక్షిణ దిశగా పయనం చూచామని హైఫాలోని పరిశీలకులు అన్నారు.

టెల్ అవీవ్‌లో రెండవసారి విమానదాడి హెచ్చరిక

టెల్‌అవీవ్, డిసెంబరు 27—

బ్లాకౌట్ ప్రయోగింపబడిన టెల్‌అవీవ్‌లో రెండవ రాత్రికూడా విమానదాడి హెచ్చరిక యివ్వబడింది.

ఈ హెచ్చరిక 35 నిమిషాలకాలవు. కాని బాంబులు ఏవీ పడినట్లులేదు

భద్రతా సంఘంలో పరిస్థితిపై చర్చ

లండన్, డిసెంబరు 28—

గాజారంగంలో ఇజ్రాయల్ సైన్యాలు ముట్టడులు జరుపుతున్నవని తెలిసినపిమ్మట, పాలస్తీనా సమస్యనుగురించి చర్చ జరపడానికై నేడు మిత్రరాజ్యసమితి భద్రతాసంఘం సమావేశమవుతున్నది

ఇజ్రాయల్ సైన్యాలు గాజాకుగల సప్లయి మార్గాలను తెగగొట్టినవనీ, 20 మైళ్ళ పొడుగున ఈజిప్షియన్ సైన్యాలుగల తీరాన్ని బంధించివేశాయని తెలుస్తున్నది.

భద్రతాసంఘంలో నిన్న ఇండొనేసియా సమస్యపై చర్చ పూర్తికాకపోయినప్పటికీ నేడు పాలస్తీనా సమస్యను గురించి చర్చించబోతున్నారు

జెరూసలేంలో తిరిగి కాల్పుల ప్రారంభం

జెరూసలేంలో నాలుగు వారాలపాటు గల యుద్ధవిరమణకు నిన్న తిరిగి అంతరాయం కలిగింది యూదులవశంలోగల భాగంలో రోడ్డుమీద పోతున్న ఏడుగురు యూదులపై కాల్పులు జరగగా వారు గాయపడ్డారని ఒక ఇజ్రాయల్ ప్రకటన తెల్పుతున్నది

నెగెవ్‌రంగంలో అరబ్ దళాలకు ఉక్కిరిబిక్కిరి

టెల్‌అవీవ్, డిసెంబరు 27—

నెగెవ్‌రంగంలో ఇజ్రాయల్ దళాలముట్టడులకు తాళలేక ఈజిప్షియన్‌దళాలు విధిలేక విర్గమించడం జరగగలదని మిత్రరాజ్యసమితి వర్గాల వారన్నారు.

నెగెవ్‌రంగానికి సప్లయిలు వెళ్ళగల మార్గాల్ని

ట్రాన్స్ జోర్డాన్‌కు బ్రిటన్ అప్పు

గతవారం ఒడంబడిక జరిగినదట

లండన్, డిసెంబరు 27—

ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వం కల్పుకోవలచిన అరబ్ పాలస్తీనా పరిపాలనా నిర్వహణకై దానికి బ్రిటన్ కోటి పౌనులు అప్పు యివ్వదలచింది

ఈ అప్పు గురించిన ఒడంబడిక గతవారం లండన్‌లో ట్రాన్స్‌జోర్డాన్ ఆర్థికశాఖామంత్రి సులేమాన్ బే సుకరీకు, బ్రిటిష్ కోశాంగశాఖ మంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌కు మధ్య జరిగింది.

(యు పి ఐ)

గాంధీజీ హత్యాభియోగం

డాక్టర్ పర్చూరే ప్లీడరు వాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 26—

నేడు జరిగిన గాంధీజీ హత్యాభియోగ విచారణలో డాక్టర్ పర్చూరే ప్లీడరు మిస్టర్ ఈనాందార్ తన వాదనను ప్రారంభించాడు మదన్‌లాల్ ప్లీడరు గత అయిదు రోజులనుంచి చేస్తున్నవాదన నిన్నటితో పూర్తిఅయింది

ప్రాంతీయ పాకవధికలకో రైల్వేలద్వారా జనవరి ఒకటవతేదీనుంచి దేశంలో ఉప్పురవాణా, పంపిణీ జరపడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది కేంద్రప్రభుత్వం సాల్టు కంట్రోలు ఈ ప్రణాళికను తయారుచేశాడు ఈ ప్రణాళిక ప్రకారం ఉప్పువంపిణీకి ఇండియాఅంతా తొమ్మిదిభాగాలుగా విభజింపబడింది.

1 వ పేజీ తరువాయి

ఇండొనీసియా సమస్య

కంటె విపరీతం మరొకటి వుండదేమో నెదర్లెండ్సు ప్రభుత్వంతన కపటవిశ్వాసాన్ని భద్రతాసంఘానికి ఎప్పుడు అందజేయదల్చుకున్నదీ ఈ ప్రకటనలో ఎక్కడా కానరాదు

"నెదర్లెండ్స్ ప్రకటనలోని మూడవపేరాలో 'జావాలో సైనిక చర్య ఇప్పుడు దాదాపు ముగిసినట్టే' అని వున్నది అయితే ఈ "దాదాపు" అనేది పూర్తిగా ముగిసేవరకు వారు ప్రతీక్షిస్తున్నారని మనం అర్థంచేసుకోవలసి వుంటుందా?

"డాక్టర్ సోకర్నోను ఇతర రిపబ్లికన్ నాయకులను వెంటనే విడుదల చేయడం డచ్‌వారి విధ్యుక్తధర్మం కాని, డచ్ ప్రతినిధి ప్రకటనలో రిపబ్లికన్ నాయకుల విడుదలను సంబంధించి ఒక్కముక్క కూడా లేదు

'ఇండొనేసియాపై డచ్ ప్రభుత్వం యుద్ధం ప్రారంభించిన వెంటనే డచ్ అధికారులు డాక్టర్ సోకర్నోను, ఇతర రిపబ్లికన్ నాయకులను జోగ్జకార్తా వీధులలో గంటలకొద్దీ నడిపించినట్లు తెలుస్తున్నది తాము సంప్రతింపులు జరపవలసిన నాయకులపట్ల చూపవలసిన ఆదరణ ఇదేనా?

"యుద్ధంలోకూడా ప్రత్యర్థి దేశపు నాయకుల గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలగనీయరాదనేది అందరకు తెలిసిన మర్యాద

"డచ్‌వారు తమ బలబలాన్ని ప్రదర్శించి ఇండొనేసియన్‌లను లొంగదీసుకోవాలని చూస్తున్నట్టయితే వారు చాలా పొరపాటు పడుతున్నారని చెప్పవలసివుంటుంది ఇట్టి చర్యవల్ల ఇండొనేసియన్‌లకు డచ్‌వారిపట్ల విపరీతమైన విద్వేషం ప్రబలక మానదు ఈ విద్వేషం తొలగాలంటే చాలాకాలం పడుతుంది కూడా. సర్వస్వతంత్ర ఇండొనేసియన్ రిపబ్లిక్‌ను సంస్థాపించడానికి అనుసరించవలసిన విధానం ఇది ఎంతమాత్రం కాజాలదు

"జోగ్జకార్తాలో మాకుకూడా ఒక ప్రతినిధి వున్నాడు. డచ్‌వారు యుద్ధాన్ని ప్రారంభిస్తూ ఆయనను తక్షణం జోగ్జకార్తాను ఖాళీచేసి వెళ్ళిపోవాలని కోరారు. డచ్‌వారు తలపెట్టిన అక్రమ యుద్ధానికి జోగ్జకార్తాలో ఇండియా ప్రతినిధి ఉనికి ఏవిధంగా అవరోధం కల్పించగలదని భయపడ్డారో బోధపడదు.

"భద్రతా సంఘం, తాను డిసెంబరు 24 వ తేదీని ఆమోదించిన తీర్మానంలోని ప్రధాన ఆదేశాలు రెండుకూడా వెంటనే అమలు జరపడానికి ఇప్పుడు నిశ్చయించవలసివున్నది.

"యుద్ధం ప్రారంభించడానికి ముందు తమ సేనలు ఆక్రమిస్తున్న స్థానాలకు డచ్‌వారు వాటిని ముందు ఉపసంహరించుకొనేటట్లు భద్రతాసంఘం ఈ సందర్భంలో ఆజ్ఞాపించాలికూడా"

పిమ్మట డచ్ ప్రతినిధి ముష్యూర్‌వాన్ రోయెన్ ఇండొనేసియన్ నాయకులపట్ల నిరాదరణ చూపినట్టు ఇండియా ప్రతినిధిచేసిన ఆరోపణలు ఎంతవరకు నిజమో తనకు తెలియదని తెలుపుతూ ఇలా అన్నాడు:

"రిపబ్లికన్ నాయకులకు కార్యాచరణ స్వాతంత్ర్యం మాత్రమే తాత్కాలికంగా నిరాకరించబడిందని, వారికి తగు ఆదరణ చూపబడుతుందని మా ప్రభుత్వం స్పష్టంగ చేసిన ప్రకటనను నాకు అందజేసింది"

ముష్యూర్ రోయెన్ డాక్టర్ సోకర్నో ఒక నెదర్లెండ్స్ సైనికునితోవున్న ఫొటో ప్రకటించబడిన డిసెంబరు 24 వ తేదీనాటి ఒక డచ్ వార్తాపత్రికను సభ్యులకు చూపి ఇలా అన్నాడు.

"ఈ ఫొటోను చూడగా ప్రెసిడెంట్ సోకర్నో పైవారి ఒత్తిడిలో వున్నట్టుగాని, ఆయనపట్ల నిరాదరణ చూపబడుతున్నట్టుగాని అనుకోడానికి వీలులేదు దీనిలో ఆయన టాప్‌లేని మోటారుకారులో ప్రయాణమై వెళుతున్నట్టు వున్నది."

వోటింగు ఫలితాలు

నేటి భద్రతాసంఘ సమావేశంలో యూక్రెయిన్ ప్రతిపాదించిన తీర్మానం, సోవియెట్ రష్యా ప్రతిపాదించిన తీర్మానంకూడా వీగిపోయాయి

యూక్రెయిన్ తీర్మానానికి అనుకూలంగా యూక్రెయిన్, రష్యా, సిరియా, కొలంబియా, చైనాలు వోటు చేశాయి. బ్రిటన్, అమెరికా, బెల్జియం, ఫ్రాన్సు, అర్జెంటీనా, కెనడాలు వోటింగులో పాల్గొనకుండా తటస్థంగా వున్నవి తీర్మానానికి వ్యతిరేకంగా ఎవరూ వోటు చేయలేదు

సోవియెట్ తీర్మానానికి అనుకూలంగా రష్యా, యూక్రెయిన్, సిరియా, చైనాలు వోటు చేశాయి బ్రిటన్, అమెరికా, బెల్జియం, ఫ్రాన్సు, అర్జెంటీనా, కెనడా, కొలంబియాలు వోటింగులో పాల్గొనకుండా తటస్థంగా వూరుకొన్నవి తీర్మానానికి వ్యతిరేకంగా ఎవరూ వోటు చేయలేదు

అంతట భద్రతాసంఘ సమావేశాన్ని రేపు ఉదయానికి వాయిదా వేశారు

ఇంతకుముందు భద్రతాసంఘం పారిస్‌లో తన కడపటి సమావేశాన్ని డిసెంబరు 30 వ తేదీని జరపడానికి నిశ్చయించింది.

ఆ తేదీ అనంతరంనుంచి భద్రతాసంఘ సమావేశాలు లేక్‌సక్సెస్‌లో జరుగుతాయి.

భద్రతాసంఘం లేక్‌సక్సెస్‌లో తన తొలి సమావేశాన్ని జనవరి 6 న గాని, 7 న గాని జరపడానికి తాత్కాలికంగా నిశ్చయించిందని కూడా తెలుస్తున్నది.

ఇండొనేసియాలో డచ్ దుశ్చర్యలు: బొంబాయి విద్యార్థుల నిరసన

ప్రదర్శకులపై పోలీసుల లాఠీచార్జి

బొంబాయి, డిసెంబరు 27—

డచ్ వ్యతిరేక నినాదాలతో బొంబాయి వీధులలో ఊరేగింపు జరుపుతున్న 300 మంది విద్యార్థులపై చర్చిగేట్ స్టేషన్ సమీపంలో పోలీసులు లాఠీచార్జిచేసి, చెదరగొట్టివేశారు ఈ లాఠీ చార్జీ ఫలితంగా తొమ్మండుగురు ప్రదర్శకులకు గాయాలు తగిలినవి ఎన్మండుగురు మందిని అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది

ఈ విద్యార్థులందరూ కలిసి బొంబాయి రేవులో నరుకు దించుకుంటున్న డచ్ నౌకనుండు ప్రదర్శన జరిపారు రోటర్‌డాంనుంచి అయిదురోజుల క్రితం ఇక్కడికువచ్చిన ఈ నౌకలోనికి విద్యార్థులు ఎక్కకుండా పోలీసులు నిరోధించారు

అంతట ఈ విద్యార్థులందరూ, హార్న్‌బీ రోడ్డులోవున్న డచ్ కాన్సలేట్ కార్యాలయానికి వెళ్ళి ఇలాంటి ప్రదర్శనలే చేశారు ఊరేగింపు జరుపుతూ వుండగా, ఇళ్ళకు వెళ్ళిపోవలసిందని పోలీసులు వీరిని హెచ్చరించారు ఊరేగింపు మానుకొని ఇళ్ళకు వెళ్ళడానికి వీరు నిరాకరించడమే కాకుండా కొందరు అల్లరి మూకలు పోలీసులపై రాళ్ళు విసరగా, పోలీసులు ఈ ప్రదర్శకులను చెదరగొట్టడానికి లాఠీచార్జి చేశారు

ఇళ్ళకు మరలిపోతూ ఈ విద్యార్థులు ముఖ్యంగా బాలికలు చర్చిగేట్ స్టేషన్‌లో ఒక రైలుపెట్టెలోకి ఎక్కి కూర్చొని "జయ్ ఇండొనేసియా" వర్ధిల్లాలని గట్టిగా నినాదాలు చెయ్యడం ప్రారంభించారు. రైలు బయలుదేరి వెళ్ళే వరకు పోలీసులు స్టేషన్ బయట కాపలా కాశారు

నెదర్లాండ్స్ కాన్సలేట్ కార్యాలయంముందు గుమిగూడిన విద్యార్థులు పెద్దగా నినాదాలు చేస్తూ కాన్సలేట్ ద్వారాలను పగలగొట్టడం ప్రారంభించారు అంతట పోలీసులు జోక్యం కలిగించుకొని, కొలదిగా లాఠీచార్జి చెయ్యడానికి పూనుకున్నారు ఆ తరువాత జరిగిన సంఘర్షణలో కాన్సలేట్ పేరుబోర్డును, క్రిందకు దించి విద్యార్థులు ముక్కలు ముక్కలు చేసివేశారు. వీరందరూ చేరి ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ టోపిని తగలపెట్టి కాన్సలేట్ కిటికీలను, గాజుతలుపులను పగలగొట్టారు.

ఢిల్లీ విద్యార్థుల నిరసన

ఇండొనేసియాలో డచ్‌వారి చర్య ఆసియా ప్రజలకు, మిత్రరాజ్య సమితికి ఒక గొప్ప అవమానమని డచ్‌వారి దురాక్రమణను ఖండిస్తూ ఢిల్లీలో నేటి ఉదయం జరిగిన విద్యార్థుల సభ కొన్ని తీర్మానాలు ఆమోదించబడినవి

ఇండొనేసియాలో పరిస్థితులను గురించి చర్చించడంకోసం ఆసియా రాజ్యాల మహాసభను జరుపవలసిందని పండిట్ నెహ్రూ ప్రధాని చేసిన సూచనను బలపరుస్తూ, మిత్రరాజ్యసమితినుంచి డచ్‌వారిని బహిష్కరించవలసిందని, నెదర్లాండ్స్‌కు వ్యతిరేకంగా అన్నిరకములైన ఆంక్షలను అమలుజరుపవలసిందని, ఇండొనేసియా ప్రజల స్వాతంత్ర్య పోరాటంలో ఇండియా యువకులు వారిని సంపూర్ణంగా బలపరచగలరని హామీ ఇస్తూ ఈ సభలో అనేక తీర్మానాలు ఆమోదించబడినవి.

కలకత్తానుంచి ప్రచురింపబడుతున్న "స్వశక్తి" అనే బెంగాలీ వార పత్రికపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సెన్సార్ నిబంధనలు విధిస్తూ ఉత్తరువులు జారీచేసింది.

"ఇండొనేసియన్ సౌభ్రాతృత్వ సంఘం"

న్యూఢిల్లీలో సంస్థాపన

న్యూఢిల్లీ, డిసెంబరు 27—

"ఇండొనేసియన్ సౌభ్రాతృత్వ సంఘం" అనే పేరుతో నేడిక్కడ ఒక సంస్థ సంస్థాపించబడింది దీని ప్రధాన కార్యస్థానం న్యూఢిల్లీలో వుంటుంది.

ఈ సంఘం ఇండియా, ఇండొనేసియాల మధ్య ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సంప్రదాయాలను పరస్పరం సమన్వయపరచి, రెండు దేశాల మధ్య సన్నిహిత సంబంధబాంధవ్యాలను బలపరచి ఇతోధికం కావడానికి కృషిచేస్తుంది.

ఈ ఉద్యమాన్ని ప్రపంచంలోని ఇతర భాగాలకు వ్యాపింపచేయడానికికూడా నిశ్చయించారు.

ఈ సంఘానికి ఇండియాలోని ఇండొనేసియా కార్యాలయాధికారి మిస్టర్ బి ఎ ఉబానీతో ఒక తాత్కాలిక కార్యవర్గం నెలకొల్పబడింది దీనికి కాకినాడను, ఇండోర్‌లోను ఏకకాలమందే ప్రాంతీయశాఖ సంఘాలను స్థాపించడానికికూడా ఏర్పాటు జరుగుతున్నది (యు పి ఐ)

ఇండోర్‌లో కల్లోలం

ఇండోర్, డిసెంబరు 28—

ఇండోర్‌లో నేడు జరిగిన ఒక కల్లోలం సందర్భంలో ఒకడు మరణించాడు నలుగురు గాయపడ్డారు ఈ సందర్భంలో నగరంలో వివిధ భాగాలలో పోలీసులను సైనికులను కాపలా వుంచారు.

ఒక శరణార్థి నిన్నరాత్రి నగరంలో ఒక ఇంటిని ఆక్రమించుకున్న సందర్భంలో ఈ కల్లోలం ప్రారంభమైంది. అంతట ఆ గృహయజమానికి శరణార్థికి మధ్య జరిగిన పోట్లాటలో శరణార్థి మరణించాడు, ఈ సందర్భంలో నగరంలో ఒక వర్గానికి చెందినవారు రెండవసంఘం వారిని ఎదుర్కొన్నారు అప్పుడే ఒకడు మరణించడం, నలుగురు గాయపడడం సంభవించింది

అంతట ఇండోర్‌లో నేటిరాత్రి 8 గంటల నుంచి రేపు పగలు 8 గంటల వరకు కర్‌ఫ్యూ ప్రవేశపెట్టబడినది.

మధ్యాహ్నం దుండగీండ్రు కొందరు దుకాణాల దోపిడి ప్రారంభింపగా, పోలీసులు వారిని చెదరగొట్టి, కొందరిని అరెస్టు చేశారు.

ఇండోర్‌లో నేడు రెండుచోట్ల గృహదహనాలు జరిగినవట ఈ కల్లోలంలో గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

"తూర్పు బెంగాల్ నుంచి ఎందరు హిందువులు వస్తే, అందరు ముస్లింలను పంపించివెయ్యాలి"

—హిందూమహాసభ కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, డిశంబరు 27—

తూర్పు బెంగాల్‌నుంచి ఎంతమంది హిందూశరణార్థులు వలస వస్తున్నారో అంతమంది ముస్లిములను పశ్చిమ బెంగాల్‌నుంచి తూర్పు పాకిస్థాన్‌కు వలసపంపడంద్వారా జనాభామార్పిడిని అమలు జరపాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ ఆల్ ఇండియా హిందూమహాసభ కౌన్సిల్ తీర్మానించింది.

అఖండ హిందూస్థాన్ లక్ష్య సాధనకై కృషి చేయాలని తన లక్ష్యాన్ని నిర్వచిస్తూ, దానితోపాటు మరొక 3 తీర్మానాలను కూడా ఆమోదించడంతో మూడు రోజుల నుంచి జరుగుతున్న ఆల్ ఇండియా హిందూ మహాసభ కౌన్సిల్ సమావేశం నేడు పూర్తి అయింది.

గాంధీజీ హత్యానంతరం రాజకీయరంగం నుంచి విష్క్రమించిన హిందూమహాసభ తిరిగి రాజకీయరంగంలో ప్రవేశించవలెనని నిన్న నే కౌన్సిల్ తీర్మానించినవిషయం ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

నేడు కౌన్సిల్ ఆమోదించిన 14 తీర్మానాలు ఇవి:—

(1) అఖండ హిందూస్థాన్ నిర్మాణానికి కృషి చేయాలి;

(2) ప్రాచీనమైన సంస్కృతి, ఆచారాలు ప్రాతిపదికగా హిందూస్థాన్‌లో వాస్తవమైన ప్రజాస్వామికప్రభుత్వాన్ని స్థాపించాలి,

(3) వివిధ వర్గాలకు చెందిన ప్రజలందరిని సమీకరించి ఏకమార్గాన నడిపించడానికిగాను ఒక సంస్థకింద తీసుకురావాలి;

(4) అన్ని జాతులవారికి సమానహక్కులు, సమానావకాశాలు, సమాన బాధ్యతలు సిద్ధించగల విధంగా నవ్య సాంఘిక వ్యవస్థ నిర్మాణానికి కృషి చేయాలి;

(5) ప్రతిజాతికి, ఆ జాతి ప్రత్యేకతకు, విశిష్టతకు తగిన గౌరవాభిమానాలు, చతుర్విధ స్వాతంత్ర్యాలు సిద్ధించడానికిగాను కృషిచేయాలి;

(6) ప్రాచీన భారతానికి విశిష్టములైన నిరాడంబరజీవనం, వైజ్ఞానిక ప్రతిభా విశేషాలు, మహిళాలోకం ఆదర్శాన్ని ప్రచారంచేసి వాటి ఉత్కృష్టతను ప్రజానీకానికి నచ్చజెప్పి వాటిని పునరుద్ధరింపజేయాలి;

(7) హిందీని జాతీయభాషగాను, దేవనాగరి లిపిని జాతీయ లిపిగాను నిర్ణయించబడేటట్లు చూడాలి;

(8) రాజకీయంగా, ఆర్థికంగా, భౌతికంగా హిందూస్థాన్ సర్వశక్తి సమన్వితమైన రాజ్యంగా, ఆత్మశక్తిపై విశ్వాసంతో వ్యవహరించగల స్థితి చేకూర్చాలి,

(9) సాంఘికంగా మానవునికి మానవునికి మధ్యగల అన్ని విభేదాలు, వ్యత్యాసాలు రద్దు కావాలి;

(10) మతాంతరులైన వారందరిని తిరిగి హిందూమతంలో చేర్చుకొనడమేగాక, అన్యమతములవారినికూడా హిందూమతంలో చేర్చుకోవాలి;

(11) సిరి, సంపదలతో మానవులమధ్య గల విపరీత వ్యత్యాసాలను తొలగించి, ఏ జాతికి చెందినవారైనా మానవులందరు సుఖంగా జీవించడానికి కార్మికులకు, రైతులకు దేశసౌభాగ్యంలో న్యాయమైన భాగం లభించడానికి తగు పరిస్థితులు కల్పించాలి;

(12) సాధ్యమైనంత త్వరితంగా, దేశంలో పారిశ్రామికాభివృద్ధి సాధించాలి;

(13) గోహత్యను విరోధించి, గోసంరక్షణ సక్తిని వృద్ధిచేయాలి;

(14) ప్రపంచ శాంతి, అభ్యుదయాలను సాధించడమే లక్ష్యంగా ఇతర దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను వృద్ధిచేసుకోవాలి

న్యాయంగా నష్టపరిహారాన్ని చెల్లించవలసిన వారికి వెంటనే ప్రభుత్వం నష్టపరిహారాలు చెల్లించాలి

(4) చరాస్తులకు, బ్యాంకులకు, తదితర వ్యవహారాలకు సంబంధించిన రికార్డులను, పుస్తకాలను, యంత్రసామగ్రిని మున్నగువాటిని పాకిస్థాన్ నుంచి యథేచ్ఛగా తెచ్చుకోడానికి అవకాశం వుండేవిధంగా నిషేధాజ్ఞలన్నింటిని రద్దుచేయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి పాకిస్థాన్‌లో శరణార్థులు వదలివేసివచ్చిన స్థిరాస్తి సర్వనాశనమైపోకుండా దాన్ని మారకం వేయడానికో లేక అమ్మివేయడానికో అవసరమైన చర్యలను తక్షణం ఇండియాప్రభుత్వం తీసుకోవాలి,

(5) శరణార్థులకు పునరావాససౌకర్యాలు కల్పించడానికై ప్రభుత్వంచేసేకృషి సత్వరంగాను, విజయవంతంగాను జరవడానికి ఎంప్లాయిమెంట్లలో అనధికారులకు, శరణార్థులకు ఇతోధిక ప్రాతినిధ్యమివ్వాలి.

(6) తూర్పు బెంగాల్‌నుంచి ఎంతమంది హిందూ శరణార్థులు వలసవస్తున్నారో అంతమంది ముస్లిములను తిరిగి తూర్పు బెంగాల్‌కు వలసపంపే ప్రాతిపదికపై తూర్పు బెంగాల్, పశ్చిమ బెంగాల్‌ల మధ్య జనాభా మార్పిడి జరగడం సముచితం కాగలదు.

ఈసారి ఆల్ ఇండియా హిందూమహాసభ సర్వసభ్యసమావేశాన్ని బీహార్‌లో జరపాలనీ, బీహార్ రాష్ట్రీయ హిందూమహాసభ పంపిన ఆహ్వానాన్ని ఆమోదిస్తూ ఏప్రిల్ నెలాఖరుకు బీహార్‌లో మహాసభను జరపాలనికూడా కౌన్సిల్ తీర్మానించింది

ఇతర రాజకీయ పక్షాలతో సహకారం

ఇతర రాజకీయ పక్షాలతోను, రాజకీయ వర్గాలతోను కలసి వ్యవహరించేందుకు అవకాశాలు కానవస్తూవుండడంచేత ఆర్థిక, రాజకీయ రంగాలలో వర్కింగ్‌కమిటీ సూచించిన కార్యక్రమంపై చర్చను ప్రస్తుతానికి కౌన్సిల్ వాయిదా వేసింది

రాజ్యాంగపరిషత్తుపై విమర్శ

ఇండియాకు కొత్తరాజ్యాంగాన్ని తయారుచేసే అధికారం రాజ్యాంగ పరిషత్తుకు లేదని. ఈ రాజ్యాంగ పరిషత్తు సభ్యులను ఎన్నుకొన్నశాసనసభలు నవరాజ్యాంగం సమస్యపై గాక మరొక సమస్యపై ఎన్నుకొనబడినవి కావడంచేత, వయోజనులకు ఓటింగ్ అధికారంతో ఎన్నుకొనబడినవి కాకపోవడంచేత నవభారత రాజ్యాంగాన్ని రూపొందించే అధికారం రాజ్యాంగ పరిషత్తుకు లేనేలేదని మరొక తీర్మానం చేయబడింది.

శరణార్థుల సమస్య

శరణార్థుల పునరావాస సమస్యను గురించి హిందూ మహాసభ కౌన్సిల్ ఇలా తీర్మానించింది:

"శరణార్థులకు బ్రతుకుతెరువు చూపించేందుకై రాష్ట్రీయ, కేంద్ర ప్రభుత్వాలు చేసినకృషి అవసరానికి తగినంతది కాకపోవడంచేత ఈ కౌన్సిల్ చింతిస్తూ ఈ సందర్భంలో ఈ క్రింది చర్యలను తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది:—

(1) శరణార్థులకు తలదాచుకోడానికి నెలవు చూపించడానికిగాను గృహాల నిర్మాణం ఇతోధిక వేగంతో పూర్తి చేయాలి.

(2) శరణార్థులకు బ్రతుకు తెరువు చూపించడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి;

(3) ఇప్పటికంటె ధారాళంగా, సౌలభ్యంగా సులభమైన షరతులపై శరణార్థులకు అప్పులివ్వాలి. భారత విభజనమూలంగా నష్టం పొందినందుకు

జాతీయ కళల సంరక్షణ

జాతీయ విద్యావిధానంలో ఒక భాగమేనని ఆజాద్ వివరణ

న్యూఢిల్లీ, డిశంబర్ 27—

జాతీయకళలు, జాతీయ చిత్రవస్తు ప్రదర్శనశాలలు అభివృద్ధి పొందేందుకు తగు కృషి ప్రారంభముకానిదే, ఇండియాలో జాతీయ విద్యావిధానం సమగ్రమైనది, సంపూర్ణమైనది కాజాలదని నేడు ఢిల్లీ విశ్వవిద్యాలయం హాలులో మ్యూజియమ్స్ అసోసియేషన్ వార్షికసభను ప్రారంభిస్తూ ఇండియా విద్యాశాఖామంత్రి మౌలానా ఆజాద్ ఉద్ఘాటించారు

ఇండియాలోని మ్యూజియమ్స్ ఇప్పటికంటె అందంగా, ఆహ్లాదకరంగా వుండేటట్లు చేయడానికిగాను, కొందరికి శిక్షణయిప్పించేందుకై ఇంగ్లండ్, అమెరికాలకు పంపడం సముచితమని కూడా అన్నారు.

భూగర్భంలో వున్న కళాఖండాల విషయమై పరిశోధన జరపడానికి ఒక సంఘాన్ని నియమించడం సముచితమని సూచిస్తూ, ప్రస్తుతం దేశంలోని మ్యూజియమ్స్ అన్నీ తగినంత ధనంలేక అతిశోచనీయ స్థితిలో వున్నవని, ప్రభుత్వం చేతనయినంతవరకు సహాయం చేయగలదని కూడా అన్నారు.

వార్షికసభకు బరోడా మ్యూజియమ్ బోర్డు డైరెక్టర్ గొయెట్జ్ అధ్యక్షత వహించారు ఇటలీ, టర్కీ రాయబారులు కాబూలు విద్యాశాఖ మంత్రి సభకు వచ్చారు

హింద్ - మజ్దూర్ - సభ

ఇండియా సోషలిస్టుపార్టీ నూతన కార్మిక సంస్థ

కలకత్తా, డిశంబరు 26—

కలకత్తాలో సమావేశమైన యునైటెడ్ లేబర్ సభవారు, ఇండియాలో నూతన కార్మిక సంస్థ నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో గాని ఆలిండియా నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లోగాని ఈ నూతన సంస్థకు ఏ విధమైన సంబంధంలేదని సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ప్రకటించారు. ఈ నూతన కేంద్ర కార్మిక సంస్థను హింద్-మజ్దూర్ సభ అన్న పేరుతో పిలుస్తారు ఈ సభ ప్రణాళిక కలకత్తా సమావేశంలో ఆమోదించబడింది.

ఈ సమావేశంలో శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ శ్రీ ఆర్. ఎస్. రూయికర్, శ్రీ అశోక్‌మెహతా, శ్రీ పురుషోత్తందాస్ త్రికందాస్, శ్రీమతి అరుణ ఆసఫాలీ మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు.

హింద్-మజ్దూర్-సభ

సాయంకాలం హౌరామైదానంలో జరిగిన కార్మిక సమావేశంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ రూయికర్ మొదలగు ప్రముఖులు ఉపన్యసిస్తూ, నూతన కార్మికసంస్థ నిర్మాణావశ్యకతనుగురించి ఉపన్యసించారు తరువాత శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పాట్నా బయలుదేరి వెళ్లారు

హింద్-మజ్దూర్-సభ కార్యదర్శిగా ఎన్నుకోబడిన శ్రీ అశోక్ మెహతా పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నూతన కార్మికసంస్థ ఆదర్శాలు-లక్ష్యాలనుగురించి వివరించారు. దేశంలోని నాలుగు రకాలుగావున్న కార్మికులు, హింద్ మజ్దూర్ పంచాయత్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్, ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో ఆధిక్యప్రాబల్యం కలిగిన ఒకవర్గం, ఇతర స్వతంత్ర ట్రేడ్‌యూనియన్లు కలిసి హింద్-మజ్దూర్-సభగా ఏర్పడినవని అన్నారు.

కార్మిక ఉద్యమానికి, గ్రామీణప్రజలకు సన్నిహిత సంబంధం కలగజేయడానికిగాను మోటారు రవాణా, ప్రాథమిక ఉపాధ్యాయులు మొదలగు వారి సంఘాల నిర్మాణానికికూడా తాము పూనుకోగలమని అన్నారు నూతన సంస్థసభ్యత్వం ఏడు లక్షలనికూడా వివరించారు.

బీహారు-మద్రాసు-బొంబాయి-సి. పి. బేరార్, మైసూరు, హైదరాబాదు, సౌరాష్ట్రంలోని కార్మికులలో మాకు అధికంగా పలుకుబడివుంది" అని కూడా అన్నారు. కార్మికుల క్షేమానికి భంగం కలగనంతవరకు (ఏ పార్టీతోను-ప్రభుత్వంతోను సంబంధంలేకుండా) ప్రభుత్వంతో సహకరించడం తమ లక్ష్యమని కూడా చెప్పారు.

యునైటెడ్ ట్రేడ్ యూనియన్

శ్రీ మృణాళకాంతిబోస్ అధ్యక్షతకింద కలకత్తాలో రెండున్నర లక్షల కార్మికులకు ప్రాతినిధ్యంవహించే 50 ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు సమావేశమై "యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కమిటీ"ని ఎన్నుకొన్నారు వారు కూడా పైసభలో పాల్గొనడానికి వచ్చినవారే కాని "కమ్యూనిస్టుల పలుకుబడిలో వున్న ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లోగాని, సోషలిస్టుల ఆధిపత్యంలో ప్రజాస్వామిక పద్ధతులకు విరుద్ధంగా జరుగుతున్న సభలో ఏర్పాటు జరుగుతున్న హింద్-మజ్దూర్ సభలోగాని పాల్గొనడానికి ఇష్టంలేని వారంతా" వేరుగా సమావేశమయారని శ్రీ మృణాళకాంతి బోస్ చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది. యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కమిటీ కార్యదర్శిగా శ్రీ మృణాళకాంతిబోస్, శ్రీ ఠాకూర్ హరిహర్‌సింగ్ (యు పి) శ్రీ రామనాథన్ (మద్రాస్) శ్రీ ఎస్ కిష్టూ (యు పి) ఆనెన్‌రాయ్ (బీహార్) గోవర్ధన్ భాయ్ పటేల్ (బొంబాయి) ఖుర్షీద్ నారిమన్ సంఘాలు (బొంబాయి) విశ్వనాథదూబే సుధీర్, జటీన్ చక్రవర్తి సురేంద్రనాథ టాగోర్ మొదలగు 21 మంది సభ్యులుగా ఎన్నుకోబడ్డారు వీరి ఆధ్వర్యంలో ఈ ఏప్రిల్ నెలవలలో కలకత్తాలో మరొక కార్మిక సమావేశం జరుగుతుంది.

ఇండియా, పాకిస్థాన్‌ల పునరైక్యతావాదం

అసందర్భమని, అనుచితమని శ్రీమతి సరోజనీదేవి ఉద్ఘాటన

కలకత్తా, డిశెంబర్ 27—

"మన విధ్యుక్త ధర్మాన్ని గురించిన అనుమానం రానేరాదు విధినిగురించిన భయం మన ఛాయలకైనా రారాదు. మనకు విర్దేశించబడిన కార్యక్రమాన్ని మనం నిర్వహించవలసింది" అని నేడు మహిళా సంఘం తనకు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ యు పి గవర్నర్ శ్రీమతి సరోజనీదేవి ఉద్ఘాటించింది.

దేశవిభజనకు పూర్వమూ, విభజన జరిగిన వెంటనే కూడా స్త్రీలు బాలాబాధలకు గురియైనారని మహిళాసంఘం వివరించిన విషయాన్ని గురించి ముచ్చటిస్తూ శ్రీమతి సరోజనీదేవి ఇలా అన్నది:—

"జరిగిపోయిన దానికి విలపించవద్దోకండి. ఇండియా సమైక్యతను గురించి, మతసమైక్యతను గురించి, మహిళల ఆదర్శాలను గురించి, ఇంతకాలంగా ఏవేవో మాట్లాడుతున్న మహిళలందరు నైతికంగా తమకుగల విధ్యుక్త ధర్మాన్ని గుర్తించి, దానిని నిర్వహించి వున్నట్టయితే ఇండియా విభజన జరిగివుండేదే కాదు."

ఇతరులను విమర్శించడాన్ని కట్టిపెట్టవలసిందిగా హితబోధచేస్తూ, తిరిగి పాకిస్థాన్‌ను ఇండియాలో కలపవలెననడంకంటె అసందర్భమూ, అనుచితమూ అయిన వాదనలేదని, అట్టివాదనను కట్టి ఇండియాకు సేవచేయవలసిందని హెచ్చరించింది.

స్వతంత్ర భారతదేశంలో మహిళలకు ఇతోధిక అవకాశాలు, ఇలోధికంగా హక్కులు కావాలన్న వాంఛను గురించి ముచ్చటిస్తూ ఇప్పటి కింకా స్వాతంత్ర్యం సంపూర్ణంగా సిద్ధించలేదని ఇప్పటికి సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని సంపూర్ణం చేయుకోవలసిన బాధ్యత ప్రజానీకంపై కలదని అన్నది

భవిష్యంపట్ల ఆశతో, ధైర్యంతో, సమధికోత్సాహంతో స్త్రీలు వ్యవహరించాలని భావిభారతానికి నాయకత్వం వహించగల పసిపాపలను సాకడంలో స్త్రీలు ప్రత్యేకంగా శ్రద్ధవహించాలని కూడా శ్రీమతి సరోజనీదేవి హెచ్చరించింది

గవర్నర్-జనరల్ రాజాజీ

జనవరిలో చెన్నపురి సందర్శనం

మద్రాసు డిశెంబర్ 27—

టూటుకురన్, సింహళం మధ్య రాకపోకలు సాగించగల ఒక వాణిజ్య నౌకకు జలప్రవేశ మహోత్సవం జరిపించేనిమిత్తం ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారిని ఆహ్వానించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి ఈ సందర్భంలో ఆయన జనవరి చివరివారంలో చెన్నపురి సందర్శించవచ్చునని తెలుస్తున్నది

ఇండియా-యుగోస్లావియా వర్తక ఒడంబడిక

న్యూఢిల్లీ డిసెంబర్ 27—

ఇండియా-యుగోస్లావియాల మధ్య వాణిజ్య ఒడంబడిక మీద త్వరలోనే సంతకాలు జరుగుతవి ఒక ఏడాదివరకు అమలులోవుండే ఈఒడంబడిక ప్రకారం యుగోస్లావియా అనేక ఇతర సరుకులతోపాటు సిమెంటు, కలప, మొక్కజొన్నలు ఎగుమతి చేసి, వాటికిబదులుగా ఇండియా ప్రత్తి, జనపనార తిప్పిపంపు ఇస్తుందని తెలుస్తున్నది.

శ్రీ దౌలత్‌రాం

నాగపూర్, డిశెంబర్ 27—

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం జనవరి అయిదు ఆరు తేదీలలో సి పి లో పర్యటన చేస్తారు ఇండియా ప్రభుత్వం ట్రాక్టర్ల సహాయంతో ఎతారి, సాగర్, పిపరియా హోషంగాబాద్ జిల్లాలలోని 90 000 ఎకరాలను సాగుకు లాయకీగా చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను పరిశీలిస్తారు

ఇండియా ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకరణ సూత్రావళికి రాజ్యాంగ పరిషత్తు సమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 27—

ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకరణకు సంబంధించిన సూత్రాన్ని రాజ్యాంగ పరిషత్తు నేడు ఆమోదించింది.

ప్రారంభంలో ప్రెసిడెంట్ ఎన్నికకు పోటీచేసే అభ్యర్థుల అర్హతలను నిర్దేశిస్తున్న సూత్రానికి ప్రొఫెసర్ కె టి షా, ప్రతిపాదించిన సవరణలను ఆమోదించజాలనందుకు తాను విచారిస్తున్నానని డాక్టర్ అంబేడ్కర్ తెలియచేశారు (ఈవిషయాన్ని "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది) ఈ సూత్రంపై జరిగిన చర్చకు డాక్టర్ అంబేడ్కర్ బదులు చెప్పిన పిమ్మట, పరిషత్తు కూడా ప్రొఫెసర్ షా సవరణలను నిరాకరించింది డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన మరొక సవరణతో పాటు అప్పుడు 47వ సూత్రం ఆమోదించబడింది

ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్‌గా వరించబడేవ్యక్తి పదవీ స్వీకరణ చేసేముందు యూనియన్ ప్రభుత్వసహాయం పొందుతున్న సంస్థలలో తనకుగల హక్కులు, భుక్తము లన్నింటిని యూనియన్ ప్రభుత్వానికి సంక్రమింపచెయ్యాలనీ, ఆయన ఆ పదవీ నిర్వహణ చేసినంతవరకు యూనియన్ ప్రభుత్వమే వాటిని నిర్వహిస్తూ వుండాలనీ, నిర్దేశించేందుకు రాజ్యాంగం ముసాయిదాలో ఒక కొత్త నిబంధనను పొందుపరచాలని ప్రొఫెసర్ షా ప్రతిపాదించిన మరొక సవరణనుకూడా పరిషత్తు నిరాకరించింది.

ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడేవ్యక్తి ఇండియా పార్లమెంట్‌లోగానీ, రాష్ట్రీయ సంస్థాన శాసనసభలలోగానీ సభ్యత్వం వహించివుండరాదనీ, ఇతర పదవులనుగానీ, వృత్తులనుగానీ ఆయన నిర్వహిస్తూవుండకూడదనీ, అధికారరీత్యా ఆయన నివాసానికి బసయేర్పాటు చెయ్యబడాలనీ నిర్దేశిస్తున్న సూత్రంపై అనంతరం చర్చ ప్రారంభమయింది.

ఇండియన్ సంస్థానాలలోని రాజవంశాలకు చెందినవ్యక్తి ఇండియన్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడకూడదని శ్రీ వి. ఎస్. సర్వాతే ఒక సవరణ ప్రతిపాదించారు. సూత్రంలోని బసవయోగాన్ని మార్చే నిమిత్తం డాక్టర్ అంబేడ్కర్ రెండు సవరణలను ప్రతిపాదించారు ప్రెసిడెంట్‌కు అధికారరీత్యా బసయేర్పాటు చెయ్యబడాలనే క్లాజును ఎత్తివెయ్యాలని శ్రీ హెచ్. వి. కామత్ మరొక సవరణ ప్రతిపాదించారు

ప్రెసిడెంట్ విధి నిర్వహణలో ఆయనకు అవసరమయ్యే సెక్రెటరీలను, గుమాస్తాలను నియమించాలనీ, సంప్రతింపుల నిమిత్తం ప్రవీణులను కూడా నియమించాలనీ, ఇందుకయ్యే ఖర్చు యావత్తూ ప్రభుత్వమే భరించాలనీ ప్రొఫెసర్ షా ఒక సవరణ ప్రతిపాదించారు.

ప్రెసిడెంట్ పదవీవిరమణ చేసిన పిమ్మట, ఆయన జీవించినంతకాలం కొంత పింఛనును యివ్వాలనీ, ఈ పింఛను మొత్తాన్ని పార్లమెంట్ నిర్ణయించాలనీ, ఇలా మంజూరు చెయ్యబడిన పింఛనును తిరిగి ఎన్నటికీ తగ్గించకూడదనీ ప్రొఫెసర్ షా మరొక సవరణ ప్రతిపాదించారు

ఈ సవరణలలో దేనినికూడా డాక్టర్ అంబేడ్కర్ అంగీకరించలేదు.

ప్రొఫెసర్ షా ప్రతిపాదించిన రెండవ సవరణను గురించి డాక్టర్ అంబేడ్కర్ ప్రస్తావిస్తూ, ఒకసారి ప్రెసిడెంట్‌గా పనిచేసిన వ్యక్తి రెండవ తూరి తిరిగి ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడవచ్చునని, ప్రొఫెసర్ షా సవరణను ఓనుక ఆమోదించినట్టయితే, ఎన్నుకోబడే వ్యక్తికి మామూలుగా ఇవ్వవలసివున్న జీతమేకాక అదనంగా పింఛనును కూడా చెల్లించవలసివుంటుందనీ వుద్ఘాటించారు.

ప్రెసిడెంట్‌గా పనిచేసిన వ్యక్తికి పార్లమెంట్ ఎలాగూ పింఛనును యేర్పాటు చెయ్యగలదనికూడా ఆయన అన్నారు.

డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణతో సూత్రం ఆమోదించబడింది

ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకరణ

పదవీస్వీకరణ చేసేముందు ప్రెసిడెంట్ స్వీకరించవలసిన ప్రమాణాన్ని నిర్దేశించే 49వ సూత్రాన్ని అనంతరం పరిషత్తు ఆమోదించింది.

భగవంతుని పేరట ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకరణ చెయ్యాలని శ్రీ కామత్ సవరణ ప్రతిపాదించారు. భగవంతుని పేరట, ప్రమాణ స్వీకరణ చెయ్యడానికిగానీ, పూరకే ప్రమాణ స్వీకరణ చెయ్యడానికిగానీ ప్రెసిడెంట్‌కు స్వేచ్ఛ వుండాలని ఈ సవరణను మారుస్తూ శ్రీ మహావీర్ త్యాగి మరొక సవరణను ప్రతిపాదించారు ఈ ప్రకారంగానే సూత్రం ఆమోదించబడింది మిస్టర్ కరీముద్దీన్, ప్రొఫెసర్ కె టి షాలు ప్రతిపాదించిన సవరణలు త్రోసివుచ్చబడినాయి.

దైవచింతన గల భారతదేశ రాజ్యాంగవిధానంలో ఈశ్వరునిపేరు వుదాహరించబడకపోవడం శోచనీయమని శ్రీ కామత్ అన్నారు

కేవలం భగవంతునిపేరట ప్రమాణస్వీకరణ చేసినందువల్ల ప్రయోజనం లేదనీ, అంతకంటె ప్రజల పేరిట ప్రమాణస్వీకరణ చెయ్యడం సమంజసమనీ మిస్టర్ సిధ్వా వుద్ఘాటించారు

శ్రీ తిరుమల రావుగారు శ్రీ కామత్ సవరణను సమర్థిస్తూ భారత సంప్రదాయాలను పాటించాలంటే ఈశ్వరునిపేరట ప్రమాణ స్వీకరణ చెయ్యడం అవసరమని అన్నారు.

ఇష్టమున్నవక్షంలో దైవం పేరిట ప్రమాణ స్వీకరణ చెయ్యడానికి, లేనిపక్షంలో పూరకే ప్రమాణ స్వీకరణ చెయ్యడానికి ప్రెసిడెంట్‌కు స్వేచ్ఛవుండాలనే ప్రతిపాదన ఆమోదయోగ్యమైనదనీ, మతప్రసక్తిలేని ప్రజాస్వామిక రాజ్యమంటే దైవానికి స్వస్తిచెప్పే రాజ్యంకాదనీ, ఇండియా మతానికి ప్రాముఖ్యమిచ్చే దేశమనీ మతానికి ఆవేశ స్వస్తిచెప్పే పక్షంలో ఘోరప్రమాదం వాటిల్లగలదని ప్రొ కె ఎమ్. మున్షి ఉద్ఘాటించారు.

మిస్టర్ టాజ్‌ముల్ హుస్సేన్ శ్రీ కామత్ సవరణను ప్రతిఘటించారు.

రెవరెండ్ డిసౌజా మాట్లాడుతూ శ్రీ కామత్ ప్రతిపాదించిన సవరణను తాను హృదయపూర్వకంగా బలపరుస్తున్నానని చెప్పారు.

అంబేడ్కర్ వివరణ

అంతట డాక్టర్ అంబేడ్కర్ ఇలా అన్నారు "శ్రీ మహావీర్‌త్యాగి సవరించిన విధంగా శ్రీ కామత్ సవరణను నేను ఆమోదిస్తాను. "దైవం" అన్న పదానికి వివిధ మతస్థులు వివిధార్థాలు చెప్పుకొంటారు. అందువల్లనే రాజ్యాంగ రచనాసంఘం ఈ విషయం ఏమీ ప్రస్తావించకుండా, తుదినిర్ణయం చేసే బాధ్యతను పరిషత్తుకే వదలివేసింది

"ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడే వ్యక్తి అనేక బాధ్యతలను నిర్వర్తించవలసివుంటుంది వాటిలో కొన్ని నైతిక బాధ్యతలుంటవి ఇష్టమున్నవారు దైవంపేరిట ప్రమాణస్వీకరణ చెయ్యవచ్చు తమ అంతఃకరణ ప్రవృత్తులనే ప్రమాణంగా తీసికొనేవారు పూరకనే ప్రమాణం స్వీకరించవచ్చు రెండు విధానాలకు ఈ సవరణ అవకాశమిస్తున్నది."

ఈ ప్రకారంగానే పరిషత్తు సూత్రాన్ని ఆమోదించింది.

ఈ సూత్రంలో ఇలా పేర్కొనబడింది:

"ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడేవారు, ప్రెసిడెంట్‌గా పనిచేసేవారు, ప్రెసిడెంట్ విధులను నిర్వర్తించేవారు పదవీ స్వీకరణ చేసేముందు ఇండియా చీఫ్ జస్టిస్ సమక్షంలోనో, లేదా సీనియర్ జడ్జి సమక్షంలోనో క్రిందివిధంగా ప్రమాణ స్వీకరణ చెయ్యవలసి వుంటుంది:

"ఇండియా ప్రెసిడెంట్ పదవిని విశ్వాసపాత్రంగా నిర్వహించగలననీ (లేదా, ప్రెసిడెంట్ విధులను విశ్వాసపాత్రంగా నిర్వర్తించగలననీ), నాచేతనైనంతవరకు రాజ్యతంత్రానికీ, న్యాయానికీ అన్ని విధాల రక్షణ కల్పించగలననీ, ఇండియా ప్రజాశ్రేయస్సుకే కృషిచెయ్యగలననీ నేను..... ... దైవంపేరిట ప్రమాణం స్వీకరిస్తున్నాను. (లేదా, నేను ....ప్రమాణాన్ని స్వీకరిస్తున్నాను.)

పరిషత్తు రేపు వుదయం పదిగంటలవరకు వాయిదా పడింది

చెన్నపురిలో చైనా వర్తకుని అరెస్టు

1936 తులాల నల్లమందు జప్తు

మద్రాస్, డిశెంబర్ 27—

మన్నడిస్ట్రిక్ట్‌లో (చెన్నపురి) చైనా వర్తకులు నివసిస్తున్న ఒక భవనాన్ని నిన్నరాత్రి పోలీసులు సోదాచేసి దాదాపు 1936 తులాల నల్లమందును (15,000 రూపాయల విలువచేసేది) పట్టుకున్నారు. చాంగ్‌యాంగ్ లిన్ అనే ఒక వర్తకుని ఈ సందర్భంలో అరెస్టుచేశారు

అనుమతి లేకుండా కరపత్రాల ప్రచురణ

250 రూపాయల జరిమానా విధింపు

మద్రాసు డిశెంబర్ 27—

జార్జిటౌన్ (చెన్నపురి) నివాసి శ్రీ సి. వి రాజగోపాలాచారికి ఇండియన్ ప్రెస్ ఎమర్జెన్సీ పవర్స్ ఆక్టు (1931) క్రింద 250 రూపాయల జరిమానా లేక ఆరువారాల కఠినశిక్ష విధిస్తూ ఎగ్మూర్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు నేడు ఉత్తరువులు జారీచేశారు.

గడచిన మే-ఆగస్టు నెలలమధ్యలో శ్రీ రాజగోపాలాచారిగారు "నియంతృత్వంనుంచి దేశాన్ని రక్షించండి మేధావంతులకు విజ్ఞాపన" అనే శీర్షికతో 500 కరపత్రాలను ఎట్టి అనుమతి పొందకుండా ప్రచురించారని ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించారు.

ఆ కరపత్రాలలో ఆయన కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ విధానాలను అతిహీనంగా విమర్శించారు. ఇట్టివిమర్శలు ప్రభుత్వంపట్ల ద్వేషభావాన్ని రెచ్చగొట్టగలవని నిర్ణయించి ఈ శిక్షను మేజిస్ట్రేటు విధించారు.

నాగపూర్‌లో 1400 మంది మిల్లు కార్మికుల బర్తరఫు?

నాగపూర్, డిశెంబర్ 27—

ఎంప్రెస్ మిల్లు కార్మికులను 1400 మందిని రేపు యజమానులు తొలగించి, వారిస్థానే, కొత్త కార్మికులను నియమించనున్నారు

సి పి పారిశ్రామిక విచారణ స్థానంవారు తెలిపిన తీర్పులోని షరతులప్రకారం, ప్రస్తుతం సమ్మెకట్టిన కార్మికులను ఎనిమిది ఎందుకు తొలగించకూడదో కారణం తెలియపరచవలసిందని మిలు యజమానులు నిన్న సమ్మెదారులకు నోటీసు జారీచేశారట

కాని, కార్మికులు నేటి ఉదయం సంజాయిషీ చెప్పుకోడానికి హాజరుకానందున, వారిని రేపు తొలగించి, కొత్తకార్మికులను నియమించడానికి యజమానులు నిశ్చయించుకున్నారట

పైస్-మార్షల్ ముఖర్జీ

కలకత్తా డిశెంబర్ 27—

వైమానికశాఖ వైస్-మార్షల్ ముఖర్జీ నతిరహితంగా నేడు ఇక్కడకు వచ్చారు. వారం రోజులపాటు కలకత్తాలో వుంటారు.

కలకత్తా, డిశెంబర్ 27—

కేంద్రప్రభుత్వం ఆరోగ్యశాఖా మంత్రిణి రాజకుమారి అమృతకౌర్ నేడు ఇక్కడకు వచ్చారు ఆయుమరోజులపాటు ఇక్కడ వుంటారు.

వేగుచుక్కలు

యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలు

అయ్యా :

గత అక్టోబర్ 18 వ తేదీన జరిగిన యస్. యస్. యల్. సి. పరీక్ష ఫలితాలు ఇంత వరకు ప్రకటించకపోవడం ఆశ్చర్యంగా ఉన్నది ఇందువల్ల అక్టోబర్ పరీక్షలో తప్పిపోయి మార్చి పరీక్షకు హాజరుకాదలచిన వారికి కర్తవ్యం బోధపడతేదు. వారు మార్చి పరీక్షకు హాజరుకావడానికి అవకాశం ఉన్నదా? ఒకవేళ అధికారులు అవకాశమిచ్చినప్పటికీ కొత్త పాఠాలు చదువుకోడానికి వ్యవధి తగినంతగా ఉండగలదా? అధికారుల అశ్రద్ధవల్ల విద్యార్థులు నష్టపడవలసిందేనా?

అక్టోబర్ పరీక్షలో తప్పి మార్చి పరీక్షకు హాజరయ్యేవారికి వెనుకటి సిలబసు ననుసరించియే హాజరుకావడానికి అవకాశం యిప్పించవలసిందిగా కోరుతున్నాను.

ఈ విషయాలు ప్రభుత్వంవారు, బోర్డువారు జాగ్రత్తగా ఆలోచించి విద్యార్థులకు న్యాయం కలుగజేస్తారని నమ్ముతున్నాను.

గుంటూరు 26-12-48 } సాయపనేని భద్రయ్య ప్రధాన కార్యదర్శి గుంటూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్ సంఘం.

'తక్కువ ధరలకు ధాన్యం విక్రయించవద్దు'

రైతులకు ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని హెచ్చరిక

విజయవాడ, డిసెంబర్ 25—

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ఈవిధంగా ప్రకటిస్తున్నారు.

"మిల్లర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకూ తక్కువ ధరలకు ధాన్యం అడుగుతున్నారని, ఆ ధరలకు రైతులు అంగీకరించడంలేదని కంట్రోల్ ప్రకారం తీసుకొన్నవారు బస్తా ఒకటికి 166 సేర్లుగాక హెచ్చుగా ధాన్యం తూచుకొంటున్నారని, రైతులకు మిల్లర్ల విధానం నష్టదాయకంగా వున్నది మా కార్యాలయానికి అనేక ఫిర్యాదులు వస్తున్నవి.

ఈ తరుణంలో రైతులకు డబ్బు చాలా అవసరం. ధాన్యం అమ్ముకొని కిస్తీలు, కొంత వరకు అప్పులు కట్టుకోవలసివున్నది. రైతులకు డబ్బు అవసరమున్న ఈ సమయంలో రైతు కష్టం గ్రహించి ప్రభుత్వం యిచ్చిన ధర రైతులకు రానివ్వకుండా మిల్లర్లు అడ్డుపడటం చాలా అన్యాయం. ధాన్యాన్ని హెచ్చుగా తూచి తీసుకోవడం సహించరానిది. పశ్చిమ గోదావరిజిల్లాలో ఏర్పడిన పిదప కూడా కొంతలో కొంత అనుకూలత రైతులకు నష్టదాయకం. ముఖ్యంగా అందరిలో ఈ విధానం ఉన్నట్లు తెలుస్తున్నది. వేర్వేరు విధానాలు ప్రభుత్వం చర్య తీసుకోగలదు. ఈ విషయమై కృష్ణాజిల్లా అడిషనల్ కలెక్టర్ తో మాట్లాడాను.

"కంట్రోల్ రేటుకంటె తక్కువ ధరలకు కొనుకొన్నవారికి తగినజవాబు యివ్వడానికి అధికారులు సిద్ధంగానే ఉన్నారు. ప్రభుత్వం కలుగజేసుకునే స్థితికి, పరిస్థితుల విషమించి నివ్వనక్కరలేని మిల్లర్లకు జామనవి."

"ఏ మిల్లు యజమానిగాని, తగినంత కారణం లేకుండా కంట్రోల్ రేటుకంటె తక్కువధర ఇవ్వదలచిననైతే, వెంటనే రాష్ట్ర, జిల్లా కార్యాలయాలకి ఆ విషయం తెలియజెయ్య గోరుతున్నాను. తక్కువధరలకు, తక్కువ తూకానికి అమ్మరాదు. మిల్లరు సహకరించనిచో ఉత్పత్తి కొనుగోలు సహకార సంఘాలద్వారా వ్యాపారం సాగించేట్లు మనంఆందోళనచెయ్యాలి. ఈనాడు రైతుల, డబ్బుషేర్లరూపంలో నిల్వవున్న కొ సైటీలకు ధాన్యం కొనుగోలు యివ్వకుండా మిల్లర్లకు యిచ్చినందువల్ల కలిగిన ఆ నష్టాలను ప్రభుత్వానికి తెలియజెయ్యాలి. ఈ బాధ్యత మనది. కావ, రైతులు అవసరంగా ఖర్చులకు అమ్మదలచిన ధాన్యాన్ని గ్రామ సంఘాలద్వారా, ఒక జాబితా వ్రాసి, కంట్రోలురేటు యిప్పించవలసిందిగా అధికారులతో పంపండి రైతులు సంపూర్తిని పొందిందుకోవాలి. ప్రభుత్వం బాధ్యత వహించి కంట్రోల్‌రేటు యిప్పించకపోతే కిస్తీలు చెల్లించడం కష్టంగదా! మిల్లర్ల చేత కొనిపించే బాధ్యత కలెక్టరు వహించాలి."

డాక్టర్ గురుమూర్తిగారికి కలకత్తా ఆంధ్ర విద్యార్థుల జోహార్లు

కలకత్తా, డిసెంబర్ 24—

కలకత్తా ఆంధ్ర విద్యార్థి సంఘంవారు 22 వ తేదీ న యొంతం సమావేశమై గాంధీనాటకో నేటి గురుమూర్తిగారి ఆకస్మిక మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానం చేశారు దక్షిణదానికి, ముఖ్యంగా ఆంధ్రావనికి ఆయనలేని లోటు తీరదని తీర్మానంలో చెప్పబడింది. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక అని కోరుతూ, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

మాచర్ల, డిసెంబర్ 24—

పల్నాడుతాలూకా కాంగ్రెస్ యువకులు డిసెంబర్ 18 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పల్నాడుతాలూకా. "పిల్లుట్ల" గ్రామంలో శ్రీ జి. వీరారెడ్డిగారి అనాధ శరణాలయంలో శ్రీ పి. తిమ్మారెడ్డి (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు) గారి అధ్యక్షతను సమావేశమై యువజన కాంగ్రెస్ శాఖలను ఏర్పాటు చెయ్యడానికి శ్రీ ఆంజనేయులు రెడ్డిగారిని కన్వీనర్‌గా, శ్రీ సీతారామరెడ్డిగారిని కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

(?) ప్తను కృష్ణాజిల్లా మహిళామహాసభ గుడివాడ గౌరీశంకరసినిమా హాలులో శ్రీమతి శ్రీ రాజ్యం సిన్హాగారి అధ్యక్షతను ఈనెల 30 వ తేదీని జరుగుతుంది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

సర్వాయపాలెం

ఆదివారం 7 వ చెన్నరాష్ట్ర నూర్‌బాష మహాసభ సంఘాధ్యక్షులు జనాబ్ ఏ. యం. కమార్ సాహెబ్ అధ్యక్షతను గుంటూరుజిల్లా సర్వాయపాలెంలో జరిగింది సభకు అన్నిజిల్లాలనుంచి సుమారు 8 వేల మంది ప్రతినిధులు హాజరైనారు. డాక్టర్ అబ్దుల్‌రజాక్ సభను ప్రారంభిస్తూ నూర్ బాష తెగవారు అనాదినుంచి దూదేకుట అనేచేతి వృత్తిచే జీవిస్తున్నారని, నిర్మాణ కార్యక్రమంలో వారికి ప్రాముఖ్యంగలదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంఘంవారి మొర ఆలించగలదనీ చెప్పారు. అధ్యక్షులు జనాబ్ ఏ. యం. కమార్ సాహెబ్ మాట్లాడుతూ ఈ తెగవారు హిందూసంఘంలో యిమిడిపోయినారని చెప్పారు. నూర్ బాషీయులు పడుతున్న యిక్కట్లనుగురించి జనాబ్ హుస్సేన్, అబ్దుల్‌రజాక్ మీరాసాహెబ్, ఖాసింసాహెబ్ మాట్లాడారు. ధార్‌కమిటీ నివేదికను తీవ్రంగా ఖండిస్తూ, భాషాప్రయుక్త రాష్ట్రాలను వెన్వెంటనే ఏర్పాటు చెయ్యాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. మద్రాసు ప్రభుత్వం "నూర్ బాషీయులను" వెనుకబడిన జాతిగా గుర్తించవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

దొండపాడు

నరసరావుపేట తాలూకా దొండపాడు గ్రామంలో 19 వ తేదీని గాంధీజీ విగ్రహప్రతిష్ఠాపనోత్సవ సందర్భంలో ప్రముఖ రచయిత శ్రీ గోగినేని ఉమామహేశ్వరరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. అధ్యక్షులు మహాత్ముని ఆశయాలను మనం నెరవేర్చాలనీ, గాంధీ జాతీయ స్మారకనిధికి విరివిగా విరాళాలివ్వాలనీ ఉద్బోధించారు. కమ్యూనిస్టులు, సోషలిస్టుల మోసపు మాటలకు ముగ్ధులుకావలదని హెచ్చరించారు శ్రీ ఆరె కృష్ణయ్యగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

నూజువీడు

మద్రాసు ప్రభుత్వ హరిజనోద్ధరణ శాఖామంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు జయపూర్ కాంగ్రెస్ మహాసభనుంచి తిరిగివస్తూ నిన్న యిక్కడ రహదారి బంగళాలో జరిగిన కాంగ్రెస్ వర్కర్ల సభకు హాజరైనారు. డిప్యూటీ కలెక్టర్, పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మున్నగు స్థానికోద్యోగులు కూడా మంత్రి దర్శనార్థం సభకు వచ్చారు. శ్రీ కూర్మయ్యగారు ప్రసంగిస్తూ, ప్రతికాంగ్రెస్ సేవకుడు దౌర్జన్యపద్ధతులతో కుట్రలు సాగించే దేశద్రోహులనుపట్టి ప్రభుత్వానికి అప్పగించవలసిందని ఉద్బోధించారు. రాజకీయబాధితుల ప్రసక్తి తెచ్చిన శ్రీ మేకలరాములు (జిల్లాకాంగ్రెస్ సంఘ సభ్యులు)గారికి సమాధానమిస్తూ జమీందారీలు రద్దుఅయినవిగాని ప్రభుత్వస్వాధీనం కాలేదనీ, ఈ లోపుగా ఎప్పటికైనా బంజర్లను చూచుకొని ప్రభుత్వానికి తెలియజేస్తేవాటిని రాజకీయ బాధితులకు ప్రభుత్వం యివ్వగలదనీ, తెలియజేశారు. మంత్రి యిక్కడనుంచి కారులో విజయవాడకు వెళ్ళారు.

ఆకివీడు

పశ్చిమ గోదావరిజిల్లా శిల్ప పారిశ్రామిక సంఘ సమావేశం 23 వ తేదీని ఆకివీడు లోకల్ ఫండ్ సత్రంలో శ్రీ పాపోలు వెంకట్రాజుగారి అధ్యక్షతను జరిగింది శ్రీ పెదపూడి నరసయ్యగారు అధ్యక్షులుగా, శ్రీ పొన్నాడ సత్యనారాయణ శాస్త్రిగారు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. ధార్ కమిటీ నివేదికను నిరసిస్తూ. సత్వరం ఆంధ్రరాష్ట్రాన్ని విడదీయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. కార్యవర్గం సభ్యులను తాలూకాలవారీ ఎన్నుకోడానికి అధ్యక్ష, కార్యదర్శులకు అధికార మివ్వబడింది.

కోవెలకుంట్ల తాలూకాలో క్షామ సూచనలు

రైతుల దీనస్థితినిగురించి శ్రీ యేరాశి నారాయణరెడ్డిగారి వివరణ

కోవెలకుంట్ల, డిసెంబర్ 24—

కోవెలకుంట్లతాలూకా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ యేరాశి నారాయణరెడ్డిగారు కరువు ప్రాంతాలైన కోవెలకుంట్ల తాలూకాలోని లింగందిన్నె ఫిర్కా, బొను సర్ తాలూకాలోని బొను ఫిర్కా, బనగానపల్లె సర్ తాలూకాలోని సంజాముల ఫిర్కా మున్నగు ప్రాంతాలలో వారం రోజులు పర్యటనచేశారు ఆయనను కోవెలకుంట్ల తాలూకా "ఆంధ్రప్రభ" విలేఖరి కలుసుకోగా క్రింది విధంగా తెలియజేశారు :

"కోవెలకుంట్లతాలూకాలో సకాలంలో కురిసిన వర్షం చాలా. తక్కువ, పైర్లు అధ్వాన్నంగా వున్నవి. వేసు నౌసము, మాయలూరు, అల్లూరు, రూపనగుడి, లింగందిన్నె, తురుమలదిన్నె. మద్దమల్ల, అల్వకొండ, ముక్కమల్ల, ఆకుమల్ల, పేరుసోముల, పెద్దవెంతుర్ల, హమసంతగుండము, యర్రగుడి, సనుగొండ్ల, కానిపురము, కోటపాడు నంజామల, గిద్దలూరు, కానాల, ముచ్చలపూరు, యగ్గోని, మిక్కినేనిపల్లె, సుంకేసుల గ్రామాలలో తిరిగి పైర్లను చూచాను. ఈ గ్రామాలలోని ముంగారి పైర్లు వేరుశెనగ కొర్ర అదునులో విత్తవం పడలేదు. తరువాత కురిసిన కొద్దిపాటి వర్షానికి అక్కడక్కడ మొలచినవి, వర్షాభావం వల్ల పైర్లు ఎండిపోయినవి కొన్ని ప్రాంతాలలో బొత్తిగా మొలవనేలేదు. పశువుల గ్రాసంకూడా కాలేదు రైతులు చాలా దీనా వస్థలో వున్నారు.

"ఇక్కడి రైతులు ఈ సంవత్సరం నూటికి 70 యకరాలు జొన్న వేశారు. అదే యిక్కడి ప్రధానమైనపంట.

'రైతులు పంటలుపండే ఆశ వదలుకుని ప్రభుత్వ సహాయంకోసంఎదురుచూస్తున్నారు ఈ ప్రాంతాలలో రెవిన్యూ వసూలు చెయ్యడం విలుపు దలచేసి, కరువు పనులు ప్రారంభించడం అవసరం. బొనువద్ద పాలేరునదికి వంతెన కట్టడం, మదిగేము, అల్లూరు గ్రామాదులలో రోడ్లు వెయ్యడం, పాతకుంటలు మరమత్తు చేయించడం మున్నగు పనులు వెంటనే ప్రారంభిస్తే, బీద రైతు కూలీల కష్టం కొంతవరకు తీరగలదు

"ఈ ఫిర్కాలలో ఆహార ధాన్యసేకరణను విజుపుల చెయ్యడమేగాక ఆ ప్రాంతాలకు ఆహార పదార్థాలను వేరుకు సరఫరాచెయ్యడం అవసరం ఆహార పదార్థాలను బీదప్రజానీకానికి చౌకడిపోల ద్వారా సప్లయిచెయ్యాలి."

మంత్రి గోపాలరెడ్డిగారు

మద్రాసు, డిసెంబర్ 28—

మద్రాసు ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేటి ఉదయం ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు

(మన విలేఖరి)

ఛత్రపురం, డిసెంబర్ 24—

గంజాంజిల్లాలో కోతులను నిర్మూలించడానికి ఒరిస్సా ప్రభుత్వం 1948-49 సంవత్సరానికి 11 వేలరూపాయలు మంజూరు చేసింది. ఈ సొమ్ము గంజాంజిల్లా అదనపు ఉత్పత్తి శాఖకు యివ్వబడుతుంది కోతి ఒకటికి మూడురూపాయల చొప్పున యివ్వడానికి అధికారులు నిర్ణయించారు.

సభలు : సమావేశాలు

నెల్లూరుజిల్లా ముస్లిం మహాసభ ఈనెల 31 వ తేదీ సాయంత్రం 4 గంటలకు నెల్లూరు కాంగ్రెస్ వీధి కాంగ్రెస్‌వర్కర్ల కార్యాలయంలో శ్రీ బత్తిన సాయికృష్ణారెడ్డి (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు)గారి అధ్యక్షతను జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు శ్రీ కోవా బత్తిన చిన్నయ్యగారు సభను ప్రారంభిస్తారు

* * *

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం విజయవాడలో ఆంధ్రరత్నభవనంలో జనవరి 2 వ తేదీన జరుగుతుంది.

'రసీదులు తీసుకోకుండా శిస్తులు చెల్లించవద్దు'

జమీన్, ఈనాందారీ రైతులకు ఆంధ్ర రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని హెచ్చరిక

విజయవాడ, డిసెంబర్ 25—

ఆంధ్రరాష్ట్ర కిసాన్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:

"జమీందారు భూములు అమ్ముతున్నారు వాటిని కొనవచ్చునా?" అని కొందరు మమ్ము అడుగుతున్నారు. కొందరు రసీదుపుచ్చుకోకుండా శిస్తు యిస్తున్నట్లుకూడా తెలుస్తున్నది.

"వచ్చినంతవరకు డబ్బు తీసుకొని రైతులకు భూములిస్తాననడం జమీందారులకు పరిపాటి అయింది. జమీ రద్దుబిల్లు శాసనమైనది. ఎట్టి భూములు జమీందారులకు సంక్రమించగలవో రికార్డు సాక్ష్యాన్ని ఆధారం చేసుకొని, ట్రిబ్యునల్స్ ద్వారా నిర్ణయించబడుతుంది. ప్రస్తుతం వున్న చట్టం ప్రకారం జమీందారుకు భూములను అమ్ముకునేహక్కులేదు. వారు భూములను కౌలుకు మాత్రమే యివ్వుకోవచ్చు. భూమిని సాగుచేస్తున్న రైతును తొలగించడానికి వీలులేదు.

"మాకు చేరిన వార్తలనుబట్టి చట్టం ప్రకారం రైతులకు హక్కుగల భూములనుకూడా ఖరీదులు తీసుకొంటున్నట్లు, నేరాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

"జమీందార్లమాటలు విని రైతులు తమ ఆధీనంలోవున్న భూములను వదలరాదని, ఖరీదులు చెల్లించవలదని విజ్ఞప్తి చేస్తున్నాము. జమీందార్లకు హక్కు స్థిరపడని ఈ సమయంలో ముందుగా డబ్బుచెల్లించి నష్టపడవద్దని రైతాంగాన్ని హెచ్చరిస్తున్నాను.

"కౌలుకు చేస్తున్న భూములకు రసీదులు యివ్వనిదే ఎవ్వరు కౌలు చెల్లించరాదు. తాము చేస్తున్న భూములకు రసీదులు మినహా మరొక ఆధారంలేదు కాన, ఎట్టి పరిస్థితులలోను జమీందారీ ఈనాం భూములలో రసీదులు పుచ్చుకోకుండా ఎవ్వరు శిస్తులు చెల్లించరాదు భూములనుంచి కదలరాదు

"జమీందారు ఈనాందార్లు రౌడీలను వినియోగిస్తే కిసాన్ కాంగ్రెస్ రైతులకు తగిన రక్షణ యివ్వగలదు"

గాంధీ జాతీయ స్మారకనిధి

ప్రజలకు, కాంగ్రెస్ సేవకులకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబర్ 25—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు దిగువ ప్రకటన చేస్తున్నారు :

"గాంధీ జాతీయ స్మారక నిధికి విరాళాలు వసూలు చెయ్యడంలో కాంగ్రెస్‌వారికి తోడ్పడడానికై రాష్ట్రాలలో స్మారకనిధి కమిటీలు ఏర్పాటు చెయ్యబడినవి. విరాళాల సేకరణ జనవరి మాసాంతంతో నిలిపివెయ్యబడుతుంది. కాని, యింతవరకు పహార్న పని చాలా మందకొడిగా సాగుతున్నది ముఖ్యంగా ఆంధ్ర దేశంలో బహు స్వల్ప మొత్తం వసూలు చెయ్యబడింది గాంధీజీకి అత్యంత ప్రియమైన నిర్మాణ కార్యక్రమాన్ని దేశంలో వ్యాపింప చెయ్యడానికే నిధి వినియోగించబడుతుంది. గాంధీ జాతీయ స్మారక నిధికి విరాళాలను వసూలు చెయ్యడంలో అశ్రద్ధ వహించడం కేవలం స్వధర్మ విఘాతమే కాగలదు.

"గడువులోపుగా నిధికి విరాళాలు గొప్పమైనంత అధికంగా వసూలు చెయ్యడానికి కాంగ్రెస్ సంస్థలు, సోదర సంస్థలు, జిల్లా స్మారకనిధి కమిటీలకు విజ్ఞప్తిచేస్తున్నాను. జిల్లా స్మారకనిధి కమిటీలవద్ద వున్న రసీదు పుస్తకాలను సోదర సంస్థలవారు, కాంగ్రెస్ సేవకులు వినియోగించవచ్చును ప్రజలు యథా శక్తి సంచయనచేయుచు విరాళమివ్వవలసిందిగా కోరుతున్నాను."

మార్కెట్ స్థితి

నవరసు రేటు

మద్రాసు, డిసెంబర్ 28—

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరం చిల్లరధర	73. 10.0
పాల్లా బంగారం	118 0.1
మూసా బంగారం	110 8.0
వెండి వందతులాలు	177. 8.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(681 పౌనులు) మెసిన్ వరకు కొత్తది బజారు ధర		147. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	322. 8.0	328. 0.0

కొబ్బరినూనె

(88 పౌన్లు) గం తప్పి 1 శ	34.12.0

పంచదార

(2 అందరు)" కాన్‌పూర్"	95.0.0	97. 0.0
పంచదార వీశె		1. 6.0

ఆముదం

(500 పౌన్లు) బాటవ	860. 0.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, డిసెంబర్ 27—

నేటి ఓపెనింగు	32.23
నేటి క్లోజింగు	32.44

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ చతుర్దశి బుధవారం డిశెంబర్ 29-వ తేదీ

చతుర్దశి పగలు 2.57 గంటలవరకు

జ్యేష్ఠ నక్షత్రం పగలు 10.29 గంటలవరకు

వర్జ్యం: సా॥ 6.41 మొదలు 8.19 గంటలవరకు.

రేడియో ప్రోగ్రాములు

[గురువారం, డిశెంబర్ 30]

విజయవాడ

357 1 మీటర్లలో: ఉదయం 7.0 గంటలకు సుప్రభాతం (రికార్డులు): 7.10 తెలుగులో వార్తలు. 7.20 గీతావళి, 7.30 వీణ: ఇ. ఎస్ చంద్రశేఖరన్, 8.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8.15 వీణ: ఇ. ఎస్. చంద్రశేఖరన్, 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే, 6.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6.10 స్థానిక వార్తలు. 6.20 గీతావళి, 6.30 గ్రామస్థుల కార్యక్రమం. (మద్రాస్‌నుంచి రిలే): 7.15 తెలుగులో వార్తలు; 7.30 గీతాలహరి (గ్రామఫోన్ రికార్డులు): 7.45 భారతీయ స్వాతంత్ర్య స్వరూపము "ప్రజాస్వామికపు బాగోగులు": తెలుగులో ప్రసంగం: డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య. (మద్రాస్‌నుంచి రిలే): 8.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు 8.15 కవి. కావ్యము; 8.30 గీతాలహరి. 8.40 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే; 10.0 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం, 7.10 గ్రామఫోన్ రికార్డులు, 7.30 గాత్రపాట: టి. ఎన్. కృష్ణమూర్తి భాగవతార్, 8.15 సినిమా రికార్డులు. 8.30 వీణ: టి. వి. వీరరాఘవదాసు, మధ్యాహ్నం 12.30 గాత్రపాట. టి. త్రిపురసుందరి. 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 1.40 సినిమా రికార్డులు, 2.5 దిల్‌రూబా : (నిలయ విద్వాంసులు): 2.15 వీణ, గాత్రపాట: ఆర్. పద్మ. 2.45 గ్రామఫోన్ రికార్డులు. సాయంత్రం 4 గంటలకు గాత్రపాట: వి. దక్షిణామూర్తి. 5.30 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే, 6.20 గాత్రపాట . జి సుబ్బులక్ష్మి. 7 గంటలకు జంత్ర సమ్మేళనం, 7.15 గాత్రపాట ఉస్తాద్ ఫైయజ్ ఖాన్, 7.45 భారతీయ స్వాతంత్ర్య స్వరూపము : ప్రజాస్వామికపు బాగోగులు. తెలుగులో ప్రసంగం: డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య. 8 గంటలకు చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే. 9.15 గోటు వాద్యం, వీణ (నిలయ విద్వాంసులు). 9.40 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే

41 32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు. 7.20 తిరుపయ్యూర్ రాజగోపాలశర్మ (రికార్డులు).

31 28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60 98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.15 తెలుగులో వార్తలు. 7.30 సినిమా రికార్డులు, 9.30 గ్రామఫోన్ రికార్డులు.

ఇండియా రాయబారవర్గం రంగూన్ ప్రయాణం వాయిదా


మద్రాసు, డిశెంబర్ 27—

బర్మాప్రభుత్వంతో సంప్రతింపులు జరిపే నిమిత్తం రంగూన్ వెళ్ళదలచిన ఇండియా రాయబారవర్గ సభ్యులలో ఒకరు అస్వస్థతగావున్న కారణంచేత వారంరోజులకు వారి ప్రయాణం వాయిదా వేయబడినట్లు తెలుస్తున్నది. లోగడ నిర్ణయించుకొన్న ప్రకారం జనవరి 8 వ తేదీని వారు రంగూన్ బయలుదేరవలసివున్నది

విజయనగరం, డిశెంబర్ 24—

శ్రీ వసుపర్తి వీరభద్రస్వామి (ఎం. ఎల్. సి) గారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"సర్వసిద్ధి, నర్సీపట్నం తాలూకాల రాజకీయ బాధితుల భూముల సలహాసంఘ సభ్యులు జనవరి 3 వ తేదీని యలమంచిలిలో సమావేశమవుతారు. కాన, నాటికి ఆ తాలూకాల రాజకీయ బాధితులు తప్పక హాజరు కావలసిందిగా కోరుతున్నాను."





రైల్వే కార్మికులు

సమ్మెకు దిగరని శ్రీ అయ్యంగార్ ఆశాభావం

ప్రభుత్వం చేయగలిగిన సహాయం చేసిందని వివరణ

మద్రాస్, డిసెంబర్ 27—

"రైల్వేవరివారు సమంజసమైన వైఖరిని అవలంబించి సమ్మె చేయకూడదనే నిర్ణయించుకోగలరని నేను విశ్వసిస్తున్నాను: కాని, వారు తమ కట్టుకు విశదవివక్షంలో ప్రభుత్వంకూడా దృఢవైఖరిని అవలంబించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా వుండేటట్లు తగు చర్యలు తీసుకుంటుంది" అని ఇండియా ప్రభుత్వం రైల్వే శాఖామంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ "ఆంధ్రప్రభ" విలేఖరికి తెలియజేశారు. ఈ వార్తను "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

"ఆహారపదార్థాల-తదితర నిత్యజీవితావసర వస్తువుల రవాణాకు కావలసిన ఏర్పాట్లు అన్ని జరుగుతవి. వ్యవహారాలన్నీ సాఫీగా జరగగలవని ఆశిస్తున్నాను" అనికూడా శ్రీ అయ్యంగార్ ఈ సందర్భంలో చెప్పారు: ప్రస్తుతం ఆహారపరిస్థితి క్లిష్టంగా వున్నది గనుక రైల్వేకార్మికులు సమ్మె చేయతలవని వరిస్థితులలో ప్రజలకు కావలసిన ఆహారపదార్థాల సప్లయికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసున్నదా? అన్న ప్రశ్నకు సమాధానంగా శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ పై సమాధానం చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:-

"రైల్వే వవివాంల కోర్కెలను తీర్చడానికి మాశక్తికొలది ప్రయత్నించాము. ఈ విషయాన్ని అనేకమంది రైల్వేకార్మికులు గుర్తించారు కూడా. కాని కొంతమంది మరొక విధంగా ఆలోచిస్తున్నప్పుడు మేము చేయగలిగింది ఏమీలేదు. ప్రజలు వారి విషయంలో సానుభూతి చూపించవలసిన అవసరంలేదు. అయితే, వారివిషయంలో మాకు శ్రద్ధలేదని అర్థంచేసుకోవద్దు. వేతన నిర్ణాయక సంఘం సూచనలకంటె అదనంగా కొన్ని విషయాలలో మేము చేసిన ఏర్పాట్లను ఐట్టిమాస్తే వారి న్యాయమైన కోర్కెలను తీర్చడానికి ప్రభుత్వం ఎంతవరకు ప్రయత్నించిందీ అర్థంకాగలదు"

"ప్రభుత్వ సుహృద్భావాన్ని శ్రీ జయప్రకాశ్ గుర్తించి రైల్వేకార్మికులు తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని సలహా ఇస్తాడని మీరు ఆశిస్తున్నారా?" అని ఆంధ్రప్రభ విలేఖరి ప్రశ్నించగా "అలాగే అనుకుంటున్నాను" అని శ్రీ అయ్యంగార్ అన్నారు.

రైల్వే కార్మికుల ధాన్యపు డిపోల ప్రణాళికలో మార్పువలన కార్మికులలో ప్రబలిన అసంతృప్తిని గురించి ప్రశ్నించగా, కార్మికులలో అనేకమంది నగదురూపంలో అలవెన్సులు కావాలని కోరిన దృష్టికి అధికసంఖ్యాకులు నూతన ఏర్పాట్లతో తాము డిపోలు వుండాలని కోరారని ఆయన చెప్పారు.

విదేశ ప్రభుత్వం ఏమిచేసినప్పటికి రైల్వే కార్మికులకు, అంటే దేశంలోని ఒక వర్గంవారికి ప్రత్యేకంగా చౌకధరలకు ఆహారపదార్థాలు సరఫరా చేయడం, మిగతావర్గాలు అత్యధిక ధరలు చెల్లించవలసిరావడం అన్యాయమని ప్రజలు భావిస్తున్నారని "ఆంధ్రప్రభ" విలేఖరి తెల్పియజేయగా శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ చిరునవ్వు నవ్వుతూ "ఇన్ని ప్రత్యేక సౌకర్యాలున్నా ఇంకా సమ్మె సమ్మె. అనేవారిపట్ల ప్రజలకు సానుభూతివుండదనే నేను చెబుతున్నాను. ఇలాంటి విభిన్నాభిప్రాయాలు కలిగివున్నవారి నందరికి సమాధానంగా ప్రస్తుతం అనేక మార్పులను త్వరపడి చేయకుండా నూతన రూపంలో కొన్ని ప్రణాళికలను అములుపరచి ఆర్థిక కష్టం లేకుండా వుండేటు చేస్తున్నాం" అని అన్నారు.

ఇన్‌ఫ్లేషన్ నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు, వీటి ఫలితాలను గురించి కూడా శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ "ఆంధ్రప్రభ" విలేఖరికి తెలియజేశారు.

"ఇండియాలోని రైల్వే వర్క్‌షాపులలో నూతన రైల్వే స్లీపర్ల నిర్మాణం చేయడమే గాకుండా విదేశాలనుంచి కూడా కొన్ని స్లీపర్లను దిగుమతిచేయడానికి ఆలోచనలు చేస్తున్నది." అని కూడా అంటూ రైల్వే ఇంజనుల భారాన్ని తగ్గించడానికి తేలికరకం పెట్టెలను ఏర్పాటు చేయడాన్ని గురించి పై సమాచారాన్ని తెలియజేశారు. ఇన్‌ఫ్లేషన్ నివారణ పేరుతో అభివృద్ధి ప్రణాళికలన్నీ వాయిదా వేస్తారని అనుకోగూడదని, క్రమానుగతంగా నేటి అవసరాలను బట్టి ప్రణాళికలను నెమ్మది నెమ్మదిగా అములు జరుపుతారని కూడా ఉద్ఘాటించారు.

ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే

సౌత్ ఇండియన్ రైల్వే, ఎమ్ ఎస్ ఎమ్. రైల్వేలను కలిపివేయడం మానేజిమెంటు కంట్రోలు దృష్ట్యా లాభప్రయాసం కాగలదేమో అని మన విలేఖరి అడగా ఈ విషయాన్నిగురించి వివిధాభిప్రాయాలు వున్నవని, ఆరేసిమైళ్ళకు ఒక యూనిట్ చొప్పున రైల్వేల మానేజిమెంటు చాలా సులభంకాగలదని కొంతమంది అంటున్నారని, మూడు లేక నాలుగువేల మైళ్ళకు మించిన రైల్వే యూనిట్ మానేజిమెంట్ చాలా కష్టమని మరొక వర్గంవారు చెబుతున్నారని అంటూ, ఇండియా అంతటా రైల్వేల మానేజిమెంటు బాధ్యత కేంద్రంమీద వున్నదిగనుక, రైల్వేల నిర్వహణ నిపుణతతోనూ, సామర్థ్యంగానూ జరగడానికి రైల్వేయూనిట్ల గ్రూపులను మార్చడం అవసరమే నని అన్నారు.

నేటి మధ్యాహ్నం శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఎమ్. ఎస్. అండ్ ఎమ్. రైల్వే జనరల్ మానేజరు ఆఫీసుకువెళ్లి అక్కడి అధికారులతో సంభాషణలు జరిపారు. నేటిఉదయం శ్రీ కామరాజ నాదార్, శ్రీ టి ఎ వర్గీస్ (ఐ సి ఎస్) (వబ్లిక్ వర్క్స్‌శాఖ కార్యదర్శి), ఎలక్షన్ కమీషనర్ శ్రీ ఎస్. వెంకటేశ్వరన్, పారిశ్రామికశాఖ డైరెక్టర్ శ్రీ టి. ఎమ్ ఎస్. మణి. శ్రీ గోపాలస్వామి అయ్యంగార్‌ను కలుసుకున్నారు.

ఎమ్. ఎస్. ఎమ్. రైల్వేవారు జనవరి ఏడవ

తొలి నౌకాయాన సంస్థ

ఇండియా ప్రభుత్వానికి కూడా భాగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27—

త్వరలో ఇండియాలో స్థాపించబడనున్న తొలి నౌకా వ్యాపార సంస్థలో ఇండియా ప్రభుత్వం కొంతభాగం తీసుకోడానికి ప్రభుత్వోపసంఘం (అభివృద్ధి ప్రణాళికలలో దేనిని ముందు, దేనిని తరువాత అములు జరపవలెనో నిర్ణయించే ఉపసంఘం) ఆమోదించింది.

ఇండియానుంచి ఆస్ట్రేలియాకు, దూరప్రాచ్యదేశాలకు నౌకాయానం ప్రారంభించేందుకుగాను ఈ సంస్థ తరఫున కొన్ని నౌకలను ఖరీదు చేయడానికై జరుగుతున్న రాయబారాలు త్వరలోనే పూర్తి కానున్నవని కూడా తెలుస్తున్నది.

భారతదేశ నాయకుల మధ్యవర్తిత్వానికి నిజాం స్టేట్ కాంగ్రెస్ వర్గాలవారి సమ్మతి

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికందరాబాద్, డిసెంబర్ 27—

స్వామి రామానందతీర్థ నాయకత్వంక్రింద వున్న హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌వారు, శ్రీ జనార్దనరావు దేశాయ్ అధ్యక్షతను ఇటీవల నెలకొన్న పోటీ కాంగ్రెస్‌సంస్థకు చెందినవారు—ఈ ఉభయవర్గాలవారు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అగ్రనాయకుల నిర్ణయానికి—అవి ఎలాటివైనప్పటికీ—బద్ధులు కావడానికి వేర్వేరుగా అంగీకరించారు.

పోటీ సంస్థను వెంటనే రద్దు చేయాలని స్వామి రామానందతీర్థ నేడొక ప్రకటన చేస్తూ హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ బహుకాలంనుంచి పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ సలహాను అనుసరిస్తూ వచ్చిందని, ఇకమీదకూడా ఆ విధంగానే నడుచుకొంటుందని స్పష్టపరిచారు.

ఒక ప్రముఖ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు స్వామీజీ ప్రకటనను సమర్థిస్తూ స్టేట్ కాంగ్రెస్ వారంవరకు క్రమశిక్షణల వైఖరులని పండిట్ నెహ్రూవంటి భారత నాయకుని ఆజ్ఞలను పాలించడానికి సిద్ధంగా వున్నారని నాతో అన్నారు. తమ సంస్థను రద్దు చేయవలసిందని నెహ్రూ సలహా ఇచ్చినాకూడా తాము ఒప్పుకోవడానికి సిద్ధంగా వున్నామని అన్నారు.

శ్రీ రామకృష్ణరావు ప్రకటన

పోటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బూర్గుల రామకృష్ణరావు నేటి సాయంకాలం ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, తానూ తన సహచరులు సర్దార్ పటేల్‌వంటి నాయకుని నిర్ణయానికి కట్టుబడుతామని అన్నారు.

శ్రీ రామకృష్ణరావు ప్రసంగిస్తుండగా కొందరు "స్వామి రామానందతీర్థకీ జై" అనే నినాదాలు చేశారు. తనకూ, తనపక్షంవారికి స్వామీజీపట్ల కాని, స్టేట్ కాంగ్రెస్‌పట్లకాని అసంతృప్తిలేదని, "మార్క్సువాదులను" స్టేట్ కాంగ్రెస్‌నుంచి తొలగించి, దానిని పరిశుద్ధం చేయడమే తాము కోరుతున్న సంగతి అని ఆయన అన్నారు.

స్టేట్‌కాంగ్రెస్‌తో సమాధానానికి దాని కార్యవర్గాన్ని పునర్నిర్మించాలని పోటీ సంస్థవారు షరతు పెట్టవచ్చునని అనుకుంటున్నారు.

నెహ్రూ సలహా

స్టేట్‌కాంగ్రెస్ విభేదాలను తొలగించడానికి పండిట్ నెహ్రూ ప్రయత్నం చేసినసందర్భంలో ప్రధాన సంస్థనుంచి వేరైపోవడం "చాలా తొందరపాటు" అని పోటీ సంస్థను హెచ్చరించాడట. సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకోసం ప్రజాసమరం ప్రారంభించడానికి ముందున్నట్టే ఇప్పుడుకూడా వర్తించాలని స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గానికి హెచ్చరించాడని తెలుస్తున్నది. ఈ విధంగా ప్రవర్తిస్తే కొందరు కార్యవర్గసభ్యులపై తీసుకున్న క్రమశిక్షణ చర్యలతో సహా స్టేట్ కాంగ్రెస్ చర్యలన్నీ రద్దయినట్టే.

ఉభయవర్గాలూ తమ సలహాను మన్నించేటట్టయితే స్థానిక కాంగ్రెస్ వారికి ఇండియా కాంగ్రెస్ నాయకులు సలహాయివ్వడానికి ఇష్టపడుతున్నారని కూడా ఒకపక్షంవారు నాతో అన్నారు

శ్రీ కచ్రూ, విూనన్ ప్రణాళికలు

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూతోపాటు ఇక్కడికి వచ్చిన పండిట్ ద్వారకానాథ్ కచ్రూ (అఖిలభారత సంస్థాన ప్రజామండలి మాజీ కార్యదర్శి) ఉభయవర్గాల సమాధానానికి ఒకప్రణాళికను సిద్ధపరచాడని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాకు తెలుస్తున్నది. పోటీ కాంగ్రెస్‌వారు తమ సంస్థను రద్దు చేయాలని, శ్రీ బూర్గుల రామకృష్ణరావు మున్నగువారిపై తీసుకున్న క్రమశిక్షణ చర్యను స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం ఉపసంహరించుకోవాలని శ్రీ కచ్రూ తన ప్రణాళికలో నిర్దేశించాడట. దీనిని స్టేట్ కాంగ్రెస్ అంగీకరించిందని, ఈ సమాధారం ప్రధాని నెహ్రూకు తెలియజేయబడిందని తెలుస్తున్నది.

పోటీ కాంగ్రెస్‌వారు శ్రీ కచ్రూ ప్రణాళికను నిరాకరించారు. ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ సలహావారు శ్రీ వి. పి. మీనన్‌తో తాము సంభాషించి మరొక ప్రణాళికను సిద్ధపరచామని వారంటున్నారు. 18 నెలలక్రితం జరిగిన స్టేట్ కాంగ్రెస్ మహాసభ పరిస్థితిని స్టేట్ కాంగ్రెస్ వారు అంగీకరించడంద్వారా పోటీసంస్థ వారిపై తీసుకున్న చర్యలు రద్దు కావాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఉభయపక్షంవారి వాదాలువిని తీర్పు చెప్పేవరకూ ఉభయవర్గాలవారు ప్రకటనలు చేయడం మానివేయాలని శ్రీ మీనన్ ప్రణాళికలోని ముఖ్యాంశాలు.

ఒకవైపు స్టేట్ కాంగ్రెస్‌వారు కచ్రూ ప్రణాళికకు, మరొకవైపు పోటీసంస్థవారు మీనన్ ప్రణాళికకు ప్రాధాన్యం ఇవ్వడంతో వివాద పరిస్థితిలో కొంచెంకూడా మార్పు కనిపించడంలేదు.

స్వామీజీ అభ్యర్థన

తన నాయకత్వాన్ని, స్టేట్ కాంగ్రెస్‌ను నిరసించి పోటీసంస్థను స్థాపించినవారు, తమ సంస్థను రద్దుచేసి స్టేట్ కాంగ్రెస్ లో మరల చేరాలని, దానినే క్రమశిక్షణగల పటిష్ఠ ప్రజాసంస్థగా చేయాలని కోరుతూ, ఒక ప్రకటన చేశారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇటీవల సంస్థానానికి వచ్చినప్పుడు స్టేట్ కాంగ్రెస్‌వారికి ఇచ్చిన సలహాలను స్నేహదృష్టితో కాక, యువద్వారక హిత దృష్టితో కూడా అనుసరించాలని స్వామీజీ అన్నారు పండిట్ నెహ్రూ ఆగమన ప్రాముఖ్యాన్ని వివరిస్తూ స్వామీజీ యిలా అన్నారు:

"పండిట్ నెహ్రూ ఆగమనం సంస్థాన ప్రజలకు ఎన్నోవిధాల ప్రయోజనం కలిగించింది. ఆయన ఆగమన సంస్థాన భావి నిర్మాణంలో సంస్థానప్రజలకు నూతనదృష్టిని కలిగించింది మనం సంపాదించిన స్వాతంత్ర్యం సంస్థాన ప్రజాసామాన్యానికి అనుభవయోగ్యం కావడానికి సంస్థాన సాంఘికార్థిక విధానంలో పెద్దమార్పులు చేయవలసివున్నది. తరతరాలుగా వున్న జమీందారీ, జాగీర్దారీ విధానాలు తొలగించబడాలి భూమి దున్నేవానిదే కావాలి.

"సాంఘికార్థిక రంగంలో లాగే, విద్యారంగంలోకూడా నెహ్రూ ఆగమనం ఎంతో మార్పును కలిగించింది. జాతీయభాషా ప్రచారం విషయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయమే మన దేశంలో ముందంజవేసింది. అలాటి విశ్వవిద్యాలయం దేవనాగరి, ఉర్దూలిపులలో లభించబడే హిందూస్థానీలో విద్యాబోధ చేయడానికి నిర్ణయించినట్టు ప్రకటించడం నిజానికి మన దేశానికంతా ఆనందదాయకమైన విషయం. హైదరాబాద్ ప్రజలు ఈ విషయంలో ముందంజవేయగలరని ఆశిస్తున్నాను నూతన జీవిత నిర్మాణానికి అనువుగా వారు శాంతి వాతావరణాన్ని, నెలకొల్పి పరస్పర విశ్వాసాన్ని పెంపొందించుకోవాలి ఆర్తుల కందరికీ బ్రతుకుతెరువు చూపించాలి. ఈ విషయంలో అందరూ స్వచ్ఛందంగా తగు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

"హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ చాలాకాలం నుంచి పండిట్ నెహ్రూ సలహాలప్రకారమే నడుస్తున్నది. ఇకమీదకూడా నడవగలదు. ఆయన నిర్దేశించిన కార్యకలాపాలను కొనసాగించడానికే స్టేట్ కాంగ్రెస్ పూనుకుంటుంది. హైదరాబాద్ సమస్య జటిలతను, సంస్థాన ప్రజలు నిర్వహించవలసిన కర్తవ్యాన్ని నేను గ్రహించాను. కాంగ్రెస్ సేవకులందరూ ఐకమత్యంతో పాటుపడవలసిన అవసరంకూడా చాలావుంది. ఈ గురుతర బాధ్యతలను నిర్వర్తించడంకోసం ప్రతివారూ స్టేట్ కాంగ్రెస్‌తో సహకరించాలని కోరుతున్నాను

రసూల్పురా రజాకార్ నాయకుని అరెస్టు

సికందరాబాద్, డిసెంబర్ 27—

రసూల్పురా ప్రముఖ రజాకార్ నాయకుడు నేడు హైదరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. ఇతను పోలీసు చర్యలు ప్రారంభించిన సమయంనుంచి తప్పించుకొని తిరుగుతున్నాడు.

సేదీన సమ్మెకాలాట్ తీసుకోడానికి నిర్ణయించుకొన్నారు.

చెన్నరాష్ట్రంలో కొత్త రైల్వే సౌకర్యాలు

మద్రాసు, డిసెంబరు 27—

చెన్నరాష్ట్రంలో నూతనంగా రైల్వేలైనులు ఏర్పాటుచేయడాన్నిగురించి, ఇదివరలో తీసివేసిన లైనులను తిరిగి నిర్మించడాన్నిగురించి మద్రాసు ప్రభుత్వం వబ్లిక్‌వర్క్స్ శాఖామంత్రి శ్రీ భక్తవత్సలంగారు, కేంద్ర రైల్వే శాఖామంత్రి శ్రీగోపాలస్వామి అయ్యంగార్‌తో సంప్రతింపులు జరుపుతారు. దక్షిణాది రైల్వే ఎమ్ ఎస్ ఎమ్. రైల్వేల మానేజరులుకూడా ఈ సంభాషణలలో పాల్గొంటారు.

నిజాం ఆర్తులకు పునరావాస కల్పన

స్టేట్ కాంగ్రెస్‌చే ప్రత్యేక సంఘ నియామకం

హైదరాబాద్, డిసెంబర్ 27—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం నిన్నటి ఉదయం అత్యవసర సమావేశం జరిపి పండిట్ నెహ్రూ సూచన ప్రకారం "పునరావాస సంఘాన్ని" నెలకొల్పింది. ఈ సంఘ సమావేశకర్త శ్రీ మాడపాటి రామచంద్రరావు. శ్రీ కృష్ణాదారి జోషి, ముల్లా అబ్దుల్‌బసీన్, జనాబ్ వరీద్ మీర్జా సభ్యులు

సంస్థానంలోని ఆర్తులకు, ముఖ్యంగా జిల్లాలనుంచి హైదరాబాద్ నగరానికి వచ్చిన ముస్లిములకు పునరావాసం కల్పించడం ఈ సంఘం చేయవలసినపని. ఈ సంఘసభ్యులు జిల్లాలలో పర్యటన జరిపి పునరావాసకార్యాన్ని నెలలోగా సమాప్తం చేయాలనికూడా కాంగ్రెస్ కార్యవర్గం కోరింది.

పునరావాస కార్యక్రమం ఉత్సాహంగా జరగడంకోసం "ఆర్తరక్షణ సప్తాహాన్ని" జరుపడానికి కూడా కార్యవర్గ నిర్ణయించింది.

స్టేట్ కాంగ్రెస్ సేవాదళ్ ఏర్పాటు చేయడానికి డాక్టర్ మేల్‌కోటే ఒక ఉపసంఘం నెలకొల్పబడింది. డాక్టర్ ఎన్. ఎస్. హార్డికర్ జనవరి 26 వ తేదీన సేవాదళ్‌కు ప్రారంభోత్సవం జరుపుతారు.

జిల్లాలలో స్వామీజీ పర్యటన

హైదరాబాద్, డిసెంబర్ 27—

నిజాం రైతులను కమ్యూనిస్టుల వలుకుబడినుంచి తొలగించడంకోసం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నల్లగొండ, వరంగల్ జిల్లాలలో త్వరలో తీవ్రమైన ఉద్యమం ప్రారంభించనున్నది.

ఈ సందర్భంలో స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామానందతీర్థ జనవరి 1 వ తేదీనుంచి ఏడు రోజులపాటు వరంగల్ జిల్లాలో వర్యటనం చేస్తారు.

వర్ఫ్‌ఖాన్, పైగా సంస్థానాలు, జాగీర్లు, జమీందారీలు, వతన్‌దారీలు పూర్తిగా తొలగించబడగలవని పండిట్ నెహ్రూ ప్రకటించడంతోను, సంస్థాన కాంగ్రెస్ తలపెట్టిన భూమి సంస్కరణల దృష్ట్యాను ఈ రెండు జిల్లాలలోను కమ్యూనిస్టుల వలుకుబడి తగ్గించవచ్చునని కాంగ్రెస్ కార్యకర్తలు విశ్వసిస్తున్నారు.

హైదరాబాదులో అదనపు పన్నులు

ఆర్థికశాఖా సభ్యుని వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 27—

హైదరాబాద్ కొత్తబడ్జెట్టులో కలుగ నున్న లోటును పూర్చడానికి జనన మరణాలపైన్ను, వివాహాలపైన, క్రికెట్ ఆటలు మున్నగు వినోదాలపైన కొత్తపన్నులు విధిస్తామని హైదరాబాద్ మిలిటరీ ప్రభుత్వం ఆర్థిక సభ్యుడు శ్రీ డి. ఆర్. ప్రధాన్ నేడు ఆర్థిక మహాసభ సందర్భంలో ప్రసంగిస్తూ తెలిపాడు.

హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో ఇంకా చేరలేదు, కాబట్టి, సంస్థాన ఆర్థిక విధానాన్ని ఇండియా ఆర్థిక విధానంతో ముడిపెట్టడం ఉచితం కాదని అన్నాడు. ఇండియా నాణేలను సంస్థానంలో ప్రవేశపెట్టడం అదనపు భారం కాగలదని అన్నాడు.

"మూడవ అగ్రరాజ్యం ఇండియా కాదగును"

డాక్టర్ జ్ఞాన్‌చంద్ ఉద్ఘాటన

హైదరాబాద్, డిసెంబర్ 27—

ప్రపంచ రాజకీయాలలో పాల్గొంటున్న హేమాహేమీ రాజ్యాలలో మూడవదిగా కావడానికి నాయకత్వం వహించడానికికూడా భారతదేశానికి తాహత్తు కలదని ఇండియా ప్రధాని కార్యాలయోద్యోగి, ప్రముఖ ఆర్థిక శాస్త్రజ్ఞుడు డాక్టర్ జ్ఞాన్‌చంద్ నేడు "ప్రపంచార్థికరంగంలో భారతదేశ పాత్ర" అనే విషయాన్నిగురించి నిజాం కాలేజీలో ప్రసంగిస్తూ అన్నాడు.

మనదేశ భవిష్యత్తు మంచి చెడ్డలు రెండింటితోనూ మిళితమై వున్నదని, ఫాసిస్టుశక్తులు, అభ్యుదయ నిరోధకశక్తులు మరల తమ తలఎత్తవచ్చునని, ప్రపంచం ప్రస్తుతం ప్రవచనావస్థలో వున్నదని, ఈ పరిస్థితి స్థిరపడడానికి మరికొంత కాలం కావాలని, హైదరాబాదులోకూడా విప్లవం జరిగిందని ఆయన అన్నాడు.

వతే మైదానంలో నెహ్రూ చేసిన ప్రసంగాన్ని హైదరాబాద్ పౌరులు విప్లవోద్దీపిత సముత్సాహంతోను, ఆశలతోను విన్నారని డాక్టర్ జ్ఞాన్‌చంద్ అన్నాడు.

ప్రభుత్వంచే 50 లక్షల మంజూరు

హైదరాబాద్, డిసెంబర్ 27—

గ్రామాలలో వున్న రైతులకు, చిన్న వ్యాపారస్థులకు, హిందూ-ముస్లిం ఆర్తులకు సహాయం చేయడం నిమిత్తం 50 లక్షలు అప్పు ఇచ్చినట్టు మిలిటరీ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఆర్తులకు కంబళ్ళు, గుడ్డలు సరఫరా చేయడంకోసం 1,63,000 రూపాయలు మంజూరు చేయబడింది.

జిల్లాలలో ఆర్తులకు బ్రతుకుతెరువు కల్పించడం నిమిత్తం చిన్నచిన్న వరిశ్రమలను ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఈ పరిశ్రమలు ముఖ్యంగా విధవలకు, అనాథులకు—వారు హిందువులైనాసరే, ముస్లిములైనా సరే—వృత్తి కల్పించడంకోసం ప్రారంభించబడగలవు. దీనికోసం 12 లక్షల రూపాయలు మంజూరు చేయబడ్డవి.

శ్రీ ఎస్. కె. సిన్హా

న్యూఢిల్లీ, డిసెంబర్ 28—

కేంద్రప్రభుత్వం డిప్యూటీ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా, నేటి ఉదయం విమానంనుంచి కలకత్తాకు వచ్చారు.

"శాంతి, సహకారాలతో జీవించండి"

నిజాం ప్రజలకు పండిట్ నెహ్రూ సందేశం

హైదరాబాద్, డిసెంబర్ 27—

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు గవర్నర్ చౌధురీకి పంపినతంతిలో "సంస్థానప్రజలు ఐకమత్య సామరస్యాలతో మెలగగలరని, పరస్పర గౌరవంతో హైదరాబాద్-ఇండియాల అభివృద్ధికోసం పాటుపడగలరని విశ్వాసం ప్రకటించారు.

పండిట్ నెహ్రూ ఆ తంతిలో ఇంకా యిలా అన్నారు:

"నేను హైదరాబాదులోవున్న 48 గంటలలోను పొందిన అనుభవాలు ఆశ్చర్యకరమైనవి. నేను అక్కడ వున్నప్పుడు మీరు చేసిన ఏర్పాట్లకు, అక్కడి క్లిష్టపరిస్థితిలోకూడా మీరు జరుపుతున్న కార్యకలాపాలకు ధన్యవాదాలు. నేను వచ్చిన సందర్భంలో నా కోసం పాటుపడ్డ అధికారులకు అనధికారులకు, సైనికులకు, పోలీసులకు, ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులకు నా ధన్యవాదాలు అందజేయండి ఉస్మానియా విశ్వవిద్యాలయంవంటి ఉత్తమ విద్యాసంస్థను చూచి ఆశ్చర్యపడ్డాను. దాని ఉపాధ్యక్షుని, తక్కిన ఉద్యోగులను అభినందిస్తున్నాను

"అక్కడ జరిగిన బహిరంగసభ నాకు చిరస్మరణీయంగా వుంటుంది అక్కడి ఏర్పాటు అద్భుతమైనవి. నిజాం నవాబుకు నా ధన్యవాదాలు అందజేయండి.

"నాపై ప్రేమవర్షం కురిపించిన హిందూ, ముస్లిం ప్రజానీకానికి చాలా కృతజ్ఞుణ్ణి. దీనిని ఎప్పటికీ నేను మరువను. హైదరాబాద్‌ప్రజలు శాంతి సహకారాలతో మెలగుతూ పరస్పర గౌరవంతో హైదరాబాద్, ఇండియాల అభివృద్ధికి పాటుపడగలరని విశ్వసిస్తున్నాను."

ఉన్నత విద్యాభ్యాసం

ఇండియా ప్రభుత్వం ఇంటర్-యూనివర్సిటీ బోర్డు సలహాలను పొందాలని సూచన

మద్రాసు, డిసెంబర్ 27—

ఇంటర్ యూనివర్సిటీ బోర్డు (విశ్వవిద్యాలయాల ప్రతినిధుల సంఘం) 24 వ వార్షిక సమావేశం నేటి వుదయం సెనెట్ హౌస్‌లో ప్రారంభమైంది. బోర్డు అధ్యక్షుడు) మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు, సర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇండియాలోని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులే కాక రంగూన్, సింహళం విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు హ్టిన్ అంగ్, డాక్టర్ ఏ. డబ్ల్యు మైల్వగనం, ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ తారాచంద్, కాలేజీ విద్యావిధాన సంస్కరణల వరిశీలక సంఘం సభ్యులు నేటి సమావేశానికి హాజరైనారు.

ప్రతినిధులకు స్వాగతం చెప్పిన సందర్భంలో సర్ లక్ష్మణస్వామి మొదలియార్ ప్రసంగిస్తూ ఇండియా, బర్మా, సింహళంలోని విశ్వవిద్యాలయాల ఐక్యంను నెరవేర్చగల కీలని బోర్డు అతి సామర్థ్యంతో కృషిచేయగలదనే ఆశయాన్ని ప్రకటించారు. గడచిన మూడునాలుగు ఏండ్లలో బోర్డు పునర్నిర్మించబడిందని అన్నారు.

ఒక స్థాయిసంఘంకూడా ఏర్పరచబడిందని, అది ఏడాదికి రెండు మూడుపర్యాయాలు సమావేశమై బోర్డు వరిశీలనకు కొన్ని సిఫారసులుకూడా చేసిందని తెలియపరిచారు.

విశ్వవిద్యాలయాలు నిర్వహించవలసిన కార్యక్రమాలు విశేషంగా పెరిగిపోవడంవల్ల చట్టబద్ధమైన సంస్థగా ఈబోర్డు పనిచేయడం అవసరమైనదని, త్వరలో ఇది చట్టబద్ధమైన సంస్థగా రూపొందగలదని ఆశిస్తున్నానని వాక్రుచ్చారు.

ఇంటర్ యూనివర్సిటీ బోర్డు విధుల గురించి ప్రస్తావిస్తూ ఇంగ్లండు, ఆస్ట్రేలియా, కెనడా మున్నగు దేశాలలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సంఘాలు అతి సామర్థ్యంతో పనిచేస్తున్నవని పేర్కొన్నారు. ఇండియాప్రభుత్వం ఉన్నతవిద్యాభ్యాసానికి సంబంధించిన విషయాలలోనేమి, కాలేజీవిద్యకు సంబంధించిన విషయాలలో నేమి ఇంటర్ యూనివర్సిటీ బోర్డుకొ సంప్రతించి తగిన ప్రయోజనం పొందగలదనే ఆశయాన్ని ప్రకటించారు.

బోర్డుకు గ్రాంటులు తగినన్ని లేవని పేర్కొంటూ కేంద్రప్రభుత్వం, తమ గ్రాంటును హెచ్చుచేయాలని మద్రాస్ ప్రభుత్వం ఏటేటా గ్రాంటు కింద కొంత మొత్తం మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు.

ఈ బోర్డువారు సైనిక, నౌకా, వైమానికదళ ప్రతినిధులను, జాతీయ యువజన దళం, ఇండియా ప్రభుత్వ విద్యాశాఖ ప్రతినిధులను, కాలేజీ విద్యా విధాన సంస్కరణల పరిశీలక సంఘం సభ్యులను కలుసుకొని ఉభయులకు సంబంధించిన విషయాలపై చర్చలు జరుపుతారు.

వ్యవసాయ సమస్యలు

ఢిల్లీలో అంతర్జాతీయ కార్మికసంస్థ నిపుణుల సంప్రతింపులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28—

అంతర్జాతీయ కార్మికసమితి నిపుణులు ఢిల్లీ సెక్రటేరియట్‌లో ఇండియా ప్రభుత్వం, ప్రతినిధులు, పారిశ్రామిక వ్యవసాయక ప్రతినిధులను నేడు కలుసుకుంటారు. వ్యవసాయ పరిశ్రమలో వేతనాలకు సంబంధించిన సమస్యలపై ఇక్కడ చర్చలు జరుగుతవి. అంతర్జాతీయ కార్మికసమితి నిపుణులతోపాటు, ఆచార్య రంగా, శ్రీ అల్లూరి శాస్త్రి, దేశంలోని వివిధ కార్మిక సంస్థల ప్రతినిధులు, కేంద్ర వ్యవసాయ ఆహార, ఆర్థిక, కార్మిక, అంతర్జాతీయ శాఖల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Com- pound, "CLUB HOUSE," Mount Road, Madras.

VETAPALEM

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

3

సంపుటి 11 సంచిక 309
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
30-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: న్యార్లవెంకటేశ్వర రావు

'ఇది నేతాజీని అవమానించడం'

అండమాన్స్ పేరుమార్పుపై శరత్‌బోస్ ప్రకటన

లండన్ డిశెంబర్ 29—

"బ్రిటిష్ సామ్రాజ్యవాదుల హయాంలో దేశభక్తులకు బందిఖానాగా ప్రఖ్యాతి పొందిన ఆ రెండు చిన్నదీవులకు నేతాజీ పేరుపెట్టడం, ఆయనను అవమానించడమే కాగలదు." అని నేతాజీ అన్న శ్రీ శరత్‌చంద్రబోస్ అండమాన్, నికోబార్ దీవుల పేరు మార్చడానికి ఇండియా ప్రభుత్వం ప్రయత్నాలను నిశితంగా విమర్శించారు. (యు. పి. ఐ.)

1949 ఫ్రెంచి బడ్జెట్‌కు అప్పర్ ఛేంబర్‌లో ఆమోదం

పారిస్, డిశెంబర్ 28—


ఫ్రెంచి ప్రభుత్వం 1949 బడ్జెట్ నేడు పార్లమెంటు అప్పర్ ఛేంబర్‌లో నిరాకరించబడింది.

బడ్జెట్‌కు అనుకూలంగా 12 మంది, ప్రతికూలంగా 15 మంది వోటువేశారు.

ఈ బడ్జెట్ గత శుక్రవారం నేషనల్ అసెంబ్లీలో ఆమోదించబడ్డది.

వెంటనే ఇండొనేసియా నాయకుల విడుదల'-డచ్‌వారికి భద్రతా సంఘం ఆదేశం

[illegible] గంటలలోగా తెలియపరచవలసిందిగా కూడా హెచ్చరిక



గవర్నర్ జె. యస్. చావ్లతో కరచాలనం చేయుచున్న ఫోటో



[illegible] వెళ్ళిన సందర్భంలో [illegible] రాయల్ వైమానిక దళాధికారులతో [illegible]

ఇండొనేసియా [illegible] విసు తక్షణం [illegible] వును అమలు జరి[illegible] గంటలలోగా నివేది[illegible] గా డచ్ ప్రభుత్వాన్ని ఆజ్ఞాపించాల[illegible] పతినిధి ప్రతిపా[illegible] న్న నేడు సంఘం ఆమోదించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా చైనా, కెనడా, [illegible] సిరియా, [illegible]రెంటీనా, అమెరికా, రష్యా, యూక్రెయిన్‌లు వోటు చేశారు.

తీర్మానానికి వ్యతిరేకంగా ఎవరూ వోటు [illegible] ముగ్గురు సభ్యులు మాత్రం తటస్థంగా వున్నారు.

చైనా ప్రతినిధి డాక్టర్ చెంగ్ టిన్-సియా ప్రతిపాదించిన తీర్మానంలో ఇలా వున్నది:

"డిశెంబర్ 24 వ తేదీన భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానంలోని ఆదేశాన్ని శిరసావహించి నెదర్లెండ్స్ ప్రభుత్వం ఇండొనేసియన్ రిపబ్లికన్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నో, ఇతర [illegible] విర్బంధంనుంచి విముక్తి చేస్తూ భద్రతాసంఘం రిపబ్లికన్ నాయకులను తక్షణం విడుదలచేసే ఈ ఉత్తరువును అమలు జరిపినట్లు ఈ తీర్మానాన్ని ఆమోదించిన 24 గంటలలోగా నివేదించవలసిందిగా నెదర్లెండ్స్ ప్రభుత్వాన్ని ఆజ్ఞాపిస్తున్నది."

సోవియట్ రష్యా తీర్మానంలోని "[illegible] తీర్మానాన్ని ఆమోదించిన" అనే మాటలకు బదులుగా "తీర్మానాన్ని అమలుపరచిన" అనే మాటలు వుండాలని ఒక సవరణను ప్రతిపాదించింది.

ఇండొనేసియా సమస్యపై నేడు భద్రతా సంఘంలో తిరిగి చర్చను ప్రారంభిస్తూ డచ్ ప్రతినిధి వాన్ రోయెన్ ఇలా అన్నాడు:

"ఇండొనేసియన్ అధికారులకు, డచ్ ప్రభుత్వానికి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడవడానికి తగు సౌకర్యాలు ఇంకా పునస్థాపితం కానందున మా ప్రభుత్వం యుద్ధాన్ని విరమించాలని, రిపబ్లికన్ నాయకులను విడుదలచేయాలని కోరుతున్న భద్రతాసంఘ తీర్మానాన్ని అమలుపరచే నిమిత్తం తగు ఉత్తరువులను బటేవియాకు పంపించడానికి సాధ్యపడలేదు.

"ఈ విషయమై రేపు ఒక విస్తృతమైన ప్రకటనను చేయడానికి మా ప్రభుత్వం నాకు అనుమతి నిచ్చింది."

అంతట సిరియా ప్రతినిధి ఫరీస్‌బే నెదర్లెండ్స్ ప్రభుత్వం ఇండొనేసియన్ నాయకులలో ఎవరెవరిని నిర్బంధంలో వుంచింది. వారిలో ఎవరెవరిని దరిమిలా విడుదల చేసింది? అని డచ్ ప్రతినిధిని ప్రశ్నించాడు.

ముష్యూర్ వాన్‌రోయెన్ ఇలా సమాధానమిచ్చాడు:

"నేను విన్నచేసిన ప్రకటనలో విడుదల చేయబడ్డారని చెప్పిన 14 మంది ప్రముఖ ఇండొనేసియన్ నాయకులలోను చాలామంది బటేవియాలోని ఇండొనేసియన్ ప్రతినిధివర్గానికి చెందినవారు.

"నాకు తెలిసినంతవరకు డాక్టర్ సోకర్నో ఆయన సహచర నాయకులు కూడా ఇంకా నిర్బంధంలోనే వున్నారు"

జావానుంచి రిపబ్లికన్ నాయకుల తొలగింపు

ఇండియా ప్రతినిధి శ్రీ బీహారీలాల్ దేశాయ్ డచ్ అధికారులు ఇండొనేసియన్ రిపబ్లికన్ నాయకులలో కొంతమందిని దూరంగావున్న "పర్వత దుర్గాలకు", కొందరిని జావానుంచి ద్వీపాంతర వాసానికి పంపించివేశారని పత్రికలలో వెలువడుతున్న వార్తలు ఎంతవరకు నిజమని డచ్ ప్రతినిధిని ప్రశ్నించాడు.

ఇండొనేసియన్ ప్రతినిధి మిస్టర్ పాలార్ ఇలా అన్నాడు:

"ఆక్రమణ యుద్ధాన్ని ప్రారంభించిన రాజ్యం యుద్ధ విరమణ ఆజ్ఞను చక్కగా పరిశీలించిన పిమ్మటగాని ఆమోదించజాలమని అంటే కొంత అర్థం చేసుకోవచ్చునుగాని, డచ్ వారు ఇప్పటికీ డాక్టర్ సోకర్నోను, ఇతర రిపబ్లికన్ నాయకులను విడుదల చేయక పోవడానికి కారణం దురాగ్రహం.

"దీనినిబట్టి భద్రతాసంఘం కచ్చితంగా ఆదేశించినప్పటికీ, మా ప్రభుత్వ నాయకులను కొంతకాలంపోయేవరకు విడుదల చేసే వుద్దేశం [illegible] నెదర్లెండ్స్ ప్రభుత్వానికి లేనేలేదని స్పష్టమౌతున్నది.

"పైగా ఇప్పుడు డచ్ ప్రభుత్వం చేసిన ప్రకటనలో రిపబ్లిక్ ప్రెసిడెంటును, ఇతర నాయకులను విడుదల చేయవలసిందిగా భద్రతాసంఘం పంపిన ఆదేశాన్ని పరిశీలించకపోవడమే గాక

డచ్ అధికారులు [illegible] జావాను [illegible] పంపించబడి [illegible] తెలుస్తున్నది.

"ఇతర [illegible] డచ్ ప్రభుత్వం భద్రతా సంఘం చేసిన యుద్ధ విరమణ [illegible] రిపబ్లికన్ [illegible] తక్షణం విడుదల చేయాలనే ఉత్తరువును [illegible] పూర్తిగా తిరస్కరిస్తున్నది."

అభిశంసన దొరణి

పిమ్మట డచ్ ప్రతినిధి ఇలా అన్నాడు:

"చైనా తీర్మానం విపరీతంగా వున్నది. దీనిలో డచ్ ప్రభుత్వ ప్రవర్తన విషయమై అభిశంసన తెలియజేస్తున్న ధోరణి స్పష్టంగా గోచరిస్తున్నది.

"నేను 24 గంటలకంటే తక్కువ వ్యవధి [illegible] తీర్మానాన్ని ఆమోదించడానికి [illegible] కాదని నా అభిప్రాయం. పైగా, దీన్ని ఆమోదించడంవల్ల సమాధానమివ్వడానికి మా ప్రభుత్వానికి తగు వ్యవధినీయకుండా దానిపై అభిశంసనం ప్రకటించినట్లే కాగలదు."

డాక్టర్ సియా తన తీర్మానంలో డచ్ ప్రభుత్వంపై ఎట్టి అభిశంసనం ఉద్దేశించబడలేదని వివరించాడు.

సిరియా ప్రతినిధి రిపబ్లికన్ నాయకులను తక్షణం విడుదల చేయించాలని ఉద్ఘాటిస్తూ ఇలా అన్నాడు:

"సైనిక నిర్బంధంలో వుంచడమంటే ఏమిటో నాకు బాగా తెలుసు. సాధారణ సైనికులకు చేసే సదుపాయాలలో సగంపాటి సదుపాయాలైనా సమకూర్చకుండానే నిర్బంధంలో వుంచిన మిలిటరీ అధికారులు బందితులకు విశేష సౌకర్యాలను చేకూరుస్తున్నామని భావిస్తారు. డచ్‌వారు డాక్టర్ సోకర్నోను ఇంక ఒక్క పూటకూడా నిర్బంధంలో వుంచడానికి ఎంతమాత్రం మనం అంగీకరించకూడదు."

అంతట మిస్టర్ పాల్ ఫలా తీర్మానంపై జరిగే వోటింగులో బ్రిటిష్ ప్రతినిధివర్గం పాల్గొనబోదని తెలియజేశాడు.

బ్రిటన్ వైఖరిపై రష్యా విమర్శ

పిమ్మట రష్యన్ ప్రతినిధి మిష్యూర్ జాకొబ్ మాలిక్ ఇలా అన్నాడు:

'నెదర్లెండ్స్ ప్రభుత్వం భద్రతాసంఘాన్ని ఇన్ని విధాలుగా ఎందుకు ధిక్కరిస్తున్నది?

"దీనికి కారణం స్పష్టమే: కొన్ని అగ్ర రాజ్యాలు తనకు తగు సహాయం తప్పక చేయగలవనే ధీమాతోనే డచ్ ప్రభుత్వం ఈ విధంగా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నది. డచ్‌వారికి మద్దతు నిచ్చే అగ్రరాజ్యాలలో బ్రిటన్ ఒకటి.

"బ్రిటన్ ఈ తీర్మానంపై జరిగే వోటింగులో పాల్గొనకుండా వుండడానికి నిశ్చయించుకొనడం భద్రతా సంఘాన్ని విస్మంకోచంగా తృణీకరించడమే కాగలదు.

"పాలస్తీనాలో సైనిక చర్యలను గురించి జరిగే భద్రతా సంఘ చర్చలలో బ్రిటన్ ఘాటైన మాటలతో ఉద్ఘాటిస్తుంది: పాలస్తీనా సమస్యపై బ్రిటిష్ ప్రతినిధి ప్రతిపాదించిన తీర్మానం ముఖ్యోద్దేశం పాలస్తీనాలో యుద్ధవిరమణ జరిగితీరాలని విధిస్తున్నది.

"ఇండొనేసియాలో సైనిక చర్యను వెంటనే స్వస్తి చెప్పబడాలని మనం ప్రతిపాదించినప్పుడు మాత్రం బ్రిటన్ తనకు కానట్టు ఔదాసీన్యం వహిస్తుంది.

బ్రిటన్ పక్షపాత బుద్ధి

"ఇండొనేసియాలో 24 గంటలలోగా యుద్ధాన్ని విరమింపజేయాలని ఇప్పుడు మనం ప్రతిపాదించినప్పుడు బ్రిటిష్ ప్రతినిధివర్గం తనకు చీమకుట్టినట్టయినా కాకుండా వోటింగులో పాల్గొనబోనని ఒక మూలకూర్చోవడం దేనికి? ఇప్పుడు బ్రిటిష్ ప్రతినిధుల ఉద్ఘాటనాశక్తి, వక్తృత్వ ఎటుపోయినవి? ఈ మౌనవ్రతం దేనికి? భద్రతాసంఘ గౌరవ ప్రతిష్ఠలను నాశనంగావించే వుద్దేశంతోనే బ్రిటన్ ఇట్టి పక్షపాత వైఖరినవలంబించినది

[మిగతా 4 వ పేజీలో]

[illegible] ఆగ్నేయదిశలో డచ్‌వారిపై ప్రజా విప్లవం

బటేవియా, డిశెంబర్ 28—

[illegible] ఆగ్నేయదిశలోగల హాయిలోయి సోయెంగీ అనేచోట రిపబ్లికన్ [illegible] మానులు విప్లవం జరిపినట్లు నేటిరాత్రి డచ్ సైనిక కార్యాలయ ప్రకటనలో వివరాలద్వారా స్పష్టంగా తెలియవస్తున్నది.

జావానుంచి విప్లవకారులు రహస్యంగా బోర్నియోలో ప్రవేశించిన ఫలితంగా ఇటీవలి వారాలలో "కల్లోలం" బయలుదేరినదనీ. డిశెంబర్ 21 వ తేదీన డచ్ సైనికులు 35 మంది విప్లవకారులను పట్టుకున్నారనీ, రిపబ్లికన్ యూనిఫారములు ధరించిన సైనికులలో వీరు కొందరనీ ఈ ప్రకటనలో పేర్కొనబడింది

ఇంకా ఈ క్రింది వివరాలు తెల్పబడ్డాయి:

"ఒక పెద్ద విప్లవకారుల దళంతో డచ్‌సైనికులు పోరాటంజరిపారు కొందరు విప్లవకారులు గాయపడడం, మరణించడం జరిగింది. మరికొందరు పలాయనం జరపగా, డచ్ సైనికులు వీరిని తరుముతున్నారు"

డచ్ మంత్రివర్గంవారు ఇంకనూ బటేవియాలోని డచ్ అధికారులనుంచి ఎప్పటికప్పుడు భావికర్తవ్యం గురించి సమాచారాల్ని తెలుసుకొంటూ వున్నారని నేడు హేగ్‌లో ఒక అధికారి అన్నాడు.

మూడు డచ్ విమానాల నష్టం

బటేవియా, డిశెంబర్ 27—

మధ్య జావాలోని మగెలాంగ్‌ను పట్టుకొన్న డచ్ సైనిక దళాలకు స్థానిక చెరసాలలో తుపాకులతో నైతేనేమి, ఖడ్గాలతో నైతేనేమి వధించబడిన 30 మంది ఇండొనేసియన్‌ల శవాలు కనిపించాయని అధికారరీత్యా వెలువడిన ఒక డచ్ సైనిక కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

ఇటీవల మాదివన్ వద్ద రిపబ్లికన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు బయలుదేరతీసిన డాక్టర్ అమీర్ షరీఫుద్దీన్‌ను బలపరచినవారని అనుమానంపై ఈ ఖైదీలు వధించబడివుంటారని తెలుస్తున్నది

వారం రోజులనుంచి రిపబ్లికన్‌లతో జరుపుతున్న యుద్ధంలో డచ్‌వారు మూడు విమానాలను నష్టపోయారని డచ్ సైనిక కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

సుమత్రాలో రిపబ్లికన్ విజయాలు

[illegible], డిశెంబర్ 27—

ఆస్ట్రేలియాలో ఇండొనేసియన్ రిపబ్లిక్‌కు ప్రతినిధిగా వున్న డాక్టర్ అల్. డస్మాన్ సుమత్రాలో

(మిగతా 2 వ పేజీలో)

రాజమండ్రి జైలునుంచి ఎనమండుగురు కమ్యూనిస్టుల పరారీ

మద్రాసు, డిశెంబర్ 29—

[illegible] ఎనమండుగురు కమ్యూనిస్టులు రాజమండ్రి సెంట్రల్ జైలునుంచి [illegible] తెలుస్తున్నది.—శ్రీ యుతులు [illegible]దాస్ (రాజమండ్రి) సి. హెచ్. [illegible] (రాజమండ్రి), సి. హెచ్. [illegible]దాస్ (రామచంద్రపురం), [illegible] (పశ్చిమ గోదావరిజిల్లా), [illegible]శ్వరరావు (పశ్చిమ గోదావరిజిల్లా), [illegible] ప్రసాదరావు (కృష్ణాజిల్లా), [illegible] నాగభూషణం (కృష్ణాజిల్లా), వాసి [illegible]ంకరయ్య (కృష్ణాజిల్లా)గార్లు

[illegible]తీయ పతాక సంరక్షణ

భారతీయుని విధ్యుక్తధర్మమని రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, డిశెంబర్ 28—

కాంగ్రెసు సేవాదళ రజతోత్సవ సందర్భంగా ఇక్కడ జరిగిన సేవాదళ సమావేశంలో [illegible] పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరుపుతూ, ఈ [illegible] చ్ఛాయనే స్వాతంత్ర్య సమరాన్ని నిర్వహించాము, ఇప్పుడు ఆ పతాకచ్ఛాయనే మన [illegible] కంత్ర్యాన్ని మనం రక్షించుకోవాలి ఈ [illegible] పతాకమ రక్షించడం ప్రతి భారతీయుని ధర్మం" అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి ఉద్బోధించాడు.

డచ్ కిరాతకులపై యుద్ధానికి రిపబ్లికన్‌లతో చేరడానికి జోగ్జకర్త సుల్తాన్ నిర్ణయం

న్యూఢిల్లీ, డిశెంబర్ 28—

జోగ్జకార్తా సుల్తాన్, పాకూ ఆలం రాకుమారుడు రిపబ్లికన్‌లతో కలిసి డచ్ వారిపై యుద్ధం సాగిస్తున్నారని ఇక్కడచేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది జోగ్జకార్తా సుల్తాన్ ఇండొనేసియాలో ఏర్పడిన అనేక మంత్రివర్గాలలో మంత్రిగా పనిచేసినవాడు ఈ యిద్దరు రాజవంశీయులు కూడా ఇంకా మధ్య యుగాలనాటి ఫ్యూడల్ సంప్రదాయాలలో మెలగుతున్న ప్రకాసామాన్యంలో మంచి పలుకుబడి గలవారు.

హాటా మంత్రివర్గంలో రిపబ్లికన్ దేశీయశాఖ మంత్రి డాక్టర్ సుకిమన్ కూడా యుద్ధరంగంలో డచ్‌వారికి వ్యతిరేకంగా పోరాడుతున్నాడు. డాక్టర్ సుకిమన్ మస్జుమీ (ముస్లిం)పార్టీకి నాయకుడు కూడా.

డచ్‌వారికి వ్యతిరేకంగా రిపబ్లికన్‌ల ప్రతిఘటన నానాటికీ తీవ్రతరమౌతున్నదని సుమత్రా నుంచి వచ్చినవార్తలు తెలుపుతున్నవి ప్రస్తుతం రిపబ్లికన్ సేనలు ప్రజాసైనిక దళాలతో కలిసి డచ్ వారితో మహోద్ధృతంగా యుద్ధం కొనసాగిస్తున్నవి (యు పి ఐ)

ఇండొనీసియాకు లండన్‌లోని డచ్ రాయబారి ప్రయాణం

ఎందునిమిత్తమో తెలియదు

హేగ్, డిశెంబర్ 28—

లండన్‌లోని డచ్ రాయబారి జాంకీర్ మిచీల్స్ వాన్ వెర్‌డ్యూయిన్ త్వరలో ఇండొనీసియాకు వెళ్ళి కొన్ని వారాలపాటు వుండగలడని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది

అయితే, ఇతడు ఏ కార్యనిర్వహణకై వెళుతున్నాడో, దాని స్వభావం ఏమిటో వివరాలు తెలియరాలేదు

కాని, ఇండొనేసియాలో ఇతడు కొన్నివారాలపాటు వుండగలడని తెలుస్తున్నందున అక్కడి పరిస్థితిని పరిశీలించి డచ్ ప్రభుత్వానికి నివేదిక పంపడంతోపాటు, రిపబ్లికన్ నాయకులతో సంప్రదింపులు జరిపి డచ్‌వారి సమ్మతి[illegible] పూర్వక సంబంధ బాంధవ్యాల పునస్థాపనకు కృషి చెయ్యగలడని భావించబడుతున్నది.

జోగ్జకార్తాలో డచ్ క్రౌర్యం

క్షుద్బాధా పీడితులైన ప్రజల యిక్కట్లు

రాజధాని చుట్టుపట్ల ఇప్పటికీ చాటుమాటున పోరాటం

జోగ్జకార్తా, డిశెంబర్ 28—

డచ్ సైనికులు ఆక్రమించుకున్న పిమ్మట మొదటిసారి పత్రికా విలేఖరులు జోగ్జకార్తాకు నేడు వచ్చినప్పుడు విధ్వంసమైన వీధులలో అన్నార్తులైన అభాగ్య ప్రజల దీనవదనాలు మాత్రం గోచరించాయి

రాజధానీ నగరం పరిసరాలలో రాత్రులందు రిపబ్లికన్ విప్లవకారులు ఇప్పటికీ చురుకుగా కాల్పులు సాగిస్తూనేవున్నారు

గుప్తాయుధాలను డచ్ అధికారులకు అప్పగించవలసిందనీ, వాటిని అప్పగించినవారికి బహుమతులు యివ్వబడగలవనీ డచ్ మోటారులు దూరశ్రవణ యంత్రాలతో చాటుతూ తిరుగుతున్నాయి.

జోగ్జకార్తాలో ఆహారపదార్థాలు లభ్యం కావడంలేదు. డచ్‌వారు వాహనివిడిగా రాజధానికి ఉత్తరాన 70 మైళ్ళలో గల సెమరాంగ్‌నుంచి వాటిని తెస్తున్నారు. కార్మికులకు బియ్యం. జొన్నలు ఒక్కొక్కరికి అరపాను యివ్వడానికి రేషనింగు ఏర్పాటు చేశారు.

డచ్‌వారి ఆక్రమణకు పూర్వమే జోగ్జకార్తా ఆహారసమస్య క్లిష్టరూపందాల్చడం ప్రారంభమైంది నగరం జనాభా 8,00,000 ఇప్పుడు నగానికి తగ్గిపోయింది వీరందరు ఆహారపదార్థాలు విరివిగా లభిస్తున్న గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళిపోయారు

జోగ్జకార్తాలో పీపాలేక [illegible] తెల్లవారే [illegible]

రిపబ్లికన్ [illegible] విలువ విపరీతంగా హెచ్చిపోయింది డచ్ నాణెం గిల్డరుకు 400 [illegible] యిస్తున్నారు (పదిన్నర డచ్ గిల్డర్లు పదమూడున్నర రూపాయలతో సమానం.)

అస్సాం గవర్నర్ అక్బర్ హైదరీ ఆకస్మిక మరణం

(మన విలేఖరి)

గౌహతి, డిశెంబర్ 29—

మణిపూర్ సంస్థాన రాజధాని ఇంఫాల్‌కు 30 మైళ్ళ దూరంలో వేటకు వెళ్ళిన అస్సాం గవర్నర్ సర్ అక్బర్ హైదరీ నిన్న సాయంకాలం 6-30 లకు రక్తపుపోటు మూలంగా మరణించినట్లు తెలుస్తున్నది.

సర్ అక్బర్ హైదరీ మరణించడానికి ముందు ఐదు గంటలసేపు స్పృహతప్పి పడివున్నాడని, వైద్యులు వచ్చేలోపుగనే, విపరీతపు రక్తపుపోటువల్ల మరణించాడు.

గత వారం రోజులుగా సర్ హైదరీ మణిపూర్ సంస్థానంలో పర్యటన జరుపుతున్నాడు.

ఆయన మరణించిన సందర్భంలో ఆయన పతీమణి, కుమారుడు, ఒక కుమార్తె దగ్గర వున్నారు.

సర్ మహమ్మద్ లాటే అక్బర్ హైదరీ కీర్తిశేషుడు నవాబ్ సర్ అక్బర్ హైదరీ కుమారుడు. 1894 అక్టోబర్ 12 వ తేదీన బొంబాయిలో జన్మించాడు. బొంబాయి అక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాలలో విద్యముపూర్తిచేసి 1920లో ఇండియన్ సివిల్ సర్వీస్‌లో చేరి మద్రాసు రాష్ట్రంలో వివిధ శాఖలలో పనిచేశాడు.

1931 లో లండన్‌లో జరిగిన రెండవ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సుకు వెళ్ళిన భారత సంస్థాన ప్రతినిధివర్గాన్ని [illegible] కార్యదర్శిగా పనిచేశాడు. [illegible] వివిధ శాఖలలో కార్యదర్శిగా పనిచేశాడు. [illegible] బ్రిటన్‌కు వెళ్ళిన ఇండియా వర్తక రాయబార వర్గానికి నాయకత్వం వహించాడు. 1947 ఆగష్టు 15 నుండి అస్సాం గవర్నర్‌గా పని చేస్తున్నాడు.

అక్బర్ హైదరీ 1919 లో స్వీడన్ వనితను పెండ్లాడాడు. ఈమె అస్సాం ప్రజాసేవ చేస్తూ వారి మన్ననలను పొందుతున్నది. సర్ హైదరీకి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కలరు. ఆయన వయస్సు 54 సంవత్సరాలు.

ఢిల్లీలో ప్రభుత్వ కార్యాలయాల మూసివేత

న్యూఢిల్లీ, డిశెంబర్ 29—

అస్సాం గవర్నర్ సర్ అక్బర్ హైదరీస్మృతి చిహ్నంగా ఇక్కడి ప్రభుత్వకార్యాలయాలు నేడు మూసివేయబడ్డవి. ప్రభుత్వ భవనాలపై ఎగురుతున్న జాతీయ పతాకాలు సగం దించివేయబడ్డవి.

అస్సాం గవర్నర్ హైదరీ మరణ కారణంగా, గవర్నర్ జనరల్ సి. రాజగోపాలాచారి నేటి సాయంకాలం ప్రభుత్వభవనంలో జరపవలసివున్న విందును రద్దు చేసుకున్నారు.

రాజ్యాంగ పరిషత్తు

జనవరి 8 వ తేదీన ప్రస్తుతం సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, డిశెంబర్ 28—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు ప్రస్తుత సమావేశం జనవరి 8 వ తేదీతో పూర్తికాగలదని తెలుస్తున్నది

ఫిబ్రవరి ఒకటవతేదీన ఇండియా పార్లమెంట్ బడ్జెట్ సమావేశం ప్రారంభమై ఏప్రిల్‌నెల మొదటివారంవరకు జరగగలదని తెలుస్తున్నది.

మేనెల 15 వ తేదీ ప్రాంతంలో నవభారత రాజ్యాంగం ముసాయిదాపై తుదిసారి చర్చకు తిరిగిరాజ్యాంగ పరిషత్తు సమావేశం ప్రారంభం కాగలదు. (యు. పి. ఐ.)

శ్రీ దినకరరావు దేశాయ్

బొంబాయి, డిశెంబర్ 29—

నవంబరు నెలలో వాషింగ్టన్‌లో జరిగిన అంతర్జాతీయ ఆహార వ్యవసాయక సమితి సమావేశంలో పాల్గొన్న ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ దినకరరావు దేశాయ్, (బొంబాయి మంత్రి) ఇతర ప్రతినిధులు నేటిరాత్రి లండన్‌నుంచి విమానంమీద ఇక్కడకు వచ్చారు.

"విదేశాలనుంచి మనకు చౌకగా ఆహారధాన్యాలు, భారీయంత్ర సామానులు దిగుమతి కాగల అవకాశాలు వున్నవి. ఈ విషయంలో మా ప్రతినిధివర్గం జయంపొందింది" అని శ్రీ దేశాయ్ అసోసియేటెడ్ విలేఖరితో చెప్పాడు.

అలహాబాదు డిశెంబర్ 28—

భారత వేదాంతుల సమావేశం జనవరి 9 వ తేదీన అలహాబాదు యూనివర్సిటీ సెనెట్ హాలులో జరుగుతుందని కార్యదర్శి శ్రీ వాసుదేవప్రసాద్ ప్రకటించాడు.

చైనా-బర్మా సరిహద్దులలో బందిపోటు దొంగలు

రంగూన్, డిసెంబరు 28—

రెండు వందలమంది సాయుధులైన చైనీస్ బందిపోట్లు చైనా బర్మా సరిహద్దులోని సిన్‌యాంక్‌వా గ్రామంపై దండెత్తి అక్కడవున్న ప్రభుత్వ డిపోలోని ఆయుధాలను, మందుగుండు, సామగ్రిని దోచుకుపోయారని రంగూన్‌లో పత్రికలు ప్రచురించినవార్తలవల్ల తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఒక బందిపోటు దొంగ మరణించాడని, ఆరేడి మంది పోలీసుల చేజిక్కారని తెలుస్తున్నది.

1వ పేజి తరువాయి

రిపబ్లికన్‌లు ఎదురెరుగకుండా తిరుగు దాడులుజరిపి అంతకుముందు డచ్ వారు ఆక్రమించుకొన్న మూడుస్థానాలను తిరిగి వశపరచుకున్నారని నేటిరాత్రి తెలియజేశారు.

రిపబ్లికన్‌లు సుమత్రా పశ్చిమకోస్తాలో ప్రధానమైన రేవుపట్టణం పడాంగ్‌ను, రిపబ్లికన్ రాజధాని నగరం బూకిట్టింగికి సుమారు ఏబదిమైళ్ళలో వున్న పట్టణంలో, డాసోలను డచ్‌వారిని తరిమి వేసి తిరిగి వశపరచుకొన్నారని అంటు, వివరించారు.

ఆంధ్రపత్రిక

అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1948 డిసెంబర్ 30, గురువారం

రాజకీయ హత్యలు

బర్మాలో అంగ్‌సాన్ ప్రభృతుల హత్య. ఇండియాలో గాంధిమహాత్ముని హత్య. ఈజిప్టులో నొక్రాషీ పాషా హత్య—రెండేళ్ళలో-ఫల్ల ప్రాచ్యఖండంలో ఇన్ని రాజకీయ హత్యలు జరిగినవి.

ఇది ప్రబుద్ధ ప్రాచ్యజాతికి మాయని మచ్చ.

ఏ కారణంపై హత్య జరిగినా, అది నీచమే, అది నింద్యమే. ఇక, రాజకీయ కారణాలపై అది జరగడం మరింత హేయం, మరింత ఘోరం.

పారతంత్ర్యం, బహు దుష్ట రుగ్నత. అది ఎంతటి పటిష్ఠజాతినైనా పీల్చి పిప్పిచేస్తుంది. దాని పిడికిలినుంచి తప్పించుకున్న పిమ్మట కూడా దాని దుష్ట ప్రభావంనుంచి తప్పించుకొనడం కష్టం. తన బారి పడిన వారి శరీరతత్వంలో, మానసిక దృక్పథంలో, నైతిక ప్రవృత్తిలో వారికి తెలియకుండానే కూడా అనేక దుర్లక్షణాలను అది మిగిల్చిపోతుంది.

కొత్తగా స్వాతంత్ర్యప్రాంగణంలో పాదం పెడుతున్న ప్రాచ్యజాతి చరిత్రలో గడిచిన రెండుసంవత్సరాలు హత్యాకలుషితం కావడానికి పారతంత్ర్యం మిగిల్చిపోయే దుర్లక్షణాలే ముఖ్య కారణం.

ఈ కారణం బలీయమైనదే కావచ్చు. కాని, దీనికి లొంగిపోతే, ప్రాచ్యఖండం తాను నూతనంగా పొందుతున్న స్వాతంత్ర్యాన్ని ఎంతో కాలం నిలుపుకోలేదు. ఒకవేళ నిలుపుకున్నా, అది అరణ్యంలో సింహ, శార్దూలాది క్రూరమృగాల మధ్య కానవచ్చే స్వాతంత్ర్యమే కాగలదు గాని, ఆత్మవికాసానికి తోడ్పడగల స్వాతంత్ర్యం కాదు; మానవుడు దైవాంశ సంభూతుడని చాటగలిగే స్వాతంత్ర్యం కాదు.

ఈ సందర్భంలోనే మరొక హెచ్చరికను సయితం చేయక తప్పదు. గాంధీజీవలె నొక్రాషీపాషా కూడా మతావేశపరునిచేత హత్య గావించబడ్డాడు. మతానికి రాజకీయాలతో ప్రసక్తి ఎంత దూష్యమో తెలపడానికి ఇది మరొక తార్కాణం కాదా?

వ్యవసాయకూలీల సమస్యలు

ఢిల్లీలో వివిధ కార్మిక, కర్షక నాయకులతో సంప్రతింపులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28—

వ్యవసాయకూలీల వేతనాలను క్రమబద్ధం చేయడం, రైతుల ఆదాయాన్ని హెచ్చించడం, మొదలగు సమస్యలను గురించి న్యూఢిల్లీలో అంతర్జాతీయ కార్మిక సమితి నిపుణులు, ఇండియాలోని వివిధ కార్మిక, కిసాన్ సంఘాల ప్రతినిధులు సమావేశమై చర్చలు జరిపారు.

మిత్రరాజ్యసమితి చైర్మన్, ఇండియా కార్మిక శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. లాల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించాడు.

ఈ సమావేశంలో జరిగిన చర్చలను ఆధారంగా తీసుకొని, అంతర్జాతీయ కార్మిక సమితి వారు ఒకనివేదికను తయారుచేసి, 1950 లో సమావేశం కానున్న ఆసియా ప్రాంతీయ సమావేశంలో చర్చకు ప్రతిపాదిస్తారు. ఈ సమావేశం గత ఏడాది న్యూఢిల్లీలో జరిగింది. తక్కువ వేతనాలమీద ఆధారపడి జీవించేవారి విషయంలో కొన్ని ఏర్పాట్లు జరగడం అత్యవసరమని ఢిల్లీ సమావేశంలో ఒక తీర్మానంచేయడం జరిగింది.

ఢిల్లీలో నిన్నను జరిగిన సమావేశంలో వ్యవసాయకూలీల వేతనాలు, వ్యవసాయకూలీలను పనులకుపిలవడం, పనులుచేయవలసిన గంటలు, పనిపూర్తికాగానే పంపించివేయడం, వారి వేతనాలను క్రమబద్ధంచేయడం, దీనికితగిన ఏర్పాట్లు, కనీస వేతనాలనిర్ణయం మొదలగు సమస్యలను గురించి చర్చ జరిగింది.

రైతుల ఆదాయాన్ని పెంచడాన్ని గురించి చర్చలు జరిపిన సందర్భంలో ఎకరాకు ఎంత పంట పండుతుంది, ఆదాయం ఎంత వస్తుంది, ఎంతమంది పనిచేయాలి, ఎన్నిరోజులు పని వుంటుంది, వ్యవసాయ విధానం ఎలావుంది, కావలసిన పరికరాలు ఏమిటి? భూస్వామ్య విధానాలు, రైతుల ఋణభారం, ఆర్థికంగా రైతు ఎదుర్కొనవలసిన కష్టనష్టాలు, పంటల మార్కెటింగ్ పంపిణీ, సహకార పద్ధతులు, విద్యాప్రచారం, వ్యవసాయ ఆదాయం తగ్గడానికి కారణాలు మొదలగువానిని గురించి ఆలోచించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన మిస్టర్ లాల్ ఉపన్యసిస్తూ, ఆసియా ప్రత్యేక సమస్యలను గురించి అంతర్జాతీయ కార్మికసమితి ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా [illegible] విషయమని అన్నాడు ఆసియా రాజ్యాలలో [illegible] కార్మికులు అధిక సంఖ్యాకులుగా వున్నారని, ఇండియాలో వ్యవసాయ కూలీలు సూటి 75 వంతులు వ్యవసాయ కూలీలు వున్నారని చెప్పాడు వీరి స్థితిగతులను గురించి సమాచారం చాలా తక్కువగా వున్నదని, వీరి పునరుద్ధరణకు ఇంతవరకూ ఏ ప్రభుత్వం పూనుకోలేదని అన్నాడు.

ఇండియా ప్రభుత్వం ఇదివరలో కనీసవేతనాల చట్టం చేసిందని వ్యవసాయ కార్మికుల సమస్యలను గురించి పరిశీలనలు ప్రారంభించిందని చెప్పాడు. దేశంలోని కొన్ని ప్రాంతాలలో నేటికీ అమలులో వున్న నిర్బంధకూలీ విధానాలను రద్దుచేయడానికి పూనుకోవలసివున్నదని, వీనికి సంబంధించిన ఇతర శాసనాలన్నింటినీ పరిశీలించడానికి ఇండియా ప్రభుత్వం స్పెషల్ ఆఫీసరును నియమించిందని వివరించాడు.

వ్యవసాయకూలీల సమస్యలు భూస్వామ్య పద్ధతులు, వ్యవసాయ భూముల విస్తీర్ణం, బంజరులను సాగుచేయడం, వ్యవసాయ పరుపులధరలు మొదలగువానితో సమిష్టి సంబంధాలను కలిగి వున్నవనికూడా తెలియజేశాడు.

వ్యవసాయ కూలీల వేతనాలను క్రమబద్ధం చేయడం, వ్యవసాయ సరుకుల ధరలనుగురించి ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ కార్మికుల ప్రతినిధులు అనేక అభిప్రాయాలు తెలియజేసినప్పటికీ ఒక్క ముఖ్యవిషయాన్ని గురించి, యంత్రాల సహాయంతో ఇండియా వ్యవసాయ పరిశ్రమను అభివృద్ధి చేయాలని ఏకాభిప్రాయానికి వచ్చారు.

వేతనాల విషయంలో వ్యవసాయకూలీలు, పారిశ్రామిక కార్మికులు అన్నభేదాన్ని తొలగించి ప్రాంతీయ ప్రాతిపదికమీద కనీస వేతనాల నిర్ణయాలు జరగాలని ఆచార్య రంగా (కిసాన్ కాంగ్రెస్) చెప్పారని తెలుస్తున్నది. వంశపారంపర్యపు హక్కు, భూముల పంపిణీ మొదలగు వానిని, భూస్వామ్య విధానాన్ని శాసనకీయ సంస్కరించడానికి వెంటనే పూనుకోవాలని శ్రీ మాణిక్‌గాంధీ, (ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) చెప్పాడట. కనీస వేతనాల నిర్ణయం ఆచరణ సాధ్యంకాదని శ్రీ దినకర్ వాదించాడట. రైతులకు ప్రభుత్వం ద్వారా అప్పు ఇవ్వడానికి సౌకర్యాలు వుండాలని సోషలిస్టు ప్రతినిధి శ్రీ శివస్వామి చెప్పారట.

వేతనాలు చెల్లించడం వస్తురూపంలో జరగాలని ఆచార్యరంగా మొదలగువారు వాదించారని, నగదురూపంలో చెల్లించాలని శ్రీ మాణిక్ గాంధీ వగైరాలు వాదించారని తెలుస్తున్నది.

ప్రధాని పండిట్ నెహ్రూ

ఢిల్లీ ప్రయాణం

మైసూరు, డిసెంబర్ 29—

దక్షిణాదిని అయిదురోజులపాటు పర్యటన చేసిన తరువాత ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేటి ఉదయం ఇక్కడనుంచి ఢిల్లీబయలుదేరి వెళ్ళారు.

ఢిల్లీప్రయాణం కావడానికి ముందు, ఇండియా ఆహారపరిశోధక కేంద్రానికి మైసూరు ప్రభుత్వం విరాళంగా ఇచ్చిన చలువంబ భవనాన్ని పండిట్ నెహ్రూ స్వాధీనం చేసుకున్నారు. శ్రీ ఎస్. ఎస్. భట్నగర్ పండిట్ నెహ్రూకు స్వాగతంచెబుతూ ఆ భవనంలోని వివిధ ప్రాంతాలను పండిట్‌జీకి చూపించారు.

తరువాత భవనాన్ని స్వాధీనం చేసుకోవలసిందని మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డి, పండిట్‌జీని కోరారు. ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ మాట్లాడుతూ మైసూరు ప్రభుత్వాన్ని ప్రశంసించారు, వచ్చే నెలనుంచి ఈ భవనంలో ఆహార పరిశోధక కార్యక్రమం ప్రారంభం అవుతుంది.

ఇక్కడనుంచి మండకళ్లి విమానాశ్రయానికి బయలుదేరి వెళ్ళడానికి ముందు ఇక్కడవున్న టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ను సందర్శించారు. కుటీర పరిశ్రమాభివృద్ధికి అక్కడ జరిగిన ఏర్పాట్లను ప్రస్తుతించారు.

పిమ్మట తన అనుచరులతోకలిసి ఉదయం ఎనిమిదిన్నరగంటలకు ప్రత్యేక విమానంమీద ఢిల్లీ ప్రయాణం అయినారు. మైసూరు మహారాజా, దివాను, మంత్రులు, ఇతర ప్రభుత్వోద్యోగులు, పండిట్‌జీకి వీడ్కోలు ఇవ్వడానికి వచ్చారు. విమానాశ్రయంలో చేరిన వారంతా జయ జయ ధ్వానాలు చేస్తుండగా పండిట్‌జీ చిరునవ్వు నవ్వుతూ కేలుమోడ్చి నమస్కరించి విమానంలో ఎక్కారు.

"మైసూరులో చాలా కులాసాగా కాలం గడిచింది. మరొకదఫా రావాలని బుద్ధి పుడుతున్నది" అని పండిట్ నెహ్రూ విమానం ఎక్కుతూ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో చెప్పారు.

నేపాల్ కాంగ్రెస్ పతాకం

పాట్నా, డిసెంబర్ 28—

నేపాల్ జాతీయ కాంగ్రెస్ పతాకం, ఆకారంలో ఇండియా జాతీయ కాంగ్రెస్ పతాకాన్ని పోలివుంది కాని రంగులలో కొంతభేదంవుంది. నేపాల్ జాతీయకాంగ్రెస్ పతాకం ఎరుపు, తెలుపు ఎరుపు రంగులలో మధ్యను మూడు ఊదారంగు [illegible]

లండన్, డిసెంబర్ 28—

బ్రిటిష్ కార్మికుల స్థితిగతులు, వారికి ప్రభుత్వం చేస్తున్న సౌకర్యాలను వివరంగా గత నాలుగు నెలలనుంచి పరిశీలించి మిస్. రాధాబాయ్ ఇండియాకు బయలుదేరడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

పాలస్తీనా: నెగెవ్ ప్రాంతంలో యుద్ధ విరమణ జరగాలని బ్రిటిష్ ప్రభుత్వం హెచ్చరిక

పారిస్, డిసెంబర్ 29—

దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్ రంగంనుంచి తమ బలాలను ఉపసంహరించి, పునః ప్రారంభించిన పోరాటాన్ని విరమించవలసినదిగా యూదు అరబ్ పక్షాలకు ఉత్తరువు చెయ్యమని బ్రిటన్ నేడు భద్రతా సంఘానికి ఒక ప్రతిపాదన చేసింది.

పాలస్తీనా, ఇండొనీసియాల విషయమై భద్రతా సంఘం అత్యవసర సమావేశం జరుపుతున్న సందర్భంలో శాశ్వత శాంతి స్థాపనకు దారితీయదగు శాంతి ఒడంబడిక తీర్మానాన్ని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ హారోల్డ్ బిలీ నేడు ప్రవేశపెట్టాడు.

పాలస్తీనాలో శాంతిస్థాపన ప్రయత్నాల పరిణామాలను విచారణ సంఘంవారు భద్రతాసంఘం జనవరిలో లేక్‌సక్సెస్‌లో సమావేశమైనపుడు తెలియజేయాలనీ, రాజీ సంఘాన్ని వెంటనే ఏర్పాటుచేసి అక్కడకు పంపాలనీ బ్రిటన్ ప్రతిపాదించిన తీర్మానం తెలుపుతున్నది.

పాలస్తీనాలో బెడిసివున్న పరిస్థితిని మరింత ప్రమాదకరం చెయ్యడానికి తప్ప, ఈ తీర్మానం వల్ల మరేప్రయోజనం కలగబోదని ఇజ్రాయల్ ప్రతినిధి మారిస్ ఫిషర్ విమర్శించాడు.

తాను ఈ సందర్భంలో ఇప్పు డేమీ వ్యాఖ్యానించబోననీ, ఆ తర్వాత తన అభిప్రాయాన్ని తెలియజేసే అధికారాన్ని అట్టే పెట్టుకొంటాననీ ఈజిప్షియన్ ప్రతినిధి మహమ్మద్ ఫౌజీ బే అన్నాడు.

నేటి సమావేశంలో చర్చను ప్రారంభిస్తూ, భద్రతా సంఘం తీర్మానాన్ని యూదీయులు అలక్ష్యం చెయ్యడాన్ని గురించే ఫౌజీ బే విమర్శించాడు.

యూదీయుల రాజీసంభాషణలు కుహక ప్రియాలు మాత్రమే అని అతడు అన్నాడు.

'యూదు సైనికులకు ఆయుధాలు తూర్పు, మధ్య యూరప్‌లనుంచి వచ్చినట్లు నిరూపించే నిదర్శనలు మాకడ అనేకం వున్నవని కూడా అతడు అన్నాడు.

అరబ్‌లకు ఆయుధాలు సప్లయిచెయ్యడంలేదు

అరబ్‌రాజ్యాలకు బ్రిటన్ ఆయుధాలు సప్లయిచేస్తున్నట్లు కొందరు చేస్తున్న ఆరోపణలు అపత్యమని, మే 29, జులై 15 వ తేదీలనాటి భద్రతాసంఘం తీర్మానానికి బ్రిటన్ ఎప్పుడు భిన్నంగా వర్తించలేదనీ బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ హారోల్డ్ బిలీ అన్నాడు.

యూదుల ఆరోపణ

భద్రతాసంఘం ఉత్తరువును అనుసరించి, శాంతి సామరస్యాలతో జీవించాలని తాము ఎంత కుతూహల పడినా ఈజిప్షియనులు దాడిని సాగనివ్వడం లేదని తమ శాంతిప్రియత్వాన్ని, సద్భావాన్ని చూపడానికే సైనికంగా లభించిన అనుకూల పరిస్థితిని త్యాగం చెయ్యడానికి సిద్ధపడ్డామనీ ఇజ్రాయల్ ప్రతినిధి మిస్టర్ ఫిషర్ అన్నాడు.

యూదీయులు మితిలేకుండా ఆయుధాలను గొని వచ్చి, మధ్యప్రాచ్యంలో శాంతికి ముప్పుతెచ్చి పెడుతున్నారని బ్రిటన్ తన ఆయుధ సరఫరాలను నిలిపివేయడంతో అరబ్ రాజ్యాల చేతులు కట్టివేసినట్లయిందనీ, మిస్టర్ ఫౌజీ బే ఆరోపించాడు.

మధ్యాహ్నం చర్చలు తిరిగి ప్రారంభమైనపుడు నెగెవ్ రంగంలో యుద్ధం ప్రారంభించిన బాధ్యత యూదీయులదే అని సిరియన్ ప్రతినిధి ఫారిస్ బే వాదించాడు.

బ్రిటన్ తీర్మానాన్ని తన ప్రభుత్వం పరిశీలించడానికి వీలుగా బ్రిటన్ తీర్మానంపై వోటింగ్‌ను రేపటివరకు వాయిదా వెయ్యవలసిందని కెనడా ప్రతినిధి మిస్టర్ చార్లెస్‌రిచీ కోరాడు.

దీనిని ఫ్రెంచి ప్రతినిధి సమర్థించగా చర్చను రేపటికి వాయిదావేసి, భద్రతా సంఘం ఇండొనీసియాపై చర్చ ప్రారంభించింది.

తప్పు పూర్తిగా ఇజ్రాయల్‌దే

మధ్యవర్తి బంకీ ప్రకటన

పారిస్, డిసెంబర్ 29—

నెగెవ్‌రంగంలో ఫాలుజాదగ్గర చుట్టుముట్టబడిన ఈజిప్షియన్ సైనికుల ఉపసంహరణకు ఇజ్రాయల్ బలాలు నిరాకరించడం మూలంగానే నవంబర్ 16 వ తేదీని భద్రతాసంఘంచేసిన యుద్ధ విరమణ ఉత్తరువును అమలు జరపడానికి వీలులేక పోయిందని పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్‌బంకీ నేడు భద్రతా సంఘానికి తెలియజేశారు.

ఇజ్రాయిల్ భూభాగంమీదుగా పరిశీలకులువెళ్ళడానికి యూదు సైన్యాలు అనుమతించక పోవడం వల్లనే నెగెవ్ రంగంలో యుద్ధవిరమణ పర్యవేక్షణకు అవకాశం లేకపోతున్నదనీకూడా ఆయన భద్రతాసంఘానికి నివేదించాడు.

ఫాలుజా పరిస్థితిపట్ల యూదీయులు అలక్ష్య వైఖరిని వహించడమే, అక్కడ భద్రతా సంఘం వారి తీర్మానాన్ని అమలు జరిపించడం అసాధ్యమౌతున్నదని కూడా ఆయన అన్నాడు.

పాలస్తీనా: నెగెవ్‌రంగంలో మూడు కొత్త ముట్టడులు

మిత్రరాజ్యసమితి పరిశీలకులకు ఈజిప్టు ఫిర్యాదు

గాజాపై ఒత్తిడి హెచ్చించామేగాని, ఇంకను వశపరుచుకొనలేదని ఇజ్రాయల్ ప్రకటన

లండన్, డిసెంబర్ 29—

దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్‌రంగంలో యూదు సైన్యాలు మూడుచోట్ల పెద్దపెట్టున ముట్టడులు ప్రారంభించినవని ఈజిప్టు నిన్నరాత్రి హైఫాలోని మిత్రరాజ్యసమితి యుద్ధవిరమణసంధి పరిశీలకసంఘానికి ఫిర్యాదు చేసింది. తాత్కాలిక అరబ్ ప్రభుత్వకేంద్రమైన గాజాపై ఒత్తిడి హెచ్చించామేగాని, అరబ్ రేడియోలో ప్రకటిస్తున్నట్లు ఇంకా వశపరుచుకోలేదని టెలవీవ్‌నుంచి ఇజ్రాయల్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

గాజానుంచి అరబ్ శరణార్థులు వేలకువేలుగా పారిపోతున్నారని టెలవీవ్ చేరిన వార్తలు తెలుపుతున్నవి.

ఈజిప్షియనులు ఆదేపనిగా చెదరిపోతున్నారనీ, గాజా చుట్టూవున్న కోస్తాప్రాంతంనుంచి, ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో డాన్‌కార్క్‌నుంచి బ్రిటిష్ సేనలవలె ఈజిప్షియన్ సేనలు చెల్లాచెదరై చిక్కులలో పడిపోగలరనీ హేబ్రూ వార్తాపత్రికలు ప్రకటించినవి.

గాజా చుట్టూవున్న కోస్తా ప్రాంతంలో యూదు సేనలు మరి కొంత దూరం పురోగమించినవేగాక, గాజాను ఇంకా స్వాధీనం చేసుకోలేదని ఇజ్రాయల్ ప్రతినిధి అన్నాడు.

తీవ్ర విమాన యుద్ధం

ఇజ్రాయల్, ఈజిప్షియన్ కాల్బల దళాలయుద్ధం ఒక్క గాజారంగానికే పరిమితమయిందిగాని, విమానయుద్ధాలు ఫాలుజావరకు వ్యాపించినవని తెలుస్తున్నది.

ఫాలుజాదగ్గరనే రెండు మాసాలుగా ఈజిప్షియన్ సైనిక దళాలు చుట్టుముట్టబడివున్నవి.

ఈ రంగంలోనే రెండు యూదు విమానాలు ఆరు ఈజిప్షియన్ విమానాలను ముట్టడించినవనీ, ఒక ఈజిప్షియన్ విమానం కూలిపోయిందనీ, మూడు దెబ్బ తినగా, రెండు పరుగుతీసినవనీ ఇజ్రాయల్ ప్రతినిధి అన్నాడు.

జెరూసలెంలోకూడా తిరిగి యుద్ధం

నాలుగువారాలుగా జెరూసలెంలో పాటించబడుతూవచ్చిన యుద్ధవిరమణ సంధి నిన్న ఉల్లంఘించబడిందనీ, ఏడుగురు యూదు సైనికులు తమ భూభాగంలో నడచి వెళుతుండగా అరబ్‌లు కాల్పులు జరిపారనీ ప్రకటించబడింది.

ఈజిప్షియన్ విమానాలు యూదు సైనిక స్థానాలపై క్రిందుగా ఎగురుతూ కాల్పులు జరిపినవని కెయిరోనుంచి ఈజిప్షియన్ యుద్ధశాఖ మంత్రివర్గం ప్రకటించింది.

నెగెవ్ రంగంలో యూదీయులు జరిపిన ముట్టడులలో ఒక ముట్టడిని ఈజిప్షియన్ సైనికులు చెదరగొట్టి, 500 మందిని హతమార్చారని, అనేకులను గాయపరచారనీ, ఈజిప్షియన్ యుద్ధశాఖ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

గ్రీన్‌లాండ్ మంచు కొండలలో విమాన ప్రమాదం

కొనఊపిరితోవున్న వైమానికులకు ప్రాణదానం

వాషింగ్టన్, డిసెంబర్ 28—

గ్రీన్‌లాండ్ మంచుమలలో చిక్కుకుపోయిన 12 మంది అమెరికన్ వైమానికులను, నేడు రక్షించి సురక్షిత ప్రాంతాలకు తీసుకువచ్చినట్లు అమెరికా వైమానిక దళం కార్యాలయంవారు ప్రకటించారు. వీరిలో కొందరు మూడువారాల నుంచి అక్కడ చిక్కుకొని పోయారట.

ఇదివరలో ఈ ప్రాంతంలో విమానం నేలకూలినచోటికి 270 మైళ్ళదూరంలోవున్న ఒక విమానాశ్రయం నుంచి ఒక డకోటా విమానం, అక్కడ దిగడానికి ప్రత్యేకమైన ఏర్పాటుతోవెళ్ళి 12 మందిని రక్షించినట్టు వైమానికదళం ఉద్యోగి ఒకడు ప్రకటించాడు.

మద్రాస్, డిసెంబర్ 28—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారికి, ఈ మాసు చెన్నపురి సందర్శించినప్పుడు, పౌరసన్మానం చేయాలని సిటీ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇందుకోసం వేయి రూపాయలనుకూడా మంజూరు చేసింది.

సన్మాన పత్రాన్ని సిద్ధపరచడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది.

ఇండొనీసియా యుద్ధంలో డచ్‌వారికి అమెరికా సహాయం

యుద్ధసామగ్రి అప్పుడే నౌకలలో చేరుతున్నదట

లండన్, డిసెంబర్ 28—

మార్షల్ ప్రణాళికక్రింద [illegible] వస్తుసామగ్రి మూల్యాన్ని డాలర్లలో చెల్లించడానికి నెదర్లెండ్స్ ప్రభుత్వం [illegible] కోటాప్రకారం అట్టి సామగ్రిని సప్లయి చేయడానికి ఎట్టి ప్రతిబంధకం వుండబోదని డచ్ విదేశాంగమంత్రి చేసిన ప్రకటనను నెదర్లెండ్స్‌లోని అమెరికా రాయబారి కార్యాలయం ప్రమాణీకరించింది.

మార్షల్ ప్రణాళికక్రింద డచ్ ఈస్ట్ ఇండీస్‌కు అందజేయబడవలసిన సహాయం [illegible] తుందని లోగడ అమెరికా [illegible] మిస్టర్ లోవెట్ చేసిన ప్రకటనను నెదర్లెండ్స్‌లోని అమెరికన్ రాయబార కార్యాలయం చేసిన ప్రకటనలో ఈ క్రింది వ్యాఖ్యానం చెప్పబడింది:

"ఈ ప్రకటనకు డచ్ ఈస్ట్ ఇండీస్‌కు [illegible] వుగా పంపించే సహాయంమాత్రమే [illegible] బడగలదని అర్థంచేసుకోవాలి [illegible] కానుక్కానే పద్ధతిని డచ్ ఈస్ట్ ఇండీస్‌కు మార్షల్ ప్రణాళికక్రింద [illegible] వస్తుసామగ్రి అక్కడ సైనికచర్య [illegible] పూర్వం ఏవిధంగా సప్లయి చేయుంకేకో [illegible] కూడా ఆదే విధంగా అందజేయుడుతుంది.

"డచ్ ప్రయివేటు కంపెనీల [illegible] అత్యవసరంగా యుద్ధ సామగ్రిని [illegible] సిందిగా అమెరికన్ కంపెనీలకు [illegible] తొందరగా ఆర్డర్లు ఇస్తున్నారు. ఈ [illegible] బహుశా ఇండొనీసియాలో [illegible] ఈ విధంగావచ్చిన కాంట్రాక్టులపై అమెరికా కంపెనీలు అప్పుడే కొంత యుద్ధసామగ్రిని ఇండొనీసియాకు వెళ్ళే నౌకలలో [illegible] కూడా." (యు. పి.)

రిపబ్లికన్‌లకు "నష్టాలు స్వల్పం"

బటేవియా, డిసెంబర్ 29—

ఇండొనీసియా యుద్ధంలో రిపబ్లికన్‌ల నష్టాలు "బహుస్వల్పంగా" వున్నవని నిన్నరాత్రి ఇచ్చటి డచ్ సైనిక ప్రధానకార్యాలయం ప్రకటించింది. ఇంతవరకు రిపబ్లికన్ నష్టాలనుగురించి ప్రకటన జరగడానికి ఇదే తొలిసారి.

డచ్ ప్రకటనలో ఇంకా యిలా వున్నది:

ఏ కొద్దిపోట్లనోతప్ప రిపబ్లికన్‌ల [illegible] బహుస్వల్పంగా వున్నది. డచ్‌సేనల పురోగమనానికి అనుకూల వాతావరణం, [illegible] నదినరోధ్లు మాత్రమే ఆవరోధం కలిగిస్తున్నవి.

పదిరోజులుగా సాగుతున్న [illegible] ఇంత వరకు 41 మంది డచ్ సైనికులు మాత్రమే హతులైనారు.

కామన్‌వెల్త్‌నుంచి ఇండియా వైదొలగాలి

లండన్‌లో శ్రీ శరత్‌బోస్ ఉపన్యాసం

లండన్, డిసెంబర్ 29—

భారతదేశం ఆసియా ఖండంలో అగ్రస్థానం అలంకరించాలంటే కామన్‌వెల్త్‌నుంచి తెగతెంపులు చేసుకొని సంపూర్ణ స్వతంత్ర రిపబ్లిక్‌గా వ్యవహరించాలని శ్రీ శరత్ చంద్రబోస్ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

పశ్చిమదేశ సామ్రాజ్య వాదం వదలి ఆసియాలో ఆరికట్టడానికి దక్షిణాసియా ఐక్యరాజ్య సమితిని ఇండియా నెలకొల్పాలని శ్రీ బోస్ సూచించారు.

లండన్‌లో ఇటీవల జరిగిన కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశాన్ని ప్రసక్తి తెచ్చి, ఆ సమావేశం ఉద్దేశం ఇండియాను కామన్‌వెల్త్‌లో వుండేటట్టు చేయడమేనని, ఆ సమావేశంలో ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ [illegible] నడం—అందులో ఇండియాను ఏ [illegible] సంబంధం లేని పశ్చిమదేశాల యూనియన్, సామ్రాజ్య సంరక్షణవంటి విషయాల చర్చలలోకూడా [illegible] ఆశ్చర్యం కలిగించిందని, [illegible] వర్గాలు ఈ సభలో ఇండియా [illegible] అక్కడ వద్దారని శ్రీ బోస్ అన్నారు.

తూర్పు బెంగాల్ వలసకు కారణం

తూర్పు బెంగాల్‌నుంచి [illegible] హిందువుల వలసను గురించి ప్రస్తావించి, దీనికి ప్రధాన కారణం బెంగాల్ నాయకులేనని, వీరు నాడు విభజనకు ముందు పశ్చిమ బెంగాల్ [illegible] హిందువుల మాతృభూమి [illegible] ఇలాంటి దురంతాలు జరుగకుండా [illegible] తన "స్వతంత్ర సంయుక్త బెంగాల్" ప్రణాళిక ఒక్కటేనని అన్నారు. బెంగాల్ [illegible] సంయుక్త స్వతంత్ర బెంగాల్ ప్రణాళికను జనాబ్ జిన్నాకూడా అంగీకరించారని బోస్ తెలిపారు.

హిందూమహాసముద్రంమీద, ఇండియామీద శాశ్వతంగా తన అధికారం [illegible] కోసమే బ్రిటిష్ సామ్రాజ్యవాదులు [illegible] జనను చేశారని, లార్డ్ మౌంట్‌బాటెన్ ఇండియాకు వచ్చిన బ్రిటిష్ [illegible] మొనగాడని ఆయన [illegible].

"కాంగ్రెసుకు పరాజయము తప్పదు"

భారత దేశంలోని వివిధ [illegible] ఐకమత్యం అవసరమని, వచ్చే ఎన్నికలలో కనీసం మూడు రాష్ట్రాలలోనైనా కాంగ్రెస్ [illegible] తప్పదని రాజకీయ [illegible] అలుముకొని వుందని అన్నారు.

శ్రీ బోస్ వచ్చే సోమవారం నాటక దేశానికి ప్రయాణమౌతున్నారు. శ్రీ బోస్ రేపు బ్రిటిష్ మంత్రులను కలిసికొని సంభాషిస్తారు. [illegible] సభలలో ప్రసంగిస్తారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 29—

ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ [illegible] నుంచి నేడు న్యూఢిల్లీ వచ్చారు.

బొంబాయి మంత్రివద్దకు ఆర్. ఎస్. ఎస్. స్త్రీల రాయబారం

తమ పుత్రులను, సోదరులను విడుదలచేయాలని అభ్యర్థన

బొంబాయి, డిసెంబర్ 28—

జైలులలో వున్న ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహుల తల్లులు, భార్యలు, అక్కచెల్లెండ్రూ దాదాపు 2000 మంది నేటి మధ్యాహ్నం బొంబాయి సెక్రెటేరియట్‌కు పెద్ద ఊరేగింపుగా వెళ్ళి, ఆర్. ఎస్. ఎస్. బందీలను విడుదల చేయవలసిందని హోం శాఖామంత్రి శ్రీ మురార్జీ దేశాయితో రాయబారాలు జరపడానికి ప్రయత్నించారు.

ఈ ఊరేగింపును పోలీసులు మధ్యలోనే ఆపి ముగ్గురికి మాత్రం శ్రీ మురార్జీ దేశాయితో సంభాషించడానికి అవకాశమిచ్చారు.

మురార్జీదేశాయితో ఇక్కడ ఈ సంభాషణలు జరుగుతుండగా, ఆర్. ఎస్. ఎస్. దాక్షీణ్యధరించిన [illegible] శ్రీమతి కల్యాణ్, కర్జాత్ స్టేషనులనుంచి బొంబాయికి రావడానికి ప్రయత్నిస్తుండగా, [illegible] స్టేషనులో వీరు ప్రయాణంచేస్తున్న రైళ్ళ [illegible] నుంచి వెనుకకు పంపివేయడం జరిగింది.

శ్రీ మురార్జీదేశాయితో 30 నిమిషాలపాటు ఇంటర్వ్యూచేసిన ముగ్గురు స్త్రీలు ఆర్. ఎస్. ఎస్. పై నిషేధం తొలగించాలని, డిటెన్షన్‌లో వున్నవారికి మంచి ఆహారమూ, దుస్తులూ ఇవ్వాలనీ, శ్రీ గోల్వాల్కరును, తక్కిన ఆర్. ఎస్. ఎస్. వారిని చూడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. వారి కోరికలు పూరించడంలేదని శ్రీ దేశాయి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఇంటర్వ్యూ తర్వాత శ్రీ దేశాయి పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, హింసలో విశ్వాసమున్న సంస్థ అయిన ఆర్. ఎస్. ఎస్.తో తమకు రాజీ కుదరదని, డిటెన్యూలు జైలు నియమాల ప్రకారంకొంత మంది సౌకర్యాలనే పొందుతున్నారని, వారిని వారి బంధువులు చూడవచ్చునని అన్నారు.

స్త్రీల ఊరేగింపును "సంఘ-సత్యాగ్రహ్ లోక్ కోష్ మండల్" ఏర్పాటుచేసింది. ఆర్. ఎస్. ఎస్. ను, ప్రభుత్వానికి రాజీకుదర్చడానికి ఈ మండలి ప్రయత్నిస్తున్నది.

ఆర్. ఎస్. ఎస్. సభ్యుల అరెస్టులు

బొంబాయి, డిసెంబర్ 27—

బొంబాయి పోలీసు క్రిస్మస్ వెలువులలో బొంబాయిలో 83 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులను అరెస్టు చేశారు. వారిని ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు రావుసాహెబ్ ఏ. వి. వేంకర్ తెలుపు అధికారుల స్వాధీనంలో వుంచారు. ఇలా అరెస్టు చేయబడిన వారిలో వైష్ణవ మఠాధిపతి శ్రీ కృష్ణన్‌జీ, జీవన్‌జీ మహారాజ్ కుమారులు ఇద్దరుకూడా వున్నారు.

న్యూఢిల్లీలో నేడు ఆర్. ఎస్. ఎస్. ఉద్యమ సందర్భంలో 17 గురు అరెస్టు చేయబడినారు.

ఉత్తరాదిని అలహాబాదులో డిసెంబర్ 25 వ తేదీని ఒక ముఠాలకు పోలీసులు పికెటుచేసి, [illegible] మందిని అరెస్టు చేశారు.

వింధ్య ప్రదేశంలో డిసెంబర్ 24 వ తేదీ నాటికి 15 మందికిపైగా ఆర్. ఎస్. ఎస్. ప్రచారకులు అరెస్టు చేయబడినారు.

అమృతసర్‌లో డిసెంబర్ 28 వ తేదీని నాలుగను పలువురిని అరెస్టు చేశారు.

నాగపూర్‌లో యువక కాంగ్రెస్ సంఘంవారి అధ్యక్షతను పౌరులు సమావేశమై ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహోద్యమాన్ని ఖండించారు.

ఆర్. ఎస్. ఎస్. ప్రచారకులు తిరిగి ఫాసిజమ్ తలయెత్తడానికి కృషిచేస్తున్నారనీ, ఆర్. ఎస్. ఎస్. ప్రచారకుల మాటలువిని ప్రజలు మోసపోకూడదని సభవారు పౌరులను హెచ్చరించారు.

దక్షిణాదిని కాలికట్‌లో ఇటీవల విడుదల చేయబడిన ఆర్. ఎస్. ఎస్. సభ్యులను పలువురిని పోలీసులు అరెస్టుచేసి కన్ననూరు సెంట్రల్ జైలులో వుంచారు.

చెన్నపురిలో సోమవారం సాయంకాలం లజ్‌పత్‌రోడ్డులో ఒక ప్రదర్శనను ఏర్పాటు చేయబోయిన ఆర్. ఎస్. ఎస్. సభ్యులను ఎనమండుగురిని పోలీసులు అరెస్టుచేశారు. దారిలో ఐదుగురిని నగరం సరిహద్దుల బైటికి తీసుకువెళ్ళి అక్కడ వారిని విడుదల చేశారు.

చెన్నపురిలో నలుగురి విడుదల

మద్రాసు, డిసెంబర్ 28—

ఆర్. ఎస్. ఎస్. ప్రదర్శనాల సందర్భంలో అరెస్టు చేయబడిన శ్రీ టి. వీరభద్రయ్యగారు, మరి ముగ్గురు ఇకముందు ఆర్. ఎస్. ఎస్. ఉద్యమంలో పాల్గొనబోమని ఎగ్మూరు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ఎదుట హామీపడగా వారిని కోర్టువారు హెచ్చరించి విడుదల చేశారు.

"దేశరక్షణ బలాన్ని దృఢపరచాలి"

ఆర్. ఎస్. ఎస్. సభ్యులకు శ్రీ ఎస్. కె. పాటిల్ విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబర్ 28—

శ్రీ ఎస్. కె. పాటిల్ (బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు) కాంగ్రెస్ సేవాదళం రజతోత్సవం సందర్భంలో ప్రసంగిస్తూ, కాంగ్రెసు [illegible] పార్టీ ఐన [illegible] వాలని [illegible]

హంగరీ ఆర్చిబిషప్ అరెస్టు

దేశద్రోహ నేరానికి పాల్పడ్డట్టు ఆరోపణ

బుడాపెస్ట్, డిసెంబర్ 27—

హంగరీలో రోమన్ కాథొలిక్ ఆర్చిబిషప్ కార్డినల్ మిండిస్‌జెంటిని దేశద్రోహ నేరానికి అరెస్టుచేసినట్టు నేడు ఇక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

ఈ సందర్భంలో ఆంతరంగిక వ్యవహారాల మంత్రివర్గం ఒక ప్రకటనచేస్తూ ప్రభుత్వభద్రతకు వ్యతిరేకంగా వ్యవహరించడం, దొంగతనంగా నాణెములను చేరవెయ్యడం, రహస్య సమాచారాలను శతృవులకు అందజేసి దేశరక్షణకు వ్యతిరేకంగా పనిచెయ్యడం అనే నేరాలు చేసినట్టు ఆరోపించబడినందుకు కార్డినల్‌ను ప్రభుత్వం అరెస్టుచేసినట్టు వివరించబడింది.

ప్రభుత్వం మొన్న శిశిరంలో చర్చి పాఠశాలలన్నింటిని జాతీయం చెసివేయడంద్వారా రోమన్ కాథొలిక్ చర్చికి, ప్రభుత్వానికి మధ్య చెలరేగిన వివాదం ఈ అరెస్టుతో పరాకాష్ఠపొందిందని చెప్పవచ్చు.

అయినా, పదిరోజులక్రితం హంగేరియన్ బిషప్పులందరు కార్డినల్ అధ్యక్షతను సమావేశమై ప్రభుత్వంతో రాయబారాలు నడపడానికి తమ సంసిద్ధతను వెల్లడించారు.

ఈ సందర్భంలో రాయబారాలు నడపడానికి వాటికన్ అధికారులు ఒక ఉన్నతోద్యోగిని నియమించగలరని తెలుస్తున్నది.

హంగరీ ప్రభుత్వ ప్రకటన

ఐర్లండు విదేశాంగమంత్రి ప్రకటన

న్యూయార్కు ఆర్చిబిషప్ నిరసన

జపాన్ మాజీ మంత్రి హిరోటోకు జైలుశిక్ష

నొక్రాషీపాషా: ఈజిప్షియన్ ప్రధాని ఘోర హత్య వివరాలు

కొత్త ప్రధానిగా అబ్దుల్ హమీద్‌పాషా నియామకం

కెయిరో, డిసెంబర్ 28—

నిన్న హత్యచెయ్యబడిన నొక్రాషీపాషాస్థానే, ఈజిప్టు ప్రధానమంత్రిగా ఇబ్రహీం అబ్దుల్ హమీద్‌పాషా నిన్నరాత్రి నియమించబడినాడు. ఈయన నొక్రాషీపాషా మంత్రివర్గాన్ని యథాతథంగా నిలపడానికే నిర్ణయించాడు.

ఇబ్రహీం అబ్దుల్ హమీద్ పాషా లాయర్. ఈయన వయస్సు 48 సంవత్సరాలు. 1947 ఫిబ్రవరి వరకు నొక్రాషీ పాషా ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా వున్నాడు. ఆ తర్వాత రాజు అంతరంగిక మంత్రివర్గం నాయకుడుగా నియమించబడ్డాడు.

విదేశాంగ మంత్రి అహమ్మద్ ఖాషా బాపాషాగాని, మితవాదపక్ష నాయకుడు హాస్సేన్ హైకల్ పాషాగాని ప్రధానిగా నియమించబడవచ్చునని అధికారవర్గాలవారు ముందు తలపోశారు.

నొక్రాషీపాషా హత్యకు ముస్లిం సోదర సంఘంపై నిషేధమే ముఖ్యకారణమైనందున ప్రధాని పదవిని ఆమోదించడం ఎవరికైనా కష్టమనీ, ఎవరైనా ముస్లిం సోదర సంఘంతో సమాధానపడితే అది ప్రభుత్వ పరాజయాన్ని సూచించవచ్చుననీ వీరు అంటున్నారు.

పాలస్తీనాలో యుద్ధ పరిస్థితికూడా కొంతవరకు ఈ హత్యకు కారణమనీ, సెన్సార్ నిర్బంధాల మూలంగా దాచబడి, ఇటీవల నిజపరిస్థితి తెలియుటంతో అరబ్ ప్రజలలో అశాంతి ఆందోళన, ఆగ్రహం ప్రబలిందనీ కొందరు సూచి యిచ్చారు. అప్పుడే సిడ్కీపాషా ప్రధాని అయినాడు.

1946 డిశెంబర్‌లో సిడ్కీపాషా రాజీనామా ఇవ్వడంతో నొక్రాషీపాషా తిరిగి ప్రధాన మంత్రిత్వం వహించాడు.

పాలస్తీనా విషయంలో భద్రతాసంఘ తీర్మానానికి అనుగుణంగా యుద్ధవిరమణ సంధికి సుముఖంగా అన్నా, అరబ్ లీగ విధానాన్నే సమర్థిస్తూ వచ్చాడు.

నొక్రాషీపాషాకు పూర్వం హత్యచెయ్యబడిన తొలిప్రధాని బుట్రోస్ ఘలీపాషా. 1910 ఫిబ్రవరి నెలలో ఆయనహత్య జరిగింది

1946 జనవరిలో ఆర్థిక మంత్రి అమీన్ ఉస్మాన్‌పాషా, 1948 మార్చిలో నేషనల్‌కోర్టు ఉపాధ్యక్షుడు అహమ్మద్ ఖజిందర్‌బేలు హత్యచెయ్యబడ్డారు.

నొక్రాషీపాషా హత్య వివరాలు

నొక్రాషీపాషా జీవిత చరిత్ర

ఫ్రెంచి కమ్యూనిస్టు పత్రికకు శిక్ష

తప్పుడువార్తలను ప్రచురించినందుకు పదిలక్షల ఫ్రాంకుల జరిమానా

పారిస్, డిశెంబర్ 29—

ఫ్రెంచి కమ్యూనిస్టు పత్రిక "లే పాట్రియోట్" తప్పుడు వార్తలను ప్రకటించినందుకు నేడు పదిలక్షల ఫ్రాంకుల జరిమానా విధించబడింది.

గత అక్టోబర్‌మాసంలో గనులలో పనిచేసే కార్మికులందరు సమ్మె చేసినప్పుడు సెనగాల్ సైనికులు, డిగాల్ అనుచరులతోడ్పాటుతో సమ్మెదారులతో తలపడ్డారనీ, ఆ సంఘర్షణలో జర్మన్ గ్రెనేడ్‌లనుకూడా ఉపయోగించారనీ, అందువల్ల కలిగిన గాయాలఫలితంగా ఒక గనిపనివాడు మరణించాడని ఆ పత్రిక ప్రకటించిందట విచారణ చేయగా ఆ కార్మికుడు గుండెజబ్బువల్ల మరణించినట్లు రుజువైంది

ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ ఆమోదించినా, కౌన్సిల్ ఆర్థికోపసంఘంవారు తిరస్కరించినా కొత్త బడ్జెటు ప్రతిపాదనలపై ఫ్రెంచి రిపబ్లిక్ కౌన్సిలులో నేడు చర్చ ప్రారంభమైంది

అసలు ఈ చర్చ నిన్న ప్రారంభం కావలసి వున్నది కాని ఆర్థికోపసంఘం నివేదికను చర్చించడానికి నిన్న ఫ్రెంచి మంత్రివర్గం సమావేశమై చర్చను వాయిదావేశారు

చైనా: బంగ్‌ఫూ, ఉత్తర హోపే రంగాలలో చాంగ్ సేనల ఎదురు ముట్టడులు

షుజో వగ్గర చక్రబంధంలో చిక్కుకున్న సేనలను విడిపించడానికి ప్రభుత్వబలాల తీవ్రయత్నం

నాన్‌కింగ్, డిశెంబర్ 29—

జెనరలిజ్మో చాంగ్ కై-షేక్ సైన్యాలు ఉత్తర హోపే రాష్ట్రంలో కమ్యూనిస్టు బలాలపై ఎదురు ముట్టడి జరిపినవని హాంకాంనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

షుజౌకు నైరృత్యంగా కమ్యూనిస్టులు చక్రబంధంలో ఇరికించి, ఒత్తిడి పెడుతున్న మూడు సైనికదళాలను విడిపించడంకోసం చైనీస్ ప్రభుత్వ సేనలు ...

చైనా రాయబారులలో మార్పులు

విదేశాంగ విధానం మారబోదు

"ప్రాణం వున్నంతవరకు తైయువాన్ విడువం"

షెన్సీ గవర్నర్ ప్రకటన

(7 వ కాలం తరువాయి)

షాన్సీ గవర్నర్ వినతి

రష్యన్ నాయకుల పేర్లను తెల్పడానికి ట్రూమన్ నిరాకరణ

షాంగ్‌హైలో సెన్సార్ నిర్బంధాలు

రాజీకి చాంగ్ యోచన

షాంగైహై, డిశెంబరు 28—

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ఆదేశానుగుణ్యంగా చైనాలోని రాష్ట్రీయ గవర్నర్లు, ప్రభుత్వ సేనానులు నేడు నాన్‌కింగ్‌లో ప్రత్యేక సమావేశం జరుపుతున్నారనీ, కమ్యూనిస్టులతో రాజీపడడం సమస్యను గురించే వీరు చర్చిస్తారనీ తెలియవస్తున్నది.

రూర్ పరిశ్రమల కంట్రోల్

ఫ్రెంచి ప్రభుత్వాభిమతాలను మన్నించడానికి లండన్ సమావేశంలో పశ్చిమరాజ్యాల నిర్ణయం

జర్మన్ వాణిజ్య పరిశీలనకు కొత్తసంస్థ నిర్మాణం

లండన్, డిసెంబర్ 28—

ఫ్రెంచి ప్రభుత్వం కోరికననుసరించి పాశ్చాత్య రాజ్యాలు రూర్ పరిశ్రమలపై అనిర్ణయంగా కంట్రోలు కలిగి వుండగలవని లండన్‌లోని ఆరురాజ్యాల సమావేశంలో నిర్ణయించబడింది.

లండన్ సమావేశంవారు రూర్ పరిశ్రమల భావిగురించి తయారుచేసిన శాసనంపై ఈ ఆరురాజ్యాలు సంతకాలు చేసినపిమ్మట సాధ్యమైనంత త్వరలో విపరీతాధికారాలతో అంతర్జాతీయ సంస్థ నెలకొల్పబడగలదు.

ఈ శాసనంపై సంతకాలు చెయ్యవలసిన రాజ్యాలు ఇవి: బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, బెల్జియం, హాలెండ్, లగ్జెంబర్గ్.

లండన్ సమావేశంవారు రూర్ పరిశ్రమల భావిపై చేసిన ప్రకటన ఈ ఆరురాజ్యాల రాజధాని నగరాలలో నేడు ఒకేసారి ప్రకటించబడ్డాయి. పరిశ్రమలను ఏపద్ధతిగా కంట్రోలు చెయ్యడమా ...

వోట్లలో అధికారం

అమెరికాలో క్రిస్మస్ వారంలో 342 మంది మరణం

సింహళ దేశంలో రత్మలన విమానాశ్రయం

వాషింగ్టన్, డిశెంబర్ 18—

అమెరికాలో విమానయాన పరిపాలకసంస్థ నిపుణులలో ఒకడైన మిస్టర్ ఫ్రాన్సిస్ రోడీ ...

బర్మా న్యాయశాఖామంత్రి రాజీనామా

అమెరికాతో మార్షల్ స్టాలిన్ సహకారం?

ట్రూమన్ ప్రకటనపై విశేషంగా ఊహాగానం

వాషింగ్టన్, డిశెంబర్ 28—

అమెరికాతో సమాధానపడాలని కొందరు రష్యన్ నాయకులు ఇష్టపడుతూ వుండడమే కాకుండా ఆతురతపడుతున్నారని కూడా ప్రెసిడెంటు ట్రూమన్ చేసిన ప్రకటనపై నేడు వాషింగ్టన్‌లో ప్రబలంగా ఊహాగానం బయలుదేరింది.

మార్షల్ స్టాలిన్ సోవియట్ రష్యా పొలిట్ బ్యూరో (రష్యా విధాన నిర్ణయ సంఘం) చేతిలో ఖైదీవలె వున్నారనీ, ఆయన తన విశ్వాసాల ప్రకారం ప్రవర్తించగలిగితే అమెరికాతో సమాధానపూర్వకమైన సంభాషణలకు అంగీకరించగలవాడేననీ గతవేసవిలో ట్రూమన్ చేసిన ప్రకటననే పునరుద్ఘాటించివుండవచ్చునని కొందరు భావిస్తున్నారు:

పొలిట్-బ్యూరోలో రెండు పైరుధ్యవర్గాలున్నట్లు కొందరు రాయబారవర్గాలవారు ట్రూమన్ ప్రకటననుబట్టి ఊహిస్తున్నారు.

పొలిట్ బ్యూరోలో, ప్రపంచరాజ్యాలమధ్య ఐకమత్యం కుదరడం రష్యాకే ప్రయోజనకరమని ఒక వర్గంవారు, కమ్యూనిస్టులకు, కాపిటలిస్టులకు మధ్య సహకారం పొసగడం అసాధ్యమని రెండవవర్గంవారు తలపోస్తున్నట్లు భావించబడుతున్నది.

శాంతి రాయబారం?

రష్యాకు ఒక "శాంతి రాయబారవర్గాన్ని" పంపించాలని గత అక్టోబర్‌లో ప్రెసిడెంటు ట్రూమన్ తలపోశాడు. ఇప్పటికీ ఇదే ట్రూమన్ ...

టెండర్ నోటీసు

కృష్ణాజిలా బోర్డులో యీ దిగువ పుదహరించిన పనులకు ది 20-1-1949 సాయంకాలము 4 గంటలలోగా హైవే యింజనీయరుగారి ఆఫీసులో—డివిజనల్ యింజనీయరుగారివద్ద సీల్డు టెండర్లు తీసికొనబడును.

నం.	పని వివరము	సుమారు ఖరీదు	డిపాజిట్టు
(1)	కృష్ణలంక కాలువ మీద చిన్న పోగి రాజేశ్వర వంతెన	రు 61,000/-	రు 2,500/-
	కోడూరు పెద్ద గిరాజపేద్ద వంతెన కట్టడం	రు 72,000/-	రు. 3,000/-
	29/4.5 మైలు లో బందరు కాలువ మీద పుదుటూరు వద్ద వంతెన కట్టడం	రు. 78,000/-	రు 3,800/-

డిపాజిట్లు కట్టకుండా టెండరు పెట్టిన అంగీకరింపబడవు.

టెండరు ఫారాలు డాక్యుమెంట్లు ది 5-1-1949 తేదీ తరువాత ఆఫీసు రోజు 11 గం॥ నుంచి 5 గం॥ వరకు యివ్వబడును. టెండరు - షెడ్యూలు టెండరు డాక్యుమెంట్ల ఖరీదు [illegible]

తిరస్కరించు హక్కు మాకున్నది.

(సం) హెచ్. ఆర్. కామేశ్వరరావు. డివిజనల్ యింజనీరు (H) కృష్ణా. డివిజనల్ ఇంజనీరు హైవేసు ఆఫీసు. [illegible] 21-12-48.

ఇండియాకు ద్రోహం జరిపితే...

ప్రెసిడెంట్ విచారణకు సంబంధించిన సూత్రావళికి భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యుల ఆమోదం

న్యూఢిల్లీ డిశెంబర్ 28—

ప్రజాద్రోహనేరానికి ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్‌ను విచారించవలసిన విధానాన్ని గురించిన సూత్రాన్ని నిన్న ఇండియా రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

వైస్ ప్రెసిడెంట్ పదవికి ఎన్నిక జరగవలసిన విధానానికి సంబంధించిన సూత్రాన్ని నేడు ఆమోదించింది.

ఇండియా పార్లమెంట్ అప్పర్‌హౌస్ అధ్యక్ష పదవిని ఇండియన్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నిర్వహించాలని, ప్రెసిడెంట్ సెలవులో నున్నపుడుగాని, ప్రెసిడెంట్ గిరి ఖాళీ అయిపోయినప్పుడుగాని ఆ పదవిని వైస్‌ప్రెసిడెంట్ నిర్వహించాలని ఈ సూత్రంలో వివరించబడింది.

ప్రజాద్రోహనేరానికి యూనియన్ ప్రెసిడెంట్‌ను విచారించవలసిన విధానానికి సంబంధించిన సూత్రంపై నిన్న చర్చజరిగినపుడు ప్రొఫెసర్ కె. టి. షా, మిస్టర్ కరీముద్దీన్ చెరిపక సవరణను ప్రతిపాదించారు. దేశద్రోహం, లంచగొండితనం అవినీతి మున్నగు ఆరోపణలకుకూడా ప్రెసిడెంట్‌ను విచారించవలెనని ఈ సవరణలలో పేర్కొనబడింది

ఈ సవరణలలో వివరించబడిన నేరాలుకూడా సూత్రంలో విస్తృతమైన అర్థాలు గల పదాలవల్ల అందులో చేర్చబడినట్లేనని, రాజ్యాంగాన్ని నిర్లక్ష్యము చేయడమనగానే ఇటినేరాలన్ని దానికిందకు రాగలవని డాక్టర్ అంబేద్కర్ ఆ సవరణలను ప్రతిఘటించాడు. అంతటితో ఈ సవరణలు రెండూ త్రోసిపుచ్చబడినవి.

ద్రోహనేరానికి ప్రెసిడెంట్‌ను విచారించేందుకు కనీసం పక్షంరోజులు వ్యవధినైనా యివ్వాలని అనేకమంది సవరణలు ప్రతిపాదించగా 14 రోజులు ముందుగా వ్రాతపూర్వకంగా నోటీసు యివ్వాలని మిస్టర్ గుప్తా ప్రతిపాదించిన సవరణను డాక్టర్ అంబేద్కర్ ఆమోదించాడు.

ఇండియా పార్లమెంట్ ఉభయ సభలలోని సభ్యుల మొత్తం కనీసం నాలుగువంతులమంది సభ్యులైనా కలసి సంతకంచేసిన తీర్మానంరూపంలో ప్రతిపాదించవలెనని శ్రీ శంకరరావుదేవ్ ప్రతిపాదించిన సవరణనుకూడా డాక్టర్ అంబేద్కర్ ఆమోదించాడు. అసలు సూత్రంలో 30 మంది సభ్యులు సంతకంచేసిన తీర్మానాన్ని ప్రతిపాదించవచ్చునని వున్నది

ప్రెసిడెంట్‌పై నేరారోపణ చేసేటప్పుడు పార్లమెంట్‌కు ఛీఫ్ జస్టిస్ అధ్యక్షత వహించాలని, నిజా నిజాలను నిర్ణయించడంలో ఆయనదే తుది నిర్ణయం కావాలని, మిస్టర్ కరీముద్దీన్ మరొక సవరణను ప్రతిపాదించాడు.

డాక్టర్ అంబేద్కర్ ఈ సవరణను నిరాకరిస్తూ, నేరారోపణచేసే విధానాన్ని పార్లమెంట్ నిర్ణయించేటప్పుడు ఈ విషయం ఆలోచించవచ్చునని ఉద్ఘాటించాడు.

ప్రెసిడెంట్‌పై నేరారోపణచేసే అధికారం కేవలం కింది శాసనసభకు మాత్రమేవుండాలని ప్రొఫెసర్ షా ప్రతిపాదించిన సవరణ నిరాకరించబడింది.

శాసనసభలో మూడింట రెండువంతులమంది కోరనక్కరలేదని ఒక్క ఓటు మెజారిటీతో నైనా ప్రెసిడెంట్‌పై నేరారోపణ చెయ్యవచ్చునని మిస్టర్ మహమ్మద్ తాహిర్ ఒక సవరణ ప్రతిపాదించాడు. దీనినికూడా పరిషత్తు త్రోసిపుచ్చింది.

ప్రెసిడెంట్ నేరారోపణ తీర్మానం చెయ్యబడిన తేదీనుంచి ఆయన పదవీ విరమణ చేసినట్లు భావించవలసి వుంటుందని నిర్దేశిస్తున్న క్లాజును "నేరారోపణ' చెయ్యబడిన సమయంనుంచీ అని నిర్దేశించేటట్లు సవరించాలని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ ఒక సవరణ ప్రతిపాదించాడు ఆయన ఇలా అన్నాడు.

"నేరారోపణ తీర్మానం సాయంత్రం చెయ్యబడవచ్చు ఆ పగటిపూటనే ఆయన కొన్ని పత్రాలపై ప్రెసిడెంట్ హోదాలో సంతకంచేసి వుండవచ్చు ఇప్పటి క్లాజును యధాతథంగా ఆమోదిస్తే, ఆనాటి పుదయం ఆయన సంతకంచేసే పత్రాల గతి ఏమవుతుంది? ఇందువల్ల కొన్ని చిక్కులు కలుగుతవి కనుక, నా సవరణను ఆమోదించడం అవసరం"

ఈ సవరణ నిరాకరించబడింది

నేరారోపణ చెయ్యబడి, పదభ్రష్టుడు చెయ్యబడిన ప్రెసిడెంట్ తిరిగి ఏ గౌరవపదవిని వహించకూడదని మిస్టర్ కరీముద్దీన్ ప్రతిపాదించిన సవరణ నిరాకరించబడింది.

తదనంతరం జరిగిన చర్చలో శ్రీ హెచ్. వి కామత్, పండిట్ ఠాకూర్ దాస్ భార్గవా మున్నగువారు మాట్లాడిన పిమ్మట మిస్టర్ తాజ్ మల్ హుసేన్ మాట్లాడుతూ ప్రెసిడెంట్‌పై నేరారోపణ తీర్మానం పార్లమెంట్‌లో అతి స్వల్ప మెజారిటీతో నైనా చెల్లడానికి అవకాశం వుండాలనడం ధర్మం కాదని. అట్టి తీర్మానాన్ని మూడింట రెండు వంతుల మంది అయినా ఆమోదించనిదే అది చెల్లరాదని వాదిస్తూ, ఈ విధంగా సవరించబడనిదే మెజారిటీపక్షం చేతిలో ప్రెసిడెంట్ కీలుబొమ్మ కాగల ప్రమాదం సంభవించగలదని హెచ్చరించాడు.

అంబేద్కర్ సమాధానం

సూత్రానికి ప్రతిపాదించబడిన సవరణలలో శ్రీ గుప్తా, శ్రీ శంకరరావుదేవ్‌లు ప్రతిపాదించిన సవరణలను మాత్రమే తానామోదించగలనని చర్చకు సమాధానమిస్తూ డాక్టర్ అంబేద్కర్ చెప్పాడు.

నేరారోపణపై ప్రెసిడెంట్‌ను విచారించడానికి అవకాశం చేకూర్చడమే ఈ సూత్రం ప్రధానాశయమని వివరిస్తూ, పార్లమెంట్‌లోని ఉభయ సభలలోను దేనిలోనైనా ప్రెసిడెంట్‌పై నేరారోపణ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అవకాశం అయితే తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అవసరమైన సభ్యుల కనీస సంఖ్యనుకూడా ఆ సూత్రం నిర్ణయించిందని అన్నాడు.

ప్రెసిడెంట్‌పై నేరారోపణ తీర్మానాన్ని ఆమోదించిన సభకు ఆ నేరాన్ని విచారించే అధికారం లేదని, నేరాన్ని విచారించే సభ ప్రెసిడెంట్‌ను దోషిగా చేసే నిర్ణయాన్ని సభ్యులలో మూడింట రెండువంతులమంది అయినా ఆమోదించనిదే ఆ నిర్ణయం చెల్లదనికూడా సూత్రం పేర్కొంటున్నదని అన్నాడు.

ప్రొఫెసర్ కె. టి. షా సవరణలో వివరించబడిన విషయం సూత్రంలోనే కలదని వివరిస్తూ, మహమ్మద్ తాహిర్ ప్రతిపాదించిన సవరణకు సమాధానమిస్తూ విశ్వాసరాహిత్య తీర్మానానికి, నేరారోపణ తీర్మానానికి గల వ్యత్యాసాన్ని గమనించవలెనని వుంటుందని, ఒకరిపై నేరారోపణ తీర్మానం ఒకసారి నెగ్గినదంటే అంతటితో అతని జీవితం ముగిసినట్లు లెక్కించవచ్చునని, అందుచేత నేరారోపణ తీర్మానాన్ని సభ్యులలో మూడింట రెండువంతుల మంది అయినా ఆమోదించడం అవసరమని అన్నాడు.

ఒకసారి ప్రెసిడెంట్ గిరినుంచి బర్తరఫ్ గావించబడిన వ్యక్తికి యూనియన్‌లో ఎలాంటి అధికారం యివ్వబడరాదన్న సవరణను గురించి ముచ్చటిస్తూ, ప్రెసిడెంట్ గిరిని ఒకసారి నిర్వహించిన వ్యక్తి తిరిగి మరొక ప్రభుత్వోద్యోగానికి తయారుకాగల దనుకొనడం సందేహాస్పదమని, అలా ఎవరోఒకరు ప్రయత్నించినా అట్టిఉద్యోగాలు ఆ వ్యక్తికి లభించడంకూడా సందేహాస్పదమేనని, పైగా ఈ విషయంలో ఒక నియమం అవసరమని తోచినటయితే ముమ్ముందు పార్లమెంట్ అట్టి నియమాన్ని చేయడానికి అవకాశంవుండగలదు కనుక ఇప్పుడా సవరణను ఆమోదించవలసిన అవసరం లేదని అన్నాడు.

తదనంతరం శ్రీ గుప్తా, శ్రీ శంకరరావుదేవ్‌ల సవరణలతో సూత్రం ఆమోదించబడింది.

పిమ్మట ప్రెసిడెంట్ పదవి ఖాళీఅయినపుడు మరొకరు ఆ పదవిని అధిష్ఠించడానికి సంబంధించిన సూత్రంపై చర్చ ప్రారంభమైంది

ప్రెసిడెంట్ పదవీకాలం పూర్తిఅయినపిమ్మట తిరిగి కొత్త ప్రెసిడెంట్ ఎన్నిక జరపడంద్వారా ఆ పదవిని భర్తీ చేయవలని వుంటుందని. ఈ సందర్భంలో మొదటి ప్రెసిడెంట్ పదవీకాలం పూర్తి అయ్యేలోగా కొత్త ప్రెసిడెంట్ ఎన్నిక జరగాలని ఈ సూత్రంలో వివరించబడింది

ప్రెసిడెంట్ పదవీకాలం ముగియకపూర్వమే ఏ కారణంవల్లనైనా ప్రెసిడెంట్ గిరి ఖాళీకావడం సంభవించితే అలా ఆ పదవి ఖాళీఅయిన ఆరు నెలలలో కొత్త ప్రెసిడెంట్ ఎన్నిక జరగాలని, ఈవిధంగా జరిగిన ఎన్నికలో ఎన్నుకొనబడిన వ్యక్తి ప్రెసిడెంట్ పదవీకాలం పూర్తిగా అనగా అయిదు సంవత్సరాలవరకు వుండాలనికూడా ఈ సూత్రంలో వున్నది

మహమ్మద్ తహిర్ ఒక సవరణ ప్రతిపాదిస్తూ ప్రెసిడెంట్ గిరి ఖాళీ అయినతేదీనుంచి మూడునెలలలో కొత్త ప్రెసిడెంట్ ఎన్నిక జరగాలని, ఈ ఎన్నికలో గెలిచిన వ్యక్తి అసలు ప్రెసిడెంట్ పదవీకాలం పూర్తి అయ్యేవరకే ఆ పదవిలో వుండాలని సూచిస్తూ, ఈవిధానం అసంభవంగా తోస్తే ప్రెసిడెంట్ పదవి ఖాళీ అయినప్పటినుంచి పదవీకాలం పూర్తి అయ్యేవరకు ఉపాధ్యక్షుడే ప్రెసిడెంట్ పదవిని నిర్వహించవచ్చుననికూడా అన్నాడు.

ప్రొఫెసర్ కె టి షా మరొక సవరణ ప్రతిపాదిస్తూ కొత్త ప్రెసిడెంట్ ఎన్నుకొనబడేవరకు ప్రెసిడెంట్ గిరిని వైస్ ప్రెసిడెంట్ నిర్వహించాలని కొత్త క్లాజును చేర్చాలని అన్నాడు.

ఈ రెండు సవరణలను డాక్టర్ అంబేద్కర్ ఆమోదించలేదు అంతటితో సవరణలను త్రోసిపుచ్చి సూత్రాన్ని రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది

తదనంతరం వైస్ ప్రెసిడెంట్ పదవికి సంబంధించిన సూత్రంపై చర్చ జరిగింది

వైస్ ప్రెసిడెంట్ పదవికి ఎన్నుకొనబడిన వ్యక్తియే ఇండియా పార్లమెంట్‌లోని ఎగువశాసనసభ అయిన కౌన్సిల్ ఆఫ్ స్టేట్ అధ్యక్ష పదవిని నిర్వహించాలని, అదితప్ప స్వలాభానికి అవకాశం వున్న మరొకపదవిని దేనిని నిర్వహించరాదని, ప్రెసిడెంట్ పదవిని నిర్వహిస్తున్నపుడు వైస్ ప్రెసిడెంట్ కౌన్సిల్ ఆఫ్ స్టేట్ అధ్యక్ష పదవిని నిర్వహించరాదని కూడా ఇందులో పేర్కొనబడింది.

రాహూర్‌దాస్ భార్గవా కామత్ ప్రతిపాదించిన సవరణలను డాక్టర్ అంబేద్కర్ నిరాకరించగా సూత్రం యధాతథంగా ఆమోదించబడింది

పిమ్మట వైస్ ప్రెసిడెంట్ ఎన్నికకు సంబంధించిన సూత్రంపై చర్చ ప్రారంభమైనది కాని, ఈ విషయమై చర్చ పూర్తి కాకమునుపే నేటికి సభ విరమించబడింది.

వైస్‌ప్రెసిడెంట్ ఎన్నిక విధానం

న్యూఢిల్లీ, డిశెంబర్ 29—

రాజ్యాంగపరిషత్తు నేడు ఏకాభిప్రాయంతో వైస్ ప్రెసిడెంట్ ఎన్నికకు సంబంధించిన సూత్రంపై చర్చను పూర్తిచేసి ఆ సూత్రాన్ని ఆమోదించింది

నేడు శ్రీ భారతి ప్రసంగిస్తూ ఏకవియోజకవర్గాలలో సింగిల్ ట్రాన్స్‌ఫరేబుల్ ఓటింగ్ విధానం ద్వారా వైస్‌ప్రెసిడెంట్ ఎన్నిక ఉండడం సముచితం కావని అన్నాడు.

చర్చను సమాధానమిస్తూ ఈ సూత్రానికి ప్రతిపాదించిన సవరణలలో ఒక్కదాన్నికూడా తానామోదించజాలనని అన్నాడు

ప్రెసిడెంట్ పదవికి ఎన్నిక జరిగినట్లుగానే వైస్‌ప్రెసిడెంట్ పదవికి ఉండే ఎన్నికకూడా వుండాలని సముచితంగాదని ఆయా పదవులను బట్టి వాటికి ఎన్నికలకు జరిగే విధానంవుండడం వాంఛనీయమని అన్నాడు.

ప్రెసిడెంట్ యూనియన్‌కంతటికి అధికారి కావడంచేత కేంద్రానికి సంబంధించిన అన్ని విషయాలను గురించి రాష్ట్రాలకు, సంస్థానాలకు చెందిన విషయాలన్నింటిని గురించి ప్రెసిడెంట్ అంతిమనిర్ణయాధికారికాగలడు. కనుక అట్టి పదవికి జరిగే ఎన్నికలో రాష్ట్రాల, సంస్థానాల అసెంబ్లీల సభ్యులు పాల్గొనడం సముచితమని, వైస్ ప్రెసిడెంట్ చేసే పనిఅల్లా కౌన్సిల్ ఆఫ్ స్టేట్‌కు అధ్యక్షత వహిస్తూవుండడం తెదితప్ప ఎప్పుడూ ఒకసారి మాత్రమే ప్రెసిడెంట్ పదవిని నిర్వహించడం జరుగుతుంది. కనుక సంస్థానాల అసెంబ్లీల సభ్యులు వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలో పాల్గొనవలసిన అవసరం కనిపించడని అన్నాడు.

బెజవాడలో విమానాశ్రయం

ఆచార్య రంగాకు ఇండియాప్రభుత్వం లేఖ

న్యూఢిల్లీ డిశెంబర్ 25—

బెజవాడ విమానాశ్రయంలో విమానాలు ఆగడానికి సంబంధించిన ఏర్పాటునుగురించి ఇండియా ప్రభుత్వం, రహదారులశాఖ మంత్రివర్గంవారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఆచార్య రంగాగారికి ఒక లేఖ వ్రాశారు.

"గత సెప్టెంబరు మాసంనుంచే బెజవాడ విమానాశ్రయంలో పౌరవిమానయానానికి చెందిన విమానాలు ఆగడానికి ఏర్పాట్లుచేయబడినవి కాని, హైదరాబాదులో పోలీసుచర్యలు తీసుకునే సందర్భంలో దేశరక్షణ దళం వారు ఈ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా తమ అధీనంలోకి తీసుకున్నారు.

హైదరాబాదులో పోలీసు చర్యలు ఆగిపోయిన తరువాత, పౌరవిమానాలు ఆగడానికి ఏర్పాట్లు చేయబడినవి, అయితే ఇది ఇంకా విమానాల స్టేషన్‌గా పనిచేయడం ఎందుకు ప్రారంభం కాలేదంటే ఢిల్లీ మద్రాసుల మధ్య విమానాలను నడుపుతున్న జూపిటర్ ఎయిర్‌వేస్ కంపెనీ ఈ దారివెంబడే విమానాలను నడపడం మానివేసింది ఢిల్లీ, మద్రాసుల మధ్య విమానాలను నడపడంకోసం, విమానయానాల లైసెన్సింగ్ బోర్డు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది ఈవారిలో ఢిల్లీ మద్రాసుల మధ్య విమానాలను నడపడానికి ఏ కంపెనీకైనా లైసెన్సులు ఇచ్చిన వెంటనే, విమానాల స్టేషన్‌గా బెజవాడ విమానాశ్రయం కూడా పనిచేయడం ప్రారంభించగలదు"

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఎం. బి. బి. ఎస్. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, డిశెంబర్ 27—

1948 డిశెంబర్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయం జరిపిన ఎం. బి. బి. ఎస్. పరీక్షలలో దిగువ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ తెలియజేస్తున్నారు

ఎం. బి. బి. ఎస్. ప్రథమ పరీక్ష

ఫస్ట్‌క్లాస్.—125.

సెకండ్‌క్లాస్.—81, 82, 85, 86, 88, 94 96, 99, 100, 101, 102, 103, 104, 105, 107, 109, 110, 113, 114, 116, 117, 118, 119, 120, 121, 122 124, 126, 127, 128 130, 132, 134, 137, 139, 142, 146, 147, 149, 150, 151, 152, 153, 154, 155, 156 157, 158, 159, 161, 164, 168 168-ఎ, 170, 172, 173, 174, 175, 176, 177.

అనాటమీ పరీక్షలో ఉత్తీర్ణులైనవారు—89, 98, 106, 111, 112, 123, 128 131, 136, 143, 148, 163, 169, 171.

ఫిజియాలజీ పరీక్షలో ఉత్తీర్ణులైనవారు—91 115.

ఎం బి బి ఎస్ ఫైనల్ పరీక్ష (టాంసిటరీ రెగ్యులేషన్స్), పాథాలజీ, బాక్టీరియా పరీక్షలలో 301 నెంబర్ అభ్యర్థిమాత్రం ఉత్తీర్ణుడైనాడు.

డిటెన్యూల విడుదల

మద్రాస్, డిశెంబర్ 28—

కృష్ణా జిల్లాకు చెందిన క్రింది డిటెన్యూలను విడుదల చేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది:

సయ్యద్ అబ్దుల్ అజీజ్, అబ్దుల్ రహమాన్, [illegible] బాబురావు; సయ్యద్ నూరుద్దీన్, సయ్యద్ మీర్, ఖాదర్‌బేగ్, అబ్దుర్‌రవూఫ్, శ్రీ ఎ. వి రాజేశ్వరరావుగారు.

1 వ పేజీ తరువాయి

ఇండొనీసియా సమస్య

చిత్తున్న చనడానికి ఇంకా ఏమైనా సందేహం వుంటుందా?"

ఆపిమ్మట సోవియెట్ ప్రతినిధి యిఖ్యార్ మాలిక్ చైనా తీర్మానానికి ఇంతకు ముందుచెప్పిన సవరణకాక ఈ క్రింది సవరణను కూడా ప్రతిపాదించాడు. సోవియెట్ సవరణను పొందుపరచిన పిమ్మట చైనా తీర్మానం కడపటి భాగం పాఠం ఈ క్రి దివిధంగా మారింది:

"ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకులను తక్షణం విడుదలచేసి ఈ వుత్తరువును అమలు పరిచినట్లు ఈతీర్మానాన్ని ఆమోదించిన 24 గంటలలోగా తనకు నివేదించవలసిందిగా భద్రతాసంఘం నెదర్లెండ్స్ ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నది."

ఇండొనీసియన్‌ల గౌరవ ప్రతిష్ఠలు

అంతట ఇండియా ప్రతినిధి శ్రీ దేశాయ్ ఇలా అన్నాడు:

"మా ప్రతినిధివర్గం చైనా తీర్మానాన్ని బల పరుస్తున్నది.

'రిపబ్లికన్ నాయకులను నిర్బంధంలో వుంచడం ఇండొనీసియన్ ప్రజల గౌరవ ప్రతిష్ఠలకు మిక్కిలి భంగకరమనడాని కేమీ సందేహంలేదు

'ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై డచ్‌వారు అక్రమ యుద్ధాన్ని ప్రారంభించి నేటికి అయిదు రోజులు గడిచిపోయినప్పటికీ నెదర్లెండ్స్ ప్రభుత్వం "తక్షణం" అనే పదాన్ని అర్థం చేసుకున్నట్లులేదు. ఇంతస్పష్టమైన అర్థంగల చిన్న మాట మరొకటి వుండబోదుకూడా.

"భద్రతా సంఘం రేపటి వరకు కూడా వేచి వుండవలసివస్తే పారిస్‌ను విడిచి 1949 జనవరి 1 వ తేదీనాటికి లేక్‌సక్సెస్ చేరడానికి వ్యవధి చాలదు."

పిమ్మట సోవియెట్ ప్రతినిధి తన మొదటిసవరణను ఉపసంహరించుకోగా చైనా తీర్మానంపై వోటింగ్ జరిగింది

తీర్మానానికి అనుకూలంగా ఎనిమిది దేశాలు వోటుచేశాయి. వ్యతిరేకంగా ఎవరూ వోటుచేయలేదు ముగ్గురు సభ్యులు మాత్రం తాటస్థ్యం వహించారు.

"ఎందుకు కాదు?"

నేడే నిర్ణయం జరగాలని రష్యన్ ప్రతినిధి మాలిక్ అన్నాడు

కర్నల్ హాడ్గసన్ ఇంకా యిలా అన్నాడు:

"మిత్రరాజ్య సమితిలో సభ్యత్వంగల రాజ్యం భద్రతాసంఘం నిర్ణయాలకు కట్టుబడి తీరాలి. మా ప్రతినిధివర్గంవారు తీర్మానాన్ని బలపరుస్తున్నారు. తీర్మానంలో అధికంసన ధ్వనిస్తున్నదని ఒకరంటున్నారు. ధ్వనిస్తే ధ్వనించవచ్చు-ఎందుకు కాకూడదు"

వోటింగుపిమ్మట, ఇండొనీసియా పరిస్థితి గురించి అక్కడి విదేశాల ప్రతినిధులు భద్రతాసంఘంవారికి సంపూర్ణ సమాచారాలను పంపించాలనే ఒక కొలంబియన్ ప్రతిపాదనను సభ్యులు యోచించారు

తీర్మానం ప్రమాదకరం

యుద్ధ విరమణోత్తరువు ఎంతవరకు పాటించబడ్డదో, డచ్ ఆక్రమణలోని ప్రాంతాలలో, లేదా అవి నిర్గమించగల ప్రాంతాలలో ఎట్టి పరిస్థితి ఏర్పడ్డదో ఇండొనీసియాలోని విదేశాల ప్రతినిధులు తమ నివేదికలో పేర్కొనాలని ఈ తీర్మానంలో ఉదాహరించబడ్డది

"ఈ తీర్మానం నిష్ఫలమైనది మాత్రమేకాక, ప్రమాదకరమైనది కూడా" అని రష్యన్ ప్రతినిధి మాలిక్ అన్నాడు

'భద్రతాసంఘానికి నివేదిక పంపడానికి ఏ విదేశప్రతినిధికైనా అర్హతవున్నట్లు భద్రతాసంఘం వారు అనగలరా?" అని కూడా ప్రశ్నించాడు.

ఈ తీర్మానాన్ని ఆమోదించకపోతే ఇండొనీసియాలో ఎట్టి అధికారం లేకుండా వున్న మధ్యవర్తిత్వ సంఘం సయితం పని చెయ్యజాలదని కొలంబియన్ ప్రతినిధి సీనార్ రాబర్టో ఉర్దానెటా అన్నాడు.

అమెరికా, రష్యాలకు విజ్ఞాపన

డచ్ ప్రతినిధి వాన్ రోయెన్ యిలా అన్నాడు.

"ఇండొనీసియాలో ఏమి జరుగుతున్నదో పరిశీలన జరపడానికి విదేశాల ప్రతినిధులకు ఒక విధంగా అధికారం యివ్వడం తగదు. సైన్యాలను నిర్గమింప చెయ్యడం ప్రసక్తిని తీర్మానంలోని దొడ్డిగుమ్మంనుంచి తేవడం ప్రమాదకరం మాత్రమేకాక, సమంజసంకూడా కాదు"

యూక్రెయిన్ ప్రతినిధి టారసెంకో యిలా అన్నాడు.

"డచ్ దురాక్రమణను కప్పిపుచ్చడానికి, డచ్‌వారికి వ్యవధి యివ్వడానికీ కొలంబియన్ తీర్మానం ఉద్దేశించబడింది"

రష్యన్, అమెరికన్ ప్రతినిధులు ఒకరిపై నొకరు కక్షతో తీర్మానాలపై నిన్న వోటువెయ్యడం జరగలేదనీ, అవిధంగా చెయ్యక న్యాయాన్ని పాటించవలసిందని పరిస్ బే విజ్ఞాపనచేశాడు.

కొలంబియన్ తీర్మానంలో పేర్కొనబడ్డరీతిగా ఇండొనీసియాలో ప్రతినిధులుగల విదేశాలు ఇవి:

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, చైనా రష్యా, యూక్రెయిన్ ప్రతినిధులుతప్ప మిగిలిన వారందరూ తీర్మానాన్ని బలపరచారు

పిమ్మట సమావేశం రేపటికి వాయిదా వెయ్యబడింది

"రెండు సంవత్సరాలక్రిందట న్యూఢిల్లీలో జరిగిన అఖిల ఆసియా మహాసభకు చెందిన రాజ్యాలన్ని తమలో ఒక సభ్య రాజ్యానికి—ఇండొనీసియాకు— నేడు సంభవించిన విపత్తును గురించి చర్చించి దానిరక్షణకై తగు చర్యను తీసుకొనే నిమిత్తం తిరిగి సమావేశమౌతున్నవి

"ఇండొనీసియాలో డచ్‌వారిచేత తక్షణం యుద్ధం ఆపివేయించడానికి ఆసియారాజ్యాలు త్వరలోనే కొన్ని చర్యలను అమలు జరుపబోతున్నవి."

"సత్వర శాంతి పునస్థాపనకు కృషిచేయండి"

ఇండొనీసియన్‌లకు ఇండియన్ కాన్సల్-జనరల్ క్రిస్మస్ సందేశం

బటేవియా, డిశెంబర్ 28—

ఇండొనీసియాకు ఇండియన్ కాన్సల్-జనరల్ శ్రీ అలగప్పన్ "ఇండొనీసియాలోని శాంతిప్రియులైన ప్రజలందరను పుద్దేశించి' క్రిస్మస్‌పండుగ సందర్భంలో ఈ క్రింది సందేశమిచ్చాడు:

"క్రిస్మస్, నూతన సంవత్సరాది పండుగలను ఆనందోత్సాహాలతో చేసుకొనవలసిన సమయంలో ఈమేడు ఇండొనీసియాపై భయంకర యుద్ధమేఘాలు క్రమ్ముకొన్నవి ఇట్టి పరిస్థితులలో "క్రిస్మస్ పండగను ఆనందంగా గడుపుకొందురు గాక!" అని, 'నూతన సంవత్సరం మీకు సకల సౌఖ్యాలనుప్రసాదించుగాక!" అని మీకు అభినందనాలు అందజేయడానికి నా మనస్సుకు చాలా కష్టంగా వున్నది. అయినా, డచ్ రిపబ్లికన్ వివాదాన్ని సాధ్యమైనంత శీఘ్రంగా పరిష్కరించి, ఇండొనీసియా అంతటా శాంతిని పునస్థాపించడానికి కృషిచేయవలసిందని శాంతికాములైన ఇండొనీసియా ప్రజలందరకు-విజ్ఞప్తి చేస్తున్నాను మీకు నా శుభాకాంక్షలు." (యు పి ఐ)

బొంబాయి విద్యార్థుల ప్రతికూల ప్రదర్శనం

బొంబాయి, డిశెంబర్ 28—

బొంబాయిలోని నెదర్లెండ్స్ కాన్సల్ హాన్బీ రోడ్డులోని తన కార్యాలయంలోని డచ్ ప్రభుత్వ లాంఛనాలు చిత్రించబడిన బోర్డును నిన్న సాయంకాలం విద్యార్థి ప్రదర్శకులువచ్చి తొలగించివేశారని న్యూఢిల్లీలోని నెదర్లెండ్స్ రాయబారి కార్యాలయానికి ఫిర్యాదు చేశారని తెలుస్తున్నది

బొంబాయి రేవుసొగం డచ్ నౌకముందు ప్రతికూల ప్రదర్శనం జరిపిన విద్యార్థులు డచ్ కాన్సల్ కార్యాలయం వద్దకువచ్చి డచ్ వ్యతిరేక నినాదాలనుచేస్తూ, డచ్ ప్రభుత్వలాంఛనాలుగల బోర్డును లాగివేశారు.

ఇంతలో పోలీసులువచ్చి ఆ బోర్డును స్వాధీనం చేసుకొన్నారుగాని, దానిని డచ్ కాన్సల్‌కు ఇంకా అందజేయలేదని తెలుస్తున్నది.

ప్రస్తుతం బొంబాయిలోని డచ్ కాన్సల్ కార్యాలయంచుట్టూ ముందుజాగ్రత్తకోసం ఒక సాయుధ పోలీసు జట్టును కావలా వుంచారు.

ఇండొనీసియాకు సత్వర సహాయం

ఇండియన్ యూనియన్ ప్రభుత్వానికి బందరు పౌరుల అభ్యర్థన

బందరు, డిశెంబర్ 28—

నిన్న యిక్కడ నేషనల్ సర్వీస్ లీగ్ యాజమాన్యాన బందరు పౌరులు బహిరంగసభ జరిపి ఇండొనీసియాపై డచ్ ప్రభుత్వం తీసుకున్న చర్యను ఖండిస్తూ, ఇండొనీసియా రిపబ్లిక్‌ప్రభుత్వంపట సానుభూతిని ప్రకటిస్తూ, సత్వరమే ఆసియా దేశాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటుచేసి, ఇండొనీసియాకు తగు సహాయం చెయ్యవలసిందిగా ఇండియన్ యూనియన్ ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానాలు చేశారు

ఇండొనీసియా రక్షణకై ఆసియా రాజ్యాల సన్నాహం

మలయాలోని ఇండియా ప్రతినిధి మిస్టర్ థివీ ప్రకటన

పెనాంగ్, డిశెంబర్ 27—

మలయాలోని ఇండియన్ ప్రతినిధి మిస్టర్ జాన్ థివీ ఇండొనీసియాలో డచ్‌వారు ప్రారంభించిన యుద్ధాన్నిగురించి నేటి రాత్రి ప్రసంగిస్తూ ఇలా అన్నాడు:

నర్సింగ్ కోర్స్

మద్రాసు, డిశెంబర్ 28—

మద్రాస్ మెడికల్ కాలేజీని, జనరల్ హాస్పిటల్‌ను మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధ సంస్థలుగా చేర్చి నర్సింగ్‌లో బి. ఎస్. సి కోర్సు ప్రవేశపెట్టడానికిగాను కొన్ని సూచనలు చేసే నిమిత్తం ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించ దలచింది.

చెన్నరాష్ట్ర సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సంఘం

మద్రాసు డిశెంబర్ 28—

నిన్న యిక్కడ జరిగిన చెన్నరాష్ట్ర సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల సంఘ సర్వసభ్య సమావేశంలో క్రింద తెల్పబడినవారు కార్యకర్తలుగా ఎన్నుకోబడినారు

శ్రీ జి. శ్రీనివాసాచారి (అధ్యక్షుడు) శ్రీ సి ఆర్. దీనదయాళు (కార్యదర్శి)- శ్రీ ఏ రామమూర్తి (కోశాధికారి)

శ్రీ కోటంరాజు రామారావుగారు

మద్రాసు, డిశెంబర్ 29—

నేషనల్ హెరాల్డ్ పత్రిక మాజీ సంపాదకుడు శ్రీ కోటంరాజు రామారావుగారు పాట్నాలోని 'సెర్చిలైట్' పత్రికకు సంపాదకుడుగా నియమించబడినట్లు తెలుస్తున్నది

మద్రాసు, డిశెంబర్ 28—

మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు, సిండికేట్ సభ్యులు కాలేజి విద్యావిధాన సంస్కరణల పరిశీలక సంఘం అధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు, సంఘ సభ్యులకు నిన్న సాయంకాలం సెనేట్ హౌస్‌లో (డేపార్క్) విందు చేశారు.

ఎం. అండ్ ఎస్. ఎం. ఆర్.

టెండర్ నోటీసు

1949 ఫిబ్రవరి 1 వ తేదీ లగాయితు ఈ క్రింది రైల్వే రిఫ్రెష్‌మెంట్ రూముల గ్రూపులకు శ్రేష్ఠమైనట్టి పెద్ద సైజు కొబ్బరికాయల సరఫరాకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడును. వరుసలను ఆయా రిఫ్రెష్‌మెంట్ రూములవద్ద ఉచితంగా డెలివరీ చేయాలి

గ్రూప్ నం. 1	గ్రూప్ నం 2	గ్రూప్ నం. 3
విజయవాడ	కాట్పాడి	గుంటకల్
తెనాలి	బౌరింగ్‌పేట	హుబ్లీ
గూడూరు	జొలార్‌పేట	
ఒంగోలు	అరక్కోణం	
బెజవాడ	పాకాల	
గుంటూరు	రేణిగుంట	
పామర్లకోట	కడప	
	రాయిచూర్	

2. ప్రతి గ్రూప్‌కు టెండర్లను వేర్వేరుగా నిర్ణీతమైన ఫారమును ఉపయోగించి పెట్టుకోవాలి టెండర్లను డిప్యూటీ జనరల్ మేనేజర్ (గ్రెయిన్ షాప్స్) పి. టి. మద్రాసు విలాసానికి పంపాలి టెండర్ ఫారము కాపీ ఒకటికి రు. 2/- (ఈ సొమ్ము వాపస్ చేయబడదు.) ఈ సొమ్మును మద్రాసు పార్క్ టౌన్‌లోవున్న ఈ రైల్వే పేమాస్టర్ అండ్ కాషియర్‌కు మనియార్డర్‌ద్వారా, లేక పోస్టల్ ఆర్డర్‌ద్వారా అందజేయాలి.

3. పేమాస్టర్ అండ్ కాషియర్‌కు ఈ సొమ్ము చేరగానే, ఆయన టెండర్ ఫారమును, సరతులతో సహా మీకు అందజేస్తారు. టెండర్లను పూర్తిచేసి 1949 జనవరి 15 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపున అందజేయాలి

మద్రాసు, 24-12-1948. డిప్యూటీ జనరల్ మేనేజర్ (గ్రెయిన్ షాప్స్)

రైతులకు ఎరువు, వ్యవసాయపరికరాల సప్లయి

ప్రభుత్వానికి శ్రీ దరువూరి వీరయ్యగారి విజ్ఞప్తి

ఇరుకుపాలెం డిశెంబర్ 27—

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీ దరువూరి వీరయ్యగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"ఆహారం అధికంగా ఉత్పత్తి కావడానికి ప్రభుత్వం రైతులకు ఎరువులు, వ్యవసాయ పరికరాలు చాలినంతగా సప్లయి చెయ్యడం అత్యవసరం. పరికరాలు తగినంతగా లభ్యపడక పోవడానికి "ఇనుము కొరత" కారణమని అంటున్నారు ఉన్న యినుమును రైతాంగానికి సరఫరా చెయ్యడం న్యాయం నేడు ప్రతి పట్టణంలో వందలు, వేలగా భవనాలు నిర్మించబడుతున్నవి వాటికి వేలకొలది టన్నులు యినుము సప్లయి చెయ్యబడుతున్నవి దీనిని కొంతకాలం పనిపి వెయ్యాలి.

"వ్యవసాయ పరికరాలు, ఎరువులు, విత్తనాలు, వున్నవాటినైనా సక్రమంగా సరఫరా చెయ్యడంలో తాలూకా, జిల్లా వ్యవసాయ శాఖాధికారులు శ్రద్ధ వహించడం లేదు వ్యవసాయ పరికరాలు ఏ రైతుకు ఏ రకం ఎన్ని కావలసిందీ వ్యవసాయశాఖద్వారా లెక్కలను సేకరించి, దేశంలోని రైతులు అందరికి చాలినంతగా సప్లయి చేసేవరకు ఇతరులకు ఇనుము సప్లయిని నిషేధిస్తూ కఠినమైన శాసనం చెయ్యవలసిందనీ, ఎరువులు, విత్తనాలను తరుణం దాటిపోకుండా సప్లయి చెయ్యవలసిందనీ, మిల్లుయజమానులవద్దనుంచి వేరుసెనగ పిటును సాధ్యమైనంత అధికంగా సేకరించవలసిందనీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను."

బోనస్ కూపన్‌లకు గడువు

పొడిగించవలసిందిగా పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞప్తి

ఏలూరు, డిశెంబర్ 28—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"రైతులకు, బోనస్ కూపన్ కాగ్కితం రూపంలోను ఎరువుల రూపంలోను మార్చుకోడానికి ప్రభుత్వం ఈ నెల 31 వ తేదీవరకు మాత్రమే గడువు నిర్ణయించింది.

"ఇటీవల నేను పశ్చిమ గోదావరిజిల్లా వ్యవసాయశాఖాధికారితో మాట్లాడగా బోనస్ కూపనుల ఖరీదుకు సరిపడే ఎరువులు సిద్ధంగా లేవని తెలిసింది. రైతులవద్ద కలిగివున్న కూపనుల కాలపరిమితిని పొడిగించవలసిందని ప్రభుత్వానికి ఉత్తరువులు పంపవలసి వున్నది. అందుచేత రైతులకు తీరని అవకాశం కలుగగలదు. కాబట్టి గడువు ఒక నెలరోజులు పొడిగించవలసిందిగా కోరుతున్నాను."

ధాన్యం బోనస్సుకు గడువు డిశెంబర్ 31 వ తేదీతో ముగింపు

రైతులకు ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని హెచ్చరిక

విజయవాడ, డిశెంబర్ 28—

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"రైతాంగం లోగడ యిచ్చిన ధాన్యానికి ప్రభుత్వం బోనసు యివ్వడానికి గడువు డిశెంబర్ 31 వ తేదీతో పూర్తి కాగలదు, కాన రైతులు ఎవరెవరికి ఎంతరావలసినది వివరంగా అర్జీల ద్వారా తాలూకా సప్లయిఆఫీసర్లకు తెలియ జెయ్యవలసిందిగా కోరుతున్నాను"

గ్రామోద్యోగుల వారసత్వం హక్కు

కాపాడవలసిందిగా విశాఖజిల్లా సభలో తీర్మానం

యలమంచిలి, డిశెంబర్ 27—

13 వ విశాఖజిల్లా గ్రామోద్యోగియసంఘం వార్షికసభ డిశెంబర్ 26 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు యిక్కడి హైస్కూలులో శ్రీ గుంటూరు శ్రీహరిగారి అధ్యక్షతను జరిగింది జిల్లాలోని వివిధతాలూకాలనుంచి 500 మందికి పైగా ప్రతినిధులు సమావేశమైనారు. జిల్లా మునసబు శ్రీ రావిపాటి భాస్కరరావునాయుడుగారు సభను ప్రారంభించారు. గ్రామాలలో కక్షలు లేకుండా చెయ్యడానికి కృషి చెయ్యవలసిందని రాష్ట్రసంఘంతోపాటు అఖిలభారత సంఘాన్ని కూడా బలపర్చడానికి ప్రయత్నం చెయ్యవలసిందని ఆయన సూచించారు అధ్యక్షులు తమ ఉపన్యాసంలో గ్రామోద్యోగియుల హక్కులు సక్రమమైనవని చెబుతూ ఎల్లరును సంఘసభ్యులుగా చేరి సంఘాన్ని బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

దేశంలో నిరక్షరాస్యకతను నిర్మూలించడంలో ప్రభుత్వానికి గ్రామోద్యోగియులు సహకరించడానికి ఆమోదిస్తూ ఇతర శాఖోద్యోగియులతో సమానంగా గ్రామోద్యోగులకు జీతాలు యిప్పించవలసిందని వారి వారసత్వపు హక్కులను రక్షించవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

జిల్లాసంఘ కార్యవర్గానికి శ్రీ ఎస్. వి పట్నాయక్‌గారు (టెక్కలి) అధ్యక్షులుగా; శ్రీ సి హెచ్. సూర్యనారాయణగారు (నర్సీపట్నం) ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి. సూర్యనారాయణమూర్తిగారు (బొబ్బిలి) సహాయకార్యదర్శిగా మరి 17 మంది వర్గసభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

గూడూరు

ఈ పట్టణం హరిజనవాడలోని ప్రిక్ మెమోరియల్ పాఠశాల ప్రథమ వార్షికోత్సవం 22 వ తేదీ సాయంత్రం 4 గంటలకు శ్రీమతి నక్కా రంగనాయకమ్మ (గూడూరు తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు) గారి అధ్యక్షతను జరిగింది. బాలబాలికలు పాటలు పాడిన తర్వాత సైలెంట్ డ్రిలు ప్రదర్శనం జరుపబడింది పిదప ఆటపోటీలలో గెలుపొందిన బాలబాలికలకు శ్రీ శ్రీకంఠం కృష్ణారావు పంతులుగారు బహుమతులను పంచిపెట్టారు. హరిజనోద్ధరణను గురించి గూడూరు హైస్కూలు హెడ్మాష్టర్ శ్రీ శ్రీకంఠం కృష్ణారావుపంతులుగారు రెవరెండ్ ఇ.ఎల్., శ్రీ మారెళ్ళ వీరాస్వామిగారు, శ్రీ యిక్కా రామయ్యగారు, శ్రీమతి యిక్కా రాజాదేవిగారు, శ్రీమతి గాలి ఆదెమ్మగారు ప్రసంగించారు. అధ్యక్షురాలు ఉపన్యసిస్తూ హరిజనోద్ధరణ కార్యక్రమంలో కాంగ్రెస్ వాదులతో ప్రజలు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కొవ్వూరు

మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె సుబ్బారావుగారు, కొవ్వూరు మునసబు కోర్టును తనిఖీచెయ్యడం నిమిత్తం యిక్కడికి వచ్చిన సందర్భంలో, ఆయనకు స్థానిక న్యాయవాది సంఘాధ్యక్షులు శ్రీ మానా ప్రగడ శ్రీరాములుగారు శ్రీ సుబ్బారావుగారి గౌరవార్థం విందుచేశారు ఈ విందుకుముందు జరిగినసభలో ఆయన సుబ్బారావుగారికి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ సుబ్బారావుగారు దానికి సమాధానంచెబుతూ కొవ్వూరులో సబ్-జడ్జికోర్టును నెలకొల్పడం విషయమై అధికారులు నిర్ణయించగలరన్నారు న్యాయవాదులు తమ విధిని సక్రమంగా నిర్వహించడంద్వారా ధర్మరక్షణకు పూనుకోవలసిందని ఆయన ఉద్బోధించారు. జిల్లా మునసబు శ్రీ టి టి. కృష్ణమ్మగారు, శ్రీ సుబ్బారావుగారికి న్యాయవాదులను ఎరుక పరచారు.

ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు ఫ్రీ రీడింగ్‌రూమ్ ద్వితీయ వార్షికోత్సవం 25 వ తేదీని జరుపబడింది ఈ సందర్భంలో హైస్కూల్ ఆవరణలో శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీ జి యం. గంగిన్నగారు అధ్యక్షునికి, సభికులకు స్వాగతం చెప్పారు వార్షిక నివేదికను చదివిన తరువాత, పఠనాలయాన్ని దానంచేసిన శ్రీ జి యం. శరభన్నగారి చిత్రపటాన్ని హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు ఆవిష్కరించారు. పఠనాలయ కార్యనిర్వాహకుల వందన సమర్పణతో సభ ముగిసింది. రాత్రి పయోజన పాఠశాల స్థాపింపబడింది ప్రజలను విజ్ఞానవంతులనుగా చెయ్యవలసిన ఆవసరాన్ని గురించి అధ్యక్షుడు ప్రసంగించారు.

రాజంపేట

రాజంపేటతాలూకా రైతుల తరపున తాలూకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. బుడ్డయ్య నాయుడుగారు, 24 వ తేదీన రాజంపేట మునావర్ బంగళాలో మకాంజేసిన పబ్లిక్‌వర్క్సు శాఖ సూపరింటెండెంటు ఇంజనీర్ వద్దకు వెళ్ళి బాదినగడ్డ ప్రాజెక్టు నిర్మాణావశ్యకతను తెలియజేస్తూ మెమోరాండంను సమర్పించారు. ఈ తాలూకాలో 2400 యకరాలు సాగు కాగలవనీ 58. చెరువులకు నీరు లభించగలదనీ విన్నవించారు.

రాజోలు

శ్రీవీర భానుపురమందిరంలో డిశెంబర్ 28 వ తేదీని రేడియోకు శ్రీ పి. యస్ వి. సూర్యారావుగారు ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంలో జరిగిన సభకు, సానిక బోర్డు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. వి. వి. సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. సుమారు నాలుగు వందలమందికి, అల్పాహార విందు చెయ్యబడింది.

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

కాంగ్రెస్ సంఘాలకు శ్రీ దరువూరి వీరయ్యగారి విజ్ఞప్తి

ఇరుకుపాలెం, డిశెంబర్ 28—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ రాజకీయబాధితుల ఉపసంఘసభ్యుడు శ్రీ దరువూరి వీరయ్యగారు ఈవిధంగా తెలియజేస్తున్నారు:

"రాజకీయబాధితులకు భూములను యివ్వడానికి మద్రాసు ప్రభుత్వం చేసినవిర్ణయం ప్రశంసనీయమైనది. ప్రభుత్వం ఈ నిర్ణయంచేసి ఇప్పటికి రెండు సంవత్సరాలు కావచ్చింది. కాని, ఇంతవరకు ఆ నిర్ణయం ఫలించలేదు.

"రాజకీయ బాధితులకు భూములను యివ్వడం విషయంలో కూడా ప్రభుత్వాధికారులతో అధినేతలతో మంత్రి వర్యులతో, ఒకటికి పదిసార్లు కలుసుకొనగల వలుకుబడి ధనస్తోమతుగలవారికే గాని సామాన్యులకు భూములు లభ్యంకాగల అవకాశం తక్కువగా వున్నది. కిస్తులు సయితం దండుగ కాగల దవిటిపర్రలో, కొండరాళ్ళ పోరంబోకులో, లోగడ హరిజనులు, బీద వ్యవసాయకూలీలు, మాజీ సైనికులు సాగుచేసుకొంటున్న భూములను ప్రభుత్వం ఇవ్వగలదని తెలుస్తున్నది. ఇది నిజమే అయితే వివాదాలకు అనేక కష్టనష్టాలకు గురికావడంవినా వేరు ఫలితం ఉండదు.

"రాజకీయ బాధితుల యిబ్బందులను గమనించి వారికి లాభకరమైన భూములను త్వరలో యిప్పించడం ఉచితం.

"ఎవరు రాజకీయ బాధితులు? అన్న విషయమైకూడా ప్రభుత్వం అనేకసార్లు, అనేక విధాలుగా నిర్ణయం చేస్తున్నది. బీదవారుగా అష్టకష్టాలకు గురియవుతున్న రాజకీయ బాధితులకు ఇంతవరకు ఏ రకం భూమిని యివ్వలేదు. ఇందువల్ల వారు నిరుత్సాహపడుతున్నారు.

"కాబట్టి ఈ విషయమై కాంగ్రెస్ సంఘాలు సలహాసంఘాలవారు వెనువెంటనే ఆలోచించి రాజకీయబాధితులకు ఎట్టి తగాదాలకు అవకాశంలేని లాభదాయకమైన బంజరుభూములకు పట్టాలు ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను"

15 వ ఆంధ్రనాటక కళాపరిషత్తు

ఏలూరులో జనవరి 8, 9, 10, 11 తేదీలలో

ఏలూరు, డిశెంబర్ 28—

ఆంధ్రనాటక కళాపరిషత్తు 15 వ వార్షిక సమావేశం ఏలూరులో శ్రీ కేసరి టాకీస్ హాలులో 1949 సంవత్సరం జనవరి 8, 9 10 11 తేదీలలో నటకావతంస శ్రీ స్థానం నరసింహారావుగారి అధ్యక్షను జరుగుతవనీ, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ మహాసభను ప్రారంభిస్తారని, శ్రీ హరీంద్రనాథ ఛటోపాధ్యాయ నాటక, నాటిక, పోటీప్రదర్శనాలను ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

పరిషత్తు కార్యవర్గంవారు క్రింది సమాజాలవారి నాటక, నాటికలను, మహాసభ సమావేశంలో ప్రదర్శనార్థం నిర్ణయం చేసినట్లుకూడా తెలుస్తున్నది చీరాల జాతీయ నాట్యమండలి "బాహుబాల్యం", పాలకొల్లు సంస్కార కళాసమితి: "చెల్లాయి" నెల్లూరు లలితకళా నిలయం "అనాథ" ఏలూరు సాహిత్య మండలి. "గౌతమబుద్ధ" బాపట్ల జాతీయకళామండలి: "లావాలలం", "విశ్వాంకుశి", నెల్లూరు రసైజా న్సు "తలవని తలంపు" వెంకటగిరి అమెచ్యూర్ ఆర్టిస్టు, "యన్. జి. ఓ". గుడివాడ శ్రీ రామవిలాస సభ. "మాతృభూమి". ఏలూరు కళామండలి "మ్యాట్రిమోనియల్", పాలకొల్లు ఆదర్శ నాట్యమండలి. "కులంలేని పిల్ల" గుంటూరు నాట్య సమితి. అంతర్వాణి', ఒంగోలు శ్రీ ముద్దుమాల కృష్ణరాయ నాట్యమండలి. "పెద్ద మనిషి" మునిపేల్లి జ్యోతి నాట్యమండలి "పరితాపం".

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం

ఆంధ్రనాయకులకు భాషారాష్ట్ర సమితి ఆంధ్రశాఖా కార్యవర్గం హెచ్చరిక

బందరు, డిశెంబర్ 27—

26 వ తేదీ సాయంత్రం 3 గంటలకు మచిలీపట్టణం, కోట్లిపేటలోని "శ్రీఆంధ్రకేసరి"పత్రిక కార్యాలయంలో శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతను భాషాప్రయుక్తరాష్ట్రసమితి ఆంధ్రశాఖ కార్యవర్గ సమావేశం జరిగింది శ్రీయుతులు పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి, బొనుగుపాటి వేంకట నాగభూషణం, గుంటూరురాజా నందిపాటి రామమోహనరావు, ప్రభల రాధాకృష్ణమూర్తి ప్రభృతులు. ప్రత్యేకాహ్వానంపై మరి కొందరు ప్రముఖులు సమావేశానికి హాజరైనారు.

డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారి ఆకస్మిక మరణానికి సంతాపం తెలియజేస్తూ ఆయనకుటుంబానికి ఆయన సోదరుడు శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారికి సానుభూతిని తెలియజేస్తూ తీర్మానం చేశారు.

థార్ కమిటీ నివేదికలోని విషయాలు అప్రస్తుతంగా, అసంగతంగా ఉన్నవనీ, కమిటీవారు నిష్పాక్షిక విచారణ చేయలేదనీ ఆత్మగౌరవంగల వారెవ్వరు కమిటీ సిఫార్సులను ఆమోదించలేదనీ తెలియజేస్తూ రాజ్యాంగపరిషత్తువారు కమిటీ సిఫారసులను త్రోసివేసి ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం నిర్మించడానికి తీర్మానించవలసిందని కోరుతూ తీర్మానంచేశారు. ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణానికి రాజ్యాంగపరిషత్తువారు ఆమోదించని పక్షంలో రాజ్యాంగపరిషత్తు, ఇండియాపార్లమెంటు, మద్రాసు శాసనసభ మంత్రివర్గాలలోని ఆంధ్రులు వెంటనే తమ పదవులకు రాజీనామాయిచ్చి ఆంధ్రప్రజానీకంతో కలిసి సత్వర రాష్ట్రనిర్మాణానికి నిర్ణయింపబడే కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తీర్మానంచేశారు.

భాషారాష్ట్ర నిర్మాణానికి రాజ్యాంగ పరిషదధ్యక్షుడు అనవసరంగా థార్ కమిటీని నియమించి ప్రజాధనం వృధా చేసినందుకు నిరసన తెలుపుతూ తీర్మానంచేశారు.

భాషారాష్ట్ర ప్రచారానికి, ప్రోత్సాహమివ్వవలసిందని ఆంగ్ల ఆంధ్ర దైనిక పత్రికలు, వారపత్రికలవారిని కోరుతూ తీర్మానం చేశారు.

మనదేశ తత్వాన్ని పరిస్థితులను, అవసరాలను సాకల్యంగా గ్రహించి, భాషారాష్ట్ర నిర్మాణాన్ని బలపరుస్తూ, ఆంధ్రులను ఉత్సాహపూరితులనుగా చేస్తున్నందుకు శ్రీయోగి అరవిందయోగికి సభవారు కృతజ్ఞతను తెలియజేశారు.

ఆంధ్రా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్

డాక్టర్ వి. ఎస్. కృష్ణ

మద్రాసు, డిశెంబర్ 28—

ఆంధ్రా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ సి ఆర్. రెడ్డిగారు జనవరి నెలనుంచి రెండు నెలలపాటు సెలవు పెట్టడంవలన, ఆయన స్థానంలో ఆక్టింగ్ వైస్-ఛాన్సలర్‌గా డాక్టర్ వి ఎస్ కృష్ణగారిని నియమించాలని యూనివర్సిటి సిండికేట్ చేసిన తీర్మానాన్ని మద్రాసు గవర్నరు నేడు ఆమోదించారు

డాక్టర్ గురుమూర్తిగారికి నెల్లూరు సహకారవాదుల జోహార్లు

నెల్లూరు, డిశెంబర్ 27—

24 వ తేదీని నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకిలో శ్రీ విశ్వనాథరావు (బి. ఎ., బి. ఎల్) గారి అధ్యక్షతను పట్టణ సహకారవాదులు సమావేశమై డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారి ఆకస్మిక మరణానికి సంతాపం తెలుపుతూ, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ తీర్మానంచేశారు.

రైల్వే కార్మిక వివాదాలు

ఫెడరేషన్ కార్యదర్శితో శ్రీ అయ్యంగార్ సంభాషణలు

మద్రాసు, డిశెంబర్ 28—

ఇండియా ప్రభుత్వం రైల్వే శాఖామంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ నిన్న సాయంకాలం శ్రీ ఎస్. గురుస్వామి (ఆలిండియా రైల్వే ఫెడరేషన్ కార్యదర్శి)ని కలుసుకొని దాదాపు అరగంటసేపు సంభాషణలు జరిపారు రైల్వే కార్మికులకు-ప్రభుత్వానికి మధ్య వివాదగ్రస్తమైన విషయాలను గురించి ముఖ్యంగా వీరు మాట్లాడుకున్నారని తెలుస్తున్నది.

జనవరి మూడు, నాలుగుతేదీలలో బొంబాయిలో శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, ఆలిండియా రైల్వే ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జరుపు సంప్రతింపులలో శ్రీ గురుస్వామిగారు కూడా పాల్గొనాలని ఆహ్వానింపబడినట్లు తెలుస్తున్నది జనవరి మూడవ తేదీన విశాఖపట్టణంలో కార్మికుల వివాద పరిశీలకసంఘ సమావేశంలో పాల్గొని, అక్కడనుంచి బయలుదేరి బొంబాయి సమావేశంలో పాల్గొనగలనని శ్రీ గురుస్వామిగారు "ఆంధ్రప్రభ" విలేఖరితో చెప్పారు.

రైల్వే కార్మికుల సమస్యలను ప్రభుత్వం ఫెడరేషన్ వారుకూడా సుహృద్భావ పూర్వకంగా పరిష్కరించడానికి పూనుకోవాలని రైల్వేశాఖామంత్రి ఈ సంప్రతింపుల సందర్భంలో శ్రీ గురుస్వామిగారికి చెప్పారట.

రైల్వేకార్మిక వివాదాల ప్రస్తుత స్థితిని గురించి శ్రీ జయప్రకాశ్ ప్రధాని నెహ్రూకు దీర్ఘమైన లేఖ ఒకటి వ్రాశాడని, ఇండియా ప్రభుత్వం విధానాన్ని వివరిస్తూ పండిట్ నెహ్రూ తిరిగి సమాధానం పంపించాడని తెలుస్తున్నది. ఈ లేఖలో జయప్రకాశ్ చేసిన వివరణ, దానికి పండిట్ నెహ్రూ సమాధానం ప్రాతిపదికగా వచ్చేవారం బొంబాయిలో రైల్వేశాఖామంత్రికి, రైల్వే ఫెడరేషన్ నాయకులకు మధ్య సంభాషణలు జరుగుతవని తెలుస్తున్నది.

తనకు, జయప్రకాశ్‌కు మధ్య ముఖాముఖి సంభాషణలు జరిగిన సందర్భంలో సమ్మెబాలట్ నిర్ణయాలను రద్దు చేయించడానికి తాను ప్రయత్నించగలనని రైల్వే శాఖా మంత్రి ఆశిస్తున్నాడట.

బొంబాయిలో తనను కలుసుకొన వలసిందని జయప్రకాశ్‌ను రైల్వేశాఖామంత్రి ఆహ్వానిస్తూ పంపిన లేఖలో ఆ సమావేశం నిర్ణయాలను గౌరవ ప్రదమైనవిగా ఫెడరేషన్‌వారు అంగీకరించవలసివుంటుందనే విషయాన్నిగురించి స్పష్టపరిచాడట. రైల్వే ఫెడరేషన్ గనక సమ్మె బాలట్‌ను రద్దుచేస్తే, తానే స్వయంగా రైల్వే ఫెడరేషన్ అధ్యక్షుని జనవరి నెలలో ప్రతిరోజూ కలుసుకుంటూ, జయప్రకాశ్ కోరుతున్న రైల్వేసమస్యా పరిష్కారాన్ని సర్వపక్ష సమ్మతంగా చేసుకానికి పూనిక వహించగలనని కూడా శ్రీ అయ్యంగార్ ఆ లేఖలో హామీ ఇచ్చారు.

దక్షిణాదిని అదనంగా రైల్వే సౌకర్యాలు

కేంద్ర రైల్వేశాఖామంత్రికి మద్రాసు విజ్ఞప్తి

మద్రాసు, డిశెంబర్ 28—

యుద్ధసమయంలో చెన్నరాష్ట్రంలో తీసివేయబడిన రైల్వే లైనుల పునర్నిర్మాణాన్ని గురించి, నూతనంగా రైల్వేల ఏర్పాటును గురించి సెక్రటేరియట్‌లో జరిగిన సమావేశంలో చర్చ జరిగింది ఇండియా ప్రభుత్వం రైల్వే శాఖామంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, మద్రాసు ప్రభుత్వ రిపబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ భక్తవత్సలం, ఎమ్. ఎస్. ఎమ్; ఎస్. ఐ ఆర్. రైల్వేల జనరల్ మానేజర్లు పబ్లిక్ వర్క్సు శాఖ కార్యదర్శి శ్రీ టి ఎ. వర్గీస్, హోంశాఖ కార్యదర్శి శ్రీ ఓ పుల్లారెడ్డిగారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మద్రాసు ప్రభుత్వం చేసిన సూచనలను గురించి ఇండియా ప్రభుత్వం పరిశీలించి త్వరలోనే సముచిత నిర్ణయాలు చేస్తుందని శ్రీ గోపాలస్వామి అయ్యంగారు చెప్పారని తెలుస్తున్నది.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ నేడు పెరంబూర్‌లోని ఎమ్ ఎస్. ఎమ్ రైల్వే వర్క్సుషాపును సందర్శించారు తరువాత ఎమ్. ఎస్ ఎమ్. రైల్వే కార్యాలయంలో రైల్వే మానేజర్లతో సంప్రతింపులు జరిపారు.

శ్రీగోపాలస్వామి అయ్యంగార్ గౌరవార్థం విందు

మద్రాసు, డిశెంబర్ 20—

ఇండియా ప్రభుత్వం రవాణా శాఖా మంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ గౌరవార్థం శ్రీ ఎస్. పార్థసారథిగారు "అమెకాగాన్" లో (లంచ్) వనసంతర్పణ చేశారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు మద్రాసు మంత్రులు ప్రముఖ పత్రికా సంపాదకులు, ఉన్నతోద్యోగులు వనసంతర్పణకు హాజరైనారు.

విందు అనంతరం శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ అతిథు లందరితో గంటకుపైగా ముచ్చటించారు.

మద్యనిషేధచట్టం ఉల్లంఘన

మునుపల్లెలో ఇద్దరి అరెస్టు

నిడుబ్రోలు, డిశెంబర్ 26—

24 తేదీ అర్ధరాత్రి ప్రొహిబిషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు ఉపద్రష్ట జోగారావుగారు, సిబ్బందితో మునుపల్లెగ్రామ పొలాలలో సారాయి కాస్తున్న ఇద్దరిని అరెస్టుచేసి వారివద్ద ఉన్న 7 గాలన్ల పూటను, బానలను స్వాధీనం చేసుకున్నారు

అరెస్టు చెయ్యబడ్డవారు స్థానిక సబ్‌జైలులో రిమాండులో నుంచబడినారు.

రాజోలు, డిశెంబర్ 25—

మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగారు నేడు రాజోలులోని జిల్లా మునసబు కోర్టును తనిఖీచేశారు. న్యాయమూర్తికి, ఎల్లా న్యాయవాదులకు శ్రీ వాడ్రేవు పాపయ్యగారు విందుచేశారు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, డిసెంబర్ 28—

	అమ్మకం పన్ను	రు అ. పై.
సవరం దిల్లరధర		73 12.0
పాత్ర బంగారం		113 4.0
మూసా బంగారం		110. 0.0
వెండి పందతులాలు		177. 8.0
వెండి తులం		1.13.0

వేరుశెనగ గింజలు

(31 వీసెలు) మిసెస్ సరకు కొత్తది		
బజారు ధర	147. 0.0	148. 0.0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యాలంటి)	320. 0.0	322. 0.0

కొబ్బరినూనె

(30 పౌన్లు) గంపన్ను 1 శ	34.12.0

పంచదార

(ఆంధరు) 'కాస్‌ఫాస్''	96.0.0	90. 0.0
పంచదార వీశె		1. 6.0

ఆముదం

(500 పౌన్లు) బాఘు	350. 0.0	365. 0.0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, డిసెంబర్ 28—

నేటి ఓపెనింగు	32.47
నేటి క్లోజింగు	32.30

1948 సర్వధారినామ సంవత్సర మార్గశిరమాస బహుళ అమావాస్య గురువారం డిశెంబర్ 30-వ తేదీ

అమావాస్య పగలు 2-58 గంటలవరకు
మూల నక్షత్రం పగలు 11-8 గంటలవరకు
వర్జ్యం: ప॥ 9-26 నుండి 11-4 గంటలవరకు
తిరిగి రాత్రి 9.7 నుండి 10-47 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శుక్రవారం, డిశెంబర్ 31]

విజయవాడ

357.1 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు సుప్రభాతం (గ్రామఫోన్ రికార్డులు); 7-10 తెలుగులో వార్తలు. 7-20 గాత్రపాట: 7-30 ఫిడేలు; గాత్రపాట. మేదూరి రాధాకృష్ణ; 8-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 ఫిడేలు; గాత్రపాట. మేదూరి రాధాకృష్ణ. 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే, 6-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక వార్తలు, 6-20 గాత్రపాట: 6-30 గ్రామస్థుల కార్యక్రమం. (మద్రాస్‌నుంచి రిలే): 7-15 తెలుగులో వార్తలు; 7-30 ఛాయానాటి, రికార్డులు): 7-45 తెలుగు సాహిత్య వీహానరి. పెద్దన మనుచరిత్ర తెలుగులో ప్రసంగం: పెమ్మరాజు ప్రభాకరశాస్త్రి. 8-0 గంటలకు చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే; 9-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 గీతాలహరి: (రికార్డులు); 9.40 చెన్నపురి గానసభల కార్యక్రమం. రిలే 10-0 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం. 7-10 గ్రామఫోన్ రికార్డులు. 7-30 గాత్రపాట: ఎస్. కె రాజలక్ష్మి, 8-15 సినిమా రికార్డులు, 8-30 వేణుగానం: వి కె వర్మ, మధ్యాహ్నం 12-30 రామని స్కూలు విద్యార్థుల సంగీత కార్యక్రమం, 1-40 సినిమా పాటలు, 2-5 వేణుగానం (వినయ విద్వాంసులు); 2-15 ఫిడేలు: ఇ. ఆర్. పద్మనాభభాగవతార్, సాయంత్రం 4 గంటలకు గాత్రపాట టి. ఎ. వెంకటరామయ్యర్. 5-30 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే. 6-20 గాత్రపాట, కిపలూరు సుబ్రహ్మణ్య అయ్యర్. 7 గంటలకు క్లారొనెట్. ముగింపు. 7-15 రికార్డులు. 7-45 చంద్రలేఖ (రికార్డులు). 8 గంటలకు చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే. 9-15 జంత్ర సమ్మేళనం. 9.40 చెన్నపురి గానసభల కార్యక్రమం రిలే.

41 32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు. 7-20 గ్రామఫోన్ రికార్డులు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60 93 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.15 తెలుగులో వార్తలు. 7.30 సాహిత్య సింహావలోకనము తెలుగులో ప్రసంగం. కె రామకోటీశ్వరరావు.

చెన్నరాష్ట్రంలో ట్రేడ్ యూనియన్‌లు

మద్రాసు, డిశెంబర్ 28—

చెన్నరాష్ట్రంలో ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఆక్టు (1926) ను 1947-48 అమలు జరిగిన విధానాన్నిగురించి నేడొక ప్రకటన జరిగింది.

ఈ ఏడాది లేబర్ కమీషనర్ ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రారుగా పనిచేశారు. గత ఏడాది ప్రారంభంలో 386 యూనియన్‌లు రిజిస్టరు జరిగినవి. ఈ ఏడాది 216 యూనియనులు రిజిస్టరు జరిగినవి 70 యూనియన్‌లు రద్దుచేయడం జరిగింది ఈ చట్టప్రారంభం (1926) నుంచి31-3-48 వరకు 779 యూనియనులు రిజిస్టరు జరిగినవి. కాని ఈ సాలు ఆఖరుకు 531 యూనియన్‌లు మాత్రమే రిజిస్టరులోవున్నవి.

పై యూనియన్‌ల సభ్యత్వం పంవత్సరప్రారంభంలో 2, 21, 830 వుండే ఇప్పుడు 3,12,084 వుంది, జనరల్ ఫండు రు 3,15,126/ నుంచి రు 5 07,749 వరకు పెరిగింది.

వ్యవసాయకూలీల యూనియన్‌లు చాలా నెమ్మదిగాను, అలస్యంగాను నిర్మాణం జరుగుతున్నవి ఈ ఏడాది ఆఖరుకు 373 సభ్యులతో మూడు యూనియన్‌లు మాత్రమే రిజిస్టరు చేయబడినవి.

"ధీరోదాత్త భావాలతో ధీరోదాత్తంగా మెలగండి"

—మైసూర్‌లో నెహ్రూ స్నాతకోపన్యాసం

(మన విలేఖరి)

మైసూరు, డిశెంబర్ 28—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు, మైసూరు విశ్వవిద్యాలయం నేటి ఉదయం క్రాఫర్డ్ హాలులో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవ సభలో గౌరవ డాక్టరేట్ బిరుదాన్ని ప్రసాదించింది.

పండిట్ నెహ్రూకు, బిరుద ప్రదానం చెయ్యాలని సిఫారసుచేస్తూ, పండిట్ నెహ్రూ చిన్నతనంనుంచి భోగ జీవితాన్ని విసర్జించి, ఎన్ని కష్టాలనైనా భరించి దేశసేవ చెయ్యడానికే పూనుకున్నాడని, విశ్వవిద్యాలయ ఛాన్సెలర్ మైసూరు మహారాజా ప్రశంసించాడు.

పండిట్ నెహ్రూ వివిధ రంగాలలో విపులమైన కృషిని సాగించి అద్భుత ఫలితాలను సాధించాడని, అందులో ఏ ఒక్క విషయాన్నిగురించి అలోచించినా ఆయనకు డాక్టరేట్ బిరుదాన్ని ఇవ్వవచ్చునని వివరిస్తూ మహారాజా ఇలా అన్నాడు.

"గత మూడు దశాబ్దాలుగా, పండిట్ నెహ్రూ చేసిన త్యాగము, పడ్డబాధలు అన్నీ తనకోసం కాక, మాతృదేశంకోసం, నేడు స్వతంత్ర భారత పౌరుల మనిపించుకోవడంలో గర్వపడుతున్న కోట్లకొలది సోదర దేశీయులకోసమే చేశాడు. ఎన్నోబాధలు అనుభవించాడు. ప్రస్తుతం ఆయన ఇండియా ప్రధాని పదవిని అలంకరించి దేశానికి సేవ చేస్తున్నాడు. ఈ ప్రధాని పదవి ఆయన ఇదివరలో చేసిన త్యాగానికి ఒక బహుమతి కాదు. ఆయన నాయకత్వం క్రింద ఇండియా తన స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేసుకోవడమే కాకుండా ప్రపంచరాజ్యాలలో అగ్రస్థానం వహించగలదనే దృఢవిశ్వాసంతో, దేశీయులు ఆయనపై ఎన్నో గురుతరబాధ్యతలతో ప్రధానిపదవి ఒకప్పగించారు."

పండిట్ నెహ్రూ వైదుష్యాన్ని, వైజ్ఞానిక పరిశోధనలపట్లగల అభిమానాన్ని ప్రశంసిస్తూ, మహారాజా ఇలా అన్నాడు: "వైజ్ఞానికులను ప్రోత్సహించడానికి, వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనలను పెంపొందించుటకేమి చూపుతున్న శ్రద్ధ, వైజ్ఞానిక పరిశోధనలపట్ల, సర్వతోముఖాభివృద్ధియందుపట్ల ఆయనకుగల అభిమానానికి సాక్ష్యం."

పండిట్ నెహ్రూవంటి ప్రతిభాశాలికి, ఉత్తమ వ్యక్తికి బిరుదప్రదానం చెయ్యడంలో మైసూరు విశ్వవిద్యాలయం తన్నుతాను గౌరవించుకున్నట్లు భావిస్తున్నదని మహారాజా అన్నాడు.

పండిట్ నెహ్రూ జవాబు

డాక్టరేట్ బిరుదాన్ని ఇవ్వడంద్వారా తనను సత్కరించినందుకు విశ్వవిద్యాలయాధికారులకు కృతజ్ఞతను తెలియచేస్తూ, ఇండియా చారిత్రక భావాన్నిగురించి, సంస్కృతీ సాంప్రదాయాలను గురించి, పండిట్ నెహ్రూ ప్రసంగించాడు. మన భారతదేశం ఇండియావంటి గొప్పదేశ పౌరులమని చెప్పుకోవడానికి చాలా గొప్పదని, ముందు ముందు అనేక సమస్యలను ఎదుర్కొని పరిష్కరించవలసి వున్నదని పండిట్ నెహ్రూ అన్నాడు.

"స్వేచ్ఛగా వ్యవహరించవలసిందని ఇండియా యువతీ యువకులందరికీ విజ్ఞప్తిచేస్తూ, సంకుచిత భావాలకు, చిన్న చిన్న కలహాలకు స్వస్తిచెప్పి, ఉదాత్తభావాలతో ఉదాత్తకార్యాచరణకు పూనుకోవలసిందని ఉద్బోధించాడు. ఇండియా భవిష్యత్తు సముజ్జ్వలంగా వుండగలదని, నవభారత జాతి నిర్మాణానికి పాటుపడేవారంద రికీ భారతజాతిజనకుడు బాపూజీ ఆశీర్వాదములు లభించగలవని అన్నాడు.

పౌరసన్మానం

మైసూరు మునిసిపాలిటీ తరపున పండిట్ నెహ్రూకు ఒక సన్మానపత్రం సమర్పించబడింది. మైసూరు జిల్లాబోర్డువారిచ్చిన సన్మానపత్రాన్ని కూడా పండిట్ నెహ్రూ స్వీకరించాడు.

ఈ రెండు స్వాగతపత్రాలకు జవాబుచెబుతూ పండిట్ నెహ్రూ మైసూరు సౌందర్యాన్ని ప్రశంసించి, ఇందులో ఎక్కువ రోజులు గడపలేకపోవడం పొరపాటని పేర్కొన్నాడు.

మైసూరులో మురికి తూపాలుగావుండే కార్మిక నివాసాలు వున్నాయంటే, అది చెప్పలేనంత విచారకరమని, వాటినన్నింటిని పూర్తిగా తొలగించవలసివున్నది. 17 సంవత్సరాల తరువాత మైసూరుకు తాను రావడం ఇదేమొదటిసారి అని ఈలోగా మైసూరు సంస్థానంతో సహా యావత్తు దేశంలో ఎన్నో మార్పులు జరిగాయని వివరిస్తూ అప్పుడప్పుడు లోపాలు కనపడుతూవచ్చినా మొత్తానికి అనేక విజయాలను చూరగొన్నామని పండిట్ నెహ్రూ అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు.

"పరిపాలన మారడంతో మనం అనేక తర్వాత సమస్యలను ఎదుర్కొనవలసివచ్చింది. వాటిలో కొన్నింటికి ప్రపంచపరిస్థితులే కారణం కాగా కొన్నింటికి మనం పరిస్థితులను సరిగా ఎదుర్కొనకుండా, దుర్బలులవలె వ్యవహరించడం ఒక కారణం. మనం ఎదుర్కొనవలసివున్న ఈ సమస్యలను మనమే పరిష్కరించుకోవలసివున్నది. ఇతరుల లోపాలను ఎత్తిచూపుతూ, బాధ్యతనంతా ఇతరులపై వేయడానికి ప్రయత్నించడం సమంజసం కాదు. నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ విధిని నిర్వర్తించడానికి పూనుకోవాలి. ప్రజల సహకారం లేకుండా ప్రభుత్వంకూడా ఏమీ చెయ్యలేదు. ప్రజాప్రభుత్వాలు అధికారాన్ని స్వీకరించగానే ఎంతో చేస్తాయి అని ఆశించడం సహజమే. ప్రజల జీవిత ప్రమాణాన్ని పెంపొందించడానికి విస్తృతమైన కృషి జరుగవలసివున్నది. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరూ, దేశశ్రేయస్సుకై తన వంతు పనిని తాను నిర్వహించాలి. కులం, మతం, వర్గ దురభిమానానికి స్వస్తిచెప్పవలసివుంది. హిందువులైనా, ముస్లిములైనా, క్రైస్తవులైనా, మరెవ్వరయినా, ఇతర మతాలవారందరిని సోదరులుగా భావించి, దేశ శ్రేయస్సుకోసం పాటుపడవలసిందని పండిట్ నెహ్రూ విజ్ఞప్తి చేశాడు.

ముందుగా కొంచెంసేపు హిందూస్థానీలో ప్రసంగిస్తూ, ప్రజలు తన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నారంటే తనపై ఇతోధిక బాధ్యతలను మోపుతున్నారని పండిట్ నెహ్రూ అన్నాడు. ప్రజల తోడ్పాటుతో దేశానికి ఇతోధిక సేవ చెయ్యగలననే ఆశాభావాన్ని పండిట్ నెహ్రూ ప్రసంగించాడు. ఎండ తీక్ష్ణంగావున్నా లెక్కచెయ్యకుండా రెండు లక్షలమంది ప్రజలు పండిట్ నెహ్రూ ప్రసంగాన్ని విన్నారు.

కరాపూర్‌కు రాక

పండిట్ నెహ్రూ, మహారాజాతో కలిసి మైసూరుకు 34 మైళ్ళదూరంలోవున్న కరాపూరలో అడవి ఏనుగుల వేట చూడడానికి 11-45 నిముషాలకు బయలుదేరాడు. వీరి వెంట దివాన్ సర్ ఎ. రామస్వామి మొదలియార్, ప్రధానమంత్రి కె. సి. రెడ్డి, ఇతర ప్రముఖులు కరాపూర్‌కు వెళ్ళారు.

మధ్యాహ్నం భోజనం అయిన తరువాత కపిలనది ఒడ్డున తమకోసం ప్రత్యేకంగా నిర్మించిన వేదికపై వీరందరూ కూర్చున్నారు. అడవి ఏనుగుల వేట మధ్యాహ్నం 2-30 గంటలకు ప్రారంభమైంది. ఈ సందర్భంలో 13 అడవి ఏనుగులు పట్టుబడినవి. ముందుగా మచ్చికచేసిన ఏనుగుల సహాయంతో ఈ అడవి ఏనుగులను పట్టుకోవడంపట్ల పండిట్ నెహ్రూ ఎంతో ఆసక్తిని కనపరచాడు.

ఈ సందర్భంలో పెంపుడు ఏనుగు ఒకటి పండిట్ నెహ్రూకు, ఇతర ప్రముఖులకు పూలదండలు వేసింది.

వీరందరూ కలిసి, రాత్రి 8 గంటలకు మైసూరుకు తిరిగి వచ్చారు.

మైసూరులో పండిట్ నెహ్రూ

విమానాశ్రయంవద్ద మహారాజా స్వాగతం.

మైసూరు, డిశెంబర్ 28—

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ బెంగుళూరునుంచి విమానంలో నేటి వుదయం ఇక్కడికి వచ్చాడు. పండిట్ నెహ్రూ ప్రయాణం చేసిన మైసూర్ ప్రభుత్వపు డకోటా విమానం మండకళ్ళి విమానాశ్రయంలో దిగింది.

మైసూరు మహారాజా పండిట్ నెహ్రూకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చి, ప్రముఖ ప్రభుత్వోద్యోగులను ఆయనకు పరిచయం చేశాడు. మైసూరు దివాను సర్ రామస్వామి మొదలియార్, ఇక్కడి మంత్రులుకూడా ఆయనకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డి నెహ్రూతో అదే విమానంలో ఇక్కడికి వచ్చాడు.

మహారాజా పదాతిదళం సైనిక వందనాన్ని గ్రహించిన తర్వాత, పండిట్ నెహ్రూ మహారాజాతోపాటు లలితా మహల్‌కు బయలుదేరాడు. విమానాశ్రయంనుండి లలితా మహల్ వరకు నాలుగు మైళ్ళ పొడవునా వీధులు అలంకరింపబడ్డవి. పౌరులు తెల్లవారినుంచే నెహ్రూ దర్శనార్థం గుమిగూడారు. లలితా మహల్‌లో కొంతసేపు వుండి నెహ్రూ మహారాజాతోపాటు క్రాఫోర్డ్ హాలుకు వెళ్లాడు. అక్కడ మైసూర్ యూనివర్సిటీ సెనెట్ సమావేశమై నెహ్రూకు డాక్టర్ ఆఫ్ సైన్స్ పట్టంతో బహూకరించింది.

ఇండోర్‌లో కర్ఫ్యూ పొడిగింపు

పరిస్థితి పరిశీలనకు మధ్యభారత ఉపప్రధాని రాక

ఇండోర్, డిశెంబర్ 29—

నిన్న జరిగిన కల్లోలంలో ముగ్గురు మరణించారని, 12 మంది గాయపడ్డారని అధికార రీత్యా ప్రకటించబడ్డది. దాదాపు 197 మంది అరెస్టు చేయబడ్డారు.

మధ్యభారత్ ఉపప్రధాని శ్రీ వి. ఎస్. ఖోడే గ్వాలియర్‌నుంచి నిన్నరాత్రి ఇక్కడికి వచ్చాడు.

మిలిటరీ పోలీసుల ముందుజాగ్రతలు కొనసాగుతూనే వున్నవి.

రేపు ఉదయం ఎనిమిది గంటలవరకు- మరల 24 గంటలు—కర్ఫ్యూ పొడిగించబడ్డది.

నిన్నరాత్రి మాత్రం ఎలాంటి దుస్సంఘటనలు జరుగలేదు.

వ్యవసాయ ప్రదర్శనానికి సర్ నానావతీచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, డిశెంబర్ 28—

అఖిలభారత ఆర్థిక మహాసభ సందర్భంగా హైదరాబాద్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వ్యవసాయ ప్రదర్శనానికి నేడు సర్ మణిలాల్ నానావతి ప్రారంభోత్సవం జరిపాడు.

భారతదేశ ఆహారధాన్యాలను ఇతోధికంగా ఉత్పత్తి చేయదగు మార్గాలను, దేశభౌతిక సంపదను ప్రజలకు పూర్తిగా ఉపయోగపడే విధానాలను కనిపెట్టాలని సర్ మణిలాల్ ఆర్థిక నిపుణులను కోరాడు.

శ్రీ ఎన్. రాఘవన్ (చెకొస్లోవాకియాలో ప్రథమ భారతీయ రాయబారి), భారత రాయబార కార్యాలయోద్యోగులు ప్రాగ్ చేరుకోగానే వారికి ఓరియంట్ ఇన్‌స్టిట్యూట్, ప్రాచ్య దేశాలతో సంస్కృతి సంబంధాలు ఏర్పరిచేసంస్థల సంయుక్తయాజమాన్యాన ఘన స్వాగత మొసగబడినట్లు ప్రాగ్‌వార్త.

వీరపత్నికి నిజాం ప్రభుత్వ సన్మానం

హైదరాబాద్, డిశెంబర్ 28—

రజాకార్ దురంతాలకు గురిఅయి దుర్మరణం చెందిన "ఇంరోజ్" పత్రికా సంపాదకుడు జనాబ్ షోయెబుల్లాఖాన్ సతీమణికి హైదరాబాద్ ప్రభుత్వం నెలకు 100 రూపాయల పెన్షన్ మంజూరు చేసింది.

షోయెబుల్లాపై రజాకారు దాడి చేసిన సందర్భంలో ఆయనను రక్షించడానికి వెళ్ళి క్షతగాత్రుడై అంగహీనుడైన ఆయన బావమరదికి నెలకు 60 రూపాయలు పెన్షన్ ఏర్పాటు చేసింది.

కాశ్మీర్‌నుంచి ఉభయపక్ష సేనల ఉపసంహరణ?

ఢిల్లీ ఆమోదించిన సూచనలలో ప్రధానమైనదట

కరాచీ, డిశెంబర్ 28—

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ నిర్వహణ గురించిన కమిషన్ ప్రతిపాదనలను ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు ఆమోదించినట్లు అధికార ప్రకటన వెలువడేలోగా కమిషన్‌సభ్యుడు డాక్టర్ అల్ఫ్రెడ్ లోజానో మరొకసారి ఇండియాకు రాగలడని తెలుస్తున్నది.

కమిషన్ ప్రతిపాదన అతిరహస్యంగా వుంచబడుతున్నప్పటికి ఈ కిందివిధంగా ఆ ప్రతిపాదన వున్నట్లు తెలుస్తున్నది

(1) కాశ్మీర్‌లో యుద్ధవిరమణాదేశం అమలులోనికి రాగానే సంస్థానం నుంచి ఇండియా, పాకిస్థాన్ సేనల ఉపసంహరణ;

(2) ఇండియన్ సేనలచే ఆక్రమించబడిన భాగాన్ని షేక్ అబ్దుల్లా మంత్రివర్గం, పాకిస్థాన్ సేనలచే ఆక్రమించబడివున్న భాగాన్ని ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం పరిపాలించడం;

(3) వయోజనులు అందరికీ ఓటింగ్ అధికారంపై ప్లెబిసైట్ జరగడం;

(4) జమ్ము, కాశ్మీర్ సంస్థాన మంత్రులకి ఒక ప్లెబిసైట్ ఆఫీసర్‌ను మిత్రరాజ్యసమితి నియమించడం; ఆ అధికారి న్యాయంగా ప్లెబిసైట్ జరగడానికి తగుసన్నాహాలు చేయడం;

"ఆజాద్ కాశ్మీర్" నాయకులతో డాక్టర్ లోజానో సంప్రతింపులు?

కరాచీ, డిశెంబర్ 28—

ఇండియా, పాకిస్థాన్‌లలో తన కార్యక్రమం ముగించుకొని కొలంబియా వెళ్ళిపోయేముందు డాక్టర్ ఆల్ఫ్రెడ్‌లోజానో ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ నాయకులైన చౌధురి గులాం అబ్బాస్‌ను, సర్దార్ మహమ్మద్ ఇబ్రహీంను గడచిన శనివారంనాడు ప్రభుత్వ భవనంలో జరిగిన విందులో కలుసుకొని కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వహణ ప్రతిపాదనపై వారి అభిప్రాయాలను గ్రహించాడని తెలుస్తున్నది.

రహస్యంగా ఏర్పాటుచెయ్యబడిన ఈ విందుకు పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్, గవర్నర్-జనరల్ మిస్టర్ కె. నజీముద్దీన్, విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లాఖాన్‌లు కూడా హాజరయినారట.

ఈ సమావేశం జరిగినపిమ్మట కాశ్మీర్ సమస్య న్యాయంగా పరిష్కరింపబడగలదని తాను ఆశిస్తున్నట్లు డాక్టర్ లోజానో చేసిన ప్రకటనకు కరాచీలోని రాజకీయవర్గాలవారు ప్రాముఖ్యమిస్తున్నారు. (యు. పి. ఐ)

కాశ్మీర్ సమస్య

నిజాం-జునాగఢ్‌ల మార్గాన పరిష్కారం కాగలదని శ్రీ మీనన్ ప్రకటన

జునాగఢ్, డిశెంబర్ 29—

"కాశ్మీర్‌సమస్య ప్రధానసమస్య. హైదరాబాదు-జునాగఢ్ సమస్యలవలెనే చివరకు ఇది కూడా పరిష్కారం కాగలదు" అని ఇండియా ప్రభుత్వం సంస్థానాలశాఖ రాజ్యాంగ సలహాదారు శ్రీ వి పి మీనన్ బహాద్దీన్ కాలేజీ విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పాడు.

అనేక క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటూ ఇండియాప్రభుత్వం సంస్థానాల సమస్యను ఏ విధంగా పరిష్కరించిందీ వివరిస్తూ, స్వాతంత్ర్య సిద్ధి తరువాత సంస్థానాధిపతులుకూడా తమ బాధ్యతలను గుర్తించి వ్యవహరించారని తెలియజేశాడు

"నేను స్వయంగా సాధించినది ఏదీ లేదు. నా మంత్రి సర్దార్ పటేల్ జారీచేసిన ఉత్తరువులను అమలుపరచాను. అంతే" అనికూడా శ్రీ మీనన్ అంటూ జునాగఢ్‌నుగురించి ఇలా అన్నాడు:—

"సంస్థానాలన్నీ ఇండియాకు అనుకూలంగా వున్నవని పాకిస్థాన్‌కు తెలుసు. అయినప్పటికి జునాగడ్-హైదరాబాదుల విషయంలో విభజనకు ప్రయత్నించారు కాని వారి ప్రయత్నాలు ఫలించలేదు నవభారతంలో ఈ రెండు సంస్థానాలు నేటి యథాస్థానాన్ని నేడు పొందుతున్నవి. ఇండియాలో ఏ ప్రాంతంలో దుర్మత వున్నప్పటికి ఢిల్లి సహించదు"

"ఆత్మగౌరవం పెంపొందించడం ఎలాగా గాంధీజీ మనకు బోధించాడు. దానిని ఎలా ఎప్పుడు సాధించాలో సర్దార్ పటేల్ చూపించాడు."

శ్రీ వి. పి. మీనన్ మొన్నను జునాగడ్ సివిక్‌గార్డ్సు పెరేడును పరిశీలించాడు. సివిక్‌గార్డుల నిర్మాణం, శిక్షణపట్ల తన సంతృప్తిని తెలియజేశాడు. జునాగడ్, సౌరాష్ట్రంలో చేరిన వెంటనే జునాగడ్ సివిక్‌గార్డు సంరక్షణను గురించి ఢిల్లి శ్రద్ధ వహిస్తుందని చెప్పాడు.

యువకులు జాతీయ దృక్పథాన్ని అలవరచుకొని దేశసేవ చేయాలంటే, కాంగ్రెస్ సేవాదళంలో సభ్యులుగా చేరడం అవసరమని హిందూస్థాన్ సేవాదళ్ నిర్మాత, శ్రీ హార్డీకర్ విజ్ఞప్తి చేశాడని బొంబాయి వార్త.

నిజాంలో మిలిటరీపాలన మరి ఆరు నెలలపాటు కొనసాగవచ్చునట

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, డిశెంబర్ 28—

హైదరాబాద్ సంస్థానంలో మిలిటరీ ప్రభుత్వం ఇక ఆరునెలలవరకూ కొనసాగవచ్చునని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలు జరిగేవరకు తాత్కాలిక ప్రభుత్వం నెలకొనదని ఈ లోగా మిలిటరీ ప్రభుత్వం కమ్యూనిస్టు ఉపద్రవాన్ని తొలగించి, ఆ ర్తరక్షణ కార్యకలాపాన్నికూడా పూర్తిచేయగలదని తెలుస్తున్నది.

ఈ లోగా స్టేట్ కాంగ్రెస్ కలతలుకూడా అణగిపోగలవని అనుకుంటున్నారు.

సంస్థానంలోని వివిధ క్లిష్ట సమస్యల దృష్ట్యా మిలిటరీ ప్రభుత్వం మరికొంతకాలం వరకూ వుండడం ఉచితమని కొన్ని కార్మిక సంస్థలుకూడా గవర్నర్ చౌధురిని కోరాయట.

కమ్యూనిస్టు ఉపద్రవాన్ని అణచివేయడానికి తగు నిర్మాణాత్మకచర్యలకు మిలిటరీ ప్రభుత్వం త్వరలో పూనుకుంటుందని తెలుస్తున్నది

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇక్కడికి వచ్చిపోవడంతో మిలిటరీ పరిపాలన త్వరలో సమాప్తమయ్యే అవకాశం తొలగిపోయినట్లు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలుస్తున్నది.

మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె. ఎన్. చౌధురీని మరొక ఉన్నతోద్యోగానికి నియమించదలచుకున్నారనే వార్తకూడా నిరాధారమని ఈ వర్గాలవారు అంటున్నారు. మిలిటరీ గవర్నర్ చేసినపనిని ఇండియా ప్రధాని, ఉపప్రధాని చాలా మెచ్చుకున్నారట మేజర్ జనరల్ చౌధురీ పక్షపాతంలేని పరిపాలకుడని సంస్థానంలోని అన్ని వర్గాలవారు ప్రశంసిస్తున్నందున, ఆయన చేస్తున్న పనులకు విఘ్నం కలిగించే ఉద్దేశం ఇండియా ప్రభుత్వానికి లేదని తెలుస్తున్నది.

సోషలిస్టులు, నిమ్నజాతి సమాఖ్య, కొన్ని ముస్లిం సంస్థలు, మరికొన్ని రాజకీయ పక్షాలు కూడా మిలిటరీ ప్రభుత్వం మరికొన్నినాళ్లు కొనసాగాలనే వాంఛిస్తున్నవట.

నెహ్రూ ఆగమనంతో మరింత బలపడిన మిలిటరీ ప్రభుత్వం భూమి విధానాన్ని గురించి రైతుల స్థితిగతులను గురించి పరిశీలిస్తుందట. పెద్ద పెద్ద భూమి సంస్కరణలను గురించి, రైతుల కష్ట సుఖాలను గురించి పరిశీలించడానికి ఒక నిపుణుల సంఘం నెలకొల్పబడగలదట.

పరిశ్రమలను జాతీయం చేయడం

కేవలం సిద్ధాంతకంటే ఆచరణయోగ్య ప్రణాళిక ఉచితమని శ్రీ మజుందార్ ప్రకటన

హైదరాబాద్, డిశెంబర్ 28—

ఇండియా ప్రభుత్వం వర్క్సుశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ డి. ఎల్. మజుందార్ ఆర్థిక మహాసభలో నేడు "పరిశ్రమలను జాతీయం చేయడం" అనే విషయంపై ఒక వ్యాసాన్ని చదువుతూ, కేవలం ఆశయంకోసం కాకుండా, దేశంలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పరిశ్రమలను జాతీయం చేయడానికి గల హద్దుపద్దులను వివరించాడు.

సిద్ధాంతం కోసం మాత్రమే కాక, ఆచరణయోగ్యమైన ఆర్థిక పురోభివృద్ధిదృష్ట్యా జాతీయం చేయడమనే విషయాన్ని పరిశీలించి లెక్కలు తేల్చవలసివుంటుందని అన్నాడు.

మనదేశంలో ఇటీవల రాజకీయాలలో కలిగిన మార్పులు ఆర్థిక విషయాలను గురించిన మన భావాలలోకూడా ప్రతిబింబించక తప్పదని, అంటూ మజుందార్ ఇంకా యిలా అన్నాడు:—

"రాజకీయపక్షాలు ప్రజాసమర సందర్భంలో ఉద్రేకోత్సాహాలతో ఆర్థిక విషయంగా చేసిన వాగ్దానాలు ఆచరణయోగ్యాలు కాగలవా, కావా అవి సహేతుకాలా, కావాఅని మనం పునఃపరిశీలన జరపాలి.

"ఇంతవరకు మనదేశంలో జాతీయకాకరణ దృష్టి ప్రధాన సాంఘిక విషయాలవరకే పరిమితమై వుండినదని మనం సాంఘికార్థిక విషయ పరిశీలన జరిపితే వ్యక్తం కాగలదు. ప్రధాన సాధన సంపదభివృద్ధిని ఇంతవరకు ప్రభుత్వమూ, ప్రత్యేక వ్యక్తులూ కూడా ఉపేక్షించారు. పరిశ్రమలను జాతీయం చేయడాన్ని గురించి ఇటీవల ఇండియా ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రస్తుత దేశ పరిస్థితులకు అనుగుణంగా లేదని నా అభిప్రాయం.

"సమర్థంగానూ, ఆర్థిక విధానంతోను అధికోత్పత్తి జరుపడానికి పరిశ్రమలను జాతీయం చేయడం సాధనం మాత్రమే కొన్ని రాజకీయ పక్షాలు మాత్రం జాతీయం చేయడమనేదే పరమ ప్రయోజనంగాను ఆర్థిక విధానోద్దేశంగాను భావిస్తున్నవి. స్వతంత్రభారతంలో ఈ విషయమై జరుగుతున్న చర్చలు ఆయా రాజకీయ పక్షాల సిద్ధాంతాలకు అనుగుణంగా జరుగుతున్నవి ఆ చర్చలలో సిద్ధాంతానికి వాదానికి సంబంధం కనిపించదు వెంటనే ఆచరణయోగ్యంకాక, ఎప్పుడో కాలచక్రంలో ఆచరించబడే సిద్ధాంతాలకంటే, వెంటనే ఆచరణయోగ్యమైన అభివృద్ధి ప్రణాళికవల్ల ప్రజాసామాన్యానికి హితం చేకూరగలదని నా అభిప్రాయం."

ఆర్థిక మహాసభాధ్యక్షుడు

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ఎన్నిక

హైదరాబాద్, డిశెంబర్ 28—

అఖిలభారత ఆర్థిక మహాసభాధ్యక్షుడుగా ఢిల్లి విశ్వవిద్యాలయాచార్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావ్ ఎన్నుకోబడ్డాడు.

ఆర్థిక మహాసభ సమావేశాలు నేటితో ముగిశాయి. మరుసటి సమావేశం వాల్తేర్‌లో జరుపడానికి నిశ్చయించుకున్నారు.

శిఖ్ఖుల కోర్కెలు

సర్దార్ పటేల్‌వద్దకు రాయబారం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, డిశెంబర్ 28—

తూర్పు పంజాబు, పశ్చిమబెంగాలులోని మైనారిటీవర్గాల హక్కులను గురించి పరిశీలించడానికి గురువారంనాడు మధ్యాహ్నం మైనారిటీల హక్కుల సలహాసంఘ సమావేశం జరుగుతుంది. ఈలోగానే ఆ సంఘం అధ్యక్షుడు సర్దార్ పటేల్‌ను ఐదుగురు ప్రతినిధులతో శిఖ్ఖుల రాయబారవర్గంవారు కలుసుకుంటారు. శాసన సభ్యులుగా వున్న ప్రముఖ శిఖ్ఖు నాయకులందరూ సర్దార్ బలదేవ్‌సింగ్ ఇంటిదగ్గర నేటి మధ్యాహ్నం సమావేశమై ఈ నిర్ణయానికి వచ్చారు. సర్దార్ పటేల్‌ను కలుసుకొనే రాయబార వర్గంలో కేంద్ర ప్రభుత్వం రక్షణశాఖ మంత్రి సర్దార్ బలదేవ్ సింగ్, కేంద్రశాసనసభ కాంగ్రెస్‌పార్టీ మాజీ- చీఫ్ విప్ జోగింద్రసింగ్ జ్ఞాని గురుముఖుసింగ్, ముసఫర్ ఉజ్జల్‌సింగ్, తూర్పుపంజాబ్ హోం శాఖామంత్రి శ్రీ స్వర్ణసింగ్ మొదలగు ప్రముఖులు వున్నారు.

ఈ కింది తమ కోర్కెలను ఈ రాయబార వర్గంవారు సర్దార్ పటేల్‌కు తెలియజేస్తారని తెలుస్తున్నది:—(1) తూర్పు పంజాబునుంచి గుర్గాన్‌ను విడదీయాలి. (2) భాషా బోధన, విద్యా ప్రచారానికిగాను తూర్పు పంజాబును పంజాబీ భాషా ప్రాంతం- నాన్- పంజాబీ భాషా ప్రాంతంగా ప్రాంతీయ విభజన చేయాలి. (3) శిఖ్ఖులు మెజారిటీగా లేని ప్రాంతాలలో లక్షకు ఒకసీటు చొప్పున శాసనసభలలో శిఖ్ఖులకు అధిక ప్రాతినిధ్యం వుండాలి. అనగా జనాభా ప్రాతిపదికపై నిర్ణయం అగు సీట్లుగాక అదనంగా ఈ సీట్లుకూడా కావాలి.

వీటినిగురించి డిశెంబర్ 30 వ తేదీన సమావేశమగు మైనారిటీ కమిటీవారు పరిశీలనలు చేస్తారు.

సర్దార్ బలదేవ్‌సింగ్ ఇంటిదగ్గర జరిగిన సమావేశంలో జ్ఞాని కర్తార్‌సింగ్ కూడాపాల్గొన్నారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 310
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
31-12-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

138 యేళ్ల పడుచువాడు

మాస్కో, డిశెంబర్ 28 —

సఫర్ గుసీనోగ్లీ అనే కాకేసియన్ నివాసి తన కొడుకుల, మనుమల, మనిమనుమల, అని మనుమల సమక్షంలో 138 వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నాడు. ఇతడి పుత్ర పౌత్ర ప్రపౌత్రాదులు మొత్తం 98 మంది. నెపోలియన్ దండయాత్ర కాలంనాటికి ఇతడికి రెండుసంవత్సరాలు. రష్యన్ విప్లవంనాటికి 107 సంవత్సరాలు. సఫర్ గుసీనోగ్లీ ఇప్పటికీ మంచి ఆరోగ్యంగా వున్నాడు. ఇతడు బాకు సమీపాన గొర్రెల కాపరి.

జామీనుపై జపాన్ మాజీ ప్రధాని విడుదల

టోకియో, డిశెంబర్ 28 —

జపాన్ మాజీప్రధాని హితోషి ఆషిదాను నేడు జామీనుమీద విడుదల చేశారు.

డిశెంబర్ ఏడవతేదీని ఆయనను అరెస్టుచేసి నప్పటినుంచి నేటివరకు జెయిలులో డిటెయిన్ చేశారు.

షోవాడెంకో ఎరువుల ఫ్యాక్టరీకేసులో పెద్దపెద్ద మొత్తాలను లంచం పుచ్చుకున్నాడని డిశెంబర్ 16 వ తేదీని ఆయనపై నేరారోపణ చేశారు.

చీము నెత్తురులుగాని, సిగ్గుశరాలుగాని లేని భద్రతాసంఘం

ఇండొనీసియా విషయమై డచ్‌వారు తన తీర్మానాలను గడ్డిపోచతో సమానంగా చూడగా కిమన్నాస్తి

టెలిఫోన్‌ద్వారా వివాహం

మిలాన్, డిశెంబర్ 28 —

డినా మక్కెస్టా అనే 21 సంవత్సరాల ఇటాలియన్ యువతి అమెరికాలో ప్రవేశించరాదని న్యూయార్క్ వలస శాఖాధికారులు ఉత్తరువు చెయ్యగా, ఆమె ఇటలీకి తిరిగివచ్చి, అమెరికన్ వైమానికుడు జాన్-కెంట్‌ను ట్రాన్స్ అట్లాంటిక్ టెలిఫోన్‌ద్వారా వివాహమాడింది.

యుద్ధంపూర్తిఅయినట్టైనన్ని, త్వరలోనే ప్రజా నాయకుల విడుదల విషయం ఆలోచిస్తామని డచ్ ప్రతినిధి ప్రకటన

పారిస్, డిసెంబర్ 27 —

నెదర్లాండ్స్ ప్రతినిధి వాన్‌రోయెన్, "ఇండొనీసియాలో సైనికచర్య పూర్తి కావచ్చినట్టే" అని, "కొంతమంది ఇండొనీసియన్ నాయకులపై విధింపబడిన నిర్బంధాలు త్వరలోనే తొలగింపబడగలవ"ని నేడు భద్రతాసంఘంలో ప్రకటించారు.

ఈ ప్రకటనద్వారా డచ్ ప్రభుత్వం భద్రతాసంఘ ఆదేశాన్ని బాహాటంగా ధిక్కరించిందని పలువురు సభ్యులు పేర్కొన్నారు. ఇండియా ప్రతినిధి శ్రీ బీమాఖాన్ దేశాయ్ డచ్‌వారు భద్రతాసంఘపు ఉత్తరువులను అణుమాత్రమైనా జంకు గొంకు లేకుండా స్పష్టంగా త్రోసిరాజన్నారని ఉద్ఘాటించారు.

నేటితో పారిస్‌లో భద్రతాసంఘ సమావేశాలు పరిసమాప్తమైనాయి. తిరిగి 1949, జనవరి 6 వ తేదీని లేక్ సక్సెస్‌లో సమావేశం కావడానికి నిశ్చయించారు.

నేటి భద్రతా సంఘం సమావేశంలో డచ్ ప్రతినిధి ముష్యూర్‌వాన్ రోయెన్ ఇలా అన్నారు:

"నెదర్లాండ్స్ సేనలకు సంబంధించినంతవరకు జావాలో సైనిక చర్యలు మహా ఆలస్యమైతే డిశెంబర్ 31 వ తేదీ అర్ధరాత్రితో నిలిచిపోగలవు.

...సీసియాకు పంపించడానికి నెదర్లాండ్స్ ప్రభుత్వం నిశ్చయించింది.

"ఇండొనీసియాలో గల మిత్రరాజ్యసమితి సైనిక పరిశీలకులకు, వారి పరివారానికి, విదేశ ప్రభుత్వాల ప్రతినిధులకు (కాన్సల్స్) సాధ్యమైనంతవరకు సమస్త సదుపాయాలు సమకూర్చ..."

ప్రముఖ ఇండొనీసియన్ల హత్య

(మిగతా 2 వ పేజీలో)

యుద్ధ విరమణోత్తరువు రిపబ్లికన్‌లకు ఇంకా అందనేలేదట

మధ్యవర్తిత్వ సంఘం నివేదిక

పాలస్తీనాలో ఇరాక్ సేనలచే యుద్ధప్రారంభం

గాజా కోస్తాపై యూదుసేనల కాల్పులు

ఈజిప్టులోనికి యూదియ సైన్యాల ప్రవేశం: భద్రతాసంఘంలో బ్రిటన్ ఆరోపణ

నెగెవ్‌రంగంలో యుద్ధం వెంటనే నిలిపివేయాలని యూదు, అరబ్ పక్షాలకు కొత్త ఉత్తరువు

పారిస్, డిశెంబర్ 29 —

ఇజ్రాయెల్ సైన్యాలు ఇప్పుడు ఈజిప్షియన్ భూభాగంలో వున్నట్లు కెయిరోలోని బ్రిటిష్ రాయబార కార్యాలయంనుంచి తనకు కబురువచ్చిందని మిస్టర్ హెరాల్డ్ బీలీ (బ్రిటన్) నేటి మధ్యాహ్నం భద్రతాసంఘ సమావేశంలో పేర్కొన్నారు...

(మిగతా 3 వ పేజీలో)

ఈజిప్షియన్ విప్లవకారులపై తీవ్రచర్యల ప్రారంభం

కెయిరో, డిశెంబర్ 28 —

ఈజిప్షియన్ విప్లవకారులు భావిలో రాజకీయ నాయకులపై హత్యాకాండ జరపకుండా అబ్దుల్ హమీద్‌పాషా నాయకత్వాన నూతన మంత్రివర్గం నేడు తీవ్రంగా చర్యలు తీసుకోనడం ప్రారంభించింది.

కెయిరోలోని విశ్వవిద్యాలయం అనిర్ణయంగా మూసివెయ్యబడగలదని నేడు మంత్రివర్గం ప్రకటించింది.

ఈజిప్షియన్ విద్యార్థులు అనేక అసమ్మతి ప్రదర్శనలు చెయ్యడంచేత ప్రభుత్వం ఇదివరకే చాలా విశ్వవిద్యాలయాలను, పాఠశాలలను మూసివేసింది.

...ప్రమాదం కలదనీ ఇక్కడి రాజకీయవర్గాలవారు భయం చెందుతున్నారు.

ముఖ్యంగా పాలస్తీనా, సూడాన్ సమస్యలపై "ముస్లిం సోదరసమితి"వారు ఆగ్రహావేశ పరవశులవుతున్నారు. ఈ సమితిని నెలరోజుల క్రిందట ఈజిప్షియన్ ప్రభుత్వం నిషేధించినప్పటికీ, షేక్ హసన్ ఎల్‌బన్నా నాయకత్వాన వీరు రహస్యంగా... ప్రస్తుత ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఇంకా పనిచేస్తున్నారని నమ్మబడుతున్నది.

మాజీ ప్రధానిభార్యకు మనువర్తి

నోక్రాషీ పాషా అంత్యక్రియలు

పరూక్‌రాజుకూడా హాజరు

చైనా: కమ్యూనిస్టులతో ముఖాముఖీగా రాజీ చర్చలకు నాన్‌కింగ్‌లో యోచనలు

సమాలోచనలు ప్రారంభంకాగానే పదవినుంచి తప్పుకోనడానికి చాంగ్ కై-షేక్ సంసిద్ధత

యుద్ధాపరాధులుగా చాంగ్ ప్రభృతుల నిర్ణయం

అమెరికా ఆందోళన

ఫార్మోజాకు గవర్నరుగా జనరల్ చెంగ్ నియామకం

చైనా కొత్త ప్రెసిడెంట్

"న్యూయార్క్ టైమ్స్" వ్యాఖ్య

కొత్త ప్రభుత్వ విధానం

పార్లమెంట్‌లో సన్‌ఫో ప్రకటనకు కాలనియతిలేని వాయిదా

చైనా అంతర్యుద్ధం:

టీన్‌సిన్ దగ్గర భీషణ సమరం

తంకూదగ్గర కమ్యూనిస్టు సన్నాహాలు

చైనా-బర్మా సరిహద్దుల రక్షణకు కచిన్ సేనల హుటాహుటి పయనం

బర్మా మంత్రి ప్రకటన

ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణా చర్య

విచారణసంఘం నియామకం

మద్రాసు, డిసెంబర్ 30—
ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణచర్య తీసుకొనే సందర్భంలో విచారణ జరపడానికి శ్రీ ఓ. అనంతాచారి (స్పెషల్ ఆఫీసర్ ఫర్ డిపార్టుమెంటల్ ఎన్‌క్వైరీస్) శ్రీ ఎమ్. రామచంద్రరావు నాయుడు (జిల్లా సెషన్స్‌జడ్జీ పదవినుంచి విరమించినవారు) గార్లతో ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించింది. అనంతాచారిగారు ఈ సంఘానికి అధ్యక్షునిగా వ్యవహరిస్తారు.

వీరిద్దరూ వచ్చే జనవరి ఒకటవ తేదీనుంచి సంవత్సరంపాటు ఆ పదవిలో వుంటారు.

మద్రాసు, డిసెంబర్ 30—
సినిమా థియేటర్ల యజమానులు ఒకే ప్రదర్శనలో 15,000 అడుగులకుమించి సినిమాల చిత్రాలను ప్రదర్శించరాదని లోగడ జారీచేసిన ఉత్తరువు జనవరి ఒకటవ తేదీనుంచి కాక మార్చి ఒకటవ తేదీనుంచి అమలులోకి రాగలదని ప్రభుత్వం నేడు ప్రకటించింది. మార్చి ఒకటవతేదీ తర్వాత సెన్సార్ చేయబడే ఫిలింలను ఈ ఉత్తరువు వర్తింపజేయబడుతుందన్నమాట.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 డిసెంబర్ 31, శుక్రవారం

"పేరు గొప్ప, ఊరు దిబ్బ"

భద్రతా సంఘానికి చీము నెత్తురులు లేవు, సిగ్గు శరాలు లేవు, మానాభిమానాలు లేవు. కానిచో తన విస్పష్టాదేశాలను డచ్‌వారు గడ్డిపోచవలె చూడగా అది మిన్నకుండేదా?

ఇండొనీసియాలో వెంటనే యుద్ధ విరమణ జరగాలని అది తీర్మానం చేసి నేటికి (గురువారంనాటికి) ఆరు రోజులైంది. అయినా, నేటికీ యుద్ధ విరమణ జరగనేలేదు.

ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకుల విడుదల 24 గంటలలో జరగాలని అది తీర్మానించి అప్పుడే 48 గంటలైంది. అయినా, ఇప్పటికీ వారి విడుదల జరగనేలేదు.

ఇది తనను ధిక్కరించడం కాదా?

పైపెచ్చు, మీ తీర్మానాలను పరిశీలిస్తున్నామని, యుద్ధం ముగింపు ఘట్టంలో పడుతున్నదని, స్వేచ్ఛ అరికట్టబడిన ఇండొనీసియన్ నాయకులలో కొందరికి త్వరలోనే తిరిగి స్వేచ్ఛ యివ్వబడుతుందని డచ్‌వారు "నాలిక కొన మాటలను" చెబుతున్నారు. ఇది భద్రతా సంఘాన్ని ధిక్కరించడమే కాక, అవమానించడం నయితం కాదా?

అయినా, కిమన్నాస్తిగా భద్రతా సంఘం మిన్నకున్నమీదట దానికి చీము నెత్తురులు కలవనుకోగలమా? సిగ్గు శరాలు కలవనుకోగలమా? మానాభిమానాలు కలవనుకోగలమా?

మరి వారానికి (జనవరి 6 వ తేదీని) భద్రతాసంఘం లేక్‌సక్సెస్‌లో సమావేశం కాగలదట. అప్పటికి మొత్తం ఇండొనీసియా ఆక్రమణ పూర్తికాగలదు; పెక్కుమంది ఇండొనీసియన్ ప్రజానాయకుల హత్య పూర్తికాగలదు. అప్పుడిక శవపంచాయితీ చేయవచ్చు: రోగి మరణించినందున వైద్యుడు చేయగలిగింది ఏమీ కానరాదని తీర్పు చెప్పవచ్చు.

ఇంతకంటె కపటాన్ని ఊహించగలమా? దీన్ని మించిన నైచ్యం వుండగలదా?

అయితే, ఈ హేయవర్తన భద్రతా సంఘానికి కొత్త కాదు. దాని పేరు గొప్పదే కావచ్చు; దాని లక్ష్యాలు పెద్దవే కావచ్చు. అయినా, దానిలో బలం ఖూనీలో, దోపిడిలో డచ్‌వారికి వీసంవాసిగానైనా తీసిపోని రాజ్యాలవారిదే. డచ్‌వారు ఇండొనీసియాలో చూపుతున్న కిరాతకత్వానికి మలయాలో బ్రిటిస్ వర్తన ఏవిధంగా భిన్నం? దానికి మొరాకోలో, మెడగాస్కర్‌లో, ఇండో-చైనాలో ఫ్రెంచివారి వర్తన ఏ విధంగా భిన్నం? దానికి, కాంగోలో బెల్జియం వర్తన ఏ విధంగా భిన్నం? వారి వలె వీరుకూడా ఆ తానులో ముక్కలే కాదా? అయినప్పుడు ఇండొనీసియా సమస్యపట్ల భద్రతా సంఘం ప్రస్తుత వైఖరి—ఎంత హేయమైనదైనా—ఆశ్చర్యకరమైనది మాత్రం కాదు గదా?

మేము ఈ మధ్యనే ఒక సంపాదకీయంలో వివరించినట్లు భద్రతా సంఘం పేరుకు ప్రపంచసంస్థ రావచ్చు. కాని, నిజానికి అది పాశ్చాత్యదేశాలకు భద్రత కూర్చగల సంస్థ మాత్రమే. తక్కిన ప్రపంచానికి సంబంధించినంతవరకు అది—ఆ మధ్య సర్దార్ వల్లభాయ్‌పటేల్ అపహసించినట్లు—అభద్రతా సంఘమే.

ప్రపంచ చరిత్ర ప్రస్తుత పరిణామాల దృష్ట్యా, మానవాళి ప్రస్తుత జీవితవిధానం దృష్ట్యా, ప్రపంచ శాంతి, భద్రతల రక్షణకు మిత్రరాజ్యసమితిని, భద్రతా సంఘాన్ని పోలిన అంతర్జాతీయ సంస్థలు ముఖ్యావసరమనే విషయాన్ని కాదనడానికి మేము ప్రయత్నించడంలేదు. అట్టి ప్రయత్నాన్ని చేయడం హ్రస్వదృష్టే కాగలదు; విజ్ఞతా శూన్యతే కాగలదు.

అంతర్జాతీయ సంస్థలద్వారా అంతర్జాతీయ సహకారం జరగకపోతే, మానవజాతి స్వయాపనాశనమైపోగల ప్రమాదం కలదనడం నిర్వివాదం.

కాని, నేటి అగ్రరాజ్యాల స్వార్థచింత చావనంతవరకు, వాటి దుష్టవైఖరి మార్పు చెందనంతవరకు, ఏ పేరుతో, ఎంతటి విశిష్ట లక్ష్యాలతో, ఏ అంతర్జాతీయ సంస్థను ప్రారంభించినప్పటికీ అది ఇతఃపూర్వపు నానాజాతి సమితివలె కావలసిందే; ఇప్పటి మిత్రరాజ్యసమితివలె కావలసిందే.

అగ్రరాజ్యాలలో స్వార్థచింత చావడం ఆ స్వార్థచింతా సాధనకు తక్కిన ప్రపంచం అవకాశం మిగల్చనప్పుడే; వాటి దుష్టవైఖరి వాటికే ప్రమాదకరం చేయబడినప్పుడే; ఇది జరగడం ముఖ్యంగా ఆసియా ప్రజాకోటి, ఆఫ్రికా ఆదివాసికోటి అరిభయంకరమైనప్పుడే.

ఈలోపున కేవలం డచ్‌వారు మాత్రమే కాకుండా, ప్రతి ఇంపీరియలిస్టు దేశంవారు తమను సవాల్ చేస్తున్నారని ప్రాచ్యప్రపంచం వాసులు గుర్తించాలి; ఇండొనీసియాకు మాత్రమేకాకుండా మొత్తం ఆసియాకే ముప్పు వాటిల్లనున్నదని వారు గుర్తించాలి. ఇంతే చాలదు. వారు వెంటనే కార్యోన్ముఖులు కావాలి కూడా. బర్మా ప్రధాని మిస్టర్ థాకిన్‌నూ సూచించిన ఆసియా మహాసభను జరపడంలో మరి విలంబన జరుగరాదు.

రాజమండ్రి జైలునుంచి కమ్యూనిస్టుల పలాయనం

మరికొన్ని వివరాలు

(మన విలేఖరి)

రాజమండ్రి, డిసెంబర్ 30—
రాజమండ్రి సెంట్రల్ జైలులోనుంచి డిశెంబర్ 28 వ తేదీ రాత్రి ఎనమందుగురు కమ్యూనిస్టు ఖైదీల పలాయనం సందర్భంలో మరికొన్ని వివరాలు తెలుస్తున్నవి. జైలులో విద్యుచ్ఛక్తి సరఫరా తెగిపోయిన సందర్భంలో, దీనిని అవకాశంగా తీసుకుని ఖైదీలు పారిపోయారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ సందర్భంలో రాజమండ్రిలో ఇళ్ళసోదా జరిగింది. తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల పోలీసు సూపరింటెండెంట్లు, ఇక్కడికి విచ్చేసి ఖైదీల అన్వేషణకై ఏర్పాటుచేశారు.

కౌలు బకాయిలమీద వడ్డీ తగ్గింపు

రైతు ఋణ విమోచనకు ప్రభుత్వం ఏర్పాట్లు

మద్రాస్, డిసెంబర్ 29—
రైతు ఋణనివారణచట్టం (1938) న్ని తిరిగి సవరణచేయడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించి నేడు ఒక బిల్లును ప్రకటించింది.

రైతు ఋణనివారణచట్టంలో "అప్పు" అన్న పదాన్ని 1908 నాటి ఎస్టేటుల్యాండు ఆక్టులోని "రెంటు"కుకూడా అన్వయింపచేయడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడింది. "రెంటు" అన్నపదం ఎస్టేటుల్యాండు ఆక్టులో చేసిన నిర్వచనం ప్రకారం అన్వయింపడం జరుగుతుంది:—

ఈ బిల్లు లక్ష్యాలు, ఉద్దేశ్యాలను గురించి ఈ క్రిందివిధంగా వివరణ జరిగింది:—

"రైతు ఋణ నివారణ చట్టం అమలులోకి వచ్చిన తరువాత రైతు తీసుకున్న అప్పుమీద పెరిగిన వడ్డీని తగ్గించడానికి ఆ చట్టంలోని 13 వ సెక్షన్‌ద్వారా అవకాశం కలిగించబడింది. సాలుసరి వడ్డీ నూటికి 6¼ వంతుకు మించి వుండరాదని ప్రభుత్వంలో నిర్ణయం జరిగింది. 1948 జులైలో ఇది 5½ వంతుకు మార్చడం జరిగింది."

"ఈ చట్టంలోని మూడవ సెక్షన్‌లో "అప్పు" అన్న పదనిర్వచనలో ఎస్టేటు ల్యాండు ఆక్టులోని నిర్వచనం ప్రకారం "రెంటు" చేరదు. గనుక, రైతు ఇవ్వవలసిన "రెంటు" మీద పెరిగిన వడ్డీని తగ్గించడానికి (కౌలు బకాయిలమీద పెరిగిన వడ్డీ తగ్గింపుకు) వీలులేకుండా వుంది.

"రైతులు ఇంకా ఋణగ్రస్తులుగానే వున్నారు. గనుక ప్రభుత్వ సహాయంలేనిదే వారు పూర్తిగా ఋణవిముక్తులు కాలేరు. కనక రైతు ఋణనివారణ చట్టానికి ఈ సవరణ ప్రతిపాదించాలని నిశ్చయం జరిగింది."

ఆంధ్రప్రభ

ఇండియన్ యూనియన్ కార్యనిర్వహణాధికారాల వివరణ: రాజ్యాంగ విధానంలోని 60 వ సూత్రానికి పరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 30—
ఇండొనీసియా, ఈజిప్టులలో ఇటీవల జరిగిన దాడుల విషయంలో ఇండియాప్రభుత్వం అనుసరిస్తున్న విధానంగురించి చర్చించే నిమిత్తం శ్రీ మహావీరత్యాగి ఒక అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదనకు నోటీసు యివ్వగా దానిని నేడు రాజ్యాంగ పరిషత్తులో ఉపాధ్యక్షుడు డాక్టర్ హెచ్. సి. ముఖర్జీ ప్రకటించారు.

రాజ్యాంగ పరిషత్తు నియమ నిబంధనావళి ప్రకారం అట్టి ప్రతిపాదనకు ఆస్కారంలేదు కనుక తాను దానిని త్రోసిపుచ్చుతూ రూలింగ్ యిచ్చాననికూడా ఆయన అన్నాడు.

ఆ రోజున చర్చించవలసిన విషయాలలో లేని అంశం గురించీ, పరిషత్తు కార్యకలాపాలకు సంబంధించని విషయంగురించి చర్చ జరిపే నిమిత్తం అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదనలు చెయ్యకూడదని నిర్దేశిస్తున్న నియమంప్రకారం ఈ రూలింగ్ యివ్వబడింది.

అనంతరం, కేంద్రప్రభుత్వాధికారాలకు సంబంధించిన 60 వ సూత్రాన్ని పరిషత్తు ఆమోదించింది.

ఈ సూత్రానికి మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ పండిట్ హృదయనాథ్ కుంజ్రూలు ప్రతిపాదించిన సవరణలను పరిషత్తు నిరాకరించింది.

"కాంకరెంట్ లిస్ట్"లోని విషయాలను గురించి (కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండుకూడా శాసన నిర్మాణం చేసే విషయాలు) చెయ్యబడే శాసనాలను అమలుపరచే బాధ్యత రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలకు మాత్రమే వుండాలి కాని, కేంద్ర ప్రభుత్వానికి మాత్రం అందులో జోక్యముండకూడదని మిస్టర్ ఇస్మాయిల్ ప్రతిపాదించిన సవరణ తాత్పర్యం.

"కాంకరెంట్ లిస్ట్"లోని కొన్నికొన్ని విషయాలలో కేవలం పుత్రపుత్రులు జారీచెయ్యడానికి మాత్రమే కేంద్రప్రభుత్వానికి అధికారం వుండాలని పండిట్ కుంజ్రూ సవరణ తాత్పర్యం.

సూత్రాన్ని యథాతథంగానే వుంచడం సముచితమని డాక్టర్ అంబేడ్కర్ సమాధానమిచ్చిన పిమ్మట పరిషత్తు ఈ రెండు సవరణలను త్రోసిపుచ్చింది.

సూత్రంపై తిరిగి నేడు చర్చ ప్రారంభం కాగానే మిస్టర్ పోకర్ సాహెబ్ మాట్లాడుతూ, ఇలా అన్నాడు:

"కాంకరెంట్ లిస్ట్‌లోని విషయాలలో శాసన నిర్మాణం చెయ్యడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారమున్నప్పటికీ, ఆ శాసనాలను అమలుపరచే అధికారాన్నిమాత్రం రాష్ట్ర ప్రభుత్వాలకే విడిచిపుచ్చాలని నా అభిప్రాయం. మన రాజ్యాంగ విధానం ఫెడరల్ పద్ధతి ప్రకారం రూపొందాలంటే ఇది చాలా అవసరం."

"కొంతమంది సభ్యులు ఈ విధంగానే అభిప్రాయపడుతున్నారు. కాని, వారు తమ భావాలను పైన ప్రకటించలేక పోతున్నారనే విషయం మనందరికి తెలిసినదే. (పార్టీ విప్‌లను గురించి, ఈ ప్రస్తావన.)

ఈ సవరణలను సమర్థించాలని నిజంగా తాము భావించేటట్లయితే, సభ్యులు తప్పకుండా వాటిని బలపరచాలని నా విజ్ఞప్తి."

రెండు సవరణలను కూడా శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రతిఘటిస్తూ ఇలా అన్నాడు:

"ఈ సవరణలను రెండింటినీ ముస్లిం సభ్యులు రాజకీయ కారణాలవల్ల సమర్థించారు. అసలు ఈ సూత్రాన్ని కనుక ఆమోదించేటట్లయితే, ఫెడరల్ రాజ్యాంగవిధానమంతా హాస్యాస్పదం కాకమానదనడం సరికాదు.

"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వుండగల అధికార పరిమితులను రాజ్యాంగ రచనా సంఘం బహుజాగరూకతతోనే నిర్ణయించింది

"మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ ముస్లింలీగ్ అధ్యక్షుడనీ, మిస్టర్ జిన్నాకు వారసుడంటివాడనీ నేను విస్మరించజాలను. ముస్లింలీగ్‌కు పెత్తనం కలిగివుండే కాలంలో లీగర్లకు స్వేచ్ఛ నొసగే నిమిత్తం రాష్ట్రాల అధికారాలు గతంలో విస్తృత పరచబడినాయి. ఇప్పుడు పరిస్థితులు మారిపోయినాయి. అందువల్ల అసలు సూత్రాన్ని పరిషత్తు ఆమోదించగలదని ఆశిస్తున్నాను.

అంబేడ్కర్ వివరణ

అంతట డాక్టర్ అంబేడ్కర్ చర్చకు బదులు చెబుతూ ఇలా అన్నాడు:

'ఈ రెండు సవరణలలో దేనినికూడా నేను ఆమోదించజాలను అసలు సూత్రం ప్రకారం పరిస్థితి ఎలా వుంటుందో, ఈ సవరణలను ఆమోదించినప్పుడు పరిస్థితి ఎలా వుంటుందో సభ్యులు తెలిసికోవాలి.

"కాంకరెంట్ లిస్ట్‌లోని అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఏది శాసన నిర్మాణంచేసినా, దానిని అమలుపరచే అధికారం రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలకేవుంటుందనీ, అయితే, ఏదైనా ప్రత్యేక సందర్భంలో ఆ అధికారాన్ని కేంద్రప్రభుత్వమే చెలాయించవచ్చుననీ అసలు సూత్రం నిర్దేశిస్తున్నది.

"మిస్టర్ ఇస్మాయిల్ ప్రతిపాదించిన సవరణ ఇట్టి అధికారం కేంద్రప్రభుత్వానికి ఎంతమాత్రం వుండకూడదని నిర్దేశిస్తున్నది.

"కాంకరెంట్ లిస్ట్‌లోని అంశాల విషయమై చెయ్యబడే శాసనాలను ఏవిధంగా అమలుపరచాలో మాత్రం కేంద్రప్రభుత్వం రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలకు పుత్రపుత్రులు జారీచెయ్యవచ్చునని పండిట్ కుంజ్రూ సవరణ నిర్దేశిస్తున్నది.

"పండిట్ కుంజ్రూ సూచించిన మార్పు నిజంగనే 1935 వ సంవత్సరపు చట్టంలో పొందుపరచబడి వున్నది. ఇలా ఎందుకు జరిగిందో చెప్పడానికి చాలా గాథ వున్నది. వెనుక మొదటి రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సులో ముస్లిం ప్రతినిధులు, పట్టుబట్టినందువల్ల, రాష్ట్రాలకు ఇట్టి విస్తృతాధికారాలను ప్రసాదిస్తూ, ఇండియా మంత్రి 1935 వ సంవత్సరపు చట్టంలో ఇట్టి నిబంధనను పొందుపరచాడు. ఇది కేవలం ముస్లిములకు కలిగించబడిన ఒక సౌకర్యంగా మాత్రమే మనం పరిగణించాలి తర్వాత, యుద్ధ సమయంలో ఇండియా మంత్రి పార్లమెంట్ చేత మరొక కొత్త సెక్షన్‌నుకూడా ఆమోదింప జెయ్యవలసివచ్చింది. అవసరమైన పక్షంలో రాష్ట్ర, సంస్థానప్రభుత్వాల పరిపాలనను స్వాధీనంచేసుకోడానికికూడా కేంద్రప్రభుత్వానికి ఈ సెక్షన్‌వల్ల అధికారం కలుగుతున్నది అంటే, అంతమాత్రం దేశ శ్రేయస్సుకు ప్రతికూలంగా వుందని ఇండియా మంత్రికూడా గుర్తించాడన్నమాట."

ఇండోర్‌లో దోపిడి సందర్భంలో అరెస్టులు

కర్ఫ్యూ పొడుగింపు

ఇండోర్, డిసెంబర్ 29—
ఇండోర్‌లో నేటి మధ్యాహ్నం ఒక దుకాణంలో దోపిడి జరిగిన సందర్భంలో దాదాపు 40 మందిని పోలీసులు అరెస్టుచేశారు. అంతకు తప్ప నగరంలో ఎక్కడా అల్లరులు జరగలేదు. నిన్నటి అల్లరుల సందర్భంలో గాయపడినవారొకడు ఆసుపత్రిలో నేటి ఉదయం మరణించాడు. ఇప్పటికి మొత్తం నలుగురు మరణించారు. ఒక స్త్రీతో సహా 11 మంది గాయపడినారు.

నిన్న 18 దుకాణాలలో దోపిడి జరిగింది రెండు దుకాణాలను, ఒక ఇంటిని దుండగీండ్రు దగ్ధపరచినారు. ఇక్కడ మొత్తం 200 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

కల్లోల కారణం

కల్లోల కారణంగురించి జిల్లా మేజిస్ట్రేటు నిన్న ఈ క్రింది ప్రకటనచేశాడు: పండిట్ లీలారామ్ అనునతడు ఇద్దరుశరణార్థులను వారికుటుంబాలతో సహా తీసుకువచ్చి డాక్టర్ బషీర్ ఇంటిలో వారినివుంచాడట, ఆ ఇంటిలోని ముస్లిం కాలురను అతడు బైటికి గెంటివేశాడట, ఆ ఇంటిలో కొంతకాలంగా డాక్టర్ బషీర్ కుటుంబం నివసిస్తున్నదట.

"ఆరోజు సాయంకాలం ఒక శరణార్థి ఆకస్మాత్తుగా మరణించాడు, అంతట వాన్ని పోలీసులు తీసుకుపెళ్ళి ఉదయంవేళ పంచాయితీ చేయించదలచినారు. కొందరు శరణార్థులు పంచాయితీ జరిగే సమయంలో హాజరుకావలచినారు. కాని, అందుకు జిల్లా మేజిస్ట్రేటు, మెడికల్ ఆఫీసర్ సమ్మతించలేదు. అంతట అక్కడ చేరిన శరణార్థులు కల్లోలానికి దారితీసి, ఇళ్లు దగ్ధపరచడానికి ప్రయత్నించారు.

44 గంటల అనంతరం రేపు ఉదయం 8 గంటలకు కర్ఫ్యూను తొలగిస్తారు. తరువాత మూడు రోజులు వరుసగా రోజూ చీకటిపడినది లగాయతు తెల్లవారేవరకు కర్ఫ్యూ అమలు జరుగుతుంది.

ఇండోర్‌లో ప్రశాంత పరిస్థితి

ఇండోర్, డిశెంబర్ 30—
ఇండోర్‌లో మంగళవారం రాత్రి లగాయతు 48 గంటలసేపు ప్రవేశపెట్టిన కర్ఫ్యూను నేటి ఉదయం 8 గంటలకు తొలగించారు. రెండు రోజులుగా నిర్జనంగావున్న వీథులలో తిరిగి జన సంచారం నేడు కనిపించింది. నేడు కార్మికులు తిరిగి ఫ్యాక్టరీలకు వెళ్ళారు. దుకాణాలనుకూడా క్రమక్రమంగా తెరుస్తున్నారు.

నేడు కర్ఫ్యూను తొలగించిన వెంటనే, ఒక దుకాణంలో దోపిడి జరిగింది అప్పుడు పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. దోచుకోబడిన వస్తువులు చాలావరకు పోలీసులు దుండగీండ్రనుంచి స్వాధీనపరుచుకున్నారు. అరెస్టు చేసినవారివద్ద పోలీసులకు కొన్ని బాకులుకూడా దొరికినవి.

సౌరాష్ట్ర యూనియన్‌లో జునాగఢ్ లీనం

సంస్థాన రాజ్యాంగ సభ ఏకగ్రీవ నిర్ణయం

జునాగఢ్, డిశెంబర్ 30—
జునాగఢ్ సంస్థానాన్ని సౌరాష్ట్రయూనియన్‌లో లీనం చేయాలని జునాగఢ్ రాజ్యాంగ నిర్మాణసభ నేడు ఏకగ్రీవంగా తీర్మానించడం సంస్థానచరిత్రలో నూతన ఘట్టం.

జునాగఢ్ సంస్థానం హోం శాఖామంత్రి శ్రీ శ్యామలదాస్ గాంధీ పై నిర్ణయాన్ని ఎత్తిచెప్తూ సంస్థానాధీశుల సమ్మతితో సౌరాష్ట్రయూనియన్ నెలకొన్నదని, తమ సంస్థానానికి నవాబుగాని, ఆయన వంశంగాని లేదని సంస్థానంలో రాజరికం శాశ్వతంగా తొలగించబడిందని, తమ సంస్థానం సౌరాష్ట్రంలో చేరాలని ప్రజలే నిర్ణయిస్తున్నారని అన్నాడు.

జునాగఢ్ రాజ్యాంగ నిర్మాణ సభాసభ్యులు ఏడుగురు నేడు సెక్రటేరియట్‌లో సమావేశమైనారు. ఈ సమావేశాన్ని జునాగఢ్ పరిపాలనాధికారి శ్రీ శివేశ్వర్‌కర్ ఏర్పాటు చేశారు. జునాగఢ్ రెవిన్యూ సభ్యుడు శ్రీ దయాశంకర్ దవే ప్రతిపాదింపగా, శ్రీ నారాయణ రైజాదా అధ్యక్షత వహించాడు.

గాంధీజీ నిర్యాణానికి సంతాపం తెలుపుతూ మొదట తీర్మానించిన తర్వాత జునాగఢ్‌ను సౌరాష్ట్రంలో లీనం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఇంద్రధనుస్సు శీర్షంతో ఉల్కాపాతం

బ్రిస్‌బేన్, డిశెంబర్ 30—
బ్రిస్‌బేన్‌కు ఏడుమైళ్ళ వాయవ్యంగా వున్న ప్రాంతంలో ఇంద్రధనుస్సు శీర్షం కలిగిన ఒక ఉల్క పడింది.

నవభారత నిర్మాణంలో విశ్వవిద్యాలయాల పాత్ర

ఇంటర్ యూనివర్సిటీస్ కాన్ఫరెన్స్‌లో సర్ ఏ లక్ష్మణస్వామి మొదలియార్ వివరణ

మద్రాస్, డిశెంబర్ 29—
నేటి ఉదయం సెనెట్ హౌస్‌లో ఇన్‌ఫర్మేషన్ ఇంటర్ యూనివర్సిటీస్ కాన్ఫరెన్స్‌ను (ఇండియాలోని వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధుల సమావేశం ఇటి సమావేశం ఐదేండ్లకొకపర్యాయం జరుగుతుంది) ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు సర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ ప్రసంగిస్తూ, నవభారత నిర్మాణంలో విశ్వవిద్యాలయాలు నిర్వహించవలసిన పాత్ర వివరించారు.

పాకిస్తాన్ బర్మా సింహళం, విశ్వవిద్యాలయాలతో సహా మొత్తం 28 విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు.

కాలేజీ విద్యావిధాన సంస్కరణల పరిశీలక సంఘం అధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, తక్కిన సభ్యులు ప్రత్యేక ఆహ్వానంపై హాజరయ్యారు.

మద్రాసు మంత్రులు శ్రీ టి ఎస్ అవినాశిలింగం చెట్టియార్, శ్రీ ఎమ్. భక్తవత్సలం కొందరు అధికారులు, అనధికారులుకూడా సమావేశంలో పాల్గొన్నారు.

"జనగణమన" గీతాగానంతో సభా కార్యక్రమాలు ప్రారంభమైనవి.

ప్రారంభోపన్యాసం

స్వతంత్ర భారతంలో ఈ సమావేశం జరగడం ఇదే ప్రథమమని సర్ లక్ష్మణస్వామి మొదలియార్ తమ ప్రారంభోపన్యాసంలో పేర్కొంటూ, రాజకీయంగా పొందిన స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేయడంలో విశ్వవిద్యాలయాలు నిర్వహించవలసినవిధులనుగురించి యిలా అన్నారు.

"జాతీయ జీవనానికి సంబంధించిన ఇతర రంగాలలోకూడా స్వాతంత్ర్యం పొందినప్పుడే మనం రాజకీయంగా సాధించిన స్వాతంత్ర్యం సుస్థిరం కాగలదు ఇటీవలనే స్వాతంత్ర్యం సముపార్జించిన దేశాలన్నీ విజ్ఞానరంగంలోకూడా మహోత్కృష్టమైన అభివృద్ధి పొంది, ప్రపంచంలో సముచిత గౌరవస్థానాన్ని పొందడానికి విధిగా కృషి సాగించాలి. ఈ బాధ్యత వహించవలసింది ప్రధానంగా విశ్వవిద్యాలయాలే ననడం నిర్వివాదం"

పరిశోధనల ప్రాముఖ్యం

దేశం సర్వతోముఖాభివృద్ధికి పరిశోధనలు విశేషంగా జరపడం అత్యావశ్యకమని పేర్కొంటూ, అన్ని రాష్ట్రాలలోను పరిశోధక సంస్థలు నెలకొల్పడానికి, ప్రస్తుతం వున్న సంస్థలను అభివృద్ధిపరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాలకు తగినంతగా ధనసహాయం చేయాలని ఆకాంక్షించారు.

కాలేజీ విద్యావిధానంలో ముఖ్యంగా చేయవలసిన మార్పులు గురించి ప్రస్తావిస్తూ వివిధ భాషలు, వివిధ దేశాల చరిత్ర, సంస్కృతీ సంబంధాలు, ప్రపంచ సంస్థలు, అంతర్జాతీయ సమస్యలు వాటి పరిష్కారం విషయంలో, ప్రబలుతున్న విభిన్న సిద్ధాంతాలు మున్నగు విషయాలను కాలేజీ విద్యార్థులకు విధిగా బోధించాలని సూచించారు. విశ్వవిద్యాలయాలు ఇట్టి గురుతర బాధ్యతలు నిర్వహించడానికి వీలుగా ప్రభుత్వం గ్రాంటులు మంజూరు చేయాలని కూడా అన్నారు.

కాలేజీవిద్య నభ్యసించినవారికి దేశాభ్యుదయానికి కృషిచేయగల శక్తి సామర్థ్యాలు కొరవడుతున్నవని పదే పదే చెప్తున్న విమర్శలగురించి ప్రస్తావిస్తూ కాలేజీవిద్యలక్ష్యాలు సరిగా అర్థం చేసుకోజాలరని విమర్శించారు. అయితే ప్రస్తుత విధానం ఉత్తమోత్తమమైనదని తాను భావించడం లేదని, కాలేజీ విద్యలో చేయదగు మార్పులు ఎన్నైనా కలవనే తాను భావిస్తున్నానని అన్నారు. మానవులలో గర్భితంగా వున్న దివ్య శక్తులను వికసింపజెయ్యడమే విశ్వవిద్యాలయాల లక్ష్యమని పేర్కొన్నారు.

విద్యాబోధ జరపవలసిన భాష

కాలేజీలలో విద్యాబోధ జరపవలసిన భాష గురించి ప్రసంగిస్తూ, ఒక్కమాటుగా పెద్ద మార్పు తేవడంకాని, మాతృభాషలో అన్ని సబ్జక్టులు చెప్పడానికి ఒకటేసారి నిర్ణయించడంకాని తగదని వక్కాణించారు. మాతృభాషలో విద్యాగరపడం జయప్రదంగా జరగగలదని విశ్వసించినవాడే కొన్నిమార్పులు తేవడం సముచితమని పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయాల కర్తవ్యంగురించి ప్రస్తావిస్తూ విద్యాధికులైన కొద్దిమంది పట్ల శ్రద్ధవహించడం కాక అశేష ప్రజానీకాన్నంతా విజ్ఞానాభివృద్ధికి కృషి సాగించినదాడే దేశం అభ్యున్నతి ముఖ్యంగా వృద్ధినొందగలదని చెప్పారు.

స్కాలర్ షిప్పు ఆవశ్యకత

అనంతరం ఢిల్లీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ జె. ఇ. ప్రసంగిస్తూ ఇంగ్లండులో కాలేజీ విద్యావిధానం గురించి వివరించారు.

ప్రథమ ప్రపంచ సంగ్రామానికి పూర్వం కాలేజీ విద్యార్థులలో నూటికి పదిమందికి మాత్రం స్కాలర్‌షిప్పు మంజూరు చేయబడేవని అన్నారు అయితే యుద్ధం గొప్పమార్పు తేవడంచె పేర్కొన్నారు. నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం ప్రవేశపెట్టిన ఫలితంగా సెకండరీ విద్య ఉచితంగా గరపవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ మార్పు వల్ల విశ్వవిద్యాలయాల స్థితిగతులు కూడా మారినవని సూచించారు. సెకండరీ విద్య నభ్యసించిన వారు పైచదువులకు వెళ్ళలేక తమ కాలం వ్యర్థం చేసుకోడం నివారించడానికి కేంద్ర, స్థానిక ప్రభుత్వాలు స్కాలర్‌షిప్పు మంజూరు చేయడం ప్రారంభించినవని, 1939 లో కాలేజీ విద్యార్థులలో నూటికి 50 మందికి ఈ సౌకర్యం చూపబడినదని వివరించారు. ఇంకా ఇన్నా అధికంగా స్కాలర్‌షిప్పు మంజూరు చేయాలని ప్రజా వృత్తి ఒత్తిడి చేశారుకూడా. అంతట, విశ్వవిద్యాలయాల కివ్వవలసిన గ్రాంటులను నిర్ణయించడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని, కాలేజీ విద్యార్థులలో నూటికి 75 మందికి కేవలం హాస్టళ్లపై స్కాలర్‌షిప్పు మంజూరు చేయాలని ఈ మధ్య కమిటీ సిఫారసు చేసిందని చెప్పి వారు అన్నారు ప్రభుత్వ సహాయం ఈ ప్రతిపాదనను ఆమోదించారని పేర్కొన్నారు. అయితే విద్యా విషయంలో అందరికీ స్వాతంత్ర్యం చేకూర్చడానికి ఈ ప్రతిపాదన విశేషంగా దోహదమొసగగలదనడం నిర్వివాదమని అన్నారు.

విద్యావ్యాప్తి, నిరక్షరాస్యతా నిర్మూలనసాధించడానికి ఇంగ్లండులోవలె ఇండియాలోకూడా తెలివైన పేద విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం సముచితమని యాచించారు. ఇట్టిసౌకర్యాలు కల్పించినప్పుడే కేవలమేధావి విద్య విషయంలో అంతరాలు సమానావకాశాలు పొందగలరని పేర్కొన్నారు.

విద్యా సంస్కరణ

అనంతరం డాక్టర్ జె. జె. టిగర్ట్ (ఫ్లారిడా యూనివర్సిటీ మాజీ ప్రెసిడెంట్) ప్రసంగిస్తూ కాలేజీలలో మానవచర్య శాస్త్రానికి సంబంధించిన విషయాలు, విజ్ఞానశాస్త్రాలు సరిసమానంగా బోధించడం అవసరమని సూచించారు.

శాస్త్రరంగంలో విశేషమైన పరిశోధనలు జరిగి ఆటంబాంబు ముప్పునకు అవతరించి ప్రపంచానికి మహా అనర్థం తెచ్చిపెట్టే స్థితివచ్చిందని. ఇది తరుణంలో విజ్ఞానశాస్త్రాలు, మానవచర్య శాస్త్రాలు సరిసమానంగా బోధింపడం అత్యావశ్యకమని యాచించారు.

అన్ని, సైన్సులో ఉన్నతవిద్య అభ్యసించేవారికి ప్రపంచ ఐక్యమానం గురించి, భిన్ననాగరికతలను గురించి బోధించాలనికూడా సూచించారు.

"మాతృదేశం పట్లనే మన భక్తివిశ్వాసాలు"

డాక్టర్ పట్టాభిగారి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 30—
"పౌరసత్వం" అనే విషయంగురించి రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు నిన్న నొక సమావేశంలో ప్రసంగిస్తూ, ఎవరికైనా ఏదో ఒక దేశంలో మాత్రమే పౌరసత్వం వుండాలని ఉద్ఘాటించారు. ఆయన ఇలా అన్నారు:

"సంఘంలో ప్రతివ్యక్తి నిర్వర్తించవలసిన విధిబాధ్యతలు కొన్ని వుంటవి. హక్కులు, విధులు కాలాన్నిబట్టి మారుతూ వుంటాయి. పూర్వం మనం జార్జిరాజుపట్ల భక్తి విశ్వాసాలు కలిగివుండవలసివచ్చేది. ఆ పరిస్థితి నేడు మారిపోయింది. మాతృదేశంపట్లనే మనం నేడు భక్తి విశ్వాసాలు కలిగివుంటాం. ఈ విషయంలో మన యువకులు కోలాహలం చెందవలసిన పనిలేదు."

ప్రభుత్వం కొన్ని కొన్ని సందర్భాలలో ఆర్డినెన్సులు జారీచేస్తున్న విషయమై ప్రస్తావిస్తూ డాక్టర్ పట్టాభిగారు ఇలా అన్నారు:

"పిల్లలు తప్పుచేసినప్పుడు తల్లిదండ్రులు తప్పని దండించినట్లు, ప్రభుత్వం ఈ ఆర్డినెన్సులను జారీచేస్తున్నది. ఏ సంఘమైనా ఏక బలంతో అనుపూర్వం వుండలేదు. ప్రజల ఆచార, వ్యవహారాల వల్లనేమి, సంప్రదాయాల వల్లనేమి ప్రకృతిప్రాయంవల్లనేమి వ్యక్తుల అంతఃకరణ ప్రవృత్తులవల్లనేమి సంఘం క్రమవికాసం చెందుతూ వుంటుంది గతంలో జన్మించిన మహాపురుషుల స్థాయిని ప్రజలు అందుకుని, వర్తమాన కాలంలోని మహాపురుషుల బోధలను అనుసరించాలి ఆదర్శప్రాయులు కావాలి. ఇది చాలా అవసరం."

ఢిల్లీరాష్ట్రం చీఫ్‌కమిషనర్ శ్రీ శంకర్‌ప్రసాద్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బొంబాయిలో 125 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులకు శిక్ష

నాగపూర్, డిసెంబర్ 29—
గత మూడు రోజులుగా ఇక్కడ 28 మంది ఆర్. ఎస్. ఎస్. వారు అరెస్టు చేయబడ్డారు. వీరి సత్యాగ్రహోద్యమం ప్రారంభమైనప్పటినుంచి అరెస్టు చేయబడ్డవారిసంఖ్య 450.

ఒక ఊరేగింపు జరపడానికి ప్రయత్నించినందుకు కాంప్టీలో 10 మంది అరెస్టు చేయబడ్డారు.

బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ 125 మంది ఆర్. ఎస్. ఎస్. వారికి శిక్ష విధించాడు.

మద్రాసులో శిక్షలు

మద్రాసు, డిసెంబర్ 29.
మద్రాసు నలుగురు ఆర్. ఎస్. ఎస్. సభ్యులకు శిక్ష విధించారు.

తెనాలి ఆర్. ఎస్. ఎస్. పైదాడి

తెనాలి, డిసెంబర్ 28—
తెనాలి మారీసుపేటలో శ్రీ త్రిపురమల్లి నారాయణరావుగారి యింటిపై పోలీసు అధికారులు బుధవారం రాత్రి 28 వ తేదీని తెల్లవారుజామున దాడి జరిపారు. గుంటూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన ఆర్. యస్. యస్. సత్యాగ్రహులు, ఆ యింటిలో కాపురమున్న కొందరిని అరెస్టుచేసి గూడూరుకు తీసికొని వెళ్ళారు. శ్రీ నారాయణరావుగారు కాపురమున్న భాగంలో కొన్ని ఆర్. యస్. యస్. కరపత్రాలు, రికార్డులు దొరికినట్లు తెలుస్తున్నది.

కలకత్తాలో అరెస్టులు

కలకత్తాలో వెల్లింగ్టన్ స్క్వేర్‌లో బహిరంగసభను ఏర్పాటుచేయబోయిన నేరానికి పది మంది ఆర్. ఎస్. ఎస్. ప్రచారకులు బుధవారంనాడు అరెస్టు చేయబడినారు.

ఆగ్నేయ ఆసియా గవర్నర్ల సమావేశం

సింగపూర్, డిసెంబర్ 30—
రాజకీయ ఆర్థిక, రక్షణ సమస్యలనుగురించి చర్చించడంకోసం ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ గవర్నర్లు, రాయబారులు ఉత్తర బోర్నియో రాజధాని జెస్సెల్టన్‌లో జనవరి 15 వ తేదీ సమావేశం కాగలరని, ఒక విశ్వసనీయవర్గం తెలిపినది.

పాకిస్తాన్‌కు షేక్ అబ్దుల్లా ప్రశ్న

కాశ్మీర్‌ కంటే ముందు తక్కిన ముస్లిం రాజ్యాలను తనలో ఎందుకు చేర్చుకోరాదని

జమ్ము, డిసెంబర్ 29—

"కాశ్మీర్‌లో 30 లక్షల మంది ముస్లిములున్నారనే కారణంగా ఆ రాజ్యాన్ని తనతో చేరాలని పాకిస్తాన్ అనుకునేటట్లయితే తనతో చేరవలసిందని ఆఫ్గనిస్తాన్ మున్నగు ముస్లిందేశాలను మొట్టమొదట ఆహ్వానించవలసింది" అని కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేడు జమ్ము జాతీయ మహాసభ సందర్భంలో అన్నారు. భారత విభజన తర్వాత జరిగిన పరిస్థితులను గురించి సింహావలోకనం చేస్తూ అబ్దుల్లా యిలా అన్నారు:


"కాంగ్రెస్ ముస్లింలీగుల ఒప్పంద సమాధానంద్వారా ఇండియా విభజన జరిగింది. మేము జైలునుంచి విడుదల కావడం ... మేము ... బాధ్యతాయుత ప్రభుత్వంకోసం పోరాడాము. ... ఏ యూనియన్‌లో చేరాలో నిర్ణయిస్తామని నేను పాకిస్తాన్ ప్రతినిధులతో అన్నాను. నా మాటలను వారు వినిపించుకోలేదు. ... అక్టోబర్ 20 వ తేదీని కాశ్మీర్‌పై దాడి దండయాత్ర జరుగవచ్చు ... సుందర సంస్థానాన్ని ముట్టడించారు. ... నుంచి ముజఫరాబాద్‌వరకు, గిల్గిట్ నుంచి ... వరకు, మీర్‌పూర్ నుంచి రాజౌరివరకు గ్రామాలు పట్టణాలు ధ్వంసం చేయబడినవి. ..."

కాశ్మీర్ సమస్యపై ఆఫ్ఘన్ మంత్రి అభిప్రాయం

తూర్పుజర్మనీలోని యురేనియం గనిలో ప్రమాదం

నలుగురు మృతి: పెక్కుమందికి గాయాలు

బెర్లిన్, డిసెంబర్ 29—



1 వ పేజీ తరువాయి

ఇండొనీషియన్ రిపబ్లిక్ హత్యాకాండ పూర్తిచేయడానికి డచ్‌వారికి తగినంత విరామమివ్వడానికి భద్రతాసంఘ నిర్ణయం

మాలిక్ విమర్శ

ఇండియాలోని డచ్ రాయబారి కార్యాలయాలు

వెంటనే మూసివేయించాలని ఢిల్లీ విద్యార్థి కాంగ్రెస్ తీర్మానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 29—

భద్రతా సంఘానికి డచ్ ధిక్కారం

రిపబ్లిక్‌ను పడగొట్టాలని డచ్‌వారి సంకల్పం

ఆశ పటాపంచలైంది

యుక్రెయిన్ ఎత్తిపొడుపు

1 వ పేజీ తరువాయి

పాలస్తీనా

ఈజిప్టు భూభాగంలో యూదు సేనలు లేవు

గాజాపై కాల్పులు

అమెరికా సాయుధ బలాల సమైక్యత

అమెరికన్ కాంగ్రెసుకు రక్షణశాఖ కార్యదర్శి నివేదిక

వాషింగ్టన్, డిసెంబర్ 29—

ప్రపంచ సమైక్యతా ఉద్యమంలో జపాన్‌కు సభ్యత్వం

ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ ప్రతిపాదన

పారిస్, డిసెంబర్ 29—

బ్రిటన్‌కు సమస్య

లండన్, డిసెంబర్ 29—

మీదు యూదువిమానాల కూల్చు

ఇజ్రాయల్‌లో సర్వసైన్య సమీకరణ

హగానా సూచన

పరమాణుశక్తి రహస్యాలు

"పరిశ్రమలలో వినియోగానికి నిబంధనలను సడలించాలి"

అమెరికా ప్రభుత్వానికి సలహా సంఘం విజ్ఞప్తి

వాషింగ్టన్, డిసెంబర్ 29—

పరమాణుశక్తి ఉత్పత్తి రహస్యాలపై కంట్రోల్ అధికారాన్ని అమెరికా ప్రభుత్వం మాత్రం తన చేతులలోనే వుంచుకొనకుండా కంట్రోల్ నిబంధనలను క్రమంగా సడలించవలసిందని నేడు ప్రత్యేక పారిశ్రామిక సలహా సంఘం అమెరికా ప్రభుత్వ పరమాణుశక్తి సంఘానికి విజ్ఞప్తి చేసింది.

ఈ పారిశ్రామిక సలహా సంఘం తక్షణ భావిలో పరమాణుశక్తి అభివృద్ధి ప్రణాళికలలో పారిశ్రామిక సంస్థలు విస్తృతంగా పాల్గొన వలసిన అగత్యం ఎంతైనా వున్నదనీ, కనుక పరమాణుశక్తికి సంబంధించినవి రహస్యంగా వుంచనవసరంలేని అనేక వివరాలను ప్రచురణకు విడుదల చేయవలసిందనికూడా తన విజ్ఞప్తిలో పేర్కొంది.

పరమాణుశక్తి అభివృద్ధి విషయంలో పారిశ్రామిక సంస్థలు వహించవలసిన పాత్రను గురించి పరిశీలించి, పరమాణుశక్తి ఉత్పత్తి వినియోగాలకు సంబంధించిన వివిధ సాంకేతిక విషయాలలో అమెరికాలోని పరిశ్రమలలో పనిచేసేవారికి శిక్షణ యివ్వడానికి తగు ప్రణాళికలను రూపొందించే నిమిత్తం 1946 లో అమెరికా కాంగ్రెస్ తయారుచేసిన చట్టరీత్యా ఈ పారిశ్రామిక సలహా సంఘం స్థాపితమైంది.

కనపడకుండా పోయిన జపాన్ యుద్ధనౌకలు

విచ్చలవిడిగా బ్లాక్‌మార్కెట్‌లో అమ్మివేశారని పోలీసుల ఫిర్యాదు

టోకియో, డిసెంబర్ 30—

గాలికంటె తేలికైన పెద్ద విమానం

నిర్మాణానికి అమెరికా కృషి

కోస్టారికాలో శాంతిస్థాపన కృషి

వాషింగ్టన్ డిసెంబర్ 29—

కోస్టారికా నికరాగ్వాలలో శాంతి నెలకొనేటట్లు చెయ్యడంకోసం బ్రెజిల్ కొలంబియా, మెక్సికో, పెరగ్వే, యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధులతో అమెరికన్ రాజ్యాల సంఘంవారు ప్రత్యేక సైనిక సంఘాన్ని నియమించారు

విమానదాడులనుంచి పశ్చిమ యూరప్ రక్షణ

బ్రిటిష్ జెట్‌ఫైటర్ విమానాలకు ఆశ్రయాలు

పశ్చిమ యూరోపియన్ రాజ్యాలలో నిర్మించడానికి ప్రణాళిక

లండన్, డిసెంబర్ 27—

పశ్చిమ యూరప్ విమానదాడి రక్షణప్లానుల ప్రకారం బ్రిటిష్ జెట్‌ఫైటర్ విమానాలకు పశ్చిమ యూరప్ రాజ్యాలన్నింటిలో విమానాశ్రయాలు లభించగలవు. బ్రిటిష్ ఛానెల్‌కు 600 మైళ్ళదూరంవరకు ఈ విమానాశ్రయాలు వుండగలవు.

ఈ ప్లాను సందర్భంగా బ్రిటిష్ జెట్ ఫైటర్ విమానాలను అప్పుడే ఫ్రెంచి వైమానికులు తమ దేశానికి కొనిపోతున్నారు. ఫ్రెంచి వైమానికులకు శిక్షణ యివ్వడానికై విటిని తీసుకు వెడుతున్నారు. త్వరలోనే పాశ్చాత్య రాజ్యాలతో స్నేహభావంగల మిగిలిన పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకు కూడా ఇవి లభించగలవని తెలుస్తున్నది.

అత్యవసర పరిస్థితులేర్పడిన సమయంలో రాయల్ వైమానికులు ఈ విమానాలను నడపగలరు.

రూర్ ప్రణాళికపట్ల జర్మన్‌ల నిరసన

లండన్, డిసెంబర్ 29—

రూర్ పరిశ్రమలను కంట్రోల్‌చేసే నిమిత్తం ఒక అంతర్జాతీయ సంఘాన్ని నెలకొల్పాలని ఆరు పాశ్చాత్య రాజ్యాలు (బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, హాలెండ్, బెల్జియం, లక్జెంబర్గ్) కలిసి రూపొందించిన ఒడంబడిక ముసాయిదాపట్ల వేరు ఫ్రెంచి మంత్రివర్గం "సంతృప్తిని వెల్లడించింది" కాని, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన జర్మనులందరుకూడా దీనిని "సర్వనాశనకరము"ని ఏకగ్రీవంగా ఖండించారు.

యూరోపు ఆర్థిక సహకార సంఘం సమావేశం

పారిస్, డిసెంబర్ 28—

రెండు రోజులపాటు జరుగగలవని తెలుస్తున్నది.

1952 జూలై నాటికైనా యూరోపు రాజ్యాలు అమెరికా సహాయంపై ఆధారపడకుండా అభివృద్ధి చెందాలంటే ఇప్పటికన్న మితవ్యయ విధానాలను అనుసరించవలసివుంటుందని తాత్కాలిక నివేదికలో హెచ్చరిక చేయబడ్డట్టు తెలుస్తున్నది.

యూరోపు పునరుద్ధరణ ప్రణాళిక ప్రధాన వ్యవహర్త మిస్టర్ పాల్ హాఫ్‌మన్‌కు ఈనివేదిక అందచేయబడింది.

ఇండియా, యుగోస్లావియాల వాణిజ్య ఒడంబడిక

[illegible] డిసెంబర్ 29 —

ఇండియా-యుగోస్లావ్ దేశాల వాణిజ్య ఒడంబడికపై ఇండియా ప్రభుత్వ, యుగోస్లావ్ ఫెడరల్ ప్రభుత్వ ప్రతినిధులు నేడి [illegible] చేశారు

ఈ ఒడంబడిక ననుసరించి ఉభయదేశాలలోని అదనపు వస్తువులనే కాకుండా, అవసరమైతే స్వంత అవసరాలు కొంత తగ్గించుకొని సరుకులను ఎగుమతి చేస్తూ పరస్పరం సహకారానికి ఉభయప్రభుత్వాలు అంగీకరించినవి ఒక దేశం, మరొక దేశం ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డమే ఈ ఒడంబడిక ప్రధాన లక్ష్యం

యుద్ధానికి పూర్వం ఈ రెండు దేశాలమధ్య పరోక్షంగా కొంతవ్యాపారం జరుగుతూ వుండేది కాని యుద్ధం మూలాన్ని అదికాస్తా నిలిచిపోయింది రాజకీయ రాయబారులను పరస్పరం నియమించు కోవడానికి ఉభయదేశాలు ఇటీవల అంగీకరించిన సంగతి పాఠకులకు విదితమే అందుచల్ల ఉభయ దేశాలమధ్య పరస్పర వాణిజ్యం ప్రారంభించ డానికి తగుసమయం ఆసన్నమైందని ఉభయ ప్రభుత్వాలు భావించినవి

డిసెంబర్ మొదటివారంలో ఎనిమిది మంది ప్రతినిధులతో యుగోస్లావ్ వాణిజ్య ప్రతినిధివర్గం న్యూఢిల్లీకివచ్చి ఇండియా ప్రభుత్వంతో వివిధ శాఖల ప్రధానోద్యోగులతో సంప్రతింపులు జరిపింది సంప్రతింపులఫలితంగా ఉభయ దేశాల ప్రతినిధులమధ్య ఒక ఒడంబడిక కుదిరింది కాని ఈ ఒడంబడికను ఉభయప్రభుత్వాలు ఆమోదించవలసివున్నది బహుశా ఈ ఒడంబడిక జనవరి మొదటివారంలో అమలులోకి రాగలదని తెలుస్తున్నది ఉభయదేశాలమధ్య పరస్పరం ఎగుమతి చెయ్యవలసిన వస్తువుల వివరాలు ఏ రేటు ఆయా పరిస్థితులనుబట్టి మారుతూ వుండాలని ఈ ఒడంబడికలో చేర్చబడింది [illegible]

[illegible]

మానంలో ఇండియా ప్రతినిధివర్గం జరిపిన సంప్రతింపులు ప్రాతిపదికగా ఒక ఒడంబడిక కుదుర్చు కోవడానికి ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తున్నదని శ్రీ హిరేకర్ వివరించారు

జర్మనీదేశంలో ఇతర భాగాలవలె ఫ్రెంచి ఆక్రమిత ప్రాంతం పారిశ్రామికంగా అంత ప్రాముఖ్యం చెందలేదని మిస్టర్ వార్లేకర్ సూచించారు

బహుశా ఫ్రెంచి ఆక్రమిత జర్మనీనుంచి రంగులు రసాయనాలు అచ్చుయంత్రాలు వ్యవసాయ పనిముట్లు [illegible] గడియారాలు శస్త్రచికిత్స పరికరాలు త్వరలోనే ఇండియాకు సరఫరా కాగలవనే ఆశాభావాన్ని శ్రీ వార్లేకర్ ప్రకటించారు డిసెంబర్ నెల మొదటివారం నుంచి ఫ్రెంచి ప్రాంతంలోని పారిశ్రామిక వేత్తలకు విదేశాలలోని వర్తకులతో వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకోడానికి అవకాశాలు లభించాయని శ్రీ వార్లేకర్ సూచించారు

జర్మనీ యుద్ధనష్టపరిహారాల క్రింద ఇండియాకు వచ్చినవాటా చాలా చిన్నదని [illegible]

[illegible]

ఇండియాతో వాణిజ్యానికి సోవియెట్ జర్మనీ ఆసక్తి

బొంబాయి డిసెంబర్ 29 —

[illegible]

అఖిలభారత విద్యావిషయక మహాసభ

మైసూరులో ప్రారంభం

మైసూరు డిసెంబర్ 29 —

[illegible]

సర్వోదయ సమాజం

జనవరి 30 వ తేదీని రాజాజీ [illegible]

[illegible]

ముడి జనపనార రవాణా

[illegible]

ఇండియన్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ పదవీకాలం

ముసాయిదాలోని సూత్రానికి రాజ్యాంగపరిషత్తు ఆమోదం

[illegible] డిసెంబర్ 29 —

ఇండియన్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎన్నికవిషయంలో [illegible] ముసాయిదాలో పొందుపరచబడిన సూత్రాన్ని [illegible] పరిషత్తు ఆమోదించినపిమ్మట వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలో పాటించవలసిన విధులను అయనను పదిచ్యుతుని చెయ్యడానికి అనుసరించవలసిన విధానాన్ని నిర్దేశించే సూత్రంపై పరిశీలన ప్రారంభించింది

వైస్ ప్రెసిడెంట్ పదవీకాలం అయిదు సంవత్సరాలనీ అనసూచిత [illegible] తప్పకుండానే అయినపట్ల [illegible] కౌన్సిల్ [illegible] సంఖ్యాకుల [illegible] తీర్మానం చేసి అయినను పదచ్యుతుని చెయ్యవచ్చునని అయితే దానికి కేంద్రి శాసనసభకూడా అంగీకరించాలనీ ఈ సూత్రం నిర్దేశిస్తున్నది

వైస్ ప్రెసిడెంట్‌కు అధికార రీత్యా [illegible] ఏర్పాటుచెయ్యబడాలనీ నెలకు 4,000 రూపాయలు జీతం ఇవ్వాలని పదవీ విరమణచేసిన పిమ్మట పార్లమెంట్ నిర్ణయించగల మొత్తాన్ని ఆయనకు పింఛనుగా యివ్వాలనీ నిర్దేశించేసిముత్తం కొత్త క్లాజు నొకదానిని పొందుపరచవలసిందని [illegible]

[illegible]

అంబేడ్కర్ సమాధానం

[illegible]

అస్సాం రాష్ట్రానికి కొత్త గవర్నర్

రాష్ట్రపతిగా ప్రమాణం [illegible]

[illegible]

సర్ అక్బర్ హైదరీ అంత్యక్రియలు

ఆయన అకాలమరణానికి ప్రభుత్వ సంతాపం

షిల్లాంగ్ డిసెంబర్ 29 —

అస్సాం గవర్నర్ అక్బర్ హైదరీ అంత్య సంస్కారాలు నేటి సాయంకాలం నాలుగు గంటలకు ఇంఫాల్ కంటోన్మెంటులో మాజీ మణిపూర్ మహారాజాకు అంత్యసంస్కారాలు జరిపిన చోట జరిగాయి

ఎం హైదరీ భౌతిక శరీరాన్ని [illegible] ఇంఫాల్ అదే దినమును [illegible] అస్సాం [illegible] ముందునడిచారు

హైదరీ పరివారంవారు ఇంఫాల్‌లోవున్న అస్సాం ప్రభుత్వోద్యోగులు సంస్థానమంత్రులు [illegible]

[illegible]

మణిపూర్‌లో వారంరోజులు

[illegible]

ఇంఫాల్‌లో వర్షలు

[illegible]

అస్సాంలో సెలవు

[illegible]

సంతాపసూచకంగా రాజ్యాంగ పరిషత్తు సమావేశం వాయిదా

న్యూఢిల్లీ డిసెంబర్ 29 —

[illegible]

ఇండియా ప్రభుత్వ సంతాపం

న్యూఢిల్లీ డిసెంబర్ 29 —

[illegible]

వార్తావాహిని

[illegible]

మిస్ [illegible] (ప్రాంతీయ [illegible]) [illegible] డిసెంబర్ 31 వ తేదీ రాత్రి 8 30 గంటలకు ప్రసంగించనున్నదని [illegible]

తూర్పుబెంగాల్‌లో మైనారిటీల [illegible] శ్రీ సంతోష్‌కుమార్ బోస్ (పాకిస్తాన్ ఇండియన్ [illegible] హైకమిషనరు) [illegible]

దేశరక్షణా శాఖలలోని సివిల్ ఉద్యోగుల సమీకరణ

అఖిలభారత సమాఖ్య నిర్మాణం

కలకత్తా డిసెంబర్ 28 —

ఇండియా ప్రభుత్వ దేశరక్షణ శాఖలలో పనిచేసే సివిల్ ఉద్యోగులందరూ కలిసి ఇటీవలనే [illegible]

[illegible]

ఇండియా సోషలిస్టు పార్టీ

లక్నోలో కార్యవర్గ సమావేశం

లక్నో డిసెంబర్ 29 —

[illegible]

సంయుక్త [illegible]

[illegible]

హైదరాబాదు గవర్నర్ [illegible]

[illegible]